ఆలోచనలు విరియాలి.. ఆవిష్కరణలు మెరవాలి..!

ఈనాడు

GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా 'డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ హాల్, బుల్లయ్య కాలేజ్ పక్కన, రామా టాకీస్ దరి, విశాఖపట్నం'లో ఫిబ్రవరి 24వ తేదీన మెగా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.

నిబంధనలు.. ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే. ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి. ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి. ● పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి. ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం. రిజిస్ట్రేషన్ చివరి తేదీ : ఫిబ్రవరి 20

నమోదు కొరకు: 8639814432

సమయం: ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..

ఆర్టీసీకి రూ. 6.8 లక్షల ఆదాయం

పాడేరు, న్యూస్‌టుడే: మత్స్యగుండం జాతరకు పాడేరు ఆర్టీసీ డిపో రెండు రోజులపాటు 18 ప్రత్యేక బస్సులు నడపగా.. రూ. 6.8 లక్షల ఆదాయం వచ్చిందని ఆర్టీసీ డీఎం శ్రీనివాసరావు తెలిపారు. గత ఏడాది రూ. 4.60 లక్షల ఆదాయం వచ్చింది. ఈ ఏడాది రూ. రెండు లక్షలు అదనంగా సమకూరినట్లు పేర్కొన్నారు.

ఈనాడు అల్లూరి సీతారామరాజు

మంగళవారం 17 ఫిబ్రవరి 2026

మీ పంటను నమోదు చేసుకోండిలా...

అనంతగిరి, న్యూస్‌టుడే: ఈ- పంట నమోదు ఇప్పటివరకు రైతు సేవా కేంద్రాల సహాయకులే చేసేవారు. రబీ సీజను నుంచి సాగు చేస్తున్న పంటల వివరాలను ఏపీఏఐఎంఎస్ ఫార్మర్ యాప్‌లో రైతులే స్వయంగా నమోదు చేసుకునేలా వ్యవసాయశాఖ ప్రయోగాత్మకంగా చర్యలు చేపట్టింది. యాప్‌లో పంటల వివరాలు నమోదు చేసుకునే ప్రక్రియను అందుబాటులోకి తీసుకొచ్చింది. రానున్న ఖరీఫ్‌లో అన్నదాతలే స్వయంగా నమోదు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు.

నమోదు ఇలా..: రైతులు తమ స్మార్ట్ ఫోన్‌లో గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆధార్ నంబరు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ఎం-పిన్‌ను సెట్ చేసుకోవాలి. ఆధార్ నంబరు ఆధారంగా వెబ్‌ల్యాండ్‌తో అనుసంధానమైన రైతుకు చెందిన అన్ని భూకమతాలు ఆ యాప్‌లో కనిపిస్తాయి. ఇప్పటివరకు నమోదు చేయని పంట వివరాలు రైతులే స్వయంగా నమోదు చేసుకోవచ్చు. పంట నమోదు సమయంలో 20 మీటర్ల జియో రిఫరెన్సు హద్దులతో కూడిన పొలంలో ఫొటో తీసుకోవాలి. అందుకు రైతు తప్పనిసరిగా పొలంలోనే ఉండాలి. అలా నమోదైన సమాచారం సంబంధిత రైతు సేవా కేంద్రం సహాయకుడి ధ్రువీకరణకు వెళ్తుంది. రైతు ఏ పంట వేశారో నిర్ధారించుకున్న తర్వాతే రైతు సేవా కేంద్రం సహాయకుడు ధ్రువీకరించాల్సి ఉంటుంది.

దాహం తీరే రోజులొచ్చాయి!

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే

ప్రతి ఇంటికి సరిపడా నీటిని కుళాయిల ద్వారా అందించాలన్న ప్రభుత్వ సంకల్పానికి కొత్తగా ప్రకటించిన బడ్జెట్‌లో ఊతం లభించింది. అల్లూరి జిల్లాలో నిధుల కొరతతో కొన్ని నెలలుగా జల్‌జీవన్ పనులు స్తంభించాయి. ఈ లోటును భర్తీ రాష్ట్ర బడ్జెట్‌లో ఈ పథకానికి రాష్ట్రవ్యాప్తంగా రూ. 4 వేల కోట్లు కేటాయించింది. దీంతో అరకొరగా పూర్తయి అలంకారప్రాయంగా మిగిలిన తాగునీటి పథకాలకు నిధుల దాహం తీరనుంది. పనులు సత్వరం ప్రారంభిస్తే ఈ వేసవిలో ప్రజల దాహార్తి తీరే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఆగిన పనులకు... జీవం

జిల్లాలో జల్‌జీవన్ మిషన్ ద్వారా భారీ స్థాయి పనులు ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో కేంద్రం ఇచ్చిన నిధులు నేరుగా ప్రాజెక్టుకు ఖర్చు చేయకుండా వేర్వేరు పథకాలకు మళ్లించడంతో ఈ పథకం నీరుగారింది. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తొలి రెండేళ్లలో అందుబాటులో ఉన్న నిధులతో కొంతవరకూ పనులు చేపట్టారు. కానీ అసలు ప్రారంభమే కాని పనులు చాలానే ఉన్నాయి. వివిధ దశల్లో ఉన్న 1038 పనులు నత్తనడకన సాగుతున్నాయి. గడిచిన ఏడాది నుంచి జల జీవన్ మిషన్ పనులకు నిధులు విడుదల కావడం లేదు. గుత్తేదారులకు రూ. 20 కోట్ల నుంచి రూ. 25 కోట్ల వరకు బిల్లులు విడుదల కాలేదు. ఆర్థిక ఇబ్బందులతో గుత్తేదారులు పనులను సగంలోనే ఆపేశారు. బడ్జెట్‌లో కొత్తగా నిధులు కేటాయించడంతో స్తంభించిన పనులు తిరిగి పట్టాలెక్కనున్నాయి.

★ జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో గత వైకాపా ప్రభుత్వంలో ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పట్టణ పరిధిలో సుంద్రుపుట్టు, లోచలిపుట్టు, కొత్త పాడేరు, పాత పాడేరు, మసీదు రోడ్డు, పాత బస్టాండ్ ప్రాంతాలలో ఇంటింటికి కుళాయి ఇచ్చేలా సుమారు రూ. 15 కోట్ల నిధులు కేటాయించారు. ఈ ప్రక్రియ ఇంతవరకు టెండర్ దశ దాటకపోవడం గమనార్హం. ఈ తరహా పనులన్నింటికీ ఇక మోక్షం లభిస్తుందని అధికారవర్గాలు చెబుతున్నాయి.

ఇంటింటి సరఫరా నిమిత్తం పాడేరు సమీప గ్రామంలో పైప్‌లైన్

జల్‌జీవన్ పనుల తీరిలా..

ప్రయోజనం పొందేది	1.06 లక్షల కుటుంబాలు
నిధుల కేటాయింపు	సుమారు రూ. 650 కోట్లు
జిల్లాలో మంజూరైన పనులు	1,652
ఇప్పటికీ ప్రారంభం కానివి	619
చెల్లించాల్సిన బకాయిలు	రూ. 25 కోట్ల వరకు

ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించం!

'న్యూస్‌టుడే'తో డీఐఓ భీమశంకరరావు

పాడేరు, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షలు ఈనెల 23 నుంచి ప్రారంభం కానున్నాయి. జిల్లాలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి.. ఆయా కళాశాలల యాజమాన్యాలకు సూచనలు చేశారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించేందుకు తీసుకున్న చర్యలను జిల్లా ఇంటర్మీడియట్ బోర్డు అధికారి ఎస్.భీమశంకరరావు సోమవారం 'న్యూస్‌టుడే'కు వివరించారు.

పటిష్ఠ బందోబస్తు: జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 163 సెక్షన్ అమలులో ఉంటుంది. పటిష్ఠ బందోబస్తు మధ్య పరీక్షలు నిర్వహిస్తాం. ఇప్పటికే సిబ్బందిని నియమించాం. విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాం. తాగునీటి వసతితో పాటు వైద్య సిబ్బంది కూడా కేంద్రాల వద్ద అందుబాటులో ఉంటారు.

నిఘానీడలో..: జిల్లాలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు తావులేకుండా కేంద్రాల్లో నిఘా కెమెరాలు ఏర్పాటు చేస్తున్నాం. వాటిని కమిషనర్ కార్యాలయానికి అనుసంధానిస్తాం. అక్కడ నుంచి నేరుగా పర్యవేక్షిస్తారు. స్థానికంగా ఎలాంటి అవకతవకలు జరగడానికి వీలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నాం. డీఐఓ కార్యాలయం నుంచి కంట్రోల్‌రూం ఏర్పాటు చేశాం. ఇక్కడ నుంచి ఉమ్మడి అల్లూరి జిల్లాలో 26 కేంద్రాలను పర్యవేక్షిస్తాం.

★ ఈనెల 23 నుంచి మార్చి 24 వరకు పరీక్షలు జరుగుతాయి. విద్యార్థులు అరగంట ముందుగానే కేంద్రాలకు చేరుకుంటే ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్ష రాసేందుకు వీలుంటుంది. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుంది. 9 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించాలి. జిల్లా కేంద్రంలోని గురుకులం, కస్తూర్బా విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేస్తున్నాం. మండల కేంద్రాల్లో ఉన్న ప్రభుత్వ జూనియర్, గురుకుల, కళాశాలలు, కస్తూర్బా విద్యాలయాల్లోని విద్యార్థులకు ప్రత్యేక చొరవ తీసుకుని కేంద్రాలకు తరలించేలా చర్యలు చేపడుతున్నాం. ఫీజులు చెల్లించలేదని హాల్ టికెట్స్ ఆపితే కళాశాల యాజమాన్యంపై కఠిన చర్యలు ఉంటాయి.

కంట్రోల్‌రూం ఏర్పాటు: పాడేరులోని డీఐవో కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేశాం. హాల్‌టికెట్లు, పరీక్షా కేంద్రాల సమాచారంతో పాటు ఇతర ఎలాంటి సమస్యలు, సందేహాలున్నా 94932 59259 నంబరును సంప్రదించొచ్చు. పరీక్షల పర్యవేక్షణకు జిల్లాలో మొదటిసారిగా డీఈసీ (జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షల కమిటీ) ఏర్పాటు చేశారు.

ఉమ్మడి జిల్లాలో..

పరీక్ష కేంద్రాలు	26
హాజరయ్యే విద్యార్థులు	14,166 మంది
డిపార్ట్‌మెంట్ అధికారులు	26 మంది
ఇన్విజిలేటర్లు	1800 మంది
సిట్టింగ్ స్క్వాడ్స్	2
ఫ్లయింగ్ స్క్వాడ్‌లు	4
చీఫ్ సూపరింటెండెంట్లు	26

ఒక్కరే అధికారి.. పర్యవేక్షణ ఎలామరి?

అరకులోయ, న్యూస్‌టుడే: గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలను పర్యవేక్షించేందుకు మూడు మండలాలకు ఒక్కరే సంక్షేమాధికారి ఉండటంతో ఇబ్బందులు తప్పటం లేదు. అరకులోయ, అనంతగిరి, డుంబ్రిగుడ మండలాల పరిధిలో 35 గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను పర్యవేక్షించేందుకు ఒక్కరే సహాయ గిరిజన సంక్షేమాధికారి (ఏటీడబ్ల్యూఓ) ఉన్నారు. అరకులోయ ఏటీడబ్ల్యూఓగా ఉన్న వెంకటరమణ.. అరకులోయ, డుంబ్రిగుడ మండలాల్లో పనిచేస్తున్నారు. అనంతగిరి ఏటీడబ్ల్యూఓ బదిలీపై వెళ్లిపోవడంతో.. సుమారు 8 నెలల నుంచి ఇన్‌ఛార్జి బాధ్యతలను ఆయనే చూస్తున్నారు. మూడు మండలాల పరిధిలోని గిరిజన సంక్షేమ వసతిగృహాలు, గురుకుల ఆశ్రమ పాఠశాలలను పర్యవేక్షించాల్సిన బాధ్యత ఆయనదే. వసతిగృహాల పరిశీలనతోపాటు.. సమావేశాలు ఇతర బాధ్యతలు ఉంటాయి. రోజుకొక వసతిగృహాన్ని సందర్శించినా.. మూడు మండలాల్లోని అన్ని వసతిగృహాలను నెలకు ఓసారి కూడా సందర్శించలేని పరిస్థితి. సుదూర ప్రాంతాల్లోని వసతిగృహాల్లో సరైన పర్యవేక్షణ లేకపోతే విద్యార్థుల యోగక్షేమాలు ఎలా తెలుస్తాయని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించాలని కోరుతున్నారు.

అరకొర వసతుల నడుమ భోజనాలు చేస్తున్న విద్యార్థులు

విశాఖకు చేరుకున్న గవర్నర్, హైకోర్టు చీఫ్ జస్టిస్

గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్‌కు స్వాగతం పలుకుతున్న నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ

విశాఖపట్నంలో జరగనున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ(ఐఎఫ్‌ఆర్)లో పాల్గొనేందుకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్‌సింగ్ ఠాకుర్ సోమవారం రాత్రి విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. విజయవాడ నుంచి విమానంలో వచ్చిన వీరికి కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, నౌకాదళ అధికారులు స్వాగతం పలికారు. -న్యూస్‌టుడే, విశాఖపట్నం.

నేడు ఉప ముఖ్యమంత్రి రాక

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈనెల 17న నగరానికి రానున్నారు. విశాఖ కేంద్రంగా నౌకాదళ ఆధ్వర్యంలో జరగనున్న ఐఎఫ్‌ఆర్ కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. 17న ఉదయం 11 గంటలకు ప్రత్యేక విమానంలో నగరానికి చేరుకుంటారు. సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలకనున్నారు. 18న రాష్ట్రపతి, సీఎం చంద్రబాబుతో కలిసి ఐఎఫ్‌ఆర్ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అదేరోజు మధ్యాహ్నం రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన తర్వాత సాయంత్రం 5 గంటలకు బయలుదేరి ప్రత్యేక విమానంలో విజయవాడకు వెళ్లనున్నారు.

ఏప్రిల్ 1లోగా 'అగ్నివీర్'కు దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, న్యూస్‌టుడే : అగ్నివీరల నియామకం-2027కు గాను ఏప్రిల్ ఒకటో తేదీలోగా అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది. కనీసం పదో తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని తెలిపింది. రాత పరీక్ష తెలుగులో రాసే వెసులుబాటు ఉందని వెల్లడించింది. 21 నుంచి 27 ఏళ్లకు వయోపరిమితి పెంచడం జరిగిందని స్పష్టం చేసింది. మరిన్ని వివరాలకు 0891-2756959 ద్వారా సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది. శ్రీకాకుళం నుంచి ఎన్టీఆర్ జిల్లా వరకు అభ్యర్థులు దరఖాస్తులను నమోదు చేసుకోవాలని కోరింది.

లక్ష్యాన్ని మించేలా.. ఉత్పత్తి పెంచేలా

సీలేరు కాంప్లెక్స్‌లోని జలవిద్యుత్ కేంద్రాల అడుగులు

సీలేరు, మోతుగూడెం, న్యూస్‌టుడే

సీలేరు నీటి ప్రాజెక్టులోని పొల్లూరు జలవిద్యుత్కేంద్రంలో రూ. 510 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న 5, 6 యూనిట్ల అనుసంధాన పనుల్లో భాగంగా 48 రోజులపాటు విద్యుదుత్పత్తి నిలిపి, తిరిగి ప్రారంభించిన పొల్లూరు జలవిద్యుత్కేంద్రం లక్ష్య సాధన దిశగా విద్యుదుత్పత్తి చేస్తుంది. సీలేరు నది పరీవాహక ప్రాంతంలో ఈ ఏడాది అత్యధిక వర్షాలు కురవడంతో జలవిద్యుదుత్పత్తి లక్ష్యాన్ని అధిగమించే దిశలో ఉత్పత్తి జరుగుతుంది. సీలేరు బేసిన్‌లోని జలాశయాల్లో నీటి నిల్వలు సంతృప్తికరంగా ఉండటంతో సీలేరు విద్యుత్ కాంప్లెక్స్‌లోని మూడు జలవిద్యుత్కేంద్రాల్లో (పొల్లూరు, ఎగువ సీలేరు, మాచ్‌ఖండ్) పూర్తి స్థాయిలో విద్యుదుత్పత్తి చేస్తున్నారు.

నిత్యం 8 నుంచి 9 మిలియన్ల ఉత్పత్తి..

2025-26 మార్చికి సీలేరు కాంప్లెక్స్ ఉత్పత్తి లక్ష్యం 2,314 మిలియన్ యూనిట్లు కాగా, ఫిబ్రవరి 15 నాటికి 2,091 మిలియన్ యూనిట్లు ఉత్పాదన జరిగిందని సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీర్ వీవీ రాజారావు తెలిపారు. నిత్యం 8 నుంచి 9 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి జరుగుతుందన్నారు. ఈ లక్ష్యం చూస్తే మార్చి నెలాఖరుకు లక్ష్యాన్ని అధిగమించడమే కాకుండా 100 మిలియన్ యూనిట్ల వరకు అదనపు ఉత్పత్తి సాధించవచ్చన్నారు.



పొల్లూరు జలవిద్యుత్ కేంద్రం

పొల్లూరు, డొంకరాయి, మాచ్‌ఖండ్ కేంద్రాల్లో..

2025-26 పొల్లూరు జలవిద్యుత్కేంద్రం ఉత్పత్తి లక్ష్యం 1084 మిలియన్ యూనిట్లు కాగా, ఫిబ్రవరి 15 నాటికి 910 మిలియన్ యూనిట్లు, డొంకరాయి లక్ష్యం 96 మిలియన్ యూనిట్లకు 85 మిలియన్ యూనిట్లు, ఎగువ సీలేరు లక్ష్యం 477 మిలియన్ యూనిట్లకు 370 మిలియన్ యూనిట్లు, మాచ్‌ఖండ్ 657 మిలియన్ యూనిట్లకు 727 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి జరిగిందన్నారు. మాచ్‌ఖండ్ జనవరి 22 నాటికే లక్ష్యాన్ని అధిగమించి ఇప్పటివరకు 70 మిలియన్ యూనిట్లు అదనపు ఉత్పత్తి చేసిందన్నారు. మార్చి నెలాఖరుకు సీలేరు కాంప్లెక్స్ లక్ష్యాన్ని అధిగమించి అదనపు విద్యుదుత్పత్తి చేయవచ్చునని అభిప్రాయం వ్యక్తం చేశారు.

జలవిద్యుత్ కేంద్రం	2025-26 లక్ష్యం మి.యూనిట్లలో	ఫిబ్రవరి 15కి ఉత్పత్తి మి.యూనిట్లలో
పొల్లూరు	1084	910
డొంకరాయి	96	85
ఎగువ సీలేరు	477	370
మాచ్‌ఖండ్	657	727
సీలేరు కాంప్లెక్స్	2314	2091

మిరియాలు కేజీ రూ. 650

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: కాఫీ అంతర పంట మిరియాలు కిలో ధర రూ. 650 పలుకుతుండడంతో గిరి రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఔషధ, సుగంధ ద్రవ్యాల తయారీలో మిరియాలను వినియోగిస్తారు. పాడేరు ఏజెన్సీ 11 మండలాల్లో సుమారు 70 వేల ఎకరాల్లో దీన్ని సాగు చేస్తున్నారు. ఇక్కడ పండే పంటను దేశీయంగా, విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఈఏడాది సీజన్ మొదలైనా జాతీయ మార్కెట్‌లో మిరియాల ధర అధికారికంగా నిర్ణయించలేదు. హుకుంపేటలో శనివారం జరిగిన సంతలో వీటి క్రయవిక్రయాలు ప్రారంభమయ్యాయి. గత సీజన్‌తో పోల్చితే ఈ సీజన్‌లో పంట దిగుబడి ఆశించిన స్థాయిలో ఉండకపోవచ్చని అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లో కేజీ రూ. 700 నుంచి రూ. 750 వరకూ పెరిగే అవకాశాలున్నాయని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

కిటకిటలాడిన మత్స్యగుండం

హుకుంపేట, న్యూస్‌టుడే: హుకుంపేట మండలం మత్స్యగుండంలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం రాత్రి జాగారం ఉన్న భక్తులు సోమవారం తెల్లవారుజాము నుంచి మత్స్యగుండంలో స్నానాలాచరించి.. ఆలయంలోని మత్స్య లింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల తాకిడితో ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడిపింది. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లుచేశారు. అఖిల భారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. జాతరకు జనం పోటెత్తారు.

మత్స్యగుండం ప్రధాన రహదారిపై భక్తజన సందోహం

కల్వర్టు.. దాటేవరకూ దృష్టిపెట్టు

ముంచంగిపుట్టు నుంచి పెదబయలు, పాడేరు వెళ్లే రహదారిలో.. చోటాముఖిపుట్టు సమీపంలో కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. కల్వర్టు కింద గోడలు బీటలువారి, రాళ్లు రాలిపోయి, స్లాబు కుంగి.. ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తున్నాయి. భారీ వాహనాలు తిరుగుతుండటంతో స్లాబు ఒకవైపు కుంగింది. ఈ ప్రదేశంలో తారు పోసి వదిలేశారు. కల్వర్టు కూలిపోతే ముంచంగిపుట్టు మండలానికి.. పాడేరు ప్రాంతానికి మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

– ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే



సమన్వయంతో.. ముందుకు సాగండి

జిల్లా ప్రజా ప్రతినిధులు, అధికారులతో సీఎం సమీక్ష

ఈనాడు డిజిటల్, పాడేరు

న్యూస్‌టుడే, పాడేరు

గిరిజన ప్రాంతాల్లో గతంలో పనిచేసిన అధికారులు మంచి పనితీరు కనబరిచారు. ఇప్పుడు అది తగ్గింది. మీరు ఎంత బాగా పనిచేస్తే.. ప్రభుత్వానికి, మీకు అంత గుర్తింపు లభిస్తుంది. స్థానిక ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించండి' అని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అల్లూరి సీతారామరాజు జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యాలయంలో అరకు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, అధికారులతో సమావేశమయ్యారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సమస్యలను, అధికారుల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఉన్న సమస్యలను అడిగారు. ప్రజలతో మమేకమై.. వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ అమిత్ బర్దార్, అరకు, పాడేరు తెదేపా ఇన్‌ఛార్జి దొన్నుదొర, గిడ్డి ఈశ్వరి పాల్గొన్నారు.

★ అరకులోయలోని 150 పడకల ఆసుపత్రిని 200 పడకలకు పెంచాలని కోరగా.. త్వరలో పెంచుతామన్నారు. అరకులో బీఎడ్, నైపుణ్యాభివృద్ధి కళాశాలలు ఏర్పాటు చేయాలని జిల్లా ప్రజా ప్రతినిధులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వంలో జీఓ నం. 3 రద్దు అయింది. దీంతో గిరిజనులు ఉద్యోగావకాశాలు కోల్పోతున్నారు. దీనిని పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టాలని కోరగా.. దీనికి సీఎం సానుకూలంగా స్పందించారు.

సీఎంతో అరకు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మంత్రులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు

ఇవీ ముఖ్యమంత్రి సూచనలు..

★ ప్రజా సమస్యల పరిష్కార వేదికల్లో అర్జీలు మళ్లీ రీ ఓపెన్ కాకుండా చూసుకోవాలి.

★ జిల్లాలో ఎక్కడ కూడా డోలీ మోతలు లేకుండా చూడాలి. అవకాశం ఉన్న ప్రతిచోట రోడ్డు నిర్మించేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలి.

★ జిల్లాలో పర్యాటక ప్రాంతాలు అధికంగా ఉన్నాయి. వాటిని త్వరితగతిన అభివృద్ధి చేసేందుకు అవసరమైన చోట ప్రతిపాదనలు సిద్ధం చేయాలి. ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించాలి. త్వరలో రాష్ట్రంలో కొత్త బస్సులు రానున్నాయి. జిల్లాకు ఎన్ని కావాలో ప్రతిపాదనలు రూపొందించండి.

★ జిల్లాలో పార్టీ బలోపేతం చేయాలి. ఇందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి. కార్యకర్తల పనితీరుని కూడా ఎప్పటికప్పుడు నివేదికలు తయారు చేస్తున్నాం. కష్టపడిన కార్యకర్తలను పదవులతో సత్కరిస్తాం. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం చేసుకుని సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలి.

ఎన్‌ఏడీ పైవంతెన ఆర్‌ఓబీ ప్రారంభం

విశాఖపట్నం, న్యూస్‌టుడే : ఎన్‌ఏడీ పైవంతెన ప్రాజెక్టులో అంతర్భాగమైన రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్‌ఓబీ) నిర్మాణ పనులు పూర్తికావడంతో సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, శాసన మండలి సభ్యులు వేపాడ చిరంజీవిరావులు చేతుల మీదుగా ఈ కార్యక్రమాలు జరిగాయి. ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ.. విశాఖకు ముఖద్వారంలాంటి ఎన్‌ఏడీ కూడలిలో 2017కు ముందు ట్రాఫిక్ సమస్యలు తక్కువగా ఉండేవన్నారు. కాలక్రమేణ వాహనాల సంఖ్య పెరగడంతో రూ.150 కోట్ల వీఎంఆర్‌డీఏ నిధులతో పైవంతెన నిర్మాణం మొదలుపెట్టామన్నారు. రైల్వే అనుమతులు ఆలస్యం కావడంతో పనులు ఆలస్యమయ్యాయన్నారు. శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ.. ఆర్వోబీ అందుబాటులోకి రావడంతో ఎయిర్‌పోర్టు, గాజువాక వైపునకు రాకపోకలు సాగించే వారికి అవరోధాలు ఉండవన్నారు. వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలనలో విశాఖపట్నం రూపురేఖలు అనూహ్యంగా మారబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్, జాయింట్ కమిషనర్ రమేష్ పాల్గొన్నారు.

అయోధ్యకు సైకిల్‌యాత్ర

జి.మాడుగుల, న్యూస్‌టుడే: ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం కాకర్లమూడి గ్రామానికి చెందిన అబలరెడ్డి చందేశ్వర అయ్యప్ప తాడేపల్లిగూడెం నుంచి అయోధ్య, వారణాసి వరకు సైకిల్ యాత్రకు నడుం బిగించారు. సోమవారం ఆయన జి.మాడుగులకు చేరుకున్నారు. ఇప్పటి వరకు సుమారు 350 కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణించానని.. మరో 15 రోజుల్లో అయోధ్య చేరుకునే లక్ష్యంతో యాత్రను కొనసాగిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వారణాసి వరకూ సైకిల్ యాత్ర చేయనున్నట్లు పేర్కొన్నారు. గతంలో స్వగ్రామం నుంచి సైకిల్‌పై తిరుమల చేరుకున్నానని చెప్పారు. భక్తి, సంకల్ప బలంతో విజయవంతంగా యాత్ర పూర్తి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

సైకిల్‌యాత్రలో చందేశ్వర అయ్యప్ప

(c) eenadu

క్రీడా మైదానంలో సుడిగాలి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలోని ఎన్టీఆర్ క్రీడామైదానంలో సోమవారం మధ్యాహ్నం 20 నిమిషాల పాటు సుడిగాలి నెలకొంది. దీన్ని ఇక్కడి వారు ఆసక్తిగా తిలకించి వీడియో తీశారు. వాతావరణంలోని సీజన్‌ల వారీగా మార్పు వచ్చే సమయంలో ఖాళీ ప్రదేశాల్లో ఇలాంటి సుడిగాలులు వస్తాయని విశాఖపట్నంలోని వాతావరణ నిపుణులు తెలిపారు. దీనివల్ల ఎలాంటి ప్రమాదం ఉండదన్నారు. ఎన్టీఆర్ క్రీడా మైదానంలో ఎక్కువ సమయమే సుడిగాలి ప్రభావం చూపిందని తెలిపారు.

సాగర తీరం... జన హోరం

మహా శివరాత్రికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సోమవారం తెల్లవారుజామున సాగరంలో స్నానాలు చేసేందుకు ఆర్‌కే బీచ్‌కు భక్తులు తరలి వచ్చారు. – ఈనాడు, విశాఖపట్నం

క్రమబద్ధీకరణకు దరఖాస్తు గడువు పొడిగింపు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆక్రమిత భూముల క్రమబద్ధీకరణకు కూటమి ప్రభుత్వం జీవో నంబరు 30 జారీ చేసింది. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకున్న కుటుంబాలకు పట్టా మంజూరు చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. జిల్లా వ్యాప్తంగా క్రమబద్ధీకరణ చేయాల్సిన గృహాలు వేలసంఖ్యలో ఉన్నాయి. గతేడాది డిసెంబరుతో ఈ పథకంలో దరఖాస్తు చేసేందుకు గడువు ముగిసింది. గడువు పొడిగించాలన్న డిమాండ్‌తో తాజాగా ఈ ఏడాది జూన్ వరకు పెంచుతూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

★ 2019 అక్టోబరు 15కు ముందు జరిగిన ఆక్రమణల క్రమబద్ధీకరణకే ఈ పథకం వర్తిస్తుంది. ఆక్రమిత ప్రభుత్వ స్థలంలో పక్కా ఇల్లు నిర్మించుకుంటే 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరిస్తారు. 150 గజాలపైన ఉంటే నిర్ణీత రుసుము చెల్లించాలి. మహిళల పేరున పట్టా మంజూరు చేస్తారు.

★ ఖాళీ స్థలంలో గడ్డితో ఏర్పాటు చేసుకున్న గుడిసెలకు ఈ పథకం వర్తించదు. ఇప్పటివరకు ప్రభుత్వ స్థలం, పక్కా ఇల్లు తీసుకుని ఉండకూడదు. ఏడాదికి గరిష్ఠంగా రూ. 1.2 లక్షల్లోపు ఆదాయం ఉండాలి. వ్యవసాయ భూమి పది ఎకరాలు/ మూడు ఎకరాలకు మించి తడి భూమి ఉంటే ఈ పథకానికి అనర్హులు.

ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఇళ్లు

★ ఆదాయపు పన్ను చెల్లించినా, నెలవారీ 300 యూనిట్లు విద్యుత్తు కంటే ఎక్కువ ఉన్నా, నాలుగు చక్రాల వాహనం ఉన్నా పథకం వర్తించదు. క్రమబద్ధీకరణకు రుజువు పత్రాలు సమర్పించాలి. లబ్ధిదారులకు పట్టా, కన్వేయన్స్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు జారీ చేస్తారు. లేఅవుట్ స్థలాలు, కాలువలు, నదీప్రవాహ గట్లు, మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్‌లో నిర్దేశిత స్థలాలు, జలవనరులకు సంబంధించిన స్థలాల క్రమబద్ధీకరణకు అవకాశం ఉండదు.

★ గ్రామ, వార్డు సచివాలయాల్లో, మీ సేవా కేంద్రాల్లో సంప్రదించి దరఖాస్తు చేయవచ్చు. దరఖాస్తులు సంబంధిత వీఆర్వోకు చేరతాయి. గ్రామ సర్వేయర్‌తో కలిసి వీఆర్వో క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమగ్ర నివేదికను ఆర్ఐ ద్వారా తహసీల్దార్‌కు పంపుతారు. అక్కడి నుంచి ఆర్డీవోకు వస్తుంది. ఆర్డీవో నేతృత్వంలో తహసీల్దార్, ఎంపీడీవోలు ఆమోదం తెలిపిన తర్వాత ఇంటి పట్టా ఇస్తారు. పట్టణాలు, నగరాల్లో మున్సిపల్ కమిషనర్లు, టీపీవోలు చూస్తారు.

❖ అనకాపల్లి జీవీఎంసీ, ఎలమంచిలి, నర్సీపట్నం మున్సిపాలిటీల పరిధిలో డిసెంబరు చివరి వరకు రెండు వేలకుపైగా దరఖాస్తులు వచ్చాయని అధికారులు చెబుతున్నారు.

81 దరఖాస్తుల స్వీకరణ

భూ క్రమబద్ధీకరణ పథకానికి అనకాపల్లి మండలంలో 81 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 12 దరఖాస్తులు అర్హత ఉన్న వాటిగా గుర్తించాం. అర్హులైన వారు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. నిబంధనలకు లోబడి ఉన్న కట్టడాలను మాత్రమే క్రమబద్ధీకరిస్తాం.
– ఆనందరావు, తహసీల్దార్

గోడప్రతుల ఆవిష్కరణలో కలెక్టర్ విజయకృష్ణన్, అధికారులు

ప్రతిభావంతులకు ప్రోత్సాహం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి, సరైన ప్రోత్సాహం అందించాలని కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జిల్లాస్థాయి క్రీడాభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహించే శాప్‌లీగ్ పోటీల్లో ఎక్కువ మంది క్రీడాకారులు పాల్గొనేలా చూడాలన్నారు. అనంతరం శాప్ లీగ్ పోటీలకు సంబంధించి గోడప్రతులను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారిణి పూజారి శైలజ, జిల్లాపరిషత్తు ముఖ్యకార్యనిర్వహణాధికారి నారాయణమూర్తి, జిల్లా పంచాయతీ అధికారి సందీప్, జిల్లా సచివాలయ అధికారిణి మంజులవాణి, జిల్లా జలయాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పూర్ణిమాదేవి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

18 తులాల బంగారు ఆభరణాల చోరీ

మునగపాక, అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: శివరాత్రి సందర్భంగా భార్యాభర్త ఇంటికి తాళం వేసి గుడికి వెళ్లారు. వీరు వచ్చేలోగానే ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు 18 తులాల బంగారు ఆభరణాలను కాజేశారు. మునగపాక మండలం గంటవానిపాలెంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఈ చోరీ జరిగింది. ఈ గ్రామానికి చెందిన కరణం ఉమావతి, ఈమె భర్త శ్రీనివాసరావుతో కలిసి శివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రి గుడికి వెళ్లారు. తిరిగి వచ్చిచూసే సరికి ఇంటి తాళం పగలగొట్టి ఉంది. బీరువాలో చూడగా బంగారు వస్తువులను అపహరించినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సోమవారం సంఘటనా స్థలాన్ని ఎలమంచిలి సీఐ ధనుంజయరావు, మునగపాక ఎస్సై ప్రసాదరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్‌టీం పోలీసులు వేలిముద్రలను సేకరించిన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధితులతో మాట్లాడుతున్న సీఐ ధనుంజయరావు

భూసార పరీక్షతో ప్రయోజనాలెన్నో..!

రైతేరాజు

అనకాపల్లి, న్యూస్‌టుడే: మట్టి నమూనాల సేకరణకు ఇదే సరైన సమయం. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా పంటల సాగు, ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించడంతో పాటు మట్టి పరీక్షలకు సంబంధించి రైతుల సందేహాలను నివృత్తి చేసేందుకు 'ఈనాడు–మీతోడు' ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించింది. అనకాపల్లి, అల్లూరి జిల్లాల నుంచి 28 ఫోన్ కాల్స్ వచ్చాయి. అనకాపల్లి భూసార పరీక్ష కేంద్రం అధికారి జి.ప్రసాద్ సందేహాలను నివృత్తి చేశారు. మట్టి పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వేయడం ద్వారా ఖర్చులు 20 నుంచి 25 శాతం తగ్గించుకోవచ్చని, దిగుబడులు 15 నుంచి 20 శాతం పెరుగుతాయని చెప్పారు.

? మట్టి పరీక్షలు గత ఏడాది చేయించాం. ఈ ఏడాదీ చేయించాలా. – బి.రామకృష్ణ, తేగాడ

✔: మూడేళ్లకోసారి చేయిస్తే సరిపోతుంది. పంట దిగుబడులు తగ్గినా, భూమిలో చౌడు చేరినా, మొక్కల ఎదుగుదల లోపించినా భూసార పరీక్షలు చేయించాలి.

? మామిడి తోట వేయాలనుకుంటున్నాం. మట్టి నమూనాలు ఎలా సేకరించాలి. – దాడి కృష్ణ (సీతానగరం), కె.కృష్ణంరాజు (మామిడిపాలెం)

✔: మట్టి నమూనాలు ప్రత్యేకంగా తీసుకురావాలి. భూమిలో మూడు అడుగుల లోతులో మట్టిని సేకరించాలి. ప్రతి అడుగుకు ఒక నమూనా తీయాలి. ఇలా పది చోట్ల సేకరించాలి. తొలి అడుగులోని మట్టి అంతటిని కలిపి అర కేజీ ఉండేలా చూసుకోవాలి. ప్రతి అడుగుకు ఒక నమూనా లెక్కన మొత్తం మూడు అడుగులకు మూడు నమూనాలు సేకరించి తీసుకురావాలి. పైఅడుగు, మధ్య అడుగు, కింద అడుగు అని వాటిపై రాసి ఇవ్వాలి. నేరుగా రైతులు తీసుకువస్తే ప్రతి అడుగులోని నమూనా పరీక్షకు రూ.100 చెల్లించాలి.

? మట్టి పరీక్షలు ఎక్కడ చేస్తారు. ఎన్ని రోజుల్లో ఫలితాలొస్తాయి. – జి.జగన్నాథరావు (ఖండివరం, చీడికాడ మండలం), ఏవీ రమణ (తిమ్మరాజుపేట)

✔: అనకాపల్లి పట్టణానికి సమీపంలో చోడవరం రహదారిలో మట్టి పరీక్షలు చేసే కేంద్రం ఉంది. ఇక్కడకు నమూనాలు తీసుకువస్తే పరీక్షించి వారం రోజుల్లో ఫలితాలు వెల్లడిస్తాం.

★ రైతు సేవా కేంద్రం ద్వారా వస్తే ఉచితం

★ 'ఈనాడు–మీతోడు' ఫోన్ ఇన్‌లో అధికారి జి.ప్రసాద్

? వరి నారు దశలో ఆకులు పసుపుగా మారి పోతున్నాయి. – పీవీ జోగినాయుడు, వాడ్రాపల్లి

✔: జింకు, ఇనుము లోపం కారణంగా ఇలా జరుగుతుంది. పంట కోత అనంతరం మట్టి పరీక్షలు చేయించండి.

? పరీక్ష చేసేందుకు ఎంత చెల్లించాలి. – ఆడారి ఆదిసూరి అప్పారావు (పాటిపల్లి), జెర్రిపోతుల రమణ (జగన్నాథపురం, అచ్యుతాపురం)

✔: రైతులైతే రూ.100, సంస్థలు అయితే రూ.500 చెల్లించాలి. రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సిబ్బంది ద్వారా వస్తే ఉచితంగా చేస్తాం.

? సాగు నీరు ఉప్పగా ఉంది. నీటి నమూనాలు తీసుకొస్తే పరీక్ష చేస్తారా. – మారిశెట్టి సూరిబాబు (హరిపాలెం), తిర్రి రమణ (బుచ్చియ్యపేట, కశింకోట)

✔: సాగునీటి పరీక్షలూ చేస్తాం. ఇందుకు రూ.100 చెల్లించాలి. సంస్థలైతే రూ.200 వసూలు చేస్తాం. బోరు ఆన్ చేసిన పది నిమిషాల తర్వాత నీరు పట్టాలి. బాగా కడిగిన సీసాలో లీటరు నీటిని అదే రోజు పరీక్షకు తీసుకురావాలి. వారం రోజుల్లో ఫలితాలు వెల్లడిస్తాం.

● ? మట్టి నమూనాలను ఎలా సేకరించాలి. – బీహెచ్ రామారావు (దిమిలి), ఎం.ఎం.నాయుడు (మునగపాక), టీవీ ప్రసాద్ (నర్సీపట్నం), ఎస్ఎస్ రాజేష్ (వెంకన్నపాలెం, చోడవరం మండలం)

✔: నేలపై ఆకులు ఉంటే తొలగించాలి. చెట్టు నీడ, గతంలో గెత్తం కుప్పలు వేసిన ప్రాంతంలో మట్టి సేకరించకూడదు. పంట ఉన్న భూమిలో తీయకూడదు. 'వి' ఆకారంలో 6 నుంచి 9 అంగుళాల లోతున గుంత తవ్వి మట్టి సేకరించాలి. ఇలా పొలంలో అన్ని వైపులా పది చోట్ల మట్టి సేకరించాలి. సేకరించిన మట్టిని శుభ్రమైన గోనెపై వేసి బాగా కలపాలి. కలిపిన మట్టిని నాలుగు సమ భాగాలుగా చేయాలి. ఎదురెదురు భాగాలను కలిపి మిగిలిన రెండు భాగాల్లోని మట్టి తీసేయాలి. ఇలా అర కేజీ మట్టి వచ్చే వరకు చేయాలి. సేకరించిన మట్టిని ప్లాస్టిక్ / వస్త్ర సంచిలో తీసుకురావాలి. రైతు పేరు, చిరునామా, భూమి సర్వే నంబరు / మడి పేరు, నమూనా తీసిన తేదీ, మెట్ట భూమా / మాగాణా, నీటి వసతి, గత ఏడాది వేసిన పంటల వివరాలు, ఈసారి వేయాలనుకుంటున్న పంట వివరం కాగితంపై రాసి అందజేయాలి.

సాగులో సందేహాలా.. ఫోన్ చేయండి

రైతుల ప్రశ్నలు, సందేహాలకు పాడేరు ఏరువాక కేంద్రం విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ప్రదీప్‌కుమార్ సమాధానాలిస్తారు. మంగళవారం ఉ. 10- సా. 4 గంటల వరకు 9550506498 నంబరుకు ఫోన్ చేయవచ్చు.

స్వల్పంగా తగ్గిన నాసి, రంగు బెల్లం ధరలు

అనకాపల్లి: అనకాపల్లి మార్కెట్‌లో గత వారం రోజులుగా నాసి, రంగు బెల్లం ధరలు స్వల్పంగా తగ్గాయి. నాసి రకాలు వంద కేజీలకు రూ.5 ధర తగ్గగా, రంగులు రూ.55 తగ్గింది. మధ్య రకాలు రూ.15 ధరలు పెరిగాయి.

రకం	గత వారం	ఈ వారం
రంగులు	3,960	3,955
మధ్య	3,820	3,835
నాసి	3,475	3,420

తెగుళ్ల నియంత్రణతో దిగుబడులు వృద్ధి

నక్కపల్లి, న్యూస్‌టుడే: రబీలో రైతులు ఎక్కువగా అపరాలు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో పప్పుల ధరలు అధికంగా ఉండటంతో వీటి సాగులో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని పాయకరావుపేట ఇన్‌ఛార్జి ఏడీఏ ఉమాప్రసాద్ సూచిస్తున్నారు.

● నీటి తడులు పెద్దగా అవసరం లేకుండానే సాగు చేయొచ్చు. ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా ఉండటం రైతులకు కలిసొచ్చే అంశమే అయినప్పటికీ అక్కడక్కడ తెగుళ్ల వ్యాప్తి అధికంగా ఉంది. నిర్లక్ష్యం చేస్తే మరింత ఉద్ధృతం కావచ్చు. ప్రస్తుతం పంట పూత దశకు చేరువలో ఉంది. తెల్లదోమ, తామర, చిత్త పురుగుల బెడద అధికంగా ఉంటుంది. సకాలంలో గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలి.

తెల్లదోమ సోకి పసుపు రంగులోకి మారిన ఆకులు

1 తామర పురుగు: ఇది సోకితే ఆకు ఎండిపోతుంది. డైమీథోయేట్ 2 ఎం.ఎల్. / పిప్రోనిల్ 1.5 ఎం.ఎల్. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

2 తెల్లదోమ: ఇది సోకితే ఆకు పసుపు రంగులోకి మారుతుంది. నివారణకు ఎసిటామిప్రిడ్ 0.2 గ్రాములు/ 1.6 మిల్లీలీటర్ల మోనోక్రోటోఫాస్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

3 చిత్త పురుగు: ఇది సోకితే ఆకులపై రంధ్రాలు పడతాయి. 2.5 ఎం.ఎల్. క్లోరిఫైరిఫాస్ / 1.6 ఎం.ఎల్. మోనోక్రోటోఫాస్ లీటరు నీటికి కలిపి పొలం అంతా తడిచేలా పిచికారీ చేయాలి.

పరాక్రమ గర్జన.. గగనతల రక్షణ

శక్తిని చాటేలా 'మిలన్' విన్యాసాలకు సన్నద్ధం

ఈనాడు-విశాఖపట్నం

ఆకాశంలో గర్జిస్తూ దూసుకెళ్లే హెలికాప్టర్లు, యుద్ధ విమానాలు సైనిక శక్తికి ప్రతీకలు. అంతే కాదు... సముద్ర భద్రత, సహాయక చర్యలు, విపత్తు నిర్వహణలోనూ సత్తా చాటుతున్నాయి. సముద్ర తీరంలో గస్తీ, సబ్‌మెరైన్‌ల గుర్తింపు, గల్లంతైన నౌకల అన్వేషణ, ప్రమాదాల్లో చిక్కుకున్న వారికి ప్రాణాధారంగా మారే రెస్క్యూ ఆపరేషన్లు.. ఇలా బహుముఖ సేవలతో నేవీ హెలికాప్టర్లు దేశ భద్రతకు వెన్నెముకలా నిలుస్తున్నాయి. అత్యాధునిక రాడార్లు, నైట్ విజన్ వ్యవస్థలు, శక్తిమంతమైన ఇంజన్లతో సన్నద్ధమైన గగన లోహ విహంగాలు 19న జరిగే 'మిలన్' విన్యాసాల్లో ప్రత్యేక ఆకర్షణ.

● ఆయుధ శ్రేణితో సిద్ధంగా...

▸▸ ఫాంటమ్స్ అని పిలిచే 'హాక్ ఏజేటీ' (అడ్వాన్స్ జెట్ ట్రైనర్) ఇది. మిగ్-29 ఫైటర్ జెట్‌ను పోలి ఉంటుంది. నావికాదళానికి రెండు రకాలుగా ఉపయోగపడుతుంది. కొత్త పైలట్ల శిక్షణకు ఉపయోగిస్తారు. గద్ద ముక్కు ఆకారంలో ఉండే ఈ హాక్ విమానాలు గ్రౌండ్ అటాక్ ఎయిర్‌క్రాఫ్ట్‌గా కూడా ఉపయోగపడతాయి. ఎయిర్ టూ ఎయిర్ క్షిపణులు, ఎయిర్ టూ గ్రౌండ్ రాకెట్లు, బాంబులు, తుపాకులతో సహా అద్భుతమైన ఆయుధాల శ్రేణి కలిగి ఉంటుంది. ఇది రెక్కలు కింద రెండు అదనపు ఇంధన ట్యాంకులను కూడా మోయగలదు. వీటిని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఉత్పత్తి చేస్తుంది.

● ఏ వాతావరణంలోనైనా..

▸▸ భారత నావికాదళం ప్రత్యేకంగా ఉపయోగించే జంట ఇంజన్ల సీ-కింగ్ హెలికాప్టర్ ఇది. వీటిని యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ (జలాంతర్గాములకు వ్యతిరేకంగా), సెర్చ్ అండ్ రెస్క్యూ (ఎస్ఏఆర్) సేవలకు, ట్రూప్ ట్రాన్స్‌పోర్టు కోసం ఉపయోగిస్తారు. మార్కోస్ అని పిలిచే మెరైన్ కమాండోస్ దాడి చేయాల్సిన పడవలపైకి దీని ద్వారా దిగుతారు.

అన్ని రకాల వాతావరణంలో పనిచేసే సామర్థ్యం దీని ప్రత్యేకత. విమాన వాహక నౌకలు, యుద్ధనౌకలపై వినియోగానికి అనుకూలంగా ప్రధాన రోటర్ (తోక) మడతపెట్టేలా రూపకల్పన చేయడం దీని మరో ప్రత్యేకత.

● హిమాలయాల్లో కీలకంగా..

▸▸ ధ్రువ్ పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన అడ్వాన్స్డ్ లైట్ హెలికాప్టర్ (ఏఎల్‌హెచ్). సముద్ర గస్తీతోపాటు నేవీలో మల్టీ రోల్ (బహుళ పాత్రలు) పోషిస్తోంది. రవాణా, గూఢచర్యం, గాయపడినవారి తరలింపునకు ఉపయోగిస్తారు. సియాచిన్, హిమాలయ ప్రాంతాల్లో కీలకంగా పని చేశాయి. ధ్రువ్ హెలికాప్టర్‌కు 20మి.మీ. టరెట్ గన్, రాకెట్లు, గాల్లోకి, భూమిపైకి వదిలే క్షిపణులుంటాయి. బలమైన ల్యాండింగ్ గేర్ ఉంటుంది. ఒక్కసారి ఇంధనం నింపితే 4 గంటలపాటు గాలిలో ఉంటుంది.

● ఎగిరే విధ్వంస నౌక

▸▸ నేవీలో బహుళ మిషన్ సముద్ర గస్తీ బోయింగ్ విమానం ఇది. అధునాతన సెన్సార్లతో యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ (ఏఎస్‌డబ్ల్యూ), యాంటీ సర్ఫేస్ వార్‌ఫేర్ (ఏఎస్‌యూడబ్ల్యూ), ఇంటెలిజెన్స్, సర్వైలెన్స్, నిఘా (ఐఎస్ఆర్) కోసం రూపొందించారు. 41 వేల అడుగుల ఎత్తులో పది గంటలకుపైగా పనిచేస్తుంది. దీన్ని 'ఎగిరే విధ్వంసక నౌక' 'ఆకాశంలో కన్ను'గా కూడా పిలుస్తారు. హార్పూన్ క్షిపణులు మోహరించగల సామర్థ్యం ఉంది. 'మిలన్'లో విన్యాసాల్లో ఇది ప్రధాన ఆకర్షణ.

● బహుముఖ సేవలతో...

▸▸ 'చేతక్'.. చాలా తేలికైన హెలికాప్టర్. గంటకు 210 కి.మీ.వేగంతో ప్రయాణించగలదు. 1960 నుంచి భారత సాయుధ దళాల్లో సేవలందిస్తున్న హెలికాప్టర్ ఇది. భూమిపై, నీటి మీద సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్స్‌కు ఉపయోగిస్తారు. వరద సహాయక చర్యలకు, గాయపడిన వారి తరలింపు (ఎయిర్ అంబులెన్స్), ఆయుధాల రవాణా, ఏరియల్ సర్వే, తీర ప్రాంత నిఘాకు ఉపయోగపడుతుంది. ఏడుగురు ఇందులో ప్రయాణించవచ్చు. హుద్‌హుద్ సమయంలో ఎన్నో ప్రాణాలను చేతక్‌లు కాపాడాయి. అధిక ఉష్ణోగ్రత ప్రాంతాల్లో అద్భుత పనితీరు ప్రదర్శిస్తుంది.

ఖనిజ సంపదను దోచుకునేందుకు కుట్ర

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ సాయంతో మన్యంలో సహజవనరులను దోచుకునేందుకు కార్పొరేట్ కంపెనీలు సిద్ధపడుతున్నాయని గిరిజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు బోనంగి చిన్నయ్యపడాల్ ఆరోపించారు. గొందిపాకలు పంచాయతీ వంట్లమామిడి గ్రామంలో హైడ్రోపవర్ ప్రాజెక్టు వ్యతిరేక గ్రామాల గిరిజనులతో సోమవారం సమావేశమయ్యారు. వంటలమామిడి గ్రామంలో సుమారు రూ.60 లక్షలతో బహుళ ప్రయోజక భవనాన్ని నిర్మించి ఈ ప్రాంత గిరిజనులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఎర్నాపల్లి నుంచి వంటలమామిడి వరకు రెండు కిలోమీటర్ల రోడ్డు వేయడానికి ముగ్గురు గిరిజనుల కాఫీ తోటలను నరికారన్నారు. గుత్తేదారును నష్టపరిహారం అడిగితే తప్పించుకుని తిరుగుతున్నాడని చెప్పారు. సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు పాంగి ధనుంజై, పెసా కమిటీ ఉపాధ్యక్షుడు రమేష్, గూడెపు రాజు, గోపి, జోగిరాజు తదితరులు పాల్గొన్నారు.

వంట్లమామిడి గ్రామస్థులతో గిరిజన సంఘ నాయకులు

185 కేజీల గంజాయి స్వాధీనం

కొయ్యూరు, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలో రెండు వేర్వేరు చోట్ల 185 కిలోల గంజాయిని పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, కొయ్యూరు, మంప ఎస్సైలు కిశోర్‌వర్మ, శ్రీనివాస్‌లతో కలిసి సోమవారం విలేకరులకు వివరాలు వెల్లడించారు. కొయ్యూరు పోలీసులకు వచ్చిన ముందస్తు సమాచారంతో చీడిపాలెం కూడలిలో ఎస్సై కిశోర్‌వర్మ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో బూదరాళ్ల వైపు నుంచి వ్యాన్‌లో వస్తున్న స్మగ్లర్లు పోలీసులను చూసి వెనక్కి పోయేందుకు ప్రయత్నించారు. వెంటనే పోలీసులు వాహనాన్ని వెంబడించి పట్టుకున్నారు. ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వంతల ప్రసాద్, శంకర్‌లను అదుపులోకి తీసుకొన్నారు. వాహనాన్ని పరిశీలించగా.. బాడీ కింద ప్రత్యేకంగా తయారుచేసిన అరలో దాచిన 83 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 182.9 కేజీల గంజాయి లభ్యమైందని సీఐ పేర్కొన్నారు.

నిందితులతో కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కిశోర్‌వర్మ

▮మంప ఎస్సై శ్రీనివాస్‌కు వచ్చిన సమాచారం మేరకు బూదరాళ్ల శివారులో వాహన తనిఖీలు నిర్వహించారు. స్కూటీపై వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి వెనక్కి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్దనున్న సంచిలో 2.2 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తికి చెందిన జగరపు సాయి కుమార్, పులిగ విజయ్‌రాజ్‌లను అదుపులోకి తీసుకున్నారు. రెండు ఘటనల్లో స్వాధీనం చేసుకున్న సరకు విలువ రూ.కోటి ఉంటుందని సీఐ చెప్పారు.

పరారీ నిందితుడి అరెస్టు

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఎలమంచిలి గ్రామీణ పోలీసుస్టేషన్‌లో 2023 డిసెంబర్ 26న గంజాయి అపహరణకు గురైంది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న చేపల కార్తిక్ ఒడిశాకు చెందినవాడు. అప్పట్లో ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని మంత్రిపాలెంలో నివాసం ఉంటూ గంజాయి రవాణా చేసేవాడు. ఈ కేసులో పట్టుబడి బెయిల్‌పై బయటకు వచ్చాడు. అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. సీఐ ధనుంజరావు, ఎస్సై ఉపేంద్ర గాలింపు చేపట్టారు. పక్కా సమాచారంతో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ రెడ్డి, హోంగార్డ్ రాజేష్ ఒడిశా వెళ్లి నిందితుడిని అరెస్ట్ చేసి విశాఖ కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై ఉపేంద్ర తెలిపారు.

అగ్ని ప్రమాదంలో మహిళ సజీవ దహనం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అందరూ ఉన్నా అనాథగా ఉంటూ ఆదివారం అర్ధరాత్రి సమయంలో జరిగిన అగ్ని ప్రమాదంలో మహిళ లింగాల తలుపులమ్మ (45) సజీవ దహనమైంది. ఈ సంఘటన అనకాపల్లిలో విషాదాన్ని నింపింది. పట్టణంలోని గూడ్స్‌షెడ్డు వద్ద గోడను ఆనుకుని ఒక రేకుల షెడ్డుకు చుట్టూ చీరలతో నివాసం ఏర్పరుచుకుని ఇక్కడే ఉంటోంది. ఈమెకు నలుగురు కుమార్తెలు. చాలాకాలంగా ఈమె కుటుంబ సభ్యులకు దూరంగా ఈ షెడ్డులో ఒంటరిగా జీవిస్తోంది. ఆదివారం అర్ధరాత్రి దోమల నివారణకు అగరబత్తిని వెలిగించి చిత్తుకాగితాలతో మంటవేసి పొగపెట్టుకుంది. ఇది కాస్త రేకుల షెడ్డులోని చీరలకు అంటుకుని మంటలు రాజుకుని ఆమె బయటకు రాలేకపోయింది. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వీరు వచ్చి మంటలను అదుపుచేసే లోపే తలుపులమ్మ పూర్తిగా కాలి మృతి చెందింది. ఈమె కుమార్తె లక్ష్మి ఫిర్యాదు మేరకు పట్టణ ఏఎస్సై సుందమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తలుపులమ్మ (పాతచిత్రం)

ఆన్‌లైన్‌లో ఆర్జిత సేవల టిక్కెట్లు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: పాతనగరం బురుజుపేటలో కొలువైన కనకమహాలక్ష్మి అమ్మవారి ఆర్జిత సేవలు, దర్శనాలు, ప్రసాదాల టిక్కెట్లు ముందస్తుగా ఆన్‌లైన్‌లో పొందవచ్చునని ఆలయ ఈఓ కె.శోభారాణి ఒక ప్రకటనలో తెలిపారు. మొబైల్ యాప్ ఏపీ టెంపుల్స్, మనమిత్ర ప్రభుత్వ వాట్సాప్ 95523 00009 ద్వారా బుక్ చేసుకోవచ్చునని ఆమె తెలిపారు. బుకింగ్ ప్రింట్ కాపీతో వస్తే క్యూలైన్‌లో వేచి ఉండాల్సిన అవసరం లేకుండా దర్శనం చేసుకోవడంతోపాటు అమ్మవారి సేవల్లోనూ పాల్గొనవచ్చు. ప్రసాదం ప్రత్యేక క్యూలైన్ ద్వారా పొందవచ్చని పేర్కొన్నారు.

8న పింక్ సఖీ చీర నడక

విశాఖపట్నం, న్యూస్‌టుడే: క్యాన్సర్‌పై అవగాహన కల్పించడానికి రోహిత్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో మార్చి 8న బీచ్ రోడ్డులో 'పింక్ సఖీ చీర' పేరిట నడక కార్యక్రమం చేపడుతున్నట్లు సంస్థ నిర్వాహకులు గుర్మీత్ కోహ్లీ తెలిపారు. సోమవారం బీచ్‌రోడ్డులోని ఓ హోటల్‌లో కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. విశాఖపోర్టు ట్రస్టు వైస్ ఛైర్మన్ రోషిణి అపరంజి కొరాటి, ఆళ్వార్‌దాస్ విద్యాసంస్థల డైరెక్టర్ రవీంద్ర పాల్గొన్నారు. ప్రముఖ నటి, సామాజిక కార్యకర్త గౌతమి వాక్‌లో పాల్గొంటారన్నారు.

ప్రమాద స్థలంలో మృతదేహం

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కె.కోటపాడు, న్యూస్‌టుడే: కె.కోటపాడు మండలం సూర్రెడ్డిపాలెం వద్ద సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయనగరం జిల్లా వేపాడ మండలం నీలకంఠరాజపురానికి చెందిన బండారు దేముడునాయుడు (30)మృతి చెందాడు. రోజూలానే సొంతూరి నుంచి తాను పనిచేస్తున్న స్వీట్ దుకాణానికి సబ్బవరం బయలు దేరిన ఆయన సూర్రెడ్డిపాలెం వద్ద ద్విచక్రవాహనం అదుపు తప్పి రోడ్డుమీద పడిపోయాడు. తలకు తీవ్రగాయమడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. తల్లి భవాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎ.కోడూరు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

శునకాల సంతతికి అడ్డుకట్ట

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో కుక్కల నివారణకు జీవీఎంసీ సిబ్బంది చర్యలు చేపట్టారు. ఏబీసీ (ఏనిమల్ బర్త్ సెంటర్)లో కు.ని. శస్త్రచికిత్సలు చేపడుతున్నారు. అనకాపల్లి సుంకర మెట్ట వద్ద ఈ సెంటర్‌ను జీవీఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పశు వైద్యురాలు, సిబ్బందిని నియమించినా వీరికి జీతాలు చెల్లించకపోవడంతో ఈ సమస్య పెరిగిపోయింది. వీటిని అరికట్టే చర్యల్లో భాగంగా జీవీఎంసీ ఏబీసీ సెంటర్లను స్నేహ ఫౌండేషన్‌కు అప్పగించారు. ఒక్కో కుక్కను పట్టుకుని కు.ని శస్త్రచికిత్స చేసిన అనంతరం వీటిని విడిచి పెట్టేలా చర్యలు తీసుకుంటున్నారు. దీనికోసం రూ.1500 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుంది. వీధుల్లోని కుక్కలను పట్టుకుని సెంటర్‌లో సురక్షితంగా ఉంచడంతోపాటు ఆహారం అందిస్తున్నారు. కు.ని. శస్త్ర చికిత్సల అనంతరం కుక్కల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి బాగున్నాకే వీటిని విడిచిపెడుతున్నారు. ఇలా వీటి సంతతిని తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నారు. జనవరి నుంచి ఇప్పటివరకు అనకాపల్లిలో 312 శస్త్రచికిత్సలు చేశారు.

కుక్కకు కు.ని శస్త్రచికిత్స చేస్తున్న వైద్యురాలు

ప్రత్యేక పర్యవేక్షణ

అనకాపల్లిలో కుక్కల సంతతి తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నాం. వీధుల్లో వీటి సంచారం పెరిగింది. వీటికి కు.ని. శస్త్రచికిత్సలు చేసి టాగ్‌లను వేస్తున్నాం. దీనికోసం పశువైద్యురాలు, ఇద్దరు సహాయకులతో పాటు కుక్కలను పట్టుకోడానికి ఐదుగురు సిబ్బందిని నియమించారు. గ్రామాల్లోని కుక్కలను అనకాపల్లిలో వదిలేస్తున్నారు. ఇలా చేస్తే చర్యలు తీసుకుంటాం. – చక్రవర్తి, జీవీఎంసీ జోనల్ కమిషనర్, అనకాపల్లి

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	115	110
లైవ్	142	130
డ్రెస్‌డ్	206	230
స్కిన్‌లెస్	234	240

(c) eenadu

త్వరితగతిన ఆసుపత్రి నిర్మాణం

ఆసుపత్రి నిర్మాణాన్ని పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్ డాక్టర్ నీలవేణి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లిలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ నీలవేణి అన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనులను సోమవారం ఆమె పరిశీలించారు. గుత్తేదారుకు బిల్లులు చెల్లించక ఆసుపత్రి పనులు మధ్యలో నిలిపివేశారు. ఈ విషయంపై అధికారులు, గుత్తేదారుతో ఫోన్‌లో మాట్లాడారు. ఇప్పుడున్న ఆసుపత్రిలో గదులు చాలక రోగులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారని.. కొత్త ఆసుపత్రి పనులు పూర్తిచేయాలన్నారు. ల్యాబ్ టెక్నీషియన్ అనిల్, సైట్ ఇంజినీర్ బాలు పాల్గొన్నారు.

శివోహం.. భజేహం

సీలేరులో శివపార్వతులు

అంతర్ల శివాలయంలో భక్తుల పూజలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలను రెండో రోజు సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బౌడ, అంతర్ల శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, విశేష అభిషేకాలు నిర్వహించారు. ప్రసాదాలు పంచిపెట్టారు. ఆలయ కమిటీ సభ్యులు చల్లా నరేష్, నాగేశ్వరరావు, ఈశ్వరరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు శివాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. శివరాత్రి సందర్భంగా జాగారణ చేసిన భక్తులు వేకువజామునే సీలేరు నదిలో స్నానాలు ఆచరించి.. స్వామివారిని దర్శించుకున్నారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు.

స్వచ్ఛత దిశగా అడుగులు

వినియోగంలోకి సంపద కేంద్రాలు

చింతపల్లి, న్యూస్‌టుడే

పల్లెలు పరిశుభ్రంగా ఉంటేనే అందరికీ ఆరోగ్యం సిద్ధిస్తుంది. తద్వారా గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుంది. చింతపల్లిలో స్వచ్ఛత దిశగా అడుగులు పడుతున్నాయి. నమూనా ప్రాజెక్టుగా గతంలో నిర్మించిన ఘన సంపద ఉత్పాదన కేంద్రం ఇప్పుడు జిల్లాలోనే ప్రత్యేక శిక్షణా కేంద్రంగా మారింది. మిగిలిన పంచాయతీల్లో ఉపాధి నిధులతో నిర్మించిన సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకొస్తున్నారు. ఇటీవల విశాఖలో పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో చింతపల్లి మండలంలోని మారుమూల అంజలీశనివారం, తమ్మంగుల పంచాయతీ కార్యదర్శులు శివకుమార్, కిరణ్‌లకు పారిశుద్ధ్య నిర్వహణ పనులు మెరుగ్గా చేపడుతున్నందుకు ప్రశంసలు దక్కాయి. పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయన్న కారణంగా చింతపల్లిలో చేపలు, మాంసం దుకాణాలను ప్రధాన రహదారుల పైనుంచి తొలగించి వాటికి ప్రత్యేక స్థలాలు కేటాయించారు.

★ మన్యంలో మేజరు పంచాయతీలు చాలాతక్కువ. చింతపల్లి మండలంలో 17 పంచాయతీలున్నాయి. వీటిలో చింతపల్లి ఒక్కటే మేజరు పంచాయతీ. సుమారు 14 వేల పైచిలుకు జనాభా ఇక్కడ నివసిస్తున్నారు. ప్రతి నిత్యం ఇక్కడకు వచ్చి వెళ్లే జనాభా సుమారు మూడు వేల నుంచి ఐదు వేలమంది వరకూ ఉంటారు. దీంతో చింతపల్లిలో చెత్త సమస్య అధికంగా ఉంటోంది. పారిశుద్ధ్య నిర్వహణ బాధ్యత పంచాయతీకి పెద్ద సవాలుగా మారింది. పెరుగుతున్న జనాభాకు తగినంత పారిశుద్ధ్య సిబ్బంది లేకపోవడంతో కొంత ఇబ్బంది ఎదురవుతోంది.

జిల్లాస్థాయి శిక్షణకు ఎంపికైన చింతపల్లిలోని సంపద కేంద్రం

చెత్తతో ఆదాయం

చెత్తను ఆదాయ వనరుగా మార్చి పల్లెల్ని పరిశుభ్రం చేయాలనే లక్ష్యంతో గతంలో తొలి విడతగా మండలానికి ఒకటి చొప్పున డంపింగ్ యార్డు(ఘన వర్థాల యూనిట్) ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మండల, పంచాయతీ కేంద్రాల్లో వీటి నిర్మాణాలను చేపట్టే ఆలోచన చేశారు. స్వచ్ఛభారత్‌తోపాటు ఉపాధి హామీ పథకం నిధులను వీటి నిర్మాణానికి వినియోగించారు. ఇవి ఎలా పనిచేయాలనేదానిపై ముందస్తు ప్రణాళికతోపాటు సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.

★ గ్రామాల్లో వ్యర్థాలన్నింటినీ పోగుచేసి వాటిని ఘన, ద్రవ వ్యర్థాలుగా విభజిస్తారు. వర్మికంపోస్టు యూనిట్లలో ఈ చెత్తను వేయడం ద్వారా 40 రోజుల్లో ఇది ఎరువుగా మారుతుంది. బస్తాకు 50 కిలోల చొప్పున ఎరువులు తీస్తే రైతులకు కిలో రూ.10కి విక్రయించేలా ప్రణాళికలు రచించారు. రైతులు రసాయనిక ఎరువులను కాకుండా వర్మీకంపోస్టు ఎరువులను వాడటం ద్వారా పంట దిగుబడులు పెరుగుతాయి. పర్యావరణానికి మేలు జరుగుతుంది. ఘన వ్యర్థాల నిర్వహణ యూనిట్లు పంచాయతీలకు ఆదాయాన్ని సమకూర్చడమే కాకుండా స్థానికులకు జీవనోపాధిని కల్పిస్తాయి. వ్యర్థాలను వేరుచేయడం, సేంద్రియ ఎరువుల తయారీ వరకూ ఒక్కో డంపింగ్ యార్డు రూపంలో సుమారు పది మంది వరకూ ఉపాధి కల్పించే అవకాశం ఉంది.

ట్యాంకు శిథిలం

సీలేరు, న్యూస్‌టుడే: ఆర్వీనగర్‌లో తాగునీటి ట్యాంకు శిథిలావస్థకు చేరుకోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోడలకు పగుళ్లు ఏర్పడటంతో ట్యాంకు బలహీనపడింది. సంబంధిత ఇంజినీరింగ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ.. ఇప్పటివరకూ చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్త ట్యాంకు నిర్మించాలని కోరారు.

వీఆర్వోపై విచారణ

అనంతగిరి, న్యూస్‌టుడే: పెదకోట వీఆర్వో రామకృష్ణపై ఎంపీటీసీ సభ్యురాలు శ్రావణి పీజీఆర్ఎస్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు తహసీల్దార్ వీరభద్రాచారి పెదకోటలో సోమవారం విచారణ జరిపారు. వీఆర్వో ప్రతి పనికీ డబ్బులు కావాలని ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఎంపీటీసీ సభ్యురాలు తెలిపారు. గ్రామపెద్దలు, ప్రజల వద్ద నుంచి తహసీల్దార్ వివరాలు సేకరించారు. నివేదికను ఆర్డీఓకు పంపించనున్నట్లు చెప్పారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

చోడవరం, న్యూస్‌టుడే: రాయపురాజుపేట గ్రామానికి చెందిన కె.వి.వి.ఎస్.పి.ప్రసాదు జాతీయస్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 14, 15 తేదీల్లో రాజమహేంద్రవరంలో 13వ ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌పోటీలు జరిగాయి. ఇందులో పాల్గొన్న ప్రసాదు 74 కిలోల బరువును ఎత్తి ద్వితీయస్థానంలో నిలిచాడు.

ఏ క్షణాన ఏం జరుగునో!

పెదబయలు గురుకుల కళాశాలలోని పలు భవనాలు పెచ్చులూడి ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. ఈ భవనాలు సుమారు 30 ఏళ్ల క్రితం నిర్మించడంతో మరమ్మతులకు గురయ్యాయి. తరగతి గదులతోపాటు ప్రయోగశాలలు పలుచోట్ల పెచ్చులూడుతుండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. వైకాపా అయిదేళ్ల పాలనలో వీటికి కనీస మరమ్మతులు చేసినా పాపాన పోలేదు. అధికారులు స్పందించి కొత్త భవనాలు మంజూరు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు. – పెదబయలు, న్యూస్‌టుడే

పెచ్చులూడిన స్లాబు

సచివాలయం పూర్తయ్యేదెన్నడో!



గత ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను అట్టహాసంగా ప్రారంభించింది. భవన నిర్మాణాలను పూర్తి చేయడంలో విఫలమైంది. సచివాలయాలను అద్దె భవనాల్లోనే కొనసాగించాల్సి వస్తోంది. సొవ్వా పంచాయతీలో ఆరేళ్లు కావొస్తున్నా సచివాలయ భవన నిర్మాణం అసంపూర్తిగా ఉండిపోయింది. కూటమి ప్రభుత్వం స్పందించి పనులు పూర్తి చేయాలని గిరిజనులు కోరుతున్నారు. – డుంబ్రిగుడ, న్యూస్‌టుడే

వాకపల్లి రహదారి.. శిథిలావస్థకు చేరి!

జి.మాడుగుల మండలం నుర్మతి పంచాయతీ వాకపల్లి రహదారి ధ్వంసమైంది. ఈ రహదారి నిర్మించి ఐదేళ్లకు పైగానే అవుతోంది. ఈ మార్గం గోతులమయం కావడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. ప్రమాదకర మలుపుల వద్ద పరిస్థితి దారుణంగా తయారైంది. ఇక్కడ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు తెలిపారు. రహదారికి మరమ్మతులు చేయాలని కోరారు. – జి.మాడుగుల, న్యూస్‌టుడే

ధ్వంసమైన వాకపల్లి రహదారి

పడకేసిన నీటి పథకాలు

మన్యంలో సౌరవిద్యుత్తు ఆధారంగా పనిచేసే నీటి పథకాలు మూలకు చేరాయి. గ్రామాల్లో అలంకారప్రాయంగా ఇవి దర్శనమిస్తున్నాయి. రూ.లక్షల వ్యయంతో నిర్మించిన పథకాలు మూలకు చేరడంతో ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. ముంచంగిపుట్టు మండలంలోని కిల్లో, బీరు, గన్నెల, చీపురుబంద, రంగిలిసింగి, చిపాన్‌పుట్టు, కొత్తూరు గ్రామాల్లో పథకాలు పనిచేయడం లేదు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజేష్‌ను వివరణ కోరగా.. పాక్షిక మరమ్మతులకు గురైనవాటిని పంచాయతీ అధికారులు చేయాల్సి ఉందని, అయినప్పటికీ పరిశీలించి మరమ్మతులు చేస్తామని చెప్పారు. – ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే

నిరుపయోగంగా నీటి పథకం

బడి.. బాగుపడదా?

నేలపై కూర్చొని చదువుకుంటున్న విద్యార్థులు

మన్యంలోని మారుమూల గ్రామాల్లో పాఠశాలలకు భవనాలు లేక విద్యార్థులకు ఇక్కట్లు తప్పడం లేదు. వైకాపా ప్రభుత్వం అయిదేళ్ల పాలనలో బడులకు వసతులు కల్పించడంలో విఫలమైంది. పెదబయలు మండలం అడుగులపుట్టు పంచాయతీ లకేయిపుట్టు పాఠశాలలో సుమారు 31 మంది విద్యార్థులు చదువుతున్నారు. గత ప్రభుత్వంలో పాఠశాల భవన పనులు ప్రారంభించి.. అసంపూర్తిగా వదిలేశారు. భవనం ఫ్లోరింగ్ చేయకపోవడంతో విద్యార్థులు నేలపై కూర్చొని చదువుకోవాల్సి వస్తోంది. నాడు- నేడు పథకం నిధులు సకాలంలో విడుదల చేయకపోవడంతో పనులు పూర్తి కాలేదని గ్రామస్థులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పనులు పూర్తిచేయాలని విన్నవిస్తున్నారు. – పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే

అ వీ ఇ వీ

విద్యార్థుల సమస్యలపై పోరాటాలు

పెదబయలు, న్యూస్‌టుడే: గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడిగా పనిచేసిన బూడిద సుమన్ వర్ధంతిని బొంగరం పంచాయతీ వంచుర్లు గ్రామంలో సోమవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించారు. విద్యార్థుల సమస్యలపై సుమన్ అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. ఎంపీటీసీ సభ్యుడు మత్స్యకొండంనాయుడు, గిరిజన విద్యార్థి సంఘ నాయకులు మాధవరావు, రాంబాబు, చంటిబాబు, నాగార్జున గ్రామస్థులు పాల్గొన్నారు.

బైక్ బోల్తాపడి ఇద్దరికి గాయాలు

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు మండలం దబ్బాపుట్టు నుంచి సోమవారం మధ్యాహ్నం మత్స్యగుండం జాతరకు వెళ్తూ వంతాలగుమ్మి సమీపంలోని మలుపులో ద్విచక్రవాహనం అదుపు తప్పి బోల్తాపడిన ఘటనలో ఇద్దరు తీవ్రగాయాలయ్యాయి. దబ్బాపుట్టు గ్రామానికి చెందిన ఎ.రామారావు, బి.రామారావులకు గాయాలవ్వగా.. ఎస్సై పాపినాయుడు వారిద్దరినీ అంబులెన్సులో పాడేరు జిల్లా ఆసుపత్రికి తరలించారు.

పాఠశాల పాకకు నిప్పు

అనంతగిరి, న్యూస్‌టుడే: కొండిబ పంచాయతీ గాడెల్లోవ గ్రామంలోని పాఠశాల పాకకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టినట్లు స్థానికులు చెబుతున్నారు. ఇక్కడ సుమారు 25 మంది విద్యార్థులు ఉండగా.. పాఠశాల భవనం లేకపోవడంతో తాత్కాలికంగా పాక నిర్మించి అందులోనే పాఠాలు బోధిస్తున్నారు. ఈ తరుణంలో పాఠశాల భవనం మంజూరు కాగా.. స్థలం విషయంలో గ్రామస్థులు రెండు వర్గాలుగా విడిపోయారు. అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవతో వివాదం సద్దుమణిగి తాత్కాలిక షెడ్డు ఏర్పాటు చేశారు. ఇది కనిపించిన రాత్రి బూడిదైనట్టు స్థానికులు చెబుతున్నారు. దీనిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు.

బూడిదైన పాక

పవిత్ర మాసం.. ధర్మ నిరతికి నిదర్శనం!

రేపటినుంచి రంజాన్ ఉపవాస దీక్షలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే

ముస్లింలకు అత్యంత పవిత్రమైనది రంజాన్ మాసం. ఈనెల 18 నుంచి ఈ నెల ప్రారంభం కానుంది. బుధవారం రాత్రి నెలవంక కనిపించాక.. ప్రత్యేక నమాజ్‌లు చేసి ఉపవాస దీక్షలు ప్రారంభించనున్నట్లు ముస్లిం పెద్దలు తెలిపారు. దైవ గ్రంథం ఖురాన్ అవతరించిన నెలకు ఇస్లాం మతంలో ప్రత్యేక స్థానం ఉంది. ఈ నెలంతా తెల్లవారుజాము నుంచే ఉపవాస దీక్షలు, దైవారాధనలో గడుపుతారు. కఠోర ఉపవాస దీక్షలు, ప్రత్యేక నమాజ్‌లను భక్తిభావంతో ఆచరిస్తారు. అల్లూరి జిల్లాలోని పాడేరు, అరకులోయ, చింతపల్లి తదితర ప్రధాన పట్టణాల్లో మసీదులను ముస్తాబు చేసి నమాజ్‌లకు ఏర్పాట్లు చేస్తున్నారు.

నెలంతా పండగ వాతావరణం

ఖురాన్ సూచించిన విధంగా.. నెలరోజుల పాటు ఉపవాస సమయంలో నీరైనా తాగకుండా దీక్షను కొనసాగిస్తారు. మొదటి పది రోజులు దేవుడి కృప కోసం, తర్వాత పది రోజులు పాపాల క్షమాపణకు, చివరి పది రోజులు విముక్తి కోసం ప్రార్థనలు, దీక్షలు చేస్తారు. దైవచింతన, ఉపవాస దీక్షలు, రాత్రిళ్లు ప్రత్యేక నమాజ్‌లతో ఈ నెలంతా పండగ వాతావరణం ఉంటుంది. వేకువజామున సహార్, సాయంత్రం ఇఫ్తార్ విందులతో ముస్లిం నివాస ప్రాంతాలన్నీ భక్తిభావంతో కళకళలాడుతుంటాయి. సాధారణంగా ప్రతిరోజూ ఐదుసార్లు నమాజ్‌ను ఆచరించేవారు ఈ నెలలో అదనంగా రాత్రివేళ తరావీ నమాజు ప్రత్యేకంగా చేస్తారు.

చింతపల్లి మసీదులో ప్రార్థనలు

దానధర్మాలకు అధిక ప్రాధాన్యం

రంజాన్ మాసంలో ఒక రూపాయి దానం చేస్తే 70 రెట్ల పుణ్యఫలం లభిస్తుందన్న ప్రవక్త మహమ్మద్ బోధనలను అనుసరించి ముస్లింలు దానధర్మాలు చేస్తారు. తమ స్థిర, చరాస్తులు, సంపాదనలో 2.5 శాతం మొత్తాన్ని జకాత్ (దానం) పేరిట పేదలకు పంచిపెడతారు. ఆర్థిక స్థోమత ఉన్న ప్రతిఒక్కరూ రెండున్నర కిలోల గోధుమల ధరను ఫిత్రాగా అందిస్తారు.

మరిన్ని విశేషాలు..

★ దీక్ష విరమణ తర్వాత తక్షణశక్తి పుంజుకోవడానికి పండ్లు, ఇఫ్తార్ విందులో జాము, యాపిల్, ద్రాక్ష తదితర పండ్లతో తయారు చేసే జ్యూస్‌ను తీసుకుంటారు. ★ పొట్టేలు మాంసం, గోధుమలు, పప్పుదినుసులు తదితరాలతో తయారు చేసే బలవర్థక, రుచికరమైన హలీంను ముస్లింలతో పాటు హిందువులు ఈనెలలో ఇష్టంగా స్వీకరిస్తారు. ★ ఈ నెలలో ముస్లింలు సెంట్లు, అత్తర్లు ఎక్కువగా వాడతారు. కొత్త దుస్తులు కొనుగోలు చేస్తారు. శుక్రవారం ప్రార్థనల్లో కుర్తా, పైజామా, రుమాలు ధరించడం సంప్రదాయం.

గిరిజన మ్యూజియం ఆవరణలో సరిచేసిన ఐ లవ్ అరకు బోర్డు

పగిలిన ‘హృదయాన్ని’ సరిచేశారు

అరకులోయ, న్యూస్‌టుడే: ఆంధ్రా ఊటీ అరకులోయలోని గిరిజన మ్యూజియం ఆవరణలో పర్యాటకుల ఫొటోలు దిగేందుకు వీలుగా ఏర్పాటు చేసిన ఐ లవ్ అరకు బోర్డును అధికారులు సరిచేశారు. ఐలవ్ అరకు బోర్డు హృదయాకారం దెబ్బతింది. దీనిపై ‘ఈనాడు’లో పగిలిన అరకు హృదయం శీర్షికతో చిత్రవార్త ప్రచురితమైంది. దీనికి ఐటీడీఏ అధికారులు స్పందించారు. పగిలిపోయిన హృదయాకారాన్ని మార్చేశారు.

మారుమూల ప్రాంతాల అభివృద్ధే లక్ష్యం

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: మారుమూల ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని తెదేపా మండల అధ్యక్షుడు కొండయ్య అన్నారు. ఇంజరి పంచాయతీ కేంద్రం నుంచి తగపడ మీదుగా జామిగుడ వరకు రూ.6.50 కోట్లతో రోడ్డు పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ.. రోడ్ల నిర్మాణాలతో మన్యం అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. డోలీమోతలు నివారించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. తెలుగు యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బొండా వినోద్, మాజీ సర్పంచి వంతల కామేశ్వరరావు గ్రామస్థులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో తెదేపా మండలాధ్యక్షులు కొండయ్య, నేతలు

కటిక చీకట్లో.. మార్గమధ్యలో..

సీలేరు, న్యూస్‌టుడే: పురిటినొప్పులతో బాధపడుతున్న గర్భిణి అంబులెన్సులో ప్రసవమైంది. దుప్పిలవాడ పంచాయతీ వలసగెడ్డకు చెందిన గర్భిణి కొర్రా శాంతికి ఆదివారం అర్ధరాత్రి పురిటినొప్పులు రావడంతో ఆశా కార్యకర్త ద్వారా సమాచారం అందుకున్న ఏపీ జెన్‌కో ఏఈఈ సురేష్ సీఎస్ఆర్ అంబులెన్స్‌ను వలసగెడ్డకు పంపించారు. గర్భిణిని సీలేరు పీహెచ్‌సీకి తరలిస్తుండగా.. మార్గమధ్యలో బిడ్డ బయటకు రావడంతో సిబ్బంది వెంటనే వైద్యాధికారి అఖిల్‌కు ఈ విషయాన్ని తెలిపారు. ఆయన అంబులెన్స్‌కు ఎదురువచ్చారు. మార్గమధ్యలో అంబులెన్స్‌ను నిలిపి.. శాంతికి ప్రసవం చేశారు. ఆమె పాపకు జన్మనివ్వగా.. ఇద్దర్నీ అంబులెన్స్‌లో సీలేరు పీహెచ్‌సీకి తీసుకొచ్చారు. అంబులెన్స్ సిబ్బంది బి.భీష్మ, వై.రమణలను ఏఈఈ అభినందించారు.

అంబులెన్స్‌లో సేవలందిస్తున్న వైద్యాధికారి అఖిల్, సిబ్బంది

తాజంగి పీహెచ్‌సీకి అంబులెన్స్ మంజూరు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: తాజంగి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఎంపీ తనూజారాణి నిధులతో అంబులెన్స్ కేటాయించడం హర్షనీయమని ఎంపీపీ కోరాబు అనూషాదేవి అన్నారు. పీహెచ్‌సీ వద్ద సోమవారం జడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్యతో కలసి అంబులెన్స్‌ను ప్రారంభించారు. తాజంగి పీహెచ్‌సీకి రోగుల తాకిడి అధికంగా ఉంటుందని, అత్యవసర పరిస్థితిలో రోగులను తరలించేందుకు అంబులెన్సు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. పంచాయతీ తరఫున ఎంపీకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సర్పంచి వంతల మహేశ్వరి, వైద్యులు సంతోష్, వార్డుసభ్యులు సదాశివ, అంగదరావు, కూటమి నాయకులు చిరంజీవి, రాము తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న ఎంపీపీ తదితరులు

పరీక్ష కేంద్రాల తనిఖీ

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: లబ్బూరు గ్రామంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సీబీఎస్ఈ పరీక్ష కేంద్రాన్ని ఎస్సై నాని సోమవారం తనిఖీ చేశారు. మంగళవారం నుంచి మార్చి 30 వరకు పదో తరగతి, ఇంటర్ విద్యార్థులకు పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలని పేర్కొన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని చెప్పారు.

లబ్బూరులోని ఏకలవ్య పాఠశాల పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్సై నాని

విద్యార్థులకు బస్సు సౌకర్యం

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయంలో పది విద్యార్థులు.. పరీక్ష కేంద్రాలకు వెళ్లేందుకు బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని ప్రిన్సిపల్ సుమన్‌కుమార్ సింగ్ తెలిపారు. ఈ ఏడాది పది విద్యార్థులకు అరకులోయలోని అల్లూరి సీతారామరాజు పబ్లిక్ స్కూల్‌లో కేంద్రాన్ని కేటాయించారన్నారు. ఇక్కడినుంచి 57 మంది విద్యార్థులను పంపించేందుకు బస్సు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

బాక్సైట్ జోలికొస్తే సహించం

పాడేరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం మరోమారు బాక్సైట్ ప్రకంపనలకు తెరలేపిందని సీపీఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్సయ్య అన్నారు. పాడేరులో సోమవారం ఆదివాసీ గిరిజన సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గిరిజనుల హక్కులకు భంగం కలిగేలా ప్రభుత్వం కుట్ర చేస్తోందని, తక్షణమే బాక్సైట్ ఒప్పందాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మెడలు వంచైనా తవ్వకాలను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ తవ్వకాలను వ్యతిరేకిస్తూ గిరిజన సలహా మండలి తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం నాయకులు దాస్, కె.కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

★ మన్యంలో బాక్సైట్ జోలికొస్తే సహించేది లేదని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. పాడేరులోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఆదివాసీలను అంతం చేయడం.. కగార్ పేరుతో మావోయిస్టులను అంతం చేసినంత సులువు కాదని మండిపడ్డారు.

హామీలు నెరవేర్చాకే పనులు ప్రారంభించాలి

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు నిర్వాసితులకు ఏపీ జెన్‌కో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి అంపురంగి బుజ్జిబాబు తదితరులు డిమాండ్ చేశారు. నిర్వాసిత బూసుకొండ, పార్వతీనగర్, శాండికోరి గ్రామస్థులతో సోమవారం సమావేశమయ్యారు. హామీలు నెరవేర్చకుండా.. ప్రాజెక్టు పనులు వేగవంతం చేస్తున్నారని గ్రామస్థులు సీపీఎం నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. బుజ్జిబాబు మాట్లాడుతూ.. ఇళ్లకు ఇళ్లు, భూమికి భూమి, ఇంటికి ఒక ఉద్యోగంతోపాటు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించిన తరువాతే పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి చెల్లాయ్యమ్మ, సీపీఎం నాయకులు కోటేశ్వరరావు, ప్రభాస్, శ్రీను, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసిత గ్రామస్థులతో మాట్లాడుతున్న సీపీఎం నేతలు

పెదబయలు, న్యూస్‌టుడే కుమడ నుంచి జామిగుడ వరకు రహదారి మధ్యమధ్యలో ఛిద్రమైంది. ఇక్కడ సీసీ రోడ్లు నిర్మించాలి. – నాయుడు, జామిగుడ ✔: పరిశీలించి ప్రతిపాదనలు పంపుతాం. నిధులు మంజూరైతే పనులు చేయిస్తాం. – రాము, గిరిజన సంక్షేమ శాఖ ఏఈ, పెదబయలు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: కించుమండ పంచాయతీ కంబవలస కాలనీలో తాగునీటికి ఇబ్బందులు పడుతున్నాం. గత్యంతరం లేక పెదగెడ్డలోని చెలమ నీటితో అవసరాలు తీర్చుకుంటున్నాం. – భీమన్న, స్థానికుడు

✔: కంబవలస నూతన కాలనీలో గ్రావిటీ పథకం ఏర్పాటుకు సర్వే చేశాం. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం. – విజయ్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు 89853 66570 | అరకులోయ: 63034 86346 | చింతపల్లి: 94404 07658

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: ముంచంగిపుట్టు నుంచి జోలాపుట్టు మార్గంలో రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయి ఇబ్బందులు పడుతున్నాం. చెత్తను తొలగించాలి – విజయ్, స్థానికుడు. ✔: చెత్త తొలగిస్తాం. రోడ్డు పక్కన చెత్తవేయకుండా చర్యలు తీసుకుంటాం. – చిన్నన్న, పంచాయతీ కార్యదర్శి, ముంచంగిపుట్టు

ఏర్పాట్లు పరిశీలిస్తున్న సీఐ శ్రీనివాస్, తహసీల్దార్ భాస్కర అప్పారావు

గంగమ్మ జాతరలో డ్రోన్ నిఘా

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: సుజనకోటలో గంగమ్మ జాతరలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు డ్రోన్‌తో నిఘా ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి జరిగే జాతరపై ముందస్తుగా డ్రోన్‌తో సుజనకోట ప్రాంతాన్ని జల్లెడపట్టారు. పాతసుజనకోట, కొత్తసుజనకోట గ్రామాల్లో గంగమ్మ జాతర జరుగుతోంది. మత్స్యగెడ్డ పరివాహకంలోని ఆ గ్రామాల్లో ఉత్సవాలకు అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో నిఘా పెంచామని జి.మాడుగుల సీఐ శ్రీనివాస్ చెప్పారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని తహసీల్దార్ భాస్కరఅప్పారావు సూచించారు. ఎస్సై నాని, సర్పంచి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు చెల్లించక ఇబ్బందులు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: పీఎం జన్‌మన్ గృహ లబ్ధిదారులకు బకాయి బిల్లులు చెల్లించాలని, పెంచిన రూ. లక్ష ఇవ్వాలని గిరిజన సంఘం ఆధ్వర్యాన గిరిజనులు సోమవారం డుంబ్రిగుడలో ర్యాలీ చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. గిరిజన సంఘ జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ మాట్లాడుతూ.. బిల్లులు చెల్లించకపోవడంతో గృహాల నిర్మాణాలు అసంపూర్తిగా ఉండిపోయాయన్నారు. గిరిజనుల సొంతింటి కల నెరవేరడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సంఘ నాయకులు పోతురాజు, సురేష్, సత్యనారాయణ, డొంబు పాల్గొన్నారు.

డుంబ్రిగుడలో గిరిజనుల ర్యాలీ

(c) eenadu

కమనీయం.. మల్లేశ్వరుని కల్యాణం

పెదకాకాని, న్యూస్‌టుడే: పెదకాకాని మల్లేశ్వరస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పురస్కరించుకుని సోమవారం తెల్లవారుజామున 2 గంటలకు గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఆలయ పునఃనిర్మాణ దాతలు కొల్లిపర వంశస్థులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఆలయ ఛైర్మన్ కోసూరి పూర్ణచంద్రరావు, ఉప కమిషనర్ గోగినేని లీలాకుమార్ ఏర్పాట్లను పరిశీలించారు. ఆదివారం రాత్రి లింగోద్భవకాలంలో ఏకాదశ ద్రవ్యాలతో నిర్వహించిన విశేష రుద్రాభిషేకంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

ప్రపంచ శాంతికి సచిత్ర సంకల్పం

తెలంగాణ కళాకారుడి అపురూప ప్రయత్నం

తాను వేసిన బిల్ గేట్స్ చిత్రం, సంతకాలు సేకరించిన పెయింటింగ్‌ను చూపుతున్న వెంకటేశ్వర్లు

భూమిపై మనందరం ఒకే తల్లి బిడ్డలమని మర్చిపోకూడదు... ప్రపంచ దేశాల సరిహద్దుల్లో ఉద్రిక్తతలు మర్చిపోయి ఒకే తల్లి బిడ్డలా మెలగాలని ఆకాంక్షిస్తూ 200 దేశాల ప్రముఖుల సంతకాలు సేకరిస్తున్నారు తెలంగాణ రాష్ట్రం మహబూబాబాద్ జిల్లా నరసింహులపేట మండలం కొమ్ములవంచకు చెందిన చిత్రకారుడు కందునూరి వెంకటేశ్వర్లు. ప్రపంచ శాంతి కోసం ఒక ప్రత్యేకమైన పెయింటింగ్ వేసి, 196 దేశాల జెండాలు, గురువులు, ప్రముఖుల చిత్రాలు 6 నెలల పాటు కష్టపడి వేశారు. అయిదడుగుల ఎత్తు, వెడల్పుతో మ్యాట్‌పై ఈ పెయింటింగ్‌ను తీర్చిదిద్దారు. ఇప్పటి వరకు సచిన్, గావస్కర్ వంటి 220 మంది అంతర్జాతీయ క్రికెటర్లు, రతన్‌టాటా, బోల్ట్ ఇలా ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన వ్యక్తుల సంతకాలు సేకరించారు. సోమవారం బిల్ గేట్స్ ఏపీ అమరావతికి వస్తున్నారని తెలిసి, పెన్సిల్‌తో ఆయన చిత్రాన్ని గీసి, సంతకం తీసుకోవాలని రాష్ట్ర సచివాలయానికి వచ్చారు. భద్రతా కారణాలతో ఆయనను కలవలేకపోయారు. **-ఈనాడు, అమరావతి**

అబ్బురం.. అభినందనీయం



ఉండవల్లిలో బిల్‌గేట్స్, సీఎం చంద్రబాబు

■ ఉండవల్లి రైతులను మెచ్చుకున్న బిల్‌గేట్స్

■ సాగులో సాంకేతికత వినియోగంపై ప్రశంసలు

ఈనాడు - అమరావతి

సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో రైతుల చొరవకు గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్‌గేట్స్ అబ్బురపడ్డారు. సాగు విధానాల్లో ఇక్కడి రైతులు ముందంజలో ఉన్నారని ప్రశంసల వర్షం కురిపించారు. అత్యాధునిక వసతులు లేకపోయినా.. భద్రత ఆంక్షలు దాటుకుని ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడితో కలిసి రాజధాని గ్రామం ఉండవల్లిలోని పొలంలో కలియ తిరుగుతూ రైతులతో ముచ్చటించి వారు చెప్పిన విషయాలు విన్నారు. రైతులు ఇచ్చిన వంటకాలు రుచి చూసి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక సేవలు ఎలా దరి చేరాయో రైతులే స్వయంగా ఆయనకు వివరించారు. డ్రోన్ సేవలను ఎలా వినియోగించుకుంటున్నదీ చూపించారు. వ్యవసాయశాఖ ఉన్నతాధికారుల ప్రజెంటేషన్ చూసిన ఆయన.. స్వయంగా పొలంలో వెళ్లి యాప్ పనితీరు పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి అరగంట సేపు రైతులతో మమేకం కావడం.. వారిద్దరూ కొంతదూరం కాలినడకన తిరగడం... పలు అంశాలపై రైతులను అడిగి తెలుసుకోవడంతో స్థానికులు ఉబ్బితబ్బిబ్బయ్యారు. బిల్‌గేట్స్ వంటి అంతర్జాతీయ స్థాయి వ్యక్తిని ప్రత్యక్షంగా చూడడమే గగనమని, అలాంటిది ఆయనే స్వయంగా గ్రామానికి వచ్చి మాతో మాట్లాడడం ఎంతో ఆనందంగా ఉందని రైతులు ఉప్పొంగిపోయారు.

తెగులు సోకిన అరటి స్కానింగ్ చేస్తూ...



బిల్‌గేట్స్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న పవన్‌కల్యాణ్, చంద్రబాబు

రైతులతో లోకేశ్ కరచాలనం..

ఉండవల్లిలో కార్యక్రమం ముగియగానే బిల్‌గేట్స్, సీఎం చంద్రబాబు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం మంత్రులు లోకేశ్, అచ్చెన్నాయుడు రైతులున్న శిబిరం వద్దకు వచ్చి వారితో కరచాలనం చేసి.. ప్రతి ఒక్కరినీ పలకరించారు. దీంతో రైతులు ఉత్సాహంగా లోకేశ్‌తో మాటలు కలిపారు. ఆదివారం రాత్రి కొలంబోలో జరిగిన భారత్-పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ గురించి అడగ్గా బాగా ఎంజాయ్ చేశామని లోకేశ్ సరదాగా చెప్పారు. రాత్రి కొలంబోలో ఉన్న ఆయన ఉదయాన్నే అమరావతిలో బిల్‌గేట్స్‌కు స్వాగతం పలకడాన్ని రైతులు ప్రస్తావించగా.. లోకేశ్ నవ్వుతూ ప్రతిస్పందించారు. అనంతరం పొలంలోకి వెళ్లి అక్కడి రైతులు, గేట్స్ ఫౌండేషన్ యంత్రాంగం, సాంకేతిక సిబ్బందితో ఫొటోలు దిగారు. అక్కడే పనుల్లో ఉన్న మహిళా రైతులతో మాట్లాడారు. కొంతమంది వినతులు ఇవ్వగా.. తన సిబ్బందికి చెప్పి నమోదు చేయించారు. వ్యవసాయశాఖ జిల్లా అధికారి పద్మావతి, ఏడీఏ శ్రీనివాసరావు, ఉద్యానశాఖ డీడీ రవీంద్రబాబు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్‌కు తిలకం దిద్దుతున్న మహిళ

ఉండవల్లిలో రైతులతో బిల్‌గేట్స్, ముఖ్యమంత్రి చంద్రబాబు

యాప్ పనితీరు ప్రత్యక్షంగా పరిశీలించారు

ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్ పొలంలో ఎలా పని చేస్తోందో బిల్‌గేట్స్‌కు ప్రత్యక్షంగా చూపించాం. రైతులు యాప్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాక వారికి అందుతున్న సేవలు, డ్రోన్‌లను బుక్ చేసుకోవడం, అవి మందులు, రసాయనాలు చల్లే విధానాలను ఆయన స్వయంగా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో రైతుల కోసం అమల్లోకి తీసుకొచ్చిన ఈ యాప్ గురించి ఆయన తెలుసుకున్నారు. రైతులు పొలంలో తెగుళ్లు సోకిన పంటను ఫొటో తీసి యాప్‌లో పంపడం.. ఏ తెగులు సోకిందో గుర్తించి.. పరిష్కారం చూపించడం, డ్రోన్ బుకింగ్.. దాని సహాయంతో తెగులు సోకిన ప్రాంతంలో మాత్రమే రసాయనాలు చల్లడం.. ఈ ప్రక్రియలన్నీ ఒక్క రోజులోనే పూర్తవుతాయి. ఇవన్నీ రైతులు చేసి చూపించడంతో ప్రభుత్వ సేవలను బిల్‌గేట్స్ అభినందించారు. రైతులు - బిల్‌గేట్స్ మధ్య ముఖాముఖిని అనువాదం చేసి వినిపించా.

- ఆలమూరు సౌమ్య, ఎథినా ఇన్ఫోనామిక్స్ సంస్థ ప్రతినిధి, గేట్స్ ఫౌండేషన్ ప్రాజెక్టు

ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తిస్తాం

శాప్ లీగ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడమే శాప్ లీగ్ లక్ష్యమని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. కలెక్టరేట్‌లో శాప్ లీగ్ పోస్టర్లను సోమవారం ఆవిష్కరించారు. తొలుత జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తారని, ఎంపికైన వారు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. ఫిబ్రవరి 21న తిరుపతిలో రాష్ట్ర స్థాయి చెస్ లీగ్ ప్రారంభం కానుందని పేర్కొన్నారు. ఎంపికైనవారిని భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దేలా ప్రత్యేక శిక్షణ, మార్గదర్శకత్వం కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఖాజావలి, ఆర్డీవో కె.శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో కె.విజయలక్ష్మి పాల్గొన్నారు.

మెయిన్‌లో మెరిశారు..

అత్యుత్తమ పర్సంటైల్ కైవసం

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో జిల్లా విద్యార్థులు మెరిశారు. అత్యుత్తమ పర్సంటైల్ సాధించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకున్నారు. అహర్నిశలు శ్రమిస్తూ.. పక్కా ప్రణాళికతో ముందుకు సాగారు. లక్ష్యం సాధించే దిశగా ముందడుగు వేశారు. మంచి పర్సంటైల్ సాధించిన విద్యార్థుల వివరాలివీ.. **-న్యూస్‌టుడే, పట్టాభిపురం, గుంటూరు విద్య, తెనాలి**

విద్యార్థి	సాధించిన పర్సంటైల్	ఊరు	తల్లిదండ్రులు	శ్రమించిన తీరు	లక్ష్యం
నూతలపాటి యోగశివసాయిశ్రీరామ్	99.99	అన్నపూర్ణనగర్ ఈస్ట్	చెరుకూరి అనిత (ఉపాధ్యాయురాలు), నూతలపాటి వేణుగోపాలరావు (ప్రధానోపాధ్యాయుడు)	నిత్యం 18 గంటలు సాధన చేశా. నీట్‌లో 133వ ర్యాంకు సాధించిన అక్క దివ్య స్ఫూర్తితో కష్టపడ్డా. కళాశాల మెటీరియల్ సాధన చేశా. తప్పులు పునరావృతం కాకుండా పట్టు సాధించా.	ఐఐటీ ముంబైలో కంప్యూటర్ సైన్స్‌లో సీటు
మద్ది సాకేత్	99.9949	నెహ్రూనగర్	మద్ది సునీత, నాగమల్లికార్జునరావు	నిత్యం 18 గంటలు చదివా. ప్రతి సబ్జెక్టుకు సమానంగా సమయం కేటాయించా. గణితానికి మాత్రం గంట అదనంగా కష్టపడ్డా. అధ్యాపకులు చెప్పేది శ్రద్ధగా విన్నా. ప్రణాళికతో చదివాను.	ఐఐటీ ముంబైలో సీఎస్ఈ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావడం. నూతన ఆవిష్కరణలకు ప్రయత్నం చేస్తా.
పగడాల పర్విత్ చెన్నకేశవ్	99.9979	బ్రాడీపేట	శారద, వెంకటశివరావు	రోజుకు 14 గంటలు కష్టపడ్డా. ఇంటర్ మొదటి సంవత్సరం నుంచి పక్కా ప్రణాళికతో ముందుకు సాగా.	ఐఐటీ ముంబైలో సీఎస్ఈ సీటు, మంచి ప్యాకేజీతో ఉద్యోగం సాధించడం.
పోసా వెంకట్	98.9994	రాజీవ్‌గాంధీనగర్	ప్రవీణ, మురళీకృష్ణ	నిత్యం 15 గంటలు కష్టపడ్డా. 99 పర్సంటైల్ పైగా వస్తుందనుకున్నా. కెమిస్ట్రీలో తప్పులు దొర్లాయి.	మంచి ఐఐటీలో సీఎస్ఈ సీటు సాధించడం. ప్రోగ్రామింగ్‌పై దృష్టి పెట్టి మంచి ప్యాకేజీతో ఉద్యోగం సాధించాలి.
నందిత సరోజ	99.41	తెనాలి	రాధిక (ప్రభుత్వ ఉద్యోగిని), నరసింహారావు (వైద్య ఉద్యోగి)	అధ్యాపకులు సూచించిన షెడ్యూల్‌పక్కాగా పాటించా. పాత ప్రశ్నాపత్రాలు సాధన చేశా. ఆన్‌లైన్ వేదిక ఉపయోగించుకున్నా.	సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా స్థిరపడటం.

ఉపాధి హామీ పనుల పూర్తికి పరుగులు

ఏప్రిల్ 1 నుంచి వీబీ జీ రామ్ జీ అమల్లోకి

ఈనాడు - అమరావతి

మరో 40 రోజుల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ముగిసిపోతుండడం, వీబీజీరామ్‌జీ పేరుతో సరికొత్తగా ప్రారంభమవుతున్న నేపథ్యంలో పనులు, పద్దులను యుద్ధప్రాతిపదికపై ముగించేందుకు అధికారులు దృష్టి సారించారు. సమయం చాలా తక్కువగా ఉండడంతో నిత్య సమీక్షలతో జిల్లా నీటియాజమాన్య సంస్థ (డ్వామా)లో హడావుడి నెలకొంది.

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీ ఎన్‌ఆర్‌ఈజీఎస్) గ్రామీణ నిరుపేద కుటుంబాలకు ఏడాదికి వంద రోజులు పని కల్పించాలన్న ఉద్దేశంతో 2005లో ప్రారంభమైంది. నరేగాలోనే నిధుల కన్వర్జెన్సీ ద్వారా అనేక భవనాలు, వసతులు సమకూరాయి. ఈ పథకం వచ్చే మార్చి 31తో ముగియబోతోంది. ఏప్రిల్ 1 నుంచి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్, ఆజీవికా మిషన్ గ్రామీణ (వీబీ జీ రామ్ జీ) పేరుతో సరికొత్త నిబంధనలతో ప్రారంభమవుతోంది. దీనిపై ఇటీవల రాష్ట్రాలకు కేంద్రం స్పష్టత ఇవ్వగా.. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే సమయానికి ఎంజీ ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లోని అన్ని పనులను ముగించాలని సూచించడంతో డ్వామా అధికారులు యుద్ధప్రాతిపదికన కసరత్తు చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి

మొక్కలు నాటడం, రోడ్ల నిర్మాణం, పంట కుంటల తవ్వకం.. ఇలా అనేక పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని ఉన్నతస్థాయి నుంచి ఆదేశాలందాయి. పనులు నాణ్యత ప్రమాణాల ప్రకారం ఉంటే బిల్లులు యుద్ధప్రాతిపదికన చెల్లిస్తున్నారు. గోకులాలు, పంచాయతీ, అంగన్వాడీ భవనాలు.. ఇలా అనేకం నిర్మాణంలో ఉండడంతో మార్చి 31లోగా పూర్తవుతాయా? అన్న అనుమానాలున్నాయి. ఈ విషయాన్ని అధికారులు ఉన్నత స్థాయికి నివేదించి ఎలాంటి నిర్ణయం తీసుకోవాలో స్పష్టత కోరారు. ఈ ఏడాది 20 లక్షల పనిదినాల కల్పన లక్ష్యం కాగా. ఇప్పటికి 18 లక్షల పని దినాలు పూర్తయ్యాయి.

మారిన నిబంధనలు

కొత్త విధానంలో లేబర్, మెటీరియల్ బడ్జెట్ నుంచి పరిపాలన ఖర్చుల వరకు కేంద్రం 60%, రాష్ట్రం 40% నిధులు భరించాలి. ఇందులో కేవలం ఉపాధి మాత్రమే కాకుండా.. గ్రామీణులకు జీవనోపాధి కల్పనపైనా దృష్టి పెట్టే అవకాశం ఉంటుంది. అంటే కూలీలకు వివిధ వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి.. స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించనున్నట్టు అధికారవర్గాలు 'ఈనాడు'కు తెలిపాయి. నిధుల దుర్వినియోగాన్ని అరికట్టడానికి కొత్త విధానంలో ఆధునిక సాంకేతికత, బయోమెట్రిక్ హాజరు, నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే నగదు బదిలీ (డీబీటీ) అయ్యేలా నిబంధనలు అమలు చేయనున్నట్టు వివరించారు.

వారు ఆడిందే ఆట!

జీజీహెచ్ పరిపాలన విభాగంలో కొంతమంది ఇష్టారాజ్యం

నిబంధనలకు విరుద్ధంగా ఉత్తర్వులు; అడ్డగోలు నిర్ణయాలు

ఈనాడు - అమరావతి

అధికారుల నిర్లిప్తత.. స్వార్థం... గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల పరువు తీస్తున్నాయి. అవినీతి అక్రమాలపై అంతులేని ఆరోపణలున్నా ఏళ్ల తరబడి పాతుకుపోయి రాజకీయ అండతో శాసిస్తూ.. నచ్చినట్టుగా వ్యవహారాలు నడిపిస్తున్నారు.

కీలకమైన జీజీహెచ్‌లో పరిపాలన విభాగంలో జూనియర్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బంది కలిపి 30 మందికిపైగా వివిధ స్థాయుల్లో పని చేస్తున్నారు. వీరిలో సగంమందికిపైగా ఏళ్ల తరబడి ఇక్కడే పాతుకుపోయారు. వీరే చక్రం తిప్పుతూ అధికారులనే శాసించే పరిస్థితులు నెలకొన్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి అస్మదీయులకు లబ్ధి చేకూర్చేలా కొంతమంది చేస్తున్న ప్రయత్నాలు జీజీహెచ్‌కు పేరును దెబ్బతీస్తున్నాయి.

పాతుకుపోవడమే సమస్య..

కొంతమంది ఉద్యోగులు ఏళ్ల తరబడి అవే స్థానాల్లో పాతుకుపోయారు. వేరే సెక్షన్లకు బదిలీ కాని పరిస్థితి. పదోన్నతులొచ్చినా వెళ్లడానికి ఇష్టం లేక వాటిని వదులుకుంటున్నారు. అవినీతి అక్రమాల కట్టడిలో భాగంగా వైద్యులు, ఉద్యోగులు, పారామెడికల్ సిబ్బందికి మూడేళ్ల సర్వీసు పూర్తయితే బదిలీ తప్పనిసరి చేస్తామని గతేడాది మే నెలలో వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ ప్రకటించారు. ఐదేళ్లుగా ఒకచోట పని చేస్తున్నవారికి తప్పనిసరిగా స్థానచలనం కలిగిస్తామన్నారు. ఇప్పటికీ ఆ దిశగా చర్యల్లేవు.

ఇవిగో ఉదాహరణలు...

జీజీహెచ్‌లో నాన్‌డ్రాయల్ సర్టిఫికెట్ వివాదం ఇటీవల గుప్పుమంది. పెండింగ్ ఎంక్వైరీలున్న ఓ మాజీ ఉద్యోగికి ఆ ధ్రువపత్రం అందించారు. ఈ వ్యవహారం జీజీహెచ్, వైద్య కళాశాలకు చెందిన ఇద్దరు అధికారుల మధ్య వివాదానికి కారణమైంది. బాధ్యుడిపై ఇంతవరకు చర్యల్లేవు. ఉన్నతాధికారులు సర్దుబాట్లు చేశారన్నది బహిరంగ రహస్యం. ☛ మరో ఉద్యోగి ఏకంగా జీజీహెచ్ ఉన్నతాధికారి సంతకాన్నే ఫోర్జరీ చేశారు. ☛ జీజీహెచ్‌లో వికలాంగుల ధ్రువీకరణ ప్రక్రియకు సంబంధించి ఓ ఉద్యోగి తమదైన రీతిలో కథ నడిపిస్తున్నారు. డీఎస్సీ అభ్యర్థికి హియరింగ్ సమస్య లేకున్నా.. అధికశాతం దివ్యాంగత్వం ఉన్నట్టుగా ధ్రువీకరణ పత్రం మంజూరు చేయడంపై తీవ్రస్థాయిలో విమర్శలు వెల్లువెత్తాయి. ☛ కొవిడ్ సమయంలో రోగులకు ఇవ్వాల్సిన ఇంజెక్షన్లను పక్కదారి పట్టించారంటూ కొందరిపై ఆరోపణలున్నాయి. వారిపై అప్పటి జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకుని వేరే విభాగానికి బదిలీ చేసినా పావులు కదిపి యథాస్థానాల్లోకి వచ్చారు. ☛ జీజీహెచ్‌లో రోగులకు ఆహారం సరఫరా చేసే డైట్‌ఫైల్ మిస్సింగ్ వ్యవహారంలోనూ ఓ ఉద్యోగిపై ఆరోపణలున్నాయి.

బడ్జెట్ లేదంటారు... బకాయిలు కట్టరు!

పేరుకుపోతున్న ప్రభుత్వ శాఖల ఆస్తిపన్ను చెల్లింపులు

ఈనాడు - అమరావతి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల నుంచి ఆస్తిపన్ను వసూలు చేసేందుకు గుంటూరు నగరపాలక సంస్థ ఆపసోపాలు పడుతోంది. ఏటా బడ్జెట్ లేదన్న సాకుతో చాలా కార్యాలయాలు బకాయి పెడుతున్నాయి. జీఎంసీ వర్గాలు ఇప్పటికే మూడు సార్లు ప్రత్యేకంగా సమావేశాలు నిర్వహించి సంబంధిత అధికారులకు పరిస్థితిని వివరించినా.. ఫలితం కానరాలేదు. ఏళ్ల తరబడి బకాయిలు భారీగా పేరుకుపోతుండడంతో ఏటా మొత్తం వసూళ్లు 50 నుంచి 60 శాతానికే పరిమితమవుతున్నాయి. వీటికి నీటి ఛార్జీలూ తోడవడం జీఎంసీకి తలనొప్పిగా మారుతోంది.

నీటి ఛార్జీల్లోనూ అంతే..: గతేడాది నవంబరు నాటికి జీజీహెచ్ రూ.1.26 కోట్ల బకాయి ఉంది. ☛ దాదాపు 50 ప్రభుత్వ విభాగాల నుంచి రూ.7 కోట్లు వసూలు కావాల్సి ఉంది.

ప్రైవేటు వసూళ్లపరంగా...: ప్రైవేటు ఆస్తులకు సంబంధించి వసూలు కావాల్సిన ఆస్తిపన్ను రూ.192.15 కోట్లు. ఇప్పటికి వసూలైంది రూ.107 కోట్లు. గతేడాది ఇదే సమయానికి రూ.106 కోట్లు వచ్చింది. ఈసారి కాస్త ఎక్కువ వసూలు కావడానికి కారణం జీఎంసీ చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలు. సచివాలయాల సిబ్బంది ద్వారా బకాయిదారుల ఇళ్లకు స్లిప్పులు పంపిణీ చేస్తున్నారు. పన్ను వసూలు కేంద్రాలను సర్కిల్ కార్యాలయం, జీఎంసీతో పాటు నగరంలో మరో ఆరు చోట్ల ఏర్పాటు చేశారు. ఇవి సెలవు రోజుల్లోనూ పని చేస్తున్నాయి. నిత్యం సందేశాలు పంపిస్తున్నారు. దీంతో రోజువారీ 5 వందల నుంచి 6 వందల మంది ఆస్తిపన్ను చెల్లిస్తున్నట్టు జీఎంసీవర్గాలు 'ఈనాడు'కు తెలిపాయి.

ఆస్తిపన్ను స్లిప్పు అందిస్తున్న జీఎంసీ సిబ్బంది

☛ ప్రభుత్వ కార్యాలయాల నుంచి రావాల్సిన మొత్తం రూ.40.38 కోట్లు

☛ రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల అసెస్‌మెంట్లు 309. బకాయి రూ.27.94 కోట్లు

☛ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల అసెస్‌మెంట్లు 142. బకాయి రూ.12.44 కోట్లు

మంగళగిరి ఎయిమ్స్ రెండో స్నాతకోత్సవం నేడు

హాజరు కానున్న కేంద్ర సహాయమంత్రి అనుప్రియ పటేల్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్

ఈనాడు, అమరావతి-న్యూస్‌టుడే, మంగళగిరి: అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (ఎయిమ్స్) మంగళగిరి రెండో స్నాతకోత్సవం మంగళవారం నిర్వహించనున్నట్లు ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ అహంతెమ్ శాంతాసింగ్ తెలిపారు. సోమవారం ఎయిమ్స్‌లో ఆయన అకడమిక్స్ డీన్ దేసు రామ్మోహన్, మెడికల్ సూపరింటెండెంట్ రాజశేఖర్‌మోహన్, డీడీఏ శశికాంత్ తుమ్మా, మీడియా సెల్ ఛైర్‌పర్సన్ పి.కె.శంకరన్, స్పోక్స్‌పర్సన్ వంశీకృష్ణారెడ్డితో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మంగళవారం సాయంత్రం 4 గంటలకు ఎయిమ్స్ ఆడిటోరియంలో జరిగే స్నాతకోత్సవంలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ సహాయమంత్రి అనుప్రియ పటేల్.. రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ పాల్గొంటారన్నారు. 49మంది ఎంబీబీఎస్ గ్రాడ్యుయేట్లు, ఐదుగురు ఎండీ, ఎంఎస్ పోస్టుగ్రాడ్యుయేట్లు, నలుగురు పోస్ట్ - డాక్టోరల్ సర్టిఫికెట్స్ కోర్సు (పీడీసీసీ) విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఏడేళ్లలో ఎయిమ్స్ పురోగతి నివేదికను విడుదల చేశారు.

స్నాతకోత్సవ ప్రగతి నివేదికను ఆవిష్కరిస్తున్న ఎయిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ అహంతెమ్ శాంతాసింగ్, ఇతర అధికారులు

10 ఎకరాలు ఇవ్వాలి.. చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారి పక్కన ప్రభుత్వం పదెకరాల భూమి కేటాయిస్తే లెవల్-1 ట్రామా సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. రోగ నిర్ధారణ పరీక్షల ఫలితాలు త్వరితగతిన అందించేందుకు, అత్యవసర వైద్య సేవలు శీఘ్రతరం చేసేందుకు.. సిబ్బంది పెంపు, తత్కాల్ తరహా ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. అధునాతన క్యాన్సర్ చికిత్సలు అందిస్తున్నామన్న ఆయన.. ఈ ఏడాది చివరికల్లా జీనోమ్ సీక్వెన్సింగ్ ప్రయోగశాల ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు వివరించారు.

ప్రగతి నివేదికలో ఇలా..

మంగళగిరి ఎయిమ్స్‌లో 996 మంది వైద్య విద్యార్థులున్నారు. నిత్యం 3,500 నుంచి 4 వేల మంది రోగులు సందర్శిస్తున్నారు. ☛ ఇప్పటివరకు 31 లక్షల ఓపీడీ కన్సల్టేషన్లు పూర్తయ్యాయి. 2025లోనే 8,46,171 మంది నమోదయ్యారు. ☛ ఇన్‌పేషంట్ సర్వీసెస్‌లో 650 పడకలు అందుబాటులో ఉన్నాయి. పడకల ఆక్యుపెన్సీ 80% ☛ ఐసీయూ పడకలు 88కి పెరిగాయి. ☛ 2025లో ఇన్‌పేషెంట్ల సంఖ్య 26,310 ☛ 23 మేజర్, 5 మైనర్ ఆపరేషన్ థియేటర్లు మంజూరు కాగా.. ప్రస్తుతం 17 మేజర్, 5 మైనర్ ఓటీలు నిర్వహణలో ఉన్నాయి. ☛ గతేడాది 6,020 మేజర్, 2411 మైనర్ శస్త్రచికిత్సలు చేశారు.

పంచాయతీల నిధులు రూ.కోటికి పైగా స్వాహా

కొల్లిపర, న్యూస్‌టుడే: కొల్లిపర మండల పరిధిలోని పలు గ్రామాల్లో మృత్యుంజయరావు పంచాయతీ కార్యదర్శిగా చాలా కాలం విధులు నిర్వహించారు. చివరిగా మున్నంగి గ్రామ పంచాయతీలో కార్యదర్శిగా సేవలందిస్తూ.. ప్రమాదంలో గాయపడ్డారు. అనంతరం సుదీర్ఘకాలం సెలవులో వెళ్లారు. ఈ నేపథ్యంలో పంచాయతీ నిధుల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. వివిధ పంచాయతీల్లో రూ.కోటి మేర దోచుకున్నట్లు అధికారులకు తెలిసింది. ఈ క్రమంలో పంచాయతీ సర్పంచులు, ఛార్జి తీసుకున్న పంచాయతీ కార్యదర్శులు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు.

సుదీర్ఘకాలంగా... కొల్లిపర మండల పరిధిలో ఆయన గత 15 సంవత్సరాలుగా వివిధ గ్రామాల్లో కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. మండల పరిధిలోని చెముడుబాడు, దావులూరు, అన్నవరపులంక, తూములూరు, మున్నంగి గ్రామాల్లో పనిచేశారు. తొలినాళ్లలో ఫిర్యాదులు లేకున్నా... అనంతరం మండల పరిధిలో పలువురు ఫిర్యాదులు చేయడంతో పంచాయతీలు మారుతూ.. ఉన్నతాధికారులకు ముడుపులు ఇస్తూ విధులు నిర్వహించినట్లు సమాచారం.

నిగ్గుతేలుతున్న నిజాలు: పంచాయతీల్లో వినియోగించిన నిధులపై రసీదులు, ఆర్థిక సంఘం నిధులు, జనరల్ ఫండ్స్ వినియోగానికి సంబంధించిన రికార్డులు, క్యాష్‌బుక్‌లు కార్యాలయంలో అందుబాటులో ఉంచలేదు. ఇంటిపన్ను వసూళ్లు, గడ్డి పాటలు, పంచాయతీ చెరువుల నుంచి వచ్చిన ఆదాయం లెక్కల్లో చూపలేదు. కేవలం తూములూరు పంచాయతీ పరిధిలోనే 2023-24, 2024-25 ఆర్థిక సంవత్సరాల్లో రూ.44 లక్షల నిధులు దుర్వినియోగం అయినట్లు అధికారులు గుర్తించారు. మేజరు పంచాయతీ మున్నంగి, మైనరు పంచాయతీలైన అన్నవరపులంక, చెముడుబాడు, చక్రాయపాలెం గ్రామాల్లో నిధుల లెక్కలు తేలాల్సి ఉంది. ప్రాథమిక అంచనాలో రూ.కోటి మేర కొల్లగొట్టినట్లు సమాచారం. ☛ సంబంధిత అంశంపై డీఎల్‌పీవో స్వరూపరాణిని వివరణ కోరగా.. నిధుల దుర్వినియోగం వాస్తవమని.. లెక్క తేలాల్సి ఉందన్నారు.

అంబటి సంక్రాంతి వసూళ్ల కేసులో ముగిసిన వాదనలు

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: మాజీ మంత్రి, వైకాపా నేత అంబటి రాంబాబుపై సంక్రాంతి వసూళ్ల కేసులో వాదనలు ముగిశాయి. తీర్పు ఈ నెల 18న వెలువరిస్తామని గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్టు జడ్జి కుముదిని ప్రకటించారు.

ఇరువర్గాల వాదనలు.. రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో అంబటికి ప్రత్యేక వసతులు కల్పించాలని, బెయిల్ మంజూరు చేయాలని ఆయన తరఫున న్యాయవాదులు; రాంబాబును ఐదు రోజులపాటు కస్టడీకి అప్పగించాలని పోలీసులు పిటిషన్లు దాఖలు చేశారు. సోమవారం కోర్టులో న్యాయవాదులు తమ వాదనలు వినిపించారు. సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి అంబటి తరఫున వాదిస్తూ... ఆయనపై ప్రభుత్వం కుట్ర పూరితంగా కేసులు నమోదు చేస్తోందని, అవన్నీ స్వల్ప నేరాలని చెప్పారు. బెయిలు మంజూరు చేయాలని, జైలులో ప్రత్యేక వసతులు కల్పించాలన్నారు.

అక్రమాలకు పాల్పడ్డారు.. పోలీసుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్లు విజయలక్ష్మి, చుక్కపల్లి రమేష్ తమ వాదనలు వినిపిస్తూ. . మంత్రిగా, ప్రజాప్రతినిధిగా ఉన్న వ్యక్తి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడటమే కాకుండా, పేదలకు చెందాల్సిన ఆర్థిక సహాయం నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడ్డారని తెలిపారు. అక్రమ వసూళ్ల మొత్తాన్ని నిగ్గు తేల్చేందుకు రాంబాబును కస్టడీకి ఇస్తేనే విచారణ మరింత పకడ్బందీగా కొనసాగుతుందని తెలిపారు. ☛ అనంతరం రాంబాబుకు చట్టప్రకారం ఉన్న వసతులను జైలులో కల్పించాలని ఆదేశిస్తూ.. బుధవారం తీర్పు వెలువరించనున్నట్లు న్యాయమూర్తి కుముదిని వెల్లడించారు.

కేసు నేపథ్యమిదీ.. అంబటి మంత్రిగా ఉన్నప్పుడు సంక్రాంతి సంబరాల పేరుతో 2022 డిసెంబర్‌లో సత్తెనపల్లి నియోజకవర్గంలో పింఛనుదారులకు ఇవ్వాల్సిన పింఛను నుంచి రూ.200 చొప్పున మినహాయించి లాటరీ టికెట్లు అంటగట్టారు. దీనిపై జనసేన నేత గాదె వెంకటేశ్వరరావు గుంటూరు న్యాయస్థానంలో ఫిర్యాదు చేయడంతో అంబటిపై అప్పట్లోనే కేసు నమోదైంది. ఇటీవల గుంటూరు నగరంలో నమోదైన రెండు కేసుల్లో అరెస్టైన అంబటిని పీటీ వారెంటుపై కోర్టులో హాజరు పరచగా.. న్యాయమూర్తి రిమాండ్ విధించారు.

(c) eenadu

తమలపాకుల సాగుతో నిత్య ఆదాయం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

తమలపాకుల సాగుతో నిత్యం ఆదాయం పొందవచ్చునన్నారు తెనాలి మండలం అంగలకుదురు గ్రామానికి చెందిన రైతు తిరుమలశెట్టి చిన వెంకటేశ్వర్లు. రెండు ఎకరాల సొంత పొలంలో రాయలసీమ ప్రాంతం నుంచి తెప్పించిన అధిక దిగుబడినిచ్చే విత్తనాలను నాటుకుని జాగ్రత్తగా సంరక్షించుకుంటే నూరు రోజులకు పంట చేతికి వస్తుంది. ప్రతి నెలా మొక్క నుంచి ఆకులు

తీసుకుంటే.. తిరిగి నెల రోజులకు కొత్త ఆకులు అందివస్తాయి. ఇలా దాదాపు రెండు సంవత్సరాల పాటు దిగుబడి వస్తుంది. రెండు ఎకరాలకుగాను ఒక ఎకరా తర్వాత మరో ఎకరంలో పంట అందుబాటులో ఉండేలా విత్తనాలను నాటుకుంటాను. దిగుబడిని గుంటూరు మార్కెట్ ప్రాంతంలో తమకున్న దుకాణం ద్వారా నేరుగా ప్రజలకు అమ్ముతున్నారు. ఏదైనా వేడుకల సందర్భంగా పెద్ద మొత్తంలో గిరాకీ వస్తే ఆకులు తగినట్లు సరఫరా చేస్తున్నారు. తాను ఆదాయం పొందడంతోపాటు నలుగురికి ఉపాధి ఇస్తున్నారు. ఐదు సంవత్సరాల నుంచి సాగులో సేంద్రియ విధానం అవలంబిస్తున్నారు. ఆవు పేడ, పంచకం, బెల్లం, శనగపిండితో జీవామృతం తయారు చేసుకుని వారానికోమారు పంటకు నీరు పెడుతున్న సమయంలో కలుపుతున్నారు. అవసరం అనుకుంటే ఆముదపు పిండి వాడుతున్నారు.

ఈ ఏడాది ధర బాగుంది

- తిరుమలశెట్టి చిన వెంకటేశ్వర్లు, రైతు

తమలపాకుల సాగుతో ఒకసారి ఆదాయం రావడం, ఒకసారి నష్టపోవడం.. ఈ రెండూ ఉంటాయి. ఇంట్లో పాడి మాదిరిగా నిత్యం ఆదాయం అందుతుంది. చలికాలం తెగుళ్ల నుంచి ఎండాకాలం వడగాలుల నుంచి పంటను కాపాడుకోవాలి. కౌలు, కూలీలు, ఇతర ఖర్చులు పోను ఎకరానికి ఏడాదికి సుమారు రూ.2 లక్షల వరకు ఆదాయం వస్తుంది. మేము నేరుగా ప్రజలకు విక్రయించే అవకాశం ఉండడం వల్ల కొంత అదనపు ఆదాయం దక్కుతుంది. సేంద్రియ సాగుతో ఖర్చు తగ్గింది. ఇప్పుడు ఆకు రంగు, రుచి, వాసన కూడా గతంకంటే చాలా బాగున్నాయి. ఈ ఏడాది ధర బాగుంది. ఆకుకూరలు, కూరగాయల పంటలు వేస్తున్న రైతులు సాగు చేసుకుంటే ఆదాయం రంగా తోడుగా నిలుస్తుంది.

పశువుల్లో అజీర్ణి.. నివారణ పద్ధతులు

పశువుల్లో అజీర్ణ సమస్యలకు గల కారణాలు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను సంచార పశువైద్య కేంద్రం వైద్యులు కె. బసవపున్నయ్య వివరించారు. పశువులకు నాణ్యమైన పచ్చి, ఎండు మేత మేపక పోవడంతో అజీర్ణ సమస్య ఉత్పన్నమవుతుంది. చేలో నాటు నుంచి పంట ఇంటికి వచ్చే వరకు యంత్ర పరికరాలు వినియోగిస్తున్నారు. వీటితో కోసిన తక్కువ పదును నూగు ఉన్న ఎండుగడ్డి మేపుతున్నారు. అలాగే పువ్వులు వచ్చిన ముదురు పచ్చి మేత వేస్తున్నారు. నాసిరకం బియ్యం పిండి, సిల్వరు ఉన్న పదార్థాలు పెడుతున్నారు. జొన్న, మొక్కజొన్న, రాగులు, చెక్క వంటి పిండి పదార్థాలు మోతాదుకు మించి ఎక్కువ మేపుతున్నారు. వివిధ సమయాలు, వరద ముంపులో కలిసిన అధిక వర్షంలో తడిసిన ఎండుగడ్డిని మేపుతున్నారు. ఇలా చేయడం వల్ల పశువులు ఎరువు రంగులో మూత్రం పోయడం, పాల దిగుబడి తగ్గడం, గర్భధారణ పోవడం వంటి అనారోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతుంటాయి. నూగు లేని ఎండు గడ్డి అందించాలి. 35 నుంచి 75 రోజుల మధ్య పెంచిన పచ్చి మేత మేపాలి. వంద కిలోల ఎండుగడ్డిపై 100 లీటర్ల నీటిలో కలిపిన రెండు కిలోల యూరియా ద్రావణాన్ని చిలకరించి వల్లాలి. ఈ క్రమంలో గడ్డి తిరగేస్తుండాలి. ఈ మొత్తాన్ని గాలి సోకని గదిలో ఉంచుతూ పోషక విలువలు పెరుగుతాయి. మోతాదు మేరకు వాడితే పశువులు ఆరోగ్యంగా ఉంటాయి.

- తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే

నిమ్మలో పేనుబంక తెగులు అరికడదాం..

నిమ్మతోటల్లో పేనుబంక తెగులు నివారణకు ఉద్యానశాఖ విస్తరణాధికారి శ్రీనివాస్ మాచర్ల సూచనలు చేశారు. తెగులు సోకిన బెరడు భాగంలో ఎక్కువగా బంక కారుతుంది. కాండం పొడవునా జిగురు మచ్చలు పడతాయి. బెరడుపై జిగురు గట్టిపడడంతో గోధుమ వర్ణానికి మారుతుంది. క్రమంగా ముదురు రంగుకు మారి కాండం పొడవునా పగుళ్లు ఏర్పడతాయి. బెరడు పూర్తిగా కుళ్లిపోయి కాండం చుట్టూ వ్యాపించడంతో మొక్కలు చనిపోతాయి. దీని నివారణకు మైటాఫోయేట్ 5 మిల్లీగ్రాముల పురుగుమందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

- పొన్నూరు, న్యూస్‌టుడే

వేసవిలో కొత్తిమీర సాగులో మెలకువలు ఏమిటి?
- సుబ్బారావు, మునిపల్లి, పొన్నూరు మండలం

సమాధానం: వేసవిలో కొత్తిమీరను పాక్షిక నీడనిచ్చే పాలి హౌస్(షెడ్‌నెట్ పందిళ్ల)లో, తోటల్లో అంతర పంటగా సాగు చేసుకోవచ్చు. సాధన, సింధు, స్వాతి, మల్లీ, హైబ్రిడ్ కట్టు రకాలు వేసవి సాగుకు అనుకూలం. ఎకరానికి 10 టన్నుల పశువుల ఎరువు వేసుకోవాలి. మెత్తటి దుక్కి చేసుకోవాలి. ఒక మీటరు వెడల్పు, 15 సెం.మీ ఎత్తులో ఎత్తు మళ్లు తయారు చేసుకోవాలి. వాటి పైన ఎకరానికి 35 కిలోల యూరియా, 100 కిలోల సూపర్ ఫాస్ఫేట్, 15 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్‌లను చిమ్ముకోవాలి. ✦ ఎకరానికి 25 కిలోల ధనియాల విత్తనాన్ని రెండు బద్దలుగా చేసుకోవాలి. కిలో విత్తనానికి 1 గ్రా కార్బండిజిమ్ లేదా 2.5 గ్రా మాంకోజెబ్ కలిపి విత్తనం శుద్ధి చేసుకోవాలి. విత్తనాలను జల్లే ముందు వరుసల మధ్య దూరం 15 సెం.మీ, 1 సెం.మీ. లోతులో ఉన్న వరుసల్లో పైపైన విత్తుకోవాలి. పశువుల ఎరువును వరుసల మీద చల్లి వాటిని కప్పి వేయాలి. స్ప్రింక్లర్‌తో తడిపిన తరువాత కలుపు రాకుండా పెండిమిథాలిన్ 5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. పురుగుల నివారణకు.. ఆకు తినే, రసం పీల్చే పురుగులను రాకుండా ముందు జాగ్రత్త చర్యగా వేప నూనె 3.5 మి.లీ. (1500 పీపీఎం) లీటరు నీటికి కలిపి 1 లేదా రెండు సార్లు పిచికారీ చేసుకోవాలి. నారుకుళ్లు, ఎండు తెగులు నివారించడానికి వెంటనే ట్రైజాన్ 3 గ్రా లీటరు నీటికి కలిపి బెడ్ అంతా తడిచేలా పిచికారీ చేయాలి. ✦ వేసవిలో ఆకు ఎక్కువగా, పచ్చగా రావడానికి 1 గ్రా జిబ్బర్లిక్ ఆమ్లం, 100 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి. మల్లీ రకాలను ఒకసారి కోత కోశాక లీటరు నీటిలో 10-20 గ్రా యూరియా కలిపి 1 లేదా 2 సార్లు పిచికారీ చేస్తే త్వరగా మళ్లీ కటింగ్ వస్తుంది. 35- 50 రోజుల లోపల పంట చేతికొస్తుంది.

-డాక్టర్ ఎం.నగేష్,
ఆంగ్రూ ఏరువాక కేంద్రం సమన్వయకర్త
- జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే

అర్జీలు సకాలంలో పరిష్కరించాల్సిందే

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పీజీఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించాల్సిందేనని జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి అధికారులకు సూచించారు. కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ప్రజల నుంచి 217 అర్జీలు స్వీకరించారు. అధికారులతో సమీక్షిస్తూ అర్జీలు పెండింగ్‌లోకి వెళ్లకుండా చూడాలని సూచించారు. ప్రభుత్వ శాఖలకు సంబంధించి బ్యాంకు ఖాతాలను డీడీవోలు ఈకేవైసీ చేసి యాక్టివ్‌లోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లోని అన్ని దస్త్రాలను ఈపీటీఎస్‌లో నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసులు, జడ్పీ సీఈవో జ్యోతిబసు, డ్వామా పీడీ శంకర్, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తీసుకోని రుణం చెల్లించాలని ఆర్పీ బెదిరింపులు

గుంటూరు రూరల్ మండలం దాసరి పాలెంలోని మదర్‌థెరిస్సా డ్వాక్రా గ్రూపు సభ్యులం. గ్రూపులో ఒక్కొక్క సభ్యురాలికి రూ.లక్ష చొప్పున రుణం వస్తే.. ఆర్పీ రూ.32 వేలు మాత్రమే వచ్చాయని చెప్పారు. తర్వాత ఏడు నెలల పాటు రుణం చెల్లించిన తర్వాత ఆర్పీని అడగ్గా.. రూ.లక్ష కట్టాల్సిందేనని బెదిరిస్తున్నారు. గ్రూపు సభ్యులం పెద్దగా చదువుకోకపోవడంతో ఆర్పీ నల్లపాడులోని చైతన్య గోదావరి బ్యాంకు అధికారులతో మాట్లాడుకుని రుణం తెచ్చుకున్నారని తెలిసింది. మూడు నెలలుగా రూ.లక్ష రుణం చెల్లించాల్సిందేనని గ్రూప్ సభ్యుల ఇళ్ల వద్దకు వచ్చి బెదిరిస్తున్నారు. అధికారులు స్పందించి న్యాయం చేయాలి. - దాసరి దేవకి, మస్తాని తదితరులు

ఆక్రమణదారుల నుంచి చెరువును కాపాడాలి

మంగళగిరి రూరల్ మండలం చినకాకాని గ్రామం సర్వే నంబర్ 172లోని 6.97 ఎకరాల చెరువును గతంలో రజక వృత్తి నిర్వాహకులకు కేటాయించారు. ఇటీవల కాలంలో చెరువును ఆక్రమించేందుకు కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని రజక వృత్తిదారుల సంఘం నాయకులు కాజా సాంబశివరావు, కాజా సురేష్, కాజా ఏసుబాబు తదితరులు సోమవారం పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. చెరువు ఆక్రమణకు గురికాకుండా కంచె ఏర్పాటు చేయాలని, రజకులకు సామాజిక భవనం ఏర్పాటు చేయాలని కోరారు.

పనిలో చేరగానే.. పసిడిపై కన్నేశాడు!

● నగల దుకాణంలో సేల్స్ ఎగ్జిక్యూటివ్ చేతివాటం
● 24 గంటల్లోనే నిందితుడి అరెస్టు ● రూ.1.65కోట్ల విలువైన బంగారం స్వాధీనం

ఈనాడు, హైదరాబాద్, న్యూస్‌టుడే, పంజాగుట్ట : పంజాగుట్టలోని బంగారు ఆభరణాల దుకాణంలో చోరీకి పాల్పడిన ఇంటిదొంగను సోమవారం అరెస్ట్ చేసినట్టు ఖైరతాబాద్ డీసీపీ కె.శిల్పవల్లి తెలిపారు. దొంగతనం జరిగిన 24 గంటల్లో నిందితుడిని పట్టుకున్న పంజాగుట్ట ఏసీపీ మురళీకృష్ణ, ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, డీఐ నాగరాజు, ఎస్సై సురేశ్‌ల బృందాన్ని అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తాడేపల్లికి చెందిన కె.గోపాలకృష్ణ ఇంటర్ విద్యను మధ్యలో ఆపేశాడు. కొద్దికాలం డెలివరీ బాయ్‌గా పనిచేసి ఆదాయం చాలక మానేశాడు. జల్సాలకు అలవాటుపడి అప్పులు చేశాడు. తల్లి, మేనమామ అనారోగ్యం బారినపడటంతో కుటుంబాన్ని పోషించేందుకు ఉద్యోగ ప్రయత్నాలు ప్రారంభించాడు. రెండు నెలల క్రితం పంజాగుట్ట జోయాలుక్కాస్ బంగారు ఆభరణాల షోరూంలో సేల్స్‌మేన్‌గా ఉద్యోగంలో చేరాడు. ఆర్థిక ఇబ్బందులు ఉండటం, కొద్ది రోజులుగా పసిడి ధర పెరుగుతుండటంతో తను పనిచేస్తున్న దుకాణంలో చోరీ చేయాలని పథకం వేశాడు. ఈ నెల 14న అవకాశం చిక్కినప్పుడల్లా ఒకటీ రెండు బంగారం బిస్కెట్లు నోట్లో దాచుకుని బాత్రూమ్‌లోకి వెళ్లాడు. అక్కడ వాటిని ప్యాంటు జేబుల్లో, సాక్సుల్లో పెట్టుకున్నాడు. రాత్రి 100 గ్రాముల బరువున్న 10 బంగారం బిస్కెట్ల(కిలో)తో మాయమయ్యాడు. పోలీసులకు పట్టుబడకుండా ఉండేందుకు ద్విచక్రవాహనం నంబర్ ప్లేటు తొలగించాడు. సెల్‌ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి తన ఆచూకీ గుర్తించలేరనే ధీమాతో బస్సులో విజయవాడకు చేరాడు. సొంతూరుకు వెళ్తే పట్టుబడతానని స్నేహితులు నివాసం ఉంటున్న గదిలో బస చేశాడు. తర్వాత అక్కడి నుంచి వెళ్లిపోయి బంగారం కొనుగోలు చేసేవారి వివరాల సేకరణ మొదలుపెట్టాడు. ఈ నెల 15న బంగారు బిస్కెట్లు మాయమైనట్టు గుర్తించిన దుకాణం మేనేజర్ పంజాగుట్ట ఠాణాలో ఫిర్యాదు చేశారు. డీసీపీ ఆదేశాలతో ఏసీపీ మురళీకృష్ణ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ల బృందం దర్యాప్తు చేపట్టింది. పంజాగుట్ట నుంచి పెద్ద అంబర్‌పేట్ వరకు 60కి పైగా సీసీ కెమెరాల ఫుటేజ్‌ను పరిశీలించారు. నిందితుడు బస్సులో విజయవాడకు వెళ్లినట్లు గుర్తించారు. సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా 24 గంటల్లోనే నిందితుడు గోపాలకృష్ణను అదుపులోకి తీసుకున్నారు. అతడి నుంచి రూ.1.65 కోట్లు విలువైన బంగారం బిస్కెట్లు, మొబైల్ ఫోన్, ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బంగారు దుకాణాల వాళ్లు భద్రతాపరంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, మోషన్ సెన్సార్ కెమెరాలను అమర్చుకోవాలని డీసీపీ శిల్పవల్లి సూచించారు.

పట్టుబడిన నిందితుడితో పంజాగుట్ట పోలీసులు, స్వాధీనం చేసుకున్న బంగారం

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 115, రిటైల్ ధర - 142, చికెన్ విత్‌స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 116, 123, 135 చికెన్ విత్ స్కిన్ - 220 చికెన్ స్కిన్‌లెస్ - 230.

21న జడ్పీ ఒకటో స్థాయీ సంఘ సమావేశం

జిల్లాపరిషత్తు(గుంటూరు) ఉమ్మడి జిల్లాపరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 21న ఏర్పాటు చేయగా.. అదే రోజు ఉదయం 9.30 గంటలకు జడ్పీ స్థాయీ సంఘ సమావేశం నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఈనెల 7న జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించారు. ఒకటో స్థాయీ సంఘ సభ్యులు జడ్పీ అజెండాను ఆమోదించి.. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టనున్న పనులకు సంబంధించి ప్రతిపాదనలు తిరస్కరించి డిసెంట్ నోటీసు అందజేశారు. దీంతో ఆ పనులు చేసేందుకు వీలు కాని పరిస్థితి. దీనిని దృష్టిలో ఉంచుకుని 21న జరగనున్న జడ్పీ సర్వసభ్య సమావేశం అజెండాలో అభివృద్ధి పనులను చేర్చడానికి వీలుగా ఒకటో స్థాయీ సంఘ సమావేశం నిర్వహించి సభ్యులతో ఆమోదింపజేసేలా పాలకవర్గం సమావేశం ఏర్పాటు చేసిందని భావిస్తున్నారు. గతంలో కోరం లేకపోవడంతో 2, 5, 6 స్థాయీ సంఘ సమావేశాలు సైతం జరగలేదు. అయితే 21న ఈ మూడు కమిటీలను నిర్వహించే ఆలోచన చేయలేదు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

92 ఏళ్ల వృద్ధుడికి రోబోటిక్ కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గుంటూరు లక్ష్మీపురంలోని సంజీవి ఆసుపత్రిలో 92 సంవత్సరాల వృద్ధుడు ఆర్.నారాయణకు విజయవంతంగా రోబోటిక్ కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స నిర్వహించినట్లు సంజీవి ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ యడ్లపల్లి లక్ష్మణస్వామి, డైరెక్టర్ ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ యడ్లపల్లి సుబ్రహ్మణ్యం వెల్లడించారు. గుంటూరులోని ఆసుపత్రిలో శస్త్రచికిత్స వివరాలను వారు సోమవారం వెల్లడించారు. మోకాళ్ల అరుగుదలతో తీవ్రమైన నొప్పి వల్ల అడుగు తీసి అడుగు వేయాలంటే బాధగా ఉండటమే గాక సొంతంగా నడవలేని స్థితిలో నారాయణ ఉన్నారన్నారు. హృదయ సంబంధిత సమస్యలున్నప్పటికీ అన్ని వైద్య పరీక్షలు చేసి కార్డియాక్ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడంతో ఎడమ మోకాలికి విజయవంతంగా శస్త్రచికిత్స పూర్తి చేశామన్నారు. నారాయణ ప్రస్తుతం నొప్పి నుంచి ఉపశమనం పొందుతూ ధైర్యంగా నడుస్తున్నారన్నారు. రోబోటిక్ కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స సదుపాయాలతో పాటు నిపుణులైన వైద్యుల సేవల ద్వారా ఇప్పటి వరకు 300కు పైగా రోబోటిక్ కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించామని వివరించారు.



వృద్ధుడు నారాయణ, కుటుంబ సభ్యులతో ఆర్థోపెడిక్ సర్జన్ యడ్లపల్లి సుబ్రహ్మణ్యం

అర్ధరాత్రి నుంచి ప్రారంభం కానున్న ఆర్మీ ర్యాలీ

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో సోమవారం అర్ధరాత్రి నుంచి ఆర్మీ ర్యాలీని ప్రారంభించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ నెల 28 వరకు ఎంపికలు జరగనున్నాయని తెలిపారు. ఏపీ, తెలంగాణకు చెందిన 8,598 మంది అభ్యర్థులు ఈ ర్యాలీలో పాల్గొననున్నారని రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నల్ రజత్ వెల్లడించారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే విశ్వవిద్యాలయంలోకి అనుమతించనున్నట్లు చెప్పారు. ఇందుకోసం జాతీయ రహదారి సర్వీస్ రోడ్ నుంచి ప్రత్యేక బారికేడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూడాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ మంగళగిరి గ్రామీణ పోలీసులను ఆదేశించారు. వైద్య సదుపాయాలు, తాగునీటి కొరత లేకుండా సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. అభ్యర్థులతో పాటు వచ్చే వారి తలిదండ్రులు, బంధువులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు.

తెలుగులో తీర్పులు వెలువరించిన తెనాలి న్యాయమూర్తి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: మాతృభాషా దినోత్సవం (ఈ నెల 21) సందర్భంగా వారం రోజులపాటు తెలుగులోనే తీర్పులు వెలువరించాలని తీసుకున్న నిర్ణయంలో భాగంగా తెనాలి కోర్టు జూనియర్ సివిల్ జడ్జి ఏకా పవన్‌కుమార్ తొలి రోజు సోమవారం మూడు తీర్పులను తెలుగులో వెలువరించారు. వీటిల్లో రెండు ప్రామిసరీ నోట్లకు సంబంధించిన దావాలు కాగా మరొకటి చెక్ బౌన్స్ కేసు అని న్యాయస్థాన సిబ్బంది తెలిపారు.



న్యాయమూర్తి ఏకా పవన్‌కుమార్

సహకార సంఘాల ఉద్యోగుల సమ్మె

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని సహకార సంఘాల్లోని ఉద్యోగులు సోమవారం నుంచి సమ్మె బాట పట్టారు. ఈ మేరకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, బ్యాంకు సీఈవో ఫణికుమార్‌లకు సమ్మె నోటీసులను సోమవారం అందించారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మొవ్వా వెంకటేశ్వరరావు తెలిపారు. వినతిపత్రం అందించిన వారిలో జేఏసీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

డీసీసీబీ ఛైర్మన్ మల్లికార్జునరావుకు నోటీసు అందజేస్తున్న జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నాయకులు

నులిపురుగులను నులిమేద్దాం...

విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ నేడు

న్యూస్‌టుడే - కలెక్టరేట్

పిల్లల్లో అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణాల్లో నులి పురుగులు సమస్య ఒకటి. ఇవి ఉంటే రక్తహీనత, ఆకలి మందగించడం, నీరసం, ఆందోళన, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి రుగ్మతలు కనిపిస్తుంటాయి. ఈ నేపథ్యంలో చిన్నారులు, యువత ఆరోగ్యాన్ని కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫిబ్రవరి 17న జిల్లావ్యాప్తంగా జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమానికి శ్రీకారం చుట్టాయి. 19 ఏళ్లలోపు వారందరికీ అల్బెండజోల్ మాత్రలు ఇవ్వనున్నారు.

కేటగిరీలు	విద్యాసంస్థలు	విద్యార్థులు
ప్రాథమిక పాఠశాలలు	818	30,730
అప్పర్‌ప్రైమరీ స్కూల్స్	39	3,212
హైస్కూల్స్	192	54,265
ప్రైవేట్ స్కూల్స్	609	2,05,068
ప్రభుత్వ కళాశాలలు	149	78,022
అంగన్‌వాడీ కేంద్రాలు	1,480	1,00,640
మొత్తం	**3,287**	**4,71,937**

అల్బెండజోల్ మాత్రల పంపిణీ పూర్తి

అన్ని కేంద్రాలకు మాత్రల పంపిణీ పూర్తయింది. మంగళవారం అన్ని ప్రాంతాల్లోనూ పిల్లలకు వాటిని అందించేందుకు ఏర్పాట్లు చేశాం. మాత్రలు తీసుకోని వారిని గుర్తించి ఈ నెల 24న అందించేందుకు చర్యలు చేపడతాం. నులి పురుగుల మాత్ర వల్ల ఇబ్బందులుండవు. ఎవరికైనా వికారం, కడుపు నొప్పి వంటి ఇబ్బందులొస్తే సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లాలి. - **డీఎంహెచ్‌వో విజయలక్ష్మి**

40 నిమిషాల పాటు నిలిచిన ప్యాసింజర్ రైలు

దుగ్గిరాల, న్యూస్‌టుడే: విజయవాడ-తెనాలి-గుంటూరు ప్యాసింజర్ రైలును సోమవారం ఉదయం 40 నిమిషాల పాటు దుగ్గిరాలలో నిలిపి వేశారు. దుగ్గిరాల-పెదవడ్లపూడి మధ్యలో ట్రాక్ మీద విద్యుత్తు లైన్లు బాగుచేస్తున్నారని ఉదయం 9.20 గంటలకు రైలును ఆపేశారు. 10 గంటలకు సరఫరా ఇవ్వడంతో రైలు విజయవాడ బయలుదేరి వెళ్లింది.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	87,018
అమ్మకాలు:	82,824
నిల్వలు:	18,613

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)

334	13,500-21,500
నంబర్ 5	13,500-22,500
273	14,000-23,000
341	14,000-24,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-18,500
బాడిగ	14,000-25,000
దేవనూరు డీలక్స్	15,500-27,000
ఆర్మూర్	13,000-17,000

ఏసీ కామన్ వెరైటీ

334	13,500-20,000
నంబర్ 5	13,000-20,500
341	14,000-23,000
సూపర్ 10	13,500-22,500

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-18,000
బాడిగ	14,000-23,500
తాలు	7,600-12,000

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

LIC HFL
LIC HOUSING FINANCE LTD
LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్
విజయవాడ ఏరియా ఆఫీస్: 27-10-1/1, మొదటి అంతస్తు, ఉమియా నివాస్, అత్త రత్తయ్య వీధి, గవర్నర్ పేట, విజయవాడ-52002, ఫోన్: 0866-2571320.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 నందు చెప్పబడిన నిబంధనలు మరియు అందలి సెక్షన్ 13(12)తో కలిపి చదవబడే విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకొంటూ ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేసియున్నారని ఇందుమూలముగా తెలియజేయడమైనది. అయినప్పటికినీ మా నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను ఈ ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లింపులో విఫలమైనందున, ఈ దిగువ చెప్పబడిన సంతకందారుడు, ఈ దిగువ చెప్పిన ఆస్తులను సదరు పై చట్టం యొక్క సెక్షన్ 13(4) తో కలిపి చదవబడే నిబంధన 8 క్రింద భౌతికముగా స్వాధీనము చేసికొనియున్నారు.

లోన్ నెం. / ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీత పేరు	స్థిరాస్తి వివరములు	రిజర్వుధర (రూ.)	ధరావత్తు (రిజర్వు ధరలో 10%)	బ్యాంక్ వివరములు (ధరావత్తు జమచేయవలసిన)
లోన్ ఖాతా నెం. 711400005843 శ్రీ. శ్రీనివాసరావు కాసాని (ఋణగ్రహీత) మరియు శ్రీమతి. వేద సుప్రజ కాసాని (సహ-ఋణగ్రహీత) విజయవాడ ఏరియా ఆఫీసు: ఫోన్ నెం: 99515 34212 97040 20357	గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు పరిధి, మంగళగిరి మండలం, నవులూరి హామ్లెట్, యర్రబాలెం గ్రామ పంచాయతీ ఏరియా, నవులూరి గ్రామం, శ్రీనగర్ కాలనీ, బ్లాక్ నెం.10, ప్లాట్ నెం.88, సమీప డోర్ నెం.10-292/2 (డీడ్ ప్రకారం), డోర్ నెం. 10-283/1 (ట్యాక్స్ రశీదు ప్రకారం), డి. నెం.768/బి, రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం: 1941/2016, తేది 22.02.2016 ప్రకారం 277.5 చ॥గ॥ లేదా 232.02 చ॥మీ॥ స్థలంతో అందులోని క్రింది + మొదటి + రెండవ అంతస్తులు గల ఆర్‌సిసి రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు. హద్దులు: తూర్పు: 33 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.89, పడమర: ప్లాట్ నెం.98, ఉత్తరం: ప్లాట్ నెం.87.	రూ. 1,33,00,000/-	రూ. 13,30,000/- బిడ్ పెంపుదల మొత్తం రూ. 10,000/-	Beneficiary Name: LIC Housing Finance Ltd Branch Name: HDFC BanK Account Number:- LHFLVW711400005843 IFSC Code: HDFC0000109 Property Id:- VW711400005843

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://bankauctions.in
ఆస్తి తనిఖీ కొరకు మరియు ఆస్తి డాక్యుమెంట్స్ ఫోటోకాపీలు కొరకు తేదీ & సమయం	25.02.2026 & 26.02.2026 ఉ॥ 10:30 గం॥ల నుండి సా॥ 04:00 గం॥ల మధ్యన
టెండరు / సీల్డ్ బిడ్ సమర్పించుటకు చివరి తేది	05.03.2026 సా॥ 05.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	06.03.2026 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తులు (SARFAESI, చట్టం 2002 నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" & "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు ఆహ్వానిస్తున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువన చెప్పబడినవి:

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే", "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించే వీలులేని" ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం ఎల్.ఐ.సి హౌసింగ్ ఫైనాన్స్ వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s. 4Closure" వారిచే నిర్వహించబడును. 2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ https://bankauctions.in నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు M/s. 4Closure వారిని సంప్రదించవగలరు. సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ టి. జయప్రకాష్ రెడ్డి, ఫోన్: 8142000064, ఇ-మెయిల్ ఐడి: prakash@Bankauctions.in & info@bankauctions.in. 3) ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s. 4Closure" వారి https://bankauctions.in వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమ నిబంధనలు తెలుసుకొనవచ్చును. 4) ఇతర వివరములకు సంప్రదించండి. ఫోన్: 99515 34212 & 97040 20357.
* వేలం అన్ని ఇతర నిబంధనలు మరియు షరతులకు అధికారిక వెబ్‌సైట్ - https://online.lichousing.com/eauction/ లో అనుబంధం 2గా పేర్కొనబడ్డాయి.

తేది: 17.02.2026, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FOR SALE

బాపట్ల జిల్లా కర్లపాలెంలో రన్నింగ్‌లో వున్న ఐస్‌ప్లాంట్ సామాన్లు / KC3 కంప్రెషర్ / 60HP మోటార్ మొత్తంగా గాని, విడిగా గాని అమ్మబడును. సంప్ర॥ 94408 37832.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

Commercial plot 1373 sq.yds Inner Ring road, Guntur, with 1.25 lakhs Rent and bank loan for immediate sale. Call: 9573454266.

JOBS

Wanted Hostel Wardens (Male/ Female) & Floor Incharge in SIMS Group of Institutions Hostels, Qualification - Degree. Contact No. 9701666645 & 6304777593.

Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives, ✆ 98493 94835, 70753 45527.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్ ఎస్టేట్ సర్వీసెస్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50), టెలీకాలర్స్ (10), DDOలు (10) కావలెను. ✆ 78010 32689.

ప్రముఖ కలెక్షన్ ఏజెన్సీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు టెలికాలర్స్ అనుభవంగల వారు కావలెను. జీతము: 15k to 20k. కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA సర్టిఫికెట్ ఉన్నారికి ప్రాధాన్యత కలదు. జీతము:20k, సంప్రదించగలరు. ఫోన్ నెంబర్స్: 8919080894, 8309132382.

బ్యాంక్ వెరిఫికేషన్ ప్రాసెస్ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అవసరం 8125110304 అవసరమైన స్థానాలు: 522403 - సత్తెనపల్లి, 522616 - చిలకలూరిపేట, 522601 - నరసరావుపేట, నెల్లూరు నాన్ లోకల్, ఒంగోలు నాన్ లోకల్.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజీలో ఉద్యోగ ఖాళీలు: Senior బ్యాచ్ ఇన్‌ఛార్జీలు Gender: పురుషులు మాత్రమే. విద్యార్హత: ఇంటర్ నుండి డిగ్రీ వరకు. వయస్సు: 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య ఉండవలెను. నెలకు జీతము: 16,000/- వరకు ఇవ్వబడును. సంప్ర: ఫోన్: 9248722246.

గుంటూరులోని ప్రముఖ సంస్థ వారికి అకౌంటెంట్స్-2, మార్కెటింగ్ (M/F) లీడర్స్-50 కావలెను. హౌస్ వైఫ్స్, ఫ్రెషర్స్‌కి ప్రాధాన్యత. సంప్ర: 89776 24599.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/- 5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/- ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్‌ఛార్జిస్ మరియు క్యాంపస్‌ఇన్‌ఛార్జిస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14,000/- నుండి 21,000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి. వరకు.వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యిఉండాలి. సంప్ర: ఫోన్ నెం. 8978480435.

గుంటూరుసిటీలోని ప్రముఖబ్యాంక్ అనుబంధసంస్థతో కలిసిపనిచేయుటకు విశ్రాంతఉద్యోగులు, హౌస్‌వైఫ్ 10th పాస్, 50సం॥ పై వయస్సువారు కావలెను. 7036761665.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

గండాలయస్వామి కొండపైకి ప్లాస్టిక్ సీసాలు తేవొద్దు

మంగళగిరి, న్యూస్‌టుడే: అమావాస్య పురస్కరించుకుని గండాలయ స్వామిని దర్శించుకునే భక్తుల వాహనాలను కొండపైకి మంగళవారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే అనుమతించనున్నట్లు సహాయ కమిషనర్ సునీల్ కుమార్ తెలిపారు. కొండ ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ దృష్టిలో ఉంచుకుని స్వామి వారి వద్దకు వచ్చేవారు ప్లాస్టిక్ డబ్బాలు తీసుకురాకూడదని సూచించారు. స్వామివారికి దీపం వెలిగించే భక్తులకు నువ్వుల నూనె కొండపైనే అందిస్తామని వివరించారు.

సంక్షేమ పథకాలపై అవగాహన

పెదపాలెం(దుగ్గిరాల): కేఎల్‌యూ సీఎస్‌ఈ-2 విద్యార్థుల ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం పెదపాలెంలో సోమవారం ప్రారంభించినట్లు కార్యక్రమ అధికారి డాక్టర్ సీహెచ్ నాగమణి, సమన్వయకర్త డాక్టర్ పి.శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై విద్యార్థులు బృందాలుగా ఏర్పడి ఇంటింటికీ తిరిగి ప్రజల్లో అవగాహన ఏర్పరిచారు. పథకం పొందాలంటే కావల్సిన అర్హతలు, దరఖాస్తు విధానాన్ని వివరించారు. సర్పంచి పాటిబండ్ల కృష్ణప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు పుతుంబాక సాయికృష్ణ, విభాగాధిపతి తిరుపతిరెడ్డి, అధ్యాపకులు జోనాతన్, సురేష్ ఉన్నారు.

ముస్తాబైన మల్లేశ్వరుని రథం

మంత్రి లోకేశ్ సొంత నిధులు రూ.25 లక్షలతో పునరుద్ధరణ

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి రథం మంత్రి నారా లోకేశ్ సొంత నిధులతో ముస్తాబైంది. స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు ఈ రథంపై స్వామివారి గ్రామోత్సవం నిర్వహించనున్నారు. దాదాపు రూ.25 లక్షల వరకు రథం పునరుద్ధరణ కోసం మంత్రి లోకేశ్ తన సొంత నిధులను వెచ్చించి భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఏళ్ల తరబడి రథానికి మరమ్మతులు లేక ఊగిసలాడుతున్న వాహనంపైనే స్వామివారి ఊరేగింపు నిర్వహించేవారు. ఈ ఏడాది మంత్రి లోకేశ్ ప్రత్యేక దృష్టిసారించి రథం పునరుద్ధరణ చేయించి రంగులు వేయించారు. ఏటా శివరాత్రిని పురస్కరించుకుని స్వామివారి కల్యాణం అనంతరం రథంపై నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఉదయం 12 గంటలకు బ్రాహ్మణ సమారాధన నిర్వహిస్తారు.

రథోత్సవానికి హాజరుకానున్న మంత్రి లోకేశ్.. మంగళగిరిలో మల్లేశ్వరుని రథోత్సవానికి మంత్రి నారా లోకేశ్ హాజరుకానున్నారు. మల్లేశ్వరస్వామి దేవస్థానం ఆధ్వర్యాన జరిగే రథోత్సవంలో వేలాది మంది భక్తులు పాల్గొని రథాన్ని తాడుతో లాగుతూ స్వామివారి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహిస్తారు. ఆంజనేయస్వామి మిద్దె కూడలి వరకు వెళ్లి రథం తిరిగి ఆలయానికి చేరుతుంది.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందన.. తుళ్లూరు: మల్కాపురంలో సైడు కాలువల్లో మురుగు పేరుకుపోయిందని 'మేమున్నాం మీకు తోడుగా' కార్యక్రమం ద్వారా పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లారు. స్పందించిన పంచాయతీ కార్యదర్శి సాంబశివరావు పారిశుద్ధ్య కార్మికులతో కాలువలను శుభ్రం చేయించారు.

మంగళగిరి గ్రామీణం: నీరుకొండ గ్రామ ఎస్సీ కాలనీ డ్రైనేజీ స్తంభించిందని ప్రాంతవాసులు పంచాయతీ అభివృద్ధి అధికారి సత్యసాయి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన పూడిక తీయించి, బ్లీచింగ్ చల్లించారు. ★ చినకాకాని గ్రామ శివాలయం రోడ్డులో మురుగు నిలిచిందని శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ మోహన్‌కు స్థానికులు వివరించగా..స్పందించి శుభ్రం చేయించారు. ★ ఆత్మకూరు గ్రామ పరిధిలోని గణపతినగర్‌లో డ్రెయిన్ పూడిపోయి దుర్వాసన వస్తోందని గ్రామస్థులు శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ కరణ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన పూడిక తీయించారు.

అవసరం తీరేలా.. అవస్థలు తప్పేలా..

మంగళగిరిలో ఆధునిక శౌచాలయాలు
రూ.1.05 కోట్ల నిధులతో నిర్మాణం

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే

రాజధానికి ముఖద్వారంగా ఉన్న మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ఆధునిక మరుగుదొడ్లను ఏర్పాటు చేస్తున్నారు. మంత్రి నారా లోకేశ్ చొరవతో వీటి నిర్మాణానికి అధికారులు సంకల్పించారు. ఇందు కోసం రూ.1.05 కోట్లు వెచ్చించనున్నారు. ఇప్పటికే గౌతమ్ బుద్ధా రోడ్డులోని కాళీమాత ఆలయ సమీపంలో నూతనంగా నిర్మించిన శౌచాలయాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇవి రాజధాని ప్రాంతానికి వచ్చే సందర్శకులతోపాటు స్థానికులకు సౌకర్యవంతంగా ఉండడంతో మరో మూడు ప్రాంతాల్లో నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు. స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా వీటి నిర్మాణం శరవేగంగా సాగుతోంది. తాజాగా ఏపీఎస్ ఆర్టీసీ బస్ స్టాండ్ కూడలిలో ఆధునిక మరుగుదొడ్లు ప్రారంభానికి సిద్ధం అయ్యాయి. తాడేపల్లి పరిధిలోని కుంచనపల్లి ఆంధ్రరత్న ఎత్తిపోతల మార్గంలో, నులకపేట, మంగళగిరిలోని రాజీవ్ సెంటర్, మంగళగిరి మార్కెట్ ఏరియా, ఎన్నారై వైద్యశాలకు సమీపంలో గౌతం బుద్ధారోడ్డు పక్కనే మరికొన్నింటిని అందుబాటులోకి తీసుకురానున్నారు.

బస్‌స్టాండ్ కూడలిలో ఆధునిక మరుగుదొడ్లు

తప్పిన తిప్పలు.. ఇప్పటి వరకు నగర పరిధిలో మరుగుదొడ్ల వసతి లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. వివిధ శాఖల రాష్ట్ర కార్యాలయాలు, ఎయిమ్స్, ఎన్నారై ఆసుపత్రులు, వివిధ రాజకీయ పార్టీల ప్రధాన కార్యాలయాలు ఉండడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే వారి సంఖ్య నిత్యం వేలల్లో ఉంటోంది. ఈ నేపథ్యంలో కాలకృత్యాలు తీర్చుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ నేపథ్యంలో మంత్రి లోకేశ్ ఆదేశాలతో ఆధునిక టాయిలెట్లను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. దీనిపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మట్టి లారీల పట్టివేత

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: అక్రమంగా మట్టి తరలిస్తున్న మూడు లారీలను మంగళగిరి రూరల్ పోలీసులు యర్రబాలెం సమీపంలో ఆదివారం రాత్రి పట్టుకున్నారు. వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

హరహర మహాదేవ..!

కృష్ణాయపాలెంలో..

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి పరిధిలో శివరాత్రి పురస్కరించుకుని సోమవారం గ్రామోత్సవాలు నిర్వహించారు. కృష్ణాయపాలెం గ్రామంలో 3000 మందికి అన్నదానం నిర్వహించారు. యర్రబాలెంలో కోలాట భజనా బృందం, కేరళ డప్పులతో గ్రామోత్సవం వైభవంగా సాగింది.

వట్టిచెరుకూరు: విజయసంపాడు, ముట్లూరు, సౌపాడు గ్రామాల్లోని సహస్ర లింగేశ్వరుడు, రామలింగేశ్వరుడు, ఓంకారేశ్వరుని ఆలయాల్లో సోమవారం తెల్లవారుజామున అభిషేకాలు, కళ్యాణోత్సవాలు వైభవంగా జరిగాయి.

వట్టిచెరుకూరు: హాజరైన భక్తులు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడులోని శ్రీగంగాపార్వతీ సమేత దండేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ చేశారు. గ్రామోత్సవం నిర్వహించారు. కమిటీ ఛైర్మన్ చంద్రశేఖర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

అలంకరణలో దండేశ్వరస్వామి

కల్యాణం.. కమనీయం

దుగ్గిరాలలో వేంకటేశ్వరుని కల్యాణం

దుగ్గిరాల: స్థానిక రైలుపేటలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. అర్చకుల పవిత్ర వేదమంత్రాలు, భక్తుల గోవింద నామ స్మరణ మధ్య క్రతువు జరిగింది. అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు.

'రాష్ట్ర బడ్జెట్‌పై వైకాపా అసత్య ప్రచారాలు'

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌పై వైకాపా నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, సంక్షేమంలో కోత పెట్టారని చెబుతున్నారని, ఇది ఏమాత్రం సమంజసం కాదని ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. విద్యానగర్‌లోని నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్‌లో లోపాలు ఉంటే ప్రతిపక్ష నేతలు వాటిని ఎత్తిచూపాలి కానీ ప్రజలను తప్పుదోవ పట్టించకూడదన్నారు. కూటమి ప్రభుత్వ 20 నెలల పాలనపై ఎక్కడైనా చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ప్రజలు సంతృప్తిగా ఉండేందుకు బడ్జెట్‌లో అన్ని అంశాలను పొందుపర్చారన్నారు. కూటమి ప్రభుత్వ 20 నెలల పాలనలో రాష్ట్రంలో జీడీపీ 10.75 శాతం పెరిగిందన్నారు. ఎనిమిది లక్షల కోట్ల పెట్టుబడులు, ఆరు లక్షల ఉద్యోగాలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. గుంటూరు కార్పొరేషన్ పరిధిలో కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. చంద్రబాబు హయాంలో బిలియన్ల రాష్ట్రానికి వచ్చాయని, జగన్ హయాంలో బిలియన్ల కుటుంబంలోని గుంటూరు కూడా రాలేదని ఎద్దేవా చేశారు. రాజధాని అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా రూపుదిద్దుకోవడం ఖాయమని పేర్కొన్నారు.

సాంకేతిక నైపుణ్యాలు పెంచుకోవాలి

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: విద్యార్థులు తమ నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు ఇలాంటి కార్యశాలలు దోహదపడతాయని త్రీడీ ప్రింటింగ్ ట్రైనర్ సయ్యద్ ఖాజా మహమ్మద్ అన్నారు. కళ్ళం ఇంజినీరింగ్ కళాశాలలో రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ సహకారంతో త్రీడీ ప్రింటింగ్ వర్క్‌షాప్ సోమవారం జరిగింది. ఖాజా మాట్లాడుతూ.. అధునాతన తయారీ సాంకేతికతలపై విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలన్నారు. త్రీడీ మౌలిక అంశాలు, మోడలింగ్ పద్ధతులపై అవగాహన కల్పించారు. కళాశాల కార్యదర్శి ఉమాశంకరరెడ్డి, డెరెక్టర్స్ భరద్వాజ్, నవ్య, ప్రిన్సిపల్ డాక్టర్ బీఎస్‌బీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధితో పేదలకు భరోసా

అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్

తాడికొండ, న్యూస్‌టుడే: అర్హులైన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి అందేలా చేస్తామని తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటికే రూ.11.45 కోట్ల సహాయ నిధి అందించామని తెలిపారు. గుంటూరులోని తాడికొండ నియోజకవర్గ తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే అధ్యక్షతన సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల ప్రజలు పాల్గొని ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్‌కు వివిధ సమస్యలపై అర్జీలు అందించారు. సీఎం సహాయ నిధి కోసం ఎక్కువ వినతులు వచ్చాయి. ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిజిటల్ అరెస్టులు ఉండవు

మేడికొండూరు: మండలంలోని సిరిపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది. గుంటూరుకు చెందిన జేసీ లా కళాశాల విద్యార్థులు మాట్లాడుతూ డిజిటల్ అరెస్టులు ఉండవని, సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గృహహింస, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా, పోక్సో చట్టం తదితర అంశాలను వివరించారు. ప్రిన్సిపల్ బాలమోహన్‌రావు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ నేడు

దుగ్గిరాల: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం అల్బెండజోల్ మాత్రల పంపిణీ విషయమై మండల టాస్క్‌ఫోర్స్ సమావేశం సోమవారం దుగ్గిరాలలో జరిగింది. ఏడాది నుంచి 19 ఏళ్ల లోపు పిల్లలందరికీ మాత్రలు వేయనున్నట్లు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అబ్దుల్‌రెహమాన్ తెలిపారు. స్కూళ్లు, కళాశాలల్లో చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించనున్నట్లు చెప్పారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో జవహర్‌లాల్‌నెహ్రూ, డిప్యూటీ తహసీల్దార్ కనకదుర్గ తదితరులున్నారు.

చుట్టేసి.. సరఫరా ఆపేసి..

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: పొనుగుపాడు గ్రామంలో విద్యుత్తు స్తంభానికి పిచ్చి తీగలు అల్లుకున్నాయి. దీని వల్ల సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని స్థానికులు చెబుతున్నారు.

నీరు.. బేజారు

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: ఫిరంగిపురం గ్రామంలో తాగునీటి చెరువులో జమ్ము, తుటాకు అల్లుకుంది. నీరు రంగు మారుతున్నాయని జనం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా ఇక్కడి మంచి నీటి బావి గోడల చుట్టూ పాచి పేరుకుపోయింది. కలుషిత నీరు తాగాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఇక్కడ కాలువ ఉండాలేదీ..?

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు గ్రామంలో గుంటూరు ఛానల్ కాలువలో గుర్రపుడెక్క విపరీతంగా పెరిగిపోయింది. దుర్వాసన, విషసర్పాలు ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

శిథిల భవనంతో భయం..భయం

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: నూతక్కి గ్రామ లైబ్రరీ శిథిల స్థితికి చేరింది. ప్రమాదకరంగా ఇనుప ఊచలు బయటకు వచ్చి ఎప్పుడూ కూలిపోతాయో అని ఉద్యోగులు భయాందోళన చెందుతున్నారు. పలుమార్లు శ్లాబు పెచ్చులు ఊడిపడి గాయాలయ్యాయని గ్రామస్థులు చెబుతున్నారు.

పరిమితికి మించి.. ముప్పును పిలిచి..

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు పరిధిలో పరిమితికి మించిన మిర్చి లోడును లారీల్లో తరలిస్తున్నారు. ఆ బస్తాలపై కూలీలు కూర్చొని ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. మల్లాయపాలెం కూడలి నుంచి ప్రభుత్వ వైద్యశాల వరకు రోడ్డు తక్కువ వెడల్పుతో ఉంటుంది. పైనుంచి విద్యుత్తు హైటెన్షన్ వైర్లు వెళుతుంటాయి. ఈ వాహనాలతో ట్రాఫిక్ సమస్యతోపాటు ప్రాణాలకు ముప్పే.

రాకపోకలకు ఇక్కట్లు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి పట్టణంలో మొబైల్ క్యాంటీన్లు, పండ్ల అమ్మకాలను రోడ్డుపై వాహనాలను నిలిపి సాగిస్తున్నారు. దీని వల్ల రాకపోకలకు జనం ఇబ్బందులు పడుతున్నారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సత్తా

మంగళగిరి, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో ఈ నెల 14, 15 తేదీల్లో జరిగిన ఏపీ స్టేట్ సీనియర్ క్లాసిక్(మెన్‌అండ్‌ఉమెన్) పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో జిల్లాకు చెందిన నలుగురు పవర్‌లిఫ్టింగ్ క్రీడాకారులు పతకాలు సాధించినట్లు ఆ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయభాస్కరరావు, షేక్ సంధాని సోమవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. లలిత్య 76 కేజీల విభాగంలో బంగారు పతకం, ప్రదీప్‌కుమార్ 59 కేజీల విభాగంలో బంగారు, జశ్వంత్ 66 కేజీల విభాగంలో బ్రాంజ్, మోహిద్దిన్ 93 కేజీల విభాగంలో సిల్వర్ పతకాలను సాధించారు. ఓవరాల్‌గా గుంటూరు జిల్లా జట్టు మూడో స్థానంలో నిలిచిందని వారు పేర్కొన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

పల్లపాడు (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: పల్లపాడులో రూ.10 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రోడ్డుకు సర్పంచి వెంకాయమ్మ సోమవారం శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. త్వరలోనే పనులు పూర్తి చేస్తామని వివరించారు. ఉప సర్పంచి వీరరాఘవయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

రెండు వాహనాల సీజ్

మేడికొండూరు, న్యూస్‌టుడే: మేడికొండూరు మండలంలో సోమవారం అధికారులు విస్తృతంగా సోదాలు చేశారు. ఒక ఫిల్లింగ్ స్టేషన్లో ఆకస్మిక తనిఖీ చేశారు. సరైన అనుమతి పత్రాలు లేకుండా పెట్రోలియం ఉత్పత్తులు రవాణా చేస్తున్నట్లు గుర్తించారు. ఇందుకుగాను రెండు వాహనాలు ఉపయోగిస్తున్నట్లు నిర్ధారించి వాటిని సీజ్ చేశారు. సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ, తూనికలు, కొలతల శాఖ అధికారులు, పోలీసులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

ఈమని(దుగ్గిరాల), న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల నిమిత్తం మంగళవారం ఈమనిలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల సరఫరా నిలిపివేస్తున్నట్లు డిస్కం ఏఈ గోపీ సోమవారం తెలిపారు. ప్రజలు గమనించాలని కోరారు.

అన్నదాన కార్యక్రమాలు

మంగళగిరి : వడ్డన చేస్తున్న ఏపీఎస్పీ బెటాలియన్ కమాండెంట్ నగేష్‌బాబు

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి ఏపీఎస్పీ ఆరో బెటాలియన్‌లో మహాశివరాత్రి పురస్కరించుకుని పార్వతి సమేత అమరలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించి భక్తులకు అన్నప్రసాదం అందజేశారు. బెటాలియన్ కమాండెంట్ నగేష్‌బాబు దంపతులు, అడిషినల్ కమాండెంట్ ఆశీర్వాదం దంపతులు స్వామివార్లకు అభిషేకాలు నిర్వహించారు.

సోమేశ్వరస్వామి ఆలయంలో.. తాడేపల్లి: సీతానగరం సోమేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని సోమవారం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, తాడేపల్లి అధ్యక్షుడు అంబటి తిరుపతిరావు తదితరులు పాల్గొని అన్నదానాన్ని ప్రారంభించారు. పొన్నూరు మాజీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, ఆప్కో మాజీ ఛైర్మన్ గంజి చిరంజీవి, రాజేష్ పాల్గొన్నారు.

వ్యాస రచన పోటీల్లో ప్రతిభ

ప్రభాస్

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఎస్సీ మొదటి సంవత్సరం విద్యార్థి ప్రభాస్ జాతీయ స్థాయిలో హార్ట్‌ఫుల్‌నెస్ ఎడ్యుకేషన్ ట్రస్టు, శ్రీ రామచంద్ర మిషన్ ది కామన్‌వెల్త్ గ్లోబల్ ఫౌండేషన్ వారి సహకారంతో ఆన్‌లైన్‌లో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో 4వ స్థానం సాధించినట్టు ప్రిన్సిపల్ వీరరాఘవయ్య సోమవారం తెలిపారు. ఆ సంస్థ ప్రతినిధులు సుజాత, ఉమాదేవిలు విజేతకు ప్రశంసా పత్రం అందించారన్నారు.

క్రీస్తు సూక్తులు పాటించాలి

ప్రార్థనలో మేత్రాసన ఛాన్సలర్ కిరణ్

పెదనందిపాడు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ క్రీస్తు సూక్తులు పాటించి ప్రేమతత్వం అలవరచుకోవాలని మేత్రాసన ఛాన్సలర్ కిరణ్ అన్నారు. రావిపాడులోని ఆర్‌సీఎం చర్చి పునః ప్రారంభం సందర్భంగా సోమవారం విచారణ గురువు రాయప్ప సమిష్టి దివ్య పూజ నిర్వహించారు. కిరణ్ తన సందేశాన్ని కొనసాగిస్తూ.. క్రీస్తును ప్రార్థిస్తే చల్లని దీవెనలు పొందవచ్చన్నారు. సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

మాస్టర్ అథ్లెటిక్స్‌లో పతకాల పంట

నాగరమణేశ్వరి దంపతులను సత్కరించిన వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు శేషగిరిరావు, సభ్యులు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి పోటీలో ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించిన నాగరమణేశ్వరి అభినందనీయురాలని పెదనందిపాడు వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు డి.శేషగిరిరావు అన్నాడు. నాగులపాడుకు చెందిన ఆమె మధ్యప్రదేశ్‌లో జరిగిన జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో మూడు కిలోమీటర్ల నడక పందెం విభాగంలో బంగారు పతకం, 400 మీటర్లు, 200 మీటర్లు పరుగు పందెంలో ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకాలు, 100, 400 రిలే పరుగు పందెంలలో వరుసగా ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి కాంస్య పతకాలు సాధించిన నేపథ్యంలో సోమవారం నాగరమణేశ్వరి దంపతులను ఆయన, క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. పెదనందిపాడుకు నాగరమణేశ్వరి వన్నె తెచ్చారని ఇందుకు సహకరించి ప్రోత్సహించిన ఆమె భర్త రామసుబ్బారావును కూడా అభినందించారు. కార్యక్రమంలో సభ్యులు రాఘవయ్య, సత్యనారాయణ, లక్ష్మీశివరామప్రసాద్ పాల్గొన్నారు.

విద్యార్థుల విజయాలతో సమాజాభివృద్ధి

విద్యార్థులకు సామగ్రి అందజేస్తున్న పారిశ్రామికవేత్త ప్రసాద్‌బాబు, తదితరులు

కాకుమాను: విద్యార్థులు విజయం సాధించినప్పుడే సమాజ అభివృద్ధి జరుగుతుందని పారిశ్రామికవేత్త ప్రసాద్‌బాబు అన్నారు. కాకుమానులోని జడ్పీ పాఠశాలలోని పది విద్యార్థులతో ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో లక్ష్యం పెట్టుకుని పట్టుదలతో చదవాలన్నారు. అనంతరం ధ్రువీకరణ పత్రాలు పెట్టుకునే ఫైళ్లను అందించారు. పూర్వ విద్యార్థి, ఎన్నారై సునీత విద్యార్థులకు బ్యాగులను, ట్రై క్యాడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మాధవి సహకారంతో పరీక్ష రాసేందుకు సామగ్రిని విద్యార్థులకు బహూకరించారు. సర్పంచి ప్రసాద్, తెదేపా మండల అధ్యక్షుడు రాంగోపాల్, నాయకులు పూర్ణచంద్రరావు, ప్రధానోపాధ్యాయులు వెంకటరావు, విశ్రాంత ఉపాధ్యాయులు జవహర్‌రాణి, లక్ష్మీనారాయణ మహిళా మండలి అధ్యక్షురాలు సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

మోహన్‌కృష్ణకు అభినందనలు

పెదనందిపాడు: పెదనందిపాడుకు చెందిన మోహన్‌కృష్ణ ప్రత్తిపాడు నియోజకవర్గ సాంస్కృతిక విభాగానికి ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు తెదేపా అధిష్ఠానం నుంచి ఉత్తర్వులు అందాయి. తెదేపా నాయకులు ఆయనను అభినందించారు.

దస్తావేజు పోయినది

గుంటూరు జిల్లా, తాడికొండ మండలం, మోతడక గ్రామం, డోరు నెం. 3-92రు కాపురస్తులు ఉప్పుటూరి వెంకటపతిరావు గారి కుమారుడు ఉప్పుటూరి రామారావు (సెల్: 9550137697) అను నేను తెలియజేయునది-నా పేరిటకు అమరావతి సబ్ రిజిష్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడిన దఖలు దస్తావేజు నెం. 235/1978రు ఒరిజినల్ దస్తావేజును ఒక కవరులో పెట్టుకుని ది.10-01-2026న నా ఇంటి వద్ద నుండి తాడికొండకు వెళ్ళుచుండగా మార్గమధ్యలో ఎక్కడో పోయినది. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC మంగళగిరి బ్రాంచ్, 1వ అంతస్తు, సిఎ-5, సిఎఫ్‌సి ఏరియా, హోండా షోరూమ్ వెనుక, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు

(I) ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : శ్రీ అన్నపు రెడ్డి రామకృష్ణా రెడ్డి, తండ్రి : ఎ. రంగా రెడ్డి, డి.నెం.1-215, శివా రెడ్డి పాలెం, పోలేరమ్మ దేవాలయం, పెదకాకాని మండలం, పెదకాకాని గ్రామం, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522509. మరొక చిరునామా : శ్రీ అన్నపు రెడ్డి రామకృష్ణా రెడ్డి, తండ్రి : ఎ. రంగా రెడ్డి, డోర్ నెం.11-1445 దగ్గర, ఫ్లాట్ నెం.203, 1వ అంతస్తు, వసంత రెసిడెన్సీ, శ్రీ సహస్ర ఇన్‌ఫ్రా దగ్గర, మంగళగిరి మునిసిపాలిటీ, మరియు మండలం, గుంటూరు జిల్లా-522503
HTL Loan A/c No. 41799151614

(II) బకాయి మొత్తం : తేది.06.02.2026 నాటికి మొత్తం రూ. 41,56,157.00/- (అక్షరాల నలభై ఒక్క లక్షల యాభై ఆరు వేల నూట యాభై ఏడు రూపాయలు మాత్రమే) + పైన పేర్కొన్న మొత్తానికి కాంట్రాక్టువల్ రేటు ప్రకారం భవిష్య వడ్డీతో కలిపి ఇతర ఖర్చులు, కాస్ట్స్, చార్జీలు, మొ॥వితో కలిపి చెల్లించవలెను.

(III) డిమాండ్ నోటీసు తేది: 07.02.2026 NPA తేది: 08.06.2025

తనఖా పెట్టిన స్థిరాస్తి వివరములు

షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-రిజిస్ట్రార్, మంగళగిరి మున్సిపల్ ఏరియా, మంగళగిరి గ్రామం వద్ద డి నెం.136/A, డోర్ నెం.11-1445 దగ్గర మొత్తం విస్తీర్ణం 3630 చ॥గ॥లు లేదా 3035.1 చ॥మీ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 53.89 చ॥గ॥లు లేదా 45.05 చ॥మీ॥లులోని ప్రతిపాదిత వసంత రెసిడెన్సీ మల్టీ స్టోరీడ్ రెసిడెన్షియల్ భవనం డాక్యుమెంట్ నెం. 4050/2023, తేది.11.04.2023 ప్రకారం శ్రీ అన్నపు రెడ్డి రామకృష్ణా రెడ్డి, తండ్రి : ఎ. రంగా రెడ్డి గారికి చెందినది. హద్దులు : తూర్పు : కోట నాగభూషణం గారి ఆస్తి, దక్షిణం : పంట కాలువ, పడమర : కొండవీటి నాగులు గారి ఆస్తి, ఉత్తరం : 40 అ॥ల వెడల్పు రోడ్డు.

షెడ్యూల్-బి : పై 'ఎ' షెడ్యూల్ ఆస్తి నందు చెప్పబడిన స్థలంలోని నిర్మాణంలో ఉన్న "వసంత రెసిడెన్సీ" మల్టీ స్టోరీడ్ రెసిడెన్షియల్ భవనం 1వ అంతస్తు నందు ప్లింత్ ఏరియా 1010 చ॥అ॥లు, కామన్ ఏరియా 225 చ॥అ॥లు మరియు కార్ పార్కింగ్ ఏరియా 120 చ॥అ॥లుతో ఫ్లాట్ నెం.203 తో కలదు. హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

పైన చెప్పబడిన ఋణగ్రహీత/హామీదారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC బ్రాంచ్, మంగళగిరి, గుంటూరు జిల్లా వారి నుండి ఋణము పొందియున్నారు. సదరు ఋణమునకు పైన పేర్కొన్న ఆస్తిని హామీగా ఇచ్చియున్నారు. ఋణము యొక్క నియమ నిబంధనలనుసరించి సకాలంలో చెల్లించకపోవటచే సదరు ఖాతాను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి నియమ నిబంధనల ప్రకారం నిరర్థక ఖాతాగా పరిగణించబడినది. బ్యాంకువారు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపించిన డిమాండ్ నోటీసులు తిరిగి వచ్చినందున, ఋణగ్రహీత/హామీదారుల సంతకములు సరిగా లేనందున పత్రికా మూలకముగా మీకు మరల నోటీసు జారీచేయడమగుచున్నది. కావున మీరు పైన పేర్కొన్న మొత్తములను ఈ పత్రికా ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా వడ్డీ & ఇతర ఖర్చులతో కలిపి మొత్తమును చెల్లించవలసినదిగా కోరడమైనది. లేని పక్షంలో పైన పేర్కొన్న చట్టము ప్రకారము బ్యాంక్‌కు చెల్లించవలసిన బకాయిని రాబట్టుకొను నిమిత్తం తదుపరి చర్యలు గైకొనుట దిగువ సంతకందారునికి అనివార్యమవుతుంది.

తేది : 07.02.2026,
ప్రదేశం: మంగళగిరి

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఈ రోడ్డు బాగుపడదేమో..!

గుంతలు తేలి ఇలా..

దుగ్గిరాల, న్యూస్‌టుడే: ఎంతో పేరు పొందిన దుగ్గిరాల వ్యవసాయ మార్కెట్ యార్డుకు వెళ్లే దారి గుంతలతో దయనీయంగా ఉంది. మార్గమంతా ఛిద్రం కావడంతో వాహనాలు ఎక్కడ అదుపుతప్పి ప్రమాదాలు సంభవిస్తాయో అని అన్నదాతలు భయాందోళన చెందుతున్నారు. నిత్యం యార్డుకు పసుపు తెచ్చే వాహనాలు, తమ వ్యవసాయ ఉత్పత్తుల్ని గోదాముల్లో దాచుకునేందుకు వచ్చే వారు, కొన్న సరకును బయటకు తరలించే వ్యాపారులతో ఈ మార్గం రద్దీగా ఉంటుంది. కాగా, యార్డుకు నిధులున్నాయి. పాలకవర్గ సమావేశంలో రోడ్డు వేయాలని తీర్మానం చేశామని గొప్పగా చెప్పుకొన్నారు కూడా. కానీ ఇంత వరకు అడుగు ముందుకు పడడం లేదు.

ప్రజా సమస్యల పరిష్కారానికే 'జనతా వారధి'

అదనపు కమిషనర్ శకుంతలకు వినతి అందజేస్తున్న నాయకులు

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి, తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు మంగళగిరిలో సోమవారం భాజపా నాయకులు 'జనతా వారధి' కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతులు స్వీకరించి... వాటిని నగరపాలక అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. మంగళగిరి రైల్వేస్టేషన్లో బెంగళూరు వెళ్లే రైళ్ల నిలుపుదల చేయాలని, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద పేదలకు ఇళ్లు కేటాయించాలని తదితర సమస్యలపై వచ్చిన అర్జీలను అడిషినల్ కమిషనర్ శకుంతలకు అందజేశారు. పట్టణ భాజపా అధ్యక్షుడు మునగాల నాగేశ్వరరావు, అందె శివశంకరరావు, నరసింహారావు, రవికిరణ్, నాగేశ్వరరావు, యశోద కుమార్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

తెనాలి
• తెనాలి • పొన్నూరు

క్వారీ హుండీల ఆదాయం రూ.17,30,000

హుండీ ఆదాయం లెక్కిస్తున్న భక్తులు

చేబ్రోలు: క్వారీ బాలకోటేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం గతేడాది కంటే ఈసారి రూ.లక్షా రెండు వేలు అధికంగా వచ్చిందని ఈవో నరసింహారావు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 12 హుండీల ద్వారా రూ.6,03,208, టిక్కెట్ల విక్రయం రూ.7,40,500 కొబ్బరి కాయలు, పూజా ద్రవ్యాల అమ్మకం రూ.2,15,000 కొబ్బరిచిప్పలు పోగు చేసుకునేందుకు గాను రూ. 80 వేలు, గ్యాస్ పొయ్యిల ద్వారా రూ.34,500 దాతల ద్వారా రూ.57,390 మొత్తం రూ.పదిహేడు లక్షల ముప్పై వేలు సమకూరిందన్నారు.

పెద్ద రథోత్సవం నేడు

చేబ్రోలు, న్యూస్‌టుడే: చేబ్రోలులోని గాలిగోపురం వద్ద ఉన్న గంగాపార్వతీ సమేత నాగేశ్వరస్వామి పెద్ద రథోత్సవం మంగళవారం జరగనుందని ఈవో వినయ్‌కృష్ణ తెలిపారు. మహాశివరాత్రి పండగను పురస్కరించుకుని గత నాలుగు రోజులుగా ఆలయంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా ఆదివారం అర్ధరాత్రి స్వామివార్ల కల్యాణం నిర్వహించారు. సోమవారం చిన్నరథంపై గ్రామోత్సవం నిర్వహించారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)

అత్యధికం: 9800
అత్యల్పం: 8000
సగటు: 9000

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? తెనాలి పట్టణ నాజరుపేటలో పైపులైను పగిలి తాగునీరు వృథా అవుతుంది. **- లక్ష్మి, నాజరుపేట** ? తెనాలి పట్టణ సిద్ధార్థ కాలనీ ప్రధాన రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదు.
✔ సత్వరం మరమ్మతులు చేయిస్తాం. **- మున్సిపల్ కమిషనర్, రామఅప్పలనాయుడు**

స్పందన: తెనాలి పట్టణ కొత్తపేటలో రోడ్డు వెంబడి వ్యర్థాలు పడి ఉన్నాయన్న ఫిర్యాదుపై మున్సిపల్ సిబ్బంది స్పందించి వాటిని తొలగించారు. ★ తెనాలి పట్టణ కొత్తపేటలో విద్యుత్తు బోర్డు ప్రమాదకరంగా ఉందనే ఫిర్యాదు మేరకు అధికారులు స్పందించి మెష్ ఏర్పాటు చేయించారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

హమ్మయ్య రోడ్లు బాగుపడనున్నాయ్..!

తెనాలిలో కీలక రోడ్లకు రూ.25 కోట్లు మంజూరు

రోడ్డు (ఎక్కడి నుంచి ఎక్కడికి)	కిలో మీటర్లు	నిధులు (రూ.కోట్లు)
ఆటోనగర్ – నందివెలుగు	2.8	2
సిరిపురం – చివలూరు	3.8	3
చివలూరు – హనుమాన్‌పాలెం	5.97	4.9
ఐతానగర్ – నేలపాడు	4	3.50
అత్తోట – దంతలూరు	5	3.30
గుడిబండివారిపాలెం – దంతలూరు	2.4	2
బుర్రిపాలెం – చివలూరు	3	1.5
నేలపాడు – సిరిపురం	1.8	1.80
ఈమని క్రాస్ రోడ్డు – మున్నంగి	4.1	3
అంగలకుదురు – దండమూడి	1.4	70 లక్షలు
మొత్తం	34.27	25.07

నేలపాడు నుంచి సిరిపురం వరకు అధ్వానంగా రహదారి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

తెనాలి నియోజకవర్గంలోని కీలక రోడ్లు బాగుపడనున్నాయి. 10 ప్రధాన రహదారులకు కూటమి ప్రభుత్వం రూ.25 కోట్ల నిధులు మంజూరు చేసింది. గత ప్రభుత్వ పాలనలో రోడ్ల తీరుతో ప్రయాణికులు నానా ఇబ్బందులు పడ్డారు. ప్రజలు అప్పట్లో పలు మార్లు వినతులు అందించినా.. ఒక్క రూపాయి కూడా మంజూరు కాలేదు. ప్రజలకు ప్రధాన మౌలిక వసతి అయిన రోడ్ల రూపురేఖలను మార్చాలన్న పట్టుదలతో స్థానిక శాసనసభ్యుడు, మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించారు. వివరాలు ఇలా ఉన్నాయి.

9 నెలల్లో పూర్తి చేస్తాం - బి.శివనరసింహారావు, రోడ్లు భవనాల శాఖ ఏఈ, తెనాలి

కొత్త రోడ్ల మంజూరుకు సంబంధించి టెండర్ల దశ పూర్తయింది. వెంటనే పనులు ప్రారంభించి 9 నెలల్లోపు పూర్తి చేయించేలా ప్రణాళిక సిద్ధం చేసుకున్నాం. ఈ ప్రధాన రోడ్లతో పాటు సిరిపురం, మున్నంగి నుంచి పిడపర్తిపాలెం రోడ్ల మరమ్మతులకు కూడా రూ.64 లక్షలు మంజూరయ్యాయి. ఈ పనులతో పాటు వాటిని కూడా పూర్తి చేయిస్తాం.

లబ్ధిదారులు పది రోజుల్లో పనులు ప్రారంభించండి

నోటీసులు అందజేస్తున్న ఏఈ పద్మావతి

కొల్లిపర, న్యూస్‌టుడే: గృహనిర్మాణ లబ్ధిదారులకు అసిస్టెంటు ఇంజినీరు పద్మావతి నోటీసులు అందజేశారు. సోమవారం ఆమె మాట్లాడుతూ.. గృహనిర్మాణ లబ్ధిదారులకు ప్రభుత్వం నిధులు చెల్లించేందుకు సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. పునాది దశలో ఉన్న లబ్ధిదారులు పది రోజుల్లో పనులు ప్రారంభించాలన్నారు. మండల పరిధిలో 370 గృహ నిర్మాణాలు పునాదుల దశలో ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పర్యటనలో గృహనిర్మాణశాఖ సిబ్బంది రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలకోటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

అలంకరణలో స్వామివారు

చేబ్రోలు, న్యూస్‌టుడే: వడ్లమూడి క్వారీ బాలకోటేశ్వరస్వామి ఆలయానికి సోమవారం సాయంత్రం వరకు భక్తుల రద్దీ కొనసాగింది. తిరునాళ్ల సందర్భంగా ఆదివారం స్వామివారిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు. తెల్లవారు జామునుంచే భక్తులు బారులుదీరడంతో దర్శనానికి మూడు నుంచి నాలుగు గంటల సమయం పట్టింది. భక్తులు ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి మొక్కులు చెల్లించారు.

విశేష అలంకరణ.. సోమవారం తెల్లవారుజామున బాలకోటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం లింగోద్భవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు.

రాష్ట్రం ప్రగతి సాధించేలా బడ్జెట్

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్, పక్కన తెదేపా నాయకులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ప్రజలకు సంపూర్ణంగా సంక్షేమ పథకాల ఫలాలు అందిస్తూ, రాష్ట్రాన్ని ప్రగతి బాట పట్టేలా విధంగా బడ్జెట్ ఉందని, ఇది ప్రజా బడ్జెట్ అని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. తెనాలి తెదేపా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కేవలం అంకెలతో ప్రజలను మాయ చేయడానికి ప్రయత్నించారని, అప్పుడు అంకెలు కాకుండా వాస్తవాలు పక్కాగా వివరిస్తూ ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజకంగా ఉందన్నారు. ప్రధానంగా వ్యవసాయం, విద్య, వైద్యం, యువత, నీరు, సాంకేతికత, విద్యుత్తు, గ్రామాల అభివృద్ధి ప్రధాన రంగాలపై సమన్వయం చేస్తూ ప్రజలను సంతోషంగా ఉంచేలా, వారికి సుస్థిర మౌలిక సదుపాయాలు అందించేలా బడ్జెట్ రూపకల్పన జరిగిందన్నారు. మాటలతో ప్రజలను మోసం చేసిన వైకాపా నాయకులు ఈ బడ్జెట్ గురించి మాట్లాడటం హాస్యాస్పదమని, పారదర్శకతతో ప్రగతికి బాటలు వేసే ప్రజాశక్తి పట్టాభిషేకమని కూటమి ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నానని చెప్పారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన

విద్యార్థులతో మాట్లాడుతున్న ఈగల్ అధికారి సునీల్‌బాబు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సీఎస్ఆర్, ఈగల్ సంయుక్తాధ్వర్యంలో విద్యార్థులకు మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఫార్మసీ కళాశాలలో ఈగల్ గుంటూరు విభాగం అధికారి సునీల్‌బాబు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సునీల్ మాట్లాడుతూ.. విద్యార్థులు తెలిసీ తెలియని వయస్సులో మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. అనంతరం వారితో ఈగల్ పేజిని సబ్‌స్క్రైబ్ చేయించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య తేజోమూర్తిరావు, సీఎస్ఆర్ సంచాలకులు డాక్టర్ బబిత, ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటరమణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

కార్మికుల వేతనాలు చెల్లించాలి


అర్జీ స్వీకరిస్తున్న ఎంఈ శ్రీకాంత్

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: గతేడాదికి చెందిన మూడు నెలల వేతనాలు సకాలంలో చెల్లించక పురపాలిక పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న బదిలీ కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే చెల్లించి ఆదుకోవాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కె.బాబుప్రసాద్, డివిజన్ నాయకుడు షేక్ హుస్సేన్‌వలి పేర్కొన్నారు. సోమవారం పురపాలిక కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఎంఈ పినపు శ్రీకాంత్ అర్జీలు స్వీకరించారు. ఖాళీ స్థలాల్లో నిల్వ నీటితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తొలగింపు చర్యలు చేపట్టాలని ఆలపాటి నగర్, సుల్తానాబాదు వాసులు కోరారు.

ప్రహరీ నిర్మాణానికి రూ.5 లక్షల వితరణ

శంకుస్థాపన చేస్తున్న రాంప్రసాద్

తెనాలి(కొత్తపేట): పినపాడులోని మూగజీవాలకు వైద్య సేవలందిస్తున్న గ్రామీణ పశువుల ఆసుపత్రి ప్రహరీ నిర్మాణానికి రోటరీ క్లబ్ వైకుంఠపురం నేతృత్వంలో బి.జి.ఆర్.మైనింగ్ ఇన్‌ఫ్రా జూబ్లీ హిల్స్ హైదరాబాదు వారు రూ.5 లక్షల విరాళం చేసినట్లు జిల్లా గవర్నర్ ఎస్.రాంప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం ఆసుపత్రి ఆవరణలో నిర్వహించిన శంకుస్థాపన పనుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. విశ్రాంత పశుసంవర్ధక శాఖ ఆలపాటి వెంకట్రామయ్య ప్రహరీ నిర్మాణానికి విశేష కృషి చేసినట్లు ఆయన వివరించారు. అసిస్టెంట్ గవర్నర్ ఈదర పూర్ణచంద్, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నల్లూరి వెంకటేశ్వరరావు, జి.వి.నారాయణ, రీజనల్ సెక్రటరీ గుత్తా వెంకటరత్నం, కన్వీనర్ గంటి మురళీకృష్ణ, ఈదర శ్రీనివాసరావు, గుమ్మడి ప్రసాద్, పెదరావూరు డివిజన్ పశుసంవర్ధకశాఖ ఉప సంచాలకులు నాంచారయ్య, సహాయ సంచాలకుడు బి.నాగిరెడ్డి, సహాయ సర్జన్ మౌనిక, వీఎల్వో అబ్దుల్ కలాం ఆజాద్ పాల్గొన్నారు.

ఏఎన్‌యూలో ప్రారంభమైన ఎన్ఎస్ఎస్ శిబిరం

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ 3వ విభాగం వాలంటీర్లకు సోమవారం నుంచి ప్రారంభమైన ప్రత్యేక శిబిరాన్ని సమన్వయకర్త ఆచార్య దివ్యతేజోమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజ సేవ, పర్యావరణ పరిరక్షణ, గ్రామాభివృద్ధి కార్యక్రమాలను విద్యార్థులు నిర్వహించాలని సూచించారు. సమాజసేవలో మార్పులు తీసుకురావాలని చెప్పారు. ఈ ఏడు రోజుల శిక్షణతో ఎన్నో అంశాలను వాలంటీర్లు నేర్చుకోవాలన్నారు. ప్రోగ్రాం అధికారి డాక్టర్ సునీత తదితరులు పాల్గొన్నారు.

కనులపండువగా లింగేశ్వరుని గ్రామోత్సవం

నందివాహనంపై స్వామివారు

పొన్నూరు, న్యూస్‌టుడే: గంగాపార్వతీ సమేత శ్రీసహస్ర లింగేశ్వరస్వామివారికి సోమవారం ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం నంది వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గోపరాజు రమణకు జీవిత సాఫల్య పురస్కారం

ప్రముఖ సినీనటుడు, దర్శకుడు గోపరాజు రమణకు యజ్ఞేశ్వర వెంకటరమణమూర్తి పొన్నెకంటి పోతరాజు ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వారు జీవిత సాఫల్య పురస్కారాన్ని అందించారు. తెనాలి మండలం కొలకలూరులో సోమవారం రాత్రి జరిగిన వేడుకలో తహసీల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో దీప్తి, సత్యవతి, పొన్నెకంటి శశికిరణ్, చక్రవర్తి, రత్నాకర్, హరికృష్ణ, ప్రసాద్, మురళీధర్, శరత్ వెంకయ్య, సాంబశివరావు, కృపాకర్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో కళాభిమానులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

అడగకుండానే ఇచ్చారు.. అందినకాడికి గుంజారు..!

వైకాపా పాలనలో లేఔట్ల లబ్ధిదారుల వద్ద భారీగా దండుకున్న ఆర్పీలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే

పెదరావూరు లేఔట్‌లో పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు

గత వైకాపా పాలనలో ప్రభుత్వ లేఔట్లలో ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో నిర్మాణానికి.. స్వయం సహాయ సంఘాల మహిళా గ్రూపు సభ్యులకు అదనంగా రుణం ఇప్పించినందుకు గానూ మెప్మా విభాగ ఆర్పీలు పెద్ద మొత్తంలో ముడుపులు పుచ్చుకున్నారు. వీరి కమీషన్ల కోసం రుణం తీసుకోని వారిని బెదిరించారు. నిర్మాణానికి ఆసక్తి లేదని చెప్పిన వారి ఇళ్ల పట్టాలు రద్దు చేస్తామని భయపెట్టారు. దీంతో ఆసక్తి లేకున్నా తీసుకున్న వారికి వడ్డీతో సహా రుణం చెల్లించడం పెనుభారంగా మారింది. అప్పటి నుంచి నిర్మించుకునే శక్తిలేని వారి ఇళ్లు పునాదుల దశల్లోనే నిలిచిపోయాయి. స్వార్థపూరిత రాజకీయాలతో గత పాలకులు పట్టణానికి సుదూరంగా ఇళ్ల స్థలాలు ఇచ్చి మౌలిక వసతులు కల్పించకుండా గాలికొదిలేశారు ప్రభుత్వం ఇచ్చిన నిధులతో ఇళ్లు పూర్తికావని భావించిన లబ్ధిదారులు.. నిర్మాణానికి ఎక్కువ మంది ఆసక్తి చూపకపోగా, మిగిలిన వారు నానా తంటాలు పడి పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో ఆర్పీల భారి నుంచి కాపాడాలని పొదుపు సంఘాల మహిళలు కోరుతున్నారు.

అదును చూసి...

పట్టణ పరిధిలోని పెదరావూరు, జగ్గడిగుంటపాలెం, బుర్రిపాలెం, నేలపాడు, గోలిడొంకల ప్రభుత్వ లేఔట్లలో సుమారు 2 వేల మైన లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసింది గత ప్రభుత్వం. వారికి ప్రభుత్వం నుంచి ఇచ్చే సాయానికి తోడుగా చెంచుపేట బ్యాంకులో రూ.50 వేల నుంచి రూ.10 వేల వరకు రుణం ఇప్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఇదే అదనుగా ఆర్పీలు బ్యాంకు అధికారుల కళ్లు కప్పారు. రూ.50 వేలు రుణం ఇప్పించి అందులో రూ. పది వేలు వసూలు చేసినట్లు చెప్పి వాపోయారు. వాటిలో 569 ఇళ్లు పూర్తవ్వగా.. మిగిలినవి వివిధ దశల్లో నిలిచిపోయాయి.

రూ.10 వేలు వసూలు..

నా ఇంటి నిర్మాణానికి నిధుల్లేవని చెప్పినా బ్యాంకు రుణం ఇప్పిస్తామన్నారు. పనులు మొదలు పెట్టాలని బలవంతంగా బ్యాంకు వద్దకు పిలిపించి మాట్లాడి రూ.10 వేలు తీసుకుని మిగిలినవి ఇచ్చారు.
- మద్దు అనూష, తెనాలి

పదిలో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

నాజర్‌పేట గురుకులంలో పదో తరగతి విద్యార్థులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్షలు మార్చి 16 నుంచి ప్రారంభంకానున్నాయి. గిరిజన సంక్షేమ గురుకులాల్లో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా జిల్లా సంక్షేమాధికారి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, యూటీఎఫ్ వారు తయారు చేసిన స్టడీ మెటీరియల్ చదివించి రోజూ పరీక్షలు నిర్వహిస్తున్నారు. మరో పక్షం రోజుల్లో గ్రాండ్ టెస్టు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

★ గత తెదేపా ప్రభుత్వం 2016లో జిల్లాలోని కొన్ని గిరిజన వసతిగృహాలను గురుకులాలుగా మార్పు చేసి ఏడుగురు పొరుగుసేవల ఉపాధ్యాయులను నియమించింది. పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్లను నియమించే లోపు ప్రభుత్వం మారింది. గత వైకాపా పాలనలో బోధకులు లేక విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. ఇటీవల కూటమి ప్రభుత్వం డీఎస్సీ నిర్వహించి టీచర్లను నియమించింది. గుంటూరు అడవి తక్కెళ్లపాడు, తెనాలి నాజర్‌పేట, ఆర్.ఆర్.నగర్ గురుకులాల్లో 35 మంది పదో తరగతి చదువుతున్నారు.

★ టీజీటీల రాకతో మెరుగుపడ్డాం. సందేహాలు నివృత్తి చేస్తున్నారు. ఈ సారి అందరూ మంచి మార్కులతో ఉత్తీర్ణులవుతాం.
- అద్దూరి మణికంఠ, పదోతరగతి విద్యార్థి

19 ఏళ్లలోపు వారికి నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలి

డిప్యూటీ డీఎంహెచ్‌వో అన్నపూర్ణ

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: నులిపురుగులు పిల్లల ఎదుగుదల, సామర్థ్యం, ఆరోగ్యాన్ని దెబ్బతీయడంతో వ్యాధుల బారిన పడతారని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ పేర్కొన్నారు. ఈ నెల 17న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా 1 నుంచి 19 ఏళ్ల వారికి మాత్రలు ఉచితంగా అందించనున్నట్లు తెలిపారు. వాటిని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలకు రాని పిల్లలను తల్లిదండ్రులు సమీపంలోని ఏఎన్ఎం, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయా వద్దకు తీసుకెళ్లి వేయించాలని సూచించారు.

కొల్లిపర, న్యూస్‌టుడే: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించామని వైద్యాధికారిణి గంటా నేహ తెలిపారు. సోమవారం కొల్లిపర మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. మండల స్థాయిలో 4060 మంది 19 సంవత్సరాల లోపు చిన్నారులు, విద్యార్థులను గుర్తించామన్నారు. 70 మంది వైద్య సిబ్బంది కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. మాత్రలు వేసుకోని చిన్నారులకు ఈ నెల 24న రెండో విడత కార్యక్రమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. ఎంపీడీవో విజయలక్ష్మి, డీటీ రాజేష్, ఎంఈవో 2 ఝాన్సీలత తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న అధికారులు

నిధుల కేటాయింపుపై హర్షం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: బడ్జెట్‌లో మైనారిటీల కోసం అధికంగా నిధులు కేటాయించినందుకు కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు రాష్ట్ర వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ఇస్మాయిల్ బేగ్ తెలిపారు. తెనాలిలో సోమవారం ఆయన మాట్లాడారు.

దావా సమన్లు

మహారాజశ్రీ గుంటూరు స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ ఫర్ మొబైల్ వారి కోర్టులో
ఓ.యస్. నెం. 798/2024

బిట్వీన్ :
నాగిశెట్టి కృష్ణ కుమారి వగైరా. ... వాదులు
మరియు
గుండేపల్లి సుశీల వగైరాలు. ....ప్రతివాదులు
టు,
D-1: గుండేపల్లి సుశీల,భర్త.సురేష్,
D-2: గుండేపల్లి సురేష్ బాబు, తండ్రి.శివయ్య, ఇరువురు నివాసం:డోర్ నెం.6-92,కొప్పురావు గ్రామం,పెదకాకాని మండలం, గుంటూరు జిల్లా.
పై నెంబరు దావాలో ప్రతివాదులైన మీకు సమన్లు నిమిత్తం శ్రీ కోర్టు వారు ది.26-02-2026నకు వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల అక్షేపణలు తెలుపు కొనగలరు. వాయిదా తేది:26-02-2026

జూపూడి రంగ రాజు, జూపూడి యజ్ఞదత్,
వాది తరపు అడ్వకేట్స్, రైలు పేట,గుంటూరు, సెల్: 9848391848

అన్నప్రసాద వితరణ

పాతశివాలయాంలో క్యూలైన్లో భక్తులు..

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా సోమవారం పట్టణ గంగానమ్మపేట, సుల్తానాబాదు వడ్డెర కాలనీ శివాలయాల్లో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా 11 ఏళ్ల నుంచి ఏటా 3 వేల మందికి పాతశివాలయం ఆవరణలో అన్నదానం చేస్తున్నట్లు మణికంఠ, మార్కండేయ సేవా సమితి వారు పేర్కొన్నారు. 4 వేల మందికి అన్నదానం చేసినట్లు సుల్తానాబాదు శివాలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం, తెదేపా నాయకులు రావి కృష్ణమోహన్, కోగంటి రోహిత్, ఈవో వి.వి.రమణకుమారి పాల్గొన్నారు.

సుల్తానాబాదులో..

మిలనోస్త్రావ్ 5.0లో సత్తా

విద్యార్థులను అభినందిస్తున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: చలపతి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్ ప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి క్రీడా సమ్మేళనం 'మిలనోస్త్రావ్-5.0'లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఫార్మసీ విద్యార్థులు సత్తా చాటారు. బాలికల షాట్‌పుట్‌లో ద్వితీయ సంవత్సరం చదువుతున్న రిషిత ప్రథమ బహుమతి, మూడో సంవత్సర విద్యార్థిని దివ్య ద్వితీయ బహుమతి, బాలికల కబడ్డీలో రన్నరప్ సాధించారు. బాలికల విభాగంలో ఓవరాల్ రన్నరప్‌గా నిలిచారు. బాలుర విభాగంలో కబడ్డీ, త్రోబాల్, వాలీబాల్ క్రీడల్లో పాల్గొన్నారు. మిలనోస్త్రావ్-5.0లో రన్నరప్ సాధించిన బాలికలను ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ సోమవారం అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య దివ్యతేజోమూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

సేవలు అందించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి

తెనాలి సుల్తానాబాద్‌లోని మార్తా నర్సింగ్ విద్యా సంస్థలో సోమవారం విద్యార్థుల స్వాగత, వీడ్కోలు వేడుకలు సందడిగా జరిగాయి. తహసీల్దార్ గోపాలకృష్ణ, మున్సిపల్ కమిషనర్ రామఅప్పలనాయుడు, గ్రూప్ వన్ విజేత నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై నర్సింగ్ వృత్తి గొప్పదనాన్ని వివరించి సామాజిక సేవలు అందించే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యాసంస్థల ఛైర్మన్ యనమల ఈశ్వర్ పర్యవేక్షించారు. విద్యార్థులు నృత్యాలతో సందడి చేశారు. అనంతరం గురువులను ఘనంగా సత్కరించారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

రథోత్సవం.. మురిసిన భక్తజనం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: కల్యాణమూర్తులు పర్వతవర్ధినీ సమేత రామేశ్వరస్వామి దివ్య రథోత్సవం భక్తుల ఆనందోత్సవాల మధ్య సోమవారం రాత్రి పట్టణంలో వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన 45 అడుగుల ఎత్తు రథంలో స్వామివార్లు ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ మహోత్సవాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. గంగానమ్మపేట, గాంధీ చౌక్, నెహ్రూ మెయిన్ రోడ్డు మీదుగా సాగిన రథయాత్ర భక్తులతో కిక్కిరిసింది. ఈవో వి.వి.రమణకుమారి, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కన్నెగంటి భాస్కరరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

రథంపై భక్తులకు దర్శనమిస్తున్న దేవతామూర్తులు

స్థలం ఆక్రమించారని నిరసన

చేబ్రోలు, న్యూస్‌టుడే: తమ స్థలాన్ని హార్వెస్ట్ ఇండియా సంస్థ యజమాని సురేష్ ఆక్రమించాడని ఫిర్యాదు చేస్తే రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోగా.. మీ స్థలం రికార్డుల్లో లేదని చెప్పడంతో రోడ్డుపై కూర్చుని నిరసన తెలిపినట్లు బాధితులు చెప్పారు. వడ్లమూడి గరువుపాలెంకు చెందిన క్రాంతిశ్రీ కుటుంబానికి చెందిన స్థలం 20 సెంట్లు హార్వెస్ట్ ఇండియా పక్కనే ఉంది. అందులో కొంత భాగం 2013లో శ్రీనివాసరావుకు విక్రయించినట్లు వారు తెలిపారు. శ్రీనివాసరావు నుంచి 2016లో ఆ స్థలాన్ని సురేష్ కొనుగోలు చేసి మొత్తం స్థలాన్ని ఆక్రమించుకుని గోడ కట్టేసి తమ స్థలంలోకి తమను రానీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని బాధితులు వాపోయారు. ఇటీవల కొలతలు వేయాలని దరఖాస్తు చేసుకుంటే గత నెలలో రెవెన్యూ సిబ్బంది వచ్చినప్పటికీ. . సురేష్ రాకపోవడంతో వాయిదా పడిందని.. మళ్లీ దరఖాస్తు చేస్తే సోమవారం కొలతలు వేస్తామని వచ్చిన సర్వే సిబ్బంది వెనుతిరిగి వెళ్లి పోయారన్నారు. తమకు న్యాయం జరగకపోవడంతో రోడ్డుపై కుటుంబ సభ్యులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. పోలీసులు అక్కడికి చేరుకుని సర్దిచెప్పడంతో నిరసన విరమించారు. దీనిపై తహసీల్దార్ శ్రీనివాసశర్మ న్యూస్‌టుడేతో మాట్లాడారు. 2016లోనే వారి స్థలం వారికి చూపించడం జరిగిందన్నారు. ఇరువర్గాల వద్ద స్థలానికి సంబంధించిన పత్రాలు ఉన్నాయని రాజీకి వస్తేనే రీ సర్వే చేయగలుగుతామని.. ఒక్క వర్గం వస్తే రీ సర్వే చేయలేమన్నారు. ఇకపై ఈ వివాదం కోర్టు పరిధిలోనే చూసుకోవాలన్నారు.

రోడ్డుపై కూర్చుని నిరసన వ్యక్తం చేస్తున్న క్రాంతిశ్రీ కుటుంబ సభ్యులు

వేలం ప్రకటన

మహారాజశ్రీ పొన్నూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
E.P. No. 5/2021 in O.S. No. 54/2019

Between:
షేక్ మొహమ్మద్ హనీఫ్ ...పిటీషనరు/డి. హెచ్. ఆర్.
మరియు
పఠాన్ సకురా బేగం ...రెస్పాండెంట్/జె.డి.ఆర్.

పై నెంబరు E.P. No. 5/2021 లో పిటీషనరు డి. హెచ్. ఆర్. యొక్క డిక్రీ బాకీ వసూలు నిమిత్తం రెస్పాండెంట్ జె.డి.ఆర్. యొక్క ఈ దిగువ E.P. షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారిచే ది. 05-03-2026 తేది ఉదయం 10.30 ని॥ లగాయతు వేలం వేయబడును. సదరాస్తిని వేలంలో పాడుకొనుటకు ఆసక్తికలిగినవారు శ్రీ కోర్టు వారి ఎదుట ప్రత్యక్షంగా హాజరై వేలం పాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు: గుంటూరు జిల్లా, తెనాలి రెవిన్యూ జిల్లా, పొన్నూరు సబ్ జిల్లా, పొన్నూరు మున్సిపల్ ఏరియా, పొన్నూరు మండలం, పొన్నూరు టౌన్, 25వ వార్డు, ఇటికంపాడు రోడ్, పొన్నూరు గ్రామం D.No. 431/1 లో Ac 0.05 సెంట్లులలో గ్రౌండ్ ఫ్లోర్ ఆర్‌సిసి బిల్డింగ్ Door No. 20-2-8 ఆస్తికి హద్దులు. **తూర్పు:** రేటూరు మోహనరావు, 60 1/2 లింకులు, **దక్షిణం:** షేక్ సుబాన్ గారి ఇల్లు మరియు స్థలం 82 1/4 లింకులు, **పడమర:** కొప్పాక చినపాపయ్య గారి మిగతా భూమి 60 1/2 లింకులు, **ఉత్తరం:** కొప్పాక చిన పాపయ్య గారి మిగతా భూమి 82 1/4 లింకులు. పై హద్దులలో 0.05 సెంట్ల ఇంటి స్థలం మరియు గ్రౌండ్ ఫ్లోర్ ఆర్.సి.సి. డాబా అన్ని వసతులు కల్గి ఉన్న ఆస్తి.

Amin Value: 30,00,000/- **DHR Value: 10,00,000/-**
ఫర్‌దర్ హియరింగ్: 12-03-2026 **వేలం తేది: 05-03-2026**

N.B: E.C.దాఖలా షెడ్యూల్ దాఖలాస్తిపై ఎలాంటి అన్యాక్రాంత్యములు లేవు.

ఇట్లు
మల్లెల ఈరేసు, అడ్వకేట్ & నోటరీ
దాంద్రపాటి నాసరమ్మ, అడ్వకేట్
పొన్నూరు-522 124, Ph: 94405 18613

పొన్నూరు
15-2-2026

గుంటూరు తూర్పు

అజ్ఞానాన్ని తొలగించే ఉపనిషత్తులు

గుంటూరు సాంస్కృతికం: ఉపనిషత్తులు వేదాల చివరి భాగమని, బ్రహ్మ విద్య, ఆత్మజ్ఞానం, ఆధ్యాత్మికత సారాంశాన్ని తెలియజేస్తాయని చిన్మయ మిషన్ సువీరానంద స్వామి అన్నారు. బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలోని అన్నమయ్య కళావేదికపై సోమవారం జరుగుల బంగారుబాబు, శివకుమారి దంపతుల సౌజన్యంతో 'ఉపనిషత్ ప్రవంతి' అంశంపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. సువీరానందస్వామి మాట్లాడుతూ మనిషిలోని అజ్ఞానాన్ని తొలగించి, సత్యం, మోక్ష మార్గాన్ని ఉపనిషత్తులు బోధిస్తాయన్నారు.

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 14, వంగ 28, బెండ 25, పచ్చిమిర్చి 46, కాకర 42, క్యారెట్ 24, క్యాబేజీ 18, బీర 40, దొండ 45, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 35, దోస 34, పొట్ల 25, చామ 23, గోంగూర 10, తోటకూర 15, చుక్కకూర 15, మెంతికూర 5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 25, కీర 42, క్యాప్సికం 65, అల్లం 75, ఫ్రెంచి బీన్స్ 60, సొర 10, అరటి 8. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

☛ జాకీర్‌హుస్సేన్‌నగర్ మూడోలైన్‌లోని సైడు కాలువల్లో పూడికలు చేరి మురుగునీటి పారుదలకు ఆటంకంగా ఉందని స్థానికుడు అహ్మద్‌అలీ 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్‌కు తెలియజేశారు. ఆయన సిబ్బందిని పంపి పూడికలు తీయించారు. ☛ మారుతీనగర్ రెండోలైన్‌లో చెత్తకుప్పలు పేరుకుపోయి వీధి అపరిశుభ్రంగా మారిందని స్థానికుడు శ్యాం సమస్యను ప్రజారోగ్య అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వారు సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరించారు.

- నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే

రూ.కోటి వెచ్చించినా నిరుపయోగమే..!

ప్రగతికి నోచుకోని ఉద్యోగనగర్ పార్కు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే

ప్రభుత్వాలు, అధికారులు మారుతున్నా.. నగరంలోని ఉద్యోగనగర్ పార్కు పరిస్థితి మాత్రం మారలేదు. నగరంలోని ఉద్యోగనగర్ పార్కు ఏర్పడి దశాబ్దాలు గడిచినా అభివృద్ధికి నోచుకోవడంలేదు. కాలనీ ఏర్పడిన సమయంలో పార్కుకు విశాలమైన స్థలం కేటాయించి కొంత మేర అభివృద్ధి చేశారు. నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నప్పటికి సౌకర్యాలు కల్పనలో నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఇప్పటికీ నడవటానికి సరైన ట్రాక్ లేక వాకర్స్ ఇబ్బందులు పడుతున్నారు. ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసినప్పటికీ ఇవి ప్రజలకు ఉపయోగపడడంలేదు. వాకింగ్ ట్రాక్ అభివృద్ధి చేస్తామని వైకాపా హయాంలో పాలకులు హామీ ఇచ్చినా అమలుకు నోచుకోలేదు.

☛ ప్రభుత్వాలు మారినప్పుడల్లా గుత్తేదారులు మారుతున్నారు తప్ప పనులు పూర్తి చేయడం లేదు. పార్కులో అభివృద్ధి పనులకు మూడు నెలల క్రితం శంకుస్థాపన చేసినా ప్రారంభించలేదు. కాపలాదారుడు లేకపోవడంతో ఉయ్యాల బల్లలు, ఓపెన్ జిమ్‌లోని పరికరాలు చోరీకి గురయ్యాయి.

అధ్వానంగా వాకింగ్ ట్రాక్

వైకాపా హయాంలో నాసిరకంగా పనులు

2019-24 మధ్య కాలంలో రూ.కోటికి పైగా నిధులు ఖర్చు చేసి పార్కులో పనులు చేశారు. గతంలో ఉన్న వాకింగ్ ట్రాక్‌ను తొలగించి కొత్తగా వేసినప్పటికీ పనులు పూర్తి చేయకుండానే మధ్యలో వదిలేశారు. దీంతో ప్రజలు ట్రాక్‌పై నడవడానికి వీల్లేకపోవడంతో నిధులు నిరుపయోగంగా మారాయి. ఓపెన్ జిమ్‌లో పరికరాలు అమర్చినా వేదిక అధ్వానంగా ఉండడంతో ప్రజలు వాటివైపు రావడానికి భయపడుతున్నారు. వైకాపా ప్రభుత్వం హయాంలో చేసిన పనుల్లో నాణ్యత లోపించడంతో గోడలు బీటలు వారాయి. గేటు సమీపంలో నిర్మించిన వేదికకు వేసిన గ్రానైట్ రాళ్లు కొన్ని ఊడిపోగా.. మరి కొన్ని ధ్వంసమయ్యాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో ఉద్యానంలో సగం పనులు చేసినప్పటికీ గుత్తేదారుడికి మొత్తం బిల్లులు చెల్లించారన్న ఆరోపణలున్నాయి. కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులైనా దృష్టి సారించి ఉద్యోగనగర్ పార్కును అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నాణ్యత లేకుండా చేసిన పనులు

పరిష్కారంలో జాప్యం ఉంటే వివరణ ఇవ్వాలి

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ మయూర్ అశోక్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, అర్జీల పరిష్కారంలో జాప్యం జరిగితే అర్జీదారులకు వివరణ ఇవ్వాలని కమిషనర్ మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కౌన్సిల్ హాల్‌లో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పట్టణ ప్రణాళిక 11, ఇంజినీరింగ్ 14, రెవెన్యూ 15, ప్రజారోగ్య 3, అకౌంట్స్ విభాగం 3 చొప్పున ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. వాటిని ఆయా విభాగాల అధికారులు నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. కమిషనర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్, ఇతర మార్గాల ద్వారా వచ్చే ప్రజాఫిర్యాదులు, సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డీసీ జి.సాంబశివరావు, సీపీ రాంబాబు, సీఎంవోహెచ్ డాక్టర్ శాంతికళ, ఎస్ఈ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కిక్ బాక్సింగ్‌లో విజేతకు అభినందన

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ పేర్కొన్నారు. ఈ నెల 4 నుంచి 8 వరకు దిల్లీలో నిర్వహించిన ఓపెన్ ఇండియా ఇంటర్నేషనల్ కిక్ బాక్సింగ్ పోటీల్లో పాతగుంటూరుకు చెందిన చెన్న పవన్‌కుమార్ రెండో స్థానంలో నిలిచి రజత పతకం గెలుచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన్ను ఎమ్మెల్యే నసీర్ తన క్యాంప్ కార్యాలయంలో అభినందించారు.

పవన్‌కుమార్‌ను అభినందించిన ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

ప్రతిభ కనబరిచిన చిన్నారులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: విజయవాడలో ఈ నెల 14న నిర్వహించిన రాష్ట్రస్థాయి అబాకస్ పోటీల్లో గుంటూరులోని వెంకటేశ్వర పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ధనావత్ లాస్య భాయ్, చల్ల నందిని విజేతలుగా నిలిచారని పాఠశాల డైరెక్టర్ బత్తిన మల్లికార్జునరావు తెలిపారు. సోమవారం పాఠశాలలో ఇద్దరు విద్యార్థులను అభినందించారు.

విజేతలతో పాఠశాల డైరెక్టర్ మల్లికార్జునరావు

అభివృద్ధి పనులు చేపట్టేలా చర్యలు

నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ కార్యాలయానికి ఎదురుగా ఉన్న గాంధీపార్కును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని కమిషనర్ మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. సోమవారం గాంధీపార్కు, ట్రావెలర్స్ బంగ్లాను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ పార్కులో చేపట్టాల్సిన పనులు, టికెట్ విక్రయాల ద్వారా వస్తున్న ఆదాయం వివరాలతో సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. పచ్చదనం పెంచేందుకు దృష్టి సారించాలన్నారు. డివైడర్లపై ఉన్న మొక్కలకు అదనపు ట్రిప్పులతో నీటిని అందించాలన్నారు. అనంతరం ట్రావెలర్స్ బంగ్లా పరిశీలించి గృహాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ఎస్ఈ వెంకటేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

గాంధీపార్కులో పిల్లల రైలును పరిశీలిస్తున్న కమిషనర్ మయూర్ అశోక్

ప్రమాణ స్వీకారోత్సవానికి శ్రేణులు తరలిరావాలి

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: మిర్చియార్డు పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి జనసేన శ్రేణులు భారీగా తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య పిలుపునిచ్చారు. మిర్చియార్డు డైరెక్టర్‌గా నియమితులైన జనసేన పార్టీ నగర కార్యదర్శి కటకంశెట్టి విజయలక్ష్మి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులతో విద్యానగర్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈనెల 20న జరగనున్న ప్రమాణ స్వీకారానికి సంబంధించి జనసమీకరణ, రూట్ మ్యాప్ తదితర అంశాలపై చర్చించారు. వెంకటరోశయ్య మాట్లాడుతూ యార్డు పాలకవర్గంలో వైస్ ఛైర్మన్ పదవితో పాటు రెండు డైరెక్టర్ పదవులు జనసేనకు దక్కడం హర్షణీయమన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాయబ్ కమాల్ మాట్లాడుతూ చేబ్రోలు హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో జరగనున్న ప్రమాణ స్వీకరణకు గుంటూరు అర్బన్ పరిధిలోని 57 డివిజన్ల నుంచి పార్టీ శ్రేణులు తరలిరావాలన్నారు. అనంతరం విజయలక్ష్మిని సత్కరించారు. కార్యక్రమంలో మాణిక్యాలరావు, హరి, ప్రసాద్, రాజు, రవీంద్ర, కోటి, రాధాకృష్ణ, అలివేలు, అన్నపూర్ణాదేవి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

యార్డు డైరెక్టర్‌గా ఎన్నికైన విజయలక్ష్మితో జనసేన నేతలు

ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గం ఎన్నికకు నామినేషన్ల స్వీకరణ పూర్తి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గం ఎన్నికకు నామినేషన్ల స్వీకరణ సోమవారంతో పూర్తయిందని ఎన్నికల అధికారి, డీసీ సీహెచ్.శ్రీనివాస్ తెలిపారు. కార్యదర్శి పదవికి 8, ఉపాధ్యక్ష పదవికి 5, కోశాధికారికి 5, సహాకార్యదర్శికి 7, కార్యనిర్వాహక సభ్యుల పదవులకు 18 నామినేషన్లు దాఖలైనట్లు పేర్కొన్నారు. 17న నామినేషన్ల జాబితా ఎన్టీఆర్ స్టేడియంలో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. 19న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్క్రూటినీ అనంతరం చెల్లుబాటయ్యే నామినేషన్లను ప్రకటిస్తామని అన్నారు. 20న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, అదే రోజు తుది అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని చెప్పారు.

నామినేషన్ స్వీకరిస్తున్న ఎన్నికల అధికారి శ్రీనివాస్

విద్యార్థినులను అభినందిస్తున్న ప్రసాద్, రోహిణీదేవి

ప్రాంగణ ఇంటర్వ్యూల్లో 53 మంది ఎంపిక

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: లక్ష్మీపురం 8వ లైన్ అభ్యుదయ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం పైకర్ సర్వీస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఈ-4యు-ఇంగ్లిష్ ఫర్ యు సంస్థల ప్రతినిధులు ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు కళాశాల డైరెక్టర్ బీఎస్‌కే ప్రసాద్ తెలిపారు. 53 మంది విద్యార్థినులు ఎంపికయ్యారని తెలిపారు. వారిని డైరెక్టర్ ప్రసాద్, ప్రిన్సిపల్ వి.రోహిణీదేవి అభినందించారు.

విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రల పంపిణీ

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవంలో భాగంగా మంగళవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయలక్ష్మి అన్నారు. సోమవారం డీఎంహెచ్‌వో తన ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో గుంటూరు జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల బాలబాలికలకు, పాఠశాలలు, కళాశాలల్లో చదివే విద్యార్థులకు ఉచితంగా అందజేస్తామన్నారు.

ధరల స్థిరీకరణకు మరిన్ని నిధులివ్వాలి

పట్నంబజారు, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌లో ధరల స్థిరీకరణకు మరిన్ని నిధులు కేటాయించాల్సి ఉండాల్సిందని ఛాంబర్ గౌరవ అధ్యక్షుడు ఆతుకూరి ఆంజనేయులు అన్నారు. జిన్నాటవర్ సెంటర్‌లోని ఛాంబర్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్‌లో పరిశ్రమలు, రాజధాని అమరావతికి నిధులు కేటాయించటం హర్షణీయమన్నారు. కొత్తగా పరిశ్రమలు స్థాపించే వారిని ప్రోత్సహించేందుకు పారిశ్రామిక విద్యుత్తు ఛార్జీల్లో రాయితీలు ప్రకటించాలని కోరారు. మాల్స్‌ను ప్రోత్సహించకుండా చిరు వ్యాపారుల అభ్యున్నతికి ప్రత్యేక నిధులు కేటాయించాలన్నారు. ఛాంబర్ అధ్యక్షుడు యేల్చూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వాస్తవిక అంచనాలతో రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందించటం హర్షణీయమన్నారు. సమావేశంలో ఆతుకూరి నగేష్, టీవీఎల్ వీరాంజనేయులు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

నగరపాలకసంస్థ: నగరంలో అభివృద్ధి పనులు వేగవంతం చేసేందుకు ఆయా విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ మయూర్ అశోక్ ఆదేశించారు. సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం నగరంలో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వార్డు సచివాలయంలో జరుగుతున్న, జరగనున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. రహదార్ల విస్తరణ, డ్రెయిన్ల నిర్మాణ సమయంలో పట్టణ ప్రణాళిక విభాగం అధికారులతో సమన్వయం చేసుకోవాలని చెప్పారు. విద్యుత్తు స్తంభాల తరలింపు విషయంలో ఆ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడాలని ఎస్ఈని ఆదేశించారు. అదనపు కమిషనర్ ఓబులేసు, ఎస్ఈ వెంకటేశ్వరరావు, సీపీ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

గుంతను ఇలా వదిలేస్తే ఎలా..?

రైల్వేస్టేషన్ నుంచి డొంకరోడ్డుకు వెళ్లే మార్గంలో తాగునీటి పైప్ లైన్ మరమ్మతుల కోసం గుంతను తవ్వి వదిలేశారు. చుట్టూ రక్షణ చర్యలు లేకపోవడంతో ప్రమాదకరంగా ఉందని వాహనచోదకులు ఆందోళన చెందుతున్నారు. **-న్యూస్‌టుడే, గుంటూరు నేరవార్తలు**

మరమ్మతులు చేయని రోడ్డుతో ప్రజలు అవస్థలు

ఆనందపేట 2వ లైనులోని రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. వాహనదారులు ఇటుగా వెళ్తూ గుంతలో పడి గాయాల పాలవుతున్నారు. రోడ్డు మరమ్మతులు చేయాలని పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. **-న్యూస్‌టుడే, పట్నంబజారు**

పాడైన పట్టాలు.. దుకాణదారులకు ఇబ్బందులు

ఎన్టీఆర్ రైతుబజారులో దుకాణాల ఎదుట పట్టాలు పాడై రైతులు, పూల వ్యాపారులు ఇబ్బందులు పడుతున్నారు. పూలు, కూరగాయలు పాడైపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షాపుల ఎదుట శాశ్వత పట్టాలు ఏర్పాటు చేయాలని పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం ఉండడం లేదని వాపోతున్నారు. **-న్యూస్‌టుడే, పట్నంబజారు**

మూత ఏర్పాటు చేయరూ..

పాతబస్టాండ్ సెంటర్‌లో మురుగుకాలువ గుంతపై మ్యాన్‌హోల్ ఏర్పాటు చేయలేదు. ఇటీవల అధికారులు ఇక్కడ మరమ్మతులు చేయించారు. మ్యాన్‌హోల్ అసంపూర్తిగా ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. స్థానికులు ప్రమాదసూచికగా పట్టీలతో బోర్డును ఏర్పాటు చేశారు. **న్యూస్‌టుడే, పట్నంబజారు**

మద్యం దుకాణానికి దరఖాస్తుల స్వీకరణ

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పెదనందిపాడు మండలంలో ఒక మద్యం దుకాణానికి నూతన లైసెన్సు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని గుంటూరు ఎక్సైజ్ సూపరింటెండెంట్(ఈఎస్) వి.అరుణకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 సాయంత్రం 5 గంటలలోపు గుంటూరు-1, 2, ప్రత్తిపాడు, మంగళగిరి, తెనాలి, పొన్నూరులోని ఎక్సైజ్ పోలీసుస్టేషన్‌లలో ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ పద్ధతుల్లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. 23న గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో లాటరీ పద్ధతిలో లైసెన్సుదారును ఎంపిక చేస్తామని తెలిపారు.

వైభవంగా లింగోద్భవ అభిషేకం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కొత్తపేట శివాలయంలో శివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రి లింగోద్భవకాల అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. ప్రధానార్చకులు దండిబొట్ల వేణు స్వామివారికి అభిషేకాలు చేశారు. పట్టువస్త్రాలతో స్వామివారిని అలంకరించి పూజలు జరిపారు. ఈవో వీరారెడ్డి, పాలకమండలి ఛైర్మన్ శేషతల్ప సాయి, సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.


పట్టువస్త్రాల అలంకరణలో స్వామివారు

స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులకు సూచన

గుంటూరు నగరం: వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం జిల్లాలో ప్రైవేటు ఆసుపత్రులు, రక్త పరీక్ష, స్కానింగ్ కేంద్రాల నిర్వాహకులు పూర్తి వివరాలు డీఎంహెచ్‌వో కార్యాలయంలో నమోదు చేసుకోవాలని జిల్లా వైద్యారోగ్య అధికారిణి డాక్టర్ విజయలక్ష్మి పేర్కొన్నారు. ఈ ప్రక్రియ 30 రోజుల లోపు పూర్తి చేసుకోకపోతే వాటి లైసెన్సులు చెల్లనవిగా పరిగణిస్తామని తెలిపారు. సందేహాలు ఉంటే కార్యాలయంలో సంప్రదించి నివృత్తి చేసుకోవాలని అన్నారు.

తాత్కాలిక పెన్షన్ మంజూరు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు ఔషధ నియంత్రణ పరిపాలన విభాగంలో ఉప సంచాలకుడిగా పనిచేసిన మోతికి వెంకట శివ సత్యనారాయణ వరప్రసాద్‌కు తాత్కాలిక పెన్షన్ మంజూరు చేస్తూ హెల్త్ సెక్రటరీ సౌరభ్‌గౌర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనపై శాఖాపరమైన విచారణలు పూర్తికాని నేపథ్యంలో తాత్కాలిక పెన్షన్ మంజూరు చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మీరు స్పందిస్తే.. సమస్య తీరు..

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: సమాజంలోని ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాటిని పరిష్కరించాలని కోరుతూ ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో అర్జీలను అందిస్తున్నారు. అధికారులు స్పందిస్తే తమ సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే ఆశతో సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్‌లో అర్జీలు అందించారు. పీజీఆర్ఎస్‌కు వచ్చిన పలు అర్జీలిలా..

పింఛను ఇప్పించరూ: గుంటూరు నగరం శ్రీనగర్‌కు చెందిన సీహెచ్ సురేష్ ఒంటరి వ్యక్తి. గతంలో కూలి పనులు చేసుకునేవారు. ప్రస్తుతం పక్షవాతంతో ఎటువంటి పని చేయలేకపోతున్నారు. సదరంలో దరఖాస్తు చేసుకోగా 75 శాతం వికలాంగుడిగా గుర్తింపు వచ్చిందని, అధికారులు స్పందించి పింఛను ఇప్పించి జీవనాధారానికి సహకారం అందించాలని విన్నవించారు.

ప్రైవేటు ఆసుపత్రుల్లో ధరల బోర్డులు ప్రదర్శించాలి: ఆసుపత్రుల్లో రోగుల పరీక్షలు, స్కానింగ్, రక్తపోటు, మధుమేహం పరీక్షలు, ఐసీయూ తదితర సేవలకు ధరలు నిర్ణయించినా ప్రైవేటు ఆసుపత్రుల్లో ధరల జాబితా బోర్డులు ప్రదర్శించడం లేదని గర్తపురి వినియోగదారుల కౌన్సిల్ అధ్యక్షుడు చదలవాడ హరిబాబు పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ధరల జాబితా బోర్డులు ఏర్పాటు చేయించాలని కోరారు.

అర్జీలను స్వీకరిస్తున్న డీఆర్వో ఎన్.ఎస్.కె.ఖాజావలి

ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు వినతి: మంగళగిరిలో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని మూవ్‌మెంట్ ఫర్ పీస్ జస్టిస్ ప్రతినిధులు పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. గుంటూరు, తెనాలి, మంగళగిరి, విజయవాడ నగరాలు మైనార్టీ విద్యార్థుల కేంద్రాలుగా ప్రసిద్ధి చెందాయని, ఈ ప్రాంతాల్లో అనేక మంది ఉర్దూ కవులు, పండితులు ఉన్నారన్నారు.

కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించేందుకు వచ్చిన కాటమ్మ, కుటుంబ సభ్యులు

ఆదుకుంటామన్నారు.. విస్మరించారు..

పెద్దదిక్కుగా ఉండే కుమార్తె డయేరియాతో చనిపోవడంతో పిల్లలతో జీవనం కష్టంగా మారిందని గుంటూరు శారదాకాలనీకి చెందిన మద్దెల కాటమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో వైకాపా ప్రజాప్రతినిధులు, అధికారులు కుటుంబాన్ని పరామర్శించి సొంతగూడు కట్టిస్తామని, పిల్లల చదువు, కుటుంబానికి జీవనాధారం కల్పిస్తామని చెప్పారని, నేటికీ హామీ నెరవేర్చలేదని పీజీఆర్ఎస్‌లో ఆమె వినతిపత్రం అందించారు. కుమార్తె చనిపోయాక రూ.5 లక్షల పరిహారం ఇచ్చి.. అనేక హామీలు గుప్పించినా ఒక్కటీ చేయలేదన్నారు. నలుగురు పిల్లలతో ఇంటి అద్దెలు చెల్లించలేని దయనీయ పరిస్థితి ఉందంటూ ఆమె కన్నీరు పెట్టుకున్నారు.

అంబటి కుటుంబ సభ్యులకు కారుమూరి పరామర్శ

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు గుంటూరు సిద్ధార్థనగర్‌లోని నివాసంలో సోమవారం పరామర్శించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రెడ్‌బుక్ పాలన చేస్తుందని, ఇది మంచిది కాదన్నారు. ప్రజలు మెచ్చుకునేలా పాలన చేయాలని సూచించారు.

అసాంఘిక శక్తులను ఉపేక్షించొద్దు

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించొద్దని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ సూచించారు. క్యాంప్ కార్యాలయంలో ఆయన పోలీసు అధికారులతో సమావేశమయ్యారు. బస్టాండ్ ప్రాంతంలో పిక్‌పాకెటింగ్, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. గంజాయిపై ఉక్కుపాదం మోపాలన్నారు. రంజాన్ మాసం సందర్భంగా మసీదుల వద్ద ప్రత్యేక రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

బస్సులో బంగారు ఆభరణాల చోరీ

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఎస్వీఎన్ కాలనీకి చెందిన స్వరూపరాణి అనే మహిళ శనివారం ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు 15 సవర్ల బంగారు ఆభరణాలను చోరీ చేశారని పాతగుంటూరు పోలీసులు తెలిపారు. సోమవారం కేసు నమోదు చేసినట్టు వెల్లడించారు. ఆమె ఆభరణాలను బ్యాగ్‌లో భద్రపరిచి హ్యాండ్‌బ్యాగ్‌లో ఉంచారని, దొంగలు దానిని అపహరించారని చెప్పారు.

వృద్ధుడి మృతిపై కేసు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంపాలెంలోని ఓ చర్చివద్ద ఈ నెల 15న అపస్మారక స్థితిలో ఉన్న గుర్తు తెలియని వృద్ధుడిని పోలీసులు జీజీహెచ్‌కు తరలించారు. అతడు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడని కేసు నమోదు చేశామని నగరంపాలెం సీఐ సత్యనారాయణ తెలిపారు.

జగనన్న ఇళ్ల పట్టాలు.. ఓట్ల కోసం డ్రామాలు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం పేదలకు జగనన్న ఇళ్ల పట్టాలు కార్యక్రమం పేరుతో ఓట్ల కోసం డ్రామాలాడిందని, లేఔట్లు వేయకుండా, హద్దులు చూపకుండా, నీరు, రోడ్డు, విద్యుత్తు వంటి సదుపాయాలు కల్పించకుండా పేదలకు ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ చేసి మోసం చేసిందని భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు మండిపడ్డారు. జనతా వారధి కార్యక్రమంలో భాగంగా సోమవారం పీజీఆర్ఎస్‌లో ప్రజల సమస్యలపై కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రం అందించారు. చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ హడావుడిగా పేదల పేరుతో రిజిస్ట్రేషన్లు చేయడం వల్ల ప్రస్తుత ప్రభుత్వం వారికి కొత్తగా స్థలాలను కేటాయించక, ఇల్లు కట్టుకోలేక బాధితులు బాధపడుతున్నారని తెలిపారు. వారంతా ఆ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని కోరుతున్నారని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో కార్యకర్తల స్థలాలను అధిక ధరలకు ప్రభుత్వానికి విక్రయించి అవినీతి సొమ్మును పెంచుకున్నారన్నారు. పేదలకు ఇళ్లు మాత్రం కట్టించి ఇవ్వలేదని, ఇది పేదల ఆత్మగౌరవం, హక్కులపై జరిగిన దాడిగా పేదలు భావిస్తున్నారన్నారు. వినతిపత్రం అందించిన వారిలో జనతా వారధి కన్వీనర్ తోట శ్రీనివాస్, కోకన్వీనర్ కత్తి సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించేందుకు వచ్చిన భాజపా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు, నాయకులు

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలి

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: విద్యార్థులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలని ప్రగ్యాత్మిక టెక్నాలజీస్ శిక్షణ హెడ్ అమిత్ కె.చౌదరి తెలిపారు. అమరావతి రోడ్డులోని హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో బీటెక్ విద్యార్థులకు సోమవారం రెండు కార్యశాలలను ప్రిన్సిపల్ డాక్టర్ చిన్నం సుబ్బారావు ప్రారంభించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 'ఐవోటీ సిస్టమ్స్ డిజైన్ అండ్ అప్లికేషన్స్' అనే అంశంపై ప్రగ్యాత్మిక టెక్నాలజీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యశాలలో అమిత్ కె.చౌదరి మాట్లాడారు. వివిధ పరికరాలకు సెన్సార్లను అంతర్జాలం ద్వారా అనుసంధానించి, డేటాను సేకరించి, విశ్లేషించి నిర్ణయాలను తీసుకోవడానికి కావాల్సిన శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ★ తృతీయ సంవత్సరం విద్యార్థులకు 'సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హ్యాకింగ్' అంశంపై హైదరాబాద్‌కు చెందిన సింక్రో సర్వ్ టెక్నాలజీస్ కంపెనీ ఆధ్వర్యంలో ఈ కార్యశాలను కార్పొరేట్ సైబర్ సెక్యూరిటీ ట్రైనర్, జీవీఆర్ టెక్నాలజీస్ సీఈవో అట్లూరి సృజన్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కార్యశాలలో విద్యార్థులకు సైబర్ దాడుల నుంచి డేటాను రక్షించడానికి, డిజిటల్ వ్యవస్థల భద్రతను నిర్ధారించడానికి అవసరమైన నైపుణ్యాల్లో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి.మల్లికార్జున ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ వజ్రాల నర్సిరెడ్డి, అకడమిక్ సమన్వయకర్త కె.మధుసూదనరావు, విభాగాధిపతులు వి.రమాదేవి, పి.స్నేహలత పాల్గొన్నారు.

కార్యశాలలో మాట్లాడుతున్న చౌదరి

కనులపండువగా వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణోత్సవం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: సీతానగర్‌లోని బ్రహ్మంగారి ఆలయం వద్ద సోమవారం శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమాంబ స్వామివార్ల వార్షిక కల్యాణమహోత్సవం కనులపండువగా నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు నీలా శివ శంకర్ పూజలు జరిపారు.

(c) eenadu

గుంటూరు పశ్చిమ

ప్రమాణ స్వీకారోత్సవానికి శ్రేణులు తరలిరావాలి



యార్డు డైరెక్టర్‌గా ఎన్నికైన విజయలక్ష్మితో జనసేన నేతలు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: మిర్చి యార్డు పాలకవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవానికి జనసేన శ్రేణులు భారీగా తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య పిలుపునిచ్చారు. మిర్చియార్డు డైరెక్టర్‌గా నియమితులైన జనసేన పార్టీ నగర కార్యదర్శి కుటుంబశెట్టి విజయలక్ష్మి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, డివిజన్ అధ్యక్షులతో విద్యానగర్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈనెల 20న జరగనున్న ప్రమాణ స్వీకారానికి సంబంధించి జనసమీకరణ, రూట్ మ్యాప్ తదితర అంశాలపై చర్చించారు. వెంకటరోశయ్య మాట్లాడుతూ యార్డు పాలకవర్గంలో వైస్ ఛైర్మన్ పదవితో పాటు రెండు డైరెక్టర్ పదవులు జనసేనకు దక్కడం హర్షణీయమన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాయబ్ కమల్ మాట్లాడుతూ వేదిక హనుమయ్య కంపెనీ ప్రాంగణంలో జరగనున్న ప్రమాణ స్వీకరణకు గుంటూరు అర్బన్ పరిధిలోని 57 డివిజన్ల నుంచి పార్టీ శ్రేణులు తరలిరావాలన్నారు. అనంతరం విజయలక్ష్మిని సత్కరించారు. కార్యక్రమంలో మాణిక్యాలరావు, హరి, ప్రసాద్, రాజు, రవీంద్ర, కోటి, రాధాకృష్ణ, అలివేలు, అన్నపూర్ణాదేవి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

గెలిచినా.. ఓడినా రూ.లక్ష విరాళం

మాట్లాడుతున్న షేక్ లాల్‌వజీర్

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ స్టేడియం ఎన్నికల్లో కార్యదర్శి పదవికి పోటీ చేస్తున్న తాను ఓడినా, గెలిచినా స్టేడియం అభివృద్ధికి రూ.లక్ష విరాళం అందజేస్తానని వాకర్స్, లాఫింగ్ క్లబ్ అధ్యక్షుడు షేక్ లాల్ వజీర్ పేర్కొన్నారు. గుంటూరులో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. స్టేడియం ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు ఎన్నో కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు. లాఫింగ్ క్లబ్ వ్యవస్థాపకుడిగా వందలాది మంది వృద్ధుల ఆరోగ్యానికి కృషి చేస్తున్నామన్నారు. మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ ద్వారా సీనియర్ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామని, వేసవి శిక్షణ శిబిరాల సమయంలో పిల్లలకు అల్పాహారం అందజేస్తున్నట్లు వివరించారు. కార్యదర్శిగా పోటీ చేస్తున్న తనను గెలిపించి మరింతగా సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

80086 22566, 97042 53525, 80085 74897

? నగరంపాలెం రెడ్డి హాస్టల్ రోడ్డులో మురుగు కాలువల చెంత పిచ్చి మొక్కలు ఉండడంతో దోమలు వ్యాపిస్తున్నాయి. **- స్థానికులు, నగరంపాలెం** ✔ మొక్కలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- అంగడి వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

? మహాత్మాగాంధీ నగర్ రెండో లైన్‌లో గెలాక్సీ బార్ పక్కనున్న కాలువలో పూడిక తీయకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. **- స్థానికులు, వీవీపీ రోడ్డు** ✔ పారిశుద్ధ్య సిబ్బందితో సైడ్ కాలువలో పూడికలు తీయిస్తాం. **- అంగడి రాజేష్, శానిటరీ సూపర్‌వైజర్, - న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

విధుల్లోకి నాగమణెమ్మ

కలెక్టరేట్: ఎన్టీఆర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారిగా పని చేస్తూ సస్పెన్షన్‌కు గురైన ఎస్.నాగమణెమ్మను తిరిగి విధుల్లోకి తీసుకుంటూ వ్యవసాయ శాఖ ఎక్స్-అఫిషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆమెకు మంగళగిరిలోని ఆత్మా డైరెక్టర్ కార్యాలయంలో డీపీడీగా పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

ధర వరలు



కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 14, వంగ 35, బెండ 24, పచ్చిమిర్చి 46, కాకర 42, బీర 40, క్యాప్సికమ్ 26, క్యాబేజీ 18, క్యారెట్ 24, దొండ 45, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 35, దోస 34, సొర 17, పొట్లకాయ 25, అరటికాయ 10, పెద్ద చిక్కుడు 52, చామదుంప 24, బీట్‌రూట్ 25, మునగ 16, కీరదోసకాయ 42, బీన్స్ 60 క్యాప్సికం 60, కొత్తిమీర 20, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 45, అల్లం 75, వెల్లుల్లి 155. - న్యూస్‌టుడే, పట్టాభిపురం

అభివృద్ధి పనులు ఆపేసి.. అవస్థలు మిగిల్చి..

పట్టాభిపురం, న్యూస్‌టుడే

గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు నెలల తరబడి నిలిపివేయడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఎక్కడి పనులు అక్కడే ఆగిపోవడంతో స్థానికులు అష్టకష్టాలు తప్పడం లేదు. పండరీపురం అయిదో లైను, చంద్రమౌళీనగర్ ఒకటో లైనులో చేపట్టిన పనులే అందుకు నిదర్శనం. ఈ రెండు ప్రాంతాల్లో సైడు కాల్వలు నిర్మించి తదుపరి పనులు పూర్తి చేయకుండా వదిలేశారు. కాలువల నిర్మాణానికి తవ్విన మట్టి, బండరాళ్లను కూడా తొలగించకుండా వదిలేయడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుందని, ఇళ్లన్నీ దుమ్ము కొట్టుకుపోతున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు.

పండరీపురం అయిదో లైనులో సైడు కాల్వలు నిర్మించి మట్టి కుప్పలు, రాళ్లు తొలగించకుండా వదిలేశారిలా..

జాప్యం జరుగుతుంటే పట్టించుకోరా..

పండరీపురం అయిదో లైనులో జరుగుతున్న సైడు కాలువల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కాలువకు ఒక వైపు ఫ్లోరింగ్ చేసి.. రెండో వైపు వదిలేశారు. నెల రోజులుగా ఇదే పరిస్థితి. ఫ్లోరింగ్ చేసిన వైపు తవ్విన మట్టి, బండరాళ్లు తొలగించకుండా అలాగే ఉంచారు. దీంతో స్థానికులు పడుతున్న వెతలు అన్నీ ఇన్నీ కావు.

☛ చంద్రమౌళీనగర్ ఒకటో లైనులో సైడు కాలువలు నిర్మించేందుకు అంచనాలు రూపొందించి టెండర్లు ఖరారు చేశారు. సైడు కాల్వలు వరకు నిర్మించారు. రోడ్డు అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు చేయకుండా జాప్యం చేశారు. ఫలితంగా గతేడాది ఆగస్టు నుంచి ఇక్కడ రోడ్డు అభివృద్ధి నిలిపివేశారు. ఇప్పటి వరకు ఎన్నో సార్లు స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు. సైడు కాలువలు నిర్మించేందుకు గాను.. ఇళ్లలోకి వెళ్లేందుకు ఏర్పాటు చేసుకున్న మెట్లు, కార్లు వెళ్లేందుకు ఉన్న ర్యాంపులు పగలగొట్టారు. కాలువల నిర్మాణంలో భాగంగా తవ్విన మట్టిని, తీసేసిన తూములను తొలగించకుండా చేయడం దురదృష్టకరమని, దీంతో పారిశుద్ధ్య సిబ్బంది శుభ్రం చేయడం మానేశారు. పూడిక తొలగింపు చేయకపోవడంతో మురుగునీరు నిలిచిపోయి దోమలు ప్రబలుతున్నాయని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. రోడ్డు నిర్మించాక మెట్లు, ర్యాంపులు ఏర్పాటు చేసుకుందామని కొందరు సెంట్రింగ్ చెక్కలపై రాకపోకలు సాగిస్తున్నారు. నెలల తరబడి ఇదే పరిస్థితి ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం బారిన పడతామోనని భయపడుతున్నామని స్థానికులు గోడు వెళ్లబోసుకుంటున్నారు. పనులు జాప్యం జరుగుతున్నా పట్టించుకునేవారే లేరని, అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని బాధిత ప్రజలు కోరుతున్నారు.

చంద్రమౌళీనగర్ ఒకటో లైనులోనూ పరిస్థితి..

పరిష్కారంలో జాప్యం ఉంటే వివరణ ఇవ్వాలి

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్ మయూర్ అశోక్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, అర్జీల పరిష్కారంలో జాప్యం జరిగితే అర్జీదారులకు వివరణ ఇవ్వాలని కమిషనర్ మయూర్ అశోక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కౌన్సిల్ హాల్‌లో ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పట్టణ ప్రణాళిక 11, ఇంజినీరింగ్ 14, రెవెన్యూ 15, ప్రజారోగ్య 3, అకౌంట్స్ విభాగం 3 చొప్పున ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. వాటిని ఆయా విభాగాల అధికారులు నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. కమిషనర్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్, ఇతర మార్గాల ద్వారా వచ్చే ప్రజాఫిర్యాదులు, సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డీసీ జి.సాంబశివరావు, సీపీ రాంబాబు, సీఎంవోహెచ్ డాక్టర్ శాంతికర్, ఎస్ఈ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అజ్ఞానాన్ని తొలగించే ఉపనిషత్తులు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఉపనిషత్తులు వేదాల చివరి భాగమని, బ్రహ్మ విద్య, ఆత్మజ్ఞానం, ఆధ్యాత్మికత సారాంశాన్ని తెలియజేస్తాయని చిన్మయ మిషన్ సువీరానంద స్వామి అన్నారు. బృందావన్ గార్డెన్స్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలోని అన్నమయ్య కళావేదికపై సోమవారం జరుగుల బంగారుబాబు, శివకుమారి దంపతుల సౌజన్యంతో 'ఉపనిషత్ ప్రవంతి' అంశంపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. సువీరానందస్వామి మాట్లాడుతూ మనిషిలోని అజ్ఞానాన్ని తొలగించి, సత్యం, మోక్ష మార్గాన్ని ఉపనిషత్తులు బోధిస్తాయన్నారు.



మాట్లాడుతున్న సువీరానంద స్వామి

క్రీడాకారిణికి అభినందన

గోరంట్ల: న్యూస్‌టుడే: గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో పీజీ ఎంబీఏ ప్రథమ సంవత్సర విద్యార్థిని ప్రణుతి అంతర్ రాష్ట్ర స్థాయిలో పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో జూనియర్ విభాగంలో గెలుపొందారు. ఈ సందర్భంగా సోమవారం ప్రణుతిని కళాశాల ప్రిన్సిపల్ సంధ్య.టి అభినందించారు. కార్యక్రమంలో శిక్షకుడు షేక్ ఖమరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణికి ప్రశంసాపత్రం అందిస్తున్న ప్రిన్సిపల్ సంధ్య

రోడ్లు మెరుగుపర్చరా..!

రెడ్డిపాలెంలోని శివారు కాలనీలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారనే విమర్శలున్నాయి. గోరంట్ల పరిధిలోని హిమనీనగర్ వరకు సీసీ రోడ్డు వేసిన అధికారులు రెడ్డిపాలెంలోని బాలాజీనగర్, నర్సిరెడ్డి రోడ్డు, సరస్వతి కాలనీలో రోడ్లపై చిన్న చిప్స్ తోలి వదిలేయడంతో వెనుక వచ్చేవారిపై దుమ్ము పడుతుంది. ఇన్నర్ రింగ్ రోడ్డు నుంచి గోరంట్ల నగరాలు వైపు వస్తున్నప్పుడు ఆయా కాలనీల్లో మట్టి రోడ్లలో గుంతల నుంచి రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారు. -న్యూస్‌టుడే, జిల్లాపరిషత్తు

ఇలాగైతే రోగాలు రావా?

ఆకులవారితోట నుంచి ఏటీ అగ్రహారం మెయిన్ రోడ్డుకు వెళ్లే దారిలో శాంతినగర్ 7వలైన్ (బండ్లబజార్) వద్ద పీకలవాగు చెత్త, జంతు కళేబరాలతో నిండిపోయింది. దుర్గంధం వెదజల్లుతుండడంతో పాటు దోమలు విజృంభిస్తున్నాయి. వీటిని ఆనుకుని ఉన్న నివాస ప్రాంతాల్లో ప్రజలు ఎక్కడ అనారోగ్యం బారిన పడతామోనని ఆందోళన చెందుతున్నారు. పీకలవాగులో పేరుకున్న చెత్త, పూడికను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

చెట్టు కొమ్మలు తొలగించరూ..!

బ్రాడీపేట ఒకటో లైన్ మూడో అడ్డరోడ్డులోని శ్రీఏకాదండయ్య ధర్మ సత్రం దగ్గర రహదారి వెంబడి చెట్ల కొమ్మలు కుప్పలుగా పడేశారు. పారిశుద్ధ్య సిబ్బంది కొన్ని రోజులుగా వాటిని తొలగించడంలేదు. దీంతో దోమల బెడద ఎక్కువైందని స్థానికులు వాపోతున్నారు. ఇవి రోడ్డుపై ఉండడంతో వాహనదారులు సైతం ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి రహదారి వెంబడి చెట్ల కొమ్మలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుంటూరు పశ్చిమ

రోడ్డెక్కిన మురుగు

నగరాలు ప్రాంతంలోని విష్ణునగర్ ఒకటో లేను వద్ద రోడ్డుపై నుంచి మురుగు నీరు పారుతూ కాలువలా మారింది. స్థానికంగా మురుగు ముందుకు పోయేందుకు కాలువ లేకపోవడంతో పల్లంగా ఉన్న రోడ్డుపై నుంచే పారుతుంది. స్థానికులు రాకపోకలు సాగించాలంటే ఈ మురుగునీటిని దాటుకుంటూ వెళ్లాల్సిందే. ఇప్పటికైనా కాలువల్లో మురుగునీరు పారుదలయ్యేలా కాలువలను నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గోరంట్ల

ఇలా ప్రయాణం.. ప్రమాదం కాదా!

సమయానికి వెళ్లాలన్న ఆత్రుతతో విద్యార్థులు, కార్మికులు ప్రయాణంలో ప్రాణాన్ని పణంగా పెడుతున్నారు. నిత్యం గుంటూరు నుంచి అమరావతి వైపు, అటు నుంచి గుంటూరు నగరానికి వందల సంఖ్యలో ఆటోలు, మినీ వ్యానుల్లో ప్రజలు ప్రమాదకర ప్రయాణం చేస్తున్నారు. అమరావతిరోడ్డులో కనిపించిన దృశ్యమిది. అధిక సంఖ్యలో ప్రయాణికులతో రాకపోకలు సాగిస్తున్న వాహనాలపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గోరంట్ల

రూ.కోటి వెచ్చించినా నిరుపయోగమే..!

ప్రగతికి నోచుకోని ఉద్యోగనగర్ పార్కు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే

ప్రభుత్వాలు, అధికారులు మారుతున్నా.. నగరంలోని ఉద్యోగనగర్ పార్కు పరిస్థితి మాత్రం మారలేదు. నగరంలోని ఉద్యోగనగర్ పార్కు ఏర్పడి దశాబ్దాలు గడిచినా అభివృద్ధికి నోచుకోవడంలేదు. కాలనీ ఏర్పడిన సమయంలో పార్కుకు విశాలమైన స్థలం కేటాయించి కొంత మేర అభివృద్ధి చేశారు. నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నప్పటికి సౌకర్యాలు కల్పనలో నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఇప్పటికీ నడవటానికి సరైన ట్రాక్ లేక వాకర్స్ ఇబ్బందులు పడుతున్నారు. ఓపెన్ జిమ్ ఏర్పాటు చేసినప్పటికీ ఇవి ప్రజలకు ఉపయోగపడడంలేదు. వాకింగ్ ట్రాక్ అభివృద్ధి చేస్తామని వైకాపా హయాంలో పాలకులు హామీ ఇచ్చినా అమలుకు నోచుకోలేదు.

☛ ప్రభుత్వాలు మారినప్పుడల్లా గుత్తేదారులు మారుతున్నారు తప్ప పనులు పూర్తి చేయడం లేదు. పార్కులో అభివృద్ధి పనులకు మూడు నెలల క్రితం శంకుస్థాపన చేసినా ప్రారంభించలేదు. కాపలాదారుడు లేకపోవడంతో ఉయ్యాల బల్లలు, ఓపెన్ జిమ్‌లోని పరికరాలు చోరీకి గురయ్యాయి.

అధ్వానంగా వాకింగ్ ట్రాక్

వైకాపా హయాంలో నాసిరకంగా పనులు

2019-24 మధ్య కాలంలో రూ.కోటికి పైగా నిధులు ఖర్చు చేసి పార్కులో పనులు చేశారు. గతంలో ఉన్న వాకింగ్ ట్రాక్‌ను తొలగించి కొత్తగా వేసినప్పటికీ పనులు పూర్తి చేయకుండానే మధ్యలో వదిలేశారు. దీంతో ప్రజలు ట్రాక్‌పై నడవడానికి వీల్లేకపోవడంతో నిధులు నిరుపయోగంగా మారాయి. ఓపెన్ జిమ్‌లో పరికరాలు అమర్చినా వేదిక అధ్వానంగా ఉండడంతో ప్రజలు వాటివైపు రావడానికి భయపడుతున్నారు. వైకాపా ప్రభుత్వం హయాంలో చేసిన పనుల్లో నాణ్యత లోపించడంతో గోడలు బీటలు వారాయి. గేటు సమీపంలో నిర్మించిన వేదికకు వేసిన గ్రానైట్ రాళ్లు కొన్ని ఊడిపోగా.. మరికొన్ని ధ్వంసమయ్యాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో ఉద్యానంలో సగం పనులు చేసినప్పటికీ గుత్తేదారుడికి మొత్తం బిల్లులు చెల్లించారన్న ఆరోపణలున్నాయి. కూటమి ప్రభుత్వ ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులైనా దృష్టి సారించి ఉద్యోగనగర్ పార్కును అభివృద్ధి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నాణ్యత లేకుండా చేసిన పనులు

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలి

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: విద్యార్థులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలని ప్రగ్యాత్మిక టెక్నాలజీస్ శిక్షణ హెడ్ అమిత్ కె.చౌదరి తెలిపారు. అమరావతి రోడ్డులోని హిందూ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో బీటెక్ విద్యార్థులకు సోమవారం రెండు కార్యశాలలను ప్రిన్సిపల్ డాక్టర్ చిన్నం సుబ్బారావు ప్రారంభించారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు 'ఐవోటీ సిస్టమ్స్ డిజైన్ అండ్ అప్లికేషన్స్' అనే అంశంపై ప్రగ్యాత్మిక టెక్నాలజీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యశాలలో అమిత్ కె.చౌదరి మాట్లాడారు. వివిధ పరికరాలకు సెన్సార్లను అంతర్జాలం ద్వారా అనుసంధానించి, డేటాను సేకరించి, విశ్లేషించి నిర్ణయాలను తీసుకోవడానికి కావాల్సిన శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ★ తృతీయ సంవత్సరం విద్యార్థులకు 'సైబర్ సెక్యూరిటీ అండ్ ఎథికల్ హ్యాకింగ్' అంశంపై హైదరాబాద్‌కు చెందిన సింక్రో సర్వ్ టెక్నాలజీస్ కంపెనీ ఆధ్వర్యంలో ఈ కార్యశాలను కార్పొరేట్ సైబర్ సెక్యూరిటీ ట్రైనర్, జీఆర్ టెక్నాలజీస్ సీఈవో అట్లూరి సృజన్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కార్యశాలలో విద్యార్థులకు సైబర్ దాడుల నుంచి డేటాను రక్షించడానికి, డిజిటల్ వ్యవస్థల భద్రతను నిర్ధారించడానికి అవసరమైన నైపుణ్యాల్లో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పి.మల్లికార్జున ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ వజ్రాల నర్సిరెడ్డి, అకడమిక్ సమన్వయకర్త కె.మధుసూదనరావు, విభాగాధిపతులు వి.రమాదేవి, పి.స్నేహలత పాల్గొన్నారు.

కార్యశాలలో మాట్లాడుతున్న చౌదరి

తాత్కాలిక పెన్షన్ మంజూరు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు ఔషధ నియంత్రణ పరిపాలన విభాగంలో ఉప సంచాలకుడిగా పనిచేసిన మోతికి వెంకట శివ సత్యనారాయణ వరప్రసాద్‌కు తాత్కాలిక పెన్షన్ మంజూరు చేస్తూ హెల్త్ సెక్రటరీ సౌరబ్‌గౌర్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనపై శాఖాపరమైన విచారణలు పూర్తికాని నేపథ్యంలో తాత్కాలిక పెన్షన్ మంజూరు చేస్తూ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

అంబటి కుటుంబ సభ్యులకు పరామర్శ

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు గుంటూరు సిద్ధార్థనగర్‌లోని నివాసంలో సోమవారం పరామర్శించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రెడ్‌బుక్ పాలన చేస్తుందని, ఇది మంచిది కాదన్నారు. ప్రజలు మెచ్చుకునేలా పాలన చేయాలని సూచించారు.

మద్యం దుకాణానికి దరఖాస్తుల స్వీకరణ

గుంటూరు నేరవార్తలు: పెదనందిపాడు మండలంలో ఒక మద్యం దుకాణానికి నూతన లైసెన్సు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నామని గుంటూరు ఎక్సైజ్ సూపరిండెంట్(ఈఎస్) వి.అరుణకుమారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 21 సాయంత్రం 5 గంటలలోపు గుంటూరు-1, 2, ప్రత్తిపాడు, మంగళగిరి, తెనాలి, పొన్నూరులోని ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లలో ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ పద్ధతుల్లో దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. 23న గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో లాటరీ పద్ధతిలో లైసెన్సుదారును ఎంపిక చేస్తామని తెలిపారు.

'రాష్ట్ర బడ్జెట్‌పై వైకాపా అసత్య ప్రచారాలు'

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌పై వైకాపా నేతలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని, సంక్షేమంలో కోత పెట్టారని చెబుతున్నారని, ఇది ఏమాత్రం సమంజసం కాదని ఎమ్మెల్యే రామాంజనేయులు అన్నారు. విద్యానగర్‌లోని నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్‌లో లోపాలు ఉంటే ప్రతిపక్ష నేతలు వాటిని ఎత్తి చూపాలి కానీ ప్రజలను తప్పుదోవ పట్టించకూడదన్నారు. కూటమి ప్రభుత్వ 20 నెలల పాలనపై ఎక్కడైనా చర్చించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ప్రజలను సంపన్నులుగా చేసేందుకు బడ్జెట్‌లో అన్ని అంశాలను పొందుపర్చారన్నారు. కూటమి ప్రభుత్వ 20 నెలల పాలనలో రాష్ట్రంలో జీడీపీ 10.75 శాతం పెరిగిందన్నారు. ఎనిమిది లక్షల కోట్ల పెట్టుబడులు, ఆరు లక్షల ఉద్యోగాలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. గుంటూరు కార్పొరేషన్ పరిధిలో కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. చంద్రబాబు హయాంలో బిల్ గేట్స్ రాష్ట్రానికి వచ్చారని.. అదే జగన్ హయాంలో బిల్‌గేట్స్ కుటుంబంలోని గుమస్తా కూడా రాలేదని ఎద్దేవా చేశారు. రాబోయే రోజుల్లో అమరావతి ప్రపంచ స్థాయి నగరంగా రూపుదిద్దుకోవడం ఖాయమని పేర్కొన్నారు.

జగనన్న ఇళ్ల పట్టాలు.. ఓట్ల కోసం డ్రామాలు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం పేదలకు జగనన్న ఇళ్ల పట్టాలు కార్యక్రమం పేరుతో ఓట్ల కోసం డ్రామాలాడిందని, లేఔట్లు వేయకుండా, హద్దులు చూపకుండా, నీరు, రోడ్డు, విద్యుత్తు వంటి సదుపాయాలు కల్పించకుండా పేదలకు ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ చేసి మోసం చేసిందని భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు మండిపడ్డారు. జనతా వారధి కార్యక్రమంలో భాగంగా సోమవారం పీజీఆర్ఎస్‌లో ప్రజల సమస్యలపై కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రం అందించారు. చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ హడావుడిగా పేదల పేరుతో రిజిస్ట్రేషన్లు చేయడం వల్ల ప్రస్తుత ప్రభుత్వం వారికి కొత్తగా స్థలాలను కేటాయించక, ఇల్లు కట్టుకోలేక బాధితులు బాధపడుతున్నారని తెలిపారు. వారంతా ఆ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని కోరుతున్నారని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వంలో కార్యకర్తల స్థలాలను అధిక ధరలకు ప్రభుత్వానికి విక్రయించి అవినీతి సొమ్మును పెంచుకున్నారన్నారు. పేదలకు ఇళ్లు మాత్రం కట్టించి ఇవ్వలేదని, ఇది పేదల ఆత్మగౌరవం, హక్కులపై జరిగిన దాడిగా పేదలు భావిస్తున్నారన్నారు. వినతిపత్రం అందించిన వారిలో జనతా వారధి కన్వీనర్ తోట శ్రీనివాస్, కోకన్వీనర్ కత్తి సరోజినీ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించేందుకు వచ్చిన భాజపా జిల్లా అధ్యక్షుడు తిరుపతిరావు, నాయకులు

ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గం ఎన్నికకు నామినేషన్ల స్వీకరణ పూర్తి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ ఎన్టీఆర్ స్టేడియం పాలకవర్గం ఎన్నికకు నామినేషన్ల స్వీకరణ సోమవారంతో పూర్తయిందని ఎన్నికల అధికారి, డీసీ సీహెచ్.శ్రీనివాస్ తెలిపారు. కార్యదర్శి పదవికి 8, ఉపాధ్యక్ష పదవికి 5, కోశాధికారికి 5, సహకార్యదర్శికి 7, కార్యనిర్వాహక సభ్యుల పదవులకు 18 నామినేషన్లు దాఖలైనట్లు పేర్కొన్నారు. 17న నామినేషన్ల జాబితా ఎన్టీఆర్ స్టేడియంలో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. 19న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు స్క్రూటినీ అనంతరం చెల్లుబాటయ్యే నామినేషన్లను ప్రకటిస్తామని అన్నారు. 20న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, అదే రోజు తుది అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని చెప్పారు.

మీరు స్పందిస్తే.. సమస్య తీరు..

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: సమాజంలోని ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. వాటిని పరిష్కరించాలని కోరుతూ ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో అర్జీలను అందిస్తున్నారు. అధికారులు స్పందిస్తే తమ సమస్యకు పరిష్కారం దొరుకుతుందనే ఆశతో సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన పీజీఆర్ఎస్‌లో అర్జీలు అందించారు. పీజీఆర్ఎస్‌కు వచ్చిన పలు అర్జీలిలా..

పింఛను ఇప్పించరూ: గుంటూరు నగరం శ్రీనగర్‌కు చెందిన సీహెచ్ సురేష్ ఒంటరి వ్యక్తి. గతంలో కూలి పనులు చేసుకునేవారు. ప్రస్తుతం పక్షవాతంతో ఎటువంటి పని చేయలేకపోతున్నారు. సదరంలో దరఖాస్తు చేసుకోగా 75 శాతం వికలాంగుడిగా గుర్తింపు వచ్చిందని, అధికారులు స్పందించి పింఛను ఇప్పించి జీవనాధారానికి సహకారం అందించాలని విన్నవించారు.

ప్రైవేటు ఆసుపత్రుల్లో ధరల బోర్డులు ప్రదర్శించాలి: ఆసుపత్రుల్లో రోగుల పరీక్షలు, స్కానింగ్, రక్తపోటు, మధుమేహం పరీక్షలు, ఐసీయూ తదితర సేవలకు ధరలు నిర్ణయించినా ప్రైవేటు ఆసుపత్రుల్లో ధరల జాబితా బోర్డులు ప్రదర్శించడం లేదని గర్తపురి వినియోగదారుల కౌన్సిల్ అధ్యక్షుడు చదలవాడ హరిబాబు పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో ధరల జాబితా బోర్డులు ఏర్పాటు చేయించాలని కోరారు.

అర్జీదారు సమస్య వింటున్న డీఆర్వో ఖాజావలి

ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు వినతి: మంగళగిరిలో డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని మూవ్‌మెంట్ ఫర్ పీస్ జస్టిస్ ప్రతినిధులు పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం అందించారు. గుంటూరు, తెనాలి, మంగళగిరి, విజయవాడ నగరాలు మైనార్టీ విద్యార్థుల కేంద్రాలుగా ప్రసిద్ధి చెందాయని, ఈ ప్రాంతాల్లో అనేక మంది ఉర్దూ కవులు, పండితులు ఉన్నారన్నారు.

కలెక్టరేట్‌లో వినతిపత్రం అందించేందుకు వచ్చిన కాటమ్మ, కుటుంబ సభ్యులు

ఆదుకుంటామన్నారు.. విస్మరించారు..

పెద్దదిక్కుగా ఉండే కుమార్తె డయేరియాతో చనిపోవడంతో పిల్లలతో జీవనం కష్టంగా మారిందని గుంటూరు శారదాకాలనీకి చెందిన మద్దెల కాటమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో వైకాపా ప్రజాప్రతినిధులు, అధికారులు కుటుంబాన్ని పరామర్శించి సొంతగూడు కట్టిస్తామని, పిల్లల చదువు, కుటుంబానికి జీవనాధారం కల్పిస్తామని చెప్పారని, నేటికీ హామీ నెరవేర్చలేదని పీజీఆర్ఎస్‌లో ఆమె వినతిపత్రం అందించారు. కుమార్తె చనిపోయాక రూ.5 లక్షల పరిహారం ఇచ్చి.. అనేక హామీలు గుప్పించినా ఒక్కటీ చేయలేదన్నారు. నలుగురు పిల్లలతో ఇంటి అద్దెలు చెల్లించలేని దయనీయ పరిస్థితి ఉందంటూ ఆమె కన్నీరు పెట్టుకున్నారు.

పది విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో బ్రాడీపేటలోని బండ్లమూడి హనుమాయమ్మ పాఠశాలలో స్థానిక కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ, గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో సోమవారం పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు పరీక్ష సామగ్రిని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, స్ఫూర్తి సంస్థ ప్రతినిధులు కంజుల సత్యనారాయణరెడ్డి, జ్వాలా, పార్టీ నాయకులు పాల్గొన్నారు. -న్యూస్‌టుడే, గోరంట్ల

కమనీయం.. కల్యాణం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: మారుతినగర్‌లోని శ్రీకంచి కామకోటి పీఠ మారుతీ దేవాలయ ప్రాంగణంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా లింగోద్భవ కాల అభిషేకం అనంతరం గంగాగౌరీ సమేత గౌరీ శంకరస్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. భక్తులు కల్యాణమయ్యే వరకు ఉండి జాగరణపూర్వకంగా తెల్లవారుజాము వరకు ఉత్సవంలో పాల్గొన్నారు. సుమారు 60 మంది దంపతులు ఈ కల్యాణ క్రతువులో పాల్గొన్నారు. కార్యక్రమాలను కార్యదర్శి సంగీతాల శ్రీనివాస్ పర్యవేక్షించారు.

స్వామి కల్యాణ క్రతువులో..

(c) eenadu

ఈనాడు
అమరావతి
కృష్ణా
మంగళవారం ఫిబ్రవరి 17, 2026

అబ్బురం.. అభినందనీయం

- ఉండవల్లి రైతులను మెచ్చుకున్న బిల్‌గేట్స్
- సాగులో సాంకేతికత వినియోగంపై ప్రశంసలు

ఈనాడు – అమరావతి

సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో రైతుల చొరవకు గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్‌గేట్స్ అబ్బురపడ్డారు. సాగు విధానాల్లో ఇక్కడి రైతులు ముందంజలో ఉన్నారని ప్రశంసల వర్షం కురిపించారు. అత్యాధునిక వసతులు లేకపోయినా.. భద్రత ఆంక్షలు దాటుకుని ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడితో కలిసి రాజధాని గ్రామం ఉండవల్లిలోని పొలంలో కలియ తిరుగుతూ రైతులతో ముచ్చటించి వారు చెప్పిన విషయాలు విన్నారు. రైతులు ఇచ్చిన వంటకాలు రుచి చూసి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక సేవలు ఎలా దరి చేరాయో రైతులే స్వయంగా ఆయనకు వివరించారు. డ్రోన్ సేవలను ఎలా వినియోగించుకుంటున్నదీ చూపించారు. వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల ప్రజెంటేషన్ చూసిన ఆయన.. స్వయంగా పొలంలోకి వెళ్లి యాప్ పనితీరు పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి అరగంట సేపు రైతులతో మమేకం కావడం. . వారిద్దరూ కొంతదూరం కాలినడకన తిరగడం... పలు అంశాలపై రైతులను అడిగి తెలుసుకోవడంతో స్థానికులు ఉబ్బితబ్బిబ్బయ్యారు. బిల్‌గేట్స్ వంటి అంతర్జాతీయ స్థాయి వ్యక్తిని చూడడమే గగనమని, అలాంటిది ఆయనే స్వయంగా గ్రామానికి వచ్చి మాతో మాట్లాడడం ఎంతో ఆనందంగా ఉందని రైతులు ఉప్పొంగిపోయారు.


బిల్‌గేట్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

అన్నదాతలతో బిల్‌గేట్స్, ముఖ్యమంత్రి చంద్రబాబు

రైతులతో లోకేశ్ కరచాలనం

ఉండవల్లిలో కార్యక్రమం ముగియగానే బిల్‌గేట్స్, సీఎం చంద్రబాబు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం మంత్రులు లోకేశ్, అచ్చెన్నాయుడు రైతులున్న శిబిరం వద్దకు వచ్చి వారితో కరచాలనం చేసి.. ప్రతి ఒక్కరినీ పలకరించారు. దీంతో రైతులు ఉత్సాహంగా లోకేశ్‌తో మాటలు కలిపారు. ఆదివారం రాత్రి కొలంబోలో జరిగిన భారత్-పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ గురించి అడగ్గా బాగా ఎంజాయ్ చేశామని లోకేశ్ సరదాగా చెప్పారు. రాత్రి కొలంబోలో ఉన్న ఆయన ఉదయాన్నే అమరావతిలో బిల్‌గేట్స్‌కు స్వాగతం పలకడాన్ని రైతులు ప్రస్తావించగా.. లోకేశ్ నవ్వుతూ ప్రతిస్పందించారు. అనంతరం పొలంలోకి వెళ్లి అక్కడి రైతులు, గేట్స్ ఫౌండేషన్ యంత్రాంగం, సాంకేతిక సిబ్బందితో ఫొటోలు దిగారు. అక్కడే పనుల్లో ఉన్న మహిళా రైతులతో మాట్లాడారు. కొంత మంది రైతులు వినతులు ఇవ్వగా... తన సిబ్బందికి చెప్పి నమోదు చేయించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ జిల్లా అధికారిణి పద్మావతి, ఏడీఏ శ్రీనివాసరావు, ఉద్యానశాఖ డీడీ రవీంద్రబాబు పాల్గొన్నారు.

విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న మంత్రులు సత్యకుమార్, అనిత, అచ్చెన్నాయుడు

యాప్ పనితీరు ప్రత్యక్షంగా పరిశీలించారు

ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్ పొలంలో ఎలా పని చేస్తోందో బిల్‌గేట్స్‌కు ప్రత్యక్షంగా చూపించాం. రైతులు యాప్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాక వారికి అందుతున్న సేవలు, డ్రోన్‌లను బుక్ చేసుకోవడం, అవి మందులు, రసాయనాలు చల్లే విధానాలను ఆయన స్వయంగా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో రైతుల కోసం అమల్లోకి తీసుకొచ్చిన ఈ యాప్ గురించి ఆయన తెలుసుకున్నారు. రైతులు - బిల్‌గేట్స్ మధ్య ముఖాముఖిని అనువాదం చేసి వినిపించా.

– ఆలమూరు సౌమ్య, ఎథినా ఇన్ఫోనామిక్స్ సంస్థ ప్రతినిధి, గేట్స్ ఫౌండేషన్ ప్రాజెక్టు

విదేశీ విడిదికి వచ్చేశాయ్!

కొమ్మలపై విహంగాలు

పెనుగంచిప్రోలు, నందిగామ(న్యూస్‌టుడే): ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం వెంకటాపురం గ్రామం వందల ఏళ్ల నుంచి విదేశీ విహంగాలు విడిదిగా గుర్తింపు పొందింది. ఏటా క్రమం తప్పకుండా పెయింటెడ్ జాతి కొంగలు(పెయింటెడ్ స్టార్క్స్) కోసం గ్రామస్థులు ఎదురుచూస్తుంటారు. ఆస్ట్రేలియా ఖండం నుంచి కొన్ని వేల కిలోమీటర్లు ఆహార అన్వేషణలో వచ్చే ఈ పక్షుల రాకతో గ్రామంలో సిరి సంపదలు వృద్ధిచెందుతాయని వారి నమ్మకం. కృష్ణా నది, మున్నేరు వాగును చేరువ ఎంచుకొని ఫిబ్రవరిలో వచ్చి ఆరు నెలల తరువాత తిరిగి వెళ్తాయి. అప్పటివరకు వీటికి గ్రామస్థులు ఏ హానీ తలపెట్టరు. పొడవాటి కాళ్లు, ముక్కు, రెక్కలు కలిగి తెలుపు, నలుపు, ఎరుపు రంగులతో చూడముచ్చటగా ఉంటాయి. ఇవి ఇక్కడే సంతతిని అభివృద్ధి చేసుకొని, అవి రెక్కలతో ఎగిరేవరకు ఉండి కలిసి వెళుతుంటాయి. కొంగలను పోలి ఉండటం మేకల అదృష్టం ఉండే ఇవి గ్రామస్థులకు నేస్తాలుగా మారటంతో వాటి జోలికి ఎవరూ వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటారు. గతంలో వర్షాభావ పరిస్థితుల వల్ల ఒక ఏడాది కొన్ని విహంగాలే వచ్చి నీటి వనరులు లేక తిరిగి వెళ్లిపోయాయని, వందేళ్ల నుంచి వస్తూనే ఉన్నాయని గ్రామ సర్పంచి కూచి నర్సయ్య 'న్యూస్‌టుడే'కు తెలిపారు. గుంటూరు జిల్లాలోని ఉప్పలపాడు మాదిరి వెంకటాపురాన్ని కూడా పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

వినమ్రులై.. విజేఈఈలై

మెయిన్ ఫలితాల్లో మనోళ్ల మెరుపులు

కానూరు, పోరంకి, విజయవాడ సిటీ, నందిగామ, న్యూస్‌టుడే: ఐఐటీ, ఎన్ఐటీలలో చదవాలనేది వారి ఆకాంక్ష... కల సాకారానికి సంకల్ప సిద్ధితో అడుగులేశారు.. చక్కటి ప్రణాళిక.. నిరంతర కార్యాచరణతో దూసుకెళ్లారు. పాఠ్యాంశాలపై పట్టుతో నైపుణ్యాలు ఒడిసిపట్టారు. జేఈఈ మెయిన్ మొదటి విడత ఫలితాలలో నగరంలో శిక్షణ తీసుకున్న, నగరానికి చెందిన పలువురు విద్యార్థులు కూడా మంచి పర్సంటైల్‌తో మెరిశారు.

ఉమ్మడి కృష్ణా జిల్లా నుంచి 37,200 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్ మొదటి విడత రాశారు. సోమవారం ఎన్‌టీఏ ప్రకటించిన జేఈఈ మెయిన్ 2026 ఫలితాలలో నగరంలోని కడప విద్యార్థి పి.మోహిత్ 100 పర్సంటైల్‌తో జాతీయస్థాయిలో సత్తా చాటాడు. అలాగే ఉమ్మడి కృష్ణా జిల్లా నుంచి 1,000 మందికి పైగా విద్యార్థులు 90 పర్సంటైల్‌పైన సాధించారు. ఎక్కువ మంది జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత పొందే పర్సంటైల్ సాధించారు.

కె.హిమకర్
99.99 | విజయనగరం
వెంకటరత్నం, సతీశ్ గోపాల్
అధ్యాపకులు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా విన్నా. తర్వాత వాటిని సాధన చేశా. ప్రతి రోజూ పన్నెండు గంటలకుపైగా చదివా.
ముంబయి ఐఐటీలో సీఎస్ఈలో చేరటం

జి.సాయిసాత్విక్
99.99 | రామచంద్రపురం
భారతి, శ్రీనివాసరావు
నిత్యం 12 గంటలు చదివా. పరీక్షలు ప్రతిభ సామర్థ్య స్థాయిని తెలిపాయి. అన్ని అంశాలపై సమయం కేటాయించి పట్టు సాధించా.
ముంబయి ఐఐటీలో సీఎస్ఈలో చేరడం

ఎం.సాకేత్
99.99 | కడప
నిర్మలాదేవి, వెంకట సుబ్బారెడ్డి
సందేహాలను ఎప్పటికప్పుడు అధ్యాపకులతో నివృత్తి చేసుకోవడం. ఆన్‌లైన్‌లో పరీక్షల సాధన, క్లిష్ట సమస్యలను ఎక్కువగా సాధన చేయడం.
ముంబయి ఐఐటీలో సీఎస్ఈ చదవడం.

పి.ప్రవీత్ చెన్నకేశవ్
99.99 | గుంటూరు
శారద, వెంకటేశ్వరరావు
నిత్యం 12 గంటలు చదివా. గణితం మరింత సాధన చేశా. పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు రివైజ్ చేసుకున్నా
ముంబయి ఐఐటీలో సీఎస్ఈలో చేరటం

సంగా జాగృత్
99.98 | తాడిగడప
లక్ష్మీరమ, సుబ్బారావు
రోజుకు 16 గంటలు కష్టపడి చదివా. బేసిక్ కాన్సెప్ట్‌లపై పట్టుతో మంచి పర్సంటైల్ సాధించా.
ముంబయి ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ సీటు సాధించటం.

ఎల్. సాయి కుష్వంత్
99.97 | కోదాడ, సూర్యాపేట జిల్లా
నాగలక్ష్మి, రామారావు
అన్ని పాఠ్యాంశాల్లో కాన్సెప్ట్‌లపై పట్టు సాధించా. అధ్యాపకులు తెలిపిన టెక్నిక్స్ ఉపయోగించి ప్రాబ్లమ్స్ సాల్వ్ చేయటం.
ముంబయి ఐఐటీలో సీటు సాధించటం.

ఎం.వేదచరణ్‌రెడ్డి
99.97 | కొప్పోలు, వైఎస్సార్ కడప జిల్లా
శిరీష, వేణుగోపాల్‌రెడ్డి
రోజుకు 14 గంటలు చదివా. ఎప్పటికప్పుడు అనుమానాల నివృత్తి, ఆన్‌లైన్ టెస్టులు ఎక్కువ సాధనతో నైపుణ్యాల పెంపు.
ముంబయి ఐఐటీలో సీఎస్ఈ సీటు సాధించటం

చల్లా సాయివెంకట ఆదిత్య
99.80 | కృష్ణలంక
నాగమణి, శివ
స్టడీ మెటీరియల్‌తో ప్రణాళికతో చదివా. రోజుకు 14 గంటలు కష్టపడ్డా. చదువుపైనే దృష్టి పెట్టా.
ముంబయి ఐఐటీలో సీటు సాధించటమే లక్ష్యం.

ఆకుల సాయివర్ష
99.47 | విస్సన్నపేట
లక్ష్మి, శేషగిరిరావు
గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చినా.. అధ్యాపకుల శిక్షణతో అన్నింటా రాణించా. రోజుకు 18 గంటలు శ్రమించా.
చెన్నై ఐఐటీలో సీటు సాధించటమే లక్ష్యం.

విద్యార్థి పేరు | పర్సంటైల్ | ఊరు | తల్లిదండ్రులు | శ్రమించిన తీరు | లక్ష్యం

సులభతరం.. చేలోకి యంత్రం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

సాగులో ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ యాంత్రీకరణకు పెద్దపీట వేస్తోంది. రైతులకు వ్యయ, ప్రయాసలను తగ్గిస్తూ సులభతర పద్ధతులను అందుబాటులోకి తెస్తుంది. డిజిటల్ ఇండియాలో భాగంగా కొన్నేళ్ల నుంచి ఆన్‌లైన్ సేవలను వ్యవసాయానికి అనుసంధానం చేస్తోంది. దీంతో సమగ్ర సమాచారం చరవాణిలో ప్రత్యక్షమవుతుంది. ఈ క్రమంలోనే అన్నదాతలకు డ్రోన్ ఆధారిత సేవలను చేరువ చేసేలా డ్రోన్ ఊబరైజేషన్ పేరుతో రానున్న ఖరీఫ్ సీజన్ నుంచి వీటిని అమల్లోకి తెచ్చేలా కార్యాచరణ ప్రారంభించారు. దీని కోసం 'డ్రోన్ మార్ట్' పేరుతో ప్రత్యేకంగా యాప్ రూపొందించారు. కేవలం చరవాణి నుంచే డ్రోన్లు తమ పొలంలోకి వచ్చే సదుపాయం కల్పించారు.

వినియోగం ఇలా..

- గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి డ్రోన్ మార్ట్ యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- చరవాణి, ఆధార్ నంబర్లతో రైతు పేరు, వివరాలు నమోదు చేసి, రిజిస్ట్రేషన్ అవ్వాలి.
- జిల్లా, మండలం, రైతు సేవా కేంద్రం ఎంపిక చేసుకోవాలి.
- డ్రోన్ కావాలంటే బుక్ డ్రోన్ సర్వీస్ అనే ఆప్షన్‌పై క్లిక్ చేయాలి.

డ్రోన్ మార్ట్ యాప్

అధిక ప్రాధాన్యం

వ్యవసాయంలో డ్రోన్ల వినియోగానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యం ఇస్తున్నాయి. ఈ క్రమంలోనే ఉత్సాహవంతులైన యువకులకు రాయితీపై వీటిని అందిస్తున్నారు. కాకుంటే డ్రోన్ ఆపరేటర్లు ఎక్కడ ఉన్నారనేది అన్నదాతలకు తెలియడం లేదు. ఏయే రైతులకు డ్రోన్ సేవలు కావాలనేది ఆపరేటర్లకు తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో వీరిని అనుసంధానం చేస్తూ 'ఓలా' ర్యాపిడో' మాదిరి డ్రోన్ మార్ట్ యాప్‌ను రూపకల్పన చేశారు. దీంతో పాటు ఎరువులు, పురుగు మందుల పిచికారీ సులభతరం అవుతుంది. తక్కువ సమయంలో, నామమాత్రపు ఖర్చుతో చేయడం ద్వారా రైతులకు ఆర్థిక భారం తగ్గించడం, పైరుకు పూర్తి స్థాయిలో పోషకాలు అందేలా చేయడానికి ఇవి ఉపయుక్తంగా ఉంటాయని నిపుణులు సూచిస్తున్నారు.

ఖరీఫ్ నుంచి అందుబాటులోకి..

ఈ ఏడాది ఖరీఫ్ నుంచి డ్రోన్ సేవలను ముమ్మరంగా రైతులకు అందుబాటులోకి తెచ్చేలా ప్రభుత్వం ఇప్పటికే సన్నాహాలు చేసింది. ఈ క్రమంలోనే రైతు సేవా కేంద్రాల్లో డ్రోన్ మార్ట్ యాప్ గురించి అన్నదాతలకు అవగాహన కల్పిస్తున్నారు. దీంతో పాటు మరికొన్ని యంత్ర సేవలను ఈ యాప్ ద్వారా పొందేలా అధికారులు రూపకల్పన చేస్తున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం: అగ్నివీర్‌ల నియామకం-2027కు ఏప్రిల్ 1లోగా అర్హులు దరఖాస్తులు చేసుకోవాలని విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం కోరింది. కనీసం పదో తరగతి పాసై ఉండాలని, రాత పరీక్ష తెలుగులో రాసే వీలుందని వెల్లడించింది. వయోపరిమితి 27 ఏళ్లకు పెంచామని వివరాలకు 0891-2756959లో సంప్రదించాలంది.

WANTED P.R.O's
PUBLIC RELATION OFFICERS
Young and dynamic candidates with pleasing manners and convincing skills.
(Owning a Two wheeler is essential)
ATTRACTIVE SALARY FOR DESERVING CANDIDATES
Interested candidates may send their resume to
career@aditya.ac.in
ADITYA DEGREE COLLEGES
MACHILIPATNAM, GUDIVADA
Ph: 7093236662, 7396517666, 7032227162

Estd: 1994 Phone No.(08672) – 231163 & 295678
पी एम श्री केन्द्रीय विद्यालय, मछलीपट्टणम
PM SHRI KENDRIYA VIDYALAYA, MACHILIPATNAM
(Ministry of Education, Govt. of India)
BYPASS ROAD :: MACHILIPATNAM – 521 001 - Krishna District :: Andhra Pradesh
E-MAIL: kvmachilipatnam@gmail.com Website : https://machhlipatnam.kvs.ac.in
Hyd.Region : 11 | Station Code: 278 | KV Code: 1524 | Cbse.Aff.Code.100042 | Cbse Code:59338

सत्र 2026-27 के लिए संविदा शिक्षकों की नियुक्ति के लिए साक्षात्कार
पीएम श्री केन्द्रीय विद्यालय मछलीपट्टणम में सत्र 2026-27 में रिक्त पदों/निकट भविष्य में होने वाले रिक्त पदों के समक्ष पैनल तैयार करने हेतु दैनिक आधार पर अंशकालिक/संविदा शिक्षकों की आवश्यकता

क्र.सं.	दिनांक	पद
1.	23.02.2026	स्नातकोत्तर शिक्षक: अंग्रेजी, हिंदी, गणित, भौतिक विज्ञान, रसायन विज्ञान, जीव विज्ञान, कंप्यूटर विज्ञान; प्रशिक्षित स्नातक शिक्षक : अंग्रेजी, हिंदी, संस्कृत, गणित, विज्ञान, सामाजिक विज्ञान
2.	24.02.2026	प्राथमिक शिक्षक, वोकेशनल शिक्षक, स्पोर्ट्स कोच, काउंसलर, कंप्यूटर प्रशिक्षक, नर्स, स्पेशल एजुकेटर(प्राथमिक)

नोट: 1. उम्मीदवारों के साक्षात्कार के लिए पंजीकरण उक्त साक्षात्कार दिनांक को सुबह 09 बजे किया जाएगा।
2. उम्मीदवार को सत्यापन के लिए साक्षात्कार की तारीख पर मूल आवश्यक योग्यता प्रमाण पत्र, हाल ही की रंगीन फोटो और मूल दस्तावेज की फोटो कॉपी का 1 सेट लाना होगा।
3. योग्यता एवं अन्य विवरणों के लिए हमारी वेबसाइट - https://machhlipatnam.kvs.ac.in/ और विद्यालय नोटिस बोर्ड पर जाएं।

WALK-IN-INTERVIEW FOR APPOINTMENT OF CONTRACTUAL TEACHERS FOR SESSION 2026-27
Wanted teachers in PMSHRI Kendriya Vidyalaya Machilipatnam for preparation of panel on purely Part-time/contractual on day to day basis against vacancies & likely to get vacancies:

Sl. No.	Date of Interview	Posts
1.	23.02.2026	PGTs: English, Hindi, Maths, Physics, Chemistry, Biology, Computer Science; TGTs: English, Hindi, Sanskrit, Maths, Science, Social Science
2.	24.02.2026	Primary Teachers, Computer Instructor, Vocational teacher, Sports Coach, Counselor, Special Educator(Primary), Nurse

Note: 1. Registration of the candidates for Interview will be done on Interview date 9 AM.
2. Candidates must bring Original Relevant Qualification Certificates, recent colour passport photo & a set of xerox copies of all the relevant certificates on the date of interviews for Verification.
3. For qualifications and other details visit our website- https://machhlipatnam.kvs.ac.in/ and Vidyalaya Notice- Board.
(एस डी/) प्राचार्य
(Sd/-)
PRINCIPAL

హరహర మహాదేవ.. శంభో శంకర...!

వేద మంత్రోచ్చరణల వైభవం.. మగువల కోలాట సంరంభం.. కనుల విందైన కళారూపాలు.. భక్తుల జయ జయ ధ్వానాల నడుమ.. గంగా పార్వతీ సమేతుడై దుర్గామల్లేశ్వరస్వామి నగర వీధుల్లో ఊరేగారు. మహాశివరాత్రి పర్వదిన వేడుకల ముగింపు సందర్భంగా పాతబస్తీలోని కన్యకా పరమేశ్వరి అన్నసత్రం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన దుర్గామల్లేశ్వరస్వామి వారి రథోత్సవం దేదీప్యమైంది.

- ఈనాడు అమరావతి, న్యూస్‌టుడే, ఇంద్రకీలాద్రి



కాళ్లరిగేలా తిరిగినా.. కాస్తయినా కనికరించరా?

పీజీఆర్ఎస్‌లో పరిష్కారానికి నోచుకోని అర్జీలు

మొత్తం అర్జీలు	39,427
పరిష్కారం	31,088
పెండింగ్	2,642
రీఓపెన్	964

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం, న్యూస్‌టుడే, గొడుగుపేట

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో ప్రతి అర్జీదారుడి సమస్యను సకాలంలో పరిష్కరించాలని సీఎం చంద్రబాబు ప్రతి సందర్భంలోనూ అధికారులకు సూచిస్తున్నా జిల్లాలో ఆశించిన స్థాయిలో ఫలితం ఉండట్లేదు. ఇటీవల జిల్లాలోని ప్రజాప్రతినిధులు, కలెక్టర్, ఎస్పీతో సమీక్షలోనూ రీఓపెన్ అవుతున్న అర్జీలపై సీఎం అసహనం వ్యక్తం చేశారని తెలిసింది. తహసీల్దార్లు, ఆర్డీవోల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా కనికరించట్లేదని, జిల్లా కేంద్రానికి వచ్చి అర్జీలు పెట్టుకుంటే మళ్లీ మండలాధికారులకే రిఫర్ చేస్తుండడంతో తిప్పలు తప్పట్లేదు. మారుమూల గ్రామాల నుంచి వ్యయ ప్రయాసలకోర్చి వచ్చి సమస్యలు చెప్పుకొంటే కనీసం వారితో మాట్లాడకుండానే అర్జీలు మూసేస్తూ పరిష్కరించేసినట్లు చూపుతున్నారు. సమస్యతో సంబంధం లేకుండా ఎండార్స్‌మెంట్ ఇస్తున్నారు. కొందరు అర్జీలు రీఓపెన్ చేసుకోగా.. మరికొందరు అధికారుల తీరుతో విసుగెత్తిపోయి వదిలేస్తున్నారు.

★ తమకు ఇంటి స్థలం కావాలని కొందరు అర్జీలు పెట్టుకుంటే స్థలం ఇవ్వకుండానే మీ సమస్య పరిష్కారమైందని అర్జీ మూసేయడంపై ఇటీవల సమీక్షించిన కలెక్టర్ సంబంధిత అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

చెన్నూరులోని పంచాయతీ చెరువులో మురుగు ఇలా

ఎన్నిసార్లు తిరిగినా పట్టించుకోవట్లేదు

– జానకిరామయ్య, నాగరాజు చెన్నూరు

పెడన మండలం చెన్నూరు పంచాయతీలోని ఎస్సీ కాలనీలో 350 మంది కుటుంబాలకు పంపునీరు రాకపోతే పంచాయతీ చెరువే వాడుక నీటికి ఆధారం. ఈ చెరువులో చేపల సాగుకు పంచాయతీలో స్వీపర్‌గా పనిచేసే వ్యక్తి లీజుకు తీసుకుని వేరే వారికి అమ్మేశారు. వారు వదిలేయడంతో డ్రైనేజీ నీరు కలుపుతున్నారు. దీంతో పొలాలు సైతం పాడవుతున్నాయి. ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవట్లేదు.

ఇదిగో అదిగో అంటూ తిప్పుతున్నారు

– జన్ను తులసి, మంగినపూడి

నా 15 ఏళ్ల కుమారుడు నాగభువనేశ్ మానసిక సమస్యతో మంచానికే పరిమితమయ్యాడు. ధ్రువపత్రాల్లో 100 శాతం వైకల్యం ఉందని, రూ.15వేల పింఛనుకు అర్హులని ఇచ్చారు. నాలుగుసార్లు అధికారుల చుట్టూ తిరిగినా రూ.6వేలు వస్తోందని నిర్లక్ష్యం చేస్తున్నారు. అదిగో ఇదిగో అంటూ తిప్పుతున్నారు. మందులు, బాబును చూసుకోవడానికి ఇబ్బంది పడుతున్నాం.

చర్యలు తీసుకుంటాం: కలెక్టర్ డీకే బాలాజీ

ప్రతి అర్జీదారుడితో మాట్లాడి వారి అర్జీలను పరిష్కరించాలి. పరిష్కరించలేకపోతే అర్జీదారుడికి అర్థమయ్యేలా వివరించాలని ప్రతి సమీక్షలోనూ చెబుతున్నాం. నిర్లక్ష్యం చేస్తున్న అధికారులకు నోటీసులు ఇస్తున్నాం. కావాలని ప్రజలను ఇబ్బంది పెడితే చర్యలు తప్పవు.

శ్రద్ధాంజలి



జననం 15-06-1945
మరణం 10-02-2026

శ్రీ పొట్లూరి దుర్గా నాగేశ్వరరావు గారు
ప్రొడ్యూసర్ & డిస్ట్రిబ్యూటర్ : శ్రీ లక్ష్మీనారాయణ పిక్చర్స్
ది. 10-02-2026 మంగళవారం నాడు స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..

భార్య : పొట్లూరి కనకదుర్గ
కుమార్తెలు – అల్లుళ్ళు
వేమూరి పల్లవి - కృష్ణచంద్
సామినేని నీలిమ - శ్రీనివాసరావు
మనుమరాండ్రు
నాదెళ్ళ సాయిఉజ్వల - సునీల్‌కుమార్
సామినేని రిషిక
మనుమడు : వేమూరి సాత్విక్‌దత్
మునిమనుమరాలు : నాదెళ్ళ అమైరాసాయి

పెద్దకర్మ : ది. 18-02-2026 బుధవారం పి.బి. సిద్ధార్థ కాలేజ్ ఆడిటోరియం, సిద్ధార్థ నగర్ మొగల్‌రాజపురం, విజయవాడ నందు జరుపబడును. కావున తెలియపరచడమైనది.

(c) eenadu

రమణీయం.. రామలింగేశ్వరస్వామి కల్యాణం

కానూరు, యనమలకుదురు, న్యూస్‌టుడే : యనమలకుదురు రామలింగేశ్వరస్వామి, పార్వతీ అమ్మవార్ల కల్యాణోత్సవం సోమవారం తెల్లవారు జామున 2.16 నిమిషాలకు నిర్వహించారు. కానూరుకు చెందిన నేరెళ్ల జ్ఞాన వెంకటనారాయణ, విజయభారతి, నేరెళ్ల బుజ్జి, లక్ష్మీకామేశ్వరి దంపతులతో కల్యాణ క్రతువు చేయించారు. ఉదయం 9 గంటలకు ఉత్సవ విగ్రహాలతో గ్రామోత్సవం కార్యక్రమం నిర్వహించారు. పలువురు స్వామి వారు అమ్మవార్లను దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి దాతసంగా నరసింహారావు, ఈవో భవానీ, భక్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో ఉత్సవమూర్తులు

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిస్టర్డ్ కార్యాలయం : డి.నెం. 14-ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : డి.నెం. 22బి-13-8, 2వ అంతస్తు, వెంకటరామ పవర్‌ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002

డిమాండ్ ప్రకటన
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, గౌరవ ఎన్‌సిఎల్‌టి-బెంచ్ 2, చెన్నై, తేది : 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగియున్నది మరియు బ్రాంచి ఆఫీస్ ఆకివీడు లో నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు) ఇందుమూలంగా ఈ క్రింది నోటీసు జారీచేస్తున్నాము.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్టువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరిగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

క్ర. సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	1) మిద్దె వెంకటేష్, తండ్రి : మిద్దె నాంచారయ్య, డి.నెం. 19-424-5, సర్కార్ తోట, మచిలీపట్నం మండలం, చిలకలపూడి, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ -521002. 2 మిద్దె ఫణి, తండ్రి : మిద్దె నాంచారయ్య, డి.నెం. :19-424-5, సర్కార్ తోట, మచిలీపట్నం మండలం, చిలకలపూడి, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ - 521002. 3.ధూళిపూడి రాధాకృష్ణచైతన్య, తండ్రి : శివాజీ, డి.నెం. 17/264, ఈడేపల్లి, రెవెన్యూ కాలనీ, మచిలీపట్నం, కృష్ణా జిల్లా - 521002	07-10-2022 / Rs. 10,00,000/-	08-12-2025 / ది. 25-12-2025 నాటికి మొత్తం రూ. 24,41,599/- (అక్షరాలా ఇరవై నాలుగు లక్షల నలభై ఒక్క వేయి ఐదు వందల తొంభై తొమ్మిది రూపాయలు మాత్రమే)
	ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. AKIVDTF2203030004		
	షెడ్యూల్ ఆస్తుల వివరాలు : కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ డిస్ట్రిక్ట్, మచిలీపట్నం మండలం, కర అగ్రహారం గ్రామ పంచాయతీ మరియు గ్రామ అకౌంట్స్, ఆర్.ఎస్.నెం. 26/10సీ వద్ద ఎకరా 0.76 సెంట్ల విస్తీర్ణంలో 484 చ॥గ॥లు లేదా 404.624 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలం అందలి ఏసిసి షీట్ షెడ్,దానికి సమీప డి.నెం. 3/86 సరిహద్దులు : తూర్పు: మడమల నాగ మణి గారి స్థలం - 033.0 అ॥లు, దక్షిణం: మొదటి దాత యం. నాంచారయ్య గారి ఇల్లు - 115.0 అ॥లు, పడమర : దారి - 41.10 అ॥లు, ఉత్తరం: వేముల కృష్ణ మూర్తి గారి ఇల్లు - 115.0 అ॥లు.		

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు /లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13 (13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం : ఆకివీడు — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

బ్లాక్ స్పాట్లను గుర్తించి పరిష్కరించండి

భాస్కరపురం (మచిలీపట్నం), న్యూస్‌టుడే: జిల్లాలో జరిగే ప్రమాదాలకు కారణమయ్యే బ్లాక్‌స్పాట్‌లను ఎప్పటికప్పుడు గుర్తించి తక్షణ పరిష్కారం చేపట్టాలని కలెక్టర్ డి.కె.బాలాజీ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన రహదారి భద్రతా కమిటీ సమావేశం జరిగింది. రోడ్డు ప్రమాదాల స్థితిగతులు, జాతీయ, రాష్ట్ర రహదారులపై బ్లాక్‌స్పాట్ల వద్ద తీసుకున్న చర్యలు తదితర అజెండా అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. రహదారి ప్రమాదాలను అరికట్టడం ప్రతి అధికారి బాధ్యత అన్నారు. జాతీయ రహదారులను చేరుకునే 28 ప్రాంతాల్లో అప్రోచ్ రహదారులకు అత్యవసరంగా స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గత సమావేశంలో ఆదేశించిన నేపథ్యంలో ప్రస్తుతం ఐదు పూర్తి చేసి మార్కింగ్ చేశామని అధికారులు తెలిపారు. మిగిలినవి త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. వాహనాల వేగనియంత్రణ కోసం జాతీయ రహదారులపై ఏర్పాటు చేసిన డ్రమ్ములు రాత్రి సమయాల్లో వాహన చోదకులకు సరిగా కనబడకపోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

పోస్టల్ బ్యాంకు పాస్ పుస్తకాన్ని అందిస్తున్న కలెక్టర్ బాలాజీ

డ్రమ్ములకు పూర్తి స్థాయిలో రేడియం స్టిక్కర్లు అతికించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పీ వి.నాయుడు, జిల్లా రవాణా శాఖాధికారి ఎన్.యు.ఎన్.ఎస్.శ్రీనివాస్, జాతీయ రహదారుల అధికార సంస్థ పీడీ విద్యాసాగర్, జిల్లా ప్రజారవాణా అధికారి వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బీ ఈఈ లోకేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

పీఎంకేర్ పథకంతో కొవిడ్ బాధితులకు అండ.. కొవిడ్ మహమ్మారి కారణంగా తలిదండ్రులను కోల్పోయిన పిల్లలకు పీఎం కేర్ పథకంతో కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని కలెక్టర్ డి.కె.బాలాజీ అన్నారు. కొవిడ్‌లో తలిదండ్రులను కోల్పోయిన పిల్లలకు సోమవారం కలెక్టరేట్‌లో 18 ఏళ్లు నిండిన లబ్ధిదారులకు పోస్టల్ బ్యాంకు పాస్ పుస్తకాలను అందించారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో 28 మంది లబ్ధిదారులు ఉండగా వారిలో ప్రస్తుతం కృష్ణా జిల్లాలో 8 మంది, ఎన్టీఆర్ జిల్లాలో 8 మంది, ఏలూరు జిల్లాలో ముగ్గురు ఉన్నట్లు అధికారులు వివరించారు. అనాథలుగా మారిన పిల్లల విద్య, ఆరోగ్యం, వారి అభ్యున్నతి కోసం రూ. 10లక్షల ఏకమొత్తం పీఎం కేర్ పథకం ద్వారా వారికి అందజేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డీఆర్వో కె. చంద్రశేఖరరావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్‌పర్సన్ సువార్త, ఐసీడీఎస్ పీడీ ఎం.ఎన్.రాణి, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన
మా క్లయింటు ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, పటమటలంక, కృష్ణవేణి స్కూలు వెనుక, రాఘవ నగర్, శ్రీ సూర్య పార్క్ వ్యూ, ఫ్లాటు నెం. 304కు, డోరు నెం. 64-8-10/2కు కాపురస్తులు బాయనేని సుబ్బారావు గారి కుమారుడు. బాయనేని సత్యనారాయణ గారి సంజాయిషీ పొంది యావన్మందికి తెలియచేయునది ఏమనగా..
విశాఖ జిల్లా, విశాఖపట్నం, సీతమ్మధార, డాక్టర్స్ కాలనీ, ఫ్లాటు నెం. 51కు, ప్రస్తుత నివాసం: ఫ్లాటు నెం.ఎ1004, అపర్ణ లుక్జోర్ పార్క్, మాసీద్ బండ, కొండాపూర్, హైదరాబాద్-500 084 కాపురస్తులు కంజుల వెంకట సుబ్బారెడ్డి గారి కుమారుడు కంజుల ఉదయ్ కిరణ్ గారు ది. 23-05-2007వ. తేదీన విజయవాడ, గవర్నర్‌పేట వాస్తవ్యులు వీరమాచనేని సరోజిని వగైరాల నుండి క్రయం పొంది శ్రీ గన్నవరం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం.3605/2007కు రిజిష్టరు రాబడిన స్థిరాస్తి విక్రయ దస్తావేజు ద్వారా సంక్రమించిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని విక్రయించుటకు నిశ్చయించుకుని సదరు ఆస్తిపై తనకు మాత్రమే సర్వ సంపూర్ణ హక్కులు ... [illegible]
... శ్రీనివాసరావు గారి ఆస్తి అ.40.0లు, ఉత్తరం: ఫ్లాటు నెం.110కు దాఖలా సత్తి ఇందుశ్రీ గారి ఆస్తి అ.55.0లు. ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ. 244.44లు లేక చ.మీ. 204.38-30లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము. సదరు స్థలముపై యావత్తు యాజమాన్య హక్కులతో సహా.
ఇట్లు: **ముష్టి శ్రీకాంత్,** అడ్వకేట్
డోరు నెం. 24-15-47, డి మార్ట్ స్టోర్ దగ్గర, అళ్వారి వీధి, బావాజీపేట, 2వ లైను, విజయవాడ- 3
తేదీ: 16-02-2026 ఫోన్ నెం. 9533830605

కొడుకులు ఉన్నా.. ఆదరించడం లేదు!

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

ముదిమి వయసులో తనను కన్నబిడ్డలు ఆదరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ ఓ వృద్ధురాలు అధికారుల ఎదుట తన ఆవేదన వ్యక్తం చేసింది. మచిలీపట్నంలోని జవ్వారుపేటకు చెందిన షేక్ అస్మతున్నీసా లేవలేని స్థితిలో ఇబ్బందులు పడుతోంది. తనకు ఇద్దరు మగపిల్లలు ఉన్నా పోషణ గురించి పట్టించుకోవడం లేదని, తనకు వచ్చే రూ. 4వేల పింఛనుతో నెట్టుకురాలేని పరిస్థితి ఉందని వాపోయింది. వచ్చే పింఛను మందులకే సరిపోతుందని, నెలకు రూ.2వేలు ఇవ్వాలన్నా పట్టించుకోవడం లేదని వాపోయారు. భర్త నుంచి సంక్రమించిన ఇల్లు ఉన్నా

వీల్‌ఛైర్‌లో వచ్చిన అస్మతున్నీసా

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఓ అమ్మ ఆవేదన

పిల్లలు పట్టించుకోకపోవడంతో ఎప్పటి నుంచో ఇబ్బందులు పడుతున్నానని వాపోయారు. ఏం చేయాలో తెలియక అధికారులకు చెబితే న్యాయం చేస్తారని కుటుంబ సభ్యుడి సహకారంతో వీల్‌చైర్‌లో వచ్చి అర్జీ అందించిన తీరు చూసినవారు అయ్యో పాపం అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తన పోషణ గురించి పిల్లలు పట్టించుకునేలా ఆదేశాలు జారీ చేసి న్యాయం చేయాలని కన్నీటి పర్యంతమయ్యారు.

జగనన్న కాలనీల అవినీతిపై విచారించండి

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీల పేరుతో చోటుచేసుకున్న అంతులేని అవినీతిపై విచారణ చేపట్టాలని భాజపా నాయకులు డిమాండ్ చేశారు. జనతా వారధి కార్యక్రమంలో భాగంగా సోమవారం ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ కలెక్టరేట్‌లో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షుడు తాతినేని శ్రీరామ్, జనతా వారధి జిల్లా కన్వీనర్ సిద్ధార్థ మాట్లాడుతూ ప్రతి పేదవాడికి సెంటు భూమి, ఇల్లు అనే కార్యక్రమం పేరుతో గత పాలకులు అనేక అక్రమాలకు పాల్పడ్డారన్నారు. వీటిన్నింటిపై విచారించి అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. కొత్త పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో జాప్యం జరుగుతోందని, రిజిస్ట్రేషన్ సమయంలో ఇచ్చే నోషనల్ ఖాతా నంబరు బదులుగా శాశ్వత ఖాతా నంబరు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆర్ఓఆర్ వన్‌బి, అడంగల్ తరహాలో పాసుపుస్తకాలను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకునే విధంగా వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని సినిమా థియేటర్లలో చోటు చేసుకుంటున్న అసాంఘిక కార్యాలు, ఇతర సమస్యలపై అధికారులు దృష్టి సారించాలని కోరారు. బీజేపీ నాయకులు పంతం వెంకటగజేంద్రరావు, పుప్పాల రామాంజనేయులు, సుబ్బారావునాయుడు, రామకృష్ణ, నరేంద్ర, వీరేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న భాజపా నాయకులు

ఎస్పీ గ్రీవెన్స్‌కు 28 ఫిర్యాదులు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సోమవారం వివిధ ప్రాంతాల నుంచి పోలీస్ కార్యాలయానికి వచ్చిన వారి నుంచి ఏఎస్పీ వీవీ నాయుడు, ఇతర అధికారులు ఫిర్యాదులను స్వీకరించారు. మచిలీపట్నం ప్రాంతానికి చెందిన కమల తనకు ఏడు నెలల కిందట వివాహమైందని, అదనపు కట్నం తేవాలంటూ అత్తింటి వారు తీవ్ర వేధింపులకు పాల్పడుతున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేసింది.

ఫిర్యాదుదారుని సమస్య తెలుసుకుంటున్న ఏఎస్పీ వీవీ నాయుడు

* తనకు వివాహమై రెండేళ్లు కావస్తోందని, ఆడపిల్లకు జన్మనిచ్చిన తన భార్య ఆమె తల్లిదండ్రుల మాటలు వింటూ తనపై తప్పుడు కేసులు పెడతామని బెదిరిస్తున్నారని, న్యాయం చేయాలని గుడివాడకు చెందిన వినోద్ కోరారు. * రెండెకరాల వ్యవసాయ భూమి కౌలు చెల్లించడం లేదని బంధువులను అడిగితే దౌర్జన్యంగా దాడికి పాల్పడుతున్నారని కోడూరుకు చెందిన వృద్ధుడు నరసయ్య ఫిర్యాదు చేశారు. * వివాహ సమయంలో కట్నంగా ఇచ్చిన భూమిని తన అత్త, బావలు ఆక్రమించుకుని ఇంటి నుంచి బయటకు గెంటేశారని, పెద్దలతో చెప్పిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారని, రక్షణ కల్పించాలని వల్లమన్నాడుకు చెందిన కవిత ఫిర్యాదు సమర్పించారు. * వివిధ వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన 28 ఫిర్యాదులను పరిశీలించిన ఏఎస్పీ వాటిని చట్టపరిధిలో విచారించి బాధితులకు సత్వర న్యాయం చేయాలని సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు.

బాల్‌బ్యాడ్మింటన్ విజేత విశాఖ ఈస్ట్‌కోస్ట్ రైల్వే జట్టు

విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న శ్రీనివాస్ తదితరులు

కొత్తవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలంలోని కొత్తవరం జడ్పీ హైస్కూల్ ఆవరణలో మూడు రోజులపాటు నిర్వహించిన జాతీయ స్థాయి ఇన్విటేషన్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో విశాఖ ఈస్ట్‌కోస్ట్ రైల్వే జట్టు విజేతగా నిలిచింది. తెలంగాణ, ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాలకు చెందిన 17 పురుష జట్లు ఈ పోటీలలో పాల్గొనగా లీగ్, సూపర్‌లీగ్ దశలుగా నిర్వహించారు. విజేతగా విశాఖ రైల్వే జట్టు, రన్నరప్‌గా చెన్నై ఐసీఎఫ్ జట్టు, మూడవ స్థానాన్ని చెన్నై ఎస్ఆర్ఎం యూనివర్సిటీ జట్టు, నాల్గవ స్థానాన్ని సికింద్రాబాద్ ఎస్‌సీ రైల్వే (స్పోర్ట్స్) క్లబ్, ఐదవ స్థానాన్ని టీబీజే తిరువత్తూర్ జట్టు సాధించాయి. విజేత విశాఖ జట్టుకు రూ.40 వేల నగదు, ట్రోఫీని ముఖ్యఅతిథి నాట్స్ మాజీ అధ్యక్షులు గుత్తికొండ శ్రీనివాస్ అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎం.శివశంకర్, జీఈసీ ప్రిన్సిపల్ బి.కరుణకుమార్, వడ్డమూడి యుగంధర్, మిట్టపల్లి సుబ్బారావు, వడ్డమూడి దేవేంద్ర, సమ్మెట నాగయ్య, మఠం ... జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి లక్ష్మీనారాయణ సత్కరించారు.

నాలుగేళ్ల చిన్నారిపై సొంత బంధువు లైంగిక దాడి

పామర్రు, న్యూస్‌టుడే: పెదపారుపూడి మండలానికి చెందిన నాలుగేళ్ల బాలికపై సొంత పెదనాన్న లైంగిక దాడికి పాల్పడిన ఘటన సోమవారం చోటుచేసుకుంది. పామర్రు స్టేషన్లో గుడివాడ డీఎస్పీ ధీరజ్ వినీల్ వెల్లడించిన వివరాల ప్రకారం... పెదపారుపూడి మండలానికి చెందిన ఓ మహిళకు కొన్నేళ్ల క్రితం ఉమ్మడి కుటుంబానికి చెందిన ఓ వ్యక్తితో వివాహమైంది. ఆమెకు ఓ పాప(4), బాబు(2.5) ఉన్నారు. ఉమ్మడి కుటుంబంలో ఆమె కుటుంబం, బావ కుటుంబం, అత్తగారు ఒకే ఇంట్లో కలిసి ఉంటున్నారు. ఈ నెల 5న భర్తతో గొడవపడిన ఆమె పుట్టింటికి వెళ్తూ పిల్లల్ని ఇంటి వద్దే ఉంచింది. దీంతో పిల్లల్ని అత్తగారు, తోడికోడలు చూసుకునే వారు. ఈ నెల 7న ... పిల్ల బాధ్యతను అత్తగారు తన పెద్ద కుమారుడికి అప్పగించింది. అతడు తమ్ముడి కూతురిని అసభ్యంగా తాకుతూ లైంగిక దాడికి గురి చేశాడు. ఈ నెల 13న బాలిక జరిగిన విషయాన్ని తన తల్లికి చెప్పడంతో గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చూపించింది. వైద్యులు పరీక్షించి లైంగిక దాడి జరిగినట్లు నిర్ధారించారు. బాలిక తల్లి ఫిర్యాదు మేరకు పెదపారుపూడి ఎస్సై కేసు నమోదు చేశారు. పామర్రు సీఐ వి.సుబాకర్ కేసు నమోదు చేయగా, కేసు దర్యాప్తు చేసి సోమవారం నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు డీఎస్పీ తెలిపారు.

మాట్లాడుతున్న గుడివాడ డీఎస్పీ వినీల్

బ్రాయిలర్ ధరలు

విజయవాడ: బ్రాయిలర్ ఫాం లైవ్ కేజీ -115 లైవ్ రూ.142 ... స్కిన్ - 206 ... స్కిన్‌లెస్ - 234 ... [illegible] 128, 137, 148 ... 240 ... 250.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

నాగాయలంక: నాగాయలంకలోని శ్రీరామపాద క్షేత్రం పుష్కర స్నాన ఘట్టం వద్ద కొలువైన రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద మహాశివరాత్రిని పురస్కరించుకొని సోమవారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. మండలంలోని నటరాజ డ్యాన్స్ అకాడమీకి చెందిన విద్యార్థినుల నాట్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

శివలింగం వద్ద నాట్య ప్రదర్శన

91.9 FM Vijayawada — ఈనాడు FM కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమం	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
[illegible]	ఉ. 11 - మ. 2
[illegible]	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - ఉ. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిస్టర్డ్ కార్యాలయం : డి.నెం. 14-ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : డి.నెం. 22బి-13-8, 2వ అంతస్తు, వెంకటరామ పవర్‌ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, గౌరవ ఎన్‌సిఎల్‌టి-బెంచ్ 2, చెన్నై, తేది : 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగియున్నది మరియు బ్రాంచి ఆఫీస్ ఆకివీడు లో నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు) ఇందుమూలంగా ఈ క్రింది నోటీసు జారీచేస్తున్నాము.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్టువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరిగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

క్ర. సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	1) మిద్దె ఫణి, తండ్రి : మిద్దె నాంచారయ్య, డి.నెం. 19-424-5, సర్కార్ తోట, మచిలీపట్నం మండలం, చిలకలపూడి, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ -521002. 2. మిద్దె లక్ష్మి, తండ్రి : మిద్దె నాంచారయ్య, డి.నెం. 19-424-5, సర్కార్ తోట, మచిలీపట్నం మండలం, చిలకలపూడి, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ - 521002. 3. వాసిరెడ్డి శివ, తండ్రి : [illegible], డి.నెం. 4/85, [illegible], కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521002.	07-06-2022 / Rs. 10,00,000/-	08-12-2025 / ది. 25-12-2025 నాటికి మొత్తం రూ. 25,01,928/- (అక్షరాలా [illegible] రూపాయలు మాత్రమే)
	ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. AKIVDTF2107290002		
	షెడ్యూల్ ఆస్తుల వివరాలు : కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ డిస్ట్రిక్ట్, మచిలీపట్నం మండలం, కర అగ్రహారం గ్రామ పంచాయతీ మరియు గ్రామ అకౌంట్స్, [illegible] 404.686 [illegible] డి.నెం. 4-3 [illegible] - 100.0 అ॥లు, [illegible] - 043.7 అ॥లు, [illegible] - 100.0 అ॥లు, ఉత్తరం: [illegible] - 043.7 అ॥లు.		

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు /లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13 (13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం : ఆకివీడు — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిస్టర్డ్ కార్యాలయం : డి.నెం. 14-ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : డి.నెం. 22బి-13-8, 2వ అంతస్తు, వెంకటరామ పవర్‌ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, గౌరవ ఎన్‌సిఎల్‌టి-బెంచ్ 2, చెన్నై, తేది : 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగియున్నది మరియు బ్రాంచి ఆఫీస్ ఆకివీడు లో నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు) ఇందుమూలంగా ఈ క్రింది నోటీసు జారీచేస్తున్నాము.

ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్టువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

చివరిగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

క్ర. సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది / ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది / బకాయి మొత్తం
1	1) మిద్దె లక్ష్మి, భర్త: మిద్దె నాంచారయ్య, డి.నెం. :19-424-5, సర్కార్ తోట, మచిలీపట్నం మండలం, చిలకలపూడి, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ - 521002. 2. మిద్దె ఫణి, తండ్రి: మిద్దె నాంచారయ్య, డి.నెం. :19-424-5, సర్కార్ తోట, మచిలీపట్నం మండలం, చిలకలపూడి, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ -521002. 3. వాసిరెడ్డి శివ, తండ్రి: వసంతరావు, డి.నెం. 4/85, [illegible], కృష్ణా, ఆంధ్రప్రదేశ్-521002.	07-06-2022 / Rs. 10,00,000/-	08-12-2025 / ది. 25-12-2025 నాటికి మొత్తం రూ. 23,31,566/- (అక్షరాలా [illegible] రూపాయలు మాత్రమే)
	ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. AKIVDTF2011290001		
	షెడ్యూల్ ఆస్తుల వివరాలు : కృష్ణా జిల్లా, మచిలీపట్నం సబ్ డిస్ట్రిక్ట్, మచిలీపట్నం మండలం, కర అగ్రహారం గ్రామ పంచాయతీ మరియు గ్రామ అకౌంట్స్, ఆర్.ఎస్.నెం. 26/10సీ వద్ద ఎకరా 0.76 సెంట్ల విస్తీర్ణంలో 439 చ॥గ॥లు లేదా 367.004 చ॥మీ॥ల విస్తీర్ణంలోని స్థలం [illegible] 4-3 [illegible] తూర్పు: [illegible] - 76 అ॥లు, దక్షిణం: [illegible] - 52 అ॥లు, పడమర: [illegible] - 76 అ॥లు, ఉత్తరం: [illegible] - 52 అ॥లు.		

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు /లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13 (13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం : ఆకివీడు — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

HCG The Specialist in Cancer Care — సిటీ క్యాన్సర్ సెంటర్
చలసాని వెంకట కృష్ణయ్య వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2
ఫోన్: 0866-2436661, 2432180, 9885260759
ఈవినింగ్ క్లినిక్స్ — ప్రతి రోజు 5 to 7 PM అపాయింట్‌మెంట్స్ కొరకు
డా॥ ఎం. గోపిచంద్ — M.S., M.Ch., DNB., Surgical Oncologist
డా. కె. లక్ష్మీప్రియదర్శిని — MD., DM., Medical Oncologist
డా.. వి.ఎస్.ఎన్. రావు — DCP., DMRT., MD (RT)., Radiation Oncologist
నవ్యాంధ్రప్రదేశ్‌లో అత్యంత అనుభవజ్ఞులైన అతిపెద్ద క్యాన్సర్ వైద్య బృందం గల హాస్పిటల్

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆81422 92071

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166

BUSINESS OFFER

ప్రముఖ కంపెనీకి జిల్లాలో కొన్ని ఏరియాలలో ఫ్రాంచైజి నిర్వహించుటకు కో-ఆర్డినేటర్స్ కావలెను. లైఫ్ టైం మంచి ఆదాయం. ఆసక్తిగల వారు. ✆ 90909 00069.

FINANCIAL SERVICES

Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు EMI వాయిదా పద్ధతిలో పర్సనల్ ఫైనాన్స్, అన్నితరగతుల వారికి స్థిరాస్తులపై ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 73862 01191.

REAL ESTATE

FLAT FOR SALE

Flat for Sale Vignesh Apartment D/No. 56-4-23/B, Block 2 G1, Ground Floor N.R. Rythubazar Patamata Vijayawada. ✆ 77024 44575.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

JOBS

శ్రీశ్రీశ్రీ హోటల్, బైపాస్ రోడ్, ఖమ్మం నందు పనిచేయుటకు జనరల్ మేనేజర్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 9949911636.

ప్రైవేట్ ప్రీమియం సెలబ్రేషన్ కంపెనీలో సర్వీస్ సపోర్ట్ అసోసియేట్స్ కావలెను. వయస్సు: 20-28. ఇంటర్, పైచదువు పూర్తిచేసిన వారు అప్లై చేయవచ్చు. ఈవెంట్ సెటప్; క్లయింట్ హ్యాండ్లింగ్, టీమ్‌తో సమన్వయం చేయగలగాలి. మాసిక వేతనం ₹ 12000+ పనితీరు ఆధారిత బోనస్, గ్రోత్. ✆: 97050 54262.

Wanted Female Tele callers & Councellors. Qly: B.Tech. Exp: Freshers & Experienced. Salary: 15 to 20K ✆ 97045 64441

Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives, ✆ 98493 94835, 70753 45527.

Programmes Coordinator required at FAPCCI. Graduation and 1-2 yrs. exp. send Resume: info@fapcci.in or Whatsapp: 9391422821.

NTR, కృష్ణాలలో, జగ్గయ్యపేట, కైకలూరు, పామర్రు, అవనిగడ్డ, గుడివాడలో మార్కెటింగ్‌కు PROలు కావలెను. జీతం: 40K, 50K, 60K. ✆ 89195 20094

విజయవాడ పోరంకి మురళీ రిసార్ట్స్‌కి స్టాఫ్ కావలెను. Tata Ace డ్రైవర్ ★ ట్రాక్టర్ డ్రైవర్ ★ వెల్డర్ ★ ఫిట్టర్ ★ కార్పెంటర్ ★ ఎలక్ట్రీషియన్ ★ప్లంబర్. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 72888 85598, 90109 01041

శ్రీ వెంకటేశ్వర రైస్ ఆగ్రో ఇండస్ట్రీస్ నందిగామ, కృష్ణాజిల్లా, నూకలు, చీరు ట్రేడింగ్ ప్రారంభిస్తున్నాము. అనుభవమున్న స్టాఫ్ కావలెను. శాలరీ+కమీషన్. ✆ 89779 27069/ 17069, 98481 57069.

రామవరప్పాడు, బెంజ్‌సర్కిల్ ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. శాలరీ: 13వేలు-15వేలు 12గం॥ డ్యూటీ. వ:50లోపు స్పాట్ జాయినింగ్ ✆ 97034 65118

సింగ్‌నగర్, కానూరు ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (నైట్ డ్యూటీలు) కావలెను. శాలరీ: 13,000/- అర్హత: 10th, 50 సం॥లోపు వారు. ✆ 88014 97437

విజయవాడ నందు ఆటోమొబైల్ & ఇండస్ట్రియల్ -సేల్స్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్-1 శాలరీ 18,000/- వ. 18-30సం॥లు, వేర్‌హౌస్ నందు పనిచేయుటకు హెల్పింగ్ బాయ్స్-3 శాలరీ 14,000/- వ.18-30సం॥గల పురుషులు కావలెను. ఆదివారం శెలవు. ✆ 91602 22389

ప్రముఖ కంపెనీ కొరకు ఇంటర్ పాస్ 20Yrs+ M/F, టీం లీడర్స్, టెలీ కాలర్స్ Asst. మేనేజర్స్. జీ: UPto 15,000+ Incen. ✆ 70957 91736.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మచిలీపట్నం

●మచిలీపట్నం ●పెడన

పాలిసెట్‌కు పెడనలో నాలుగు కేంద్రాలు

పెడన, న్యూస్‌టుడే: పాలిసెట్-2026కు పెడనలో నాలుగు కేంద్రాలను ఎంపిక చేస్తూ ప్రతిపాదనలను టెక్నికల్ బోర్డుకు పంపించినట్లు నందమూరు వాసవీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్‌వీ ప్రసాద్ తెలిపారు. మచిలీపట్నం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ బి.శైలజ నేతృత్వంలో ఆ కళాశాల మెకానికల్ హెచ్‌ఓడీ శ్రీనివాసశర్మ, వాసవీ ప్రిన్సిపల్‌లు పెడనలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పల్లోటి హైస్కూలు, విజయవాడ, వాసవీ పాలిటెక్నిక్ కళాశాలలను పరిశీలించారు. ఈ కళాశాలల్లో ఉన్న మౌలిక వసతులను పరిశీలించిన ఈ కమిటీ ఈ నాలుగు కేంద్రాల్లో పాలిసెట్ నిర్వహణకు సదుపాయాలు ఉన్నాయని నిర్ధారించారు. పెడన ప్రాంతంలోని అభ్యర్థులు పాలిసెట్‌కు మచిలీపట్నం, విజయవాడ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ఈ నాలుగు కేంద్రాల్లో దాదాపు వెయ్యి మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు అవకాశం ఉందని కమిటీ సభ్యులు తెలిపారు.

19న విద్యాంజలిపై శిక్షణ

పెడన(గ్రామీణం), న్యూస్‌టుడే: జిల్లా స్థాయిలో విద్యాంజలి పథకంపై ఈ నెల 19న శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎంఈవో ఆర్.శ్యాంసుందరరావు తెలిపారు. కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాల ప్రకారం శిక్షణ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్కొక్క మండలం నుంచి ఐదుగురు సభ్యులు పాల్గొంటారని తెలిపారు. ఎంఈఓ-2, ఒక ఎస్‌ఎంసీ ఛైర్మన్, ఒక క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు, ఒక డిఆర్‌పీలు, ఒక ఎన్జీవో పాల్గొనాలని పేర్కొన్నారు. పాఠశాల దాతల నుంచి పాఠశాలలకు కావాల్సిన వసతులు, వనరులు సేకరించడం ఈ పథకం ఉద్దేశమని వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందన: ● నగరంలో గొడుగుపేటకు వెళ్లేదారిలో ఇండియన్ బ్యాంకు సందులో ఉన్న డ్రైనేజీ పూడిపోవడంతో మురుగు పారుదలకు ఆటంకంగా మారింది. స్థానికులు ఈ సమస్యను మేమున్నాం మీకు తోడుగా ద్వారా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి పూడిక తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ● నగరంలోని పరాసుపేట కూడలి నుంచి దిమ్మల సెంటరుకు వెళ్లే రహదారి పక్కన చెత్త వేసి తొలగించకపోవడంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా అధికారులకు వివరించడంతో సిబ్బందిని పంపి చెత్త తొలగించేలా చర్యలు తీసుకున్నారు.
- మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

? స్థానిక మరం వీధి నుంచి బైపాస్ వరకు వెళ్లే డ్రైయిన్ వ్యర్థాలతో నిండి ఇళ్లల్లోకి మురుగు వచ్చేస్తోంది. సమస్యపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. **- స్థానికులు**
✔ సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం. **- కొండయ్య, మున్సిపల్ కమిషనర్ -పెడన, న్యూస్‌టుడే**

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: సంఘ పరంగా అన్ని విధాలుగా అండగా ఉంటామని జ్యుడీషియల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు అడుసుమిల్లి వేణుగోపాల్ అన్నారు. బందరు మండలం పోతేపల్లికి చెందిన న్యాయశాఖ అటెండర్‌గా పనిచేస్తున్న అర్జా లక్ష్మి ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదంలో కాలిపోయింది. సంఘ నాయకులు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందించారు. నాయకులు ఎస్‌వీ నరసింహారావు, జె.గీతానాథ్, పూర్ణచంద్రరావు, కరీమ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ధర వరలు

రైతుబజారులో కూరగాయల ధరలు: టమాట 15, వంగ 20, బెండ 26, పచ్చిమిర్చి 48, కాకర 32, క్యాబేజీ 16, క్యారెట్ 28, దొండ 44, బంగాళదుంప 22, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుడు 26, దోస 28, సొర 10, అరటికాయ 7.6, చిక్కుడు 28, బీర 28, చామదుంప 26, మునగ 08/10, కంద 40, బీట్‌రూట్ 24, కీరదోస 44, బీన్స్ 54, క్యాప్సికం 60, అలసందలు 28, చిలకడదుంప 30, కొత్తిమీర 12/06, పుదీనా 15/05. **మంగళవారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి.**
- మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

సినిమాలు

రేవతి: కపుల్‌ఫ్రెండ్లీ; **మినీరేవతి:** సీతాపయనం; **సిరిసంపద:** మనశంకరవరప్రసాద్; **సిరివెంకటేశ్:** పంకీ - మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

ఆవేదన వినండి.. సమస్య పరిష్కరించండి

అధికారులను వేడుకుంటున్న అర్జీదారులు

న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

ఎప్పటి నుంచో తిరుగుతున్నా ఇప్పటికైనా పట్టించుకుని తమ సమస్యలు పరిష్కరించాలని ప్రజలు మొరపెట్టుకున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికతో పాటు ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌కు అర్జీలు అధిక సంఖ్యలో వస్తున్నాయి. బందరుతో పాటు వివిధ మండలాలకు చెందిన వారు అర్జీలు అందించి తమ ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారులకు అర్జీలు అందిస్తూ..

రీసర్వేతో ఇక్కట్లు: నాంచారయ్య, మంటాడ

గతంలో నిర్వహించిన రీసర్వేలో మా భూమి విస్తీర్ణం తగ్గిందని చెప్పారు. దాదాపు 130 ఏళ్ల కిందట మా పూర్వీకుల నుంచి వస్తున్న భూమి ఇది. విస్తీర్ణం తగ్గడానికి అవకాశం లేదు. మండల స్థాయి అధికారులకు కూడా పలుమార్లు చెప్పాం. రెవెన్యూ క్లినిక్‌లో అర్జీ ఇస్తే సమస్య పరిష్కారం అవుతుందన్న ఆశతో వచ్చాం. ఉన్నతాధికారులు చొరవ తీసుకుని క్షేత్రస్థాయిలో విచారణ చేయించి న్యాయం చేయాలని కోరుతున్నాం.

ఆర్థిక సాయం అందలేదు

నా భర్త పాముకాటుతో అకాలమరణం చెందారు. ప్రస్తుతం కుటుంబపరంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. పాముకాటుతో మృతికి సంబంధించి ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికతో పాటు అన్ని పత్రాలు అధికారులకు అందజేశాం. 2024 జులైలో ఆయన చనిపోతే ఇప్పటివరకు ఎలాంటి ఆర్థిక సాయం అందలేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని ప్రకృతి విపత్తుల నిధి నుంచి పరిహారం అందించి ఆదుకోవాలని వేడుకుంటున్నాం. **- సీహెచ్ సలోమి, జమీగొల్వేపల్లి, పామర్రు మండలం**

ప్రభుత్వ భూమి ఆక్రమణ

కృత్తివెన్ను మండలం చిన గొల్లపాలెంలో కొందరు ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్నారు. ఆక్రమణలో ఉన్న భూమి గురించి ఎవరూ పట్టించుకోకపోవడంతో కొంత భూమిని కూడా విక్రయించినట్లు తెలుస్తోంది. ఇలాగే వదిలేస్తే మిగిలిన భూమిని కూడా ఆక్రమించుకునే అవకాశం ఉన్నందున అధికారులు వెంటనే సిబ్బందిని పంపి ఆక్రమణకు అడ్డుకట్ట వేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. **- బి.సూరిబాబు, చిన గొల్లపాలెం, కృత్తివెన్ను మండలం**

ఏ పథకాలు వర్తించడం లేదు

నేను దివ్యాంగుడిని. అయినా పింఛను దగ్గర నుంచి ఏ ప్రభుత్వ పథకాలు వర్తించడం లేదు. అదేమని అడిగితే మా అబ్బాయి ప్రైవేటు ఉద్యోగం చేస్తూ ఆదాయపు పన్ను చెల్లించారని చెప్పారు. మా అబ్బాయి 2021లో చనిపోయాడు. దీనికి సంబంధించిన పత్రాలు అందించాం. అయినా ఇప్పటికీ ఆన్‌లైన్‌లో ఆదాయపన్ను చెల్లిస్తున్నట్లుగా చూపిస్తోంది. ఉన్నతాధికారులు స్పందించి ఇప్పటికైనా న్యాయం చేయాలి. **- సమ్మెట వెంకటరామాంజనేయులు, గూడూరు**

ధ్రువపత్రాలు అందుకున్న మహిళలతో అధికారులు

అతివలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: అతివలు ఆయుధాలుగా ఉన్న అవకాశాలను వినియోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని డీఆర్‌డీఏ పీడీ హరిహరనాథ్ అన్నారు. నగరంలోని పట్టాభి గ్రామీణాభివృద్ధి సంస్థలో మహిళలకు ఇస్తున్న ఆర్థిక అక్షరాస్యత శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న రుణాలు, రాయితీలపై అవగాహన కల్పించారు. సంస్థ డైరెక్టర్ స్వర్ణశ్రీ సంస్థలో ఇస్తున్న శిక్షణ కార్యక్రమాల గురించి వివరించారు. ప్రతి ఒక్కరూ స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా కుటుంబానికి అండగా నిలవాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్నవారికి ధ్రువపత్రాలతో ఒక్కొక్కరికీ రూ.3వేల విలువైన కిట్లు పంపిణీ చేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

మాట్లాడుతున్న జనసేన నాయకులు

'పవన్‌కల్యాణ్‌ను విమర్శించే స్థాయి కిట్టూకు లేదు'

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను విమర్శించే స్థాయి నీకుందా కిట్టూ.. ఆలోచించి మాట్లాడకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని జనసేన నాయకులు హెచ్చరించారు. సోమవారం నగరంలోని జనసేన కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో పలువురు నాయకులు పవన్‌కల్యాణ్‌పై వైకాపా నాయకుడు పేర్ని కిట్టు చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. పార్టీ సీనియర్ నాయకుడు కొట్టే వెంకట్రావు మాట్లాడుతూ 'పాలు లేకుండానే నెయ్యి తీసే ఘనత వైకాపాది. పోర్టు నిర్మించకపోతే కోనేరుసెంటరు ముక్కునేలకు రాస్తా అని చెప్పిన చరిత్ర మీనాన్న పేర్ని నానీది. తెలుసుకుని మాట్లాడకపోతే ఇప్పుడు వచ్చిన 11 సీట్లు కూడా ఉండవని విమర్శించారు. నగర అధ్యక్షుడు గడ్డం రాజు మాట్లాడుతూ తిరుపతి లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారని తేలడంతో మసిపూసి మారేడుకాయ చేయాలని వైకాపా నాయకులు ప్రయత్నిస్తున్నారన్నారు. మండల అధ్యక్షుడు గల్లా తిమోతి, శాయన శివయ్య, పినిశెట్టి వేణు తదితరులు పాల్గొన్నారు.

బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: బ్రాహ్మణుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెదేపా రాష్ట్ర నాయకులు గొర్రెపాటి గోపీచంద్ అన్నారు. ప్రభుత్వం బడ్జెట్‌లో బ్రాహ్మణ సంక్షేమానికి రూ.353 కోట్లు కేటాయించిన సందర్భంగా సోమవారం ఆయనతో పాటు బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణికుమార్‌లు నగరంలోని శిడింబి అగ్రహారం కోదండరామాలయంలో సీఎం చంద్రబాబు గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. బ్రాహ్మణుల సంక్షేమం, ఆర్థిక అభివృద్ధి, గౌరవప్రదమైన జీవనానికి అవవసరమైన అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఆలయ అర్చకులను సత్కరించారు.

అర్చకుడిని సత్కరిస్తున్న గోపీచంద్, ఫణికుమార్ తదితరులు



నియామక పత్రం అందుకుంటూ..

గ్రామ సర్వేయర్ల సంఘం ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్

పెడన, న్యూస్‌టుడే: ఏపీ గ్రామ సర్వేయర్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పెడన దక్షిణ తెలుగుపాలేనికి చెందిన తుమ్మా శ్రీకాంత్ నియమితులయ్యారు. మచిలీపట్నంలో జరిగిన అసోసియేషన్ విస్తృత స్థాయి సమావేశంలో శ్రీకాంత్‌ను రాష్ట్ర అధ్యక్షుడు బి.మధుబాబు ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గూడూరు మండలం కంకటావ సచివాలయ సర్వేయర్‌గా శ్రీకాంత్ ప్రస్తుతం బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సర్వేయర్లు ప్రభుత్వపరంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీకాంత్ చెప్పారు.

సమృద్ధిగా నిధులు.. స్వచ్ఛతకు అడుగులు

పెడన, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర సాధన లక్ష్యంగా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. స్థానిక గుడివాడ రోడ్డులోని మున్సిపల్ డంపింగ్ యార్డు ప్రక్షాళన పనులను సోమవారం ఎమ్మెల్యే లాంఛనంగా ప్రారంభించారు. ఇక్కడ దాదాపు 15వేల మెట్రిక్ టన్నుల వ్యర్థాలు పేరుకున్నాయన్న అంచనాల నడుమ మొదటి విడతగా 5821 ఎంటీ రీసైక్లింగ్ పనులు చేపట్టారు. దీనికి ప్రభుత్వం రూ. 42.40లక్షలు కేటాయించింది. గుంటూరుకు చెందిన అవినాశ్ ఏజెన్సీ ఈ పనులను చేపట్టింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాటు డంపింగ్ యార్డుకు ఒక్క రూపాయి కూడా వెచ్చించలేదని, ఫలితంగా ఈ ప్రాంతం కాలుష్యమయంగా మారిందన్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తిన నేపథ్యంలో ఇటీవల స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి ఈ ప్రాంతాన్ని సందర్శించి నిధులు విడుదల చేశారన్నారు. దశలవారీగా మొత్తం వ్యర్థాలను ఇక్కడి నుంచి తొలగించి ఆహ్లాదకరంగా మార్చుతామని హామీ ఇచ్చారు.

డంపింగ్ యార్డు ప్రక్షాళన పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

రీసైక్లింగ్‌కు రూ.2.30కోట్లు: ఈ చెత్తను ఇక్కడి నుంచి తరలించిన తర్వాత ఇకపై ప్రతి రోజూ వివిధ వార్డుల నుంచి వచ్చే వ్యర్థాలను అదే రోజు రీసైక్లింగ్ చేసేందుకు రూ.2.30కోట్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి విడుదలయ్యాయని, దీనికి సంబంధించి టెండర్ల ప్రక్రియ మొదలైందన్నారు. త్వరలో మిషనరీ ఏర్పాటు పనులు మొదలవుతాయని ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ డీఈఈ ప్రవీణ్, మున్సిపల్ కమిషనర్ కొండయ్య, తెదేపా రాష్ట్ర నేత బొడ్డు వేణుగోపాలరావు, యక్కల శ్యామలయ్య పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

గుంతల దారి..చింతగా మారి..

బందరు నగరం కొత్త హౌసింగ్ బోర్డు కాలనీలో అంతర్గత రోడ్డు రాళ్లు తేలి గుంతలతో అధ్వానంగా మారింది. వైకాపా హయాంలో అర్జీలు అందించినా పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలోనైనా రోడ్డు అభివృద్ధి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. **- మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే**

కూలకముందే కదలండి!

బందరు నగరం అర్బన్ బ్యాంకు ఎదురు వీధిలో ఉన్న శిథిల భవనంతో స్థానికులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. రోడ్డు పక్కనే ఉండడంతో గోడ కూలి పడితే ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. భవనం కూలకముందే అధికారులు చర్యలు తీసుకోవాలి. **- గొడుగుపేట, న్యూస్‌టుడే**

నిధులు వచ్చినా.. కదలని పనులు

గూడూరు మండలం కంకటావ నుంచి కత్తులవానిపాలెం వెళ్లే దారిలో ఉన్న కల్వర్టు వైకాపా హయాంలో కూలిపోవడంతో తూములు వేసి రాకపోకలకు అనువుగా తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. ఎగువ నుంచి వచ్చే మురుగు దిగువకు పారకుండా పొలాల్లోకి చేరడంతో కంకటావ, గురిజేపల్లి, ముక్కొల్లు గ్రామాల రైతులు పంట నష్టపోతున్నారు. రూ.10లక్షలు కేటాయించినట్లు ఎంపీ బాలశౌరి ప్రకటించినా పనులు ప్రారంభం కాలేదు. **- గూడూరు, న్యూస్‌టుడే**

వదిలేస్తే శిథిలం..వాడితే ప్రయోజనం

బందరు మండలం పెదకరగ్రహారంలో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనం అలంకార ప్రాయంగా మారింది. గ్రామంలో వెల్‌నెస్ సెంటరు భవనం నిర్మించడంతో దీన్ని ఖాళీగా వదిలేశారు. భవనాన్ని శుభ్రం చేస్తే వివిధ అవసరాలకు వినియోగించుకునే అవకాశం ఉంది.
- మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

పెరిగిన పొద.. పట్టించుకోక వ్యథ

బందరు నగరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వెనుక ఆవరించిన పొదలు, శిథిల భవనాలతో ఉద్యోగులతో పాటు అక్కడకు వచ్చే ప్రజలు, స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విషసర్పాలు వస్తుండడంతో భయాందోళనలు చెందుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించాల్సి ఉంది.
- మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: ప్రజలు సమస్యల పరిష్కారం కోరుతూ ఇచ్చే అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావు అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అధికారులతో కలిసి ఆయన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ ఉద్యోగుల పనితీరును మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కీలక సూచికలతో ఎంప్లాయి పెర్ఫార్మెన్స్ ట్రాకింగ్ సిస్టం(ఈపీటీఎఫ్) అప్లికేషన్ అందుబాటులోకి తీసుకురానుందని, దీనిపై జిల్లా అధికారులు తమ సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. ఈ నెల మూడో శుక్రవారం నిర్వహించే ఉద్యోగుల గ్రీవెన్స్‌డేలో ఉద్యోగులు తమ సమస్యలను అర్జీ రూపంలో అందజేయవచ్చన్నారు. దివ్యాంగులకు నూతనంగా జారీ చేస్తున్న సదరం ధ్రువీకరణ పత్రాలు చాలా మందికి అందకపోవడంతో వారు పొందాల్సిన ప్రయోజనాలకు దూరం అవుతున్నారని పేర్కొన్నారు. సకాలంలో వాటిని ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక కమిటీ తరఫున సత్యనారాయణ, శివశంకర్‌లు అర్జీ అందజేశారు.

వినతులు స్వీకరిస్తున్న డీఆర్వో, అధికారులు

అపూర్వ కళ.. కలంకారీ భళా

న్యూస్‌టుడే, పెడన: కలంకారీ హస్తకళ కొత్త పుంతలు తొక్కుతోంది. మగువల మనసు దోచే డిజైన్లతో మార్కెటింగ్‌లో ముందంజలో ఉంటోంది. శ్రీకాళహస్తి పెన్ కలంకారీని పోలి ఉండే డిజైన్లు పెడన కలంకారీ మార్కెటింగ్‌ను విస్తృతం చేస్తున్నాయి. కళాకారులు ఎప్పటికప్పుడు మగువలను ఆకర్షించే డిజైన్లతో ఈ అపురూప కళను ముందుకు తీసుకెళ్తున్నారు. ఈ క్రమంలో మార్కెట్‌లోకి వచ్చిన డైయింగ్ చీరలు, కుర్తాలు యువతులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

కళా నైపుణ్యం.. కళాకారుల నైపుణ్యానికి డైయింగ్ కలంకారీ ప్రతీకగా నిలుస్తోంది. ప్రింటింగ్, బాయిలింగ్ ప్రక్రియలు పూర్తయిన తర్వాత డైయింగ్(అద్దకం) చేపడతారు. దీనికి పెడనలో ప్రత్యేకంగా కొన్ని యూనిట్లు అందుబాటులో ఉన్నాయి. ఈయూనిట్లలో నైపుణ్యం కలిగిన కళాకారులు సాధారణ వస్త్రాలను ఆకర్షణీయమైన రంగుల్లోకి మార్చుతారు. వస్త్రాలకు సైకిల్ ట్యూబులు కట్టి ఈ రంగులను అద్దటం ప్రత్యేకత. ఇటీవల ఈరకం చీరలు, కుర్తాలు ఇన్‌స్టా, యూట్యూబ్‌ల్లో హల్‌చల్ చేస్తున్నాయి. మార్కెటింగ్‌కు సిద్ధమైన వెంటనే ఈపేజీల్లో పోస్ట్ చేస్తుంటే విరివిగా ఆర్డర్లు వస్తున్నాయి. ఇక ఇక్కడి నుంచి రెండు తెలుగు రాష్ట్రాల్లోని వాణిజ్య సంస్థలకు సరఫరా చేస్తున్నారు. కొత్త పుంతలు తొక్కుతున్న కలంకారీని రానున్న రోజుల్లో మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతామని ఉత్పత్తి దారులు పేర్కొంటున్నారు. యువత ఈ పరిశ్రమలోకి రావడం మరింత ఆశాజనకంగా మారింది.

అద్దకం అనంతరం ఆరబెడుతున్న కార్మికులు

మైక్రోవాటర్ ఫిల్టర్లు సిద్ధం

న్యూస్‌టుడే, పెడన గ్రామీణం: మండలంలో నాలుగు మైక్రోవాటర్ ఫిల్టర్లు సిద్ధమయ్యాయి. లంకలకలువగుంట, మడక, బల్లిపర్రు, జింజేరు గ్రామాల్లో వీటి నిర్మాణం పూర్తి చేశారు. బల్లిపర్రులో మాత్రమే అక్కడి అవసరాల రీత్యా పథకాన్ని ప్రారంభించకుండానే వినియోగంలోకి తీసుకొచ్చారు. మిగిలిన మూడుచోట్ల బందరు ఎంపీ బాలశౌరి, స్థానిక ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌తో ప్రారంభించాలని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు యోచిస్తున్నారు. ఒక్కొక్కటి రూ.15లక్షల వ్యయంతో వీటి నిర్మాణం పూర్తి చేశారు. బందరు ఎంపీ ఈ పథకాలకు సీఎస్‌ఈఆర్ నిధులు కేటాయించారు. ఈ నెలాఖరు లేదా మార్చి మొదటి వారంలో వీటిని ప్రారంభించటానికి సన్నాహాలు చేస్తున్నారు. 0.5 ఎంఎల్ సామర్థ్యంతో 16 గంటలు నీరు తోడితే లక్ష లీటర్లు ప్రజలకు సరఫరా చేసే విధంగా పథకాలకు రూపకల్పన చేశారు. ఈ వేసవిలో దాహార్తిని తీర్చటానికి ఈ శుద్ధజలం ఉపయోగపడుతుందని గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జి ఏఈ వేణు 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ పథకాలు నాలుగు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.

లంకలకలువగుంటలో ఏర్పాటు చేశారిలా..

శిక్షణలో పాల్గొన్న విద్యార్థులు

డ్రోన్స్ వినియోగంపై అవగాహన

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలోని ఎస్‌ఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం చెన్నైకు చెందిన వాయు డ్రోన్స్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వర్క్‌షాప్ నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు డ్రోన్ల నిర్మాణం, వాటి పనివిధానం, ప్రస్తుతం ఉన్న డిమాండ్ తదితర అంశాలపై విద్యార్థులకు విపులంగా వివరించారు. ప్రిన్సిపల్ ఏంజిల్ జేవియర్, ప్రాంగణ ఎంపికల విభాగాధికారి జగన్‌లు మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ రంగంలో అపారమైన ఉపాధి అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలని సూచించారు. శిక్షణ అందించేందుకు సహకరించిన సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

కమనీయం.. నాగేశ్వరస్వామి తెప్పోత్సవం

గుడిదిబ్బ (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: కృత్తివెన్నులో వేంచేసిన శ్రీదుర్గాపార్వతి సమేత నాగేశ్వరస్వామిని సోమవారం రాత్రి 8.45 గంటలకు తెప్పోత్సవంపై ఊరేగించారు. హంస వాహనంపై స్వామివారి తెప్పోత్సవం కనుల పండువగా సాగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని తిలకించారు. ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు, ఆలయ ఛైర్మన్ చేకూరి వెంకట్రావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. సీఐ నాగేంద్రప్రసాద్. కృత్తివెన్ను ఎస్సై పైడిబాబు ఆధ్వర్యంలో భద్రతా ఏర్పాట్లు చేశారు. కోట మురళీకృష్ణశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం 6 నుంచి రాత్రి 8.30 గంటల వరకు వేదవిద్వత్ సభలో వేదపండితుల మంత్రోచ్చారణ భక్తులను ఆకట్టుకుంది.

కోనేరులో నాగేశ్వరస్వామిని ఊరేగిస్తూ..

వేదపండితుల మంత్రోచ్చారణ

లింగోద్భవ అభిషేకం

బంటుమిల్లి, న్యూస్‌టుడే: మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా పెదతుమ్మిడిలోని శ్రీ పార్వతీ సమేత అగస్త్యేశ్వర స్వామి వారికి సోమవారం అర్ధరాత్రి లింగోద్భవ సమయంలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించారు. ఆలయ ఛైర్మన్ మట్టా విజయలక్ష్మీ నాగబాబు దంపతుల పర్యవేక్షణలో అర్చకులు సోమరాజుపల్లి ఈశ్వరశర్మ, సాయిలు స్వామి వారికి పంచామృతాలతో శాస్త్రోక్తంగా అభిషేకం చేశారు. అమ్మవారికి కుంకుమార్చన జరిపారు.

అలంకరణలో అగస్త్యేశ్వరస్వామి

ఐదుగుళ్లపల్లిలో స్వామివారు

ఆలయాల అభివృద్ధికి కృషి

గూడూరు, న్యూస్‌టుడే: దేవాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలో ప్రసిద్ధి చెందిన కంకటావ అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ తోట విష్ణుమూర్తి, అర్చకులు ఆయనకు స్వాగతం పలికి సత్కరించారు. అనంతరం తరకటూరులో నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు గోపినాగబాబు, నాయకులు అన్నం హరిరామకృష్ణ, ఎన్‌ఏబేగ్, వాకా చినశ్రీను, పెదశ్రీను తదితరులు పాల్గొన్నారు. ఐదుగుళ్లపల్లి పార్వతీసమేత సోమేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పట్టుబడిన ముగ్గురు గంజాయి విక్రేతలు

మచిలీపట్నం క్రైం, న్యూస్‌టుడే: ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తనిఖీల్లో నగరానికి చెందిన ముగ్గురు గంజాయి విక్రేతలు పట్టుబడ్డారు. సీఐ లక్ష్మణరావు నేతృత్వాన సోమవారం నిర్వహించిన దాడుల్లో సర్కిల్‌పేటకు చెందిన కడవకొల్లు రోహిత్‌సాయి, మొగిలి విష్ణువర్ధన్, వాటపల్లి బాలకిషోర్‌లు గంజాయి విక్రయిస్తున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి 840 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను తదుపరి చర్యలకు ఎక్సైజ్ స్టేషన్‌కు అప్పగించారు. ఎస్సై సంతోష్‌నాగ్, హెడ్‌కానిస్టేబుల్ కోటేశ్వరరావు, కానిస్టేబుళ్లు గోపి, వేణు దాడుల్లో పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారులు అదుపులోకి తీసుకున్న నిందితులు

ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా హేమప్రకాశ్

పెడన, న్యూస్‌టుడే: పెడన ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా డిప్యూటీ ఎంపీడీవో హేమప్రకాశ్ నియమితులయ్యారు. ప్రస్తుత ఎంపీడీవో అరుణకుమారి మూడు రోజుల శిక్షణ నిమిత్తం ఈ నెల 16 నుంచి 18 వరకు విశాఖ వెళ్లారు. ఈ మూడు రోజుల పాటు ఆయన ఇన్‌ఛార్జి బాధ్యతలు నిర్వర్తిస్తారు.

(c) eenadu

పెనమలూరు
• పెనమలూరు • గన్నవరం

గ్రామ సర్వేయర్ల సంఘం ఉపాధ్యక్షుడిగా శ్రీకాంత్

పెడన, న్యూస్‌టుడే: ఏపీ గ్రామ సర్వేయర్ల అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పెడన దక్షిణ తెలుగు పాలేనికి చెందిన తుమ్మా శ్రీకాంత్ నియమితులయ్యారు. మచిలీపట్నంలో జరిగిన అసోసియేషన్ విస్తృత స్థాయి సమావేశంలో శ్రీకాంత్‌ను రాష్ట్ర అధ్యక్షుడు బి.మధు బాబు ఉపాధ్యక్షుడిగా ఎంపిక చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గూడూరు మండలం కంకటావ సచివాలయ సర్వేయర్‌గా శ్రీకాంత్ ప్రస్తుతం బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సర్వేయర్లు ప్రభుత్వపరంగా ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని శ్రీకాంత్ చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందన: ★ కానూరు పోలీసు స్టేషన్ వద్ద గత కొన్ని రోజులుగా మురుగు నిలిచి ఇబ్బంది పడుతున్నామని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ షేక్ నజీర్ సిబ్బందిని పంపి పూడిక తీయించారు.
★ తాడిగడప శ్రీనివాస నగర్ కట్టపై గత కొన్ని రోజులుగా చెత్త తీయడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయంపై స్పందించిన అసిస్టెంట్ కమిషనర్ కిరణ్‌కుమార్ సిబ్బందిని పంపి చెత్త తీయించి సమస్య పరిష్కరించారు. – న్యూస్‌టుడే, కానూరు, తాడిగడప

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు తీగల మరమ్మతుల కారణంగా ఉంగుటూరు మండలం నందమూరు సబ్‌స్టేషన్ పరిధిలోని పలుచోట్ల మంగళవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అంతరాయం కలుగుతుందని ఆ శాఖ అధికారులు తెలిపారు. స్థానికులు సహకరించాలన్నారు.

రహదారుల అభివృద్ధి పనుల్లో నాణ్యతే ప్రాధాన్యం

రహదారి పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్, పక్కన మాజీ ఎంపీపీ దేవినేని, సర్పంచి ఇందిర తదితరులు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో నూతనంగా అభివృద్ధి చేస్తున్న రహదారుల పనులు నాణ్యతతో ఉండాలని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఆదేశించారు. సోమవారం మండలంలోని ఈడుపుగల్లు ప్రధాన రహదారి పనులను పరిశీలించిన ఆయన మరో పదిరోజుల్లో ఈడుపుగల్లు - ఉప్పులూరు వరకూ చేస్తున్న పనులు పూర్తి అవుతాయన్నారు. తర్వాత మద్దూరు రహదారిని కూడా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని 90 శాతం రహదారులను పూర్తి చేశామని మిగిలినవి కూడా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావు, పెనమలూరు మండల అధ్యక్షుడు కోయా ఆనంద్, షేక్.షకార్, రవికిషోర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం పెరగాలి

విజేత ఉయ్యూరు జడ్పీ పాఠశాల జట్టుకు ట్రోఫీ అందిస్తున్న డీవైఈవో పద్మారాణి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులు మరింత అవగతం చేసుకొని వాటిని అందిపుచ్చుకోవాలని ఉయ్యూరు డివిజన్ ఉపవిద్యా శాఖాధికారిణి పద్మారాణి తెలిపారు. ఉయ్యూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం ఫ్యూచర్ ఇంజినీర్ సీఎస్టీఈ కార్యక్రమంలో భాగంగా నూతన సాంకేతిక అంశాల పరంగా అమెజాన్ సంస్థ, సమగ్ర శిక్ష విభాగం ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో ప్రాజెక్టు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డీవైఈవో పద్మారాణి మాట్లాడుతూ.. రోజురోజుకు మారుతున్న సాంకేతిక అంశాల అనుగుణంగా విద్యార్థులు మారాల్సి ఉందని, అందుకు అనుగుణంగా ఏఐ అంశాలు తెలుసుకోవాలన్నారు. కోడింగ్, కమ్యూనికేషన్, లైఫ్ స్కిల్, కోలాబరేషన్ తదితర అంశాలపై పోటీలు నిర్వహించారు. జిల్లాస్థాయిలో ఎంపికైన 15 పాఠశాలలకు చెందిన విద్యార్థుల బృందాలు పోటీల్లో భాగస్వాములు అయ్యాయి. లీడర్‌షిప్ ఫర్ ఈక్విటీ బృందం ప్రతినిధులు శ్రీలలిత, మధులోకేష్ మౌనేష్, అనిల్ రవితేజ, తేజస్ పర్యవేక్షించారు. కార్యక్రమాన్ని ఉయ్యూరు జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.వి.నాగేశ్వరరావు పర్యవేక్షించారు. కార్యక్రమంలో యూనియన్ బ్యాంకు మేనేజరు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు

జిల్లాస్థాయిలో జరిగిన ఈ పోటీల్లో రాష్ట్ర స్థాయి పోటీలకు మూడు జట్లు ఎంపికయ్యాయి. ప్రథమ స్థానంలో ఉయ్యూరు జడ్పీ పాఠశాల (వాయు కాలుష్యం), ద్వితీయ స్థానంలో ముక్కొల్లు జడ్పీ పాఠశాల (సైబర్ క్రైమ్), తృతీయ స్థానంలో తేలప్రోలు జడ్పీ పాఠశాల (బాల్య వివాహాల నివారణ) అంశాలపై ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించారు. పాల్గొన్న 15 పాఠశాలల బృందాలకు ల్యాబ్ ట్యాబ్‌లు అందించారు.

పన్ను బకాయిలు.. కార్యదర్శులపై ఒత్తిడి

స్వర్ణ పంచాయతీతో పక్కాగా లెక్కలు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్నుల వసూళ్ల వ్యవహారం కార్యదర్శులకు సంకటంగా మారింది. పంచాయతీల్లో నూతన సంస్కరణలతో కూటమి ప్రభుత్వం స్వర్ణ పంచాయతీ వ్యవస్థను అమల్లోకి తెచ్చింది. దీంతో పంచాయతీలో లావాదేవీలన్నీ పూర్తిగా ఆన్‌లైన్ కావడంతో బకాయిలకు సంబంధించిన పురోగతిని కమిషనర్ స్థాయిలో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. దీంతో ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి కచ్చితంగా అన్ని పంచాయతీల్లో 100 శాతం వసూళ్లు జరగాలనే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నారు. గత ప్రభుత్వం కొన్నిచోట్ల పన్నులు అసాధారణంగా పెంచడం, అంతగా శ్రద్ధ పెట్టకపోవడంతో బకాయిలు భారీగా పెరిగిపోయాయి. వాటిని రాబట్టడం ప్రస్తుతం కార్యదర్శులకు తలనొప్పిగా మారింది.

డివిజన్‌లోనే అత్యధికం

గుడివాడ డివిజన్‌లో 14 మండలాలుంటే అధిక శాతం బకాయిలున్న పంచాయతీలు గన్నవరం నియోజకవర్గంలోనే ఉండడం గమనార్హం. ముందస్తుగానే డిమాండ్లు సిద్ధం చేసి జారీ చేస్తున్నా.. ప్రస్తుత పన్ను, గత బకాయిలు ఒకసారే చెల్లించేందుకు ఎవరూ ముందుకు రావడంలేదు. దీంతో బిల్లు కలెక్టర్లు, కార్యదర్శులు పదే పదే ఇళ్లకు తిరిగి పన్ను బకాయిలు చెల్లించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. డీపీవో, పంచాయతీరాజ్ కమిషనర్ స్థాయిలో ఎప్పటికప్పుడు పన్నుల వసూళ్ల తీరుపై సమీక్షలు చేస్తూ, లక్ష్యాలు నిర్దేశిస్తున్నారు. దీనివల్ల పలు చోట్ల కుళాయిలకు డమ్మీలు వేస్తామని, చెత్త సేకరించమనే బెదిరింపులకు సైతం దిగాల్సి వస్తోంది.

లక్ష్యానికి సుదూరం..

వాస్తవానికి ఫిబ్రవరి ముగింపు నాటికి 50 శాతం, మార్చి మొదటి పక్షంలో 75, నెలాఖరుకు 100 శాతం వసూలు చేయాలన్నది నిబంధన. దాదాపు 90 శాతం పంచాయతీలు మార్చి సమీపిస్తున్నా లక్ష్యం చేరుకోలేదు. గన్నవరం మండలం అజ్జంపూడి, గోపవరపుగూడెం, జక్కులనెక్కలం, ఉంగుటూరు మండలం చికినాల, బొకినాల, వెన్నూతల మాత్రమే నూరు శాతం వసూళ్లను సాధించాయి. బాపులపాడు మండలంలో కానుమోలు, శేరీనరసన్నపాలెం 90 శాతం పైబడి వసూళ్లతో ముందంజలో నిలిచాయి.

మేజర్ పంచాయతీల్లో మరీ..

అసాధారణ రీతిలో పన్నులు పెరిగిన బాపులపాడు, గన్నవరం, కేసరపల్లి వంటి పంచాయతీల్లో బకాయిలు గుదిబండలా మారాయి. బాపులపాడు మండల వ్యాప్తంగా రూ.5.66 కోట్లు బకాయిలు ఉంటే.. బాపులపాడు పంచాయతీలోనే రూ.4.37 కోట్లు ఉండడం గమనార్హం. గన్నవరంలో రూ.1.74 కోట్లు, కేసరపల్లిలో రూ.92 లక్షలు ఇంకా వసూళ్లు కావాల్సి ఉంది.

గన్నవరం నియోజకవర్గంలో ఇదీ పరిస్థితి

మండలం	పంచాయతీలు	అసెస్మెంట్లు	పన్ను బకాయిలు
గన్నవరం	21	25,338	రూ.5,56,04,000
బాపులపాడు	27	21,514	రూ.5,66,92,000
ఉంగుటూరు	27	13,652	రూ.1,47,27,000

ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు పూర్తి

ప్రొద్దుటూరు (కంకిపాడు), న్యూస్‌టుడే : ప్రొద్దుటూరు పరిధిలో విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి సమీపంలో కొత్తగా నిర్మితమైన ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు పూర్తయినట్లు నిర్మాణ కర్త భీమవరపు శేషమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. 18 ఉదయం 9:30 గంటలకు 20వ తేదీ రాత్రి 9 గంటల వరకు తోరణ బంధన, నవగ్రహహోమం, గ్రామోత్సవం తదితర ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 21వ తేదీ ఉదయం 8:30 గంటల నుంచి దేవతా విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన, మహాపూర్ణాహుతి, 11:30గంటలకు అన్న ప్రసాద వితరణ జరుగుతుందని పేర్కొన్నారు.

తిరునాళ్ల ఫ్లెక్సీలు తొలగించాలి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు పట్టణంలో వీరమ్మ తల్లి తిరునాళ్ల ప్రజలు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు వెంటనే తొలగించాలని ఉయ్యూరు పురపాలక సంఘం కమిషనర్ జె.రామారావు పేర్కొన్నారు. వివిధ ప్రాంతాల్లో ఆ సందర్భంగా ఏర్పాటు చేసిన బ్యానర్లు, హోర్డింగులు, ఫ్లెక్సీలు మంగళవారం ఉదయం పది గంటల వరకు తొలగించాలని లేని పక్షంలో పురపాలక సంఘం సిబ్బందితో తొలగిస్తామని ప్రకటించారు.

డీపీవోపై చర్యలు తీసుకోండి

గండిగుంట(ఉయ్యూరు(గ్రామీణం), న్యూస్‌టుడే: గండిగుంట గ్రామ పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.21 లక్షలు విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారి సర్వీస్ రోడ్డును సుందరీకరణకు కేటాయించాలని గ్రామ కార్యదర్శి కుమార్‌ను ఆదేశించిన జిల్లా పంచాయతీ అధికారి జె.అరుణపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఈ మేరకు పంచాయతీ శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ వి.ఆర్.కృష్ణతేజలకు వినతి పత్రాలు అందజేసినట్లు పేర్కొన్నారు.

రెగ్యులరైజ్ చేయొద్దు

గండిగుంట(ఉయ్యూరు(గ్రామీణం), న్యూస్‌టుడే: గండిగుంట గ్రామపంచాయతీ పరిధిలోని కాటూరురోడ్డులో 258/2డి, 259/1డిలో వేసిన అనధికార లేఅవుట్‌లో సామాజిక స్థలాన్ని దాని యజమానులు అమ్మేశారని, దీన్ని రెగ్యులరైజ్ చేయవద్దని సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాస్‌గౌడ్ కోరారు. ఈ మేరకు సోమవారం సీఆర్‌డీఏ కమిషనర్ కె.కన్నబాబుకు వినతిపత్రం అందజేసినట్లు పేర్కొన్నారు. లేఅవుట్‌లో ప్లాట్లు రెగ్యులరైజ్ చేసేందుకు సంబంధిత అధికారులు గండిగుంట గ్రామ పంచాయతీ కార్యాలయంలో నోటీస్ బోర్డులో ప్రకటన ఏర్పాటు చేసి ఈ నెల 17వ తేదీలోపు ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. ఈ నేపథ్యంలో కమిషనర్‌కు అభ్యంతరం తెలియజేసినట్లు శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.

కల్యాణం.. కమనీయం

ప్రత్యేక ఆకర్షణగా లింగోద్భవ అభిషేకం

బాపులపాడులో శాంతి కల్యాణం

పెరికీడులో కల్యాణోత్సవానికి ఉత్సవమూర్తులను తోడ్కొని వస్తూ..

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: మహా శివరాత్రి సందర్భంగా మండల వ్యాప్తంగా ఆదివారం అర్ధరాత్రి శాంతి కల్యాణోత్సవాలు ఘనంగా నిర్వహించారు. అన్ని శివాలయాల్లోనూ ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు వైభవంగా చేశారు. తొలుత శాంతి కల్యాణం కనులపండువగా సాగింది. అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవ విగ్రహాలను అలంకరించిన పల్లకీలో కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. కల్యాణ క్రతువు తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. వివిధ జంటలు కల్యాణంలో పాల్గొన్నాయి. అనంతరం రాత్రి 11 గంటల నుంచి లింగోద్భవ కాల అభిషేకం జరిపారు. వేలేరు శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం చేశారు.

మడిచర్లలో ప్రత్యేక అలంకరణ

ఆది దంపతులకు కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పాత గన్నవరం శివారులోని కోనాయి చెరువు సమీపంలో శ్రీవిశ్వేశ్వర స్వామి దేవస్థానంలో ఆది దంపతుల శాంతి కల్యాణం నిర్వహించారు. తొలుత అఖండ దీపప్రజ్వలన, రుద్రాభిషేకం చేశారు. ప్రత్యేకంగా అలంకరించిన ముత్యాల వేదికపై సోమవారం అర్ధరాత్రి శాంతి కల్యాణం కనుల విందుగా జరిగింది. అనంతరం భక్తులకు అన్న సమారాధన చేశారు. దుర్గాపురంలోని గుమ్మడి నాగేంద్ర క్షేత్రంలోని శ్రీసోమలింగేశ్వర స్వామి దేవస్థానం, కేసరపల్లి, దావాజీగూడెం శివాలయాల్లో పూజలు, అభిషేకాలు, శాంతి కల్యాణం నిర్వహించారు.

పారిశుద్ధ్య నిర్వహణ అస్తవ్యస్తం

కంకిపాడు, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన కంకిపాడులో పారిశుద్ధ్య లేమితో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. కార్మికులు తెల్లవారుజాము నుంచి పని చేస్తూనే ఉన్నా.. కొందరు దుకాణదారులు, ఫాస్ట్‌ఫుడ్, అల్పాహార బండ్ల నిర్వాహకుల బాధ్యతారాహిత్యంతో సమస్య అధికమవుతోందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మిగిలిపోయిన తిను బండారులు, ప్లేట్లు, కవర్లు నడి రోడ్డుపై కుమ్మరిస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నిర్లక్ష్యానికి నిదర్శనం

కాటూరు రోడ్డులో చాలా చోట్ల ప్రధాన రహదారికి అనుబంధంగా ఉన్న అంతర్గత రహదారుల ప్రారంభంలో నడకదారి డ్రెయిన్‌పై వేసిన సిమెంటు శ్లాబు రాళ్లు పగిలిపోయి అధ్వానంగా తయారయ్యాయి. ఆ ధ్వంసమైన శ్లాబుల చువ్వలు ప్రమాదకరంగా ఉండడమే కాకుండా మూడు నాలుగు అడుగుల మేర ఉన్న ప్రధాన డ్రెయిన్‌లో జనం పడిపోయే ప్రమాదం నెలకొంది. ఇప్పటికే పలువురు గాయపడ్డారు. పురపాలక సంఘం అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, ఉయ్యూరు

చేరని జలం.. వృథాగా ప్రజాధనం

హనుమాన్‌జంక్షన్: బాపులపాడు పంచాయతీ పరిధిలోని ప్రజలకు కృష్ణా జలాలను తాగునీటిగా అందించే లక్ష్యంతో 20 ఏళ్ల కిందట రూ.3 కోట్ల వ్యయంతో పైలెట్ ప్రాజెక్టుగా నిర్మించారు. పైపులైను ద్వారా ఏలూరు కాల్వ నుంచి నీరు మళ్లించేందుకు 18 ఎకరాల విస్తీర్ణంలో రిజర్వాయర్ ఏర్పాటు చేశారు. ఒక్కసారి కూడా నీటిని పూర్తిగా నింపలేకపోయారు. పైగా నీరు ఇంకిపోతుందని, మరో రూ.కోటి వ్యయంతో మరమ్మతులు చేయించినా ప్రయోజనం కనిపించలేదు. ఆ రిజర్వాయర్‌ను నిరుపయోగంగా వదిలేయడంతో చెట్లు పెరిగిపోయాయి.

అనర్థం జరగకుండా అప్రమత్తం..!

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల నివారణకు పలు జాగ్రత్త చర్యలు చేపడుతున్న పోలీసులు, తాజాగా వాహనదారులను అప్రమత్తం చేసేలా వినూత్న కార్యాచరణ ప్రారంభించారు. ఇందులో భాగంగా బ్లాక్ స్పాట్ల వద్ద వాహనదారులను హెచ్చరిస్తూ.. గతంలో జరిగిన ప్రమాదాల్లో బాగా ధ్వంసమైన కార్లను ఫ్లెక్సీ రూపంలో ప్రదర్శిస్తున్నారు. వీటి వల్ల అతి వేగంతో వెళ్లే వాహనదారులు కొంత వరకైనా జాగ్రత్త వహిస్తారనే ఉద్దేశంతో ఈ విధానానికి శ్రీకారం చుట్టారు. బాపులపాడు మండలం కోడూరుపాడు వద్ద వీరవల్లి ఎస్సై సురేశ్ సోమవారం ఓ ఫ్లెక్సీని చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారి పక్కనే ఏర్పాటు చేశారు.

కేసరపల్లిలో భూవివాదం!

గన్నవరం గ్రామీణం: మండలంలోని కేసరపల్లి శివారు విమానాశ్రయం ఎదుట సోమవారం భూవివాదం చోటుచేసుకుంది. నూజివీడు జమిందారు తాలూకా అంటూ వెల్లంకి లక్ష్మీవెంకాయమ్మ కుమార్తెలతో కలిసి స్థానిక రెవెన్యూ సర్వే నం: 29/9, 33/4 లోని 4.82 ఎకరాల భూమి వద్దకు చేరుకున్నారు. 1908 లోనే భూమి తాలూకా దస్తావేజులు ఉన్నాయని పొక్లెయిన్ల సాయంతో సదరు భూమిని లక్ష్మీవెంకాయమ్మ చదును చేయిస్తున్నారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది పోలీసుల సాయంతో సంఘటనా స్థలికి చేరుకొని పనులను నిలిపివేశారు. ప్రస్తుతం ఆ భూమి 1953లో రీసర్వే అనంతరం ప్రభుత్వం ఆధీనంలో ఉందని, దానిని చదును చేసేందుకు వీలులేదని ఆమె కుటుంబీకులకు తహసీల్దార్ వెంకటశివయ్య తెలిపారు. ఇకపై ఆ భూమిలోకి వెళ్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నులిపురుగులతో రక్తహీనత

గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న అధికారులు

ఉప్పులూరు (కంకిపాడు), న్యూస్‌టుడే : బాలల్లో రక్తహీనతకు ప్రధాన కారకమైన నులిపురుగుల నివారణకు సహకరించాలని మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసరావు సూచించారు. నులిపురుగుల నిర్మూలనలో భాగంగా సోమవారం గోడ పత్రికలు ఆవిష్కరించారు. పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు 'ఆల్బెండజోల్' మాత్రలను సంబంధిత బాధ్యులు పంపిణీ చేశారు. నిర్మూలనతో తీసుకున్న ఆహారంలోని పోషకాలు శరీరానికి అందుతాయని వైద్యాధికారిణి సాయినిఖిత చెప్పారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవోలు శ్రీనివాసరావు, కృష్ణారావు, బసవయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ఉయ్యూరులో అవగాహన ర్యాలీ

ఉయ్యూరుగ్రామీణం, న్యూస్‌టుడే : నులి పురుగులు వల్ల వివిధ అనారోగ్య సమస్యలు వస్తాయని, ఇలాంటివి రాకుండా ఉండాలంటే విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను వేయాలని ఉయ్యూరు ఎంపీడీవో జీవీఎస్వీ శేషగిరిరావు తెలిపారు. నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఉయ్యూరు మండల పరిషత్తు కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. కాటూరు, చిన ఓగిరాల పీహెచ్‌సీలు, ఉయ్యూరు యూపీఎస్సీ ఆధ్వర్యంలో మాత్రలు పంపిణీ అన్ని పాఠశాలల్లో జరుగుతోందని తెలియజేశారు.

వృద్ధురాలి అదృశ్యంపై కేసు

పెనమలూరు, న్యూస్‌టుడే: వృద్ధురాలి అదృశ్యంపై పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. గొర్రిముచ్చు ఆరోగ్యం పటమట డొంకరోడ్డు నివాసి. ఈనెల 14న ఈమె అవనిగడ్డ వెళ్లి తిరిగి అదే రోజు సాయంత్రం ఇంటికి రావడానికి బస్ ఎక్కి యనమలకుదురు మసీదు వద్ద దిగారు. కానీ ఈమె ఇంటికి చేరుకోలేదు. ఆచూకీ తెలీకపోవడంతో కుటుంబ సభ్యులు సోమవారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మైకుల హోరు.. విద్యార్థుల బేజారు

కంకిపాడు, కానూరు, ఉయ్యూరు గ్రామీణం, న్యూస్‌టుడే

మైకులు, లౌడ్ స్పీకర్ల మోతతో విద్యార్థులు అల్లాడిపోతున్నారు. పది, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలకు సిద్ధమవుతున్న తరుణంలో చదువుపై ప్రభావం అధికంగా ఉంటోందని తల్లిదండ్రులు వాపోతున్నారు. పుస్తక పఠనంపై కేంద్రీకరించే ఉదయం, సాయంత్రం వేళల్లో ఈ సమస్య మరింతగా ఉంది. పండగ రోజుల్లోనే కాకుండా నిత్యం తెల్లవారుజామున 5 గంటలకే మైకులకు పని చెబుతున్నారు. సాయంత్రం 6 గంటలకు మళ్లీ మొదలు పెడుతున్నారు. ఇలా ఉదయం, రాత్రి ఐదారు గంటల పాటు చదువుకు భంగం కలుగుతోంది.

పోటీ పడి మరీ..

గత కొంత కాలంగా మైకుల శబ్దం పెంచడంలో పోటీ పడుతున్నారు. కంకిపాడు మండలంలోని వెయ్యికి లోపు జనాభా కలిగిన ఐదు గ్రామాల్లో ఏడు మైకులు ఏర్పాటు చేశారు. కంకిపాడు, కానూరు, తాడిగడప, యనమలకుదురు, గండిగుంట తదితర పెద్ద గ్రామాల్లో వందల సంఖ్యలో లౌడ్ స్పీకర్లు ప్రతి రోజూ ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయి. ఒక్కో మైక్ ద్వారా 30-50 మంది విద్యార్థులు ఇబ్బంది పడుతున్నట్లు అంచనా. ◆ నియోజకవర్గంలో పది, ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతోన్న విద్యార్థుల సంఖ్య 150 వేల వరకు ఉంది.

క్యాంపస్‌లకూ వ్యాప్తి

ఈడుపుగల్లు, గంగూరు, పోరంకి, కానూరు ప్రాంతాల్లో వివిధ విద్యా సంస్థలకు చెందిన క్యాంపస్‌లు 25వరకు ఉన్నాయి. వీటిలో దాదాపు 20వేల మంది విద్యార్థులున్నారు. ఈ భవనాల పరిసరాల్లోనూ మైక్‌ల హోరు అధికంగా ఉందని చెబుతున్నారు. పల్లెల్లో ఇళ్ల తలుపులు మూసినా ధ్వని తీవ్రత తగ్గని పరిస్థితి నెలకొంది.

ఫిర్యాదు చేస్తేనే చర్యలు?

మైకులతో ఇబ్బంది పడుతున్నామని ఎవరైనా ఫిర్యాదు చేస్తేగాని పోలీసులు స్పందించడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో ఫిర్యాదుదారులు, మైకులు పెట్టేవారి మధ్య వివాదాలకు దారితీస్తోంది. ఇది శాంతిభద్రతలకు విఘాతం కలిగించే స్థాయికి చేరిన సందర్భాలున్నాయి. కీలకమైన ఈ మూడు నెలలైనా అన్ని రకాల శబ్ద కాలుష్యాన్ని నియంత్రించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

19న విద్యాంజలిపై శిక్షణ

పెడనగ్రామీణం: జిల్లా స్థాయిలో విద్యాంజలి పథకంపై ఈ నెల 19న శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఎస్ఎస్ ఏఎంవో ఆర్.శ్యాంసుందరరావు తెలిపారు. కలెక్టర్ డీకే బాలాజీ ఆదేశాల ప్రకారం శిక్షణ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్కొక్క మండలం నుంచి ఐదుగురు సభ్యులు పాల్గొంటారని తెలిపారు. ఎంఈవో-2, ఒక ఎస్ఎంసీ ఛైర్మన్, ఒక క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు, ఒక రిసోర్సుపర్సన్, ఒక ఎన్జీవో పాల్గొనాలని పేర్కొన్నారు. స్థానిక దాతల నుంచి పాఠశాలకు కావాల్సిన వసతులు, వనరులు సేకరించడం ఈ పథకం ఉద్దేశమని వివరించారు.

డ్రోన్స్ వినియోగంపై అవగాహన

మచిలీపట్నం కార్పొరేషన్: ఎస్ఎస్ఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం చెన్నైకు చెందిన వాయు డ్రోన్స్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం వర్క్‌షాప్ నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు డ్రోన్ల నిర్మాణం, ప్రస్తుతం ఉన్న డిమాండ్ అంశాలపై విద్యార్థులకు విపులంగా వివరించారు.

ఎన్‌సీసీని పునరుద్ధరించాలి

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు జడ్పీ పాఠశాలలో కొనసాగుతున్న ఎన్‌సీసీ యూనిట్‌ను ఈ ఏడాది నిలిపి వేయడం సరైంది కాదని, దాన్ని పునరుద్ధరించాలని ఉయ్యూరు జడ్పీ ఉన్నత పాఠశాల తల్లిదండ్రుల కమిటీ సభ్యులు కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు కమిటీ ఛైర్మన్ శివసాయిప్రసాద్ సోమవారం మచిలీపట్నంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రాన్ని జిల్లా డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవికి అందజేశారు. సంబంధిత అంశాన్ని 17 ఆంధ్రా బెటాలియన్ అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు.

విద్యార్థి మృతి దురదృష్టకరం

హర్షవర్ధన్ తల్లిదండ్రులను పరామర్శిస్తున్న రామకృష్ణప్రసాద్, రవికిరణ్ తదితరులు

కానూరు, న్యూస్‌టుడే : ఇటీవల రోడ్డు ప్రమాదంలో పదో తరగతి విద్యార్థి హర్షవర్ధన్ మరణించడం దురదృష్టకరమని తెదేపా అధికార ప్రతినిధి గొట్టిపాటి రామకృష్ణప్రసాద్ అన్నారు. సోమవారం హర్షవర్ధన్ తల్లిదండ్రులు వెంకటేశ్వరరావు, అరుణలను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డులో డివైడర్లు లేకపోవటం ప్రమాదానికి కారణంగా తెలుస్తుందన్నారు. 25వేలకు పైగా విద్యార్థులు ఉన్న ప్రాంతంలో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని చర్యలు ట్రాఫిక్‌పోలీసులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు దోనేపూడిరవికిరణ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ఆక్రమణలు ఆపాలి

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే : ఉంగుటూరు మండలం లంకపల్లి అగ్రహారంలో జిల్లా పరిషత్తు రోడ్డు ఆక్రమణకు గురవుతుందని.. సత్వరమే దాన్ని నిలుపుదల చేయాలని గ్రామస్థులు కోరారు. ఈమేరకు సీపీఎం నాయకులతో కలిసి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

రన్నరప్‌గా నిలిచిన బాలబాలికల జట్లు

రగ్బీలో నున్న జట్ల ప్రతిభ

నున్న, న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా రగ్బీ మీట్‌లో నున్న జడ్పీ హైస్కూల్ బాలబాలికల జట్లు రన్నరప్‌లుగా నిలిచాయని జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు రవిప్రసాద్ సోమవారం తెలిపారు. ఇటీవలే జిల్లాలో అండర్-12 రగ్బీ పోటీలు గన్నవరంలోని జడ్పీ హైస్కూల్‌లో జరిగాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరారు. ఈ పోటీల్లో ప్రతిభ చాటిన విద్యార్థులను, ప్రోత్సహించిన పీడీ శ్రీలతను అభినందించారు.

అర్జీల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

కలెక్టరేట్ (మచిలీపట్నం), న్యూస్‌టుడే: ప్రజలు సమస్యల పరిష్కారం కోరుతూ ఇచ్చే అర్జీలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావు అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా సోమవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అధికారులతో కలిసి ఆయన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించి నిరుపయోగంగా ఉన్న బ్యాంకు ఖాతాలకు తక్షణం ఈకేవైసీ సమర్పించి వినియోగంలోకి తీసుకురావాలని చెప్పారు. ఉద్యోగుల పనితీరును మెరుగుపర్చేందుకు ప్రభుత్వం కీలక సూచికలతో ఎంప్లాయి పెర్ఫార్మెన్స్ ట్రాకింగ్ సిస్టం(ఈపీటీఎఫ్) అప్లికేషన్ అందుబాటులోకి తీసుకురానుందని, దీనిపై జిల్లా అధికారులు తమ సిబ్బందిని అప్రమత్తం చేయాలన్నారు. ఈ నెల మూడో శుక్రవారం నిర్వహించే ఉద్యోగుల గ్రీవెన్స్‌డేలో ఉద్యోగులు తమ సమస్యలను అర్జీ రూపంలో అందజేయవచ్చన్నారు. దివ్యాంగులకు నూతనంగా జారీ చేస్తున్న సదరం ధ్రువీకరణ పత్రాలు చాలా మందికి అందకపోవడంతో వారు పొందాల్సిన ప్రయోజనాలకు దూరం అవుతున్నారని పేర్కొన్నారు. సకాలంలో వాటిని ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక కమిటీ తరపున సత్యనారాయణ, శివశంకర్‌లు అర్జీ అందజేశారు. నాగాయలంక ఈలచెట్లదిబ్బ, ఇతర ప్రాంతాలకు యానాదులను అక్రమంగా తీసుకొచ్చి వారిని భయభ్రాంతులకు గురిచేస్తూ వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారని, విచారించి తగు చర్యలు తీసుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘ నాయకులు వినతిపత్రం సమర్పించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

హుండీ ఆదాయం రూ.3.21 లక్షలు

ఐలూరు(తోట్లవల్లూరు), న్యూస్‌టుడే: ఐలూరులోని రామేశ్వరస్వామి, రఘునాయకస్వామి ఆలయాల్లో మహాశివరాత్రి ఉత్సవాలకు రూ.3.21 లక్షల హుండీ ఆదాయం వచ్చిందని ఆలయ మేనేజర్ గోపాలరావు సోమవారం తెలిపారు. రామేశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం లెక్కించగా రూ.2,83,727, రఘునాయకస్వామి ఆలయ హుండీ లెక్కింపులో రూ.37,784 వచ్చాయని తెలిపారు. పీఏపీ అధికారి ఎస్ సుబ్బారావు, ఆలయ ఛైర్మన్ వెంకటస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

ఐలూరు ఆలయంలో హుండీ లెక్కిస్తున్న అర్చకులు, సిబ్బంది

కళాశాలలో సరస్వతీ హోమం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక ఎస్వీఎల్ క్రాంతి జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులు వార్షిక పరీక్షలలో మంచి ఫలితాలు సాధించాలని కళాశాల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు దంపతులు సోమవారం కళాశాల ప్రాంగణంలో సరస్వతీ హోమం నిర్వహించారు. శివరామప్రసాద్, బాబూరాజేంద్రప్రసాద్, ఎన్వీ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు: 80085 74684 అవనిగడ్డ: 80085 74679

గుడివాడ గ్రామీణం, న్యూస్‌టుడే: ? గుడివాడ రాజేంద్రనగర్ విశ్వభారతి పాఠశాల వెనుక 8వ లైను వివరణ నివాసం ఉంటున్నాను. గత 3 ఏళ్లుగా తాగునీటి సమస్యతో బాధపడుతున్నాము. అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదు. సచివాలయం సిబ్బంది తాత్కాలం చేస్తున్నారు. –సీతారావమ్మ, రాజేంద్రనగర్, 8వ లైను.

✔ వెంటనే సిబ్బందిని పంపి తగు చర్యలు తీసుకుంటాము. –ప్రసాద్, మున్సిపల్ ఇంజినీరు.

? మాది టిడ్కో కాలనీ బ్లాక్ 521లో నీటి పైపు లైను పూర్తిగా పగిలిపోయి నిరంతరం కారిపోతోంది. ఎన్నిసార్లు అధికారులకు, సచివాలయం వారికి ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం. వృద్ధులు, పెద్దవారు నీటి కోసం అష్ట కష్టాలు పడుతున్నాం. –మేకల సుజాత, టిడ్కో కాలనీ.

✔ వెంటనే సిబ్బందిని పంపి సమస్య పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాము. – ప్రసాద్, మున్సిపల్ ఇంజినీరు.

ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణానికి నిధులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే

అవనిగడ్డ నియోజకవర్గంలో గత ప్రభుత్వం మంజూరు చేసిన ఆరోగ్య ఉపకేంద్రాల్లో అసంపూర్తిగా ఉన్న 15 భవనాలను పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం ముందుకువచ్చి రూ.136.90 లక్షలు మంజూరు చేసింది. గత ప్రభుత్వం మంజూరు చేసిన మరో 14 భవనాల నిర్మాణాలు చేపట్టి, పూర్తిచేయడానికి ఒక్కొక్క భవనానికి రూ.36 లక్షలు చొప్పున రూ.504 లక్షలు మంజూరు చేసినట్లు పంచాయతీరాజ్ డీఈ పగడాల సురేష్‌బాబు చెప్పారు. ఇప్పటికే కొత్తగా మంజూరు చేసిన కొన్ని భవనాల నిర్మాణాలు ప్రారంభించి చురుగ్గా పనులు చేస్తున్నారు.

లంకపల్లిలో ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణ పనులు

కొత్తగా వాటి పురోగతి ఇలా..

అవనిగడ్డ-1, చల్లపల్లి-1, చల్లపల్లి-4, కోడూరు మండలం, రామకృష్ణాపురం, మోపిదేవి మండలం, నాగాయతిప్ప, పెదప్రోలు, వెంకటాపురంలలో పనులు ప్రారంభించాల్సి ఉంది. చల్లపల్లి మండలం లక్ష్మీపురంలో స్లాబ్ వేశారు. పాగోలులో ఫౌండేషన్, ఘంటసాల మండలం లంకపల్లిలో బేస్‌మెంట్ వేశారు. చిట్టూర్పు, పాపవినాశనం, తెలుగురావుపాలెంలలో స్లాబ్ స్థాయిలో ఉండగా, చల్లపల్లి-2బిలో బేస్‌మెంటు స్థాయిలో ఉన్నాయి. మరో 8 భవనాల నిర్మాణానికి కూడా రూ.36 లక్షలు అంచనా విలువతో ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నట్లు పంచాయతీరాజ్ డీఈ చెప్పారు.

☛ నిర్మాణాలు అసంపూర్తిగా అంచనా విలువ సరిపోక నిలిచిపోయిన 15 ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణాలు పూర్తిచేయడానికి అధికారులు చర్యలు చేపడుతున్నారు. అశ్వారావుపాలెం, అవనిగడ్డ -2, అవనిగడ్డ- 3, దక్షిణచిరువోల్లంక, మోదుమూడి, మాజేరు, కోడూరు-3, కోడూరు-1, భావదేవరపల్లి, గణపేశ్వరం, కమ్మనమోలు, మర్రిపాలెం, సంగమేశ్వరం, రేమాలవారిపాలెం, సంగమేశ్వరం నిర్మాణాలు పూర్తికి రూ.136. 90 లక్షలు మంజూరయ్యాయి.

వీటితో పాటు మరో 7 ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణాలు పూర్తిచేయడానికి రూ.81. 15 లక్షలతో ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి. వాటికి రెండో దఫా నిధులు మంజూరు చేసే అవకాశం ఉంది.

వాహనదారులకు తప్పని యాతన!

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే

రైల్వేగేట్ల సమస్యల నుంచి తమకు ఎప్పుడు విముక్తి కలుగుతుందోనని గుడివాడ పట్టణ వాసులు ఎదురు చూస్తున్నారు. అటు పామర్రు, మచిలీపట్నం వెళ్లాలన్నా, గుడివాడ పట్టణానికి రావాలన్నా మధ్యలో రైల్వే గేట్లు ఉండటంతో స్థానికులు నిత్యం నరకం చూస్తున్నారు. ముఖ్యంగా భీమవరం, మందపాడు గేటు పడిందంటే వాహనదారులు హడలిపోతున్నారు. అత్యవసర సమయాల్లో గమ్యస్థానాలకు చేరుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం విజయవాడ-భీమవరం డబ్లింగ్ కారణంగా గేటు పడిందంటే ఈ మార్గంలో ఒకేసారి రెండు, మూడు రైళ్లు వస్తున్నాయి. దీంతో 30 నిమిషాలు వాహనదారులు వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. గుడివాడ పై వంతెన నిర్మాణం పూర్తయితే తప్ప వాహనదారులకు యాతన కష్టాలు తప్పవని ప్రజలు అంటున్నారు.

మందపాడు గేటు వద్ద వేచి ఉన్న ప్రయాణికులు

చరవాణి వినియోగంతో అభ్యసన లోపాలు

గుడివాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు అత్యధిక సమయం చరవాణి వినియోగించడం వలన వారిలో రాత, పఠన నైపుణ్యాల్లో లోపాలు ఉత్పన్నం అవుతాయని గుడివాడ రూరల్ ఎస్.ఐ ఎన్. చంటిబాబు పేర్కొన్నారు. మండలంలోని వలివర్తిపాడు గ్రామంలోని లలిత విద్యాలయంలో సైబర్ క్రైమ్, మహిళల భద్రత, బాల్య వివాహాల నివారణ, రహదారి భద్రతపై అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. పెద్దల పర్యవేక్షణలోనే చరవాణి వాడుకోవాలని సూచించారు. ఆపదలో ఉన్న సమయాల్లో తమ సెల్‌కు వెంటనే వారి వివరాలను తెలియజేస్తే జీరో ఎఫ్ఐఆర్‌తో వారి భరతం పడతామన్నారు. ప్రధానోపాధ్యాయులు కె.సుధీర్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న గుడివాడ రూరల్ ఎస్.ఐ చంటిబాబు

పేదల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వం లక్ష్యం

పామర్రు, న్యూస్‌టుడే: పేదల ఆరోగ్య పరిరక్షణే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా అన్నారు. సోమవారం స్థానిక పీ4 కార్యాలయంలో సమావేశమై 90 మందికి రూ.45 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశారు. అర్హులైన వారు తన దృష్టికి తీసుకొస్తే ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుందన్నారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులతో ఎమ్మెల్యే కుమార్‌రాజా

మొవ్వలో రూ.3కోట్లతో ఎస్సీ బాలుర వసతిగృహం

కూచిపూడి, న్యూస్‌టుడే: పామర్రు నుంచి చల్లపల్లి వరకు ఆర్అండ్‌బీ రహదారిని జాతీయ రహదారిగా మార్చేందుకు ప్రధానమంత్రి గతిశక్తి పథకం కింద గ్రీన్ ఫీల్డ్ రహదారి నిర్మాణానికి కృషి చేస్తున్నామని మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి వివరించారు. సోమవారం మొవ్వలో రూ.3 కోట్లతో నిర్మించనున్న ఎస్సీ బాలుర వసతిగృహం నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం మొవ్వ వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో పీఎం ఉషా పథకం కింద రూ.4.41 కోట్లతో నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజాతో కలిసి ఆయన మాట్లాడారు. పామర్రు నుంచి చల్లపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ నిర్మాణం చేయాలన్న ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం మొవ్వ డిగ్రీ కళాశాలకు పీఎం ఉత్సవ శిక్షణ పథకం కింద రూ.10 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. కాజ ఐనంపూడి డ్రెయిన్‌పై ఉన్న బెయిలిబ్రిడ్జి స్థానంలో నూతన వంతెన నిర్మాణానికి మెగా కంపెనీ సీఎస్ఆర్ నిధుల కింద రూ.10 కోట్లతో కృషి చేస్తున్నట్లుగా వివరించారు. పాములలంక బ్రిడ్జిని రూ.45 కోట్లతో సాస్కి నిధులతో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌తో మాట్లాడి పూర్తి చేయటానికి కృషి చేస్తానన్నారు. డెల్టా ప్రాంతంలో రైతులకు రాంకీ పథకం కింద డొంకరొడ్ల నిర్మాణాలకు ప్రయత్నిస్తానని చెప్పారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, సర్పంచి తూము పూర్ణచంద్రరావు, ఎంపీపీ కొండేటి ఇందిర, జనసేన పామర్రు ఇన్‌ఛార్జి నరేష్, తెదేపా నాయకులు వీరేంద్ర, పూర్ణచంద్రరావు, బాబూరావు, కోటేశ్వరరావు, రత్నగిరిరావు, శివరామయ్య, షేక్ షాహిద్‌బాబు, ప్రిన్సిపల్స్ డాక్టర్ ఎస్.మాధవి, డాక్టర్ ఉమారాణి, ఉష ప్రోగ్రాం సమన్వయకర్త డాక్టర్ బి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

శిలాఫలకం ఆవిష్కరణలో ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే కుమార్‌రాజా, తదితరులు

మనోహరం.. నాగేశ్వరుని రథోత్సవం

పెదకళ్లేపల్లి(మోపిదేవి), న్యూస్‌టుడే: దక్షిణ కాశీ పెదకళ్లేపల్లి భక్తప్రవాహంతో పులకించింది. శ్రీదుర్గా పార్వతి సమేత నాగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల ముఖ్యఘట్టమైన రథోత్సవం సోమవారం రాత్రి నయన మనోహరంగా సాగింది. ఆలయ వంశపారంపర్య ధర్మకర్తల వంశీయులు యార్లగడ్డ శివరామప్రసాద్, యార్లగడ్డ సత్యజిత్, చెరుకూరి ఆనంద్‌బాబు, ఆలయ ఈవో దాసరి శ్రీరామవరప్రసాదరావు, డీఎస్పీ విద్యశ్రీ, సీఐ ఈశ్వరకుమార్, తహసీల్దార్ హరనాథ్, తదితరులు పాల్గొన్నారు. పుర వీధులన్నీ జనసమ్మర్థంతో నిండాయి. కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. భక్తులు రథం లాగేందుకు పోటీ పడ్డారు. సర్పంచ్ అరజా సంధ్యారాణి, ఉప ఎంపీపీ సీతారామాంజనేయులు, ఆలయ అధికారులు రమణ, కేశవ, మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు. పెదకళ్లేపల్లి బృందం భక్తులకు అన్నదానం చేశారు.

రథంపై కొలువుదీరిన ఉత్సవమూర్తులు

రథోత్సవ ప్రారంభంలో..

ఘనంగా వేంకటేశ్వరుడి కల్యాణాలు

అవనిగడ్డ, అవనిగడ్డ గ్రామీణం– న్యూస్‌టుడే: అవనిగడ్డ 7వ వార్డులోని కోదండ రామాలయం ప్రాంగణంలో కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. అలాగే, పులిగడ్డలోని అలివేలు మంగా, రాజ్యలక్ష్మి సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని సోమవారం వేంకటేశ్వరుడి కల్యాణోత్సవం నయనానందకరంగా జరిగింది. అవే ఈ దృశ్యాలు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి

గుడివాడ, న్యూస్‌టుడే: గ్రామీణుల ఆరోగ్యం సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోంది. ఈక్రమంలోనే గుడివాడ మండలంలోని 4 గ్రామాలలో రూ.1.44 కోట్లతో హెల్త్ క్లినిక్‌ల నిర్మించడానికి రంగం సిద్ధం చేసింది. దీనిలో భాగంగా ఒక్కో గ్రామంలో రూ.36 లక్షల వ్యయంతో హెల్త్ క్లినిక్‌ను నిర్మాణం చేయాలని నిధులను విడుదల చేసింది. గ్రామాలలో వైద్యం పేద ప్రజలకు అందుబాటులోనికి తీసుకుని రావడానికి, సకాలంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య అవసరాలను తీర్చడానికి, టీకాలను వేయడానికి ఈహెల్త్ క్లినిక్‌ల ద్వారా ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ హెల్త్ క్లినిక్‌ల ద్వారా 14 రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు గ్రామాలలో అందుబాటులోకి వస్తాయి. 60 రకాల మందులను ప్రజలకు ఉచితంగా అందజేస్తారు. తొలి విడత గుడివాడ మండలంలోని వలివర్తిపాడు, చౌటపల్లి, మల్లాయపాలెం, శేరీగొల్వేపల్లి గ్రామాలలో హెల్త్ క్లినిక్‌ల నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే వలివర్తిపాడులో, చౌటపల్లిలో హెల్త్ క్లినిక్‌ల నిర్మాణ పనులను ప్రారంభించారు.

చెరువు ప్రక్షాళనకు నిధులు

అవనిగడ్డ గ్రామీణం: అశ్వారావుపాలెంలోని ఊర చెరువు ప్రక్షాళనకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ రూ.12 లక్షలు నిధుల కేటాయింపునకు చర్యలు తీసుకున్నారని సర్పంచి పీఎస్ లంకమ్మ ప్రసాద్ చెప్పారు. పూడిక తీయించడం, గట్ల పటిష్టత, వాకింగ్ ట్రాక్ నిర్మాణం వంటి పనులు చేస్తామన్నారు.

నేడు ఉచిత నేత్ర వైద్య శిబిరం

ఘంటసాల, న్యూస్‌టుడే: తెలుగురావుపాలెంలో సెయింట్ జోసఫ్ స్కూల్‌లో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు సర్పంచి రాచూరి ప్రసాద్‌బాబు తెలిపారు. స్థానిక గ్రామ పంచాయతీ, సెయింట్ జోసెఫ్ స్కూల్ సంయుక్త ఆధ్వర్యంలో చినఅవుటుపల్లికి చెందిన డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ హాస్పిటల్ వైద్యులచే వైద్యశిబిరం జరుపుతున్నట్లు పేర్కొన్నారు.

సమస్యలపై అధికారులకు వినతులు

గుడివాడ: గుడివాడ డివిజన్‌లోని పలు సమస్యలపై ప్రజలు అధికారులకు సోమవారం వినతి పత్రాలు అందజేశారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో జరిగిన రెవెన్యూ క్లినిక్‌లో ఉంగుటూరు మండలం నుంచి ఇద్దరు వ్యక్తుల తమ స్థలాలను రీసర్వే చేయించాలని ఏవో బాలాజీకి వినతి పత్రాలు అందించారు. పురపాలక కార్యాలయంలో జరిగిన పీజీఆర్ఎస్‌లో కమిషనర్ సింహాద్రి మనోహర్‌కు ఒకరు టిడ్కో కాలనీలోని ప్లాట్ల సమస్యల పరిష్కారం కోసం, మరో వ్యక్తి దనియాలపేటలో డ్రెయినేజి కోసం అర్జీలను అందజేశారు.

కె.కొత్తపాలెంలో స్వామి కల్యాణం

కె.కొత్తపాలెం(మోపిదేవి): కె.కొత్తపాలెంలో కొలువైన శ్రీదుర్గా కోటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవం ఆదివారం అర్ధరాత్రి ఆలయ ప్రాంగణంలో ట్రస్టీ రామిశెట్టి నాగరాణి దంపతులు నిర్వహించారు.

పారిశుద్ధ్య సేవకులకు బహుమతులు

పెదకళ్లేపల్లి(మోపిదేవి), న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా పెదకళ్లేపల్లిలో పారిశుద్ధ్య సేవలు అందించిన 120 మంది శ్రామికులకు కుసుమహర యువ సేవా సంఘం ప్రతినిధులు సోమవారం వివిధ వస్తువులతో కూడిన కిట్లను చిరుకానుకగా పంపిణీ చేశారు. ఈవో శ్రీరామవరప్రసాదరావు, తహసీల్దార్ హరనాథ్, సీఐ ఈశ్వరకుమార్, ఎస్.ఐ గౌతమ్‌కుమార్, సర్పంచ్ అరజా సంధ్యారాణి, సేవా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి విరాళం

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ మెయిన్ రోడ్డులోని శ్రీవిఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం అభివృద్ధికి మల్లాప్రగడ జ్ఞానేష్ కుటుంబ సభ్యులు రూ.10116 వితరణగా ఆలయ కార్యనిర్వహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావుకు సోమవారం అందజేశారు. కమిటీ ఛైర్మన్ సాయన రాజేష్, ధర్మకర్తలు వీరమాచనేని శైలజ, చాపరాల విజయలక్ష్మి పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

మంటాడ(పమిడిముక్కల), న్యూస్‌టుడే: స్థానిక శ్రీభ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా కల్యాణం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త, తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు వంగవీటి శ్రీనివాస ప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం అన్నసమారాధన జరిపారు. మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

చోదకులూ.. జాగ్రత్త సుమా!

అవనిగడ్డ సీఐ జి.యువ కుమార్ ప్రమాదాలపై అవగాహనకు ఓ వినూత్న ప్రయత్నం చేస్తున్నారు. గతంలో ప్రమాదానికి గురైన వాహనాన్ని ప్రదర్శిస్తూ, వాహనదారులను అప్రమత్తం చేస్తున్నారు. అవనిగడ్డ మండలం వసుమట్ల, పులిగడ్డ మీదుగా 216ఎ జాతీయ రహదారిపై డేంజర్ జోన్‌ను గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో ప్రమాదానికి గురై ధ్వంసమైన వాహనాలను ఆ మార్గంలో వెళ్లే వాహనదారులు చూసేలా ఏర్పాటు చేశారు. రాత్రి సమయంలో కూడా కనిపించేలా వాటికి రేడియం స్టిక్కర్లు వేసి జాగ్రత్తలు తీసుకున్నారు. – అవనిగడ్డ, అవనిగడ్డ గ్రామీణం – న్యూస్‌టుడే

చెరువా.. కాలుష్య కాసారమా..

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: పులిగడ్డలోని ఆలయాల మధ్య ఉన్న కోనేరు చెరువు వ్యర్థాలతో నిండి ఉంది. తూటు కాడ చెరువులో చుట్టేసింది. నీరు పసరు పట్టి దుర్వాసన వెదజల్లుతోందని పరిసర ప్రాంతాల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. చెరువులో వ్యర్థాలు సైతం పోస్తున్నారని వారు పేర్కొంటున్నారు. సర్పంచి దాసరి విజయ్‌కుమార్ స్పందిస్తూ చెరువులో నీరు తోడించి, పూడిక పనులు చేయించి శుభ్రం చేయిస్తామన్నారు.

పవళింపు సేవ.. జడకోలాటం

డోకిపర్రు (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని డోకిపర్రు శ్రీఅగస్త్యేశ్వరాలయంలో సోమవారం మహాశివరాత్రి ముగింపు సందర్భంగా స్వామివారి గ్రామోత్సవం, రాత్రికి పవళింపుసేవ నిర్వహించారు. ఈ సందర్భంగా గుడివాడ దాసాంజనేయస్వామి భక్తబృందం మహిళలచే నిర్వహించిన జడకోలాటం ఆకట్టుకుంది. ఈవో ప్రసాదరావు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

డోకిపర్రులో జడకోలాటం ఆడుతున్న గుడివాడ మహిళలు

బహుమతి అందుకుంటున్న విద్యార్థినులు

ప్రథమస్థానంలో తాడంకి విద్యార్థినులు

తాడంకి(పమిడిముక్కల), న్యూస్‌టుడే: హిందుస్థాన్ కంప్యూటర్స్ లిమిటెడ్ సంస్థ ఇటీవల విజయవాడలో నిర్వహించిన జిల్లాస్థాయి బాలికల కబడ్డీ పోటీల్లో తాడంకి జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రథమస్థానంలో నిలిచారని ప్రధానోపాధ్యాయుడు వైఎస్ఎన్ ప్రసాద్ తెలిపారు. హీల్ సంస్థ ఆధ్వర్యంలో పోటీలు జరిగినట్లు శిక్షకుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు రవీంద్రబాబు పేర్కొన్నారు.

సత్తా చాటి విజేతగా నిలిచారు

పామర్రు, న్యూస్‌టుడే: ఈ నెల 13, 14, 15వ తేదీలలో మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో నిర్వహించిన జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పీడీ గుమ్మడి మురళీ నాలుగు పతకాలు సాధించారు. డిస్కస్ త్రో, హేమర్ త్రో, 400 మీ పరుగు పందెంలో గోల్డ్ మెడల్స్, షాట్‌పుట్‌లో సిల్వర్ మెడల్ సాధించారు. పాఠశాల సిబ్బంది ఆయనను అభినందించారు.

మెడల్స్‌తో మురళీ

శతాధిక వృద్ధుడి మృతి

పామర్రుగ్రామీణం, న్యూస్‌టుడే: జమీగొల్వేపల్లికి చెందిన విశ్రాంత హిందీ ఉపాధ్యాయుడు, శతాధిక వృద్ధుడు **వల్లభనేని సత్యనారాయణ(100)** సోమవారం మృతి చెందారు. నీటి సంఘం అధ్యక్షుడు వల్లభనేని వెంకటరత్నం, పాల కేంద్రం అధ్యక్షుడు వల్లభనేని రాజేంద్రబాబు, ఎంపీటీసీ సభ్యుడు ఎర్నేని అరవిందబాబు ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఐలూరులో శివపార్వతుల కల్యాణ మహోత్సవం, రామేశ్వరస్వామి ఆలయంలో..

అఖండ దీపాల వెలుగుల్లో..

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: ఐలూరులో రామేశ్వరస్వామి, తోట్లవల్లూరులో శ్రీభ్రమరాంబ చెన్నమల్లికార్జునస్వామి ఆలయాల్లో శివరాత్రిని పురస్కరించుకుని ఆదివారం రాత్రి శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. భక్తులు ధ్వజస్తంభం వద్ద అఖండ దీపాలు వెలిగించారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణం తిలకించారు.

యువతకు స్ఫూర్తి.. నాగరాజు

చల్లపల్లి, న్యూస్‌టుడే: అంధుడైనా చింతించకుండా మొక్కవోని దీక్షతో విద్యనభ్యసించి గ్రూప్-2 పరీక్షలో విజేతగా నిలిచిన నందం నాగరాజును యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఎస్.ఆర్.వై.ఎస్.పి.జూనియర్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ తగిరిశ సాంబశివరావు అన్నారు. సోమవారం చల్లపల్లి ఎస్.ఆర్.వై.ఎస్.పి.కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో నందం నాగరాజు గ్రూప్-2 పరీక్షల్లో విజయం సాధించి ఉద్యోగానికి ఎంపికకావడం పట్ల పూలదండలు, శాలువాలు, జ్ఞాపికతో అభినందించారు. నాగరాజు చల్లపల్లి ఎస్ఆర్ వైఎస్పీ కళాశాల పూర్వ విద్యార్థి కావడం అభినందనీయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ చల్లపల్లి సబ్‌బ్రాంచ్ ఛైర్మన్ నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, పూర్వవిద్యార్థులు కోట పోతురాజు, పాగోలు దుర్గాప్రసాద్, రాజులపాటి శ్రీనివాసరావు, రాజులపాటి సురేష్, తమ్మిశెట్టి సురేష్, సుభానీలు పాల్గొన్నారు.

నాగరాజును సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు, విశ్రాంత ప్రిన్సిపల్ సాంబశివరావు

దళిత వర్గాల అభివృద్ధికి కృషి

గుడివాడ, న్యూస్‌టుడే: దివంగత మట్టా మాణిక్యాలరావు దళిత వర్గాల అభివృద్ధికి ఎనలేని సేవలందించారని జేఎన్‌టీయూకే అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చోరగుడి చంద్రశేఖర్ పేర్కొన్నారు. లింగవరం గ్రామంలో యూత్ లైబ్రరీ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాణిక్యాలరావు జ్ఞాపకార్థం డాక్టర్ శ్యామ్ రచించిన 'డ్రగ్స్ గుప్పెట్లో యువత' అనే పుస్తకాన్ని మట్టా ఐజక్ న్యూటన్, జాన్ విక్టర్, ఇందిరా కుమార్‌ల ఆధ్వర్యంలో ఆయన ఆవిష్కరించారు. పేద ఇంజినీరింగ్ విద్యార్థిని కలపాల లక్ష్మికి ల్యాప్‌టాప్‌ను బహూకరించారు. పేదలకు చీరలు, పంచెలను పంపిణీ చేశారు. పూనేకు చెందిన డైరెక్టర్ దీపక్ దర్మాచారి, ఎంపీపీలు గద్దె పుష్పరాణి, పెయ్యల ఆదాం, వైకాపా నేత దుక్కిపాటి శశిభూషణ్, జడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

ఏఎన్నార్ విద్యార్థుల ప్రతిభ

గుడివాడ: విజయవాడలోని ఆంధ్రా లయోలా కళాశాలలో నిర్వహించిన 'సైంటియా 2కె26' స్టేట్ లెవెల్ టెక్నో మీట్‌లో అక్కినేని నాగేశ్వరరావు కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబర్చి పలు బహుమతులను సొంతం చేసుకోవడం ఆనందంగా ఉందని కరస్పాండెంట్ కె.ఎస్.అప్పారావు పేర్కొన్నారు. కళాశాలలో విజేతలను సోమవారం అభినందించారు. బీఎస్సీ కంప్యూటర్ సైన్సు విద్యార్థులు ఎం.అఖిల్, షేక్ ఉమే ఆయేషా, షేక్ వహీ మున్నీసాలకు క్రిప్టో హంట్‌లో ద్వితీయ స్థానం లభించిందన్నారు.

విజేతలను అభినందిస్తున్న కళాశాల పాలకవర్గం

ఎన్ఆర్ఐ దంపతులకు ఘన సత్కారం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక 8వ వార్డుకు చెందిన ఎన్ఆర్ఐ నీలా జయకర్, నిరుపమ దంపతులను సోమవారం బీఆర్ అంబేడ్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. స్థానిక సామాజిక భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దళిత, ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ జయకర్ అమెరికాలో ఉంటూ స్వగ్రామంలో కరోనా, వరదల సమయంలో ఆర్థిక సహాయం అందించారని కొనియాడారు. ఉపాధ్యాయుడు కర్రా సుధాకర్‌రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నలుకుర్తి పృథ్వీరాజ్, మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు దోవా గోవర్ధన్, వైకాపా నేత నలుకుర్తి రమేష్, చింతా ప్రసాద్, మోహన్, రాకేష్, పాల్గొన్నారు.

ఐలాపురం వెంకయ్యకు ఘన నివాళులు

చల్లపల్లి, న్యూస్‌టుడే: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని అవనిగడ్డ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకుడు మీర్ రిజ్వాన్ అన్నారు. సోమవారం చల్లపల్లిలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్ద వెంకయ్య మరణానికి సంతాపం తెలియచేస్తూ ఆయన చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జగ్గవరపు బాబూరావు, చల్లపల్లి వెంకటేశ్వరరావు, మహమ్మద్ అన్సారీ, షేక్ మహబూబ్ సుభానీ, తదితరులు పాల్గొన్నారు.

భావదేవరపల్లి(నాగాయలంక), న్యూస్‌టుడే: ఐలాపురం వెంకయ్య మృతి బీసీ వర్గాలకు తీరని లోటని గ్రామ సర్పంచి మండలి ఉదయ భాస్కరరావు అన్నారు. కుమ్మరిపాలెంలోని సామాజిక భవనం వద్ద వెంకయ్యకు ఘనంగా నివాళులు అర్పించారు. బండ్రెడ్డి హరి, పి.శ్రీనివాసరావు, అద్దంకి అమ్మన్ననాయుడు, నాయకులు పాల్గొన్నారు.

చల్లపల్లిలో ఐలాపురం వెంకయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

(c) eenadu

ఈనాడు
అమరావతి
ఎన్టీఆర్
మంగళవారం ఫిబ్రవరి 17, 2026

అబ్బురం.. అభినందనీయం

ఉండవల్లి రైతులను మెచ్చుకున్న బిల్‌గేట్స్
సాగులో సాంకేతికత వినియోగంపై ప్రశంసలు

ఈనాడు - అమరావతి

సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో రైతుల చొరవకు గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్‌గేట్స్ అబ్బురపడ్డారు. సాగు విధానాల్లో ఇక్కడి రైతులు ముందంజలో ఉన్నారని ప్రశంసల వర్షం కురిపించారు. అత్యాధునిక వసతులు లేకపోయినా.. భద్రత ఆంక్షలు దాటుకుని ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడితో కలిసి రాజధాని గ్రామం ఉండవల్లిలోని పొలంలో కలియ తిరుగుతూ రైతులతో ముచ్చటించి వారు చెప్పిన విషయాలు విన్నారు. రైతులు ఇచ్చిన వంటకాలు రుచి చూసి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక సేవలు ఎలా దరి చేరాయో రైతులే స్వయంగా ఆయనకు వివరించారు. డ్రోన్ సేవలను ఎలా వినియోగించుకుంటున్నదీ చూపించారు. వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల ప్రజెంటేషన్ చూసిన ఆయన.. స్వయంగా పొలంలోకి వెళ్లి యాప్ పనితీరు పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి అరగంట సేపు రైతులతో మమేకం కావడం. . వారిద్దరూ కొంతదూరం కాలినడకన తిరగడం... పలు అంశాలపై రైతులను అడిగి తెలుసుకోవడంతో స్థానికులు ఉబ్బితబ్బిబ్బయ్యారు. బిల్‌గేట్స్ వంటి అంతర్జాతీయ స్థాయి వ్యక్తిని చూడడమే గగనమని, అలాంటిది ఆయనే స్వయంగా గ్రామానికి వచ్చి మాతో మాట్లాడడం ఎంతో ఆనందంగా ఉందని రైతులు ఉప్పొంగిపోయారు.


బిల్‌గేట్స్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

అన్నదాతలతో బిల్‌గేట్స్, ముఖ్యమంత్రి చంద్రబాబు

రైతులతో లోకేశ్ కరచాలనం

ఉండవల్లిలో కార్యక్రమం ముగియగానే బిల్‌గేట్స్, సీఎం చంద్రబాబు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం మంత్రులు లోకేశ్, అచ్చెన్నాయుడు రైతులున్న శిబిరం వద్దకు వచ్చి వారితో కరచాలనం చేసి.. ప్రతి ఒక్కరినీ పలకరించారు. దీంతో రైతులు ఉత్సాహంగా లోకేశ్‌తో మాటలు కలిపారు. ఆదివారం రాత్రి కొలంబోలో జరిగిన భారత్-పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ గురించి అడగ్గా బాగా ఎంజాయ్ చేశామని లోకేశ్ సరదాగా చెప్పారు. రాత్రి కొలంబోలో ఉన్న ఆయన ఉదయాన్నే అమరావతిలో బిల్‌గేట్స్‌కు స్వాగతం పలకడాన్ని రైతులు ప్రస్తావించగా.. లోకేశ్ నవ్వుతూ ప్రతిస్పందించారు. అనంతరం పొలంలోకి వెళ్లి అక్కడి రైతులు, గేట్స్ ఫౌండేషన్ యంత్రాంగం, సాంకేతిక సిబ్బందితో ఫొటోలు దిగారు. అక్కడే పనుల్లో ఉన్న మహిళా రైతులతో మాట్లాడారు. కొంత మంది రైతులు వినతులు ఇవ్వగా... తన సిబ్బందికి చెప్పి నమోదు చేయించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ జిల్లా అధికారిణి పద్మావతి, ఏడీఏ శ్రీనివాసరావు, ఉద్యానశాఖ డీడీ రవీంద్రబాబు పాల్గొన్నారు.

విమానాశ్రయంలో స్వాగతం పలుకుతున్న మంత్రులు సత్యకుమార్, అనిత, అచ్చెన్నాయుడు

యాప్ పనితీరు ప్రత్యక్షంగా పరిశీలించారు

ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్ పొలంలో ఎలా పని చేస్తోందో బిల్‌గేట్స్‌కు ప్రత్యక్షంగా చూపించాం. రైతులు యాప్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాక వారికి అందుతున్న సేవలు, డ్రోన్‌లను బుక్ చేసుకోవడం, అవి మందులు, రసాయనాలు చల్లే విధానాలను ఆయన స్వయంగా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో రైతుల కోసం అమల్లోకి తీసుకొచ్చిన ఈ యాప్ గురించి ఆయన తెలుసుకున్నారు. రైతులు - బిల్‌గేట్స్ మధ్య ముఖాముఖిని అనువాదం చేసి వినిపించా.

– ఆలమూరు సౌమ్య, ఎథినా ఇన్ఫోనామిక్స్ సంస్థ ప్రతినిధి, గేట్స్ ఫౌండేషన్ ప్రాజెక్టు

2,028 టన్నుల యూరియా నిల్వలు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో రబీ పంటల సాగు నేపథ్యంలో ఈ నెల 16వ తేదీ నుంచి రానున్న నాలుగు రోజులకు 788 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా, ప్రస్తుతం 2,028 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉన్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి డీఎంఎఫ్ విజయకుమారి సోమవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని ఆమె వివరించారు.

పెండింగ్ అర్జీలపై సమీక్షించుకోండి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజలు అందజేసిన అర్జీలలో ప్రతి సమస్య నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ జి.లక్ష్మీశ.. జిల్లా అధికారులను ఆదేశించారు. పెండింగ్ అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నగరంలోని కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్‌లను నిర్వహించారు. మొత్తం 145 అర్జీలు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. వీటిలో రెవెన్యూ క్లినిక్‌కు 62, పీజీఆర్ఎస్‌కు 83 వినతులు వచ్చినట్లు వివరించారు. పీజీఆర్ఎస్‌కు వచ్చిన వాటిలో పురపాలక శాఖకు 24, పోలీస్‌కు 18, డీఆర్‌డీఏకు 7, గృహ నిర్మాణానికి ఆరు, పీఆర్‌కు 4, వ్యవసాయ, ఆరోగ్య శాఖలకు మూడేసి చొప్పున అందాయి. విద్య, మార్కెటింగ్, విభిన్న ప్రతిభావంతులు, ఆర్‌ఐవో, రహదారులు.. భవనాల శాఖకు రెండేసి, విద్యుత్తు, ఆర్టీసీ, దేవాదాయ, పశు సంవర్ధక, డ్వామా, అటవీ, గ్రామీణ నీటి సరఫరా, నైపుణ్యాభివృద్ధి తదితర విభాగాలకు ఒక్కొక్కటి చొప్పున వచ్చాయి. జేసీ ఎస్.ఇలక్కియా, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రెవెన్యూ క్లినిక్‌లో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ లక్ష్మీశ, జేసీ ఇలక్కియా

వినమ్రులై.. విజేఈఈలై

మెయిన్ ఫలితాల్లో మనోళ్ల మెరుపులు

కానూరు, పోరంకి, విజయవాడ సిటీ, నందిగామ, న్యూస్‌టుడే: ఐఐటీ, ఎన్ఐటీల్లో చదవాలనేది వారి ఆకాంక్ష.. కల సాకారానికి సంకల్ప సిద్ధితో అడుగులేశారు. చక్కటి ప్రణాళిక.. నిరంతర కార్యాచరణతో దూసుకెళ్లారు. పాఠ్యాంశాలపై పట్టుతో నైపుణ్యాలు ఒడిసిపట్టారు. జేఈఈ మెయిన్ మొదటి విడత ఫలితాల్లో నగరంలో శిక్షణ తీసుకున్న, నగరానికి చెందిన పలువురు విద్యార్థులు ఉత్తమ పర్సంటైల్‌తో మెరిశారు. ఉమ్మడి కృష్ణా జిల్లా నుంచి 37,200 మంది విద్యార్థులు జేఈఈ మెయిన్ మొదటి విడత రాశారు. సోమవారం ఎన్టీఏ ప్రకటించిన జేఈఈ మెయిన్ 2026 ఫలితాలలో నగరంలోని కడప విద్యార్థి పి.మోహిత్ 100 పర్సంటైల్‌తో జాతీయస్థాయిలో సత్తా చాటాడు. అలాగే ఉమ్మడి కృష్ణా జిల్లా నుంచి 1,000 మందికి పైగా విద్యార్థులు 90 పర్సంటైల్‌పైన సాధించారు. ఎక్కువ మంది జేఈఈ అడ్వాన్స్‌డ్‌కు అర్హత పొందే పర్సంటైల్ సాధించారు.

కె.హిమకర్

99.99 | విజయనగరం
వెంకటరత్నం, సతీశ్ గోపాల్
అధ్యాపకులు చెప్పే పాఠ్యాంశాలను శ్రద్ధగా విన్నా, తర్వాత వాటిని సాధన చేశా. ప్రతి రోజూ పన్నెండు గంటలకుపైగా చదివా.
ముంబయి ఐఐటీలో సీఎస్ఈలో చేరటం

జి.సాయిసాత్విక్

99.99 | రామచంద్రపురం
భారతి, శ్రీనివాసరావు
నిత్యం 12 గంటలు చదివా. పరీక్షలు ప్రతిభ సామర్థ్య స్థాయిని తెలిపాయి. అన్ని అంశాలపై సమయం కేటాయించి పట్టు సాధించా.
ముంబయి ఐఐటీలో సీఎస్ఈలో చేరడం

ఎం.సాకేత్

99.99 | కడప
నిర్మలాదేవి, వెంకట సుబ్బారెడ్డి
సందేహాలను ఎప్పటికప్పుడు అధ్యాపకులతో నివృత్తి చేసుకోవడం. ఆన్‌లైన్‌లో పరీక్షల సాధన, క్లిష్ట సమస్యలను ఎక్కువగా సాధన చేయడం.
ముంబయి ఐఐటీలో సీఎస్ఈ చదవడం.

పి.ప్రవీణ్ చెన్నకేశవ్

99.99 | గుంటూరు
శారద, వెంకటేశ్వరరావు
నిత్యం 12 గంటలు చదివా. గణితం మరింత సాధన చేశా. పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు రివైజ్ చేసుకున్నా.
ముంబయి ఐఐటీలో సీఎస్ఈలో చేరటం

సంగా జాగృత్

99.98 | తాడిగడప
లక్ష్మీరమ, సుబ్బారావు
రోజుకు 16 గంటలు కష్టపడి చదివా. బేసిక్ కాన్సెప్టులపై పట్టుతో మంచి పర్సంటైల్ సాధించా.
ముంబయి ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ సీటు సాధించటం.

ఎల్. సాయి కుష్వంత్

99.97 | కోదాడ, సూర్యాపేట జిల్లా
నాగలక్ష్మి, రామారావు
అన్ని పాఠ్యాంశాల్లో కాన్సెప్టులపై పట్టు సాధించా. అధ్యాపకులు తెలిపిన టెక్నిక్స్ ఉపయోగించి ప్రాబ్లమ్స్ సాల్వ్ చేయటం.
ముంబయి ఐఐటీలో సీటు సాధించటం.

ఎం.వేదచరణ్ రెడ్డి

99.97 | కొప్పోలు, వైఎస్సార్ కడప జిల్లా
శిరీష, వేణుగోపాల్‌రెడ్డి
రోజుకు 14 గంటలు చదివా. ఎప్పటికప్పుడు అనుమానాల నివృత్తి, ఆన్‌లైన్ టెస్టులు ఎక్కువ సాధనతో నైపుణ్యాల మెరుగు.
ముంబయి ఐఐటీలో సీఎస్ఈ సీటు సాధించటం

చల్లా సాయివెంకట ఆదిత్య

99.80 | కృష్ణలంక
నాగమణి, శివ
స్టడీ మెటీరియల్‌తో ప్రణాళికతో చదివా. రోజుకు 14 గంటలు కష్టపడ్డా. చదువుపైనే దృష్టి పెట్టా.
ముంబయి ఐఐటీలో సీటు సాధించటమే లక్ష్యం.

ఆకుల సాయివర్ష

99.47 | విస్సన్నపేట
లక్ష్మీ, శేషగిరిరావు
గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చినా.. అధ్యాపకుల శిక్షణతో అన్నింటా రాణించా. రోజుకు 18 గంటలు శ్రమించా.
చెన్నై ఐఐటీలో సీటు సాధించటమే లక్ష్యం.

విద్యార్థి పేరు | పర్సంటైల్ | ఊరు | తల్లిదండ్రులు | శ్రమించిన తీరు | లక్ష్యం

హలధారీ.. ఇదిగో సేంద్రియ దారి!

“రసాయనాలతో నిండిన సాగు పద్ధతులకు స్వస్తి చెప్పి ప్రకృతి సేద్యం వైపు రైతన్నను నడిపించేదుకు సేంద్రియ రైతోత్సవానికి శ్రీకారం చుట్టారు. జిల్లాలో 50 వేల ఎకరాల్లో సేంద్రియ సాగును ప్రోత్సహించాలనే లక్ష్యంతో రైతు సాధికార సంస్థ అడుగేస్తోంది.” - ఈనాడు, అమరావతి

21, 22న రైతు ఉత్సవం నిర్వహణ

అవగాహన.. శిక్షణ.. ఆచరణ

- సేంద్రియ సాగు విస్తీర్ణం పెంచడం, మధ్యవర్తుల్లేని మార్కెటింగ్ చూపడమే ఉద్దేశం. 21న ఏ.కొండూరులో ప్రకృతి సాగుపై మేళా నిర్వహించనున్నారు.
- సేంద్రియ సాగులో విజయం సాధించిన రైతుల ఉత్పత్తులు, సేంద్రియ ఎరువులు, కషాయాలు ప్రదర్శిస్తారు. వీటి తయారీ విధానంపై రైతులకు శిక్షణ ఇస్తారు.
- మార్కెటింగ్‌కు ఈ-కామర్స్‌ను ఎలా వాడాలి.. నిబంధనలు ఏంటి? అధిక ధరకు అమ్ముకునే మార్గాలపై నిపుణులతో కూడిన స్టాళ్లు పెడతారు.
- యంత్రాలను ప్రదర్శించి వాటి ద్వారా పంటలకు విలువ జోడింపును వివరిస్తారు.
- సాగు నుంచి అమ్మకం వరకు సేంద్రియ సాగుపై ఏం చేయాలో వివరిస్తూ 15 స్టాళ్లు పెట్టనున్నారు.

జాతీయ రహదారుల్లో అమ్మకాలు..

- సేంద్రియ ఉత్పత్తులను రైతులే అమ్ముకొనే విధానం తెలిపేందుకు 22న తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిపుణులు, ఉన్నతాధికారులతో సదస్సు నిర్వహిస్తున్నారు.
- జిల్లాలో ఎక్కువ ప్రాంతాలు జాతీయ రహదారుల వెంట ఉన్నందున హైదరాబాద్ రహదారిలో విజయవాడ నుంచి జగ్గయ్యపేట మధ్య ఆరు, తిరువూరు జాతీయ రహదారిపై 4 సేంద్రియ పంటల అమ్మక దుకాణాలు పెట్టి మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తారు.
- ఎక్కువ కొనుగోలు సామర్థ్య ప్రాంతాల్లో సేంద్రియ రైతులు తమ ఉత్పత్తులు అమ్మేందుకు ప్రత్యేక వాహనాలను ఉంచుతారు. ఆన్‌లైన్‌లోనూ యాప్‌ల ద్వారా అమ్ముకునే విధానంపై శిక్షణ ఇస్తారు.

మరింత చైతన్యం తెచ్చేందుకే

సేంద్రియ సాగుతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చు. ప్రజలకు ఆరోగ్యం అందించవచ్చు. రైతులు రసాయన సాగు వీడి ప్రకృతి సాగు బాట పట్టాలి. సేంద్రియ రైతోత్సవంలో ఎక్కువ మంది పాల్గొనాలి.

– శంకర్‌నాయక్, ప్రకృతి వ్యవసాయం జిల్లా ప్రాజెక్టు మేనేజర్

హరహర మహాదేవ.. శంభో శంకర...!



వేద మంత్రోచ్ఛరణల వైభవం.. మగువల కోలాట సంరంభం.. కనుల విందైన కళారూపాలు.. భక్తుల జయ జయ ధ్వానాల నడుమ.. గంగా పార్వతీ సమేతుడై దుర్గామల్లేశ్వరస్వామి నగర వీధుల్లో ఊరేగారు. మహాశివరాత్రి పర్వదిన వేడుకల ముగింపు సందర్భంగా పాత బస్తీలోని కన్యకా పరమేశ్వరి అన్నసత్రం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన దుర్గామల్లేశ్వరస్వామి వారి రథోత్సవం దేదీప్యమైంది.

- ఈనాడు అమరావతి, న్యూస్‌టుడే, ఇంద్రకీలాద్రి

విజయవాడ-హుబ్లీ ఎక్స్‌ప్రెస్‌కు ఎల్‌హెచ్‌బీ బోగీలు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: విజయవాడ-హుబ్లీ మధ్య నడిచే రైలు నంబరు 17329/17330 ఎక్స్‌ప్రెస్‌ను అత్యాధునిక లింక్ హాఫ్‌మన్ బుష్ (ఎల్‌హెచ్‌బీ) బోగీలతో సోమవారం నుంచి నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. పూర్తి భద్రతతో కూడిన ఈ బోగీల్లో ప్రయాణం ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని చెప్పారు. రెండు సెకెండ్ ఏసీ బోగీలు, మూడు థర్డ్ ఏసీ, 7 స్లీపర్, మూడు జనరల్, లగేజీ, దివ్యాంగులు, పవర్‌కార్‌తో కలిపి మొత్తం 16 బోగీలతో రైలు నడుస్తుందని చెప్పారు. సెకెండ్ ఏసీలో 52 బెర్తులు, థర్డ్ ఏసీలో 72 బెర్తులు, స్లీపర్‌లో 78 బెర్తులు ఉంటాయని తెలిపారు. రైలు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా రైల్వే శాఖ పని చేస్తుందని తెలిపారు.

వేసవి డిమాండ్ తట్టుకునేందుకు విద్యుత్తు శాఖ సిద్ధం

12 ఉపకేంద్రాల ఏర్పాటుకు ప్రణాళిక

సూర్యారావుపేట, న్యూస్‌టుడే

ఈ ఏడాది వేసవి విద్యుత్తు డిమాండ్ తట్టుకునేందుకు విద్యుత్తు శాఖ సన్నద్ధమైంది. ఏటా 20 నుంచి 30 శాతం విద్యుత్తు డిమాండ్ పెరుగుతుంటుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఉపకేంద్రాలు కొత్తవి ఏర్పాటు చేస్తారు. ఈ ఏడాది ఎన్టీఆర్ జిల్లాలో మొత్తం 12 ఉపకేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీనికి తగ్గట్టుగా ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపగా అనుమతులు లభించాయి.

విజయవాడకు అత్యవసరం

విజయవాడ నగరంలో ఏటా విద్యుత్తు సర్వీసులు గణనీయంగా పెరుగుతుంటాయి. వ్యాపార, హెచ్‌టీ కనెక్షన్లు ఇవ్వాల్సి ఉంది. డిమాండ్‌కు తగినట్లుగా ఉపకేంద్రాలు ఉండాలి. అప్పుడు మాత్రమే అంతరాయాలు లేని విద్యుత్తు అందించవచ్చని అధికారులు అంటున్నారు. దీనిలో గవర్నర్‌పేట, గాంధీనగర్, రామరాజ్యనగర్ సెక్షన్ల పరిధిలో మూడు సెమీ ఇండోర్ ఉపకేంద్రాలు నిర్మించాలని నిర్ణయించారు. మిగిలిన 9 విజయవాడ రూరల్‌తో పాటు ఎన్టీఆర్ జిల్లాలో ఏర్పాటు చేశారు. మొత్తం కేంద్రాలకు దాదాపు రూ.50 కోట్ల వరకు ఖర్చు చేసేందుకు విద్యుత్తు శాఖకు అనుమతులు లభించాయి.

వచ్చే రెండేళ్లను దృష్టిలో ఉంచుకుని..

ప్రస్తుతం డిమాండ్‌కు తగ్గట్టుగా సరఫరా ఉంది. మరో 30 శాతం పెరిగినా నగరంలో తట్టుకునే వెసులుబాటు ఉంది. దీనికి మించి వినియోగం పెరిగితే వినియోగాన్ని కట్టడి చేయాల్సిందే. రెండేళ్లలో వచ్చే డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని ఈ ఏడాది కొత్త ఉపకేంద్రాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. గవర్నర్‌పేటలో బీసెంట్ రోడ్డు అన్సారీ పార్కులో నిర్మాణానికి అనుమతులు వచ్చాయి. ఏలూరు లాకులు వద్ద కాలువ గట్టులో ఉపకేంద్రం నిర్మాణానికి అనువుగా ఉంటుందని తేల్చారు. దీనికి జలవనరులశాఖ నుంచి అనుమతులు రావాల్సి ఉంది. ఇక వన్‌టౌన్ ప్రాంతంలో డిమాండ్ కోసం రామరాజ్యనగర్‌లో మరో కేంద్రం నిర్మిస్తున్నారు. ఇక మిగిలిన జిల్లాలో 9 కేంద్రాల నిర్మించనున్నారు.

ఏలూరు లాకులు కూడలిలో ఉపకేంద్రం నిర్మించే స్థలం ఇదే..

సబ్ డివిజన్ల పరిధిలో..

విజయవాడ సబ్ డివిజన్ పరిధిలో గవర్నర్‌పేట, గాంధీనగర్, రామరాజ్యనగర్‌లో ఉపకేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. గుణదల పరిధిలో ఎనికేపాడు, కానూరు పరిధిలో పోరంకి, యనమలకుదురు నూజివీడు పరిధిలో ఆగిరిపల్లి, ముసునూరు, తిరువూరు పరిధిలో గంపలగూడెం, ఇబ్రహీంపట్నం పరిధిలో ఇబ్రహీంపట్నం, నందిగామ పరిధిలో నందిగామ పట్టణం, చిల్లకల్లు సబ్ డివిజన్ పరిధిలో వత్సవాయిలో ఉపకేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.

WANTED P.R.O's
PUBLIC RELATION OFFICERS
Young and dynamic candidates with pleasing manners and convincing skills.
(Owning a Two wheeler is essential)
ATTRACTIVE SALARY FOR DESERVING CANDIDATES
Interested candidates may send their resume to
career@aditya.ac.in
ADITYA DEGREE COLLEGES
VIJAYAWADA -(BENZ CIRCLE & SINGH NAGAR)
Ph: 9133716667, 7093646662, 7032227162

నేషనల్ సిల్క్ ఎక్స్‌పో
డైరెక్ట్ వీవర్స్ ప్రదర్శన మరియు అమ్మకం
ఉగాది & వెడ్డింగ్ ప్రత్యేకం
చివరి 3 రోజులు
శ్రీ శేషసాయి కళ్యాణ వేదిక, బందర్ రోడ్డు, విజయవాడ
భారతదేశం నలుమూలల గల 150+ సర్టిఫైడ్ వీవర్స్ & బెస్ట్ డిజైనర్స్ నుండి
భారతదేశం నలుమూలలా ప్రామాణికమైన & నమ్మకమైన సిల్క్ & కాటన్ చీరలు వీవర్స్ ధరకు మాత్రమే
అన్ని లేటెస్ట్ వెరైటీలు & కొత్త డిజైన్‌లు
సిల్క్ & కాటన్ శారీ | డిజైనర్ వేర్ | ఎథ్నిక్ వేర్ | కుర్తీ & డ్రెస్సెస్ | ఫ్యాషన్ జ్యూయలరీ | హ్యాండ్ క్రాఫ్టెడ్ టెక్స్‌టైల్స్

M: 9441987009 | Entry Free | All UPI Online / Debit & Credit Cards Accepted

శ్రద్ధాంజలి

జననం 15-06-1945
మరణం 10-02-2026
శ్రీ పొట్లూరి దుర్గా నాగేశ్వరరావు గారు
ప్రొడ్యూసర్ & డిస్ట్రిబ్యూటర్ : శ్రీ లక్ష్మీనారాయణ పిక్చర్స్
ది. 10-02-2026 మంగళవారం నాడు స్వర్గస్తులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ..
భార్య: పొట్లూరి కనకదుర్గ
కుమార్తెలు: వేమూరి పల్లవి, సామినేని నీలిమ
అల్లుళ్లు: - కృష్ణచంద్, - శ్రీనివాసరావు
మనుమరాండ్రు: నాదెళ్ళ సాయిఉజ్వల - సునీల్‌కుమార్, సామినేని రశిక
మనుమడు: వేమూరి సాత్విక్‌దత్
మునిమనుమరాలు: నాదెళ్ళ అమైరాసాయి
పెద్దకర్మ: ది. 18-02-2026 బుధవారం పి.బి. సిద్దార్థ కాలేజీ ఆడిటోరియం, సిద్దార్థ నగర్ మొగల్రాజపురం, విజయవాడ నందు జరుపబడును. కావున తెలియపరచడమైనది.

(c) eenadu

రాష్ట్ర ప్రజలపై మెండుగా శివయ్య ఆశీస్సులు

ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా రథం దగ్గరకు తీసుకొస్తూ..

విద్యాధరపురం, న్యూస్‌టుడే: శివయ్య ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని నగర పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు పేర్కొన్నారు. పాతబస్తీలోని కన్యకా పరమేశ్వరి అన్న సత్రం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన రథోత్సవాన్ని సీపీ రాజశేఖరబాబు దంపతులు ప్రారంభించారు. కల్యాణమూర్తులు ఇంద్రకీలాద్రి నుంచి గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వర స్వామి, పాతశివాలయం నుంచి భ్రమరాంబ మల్లేశ్వరస్వామి, భద్రకాళీ సమేత వీరభద్రస్వామి, వసంత మల్లికార్జునస్వామి ఆలయం నుంచి గంగా, పార్వతీ సమేత మల్లికార్జున స్వామి వార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో రథం సెంటరుకు మేళాతాళాలతో సంబంధిత ఆలయాల అర్చకులు తీసుకొచ్చారు. భక్తుల శివనామ స్మరణ మధ్య రథోత్సవం కెనాల్ రోడ్డు వినాయకుడి గుడి మీదుగా తిరిగి రథం సెంటరుకు చేరింది. అధిక సంఖ్యలో భక్తులు ఆదిదంపతులను దర్శించుకున్నారు. కోలాట, డప్పు వాయిద్యాలు, భేతాళ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బచ్చు వెంకటలక్ష్మీవర ప్రసాద్, రాజేష్, దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్, స్థానాచార్య శివప్రసాద శర్మ, పాతశివాలయం ఈవో నటరాజన్ షణ్ముఖం, వసంత మల్లికార్జున స్వామి ఆలయ ఛైర్మన్ సుదర్శనరావు, ఈవో శ్రీనివాసరెడ్డి, డీసీపీ షిరీన్ బేగం, ఏడీసీపీ రామకృష్ణ, పశ్చిమ ఏసీపీ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

బేతాళ నృత్యం

రథాన్ని లాగుతున్న సీపీ రాజశేఖరబాబు దంపతులు, ఈవో శీనా నాయక్, దుర్గగుడి ఆలయ ఛైర్మన్ రాధాకృష్ణ

మల్లేశ్వరాలయ ప్రాంగణంలో శాస్త్రోక్తంగా సదస్యం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా ఇంద్రకీలాద్రిపై మల్లేశ్వరాలయ ప్రాంగణంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా సదస్యాన్ని సోమవారం నిర్వహించారు. లింగోద్భవ సమయంలో గంగా, పార్వతీ సమేత దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దివ్య లీలా కల్యాణాన్ని భక్తులు వీక్షించారు. కార్యక్రమంలో దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ దంపతులు, ఈవో శీనానాయక్ దంపతులు, స్థానాచార్య శివప్రసాద శర్మ తదితరులు పాల్గొన్నారు.

క్రతువు నిర్వహిస్తున్న వేదపండితులు, పక్కన ఆలయ ఛైర్మన్ రాధాకృష్ణ దంపతులు, ఈవో శీనానాయక్ దంపతులు

ఈ వినతి వెనుక లక్షల కుటుంబాల కన్నీళ్లు ఉన్నాయి

ఇంటి పట్టాల పేరిట వైకాపా మోసం ● విచారణకు భాజపా డిమాండ్

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో 2019-24 మధ్య పేదలకు జారీ చేసిన ఇళ్ల పట్టాలు చెల్లుబాటు కాలేదని, వీటిపై విచారణ చేపట్టాలని భాజపా జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ నేతృత్వంలో ఆ పార్టీ నాయకులు సోమవారం నగరంలోని కలెక్టరేట్‌లో జేసీ ఎస్.ఇలక్కియాకు వినతిపత్రం సమర్పించారు. అవి నకిలీ పట్టాలైతే.. వాటిని రూపొందించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. అడ్డూరి మాట్లాడుతూ.. 'ఈ వినతి వెనుక లక్షల కుటుంబాల కన్నీళ్లున్నాయి. కోట్ల మంది శాపనార్థాలున్నాయి. తరతరాలుగా మోసపోయిన జనజీవితాల ఆవేదన ఉంది.' అని పేర్కొన్నారు. ఉచితమంటూ నాటి వైకాపా ప్రభుత్వం పట్టాలు అందజేసింది. ఇల్లు వచ్చేస్తుందంటూ ఆశ చూపింది. తీరా ఆ పట్టాకు భూమి లేదు.. ఇల్లూ లేదన్నారు. ఇది ఎన్నికల మోసం, రాజకీయ నేరం కాదా? అని ప్రశ్నించారు. భూమి లేని పట్టాలు ఎన్ని, వాటిలో నకిలీలు ఉన్నాయా?, ఎవరు ఆ పట్టాలు తయారు చేశారు, వాటిపై సంతకాలు ఎవరివి, రాజకీయంగా లాభం పొందడానికి ఈ మోసానికి పాల్పడింది ఎవరు అని అడ్డూరి ప్రశ్నించారు. ఎన్నికల మోసం కింద కేసులు నమోదు చేయాలని, ప్రజలను మోసం చేసిన నాయకులపై నిషేధం విధించాలని డిమాండ్ చేశారు. ఇది అతి పెద్ద రాజకీయ నేరమని అధికారులు గమనించి చిత్తశుద్ధితో పేదలకు న్యాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వ అవినీతి, అక్రమాలపై అధికారులు ఉదాసీనంగా ఉండడాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. అందరికీ సొంత ఇల్లు ఉండాలని ప్రధాని మోదీ రాష్ట్రానికి లక్షల్లో ఇళ్లు కేటాయించారని, వీటిని నిర్వీర్యం చేస్తూ. ఏపీలో పేదల ఆశలతో చెలగాటం ఆడటాన్ని తమ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నట్టు అడ్డూరి శ్రీరామ్ తెలిపారు.

జేసీ ఇలక్కియాకు వినతిపత్రం అందజేస్తున్న భాజపా జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ తదితరులు

సీపీ కార్యాలయంలో తగ్గిన ఫిర్యాదులు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు సోమవారం కేవలం 47 ఫిర్యాదులు మాత్రమే వచ్చాయి. రెండో శనివారం ఆ తరువాత మహా శివరాత్రి కావడం వల్ల చాలా మంది ఊర్లు వెళ్లారు. దీంతో ఫిర్యాదుదారులు గణనీయంగా తగ్గారు. డీసీపీ ఉదయరాణి ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఫిర్యాదులు స్వీకరించారు. వచ్చిన ఫిర్యాదుల్లో అత్యధికంగా 29 భూ/ఆస్తి వివాదాలు, నగదు లావాదేవీలకు సంబంధించిన వచ్చాయి. ఇవికాక కుటుంబ కలహాలపై 3, మోసాలపై 1, మహిళా సంబంధ నేరాలపై 3, దొంగతనాలపై 1, వివిధ సమస్యలపై 10 వచ్చాయి. వీటిని పరిష్కారం నిమిత్తం సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపి సత్వరమే పరిష్కరించాలని డీసీపీ ఉదయరాణి ఆదేశాలు జారీ చేశారు.

బాధితురాలి సమస్య వింటున్న డీసీపీ ఉదయరాణి

ఐలాపురం వెంకయ్యకు కన్నీటి వీడ్కోలు

దుర్గాఅగ్రహారం(సీతారాంపురం), న్యూస్‌టుడే: బీసీ ఉద్యమనేత, మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య అంత్యక్రియలు సోమవారం అశ్రునయనాల మధ్య నిర్వహించారు. పలువురు ప్రముఖులు, నాయకులు, అభిమానులు ఆయన పార్థివ దేహాన్ని కడసారిగా దర్శించుకుని కన్నీటి వీడ్కోలు పలికారు. అనంతరం భారీ జన సందోహం మధ్య అంతిమయాత్ర ఘనంగా సాగింది. దుర్గా అగ్రహారంలోని వెంకయ్య నివాసం వద్ద నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, తెదేపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షురాలు గద్దె అనురాధ, అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, తెదేపా సీనియర్ నాయకులు వర్ల రామయ్య, నూర్‌బాషా సంక్షేమ సంఘం ఛైర్మన్ కె. నాగుల్‌మీరా, తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరామ్ గౌడ్, హజరత్తయ్య గుప్తా, మాజీ మేయర్ తాడి శకుంతల, ఏఎంసీ విజయవాడ మాజీ ఛైర్మన్ అర్జా పాండురంగారావు, పేర్ని వెంకట్రామయ్య(నాని), నరహరిశెట్టి నరసింహారావు, కొలనుకొండ శివాజీ, వి.గురునాథం, పి.గౌతమ్‌రెడ్డి, బొప్పన భవకుమార్, కార్పొరేటర్ చలపతిరావు, వివిధ పార్టీల నాయకులు, కుల సంఘ పెద్దలు తదితరులు పాల్గొని వెంకయ్యకు నివాళులర్పించారు. వెంకయ్య ఇంటి వద్ద నుంచి గాంధీనగర్‌లోని హోటల్ ఐలాపురం మీదుగా కృష్ణలంక భ్రమరాంబపురం శ్మశానవాటిక వరకు భారీగా అంతిమయాత్ర సాగింది.

భారీ జనసందోహం మధ్య అంతిమయాత్ర

పలువురు ప్రముఖుల సంతాపం: మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, వైకాపా అధినేత జగన్‌మోహన్ రెడ్డి, ఎంపీ పురందేశ్వరి, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే కాసు కృష్ణారెడ్డి తదితరులు చరవాణి ద్వారా ఐలాపురం వెంకయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

మ్యూల్ అకౌంట్స్ కేసు నిందితుల కస్టడీ కోరుతూ పిటిషన్

విజయవాడ నేరవార్తలు: మ్యూల్ అకౌంట్ల కేసులో అరెస్టయి రిమాండ్‌లో ఉన్న నిందితులను ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలంటూ సైబర్ క్రైం పోలీసులు పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో రవికుమార్, స్టీఫెన్, బాజీ, శివ దుర్గాప్రసాద్‌లను సైబర్‌క్రైం పోలీసులు అరెస్టు చేసిన విషయం విదితమే. వీరి నుంచి మరింత సమాచారం తెలుసుకోవాల్సి ఉందని సైబర్ క్రైం పోలీసులు అంటున్నారు. కస్టడీకి ఇస్తే మరింత లోతుగా విచారించాల్సి ఉందని వీరిని అయిదు రోజులు కస్టడీకి ఇవ్వాలంటూ 3వ ఏజేసీజే కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ప్రతివాదులకు నోటీసుల నిమిత్తం న్యాయాధికారి తిరుమలరావు కేసు విచారణను మంగళవారానికి వాయిదా వేశారు.

కొమ్మలపై విహంగాలు

విదేశీ విడిదికి వచ్చేశాయ్!

పెనుగంచిప్రోలు, నందిగామ(న్యూస్‌టుడే): ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండలం వెంకటాపురం గ్రామం వందల ఏళ్ల నుంచి విదేశీ విహంగాలకు విడిదిగా గుర్తింపు పొందింది. ఏటా క్రమం తప్పకుండా వచ్చే పెద్ద జాతి కొంగలు(పెయింటెడ్ స్టార్క్స్) కోసం గ్రామస్థులు ఎదురుచూస్తూ ఉంటారు. ఆస్ట్రేలియా ఖండం నుంచి కొన్ని వేల కిలోమీటర్లు ఆహార అన్వేషణకు వచ్చే ఈ పక్షుల రాకతో గ్రామంలో సిరి సంపదలు వృద్ధిచెందుతాయని వారి నమ్మకం. [illegible]

శకటం.. ప్రాణ సంకటం

ఈ చిత్రంలో వాహనాన్ని చూడండి. షెడ్డులో ఉండాల్సిన కారు రోడ్డుపై తిరుగుతుంది నమ్మట్టు ఉంది కదా. పూర్తిగా తుప్పు పట్టి ఎప్పుడు ఏ భాగం ఊడిపోతుందో తెలియని ఇలాంటి వాహనాలను రోడ్డుపైకి తీసుకొస్తే... లోపల ఉన్నవారితోపాటు ఎదురుగా వచ్చే వారికీ ప్రమాదమే. కనీసం దీనికి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఉందా.. ఎలా ఇచ్చారు..? అని జనం ముక్కున వేలు వేసుకుంటున్నారు. సోమవారం మైలవరం-విజయవాడ రహదారిలో కనిపించిన చిత్రమిది. - ఈనాడు, అమరావతి

ధర వరలు

వంకాయలు-20/22, టమాటా-14, బెండ-26, పచ్చిమిర్చి-48, కాకర-32, బీర-30/28, క్యాలీఫ్లవర్-15/20, క్యాబేజీ-14, క్యారెట్-28, దొండ-42, బంగాళదుంప-21, ఉల్లిపాయలు-22, గోరుచిక్కుడు-26, దోస-18/28, సొర-8/10, పొట్ల-30, అరటికాయ-7/6, చామదుంప-26, అల్లం-72, మునగ-10/8, ఆకు కూరలు (కట్ట)-2.50, కంద-40, బీట్‌రూట్-24, కీర-35/44, బీన్స్-54/60, క్యాప్సికమ్-60, చింతకాయలు-65, నిమ్మ (డజను)-36/30, కొత్తిమీర-5/10, పుదీనా-5/15, ముల్లంగి-18, పచ్చిమామిడి-20/25. నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (కిలో రూ.ల్లో) వర్తిస్తాయి. - న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు

HCG The Specialist in Cancer Care
సిటీ క్యాన్సర్ సెంటర్
చలసాని వెంకట కృష్ణయ్య వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2
ఫోన్: 0866-2436661, 2432180, 9885260759
ఈవినింగ్ క్లినిక్స్
ప్రతి రోజు 5 to 7 PM అపాయింట్‌మెంట్స్ కొరకు
డా॥ ఎం. గోపీచంద్ M.S., M.Ch., DNB., Surgical Oncologist
డా. కె. లక్ష్మీప్రియదర్శిని MD., DM., Medical Oncologist
డా.. వి.ఎస్.ఎన్. రావు DCP, DMRT., MD (RT)., Radiation Oncologist
నవ్యాంధ్రప్రదేశ్‌లో అత్యంత అనుభవజ్ఞులైన అతిపెద్ద క్యాన్సర్ వైద్య బృందం గల హాస్పిటల్

న్యాయవాదులకు రక్షణ కల్పించాలని డిమాండ్

సమావేశంలో పాల్గొన్న ఏకే బాషా, చిత్రంలో సతీష్‌బాబు, సుధీర్‌బాబు, సుభాని, రాజ్యలక్ష్మి, అంజనేయులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో న్యాయవాది మహ్మద్ ఖదీర్ దారుణ హత్యను బెజవాడ బార్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయవాదుల సంఘం ఖండించింది. సోమవారం బీబీఏ హాలులో బీబీఏ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు ఏకే బాషా ఆధ్వర్యంలో మానవ హక్కుల పరిరక్షణపై న్యాయవాదుల సమావేశం జరిగింది. న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇటీవల హత్యకు గురైన న్యాయవాది హత్య కేసు విచారణకు ప్రత్యేక కోర్టును ఏర్పాటు చేసి కేసులను త్వరితగతిన విచారణ పూర్తి చేయాలని కోరారు. పోలీసులు మెతక వైఖరిని విడనాడి చట్టాన్ని కాపాడే న్యాయవాదులకు రక్షణ కల్పించాలన్నారు. తిరుపతిలో రాష్ట్ర పౌర హక్కుల సంఘం సమావేశంలో పాత కార్యక్రమ ముద్రించారంటూ పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది అయిన కె.క్రాంతిచైతన్యపై తిరుపతి పోలీసులు అక్రమంగా దేశద్రోహం కేసు బనాయించడం సరికాదన్నారు. చిన్న తప్పులకు న్యాయవాదులపై దేశద్రోహం కేసులు పెట్టటాన్ని ఖండిస్తూ ఆ కేసును పునర్విచారించాలని తీర్మానం చేశారు. న్యాయవాదులు పిచుక శ్రీనివాస్, వేముల రవీంద్రనాథ్, సతీష్‌బాబు, రవిబాబు, సుభాని, రాజ్యలక్ష్మి, టి.అంజనేయులు, కె.వి.రంగారావు, పిల్లా శ్రీనివాసరావు, పలగాని రవి తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో రూ.ల్లో)

విజయవాడ: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 ఉడెడ్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234. ఉభయ గోదావరి జిల్లాల్లో & ప్రకాశం జిల్లాలో లిఫ్టింగ్ ధర - 128, 137, 118 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

ప్రకటన

[illegible]

ఇట్లు, ముప్పా శ్రీకాంత్, అడ్వకేట్ [illegible] తేది: 16-02-2026 [illegible] 9533830605

పూల్ ఫైనల్‌కు 'కేఆర్‌యూ' నెట్‌బాల్ జట్టు

తలపడుతున్న కృష్ణా (ఆరంజ్ జెర్సీ), దావణగెరి (గ్రీన్ జెర్సీ) వర్సిటీల క్రీడాకారిణులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక మారిస్ స్టెల్లా కళాశాలలో కృష్ణా వర్సిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా నెట్‌బాల్ పోటీల్లో ఆతిథ్య కృష్ణా విశ్వవిద్యాలయం (కేఆర్‌యూ) జట్టు పూల్ 'సి'లో ఫైనల్‌కు దూసుకెళ్లింది. మూడో రోజైన సోమవారం జరిగిన నాకౌట్ దశ పూల్ సెమీఫైనల్స్ మ్యాచ్‌ల్లో పూల్ 'ఎ'లో సావిత్రి బాయి పులే వర్సిటీ (మహారాష్ట్ర) జట్టు... హరియాణా స్పోర్ట్స్ వర్సిటీ (హరియాణా) జట్టుపై, పూల్ 'బి'లో హేమచంద్ యాదవ్ వర్సిటీ (దుర్గ్) జట్టు.. అటల్ బిహారీ వాజ్‌పేయీ వర్సిటీ (బిలాస్‌పూర్) జట్టుపై, పూల్ 'సి'లో కృష్ణా వర్సిటీ (ఆంధ్రప్రదేశ్) జట్టు.. దావణగెరి వర్సిటీ (కర్ణాటక) జట్టుపై, పూల్ 'సి'లో కవికులగురు కాళిదాస్ సంస్కృత వర్సిటీ (మహారాష్ట్ర) జట్టు.. సర్వజనిక్ వర్సిటీ (సూరత్) జట్టుపై, పూల్ 'డి'లో కాలికట్ వర్సిటీ (కేరళ) జట్టు... మంగుళూరు వర్సిటీ (కర్ణాటక) జట్టుపై విజయం సాధించి పూల్ ఫైనల్‌కు చేరుకున్నాయి. సీహెచ్ చరణ్‌సింగ్ వర్సిటీ (మీరట్), పంజాబ్ వర్సిటీ (చండీగఢ్), దిల్లీ వర్సిటీ (దిల్లీ) జట్లు గత ఏడాది తొలి మూడు స్థానాల్లో నిలవడంతో.. నేరుగా పూల్ ఫైనల్ మ్యాచ్‌ల్లో తలపడతాయి. ఆతిథ్య వర్సిటీ జట్టు విజయపరంపర కొనసాగిస్తోంది. పూల్ 'డి'లో కాలికట్, మంగుళూరు వర్సిటీ జట్ల మధ్య పోటీ ఆసక్తిగా సాగింది. మంగళవారం పూల్ ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయి. మధ్యాహ్నం నుంచి లీగ్ పోటీలు ప్రారంభమవుతాయని పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి జె.నవీన లావణ్యలత తెలిపారు.

ఏప్రిల్ 1లోగా 'అగ్నివీర్'కు దరఖాస్తుల ఆహ్వానం

సింధియా (విశాఖపట్నం), న్యూస్‌టుడే : అగ్నివీర్‌ల నియామకం-2027కు గాను ఏప్రిల్ ఒకటో తేదీలోగా అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది. కనీసం పదో తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని తెలిపింది. రాత పరీక్ష తెలుగులో రాసే వెసులుబాటు ఉందని వెల్లడించింది. 21 నుంచి 27 ఏళ్లకు వయోపరిమితి పెంచడం జరిగిందని స్పష్టం చేసింది. మరిన్ని వివరాలకు 0891-2756959 ద్వారా సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది. శ్రీకాకుళం నుంచి ఎన్టీఆర్ జిల్లా వరకు అభ్యర్థులు దరఖాస్తులను నమోదు చేసుకోవాలని కోరింది.

నకిలీ విడిభాగాల కేసు దర్యాప్తు ముమ్మరం

పటమట, న్యూస్‌టుడే: అశోక్ లేల్యాండ్ నకిలీ విడి భాగాల విక్రయం కేసు దర్యాప్తును పటమట పోలీసులు ముమ్మరం చేశారు. ఆటోనగర్‌లోని మూడు దుకాణాల్లో కంపెనీకి చెందిన అసలు విడి భాగాలకు ఏ మాత్రం తీసిపోని విధంగా నకిలీవి తయారు చేసి విక్రయిస్తున్నట్లు కంపెనీ ప్రతినిధి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఆటో నగర్‌లో సుమారు 2 వేల మెకానిక్ షాపులు ఉన్నాయి. లారీల మరమ్మతుల కోసం ఇతర జిల్లాల నుంచి కూడా ఆటో నగర్‌కు వస్తుంటారు. దాన్ని అదనుగా చేసుకొని కొంతమంది దుకాణదారులు నకిలీ విడిభాగాలను విక్రయిస్తున్నారు. ప్యాకింగ్‌లో ఎలాంటి తేడా లేకుండా తయారు చేయడంతో కొనుగోలుదారులు కూడా కనిపెట్టలేకపోతున్నారు. గతంలో కూడా ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. ☛ పోలీసులు స్వాధీనం చేసుకున్న విడి భాగాలు అచ్చం అశోక్ లేల్యాండ్ కంపెనీ భాగాలుగా ఉండడంతో నిర్ధారణ కోసం ఆ కంపెనీకి పోలీసులు లేఖ రాయనున్నారు. అసలు విడి భాగాలను పటమట పోలీసులకు అందజేస్తే.. వాటితో పాటు నకిలీ విడి భాగాలను ల్యాబ్‌కు పంపనున్నారు. వచ్చిన నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటారు. దుకాణదారులు మాత్రం తమ వద్ద బిల్లులు ఉన్నాయని పోలీసులకు చెబుతున్నారు. దిల్లీలో కొనుగోలు చేసినట్లు పేర్కొంటున్నారు.

కిడ్నీ వ్యాధితో ఒకరి మృతి

బాలాజీ (పాత చిత్రం)

వినగడప(గంపలగూడెం), న్యూస్‌టుడే : మండలంలోని వినగడప శివారు తండాలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న లకావతు బాలాజీ(65) సోమవారం మృతి చెందారు. బాలాజీ పదేళ్ల కిందట మూత్రపిండాల వ్యాధికి గురై చికిత్స తీసుకుంటున్నారు. కూలి పనులపై జీవనం సాగిస్తున్న కుటుంబం కావడంతో ఆసుపత్రికి వెళ్లి వైద్యం చేయించుకునే పరిస్థితి లేదని, దీంతో కొంత కాలంగా మంచానే ఉంటూ మందులు వేసుకుంటున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ క్రమంలో వ్యాధి ముదరడంతో చనిపోయారన్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. రెండు నెలల కిందటే ఇతని అల్లుడు సత్య కూడా కిడ్నీ వ్యాధితో మృతి చెందారు. వినగడప తండాలో కూడా మూత్రపిండాల బాధితులు అధికంగా ఉన్నారు.

ట్రాక్టర్ బోల్తా.. రైతు దుర్మరణం

మధుసూదనరావు

చౌటపల్లి(వీరులపాడు), న్యూస్‌టుడే: వీరులపాడు మండలం చౌటపల్లిలో సోమవారం ట్రాక్టరు నడుపుతూ ఇంటికి వస్తున్న రైతు గురిజాల మధుసూదనరావు(47) ప్రమాదవశాత్తు అదే ట్రాక్టరు కిందపడి మృతిచెందారు. పొలం పనులు ముగించుకొని వస్తున్న క్రమంలో జరిగిన ఈ ప్రమాదంలో మధుసూదనరావు అక్కడికక్కడే మృతి చెందారు. ఆయనకు భార్య, కొడుకు, వివాహమైన కూతురు ఉన్నారు.

బాల్‌బ్యాడ్మింటన్ విజేత విశాఖ ఈస్ట్‌కోస్ట్ రైల్వే జట్టు

కౌతవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలంలోని కౌతవరం జడ్పీ హైస్కూల్ ఆవరణలో మూడు రోజులపాటు నిర్వహించిన జాతీయ స్థాయి ఇన్విటేషన్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో విశాఖ ఈస్ట్‌కోస్టు రైల్వే జట్టు విజేతగా నిలిచింది. తెలంగాణా, ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఒడిశా రాష్ట్రాలకు చెందిన 17 పురుష జట్లు ఈ పోటీలలో పాల్గొనగా లీగ్, సూపర్ లీగ్ దశలుగా నిర్వహించారు. విజేతగా విశాఖ రైల్వే జట్టు, రన్నర్‌గా చెన్నై ఐసీఎఫ్ జట్టు, మూడవ స్థానాన్ని చెన్నై ఎస్ఆర్ఎం యూనివర్సిటీ జట్టు, నాల్గవ స్థానాన్ని సికింద్రాబాద్ ఎస్‌సీఆర్ స్పోర్ట్స్ క్లబ్, ఐదవ స్థానాన్ని చెన్నై టీబీఆర్ తిరువత్తూర్ జట్లు సాధించాయి. విజేత విశాఖ జట్టుకు రూ.40 వేల నగదు, ట్రోఫీని ముఖ్యఅతిథి నాట్స్ మాజీ అధ్యక్షులు గుత్తికొండ శ్రీనివాస్ అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎం.శివశంకర్, జీఈసీ ప్రిన్సిపల్ బి.కరుణకుమార్, వడ్లమూడి యుగంధర్, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, వడ్లమూడి దేశ్‌పతి, సమ్మెట నాగయ్య, మణికుమార్, రాంప్రసాద్, కృష్ణప్రసాద్, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు. జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికైన పింగళి లక్ష్మీనారాయణను సత్కరించారు.

విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న శ్రీనివాస్ తదితరులు

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్ క్యాష్ ✆ 81422 92071

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166

BUSINESS OFFER

ప్రముఖ కంపెనీకి జిల్లాలో కొన్ని ఏరియాలలో ఫ్రాంఛైజ్ నిర్వహించుటకు కో-ఆర్డినేటర్స్ కావలెను. లైఫ్ టైం మంచి ఆదాయం. ఆసక్తిగల వారు. ✆ 90909 00069.

FINANCIAL SERVICES

Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు EMI వాయిదా పద్ధతిలో పర్సనల్ ఫైనాన్స్, అన్నితరగతుల వారికి స్థిరాస్తులపై ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 73862 01191.

REAL ESTATE

FLAT FOR SALE

Flat for Sale Vignesh Apartment D/No. 56-4-23/B, Block 2 G1, Ground Floor N.R. Rythubazar Patamata Vijayawada. ✆ 77024 44575.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

JOBS

శ్రీశ్రీశ్రీ హోటల్, బైపాస్ రోడ్, ఖమ్మం నందు పనిచేయుటకు జనరల్ మేనేజర్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 9949911636.

ప్రైవేట్ ప్రీమియం సెలబ్రేషన్ కంపెనీలో సర్వీస్ సపోర్ట్ అసోసియేట్స్ కావలెను. వయస్సు: 20-28. ఇంటర్, పైచదువు పూర్తిచేసిన వారు అప్లై చేయవచ్చు. ఈవెంట్ సెటప్; క్లయింట్ హ్యాండ్లింగ్, టీమ్‌తో సమన్వయం చేయగలగాలి. మాసిక వేతనం ₹ 12000+ పనితీరు ఆధారిత బోనస్, గ్రోత్. ✆: 97050 54262.

Wanted Female Tele callers & Councellors. Qly: B.Tech. Exp: Freshers & Experienced. Salary: 15 to 20K ✆ 97045 64441

Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives, ✆ 98493 94835, 70753 45527.

Programmes Coordinator required at FAPCCI. Graduation and 1-2 yrs. exp. send Resume: info@fapcci.in or Whatsapp: 9391422821.

NTR, కృష్ణాలో, జగ్గయ్యపేట, కైకలూరు, పామర్రు, అవనిగడ్డ, గుడివాడలో మార్కెటింగ్‌కు PROలు కావలెను. జీతం: 40K, 50K, 60K. ✆ 89195 20094

విజయవాడ పోరంకి మురళీ రిసార్ట్స్‌కి స్టాఫ్ కావలెను. Tata Ace డ్రైవర్ ★ ట్రాక్టర్ డ్రైవర్ ★ వెల్డర్ ★ ఫిట్టర్ ★ కార్పెంటర్ ★ ఎలక్ట్రీషియన్ ★ప్లంబర్. ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 72888 85598, 90109 01041

శ్రీ వెంకటేశ్వర రైస్ ఆగ్రో ఇండస్ట్రీస్ నందిగామ, కృష్ణాజిల్లా, నూకలు, బీరు ట్రేడింగ్ ప్రారంభిస్తున్నాము. అనుభవమున్న స్టాఫ్ కావలెను. శాలరీ+కమీషన్. ✆ 89779 27069/ 17069, 98481 57069.

రామవరప్పాడు, బెంజ్‌సర్కిల్ ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. శాలరీ: 13వేలు-15వేలు 12గం|| డ్యూటీ. వ:50లోపు స్పాట్ జాయినింగ్ ✆ 97034 65118

సింగ్‌నగర్, కానూరు ఏరియాలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ (నైట్ డ్యూటీలు) కావలెను. శాలరీ: 13,000/- అర్హత: 10th, 50 సం||లోపు వారు. ✆ 88014 97437

విజయవాడ నందు ఆటోమొబైల్ & ఇండస్ట్రియల్ -సేల్స్ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్-1 శాలరీ 18,000/- వ. 18-30సం||లు. వేర్‌హౌస్ నందు పనిచేయుటకు హెల్పింగ్ బాయ్స్-3 శాలరీ 14,000/- వ.18-30సం||గల పురుషులు కావలెను. ఆదివారం శెలవు. ✆ 91602 22389

ప్రముఖ కంపెనీ కొరకు ఇంటర్ పాసై 20Yrs+ M/F, టీం లీడర్స్, టెలీ కాలర్స్ Asst. మేనేజర్స్. జీ: UPto 15,000- Incen. ✆ 70957 91736.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్ట్‌లో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరువూరు

• తిరువూరు • మైలవరం

పర్యవేక్షిస్తున్న అచ్చారావు, ఏసుపాదం

రహదారి మరమ్మతు పనులు ప్రారంభం

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : మచిలీపట్నం- నూజివీడు- కల్లూరు రహదారి మరమ్మతులకు రూ.89 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని ఆర్‌అండ్‌బీ ఏఈ అచ్చారావు తెలిపారు. ఈ మేరకు సోమవారం మండల పరిధిలోని రేపూడి తండా, కుమ్మరికుంట్ల తండా, ఎ.కొండూరు తండాల్లో జరుగుతున్న పనులను ఆయన ప్రారంభించారు. వర్క్ ఇన్‌స్పెక్టర్ ఏసుపాదం పర్యవేక్షించారు.

డేటా ఎంట్రీ శిక్షణకు దరఖాస్తులు

మైలవరం, న్యూస్‌టుడే : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డేటా ఎంట్రీ ఆపరేటర్ కోర్సుపై రెండు నెలల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ రంగారావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీనివాసరావు సోమవారం తెలిపారు. పదో తరగతి నుంచి పీజీ వరకు ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువత ఈ నెల 22వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు.

గర్భిణులకు సూచనలిస్తున్న వైద్యులు కుసుమ కుమారి, రత్నశ్రీ

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందన: రెడ్డిగూడెం 2వ వార్డులోని డ్రెయిన్లలో పూడిక పేరుకుందని స్థానికులు 'ఈనాడు' మేమున్నాం... మీకు తోడుగా ద్వారా సమస్యను అధికారులకు తెలిపారు. పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి ఎస్.నాగబాబు స్పందించి పారిశుద్ధ్య కార్మికులను పంపించి పూడిక తీయించారు. **- న్యూస్‌టుడే, రెడ్డిగూడెం**

? వెంకటాపురం గ్రామంలోని రెడ్ల బజారులో పంచాయతీ బోరు మరమ్మతులకు గురై నీటి కోసం అవస్థలు పడుతున్నాం. తక్షణమే మరమ్మతులు చేపట్టాలి. **-వై.రామకృష్ణా రెడ్డి, గ్రామస్థుడు** ✔ సమస్య మా దృష్టికి వచ్చింది. సిబ్బందిని పంపించి బోరుకు మరమ్మతులు చేయించి నీటి సరఫరాను పునరుద్ధరిస్తాం. సమస్య పరిష్కరిస్తాం. **- రాజా, గ్రామ పంచాయతీ కార్యదర్శి**

? మునగపాడు పాల కేంద్రం సమీపంలో పంచాయతీ బోరు మరమ్మతులకు గురవడంతో నీటి కోసం అవస్థలు పడుతున్నాం. **- కోటేశ్వరరావు గ్రామస్థుడు**

✔ సమస్య మా దృష్టికి వచ్చింది. సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తాం. **- మనోజ్ పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, జి.కొండూరు**

ఆలయంలో పూజలు

చందర్లపాడు, న్యూస్‌టుడే: పొక్కునూరులోని గంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సోమవారం సందర్శించారు. స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించారు. భక్తులు దేవస్థానానికి వితరణగా సమర్పించిన నూతన రథం ఊరేగింపును ప్రారంభించారు. అనంతరం గ్రామస్థులు దేవినేనిని సత్కరించారు. గుడిమెట్లలో భక్తులు కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఊరేగింపు చేపట్టారు.

హుండీ కానుకల లెక్కింపు నేడు

జగ్గయ్యపేట గ్రామీణం: ముక్త్యాల శ్రీకోటిలింగ హరిహర మహాక్షేత్రంలో భక్తులు హుండీలో వేసిన కానుకలను మంగళవారం లెక్కించనున్నారు. ఉదయం దేవాదాయ, ధర్మాదాయ అధికారుల సమక్షంలో లెక్కిస్తున్నట్లు ఈఓ హరి దుర్గా నాగేశ్వరరావు తెలిపారు.

కాలువల కబ్జా.. అక్రమార్కుల దర్జా

జి.కొండూరు, న్యూస్‌టుడే

చెవుటూరులో ఆక్రమణకు గురైన ఎన్నెస్పీ కాలువ

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరావతి శాశ్వత రాజధాని కావడంతో స్థిరాస్తి వ్యాపారం ఊపందుకున్న విషయం తెలిసిందే. దీనికి తోడు జి.కొండూరు మండలం సీఆర్‌డీఏ పరిధిలో ఉండడంతో స్థిరాస్తి వ్యాపారులు జోరుగా భూములు కొనుగోలు చేయడం ప్రారంభించారు. ఇది ఒక ఎత్తైతే గ్రామాల చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ భూములను రైతులు నుంచి తక్కువ ధరకు కొనుగోలు చేసి, నిబంధనలను తుంగలో తొక్కి రాళ్లు పాతేసి అందినకాడికి విక్రయించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ఈ క్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ భూముల పక్కనే ఉన్న ఎన్నెస్పీ కాలువలను సైతం కలిపేసుకుని రహదారుల నిర్మాణం చేస్తు మరింత ఎక్కువ ధరకు అమ్ముకొనేందుకు ఉపక్రమిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. ఇలా ఎన్నెస్పీ కాలువలను పూడ్చి వేస్తే భవిష్యత్తులో వ్యవసాయం చేసుకునేందుకు సాగు నీరందక ఇబ్బందులు ఎదుర్కొనక తప్పదని అన్నదాతలు వాపోతున్నారు. పంట పొలాల్లో బోర్లు లేని వారు ఇప్పటికీ ఎన్నెస్పీ కాలువలు, చెరువులను ఆధారంగా చేసుకుని పంటల పండించుకుంటున్నామని కర్షకులు చెబుతున్నారు. కాలువలు కనుమరుగైతే పొలాలకు సాగు నీరందక బీడు భూములుగా మారే ప్రమాదముందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆక్రమణలను తొలగించాలని కోరుతున్నారు.

నోటీసులు అందజేసి...

జి.కొండూరు పోలీస్ స్టేషన్ సమీపంలోని ఫర్జానా హోటల్ ఎదురుగా నూతనంగా నిర్మించిన అనుమతులు లేని లేఔట్‌కు సంబంధించిన వ్యక్తి 40 అడుగుల రహదారిని నిర్మించేందుకు పక్కనే ఉన్న ఎన్నెస్పీ మైనర్ కాలువను కలిపేసుకున్నాడు. దాదాపు రోడ్డు నిర్మాణం చేపట్టిన తర్వాత గ్రావెల్‌తో సరిచేశాక సమాచారం తెలుసుకున్న అధికారులు నోటీసులు అందజేశామని తెలిపారు. మరో చోట చెవుటూరు బైపాస్ రోడ్డు సమీపంలో శివసాయి హోటల్ ఎదురుగా ఎన్నెస్పీ కాలువను ఆక్రమించి లేఔట్‌కు దారి వేసుకున్నారు. ఎన్నెస్పీ మైనర్ కాలువ దాదాపు 45 అడుగుల వెడల్పుతో ఇరుపక్కల ట్రాక్టర్ వెళ్లే దారి ఉండాలి. ప్రస్తుతం ఆక్రమణల మూలంగా 10 అడుగుల వెడల్పు కూడా లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై సంబంధిత ఎన్నెస్పీ సహాయక ఇంజినీరు నారాయణను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఆక్రమణ సమాచారం తెలుసుకుని రహదారి నిర్మాణం నిలిపేయాలని ఆక్రమణదారులకు నోటీసులు అందించామని చెప్పారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

జి.కొండూరు, న్యూస్‌టుడే : అనురాగ్ హెల్త్ కేర్, వాసన సీతారావమ్మ అంజయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యులు కుసుమ కుమారి, రత్నశ్రీ గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించి పలు సూచనలు వారికి చేశారు. ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ వాసన నాగమల్లేశ్వరరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

'చలో విజయవాడ' విజయవంతానికి పిలుపు

మైలవరం, న్యూస్‌టుడే : ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు కోరుతూ ఈ నెల 25న చేపట్టిన 'చలో విజయవాడ' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏపీ రాష్ట్రోపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి కె.బసవయ్య సోమవారం కోరారు. ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన అంశాలను ఇప్పటికైనా అమలు చేయాలన్నారు. 12వ పీఆర్‌సీ కమిటీ ఏర్పాటు, పెండింగ్ డీఏల చెల్లింపులు, సీపీఎస్ రద్దు వంటి సమస్యల పరిష్కారానికి పోరాడుతున్నట్లు ఆయన చెప్పారు.

సైకిల్ యాత్రలో ఎమ్మెల్యే శ్రీనివాసరావు, పోలీసు అధికారులు, విద్యార్థులు

మత్తు పదార్థాలు వద్దు.. జీవితమే ముద్దు

తిరువూరు, న్యూస్‌టుడే : సమాజాన్ని నాశనం చేసే మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు సూచించారు. 'డ్రగ్స్‌పై దండయాత్ర' కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న సైకిల్ యాత్ర సోమవారం తిరువూరులోని వాహిని ఇంజినీరింగ్ కళాశాల వద్ద నుంచి బైపాస్ రోడ్డు వై-జంక్షన్ మీదుగా కొనసాగి తిరిగి కళాశాల వద్దకు చేరుకుంది. అనంతరం కళాశాల ఆవరణలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. అడ్మిన్ డీసీపీ సరిత, రూరల్ డీసీపీ లక్ష్మీనారాయణ, ఏసీపీ ప్రసాదరావు, సీఐ.గిరిబాబు, ఎస్సైలు శతకర్ణి, గౌరీశ్వరి, సిబ్బంది, విద్యార్థులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సిమెంటు రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

తిరువూరు, న్యూస్‌టుడే : తిరువూరు పట్టణంలోని పలు వార్డుల్లో సిమెంటు రహదారుల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే శ్రీనివాసరావు శంకుస్థాపన చేశారు. పనుల్లో నాణ్యత, గడువు లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

మొక్కు తీర్చుకునేందుకు తరలిన తెలుగు తమ్ముళ్లు

జి.కొండూరు, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం, మైలవరం నియోజకవర్గ ఎమ్మెల్యేగా వసంత వెంకట కృష్ణప్రసాద్ విజయం సాధిస్తే తమిళనాడులోని వేళాంగిణి ఆలయానికి వస్తామని మండలంలోని గ్రామాల తెలుగు తమ్ముళ్లు మొక్కుకున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం జి.కొండూరు నుంచి సూదిరెడ్డి సురేష్, బేతపూడి నరసయ్య, బట్టపర్తి రాజు, భట్టిప్రోలు నాగేశ్వరరావు, మంతెన శ్రీనివాసరావు కారులో వేళాంగిణి బయలుదేరగా తెదేపా మండల అధ్యక్షుడు వేములకొండ వెంకటేశ్వరరావు వీరిని అభినందించి సాగనంపారు.

గోసవీడులో శివపార్వతుల కల్యాణం

గంపలగూడెం: క్రతువులో పాల్గొన్న భక్తులు

కొత్త రెడ్డిగూడెంలో గ్రామోత్సవం

వైభవంగా కల్యాణ మహోత్సవాలు

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండలంలోని గంపలగూడెం, గోసవీడు, వినగడప, పెనుగొలను తదితర గ్రామాల్లో ఆదివారం రాత్రి శివ పార్వతుల కల్యాణం నిర్వహించారు. పలువురు దంపతులు పీటలపై ఆశీనులై కన్యాదాన క్రతువులో పాల్గొన్నారు. సోమవారం ఆయా గ్రామాల్లో కల్యాణం జరిపించిన ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం చేశారు.

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : కొత్త రెడ్డిగూడెం గ్రామంలోని కాశీ రామలింగేశ్వర స్వామి కల్యాణాన్ని ఆదివారం రాత్రి నిర్వహించారు. పలువురు భక్తులు స్వామి వారికి పూజలు చేశారు.

జి.కొండూరు, న్యూస్‌టుడే : స్థానిక పార్వతీ సమేత అమృత లింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం శాంతి కల్యాణం నిర్వహించారు. రాత్రికి రథోత్సవాన్ని భక్తుల కోలాటాల మధ్య సందడిగా చేపట్టారు. భక్తులు పాల్గొని ప్రసాదం స్వీకరించారు.

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : ఇబ్రహీంపట్నం గ్రామీణ మండలం మూలపాడులోని బాలత్రిపుర సుందరి సమేత విరూపాక్షేశ్వర స్వామి, గుంటుపల్లిలోని కాశీ విశ్వేశ్వర విశాలాక్షి, ఇబ్రహీంపట్నం ఎన్టీటీపీఎస్ ఏ.కాలనీ ఉమాసహిత శక్తి విశ్వేశ్వర స్వామి ఆలయాల్లో ఆదివారం రాత్రి లింగోద్భవకాల మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు చేశారు. అంతక ముందు శివ కల్యాణం నిర్వహించారు.

జి.కొండూరులో కోలాట ప్రదర్శన

మూలపాడు విరూపాక్షేశ్వర స్వామి ఆలయంలో..

జి.కొండూరు : స్వామి రథం లాగుతూ..

కొనసాగిన తిరునాళ్లు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : కొండపర్వలోని శ్రీభ్రమరాంబికా మల్లేశ్వర స్వామి వారి తిరునాళ్లు రెండో రోజు సోమవారం సందడిగా జరిగింది. ఉదయం స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. శర్మ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. తహసీల్దార్ లక్ష్మీకల్యాణి, ఎంపీడీవో చిన్న రాట్నాలు, ఆర్ఐ సుజాత, ఉత్సవ కమిటీ, ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

19న అంగన్‌వాడీ ఆయా పోస్టుల భర్తీకి ముఖాముఖి

గంపలగూడెం, న్యూస్‌టుడే : ఐసీడీఎస్ తిరువూరు ప్రాజెక్టు పరిధిలోని 19 అంగన్‌వాడీ కేంద్రాల్లో సహాయకురాలు(ఆయా) పోస్టులు భర్తీ చేసేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 19న తిరువూరు ఆర్డీవో కార్యాలయంలో ఉదయం 8 నుంచి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని సీడీపీవో పి.కృష్ణకుమారి సోమవారం తెలిపారు.

చిన్న పురుగు.. ప్రాణానికి చేటు

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినం నేడు

చిన్నారులు, విద్యార్థులకు బిళ్లల పంపిణీకి ఏర్పాట్లు

గంపలగూడెం, న్యూస్‌టుడే

కడుపులో నులిపురుగును నిర్లక్ష్యం చేస్తే చిన్నా, పెద్ద తేడా లేకుండా ప్రాణానికి చేటు తెస్తాయి. ఆహారంతో పాటు కడుపులోకి చేరి శరీరాన్ని నిస్సత్తువకు గురి చేస్తాయి. ఒకటి నుంచి 18 ఏళ్ల మధ్య వయసున్న బాలబాలికల్లో నులిపురుగుల సమస్య తీవ్రంగా ఉంటుంది. దాన్ని కడుపులోని నులిపురుగులు శరీరంలో, మానసికంగా ఆరోగ్యంగా ఉండాలి. ఈ నేపథ్యంలో ఏటా రెండు సార్లు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాలు, కళాశాలల్లోని విద్యార్థులు, అంగన్‌వాడీ చిన్నారులకు నులిపురుగు నిర్మూలనకు ఆల్బెండజోల్ బిళ్లలు మింగిస్తున్నారు. నేడు జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా చిన్నారులు, విద్యార్థులతో బిళ్లలు మింగించేందుకు వైద్యారోగ్య శాఖ ఏర్పాట్లు చేసింది.

భోజనానంతరం..: తిరువూరు నియోజకవర్గంలో 264 అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదైన 12,886 మంది ఏడాది వయసు దాటిన చిన్నారులు, 314 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లోని 36,161 మంది విద్యార్థులకు మంగళవారం మధ్యాహ్న భోజనానంతరం ఈ బిళ్లలు మింగిస్తారు. నులిపురుగులు కడుపులో వృద్ధి చెందితే చిన్నారుల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, ఆందోళన, కడుపు నొప్పి, వికారం, వాంతులు, అతిసారం, మలంలో రక్తం వంటి రుగ్మతలతో బాధపడతారు.

తిరువూరు నియోజవర్గంలో నులిపురుగు మందుల పంపిణీ వివరాలు..

మండలం	అం	పిల్లలు	వి	విద్యార్థులు
గంపలగూడెం	77	3,200	84	6,876
ఎ.కొండూరు	54	1,857	58	4,620
విస్సన్నపేట	70	4,557	85	11,079
తిరువూరు	63	3,272	87	13,586

అం: అంగన్‌వాడీలు వి: విద్యాలయాలు

ఆరు నెలలకోసారి.. కడుపులో నులిపురుగుల నిర్మూలనకు ఆరు నెలలకోసారి బిళ్లలు మింగాలి. మాత్రలతో ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవు. ఇప్పటికే బడులకు, అంగన్‌వాడీ కేంద్రాలకు వీటిని సరఫరా చేశాం. శరీరంలో నులి పురుగులు తిష్ఠ వేస్తే రక్తాన్ని పీల్చుతూ.. ఆహార శోషణ జరగకుండా అడ్డుకుంటాయి.

- ఎ.కనకదుర్గాభవాని, చౌటపల్లి పీహెచ్‌సీ వైద్యురాలు

ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయాలు

వ్యాపారులతో మాట్లాడుతున్న చిట్టిబాబు, వాసు

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : చౌక ధరలకు కూరగాయలు దొరకడంతో పాటు రైతుల పంటకు మంచి ధర లభించేలా ఆలోచనతో ప్రభుత్వం రైతు బజార్లను ఏర్పాటు చేసిందని కొండపల్లి పురపాలిక సంఘ ఛైర్మన్ చిట్టిబాబు అన్నారు. ఇబ్రహీంపట్నం రైతు బజారును ఏఎంసీ ఛైర్మన్ నర్రా వాసుతో కలిసి ఆయన సోమవారం సందర్శించి వ్యాపారులతో మాట్లాడారు. ఇబ్రహీంపట్నం రైతుబజార్‌పై అనేక ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. అయితే వాటన్నింటిని స్థానిక వ్యాపారులు పోగొట్టాలని సూచించారు. అదే విధంగా దుకాణాల నిర్వాహకులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.

వైజ్ఞానిక విషయాలు అలవర్చేందుకే పోటీలు

కొండపల్లి, న్యూస్‌టుడే : సైన్స్ ప్రయోగాల ద్వారా విద్యార్థుల్లో విస్తృతమైన ఆలోచన ధోరణి పెంపొందుతుందని వైద్యుడు సీతారామారావు అన్నారు. జనవిజ్ఞాన వేదిక కొండపల్లి పట్టణ కమిటీ సమావేశం సోమవారం స్థానికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజ్ఞానిక విషయాలను అలవర్చేందుకు జనవిజ్ఞాన వేదిక 35 సంవత్సరాల నుంచి విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్టులు నిర్వహిస్తుందని చెప్పారు. వీటిల్లో ఇన్నోవేషన్- టెక్నాలజీ, పర్యావరణం- వ్యవసాయం వంటివి నిర్వహించనున్నామని తెలిపారు. అనంతరం రాష్ట్ర స్థాయి పోటీలకు సంబంధించిన గోడప్రతులను జవివే సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో కామేశ్వరరావు, సర్దార్ సాహెబ్, ప్రసాద్, నాగరాజు, డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న జవివే సభ్యులు

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATION AT KHAMMAM

ARB. No. 135 of 2025

M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Khammam branch, H.No. 11-4-16&17, Sri Harsha Complex, Wyra Road, Khammam, Rep. by its Chief Manager and Foreman Sri P.Hanumantha Rao, S/o. Suryanarayana, A/a. 69 yrs., R/o. Khammam ...Disputant

Versus

Sri A.Bikshalu & Others ...Opponents

To,

1. Arepalli Bikshalu S/o. Pullaiah, Age: 49 Years, School Asst(PS) ZPHS, Gollamudi, Nandigama (M), Krishna Dist., R/o. H.No. 1-117/16/A/1, Sidha Reddy Bazar, 4th Lane, Near KVR Hospital Lane, Madhira (P&M), Khammam Dist.,

2. Kankam Udaya Bhanu, W/o. P. Issac, age: 49 years, Language Pandit, (Hindi), ZPHS Jilugumadu(P), Madhira(m), Khammam Dist., R/o H.No.2-60/A/A1, Sainagar Colony, Opp: Maruthi Suzuki Show Room, Madhira (P&M), Khammam Dist.,

3. Marri Yakobu S/o. Yohanu, Age: 42 Years, School Asst (Phy. Education) ZPHS, Arlapadu, Gampalagudem(M), Krishna Dist., R/o H.No.9-11, Nemali (P), Gampalagudem (M), Krishna Dist..

Whereas the above Disputant filed the Arbitration Dispute for recovery of money of Rs. 4,49,700/- against you and others and whereas the above Arbitration Dispute is posted to **Dt. 3-3-2026** for your appearance.

Take notice that, in default of your appearance in person before the Deputy Registrar of Chits/ Arbitrator, Khammam on the above said date at 11.30 A.M. the matter will be determined setting you exparte.

Sd/- **DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR :: KHAMMAM**

ఆశాల సమస్యలు పరిష్కరిస్తాం

సంఘ నేతలతో మాట్లాడుతున్న సుహాసిని

విజయవాడ పాతాసుపత్రి, న్యూస్‌టుడే: జిల్లాలోని ఆశా కార్యకర్తల సమస్యలన్నీ తప్పక పరిష్కరిస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎం.సుహాసిని హామీ ఇచ్చారు. సోమవారం జిల్లాలోని పలు యూనియన్‌లకు చెందిన ఆశా కార్యకర్తలు వారి నాయకులతో ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.

ఊటుకూరులో తరచూ ట్రాఫిక్ వెతలు

మండలంలోని ఊటుకూరులో ట్రాఫిక్ సమస్య తరచూ ఉత్పన్నమవుతోంది. సాయంత్రం వేళ వాహనాల రద్దీ అధికమై జనాల రాకపోకలకు అసౌకర్యంగా ఉంటుంది. మేజర్ పంచాయతీతో పాటు పలు గ్రామాల ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఊటుకూరు ప్రధాన కూడలిగా ఉంది. ఈ నేపథ్యంలో నెమలి వెళ్లే మలుపు నుంచి బస్టాప్ వరకు ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంటుందని గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సాయంత్రం వేళ గ్రామంలో పర్యటించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఊటుకూరు(గంపలగూడెం)**

గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

తిరువూరు, న్యూస్‌టుడే : తిరువూరు మండలం ఆంజనేయపురం గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ క్రమంలో మురుగు పారుదల సక్రమంగా జరిగేందుకు కాలువలకు సిమెంటు పైపులు ఏర్పాటు చేస్తున్నట్లు పంచాయతీ అధికారులు తెలిపారు. సర్పంచి కుటుంబరావు మాట్లాడుతూ.. గ్రామాభివృద్ధికి అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

సిమెంట్ పైపులు వేయిస్తున్న పంచాయితీ సిబ్బంది, పక్కన సర్పంచి కుటుంబరావు

రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో ప్రతిభ

మైలవరం, న్యూస్‌టుడే : రాష్ట్ర స్థాయి క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో స్థానిక పిట్‌జోన్ జిమ్ క్రీడాకారులు సత్తా చాటి పతకాలు సాధించినట్లు శిక్షకుడు వెంకట్రావు సోమవారం తెలిపారు. రాజమహేంద్రవరంలో ఆదివారం సాయంత్రం వరకు జరిగిన పోటీల్లో ఎం.ఆశ్రిత కీర్తి, రజత పతకం, ఎం.శ్రీలక్ష్మి, వి.సువర్ణ వివిధ విభాగాల్లో కాంస్య పతకాలు సాధించినట్లు చెప్పారు. పలువురు అభినందించారు.

సాధించిన పతకాలు చూపుతున్న క్రీడాకారులు

మద్యం దుకాణం తొలగించాలని వినతి

గొల్లపూడి, న్యూస్‌టుడే : కొత్తూరు తాడేపల్లి గ్రామంలోని సెయింట్ బెనెడిక్ట్ పాఠశాల సమీపంలోని మద్యం దుకాణాన్ని తొలగించాలని గ్రామస్థుడు మెండెం జమలయ్య జిల్లా కలెక్టర్ లక్ష్మీశకు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు అందజేశారు. బడి సమీపంలో మద్యం దుకాణం ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు ఇబ్బందిగా మారిందని ఆయన చెప్పారు.

అరుణానగర్ వాసులకు నాయకుల మద్దతు

కొండపల్లి, న్యూస్‌టుడే: క్రషర్ లారీల రాకపోకలతో ఇబ్బంది పడుతూ నిరసన తెలియజేస్తున్న కొండపల్లి అరుణానగర్ వాసులకు సీపీఎం, సీఐటీయూ నాయకులు సోమవారం మద్దతు పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి అరుణానగర్ వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతూనే ఉన్నారని చెప్పారు. వీరి పోరాటానికి తాము మద్దతు ఇస్తున్నామని తెలిపారు. పురపాలిక అధికారులు, ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా స్పందించకపోతే ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో అరుణానగర్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా RACPC, విజయవాడ వారి సంజాయిషీ పొంది తెలియజేయునది ఏమనగా విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ కాపురస్తులు శ్రీ నూతలపాటి నారాయణరావు గారు వారి తాలూకు స్థిరాస్తులకు సంబంధించి ఒక రిజిస్టర్డ్ వీలునామా నెం. 154/1991 ద్వారా వారి కుమారుడు నూతలపాటి వెంకటేశ్వరరావుగారికి గొల్లపూడి గ్రామం నందలి రీసర్వే నెం. 551/1 దాఖలా య. 0.18ట్లు చెందచేసినారని తదుపరి నూతలపాటి వెంకటేశ్వరరావు గారు వారి కుమార్తె మరియు అల్లుడు అయిన పోలవరపు సత్యనారాయణ మరియు సీతారత్నం గార్లకి చ.గ. 227.33లు ఒక రిజిస్టర్డ్ దఖలు దస్తావేజు నెం. 1711/1999 ద్వారా దఖలు పరిచారని తదుపరి వారు సదరు స్థలమును శ్రీమతి కందుల వీరవెంకట సత్యవతి గారికి ఒక రిజిస్టర్డ్ దస్తావేజు నెం. 2941/2010 క్రింద విక్రయించినారని తదుపరి సదరు స్థిరాస్తిని శ్రీమతి కందుల వీర వెంకట సత్యవతి గారు వారి కుమారుడు శ్రీ కందుల నాగేశ్వరరావు గారికి దఖలు పరిచి ఒక రిజిస్టర్డ్ దఖలు దస్తావేజు నెం. 1879/2019 ద్వారా చెందచేసినారని తదుపరి సదరు స్థలమునందున 'SATYA PLAZA' పేరుతో ఒక అపార్ట్‌మెంట్ బిల్డింగ్ కట్టు నిమిత్తం విజయవాడ అజిత్‌సింగ్‌నగర్ కాపురస్తులు శ్రీ కంపా వెంకటేశ్వరరావుగారి భార్య శ్రీమతి కంపా వెంకటరమణ గారితో ఒక రిజిస్టర్డ్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్ కం జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ నెం. 2442/2025 వ్రాసుకునినారని తదుపరి సదరు స్థలమునందున ఏవిధమైన డెవలప్‌మెంట్ చేయని దరిమిలా శ్రీ కందుల నాగేశ్వరరావుగారు మరియు శ్రీమతి కంపా వెంకట రమణగార్లు సదరు పైన తెలిపిన రిజిస్టర్డ్ డెలవప్‌మెంట్ అగ్రిమెంట్‌ను రద్దుపరచుకొనుచూ ఒక రిజిస్టర్డ్ రద్దు దస్తావేజు నెం. 177/2026 ద్వారా రద్దు పరుచుకొనినారని, అటులనే ఇరువురు పార్టీలు ఎవరితో ఏవిధమైన లావాదేవీలు జరపలేదని, తదుపరి ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థలమునందున శ్రీ కందుల నాగేశ్వరరావు గారు బిల్డింగ్ కట్టు నిమిత్తం నా క్లయింటు బ్యాంకు వారిని ఋణము మంజూరు చేయమని కోరుచున్నారు. కావున సదరు దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్తిపై ఎవరికైనను ఎటువంటి హక్కులు గాని, క్లయిములు గానీ, చట్టప్రకారం చెల్లదగిన అభ్యంతరములు గాని ఉన్న యెడల నాకు 7 దినములలోగా రిజిస్టర్డ్ పోస్టు ద్వారా తెలియజేయవలెను. లేనిచో సదరు ఆస్తి నిర్వివాదమైనదని భావించి సదరు ఆస్తిని తనఖాగా ఉంచుకొని నా క్లయింట్ బ్యాంకు వారు ఋణము మంజూరు చేయుదురు. తదుపరి వచ్చు క్లయిమ్‌లు గానీ, లేక అభ్యంతరములు గానీ లా ప్రకారం చెల్లవు మరియు నాక్లయింట్ బ్యాంకు వారిని బైండు చేయజాలవు.

షెడ్యూలు: యస్.టి.ఆర్. జిల్లా ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి ఇలాకా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయితీ ఏరియాలోని గొల్లపూడి గ్రామ ఆర్.ఎస్.నెం. 551/1 దాఖలా చ.గ. 213లు స్థిరాస్తి ఖాళీనివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** పోలవరపు సీతారత్నం గారి ఆస్తి, **దక్షిణం:** దేవినేని ఉమామహేశ్వరరావు, నెల్లూరు దుర్గారాణి గార్ల ఆస్తి, **పడమర:** పంచాయితీవారి బజార్, **ఉత్తరం:** నడిపినేని శివరామకృష్ణ, విజయలక్ష్మి గార్ల ఆస్తి.

ఇట్లు: **పాదర్తి పూర్ణచంద్రరావు,** అడ్వకేట్, **F.F.-1, LRK టవర్స్,** రామాలయంవీధి, కృష్ణలంక, విజయవాడ-13. **Ph: 98482 30004.**

వృథా ప్రవాహం.. మట్టికే అంటూ ఆగ్రహం

పరస్పరం అధికారులకు ఫిర్యాదు

మైలవరం, న్యూస్‌టుడే

సాధారణంగా గ్రామాల్లోని చెరువుల్లో నీరుంటే అన్నదాతలు ఆనందంగా ఉంటారు. వ్యవసాయ అవసరాలకు సరిపడా భూగర్భ జలాలు పెరుగుతాయని ఆశపడతారు. ఎక్కువ మొత్తంలో నీటిని నిల్వ చేసుకునేందుకు తంటాలు పడుతుంటారు. కానీ విచిత్రంగా మండల పరిధి గణపవరంలో అందుకు విరుద్ధంగా సాగుతోంది. తూము నుంచి నీరు వృథాగా పోతోంది. మట్టి తవ్వకాల కోసమే తరలిస్తున్నారని కొందరు, అదేం కాదు, తూముల నుంచి నీటి లీకులంటూ మరికొందరు పరస్పర ఫిర్యాదులతో వివాదంగా మార్చడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని తూర్పు చెరువు నీటి సంఘం ఎన్నిక వివాదంగా మారి ఏడాది కాలంగా కమిటీ లేకుండా ఉంది. గ్రామంలోని వర్గపోరాటంతో తరచూ అక్కడి మట్టి తోలకాల పేరిట వివాదం నడుస్తోంది. ఈ నేపథ్యంలో సోమవారం చెరువు తూము నుంచి నీరు పెద్ద ఎత్తున ప్రవహిస్తుంటే, అవసరం లేకున్నా నీరెందుకు వదిలారంటూ కొందరు అధికారులకు ఫిర్యాదు చేశారు. చెరువు మట్టిపై కన్నేసి కావాలని, రాత్రి వేళ నీటిని వృథాగా విడుదల చేస్తున్నారని అధికారులకు చెప్పారు. దాంతో తహసీల్దార్ అబ్దుల్ దరియా తమ సిబ్బందిని పంపి తూము బయటకు పోతున్న నీటిని వరిగడ్డితో పూడ్పించి ఆపేలా చేశారు. అయితే అది తాత్కాలికమేనని చెరువును ఖాళీ చేయడమే కొందరు పనిగా పెట్టుకున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై తహసీల్దార్‌ను సంప్రదించగా తూము నుంచి కొద్దిగా నీరు పోతుంటే ఆపించామని, లాకులు తెరవకుండా తాళాలను తమ సిబ్బంది స్వాధీనంలో ఉంచామని తెలిపారు. ఆరోపణలపై ఆరా తీస్తున్నామని చెప్పారు.

చెరువు కాలువ ద్వారా పోతున్న నీరు

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ తూర్పు

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

కృష్ణలంక, న్యూస్‌టుడే: కృష్ణలంక ఇండోర్ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో తీగల మరమ్మతుల నేపథ్యంలో నెహ్రూ నగర్, సత్యం గారి దొడ్డి, గౌతమ్ నగర్, పొంక రోడ్డు, రంగా బొమ్మ, రణదివే నగర్ కరకట్ట, శివ భవన్, ద్వారకా నగర్ తదితర ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 8 నుంచి 11 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు టౌన్ ఈఈ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని సహకరించాలని ఆయన కోరారు.

సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో ఈ-సమ్మిట్ నేడు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెక్ దిగ్గజాల సహకారంతో క్వాంటం వ్యాలీని అభివృద్ధి చేస్తున్నారు. అదే క్రమంలో ఫార్మా, హెల్త్‌కేర్ విభాగాల్లో ఏఐ ఆధారిత అభివృద్ధి కోసం అమెరికాకు చెందిన కోర్ డిఫెండర్ ఏఐ సంస్థ సహకారంతో మంగళవారం ఈ-సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆనంద్ సుశీల తెలిపారు. ఆఫ్‌లైన్‌లో జరిగే సదస్సులో వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొంటారని పేర్కొన్నారు.

పన్ను వసూళ్లపై దృష్టి సారించండి

నగరపాలక సంస్థ: నగరంలోని ఖాళీ స్థలాల పన్ను వసూళ్లపై అధికారులు, సిబ్బంది దృష్టి సారించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో పన్నుల వసూళ్లపై అధికారులు, సిబ్బందితో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధ్యానచంద్ర మాట్లాడుతూ.. నగర ప్రజల నుంచి ఆస్తి, ఖాళీ స్థలాలు, డ్రైనేజీ, నీటి పన్నులు వసూలు చేయాలని పేర్కొన్నారు. ముఖ్యంగా ఖాళీ స్థలాల పన్ను ఎక్కువగా రావాల్సి ఉందని తెలిపారు. అధికారులు, సిబ్బంది రోజూ ఓ లక్ష్యం పెట్టుకుని ఆ మేరకు వసూలు చేయడానికి ప్రయత్నం చేయాలని సూచించారు. పన్నులు సకాలంలో వసూలు చేస్తే అభివృద్ధి పనులు చేయడానికి అవకాశం ఉంటుందని వివరించారు. అందరూ అంకితభావంతో పనులు చేయాలని తెలిపారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ జి.సృజన, అసిస్టెంట్ కమిషనర్లు శర్మ, శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

పేదింటి వనిత.. నెట్‌బాల్‌లో ఘనత

న్యూస్‌టుడే - విజయవాడ క్రీడలు

నగరంలోని మారిస్ స్టెల్లా కళాశాలలో జరుగుతున్న ఆలిండియా అంతర వర్సిటీ మహిళా నెట్‌బాల్ పోటీల్లో కృష్ణా వర్సిటీ జట్టు క్రీడాకారిణులు సత్తా చాటుతున్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థినులు ప్రభుత్వ ఉద్యోగాల సాధనే లక్ష్యంగా విజయాలు సొంతం చేసుకుంటున్నారు. వారిపై కథనం.

ఐపీఎస్ అధికారి కావడమే లక్ష్యం..

నున్నలోని విజయ వ్యాయామ విద్య కళాశాల విద్యార్థిని బుర్రా మౌనిక ఐపీఎస్ కావడమే లక్ష్యమని చెబుతోంది. తండ్రి నవీన్‌బాబు, తల్లి అంజలి. పదేళ్ల కిందట నెట్‌బాల్ శిక్షణ ప్రారంభించింది. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బెంగళూరులో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రానికి ఆడింది. హరియాణాలోని సెంట్రల్ వర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన ఆలిండియా అంతర వర్సిటీ పోటీల్లో తలపడింది. కోచ్ వి.రాజ్‌కుమార్ ప్రోత్సాహంతో బాస్కెట్‌బాల్‌లోనూ సాధన చేసి సౌత్ జోన్ అంతర్ వర్సిటీ పోటీల్లో పలుమార్లు కృష్ణా వర్సిటీకి ఆడింది. మార్టేరు, విశాఖ, నూజివీడులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ సత్తా చాటింది.

దేశ భద్రతా దళంలో చేరుతా..

ఆంధ్రా లయోల కళాశాలలో డిగ్రీ చదువుతున్న గూడవల్లి సిరి దేశ భద్రతా దళంలో చేరడమే లక్ష్యమని చెబుతోంది. తండ్రి రాజు వ్యవసాయ కూలీ. తల్లి సుజాత గృహిణి. పీఈటీ టి.పూర్ణచంద్రరావు ప్రోత్సాహంతో నెట్‌బాల్‌లో ప్రవేశించింది. కోచ్ వి.శివరామ్ వద్ద మెలకువలు నేర్చుకుంది. నెల్లూరు, ఢిల్లీ, కోల్‌కతా, హరియాణాల్లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో తలపడింది. రాష్ట్ర స్థాయి పోటీల్లో 4 పసిడి పతకాలు కైవసం చేసుకుంది. కోచ్ వి.రాజ్‌కుమార్ పర్యవేక్షణలో బాస్కెట్‌బాల్ సాధన చేసి కర్నూలు, శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పసిడి పతకాలు అందుకుంది.

పోలీస్ శాఖలో ఉద్యోగం సాధిస్తా..

నున్న విజయ వ్యాయామ విద్య కళాశాల విద్యార్థిని తానంకి సుష్మ పోలీస్ ఉద్యోగమే లక్ష్యంగా సాధన చేస్తోంది. తండ్రి మల్లయ్య మరణించారు. తల్లి నిర్మల కూలికి వెళ్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. విస్సన్నపేట మండలం, ముత్తరాజుపాలేనికి చెందిన సుష్మ.. పీఈటీ ప్రోత్సాహంతో వాలీబాల్ సాధన ప్రారంభించింది. నరసరావుపేట, శ్రీకాకుళం, కడపలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటింది. పీడీ మందవ కోటేశ్వరరావు వద్ద నెట్‌బాల్ సాధన చేసింది. హిమాచల్ ప్రదేశ్‌లోని సెంట్రల్, కేరళలోని కాలికట్ వర్సిటీల్లో జరిగిన ఆలిండియా పోటీల్లో కృష్ణా వర్సిటీకి ఆడింది.

నగరం పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు

నగరపాలక సంస్థ: విజయవాడ నగరాన్ని అందంగా.. పరిశుభ్రంగా ఉంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరంలోని మహాత్మాగాంధీ రోడ్డు, వన్‌టౌన్, ప్రకాశం బ్యారేజీ, భవానీ ఘాట్, కృష్ణవేణి ఘాట్, ఏలూరు రోడ్డు, పటమట ప్రాంతాల్లో కమిషనర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ధ్యానచంద్ర మాట్లాడుతూ.. రహదారులను పరిశుభ్రంగా ఉంచాలని, కాలువల్లో వ్యర్థాలు తొలగించాలని, పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టాలని సూచించారు. డివైడర్లపై, రహదారుల ఇరువైపులా మొక్కలు నాటాలని పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజీ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. నగరంలో ఎప్పటికప్పుడు ప్రమాదకర వ్యర్థాలను తొలగించాలని, పారిశుద్ధ్య నిర్వహణ పనులు సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. సీఎంవోహెచ్ కె.అర్జునరావు, సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్ పాల్గొన్నారు.

ఎట్టకేలకు శిథిల భవనం కూల్చివేత

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: నాల్గో డివిజన్ వెటర్నరీ కాలనీలో శిథిలావస్థకు చేరిన యూత్ హాస్టల్ భవనం కూల్చివేత పనులు ఎట్టకేలకు మొదలయ్యాయి. ఆ భవనం వల్ల స్థానికులు చాలా ఇబ్బంది పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక శిథిల భవనాన్ని కూల్చివేయాలని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని 'ఈనాడు' కథనాలు ప్రచురించింది. స్పందించిన ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే రామ్మోహన్, శాప్ ఛైర్మన్ రవి నాయుడు భవనాన్ని పరిశీలించారు. భవనం కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉన్నందున కూల్చివేతకు అనుమతులు తీసుకొచ్చారు. అనంతరం సుమారు 2400 చ.గ. విస్తీర్ణంలోని భవనాన్ని కూల్చివేసే బాధ్యత గుత్తేదారుకు నగరపాలక సంస్థ అప్పగించింది. గుత్తేదారు సోమవారం పొక్లెయిన్‌తో భవనం కూల్చివేత పనులు మొదలుపెట్టారు. కార్పొరేటర్ జాస్తి సాంబశివరావు కాలనీ పెద్దలు నల్లూరు సుబ్బారావు, జాస్తి కృష్ణారావు, సుందర రామిరెడ్డి, మండవ వెంకటేశ్వరరావుతో కలిసి ప్రక్రియను పర్యవేక్షించారు. దీనిపై జాస్తి మాట్లాడుతూ.. నిరుపయోగ భవనంతో కాలనీవాసులు చాలా ఇబ్బందులు పడ్డారు, కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో ఉన్నతాధికారులతో మాట్లాడి అనుమతులు తీసుకువచ్చిందని తెలిపారు. అనంతరం ఈ నెల రోజుల్లో భవనాన్ని కూల్చివేసిన తర్వాత ఆ స్థలంలో ఏ నిర్మాణం చేపట్టాలో అధికారులు నిర్ణయిస్తారని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కరెన్సీనగర్: 80085 74652

స్పందన: ❖ మూడో డివిజన్ గుణదల ఈఎస్ఐ ఆస్పత్రి సమీపంలోని పుట్లలక్ష్మి డ్రెయిన్‌లో దోమలు వృద్ధి చెందుతున్నాయని స్థానిక నివాసి అర్జునరావు 'మేమున్నాం...మీకు తోడుగా' ద్వారా మలేరియా అధికారి శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో దోమల మందులు కొట్టించారు. ❖ 4వ డివిజన్ వెంకటేశ్వర నగర్‌లో చెత్త పేరుకుపోయిందని స్థానిక నివాసి వెంకటేశ్వరరావు 'మేమున్నాం...మీకు తోడుగా' ద్వారా శానిటరీ అధికారి రామకృష్ణ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో చెత్త వెంటనే తొలగించారు. ❖ 4వ డివిజన్ సుబ్బారావునగర్ ప్రధాన వీధిలోని 4-7/124 వద్ద విద్యుత్తు స్తంభానికి ఉన్న వీధి దీపం వెలగడం లేదని, స్థానిక నివాసి రాజారావు 'మేమున్నాం...మీకు తోడుగా' ద్వారా ఏఈ ప్రవీణ్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు. - న్యూస్‌టుడే, కరెన్సీనగర్

రోడ్లపై బీభత్సం చేసినా కట్టడి చేయలేరా?

పోలీసుల ఉదాసీనతతోనే రౌడీషీటర్ల వీరంగం

విజయవాడ నేరవార్తలు, పటమట న్యూస్‌టుడే

నగరం నడిబొడ్డున ఈ నెల 14న నిర్వహించిన రౌడీషీటర్ శవయాత్ర నగరవాసులను వణికించింది. భవానీపురం నుంచి కృష్ణలంక వరకు జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తీసేసి అడ్డగోలుగా డ్రైవింగ్ చేస్తూ జనాలను భయాందోళనలకు గురిచేశారు. దాదాపు 4 కి.మీ మేర వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేసేవారే కరవయ్యారు. అంతిమయాత్ర కృష్ణలంకకు చేరుకోగానే పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆ సంఘటన జిల్లాలో ప్రస్తుత పరిస్థితిని తెలియజేస్తోంది. కొద్ది రోజుల క్రితం జక్కంపూడి కాలనీ వద్ద రౌడీషీటర్లు పెద్ద ఎత్తున బర్త్‌డే వేడుకలు చేసి జనాలను భయాందోళనకు గురిచేశారు. నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. డిసెంబరు 31 అర్ధరాత్రి రౌడీషీటర్ ప్రమేయంతో మద్యం తాగి రోడ్లపై హల్‌చల్ చేశారు. సురేష్ అనే వ్యక్తిపై దాడి చేయడంతో తలకు గాయమైంది. అనేక సంఘటనలు రౌడీషీటర్ల హల్‌చల్‌కు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

పనిచేయని కౌన్సెలింగ్: ప్రతి ఆదివారం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు పోలీసులు కౌన్సెలింగ్ చేస్తారు. కౌన్సెలింగ్, పోలీసుల నిఘా పనిచేయడం లేదని ప్రజలు అంటున్నారు. ఒకప్పుడు నగరంలో యాంటీ గూండా స్క్వాడ్ ఉండేది. అప్పట్లో ఆ విభాగం అంటేనే రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు వణికిపోయేవారు.

నిఘా కరవైందా?: రౌడీషీటర్లు సామాజిక మాధ్యమాలను వినియోగిస్తున్నారు. ఈ నెల 13న జరిగిన శవయాత్ర వీడియోలను పలువురు యువకులు వాట్సాప్ స్టేటస్‌గా పెట్టుకోవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. కౌన్సెలింగ్‌తో సరిపెట్టకుండా కఠినంగా వ్యవహరిస్తేనే, వారిపై రోజూ నిఘా ఉంచితేనే అంతిమయాత్ర వంటి సంఘటనలు పునరావృతం కావు.

అల్లర్లకు పాల్పడితే చర్యలు: సీపీ

నగరంలో అల్లర్లు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు స్పష్టం చేశారు. ఈ నెల 13న జరిగిన రౌడీషీటర్ అంతిమయాత్రలో రౌడీషీటర్లు ఎవరూ పాల్గొనలేదన్నారు. నగర బహిష్కరణ విధిస్తామని హెచ్చరించారు. ఈ నెల 13న జరిగిన రౌడీషీటర్ అంతిమయాత్రలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిపై భవానీపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వదంతులు, అసత్య ప్రచారాలు, భయాందోళనలు సృష్టించే పోస్టులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రహదారిపై వ్యర్థాలతో ఇక్కట్లు

ప్రజాశక్తి నగర్‌లోని శివారు పాతకాల రోడ్డులో రహదారిపైన భవన వ్యర్థాలు పడేశారు. రాకపోకలు సాగించే వారు ఇబ్బందులకు గురవుతున్నారు. వాహనాలు ఎదురైనప్పుడు పక్కకు వెళ్లాలంటే ఇబ్బంది పడుతున్నామని ద్విచక్ర వాహనదారులు చెబుతున్నారు. రాత్రి వాటిని గమనించకపోతే ప్రమాదం జరిగే అవకాశం ఉంది. వాటిని తొలగించాలని కోరుతున్నారు. - విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

చెత్త నిల్వ.. దుర్వాసనతో అవస్థ

కృష్ణలంక 22వ డివిజన్ స్వర్గపురి సమీపంలో పారిశుద్ధ్య నిర్వహణ లోపం వల్ల స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ఎప్పటికప్పుడు తొలగించడం లేదు. చెత్తను ఆవులు, కుక్కలు లాగి పడేస్తున్నాయి. దుర్వాసన వెదజల్లుతోంది. నగరపాలక సంస్థ పారిశుద్ధ్య విభాగం అధికారులు స్పందించి చెత్త తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. - కృష్ణలంక, న్యూస్‌టుడే

ఫుట్‌పాత్ ఆక్రమించి వ్యాపారాలా?

ఎనిమిదో డివిజన్ పిన్నమనేని పాలిక్లినిక్ రోడ్డు మార్జిన్‌లో పాదచారుల సౌకర్యార్థం నగరపాలక సంస్థ ప్రజాధనం వెచ్చించి పేవర్ బ్రిక్స్ ఏర్పాటు చేసింది. వాటిపై కొందరు తోపుడు బళ్లు పెట్టుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటున్నారు. పాదచారులు రోడ్డుపైనే నడవాల్సి వస్తోంది. అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. - విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

పైపైన పూడ్చి వదిలేశారు

వెటర్నరీ కాలనీ నాలుగో రోడ్డు జంక్షన్‌లో భూగర్భ డ్రైనేజీ పైపులైను కోసం గతంలో తవ్విన గొయ్యిని రబ్బిష్‌తో పైపైన పూడ్చి వదిలేశారు. రాళ్లు తేలాయి. ఆ ప్రాంతంలో ద్విచక్రవాహనదారులు జారి పడుతున్నారు. కొందరు పడ్డారని స్థానికులు చెబుతున్నారు. ప్రస్తుతం అధికారులు మరమ్మతులు చేస్తున్నారు. ఈ గొయ్యి సరిగా పూడ్చి సిమెంట్ చేయాలని కోరుతున్నారు. - కరెన్సీనగర్, న్యూస్‌టుడే

ప్రమాదకర డ్రెయిన్‌పై చప్టా వేయండి

కరెన్సీ నగర్ నడిపల్లి సుందరరామి రోడ్డు, హైవే సర్వీస్ రోడ్డు కలిసే ప్రాంతంలో చప్టాలు లేకపోవడంతో ఇబ్బందిగా ఉంటోంది. వాహనాలు అదుపుతప్పి డ్రెయిన్‌లో పడే అవకాశం ఉంది. గతంలో అధికారులు ఒక చప్టా వేసి చేతులు దులుపుకున్నారు. అధికారులు ఇంకో చప్టా వేసి రాకపోకలు సవ్యంగా సాగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. - కరెన్సీనగర్, న్యూస్‌టుడే

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

లబ్ధిదారులతో ఎమ్మెల్యే రామ్మోహన్ తదితరులు

గుణదల (పటమట), న్యూస్‌టుడే: ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. సోమవారం 14వ డివిజన్‌లో 75 మందికి రూ. 90,28,151 విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వైద్య ఖర్చుల భారం ప్రజలపై పడకూడదనే లక్ష్యంతో సీఎంఆర్ఎఫ్‌ను సీఎం చంద్రబాబు సమర్థంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఇచ్చిన హామీలను నెరవేర్చి చూపించే నాయకుడిగా గుర్తింపు పొందడమే కాకుండా సంక్షేమ పథకాలను నిరంతరం అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్పొరేటర్ ముమ్మనేని ప్రసాద్, బీజేపీ నాయకుడు పోతంశెట్టి నాగేశ్వరరావు, జనసేన నాయకుడు యడ్లపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్ ఏర్పాటుపై మల్లగుల్లాలు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే

మూడో డివిజన్ కరెన్సీనగర్ శివారులో రైతు బజారు ఏర్పాటు చేయాలని స్థానికులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. స్థలాన్వేషణతోనే కాలం గడిచిపోయింది కానీ కార్యరూపం దాల్చలేదు. చివరికి కృష్ణా ఎన్‌క్లేవ్ నగర పాలక సంస్థకు ఇచ్చిన సుమారు 20 సెంట్ల స్థలం అనువుగా ఉంటుందని నిర్ణయించారు. స్థానిక ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ఆ స్థలాన్ని పరిశీలించేలా ఆ ప్రాంతంలోని 7 కాలనీల కమిటీ సభ్యులు ప్రయత్నించారు. తాజాగా ఎమ్మెల్యే స్థలాన్ని చూశారు. రైతు బజార్ ఎస్టేట్ అధికారులు, సివిల్ ఇంజినీర్లను పిలిపించి సాధ్యాసాధ్యాలపై చర్చించారు. ఇక్కడ రైతుబజారు ఏర్పాటు చేస్తే ఏడు కాలనీలతో పాటు రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు గ్రామస్థులకు కూడా అందుబాటులో ఉంటుందని ప్రయత్నాలు ప్రారంభించారు. ఇంతలో ఆ స్థలం కృష్ణా ఎన్‌క్లేవ్‌దని కొందరు అడ్డు తగిలారు.

కాలనీలోని కామన్ సైట్

పార్కుకు అనుమతి ఇవ్వాలని...

అపార్టుమెంట్ నిర్మించే సమయంలో కార్పొరేషన్‌కు వదిలేసిన స్థలం తిరిగి ఇవ్వాలని కోరడం పట్ల ఆయా కాలనీల పెద్దలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. విషయాన్ని నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు పరిశీలిస్తున్నారు. గొయ్యిగా మారిన స్థలాన్ని ఇటీవల కార్పొరేషన్ మెరక చేయించింది. ఇప్పుడు దాని చుట్టూ పరదా కట్టి పార్కు ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని ఎన్‌క్లేవ్ వాసులు కోరుతున్నారు. పార్కుకు కేటాయించాలా? రైతు బజారు ఏర్పాటు చేయాలా? అనే విషయమై కార్పొరేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఏం చేస్తారో వేచి చూడాల్సిందే.

ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తా: మంత్రి

భక్తులకు అన్నప్రసాదం వడ్డిస్తున్న సత్యప్రసాద్, గురుమూర్తి తదితరులు

పటమట: ఎన్టీఆర్ సర్కిల్ సమీపంలోని గౌరీ శంకరుడి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా సోమవారం అన్నదానం చేశారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తెదేపా కృష్ణా జిల్లా అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి ముఖ్యఅతిథులుగా హాజరై అన్నదానం ప్రారంభించారు. తొలుత స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించారు. మంత్రి మాట్లాడుతూ.. స్వయంభూగా వెలిసిన గౌరీ శంకరుడిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. సుమారు 6 వేల మంది భక్తులు స్వామి అన్నప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు చెన్నుపాటి గాంధీ, పామర్తి కిషోర్ బాబు, కర్నాటి శరత్, రేఖాబాబు, చలపాటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అభివృద్ధి... సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు

సమస్యలు వింటున్న క్రాంతికుమార్

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్ర బడ్జెట్ రూపుదిద్దుకుందని తెదేపా యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు. 5వ డివిజన్ క్రీస్తురాజపురంలో సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. బి. విజయ నిర్మలకు స్వయం ఉపాధి నిమిత్తం రూ.25 వేలు విలువ చేసే బడ్డీకొట్టును ఉచితంగా అందజేశారు. క్రాంతి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దిశగా పని చేస్తోందని అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మహిళా సంక్షేమానికి అధిక ప్రాధాన్యం కల్పించడంతో పాటుగా ప్రజారోగ్యానికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. నాయకులు బచ్చులకూర అజయ్, నందిపాటి దేవానంద్, దోమకొండ రవి, చెన్నుపాటి ఉషారాణి, యలమంచిలి రాజేష్, కాకాని తరుణ్, అడుసుమిల్లి రామకృష్ణ, షేక్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు లీకేజీ సమస్యకు పరిష్కారం

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: మూడో డివిజన్ హైటెన్షన్ రోడ్డు శ్రీరామచంద్ర నగర్ ఆయుష్ ఆస్పత్రి సమీపంలో తరచూ భూగర్భ డ్రైనేజీ మురుగు లీకేజీతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆ సమస్యకు నగరపాలక సంస్థ చెక్ పెట్టింది. ఆ ప్రాంతంలో ఉన్న హోటళ్ల దృష్ట్యా కొత్త పైపులు, మ్యాన్‌హోల్స్ ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకున్నారు. సాయి మెస్ ఎదురుగా తవ్వకాలు చేపట్టి మ్యాన్‌హోల్ నిర్మించారు. భూగర్భ డ్రైనేజీ లీకేజీకి అడ్డుకట్ట వేయగలిగామని సర్కిల్-3 ఇంజినీర్లు చెబుతున్నారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 19 ఫిర్యాదులు

ఫిర్యాదుదారు సమస్య తెలుసుకుంటున్న కమిషనర్ ధ్యానచంద్ర

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగర ప్రజలు తెలిపే సమస్యలను అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించి పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ధ్యానచంద్ర మాట్లాడుతూ.. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 19 ఫిర్యాదులు వచ్చాయి. పట్టణ ప్రణాళికా విభాగానికి 12, ప్రజారోగ్యానికి 2, ఇంజినీరింగ్‌కు 2, రెవెన్యూకు 2, ఎస్టేట్ విభాగానికి ఒక సమస్య వచ్చింది. అదనపు కమిషనర్ ఎ.రవీంద్రరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ అధికారి కె. అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

గజల్ సాహిత్య సేవలు ప్రశంసనీయం

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: గజల్ సాహిత్యంలోని భావతత్వాన్ని కంజీరతో గానం ద్వారా తెలుగు ప్రేక్షకులకు చేరువ చేసిన విశిష్ట కళాకారుడిగా గజల్ శ్రీనివాస్ కీర్తి గడించారని వక్తలు ప్రశంసించారు. సోమవారం గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానంద కళా వేదికపై శ్రీకృష్ణదేవరాయలు జయంతి సందర్భంగా ఎంఎస్ బాలసుబ్రహ్మణ్యశర్మ కళాసంస్థ, కేవీ బ్రహ్మానందం కళాసంస్థ, తెలుగు కళావాహిని సంయుక్త ఆధ్వర్యంలో గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్‌కు శ్రీకృష్ణదేవరాయ పురస్కారం ప్రదానం, స్వర్ణకంకణ ధారణ చేశారు. సభకు గోళ్ల నారాయణరావు అధ్యక్షత వహించగా.. ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ తదితరులు మాట్లాడారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఇంధన పొదుపుతో ప్రయోజనం

పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులతో అతిథులు

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఇంధనాన్ని పొదుపుగా వినియోగించి భవిష్యత్తు తరాలకు అందించాలని చమురు పరిశ్రమల రాష్ట్ర సమన్వయకర్త ఎన్. భాస్కర్‌రెడ్డి అన్నారు. ఇంధన పొదుపుపై అవగాహన ప్రచారం (సక్షమ్-2026) ముగింపు కార్యక్రమాన్ని ఎంజీ రోడ్డులోని ఓ హోటల్లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెట్రోలియం ఉత్పత్తులను ఎలా వినియోగించాలి? ఏ విధంగా పరిరక్షించాలి? అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఇంధన పొదుపుపై విద్యార్థులు, మహిళలకు పోటీలు నిర్వహించారు. విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు.

బడ్జెట్‌లో కీలక రంగాలకు సముచిత కేటాయింపులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ ప్రజల భవిష్యత్తును రూపుదిద్దే సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అని కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం ఓ ప్రకటనలో అన్నారు. ఇది విజన్- 2047 వైపు దూసుకెళ్తున్న ఆర్థిక సంస్కరణల బడ్జెట్ అని కొనియాడారు. వ్యవసాయం, పరిశ్రమలు, సాగునీరు, విద్య, ఆరోగ్యం, పంచాయతీరాజ్, మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాలకు సముచిత కేటాయింపుల ద్వారా ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేసిందన్నారు. వెనుకబడిన వర్గాల సాధికారతకు ప్రత్యేక నిధులు కేటాయించడం సామాజిక న్యాయానికి నిదర్శనమని కొనియాడారు. రూ.3.32 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌లను అభినందించారు.

మాజీ ఎంపీ లగడపాటి పుట్టిన రోజు వేడుకలు

విజయవాడ సిటీ: విజయవాడ మాజీ ఎంపీ లగడపాటి రాజగోపాల్ పుట్టిన రోజు వేడుకలు లగడపాటి యూత్ అధ్యక్షుడు ఎం.ఆర్. వరప్రసాద్ ఆధ్వర్యంలో గాయత్రి నగర్‌లోని ఓ ఫంక్షన్ హాలులో సోమవారం రాత్రి నిర్వహించారు. మాజీ మేయర్ జంధ్యాల శంకర్, అభిమానులు కేక్ కోశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ డిప్యూటీ మేయర్లు, ప్రముఖులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

19 నుంచి నాటకోత్సవాలు

విజయవాడ సాంస్కృతికం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక సమితి సౌజన్యంతో శ్రీకృష్ణా తెలుగు థియేటర్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి 21 వరకు 26వ నాటకోత్సవాలు గాంధీనగర్‌లోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో నిర్వహించనున్నట్లు సహ కార్యదర్శి మొక్కపాటి అవంతి తెలిపారు. విజయవాడలోని ప్రముఖ నాటక సమాజాలు సుమధుర కళానికేతన్, దృశ్య వేదిక, కలవిపంచి(హైదరాబాద్, ఆంధ్రా కల్చరల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ(దిల్లీ) సంస్థల సహకారం, సత్కారాలకు కృతజ్ఞతలు తెలిపారు. 19వ తేదీన అనగనగా ఓ రాత్రి, మంచి మనసులు, 20వ తేదీన అగ్నిసాక్షి, మమ్మల్నీ బతకనివ్వండి, చెరిగిపోని చిరునామా, 21న చిటికిన వేలు, ప్రియమైన శత్రువు నాటికలు ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు.

కూలేలా ఉంది.. స్పందించండి

పున్నమ్మతోట బందరు కాలువ కట్టపై ఇనుప విద్యుత్తు స్తంభం శిథిలావస్థకు చేరి పక్కకు వాలింది. కూలేలా ఉందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. దాని పక్కనున్న మరో స్తంభం వాలిపోకుండా చెట్టుకు ఇనుప తీగ కట్టారు. ఇది కూడా పడిపోయే అవకాశం ఉందని చెబుతున్నారు. వాటిని తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. - పున్నమ్మతోట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే

41వ వర్ధంతి

చిరంజీవి నల్లూరు రాజా
జననం: 17-6-68 - మరణం:17-2-85
బాబూ రాజా! నీ జ్ఞాపకాలనే తలచుకుంటూ..
నీ ఆత్మశాంతికై ప్రార్థిస్తూ...
- కుటుంబ సభ్యులు

(c) eenadu

నందిగామ

•నందిగామ •జగ్గయ్యపేట

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

నందిగామ, న్యూస్‌టుడే: స్థానిక విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో లైన్ల మరమ్మతులు చేసేందుకు మంగళవారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ నాగేశ్వరరావు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నందిగామలోని రామలింగేశ్వరనగర్, రైతుపేట, ముక్కపాటి కాలనీ, కృష్ణబలిజ నగర్‌తో చందాపురం, అంబారుపేట, ఐతవరం గ్రామాల్లో సరఫరా ఉండదని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కంచికచర్ల: పరిటాల విద్యుత్తు ఉపకేంద్రంలో మరమ్మతులు నిర్వహించనున్నందున మంగళవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరిటాల, పరిటాల సమీపంలోని క్రషర్ల ప్రాంతంలో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఆ శాఖ ఏఈ దిబ్బయ్య తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు

యంత్రాలతో చెత్త తొలగిస్తున్న కార్మికులు

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామలో పారిశుద్ధ్యం మెరుగుకు మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, అధికారులు చర్యలు చేపట్టారు. 'పడకేసిన పారిశుద్ధ్యం.. పేరుకుపోతున్న చెత్తాచెదారం' శీర్షికతో శనివారం ఈనాడులో వచ్చిన కథనానికి స్పందించారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో రహదారులపై పేరుకుపోయిన చెత్త తొలగించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. కాంపాక్టర్ మరమ్మతులకు గురికావటంతో బాబ్‌కాట్‌తో చెత్త కుప్పలను ఎత్తి ట్రాక్టర్లల్లో తరలిస్తున్నారు.

వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా హరికృష్ణ

నందిగామ, న్యూస్‌టుడే: జనసేన పార్టీ నాయకుడు కొట్టే హరికృష్ణ నందిగామ వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా నియమితులయ్యారు. సభ్యులుగా గంటా వెంకట్రావు, మన్నే వేణుగోపాల్‌ను నియమించారు. నందిగామ శివారు అనాసాగరం గ్రామానికి చెందిన ఆయన జనసేన పార్టీలో క్రియాశీలకంగా పని చేశారు. సోమవారం స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రభుత్వ విప్ సౌమ్యను కలిసి నియామక ఉత్తర్వులను అందుకున్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన సౌమ్యకు హరికృష్ణ కృతజ్ఞతలు తెలిపారు.

వెంకయ్య మృతి తీరనిలోటు

నందిగామ, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్సీ, సీనియర్ నాయకుడు ఐలాపురం వెంకయ్య మృతి తీరని లోటని మాజీ హోం మంత్రి వసంత నాగేశ్వరరావు సంతాపం వ్యక్తం చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ బీసీల సంక్షేమానికి ఆయన ఎంతో సహాయ, సహకారాలు అందించారని పేర్కొన్నారు.

జేఈఈ మెయిన్‌లో మెరిసిన గ్రామీణ విద్యార్థులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: జేఈఈ-26 ఫలితాల్లో గ్రామీణ విద్యార్థులు సత్తాచాటారు. లక్ష్యంకోసం నిరంతరం శ్రమించారు. అధ్యాపకుల సూచనలు పాటిస్తూ పరీక్షకు సన్నద్ధమై మంచి పర్సంటైల్ సాధించారు. దేశంలోని టాప్ ఐఐటీల్లో ఇంజినీరింగ్ పూర్తిచేయడం తమ లక్ష్యమని చెప్పారు.

★ **విద్యార్థి పేరు:** మామిళ్ల మురళీధర్‌రెడ్డి
★ **సాధించిన పర్సంటైల్:** 99.21
★ **ఊరు:** పోపూరు
★ **తల్లిదండ్రుల పేర్లు:** వెంకటప్పారెడ్డి, పద్మావతి
★ **శ్రమించిన తీరు:** నిత్యం 12గంటలు చదివాను. కళాశాల అధ్యాపకులు చెప్పిన నోట్సును ప్రిపేర్ అయ్యాను. ★**లక్ష్యం:** ఐఐటీలో సీటు సాధించడం.

★ **విద్యార్థి పేరు:** అన్నాబత్తుల జయసాహితి
★ **సాధించిన పర్సంటైల్:** 98.66
★ **ఊరు:** నందిగామ
★ **తల్లిదండ్రుల పేర్లు:** వెంకయ్య, కృష్ణవేణి
★ **శ్రమించిన తీరు:** నిత్యం 16 గంటలు అధ్యాపకులు చెప్పిన ప్రకారం చదవడం. ★ **లక్ష్యం:** ఐఐటీలో బీటెక్ కంప్యూటర్‌సైన్స్ (సీఎస్‌ఈ) పూర్తిచేయడం.

★ **విద్యార్థి పేరు:** జడ సాయిశ్రీహర్ష
★ **సాధించిన పర్సంటైల్:** 98.21
★ **ఊరు:** నందిగామ
★ **తల్లిదండ్రుల పేర్లు:** జడ శ్రీనివాసరావు, మల్లీశ్వరి
★ **శ్రమించిన తీరు:** అధ్యాపకులు చెప్పిన పాఠాలను, పుస్తకాలను నిత్యం 14గంటలు పుస్తకాలు చదవడం.
★ **లక్ష్యం:** ఐఐటీలో బీటెక్ కంప్యూటర్ సైన్స్ సీటు సాధించటం.

నేడు చలో విజయవాడ

నందిగామ గ్రామీణం: కూటమి ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయుల డిమాండ్లు పరిష్కరించనందుకు నిరసనగా ఈనెల 17న చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని ఉద్యోగులు జయప్రదం చేయాలని యూటీఎఫ్ మండలశాఖ అధ్యక్షుడు ఎంవీఎస్ఎస్ బెనర్జి, ప్రధాన కార్యదర్శి గడ్డం లక్ష్మీనారాయణ సోమవారం కోరారు. పీఆర్సీ కమిటీ, ఐఆర్ విడుదల, పీఆర్సీ బకాయిలు విడుదల తదితర డిమాండ్లతో విజయవాడ ధర్నాచౌక్‌లో నిరసన తెలుపుతామని చెప్పారు.

తిరునాళ్లకు సిలువగిరి ముస్తాబు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: పల్లగిరి శివారు సిలువగిరి తిరునాళ్లను ఈనెల 21 నుంచి నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. ఈనెల 21, 22, 23 తేదీల్లో క్రీస్తు సువార్త స్వస్థత ప్రార్థనలు నిర్వహిస్తారు. 23న జపమాల, పరిశుద్ధ సిలువ మార్గం, సాయంత్రం 6గంటలకు సమష్టి దివ్య బలిపూజ విజయవాడ ఆర్సీఎం బిషప్ రైట్ రెవరెండ్ డాక్టర్ టి.జోసఫ్‌రాజారావు నిర్వహిస్తారు. కొండపైన, దిగువ భాగంలో మరియ మాత దేవాలయాలను, ప్రార్థనా స్థలాన్ని ముస్తాబు చేశారు. సిలువగిరి విచారణకర్త రెవరెండ్ ఫాదర్ ఎం.ఫిలోమెన్‌రాజు, ఆర్సీఎం సంఘ పెద్దలు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

నిధుల కేటాయింపుపై హర్షం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో మైనార్టీల అభివృద్ధికి రూ. 6090 కోట్లు కేటాయించడంపై తెదేపా మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి షేక్ సాబ్జాన్ సోమవారం హర్షం వ్యక్తంచేశారు. హజ్ యాత్రికలకు రూ. లక్ష, హజ్ కమిటీకి రూ. 6.97 కోట్లు, వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడానికి సీఈడీఎంకు రూ. 3.97 కోట్లు ఇచ్చారని చెప్పారు.

వేదాద్రికి నిధుల ఎత్తిపోత!

బడ్జెట్‌లో రూ.15 కోట్ల కేటాయింపు 'ఈనాడు' కథనాలకు స్పందన

నందిగామ, న్యూస్‌టుడే

మరమ్మతులతో పనిచేయని మోటార్లు

వేదాద్రి-కంచల ఎత్తిపోతల పథకానికి మోక్షం లభించింది. వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల మోటార్ల మరమ్మతులు, నిర్వహణకు రూపాయి నిధులివ్వలేదు. దీంతో నాలుగు మోటార్లు మరమ్మతులకు గురై పథకం మూలనపడింది. దీనిపై 'ఈనాడు, ఈటీవీ ఆంధ్రప్రదేశ్‌'లో పలు కథనాలు రావడంతో కూటమి ప్రభుత్వం స్పందించింది. చందర్లపాడు ముప్పాళ్ల గ్రామ పర్యటనకు వచ్చిన సీఎం చంద్రబాబునాయుడు ఈ పథకానికి రూ. 15 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈమేరకు బడ్జెట్‌లో నిధులు కేటాయించటంతో ఆయకట్టు రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి.. కృష్ణా నదిపై వేదాద్రి గ్రామం వద్ద వేదాద్రి- కంచల ఎత్తిపోతల పథకాన్ని 16,500 ఎకరాలకు సాగునీరందించేలా రూపకల్పన చేశారు. తెదేపా ప్రభుత్వంలో అప్పటి మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మరమ్మతులకు రూ.5.50 కోట్లు కేటాయించారు. మోటార్లకు మరమ్మతులు చేసి సాగు నీరందించారు. కొన్నేళ్లకే తిరిగి మరమ్మతులకు రావడం, తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం రాగానే మరమ్మతులు చేయించాలని మాజీ మంత్రి దేవినేని రైతుల సహకారంతో ప్రయత్నించారు. ఈదశలో ఎంపీ కేశినేని శివనాథ్ తన నిధులు నుంచి రూ.30 లక్షలు కేటాయించారు. తర్వాత ముప్పాళ్ల వచ్చిన సీఎంను ఎంపీ, ప్రభుత్వ విప్ సౌమ్య, ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య, కేడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ నెట్టెం రఘురాం కలిసి నిధులివ్వాలని కోరగా అంగీకరించారు. నాలుగు మోటార్లలో ఒకదానికి, పైపు లైనుకు మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈసమయంలో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్‌లో ఆయిల్, రాగి వైర్లు చోరీకి గురవడంతో నీరు విడుదల చేయలేకపోయారు. సీఎం హామీ మేరకు ఏపీఐడీసీ నుంచి ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లడంతో మరమ్మతులకు పరిపాలనా ఆమోదం లభించింది. అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించారు. నిధులు కేటాయించినందుకు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి రామానాయుడు, ఎంపీ శివనాథ్, ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్యకు ఎన్నెస్పీ డీసీ కమిటీ ఛైర్మన్ రాటకొండ చంద్రశేఖర్‌రావు, నీటి సంఘం అధ్యక్షుడు మన్నెం శ్రీనివాసరావు కృతజ్ఞతలు తెలిపారు.

త్వరలో టెండర్లు పిలుస్తాం..

బడ్జెట్‌లో ఎత్తిపోతల పథకాలకు రూ.60 కోట్లు కేటాయించారు. వీటిలో వేదాద్రికి రూ. 15 కోట్లు కేటాయించాం. త్వరలో టెండర్లు పిలిచి మరమ్మతులు పూర్తి చేయిస్తాం.
- తిరుమలరావు, ఎండీ, ఏపీఐడీసీ

సమకూరనున్న సచివాలయ భవనం

దాములూరు(నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే: దాములూరు గ్రామ సచివాలయ భవనం త్వరలో సమకూరనుంది. వైకాపా ప్రభుత్వంలో రెండంతస్తులుగా ఈ భవనం నిర్మాణం చేపట్టారు. స్లాబు దశకు చేరాక నిధుల విషయమై వివాదం ఏర్పడి పనులు నిలిచాయి. వివాదం సమసిపోవడంతో సర్పంచి గాదెల వెంకటరామారావు పంచాయతీ, మండల పరిషత్తు నిధులు రూ.10 లక్షలతో భవనం పనులు వేగవంతంగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేస్తున్నారు.

ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చే బడ్జెట్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఈ బడ్జెట్ కొత్తది ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకొచ్చే విజనరీ బడ్జెట్ అని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పేర్కొన్నారు. సోమవారం ఆయన పట్టణ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దిశను చూపే విధంగా ప్రజల ఆశలు- ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వం ఈ బడ్జెట్ రూపొందించిందన్నారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమంతోపాటు వ్యవసాయం, ప్రాథమిక రంగాలు, సాగునీరు, విద్య, వైద్యం, టూరిజం, పంచాయతీరాజ్, మహిళా సంక్షేమ రంగాలను బలోపేతంచేసే విధంగా నిధులు కేటాయించారని తెలిపారు. ఎంతో ముందుచూపుతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు తాతయ్య అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో [illegible] నాయకులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి దేవినేని పూజలు

రథం ఊరేగింపును ప్రారంభిస్తున్న దేవినేని

చందర్లపాడు, న్యూస్‌టుడే: పొక్కునూరులోని గంగా పార్వతి సమేత రామలింగేశ్వర స్వామి ఆలయాన్ని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు సోమవారం సందర్శించారు. స్వామివారి దర్శనంకోసం ప్రత్యేక పూజలు చేయించారు. భక్తులు దేవస్థానానికి విరాళంగా సమర్పించిన నూతన రథం ఊరేగింపును లాంఛనంగా ప్రారంభించారు. గ్రామస్థులు దేవినేనిని సత్కరించారు. గుడిమెట్లలో భక్తులు కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఊరేగింపు చేపట్టారు. [illegible] తెదేపా మండల అధ్యక్షుడు [illegible], తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పక్కా గృహాల నిర్మాణంలో కానరాని పురోగతి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం హయాంలో మంజూరైన పక్కా గృహాల నిర్మాణాల్లో పురోగతి కనిపించడం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సగంలో నిలిచిన ఈ నిర్మాణాలను మార్చి నెలాఖరుకు పూర్తిచేయాలని నిర్ణయించింది. గృహనిర్మాణ శాఖ అధికారులు లబ్ధిదారులను పురమాయిస్తున్నా పురోగతి కనిపించడం లేదు. నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లో గత వైకాపా ప్రభుత్వం జగనన్న కాలనీల్లో మంజూరుచేసిన పక్కా గృహాల నిర్మాణాలు నిలిచాయి. నాడు ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు మంజూరుచేయగా, ఇవి చాలావరకు పునాది దశలోనే నిలిచాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక వీటిని పూర్తిచేయించడానికి అదనంగా ఒక్కో ఇంటికి ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు మంజూరుచేసింది. ఈ రెండు నియోజకవర్గాల్లో ఇలాంటి అసంపూర్తి ఇళ్లు(1.0) 2963 ఉన్నాయి. వీటిని పూర్తిచేయించడానికి ఉద్యోగులు ఆపసోపాలు పడుతున్నారు. లబ్ధిదారులు ముందుకు రావడం లేదు.

రాఘవాపురంలో పునాదుల్లో నిలిచిన ఇళ్లు

2.0 ఇళ్ల నిర్మాణాల్లో కాస్త కదలిక

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2.0లో నియోజకవర్గంలో 600 పక్కా గృహాలు మంజూరయ్యాయి. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ. 2.50 లక్షలు మంజూరు చేయనున్నారు. వీటిల్లో 265 ఇళ్లు పునాదుల దశలో, స్లాబు దశలో 11, మిగిలిన ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి.

సర్వే దశలో ఆగిన ఆవాస్ ప్లస్ (గ్రామీణ్ ఇళ్లు)

రెండు మాసాల క్రితం ఆవాస్ ప్లస్ గ్రామీణ్ పేరుతో ఇళ్లులేని పేదల గుర్తింపునకు చేపట్టిన సర్వేలో నియోజకవర్గంలో 3364 మంది అర్హులుగా గుర్తించారు. నందిగామ మండలంలో 697, కంచికచర్లలో 732, వీరులపాడు 948, చందర్లపాడులో 1047 మంది అర్హులుగా గుర్తించారు. వీరంతా సొంత స్థలం ఉన్న పేదలు. ఈ ఇళ్లను ఎప్పుడు ప్రారంభించాలి, ఒక్కో ఇంటికి ఎంత కేటాయిస్తారో దానిపై ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

త్వరితగతిన పూర్తిచేయిస్తాం:
జి.లక్ష్మీనాయక్, డీఈఈ, గృహనిర్మాణ శాఖ

గత ప్రభుత్వంలో మంజూరై అసంపూర్తిగా ఉన్న ఇళ్లను మార్చిఆఖరుకు పూర్తిచేయించేలా చూస్తున్నాం. 2.0లో మంజూరైన ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి. ఆవాస్‌ప్లస్ గ్రామీణ్ సర్వేలో లబ్ధిదారులను గుర్తించాం. ఉన్నతాధికారుల నుంచి ఇంకా స్పష్టత రాలేదు.

దాములూరు సంగమేశ్వరస్వామి కల్యాణంలో ఏసీపీ తిలక్ దంపతులు

నందిగామలో భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కల్యాణం

జుజ్జూరులో రథం లాగుతున్న భక్తులు

వైభవంగా స్వాముల కల్యాణోత్సవాలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: దాములూరు శివారు కూడలిలో ఆదివారం అర్ధరాత్రి పార్వతీ సమేత సంగమేశ్వరస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. కల్యాణ వేదికపై స్వామివారి ఉత్సవమూర్తులకు అర్చకులు శ్రీనివాసశర్మ బృందం కనులపండువగా కల్యాణం చేయించారు. ఆలయ ఛైర్మన్ గింజుపల్లి శ్రీనివాసరావు, నందిగామ ఏసీపీ ఏబీజీ తిలక్, సీఐ వైవీఎల్ నాయుడు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి తదితర దంపతులు కన్యాదాతలుగా వ్యవహరించి స్వామివారికి నూతనవస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. నందిగామ శివాలయంలో రామలింగేశ్వరస్వామి మూలమూర్తికి అర్చకులు గంగాజలంతో అభిషేకం చేశారు. రెవెన్యూ కాలనీ అంకమ్మతల్లి దేవాలయంలో భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. అంకమ్మతల్లికి జలబిందెల మహోత్సవం నిర్వహించారు. రైతుపేటడౌన్ విజ్ఞాననందీశ్వర మహాలింగేశ్వరస్వామి దేవాలయం వద్ద అన్నదానం, గొర్రెపొటేళ్ల పందేలను ప్రభుత్వ విప్ సౌమ్య ప్రారంభించారు. పల్లగిరిపై భవానీశంకరుని వాయులింగానికి 108 కిలోల విభూదితో అభిషేకం చేశారు. గోళ్లమూడి శివాలయంలో గంగాపార్వతీ సమేత శంభులింగేశ్వరస్వామి కల్యాణం నిర్వహించారు.

జుజ్జూరులో సోమేశ్వర స్వామి రథోత్సవం..

జుజ్జూరు(వీరులపాడు), న్యూస్‌టుడే : జుజ్జూరులో పార్వతీ సమేత సోమేశ్వర స్వామి ఉత్సవ విగ్రహాలకు సోమవారం రథోత్సవం నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన రహదారిలో భక్తులు రథాన్ని తాళ్లతో లాగుతూ 'హరహర మహాశివ శంభో శంకర' అంటూ భక్తి పారవశ్యంతో ముందుకు నడిచారు. పూజారి యనమదల సాయి, ఉత్సవ కమిటీ సభ్యులు కాపారాంబాబు, మాదల కోటయ్య పాల్గొన్నారు.

శంభులింగేశ్వరస్వామి కల్యాణం చేయిస్తున్న అర్చకుడు

పెద్దవరం శివాలయంలో..

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: పెద్దవరం శివాలయంలో ఆదివారం రాత్రి పార్వతీ సమేత నీలకంఠేశ్వరస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. సోమవారం స్వామివారి ఉత్సవమూర్తులకు గ్రామోత్సవం చేశారు. అంబారుపేట శివాలయంలో గంగాపార్వతీ సమేత ఓంకారేశ్వరస్వామి కల్యాణం చేశారు.

ముక్త్యాలలో శ్రీభవాని ముక్తేశ్వరునికి..

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ముక్త్యాల గ్రామంలోని శ్రీభవాని ముక్తేశ్వరస్వామి వారి దేవాలయంలో స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డా.వెలగపూడి ఇందిరాదత్తు ఆధ్వర్యంలో సర్వాంగ సుందరంగా అలంకరించిన కల్యాణం మండపంలో స్వామి కల్యాణాన్ని దేవాలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వంశపారంపర్య ధర్మకర్త వెలగపూడి ఇందిరా దత్తు తరఫున ఆలయ కార్యనిర్వహణాధికారి కానూరి సురేష్‌బాబు, కేసీపీ అసిస్టెంట్ మేనేజర్ రాంప్రసాద్ దంపతులు పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు, పూలు, పూల దండలు, కల్యాణ సామాగ్రి సమర్పించారు.

పెనుగంచిప్రోలులో శంభులింగేశ్వరునికి

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: స్థానిక మున్నేరు ఒడ్డున కొలువైన స్వయంభు శంభులింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి స్వామి వారి కల్యాణమహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ పూజారి రేలంగి భాస్కరరావు శర్మ ఆధ్వర్యంలో పూజారి శివరాంబొట్ల సత్యనారాయణ గంగా, పార్వతి సమేత శంభులింగేశ్వర స్వామి కల్యాణాన్ని శాస్త్రోతంగా జరిపించారు. పెద్దసంఖ్యలో భక్తులు స్వామి వారి కల్యాణాన్ని వీక్షించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. స్థానిక అంబికేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం రాత్రి స్వామి వారి కల్యాణాన్ని కనుల పండువగా నిర్వహించారు.


పెద్దవరంలో పుష్పాలంకరణలో ఉత్సవమూర్తులు


స్వామివారి కల్యాణం చేస్తున్న అర్చకులు

పెనుగంచిప్రోలు శివ కల్యాణంలో పూజారులు, దంపతులు

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: దాములూరు శివారు కూడలి సంగమేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి తిరునాళ్లను పురస్కరించుకుని ఆదివారం రాత్రి తెలంగాణలోని ఖమ్మం ఇందు నృత్యాలయం కళాకారిణులు ప్రదర్శించిన కూచిపూడి, భరతనాట్యం, జానపద నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. రాష్ట్ర సాంస్కృతిక శాఖ సౌజన్యంతో స్ఫూర్తి కళా సాంస్కృతిక సేవాసమితి ఆధ్వర్యంలో ప్రదర్శనలు ఏర్పాటుచేశారు.

నృత్యం చేస్తున్న యువతులు

చివరి ఆయకట్టుకు అందని సాగునీరు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ, చందర్లపాడు మండలాల్లోని ఎన్నెస్పీ ఏటూరు, కంచల మేజరు కాలువల ఆయకట్టుకు సాగునీరు సరిపడా విడుదల చేయకపోవంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏటూరు మేజరు కాలువకు 432 క్యూసెక్కులు, కంచల మేజరుకు 110 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలి. వారబందీ విధానంలో ఆదివారం నుంచి ఈ కాలువలకు నీటిని విడుదల చేశారు. ఎగువనుంచి తక్కువగా నీటిని విడుదల చేయడంతో ప్రస్తుతం కంచల మేజరుకు 50 క్యూసెక్కులు, ఏటూరు మేజరుకు 33 క్యూసెక్కుల నీటిని మాత్రమే పంపిణీ చేస్తున్నారు. ఈ నీరు ఆయకట్టు చివరి భూములకు అందడం లేదు. మిర్చి, పసుపు, మొక్కజొన్న తదితర పంటలు సాగుచేస్తున్న రైతులు కాలువల్లో అడుగంటిన నీటిని ఆయిల్ ఇంజిన్ల ద్వారా నీటి తడులందిస్తున్నారు. ఎన్నెస్పీ అధికారులు సాగునీరు సక్రమంగా అందేలా చూడాలని రైతులు కోరుతున్నారు. దీనిపై ఎన్నెస్పీ ఏఈ అనిల్‌కుమార్ మాట్లాడుతూ వారబందీ విధానంలో కాలువలకు నీటిని విడుదల చేస్తున్నారని, త్వరలో మరింత నీటిని దిగువకు విడుదల చేస్తామని చెప్పారు.

ఏటూరు మేజరు కాలువలో అడుగంటిన సాగునీరు

ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ పోయినది
ఏనుగుదాటి కృష్ణప్రియాంక W/o రాజశేఖర్ తుర్లపాడు గ్రామం, చందర్లపాడు మండలం, NTR జిల్లా డాక్యుమెంట్ నెంబర్ 14310/2006 సర్వే నెం. 169 ప్లాట్ నెం. 60, 200 స్క్వేర్ యార్డ్స్ సంబంధించి ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ తుర్లపాడు నుండి చందర్లపాడుకు ఇల్లు మారుటకు వెళుతుండగా పోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.
సెల్ : 95533 09477

చెన్నకేశవులుకు కోనేరు హంపి అభినందన

ప్రశంసా పత్రం అందజేస్తున్న హంపి

కంచికచర్ల, న్యూస్‌టుడే : కంచికచర్ల మండలం చెవిటికల్లు గ్రామానికి చెందిన ప్రముఖ చెస్ కోచ్ గుజ్జర్లపూడి చెన్నకేశవులును భారత మహిళా గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి అభినందించారు. విజయవాడలో సోమవారం జరిగిన శాప్ లీగ్ మహోత్సవంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె చెస్‌లో సీనియర్ నేషనల్ ఆర్బిటర్ అవార్డు పొందిన చెన్నకేశవులును ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అతనికి ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

చోరీ కేసులో నిందితుల అరెస్టు

కేతేపల్లి: నల్గొండ జిల్లా కేతేపల్లిలో తాళంవేసి ఉన్న ఇంట్లో బంగారం, నగదు చోరీచేసిన కేసులో ఇద్దరు నిందితులను సోమవారం పోలీసులు అరెస్ట్ చేశారు. శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి, కేతేపల్లి ఎస్సై సతీశ్‌లు వివరాల మేరకు. కేతేపల్లికి చెందిన పసల కరుణ గతనెల 12న ఇంటికి తాళం వేసి తన భర్త వద్దకు వెళ్లింది. ఇంట్లో ఎవరూ లేరని గుర్తించి ముగ్గురు దొంగలు ఇంట్లో ఉన్న బంగారు, వెండి ఆభరణాలు, రూ.3 లక్షల నగదు అపహరించారు. చోరీ చేసిన బంగారు, వెండి ఆభరణాలు అమ్మేందుకు హైదరాబాద్ వెళ్తున్నారు. కేతేపల్లి మండలం చీకటిగూడెం శివారులో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా నంద్యాలకు చెందిన షేక్ మహబూబ్‌అలీ, కంచికచర్లకు చెందిన కుప్పాల నాగవెంకట తిరుపతిరావు పట్టుబడ్డారు. వీరిని విచారించగా దొంగతనానికి పాల్పడినట్లు అంగీకరించారు. నిందితులను నకిరేకల్ జ్యుడీషియల్ కోర్టులో హాజరుపరిచామని పోలీసులు వివరించారు.

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATION AT KHAMMAM
ARB. No. 137 of 2025
M/s. Margadarsi Chit Fund Pvt. Ltd., Khammam branch, H.No. 11-4-16 &17, Sri Harsha Complex, Wyra Road, Khammam, Rep. by its Chief Manager and Foreman Sri P.Hanumantha Rao, S/o. Suryanarayana, A/a. 69 yrs., R/o. Khammam ...Disputant
Versus
Smt. M.Harigeetha & Others ...Opponents
To,
1. **Mallem Harigeetha** W/o. PVS Pardhasaradhi Rao, Age: 42 Years, R/o. H.No: 1-508/2, Wyra Road, Vidyanagar Colony, Madhira (P&M), Khammam Dist.,
2. **Pemmaraju Venkata Satya Pardhasaradhi Rao**, S/o. Prasada Rao, Age: 52 Years, Siri Fire Works, Rayapatnam By-Pass Road, Madhira (P&M), Khammam Dist., R/o. H.No: 1-508/2, Wyra Road, Vidyanagar Colony, Madhira (P&M), Khammam Dist.,
3. **Velpula Sundara Rao** S/o. Kotaiah, Age: 53 Years, School Asst, (Maths), T.O.S.R. ZPHS, Pochampalli, Jaggaiapet (M), Krishna Dist., R/o. H.No: 6-462/1, 6th Ward, Indira Nagar, Jaggaiapet (P&M), Krishna Dist.,
4. **Karise Santhosh Kumar** S/o. Adam, Age: 45 Years, Kamati Govt S.W. Boys Hostel, Gollanapalli, Gannavaram (M), Krishna Dist. R/o. H.No:27-120 Near Urdu School, Nandigama (P&M), Krishna Dist.,
5. **Daggupati Rambabu** S/o. D V Rama Rao, Age: 50 Years, Testar-1, (L.I), ADE, MRI/SPM, LT.CT Meters, Banjara Hills, Circle Hyderabad, R/o. Block No:41, Room No:8, Rajeev Gruhakalpa, Papireddy Colony, Serlingampally, Ranga Reddy Dist.
Whereas the above Disputant filed the Arbitration/ Dispute for recovery of money of Rs. 2,93,786/- against you and others and whereas the above Arbitration/ Dispute is posted to **Dt. 3-3-2026** for your appearance.
Take notice that, in default of your appearance in person before the Deputy Registrar of Chits/ Arbitrator, Khammam on the above said date at 11.30 A.M. the matter will be determined setting you exparte.
Sd/- DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR :: KHAMMAM

నేడు హుండీ కానుకల లెక్కింపు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ముక్త్యాల శ్రీకోటిలింగ హరిహర మహాక్షేత్రంలో మంగళవారం హుండీ కానుకల లెక్కింపు నిర్వహించనున్నారు. ఉదయం 11 గంటలకు దేవాదాయ ధర్మాదాయ అధికారుల సమక్షంలో లెక్కిస్తున్నట్లు ఈఓ హరి దుర్గా నాగేశ్వరరావు తెలిపారు. కానుకల లెక్కించటంపై ఆసక్తి ఉన్న భక్తులు హాజరు కావాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

బడులే మందుబాబుల అడ్డాలు!

న్యూస్‌టుడే, వీరులపాడు

జుజ్జూరు పాఠశాల ఆవరణలో పగలగొట్టిన బీరుసీసాలు

మండల పరిధిలోని పాఠశాలలు, సామాజిక భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారుతున్నాయి. పొన్నవరం, జుజ్జూరు పాత ఎస్సీ కాలనీలో ప్రాథమిక, జమ్మవరంలో జడ్పీ, జుజ్జూరు జడ్పీ ఉన్నత పాఠశాలలను ఆకతాయిలు, మందుబాబులు తమ అడ్డాగా మార్చుకున్నారు. రాత్రి వేళ మందు తాగి ఖాళీ మద్యం సీసాలు పగలగొట్టడం, గుట్కా, ఖైనీలు నమిలి ఉమ్మటం చేస్తున్నారు. ఆయా గ్రామాల పెద్దలు వారిని మందలించినప్పటికీ వారి ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో విసిగిపోయిన పొన్నవరం ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ కార్యదర్శి, పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెండు రోజుల క్రితం జుజ్జూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆకతాయిలు కొందరు మద్యం తాగి సీసాలను పగలగొట్టారు. జడ్పీ పాఠశాలలో కాపలాదారులు ఉన్నప్పటికీ వారి పర్యవేక్షణ కొరవడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అల్లూరు కృషీనగర్ ఎస్సీ కమ్యూనిటీ హాలు ప్రాంగణంలో సాయంత్రం అయ్యేసరికి మందుబాబులు అక్కడికి చేరుకొని మద్యం తాగి సీసాలను అక్కడే వదలి వెళ్తున్నారు. దీంతో ఆవరణ అపరిశుభ్రంగా ఉండటంతో స్థానికులు సమావేశాలు, వివాహాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. పోలీసు అధికారుల జోక్యం చేసుకొని కఠిన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

(c) eenadu

విజయవాడ పశ్చిమ

నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష

సమావేశంలో పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

భవానీపురం, న్యూస్‌టుడే: పశ్చిమ నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనుల పురోగతిపై భవానీపురంలోని ఎమ్మెల్యే సుజనాచౌదరి కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థతో పాటు వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. డివిజన్లలో చేపట్టాల్సిన పనులు, ప్రస్తుతం జరుగుతున్న పనులపై సమీక్ష చేశారు. ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా పనులను వేగవంతం చేయాలని నాయకులు సూచించారు. సమావేశంలో కార్యాలయ కార్యదర్శి ప్రతిపాటి శ్రీధర్, ఇంజినీరింగ్ విభాగం ఈఈ శ్రీనివాస్, సుజనా ఫౌండేషన్ ప్రతినిధి ఉదయ్ కుమార్, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందన: ◆ కబేళా కూడలి సాయిబాబా ఆలయం వద్ద మురుగు కాలువలో పూడిక పేరుకుపోయి తీవ్ర దుర్వాసన వస్తోందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా సమాచారం ఇచ్చారు. దీనిపై స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. - న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్ ◆ గొల్లపాలెం గట్టు పొట్టిశ్రీరాములు కాలువ ఎదురు వీధిలోని మురుగు కాలువలో పూడిక పేరుకుంది. - **కార్తిక్, స్థానికుడు.** ◆ పూడిక తీసేలా చర్యలు తీసుకుంటాం. - **కృష్ణ స్థానిక శానిటరీ అధికారి** – న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

పార్కింగ్.. కొండంత కష్టం

భక్తులకు తప్పని ఇబ్బందులు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

రాష్ట్రంలో రెండో అతిపెద్ద దేవాలయంగా పేరుగాంచిన దుర్గగుడిలో పార్కింగ్ ప్రధాన సమస్యగా మారింది. కూటమి ప్రభుత్వం దుర్గగుడి అభివృద్ధి కోసం రూ.200 కోట్లు ఖర్చు పెట్టారు. దశాబ్ద కాలంగా అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య అమాంతంగా పెరిగింది. శుక్ర, శని, ఆదివారాల్లో 50 నుంచి 70 వేల మంది భక్తులు దర్శించుకుంటున్నారు. ప్రతి రోజు 10 నుంచి 15 వేల వాహనాలను భక్తులు వినియోగిస్తున్నట్లు ట్రాఫిక్ పోలీసులు చెబుతున్నారు. ఘాట్ రోడ్డు, కనకదుర్గానగర్ ప్రాంతంలో ప్రస్తుతం 5 వేల వాహనాల పార్కింగ్ చేసే అవకాశం ఉంది. దీంతో 10 వేల వాహనాలు జాతీయ రహదారిపై నిలపాల్సిన పరిస్థితి. దీంతో దుర్గమ్మ దర్శనానికి సొంత వాహనంలో వచ్చే వారు అధిక శాతం ఘాట్ రోడ్డులో వాహనం నిలపడం కోసం ఇక్కట్లకు గురవుతున్నారు. ఘాట్ రోడ్డులోకి అనుమతి లేని వారు జాతీయ రహదారిపై కుమ్మరిపాలెం సెంటరు నుంచి కెనాల్ రోడ్డు వినాయకుని గుడి వరకు వాహనాలు నిలిపి లిఫ్టు మార్గం వరకు నడిచి వెళ్తున్నామని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

జాతీయ రహదారిపై నిండిపోయిన భక్తుల వాహనాలు

కొరవడిన పర్యవేక్షణ

జాతీయ రహదారిపై వాహనాలు నిలిపోకుండా భక్తుల వాహనాలు నిలిపేందుకు అనువైన పార్కింగ్ కేంద్రాలను గుర్తించాల్సిన బాధ్యత, దేవాదాయ శాఖ, దేవస్థానం, ప్రజాప్రతినిధులపై ఉంది. కుమ్మరిపాలెం సెంటరు సమీపంలో ఉన్న ఖాళీ స్థలాన్ని భక్తుల వాహనాల పార్కింగ్‌కు వినియోగించాలన్న విషయాన్ని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి దృష్టికి గతేడాది తీసుకెళ్లారు. ఆ స్థలం నిరుపయోగంగా ఉన్న ఖాళీ స్థలాన్ని వినియోగించేందుకు చేసిన ప్రయత్నాలు కార్యరూపం దాల్చలేదు. కనకదుర్గ ఫ్లైఓవర్ దిగువన దుర్గాఘాట్ సమీపంలో వందల కార్లు నిలిపేందుకు అవకాశం ఉన్న స్థలాన్ని వినియోగించుకోవాలని ట్రాఫిక్ పోలీసులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదు.

◆ ఈ అవస్థలపై దుర్గగుడి ఈవో శీనా నాయక్‌ను సంప్రదించగా... వాహనాలు నిలిపేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించి కొండపైకి సపరితీకరణ అయ్యామన్నారు. కనకదుర్గానగర్ సమీపంలోని ఆక్రమణలను తొలగించి భక్తుల వాహనాలు నిలిపేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. తిరిగి స్థలం, కనకదుర్గ ఫ్లైఓవర్ దిగువ ప్రాంతాలను కూడా వినియోగించుకునే విషయాన్ని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు.

ఎల్ఓసీ పత్రం అందజేత

భవానీపురం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న యువతికి ఎమ్మెల్యే సుజనాచౌదరి సహకారంతో సోమవారం ఎల్ఓసీ పత్రం మంజూరైంది. పశ్చిమ నియోజకవర్గం 53వ డివిజన్‌లోని సయ్యద్ సఫియా క్యాన్సర్‌తో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దీంతో వైద్యం చేయించుకునేందుకు ప్రభుత్వం రూ.9 లక్షలు ఎల్ఓసీ మంజూరు చేసింది. ఆ పత్రాన్ని భవానీపురంలోని కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రతిపాటి శ్రీధర్, నాయకులు అందజేశారు.

ఆశాల సమస్యలు పరిష్కరిస్తాం

విజయవాడ పాతబస్తీ, న్యూస్‌టుడే: జిల్లాలోని ఆశా కార్యకర్తల సమస్యలన్నింటినీ తప్పక పరిష్కరిస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎం.సుహాసిని హామీ ఇచ్చారు. సోమవారం జిల్లాలోని పలు యూనియన్లకు చెందిన ఆశా కార్యకర్తలు వారి నాయకులతో ఆమెను కలిసి వినతిపత్రం అందజేశారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.

సంఘం నేతలతో మాట్లాడుతున్న సుహాసిని

పన్ను వసూళ్లపై దృష్టి సారించండి

నగరపాలక సంస్థ: నగరంలోని ఖాళీ స్థలాల పన్ను వసూళ్లపై అధికారులు, సిబ్బంది దృష్టి సారించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో పన్నుల వసూళ్లపై అధికారులు, సిబ్బందితో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. ధ్యానచంద్ర మాట్లాడుతూ.. నగర ప్రజల నుంచి ఆస్తి, ఖాళీ స్థలాలు, డ్రైనేజీ, నీటి పన్నులు వసూలు చేయాలని పేర్కొన్నారు. ఖాళీ స్థలాల పన్ను ఎక్కువగా రాబట్టాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది రోజూ ఓ లక్ష్యం పెట్టుకొని వసూలు చేయాలని సూచించారు. డిప్యూటీ కమిషనర్ జి.సృజన, అసిస్టెంట్ కమిషనర్లు శర్మ, శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నగరం పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: విజయవాడ నగరాన్ని అందంగా.. పరిశుభ్రంగా ఉంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరంలోని మహాత్మాగాంధీ రోడ్డు, వన్‌టౌన్, ప్రకాశం బ్యారేజీ, భవానీ ఘాట్, కృష్ణవేణి ఘాట్, ఏలూరు రోడ్డు, పటమట ప్రాంతాల్లో కమిషనర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ధ్యానచంద్ర మాట్లాడుతూ.. రహదారులను పరిశుభ్రంగా ఉంచాలని, కాలువల్లో వ్యర్థాలు తొలగించాలని, పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టాలని సూచించారు. డివైడర్లపై, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటాలని పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజీ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. సీఎంఓహెచ్ కె.అర్జునరావు, సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ ధ్యానచంద్ర

ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

మహాశివరాత్రి సందర్భంగా పాతబస్తీలో సోమవారం రథోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో మహిళల కోలాటం, బేతాళ నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. - **న్యూస్‌టుడే, ఇంద్రకీలాద్రి**

నేత్రపర్వం.. శివయ్య కల్యాణం

వసంత మల్లికార్జున స్వామి ఆలయంలో...

విద్యాధరపురం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివాలయాల్లో సోమవారం వేకువ జాము వరకు కల్యాణం, అభిషేకాలతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. లింగోద్భవ కాలంలో ప్రారంభమైన కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు పోటెత్తారు. బస్తీలోని వసంత మల్లికార్జున స్వామి దేవస్థానం, విజయేశ్వర స్వామి దేవస్థానం,

విజయేశ్వరాలయంలో క్రతువు నిర్వహిస్తున్న రుత్వికులు

భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో భక్తులు జాగారం చేసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులు భాగస్వాములయ్యారు. వసంత మల్లికార్జున స్వామి ఆలయంలో గంగా, పార్వతీ సమేత మల్లికార్జున స్వామి, విజయేశ్వరాలయంలో గంగా, పార్వతీ సమేత విజయేశ్వర స్వామి, పాతశివాలయంలో భ్రమరాంబ మల్లేశ్వర స్వామి, భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి వారి దివ్య లీలా కల్యాణాన్ని పెద్ద సంఖ్యలో భక్తులు తిలకించారు. ఆలయ పాలకమండలి ఛైర్మన్ సుదర్శనరావు, ఈవోలు నటరాజన్ షణ్ముఖం, శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు.

బడ్జెట్‌లో కీలక రంగాలకు సముచిత కేటాయింపులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ లెక్కల పత్రం కాదని ప్రజల భవిష్యత్తును రూపుదిద్దే సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అని కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు. ఇది విజన్- 2047 వైపు దూసుకెళ్తున్న ఆర్థిక సంస్కరణల బడ్జెట్ అని కొనియాడారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, సాగునీరు, విద్య, ఆరోగ్యం, పంచాయతీరాజ్, మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాలకు సముచిత కేటాయింపుల ద్వారా ప్రభుత్వం అభివృద్ధికి బాటలు వేసిందన్నారు. వెనుకబడిన వర్గాల సాధికారతకు ప్రత్యేక నిధులు కేటాయించడం సామాజిక న్యాయానికి నిదర్శనమని కొనియాడారు. రూ.3.32 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌లను అభినందించారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 19 ఫిర్యాదులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగర ప్రజలు తెలిపే సమస్యలను అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించి పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ధ్యానచంద్ర మాట్లాడుతూ.. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 19 ఫిర్యాదులు వచ్చాయి. పట్టణ ప్రణాళిక విభాగానికి 12, ప్రజారోగ్యానికి 2, ఇంజినీరింగ్‌కు 2, రెవెన్యూకు 2, ఎస్టేట్ విభాగానికి ఒక సమస్య వచ్చింది. అదనపు కమిషనర్ ఎ.రవీంద్రరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ అధికారి కె.అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై బీభత్సం చేసినా కట్టడి చేయలేరా?

పోలీసుల ఉదాసీనతతోనే రౌడీషీటర్ల వీరంగం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే

విజయవాడ నగరం నడిబొడ్డున ఈ నెల 14న నిర్వహించిన రౌడీషీటర్ శవయాత్ర నగరవాసులను వణికించింది. భవానీపురం నుంచి కృష్ణలంక వరకు జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తీసేసి అడ్డగోలుగా డ్రైవింగ్ చేస్తూ జనాలను భయాందోళనలకు గురిచేశారు. దాదాపు 4 కి.మీ మేర వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేసేవారే కరవయ్యారు. అంతిమయాత్ర కృష్ణలంకకు చేరుకోగానే పోలీసులు అడ్డుకున్నారు.

◆ ఈ సంఘటన బెజవాడలో ప్రస్తుత పరిస్థితిని తెలియజేస్తోంది. కొద్ది రోజుల క్రితం బబ్బూరి గ్రౌండ్స్ వద్ద కరుడుగట్టిన రౌడీషీటర్లు పెద్ద చిచ్చా, చిన్న చిచ్చా... కారుతో రౌండ్లు కొడుతూ జనాలను భయాందోళనలకు గురిచేశారు. నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. డిసెంబరు 31 అర్ధరాత్రి రౌడీషీటర్ ప్రభుకుమార్.. మద్యం తాగి రోడ్లపై హల్‌చల్ చేశాడు. పదునైన ఆయుధంతో సురేష్ అనే వ్యక్తిపై దాడి చేయడంతో తలకు గాయమైంది. ఈ రెండే కాదు అనేక సంఘటనలు రౌడీషీటర్ల హల్‌చల్ చేస్తున్నారనేందుకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

పనిచేయని కౌన్సెలింగ్?: ప్రతి ఆదివారం విజయవాడ నగరంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు పోలీసులు కౌన్సెలింగ్ చేస్తారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు సైతం వీరిపై నిఘా ఉంచుతారు. కౌన్సెలింగ్, పోలీసుల నిఘా ఏ మాత్రం పనిచేయడం లేదని ప్రజలు అంటున్నారు. ఒకప్పుడు నగరంలో యాంటీ గూండా స్క్వాడ్ అనేది ఉండేది. అప్పట్లో ఆ విభాగం అంటేనే రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు వణికిపోయేవారు.

నిఘా కరవైందా?: రౌడీషీటర్లు సామాజిక మాధ్యమాలను పెద్ద ఎత్తున వినియోగిస్తున్నారు. ఈ నెల 13న జరిగిన శవయాత్ర వీడియోలను అనేక మంది యువకులు వాట్సాప్‌లో స్టేటస్‌గా పెట్టుకోవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. కౌన్సెలింగ్‌తో సరిపెట్టకుండా కరడుగట్టిన వారిపై ప్రతి రోజూ నిఘా ఉంచితేనే అంతిమయాత్ర వంటి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయి.

అల్లర్లకు పాల్పడితే చర్యలు: సీపీ

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలో అల్లర్లు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు స్పష్టం చేశారు. అవసరమైతే నగర బహిష్కరణ విధిస్తామని హెచ్చరించారు. ఈ నెల 13న జరిగిన రౌడీషీటర్ అంతిమయాత్రలో రౌడీషీటర్లు ఎవరూ పాల్గొనలేదన్నారు. ఆ రోజు శవయాత్రలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిపై భవానీపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వదంతులు, అసత్య ప్రచారాలు, భయాందోళనలు సృష్టించే పోస్టులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సినిమాలు

ఫంకీ, ఓం శాంతి శాంతి శాంతి: జీ-3(రాజ్-యువరాజ్), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్క్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు). **అమరావతికి ఆహ్వానం, నిలవే, సీతా పయనం, యుఫోరియా:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), రామ్ సినిమాస్(గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట). **స్కై:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు). **యుఫోరియా, సీతా పయనం:** పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు). **కపుల్ ఫ్రెండ్లీ:** శైలజ(గాంధీనగర్). **ఫంకీ:** అప్సర. - **న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్**

వ్యక్తిగత ఆరోగ్యంపై అవగాహన

విద్యాధరపురం, న్యూస్‌టుడే: వ్యక్తిగత ఆరోగ్యంపై విద్యార్థినులకు అవగాహన పెరగాలని ప్రభుత్వ ఉర్దూ కళాశాల ప్రిన్సిపల్ హఫీజ్ షేక్ అహ్మద్ అన్నారు. కబేళా సెంటరు సమీపంలోని ప్రభుత్వ ఉర్దూ కళాశాలలో సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన హెల్త్ హైజీన్ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ చదువుకునే వయసులో ఆరోగ్యంపై దృష్టి సారించాలన్నారు. వైద్యుల సలహాలు తీసుకొని శారీరకంగా, మానసికంగా ఏవిధంగా ఉండాలో తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హెల్త్ ఇన్‌ఛార్జి డాక్టర్ దుర్గాలక్ష్మి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో సుజనా ఫౌండేషన్ ఎడ్యుకేషన్ కోర్డినేటర్ పైలా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ హఫీజ్ అహ్మద్ వేదికపై తదితరులు

సృజనాత్మకతను ప్రోత్సహించాలి

స్నాతకోత్సవంలో చిన్నారుల సందడి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లోని సృజనాత్మకతను గుర్తించి ప్రోత్సహించాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపై ఉందని డాక్టర్ కె.దివ్య అన్నారు. విద్యాధరపురంలోని రవీంద్రభారతి స్కూల్లో సోమవారం నిర్వహించిన స్నాతకోత్సవంలో డిగ్రీ సర్టిఫికెట్ ఏ విధంగా ప్రధానం చేస్తారో చిన్నారులు ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, విచిత్ర వేషధారణ పోటీలు ఆహూతులను అలరించాయి. పోటీల్లో విజేతలుగా నిలిచిన చిన్నారులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రవీంద్రభారతి విద్యాసంస్థల ఛైర్మన్ వి. వంశీకృష్ణ, డైరక్టర్ శాంతి, ప్రిన్సిపల్ మంజుల తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నప్రసాద వితరణ

పాయకాపురం, న్యూస్‌టుడే: రాధానగర్‌లోని శ్రీశారదా చంద్రమౌళీశ్వర దేవాలయంలో సోమవారం మహా శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. తెదేపా నాయకులు పలగాని శివ, కె.రవికుమార్, పైడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

పొగ నుంచి విద్యార్థులను కాపాడాలి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పశ్చిమ నియోజకవర్గం వించిపేట మొహమ్మద్ అలీపురం పాఠశాల విద్యార్థులను హలీం బట్టీల పొగ నుంచి కాపాడాలని ఎంసీపీఐ(యూ) పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్‌కే ఖాదర్ బాషా కోరారు. ఈ మేరకు నగరంలోని కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహానికి సోమవారం వినతిపత్రం అందజేశారు. బాషా మాట్లాడుతూ.. రంజాన్ మాసం నేపథ్యంలో పాఠశాల ఎదురుగా ఉన్న భాగంలో హలీం బట్టీలను ఏర్పాటు చేసి, పుల్లలతో వంటకాలు చేయడం వల్ల ఆ పొగ తరగతి గదుల్లోకి చేరి విద్యార్థులకు అసౌకర్యంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కే అజాజ్, ఎన్.చంద్రశేఖర్, ఎస్‌డీ వాహెద్ తదితరులు పాల్గొన్నారు.

డీఆర్వో లక్ష్మీనరసింహానికి వినతిపత్రం అందజేస్తున్న ఖాదర్‌బాషా తదితరులు

కార్మికుల హక్కుల సాధనకు కృషి

చిట్టినగర్, న్యూస్‌టుడే: అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం శీరం దుర్గారావు అందించిన సేవలు చిరస్మరణీయమని సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావు అన్నారు. 49వ డివిజన్ రావిచెట్టు సెంటర్‌లో భారత కమ్యూనిస్టు పార్టీ మాజీ నగర కార్యవర్గ సభ్యుడు దుర్గారావు 10వ వర్ధంతి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ జీవితాంతం కార్మికుల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం ఎన్నో పోరాటాలు చేశారని కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వివిధ సంఘ నాయకులు సాంబశివరావు, ఎస్.సాంబశివరావు, లంకా గోవిందరాజులు, బోర రామకృష్ణ, కె.ఆర్.ఆంజనేయులు, బెవర శ్రీనివాసరావు, మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుర్గారావు చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న వీరభద్రరావు, మేయర్ భాగ్యలక్ష్మి తదితరులు

Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా - తెనాలి మెయిన్ బ్రాంచి

డి.నెం.7-6-12, ప్రకాశం రోడ్డు, తెనాలి, గుంటూరు జిల్లా-522201, ఫోన్ : 8977513983,
Mail: tenali@bankofbaroda.bank.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం అమ్మకం ప్రకటన

అనుబంధం-4ఎ (రూల్ 6(2) & 8(6) చూడగలరు)

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియుఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) నిబంధనలు క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) /తనఖాదారు(లు) మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడిన బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడిన ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసుకొనుటకు సదరు స్థిరాస్తులను **"ఎక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించుటకు వీలులేని"** ప్రాతిపదికన అమ్మకం జరపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/ రిజర్వు ధర/ ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ చెప్పబడినది.

ఋణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు	బకాయి మొత్తము	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల	స్వాధీనం యొక్క స్వభావము నిర్మాణాత్మకం/ భౌతికం	ఆస్తి తనిఖీ యొక్క తేది &సమయం
శ్రీ కలవకొల్లు పద్దయ్య, తండ్రి: కలవకొల్లు రోశయ్య, హౌస్ నెం.10-14/3-36, మల్లిఖార్జునపేట, బాలరామనయ్య వీధి, విజయవాడ, కృష్ణా జిల్లా-520001 & **శ్రీ కలవకొల్లు పద్దయ్య, తండ్రి: కలవకొల్లు రోశయ్య,** డి.నెం.481-బి1, డి.నెం.7-121, ఎడ్లపల్లి గ్రామ పంచాయతి, చుండూరు మండలం, బాపట్ల జిల్లా (పాత గుంటూరు జిల్లా)-522211	బాపట్ల జిల్లా, తెనాలి పశ్చిమ సబ్ జిల్లా, చుండూరు మండలం, ఎడ్లపల్లి గ్రామ పంచాయతి ఏరియా, ఎడ్లపల్లి గ్రామ డి.నెం. 481-బి1, పాత డోర్ నెం.7-12, కొత్త డోర్ నెం.7-121, అసెస్‌మెంట్ నెం.1255 నందలి 185.00 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస స్థల మునకు సంబంధించిన యాపదాస్తి.	తేది.24-05-2025 నాటికి రూ.36,50,441.52 పై॥ (అక్షరాల ముప్పైఆరు లక్షల యాభై వేల నాలుగు వందల నలభై ఒక్క రూపాయలు మరియు పైసలు యాభైరెండు మాత్రమే) ప్లస్ డి.25-05-2025 నుండి వర్తించని వడ్డీ ప్లస్ చెల్లించునాటికి వర్తించు ఇతర ఛార్జీలు మొ॥నవి.	24-03-2026 ఇ-వేలం ప్రారంభం అయ్యే సమయం: మ॥02.00 గం.ల నుండి సా॥ 06.00 గం.ల వరకు	రిజర్వు ధర : రూ. 34,65,000/- ; ధరావత్తు సొమ్ము : రూ. 3,46,500/- ; బిడ్ పెంపుదల: రూ.20,000/-	నిర్మాణాత్మక స్వాధీనం	16-03-2026 నుండి 23-03-2026 ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 05.00 గం.ల వరకు (ముందస్తు అనుమతితో మాత్రమే)
దీనికి హద్దులు: తూర్పు: ఈ ఆస్తి యొక్క ప్రహరీ గోడ వెంబడి గల దాసరి సుధాకర్‌రావు యొక్క ఆస్తి-36.6 అ॥లు, **పడమర:** జంపని సామ్రాజ్యం వగైరాల యొక్క ఉమ్మడి మార్గము-36.6అ॥లు, **దక్షిణం:** ఈ ఆస్తి యొక్క ప్రహరీ గోడ వెంబడి గల దాసరి వెంకటేశ్వర్లు యొక్క ఆస్తి-45.5 అ॥లు, **ఉత్తరం:** ప్రహరీ గోడ వెంబడి మార్గము ప్రక్కన నీరు వెళ్ళేందుకు వదిలిన ఆస్తి-45.5 అ॥లు. **ఈ హద్దుల మధ్య 185.00 చ॥గ॥లు లేదా 154.84 చ॥మీ॥ల విస్తీర్ణం గల నివాస స్థలం మరియు అందులో నిర్మించబడిన గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌లు గల ఆర్‌సిసి భవనము అన్ని సౌకర్యములతో పాటు అన్ని అనుభుక్తపు హక్కులతో పాటు కలదు.**					ఇతర వివరాల కోసం ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగలరు.	

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్‌సైట్ : https://www.bankofbaroda.bank/e-auction.htm మరియు ఆన్‌లైన్ ఇ-వేలం పోర్టల్ Baanknet.com లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారిని మొబైల్ నెం.: 8977513983 నందు సంప్రదించగలరు.

ప్రదేశం : తెనాలి, తేది : 16-02-2026 — సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా.

(c) eenadu

విజయవాడ మధ్య

సీఎం సహాయ నిధి పేదలకు వరం

చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే ఉమా తదితరులు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి బడుగు బలహీన వర్గాలకు కొండంత అండగా నిలుస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. సోమవారం అజిత్‌సింగ్‌నగర్ ఎమ్మెల్యే కార్యాలయంలో 60, 62, 63 డివిజన్లకు చెందిన పలువురు లబ్ధిదారులకు రూ.5,82,00 విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే ఉమా మాట్లాడుతూ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌లో అందుతున్న ప్రతి అర్జీని స్వయంగా పరిశీలిస్తున్నామని, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. గత 20 నెలల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భారీ సహాయం అందించామన్నారు. 30వ డివిజన్ క్లస్టర్ ఇన్‌ఛార్జి మంతా కృష్ణమోహన్, డివిజన్ అధ్యక్షుడు ఉప్పు వైకుంఠం, జేవీవీ సూర్య, జలకం రాజా, కోలా శ్రీను, ప్రధాన కార్యదర్శులు కంచేటి నాగరాజు, క్లస్టర్ ఇన్‌ఛార్జి కంటి ధనశేఖర్, పైడి శ్రీను, ఎం.మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సాహిత్య సేవలకు గుర్తింపు

గజల్ శ్రీనివాసును సత్కరిస్తున్న గోపాలకృష్ణ, నారాయణరావు, బ్రహ్మానందం తదితరులు

సన్మాన గ్రహీత రమాసత్యనారాయణతో నాగేశ్వరావు, విజయలక్ష్మి, సాంబశివరావు తదితరులు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: గజల్ సాహిత్యంలోని భావతత్వాన్ని కంజీరతో గానం ద్వారా తెలుగు ప్రేక్షకులకు చేరువ చేసిన విశ్వ కళాకారుడు గజల్ శ్రీనివాస్ కీర్తి గడించారని పలువురు వక్తలు ప్రశంసించారు. సోమవారం గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానంద కళావేదికపై శ్రీకృష్ణదేవరాయలు జయంతి సందర్భంగా ఎంఎస్ బాలసుబ్రహ్మణ్యశ్వ కళాసంస్థ, కేబీ బ్రహ్మానందం కళాసంస్థ, తెలుగు కళావాహిని సంయుక్త ఆధ్వర్యంలో గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్‌కు శ్రీకృష్ణదేవరాయ పురస్కారం ప్రదానం, స్వర్ణకంకణ ధారణ చేశారు. సభకు గోళ్ల నారాయణరావు అధ్యక్షత వహించగా.. ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, ప్రొ. ఎంసీ దాస్, కవి రసరాజు తదితరులు మాట్లాడారు. కార్యక్రమాన్ని కేబీ బ్రహ్మానందం, చింతకాయల చిట్టిబాబు నిర్వహించారు.

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఘంటసాల సంగీత కళాశాలలో శ్రీకృష్ణదేవరాయ విగ్రహ అండ్ కల్చరల్ సంస్థ వ్యవస్థాపకుడు శ్రీలం నాగేశ్వరావు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో విశ్వమాత చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ నిడమానూరు రమాసత్యనారాయణకు శ్రీకృష్ణదేవరాయల స్మారక పురస్కారం అందజేశారు. మహాకవి సాహితీ కళాపీఠం వ్యవస్థాపకురాలు విజయలక్ష్మి, ప్రసూనానాయక్, తల్లపరెడ్డి శ్రీనివాసరెడ్డి, తెదేపా రాష్ట్ర కో-ఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, సంస్థ అధ్యక్షుడు మల్లేమాధవి పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేదికపై భాగవతుల వెంకటరామశర్మ శిష్య బృందం కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శనలు నిర్వహించారు.

నగరం పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: విజయవాడ నగరాన్ని అందంగా.. పరిశుభ్రంగా ఉంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరంలోని మహాత్మాగాంధీ రోడ్డు, వన్‌టౌన్, ప్రకాశం బ్యారేజ్, భవానీ ఘాట్, కృష్ణవేణి ఘాట్, ఏలూరు రోడ్డు, పటమట ప్రాంతాల్లో కమిషనర్ సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా ధ్యానచంద్ర మాట్లాడుతూ.. రహదారులను పరిశుభ్రంగా ఉంచాలని, కాలువల్లో వ్యర్థాలు తొలగించాలని, పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టాలని సూచించారు. డివైడర్లపై, రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటాలని పేర్కొన్నారు. ప్రకాశం బ్యారేజ్ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. సీఎంఓహెచ్ కె.అర్జునరావు, సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్ చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.

పన్ను వసూళ్లపై దృష్టి సారించండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలోని ఖాళీ స్థలాల పన్ను వసూళ్లపై అధికారులు, సిబ్బంది దృష్టి సారించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో పన్నుల వసూళ్లపై అధికారులు, సిబ్బందితో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. ధ్యానచంద్ర మాట్లాడుతూ.. నగర ప్రజల నుంచి ఆస్తి, ఖాళీ స్థలాలు, డ్రైనేజీ, నీటి పన్నులు వసూలు చేయాలని పేర్కొన్నారు. ఖాళీ స్థలాల పన్ను ఎక్కువగా రాబట్టాలని తెలిపారు. అధికారులు, సిబ్బంది రోజూ ఓ లక్ష్యం పెట్టుకొని వసూలు చేయాలని సూచించారు. డిప్యూటీ కమిషనర్ జి.సృజన, అసిస్టెంట్ కమిషనర్లు శర్మ, శ్రీనివాస్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

మురుగు పారదు.. దోమ వదలదు

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే

మధ్య నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో దోమలు విజృంభిస్తున్నాయి. కాలువల్లో పూడిక తొలగించకపోవడం, మురుగు పారకపోవడం, వీధుల్లో చెత్త కుప్పలు దర్శనమిస్తుండడంతో వీటి బెడద ఎక్కువయ్యింది. ముఖ్యంగా అజిత్‌సింగ్‌నగర్, న్యూరాజరాజేశ్వరీపేట, వాంబే కాలనీ, నందమూరినగర్, ఇందిరా నాయక్ నగర్, పీఅండ్‌టీ కాలనీ తదితర ప్రాంతాల్లో ప్రజలు దోమలతో సతమతమవుతున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం, పారిశుద్ధ్య సిబ్బంది సరిగా విధులు నిర్వహించకపోవడం, ఫాగింగ్ చేయకపోవడం తమకు శాపంగా మారిందని ఆయా డివిజన్ల ప్రజలు వాపోతున్నారు.

ఈ సమస్యపై ఇన్‌ఛార్జి శానిటరీ సూపర్‌వైజర్ ఎస్‌కే సలీమ్ మాట్లాడుతూ దోమల నివారణపై ప్రత్యేక దృష్టి సారించామని, అన్ని ప్రాంతాల్లో ఫాగింగ్‌కు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

కేదార్‌రావు వీధిలో కాలువ ఇలా..

ప్రభావిత డివిజన్లు : 57, 58, 59 60

నివసిస్తున్న జనాభా : సుమారు 1.10 లక్షలు

దృష్టి సారించాల్సిన ప్రాంతాలు: అజిత్‌సింగ్‌నగర్, న్యూరాజరాజేశ్వరీపేట, వాంబే కాలనీ, నందమూరినగర్, ఇందిరానాయక్ నగర్, పీఅండ్‌టీ కాలనీ

కాయిల్స్ ఖర్చు పెరిగింది



వాంబే కాలనీ ఎక్స్‌ఎల్ ప్లాంట్ ముందు ఉన్న జేఎన్‌ఎన్‌యూఆర్‌ఎం బ్లాకుల్లోని ఆనందనిలయాల వృద్ధాశ్రమంలో నివసిస్తున్నాం. చెత్త ఫ్యాక్టరీ వద్ద ఉండడంతో దోమలు ఎక్కువగా ఉన్నాయి. ఫాగింగ్ కూడా సరిగా చేయడం లేదు. మా ప్రాంతంలో ఫాగింగ్ నిర్వహించి సుమారు 45 రోజులు అవుతోంది. దోమల నివారణకు చక్రాలను, బ్యాట్లను కొని వాడడంతో ఖర్చు పెరిగింది. అధికారులు ఇప్పటికైనా స్పందించి దోమల నివారణ చర్యలు చేపట్టాలి. **- పసుపులేటి కుమారస్వామి, స్థానికుడు**

రాత్రి వేళ కంటికి నిద్ర కరవు

న్యూరాజరాజేశ్వరీపేటలోని మసీదు సెంటర్‌లో ఉంటాం. కాలువల్లో పూడిక తీయడం లేదు. మురుగు పారకపోవడం వల్ల దుర్గంధం వెదజల్లుతోంది. దోమల కారణంగా రాత్రి వేళ కంటికి నిద్ర కరవయ్యింది. అంతర్గత రహదారుల్లో ఫాగింగ్ నిర్వహిస్తున్నారా? లేదా? అధికారులు పర్యవేక్షించడం లేదు. **- బెల్లపు నాగమణి, స్థానికురాలు**

బడ్జెట్‌లో కీలక రంగాలకు సముచిత కేటాయింపులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ లెక్కల పత్రం కాదని ప్రజల భవిష్యత్తును రూపుదిద్దే సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అని కేడీసీసీ బ్యాంకు ఛైర్మన్ నెట్టెం రఘురాం అన్నారు. ఇది విజన్- 2047 వైపు దూసుకెళ్తున్న ఆర్థిక సంస్కరణల బడ్జెట్ అని కొనియాడారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయం, పరిశ్రమలు, సాగునీరు, విద్య, ఆరోగ్యం, పంచాయతీరాజ్, మహిళా సాధికారత, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాలకు సముచిత కేటాయింపుల ద్వారా ప్రభుత్వం సమతుల్య అభివృద్ధికి బాటలు వేసిందన్నారు. వెనుకబడిన వర్గాల సాధికారతకు ప్రత్యేక నిధులు కేటాయించడం సామాజిక న్యాయానికి నిదర్శనమని కొనియాడారు. రూ.3.32 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, విద్యా శాఖా మంత్రి లోకేశ్‌లను అభినందించారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దోహదం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్ ప్రజా సంక్షేమం, సమగ్రాభివృద్ధికి బలమైన పునాది వేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. సోమవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో బడ్జెట్‌పై ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ బడ్జెట్‌లో యువత, మహిళలు, రైతులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి కేటాయింపులు చేశారని పేర్కొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు గతంలో ఎన్నడూ చూడని రీతిలో భారీగా నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఇరిగేషన్‌కు సుమారు రూ.20 వేల కోట్లు కేటాయించడం ద్వారా రైతన్నలకు మేలు జరుగుతుందని, ప్రధానంగా బుడమేరు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా పని చేస్తామన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దారి చూపే ప్రజాప్రయోజన బడ్జెట్‌గా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా వినియోగిస్తామని ఎమ్మెల్యే బొండా తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 19 ఫిర్యాదులు

అర్జీదారు సమస్య తెలుసుకుంటున్న కమిషనర్ ధ్యానచంద్ర

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగర ప్రజలు తెలిపే సమస్యలను అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించి పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ధ్యానచంద్ర మాట్లాడుతూ.. ప్రజలకు సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 19 ఫిర్యాదులు వచ్చాయి. పట్టణ ప్రణాళికా విభాగానికి 12, ప్రజారోగ్యానికి 2, ఇంజినీరింగ్‌కు 2, రెవెన్యూకు 2, ఎస్టేట్ విభాగానికి ఒక సమస్య వచ్చింది. అదనపు కమిషనర్ ఎ.రవీంద్రరావు, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, చీఫ్ మెడికల్ అధికారి కె.అర్జునరావు పాల్గొన్నారు.

పొగ నుంచి విద్యార్థులను కాపాడాలి

డీఆర్వో లక్ష్మీనరసింహానికి వినతిపత్రం అందజేస్తున్న ఖాదర్‌బాషా తదితరులు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: పశ్చిమ నియోజకవర్గం వించిపేట మొహమ్మద్ అలీపురం పాఠశాల విద్యార్థులను హలీం బట్టీల పొగ నుంచి కాపాడాలని ఎంసీపీఐ(యు) పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్‌కే ఖాదర్ బాషా కోరారు. ఈ మేరకు నగరంలోని కలెక్టరేట్ పీజీఆర్ఎస్‌లో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహానికి సోమవారం వినతిపత్రం అందజేశారు. బాషా మాట్లాడుతూ.. రంజాన్ మాసం నేపథ్యంలో పాఠశాల ఎదురుగా ఉన్న భాగంలో హలీం బట్టీలను ఏర్పాటు చేసి, పుల్లలతో వంటకాలు చేయడం వల్ల ఆ పొగ తరగతి గదుల్లోకి చేరి విద్యార్థులకు అసౌకర్యంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్‌కే అజాజ్, ఎన్.చంద్రశేఖర్, ఎస్‌డీ వాహెద్ తదితరులు ఉన్నారు.

పది విద్యార్థులకు అల్పాహారం అందజేత

సత్యనారాయణపురం (గాంధీనగర్), న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలను పురస్కరించుకుని స్థానిక ఏకేటీపీఎం పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ విద్యా సంవత్సరం మొత్తం 286 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 వరకు అదనపు తరగతులు నిర్వహించడమే కాకుండా స్వచ్ఛంద సంస్థల సాయంతో సాయంత్రం అల్పాహారం అందిస్తున్నారు. ఇప్పటికే స్టడీ మెటీరియల్ ఉచితంగా అందించారు. శత శాతం ఉత్తీర్ణత సాధనకు కృషి చేస్తున్నట్లు ప్రధానోపాధ్యాయుడు ఉమర్‌అలీ తెలిపారు.

అభివృద్ధి... సంక్షేమం ప్రభుత్వానికి రెండు కళ్లు

కరెన్సీనగర్: అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్ర బడ్జెట్ రూపుదిద్దుకుందని తెదేపా యువ నాయకుడు గద్దె క్రాంతి కుమార్ పేర్కొన్నారు. 5వ డివిజన్ క్రీస్తురాజపురంలో సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. బి. విజయ నిర్మలకు స్వయం ఉపాధి నిమిత్తం రూ.25 వేలు విలువ చేసే బడ్డీకొట్టును ఉచితంగా అందజేశారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల తనిఖీలు, మరమ్మతులు కారణంగా గవర్నర్‌పేట విద్యుత్తు సెక్షన్ పరిధిలోని పలు ప్రాంతాలకు మంగళవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.రవీంద్రబాబు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి 10 వరకు హుస్సేన్‌సాహెబ్ వీధి, రెహిమాన్ వీధి, జానీ వీధి, మహ్మద్ యాసిర్ వీధి, గోగావారి వీధి, రామమందిరం వీధి, చింతావారి వీధి, దాసువారి వీధి, మసీదు వీధి, జలీల్ వీధి, దుర్గయ్య వీధి, మొహిద్దీన్ వీధి, కోదండరామిరెడ్డివీధి, వెంకటేశ్వరవీధి తదితర ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా ఉండదని ఈఈ తెలిపారు.

19 నుంచి నాటకోత్సవాలు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మకత, సాంస్కృతిక సమితి సౌజన్యంతో శ్రీకృష్ణా తెలుగు థియేటర్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 19 నుంచి 21 వరకు 26వ నాటకోత్సవాలు గాంధీనగర్‌లోని వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో నిర్వహించనున్నట్లు సహ కార్యదర్శి మొక్కపాటి అవంతి ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలోని ప్రముఖ నాటక సమాజాలు సుమధుర కళానికేతన్, దృశ్య వేదిక, కలవిపంచి(హైదరాబాద్), ఆంధ్రా కల్చరల్ అండ్ వెల్ఫేర్ సొసైటీ(దిల్లీ) సంస్థల వారి సహకారం, సత్కారాలకు కృతజ్ఞతలు తెలిపారు. 19వ తేదీన అనగనగా ఓ రాత్రి, మంచి మనసులు, 20వ తేదీన అగ్నిసాక్షి, మమ్మల్నీ బతకనివ్వండి, చెరిగిపోని చిరునామా, 21న చిటికిన వేలు, ప్రియమైన శత్రువు నాటికలు ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు.

రామలింగేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు

అన్నం వడ్డిస్తున్న ఏపీ విజిలెన్స్ కమిషనర్

విజయవాడ (గాంధీనగర్), న్యూస్‌టుడే: ముత్యాలంపాడులోని పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు సోమవారంతో ఘనంగా ముగిశాయి. అర్చకులు స్వామి వారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చనలు నిర్వహించారు. పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి వారి కల్యాణం కనులపండువగా జరిగింది. దాత రాజేంద్రప్రసాద్ దంపతుల సహకారంతో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఏపీ విజిలెన్స్ కమిషనర్ అనిల్‌చంద్ర పునేఠా ప్రారంభించారు. స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికీ లభించాలని ఆయన ఆకాంక్షించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు డీవీఎస్ రాజు, డి.శివరామరాజు, బడేటి ధర్మారావు, ప్రసాదరాజు, కమ్మిలి రత్నకుమారి, ఐఎస్ఎన్ రాజు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కనుల పండువగా స్వామివారి ఊరేగింపు

మధురానగర్, న్యూస్‌టుడే: రామకృష్ణాపురం కోడూరురాజు వీధిలో శివభక్త బృందం ఆధ్వర్యంలో ఆదివారం అర్ధరాత్రి శ్రీగంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి వార్ల కల్యాణం కనుల పండువగా సాగింది. వాసవీ మాత ఆలయ ప్రధాన అర్చకుడు లక్కరాజు శ్రీనివాసశర్మ స్వామి వారి కల్యాణ క్రతువు నిర్వహించారు. సోమవారం సాయంత్రం మేళతాళాలు, డప్పు వాయిద్యాలతో ఊరేగింపు రామకృష్ణాపురం వీధుల్లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలు శివభక్త బృందం సభ్యులు కళ్లేపల్లి మధుసూదనరాజు, పార్వతి దంపతులు మణి, చంటి, నీలిమ తదితరులు పర్యవేక్షించారు.

భక్తులకు అన్నప్రసాద వితరణ


పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉమా, తెదేపా నాయకులు

పాయకాపురం, న్యూస్‌టుడే: రాధానగర్‌లోని శ్రీశారదా చంద్రమౌళీశ్వర పంచాయతన దేవాలయంలో సోమవారం మహా శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. తెదేపా నాయకులు పలగాని శివ, కె.రవికుమార్, పైడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల

(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 98496 97616

రోడ్లపై బీభత్సం చేసినా కట్టడి చేయలేరా?

పోలీసుల ఉదాసీనతతోనే రౌడీషీటర్ల వీరంగం

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే: విజయవాడ నగరం నడిబొడ్డున ఈ నెల 14న నిర్వహించిన రౌడీషీటర్ శవయాత్ర నగరవాసులను వణికించింది. భవానీపురం నుంచి కృష్ణలంక వరకు జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాల సైలెన్సర్లు తీసేసి అడ్డగోలుగా డ్రైవింగ్ చేస్తూ జనాలను భయాందోళనలకు గురిచేశారు. దాదాపు 4 కి.మీ మేర వీరి ఆగడాలకు అడ్డుకట్ట వేసేవారే కరవయ్యారు. అంతిమయాత్ర కృష్ణలంకకు చేరుకోగానే పోలీసులు అడ్డుకున్నారు.

ఈ సంఘటన బెజవాడలో ప్రస్తుత పరిస్థితిని తెలియజేస్తోంది. కొద్ది రోజుల క్రితం బబ్బూరి గ్రౌండ్స్ వద్ద కరుడుగట్టిన రౌడీషీటర్లు పెద్ద చిచ్చా, చిన్న చిచ్చా... కారుతో రౌండ్లు కొడుతూ జనాలను భయాందోళనలకు గురిచేశారు. నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. డిసెంబరు 31 అర్ధరాత్రి రౌడీషీటర్ ప్రభుకుమార్.. మద్యం తాగి రోడ్లపై హల్‌చల్ చేశాడు. పదునైన ఆయుధంతో సురేష్ అనే వ్యక్తిపై దాడి చేయడంతో తలకు గాయమైంది. ఈ రెండే కాదు అనేక సంఘటనలు రౌడీషీటర్ల హల్‌చల్ చేస్తున్నారనేందుకు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలుస్తున్నాయి.

☛ **పనిచేయని కౌన్సెలింగ్?:** ప్రతి ఆదివారం విజయవాడ నగరంలో ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు పోలీసులు కౌన్సెలింగ్ చేస్తారు. టాస్క్‌ఫోర్స్ పోలీసులు సైతం వీరిపై నిఘా ఉంచుతారు. కౌన్సెలింగ్, పోలీసుల నిఘా ఏ మాత్రం పనిచేయడం లేదని ప్రజలు అంటున్నారు. ఒకప్పుడు నగరంలో యాంటీ గూండా స్క్వాడ్ అనేది ఉండేది. అప్పట్లో ఆ విభాగం అంటేనే రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు వణికిపోయేవారు.

☛ **నిఘా కరవైందా?:** రౌడీషీటర్లు సామాజిక మాధ్యమాలను పెద్ద ఎత్తున వినియోగిస్తున్నారు. ఈ నెల 13న జరిగిన శవయాత్ర వీడియోలను అనేక మంది యువకులు వాట్సాప్‌లో స్టేటస్‌గా పెట్టుకోవడం పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. కౌన్సెలింగ్‌తో సరిపెట్టకుండా కరడుగట్టిన వారిపై ప్రతి రోజూ నిఘా ఉంచితేనే అంతిమయాత్ర వంటి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయి.

అల్లర్లకు పాల్పడితే చర్యలు: సీపీ

నగరంలో అల్లర్లు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు స్పష్టం చేశారు. అవసరమైతే నగర బహిష్కరణ విధిస్తామని హెచ్చరించారు. ఈ నెల 13న జరిగిన రౌడీషీటర్ అంతిమయాత్రలో రౌడీషీటర్లు ఎవరూ పాల్గొనలేదన్నారు. ఆ రోజు శవయాత్రలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన వారిపై భవానీపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వదంతులు, అసత్య ప్రచారాలు, భయాందోళనలు సృష్టించే పోస్టులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సినిమాలు

ఫంకీ, ఓం శాంతి శాంతి శాంతి: జీ-3(రాజ్-యువరాజ్), ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), తారా స్ట్రీన్స్, రవీంద్ర సినిమాస్(పాయకాపురం), రామ్ సినిమాస్(గుణదల), సాయిరామ్, సౌమ్య(వన్‌టౌన్), స్వాతి(భవానీపురం), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట), పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు). **అమరావతికి ఆహ్వానం, నిలవే, సీతా పయనం, యుఫోరియా:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), రామ్ సినిమాస్(గుణదల), లైలా మాల్, పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు), ట్రెండ్‌సెట్ మాల్(క్యాపిటల్ సినిమాస్), ఎల్ఈపీఎల్ ఐనాక్స్(పటమట). **సైక్:** ఊర్వశి ఐనాక్స్(గాంధీనగర్), స్వర్ణాకాంప్లెక్స్(గవర్నర్‌పేట), పీవీపీ మాల్, పీవీఆర్ మాల్(బందరు రోడ్డు). **యుఫోరియా, సీతా పయనం:** పవర్ వన్ మాల్(కానూరు), ఏబీఆర్ సినిమాస్(కానూరు). **కపుల్ ఫ్రెండ్లీ:** శైలజ(గాంధీనగర్). **ఫంకీ:** అప్సర. **- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్.**

ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

మహాశివరాత్రి సందర్భంగా పాతబస్తీలో సోమవారం రథోత్సవం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో మహిళల కోలాటం, బేతాళ నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. **- న్యూస్‌టుడే, ఇంద్రకీలాద్రి**

వైభవంగా శివయ్య కల్యాణం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని లింగోద్భవ కాలంలో ప్రారంభమైన కల్యాణాన్ని తిలకించేందుకు పాతబస్తీలోని వసంత మల్లికార్జున స్వామి దేవస్థానం, విజయేశ్వరస్వామి దేవస్థానం, భ్రమరాంబ మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో భక్తులు జాగారం చేసి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో భక్తులు భాగస్వాములయ్యారు. వసంత మల్లికార్జున స్వామి ఆలయంలో గంగా, పార్వతీ సమేత మల్లికార్జున స్వామి, విజయేశ్వరాలయంలో గంగా, పార్వతీ సమేత విజయేశ్వర స్వామి, పాతశివాలయంలో భ్రమరాంబ మల్లేశ్వర స్వామి, వీరభద్ర స్వామి వార్ల దివ్య లీలా కల్యాణాన్ని పెద్ద సంఖ్యలో భక్తులు తిలకించారు.

ఇంధన పొదుపుతో ప్రయోజనం

పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులతో అతిథులు

లబ్బీపేట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ఇంధనాన్ని పొదుపుగా వినియోగించి భవిష్యత్తు తరాలకు అందించాలని చమురు పరిశ్రమల రాష్ట్ర సమన్వయకర్త ఎన్.భాస్కర్ రెడ్డి అన్నారు. ఇంధన పొదుపుపై అవగాహన ప్రచారం (సక్షమ్-2026) ముగింపు కార్యక్రమాన్ని ఎంజీ రోడ్డులోని ఓ హోటల్లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెట్రోలియం ఉత్పత్తులను ఎలా వినియోగించాలి? ఏ విధంగా పరిరక్షించాలి? అనే అంశాలపై అవగాహన కల్పించారు. ఇంధన పొదుపుపై విద్యార్థులు, మహిళలకు పోటీలు నిర్వహించారు. విజేతలకు అతిథులు బహుమతులు అందజేశారు.

సిద్ధార్థ ఫార్మసీ కళాశాలలో ఈ-సమ్మిట్ నేడు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు టెక్ దిగ్గజాల సహకారంతో క్వాంటం వ్యాలీని అభివృద్ధి చేస్తున్నారు. అదే క్రమంలో ఫార్మా, హెల్త్‌కేర్ విభాగాల్లో ఏఐ ఆధారిత అభివృద్ధి కోసం అమెరికాకు చెందిన కోర్ డిఫెండర్ ఏఐ సంస్థ సహకారంతో మంగళవారం ఈ- సమ్మిట్ నిర్వహిస్తున్నట్లు సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ఆచంటి సునీత తెలిపారు. ఆన్‌లైన్‌లో జరిగే సదస్సులో వివిధ కళాశాలల అధ్యాపకులు పాల్గొంటారని పేర్కొన్నారు.

ఆశాల సమస్యలు పరిష్కరిస్తాం

సంఘం నేతలతో మాట్లాడుతున్న సుహాసిని

విజయవాడ పాతాసుపత్రి, న్యూస్‌టుడే: జిల్లాలోని ఆశా కార్యకర్తల సమస్యలన్నీ తప్పక పరిష్కరిస్తామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి ఎం.సుహాసిని హామీ ఇచ్చారు. సోమవారం జిల్లాలోని పలు యూనియన్‌లకు చెందిన ఆశా కార్యకర్తలు వారి నాయకులతో ఆమెను కలిసి వినతి పత్రం అందజేశారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.

పేదింటి వనిత.. నెట్‌బాల్‌లో ఘనత

న్యూస్‌టుడే - విజయవాడ క్రీడలు

నగరంలోని మారిస్ స్టెల్లా కళాశాలలో జరుగుతున్న ఆలిండియా అంతర్ వర్సిటీ మహిళా నెట్‌బాల్ పోటీలో కృష్ణా వర్సిటీ జట్టు క్రీడాకారిణులు సత్తా చాటుతున్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థినులు ప్రభుత్వ ఉద్యోగాల సాధనే లక్ష్యంగా విజయాలు సొంతం చేసుకుంటున్నారు. వారిపై కథనం.

ఐపీఎస్ అధికారి కావడమే లక్ష్యం..

నున్నలోని విజయ వ్యాయామ విద్య కళాశాల విద్యార్థిని **బుర్రా మౌనిక** ఐపీఎస్ కావడమే లక్ష్యమని చెబుతోంది. తండ్రి నవీన్‌బాబు, తల్లి అంజలి. పదేళ్ల కిందట నెట్‌బాల్ శిక్షణ ప్రారంభించింది. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, బెంగళూరులో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో రాష్ట్రానికి ఆడింది. హరియాణాలోని సెంట్రల్ వర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన ఆలిండియా అంతర్ వర్సిటీ పోటీల్లో తలపడింది. కోచ్ వి.రాజ్‌కుమార్ ప్రోత్సాహంతో బాస్కెట్‌బాల్‌లోనూ సాధన చేసి సౌత్ జోన్ అంతర్ వర్సిటీ పోటీల్లో పలుమార్లు కృష్ణా వర్సిటీకి ఆడింది. మార్టేరు, విశాఖ, నూజివీడులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ సత్తా చాటింది.

దేశ భద్రతా దళంలో చేరుతా...

ఆంధ్రా లయోల కళాశాలలో డిగ్రీ చదువుతున్న **గూడవల్లి సిరి** దేశ భద్రతా దళంలో చేరడమే లక్ష్యమని చెబుతోంది. తండ్రి రాజు వ్యవసాయ కూలీ. తల్లి సుజాత గృహిణి. పీఈటీ టి.పూర్ణచంద్రరావు ప్రోత్సాహంతో నెట్‌బాల్‌లో ప్రవేశించింది. కోచ్ బి.శివరామ్ వద్ద మెలకువలు నేర్చుకుంది. నెల్లూరు, దిల్లీ, కోల్‌కతా, హరియాణాల్లో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో తలపడింది. రాష్ట్ర స్థాయి పోటీల్లో 4 పసిడి పతకాలు కైవసం చేసుకుంది. కోచ్ వి.రాజ్‌కుమార్ పర్యవేక్షణలో బాస్కెట్‌బాల్ సాధన చేసి కర్నూలు, శ్రీకాకుళంలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పసిడి పతకాలు అందుకుంది.

పోలీస్ శాఖలో ఉద్యోగం సాధిస్తా..

నున్న విజయ వ్యాయామ విద్య కళాశాల విద్యార్థిని తానంకి సుష్మ పోలీస్ ఉద్యోగమే లక్ష్యంగా సాధన చేస్తోంది. తండ్రి మల్లయ్య మరణించగా.. తల్లి నిర్మల కూలికి వెళ్తూ.. కుటుంబాన్ని పోషిస్తున్నారు. విస్సన్నపేట మండలం, ముతరాజుపాలేనికి చెందిన సుష్మ.. పీఈటీ ప్రోత్సాహంతో వాలీబాల్ సాధన ప్రారంభించింది. నరసరావుపేట, శ్రీకాకుళం, కడపలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటింది. పీడీ మండవ కోటేశ్వరరావు వద్ద నెట్‌బాల్ సాధన చేసింది. హిమాచల్ ప్రదేశ్‌లోని సెంట్రల్, కేరళలోని కాలికట్ వర్సిటీల్లో జరిగిన ఆలిండియా పోటీల్లో కృష్ణా వర్సిటీకి ఆడింది.

(c) eenadu

ఆలోచనలు విరియాలి.. ఆవిష్కరణలు మెరవాలి..!

ఈనాడు

GGU
GODAVARI GLOBAL UNIVERSITY
RAJAMAHENDRAVARAM, A.P.
Call: 994 999 3483 | www.ggu.edu.in

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. ఇందులో భాగంగా 'డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ హాల్, బుల్లయ్య కాలేజ్ పక్కన, రామా టాకీస్ దరి, విశాఖపట్నం'లో ఫిబ్రవరి 24వ తేదీన మెగా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.

నిబంధనలు.. ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే. ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి. ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి. ● పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి. ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం. రిజిస్ట్రేషన్ చివరి తేదీ : ఫిబ్రవరి 20

నమోదు కొరకు: 8639814432
సమయం: ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..

విశాఖకు చేరుకున్న గవర్నర్, హైకోర్టు చీఫ్ జస్టిస్

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో జరగనున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూలో (ఐఎఫ్ఆర్) పాల్గొనేందుకు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్‌సింగ్ ఠాకుర్ సోమవారం రాత్రి విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. విజయవాడ నుంచి విమానంలో వచ్చిన వీరికి కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, నౌకాదళ అధికారులు స్వాగతం పలికారు.

గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్

జంక్షన్.. టెన్షన్!

16వ నంబర్ జాతీయ రహదారి. ఇది జిల్లాలోనే అత్యంత ముఖ్యమైన రహదారి. హైవేపై ముఖ్యమైన కూడళ్లు మృత్యు వేదికలుగా తయారయ్యాయి. వ్యతిరేక మార్గాల్లో వాహనదారుల రాకపోకలు, రోడ్డుకు ఆనుకుని ఇరువైపులా ఇష్టానుసారం దుకాణాలు వెలియడంతో.. ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. ప్రధానంగా పాయకరావుపేట 'వై' జంక్షన్, నక్కపల్లి, తాళ్లపాలెం, కశింకోట, అనకాపల్లి కాలేజీ జంక్షన్లలో ప్రమాదాలు అధికంగా జరగడానికి కారణాలను 'ఈనాడు డిజిటల్' పరిశీలించింది. జాతీయ రహదారిపై గతేడాది కాలంలో అత్యధిక ప్రమాదాలు జరిగింది ఈ కూడళ్లలోనే కావడం గమనార్హం.

– ఈనాడు డిజిటల్, అనకాపల్లి

✦ ప్రమాదాలు ● క్షతగాత్రులు ★ మృతులు

నామవరం (పాయకరావుపేట)

✦ 36 ● 28 ★ 09

▮ ఆటోలు రహదారిపై పార్క్ చేస్తున్నారు. గుంటపల్లి, మంగవరం, సత్యవరం గ్రామాల నుంచి వచ్చే వారు పాయకరావుపేట వైపునకు వెళ్లేందుకు రోడ్డు ఎక్కే క్రమంలో వాహనాన్ని రోడ్డు మధ్యలోకి వచ్చి టర్న్ అవ్వాల్సి వస్తుంది. దీంతో అనకాపల్లి నుంచి వచ్చే వాహనాలు వీటిని ఢీకొంటున్నాయి.

▮ గాంధీనగరం కూడలి, నామవరం రెండు కూడళ్లు 100 మీటర్ల దూరంలో ఉంటాయి. అధిక వేగంతో వస్తున్న వాహనాలు వరస రెండుకూడళ్ల అంచనా వేసే పరిస్థితులు లేకపోవడం ప్రమాదాలకు కారణం అవుతుంది. ఈ రెండు కూడళ్లలోనూ బ్లింకర్లు లేవు. రోడ్డుకు ఇరువైపులా కంచెలు లేవు. కనీసం ట్రాఫిక్ సిబ్బంది ఉండటంలేదు.

ఉపమాక

✦ 20 ● 28 ★ 08

▮ రోడ్డుకు ఇరువైపులా ఇళ్లు, దుకాణాలు ఉండటంతో ఇరుకుగా మారింది. సర్వీసు రోడ్డు లేదు. ఆటోవాలాలు రోడ్డుమీదే నిలుపుతుండటంతో.. వెనుక వచ్చే వాహనాలు ఢీకొంటున్నాయి.

▮ ఉపమాక కూడలిలో గ్రామం నుంచి వచ్చే వాహనాలు నేరుగా రోడ్డు ఎక్కుతున్నాయి. వాహనాల రాకను కనీసం చూడకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. బ్లింకర్లు లేవు. ట్రాఫిక్ సిబ్బంది లేరు.

▮ ఉదయం, సాయంత్రం రోడ్డు దాటుతున్న క్రమంలో వాహనాలు మధ్యలో ఆగాల్సి వస్తే... సరిపడా స్థలం లేదు. దీంతో హైవేపై వేగంగా వస్తున్న వాహనాలు ఢీకొడుతున్నాయి.

తాళ్లపాలెం

✦ 22 ● 24 ★ 12

▮ అనకాపల్లి వైపు నుంచి వచ్చే వారు వెనుక వాహనాలను చూడకుండా తాళ్లపాలెం కూడలి నుంచి నర్సీపట్నం వైపు తిప్పేస్తున్నారు. దీంతో వెనుక వచ్చే వాహనాలు ఢీకొంటున్నాయి. నర్సీపట్నం నుంచి వచ్చే వాహనదారులు నేరుగా హైవే ఎక్కుతున్నారు. కనీసం.. హైవేపై వెళ్తున్న వాహనాలను గమనించడం లేదు.

▮ కూడలిలో పోలీస్ అవుట్ పోస్టు ఉన్నా.. కూడలిలో ఒకరికి మించి ట్రాఫిక్ సిబ్బంది ఉండటం లేదు. వాహనాలను నియంత్రించ లేకపోతున్నారు. నర్సీపట్నం వెళ్లే రోడ్డులో సిగ్నల్ పాయింట్ లేదు.

▮ నర్సీపట్నం నుంచి అనకాపల్లి వైపు వెళ్లేందుకు సర్వీస్‌రోడ్డు అందుబాటులో ఉన్నా.. ఎవరూ ఉపయోగించడంలేదు. వాహనాలు, చిన్నచిన్న దుకాణాలు పెట్టడంతో వాహనదారులు నేరుగా హైవే పైకి వెళ్లిపోతున్నారు.

కశింకోట

✦ 42 ● 29 ★ 16

▮ కూడలి సమీపంలో పోలీస్ స్టేషన్, తహసీల్దారు కార్యాలయాలు ఉన్నాయి. వీటికి నుంచి వచ్చేవారు.. వ్యతిరేక మార్గంలో రోడ్డు దాటుతున్నారు. ఈ కూడలిలో చిన్న మలుపు ఉంది. దగ్గరకు వాహనాలు వచ్చేంత వరకు మలుపు ఎంత ఉందో తెలీదు. దీనికితోడు బ్లింకర్లు లేవు.

▮ కశింకోట ఊరిలోంచి వచ్చిన వాహనాలు నేరుగా జాతీయ రహదారిపైకి వెళ్తున్నాయి. దీంతో పాటు నడకదారులు కూడా రోడ్డు దాటేక్రమంలో వెనుక వాహనాలను కనీసం చూడట్లేదు. సమీపంలోని మార్ట్ నుంచి వ్యతిరేక మార్గంలో వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారు.

▮ రోడ్డుకు ఇరువైపులా దుకాణాలు ఉండటంతో బస్సులు, ఆటోలు రోడ్డుపైనే నిలుపుతున్నారు.

అనకాపల్లి కాలేజీ కూడలి

✦ 15 ● 12 ★ 08

▮ ఈ కూడలి మీదుగానే కొత్తూరు, కూండ్రం, వేటజంగాలపాలెం క్వారీలు, క్రషర్లు నుంచి భారీ వాహనాలు ఈ కూడలి మీదుగానే రాకపోకలు సాగిస్తున్నాయి. అధిక వేగంతో ప్రయాణాలు చేయడం, వాహనాల నుంచి కంకర పిక్క రోడ్డుపైనే పడుతుంది. ద్విచక్రవాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారు.

▮ కొన్ని సందర్భాల్లో భారీ వాహనాలు కూడలి దాటేందుకు అధిక సమయం పడుతుండటంతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

▮ ఈ కూడలిలో అవుట్‌పోస్టు ఉన్నా.. ఒకరికి మించి సిబ్బంది ఉండటంలేదు. ఉన్నవారూ ట్రాఫిక్‌ను నియంత్రించడం లేదు.

సూర్య'వంద'నం

మహాశివరాత్రిని పురస్కరించుకుని మాకవరపాలెం 'అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో 108 మంది విద్యార్థులు సోమవారం సూర్య నమస్కారాలు, యోగా చేశారు. రోజూ సూర్య నమస్కారాలు చేస్తే ఒత్తిడి దరిచేరకుండా హృద్రోగాన్ని అధిగమించవచ్చని యోగా శిక్షకులు శ్రీనాథ్, చంద్రిక చెప్పారు. – న్యూస్‌టుడే, మాకవరపాలెం

విధికి ఎదురీత.. విజయాల కలబోత!

ప్రశంసలు అందుకుంటున్న దివ్యాంగ యువకుడి ప్రతిభ

నర్సీపట్నం, న్యూస్‌టుడే

విధి జీవితాన్ని తలకిందులు చేసింది. ప్రమాదంలో రెండు చేతులు, కాళ్లు పోయాయి. మంచానికే పరిమితం కాకుండా, విధి వంచితుడిగా మిగిలిపోకుండా పట్టుదలతో ఐఐఎంలో కొలువు సాధించారు ద్వారపూడి చంద్రమౌళి. తాజాగా జాతీయ స్థాయిలో మాస్టర్ అవార్డుకు అర్హత సాధించారు. సంకల్ప బలం, ఆత్మవిశ్వాసంతో విజయ పథంలో దూసుకెళ్తున్న తీరు నిరూపించారు.

➜ రావికమతం మండలం కొత్తకోటకు చెందిన చంద్రమౌళి కుటుంబం ప్రస్తుతం నర్సీపట్నం మండలం పెదబొడ్డేపల్లిలో నివాసం ఉంటోంది. తండ్రి వెంకటరమణ చిరు వ్యాపారి. తల్లి సత్యవతి ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయిని. బీటెక్ పూర్తి సెలవుల్లో ఇంటి వద్ద చంద్రమౌళి ఒకరోజు రేకుల షెడ్డుపై జారిపడిన బంగారం ఉంగరాన్ని తీసేందుకు యత్నించే క్రమంలో విద్యుదాఘాతానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో కాళ్లు, చేతులు చచ్చుపడ్డాయి. వాటిని తొలగించకపోతే ప్రాణాలకే ముప్పు అని వైద్యులు చెప్పడంతో తల్లిదండ్రులు అంగీకరించక తప్పలేదు. కాళ్లు, చేతుల్లేని జీవితం నిరర్థకమని మంచానికే పరిమితమైన చంద్రమౌళిని తల్లిదండ్రులు, మిత్రులు వెన్నంటి ఉండి ప్రోత్సహించారు.

ఇంటి నుంచే విధుల్లో చంద్రమౌళి

➜ తొలుత తనకు బాగా పట్టు ఉన్న సాంకేతిక విద్యపై చంద్రమౌళి దృష్టిసారించారు. కామన్ అడ్మిషన్ టెస్ట్‌లో (క్యాట్) ప్రతిభ చూపి అహ్మదాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో సీటు సాధించారు. క్యాంపస్ ఇంటర్వ్యూలో యాక్సెంచర్ కంపెనీలో మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్ కొలువుకు ఎంపికయ్యారు. ఆరు నెలలుగా వర్క్ ఫ్రం హోం చేస్తున్నారు. వైకల్యాన్ని అధిగమించి ఉన్నతస్థాయికి ఎదిగిన చంద్రమౌళిని గతేడాది నవంబరులో 'కెవిన్‌కేర్ ఎబిలిటీ ఫౌండేషన్' గుర్తించింది. ఈ సంస్థ ఏటా వివిధ రంగాల్లో అత్యుత్తమ స్థాయికి చేరిన దివ్యాంగులకు జాతీయస్థాయి అవార్డులు అందజేస్తోంది. 2026 సంవత్సరానికి సంబంధించి దేశవ్యాప్తంగా 260 దరఖాస్తులు వచ్చాయి. వీటిని పరిశీలించి ఐదుగురిని ఎంపిక చేయగా, వారిలో చంద్రమౌళి ఒకరు. చెన్నైలో ఈ నెల 14న జరిగిన కార్యక్రమంలో మాస్టర్ అవార్డుతోపాటు రూ.లక్ష నగదు అందుకున్నారు. ఈ పురస్కారం తనపై బాధ్యతను మరింత పెంచిందని, ఈ స్ఫూర్తితో సామాజిక సేవ చేయాలని నిర్ణయించుకున్నట్లు చంద్రమౌళి వెల్లడించారు.

'డీ' పట్టా...

చేతులు మారిన భూములతో చిక్కులు

పాయకరావుపేట, న్యూస్‌టుడే

ప్రభుత్వం పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రస్తుతం భూములు సేకరిస్తోంది. ఈ తరుణంలో డీ పట్టా భూముల సర్వే వివాదాస్పదంగా మారుతోంది. కొంతమంది భూములను ఇప్పటికే విక్రయించారు. ప్రస్తుతం చేపడుతున్న సర్వేలో డీ పట్టాదారుల పేర్లనే అధికారులు రికార్డుల్లో నమోదు చేస్తుండటం వివాదానికి కారణమవుతోంది. పాయకరావుపేట మండలం కుమారపురం, వెంకటనగరం, పాల్మన్‌పేట రెవెన్యూ పరిధిలో 30 ఏళ్ల కిందట సుమారు 300 ఎకరాలను పేదలకు డీపట్టాలుగా ఇచ్చారు. తీరప్రాంత పరిధిలో ఇసుక నేలలు కావడంతో కొందరు జీడి తోటలు పెంపకం చేపట్టారు. మరికొందరు వేరే వారికి విక్రయించారు. డీపట్టా భూములు కావడంతో కొనుగోలుదారులు 99 ఏళ్ల లీజు రాయించుకోగా, కొందరు కాగితాలపై రాయించుకున్నారు. అప్పట్లో ఎకరా రూ.20 వేల నుంచి రూ.30 వేల మధ్య అమ్మకాలు జరిగాయి. ప్రస్తుతం వీటి ధర రూ.లక్షల్లో ఉంది. వైకాపా ప్రభుత్వ హయాంలో చేపట్టిన భూముల రీసర్వే తేనెతుట్టెను కదిపినట్లయింది. భూముల యజమానులు, వారి వారసులు తెరపైకి వచ్చారు. భూములు లీజుకు తీసుకున్న వ్యక్తులు ఇవ్వడం లేదంటూ ఫిర్యాదుల పర్వం మొదలైంది.

వెంకటనగరం సమీపంలో డీపట్టా భూములు

ఎన్‌టీపీసీ సర్వేతో.. నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ ప్రాజెక్టు ఏర్పాటులో భాగంగా వెంకటనగరం నుంచి పాల్మన్‌పేట, కుమారపురం రెవెన్యూ పరిధిలో 1200 ఎకరాలను సేకరించనున్నారు. ఇందుకోసం సర్వే చేపట్టారు. సుమారు 250 ఎకరాలు డీపట్టా భూములను తీసుకోనున్నారు. గ్రామసభల్లో అసలు లబ్ధిదారుల పేర్లు నమోదు చేస్తుండటంతో పాల్మన్‌పేటలో కొనుగోలుదారులు తమకు న్యాయం చేయాలంటూ అధికారులను నిలదీశారు. డీపట్టా భూమి కొనుగోలు చేస్తే నష్టపోయేది కొనుగోలుదారులే. దశాబ్దాలుగా భూములను సాగు చేసుకుంటున్నామని, ఇప్పుడు తమకు నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారులతో కొంతమంది లోపాయికారీ ఒప్పందం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. భూములకు ప్రభుత్వం ఇచ్చే పరిహారాన్ని మధ్యేమార్గంలో పంచుకునేలా మంతనాలు జరుపుతున్నారు. ఇందుకు డీ పట్టాదారుల్లో ఎక్కువ మంది మొగ్గుచూపడం లేదు. ఈ విషయమై తహసీల్దారు మహేశ్వరరావు మాట్లాడుతూ.. నిబంధనల మేరకు డి పట్టా భూములను కొనుగోలు చేయకూడదన్నారు. చట్టప్రకారం రికార్డుల్లో ఉన్న పేర్లనే సర్వేలో నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

శుభ్రతతో 'నులి'మేద్దాం

అనకాపల్లి పట్టణం, నర్సీపట్నం, అచ్యుతాపురం, న్యూస్‌టుడే

నులి పురుగులు.. చెదలా చిన్నారుల ఆరోగ్యాన్ని గుల్ల చేస్తాయి. వీటి నిర్మూలనకు ఏడాదికి రెండుసార్లు వైద్య, ఆరోగ్య శాఖ 18 ఏళ్లలోపు వారందరికీ మాత్రలు పంపిణీ చేస్తోంది. జాతీయ నులిపురుగుల నిర్మూలన దినాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లావ్యాప్తంగా మాత్రల పంపిణీకి ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే ప్రచార ప్రతులను ఆవిష్కరించి సిబ్బందికి మందులు అందజేశారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పరిశుభ్రతపై వీడియోలతో అవగాహన కల్పించారు.

నాతవరంలో సిబ్బందికి మాత్రల బాక్సులు అందిస్తున్న ప్రత్యేకాధికారి

✦ జిల్లావ్యాప్తంగా మొత్తం 5,060 విద్యాసంస్థల్లో 3,11,885 విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులు వేయడానికి అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ మాత్రలను నమిలి మింగేయవచ్చు. నోట్లో మాత్ర వేసుకుని నీరు తాగకూడదు. మండల ప్రత్యేక అధికారులు పర్యవేక్షించనున్నారు. వైద్యారోగ్య శాఖ సిబ్బంది, ఉపాధ్యాయులను ఇందులో భాగస్వాములను చేయనున్నారు.

✦ నులిపురుగులు అంటే సన్నటి దారం లాంటి ఆకారంలో ఉంటాయి. పరిశుభ్రత పాటించని ఒకటి నుంచి 18 ఏళ్లలోపు వారి పొట్టలోకి ఈ పురుగులు చేరతాయి. ఆహారంలోని పోషకాలు, విటమిన్లు శరీరానికి అందకుండా చేస్తాయి. ఎంత మంచి ఆహారం తీసుకున్నా ఒంటపట్టదు. ఎదుగుదల లోపిస్తుంది. నీరసం, నిస్సత్తువతో ఏకాగ్రత లోపించి చదువుపై దృష్టిసారించలేరు. నులిపురుగులు దరిచేరకుండా ఉండాలంటే గోళ్లను ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలి. పాదరక్షలు లేకుండా నడవకూడదు. భోజనానికి ముందు, కాలకృత్యాల తర్వాత కాళ్లు, చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.

✦ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేసేందుకు పక్కా ఏర్పాట్లు చేసినట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో వీరజ్యోతి చెప్పారు. ఏకారణంతోనైనా మాత్రలు వేసుకోని వారికి ఈ నెల 27న అందజేస్తారని పేర్కొన్నారు.

ఏర్పాట్లు పూర్తిచేశాం ... జిల్లాలో ఒకటి నుంచి 19 ఏళ్లు ఉన్న ప్రతి ఒక్కరికీ అల్బెండజోల్ మాత్రలను వేసేలా ఏర్పాట్లు చేశాం. ఒకటి నుంచి రెండేళ్ల వరకు మాత్రను సగం మాత్రమే నీటిలో కరిగించి వేయాలి. రెండు నుంచి 19 ఏళ్ల వరకు పూర్తి మాత్ర మధ్యాహ్నం భోజనం చేసిన అరగంట అనంతరం చప్పరించాలి. జిల్లాకి అవసరమైన మేర మాత్రలను పంపిణీ చేశాం.

– హైమావతి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి

విద్యాసంస్థలు	సంఖ్య	విద్యార్థులు
అంగన్‌వాడీ కేంద్రాలు	2908	72,767
ప్రభుత్వ పాఠశాలలు	1424	97,128
ప్రైవేటు పాఠశాలలు	432	1,09,196
జూనియర్ కళాశాలలు	56	6,611
ప్రైవేటు కళాశాలలు	90	9,216
కేజీబీవీలు	24	5,328

20 మీటర్లకో బోరు.. ఎవరూ అడ్డుకోరు!

ఒకే ప్రదేశంలో మూడు బోర్లు

పాయకరావుపేట, న్యూస్‌టుడే: రొయ్యల చెరువుల వద్ద బోర్లు ఇష్టారాజ్యంగా వేస్తున్నా ఇటు తూర్పుప్రాంత విద్యుత్తు పంపిణీ సంస్థ, రెవెన్యూ సిబ్బంది ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వాల్టా చట్టాన్ని ఉల్లంఘిస్తున్నా కొరడా ఝుళిపించడం లేదు. పాయకరావుపేట పాల్మన్‌పేట, ఈదటం, కుమారపురం, రాజవరం, గజపతినగరం, వెంకటనగరం, పెంటకోట గ్రామాల పరిధిలో సుమారు 900 ఎకరాల పరిధిలో రొయ్యల చెరువులున్నాయి. చెరువుల్లో నీటిని నింపేందుకు వీలుగా బోర్లు తవ్వుతున్నారు. వాల్టా చట్టం ప్రకారం బోర్ల మధ్య దూరం 150 మీటర్లు మించి ఉండాలి. కానీ ఎక్కడ చూసినా 20 నుంచి 50 మీటర్లలోపే బోర్లు వేశారు. చెరువుల్లోకి వీటి ద్వారానే నీటిని నింపుతున్నారు. సముద్ర తీరానికి అతి సమీపంలో ఉండటం వల్ల ఉప్పునీరు చొచ్చుకు వస్తోంది. క్రమేపీ వీటికి సమీపంలోని వ్యవసాయ భూములు సైతం చౌడు భూములుగా మారే ప్రమాదముంది. వాల్టా ఉల్టా అవుతున్నా అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. దీనిపై తహసీల్దారు ఎస్.ఎ.మహేశ్వరరావును వివరణ కోరగా విచారణ చేసి చర్యలు చేపడతామని పేర్కొన్నారు.

భళా బాల.. నాట్య కళ!

మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా అనకాపల్లి నర్సింగరావుపేటలో బాలలు కుండలపై నుంచుని తలపై, చేతుల్లో దీపాలు ఉంచుకుని చేసిన భరత నాట్యం అందరినీ అబ్బురపరిచింది. – కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే

జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థుల సత్తా

రోలుగుంట, పాయకరావుపేట, న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో పాయకరావుపేట శ్రీప్రకాష్ జూనియర్ కళాశాల విద్యార్థి జె.మోనేష్‌కుమార్ 99.93 పర్సంటైల్ సాధించాడు. కళాశాలలో ఐఐటీ-జేఈఈ శిక్షణతో విద్యార్థులు ప్రతిభ చూపారని విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి సీహెచ్ విజయ్‌ప్రకాష్ తెలిపారు. రోలుగుంట మండలంలోని జానకిరాంపురం గ్రామానికి చెందిన ఎం.శ్యామ్‌కృష్ణ మెరుగైన 99.59 పర్సంటైల్ సాధించి సత్తాచాటాడు. గ్రామానికి చెందిన మేడపురెడ్డి లక్ష్మీ, ముసిలినాయుడు కుమారుడు శ్యామ్‌కృష్ణ 6వ తరగతి నుంచి పదో తరగతి వరకూ ఇదే మండలం కుసర్లపూడి ఉన్నత పాఠశాలలోనే చదివాడని ప్రధానోపాధ్యాయుడు మోహన్‌రావు తెలిపారు. ప్రస్తుతం రాజమహేంద్రవరంలోని ఓ ప్రైవేటు కళాశాలలో శ్యామ్‌కృష్ణ ఇంటర్ చదువుతున్నాడు.

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80087 09638

'ట్రాఫిక్ ఇక్కట్లు ఉండవిక'

ఎన్ఏడీ పైవంతెన ఆర్‌వోబీ ప్రారంభం

విశాఖపట్నం, న్యూస్‌టుడే : ఎన్ఏడీ పైవంతెన ప్రాజెక్టులో అంతర్భాగమైన రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ఓబీ) నిర్మాణ పనులు పూర్తికావడంతో సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవిరావులు చేతుల మీదుగా ఈ కార్యక్రమాలు జరిగాయి. ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ.. విశాఖకు ముఖద్వారంలాంటి ఎన్ఏడీ కూడలిలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువ కావడంతో రూ.150 కోట్ల వీఎంఆర్‌డీఏ నిధులతో పైవంతెన నిర్మాణం మొదలు పెట్టామన్నారు. రైల్వే అనుమతులు ఆలస్యం కావడంతో పనులు ఆలస్యమయ్యాయన్నారు. శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ.. ఆర్వోబీ అందుబాటులోకి రావడంతో ఎయిర్‌పోర్టు, గాజువాక వైపునకు రాకపోకలు సాగించే వారికి అవరోధాలు ఉండవన్నారు. వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలనలో విశాఖపట్నం రూపురేఖలు అనూహ్యంగా మారబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్, జాయింట్ కమిషనర్ రమేష్, తెదేపా నాయకులు పి.మాణిక్యం, మళ్ల చిన్నప్పారావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు, ప్రణవ్‌గోపాల్, చిరంజీవిరావు, కమిషనర్ తేజ్‌భరత్ తదితరులు

'అగ్నివీర్'కు దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, న్యూస్‌టుడే : అగ్నివీర్‌ల నియామకం-2027కు గాను ఏప్రిల్ ఒకటో తేదీలోగా అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది. కనీసం పదో తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని తెలిపింది. రాత పరీక్ష తెలుగులో రాసే వెసులుబాటు ఉందని వెల్లడించింది. 21 నుంచి 27 ఏళ్లకు వయోపరిమితి పెంచడం జరిగిందని స్పష్టం చేసింది. మరిన్ని వివరాలకు 0891-2756959 ద్వారా సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది. శ్రీకాకుళం నుంచి ఎన్టీఆర్ జిల్లా వరకు అభ్యర్థులు దరఖాస్తులను నమోదు చేసుకోవాలని కోరింది.

Banas Dairy

Banaskantha District Co-operative Milk Producers Union Ltd,
Palanpur (Gujarat), Banas Dairy, (Andhra Pradesh Operations)

TENDER ADVERTISMENT

Tenders are invited for hiring various types of vehicles such as Ashok Leyland, Mahindra bolero pickup, Tata 207 etc or equivalent vehicles for Lifting Milk from AP State various village level societies and to be delivered at attached below mentioned Milk chilling centre. And Bolero , Creta, Ertiga & equivalent Vehicles for field work.

Tender forms along with tender conditions can be obtained from the office of the concerned Milk chilling centre from **21 February 2026 to 26 February 2026 12:00 noon**. by depositing Rs.590/- in cash and tenders will be submitted to the office by **26 February 2026 01:00 pm.**

On Dated 27.02.2026 at 02:00 pm the tender forms will be opened in front of the bidders. Price Rs.30,000/- for milk vehicle and Rs.10,000/- for supervision work vehicle including security amount, which is to be deposited in **Banaskantha District Cooperative Milk Producer union Ltd** by bank draft is mandatory.

The right to cancel / reject any tender without assigning any reason is vested in the undersigned.

Chilling centers established in the state and places for receiving and submitting tenders:-

1. Banas Dairy C/O Supraja dairy Pvt Ltd
Pudimadaka Road Duppituru (Village) Atchuthapuram Mandal Ankapalli (District) AP 531011, Contact No- 8074782702/ 9703740999

2. Banas dairy C/O Sudha dairy
Rekhavanipalem Village, Tuni Mandal, Kakinada (District) AP 533401 Contact No- 798314195 / 9515953717

3. Banas dairy BMCU Gagnapalli
Opposite -Vedapatasala, Near Grama Sachuvalayam 1, Kakinada Rural Mandal, Kakinada (District) AP 533401,
Contact No- 8143270421/ 6301867920

Managing Director

(c) eenadu

క్రీడా మైదానంలో సుడిగాలి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలోని ఎన్టీఆర్ క్రీడామైదానంలో సోమవారం మధ్యాహ్నం 20 నిమిషాల పాటు సుడిగాలి నెలకొంది. దీన్ని ఇక్కడి వారు ఆసక్తిగా తిలకించి వీడియో తీశారు. వాతావరణంలోని సీజన్‌ల వారీగా మార్పు వచ్చే సమయంలో ఖాళీ ప్రదేశాల్లో ఇలాంటి సుడిగాలులు వస్తాయని విశాఖపట్నంలోని వాతావరణ నిపుణులు తెలిపారు. దీనివల్ల ఎలాంటి ప్రమాదం ఉండదన్నారు. ఎన్టీఆర్ క్రీడా మైదానంలో ఎక్కువ సమయమే సుడిగాలి ప్రభావం చూపిందని తెలిపారు.

సాగర తీరం... జన హోరం

మహా శివరాత్రికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సోమవారం తెల్లవారుజామున సాగరంలో స్నానాలు చేసేందుకు ఆర్‌కే బీచ్‌కు భక్తులు తరలి వచ్చారు. – ఈనాడు, విశాఖపట్నం

క్రమబద్ధీకరణకు దరఖాస్తు గడువు పొడిగింపు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఆక్రమిత భూముల క్రమబద్ధీకరణకు కూటమి ప్రభుత్వం జీవో నంబరు 30 జారీ చేసింది. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకున్న కుటుంబాలకు పట్టా మంజూరు చేయడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశం. జిల్లా వ్యాప్తంగా క్రమబద్ధీకరణ చేయాల్సిన గృహాలు వేలసంఖ్యలో ఉన్నాయి. గతేడాది డిసెంబరుతో ఈ పథకంలో దరఖాస్తు చేసేందుకు గడువు ముగిసింది. గడువు పొడిగించాలని డిమాండ్‌తో తాజాగా ఈ ఏడాది జూన్ వరకు పెంచుతూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది.

★ 2019 అక్టోబరు 15కు ముందు జరిగిన ఆక్రమణల క్రమబద్ధీకరణకే ఈ పథకం వర్తిస్తుంది. ఆక్రమిత ప్రభుత్వ స్థలంలో పక్కా ఇల్లు నిర్మించుకుంటే 150 గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరిస్తారు. 150 గజాలపైన ఉంటే నిర్ణీత రుసుము చెల్లించాలి. మహిళల పేరున పట్టా మంజూరు చేస్తారు.

★ ఖాళీ స్థలంలో గడ్డితో ఏర్పాటు చేసుకున్న గుడిసెలకు ఈ పథకం వర్తించదు. ఇప్పటివరకు ప్రభుత్వ స్థలం, పక్కా ఇల్లు తీసుకుని ఉండకూడదు. ఏడాదికి గరిష్ఠంగా రూ. 1.2 లక్షలలోపు ఆదాయం ఉండాలి. వ్యవసాయ భూమి పది ఎకరాలు/ మూడు ఎకరాలకు మించి తడి భూమి ఉంటే ఈ పథకానికి అనర్హులు.

★ ఆదాయపు పన్ను చెల్లింపుదారు, నెలవారీ 300 యూనిట్లు విద్యుత్తు వాడకం ఎక్కువ ఉన్నవారు, నాలుగు చక్రాల వాహనం ఉన్నా పథకం వర్తించదు. క్రమబద్ధీకరణకు రుజువు పత్రాలు సమర్పించాలి. లబ్ధిదారులకు పట్టా, కన్వేయన్స్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు జారీ చేస్తారు. లేఅవుట్ స్థలాలు, కాలువలు, నదీప్రవాహ గట్లు, మాస్టర్ ప్లాన్, జోనల్ ప్లాన్‌లో నిర్దేశిత స్థలాలు, జలవనరులకు సంబంధించిన స్థలాల క్రమబద్ధీకరణకు అవకాశం ఉండదు.

ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఇళ్లు

★ గ్రామ, వార్డు సచివాలయాల్లో, మీ సేవా కేంద్రాల్లో సంప్రదించి దరఖాస్తు చేయవచ్చు. దరఖాస్తులు సంబంధిత వీఆర్వోకు చేరతాయి. గ్రామ సర్వేయర్‌తో కలిసి వీఆర్వో క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమగ్ర నివేదికను ఆర్ఐ ద్వారా తహసీల్దార్‌కు పంపుతారు. అక్కడి నుంచి ఆర్డీవోకు వస్తుంది. ఆర్డీవో నేతృత్వంలో తహసీల్దార్, ఎంపీడీవోలు ఆమోదం తెలిపిన తర్వాత జిల్లా కలెక్టర్ పట్టా ఇస్తారు. పట్టణాలు, నగరాల్లో మున్సిపల్ కమిషనర్లు, టీపీవోలు చూస్తారు.

❖ అనకాపల్లి జీవీఎంసీ, ఎలమంచిలి, నర్సీపట్నం మున్సిపాలిటీల పరిధిలో డిసెంబరు చివరి వరకు రెండు వేలమందిపైగా దరఖాస్తులు వచ్చాయని అధికారులు చెబుతున్నారు.

81 దరఖాస్తుల స్వీకరణ

భూ క్రమబద్ధీకరణ పథకానికి అనకాపల్లి మండలంలో 81 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో 12 దరఖాస్తులు అర్హత ఉన్న వాటిగా గుర్తించాం. అర్హులైన వారు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవాలి. నిబంధనలకు లోబడి ఉన్న కట్టడాలను మాత్రమే క్రమబద్ధీకరిస్తాం.
– ఆనందరావు, తహసీల్దార్

భూసార పరీక్షతో ప్రయోజనాలెన్నో..!

రైతేరాజు

అనకాపల్లి, న్యూస్‌టుడే: మట్టి నమూనాల సేకరణకు ఇదే సరైన సమయం. భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా పంటల సాగు, ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించడంతో పాటు మట్టి పరీక్షలకు సంబంధించి రైతుల సందేహాలను నివృత్తి చేసేందుకు 'ఈనాడు–మీతోడు' ఫోన్ ఇన్ కార్యక్రమం నిర్వహించింది. అనకాపల్లి, అల్లూరి జిల్లాల నుంచి 28 ఫోన్ కాల్స్ వచ్చాయి. అనకాపల్లి భూసార పరీక్ష కేంద్రం అధికారి జి.ప్రసాద్ సందేహాలను నివృత్తి చేశారు. మట్టి పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వేయడం ద్వారా ఖర్చులు 20 నుంచి 25 శాతం తగ్గించుకోవచ్చని, దిగుబడులు 15 నుంచి 20 శాతం పెరుగుతాయని చెప్పారు.

? మట్టి పరీక్షలు గత ఏడాది చేయించాం. ఈ ఏడాదీ చేయించాలా.
– బి.రామకృష్ణ, తేగాడ

✔: మూడేళ్లకోసారి చేయిస్తే సరిపోతుంది. పంట దిగుబడులు తగ్గినా, భూమిలో చౌడు చేరినా, మొక్కల ఎదుగుదల లోపించినా భూసార పరీక్షలు చేయించాలి.

? మామిడి తోట వేయాలనుకుంటున్నాం. మట్టి నమూనాలు ఎలా సేకరించాలి.
– దాడి కృష్ణ (సీతానగరం), కె.కృష్ణంరాజు (మామిడిపాలెం)

✔: మట్టి నమూనాలు ప్రత్యేకంగా తీసుకురావాలి. భూమిలో మూడు అడుగుల లోతులో మట్టిని సేకరించాలి. ప్రతి అడుగుకు ఒక నమూనా తీయాలి. ఇలా పది చోట్ల సేకరించాలి. తొలి అడుగులోని మట్టి అంతటిని కలిపి అర కేజీ అయ్యేలా చూసుకోవాలి. ప్రతి అడుగుకు ఒక నమూనా లెక్కన మొత్తం మూడు అడుగులకు మూడు నమూనాలు సేకరించి తీసుకురావాలి. పైఅడుగు, మధ్య అడుగు, కింద అడుగు అని వాటిపై రాసి ఇవ్వాలి. నేరుగా రైతులు తీసుకువస్తే ప్రతి అడుగులోని నమూనా పరీక్షకు రూ.100 చెల్లించాలి.

? మట్టి పరీక్షలు ఎక్కడ చేస్తారు. ఎన్ని రోజుల్లో ఫలితాలొస్తాయి. – జి.జగన్నాథరావు (ఖండివరం, చీడికాడ మండలం), ఏవీ రమణ (తిమ్మరాజుపేట)

✔: అనకాపల్లి పట్టణానికి సమీపంలో చోడవరం రహదారిలో మట్టి పరీక్షలు చేసే కేంద్రం ఉంది. ఇక్కడకు నమూనాలు తీసుకువస్తే పరీక్షించి వారం రోజుల్లో ఫలితాలు వెల్లడిస్తాం.

★ రైతు సేవా కేంద్రం ద్వారా వస్తే ఉచితం

★ 'ఈనాడు–మీతోడు' ఫోన్ ఇన్‌లో అధికారి జి.ప్రసాద్

ఈనాడు మీతోడు

? వరి నారు దశలో ఆకులు పసుపుగా మారి పోతున్నాయి. – పీవీ జోగినాయుడు, వాడ్రాపల్లి

✔: జింకు, ఇనుము లోపం కారణంగా ఇలా జరుగుతుంది. పంట కోత అనంతరం మట్టి పరీక్షలు చేయించండి.

? పరీక్ష చేసేందుకు ఎంత చెల్లించాలి. – ఆడారి ఆదిసూరి అప్పారావు (పాటిపల్లి), జెర్రిపోతుల రమణ (జగన్నాథపురం, అచ్యుతాపురం)

✔: రైతులైతే రూ.100, సంస్థలు అయితే రూ.500 చెల్లించాలి. రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సిబ్బంది ద్వారా వస్తే ఉచితంగా చేస్తాం.

? సాగు నీరు ఉప్పగా ఉంది. నీటి నమూనాలు తీసుకొస్తే పరీక్ష చేస్తారా. – మారిశెట్టి సూరిబాబు (పరిపాలెం), తిర్రి రమణ (బుచ్చయ్యపేట, కోరంకి)

✔: సాగునీటి పరీక్షలు చేస్తాం. ఇందుకు రూ.100 చెల్లించాలి. సంస్థలైతే రూ.200 వసూలు చేస్తాం. బోరు ఉంటే ఆన్ చేసిన పది నిమిషాల తర్వాత నీరు పట్టాలి. బాగా కడిగిన సీసాలో లీటరు నీటిని అదే రోజు పరీక్షకు తీసుకురావాలి. వారం రోజుల్లో ఫలితాలు వెల్లడిస్తాం.

? మట్టి నమూనాలను ఎలా సేకరించాలి. – బీహెచ్ రామారావు (దిమిలి), ఎం.ఎం.నాయుడు (మునగపాక), టీవీ ప్రసాద్ (నర్సీపట్నం), ఎస్ఎస్ రాజేష్ (వెంకన్నపాలెం, చోడవరం మండలం)

✔: నేలపై ఆకులు ఉంటే తొలగించాలి. చెట్టు నీడ, గతంలో గెత్తం కుప్పలు వేసిన ప్రాంతంలో మట్టి సేకరించకూడదు. పంట ఉన్న భూమిలో తీయకూడదు. 'వి' ఆకారంలో 6 నుంచి 9 అంగుళాల లోతున గుంత తవ్వి మట్టి సేకరించాలి. ఇలా పొలంలో అన్ని వైపులా పది చోట్ల మట్టి సేకరించాలి. సేకరించిన మట్టిని శుభ్రమైన గోనెపై వేసి బాగా కలపాలి. కలిపిన మట్టిని నాలుగు సమ భాగాలుగా చేయాలి. ఎదురెదురు భాగాలను కలిపి మిగిలిన రెండు భాగాల్లోని మట్టి తీసేయాలి. ఇలా అర కేజీ మట్టి వచ్చే వరకు చేయాలి. సేకరించిన మట్టిని ప్లాస్టిక్ / వస్త్ర సంచిలో తీసుకురావాలి. రైతు పేరు, చిరునామా, భూమి సర్వే నంబరు / మడి పేరు, నమూనా తీసిన తేదీ, మెట్ట భూమా / మాగాణా, నీటి వసతి, గత ఏడాది వేసిన పంటల వివరాలు, ఈసారి వేయాలనుకుంటున్న పంట వివరం కాగితంపై రాసి అందజేయాలి.

స్వల్పంగా తగ్గిన నాసి, రంగు బెల్లం ధరలు

అనకాపల్లి: అనకాపల్లి మార్కెట్‌లో గత వారం రోజులుగా నాసి, రంగు బెల్లం ధరలు స్వల్పంగా తగ్గాయి. నాసి రకాలు వంద కేజీలకు రూ.5 ధర తగ్గగా, రంగులు రూ.55 తగ్గింది. మధ్య రకాలు రూ.15 ధరలు పెరిగాయి.

రకం	గత వారం	ఈ వారం
రంగులు	3,960	3,955
మధ్య	3,820	3,835
నాసి	3,475	3,420

సాగులో సందేహాలా.. ఫోన్ చేయండి

రైతుల ప్రశ్నలు, సందేహాలకు పాడేరు ఏరువాక కేంద్రం విస్తరణ విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ప్రదీప్‌కుమార్ సమాధానాలిస్తారు. మంగళవారం ఉ. 10- సా. 4 గంటల వరకు 9550506498 నంబరుకు ఫోన్ చేయవచ్చు.

రైతు ప్రశ్న అన్నదాత సలహా

తెగుళ్ల నియంత్రణతో దిగుబడులు వృద్ధి

నక్కపల్లి, న్యూస్‌టుడే: రబీలో రైతులు ఎక్కువగా అపరాలు సాగు చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో పప్పుల ధరలు అధికంగా ఉండటంతో వీటి సాగులో మెలకువలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని పాయకరావుపేట ఇన్‌ఛార్జి ఏడీఏ ఉమాప్రసాద్ సూచిస్తున్నారు.

● నీటి తడులు పెద్దగా అవసరం లేకుండానే సాగు చేయొచ్చు. ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా ఉండటం రైతులకు కలిసొచ్చే అంశమే అయినప్పటికీ అక్కడక్కడ తెగుళ్ల వ్యాప్తి అధికంగా ఉంది. నిర్లక్ష్యం చేస్తే మరింత ఉద్ధృతం కావచ్చు. ప్రస్తుతం పంట పూత దశకు చేరువలో ఉంది. తెల్లదోమ, తామర, చిత్త పురుగుల బెడద అధికంగా ఉంటుంది. సకాలంలో గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలి.

తెల్లదోమ సోకి పసుపు రంగులోకి మారిన ఆకులు

1 తామర పురుగు: ఇది సోకితే ఆకు ఎండిపోతుంది. డైమీథోయేట్ 2 ఎం.ఎల్. / పిప్రోనిల్ 1.5 ఎం.ఎల్. లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

2 తెల్లదోమ: ఇది సోకితే ఆకు పసుపు రంగులోకి మారుతుంది. నివారణకు ఎసిటామిప్రిడ్ 0.2 గ్రాములు/ 1.6 మిల్లీలీటర్ల మోనోక్రోటోఫాస్ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

3 చిత్త పురుగు: ఇది సోకితే ఆకులపై రంధ్రాలు పడతాయి. 2.5 ఎం.ఎల్. క్లోరిఫైరిఫాస్ / 1.6 ఎం.ఎల్. మోనోక్రోటోఫాస్ లీటరు నీటికి కలిపి పొలం అంతా తడిచేలా పిచికారీ చేయాలి.

గోడప్రతుల ఆవిష్కరణలో కలెక్టర్ విజయకృష్ణన్, అధికారులు

ప్రతిభావంతులకు ప్రోత్సాహం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రతిభ ఉన్న క్రీడాకారులను గుర్తించి, సరైన ప్రోత్సాహం అందించాలని కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జిల్లాస్థాయి క్రీడాభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడుతూ యువత చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ నిర్వహించే శాప్‌లీగ్ పోటీల్లో ఎక్కువ మంది క్రీడాకారులు పాల్గొనేలా చూడాలన్నారు. అనంతరం శాప్ లీగ్ పోటీలకు సంబంధించి గోడప్రతులను అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారిణి పూజారి శైలజ, జిల్లాపరిషత్తు ముఖ్యకార్యనిర్వహణాధికారి నారాయణమూర్తి, జిల్లా పంచాయతీ అధికారి సందీప్, జిల్లా సచివాలయ అధికారిణి మంజులవాణి, జిల్లా జలయాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ పూర్ణిమాదేవి, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహారావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

18 తులాల బంగారు ఆభరణాల చోరీ

మునగపాక, అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: శివరాత్రి సందర్భంగా భార్యాభర్త ఇంటికి తాళం వేసి గుడికి వెళ్లారు. వీరు వచ్చేలోగానే ఇంట్లోకి ప్రవేశించిన దొంగలు 18 తులాల బంగారు ఆభరణాలను కాజేశారు. మునగపాక మండలం గంటవానిపాలెంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో ఈ చోరీ జరిగింది. ఈ గ్రామానికి చెందిన కరణం ఉమావతి, ఈమె భర్త శ్రీనివాసరావుతో కలిసి శివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రి గుడికి వెళ్లారు. తిరిగి వచ్చిచూసే సరికి ఇంటి తాళం పగలగొట్టి ఉంది. బీరువాలో చూడగా బంగారు వస్తువులను అపహరించినట్లు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సోమవారం సంఘటనా స్థలాన్ని ఎలమంచిలి సీఐ ధనుంజయరావు, మునగపాక ఎస్సై ప్రసాదరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. క్లూస్‌టీం పోలీసులు వేలిముద్రలను సేకరించిన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధితులతో మాట్లాడుతున్న సీఐ ధనుంజయరావు

పరాక్రమ గర్జన.. గగనతల రక్షణ

● శక్తిని చాటేలా 'మిలన్' విన్యాసాలకు సన్నద్ధం

ఈనాడు-విశాఖపట్నం

ఆకాశంలో గర్జిస్తూ దూసుకెళ్లే హెలికాప్టర్లు, యుద్ధ విమానాలు సైనిక శక్తికి ప్రతీకలు. అంతే కాదు... సముద్ర భద్రత, సహాయక చర్యలు, విపత్తు నిర్వహణలోనూ సత్తా చాటుతున్నాయి. సముద్ర తీరంలో గస్తీ, సబ్‌మెరైన్‌ల గుర్తింపు, గల్లంతైన నౌకల అన్వేషణ, ప్రమాదాల్లో చిక్కుకున్న వారికి ప్రాణాధారంగా మారే రెస్క్యూ ఆపరేషన్లు.. ఇలా బహుముఖ సేవలతో నేవీ హెలికాప్టర్లు దేశ భద్రతకు వెన్నెముకలా నిలుస్తున్నాయి. అత్యాధునిక రాడార్లు, నైట్ విజన్ వ్యవస్థలు, శక్తిమంతమైన ఇంజన్లతో సన్నద్ధమైన గగన లోహ విహంగాలు 19న జరిగే 'మిలన్' విన్యాసాల్లో ప్రత్యేక ఆకర్షణ.

● ఆయుధ శ్రేణితో సిద్ధంగా...

▶▶ ఫాంటమ్స్ అని పిలిచే 'హాక్ ఏజేటీ' (అడ్వాన్స్ జెట్ ట్రైనర్) ఇది. మిగ్-29 ఫైటర్ జెట్‌ను పోలి ఉంటుంది. నావికాదళానికి రెండు రకాలుగా ఉపయోగపడుతుంది. కొత్త పైలట్ల శిక్షణకు ఉపయోగిస్తారు. గద్ద ముక్కు ఆకారంలో ఉండే ఈ హాక్ విమానాలు గ్రౌండ్ అటాక్ ఎయిర్‌క్రాఫ్ట్‌గా కూడా ఉపయోగపడతాయి. ఎయిర్ టూ ఎయిర్ క్షిపణులు, ఎయిర్ టూ గ్రౌండ్ రాకెట్లు, బాంబులు, తుపాకులతో సహా అద్భుతమైన ఆయుధాల శ్రేణి కలిగి ఉంటుంది. ఇది రెక్కలు కింద రెండు అదనపు ఇంధన ట్యాంకులను కూడా మోయగలదు. వీటిని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఉత్పత్తి చేస్తుంది.

● ఏ వాతావరణంలోనైనా..

▶▶ భారత నావికాదళం ప్రత్యేకంగా ఉపయోగించే జంట ఇంజన్ల సీ-కింగ్ హెలికాప్టర్ ఇది. వీటిని యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ (జలాంతర్గాములకు వ్యతిరేకంగా), సెర్చ్ అండ్ రెస్క్యూ (ఎస్ఏఆర్) సేవలకు, ట్రూప్ ట్రాన్స్‌పోర్టు కోసం ఉపయోగిస్తారు. మార్కోస్ అని పిలిచే మెరైన్ కమాండోస్ దాడి చేయాల్సిన పడవలపైకి దీని ద్వారా దిగుతారు.

అన్ని రకాల వాతావరణంలో పనిచేసే సామర్థ్యం దీని ప్రత్యేకత. విమాన వాహక నౌకలు, యుద్ధనౌకలపై వినియోగానికి అనుకూలంగా ప్రధాన రోటర్ (తోక) మడతపెట్టేలా రూపకల్పన చేయడం దీని మరో ప్రత్యేకత.

● హిమాలయాల్లో కీలకంగా..

▶▶ ధ్రువ్ పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన అడ్వాన్స్డ్ లైట్ హెలికాప్టర్ (ఏఎల్‌హెచ్). సముద్ర గస్తీతోపాటు నేవీలో మల్టీ రోల్ (బహుళ పాత్రలు) పోషిస్తోంది. రవాణా, గూఢచర్యం, గాయపడినవారి తరలింపునకు ఉపయోగిస్తారు. సియాచిన్, హిమాలయ ప్రాంతాల్లో కీలకంగా పని చేశాయి. ధ్రువ్ హెలికాప్టర్‌కు 20మి.మీ. టరెట్ గన్, రాకెట్లు, గాల్లోకి, భూమిపైకి వదిలే క్షిపణులుంటాయి. బలమైన ల్యాండింగ్ గేర్ ఉంటుంది. ఒక్కసారి ఇంధనం నింపితే 4 గంటలపాటు గాలిలో ఉంటుంది.

● ఎగిరే విధ్వంస నౌక

▶▶ నేవీలో బహుళ మిషన్ సముద్ర గస్తీ బోయింగ్ విమానం ఇది. అధునాతన సెన్సార్లతో యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ (ఏఎస్‌డబ్ల్యూ), యాంటీ సర్ఫేస్ వార్‌ఫేర్ (ఏఎస్‌యూడబ్ల్యూ), ఇంటెలిజెన్స్, సర్వెలెన్స్, నిఘా (ఐఎస్ఆర్) కోసం రూపొందించారు. 41 వేల అడుగుల ఎత్తులో పది గంటలకుపైగా పనిచేస్తుంది. దీన్ని 'ఎగిరే విధ్వంసక నౌక' 'ఆకాశంలో కన్ను'గా కూడా పిలుస్తారు. హార్పూన్ క్షిపణులు మోహరించగల సామర్థ్యం ఉంది. 'మిలన్'లో విన్యాసాల్లో ఇది ప్రధాన ఆకర్షణ.

● బహుముఖ సేవలతో...

▶▶ 'చేతక్'.. చాలా తేలికైన హెలికాప్టర్. గంటకు 210 కి.మీ.వేగంతో ప్రయాణించగలదు. 1960 నుంచి భారత సాయుధ దళాల్లో సేవలందిస్తున్న హెలికాప్టర్ ఇది. భూమిపై, నీటి మీద సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్స్‌కు ఉపయోగిస్తారు. వరద సహాయక చర్యలకు, గాయపడిన వారి తరలింపు (ఎయిర్ అంబులెన్స్), ఆయుధాల రవాణా, ఏరియల్ సర్వే, తీర ప్రాంత నిఘాకు ఉపయోగపడుతుంది. ఏడుగురు ఇందులో ప్రయాణించవచ్చు. హుద్‌హుద్ సమయంలో ఎన్నో ప్రాణాలను చేతక్‌లు కాపాడాయి. అధిక ఉష్ణోగ్రత ప్రాంతాల్లో అద్భుత పనితీరు ప్రదర్శిస్తుంది.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Tata Harrier EV Empowered 75(Topend) 16.5 K Driven, 2025 Model Car for Sale. Call: 8008630999, 7989879528.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును. అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు EMI వాయిదా పద్ధతిలో పర్సనల్ ఫైనాన్స్, అన్నితరగతుల వారికి స్థిరాస్తులపై ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 73862 01191.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుట, జాయింట్‌పెయిన్స్‌కు విశాఖపట్నం: హోటల్ దాక్షాయణి, రైల్వేస్టేషన్ రోడ్, చావులమదుం జంక్షన్, ప్రతీనెల 5,19 తేదీల్లో మందులు

PILES

పైల్స్, భగందరం, ఫిషర్ స్పెషలిస్ట్ : Dr. Prem Kumar, Mrs. Deepti వైజాగ్ : సింగ్ హోటల్ జంక్షన్, జడ్జికోర్ట్ దగ్గర & గాజువాక శ్రీహరిపురం చర్చ్ డౌన్. ✆ 8309200608, 9866070593.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

TAGARAPUVALASA

Ready To Constrction 267 sq.yds VUDA plot, Rainbow estate layout @ tirumla schol, Talavalsa. Buyers only. ✆ 9704910838.

LEASE/ RENT

GENERAL

NAD Kotha Road Rent/ Lease 3&4th Floor for Corporate Offices/ Clinics Above SBI 1750Sft Each ✆ 9985374007, 7989886046.

JOBS

JOB OPPORTUNITY. A well reputed company is looking for Sr. MANAGERS/ MANAGERS (M/F), Preferably Rtd./VRS/ Homemakers above 30Y, can earn 80K & above. ✆ 8008922769/ 9347777899.

Wanted Faculty Computers Geography Maths Reasoning Arithmetic English Vinex Degree College, VSP. Ph: 9848053431

Programmes Coordinator required at FAPCCI. Graduation and 1-2 yrs. exp. send Resume: info@fapcci.in or Whatsapp: 9391422821.

Wanted హెల్పర్స్ : వర్కుషాప్‌లో పనిచేయుటకు కార్పెంటర్స్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ హెల్పర్స్ కావలెను. చదువుతో ప్రమేయం లేదు @మద్దిలపాలెం. ✆ 8886655592/ 8886655538.

శీలానగర్ ఫంక్షన్ హాల్లో పనిచేయుటకు Watchman (భార్య, భర్తలు) Receptionist (M)& రూమ్‌బాయ్స్ వెంటనే కావలెను. వీరికి వసతి సౌకర్యం కల్పించబడును. ✆ 9848191882.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అగ్ని ప్రమాదంలో మహిళ సజీవ దహనం

తలుపులమ్మ (పాతచిత్రం)

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అందరూ ఉన్నా అనాథగా ఉంటూ ఆదివారం అర్ధరాత్రి సమయంలో జరిగిన అగ్ని ప్రమాదంలో మహిళ లింగాల తలుపులమ్మ (45) సజీవ దహనమైంది. ఈ సంఘటన అనకాపల్లిలో విషాదాన్ని నింపింది. పట్టణంలోని గూడ్స్‌షెడ్డు వద్ద గోడను ఆనుకుని ఒక రేకుల షెడ్డుకు చుట్టూ చీరలతో నివాసం ఏర్పరుచుకుని ఇక్కడే ఉంటోంది. ఈమెకు నలుగురు కుమార్తెలు. చాలాకాలంగా ఈమె కుటుంబ సభ్యులకు దూరంగా ఈ షెడ్డులో ఒంటరిగా జీవిస్తోంది. ఆదివారం అర్ధరాత్రి దోమల నివారణకు అగరబత్తిని వెలిగించి చిత్తుకాగితాలతో మంటవేసి పొగపెట్టుకుంది. ఇది కాస్త రేకుల షెడ్డులోని చీరలకు అంటుకుని మంటలు రాజుకుని ఆమె బయటకు రాలేకపోయింది. స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వీరు వచ్చి మంటలను అదుపుచేసే లోపే తలుపులమ్మ పూర్తిగా కాలి మృతి చెందింది. ఈమె కుమార్తె లక్ష్మి ఫిర్యాదు మేరకు పట్టణ ఏఎస్సై సుందమ్మ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి కేసులో నిందితుడి అరెస్టు

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గంజాయి అక్రమ రవాణా కేసుల్లో నిందితులను పట్టుకోవడంలో ఎలమంచిలి పోలీసులు మరో ముందడుగు వేశారు. ఎలమంచిలి గ్రామీణ పోలీసుస్టేషన్‌లో 2023 డిసెంబర్ 26న స్టేషన్‌లో ఉన్న గంజాయిని దొంగిలించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న చేపల కార్తిక్ ఒడిశాకు చెందినవాడు. అప్పట్లో ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని మంత్రిపాలెంలో నివాసం ఉంటూ గంజాయి రవాణా చేసేవాడు. ఈ కేసులో పట్టుబడి బెయిల్‌పై బయటకు వచ్చాడు. అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు ఎలమంచిలి సీఐ ధనుంజరావు, గ్రామీణ ఎస్సై ఉపేంద్ర పర్యవేక్షణలో గాలింపు చర్యలు చేపట్టారు. పక్కా సమాచారంతో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ రెడ్డి, హోంగార్డ్ రాజేష్ ఒడిశా వెళ్లి నిందితుడిని అరెస్ట్ చేసి విశాఖ కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై ఉపేంద్ర తెలిపారు.

నిందితుడితో పోలీసులు

ప్రమాద స్థలంలో మృతదేహం

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కె.కోటపాడు, న్యూస్‌టుడే: కె.కోటపాడు మండలం సూరిరెడ్డి పాలెం వద్ద సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయనగరం జిల్లా వేపాడ మండలం నీలకంఠరాజపురానికి చెందిన బండారు దేముడునాయుడు (30)మృతి చెందాడు. రోజూలానే సొంతూరి నుంచి తాను పనిచేస్తున్న స్వీట్ దుకాణానికి సబ్బవరం బయలు దేరిన ఆయన సూరిరెడ్డిపాలెం వద్ద ద్విచక్రవాహనం అదుపు తప్పి రోడ్డుమీద పడిపోయాడు. తలకు తీవ్రగాయమడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. తల్లి భవాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎ.కోడూరు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

శునకాల సంతతికి అడ్డుకట్ట

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే : అనకాపల్లిలో కుక్కల నివారణకు జీవీఎంసీ సిబ్బంది చర్యలు చేపట్టారు. ఏబీసీ (ఏనిమల్ బర్త్ సెంటర్)లో కు.ని. శస్త్రచికిత్సలు చేపడుతున్నారు. అనకాపల్లి సుంకర మెట్ట వద్ద ఈ సెంటర్‌ను జీవీఎంసీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పశు వైద్యురాలు, సిబ్బందిని నియమించినా వీరికి జీతాలు చెల్లించకపోవడంతో ఈ సమస్య పెరిగిపోయింది. వీటిని అరికట్టే చర్యల్లో భాగంగా జీవీఎంసీ ఏబీసీ సెంటర్లను స్నేహ ఫౌండేషన్‌కు అప్పగించారు. ఒక్కో కుక్కను పట్టుకుని కు.ని శస్త్రచికిత్స చేసిన అనంతరం వీటిని విడిచి పెట్టేలా చర్యలు తీసుకుంటున్నారు. దీనికోసం రూ.1500 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుంది. వీధుల్లోని కుక్కలను పట్టుకుని సెంటర్‌లో సురక్షితంగా ఉంచడంతోపాటు ఆహారం అందిస్తున్నారు. కు.ని. శస్త్రచికిత్సల అనంతరం కుక్కల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించి బాగున్నాకే వీటిని విడిచిపెడుతున్నారు. ఇలా వీటి సంతతిని తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నారు. జనవరి నుంచి ఇప్పటివరకు అనకాపల్లిలో 312 శస్త్రచికిత్సలు చేశారు.

కుక్కకు కు.ని శస్త్రచికిత్స చేస్తున్న వైద్యురాలు

ప్రత్యేక పర్యవేక్షణ

అనకాపల్లిలో కుక్కల సంతతి తగ్గించేలా చర్యలు తీసుకుంటున్నాం. వీధుల్లో వీటి సంచారం పెరిగింది. వీటికి కు.ని. శస్త్రచికిత్సలు చేసి టాగ్‌లను వేస్తున్నాం. దీనికోసం పశువైద్యురాలు, ఇద్దరు సహాయకులతో పాటు కుక్కలను పట్టుకోడానికి ఐదుగురు సిబ్బందిని నియమించారు. గ్రామాల్లోని కుక్కలను అనకాపల్లిలో వదిలేస్తున్నారు. ఇలా చేస్తే చర్యలు తీసుకుంటాం. – చక్రవరి, జీవీఎంసీ జోనల్ కమిషనర్, అనకాపల్లి

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	115	110
లైవ్	142	130
డ్రెస్డ్	206	230
స్కిన్‌లెస్	234	240

(c) eenadu

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తహసీల్దార్ కార్యాలయంలో మొక్కల పెంపకం

సిద్ధం చేసిన మట్టి సంచులు

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో మొక్కలు పెంచే కార్యక్రమానికి తహసీల్దార్ శ్రీకారం చుట్టారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కార్యాలయ ఆవరణలో ఖాళీగా ఉన్న స్థలాన్ని శుభ్రం చేయించారు. ఇందులో మొక్కలు పెంచడానికి గోనెసంచుల్లో సారవంతమైన మట్టిని నింపారు. అందులో మొక్కలు పెంచి వీటిని నాటేలా ప్రణాళిక వేశారు. ఉద్యోగుల శ్రమదానంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ వరహాలు చెప్పారు.

టీ20లో విజయంపై సంబరాలు

నక్కపల్లి, న్యూస్‌టుడే: టీ-20 ప్రపంచ కప్ పోటీల్లో పాక్‌పై భారత్ మన విజయం సాధించిన నేపథ్యంలో హాకీ క్రీడాకారులు నక్కపల్లిలో సంబరాలు నిర్వహించారు. బీవీకే హాకీ క్లబ్ ఫౌండర్ బలిరెడ్డి సూరిబాబు ఆధ్వర్యంలో జాతీయ జెండాతో ర్యాలీ చేశారు. కార్యదర్శి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

హాకీ మైదానంలో జాతీయ జెండాలతో క్రీడాకారులు

తెరపై ఈనాడు

రాజా: ఫంకీ రామచంద్ర: **అమరావతికి**
అన్నపూర్ణ వెంకటేశ్వర: **స్వయం, చిత్ర పత్ర**
సత్యనారాయణ స్క్రీన్-1: **అనగనగా ఒకరాజు**, స్క్రీన్-2: **యుఫోరియా**
పరిసాయి: **మన శంకర వరప్రసాద్‌గారు**
షిర్డిసాయి: **విత్‌ లవ్**
అచ్యుతాపురం: శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: **కపుల్ ఫ్రెండ్లీ** స్క్రీన్-2: **ఫంకీ**

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: తురంగలపాలెంలో మంగళవారం ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ రాజేశ్ ఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.

అచ్యుతాపురం: ఎం.జగన్నాథపురం, ఉప్పవరం, మశ్యవరం, యర్రవరం, నరేంద్రపురం గ్రామాలకు బుధవారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ భానుప్రకాశ్ ఒక ప్రకటనలో తెలిపారు.

పిల్లల్లో రక్తహీనత నివారణే లక్ష్యం

కశింకోట, న్యూస్‌టుడే: పిల్లలు రక్తహీనత బారిన పడకుండా ప్రభుత్వం నులిపురుగుల నివారణ కార్యక్రమం చేపట్టిందని సంయుక్త సంచాలకులు నిర్మలగ్లోరీ అన్నారు. మంగళవారం 19 ఏళ్లలోపు బాలబాలికలకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు మింగించాలని సూచించారు. కొంకోట వైద్యాధికారి ఎస్.తిరుపతిరావు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. సమన్వయకర్త శాంతి సౌందర్య, నోడల్ అధికారి రేవతి, ఎంఎల్‌హెచ్‌పీ సత్యనారాయణ పాల్గొన్నారు.

'మై టీడీపీ' యాప్ ఆవిష్కరణ

నక్కపల్లి, న్యూస్‌టుడే: తెదేపా రూపొందించిన మై టీడీపీ యాప్‌ను ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొప్పిశెట్టి వెంకటేష్, మండల అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు, మత్స్యకార విభాగం జిల్లా అధ్యక్షుడు గోసల చినతాతారావు తదితరులు సోమవారం రాజయ్యపేటలో ఆవిష్కరించారు. పీఏసీఎస్ అధ్యక్షుడు కృష్ణ, సత్తియ్య, గంగరాజు, శివాజీ, శ్రీను పాల్గొన్నారు.

ఆటో, బైక్ ఢీ : ఒకరికి గాయాలు

కోటవురట్ల, న్యూస్‌టుడే: ఆటో, బైక్ ఢీకొన్న ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. తంగేడు సమీపంలో సోమవారం ఈ ప్రమాదం చోటుచేసుకుంది. మాకవరపాలెం మండలం జి.నాని (32) బైక్‌పై కోటవురట్ల వచ్చి తిరిగి వెళ్తుండగా ఆటో ఢీకొంది. తీవ్ర గాయపడిన అతడ్ని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ చెప్పారు.

బాల్య వివాహాలతో ప్రభావం

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: బాల్య వివాహాలు ఆడపిల్లల జీవితంపై ప్రభావం చూపిస్తాయని బ్రైట్ సంస్థ కార్యదర్శి తాతపూడి జయశ్రీ పేర్కొన్నారు. పట్టణంలో బీడీ కాలనీలో సంస్థ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సదస్సును నిర్వహించారు. సంస్థ అధ్యక్షులు కాళ్ల శివశంకర్, ప్రదీప్‌కుమార్, సత్యానందం పాల్గొన్నారు.

బీసీ గర్జన విజయవంతం చేయాలి

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: బీసీ గర్జన విజయవంతం చేయాలని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మొల్లి రమణబాబు పేర్కొన్నారు. ఈనెల 22న నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా జరగబోయే గర్జనలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

కోళ్ల వ్యర్థాలపై నిఘా

అనకాపల్లి పట్టణం, కశింకోట, న్యూస్‌టుడే: కోళ్ల దుకాణాల నిర్వాహకుల నుంచి వ్యర్థాలను సేకరించి లెక్క పక్కాగా అమలు చేసేలా జీవీఎంసీ అధికారులు చర్యలు చేపట్టారు. సదరు వ్యాపారుల పరిధిలోని దుకాణాల్లో వ్యర్థాలను సేకరించే వివరాలను రికార్డు చేసి సర్వర్‌కు పంపేలా చర్యలు చేపట్టారు. ఈ బాధ్యతను శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో పాటు సచివాలయం శానిటేషన్ కార్యదర్శులకు అప్పగించారు. ప్రతి ఆది, మంగళవారాల్లో దుకాణాల నుంచి వచ్చే వ్యర్థాలను పారిశుద్ధ్య సిబ్బంది సేకరించి ఆ వివరాలను రికార్డు చేస్తారు. వీటిని మెయిన్ సర్వర్‌కు పంపాలని జీవీఎంసీ కమిషనర్ ఆదేశాలు జారీచేశారు.

దుకాణాల నుంచి వ్యర్థాలను సేకరిస్తున్న సిబ్బంది

వీటిని చేపలు తినడం వల్ల ప్రజలు అనారోగ్య పాలవుతున్నారు గుర్తించి దీనిపై నిఘా పెట్టారు. జిల్లాలోని చేపల చెరువులతోపాటు ఇతర జిల్లాలకు తరలించి మరీ విశాఖపట్నం, అనకాపల్లిలో ఉంచిన ఉండని గుర్తించారు. వీరిపై గతంలో కేసులు పెట్టినా మార్పు రాలేదు. దీంతో కోళ్ల దుకాణాల నుంచి సేకరిస్తున్న వ్యర్థాలు, కావులుపాడకు తరలిస్తున్న వివరాలను జీవీఎంసీ జోన్ల వారీగా సేకరిస్తున్నారు. దీన్ని అతిక్రమించే వారిపై చర్యలు తీసుకుంటున్నారు. అనకాపల్లిలో సచివాలయాల వారీగా దుకాణాల వద్దకు సిబ్బంది వెళ్లి వ్యర్థాల వివరాలను సేకరిస్తున్నారు.

అనకాపల్లి జీవీఎంసీ జోన్‌లో 100కి పైగా చికెన్ హోల్‌సేల్, రిటైల్ దుకాణాలు ఉన్నాయి. వీటిలో ప్రతి ఆది, మంగళవారాల్లో అధికంగా, మిగిలిన రోజుల్లో స్వల్పంగా వ్యర్థాలు ఉంటాయి. ప్రతి దుకాణం వద్ద చెత్తబుట్టను ఏర్పాటు చేస్తారు. ఇందులో వ్యర్థాలను పారిశుద్ధ్య సిబ్బంది సేకరించి కావులుపాడుకు తరలిస్తారు. ఇప్పటివరకు దీనిపై ఎలాంటి లెక్క ఉండేది కాదు. అనకాపల్లిలో వారం రోజుల్లో 1000 కేజీలకు పైగా వ్యర్థాలు పోగవుతాయి. దీనిలో చాలావరకు చేపల చెరువులకు తరలిపోతోంది. వీటి నిర్వాహకులు దుకాణ యజమానులకు డబ్బులు ఇస్తూ వ్యర్థాలు తీసుకెళ్తుంటారు.

అతిక్రమిస్తే చర్యలు..: కోళ్ల వ్యర్థాలు జీవీఎంసీ శానిటేషన్ సిబ్బందికే ఇవ్వాలి. ప్రైవేటు వ్యక్తులకు ఇస్తే చర్యలు తీసుకుంటాం. ఇది వరకు 10 మందిపై కేసులు పెట్టి రూ. 10 వేల జరిమానా విధించాం. అనకాపల్లిలో దుకాణాల నుంచి వచ్చే వ్యర్థాలను శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ కార్యదర్శులు సేకరిస్తారు. వీటి వివరాలను మెయిన్ సర్వర్‌కు పంపుతారు. నిబంధనలు ఎవరైనా అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తాం. - రవికుమార్, శానిటరీ సూపర్‌వైజర్

నదీ ప్రవాహాలకు పంట పొలాల కోత

ఎలమంచిలి, కశింకోట, న్యూస్‌టుడే: జిల్లాలోని నదీ పరీవాహక ప్రాంతాల్లో పంట పొలాలు కోతకు గురవుతున్నాయి. వరద తాకిడికి చెట్లు నదీ గర్భంలో కలిసిపోతున్నాయి. జిల్లాలో మేజర్ శారదా, మైనర్ శారదా, వరాహ, తాండవ నదులు ప్రవహిస్తున్నాయి. వరద నీటి ప్రవాహానికి పొలాలు కోతకు గురై రైతుల భూములు కోతకు గురవుతున్నాయి. ఈ సమస్యను అధికారులు పెద్దగా పట్టించుకోని కారణంగా అనకాపల్లి, ఎలమంచిలి, పాయకరావుపేట నియోజకవర్గాల్లోని రైతులు నష్టపోతున్నారు. నది మలుపుల తిరిగిన ప్రాంతాల్లో పొలాలు ఎక్కువ కోతకు గురవుతున్నాయి. రాంబిల్లి మండలం కొత్తూరు వద్ద పొలంలో చెట్లు నదిలోకి వేలాడుతున్నాయి. ఎస్.రాయవరం మండలం సోమిదేవపల్లి ప్రాంతంలో పంటపొలాలు ఎక్కువగా కోతకు గురవుతున్నాయి. ఇప్పటికైనా జలవనరులశాఖ అధికారులు ముందు చూపుతో పొలాలు కోతలకు గురికాకుండా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

తాగునీటి వృథా

కలెక్టరేట్, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో పైపు పగిలి తాగునీరు వృథాగా పోతోంది. వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కుళాయిలకు తాగునీరు అందక మహిళలు అవస్థలు పడ్డారు. జీవీఎంసీ అధికారులు స్పందించి పైపు మరమ్మతులు చేపట్టి నీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

మంచు ముసుగేసింది

అనకాపల్లిలోని రింగ్ రోడ్డు, గవరపాలెం, నక్కపల్లి తదితర ప్రాంతాలను సోమవారం పొగమంచు కమ్మేసింది. తెల్లవారుజాము నుంచే పొగమంచు కురుస్తుండడంతో పరిసర ప్రాంతాలు కనుమరుగయ్యాయి. ఉదయం 8 గంటల వరకు దట్టంగా మంచు కురిసింది. ఉపమాక, కాగిత, అమలాపురం గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి. వాహన చోదకులు లైట్లు వేసుకుని రాకపోకలు సాగించారు. - న్యూస్‌టుడే, కలెక్టరేట్, నక్కపల్లి

విలువైన స్థలం.. వినియోగిస్తే ప్రయోజనం

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి పట్టణ నడిబొడ్డున ఉన్న పోలీస్ నివాస స్థలాన్ని వినియోగించడంలో జాప్యం నెలకొంది. పోలీస్ సిబ్బంది ఉండానికి వీలుగా 1989లో నివాస సముదాయాన్ని నిర్మించారు. ఇవి శిథిలావస్థకు చేరుకోవడంతో సిబ్బందిని ఖాళీ చేయించారు. అప్పటి నుంచి ఇవి నిరుపయోగంగా ఉన్నాయి. సువిశాల స్థలంలో పోలీస్ కార్యాలయాలను నిర్మించేలా చర్యలు తీసుకుంటే స్థలం వినియోగంలోకి వస్తుంది. పట్టణానికి దూరంగా ఉన్న శంకరంలోని ఎస్పీ కార్యాలయానికి వెళ్లేందుకు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీన్ని పరిష్కరించేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

కాలువలు నిర్మించారు.. పలకలు మరిచారు

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వెంకటనగరం శివారు రాజానగరంలో కొత్తగా నిర్మించిన కాలువలపై సిమెంటు పలకలు ఏర్పాటు చేయలేదు. కాలువల లోతు ఎక్కువగా ఉండటంతో వాటి మీదుగా పిల్లలు, మహిళలు, వృద్ధులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి కాలువలపై పలకలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

వేడుకగా శివపార్వతుల కల్యాణం



రాజయ్యపేట వద్ద ఇసుకతో..

అనకాపల్లి గ్రామీణం, నెహ్రూచౌక్, ఎలమంచిలి, అచ్యుతాపురం, పాయకరావుపేట/గ్రామీణం, నక్కపల్లి, న్యూస్‌టుడే: శివనామస్మరణతో శైవక్షేత్రాలు మారుమోగాయి. ఉపవాసాలతో భక్తులు తెల్లవారుజాము వరకు జరిగిన పూజల్లో పాల్గొన్నారు. సిరసపల్లి చింతామణి గణపతి దత్తక్షేత్రంలో శివపార్వతుల కల్యాణం వేడుకగా నిర్వహించారు. వేద పండితుడు మిశ్రా కల్యాణం నిర్వహించారు.

పట్టణంలో శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయం వద్ద భారీ అన్నసమారాధనను నిర్వహించారు. కార్పెంటర్ల సంఘం గౌరవ అధ్యక్షులు కోసూరి మన్మధరావు, ఆలయ కమిటీ అధ్యక్షులు కోరుకొండ వెంకటరావు, ప్రధాన కార్యదర్శి సింహాద్రి కోటేశ్వరరావు, కోశాధికారి తుంపాల సతీష్ పాల్గొన్నారు.

జాగారం చేసిన భక్తులు సోమవారం ఉదయం పూడిమడక సముద్ర తీరంలో పుణ్యస్నానాలు ఆచరించడానికి వరస కట్టారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా తరలివచ్చి స్నానం చేశారు. అనంతరం జగన్నాథస్వామిని దర్శించుకున్నారు. పాయకరావుపేట మండలం రాజయ్యపేట, వెంకటనగరం, రాజానగరం, రత్నాయంపేట, గజపతినగరం తీరాలకు భక్తులు పోటెత్తారు. మెరైన్, పేట పోలీసులు గజ ఈతగాళ్లను సిద్ధం చేసి బందోబస్తు నిర్వహించారు. బోయపాడు, రాజయ్యపేట, దొండవాక తీరంలో సీఐ మురళి, మహిళా ఎస్సై సాహిబా అంజుమ్, మెరైన్ ఎస్సై దొర పర్యటించారు. ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టామన్నారు. రేబాక గూడుపమ్మ ఆలయం

దత్తక్షేత్రంలో కల్యాణం నిర్వహిస్తున్న పండితుడు

శీరంశెట్టివానిపాలెంలో పంచముఖేశ్వరస్వామి

వద్దలో దీపాలంకరణ ఆకట్టుకుంది. నక్కపల్లి గాంధీనగర్ కాలనీలో బాల వినాయక ఆలయంలో సోమవారం గణపతి హోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటైంది. ఎలమంచిలి పెంజెరువు శివాలయంలో ఆదివారం అర్ధరాత్రి దాటాక శివునికి భస్మాభిషేకం నిర్వహించారు. సోమవారం ఉదయం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

రత్నాయంపేట తీరంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

సీఎస్ఆర్ నిధులతో చెరువుల అభివృద్ధి

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాక వెంకన్న ఆలయ చెరువులతోపాటు గుడి వద్ద సీఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఏషియన్ పెయింట్స్ ప్రతినిధులు ఉదయ్‌కుమార్, మహీంద్ర చెప్పారు. తెదేపా నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, బుజ్జి, గింజాల లక్ష్మణరావు తదితరులతో కలిసి సోమవారం ఆలయ పరిసరాలను పరిశీలించారు. కొండపై విద్యుద్దీపాలతో కూడిన శంఖుచక్రాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఉపమాక వెంకన్న వార్షిక కల్యాణోత్సవాలు ఈ నెల 26 నుంచి ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో ఆలయం వద్ద సోమవారం కూటమి నాయకులు, అర్చకులు ప్రచార గోడప్రతులను ఆవిష్కరించారు.

ప్రతినిధులకు స్వామివారి చిత్రపటాన్ని అందిస్తున్న అర్చకులు, నాయకులు

నూకతాత సంబరానికి సిద్ధం

నక్కపల్లి, న్యూస్‌టుడే: రాజయ్యపేట నూకతాత సంబరాల్లో భాగంగా గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణ ఆకట్టుకుంటోంది. ప్రధాన ద్వారం మొదలు ఊరంతా వీధుల్లో ఏర్పాటు చేసిన విద్యుత్తు తోరణాలు, కటౌట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జాతరను పురస్కరించుకుని మత్స్యకార నాయకులు ఇసుకతో తయారు చేయించిన శివుని రూపం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నూకతాత ఆలయం సమీపంలో బంగారమ్మపాలెంకు చెందిన సైకత కళాకారుడు స్టీఫెన్ తన బృందంతో 10 అడుగుల ఎత్తు, 20 అడుగుల వెడల్పుతో దీన్ని రూపొందించారు.

గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణ

రాళ్ల మధ్య రుచుల వేట

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పూడిమడక మత్స్యకారులకు సోమవారం అరుదైన చుక్కల బొంత చేపలు చిక్కాయి. తీరానికి సమీపంలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులకు ఒకేసారి రెండు చేపలు చిక్కడంతో ఆనందం వ్యక్తంచేశారు. రుచితోపాటు పోషకాలు అధికంగా ఉండడంతో స్థానికులే వీటిని రూ. 2 వేలకు కొనుగోలు చేశారు. రాళ్ల మధ్య ఇవి ఆహారం కోసం తిరుగుతూ గేలానికి చిక్కాయని మత్స్యకార వ్యాపారి అప్పారావు తెలిపారు. స్థానికంగా చుక్కల బొంతగా దీనిని పిలుస్తారని శాస్త్రీయంగా స్పాటెడ్ గ్రూపర్, రాక్ కోడ్ అని పిలుస్తారని మత్స్య అభివృద్ధి అధికారి రవితేజ తెలిపారు.

'మతమార్పిడి నిరోధక చట్టం రాజ్యాంగ విరుద్ధం'

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: మత మార్పిడి నిరోధక చట్టం రాజ్యాంగ విరుద్ధమని క్రిస్టియన్ థియలాజికల్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.రంజిత్‌కుమార్ తెలిపారు. పట్టణంలోని వివేకానంద హాలులో క్రిస్టియన్ డెమొక్రటిక్ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో 'మతమార్పిడి నిరోధకచట్టం రాజ్యాంగ బద్ధమా' అంశంపై సోమవారం జరిగిన సదస్సులో మాట్లాడారు. నన్నయ్య విశ్వవిద్యాలయం పూర్వ వైస్‌ఛాన్సలర్ జార్జి విక్టర్ మాట్లాడుతూ కుల, వర్ణ వ్యవస్థల అభివృద్ధి ఏఏ ప్రభుత్వాల హయాంలో ఎలా జరిగిందో వివరించారు. ప్రొఫెసర్ ఎన్‌ఏడీ పాల్ మాట్లాడుతూ దేశ మూల నివాసుల సంస్కృతీ, సంప్రదాయాలను వివరించారు. సదస్సులో సంఘ నాయకులు జె.వి. ప్రభాకర్, వై. శాంసన్, జి.శేషుకుమార్, శివాజీరాజు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ప్రొఫెసర్ రంజిత్ కుమార్

కష్టపడే వారికి గుర్తింపు

చలపతిరావును కలిసిన నాయకులు

అచ్యుతాపురం, రాంబిల్లి, న్యూస్‌టుడే: తెదేపాలో కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందని మాజీ ఎంపీ పప్పల చలపతిరావు తెలిపారు. వైకాపా నుంచి తెదేపాలో చేరిన అచ్యుతాపురం మాజీ ఎంపీపీ వడిశెల శ్రీనివాసరావు, విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా కార్యదర్శి కొమ్మోజు ఈశ్వరరావు సోమవారం దిమిలిలో చలపతిరావును మర్యాదపూర్వకంగా కలిశారు. నాయకులు వెంకటరమణ, వెంకటరమణ, కూనిశెట్టి రమణ పాల్గొన్నారు.

పారిశ్రామికంగా ఉత్తరాంధ్ర పరుగులు

అనకాపల్లి, న్యూస్‌టుడే: పారిశ్రామికంగా ఉత్తరాంధ్ర పరుగులు తీస్తోందని మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ తెలిపారు. పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చే విధంగా రూ.6,400 కోట్లు కేటాయించారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు రూ.27,719 కోట్లు కేటాయించారని వివరించారు.

మాట్లాడుతున్న పీలా

■ రాష్ట్ర బడ్జెట్‌లో ఉమ్మడి విశాఖ జిల్లాకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగజగదీశ్వరరావు తెలిపారు. పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడారు. రూ. 28 వేల కోట్లు కేటాయించారన్నారు. సంపద సృష్టించడమే ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకుందన్నారు. బోడి వెంకటరావు, కోట్ని రామకృష్ణ, గుడాల సత్యనారాయణ, సారిపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కశింకోట, న్యూస్‌టుడే: తీడలో కల్యాణ పోతురాజుబాబు ఉత్సవాలు సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన రాజుగారి ఏడు కొయ్యగుర్రాలను ఊరేగించారు. మహిళల కోలాటాలు ఆకట్టుకున్నాయి. సీఐ అల్లు స్వామినాయుడు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

వేడుకగా పోతురాజుబాబు ఉత్సవాలు

తీడలో కొయ్యగుర్రాల ఊరేగింపు

దళిత ఉద్యమానికి మద్దతు

అచ్యుతాపురం: పంచదార్లలో దళితులు చేస్తున్న ఉద్యమానికి మద్దతు ఇస్తున్నట్లు విస్తృత దళిత సంఘాల ఐక్య వేదిక నేత బూసి వెంకటరావు ఒక ప్రకటనలో తెలిపారు. వారికిచ్చిన పట్టాలను రద్దుచేయడం సరికాదన్నారు.

గంజాయి తాగితే జైలుకే!

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: గంజాయి తాగినా, విక్రయించినా జైలుకు వెళ్లాల్సి వస్తుందని సీఐ చంద్రశేఖరరావు, ఎస్సై సుధాకరరావు హెచ్చరించారు. దిబ్బపాలెం సెజ్ కాలనీలో గంజాయి వినియోగం, విక్రయాలు ఎక్కువగా ఉండడంతో సోమవారం పోలీసు అధికారులు కాలనీలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత జీవితంలో ఉన్నతస్థాయికి ఎదగడానికి కృషిచేయాలని గంజాయి, ఇతర మత్తుపదార్థాల జోలికి పోవద్దన్నారు. ఎవరైనా గంజాయి విక్రయించినా తాగినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. వీరి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

పాయకరావుపేట గ్రామీణం: మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని కోరుతూ పోలీసులు వినూత్న కార్యక్రమం చేపట్టారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని పాల్మన్‌పేట తీరంలో ఆదివారం రాత్రి జాతర జరిగింది. అధిక సంఖ్యలో యువత జాతరకు హాజరయ్యారు. ఇక్కడ ప్రత్యేకంగా స్టేజీ ఏర్పాటు చేసి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేశారు. డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలు, శిక్షలు, చట్టాలపై అవగాహన కల్పిస్తూ పోలీసులు తెరపై షార్ట్ ఫిల్మ్‌ను ప్రదర్శించారు.

అవగాహన కల్పిస్తున్న సీఐ చంద్రశేఖరరావు, ఎస్సై సుధాకరరావు

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

ఎస్.రాయవరం, ?: గెడ్డపాలెం శివాలయం రహదారి పక్కన మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. - **రాజు, స్థానికుడు**, ✓: గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాం. కాలువలో పూడిక తీయించి బ్లీచింగ్ చల్లిస్తాం. - **సత్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీఓ**

అనకాపల్లి పట్టణం, ?: అనకాపల్లి చవితిన వీధిలో రోడ్డు మరమ్మతులకు గురైంది. వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. - **వరలక్ష్మి, అనకాపల్లి**, ✓: రహదారి పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం.- **గోపాలకృష్ణ, జీవీఎంసీ ఈఈ**

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని కూరగాయల మార్కెట్‌ను ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద ఏర్పాటు చేయాలి. గతంలో నిర్మించిన షెడ్లు నిరుపయోగంగా ఉన్నాయి. - **సీహెచ్ రాంబాబు, స్థానికుడు**, ✓: మార్కెట్ ఏర్పాటుకు చర్యలు చేపడతాం. - **వై.సత్యనారాయణ, పంచాయతీ ఈవో**

అచ్యుతాపురం, న్యూస్‌టుడే ?: అచ్యుతాపురం రజక కాలనీలో చెత్తను కొద్దిరోజులుగా తొలగించడంలేదు. దోమలు పెరిగిపోయాయి. - **రజని, అచ్యుతాపురం**, ✓: నిరంతరం చెత్తను సేకరిస్తున్నాం. రజక కాలనీలో వెంటనే చెత్తను తొలగిస్తాం. - **శైలజారాణి, పంచాయతీ కార్యదర్శి**

సాగుదారులకు న్యాయం చేయరూ!

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: తీర గ్రామాల్లో భూముల రీసర్వే సాగుదారులకు న్యాయం చేసిన తర్వాతే చేపట్టాలని రైతులు డిమాండు చేశారు. రీసర్వే చేసేందుకు రెవెన్యూ అధికారులు వస్తున్నారన్న సమాచారంతో సోమవారం వారంతా అడ్డుకునేందుకు సమాయత్తమయ్యారు. కుమారపురం రెవెన్యూ పరిధిలో సర్వే నంబరు 318 నుంచి 361 వరకు సుమారు 200 ఎకరాల డీపట్టా భూమి ఉంది. ఈ భూములు 20 ఏళ్ల కిందట సాగు రైతుల మధ్య ఒప్పందాల మేరకు చేతులు మారాయి. ఈ భూముల్లో జీడి, మామిడి, ఇతర తోటల పెంపకం చేపట్టారు. తమకు హక్కులు కల్పించాలంటూ కొందరు, తమ ఆధీనంలో భూములున్నాయని మరికొందరు రెవెన్యూ అధికారులకు గతంలో వినతులు అందజేశారు. ఇరువర్గాల మధ్య వివాదం నెలకొన్న నేపథ్యంలో భూములు రీసర్వే చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశాలు రావడంతో ఇరువర్గాల్లో ఆందోళన మొదలైంది. న్యాయం చేసే వరకు సర్వేకు సహకరించేది లేదని సాగులో ఉన్న రైతులు పేర్కొన్నారు.

కుమారపురం తీరంలో రైతుల ఆందోళన

పెంచిన పాల ధరలను ఉపసంహరించండి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: వినియోగదారులపై పెను భారం వేసే విధంగా విశాఖ డెయిరీ యాజమాన్యం పెంచిన పాల ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఇప్పటికే పెట్రో, విద్యుత్తు, నిత్యావసర ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. లీటర్ పాల ధరను రూ. 2 పెంచడంతో పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. విశాఖ డెయిరీ యాజమాన్యం లాభాలను పొందుతూ వినియోగదారులు, రైతులు, కార్మికులను పూర్తిగా విస్మరించిందన్నారు. పెంచిన ధరలను ఉపసంహరించుకోకుంటే ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

PUBLIC NOTICE

నా క్లయింట్ కోరుకొండ ముసిలి గారి కుమారుడు సూర్యనారాయణ నాకు ఇచ్చిన భోగట్టాపై జారీచేసిన పబ్లిక్ నోటీసు

నా క్లయింట్ కోరుకొండ సూర్యనారాయణ తండ్రి ముసిలి ఈ దిగువ షెడ్యూలు దాఖలు చేసిన ఆస్తి కొనుగోలు నిమిత్తము చేయుటకు గాను నిర్ణయించుకొని సదరు ఆస్తికి చెల్లుబోయిన గంగా సూర్యనారాయణ గారి కుమారుడు ప్రకాశరావు ఆయన కుమారుడు రామ్ మనోహర్ మాత్రమే హక్కుదారులుగా క్రియచీటీ చేయుటకు నిర్ణయించుకున్నందున పై వ్యక్తులు కాకుండా ఇంకా ఎవరైనా హక్కుదారులు ఉన్నట్లు అయితే నాకు గానీ నా క్లయింటుకు గాని ఈ నోటీసు జారీచేయబడిన తేదీ నుండి 15రోజులులోగా వారి వారి హక్కు పత్రములతో తెలియపరచవలసిందిగా ఈ నోటీసు ద్వారా ఇందుకు సంబంధించిన యావన్మందికి తెలియపరచటమైనది. సదరు 15 దినములలోగా ఎవరైనను ఎటువంటి క్లయిమ్స్ తెలియపరచలేని ఎడల నా క్లయింట్ పై వ్యక్తులు అనగా చెల్లుబోయిన ప్రకాశరావు ఆయన కుమారుడు రామ్ మనోహర్ వగైరాలు మాత్రమే హక్కుదారులుగా భావించి నా క్లయింట్ వారి వద్ద నుండి క్రియచీటీ పొందగలరని తదుపరి ఎటువంటి క్లయిమ్స్ వచ్చినను సదరు క్లయిమ్స్ నా క్లయింటును బంధించజాలవని ఇందుమూలముగా యావన్మందికి తెలియపరచటమైనది.

ఆస్తి వివరము

అనకాపల్లి జిల్లా, అనకాపల్లి మండలం, కొత్తూరు పంచాయతీ, కొత్తూరు గ్రామము తాలూకా సర్వే నెం. 666, 667/1 నుండి 20, 668, 676/1 నుండి 32, 677/1 నుండి 38, 680లో భూమిని అనకాపల్లి ఎన్.జి.ఓ. కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ 1790 లిమిటెడ్ వారు ఎల్.పి.నెం. 2/20-4-85గా అప్రూవ్ కాబడిన ప్లాట్లలో చేరిన ప్లాట్ నెం. 17 తూర్పు భాగము ఖాళీ నివేశనమునకు హద్దులు : తూర్పు : NCC శ్రీనివాసరావు గారి ఖాళీ స్థలము, పడమర : నగిరెడ్డి వరలక్ష్మి గారి ఖాళీ స్థలము. దక్షిణం : ఈ లే-అవుట్ తాలుక 33 అడుగుల రోడ్డు; ఉత్తరం: దున్న సతీష్ గారి ఖాళీ స్థలం; తూర్పు-పడమరలకు 30 అడుగులు; ఉత్తర-దక్షిణంలకు 45 అడుగులు కొలతలు అనగా 150 చ॥ గ॥లు / 126 చ॥మీ॥ విస్తీర్ణం గల ప్లాట్ నెం. 17లో తూర్పు భాగము ఖాళీ నివేశనము.

MAJJI SRINIVASA RAO, ADVOCATE
D.No.3-60, 3rd Street, Sarada Nagar, Kotturu Panchayat, Anakapalle Mandal. Cell: 9866597557

శ్రీ మళ్ళ దివాకర్‌రావు గారు
ప్రొ॥ శ్రీరామ్ జ్యూయలర్స్, అనకాపల్లి

హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు
స్నేహశీలి, సహృదయులు
శ్రీ మళ్ళ దివాకర్‌రావు గార్కి
మా హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.
మళ్ళ వారి శ్రీరామ్ జ్యూయలర్స్ మేనేజ్‌మెంట్ & స్టాఫ్
బంగారం, వెండి నగల వ్యాపారం
పెరుగుబజార్ సెంటర్, అనకాపల్లి
సెల్: 9849555883, 9849911884

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

ప్రత్యేక ఆధార్ శిబిరం నేడు

చీడికాడ, న్యూస్‌టుడే: చీడికాడ మండలం అర్జునగిరి సచివాలయం వద్ద మంగళవారం ప్రత్యేక ఆధార్ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీఓ హేమసుందరరావు చెప్పారు. ఐదు నుంచి 15 ఏళ్లలోపు పిల్లలు వేలిముద్రలు నమోదు, ఆధార్‌లో పేరు మార్పు, ఫోన్ నంబరు లింకు, చిరునామా మార్పు, కొత్త ఆధార్ నమోదు చేసుకోవచ్చన్నారు. ప్రజలు ఆధార్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య **ఆడి1:** 100 డేస్ లవ్ స్టోరీ, ఒన్ ప్లస్ ఒన్ ఆఫర్, సైకో, అమరావతికి ఆహ్వానం, **ఆడి2:** యుఫోరియా, **ఆడి3:** ఫన్‌కీ, **ఆడి4:** ఓ రోమియో, క్రైం 101. **చోడవరం:** సాయిలక్ష్మి: ఫన్‌కీ, శ్రీసాయిలక్ష్మి: ఫిబ్-14, పూర్ణా: మన శంకర వరప్రసాద్ గారు

పోటీలో బరువు ఎత్తుతున్న ప్రసాద్

జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక

చోడవరం, న్యూస్‌టుడే: రాయపురాజుపేట గ్రామానికి చెందిన కె.వి.వి.ఎస్.పి.ప్రసాదు జాతీయస్థాయి పవర్‌లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 14, 15 తేదీల్లో రాజమహేంద్రవరంలో 13వ ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్‌పోటీలు జరిగాయి. ఇందులో పాల్గొన్న ప్రసాదు 74 కిలోల బరువును ఎత్తి ద్వితీయస్థానంలో నిలిచాడు. దీంతో మార్చి 23 నుంచి 28వ తేదీ వరకు కర్ణాటకలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ గంగాధర్ క్రీడాకారుడిని అభినందించారు.

కరుస్తాయని బెంబేలు.. ముందు జాగ్రత్తలతో మేలు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: పట్టణంలో కోతులు, కుక్కల స్వైరవిహారంతో జనం భయాందోళనకు గురవుతున్నారు. ఎప్పుడు ఎవరిపై దాడిచేస్తాయో తెలియక ఇవి ఎదురైనప్పుడు బిక్కుబిక్కుమంటున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వివిధ పనులకోసం బయటకు వెళ్లే వృద్ధులపై దాడిచేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. ఇటీవల కాలంలో మరింత అధికమైంది. బడికి వెళ్లిన పిల్లలు క్షేమంగా ఇంటికొచ్చేవరకు తల్లిదండ్రులు బెంగ పెట్టుకుంటున్నారు. ఇవి గుంపులుగా వచ్చి ఇళ్లలోని వస్తువులను నాశనం చేస్తున్నాయి. వీటి బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలతో కొంత మేలు చేకూరుతుందని నర్సీపట్నం పశు సంవర్ధక శాఖ ఏడీ రాంబాబు సూచిస్తున్నారు.

కోతుల నుంచి రక్షణకు ఇలా...

సాధారణంగా కోతులు ఆహారం కోసమే మనుషుల పైకి వస్తుంటాయి. వీటికి ఆహార పదార్థాలు అందించే అలవాటు చేయకూడదు. ఇళ్ల కిటికీలు, బాల్కనీలకు మెష్‌లు ఏర్పాటు చేసుకోవాలి. పండ్లు ఇతరత్రా కనిపించే విధంగా ఉంచకూడదు.

★ వెంబడించే కోతులకు ఖాళీ చేతులు చూపడం ద్వారా వాటిని వదిలించుకోవచ్చు. వీటి కళ్లల్లోకి నేరుగా చూస్తే అవి సవాల్ చేస్తున్నట్లు భావించి దాడి చేయవచ్చు. తల దించుకొని నెమ్మదిగా వెళ్లిపోవడం మేలు.

శునకాల బారిన పడకుండా..

కుక్కలు తమ ఆధిపత్యం లేదా భయం వల్ల ముందుకు ఉరుకుతాయి. వీటితో కవ్వింపు చర్యలు, రాళ్లు విసరడం, కర్రలతో బెదిరించడం, కేకలు వేయడం మంచిది కాదు. ఏవైనా శునకాలు మొరుగుతూ వేగంగా మనవైపు వస్తుంటే పరుగులు తీయకూడదు. చేతులు కట్టుకొని చెట్టులా నిశ్చలంగా నిలబడాలి, వాటి కళ్లలోకి నేరుగా చూడకూడదు.

★ చిన్న పిల్లలను ఒంటరిగా వీధుల్లోకి పంపకూడదు. చిన్నారులు భయంతో కేకలు వేస్తే కుక్కలు దాడి చేసే అవకాశం ఉంది. ఆహార వ్యర్థాల రోడ్లపై పడేస్తే శునకాలు గుంపులుగా వాటి వద్దకు చేరతాయి. చెత్త డబ్బాలకు మూత వేసి ఉంచాలి.

నిర్లక్ష్యం తగదు..

కుక్కలు, కోతులు కరిచినప్పుడు నిర్లక్ష్యం చేయకుండా వెంటనే గాయపడిన శరీర భాగాన్ని 15 నిమిషాల పాటు నీటి ధార కింద ఉంచి సబ్బుతో శుభ్రంగా కడగాలి. అనంతరం సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి యాంటీ రేబిస్ ఇంజెక్షన్ తీసుకోవాలి. గాయంపై కారం, సున్నం లేదా నూనె రాయకూడదు. నాటు వైద్యం జోలికి వెళ్లకపోవడమే ఉంటే మంచిది.

కోమళ్లపూడిలో సీసీ రోడ్ల నిర్మాణాలు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: కోమళ్లపూడిలో సీసీ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఉపాధి నిధులు రూ.33 లక్షల అంచనా వ్యయంతో రోడ్లు నిర్మిస్తున్నారు. ఇప్పటికే చాలావరకు పనులు పూర్తి చేశారు. గతంలో ఇక్కడ పెద్దఎత్తున రోడ్డును నిర్మించారు. ఉపాధి నిధులను సద్వినియోగం చేసుకుని రహదారులన్నింటినీ అభివృద్ధి చేసుకున్నారు. జిల్లాలో అత్యధికంగా ఇక్కడే సీసీ రోడ్ల నిర్మాణాలు జరిగాయి. కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత పల్లెపండగ కింద సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేశారు. బిల్లుల సమస్యతో మిగిలిన గ్రామాల్లో ఎక్కడా సరిగా పనులు జరగలేదు. కోమళ్లపూడిలో మాత్రం చురుగ్గా పనులు సాగుతున్నాయి. బీఎన్ రహదారికి ఆనుకుని సుమారు కి.మీ. మేర రింగ్‌రోడ్డు మాదిరిగా నిర్మించారు. అలాగే కొత్తగా నిర్మిస్తున్న శివాలయం దగ్గర చెరువు గట్టూ రోడ్డు నిర్మిస్తున్నారు. ఈ పనులన్నీ పూర్తయితే గ్రామంలో ఏమూలకు వెళ్లినా ఎక్కడా రహదారి సమస్యలు ఉండవని విశాఖ డెయిరీ డైరెక్టరు గేదెల సత్యనారాయణ తెలిపారు.

కోమళ్లపూడిలో నిర్మించిన రోడ్డు

రెండో రోజూ తగ్గని జోరు..

చోడవరం, న్యూస్‌టుడే : నియోజకవర్గంలో జరిగే ఏకైక భారీ ఆధ్యాత్మిక జాతర కల్యాణపులోవ పోతురాజు మహాశివరాత్రి మహోత్సవం ఈ ఏడాది చక్కటి ఏర్పాట్లతో భక్తులకు స్వాగతం పలికింది. ఆకట్టుకుంది. ఆది, సోమ వారాలలో 1.5లక్షల మందికి వచ్చినట్లు అంచనా వేస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా వివిధ శాఖలకు సంబంధించి 652 మంది సిబ్బంది, 350 మందికి పైగా పోలీసులు సేవలందించారు. వేలాది మందికి భోజనాలు వడ్డించేందుకు ఎమ్మెల్యే రాజు కృషి చేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రెండు రోజులుగా ఆయన ఇక్కడే ఉంటూ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. చోడవరం మండలం నుంచి మండల పార్టీ అధ్యక్షుడు కనిశెట్టి మత్స్యరాజు, రొంగలి రమణ, రత్నం గణేష్, నౌడు సుధా, సకురు కోటేశ్వరరావు, చిన్న, దొడ్డి కిశోర్, సుంకరి సత్తిబాబు తదితరులు పనిచేశారు.

వంట చేస్తున్న ఎమ్మెల్యే రాజు

ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్

జాతరకు పోటెత్తిన భక్త జనం

రావికమతం, న్యూస్‌టుడే: కల్యాణపులోవలో జరుగుతున్న పోతురాజుబాబు ఉత్సవాల్లో రెండో రోజు సోమవారం భక్తులు పోటెత్తారు. శివనామ స్మరణతో కల్యాణపులోవ మార్మోగింది. రెండు రోజుల దాదాపు లక్ష మంది స్వామిని దర్శించుకున్నారని దేవాదాయశాఖ అధికారులు తెలిపారు. అడిషనల్ ఎస్పీ దేవప్రసాద్ సందర్శించారు. డీఎస్పీ శ్రావణి, కొత్తకోట సీఐ కోటేశ్వరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ★ ఉత్సవాలను కలెక్టర్ విజయకృష్ణన్ పరిశీలించారు. ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్.రాజు, అధికారులతో కలిసి జలాశయం ఏర్పాట్లను పరిశీలించి వారిని ప్రశంసించారు.

జలాశయంలో స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

శివోహం... రుద్రనామం భజేహం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: దక్షిణ కాశీగా పేరొందిన బలిఘట్టంలో శివరాత్రి ఉత్సవాలు కనులపండువగా జరిగాయి. ఉత్తర వాహిని తీరంలో భక్తులు స్నానమాచరించి బ్రహ్మలింగేశ్వరుడిని దర్శించుకున్నారు. సభాపతి అయ్యన్నపాత్రుడు, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావు, ఆర్డీవో వి.వి.రమణ తదితరులు స్వామి వారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు.



గొలుగొండ, న్యూస్‌టుడే: దారమఠం దారమల్లేశ్వరస్వామి ఆలయానికి సోమవారం భక్తులు పోటెత్తారు. తెల్లవారుజామున నుంచే మహిళలు బస్సుల్లో తరలివచ్చారు. సుమారు 20 వేల మంది దర్శించుకున్నారని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.

మాకవరపాలెంలో కోలాటం

కాలినడకన కల్యాణపులోవ వెళ్తున్న పీవీఎస్ఎన్.రాజు, భక్తులు

చోడవరం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినాన స్వయంభువు దర్శనార్థం వచ్చిన వారితో ఆదివారం రాత్రి చోడవరం గౌరీశ్వరాలయం రద్దీగా మారింది. ఆలయం గర్భగుడిలో ఆగినంత స్థలం లేకపోవడంతో ఎక్కువ మంది ప్రాంగణంలోనే ఉండిపోయారు. ఎమ్మెల్యే రాజు దంపతులు పూజలు నిర్వహించారు. తెలుగు రైతు ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు రథోత్సవాన్ని ప్రారంభించారు. ఛైర్మన్ గూనూరు సురేష్, సభ్యులు వేదుల నాగేశ్వరరావు, పరిటి సరస్వతీదేవి, పోతల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సోమవారం బలిఘట్టంలోని బ్రహ్మలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ధర్మకర్తల మండలి సభ్యులంతా స్వాగతం పలికారు. దర్శనం అనంతరం స్వామివారి చిత్రపటాన్ని ఆమెకు అందజేశారు.

బ్రహ్మలింగేశ్వరుడి సన్నిధిలో కలెక్టర్

అ వీ ఇ వీ

ఆటో, బైక్ ఢీ : ఒకరికి గాయాలు

కోటవురట్ల, న్యూస్‌టుడే: ఆటో, బైక్ ఢీకొను ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. కోటవురట్ల మండలం తంగేడు సమీపంలో సోమవారం ప్రమాదం చోటుచేసుకుంది. మాకవరపాలెం మండలం జి.నాని (32) బైక్‌పై కోటవురట్ల వచ్చి తిరిగి వెళ్తుండగా ఆటో ఢీకొంది. తీవ్ర గాయపడిన అతడిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేష్ చెప్పారు.

సరుగుడు తోట దగ్ధం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: మండలంలోని సీతయ్యపేట గ్రామంలో సోమవారం సరుగుడు తోట దగ్ధమైంది. కరణం నాగేశ్వరరావుకు చెందిన తోటలో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించాయి. సుమారు రెండు ఎకరాల్లో తోట కాలిపోయింది. చుట్టు రైతుల పొలాలకు మంటలు వ్యాపించి పక్కాగా నష్టం వాటిల్లింది. రావికమతం నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు.

చీడికాడ, న్యూస్‌టుడే: వరహాపురంలో పోతు బంతి రాజుబాబుకు చెందిన రెండెకరాల్లో పండించిన వరి గడికుప్ప కాలిపోయింది. సమాచారం అందుకున్న చోడవరం అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి వచ్చి మంటలు అదుపు చేశారు. పక్కనున్న పశువుల పాకలు, గడ్డివాములకు మంటలు వ్యాపించకుండా రక్షించారు.

జూదరుల అరెస్టు

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: మంగలిలో గుల్లాటలు నిర్వహిస్తున్న వారిని సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. మహాశివరాత్రి సందర్భంగా పోతురాజుబాబు ఆలయం వద్ద తీర్థం నిర్వహించారు. ఇక్కడ భారీగా గుల్లాటలు, కోడిపందేలు జరిగాయి. గుల్లాట నిర్వహిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.1900ల నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు.

రైతుల వ్యక్తిగత సమాచారం తప్పనిసరి

మాకవరపాలెం, న్యూస్‌టుడే : రీసర్వే పూర్తయిన గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి రైతుల వ్యక్తిగత సమాచారంతోపాటు భూముల వివరాలు పక్కాగా పక్కాగా నమోదు చేయాలని జేసీ శౌర్యమాన్ పటేల్ ఆదేశాలు జారీ చేశారని తహసీల్దారు వెంకటరమణ చెప్పారు. రెండో విడతలో పూర్తయిన రీసర్వేలో భాగంగా ఈ నెల 19, 20, 21 తేదీల్లో కొండలఅగ్రహారంలో గ్రామసభ నిర్వహించి రైతుల వ్యక్తిగత సమాచారం సేకరించనున్నట్లు పేర్కొన్నారు. అభ్యంతరాలుంటే తెలియజేయవచ్చన్నారు.

జీడిపిక్కలకు మద్దతు ధర ప్రకటించాలి

దేవరాపల్లి, న్యూస్‌టుడే : జీడిపిక్కలకు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించాలని రైతులు డిమాండు చేస్తున్నారు. తాము పండించే పంటను ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేయాలంటూ జీడిమామిడి రైతులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకుడు వెంకన్న, మండల కార్యదర్శి దొర తదితరులు పాల్గొన్నారు.

ఆందోళన చేస్తున్న జీడిమామిడి రైతులు

విశ్రాంత సైనికులకు సత్కారం

చీడికాడ, న్యూస్‌టుడే: దేశం కోసం అంకితభావంతో పనిచేసి, ఉద్యోగ విరమణ పొందిన వీరంతా యువతకు ఆదర్శనీయమని వక్తలు ప్రశంసించారు. చీడికాడ మండలం తురువోలు గ్రామానికి చెందిన విశ్రాంత సైనికులు బొడ్డు సోంబాబు, చొక్కాకుల కన్నంనాయుడు, ముర్రు రవికుమార్‌ను తురువోలులో ఉద్యోగులు, గ్రామపెద్దలు ఆర్మీ, నేవీ విభాగాల్లో సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన వారిని ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు.

జనుము పూల సోయగం!

చీడికాడ మండల కేంద్రంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా.. రబీ సీజన్‌లో రైతులు జనుము పంటను విస్తారంగా సాగు చేశారు. ప్రస్తుతం జనుము పంట పూత దశలో ఉండటంతో పూలు ఆకట్టుకుంటున్నాయి. భూమిపై కనుచూపు మేరకు పసుపుపూలను పరిచినట్లుగా ఉంది. చీడికాడలోని సిరిజాం రోడ్డుకు ఇరుపక్కలా భారీ సంఖ్యలో పూలు మనస్సును కట్టిపడేస్తున్నాయి. మన్యం ప్రాంతంలోని వలిసె పూలలా ఉన్నాయి. – న్యూస్‌టుడే, చీడికాడ

మితిమీరిన భారం.. ఆదమరిస్తే ఘోరం

ఈ చిత్రంలో కనిపిస్తున్న చిన్న ఆటో... దాని నిండా ఇనుము, ప్లాస్టిక్ బస్తాలతో నింపారు. బరువు ఎక్కువగా ఉండటంతో వాహనం అటూ.. ఇటూ ఊగుతూ వెళ్తుంది. చీడిపల్లి-దేవరాపల్లి రోడ్డులో ఆటో ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తోంది. దీంతో తోటి వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. – న్యూస్‌టుడే, చీడికాడ

పొంచి ఉన్న ప్రమాదం

జన్నవరం రోడ్డులో కల్వర్టుపై శిథిలమైన రక్షణ గోడ

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పీయస్‌పేట నుంచి జన్నవరం వెళ్లే రోడ్డులో కల్వర్టు నిర్మించిన రక్షణ గోడలు శిథిలమయ్యాయి. దీంతో ఇటుగా ప్రయాణించే ఆర్టీసీ బస్సులతో పాటు ఇతర వాహనాల చోదకులు భయందోన చెందుతున్నారు. పంచాయతీ పాలకులు, ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి రెండు వైపులా కల్వర్టుపై గోడలకు మరమ్మతులు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

అందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో విద్యార్థులతో పాటు పిల్లలందరికీ మాత్రలు అందేలా చూడాలని ఎంపీపీ సర్వేశ్వరరావు సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బూరుగుపాలెం, మాకవరపాలెం ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి నిధులపై వైద్యాధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. రోగులకు అవసరమైన వైద్యం, మందులు, మౌలిక సదుపాయాలకు నిధులు ఖర్చు చేయాలన్నారు. డీవర్మింగ్ కార్యక్రమానికి సంబంధించి ప్రచార పత్రికలను ఆవిష్కరించారు. తహసీల్దారు వెంకటరమణ, వైద్యాధికారులు సీతామహాలక్ష్మి, చరిష్మా, హరిబాబు పాల్గొన్నారు.

ప్రచార పత్రికలు ఆవిష్కరించిన ఎంపీపీ, అధికారులు

రోగులపై వివక్ష తగదు

చోడవరం, న్యూస్‌టుడే: ఆసుపత్రులకొచ్చే రోగులకు చక్కని వైద్యం అందించి వారి మన్ననలను పొందాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిణి పి.హైమావతి అన్నారు. సోమవారం మండలంలోని గవరవరం పీహెచ్‌సీని పరిశీలించి మందుల స్టాక్ గురించి ఆరా తీశారు. అనంతరం ఆమె వైద్యాధికారులతో మాట్లాడుతూ రోగులకు వైద్య సేవలందించడంలో వివక్ష ప్రదర్శించకుండా ఉండాలని సూచించారు. వైద్యాధికారులు ప్రదీప్, మేఘన సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యాధికారులకు సూచనలిస్తున్న డీఎంహెచ్ఓ హైమావతి

సీఎం సహాయనిధి అందజేత

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే : నియోజకవర్గంలోని 13మందికి సీఎం సహాయనిధి కింద రూ.17.36 లక్షలు మంజూరైంది. ఈ నగదు మంజూరు పత్రాలను శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు సోమవారం లబ్ధిదారులకు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు, అనారోగ్యాల కారణంగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి ఈ మొత్తం స్వాంతన చేకూరుతుందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 160 మందికి రూ.1.55కోట్లు సాయంగా ముఖ్యమంత్రి విడుదల చేశారని తెలిపారు. జడ్పీటీసీ రమణమ్మ, తెదేపా జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగస్వామి సహ తెదేపా నాయకులు పాల్గొన్నారు.

నగదు మంజూరు పత్రం అందజేస్తున్న అయ్యన్న

అనుమతులు లేకపోతే చట్టపరంగా చర్యలు

దేవరాపల్లి, న్యూస్‌టుడే : ప్రభుత్వ అనుమతి లేకుండా చేపల చెరువులు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని జిల్లా మత్స్యశాఖాధికారిణి విజయ హెచ్చరించారు. మండలంలో అనధికారికంగా నిర్వహిస్తున్న చేపల చెరువుల్ని ఆమె సోమవారం పరిశీలించారు. చెరువుల నిర్వాహకులతో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ఆక్వా కల్చర్ డెవలప్‌మెంటు అథారిటీ చట్టం-2020 ప్రకారం ప్రతీ చేపల చెరువుకి ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా ఉండాలన్నారు. అనుమతులు లేని చెరువులకు సంబంధించి ఆయా నిర్వాహకులకు ఆమె నోటీసులు జారీ చేశారు. వెంటనే అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎఫ్‌డీఓ స్మృతి, రజాక్ తదితరులున్నారు.

చేపల చెరువుల నిర్వాహకుడితో మాట్లాడుతున్న జిల్లా మత్స్యశాఖ అభివృద్ధి అధికారిణి విజయ

పాడి రైతులకు క్యాన్ల పంపిణీ

దేవరాపల్లి, న్యూస్‌టుడే : విశాఖ డెయిరీ ద్వారా పాడి రైతులకు పలు సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ములకలాపల్లి పాల సంఘం అధ్యక్షుడు సీహెచ్.సంజీవి పేర్కొన్నారు. సంఘంలో పాలు సరఫరా చేస్తున్న 105 మంది పాడి రైతులకు సోమవారం ఉచితంగా స్టీల్‌క్యాన్లు క్యాన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ వేతన కార్యదర్శి టి.ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు క్యాన్లను అందజేస్తున్న సంజీవి తదితరులు

ఉజ్వల పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

కె.కోటపాడు, మాడుగుల, న్యూస్‌టుడే: కేంద్రప్రభుత్వం నిరుపేదల గురించి ప్రవేశపెట్టిన ఉజ్వల యోజన పథకాన్ని వినియోగించుకోవాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కోరారు. ఆన్‌లైన్‌ద్వారా దరఖాస్తు చేసి రూ.20 చెల్లిస్తే గ్యాస్ కనెక్షన్ స్టవ్‌లు ఉచితంగా పొందవచ్చన్నారు. మండలానికి చెందిన ఇద్దరికి రూ.85 వేల సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ చేశారు.

సిలిండర్ అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు తదితరులు

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

స్పందనకు వందనం

గొలుగొండ, న్యూస్‌టుడే: లింగంపేట వద్ద తాగునీటి సరఫరా పైపు దెబ్బతినడంతో దాన్ని తవ్వడానికి పొక్లెయిన్‌తో గొయ్యి తవ్వారు. పని పూర్తయ్యాక గోతిని పూడ్చకుండా వదిలేశారు. 'మేమున్నాం..మీకు తోడుగా' శీర్షికన ఈ నెల 13న 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు గోతిని పూడ్పించి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశారు.

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: బంగారమ్మపాలెం గ్రామంలో తాగునీటి బోరు నెల రోజుల నుంచి పనిచేయడం లేదు. స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. – **రెడ్డి సముద్రం, స్థానికుడు**, ✔: తాగునీటి బోరు పైపులు పూర్తిగా పాడయ్యాయి. వీటి స్థానంలో కొత్తవి వేయాల్సి ఉంది. సామగ్రి రాగానే బాగుచేసి వినియోగంలోకి తీసుకొస్తాం. – **నరసింహరావు, జేఈ, ఆర్‌డబ్ల్యూఎస్**

బాధిత కుటుంబానికి చేదోడు

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: అయ్యన్నపాలెం వద్ద డిసెంబరు 12న రోడ్డు ప్రమాదంలో గొలుగొండ మండలం పోలవరానికి చెందిన అడ్డబోయిన లక్ష్మి మరణించింది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమెకు ఐదేళ్లలోపు కలిగిన ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. వారి కోసం యాదవ సంక్షేమ సంఘం ముందుకొచ్చి సోమవారం రూ.50వేలు ఆర్థికసాయం మృతురాలి భర్త లోవరాజుకు అందించింది. ఒక కుమార్తెను పదో తరగతి వరకు కార్పొరేట్ పాఠశాలలో చదివించేందుకు అవసరమైన నగదును రాజేష్ ఫౌండేషన్ ద్వారా అందిస్తామని జిల్లా సంఘం అధ్యక్షుడు భరణీకాన బాబురావు హామీ ఇచ్చారు. గౌరవాధ్యక్షుడు నర్సింహమూర్తి, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసరావు, సోమునాయుడు, ఉపాధ్యక్షుడు యలమంచిలి వేణు పాల్గొన్నారు.

లోవరాజుకు నగదు అందజేస్తున్న సంఘం నాయకులు

సహకార ఉద్యోగుల సమ్మె

రోలుగుంట, న్యూస్‌టుడే: దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఐక్యవేదిక (జేఏసీ) రాష్ట్రకమిటీ పిలుపుమేరకు రోలుగుంట పీఏసీఎస్ ఉద్యోగులు సోమవారం నుంచి సమ్మెకు శ్రీకారం చుట్టారు. డిమాండ్లను సాధనకు విధులను బహిష్కరించామని రోలుగుంట సొసైటీ కార్యదర్శి మడ్డు మహేశ్వరరావు తెలిపారు.

దేవరాపల్లి, న్యూస్‌టుడే : ఉద్యోగులు సమ్మెకు దిగడంతో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు సోమవారం మూతపడ్డాయి. దీంతో సేవలు నిలిచిపోవడంతో రైతులు ఇబ్బంది పడ్డారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ 18 నెలలుగా ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నా పట్టించుకోలేదని పీఏసీఎస్ ఉద్యోగ సంఘ నాయకులు కనకారావు తదితరులు ఆరోపించారు.

చోడవరం పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రబడ్జెట్‌లో ఉద్యోగులకు ప్రభుత్వం మొండిచెయ్యి చూపించిందని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చిన్నబ్బాయ్ ఆవేదన వ్యక్తం చేశారు. చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో యూనియన్ నాయకులు గాలిపటాలను వదిలి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు శరగడం జగ్గారావు, రొంగలి అక్కునాయుడు, సత్తిబాబు, కుదర కామరాజు, రామచంద్రరావు, శ్రీను, జీవన్ పాల్గొన్నారు.

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1: **ఫంకీ**

స్క్రీన్-2: **మన శంకర వరప్రసాద్ గారు**

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

సింధియా, న్యూస్‌టుడే : సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్ మారిటైం అండ్ షిప్‌బిల్డింగ్(సెమ్స్)లో ఎల్‌అండ్‌టీ సహకారంతో నిరుద్యోగ యువతకు స్టైఫండ్ చెల్లిస్తూ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సీవోవో కమాండర్ (ఆర్) గోపీకృష్ణ శివ్వం తెలిపారు. జీవీఎంసీ పరిధిలో 26 ఏళ్లలోపు వయసున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. గ్రామీణులకు వసతి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9948183865, 9948666052 ద్వారా సంప్రదించాలన్నారు.

నైపుణ్య, వ్యవస్థాపక అభివృద్ధిపై శిక్షణ

నరవ (వేపగుంట), న్యూస్‌టుడే: నరవ విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగు కళాశాల ప్రాంగణంలో యువకులకు నైపుణ్య, వ్యవస్థాపక అభివృద్ధిపై 20రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో చేపట్టే 'ర్యాంప్' పథకం కింద విజయనగరంలోని జేఎన్‌టీయూ గురజాడ యాజమాన్యంతో కలిసి దీన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం మార్చి 11వ తేదీ వరకు జరగనుందని కళాశాల యాజమాన్యం తెలిపింది. శిక్షణ అనంతరం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ఉద్దేశమని వివరించారు. ప్రిన్సిపల్ ప్రదీప్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం ఊటగెడ్డ సమీప కల్వర్టును ఇటీవల ఓ లారీ ఢీకొనడంతో రక్షణ గోడలు దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. –నాగేశ్వరరావు, పరవాడ. ✓: వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. –లలిత, ఏఈ, ఆర్‌అండ్‌బి

?: సబ్బవరం కేజీబీవీ వద్ద వ్యర్థాలు పేరుకుపోయాయి. –పి.వెంకటేష్, సబ్బవరం. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. –పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి

?: సబ్బవరం సాయినగర్ కాలనీ నుంచి వచ్చే వాడుక నీరు సబ్బవరం వ్యాపార దుకాణాల ముందు తిష్ఠ వేస్తోంది. –కె.నర్సింహులు, సబ్బవరం. ✓: ఈ సమస్యపై పంచాయతీ సమావేశంలో చర్చించి కాలువ నిర్మాణానికి తగిన చర్యలు చేపడతాం. –డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: 94వవార్డు పరిధి బాలాజీగార్డెన్స్ సమీప కాలువలు శుభ్రతకు నోచుకోక దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నాం. –పద్మావతి, రమణమ్మ, స్థానికులు ✓: కాలువలను శుభ్రం చేయించి సమస్య పరిష్కరిస్తాం. –ప్రసాదరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఎంతటి వాహనమైనా.. అక్కడ ఆగి వెళ్లాల్సిందే..!

పాత పెందుర్తి వద్ద ప్రమాదకరంగా వేగ నియంత్రికలు

వరుస వేగ నియంత్రికలను తప్పించుకునేందుకు రోడ్డు అంచు దాటి వెళ్తున్న భారీ వాహనం

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 95వ వార్డు పాత పెందుర్తి వద్ద అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన వేగ నియంత్రికలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని స్థానికులు, వాహన చోదకులు వాపోతున్నారు. ఈ ప్రాంతంలో శివాలయం, జెడ్పీ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. గతంలో ఓ బాలిక రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందింది. ఆ సమయంలో స్థానికుల డిమాండ్ మేరకు అధికారులు.. ఇతర ప్రాంతాల్లో ఎక్కడా లేని విధంగా ఇక్కడ దగ్గర, దగ్గరగా

ప్రమాదకరంగా మారిన వేగ నియంత్రికలు

మూడు చోట్ల వేగ నియంత్రికలు ఏర్పాటు చేశారు. వాటిలో రెండు చోట్ల వరుసగా మూడేసి చొప్పున వేశారు. పాఠశాల గేటుకు ముందు నుంచి శివాలయం దాటేలోగా సుమారు పది మీటర్ల దూరంలోనే ఇవన్నీ ఉన్నాయి. వీటి నిర్మాణంలో ఎలాంటి శాస్త్రీయత పాటించకపోవడంతో ప్రాణాంతకంగా మారాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ★ ఈ నియంత్రికలను దాటాలంటే వాహనాలు పూర్తిగా ఆగి వెళ్లాల్సి వస్తోంది. ★ ప్రమాదకరమైన వేగ నియంత్రికలను తప్పించుకునేందుకు వాహన చోదకులు రోడ్డు అంచు దాటి ముందుకు సాగుతున్నారు. భారీ వాహనాలు సైతం ఇలాగే చేయాల్సి వస్తోంది. అనుకోని ప్రమాదం జరిగితే భారీ వాహనాల కింద పడి ద్విచక్ర వాహన చోదకులు, పాదచారులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం లేకపోలేదు. ★ అసలే గోతులమయంగా ఉండే ఈ ప్రాంతంలో వేగ నియంత్రికలను సరి చేయకుంటే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పలువురు వాహన చోదకులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ★ ఈ క్రమంలో సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇతర ప్రాంతాల్లో మాదిరిగా వాహన చోదకులకు ఇబ్బంది లేని రీతిలో ఇక్కడ వేగ నియంత్రికలు, సూచికలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

★ వెన్ను నొప్పి, ఇతర అనారోగ్య సమస్యలున్న వారు వీటి మీదుగా వెళ్లాలంటే భయపడుతున్నారు. తరచూ రాకపోకలు సాగించే వారు వెన్ను, మెడ నొప్పికి గురవుతున్నారు.

★ ఈ వేగ నియంత్రికల వద్ద సూచిక బోర్డులు, స్పష్టంగా కనిపించేలా రంగులు వేయలేదు. రాత్రివేళ అలవాటు లేని వారు ఇక్కడ తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు.

వేపగుంట-పినగాడి రోడ్డు పనుల వేగవంతానికి చర్యలు

లక్ష్మీపురం వద్ద పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, అధికారులు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట-పినగాడి రహదారి పనులు మరో నాలుగు నెలల్లో పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. సంబంధిత రహదారి పనులను సోమవారం ఆయన పరిశీలించారు. లక్ష్మీపురంలో ఓ చర్చికి సంబంధించి తొలగించాల్సిన స్థలం విషయంలో చర్చి నిర్వాహకులు కోరిన మేరకు ప్రత్యామ్నాయ స్థలాన్ని వెంటనే చూపించాలని తహసీల్దారును ఆదేశించారు. మరోచోట ఆలయ స్థలాలు అడ్డంగా ఉండడంతో వాటికి సంబంధించిన సమస్యను కూడా పరిష్కరించాలని సూచించారు. కమిషనర్ కేతన్ గార్గ్, జోనల్ కమిషనర్ శంకరరావు, కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, కూటమి నాయకులు గొర్లె రామునాయుడు, కూటమి కార్యకర్తలు, వీఎంఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు.

అసకపల్లి-లంకెలపాలెం రహదారి పరిశీలన

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అసకపల్లి-పైడివాడ అగ్రహారం రోడ్డు పనులను కూడా ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు సోమవారం పరిశీలించారు. ప్రస్తుతం అసకపల్లి నుంచి పైడివాడ అగ్రహారం వరకు రూ.2.5 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. అక్కడి నుంచి పెదముషిడివాడ వరకు నిర్మించడానికి మరో రూ.2.5 కోట్లతో ప్రతిపాదనలు పంపించామన్నారు. పెదముషిడివాడ నుంచి లంకెలపాలెం వరకు ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులతో వీలైనంత త్వరగా రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పైడివాడ అగ్రహారంలోని కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కిరెడ్డి రామలక్ష్మి, దుర్గినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం

సబ్బవరం మండల ప్రధాన కేంద్రంలో ఎన్నో ఏళ్లుగా వెంటాడుతున్న మురుగు సమస్యను పరిష్కరించనున్నట్లు ఎమ్మెల్యే పంచకర్ల అన్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పరిశీలించారు. ఆక్రమణల వల్ల ఈ సమస్య వెంటాడుతున్నందున సంబంధిత అధికారులు వాటిని తొలగించేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం అసకపల్లి-లంకెలపాలెం రహదారి పనులను పరిశీలించారు. సబ్బవరం తహసీల్దార్ బి.చిన్నికృష్ణ, ఆర్‌అండ్‌బీ ఈఈ ప్రభు, ఏఈ బాలరాజు, జాతీయ హైవే అధికారి రిచర్డ్, కూటమి నాయకులు ఇందల వెంకటరమణ, బలిరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నాయుడుతోటలో చలివేంద్రం ప్రారంభం

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: వేసవి సమీపించక ముందే ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో నాయుడుతోటలోని భవన నిర్మాణ సామగ్రి సరఫరా చేసే సంఘాల సభ్యులు సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నాయుడుతోట-మేహాద్రి రిజర్వాయరుకు వెళ్లే మార్గంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో తవిటినాయుడు, సూరిబాబు, లారీల యజమానులు పాల్గొన్నారు.

ఆత్మజ్ఞానంతో ఆనందజీవనం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఆత్మజ్ఞానం కలిగినప్పుడే ఉన్నతంగా జీవించవచ్చని ప్రముఖ హిమాలయ గురు జగదీశ్ గిరి మహరాజ్ అన్నారు. స్వతంత్రనగర్‌లోని వినాయక పిరమిడ్ ధ్యాన కేంద్రంలో సోమవారం ఆత్మ జ్ఞాన సందేశ వేడుక ఘనంగా నిర్వహించారు. నిత్యం ధ్యానం, యోగ పద్ధతులను పాటిస్తే మానసిక వికాసం సాధ్యమవుతుందన్నారు. పిరమిడ్ ధ్యానకేంద్రం ఇన్‌ఛార్జి జయలక్ష్మి, హిమాలయ అవధూత సరస్వతి, రోజా, సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలానికి చెందిన భర్తికాన సాయినాథరావు అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా రెండోసారి ఎన్నికయ్యారు. ఈమేరకు సోమవారం దేవీపురంలో ఆయనను పెందుర్తి నియోజకవర్గంలోని యాదవ సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. రాంబాబు, కనకరాజు, తాతారావు, శ్రీనివాసరావు, వెంకటరమణ, కృష్ణ, అప్పలరాజు, నర్సింగరావు తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

కాలుష్యం నివారణకు చర్యలు చేపట్టరూ..

పరవాడ, న్యూస్‌టుడే: లంకెలపాలెం ప్రాంతంలోని కాలుష్య సమస్యను పరిష్కరించాలని 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు పీసీబీ ఈఈ ముకుందరావును సోమవారం గ్రామపెద్దలతో కలిసి సమస్య వివరించారు. బొగ్గు, బూడిదలారీలు, ఫార్మా, లంకెలపాలెం ఇండస్ట్రియల్ పార్కులోని కంపెనీల నుంచి విడుదలయ్యే కాలుష్యంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈఈ మాట్లాడుతూ లంకెలపాలెంలో త్వరలో ఎయిర్ క్వాలిటీ మానిటరీ స్టేషన్, ఫార్మాసిటీలో కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం ఏర్పాటు చేస్తామని అన్నారు. కంపెనీల్లో తనిఖీలు కూడా చేపట్టి కాలుష్య నియంత్రణకు చర్యలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎర్రా కోటేశ్వరరావు, దాసరి రామారావు, తురసాల శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, మూర్తి పాల్గొన్నారు.

పైడిమాంబ గరగ ప్రారంభం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ పైడిమాంబ పండగలో భాగంగా సోమవారం రాత్రి గరగ ఉత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా గరగకు ప్రత్యేకంగా అలంకరించి మేళతాళాల నడుమ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు దారి పొడవునా గరగను దర్శించుకున్నారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సిరిపురపు అప్పలనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు పైలా శ్రీనివాసరావు, మాజీ సర్పంచులు చుక్క రామునాయుడు, పైలా అప్పారావు(పెదబాబు), నాయకులు పోతల అప్పలనాయుడు, రెడ్డి శ్రీను, పైలా చిన అక్కునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారుల నియామకం

సీతంపేట, న్యూస్‌టుడే: జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పర్యవేక్షక బాధ్యతలు చూసేందుకు ఇద్దరు అధికారులను నియమించినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు తెలిపారు. ప్రాంతీయ ఆరోగ్య సంచాలకులు డాక్టర్ పి.రాధారాణి, సంయుక్త సంచాలకులు డాక్టర్ నరేంద్రను నియమించామన్నారు. జిల్లాలోని అంగన్‌వాడీ, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదివే 19 ఏళ్లలోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వ విజన్ డాక్యుమెంట్.. బడ్జెట్

సమావేశంలో మాట్లాడుతున్న పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: ఇటీవల రాష్ట్ర శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గణాంకాల పుస్తకం కాదని, కూటమి సర్కారు విజన్ డాక్యుమెంట్ అని ఏపీ ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్, పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అభిప్రాయపడ్డారు. 2026-27 బడ్జెట్‌పై ఆయన రాంపురంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్తు దశ, దిశను చూపే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. ఇది ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తూ రూపకల్పన చేసిన ఈ బడ్జెట్ అన్నివర్గాల మన్ననలు పొందిందన్నారు. ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు కునిగంటి కనకరాజు, నాయకులు పాల్గొన్నారు.

'కపుల్ ఫ్రెండ్లీ' చిత్ర బృందం సందడి

మాట్లాడుతున్న సంతోష్ శోభన్, మానస వారణాసి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్ర బృందం సోమవారం నగరంలో సందడి చేసింది. చిత్ర విజయోత్సవ యాత్రలో భాగంగా మెలోడీ థియేటర్‌లో ప్రేక్షకులతో కలిసి చిత్రాన్ని వీక్షించింది. అనంతరం కథానాయకుడు సంతోష్ శోభన్ ప్రేక్షకులను పలకరించి ఈ చిత్రంపై వారి స్పందన తెలుసుకున్నారు. తాను చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టి పదేళ్లవుతోందని, తన సినిమా ప్రదర్శించే థియేటర్ బయట హౌస్‌ఫుల్ బోర్డు చూడాలనే తన కల ఈ చిత్రంతో తీరిందని అన్నారు. ఇంతటి విజయాన్ని అందించిన అభిమానుల ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. కథానాయిక మానస వారణాసి మాట్లాడుతూ ఈ చిత్రం తనకు మంచి గుర్తింపును ఇస్తుందని అన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం

గుర్రమ్మపాలెంలో పదో తరగతి విద్యార్థుల అభ్యసనను పరిశీలిస్తున్న డీఈవో ప్రేమకుమార్

గుర్రమ్మపాలెం (పెందుర్తి), న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమకుమార్ ఆదేశించారు. సోమవారం ఆయన పెందుర్తి మండలం గుర్రమ్మపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల అభ్యసన తీరును పరిశీలించారు. వంద రోజుల ప్రణాళిక అమలుపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎలాంటి సందేహాలున్నా ఉపాధ్యాయుల ద్వారా ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిధులు మంజూరైనా గుంతల దారే దిక్కు

వి.జుత్తాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం గ్రామీణ రహదారుల అభివృద్ధికి నడుం బిగించి నిధులు మంజూరు చేసినా పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. పెందుర్తి మండలం వాలిమెరక-జుత్తాడ మార్గంలో మండల పరిషత్ పాఠశాల నుంచి అక్కిరెడ్డిపాలెం కూడలి వరకు పూర్తిగా ధ్వంసమైపోయింది. ఎక్కడికక్కడ గోతులు పడి ప్రమాదకరంగా మారింది. ఈ నేపథ్యంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు కృషి మేరకు మండల పరిషత్ పాఠశాల నుంచి బొడ్డునాయుడుపాలెం వరకు రహదారి నిర్మాణానికి రూ.1.61 కోట్లు మంజూరయ్యాయి. ఈ మేరకు టెండర్లు కూడా పూర్తయ్యాయి.

దర్పణం

జుత్తాడ ప్రధాన రహదారి దుస్థితి

నెల రోజులైనా ప్రారంభం కాని పనులు

ఈ రహదారి నిర్మాణానికి టెండర్లు పూర్తయి నెల రోజులైనా ఇంకా పనులు ప్రారంభం కాలేదు. రహదారులు, భవనాల శాఖ అధికారులు ఈ పనులు ప్రారంభించడంపై అలసత్వం ప్రదర్శిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ధ్వంసమైన మార్గంలో ఇంకెన్నాళ్లు అవస్థలు పడాలని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని కోరుతున్నారు.

అబాకస్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

జ్ఞాపికలు అందుకున్న విద్యార్థులతో పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు

పెందుర్తి, న్యూస్‌టుడే: ఇటీవల విజయవాడలో విశ్వం ఎడ్యుటెక్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్ర స్థాయి అబాకస్, వేద గణితం పోటీల్లో పలువురు విద్యార్థులు ప్రతిభ చాటి బహుమతులు, జ్ఞాపికలు అందుకున్నారు. ఈ సందర్భంగా సుజాతనగర్ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల విద్యార్థులు ఎ.కృష్ణజగత్ దేవ్, సీహెచ్.చార్విక్, లలిత్ హాసన్, సీహెచ్.అక్షయ్, ఎంవీ అక్షయ్ కృష్ణను ప్రధానోపాధ్యాయిని సీహెచ్.కవిత; చినముషిడివాడలోని ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ విద్యార్థి ఎం.చరణ్‌ను సంబంధిత ప్రధానోపాధ్యాయిని చైతన్య సోమవారం అభినందించారు.

దుర్గామల్లేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

వేపగుంట, న్యూస్‌టుడే: కృష్ణానగర్ దుర్గామల్లేశ్వర సహిత అయ్యప్పస్వామి ఆలయంలో మల్లేశ్వరస్వామి స్ఫటిక లింగానికి 17వేల పంచముఖ రుద్రాక్షలతో ఆలయ కమిటీ ప్రత్యేక పూజలు చేపట్టింది. అనంతరం రుద్రాక్షలను భక్తులకు శివప్రసాదంగా అందజేశారు. కమిటీ అధ్యక్షులు యర్రా నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అప్పికొండ జాతర ఆదాయం రూ.17.81 లక్షలు

హుండీ ఆదాయం లెక్కిస్తున్న దేవాదాయశాఖ సిబ్బంది

అప్పికొండ (పరవాడ), న్యూస్‌టుడే: పెదగంట్యాడ మండలం అప్పికొండ సోమేశ్వరస్వామి మహాశివరాత్రి రెండు రోజుల జాతర సందర్భంగా వచ్చిన ఆదాయాన్ని సోమవారం సాయంత్రం దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ అన్నపూర్ణ, ఆలయ ఈవో పద్మావతి ఆధ్వర్యంలో సిబ్బంది లెక్కించారు. హుండీ ద్వారా రూ.4,61,493, స్వామి వారి దర్శన టికెట్లు రూ.9,69,360; ప్రసాదాలు రూ.3,11,125; కొబ్బరి చెక్కలు రూ.29,000; తలనీలాల విక్రయం ద్వారా రూ.11,000 మొత్తం రూ.17,81,978 ఆదాయం వచ్చినట్లు ఈవో కె.పద్మావతి తెలిపారు. కాగా. గత ఏడాది ఉత్సవాల ద్వారా రూ.14,32,504 ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు. గతేడాదితో పోల్చుకుంటే ఈఏడాది అదనంగా రూ.3,49,474 ఆదాయం పెరిగినట్లు ఆమె వెల్లడించారు.

పోలమాంబ పండగకు ఏర్పాట్లు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.బోనంగి ఫార్మాసిటీ పునరావాస కాలనీ ప్రజల ఆరాధ్య దేవత శ్రీపోలమాంబ అమ్మవారి పండగ మంగళవారం నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి ప్రత్యేక పుష్పాలంకరణతో పాటు కాలనీలో విద్యుత్తు దీపాలంకరణ చేపట్టారు. ఉదయం నుంచి అమ్మవారి దర్శనాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. తర్వాత భక్తులకు ప్రసాదాలు, మజ్జిగ వితరణ ఉంటుందన్నారు. సాయంత్రం అనుపోత్సవం, రాత్రి సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలు ఈ వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ ఛైర్మన్ బుగిడి రామగోవిందరావు కోరారు.

శ్రీనివాసుడికి పంచామృతాభిషేకాలు

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణవేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం శ్రవణా నక్షత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఉదయం పంచామృతాభిషేకాలు చేపట్టారు. మధ్యాహ్నం స్థానిక సీపీఎం కాలనీకి చెందిన నర్సింగరావు, పార్వతి దంపతులు, జగదీశ్ కిశోర్, రమాప్రియ, లాస్విక్ సభ్యుల ఆర్థిక సహాయంతో భక్తులకు అన్నసమారాధన చేపట్టారు. దాతలకు అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం శాలువాతో సత్కరించి వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేశారు.

ఘనంగా మహాశివరాత్రి జాతర

పూజలందుకున్న సోమేశ్వరస్వామి

అప్పికొండ తీరం వద్ద జనసంద్రం

అప్పికొండ(పరవాడ), న్యూస్‌టుడే: పెదగంట్యాడ మండలం అప్పికొండ సోమేశ్వరస్వామి మహాశివరాత్రి ఉత్సవాలు సోమవారం సాయంత్రంతో ముగిశాయి. విశాఖ ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలతో పాటు బీచ్ పరిసరాలు భక్తులతో రద్దీగా మారాయి. ఆదివారం అర్ధరాత్రి భక్తులు అప్పికొండ తీరం వద్ద కుటుంబ సమేతంగా జాగారం చేయడంతో సందడి వాతావరణం నెలకొంది. తీరం వద్ద రెండు వేదికలపై ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులు తిలకించారు. ఇదిలా ఉంటే ప్రధాన గర్భగుడికి సమీపంలో ఆలయానికి చెందిన మరో ద్వారం తలుపులు తెరవాలని భక్తులు కోరారు. లింగోద్భవ సమయంలో పూజలు, అభిషేకాలు చేసుకుంటామని అర్ధరాత్రి సమయంలో ఆందోళన చేపట్టారు. దేవాదాయ, పోలీసు విభాగాల అధికారులు వెంటనే తలుపులు తెరవడంతో వివాదం సద్దుమణిగి శివభక్తులు యథావిధిగా పూజలు చేపట్టారు. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పెద్దఎత్తున భక్తులు తీరానికి చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం సోమేశ్వరస్వామి దర్శనానికి బారులు తీరారు. దేవాదాయ, జీవీఎంసీ అధికారులు యువజన సంఘాలు, దాతల సహకారంతో ప్రసాదాలు, తాగునీరు పంపిణీ చేశారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ అర్ధరాత్రి తీరానికి చేరుకుని ఏర్పాట్లు పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ 100కి పైగా ప్రత్యేక బస్సులు నడిపింది. ఈవో పద్మావతి, డీసీపీ మేరీప్రశాంతి, సౌత్ ఏసీపీ వై.శ్రీనివాసరావు, సీఐ మల్లేశ్వరరావు పర్యవేక్షించారు. దువ్వాడ, గాజువాక పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు

ముత్యాలమ్మపాలెంలో.. : పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం తీరంలో సందడి నెలకొంది. చిన్న, పెద్ద తేడా లేకుండా తీరంలో పుణ్యస్నానాలు ఆచరించారు. మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, ఇతర నాయకులు పైలా శ్రీనివాసరావు, పైలా సన్యాసిరాజు, బొంది అచ్చిబాబు తదితరులు తీరం సమీప ఉమారామలింగేశ్వరస్వామిని దర్శించుకుని భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. పరవాడ సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. స్వయంభూవరం స్వయంభూలింగేశ్వరస్వామి, పరవాడ మల్లికార్జునస్వామి, తాడి నీలకంఠేశ్వరస్వామి, దేశపాత్రునిపాలెం ఉమారామలింగేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో హర హర మహాదేవ, శంభో శంకర అంటూ భక్తులు చేసిన శివ నామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. లింగాలతిరుగుడు స్వయంభూ సోమలింగేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సబ్బవరం రామలింగేశ్వరుని ఆలయానికి భక్తులు పోటెత్తారు. దేవీపురంలో స్ఫటిక లింగాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్న సమారాధన చేపట్టారు. గొర్లెవానిపాలెం, ఇరువాడ, టి.జంగాలపాలెం గ్రామాల్లోని శివాలయాల్లోనూ ప్రత్యేక పూజలు జరిగాయి.

లింగాల తిరుగుడు సోమలింగేశ్వరాలయంలో..

దేవీపురంలో..

శ్రమశక్తినగర్‌లో పూజలందుకున్న పార్వతీ రామలింగేశ్వర స్వామి, పూజల్లో పాల్గొన్న భక్తజనం

పరమేశ్వరుడికి నీరాజనం

పెందుర్తి, న్యూస్‌టుడే: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రెండు రోజుల పాటు శివాలయాల్లో జరిగిన విశేష పూజలు, అభిషేకాలు సోమవారం ఘనంగా పరిసమాప్తమయ్యాయి. జీవీఎంసీ 97వ వార్డు చిన ముషిడివాడ శ్రమశక్తినగర్‌లోని పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి లింగోద్భవ కాలంలో విశేష తండులాభిషేకం (బియ్యంతో) నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతీ పరమేశ్వరులను రజత కవచంతో అలంకరించి అర్చనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గంగాధరుడిని సేవించారు. * 95వ వార్డు పురుషోత్తపురం కంఫర్ట్ హోమ్స్‌లోని విజయ గణపతి ఆలయంలో రుద్రాభిషేకం జరిగింది. గౌరీ విశ్వేశ్వరుల ఆలయంలో పంచామృతాభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఇంటర్మీడియట్ పరీక్షలకు చురుగ్గా సన్నాహాలు



పెందుర్తి జూనియర్ కళాశాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణ గదిని పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ లలితకుమారి తదితరులు

పెందుర్తి, న్యూస్‌టుడే: ఈనెల 23వ తేదీ నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నట్లు పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లలితకుమారి తెలిపారు. పెందుర్తి కళాశాల కేంద్రంలో 22 గదులు సిద్ధం చేసినట్లు వివరించారు. అన్ని గదుల్లో బెంచీలు, విద్యుత్తు దీపాలు, పంకాలు ఏర్పాటు చేశామన్నారు. కళాశాల మైదానంతో పాటు పరీక్షలు జరిగే అన్ని గదుల్లోనూ మొత్తం 24 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని; ప్రిన్సిపల్ గదిలో సీసీ కెమెరాల నియంత్రణ కేంద్రం ఉంటుందని అన్నారు. ఇక్కడ దివ్యాంగులకు ఒక గదిని కేటాయించామని, సుమారు 30 మంది పరీక్ష రాసే అవకాశం ఉందన్నారు. తమ కళాశాలకు చెందిన విద్యార్థులకు జంబ్లింగ్ విధానంలో వివిధ కేంద్రాలు కేటాయించినట్లు వివరించారు. ఇప్పటికే హాల్‌టికెట్లు వచ్చిన నేపథ్యంలో విద్యార్థులు ఆయా కేంద్రాలను సందర్శించి ముందుగానే ప్రణాళిక వేసుకోవాలని సూచించారు. పెందుర్తి జూనియర్ కళాశాల నుంచి ప్రథమ సంవత్సరం ఒకేషనల్ 238 మంది, సాధారణ విద్యార్థులు 197మంది, ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ 203 మంది, సాధారణం 131 మంది ఈ పరీక్షలకు హాజరవుతారని ఆమె వివరించారు.

(c) eenadu

గజేంద్రుడిపై పరమేశ్వరుడి విహారం

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిలోని పెన్నానది ఒడ్డున ఉన్న బుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. సోమవారం రామలింగేశ్వరుడు, రాజరాజేశ్వరి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం స్వామివారిని గజవాహనంపై కొలువుదీర్చి పురవీధుల్లో ఊరేగించారు. వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన భక్తులు స్వామిని దర్శించుకుని పులకించిపోయారు.

పకడ్బందీగా పది పరీక్షలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: మార్చి 16 నుంచి జరిగే పదో తరగతి పబ్లిక్ వార్షిక పరీక్షలను అత్యంత పకడ్బందీగా జరపాలని కలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. సోమవారం తన కార్యాలయంలో జేసీ విష్ణు చరణ్‌తో కలిసి సంబంధిత జిల్లా అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. మార్చి 16 నుంచి ఏప్రిల్ 1వ తేదీ దాకా జరిగే ఈ పది పరీక్షలకు 33,260 మంది విద్యార్థులు హాజరవుతున్నారని కలెక్టర్ చెప్పారు. ఇదే క్రమంలో ఇంటర్ సార్వత్రిక పరీక్షలు కూడా మార్చి 16 నుంచి 28వ తేదీ దాకా కొనసాగుతాయి. 71 కేంద్రాల్లో 1045 మంది హాజరయ్యే అవకాశం ఉందన్నారు. ఆర్టీసీ బస్సులు, తాగునీరు, వైద్య శిబిరాలు, మౌలిక వసతులు కల్పనపై శ్రద్ధ చూపాలన్నారు.

నేడు నులిపురుగుల నివారణకు మాత్రల పంపిణీ

ఈనెల17న ప్రతివిద్యార్థికి ఆల్బెండజోల్ మాత్ర మింగించాలి. గైర్హాజరయ్యే వారికి ఇదే నెల 24న ఇవ్వాలన్నారు. 1-19ఏళ్ల మధ్య 5,99,852 మంది ఉన్నారన్నారు. ✦ జిల్లాలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని కలెక్టర్ సూచించారు. ఉరవకొండ, గుంతకల్లు, ఆత్మకూరు మండలాల్లో పర్యాటక శాఖ కార్యాచరణ రూపొందించాలని.. ఆర్కియాలజీ, పాతజైలు, పీస్ మెమోరియల్, జిల్లా సైన్సు సెంటర్, శిల్పారామం వంటి వాటిని అందుబాటులోకి తేవాలన్నారు. గుత్తికోట ఉత్సవాలకు రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

నీటి ప్రాజెక్టులకు మహర్దశ

కరవు తీరేలా.. సాగు మురిసేలా!

కొనసాగుతున్న భైరవానితిప్ప ఎత్తిపోతల పథకం పనులు

ఈనాడు, అనంతపురం: కరవు జిల్లా అనంతను సస్యశ్యామలం చేయాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోంది. గత వైకాపా ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన ప్రాజెక్టుల పనుల్ని పూర్తి చేసేందుకు నడుం బిగించింది. కృష్ణా జలాలతో వీలైనన్ని చెరువుల్ని నింపి ఆయకట్టుకు నీరందించాలనే లక్ష్యంతో పనిచేస్తోంది. హంద్రీనీవా, భైరవానితిప్ప, పేరూరు ప్రాజెక్టుల్లో పెండింగ్ పనులు పూర్తయితే వందలాది చెరువులు నిండి లక్షలాది ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఎన్నో దశాబ్దాలుగా నిర్లక్ష్యానికి గురైన తుంగభద్ర ఎగువ కాలువ మరమ్మతు పనులను దాదాపు పూర్తిచేసింది.

✦ కూటమి ప్రభుత్వం రాగానే హంద్రీనీవాపై ప్రత్యేక దృష్టి సారించింది. కృష్ణా జలాలను వీలైనంత ఎక్కువగా జిల్లాకు తీసుకురావాలనే సంకల్పంతో 2025-26 బడ్జెట్‌లో రూ.3,243 కోట్లు కేటాయించింది. ఫేజ్-1లో విస్తరణ పూర్తిచేసి మల్యాల నుంచి 3,850 క్యూసెక్కుల నీటిని ఎత్తిపోశారు. తొలిసారి 12 మోటార్లను వినియోగించారు. తక్కువ సమయంలోనే 40 టీఎంసీల నీటిని శ్రీశైలం నుంచి డ్రా చేయగలగడం ఓ రికార్డు అని అధికారులు చెబుతున్నారు. ✦ ఈ ఏడాది బడ్జెట్‌లో హంద్రీనీవాకు రూ.3160 కోట్లు కేటాయించారు వజ్రకరూరు, విడపనకల్లు మండలాల్లోని చెరువులకు నీరందించే 33, 34 ప్యాకేజీ పనుల్ని ఈ ఏడాది పూర్తిచేసే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. పూర్తయితే ఉరవకొండ నియోజకవర్గంలోని 80 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది.

ప్రతి ఎకరాకు నీరు ఇస్తాం..

పయ్యావుల కేశవ్, రాష్ట్ర ఆర్థిక మంత్రి

నీళ్లుంటే అనంత రైతులు బంగారం పండిస్తారు. జిల్లాను ఉద్యాన హబ్‌గా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రమిస్తున్నారు. ఆర్థిక కష్టాలు వెంటాడుతున్నా బడ్జెట్‌లో జిల్లా ప్రాజెక్టులకు ప్రాధాన్యం ఇచ్చాం. అత్యంత వేగంగా పనులు చేస్తున్నాం. జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించి ప్రజల రుణం తీర్చుకుంటాం.

75 వేల ఎకరాలకు..

బెళుగుప్ప, ఆత్మకూరు, రామగిరి, కనగానపల్లి. కంబదూరు మండలాల్లో 75వేల ఎకరాలకు సాగునీరు అందించే జీడిపల్లి-పేరూరు ఎత్తిపోతల పథకం పనుల్ని గత నెలలో పునఃప్రారంభించారు. ప్రధాన కాలువ పొడవు 53 కిలోమీటర్లు కాగా గత తెదేపా హయాంలోనే 50 శాతం పూర్తిచేశారు. ప్రస్తుతం లిఫ్టులు, కాంక్రీట్ నిర్మాణాలను మూడు నెలల్లో పూర్తిచేయాలనే లక్ష్యంతో పనులు చేస్తున్నారు.

వేగంగా భైరవానితిప్ప పనులు

కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గాల పరిధిలో 111 చెరువులకు నీరందించే జీడిపల్లి-భైరవానితిప్ప ఎత్తిపోతల పథకం పనుల్ని వేగంగా చేపడుతున్నారు. వైకాపా హయాంలో గంప మట్టి కూడా తీయలేదు. రైతులకు పరిహారం చెల్లించలేదు. కూటమి ప్రభుత్వం గతేడాది ప్రధాన కాలువ పనుల్ని మొదలుపెట్టింది. విడతల వారీగా పరిహారం చెల్లిస్తామని రైతుల్ని ఒప్పించి పనులు చేస్తున్నారు. ఈ బడ్జెట్‌లోనూ రూ.200 కోట్లకు పైగా నిధులు కేటాయించినట్లు అధికారులు చెబుతున్నారు. పంపుహౌస్‌లు మినహా ప్రధానకాలువ పనులు 70 శాతం పూర్తయ్యాయి.

అడిగాం.. అడుగేయలేం!

యల్లనూరు మండల కేంద్రంలోని బీసీ కాలనీ మురుగుకూపంలా మారింది. మురుగు వెళ్లేందుకు ఆస్కారం లేక స్తంభించిపోతోంది. అడుగు వేయలేని దుస్థితి నెలకొంది. రోజుల తరబడి మురుగు నిలవడంతో దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. పది రోజులుగా సమస్య వేధిస్తోంది. దీనిపై అధికారులను అడిగినా ఏమాత్రం పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా యంత్రాంగం స్పందించి సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

- న్యూస్‌టుడే, యల్లనూరు

వీరనారాయణ.. పాహిమాం

ఎద్దులబండిపై పుష్పాలతో శివలింగాన్ని అలంకరించి ఊరేగిస్తున్న భక్తులు

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలోని సంకేపల్లి దగ్గర మహాశివరాత్రిని పురస్కరించుకుని వీరనారాయణస్వామి పరస ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాతోపాటూ కడప, మదనపల్లి, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. కమ్మవారిపల్లి నుంచి వీరనారాయణస్వామిని, పాముదుర్తి నుంచి తాళ్లజంగమన్న వంశస్థులు తయారు చేసిన వెలగ గంపను ఆదివారం రాత్రి తీసుకొచ్చి పరస మాండ్లలో గద్దెపై ప్రతిష్ఠించారు. రాత్రి నుంచి వీరనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి గద్దె ప్రాంతంలో పన్నేరు బండ్లు, ఇతర వాహనాలతో పెద్దఎత్తున భక్తులు ప్రదక్షిణలు నిర్వహించారు. వీరనారాయణ పాహిమాం.. అంటూ భక్తులు పొర్లుదండాలు వేయగా.. పూజారులు స్వామి మూలవిరాట్టును ఎత్తుకుని వారిపై నుంచి నడుచుకుంటూ వెళ్లారు. పరస అనంతరం అర్చకులు గంగమోహన్, బాలవీరప్ప ఆధ్వర్యంలో వెలగ గంపను కమ్మవారిపల్లిలోని ఆలయానికి తీసుకొచ్చారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముదిగుబ్బ టౌన్ సీఐ శివరాముడు బందోబస్తు నిర్వహించారు.

చల్లగా చూడవమ్మా.. పెద్దమ్మతల్లి

ముదిగుబ్బ పెద్దమ్మతల్లి పరస రెండో రోజు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రంతా పెద్దమ్మతల్లిని పల్లకీలో గ్రామ వీధుల్లో ఊరేగింపుగా తీసుకొచ్చి నల్లలమ్మ గద్దెపై ప్రతిష్ఠించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పెద్దమ్మ, నల్లలమ్మకు పూజలు చేపట్టారు. మహిళలు బోనాలు సమర్పించారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారికి పొట్టేళ్లను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పెద్దమ్మతల్లి మూలవిరాట్టును పల్లకీలో డప్పువాయిద్యాల నడుమ ఊరేగిస్తూ గ్రామంలోని ఆలయానికి తీసుకొచ్చి ఉంచి పూజలు చేశారు. మంగళవారం గ్రామంలో పరస ఘనంగా నిర్వహించనున్నట్లు పూజారులు తెలిపారు.

అనంత కుర్రాళ్లు మెరిశారు!

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్స్‌లో ఉమ్మడి అనంత జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు సత్తా చాటారు. రామగిరి మండలానికి చెందిన కొనంకి అశోక్‌కుమార్, అరుణదేవి దంపతుల తనయుడు **సమిత్‌చౌదరి** 99.98 పర్సంటైల్ సాధించాడు. తల్లిదండ్రులిద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు.

గోరంట్ల: మండలంలోని వానవోలు పంచాయతీ గుంటిపల్లికి చెందిన దివిజ్ రెడ్డి 99.4 పర్సంటైల్ సాధించాడు. విద్యార్థి తల్లిదండ్రులు వెంకట్రామిరెడ్డి, సుకన్య ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే.

నష్టపరిహారం.. కర్షకులకు తప్పని నిరీక్షణ

అంచనాకే పరిమితం

న్యూస్‌టుడే, బొమ్మనహాళ్, కణేకల్లు:

వరదలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం కోసం అన్నదాతలకు ఎదురుచూపులు తప్పడం లేదు. 2024 ఖరీఫ్, రబీలో ఉమ్మడి జిల్లాలో పంటలకు రూ.20 కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. గతేడాది ఉద్యాన పంటలకు మాత్రమే పరిహారం ఇచ్చిన అధికారులు వరి, పత్తి, మొక్కజొన్న, వేరుసెనగకు మొండిచేయి చూపారు. దీంతో రెండేళ్లుగా పంటల పరిహారం అంచనా నివేదికలకు మోక్షం లభించలేదు.

తగ్గిన దిగుబడితో నష్టం

బొమ్మనహాళ్, కణేకల్లు మండలాల పరిధిలోని గోనేహాళ్, శ్రీధరఘట్ట, ఉప్పరహాళ్, లింగదహాళ్ తదితర ప్రాంతాల్లో వడగండ్ల వానకు చేతికి వచ్చిన వరి, మొక్కజొన్న పంటలు నేలపాలయ్యాయి. అప్పట్లో వ్యవసాయ శాఖ అధికారులు నష్టం అంచనా వేసి నివేదికలు సైతం పంపారు. బొమ్మహాళ్ మండలంలో 138 మంది రైతులకు సంబంధించి 428 ఎకరాల్లో వరి దెబ్బతినడంతో రూ.42.77 లక్షలు నష్టం వచ్చినట్లు అధికారుల నివేదికలు చెబుతున్నాయి. ధాన్యం ఎక్కువ శాతం నేలపాలవడంతో ఎకరానికి 40 బస్తాలకు బదులు 5 నుంచి 10 బస్తాలు మాత్రమే ధాన్యం వచ్చింది.

పెట్టుబడులకు చెల్లింపులు ఎలా?

నష్టపోయిన పంటలకు సకాలంలో పరిహారం అందిస్తామని అధికారులు చెప్పినా.. ఇప్పటి వరకు నిధులు ఇవ్వకపోడంపై అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రకృతి ప్రకోపంతో దిగుబడులు రాక అప్పులు పెరిగిపోయాయని పలువురు వాపోతున్నారు. బొమ్మనహాళ్, కణేకల్లు మండలాల్లో దెబ్బతిన్న వరి పంటల అంచనాల నివేదికలను జిల్లా ఉన్నతాధికారుల పంపినట్లు ఏవో సాయికుమార్ పేర్కొన్నారు.

నిధులొచ్చాయి.. చెల్లిస్తాం

గతంలో ఉద్యాన పంటలకు మాత్రమే పరిహారం నిధులు రావడంతో పంపిణీ చేశాం. ప్రస్తుత బడ్జెట్‌లో వరి, పత్తి, మొక్కజొన్న, వేరుసెనగ తదితర పంటలకు నష్ట పరిహారం ఇవ్వడానికి నిధులు కేటాయించారు. నివేదికల ఆధారంగా త్వరలో క్షేత్రస్థాయిలో నిధులు చెల్లించడానికి తగిన చర్యలు తీసుకుంటాం. **-రవి, ఇన్‌ఛార్జి జేడీఏ**

పాఠాలు అర్థమయ్యాయా..

క్లికర్ తో పరిశీలన

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే:

ఉపాధ్యాయుడు తాను బోధించిన పాఠాలు విద్యార్థులకు అర్థమయ్యాయా..? లేదా..? అని తెలుసుకోవడానికి మధ్యమధ్యలో ప్రశ్నలు అడిగేవారు. విద్యార్థుల సమాధానాల ఆధారంగా మరింత సమర్థంగా బోధించేవారు. ఇకపై విద్యార్థులు పాఠం ఎంతవరకు అర్థం చేసుకున్నారో తెలుసుకోవడానికి ప్రభుత్వం వినూత్న విధానానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే 9వ తరగతి విద్యార్థులకు 'క్లికర్' అనే పరికరాలు అందజేస్తున్నారు. తరగతిలో విద్యార్థులు ఎంతమంది పాఠాలు అర్థం చేసుకుంటున్నారు.. ఎవరెవరికి పునశ్చరణ తరగతులు అవసరం. చదువులో ఎంతమంది ఏ స్థాయిలో ఉన్నారో ఈ పరికరం ద్వారా తెలుసుకోవచ్చు. విదేశాల్లోని హార్వర్డ్, ఎంఐటీ విశ్వవిద్యాలయాలు, సింగపూర్, ఫిన్లాండ్ తదితర దేశాల్లో ఈ క్లికర్ పరికరాలు ఉపయోగిస్తున్నారు. అదే తరహాలో జిల్లాలో ప్రస్తుతం రెండు పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టుగా క్లికర్ పరికరాలతో విద్యార్థుల అభ్యసన స్థాయిని మదింపు చేస్తున్నారు.

ఏయే పాఠశాలలంటే..

కళ్యాణదుర్గంలోని కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆత్మకూరు జడ్పీ ఉన్నత పాఠశాలల్లో 9వ తరగతి విద్యార్థులకు క్లికర్ పరికరాలు అందజేశారు. కళ్యాణదుర్గం పాఠశాలలో ఒక్కో సెక్షన్‌కు 60 మంది చొప్పున 120 మందికి, ఆత్మకూరులో 50 మందికి నెల రోజులుగా క్లికర్ పరికరాలతో అభ్యసన మదింపు నిర్వహిస్తున్నారు.

కళ్యాణదుర్గంలోని కేసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో క్లికర్ పరికరాలను చూపుతున్న విద్యార్థులు

వినియోగం ఇలా..

✦ పాఠం పూర్తయ్యాక తరగతి గదిలోని ఇంటరాక్టివ్ ఫ్లాట్‌ప్యానల్ (ఐఎఫ్‌పీ) స్మార్ట్ టీవీల్లో పాఠం కాన్సెప్ట్ వీడియోలను ప్రదర్శిస్తారు. అందులోనే ప్రశ్నలు ఉంటాయి.

✦ ఉపాధ్యాయులు ప్రశ్నలు అడుగుతారు. సమాధానాలు కూడా అందులోనే ఉంటాయి.

✦ విద్యార్థులు క్లికర్ ద్వారా సమాధానం గుర్తించాల్సి ఉంటుంది.

✦ ఎంతమంది సరైన సమాధానం ఇచ్చారు.. ఎంతమంది తప్పు ఇచ్చారో వారి పేర్లు తెరపైన కనిపిస్తాయి.

ప్రతి వారం విశ్లేషణ

సోమవారం నుంచి శనివారం వరకు క్లికర్ ద్వారా సేకరించిన సమాచారం ప్రకారం విశ్లేషిస్తారు. విద్యార్థులకు అర్థం కాని అంశాలను మరోసారి బోధించాలి. అభ్యసనపరంగా వెనుకబడిన విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నారు. ఇంటివద్ద అదనంగా సాధన చేయాల్సి ఉంటుంది.

ఎంతో ఉపయుక్తం

- ప్రసాద్‌బాబు, డీఈవో, అనంతపురం

క్లికర్ పరికరాలతో విద్యార్థుల్లో పాఠాలపై ఆసక్తి ఏర్పడుతుంది. వారు ఏ స్థాయిలో ఉన్నారో తెలుసుకోవడానికి ఉపాధ్యాయులకు ఉపయోగపడుతుంది. ప్రస్తుతం 2 పాఠశాలల్లో అమలు చేస్తున్నాం. రెండో విడతలో ఐఎఫ్‌పీ బోర్డులున్న అన్ని పాఠశాలల్లో అమల్లోకి రానున్నాయి.

చీనీ టన్ను రూ.24,600

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: నగరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో చీనీ సంత ముందుగానే మొదలైంది. వందలాది టన్నుల కాయలు వస్తున్నాయి. ప్రారంభంలో కాస్త ధరలు పర్వాలేదు. సోమవారం సంతకు రైతులు 226 టన్నుల కాయలు తీసుకొచ్చారు. ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో ధరలు నిర్ణయించారు. టన్ను గరిష్ఠం రూ.24,600 పలకగా.. మధ్యస్థం రూ.17 వేలు, కనిష్ఠం రూ.8వేల చొప్పున పలికిందని యార్డు ఎంపికశ్రేణి కార్యదర్శి, ఏడీఎం రాఘవేంద్రకుమార్ తెలియజేశారు.

సెంట్రల్ వర్సిటీకి సౌర కిరీటం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం మండలం జంతులూరు గ్రామం వద్ద ఏర్పాటైన కేంద్రీయ విశ్వవిద్యాలయంలో సౌర ప్లాంటు ద్వారా విద్యుదుత్పత్తి చేస్తున్నారు. ఇక్కడి నుంచి విద్యుత్తును పరిపాలనా భవనం, తరగతి గదులు, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్‌లు, వసతి గృహాలకు సరఫరా చేస్తున్నారు. వర్సిటీలో విద్యుత్తు వినియోగంలో 25 శాతం అవసరాలను సోలార్ శక్తి తీరుస్తోంది. భవిష్యత్తులో అదనపు ప్లాంట్లు ఏర్పాటు చేసి, బ్యాటరీల ద్వారా రాత్రిపూట కూడా సౌర విద్యుత్తు వినియోగంలోకి తీసుకువచ్చేలా వర్సిటీ యాజమాన్యం ప్రణాళికలు రూపొందిస్తోంది. సోలార్ ఎనర్జీ ఉపయోగం, ఉత్పత్తి తీరు గురించి విద్యార్థులకు సైతం అవగాహన కల్పిస్తున్నారు.

కేంద్రీయ విశ్వవిద్యాలయం తీరుతెన్ను

- నిర్మించింది ఎప్పుడు : **2019లో..**
- ఎన్ని ఎకరాల్లో: **492**
- విద్యార్థుల సంఖ్య: **1,400**
- సౌర ప్లాంటు ఏర్పాటు: **2024లో..**
- వ్యయం: **రూ.3.10 కోట్లు**
- విద్యుత్తు సామర్థ్యం: **500 కిలోవాట్‌లు**
- ప్రతినెలా యూనిట్ల ఉత్పత్తి: **25,000**
- నెలకు బిల్లు ఆదా: **రూ.2.10 లక్షలు**

ఆలోచించు.. ఆపద తెచ్చుకోకు!

రోడ్డెక్కితే నిబంధనలు పాటించాల్సిందే. లేదంటే ప్రమాదం ఏరూపంలో అయినా ముంచుకొస్తుంది. ఒక వాహనదారుడు శిరస్త్రాణం ధరించినా.. తన ఫోన్‌కు కాల్ రావడంతో బైక్‌ను రోడ్డుపై ఆపి మాట్లాడారు. అదే సమయంలో అటుగా మరో వాహనదారుడు శిరస్త్రాణం ధరించకుండానే చరవాణిని భుజంపై పెట్టుకుని.. మాట్లాడుకుంటూ ముందుకు సాగిపోయారు. వీరు అనంత నగరంలోని రుద్రంపేట వద్ద కనిపించారు. బాధ్యతగా రహదారి నియమావళి ఆచరిస్తేనే అందరికీ శ్రేయస్కరం.

-ఈనాడు, అనంతపురం

రోడ్డు పక్కనే నిలిపిన వాహనాలు

ఖాద్రీశా..

బండి ఎక్కడ నిలపాలయ్యా!

కదిరి, న్యూస్‌టుడే: కదిరి శ్రీఖాద్రీలక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకొనేందుకు వచ్చే భక్తులకు వాహనాల పార్కింగ్ పెద్ద సమస్యగా మారింది. దైవ దర్శనం సంగతెలా ఉన్నా.. వాహనాలు ఆపేందుకు స్థలం లేక సతమతం అవుతున్నారు. దుకాణాల ముందు ఆపితే యజమానులతో అభ్యంతరం. ఫుట్‌పాత్‌పై నిలిపితే ట్రాఫిక్ పోలీసులతో చీవాట్లు. ఎక్కడో ఒకచోట రోడ్డు పక్కన ఆపి స్వామి దర్శనానికి వెళ్తే బండిపై ధ్యాస మరలటం లేదని భక్తులు వాపోతున్నారు. స్థలం చూపకుండా పార్కింగ్‌కు మాత్రం రుసుం వసూలు చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. కదిరి బ్రహ్మోత్సవాలు ఈనెల 27న మొదలవనున్నాయి. అధికారులు సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రూ.లక్షల ఆదాయం ఉన్నా..

భక్తుల వాహనాల పార్కింగ్ వేలం రూ.13 లక్షలు పలికింది. అధికారులకు ఆదాయంపై ఉన్న శ్రద్ధ.. పార్కింగ్‌కు స్థలం ఏర్పాటుపై లేదని భక్తులు మదనపడుతున్నారు. శుక్ర, శని, ఆదివారాల్లో స్వామిదర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య 10వేలకు పైమాటే. వారొచ్చే ద్విచక్ర, ఆటో, కార్లు, బస్సులు రోజుకు వెయ్యి వరకు ఉంటాయి. బ్రహ్మోత్సవాల సమయంలో రోజూ 20 వేలకు తగ్గరు. శ్రీవారి కల్యాణం, రథోత్సవానికి లక్షల్లో భక్తులు తరలివస్తారు. ఆలయానికి ఆదాయం వస్తున్నా పార్కింగ్ ఎందుకు కల్పించరని ఆవేదన చెందుతున్నారు.

★ సాధారణ రోజుల్లో ఫుట్‌పాత్‌లపైనే కాకుండా తిరువీధుల్లోనూ భక్తులు వాహనాలను నిలుపుతున్నారు. వీటికితోడు స్థానికులు, ప్రయాణికుల వాహనాల రాకపోకలతో ఆలయ తిరువీధులు కిక్కిరిసిపోతాయి. దీంతో పాదచారులు, దైవదర్శనానికి వెళ్లే భక్తులకు అవస్థలు తప్పటం లేదు. ఆలయ, తిరువీధుల్లో వాహనాలు పార్కింగ్ చేయకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలి. మద్దిలేరుకు ఆనుకుని ఉన్న స్థలంలో పార్కింగ్ ఏర్పాటు చేసి వాహనాలను పరిమితం చేయాలి. అప్పుడే రద్దీ తగ్గి, ప్రశాంత దర్శనం కలుగుతుంది.

తగిన చర్యలు తీసుకుంటాం

- శ్రీనివాసరెడ్డి, ఆలయ ఈవో

పార్కింగ్ సమస్య ఉన్నమాట వాస్తవమే. కోనేరు వద్ద తి.తి.దే, ఉద్యానవన స్థలంలో పార్కింగ్ చేయిస్తున్నాం. ఆ స్థలం చాలటం లేదు. స్థల సేకరణతో పార్కింగ్ సదుపాయానికి తగిన చర్యలు తీసుకుంటాం. విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. పురప్రముఖులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

ఆధార్ శిబిరాలు ఉపయుక్తం

అనంతపురం (అరవిందనగర్), న్యూస్‌టుడే: పీవీకేకే కళాశాల (రుద్రంపేట, ఆలమూరు-సనప రోడ్డు) క్యాంపస్ ఆవరణలో సోమవారం నిర్వహించిన ఆధార్ శిబిరంలో 50మంది విద్యార్థులు ఆధార్ నమోదు, నవీకరణ, సవరణ సేవలను వినియోగించుకున్నారని తపాలా శాఖ అనంతపురం డివిజన్ ఎస్పీ కోనేటి అమర్‌నాథ్ తెలిపారు. పీవీకేకే కళాశాలలో ఈనెల 18 వరకు శిబిరం కొనసాగుతుందన్నారు. 21 వరకు పొడిగించాలనే ఆలోచన ఉందని తెలిపారు. వివిధరకాల ప్రవేశపరీక్షల హాల్‌టికెట్ల దరఖాస్తుల ప్రక్రియ సజావుగా పూర్తి చేయడానికి విద్యార్థులకు ఆధార్ నవీకరణ ఎంతో అవసరమని ఆయన పేర్కొన్నారు.

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి

మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు

పూర్తి వివరములకు:

8008709784

(c) eenadu

కమనీయం.. బ్రహ్మరథోత్సవం

శివనామస్మరణతో మార్మోగిన లేపాక్షి

లేపాక్షిలో అశేష జనవాహిని నడుమ సాగుతున్న రథోత్సవం

లేపాక్షి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా లేపాక్షిలో సోమవారం శివపార్వతుల బ్రహ్మరథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. ఆలయంలో ఉదయం స్వామివారికి సుప్రభాతసేవ, అభిషేకార్చనలు, శివనామ సంకీర్తనలు, రథసంప్రోక్షణ, హోమాలు చేశారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని మేళతాళాలతో భక్తులు శివనామస్మరణతో ఆలయం నుంచి రథం వద్దకు తీసుకొచ్చారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను పూలరథంలో కొలువుదీర్చి వేలాది మంది భక్తులు శ్రీరామ భజన మందిరం వరకు లాగారు. శివ నామస్మరణతో లేపాక్షి వీధులన్నీ మార్మోగాయి. తిరుపతి నుంచి వచ్చిన కళాకారులు నిర్వహించిన కోలాట ప్రదర్శనలు ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు సురేంద్ర, బాలాజీ, రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ డైరెక్టర్ జయప్ప, ఎస్సీ కమిషన్ సభ్యురాలు రామాంజినమ్మ, ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్, కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డీఎస్పీ మహేష్, హిందూపురం గ్రామీణ మండల సీఐ జనార్దన్ ఆధ్వర్యంలో ఎస్సై నరేంద్ర, సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉత్సవ మూర్తులను తీసుకొస్తున్న అర్చకులు, భక్తులు

నేడు విశేష కార్యక్రమాలు

లేపాక్షి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో మంగళవారం స్వామి వారికి అభిషేకార్చనలు, సింహవాహనోత్సవం, చండీహోమం, పార్వేటోత్సవం, పూలపల్లకి, కీలుగుర్రాలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ముగిసిన కాటికోటేశ్వరస్వామి ఉత్సవాలు

అగ్నిగుండ ప్రవేశం చేస్తున్న స్వామి గుర్రాల ప్రతిమలు

తాడిమర్రి, న్యూస్‌టుడే: తాడిమర్రి మండలం చిల్లవారిపల్లి గ్రామ సమీపంలోని కాటికోటేశ్వర క్షేత్రంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. రెండోరోజు సోమవారం కాటికోటేశ్వరుడు వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. చిల్లవారిపల్లి గ్రామం నుంచి ఊరేగింపుగా వచ్చిన స్వామివారి గుర్రాల ప్రతిమలను గదేగుండం వద్ద ప్రతిష్ఠించి గుడికాపులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డప్పు వాయిద్యాలు, భక్తుల కేరింతల నడుమ ప్రతిమలు ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరాయి. పూజల అనంతరం గుర్రాల ప్రతిమలను కాపులు నెత్తిన పెట్టుకొని అగ్నిగుండ ప్రవేశం చేయించారు. ఆతర్వాత ఆలయంలో మూలవిరాట్టుకు విశేష పూజలు చేశారు. ఎన్నడూలేని విధంగా బ్రహ్మోత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామిని దర్శించుకోవడం విశేషం.

సమన్వయంతో ప్రశాంతంగా..

ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గదేగుండం వద్ద గుర్రాల ప్రతిమలు వచ్చేందుకు కొంతసేపు గందరగోళం నెలకొంది. విషయం తెలుసుకున్న శ్రీరామ్ అక్కడకు చేరుకుని అందరిని శాంతపరిచారు. గుర్రాల ప్రతిమలు ముందుకు సాగేలా చేశారు. గతంలో బ్రహ్మోత్సవాల్లో జరిగే వివాదా, పొరపాట్లను సరిదిద్ది గుడికాపుల మధ్య సయోధ్య కుదర్చడంలో ఆయన సఫలం అయ్యారు. ఈసారి భక్తులు స్వామిని ప్రశాంతంగా దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. ఈసందర్భంగా పలువురు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయంలో పూజలు చేస్తున్న పరిటాల శ్రీరామ్, తదితరులు

కరవును తరిమికొట్టేలా యాపిల్‌బేర్

ఒక్కసారి వేస్తే 20 ఏళ్ల పాటు దిగుబడి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్త రకం పంట సాగు చేస్తూ దిగుబడులతో పాటు ఆదాయాన్ని గడిస్తున్నారు కళ్యాణదుర్గం మండలం మల్లిపల్లి గ్రామానికి చెందిన రైతు చిన్నబసప్ప. పంటల సాగు వైపు మక్కువ ఉండటంతో యాపిల్‌బేర్ రకం పంట సాగు చేశారు. ఏడాది నుంచి పంట చేతికి వస్తుండటంతో లాభాలు గడిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. సుమారుగా 20 ఏళ్ల పాటు దిగుబడులు వస్తాయని రైతు చెబుతున్నారు.

విరగ్గాసిన కాయలు

భద్రాచలం నుంచి మొక్కలు

రెండెకరాల్లో యాపిల్ బేర్ రకం పంట వేశారు. భద్రాచలంలోని నర్సరీ నుంచి ఒక్కో మొక్క రూ.50తో 600 మొక్కలు కొనుగోలు చేశారు. పేడఎరువు ఒక్కో ట్రాక్టర్‌ను రూ.6,500లతో మూడు ట్రాక్టర్ల ఎరువును బళ్లారి నుంచి కొనుగోలు చేశారు. కలుపులు, కూలీలకు, రూ.20 వేలు, డ్రిప్‌లకు రూ.25వేల వరకు పెట్టుబడి పెట్టారు. ఆరు నెలలకే పంట చేతికొచ్చింది. వారానికి రెండుసార్లు కోత కోస్తున్నారు.

ఒక్కో కోతకు రెండు క్వింటాళ్ల దిగుబడి

ఒక్కో కోతకు 2 క్వింటాళ్ల వరకు దిగుబడి రాగా, మార్కెట్లో కిలో రూ.50 పలుకుతోంది. ఇప్పటి వరకు వంద క్వింటాళ్లకు పైగానే దిగుబడి రావడంతో సుమారుగా రూ.1.70 లక్షల వరకు ఆదాయాన్ని గడించారు. పలువురు వ్యాపారులు తోట వద్దకు వచ్చి యాపిల్‌బేర్ కాయలను కొనుగోలు చేస్తున్నారు. దీంతో రవాణా ఖర్చులు తగ్గాయి.

పంట సంరక్షణ చర్యలివిగో..

పంట సాగు నుంచి సస్యరక్షణ పద్ధతులు పాటిస్తున్నారు. ఆర్డీటీ ఎకాలజీ వారు తయారు చేసే ప్రకృతి సిద్ధమైన ఎరువులు పంటకు ఉపయోగిస్తున్నారు. లీటరు రూ.280 వేపనూనెను 15 రోజుల కోసారి పంటకు పిచికారీ చేస్తున్నారు. దీంతోపాటు ఊజీ (డ్రాప్స్) పంటకు వేశారు. తెగుళ్లు రాకుండా పసుపురంగు కాగితాలను పంట మధ్యలో ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు పంటలో కలుపు తీసి సమయానికి ప్రకృతిసిద్ధమైన ఎరువులు, వేపనూనెను పంటకు పిచికారీ చేస్తుండడంతో ఎలాంటి చీడపీడలు ఆశించడం లేదు.

నష్టాల నుంచి ఊరట - చిన్నబసప్ప, రైతు

నేను గతంలో క్యారెట్, టమాటా, బీర, కూరగాయ పంటలు సాగు చేసినా స్వల్పంగా లాభాలు వచ్చాయి. తెలిసిన రైతులు పలు ప్రాంతాల్లో యాపిల్ బేర్ పంట సాగు చేశారు. సాగు పద్ధతులు తెలుసుకొని ఆ రకం పంట వేశా. పంట వేసిన ఆరు నెలల్లోనే కాయలు వచ్చాయి. ప్రకృతిసిద్ధమైన ఎరువులను వాడుతున్నా.

రైతేరాజు

సమస్య- సమాధానం

నార్పల, న్యూస్‌టుడే: జిల్లాలో వివిధ రకాల పంటలు సాగు చేసిన రైతులు పంటల సాగులో ఎలాంటి సందేహాలున్నా రేకులకుంట వ్యవసాయ శాస్త్రవేత్త **నారాయణ స్వామి** చరవాణి నంబరు: 62812 84235కు ఫోన్‌చేసి సలహాలు, సూచనలు పొందవచ్చు.

సమస్య : ప్రస్తుతం వంకాయ పిందె దశలో ఉంది. పంటకు కాయతొలుచు పురుగులు ఆశించి, నాణ్యత దెబ్బతింటోంది.
-రమేష్, వెంకటాపురం

సమాధానం: వంకాయ పంటలో కాయతొలుచు పురుగుల నివారణకు ప్రొఫెనోఫాస్ 2 మి.లీ.ల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే తెగులు అదుపులోకి వస్తుంది.

సమస్య : ఆకుకూరల పంటల్లో కలుపు సమస్యలు అధికంగా ఉన్నాయి. దీన్ని అధిగమించడం ఎలా? **- లక్ష్మీనారాయణ, రేకులకుంట**

సమాధానం: ఆకుకూరల పంటల విత్తనాలను భూమిలో విత్తుకున్న తర్వాత వెంటనే పొలానికి నీరు పెట్టి 24 గంటల వ్యవధిలోనే పెండిమిథాలిన్ అనే మందు లీటరు, 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా పొలానికి పిచికారీ చేసుకోవాలి. దీంతో కలుపు సమస్యలు ఉండవు.

మామిడి పూతకు తేనెమంచు పురుగులా?

చిట్కా

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: జిల్లాలో మామిడి పంటను సాగుచేస్తున్న రైతులు పూత దశలో పంటకు ఆశించే తేనెమంచు పురుగులను నిర్మూలిస్తే అధిక దిగుబడి పొందవచ్చని రెడ్డిపల్లి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త మల్లీశ్వరి తెలిపారు. తేనెమంచు పురుగులు మామిడి చెట్లు పూత, పిందె దశలో ఉన్నప్పుడు పూత రసాన్ని పీల్చడం వల్ల రాలిపోతాయి. చేసి తీవ్ర నష్టాన్ని కల్గిస్తాయి. వీటి నివారణకు రైతులు పొలంలో పసుపురంగులో ఉన్న జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. తేనెమంచు పురుగు ఉధృతి మరీ అధికంగా ఉంటే ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ, రోగార్ డైమిథోయేట్ 2 మి.లీ.ల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. పొలంలో పంట వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి తెగుళ్ల రాకుండా చేయవచ్చని శాస్త్రవేత్త తెలిపారు.

పూతకు ఆశించిన పురుగులు

అలసంద పంట.. ఆదాయమే ఇంట!

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బ మండలంలోని నాగలగుబ్బల గ్రామానికి చెందిన రైతు సురేంద్ర అలసంద పంటతో అధిక ఆదాయం పొందుతున్నారు. తక్కువ పెట్టుబడి, తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు ఆర్జిస్తున్నారు. గతేడాది డిసెంబరులో రెండెకరాల్లో సాగుచేశారు. శ్రావ్య హైబ్రిడ్ రకానికి(తెల్లకందులు) చెందిన అలసంద పంట సాగుచేశారు. ముందుగా ఐదు మడకలతో దున్నించి తర్వాత రోటావేటర్‌తో భూమిని చదును చేశారు. పులివెందులలో ఓ ఫర్టిలైజర్ దుకాణంలో అలసంద విత్తనాలు కొనుగోలు చేసి ఎకరానికి 6 కిలోల చొప్పున 2 ఎకరాల్లో 12 కిలోల విత్తనాలు చల్లించారు. తర్వాత రోటావేటర్‌తో చదును చేసి డ్రిప్ పద్ధతిలో సాగు చేశారు.

చీడపీడలను కట్టడి చేస్తూ..

మొక్క ఎదుగుదల నుంచి చీడ, దోమ, కాయ పురుగు తెగుళ్లు వ్యాపించాయి. ఏడు దఫాలుగా పురుగు మందులు పిచికారీ చేయడంతో తెగుళ్లను పూర్తిగా నివారించారు. విత్తనం విత్తింది మొదలు సేద్యం, కూలీ, మందుల పిచికారీ ఖర్చులన్నీ కలిపి రూ.30 వేలు పెట్టుబడి పెట్టారు.

రెండు నెలల్లో కోతకు...

హైబ్రిడ్ రకానికి చెందిన విత్తనాలు కావడంతో దిగుబడి బాగొచ్చింది. మొక్క నాటినప్పటి నుంచి 70 రోజులకు పంట కోతకొచ్చింది. పచ్చికాయలకు ధర తక్కువగా ఉండటంతో ఎండుకాయలను విక్రయించారు. మొదటి కోతలో 2 క్వింటాళ్లు, రెండోకోతలో 3 క్వింటాళ్లు, మూడో కోతలో 3 క్వింటాళ్లు దిగుబడి వచ్చింది. క్వింటా రూ.7,500తో ముదిగుబ్బలోని కాయగూరల వ్యాపారులకు విక్రయించారు. ఇప్పటికి రూ.60వేలు వచ్చింది. ఇంకా నాలుగు కోతలు వస్తాయని, సుమారు ఐదు క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందన్నారు. ధరలు ఇలానే ఉంటే మరో రూ.40వేల వరకు ఆదాయం వస్తుంది. పంటపూర్తయ్యేసరికి పెట్టుబడిపోయి రూ.80వేలు లాభం వస్తుందని రైతు ఆశాభావం వ్యక్తం చేశారు.

దిగుబడి చూపుతున్న రైతు సురేంద్ర

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER
బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంకు, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిజిస్టర్ హాల్‌మార్కింగ్) గోల్డ్ ట్రేడింగ్ కం. ✆ 7382114647.

REAL ESTATE

LEASE/ RENT
స్కూలు లీజుకు కావలెను. అనంతపురం నగర పరిసరాలలో మంచి బిల్డింగ్ విశాలమైన గ్రౌండ్ అన్ని వసతులతో కూడిన స్కూల్ బిల్డింగ్ కావలెను. సంప్ర 9133399861.

LAND REQUIRED
ల్యాండ్ పార్ట్నర్స్ Land Partners కావలెను. మీ భూమిలో అపార్ట్‌మెంట్స్, విల్లాలు, వాణిజ్య ప్రాజెక్టుల నిర్మాణం కోసం మేము భూమి యజమానుల కోసం ఎదురుచూస్తున్నాం. ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి. ఆసక్తికలవారు వెంటనే ఫోన్‌చేయండి. ✆ 9133399861.

TO LET
బ్యాచిలర్ రూమ్స్ తాడిపత్రి ఆర్టీసీ బస్టాండ్ వద్ద 24 గంటలు నీటి వసతితో రూములు బాడుగకు ఇవ్వబడును. ఎల్.రామయ్య ✆ 9848763343.

JOBS
Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives, ✆ 9849394835, 7075345527.

ఎలక్ట్రికల్స్ & ఎలక్ట్రానిక్స్‌లో మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల వ్యక్తులు & Office Boys కావలెను. సం||ప్ర: 9440294666.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
:: వివరాలకు ::
8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

అగ్నిగుండం.. మోక్ష మార్గం!

మానవ రూపంలో పరమ శివుడు..

ఆలయం ముందు ఏర్పాటు చేసిన అగ్నిగుండం

మడకశిర, అమరాపురం, న్యూస్‌టుడే : దేశంలో ఉన్న హిందూ ఆలయాల్లో ఎక్కడ చూసినా శివుడు లింగాకారంలో కనిపిస్తాడు. అమరాపురం మండలం హేమావతిలో 'హెంజేరు సిద్ధేశ్వరుడి'గా పిలువబడే పరమ శివుడు మానవ రూపం(విగ్రహ రూపం)లో కూర్చున్న మాదిరిగా సింహాసనంలో దర్శనమివ్వడం ఇక్కడి ప్రత్యేకత. సిద్ధాసనంలో ఉండటం వల్లే సిద్ధేశ్వరుడిగా పిలుస్తున్నారు. క్రీ.శ.730లో నొళంబుల రాజధానిగా ఉన్న హేమావతిలో అప్పటి రాజులు వారి కులదైవమైన శివుడిని ఇలా మానవ రూపంలో ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు సిద్ధేశ్వరుడిగా పూజలు అందుకుంటున్నాడు. ప్రతి ఏటా మహాశివరాత్రి పండుగ సందర్భంగా అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు.

నేడు ఎంతో పవిత్రం..

బ్రహ్మోత్సవాల్లో ప్రారంభమైన మూడవ రోజు(మంగళవారం) అగ్నిగుండ మహోత్సవానికి అత్యంత ప్రత్యేకత. ఈ అగ్నిగుండంలో ధూపం వేసి మొక్కులు తీర్చుకుంటారు. దీంతో పాటు రైతులు పండించిన దాంట్లో కొబ్బరి, చింత, వేరుసెనగ, ఆముదం వంటి వాటిని అగ్నిగుండంలో వేస్తారు. దీని వల్ల రోగాల నుంచి విముక్తి, పంటలు బాగా పండుతాయని భక్తుల, రైతుల ప్రగాఢ నమ్మకం. కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు. బ్రహ్మోత్సవాలు వారం రోజుల పాటు జరిగినా అగ్నిగుండం రోజున దాదాపు 50వేల మంది భక్తులు పాల్గొంటారని అధికారుల అంచనా వేశారు.

త్వరలో ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంకు ఏర్పాటు : ఎమ్మెల్యే

కేకు కోస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, నాయకులు

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: నగరంలో ఎన్టీఆర్ ట్రస్ట్ పేరుతో త్వరలో బ్లడ్‌బ్యాంకును ప్రారంభిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ 30వ వార్షికోత్సవం సందర్భంగా అర్బన్ తెదేపా కార్యాలయంలో నాయకులతో కలిసి కేకు కోశారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ పత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు పేరు మీద స్థాపించిన ఎన్టీఆర్ ట్రస్ట్ 29 ఏళ్లపాటు నిర్విఘ్నంగా కొనసాగి, 30వ వసంతంలోకి అడుగు పెట్టిందన్నారు. అనేక రకాలుగా సేవలు చేసి లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో బ్లడ్ బ్యాంకులను నిర్వహిస్తున్న ఘనత ఎన్టీఆర్ ట్రస్ట్‌కే దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదినారాయణ, సుధాకర్ యాదవ్, లక్ష్మీనరసింహ, నెట్టెంబాల కృష్ణ, బాలాంజినేయులు, సంగాతేజశ్విణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అశ్వర్థ ఆలయంలో హుండీ లెక్కింపు

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే: అశ్వర్థ ఆలయంలో మాఘమాసం నాలుగో ఆదివారం సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకలను సోమవారం సిబ్బంది లెక్కించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన శాశ్వత హుండీలు, తాత్కాలిక హుండీల ద్వారా రూ.10,02,326 ఆదాయం వచ్చినట్లు ఈవో సుబ్రహ్మణ్యం తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ కమిటీ సభ్యులతో పాటు ఛైర్మన్ శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా పాఠ్యాంశాలు

కరికులం రూపకల్పనపై చర్చిస్తున్న వీసీ సుదర్శనరావు తదితరులు

జేఎన్‌టీయూ: కృత్రిమ మేధ, క్వాంటం సాంకేతికతకు అనుగుణంగా జేఎన్‌టీయూలో పాఠ్యాంశాలు రూపొందిస్తున్నట్లు ఉపకులపతి ఆచార్య సుదర్శనరావు తెలిపారు. ఇంజినీరింగ్, ఉన్నతవిద్యకు సంబంధించి 'కరికులం ఆఫ్ ఎమర్జింగ్ నీడ్స్ అండ్ నేషనల్ ప్రియారిటీస్' అనే అంశంపై జేఎన్‌టీయూలో మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. సోమవారం కార్యశాల ప్రారంభమైన సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలతో పాటు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలు, పారిశ్రామిక రంగానికి అనుగుణంగా సాంకేతికతను అనుసంధానం చేయడం, పోటీ ప్రపంచంలో వారు రాణించేలా పాఠ్య ప్రణాళిక (కరికులం) రూపొందించనున్నట్లు చెప్పారు. ఇందుకు అనుభవజ్ఞులైన విశ్రాంత మద్రాసు ఐఐటీ ఆచార్యుడు శివకుమార్, ప్రభుత్వ సాంకేతిక పరిపాలన విభాగ సలహాదారు ఆచార్య గంటా సుబ్బారావు సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. రిజిస్ట్రార్ కృష్ణయ్య మాట్లాడుతూ అనుభవజ్ఞుల సూచనలతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా సిలబస్ తయారు చేస్తామన్నారు. సలహాదారులు సాంకేతిక విద్య విధానంలో వస్తున్న మార్పులపై అవగాహన కల్పించారు. కార్యశాలలో డీఏపీ డైరెక్టర్ ఎస్వీ సత్యనారాయణ, ఓఎస్‌డీ దేవన్న, వివిధ విభాగాధిపతులు, డైరెక్టర్లు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక సమాచారం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం వేకువజామున 4.15 నుంచి 5.15 గంటల వరకు స్వామివారికి పంచామృతాభిషేకం. 5.30 నుంచి 6 గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనం. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు ఉంటాయి. రాత్రి 7 గంటలకు ప్రాకారోత్సవం. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి అన్నదానం, రాత్రి 7.30 గంటలకు అల్పాహారం.

అంగన్‌వాడీ పోస్టులకు 19 నుంచి ముఖాముఖి

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థినులకు 19 నుంచి మూడు రోజులపాటు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. సంబంధిత షెడ్యూల్‌ను ఐసీడీఎస్ పీడీ అరుణ కుమారి వెల్లడించారు. గతేడాది డిసెంబరు 24 నుంచి 31 వరకు ఖాళీలకు దరఖాస్తులు స్వీకరించిన సంగతి తెలిసిందే. 11 ప్రాజెక్టుల పరిధిలో 92 అంగన్‌వాడీ పోస్టులుండగా, ఇందులో 14 కార్యకర్త, 78 సహాయకుల పోస్టులు ఉన్నాయి. మొత్తంగా 255 దరఖాస్తులు దాఖలయ్యాయి. జనవరి నెల మొత్తం కలెక్టర్ శిక్షణలో ఉండటంతో ఇంటర్వ్యూలు వాయిదాపడ్డాయి. తాజా షెడ్యూల్‌ను పీడీ ప్రకటించారు. 19న అనంత ఆర్డీఓ కార్యాలయంలో అనంత అర్బన్, గ్రామీణం, నార్పల, శింగనమల, తాడిపత్రి, 20న కళ్యాణదుర్గం ఆర్డీఓ కార్యాలయంలో కణేకల్లు, కళ్యాణదుర్గం, కంబదూరు, రాయదుర్గం, 21న గుంతకల్లు ఆర్డీఓ కార్యాలయంలో గుత్తి, ఉరవకొండ, తాడిపత్రి ప్రాజెక్టుల పరిధిలోని అభ్యర్థులకు ముఖాముఖి జరుగుతుంది. అన్ని ప్రాంతాల్లోనూ ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూ మొదలవుతుంది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సంబంధిత సీడీపీఓ కార్యాలయాలకు వెళ్లి కాల్‌లెటర్లు తీసుకోవాల్సి ఉంటుంది. కాల్ లెటర్, పది మార్కుల జాబితా, టీసీ, కులం, నేటివిటీ, రేషన్‌కార్డు అసలు ధ్రువపత్రాలు వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని ఆమె వివరించారు.

18న శిశుగృహ పోస్టులకు..: మిషన్ వాత్సల్య పథకం కింద శిశుగృహలో ఖాళీ పోస్టుల భర్తీకి 18న ఉదయం 10 గంటలకు బీసీ స్టడీ సర్కిల్‌లో ఇంటర్వ్యూలు ఉంటాయని పీడీ అరుణకుమారి తెలిపారు. ఆయా రెండు, చౌకీదార్ ఒకటి, బాలసదన్‌లో ఖాళీగా ఉన్న ఎడ్యుకేటర్, ఆర్ట్స్-క్రాఫ్ట్ టీచర్ పోస్టులకు ముఖాముఖి నిర్వహిస్తారన్నారు. వన్‌స్టాప్ కేంద్రం(సఖీ)లో ఖాళీగా ఉన్న ఒప్పంద ఉద్యోగాలకూ అదే తేదీలో ఇంటర్వ్యూ ఉంటుందన్నారు. సోషల్ కౌన్సిలర్, మల్టీపర్పస్ స్టాఫ్/కుక్, సెక్యూరిటీ గార్డ్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారు బీసీ స్టడీ సర్కిల్‌లో మధ్యాహ్నం 2 గంటలకు ముఖాముఖికి హాజరు కావాలన్నారు.

శ్రీకృష్ణదేవరాయల కీర్తి ఎనలేనిది

ప్రసంగిస్తున్న విశ్రాంత ఆచార్యులు మల్లికార్జునరెడ్డి

ఎస్కేయూ, న్యూస్‌టుడే : శ్రీకృష్ణదేవరాయల గొప్పతనం ఎనలేనిదని పలువురు వక్తలు పేర్కొన్నారు. దేవరాయల 555వ జయంతి సందర్భంగా ఎస్కేయూలో సదస్సు నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మునినారాయణప్ప అధ్యక్షతన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెక్టార్ వెంకటనాయుడు, రిజిస్ట్రార్ రమేష్‌బాబు హాజరయ్యారు. చరిత్ర విభాగం విశ్రాంత ఆచార్యులు మల్లికార్జునరెడ్డి ఉపన్యాసించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెక్టార్ మాట్లాడుతూ యుద్ధరంగంలోనే కాకుండా సంగీత, సాహిత్య రంగాల్లో విశేషమైన ప్రావీణ్యం సాధించి, విజయనగర సామ్రాజ్యాన్ని విస్తరించిన గొప్ప పరిపాలనాధ్యక్షుడని కొనియాడారు. రాయలవారు అనేక చెరువులు తవ్వించి నీటిపారుదల, వ్యవసాయ రంగానికి విశేష కృషి చేశారని రిజిస్ట్రార్ అన్నారు. మల్లికార్జునరెడ్డి ప్రసంగిస్తూ శ్రీకృష్ణదేవరాయలు తెలుగుభాష కోసం చేసిన కృషిని వివరించారు. కన్వీనర్ రామిరెడ్డి, ఆచార్యులు జీవీ రమణ, మురళి, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సైనిక సంక్షేమ అధికారి బాధ్యతల స్వీకరణ

నూతన అధికారి రజాక్‌కు స్వాగతం పలుకుతున్న తిమ్మప్ప

తపోవనం (అనంత గ్రామీణం): జిల్లా సైనిక సంక్షేమ అధికారిగా ఎం.రజాక్‌ఖాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చిత్తూరు నుంచి బదిలీపై వచ్చిన ఆయనకు ఆ శాఖ సీనియర్ సహాయకుడు గిరీశ్, సిబ్బంది బాబాఫకృద్దీన్, అనిల్‌కుమార్, అమర్‌నాథ్, రమాదేవిలు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఇప్పటి వరకు ఆ స్థానంలో కొనసాగిన పి.తిమ్మప్ప కాల పరిమితి ముగియడంతో కలెక్టర్ రిలీవ్ చేశారు. సమాచార శాఖ నుంచి వచ్చిన ఆయన్ను మాతృశాఖకు పంపారు. తిమ్మప్పకు సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.

ఫోన్ రీఛార్జికి డబ్బులివ్వలేదని మనస్తాపం..

పురుగుమందు తాగి బాలుడి ఆత్మహత్య

నవీన్

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: డి.హీరేహాళ్ మండలంలోని కల్యం గ్రామానికి చెందిన నవీన్(17) రెండు రోజుల కిందట మొబైల్‌ఫోన్ రీఛార్జికి డబ్బులు ఇవ్వలేదని మనస్తాపంతో పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా.. చికిత్స పొందుతూ మృతిచెందాడు. పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు.. రామకృష్ణ- లక్ష్మి దంపతులకు ముగ్గురు కూతుర్లు, ఒక కుమారుడు. కొడుకు తల్లిదండ్రులతో పాటు వ్యవసాయం చేస్తూ జీవనం సాగించేవాడు. రెండు రోజుల కిందట నవీన్ ఫోన్ రీఛార్జికి డబ్బులు ఇవ్వాలని తల్లిదండ్రులను కోరగా.. వారు లేవని చెప్పారు. మనస్తాపం చెందిన ఆ బాలుడు గ్రామ సమీపంలోని పొలానికి వెళ్లి పురుగుమందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన తల్లిదండ్రులు హుటాహుటిన రాయదుర్గం ప్రభుత్వాసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం బళ్లారి విమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం అర్ధరాత్రి మృతిచెందినట్లు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి వివరించారు.

బాలికపై అత్యాచారం.. ఆటోడ్రైవర్‌పై కేసు

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలోని ఒక కాలనీకి చెందిన పదో తరగతి బాలికను ఇంట్లో నిర్బంధించి లైంగిక వేధింపులకు పాల్పడిన ఆటోడ్రైవర్ యోగిపై టూటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల మేరకు.. బాలికను ఆటోడ్రైవర్ యోగి ప్రేమ పేరుతో మోసగించి, గతంలో అత్యాచారం చేశాడు. ఆదివారం ఇంట్లో ఉన్న బాలికను బలవంతంగా తీసుకెళ్లి పట్టణ శివారులోని ఒక ఇంట్లో నిర్బంధించాడు. రాత్రి అతడి చెర నుంచి తప్పించుకొని బాలిక తల్లిదండ్రులకు విషయం చెప్పింది. సోమవారం ఆమె తల్లి ఫిర్యాదు మేరకు.. ఆటోడ్రైవర్‌పై అత్యాచారం, కిడ్నాప్, పోక్సో కేసులు నమోదు చేశామని సీఐ రెడ్డప్ప తెలిపారు.

బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యం

దివ్యాంగురాలితో ఫిర్యాదు స్వీకరిస్తున్న ఎస్పీ జగదీశ్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎన్నో సమస్యలు, ఫిర్యాదులతో పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులకు చట్టపరిధిలో న్యాయం జరిగేలా చూడటమే అధికారులు లక్ష్యంగా పెట్టుకోవాలని ఎస్పీ జగదీశ్ సూచించారు. సోమవారం పోలీస్ కాన్ఫరెన్సు హాల్లో నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. బాధితుల సమస్యలు శ్రద్ధగా విని, వాటిని తక్షణమే పరిశీలించి పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. భూతగాదాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు తదితరాలపై అర్జీలు వచ్చాయి. హాజరైన పిటీషనర్లు, వారి వెంట వచ్చిన వారికి ఇస్కాన్ సంస్థ సహకారంతో ఉచిత భోజనం ఏర్పాటు చేశారు.

మోసంపై మహిళ ఫిర్యాదు: నమ్మకంగా ఉంటూ ఓ వ్యక్తి తమను మోసం చేశాడంటూ బాధితురాలు అనురాధ ఎస్పీకి ఫిర్యాదు చేశారు. గుత్తి ప్రాంత వాసి నవీన్‌కుమార్ తమ కుటుంబానికి దగ్గరై నమ్మకంగా ఉండేవాడన్నారు. అతడికి ట్రాక్టర్ అవసరమవడంతో తమ భూమి తనఖా పెట్టి తీయించామని, చెల్లి పెళ్లికోసమని ఐదు తులాల బంగారు నగలు తీసుకున్నట్లు చెప్పారు. ఏళ్లు గడుస్తున్నా ట్రాక్టర్ కంతులు సరిగా చెల్లించలేదని, బంగారం వెనక్కి ఇవ్వలేదని వాపోయారు. పలుమార్లు అడిగినా పట్టించుకోకపోవడంతో ఫిర్యాదు చేశారు.

19న కోర్టు పోస్టులకు రాత పరీక్షలు

అనంతపురం (మూడో రోడ్డు): జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 19న రాత పరీక్ష ఉంటుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు తెలిపారు. అనంత నగర శివారులోని పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో పరీక్ష జరుగుతుందన్నారు. ఫ్రంట్ ఆఫీసు కో-ఆర్డినేటర్ పోస్టు పరీక్ష మధ్యాహ్నం 12.30 గంటలకు మొదలవుతుంది. కాల వ్యవధి 90 నిమిషాలు. రికార్డు అసిస్టెంట్ పరీక్ష మధ్యాహ్నం 3.30 గంటలకు ప్రారంభమవుతుంది. కాల వ్యవధి 90 నిమిషాలు మాత్రమేనన్నారు. డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టు రాత పరీక్షను హైకోర్టు ఉత్తర్వుల మేరకు వాయిదా వేసినట్లు చెప్పారు. అర్హులైన అభ్యర్థుల వివరాలను జిల్లా కోర్టు వెబ్‌సైట్‌లో ప్రకటించామని, ఎవరికైనా హాల్‌టికెట్లు రాకపోతే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు.

రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

‘వేదవతి హగరి’పై వంతెన పునరుద్ధరణ: కాలవ

అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసులు, తదితరులు

కణేకల్లు, రాయదుర్గం, న్యూస్‌టుడే: కణేకల్లు వద్ద వేదవతి హగరిపై రూ.48 కోట్లతో చేపట్టే హైలెవెల్ వంతెన పనుల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటామని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం ఇంజినీరింగ్ ఎస్ఈ వివేకానందరెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. త్వరలోనే పనులు కొనసాగించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. ఈఈ మురళి, ఈఈ ప్రసాదరెడ్డి, డీఈ రవిశంకర్‌రెడ్డి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు లాలెప్ప, మండల కన్వీనర్ వన్నారెడ్డి పాల్గొన్నారు. మార్కెట్ యార్డు ఛైర్మన్ హనుమంతరెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పొరాల పురుషోత్తం, పట్టణ తెదేపా అధ్యక్షుడు బండి కృష్ణమూర్తి, తెదేపా నాయకులు బళ్లారి జిలాన్ బాషా, గాజుల వెంకటేశులు, టంకశాల హనుమంతు, వై.వెంకటేశులు, రాఘవ, రాజశేఖర్, వేణు, ఆనంద్, ఐనాయత్ పాల్గొన్నారు.

పనుల పరిశీలన: రాయదుర్గంలో కొనసాగుతున్న పనులను కాలవ పరిశీలించి మాట్లాడారు. పనుల్లో 80 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులకు అదనపు నిధులు తీసుకొచ్చి పూర్తిచేయిస్తామన్నారు.

సిద్దేశ్వర కాలనీలో వసతులు కల్పించండి

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణంలోని 30వ వార్డు పరిధిలోని సిద్దేశ్వర కాలనీలో సిమెంటు రోడ్లు, మురుగు కాలువలు నిర్మించాలని సీపీఎం ఆధ్వర్యంలో ఆ కాలనీవాసులు సోమవారం మున్సిపల్ కమిషనర్ దివాకర్‌రెడ్డికి వినతి పత్రాన్నిచ్చారు. కాలనీ ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తయినా మౌలిక వసతులు లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నట్లు వాపోయారు. కనీసం కాలనీలోకి ఆటోలు రాలేని దుస్థితి నెలకొందని, పాలకులు మారినా తల రాతలు మారటం లేదని ఆవేదనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మల్లికార్జున, సీనియర్ నాయకుడు నాగరాజు, పట్టణ నాయకులు తిమ్మరాజు, రత్నమ్మ, రాజమ్మ, రేణుకమ్మ, రాజు, నాగరాజు, చాంద్‌బాషా, సిద్ధప్ప పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఎం నాయకులు

ఏళ్లుగా.. తప్పని తిప్పలు

■ అద్దె భవనాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు

న్యూస్‌టుడే, కుందుర్పి: అనేక గ్రామాల్లో దశాబ్దాలు గడిచినా అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేకపోవడంతో సిబ్బంది, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు. ఇరుకైన అద్దె గదుల్లోనే అరకొర సౌకర్యాల మధ్య నెట్టుకురావాల్సిన దుస్థితి నెలకొంది. పోషకాహారం, వంట సామగ్రి నిల్వ చేసుకునేందుకు ప్రత్యేక గదులు లేకపోవడంతో పిల్లలు కూర్చునే ప్రాంతంలోనే సర్దుకోవాల్సి వస్తోంది. కుందుర్పి మండలంలో 36 అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు లేవు.

నిలిచిన నిర్మాణాలు

ఏళ్ల కిందట శెట్టివీడులో భవనం పనులు ప్రారంభించి పైకప్పు వేశాక పనులు మధ్యలో నిలిపివేశారు. ఈ కేంద్రం ప్రస్తుతం ఇరుకైన అద్దె భవనంలో కొనసాగుతుండటంతో చిన్నారులకు, గర్భిణులకు అవస్థలు తప్పడం లేదు. విద్యుత్‌నగర్‌లోనూ అద్దె గదుల్లోనే కేంద్రాన్ని కొనసాగిస్తున్నారు. మలయనూరు, ఎర్రగుంట, అల్లాపురం, ఎనుములదొడ్డి, తూమకుంట, మహంతపురం గ్రామాల్లో సొంత భవనాలు లేకపోవడంతో కార్యకర్తల ఇళ్లలో, అద్దె గదుల్లో విధులు నిర్వహిస్తున్నారు. కరిగానిపల్లిలో రైతు సేవా కేంద్రంలో, గురువేపల్లిలో చిన్న ఇంటిలో కొనసాగిస్తున్నారు.

కుందుర్పిలో పైకప్పు వేసి వదిలేశారిలా...

అదనపు నిధులకు ప్రతిపాదనలు పంపాం

- లక్ష్మీశంకర్, ఎంపీడీఓ

భవనాల పనులు మధ్యలో నిలిచిన వాటిని పూర్తిచేయడానికి నిధులు అవసరమని ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. కొన్నింటి నిర్మాణాలు ఆలస్యం కావడంతో గుత్తేదారులకు బిల్లులు అందక పనులు ఆపేశారు. నిధులు మంజూరైన వెంటనే పనులు పూర్తయ్యేలా చూస్తాం.

కోతికొండకు నిప్పు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ సమీపంలోని కోతి కొండలోని పచ్చిక బయళ్లకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారు. సోమవారం సాయంత్రం నుంచి రాత్రి వరకు మంటలు వ్యాపించడంతో అక్కడున్న చెట్లు, చేమలు కాలిపోయాయి. మంటలు కొండ చుట్టూ ఎగిసి పడుతుండటంతో సమీపంలో నివాసం ఉండే ప్రజలు ఆందోళనకు గురయ్యారు.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: దర్గాహొన్నూరులో విద్యుత్తు నియంత్రిక వద్ద కంచె లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. -వంద్రప్ప

సమాధానం: నియంత్రికను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. -లక్ష్మిరెడ్డి, ఏఈఈ

సమస్య: ఉద్దేహాళ్ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ఎదురుగా దారిపై వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలి. - ఆంజనేయులు

సమాధానం: ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రాంతాన్ని ‘స్కూల్ జోన్’గా గుర్తించి వేగ నియంత్రికలు ఏర్పాటు విషయం పరిశీలిస్తాం. -రవిశంకర్‌రెడ్డి, డీఈఈ, ఆర్‌అండ్‌బీ

– న్యూస్‌టుడే, బొమ్మనహాళ్

స్పందనకు వందనం

గుమ్మఘట్ట: కలుగోడు పంచాయతీలోని రంగచేడులో ఓవర్‌హెడ్ ట్యాంకు పెచ్చులూడుతుండగా, తగు చర్యలు తీసుకోవాలని ‘పెచ్చులూడి శిథిలావస్థకు చేరి’ అనే శీర్షికతో ఫిబ్రవరి 6న కథనం ప్రచురితమైంది. దీనికి సర్పంచి హెచ్.కవిత, ఎంపీడీఓ జయరాములు ఉన్నతాధికారులతో సోమవారం పరిశీలన బృందాన్ని రంగచేడు గ్రామానికి పంపారు. ఓవర్‌హెడ్ ట్యాంకును పరిశీలించి, ట్యాంకును కొత్తగా నిర్మించాలని ఆ బృందం నిర్ణయం తీసుకున్నట్టు సర్పంచి ‘న్యూస్‌టుడే’కు తెలిపారు.

సందడిగా రాతిదూలం లాగు పోటీలు

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: కూడేరు మండలం మరుట్ల-3 గ్రామంలో చితంబరస్వామి రథోత్సవం సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుల సహకారంతో రాతిదూలం లాగు పోటీలు సోమవారం ఏర్పాటు చేయగా... స్థానిక సీఐ రాజు ప్రారంభించారు. పోటీల్లో ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామానికి చెందిన చెన్నప్ప వృషభాలు మొదటి బహుమతి రూ.40 వేలు, కనగానపల్లి మండలం మద్దెలచెరువు గ్రామానికి చెందిన కొండయ్య వృషభాలు రెండో స్థానంలో నిలిచి రూ.30 వేలు, బళ్లారి జిల్లా అంద్రాల్ గ్రామానికి చెందిన వీరేశ్ వృషభాలు మూడో బహుమతి రూ.20 వేలు, గార్లదిన్నెకు చెందిన షారుఖాన్ వృషభాలు నాలుగో స్థానంలో రూ.10 వేలు, సీకేపల్లికి చెందిన నాగరాజు వృషభాలు ఐదోస్థానంలో నిలిచి రూ.5 వేల నగదు బహుమతిని సొంతం చేసుకున్నాయి.

పోటీలు ప్రారంభిస్తున్న సీఐ రాజు

‘అవగాహన రాహిత్యంతో మాట్లాడటం తగదు’

బెళుగుప్ప, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్రం అభివృద్ధి దిశగా తీసుకెళ్లే తీరులో ఉందని మండల తెదేపా నాయకులు సునీల్, మల్లిలు పేర్కొన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కొందరు రాష్ట్ర బడ్జెట్‌పై అవగాహన లేకుండా మాట్లాడుతున్న తీరును వారి విజ్ఞతకే వదిలిపెడుతున్నట్లు చెప్పారు. మంత్రి పయ్యావుల కేశవ్‌ను విమర్శించే స్థాయి విశ్వేశ్వరరెడ్డికి లేదన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తిప్పయ్య, రాము, తిమ్మప్ప, జైరాములు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సునీల్, మల్లి తదితరులు

రాయల సేవలు స్ఫూర్తిదాయకం

రుద్రంపేట, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయల సేవలు స్ఫూర్తిదాయకమని రాయలసీమ బలిజ మహాసంఘం అధ్యక్షుడు శంకరయ్య పేర్కొన్నారు. దేవరాయల జయంతి సందర్భంగా సోమవారం ఆ సంఘం ఆధ్వర్యంలో పీటీసీ ఎదురుగా ఉన్న విగ్రహానికి క్షీరాభిషేకం చేసి నివాళులర్పించారు. యువజన సంఘం నాయకులు రమేష్ పాల్గొన్నారు.

కళ్యాణదుర్గంలో సైబర్ మోసం జాడలు

■ రూ.6 లక్షలు విడిపించుకుని ఉడాయింపు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో క్యాబ్ డ్రైవర్‌గా పనిచేస్తున్న కళ్యాణదుర్గం మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువకుడు ఇతరులతో కలిసి సైబర్ మోసాలకు తెరలేపాడు. రూ.50 లక్షలు విలువైన ఫార్చునర్ వాహనం తక్కువ ధరకే అమ్మకం చేస్తున్నట్లు సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడంతో కడప జిల్లా పోరుమామిళ్లకు చెందిన ఓ వ్యక్తి ఆశపడి నమ్మి సంప్రదించాడు. బ్యాంకు ఖాతాల్లో రూ.6 లక్షలు నగదు వేసిన వారికే వాహనం ఇస్తామని చెప్పడంతో ఆయన అలాగే చేశాడు. తదుపరి ఫోన్‌చేస్తే స్విచ్ఛాఫ్ రావడంతో మోసపోయినట్లు గుర్తించి సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు విచారణ చేపట్టగా సదరు బ్యాంకు ఖాతా కళ్యాణదుర్గంకు చెందినదిగా తేలడంతో వెంటనే బ్యాంకు సిబ్బందికి సమాచారం ఇచ్చారు. కానీ అప్పటికే ఆ ఖాతాలోని రూ.6 లక్షల నగదును ఆన్‌లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు విత్‌డ్రా చేసుకున్నారు. సోమవారం బ్యాంకు సిబ్బంది సదరు వ్యక్తి ఖాతా సీజ్‌చేసి ఇంటి అడ్రస్ ప్రకారం ఇతర వివరాలు సేకరించినట్లు సమాచారం. నిందితుడు క్యాబ్ డ్రైవర్‌గా ఉంటూ హైదరాబాద్‌లో కొందరితో కలిసి ఈ విధంగా మోసాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. ఆంధ్రా, తెలంగాణ సైబర్ పోలీసులు ఈ ముఠా సభ్యుల కోసం అన్వేషిస్తున్నట్లు సమాచారం. ఈ విషయమై స్థానిక పోలీసులను ‘న్యూస్‌టుడే’ ప్రశ్నించగా తమ దృష్టికి రాలేదని పేర్కొన్నారు.

వ్యాధులు గుర్తించి చికిత్సలు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాల్లోని మూగజీవాల వ్యాధులు గుర్తించి చికిత్స అందించేలా కృషి చేస్తున్నామని పశువ్యాధి నిర్ధారణ కేంద్రం ఉమ్మడి జిల్లాల సహాయ సంచాలకుడు రవిబాబు పేర్కొన్నారు. సోమవారం స్థానిక వైద్యశాలలోని వ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని దుర్గం పశు సంచాలకులు కిరణ్‌కుమార్ రెడ్డితో కలిసి పరిశీలించిన సందర్భంగా మాట్లాడారు. త్వరలోనే ఆస్పత్రుల్లో సమస్యలు పరిష్కరించి సేవలు పూర్తిగా వినియోగంలోకి తీసుకొచ్చేలా చూస్తామన్నారు. మొక్కజొన్న గ్రాసం ఎక్కువగా గొర్రెలకు మేతగా వేస్తుండటంతో వ్యాధులు పెరుగుతున్నాయన్నారు. రక్తనమూనాలు సేకరించి నిర్ధారణ కేంద్రంలో పరిశీలించి తెలియజేస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కల్వర్టుకు రక్షణగోడ లేక ఇక్కట్లు

పీసీ ప్యాపిలి గ్రామం నుంచి వజ్రకరూరు వెళ్లే దారిలోని కల్వర్టుపై రక్షణ గోడ లేకపోవడంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ ప్రాంతంలో కనీసం హెచ్చరిక సూచికలైనా లేవు. రాత్రి సమయాల్లో ఆటో, ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. నాలుగు గ్రామాల ప్రజలకు మండల కేంద్రానికి వెళ్లాలన్నా.. ఈ దారేదిక్కు..! సంబంధిత అధికారులు స్పందించి కల్వర్టుపై రక్షణ గోడ నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, వజ్రకరూరు

ప్రధాన దారిపైనే మురుగు

ఉరవకొండ మండలం మోపిడి ప్రధాన దారిపై నిత్యం మురుగు ప్రవహిస్తోంది. బీసీ కాలనీలోని ఇళ్లలో వినియోగించిన వ్యర్థపు నీరు ఉరవకొండ- కళ్యాణదుర్గం దారి మీదకు చేరుతుంది. దీనివల్ల వాహనదారులు, స్థానిక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదే ప్రదేశంలోని అంజన్న ఆలయానికి వచ్చే భక్తులు సైతం విసుగు చెందుతున్నారు. చాలాకాలంగా ఈ సమస్య ఉన్నా.. పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదు.

- న్యూస్‌టుడే, ఉరవకొండ

ముళ్ల పొదల మధ్యే భవనాలు

విడపనకల్లు మండలం వేల్పుమడుగు గ్రామంలో సచివాయం, రైతు భరోసా కేంద్రం, ఆరోగ్య కేంద్రం భవనాల పనులు అసంపూర్తిగా మారాయి. ఈ భవనాలకు విద్యుత్తు పనులు, నీటి కనెక్షన్లు తదితర పనులు పూర్తిచేయాల్సి ఉంది. గుత్తేదారు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రూ.లక్షలు ఖర్చుచేసి చేపట్టిన నిర్మాణాలు నిరుపయోగంగా మారాయి. మరోవైపు భవనాల చుట్టూ పొదలు ఏపుగా పెరిగాయి. త్వరగా ఈ భవనాల పనులు పూర్తి చేయించి వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, విడపనకల్లు

ఆమిద్యాలలో వేడుకలో పాల్గొన్న భక్తులు

చివరి గంగపూజను తిలకిస్తున్న భక్తులు

వాహనంలో విగ్రహాలు

సందడిగా రథోత్సవాలు

ఉరవకొండ, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకుని సోమవారం ఉరవకొండ మండలం పెద్ద ముష్టూరులో సిద్ధేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా సాగింది. భారీ శివలింగాన్ని దర్శించుకోవడానికి భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. ఆమిద్యాలలో రామలింగేశ్వరస్వామి రథోత్సవాన్ని సందడి వాతావరణంలో నిర్వహించారు. శివయ్య ఉత్సవ విగ్రహాన్ని రథంపై కొలువుదీర్చి ప్రధాన వీధులగుండా లాగారు. ప్రజలు భారీగా పాల్గొని రథం లాగడానికి పోటీపడ్డారు.

శ్రీజరుట్ల రామలింగేశ్వర స్వామి...

వజ్రకరూరు, న్యూస్‌టుడే: వజ్రకరూరు మండలం జె.రాంపురంలో శ్రీజరుట్ల రామలింగేశ్వరస్వామి ఆలయంలో కల్యాణం, రథోత్సవం నిర్వహించారు. పార్వతి, పరమేశ్వరుల ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన రథంలో కొలువుదీర్చారు. అర్చకులు రాజేంద్రస్వామి, ఈఓ క్రిష్ణయ్య, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణోత్సవం

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను సోమవారం కోట భవానీశంకర దేవాలయం నుంచి భక్తిశ్రద్ధలతో పట్టణ పురవీధుల్లో ఊరేగించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివపార్వతుల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. మరుసటి రోజు మంగళవారం శివపార్వతుల ఉత్సవ విగ్రహాలను విశేషంగా అలంకరించి పట్టణంలో ఊరేగింపు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని ఆలయ పాలక కమిటీ సభ్యులు తెలిపారు.

విడపనకల్లు: పాల్తూరులో భక్తిశ్రద్ధలతో పార్వతీపరమేశ్వరుల ఉత్సవమూర్తులకు ఘనంగా ఊరేగింపు నిర్వహించారు.

కణేకల్లు: తుంబిగనూరు నిజలింగేశ్వర, గరుడచేడు కొట్టూరు బసవేశ్వర స్వామి గ్రామోత్సవం వైభవంగా సాగింది.

డి.హీరేహాళ్: హెచ్.సిద్దాపురంలోని శ్రీగవిసిద్దేశ్వర ఆలయంలో స్వామివారికి విశేష భస్మాభిషేక పూజలు నిర్వహించారు.

రుద్రంపల్లి(కుందుర్పి), న్యూస్‌టుడే: రుద్రంపల్లిలో పురాతన శ్రీఈశ్వర స్వామి రథోత్సవం వైభవంగా కొనసాగింది. భక్తులు రథంపైకి అరటిపండ్లు, పూలు చల్లుతూ మొక్కులు చెల్లించుకున్నారు.

శ్రీజరుట్ల రామలింగేశ్వరస్వామి

భస్మాభిషేకముతో గవిసిద్ధేశ్వరస్వామి

రుద్రంపల్లిలో ఈశ్వరస్వామి రథోత్సవం

శివ, పార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ముగిసిన శివరాత్రి ఉత్సవాలు

కంబదూరు, న్యూస్‌టుడే: మల్లేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అల్లుడు రాహుల్ ఆదిత్య, కూతురు శ్రీచరితలు గంగపూజ వేడుకలో పాల్గొన్నారు. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.

ఎణ్ణేరంగనాథేశ్వర స్వామికి రుద్రాభిషేకం

బొమ్మనహాళ్: గోవిందవాడలోని ఎణ్ణేరంగనాథేశ్వర స్వామి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వామి వారిని అభిషేకించి పుష్పాలంకరణ, కుంకుమార్చన చేశారు.

రాయదుర్గం, న్యూస్‌టుడే: నీలకంఠేశ్వరస్వామి ఆలయంలోని మండపంలో(గిరిజా) శివ, పార్వతుల కల్యాణం కమనీయంగా సాగింది. ఉరవకొండ గవిమఠం పీఠాధిపతి కరిబసవ రాజేంద్రస్వామి, కుర్ని సమాజం అధ్యక్షుడు శ్రీనివాసులు, కార్యదర్శి ఇరుమాలు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సాధన యాత్రను విజయవంతం చేయండి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: అంబేడ్కర్ విగ్రహం వద్ద ‘సాధన యాత్ర’కు సంబంధించి గోడ పత్రాలు విడుదల చేసిన సందర్భంగా ఎస్సీ, ఎస్టీ, జేఏసీ తాలూకా అధ్యక్షుడు చెలిమప్ప మాట్లాడారు. శ్మశాన వాటికలకు స్థలాలను చూపాలని, ప్రహరీలు ఏర్పాటు చేయాలన్నారు. మార్చి 5న కళ్యాణదుర్గంలో యాత్ర ప్రారంభమై 16న కలెక్టరేట్ చేరుకుంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు మారుతి, నరసింహులు, హరిబాబు, ప్రభాకర్, గంగన్న, ఓబుళపతి తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రాలు విడుదల చేస్తున్న పలు సంఘాల నాయకులు

స్తంభించిన కార్యకలాపాలు

తపోవనం(అనంత గ్రామీణం): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు డిమాండ్ల పరిష్కారానికి సోమవారం నుంచి నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాలోని 120 సొసైటీలను బంద్ చేశారు.

బ్రాహ్మణ సేవా సంఘం తాలూకా అధ్యక్షుడిగా నాగరాజు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: బ్రాహ్మణ సేవా సంఘం తాలూకా అధ్యక్షుడిగా కరణం నాగరాజును ఎన్నుకున్నారు. సోమవారం స్థానికంగా నిర్వహించిన ఆ సంఘం సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా కరణం నాగరాజు, ఉపాధ్యక్షుడిగా గుండూరావు, కార్యదర్శిగా సతీష్‌చంద్ర, కోశాధికారిగా సత్యప్రసాద్‌లతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. శెట్టూరు మండలం నుంచి నరసింహమూర్తిని ఉపాధ్యక్షులుగా తీసుకున్నారు.

మౌలిక వసతులకు కృషి

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

బెళుగుప్ప, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులు కల్పించడానికి చొరవ తీసుకుంటున్నట్లు ఎస్‌బీఐ మేనేజర్ నాగభూషణ పేర్కొన్నారు. పాన్ ఇండియా సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా అవేర్ సంస్థతో కలిసి సోమవారం పీహెచ్‌సీకి ఆర్వో వాటర్ ప్లాంట్, టేబుల్, ఇన్వర్టర్, కంప్యూటర్, ప్రింటర్లు వైద్యురాలు ప్రియాంకకు అందజేశారు.

నులిపురుగుల నివారణకు చర్యలు

బొమ్మనహాళ్: ఉద్దేహాళ్ పాఠశాలలో సోమవారం నులిపురుగుల నివారణకు విద్యార్థులు తీసుకోవాల్సిన చర్యలను ఆరోగ్య సిబ్బంది, సీహెచ్‌వో నాగమణి, గోవర్ధన్ వివరించారు. హెచ్ఎం ఆదిశేషయ్య, ఉపాధ్యాయులు జాఫర్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం: జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ఈనెల 17న నిర్వహిస్తున్నట్లు ఆ ప్రోగ్రాం అధికారి రాజేష్‌కుమార్ దుర్గంలో తెలిపారు.

కండక్టర్లకు ‘పవర్ బ్యాంకు’లు

ఉరవకొండ: ఆర్టీసీ బస్సుల్లో టికెట్లు జారీచేసే యూటీఎస్ మిషన్లకు ఛార్జింగ్ పెట్టే ‘పవర్ బ్యాంకు’లను కండక్టర్లకు అందించినట్లు డీఎం హంపన్న పేర్కొన్నారు. సోమవారం ఉరవకొండ డిపోలోని కండక్టర్లకు వీటిని పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: టికెట్ల యంత్రాలకు సంబంధించిన పవర్ బ్యాంక్‌లను సోమవారం ఆర్టీసీ బస్టాండ్‌లో కండక్టర్లకు అందజేసినట్లు డిపో మేనేజరు రామచంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు మాదన్న, షంషీరుద్దీన్, డీసీ ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కుట్టు యంత్రాల పంపిణీ

కణేకల్లు, న్యూస్‌టుడే: స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం గ్రామీణ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ అందించిన కుట్టు యంత్రాలను 44 మంది మహిళలకు ఉచితంగా పంపిణీ చేసినట్లు తెదేపా మండల కన్వీనర్ వన్నారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు లాలెప్ప, బీటీ రమేష్ చంద్రశేఖర గుప్తా తదితరులు పేర్కొన్నారు.

గొర్రెల మేత విషయంలో దాడి

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ మండలం రాకెట్లలో గొర్రెలను మేపుకునే అంశంలో మారెప్ప, వెంకటేశ్‌లు సోమవారం అదే గ్రామానికి చెందిన ప్రభాకర్, నారాయణస్వామి, వేణులపై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. వేణు ఫిర్యాదు మేరకు దాడి చేసిన ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

చెక్క భజన పోటీల్లో ప్రథమ స్థానం

ఉరవకొండ: పెద్ద వడుగూరు మండలం చిన్న వడుగూరులో జరిగిన జిల్లాస్థాయి ‘చెక్క భజన పోటీల్లో’ ఉరవకొండ మండలం రాయంపల్లికి చెందిన పర్వతేశ్వరస్వామి, ఎల్లమ్మదేవి బృందం గురువు డోనుముక్కల రాము ఆధ్వర్యంలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చినట్లు స్థానికులు తెలిపారు. పోటీల్లో ఈ బృందం జిల్లాస్థాయి మొదటి స్థానంలో నిలిచి రూ.36 వేల నగదు బహుమతిని అందుకున్నట్లు చెప్పారు. గ్రామపెద్దలు గురువును, కళాకారులను అభినందించారు.

నగదు బహుమతి అందుకుంటున్న చెక్క భజన గురువు రాము, బృంద సభ్యులు

ఆయుర్వేద వైద్యం... అందనంత దూరం

న్యూస్‌టుడే, ఉరవకొండ: కాలక్రమంలో ఆయుర్వేద వైద్యానికి ప్రాధాన్యం పెరుగుతోంది. చాలామంది ఈ వైపుగా మొగ్గు చూపుతుండగా.. ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలోని ఆయుర్వేద వైద్యశాలలో ‘ఈ వైద్యం అందనంత దూరం’గా మారింది. ఇక్కడ పనిచేస్తున్న సీనియర్ వైద్యాధికారి మూడేళ్ల కిందట రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా.. ఆ స్థానంలో అధికారులు ఎవరినీ నియమించకపోవడంతో ఆ పోస్టు ఖాళీగానే ఉంది. దీంతో ఈ ప్రాంతంలో వైద్యసేవలు కనుమరుగయ్యాయి. గతంలో పట్టణంతోపాటు మండలంలోని 70 వేల జనాభాకు వైద్యం అందించడంలో పెద్దదిక్కుగా ఉన్న ఈ ఆస్పత్రిలో సేవలు కనుమరుగయ్యాయి. ఆయుర్వేద సంబంధ సేవలు పొందాలంటే అనంతపురం లాంటి నగరాల్లోని ప్రైవేటు వైద్యులను సంప్రదించాల్సి వస్తోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది పేదలకు భారంగా మారుతోంది.

అధికారుల చొరవ శూన్యం

మూడేళ్లుగా ఆయుర్వేద ఆసుపత్రి మూసిఉన్నా ఆ శాఖ అధికారులు ఇక్కడ వైద్యుడిని నియమించే అంశంపై చొరవ చూపిన దాఖలాలు లేవు. కనీసం వారంలో రెండు రోజులైనా వైద్యం అందేలా ఇన్‌ఛార్జి వైద్యుడిని అందుబాటులోకి తెచ్చిందీ లేదు. ఇక్కడ ఉన్న కార్యాలయ సహాయకులు కూడా బదిలీ కావడంతో ఆసుపత్రిని తెరిచే వారు కరవయ్యారు. కనీసం ఫార్మసిస్ట్‌ను అందుబాటులో ఉంచి ప్రాథమిక వైద్యానికి మందులు ఇచ్చే ఏర్పాట్లు లేవు. ఇప్పటికైనా ఈ శాఖ ఉన్నతాధికారులు స్పందించి స్థానికంగా ఆయుర్వేద వైద్యాధికారిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

మూసి ఉన్న ఆయుర్వేద వైద్యశాల

గుంతకల్లు
•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

చెరువుకు నీరు విడుదల చేయాలని రైతుల ధర్నా

నార్పల, న్యూస్‌టుడే: మండల పరిధిలోని బి.పప్పూరు, బండ్లపల్లి గ్రామాల ప్రజలు పీఏబీఆర్ కుడికాలువ నుంచి చెరువుకు నీటి కేటాయింపులు చేయాలని సోమవారం ధర్నాకు దిగారు. అధికారుల నిర్లక్ష్యంతో చెరువుకు నీరు సరిగా చేరడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి సమీపిస్తున్న వేళ చెరువులో నీరు లేకపోవడంతో తాగునీటి సమస్య తీవ్రంగా మారుతోందన్నారు. చెరువుకు నీరు రాకపోవడంతో రైతులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ విషయం ఎస్‌ఈ సుధాకర్‌రావు, ఈఈ దృష్టికి వెళ్లడంతో వారు సంఘటనా స్థలానికి చేరుకొని పరిస్థితి పరిశీలించారు. పప్పూరు చెరువుకు నీరు వచ్చేలా చేస్తామని వారు హామీ ఇవ్వడంతో గ్రామస్థులు ధర్నా విరమించుకున్నారు.

ఆకట్టుకున్న చెక్కభజన పోటీలు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చిన్నవడుగూరు సిద్ధేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో గ్రామస్థుల ఆధ్వర్యంలో చెక్కభజన పోటీలు నిర్వహించారు. పోటీల్లో కళాకారుల ప్రదర్శన ఆకట్టుకుంది. పోటీల్లో ఆరు బృందాలు పాల్గొనగా అందులో ఉరవకొండ మండలం రాయంపల్లి గ్రామానికి చెందిన పర్వతస్వామి యల్లమ్మ భజన బృందం ప్రథమస్థానంలో నిలిచి రూ.36 వేలు బహుమతి అందుకుంది. ద్వితీయ స్థానంలో పుట్లూరు మండలం మడుగుపల్లికి చెందిన భైరవేశ్వరస్వామి బృందం రూ.27 వేలు, తృతీయ స్థానంలో పామిడి మండలం రామరాజుపల్లికి చెందిన వెంకటేశ్వర భజన బృందం రూ.18 వేలు, నాలుగో స్థానంలో బొమ్మనహాల్ మండలం ఎలంజి గ్రామానికి చెందిన అక్కమ్మ దేవి భజన బృందం సభ్యులు రూ.10వేలు బహుమతిని గెలుచుకున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: పట్టణంలోని ప్రధాన రోడ్లలో హెచ్‌పీ పెట్రోల్ బంకు సమీపంలో రహదారికి అడ్డంగా గుంత ఏర్పడింది. - మునిస్వామి

సమస్య: గుంతకల్లులో రైల్వే స్టేషన్‌రోడ్డులో షాపింగ్ మాల్ వద్ద చిన్న గుంతలు పడ్డాయి. - బాలు

సమాధానం: చేపట్టాల్సిన పనులకు టెండర్ పూర్తయింది, వెంటనే మరమ్మతులు చేయిస్తాం. - హరికృష్ణ, ఏఈ

- న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

వసతి లేక.. తిప్పలు తప్పక

గుంతకల్లు, న్యూస్‌టుడే: గుంతకల్లు రైల్వే జంక్షన్ నుంచి నిత్యం వేలాది మంది ప్రయాణికులు వివిధ ప్రాంతాలకు వెళ్తుంటారు. అధికారులు ప్లాట్‌ఫాంలకు చెందిన షెల్టర్లను విస్తరించడంలో జాప్యం చేస్తున్నారు. దీంతో ప్రయాణికులు ఎండకు, వానకు ఇబ్బందులు పడాల్సి వస్తోంది. జంక్షన్ గుండా ఎక్కువ సంఖ్యలో రైళ్లు 6, 7 ప్లాట్‌ఫాం గుండా వెళ్తుంటాయి. ఇక్కడ పూర్తిగా షెల్టర్లను ఏర్పాటు చేయలేదు.

రాకపోకలున్నా స్పందించరు

● జంక్షన్‌లోని 6, 7 ప్లాట్‌ఫాంలలో ఎక్కువ సంఖ్యలో రైళ్ల రాకపోకలు సాగిస్తున్నాయి. ప్లాట్‌ఫాం ఆరంభంలో ప్రయాణికులు వేచి ఉండేందుకు షెల్టర్లు లేవు. రైళ్లు వచ్చి ఆగిన సమయంలో దూరంలో కూర్చున్న ప్రయాణికులు వర్షాలు, ఎండలు ఎక్కువగా ఉన్న సమయంలో బోగీల్లోకి ఎక్కడానికి పరుగులు తీయాల్సి వస్తోంది. కొన్ని సందర్భాల్లో వృద్ధులు, పిల్లలు రైలు ఎక్కలేని పరిస్థితి. ప్రయాణికులు ఆశ్రయం పొందడానికి షెల్టర్లను విస్తరిస్తే సమస్య నుంచి బయటపడే అవకాశం ఉంది. వృద్ధులు, మహిళలు, చిన్నారులు కూర్చోవడానికి తగినన్ని బెంచీలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

● జంక్షన్‌లోని ఒకటో నంబర్ ప్లాట్‌ఫాంలో పూర్తిగా షెడ్డును నిర్మించలేదు. మధ్యలో ఖాళీ వదిలారు. ప్రయాణికులు వర్షం వచ్చిన సమయంలో వారి సామానును తీసుకొని రైలు ఎక్కడానికి నానా తంటాలు పడుతున్నారు. మధ్యలో షెడ్డును నిర్మించాల్సిన అవసరముంది. ఈ ప్లాట్‌ఫాం గుండా ప్రతిరోజూ 20కు పైగా రైళ్లు వెళ్తుంటాయి.

● జంక్షన్‌లో మొదినాబాదు వైపున ఉన్న కాలినడక వంతెన మీదుగా ప్రయాణికులు స్టేషన్‌లోకి రావడానికి అధికారులు సౌకర్యాన్ని ఏర్పాటుచేయడానికి ప్లాట్‌ఫాంలోకి ఉన్న దారులను మూసివేశారు. దీంతో ప్రయాణికులు టికెట్లను కొనడానికి ఇబ్బంది పడుతున్నారు. దారులను తెరవాలని వారు కోరుతున్నారు.

అనుమతుల్లో జాప్యం

● ఈ విషయంగా సంబంధిత అధికారులను వివరణ కోరగా ప్లాట్‌ఫాంలకు షెల్టర్లను నిర్మించడానికి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు. అనుమతులు వచ్చిన వెంటనే షెల్టర్లను నిర్మిస్తామని చెప్పారు. కాలి నడక వంతెనకు సంబంధించి భద్రత విషయంలో దారులను మూసివేసినట్లు వివరించారు.

వివరాలిలా..
ప్లాట్‌ఫాంలు : 6
షెల్టర్ లేనివి : 3
రోజు వెళ్లే రైళ్లు : 64
ప్రయాణికుల సంఖ్య : 2 వేలు

పూర్తిస్థాయిలో షెల్టర్లు లేని ఆరు, ఏడు ప్లాట్‌ఫాంలు

పాఠశాల పేరు మార్చాలని వినతి

ఉప తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని చెర్లోపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సేవాఘడ్‌లో ఉన్న గిరిజన గురుకుల పాఠశాలను సేవాలాల్ పాఠశాలగా మార్చాలని రాయలసీమ విమోచన సమితి నాయకులు రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గుత్తిలోని తహసీల్దార్ కార్యాలయంలో ఉప తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ బంజారాల అభ్యున్నతి కోసం కృషిచేసి వారి జీవన విధానాన్ని మార్చిన సేవాలాల్ గొప్ప సమాజ సేవకుడన్నారు. పాఠశాల చిరునామా ప్రస్తుతం దస్త్రాల్లో చెర్లోపల్లి కాకుండా గొల్లలదొడ్డి గ్రామం పేరుందని దాన్ని కూడా మార్చాలని కోరారు. అలాగే సేవాఘడ్ పుణ్యక్షేత్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఐటీఐ, నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. రఘునాథ్‌రెడ్డి, భువనేశ్వర్, సుభాష్, చంద్రబోస్, షానవాజ్, కార్తిక్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

రహదారి సమస్యకు తొలగిన అడ్డంకి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మండల పరిధిలో కేకే.అగ్రహారం గ్రామ రహదారిని కొందరు వ్యక్తులు ఆక్రమించి స్తంభాలు నాటడంపై ఇటీవల ఈనాడులో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. రహదారి నిర్మాణానికి రూ.1.45 కోట్లు మంజూరయ్యాయి. చెన్నంపల్లి క్రాస్‌లో ప్లాన్‌లో ఉన్న రస్తాను ఓ రైతు కుటుంబం రహదారి స్థలంలో సిమెంటు స్తంభాలు పాతడంతో పనులు ప్రారంభం కాలేదు. ఈ వివాదంపై ఈనాడులో అగ్రహారం రహదారి సర్వే అడ్డగింతపై కథనం ప్రచురితమైంది. దీంతో తహసీల్దారు శ్రీధర్‌మూర్తి సోమవారం రెవెన్యూ సిబ్బందిని పంపి సిమెంటు స్తంభాలను తొలగించి, దారిని చదును చేయించారు. దీంతో రహదారి నిర్మాణానికి మార్గం సుగమమైంది.

'టెంపుల్ సిటీగా తీర్చిదిద్దుతాం'

మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రిని రాయలసీమలోనే టెంపుల్ సిటీగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపట్టినట్లు మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. అశ్వర్థనారాయణస్వామి ఉత్సవాలను వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. కమిటీ సభ్యులు, అధికార యంత్రాంగానికి ఆయన అభినందనలు తెలియజేశారు. తాడిపత్రి చుట్టుపక్కల అనేక దేవాలయాలు ఉండటంతో టెంపుల్ సిటీగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.

● పురపాలికలో ఉన్న పేద ముస్లిం విద్యార్థులందరూ చదువుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఏటిగడ్డపాళెంలో సోమవారం మస్జిదే గౌసే ఆంజం మసీదు, మదరసాలను ఆయన ప్రారంభించారు. విద్యార్థులకు సౌకర్యార్థం రూ.లక్ష విలువ చేసే 4 కంప్యూటర్లను అందజేసినట్లు ఆయన తెలిపారు. వక్ఫ్ బోర్డు అధ్యక్షుడు అయూబ్‌బాషా, మైనార్టీ నాయకులు నియాజ్‌బాషా, గయాజ్‌బాషా పాల్గొన్నారు.

భూ ఆన్‌లైన్ రికార్డులు మార్చారని ఫిర్యాదు

తహసీల్దారుకు వినతిపత్రం ఇస్తున్న ఎర్రినాగప్ప కుటుంబం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: చెదుళ్ల గ్రామంలో భూమికి సంబంధించిన ఆన్‌లైన్ రికార్డులు మార్చేశారని బాధితులు తహసీల్దారు శ్రీధర్‌మూర్తికి ఫిర్యాదు చేశారు. బాధితుడు ఎర్రినాగప్ప తెలిపిన వివరాల మేరకు గత 50 ఏళ్లుగా చెదుళ్ల గ్రామంలో సర్వేనంబరు 161-14లో ప్రభుత్వం పంపిణీ చేసిన 2.26 ఎకరాల్లో పంటలు సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అనంతపురం పట్టణానికి చెందిన రజియా ఆమె భర్త నౌషాద్ అలీ ఆ భూమిని కొందరు రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై ఆన్‌లైన్‌లో తొలగించి, వారి పేరుతో నమోదు చేసుకున్నారని వాపోయారు. భూమిని అక్రమంగా కాజేసిన నౌషాద్ అలీపై చర్యలు తీసుకొని, తమ పేరుతో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని బాధితుడు కోరారు. తహసీల్దారు శ్రీధరమూర్తి మాట్లాడుతూ ఈ విషయంపై పూర్తిగా విచారణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

యాంత్రీకరణతోనే వ్యవసాయం లాభసాటి

మాట్లాడుతున్న సంచాలకులు జాన్సన్

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: యాంత్రీకరణతోనే వ్యవసాయం లాభసాటిగా మారుతుందని నంద్యాల ప్రాంతీయ పరిశోధనా సంచాలకులు జాన్సన్ తెలిపారు. సోమవారం రెడ్డిపల్లి కేవీకేలో 44వ వ్యవసాయ శాస్త్రీయ సలహామండలి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆచార్య ఎన్‌జీ.రంగా విశ్వవిద్యాలయం డీఈఈ ముకుందరావు మాట్లాడుతూ ఆధునిక వ్యవసాయ సాంకేతికత, డిజిటల్ సేవలు, ప్రకృతి వ్యవసాయం, మెట్ట వ్యవసాయ ప్రాముఖ్యతలను రైతులకు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు తెలియచేయాలని సూచించారు. జిల్లా వ్యవసాయ అధికారి రవి, ఉద్యానశాఖ అధికారి ఉమాదేవి, శాస్త్రవేత్తలు మల్లీశ్వరి, పద్మలత, భార్గవి, విజయ్‌శంకర్‌బాబు, అధికారులు రత్నకుమార్, సుబ్రహ్మణ్యంరెడ్డి, అనూరాధ పాల్గొన్నారు.

బొలెరో నుంచి పడి కూలీ మృతి

యల్లనూరు, న్యూస్‌టుడే: మండలం పరిధిలోని నీర్జాంపల్లి గ్రామ సమీపాన బొలెరో వాహనం పై నుంచి పడి వ్యక్తి మృతి చెందాడు. వివరాల మేరకు అరటికాయలు కోయడానికి బొలెరో వాహనంలో కొంత మంది కూలీలు నీర్జంపల్లి నుంచి వెలిదొండ్ల గ్రామానికి బయలుదేరారు. బొలెరో డ్రైవర్ వేగంగా వాహనం నడపడంతో, శామీర్ షేక్(40) అనే కూలీ అదుపుతప్పి కింద పడిపోవడంతో తలకు తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికులు పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రి తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. యల్లనూరు హెడ్ కానిస్టేబుల్ శంకర్ నారాయణ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

భారీ వాహనం.. తిరిగేదెలా?

పాత గుంతకల్లులో 67వ జాతీయ రహదారిలో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బీరప్ప సర్కిల్ నుంచి వాల్మీకి సర్కిల్ వరకు అధిక టన్నేజీ లారీలు వెళ్తున్న సమయంలో నిత్యం ట్రాఫిక్ ఉంటోంది. వాల్మీకి సర్కిల్‌లో మలుపు వద్ద 18 చక్రాల లారీల వల్ల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

మలుపులు.. బండరాళ్లు

గుత్తి మండలంలోని గొల్లలదొడ్డి కూడలి నుంచి గొల్లలదొడ్డి, చెర్లోపల్లి, సేవాఘడ్ గ్రామాలకు వెళ్లే రహదారి పొడవునా పెద్ద బండరాళ్లు ప్రమాదకరంగా ఉన్నాయి. కొన్నేళ్ల కిందట నుంచి బండరాళ్లు ఉండటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ దారిలో మలుపులు ఎక్కువగా ఉండటంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. బండరాళ్లు తొలగించి ప్రమాద నివారణకు తీసుకోవాలని చోదకులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

వ్యర్థం.. అనర్థం

రోజుల తరబడి పేరుకుపోయిన చెత్తాచెదారాలను తొలగించకపోవడంతో మున్సిపల్ కూరగాయల మార్కెట్ కంపుకొడుతోంది. మార్కెట్‌కు వచ్చే వారు కాలకృత్యాలు తీర్చుకోవడానికి మరుగుదొడ్లను నిర్మించారు. పక్కనే వ్యర్థాలు పడేస్తుండటంతో మరింత దుర్వాసన వస్తోంది. దీంతో వినియోగదారులు, విక్రయదారులు ఇబ్బంది పడుతున్నారు. పరిసరాలను శుభ్రం చేయాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుంతకల్లు

రెండేళ్లుగా నిలిచి.. వరండాలో కూర్చోబెట్టి

గుత్తికోట ఉన్నత పాఠశాలలో రెండేళ్ల నుంచి అదనపు తరగతి గదుల నిర్మాణాలు నిలిచిపోయాయి. గదుల కొరతను తీర్చేందుకు గత వైకాపా ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ఇప్పుడు పాఠశాలలో 500 మంది విద్యార్థులు ఉన్నా కేవలం పది గదులు మాత్రమే ఉన్నాయి. గదుల కొరతతో విద్యార్థులను వరండాల్లో కూర్చోబెట్టి ఉపాధ్యాయులు పాఠాలను బోధిస్తున్నారు. ప్రభుత్వం నిర్మాణాలను వెంటనే పూర్తి చేయించాలని విద్యార్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుత్తి

చేతిరాత పోటీల్లో విద్యార్థుల సత్తా

తాడిపత్రి, న్యూస్‌టుడే: అక్షర సౌత్‌ఇండియా హ్యాండ్‌రైటింగ్ కాంపిటేషన్‌లో తాడిపత్రి పట్టణంలో ఉన్న భాష్యం పాఠశాల విద్యార్థి ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపల్ భాస్కర్ తెలిపారు. 13న హ్యాండ్ రైటింగ్ పోటీలు జరిగినట్లు వారు పేర్కొన్నారు. పాఠశాల నుంచి ఐదుగురు విద్యార్థులు పోటీలకు వెళ్లగా అందులో జాహ్నవి రాష్ట్రస్థాయిలో అవార్డు సాధించినట్లు చెప్పారు. అలాగే హన్సిక్‌రెడ్డి, జస్మిత, అఫ్రిన్, పవన్‌లు రైట్‌స్పార్క్ అవార్డుకు ఎంపికైనట్లు వివరించారు. వీరికి తెలంగాణ జాగృతి పార్టీ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం అవార్డులు అందించినట్లు వెల్లడించారు.

ఏపీపీగా పరమేశ్వరరెడ్డి నియామకం

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తికి చెందిన న్యాయవాది పరమేశ్వరరెడ్డిని ఏపీపీగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. స్థానిక అదనపు జిల్లా న్యాయస్థానానికి అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులు కావడంతో న్యాయవాదులు, మిత్రులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మూడేళ్లపాటు ఆయన ఏపీపీగా పదవిలో ఉంటారు.

సమ్మెతో సొసైటీల్లో స్తంభించిన కార్యకలాపాలు

తపోవనం (అనంత గ్రామీణం): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ డిమాండ్ల పరిష్కారానికి సోమవారం నుంచి నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాలోని 120 సొసైటీలను బంద్ చేశారు. ఫలితంగా ఏడీసీసీ బ్యాంకు శాఖలు, సొసైటీల్లో కార్యకలాపాలు స్తంభించాయి. రుణాల రికవరీ, ఎరువుల అమ్మకాలు, రుణాల మంజూరు సేవలు ఆగిపోవడంతో రైతులు ఇబ్బందిపడ్డారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ హెచ్ఆర్ విధానం, పదవీ విరమణ ప్రయోజనాలు, జీతాల పెంపు తదితరాలపై అనేకమార్లు చర్చలు జరిగినా ప్రయోజనం శూన్యమన్నారు.

బుగ్గసంగాలలో సంగమేశ్వర స్వామి రథోత్సవం

నేత్రపర్వంగా రథోత్సవాలు

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: పాత గుంతకల్లులో మహాశివరాత్రిని పురస్కరించుకొని బీరప్పస్వామి రథోత్సవం సోమవారం నేత్రపర్వంగా నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో స్వామివారికి విశేష పూజలు జరిగాయి. పుష్పాలతో అలంకరించిన రథంలో స్వామిని కొలువుదీర్చి రథాన్ని లాగారు. అలాగే మండలంలోని బుగ్గసంగాల గ్రామం సమీపంలో వెలసిన సంగమేశ్వరస్వామి ఆలయంలో రథోత్సవంను భక్తిశ్రద్ధలతో జరిపారు. అధికారులు, ఆలయకమిటీ సభ్యులు పాల్గొన్నారు.

టమాటా కిలో ధర రూ.16

అనంతపురం (వ్యవసాయం): అనంతపురం గ్రామీణ మండలం కక్కలపల్లి మార్కెట్‌కు సోమవారం 345 టన్నుల టమాటాను రైతులు తీసుకొచ్చారు. వేలం పాటతో ధరలు నిర్ణయిస్తున్నారు. కిలో గరిష్ఠం రూ.16, మధ్యస్థం రూ.12, కనిష్ఠం రూ.8 చొప్పున ధరలు పలికాయి. 15 కిలోల బుట్ట ధరలు పరిశీలిస్తే..: గరిష్ఠం రూ.240, మధ్యస్థం రూ.192, కనిష్ఠం రూ.128 చొప్పున ధర పలికిందని మార్కెట్ ఇన్‌ఛార్జి రూప్‌కుమార్ తెలియజేశారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో పీడీ నాగరాజు

రాష్ట్రస్థాయి పోటీల్లో ద్వితీయ స్థానం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా బాపట్లలో జరిగిన రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ షూటింగ్ పోటీల్లో సిద్ధరాంపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పీడీ నాగరాజు తెలిపారు. అనంతపురం జిల్లా బాలికల జట్టు తరఫున సిద్ధరాంపురం పాఠశాల విద్యార్థులు సుశింత, అంజలి, ప్రణీత పాల్గొని ద్వితీయ స్థానంలో నిలిచారు. బాలుర విభాగంలో రుశింధర్, అభిలాష్, ప్రేమసాయి పాల్గొన్నారు. దీంతో విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు నీరజ, ప్రత్యేకంగా అభినందించారు.

పంచాయతీలకు చెత్త తరలింపు రిక్షాలు

గుత్తి, న్యూస్‌టుడే: గుత్తి గ్రామీణంలోని పంచాయతీలకు ప్రభుత్వం చెత్త తరలింపు రిక్షాలను సరఫరా చేసింది. గత నెలలో కొన్ని తోపుడు బండ్లు రాగా ఇప్పుడు 9 రిక్షాలు వచ్చాయి. పంచాయతీ ఉన్నతాధికారులు రిక్షాలను మండల పరిషత్తు కార్యాలయానికి సరఫరా చేయించారు. వాటిని ఈవోఆర్డీ పంచాయతీలకు కేటాయించారు.

పరమపిత ఆశ్రమంలో స్ఫటిక లింగాలకు అభిషేకం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: సంజీవపురం గ్రామంలో ఏర్పాటైన పరమపిత వెంకటారమణాచార్య ఆశ్రమంలో మహాశివరాత్రి సందర్భంగా ఆది, సోమవారాల్లో స్ఫటిక లింగాలకు అర్చకులు పంచామృత అభిషేకాలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో తాడిపత్రి విద్యార్థులకు మూడోస్థానం

ట్రోఫీ అందుకుంటున్న విద్యార్థులు

తాడిపత్రి, న్యూస్‌టుడే: రాయలసీమ తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీల్లో తాడిపత్రి స్పోర్ట్స్ తైక్వాండో అసోసియేషన్ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు శిక్షకుడు సాయిబాబా తెలిపారు. ఈ నెల 14, 15 తేదీల్లో నంద్యాల పట్టణంలో ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఇందులో నాలుగు వందల మంది విద్యార్థులు పాల్గొనగా తాడిపత్రి నుంచి 56 మంది పోటీలో తలపడ్డారు. ఇందులో ప్రతిభ చాటి 3వ స్థానంలో నిలిచి ట్రోఫీ అందుకున్నట్లు వివరించారు. ఎన్‌ఏపీటీఏ అధ్యక్షులు అచ్చెంనాయుడు, కార్యదర్శి వేణుగోపాల్‌రావు చేతుల మీదగా ట్రోఫీ అందుకున్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి

గుంతకల్లు, న్యూస్‌టుడే: విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీకృష్ణదేవరాయలు జయంతి కార్యక్రమాన్ని ప్రతి సంవత్సరం ప్రభుత్వం నిర్వహించే విధంగా చూడాలని పట్టణ బలిజ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పూల రమణ, కార్యదర్శి గోవిందరాజులు అన్నారు. పట్టణంలో ఆ సంఘం నాయకులు సోమవారం శ్రీకృష్ణదేవరాయల జయంతిని ఘనంగా నిర్వహించారు. వారు మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని ప్రపంచానికి చాటడానికి కవులను పోషించారని వివరించారు. అనంతరం రాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంజీవయ్య, మునీశ్వరయ్య, వక్కల ఉమ, రంగా, పట్నం రామాంజనేయులు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, మల్లికార్జున, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: గుత్తిలో సోమవారం బలిజ సామాజిక వర్గం ప్రజలు శ్రీకృష్ణదేవరాయల జయంతిని ఘనంగా నిర్వహించారు. తాడిపత్రి రోడ్డు కూడలిలోని విగ్రహానికి పూలమాలలు వేశారు. కేకును కోసి వేడుకలను జరుపుకున్నారు. ఆముదాల గిరిధర్, పులికొండ, రమణ, బండి సత్యనారాయణ, నాగరంగప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గుత్తి: కేకు కోస్తున్న బలిజ సామాజిక వర్గ నాయకులు

ఉద్యోగం పేరిట మోసంపై ఫిర్యాదు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఐసీడీఎస్‌లో ఉద్యోగం ఇప్పిస్తామంటూ డబ్బులు తీసుకుని మోసం చేశారంటూ బాధితురాలు ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వివరాలు.. జాన్‌బీవ్లా బ్లేసింగ్ అనే మహిళ నగరంలోని అశోక్‌నగర్‌లో ఉంటోంది. ఆమె కుమార్తె లిల్లీ డయానా డిగ్రీ పూర్తిచేసి, వివాహం చేసుకొని గృహిణిగా ఉంటోంది. వీరికి శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణానికి చెందిన గోపాలప్ప పరిచయమయ్యాడు. ఐసీడీఎస్‌లో ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ ఉద్యోగం లిల్లీకి ఇప్పిస్తామని గోపాలప్పతో పాటు మడకశిర వాసి అంజి నమ్మబలికారు. రూ.2లక్షలు ఖర్చవుతుందనడంతో ఆరు నెలల క్రితం ఆ మొత్తాన్ని జాన్‌బీవ్లా వారికిచ్చారు. కాలం గడుస్తున్నా ఉద్యోగం ఊసు లేకపోవడంతో నిలదీయడంతో రూ.1.10లక్షలు వెనక్కి ఇచ్చారు. మిగిలిన మొత్తం అడిగినా స్పందించకపోవడంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

ఏళ్లుగా తిష్ఠ.. తీరని సమస్య

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి పురపాలికలోని పలు శివారు కాలనీల్లోని ప్రజలు కనీస మౌలికవసతులకు నోచుకోవడం లేదు. ఏళ్లుగా సమస్యలు తాండవం చేస్తున్నా ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదు. గత వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో శివారు కాలనీలపై శీతకన్ను వేసింది. దీంతో కాలనీలు అభివృద్ధికి నోచుకోలేదు. ఇప్పటికైనా యంత్రాంగం సమస్యలు పరిష్కరించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం

ఇప్పటికే టీచర్స్ కాలనీ, సంజీవనగర్‌లో సీసీదారులు, భూగర్భ మురుగు వ్యవస్థ, తాగునీటి పైపులైను పనులు చేపట్టాం. టైలర్స్, జయనగర్ కాలనీల్లో పనులు చేసేందుకు టెండర్లు పిలిచాం. తర్వాత దశలో సీపీఐ కాలనీ, పోరాట కాలనీల్లో వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం.
- నాగేంద్రప్రసాద్, మున్సిపల్ ఏఈ

రహదారుల నిర్మాణానికి నోచుకోక

తాడిపత్రి పురపాలికలో ప్రధానంగా టైలర్స్ కాలనీలో సీసీదారులు, కాలువల వ్యవస్థ లేకపోవడంతో మురుగు ఎక్కడ పడితే అక్కడ నిల్వ ఉంటోంది. ఫలితంగా స్థానికులు దోమలు, దుర్వాసనతో బాధపడుతున్నారు. అలాగే జయనగర్, సీపీఐ, చేనేత, పోరాట, నందలపాడు, శ్రీనివాసపురం కాలనీలు సీసీ రహదారుల నిర్మాణానికి నోచుకోవడం లేదు. అంతేకాకుండా ఆయా వీధుల్లో ఉన్న ఖాళీ స్థలాల్లో ముళ్లపొదలు ఏపుగా పెరుగుతున్నాయి. కాలనీల్లో తాగునీటి పైపులైన్ లేకపోవడంతో నీటి ఎద్దడితో స్థానికులు అవస్థలు పడుతున్నారు.

వివరాలిలా..
పురపాలిక: తాడిపత్రి
వార్డులు: 36
జనాభా: 1.30 లక్షలు
శివారు కాలనీలు: 12
నివాసం ఉంటున్నవారు: 20 వేలు

టైలర్స్ కాలనీలో దర్శనమిస్తున్న మట్టిదారి

కనులపండువగా చితంబరస్వామి తిరుణాల

ప్రత్యేకాలంకరణలో చితంబరస్వామి

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పెనకచెర్ల గ్రామంలో అవధూత చితంబర స్వామి తిరుణాల సోమవారం కనుల పండువగా జరిగింది. భక్తులతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. భక్తులు స్వామిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అర్ధరాత్రి నుంచి చితంబర స్వామి రథోత్సవం గ్రామవీధుల గుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

తిమ్మాపురం.. సమస్యలతో సతమతం

గుంతకల్లు, న్యూస్‌టుడే: మండలంలోని తిమ్మాపురం గ్రామంలో సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. నెల్లూరు - అకోలా జాతీయ రహదారికి గ్రామం కిలోమీటరు దూరంలో ఉంది. గ్రామానికి పది సంవత్సరాల కిందట తారురోడ్డును నిర్మించారు. ఇందులో సగభాగం పాడైపోయింది. మిగిలినది మట్టిరోడ్డుగా మారి గుంతలతో దర్శనమిస్తోంది. గ్రామస్థులు రాత్రి సమయంలో రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడుతున్నారు. గ్రామంలో 1500 వరకు ఇళ్లు, 3 వేల వరకు జనాభా ఉంది.

గ్రామంలోకి వెళ్లే మార్గంలో హంద్రీనీవా నీరు ప్రవహించే కాలువ ఉంది. ఈ కాలువపై నిర్మించిన రక్షణ నిర్మాణం కొంత పడిపోయింది. దీంతో గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఇక చెత్త నుంచి ఎరువును తయారు చేయడానికి ఉద్దేశించిన సంపద కేంద్రంలో చెత్తను నిల్వ ఉంచే తొట్టెలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయి. కూలిపోయిన వాటికి మరమ్మతులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సంపద కేంద్రంలో దుస్థితిలో తొట్టెలు

(c) eenadu

జవానుల సంక్షేమాధికారిగా తిమ్మప్ప సేవలు భేష్

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: జిల్లా మాజీ సైనిక్ సంక్షేమాధికారి తిమ్మప్ప సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ ఆనంద్, జేసీ విష్ణుచరణ్ అన్నారు. తిమ్మప్ప జేడీగా పదోన్నతిపై మాతృ శాఖ ఎయిర్‌ఫోర్స్ శాఖకు వెళుతున్న నేపథ్యంలో సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కలెక్టర్, జేసీ మాట్లాడుతూ అర్హులైన మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు, వీరనారీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అందించడంలో కృషి చేశారని అభినందించారు. సైనిక పతాక నిధికి ఈ ఏడాది రూ.15లక్షల విరాళాన్ని సేకరించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ మాలోల, జిల్లా రిజిస్ట్రార్ భార్గవ్, మైనార్టీ సంక్షేమాధికారి రామసుబ్బారెడ్డి, అగ్నిమాపక అధికారి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైనిక పతాక నిధికి రూ.2.5 లక్షల వితరణ

మెప్మా ప్రాజెక్టు సారథ్యంలో పనులు చేసిన రూ.2.5లక్షల మొత్తంతో కూడిన చెక్కును సైనిక పతాక నిధికి అందజేశారు. సోమవారం కలెక్టరేట్ ఎన్ఐసీ భవనంలో ఈ చెక్కును కలెక్టర్ ద్వారా సైనిక్ సంక్షేమాధికారి తిమ్మప్పకు మెప్మా పీడీ విశ్వజ్యోతి, అధికారి భవాని, ఎస్‌హెచ్‌జీ సంఘాల నాయకులు కలిసి అందించారు. త్రివిధ దళాల సైనిక పతాక నిధికి తమవంతు బాధ్యతగా కొంత మొత్తాన్ని ఇవ్వడం ఆనందంగా ఉందని డ్వాక్రా సంఘాల నాయకులు తెలిపారు. కార్యక్రమంలో జేసీ విష్ణు చరణ్, డీఆర్‌ఓ మాలోల, తదితరులు పాల్గొన్నారు. - **న్యూస్‌టుడే, అనంతపురం (శ్రీనివాస్‌నగర్)**

మేమున్నాం.. మీకు తోడుగా

అశోక్‌నగర్: 8008573011
రాంనగర్: 8008573001
కమలానగర్: 7032975446

సమస్య: వేణుగోపాలనగర్ ప్రధాన రోడ్డు నుంచి బస్టాండ్‌కు వెళ్లే మార్గంలో వంతెన దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **-నారాయణస్వామి, స్థానికుడు**
సమాధానం: కొత్త వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశాం.
సమస్య: వైద్య కళాశాల నుంచి మిస్సమ్మ కాలనీకి వెళ్లే ప్రాంతంలో మురుగు కాలువపై అడ్డంగా విగ్రహాలు ఉంచారు. **-శ్రీనివాస్ కుమార్, స్థానికుడు**
సమాధానం: కాలువపై సిమెంటు పలకలు ఉంచి సమస్య పరిష్కరిస్తాం.
(పై ప్రశ్నలకు ఈఈ షాకీర్, ఇన్‌ఛార్జి ఎంహెచ్‌ఓ నరసింహ సమాధానాలు ఇచ్చారు.) -న్యూస్‌టుడే, అశోక్‌నగర్

తెరపై ఈనాడు

కమలానగర్: గౌరి: **లవ్‌స్టోరి**, గాయత్రి: **విత్ లవ్, చిట్ట పచ్చ**, నీలిమ: **మనసంతా నువ్వే**, త్రివేణి: **సీతా పయనం**, తేజస్విని: **నిలవే, అమరావతికి ఆహ్వానం**, ఎస్వీ సినిమా, శాంతి, తరుణి: **కపుల్ ఫ్రెండ్లీ, ఫంకీ**, సుధా: **మన శంకర వరప్రసాద్.**

నగరంలో నేడు

కమలానగర్: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్, జర్నలిస్ట్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 19న పాత్రికేయులకు ఉచిత హెల్మెట్ల పంపిణీ. నేటి నుంచి అనంతపురం ప్రెస్‌క్లబ్‌లో పేర్ల నమోదు కార్యక్రమం ప్రారంభం.

చుక్కేసి నడిపితే చిక్కులే

న్యూస్‌టుడే: అనంత నేరవార్తలు

సరదా కోసం మద్యం మత్తులో వాహనాలు నడిపితే చిక్కులు తప్పవు. మద్యం మత్తులో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అనంత ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. బ్రీత్ ఎనలైజర్లతో పాటు డ్రోన్ సాయంతో తనిఖీలు చేపట్టి అక్కడికక్కడే జరిమానాలు విధిస్తూ, అవసరమైతే కేసులు నమోదు చేస్తున్నారు. ఈ ఏడాది జనవరి నుంచి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్‌పై గట్టిగా దృష్టి సారించారు. ట్రాఫిక్ సీఐలు, ఎస్సైలు ప్రధాన రహదారులు, కూడళ్లలో కాపుకాసి పట్టుకుంటున్నారు. మరోవైపు సైబర్ క్రైమ్, ఏఆర్ స్పెషల్ పార్టీ బృందాలు జరిమానాలు మద్యపానంపై కొరడా ఝుళిపిస్తున్నాయి. గతేడాది నుంచే పోలీసులు బ్రీత్ ఎనలైజర్లకు పనిచెప్పారు.

ఆందోళనకరంగా బీఏసీ స్థాయి

డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో చిక్కిన వారికి ఎనలైజర్ యంత్రంలో 100 మి.లీ రక్తంలో బీఏసీ స్థాయి 30 మి.గ్రా కంటే తక్కువుంటే వదిలేస్తారు. ఎక్కువుంటే కేసు నమోదు చేసి న్యాయస్థానానికి పంపిస్తారు. పట్టుబడిన వారిలో 51-100మి.గ్రా స్థాయి ఉన్నవారే అధికంగా ఉంటున్నారు. 30-50 మి.గ్రాల స్థాయి వారిది రెండోస్థానం. మరోవైపు 300 మి.గ్రాల స్థాయి ఉన్నవారు నడపడం ఆందోళన కలిగిస్తోంది.

రూ.10వేలు జరిమానా లేదా 6 నెలల జైలుశిక్ష

కొత్త ట్రాఫిక్ నిబంధనల ప్రకారం మద్యం తాగి వాహనం నడిపితే శిక్షలు కఠినంగా ఉంటున్నాయి. వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి జరిమానా నిమిత్తం కోర్టుకు పంపుతారు. న్యాయమూర్తులు రూ.10వేల జరిమానా, చెల్లించని పక్షంలో ఆరు నెలల జైలు శిక్ష వేస్తున్నారు.

జనవరి నుంచి ఇప్పటివరకు 150 కేసులు

బ్రీత్ ఎనలైజర్‌తో చోదకుడిని పరీక్షిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

ప్రధానంగా యువతపై దృష్టి

మద్యం తాగి వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాలకు గురై చనిపోతున్న వారిలో ఎక్కువగా యువకులే ఉన్నట్లు గుర్తించాం. దీన్ని దృష్టిలో ఉంచుకొని డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో వారినే లక్ష్యంగా చేసుకొని పట్టుకుంటున్నాం. కొందరు విద్యార్థులు తల్లిదండ్రులిచ్చే ప్యాకెట్ మనీతో మద్యం తాగుతున్నారు. నగరం, శివారు ప్రాంతాలనే తేడా లేకుండా ద్విచక్రవాహనాలను ఇష్టారాజ్యంగా నడుపుతూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. పిల్లలను తల్లిదండ్రులు నియంత్రించాలి.

-శ్రీనివాసరావు, డీఎస్పీ అనంతపురం

నగరంలో విస్తృత తనిఖీలు: నగరంలోని ప్రధాన కూడళ్లలో పోలీసులు తనిఖీలతో పాటు పరీక్షలు చేపట్టారు. ప్రధానంగా బళ్లారి, కళ్యాణదుర్గం బైపాస్‌లు, రుద్రంపేట, శ్రీకంఠం, గడియార స్తంభం తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పరీక్షలు చేస్తున్నారు. 2025 ఏడాది మొత్తం 1726 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి జరిమానాలకు కోర్టుకు బదిలీ చేశారు. ఈ ఏడాదిలో జనవరి నుంచి ఇప్పటి వరకు 150పైగా కేసులు నమోదు చేయడం గమనార్హం.

తాగునీటి సమస్య రానివ్వొద్దు: ఎమ్మెల్యే సునీత

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: అప్పుడే ఎండలు మండుతున్నాయి. మార్చి నుంచి ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయి. వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్యను తలెత్తకుండా చూడాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురం క్యాంపు కార్యాలయంలో ఆమె సోమవారం నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ ఏడాది ఎండలు అధికంగా ఉంటాయని, వర్షాల రాక ఆలస్యమవుతుందని వాతావరణశాఖ తెలిపిందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని గ్రామాలకు తాగునీరు సక్రమంగా అందేలా చూడాలన్నారు. ఎక్కడైనా తాగునీటి పథకాలకు నిధులు అవసరమైతే తక్షణమే తన దృష్టికి తెస్తే ప్రభుత్వంతో మాట్లాడి మంజూరు చేయిస్తామన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం గ్రామీణం, ఆత్మకూరు మండలాల్లో నీటి ఎద్దడిపై ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సీఎం దృష్టికి తీసుకెళ్లామని ఎమ్మెల్యే గుర్తుచేశారు. తాగునీటి అంశాన్ని ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని స్పష్టం చేశారు. అనంతరం గ్రామాల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు.

అలరించిన బండలాగు పోటీలు

ఆత్మకూరు: సంప్రదాయ క్రీడలను ప్రోత్సహిద్దామని ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రజలకు పిలుపునిచ్చారు. బి.యాలేరు గ్రామంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర స్థాయి బండ లాగు పోటీలను ప్రారంభించారు.

బి.యాలేరులో బండలాగు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ఎమ్మెల్యే మాట్లాడుతూ పరిటాల రవీంద్ర జ్ఞాపకార్థం జిల్లా వ్యాప్తంగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పోటీల్లో ప్రథమ బహుమతిగా రూ. 30వేలను కర్నూలు జిల్లాకి చెందిన జొన్నగిరి మస్తాన్‌యాదవ్ వృషభాలు, ద్వితీయ స్థానంలో విడపనకల్లుకి చెందిన భీమలింగప్ప వృషభాలు నిలిచి రూ. 25వేలను, తృతీయ స్థానానికి రూ. 20వేలతో పాటు 8మందికి రూ. 2లక్షలు బహుమతిగా అందించామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి పోటీలను నిర్వహించడం ద్వారా స్నేహపూర్వక వాతావరణం అలవడుతుందన్నారు. కార్యక్రమంలో తేదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

(అనంతపురం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటాలు 20, రెండోరకం 10, ఉల్లిగడ్డలు 35, రెండోరకం 25, బంగాళాదుంపలు 35, మిరపకాయలు 60, రెండోరకం 45, బెండకాయలు 25, వంకాయలు 25, ముల్లంగి 20, బీట్‌రూట్ 40, బీరకాయలు 40, కాకరకాయలు 40, చౌళేకాయలు 30, క్యాప్సికమ్ 35, చిక్కుడుకాయలు 35, అనప కాయలు 40, క్యారెట్ 40, బీన్స్ 40, క్యాబేజీ 40, మునగకాయలు 150, నిమ్మకాయలు (వంద) 250, అల్లం 75. **-న్యూస్‌టుడే, అనంతపురం (అరవిందనగర్)**

పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం తగదు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా పన్నుల వసూళ్లలో ఆశించిన మేర ప్రగతి లేదని, నిర్లక్ష్యం వీడకపోతే చర్య తప్పదని కలెక్టర్ ఆనంద్ హెచ్చరించారు. ఆయన సోమవారం ఎన్ఐసీ భవనంలో వాణిజ్య పన్నుల శాఖ అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఇతర శాఖల సమన్వయంతో పన్నుల వసూళ్లు పెంచాలన్నారు. రూ.కోట్లలో మొత్తం రావాల్సి ఉందని, ప్రతి ఒక్కరూ తీవ్రంగా పరిగణించి పని చేయాలని స్పష్టం చేశారు. ఆయన వెంట వాణిజ్య పన్నుల జేసీ హేమ, డీసీ షహనాజ్ బేగం తదితరులున్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్, వాణిజ్య జేసీ హేమ

‘ఆటోమేషన్’తో అన్నదాతలకు రాయితీ

ఏపీఎంఐపీ ఆటోమేషన్ పథకం కింద అర్హులైన రైతులకు రాయితీ ఇస్తామని కలెక్టర్ ఆనంద్ చెప్పారు. ‘ఆధునిక సాగు-ఆటోమేషన్ పథకం ప్రాధాన్యత’ అనే అంశంపై ఆయన ప్రచార పత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. సూక్ష్మ సాగునీటి వ్యవస్థలో ఆటోమేషన్ విధానాన్ని ప్రోత్సహిస్తున్నామని, నీటి వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరచడమే దీని ఉద్దేశమన్నారు. ఒక్కో హెక్టారుకు రూ. 40వేలు సూక్ష్మ సాగుపై సబ్సిడీ లభిస్తుందన్నారు. రైతు సేవా కేంద్రం లేదా ఉద్యానవన కార్యాలయాలను సంప్రదించాలన్నారు. సమావేశంలో జేసీ విష్ణు చరణ్, డీఆర్‌ఓ మాలోల, ఉద్యాన డీడీ రమాదేవి, ఏపీఎంఐపీ పీడీ రఘునాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి నెలా క్రీడా పోటీలు

జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రతిభావంత యువ క్రీడాకారులను గుర్తించి, ఆటల పోటీలు జరిపేందుకు ప్రభుత్వం ప్రత్యేక క్యాలెండర్ విడుదల చేసిందని కలెక్టర్ ఆనంద్ తెలిపారు. ఆయన తన కార్యాలయంలో క్రీడా క్యాలెండర్ ఆవిష్కరించి మాట్లాడారు. బాలబాలికల్లో దాగిన క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి ప్రతి నెలా పోటీలు జరుపుతున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా శాప్ లీగ్స్ స్పోర్ట్స్ క్యాలెండర్-2026ను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం 31 రకాల క్రీడా విభాగాలల్లో పోటీలుంటాయన్నారు. 17న ఇండోర్ స్టేడియంలో చెస్, 24న సైక్లింగ్ పోటీలు నీలం సంజీవరెడ్డి మైదానంలో జరుగుతాయని కలెక్టర్ ప్రకటించారు.

స్వామి సన్నిధిలో..

రైల్వే స్టేషన్ వరసిద్ధి వినాయక ఆలయంలో..

ఉదయం 7 గంటలకు సర్వదర్శనం ● 7.30కు అభిషేకం ● 8.00కు మహా మంగళ హారతులు ● సాయంత్రం 5.30కు సర్వదర్శనం ● 8.30కు పవళింపు సేవ

మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వరాలయంలో..

ఉదయం 5.30 గంటలకు మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ❐ 6.30కు పంచామృతాభిషేకం ❐ 7.00కు సర్వదర్శనం ❐ 7.30కు అలంకరణ సేవ ❐ సాయంత్రం 5.00కు దీక్షా హోమం ❐ 6కు అశ్వ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం ❐ రాత్రి 8 గంటలకు దశ హారతులు

- న్యూస్‌టుడే, అనంత సాంస్కృతికం

ప్రసంగిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ విజయశ్రీ

మెరుగైన సేవలతోనే వైద్యులకు గుర్తింపు

అనంతపురం(వైద్యం), న్యూస్‌టుడే: తమ వద్దకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాల్సిన బాధ్యత వైద్యులపై ఉంటుందని ప్రిన్సిపల్ డాక్టర్ విజయశ్రీ తెలిపారు. సోమవారం ప్రభుత్వ వైద్యకళాశాలలో 2020 ఏడాది బ్యాచ్ హౌస్‌సర్జన్ కోర్సు పూర్తయిన వారికి ఆమె విలువైన సలహాలు అందించారు. డబ్బుకు అధిక ప్రాధాన్యం ఇవ్వకుండా వైద్యం అందించడం ద్వారా సమాజంలో కీర్తి లభిస్తుందన్నారు. నెలలో ఒకరోజైనా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. ఫోరెన్సిక్ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గాలేటి చంద్రశేఖర్ వైద్యవృత్తిలో పాటించాల్సిన విలువలకు సంబంధించి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కార్యక్రమంలో సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ మల్లీశ్వరి, వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ షారోన్‌సోనియా, మధుసూదన్, శంకర్, షంషాద్‌బేగం, వైద్యులు పాల్గొన్నారు.

సమ్మెతో సొసైటీల్లో స్తంభించిన కార్యకలాపాలు

తపోవనం (అనంత గ్రామీణం): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు తమ డిమాండ్ల పరిష్కారానికి సోమవారం నుంచి నిరవధిక సమ్మె ప్రారంభించారు. ఉమ్మడి జిల్లాలోని 120 సొసైటీలను బంద్ చేశారు. ఫలితంగా ఏడీసీసీ బ్యాంకు శాఖలు, సొసైటీల్లో కార్యకలాపాలు స్తంభించాయి. రుణాల రికవరీ, ఎరువుల అమ్మకాలు, రుణాల మంజూరు సేవలు ఆగిపోవడంతో రైతులు ఇబ్బందిపడ్డారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ హెచ్‌ఆర్ విధానం, పదవీ విరమణ ప్రయోజనాలు, జీతాల పెంపు తదితరాలపై అనేకమార్లు చర్చలు జరిగినా ప్రయోజనం శూన్యమన్నారు. ప్రభుత్వం స్పందించకపోవడంతో నిరవధిక సమ్మెకు దిగామని స్పష్టం చేశారు. అనంతపురం జిల్లాలో ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు హనుమంతరెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు సమస్యలపై మాట్లాడారు. అనంతరం ఏడీసీసీ బ్యాంకు సీఈఓ సురేఖరాణి, డీసీఓ అరుణకుమారి, అనంతపురం డీఎల్‌సీఓ వెంకటరామిరెడ్డి, సొసైటీల అభివృద్ధి అధికారి తేజస్వినికి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు సమర్పించారు.

ఉద్యోగం పేరిట మోసంపై ఫిర్యాదు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఐసీడీఎస్‌లో ఉద్యోగం ఇప్పిస్తామంటూ డబ్బులు తీసుకుని మోసం చేశారంటూ బాధితురాలు ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వివరాలు.. జాన్‌బీవ్లా బ్లేసింగ్ అనే మహిళ నగరంలోని అశోక్‌నగర్‌లో ఉంటోంది. ఆమె కుమార్తె లిల్లీ దయానా డిగ్రీ పూర్తిచేసి, వివాహం చేసుకొని గృహిణిగా ఉంటోంది. వీరికి శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ పట్టణానికి చెందిన గోపాలప్ప పరిచయమయ్యాడు. ఐసీడీఎస్‌లో ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ ఉద్యోగం లిల్లీకి ఇప్పిస్తామని గోపాలప్పతో పాటు మడకశిర వాసి అంజి నమ్మబలికారు. రూ.2లక్షలు ఖర్చవుతుందనడంతో ఆరు నెలల క్రితం ఆ మొత్తాన్ని జాన్‌బీవ్లా వారికిచ్చారు. కాలం గడుస్తున్నా ఉద్యోగం ఊసు లేకపోవడంతో నిలదీయడంతో రూ.1.10లక్షలు వెనక్కి ఇచ్చారు. మిగిలిన మొత్తం అడిగినా స్పందించకపోవడంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

బ్రహ్మరథంలో ఆదిదంపతుల దర్శనం

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలోని మొదటిరోడ్డులో వెలసిన శ్రీకాశీ విశ్వేశ్వర కోదండ రామాలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి ఆదిదంపతుల బ్రహ్మ రథోత్సవం కనులపండువగా జరిగింది. ఉదయం రథాంగ హోమం, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్చకుల నిర్వహణలో మడుగుతేరు నిర్వహించారు. సాయంత్రం దీక్షా హోమం జరిపి స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను రథంలో ఉంచి ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామివార్లను దర్శించుకొని పరవశం చెందారు. అనంతరం స్వామికి దశ హారతులు సమర్పించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ అమిలినేని నరేంద్రచౌదరి, ఈవో నాగేంద్రుడు కార్యక్రమాలను పర్యవేక్షించారు. ధర్మకర్తలు రాజు, చరణ్, విష్ణు, ఆదిశేషయ్య, అనంతకుమారి, రాధ, రమణమ్మ, శ్రీదేవి, రత్నమ్మ, అర్చకులు నరసింహశాస్త్రి, హర్షశ్రీ సహకరించారు.

స్వామి, అమ్మవార్లను ఊరేగిస్తున్న భక్తులు

నేడు కేంద్ర కార్యాలయాల ముట్టడి

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఆర్డీటీ సంస్థకు ఎఫ్‌సీఆర్‌ఏ లైసెన్సు పునరుద్ధరణ చేయాలంటూ 17న కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని ఆర్డీటీ అఖిలపక్ష కమిటీ కన్వీనర్ సాకే హరి ప్రకటించారు. ఆయన సోమవారం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం ముందు కేంద్ర ప్రభుత్వ వైఖరిని తప్పుపడుతూ నిరసన తెలిపారు. ఆర్డీటీ సంస్థ పరిరక్షణే లక్ష్యంగా ఈ ఉద్యమాన్ని చేపట్టామన్నారు. ఉదయం 10 గంటలకు క్లాక్‌టవర్ నుంచి ర్యాలీగా బయలుదేరి కార్యాలయాల వద్దకు చేరుకుంటామన్నారు. నిరసన తెలిపిన వారిలో మాలమహానాడు అధ్యక్షుడు ఎస్.శ్రీనివాసులు, ఐఐఎం మహబూబ్ బాషా, బుడగ జంగం శిరీషాల అంజి, దివ్యాంగుల హక్కుల పోరాట సమితి సభ్యులు హరినాథ్‌రెడ్డి, వసంత్‌కుమార్, నవయువ సమాఖ్య విశ్వనాథ్, రాయలసీమ విద్యావంతుల వేదిక వెంకటేశ్, గ్రామీణ పేదల సంఘం ఓబిలేసు తదితరులు పాల్గొన్నారు.

అవీ.. ఇవీ..

టమాటా కిలో ధర రూ.16

అనంతపురం (వ్యవసాయం): అనంతపురం గ్రామీణ మండలం కక్కలపల్లి మార్కెట్‌కు సోమవారం 345 టన్నుల టమాటాను రైతులు తీసుకొచ్చారు. వేలం పాటతో ధరలు నిర్ణయిస్తున్నారు. కిలో గరిష్ఠం రూ. 16, మధ్యస్థం రూ. 12, కనిష్ఠం రూ. 8 చొప్పున ధరలు పలికాయి. 15 కిలోల బుట్ట ధరలు పరిశీలిస్తే..: గరిష్ఠం రూ. 240, మధ్యస్థం రూ. 192, కనిష్ఠం రూ. 128 చొప్పున ధర పలికిందని మార్కెట్ ఇన్‌ఛార్జి రూప్‌కుమార్ తెలియజేశారు.

సహకార ఉద్యోగి కుటుంబానికి ఆర్థికసాయం

తపోవనం (అనంత గ్రామీణం): గుండెపోటుతో మృతి చెందిన సహకార శాఖ ఉద్యోగి పి. పవన్‌కుమార్ కుటుంబానికి ఉద్యోగుల సంఘం నాయకులు ఆర్థికసాయం చేశారు. సంఘం జిల్లా అధ్యక్షుడు మల్లరాయుడు ఆధ్వర్యంలో సేకరించిన రూ. 2.72లక్షలను సోమవారం మృతుడి భార్య ప్రత్యూషకు అందజేశారు. కార్యక్రమంలో ఏపీజేఏసీ రాష్ట్ర అసోసియేట్ ఛైర్మన్ ఫణిపేర్రాజు, జిల్లా ఛైర్మన్ దివాకర్, డీసీఓ అరుణకుమారి, పీఎస్ ఖాన్, సంతోష్‌గౌడు, చెన్నప్ప, శివప్రసాద్, రవీంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాల రక్షణకు 18న నిరసన

కమలానగర్: అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములను, స్థలాలను రక్షించాలని ఈ నెల 18న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఐక్య మాదిగ సమాజ్ వ్యవస్థాపక అధ్యక్షుడు వంకరాజు కాలువ వెంకటేష్ నిరాహార దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. పామిడిలో ప్రభుత్వ స్థలాలను స్థిరాస్తి వ్యాపారులు పెద్ద ఎత్తున భూకబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి వెంటనే భూములను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేశారు.

సంక్షేమ నిధులపై క్రైస్తవుల హర్షం

అనంత సాంస్కృతికం, : కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో క్రైస్తవుల సంక్షేమానికి రూ. 125కోట్లు నిధులు కేటాయించడం ఆనందంగా ఉందని తెదేపా క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామిదాసు అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ జెరూసలేం యాత్రకు రూ. 60వేలు ఆర్థిక సాయం, చర్చి నిర్మాణాలకు నిధులు, స్వయంఉపాధి కింద 2వేలమందికి రాయితీ రుణాల కోసం రూ. 20కోట్లు, 8,427 మంది పాస్టర్ల గౌరవ వేతనానికి ఈ ఏడాది రూ. 67కోట్లు, వివిధ పోటీ పరీక్షల శిక్షణకు ఈడీఎంకు రూ. 3.97కోట్లు కేటాయించారన్నారు. ఆయన వెంట క్రిస్టియన్ సెల్ నగర అధ్యక్షుడు శశికాంత్, రాయలసీమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కృపాదాసు, ఉపాధ్యక్షుడు ఆంతోని, పాస్టర్లు తదితరులున్నారు.

పద్మశాలీల భవన నిర్మాణానికి స్థలం కేటాయించండి

కమలానగర్: అనంత గ్రామీణం రాచానపల్లి ప్రాంతంలో పద్మశాలీల భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఆ సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు. సోమవారం ఎమ్మెల్యే నివాసంలో ఏపీ పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ పోతుల లక్ష్మీనరసింహులు, జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు జింకా సూర్యనారాయణ, నగర అధ్యక్షుడు నరసింహులు, సత్యనారాయణ ఆమెను కలిసి విన్నవించారు. జిల్లాలో లక్షకు పైగా పద్మశాలీల జనాభా ఉందన్నారు. చేనేతలకు ఉచిత విద్యుత్తు పథకం అమలు చేస్తున్నందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

రాప్తాడు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టిందని మండల తెదేపా ఇన్‌ఛార్జి ధర్మవరపు మురళి అన్నారు. మండల వ్యాప్తంగా దాదాపు రూ. 6.44 కోట్ల నిధులతో పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రసన్నాయపల్లి పంచాయతీరాజ్ కాలనీలో సోమవారం సీసీ రోడ్ల నిర్మాణానికి తెదేపా నాయకులతో కలసి భూమి పూజ చేశారు. అలాగే పంచాయతీ కళాకారుల కాలనీలో రహదారి నిర్మాణానికి రూ. 50లక్షలు మంజూరైనట్లు తెలిపారు. పంజగల శ్రీనివాసులు, కన్వీనర్ కొండప్ప, కార్యదర్శి శ్రీనివాసులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా అన్నాభిషేక పూజలు

అనంత సాంస్కృతికం : నగరంలోని హౌసింగ్‌బోర్డు వేంకటేశ్వరాలయ ఉపాలయంలోని కాశీ విశ్వేశ్వరస్వామికి సోమవారం అన్నాభిషేక వేడుకలను ప్రధాన అర్చకుడు నీలకంఠస్వామి, అర్చక బృందం శాస్త్రోక్తంగా నిర్వహించారు. శివరాత్రి మరుసటి రోజు స్వామివారికి అన్నాభిషేకం జరపడం ఆలయ సంప్రదాయం. పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ కేశవచంద్రరావు, మేనేజింగ్ ట్రస్టీ, విశ్రాంత వైద్యుడు ప్రతాపరెడ్డి, ధర్మకర్తలు శ్రీనివాసరెడ్డి, బాబూరావు, అనిల్ కుమార్, లక్ష్మీదేవమ్మ, లక్ష్మీనరసప్పలు, భక్తులు పాల్గొన్నారు. అభిషేకం అనంతరం ప్రసాద వితరణ చేశారు.

విశేషాలంకారంలో కాశీ విశ్వేశ్వరుడు

శ్రీకృష్ణదేరాయల సేవలు స్ఫూర్తిదాయకం

రాయల విగ్రహానికి నివాళులర్పిస్తున్న రాయలసీమ బలిజ మహాసంఘం నాయకులు

రుద్రంపేట, న్యూస్‌టుడే : శ్రీకృష్ణదేరాయల సేవలు స్ఫూర్తిదాయకం అని రాయలసీమ బలిజ మహాసంఘం అధ్యక్షుడు శంకరయ్య పేర్కొన్నారు. దేవరాయల 555వ జయంతి సందర్భంగా సోమవారం సంఘం ఆధ్వర్యంలో పీటీసీ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాలలతో నివాళులర్పించారు. ఆయన జయంతి, వర్ధంతిలను ప్రభుత్వం అధికారికంగా చేసేలా చర్యలు తీసుకోవాలని నాయకులు కోరారు. యువజన సంఘం నాయకులు రమేష్, సంఘ నాయకులు, బలిజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

(c) eenadu

తెప్పోత్సవానికి హాజరైన భక్తులు

నారద పుష్కరిణిలో.. ఆది దంపతుల విహారం

శ్రీకాళహస్తిలోని నారద పుష్కరిణి అలలపై లాహిరి.. లాహిరి.. లాహిరి అంటూ ఆది దంపతులైన పార్వతీపరమేశ్వరులు భక్తకోటికి దర్శనమిచ్చారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బ్రహ్మరాత్రిని పురస్కరించుకుని శ్రీజ్ఞానప్రసూనాంబిక, సోమస్కందమూర్తి ఉత్సవర్లను నెప్పల మండపం నుంచి ఊరేగింపుగా బాబు అగ్రహారంలోని పుష్కరిణికి తీసుకెళ్లారు. పట్టువస్త్రాలు, విశేష స్వర్ణాభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఉత్సవమూర్తులను శివనామస్మరణ మధ్య తెప్పలపై ఉంచారు. అయిదు ప్రదక్షిణలు చేశాక ధూప దీప నివేదనలతో కైంకర్యాలు చేపట్టారు.

- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

ఊరేగుతున్న స్వామి, అమ్మవారు

పీజీఆర్ఎస్‌కు 191 అర్జీలు

మదనపల్లె గ్రామీణం, న్యూస్‌టుడే: అర్జీదారులను పూర్తిస్థాయిలో విచారించి నివేదిక పంపించాలని ఆయా మండలాల అధికారులను జేసీ శివనారాయణశర్మ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి 191 మంది అర్జీలు సమర్పించారు. కలెక్టర్ నిశాంత్‌కుమార్ ముఖ్యమంత్రి సమావేశానికి వెళ్లిన నేపథ్యంలో జేసీతో పాటు డీఆర్వో మధుసూదన్‌రావు, సబ్‌కలెక్టర్ చల్లా కల్యాణి, భూసర్వే రికార్డుల ఏడీ భరత్‌కుమార్ వినతులు స్వీకరించారు. సర్వే, భూ సరిహద్దు వివాదాలు, ఆడంగల్, పింఛన్లు, 1బీ తదితర సమస్యలపై ఎక్కువగా అర్జీలు వచ్చినట్లు అధికారులు చెప్పారు. పరిష్కారం చూపిస్తామన్నారు.

మామిడి కవర్లు చూపుతున్న జేసీ శివనారాయణశర్మ, సబ్‌కలెక్టర్ కల్యాణి, ఉద్యానాధికారిణి సుభాషిణి

జిల్లాకు 5.5 కోట్ల మామిడి కవర్లు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: రైతులు కవర్లు వినియోగించుకొని మామిడి కాయలను కాపాడుకోవాలని, అధిక దిగుబడులు సాధించాలని జేసీ శివనారాయణశర్మ పేర్కొన్నారు. ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో జిల్లాకు మంజూరైన 5.5 కోట్ల మామిడి కవర్ల పంపిణీని జేసీ ప్రారంభించారు. రైతులకు 50 శాతం రాయితీతో ఒక్కో కవరును రూ.2కు అందిస్తామన్నారు. ఉద్యానాధికారిణి ఎస్ఎస్‌వీ సుభాషిణి మాట్లాడుతూ.. జిల్లాలో 37 వేల హెక్టార్లలో మామిడి తోటలు సాగవుతున్నాయని చెప్పారు. బేనిషాన్, రసాలు, ఇమామ్‌పసంద్, మల్లిక, ఖాదర్ తదితర మేలైన రకాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. కాయలు చిన్నగా ఉన్నప్పుడు కవర్లు తొడిగితే చీడపీడలు, ఈగల నుంచి రక్షణ పొందవచ్చన్నారు. రైతుసేవా కేంద్రాలు, ఉద్యాన అధికారులను రైతులు సంప్రదించాలని సూచించారు. డీఆర్వో మధుసూదన్, సబ్‌కలెక్టర్ కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

వేసవొస్తే.. తాగాల్సింది కన్నీళ్లే

పట్టణాల్లో పరిస్థితి..

పుంగనూరు, మదనపల్లె పట్టణం, రాయచోటి, న్యూస్‌టుడే: వేసవి మొదలైందంటే జిల్లాలో దాహం కేకలు వినిపిస్తాయి. చెరువులు, కుంటలు అడుగంటడమే దీనికి కారణం. జిల్లాలోని పుంగనూరు, మదనపల్లె, రాయచోటి పురపాలకల్లో నీటి సమస్య ఎక్కువ. తాగునీటి ప్రాజెక్టులు, జీవ నదులు లేకపోవడంతో ఏటా ఇబ్బందులు తప్పడం లేదు.

ట్యాంకర్లే ఆధారం..

హంద్రీ-నీవా కాలువ ద్వారా కృష్ణా జలాలను విడుదల చేసినా పూర్తిస్థాయిలో చెరువులు, కుంటలకు నీరు మళ్లించలేదు. ఫలితంగా వేసవిలో నీటి ఎద్దడి తప్పడం లేదు. దీనికి తోడు విస్తరణ ప్రాంతాల్లో కుళాయిలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మోటార్లు పాడవడం, పైపులు పగలడంతో ట్యాంకర్లపైనే ఆధారపడుతున్నారు.

రెండు రోజులకోసారి..

పుంగనూరు పట్టణంలో రెండు రోజులకోసారి కుళాయిల నుంచి తాగునీరు సరఫరా చేస్తున్నారు. ఆర్ఆర్ కాలనీ, భగత్‌సింగ్ కాలనీ విస్తరణ ప్రాంతం, మేలుపట్ల మలుపు, ఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వెనుక వీధిలో పైపులైన్లు లేకపోవడంతో నీరు అందడం లేదు. కొన్ని వీధుల్లోకి ట్యాంకర్ల ద్వారా తీసుకెళ్తున్నారు. వేసవి నేపథ్యంలో ముందస్తుగా రూ.కోటితో ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి నివేదించామని కమిషనర్ మధుసూదనరెడ్డి తెలిపారు.

పురపాలిక: పుంగనూరు
వార్డులు: 31 జనాభా: 63 వేలు
నీటి అవసరం: 4.43 ఎంఎల్‌డీ
సరఫరా: 4.27 ఎంఎల్‌డీ
కుళాయిలు: 8,844 బోర్లు: 64

పుంగనూరు మేలుపట్ల మలుపులో ట్యాంకర్ వద్ద నీరు పడుతున్న మహిళలు

నాలుగు రోజులు ఆగాలి..

: మదనపల్లె
: 35
: 2 లక్షలు
: 11.25 ఎంఎల్‌డీ
: 11.10 ఎంఎల్‌డీ
: 24,320
: 262

మదనపల్లె పట్టణంలో బోర్లతో పాటు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు రెండు ఉన్నాయి. కానీ విస్తరణ ప్రాంతాలతో పాటు పైపులైన్లు లేని చోట్ల నాలుగైదు రోజులకు ఒకసారి మాత్రమే నీరు ఇస్తున్నారు. అదనపు బోర్ల డ్రిల్లింగ్, మోటార్లు, పంపు సెట్ల అమరిక, పైపులైన్ల విస్తరణకు రూ.1.5 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు కమిషనర్ ప్రమీల తెలిపారు.

సరిపడా లేక..

రాయచోటి పట్టణంలో జనాభాకు తగిన స్థాయిలో నీటి లభ్యత లేదు. ఫలితంగా పలు వీధుల్లో పూర్తి స్థాయిలో నీరు అందడం లేదు. సమస్యను గుర్తించి పురపాలక అధికారులు ముందస్తు ప్రణాళికలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. నీటి సమస్యలు రాకుండా చూస్తామని కమిషనర్ రవి చెప్పారు.

రాయచోటి
34 : 1.3 లక్షలు
: 14.85 ఎంఎల్‌డీ
: 10.93 ఎంఎల్‌డీ
16,750 114

ఇంటర్ పరీక్షల్లో సందేహాలుంటే ఫోన్ చేయండి!

నేడు డీఐఈవోతో ఫోన్ ఇన్

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ఈనెల 23 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలు, కేంద్రాలపై సందేహాల నివృత్తి, ఇంటర్మీడియట్ విభాగం కల్పిస్తున్న సేవలు, పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన నిబంధనలు మొదలైన వాటి గురించి తెలుసుకోవాలని ఉందా.. మీ లాంటి వారి కోసం 'ఈనాడు' జిల్లా ఇంటర్మీడియట్ అధికారి (డీఐఈవో) రవితో ఫోన్‌ఇన్ నిర్వహిస్తోంది.

తేదీ: 17.02.2026, మంగళవారం
సమయం: మధ్యాహ్నం 12 నుంచి 1 గంట మధ్య
ఎవరు: ఇంటర్మీడియట్ మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు

సంప్రదించాల్సిన నంబరు: **94408 22874**

సింహ వాహనంపై వీరభద్రుడు

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం యాళి, సింహ వాహనాలపై స్వామి ఊరేగారు. ఆలయం నుంచి మార్కెట్ వీధి, గాంధీబజార్, బ్రాహ్మణ వీధుల్లో మేళతాళాల మధ్య విహరింపజేశారు.

పేద విద్యార్థులకు ఉచిత విద్య

- ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లు
- 20 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే : విద్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 12(1)సి కింద పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య అందించనున్నారు. దీనిలో భాగంగా 2026-27 సంవత్సరానికి ఒకటో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ నెల 16 లోపు పాఠశాలల నమోదు ప్రక్రియ పూర్తవుతుంది. 20 నుంచి మార్చి 10 వరకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు.

☛ దరఖాస్తు చేసుకున్న వారిని మార్చి 25న ఆన్‌లైన్ లాటరీ పద్ధతిలో ఎంపిక చేస్తారు. విద్యార్థులు ఏ పాఠశాలకు ఎంపికయ్యారో చరవాణికి సమాచారం వస్తుంది. మార్చి 26 నుంచి ఏప్రిల్ 7లోపు ఎంపికైన పాఠశాలకు వెళ్లి ధ్రువపత్రాలు సమర్పించాలి.

☛ రెండో విడత లాటరీ ఏప్రిల్ 12న నిర్వహిస్తారు. అందులో ఎంపికైతే 23వ తేదీ లోపు పాఠశాలల్లో చేరాల్సి ఉంటుంది.

- జిల్లాలో 463 ప్రైవేటు పాఠశాలలు ఉన్నాయి. 89,555 మంది చదువుతున్నారు. గత నాలుగేళ్లలో 1,571 మంది పేద పిల్లలు ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత సీట్లు పొందారు.
- మూడేళ్లుగా 12(1)సి కింద చేరిన విద్యార్థులకు ప్రభుత్వం నుంచి ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నిధులు వస్తే నాణ్యమైన విద్య అందించే వీలుందని ప్రైవేటు పాఠశాలల యజమానులు అంటున్నారు.

ప్రైవేటు పాఠశాలలకు ఎంపికైన విద్యార్థులు

సంవత్సరం	విద్యార్థులు
2022-23	23
2023-24	659
2024-25	483
2025-26	406

ఇవీ అర్హతలు

- వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.20 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.1.44 లక్షలున్న తల్లిదండ్రుల పిల్లలు అర్హులు. స్టేట్ సిలబస్ పాఠశాలల్లో చేరే విద్యార్థులు 2020 జూన్ 1 నుంచి 2021 మే 31 మధ్య జన్మించాలి. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ సిలబస్ పాఠశాల్లో చేరే వారు 2020 ఏప్రిల్ 2 నుంచి 2021 మార్చి 31 మధ్య జన్మించి ఉండాలి.
- రేషన్‌కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, ఉపాధి హామీ జాబ్ కార్డు, డ్రైవింగ్ లైసెన్సు, విద్యుత్ బిల్లు, గ్యాస్ కనెక్షన్ పత్రాల్లోని చిరునామా ఆధారంగా తీసుకుంటారు.
- ఈ నెల 20 నుంచి మార్చి 10 లోపు www.cse.ap.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలి. జనన, ఆదాయ ధ్రువపత్రాలు సమర్పించాలి.

సందేహాలుంటే **1800 4258599** టోల్ ఫ్రీ నంబరును సంప్రదించాలని సమగ్ర శిక్షా ఏపీసీ డాక్టర్ అనురాధ తెలిపారు. పేద, బలహీన వర్గాల తల్లిదండ్రులు వినియోగించుకోవాలన్నారు.

దారం.. ఏదీ ఆధారం!

- పెరిగిన ముడి సరకుల ధరలతో అవస్థలు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న చేనేత రంగం పెరిగిన వెండి ధరల ప్రభావంతో విలవిల్లాడుతోంది. పట్టుచీరల తయారీలో పెట్టుబడులు అనూహ్యంగా పెరిగాయి. జెరీలో వెండి, బంగారాన్ని వినియోగిస్తారు. వంద శాతం అసలైన జెరీని వినియోగించడం సాధ్యం కాదు. కాబట్టి 60 నుంచి 70 శాతం మాత్రమే వినియోగించి పట్టుచీరలను తయారు చేస్తున్నారు. ప్రస్తుతం బంగారు, వెండి ధరలు అనూహ్యంగా ఎగబాకడంతో పట్టుచీరల తయారీపై ఆర్థిక భారం పడుతోంది.

నీరుగట్టువారిపల్లెలో తయారు చేసిన పట్టుచీరలు

మార్కెట్‌లో గిట్టుబాటు కాక..

ఒక్కో పట్టుచీర తయారీకి 4 జెరీ మార్క్‌లను వినియోగిస్తారు. మార్కెట్‌లో 10 గ్రాములు వెండి ధర రూ.2,900లు ఉంది. ధరలు పెరగక ముందు నాలుగు మార్క్‌ల ధర రూ.600 ఉండేది. ప్రస్తుతం రూ.800లకు చేరింది. రూ.5,500లు ధర ఉన్న పట్టు దారం ప్రస్తుతం రూ.7 వేలకు ఎగబాకింది. ఈ నేపథ్యంలో పట్టుచీర తయారీ ఖర్చు రూ.1,700 అదనంగా పెరిగింది. ఇంత ఖర్చుపెట్టి తయారు చేసిన చీరలకు మార్కెట్‌లో ధర పెరగడం లేదు.

ఆగుతున్న మగ్గం శబ్దాలు

ఒక వైపు సిల్క్, మరోవైపు వెండి ధరలు పెరగడంతో నీరుగట్టువారిపల్లెలో పట్టుచీరల తయారీ తగ్గుముఖం పట్టింది. పెరిగిన ధరలతో ముడి సరకును కొనుగోలు చేసి పట్టుచీరలు తయారు చేయడం ఆర్థిక ఇబ్బందులతో కూడుకుందని చేనేతలు వాపోతున్నారు. ధరల పెరుగుల నేపథ్యంలో చాలా వరకు మగ్గాలు ఆగిపోతున్నాయి. ఒక్కో చేనేత మగ్గంపై వారానికి 3 పట్టుచీరలు తయారు చేస్తారు.

వ్యాపారం గాడిన పడేదెలా!

☛ మదనపల్లె నీరుగట్టువారిపల్లెలో 6 వేల నుంచి 7 వేల వరకు చేనేత మగ్గాలుండగా నెలకు 72 వేల వరకు పట్టుచీరలు తయారు చేస్తున్నారు. జెరీ చెక్స్, బుట్టా, బ్రోకెడ్, ఎంబోస్, ఫ్యాన్సీ వంటి రకాల పట్టు చీరలు తయారు చేస్తున్నారు.

☛ నీరుగట్టువారిపల్లెలో 200లకు పైగా దుకాణాలున్నాయి. నెలకు రూ.12.80 కోట్ల పట్టుచీరల వ్యాపారం జరుగుతుందని అంచనా. పండగలు, పెళ్లిళ్ల సీజన్‌లో వ్యాపారం పెరగవచ్చు. ఒక్కో చీర ప్రారంభ ధర రూ.8 వేల నుంచి అత్యధికంగా రూ.70 వేలు వరకు ధర పలుకుతోంది. ప్రస్తుతం ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో ఉత్పత్తులు 50 శాతం పైగా పడిపోయాయని నేతన్నలు అంటున్నారు.

48 గంటల్లో జాబ్‌కార్డు

కేంద్ర ప్రభుత్వం ఇటీవల ఉపాధి హామీ పథకంలో పలు మార్పులు చేసింది. పథకం పేరును వికసిత్ భారత్ గ్రామీణ రోజ్‌గార్ మిషన్ (వీబీ జీ రామ్ జీ)గా మారుస్తూ పనిదినాలు 125 రోజులకు పెంచింది. ఇకపై సమయానికి వేతనాలు చెల్లించేలా, ఆలస్యానికి పరిహారం అందించేలా భరోసా ఇస్తూ పథకాన్ని రూపొందించింది. ఇదే సమయంలో కొత్తగా జాబ్‌కార్డు కావాలనుకునే వారికి సులభతరం చేసింది. ప్రస్తుతం దరఖాస్తు చేసిన 48 గంటల్లోనే జారీ చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు. మరోవైపు అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈకేవైసీని అమల్లోకి తెచ్చింది. రెండు మూడుచోట్ల పేర్లు నమోదు చేయించుకోవడం, ఒకరికి బదులు మరొకరు పనులు చేయడం.. పనులకు రానివారి పేర్లపై మస్టరు వేయడం తదితర అక్రమాలకు సాంకేతిక పరిజ్ఞానంతో అడ్డుకట్ట వేసేలా చర్యలు తీసుకోనున్నట్లు పీవో చంద్రమౌళీశ్వర్ తెలిపారు.

ఇలా చేస్తే సరి..

ఆధార్ కార్డుతో నేరుగా ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడిని సంప్రదిస్తే ఈకేవైసీ పూర్తిచేసి దరఖాస్తు చేస్తారు. ఉన్నతాధికారులు పరిశీలించి కార్డు జారీ చేస్తారు.

- న్యూస్‌టుడే, గాలివీడు

భక్తజన ఝరి

కలకడ, న్యూస్‌టుడే: కలకడ కామాక్షీ సమేత సిద్ధేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. శివరాత్రి జాగరణ తర్వాత రోజు ఝరి ఉత్సవంలో పుణ్యస్నానాలు చేసేందుకు భక్తులు పోటెత్తారు. ఆలయ నిర్వాహకులు ఉత్సవమూర్తులను ఝరికి తీసుకెళ్లి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. కలకడ, కంభంవారిపల్లె, సంబేపల్లి, కలికిరి, కురబలకోట, సంబేపల్లె మండలాల్లోని 125 గ్రామాల నుంచి భక్తులు గ్రామ దేవతలు, దేవరెద్దులు, పోతలరాజులు, గొడుగులతో తరలివచ్చారు. అన్నమయ్య, కడప, చిత్తూరు జిల్లాలతో పాటు కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల భక్తులు స్నానాలు ఆచరించారు.

గుట్ట గుల్లవుతుంటే.. గుడ్లప్పగించి చూస్తారేం!

మదనపల్లె పట్టణం, గ్రామీణం, న్యూస్‌టుడే: మదనపల్లె జిల్లా కేంద్రంగా మారిన తర్వాత స్థలాలకు డిమాండ్ పెరిగింది. దీంతో ఖాళీగా కనిపించే గుట్టలను కొందరు గుల్ల చేస్తున్నారు. బండరాళ్లను సైతం తొలగించి కొండలను చదును చేసి ఆక్రమిస్తున్నారు.

మదనపల్లె బైపాస్ రోడ్డు కంపోస్టు యార్డు సమీపంలో బండరాళ్లు తొలగిస్తున్న యంత్రం

యంత్రాలతో బండల తొలగింపు..

- బైపాస్‌రోడ్డులోని కంపోస్టు యార్డు సమీపంలో రోడ్డును అనుకొని ఉన్న బండను యంత్రాలతో తొలగించారు.
- బెంగళూరు రోడ్డు చిప్పిలి సమీపంలో గుట్టపై ఉన్న డీకేటి భూమిని ఓ వ్యక్తి చదును చేసి తన ఆధీనంలోకి తీసుకున్నాడు.
- బి.కె.పల్లెలో ఉన్న ప్రభుత్వ భూములు చాలా వరకు ఆక్రమించేశారు.
- అమ్మచెరువు మిట్ట నుంచి తట్టువారి పల్లె, ఎర్రగానిమిట్ట, పుంగనూరు రోడ్డు నవోదయ పాఠశాల వరకు వందల ఎకరాల్లో డీకేటి భూములున్నాయి.

రూ.40 లక్షల నుంచి రూ.50 లక్షలు

మదనపల్లెలో ఇటీవల కాలంలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయి. జిల్లా కేంద్రం కాకముందు శివారు ప్రాంతంలో రూ.20 లక్షలు పలికే గుంటలు నేడు రూ.40 లక్షలు పలుకుతున్నాయి. రోడ్డుకు ఆనుకుని ఉంటే కొండ స్థలాలను సైతం కొనుగోలు చేసేందుకు కొందరు రూ.50 లక్షలకు పైగా చెల్లించేందుకు సిద్ధం అవుతున్నారు.

50 ఎకరాలకు పైగా..

జిల్లా కేంద్రం సమీపంలో సుమారు 200 ఎకరాలకు పైగా అమ్మచెరువు మిట్ట ఉంది. కదిరి రోడ్డులో గతంలో కొందరు ధ్వంసం చేశారు. బండరాళ్లను తొలగించి నిర్మాణాలు చేపట్టారు. వైకాపా హయాంలో 50 ఎకరాల మేర కబ్జాకు గురైంది. ఆక్రమించిన భూమికి నకిలీ పత్రాలు సృష్టించి రూ.కోట్లలో సొమ్ము చేసుకున్నారు. ఇప్పటికీ గుట్టపై తవ్వకాలు జరుగుతున్నాయి.

3 ఎకరాలు స్వాధీనం..

కోళ్లబైలు పంచాయతీ అమ్మచెరువు మిట్ట కింద బోగస్ సర్వే నంబర్లతో 3 ఎకరాలు కబ్జాకు గురైనట్లు ఆరోపణలు రావడంతో రెవెన్యూ అధికారులు స్పందించి స్వాధీనం చేసుకున్నారు. ఇటీవల అమ్మచెరువు మొరవను ఆక్రమిస్తున్నారని కొందరు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. విషయం తహసీల్దారు కిశోర్‌కుమార్ రెడ్డి వద్ద ప్రస్తావించగా.. పట్టణ శివారు ప్రాంతాల్లో సర్వే చేస్తామని, ఆక్రమణలకు గురైతే చర్యలు చేపడతామన్నారు.

సర్వదర్శనానికి 8 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 8 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. ఆదివారం శ్రీవారిని 80,502 మంది భక్తులు దర్శించుకోగా రూ.3.74 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

11 వేల టోకెన్ల జారీ : శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద సోమవారం 11 వేల సర్వ దర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి మంగళవారం వేకువజామున మూడు నుంచి రాత్రి పదిగంటల వరకు దర్శనం కానుంది. శ్రీవారి మెట్టు నడకదారి భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీ చేశారు.

కాలం చెల్లిందా... పరీక్షలు తప్పనిసరి

వాహనాల తనిఖీలో పాల్గొన్న ఆర్టీవో అశోక్ ప్రతాప్‌రావు, సిబ్బంది

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే : కారు, లారీ, ద్విచక్ర వాహనం వాహనం ఏదైనా ఏళ్లు గడిచినా... కాలం చెల్లినా వాడుతున్నారా.. ఇకపై ఇలా వయసుడిగిన శకటాలను రోడ్డెక్కిస్తే భారీ మూల్యం తప్పదని హెచ్చరిస్తున్నారు రవాణాశాఖ అధికారులు. వివిధ కేటగిరీ వాహనాలకు స్లాబ్ ప్రకారం భారీ జరిమానాల విధింపునకు సిద్ధమవుతున్నారు. వాహనానికి 15 ఏళ్లు దాటితే ఫిట్‌నెస్ (సామర్థ్యం) పరీక్షలు తప్పనిసరి. 15 సంవత్సరాలు వినియోగించిన వాహనాలకు ఆటోమేటిక్ టెస్టింగ్ కేంద్రాల్లో ఫీజు చెల్లించి అనుమతి తీసుకున్న తర్వాతనే రోడ్డుపై తిప్పాలి. ఈ పరీక్షలు చేయించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం ఫీజు పెంచింది. సర్టిఫికెట్ ఫీజు, గ్రాంటు, రెన్యువల్‌తో పాటు జీఎస్టీని కలిపింది. మదనపల్లెకు చెందిన కొందరు దిల్లీలో కార్లు కొనుగోలు చేసి అదే నంబరుతో తిప్పుతుండటం గమనార్హం.

వెసులుబాటు కల్పించాం..

రిజిస్ట్రేషన్ కాలం పూర్తయిన తర్వాత కచ్చితంగా రెన్యువల్ చేయించుకోవాలి. లేదంటే వాహనాన్ని స్వాధీనం చేసుకుంటాం. ఫీజుల విషయంలో ప్రభుత్వం కొంత వెసులుబాటు కల్పించింది.

- అశోక్‌ప్రతాప్‌రావు, ఆర్టీవో, మదనపల్లె

చరవాణి చూడండి.. సేవలు పొందండి

☛ అందుబాటులో ఏపీఏఐఎంఎస్ యాప్

☛ రైతులకు ప్రయోజనం

చిన్నమండెం, న్యూస్‌టుడే: రైతుల కోసం ప్రభుత్వం రూపొందించిన డిజిటల్ వ్యవసాయ సేవల ప్లాట్‌ఫామే ఏపీఏఐఎంఎస్(వ్యవసాయ సమాచార నిర్వహణ) యాప్. ఇందులో పంటల సాగు, ఈ పంట నమోదు, చీడపీడల నివారణ, మార్కెట్లో విక్రయాల ధరలు, ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటినీ ఒకేచోట అందిస్తుంది. ఈ యాప్‌ను రైతులు తమ స్మార్ట్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకుని పంటల సాగులో అన్ని సమాచారాలను పొందొచ్చు. దీనివల్ల ఖర్చులు తగ్గించుకోవడంతో పాటు లాభాలు పొందే అవకాశం ఉంది.

మార్కెట్ ధరలు సైతం..

ఈ యాప్ వల్ల రైతులు ఎవరిపైనా ఆధారపడకుండా స్వయంగా తమ పంట వివరాలను జియోట్యాగ్(ఈ పంట)చేసి నమోదు చేయవచ్చు. ఏఏ పంటలు.. ఏ సీజనులో సాగు చేసుకోవాలి.. ఆశించే చీడపీడలు, తెగుళ్ల నివారణ తదితర సలహాలు, వీడియోలు అందుబాటులో ఉంటాయి. మార్కెట్ ధరలు, ఇతర వ్యవసాయ సమాచారాన్ని తెలుసుకోవచ్చు. ప్రభుత్వం అందిస్తున్న యంత్ర పరికరాలు, రాయితీపై అందే పథకాలు వివరాలతో పాటు వ్యవసాయ సమస్యలను, తెగుళ్లను, చీడపీడలను నేరుగా అధికారులకు యాప్ ద్వారా తెలియజేసి, వారి సలహాలు తీసుకోవచ్చు. గూగుల్ ప్లేస్టోర్ నుంచి యాప్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఆధార్ నంబరు నిక్షిప్తం చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. రైతు సేవా కేంద్ర సిబ్బంది లేదా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

జిల్లాలో యాప్ డౌన్‌లోడ్ చేసుకున్న రైతుల వివరాలు..

జిల్లాలో మొత్తం రైతుల సంఖ్య: **3,60,924** మంది

డౌన్‌లోడ్ చేసుకున్న రైతులు: **19,344** మంది

అవగాహన కల్పిస్తున్నాం..

ఏపీఏఐఎంఎస్ యాప్ గురించి తమ సిబ్బంది గ్రామాల్లో రైతులను చైతన్యవంతులను చేస్తున్నారు. ముఖ్యంగా ఈ యాప్ ద్వారా ఒనగూరే ప్రయోజనాలు తెలియజేసి వారి చరవాణుల్లో డౌన్‌లోడ్ చేయిస్తున్నారు. ఈ ప్రక్రియ నిరంతరంగా సాగుతుంది. గడువేమీ లేదు. ప్రతి రైతు యాప్‌ను సద్వినియోగం చేసుకోవాలి.

-జి.శివన్నారాయణ, డీఏవో, అన్నమయ్య జిల్లా

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి : **80085 13290**

(c) eenadu

మొక్కజొన్న సాగులో లాభాలు

రామసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని గుట్టపాళ్యం గ్రామానికి చెందిన రైతు సోమశేఖర్ మొక్కజొన్న సాగు చేస్తూ లాభాలు గడిస్తున్నారు. తనకున్న 2.5ఎకరాల్లో మొక్కజొన్న(స్వీట్‌కార్న్) సాగు చేసి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

సాగు పద్ధతి: పొలాన్ని బాగా దుక్కి చేశారు. పశువుల ఎరువును అందులో వేశారు. దుక్కి 20రోజుల పాటు ముగ్గిన తరువాత నాలుగు అడుగుల వెడల్పుతో బెడ్లు ఏర్పాటు చేశారు. హైబ్రీడ్‌రకం మొక్కజొన్న నార్లను నర్సరీలో పెంచారు. బెడ్లకు ఇరువైపుల డ్రిప్పులైన్లు ఏర్పాటు చేశారు. ఎకరానికి 10వేల మొక్కలు ఉండేలా చూసుకున్నారు.

ఎరువులు: దుక్కిలో 12ట్రాక్టర్ల పశువుల ఎరువును కలిపారు. నారు ఎదుగుదలకు పై పోతగా రెండు విడతల్లో వంద కిలోల పోషక ఎరువులు బిందు సేద్యం ద్వారా అందించారు.

పంట కాలం: పైరు నాటిన 50రోజుల వ్యవధిలో కంకి వస్తుంది. 75రోజులకు కంకి బాగా ఎదిగి మొక్కజొన్నలు తినడానికి అనువుగా ఏర్పడింది. 80రోజులకు దిగుబడికి వచ్చింది.

మార్కెటింగ్: మొక్కజొన్న కంకిని తినడానికి వినియోగించారు. చెన్నై, బెంగళూరు వంటి మార్కెట్లకు ఎగుమతి చేస్తున్నారు. తోట వద్దే విక్రయించారు. కిలో మొక్కజొన్న కంకి రూ.30 మేరకు పలికింది.

రైతేరాజు

పెట్టుబడి, ఆదాయం: సాగుకు రూ.లక్ష వరకు ఖర్చు చేశారు. 2.5ఎకరాల విస్తీర్ణంలో 20టన్నుల వరకు దిగుబడి వచ్చింది. తోటవద్దే వ్యాపారులకు ఒప్పందం మేరకు కిలో జొన్నకంకి రూ.30కి విక్రయించారు. 20టన్నులకు రూ.ఆరు లక్షల వరకు రాబడి సమకూరింది. పెట్టుబడి వ్యయం పోనూ రూ.ఐదు లక్షల ఆదాయం వచ్చింది.

మంచి ఆదాయం

పెట్టుబడి వ్యయం తక్కువే. దీనికి తోడు కంపెనీతో ముందస్తు ఒప్పందం చేసుకోవచ్చు. క్రిమి సంహారక మందుల సరఫరా అంతా కంపెనీ భరిస్తుంది. మంచి దిగుబడి వస్తే ఒప్పందం మేరకు ఎకరానికి రూ.2 నుంచి రూ.2.5లక్షలు లాభం పొందే అవకాశం ఉంది. నాకు రూ.ఐదు లక్షల ఆదాయం లభించింది.
- సోమశేఖర్, రైతు, గుట్టపాళ్యం, రామసముద్రం మండలం

ప్రశ్న జవాబు

రేణిగుంట, న్యూస్‌టుడే: **ప్రశ్న:** రైతు విశిష్ట సంఖ్య ఎవరు నమోదు చేసుకోవాలి. కౌలు రైతులకు రైతు విశిష్ట సంఖ్య నమోదు చేయడం ఎలా?
- రమణయ్య, గాజులమండ్యం

జవాబు: కేంద్ర ప్రభుత్వం భూమి ఉన్న ప్రతి రైతుకు విశిష్ట సంఖ్యను పొందడానికి రైతు ఆధార్ నెంబర్ లింక్ ఉన్న ఫోన్ నెంబర్ పట్టాదారు పుస్తకం తప్పనిసరి చేసింది. ప్రభుత్వం నుంచి వివిధ పథకాలైన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, పంటల బీమా పొందాలంటే విశిష్ట సంఖ్య తప్పనిసరి చేసింది. రేణిగుంట మండలంలో మూడు వేల మంది రైతులకు గాను 2550 మందికి విశిష్ట సంఖ్య నమోదైంది. ప్రస్తుతం కౌలు రైతులకు విశిష్ట సంఖ్య నమోదు చేసే అవకాశం లేదు.
- సునీల్‌కుమార్, మండల వ్యవసాయాధికారి, రేణిగుంట

పిడుదులు గుర్తించు.. ప్రమాదాన్ని తప్పించు

పుత్తూరు, న్యూస్‌టుడే: ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా పశువైద్య శిబిరాలు నిర్వహించారు. వీటిల్లో ప్రధానంగా పశువుల్లో పిడుదులున్నట్లు గుర్తించారు. ఇవి ఒక రకమైన కీటకాలు. పశువులు వీటి బారిన పడితే పాడి తగ్గడం, బ్లడ్ ఇన్‌ఫెక్షన్, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి లక్షణాలతో పాటు పశువు వాటిపైనా తీవ్ర ప్రభావం చూపుతాయి. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుంది. వాటి లక్షణాలు ఉన్నప్పుడు విధిగా నివారణ చర్యలు చేపట్టాలని పశువైద్యాధికారిణి ప్రసన్న తెలిపారు.

ఇవీ నష్టాలు.. పిడుదులు పశువు నుంచి రోజుకు 0.5 నుంచి 2 మి.లీ రక్తాన్ని పీల్చేస్తాయి. ఎక్కువగా చెవుల్లో జీవిస్తూ ఉండడం వల్ల తలను విదిలిస్తుంటాయి. వీటితో చర్మం దురదగా మారడంతో శరీరాన్ని పాకల్లోని కొయ్యలకు, గోడలకు రుద్దుతుంటాయి. చర్మంపై వెంట్రుకలు రాలిపోతాయి. బలహీనపడి చురుకుదనం తగ్గిపోతుంది.

నివారణ చర్యలు.. పిడుదులు ఎక్కువగా పెంటకుప్పలు, చీకటి ప్రదేశాల్లో గుడ్లు పెడతాయి. పశువుల పాకల సమీపంలో అవి లేకుండా చూసుకోవాలి. పాకల్లో వెలుతురు ఉండాలి. వాటి నివారణకు లీటరు నీటిలో బ్యూటాక్స్ సైపర్ మెథ్రిన్ ఒక మి.లీ ద్రావణాన్ని కలిపి పశువు శరీరంపై పూయాలి. తీవ్రత ఎక్కువగా ఉంటే ఐవర్‌మెక్టిన్ సూది మందును 50 కిలోల బరువుకు ఒక మి.లీ చొప్పున చర్మానికి ఇవ్వాలి. మందు వేసే ముందు పశువులను శుభ్రం చేసుకోవాలి.

రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. పిచికారీ చేసే సమయంలో రైతులు పశువులను తాకకుండా చేతులకు గ్లౌజులు, ముఖానికి మాస్కు ధరించాలి. మందులు నిర్దేశిత మోతాదులో మాత్రమే వినియోగించాలి. మందు డబ్బాలను పిల్లలకు, పశువులకు దూరంగా ఉంచాలి.

అవగాహనతోనే.. మరణాల నియంత్రణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: గొర్రెపిల్లల్లో తరచూ సంభవించే మరణాల నియంత్రణకు పెంపకదారులు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని శ్రీకాళహస్తి ఏరియా పశువుల వైద్యాలయ సహాయ సంచాలకుడు డాక్టర్ భాస్కర్ తెలిపారు. ■ మంచి జాతి లక్షణాలు గల విత్తన పొట్టేలు మందలో ఉండాలి. ■ పిల్లలు జన్మించగానే వాటి ముక్కు, రంధ్రాన్ని పొడి గుడ్డతో తుడిచి శ్వాస సరిగా ఉండునట్లుగా చూడాలి. ■ బొడ్డును 2-3 ఇంచుల వరకు వదిలి ద్రేడుతో కత్తిరించి అయోడిన్‌ను అద్దాలి. తద్వారా బొడ్డు వాపు, ధనుర్వాతం రాకుండా నివారించవచ్చు. ■ పుట్టిన వెంటనే జున్నుపాలు తాపాలి. ■ ఏదైనా కారణం చేత తల్లి మరణిస్తే ఆవు పాలు తాగించాలి ■ పుట్టగానే ధనుర్వాతం రాకుండా టెటనస్ ఇంజెక్షన్ వేయించాలి ■ 3, 4, 5, రోజుల్లో యాంటీ బయాటిక్ పొడరును నీళ్లలో కలిపి తాగించాలి ■ ఏడు రోజుల్లో లివర్ టానిక్స్ తాగించాలి ■ పిల్లలకు మూడు నెలల వయస్సులో పారుడు, మశూచి రాకుండా టీకాలు వేయించాలి ■ పుట్టిన పదిరోజుల తరువాత, నెలకు, ఆపై మూడు నెలలకు నులిపురుగుల మందును తాగించాలి ■ పాకల్లో ఖనిజ లవణ ఇటుకలు వేలాడదీయాలి. ■ ఖనిజ లవణ ద్రావకం అస్కాల్ ప్రొప్లస్ మాత్రలను ఇవ్వడం ద్వారా పాల జ్వరం, పిల్లలు పెరాలసిస్ రాకుండా కాపాడవచ్చు. ■ చలిగాలుల రక్షణ కోసం వసతి ఏర్పాటు చేయాలి.

శిల్పకళా సౌరభం.. శ్రీకాళహస్తీశ్వరాలయం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శిల్పకళలకు ఆలవాలంగా శ్రీకాళహస్తీశ్వరాలయం దర్శనమిస్తుంది. ద్రవిడ సంస్కృతి, సంప్రదాయాల మేళవింపుగా ఆలయంలోని గోడలు, వాటిపై శిల్పకళలు, రాతి కుడ్యాలు దర్శనమిస్తుంటాయి. ఆలయ దర్శనకు స్థానికులు, స్థానికేతరులే కాకుండా ఇటీవల కాలంలో విదేశీ భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఇక్కడి శిల్పకళలకు ఫిదా అయిపోతున్నారు.

అభివృద్ధి పరంపర ఇలా..

ఐదో శతాబ్దం నుంచి ఆలయం అభివృద్ధి చెందుతున్నట్లు చరిత్రాత్మక ఆధారాల ద్వారా విశదమవుతోంది. పల్లవ రాజుల హయాంలో ఆలయ ప్రాకారాలు, మండపాలు అభివృద్ధి చెందినట్లు తెలుస్తోంది. ప్రధానంగా 11వ శతాబ్దంలో కుళోతుంగ చోళుడు హయాంలో మరింతగా అభివృద్ధికి పునాది పడినట్లు తెలుస్తోంది. శ్రీకృష్ణదేవరాయలు హయాంలోను ఇక్కడి ఆలయం అభివృద్ధికి నోచుకుంది. ఆయన విజయ చిహ్నంగా నిర్మించిన రాజగోపురం, అదే సమయంలో ఏర్పాటు చేసిన నూరు కాళ్ల మండపం (నేటి రూ.500 దోష నివారణ పూజలు జరిగే రాయలు వారి శాంతి మండపం), ఆయన తరువాత అచ్యుతరాయలు పట్టాభిషేకం కోసం నిర్మించిన అచ్యుతరాయ మండపాలు ఇలా ఎందరో రాజులు, జమిందార్లు, సంస్థానాదీశుల హయాంలో ఇక్కడి ఆలయ అభివృద్ధితో పాటు శిల్పకళ సౌందర్యంతో తీర్చిదిద్దారు.

చలన చిత్రాలకు వేదికగా

ఆలయ ప్రాభవం విస్తరించాక ప్రస్తుతం చలనచిత్ర నిర్మాణాలకు అనుమతి ఇవ్వడం లేదు. ఇది వరకు రోజుల్లో ఎన్నో సినిమాలు శ్రీకాళహస్తీశ్వరాలయంలో పలు సన్నివేశాలను చిత్రీకరించారు. అసెంబ్లీరౌడీ, మేడం చిత్రాలతో పాటు ఎన్నో సినిమాల చిత్రీకరణను ఇక్కడి ఆలయ శిల్పకళ దృష్ట్యా ఎంచుకోవడం జరుగుతోంది.

స్తంభాలు, వాటిపై చెక్కిన అద్భుతమైన శిల్పాలు

నిత్యకల్యాణం.. పచ్చతోరణం..

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సృష్టికి ఆదిదంపతులైన శివపార్వతుల కల్యాణోత్సవ వేడుకలు జరపడం ద్వారా ఎన్నో అద్భుతమైన శుభ ఫలితాలు సిద్ధిస్తాయని పురాణాలు విశదపరుస్తున్నాయి. అందుకే ఆలయాల్లో ఆయా దేవతామూర్తులకు నిత్య కల్యాణోత్సవ వైభవాలను జరుపుతుంటారు. ఈ సేవ నిర్వహణ కారణంగా నిత్యకల్యాణం.. పచ్చతోరణం అన్నది సుస్పష్టమవుతుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సౌకర్యార్థం నిత్య కల్యాణాన్ని అర్జితసేవగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇక్కడి కల్యాణోత్సవ మూర్తులకు రోజూ ఈ విశేష వైభవాన్ని జరుపుతుంటారు. ప్రధానంగా వివాహాలు ఆలస్యమయ్యే వాళ్లు, వివాహం కోసం ఈ సేవను జరుపుకోవడం, వివాహం అయ్యాక మళ్లీ నూతన దంపతులు ఈ వేడుకను జరపడం సంప్రదాయంగా వస్తోంది. ప్రస్తుతం ఆలయంలోని వరసిద్ధి వినాయకస్వామి ఆలయానికి పక్కన ఈ అర్జితసేవను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.

ముక్కంటి ఆలయంలోని నిత్యకల్యాణోత్సవ మూర్తులు

- ❖ **టికెట్ ధర:** 1,116 రూపాయలు
- ❖ **ప్రవేశం:** ఇద్దరికీ
- ❖ **నిర్ణీత సమయం:** ఉదయం 9 గంటలకు
- ❖ **సేవాఫలం:** వివాహ ఆలస్యంగా జరగడం, మనోభీష్ట సిద్ధి, ఐశ్వర్య ప్రాప్తి సిద్ధిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం

అంతర్ జిల్లా క్రికెట్ పోటీల ప్రారంభం

సెంచరీ చేసిన చిత్తూరు బ్యాట్స్‌మెన్ ధనుష్

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఏసీఏ సౌత్‌జోన్ అండర్-12 అంతర్ జిల్లా వన్డే క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ప్రారంభమైంది. వైఎస్సార్‌ఆర్-ఏసీఏ స్టేడియం, కేఎస్ఆర్ఎం మైదానంలో పోటీలు జరిగాయి. కేఎస్ఆర్ఎం క్రికెట్ మైదానంలో కర్నూలు-చిత్తూరు జట్లు పోటీపడ్డాయి. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన కర్నూలు జట్టు నిర్ణీత 35 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 220 పరుగులు చేసింది. జట్టులో గౌతమ్‌రెడ్డి 68, రిత్విక్‌రెడ్డి 51 పరుగులు చేశారు. చిత్తూరు బౌలర్లలో పునీత్‌సాయిరెడ్డి, చరిత్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం చిత్తూరు జట్టు నిర్ణీత 35 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 218 పరుగులు చేసింది. జట్టులో ధనుష్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి 100 పరుగులు (83-బంతులు, 19-ఫోర్లు) చేసినప్పటికీ జట్టును విజయాన్ని అందించలేకపోయాడు. మరో బ్యాట్స్‌మెన్ గురుసాయి 45 పరుగులు చేసి రాణించాడు. కర్నూలు బౌలర్ యశ్వంత్ సూర్యతేజకు 3 వికెట్లు దక్కాయి. హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్‌లో కర్నూలు జట్టు 2 పరుగుల తేడాతో గెలుపొందింది.

ఆంధ్ర భోజుడు శ్రీకృష్ణదేవరాయలు

శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న బలిజ సంఘం నాయకులు

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయల పాలన.. రాజకీయ, సాంస్కృతిక, సాహిత్య రంగాల్లో స్వర్ణయుగంగా సాగిందిని, దీంతో ఆయన్ను ఆంధ్ర భోజుడిగా కీర్తించారని బలిజసేన పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు టమాటా రామచంద్ర అన్నారు. శ్రీకృష్ణదేవరాయల జయంతిని పురస్కరించుకుని సోమవారం వాల్మీకిపురం శివారు ప్రాంతంలోని భోగంపల్లె వద్దనున్న ఆయన విగ్రహానికి బలిజ సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రామచంద్ర మాట్లాడుతూ రాయల కాలంలో అనేక దేవాలయాల నిర్మాణం, అభివృద్ధికి ఎనలేని కృషి జరిగిందన్నారు. సంఘం కార్యదర్శి శంకర, నాయకులు బలరాం, గణేష్, లక్ష్మన్న, కాలనీ శంకర, నారాయణ, మోహన, మధు, మల్లికార్జున, శ్రీనివాసులు, మధుబాబు, మహేష్‌బాబు పాల్గొన్నారు.

18న పెద్దమండ్యంలో ఉద్యోగమేళా

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: ఈ నెల 18న పెద్దమండ్యంలోని శ్రీవారి డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి నాగార్జున తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఉపాధి కార్యాలయం, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఉద్యోగమేళాలో 10 కంపెనీల ప్రతినిధులు హాజరవుతారన్నారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిగ్రీ, బీటెక్ విభాగాలకు చెందిన 18 నుంచి 35 ఏళ్ల వయసున్న నిరుద్యోగ యువతీయువకులు తమ బయోడేటా, రెజ్యూమ్, విద్యార్హత ధ్రువపత్రాల ప్రతులు, ఆధార్ నకలు, పాస్‌పోర్టు ఫొటోలతో నేరుగా ముఖాముఖీకి హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాలకు 96186 55759, 88977 76368, 90004 01933 చరవాణి నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

రెవెన్యూ అధికారులకు వార్షిక ఇంక్రిమెంట్ల నిలుపుదల

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నలుగురు రెవెన్యూ అధికారులపై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా ఒక వార్షిక ఇంక్రిమెంట్‌ను నిలిపివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పులిచెర్ల మండలం దేవళంపేటలో సర్వే 126లోని భూమికి సంబంధించి భూసేకరణ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని విజిలెన్స్ నివేదికలో తేలింది. సదరు భూమి క్షేత్రస్థాయి స్థితిగతుల్ని పరిశీలించడంలో అధికారులు విఫలమైనట్లు విచారణలో తేల్చారు. దీంతో సదరు అధికారుల వార్షిక ఇంక్రిమెంట్‌ను నిలిపివేస్తున్నట్లు ఉత్తర్వులు వెలువడ్డాయి. అప్పట్లో పులిచెర్లలో పని చేసిన తహసీల్దార్ శ్రీనివాసులు(ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలో విధులు నిర్వహిస్తున్నారు), ఆర్ఐ రేవతి(ప్రస్తుతం తిరుపతి జిల్లా), ఆర్ఐ రాజశేఖర్ (ప్రస్తుతం అన్నమయ్య జిల్లా), వీఆర్వో సురేంద్ర(ప్రస్తుతం రొంపిచెర్ల మండలంలో పనిచేస్తున్నారు)పై తీసుకున్న చర్యలపై ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

అంతరాలయ దర్శనం.. మహద్భాగ్యం

అంతరాలయ దర్శనం చేసుకున్న భక్తులకు ఉచితంగా లడ్డూ ప్రసాదం అందిస్తున్న ఈవో పెంచల కిశోర్

కాణిపాకం, న్యూస్‌టుడే: స్వయంభు శ్రీవరసిద్ధి వినాయకస్వామి అంతరాలయ దర్శనానికి భక్తుల నుంచి విశేష స్పందన వస్తోంది. ఈ నెల 1 నుంచి సామాన్య భక్తులకు అంతరాలయ దర్శనం కల్పిస్తూ ఆలయ పాలకమండలి, అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఉదయం 10-11, మధ్యాహ్నం 3-4 గంటల మధ్య రూ.500 టిక్కెట్ కొన్న భక్తులకు స్వామివారిని దగ్గరి నుంచి దర్శించుకునే అవకాశం కల్పిస్తున్నారు. అలాగే దర్శనం చేసుకున్న భక్తులకు రూ.75 అభిషేక లడ్డునూ ఉచితంగా అందిస్తున్నారు. గతంలో ఇది కేవలం ప్రముఖులకు, సిఫార్సులపై వచ్చే భక్తులకు అంతరాలయ దర్శనం కల్పించేవారు. సామాన్య భక్తుల నుంచి వినతులను రావడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం రోజుకు సుమారు 500 మంది పైగా భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారు.

దర్శన వేళల్లోనూ అవకాశం కల్పించాలి..

స్వామివారి అంతరాలయ దర్శనం ప్రస్తుతం కేవలం రెండు గంటలు మాత్రమే సామాన్య భక్తులకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఆ సమయంలో ఇతర టికెట్టు కలిగిన భక్తులను దర్శనానికి అనుమతించడం లేదు. దీనిపై భక్తుల నుంచి భిన్నాభిప్రాయాలు వస్తున్నాయి. అంతరాలయ దర్శన సమయంలో ఇతర భక్తులను సైతంగా దర్శనానికి అనుమతించాలని, అలాగే ఆలయ దర్శన వేళ్లలో రూ.500 టిక్కెట్ కొన్న భక్తులకు అంతరాలయ దర్శనం కల్పించే విధంగా ఆలయ అధికారులు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. దీనిపై ఆలయాధికారులు పునరాలోచించాల్సిన అవసరం ఉంది.

కొత్త అనుభూతి

స్వామివారిని అంతరాలయానికి వెళ్లి దగ్గర నుంచి చూడటం కొత్త అనుభూతి. గతంలో స్వామివారిని దూరం నుంచి చూశారు. ఇప్పుడు దగ్గర నుంచి చూడటం మహద్భాగ్యంగా భక్తులు భావిస్తున్నారు. రూ.500 టిక్కెట్ కొనుగోలు చేయడం భక్తులకు పెద్ద కష్టం అనిపించదు **- సింహాచలం, పార్వతీపురం, మన్యం జిల్లా**

తిరుమల బ్రేక్ దర్శనంలా ఉంది

కాణిపాకంలో అంతరాలయ దర్శనం... తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలోని బ్రేక్ దర్శనం తరహాలో ఉంది. స్వామివారిని మనసారా చూసి తరించాం. దీనిని ఇలాగే కొనసాగించి ఎక్కువ మంది భక్తులకు అవకాశం కల్పించాలి. **- లక్ష్మీ, ప్రొద్దుటూరు**

బస్సులు లేక.. ఆటోల్లో అసౌకర్యంగా

కలికిరి-కలకడ మధ్య బస్సు సౌకర్యం లేక కలకడ సమీప ఝరికోన పుణ్యక్షేత్రానికి వెళ్లే మహిళలు ఆటోలను ఆశ్రయించారు. వీటిలో రద్దీ పెరగడంతో ఇబ్బందికరంగా ప్రయాణం చేశారు. ఏటా ఝరికోన ఉత్సవానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసేవారు. ఈ ఏడాది నడపకపోవడంతో ఆటోలకు గిరాకీ పెరిగింది. ఆటో యజమానులు రద్దీని బట్టి అదనంగా రూ.20 వసూలు చేశారు. ఆటోలు సైతం చాలకపోవడంతో చాలా మంది గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చింది. **- న్యూస్‌టుడే, కలికిరి**

అండర్-12 జిల్లా క్రికెట్ జట్టు కెప్టెన్‌గా భువనసాయి

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా అండర్-12 క్రికెట్ టీమ్‌కు జిల్లా క్రికెట్ జట్టు కెప్టెన్‌గా భువనసాయి ఎంపికయ్యాడని వాల్మీకిపురం క్రికెట్ సబ్‌సెంటర్ కోచ్ సునీల్ కుమార్ తెలిపారు. జిల్లా క్రికెట్ టీమ్‌కు క్యాంపు నుంచి స్టాండ్‌బైగా హేమంత్‌కుమార్(వికెట్ కీపర్) ఎంపికయ్యాడని చెప్పారు. వీరు ఈ నెల 16 నుంచి 22 వరకు కడపలో నిర్వహించే సౌత్‌జోన్ అంతర్ జిల్లాల క్రికెట్ పోటీల్లో పాల్గొంటారన్నారు. ఏసీఏ సంయుక్త కార్యదర్శి విజయకుమార్, సీడీసీఏ ఉపాధ్యక్షులు శ్రీధర్‌కుమార్, జిల్లా కార్యదర్శి సతీష్ యాదవ్ అభినందనలు తెలిపారు.

'కుమారుడి ఆచూకీ చెప్పండి'

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: తమకు న్యాయం చేయాలని కోరుతూ డీఎస్పీ కార్యాలయానికి పలువురు బాధితులు వచ్చారు. సోమవారం అక్కడ నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో అర్జీలు సమర్పించారు. మదనపల్లె మండలం అరవాండ్లపల్లెకు చెందిన లక్ష్మీనారాయణ కుమారుడు దివాకర్ బెంగళూరులో పనిచేసేవాడు. జనవరి 1న స్నేహితులతో కలిసి బయటకు వెళ్లి తిరిగి రాలేదని, తమ బిడ్డ ఆచూకీ తెలియజేయాలని తండ్రి కోరారు. ● మదనపల్లె మండలం వేంపల్లెకు చెందిన హేమచంద్రకు వారసత్వంగా వచ్చిన భూమిని అదే గ్రామానికి చెందిన కొందరు కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారని బాధితుడు ఫిర్యాదు ఇచ్చారు. ఒకటో పట్టణ సీఐ మహమ్మద్ రఫీ అర్జీలు స్వీకరించారు.

డీఎస్పీ కార్యాలయానికి వచ్చిన బాధితులు

హజ్ యాత్రికుల ఆరోగ్యానికి వ్యాక్సిన్

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: హజ్ యాత్రికుల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం వ్యాక్సినేషన్ చేపట్టిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పేర్కొన్నారు. సోమవారం అర్బన్ హెల్త్ సెంటర్‌లో యాత్రికులకు ముందస్తు వ్యాక్సిన్ వేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మైనార్టీల సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్‌ఖాదర్‌ఖాన్, బిల్డింగ్ అసోసియేషన్ ఛైర్మన్ షంషీర్, డీఐవో డాక్టర్ ఉషశ్రీ, వైద్యులు జిలాన్, భార్గవి, వైద్యసిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, హజ్‌కమిటీ డైరెక్టర్ పఠాన్‌ఖాదర్‌ఖాన్

న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం అమలుచేయాలి

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: రోజురోజుకు పెరుగుతున్న న్యాయవాద సోదరుల హత్యల ముగింపునకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చట్టం తెచ్చి వెంటనే అమలు చేయాలని స్థానిక జూనియర్ సివిల్ కోర్టు న్యాయవాదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన న్యాయవాది ఖదీర్ హత్యను తీవ్రంగా ఖండిస్తూ సోమవారం న్యాయవాదులు కోర్టు విధులు బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవిప్రకాష్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగేలా న్యాయవాదులు ఒకతాటిపైకి రావాలన్నారు. తమకు రక్షణ చట్టం వచ్చేలా భవిష్యత్తు కార్యాచరణతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. న్యాయవాదులు వెంకటరెడ్డి, ద్వారకానాథరెడ్డి, విభాకర్‌రెడ్డి, రెడ్డెప్ప, రమణ, వెంకటేశ్వరప్రసాద్, ఆనంద్‌కుమార్, చంద్రశేఖర్, సదాశివరెడ్డి, కరీముల్లా బేగ్, మహిత తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

సింగిల్ డ్రైవర్ లారీలే లక్ష్యం

- హైవేల్లో వాహనాలు చోరీచేసే అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు
- రూ.1.50 కోట్ల విలువైన సామగ్రి, వాహనాల స్వాధీనం

రాయచోటి, రామాపురం, న్యూస్‌టుడే: జాతీయ రహదారులపై ఒంటరి డ్రైవర్‌తో వెళ్తున్న లారీలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను సోమవారం అన్నమయ్య జిల్లా రామాపురం పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్పీ కృష్ణమోహన్ కథనం మేరకు.. రాజస్థాన్ నుంచి లోహ సామగ్రితో చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలోని అమరరాజ ఫ్యాక్టరీకి లారీ వెళ్తోంది. గత శనివారం రాత్రి రామాపురం మండలం చిట్లూరు వద్దకు ఈ లారీ రాగానే వెనక వస్తున్న స్కార్పియో వాహనం లారీకి అడ్డుగా ఆపి.. అందులోని ఇరువురు వ్యక్తులు దిగి లారీ డ్రైవర్‌పై దాడి చేసి లారీని అపహరించారు.

రాజస్థాన్‌కు చెందిన లారీ డ్రైవర్ ఇర్ఫాన్ రామాపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి లక్కిరెడ్డిపల్లె సీఐ కృష్ణంరాజునాయక్, ఎస్సై శివకుమార్, సిబ్బందితో రెండు బృందాలు ఏర్పాటు చేశాం. లారీ డ్రైవర్ ఇచ్చిన స్కార్పియో నంబరు ఆధారంగా హైవేపై సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా గాలించగా చిట్లూరు-లక్కిరెడ్డిపల్లె మార్గంలోని మజ్జిగవాండ్లపల్లె వద్ద ఖాళీ పొలాల్లో లారీని గుర్తించాం. ప్రత్యేక పోలీసు బృందాలను చూసి వాహనాల్లోని నలుగురు వ్యక్తులు పారిపోయేందుకు యత్నించారు. వారిని వెంబడించి అదుపులోకి తీసుకుని విచారించగా మహారాష్ట్రలోని ఉమార్గాకు చెందిన రాజ్‌పుత్ర మల్లారి షిండే, బాలాసోర్‌కు చెందిన నిస్సార్ రఫిక్ షేక్, లక్ష్మణ్ దిగంబర్ ఔరదే, జక్కీకూర్‌కు చెందిన సూరజ్ రమేష్ ఔరద్‌గా తేలింది.



ముఠా సభ్యుల వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ కృష్ణమోహన్

బకాయిల పేరు చెప్పి..

వీరు ముఠాగా ఏర్పడి జాతీయ రహదారులపై డ్రైవర్ ఒక్కరే వెళ్తున్న వాహనాలను గుర్తించి ఫైనాన్స్ బాకీ ఉందని బెదిరించి వాహనాలు కాజేస్తున్నారు. వీరిపై ఇతర రాష్ట్రాల్లోనూ కేసులు ఉన్నాయి. దొంగల నుంచి రూ.1.5 కోట్ల విలువైన లారీలోని లోహ సామగ్రి, లారీ, స్కార్పియో స్వాధీనం చేసుకున్నాం. వీరిని కోర్టులో హాజరుపరిచామని డీఎస్పీ పేర్కొన్నారు.

పవర్‌లూమ్స్ దుకాణంలో అగ్నిప్రమాదం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: పవర్‌లూమ్స్ స్పేర్ పార్ట్స్ దుకాణంలో అగ్నిప్రమాదం సంభవించి విలువైన సామగ్రి దగ్ధమైంది. నీరుగట్టువారిపల్లెకు చెందిన రవీంద్రారెడ్డి కాట్లాటపల్లె రోడ్డులో అయిదేళ్లుగా అమృత ట్రేడర్స్ పవర్ లూమ్స్ స్పేర్ పార్ట్స్ దుకాణం నిర్వహిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం భోజనానికి వెళ్లి సాయంత్రం వచ్చి చూసేసరికి దుకాణం నుంచి మంటలు వస్తున్నాయి. అగ్నిప్రమాదం జరిగినట్లు గుర్తించి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. అప్పటికే మంటలు వ్యాపించాయి. మదనపల్లె నుంచి అధికారి శివప్ప, సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో ప్రమాదం జరిగి ఉండొచ్చని అధికారులు భావిస్తున్నారు. రూ.10 లక్షల మేర నష్టం జరిగినట్లు అంచనా వేశారు.

EENADU Classifieds

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

తిరుపతి, గెస్ట్‌లైన్ హోటల్‌కి ఆనుకొని మాస్టర్ ప్లాన్ 80 feet రోడ్డు ప్రక్కన AB AAVAS Phoenix Tower Smart Homesలో 2, 3 BHK Flats సేల్స్‌కు కలవు. RERA Project. 9505502346

PLOT FOR SALE

GENERAL

నేషనల్ హైవేలకు ఆనుకొని తిరుపతిలో ఫైనల్ అప్రూవ్డ్ ప్లాట్స్ అన్ని సదుపాయాలతో తక్కువ ధరకే, డైరెక్ట్ ఓనర్, స్పాట్ రిజిస్ట్రేషన్ ఫోన్ : 99662 62221/ 95027 74175

1.తిరుపతి - సి.రామాపురం జైన్ మందిరం వద్ద 2.రేణిగుంట యోగానంద కాలేజీకి ప్రక్కన 3.చంద్రగిరి టౌన్‌లో ఉగ్రప్రత్యుంగరా అమ్మవారి గుడి దగ్గర 100 feet రోడ్డు ఆనుకొనిఉన్న వెంచర్స్‌లో తుడా అప్రూవల్స్‌తో హౌస్/ విల్లా కట్టుకునే ప్లాట్లు అమ్మబడును. 9505502346

JOBS

Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives, ✆ 98493 94835, 70753 45527.

తిరుపతిలోని ప్రముఖ కంపెనీకి బిజినెస్ పర్సన్స్, రిటైర్డ్ పర్సన్స్, వివాహితులు కావలెను. Age: 30 to 65, Qua: Inter - PG పాన్‌కార్డు తప్పనిసరి ✆ 76750 95860.

అయోధ్య సొసైటి, తిరుపతికి రికవరీ ఆఫీసర్స్ - 4 కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. Cont: 78427 30185, 70136 98363.

ప్రముఖ విద్యాసంస్థకు లేడీ టెలీకాలర్స్, కౌన్సిలర్స్ & ఫీల్డ్ అనుభవం కలిగిన PROలు కావలెను. ఆకర్షణీయమైన జీతం కల్పించబడును. ✆ 90320 30124

మార్కెటింగ్ Reps/Officers (తిరుపతి టౌన్‌లో పనిచేయుటకు) కావలెను. Qly: MBA/B.Com/ B.Sc, గూడ్స్ ఆటో డ్రైవర్-1 అనుభవం, లైసెన్స్, బ్యాడ్జి కలిగి ఉండవలెను. ✆ 9703402722

తిరుపతి, NGO's కాలనీ, D.No: 6-8-1113లోని కల్పవృక్ష లగ్జరీ హోమ్‌స్టే నందు పనిచేయుటకు రిసెప్షన్ కమ్ సూపర్‌వైజర్, స్వీపర్లు కావలెను. Cont: గాయత్రి హాస్పిటల్స్, వి.వి.మహల్ రోడ్డు, లలిత జ్యూవెలరీ ప్రక్కన, తిరుపతి. ✆ 98497 55595.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మదనపల్లిలో పనిచేయుటకు. 10 Hr డ్యూటీ జీతం: 11,000/-. ✆ 72880 04466

EENADU THE WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రాయచోటి
• రాయచోటి • పీలేరు

గోడ ప్రతులు ఆవిష్కరిస్తున్న అధికారులు

వెట్టిచాకిరి చట్ట విరుద్ధం

కంభంవారిపల్లి (న్యూస్‌టుడే): వెట్టిచాకిరి చట్ట విరుద్ధమని పీలేరు కార్మిక శాఖ అధికారి జగదీష్ కుమార్ అన్నారు. సోమవారం స్థానికంగా వెట్టిచాకిరిపై అవగాహన కల్పించి గోడప్రతులు ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లల్ని పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంఈవో రెడ్డిబాషా, ఏఎస్ఐ వెంకటస్వామి, హెడ్ కానిస్టేబుల్ రెడ్డిమోహన్ పాల్గొన్నారు.

చికిత్సతో క్షయ నయం

వాల్మీకిపురం: క్షయ బాధితులు వైద్యుల సలహాతో క్రమంతప్పక చికిత్స చేయించుకుంటే నివారణ సాధ్యమని వైద్యాధికారి రిచర్డ్‌వెస్లీ అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో టీబీ ముక్త్‌భారత్ 2.0 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో మనోహర్‌రాజుతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) రాయచోటి : 9703622242 పీలేరు : 8008574958 చిన్నమండెం : 9440170752

న్యూస్‌టుడే, గుర్రంకొండ: సమస్య: స్థానిక బస్టాండులో నడకదారి పూర్తి ఆక్రమణలకు గురవడంతో పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. **-రహంతుల్లా, స్థానికుడు**

సమాధానం: నడకదారి ఆక్రమించిన వారిని గుర్తించి వెంటనే తొలగింపజేస్తాం. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తాం. **-శ్రీహరి, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి**

న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ: సమస్య: పట్టణంలోని నాలుగు కుళాయిల వీధిలో చాలాకాలం క్రితం నీటి బోరు చెడిపోయింది. **-కవిత, స్థానికురాలు**

సమాధానం: నీటి బోరుకు మరమ్మతులు చేయించి స్థానికులకు ఇబ్బంది లేకుండా చూస్తాం. **-రవి, కమిషనర్**

గడువులోగా పరిష్కరిస్తాం: ఆర్డీవో

ఆర్డీవో శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేస్తున్న రామ్మూర్తి

పీలేరు, పీలేరు గ్రామీణ : స్థానిక ఆర్డీవో కార్యాలయంలో.. ఆర్డీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీలు స్వీకరించారు. ఆయా వినతులు నిర్దేశిత గడువులోగా పరిష్కరిస్తామని ఆర్డీవో పేర్కొన్నారు. భూ వివాదాలు, సమస్యలపై 14 మంది అర్జీలు అందజేశారు. వీటిలో.. మార్కెట్ కమిటీ పరిధి కంభంవారిపల్లెలో సర్వే నంబర్లు 580/3లో 3.36 ఎకరాలు, 581/1లో 1.36 ఎకరాలు, 583/2లో 1.57 ఎకరాల భూములు ఆక్రమణల చెరలో ఉన్నాయని, కొలతలు వేసి హద్దులు గుర్తించి స్వాధీనపరచాలని కమిటీ ఛైర్మన్ పురం రామ్మూర్తి, డైరెక్టర్లు కలప రవి, కిశోర్‌నాయుడు తదితరులు ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు. వాటిని క్షేత్రస్థాయిలో విచారించి గడువులోగా పరిష్కారం చూపుతామని ఆర్డీవో స్పష్టం చేశారు. ఆపై ఛైర్మన్.. కేవీపల్లె తహసీల్దార్ నరేంద్రతో కలిసి పీలేరుకు వచ్చే మార్గంలో ఉన్న భూములు పరిశీలించారు.

పంచాయతీ స్థలం ఆక్రమణపై విమర్శలు

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక పద్మావతినగర్‌లో ఉన్న పంచాయతీ స్థలం ఆక్రమణపై ప్రజల నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఇదే స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే రెవెన్యూ, పంచాయతీ అధికారులు అడ్డుకున్నారు. కొద్దికాలం వేచి చూసి, మళ్లీ రాత్రికి రాత్రే అక్కడ షెడ్డు ఏర్పాటు చేయడంపై విమర్శలు వస్తున్నాయి. ఆక్రమిత స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని ప్రజా, విద్యార్థి సంఘాల నాయకులు నారాయణ, అమృతతేజ సోమవారం డిమాండ్ చేశారు.

శివశివా(రు) కాలనీలు..!

● మౌలిక వసతులు కరవు ● ఊసేలేని అభివృద్ధి ● అవస్థల్లో పట్టణ ప్రజలు

శిభక్తుల్లా కాలనీలో మట్టిరోడ్డు

న్యూస్‌టుడే, రాయచోటి

రాయచోటి.. మొన్నటి వరకు పట్టణం.. ఆపై నిన్నటి వరకు జిల్లా కేంద్రం.. తాజాగా గ్రేడ్-1 పురపాలిక.. ఈ పట్టణం ఇన్ని రూపాలు మార్చుకున్నా శివారు ప్రాంతాల ప్రజలకు నేటికీ మౌలిక వసతులు సమకూరనే లేదు.. అభివృద్ధి మొత్తం పట్టణ నడిబొడ్డునున్న ప్రాంతాలకే పరిమితమైంది. . జనాభా మొదలు పట్టణం అంతకంతకూ విస్తరిస్తున్నా నేటికీ శివారు ప్రాంతాల అభివృద్ధి ఊసే లేదు.. ఫలితంగా ఆయా కాలనీల ప్రజలు పడుతున్న అవస్థలు అన్నీఇన్నీకావు..

పేరుకే పట్టణం..

పురపాలక సంఘ పరిధిలో 34 వార్డులు ఉన్నాయి. గత పదేళ్లలో శివారు ప్రాంతాల్లో పలు కాలనీలు ఏర్పాటైనా కనీస సౌకర్యాలు నేటికీ లేక స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ నివసించే వారు 90శాతం మంది పేద, మధ్య తరగతి వారే. తాగునీరు, విద్యుత్తు, రహదారులు తదితర సౌకర్యాలు ఏళ్ల తరబడి కల్పించక పోవడంతో మట్టి రోడ్లు, చీకటి వీధుల్లోనే నివసించాల్సి వస్తోందని ఆయా కాలనీల ప్రజలు వాపోతున్నారు. పూర్వ జిల్లా కేంద్రమైనప్పటికీ అభివృద్ధి పట్టణ నడిబొడ్డు ప్రాంతాలకే పరిమితమైందని, తమను పూర్తిగా విస్మరించారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శివారు కాలనీలకు అనుసంధాన రహదారులు సక్రమంగా లేక రాత్రి వేళ వాహనదారుల అవస్థలు అన్నీఇన్నీ కావు.

పట్టణ పరిధిలో శివారు కాలనీలు ఇలా..

కాలనీ	నివాసాలు	జనాభా
వినాయకనగర్	130	650
శిభక్తుల్లా కాలనీ	120	480
రాయుడు కాలనీ	800	3,600
ఏజీ గార్డెన్	180	920
అంబేడ్కర్ కాలనీ	123	492
ఇందిరమ్మ కాలనీ	900	4,200

పత్తాలేని సౌకర్యాలు..

2005-08 మధ్య నాటి కాంగ్రెస్ ప్రభుత్వం మదనపల్లె రోడ్డులో ఏజీ గార్డెన్, శిభక్తుల్లా కాలనీ, వినాయక నగర్ కాలనీలు ఏర్పాటు చేసింది. మాసాపేట సమీపంలో వెయ్యి నివాసాలతో ఇందిరమ్మ కాలనీ ఏర్పడింది. అదే ప్రాంతంలో మధ్యతరగతి వారికి రాజీవ్ స్వగృహ కింద కాలనీ నిర్మించి ఇచ్చారు. ఈ ప్రాంతాల్లో పేదలు ఇళ్లు నిర్మించుకున్నా అక్కడున్నవన్నీ మట్టి రోడ్లే. పైపులైన్లు లేక తాగునీరు కొనుగోలు చేసి తాగాల్సిన దయనీయ స్థితి. ఇక్కడి ఇళ్లకు విద్యుత్తు కనెక్షన్లు లేకపోవడంతో మీటర్ల దూరం సర్వీసు తీగలతోనే లైన్లు లాక్కుని దీపాలు వెలిగించుకుంటున్నారు. కొన్ని కాలనీల్లో అసలు వీధి దీపాలను నేటికీ ఏర్పాటు చేయలేదు. ఇక్కడ రాత్రి వేళ రాకపోకలు సాగించాలంటే విషపురుగుల బారిన పడాల్సి వస్తోందని కాలనీ వాసులు కన్నీటి పర్యంతమవుతున్నారు. మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను ఇప్పటికే పలుమార్లు వేడుకున్నా ప్రయోజనం లేదని వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి శివారు కాలనీల అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పుర ప్రజలు కోరుతున్నారు.

మిఠాయి దుకాణంలో విజిలెన్స్ అధికారుల తనిఖీ

రాయచోటి: స్థానిక రాణా కూడలిలో ఉన్న సయ్యద్ మీ మిఠాయి దుకాణాన్ని కడప విజిలెన్సు అధికారులు సోమవారం తనిఖీ చేశారు. మిఠాయిలు తయారుచేసే గదుల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేదని గుర్తించారు. మిఠాయిల నాణ్యత పరిశీలించేందుకు ఆహార భద్రత అధికారులు అందుబాటులో లేకపోవడంతో అపరిశుభ్రంగా ఉన్న గదికి తాళం వేయించామని విజిలెన్సు డీఎస్పీ గీతావాణి తెలిపారు. ఆహార భద్రత అధికారులు, పారిశుద్ధ్య నిర్వహణ ఇన్‌స్పెక్టర్ల సమక్షంలో మరోసారి తనిఖీ చేసి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. సీఐ శివన్న, డీసీటీవో ఖాజాహుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఝురి ఉత్సవానికి ఊరేగింపుగా వెళ్తున్న దేవరెద్దు

వైభవంగా ఝురి ఉత్సవం

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే: మహా శివరాత్రి సందర్భంగా మండలంలోని తువ్వపల్లె పంచాయతీ సరిహద్దులో సోమవారం ఝురి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. గర్నిమిట్ట, యంపీపల్లె, నూతనకాలువ, తిమ్మాపురం, తువ్వపల్లె, మోటుపల్లోళ్లపల్లె, జిల్లెళ్లమంద, కంభంవారిపల్లె, వగళ్ల గ్రామాల నుంచి భక్తులు భారీగా ఈ ఉత్సవానికి తరలివచ్చారు. ఝురిలో తల స్నానాలు చేసి, కొబ్బరికాయలు కొట్టి పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. మొక్కులు ఉన్నవారు దేవర ద్దులు, నాణేలను చెల్లించుకున్నారు. మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపు ఉత్సవానికి తెచ్చారు. దాతలు ఝురిలో అన్నదానం చేశారు. ఉత్సవంలో అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

కల్వర్టు.. భద్రత తీసికట్టు

శెట్టిపల్లె కస్బా నుంచి రెడ్డిమల్లువారిపల్లె వెళ్లే రోడ్డులో నిర్మించిన కల్వర్టుకు రెండు వైపులా రక్షణగోడ లేక ఆరేడడుగుల లోతు గుంత కల్వర్టు పొడవునా ఉంది. శెట్టిపల్లె, రెడ్డిమల్లువారిపల్లె నుంచి పల్లపు ప్రాంతంలో కల్వర్టు నిర్మించినందున వేగంగా వచ్చే వాహనాలు అదుపు తప్పితే పెను ప్రమాదమే సంభవిస్తుంది. సంబేపల్లెకు, రాయచోటి పట్టణానికి బస్సు సౌకర్యం ఉన్న ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. వర్షాకాలంలో వంకలు పొంగి ఇబ్బంది ప్రయాణం కష్టమవుతుంది. **-న్యూస్‌టుడే, సంబేపల్లె**

భవనం వినియోగంలోకి వచ్చేదెన్నడో..?

కలిబండ గ్రామంలో ఏడేళ్ల కిందట నిర్మించిన గోపాలమిత్ర పశువైద్య కేంద్రం భవనం నిరుపయోగంగా మారింది. దీని ఆవరణలో పిచ్చిమొక్కలు పెరిగాయి. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రూ.7.5 లక్షలతో నిర్మించారు. కొద్దిరోజులు వీటిని ఉపయోగించుకున్నారు. ఆపై రైతు(భరోసా), నేడు రైతు సేవా కేంద్రాలు అందుబాటులోకి రావడం, అక్కడ ఒక పశువైద్య సహాయకులు పనిచేస్తుండటంతో గోపాలమిత్ర అవసరం లేకుండా పోయి కేంద్రం వృధాగా మారింది. రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన భవనాలు కలిబండ, కొత్తపల్లెలో ఇలా నిరుపయోగంగా ఉన్నాయి. **- న్యూస్‌టుడే, చిన్నమండెం**

జాతరకు చేరుకున్న గొల్లపల్లె గంగమ్మ తల్లి

లక్కిరెడ్డిపల్లె: అనంతపురం గ్రామ గొల్లపల్లెలోని గంగమ్మ తల్లికి అర్చకులు, గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ఏడాదంతా దాగిరి(బుట్ట) ఉంచి మూసేస్తారు. శివరాత్రి నెలకు ముందు పార్వేట అమావాస్య రోజున బుట్టలో ఉంచి, బోర్లించిన అమ్మవారిని ఆదిరోజున భక్తులు దర్శన భాగ్యం కల్పిస్తారు. సోమవారం రాత్రి అమ్మవారిని డప్పు వాయిద్యాల మధ్య ఆలయంలోకి తీసుకెళ్లారు. భారీ కేడ్లు, మహిళలకు తాత్కాలిక స్నానపు గదులు, విద్యుత్తు అధికారులు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

ఇది పెద్దూరు రోడ్డే..!

గాలివీడు బస్టాండు- పెద్దూరు రోడ్డులో ప్రధాన కాలువకు మరమ్మతులు చేపట్టడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. దిగువన కాలువను ఆక్రమించి దుకాణాలు, నివాసాలు [illegible] ఇక్కడి నుంచి వెలువడే వ్యర్థనీటితో రోడ్డు వరదలా [illegible] ఈ విషయమై కార్యదర్శి ఆంజనేయులు నాయకను వివరణ కోరగా ఆధునీకరణ పనులు పూర్తి చేసి కాలువకు నీటిని మళ్లిస్తామన్నారు. పారిశుద్ధ్య పనులకు సహకరించాలని పంచాయతీ సర్పంచి లక్ష్మిదేవి కోరారు. **-న్యూస్‌టుడే, గాలివీడు**

రాయచోటి పట్టణము ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టునందు
O.S.No. 224/2024

Between: [illegible] ... వాది
మరియు
[illegible] ... ప్రతివాది

ప్రతివాదికి దావా సమను

[illegible] పై కోర్టువారి ఎదుట ఖుద్దున గాని, వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఏవైనా ఉన్న యెడల తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు కాని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియపరచడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

స్థలము: రాయచోటి, వాయిదా: 19-02-2026

పఠాన్ జాఫర్‌ఖాన్, వాదితరపు న్యాయవాది, కదిరి, శ్రీ సత్యసాయి జిల్లా, సెల్ నెం. 9440988774

వైభవంగా మాలె పెద్దయ్యస్వామి తిరుణాల

చిన్నమండెం: దేవరెద్దుతో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరులు

చిన్నమండెం, న్యూస్‌టుడే: కోరిన కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా పేరున్న మాలె పెద్దయ్యస్వామి తిరుణాల వైభవంగా సాగింది. ఆదివారం రాత్రి దేవగుడిపల్లెకు చేరిన దేవరెద్దు సోమవారం ఉదయం సంప్రదాయబద్ధంగా ఊరేగింపుగా కురవపల్లెలో నుంచి మాలెకు చేరింది. దేవరెద్దుకు అడుగడుగునా ప్రజలు పూజలు చేశారు. దేవరెద్దు మాలెకు చేరడంతో తిరునాల మొదలైంది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆలయ ఆవరణలో చలగోలమ్మ పూజలో పాల్గొన్నారు. మంత్రి ఆలయంలోని మూలవిరాట్‌కు, దేవరెద్దుకు సోదరుడు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, రాహుల్ రెడ్డి, మౌర్యారెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. సంతానం కోసం మహిళలు దేవరెద్దుకు వరపడ్డారు. మంత్రి మాట్లాడుతూ మహిమాన్వితుడు పెద్దయ్యస్వామన్నారు. ఆలయ అభివృద్ధికి, కురవపల్లె నుంచి రోడ్డు నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అనంతరం భారీ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ తిరునాలకు అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చారు. పుంగనూరు తెదేపా బాధ్యుడు చల్లా బాబు, తెదేపా నాయకుడు గాజుల ఖాదర్‌బాష, తెదేపా నాయకులు పాల్గొన్నారు. ఎస్సై సుధాకర్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ● బోడిరెడ్డిగారిపల్లె సమీప గవిమల్లేశ్వరుడి జాతర నిర్వహించారు. రామాలయం నుంచి గురుస్వామి జయచంద్రారెడ్డి జ్యోతితో, శివదీక్షాపరులు ఇరుముడులతో కాలినడకన ఆలయానికి సోమవారం తెల్లవారుజామున చేరుకుని పూజలో పాల్గొన్నారు. అగ్నిగుండ ప్రవేశం చేశారు. **పీలేరు:** తలపుల సమీప అడవిపల్లె శ్రీ గుండాల మల్లేశ్వరస్వామి ఆలయానికి భక్తులు విచ్చేసి స్వామిని దర్శించుకున్నారు. దేవరెద్దును గొడుగులతో ఊరేగిస్తూ ప్రదర్శన చేయించారు. కత్తి విన్యాసాలు ఆకట్టుకున్నాయి. భక్తులు పోటెత్తడంతో సీఐ యుగంధర్, ఎన్‌సీసీ విద్యార్థులు.. క్యూలో భక్తులను పంపారు. పీలేరు, తలపుల ఆర్యవైశ్య సంఘాలు, బలిజ సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ చేశారు. భక్తుల రద్దీతో జాండ్ల నుంచి ఆలయం వరకు మూడు కిమీ మేర వాహనాలు బారులు తీరాయి. శివరామపురం భ్రమరాంబ మల్లికార్జున స్వామి, ముడుపులవేములలో ఓడేటి ఎల్లమ్మ, రేగల్లు నగరిలో ఆలయాలు కిటకిటలాడాయి.

తరలివచ్చిన భక్త జనసందోహం

చిన్నమండెం: అలంకరణలో మూలవిరాట్

తెదేపా కార్యకర్తకు పరామర్శ

రామాపురం: రోడ్డు ప్రమాదంలో గాయపడిన నల్లగుట్టపల్లె పంచాయతీ కొత్తపల్లెకు చెందిన తెదేపా నాయకుడు శివారెడ్డి సోదరుడు పవన్‌రెడ్డిని.. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ● నల్లగుట్టపల్లె పంచాయతీ కొత్తపల్లెలో గంగమ్మ తల్లికి మంత్రి పూజలు చేశారు. గ్రామస్థులు చాందిని బండి వద్ద పూజలు చేశారు నాయకులు, శ్రీనివాసులు, అంజనారెడ్డి పాల్గొన్నారు.

జాతరకు రూ.50 వేల విరాళం

లక్కిరెడ్డిపల్లె: అనంతపురం గంగమ్మ జాతరకు వచ్చే భక్తులకు రాయచోటి మురళీ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగ పంపిణీకి నేషనల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండూరు శ్రీనివాసరాజు రూ.50 వేలు విరాళం అందజేశారు. మురళీమోహన్‌రాజు, వేణుగోపాల్ రాజు, ఉమాపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం..రమణీయం

పీలేరు, రాయచోటి, న్యూస్‌టుడే బృందం: శివరాత్రి అనంతరం రాయచోటి, పీలేరు నియోజకవర్గాల్లోని శివాలయాల్లో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. . తరలివచ్చిన అశేష భక్తజన సందోహం నడుమ ఈ మహత్కార్యం వైభవోపేతంగా సాగింది.. భారీగా అన్నదానం చేశారు. పీలేరు కాశీ విశ్వేశ్వరాలయం, నడిమిచెర్ల అగ్రహార శివాలయం, వాల్మీకిపురంలోని ప్రాచీన శ్రీ ఉమామహేశ్వరస్వామి, శ్రీ లక్ష్మీకామేశ్వరస్వామి వారి ఆలయాలు, గాలివీడు, రాయచోటి ఆలయాల్లోనూ వేడుకలు నిర్వహించారు.

వాల్మీకిపురం: ఉమామహేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతులకు కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.me.
బ్రాంచ్ కార్యాలయము : ఎస్.ఎన్.కాలనీ, రాయచోటి, అన్నమయ్య జిల్లా

డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పుసకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిష్టరు కాబడి వారి **రిజిష్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది. బ్రాంచ్ కార్యాలయము: రాయచోటి (ఇకపై కంపెనీ / లెండర్‌గా వ్యవహరించబడతారు)**

ఈక్రింద పేర్కొన్న రుణగ్రహీత /సహరుణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) వారి వద్ద రుణ సౌకర్యము పొంది ఉన్నారు. రుణ సౌకర్యము పొందిన తర్వాత సదరు రుణగ్రహీతలు/ గ్యారంటీదారులు రుణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి వున్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా రుణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా

1) **సుగవాసి పాలకొండ్రాయుడు,** తండ్రి ఎస్.విజయరాఘవులు, డి.నెం.7/44-ఎ, శివాలయం వీధి, మాసపేట, రాయచోటి - 516269, ఫోన్: 9701591187
2) **సుగవాసి సుభాషిణి** భర్త సుగవాసి పాలకొండ్రాయుడు డి.నెం.7/44-ఎ, శివాలయం వీధి, మాసపేట, రాయచోటి - 516269, సెల్:9701591187
3) **యెదం సురేష్** తండ్రి వై.శేషయ్య, డి.నెం.4/93, మాసపేట, రాయచోటి - 516270, ఫోన్: 9640302388

ఎన్‌పిఏ తేది: **07.06.2025** డిమాండ్ నోటీసు తేది: **19.01.2026**
ఋణ మొత్తం రూ.**50,00,000 (యాభై లక్షల రూపాయలు మాత్రమే)**
రుణఅగ్రిమెంట్ నెం. **RAYCHTF2407300014**
బకాయి అమౌంట్: రూ.**58,58,463/- (యాభై ఎనిమిది లక్షల యాభై ఎనిమిది వేల నాలుగు వందల అరవై మూడు రూపాయలు మాత్రమే)**

స్థిరాస్తి వివరములు

అన్నమయ్య జిల్లా మునుపటి కడపజిల్లా, రాయచోటి సబ్ జిల్లా, రాయచోటి టౌన్ మరియు మున్సిపాలిటీ మాసపేట గ్రామలెక్కదాఖలా సర్కారు మెట్ట డి.నెం.197/10లో ఎ.1.64 సెంట్లు. ఇందున ఎ.0.53 సెంట్లు (దాంట్లో ఐటంనెం.1- ఎ.0.17 సెంట్లు లేదా 822.8 చ.గ. 2వ అయిటం: ఎ.0.19 సెంట్లు లేదా 919.6 చ.గ. మరియు 3వ అయిటం : ఎ.0.17 822.8చ.గ.) లేదా మొత్తం విస్తీర్ణం 2565 చ.గ. ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: కావలి పార్థసారథి, పడమర:కొట్టే వరదయ్య మరియు యెదం యూనాదయ్య భూమి ఉత్తరం: ఎం.సునిత ఆకుల జయశ్రీ మరియు ఎస్‌గౌతంల భూమి, దక్షిణం: ఎస్.చంద్రశేఖర్ భూమి ఈ హద్దుల మధ్య స్థలం పూర్తి విస్తీర్ణం ఎ.0.53 సెంట్లు లేదా 2565 చ.గ. మాత్రమే

ఈ పరిస్థితులలో రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేసగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించవలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి రుణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీన పరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13)ను అనుసరించి రుణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకుండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

ప్రదేశం: కడప
తేది: 16.02.2026

సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

గాలివీడు.. చక్కావాండ్లపల్లిలో తపాలా కార్యాలయ పనులు పరిశీలిస్తున్న రాజేష్

తపాలా కార్యాలయం తనిఖీ

బోస్‌నగర్(రాయచోటి), గాలివీడు, న్యూస్‌టుడే: స్థానిక బోస్‌నగర్‌లోని తపాలా కార్యాలయాన్ని కడప డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ రాజేష్ సోమవారం తనిఖీ చేశారు. సిబ్బంది, ఏజెంట్లతో బీమా సంకల్ప్ 3.0పై సమీక్షించారు. పీఎల్-1, ఆర్పీఎల్1 పాలసీల ప్రీమియం లక్ష్యాన్ని సాధించాలని, తపాలా జీవిత బీమా పాలసీలపై ప్రజలకు తెలియజేయాలని సూచించారు. ఆపై పలు రికార్డులు తనిఖీ చేశారు. సబ్ పోస్టుమాస్టర్లు ఓబయ్య, దొరస్వామినాయక్, డెవలప్‌మెంట్ ఆఫీసర్ మునాఫ్, హరినాథ్, కృష్ణానాయక్, మనోజ్ పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

గాలివీడు: వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణ చర్యలు తీసుకోవాలని లక్కిరెడ్డిపల్లె సబ్ యూనిట్ మలేరియా అధికారి జయరామయ్య ఆదేశించారు. సోమవారం స్థానిక పీహెచ్‌సీలోని ల్యాబ్‌ను పరిశీలించి రక్తపూతల నమూనాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. వైద్యారోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామీణాభివృద్ధికి ప్రాధాన్యం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెదేపా నాయకులు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాధవరం గ్రామంలో రూ.1.03 కోట్లతో కంచరపల్లె లింకురోడ్డు నుంచి పాలెంవాండ్లపల్లె వరకు నిర్మిస్తున్న బీటీరోడ్డును ఆయన పరిశీలించారు. ఆర్అండ్‌బీ అధికారులు, తెదేపా నాయకులు ఆయన వెంట ఉన్నారు.

బాధలు ఆలకించండయ్యా

న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ

మదనపల్లె జిల్లా కేంద్రంగా, పీలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించి నెలన్నర కావస్తోంది.. సోమవారం తొలిసారిగా ఇదే కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు.. భూ తగాదాలు, సమస్యలపై ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి అర్జీలు సమర్పించారు.. తమ బాధలు ఆలకించి పరిష్కరించాలని వేడుకున్నారు..

స్థలం ఆక్రమించుకున్నారు..

మా అమ్మ సాలమ్మ పేరిట వేపులబైలు పంచాయతీ సర్వే నంబరులోని 1,322/4లోని 1.25 ఎకరాలు భూమి ఉంది. దీన్ని అనుకుని ఉన్న కొంత భూమి 15 ఏళ్లుగా తమ అనుభవంలోనే ఉంది. ఇదే భూమిలో బోరుబావిని తవ్వుకుని మామిడి చెట్లు పెంచుతున్నాం. తమ అనుభవంలో ఉన్న భూమిని.. వేరే వ్యక్తులు వారి ఆధీనంలోకి తీసుకున్నారు. ఈ సమస్య ఏళ్ల తరబడి అలానే ఉంది. నేటికీ పరిష్కారం కాలేదు. అధికారులు చొరవ చూపి పరిష్కరించాలి. **-రమణ, వేపులబైలు**

రికార్డులు మావి.. రిజిస్ట్రేషన్ మరొకరికి..

మా స్వస్థలం పీలేరు మండలం బోడుమల్లువారిపల్లె. ఈ పంచాయతీ సర్వే నంబరు 210లో ఏడు సెంట్ల భూమి ఉంది. దీని రికార్డులన్నీ నా పేరిటే ఉన్నాయి. అయితే ఓ వ్యక్తి లింకు డాక్యుమెంట్ లేకనే అతడి పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. ఈ సమస్యపై అధికారులు విచారించి పరిష్కరించాలి. **-అస్రీఫున్, బోడుమల్లువారిపల్లె, పీలేరు మండలం**

1బి, అడంగల్ రావడం లేదు..

నా పేరిట గ్రామంలో సర్వే నంబరు 14/5లోని ఖాతా నంబరు 199లో 5.90 ఎకరాల భూమి ఉంది. దీనికి సంబంధించిన అన్ని రికార్డులు నా వద్దే ఉన్నాయి. అయితే ఇప్పటి వరకు తమ పేరుపై 1బి, అడంగల్ రావడం లేదు. దీని విషయమై స్థానిక తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ఏళ్ల తరబడి తిరుగుతున్నా. నేటికీ ప్రయోజనం లేకపోతోంది. ఇక్కడైనా న్యాయం జరుగుతుందని వచ్చా. నా మొర ఆలకించి న్యాయం చేయండి. **- రాజమ్మ, కలకడ**

ఊరంతా అష్టదిగ్బంధనం..

మాది కంభంవారిపల్లె మండలం మూల దళితవాడ. దీని చుట్టూ ఉన్న పొలాల యజమానులు ఊరు చుట్టూ ఇనుప కంచె వేసి అష్టదిగ్బంధనం చేశారు. పశువులు, కోళ్లు కూడా తిరగడానికి వీలు లేకుండా పోయింది. గ్రామ కంఠం 15 ఎకరాల స్థలం ఆక్రమణకు గురైంది. ఏళ్ల తరబడి ఇదే సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. **-సోమశేఖర్, మూల హరిజనవాడ, కేవీపల్లె మండలం**

వృషభ వాహనంపై శ్రీ సిద్ధేశ్వరస్వామి

కలకడ, న్యూస్‌టుడే: సత్యవతి నదీతీరాన వెలసిన శ్రీ కామాక్షీ సమేత సిద్ధేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి కమ్మ సంఘం ఆధ్వర్యంలో వృషభ వాహనంపై శ్రీ కామాక్షి సమేత సిద్ధేశ్వరస్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేకంగా అలంకరించిన పుష్పప్రభపై సిద్ధేశ్వరస్వామి ఉత్సవమూర్తులను ఉంచి బళ్లారి డ్రమ్స్, మంగళ వాయిద్యాలు, కోలాటాల నడుమ బాణసంచా కాల్చుతూ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ ధర్మకర్త రవీంద్రశర్మ, కమిటీ సభ్యులు, కమ్మ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

కొలువుదీరిన సిద్ధేశ్వరస్వామి ఉత్సవర్లు

ఝురికి ప్రత్యేక బస్సులు.. భారీ బందోబస్తు

కలకడ నుంచి 5 కిమీ దూరంలో ఉన్న ఝురికి భక్తుల సౌకర్యం కోసం పీలేరు, మదనపల్లె-2 డిపో ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడిపారు. ఝురితో పాటు ఎర్రయ్యగారిపల్లె, కలకడ బస్టాండ్, స్నానాలు ఆచరించడానికి నీళ్లలో లోతులోకి వెళ్లకుండా సీఐ లక్ష్మన్న ఆధ్వర్యంలో కలకడ ఎస్సై రామాంజనేయులు, మరో ఐదుగురు ఎస్సైలు, 120 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఝురి వద్ద రెండు మార్గాల్లో 16 ప్రాంతాల్లో అన్నదానం నిర్వహించారు. ఎర్రయ్యగారిపల్లెలో ఐదుచోట్ల దాతలు ఉదయం నుంచి సాయంత్రం వరకు అన్నదానం చేశారు. కొందరు దాతలు ఇళ్ల వద్దనే పులిహోర, మజ్జిగ, తాగునీటి సీసాలను భక్తులకు పంపిణీ చేశారు.

(c) eenadu

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ అమరేంద్ర కుమార్

తల్లిదండ్రుల కలలు నెరవేర్చండి

సోమల, న్యూస్‌టుడే: కష్టపడి చదివి కన్నవారి కలలు నెరవేర్చడంతో పాటు కళాశాలకు మంచిపేరు తేవాలని ప్రిన్సిపల్ అమరేంద్ర కుమార్, కళాశాల చైర్మన్ కోటేశ్వరరావు, ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమ అధికారి గౌతమ్ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచి ఉన్నతస్థాయికి వెళ్లిన వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి అధ్యాపకులు, విద్యార్థులు మాట్లాడారు.

మదనపల్లె
• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

విద్యుత్తు శాఖకు నాలుగు సమస్యలు

మదనపల్లె అర్బన్: విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో జరిగిన డయల్ యువర్ ఎస్‌ఈ కార్యక్రమానికి నాలుగు సమస్యలు వచ్చినట్లు ఎస్‌ఈ ఎ.సోమశేఖరరెడ్డి తెలిపారు. గుర్రంకొండ మండలం నుంచి పేరు మార్పిడి, పీలేరు నుంచి ఎల్‌టీ లైన్ విస్తరణ, ఏపీపీఎస్‌పై వివరణ కోరుతూ మదనపల్లెకు చెందిన ఒకరు, వెలిగల్లులో అధిక విద్యుత్ ప్రసారంతో ఇబ్బంది తలెత్తుతోందని ఒకరు చెప్పారన్నారు.

ఎస్టీయూ జిల్లా కార్యదర్శిగా చలపతి

మదనపల్లె పట్టణం: ఎస్టీయూ జిల్లా కార్యదర్శిగా మదనపల్లె మండలం బయ్యారెడ్డి కాలనీ పాఠశాల ఉపాధ్యాయుడు బి.చలపతిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం ఎస్టీయూ భవన్‌లో జరిగిన కార్యవర్గ సమావేశంలో ఎన్నిక య్యారు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) MADANAPALLI

E.A 13/2024
O.E.P 4/2023
O.S 679/2004

PETITIONER/CLAIMANT/THIRD PARTY
NADELLA VENKATA SWAMY NAIDU
//VS//
RESPONDENTS/LR's of DHR
P.RAHAMATHULLA KHAN (Died) & Others

To,
R8) KAREEMUNISA, W/o ASLAM BASHA, Door No. 19-93-1750 Upstairs, Agarthala Street, Madanapalli.
R10) MUHEEN TAJ W/o FAIROZ KHAN, Door No. IV-153, Patel Road, Nursing Home Lane, Madanapalli Town.

NOTICE

పై E.P కేసులో మీపై క్లెయిమ్ పిటీషన్ దాఖలు చేసిన విషయంగా మీరు 05.03.2026వ తేదీన ఉదయం 10.30 ని॥లకు పై కోర్టులో మీరు ఇరువురు హాజరు కావలెను. లేని పిమ్మట మీ పరోక్షమున తీర్పు వెల్లడించబడును.

(By Order of the Court)
G.M. Reddy, M.Com., LL.B,
G.Mallikarjuna, M.Com., LL.B
Y.Monahar Reddy, B.Com., B.L
Advocates, Madanapalli,
Cell: 94940 68878.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి

శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, బలిజ సంఘం నాయకులు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: పుంగనూరు రోడ్డులోని సర్కిల్‌లో శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి బలిజ సేవాసమితి నాయకులు నివాళులర్పించారు. ఆయన జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేశారు. భాజపా నాయకులు నరసింహారెడ్డి, రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు సాయిలోకేశ్, జనసేనపార్టీ రాయలసీమ కోఆర్డినేటర్ రాందాస్‌చౌదరి, ఎన్.సీతు, టౌన్‌బ్యాంక్ వైస్‌ఛైర్మన్ భాస్కర్, ఎపీసీ అధ్యక్షుడు శివరామ్, అనిత, కృష్ణమూర్తి, కిరణ్‌కుమార్, నాగరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. ✦ స్థానిక వైజంక్షన్‌లోని కృష్ణదేవరాయల విగ్రహానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బలిజ సామాజిక వర్గానికి ఎకరా స్థలం, రూ. కోటి నిధులు ఇస్తానన్న ఎన్నికల సమయంలోని హామీని త్వరలోనే అమలు చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు నాగరాజు, కర్ణ లక్ష్మన్న, భాస్కర్‌కుమార్, సాయిలోకేశ్, శివకుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

రామసముద్రం, న్యూస్‌టుడే: రామసముద్రం కెరెకొప్పు కూడలిలో శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి బలిజ సంఘం నాయకులు నివాళి అర్పించారు. అనంతరం అన్నదానం చేశారు.

సీసీ రోడ్డు పనుల ప్రారంభం.. మదనపల్లె పట్టణం: మండలంలోని వలసపల్లె, పోతబోలు పంచాయతీల్లోని ములకలదిన్నె కాలనీ, నవోదయ కాలనీ, సిద్ధమ్మగారిపల్లె దళితవాడ-1, 2లో రూ.60లక్షలు అంచనా వ్యయంతో చేపట్టిన సీసీరోడ్డు పనులను ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సోమవారం పూజలు చేసి ప్రారంభించారు.

వేదన ఇది.. తీరే దారేది?

అధికారులకు అర్జీలు సమర్పించిన బాధితులు

అర్జీదారులను విచారిస్తున్న జేసీ శివనారాయణశర్మ, సబ్ కలెక్టర్ కల్యాణి తదితరులు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: వారసత్వంగా వచ్చిన భూముల రికార్డులు మార్చి కబ్జాకు పాల్పడ్డారు.. ఫీజు చెల్లించినా టీసీ ఇవ్వకుండా తిప్పుకొంటున్నారు.. భార్యాపిల్లలకు దిక్కయిన వంట మాస్టర్ పక్షవాతంతో మంచం పట్టినా పింఛను అందడం లేదు.. ఎవరూ లేని మరొకరు ఏళ్లతరబడి ఇదే సమస్యతో తిరుగుతున్నారు.. ఇలా బడుగులు తమ వెతలు తీర్చాలని కలెక్టరేట్‌లో అధికారులకు అర్జీలు సమర్పించారు.. తమ ఆవేదన విని.. ఇబ్బందులు తీర్చాలని విన్నవించారు. వారి కష్టాలను ఒకసారి పరికిస్తే..

పక్షవాతంతో పింఛనుకు నిరీక్షణ

వంట మాస్టర్‌గా పనిచేస్తూ కుటుంబపోషణ సాగిస్తున్నాను. భార్య పిల్లలున్నారు. రెండేళ్ల కిందట పక్షవాతంతో కాలు, చెయ్యి పడిపోయాయి. ఏ పని చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నా. ప్రభుత్వం పింఛను ఇస్తుందని దరఖాస్తు చేసినా మంజూరు కావడం లేదు. - శ్రీనివాస్‌నాయక్, నక్కలదిన్నె

చూపులేకున్నా పట్టించుకోక..

చూపులేదు.. పింఛను కోసం కొన్నేళ్లుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా. కొన్నేళ్ల కిందట భార్య మృతి చెందింది. సదరం శిబిరంలో అర్హతగా లేదు. ఇరుగుపొరుగువారు ఇచ్చే దాంతో కడుపు నింపుకొంటున్నా. ప్రభుత్వం పింఛను మంజూరు చేయాలని అధికారులను కోరుతున్నా. - శ్రీనివాసులు, నడుం

ఫీజులు చెల్లించినా టీసీ ఇవ్వక..

నా కుమార్తె దీపిక ప్రైవేటు కళాశాలలో డిగ్రీ చేసింది. అన్ని ఫీజులు చెల్లించాం. లా చదివేందుకు టీసీ ఇవ్వకుండా కళాశాల వారు ఇబ్బంది పెడుతున్నారు. కళాశాల చుట్టూ తిప్పుకొంటున్నారు. - రమేశ్, కొత్తపల్లె

వన్‌బీలో పేరు మార్చేశారు



నాకు పిత్రార్జితంగా వచ్చిన భూమికి పరిష్కారం చేసుకుని పాసుపుస్తకాలు, 1బీ చేసుకున్నా. 2.16 ఎకరాలు ఉండగా.. ఇతరులు 1బీలో పేర్లు మార్చుకుని దౌర్జన్యం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు. - రామస్వామి, అగ్రహారం, నిమ్మనపల్లె

దొంగపత్రాలతో కబ్జా

✦ నిమ్మనపల్లె మండలం రాచవేటివారిపల్లెలో పిత్రార్జితంగా వచ్చిన ఆస్తిని ఇతరులు దొంగపత్రాలు సృష్టించి ఆక్రమించుకున్నారని, స్థలాన్ని కబ్జాచేశారని మదనపల్లె పట్టణం పెద్దతోటలో నివాసముంటున్న విరూపాక్షి ఆరోపించారు. విచారించి న్యాయం చేయాలని కోరారు. ✦ బీటీ కళాశాల మైదానంలో గేట్లకు తాళాలు వేయడంతో కొన్నేళ్లుగా వాకింగ్‌తో పాటు వ్యాయామం చేసుకుంటున్న తమకు ఇబ్బంది మారిందని వాకర్స్ సభ్యులు అర్జీ సమర్పించారు. గేట్లు తెరిపించాలని కోరారు. ✦ అంగన్‌వాడీ కార్యకర్త కొందరు మహిళలకు మాయమాటలు చెప్పి చీటీలు వేయిస్తోంది. ఆమె వద్దకు చీటీల నడుపుతూ, అధిక నగదు వసూళ్లకు పాల్పడుతోందని మదనపల్లె మండలం చిప్పిలికి చెందిన దేవేంద్ర ఆరోపించారు. విచారించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ✦ గిరిజన సంఘాల అధికారుల సమావేశాల్లో ప్రాధాన్యం ఇవ్వడం లేదని, భాజపా రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షుడు బొజ్జన్న విన్నవించారు.

కంప చెట్లే ప్రహరీ

రామసముద్రం, న్యూస్‌టుడే: రామసముద్రం మండలం చెంబకూరులోని పశువైద్య కేంద్రానికి ప్రహరీ సౌకర్యం లేదు. భవనానికి హద్దుగా వేసిన కంచెకు నాటిన కట్టెలే ఏపుగా పెరిగి కంప చెట్లుగా తయారయ్యాయి. స్థలం కూడా ఆక్రమణకు గురయ్యే ప్రమాదం ఉంది. కంప చెట్లను తొలగించి కేంద్రానికి ప్రహరీ సౌకర్యం కల్పించాల్సి ఉంది. ఈ విషయంపై పశువైద్యాధికారిణి దివ్యను వివరణ కోరగా ప్రహరీ నిర్మాణానికి ప్రభుత్వానికి నివేదిక పంపినట్లు తెలిపారు.

అధికారులు గైర్హాజరైతే ఎవరితో చర్చించాలి

మండల సమావేశంలో ఎంపీపీ ఆగ్రహం

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: మండల సమావేశానికి అధికారులు గైర్హాజరైతే సంబంధిత శాఖల ప్రగతిపై ఎవరితో చర్చించాలి.. ఇకనైనా సమావేశానికి హాజరు కావాలని పీటీఎం ఎంపీపీ మహమూద్ సూచించారు. పీటీఎంలోని మండల కార్యాలయంలో సాధారణ సర్వసభ్య సమావేశం సోమవారం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ పలు అంశాలపై సమావేశాన్ని చక్కగా నిర్వహిస్తే బాగుంటుందని, నామమాత్రంగా నిర్వహించడం తగదని పేర్కొన్నారు. పలు శాఖల అధికారులు మండల ప్రగతిపై సమావేశంలో వివరించారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యుడు శివన్న, వైస్ ఎంపీపీ శోభ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ మహమూద్, చిత్రంలో ఎంపీడీవో ప్రతాప్‌రెడ్డి, పలు శాఖల అధికారులు

ఆశల బంధం.. అడుగడునా గండం

రామసముద్రం, న్యూస్‌టుడే: డబుల్ రోడ్డు నిర్మిస్తామని ఆశ పెట్టడమే కానీ.. అదెప్పుడు నెరవేర్చుతారో తెలియదు కానీ.. ప్రమాదాలు జరగకుండా కనీసం గోతులైనా పూడ్చాలని వాహన చోదకులు వేడుకుంటున్నారు. రాజకీయ నాయకులకు చెంబకూరు-మదనపల్లె డబుల్ రోడ్డు నిర్మాణం ఎన్నికల హామీగా మారింది. 20 కిలోమీటర్ల పొడవైన ఈ సింగిల్ రోడ్డుకు కొన్నేళ్లుగా మరమ్మతులు లేకపోవడంతో గోతులమయమైంది. మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని ఆర్‌అండ్‌బీ ఏఈ బూరయ్య తెలిపారు.

అన్నదాన ట్రస్టుకు రూ.50 వేల విరాళం

సాయిలోకేష్‌ను సన్మానిస్తున్న అన్నదాన ట్రస్టు సభ్యులు

ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె మల్లయ్యకొండ మల్లికార్జునస్వామి సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ (అన్నదాన ట్రస్టు)కు భాజపా జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్ రూ.50వేలు విరాళం అందజేశారు. సోమవారం అన్నదాన కేంద్రంలో ట్రస్టు ఛైర్మన్ రాజశేఖర్‌రెడ్డికి నగదు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు సాయిలోకేష్‌ను స్వామి వారి చిత్రపటం అందజేసి సత్కరించారు. ఆయన వెంట భాజపా మండల అధ్యక్షుడు వెంకటరమణ, శంకర్‌రెడ్డి, లక్ష్మయ్య, రాఘవరెడ్డి ఉన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION) MADANAPALLI

E.A 14/2024
O.E.P 4/2023
O.S 679/2004

PETITIONER/CLAIMANT/THIRD PARTY
NADELLA VENKATA SWAMY NAIDU
//VS//
RESPONDENTS/LR's of DHR
P.RAHAMATHULLA KHAN (Died) & Others

To,
R8) KAREEMUNISA, W/o ASLAM BASHA, Door No. 19-93-1750 Upstairs, Agarthala Street, Madanapalli.
R10) MUHEEN TAJ W/o FAIROZ KHAN, Door No. IV-153, Patel Road, Nursing Home Lane, Madanapalli Town.

NOTICE

పై E.P కేసులో మీపై క్లెయిమ్ పిటీషన్ దాఖలు చేసిన విషయంగా మీరు 05.03.2026వ తేదీన ఉదయం 10.30 ని॥లకు పై కోర్టులో మీరు ఇరువురు హాజరు కావలెను. లేని పిమ్మట మీ పరోక్షమున తీర్పు వెల్లడించబడును.

(By Order of the Court)
G.M. Reddy, M.Com., LL.B,
G.Mallikarjuna, M.Com., LL.B
Y.Monahar Reddy, B.Com., B.L
Advocates, Madanapalli,
Cell: 94940 68878.

కల్యాణోత్సవంలో శివపార్వతులు

వీరశైవ జంగమ సంఘం ఆధ్వర్యంలో ఖడ్గవీరుల విన్యాసాలు

బ్రహ్మరథంపై విహరిస్తున్న స్వామివారు

కల్యాణం కమనీయం.. రథోత్సవం సమ్మోహనం

రామసముద్రం, మదనపల్లె అర్బన్, ములకలచెరువు, సోమల, న్యూస్‌టుడే: శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం పలు ప్రాంతాల్లో రథోత్సవాలు, కల్యాణోత్సవాలు వైభవంగా నిర్వహించారు. రామసముద్రం మండలం వాలీశ్వరస్వామి కొండపై స్వామివారి కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. మదనపల్లె మండలం మడికయ్యల శివాలయం, సీటీఎం అల్లక్కతోపు కాశీ విశ్వేశ్వరాలయం, రేగడలోని మల్లికార్జునస్వామి ఆలయం, బ్రాహ్మణవీధి కాశీవిశ్వేశ్వర ఆలయంలో కల్యాణోత్సవాలు ఘనంగా జరిగాయి.

అలరించిన విన్యాసాలు

పుంగనూరు: నగరివీధిలో వీరశైవ జంగమ సంఘం ఆధ్వర్యంలో అగ్నిగుండ ప్రవేశం, పుష్పపల్లకిపై పార్వతీపరమేశ్వరుల ఊరేగింపు చేపట్టారు. ఖడ్గవీరుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

పట్టువస్త్రాల సమర్పణ

రొంపిచెర్ల : బొమ్మయ్యగారిపల్లె పంచాయతీ కట్టకింద శివాలయంలో ఆదిదంపతుల కల్యాణోత్సవానికి పుంగనూరు తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు.

వైభవంగా వీరభద్రస్వామి తిరుణాల

ములకలచెరువు, న్యూస్‌టుడే: సోంపల్లె పంచాయతీ బత్తినవారిపల్లెలో వెలసిన శ్రీవీరభద్రస్వామి తిరుణాల సోమవారం ఘనంగా నిర్వహించారు. స్వామివారిని గొడుగుపై ప్రత్యేకంగా అలంకరించి పలు వీధుల్లో ఊరేగించారు. వాల్మీకులు నిర్వహించిన కత్తిసాము ఆకట్టుకుంది.

పెద్దతిప్పసముద్రం: టి.సదుం పంచాయతీ సంఘమేశ్వర ఆలయంలో కల్యాణోత్సవం, రథోత్సవం వైభవంగా జరిగాయి. మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ పి.శ్రీనాథరెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. లోకాయుక్త జస్టిస్ లక్ష్మణ్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్, భాజపా జిల్లా అధ్యక్షుడు సాయిలోకేష్, కుడుము శ్రీనివాసులు, ఆనంద్‌రెడ్డి, పాలగిరి సిద్ధ పాల్గొన్నారు.

మల్లయ్యకొండపై మల్లన్న వైభవం

తంబళ్లపల్లె, ములకలచెరువు: తంబళ్లపల్లె సమీపంలోని మల్లయ్యకొండ మల్లన్న రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు జాగారం ఉండి స్వామి వారి మొరవణిని తిలకించారు. అర్చకులు ఈశ్వరప్పస్వామి వారికి తీర్థప్రసాదాలు అందజేశారు.

పుదిపట్లలో ప్రత్యేక అలంకరణలో పంచలింగేశ్వరస్వామి

నిమ్మనపల్లె: తవలం పంచాయతీలోని శ్రీనేలమల్లేశ్వరస్వామి రథోత్సవం సోమవారం వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, తెదేపా రాష్ట్ర తెలుగుయువత అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు, నియోజకవర్గ నాయకులు బాబురెడ్డి స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

చౌడేపల్లె: అభీష్టద మృత్యుంజయేశ్వర స్వామి, పుదిపట్ల పంచలింగేశ్వర స్వామి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి బోయకొండ గంగమ్మను దర్శించుకున్నారు.

20 నుంచి బ్రహ్మోత్సవాలు

కల్లూరు, న్యూస్‌టుడే: మంగళంపేటలోని పురాతన శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో తితిదే ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి మార్చి 2వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం నుంచి 19వ తేదీ వరకు మహా సంప్రోక్షణ పూజలు జరుగుతాయన్నారు. 20న అంకురార్పణ, 21న ధ్వజారోహణం, పల్లకీ ఉత్సవం, 22న చిన్నశేష, హంస వాహన సేవలు, 23న ముత్యపుపందిరి, సింహ; 24న కల్పవృక్ష, హనుమంత; 25న సర్వభూపాల, గరుడ వాహన సేవలు, కల్యాణోత్సవం, 26న సూర్యప్రభ, చంద్రప్రభ; 27న మోహినీ, గజ వాహనసేవలు, 28న రథోత్సవం, అశ్వవాహనసేవ, మార్చి ఒకటిన చక్రస్నానం, గ్రామోత్సవం, 2న పుష్పయోగం నిర్వహిస్తారు.

ఉత్సవాలకు సిద్ధమైన శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయం

అగస్త్యీశ్వరస్వామి తిరునాళ్లకు సర్వం సిద్ధం

పుంగనూరు, న్యూస్‌టుడే: పుంగనూరు మండలంలోని అగస్త్యీశ్వరస్వామి కొండపై బుధవారం తిరునాళ్ల నిర్వహించడానికి సర్వంసిద్ధం చేశారు. ఈ నెల 10న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 19న ముగుస్తాయి. ఇందులో భాగంగా మంగళవారం జరిగే కల్యాణోత్సవం, రథోత్సవం, బుధవారం నిర్వహించే తిరునాళ్లకు ఉమ్మడి చిత్తూరు జిల్లా నలుమూలల నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు వేల సంఖ్యలో తరలివస్తారు. నిర్వాహకులు మౌలిక వసతులు కల్పించగా, పలువురు అన్నదానం చేయనున్నారు. ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు.

తంబళ్లపల్లెలో తెదేపాకు పూర్వ వైభవం

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీకి తంబళ్లపల్లె నియోజకవర్గంలో త్వరలో పూర్వ వైభవం రానుందని మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ యాదవ్ తెలిపారు. టి.సదుంలో పాపాఘ్ని నది ఒడ్డున జరిగిన సంఘమేశ్వర రథోత్సవానికి ఆయన హాజరయ్యారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల పార్టీ కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు ఆయన్ను సోమవారం కలసి, తమ సమస్యలు వివరించారు. నియోజకవర్గంలో పార్టీకి ఇన్‌ఛార్జిని నియమించకపోవడంతో ఆయా మండలాల అధికారులు తమ మాట వినడం లేదని, తమ పనులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని, వైకాపా నాయకుల మాటే చెల్లుబాటు అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ మాట్లాడుతూ త్వరలో పార్టీతో పాటు సీఎం, మంత్రి లోకేశ్ నిర్ణయం తీసుకుని తంబళ్లపల్లెకు కన్వీనర్‌ను నియమిస్తారని తెలిపారు. సమావేశంలో పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఆనందరెడ్డి, ఈశ్వరప్ప, పాలగిరి సిద్ధ, బిల్డర్ రమణ, కుడుం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రాజశ్రీ అదనపు సివిల్ జడ్జి కోర్టు, మదనపల్లె
In the Court of the Civil Judge (Sr. Division), Madanapalle
O.S. No. 38 of 2024

Mr. M.D.జమీరుద్దీన్ - వాదులు
Mr. E.ప్రసాద్ & Others - ప్రతివాదులు

Notice to ప్రతివాది Nos. 3 Mr. ఎం.రసూల్ ఖాన్, వయస్సు 52 సం॥లు, తండ్రి ఎం.లాల్ ఖాన్, C/o D.No. 14-1-4-5, మహారాజ ఏజెన్సీస్, కిరణ్ కాంప్లెక్స్, సీటీఎం రోడ్డు, మదనపల్లె టౌన్, అన్నమయ్య జిల్లా - 517325.
4. Mrs. మాయన సుజాత్ ఖాన్, వయస్సు 37 సం॥లు, భర్త ఎం.రసూల్ ఖాన్, డి.నెం. 14-1-4-5, మహారాజ్ ఏజెన్సీస్, కిరణ్ కాంప్లెక్స్, సీటీఎం రోడ్డు, మదనపల్లె టౌన్, అన్నమయ్య జిల్లా - 517325.
7. The Body of Creditors of Mr. Mohammad Iqbal Khan of Madanapalle Mandalam, Nimmanapalle Mandalam and Rayachoty Mandalam.

పై నెంబర్ గల కేసును వాది తన వద్ద మీరు ప్రతివాదులు Nos 3 and 4 అప్పుగా తీసుకొన్న సొమ్మును వాపసు ఇవ్వక మీ పేరిట (Def Nos 3 & 4) ఉన్న ఆస్తులపై మీరు తప్పుడు పత్రాలను సృష్టించారని, వాటిని రద్దుపరచాలని దాఖలు చేసిన పై కేసులో మీరు ప్రతివాదులు Nos 3 & 4గా వున్నారని, సదరు కేసు Dt: 10.03.2026కి వాయిదా ఉన్నదని పై కోర్టు నందు మీరు ఉదయం 10.30 గం॥ పై కోర్టు నందు సదరు వాయిదాకు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. మరియు సదరు కేసులో Def No. 7గా ఉన్న innocent General public వద్ద కూడా Def No. 3 and 4 కొన్ని అప్పులు చేసి అట్టివారికి కూడా సదరు మీరు ప్రతివాదులు Nos 3 and 4 మోసం చేశారని, తప్పుడు పత్రాలను సృష్టించారని, అట్టి జనరల్ పబ్లిక్ ఎవ్వరైననూ పై తెలిపిన కేసు నందు తమకు జరిగిన అన్యాయాన్ని కూడా పై తెలిపిన కోర్టు నందు 10.03.2026వ తేదీన హాజరై తమ ఆక్షేపణలు కోర్టు వారికి తెలుపుకోవచ్చును. అట్లు మీరు అనగా Def Nos. 3, 4 and 7 Publication Noticeకు స్పందించకపోయిన పై కేసును మీ పరోక్షములో కోర్టు వారు తీర్మానించెదరని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

// By Order //
మదనపల్లె
తేదీ : 16.02.2026
సరస విద్యా సాగర్, BA, LL.B., అడ్వకేట్, మదనపల్లె.

డ్రైవర్ సమయస్ఫూర్తితో ప్రయాణికులు సురక్షితం

పుంగనూరు, న్యూస్‌టుడే: బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో బస్సును పక్కకు తీసుకెళ్లి ఆపేయడంతో 60 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డ ఘటన సోమవారం స్థానిక అంబేడ్కర్ కూడలిలో చోటుచేసుకుంది. పలమనేరు నుంచి మదనపల్లెకు 60 మంది ప్రయాణికులతో వెళ్తున్న పలమనేరు డిపో బస్సు అంబేడ్కర్ కూడలి చేరుకోగానే డ్రైవర్ రమేష్‌కు కడుపు నొప్పి తీవ్రమైంది. వెంటనే డ్రైవర్ బస్సును పక్కకు తీసుకెళ్లి ఆపేశారు. ప్రయాణికులు ఆయన్ను ఏరియా ఆస్పత్రికి తరలించారు.

కారు ఢీకొని ముగ్గురికి గాయాలు

మదనపల్లె గ్రామీణ: ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొని ముగ్గురు గాయపడ్డ ఘటన కురబలకోట మండలం చెన్నామర్రిమిట్ట వద్ద జరిగింది. బాధితుల కథనం మేరకు.. పెద్ద తిప్పసముద్రానికి చెందిన కరీముల్లా, అక్బర్, సౌఖత్‌లు గ్యాస్‌వర్క్ కార్మికులుగా పనిచేస్తున్నారు. సోమవారం ఉదయం ద్విచక్ర వాహనంలో పనుల నిమిత్తం మదనపల్లె వస్తుండగా మార్గంమధ్యలో చెన్నామర్రిమిట్ట వద్ద ఎదురుగా వస్తున్న కారు ఢీకొంది. ఈ ఘటనలో గాయపడ్డ వీరిని 108లో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బాలిక అదృశ్యం.. మదనపల్లె గ్రామీణ: ఏడేళ్ల బాలిక అదృశ్యమైన ఘటన సోమవారం మదనపల్లెలో చోటుచేసుకుంది. డీఎస్పీ మహేంద్ర కథనం మేరకు.. స్థానిక కాట్లాటపల్లె రోడ్డులో నివాసముంటున్న గోపినాథ్ కుమార్తె రుషికప్రియ ప్రైవేటు పాఠశాలలో రెండో తరగతి చదువుతోంది. సాయంత్రం రోడ్డుపై ఆడుకుంటూ కనిపించకుండా పోయింది. తల్లిదండ్రులు చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోవడంతో ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు. బాలిక కనిపిస్తే వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ 9440796739, 9440796740కు సమాచారం ఇవ్వాలని డీఎస్పీ కోరారు.

మామిడి చెట్ల ధ్వంసం.. కల్లూరు, న్యూస్‌టుడే: కల్లూరు - చిత్తూరు మార్గంలోని ఎద్దలవారిపల్లె సమీపంలో ఒంటరి ఏనుగు మామిడి తోటల్లో బీభత్సం చేసింది.

వస్తోంది వేసవి.. సురక్షిత నీరేది?

సక్రమంగా సేవలు అందించని తాగునీటి ప్లాంట్లు

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: వేసవి వస్తేనే తాగునీటికి కటకట ఎదురవుతుంది. దాహార్తి సమస్యలు ఉత్పన్నం కాకుండా ముందస్తు కార్యాచరణ చేపడితేనే ప్రజలకు ఇక్కట్లు ఎదురుకావు. శుద్ధి చేసిన నీటిని అందించేందుకు ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్లు మొరాయించడంతో ప్రజల ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావు.

మదనపల్లెలో భేష్

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: మదనపల్లె పురపాలిక ఆధ్వర్యంలో పట్టణంలో 12 ప్రాంతాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేశారు. వీటి నిర్వహణ సక్రమంగా ఉండటంతో అన్నీ సక్రమంగా పని చేస్తున్నాయి. ప్రజలకు ఉచితంగా శుద్ధజలాలను అందిస్తున్నాయి.

బి.కొత్తకోట ప్రభుత్వాసుపత్రిలో మూతపడ్డ ప్లాంటు

పనిచేస్తున్నవి రెండే..

బి.కొత్తకోటలో నగర పంచాయతీ కార్యాలయం, రంగసముద్రంరోడ్డు, ప్రభుత్వాసుపత్రి ఆవరణాల్లో నీటిశుద్ధి యంత్రాలు పనిచేయకపోవడంతో ఉచిత నీటి సరఫరా ఏడాది కిందటే ఆగిపోయింది. దీంతో పలు ప్రాంతాల ప్రజలు ప్రైవేటు ప్లాంట్లను ఆశ్రయిస్తున్నారు. ప్రస్తుతం బీసీకాలనీ, సింహంవీధి(గడ్డబాయి) ప్రాంతాల్లోని ప్లాంట్లు మాత్రమే ప్రజల దాహార్తిని తీరుస్తున్నాయి. వేసవి సమీపిస్తున్న తరుణంలో తాగునీటి అవసరాలు పెరుగుతున్నందున యంత్రాలకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

తొమ్మిదికి మూడే..

పుంగనూరు, న్యూస్‌టుడే: పుంగనూరు పట్టణ ప్రజలకు శుద్ధజలం అందించేందుకు ఏర్పాటు చేసిన ఆర్వోప్లాంట్లు సక్రమంగా పనిచేయడం లేదు. పట్టణంలో తొమ్మిది చోట్ల వీటిని పురపాలిక ఏర్పాటు చేసింది. ప్రస్తుతం మూడు చోట్ల మాత్రమే పనిచేస్తున్నాయి. మిగిలిన ప్రాంతాల్లో ప్రజలు ప్రైవేటు ఆర్వోప్లాంట్లను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇదే అదునుగా ఒక్కో క్యాను రూ.10 నుంచి రూ.25కు విక్రయిస్తున్నారు. పురపాలిక రోజు మార్చి రోజు కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్న నీరు తాగడానికి ఉపయోగపడక పోవడంతో ప్రజలు ప్రైవేటు క్యాన్లను కొని గొంతు తడుపుకొంటున్నారు.

చర్యలు తీసుకుంటాం

తాగునీటి ప్లాంట్ల పునరుద్ధరణకు చర్యలు తీసుకుంటున్నాం. నగర పంచాయతీ ఆవరణలోని ప్లాంట్ మరమ్మతుకు టెండర్లు పిలిచాం. రంగసముద్రం రోడ్డు, ప్రభుత్వాసుపత్రుల్లోని ప్లాంట్లకు త్వరలోనే మరమ్మతులు చేయించి వాటర్‌మెన్‌లను నియమించి సురక్షిత తాగునీటిని ఉచితంగా సరఫరా చేస్తాం.
- రమాదేవి, కమిషనరు

జనరల్ నోటీసు

నా కక్షికర్త ఎం.కిరణ్‌కుమార్, తండ్రి ఎం. అల్లమా ప్రభు, సొసైటీ కాలనీ, మదనపల్లె టౌన్ నందు కాపురం ఉండు నా కక్షికర్త తరపున యావన్మందికీ తెలియజేయడం ఏమనగా కర్ణాటక రాష్ట్రం, బెంగళూరు సిటీ, ఫ్లాట్ నెం. 108, ఫస్ట్ ఫ్లోర్, 4th Cross, Mahaveer Jasper, Nrupathunga Nagar, J.P. Nagar, 7th Phase, Bangalore city నందు కాపురం ఉండు ఆంజనేయులు భార్య బండి అనసూయమ్మ అను ఆమె షెడ్యూలు దాఖలా ఆస్తిని తేదీ 15.10.2024వ తేదీన రూ.70,00,000/- అమ్ముటకు విక్రయ అగ్రిమెంట్ వ్రాయించి ఇచ్చి అడ్వాన్స్‌గా 68,00,000/- రెండు దఫాలుగా తీసుకొని, నిల్వపైకం రూ.2,00,000/- తీసుకొని రిజిస్టర్ చేయించి ఇచ్చుటకు ఒప్పుకోనందున నా కక్షికర్త మహారాజశ్రీ మదనపల్లి 2వ అదనపు జిల్లా కోర్టు నందు O.S.27/2025 అను కేసును దాఖలు పరిచివున్నారు. సదరు కేసు పెండింగ్‌లో ఉండగా, ప్రస్తుతం పై కనిన అనసూయమ్మ, వండ్లకుంట ప్రకాష్, తండ్రి వండ్లకుంట సత్యనారాయణ మరియు ఎస్. సయ్యద్ బాషా, తండ్రి ఎస్.అబ్దుల్ జలీల్ అను వార్ల ప్రోద్భలంతో ఇతరులకు అమ్ముటకు ప్రయత్నం చేయుచున్నారని రూఢీగా తెలియవచ్చినది. పై షెడ్యూలు ఆస్తిపై వ్యాజ్యము కోర్టులో పెండింగ్‌లో ఉన్నందున ఈ ఆస్తిని ఇతరులు పై కనిన అనసూయమ్మ నుండి కొన్ననూ, ఏ విధమైన లావాదేవీలు జరిపిననూ చట్టరీత్యా చెల్లనేరవు. కావున ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడం ఏమనగా ఈ ఆస్తిని ఎవ్వరూ కొనరాదు. అట్లు కొనిన అది చట్టరీత్యా చెల్లనేరదు.

SCHEDULE

Old Chittoor District, Present Annamayya District, Madanapalle Mandal, Pothabolu Revenue Village,
1. S.No. 141/A2/A measuring Ac 1.60 cents full Paiki half share
2. S.No. 141/A2/E measuring Ac 0.60 cents full Paiki half share

K.Krishna Murthy, Advocate, Madanapalle.

త్రికోటేశ్వరుని ఆదాయం రూ.1,95,81,848

నరసరావుపేట అర్బన్: మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండపై త్రికోటేశ్వరస్వామికి రూ.1,95,81,848 ఆదాయం లభించినట్లు ఈవో చంద్రశేఖరరావు తెలిపారు. సోమవారం ఉదయం హుండీల ఆదాయం లెక్కించారు. టికెట్ల విక్రయం ద్వారా రూ.77,78,318, హుండీల నుంచి రూ.75,52,700, అన్నదానం హుండీ నుంచి రూ.1,20,105, లడ్డూల విక్రయం ద్వారా రూ.24,56,640, అరిసె ప్రసాదం అమ్మకం నుంచి రూ.16,74,085 ఆదాయం లభించింది. బంగారం 3.055 గ్రాములు, వెండి 278.900 గ్రాములు, 13 అమెరికన్ డాలర్లు భక్తులు స్వామికి సమర్పించారు. గత ఏడాదితో పోల్చితే రూ.18,13,676 అదనపు ఆదాయం లభించినట్లు ఈవో తెలిపారు. లెక్కింపు ప్రక్రియను ముఖ్య ఉత్సవ అధికారి బి.శ్రీనివాసరావు, పరిశీలకులు మంజూష, మీనా వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

పది పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు

మాట్లాడుతున్న జేసీ భావన, డీఈవో శ్రీనివాస్

బాపట్ల: మార్చి 16 నుంచి ఏప్రిల్ ఒకటి వరకు పదోతరగతి పరీక్షల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను జేసీ భావన ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన సమీక్షలో ఆమె మాట్లాడారు. పరీక్షలు ఉ.9.30 నుంచి మ.12.45 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. విద్యార్థులు ఉ.9 గంటలకల్లా కేంద్రాలకు చేరుకోవాలన్నారు. జిల్లాలో మొత్తం 15,944 మంది పరీక్షలు రాస్తున్నారని, పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. పరీక్షా కేంద్రాలను ఆర్డీవోలు, డీఈవో, తహసీల్దార్లు, ఎంఈవోలు సందర్శించి వసతులు పరిశీలించాలన్నారు. సమస్యలు ఉంటే ముందుగానే గుర్తించి సదుపాయాలు కల్పించాలని చెప్పారు. సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకోవడానికి ఆర్టీసీ అధికారులు బస్సులు నడపాలన్నారు. డీఈవో శ్రీనివాసులు పాల్గొన్నారు.

వెబ్ డెవలపర్ కోర్సులో ఉచిత శిక్షణ

చీరాల, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకులకు వెబ్ డెవలపర్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ జిల్లా అధికారి ఎం.మాధవి తెలిపారు. చీరాల ప్రభుత్వ మహిళా కళాశాలలో మూడు నెలలపాటు సాగే శిక్షణకు ఇంటర్, డిగ్రీ, బీటెక్ చదివిన వారు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న 18 నుంచి 30 ఏళ్ల లోపు వారు దరఖాస్తులను ఈనెల 20 లోపు అందజేయాలన్నారు. శిక్షణార్థులకు ధ్రువపత్రాలు అందజేయనున్నట్లు వివరించారు. వివరాలకు 79814 43777 నంబరులో సంప్రదించాలని సూచించారు.

సమస్యలు తీర్చేలా.. సేవలు మెరుగ్గా అందించేలా..

బాపట్ల కలెక్టర్ వినోద్‌కుమార్ ప్రత్యేక పంథా

ఈనాడు, అమరావతి

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాధ్యతలు స్వీకరించిన అయిదు నెలల్లోనే బాపట్ల కలెక్టర్ వినోద్‌కుమార్ ప్రజలకు సేవ చేయడంలో తనదైన పంథాలో ముందుకెళుతున్నారు. అధికారులంతా తప్పనిసరిగా ఐడీకార్డులు ధరించాలని అప్పుడే ప్రజలు వారిని గుర్తించడానికి సులువని ఆదేశించారు. అధికారులు, సందర్శకులు ఆయనను కలవడానికి వీలుగా రోజూ ఉదయం 11 నుంచి 12 గంటల వరకు విజిటింగ్ అవర్ ఏర్పాటుచేశారు. ప్రతి కార్యాలయంలో ఇదే తరహాలో అమలు చేయాలని సూచించారు. కలెక్టరేట్‌కు వచ్చే వాహనదారులు, అధికారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నిబంధన అమలు చేస్తున్నారు.

పరిష్కారాల్లో అలసత్వానికి 'పింక్' తో చెక్.. పీజీఆర్ఎస్‌లో ఒకే సమస్యపై పదే పదే అర్జీలు పునరావృతమవుతుండటంపై వాస్తవాలు నిగ్గుతేల్చడం ద్వారా సరిశక్తి విధానానికి శ్రీకారం చుట్టారు. అర్జీదారు రిసెప్షన్ వద్దకు వచ్చినప్పుడు అతని ఆధార్ లేదా ఫోన్‌నంబర్ ఆధారంగా రెండు లేదా అంతకన్నా ఎక్కువసార్లు పీజీఆర్ఎస్‌కు వచ్చి ఉంటే సంబంధిత అధికారులను వెంటనే పిలిపించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. దాని పరిష్కారానికి అవసరమైన వివరాలు నమోదు చేస్తున్నారు. అది కలెక్టర్ వద్దకు తీసుకెళ్తారు. ఈ షీట్ ఏర్పాటు చేసినప్పటి నుంచి అధికారులు అప్రమత్తమయ్యారు. ఇప్పటివరకు 200 వరకు అధికారుల దృష్టికి వచ్చినట్లు తెలుస్తోంది.

'బాపట్ల సేవాసేతు'తో భరోసా

రాష్ట్ర ప్రభుత్వం పీ4 స్ఫూర్తితో 'బాపట్ల సేవాసేతు' వేదికతో కలెక్టర్ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందుకోసం 'బాపట్ల.ఈఎస్‌.కామ్' పేరుతో వెబ్‌సైట్ రూపొందించారు. ఇందులో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతుల వివరాలు పొందుపరిచారు. దాతలు ఎవరైనా ఈ వెబ్‌సైట్ ద్వారా ఆసక్తిగా తెలుసుకుని ఆన్‌లైన్ లేదా సంబంధిత అధికారులను నేరుగా సంప్రదించి సహాయం అందించవచ్చు. దాతల ద్వారా అందిన వస్తువుల వివరాలు, వాటి బిల్లులు, వినియోగస్థితి వంటి సమాచారాన్ని పూర్తిగా వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేస్తారు. ఇక్కడ దాత సైతం క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా తాను అందించిన వస్తువు వినియోగ పరిస్థితి తెలుసుకునే వెసులుబాటు కల్పించారు. ఇప్పటికే పలువురు సేవాసేతు వేదికగా సేవలు అందిస్తున్నారు.

347 ఎకరాలతో భూ బ్యాంకు

సుమారు 74 కిలోమీటర్ల తీరప్రాంతం ఉన్న బాపట్ల జిల్లాలో పారిశ్రామిక రంగం అభివృద్ధిపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ క్రమంలోనే కలెక్టర్ భూ బ్యాంకు ఏర్పాటు చేశారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించి, ఆ వివరాలను ప్రత్యేకంగా నమోదు చేయిస్తున్నారు. 'భూ బ్యాంకు' పేరుతో ఏర్పాటైన పైలట్‌లో గ్రామాల వారీగా భూముల సర్వే నంబర్లు, హద్దు ప్రస్తుత స్థితి, అక్కడ ఏ తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి అనువుగా ఉంటాయి. ఇలా అనేక వివరాలు నమోదు చేయించారు. ఇప్పటివరకు 347 ఎకరాలు భూ బ్యాంకులో నమోదైనట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ 'ఈనాడు'కు తెలిపారు.

పార్కింగ్‌కు రెండెకరాలేనా?

సూర్యలంకలో

సూర్యలంక బీచ్‌ను జాతీయ పర్యాటక కేంద్రంగా ప్రభుత్వం తీర్చిదిద్దుతోంది. మౌలిక వసతుల కల్పన పనులు జరుగుతున్నాయి. ప్రముఖ ఆతిథ్య సంస్థలకు హోటళ్లు, రిసార్టుల నిర్మాణానికి బీచ్‌కు సమీపంలోనే భూములను ప్రభుత్వం కేటాయించింది. అయితే వాహనాల పార్కింగ్‌కు కేవలం రెండు ఎకరాలు మాత్రమే కేటాయించారు. కార్తిక పౌర్ణమి, ఇతర ఉత్సవాల సమయంలో వేల సంఖ్యలో వచ్చే వాహనాలకు ఇది ఏ మాత్రం సరిపోదు. సామాన్యులు తీవ్రంగా ఇబ్బంది పడతారు.

సూర్యలంకలో ప్రభుత్వ భూమి

న్యూస్‌టుడే, బాపట్ల

సూర్యలంక పర్యాటక పరంగానే కాకుండా ఆధ్యాత్మికంగా ప్రముఖ కేంద్రం. కార్తిక పౌర్ణమి రోజు సముద్రంలో పుణ్యస్నానాలు చేయటానికి లక్షన్నర మంది వరకు భక్తులు వస్తారు. అదేమాసంలో వారాంతంలో భారీసంఖ్యలో తరలి వస్తారు. ఇన్నాళ్లూ భక్తులు, పర్యాటకుల వాహనాలకు స్థానిక ప్రభుత్వ భూమితో పాటు ప్రైవేటు, అటవీ భూమిలో అధికారులు పార్కింగ్ సౌకర్యం కల్పిస్తున్నారు. అత్యంత రద్దీగా ఉండే సమయంలో పార్కింగ్‌కు ఎనిమిది నుంచి పది ఎకరాల అవసరం ఉంటుంది.

25 ఎకరాల ప్రభుత్వ భూమి .. ప్రసుత్తం బీచ్‌లో రూ.97.52 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన, సుందరీకరణ పనులు చేస్తున్నారు. సూర్యలంకలో 25 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఐటీసీ ఐదు నక్షత్రాల హోటల్ నిర్మాణానికి 8 ఎకరాలు, హిల్టన్ సంస్థ హోటల్‌కు 6 ఎకరాలు, శుభం హోటల్‌కు రెండు ఎకరాల చొప్పున ప్రభుత్వం కేటాయించింది. పర్యాటక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ భవనాన్ని మూడు ఎకరాల్లో నిర్మిస్తున్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణానికి రెండు నుంచి మూడు ఎకరాల భూమి పోతోంది. వాహనాల పార్కింగ్‌కు కేవలం రెండు ఎకరాలు మాత్రమే కేటాయించారు. ప్రత్యేక వేడుకల సందర్భంలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతాయి.

ప్రైవేటు భూముల్లో స్థిరాస్తి వెంచర్లు

ఇన్నాళ్లూ వాహనాల పార్కింగ్‌కు వినియోగిస్తున్న నాలుగు ఎకరాల ప్రైవేటు భూముల్లో స్థిరాస్తి సంస్థ వెంచర్ వేసి ప్లాట్లు విక్రయిస్తోంది. హోటళ్లు, రెస్టారెంట్ల నిర్మాణం చేపడుతున్నారు. ఇక నుంచి ఆ భూమిలో వాహనాలు నిలపటం కుదరదు. బీచ్‌కు కి.మీ. దూరంలో ఖాళీగా ఉన్న అటవీశాఖ భూమిలో వాహనాలు నిలిపి పర్యాటకులు, భక్తులు నడిచి వెళ్లాల్సి ఉంటుంది. భారీవర్షాలు వస్తే పరవాగు పొంగి అటవీ భూముల్లో వాహనాల పార్కింగ్ సాధ్యపడదు. కార్తికమాసం, ఇతర ఉత్సవాలు నిర్వహించే సమయంలో వాహనాల పార్కింగ్ సమస్య వస్తుంది. దీనిపై ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ సూర్యలంకలో వాహనాల పార్కింగ్‌కు కేవలం రెండెకరాలు కేటాయింపు విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళతానని, మరింత భూమి కేటాయించాలని కోరతానన్నారు.

మంచంలోనే బతుకు.. మహా కష్టంగా మెతుకు

న్యూస్‌టుడే, బాపట్ల టౌన్, రేపల్లె అర్బన్

పింఛను అందిస్తే బాధితులకు సాంత్వన

కాయకష్టంతో ఆకలి తీర్చుకునే కూలీలు. రోజూ పనికిపోయి బతికే కష్టజీవులు. జ్వరం వస్తేనే ఆందోళన చెందే పరిస్థితి. అలాంటిది వారి బతుకు మంచానికే పరిమితమని తెలిస్తే ఊహించడానికే కష్టం. ఒకరు విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు కింద పడిపోవడంతో వెన్ను విరిగింది. మరొకరు బ్రెయిన్ స్ట్రోక్‌తో నడవలేని స్థితిలో మంచంలోనే కాలం వెళ్లదీస్తున్నారు. పింఛను అయినా వస్తుందనుకుంటే అదీ అందడం లేదు. ఆర్థికంగా నలిగిపోతూ ప్రభుత్వ సాయం కోసం దీనంగా ఎదురుచూస్తున్నారు.

కాలు, చేయి పడిపోయి..

బాపట్ల మండల పరిధి పూండ్ల గ్రామానికి చెందిన సీహెచ్ **వినోదకుమారి(45)**కి 2022లో బ్రెయిన్ స్ట్రోక్ వచ్చి ఎడమకాలు, చేయి పడిపోయాయి. వైద్యశాలల చుట్టూ తిప్పినా ఉపయోగం లేకుండా పోయింది. ఇప్పటికే రూ.5 లక్షల వరకు ఖర్చు చేసినట్లు భర్త రవి చెప్పాడు. వీరికి ఒక్కడే కుమారుడు నిహార్ ఐటీఐ చదువుతున్నాడు. కూలి పని చేసుకుంటూనే రవి తన భార్యకు సపర్యలు చేస్తూనే కుమారుడిని చదివిస్తున్నాడు. నెలకు మందుల రూపంలోనే రూ.వేలల్లో ఖర్చవుతుందని తెలిపాడు. ప్రభుత్వం నుంచి పింఛను అయినా వస్తే కొంత ఆసరాగా ఉంటుందని చెప్పాడు. వినోదకుమారి నాలుగేళ్ల నుంచి మంచంలోనే బతుకు వెళ్లదీస్తుండటం గమనార్హం.

☛ ఈ విషయమై అధికారులు మాట్లాడుతూ సదరన్ క్యాంపు ద్వారా దివ్యాంగులుగా ధ్రువీకరణ పత్రం పొందితే పింఛను అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పని చేసే వద్ద కిందపడిపోవడంతో..

వెదుళ్లపల్లి గ్రామానికి చెందిన గురవయ్య దేవమ్మల దంపతులకు మొత్తం 11 మంది సంతానం. అందులో **రమేష్ (26)** అయిదో వాడు. నిత్యం సిమెంట్ పనికి వెళుతుండేవాడు. కుమారుడికి వివాహం చేయాలని తల్లిదండ్రులు కలలు కన్నారు. ఒకరోజు రమేష్ విధి నిర్వహణలో 15 అడుగుల ఎత్తున్న రేకుపై నుంచొని సిమెంట్ బ్రిక్స్ అందిస్తున్నాడు. అక్కడ నుంచి ప్రమాదవశాత్తు కింద పడటంతో వెన్ను విరిగింది. బాధితుడిని పలు ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకెళ్లినా నయం కాలేదు. ప్రైవేటు వైద్యశాలలో చూపించే స్థోమత లేదు. 2024 నుంచి రమేష్ మంచానికే పరిమితమయ్యాడు. తన తల్లి దేవమ్మ రమేష్‌కు సపర్యలు చేస్తోంది. ప్రభుత్వం పింఛను అయినా ఇస్తే ఆసరాగా ఉంటుందని తల్లి దేవమ్మ కన్నీటితో వేడుకుంటోంది.

జేఈఈ మెయిన్స్‌లో వేల్పూరు విద్యార్థి ప్రతిభ

హేమంత్ సాయి కృష్ణ

వేల్పూరు (శావల్యాపురం), న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శావల్యాపురం మండలం వేల్పూరు విద్యార్థి ప్రతిభ కనబరిచాడు. గ్రామానికి చెందిన మానం ఏడుకొండలు కుమారుడు హేమంత్ సాయి కృష్ణ 99.48 శాతం పర్సంటైల్ సాధించాడు. ప్రస్తుతం విజయవాడలోని ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఇతను పదో తరగతి వరకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివాడు. ఇంజినీరింగ్ సీఎస్ఈ గ్రూపులో చేరతానని హేమంత్ తెలిపాడు.

అబ్బురం... అభినందనీయం

ఉండవల్లి రైతులను మెచ్చుకున్న బిల్‌గేట్స్

ఈనాడు, అమరావతి

సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో రైతుల చొరవకు గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్‌గేట్స్ అబ్బురపడ్డారు. సాగు విధానాల్లో ఇక్కడి రైతులు ముందంజలో ఉన్నారని ప్రశంసల వర్షం కురిపించారు. అత్యాధునిక వసతులు లేకపోయినా.. భద్రత ఆంక్షలు దాటుకుని ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడితో కలిసి రాజధాని గ్రామం ఉండవల్లిలోని పొలంలో కలియతిరుగుతూ రైతులతో ముచ్చటించి వారు చెప్పిన విషయాలు విన్నారు. రైతులు ఇచ్చిన వంటకాలు రుచి చూసి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక సేవలు ఎలా దరి చేరాయో రైతులే స్వయంగా ఆయనకు వివరించారు. వ్యవసాయశాఖ ఉన్నతాధికారుల ప్రజెంటేషన్ చూసిన ఆయన.. స్వయంగా పొలంలో వెళ్లి యాప్ పనితీరు పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి అరగంటసేపు రైతులతో మమేకం కావడం.. వారిద్దరూ కొంతదూరం కాలినడకన తిరగడం.. పలు అంశాలపై రైతులను అడిగి తెలుసుకోవడంతో స్థానికులు ఉబ్బితబ్బిబయ్యారు. బిల్‌గేట్స్ వంటి అంతర్జాతీయ స్థాయి వ్యక్తిని చూడడమే గగనమని, అలాంటిది ఆయనే స్వయంగా గ్రామానికి వచ్చి మాతో మాట్లాడడం ఎంతో ఆనందంగా ఉందని రైతులు ఉప్పొంగిపోయారు.

రైతులతో లోకేశ్ కరచాలనం .. ఉండవల్లిలో కార్యక్రమం ముగియగానే బిల్‌గేట్స్, సీఎం చంద్రబాబు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం మంత్రులు లోకేశ్, అచ్చెన్నాయుడు రైతులున్న శిబిరం వద్దకు వచ్చి వారితో కరచాలనం చేసి.. ప్రతి ఒక్కరినీ పలకరించారు. దీంతో రైతులు ఉత్సాహంగా లోకేశ్‌తో మాటలు కలిపారు. అనంతరం పొలంలోకి వెళ్లి అక్కడి రైతులు, గేట్స్ ఫౌండేషన్ యంత్రాంగం, సాంకేతిక సిబ్బందితో ఫొటోలు దిగి మహిళా రైతులతో మాట్లాడారు.

రైతులతో సీఎం చంద్రబాబు, బిల్‌గేట్స్

యాప్ పనితీరు ప్రత్యక్షంగా పరిశీలించారు

ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్ పొలంలో ఎలా పని చేస్తోందో బిల్‌గేట్స్‌కు ప్రత్యక్షంగా చూపించాం. రైతులు యాప్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాక వారికి అందుతున్న సేవలు, డ్రోన్లను బుక్ చేసుకోవడం, అవి మందులు, రసాయనాలు చల్లే విధానాలను ఆయన పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో రైతుల కోసం అమల్లోకి తీసుకొచ్చిన ఈ యాప్ గురించి ఆయన తెలుసుకున్నారు. రైతులు పొలంలో తెగుళ్లు సోకిన పంటను ఫొటో తీసి యాప్‌లో పంపడం.. ఏ తెగులు సోకిందో గుర్తించి.. పరిష్కారం చూపించడం వంటివి ఒక్క రోజులోనే పూర్తవుతాయి. ఇవన్నీ రైతులు చేసి చూపించడంతో ప్రభుత్వ సేవలను బిల్‌గేట్స్ అభినందించారు. రైతులు - బిల్‌గేట్స్ మధ్య ముఖాముఖిని అనువాదం చేశా.
- ఆలమూరు సౌమ్య, ఎథినా ఇన్ఫోనామిక్స్ సంస్థ ప్రతినిధి, గేట్స్ ఫౌండేషన్ ప్రాజెక్టు

నేత్రపర్వం.. ఏకాదశ రుద్రాభిషేకం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: హరోంహర.. హరహర శంభో శంకర నామ స్మరణతో ఆదివారం అర్ధరాత్రి త్రికూట గిరులు మార్మోగాయి. మహాశివరాత్రి పర్వదినాన లింగోద్భవ కాలంలో ఏకాదశ రుద్రాభిషేకం కనుల పండువగా నిర్వహించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత స్వామికి విశేష అభిషేకం చేశారు.

త్రికోటేశ్వరుడికి విశేష పూజలు

ప్రత్యేక పూజలు నిర్వహించారు. జలం, పాలు, పెరుగు, నెయ్యి, చక్కెర, విభూది, పసుపు, కుంకుమ, గంధం, పండ్ల రసాలు, శుష్క ఫలాలు, సుగంధ ద్రవ్యాలతో 11 మార్లు అభిషేకించారు. వంశపారంపర్య ధర్మకర్త రాజా మల్రాజు రామకృష్ణ కొండలరావు, ఈవో చంద్రశేఖరరావు, దేవాదాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

అలంకరణలో స్వామి

నెయ్యితో అభిషేకం

చూసిన కనులదే భాగ్యం

అమరావతి, న్యూస్‌టుడే: అమరేశ్వరాలయంలో సోమవారం తెల్లవారుజామున ఆది దంపతుల కల్యాణం కనులపండువగా సాగింది. ప్రత్యేక వేదికపై బాలచాముండికా, అమరేశ్వరుని ఉత్సవమూర్తుల్ని కొలువుదీర్చి వేద పండితుల మంత్రాల నడుమ కల్యాణ క్రతువు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై వేడుక తిలకించారు. శివ నామస్మరణతో భక్తిపారవశ్యం పొందారు. కల్యాణమూర్తుల గ్రామోత్సవం సోమవారం ఉదయం వైభవంగా జరిగింది. ఆలయం నుంచి క్రోసూరు రహదారి వరకు చిన్న రథంపై ఊరేగించారు. ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త వాసిరెడ్డి మురళీకృష్ణ ప్రసాద్ దంపతులు స్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. స్థానాచార్యులు చంద్రశేఖరశర్మ, ధర్మకర్తల మండలి సభ్యుడు నాగేశ్వరశర్మ తదితరులు పాల్గొన్నారు. ఈవో రేఖ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వైభవంగా ఎదుర్కోలు ఉత్సవం.. మహాశివరాత్రి సందర్భంగా లింగోద్భవ కాలంలో అభిషేకాలు పూర్తయిన తరువాత అమరేశ్వరుడు, బాలచాముండికాదేవికి ఎదుర్కోలు ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఏనుగు అంబారిపై స్వామి, చిలుక వాహనంపై అమ్మవారిని ఊరేగించారు.

నేడు అమరేశ్వరుని రథోత్సవం.. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం దివ్య రథోత్సవం నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటలకు కల్యాణమూర్తులైన ఆది దంపతులను రథంపై కొలువుదీర్చి ఊరేగిస్తారు.


బాల చాముండికా సమేత అమరేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్న పండితులు

ఎదుర్కోలు ఉత్సవం

ఆధ్యాత్మిక రథం.. భక్తుల పరవశం

అప్పికట్ల కాశీవిశ్వేశ్వరస్వామి తిరునాళ్ల సోమవారం రాత్రి వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన రథోత్సవం కనుల పండువగా సాగింది. భక్తులు ఉత్సాహంగా రథం లాగారు. **- న్యూస్‌టుడే, బాపట్ల**

అనుమతి రాగానే అర్హులకు పింఛన్లు

బాపట్ల: సమస్యలపై ప్రజలు ఇచ్చిన అర్జీలు పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో మొత్తం 150 అర్జీలు వచ్చాయి. అర్జీదారుతో మాట్లాడి కలెక్టర్, జేసీ సమస్యలు తెలుసుకున్నారు. దివ్యాంగుల వద్దకు స్వయంగా వెళ్లి అర్జీలు స్వీకరించారు. ప్రజలు సంతృప్తి చెందేలా పరిష్కారం చూపాలన్నారు. ప్రభుత్వం నుంచి అనుమతి రాగానే అర్హులైన దివ్యాంగులు, వితంతువులకు కొత్త పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేల ద్వారా వివిధ శాఖలకు వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని చెప్పారు.

ప్రజలకు మెరుగైన సేవలు.. పాలనలో సాంకేతికతను జోడించి ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. అమరావతి నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్‌గేట్స్ నిర్వహించిన సమావేశంలో వీసీ ద్వారా కలెక్టర్ వర్చువల్‌గా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ నూతన సాంకేతికత ఉపయోగించి వేగంగా దస్త్రాల పరిష్కారం, ప్రజలకు అందిస్తున్న సేవలు, వాట్సాప్ గవర్నెన్స్ తదితర అంశాలు వివరించారు.

రైతేరాజు
ప్రకృతి పంట.. ఆరోగ్యమే ఇంట
అంతర సాగుతో ఆదాయం 6లో

ముందస్తు వ్యూహం.. దర్శనం సులభం

ట్రాఫిక్ క్రమబద్ధీకరణను పర్యవేక్షిస్తున్న ఎస్పీ కృష్ణారావు

గత అనుభవాల దృష్ట్యా ఈసారి ఇబ్బందులు తలెత్తకుండా.. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కోటప్పకొండ తిరునాళ్లను విజయవంతంగా పూర్తి చేయడంలో అటు అధికారులు, ఇటు పోలీసుల కష్టం కనిపించింది. ముందస్తుగా తీసుకున్న పలు చర్యలతో భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామిని దర్శించుకున్నారు.

ఈనాడు, నరసరావుపేట: నకిలీలకు అడ్డుకట్ట వేసేలా.. ఎవరు పడితే వారు వీఐపీ పేరిట ఉచిత పాస్‌లతో వచ్చి స్వామివారి దర్శనం చేసుకునే సంస్కృతికి తొలిసారి బ్రేక్ పడింది. అలాగే నకిలీ వీఐపీ పాస్‌లు రాకుండా స్కానర్ ప్రవేశపెట్టారు. ఇదివరకటితో పోలిస్తే రూ.300 టికెట్ వీఐపీ దర్శనం ఇప్పుడు ప్రశాంతంగా జరిగిందని దర్శనం చేసుకున్న పలువురు భక్తులు తెలిపారు. అంతేకాకుండా అందరూ పాస్‌లు పట్టుకుని ఒకేసారి రాకుండా.. టైమ్ ప్రకారం వచ్చేలా చేసిన ప్రయత్నం కలిసొచ్చింది. ఇందులో కలెక్టర్ కృషి ఫలితమిచ్చింది.

స్వామి దర్శనం చేసుకున్న భక్తులు (లక్షల్లో)

2025	1.25
2026	1.40

ముందుగానే దర్శనం బాగు

రద్దీని నియంత్రించేందుకు తీసుకొచ్చిన ఈ ప్రయత్నం బాగా పని చేసింది. తొలిపూజ అనంతరం స్వామిని దర్శనం చేసుకోవాలని వేకువజామునే కొండపై చాలామంది నిద్ర చేసి మరీ ఎదురుచూస్తుంటారు. గతంలో ఒక్కసారిగా భక్తులకు అవకాశం ఇవ్వడంతో ఇబ్బందులు తలెత్తాయి. ఈసారి అలాకాకుండా తొలిపూజ శనివారం రాత్రి ఒంటి గంటకు పూర్తి చేయడం.. వెంటనే దర్శనాలకు అనుమతించడంతో క్యూలైన్లలో ఫ్లో సులభమైంది. తద్వారా ఎక్కువ మంది భక్తులు దర్శించుకునే అవకాశం దక్కింది.

వాహనాల క్రమబద్ధీకరణ

గతేడాది నాలుగున్నర గంటలు ట్రాఫిక్ జామై మంత్రి ఇరుక్కుపోయిన ఘటన దృష్ట్యా పోలీసులు ఈసారి కట్టుదిట్టంగా చర్యలు చేపట్టారు. అందుకు ముందుగానే ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ బి.కృష్ణారావు రూటు మ్యాపుల పరిశీలనతో పాటు స్వయంగా రెండుసార్లు కొండపై, కింద అన్ని రూట్లను పరిశీలించి చూశారు. పోలీసు సిబ్బందికి షిఫ్టుల వారీగా విధులు వేయడం మేలైంది. చిలకలూరిపేట యూటీ రోడ్డు మినహా మిగతా రహదారుల్లో వాహనాలతో పెద్దగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తలేదు. అలాగే తిరునాళ్ల ముగిశాక ఇళ్లకు చేరుకోవడానికి కష్టాలు ఎదురుకాలేదని భక్తులు వ్యాఖ్యానించారు.

పచ్చిమిర్చి రైతుల్లో ఆనందం

ఇతర రాష్ట్రాలకు ఎగుమతితో ధరలు బాగు

న్యూస్‌టుడే, బాపట్ల, కనగాల, గుళ్లపల్లి (చెరుకుపల్లి గ్రామీణ)

తీరంలో పచ్చిమిర్చి సాగు రైతులకు లాభాలు అందిస్తోంది. దిగుబడులు బాగుండటం, ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు పెరిగి మంచిధర లభిస్తుండటంతో తొలికాపులోనే రైతులు పెట్టుబడి ఖర్చులు అందుకున్నారు. మిగిలిన కాపుల్లో పచ్చిమిర్చి విక్రయాల ద్వారా ఎకరాకు రూ.రెండు లక్షలకు పైగా లాభం వచ్చే అవకాశం ఉండటంతో ఆనందంగా ఉన్నారు. రబీలో కర్లపాలెం, చెరుకుపల్లి, నిజాంపట్నం, నగరం, పిట్టలవానిపాలెం, బాపట్ల, చీరాల, వేటపాలెం, చినగంజాం మండలాల్లో 12 వేల ఎకరాల్లో పచ్చిమిర్చి సాగు చేశారు.

❖ ప్రస్తుతం మార్కెట్లో పచ్చిమిర్చి పంట దిగుబడులు వస్తున్నాయి. మొదటి కాపులో 50 నుంచి 60 బస్తాల చొప్పున దిగుబడి వస్తోంది. ఒక్కో బస్తాలో 50 కిలోల సరకు ఉంటుంది. కిలో పంటకు రూ.30 చొప్పున ధర లభిస్తోంది. రైతుకు బస్తాకు రూ.1500 నుంచి రూ.1800 ఆదాయం వస్తోంది. తొలి కాపులోనే పంట విక్రయం ద్వారా రూ.80 వేల నుంచి రూ.లక్ష సంపాదిస్తున్నారు. ఎకరాకు పెట్టుబడి కింద రూ.90 వేల వరకు ఖర్చు చేస్తున్నారు.

❖ పచ్చిమిర్చి పంట మొత్తం ఐదు కాపులు వస్తుంది. రెండు, మూడు కాపుల్లో 90 నుంచి 100 బస్తాలు, నాలుగు, ఐదు కాపుల్లో 40 నుంచి 50 బస్తాల చొప్పున పంట దిగుబడి వచ్చే అవకాశం ఉంది. కూలీల ఖర్చులు పోయినా ఎకరాకు రైతుకు రూ.2 లక్షల వరకు మిగులుతాయి. కర్లపాలెం నుంచి లారీల్లో పచ్చిమిర్చి బస్తాలను చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ మార్కెట్లకు వ్యాపారులకు రవాణా చేస్తున్నారు. రాష్ట్రంలో విజయవాడ, విశాఖ, గుంటూరు, తెనాలి, రాజమహేంద్రవరం, కాకినాడ, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి మార్కెట్లకు పంపిస్తున్నారు. కాయల నాణ్యత బాగుండటం, ఇతర ప్రాంతాల్లో సాగు విస్తీర్ణం తగ్గటం వల్ల సాగుదారులకు గిట్టుబాటు ధర లభిస్తోంది.

లాభాలు కళ్లచూస్తున్నాం

పచ్చిమిర్చి సాగు ఈ ఏడాది అనుకూలంగా ఉంది. రెండెకరాల్లో పంట సాగు చేశా. ఖర్చులు పోను ఎకరాకు రూ.2 లక్షల వరకు మిగులుతాయి. గతేడాది వచ్చిన నష్టాన్ని ఈ సారి పూడ్చుకోవటంతో పాటు మొత్తం మీద లాభంలో ఉంటా. ఎండు మిర్చి పండించే వారు గతేడాది పచ్చిమిర్చి సాగు చేయటం వల్ల విస్తీర్ణం అనూహ్యంగా పెరిగి రెట్టింపు దిగుబడులు రావటంతో మార్కెట్లో ధరలు పడిపోయి ఇబ్బంది పడ్డాం. ఈసారి పచ్చిమిర్చి రైతులకు కలిసి వచ్చింది.
- సుబ్బారెడ్డి, ఏట్రావారిపాలెం, రైతు

(c) eenadu

ఉపాధి పనులు వేగంగా పూర్తి చేయండి

బాపట్ల: ఉపాధి హామీ పథకం కింద గ్రామాల్లో చేపట్టిన రహదారుల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. 414 గోకుల షెడ్ల నిర్మాణం మార్చి నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. పర్చూరులో పనులు ప్రారంభించకపోవడంపై ప్రశ్నించారు. సామూహిక మరుగుదొడ్లు, గృహ నిర్మాణాలు లక్ష్యం మేరకు చేపట్టాలన్నారు. వేసవిలో లక్షల సంఖ్యలో కూలీలకు ఉపాధి కల్పించటానికి పనుల జాబితా సిద్ధం చేయాలని చెప్పారు. వంద రోజుల పని దినాలు కల్పించని మార్టూరు, వేటపాలెం మండలాల అధికారులు, సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డ్వామా పీడీ విజయలక్ష్మిని ఆదేశించారు. కారంచేడు మండలం చిట్టచివరి స్థానంలో ఉండటంపై నిలదీశారు. గృహనిర్మాణ శాఖ పీడీ వెంకటేశ్వర్లు, పశుసంవర్ధక శాఖ జేడీ వేణుగోపాల్ పాల్గొన్నారు.

నూరు శాతం ఉత్తీర్ణత లక్ష్యం

ఇంటర్, పదో తరగతి ఫలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించటమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. ఇంటర్, పదో తరగతి పరీక్షల ఏర్పాట్లపై కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో విద్యార్థుల ఆధార్ నవీకరణ ప్రక్రియ వంద శాతం పూర్తి చేయాలన్నారు. అపార్ ఐడీ నమోదులో జాప్యం చేయరాదన్నారు. విద్యార్థులకు ఐరన్, ఫోలిక్ యాసిడ్ మాత్రలు వేయాలన్నారు. బాపట్ల మండలంలో 228 మంది విద్యార్థులు పాఠశాల మధ్యలోనే మానేయటంపై ఆరా తీశారు. ఏకీకృత కుటుంబ సర్వేను పక్కాగా నిర్వహించాలని చెప్పారు. కర్లపాలెంలో 60 శాతం కుటుంబాలను మాత్రమే సర్వే చేయటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఈవో శ్రీనివాస్, ఇంటర్ అధికారి జుబేర్, సచివాలయాల ఇన్‌ఛార్జి విజయలక్ష్మి, సమన్వయకర్త యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శాప్ లీగ్ పోటీలు

గోడపత్రికలు ఆవిష్కరిస్తున్న ఉన్నతాధికారులు

బాపట్ల, న్యూస్‌టుడే: శాప్ క్రీడా లీగ్ పోటీలు మంగళవారం నుంచి ప్రారంభమవుతున్నట్లు కలెక్టర్ వినోద్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో శాప్ క్రీడా లీగ్ పోటీల గోడ పత్రికను కలెక్టర్, జేసీ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తొలి రోజు అండర్-13, అండర్-15, అండర్-17, అండర్-19 బాల, బాలికల విభాగంలో చదరంగ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 24న జూనియర్ విభాగంలో అండర్-18లో సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో చదరంగ విజేతలకు ఈ నెల 21, 22న తిరుపతిలో, సైక్లింగ్ విజేతలకు ఈ నెల 28, మార్చి 1న విజయవాడలో రాష్ట్ర స్థాయి పోటీలు జరుగుతాయని తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ ఆధార్‌కార్డుతో sports.ap.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. క్రీడా లీగ్ పోటీల కరపత్రాలు, గోడ పత్రికలను ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ఆవిష్కరించారు. జేసీ భావన, ఇన్‌ఛార్జి డీఆర్వో లవన్న, డీఈవో శ్రీనివాస్, డీఎంహెచ్‌వో విజయమ్మ, డీఎస్‌డీవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రకృతి పంట.. ఆరోగ్యమే ఇంట

ప్రకృతి వ్యవసాయంతో మిరప సాగు

నూజండ్ల, న్యూస్‌టుడే: సేంద్రియ సాగుతో మండలంలోని మారెళ్లవారిపాలేనికి చెందిన రైతు తంగిరాల వెంకాయమ్మ ప్రత్యేకత చాటుతున్నారు. మేలైన దిగుబడి సాధిస్తూ.. లాభాలు ఆర్జిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గతంలో ఆమె కుటుంబ సభ్యులు అనారోగ్యం పాలయ్యారు. రసాయనాలు కలిసిన ఆహారం తినడం వల్ల ఆరోగ్యం దెబ్బతిందని వైద్యులు చెప్పడంతో ఆమె ఆలోచనలో పడ్డారు. ఆరోగ్యకర పంటలు పండించాలని నిర్ణయించుకున్నారు. తమ పొలంలో తొలుత ప్రకృతి వ్యవసాయం ద్వారా కూరగాయలు, ఆకుకూరలు పండించారు. వాటి వినియోగంతో ఆరోగ్యంలో మార్పులు వచ్చాయని గుర్తించారు. ఇదే క్రమంలో రెండేళ్లుగా మిరప సాగు కూడా చేపట్టారు. రెండెకరాల్లో మిరప సాగుకు పచ్చిరొట్ట ఎరువు వాడుతున్నారు. తెగుళ్ల నివారణకు ఘన, ద్రవ జీవామృతం, కషాయాలు, వేప గింజల కషాయం, చేపబెల్లం, దసపర్ని కషాయం, పేడ, మూత్రం, ఇంగువ ద్రావణం కోసం రూ.26 వేలు ఖర్చు చేశారు. కూలీలతో కలిపి ఎకరా సాగుకు రూ.50 వేలు పెట్టుబడి పెట్టారు. నాణ్యమైన దిగుబడులు సాధించడంతో మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, లాభాలు వస్తున్నాయని రైతు తెలిపారు.

తక్కువ పెట్టుబడి.. ఎక్కువ రాబడి

తక్కువ పెట్టుబడితో ప్రకృతి వ్యవసాయం రైతులకు శ్రేయస్కరం, లాభదాయకంగా ఉంది. ఆకుకూరలు, కూరగాయల సాగుతో రోజుకు రూ.600 వరకు ఆదాయం వస్తోంది. రెండెకరాల్లో మిరప సాగుకు రూ.50 వేలు పెట్టుబడి పెట్టగా.. పది క్వింటాళ్లకు పైగా దిగుబడి వచ్చింది. క్వింటా రూ.25 వేలకు పైగా పలుకుతోంది. ఖర్చులు పోను రూ.2 లక్షల వరకు ఆదాయం వస్తుంది. - తంగిరాల వెంకాయమ్మ, రైతు

పదును ఉన్నప్పుడే పంట తీయాలి

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: వేరు సెనగ పైరు పదును అనుసరించి మాత్రమే తీయాలని, లేకుంటే కాయల నాణ్యత దెబ్బతింటుందని మండల వ్యవసాయాధికారి ఎండీ ఫారుక్ సూచించారు. లేత, ముదరని కాయల్లోనూ శిలీంధ్రాలు ఎక్కువగా ఆశించి గింజ చెడిపోయే అవకాశాలు ఉంటాయన్నారు. 80 శాతం పైరు ఆకులు పసుపు వర్ణానికి మారినప్పుడు, కాయలు ఒలిచి చూస్తే లోపలి తొక్కభాగం నల్లగా ఉన్నప్పుడు కోతకు అనువుగా ఉన్నట్టు గుర్తించాలన్నారు. పైరు తీసే సమయంలో సాధారణంగా గట్టి నేలల్లో కాయలు భూమిలో మిగిలిపోయే అవకాశం ఉంటుందని.. తొలగింపునకు ముందు తేలికపాటి తడి అందించాలన్నారు. పీకిన వేరుసెనగ మొక్కలను కాయలతోసహా తలకిందులుగా ఆరబెట్టాలి. బాగా ఎండిన కాయలను తేమ 9 శాతం కంటే తక్కువ ఉన్నప్పుడే నిల్వ చేయాలన్నారు. కాయలను పిడికిలితో పట్టుకుని కుదిపితే గలగలమని శబ్దం వస్తే బాగా ఎండినట్లు గుర్తించాలన్నారు. పై సూచనలు పాటించటం ద్వారా నాణ్యత దెబ్బతినకుండా ఉంటుందని, ధర వచ్చిన సమయంలో అమ్మి లాభపడవచ్చన్నారు.

కోల్‌కతా నుంచి కన్యాకుమారికి సైకిల్ యాత్ర

బాపట్ల, బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: స్వామి వివేకానంద శిష్యుడు మజుందార్ సంజిత్ కోల్‌కతా నుంచి కన్యాకుమారికి సైకిల్ యాత్ర చేపట్టారు. గత నెల 28న స్వామి వివేకానంద ఆదర్శ సైకిల్‌యాత్ర పేరుతో కోల్‌కతా నుంచి బయలుదేరి పశ్చిమ బెంగాల్, ఒడిశా మీదుగా రాష్ట్రంలోకి చేరుకున్నారు. సోమవారం బాపట్ల పట్టణంలోని విజయలక్ష్మీపురం రామకృష్ణ సేవా సమితి ఆశ్రమంలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకున్నారు. సంజిత్ మాట్లాడుతూ స్వామి వివేకానంద బోధనలు, స్ఫూర్తిని యువతకు వివరిస్తూ, పర్యావరణ, ఆరోగ్య పరిరక్షణ, దేశభక్తి, శాంతిని చాటుతూ యాత్ర చేస్తున్నట్లు తెలిపారు. మొత్తం మూడు వేల కి.మీ. యాత్రలో ఇప్పటి వరకు 1400 కి.మీ. పూర్తి చేసినట్లు వివరించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, ప్రజల్లోకి సందేశాన్ని తీసుకెళ్తున్నానని చెప్పారు.

యాత్ర చేస్తున్న మజుందార్ సంజిత్

వికృత విన్యాసం.. ప్రాణాలతో చెలగాటం

కోటప్పకొండ తిరునాళ్లలో కొందరు యువకులు ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ప్రాణాలతో చెలగాటం ఆడుతూ జేసీబీలతో ఫీట్లు చేయడం, జేసీబీలపైకెక్కి నిలబడి ప్రమాదకర రీతిలో ప్రయాణించి చూపరులను భయభ్రాంతులకు గురిచేశారు. నిన్న కాకాని.. నేడు పెట్లూరివారిపాలెం ప్రాంతాలకు చెందిన యువకులు ఈ వికృత పోకడలు పోయారు. ప్రభలు ఇంటికి తరలిస్తున్న సమయంలో సోమవారం పెట్లూరివారిపాలెం ప్రభల వద్ద కొందరు యువకులు జేసీబీలపై నిలబడి ప్రయాణించారు. అకస్మాత్తుగా పైన ఏ విద్యుత్తు తీగలో, చెట్టు కొమ్మలో తగిలి ప్రాణాపాయం సంభవిస్తే ఆ కుటుంబాల పరిస్థితి ఏంటని పలువురు అభిప్రాయపడ్డారు. పోలీసు అధికారులు ఇలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్**

జేసీబీలపై ప్రమాదపుటంచున ప్రయాణిస్తున్న యువత

నులిపురుగుల నివారణకు చర్యలు

బాపట్ల, న్యూస్‌టుడే: చిన్నారులు, విద్యార్థుల్లో నులి పురుగుల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో ఆయన సోమవారం మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 19 ఏళ్ల లోపు ఉన్న 3.29 లక్షల మంది బాల, బాలికలకు నులి పురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

నూరు శాతం అక్షరాస్యత సాధించాలి

నూరుశాతం అక్షరాస్యత సాధనే లక్ష్యంగా గ్రామ, వార్డు సచివాలయాల్లో అక్షరాంధ్ర కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. నిరక్షరాస్యులైన వయోజనులకు చదవటం, రాయటం నేర్పించాలన్నారు. కార్యక్రమం అమలును ఎంపీడీవోలు, ఏపీఎంలు పక్కాగా పర్యవేక్షించి తనిఖీలు చేయాలన్నారు. చీరాలలో అక్షరాంధ్ర సరిగా జరగటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో ఇంటింటా చెత్త సేకరించాలని ఆదేశించారు. ఇంటి పన్నులు రూ.38.61 కోట్లు, నీటి పన్ను రూ.6.03 కోట్లను మార్చి నెలాఖరులోగా వసూలు చేయాలని చెప్పారు. ప్రగతి పనులకు రూ.1.80 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. బాపట్ల, చుండూరు, అమృతలూరు మండలాల్లో జల్‌జీవన్ మిషన్ పనులు వేగంగా జరగటం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు.

మినుము, పెసరలో యాజమాన్య పద్ధతులు

పర్చూరు, కారంచేడు, న్యూస్‌టుడే: విస్తారంగా మినుము, పెసర పంటలను రైతులు సాగుచేస్తున్నారు. పంట ఎదుగుదల ఉండటంతో లద్దె పురుగు, మారుకా మచ్చల పురుగు, బూడిద తెగులు ఆశించే అవకాశాలు ఉన్నాయి. రైతులు యాజమాన్య పద్ధతులు పాటించటం ద్వారా పంటలను కాపాడుకోవచ్చని గుంటూరు లాం కీటక విభాగం శాస్త్రవేత్త ఎల్. రాజేష్‌చౌదరి తెలిపారు.

లద్దె పురుగుతో నష్టాలు.. ఈ పురుగు మొదటి రెండు దశల్లో ఆకుల్లోని పచ్చని పదార్థాన్ని గీరి తినడం, ఆకులకు రంధ్రాలు చేయడం, పువ్వులను, పిందెలను తింటూ, పగలు సమయంలో మొక్కల మొదళ్లలో, భూమి నెర్రల్లో చేరుతాయి.

నివారణ.. గుడ్ల సముదాయాన్ని గుర్తించి పొలంలో విషపు ఎర ముద్దల్ని వెదజల్లాలి. విషపు ఎరవు తయారీకి ఎకరాకు క్లోరిపైరిఫాస్ 500 ఎం.ఎల్., 5 కిలోల తవుడు, అర కిలో బెల్లం సరిపడే నీటితో కలిపి ఉండలుగా చేసి పొలంలో చల్లాలి. చివరిగా క్లోరిపైరిఫాస్ 2.5 ఎం.ఎల్. లేదా నోవాల్యురాన్ ఒక ఎం.ఎల్. లేదా థయోడికార్బ్ ఒక గ్రాము లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

బూడిద తెగులు.. విత్తిన 30-35 రోజుల తర్వాత గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ముదురు ఆకులు, బూడిద రూపంలో చిన్న, చిన్న మచ్చలుగా కనబడి అది క్రమేణ పెద్దవై ఆకులపైన, కింది భాగాన కొమ్మలు, కాయలకు వ్యాపిస్తుంది.

నివారణ చర్యలు.. హెక్సాకొనజోల్ లేదా ప్రొపికొనజోల్ ఒక ఎం.ఎల్. లేదా మైక్రోబూటానిల్ ఒక గ్రాము లేదా డైఫెన్ కొనజోల్ ఒక ఎం.ఎల్. కలిపి 10-15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.

మరుకామచ్చల పురుగు.. ఈ పురుగు మొగ్గ, పూత, పిందె దశల్లో ఆశించి ఎక్కువ నష్టం కలుగజేస్తుంది. పూలను గూడుగా చేసి లోపల పదార్థాలను తింటుంది. కాయల వద్ద గూడు కట్టి రంధ్రం చేసి లోపలి గింజలను తినడటం వల్ల నష్టం కలుగజేస్తుంది.

నివారణ పద్ధతులు.. పైరు పూత దశకు రాకముందు నుంచే జాగ్రత్తలు పాటించాలి. పూత దశలో 35 రోజుల వయసులో తప్పనిసరిగా పైరుపై 5 శాతం వేపగింజల కషాయం లేదా వేపనూనె 5 ఎం.ఎల్.ను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉద్ధృతి అధికంగా ఉన్నట్లు గమనిస్తే స్పైనోస్పాడ్ 0.3 ఎం.ఎల్. లేక ఎమామెక్టిన్‌బెంజోయేట్ 0.4 గ్రాములు లేదా రైనాక్సిపిర్ 0.3 ఎం.ఎల్. లేదా ఫ్లూబెండమైడ్ 0.2 ఎం.ఎల్. లీటరు నీటిలో కలిపి పైరుపై పిచికారీ చేయాలి.

అంతర సాగుతో ఆదాయం

కడవకుదురు (చినగంజాం), న్యూస్‌టుడే: కడవకుదురు ఇసుక భూముల్లో మామిడి మొక్కల మధ్య అంతర పంటగా గెనిసిగడ్డ (చిలకడదుంప) సాగును కొందరు రైతులు చేస్తున్నారు. దీనివల్ల గెనిసిగడ్డ దిగుబడితోపాటు మామిడి మొక్కలకు సమృద్ధిగా నీరు అందుతుంది. ప్రస్తుతం కిలో గెనిసిగడ్డ ధర రూ.20 ఉంది. ఎకరానికి సుమారు 80 నుంచి 100 బస్తాలు దిగుబడి వస్తుంది. బస్తా 50 కిలోలకు రూ.వెయ్యి అందుతుంది. వాతావరణం అనుకూలంగా ఉంటే అన్ని ఖర్చులు పోగా రెట్టింపు ఆదాయం వస్తుందని రైతులు తెలిపారు. భూమి కౌలు, దుక్కి, గెనిసి గడ్డ కాడలు (తీగ మొక్కలు), ఎరువులు, పురుగు మందులు, కూలీల ఖర్చులు కలిపి ఎకరానికి సుమారు రూ.40 వేల వరకు ఖర్చు అవుతుంది.

మామిడి మొక్కల మధ్యలో గెనిసిగడ్డ సాగు

70 సెంట్లలో సాగు

నేను 70 సెంట్లలో కొత్తగా గెనిసి గడ్డ సాగు చేపట్టా. పైరు బాగా ఉంది. కూరగాయల సాగుతోపాటు లాభాలు వస్తున్నాయని గెనిసిగడ్డ సాగు చేశా. ప్రస్తుత ధర బాగుంది. ఆదాయం వస్తుంది. - **ఆదిలక్ష్మి**

రైతు ప్రశ్న? శాస్త్రవేత్త సలహా

? వరిలో కాయ తొలుచు పురుగు నివారణ గురించి తెలుపగలరు.

– కృష్ణారావు, గురజాల

✔ లీటరు నీటికి 2 గ్రాముల కార్టాఫ్‌హైడ్రోక్లోరైడ్, 0.2 మి.లీ. క్లోరాంటనిలిప్రోల్‌ని 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరాకు పిచికారీ చేయాలి.

? మిరపలో ఆకు, కొమ్మలపై మచ్చలు ఏర్పడి క్రమంగా చెట్లు ఎండిపోతున్నాయి. తెగులు నివారణ తెలపండి. - **రామకృష్ణ, దైద**

✔ నివారణకు కాపర్‌ఆక్సీక్లోరైడ్ 30 గ్రాములు, స్ట్రెప్టోసైక్లిన్ ఒక గ్రాము చొప్పున 10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేస్తే తెగులు ఉద్ధృతి తగ్గుతుంది.
– శ్రీకృష్ణదేవరాయలు, ఏడీఏ, పిడుగురాళ్ల

- న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ

కలెక్టర్ కార్యాలయానికి కుర్చీల అందజేత

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో సభ్యుడు కర్పూరపు వేణుగోపాలరావు ఆర్థిక సహకారంతో సోమవారం కలెక్టర్ వినోద్‌కుమార్‌కు 50 కుర్చీలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వినోద్‌కుమార్ మాట్లాడుతూ సహాయం చేసే మనసు అందరికీ ఉండాలన్నారు. వేణుగోపాలరావును కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ జిల్లా అధ్యక్షుడు భట్టు, సభ్యులు రామసుబ్బారావు, రమణబాబు, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాలకోటేశ్వరస్వామి ఆదాయం రూ.10,79,503

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా రేపల్లె మండలం చిన అరవపల్లి బాలకోటేశ్వరస్వామి తిరునాళ్లకు రూ.10,79,503 ఆదాయం సమకూరిందని ఈవో వెంకటఅప్పలాచార్యులు తెలిపారు. సోమవారం దేవాదాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో హుండీ కానుకలు లెక్కించారు. గతేడాది కంటే రూ.26,766 ఆదాయం పెరిగిందని ఈవో తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక ధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FOR SALE

బాపట్ల జిల్లా కర్లపాలెంలో రన్నింగ్‌లో వున్న ఐస్‌ప్లాంట్ సామాన్లు / KC3 కంప్రెషర్ / 60HP మోటార్ మొత్తంగా గాని, విడిగా గాని అమ్మబడును. సంప్ర|| 94408 37832.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

Commercial plot 1373 sq.yds Inner Ring road, Guntur, with 1.25 lakhs Rent and bank loan for immediate sale. Call: 9573454266.

JOBS

Wanted Hostel Wardens (Male/ Female) & Floor Incharge in SIMS Group of Institutions Hostels, Qualification - Degree. Contact No. 9701666645 & 6304777593.

Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives, ✆ 98493 94835, 70753 45527.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్ ఎస్టేట్ సర్వీసెస్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50), టెలీకాలర్స్ (10), DDOలు (10) కావలెను. ✆ 78010 32689.

ప్రముఖ కలెక్షన్ ఏజెన్సీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు టెలికాలర్స్ అనుభవంగల వారు కావలెను. జీతము: 15k to 20k. కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA సర్టిఫికెట్ ఉన్నారికి ప్రాధాన్యత కలదు. జీతము:20k, సంప్రదించగలరు. ఫోన్ నెంబర్స్: 8919080894, 8309132382.

బ్యాంక్ వెరిఫికేషన్ ప్రాసెస్ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అవసరం 8125110304 అవసరమైన స్థానాలు: 522403 - సత్తెనపల్లి, 522616 - చిలకలూరిపేట, 522601 - నరసరావుపేట, నెల్లూరు నాన్ లోకల్, ఒంగోలు నాన్ లోకల్.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజీలో ఉద్యోగ ఖాళీలు: Senior బ్యాచ్ ఇన్‌ఛార్జిలు Gender: పురుషులు మాత్రమే. విద్యార్హత: ఇంటర్ నుండి డిగ్రీ వరకు. వయస్సు: 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య ఉండవలెను. నెలకు జీతము: 16,000/- వరకు ఇవ్వబడును. సంప్ర: ఫోన్: 9248722246.

గుంటూరులోని ప్రముఖ సంస్థ వారికి అకౌంటెంట్స్-2, మార్కెటింగ్ (M/F) లీడర్స్-50 కావలెను. హౌస్ వైఫ్స్, ఫ్రెషర్స్‌కి ప్రాధాన్యత. సంప్ర: 89776 24599.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్‌ఛార్జీస్ మరియు క్యాంపస్‌ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14,000/- నుండి 21,000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి. వరకు. వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యిఉండాలి. సంప్ర: ఫోన్ నెం. 8978480435.

గుంటూరుసిటీలోని ప్రముఖబ్యాంక్ అనుబంధసంస్థతో కలిసిపనిచేయుటకు విశ్రాంతఉద్యోగులు, హౌస్‌వైఫ్ 10th పాస్, 50సం|| పై వయస్సువారు కావలెను. 7036761665.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

సోపిరాల ఆలయం వద్ద చిన్న ప్రభలు

తిలకిస్తున్న భక్తులు

చినగంజాం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పురస్కరించుకొని చినగంజాం పరిధి కొత్తపాలెం, సోపిరాల శివాలయాల వద్ద ఆదివారం రాత్రి కోలాటం, సాంఘిక, పౌరాణిక తదితర సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులు తిలకిస్తూ జాగారం చేశారు. రెండు ఆలయాల వద్ద సుమారు లక్షకు పైగా భక్తులు హాజరయ్యారు. ఇక్కడ ట్రాఫిక్‌కు, శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోలీసులు విధులు నిర్వహించారు. చీరాల ఆర్పీఎఫ్ సీఐ బి.చంద్రశేఖర్, రైల్వే పోలీస్ శాఖ సీఐ షేక్ మౌలాషరీఫ్, సిబ్బంది సేవలందించారు. కడవకుదురు నుంచి చినగంజాం వరకు, సోపిరాల నుంచి కొత్తపాలెం శివాలయం వరకు రాత్రంతా భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. రెండుచోట్ల ఆలయాల కమిటీలు నియమించిన వాలంటీర్లు తిరునాళ్లలో సేవలందించారు. చినగంజాం పీహెచ్‌సీ వైద్యులు ఆధ్వర్యంలో రెండుచోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.

తిరునాళ్ల ప్రభ వద్ద యువకుల నృత్యం

ఇద్దరు డ్రైవర్లకు గాయాలు

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి మండలం రామాపురం క్రాస్ రోడ్డు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ వైపు వెళ్తున్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొంది. దీంతో ఓ లారీ అద్దంకి-నార్కెట్‌పల్లి జాతీయ రహదారిపై బోల్తా పడగా, మరో లారీ అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. ఈ ఘటనలో ఇద్దరు డ్రైవర్లు గాయపడగా.. వారిని స్థానికులు, పోలీసులు గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పాపారావు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో |కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 115, రిటైల్ ధర - 142, చికెన్ విత్‌స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 116, 123, 135 చికెన్ విత్ స్కిన్ - 220 చికెన్ స్కిన్‌లెస్ - 230.

అత్యాచారం కేసులో పదేళ్ల కఠిన కారాగార శిక్ష

కారంచేడు, న్యూస్‌టుడే: బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడికి పదేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.6 వేల జరిమానా విధిస్తూ సోమవారం ఒంగోలు 7వ ఏడీజే, ఎఫ్.ఎ.సి స్పెషల్‌కోర్టు, పోక్సో కోర్టు న్యాయమూర్తి కె.శైలజ తీర్పునిచ్చారు. దీనికి సంబంధించిన వివరాలను కారంచేడు ఎస్సై ఖాదర్‌బాషా వెల్లడించారు. కారంచేడు మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఏడేళ్ల బాలికకు చాక్లెట్లు కొనిపిస్తానని మాయమాటలు చెప్పి అదే గ్రామానికి చెందిన నల్లగొర్ల శ్రీనివాసరావు 29.09.2020న మధ్యాహ్నం అత్యాచారం చేశాడన్నారు. బాలిక ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. ఆ సమయంలో చీరాల శిక్షణ డీఎస్పీ ప్రవంతి రాయ్ కేసు దర్యాప్తు చేపట్టడంతోపాటు బాలికను, ఇతర సాక్షులను విచారించి వాంగ్మూలాలు సేకరించి, నిందితుడ్ని రిమాండ్‌కు పంపినట్లు చెప్పారు. భౌతిక సాక్ష్యాధారాలను నిపుణుల పరిశీలనకు పంపగా వచ్చిన నివేదిక, ఇతర సాక్ష్యాలను పొందుపరిచి కోర్టులో నాటి డీఎస్పీ పి.శ్రీకాంత్ ఛార్జ్‌షీట్ దాఖలు చేశారన్నారు. కేసు విచారణకు రాగా ఇంకొల్లు సీఐ వై.వి రమణయ్య, ఎస్సై ఖాదర్‌బాషా, కోర్టు కానిస్టేబుల్ వై.బాలశంకర్‌లు సాక్షులను కోర్టులో హాజరుపరిచారన్నారు. స్పెషల్ పీపీ గొట్టిపాటి శ్రీనివాసరావు కోర్టులో వాదనలు వినిపించి, సాక్ష్యాధారాలతో నిరూపించారన్నారు. దీంతో శ్రీనివాసరావుకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, రూ.6వేల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారన్నారు. బాధితురాలికి ప్రభుత్వం నుంచి రూ.5 లక్షల నష్టపరిహారం ప్రకటించినట్లు తెలిపారు. పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అభినందించారు.

కోటప్పకొండ జాతరలో అపశ్రుతి

బండిచక్రం గుంతలో పడి ఒరిగిన మద్దిరాల విద్యుత్తు ప్రభ

కోటప్పకొండ నిధి ప్రాంతంలో పడిన ప్రభ

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే : పల్నాడు జిల్లా కోటప్పకొండ వద్ద ప్రభల జాతర పూర్తయిన తర్వాత గ్రామాలకు తిరిగి వెళ్లే క్రమంలో నిధి వద్ద చిన్న అపశ్రుతి చోటు చేసుకుంది. చిలకలూరిపేట మండలం మద్దిరాల గ్రామానికి చెందిన విద్యుత్తు ప్రభను జాతర అనంతరం తిరిగి తీసుకెళ్లే క్రమంలో ప్రభ బండిచక్రం గుంతలో పడి ప్రభ ఒరిగి చక్రాలతో సహా పక్కకు పడిపోయింది. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. రాత్రి జాతర పూర్తయిన తర్వాత సోమవారం ఉదయం 9 నుంచి 11గంటల లోపు ప్రభను యూటీ వద్ద విద్యుత్తు గ్రిడ్‌ను దాటించాల్సి ఉంటుంది. నిర్వాహకులు రాత్రి నిద్రలేకుండా అలసిపోవడం, తిరిగి హడావుడిగా గ్రిడ్‌ను దాటించేందుకు తీసుకెళ్లే క్రమంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఇనుప కడ్డీలతో చేసిన ప్రభ కావడంతో తిరిగి ప్రభను క్రేన్‌లతో లేపి తీసుకెళ్లడానికి సాధ్యం కాలేదు. ఈ పరిస్థితిలో ప్రభను బండి నుంచి విడదీసి అక్కడే పైపులు ఊడదీసి లారీలో గ్రామానికి తరలించారు. ప్రభ ముందు భాగంగా ఏర్పాటు చేసిన వెలుగుల మందిరం దెబ్బతినడంతో రూ.లక్షల్లో నష్టం వాటిల్లిందని ఆవేదన వెలిబుచ్చారు. కోటయ్యస్వామి అండతోనే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని నిర్వాహకులు తెలిపారు.

91.9 FM Vijayawada 91.9 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

అచ్యుతరావు (పాత చిత్రం)

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: తిరునాళ్లకు వెళ్లి వస్తూ యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మండలంలోని గుళ్లపల్లికి చెందిన కామినేని అచ్యుతరావు (35) స్నేహితుడితో కలిసి గోవాడ తిరునాళ్లకు సోమవారం వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో అతడు చెరుకుపల్లి శివారు తాళ్ల చెరువు వద్దకు రాగానే ఎదురుగా వచ్చిన గుర్తు తెలియని బైకు బలంగా ఢీకొట్టింది. వాహనం నడుపుతున్న అచ్యుతరావుకు తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుక ఉన్న స్నేహితునికి స్వల్ప గాయాలయ్యాయి. ఢీకొట్టిన వాహనదారుడు అక్కడి నుంచి వెళ్లి పోయాడు. సమాచారం అందుకున్న చెరుకుపల్లి పోలీసులు ఘటన స్థలికి చేరుకుని వివరాలు నమోదు చేశారు. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం రేపల్లె ఏరియా వైద్యశాలకు తరలించారు. మృతునికి భార్య, పదకొండేళ్ల కుమారుడు ఉన్నారు.

హోంగార్డు, వృద్ధుడికి తీవ్ర గాయాలు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట - కోటప్పకొండ మార్గంలో పోతవరం సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో హోంగార్డు, వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. చిలకలూరిపేట అర్బన్ పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు దిలీప్ ద్విచక్రవాహనంపై కోటప్పకొండ వైపు నుంచి చిలకలూరిపేట వస్తున్నారు. పోతవరం సమీపంలో ఓ వృద్ధుడు రోడ్డు దాటుతుండగా దిలీప్ నడుపుతున్న ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చిలకలూరిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

స్వామి అభిషేకం తిలకిస్తున్న భక్తులు

వైభవంగా లింగోద్భవ పూజలు

గోవాడ, (అమృతలూరు), న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని గోవాడ శ్రీబాలకోటేశ్వరస్వామి దేవస్థానంలో ఆదివారం అర్ధరాత్రి స్వామికి లింగోద్భవ కాల అభిషేకం నిర్వహించారు. అర్చకులు వేదమంత్రాలతో ఆవుపాలు, పెరుగు, నెయ్యి, చెరకు రసం, చక్కెర, కొబ్బరి నీళ్లు, ద్రాక్ష రసం, ఖర్జూర రసం, చందనం, బిల్వపత్రం, గంగా జలం తదితరాలతో అభిషేకించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తిలకించారు.

ఉన్నచోటే పట్టాలు ఇవ్వండి

బాపట్లటౌన్, న్యూస్‌టుడే : జిల్లా పరిధిలోని పర్చూరు టీనగర్‌లో 70 ఏళ్ల నుంచి సుమారు 45 కుటుంబాల వారు నివశిస్తున్నారు. వారిని స్థానిక అధికారులు, నాయకులు ఖాళీచేసి ప్రభుత్వం చూపించే ప్రాంతానికి వెళ్లాలని చెప్పారు. బాధితులు సోమవారం పీజీఆర్ఎస్‌కు వచ్చి ఉన్న చోటులోనే తమకు పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ వినోద్‌కుమార్‌ను వేడుకున్నారు. పరిశీలిస్తామని కలెక్టర్ వారికి తెలిపారు.

కలెక్టరేట్ ఆవరణలో టీనగర్ మహిళలు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

చెరుకుపల్లి , న్యూస్‌టుడే : ? చెరుకుపల్లి వీరరాఘవపేట సాయిబాబా గుడి పరిసరప్రాంతాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా ఉండటంలేదు. వేసవి సమీపిస్తున్న దృష్ట్యా తాగు నీరు రోజూ సరఫరా అయ్యేలా చూడాలి. **-స్థానికులు**
✔ మోటారు పనిచేయటం లేదు. రిపేరు చేయించి తాగు నీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకొంటాం.
– కేజేఏ శ్రీనివాసన్, డిప్యూటీ ఎంపీడీవో, చెరుకుపల్లి.

నగరం, న్యూస్‌టుడే: ? నగరం పాత పోలీస్ స్టేషన్ రహదారిలో మురుగు కాలువ లేక ఇబ్బందులు పడుతున్నాం.- **పోలేరయ్య, స్థానికుడు.** ✔ మురుగు కాలువ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తాం.– శ్రీనివాసరావు, కార్యదర్శి, నగరం.? భట్టిప్రోలు గ్రంథాలయం ఎదుట మురుగు స్తంభించి దుర్వాసన వస్తోంది. మురుగు లేకుండా చూడండి.
- **శ్రీనివాసరావు, భట్టిప్రోలు.** ✔ పారిశుద్ధ్య సిబ్బందితో కాలువలో పూడిక తీయిస్తాం. **- నాయక్, పంచాయతీ కార్యదర్శి, భట్టిప్రోలు. -న్యూస్‌టుడే, భట్టిప్రోలు**

డ్రైనేజీ మూత ఏర్పాటు

ఈనాడు కథనానికి స్పందన

బాపట్ల టౌన్, న్యూస్‌టుడే : పట్టణంలోని కూరగాయల మార్కెట్ రోడ్డు మధ్యలో డ్రైనేజీపై మూత లేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఈనాడులో ప్రచురితమైంది. స్పందించిన శానిటేషన్ అధికారులు సోమవారం సిమెంట్ మూత ఏర్పాటు చేశారు.

దూసుకెళ్తారు.. పతకాలు తెస్తారు..!

• పరుగు పోటీల్లో సత్తాచాటుతున్న విద్యార్థులు • ప్రభుత్వ ఉద్యోగాలే లక్ష్యంగా నిత్య సాధన

ఖాజీపాలెం (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే

వారంతా వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన విద్యార్థులు. చదువుపై ఎంత ఆసక్తి ఉందో క్రీడలపైనా అంతే మక్కువ ఉంది. రెండింటిలో శిక్షణ ఇచ్చే కళాశాల వారికి ఆహ్వానం పలికింది. ఇది విద్యార్థుల్లోనే కాదు. వారి తల్లిదండ్రులకూ ఆనందం కలిగించింది. తమ కాలంలో ఆటలాడలేకపోయినా. .తమ పిల్లల్లో క్రీడాకారులను చూసుకునే భాగ్యం లభించినందుకు మురిసిపోయారు. పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం కేవీఆర్ కేవీఆర్ ఎంకేఆర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఈ ఏడాది జనవరి 31న ఖాజీపాలెంలో నిర్వహించిన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంతర్ కళాశాల క్రాస్ కంట్రీ పరుగు పందేల్లో ప్రథమ స్థానం సాధించారు. ఈనెలలో హర్యానాలో జరిగే అఖిల భారత విశ్వవిద్యాలయ స్థాయి క్రాస్ కంట్రీ పోటీల్లో పాల్గొనే ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పురుషుల జట్టుకు ఎంపికయ్యారు. వారే కె.వెంకట శివారెడ్డి, షేక్ రుస్తుం ఆలీ, వి.ప్రజ్ఞ మనోహర్.

సాధన చేస్తున్న క్రీడాకారులు

క్రీడాకారులను తయారు చేస్తా

చందోలు పంచాయతీ పరిధిలోని నదీముల్లాయపాలెం గ్రామానికి చెందిన **షేక్ రుస్తుం ఆలీ** డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం క్రాస్‌కంట్రీ జట్టుకు రెండోసారి ఎంపికయ్యాడు. ఇంటర్ స్థాయిలో అథ్లెటిక్స్, ఖోఖోలో ప్రతిభ కనబరిచి రెండు సార్లు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 2025లో కర్ణాటకలోని మంగుళూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అఖిల భారత దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయం క్రాస్‌కంట్రీ పోటీల్లో ఏఎన్‌యూ జట్టు తరపున ఆడాడు. ప్రభుత్వ కొలువు సాధించి శిక్షకుడిగా క్రీడాకారులను తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నాడు.

పోలీసు కొలువే లక్ష్యం

ఖాజీపాలెం పంచాయతీ కప్పలవారిపాలెం గ్రామానికి చెందిన **వెంకట శివారెడ్డి** డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్నాడు. ఏఎన్‌యూ క్రాస్‌కంట్రీ జట్టుకు రెండు సార్లు ఎంపికయ్యారు. 2024లో ఉత్తరప్రదేశ్ మీరట్ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన పోటీలో పాల్గొని జట్టు విజయంలో కీలకంగా వ్యవహరించాడు. 2025లో కర్ణాటకలోని మంగుళూరు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన పోటీల్లో ఏఎన్‌యూ జట్టుకు ఎంపికయ్యాడు. అంతర్ కళాశాలల రాష్ట్ర స్థాయి పోటీల్లో 5 కిలోమీటర్ల పరుగులో పాల్గొని ప్రథమ స్థానం సాధించారు. పోలీసు ఉద్యోగం సాధించటమే లక్ష్యం పెట్టుకున్నాడు.

ఉద్యోగంతో ఊరికి పేరు తెస్తా

జి.ఎన్.పాలెం గ్రామానికి చెందిన **ప్రజ్ఞ మనోహర్** డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదుతున్నాడు. పాఠశాల స్థాయిలోనే అథ్లెటిక్స్‌లో జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఇంటర్ స్థాయిలో రెండు సార్లు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. ఏఎన్‌యూ జట్టుకు రెండు సార్లు ఆడాడు. 2025లో కర్ణాటకలోని మంగుళూరు విశ్వవిద్యాలయంలో జరిగిన అఖిల భారత దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయాల అథ్లెటిక్స్ పోటీల్లో ఏఎన్‌యూ జట్టు ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించడంలో తనవంతు పాత్ర పోషించాడు. క్రీడా కోటాలో ఉద్యోగంతో ఊరికి పేరుతేవడం లక్ష్యంగా పెట్టుకున్నాడు.

రాష్ట్ర ప్రగతికి బడ్జెట్ దోహదం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల, న్యూస్‌టుడే: వికసిత ఆంధ్రప్రదేశ్-2047 సాధన దిశగా రాష్ట్ర బడ్జెట్ ఉందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. తెదేపా కార్యాలయంలో పార్టీ నేతలతో కలిసి సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రగతి, సంక్షేమానికి భవిష్యత్తు బ్లూప్రింట్‌గా ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ రూపొందించారన్నారు. ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు అధిక ప్రాధాన్యం ఇచ్చారని, గతంలో ఎన్నడే లేని విధంగా మూలధన వ్యయానికి రూ.53,915 కోట్లు కేటాయించారని తెలిపారు. వ్యవసాయ రంగానికి, ఎస్సీ, ఎస్టీ, బీసీల సంక్షేమానికి పెద్ద పీట వేసినట్లు వివరించారు. యువతకు ఉపాధి కల్పన, మహిళా సంక్షేమం, ఆర్థిక స్వావలంబనకు అధిక ప్రాధాన్యమిచ్చారన్నారు. రాష్ట్రం వేగంగా ప్రగతి బాటలో పయనించటానికి బడ్జెట్ దోహదం చేస్తుందన్నారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తాతా జయప్రకాష్ నారాయణ, ఏఎంసీ ఛైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ పరిశీలకుడు శివసాంబిరెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ ఫరీద్‌మస్తాన్ పాల్గొన్నారు.

వీధి కుక్కల బెడదపై ఫిర్యాదు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : పంచాయతీ పరిధిలోని అద్దేపల్లిలో వీధి కుక్కల బెడదను నివారించాలని సీపీఎం ఆధ్వర్యంలో ఎంపీడీవో ఎస్.వి.రమణకు సోమవారం వినతి పత్రం అందించారు. వీధుల్లో గుంపులుగా తిరుగుతుండటంతో రాత్రి సమయంలో విద్యార్థులు, చిన్నారులు భయపడుతున్నారని తెలిపారు. జీవాల మందలపైనా వీధి కుక్కలు కరిచాయని, బయటకు రావాలంటే భయపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. చర్యలు తీసుకోవాలని కోరారు. సీపీఎం నాయకుడు మనోజ్, అంబేడ్కర్ యూత్ నాయకుడు పి.ఆనంద్, గోపి తదితరులు పాల్గొన్నారు.

చెత్త తొలగించాలని వినతి

వేమూరు, న్యూస్‌టుడే: వేమూరులోని అబ్బూరి శాఖ కార్యాలయం వీధిలో కొందరు నివాసాల మధ్య చెత్తాచెదారం వేస్తున్నారు. అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. వ్యర్థాలు తొలగించకపోవడంతో దుర్వాసన వెదజల్లుతోందని గ్రామానికి చెందిన కె.ఉషారాణి ఎంపీడీవో రవికుమార్‌కు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై ఆయన పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని సమాధానం ఇచ్చారు.

వైభవంగా అప్పికట్ల తిరునాళ్ల

అప్పికట్ల(బాపట్ల), బాపట్ల వెస్ట్, న్యూస్‌టుడే: అప్పికట్ల కాశీవిశ్వేశ్వరస్వామి తిరునాళ్ల సోమవారం రాత్రి వైభవంగా జరిగింది. ఆలయంలో స్వామికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ, ఆర్డీవో గ్లోరియా, తహసీల్దారు సలీమా, రైస్‌మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఇనగంటి గాంధీ ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు నిర్మించిన విద్యుత్తు ప్రభలు దగదగలాడాయి. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రత్యేక హోమం నిర్వహించి రథోత్సవాన్ని ఎమ్మెల్యే వేగేశన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రూ.మూడున్నర కోట్లతో ఆలయ జీర్ణోద్ధరణ పనులు త్వరలో చేపట్టనున్నట్లు తెలిపారు. తెదేపా మండల అధ్యక్షుడు శివ, భట్టిప్రోలు సర్పంచి అమరేశ్, స్థానిక నేతలు రాజేష్, అప్పారావు, రాజేశ్వర, రమేష్‌బాబు, శ్రీకాంత్, మాధవ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

అమృతలూరు: ఆలయం వద్ద భక్తుల రద్దీ

భక్తిశ్రద్ధలతో శివకల్యాణం

గోవాడ, (అమృతలూరు), న్యూస్‌టుడే: గోవాడ ఆర్యవైశ్య అన్నదాన సత్రంలో మహాశివరాత్రి సోమవారం సందర్భంగా శివకల్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. కమిటీ ఛైర్మన్ కొత్త మాను సాంబశివరావు, దాససాహిత్య ప్రాజెక్టు గుంటూరు, కృష్ణ జిల్లాల అధ్యక్షుడు గడ్డిపాటి శ్రీనివాసరావు(వాసు), వెంకటరమణారావు, సువర్చలదేవి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తిరునాళ్లలో భక్తుల సందడి

అలరించిన కోలాటం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండలం మోర్తోట శివారు కృష్ణానది ఒడ్డున కొలువుతీరిన గంగాపార్వతీ సమేత ముక్తేశ్వరస్వామి తిరునాళ్ల ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నైవేద్యం, కానుకలు సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించారు. రాత్రి ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన కోలాటం, భక్తచింతామణి పద్యనాటక ప్రదర్శన అలరించాయి.

భక్తుల పులకింత

అమృతలూరు, న్యూస్‌టుడే: మహాశివ రాత్రి పండగ సందర్భంగా సోమవారం గోవాడ శ్రీబాలకోటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

గుంటూరు ఛానల్ విస్తరించాలి

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న రైతు సంఘం నేతలు

బాపట్ల, న్యూస్‌టుడే: గుంటూరు ఛానల్‌ను పర్చూరు వరకు విస్తరణ పనులు వెంటనే చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ గంగయ్య డిమాండ్ చేశారు. కలెక్టరేట్ వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాలో ఆయన సోమవారం మాట్లాడారు. అనంతరం కలెక్టర్ వినోద్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. రైతు సంఘం నేతలు నాగేశ్వరరావు, రామకోటేశ్వరరావు, రామారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కాలుష్య సమస్య పరిష్కరించాలి

బాపట్ల, న్యూస్‌టుడే: చందోలు సమీపంలోని ఎస్‌ఎస్‌ఎల్ బెక్టెల్ సంస్థ నుంచి ప్రమాదకర రసాయనాలతో కూడిన నీటితో ప్రజలు ప్రాణాంతక రోగాలతో అల్లాడిపోతున్నారని ఆవాజ్ కమిటీ నేత మొహమ్మద్ అబ్దుల్ బిస్మీ, తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు నిజాం ఆలాఖ్ అన్నారు. కాలుష్య సమస్య పరిష్కరించాలని కోరుతూ కలెక్టరేట్ వద్ద చందోలు వాసులు సోమవారం ఆందోళన చేశారు. కలెక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసి సమస్య వివరించారు. కలెక్టర్ స్పందిస్తూ స్వయంగా ఆయన వచ్చి చూసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. నేతలు రియాజ్ అహ్మద్, మస్తాన్, బేగ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలో సెల్‌టవర్ వద్దు

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: చుండూరు మండలం ఆలపాడు గ్రామంలో ఎస్సీ కాలనీ మధ్యలో సెల్ టవర్ నిర్మాణం చేస్తున్నారు. దీనిపై కాలనీ వాసులు సోమవారం పీజీఆర్ఎస్‌లో కలెక్టర్ వినోద్‌కుమార్‌ను కలిసి గ్రామం మధ్యలో కాకుండ గ్రామానికి వెలుపల సెల్ టవర్ నిర్మించుకోవాలని కోరారు. పరిశీలించి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

సర్వే వేగవంతం చేయాలి

పిట్టలవానిపాలెం: సచివాలయ ఉద్యోగులు ఏకీకృత కుటుంబ సర్వే వేగవంతం చేయాలని ఎంపీడీవో శేఖర్‌బాబు ఆదేశించారు. సోమవారం మంతెనవారిపాలెంలో కుటుంబ సర్వేను పరిశీలించారు. ఉద్యోగుల బయోమెట్రిక్ హాజరు తనిఖీ చేశారు. కార్యదర్శి వసుంధరలక్ష్మి పాల్గొన్నారు.

పట్టు తప్పితే పెద్దాసుపత్రే..!

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే : పిట్టలవానిపాలెం-ఖాజీపాలెం ప్రధాన రహదారి నుంచి గణేష్‌నగర్‌కు వెళ్లే మార్గంలో పంట కాల్వపై ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. కల్వర్టుకు గుంత పడటంతో అక్కడ రాళ్లు వేసి ఇసుక పోశారు. ఈదారిలో ప్రయాణించడానికి వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామస్థులతో పాటు పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

దారి ఇలా.. రాకపోకలు ఎలా?

కోమలి(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే : మండలంలోని కోమలి ప్రధాన రహదారి నుంచి పొలాల్లోకి వెళ్లే సీసీ రహదారి పైకి ముళ్లపొదలు అల్లుకోవడంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. పొలాల్లో పంటను ఇంటికి తీసుకువచ్చే సమయంలో ఎదురుగా వచ్చే వాహనాలు తొలగాలంటే ముళ్లపొదలు అడ్డంకిగా మారాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి ముళ్లపొదలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై కార్యదర్శి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పరిశీలించి వెంటనే తొలగిస్తామన్నారు.

ప్రమాదం జరిగేవరకు పట్టించుకోరా?

అడవులదీవి(నిజాంపట్నం) : మండలంలోని అడవులదీవి గ్రామంలో గత ఏడాది నవంబరులో ఆక్వాసాగు రైతులకు విద్యుత్తు సరఫరా అయ్యే స్తంభం ఒకటి కూలింది. సమస్యను పలుమార్లు ఆశాఖ అధికారులకు రైతులు విన్నవించారు. అయినా పట్టించుకోవడంలేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే విరిగిన విద్యుత్తు స్తంభం స్థానంలో నూతనంగా కొత్తది ఏర్పాటుచేసి సమస్య పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై విద్యుత్తు డీఈ సురేష్‌బాబు మాట్లాడుతూ సమస్యను రెండు రోజుల్లో పరిష్కరించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని చెప్పారు.

గుర్రపుడెక్క తొలగించరూ..!

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండలం నల్లూరు నార్త్ శివారు పంట కాలువలో గుర్రపుడెక్క పేరుకుని పారుదలకు అవరోధంగా మారింది. మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులకు నీరందక ఇబ్బంది పడుతున్నారు. మోటారు ఇంజన్‌కు 500 మీటర్లకుపైగా ట్యూబులు ఏర్పాటు చేసుకుని పంటకు నీరందించాల్సి రావడం భారమవుతోందని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుర్రపుడెక్క తొలగించేలా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

వేలము ప్రకటన

మహారాజశ్రీ బాపట్ల ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఇ.పి.నెం. 04/2025 ఇన్ ఒ.యస్.నెం. 183/2017

Between:-
తుపాకుల రామారావు ...డి.హెచ్.ఆర్.
Vrs.
చంద్రగిరి మాధవిలత ...జె.డి.ఆర్.

పై నెంబరు అమలు పిటిషనులో డి.హెచ్.ఆర్. డిక్రీ బాకీ రాబట్టుకొను నిమిత్తము జె.డి.ఆర్. తాలూకు యీ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వేలపు ఇస్తిహారు షరతులకు లోబడి ది. 09-03-2026వ తేదీ ఉదయం గం. 10.30 ని॥లు లగాయతు పై కోర్టు నందు బహిరంగ వేలం జరుపబడును. కావున సదరు వేలం పాటలో పాల్గొనదలచినవారు పై కోర్టులో పైన తెలిపిన సమయము నందు హాజరుకాగలరు.

షెడ్యూలు: గుంటూరు జిల్లా - నరసరావుపేట రి॥డి॥ - ప్రస్తుతం బాపట్ల జిల్లా - బాపట్ల రి॥డి॥ - బాపట్ల మునిసిపాలిటీ - వార్డు నెం. 15 - లొకాలిటీ నెం.6 - డోరు నెం. 6-10-92/3 - డి.నెం. 989/4, పడమర బాపట్ల - విస్తీర్ణం 140 చ.గ.ల స్థలములో ఆర్.సి.సి. డాబా (750 చ.అ. విస్తీర్ణం) మరియు దాని యొక్క సమస్త ఉపకరణాలు వగైరాలతోసహా దిగువ హద్దులలోని ఆస్తి: **తూర్పు:** మునిసిపల్ రోడ్డు హద్దు 20.8 అ॥, **దక్షిణం:** కుంటా శ్రీనివాసరావు గారి ఇల్లు మరియు స్థలము హద్దు 64.8 అ.లు, **పడమర:** పరశారం తులసీ కృష్ణ గారి స్థలము హద్దు 20.75 అ॥లు, **ఉత్తరం:** కె.ఉమామహేశ్వరరావు గారి ఇల్లు, స్థలము హద్దు. 62 అ॥లు.

డి.హెచ్.ఆర్. విలువ – రు. 10,00,000/–
అమీనా విలువ – రు. 20,00,000/–
జాయింట్ సబ్ రిజిస్ట్రార్ వారి మార్కెట్ విలువ – రు. 22,37,500/–
ఇ.సి. దాఖలా ఆస్తిపై ఎటువంటి అన్యాక్రాంతములు గానీ, తనఖాలు గానీ లేవు.
వేలము వాయిదా: **09–03–2026**, ఫర్దర్ హియరింగ్: **16–03–2026**
(శ్రీ యుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

యలవల నరేష్ బాబు, B.Sc., B.L.,
డి.హెచ్.ఆర్. తరఫు న్యాయవాది
బాపట్ల, సెల్ నెం. 93913 05650

అభ్యంతరాలుంటే తెలపండి

మాట్లాడుతున్న సామాజిక తనిఖీ బృందం సభ్యుడు

బూతుమల్లి (వేమూరు), న్యూస్‌టుడే: మండలంలోని బూతుమల్లిలో 2024-25 ఆర్థిక సంవత్సరం జరిగిన జాతీయ ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందం ఇంటింటి సర్వే నిర్వహించింది. ఆ నివేదికను గ్రామ సభలో చదివి వినిపించారు. అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కోటేశ్వరరావు ఏపీవో చైతన్యకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తెదేపా నాయకుడు రాజాకు నివాళి

నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

అమృతలూరు: అమృతలూరుకు చెందిన తెదేపా నాయకుడు చరణు రాజేంద్రప్రసాద్(రాజా)(73) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు సందర్శించి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతుని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు నివాళి అర్పించారు.

ఇంటి పన్ను చెల్లింపుపై అవగాహన

జి.ఎన్.పాలెం(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: ఇంటి పన్నును స్వర్ణ గ్రామ పంచాయతీ పోర్టల్, క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని డిప్యూటీ ఎంపీడీవో సుజాత పేర్కొన్నారు. జి.ఎన్.పాలెంలో చేపడుతున్న పన్ను వసూళ్ల ప్రక్రియను సోమవారం తనిఖీ చేశారు. పురోగతిని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆన్‌లైన్‌లో ఇంటి పన్ను చెల్లింపు విధానంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

కళాకారుడికి సన్మానం

సత్యసాయిబాబును సన్మానిస్తున్న నిర్వాహకులు

ఉల్లిపాలెం (నగరం), న్యూస్‌టుడే: సజ్జావారిపాలెం గ్రామానికి చెందిన కళాకారుడు వల్లభనేని సత్యసాయి బాబును రోటరీ క్లబ్ ఆఫ్ రేపల్లె రూరల్ నిర్వాహకులు సోమవారం సన్మానించారు. సహజ వనరులు, కొబ్బరి చిప్పలతో సుమారు 200 లకు పైగా కళాకృతులను తయారు చేసినందుకు సన్మానించినట్లు నిర్వాహకులు డాక్టర్ రామ్ ప్రసాద్, మోహన్‌లాల్ సక్సేనా తెలిపారు.

అవీ ఇవీ

చేనేత పరిశ్రమకు పూర్వవైభవం ఎప్పుడు?

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : చేనేత పరిశ్రమకు పూర్వవైభవం తీసుకొస్తామని ప్రభుత్వం చెప్పి మోసం చేసిందని రాష్ట్ర చేనేత కార్మిక సంఘం సహాయక కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ అన్నారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో సోమవారం విలేకర్లతో మాట్లాడారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించడంలో స్పష్టత లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పరిశ్రమ రక్షణ కోసం చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో చేనేత నాయకులు మురుగుడు సత్యనారాయణ, బట్టు నాగమల్లేశ్వరరావు, కొన్నిపాటి మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

బాధితులపై చర్యలు తీసుకోవాలి

రేపల్లె అర్బన్: దివ్యాంగుడిని అవమానించి బెదిరించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని దివ్యాంగుల సేవా సమితి నాయకులు డిమాండ్ చేశారు. రేపల్లె ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణంలో సోమవారం వారు మాట్లాడుతూ రేపల్లె 25వ వార్డుకు చెందిన సుభాని(దివ్యాంగుడు)ని ఓ కేసు విషయంలో రాజీ పడాలని కానిస్టేబుళ్లు సోమశేఖర్, రవికుమార్ బెదిరించి అమర్యాదగా ప్రవర్తించారని నాయకులు ఆరోపించారు. కార్యక్రమంలో కాలేషా, ఆదిశేషు, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, అనీల్‌నాయుడు, బాధితుడు పాల్గొన్నారు. పట్టణ సీఐ మల్లికార్జునరావు మాట్లాడుతూ బాధితుడి రెండు కేసులు కోర్టులో ఉన్నాయన్నారు.

ఆసుపత్రి భవనం నిర్మాణం

చుండూరు, న్యూస్‌టుడే: చుండూరు ప్రాథమిక వైద్యశాల ప్రాంగణంలో ఆయుర్వేద ఆసుపత్రి భవన నిర్మాణానికి వైద్యశాఖ నుంచి రూ.15లక్షల నిధులు మంజూరు అయ్యాయి. ఇంజినీరింగ్ విభాగం సిబ్బంది పనులు ప్రారంభించారు. ఇందుకు సంబంధించి ఇటీవల ఎమ్మెల్యే ఆనందబాబు భూమి పూజ చేశారు. పనులు వేగవంతం చేసి, ఆరు నెలల్లో పూర్తి చేస్తామని సిబ్బంది తెలిపారు. వాస్తవానికి ఇక్కడ ఆయుర్వేద సిబ్బందికి సొంతభవనం లేనందున ప్రజలకు సేవలు నామమాత్రంగా అందుతున్నాయి. భవనం అందుబాటులోకి వస్తే వసతులు వణగూరుతాయి.

గుంటూరువారిపాలెంలో పూరిల్లు దగ్ధం

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె మండలం గుంటూరువారిపాలెంలో చిక్కాల సూరిబాబుకు చెందిన పూరిల్లు సోమవారం అగ్నిప్రమాదంలో దగ్ధమైంది. విషయం తెలిసిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు ఆర్పేశారు. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ ప్రమాదానికి కారణమని, ఇంట్లో దాచుకున్న ఆభరణాలు, వస్తువులు కాలిపోయాయని బాధితులు వాపోయారు. రూ.5 లక్షల వరకు నష్టం రేపల్లె అగ్ని మాపక అధికారి యార్లగడ్డ వెంకటేశ్వరరావు తెలిపారు.

నేడు మండలాధికారుల సమావేశం

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మంగళవారం మండల అధికారులు, స్వర్ణ గ్రామాల సిబ్బందితో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. చెరుకుపల్లి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని, సకాలంలో సిబ్బంది హాజరు కావాలని ఆయన కోరారు. స్వర్ణగ్రామ అభివృద్ధి అధికారులు సిబ్బందికి సెలవులు మంజూరు చేయకుండా నూరుశాతం సమావేశానికి హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

గోవాడలో కోటి కుంకుమార్చన

గోవాడ, (అమృతలూరు), న్యూస్‌టుడే: గోవాడ శ్రీబాలకోటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం అమావాస్య సందర్భంగా కోటి కుంకుమార్చన, సామూహిక లలితా పారాయణ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో పాల్గొనాలని కోరారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా - తెనాలి మెయిన్ బ్రాంచి

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
డి.నెం.7-6-12, ప్రకాశం రోడ్డు, తెనాలి, గుంటూరు జిల్లా-522201, ఫోన్: 8977513983.
Mail: tenali@bankofbaroda.bank.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం అమ్మకం ప్రకటన

అనుబంధం-4ఎ (రూల్ 6(2) & 8(6) చూడగలరు)
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియుఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) నిబంధనలు క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) /తనఖాదారు(లు) మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడిన బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడిన ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసుకొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించుటకు వీలులేని" ప్రాతిపదికన అమ్మకం జరపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/తనఖాదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/ రిజర్వు ధర/ ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ చెప్పబడినది.

ఋణగ్రహీతలు/ తనఖాదారులు/ హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు	బకాయి మొత్తము	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్ పెంపుదల	స్వాధీనం యొక్క స్వభావము నిర్మాణాత్మకం/ భౌతికం	ఆస్తి తనిఖీ యొక్క తేది &సమయం
శ్రీ కలవకొల్లు పద్దయ్య, తండ్రి: కలవకొల్లు రోశయ్య, హౌస్ నెం.10-14/3-36, మల్లిఖార్జునపేట, బాలరామనయ్య వీధి, విజయవాడ, కృష్ణా జిల్లా-520001 & శ్రీ కలవకొల్లు పద్దయ్య, తండ్రి: కలవకొల్లు రోశయ్య, డి.నెం.481-బి1, డి.నెం.7-121, ఎడ్లపల్లి గ్రామ పంచాయతీ, చుండూరు మండలం, బాపట్ల జిల్లా (పాత గుంటూరు జిల్లా)-522211	బాపట్ల జిల్లా, తెనాలి పశ్చిమ సబ్ జిల్లా, చుండూరు మండలం, ఎడ్లపల్లి గ్రామ పంచాయతీ ఏరియా, ఎడ్లపల్లి గ్రామ డి.నెం.481-బి1, పాత డోర్ నెం.7-12, కొత్త డోర్ నెం.7-121, అసెస్‌మెంట్ నెం.1255 నందలి 185.00 చ॥గ॥ల విస్తీర్ణం గల నివాస స్థలమునకు సంబంధించిన యావదాస్తి.	తేది.24-05-2025 నాటికి రూ.36,50,441.52 పై॥ (అక్షరాల ముప్పైఆరు లక్షల యాభై వేల నాలుగు వందల నలభై ఒక్క రూపాయలు మరియు పైసలు యాభైరెండు మాత్రమే) ప్లస్ ది.25-05-2025 నుండి వర్తించని వడ్డీ ప్లస్ చెల్లించునాటికి వర్తించు ఇతర ఛార్జీలు మొ॥నవి.	24-03-2026 ఇ-వేలం ప్రారంభం అయ్యే సమయం: మ॥02.00 గం.ల నుండి సా॥ 06.00 గం.ల వరకు	రిజర్వు ధర : రూ. 34,65,000/- ధరావత్తు సొమ్ము : రూ. 3,46,500/- బిడ్ పెంపుదల: రూ.20,000/-	నిర్మాణాత్మక స్వాధీనం	16-03-2026 నుండి 23-03-2026 ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 05.00 గం.ల వరకు (ముందస్తు అనుమతితో మాత్రమే)
దీనికి హద్దులు: తూర్పు: ఈ ఆస్తి యొక్క ప్రహరీ గోడ వెంబడి గల దాసరి సుధాకరరావు యొక్క ఆస్తి-36.6 అ॥లు, పడమర: జంపని సామ్రాజ్యం వగైరాల యొక్క ఉమ్మడి మార్గము-36.6అ॥లు, దక్షిణం: ఈ ఆస్తి యొక్క ప్రహరీ గోడ వెంబడి గల దాసరి వెంకటేశ్వర్లు యొక్క ఆస్తి-45.5 అ॥లు, ఉత్తరం: ప్రహరీ గోడ వెంబడి మార్గము ప్రక్కన నీరు వెళ్ళేందుకు వదిలిన ఆస్తి-45.5 అ॥లు. ఈ హద్దుల మధ్య 185.00 చ॥గ॥లు లేదా 154.84 చ॥మీ॥ల విస్తీర్ణం గల నివాస స్థలం మరియు అందులో నిర్మించబడిన గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్‌లు గల ఆర్‌సిసి భవనము అన్ని సౌకర్యములతో పాటు అన్ని అనుభుక్తపు హక్కులతో పాటు కలదు.					ఇతర వివరాల కోసం ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగలరు.	

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్‌సైట్ : https://www.bankofbaroda.bank/e-auction.htm మరియు ఆన్‌లైన్ ఇ-వేలం పోర్టల్ Baanknet.com లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారిని మొబైల్ నెం.: 8977513983 నందు సంప్రదించగలరు.
ప్రదేశం : తెనాలి, తేది : 16-02-2026 సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా.

(c) eenadu

చీరాల

•చీరాల •పర్చూరు

చేనేతలకు న్యాయం చేయాలి

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: చేనేతకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు అందుగుల నారాయణ డిమాండ్ చేశారు. తాజాగా ప్రకటించిన బడ్జెట్‌లో హామీలకు సరిపడా నిధులు కేటాయించలేదన్నారు. ఇప్పటికైనా స్పందించి సవరణ బడ్జెట్‌లోనైనా చేనేత రంగానికి అదనపు నిధులు కేటాయించాలని కోరారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: ఈపూరుపాలెం 11 కేవీ లైన్ మరమ్మతుల నిమిత్తం మంగళవారం ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈపూరుపాలెంతో పాటు చుట్టుపక్కల గ్రామాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల: 9154846713 వేటపాలెం: 8008574099
చీరాల గ్రామీణ: 6309994673 పర్చూరు: 9063144743
మార్టూరు: 8008574106 ఇంకొల్లు: 8008574102
చినగంజాం: 8008574103

చీరాల, న్యూస్‌టుడే: ? ముక్కోణం పార్కు ప్రాంతంలో మురుగు పూడిక తీయకపోవడంతో దుర్వాసన వస్తుంది. **- భరణీరావు, స్థానికుడు** ✔ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తాం. **- ప్రవీణ్, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు**

కారంచేడు, న్యూస్‌టుడే: ? కారంచేడు చినకలువ వంతెన సెంటర్‌లోని సైడ్ కాలువల్లో ఎక్కడికక్కడ చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. దీంతో ఆ ప్రాంతంలో దుర్వాసన వ్యాపి చెందుతోంది. **-స్థానికులు** ✔రెండ్రోజుల్లో కాలువలను శుభ్రపరిచి, బ్లీచింగ్ చల్లిస్తాం. **- రామ్మోహన్‌రావు, డిప్యూటీ ఎంపీడీవో, కారంచేడు**

విద్యుత్తు స్తంభాన్ని సరిచేశారు

ఈనాడు స్పందన

కారంచేడు, న్యూస్‌టుడే: కొమ్మమూరు కాలువ ఎడమ గట్టుపై విద్యుత్తు స్తంభాలు ఒరిగి ప్రమాదకరంగా మారాయి. దీంతో పొలాలకు వెళ్లే రైతులు, ప్రజలు భయాందోళన చెందుతుండటంపై ఈనెల 16న 'ఈనాడు'లో 'పొంచి ఉన్న ప్రమాదం' అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన కారంచేడు విద్యుత్తు శాఖ అధికారులు సోమవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించి, ఒరిగిన స్తంభాలను సరిచేశారు. దీంతో ఆ మార్గంలో పొలాలకు వెళ్లే రైతులు, ప్రజలు సమస్య పరిష్కారం కావడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

శనగ నూర్పిళ్లు.. పతనమైన ధరలు

మార్టూరు, యద్దనపూడి, పర్చూరు, ఇంకొల్లు, న్యూస్‌టుడే:

రబీలో పప్పు దినుసు పంటగా భావించి అధిక విస్తీర్ణంలో సాగు చేసిన శనగ పంట నూర్పిళ్లు ప్రారంభమై, సాగుతున్నాయి. నల్ల బర్లీ సాగుపై ప్రభుత్వం నిషేధం విధించడంతో ప్రత్యామ్నాయంగా దీన్ని నియోజకవర్గంలో అధికంగా సాగు చేశారు. ఆరుగాలం శ్రమించి సాగు చేయగా పంట ఉత్పత్తులు చేతికందే తరుణంలో ధరలు పతనమవ్వడం రైతులను ఆందోళనకు గురిచేస్తోంది.

పర్చూరు నియోజకవర్గంలోని యద్దనపూడి, మార్టూరు, ఇంకొల్లు, పర్చూరు, కారంచేడు, చినగంజాం మండలాల్లో శనగ 68 వేల ఎకరాల్లో సాగైంది. ఎకరాకు కౌలు, పెట్టుబడి, వ్యవసాయం, సాగు నీరుకు రూ.45 వేల వరకు వ్యయమైంది. కొద్దిరోజుల క్రితం తెల్లరకం శనగ విత్తనాలు క్వింటా రూ.10 వేలు పలకగా ప్రస్తుతం రూ.6 వేలకు పడిపోయింది. అలాగే ఎర్ర రకం శనగ వెదలనాడు క్వింటా రూ.8,200 పలికింది. గత ఐదు రోజుల క్రితం వరకు రూ.5,200 ఉండగా ఒక్కసారిగా అది రూ.4,400కి పతనమైంది. ముమ్మరంగా నూర్పిళ్లు సాగుతున్న పరిస్థితుల్లో వ్యాపారులు ధరలను మరింతగా పతనం చేస్తారనే బెంగ రైతుల్లో ఉంది. శనగ నూర్పిడులు ఊపందుకున్న తరుణంలో ధరలు రోజురోజుకూ పతనమవుతున్నాయి. పెట్టుబడి మాత్రం ఏటా తెగుళ్ల బెడదతో భారంగా మారుతోందని రైతు రావెళ్ల సురేష్ వాపోయారు.

యంత్రంతో నూర్పిడి చేసిన శనగలు

★ ఇంకొల్లు మండలంలో 15 వేల ఎకరాల్లో సాగు చేపట్టగా నవంబరు మొదటి పక్షంలో సుమారు ఐదు వేల ఎకరాల్లో విత్తిన పైరు కోతకు వచ్చింది. రాకపోకలు అందుబాటులో ఉన్న భూముల్లోని పైరును భారీ యంత్రాలతో నూర్పిడి చేస్తున్నారు. ముదురు పైరు(నవంబరులో మొదటి పక్షంలో వేసినవి) ఆరోగ్యంగా ఉన్నా డిసెంబరులో వేసిన పైర్లు మాత్రం తెగుళ్ల బారిన పడ్డాయి. నెలరోజుల వరకు ఆరోగ్యంగా ఉన్న పైరు 60 రోజులు వచ్చేసరికి 20 నుంచి 50 శాతం మేర తెగుళ్ల వ్యాపించాయి. ఎండు తెగులు కొన్ని భూముల్లో, కుంకుమ తెగులు మరికొన్నింట్లో వ్యాప్తి చెందాయి. తెగులు సోకిన పొలాల్లో దిగుబడులు పూర్తిగా తగ్గే అవకాశం ఉంది. ముదురు పైరు 8నుంచి 10 క్వింటాళ్లు, డిసెంబరులో వేసినవి 5 నుంచి 7 క్వింటాళ్లకు మించి దిగుబడులు రావని రైతులు అంటున్నారు. మరో వారం రోజుల్లో కోతలు ముమ్మరంగా జరిగే అవకాశం ఉంది.

ఆర్డీవోకు ఆరు వినతులు అందజేత

ఇంకొల్లు, న్యూస్‌టుడే: రెవెన్యూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆరు వినతులను చీరాల ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడుకు అందజేశారు. ఇంకొల్లులోని కరి అనంతమ్మ పురమందిర నిర్వహణకు కేటాయించిన ఆస్తులను అన్యులు ఆక్రమించుకున్నారని, అనంతమ్మ రిజిస్టర్డ్ వీలునామా ప్రకారం చర్యలు చేపట్టాలని గ్రామస్థులు వినతి పత్రం అందజేశారు. రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని మరో మూడు, సర్వే కోసం రెండు వినతులు అందజేశారు. విచారణ జరిపి వీలైనంత త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని ఆర్డీవో, అర్జీదారులకు వివరించారు. అనంతరం రెవెన్యూ కార్యాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని, పనులు వేగవంతంగా చేసి ప్రజల్లో రెవెన్యూ శాఖపై ఉన్న అపోహలు తొలగించాలన్నారు. తహసీల్దార్ శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీదారు నుంచి సమస్య తెలుసుకుంటున్న ఆర్డీవో

పీఆర్సీ కోసం పోస్టుకార్డుల ఉద్యమం

ఇంకొల్లు, న్యూస్‌టుడే: పీఆర్సీ కోసం యూటీఎఫ్ పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టింది. సోమవారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. సంఘ కార్యదర్శి మస్తాన్‌వలి మాట్లాడుతూ 11వ పీఆర్సీలో జరిగిన నష్టాన్ని 12వ పీఆర్సీలో సరిచేయాలన్న కోరిక నెరవేరలేదన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడిచినా ప్రభుత్వం కమిటీని నియమించకుండా కాలయాపన చేస్తోందన్నారు. సమస్యల పరిష్కారానికి పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టామన్నారు. ఇంకొల్లు మండలం నుంచి 130 కార్డులు ముఖ్యమంత్రికి పంపామని చెప్పారు. మంగళవారం విజయవాడలో జరిగే యూటీఎఫ్ సభను జయప్రదం చేయాలని కోరారు. ప్రతినిధులు సత్యనారాయణ, విజయలక్ష్మి, చెంచయ్య, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోస్టుకార్డులు ప్రదర్శిస్తున్న యూటీఎఫ్ ప్రతినిధులు

తిరునాళ్ల హుండీ ఆదాయం రూ.9.23 లక్షలు

చినగంజాం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి తిరునాళ్ల సందర్భంగా సోపిరాల శివాలయం హుండీలో భక్తులు సమర్పించిన విరాళాల్ని సోమవారం ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధుల సమక్షంలో వాలంటీర్లు లెక్కించగా రూ.9,23,691 ఆదాయం వచ్చిందని ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ టీఎస్ఆర్ ఆంజనేయులు తెలిపారు. గత సంవత్సరం కంటే రూ.2.16 లక్షల ఆదాయం పెరిగిందన్నారు. ఒకరోజు హుండీ ఆదాయంతో పాటు అభిషేకాల టిక్కెట్ల విక్రయాల ద్వారా ఇది సమకూరిందన్నారు. దీన్ని బ్యాంకులో డిపాజిట్ చేసి, తిరునాళ్ళ, నెలవారీ ఆలయ నిర్వహణకు ఉపయోగించనున్నట్లు ఆంజనేయులు చెప్పారు.

లెక్కింపు ప్రక్రియలో ఆలయ కమిటీ ప్రతినిధులు, యువకులు, పెద్దలు

తప్పిన ప్రమాదం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ఆదినారాయణపురం సమీపంలో సోమవారం తెల్లవారుజామున నిర్మాణంలో ఉన్న వాడరేవు-పిడుగురాళ్ల రోడ్డు పక్కన పొగలు లోమతో ఉన్న లారీ నిలిపింది. దాని నుంచి పొగలు రావడంతో అటుగా వెళుతున్న ఆటో డ్రైవర్ గమనించి, క్యాబిన్‌లో నిద్రిస్తున్న లారీ డ్రైవర్‌ను అప్రమత్తం చేశారు. స్థానికుల సాయంతో మంటలు అదుపుచేశారు. మినీ సిలిండర్ గ్యాస్ పొయ్యి ఉండటంతో పొగ వచ్చినట్లు గుర్తించారు. ఆటోడ్రైవర్ సకాలంలో గమనించి అప్రమత్తం చేయడంతో ప్రమాదం తప్పింది.

లారీలో నుంచి వస్తున్న పొగ

పగిలిన పైపులైను... వృథాగా మంచినీరు

కారంచేడు, న్యూస్‌టుడే: పైపులైను పగిలి వృథాగా మంచి నీరు పోతున్నా పంచాయతీ పాలకులు, అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. కారంచేడు గ్రామంలోని యజ్ఞశాలపేట, రంగయ్యపేట ప్రాంతాలకు ఆదినారాయణ చెరువు నుంచి నీటిని పైపులైన్ల ద్వారా సరఫరా చేస్తారు. ఈ పైపులైను కొమ్మమూరు కాలువ ఎడమ గట్టువైపు మరమ్మతుల పేరుతో పగిలిపోయింది. దీంతో ప్రజలకు చేరాల్సిన మంచినీరు మురుగు కాలువలో కలుస్తోంది. యజ్ఞశాలపేట, రంగయ్యపేట శివారు గృహాలకు నీరు సక్రమంగా అందడం లేదని ఆ ప్రాంతవాసులు తెలుపుతున్నారు. రోజు మార్చి రోజు నీటిని విడుదల చేస్తున్నా ఈ లీకుల కారణంగా నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యాల గురయ్యే అవకాశాలు ఉన్నాయి. గతంలోనూ రెండుసార్లు ఈ లీకులు పడిన ప్రాంతంలో తూతూమంత్రంగా మరమ్మతులు చేయడంతోనే ఈ పరిస్థితి నెలకొందని, శాశ్వత పరిష్కారం చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నులిపురుగుల నివారణతో ఆరోగ్యం

పర్చూరు, ఇంకొల్లు, న్యూస్‌టుడే: చిన్నారుల్లో నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా ఇవ్వాలని తహసీల్దార్ పి.బ్రహ్మయ్య, వైద్యాధికారి పృథ్వీ చెప్పారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ పోస్టరును ఆవిష్కరించారు. చిన్నారుల ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలని కోరారు. రెవెన్యూ, వెలుగు, వైద్య, పంచాయతీరాజ్, ఐసీడీఎస్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఎంపీపీ రామకృష్ణ, సీడీపీవో సుభద్ర, డిప్యూటీ ఎంపీడీవో జిలానీ, ఎంపీహెచ్ఈవో టి.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

◆ నులిపురుగుల నివారణతో పిల్లలు ఆరోగ్యంగా ఎదుగుతారని మండల ప్రత్యేకాధికారి అంజలి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేశారు. మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో 7795 మంది 19 ఏళ్ల లోపు పిల్లలు ఉన్నారని వీరందరికీ ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ జరుగుతుందన్నారు. ఎంపీడీవో శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, ఎంఈవో శ్రీనివాసరావు, సీహెచ్‌వో కోటేశ్వరరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మాత్రలు అందజేస్తున్న ఎంపీడీవో శ్రీనివాసరావు

లక్ష్య సాధనకు కృషి చేయాలి

పర్చూరు, న్యూస్‌టుడే: చిన్ననాటి నుంచే విద్యార్థులు లక్ష్యాలు ఎంచుకుని వాటి సాధనకు కృషి చేయాలని ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ కోడూరి శేషప్ప పేర్కొన్నారు. సోమవారం స్థానిక బీఎంఆర్‌ఎండ్‌ఏపీ ప్రభుత్వ జూనియర్ కళాశాల 44వ వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా చదువుతే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. ఇంటర్ పరీక్షల్లో 900పైగా మార్కులు సాధించిన ప్రతి ఒక్క విద్యార్థికి రూ.10 వేల నగదు పురస్కారం అందజేస్తానని తెలిపారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. అనంతరం కళాశాల యాజమాన్యం ఆధ్వర్యంలో పర్చూరు ఎస్సై పి.గోపి, ఎంపీడీవో వి.ప్రద్యుమ్నకుమార్, ఎంఈవో శివకోటేశ్వరరావులను సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ప్రిన్సిపల్ ఎస్.శేషుకుమారి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్‌ను సత్కరిస్తున్న నాయకులు, అధికారులు, కళాశాల యాజమాన్య సభ్యులు

అన్న క్యాంటీన్ పరిశీలన

చీరాల, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్వహిస్తున్న అన్నక్యాంటీన్ పేదలకు వరమని మున్సిపల్ ఛైర్మన్ ఎం.సాంబశివరావు పేర్కొన్నారు. సోమవారం ఛైర్మన్ అన్నక్యాంటీన్‌ను పరిశీలించారు. ఆహార పదార్థాలు తనిఖీ చేశారు. రుచిచూశారు. శుభ్రతను గమనించారు. ఈసందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన భోజనం రూ.5కే అందిస్తున్నామని తెలిపారు. ఇది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కలల ప్రాజెక్టని దీని నిర్వహణ, నాణ్యత విషయంలో తేడా జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

తూకాల్లో తేడాలు.. జరిమానా

పర్చూరు, న్యూస్‌టుడే: వినియోగదారులకు నష్టం కలిగించేలా తూకాల్లో తేడాలొస్తే చర్యలు తప్పవని తూనికలు, కొలతల శాఖ ఇన్‌స్పెక్టర్ కె.నాగేశ్వరరావు హెచ్చరించారు. సోమవారం పర్చూరులోని పలు దుకాణాల్లో తూకాలను అధికారులు తనిఖీ చేశారు. తూకపు ముద్రలు లేకుండా విక్రయిస్తున్న ఎనిమిది దుకాణాలకు రూ.7 వేల జరిమానా విధించినట్లు తెలిపారు.

రీసర్వేలో తప్పులు సరిదిద్దాలని వినతి

ఇంకొల్లు: రీసర్వేలో జరిగిన తప్పులు సరిచేసిన అనంతరమే పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని రైతు సంఘం ప్రతినిధులు కలెక్టరుకు వినతిపత్రం అందజేశారు. రైతులు ఎవరి భూముల్లో వారే ఉన్నారని, రీసర్వే సందర్భంగా కొందరు రెవెన్యూ అధికారులు లేని సమస్యను సృష్టించి తప్పుల తడకగా పుస్తకాలు అందజేశారన్నారు. సరిచేయించుకునేందుకు కర్షకులు ఇప్పటికే నాలుగు దఫాలు చలానాలు చెల్లించారన్నారు. పాసు పుస్తకాలు లేక బ్యాంకు రుణాలు అందక ఇబ్బంది పడుతున్నారని వివరించారు. ఈనాం, ఎస్టేట్, బంజరు, చుక్కల భూములకు ఆదేశాలు అందలేదని పుస్తకాల పంపిణీ నిలిపివేశారని పేర్కొన్నారు. సర్వే ముందున్న పాసుపుస్తకాల ఆధారంగా జాప్యం లేకుండా పుస్తకాలు పంపిణీ చేయాలని వినతి పత్రంలో కోరారు. శనగల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి జేజే 11 రూ.8వేలు, కాక్-2 రూ.10 వేలకు కొనుగోలు చేయాలని మరో వినతి పత్రం అందజేశామని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రామకోటేశ్వరరావు తెలిపారు.

ఉన్నతి పథకం.. ఉపాధికి దోహదం

చినగంజాం, న్యూస్‌టుడే:

ఎస్టీ ఉప ప్రణాళిక ఉన్నతి పథకాన్ని సద్వినియోగం చేసుకుంటూ చినగంజాం మండలంలోని పలువురు డ్వాక్రా మహిళలు గాడిదల పెంపకం, బుట్టల అల్లికల వ్యాపారాలతో జీవనోపాధి పొందుతున్నారు. తీసుకున్న రుణాలను తిరిగి బ్యాంకులకు చెల్లిస్తూ, పిల్లలను చదివించుకుంటూ కుటుంబ పోషణలో కీలక భూమిక పోషిస్తున్నారు. మండల పరిధిలో ఎస్టీ పొదుపు సంఘాలు 90 ఉండగా వాటిలో ఈ ఏడాది 50 శాతం సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇచ్చినట్లు ఏపీఎం జి.పెదసుబ్బారావు తెలిపారు. ఉన్నతి పథకం ద్వారా ఇప్పటి వరకు రూ.2.50 కోట్ల వడ్డీ లేని రుణాలు అందజేసినట్లు చెప్పారు.

గాడిదల వ్యాపారంతో లాభాలు దేవరకొండ సుభాషిణి

దేవరకొండ సుభాషిణిది స్వగ్రామం కడవకుదురు. ఇద్దరు కుమార్తెలు. పెద్దమ్మాయి ఇంటర్ ప్రథమ సంవత్సరం, రెండో కుమార్తె పదో తరగతి చదువుతున్నారు. సాయిజ్యోతి పొదుపు సంఘంలో సభ్యురాలైన సుభాషిణి 2024, డిసెంబరులో రూ.2 లక్షల బ్యాంకు రుణం తీసుకున్నారు. వీటితో గాడిదల పెంపకం చేపట్టారు. మహారాష్ట్ర నుంచి గాడిదలను కొని తెచ్చి పెంచుతున్నారు. ఈ వ్యాపారం పెంచుకునేందుకు ఈ ఏడాది జనవరిలో ఎస్టీ సబ్‌ప్లాన్ ఉన్నతి పథకం కింద రూ.50 వేలు వడ్డీ లేని రుణం తీసుకున్నారు. ఒక్కో గాడిద 50 కిలోల బరువు రాగానే వాటిని విక్రయిస్తున్నారు. కిలో మాంసం రూ.800 ధర ఉందని సుభాషిణి చెప్పారు. గాడిద పాలూ అమ్ముతున్నట్లు వివరించారు. తన వద్ద 20 గాడిదలు ఉన్నాయని, వాటిని పెంచుతూ విక్రయించడం ద్వారా నెలకు రూ.20 వేల ఆదాయం వస్తుందని సుభాషిణి తెలిపారు. బ్యాంకు రుణాలను నెలవారీగా సకాలంలో చెల్లిస్తూ స్వశక్తితో జీవిస్తున్నట్లు వెల్లడించారు.

పెంచుతున్న గాడిదలతో దేవరకొండ సుభాషిణి, పక్కన ఏపీఎం పెద సుబ్బారావు

నెలకు రూ.15 వేల ఆదాయం: పద్మ

కడవకుదురు గ్రామానికి చెందిన దేవరకొండ పద్మ సాయిజ్యోతి పొదుపు సంఘం సభ్యురాలు. ఎస్టీ సబ్‌ప్లాన్ పథకం కింద జనవరిలో వడ్డీలేని రుణం రూ.50 వేలు తీసుకున్నారు. 2024 నవంబరులో తన సంఘం నుంచి పొదుపు రుణం రూ.2 లక్షలు తీసుకున్నారు. ఆ రుణంతో భర్త శ్రీను సాయంతో బుట్టల అల్లికలు వ్యాపారం చేపట్టారు. ప్రకాశం జిల్లా దోర్నాల, యర్రగొండపాలెం ప్రాంతాల నుంచి పచ్చి వెదురు కర్రలను ఒకేసారి ఒక లారీ లోడును సుమారు రూ.ఒక లక్షతో తెచ్చి నిల్వ చేసుకుంటారు. తెచ్చి వాటితో బుట్టలు, చాటలు వాటిని తయారు చేస్తారు. చీపుర్లకు సంబంధించి ముడి సరకు తెచ్చి అల్లుతారు. వాటిని చీరాల, ఒంగోలు, గుంటూరు తదితర ప్రాంతాలకు తీసుకెళ్లి అమ్ముకుంటామని పద్మ తెలిపారు. వీటి ఆదాయంతో జీవనోపాధి పొందుతూ తిరిగి బ్యాంకు రుణాలను సకాలంలో చెల్లిస్తున్నట్లు ఆమె చెప్పారు. తద్వారా నెలకు రూ.15 వేల ఆదాయం వస్తుందని వివరించారు.

బుట్ట అల్లుతున్న పద్మ

సందడిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

చినగంజాం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా పూర్వ విద్యార్థులు సందడి చేశారు. చినగంజాం జడ్పీ ఉన్నత పాఠశాలలో 1994-95, 2003-04 విద్యా సంవత్సరంలో చదివిన పూర్వవిద్యార్థులు సోమవారం వేర్వేరుగా ఆత్మీయంగా కలిశారు. 1994-95 బ్యాచ్ వారు పల్లెపాలెం బీచ్ వద్ద కలిసి ఒకరికొకరు కలిసి యోగక్షేమాలు చెప్పుకొన్నారు. వీరంతా సోపిరాల వాసులు. తమ పిల్లల చదువులు, తాము చేస్తున్న ఉద్యోగ, వ్యాపార తదితర అంశాలపై చర్చించుకున్నారు. అనంతరం అందరూ కలిసి అక్కడే భోజనాలు చేసి, సంతోషంగా ఇళ్లకు చేరారు. 2003-04లో చదివిన 40 మంది పాఠశాలలో కలిశారు. నాడు సంగతులు ఒకరికొకరు గుర్తుచేసుకున్నారు. యోగక్షేమాలు చర్చించుకున్నారు.

పల్లెపాలెం బీచ్‌లో 1994-95 బ్యాచ్ విద్యార్థులు



చినగంజాం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో 2003-04 బ్యాచ్ వారు

ముందస్తు వైద్యచికిత్స పత్రాలు అందజేత

మార్టూరు,న్యూస్‌టుడే: ఇంకొల్లు మండలం హనుమోజీపాలెం గ్రామానికి చెందిన జి.వీరకుమారి కుటుంబ సభ్యులకు ముందస్తు వైద్య చికిత్స పత్రాలను సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ప్రతినిధులు అందజేశారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సిఫారసు మేరకు రూ.1,53,023 మంజూరైంది.

రైతులకు తక్కువ ధరకే గోతాలు

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం మండల ఉత్పత్తిదారుల సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా రైతు సేవా కేంద్రం వారు గోతాల పంపిణీ సోమవారం నిర్వహించారు. వెలుగు డీఆర్డీఏ పీడీ బి.సింగయ్య మాట్లాడుతూ రైతులకు తక్కువ ధరకు గోతాలు ఇస్తున్నట్లు తెలిపారు. తెదేపా మండల అధ్యక్షుడు పొద వీరయ్య, ఏపీఎం జి.పెదసుబ్బారావు, సర్పంచి రాయని ఆత్మారావు, మండల సమాఖ్య అధ్యక్షురాలు కావూరి శారద, ఎఫ్ఈవో అంజనీదేవి, తెదేపా నాయకులు నరహరి శ్రీనివాసరావు, సంధు శ్రీనివాసరావు, వడ్లమూడి సత్యనారాయణ, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

గోతాల పంపిణీలో పీడీ సింగయ్య, తెదేపా మండల అధ్యక్షుడు వీరయ్య

రాష్ట్రస్థాయి ఆవుల అందాల పోటీల్లో ప్రథమస్థానం

కోలలపూడి (మార్టూరు): మహాశివరాత్రిని పురస్కరించుకుని గుంటూరులో ఈనెల 15న జరిగిన రాష్ట్రస్థాయి ఒంగోలు జాతి ఆవుల అందాల పోటీల్లో మార్టూరు మండలం కోలలపూడి గ్రామానికి చెందిన సాధినేని ప్రసాదరావు ఆవు ప్రథమస్థానంలో నిలిచింది. రెండు, నాలుగు పళ్ల విభాగంలో మొదటిస్థానం కైవసం చేసుకున్నట్లు విజేత ప్రసాదరావు తెలిపారు. నిర్వాహకులు బహుమతితో పాటు పురస్కార పత్రాన్ని అందజేశారన్నారు.

నిర్వాహకుల నుంచి బహుమతి అందుకుంటున్న సాధినేని ప్రసాదరావు

రహదారిపై మురుగుతో అవస్థలు

వేటపాలెం, న్యూస్‌టుడే: వేటపాలెం నడిబొడ్డున డ్రైనేజ్ నుంచి మురుగునీరు బయటకు వచ్చి దుకాణాల ముందు పారుతోంది. ఈ విషయాన్ని పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళితే రెండు రోజుల క్రితం వచ్చి తాత్కాలికంగా మరమ్మతులు చేసి చేతులు దులుపుకొన్నారని స్థానికులు చెబుతున్నారు. సోమవారం ఉదయం నుంచి తిరిగి మురుగునీరు పొంగి, దుకాణాల ముందు ప్రవహిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన స్పందించి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ముస్లిం మహిళలకు ఆధ్యాత్మిక బోధన కేంద్రం

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ముస్లిం మహిళలకు విద్య, ఆధ్యాత్మిక బోధన కోసం ఇంకొల్లులో ట్రస్టు ఏర్పాటైంది. ఇదార అష్రఫుల్ బనాత్ ట్రస్టు పేరిట ప్రభుత్వాసుపత్రి రోడ్డులో సోమవారం కార్యాలయాన్ని ప్రారంభించారు. హైదరాబాద్‌కు చెందిన ముఫ్తీఅబ్దుల్ రహమాన్ మొహమ్మద్‌మియా, ముఫ్తీ అబ్దుల్‌మాలిక్ అనస్‌లు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ మహిళల విద్యాభ్యున్నతికి, 40 మందికి బోధన జరిగేలా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఒంగోలుకు చెందిన ముఫ్తిఅసద్, స్థానిక ప్రముఖులు మహబాషా, మసీదు ఇమామ్‌లు ఇమాంసా, షేక్ ఉమ్రాన్, మహమ్మద్ రఫి, కరీముల్లా, మస్తాన్‌వలి పాల్గొన్నారు.

స్థల వివాదంపై కేసు నమోదు

మార్టూరు, న్యూస్‌టుడే: తమ స్థలంలో కట్టిన గోడను కొందరు వ్యక్తులు పడగొట్టి బెదిరించారంటూ వచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు మార్టూరు ఎస్సై సైదా సోమవారం తెలిపారు. కోలలపూడిలో ఒకే సామాజిక వర్గానికి చెందిన కుంచాల ఆంజనేయులు, కుంచాల మార్తయ్యకు ఇంటి స్థల విషయంలో వివాదాలు ఉన్నాయన్నారు. స్థలం తనదేనని ఆంజనేయులు గతంలోనే గోడను నిర్మించగా కోర్టు వరకు వెళ్లిందని చెప్పారు. ఈ నేపథ్యంలో ఆదివారం మార్తయ్య, మరికొందరితో కలిసి గోడను పగలకొట్టడంతో పాటు తమను బెదిరించి, భయభ్రాంతులకు గురి చేశారని ఆంజనేయులు భార్య అయ్యమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కారంచేడు, న్యూస్‌టుడే: కారంచేడు-పర్చూరు మార్గంలో సోమవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరగడంతో ఓ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల సమాచారం మేరకు కారంచేడు ఎస్సీ కాలనీకి చెందిన ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై పర్చూరు వైపు వెళ్తుండగా ఎదురుగా చీరాల వైపు వెళ్తున్న బొలేరో వాహనం ఢీకొట్టింది. ఈ ఘటనలో అతడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం ఇవ్వగా చికిత్స నిమిత్తం చీరాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు సమాచారం. దీనిపై తమకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని కారంచేడు పోలీసులు తెలిపారు.

ఆకట్టుకున్న కోలాట ప్రదర్శన

మార్టూరు, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినాన లింగోద్భవ పూజలను పురస్కరించుకుని ఆదివారం రాత్రి మార్టూరులోని శ్రీ ఘట్టేశ్వరస్వామి దేవాలయంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రాత్రి 10 నుంచి అర్ధరాత్రి 2 గంటల వరకు చిన్నారులు చేసిన కోలాట, నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. పూజల్లో పాల్గొన్న భక్తులు వీక్షించి జాగారం చేశారు.

చెల్లని చెక్కు కేసులో నిందితుడికి జైలు

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: బాకీ చెల్లించే నిమిత్తం ఇచ్చిన చెక్కు చెల్లని కేసులో నిందితుడు బాపట్ల జిల్లా కారంచేడు మండలం దగ్గుబాడుకు చెందిన షిర్డీసాయి ఎజెన్సీస్ యజమాని పఠాన్ మహబూబ్ సుభానీకి సోమవారం ఒంగోలు మొబైల్ కోర్టు న్యాయమూర్తి వి.వెంకటేశ్వరరావు జైలు శిక్ష విధించారు. కేసు వివరాల ప్రకారం.. ఫిర్యాది మండవ వాసుబాబు ఇంకొల్లు మండలం రాచపూడిలో ఎరువులు, పురుగుమందుల వ్యాపారం నిర్వహిస్తుంటారు. నిందితుడు కూడా ఎరువులు, పురుగుమందుల వ్యాపారం చేస్తుంటారు. ఈ క్రమంలో నిందితుడు రూ.3,02,200ల విలువైన పురుగు మందులు ఫిర్యాది వద్ద కొనుగోలు చేశారు. బాకీ చెల్లించే నిమిత్తం ఇచ్చిన రూ. 3 లక్షల చెక్కు చెల్లకపోవటంతో నిందితునిపై ఆయన కోర్టులో ఫిర్యాదు చేశారు. విచారించిన జడ్జి నేరం రుజువైనందున నిందితుడికి రెండేళ్ల జైలుశిక్ష విధించారు. రూ.ఆరు లక్షలు జరిమానా వేశారు. జరిమానాలోని రూ. 5,90,000 లు ఫిర్యాదికి పరిహారంగా అందించాలని తీర్పు వెలువరించారు.

CHANGE OF NAME

I, **BRAMARABA ANGALAKUDITI** (old Name) w/o. Nagaveera Bhadra Chary Angalakuditi, resident of H.No. 9-23, Bank Colony, R.T.C Colony Road, Kothapeta - 523157, Chirala, Bapatla Dt., A.P. I have changed my name as **BRAMARAMBA ANGALAKUDITI** (New Name) w/o. Nagaveera Bhadra Chary Angalakuditi. Hereafter my name is known as **BRAMARAMBA ANGALAKUDITI** (New Name) w/o. Nagaveera Bhadra Chary Angalakuditi.

CHANGE OF NAME

I, **RAGHAVENDRARRAO S** (old Name) s/o. Murali Vara Prasad Sajja, resident of H.No.9-37, Tummavari Street, Near Boddu Rai, Ramakrishnapuram-523155, Chirala (M), Bapatla Dt., A.P. I have changed my name as **RAGHAVENDRA RAO SAJJA** (New Name) s/o. Murali Vara Prasad Sajja. Hereafter my name is known as **RAGHAVENDRA RAO SAJJA** (New Name) s/o. Murali Vara Prasad Sajja.

CHANGE OF NAME

I, **Sayyed Munaff** R/o D No 17-24, Janda Cheetu Vedi, Epurupalem, Chirala Mandal, Prakasam Dist, Andhra Pradesh, Pin 523166 changed my wife name **S Rashidunnisa** to **Sayyed Rashidunnisa** vide affidavit dated 16 Feb 2026.

(c) eenadu

జనసందోహం నడుమ దక్ష సంహారం కోసం వస్తున్న అంకాళ పరమేశ్వరి అమ్మవారు

అఖండ తాండవం

పరమశివుణ్ని అవమానపరచిన దక్ష ప్రజాపతి సంహారం నిమిత్తం నిర్వహించిన మయాన సేవలో శివభక్తులు తాండవమాడారు. పూనకాలతో ఊగిపోయారు. మహా శివరాత్రి మరుసటి రోజున చిత్తూరులోని నీవానదిలో మయాన సేవ ఉత్సవాన్ని సోమవారం వేడుకగా నిర్వహించారు. స్థానిక గుర్రప్పనాయుడువీధిలోని శ్రీ అంకాళ పరమేశ్వరి ఆలయం నుంచి.. పరమేశ్వరుడి ఝుటాఝూటాలైన భద్రకాళి, వీరభద్రుడి ఉత్సవర్లను అశేష జనసందోహం నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చి దక్ష సంహారం చేశారు. అంకాళ పరమేశ్వరి ప్రసాదం, నిమ్మకాయల కోసం భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. అమ్మవారి ఉత్సవర్లను పురవీధుల్లో ఊరేగించారు. – న్యూస్‌టుడే, చిత్తూరు (క్రీడలు)

అదుపు తప్పి.. ప్రాణాలు పిప్పి

- వేగంగా దూసుకెళ్తున్న టిప్పర్లు
- చక్రాల కింద నలిగి మృత్యువాత

ఈనాడు– చిత్తూరు: ఇసుక, గ్రావెల్ తరలించే టిప్పర్లు, లారీలు, ట్రాక్టర్లు ప్రజల ప్రాణాలు తీస్తున్నాయి. అధిక వేగంతో వెళ్తూ.. వాహనదారులు, దుకాణాలు, ఇళ్లపైకి దూసుకెళ్తూ బెంబేలెత్తిస్తున్నాయి. చిన్నారులతో ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు మరింత అప్రమత్తంగా లేకుంటే అనంత వాయువులు గాల్లోకి కలిసిపోవాల్సిందే. ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటోన్న క్వారీల నిర్వాహకులు, టిప్పర్ డ్రైవర్లపై అధికార యంత్రాంగం మాత్రం చర్యలు తీసుకోవడంలేదు.

చిత్తూరు నగరం కాజూరు చెరువు నుంచి పలమనేరు రోడ్డులోకి దూసుకెళుతోన్న మట్టి ట్రాక్టర్

చిత్తూరు జిల్లాలోని గంగాధరనెల్లూరు, నగరి నియోజకవర్గాల్లోని గ్రావెల్ మాఫియా కొండలు, గుట్టలను కొల్లగొడుతోంది. స్థానికంగా సహజ సంపదను విక్రయించడంతోపాటు పొరుగునే ఉన్న తమిళనాడుకూ తరలిస్తున్నారు. పాలసముద్రం, కార్వేటినగరం మండలాల్లో దందాలు జోరుగా జరుగుతున్నాయి. ఇక్కడ ట్రాక్టర్ల ద్వారా మట్టి అక్రమ రవాణా జరుగుతోంది. చిత్తూరు- పుత్తూరు రహదారిలో వాహనాలు రయ్‌మంటూ దూసుకెళుతున్నాయి. పాలసముద్రం మండలంలో వనదుర్గాపురంలో ఇటీవల అక్రమ తవ్వకాలపై కలెక్టర్ ఆదేశాలతో జరిమానా విధించారు. అయినా పచ్చని కొండలను మాయం చేస్తున్నారు. చిత్తూరు నగరంలోని కాజూరు చెరువు పరిధిలో ఇష్టారాజ్యంగా తవ్వకాలు జరుగుతున్నాయి. చిత్తూరు- పలమనేరు రహదారిలో ఒక్కసారిగా ట్రాక్టర్లు దూసుకొస్తున్నాయి. టిప్పర్లలోనూ భారీగానే సహజ సంపదను తరలిస్తున్నారు.

కూతవేటు దూరంలో తమిళనాడు ఉండటంతో

తమిళనాడులో గ్రావెల్‌కు డిమాండ్ ఉంది. దీంతో స్థానికులతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడి క్వారీలపై పడ్డారు. కొందరు అనుమతులు తీసుకుని తవ్వకాలు చేస్తుండగా మరికొందరు రాజకీయ పలుకుబడితో తవ్వుకుంటున్నారు. అనుమతులు తీసుకున్న వ్యక్తులు స్థానికంగానే విక్రయించుకోవాలనే నిబంధన ఉన్నా లెక్క పెట్టడంలేదు. తమిళనాడులో టిప్పర్‌కు రూ.30 వేలు- రూ.40వేలు లభిస్తుండటంతో అక్కడికే పంపేందుకు ఆసక్తి చూపుతున్నారు. స్థానిక పోలీసులు ఇటువైపు తొంగి చూడటం లేదు. గనుల శాఖ అధికారులు సైతం.. తమ పరిధిలో ఏం లేదని, అంతా ప్రైవేటు సంస్థలకే సంబంధం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. రవాణా శాఖ యంత్రాంగం కూడా దీనిపై ఏమాత్రం పర్యవేక్షణ చేయడంలేదు.

గుంతలు తేలుతోన్న రోడ్లు

తమిళనాడుకు వెళ్లే రహదారులు గుంతలు తేలుతున్నాయి. ప్రతిసారీ వీటిని పూడ్చుతున్నా నెల- రెండు నెలలకే తిరిగి యథాస్థితికి చేరుతున్నాయి. దీనంతటికీ గ్రావెల్, మట్టి, ఇసుక, కంకర లోడ్‌తో వెళ్తున్న టిప్పర్లే కారణం. వీటి వెనుక వెళ్లాలంటేనే వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. డ్రైవర్లు అధిక వేగంతో పాటు చరవాణిలో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్నారు. పిచ్చాటూరు, నాగలాపురం, నారాయణవనం మండలాల్లో జాతీయ రహదారి పక్కనే పార్కింగ్ చేస్తున్నారు. ఆ సమయంలో చుట్టుపక్కల చూడకుండా వాహనాలను వేగంగా పక్కకు తిప్పుతున్నారు.

తేరు.. భక్తజన మిన్నేరు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బ్రహ్మరాత్రిని పురస్కరించుకుని సోమవారం ఉదయం జోడు రథాలపై సోమస్కందుడు, జ్ఞానాంబికలు భక్తకోటికి దర్శనమిచ్చారు. నెప్పల మండపంలో ఆలయ అనువంశిక ప్రధాన దీక్షా గురుకుల్ స్వామినాథన్ నేతృత్వంలో సంకల్ప పూజలు పూర్తయ్యాక జోడు రథాలపై ఊరేగారు. రథంపై ఉప్పు, మిరియాలు చల్లి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. జ్ఞానప్రసూనాంబిక, సోమస్కందమూర్తి ఉత్సవర్లు రాత్రి నారద పుష్కరిణి అలలపై తేలియాడుతూ భక్తకోటికి నయనానందాన్ని కలిగించారు. నెప్పల మండపం నుంచి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకొచ్చి తెప్పోత్సవం నిర్వహించారు.

శెభాష్ మహిత్

జేఈఈ మెయిన్స్‌లో రాణించిన తిరుపతి విద్యార్థి

మహిత్‌కి స్వీట్ తినిపిస్తున్న తండ్రి నరేంద్రబాబు

ఈనాడు డిజిటల్, తిరుపతి : దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకమైన ఐఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తిరుపతికి చెందిన విద్యార్థి నరేంద్రబాబు గారి మహిత్ ప్రభంజనం సృష్టించారు. వంద పర్సంటైల్ సాధించి అబ్బురపరిచారు. తిరుపతిలోని నారాయణ విద్యాసంస్థల్లో చదువుతున్న మహిత్ ప్రాథమిక విద్యాభ్యాసం అనంతపురంలో సాగింది. ఐఐటీ లక్ష్యాన్ని చేరుకోవాలంటే సరైన శిక్షణ అవసరమని గుర్తించిన ఆయన తండ్రి, స్వయంగా గణిత అధ్యాపకుడైన నరేంద్రబాబు కుటుంబాన్ని అక్కడి నుంచి తిరుపతికి మార్చారు. ఒత్తిడి లేకుండా చదువుకునే వాతావరణాన్ని కల్పించడమే తన కుమారుడి విజయానికి దోహదపడిందని తండ్రి సంతోషం వ్యక్తం చేశారు.

గణితానికి సగం సమయం: మహిత్

గణితంపై పట్టు ఉండటం కలిసొచ్చింది. పరీక్షలో ఫిజిక్స్, కెమిస్ట్రీలను త్వరగా పూర్తిచేసి గణితానికి ఎక్కువ సమయం కేటాయించగలిగా. 3గంటల పరీక్షలో ఫిజిక్స్, కెమిస్ట్రీలకు కలిపి గంటన్నర కేటాయించగా, గణితానికి మిగిలిన గంటన్నర వినియోగించుకున్నా. రోజుకు 14 నుంచి 15 గంటలు శ్రమించా. కళాశాలలో 10-12 గంటల శిక్షణతోపాటు, ఇంటికి వెళ్లాక మరో 2-3 గంటలు పునశ్చరణ చేశా. పరీక్ష సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా వ్యవహరించా. ఒక సబ్జెక్ట్ సాధన చేస్తున్నప్పుడు మరోటి ఆలోచించకూడదు. ఆ ఏకాగ్రతే నన్ను 100 పర్సంటైల్ వైపు నడిపించింది. ఐఐటీ బాంబేలో సీటు సాధించాలన్నదే లక్ష్యం.

నిధులున్నా.. నిర్లక్ష్యమేల?

- సీఎస్ఎస్‌లో వెనుకంజలో చిత్తూరు
- తిరుపతి జిల్లాలో 93 శాతం ఖర్చు

ఈనాడు– చిత్తూరు

'కేంద్ర ప్రాయోజిత పథకాల (సీఎస్ఎస్)ను గరిష్ఠ స్థాయిలో ఉపయోగించుకోండి.. రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఇవ్వాల్సిన మ్యాచింగ్ గ్రాంట్‌ను ఎప్పటికప్పుడు విడుదల చేస్తాం.. ఈవిషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించొద్దు.. తరచూ ఈ అంశంపై సమీక్ష సమావేశాలు నిర్వహిస్తా' ఇదీ ముఖ్యమంత్రి చంద్రబాబు.. అధికారులతో సమావేశాలు నిర్వహించినప్పుడల్లా చేసే వ్యాఖ్యలు. ఏ శాఖ వెనుకపడిందో ఆయన తరచూ పరిశీలిస్తున్నారు. జిల్లాల స్థాయిలోనూ తరచూ కలెక్టర్లకు దీనిపై దిశానిర్దేశం చేస్తున్నారు. చిత్తూరు, తిరుపతి జిల్లాలకు ఏటా అధిక సంఖ్యలో నిధులు వస్తోన్నా గత వైకాపా ప్రభుత్వంలో వీటి వినియోగంపై దృష్టి సారించలేదు. వచ్చిన నిధులను వేర్వేరు కార్యక్రమాలకు మళ్లించి చోద్యం చూశారు. తర్వాతి దశ నిధుల విడుదలకు వినియోగ ధ్రువపత్రాలు సమర్పించాల్సి ఉండగా అవి పంపడంలోనూ నిర్లక్ష్యం ప్రదర్శించారు. ప్రస్తుతం సీఎం చంద్రబాబు తరచూ సమీక్ష జరుపుతున్నా తిరుపతి జిల్లా ఈవిషయంలో ముందంజలో ఉండగా చిత్తూరు కొంత వెనుకపడింది. వీలైనంత త్వరగా ఖర్చు చేస్తే అభివృద్ధి కార్యకలాపాలు జోరందుకునే అవకాశముంది.

వివరాలు (రూ.కోట్లలో)

జిల్లా	నిధులు	ఖర్చు	శాతం
తిరుపతి	188	175	93
చిత్తూరు	199	146	73

పంచాయతీరాజ్ విభాగంలోనే తక్కువగా

చిత్తూరు జిల్లాలో గ్రామీణ జనాభా ఎక్కువ. వ్యవసాయ, అనుబంధ రంగాలపైనే ఎక్కువ మంది ఆధారపడ్డారు. పారిశ్రామిక, సేవా రంగాల నుంచి వచ్చే ఆదాయమూ తక్కువే. కల్పించే ఉపాధీ నామమాత్రమే. అదే తిరుపతి జిల్లాలో సేవా రంగం ద్వారా ఎక్కువ మందికి ఉద్యోగాలు వస్తున్నాయి. చిత్తూరు జిల్లాలో పంచాయతీరాజ్ విభాగంలోనే నిధుల ఖర్చు తక్కువగా ఉంది. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనలో భాగంగా గ్రామీణ రహదారుల నిర్మాణానికి మరో రూ.21 కోట్ల వరకు వెచ్చించే అవకాశముంది. వచ్చే నెల 15లోపు వీటిని ఖర్చు చేస్తామని ఇటీవల జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో సీఎం చంద్రబాబుకు కలెక్టర్ సుమిత్‌కుమార్ వివరించారు.

సర్వదర్శనానికి 8 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 8 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. ఆదివారం శ్రీవారిని 80,502 మంది భక్తులు దర్శించుకోగా రూ.3.74 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

11 వేల టోకెన్ల జారీ: శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద సోమవారం 11 వేల సర్వదర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి మంగళవారం వేకువజామున మూడు నుంచి రాత్రి పదిగంటల వరకు దర్శనం కానుంది. శ్రీవారి మెట్టు నడకదారి భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీ చేశారు.

తలలపై పగిలిన 150 టెంకాయలు

రామకుప్పం, న్యూస్‌టుడే: రామకుప్పం మండలం బూరుగు మాకులపల్లి వద్ద వెలసిన శ్రీ ఆమూరి సిద్ధేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా సోమవారం భక్తుల తలలపై కుల పెద్దలు వరుసగా 150 టెంకాయలు పగులగొట్టారు. ఇది వారికి ఆనవాయితీగా వస్తోంది. సిద్ధేశ్వర స్వామి కోర్కెలు నెరవేర్చినందుకు భక్తులు ఇలా మొక్కు తీర్చుకుంటారు.

హద్దులు మీరుతూ.. సరిహద్దులు దాటిస్తూ

తమిళనాడుకు కలప అక్రమ రవాణా

కుప్పం, న్యూస్‌టుడే: జిల్లాలోని సరిహద్దు ప్రాంతాల నుంచి కలప అక్రమ రవాణా జోరుగా సాగుతోంది. అటవీ భూముల్లో వృక్షాలను నరికి సరిహద్దులు దాటిస్తున్నారు. కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో వందల సంఖ్యలో పుట్టుకొచ్చిన వ్యాపారులు మూడు వృక్షాలు.. ఆరు దుంగల్లా కలప వ్యాపారాన్ని సాగిస్తున్నారు. అక్రమార్కుల గొడ్డలి పెట్టుకు పచ్చదనం హరించుకుపోతోంది.

లారీల్లో తరలింపు

వ్యవసాయ భూములు.. పొలం గట్లపై ఉన్న చెట్లను సొంత అవసరాలకు తీసుకోవాలన్నా.. అనుమతుల కోసం రైతులు అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి. కలప వ్యాపారులకు నిబంధనలతో అవసరం ఉండదు. క్షేత్ర స్థాయిలో అటవీ సిబ్బంది పరస్పర సహకారంతో యథేచ్ఛగా చెట్లను నరికేస్తున్నారు. కలప అక్రమ రవాణా కోసం చాలా చోట్ల వే బ్రిడ్జిలు పుట్టుకొచ్చాయి. ఇతరత్రా తూకాలు ఆశించిన స్థాయిలో లేకపోయినా.. ప్రధానంగా కలప వ్యాపారం కోసమే రూ.లక్షల పెట్టుబడులతో వేబ్రిడ్జిలను నిర్మించారు. కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లోని మండలాల్లో దాదాపు వంద వరకు తూకపు యంత్రాలను ఏర్పాటు చేసి.. కలప లోడింగ్ స్థావరాలుగా మలుచుకున్నారు.

శాంతిపురం సమీపంలో కలప లారీ

పొరుగు రాష్ట్రాలకు రవాణా

ఒక్కో లారీలో దాదాపు 40 టన్నుల వరకు కలపను తమిళనాడు, కర్ణాటకకు తరలిస్తున్నారు. పొరుగు రాష్ట్రాల్లో చెట్ల నరికివేత, కలప రవాణాపై కఠిన చట్టాలను అమలు చేస్తున్నందున.. అక్కడి వ్యాపారులు ఇక్కడ తిష్ఠ వేశారు. కలప వ్యాపారుల ఇష్టారాజ్యం.. అధికారులు పట్టించుకోకపోవడంతో వాల్టా చట్టం.. ఉల్టాగా మారిందని జనం ఆరోపిస్తున్నారు.

కారుచౌక మోసం..!

- దిల్లీ నుంచి తీసుకొచ్చి విక్రయాలు
- అప్రమత్తంగా లేకుంటే.. అంతే

దేశ రాజధాని దిల్లీని కాలుష్య భూతం కబళిస్తోంది. దీంతో అక్కడ 15 ఏళ్ల దాటిన కార్లు, ట్యాక్సీలను రహదారులపై తిరగనీయడం లేదు. డీజిల్ కార్లను పూర్తిగా నిషేధించారు. ఆ వాహనాలను విక్రయించడానికి అక్కడ ప్రత్యేక మార్కెట్లు, బ్రోకర్లను ఏర్పాటు చేసుకున్నారు. వాటిని ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన పలువురు వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి సెకండ్ హ్యాండ్ కార్లు అంటూ వ్యాపారం చేస్తున్నారు. తిరుపతి, చిత్తూరు, మదనపల్లె తదితర పట్టణాల్లో ఇందుకోసం ప్రత్యేక దుకాణాలు వెలుస్తున్నాయి. వాటిని కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్టీఏ, పోలీస్‌శాఖ అధికారులు సూచిస్తున్నారు. – న్యూస్‌టుడే, పుత్తూరు

కార్లపై ఉన్న మోజును అవకాశంగా చేసుకుని విక్రయదారులు మోసాలకు తెగబడుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో కొన్ని చిత్రాలు పెట్టి డబ్బులు అడ్వాన్సుగా ఇచ్చి కారు బుక్ చేసుకోవాలని కోరుతుంటారు. డబ్బు పంపి మోసపోతున్న ఉదంతాలు లేకపోలేదు. దిల్లీ ప్రాంతంలో కార్లు చూపుతామని, ప్రమాదం జరిగిన వాటికి మెరుగులు దిద్ది ప్రజలకు అంటగట్టి కొందరు సొమ్ము చేసుకుంటున్నారు.

టైర్ల విషయంలో జాగ్రత్తలు..

టైర్లు సరిగా లేకపోతే ఇంధన మైలేజీ తగ్గుతుంది. వీల్ అలైన్‌మెంట్ సమస్యలొస్తాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని వాహనానికి ఉన్నవి కంపెనీ టైర్లా.. రీబటన్ టైర్లా పరిశీలించాలి. టైర్లు కొత్తగా అనిపించేలా పాలిషింగ్ చేస్తుంటారు. జాగ్రత్తలు వహించాలి.

వీటిని పరిశీలించడం తప్పనిసరి

- విధిగా ధ్రువీకరణ పత్రం పొందాలి..
- ఆర్సీ, బీమా, కాలుష్య నివారణ ధ్రువీకరణ పత్రం, అఫిడవిట్ తీసుకోవాలి.
- వాహనంపై ఎలాంటి కేసులు లేవని పోలీసు శాఖ నుంచి ధ్రువీకరణ పత్రం పొందాలి.
- ఎన్‌వోసీ పొందిన 15 రోజులలోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. లేదంటే నెలవారీగా జరిమానా విధిస్తారు.
- వాహనం కాలపరిమితి 15 ఏళ్లు వాహన మోడల్, కంపెనీ(ఇన్‌వాయిస్) ధరను బట్టి రోడ్ ట్యాక్స్ విధిస్తారు.
- వాహన అద్దాల చివరన కంపెనీ పేరు, ఏడాది సంఖ్య ముద్రించి ఉంటారు. అవి లేకపోతే మార్చారని గ్రహించాలి.

ఇంజిన్.. ఇంధనం

ముందే ఇంజిన్ పరిశీలించాలి. ఆయిల్ గేజ్ చూడాలి. ఇంజిన్ ఆన్ చేసిన సమయంలో ఆయిల్ పైకి ఎగజిమ్మినా.. లీకైనా.. నల్లటి పొగ వచ్చినా ప్రమాదమే. ఇంజిన్ చుట్టూ బాటమ్‌కు కంపెనీ సీలు ఉంటుంది. వీటికి ఏదైనా బీడింగ్, ప్యాచ్‌లు, టింకరింగ్ వంటివి చేశారా చూసుకోవాలి. ఇంజిన్, చాసిస్, సంఖ్యతో ఆర్సీలో పొందుపరిచిన వాటిలో సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకోవాలి.

పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్‌కు 36 ఫిర్యాదులు

బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ కార్యక్రమానికి 36 ఫిర్యాదులు అందాయి. ఎస్పీ తుషార్‌డూడి బాధితుల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. జూమ్ సమావేశంలో పోలీసు అధికారులతో మాట్లాడుతూ ఫిర్యాదులపై నిర్లక్ష్యంగా ఉండకూడదన్నారు.

104FM Tirupati 104 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

విహారయాత్రలో విషాదం

సముద్రంలో మునిగి ఇద్దరు యువకుల మృతి

మృతులు జశ్వంత్, సాదిక్

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: చిత్తూరు నగరం రామ్‌నగర్ కాలనీకి చెందిన ఇద్దరు స్నేహితులు సోమవారం పుదుచ్చేరి బీచ్‌లో స్నానాలకు దిగి మృతి చెందారు. అక్కడి జాలర్లు మృతదేహాలను వెలికితీయగా.. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను పోలీసులు చిత్తూరుకు తరలించారు. వివరాలిలా.. చిత్తూరు నగరం రామ్‌నగర్ కాలనీకి చెందిన జశ్వంత్ అలియాస్ నాని, జయంత్, నవాజ్, సాదిక్ చిన్ననాటి స్నేహితులు. నాని దుస్తుల దుకాణంలో పని చేస్తుండగా, సాదిక్ చికెన్ సెంటర్ నడుపుతున్నాడు. నవాజ్, జయంత్ చదువుకుని వివిధ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. నలుగురు కలిసి సరదాగా విహారయాత్రకు వెళ్లాలని నిర్ణయించి ఆదివారం రాత్రి 9 గంటలకుపైగా రెండు ద్విచక్రవాహనాలపై చిత్తూరు నుంచి పుదుచ్చేరికి బయలుదేరారు. అక్కడి సెరినిటీ బీచ్‌కు సమీపంలోని లాడ్జిలో గది అద్దెకు తీసుకుని.. ఉదయం బీచ్‌కు వెళ్లారు. నాని, సాదిక్ సముద్రంలోకి దిగగా.. కొంత సేపటికే వారు నీళ్లలో చిక్కుకుని కనిపించకుండాపోయారు. గట్టుపై ఉన్న ఇద్దరు స్నేహితులు కేకలు వేయడంతో అదే సమయంలో పడవలో ఉన్న జాలర్లు వారిని వెలికితీశారు. ఇద్దరూ మృతి చెందడంతో అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. వారి మరణ వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు చేతికి అందివచ్చిన పిల్లలు ఇక లేరంటూ గుండెలవిసేలా రోదించారు.

వార్షిక ఇంక్రిమెంట్ల నిలుపుదల

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నలుగురు రెవెన్యూ అధికారులపై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా ఒక వార్షిక ఇంక్రిమెంట్‌ను నిలిపివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. పులిచెర్ల మండలం దేవళంపేటలో సర్వే 126లో భూసేకరణ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని విజిలెన్స్ నివేదికలో తేలింది. క్షేత్రస్థాయి స్థితిగతుల్ని పరిశీలించడంలో అధికారులు విఫలమైనట్లు విచారణలో తేల్చారు. సదరు అధికారుల వార్షిక ఇంక్రిమెంట్‌ను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. అప్పట్లో పులిచెర్లలో పనిచేసిన తహసీల్దార్ శ్రీనివాసులు (ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలోవీ), ఆర్ఐ రేవతి (ప్రస్తుతం తిరుపతి జిల్లా), ఆర్ఐ రాజశేఖర్ (ప్రస్తుతం అన్నమయ్య జిల్లా), వీఆర్వో సురేంద్ర (ప్రస్తుతం రొంపిచెర్ల మండలంలో ఉన్నారు)పై చర్యలు తీసుకుంటూ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు.

పర్యాటక సొబగులు

- వడమాలపేటలో 12.70 ఎకరాలు కేటాయింపు
- రూ.200 కోట్లతో ఫైవ్‌స్టార్ హోటల్ నిర్మాణానికి ఒప్పందం

పుత్తూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత పర్యాటక రంగాన్ని పట్టా లెక్కించింది. అందులో భాగంగానే వడమాలపేట మండలం ఎస్వీపురం వద్ద పర్యాటక రంగానికి 12.70ఎకరాల భూమిని నిరుడు కేటాయించారు. ఆ భూముల్లో రూ.200కోట్లతో ఫైవ్‌స్టార్ హోటల్ నిర్మాణానికి ఇటీవల ఒప్పందం చేసుకోవడం విశేషం.

తిరుపతి-చెన్నై జాతీయ రహదారి మధ్య భక్తులు, పర్యాటకులు సేద తీరేందుకు సౌకర్యవంతమైన హోటళ్లు, రిసార్టులు లేవు. ఈ క్రమంలోనే ప్రభుత్వం వడమాలపేట మండలం అంజేరమ్మ కనుమ వద్ద ఫైవ్‌స్టార్ హోటల్ నిర్మిస్తే అటు భక్తులకు, ఇటు పర్యాటకులకు, వివిధ ప్రాంతాల నుంచి పిల్లలతో వచ్చి గడిపేందుకు అనువుగా ఉంటుందని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పర్యాటకశాఖను ఆదేశించింది. ఆ శాఖ అధికారులు పర్యటించి రిసార్ట్స్‌కు అనువుగా ఉందని పచ్చజెండా ఊపారు. దీంతో రెవెన్యూ అధికారులు 12.70 ఎకరాల భూమిని కేటాయించారు. ఈ నెల 12న ఒడిశాకు చెందిన ఎం.ఎస్ బెంగాల్ అల్టిమేట్ రిసార్ట్స్ ఎల్ఎల్పీ సంస్థ ప్రతినిధులు అక్కడ ఫైవ్‌స్టార్ హోటల్స్, రిసార్ట్స్ ఏర్పాటుకు కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిసి ఒప్పందం కుదుర్చుకున్నారు.

250 మందికి పైగా ఉద్యోగావకాశాలు..

అంజేరమ్మ కనుమ వద్ద పర్యాటక శాఖ రిసార్ట్స్ నిర్మించడం వల్ల స్థానికంగా 250 మందికి పైగా యువతకు ఉద్యోగావకాశాలు వస్తాయి. పర్యాటకంగా అభివృద్ధి చెందుతుంది. కూటమి ప్రభుత్వం ఒక్కో రంగాన్ని ఒక్కో ప్రాంతంలో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపడుతోందని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ తెలిపారు.

అంజేరమ్మ కనుమ వద్ద పర్యాటకశాఖకు కేటాయించిన భూమి

సెమిస్టర్ ఫలితాలు విడుదల

తిరుపతి(మహిళా వర్సిటీ): శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో జనవరిలో నిర్వహించిన పలు కోర్సుల సెమిస్టర్ ఫలితాలను సోమవారం విడుదల చేశారు. ఎంఏ ఇంగ్లీష్, సోషల్ వర్క్, భరతనాట్యం, ఎంపీఈడీ, బి.ఒకేషనల్ ఫ్యాషన్ టెక్నాలజీ అండ్ అప్పరల్ డిజైనింగ్ కోర్సుల మొదటి సెమిస్టర్ ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

రైతేరాజు 6లో

(c) eenadu

ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్.. చిత్తూరు (జిల్లా పంచాయతీ): రాష్ట్ర బడ్జెట్ సామాన్య ప్రజల ఆశలను నెరవేర్చేలా ఉందని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, ప్రధాన కార్యదర్శి సురేంద్రకుమార్ చౌదరి పేర్కొన్నారు. సోమవారం స్థానిక తెదేపా కార్యాలయంలో వారు మాట్లాడారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్:www.shriramfinance.in, బ్రాంచ్ కార్యాలయము : డి.నెం. 27-47-15/11/6, 1వ అంతస్తు, ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు, పుంగనూరు, చిత్తూరుజిల్లా - 517247

స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002(3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించు కుంటూ **మెస్సర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారితో విలీనమైనది)** యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు **10.10.2025** తేదిన డిమాండ్ నోటీసు జారీ చేసి **ఋణగ్రహీతలు**

1) ఎ.ఆర్.టమాట మండి తరఫున, ప్రొప్రయిటర్ రవీశ్వర్‌రెడ్డి, తండ్రి సుబ్బారెడ్డి, డి.నెం.3-10, అరవారిపల్లి, కూర్మాయి, పలమనేరు, చిత్తూరు జిల్లా - 517408 (ఋణగ్రహీత)

2) ఎం.పురుషోత్తం, తండ్రి వరదరాజులు, నివాసం: బ్రాహ్మణ వీధి, కీళ్ళపల్లి, పలమనేరు, చిత్తూరు జిల్లా -517408 (గ్యారంటారు)

3) రవీశ్వర్‌రెడ్డి (చనిపోయినారు), తండ్రి సుబ్బారెడ్డి (గ్యారంటారు)

4) ఎ.సరస్వతి, భర్త రవీశ్వర్‌రెడ్డి, తమ్మిరెడ్డి పల్లి, గ్రామం & పోస్ట్, గంగవరం మండలం, చిత్తూరుజిల్లా - 517422, (గ్యారంటారు)

5) మహేష్‌రెడ్డి, తండ్రి రవీశ్వర్‌రెడ్డి, తమ్మిరెడ్డి పల్లి, గ్రామం & పోస్ట్, గంగవరం మండలం, చిత్తూరుజిల్లా - 517422, (గ్యారంటారు)

6) హారికారెడ్డి తండ్రి రవీశ్వర్‌రెడ్డి, తమ్మిరెడ్డి పల్లి, గ్రామం & పోస్ట్, గంగవరం మండలం, చిత్తూరుజిల్లా - 517422, (గ్యారంటారు)

(5,6 వారలు చనిపోయిన నెం.3 వారల యొక్క వారసులు మరియు నెం.4 వారలు ఒక గ్యారంటారు)

వారిని సదరు నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలో తేది **10.10.2025** నాటికి నోటీసుతో తెలిపిన మొత్తం **రూ. 21,79,072/- (ఇరవై ఒక్క లక్షల డెబ్బై తొమ్మిది వేల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే)లను** మరియు తేది: **11.10.2025 నాటి నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులను** చెల్లించాల్సిందిగా **తేది: 31.03.2016న ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం.PUNGATF1603310004** (మెస్సర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ మునుపు విలీనం కాబడిన మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్) ద్వారా వారు కోరారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది

ఋణగ్రహీత మరియు గ్యారంటారు బకాయి వున్న మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టం లోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **10.02.2026 వ** తేదీన స్వాధీనపరచు కున్నారని ఋణగ్రహీతకు/ గ్యారంటార్‌కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో వ్యవహారము జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా తేది10.10.2025 నాటికి **రూ. 21,79,072/- (ఇరవై ఒక్క లక్షల డెబ్బై తొమ్మిది వేల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే) లను + తేది: 11.10.2025 నాటి నుండి** దానిపై వడ్డీ మరియు ఖర్చులు **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెల్లించుటకు లోబడి వుంటాయని ముఖ్యంగా ఋణగ్రహీతను/ గ్యారంటార్‌ను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 క్రింద ఋణగ్రహీత తమ యొక్క ఆస్తులను తిరిగి పొందేందుకు సమయం కేటాయించడమైనదని గమనించగలరు.

స్థిరాస్తుల వివరములు

షెడ్యూలు-1: చిత్తూరు జిల్లా, పలమనేరు సబ్ జిల్లా, పలమనేరు మండలం, పలమనేరు మున్సిపాలిటీ, పలమనేరు టౌన్, పాతపేట, వార్డునెం.11, రాధా బంగ్లా ఏరియా, పలమనేరు గ్రామలెక్కదాఖలా సర్వేనెం.371 లో ఎ.5.72 సెంట్లులోని స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 45అ. లేదా 13.716 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 25అ. లేదా 7.620మీ. వెరశి 1125 చ.అ. లేదా 125 చ.గ. హద్దులు: తూర్పు: ఆర్.రాజేంద్రన్ స్థలం, పడమర:రోడ్డు, ఉత్తరం: రవి స్థలం, దక్షిణం: చూడామని స్థలం.

షెడ్యూలు-2: చిత్తూరు జిల్లా, పలమనేరు సబ్ జిల్లా, పలమనేరు మండలం, పలమనేరు మున్సిపాలిటీ, పలమనేరు గ్రామలెక్కదాఖలా సర్వేనెం.493/2లో ఎ.0.41 సెంట్లు, వార్డునెం.33, బొమ్మిదొడ్డి రెసిడెన్షియల్ ఏరియా, ప్రభుత్వ సిల్క్ ఫారం దగ్గర, డి.నెం.33/105కు సమీపంలోని ఖాళీ స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 50అ. లేదా 15.240 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 25అ. లేదా 7.620మీ. వెరశి 1250 చ.అ. లేదా 138.88చ.గ. హద్దులు: తూర్పు: అన్నయ్యశెంటి భూమి, పడమర:రావుత్తర్ రఫి ఇల్లు, ఉత్తరం: 18అ. వెడల్పు గల రోడ్డు, దక్షిణం: బి.రూపేష్‌కుమార్ భూమి

ప్రదేశం: చిత్తూరు | సం/- అధీకృత అధికారి,
తేది: 10.02.2026 | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్:www.shriramfinance.in, బ్రాంచ్ కార్యాలయము : డి.నెం. 27-47-15/11/6, 1వ అంతస్తు, ఆర్టీసీ బస్టాండ్ రోడ్డు, పుంగనూరు, చిత్తూరుజిల్లా - 517247

స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002(3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించు కుంటూ **మెస్సర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారితో విలీనమైనది)** యొక్క అధీకృత అధికారియగు దిగువ సంతకందారు **10.10.2025** తేదిన డిమాండ్ నోటీసు జారీ చేసి **ఋణగ్రహీతలు**

1) ఎ.ఆర్.టమాట మండి తరపున, ప్రొప్రయిటర్ రవీశ్వర్‌రెడ్డి, తండ్రి సుబ్బారెడ్డి, డి.నెం.3-10, అరవారిపల్లి, కూర్మాయి, పలమనేరు, చిత్తూరు జిల్లా - 517408 (ఋణగ్రహీత)

2) ఎం.రామచంద్రారెడ్డి,తండ్రి ఎం.వెంకటరత్నంరెడ్డి, డి.నెం.6-2/3, బైరెడ్డిపల్లి, విలేజ్ & పోస్ట్ & మండలం, చిత్తూరు జిల్లా -517415 (గ్యారంటారు)

3) రవీశ్వర్‌రెడ్డి (చనిపోయినారు), తండ్రి సుబ్బారెడ్డి (గ్యారంటారు)

4) ఎ.సరస్వతి, భర్త రవీశ్వర్‌రెడ్డి, తమ్మిరెడ్డి పల్లి, గ్రామం & పోస్ట్, గంగవరం మండలం, చిత్తూరుజిల్లా - 517422, (గ్యారంటారు)

5) మహేష్‌రెడ్డి, తండ్రి రవీశ్వర్‌రెడ్డి, తమ్మిరెడ్డి పల్లి, గ్రామం & పోస్ట్, గంగవరం మండలం, చిత్తూరుజిల్లా - 517422, (గ్యారంటారు)

6) హారికారెడ్డి తండ్రి రవీశ్వర్‌రెడ్డి, తమ్మిరెడ్డి పల్లి, గ్రామం & పోస్ట్, గంగవరం మండలం, చిత్తూరుజిల్లా - 517422, (గ్యారంటారు)

(5,6 వారలు చనిపోయిన నెం.3 వారల యొక్క వారసులు మరియు నెం.4 వారలు ఒక గ్యారంటారు)

వారిని సదరు నోటీసు అందుకున్న తేది నుండి 60 రోజులలో తేది **10.10.2025** నాటికి నోటీసుతో తెలిపిన మొత్తం **రూ. 57,83,948/- (యాభై ఏడు లక్షల ఎనభై మూడు వేల తొమ్మిది వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే)లను** మరియు తేది: **11.10.2025 నాటి నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులను** చెల్లించాల్సిందిగా **తేది: 31.05.2019న ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం.PUNGATF1905310003** (మెస్సర్స్ శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ మునుపు విలీనం కాబడిన మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్) ద్వారా వారు కోరారు.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్టు ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సిఎల్‌టి బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022 వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టరు కాబడినది

ఋణగ్రహీత మరియు గ్యారంటారు బకాయి వున్న మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టం లోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు **10.02.2026 వ** తేదీన స్వాధీనపరచు కున్నారని ఋణగ్రహీతకు/ గ్యారంటార్‌కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తితో వ్యవహారము జరుపరాదని మరియు సదరు ఆస్తితో జరిపే ఏ వ్యవహారములైనా తేది10.10.2025 నాటికి **రూ. 57,83,948/- (యాభై ఏడు లక్షల ఎనభై మూడు వేల తొమ్మిది వందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే) లను + తేది: 11.10.2025 నాటి నుండి** దానిపై వడ్డీ మరియు ఖర్చులు **మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెల్లించుటకు లోబడి వుంటాయని ముఖ్యంగా ఋణగ్రహీతను/ గ్యారంటార్‌ను మరియు సాధారణ ప్రజలను ఇందుమూలముగా హెచ్చరించడమైనది.

సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 క్రింద ఋణగ్రహీత తమ యొక్క ఆస్తులను తిరిగి పొందేందుకు సమయం కేటాయించడమైనదని గమనించగలరు.

స్థిరాస్తుల వివరములు

షెడ్యూలు-1: చిత్తూరు జిల్లా, పలమనేరు సబ్ జిల్లా, పలమనేరు మండలం, పలమనేరు మున్సిపాలిటీ, పలమనేరు టౌన్, పాతపేట, వార్డునెం.11, రాధా బంగ్లా ఏరియా, పలమనేరు గ్రామలెక్కదాఖలా సర్వేనెం.371 లో ఎ.5.72 సెంట్లులోని స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 45అ. లేదా 13.716 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 25అ. లేదా 7.620మీ. వెరశి 1125 చ.అ. లేదా 125 చ.గ. హద్దులు: తూర్పు: ఆర్.రాజేంద్రన్ స్థలం, పడమర:రోడ్డు, ఉత్తరం: రవి స్థలం, దక్షిణం: చూడామని స్థలం.

షెడ్యూలు-2: చిత్తూరు జిల్లా, పలమనేరు సబ్ జిల్లా, పలమనేరు మండలం, పలమనేరు మున్సిపాలిటీ, పలమనేరు గ్రామలెక్కదాఖలా సర్వేనెం.493/2లో ఎ.0.41 సెంట్లు, వార్డునెం.33, బొమ్మిదొడ్డి రెసిడెన్షియల్ ఏరియా, ప్రభుత్వ సిల్క్ ఫారం దగ్గర, డి.నెం.33/105కు సమీపంలోని ఖాళీ స్థలానికి కొలతలు: తూర్పు నుండి పడమర: 50అ. లేదా 15.240 మీ. మరియు ఉత్తరం నుండి దక్షిణం: 25అ. లేదా 7.620మీ. వెరశి 1250 చ.అ. లేదా 138.88చ.గ. హద్దులు: తూర్పు: అన్నయ్యశెంటి భూమి, పడమర:రావుత్తర్ రఫి ఇల్లు, ఉత్తరం: 18అ. వెడల్పు గల రోడ్డు, దక్షిణం: బి.రూపేష్‌కుమార్ భూమి

ప్రదేశం: చిత్తూరు | సం/- అధీకృత అధికారి,
తేది: 10.02.2026 | శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

డీడీవో స్థాయి అధికారుల సర్వీస్ క్రమబద్ధీకరణ

చిత్తూరు జడ్పీ, న్యూస్‌టుడే: డివిజనల్ స్థాయి హోదా అధికారుల సర్వీసును క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీరాజ్‌కు చెందినవారిలో 43 మంది జిల్లాల్లో వివిధ హోదాలో పనిచేస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో ఐదుగురు అధికారులు ఉన్నారు. చిత్తూరు జిల్లాలో పనిచేస్తున్న వారిలో డీపీవో సుధాకర్‌రావు, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీదేవి, డ్వామా పీడీ కార్యాలయంలో ఎఫ్‌ఎంగా పనిచేస్తున్న శివయ్య ఉన్నారు. తిరుపతి జిల్లాలో ఏపీ టూరిజం శాఖ ఈడీ రమణప్రసాద్, తితిదేలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శివప్రసాద్ పనిచేస్తున్నారు.

అంతర్ జిల్లా క్రికెట్ పోటీల ప్రారంభం

సెంచరీ చేసిన చిత్తూరు బ్యాట్స్‌మెన్ ధనుష్

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఏసీఏ సౌత్ జోన్ అండర్-12 అంతర్ జిల్లాల వన్డే క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ప్రారంభమైంది. వైఎస్సార్‌ఆర్-ఏసీఏ స్టేడియం, కేఎస్‌ఆర్‌ఎం మైదానంలో పోటీలు జరిగాయి. కేఎస్‌ఆర్‌ఎం క్రికెట్ మైదానంలో కర్నూలు-చిత్తూరు జట్లు పోటీ పడ్డాయి. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన కర్నూలు జట్టు నిర్ణీత 35 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 220 పరుగులు చేసింది. జట్టులో గౌతమ్‌రెడ్డి 68, రిత్విక్‌రెడ్డి 51 పరుగులు చేశారు. చిత్తూరు బౌలర్లలో పునీత్‌సాయిరెడ్డి, చరిత్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం చిత్తూరు జట్టు నిర్ణీత 35 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 218 పరుగులు చేసింది. జట్టులో ధనుష్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి 100 పరుగులు (83-బంతులు, 19-ఫోర్లు) చేసినప్పటికీ జట్టును విజయాన్ని అందించలేకపోయాడు. మరో బ్యాట్స్‌మెన్ గురుసాయి 45 పరుగులు చేసి రాణించాడు. కర్నూలు బౌలర్ యశ్వంత్ సూర్యతేజకు 3 వికెట్లు దక్కాయి. హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్‌లో కర్నూలు జట్టు 2 పరుగుల తేడాతో గెలుపొందింది.

నిత్యకల్యాణం.. పచ్చతోరణం

ముక్కంటి ఆలయంలోని నిత్యకల్యాణోత్సవ మూర్తులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: సృష్టికి ఆదిదంపతులైన శివపార్వతుల కల్యాణ వేడుకలు జరపడం ద్వారా ఎన్నో అద్భుతమైన శుభ ఫలితాలు సిద్ధిస్తాయని పురాణాలు విశదపరుస్తున్నాయి. అందుకే ఆలయాల్లో ఆయా దేవతామూర్తులకు నిత్య కల్యాణోత్సవ వైభవాలను జరుపుతుంటారు. ఈ సేవ నిర్వహణ కారణంగా నిత్యకల్యాణం.. పచ్చతోరణం అన్నది సుస్పష్టమవుతుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సౌకర్యార్థం నిత్య కల్యాణాన్ని అర్జిత సేవగా నిర్వహిస్తూ వస్తున్నారు. ఇక్కడి కల్యాణోత్సవ మూర్తులకు రోజూ ఈ విశేష వైభవాన్ని నిర్వహిస్తుంటారు. ప్రధానంగా వివాహాలు ఆలస్యమయ్యే వాళ్లు, వివాహం కోసం ఈ సేవను జరుపుకోవడం, వివాహం అయ్యాక మళ్లీ నూతన దంపతులు ఈ వేడుకను జరపడం సంప్రదాయంగా వస్తోంది. ప్రస్తుతం ఆలయంలోని వరసిద్ధి వినాయకస్వామి ఆలయానికి పక్కన ఈ అర్జితసేవను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.

❖ **టికెట్ ధర:** 1,116 రూపాయలు ❖ **ప్రవేశం:** ఇద్దరికీ ❖ **నిర్ణీత సమయం:** ఉదయం 9 గంటలకు ❖ **సేవాఫలం:** వివాహాలు ఆలస్యంగా జరగడం, మనోభీష్ట సిద్ధి, ఐశ్వర్యప్రాప్తి సిద్ధిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం

మొక్కజొన్న సాగులో లాభాలు

రామసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని గుట్టపాళ్యం గ్రామానికి చెందిన రైతు సోమశేఖర్ మొక్కజొన్న సాగు చేస్తూ లాభాలు గడిస్తున్నారు. తనకున్న 2.5ఎకరాల్లో మొక్కజొన్న(స్వీట్‌కార్న్) సాగు చేసి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

సాగు పద్ధతి: పొలాన్ని బాగా దుక్కి చేశారు. పశువుల ఎరువును అందులో వేశారు. దుక్కి 20రోజుల పాటు ముగ్గిన తరువాత నాలుగు అడుగుల వెడల్పుతో బెడ్లు ఏర్పాటు చేశారు. హైబ్రిడ్‌రకం మొక్కజొన్న నార్లను నర్సరీలో పెంచారు. బెడ్లకు ఇరువైపులా టిష్యూకల్చర్ పద్ధతిలో నారును నాటారు. ఎకరానికి 10వేల మొక్కలు ఉండేలా చూసుకున్నారు.

ఎరువులు: దుక్కిలో 12ట్రాక్టర్ల పశువుల ఎరువును కలిపారు. నారు ఎదుగుదలకు పై పోతగా రెండు విడతల్లో వంద కిలోల పోషక ఎరువులు బిందు సేద్యం ద్వారా అందించారు.

పంట కాలం: పైరు నాటిన 50రోజుల వ్యవధిలో కంకి వస్తుంది. 75రోజులకు కంకి బాగా ఎదిగి మొక్కజొన్నలు తినడానికి అనువుగా ఏర్పడింది. 80రోజులకు దిగుబడికి వచ్చింది.

మార్కెటింగ్: మొక్కజొన్న కంకిని తినడానికి వినియోగించారు. చెన్నై, బెంగళూరు వంటి మార్కెట్లకు ఎగుమతి చేస్తున్నారు. తోట వద్దే విక్రయించారు.

కిలో మొక్కజొన్న కంకి రూ.30 మేరకు పలికింది.

పెట్టుబడి, ఆదాయం: సాగుకు రూ.లక్ష వరకు ఖర్చు చేశారు. 2.5ఎకరాల విస్తీర్ణంలో 20టన్నుల వరకు దిగుబడి వచ్చింది. తోటవద్దే వ్యాపారులకు ఒప్పందం మేరకు కిలో జొన్నకంకి రూ.30కి విక్రయించాడు. 20టన్నులకు రూ.ఆరు లక్షల వరకు రాబడి సమకూరింది. పెట్టుబడి వ్యయం పోనూ రూ.ఐదు లక్షల ఆదాయం వచ్చింది.

మంచి ఆదాయం

పెట్టుబడి వ్యయం తక్కువే. దీనికి తోడు కంపెనీతో ముందస్తు ఒప్పందం చేసుకోవచ్చు. ఎరువులు, క్రిమి సంహారక మందుల సరఫరా అంతా కంపెనీ భరిస్తుంది. మంచి దిగుబడి వస్తే ఒప్పందం మేరకు ఎకరానికి రూ.2 నుంచి రూ.2.5లక్షలు లాభం పొందే అవకాశం ఉంది. నాకు రూ.ఐదు లక్షల ఆదాయం లభించింది.

- సోమశేఖర్, రైతు, గుట్టపాళ్యం, రామసముద్రం మండలం

ప్రశ్న జవాబు

రేణిగుంట, న్యూస్‌టుడే: ప్రశ్న: రైతు విశిష్ట సంఖ్య ఎవరు నమోదు చేసుకోవాలి. కౌలు రైతులకు రైతు విశిష్ట సంఖ్య నమోదు చేయడం ఎలా?

- రమణయ్య, గాజులమండ్యం

జవాబు: కేంద్ర ప్రభుత్వం భూమి ఉన్న ప్రతి రైతుకు విశిష్ట సంఖ్యను పొందడానికి రైతు ఆధార్ నెంబర్ లింక్ ఉన్న ఫోన్ నెంబర్ పట్టాదారు పుస్తకం తప్పనిసరి చేసింది. ప్రభుత్వం నుంచి వివిధ పతకాలైన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, ఫజల్ బీమా పొందాలంటే విశిష్ట సంఖ్య తప్పనిసరి చేసింది. రేణిగుంట మండలంలో మూడు వేల మంది రైతులకు గాను 2550 మందికి విశిష్ట సంఖ్య నమోదైంది. ప్రస్తుతం కౌలు రైతులకు విశిష్ట సంఖ్య నమోదు చేసే అవకాశం లేదు.

- సునీల్‌కుమార్, మండల వ్యవసాధికారి, రేణిగుంట

పిడుదులు గుర్తించు .. ప్రమాదాన్ని తప్పించు

పుత్తూరు, న్యూస్‌టుడే: ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా పశువైద్య శిబిరాలు నిర్వహించారు. వీటిల్లో ప్రధానంగా పశువుల్లో పిడుదులున్నట్లు గుర్తించారు. ఇవి ఒక రకమైన కీటకాలు. పశువులు వీటి బారిన పడితే పాడి తగ్గడం, బ్లడ్ ఇన్‌ఫెక్షన్, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి లక్షణాలతో పాటు పక్క వాటిపైనా తీవ్ర ప్రభావం చూపుతాయి. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుంది. వాటి లక్షణాలు ఉన్నప్పుడు విధిగా నివారణ చర్యలు చేపట్టాలని పశువైద్యాధికారిణి ప్రసూన తెలిపారు.

ఇవీ నష్టాలు.. పిడుదులు పశువు నుంచి రోజుకు 0.5 నుంచి 2 మి.లీ రక్తాన్ని పీల్చేస్తాయి. ఎక్కువగా చెవుల్లో జీవిస్తూ ఉండడం వల్ల తలను విదిలిస్తుంటాయి. వీటితో చర్మం దురదగా మారడంతో శరీరాన్ని పాకల్లోని కొయ్యలకు, గోడలకు రద్దుతుంటాయి. చర్మంపై వెంట్రుకలు రాలిపోతాయి. బలహీనపడి చురుకుదనం తగ్గిపోతుంది.

నివారణ చర్యలు.. పిడుదులు ఎక్కువగా పెంటకుప్పలు, చీకటి ప్రదేశాల్లో గుడ్లు పెడతాయి. పశువుల పాకల సమీపంలో అవి లేకుండా చూసుకోవాలి. పాకల్లో వెలుతురు ఉండాలి. వాటి నివారణకు లీటరు నీటిలో బ్యూటాక్స్ సైపర్‌మెత్రిన్ ఒక మి.లీ ద్రావణాన్ని కలిపి పశువు శరీరంపై పూయాలి. తీవ్రత ఎక్కువగా ఉంటే ఐవర్‌మెక్టిన్ సూది మందును 50 కిలోల బరువుకు ఒక మి.లీ చొప్పున చర్మానికి ఇవ్వాలి. మందు వేసే ముందు పశుశాలను శుభ్రం చేసుకోవాలి.

రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. పిచికారీ చేసే సమయంలో రైతులు పశువులను తాకకుండా చేతులకు గ్లౌజులు, ముఖానికి మాస్కు ధరించాలి. మందులు నిర్దేశిత మోతాదులో మాత్రమే వినియోగించాలి. మందు డబ్బాలను పిల్లలకు, పశువులకు దూరంగా ఉంచాలి.

అవగాహనతోనే.. మరణాల నియంత్రణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: గొర్రెపిల్లల్లో తరచూ సంభవించే మరణాల నియంత్రణకు పెంపకందారులు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని శ్రీకాళహస్తి ఏరియా పశుసంవర్ధక వైద్యాలయ సహాయ సంచాలకులు డాక్టర్ భాస్కర్ తెలిపారు. ■ మంచి జాతి లక్షణాలు గల విత్తన పొట్టేలు మందలో ఉండాలి. ■ పిల్లలు జన్మించగానే వాటి ముక్కు రంధ్రాన్ని పొడి గుడ్డతో తుడిచి శ్వాస సరిగా ఉండునట్లుగా చూడాలి. ■ బొడ్డును 2-3 ఇంచెలు వదలి బ్లేడుతో కత్తిరించి అయోడిన్‌ను అద్దాలి. తద్వారా బొడ్డు వాపు, ధనుర్వాతం రాకుండా నివారించవచ్చు. ■ సమృద్ధిగా జున్నుపాలు తాపాలి. ■ ఏదేని కారణం చేత తల్లి మరణిస్తే ఆవు పాలు తాగించాలి ■ పుట్టగానే ధనుర్వాతం రాకుండా టెటానస్ ఇంజెక్షన్ వేయించాలి ■ 3, 4, 5, రోజుల్లో యాంటీ బయోటెక్ పౌడర్‌ను నీళ్లల్లో కలిపి తాగించాలి ■ ఏడు రోజుల్లో లివర్ టానిక్స్ తాగించాలి ■ పిల్లలకు మూడు నెలల వయస్సులో పారుడు, మశూచి రాకుండా టీకాలు వేయించాలి ■ పుట్టిన పదిరోజుల తరువాత, నెలకు, ఆపై మూడు నెలలకు నులిపురుగుల మందును తాగించాలి ■ పాకల్లో ఖనిజ లవణ ఇటుకలు వేలాడదీయాలి. ■ ఖనిజ లవణ ద్రావకం ఆస్కాల్ మైక్రోపవర్ లేదా ప్రోవిట్ ప్లస్ మాత్రలను ఇవ్వడం ద్వారా పాల జ్వరం, పిల్లలకు పెరాలిసస్ రాకుండా కాపాడవచ్చు. ■ చలిగాలుల రక్షణ కోసం వసతిని ఏర్పాటు చేయాలి.

ఇంకెన్నాళ్లు తిరగాలయ్యా..?

- వ్యయప్రయాసల కోర్చి వచ్చాం
- బాధితుల వేడుకోలు

చిత్తూరు(మిట్టూరు), కలెక్టరేట్, న్యూస్‌టుడే: తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నాం. పరిష్కారం చూపే నాథుడే లేరు. క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బంది చొరవ చూపడం లేదు. చేసేదేమిలేక విసిగివేసారి...ఎంతో శ్రమకోర్చి..ఇక్కడకు వచ్చాం. మీరైనా మా బాధలు ఆలకించి.. సమస్యలకు పరిష్కారం చూపాలని పలువురు బాధితులు సోమవారం చిత్తూరు కలెక్టరేట్‌లో జరిగిన గ్రీవెన్స్‌లో ఆవేదన వెలిబుచ్చారు.

ప్రాణహాని ఉంది.. న్యాయం చేయండి

బాధిత తల్లీకుమార్తె ప్రమీలమ్మ, శ్వేత

మా కుటుంబానికి ప్రాణహాని ఉంది.. తమకు రక్షణ కల్పించి..న్యాయం చేయాలంటూ రొంపిచెర్లలోని రాములగుడి వీధిలో నివాసముంటున్న తల్లికుమార్తె ప్రమీలమ్మ, శ్వేత వేడుకున్నారు. చట్టప్రకారం తమకు సంక్రమించిన ఇంట్లో ఉంటున్నామని.. తాము నివసిస్తున్న ఇల్లు, స్థలం తనదంటూ రొంపిచెర్లకు చెందిన ఓ వ్యక్తి తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారన్నారు. ప్రశ్నిస్తే.. దిక్కున్న చోట చెప్పుకోడంటూ దర్బాషలాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం చేయాలని కుమార్తె శ్వేత వేడుకుంటున్నారు.

నీరు, కరెంటు లేదు

తమ కాలనీకి నీరు, కరెంటు సౌకర్యం లేదంటూ గుడిపాల మండలం చిత్తపార పంచాయతీ రాయలచేను ఎస్టీకాలనీ వాసులు అధికారుల దృష్టికి తెచ్చారు. ఎస్టీకాలనీలో 18 కుటుంబాలు నివాసముంటున్నాయని.. తాగు నీరు, విద్యుత్తు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

ఎస్టీకాలనీ వాసులు

స్థలాలు చదును చేయండి

జాండ్రపేట గ్రామస్థులు

తమకు కేటాయించిన ఇంటి నివాస స్థలాలను చదును చేసి ఇవ్వాలంటూ కార్వేటినగరం మండలం జాండ్రపేట గ్రామస్థులు వినోద్, శ్రీనివాసులు వినతి చేశారు. మండలంలోని పెరుమాళ్లపల్లి వద్ద 25 కుటుంబాలకు ఇంటి నివాస స్థలం ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ స్థలం ఎగుడుదిగుడుగా ఉందని..చదును చేసి ఇవ్వాలని కోరారు.

భూమి కేటాయించండి

ఇంటి నివాస స్థలాలకు భూమిని కేటాయించాలని చిత్తూరు గ్రామీణ మండలం పెద్దశెట్టిపల్లె పంచాయతీ దిగవూరు గ్రామస్థులు వినతి చేశారు. దిగవూరులో 16.50 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమి కబ్జాకు గ్రామ సర్వేయర్, అధికారులు సహకరిస్తున్నారని ఆరోపించారు. భూమిని కేటాయించి న్యాయం చేయాలని వేడుకున్నారు.

దిగవూరు గ్రామస్థులు

సింగిల్ డ్రైవర్ లారీలే లక్ష్యం

- రూ.1.5 కోట్ల విలువైన సామగ్రి, వాహనాల స్వాధీనం

రాయచోటి, రామాపురం, న్యూస్‌టుడే: జాతీయ రహదారులపై ఒంటరి డ్రైవర్‌తో వెళ్తున్న లారీలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను సోమవారం అన్నమయ్య జిల్లా రామాపురం పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్పీ కృష్ణమోహన్ కథనం మేరకు.. రాజస్థాన్ నుంచి లోహ సామగ్రితో బంగారుపాళ్యంలోని అమరరాజ ఫ్యాక్టరీకి లారీ వెళ్తోంది. గత శనివారం రాత్రి రామాపురం మండలం చిట్లూరు వద్దకు ఈ లారీ రాగానే వెనక వస్తున్న స్కార్పియో వాహనం లారీకి అడ్డుగా ఆపి.. అందులోని వ్యక్తులు లారీ డ్రైవర్‌పై దాడి చేసి లారీని అపహరించారు. లారీ డ్రైవర్ రామాపురం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. దొంగల నుంచి రూ.1.5 కోట్ల విలువైన లారీలోని లోహ సామగ్రి, లారీ, స్కార్పియో స్వాధీనం చేసుకున్నారు. వారిని కోర్టులో హాజరుపరిచామని డీఎస్పీ పేర్కొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

మహాశివరాత్రిని పురస్కరించుకుని దైవ దర్శనానికి వెళ్లి వస్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందిన ఘటన జిల్లాలో చోటు చేసుకుంది. ఆ వివరాలు ఇలా..



దేవిక (పాతచిత్రం)

కార్వేటినగరం, న్యూస్‌టుడే: మండలంలోని ఆలత్తూరు పంచాయతీ పరిధిలోని చేకువారిపల్లికి చెందిన దేవిక(40) కుటుంబీకులు శివరాత్రి సందర్భంగా ఆదివారం సదాశివకోనకు వెళ్లారు. రాత్రి అక్కడే జాగరణ చేశారు. సోమవారం తెల్లవారుజామున కారులో స్వగ్రామానికి వస్తుండగా మండలంలోని తురకమిట్ట వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్నారు. ప్రమాదంలో కారు అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. ఘటనలో దేవిక మృతి చెందగా.. ఏడుగురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం తిరుపతి ఆసుపత్రికి తరలించారు. కార్వేటినగరం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



రాజాబాబు (పాతచిత్రం)

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మండలంలోని బేరిపల్లెకు చెందిన రాజాబాబు(48) కేజీ సత్రం సమీపంలోని సిద్ధేశ్వర స్వామి దర్శనం చేసుకొని ఇంటికి వెళ్తుండగా చిత్తూరు నుంచి పలమనేరు వెళ్తున్న మరో ద్విచక్ర వాహనదారుడు ధర్మతేజ ఢీకొనడంతో రాజాబాబు, ధర్మతేజ తీవ్రంగా గాయపడ్డారు. రాజాబాబును చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు.

కలెక్టరేట్ ఎదుట యువకుడి ఆత్మహత్యాయత్నం

సాయికుమార్‌పై నీళ్లు పోస్తున్న కలెక్టరేట్ సిబ్బంది

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్ వద్ద సోమవారం వెదురుకుప్పం మండలం పచ్చికాపల్లం రెవెన్యూ చిన్నపోడిచేను గ్రామానికి చెందిన సాయికుమార్ ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశారు. గుర్తించిన కలెక్టరేట్ సిబ్బంది అతనిపై నీళ్లు పోసి అడ్డుకున్నారు. సాయికుమార్ మాట్లాడుతూ.. తమ అనుభవంలోని భూమిలో రోడ్డు వేసేందుకు గ్రామంలోని కొందరు దౌర్జన్యం చేస్తున్నారని వాపోయారు. స్థలంలోని బండరాళ్లు, చెట్లను తొలగించారన్నారు. సర్వేయరు సైతం వచ్చి సర్వే చేసి హద్దులు గుర్తించారని తెలిపారు. అడిగితే మా కుటుంబంపై దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదన్నారు. న్యాయం జరగకపోవడంతో మనస్తాపంతో ఆత్మహత్యాయత్నం చేసినట్లు ఆవేదన వ్యక్తం చేశారు.

జిల్లాకు చేరిన 1255 టన్నుల యూరియా.. చిత్తూరు(వ్యవసాయం): రబీ పంటల సాగు అవసరాలకు సోమవారం 1,255 టన్నుల యూరియా జిల్లాకు చేరిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో సుమారు 3,220 టన్నుల యూరియా నిల్వ ఉందన్నారు. యూరియా కొరత లేదని. అవసరమైనంత అందుబాటులో ఉందన్నారు. రైతులు యూరియాకు ఆందోళనచెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

EENADU Classifieds

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

తిరుపతి, గెస్ట్‌లైన్ హోటల్‌కి ఆనుకొని మాస్టర్ ప్లాన్ 80 feet రోడ్డు ప్రక్కన AB AAVAS Phoenix Tower Smart Homesలో 2, 3 BHK Flats సేల్స్‌కు కలవు. RERA Project. 9505502346

PLOT FOR SALE

GENERAL

నేషనల్ హైవేలకు ఆనుకొని తిరుపతిలో ఫైనల్ అప్రూవ్డ్ ప్లాట్స్ అన్ని సదుపాయాలతో తక్కువ ధరకే, డైరెక్ట్ ఓనర్, స్పాట్ రిజిస్ట్రేషన్ ఫోన్ : 99662 62221/ 95027 74175

1.తిరుపతి - సి.రామాపురం జైన్ మందిరం వద్ద 2.రేణిగుంట యోగానంద కాలేజీకి ప్రక్కన 3.చంద్రగిరి టౌన్‌లో ఉగ్రప్రత్యంగిరా అమ్మవారి గుడి దగ్గర 100 feet రోడ్డు ఆనుకొనిఉన్న వెంచర్స్‌లో తుడా అప్రూవల్స్‌తో హౌస్/ విల్లా కట్టుకునే ప్లాట్లు అమ్మబడును. 9505502346

JOBS

Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives, ✆ 98493 94835, 70753 45527.

తిరుపతిలోని ప్రముఖ కంపెనీకి బిజినెస్ పర్సన్స్, రిటైర్డ్ పర్సన్స్, వివాహితులు కావలెను. Age: 30 to 65, Qua: Inter - PG పాన్‌కార్డు తప్పనిసరి ✆ 76750 95860.

అయోధ్య సొసైటి, తిరుపతికి రికవరీ ఆఫీసర్స్ - 4 కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. Cont: 78427 30185, 70136 98363.

ప్రముఖ విద్యాసంస్థకు లేడీ టెలీకాలర్స్, కౌన్సిలర్స్ & ఫీల్డ్ అనుభవం కల్గిన PROలు కావలెను. ఆకర్షణీయమైన జీతం కల్పించబడును. ✆ 90320 30124

మార్కెటింగ్ Reps/Officers (తిరుపతి టౌన్‌లో పనిచేయుటకు) కావలెను. Qly: MBA/B.Com/ B.Sc, గూడ్స్ ఆటో డ్రైవర్-1 అనుభవం, లైసెన్స్, బ్యాడ్జి కలిగి ఉండవలెను. ✆ 9703402722

తిరుపతి, NGO's కాలనీ, D.No: 6-8-1113లోని కల్పవృక్ష లగ్జరీ హోమ్‌స్టే నందు పనిచేయుటకు రిసెప్షన్ కమ్ సూపర్‌వైజర్, స్వీపర్లు కావలెను. Cont: గాయత్రి హాస్పిటల్స్, వి.వి.మహల్ రోడ్డు, లలిత జ్యూవెలరీ ప్రక్కన, తిరుపతి. ✆ 98497 55595.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మదనపల్లిలో పనిచేయుటకు. 10 Hr డ్యూటీ జీతం: 11,000/-. ✆ 72880 04466

EENADU THE WAY CLASSIFIEDS

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

చిత్తూరు

• చిత్తూరు • పూతలపట్టు • గంగాధరనెల్లూరు • నగరి

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డీఆర్వో మోహన్‌కుమార్

21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఈ నెల 21న చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు డీఆర్వో మోహన్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో పోస్టర్లను ఆవిష్కరించారు. చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. సమావేశంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష, కార్యదర్శులు తులసీనాథంనాయుడు, పుష్పతోపాటు నాగశివ, జ్ఞానేష్ పాల్గొన్నారు.

తెలుగురేడు శ్రీకృష్ణదేవరాయలు

తవణంపల్లెలో..

తవణంపల్లె, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలను సోమవారం అరగొండలో ఘనంగా నిర్వహించారు. బలిజ సంఘం నాయకులు శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అర్ధగిరి ఆలయ ఛైర్మన్ రఘుపతి, ఈశ్వర్, రాధిక మోహన్, బలిజ సంఘం సభ్యులు పాల్గొన్నారు. చిత్తూరు కలెక్టరేట్: శ్రీకృష్ణదేవరాయలు జయంతి వేడుకలను భాజపా నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక గంగినేని చెరువు వద్దనున్న ఆయన విగ్రహానికి నాయకులు శ్రీనివాసులు, షణ్ముగం, రామభద్ర తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

వృషభ వాహనంపై భవుడి విహారం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి అనుబంధ ఆలయమైన శ్రీ మరగదాంబికా సమేత మణికంఠేశ్వర స్వామి ఆలయంలో లింగోద్భవమూర్తి అభిషేకానంతరం శివపార్వతులకు సోమవారం ఉదయం కనుల పండుగగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ క్రమంలో ఉత్సవ మూర్తులను సర్వాలంకృతులను చేసి ప్రత్యేక పూజలు చేసి, వృషభ వాహనంపై అధిష్ఠించి పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ రవి, ఉభయదారులు, భక్తులు పాల్గొన్నారు.

కార్యక్రమం విజయవంతం చేయాలి

గుడిపాల, న్యూస్‌టుడే: మండలంలో మంగళవారం జరగనున్న నులిపురుగుల దినోత్సవాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ వినోద్‌కుమార్ కోరారు. మండల కేంద్రంలోని నరహరిపేట జడ్పీ ఉన్నత పాఠశాల, సీఎస్ఆర్ కళాశాల, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి పాఠశాలల్లో జరగబోయే కార్యక్రమాన్ని అక్కడి ఉపాధ్యాయులు, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి చంద్రమహేష్, సూపర్‌వైజర్ మురళి, హెల్త్ అసిస్టెంట్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

స్తంభాలు నాటారు.. లైను వద్దన్నారు..!

- పనులు అడ్డగించిన అటవీశాఖ అధికారులు
- అనుమతుల పత్రం సమర్పించినా స్పందన కరవు

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తు సరఫరా.. లోవోల్టేజీ సమస్య పరిష్కారమే లక్ష్యంగా ఆర్‌డీఎస్ఎస్ పథకం కింద విద్యుత్తు శాఖ అధికారులు చిత్తూరు గ్రామీణ మండలంలో కొత్తగా 33కేవీ, 11కేవీ విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్తు స్తంభాలు నాటారు. . అయితే లైన్లు లాగే సమయంలో పనులు ఆపేయండంటూ అటవీశాఖ అధికారులు పనులు అడ్డగించారు. అనుమతులు పొంది..పనులు చేపట్టాలంటూ అటవీ శాఖ అధికారులు విద్యుత్తు శాఖ అధికారులకు సూచించడంతో..అనుమతులకు లెటర్ సమర్పించి.. రెండు నెలలు పూర్తయినా.. స్పందన లేదు.. పనులు స్తంభించడంతో విద్యుత్తు శాఖ అధికారులు ఏమీ చేయలేక నిస్సాహాయ స్థితిలో అవస్థలు పడుతున్నారు. ఈ ఘటన విద్యుత్తు శాఖ చిత్తూరు అర్బన్ డివిజన్ పరిధి చిత్తూరు గ్రామీణ మండలంలో చోటు చేసుకుంది.

4.5 కి.మీ. ఆగిపోయిన పనులు

గుడిపాల మండలం కొత్తపల్లె ఉపకేంద్రం నుంచి చిత్తూరు గ్రామీణ మండలం తుమ్మిందపాళ్యం ఉపకేంద్రానికి 11కేవీ, 33కేవీ విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం తుమ్మిందపాళ్యానికి చిత్తూరు నుంచి విద్యుత్తు సరఫరా జరుగుతోంది.. తద్వారా లోవోల్టేజీ, అధిక లోడు తదితర సమస్యలతో వినియోగదారులు అవస్థలు పడుతున్నారు. దీనిని అధిగమించేందుకు చిత్తపార నుంచి పాపసముద్రం వరకు 10 కి.మీ. లైన్లు ఏర్పాటు చేస్తుండగా.. మార్గమధ్యలో పాపసముద్రం-చిత్తపార రోడ్డు మార్గంలో 4.5 కి.మీ. అటవీప్రాంతం ఉంది. రోడ్డు పక్కనే విద్యుత్తు స్తంభాలు ఏర్పాటు పూర్తయింది. లైన్లు లాగే సందర్భంలో అనుమతులు పొందిన తర్వాతే పనులు చేపట్టాలని.. అటవీశాఖ అధికారులు పనులు ఆపేశారు.

రెండు నెలలు గడిచినా..

తక్షణమే విద్యుత్తు శాఖ అధికారులు అనుమతులకు దరఖాస్తు సమర్పించి రెండు నెలలు గడిచినా నేటికీ స్పందన లేదు. ఆ కారణంగా అటవీశాఖ అధికారుల నిర్వాకంతో సుమారు రూ.50 లక్షల విలువ చేసే పనులు ఆగిపోయాయని.. పనులు పూర్తయితే గుడిపాల, నీలగిరిపాళ్యం, బుచ్చన్నకండ్రిగ తదితర ప్రాంతాల్లో 24 గంటలు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్తు సరఫరా ఉంటుందని విద్యుత్తు శాఖ అధికారులు పేర్కొంటున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

పాపసముద్రం-చిత్తపార రోడ్డు మార్గంలో ఏర్పాటు చేసిన స్తంభాలు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: సమస్య: స్థానిక కొంగారెడ్డిపల్లి ఆఫీసర్స్‌లేన్‌లో పైప్‌లైన్లు ఏర్పాటు చేసినా..గృహలకు నీరు సరఫరా చేయడం లేదు. – స్థానికులు

సమాధానం: పైప్‌లైన్ల ద్వారా నీరు గృహాలకు సరఫరా చేయడానికి చర్యలు చేపడతాం.

– వెంకట్రామిరెడ్డి, నగరపాలక ఎంఈ

ముళ్లకంపల తొలగింపు

స్పందనకు వందనం

పాలసముద్రం, న్యూస్‌టుడే: గ్రామ వీధుల్లో విపరీతంగా పెరిగిపోయిన ముళ్లకంపలను తొలగించారు. మండలంలోని నరసింహాపురం పంచాయతీ అయ్యావారికండ్రిగ గ్రామ వీధుల్లో ముళ్లకంపలు పెరిగిపోవడంతో సమస్యపై 'ఈనాడు'లో 'మేమున్నాం...మీకుతోడుగా'లో సమస్య ప్రచురితమైంది. స్పందించిన ఎంపీడీవో సతీష్ పంచాయతీ సిబ్బంది సాయంతో కంపలను తొలగించారు.

తాగునీటి కుళాయిల మరమ్మతు

పాలసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని కోదండరామాపురం పంచాయతీ పరిధిలోని కుళాయిపై మరమ్మతుకు గురైంది. సమస్యపై మేమున్నాం...మీకు తోడుగాలో వార్త రావడంతో స్పందించిన డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ కుళాయిని బాగు చేయించారు.

గుంతలు.. ఆదమరిస్తే ప్రమాదాలు

పుత్తూరు-చిత్తూరు రోడ్డు చిన్నరాజుకుప్పం వద్ద రోడ్డులో గతేడాది కురిసిన వర్షాలకు గుంతలు పడ్డాయి. వాటిని పూడ్చకపోవడంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆదివారం పల్లిపట్టు నుంచి పుత్తూరుకు వస్తున్న కారు, పుత్తూరు నుంచి చిత్తూరు వెళ్తున్న కోళ్ల తరలించే వ్యాన్ గుంతలను తప్పించే క్రమంలో ఢీకొన్నాయి. కారు పూర్తిగా దెబ్బతింది. ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. గుంతల కారణంగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని పూడ్చాలని వాహనదారులు కోరుతున్నారు. - పుత్తూరు, న్యూస్‌టుడే

భాజపా జిల్లా ఎస్టీ మోర్చా కమిటీ ఏర్పాటు

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: భాజపా జిల్లా ఎస్టీ మోర్చా నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జగదీశ్వరనాయుడు తెలిపారు. ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడిగా రాజేంద్రనాయక్ (వెదురుకుప్పం), ఉపాధ్యక్షులుగా రాజేంద్ర, శ్రీరాములు, నవీన్, పద్మనాభం, ప్రధాన కార్యదర్శులుగా చక్రవర్తి, జగదీశన్, కార్యదర్శులుగా రవి, రవికుమార్, చిరంజీవి, ప్రసాద్, కోశాధికారిగా హేమంత్, సోషల్ మీడియా కన్వీనర్‌గా శేఖర్, కో-కన్వీనర్‌గా యుగంధర్‌ను నియమించినట్లు పేర్కొన్నారు.

ఉన్నత ప్రమాణాల విద్య దేశాభివృద్ధికి దోహదం

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ఉన్నత ప్రమాణాల విద్య దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందని బృందావన పాఠశాల కరస్పాండెంట్ శైలజకుమారి తెలిపారు. నగరంలోని బృందావన పాఠశాలలో సోమవారం పాఠశాల ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ విజయభాస్కర్, డైరెక్టర్ ప్రియతేజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బృందావన పాఠశాల కరస్పాండెంట్ శైలజకుమారి

పగలూ వెలుగులే

పుత్తూరు మున్సిపాలిటీ పరిధి హిమజ డిగ్రీ కళాశాల, పలు కాలనీల్లో వీధిదీపాలు పగలు సైతం వెలుగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీలు, గ్రామాల్లో విద్యుత్తు ఛార్జీల భారం తగ్గించాలని ఎల్ఈడీ వీధి దీపాలు అమర్చారు. వాటి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో మరమ్మతుకు గురవుతున్నాయి. కొన్ని కాలనీల్లో డైరెక్టు కనెక్షన్లు ఇవ్వడంతో పగలు కూడా వెలుగుతున్నాయి. ఫలితంగా విద్యుత్తు బిల్లులు భారం పెరుగుతోంది. మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. - పుత్తూరు, న్యూస్‌టుడే

జేఈఈ మెయిన్స్‌లో మండల విద్యార్థి ప్రతిభ

పెనుమూరు, న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో మండలంలోని గుడ్యానపల్లెకు చెందిన విద్యార్థి సత్తా చాటాడు. గ్రామానికి చెందిన ఎం.మోహన్ రెడ్డి, రాధిక దంపతుల కుమారుడు ఎం.రోహిత్ రెడ్డి తిరుపతిలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ చదివాడు. ఇటీవల నిర్వహించిన జేఈఈ పరీక్షల్లో పాల్గొని ప్రతిభ చాటాడు. సోమవారం విడుదలైన ఫలితాల్లో 99.64 పర్సంటైల్ సాధించాడు. ప్రతిభ చాటిన విద్యార్థిని పలువురు అభినందించారు.

వినతుల స్వీకరణ

చిత్తూరు (గ్రామీణ), న్యూస్‌టుడే: రైతులు, ప్రజల నుంచి వివిధ సమస్యలపై గ్రామీణ, అర్బన్ తహసీల్దారు కార్యాలయానికి వినతులు అందాయని తహసీల్దార్లు కులశేఖర్, కళ్యాణి తెలిపారు.

విద్యుత్తు కార్యక్రమాలు అభినందనీయం

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: కరెంట్లో జనంబాట, డయల్ యువర్ సీఎండీ, ఎస్ఈ, పారిశ్రామికవేత్తలతో ఎస్ఈ, ఎస్ఈ వంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల ఆదరణ పొందుతున్న సీఎండీ శివశంకర్ లోతేటి అభినందనీయుడని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి అన్నారు. కార్పొరేట్ భవన్‌లో సోమవారం ఆయన సీఎండీని కలిసి అభినందనలు తెలిపారు. విద్యుత్తు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఇలాంటి కార్యక్రమం నిర్వహించాలని కోరారు.

నులిపురుగుల నిర్మూలనకు కృషి

చిత్తూరు (వైద్యవిభాగం), న్యూస్‌టుడే: జిల్లాలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గుర్తించిన పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి సుధారాణి తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సోమవారం వీడియో కాన్ఫరెన్సు ద్వారా సంబంధిత అధికారులతో మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం 21వ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని నిర్వహించనుండగా.. సంబంధిత అధికారులు వారి పరిధిలోని పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేయాలన్నారు. అనంతరం కార్యాలయంలో నులిపురుగుల దినోత్సవం బ్యానర్‌ను ఆవిష్కరించారు. డీసీహెచ్ఎస్ పద్మాంజలి పాల్గొన్నారు.

వంతెన నిర్మాణానికి స్థల పరిశీలన

నగరి, న్యూస్‌టుడే: ఏకాంబరకుప్పం రైల్వే గేటు వద్ద పైవంతెన నిర్మాణానికి అధికారులు శ్రీకారం చుట్టారు. కలెక్టర్ ఆదేశాలతో సోమవారం ఆర్డీవో భవాని శంకరి ఆధ్వర్యంలో రైల్వేశాఖ, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ శాఖల ఎస్ఈలు, విద్యుత్తు శాఖ, గ్రామీణ తాగునీటి సరఫరా అధికారులు సంయుక్తంగా ఏకాంబరకుప్పం నుంచి సత్రవాడ వరకు క్షేత్ర పరిశీలన చేశారు. వంతెన నిర్మాణానికి అవసరమైన భూసేకరణకు సంబంధించి ప్రణాళికను సిద్ధం చేశారు. అవసరమైన భూమిలో ప్రభుత్వ భూమి ఎంత? ఇతరుల భూమి, సాగు భూమిని సేకరించాలా అన్న అంశాలను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలాజీ నాయక్, తహసీల్దార్ రవికుమార్, వివిధ శాఖల డీఈలు, ఏఈలు పాల్గొన్నారు.

నగరంలో డయల్ యువర్ ఎస్ఈ

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: 'డయల్ యువర్ ఎస్ఈ'కు మూడు సమస్యలు ప్రస్తావనకు వచ్చినట్లు జిల్లా విద్యుత్తు శాఖ ఎస్ఈ ఇస్మాయిల్ అహ్మద్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎస్ఈ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కార్యాలయ ప్రోగ్రామ్ అధికారి రెడ్డప్ప, అధికారులు పాల్గొన్నారు.

చిల్డ్రన్స్ హోమ్‌కు వితరణ

నగరి, న్యూస్‌టుడే: నగరిలోని చిల్డ్రన్స్ హోమ్ విద్యార్థులకు అవసరమైన నిత్యావసర సరకులను యువరాజ్ స్వేరో ట్రస్టు బృందం సోమవారం అందించారు. ట్రస్ట్ నిర్వాహకులు జోయ, శరవణ, పవన్ పాల్గొన్నారు.

అనారోగ్యంతో సర్పంచి మృతి

ఐరాల, న్యూస్‌టుడే: ఐరాల గ్రామ పంచాయతీ సర్పంచి గుణవతి(38) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. గుణవతి అనారోగ్యానికి గురికావడంతో మదనపల్లెలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పలువురు అధికారులు, నాయకులు గుణవతి మృతికి సంతాపం తెలిపారు.

శేష వాహనంపై స్వామివారి విహారం

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మొగిలి గ్రామంలో వెలసిన స్వయంభు మొగిలీశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి కామాక్షి సమేత మొగిలీశ్వరస్వామి శేష వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవానికి ఉభయదారులుగా బెంగళూరుకు చెందిన గాయత్రిగోపాల్ వ్యవహరించారు.

బంగారుపాళ్యం: శేషవాహనంపై విహరిస్తున్న మొగిలీశ్వరస్వామి

వేడుకగా శ్మశాన కొల్లై

నగరి, న్యూస్‌టుడే: సత్రవాడ కుశస్థలి నది ఒడ్డున అంకాళపరమేశ్వరి ఆలయ ఆవరణలో సోమవారం శ్మశాన కొల్లై వేడుకగా నిర్వహించారు. భక్తులు ఇనుప కొక్కీలు శరీరానికి గుచ్చుకుని క్రేన్ సాయంతో తాడుకు వేలాడుతూ అమ్మవారికి పుష్పమాలలు సమర్పించారు.

కుశస్థలినదిలో ఊరేగింపుగా వస్తున్న అంకాళపరమేశ్వరి

వైభవంగా ప్రసన్న వెంకన్న కల్యాణోత్సవం

వడమాలపేట, న్యూస్‌టుడే: అప్పలాయగుంట ప్రసన్న వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా సోమవారం నిర్వహించారు. ఉదయం స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి విశేషంగా అలంకరించి శ్రీదేవి, భూదేవి, ప్రసన్న వేంకన్న ఉత్సవ మూర్తులను కల్యాణ వేదిక వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేసి కల్యాణోత్సవం నిర్వహించారు. ఆలయాధికారి వేణుగోపాల్‌రాజు, అర్చకులు సూర్యకుమారాచార్యులు పాల్గొన్నారు.

తవణంపల్లెలో..

మొగిలీశ్వరస్వామి ఆదాయం రూ.5.09 లక్షలు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మొగిలీశ్వరస్వామి మహాశివరాత్రి రోజు భక్తుల కానుకల ద్వారా రూ. 5,09,674 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో మునిరాజ, ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త విజయకుమార్ తెలిపారు. ఆలయంలోని కానుకలను సోమవారం సీఎఫ్‌వో శ్వేత పర్యవేక్షణలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రెండు హుండీల ద్వారా రూ. 1,57,754, తలనీలాలు, దర్శన టిక్కెట్ల ద్వారా రూ. 3,11,670, అన్నదానానికి 40,250 ఆదాయం వచ్చిందన్నారు. ఆలయ సిబ్బంది శరవణ, మధు, దానేష్ కుమార్, మొగిలి గ్రామస్థులు మంజునాథ్, ధనంజయనాయుడు పాల్గొన్నారు.

శివపార్వతులకు పుష్పపల్లకీ సేవ

పెనుమూరులో..

పెనుమూరు, న్యూస్‌టుడే: మండలంలోని సి.రామాపురంలో వెలసిన శ్రీప్రసన్న పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి సోమవారం ఉదయం పుష్ప పల్లకీలో ఊరేగారు. మహిళలు హారతులు ఇచ్చి మొక్కులు చెల్లించారు. పూజల్లో ఆలయ ధర్మకర్త ఈశ్వర్‌రెడ్డి, ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.

డాన్ బ్లాక్‌బెల్ట్ అందుకున్న అన్నాదొరై

పురస్కారం అందుకుంటున్న అన్నాదొరై

నగరి, న్యూస్‌టుడే: నగరికి చెందిన కరాటే మాస్టర్ అన్నాదొరై 8వ డాన్ బ్లాక్‌బెల్ట్ అందుకున్నట్లు తెలిపారు. తమిళనాడు వేలూరులో ఆదివారం జరిగిన ఆల్ ఇండియా కరాటే పోటీల్లో ప్రతిభ చూపి గ్రాండ్ మాస్టర్ రమేష్ చేతుల మీదుగా ఈ బ్లాక్‌బెల్ట్ అందుకున్నట్లు వివరించారు. ఆయనతో పాటు నగరి నుంచి 40 మంది విద్యార్థులు వివిధ కేటగిరి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటారన్నారు.

మిస్టర్ రాయలసీమగా కార్వేటినగరం యువకుడు

మిస్టర్ రాయలసీమ అవార్డు అందుకొంటున్న నాసీర్‌ఖాన్

కార్వేటినగరం, న్యూస్‌టుడే: కార్వేటి నగరానికి చెందిన యువకుడు నాసీర్ ఖాన్ మిస్టర్ రాయలసీమగా ఎంపికయ్యారు. తిరుపతిలో జరిగిన బాడీ బిల్డింగ్ పోటీల్లో 60 కిలోల విభాగంలో నాసీర్ ఖాన్ ఉత్తమ ప్రతిభ కనబరిచి మిస్టర్ రాయలసీమ అవార్డు సాధించారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు చేతుల మీదుగా ఈ అవార్డును ఆయన అందుకొన్నారు.

తెదేపా నేత మృతికి సంతాపం

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మండలంలోని పాపానివారిపల్లెకు చెందిన తెదేపా నాయకుడు రామభద్రనాయుడు అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈయన మృతికి తెదేపా మండల అధ్యక్షుడు ధరణీప్రసాద్‌నాయుడు, కార్యదర్శి జనార్దన్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ జయచంద్రనాయుడు, సింగిల్ విండో ఛైర్మన్ హేమచంద్రనాయుడు, మాజీ సర్పంచి సూరినాయుడు, జిల్లా ఈడిగ సాధికార సంక్షేమ సమితి అధ్యక్షుడు నాగరాజ్ గౌడ్ సంతాపం తెలిపారు.

ప్రభుత్వ భూమి ఆక్రమణపై ఫిర్యాదు

పాలసముద్రం: ప్రభుత్వ భూమిని ఆక్రమించి చదును చేయడంపై గ్రామస్థులు తహసీల్దారు గుర్రప్పకు సోమవారం ఫిర్యాదు చేశారు. మండలంలోని శ్రీకావేరిరాజుపురం పంచాయతీ పాలసముద్రం బీసీకాలనీ కాలువ పక్కనున్న చాకలిగుంటను అక్రమంగా చదును చేసి ఆక్రమించుకుంటున్నారన్నారు. వర్షపునీరు చాకలి గుంటలో నిల్వ ఉండేదని.. ప్రస్తుతం కొందరు గుంటను పూడ్చి ఆక్రమించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తహసీల్దారు సర్వే చేయించి భూమిని కాపాడతామన్నారు.

వీఆర్వోల నిరసన

తవణంపల్లె, న్యూస్‌టుడే: రాష్ట్ర వీఆర్వోల సంఘం పిలుపు మేరకు తవణంపల్లె తహసీల్దారు కార్యాలయం ఎదుట మండలంలోని వీఆర్వోలు సోమవారం నిరసన తెలిపారు. పని ఒత్తిడితో పలువురు వీఆర్వోలు ఆత్మహత్యలకు పాల్పడటం, రోడ్డు ప్రమాదాల్లో దుర్మరణం చెందడం లాంటి ఘటనలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆస్పత్రి పొమ్మంది.. 108 ఆదుకుంది..!

పుత్తూరు, న్యూస్‌టుడే: నగరి మండలం ముడిపల్లి దళితవాడకు చెందిన జానకిరామ్, జ్యోత్స్న దంపతులు పుత్తూరు పట్టణం రైల్వే వంతెన సమీపంలో నివాసముంటున్నారు. భర్త స్థానికంగా కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. జ్యోత్స్నకు ఇప్పటికే రెండు కాన్పులు జరిగాయి. జ్యోత్స్న మూడోసారి ప్రసవం కోసం సోమవారం ఉదయం 6 గంటలకు పుత్తూరు వైద్య విధాన పరిషత్తు ఆస్పత్రికి వెళ్లారు. అక్కడి డాక్టరు, సిబ్బంది పరిశీలించి ఇక్కడ కాన్పు చేయడం కష్టమని తిరుపతి వెళ్లాల్సిందేనని చెప్పారు. దీంతో 108ను పిలిపించి అందులో ఎక్కించారు. వాహనం ఆస్పత్రి నుంచి పైవంతెన దిగుతుండగా ఆమె కవల పిల్లలను ప్రసవించారు. అందులో ఒకరు మగ, మరొకరు ఆడ బిడ్డ కావడం విశేషం. 108 సిబ్బంది భానుప్రసాద్, విజయశేఖర్ ఆమెకు దగ్గరుండి కాన్పు చేసి తిరిగి పుత్తూరు ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం తల్లీ, బిడ్డలు క్షేమంగా ఉన్నారు. దీంతో ఆమె 108 సిబ్బందికి అభినందనలు తెలిపారు.

కడుపునొప్పి తాళలేక వ్యక్తి మృతి

పుత్తూరు, న్యూస్‌టుడే: కడుపునొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పుత్తూరు పట్టణంలో జరిగింది. గేటు పుత్తూరులోని గేటువీధికి చెందిన లోకనాథం(60) కొన్నాళ్లుగా కడుపునొప్పితో బాధపడుతున్నారు. ఈ నేపథ్యంలో కడుపునొప్పి తీవ్రం కావడంతో ఆదివారం ఇంట్లో ఉన్న విషరసాయం తాగారు. గుర్తించిన కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం పుత్తూరు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

పుత్తూరు, న్యూస్‌టుడే: అక్రమంగా తరలుతున్న 1100 కిలోల రేషన్ బియ్యంను పోలీసులు స్వాధీనం చేసుకున్న ఘటన పుత్తూరు పట్టణ పరిధిలో సోమవారం జరిగింది. పట్టణంలో పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా అటుగా వస్తున్న ఓ వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 1100 కిలోల రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి వాహనం, బియ్యంను స్వాధీనం చేసుకున్నారు.

వ్యక్తి అదృశ్యం



దినేష్

యాదమరి, న్యూస్‌టుడే: కొటాలం హరిజనవాడకు చెందిన దినేష్(35) అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. దినేష్ అతని భార్య లావణ్య తమ ఇద్దరు పిల్లలతో కలిసి పదేళ్లుగా తిరుపతిలో అద్దె ఇంట్లో ఉంటున్నారు. రేణిగుంటలోని ఓ కంపెనీలో ఇద్దరూ పని చేస్తున్నారు. దినేష్ మరో మహిళతో సన్నిహితంగా ఉన్నట్లు గుర్తించిన లావణ్య ఈ నెల 5న కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం కొటాలం చేరుకున్నారు. కాగా దినేష్ అదే రోజు రాత్రి ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదు. అప్పటి నుంచి పలుచోట్ల వెతికినా ఆచూకీ లేకపోవడంతో యాదమరి పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు.

నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

అర్జీదారుతో మాట్లాడుతున్న జేసీ ఆదర్శ్ రాజేంద్రన్

చిత్తూరు కలెక్టరేట్: ప్రజా సమస్యల్ని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ సంబంధిత అధికారుల్ని ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన పీజీఆర్ఎస్‌లో వివిధ సమస్యలపై 61 వినతులు అందాయి. అర్జీలను కొన్ని పీజీఆర్ఎస్ వెబ్‌సైట్‌లో నమోదుచేయగా, కొన్నింటిని ఆఫ్‌లైన్‌లో అందజేశారు. శిక్షణ కలెక్టర్ నరేంద్రపడాల్, డీఆర్వో మోహన్‌కుమార్, ఆర్డీవో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

పింఛను మంజూరు చేయండి

రెండు కళ్లు కనిపించని బాలిక మాళవికకు దివ్యాంగ పింఛన్ మంజూరు చేయాలని జీడీనెల్లూరు మండల కేంద్రంలో నివాసం ఉంటున్న బాలిక కుటుంబ సభ్యులు విన్నవించారు. 90 శాతం వైకల్యం ఉన్నట్లు ధ్రువీకరణ పత్రం ఉందని, అధికారులు స్పందించి పింఛను అందించాలని కోరారు.

పని చేసే శక్తి లేదు..



నరాల బలహీనత, మూర్ఛ వ్యాధితో బాధపడుతున్న తనకు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని చిత్తూరు నగరం గిరింపేట దుర్గానగర్ కాలనీకి చెందిన రవి విన్నవించారు. ఏ పని చేసే శక్తి లేదని, ఔషధాలు కొనేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు

సమస్యలు తెలుసుకుంటున్న కమిషనర్ నరసింహ ప్రసాద్

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై అందే ఫిర్యాదుల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని నగరపాలక కమిషనర్ నరసింహ ప్రసాద్ సూచించారు. స్థానిక నగరపాలక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అధికారులు వెంకటరామిరెడ్డి, లోకేశ్ పాల్గొన్నారు.

PASSPORT LOST

I, JALARI SOMASEKHAR, S/o Jalari Kodanda Naidu, R/o. D.No.1-34, Bheemineni Vari Palli, Nampalli, Irala, Chittoor Dist, A.P.,- 517 130 declare that I have lost my Indian Original Passport Bearing No. Y 3047489 on 13-02-2026, Sharp on 10.30 am Near Polakala Santha Gate, Irala Mandal, Chittoor Dist, A.P., If anybody found, pls handover to me on above address or contact: 9642522380.

బహిరంగ ప్రకటన

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా: నా క్లైంటుదారు మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, తిరుపతి బ్రాంచి 2 మేనేజర్ వారు ఇచ్చిన రోగట్ల ప్రకారము ఈ క్రింది కనిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తి చిత్తూరు నగరం, గాంధీరోడ్డు, ఇం.నెం. 10-415లో యుండు డా॥ సి.జె.రామలింగారెడ్డి గారి కుమారుడు సి.విద్యాసాగర్ గారికి చెందినదనియు, సదరు ఆస్తిని రిజిష్టరు తనఖా చేయించుకొని సదరు సి.విద్యాసాగర్ గారికి ఋణము ఇయ్యుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి ఈ క్రింద కనిన షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి హక్కులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నేటి నుండి 5 దినములలోగా ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లైంటుదారు బాధ్యులు కారు.

షెడ్యూలు

చిత్తూరు డిస్ట్రిక్టు, చిత్తూరు సబ్ డిస్ట్రిక్టు, చిత్తూరు మండలం, చిత్తూరు మునిసిపాలిటీ, నెం.76 కట్టమంచి గ్రామం లెక్క దాఖలా సర్కారు సంజ సర్వే నెంబరు 185-1 పూరా విస్తీర్ణము ఏ 0.44 సెంట్లు లేక 0.178 హెక్టార్లు, సర్కారు సంజ సర్వే నెంబరు 186-2, విస్తీర్ణము ఏ 0.14 సెంట్లు లేక 0.057 హెక్టార్లు ఈ భూములలో చిత్తూరు టౌన్, కట్టమంచి రోడ్డు (వార్డు-2)లో మునిసిపల్ డోర్ నెంబరు 22-458 గల ఇంటికి పడమర గల ఇంటి ఖాళీ జాగాకు చెక్కుబంది కొలతల వివరములు. తూర్పు: కె.అన్నపూర్ణమ్మ గారి జాగా మరియు ఆర్.అంజు గారి ఇల్లు, పడమర: కె.రఘురామరెడ్డి గారి జాగాగా యుండి ప్రస్తుతం సి(సి-విద్యాసాగర్) జాగా, ఉత్తరం: చిత్తూరు నుండి తిరుపతికి పోగల ట్రంకు రోడ్డు, దక్షిణం: సి.రామమూర్తిరెడ్డి వగైరాల జాగా ఈ మధ్య తూర్పు పడమర ఉత్తర దిశన 49 1/2 అడుగులు లేక 18.267 మీటర్లు, దక్షిణ దిశన 59 3/4 అడుగులు లేక 18.223 మీటర్లు, ఉత్తర దక్షిణం తూర్పు దిశన 116 అడుగులు లేక 35.38 మీటర్లు, పడమర దిశన 109 అడుగులు లేక 33.245 మీటర్లు, ఈ కొలతలు గల 5808 చదరపు అడుగులు లేక 645.33 చదరపు గజములు గల జాగా మరియు సెంకులుకోడ్లు పూరా.

జి.వి.సుబ్బయ్య, బి.ఎ., బి.ఎల్., అడ్వకేట్,
డి.నెం.8/114/2, రాయల్ నగర్, ఆర్.సి.రోడ్డు, తిరుపతి.
సెల్ నెం: 94402 02564

(c) eenadu

పలమనేరు

•పలమనేరు • కుప్పం

శ్మశాన వాటికలో అమ్మవారి ప్రతిమ చేస్తున్న భక్తులు

శ్మశాన కొళ్లై వేడుకలకు సర్వం సిద్ధం

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని నాట్టారు వీధిలో వెలసిన శ్రీ అంకాలపరమేశ్వరి అమ్మవారి జాతరలో భాగంగా మంగళవారం శ్మశాన కొళ్లై కార్యక్రమం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా కుప్పం పట్టణం కృష్ణగిరి రోడ్డు కూడలిలోని శ్మశాన వాటికలో ఏర్పాట్లు చేపట్టారు. అమ్మవారి ప్రతిమను తయారు చేస్తున్నారు. వేడుకలకు భారీ ఎత్తున భక్తులు వస్తుండటంతో ఏర్పాట్లు చేపట్టారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: మండలంలోని మాదనపల్లె పంచాయతీ కత్తార్లపల్లె గ్రామంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు భానుప్రతాప్‌రెడ్డి, కృష్ణప్ప, ఎల్లప్ప తెలిపారు. తిరుపతి రమాదేవి మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి వైద్యులు అన్నిరకాల వైద్యసేవలు అందిస్తారని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత కోర్సు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు సైబర్ సెక్యూరిటీ, సోషల్ మీడియా అనలిస్టు కోర్సును ఉచితంగా బోధించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశులు తెలిపారు. సోమవారం ఆ మేరకు ఒక ప్రకటన ఇక్కడ విడుదల చేశారు. స్కిల్ హబ్ ద్వారా ఎస్ఎస్‌సీ, డిగ్రీ అర్హత కలిగిన వారికి ఉచిత బోధన చేస్తామని తెలిపారు.

శ్రీమేలేశ్వరస్వామి కుంభాభిషేకం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని మిట్టకురపల్లె సమీపంలో వెలసిన శ్రీమేలేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 19, 20 తేదీల్లో కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. 19న గంగపూజ, ధ్వజారోహణం, కలశపూజ, గణపతి హోమం, మృత్యుంజయహోమం, చండీహోమం, శిఖరకలశ స్థాపన, అన్నదానం, 20న మహాపూర్ణాహుతి, రుద్రాభిషేకం, కుంభాభిషేకం, అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.

శ్రీకాలభైరవేశ్వరస్వామి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

వైభవంగా రథోత్సవం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: తీర్థం, కోట్రేపల్లె గ్రామాల మధ్య వెలసిన శ్రీకాలభైరవేశ్వరస్వామి ఆలయంలో సోమవారం రథోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం అర్చకులు స్వామివారికి పంచామృతాభిషేకం, అర్చనలు, పూజలు జరిపారు. సుందరంగా అలంకరించిన రథంపై గిరిజా సమేత శ్రీకాళభైరవేశ్వరస్వామి ఉత్సవమూర్తులను కొలువుదీర్చారు. మంగళవాయిద్యాలు, శివనామస్మరణతో ఆలయం చుట్టూ రథాన్ని లాగారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఉభయదార్లుగా కోట్రేపల్లె గ్రామస్థులు స్వామివారి సేవలో పాల్గొన్నారు.

అరకొర వసతులు.. పుర ప్రజల వెతలు

ఇందిరమ్మ కాలనీలో మట్టిరోడ్డు

పలమనేరు, న్యూస్‌టుడే: పురపాలిక పరిధిలో కేవలం కొన్ని ప్రాంతాల్లోనే తారురోడ్లు ఉన్నాయి. చాలా ప్రాంతాలు సరైన రోడ్లులేక దుస్థితిలో ఉన్నాయి. మున్సిపల్ విస్తీర్ణం 17.76 చదరపు కి.మీ ఉంటే అందులో53 వేల జనాభా నివశిస్తున్నారు. మొత్తం 26 వార్డులకు గాను సీసీ రోడ్లు 67కి.మీ, బీటీ రోడ్లు 26 కి.మీ మాత్రమే ఉన్నాయి. కచ్చారోడ్లు 20 కి.మీ ఉన్నట్లు అధికారిక లెక్కలు తెలియజేస్తున్నాయి. పురపాలిక పరిధిలో 25 శాతం ప్రాంతాల్లో మట్టి రోడ్లే దర్శినమిస్తున్నాయి. ఇవి కాస్త వర్షం పడితే బురదమయంగా, ఎండలు ఎక్కువగా ఉంటే దుమ్ముతో నిండిపోతున్నాయి.

రోడ్ల నిర్మాణాన్ని పట్టించుకోని అధికారులు

ఎక్కడెక్కడంటే..

ముఖ్యంగా కాలనీ రోడ్ల విషయంలో అధికారులు శ్రద్ధ చూపడంలేదు. పట్టణంలో ప్రధానంగా ఇందిరమ్మ కాలనీ, గంటావూరు కాలనీ, గడ్డూరు కాలనీ, జగనన్న కాలనీల్లో పూర్తిగా మట్టిరోడ్లే ఉన్నాయి. అక్కడి ప్రజలు ఈ గోతుల దారుల్లోనే రాకపోకలు సాగిస్తున్నారు. ఈ దారుల్లో నిత్యం వాహనాలు తిరగడంతో ఇళ్లలోకి దుమ్ము చేరుతోందని స్థానికులు వాపోతున్నారు. ఈ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలపై కూడా అధికారులు పట్టించుకోవడంలేదు.

20 శాతం జనాభా ఈ కాలనీల్లోనే..

పురపాలికలో ఉన్న జనాభాలో దాదాపు 20శాతం ఈ కాలనీల్లోనే ఉంటున్నారు. ఎక్కువ పేద వర్గాలు, దిగువ మధ్యతరగతి కుటుంబాలు ఇక్కడ నివాసముంటున్నాయి. దీంతో అధికారులు, పాలకులు వీరిని పట్టించుకోవడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వారికి పట్టణం నుంచి వచ్చే రోడ్డు మినహా కాలనీలో రోడ్లు అన్నీ అధ్వానంగా ఉంటున్నాయి. ఇందిరమ్మ కాలనీ, గడ్డూరు కాలనీలో అయితే గుంతలు, మిట్టలు, కంకర తేలిపోయిన రోడ్ల కారణంగా ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇక గంటావూరు కాలనీలో ఇటీవల తారు రోడ్డు వేయడానికి కంకర పరచి వదిలేశారు. నాలుగు నెలల నుంచి ఇదే పరిస్థితి కనిపిస్తోంది. పట్టణవాసులతో పాటు కాలనీలోని వారు ఇంటి పన్ను, నీటి పన్ను చెల్లిస్తున్నారు. అయినా వారికి కనీస వసతులను అధికారులు సమకూర్చటంలేదు.

ప్రతిపాదనలు పంపాం

కాలనీల్లో రోడ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపామని పురపాలక కమిషనర్ ఎన్వీరమణారెడ్డి చెప్పారు. నిధులు మంజూరైతే కొత్త రోడ్లు నిర్మిస్తామని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ వీధుల్లో చెత్త పెరిగిపోయింది. పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. **-చంద్ర, పలమనేరు**

సమాధానం: సిబ్బందిని పంపి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. **-ఎన్వీరమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్**

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పురపాలిక పరిధి లక్ష్మీపురం కాలనీలో రోజుల తరబడి చెత్త సేకరించకపోవడంతో ప్రజలు రోడ్లపై పారబోస్తున్నారు. **- తరుణ్, కుప్పం**

సమాధానం: చెత్త సేకరణ చేపట్టేలా చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసరావు, కమిషనర్, కుప్పం పురపాలిక**

అగస్త్ీశ్వరస్వామి తిరునాళ్లకు ఏర్పాట్లు

పుంగనూరు: పుంగనూరు మండలంలోని అగస్త్యేశ్వరస్వామి కొండపై బుధవారం తిరునాళ్ల నిర్వహించడానికి సర్వంసిద్ధం చేశారు. ఈ నెల 10న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు 19న ముగుస్తాయి. ఇందులో భాగంగా మంగళవారం జరిగే కల్యాణోత్సవం, రథోత్సవం, బుధవారం నిర్వహించే తిరునాళ్లకు ఉమ్మడి చిత్తూరు జిల్లా నలుమూలల నుంచే కాకుండా కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి భక్తులు తరలివస్తారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

శాంతిపురం, న్యూస్‌టుడే: దండికుప్పం కొండపై శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థుల ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఎంకేపురం, బోయనపల్లె, జంగాలపల్లె, తుమ్మిశి, రాళ్లబూదుగూరు, బెల్లకోగిల శివాలయాల్లో జరిగిన ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు.

దండికుప్పం కొండపై పూజలందుకున్న శ్రీవేంకటేశ్వరస్వామి

శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న నాయకులు

తెలుగురేడు శ్రీకృష్ణదేవరాయలు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ సర్కిల్‌లోని ఆయన విగ్రహానికి బలిజ అభ్యుదయ సేవా సంఘం సభ్యులు సోమవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలుగు భాషాభివృద్ధికి ఆయన ఎనలేని సేవ చేశారని కీర్తించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు డీసీసీ మాజీ అధ్యక్షుడు సుధాకర్, నాయకులు రూపేష్, కిరణ్‌కుమార్, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి బడ్జెట్‌లో ప్రాధాన్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, నాయకులు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో సోమవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం బడ్జెట్ రూపొందించిందన్నారు. అభివృద్ధే లక్ష్యంగా వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాలను బలోపేతం చేసే విధంగా బడ్జెట్ ఉందన్నారు. రాష్ట్రాభివృద్ధికి సహకరిస్తున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తితిదే పాలకవర్గ సభ్యుడు శాంతారామ్, నాయకులు వెంకటేష్, సాంబశివం, రాజగోపాల్, సుబ్రహ్మణ్యం, ఉదయ్ కుమార్, సుగుణమ్మ, సంతోష్, మణి, గిరి తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు నీటి వసతి

దొడ్డిపల్లె కేంద్రానికి ఏర్పాటు చేసిన నీటి వసతి

పలమనేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు తాగునీటి వసతి కల్పించడానికి పనులు మొదలు పెట్టింది. పలమనేరు ఆర్‌డబ్ల్యూఎస్ సబ్‌డివిజన్ పరిధిలో మొత్తం 170 కేంద్రాలను ఇందు కోసం అధికారులు ఎంపిక చేశారు. కేంద్రాల్లో పిల్లలకు మంచినీరు అందుబాటులో ఉండేలా చేయాలని ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అవసరం ఉన్న చోట బోరు మోటార్ల నుంచి పైపులైను తీసి నీటిని కేంద్రానికి నేరుగా వచ్చేలా ట్యాంకులు ఏర్పాటు చేస్తున్నారు. దీని వల్ల నియోజకవర్గం పరిధిలో అన్ని కేంద్రాలకు నీటి వసతి వచ్చింది. వేసవి రానున్న నేపథ్యంలో అధికారులు తాగునీటి ఎద్దడి ఎక్కడా ఉండని సర్వే చేస్తున్నారు.

కొత్త బోర్లు వేస్తున్నాం..

ఈ ఏడాది నిండుగా వర్షాలు బాగా కురవడంతో భూగర్భజలాలు పెరిగాయి. బోర్లు ఎండిపోయిన ప్రదేశాల్లో కొత్తవి వేయడానికి పనులు మొదలు పెట్టామని పలమనేరు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ గురురాజారెడ్డి తెలిపారు. ప్రస్తుతం గంగవరం మండలం కీలపట్ల, పెద్దపంజాణి మండల కేంద్రాల్లో రెండు బోర్లు తవ్వించామని నీటి వసతి మెరుగు పడిందని పేర్కొన్నారు.

కాలువలు నిర్మించేదెప్పుడు?

కుప్పం పురపాలిక పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో కాలువలు దెబ్బతిన్నాయి. దీంతో చిన్నపాటి వర్షం కురిసినా మురుగు రోడ్డుపైకి వచ్చి అధ్వానంగా తయారవుతోంది. శాశ్వత మురుగునీటి కాలువల నిర్మాణం చేపట్టాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. విషయమై పురపాలిక కమిషనర్ శ్రీనివాసరావును వివరణ కోరగా.. నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు.

- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

చెత్త సంపద.. చేసేదెక్కడ?

గుడుపల్లె మండలం కంచిబందార్లపల్లె గ్రామంలో సంపద తయారీ కేంద్రం శిథిలావస్థకు చేరుకుంది. గ్రామాల్లో ఇంటింటా సేకరించిన చెత్తను సేంద్రియ ఎరువు తయారీకి వినియోగించాల్సిన షెడ్డు ఇలా.. సగం కూలిపోయి దుస్థితికి చేరింది. చుట్టూ పిచ్చి మొక్కలు, ముళ్ల పొదలు పెరిగిపోయాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కుప్పం

పేరుకే పాఠశాల.. సమస్యలతో వెలవెల

కుప్పం పురపాలిక పరిధిలోని షికారి కాలనీలో కొత్తపేట ఉన్నత పాఠశాలలో నాడు-నేడు పథకంలో పాఠశాల అభివృద్ధి పనులు చేశారు. అయితే మరుగుదొడ్ల నిర్మాణం అర్ధాంతరంగా నిలిపివేయడంతో గేటు అడ్డుగా పెట్టారు. రాత్రిళ్లు ఇక్కడ మద్యం తాగి సీసాలు వేస్తున్నారు. పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలు సమంత ఉన్నతాధికారులకు నివేదించామని సమస్యను పరిష్కరిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

ఆగిన నిర్మాణం.. పూర్తి ఎప్పుడో చెప్పలేం!

శాంతిపురం మండలం మరం పంచాయతీ కేంద్రంలో సామాజిక భవన నిర్మాణం పూర్తికాకుండానే ఆగిపోయింది. పదేళ్ల కిందట నిర్మాణం ప్రారంభించినా చేపట్టినా.. నిధుల కొరత వల్ల పూర్తి కాలేదు. అధికారులు స్పందించి నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, శాంతిపురం

హెచ్.కొటాలు గ్రామంలో తలలపై కొబ్బరికాయలు కొట్టించుకుంటున్న భక్తులు

భక్తితో తలపై కొబ్బరి కాయలు

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని హెచ్.కొటాలు గ్రామంలో సోమవారం శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. భక్తులు తలలపై కొబ్బరికాయలు కొట్టుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కంగుంది కోటపై నెలకొన్న శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సుబ్బన్న శెట్టి మృతదేహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

వి.కోట, న్యూస్‌టుడే: మండలంలోని కొంగాటం గ్రామానికి మాజీ వైఎస్ ఎంపీపీ గోపినాథ్ తండ్రి సుబ్బన్న శెట్టి పార్థివ దేహానికి ఎమ్మెల్యే అమరనాథరెడ్డి స్థానిక నేతలతో కలిసి నివాళులు అర్పించారు. సుబ్బన్న పార్టీ కోసం ఎంతో సేవ చేశారన్నారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట నాయకులు రంగనాథ్, రాంబాబు, విజయ్‌కుమార్, చౌడప్ప, సతీష్, వెంకట్రామప్ప తదితరులు ఉన్నారు.

వృషభ వాహనంపై భవుడి విహారం

వృషభ వాహనంపై ఊరేగుతున్న శివపార్వతులు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి అనుబంధ ఆలయమైన శ్రీ మరగదాంబికా సమేత మణికంఠేశ్వర స్వామి ఆలయంలో లింగోద్భవమూర్తి అభిషేకానంతరం శివపార్వతులకు సోమవారం ఉదయం కనుల పండుగగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ క్రమంలో ఉత్సవమూర్తులను సర్వాలంకృతులను చేసి ప్రత్యేక పూజలు చేసి, వృషభ వాహనంపై అధిష్ఠించి పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు స్వామి వారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ సూపరింటెండెంట్ వాసు, ఇన్‌స్పెక్టర్ రవి, ఉభయదారులు, భక్తులు పాల్గొన్నారు.

డ్రైవర్ సమయస్ఫూర్తితో ప్రయాణికులు సురక్షితం

పుంగనూరు, న్యూస్‌టుడే: బస్సు డ్రైవర్ సమయస్ఫూర్తితో బస్సును పక్కకు తీసుకెళ్లి ఆపేయడంతో 60 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డ ఘటన సోమవారం స్థానిక అంబేడ్కర్ కూడలిలో చోటుచేసుకుంది. పలమనేరు నుంచి మదనపల్లెకు 60 మంది ప్రయాణికులతో వెళ్తున్న పలమనేరు డిపో బస్సు స్థానిక అంబేడ్కర్ కూడలి చేరుకోగానే డ్రైవర్ రమేష్‌కు కడుపు నొప్పి తీవ్రమైంది. వెంటనే డ్రైవర్ బస్సును పక్కకు తీసుకెళ్లి ఆపేశారు. ప్రయాణికులకు సమస్యను చెప్పడంతో వారు స్థానిక ఏరియా ఆస్పత్రికి తరలించారు. ప్రయాణికులను వెనుక వచ్చిన మరో బస్సులో మదనపల్లెకు చేర్చారు.

విరిగిన విద్యుత్తు స్తంభాలు.. వెలగని దీపాలు

పలమనేరు, న్యూస్‌టుడే: రహదారులు అభివృద్ధికి సోపానాలు. అయితే వీటిల్లో మౌలిక వసతుల కల్పనలో మాత్రం కొందరు అధికారులు అలసత్వం వహిస్తున్నారు. జాతీయ రహదారి-4 మీద మన్నార్‌నాయనిపల్లె సర్వీసు రోడ్డు సమీపంలో విద్యుత్ స్తంభాలు పాడైపోయాయి. దీపాలు పనిచేయకపోవడంతో స్తంభాలు నిరుపయోగంగా ఉన్నాయి. రాత్రి సమయాల్లో దీపాలు చాలా వరకు వెలగటం లేదు. దీంతో వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. కొన్ని స్తంభల అడుగు పాడవటంతో వాటిని పక్కన పెట్టేశారు. వాటికి మరమ్మతులు చేయడంలేదు. నిత్యం ఈ మార్గంలో తెల్లవారుజామున ప్రజలు వ్యాహ్యాళికి వెళ్తుంటారు. దీపాలు లేకపోవడంతో పాములు రోడ్డుమీద వస్తున్నా తెలియడంలేదని వారు వాపోతున్నారు. జాతీయ రహదారుల శాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

పలుచోట్ల ఇదే పరిస్థితి..

పలమనేరు-చిత్తూరు రహదారిలో మొగిలి ఘాట్ వద్ద జాతీయ రహదారుల విభాగం అధికారులు ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ స్తంభం వాలిపోయింది. గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో స్తంభం ఇటీవల కిందపడిపోయింది. ఇదిలా ఉంటే పలమనేరు నుంచి బెంగళూరు వెళ్లే రహదారిలో పత్తికొండ వద్ద జాతీయ రహదారిలో ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలు చాలా వరకు వెలగటంలేదు. దీంతో రాత్రి వేళల్లో ప్రయాణించాలంటే వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మన్నార్‌నాయని పల్లె వద్ద వాలిపోయిన స్తంభం

అనాథ వృద్ధుడి మృతి

శాంతిపురం, న్యూస్‌టుడే: మండల పరిధి దండికుప్పంలో అనాథ వృద్ధుడు సోమవారం మృతిచెందాడు. నాలుగు నెలలుగా స్థానిక బస్సు షెల్టరులో ఉంటూ గ్రామస్థులు ఇచ్చే భోజనం తిని జీవనం సాగించిన ఆయన అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానికులు విరాళాలు వేసుకొని వృద్ధుడి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న డీఆర్వో మోహన్‌కుమార్ తదితరులు

21న అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

చిత్తూరు(సంతపేట), న్యూస్‌టుడే: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఈ నెల 21న చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో నిర్వహించనున్నట్లు డీఆర్వో మోహన్‌కుమార్ తెలిపారు. కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో పోస్టర్లను ఆవిష్కరించారు. చిత్తూరులోని నాగయ్య కళాక్షేత్రంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. సమావేశంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్ష, కార్యదర్శులు తులసీనాథంనాయుడు, పుష్పతోపాటు నాగశివ, జ్ఞానేష్ పాల్గొన్నారు.

హుండీ ఆదాయం రూ.5.09 లక్షలు

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మొగిలీశ్వరస్వామి మహాశివరాత్రి రోజు భక్తుల కానుకల ద్వారా రూ.5,09,674 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో మునిరాజ, ఆలయ వంశ పారంపర్య ధర్మకర్త విజయకుమార్ తెలిపారు. ఆలయంలోని కానుకలను సోమవారం సీఎఫ్‌వో శ్వేత పర్యవేక్షణలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రెండు హుండీల ద్వారా రూ. 1,57,754, తలనీలాలు, దర్శన టిక్కెట్ల ద్వారా రూ. 3,11,670, అన్నదానానికి 40,250 ఆదాయం వచ్చిందన్నారు. ఆలయ సిబ్బంది శరవణ, మధు, దానేష్‌కుమార్, మొగిలి గ్రామస్థులు మంజునాథ్, ధనంజయనాయుడు పాల్గొన్నారు.

శేషవాహనంపై విహారం

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మొగిలి గ్రామంలో వెలసిన స్వయంభు మొగిలీశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి కామాక్షి సమేత మొగిలీశ్వర స్వామి శేష వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు.

వేలంపాట నిర్వహిస్తున్న అధికారులు

పంచాయతీకి రూ.31లక్షల ఆదాయం

వి.కోట, న్యూస్‌టుడే: పలు వేలం పాటల ద్వారా పంచాయతీకి రూ. 31లక్షల ఆదాయం లభించింది. వారపు సంత రూ. 3.53లక్షలు, దినసరి కూరగాయల సంత రూ. 6.63 లక్షలు, ప్రైవేటు బస్టాండు రూ. 8.40లక్షలు, పశువుల సంత రూ. 4.26 లక్షల ఆదాయం సమకూరింది. గొర్రెలు, కమ్యూనిటీ మురుగుదొడ్లు, జంతువధశాలలు తదితర వేలం పాటల ద్వారా పంచాయతీకి ఆదాయం లభించినట్లు సర్పంచ్ లక్ష్మి, ఈవో నరేష్ తెలిపారు.

పేరుకే మోడల్ కాలనీ..!

మోడల్ కాలనీలో ఇళ్ల మధ్యలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగిన దృశ్యం

మౌలిక వసతుల కొరతతో స్థానికుల ఇక్కట్లు

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: పురపాలిక పరిధి మోడల్ కాలనీలోని ఇళ్ల మధ్య పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి, విష సర్పాలకు ఆవాసాలుగా మారాయి. ఇళ్ల మధ్య పిచ్చి మొక్కలు పెరిగి చిట్టడవిని తలపిస్తోంది. పలుమార్లు ఇళ్లలోకి పాములు వచ్చాయి. దీంతో చిన్న పిల్లలను ఇంటి వద్ద ఉంచి వెళ్లాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఇక్కడ ఎక్కువగా కూలీ పని చేసుకుని జీవించే వాళ్లే అధికం. కావున తప్పని పరిస్థితుల్లో పిల్లలను వదిలి బిక్కుబిక్కుమంటూ పనులకు వెళ్తున్నారు.

చుట్టూ మొక్కలే..

ఎటు చూసినా పిచ్చి మొక్కలు మొలిచి వీధులన్నీ అధ్వానంగా తయారయ్యాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో దోమలు వృద్ధి చెందుతున్నాయని వాపోతున్నారు. తరచూ రోగాల బారిన పడుతుండటంతో వచ్చిన సంపాదన వైద్య ఖర్చులకే పోతోందని అంటున్నారు.

రాకపోకలకూ ఇబ్బందే..

కాలనీలో కొందరు ఇంటి నిర్మాణంలో భాగంగా ఒక వైపు ఇసుక.. మరోవైపు ఇటుకలను నిల్వ చేశారు. దీంతో వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. పేరుకే మోడల్ కాలనీ కానీ వాస్తవానికి ఇక్కడ పరిస్థితి పేరుకు విరుద్ధంగా ఉందని స్థానికులు అంటున్నారు.

అధికారి ఏమన్నారంటే

విషయమై పురపాలిక కమిషనర్ శ్రీనివాసరావును వివరణ కోరగా, పారిశుద్ధ్య పనులు చేపట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇళ్ల ముందు రోడ్లపై వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగించకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇంటి నిర్మాణానికి ఇసుక, ఇటుకలను వారి స్థలాల్లో వేసుకునేలా చూస్తామన్నారు.

20 నుంచి బ్రహ్మోత్సవాలు

కల్లూరు, న్యూస్‌టుడే: మంగళంపేటలోని పురాతన శ్రీప్రసన్న వేంకటేశ్వర స్వామి ఆలయంలో తితిదే ఆధ్వర్యంలో ఈ నెల 20 నుంచి మార్చి 2వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగళవారం నుంచి 19వ తేదీ వరకు మహా సంప్రోక్షణ పూజలు జరుగుతాయన్నారు. 20న అంకురార్పణ, 21న ధ్వజారోహణం, పల్లకీ ఉత్సవం, 22న చిన్న శేష, హంస వాహన సేవలు, 23న ముత్యపుపందిరి, సింహ; 24న కల్పవృక్ష, హనుమంత; 25న సర్వభూపాల, గరుడ వాహన సేవలు, కల్యాణోత్సవం, 26న సూర్యప్రభ, చంద్రప్రభ; 27న మోహినీ, గజ వాహనసేవలు, 28న రథోత్సవం, అశ్వవాహన సేవ, మార్చి ఒకటిన చక్రస్నానం, గ్రామోత్సవం, 2న పుష్పయోగం నిర్వహిస్తారు.

ఉత్సవాలకు సిద్ధమైన శ్రీప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయం

VEHICLE FOR SALE
● SML S7 SCHOOL BUS
MODEL: 2016
REG No: AP-03-TE-8231
● FORCE TRAVELER T2 4020
MODEL: 2025
REG No: AP-39-WB-0270
SUNDARAM FINANCE LIMITED
D.No:17-94, 2nd Floor
TEXMO Building
Opp:RTC Bus Stand
Palamaner-517408
Cell : 94409 09748
79016 79186
As is where is Condition

(c) eenadu

ఎస్‌ఏఐ(కేరళ)-ఇండియన్ బ్యాంకు(చెన్నై) జట్ల మధ్య పోరు

నువ్వా.. నేనా

ఉప్పలగుప్తం మండలం గొల్ల విల్లి జిల్లాప రిషత్ ఉన్నత పాఠ శాల మైదానంలో అరిగెల రంగయ్య జాతీయస్థాయి వాలీబాల్ పోటీలు రెండోరోజు ఆసక్తికరంగా సాగాయి. సోమవారం పలు జట్ల మధ్య మ్యాచ్‌లు ఉత్కంఠ రేకెత్తిం చాయి. పీడీలు గొలకోటి ఫణి, సరస్వతి, విజయభాస్కర్, సీతా పతి పర్యవేక్షించారు.

- న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

పాపికొండలు అడవుల్లోకి పెద్దపులి!

ఎండాడ, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లాలో ఇటీవల పట్టుబడిన పెద్దపులిని పాపికొండలు అడవుల్లో విడిచిపెట్టారు. బోనులో ఉంచిన పులిని విశాఖ నుంచి రోడ్డు మార్గం గుండా తరలించారు. రెండు రోజుల కిందటే దాన్ని తరలించగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పులి కదలికలను గమనించేందుకు రేడియో కాలర్ ఏర్పాటు చేశారు. ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల వైద్యుల పర్యవేక్షణలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాక ఆరోగ్యంగా ఉన్నట్లు తేలడంతో అటవీ శాఖ అధికారులు ఇక్కడి నుంచి తరలించే ఏర్పాట్లు చేశారు. తరలింపు విషయాన్ని జూ అధికారులు రహస్యంగా ఉంచడంపై విమర్శలు వస్తున్నాయి. కొన్నిరోజుల పాటు తూర్పుగోదావరి జిల్లా ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేసిన పులిని ఈ నెల 6న రాయవరం మండలం కూర్మాపురంలో పట్టుకున్నారు.

వసతిగృహాల్లో సౌకర్యాల మెరుగునకు చర్యలు

అమలాపురం కలెక్టరేట్: వసతిగృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. సోమవారం టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. 8 శాఖలకు చెందిన అధికారులతో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. వారు సంక్షేమ, వసతిగృహాలను తనిఖీ చేసి లోటుపాట్లపై నివేదిక ఇవ్వాలని సూచించారు. తగినన్ని మరుగుదొడ్లు, పూర్తిస్థాయిలో తాగునీరు, మౌలిక వసతులపై దృష్టిసారించాలన్నారు. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి దుర్గారావు దొర, పీఆర్ ఎస్ఈ రామకృష్ణారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ రాజన్, సాంఘిక సంక్షేమశాఖ అధికారి జ్యోతిలక్ష్మీదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అక్రమార్కుల బరితెగింపు

న్యూస్‌టుడే - రాజోలు, మలికిపురం

అనుమతుల్లేకున్నా గోదావరిలో ఇసుక తవ్వి పడవల ద్వారా ఒడ్డుకు తీసుకువచ్చి ట్రాక్టర్లలో యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఇసుక దందా సాగుతున్నా అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

దిండి, సోంపల్లిలో ఆగని ఇసుక దందా

వెల్లువెత్తిన ఆరోపణలు

మలికిపురం మండలం దిండి, రాజోలు మండలం సోంపల్లి, సఖినేటిపల్లి మండలం సఖినేటిపల్లి గీతా మందిరం వద్ద రేవుల్లో ఇసుక దందా కొనసాగుతోంది. దిండి, సోంపల్లి రేవుల్లో రోజూ 75 నుంచి 100 వరకు ట్రాక్టర్ల లోడులు అక్రమంగా తరలిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇసుక తీసినందుకు రూ.1,050, బాట ఛార్జీలు రూ.350 నుంచి రూ.400 వరకు అక్రమంగా వసూలు చేస్తున్నారు. సఖినేటిపల్లిలో తక్కువగానే ఇసుక వెళ్తున్నట్లు చెబుతున్నారు. పాశర్లపూడి నుంచి గోదావరి మార్గాన శంకరగుప్తం మేజరు డ్రెయిన్‌లోకి పడవలతో ఇసుక తరలించి గూడపల్లి పల్లిపాలెం తదితర గ్రామాల్లో ట్రాక్టర్లలో ఎగుమతి చేస్తున్నట్లు తెలుస్తోంది.

ట్రాక్టర్‌పై ఇసుక లోడింగ్ చేస్తూ..

నిఘా అంతంత మాత్రమే..

అక్రమ ఇసుక దందాను నిరోధించడానికి టాస్క్‌ఫోర్స్ కమిటీని నియమించినా పర్యవేక్షణ అంతంతమాత్రంగానే ఉంది. కమిటీలో మైనింగ్ అధికారి, తహసీల్దార్, ఎంపీడీవో, ఎస్సైలు ఉంటారు. అధికారులు దాడులు చేసిన తరువాత రెండు, మూడు రోజులు ఇసుక దందా నిలిపివేసి మళ్లీ యథావిధిగా కొనసాగిస్తున్నారు. ఇటీవల సోంపల్లిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు బోట్లు, రెండు ట్రాక్టర్లను సీజ్ చేశారు. గొడవ సద్దుమణిగాక వాటిని తీసుకుని వెళ్లిపోయారు. వీఆర్వోలు, గ్రామ పోలీసులు నిరంతర పర్యవేక్షణతో ఇసుక దందాకు అడ్డుకట్ట వేయొచ్చని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

పరిశీలించి చర్యలు తీసుకుంటాం..

దిండిలో అక్రమ ఇసుక తరలింపుపై పరిశీలించి చర్యలు తీసుకుంటాం. ఇసుక తీసేందుకు ఎక్కడా అనుమతులు లేవు. అక్రమంగా తవ్వితే చర్యలు తప్పవు. గతంలో పలుసార్లు జరిమానాలు వసూలు చేశాం. -సీహెచ్ భాస్కర్, టి.శ్రీనివాసరావు, తహసీల్దార్లు, రాజోలు, మలికిపురం

అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

జేసీ నిశాంతి

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజలు ఇస్తున్న అర్జీలకు సత్వరమే పరిష్కార మార్గాలు చూపాలని జేసీ నిశాంతి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజల నుంచి ఆమె ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా 170 మంది అర్జీదారులు వినతులు ఇచ్చినట్లు తెలిపారు. జేసీ మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం నిర్దేశిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు.

అధికారికి సూచనలిస్తున్న జేసీ

ఆసరాగా ఉంటుందని ఆస్తి రాసిస్తే..

మాకు సంతానం లేకపోవడంతో వృద్ధాప్యంలో ఆసరాగా ఉంటుందని భావించి బంధువుల ఇంటి నుంచి ఆడపిల్లను తెచ్చుకుని పెంచుకున్నాం. పెళ్లి చేసి రెండున్నర ఎకరాల పొలం ఆమె పేరున రాశాం. చివరికి మమ్మల్ని పట్టించుకోకపోగా మిగిలిన ఆస్తి కోసం వేధిస్తోంది. నా భర్త ఉండగా మూడు నెలల క్రితం ఇద్దరం కలిసి వచ్చి కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశాం. ఇప్పటివరకు న్యాయం జరగలేదు. ఇటీవల ఆయన అనారోగ్యంతో మృతిచెందారు. నాకు జీవించేందుకు ఎటువంటి ఆధారం లేదు. ఉన్నతాధికారులు స్పందించి మా పెంపుడు కుమార్తె పేరున రాసిన పట్టా రద్దుచేసి తిరిగి ఆస్తిని నాకు స్వాధీనం చేయాలి.

- వాసర్ల లక్ష్మి, మొగళ్లమూరు గ్రామం

పట్టణ వీధుల్లో తిరుగుతున్న స్వామివారి రథం

కనుల పండువగా రథోత్సవం

సామర్లకోట, న్యూస్‌టుడే : మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా సామర్లకోటలోని భీమేశ్వరస్వామి వారి రథోత్సవం సోమవారం కన్నుల పండువగా సాగింది. ఉత్సవ అధికారి నాగేశ్వరరావు, ఆలయ ఈవో నీలకంఠం, ట్రస్టుబోర్డు ఛైర్మన్ జగదీష్‌మోహన్ ఆధ్వర్యంలో ఉదయం స్వామి, అమ్మవార్లకు దూప సేవ నిర్వహించారు. ఉత్సవవిగ్రహాలను ఆలయం నుంచి ప్రత్యేక పల్లకిపై మేళతాళాలతో గోదావరి కాలువ గట్టు మీదుగా రైల్వే గేటు నుంచి గాంధీ బొమ్మ సెంటర్‌కు తీసుకువచ్చారు. అక్కడ ఉంచిన స్వామివారి రథాన్ని రథోత్సవం కమిటీ నాయకులు ఆధ్వర్యంలో పూలదండలు, విద్యుత్ దీపాలతో అలంకరణ చేశారు. అతిథులుగా డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, రుడా ఛైర్మన్ ఒడ్డు వెంకటరమణచౌదరి, తెదేపా నాయకులు గుణ్ణం చంద్రమౌళి, నిమ్మకాయల రంగనాగ్, రాజాసూరిబాబురాజు, పారిశ్రామిక వేత్త పసల పద్మరాఘవరావు కొబ్బరికాయలు కొట్టి తాడులాగుతూ రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పిఠాపురంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రథోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులకు ఆకట్టుకున్నాయి. రథోత్సవం తిలకించేందుకు పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారు.

కాబోయే అమ్మకు అభయం

గర్భిణుల కోసం ఎఫ్‌సీఎం ఇంజక్షన్లు

కొత్తపేట: తగినంత పోషకాహారం తీసుకోకపోవడంతో అధిక సంఖ్యలో గర్భిణులు రక్తహీనతతో బాధపడుతున్నారు. కూటమి సర్కారు ఈ సమస్యపై దృష్టి పెట్టింది. బాధిత మహిళలకు ఫెర్రిక్ కార్బాక్సీ మాల్టోజ్ (ఎఫ్‌సీఎం) ఇంజక్షన్లు ఇవ్వాలని నిర్ణయించింది.

గర్భిణులకు సూచనలు చేస్తున్న వైద్యాధికారిణి అన్నపూర్ణ

ప్రభుత్వ చొరవతో..

ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా బాలింతలు, గర్భిణులకు పోషకాహారం అందిస్తోంది. చాలామంది వీటిని సక్రమంగా వినియోగించుకోవట్లేదు. ఫలితంగా రక్తహీనత బారిన పడుతున్నారు. దీంతో కాన్పు సమయంలో తల్లీబిడ్డల ప్రాణానికే ముప్పువాటిల్లే ప్రమాదం ఉంది. కాన్పు తర్వాత రక్తం బాగా తక్కువగా ఉన్నవారికి ప్రభుత్వాసుపత్రుల్లో ఐరన్ సూక్రోజ్ సూదిమందు ఇచ్చేవారు. ఈ సంఖ్య పెరుగుతూ ఉండటంతో గతేడాది నుంచి ఎఫ్‌సీఎం ఇంజక్షన్లు అందుబాటులో ఉంచనుంది.

• ప్రైవేటులో రూ.4 వేలు..

బయట మార్కెట్‌లో వీటి ధర ఒకటి రూ.1500 వరకు ఉండగా ప్రైవేటు ఆసుపత్రుల్లో రూ.3వేల నుంచి రూ.4వేల వరకు వసూలు చూస్తున్నారు. ఇప్పటి వరకు కేవలం బాలింతలకు మాత్రమే వీటిని ఇవ్వగా ఇకపై గర్భిణులకు కూడా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో పేదలకు ఎంతో మేలు జరుగుతుంది.

జిల్లాలో ఏడాది కాలంలో ప్రసవాలు

ఆరోగ్య కేంద్రం వివరం	సంఖ్య	మొత్తం	సాధారణం	సి-సెక్షన్
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు	46	4,527	2,051	2,476
సామాజిక ఆసుపత్రులు	9	5,936	2,615	3,321
ప్రైవేటు ఆసుపత్రులు	250	16,000	4,182	11,818

ఎంతో మేలు..

రక్తహీనత సమస్యను అధిగమించేందుకు ఎఫ్‌సీఎం ఎంతో మేలు చేస్తుంది. ప్రభుత్వ నిర్ణయంతో మహిళలకు మేలు జరగనుంది. సరిపడా పోషకాహారం తీసుకుంటే దీని అవసరం ఉండదు.

-డాక్టర్ ఎం.దుర్గారావు దొర, జిల్లా వైద్యాధికారి

జేఈఈ మెయిన్స్‌లో మెరిసిన తాటిపాక కుర్రోడు

రాజోలు: రాజోలు మండలం తాటిపాకకు చెందిన **చేగొండి సత్యనారాయణమూర్తి** జేఈఈ మెయిన్స్‌లో 99.99 పర్సంటైల్ సాధించి ప్రతిభ కనబరిచాడు. తండ్రి శ్రీనివాసరావు బియ్యం వ్యాపారి, తల్లి ఈశ్వరి గృహిణి. విజయవాడ గోశాలలోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. చిన్నప్పటి నుంచి అన్ని తరగతుల్లోనూ ప్రథమ స్థానం సాధించేవాడని తండ్రి శ్రీనివాసరావు తెలిపారు. చదువు తప్ప వేరే ధ్యాస ఉండదన్నారు. ఐఐటీలో అత్యున్నత స్థాయి ఉద్యోగం చేయడమే తన లక్ష్యమని సత్యనారాయణమూర్తి తెలిపాడు.

రైతేరాజు
అన్నదాతకు అండగా నిలిచేందుకు విభిన్న కథనాల సమాహారం -6లో

అల్లవరంలో అవగాహన కల్పిస్తున్న మహిళాశిశు సంక్షేమశాఖ అధికారులు

నిశ్శబ్దాన్ని ఛేదించు.. వేధింపులను ఎదిరించు!

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నా ఇప్పటికీ వారు విధులు నిర్వహిస్తున్న చోట వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయి. దీనిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం-2013 అమల్లోకి తీసుకొచ్చింది. దీనిలో భాగంగా మహిళాశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కమిటీల ఏర్పాటును వేగవంతం చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటికే 110 కమిటీలు ఏర్పాటు చేశారు.

సంప్రదించాల్సిన నంబర్లు	
మహిళల సహాయక కేంద్రం	181
రక్షణకు (పోలీసు)	100

● ఫిర్యాదు ఇలా..

పని ప్రదేశాల్లో మహిళలు లైంగిక వేధింపుల బారిన పడితే https://shebox.nic.in పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి. కమిటీ సభ్యులు అంతర్గత విచారణ చేపడతారు. రుజువైతే నేర తీవ్రతను బట్టి వేధించిన వ్యక్తిని ఉద్యోగం నుంచి తొలగించడం లేదా బదిలీ చేయడం, హెచ్చరించి వదిలేయడం, ఉద్యోగోన్నతి నిలుపుదల, జరిమానా విధించడం వంటి చర్యలు తీసుకుంటారు.

● సభ్యులు వీరే..

కమిటీలో ఛైర్మన్‌తో పాటు ముగ్గురు సభ్యులు, ఎన్‌జీవో నుంచి మరో అదనపు సభ్యుడు ఉంటారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ పర్యవేక్షణ చేసి జిల్లా అధికారులతో సమన్వయం చేస్తారు. రాష్ట్ర మహిళా కమిషన్, మహిళాశిశు సంక్షేమశాఖ అధికారులతో కేసుల తీవ్రతపై చర్చించి ఆ మేరకు చర్యలకు సిఫార్సు చేస్తారు. 60 రోజుల్లో చర్యలు తీసుకుంటారు. ఫిర్యాదుదారు వివరాలను గోప్యంగా ఉంచుతారు.

అవగాహన కల్పిస్తున్నాం..

మహిళా ఉద్యోగులు ఉన్నచోట కమిటీలను ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటివరకు జిల్లాలో 110 కమిటీలను ఏర్పాటు చేశాం. మిగిలిన చోట్ల కూడా త్వరితగతిన పూర్తి చేస్తాం.

- పి.నాగమణి, పీడీ, ఐసీడీఎస్

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

రుధిరం.. ఆ సమయం

➡ రాజమహేంద్రవరం సమీపంలోని రోడ్డు కం రైలు వంతెనపై ఈనెల 2న జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు చనిపోయారు. ఈ ఘటన రాత్రి 7 నుంచి 7.30 మధ్యలో జరిగింది.

➡ కోనసీమ జిల్లా అంతర్వేది ప్రధానరహదారిపై జనవరి 30న రాత్రి 8 గంటల సమయంలో ముగ్గురు యువకులు ద్విచక్రవాహనంపై వెళ్తూ ఎదురుగా ఉన్న ఆవును ఢీకొట్టారు. ఒకరు చనిపోగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారు.

➡ కాకినాడ సమీప తిమ్మాపురం బైపాస్ రోడ్డులో శనివారం రాత్రి 7.30కు కారును టిప్పర్ ఢీకొట్టడంతో విశాఖకు చెందిన ఇద్దరు మహిళలు చనిపోయారు.

మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 9 మధ్య అధికంగా ప్రమాదాలు

ఈనాడు, అమలాపురం

ఉమ్మడి జిల్లాలో నిత్యం రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. త్వరగా గమ్యం చేరాలని అతివేగంతో వాహనాలు నడపడం, మార్గంమధ్యలో మద్యం తాగడం, నిద్రమత్తు ఆవహిస్తున్నా స్టీరింగ్ వదలక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వీటిలో సాయంత్రం 3 గంటల నుంచి రాత్రి 9 మధ్య జరిగిన దుర్ఘటనలే ఎక్కువ.

కత్తిపూడి అండర్‌పాస్ వద్ద రోడ్డు ప్రమాదం

గతేడాది జిల్లాలో జరిగిన ఘటనలు చూస్తే..

	సమయం	ప్రమాదాలు	మరణాలు
ఉదయం	6-9	50	17
	9-12	87	27
మధ్యాహ్నం	12-3	107	37
	3-6	112	40
సాయంత్రం	6-9	157	46
రాత్రి	9-12	70	30
అర్ధరాత్రి	12-3	23	15
తెల్లవారు	3-6	25	15

అప్పుడే ఎక్కువ ఎందుకంటే..

◆ ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు సాయంత్రం వేళ నాలుగు గోడల నుంచి బయటకు వస్తారు. దీంతో రోడ్లన్నీ రద్దీగా మారుతాయి. వేగంగా వెళ్లే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారు. ◆ కొందరు శ్రామికులు పనులు పూర్తిచేసి బయటకు రాగానే మద్యం తీసుకుంటున్నారు. మత్తుతో ప్రమాదాలకు గురవుతున్నారు. ◆ శని, ఆదివారాల్లో ప్రయాణాలు అధికం. ఎదుటి వారి నిర్లక్ష్యంతో ప్రమాదాల బారినపడుతున్నారు. ◆ సాయంత్రం 5 నుంచి రోడ్లపై, కూడళ్లలోను పోలీసులు పెద్దగా కనిపించరు. శిరస్త్రాణం, సీటు బెల్ట్ ధరించకుండా నడిపి మృత్యువాత పడిన చోదకులు ఉన్నారు.

ఈ జాగ్రత్తలు అవసరం..

✘ దూర ప్రాంతాలకు వాహనాలు నడిపేటప్పుడు చోదకుడికి తగిన విశ్రాంతి అవసరం. డ్రైవింగ్ తెలిసినవారు మరొకరు ఉండేలా చూసుకోవాలి. ✘ అర్ధరాత్రి వేళల్లో 'స్టాప్.. వాష్ అండ్ గో' పద్ధతి కచ్చితంగా అమలు చేయాలి. ✘ మద్యం తాగి వాహనం నడపకూడదు. బ్రీత్ ఎనలైజర్లతో ఎక్కడికక్కడ తనిఖీలు చేసి కేసులు నమోదుచేయాలి.

గోదావరి వరద అధ్యయనానికి ఇస్రో శాస్త్రవేత్తలు

18, 19 తేదీల్లో ఉమ్మడి జిల్లాలో పర్యటన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని గోదావరి నది వరద ప్రభావిత ప్రాంతాల్లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఆధ్వర్యంలో పనిచేస్తున్న నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌కు చెందిన శాస్త్రవేత్తల బృందం ఈ నెల 18, 19 తేదీల్లో పర్యటించనుంది. గోదావరి వరదకు ప్రజలు, జంతువులు, ఆస్తులకు నష్టం లేకుండా అంతరిక్ష కేంద్రం ద్వారా వరద నియంత్రణకు ప్రత్యేక టెక్నాలజీ వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇస్రో శాస్త్రవేత్తలు ఇక్కడ అధ్యయనం చేయనున్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న ఫ్లడ్ మేనేజ్‌మెంట్ సిస్టంను పరిశీలించనున్నారు. డాక్టర్ ఎస్‌వీ శివప్రసాద్‌శర్మ, అమన్‌ప్రీత్‌సింగ్ శాస్త్రవేత్తల బృందం ఈ నెల 18న తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతమైన కడియపులంక, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట మండలాల్లో పర్యటించి, రాత్రికి రాజమహేంద్రవరం చేరుకుని బస చేస్తారు. 19న బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ఆలమూరు, కె.గంగవరం, కాకినాడ జిల్లాలోని తాళ్లరేవు మండలంలో పర్యటించి, రాత్రికి రాజమహేంద్రవరం చేరుకుని బస చేస్తారు. ఈ నెల 20న ఇక్కడి బయలుదేరి హైదరాబాద్ వెళతారు.

హోప్ ఐలాండ్ సందర్శనపై తర్జనభర్జన

ఇస్రో శాస్త్రవేత్తలు కాకినాడ జిల్లా పర్యటన నేపథ్యంలో హోప్ ఐలాండ్‌లో రాకెట్ ప్రయోగ కేంద్రం ప్రతిపాదన అంశం తెరపైకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఇక్కడ ఈ కేంద్రం ఏర్పాటుకు సముఖత వ్యక్తం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల సంకేతాలు ఇచ్చారని చర్చించుకుంటున్నారు. శ్రీహరికోట నుంచి రాకెట్ ప్రయోగాలకు ఒత్తిడి పెరిగిన నేపథ్యంలో హోప్ ఐలాండ్‌లో ఈ కేంద్రం ఏర్పాటు చేస్తారనే ప్రచారం జరుగుతోంది. శాస్త్రవేత్తల బృందం ఈనెల 19న హోప్ ఐలాండ్‌ను సందర్శిస్తుందని కాకినాడ ఆర్డీవో కార్యాలయానికి వచ్చిన సమాచారం మేరకు అధికారులు చెబుతున్నారు. కలెక్టరేట్ వర్గాలు మాత్రం గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో అధ్యయనానికి మాత్రమే వస్తున్నట్లు సమాచారం అందిందని అంటున్నారు.

ఏప్రిల్ 1లోగా 'అగ్నివీర్'కు దరఖాస్తులు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: అగ్నివీర్‌ల నియామకం-2027కుగాను ఏప్రిల్ ఒకటో తేదీలోగా అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది. కనీసం పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపింది. రాత పరీక్ష తెలుగులో రాసే వెసులుబాటు ఉందని వెల్లడించింది. 21 నుంచి 27 ఏళ్లకు వయోపరిమితి పెంచినట్లు పేర్కొంది. వివరాలకు 0891-2756959 నంబరులో సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది. శ్రీకాకుళం నుంచి ఎన్టీఆర్ జిల్లా వరకు అభ్యర్థులు దరఖాస్తులను నమోదు చేసుకోవాలని కోరింది.

రహదారులకు మహర్దశ

రూ.117.21 కోట్లతో అభివృద్ధికి కార్యాచరణ

న్యూస్‌టుడే, పి.గన్నవరం

కూటమి ప్రభుత్వం పల్లె పండగ-1.0 పేరుతో జిల్లా వ్యాప్తంగా పలు గ్రామీణ రహదారులను అయిదు నెలల క్రితమే తీర్చిదిద్దింది. గత డిసెంబరులో పల్లె పండగ-2.0 పేరుతో మరిన్ని అభివృద్ధికి నిధులు మంజూరు చేసింది. దీనిని ఏపీఆర్ఆర్ఎస్‌పీ(ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్స్ స్ట్రెంథనింగ్ ప్రాజెక్టు)గా వ్యవహరిస్తోంది. వీటికి డీపీఆర్‌లు సైతం రూపొందించింది. తాజాగా ఆయా పనులు చేసేందుకు సమగ్ర అంచనాలు తయారు చేసే పనిలో ఇంజినీరింగ్ అధికారులు నిమగ్నమయ్యారు. 45 రోజుల వ్యవధిలో టెండర్ల ప్రక్రియ పూర్తవుతుందని పంచాయతీరాజ్(ప్రాజెక్టు విభాగం) అమలాపురం డీఈఈ అన్యం రాంబాబు తెలిపారు.

నియోజకవర్గం	పనుల సంఖ్య	కిలో మీటర్లు
పి.గన్నవరం	16	29.01
రాజోలు	22	38.09
కొత్తపేట	13	20.97
మండపేట	13	30.76
రామచంద్రపురం	4	11.00
అమలాపురం	13	21.97
ముమ్మిడివరం	2	20.99

గచ్చకాయలపోర మొగ పూడిక తీయండి..

మత్స్యకారుల మహాధర్నా

కాట్రేనికోన, న్యూస్‌టుడే: కాట్రేనికోన మండలం గచ్చకాయలపోర సముద్ర తీరంలో కలిసే కూనవరం స్ట్రెయిట్‌కట్ డ్రెయిన్ మొగ పూడిక తీయాలని కోరుతూ మత్స్యకారులు మహాధర్నా నిర్వహించారు. సోమవారం వారంతా గచ్చకాయలపోర మొగ వద్దకు పెద్దఎత్తున చేరుకున్నారు. గత కొన్నేళ్లుగా ఈ డ్రెయిన్ సముద్రంలో కలిసే చోటు మొగ ఇసుక మేటతో పూడిపోవడంతో సరైన ఉపాధి లేకుండా పోయిందన్నారు. మొగ నుంచి సముద్రపు నీరు ఆటుపోటులకు పక్కనే సుమారు 3 వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న పర్రలోకి వస్తూ ఉంటే మత్స్యసంపద రావడంతో పరిసర ప్రాంతాలకు చెందిన మత్స్యకార కుటుంబాలు చేపలవేటతో జీవనం సాగించేవారన్నారు. కొన్నేళ్ల నుంచి నీరురాక పర్రంతా ఇంకిపోయి ఏడారిలా మారిందన్నారు. దాంతో మత్స్యసంపద చేరడం లేదన్నారు. చాలామంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోయారన్నారు. పర్రను కొంతమంది ఆక్రమించుకుని చెరువులు తవ్వేశారన్నారు. గతంలో జీఎంసీ బాలయోగి ప్రతి రెండు నెలలకోసారి మొగను తవ్వించేవారన్నారు. గత తెదేపా హయాంలో నిమ్మకాయల చినరాజప్ప హోంమంత్రిగా ఉన్న సమయంలో పూడిక తీయించి లాకులు ఏర్పాటు చేసేలా కార్యాచరణ చేసినా పనులకు నోచుకోలేదన్నారు. ఇదే విషయాన్ని అమలాపురం, ముమ్మిడివరం ఎమ్మెల్యేలు, ఎంపీ హరీష్‌మాథుర్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెన్నాయుడికి తెలియజేశామన్నారు. తమ ఆవేదనను మరోసారి తెలిపేందుకే ఈ కార్యక్రమం తలపెట్టామన్నారు. సముద్రపు పర్రతో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. చేలల్లో నీరు దిగక వరిసాగు చేపట్టడం లేదన్నారు. ఈ డ్రెయిన్‌పై సుమారు 30 వేల ఎకరాల రైతులు ఆధారపడ్డారన్నారు. వేలాది కొబ్బరి చెట్లు పాడవుతున్నాయన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు మత్స్యకారులతో మాట్లాడి ధర్నాను విరమింపజేశారు. ఎస్సై అవినాష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

ధర్నాలో పెద్దఎత్తున పాల్గొన్న మత్స్యకారులు

ఈ అవకాశం ఫిబ్రవరి 1 నుండి 28 వరకు మాత్రమే
"ప్రారంభ దశలో గుర్తిస్తే ప్రాణాలు కాపాడవచ్చు - ఈ రోజే మీ ఆరోగ్యాన్ని ప్రాధాన్యతగా తీసుకోండి".
ఇప్పుడే కాల్ చేయండి 9 613 613 613

(c) eenadu

గొల్లవిల్లి స్టేడియంలో పోటీపడుతున్న వాలీబాల్ క్రీడాకారులు

వారెవ్వా కోనసీమ..
వాలీబాల్ హంగామా..

న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

జాతీయ స్థాయి పురుషులు, మహిళల వాలీబాల్ పోటీలకు ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికైంది. స్థానిక అరిగెల రంగయ్య మెమోరియల్ వాలీబాల్ అసోసియేషన్ పేరుతో గత ఏడాది వాలీబాల్ టోర్నీని మొదలుపెట్టి విజయవంతం చేశారు. దేశంశెట్టి లక్ష్మీనారాయణ అధ్యక్షుడిగా అదే ఉత్సాహంతో తిరిగి ఈ ఏడాది పోటీలను ఆదివారం ప్రారంభించారు. వివిధ రాష్ట్రాల క్రీడాకారులు ఆడే మ్యాచ్‌లను ప్రేక్షకులు రాత్రి ఒంటి గంట వరకు గ్యాలరీల్లో కూర్చుని తిలకిస్తున్నారు.

✦ **సోమవారం మ్యాచ్‌లు:** పురుషుల విభాగంలో ఎస్ఏఐ(కేరళ) జట్టుపై 3-0 స్కోరుతో ఇండియన్ బ్యాంకు(చెన్నై) జట్టు విజయం సాధించింది. అనంతరం ఏపీ-జీఎస్టీ(ముంబయి), ఎస్ఏఐ(కేరళ)-కర్ణాటక, ఐవోబీ(చెన్నై)-ఏపీ జట్ల మధ్య, మహిళల విభాగంలో ఎస్ఆర్ఎం-అల్ఫాన్సా(కేరళ) జట్ల మధ్య పోరు కొనసాగింది.

భారత్ తరఫున ఆడి గెలిచా..

నా పేరు ఎల్.ఎం.మనోజ్. మాది తమిళనాడు. చెన్నైలో ఇండియన్ బ్యాంక్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్నా. 2026లో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఫ్రీడమ్ కప్‌లో మా జట్టు బంగారు పతకం సాధించింది. నాకు బెస్ట్ బ్లాకర్‌గా పేరొచ్చింది. నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో భారత్ తరఫున ఆడి గోల్డ్ మెడల్ అందుకున్నాం. పోటీలకు గొల్లవిల్లి రావడం ఇది రెండోసారి. కమిటీ ఆతిథ్యం బాగుంది.

- ఎల్.ఎం.మనోజ్, క్రీడాకారుడు, ఇండియన్ బ్యాంకు చెన్నై జట్టు

ఏర్పాట్లు బాగున్నాయ్..

నేను విశాఖ స్టీల్ ప్లాంట్ క్వార్టర్స్ నుంచి వచ్చా. ఖేలో ఇండియా జాతీయస్థాయి పోటీల్లో జట్టులో ఆంధ్ర తరఫున ఆడి కాంస్య పతకం సాధించాం. ఇప్పటి వరకు 20 సార్లు వివిధ జాతీయ స్థాయి పోటీల్లో ఆడా. గొల్లవిల్లిలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాట్లు బాగున్నాయి.

- దుర్గాప్రవీణ్ ఎస్ఏఐ, త్రివేండ్రం జట్టు

ప్రేక్షకుల ఆదరణ అదుర్స్..

మాది విశాఖపట్నం. ఖేలో ఇండియా జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్ర తరఫున జట్టుగా ఆడి కాంస్య పతకం, జ్ఞాపిక అందుకున్నాం. గొల్లవిల్లి స్టేడియంలో ఆడటం ఆనందంగా ఉంది. ఇప్పటి వరకు 15 సార్లు జాతీయ స్థాయి టోర్నీల్లో పాల్గొన్నా. ప్రస్తుతం ఏపీ తరఫున ఆడుతున్నా. ఇక్కడి ప్రేక్షకులు కేరింతలతో మమ్మల్ని ప్రోత్సహించడం బాగుంది.

- కుర్రా ప్రవీణ్, ఎస్ఏఐ జట్టు

రేసింగ్ పావురం!

పి.గన్నవరం డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డు వంతెనపై సోమవారం ఓ పావురం కనువిందు చేస్తూ సంచరించింది. దాని కాళ్లకు ఎరుపు, తెలుపు రంగులో ట్యాగ్‌లు ఉన్నాయి. తెలుపు ట్యాగ్‌పై '0784' నంబరు ఉంది. దీన్నిబట్టి ఇది రేసింగ్ పావురంగా భావిస్తున్నారు. ఒక ప్రాంతం నుంచి పావురాన్ని వదిలి నిర్దేశిత ప్రాంతం వద్దకు చేరేలా పోటీలు నిర్వహిస్తుంటారని పలువురు చెబుతున్నారు. వంతెనపై పావురం తిరుగుతుండగా 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది.

– న్యూస్‌టుడే, పి.గన్నవరం

ప్రజా సమస్యలపై సీపీఐ పోరుబాట

కాకినాడలో రాష్ట్ర సమితి సమావేశాలు ప్రారంభం

మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, వేదికపై పార్టీ నేతలు నారాయణ, రామకృష్ణ, ముప్పాళ్ల నాగేశ్వరరావు, అక్కినేని వనజ తదితరులు

గాంధీనగర్(కాకినాడ), న్యూస్‌టుడే: నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ పోరుబాట పట్టాలని, సీపీఐ రాజకీయ ప్రత్యామ్నాయంగా ఎదగాలని, ఆ దిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టించి పనిచేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె.నారాయణ పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాలు సోమవారం కాకినాడ సూర్యకళామందిరంలో ప్రారంభమయ్యాయి. తొలిరోజు రాష్ట్ర జాతీయ కార్యవర్గ సభ్యులంతా హాజరై వివిధ అంశాలపై అంతర్గతంగా చర్చించారు. రామకృష్ణ, నారాయణ మాట్లాడుతూ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేలా చూడాలని సూచించారు. ఆ దిశగా కార్యాచరణ రూపొందిస్తూ బలం పెంచుకోవాలని చెప్పారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ బీసీ కులాలు ఐక్యంగా సమరశీల పోరాటాలకు సమాయత్తం కావాలన్నారు. జనగణనలో సమగ్రంగా కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక సమానత్వం కోసం క్రియాశీలక పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు రావుల వెంకయ్య, అక్కినేని వనజ, ముప్పాళ్ల నాగేశ్వరరావు, జేవీ సత్యనారాయణమూర్తి, పి.హరినాథ్‌రెడ్డి, తాటిపాక మధు తదితరులు పాల్గొన్నారు.

తీరంలో దెబ్బతిన్న కొబ్బరిచెట్ల గణన ప్రారంభం

మలికిపురం, న్యూస్‌టుడే: శంకరగుప్తం మేజరు డ్రెయిన్‌లోని ఉప్పునీటి ప్రభావంతో చనిపోయిన కొబ్బరి చెట్ల గణన సోమవారం ప్రారంభమైంది. గత ఐదారేళ్లుగా ఉప్పునీరు కొబ్బరి తోటల్లోకి చేరడంతో వేలాది చెట్లు చనిపోయి రైతులు నష్టపోయారు. నష్టపరిహారం ఇవ్వాలని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ప్రభుత్వాన్ని కోరిన క్రమంలో గణనకు బృందాలను నియమించారు. కేశనపల్లి, తూర్పుపాలెం, గొల్లపాలెం, కరవాక, గూడపల్లి, గుబ్బలపాలెం, పల్లిపాలెం, శంకరగుప్తం, చింతలమోరి, కేశవదాసుపాలెం తదితర 13 గ్రామాల్లో 13 బృందాలు కొబ్బరి చెట్ల గణన చేపట్టాయి. వారం రోజుల్లోగా ఎన్యూమరేషన్ పూర్తి చేసి నివేదిక అందజేస్తామని ఉద్యాన శాఖ అధికారి నూకరాజు చెప్పారు. కేశనపల్లిలో రైతులు ముత్యాల రాజబాబు, అడబాల వెంకటేశ్వరరావు, మంచెం రమేష్, ఎంపీటీసీ సభ్యుడు రాపాక సత్యనారాయణ తదితరులు నష్టం గురించి బృంద సభ్యులకు వివరించారు.

కేశనపల్లిలో వివరాలు సేకరిస్తున్న బృందం

మిత్రపురుగులను కాపాడుకుందాం..
పంట చేలను రక్షిద్దాం

స్ఫూర్తి

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

పంటలకు కొన్ని రకాల కీటకాలు మేలు చేస్తాయి. ఇటువంటి వాటిని మిత్ర పురుగులు అంటాం. ప్రస్తుతం రసాయనాల వినియోగం బాగా పెరిగిపోవడంతో వీటి జాడ కనుమరుగైపోయింది. దీంతో తెగుళ్లు ఎక్కువగా సోకి రైతు ఆర్థికంగా కుదేలవుతున్నాడు. ఈ తరుణంలో రైతులకు మిత్ర పురుగుల ఆవశ్యకత గురించి వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు.

ఆత్రేయపురంలో పురుగు మందు పిచికారీ

రూపాయి ఖర్చు లేకుండా..

కందిరీగ, మిడత, సాలీడు వంటి మిత్ర పురుగులు పంటలను ఆశించే చీడ, పీడ సంతతిని పెరగకుండా అడ్డుకుంటాయి. రైతుకు రూపాయి ఖర్చు లేకుండా రక్షణగా నిలుస్తున్నాయి. కానీ రైతుల నిర్లక్ష్యం కారణంగా అవి క్రమేణా నశించిపోతున్నాయి. ముఖ్యంగా గాఢత కలిగిన క్రిమిసంహారక మందులు అతిగా పిచికారీ చేయడంతో వీటికి హాని కలుగుతోందని అధికారులు చెబుతున్నారు. వీటిని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉంది. పురుగు మందుల స్థానంలో వేప సంబంధ ద్రావణాలు వినియోగించుకుంటే చాలావరకు మేలు.

అవసరం మేరకు వినియోగం..

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' వంటి కార్యక్రమాల ద్వారా అధిక ఎరువులు, పురుగు మందుల వినియోగం వల్ల కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. సాగునీటి పద్ధతులు సైతం తెలియజేస్తున్నాం. క్రిమిసంహారక మందులు అవసరం మేరకు వినియోగిస్తే మిత్రపురుగులు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పంటపై ఒకటి రెండు చీడపురుగులు కనిపించినంత మాత్రాన నివారణ మందులు వాడాల్సిన అవసరం లేదు.

- ఎంవీ రామారావు, ఏడీఏ, కొత్తపేట

టీకాలతోనే నాటుకోళ్లకు రక్షణ

కరప, న్యూస్‌టుడే: ఇళ్లల్లో పెంచుకునే నాటుకోళ్లు, మకాంలలో పెంచే పందెం పుంజులకు కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కరప ప్రాంతీయ వైద్యశాల సహాయ సంచాలకులు డా. ఎన్‌జేఎస్ సురేష్ బాబు సూచించారు. ప్రధానంగా నాటుకోళ్లు ఫిబ్రవరి, మార్చి నెలల్లో సోకే కొక్కెర వ్యాధితో ఎక్కువగా చనిపోతుంటాయి. పిల్లల నుంచి పెద్దవాటి వరకు వైరస్ సోకడంతో ఇది వ్యాపిస్తుంది. ఈ రోగం వస్తే తెల్లగామారి నీరసించి చనిపోతాయి. నివారణకు అయిదో రోజు నుంచి నెలకోసారి ఆర్‌డీ, లసోటా టీకాలు వేయించాలి. దాంతోపాటు ప్రస్తుత సీజన్‌లో మశూచి సైతం సోకుతుంది. కంటి రెప్పలపైన, గొంతు లోపల పొక్కులు కన్పిస్తాయి. నివారణకు ముందస్తుగా పౌల్‌ఫాక్స్ టీకా సకాలంలో వేయించాలి.

జీడిమామిడి తోటల్లో సస్యరక్షణ చర్యలు

తెలుసుకుందాం..

నల్లజర్ల, న్యూస్‌టుడే: ప్రస్తుతం వాతావరణం మారింది. పగలు, రాత్రి ఉష్ణోగ్రతల్లో వ్యత్యాసం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో జీడిమామిడిలో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించొచ్చని కృషి విజ్ఞాన కేంద్రం (వైఎస్సార్ ఉద్యాన కళాశాల, వెంకట్రామన్నగూడెం) ప్రధాన శాస్త్రవేత్త విజయలక్ష్మి తెలిపారు. టీదోమ లేతచిగురు ముఖ్యంగా పూకొమ్మల నుంచి రసం పీల్చడం వల్ల ముదురు గోధుమ రంగు మచ్చలు ఏర్పడి ఎర్రటి జిగురు బిందువులు, పూత రెమ్మలపై ఏర్పడతాయి. తద్వారా పూత, పిందె రాలిపోవడం, తీవ్రమైతే చెట్టంతా మాడిపోయినట్లు కనిపిస్తుంది. నివారణకు కొత్త చిగురు దశలో ధయామితాక్సామ్ 0.3 గ్రాముల మందు, పూత దశలో క్లోరోపైరిపాస్ 2 మి.లీ., గింజ దశలో సోఫెనోఫాస్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి. బ్లోజమ్‌బ్లైట్ తెగులు నివారణకు కార్బండిజమ్ ఒకగ్రాము లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి.

స్మార్ట్‌గా సాగుదాం..

అందుబాటులో ఫార్మర్ చాట్ యాప్

మీ కోసం

ఆలమూరు, న్యూస్‌టుడే: రైతులకు డిజిటల్ సేవలు అందించేందుకు వీలుగా 'ఫార్మర్ చాట్' పేరుతో ప్రభుత్వం ప్రత్యేక యాప్ అందుబాటులోకి తీసుకువచ్చింది. డిజిటల్ గ్రీన్ ట్రస్టు సహకారంతో రూపొందించిన ఈ యాప్ ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి, కోళ్లు, మేకల పెంపకం, మత్స్య సాగుకు సంబంధించిన మెలకువలు, తెగుళ్ల నివారణ తదితర వివరాలు తెలుసుకోవచ్చు. స్థానిక భాషలో సమాచారం అందించడం దీని ప్రత్యేకం. గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

సందేహాలు- సమాధానాలు

- మొబైల్ ఫోన్‌లో లొకేషన్ ఆధారంగా అదే రోజు, వచ్చే నాలుగైదు రోజుల్లో వాతావరణ పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియజేస్తుంది.
- సాగుచేసే పంటలకు సంబంధించి ఎలాంటి సలహాలు కావాలన్నా వాయిస్ రూపంలో సంక్షిప్త సందేశం పంపడం ద్వారా పొందొచ్చు.
- పంటలకు సోకే చీడపీడల గుర్తింపు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏ పంటకు ఏ ఎరువు వేయాలి, నీరు ఎప్పుడు పెట్టాలి. కీటకాల నివారణ చర్యలపై సలహాలు ఇస్తుంది.
- ఎంచుకున్న భాషలో పంట సాగవుతున్న ప్రాంతానికి అనుగుణంగా సూచనలు పొందొచ్చు. వివిధ పంటలకు సంబంధించిన తెగుళ్ల నివారణ వీడియోలను వీక్షించొచ్చు. మార్కెట్ సమాచారమూ తెలుసుకోవచ్చు.
- 24 గంటల్లో ఎప్పుడైనా సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. వ్యవసాయ శాఖ డిజిటల్ సహాయకులు అందుబాటులో ఉంటూ అవసరమైన సలహాలు అందిస్తారు.

ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతాం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజలకు పోలీస్ వ్యవస్థపై నమ్మకం కలిగేలా ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా పరిష్కరిస్తామని ఎస్పీ రాహుల్‌మీనా అన్నారు. సోమవారం అమలాపురంలోని తన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 31 ఫిర్యాదులను నేరుగా స్వీకరించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆస్తి వివాదాలు, భూ, సివిల్ తగాదాలు, కుటుంబ కలహాలు, ఇతర వ్యక్తిగత సమస్యలపై ఫిర్యాదులు అందాయి. ఏఎస్పీ ఏవీఆర్‌పీబీ ప్రసాద్ పాల్గొన్నారు.

సమస్య వింటున్న ఎస్పీ రాహుల్‌మీనా

అక్విడక్టు వంతెన మరమ్మతు పనుల పరిశీలన

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పి.గన్నవరం వద్ద వైనతేయ గోదావరిని దాటి ఉన్న డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డు వంతెన మరమ్మతు పనులను జలవనరుల శాఖ క్వాలిటీ కంట్రోల్ ఇంజినీరింగ్ అధికారులు సోమవారం పరిశీలించారు. రూ.49.03 లక్షల నిధులతో చేస్తున్న మరమ్మతు పనుల్లో కీలకమైన ఎక్స్‌పెన్షన్ జాయింట్ల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలపై ఈఈ సిహెచ్.నరసింహరాజు సూచనలు చేశారు. దెబ్బతిన్న వేరింగ్‌కోట్ ప్రదేశాల వద్ద పనులు చేయడంపై వివరించారు. 32, 33, 34 నంబరు ఎక్స్‌పెన్షన్ జాయింట్లలో అమర్చిన ఇనుప కడ్డీలను పరిశీలించారు. కాంక్రీటు వేసే సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ఇనుపకడ్డీల మధ్య స్ట్రిప్‌సీల్స్ అమర్చటం వంటి అంశాలపై క్వాలిటీ కంట్రోల్ ఇంజినీరింగ్ అధికారులు తెలియజేశారు. క్వాలిటీ కంట్రోల్ డీఈఈ వి.లక్ష్మణరావు, ఏఈఈలు టి.కిరణ్, ఎ.జి.వరప్రసాద్, స్థానిక ఏఈఈ బెహరా రమేష్‌బాబు పాల్గొన్నారు.

మరమ్మతు పనులు పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ ఇంజినీరింగ్ అధికారులు, ఈఈ నరసింహరాజు

జేఈఈ మెయిన్ ఫలితాల్లో లారెల్ హై గ్లోబల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్-2026 ఫలితాల్లో రాజమహేంద్రవరంలోని లారెల్ హై గ్లోబల్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని, వరుసగా మూడో ఏడాది కూడా జాతీయ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించారని [illegible] సుంకర రవికుమార్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హెడ్ బి.గురునాథ్ తెలిపారు. పరీక్షకు హాజరైన 40 మంది విద్యార్థుల్లో జీవీవీఎస్ఎం సాత్విక్ 99.78, కె.శ్రీలక్ష్మీప్రణతి 99.64, బి.ఆదిత్య ప్రణవ్ 99.45 పర్సంటైల్ చొప్పున జాతీయ స్థాయిలో ప్రతిభ చూపారు. విద్యార్థుల కఠోర శ్రమకు తోడు తల్లిదండ్రుల సహకారం, ఫ్యాకల్టీ సభ్యుల ప్రోత్సాహం వెలకట్టలేనిదన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, జలవనరులశాఖ
తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం

నోటిఫికేషన్

(నెం: 62 / (Bathymetric Survey) బాతిమెట్రిక్ సర్వే, 2026, తేది: (14-02-2026)

శ్రీయుత జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ గారు, తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం వారి ఆదేశాల మేరకు, గోదావరి నదిలో సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ ఎగువ భాగంలోని (Foreshore) ప్రాంతంలో, ధవళేశ్వరం వద్ద 2026-27 సంవత్సరానికి సంబంధించి SAC బ్యారేజ్ ఎగువన 0.000 కి.మీ. నుండి 15.000 కి.మీ. వరకు గోదావరి నదిలో అవక్షేపణ (Silt) పరిమాణాన్ని అంచనా వేయుటకు బాతిమెట్రిక్ సర్వే (Bathymetric Survey) నిర్వహించుటకు ఆసక్తి కలిగిన సంస్థలు / వ్యక్తుల నుండి ఆసక్తి వ్యక్తీకరణలు (Expression of Interest - EOI) ఆహ్వానించబడుచున్నవి. ఆసక్తి గలవారు 1 చదరపు కిలోమీటరుకు తమ రేటును మూసివేసిన సీల్డ్ కవర్‌లో పొందుపరచి, 22-02-2026 సాయంత్రం 5.00 గంటలలోపు కార్యనిర్వాహక ఇంజినీరు గారు, గోదావరి ప్రధాన పనుల విభాగము, ధవళేశ్వరం వారికి సమర్పించవలెను. ఈ నోటిఫికేషన్ను వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు పూర్తి అధికారాలు ఈ నోటిఫికేషన్ జారీ చేసిన అధికారికి కలవు.

సం/- **కార్యనిర్వాహక ఇంజినీరు,** గోదావరి పనుల విభాగము, ధవళేశ్వరం

Government of Andhra Pradesh, Water Resources Department,
East Godavari District, Rajamahendravaram

NOTIFICATION

(No: 62/(Bathymetric Survey) Bathymetric Survey /2026, Date: 14-02-2026)

In accordance with the orders of the Hon'ble Collector and District Magistrate, East Godavari District, Rajamahendravaram, a bathymetric survey is proposed in the foreshore area upstream of Sir Arthur Cotton Barrage, Dowlaiswaram, on the Godavari River to estimate sedimentation volume from 0.000 km to 15.000 km upstream for 2026-27. Interested parties shall submit their rates per square kilometre in sealed cover as an Expression of Interest (EOI) on or before 22-02-2026 by 5:00 PM to the Executive Engineer, Godavari Head Works Division, Dowlaiswaram. The authority reserves the right to cancel or postpone the notification.

Sd/- **Executive Engineer,**
Godavari Head Works Division, Dowlaiswaram

పురపాలక సంఘం, మండపేట

టెండరు నోటీసు ఆర్.ఓ.సి.నెం.199/2025–ఇ1, తేది: 16-02-2026

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

మండపేట పురపాలక సంఘ ఇంజినీరింగ్ విభాగమునకు సంబంధించి 15 పనులకుగాను SCSP గ్రాంట్ మరియు మున్సిపల్ సాధారణ నిధులతో రూ.151.00 లక్షలు అంచనా వ్యయంతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు మండపేట పురపాలక సంఘ కమిషనరు వారిచే ఆన్-లైన్ ద్వారా కోరబడుచున్నవి.

1. షెడ్యూల్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది : 17-02-2026
   సమయం : ఉదయం గం. 10.00ల నుండి
2. ఒక పనికిగాను షెడ్యూల్ డౌన్‌లోడ్ ముగింపు తేది : 20-02-2026
   సమయం : సాయంత్రం గం.04.00ల వరకు
3. 6 పనులకుగాను షెడ్యూల్ డౌన్‌లోడ్ ముగింపు తేది : 24-02-2026
   సమయం : సాయంత్రం గం.04.00ల వరకు
4. 8 పనులకుగాను షెడ్యూల్ డౌన్‌లోడ్ ముగింపు తేది : 04-03-2026
   సమయం : సాయంత్రం గం. 04.00ల వరకు
5. మిగిలిన వివరాల కొరకు www.tender.apeprocurement.gov.in నందు చూడగలరు.

సం/- **టి.వి.రంగారావు**
కమిషనరు, మండపేట పురపాలక సంఘం

ఆలయాల నిర్మాణాలకు విరాళాలు

ఆత్రేయపురం: ఆత్రేయపురంలోని శ్రీవేణుగోపాలస్వామివారి ఆలయ పునర్నిర్మాణ పనులకు స్థానిక అగ్రహారానికి చెందిన కాశీభైనుల సుబ్రహ్మణ్యం(చిన కాసులు) కుమారుడు వీరభద్రరావు కుటుంబ సభ్యులు రూ.12లక్షలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ ఛైర్మన్‌లు వేగేశ్న ప్రసాద్‌రాజు, పులవర్తి కాశీవిశ్వనాథం, వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజులు అభినందించారు.

విరాళం ఇచ్చిన వీరభద్రరావు కుటుంబ సభ్యులు

పి.గన్నవరం: లంకలగన్నవరం గ్రామదేవత శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి పలువురు దాతలు రూ.6,76,331 విరాళాన్ని సోమవారం అందజేశారు. పశ్చిమ గోదావరి జిల్లా కోడేరులంకకు చెందిన వాతాడి తాతయ్య, శేషారత్నం జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు రూ.2,16,000, పి.గన్నవరం మండలం లంకలగన్నవరం గ్రామానికి చెందిన చిట్టాల నారాయణమూర్తి, అల్లాడ ప్రభాకర్‌రావు, యర్రంశెట్టి కృష్ణవినయ్ రూ.1,00,116 చొప్పున విరాళాలు ఇచ్చారు. దొమ్మేటి సత్యనారాయణ, నాగేశ్వరరావు సోదరులు రూ.50,232, వేమన ముసలయ్య కుటుంబ సభ్యులు రూ.47,200, పెమ్మాడి చిన్నయ్య కుమార్తెలు రూ.30,348, గణపతి రాంబాబు రూ.17,100, ఉలవల కృష్ణ రూ.10,116, బైరిశెట్టి భగవంతుడు కుమార్తె రూ.5,000 అందజేశారు. వీరికి ఆలయ కమిటీ ప్రతినిధులు అమ్మవారి చిత్రపటాలను బహూకరించి సత్కరించారు.

విరాళాలు ఇచ్చిన దాతలకు అమ్మవారి చిత్రపటాలు అందజేత

పశువులకు నాణ్యమైన ఔషధాలు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: పశువులకు నాణ్యమైన మందులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో పశువులకు సంబంధించి జనరిక్ ఔషధ దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. వీటి ద్వారా పశుపోషకులకు తక్కువ ధరకే ఔషధాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి భవానీప్రసాద్, ఔషధ నియంత్రణ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బాల యోగీశ్వరుల తీర్థం

ముమ్మిడివరం: ముమ్మిడివరంలోని బాల యోగీశ్వరుల తపో ఆశ్రమం వద్ద తీర్థ మహోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆశ్రమంలో పూజలు ప్రారంభం కాగా.. మహాశివరాత్రి మరుసటి రోజు తీర్థ మహోత్సవం నిర్వహించడం.. ఈ ఒక్కరోజు మాత్రమే బాల యోగీశ్వరుల విగ్రహ దర్శనానికి అనుమతి ఉండటంతో వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అనేక ప్రాంతాలకు చెందిన వర్తకులు దుకాణాలను ఏర్పాటు చేయడంతో సందడి వాతావరణ నెలకొంది. అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ, కాశి బాలముని కుమారి తదితరులు స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ముమ్మిడివరం సీఐ మోహన్‌కుమార్, ఎస్సై డి.జ్వాలాసాగర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



దర్శించుకుంటున్న మాజీ ఎంపీ అనురాధ తదితరులు

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాలు)		ధర (రూపాయల్లో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యికి)		18,500
పాతకాయ	గండేరా	30,500
	గటగట	29,000
కొత్తకాయ	గండేరా	30,000
	గటగట	29,000
నీటి కాయ (వెయ్యికి)		20,000-21,000
పాత (పచ్చి)		16,000-17,000
కొత్త (పచ్చి)		[illegible]
కొబ్బరినూనె 15 కిలోలు		5,000
కిలో		350

గమనిక: [illegible] ప్రతి బుధ, శనివారాల్లో మార్కెట్ [illegible]

వెంకాబ్ చికెన్ ధర

ఫారంరేట్	115-00
రిటైల్ లైవ్	142-00
డ్రెస్డ్	206-00
స్కిన్‌లెస్	234-00

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

AUTO — VEHICLES FOR SALE
శ్రీ లలిత రైడింగ్ [illegible] Contact Cell: 94941 54551.

PLOT FOR SALE — KAKINADA CITY
Properties Bazar's © Kakinada Touch Your Luck, Buy Plot & Win Plot, Free Lucky Draw with Guaranteed Prizes. Cell: 9154184236

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులో [illegible] Ph: 81422 92071.
శ్రీ సాయి గోల్డ్ [illegible] ✆ 9493338823.

TO LET — COMMERCIAL
అమలాపురం [illegible] 9676115339, 9391725999.

JOBS
Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives, ✆ 96493 94835, 70753 45527.
Accountant & Receptionist (F) [illegible] ✆ 93924 41891.
రాజమండ్రి [illegible] ✆ 99898 76799.
ప్రముఖ [illegible] Contact Cell: 80085 34444.

HEALTH & CARE
మధ్యపానం మానేయడం [illegible]

REAL ESTATE — LAND FOR SALE — JAGGAMPETA
రాజమండ్రి 30 కి.మీ. [illegible] ✆ 9032988265.

దేవరపల్లి [illegible] ✆ 7608027999, 9666228666
శ్రీ లక్ష్మీవెంకటేశ్వర [illegible] ✆ 96662 19999.
రాజమండ్రిలో [illegible] 9440177529, 9494117529.
రాజమండ్రిలో ప్రముఖ [illegible] Contact Cell: 80991 91919.
కాకినాడలో [illegible] 15,000/- + 4 W/o + ESI + EPFO. ✆ 9885295999.

నెక్ సూచించిన కోడిగుడ్డ ధర [illegible] 5-15 [illegible] 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక [illegible]

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దు

పల్లెనిద్ర కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎస్సై శివకృష్ణ

పి.గన్నవరం, న్యూస్‌టుడే: సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి అనేకమంది ఆర్థికంగా నష్టపోతున్నారని, వరవాణీలకు తెలియని నెంబర్ల నుంచి ఫోన్లు వస్తే మాట్లాడకూడదని ఎస్సై బి.శివకృష్ణ తెలిపారు. మేము పోలీసులం, బ్యాంకు నుంచి మాట్లాడుతున్నాం అంటూ అపరిచిత వ్యక్తులు చేసే ఫోన్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ స్పందించకూడదని అవగాహన కల్పించారు. సోమవారం రాత్రి నరేంద్రపురంలో ఆయన పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామాల్లో వివాదాలు వచ్చినప్పుడు శాంతియుతంగా వ్యవహరించాలన్నారు. పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

డీవార్మింగ్ మాత్రల పంపిణీకి సర్వం సిద్ధం

అలమూరు, సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: డీవార్మింగ్ డేను పురస్కరించుకుని మంగళవారం ఆల్బెండజోల్ మాత్రల పంపిణీకి సర్వం సిద్ధమైనట్లు ఎంపీడీవో రాజు తెలిపారు. పెదపళ్ల పీహెచ్‌సీ వైద్యాధికారి డి.సాయికిశోర్, చొప్పెల్ల పీహెచ్‌సీ వైద్య సిబ్బందితో సోమవారం సమీక్షించారు. మొత్తం 12,470 మందికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. ✦ సఖినేటిపల్లి: నులిపురుగు నివారణ మాత్రల పంపిణీ, వినియోగంపై సఖినేటిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలకు సోమవారం డా.పి.జయరాముడు అవగాహన కల్పించారు. ఒకటి నుంచి రెండేళ్ల పిల్లలకు సగం మాత్ర, రెండు నుంచి 19 ఏళ్ల వారికి ఒక మాత్ర మధ్యాహ్న భోజనం తరువాత మింగించాలని సూచించారు.

వంతుల వారీ విధానంలో సాగునీరు

అంబాజీపేట, న్యూస్‌టుడే: ముక్కామల లాకు పరిధిలో పంట కాలువలకు 17వ తేదీ ఉదయం 9 నుంచి 18న ఉదయం 9 గంటల వరకు వంతుల వారీ విధానంలో సాగునీరు అందించనున్నట్లు కొత్తపేట సెక్షన్ జలవనరుల శాఖ ఏఈ నవీన్‌కుమార్ తెలిపారు. మొడేకుర్రు, నేదునూరు, ముక్కామల, పుల్లేటికుర్రు, ఇరుసుమండ, కె.పెదపూడి, గంగలకుర్రు, మొసలపల్లి, ఎన్.సావరం, బిళ్లకుర్రు, వక్కలంక గ్రామాల కర్షకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అగ్నిప్రమాదంలో నాలుగిళ్లు దగ్ధం

బాధితులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే బండారు

కొత్తపేట: అగ్నిప్రమాద బాధితులను ప్రభుత్వం పరంగా ఆదుకుంటామని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు బాధితులకు హామీ ఇచ్చారు. మోడేకుర్రులో బాధితులను ఎమ్మెల్యే సోమవారం పరామర్శించారు. కొత్తపేట అగ్నిమాపక శాఖాధికారి శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో ఆదివారం అర్ధరాత్రి 2 గంటల సమయంలో విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ కారణంగా నాలుగు ఇళ్లు పూర్తిగా, రెండు పాక్షికంగా కాలిపోయాయి.

నెక్కంటి సేవలు మరువలేనివి

ఆలమూరు, న్యూస్‌టుడే: ఉభయగోదావరి జిల్లా గోదావరి డెయిరీ మాజీ డైరెక్టర్ నెక్కంటి ఆదినారాయణ సేవలు మరువలేనివని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. సోమవారం ఆలమూరులో నెక్కంటి స్వగ్రామంలో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. తెదేపా మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు, రాంబాబు, రామానుజులు శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి ఆరోగ్యం.. అప్రమత్తతతో పదిలం

మందుల పెట్టెలు సరఫరా

న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం

రావులపాలెంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులను ఆడిస్తున్న కార్యకర్త

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోంది. ఐదేళ్లలోపు చిన్నారులకు చదువు, ఆటలు, కథలు, మంచి అలవాట్లు, పూర్వ గణిత తదితర అంశాలను నమూనాలు, ఆదర్శ శిశు పుస్తకాలు అందజేసింది. ప్రస్తుతం కేంద్రాల్లో చిన్నారుల ఆరోగ్యం కోసం మందుల పెట్టెలను అందించింది. ఐదంటే అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక వైద్యం చేయడానికి అవసరమయ్యే మందులు ఉన్నాయి. గత వైకాపా ప్రభుత్వం కేంద్రాలకు ఈ కిట్లు అందజేయకుండా అటకెక్కించింది. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చాక ఇప్పటికే రెండుసార్లు కిట్లు అందజేసింది. ✦ కొత్తపేట నియోజకవర్గంలోని రావులపాలెం, ఆత్రేయపురం ఆలమూరు, కొత్తపేట మండలాల్లో మొత్తం 57 గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల్లో మొత్తం 285 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. గర్భిణులు 1,241 మంది, బాలింతలు 1310 మంది, ఆరు నెలల్లోపు చిన్నారులు 1,269 మంది ఉన్నారు. కేంద్రాల్లో చిన్నారులు అనారోగ్యానికి గురైనా, ఆటపాటల్లో గాయపడినా ప్రాథమిక చికిత్స అందజేస్తారు. దీనిపై ఆయాలకు, అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు.

ఏయే ఔషధాలు ఉంటాయంటే..

చిన్నారులు కాలానుగుణ వ్యాధులు, చిన్నచిన్న ఆరోగ్య సమస్యలతో ఇబ్బంది పడటం సర్వసాధారణం. అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం అందించిన కిట్లలో 11 రకాల ఔషధాలు ఉన్నాయి. చేతుల శుభ్రతకు క్రిమిసంహారక ద్రావణం, కట్టు కట్టేందుకు రోలర్ బ్యాండేజ్, దూది, చుక్కల మందు, పారాసిటమాల్ బిళ్లలు, ఆయింట్‌మెంట్, దగ్గు, జలుబుకు సంబంధించిన సిరప్‌లను కిట్లలో అందుబాటులో ఉంచారు. ఏ ఔషధం ఎలా వాడాలి, ఎంత మోతాదులో పిల్లలకు ఇవ్వాలనే వివరాలను పెట్టెలోనే పొందుపరిచారు.

పిల్లలకు ఎంతో ఉపయోగం..

ప్రభుత్వం అందించిన ప్రథమ చికిత్స కిట్లు చిన్నారులకు ఎంతో ఉపయోగపడుతాయి. వీటిని వినియోగించడంపై కార్యకర్తలకు, ఆయాలకు అవగాహన కల్పించాం. మందులతోపాటు ప్రాథమిక వైద్యం అందించేలా సూచనలు చేశాం.
– ఎ.గజలక్ష్మి, సీడీపీవో, కొత్తపేట

బాధితులకు అండగా ఉంటాం

మామిడికుదురులో బాధిత కుటుంబాలకు దుస్తులు అందజేస్తున్న ఎంపీ హరీశ్‌మాధుర్ తదితరులు

మామిడికుదురు, న్యూస్‌టుడే: ఇళ్లు కాలిపోయి నిరాశ్రయులైన మామిడికుదురు ఆర్‌సెట్టి కాలనీలోని 14 కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అన్నివిధాల అండగా ఉంటుందని అమలాపురం ఎంపీ హరీశ్‌మాధుర్ అన్నారు. సోమవారం ఆయన కాలనీని పరిశీలించి బాధిత కుటుంబాలతో మాట్లాడారు. వారి నివాసాలకు ప్రస్తుతం రేకుల షెడ్ల నిర్మాణం జరుగుతోందని, అనంతరం నివేశన స్థలాలు కేటాయించి పక్కా ఇళ్ల నిర్మాణానికి రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్‌తో కలిసి శాశ్వత కార్యాచరణ చేపడతామన్నారు. నివేశన స్థలాల కేటాయింపులకు సంబంధించి ఉప తహసీల్దారు కె.శరణ్య, ఆర్.ఐ. ఇబ్రహీంతో మాట్లాడారు. వక్ఫ్ బోర్డు డైరెక్టర్ ముకరమ్ హుస్సేన్ ఆధ్వర్యంలో సమకూర్చిన దుస్తులు, దుప్పట్లు బాధిత కుటుంబాలకు ఎంపీ పంపిణీ చేశారు. సర్పంచి గోసే మోహిద్దీన్, సొసైటీ ఛైర్మన్ ఈలి శ్రీనివాస్, తెదేపా, జనసేన మండల అధ్యక్షులు బోనం బాబు, జాలెం శ్రీనివాసరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

సామగ్రి వితరణ.. మామిడికుదురు జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆశ్రయం పొందుతున్న బాధిత కుటుంబాలకు యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సమకూర్చిన దుస్తులు, వంట సామగ్రిని ఎంఈవోలు శ్రీనివాసరావు, వెంకన్నబాబు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు బి.చిరంజీవిరావు, సంఘ నాయకులు ఎం.సుబ్బారావు, ఎస్.పి.హెచ్.కేశవరావు, నాగేంద్రప్రసాద్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

30 వేల సభ్యత్వాల నమోదు లక్ష్యం

జనసేన పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేవ

మలికిపురం, న్యూస్‌టుడే: జనసేన పార్టీ సభ్యత్వ నమోదును ఈ సంవత్సరం 30 వేలపైగా చేయించడమే లక్ష్యమని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో 20 వేలు సభ్యత్వాలు నమోదుకాగా ఇప్పుడు 30 వేల వరకు చేసేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. దీనికి మండలాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకొని మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ శాఖల అధ్యక్షులు, పార్టీ బాధ్యులు, నాయకులు పనిచేయాలని కోరారు. ఈ నెల 26 నుంచి సభ్యత్వ నమోదు ప్రారంభించనున్నట్లు జనసేనాని పవన్‌కల్యాణ్ ప్రకటించారన్నారు. పార్టీ కోసం పని చేసే వారిని ఉద్యమి, సాధక్, ప్రదాతలుగా వర్గీకరించారని, ఆ మేరకు కార్యకర్తలు సభ్యత్వ నమోదులో పాల్గొనాలని ఎమ్మెల్యే కోరారు. ఎంపీపీ మేడిచర్ల సత్యవాణి, రాష్ట్ర కార్పొరేషను డైరెక్టరు, మండల పార్టీ అధ్యక్షుడు గుబ్బల ఫణికుమార్, దిరిశాల బాలాజీ పాల్గొన్నారు.

ఫైలేరియా కిట్లు పంపిణీ

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: జాతీయ ఫైలేరియా కార్యక్రమంలో భాగంగా సోమవారం మోరి పీహెచ్‌సీలో మోరి, వీవీమెరక గ్రామాలకు చెందిన 36 మంది వ్యాధిగ్రస్థులకు ఫైలేరియా కిట్లను డాక్టర్ శామ్యూల్‌ప్రణయ్ అందజేశారు. రాజోలు సబ్ యూనిట్ అధికారులు విజయ, ఆదినారాయణ, నాగరాజు, ప్రసాద్ మరియమ్మ, స్థానికులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174
ఉ॥ 10 - మ॥ 1 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట:90323 93884

స్పందనకు వందనం

తాగునీటి సరఫరా పునరుద్ధరణ

మామిడికుదురు: మాకనపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు సమీపంలో తాగునీటిని సరఫరా చేసే గొట్టం దెబ్బతిని నీరు వృథాగా పోతోందని స్థానికులు చెప్పిన సమస్యను సర్పంచి మద్దాల బాబూరావు, కార్యదర్శి డి.సురేష్ వద్ద ప్రస్తావించగా వెంటనే స్పందించారు. అక్కడి గొట్టాన్ని చక్కదిద్ది తాగునీటి సరఫరాను పునరుద్ధరించారు.

పరిసరాలు శుభ్రం

అంబాజీపేట: పుల్లేటికుర్రు పంచాయతీ పరిధిలోని మార్కెట్‌పాలెం, వ్యాఘ్రేశ్వరం, ప్రధాన వీధుల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేక ఇబ్బంది పడుతున్నామని స్థానికులు తెలిపిన సమస్యను సర్పంచి జల్లి బాలరాజు దృష్టికి తీసుకువెళ్లగా ఆయా ప్రాంతాలను శుభ్రం చేయించారు.

తొలగిన మురుగు

రావులపాలెం గ్రామీణం: రావులపాలెం మండలం గోపాలపురం డ్రెయిన్‌లో పూడిక తీయక మురుగునీరు నిలిచిపోతోంది. సమస్యను పంచాయతీ కార్యదర్శి సాయిపట్టాబిరామయ్య దృష్టికి తీసుకెళ్లగా పూడిక తీయించి నీరు నిలిచిపోకుండా చర్యలు తీసుకున్నారు.

ప్రజా రంజకంగా రాష్ట్ర బడ్జెట్: ఎమ్మెల్యే దేవ

మలికిపురం, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ రూపొందించిన రాష్ట్ర బడ్జెట్ ప్రజారంజకంగా ఉందని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. విశ్వేశ్వరాయపురంలోని క్యాంపు కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బడ్జెట్ సామాన్య ప్రజలకు ప్రయోజనకారిగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో జల్‌జీవన్‌మిషన్ పథకంలో నిధులున్నా ఖర్చు చేయకపోవడంతో ప్రజలకు తాగునీరు అందని దుస్థితి ఉండగా. . ప్రస్తుత బడ్జెట్‌లో రూ.4 వేల కోట్లు కేటాయించడంతో నియోజకవర్గంలో నాలుగు కొత్త పథకాలు ఏర్పాటు చేసుకోడానికి అవకాశం ఏర్పడిందన్నారు. పైపులైను, ట్యాంకుల నిర్మాణానికి వెసులుబాటు కలిగిందన్నారు. మరో 9 నెలల్లో ఇంటింటికీ స్వచ్ఛమైన రక్షిత మంచినీటి సరఫరాకు వీలు కలుగుతుందన్నారు. జలనవరుల శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని మురుగు నీటి కాలువల ప్రక్షాళన, పంట కాలువలను బాగు చేసుకోవచ్చన్నారు. సాస్కి నిధులతో పలు రహదారులు ఏర్పాటు చేసుకోవచ్చని, విద్యుత్తు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

అన్నిరంగాలకు అనువైన పద్దు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పద్దు సమాజంలో అన్నిరంగాలకు ఆమోదయోగ్యమైనదిగా ఉందని తెదేపా నియోజకవర్గ కో-కన్వీనర్లు మోకా ఆనందసాగర్, దాసరి వీరవెంకటసత్యనారాయణ అన్నారు. సోమవారం పి.గన్నవరంలోని తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వీరు మాట్లాడుతూ రైతులు, యువత, వ్యాపార, పారిశ్రామిక.. ఇలా అన్నిరంగాల పురోగతిని కాంక్షించేలా బడ్జెట్‌ను రూపకల్పన చేయడంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక శ్రద్ధ వహించారని అన్నారు. వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు సయ్యపురాజు సత్తిబాబురాజు, అంబటి భూలక్ష్మి, ఏఎంసీ ఛైర్మన్ చిట్టూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెదేపా రాష్ట్రఅధికార ప్రతినిధి ఆనందసాగర్, నియోజకవర్గ కో-కన్వీనర్ వీరవెంకటసత్యనారాయణ

మైనారిటీల సంక్షేమానికి ప్రాధాన్యం

సమావేశంలో మాట్లాడుతున్న ముకరమ్ హుస్సేన్

మామిడికుదురు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో మైనారిటీల అభివృద్ధి, సంక్షేమానికి అత్యధికంగా రూ. 6,090 కోట్లు ప్రతిపాదించడంతో అన్ని ప్రయోజనాలు సాకారమవుతాయని వక్ఫ్ బోర్డు రాష్ట్ర డైరెక్టర్ ముకరమ్ హుస్సేన్ అన్నారు. నగరంలో సోమవారం జరిగిన ముస్లిం మైనారిటీ జిల్లా ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మైనారిటీల సంక్షేమానికి సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చిత్తశుద్ధితో సేవలు అందిస్తున్నారన్నారు. మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ మీరాషరీఫ్, ఉపాధ్యక్షుడు సుభాన్, నాయకులు సాదక్‌హుస్సేన్, మీర్ కరం అలీ, ముజావర్ కల్బెఅబ్బాస్, రహమతుల్లా షరీఫ్, అబ్రార్ హుస్సేన్, ఆగా హుస్సేన్, రజా అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువల్లో.. మురుగు తూరలు

మలికిపురం, మొండికోడు పంట కాలువల్లోకి సమీప గృహాలు, దుకాణాలకు సంబంధించిన మురుగు తూరలను పెట్టడంతో సాగునీరు కలుషితమై దుర్వాసన వెదజల్లుతోంది. వినాయకుడి ఆలయం వద్ద నివాసితులు ఇబ్బంది పడుతున్నారు. కాలువల్లో నీటి మట్టం లేకపోవడంతో సమస్య తీవ్రంగా ఉంది. నీరు విడుదల చేస్తే మురుగు కొట్టుకుపోతుందని స్థానికులు అంటున్నారు. దీనిపై జలవనరుల శాఖ ఏఈ రమేశ్‌బాబును వివరణ కోరగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, మలికిపురం

అజాగ్రత్తగా ఉంటే.. కాలువలోకే..

ఆత్రేయపురం మండలం లొల్ల నుంచి ర్యాలి వెళ్లే ర.భ. రోడ్డులో అమలాపురం కాలువ చెంతన అంచు ప్రమాదకరంగా మారింది. ఇక్కడ వాహనాలు మలుపు తిరిగే సమయంలో నేరుగా పక్కనే ఉన్న మురుగు కాలువలోకి జారిపోయే అవకాశం ఎక్కువగా ఉంది. ఆ ప్రాంతంలో ప్రమాద హెచ్చరిక బోర్డు, రేడియం స్టిక్కర్లు లేవు. పలువురు పడిపోయి గాయాలపాలయ్యారు. ఈ విషయాన్ని సంబంధిత డీఈ రాజేంద్ర దృష్టికి తీసుకువెళ్లగా ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

చట్రాలు ఛిద్రమైనా పట్టదా!

మామిడికుదురు ప్రభుత్వ బాలుర వసతిగృహంలో సుమారు 80 మంది విద్యార్థులు ఉన్నారు. గత ఏడాది గుమ్మాలు, కిటికీలకు వేసిన దోమతెరల చట్రాలు చాలావరకు ఛిద్రమయ్యాయి. దీంతో దోమలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు ఆవేదన చెందుతున్నారు. నాసిరకంగా ఉండడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని తల్లిదండ్రులు చెబుతున్నారు. ఈ విషయంపై వసతిగృహ సంక్షేమాధికారి ప్రవీణ్‌కుమార్‌ను వివరణ కోరగా వాటిస్థానే కొత్తవి ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

సచివాలయ భవనం.. అసంపూర్తి నిర్మాణం

మాచవరం పంచాయతీ పరిధి కొర్లపాటివారిపాలెంలో గ్రామ సచివాలయ భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. వైకాపా పాలనలో రూ.లక్షల వ్యయంతో భవన నిర్మాణం చేపట్టారు. స్థానికంగా ఉన్న ఓ ప్రభుత్వ భవనంలో ఇక్కడి గ్రామ సచివాలయాన్ని నిర్వహిస్తున్నారు. మిగిలిన పనులు పూర్తిచేసి భవనాన్ని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై డీప్యూటీ ఎంపీడీవో కె.శ్రీనివాస్‌ను వివరణ కోరగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

వంతెన శిథిలం.. భయంతో ప్రయాణం..

కడలి చొప్పెలవారిమెరక మురుగు కాలువపై ఉన్న ప్రధాన వంతెన శిథిలావస్థకు చేరింది. వంతెన కింది భాగంలో పెచ్చులు ఊడి ప్రమాదకరంగా ఉంది. సుమారు ఏడు గ్రామాలకు చెందిన ప్రజలు ఈ వంతెన పైనుంచే రాజోలుకు రాకపోకలు సాగిస్తుంటారు. ప్రయాణికులతో నిత్యం రద్దీగా ఉండే ఇది ఎప్పుడు కూలుతుందోనని వాహన చోదకులు భయపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కొత్త వంతెన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, రాజోలు

చిన్నారి వైద్యానికి ఆర్థికసాయం

అంబాజీపేట, న్యూస్‌టుడే: ముక్కామలలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్రాథమిక పాఠశాల విద్యార్థి కొల్లి ప్రశాంత్ కంటి వైద్యం నిమిత్తం మండల యూటీఎఫ్ నాయకులు రూ.35 వేలు ఆర్థికసాయాన్ని తల్లిదండ్రులకు సోమవారం అందజేశారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి.వి.రమణ, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు, మండలశాఖ గౌరవాధ్యక్షుడు పితాని శ్రీనివాసరావు, అధ్యక్షుడు ఎం.సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పి.వి.విశ్వప్రసాద్, కోశాధికారి బి.ఆర్.ఎల్.ప్రసాద్, జిల్లా కౌన్సిలర్ గుబ్బల రాంబాబు, సెక్రటేరియట్ సభ్యులు పాల్గొన్నారు.

రాజోలులో బంగారం, నగదు చోరీ

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలు ర.భ.శాఖ అతిథిగృహం సమీపంలోని పోతాబత్తుల హరిబాబు ఇంట్లో ఆదివారం రాత్రి దొంగలు చొరబడి బీరువాలోని 17 గ్రాముల బంగారం, నగదు ఎత్తుకెళ్లారని ఎస్సై బి.రాజేష్‌కుమార్ తెలిపారు. ఇంట్లో వారు ఊరెళ్లి తిరిగి వచ్చి చూడగా తాళాలు బద్దలుకొట్టి ఉన్నాయన్నారు. సమీపంలో ఉన్న కొందరు వ్యక్తులు దొంగలను పట్టుకునేందుకు ప్రయత్నించగా పారిపోయారన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

వీబీ జీ రామ్ జీ పథకం రద్దు కోరుతూ ధర్నా

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వీబీ జీ రామ్ జీ పథకాన్ని రద్దు చేయాలని కోరుతూ సఖినేటిపల్లి మండల ఉపాధి పథకం కార్మికులు సోమవారం ఎంపీపీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. కోట్లాది మందికి ఉపాధి కల్పిస్తున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి కొత్త పథకాన్ని తీసుకు రావడం అన్యాయమని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏడిద రాజేష్ అన్నారు. కొత్త పథకంలో 125 రోజుల పని హామీకి, నిరుద్యోగ భృతికి చట్టబద్ధత లేదన్నారు. ఈ పథకం అన్ని ప్రాంతాలకు ఒకేలా వర్తించదని తెలిపారు. దీనిపై కార్మికులకు అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపి ఎంపీడీవో సూర్యనారాయణ, ఏపీవో ప్రసాద్‌లకు వినతిపత్రం అందజేశారు. కొంకిని రాజామణి, ముత్యాల శ్రీనివాసరావు, చింతాశ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న ఉపాధి కార్మికులు

రావులపాలెంలో నినాదాలు చేస్తున్న వీఆర్వోలు

పని ఒత్తిడితో ఇక్కట్లు

రావులపాలెం పట్టణం: తమ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర వీఆర్వో సంఘం ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం వీఆర్వోలు నిరసన తెలిపారు. మధ్యాహ్నం భోజన విరామ సమయంలో రావులపాలెం తహసీల్దారు కార్యాలయం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నినాదాలు చేశారు. పని ఒత్తిడి తగ్గించాలని, జాబ్‌చార్ట్ ప్రకారం విధులు నిర్వహించేలా చూడాలని కోరారు.

అంబాజీపేట: జాబ్‌చార్టులో స్పష్టత లేకుండా ఒకేసారి అన్ని పనులు చేయడం వల్ల పని ఒత్తిడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అంబాజీపేట మండల వీఆర్వోలు, వీఆర్వైలు, విలేజ్ సర్వేయర్లు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం వీరు నల్లబ్యాడ్జీలు ధరించి ఆందోళన చేశారు. వీఆర్వోల సంఘం నాయకులు జి.కోమలి, జి.నాగలక్ష్మి, జి.సత్యనారాయణ, రమేష్, బొంతు సత్యనారాయణ పాల్గొన్నారు.

బోర్డు కనిపించకుండా చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

మామిడికుదురు, న్యూస్‌టుడే: పాశర్లపూడి గ్రామ సచివాలయం-2 భవనంపై గత ప్రభుత్వం అమలు చేసిన నవరత్నాల పేరుతో ఉన్న బోర్డు కనిపించకుండా స్థానిక అధికారులు కాగితాలు అతికించారు. పూర్తిగా రంగు వేసి బోర్డు కనిపించకుండా చేస్తామన్నారు.

ఆరోగ్య కార్డుల పంపిణీకి కార్యాచరణ

మామిడికుదురు, న్యూస్‌టుడే: గ్రామాల్లో ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ఆధ్వర్యంలో 104 ఆరోగ్య రథం ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారన్న కథనంపై పీహెచ్‌సీ వైద్యులు స్పందించారు. కూటమి ప్రభుత్వం కొత్తగా ముద్రించిన 104 ఆరోగ్య రథం సిటిజన్ హెల్త్ కార్డులను అందజేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో రైతు మృతి

ఆలమూరు: చెముడులంక వద్ద జాతీయ రహదారిపై వాహనం ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడిన అదే గ్రామానికి చెందిన రైతు దూలం వెంకటేశ్వర్లు (53) రావులపాలెంలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారని ఎస్సై జి.నరేష్ తెలిపారు. ఆదివారం రాత్రి పొలం నుంచి ఇంటికి వెళ్తూ జాతీయ రహదారి దాటుతుండగా రావులపాలెం నుంచి ర్యాజమహేంద్రవరం వైపు వెళ్తున్న వ్యాన్ ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. కుటుంబ సభ్యులు రావులపాలెం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. వెంకటేశ్వర్లుకు తల్లి, భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్దకుమారుడికి వివాహం కాగా చిన్నకుమారుడు, భార్య, తల్లి ఆయనపై ఆధారపడి ఉన్నారు.

కలుపు మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతూ..

అంబాజీపేట: సమస్యలను భరించలేక కలుపు మందు తాగిన అంబాజీపేట నెల్లివారిపేటకు చెందిన నక్కా రవికుమార్(48) కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందినట్లు పోలీసులు సోమవారం తెలిపారు. ఈ నెల 14న అంబాజీపేట ఆర్టీసీ బస్టాండు వద్ద కలుపు మందు తాగాడు. అతడి బంధువులు, స్థానికులు చికిత్స నిమిత్తం అమలాపురంలోని ఆసుపత్రికి, అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కాకినాడలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అతడి కుమారుడు రామోజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని హెచ్‌సీ వి.సత్యనారాయణ తెలిపారు.

అన్నదాతలకు భరోసా.. రాజముద్రతో పాస్‌పుస్తకం

గ్రామాల్లో కొనసాగుతున్న పంపిణీ

– న్యూస్‌టుడే అంబాజీపేట, రాజోలు

గత వైకాపా పాలనలో పట్టాదారు పాస్‌పుస్తకాలు, సర్వే రాళ్లపై అప్పటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిత్రాలను ముద్రించడంపై రైతుల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వచ్చింది. అధికారంలోకి వచ్చిన వెంటనే వీటిని రద్దు చేస్తామని సార్వత్రిక ఎన్నికల ముందు కర్షకులకు కూటమి నాయకులు హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం రావడంతో గ్రామాల్లో రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేస్తున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతోంది.

పొదలాడలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకం అందజేస్తున్న తహసీల్దార్ భాస్కర్

కర్షకులకు మేలు..

రీసర్వే ఆధారంగా జారీ చేసిన నూతన పట్టాదారు పాసుపుస్తకం కర్షకులకు అనేక విధాలుగా ఉపయోగపడుతుంది. రైతులకు తమ భూమిపై స్పష్టమైన చట్టబద్ధమైన యాజమాన్య హక్కు లభిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థల నుంచి పంట, వ్యవసాయ రుణాలు సులభంగా పొందే అవకాశం ఉంది. వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రాయితీలు పొందేందుకు ప్రధాన ఆధారంగా ఉపయోగపడుతుంది. భూమి కొనుగోలు, విక్రయాలు, బదలాయింపుల సమయంలో అధికారికపత్రంగా ఉంటుంది. రాజోలు, పి.గన్నవరం నియోజకవర్గాల్లో తొలి విడతగా కొన్ని గ్రామాలను ఎంపిక చేసి ప్రతి నెలా 2 నుంచి 9వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి భూ యజమానులకు హక్కుపత్రం, పట్టాదారు పాసుపుస్తకాలను అధికారులు అందజేస్తున్నారు. రాజోలు మండలం చింతలపల్లిలో 1,003, బి.సావరంలో 431, అంబాజీపేట మండలం మొసలపల్లిలో 330, పి.గన్నవరం మండలం కారుపల్లిపాడులో 29 మంది భూయాజమానులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు.

చట్టబద్ధమైన ప్రక్రియ..

భూయాజమానులకు రాజముద్రతో కూడిన భూమి యాజమాన్యపు హక్కుపత్రం, పట్టాదారు పాసుపుస్తకం ఉంటే వివిధ రకాలుగా మేలు జరుగుతుంది. తొలి విడతలో ఎంపిక చేసిన గ్రామాల్లో వీటిని అందజేస్తున్నాం. గ్రామస్థాయిలో పరిశీలించిన తరువాత అన్ని వివరాలు సక్రమంగా ఉంటేనే అన్నదాతలకు అందిస్తున్నాం. – మాధవి, ఆర్డీవో, అమలాపురం

శివాలయ నిర్మాణానికి విరాళం

సభ్యులకు చెక్కు అందిస్తున్న దాత సూర్యప్రకాశరావు

మలికిపురం, న్యూస్‌టుడే: మేడిచర్లపాలెంలో దేవదేవ విశ్వేశ్వర ట్రస్టు ఆధ్వర్యంలో చేపట్టిన శివాలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన మేడిచర్ల కనకసూర్యప్రకాశరావు రూ.లక్ష విరాళం సమకూర్చారు. గ్రామంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ట్రస్టు సభ్యులకు చెక్కు అందజేశారు.

ఘనంగా యువగణపతి వార్షికోత్సవం

అంబాజీపేట, న్యూస్‌టుడే: అంబాజీపేటలోని యువగణపతి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా చేపట్టిన ఏకాహం సోమవారం ఉదయం వరకు సాగింది. భక్తులకు అన్నసమారాధన చేశారు.

భక్తిప్రపత్తులతో ప్రభోత్సవం

మామిడికుదురు: మొగలికుదురు పరిధి జగన్నపేటలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామివారి ఆలయంలో సోమవారం విశేషార్చనలు, ప్రత్యేక పుష్పాలంకరణలు జరిగాయి. మంగళవాయిద్యాలు, బాణసంచా కాల్పుల నడుమ స్వామివారికి ప్రభోత్సవం, నంది వాహన సేవను వేడుకగా నిర్వహించారు. భక్తులు స్వామివారి దివ్య నామస్మరణతో నిప్పులగుండంపై నడిచారు. ఆలయ ఛైర్మన్ కారుపర్తి కోటేశ్వరరావు సిద్ధాంతి, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

ఆర్డీవో కార్యాలయ పీజీఆర్ఎస్‌కు 6 అర్జీలు

రామచంద్రపురం: రామచంద్రపురం పట్టణంలో ప్లాస్టిక్ వాడకం రోజురోజుకూ పెరిగిపోతోందని, వెంటనే స్పందించి నిషేధించాలని న్యాయవాది గాలింకి చిట్టిబాబు తదితరులు ఆర్డీవో కార్యాలయంలో సోమవారం పీజీఆర్ఎస్‌లో వినతిపత్రం సమర్పించారు. సోమవారం ఆర్డీవో డి.అఖిల నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో మొత్తం ఆరు అర్జీలు వచ్చాయి. కె.గంగవరం మండలం కుందూరు గ్రామం, రామచంద్రపురం మండలం ఉట్రుమిల్లిలో భూమిని రీసర్వే చేసి ఇప్పించాలని రెండు అర్జీలు, రామచంద్రపురం మండలంలో ఇంటి స్థలం ఇప్పించాలని రెండు అర్జీలు, ఇంటి నిర్మాణానికి అనుమతి మంజూరు చేయాలని మరో అర్జీ వచ్చింది. వాటిని ఆయా శాఖల అధికారులకు పంపించి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆర్డీవో పేర్కొన్నారు.

రైతుబజార్‌లో కూరగాయల ధరలు (కిలో రూ.లలో)

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం పట్టణంలోని రైతుబజార్‌లో నిన్నటి కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమాటా: 16, వంగ(నలుపు/తెలుపు): 28/32, బెండ: 36, పచ్చిమిర్చి: 45, కాకర: 40, బీర: 32, క్యాలీఫ్లవర్: 25, క్యాబేజీ: 20, క్యారెట్: 30, దొండ: 45, బంగాళదుంప: 20, ఉల్లి: 18/25, గోరుచిక్కుళ్లు: 38, దోస: 28, చిక్కుడు: 35, చామదుంప: 36, కంద: 54, బీట్‌రూట్: 30, కీరదోస: 29, అల్లం: 75, క్యాప్సికం: 75, చిలకడదుంప: 35/40, గుమ్మడి: 34, ఉసిరి: 80, ముల్లంగి: 40, ఆనప: 18, పొట్ల: 20, అరటి: 6, మునగ: 15, కొత్తిమీర కట్ట: 8, కొబ్బరికాయ: 25.

మేమున్నాం.. మీకు తోడుగా

సమస్య: గొల్లగూడెం బైపాస్‌రోడ్డు మురుగు కాలువలో చుట్టుపక్కల వారు ప్లాస్టిక్ వ్యర్థాలను వేస్తున్నారు. **- నాయుడు, వ్యాపారి**

సమస్య: కాలేజీ రోడ్డులో స్కూల్ పక్కన వ్యర్థాలు పడేస్తున్నారు. దీనిపై గతంలో ఫిర్యాదు చేశాం. **- రాయుడు, స్థానికుడు**

సమస్య: శ్రీరామపురం శివారు రోడ్డులో చెత్త పేరుకుపోయింది. **- శ్రీనుబాబు, స్థానికుడు**

సమస్య: గొల్లగూడెం భాస్కరనగర్ మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. దోమలతో ఇబ్బందులు పడుతున్నాం. **- చినబాబు, వ్యాపారి**

స్పందనకు వందనం

సమస్య: మార్కెట్‌లో చేపల వ్యర్థాలు తొలగించకపోవడంతో అపరిశుభ్రంగా మారింది. వ్యాధులొసోకేలా ఉన్నాయి. **- లీలమ్మ, వ్యాపారి**

పరిష్కారం: ఆయా వార్డుల సచివాలయ కార్యదర్శులు స్పందించారు. సిబ్బందితో వ్యర్థాలు తొలగించి బ్లీచింగ్ చల్లించారు. ఎవరైనా మురుగు కాలువ, రోడ్డుపై చెత్త, వ్యర్థాలు వేస్తే జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

- న్యూస్‌టుడే, అమలాపురం పట్టణం

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
అమలాపురం పట్టణం: 79939 35935, గ్రామీణం: 91000 20948
అల్లవరం: 91548 46718, ముమ్మిడివరం: 80085 74166
కాట్రేనికోన: 79950 67044 ఉప్పలగుప్తం: 91548 46716

ఏళ్లుగా తిరుగుతున్నాం.. వేదన తీర్చండి..!

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

సమస్యల పరిష్కారానికి స్థానిక అధికారులకు తెలిపినా మోక్షం కలగడం లేదని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌కు వచ్చినట్లు పలువురు అర్జీదారులు తెలిపారు. సోమవారం అమలాపురంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా పలువురు అర్జీలు ఇచ్చేందుకు వచ్చారు. ఈ సందర్భంగా తమ సమస్యలను ఏకరవు పెట్టారు. ఇప్పటికైనా పట్టించుకోవాలని విన్నవించారు.

నాలుగు నెలలుగా ఆచూకీ లేదు

మాది అల్లవరం మండలం గోడితిప్ప గ్రామం. మా కుమార్తె వనమాడి వీరధనలక్ష్మి గత అక్టోబరు 18 నుంచి కనిపించడం లేదు. అల్లవరం పోలీసులకు ఫిర్యాదు చేశాం. నాలుగు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఆచూకీ లభ్యం కాలేదు. ఎన్నిసార్లు అడుగుతున్నా పరిశీలిస్తున్నామని చెబుతున్నారే తప్ప, సమాచారం మాత్రం లభ్యం కావడం లేదు. మా కుమార్తె ఆచూకీ కనుగొనాలి.

పదేళ్లుగా ఇబ్బందులు పడుతున్నాం

మేము అమలాపురం మండలం భట్లపాలెం నివాసితులం. కొన్నేళ్లుగా తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ప్రభుత్వ కొళాయిల నుంచి వచ్చే తాగునీరే ఆధారం. గ్రామంలో కొంతమంది అనధికారిక విద్యుత్తు మోటార్లు బిగించి తాగునీటిని ఇంటిపై ఉన్న ట్యాంకులకు మళ్లిస్తున్నారు. దీంతో శివారు ప్రాంతాల వారికి రావడం లేదు. అధికారులు స్పందించాలి.

స్థలం క్రమబద్ధీకరణకు రుసుము చెల్లించినా..

నా పేరు ఈపురి వెంకటసుబ్బరాజు, అమలాపురం మండలం భట్నవిల్లి గ్రామం. గతంలో స్థానికంగా ఓ లేఔట్‌లో ఇంటిస్థలం కొనుగోలు చేశాను. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఎల్ఆర్ఎస్ పథకంలో భాగంగా క్రమబద్ధీకరించుకునేందుకు రుసుము చెల్లించాను. 3 నెలలుకావస్తున్నా ఇప్పటివరకు అధికారులు క్రమబద్ధీకరించకుండా ఆన్‌లైన్‌లో పెండింగ్‌లోనే ఉంచారు. అముడా కార్యాలయ అధికారులను అడుగుతుంటే నిర్లక్ష్యంగా సమాధానమిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అనుమతులు మంజూరు చేయాలి.

పంటలను నాశనం చేస్తున్నాయి

మేమంతా అమలాపురం మండలం చిందాడగరువుకు చెందిన రైతులం. ఇటీవల గ్రామంలో రాత్రి సమయంలో ఇతర ప్రాంతాల నుంచి ఆబోతులను తీసుకువచ్చి వదిలేస్తున్నారు. అవి మనుషులు, ఆవులపై దాడికి పాల్పడుతున్నాయి. పొలాల్లో ప్రవేశించి పంట ధ్వంసం చేస్తున్నాయి. అధికారులు స్పందించి ఆబోతుల బెడద తొలగించాలి.

బాధితులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్సీ రాజశేఖరం

సీఎం సహాయ నిధితో పేదలకు మేలు

ఐ.పోలవరం, ముమ్మిడివరం, న్యూస్‌టుడే: ప్రజలకు అత్యవసర సమయంలో ఆర్థిక సాయం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం అన్నారు. మురమళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద తెదేపా జిల్లా అధ్యక్షుడు గుత్తుల సాయితో కలిసి సోమవారం 18 మంది లబ్ధిదారులకు రూ.19,78,954 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చెల్లి అశోక్, తాడి నరసింహారావు, అర్ధాని శ్రీనివాసరావు, కట్టా సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు. ● ముమ్మిడివరం నగర పంచాయతీ క్రాపచింతలపూడి 15వ వార్డుకు యేడిద సూర్యకళ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2,07,434 చెక్కును ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, జిల్లా తెదేపా అధ్యక్షుడు గుత్తుల సాయి ఆమె కుటుంబ సభ్యులకు అందజేశారు. మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, చెల్లి అశోక్, తాడి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

జేఈఈలో విద్యార్థిని ప్రతిభ

రామచంద్రపురం, న్యూస్‌టుడే: జేఈఈ సెషన్-1లో 97.5 పర్సంటైల్ సాధించి తమ విద్యార్థిని పి.వి.వి.ఎస్.ఎస్.సంజన ప్రతిభ చాటిందని రామచంద్రపురం మోడరన్ విద్యా సంస్థల అధినేత జి.వి.రావు తెలిపారు. రామచంద్రపురం హసనబాద గ్రామానికి చెందిన సంజన 10వ తరగతి వరకు హసనబాద జడ్పీ హైస్కూల్‌లో చదివి ఇంటర్ తమ కళాశాలలో చదువుతోందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చదువుకుని 97.5 పర్సంటైల్ సాధించిన ఆమెను అభినందించారు.

తెదేపాలో చేరిన వైకాపా కార్యకర్తలు

పార్టీలో చేరిన వారితో మంత్రి సుభాష్

పామర్రు, రామచంద్రపురం: తెదేపా, కూటమి ప్రభుత్వానికి ఆదరణ పెరుగుతోందని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. కె.గంగవరం మండలం కోట శివారు రాజవైరు గ్రామంలో 50 మందికిపైగా వైకాపా ముఖ్య కార్యకర్తలు సోమవారం తెదేపాలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి మంత్రి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు మేడిశెట్టి రవికుమార్, రామచంద్రపురం మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అక్కల రిష్వంత్‌రాయ్, తెదేపా సీనియర్ నాయకులు ముళకల రామచంద్రరావు, విశ్వేశ్వరరావు, కాటే సుబ్రహ్మణ్యం, తరపట్ల ఆనందరావు, బలుసు శివప్రసాద్, దంగేటి నాగేశ్వరరావు, జుత్తుక శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు. ● రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ద్రాక్షారామకు చెందిన కోడూరి శ్రావణకుమార్‌కు మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు.

కాజులూరు: అభివృద్ధి.. సంక్షేమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మండలంలో సోమవారం రూ.2.40 కోట్లతో పలు రహదారుల అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఉండూరు వంతెన నుంచి పటవల వరకు రూ.2 కోట్లతో రహదారి నిర్మాణం, చేదువాడ వంతెన నుంచి అప్రోచ్‌రోడ్డు వరకూ రూ.4 లక్షలతో నిర్మించే రహదారి పనులను ఆయన ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధికి రహదారులను పటిష్ఠంగా నిర్మిస్తున్నామని చెప్పారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

ఉప్పలగుప్తం: చల్లపల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు మంగళవారం విద్యుత్తు సరఫరా నిలిచిపోనుందని ఆ శాఖ అమలాపురం ఈఈ కె.రాంబాబు సోమవారం తెలిపారు. చల్లపల్లి, ఎస్.యానాం, వాసాలతిప్ప, నక్కారామేశ్వరం, జగ్గరాజుపేట గ్రామాలకు ఉదయం 9 నంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

ఐ.పోలవరం: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు అన్నారు ఐ.పోలవరంలోని శ్రీ బాలయోగి కాలనీలో రూ.60 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. జిల్లా, మండల తెదేపా అధ్యక్షులు గుత్తుల సాయి, సాగిం రాజు సూరిబాబు రాజు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు పాల్గొన్నారు. ● కాట్రేనికోనకు చెందిన చిత్రకారుడు ఆకొండి అంజి గీసిన చిత్రపటాన్ని ఎమ్మెల్యేకు మురమళ్లలో అందించారు. అంజిని ఎమ్మెల్యే అభినందించారు.

పట్టించుకోకుంటే ఇంతే..

మండలంలోని పల్లంకుర్రు శివారు మచ్చారవారి పేటలో ప్రధాన రోడ్డు నుంచి ఏటిగట్టు వరకు నిర్మించిన సీసీ రోడ్డు అధ్వానంగా తయారైంది. రోడ్డు పొడవునా బీటలు తీసి ఐదారేళ్ల కాలం నుంచి పాడవుతోంది. అవసరమైన మరమ్మతులు చేపట్టకపోతే మరింత పాడయ్యే అవకాశం ఉందని, సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కాట్రేనికోన

నిర్మాణం పూర్తయ్యేనా?



గత ప్రభుత్వ హయాంలో నాడు-నేడు రెండో విడతలో భాగంగా దొంతికుర్రు జడ్పీ ఉన్నత పాఠశాలలో చేపట్టిన సౌచాలయాల నిర్మాణం సుమారు మూడేళ్లుగా మధ్యలోనే నిలిచిపోయింది. స్లాబ్ వేశాక గోడలు సగం ఎత్తున నిర్మించి వదిలేశారు. మిగిలిన పనులు పూర్తి చేయాల్సి ఉండడంతో, పాత వాటినే విద్యార్థులు వినియోగిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నిర్మాణాన్ని పూర్తిచేయాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కాట్రేనికోన

అసంపూర్తిగా ఆరోగ్య కేంద్రం..

ఎన్.కొత్తపల్లిలో ఆయుష్మాన్ భారత్ హెల్త్, వెల్‌నెస్ సెంటర్ పనులు చివరి దశలో నిలిచిపోయాయి. గత ప్రభుత్వ హయాంలో దీని నిర్మాణాన్ని ప్రారంభించారు. ప్రస్తుతం వైద్యసిబ్బంది అరకొర వసతులు ఉన్న అద్దె భవనంలో విధులు నిర్వర్తిస్తున్నారు. అధికారులు చొరవ చూపి భవనాన్ని పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు. దీనిపై పీఆర్ ఏఈ రాధాకృష్ణను అడుగగా పనులు త్వరలో చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

క్రీడా పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

యానాం, న్యూస్‌టుడే: ప్రాంతీయ స్థాయి అంతర పాఠశాలల క్రీడా పోటీల్లో రీజెన్సీ పబ్లిక్ స్కూలు విద్యార్థులు 50 బహుమతులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు ప్రసాదరావు సోమవారం తెలిపారు. చదరంగం, క్యారమ్స్, బ్యాడ్మింటన్, యోగా, బాల్ బ్యాడ్మింటన్ అండర్-14, 17 విభాగాలలో బాల, బాలికల జట్లు ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారని అన్నారు. ప్రాంతీయ స్థాయి, రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మొదటి స్థానం సాధించి, యానాం ఛాంపియన్‌షిప్‌ను గెలవడంలో కీలకపాత్ర పోషించిన దోమా స్వాతి పూర్ణితను సత్కరించారు. విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్న పీటీ బొట్టా శ్రీనివాస్‌ను ప్రత్యేకంగా అభినందించారు.

తాగునీటి కిట్టు.. ముట్టుకుంటే ఒట్టు!

• సచివాలయాల్లో మూలకు చేరిన వైనం

న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

గ్రామాల్లో తాగునీటి నాణ్యత పరీక్షల కోసం ఇచ్చిన కిట్లను సచివాలయాల్లో మూలకు చేర్చారు. గతంలో అరకొరగా వినియోగించినా ప్రస్తుతం పూర్తిగా పక్కన పెట్టేశారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంతాల్లో రక్షిత పథకాల నిర్వహణ తీరు అధ్వానంగా ఉంది. ఇలాంటి తరుణంలో నీరు కలుషితమయ్యే ముప్పు ఎక్కువ. ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నప్పటికీ అవేమీ పట్టించుకోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఒకటి రెండు చోట్ల తప్ప

అమలాపురం నియోజకవర్గంలోని అమలాపురం గ్రామీణం, పట్టణం, అల్లవరం, ఉప్పలగుప్తం, ముమ్మిడివరం నియోజకవర్గంలో ముమ్మిడివరం నగర పంచాయతీ, ముమ్మిడివరం, కాట్రేనికోన, ఐ.పోలవరం మండలాలు ఉన్నాయి. వీటి పరిధిలోని 147 సచివాలయాలకు గతంలో తాగునీటి నాణ్యత పరీక్షలు చేసేందుకు కిట్లను అందించారు. వీటిని మూలకు చేర్చిన దాఖలాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. రెండు నియోజకవర్గాల్లోనూ ఒకరిద్దరు తప్ప ఎక్కడా ఈ పరీక్షలు చేయడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.

కిట్‌లోని వివిధ రకాల రసాయనాలు

9 రకాల పరీక్షలకు అవకాశం..

ఫీల్డ్ టెస్టింగ్ కిట్లతో తొమ్మిది రకాల నీటి నాణ్యత పరీక్షలు తెలుసుకునేందుకు అవకాశం ఉంది. గాఢత, ఆమ్లాలు, క్షారాలు, ఉప్పు, ఫ్లోరైడ్ శాతం, ఇతర లవణాలను తెలుసుకోవచ్చు. సాధారణంగా నీటిలో గాఢత, ఆమ్లాలు, క్షారాలు ఎక్కువగా ఉంటే కడుపునొప్పి వంటి అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. ఈ పరీక్షల ద్వారా నీటిశుద్ధి ఎంతమేరకు చేయాలో తెలుసుకునేందుకు అవకాశాలున్నాయి.

తప్పనిసరిగా చేయాల్సిందే..

ఫీల్డ్ టెస్టింగ్ కిట్లను తప్పనిసరిగా వినియోగించి పరీక్షలు చేయాలి. పరీక్షలు చేస్తేనే తాగునీరు ఏవిధంగా ఉందో తెలుసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఇప్పటికే పలు సచివాలయాల్లో చేస్తున్నారు. ఇంజినీరింగ్ సహాయకులకు సూచనలు చేసి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడతాం. - రాజన్, ఈఈ, ఆర్‌డబ్ల్యూఎస్

లింగోద్భవ అభిషేకాలు

కోటిపల్లి ఛాయా సోమేశ్వర స్వామికి లక్ష బిల్వార్చన

పామర్రు, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రముఖ శైవక్షేత్రం కోటిపల్లి, పామర్రు శివాలయాల్లో ఆదివారం అర్ధరాత్రి లింగోద్భవ కాలంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కోటిపల్లిలో అభిషేకం అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్తలైన పూసపాటి వారి పేరిట లక్ష బిల్వార్చన జరిపించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని హరహర మహాదేవా.. శంభోశంకర అంటూ మిన్నంటేలా శివనామస్మరణ చేశారు. తెల్లవారుజామున మూడు గంటల వరకు అభిషేకం, పామర్రులో జ్యోతిర్లింగార్చన కనులపండువగా సాగాయి.

ఆకట్టుకున్న పామర్రు మల్లీశ్వర స్వామి అలంకరణ

భక్తి భావన అలవర్చుకోవాలి

బాల బ్రహ్మానంద సరస్వతికి సత్కారం

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ భక్తి భావనలు అలవర్చుకుని ఆధ్యాత్మిక చింతనతో మెలిగినపుడే పరిపూర్ణులవుతారని నైమిశారణ్య పీఠాధిపతి బాల బ్రహ్మానంద సరస్వతి అన్నారు. మురమళ్లలోని శ్రీభద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయం వద్ద మహా శివరాత్రి మహోత్సవాల్లో భాగంగా సోమవారం ఆయన ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. శివతత్త్వం, సనాతన ధర్మ విశిష్టత, వేదాలు, గ్రంథాల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మన్ దాట్ల రామ కృష్ణంరాజు, అసిస్టెంట్ కమిషనర్ వి.సత్యనారాయణ ఉన్నారు.

పదిహేనేళ్ల అభివృద్ధి లక్ష్యం: మల్లాడి

యానాం, న్యూస్‌టుడే: వచ్చే ఐదేళ్ల వ్యవధిలో 15ఏళ్లలో జరగాల్సిన అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తన రాజకీయ నిర్ణయం ఉంటుందని దిల్లీలో పుదుచ్చేరి ప్రభుత్వం ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు స్పష్టం చేశారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో 'మల్లాడి యువగళం' పేరిట స్థానిక యర్రా గార్డెన్‌లో సోమవారం రాత్రి బహిరంగ సభ ఏర్పాటు చేశారు. సభలో మల్లాడి మాట్లాడుతూ పుదుచ్చేరి బడ్జెట్లో సాధారణంగా కేటాయించే నిధులు తప్ప ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ యానాంకు అదనంగా ఏమీ తీసుకురాలేదన్నారు. మహదేవ నూకరాజు, మల్లవరపు దయ, మల్లాడి బీరాస్వామి, మేడిశెట్టి లోవరాజు, అంకే జాన్ తదితరులు ప్రసంగించారు.

త్వరలో సీటీ స్కాన్ సేవలు

యానాం: జిపెమెర్ ఆసుపత్రిలో రూ.5.64 కోట్ల విలువైన సీటీ స్కాన్ యంత్రం మార్చిలో అందుబాటులోకి రానుందని ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు అన్నారు. సోమవారం ఆసుపత్రిని సందర్శించి వివిధ విభాగాల్లో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు. ఆయుష్మాన్ భారత్ పథకం ప్రయోజనాలు అందేలా కృషి చేస్తానని, మరో రెండు డయాలిసిస్ యంత్రాలను అందుబాటులోకి తెచ్చేవిధంగా కృషి చేస్తానన్నారు. ప్రధాన వైద్యాధికారి ఆనంద రాజు, వైద్యులు ప్రజాన్, వెంకటేష్, రతన్‌నాయక్, భానుకుమార్ పాల్గొన్నారు.

కౌలు రైతుల సమస్యలను పరిష్కరించాలి

అమలాపురం గ్రామీణం: కౌలు రైతుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 23, 24 తేదీల్లో విజయవాడలో జరిగే 30 గంటల నిరాహార దీక్షను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావు కోరారు. వన్నెచింతలపూడిలో నిరాహార దీక్షలకు సంబంధించిన గోడపత్రికలను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం కౌలురైతుల పట్ల మొండివైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్, సఖిలే సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బాబ్జీ ఆశయ సాధనకు కృషి

అమలాపురం గ్రామీణం: సామాజిక విప్లవకారుడు పశ్చిమాల బాబ్జీ ఆశయ సాధనకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు అన్నారు. వన్నెచింతలపూడిలో బాబ్జీ ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సామాజిక అంశాలపై అలుపెరగని పోరాటం చేసిన ఘనత బాబ్జీకి దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కె.వి.సత్యనారాయణ, కారెం వెంకటేశ్వరరావు, జి.దుర్గాప్రసాద్, సఖిలే సూర్యనారాయణ, పీతల రామచంద్రరావు, పి.సుధీర్, బుడితి బాబు రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌ను నిరసిస్తూ ఆందోళన

నిరసన తెలుపుతున్న కార్మికులు

ముమ్మిడివరం: సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు.. రాష్ట్ర బడ్జెట్‌ను నిరసిస్తూ ముమ్మిడివరం మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఆందోళన నిర్వహించారు. మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని, 12వ పీఆర్సీ ప్రకటించాలని, సమాన పనికి సమాన వేతనం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక సమైక్యాంధ్ర శిబిరం వద్ద సమావేశం నిర్వహించి, ఏఐటీయూసీ సంఘంలో ఉన్న 40 మంది కార్మికులు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పెట్టా శివప్రసాద్ ఆధ్వర్యంలో సీఐటీయూలో చేరారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకిలే సూర్యనారాయణ, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనల ప్రకారం వాహనాలు నడపాలి

పామర్రు: మోటారు సైకిళ్లు, వాహనాలను రోడ్డు నిబంధనల ప్రకారం నడపాలని, మద్యం తాగి నడిపితే చర్యలు తప్పవని పామర్రు ఎస్సై గుబ్బల సోమేంద్ర అన్నారు. మండల కేంద్రం కె.గంగవరం కూడలిలో సోమవారం ఆయన సిబ్బందితో కలిసి నాకాబందీ నిర్వహించారు. వాహన చోదకులను ఆపి వారి డ్రైవింగ్ లైసెన్సులు, రికార్డులు తనిఖీ చేశారు. నిబంధనలు పాటించని వారికి జరిమానా విధించారు.

రెవెన్యూ ఉద్యోగుల సమస్యలపై పోరాటం

ముమ్మిడివరం, అల్లవరం, అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీ అమరావతి రెవెన్యూ ఎంప్లాయీస్ యూనియన్ జేఏసీకి అనుబంధంగా ముమ్మిడివరం మండల జేఏసీని ఏర్పాటు చేసినట్లు సంఘ నాయకులు తెలిపారు. వీఆర్ఏ, వీఆర్వో, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఆందోళన కార్యక్రమాలకు సిద్ధంగా ఉన్నామని పేర్కొంది. ఈ మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన నిర్వహించారు. ముమ్మిడివరం మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షులు రెడ్డి సుబ్రహ్మణ్యం, రావి వెంకటేశ్వరరావు, వై.రాధాకృష్ణ, వీఆర్ఏల సంఘం అధ్యక్షులు ఆర్.శ్రీనివాసరావు, మాగాపు రాము, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు. ● వీఆర్వోలపై పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేస్తూ అమలాపురం తహసీల్దార్ కార్యాలయం బయట నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. పనిభారం అధికంగా ఉంటుందని, జాబ్‌చార్జ్ ప్రకారం విధులు నిర్వహించే పరిస్థితి లేదని వాపోయారు. ఇతర శాఖల విధులను తమపై రుద్దుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ రెవెన్యూ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర వైస్ ఛైర్మన్ బాపూజీ, కొప్పిశెట్టి వెంకట గణేష్, మాచిరాజు వాసు, అంకం రాజేష్, పల్లి రాంబాబు పాల్గొన్నారు. ● అల్లవరంలో జరిగిన కార్యక్రమంలో చిట్టిబాబు, మోహన్‌రావు, లీలాంబ, నాగేంద్ర, సత్యనారాయణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.



ముమ్మిడివరంలో రెవెన్యూ ఉద్యోగుల ఆందోళన

అమలాపురంలో నిరసన..

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా
ROSARB - రాజమండ్రి
5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్ట్రీట్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి - 533102.
స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు
బకాయి మొత్తం: రూ. 35,45,837.50/-
రిజర్వు ధర: రూ. 12,50,000/-
ధరావత్తు: రూ. 1,25,000/-
బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/-
ఈ వేలం తేదీ & సమయం: ది. 09-03-2026
తేదీ : 27-02-2026
https://www.bankofbaroda.in/e-auction
https://baanknet.com
7569961199
ప్రదేశం : రాజమండ్రి, తేదీ : 16-02-2026
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

(c) eenadu

భక్తజనభాగ్యం.. రథోత్సవం

సామర్లకోటలో రథంపై స్వామివారి ఊరేగింపు

పిఠాపురంలో రథోత్సవంలో భక్తజనం

సామర్లకోట, పిఠాపురం, న్యూస్‌టుడే : మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా సామర్లకోటలోని భీమేశ్వరస్వామి వారి రథోత్సవం సోమవారం కనుల పండువగా సాగింది. ఉత్సవ అధికారి నాగేశ్వరరావు, ఆలయ ఈవో నీలకంఠం, ట్రస్టుబోర్డు ఛైర్మన్ జగదీష్‌మోహన్ ఆధ్వర్యంలో ఉదయం స్వామి, అమ్మవార్లకు దూప సేవ నిర్వహించారు. ఉత్సవవిగ్రహాలను ఆలయం నుంచి ప్రత్యేక పల్లకిపై మేళతాళాలతో గోదావరి కాలువ గట్టు మీదుగా రైల్వే గేటు నుంచి గాంధీబొమ్మ సెంటర్‌కు తీసుకువచ్చారు. తర్వాత స్వామివారి రథోత్సవాన్ని ప్రారంభించారు. పిఠాపురంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రథోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. రథోత్సవం తిలకించేందుకు పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారు.

క్రీడా పండగ వచ్చేసిందోచ్..!

● ఉమ్మడి జిల్లాలో బ్యాడ్మింటన్, జిమ్నాస్టిక్స్ పోటీలు

న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్: క్రీడాకారులకు పండగొచ్చింది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఆధ్వర్యంలో ప్రతినెలా క్రీడా పోటీలు నిర్వహించేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఈ నెల 17 నుంచి డిసెంబరు 28 వరకు పోటీలు నిర్వహించేలా ప్రణాళికను విడుదల చేసింది. జిల్లా క్రీడాభివృద్ధి మండలి ఉన్న జిల్లాల్లో సుమారు రెండు క్రీడలు నిర్వహించనున్నారు. నెలలో ప్రతి మంగళవారం పోటీలు పెడతారు.

నేటి నుంచి మొదలు.. జిల్లాలో నిర్వహించే పోటీల్లో ప్రథమంగా 17న చెస్, 24న సైక్లింగ్ పోటీలు నిర్వహించనున్నారు. పాల్గొనాలంటే క్రీడాకారులు అండర్-13, 15, 17, 19 లోపు ఉండాలి. ● చెస్ విజేతలు ఈనెల 21, 22న తిరుపతిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని డీఎస్‌డీవో డి.శేషగిరి తెలిపారు.

కబడ్డీ ఆడుతున్న క్రీడాకారిణులు

క్రీడాంశాలు ఇవీ ● బాక్సింగ్, చదరంగం, సైక్లింగ్, వాటర్ స్పోర్ట్స్, అథ్లెటిక్స్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, బీచ్ వాలీబాల్, హ్యాండ్‌బాల్, వెయిట్‌లిఫ్టింగ్, బీచ్ హ్యాండ్‌బాల్, స్విమ్మింగ్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, బీచ్ ఫుట్‌బాల్, లాన్ టెన్నిస్, సాఫ్ట్‌టెన్నిస్, ఆర్చరీ, జూడో, జిమ్నాస్టిక్స్, హాకీ, బీచ్ కబడ్డీ, రైఫిల్ షూటింగ్, బీచ్ సెపక్ తక్రా, పారా స్పోర్ట్స్‌లో అథ్లెటిక్స్, స్విమ్మింగ్, రైఫిల్ షూటింగ్ ● 'శాప్ లీగ్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు ముందుగా శాప్ వెబ్‌సైట్‌లోని క్రీడా యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. పోటీల్లో గెలుపొందిన వారికి యాప్ ద్వారానే ధ్రువపత్రాలు అందజేస్తారు. సందేహాలున్న వారు www.sportsap.gov.in వెబ్‌సైట్ చూడొచ్చు.' అని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శేషగిరి తెలిపారు.

ఆ 3 గంటలు.. ప్రమాద ఘంటికలు

● సాయంత్రం 6 నుంచి 9 మధ్య జరిగినవే అధికం

ఈనాడు, రాజమహేంద్రవరం: వాహనం తీసుకుని రోడ్డెక్కిన తరువాత క్షేమంగా ఇంటికి చేరేంత వరకు కుటుంబసభ్యులు ఆందోళనతో గడపాల్సిన దుస్థితి. నిబంధనల ఉల్లంఘన, వాహనం నడిపే సమయంలో పరధ్యానం, తీవ్రమైన మానసిక ఒత్తిడి చాలా ప్రమాదాలకు కారణంగా నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో సాయంత్రం 6 నుంచి 9 గంటల మధ్యనే అత్యధికంగా ప్రమాదాలు చోటుచేసుకున్నాయి.

రెండేళ్లలో 651 మంది మృత్యువాత

తూర్పుగోదావరి జిల్లాలోని 25 పోలీస్ స్టేషన్ల పరిధిలో రెండేళ్లలో జరిగిన వివిధ రోడ్డు ప్రమాదాల్లో 651 మంది దుర్మరణం చెందగా, 1,631 మంది తీవ్రంగా గాయపడ్డారు. రాజానగరం, బొమ్మూరు, దేవరపల్లి, కొవ్వూరు పట్టణ పరిధిలో ఎక్కువ..

జిల్లాలో గత రెండేళ్ల పరిస్థితి ఓ దఫా చూస్తే..

సమయం	2024	2025
ఉద.. 6-9	74	78
9-12	90	127
మధ్యా12-3	115	153
3-6	145	141
సాయ6-9	156	168
రాత్రి 9-12	79	107
అర్ధరాత్రి 12-3	27	33
తెల్లవారి 3-6	43	36

ఆ సమయంలోనే ఎందుకంటే..

● గత రెండేళ్లలో 1,572 ప్రమాదాలు జరిగితే 324 వరకు సాయంత్రం 6 నుంచి 9 గంటల మధ్యనే. విద్యార్థులు, ఉద్యోగులు బయటకు వచ్చే సమయం కావడంతో రద్దీ అధికం. ఏకాగ్రత తప్పడం, వేగంగా నడపడంతో ఘటనలు జరుగుతున్నాయి. ● కొందరు శ్రామికులు పనులు పూర్తిచేసి బయటకు రాగానే మద్యం తీసుకుంటున్నారు. మత్తులోనే ప్రయాణించి ప్రమాదాలకు గురవుతున్నారు. ● శని, ఆదివారాల్లో ప్రయాణాలు అధికం. ఘటనలూ ఈ రెండు రోజుల్లోనే ఎక్కువ. ● సాయంత్రం 5 నుంచి రోడ్లపై, కూడళ్లలోను పోలీసులు పెద్దగా కనిపించరు. దీంతో శిరస్త్రాణం, సీటు బెల్ట్ ధరించకుండా నడిపి మృత్యువాత పడిన చోదకులు ఉన్నారు.

ఏడాది	ప్రమాదాలు	మృతులు	క్షతగాత్రులు
2024	729	309	741
2025	843	342	890

దేవరపల్లి సమీపంలో ఇటీవల రాత్రి 7 గంటలకు ప్రమాదంలో నుజ్జయిన కారు

తగిన జాగ్రత్తలు తప్పనిసరి...

ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలి. తప్పనిసరిగా శిరస్త్రాణం ధరిస్తే ఎంత ప్రమాదం జరిగినా ప్రాణాపాయం నుంచి రక్షణ పొందే అవకాశం ఉంటుంది. ఎక్కువ ఘటనల్లో తలకు గాయాలతోనే ప్రాణాలు కోల్పోతున్నారు. ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా అమలు చేసేలా జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నాం.

- డి.నరసింహకిశోర్, ఎస్పీ, తూర్పు గోదావరి

లంక మట్టి.. కొల్లగొట్టి..

నిఘా

రాత్రి వేళల్లో యథేచ్ఛగా తవ్వకాలు

మండపేట, అంగర, న్యూస్‌టుడే: గోదావరి నదీతీరంలో ఇటుక బట్టీల యజమానుల అక్రమాలకు అంతులేకుండా పోతోంది. తీరంలోనే బట్టీలు నిర్వహిస్తూ, నదీగర్భంలోని మట్టిని యథేచ్ఛగా తవ్వేస్తున్నారు. ముందస్తు అనుమతులు తీసుకోకుండా టన్నుల కొద్దీ లంకమట్టిని కొల్లగొడుతూ ఏటిగట్టుకు తూట్లు పొడుస్తున్నారు. వీటిని అడ్డుకోవాల్సిన గనులు భూగర్భ, రెవెన్యూ, పర్యావరణ, పరిశ్రమలు, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. మండపేట నియోజకవర్గం కపిలేశ్వరపురం మండలంలో సుమారు 70 బట్టీలు ఉంటే కేదార్లంకలోనే 40 వరకు ఉన్నాయి.

కేదార్లంకలో గోదావరి నదిని ఆనుకుని తవ్వకాలు

రైతుల అవసరాలను ఆసరాగా తీసుకుని..

కొందరు అక్రమార్కులు సమీపంలోని లంక రైతుల అవసరాలను ఆసరాగా తీసుకుని వారికి నామమాత్రపు సొమ్ము ముట్టజెప్పి భూములను లీజుకు తీసుకుంటున్నారు. మరికొందరు జిరాయితీగా చెబుతూ లంక భూముల్లో బట్టీలు నిర్వహిస్తున్నారు. ఇటుకల తయారీకి ప్రధాన ముడిసరకు అయిన మట్టిని లంక నుంచే తవ్వుతున్నారు. వాస్తవానికి సొంత భూముల్లో బట్టీలు ఏర్పాటు చేసుకున్నా, మట్టి తీసుకున్నా ఆయా శాఖల అధికారుల నుంచి అనుమతులు ఉండాలి. ప్రస్తుతం ఉన్న వాటిలో కొన్నింటికి అనుమతులు లేవు.

చీకటి పడితే చాలు..

● కేదార్లంక, వీధివారిలంక, నారాయణలంక గ్రామాల్లో రాత్రివేళల్లో తవ్వుతూ పలు ప్రాంతాలకు సరఫరా చేస్తున్నారు. ● బట్టీల పరిసరాల్లో 15 అడుగుల వరకు గోతులు కనిపిస్తున్నాయి. ఎక్కువగా రాత్రి 10 గంటల నుంచి తెల్లవారుజామున నాలుగు గంటల మధ్యలో ఈ ప్రక్రియ నిరాటంకంగా సాగుతోంది. ● లారీ మట్టికి రూ.1500 నుంచి, రూ.2000 వరకు చెల్లించి ఇతర ప్రాంతాల్లో రూ.8000 నుంచి, రూ.12,000 వరకు విక్రయించి పెద్దఎత్తున సొమ్ము చేసుకుంటున్నారు. ● కేదార్లంకలోని 40 మంది బట్టీల నిర్వాహకులు దాదాపు రూ.8 లక్షల వరకు పన్నుల బకాయిలు చెల్లించడం లేదు.

'మట్టిని అక్రమంగా తవ్వుతున్నట్లు ఫిర్యాదులొస్తే తనిఖీలు చేపడతాం. స్థానిక పోలీసుల సహకారంతో, రెవెన్యూ సిబ్బందిని ఏర్పాటుచేసి రాత్రి సమయాల్లోనూ గస్తీ నిర్వహిస్తాం. తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిస్తాం. ఇటుకబట్టీల నిర్వాహకులు నిబంధనలు పాటించకపోతే చట్టపరంగా చర్యలు తీసుకుంటాం.' అని కపిలేశ్వరపురం తహసీల్దారు శ్రీనివాస్ అన్నారు.

ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న అధికారులు, (అంతర చిత్రం) బిల్‌గేట్స్, చంద్రబాబు నాయుడు

ప్రగతికి చోదకంగా గేట్స్ ఫౌండేషన్ : జేసీ

కలెక్టరేట్, న్యూస్‌టుడే : బిల్‌గేట్స్‌తో అమరావతిలో సోమవారం జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు, ఉన్నతాధికారుల సమావేశానికి సంబంధించి ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ నుంచి జేసీ మేఘాస్వరూప్, ఇన్‌ఛార్జి డీఆర్వో భాస్కర్‌రెడ్డి, ఇతర జిల్లా అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ దేశ డిజిటల్ విప్లవం, ఆరోగ్య, విద్య, వ్యవసాయ రంగాల్లో బిల్‌గేట్స్ కీలక సూచనలు చేశారన్నారు. ఏఐ, డ్రోన్, విపత్తుల నిర్వహణ, మైక్రోసాఫ్ట్ వంటి అంశాలను చర్చించారని తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ ప్రాజెక్టులు, సంజీవని తదితర కార్యక్రమాలు రాష్ట్ర ప్రగతికి చోదకంగా పని చేస్తాయని వివరించారు.

భక్తి కొండంత.. ప్రసాదం లేదంట

కోరుకొండ, న్యూస్‌టుడే: ఏ పుణ్యక్షేత్రానికి వెళ్లినా భక్తులకు ప్రసాదం ఇవ్వడం సంప్రదాయం. దేవాలయాల్లో స్వామి, అమ్మవార్ల దర్శనం ఎంత ముఖ్యమో తీర్థ, ప్రసాదాలకూ అంతే ప్రాధాన్యం ఇస్తుంటారు భక్తులు. కానీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని ప్రాచీన పుణ్యక్షేత్రమైన కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో కనీసం ప్రసాదం పెట్టకపోవడం గమనార్హం.

నారసింహక్షేత్రాల్లో ఒకటి..

గోదావరి జిల్లాలు ఆధ్యాత్మికతకు పెట్టింది పేరు. ఏ చిన్న ఆలయానికి వెళ్లినా పులిహోర, చక్రపొంగలి, లడ్డూ ప్రసాదం పెట్టడం సర్వసాధారణం. నారసింహక్షేత్రాల్లో ప్రముఖంగా చెప్పుకొనే కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి ఆలయంలో ప్రసాదాలు మాత్రం అందుబాటులో ఉంచరు. రోజూ స్వామివారిని సుమారు 150 మంది, శని, ఆదివారాల్లో దాదాపు 500 మంది దర్శించుకుంటారు. పర్వదినాలు, ఉత్సవాల సమయాల్లో వేలసంఖ్యలో వస్తుంటారు.

ఏడాదిలో ఓసారి మాత్రమే.

స్వామివారి సన్నిధిలో ఏడాదికి ఓసారి మాత్రమే లడ్డూ అందుబాటులో ఉంటుంది. ఏటా స్వామివారి కల్యాణోత్సవాలు అయిదు రోజులు జరుగుతాయి. అప్పుడే లడ్డూ ప్రసాదం విక్రయిస్తారు. ముక్కోటి, అధ్యయనోత్సవాలు, నెలానెలా సుదర్శన హోమం, ఉగాది ఇలా ప్రత్యేక రోజులు, ఉత్సవాలు జరిగినా ప్రసాదం అందుబాటులో ఉండకపోవడం భక్తులను ఆవేదనకు గురి చేస్తోంది. అన్నవరం దేవస్థానం దత్తత తీసుకున్నా ప్రసాదం అందుబాటులో ఉంచేందుకు ముందుకు రాకపోవడం గమనార్హం. అధికారులు దీనిపై దృష్టి సారించాలని భక్తులు కోరుతున్నారు.

రైతేరాజు అన్నదాతకు అండగా నిలిచేందుకు విభిన్న కథనాల సమాహారం -6లో

అల్లవరంలో అవగాహన కల్పిస్తున్న మహిళాశిశు సంక్షేమశాఖ అధికారులు

నిశ్శబ్దాన్ని ఛేదించు.. వేధింపులను ఎదిరించు!

న్యూస్‌టుడే, అమలాపురం కలెక్టరేట్

మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నా ఇప్పటికీ వారు విధులు నిర్వహిస్తున్న చోట వేధింపులు కొనసాగుతూనే ఉన్నాయి. దీనిని అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం-2013 అమల్లోకి తీసుకొచ్చింది. దీనిలో భాగంగా మహిళాశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కమిటీల ఏర్పాటును వేగవంతం చేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటికే కమిటీలు ఏర్పాటు చేశారు.

● **ఫిర్యాదు ఇలా..**

పని ప్రదేశాల్లో మహిళలు లైంగిక వేధింపుల బారిన పడితే https://shebox.nic.in పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి. కమిటీ సభ్యులు అంతర్గత విచారణ చేపడతారు. రుజువైతే నేర తీవ్రతను బట్టి వేధించిన వ్యక్తిని ఉద్యోగం నుంచి తొలగించడం లేదా బదిలీ చేయడం, హెచ్చరించి వదిలేయడం, ఉద్యోగోన్నతి నిలుపుదల, జరిమానా విధించడం వంటి చర్యలు తీసుకుంటారు.

● **సభ్యులు వీరే..**

కమిటీలో ఛైర్మన్‌తో పాటు ముగ్గురు సభ్యులు, ఎన్‌జీవో నుంచి మరో అదనపు సభ్యుడు ఉంటారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ పర్యవేక్షణ చేసి జిల్లా అధికారులతో సమన్వయం చేస్తారు. రాష్ట్ర మహిళా కమిషన్, మహిళాశిశు సంక్షేమశాఖ అధికారులతో కేసుల తీవ్రతపై చర్చించి ఆ మేరకు చర్యలకు సిఫార్సు చేస్తారు. 60 రోజుల్లో చర్యలు తీసుకుంటారు. ఫిర్యాదుదారు వివరాలను గోప్యంగా ఉంచుతారు.

సంప్రదించాల్సిన నంబర్లు	
మహిళల సహాయక కేంద్రం	181
రక్షణకు (పోలీసు)	100

అవగాహన కల్పిస్తున్నాం..

మహిళా ఉద్యోగులు ఉన్నచోట కమిటీలను ఏర్పాటు చేస్తున్నాం. ఇప్పటివరకు జిల్లాలో 110 కమిటీలను ఏర్పాటు చేశాం. మిగిలిన చోట్ల కూడా త్వరితగతిన పూర్తి చేస్తాం.

- పి.నాగమణి, పీడీ, ఐసీడీఎస్

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97607

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80082 34669

ఆక్రమణలే ఆసాంతం.. పుష్కరాలకు ఆటంకం..!

● రహదారుల విస్తరణపై కొరవడిన చిత్తశుద్ధి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే:

రానున్న గోదావరి మహా పుష్కరాల్లో 22 ప్రధాన రహదారులను పూర్తి స్థాయిలో విస్తరించాలన్న ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. శివరాత్రికి నిర్వహించిన పుష్కర ప్రయోగంలో ఇదే ప్రధాన సమస్యగా మారినట్లు తేటతెల్లమైంది. ఇప్పటి వరకూ కనీసం ఒక్క రోడ్డులో కూడా ఆక్రమణలు తొలగించలేదు.

జెండా పంజారోడ్డు నుంచి పుష్కర ఘాట్‌కు వెళ్లే దారి ఇలా..

ట్రాఫిక్ వలయం

శివరాత్రి రోజు నగరం పద్మవ్యూహమైంది. పెద్ద ఎత్తున ట్రాఫిక్ అంతరాయం ఏర్పడటంతో యంత్రాంగం సైతం ఏం చేయలేని నిస్సహాయ స్థితిలోకి వెళ్లిపోయింది. ఈ నేపథ్యంలో బృహత్తర ప్రణాళిక ప్రకారం ఆక్రమణలు తొలగిస్తామని కమిషనర్ రాహుల్ మీనా తెలిపారు.

ప్రతిబంధకంగా నేతల జోక్యం..

గత ఏడాది నగరంలో నడక మార్గాలు కాలువల ఆక్రమణలపై నగరపాలక సంస్థ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించింది. రహదారులు, కాలువల విస్తరణలో భాగంగా ఆక్రమణలు తొలగించే ప్రక్రియ చేపట్టారు. అయితే రాజకీయ అడ్డంకులతో ఈ ప్రక్రియ పక్కన పెట్టారు.

కనిపించని కాలువలు

నగరంలో ప్రధాన ప్రాంతాలన్నీ ఆక్రమణలకు అడ్డాగా మారుతున్నాయి. నగర విస్తీర్ణం 44.5 చ.కి.మీ. చుట్టుపక్కల అయిదు కి.మీ పరిధిలో ముఖ్యమైన రహదారులు ఆక్రమణలోనే ఉన్నాయి. 630 కి.మీ మేర ప్రధాన, 120 కి.మీ మేర సాధారణ కాలువలు ఉన్నాయి. దుకాణాలు చాలా వరకూ కాలువలపైనే ఏర్పాటు చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి

● పుష్కరఘాట్‌కు అనుబంధంగా ఉన్న మెయిన్ రోడ్డు, చుట్టుపక్కల వీధుల్లో ఇంకా 20 అడుగుల రోడ్లు ఉండటం గమనార్హం. ఏదైనా ప్రమాదం జరిగితే కనీసం అంబులెన్స్ కూడా వెళ్లలేని పరిస్థితి. ఇక్కడ మొత్తం ఛాంబర్ ఆఫ్ కామర్స్ రాజ్యమేలుతోంది. ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నా ఓటు బ్యాంకు రాజకీయాలతో విస్తరణకు అంగీకరించడం లేదు. ● మాస్టర్ ప్లాన్ ప్రకారం గోదావరి గట్టును 80 అడుగుల రోడ్డుగా, మెయిన్ రోడ్డును వంద అడుగులుగా విస్తరణ చేయాలి. ● గోకవరం బస్టాండ్, కంబాలచెరువు, దేవీచౌక్ ప్రాంతాలు 80 నుంచి వంద అడుగులు విస్తరించాల్సి ఉంది. ● ఇటు కోటిపల్లి బస్టాండ్, ఆర్టీసీ కాంప్లెక్స్, మోరంపూడి రోడ్డు వంద అడుగుల రోడ్లుగా వెడల్పు చేయాలి. ● కోరుకొండ రోడ్డు, జాంపేట, ఆజాద్‌చౌక్ రోడ్డు కనీసం 80 అడుగులుగా విస్తరించాలి.

ప్రసవానికెళ్తే కోత.. జేబుకు వాత

● జిల్లాలో నివ్వెరపరుస్తోన్న గణాంకాలు

ఈనాడు, రాజమహేంద్రవరం: అమ్మతనం ప్రతి మహిళకు ఓ మధురానుభూతి. వైద్యాన్ని సేవగా భావించాల్సిన కొందరు మాత్రం కాసుల కోసం కోతకు ప్రాధాన్యమిస్తున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమరావతిలో కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో నిర్వహించిన సమీక్షలో ఈ అంశంపై లోతైన విశ్లేషణ చేశారు. ప్రసవాల్లో ఎందుకు ఎక్కువ మంది సీ సెక్షన్ చేయాల్సి వస్తోందని, అవి 75 శాతానికి మించి ఉన్న ఆసుపత్రులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. దీంతో వైద్య ఆరోగ్యశాఖ నుంచి నివేదికలు తెప్పించుకుని ఉన్నతాధికారులు సమీక్షిస్తున్నారు.

ఇప్పటికి 8,600 మందికి...

తూర్పుగోదావరి జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రుల్లో గతేడాది ఏప్రిల్ 1 నుంచి ఫిబ్రవరి 11 వరకు 14,309 ప్రసవాలు జరిగితే అందులో 8,600 వరకు కోతలే. వీటిలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో 2,380, ప్రైవేటులో 6,220 మందికి జరిగాయి. ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు జరుగుతున్న నేపథ్యంలో అత్యాధునిక పరికరాలు, వైద్యనిపుణులున్న కార్పొరేట్, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఎందుకు లేవన్న ప్రశ్నకు సమాధానం కరవవుతోంది. ● జిల్లాలోని 7 ఆసుపత్రుల్లో 30 ప్రసవాలు చేస్తే అన్నీ సిజేరియన్లే (100 శాతం) చేయడం ఆందోళన కలిగించే అంశం. ● మరో 8 ఆసుపత్రుల్లో 391 ప్రసవాలు చేస్తే.. 362 మందికి సీసెక్షన్ డెలివరీలు చేశారు. ● ఓ చోట 54 ప్రసవాలు చేస్తే ఒకరికి మాత్రమే సాధారణ ప్రసవం. ● మరో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో జరిగిన 163 ప్రసవాల్లో 147 సిజేరియన్లు. మరో 18 ఆసుపత్రుల్లో 90 నుంచి 80 శాతం మేర కోతకే మొగ్గు చూపారు.

అక్కడ కొంత మేలు

ఓ ఆసుపత్రిలో 1467 మందికి ప్రసవానికివెళ్తే 741 మందికి సీ-సెక్షన్ (సిజేరియన్లు) చేయగా మిగతావారికి సాధారణంగానే చేశారు. ఈ విధంగా ఓ 15 ఆసుపత్రుల్లో మాత్రం 60 శాతానికంటే తక్కువ మందికి సిజేరియన్లు జరిగాయి. ● ప్రభుత్వ ఆసుపత్రుల్లో 4969 ప్రసవాలు చేస్తే 2380 (48 శాతం) మందికి మినహా మిగతావారికి సాధారణ కాన్పులే జరిగాయి.

చైతన్యం అవసరం

మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి జాగ్రత్తగా చూసుకుంటున్నప్పటికీ ప్రసవ సమయానికి కొందరు ముహూర్తాలు చూసుకుంటూ, ఆ సమయంలోనే బిడ్డకు జన్మనిచ్చేలా వైద్యులపై ఒత్తిడి తెస్తున్న ఉదంతాలూ ఉన్నాయి.

మెయిన్‌లో మెరిశారు..!

జేఈఈ ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు

శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే:

జేఈఈ మెయిన్ ఫలితాల్లో జిల్లా విద్యార్థులు ప్రతిభ చూపారు. నిరంతర సాధనతో అత్యధిక పర్సంటైల్ సాధించారు. పాఠశాల స్థాయి నుంచే ప్రాథమిక అంశాలపై పట్టు సాధించడంతో ఇంటర్‌లో ఆయా పాఠ్యాంశాలపై పట్టు పెంచుకోవడం సాధ్యమైందని వివరించారు.



● పేరు: కృష్ణ శరవణ సాకేత్
❖ పర్సంటైల్ : 99.99
✤ తండ్రి : సుబ్రహ్మణ్యం ప్రభుత్వ టీచరు
✦ తల్లి : ఉషారాణి, ప్రభుత్వ టీచరు
■ లక్ష్యం : దేశం గర్వించదగ్గ ఇంజినీరుగా స్థిరపడాలి
▌ ప్రాంతం : రాజమహేంద్రవరం

● : గన్నమనీడి వాత్సల్య
❖ : 99.98 ✤ : వెంకటేశ్వరరావు
✦ : అశ్విని
■ : ఐఐటీ ముంబయిలో కంప్యూటర్‌సైన్స్ చదవడం
▌ : రాజమహేంద్రవరం

● : ఎస్.సత్యం భువన చంద్ర
❖ : 99.96
✤ : వెంకటేశ్వరరావు,
✦ : అరుణ కుమారి (ప్రధానోపాధ్యాయిని)
■ : ఐఐటీ ముంబయిలో సీఎస్ఈ పూర్తి చేసి, మంచి కార్పొరేటు సంస్థలో ఉద్యోగం సాధించడం. ▌ : పిఠాపురం



● : ఆర్.చరణ్‌తేజ
❖ : 99.98 ✤ : ఆర్.గోపాలరావు
■ : ఐఐటీ మద్రాస్‌లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చేయాలి
▌ : రాజమహేంద్రవరం

పాపికొండలు అడవుల్లోకి పెద్దపులి!

ఎండాడ, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లాలో ఇటీవల పట్టుబడిన పెద్దపులిని పాపికొండలు అడవుల్లో విడిచిపెట్టారు. బోనులో ఉంచిన పులిని విశాఖ నుంచి రోడ్డు మార్గం గుండా తరలించారు. రెండు రోజుల కిందటే దాన్ని తరలించగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పులి కదలికలను గమనించేందుకు రేడియో కాలర్ ఏర్పాటు చేశారు. ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల వైద్యుల పర్యవేక్షణలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాక ఆరోగ్యంగా ఉన్నట్లు తేలడంతో అటవీశాఖ అధికారులు ఇక్కడి నుంచి తరలించే ఏర్పాట్లు చేశారు. తరలింపు విషయాన్ని జూ అధికారులు రహస్యంగా ఉంచడంపై విమర్శలు వస్తున్నాయి. కొన్నిరోజుల పాటు తూర్పుగోదావరి జిల్లా ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేసిన పులిని ఈ నెల 6న మండపేట నియోజకవర్గం రాయవరం మండలం కూర్మాపురంలో పట్టుకున్నారు.

గోదావరి వరద అధ్యయనానికి ఇస్రో శాస్త్రవేత్తలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని గోదావరి నది వరద ప్రభావిత ప్రాంతాల్లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఆధ్వర్యంలో పనిచేస్తున్న నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌కు చెందిన శాస్త్రవేత్తల బృందం ఈ నెల 18, 19 తేదీల్లో పర్యటించనుంది. ప్రస్తుతం అమలు చేస్తున్న ఫ్లడ్ మేనేజ్‌మెంట్ వ్యవస్థను పరిశీలించనున్నారు. డాక్టర్ ఎస్‌వీ శివప్రసాద్‌శర్మ, అమన్‌ప్రీత్‌సింగ్ శాస్త్రవేత్తల బృందం ఈ నెల 18న తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతమైన కడియపులంక, కోనసీమ జిల్లాలోని ఆత్రేయపురం, రావుపాలెం, కొత్తపేట మండలాల్లో పర్యటించి, రాత్రికి రాజమహేంద్రవరం చేరుకుని బస చేస్తారు. 19న ఆలమూరు, కె.గంగవరం, తాళ్లరేవు మండలంలో పర్యటించి, రాత్రికి రాజమహేంద్రవరం చేరుకుని బస చేస్తారు. ఈ నెల 20న హైదరాబాద్ వెళతారు.

ఐటీఐ కళాశాలలో ఉద్యోగమేళా రేపు

ధవళేశ్వరం, మోరంపూడి: ఎలక్ట్రికల్ స్మార్ట్ మీటర్లు బిగించడానికి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నట్లు ఐటీఐ ప్రిన్సిపల్ సునీల్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ విభాగాల్లో 20 ఖాళీలు, ఒక సూపర్‌వైజర్ పోస్టు ఖాళీగా ఉందన్నారు. రేపు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఉదయం 9.30 గంటలకు ముఖాముఖి జరుగుతుందన్నారు.

డెల్టా క్యాన్సర్ సెంటర్
A Unit of Rajamahendri Healthcare Private Limited
గుర్తింపుతో భద్రత, చికిత్సతో ఆశ.
ఉచితంగా రొమ్ము క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష & డాక్టర్ కన్సల్టేషన్
ఈ ప్రపంచ క్యాన్సర్ దినోత్సవ సందర్భంగా...
ఈ అవకాశం ఫిబ్రవరి 1 నుండి 28 వరకు మాత్రమే
"ప్రారంభ దశలో గుర్తిస్తే ప్రాణాలు కాపాడవచ్చు - ఈ రోజే మీ ఆరోగ్యాన్ని ప్రాధాన్యతగా తీసుకోండి".
ఇప్పుడే కాల్ చేయండి 9 613 613 613

(c) eenadu

గొల్లవిల్లి స్టేడియంలో పోటీపడుతున్న వాలీబాల్ క్రీడాకారులు

వారెవ్వా కోనసీమ..
వాలీబాల్ హంగామా..

న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

జాతీయ స్థాయి పురుషులు, మహిళల వాలీబాల్ పోటీలకు ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికైంది. స్థానిక అగ్గిరెడ్డి రంగయ్య మెమోరియల్ వాలీబాల్ అసోసియేషన్ పేరుతో గత ఏడాది వాలీబాల్ టోర్నీని మొదలుపెట్టి విజయవంతం చేశారు. దేశంలోనే లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో అదే ఉత్సాహంతో తిరిగి ఈ ఏడాది పోటీలను ఆదివారం ప్రారంభించారు. వివిధ రాష్ట్రాల క్రీడాకారులు ఆడే మ్యాచ్‌లను ప్రేక్షకులు రాత్రి ఒంటి గంట వరకు గ్యాలరీల్లో కూర్చుని తిలకిస్తున్నారు.

● సోమవారం మ్యాచ్‌లు: పురుషుల విభాగంలో ఎస్ఏఐ(కేరళ) జట్టుపై 3-0 స్కోరుతో ఇండియన్ బ్యాంక్(చెన్నై) జట్టు విజయం సాధించింది. అనంతరం ఏపీ-జీఎస్‌టీ(ముంబయి), ఎస్ఏఐ(కేరళ)-కర్ణాటక, ఐవోబీ(చెన్నై)-ఏపీ జట్ల మధ్య, మహిళల విభాగంలో ఎస్ఆర్ఎం-ఆల్వాస్(కేరళ) జట్ల మధ్య పోరు కొనసాగింది.

భారత్ తరఫున ఆడి గెలిచా..

నా పేరు ఎల్.ఎం.మనోజ్. మాది తమిళనాడు. చెన్నైలో ఇండియన్ బ్యాంక్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్నా. 2026లో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఫ్రీడమ్ కప్‌లో మా జట్టు బంగారు పతకం సాధించింది. నాకు బెస్ట్ బ్లాకర్‌గా పేరొచ్చింది. నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో భారత్ తరఫున ఆడి గోల్డ్ మెడల్ అందుకున్నా. పోటీలకు గొల్లవిల్లి రావడం ఇది రెండోసారి. కమిటీ ఆతిథ్యం బాగుంది.

- ఎల్.ఎం.మనోజ్, క్రీడాకారుడు, ఇండియన్ బ్యాంకు చెన్నై జట్టు

ఏర్పాట్లు బాగున్నాయ్..

నేను విశాఖ స్టీల్ ప్లాంట్ క్వార్టర్స్ నుంచి వచ్చా. ఖేలో ఇండియా జాతీయస్థాయి పోటీల్లో జట్టులో ఆంధ్ర తరఫున ఆడి కాంస్య పతకం సాధించా. ఇప్పటి వరకు 20 సార్లు వివిధ జాతీయ స్థాయి పోటీల్లో ఆడా. గొల్లవిల్లిలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నీమెంట్ ఏర్పాట్లు బాగున్నాయి.

- దుర్గాప్రవీణ్ ఎస్ఏఐ, త్రివేండ్రం జట్టు

ప్రేక్షకుల ఆదరణ అదుర్స్..

మాది విశాఖపట్నం. ఖేలో ఇండియా జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్ర తరఫున జట్టుగా ఆడి కాంస్య పతకం, జ్ఞాపిక అందుకున్నా. గొల్లవిల్లి స్టేడియంలో ఆడటం ఆనందంగా ఉంది. ఇప్పటి వరకు 15 సార్లు జాతీయ స్థాయి టోర్నీల్లో పాల్గొన్నా. ప్రస్తుతం ఏపీ తరఫున ఆడుతున్నా. ఇక్కడి ప్రేక్షకుల కేరింతలతో మమ్మల్ని ప్రోత్సహించడం బాగుంది.

- కుర్రా ప్రవీణ్, ఎస్ఏఐ జట్టు

మిత్రపురుగులను కాపాడుకుందాం..
పంట చేలను రక్షిద్దాం

స్ఫూర్తి

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

పంటలకు కొన్ని రకాల కీటకాలు మేలు చేస్తాయి. ఇటువంటి వాటిని మిత్ర పురుగులు అంటారు. ప్రస్తుతం రసాయనాల వినియోగం బాగా పెరిగిపోవడంతో వీటి జాడ కనుమరుగై పోయింది. దీంతో తెగుళ్లు ఎక్కువగా సోకి రైతు ఆర్థికంగా కుదేలవుతున్నాడు. ఈ తరుణంలో రైతులకు మిత్ర పురుగుల ఆవశ్యకత గురించి వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు.

ఆత్రేయపురంలో పురుగు మందు పిచికారీ

రూపాయి ఖర్చు లేకుండా..

కందిరీగ, మిడత, సాలీడు వంటి మిత్ర పురుగులు పంటలను ఆశించే చీడ, పీడ సంతతిని పెరగకుండా అడ్డుకుంటాయి. రైతుకు రూపాయి ఖర్చు లేకుండా రక్షణగా నిలుస్తున్నాయి. కానీ రైతుల నిర్లక్ష్యం కారణంగా అవి క్రమేణా నశించిపోతున్నాయి. ముఖ్యంగా గాఢత కలిగిన క్రిమిసంహారక మందులు అధికంగా పిచికారీ చేయడంతో వీటికి హాని కలుగుతోందని అధికారులు చెబుతున్నారు. వీటిని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉంది. పురుగు మందుల స్థానంలో వేప సంబంధ ద్రావణాలు వినియోగించుకుంటే చాలావరకు మేలు.

అవసరం మేరకు వినియోగం..

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' వంటి కార్యక్రమాల ద్వారా అధిక ఎరువులు, పురుగు మందుల వినియోగం వల్ల కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. సాగునీటి పద్ధతులు సైతం తెలియజేస్తున్నాం. క్రిమిసంహారక మందులు అవసరం మేరకు వినియోగిస్తే మిత్రపురుగులు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పంటపై ఒకటి రెండు చీడపురుగులు కనిపించినంత మాత్రాన నివారణ మందులు వాడాల్సిన అవసరం లేదు.

- ఎంవీ రామారావు, ఏడీఏ, కొత్తపేట

రైతేరాజు

టీకాలతోనే నాటుకోళ్లకు రక్షణ

కరప, న్యూస్‌టుడే: ఇళ్లలో పెంచుకునే నాటుకోళ్లకు, మకాంలలో పెంచే పందెం పుంజులకు కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కరప ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డా. ఎన్‌జేఎస్ సురేష్ బాబు సూచించారు. ప్రధానంగా నాటుకోళ్లకు ఫిబ్రవరి, మార్చి నెలల్లో సోకే కొక్కెర వ్యాధితో ఎక్కువగా చనిపోతుంటాయి. పిల్లల నుంచి పెద్దవాటి వరకు వైరస్ సోకడంతో అది వ్యాపిస్తుంది. ఈ రోగం వస్తే తెలంగామారి నీరసించి చనిపోతాయి. నివారణకు ఐదో రోజు నుంచి నెలకోసారి ఆర్‌డీ, లసోటా టీకాలు వేయించాలి. దాంతోపాటు ప్రస్తుత సీజన్‌లో మశూచి సైతం సోకుతుంది. కంటి రెప్పలపైన, గొంతు లోపల పొక్కులు కన్పిస్తాయి. నివారణకు ముందస్తుగా పౌల్‌ఫాక్స్ టీకా సకాలంలో వేయించాలి.

చదువుతోపాటు క్రీడలకు సమ ప్రాధాన్యం : ఎంపీ

క్రీడా జ్యోతి వెలిగిస్తున్న ఎంపీ పురందేశ్వరి

శ్యామలాసెంటర్: శ్రీచైతన్య విద్యా సంస్థల అధినేత డాక్టర్ బీఎస్‌రావు మెమోరియల్ జోనల్ స్పోర్ట్స్ మీట్ సోమవారం ఉదయం మోరంపూడిలో నిర్వహించారు. ఈ పోటీలను ఎంపీ పురందేశ్వరి ప్రారంభించారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలకు సమ ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. డైరెక్టర్ యలమంచిలి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులను చదువుకే ఎక్కువ సమయం ఉండకుండా.. మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.

ప్రత్యేక ఆకర్షణగా జ్యోతిర్లింగార్చన

మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు స్వామివారి కల్యాణోత్సవాలు కొవ్వూరులో వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని గోష్పాదక్షేత్రంలో జ్యోతిర్లింగార్చన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. - న్యూస్‌టుడే, చాగల్లు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, జలవనరులశాఖ
తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం

నోటిఫికేషన్

(నెం: 62 / (Bathymetric Survey) బాతిమెట్రిక్ సర్వే, 2026, తేది: (14-02-2026)

శ్రీయుత జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ గారు, తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం వారి ఆదేశాల మేరకు, గోదావరి నదిపై సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ ఎగువ భాగంలోని (Foreshore) ప్రాంతంలో, 2026-27 సంవత్సరానికి సంబంధించి SAC బ్యారేజ్ ఎగువన 0.000 కి.మీ. నుండి 15.000 కి.మీ. వరకు నదిలో అవక్షేపణ (Silt) పరిమాణాన్ని అంచనా వేయుటకు బాతిమెట్రిక్ సర్వే (Bathymetric Survey) నిర్వహించుటకు ఆసక్తి కలిగిన సంస్థలు / వ్యక్తుల నుండి ఆసక్తి వ్యక్తీకరణలు (Expression of Interest - EOI) ఆహ్వానించబడుచున్నవి. ఆసక్తి గలవారు 1 చదరపు కిలోమీటరుకు తమ రేటును మూసివేసిన సీల్డ్ కవర్‌లో పొందుపరచి, 22-02-2026 సాయంత్రం 5.00 గంటలలోపు కార్యనిర్వాహక ఇంజినీరు గారు, గోదావరి ప్రధాన పనుల విభాగము, ధవళేశ్వరం వారికి సమర్పించవలెను. ఈ నోటిఫికేషన్ను వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు పూర్తి అధికారాలు ఈ నోటిఫికేషన్ జారీ చేసిన అధికారికి కలవు.

సం/- **కార్యనిర్వాహక ఇంజినీరు,** గోదావరి పనుల విభాగము, ధవళేశ్వరం

Government of Andhra Pradesh, Water Resources Department, East Godavari District, Rajamahendravaram

NOTIFICATION

(No: 62/(Bathymetric Survey) Bathymetric Survey /2026, Date: 14-02-2026)

In accordance with the orders of the Hon'ble Collector and District Magistrate, East Godavari District, Rajamahendravaram, a bathymetric survey is proposed in the foreshore area upstream of Sir Arthur Cotton Barrage, Dowlaiswaram, on the Godavari River to estimate sedimentation volume from 0.000 km to 15.000 km upstream for 2026-27. Interested parties shall submit their rates per square kilometre in sealed cover as an Expression of Interest (EOI) on or before 22-02-2026 by 5:00 PM to the Executive Engineer, Godavari Head Works Division, Dowlaiswaram. The authority reserves the right to cancel or postpone the notification.

Sd/- **Executive Engineer,**
Godavari Head Works Division, Dowlaiswaram

పురపాలక సంఘం, మండపేట

టెండరు నోటీసు ఆర్.ఓ.సి.నెం.199/2025–ఇ1, తేదీ: 16-02-2026

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

మండపేట పురపాలక సంఘ ఇంజినీరింగ్ విభాగమునకు సంబంధించి 15 పనులకుగాను SCSP గ్రాంట్ మరియు మున్సిపల్ సాధారణ నిధులతో రూ. 151.00 లక్షలు అంచనా వ్యయంతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు మండపేట పురపాలక సంఘ కమిషనరు వారిచే ఆన్-లైన్ ద్వారా కోరబడుచున్నవి.

1. షెడ్యూల్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది : 17-02-2026
   సమయం : ఉదయం గం. 10.00ల నుండి
2. ఒక పనికిగాను షెడ్యూల్ డౌన్‌లోడ్ ముగింపు తేది : 20-02-2026
   సమయం : సాయంత్రం గం. 04.00ల వరకు
3. 6 పనులకుగాను షెడ్యూల్ డౌన్‌లోడ్ ముగింపు తేది : 24-02-2026
   సమయం : సాయంత్రం గం. 04.00ల వరకు
4. 8 పనులకుగాను షెడ్యూల్ డౌన్‌లోడ్ ముగింపు తేది : 04-03-2026
   సమయం : సాయంత్రం గం. 04.00ల వరకు
5. మిగిలిన వివరాల కొరకు www.tender.apeprocurement.gov.in నందు చూడగలరు.

సం/- **టి.వి.రంగారావు**
కమిషనరు, మండపేట పురపాలక సంఘం

పారాయణం చేస్తున్న పండితులు

చోడేశ్వరుని సన్నిధిలో వేదసభ

కొవ్వూరు పట్టణం: వేద సంస్కృతితో సమాజం సుభిక్షమవుతుందని వేద పండితులు నోరి భోగీశ్వరశర్మ అన్నారు. ఉమా చోడేశ్వరస్వామి వేద శాస్త్ర నిర్వాహక సమితి ఆధ్వర్యంలో పాత ఊరు చోడేశ్వరస్వామి ఆలయంలో సోమవారం సాయంత్రం వేదసభ నిర్వహించారు. సమితి అధ్యక్షులు కల్లూరి శ్రీకృష్ణమూర్తి అధ్యక్షత వహించగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 100 మంది ఘనా, క్రమ పాఠీలు, శుక్ల యజుర్వేద అవధానులు, స్మార్తులు, అర్చకులు వేద పారాయణం చేశారు. సభానంతరం పండితులను ఘనంగా సత్కరించారు. సమితి కార్యదర్శి గండికోట పవన్‌కుమార్ మాట్లాడుతూ 33 సంవత్సరాలుగా వేద సభ జరిపిస్తున్నామన్నారు. ఉపాధ్యక్షులు యల్లాప్రగడ రమేష్, సభ్యులు ఏలూరిపాటి నాగేశ్వరరావు, ధూళిపాళ సోమయాజులు, కలగ శ్రీనివాస్, కొండూరి మణికిరణ్, పండితులు చామర్తి విశ్వనాథశర్మ, భక్తులు పాల్గొన్నారు.

జీడిమామిడి తోటల్లో సస్యరక్షణ చర్యలు

తెలుసుకుందాం..

నల్లజర్ల, న్యూస్‌టుడే: ప్రస్తుతం వాతావరణం మారింది. పగలు, రాత్రి ఉష్ణోగ్రతల్లో వ్యత్యాసం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో జీడిమామిడిలో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించొచ్చని కృషి విజ్ఞాన కేంద్రం (వైఎస్సార్ ఉద్యాన కళాశాల, వెంకట్రామన్నగూడెం) ప్రధాన శాస్త్రవేత్త విజయలక్ష్మి తెలిపారు. టీదోమ లేతచిగురు ముఖ్యంగా పూకొమ్మల నుంచి రసం పీల్చడం వల్ల ముదురు గోధుమ రంగు మచ్చలు ఏర్పడి ఎర్రటి జిగురు బిందువులు, పూత రెమ్మలపై ఏర్పడతాయి. తద్వారా పూత, పిందె రాలిపోవడం, తీవ్రమైతే చెట్టంతా మాడిపోయినట్లు కనిపిస్తుంది. నివారణకు కొత్త చిగురు దశలో థయామిథాక్సామ్ 0.3 గ్రాముల మందు, పూత దశలో క్లోరోఫైరిపాస్ 2 మి.లీ., గింజ దశలో సోఫెనోఫాస్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి. బ్లోజమ్‌బ్లైట్ తెగులు నివారణకు కార్బండిజమ్ ఒకగ్రాము లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి.

స్మార్ట్‌గా సాగుదాం..

అందుబాటులో ఫార్మర్ చాట్ యాప్

ఆలమూరు, న్యూస్‌టుడే: రైతులకు డిజిటల్ సేవలు అందించేందుకు వీలుగా 'ఫార్మర్ చాట్' పేరుతో ప్రభుత్వం ప్రత్యేక యాప్ అందుబాటులోకి తీసుకువచ్చింది. డిజిటల్ గ్రీన్ ట్రస్టు సహకారంతో రూపొందించిన ఈ యాప్ ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి, కోళ్లు, మేకల పెంపకం, మత్స్య సాగుకు సంబంధించిన మెలకువలు, తెగుళ్ల నివారణ తదితర వివరాలు తెలుసుకోవచ్చు. స్థానిక భాషలో సమాచారం అందించడం దీని ప్రత్యేకం. గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

సందేహాలు- సమాధానాలు

● మొబైల్ ఫోన్‌లో లొకేషన్ ఆధారంగా అదే రోజు, వచ్చే నాలుగైదు రోజుల్లో వాతావరణ పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియజేస్తుంది.

● సాగుచేసే పంటలకు సంబంధించి ఎలాంటి సలహాలు కావాలన్నా వాయిస్ రూపంలో సంక్షిప్త సందేశం పంపడం ద్వారా పొందొచ్చు.

మీ కోసం

● పంటలకు సోకే చీడపీడల గుర్తింపు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏ పంటకు ఏ ఎరువు వేయాలి, నీరు ఎప్పుడు పెట్టాలి. కీటకాల నివారణ చర్యలపై సలహాలు ఇస్తుంది.

● ఎంచుకున్న భాషలో పంట సాగవుతున్న ప్రాంతానికి అనుగుణంగా సూచనలు పొందొచ్చు. వివిధ పంటలకు సంబంధించిన తెగుళ్ల నివారణ వీడియోలను వీక్షించొచ్చు. మార్కెట్ సమాచారమూ తెలుసుకోవచ్చు.

● 24 గంటల్లో ఎప్పుడైనా సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. వ్యవసాయ శాఖ డిజిటల్ సహాయకులు అందుబాటులో ఉంటూ అవసరమైన సలహాలు అందిస్తారు.

ప్రజా సమస్యలపై సీపీఐ పోరుబాట

కాకినాడలో రాష్ట్ర సమితి సమావేశాలు ప్రారంభం

మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, వేదికపై పార్టీ నేతలు నారాయణ, రామకృష్ణ, ముప్పాళ్ల నాగేశ్వరరావు, అక్కినేని వనజ తదితరులు

గాంధీనగర్(కాకినాడ), న్యూస్‌టుడే: నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ పోరుబాట పట్టాలని, సీపీఐను రాజకీయ ప్రత్యామ్నాయంగా నడిపించే దిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టించి పనిచేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ, జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె.నారాయణ పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాలు సోమవారం కాకినాడ సూర్యకళామందిరంలో ప్రారంభమయ్యాయి. తొలిరోజు రాష్ట్ర, జాతీయ కార్యవర్గ సభ్యులంతా హాజరై వివిధ అంశాలపై అంతర్గతంగా చర్చించారు. రామకృష్ణ, నారాయణ మాట్లాడుతూ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేలా చూడాలని సూచించారు. ఆ దిశగా కార్యాచరణ రూపొందిస్తూ బలం పెంచుకోవాలని చెప్పారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ బీసీ కులాలు ఐక్యంగా సమరశీల పోరాటాలకు సమాయత్తం కావాలన్నారు. జనగణనలో సమగ్రంగా కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక సమానత్వం కోసం క్రియాశీలక పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు రావుల వెంకయ్య, అక్కినేని వనజ, ముప్పాళ్ల నాగేశ్వరరావు, జేవీ సత్యనారాయణమూర్తి, పి.హరినాథ్‌రెడ్డి, తాటిపాక మధు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ-హుబ్లీ ఎక్స్‌ప్రెస్‌కు ఎల్‌హెచ్‌బీ బోగీలు

విజయవాడ (రైల్వేస్టేషన్): విజయవాడ-హుబ్లీ (17329/17330) ఎక్స్‌ప్రెస్‌ను అత్యాధునిక లింక్ హాఫ్‌మన్ బుష్ (ఎల్‌హెచ్‌బీ) బోగీలతో సోమవారం నుంచి నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బోగీల్లో భద్రత, సౌకర్యాలు బాగుంటాయన్నారు. సెకండ్ ఏసీ 2, థర్డ్ ఏసీ 3, స్లీపర్ 7, జనరల్ 3, లగేజీ, దివ్యాంగులు, పవర్‌కార్‌తో కలిపి మొత్తం 16 బోగీలు ఉంటాయన్నారు. ఎల్‌హెచ్‌బీ బోగీల్లో 72 బెర్తులు అదనంగా ఉంటాయన్నారు.

జేఈఈ మెయిన్ ఫలితాల్లో లారెల్ హై గ్లోబల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్-2026 ఫలితాల్లో రాజమహేంద్రవరంలోని లారెల్ హై గ్లోబల్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చారని, వరుసగా మూడో ఏడాది కూడా జాతీయ స్థాయిలో అత్యుత్తమ పర్సంటైల్ సాధించారని పాఠశాల డైరెక్టర్ సుంకర రవికుమార్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హెడ్ బి.గురునాథ్ తెలిపారు. పరీక్షకు హాజరైన 40 మంది విద్యార్థుల్లో జీవీవీ ఎస్ఎం సాత్విక్ 99.78, కె.శ్రీలక్ష్మీప్రణతి 99.64, టి.ఆదిత్య ప్రఖ్యాత్ 99.45 పర్సంటైల్ చొప్పున జాతీయ స్థాయిలో ప్రతిభ చూపారన్నారు. విద్యార్థుల కఠోర శ్రమకు తోడు తల్లిదండ్రుల సహకారం, ఫ్యాకల్టీ సభ్యుల ప్రోత్సాహం వెలకట్టలేనిదన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ చిరునామా: డి.నెం: 22బి-13-8, 2వ ఫ్లోర్, వెంకట రామ పవర్ ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు-534002. బ్రాంచి: తాడేపల్లిగూడెం.

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్.సి.ఎల్.టి బెంచ్-II, చెన్నై, తేది: 09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగియున్నది. మరియు బ్రాంచి ఆఫీస్ చిరునామా: తాడేపల్లిగూడెం లో మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్.బి.ఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు). ఇందుమూలముగా ఈ క్రింది నోటీసు జారీ చేస్తున్నాము.

ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదిల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులో తెలిపిన మొత్తం పై కాంట్రాక్టువల్ రేటున తదుపరి వడ్డీతో పాటు నోటీసులో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసి చట్టం 2002లోని 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

చివరగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినందుకు సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత (లు) / సహ ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) పేరు	ఎన్.పి.ఏ తేది ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది బకాయి మొత్తం
1. **పెనుగంటి అప్పారావు,** తండ్రి: పెనుగంటి మాలినాయుడు, డోర్ నెం: 3-115, రామాలయం వీధి, వేలంపేట, వల్లభపూడి, తూర్పు గోదావరి జిల్లా-533343. 2. **పెనుగంటి పద్మావతి,** భర్త: పెనుగంటి అప్పారావు, డోర్ నెం: 3-115, రామాలయం వీధి, వేలంపేట, వల్లభపూడి, తూర్పు గోదావరి జిల్లా-533343. 3. **బావిశెట్టి ఉమా శంకర్,** తండ్రి: బావిశెట్టి సన్యాసిరావు, డోర్ నెం: 3-88, రామాలయం వీధి, బిక్కవోలు మండలం, ఊలపల్లి, తూర్పు గోదావరి జిల్లా-533343.	08-12-2023 రూ. 15,00,000/- (అక్షరాలా పదిహేను లక్షల రూపాయలు మాత్రమే)	08-12-2025 ది. 25-11-2025 తేది నాటికి రూ. 25,65,267/- (అక్షరాలా ఇరవై ఐదు లక్షల అరవై ఐదు వేల రెండు వందల అరవై ఏడు రూపాయలు మాత్రమే)

ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. **TDPLMTF2210310002**

TDPLMTF2210310002 కి చెందిన ఆస్తి వివరములు: తూర్పు గోదావరి జిల్లా, బిక్కవోలు మండలం, బిక్కవోలు సబ్-జిల్లా పరిధిలోని ఊలపల్లి గ్రామ పంచాయితీ, 3వ బ్లాక్: సర్వే నెం. 197/2 లో గల మొత్తం 90 చదరపు గజములు లేదా 75.24 చదరపు మీటర్లు స్థలం మరియు 600 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా కలిగిన డోర్ నెం. 3-113/2 మరియు అసెస్మెంట్ నెం. 1815 గల భవనం. **హద్దులు: తూర్పు:** పి. శంకరరావు గారు కొనుగోలు చేసిన ఆస్తి-30 అడుగులు, **దక్షిణం:** రాజ వీధి-27 అడుగులు, **పడమర:** సలుమూరి సూరన్న గారికి చెందిన గోడ-30 అడుగులు, **ఉత్తరం:** కొంత వరకు కిల్లి అక్కమ్మ గారి గోడ మరియు మరికొంత వరకు ఎస్. సూరన్న గారి గోడ-27 అడుగులు.

పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న విధంగా చెల్లించవలసిన మిగులు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు / లేదా వారి హామీదార్లు (వర్తించునపుడు) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఆ విధంగా చేయుటలో విఫలమైతే ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించే రూల్స్ క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా పెట్టిన వ్యక్తుల సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం చేసుకొనుటతో సహా సెక్యూర్డ్ ఆస్తుల పైన తదుపరి చర్యలు చేపట్టబడును. **సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఏ ఋణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా పొందకుండా నోటీసులో రిఫర్ చేసిన అతని సెక్యూర్డ్ ఆస్తులు వేటిని అమ్మకం, లీజు ఇతరత్రా బదిలీ చేయరాదని గమనించవలెను.**

ప్రదేశం: ఏలూరు — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

మట్టి అక్రమ తరలింపుపై విచారణ

రెండు టిప్పర్లు, జేసీబీ స్వాధీనం

వెంటూరు-చెల్లూరు రహదారిలో మట్టి తరలించేందుకు సిద్ధం చేసిన స్థలం

రాయవరం, న్యూస్‌టుడే: మండలంలోని చెల్లూరు-వెంటూరు రహదారి సమీపంలో అక్రమంగా నల్లమట్టి తరలించే ప్రక్రియకు రెవెన్యూ అధికారులు అడ్డుకట్ట వేశారు. సోమవారం అనుమతులు లేకుండా జేసీబీతో తవ్వి టిప్పర్లపై మట్టిని తరలించే యత్నాన్ని గ్రామ రెవెన్యూ అధికారి సురేష్ నిలువరించారు. మట్టి తవ్వకాలపై తహసీల్దార్ బీవీ భాస్కర్ స్పందించి ఘటనా స్థలంలో రెండు టిప్పర్లు, జేసీబీని సీజ్ చేయాలని ఆదేశించారు. తవ్వకాలపై విచారణ జరిపించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ప్రేమికుడు మృతి చెందాడని..
నదిలో దూకి యువతి ఆత్మహత్యాయత్నం

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): ప్రేమించిన యువకుడు చనిపోయాడని.. తాను కూడా తనువు చాలించాలనుకుందో యువతి. రాజమహేంద్రవరం నుంచి కొవ్వూరు వెళ్లే రోడ్డు కం రైలు వంతెనపై నుంచి గోదావరిలోకి దూకి ఆత్మహత్యకు యత్నించగా మత్స్యకారులు రక్షించారు. వివరాల్లోకి వెళ్తే.. రాజమహేంద్రవరం గ్రామీణ మండలానికి చెందిన యువతి (19) అదే ప్రాంతానికి చెందిన మరో యువకుడు ప్రేమించుకున్నారు. పెద్దలు వీరి పెళ్లికి అంగీకరించక పోవడంతో కొన్నాళ్ల కిందట ఆ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అప్పటి నుంచి మనస్తాపంతో ఉన్న యువతి సోమవారం నగరంలోని రోడ్డు కం రైలు వంతెనపై నుంచి గోదావరిలో దూకింది. పడవలపై ఉన్న మత్స్యకారులు ఆమెను రక్షించి ఒడ్డుకు చేర్చారు. ఆసుపత్రిలో చికిత్స అనంతరం ఆమెను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు పోలీసులు వివరించారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి)		18,500
పాతకాయ:	గండేరా	30,500
	గటగట	29,000
కొత్తకాయ:	గండేరా	30,000
	గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):		
పాత (ముక్కుడు) కాయ		20,000-21,000
కొత్త (పచ్చి) కాయ		16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:		
15 కిలోలు		5,000
కిలో		350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	115-00
రిటైల్ లైవ్	142-00
డ్రెస్డ్	206-00
స్కిన్‌లెస్	234-00

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE

శ్రీ లలిత రైస్‌మిల్, పెద్దాపురం వారి ఇన్నోవా కార్లు అమ్మకమునకు కలవు. Contact Cell: 94941 54551.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

శ్రీ సాయి గోల్డ్ తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయినా విడిపించి, ఆ రోజు మార్కెట్ రేట్‌కి కొనబడును. స్పాట్ క్యాష్, ✆ 9493338823.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు. రాజమండ్రి 'శ్రీ సాయిలక్ష్మి లాడ్జి' SVG మార్కెట్ రోడ్, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 3, 17 తేదీల్లో మందులు కలవు.

REAL ESTATE
LAND FOR SALE
JAGGAMPETA

రాజమండ్రికి 30 కి.మీ. దూరములో మురారి, గండేపల్లి మధ్య NHకి చేర్చి 100 అ॥ల రోడ్డు పేసింగ్‌తో 60 సెంట్లుభూమి అమ్మబడును. (నోబ్రోకర్స్), ✆ 9032988265.

PLOT FOR SALE
KAKINADA CITY

Properties Bazar's @ Kakinada Touch Your Luck, Buy Plot & Win Plot, Free Lucky Draw with Guaranteed Prizes. Cell: 9154184236

TO LET
COMMERCIAL

అమలాపురం, పుల్లయ్యరామాలయం సెంటర్లో G-1 గల 2450 చదరపు గజముల కమర్షియల్ బిల్డింగ్ విశాలమైన పార్కింగ్‌తో అద్దెకు. 9676115339, 9391725999.

JOBS

Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives, ✆ 98493 94835, 70753 45527.

Accountant & Receptionist (F) రియల్ ఎస్టేట్ కంపెనీలో చేయుటకు అనుభవం గలవారు కావలెను. జీతం:10 - 15 వేలు. ✆ 93924 41891.

రాజమండ్రి, దేవిచౌక్‌లో గల శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ నందు పని చేయుటకు డేటాఎంట్రీ ఆపరేటర్స్ M/F కావలెను. Qul: డిగ్రీ. ✆ 99898 76799.

ప్రముఖ R.K.రెసిడెన్సీ లాడ్జినందు పని చేయుటకు హౌస్‌కీపింగ్ బాయ్స్ సర్వీస్ బాయ్స్ కావలెను. పార్ట్ టైమ్/ ఫుల్ టైమ్. Contact Cell: 80085 34444.

దేవరపల్లి, శ్రీకన్య లాడ్జిప్రక్కన సాయినాథ్ ఆటో కన్సల్టెన్సీనందు పనిచేయుటకు లేడీ టెలికాలర్, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ✆7508027999, 9696226226

శ్రీ లక్ష్మీవెంకటేశ్వర వెహికల్ ఫైనాన్స్ కొరకు ఆఫీస్ బోయ్, కలెక్షన్ బోయ్స్, 30-35 సం॥గల హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 96662 19999.

రాజమండ్రి ప్రముఖ టూవీలర్ ఫైనాన్స్ కంపెనీలో ఆఫీస్ వర్క్ & సేల్స్ చేయుటకు డిగ్రీ చదివిన యువకులు కావలెను. లోకల్ వారు మాత్రమే. 9440177529, 9494117529

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ ఆఫీసు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన అకౌంటెంట్ (Male) కావలెను. Contact Cell: 80991 91919.

కాకినాడలోని భానుగుడి జంక్షన్ నందు బట్టల షాపులో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. శాలరీ - 15,000/-/ 4 W/o. + ESI + EPFO. సెల్: 9885295999.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారంగేటు ధర రూ. **5-15** పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: **8008597607**

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

రాజమహేంద్రవరం

క్రికెట్ టోర్నీ విజేతగా 'ఎస్ఎస్ కింగ్స్'

హుకుంపేట: రాజమహేంద్రవరం శివారులోని హుకుంపేట గ్రామంలో వారం రోజులుగా హుకుంపేట యూత్ క్రికెట్ టోర్నమెంట్ జరుగుతోంది. ఫైనల్లో ఎస్.ఎస్.కింగ్స్‌పై పార్మా వారియర్స్ గెలుపొందింది. విజేతగా నిలిచిన జట్టుకు రూ.10వేల నగదు, ట్రోఫీ అందజేశారు. రన్నర్స్‌గా నిలిచిన జట్టుకు రూ.5వేల నగదు, జ్ఞాపిక ఇచ్చారు. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా చిక్కాల బాబులు, సోము వినాయక్, ఇంటి తాతాజీ హాజరయ్యారు. కార్యక్రమంలో కాశ్యకారి గణేష్, చిక్కాల జనార్దన్, చిక్కాల సూర్యచంద్ర పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

కడియం, న్యూస్‌టుడే: కడియం బ్రాహ్మణరేవు సమీపంలో కొలువైన శ్రీగోవిందమాంబ సమేత విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. విశ్వబ్రాహ్మణ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో 32వ ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గణపతి పూజతో ప్రారంభించి మంగళవాయిద్యాల నడుమ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

న్యాయ విద్యార్థుల నిరసన

రాజానగరం, న్యూస్‌టుడే: పరీక్షలు రాసేందుకు తమకు అనుమతి ఇవ్వాలని న్యాయ విద్యార్థులు సోమవారం ఆందోళన చేశారు. నన్నయ విశ్వవిద్యాలయంలో న్యాయవిద్యకు సంబంధించి మొదటి సంవత్సరం విద్యార్థులకు సెమ్ పరీక్షలు జరుగుతున్నాయి. వివిధ కళాశాలల వారు ఐదవ పరీక్షలు రాస్తున్నారు. రాసేందుకు తమకు అనుమతి ఇవ్వకపోవడంపై రాజమహేంద్రవరంలోని ఓ న్యాయ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ వద్ద ఆందోళన చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వచ్చి, యువజనవిభాగకులు నచ్చజెప్పి ఎస్సై నరసింహకిశోర్ కోర్ కర్తల తీసుకెళ్లారు. ఎస్సై నరసింహకిశోర్ ఈ విషయమై నన్నయ వీసీ ప్రసన్నశ్రీతో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ సదరు కళాశాల విశ్వవిద్యాలయం నిబంధనల మేరకు ఎటువంటి వసతులు లేకపోవడంతో అనుమతి ఇవ్వలేదన్నారు. వారు కోర్టుకు వెళ్లి ప్రవేశాల వరకు అనుమతి తెచ్చుకున్నారన్నారు. పరీక్షల నిర్వహణలో యూనివర్సిటీ గుర్తింపు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం కోర్టులో ఉందని, వారికి న్యాయస్థానం అనుమతి ఇస్తే ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

వృద్ధుల యోగక్షేమాలపై ఆరా

వృద్ధులతో మాట్లాడుతున్న డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీలక్ష్మి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి సోమవారం నగరంలోని గౌతమి జీవకారుణ్య సంఘం, ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ గృహాన్ని సందర్శించారు. వారి యోగక్షేమాలు, వసతులను పరిశీలించి వారితో మాట్లాడారు. ఎలాంటి న్యాయ సహాయం కావాలన్నా డీఎల్ఎస్ఏ హెల్ప్‌లైన్ నంబరు 15100 నంబరులో సంప్రదించాలని సూచించారు.

పరిశీలన

నగరంలో ఇలా..

ఏవీఏ రోడ్డు, కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: కొన్ని ఆదమరుపుగా ఉంటే అనర్థమే.. కొంచెం పట్టుతప్పితే ప్రమాదమే.. ఆటోలో పోటీపడి పట్టిన ఇద్దరు.. లోపల సీట్లో ఆయిదుగురు.. చెక్కపై నలుగురు.. వెనకాల మరో నలుగురిని కూర్చోబెట్టి నిబంధనలకు పాతరేస్తూ బడి పిల్లల ఆటోలు ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నాయి. రవాణా, పోలీసుశాఖ అధికారులు మరింత పర్యవేక్షణ పెంచాల్సిన అవసరం ఉంది. అనుసంధానంలో ప్రమాదభరితంగా విద్యార్థులను తరలిస్తున్నారు. వాహనాల సామర్థ్యానికి మించి చిన్నారులను తీసుకెళ్తున్న బడి ఆటోలను గత వారంలో రవాణా అధికారులు తనిఖీలు నిర్వహించి కొన్నింటిని సీజ్ చేశారు. అయినా కొందరు ఆటోవాలాలు ఎక్కువ మంది పిల్లలను వాహనాల వెనుకభాగంలో తలుపుపై కూర్చోబెట్టి తీసుకెళ్తున్నారు.

- నగరంలో మూడు లక్షల వరకు వాహనాలుండగా అందులో 40 వేలకు పైగా రవాణా వాహనాలున్నాయి.
- వీటిలో 10 వేలకు పైగా ఆటోలు న్యాయని అంచనా.
- సుమారు మూడు వేల వరకు ఆటోలు బడి పిల్లలను తీసుకెళ్తున్నాయి.

చైతన్యంతోనే బాలలకు రక్ష

ప్రమాదకరంగా బడి పిల్లల తరలింపుపై రవాణా, పోలీసు ఆదికారులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు చైతన్యంతో మెలగాలి. పిల్లలు ఆటోల్లో ఎలా వెళ్తున్నారో డ్రైవర్లకు కౌన్సెలింగ్ ఇవ్వాలి. ఎక్కువ మంది పిల్లలతో వచ్చే ఆటోలపై పాఠశాల యాజమాన్యాలు స్పందించి తల్లిదండ్రులకు సమస్య వివరించాలి.

బడి ఆటోలు.. మళ్లీ మామూలే..!

పట్టింపులేని నిబంధనలు

- రవాణాశాఖ నిబంధనల ప్రకారం అయిదో తరగతి కంటే చిన్నపిల్లలైతే ఒక ఆటోలో ఏడుమంది, కొంచెం పెద్ద పిల్లలైతే ఆరుగురిని మాత్రమే ఎక్కించుకోవాలి. కానీ

ఇలా చేయాల్సి ఉన్నా...

ఒక్కో ఆటోలో పది నుంచి 12 మందిని తీసుకెళ్తున్నారు. వెనుక బ్యాగులు పెట్టాల్సిన చోట ప్రమాదకరంగా కూర్చోబెడుతుండడం కలవరపెడుతోంది.

- ఏటా ఆటోలను రవాణాశాఖ అధికారులతో తనిఖీ చేయించుకుని గుర్తింపు పొందాల్సి ఉన్నా చాలా మంది అలా చేయడం లేదు.

క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలి : జేసీ

క్రీడా క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న జేసీ మేఘస్వరూప్, ఇతర అధికారులు

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: గ్రామ స్థాయి నుంచే యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ వై.మేఘస్వరూప్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో వార్షిక జిల్లా క్రీడా క్యాలెండర్-2026 ఆవిష్కరించారు. క్రీడలు శారీరక దృఢత్వానికి మాత్రమే కాకుండా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన పెంపొందించడానికి దోహదపడతాయన్నారు. వార్షిక క్యాలెండర్ ప్రకారం జిల్లాలో ప్రస్తుత నెలలో చదరంగం, సైక్లింగ్ పోటీలు ప్రారంభమవుతాయన్నారు. మార్చిలో మాస్టర్స్ అథ్లెటిక్స్, మాస్టర్స్ బ్యాడ్మింటన్, మాస్టర్స్ టెన్నిస్, ఏప్రిల్‌లో వాటర్ స్పోర్ట్స్ లాన్ టెన్నిస్, సాఫ్ట్ టెన్నిస్, ఆర్చరీ, మేలో ఫుట్‌బాల్, బీచ్ వాలీబాల్, అథ్లెటిక్స్, బాక్సింగ్, జూన్‌లో వెయిట్ లిఫ్టింగ్, స్విమ్మింగ్, హ్యాండ్‌బాల్ పోటీలు ఉంటాయన్నారు. జులై, ఆగస్టు నెలల్లో అమరావతి ఛాంపియన్‌షిప్ పోటీలు మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడా సాధికారిక అధికారి శేషగిరి, పాఠశాల విద్యాశాఖాధికారి కె.వాసుదేవరావు, యోగా శిక్షకుడు నాగబాబు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ నరసింహకిశోర్

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ డి.నరసింహకిశోర్ ఆదేశించారు. రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం పీజీఆర్ఎస్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులతో స్వయంగా మాట్లాడి 24 ఫిర్యాదులు స్వీకరించారు. సంబంధిత అధికారులతో ఫోన్లో చర్చించి వెంటనే సత్వర పరిష్కారం చూపాలని సూచించారు.

కుంగ్‌ఫూ పోటీల్లో ప్రతిభ

హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ ఓపెన్ ఆల్ స్టైల్ కుంగ్‌ఫూ పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులను ఎస్పీ నరసింహకిశోర్ సోమవారం అభినందించారు. నగరంలోని ఎస్ఎస్ కుంగ్‌ఫూ అకాడమీ విద్యార్థులు గుబ్బల ఆశి, సాకేత్, సనా, నిహంత్, మానస్, శరణ్య, సోనిత, జెస్సికా, నిహల్, మోనీష్, శ్రీకర్ తదితరులు బంగారు, రజత పతకాలు సాధించారు. వీరిని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అభినందించారు. శిక్షకులు నాగరాజు, కర్షిత తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

రాజానగరం, న్యూస్‌టుడే: గృహనిర్మాణ లబ్ధిదారులకు పీఎం ఆవాస్‌యోజన పథకం కింద రూ.2.50 లక్షలు ఇస్తున్నారని, ఈ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని గృహనిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాతి బుజ్జి సూచించారు. పీఎంఏవై 2.0 పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణ పురోగతిని మండలంలోని వెలుగుబందలో సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. అవసరమైన వారికి సూచనలు ఇస్తామన్నారు.

అమృత్ నిధులతో నగర అభివృద్ధి : ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

టి.నగర్, న్యూస్‌టుడే : అమృత్ పథకం 2.0లో భాగంగా నగర అభివృద్ధికి రూ.135 కోట్లు మంజూరయ్యాయని అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ నిధులతో తాగునీటి సమస్య పరిష్కరించేందుకు వినియోగిస్తామన్నారు. హెడ్ వాటర్స్ పక్కన అదనంగా ఇన్‌టెక్ పాయింటు ఏర్పాటు చేసి నీటిని పంపింగ్ చేస్తారన్నారు. కోటిలింగాల రేవు, సారంగధరమెట్ట వద్ద రిజర్వాయర్ నిర్మాణ పనులు పూర్తి చేయడం ద్వారా 40, 41, 42, 43, 44, 45, 46, 47, 48, 49, 50 డివిజన్లలో నీటి సమస్య కొలిక్కి వస్తుందన్నారు. ఆయా ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో నీటిని సరఫరా చేస్తామన్నారు. రానున్న పుష్కరాల నేపథ్యంలో నీటి సమస్యపై దృష్టి సారించామన్నారు. పురాతన పైపులైన్లను గుర్తించామని, క్రమ పద్ధతిలో లైన్లు మార్పు చేస్తున్నామన్నారు. త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు.

ఎంపీకి అభినందనలు : ఖేలో ఇండియాలో భాగంగా నగరానికి ప్రత్యేకంగా రూ 13.76 కోట్లు మంజూరుకు కృషి చేసిన ఎంపీ పురందేశ్వరికి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. సోమవారం ఎంపీ కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందించారు.

ఎంపీ పురందేశ్వరికి సత్కారం

పురందేశ్వరి సత్కరిస్తున్న పొగాకు రైతులు

దేవీచౌక్, న్యూస్‌టుడే: బ్రాండ్ పేరు లేకుండా రిటైల్ విక్రయానికి ప్యాక్ చేయని ముడి పొగాకుపై పన్ను లేకుండా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయంపై కృతజ్ఞతగా సోమవారం జిల్లాలోని పొగాకు రైతులు రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిని ఎంపీ కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వారు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీని సత్కరించారు.

మహాకాళేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

రాజమహేంద్రవరం గౌతమిఘాట్‌లో ఉన్న మహాకాళేశ్వర స్వామిని ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు.

మార్కండేయుని రథోత్సవం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాజమహేంద్రవరం గోదావరిగట్టున ఉన్న శ్రీఉమా మార్కండేయస్వామి ఆలయంలో స్వామివారి దివ్య కల్యాణ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం స్వామివారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించిన రథంలో ఉంచి ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. నగర వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. రథోత్సవంలో దేవతామూర్తులను భక్తులు దర్శించుకున్నారు.

ఉత్సవ మూర్తులతో రథం

ఆదమరిస్తే ప్రమాదమే

కోరుకొండ రోడ్డులో పి అండ్ టి కాలనీ వద్ద రహదారిపై మ్యాన్‌హోళ్ల మూతలు దెబ్బతిని ప్రమాదకరంగా మారాయి. మన్యం నుంచి నగరానికి చేరుకునే ప్రధాన మార్గం, పదుల సంఖ్యలో పాఠశాలలు, బ్యాంకులు ఉన్న ప్రాంతం కావడంతో నిత్యం జనసంచారం అధికంగా ఉంటుంది. సంబంధిత అధికారులు స్పందించి, నూతన మూత ఏర్పాటు చేయాలని నగరవాసులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

చీకటి పడితే చిక్కులే

వీధి దీపాలు సరిగా వెలగకపోవడంతో కాతేరు-కొంతమూరు రోడ్డులో అంధకారం అలముకుంటోంది. సుమారు మూడు కి.మీ పొడవైన మార్గంలో రాత్రి సమయాల్లో ప్రయాణించాలంటే స్థానికులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ మార్గంలో నాలుగు పాఠశాలలు ఉన్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

కుంగిన మార్గం

మన్యం ప్రాంతాల నుంచి నగరానికి చేరుకునే కోరుకొండ రోడ్డుపై డ్రైనేజీ గట్లు, నడక మార్గాల స్లాబులు కుంగి ప్రమాదకరంగా మారాయి. నిత్యం వాహనాలు, పాదచారులతో రద్దీగా ఉండే ఈ మార్గంపై ఎవరైనా ఏమరపాటుగా ఉంటే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. వర్షం పడితే మురుగు కాలువ పొంగుతుంది. రహదారిపైకి బురద నీరు చేరుతుంది. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.–న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

దుమ్ము, ధూళితో వెతలు

ఇసుక లారీల కారణంగా రాజమహేంద్రవరం కోరుకొండరోడ్డులోని ప్రధాన రహదారి అనుకుని పెద్ద గుంత ఏర్పడింది. కోరుకొండ రోడ్డు నుంచి రాజీవ్‌గాంధీనగర్, ఆర్అండ్‌బీ వాంబే గృహాలకు వెళ్లే మార్గం కావడంతో రాత్రి పూట ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని స్థానికులు తెలిపారు. గుంతలో మట్టి, నిర్మాణ వ్యర్థాలు వేస్తుడంటంతో దుమ్ము రేగి పరిసర ప్రాంతాల్లోని దుకాణాల్లోకి చేరి ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శాశ్వత ప్రాతిపదికన గుంత పూడ్చి ఇసుకలారీలు ఈ మార్గంలో రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, దేవీచౌక్

ప్రమాదకరంగా ఫ్యూజ్ పెట్టె

స్థానిక సింహాచలనగర్‌లోని లక్ష్మినరసింహ ఆలయం సమీపంలో ఫ్యూజ్ పెట్టె తీగలు బయటకొచ్చి ప్రమాదకరంగా ఉంది. రహదారి విభాజకం మధ్యలో వీధిదీపానికి ఏర్పాటుచేసిన ఫ్యూజ్ పెట్టెకు తలుపు లేకుండా విద్యుత్తు తీగలు బయటకు రావడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరంలో అనేక ప్రాంతాల్లో పరిస్థితి ఇలాగే ఉంది. –న్యూస్‌టుడే, దేవీచౌక్

తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్వోల ఆందోళన

నినాదాలు చేస్తున్న వీఆర్వోలు

రాజానగరం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోరుతూ రాజానగరంలోని తహసీల్దారు కార్యాలయం వద్ద వీఆర్వోలు సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం పిలుపు మేరకు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపామని సంఘ జిల్లా శాఖ అధ్యక్షుడు సానా శ్రీను తెలిపారు. వీఆర్వోలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం నిమిత్తం గతంలో వర్క్ టు రూల్‌పై మెమోరాండం ఇచ్చామన్నారు. ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంతో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఆందోళన చేస్తున్నామన్నారు. సోమవారం నుంచి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కార్యాలయాల వద్ద మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రెండు గంటల వరకు ప్రదర్శనలు చేస్తామన్నారు. ఈనెల ఒకటో తేదీ నుంచి వర్క్ టు రూల్ అమలవుతోందన్నారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా వీఆర్వోల సంఘ అధ్యక్షుడు సానా శ్రీను కోరారు.

జేగురుపాడులో అగ్నిప్రమాదం

కడియం, న్యూస్‌టుడే: జేగురుపాడులో ర్యాలీ సత్యవతి నివాసముంటున్న తాటాకిల్లు సోమవారం ఉదయం కాలిపోయింది. స్థానికుల సమాచారం అందించడంతో అనపర్తి నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ఇంటిలోని సామగ్రితో పాటు దుస్తులు కాలిపోయినట్లు బాధితురాలు వాపోయారు. ఉపసర్పంచి పాతూరి రాజేష్, తెదేపా సీనియర్ నాయకుడు గారపాటి అమర్నాథ్, ఎంపీటీసీ నాగిరెడ్డి సూర్యరామకృష్ణ, మర్రెడ్డి రమేశ్ తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరికి వివరించి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తామన్నారు.

ఉచిత వైద్యశిబిరాలతో నిరుపేదలకు మేలు

కడియం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలతో నిరుపేదలకు మేలు చేకూరుతుందని వైకాపా మండల అధ్యక్షుడు యాదల సతీశ్‌చంద్రస్టాలిన్, రాష్ట్ర కార్యదర్శి రావిపాటి రామచంద్రరావు అన్నారు. మురమండ గ్రామంలో ఆ పార్టీ మాజీ కోఆర్డినేటర్ చందన నాగేశ్వరరావు సతీమణి పవిత్రవర్ధిని ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పలువురికి ఉచితంగా వైద్యపరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి రుక్మిణి వెంకటేశ్వర్లు, మెల్లిమి భాస్కరరావు, పితాని శ్రీనివాస్, వట్టికూటి అచ్చారావు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌పై దాడి చేసిన వారికి రిమాండ్

కోరుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని జంబూపట్నంలో పోలీసు కానిస్టేబుల్‌పై దాడి చేసిన వారికి సోమవారం జ్యుడిషియల్ రిమాండ్ విధించారని ఎస్సై ఎస్.శ్రీనివాసు తెలిపారు. కానిస్టేబుల్‌పై దాడి చేసిన ఘటనలో నలుగురి వ్యక్తుల్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితుల్ని కోర్టుకు హాజరుపరచగా వారికి 14 రోజుల రిమాండ్ విధించారని తెలిపారు. పోలీసు విధుల్లో ఆటంకం కలిగించినా, దాడి చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రైతుబజారులో ధరలు(రూ.లో)

దేవీచౌక్, న్యూస్‌టుడే: టమాట-15, వంకాయలు నలుపు-18/గులాబీ-28/తెలుపు-18/దొమ్మేరు-34, బెండ-26, కాకర-38, బీర పందిరి-34, దొండ-38, క్యారెట్-22, బీట్‌రూట్-24, గోరు చిక్కుళ్లు-30, దోస-24, ఆనబకాయ-16/18, చిక్కుళ్లు-32, పచ్చిమిర్చి-45, బంగాళదుంపలు-17, ఉల్లిపాయలు-20

ఆటో బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

బొమ్మూరు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణం పరిధిలోని బొమ్మూరులో జాతీయ రహదారిపై ఆటో బోల్తా పడింది. ఈ ఘటన సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వాహనం మితిమీరిన వేగంతో ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా అదుపుతప్పి రహదారి విభాగినిని ఢీకొని బోల్తా పడింది. చోదకుడికి తీవ్రగాయాలు కాగా వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో బండిలో ప్రయాణికులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

కాలువలపై ఆక్రమణలు తొలగించాలి

కడియం : కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి కొనియాడారు. ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో కడియం మండలంలోని దుళ్ల శివారులో రైతుల సమస్యలను ప్రస్తావించిన ఎమ్మెల్యేను స్థానిక నాయకులు సోమవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుళ్ల, ఏడిద, మడికి గ్రామాల పంటకాలువలపై ఆక్రమణలతో సాగునీరందక శివారు ప్రాంత రైతుల ఆవేదనను అసెంబ్లీలో వివరించామన్నారు. ఆక్రమణలను తొలగించాలని అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, తెదేపా రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహక సభ్యుడు అన్నందేవుల చంటి, సూరపురెడ్డి భరత్, మాజీ సర్పంచి గుర్రపు సత్యనారాయణ, చిట్టూరి వెంకన్నచౌదరి, ముమ్మిడిదేవి నాగేశ్వరరావు, మార్గాని సత్యనారాయణ, కంటిపూడి రాము పాల్గొన్నారు.

నేడు, రేపు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

దేవీచౌక్ : అత్యవసర మరమ్మతుల నేపథ్యంలో ఈ నెల 17, 18 తేదీల్లో పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రెండురోజులు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం మధ్యాహ్నం 3 గంటల వరకు క్వారీ ప్రాంతం, కొంతమూరులోని కళ్యాణ్‌నగర్, ఆదర్శనగర్, జంగాలకాలనీ, నాలుగో వంతెన ప్రాంతం, శేషాద్రి లేఔట్, నూకాలమ్మ గుడి ప్రాంతం, ముస్లింపేట, అంబేడ్కర్‌పేట, అఫీషియల్ కాలనీ, పంచాయతీ ప్రాంతం, బూసమ్మకాలనీ, సాయిరామ్‌నగర్, బీసీ కాలనీ, వీవీ కొండయ్యనగర్, సాయిరామ్ కాలనీ, బొమ్మనకాలనీ, పరిమినగర్, కోలమూరు, రాయుడుపాకలు, కాతేరులోని నాలుగో వంతెన ప్రాంతం, తిరుమల కళాశాల ప్రాంతం, బ్రాహ్మణ అగ్రహారం ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

26 నుంచి ప్లంబింగ్‌లో ఉచిత శిక్షణ

వి.ఎల్.పురం : కలెక్టరేట్ వద్ద ఉన్న న్యాక్‌లో ఈ నెల 26 నుంచి ప్లంబింగ్ కోర్సులో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన, సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్(సీడాప్) సంయుక్తంగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సోమవారం న్యాక్ సహాయ సంచాలకుడు(ఏడీ) రాజు తెలిపారు. ఐటీఐ, డిప్లొమో, ఇంటర్ ఉత్తీర్ణులైన యువత శిక్షణకు అర్హులన్నారు. ఉచిత వసతి, భోజన సదుపాయలు కల్పిస్తామన్నారు.

అంగన్‌వాడీలకు ఆరోగ్యమస్తు

కూటమి ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఔషధాల కిట్లు

రాజానగరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. గత వైకాపా ప్రభుత్వం అయిదేళ్ల పాలనలో చిన్నారులకు ఆరోగ్య సమస్యలు ఉంటే హడావిడిగా సమీపంలోని ఆర్ఎంపీ వైద్యుడు లేదా ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రాథమిక వైద్యం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో వైద్యానికి అవసరమైన కిట్లు అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో పిల్లలకు ప్రాథమిక చికిత్స సంబంధిత కేంద్రంలోనే అందనుంది. రాజానగరం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని మూడు మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు ఇటీవల ప్రభుత్వం నుంచి వచ్చిన మెడికల్ కిట్లు సరఫరా అయ్యాయి.

మండలం	కేంద్రాలు	చిన్నారులు	గర్భిణులు	బాలింతలు
రాజానగరం	100	550	502	2,963
రా.గ్రామీణం	129	619	530	3,173
కడియం	82	688	458	2,289

11 రకాల ఔషధాలు..

అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం అందించిన వైద్య కిట్‌లో 11 రకాల ఔషధాలు ఉంటాయి. చేతుల శుభ్రతకు శానిటైజర్, బ్యాండేజ్, కాటన్‌తో పాటు కంటి మందు, ఆయింట్‌మెంట్, జ్వరం, దగ్గు, జలుబు, విరోచనాలు, తామర, దురదలు, కాలిన గాయాలు, చర్మవ్యాధుల నివారణకు సంబంధించిన మందులను సదరు కిట్‌లో ఉంచారు. ఏ ఔషధం ఎంత వాడాలో ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. వివరాలు సైతం కిట్‌లో పొందుపరిచారు.

ఎంతో ఉపయోగం..

అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు గాయాలయినా, ఆరోగ్య సమస్యలు వచ్చినా ప్రాథమిక చికిత్స అందించడానికి కూటమి ప్రభుత్వం కిట్‌లు సరఫరా చేసింది. పేద చిన్నారులకు ఎంతో ఉపయోగపడతాయి. పిల్లలతో పాటు గర్భిణులు, బాలింతల ఆరోగ్యం కోసం ప్రభుత్వం వీటిని సరఫరా చేసింది. వీటిని సద్వినియోగం చేసుకోవాలి. - జి.గౌరీ, సీడీపీవో, రాజానగరం ఐసీడీఎస్ ప్రాజెక్ట్

పదో తరగతి విద్యార్థులూ.. ఉన్నతంగా ఎదగండి

విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న డాక్టర్ పరమహంస, పూర్వవిద్యార్థులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : ప్రతి వ్యక్తి జీవితంలో పదో తరగతి అత్యంత ప్రధానమని ప్రభుత్వ బాలుర పాఠశాల పూర్వవిద్యార్థి డాక్టర్ పిల్లాడి పరమహంస అన్నారు. సోమవారం సాయంత్రం మంగళవారపుపేట వద్ద ఉన్న ట్రైనింగ్ కళాశాల ఆవరణలోని బాలుర పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ పరమహంస విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఇదే పాఠశాలలో తాను చదువుకుని వైద్యుడిగా ప్రజలకు సేవలందిస్తున్నానని, తనతోపాటు చదువుకున్న అనేక మంది దేశవ్యాప్తంగా ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. పదోతరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులంతా ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థుల సంఘం తరపున ప్రతి రోజు ఒక్కొక్కరు పిల్లలకు అల్పాహారం అందిస్తున్నట్లు సంఘం ప్రతినిధులు విఠోబా మహరాజ్, బొడ్డు బంగార్రాజు, చక్కా త్రినాథ్ తెలిపారు.

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

పన్ను వసూలుకు సమస్యల చిక్కు

రాజానగరం, న్యూస్‌టుడే: దివాన్‌చెరువు పంచాయతీ పరిధిలో ఇంటి పన్ను బకాయిలు సుమారు రూ.3.87 కోట్లు ఉన్నాయి. 2016-17 నుంచి పన్ను వసూళ్లు సక్రమంగా నిర్వహించకపోవడంతో బకాయిలు కొండలా పేరుకుపోయాయి. దీనికి తోడు కొన్ని నెలలుగా సిబ్బంది లేకపోవడం, సచివాలయ కార్యదర్శులు ఇద్దరూ డిప్యుటేషన్‌పై వేరే పంచాయతీల్లో విధులు నిర్వహిస్తుండటంతో ఉన్న ఒక్క పంచాయతీ కార్యదర్శిపైనే భారం పడుతోంది.

ఇబ్బందులు ఉన్నాయని..

వసూలుకు ఇంటింటికీ వెళ్తుంటే డ్రెయిన్ బాగాలేదు, పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేదు, నీళ్లు రావట్లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పారిశుద్ధ్యానికి అయిదు ట్రాక్టర్లు ఉండాల్సి ఉండగా అందులో నాలుగు మరమ్మతులకు గురయ్యాయి. రిక్షాల పరిస్థితీ అలాగే ఉంది. పంచాయతీలో రూ.కోటికి పైగా నిధులు ఉన్నాయి. ప్రత్యేక అధికారుల పాలనలో ఉండడంతో వాటి మంజూరుకు ఎవరూ శ్రద్ధ చూపించట్లేదు. ఫలితంగా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి.

సుమారు 6,220 గృహాలు..

దివాన్‌చెరువు పంచాయతీలో శ్రీరాంపురం, రఘునాథపురం, రూపానగర్, స్వరూపానగర్ తదితర ప్రాంతాల్లో 5220 ఇళ్లు ఉన్నాయి. వీటితో పాటు కొత్తగా నిర్మించుకున్న మరో 1,000 ఇళ్లకు పన్నులు వేయాల్సి ఉంది. సుమారు పదేళ్లుగా వీటిపై దృష్టి పెట్టకపోవడంతో రూ.కోట్ల బకాయిలు పేరుకుపోయాయి. ఉన్నతాధికారులు దృష్టి పెడితేనే ఈ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని గ్రామస్థులు వాపోతున్నారు.

హుకుంపేట పంచాయతీలో..

హుకుంపేట: హుకుంపేట పంచాయతీ పరిధిలో 2024-25 సంవత్సర పన్ను, పాత బకాయిలను స్వర్ణపంచాయతీ ద్వారా చెల్లించాలని గ్రామకార్యదర్శి శ్రీదేవి సూచించారు. ప్రస్తుతం రూ.4.25 కోట్లకు రూ.1.25 కోటి చెల్లించారని తెలిపారు. గ్రామంలో 7,889 గృహాలకు 2,481 ఇళ్ల నుంచి పన్నులు వసూలు చేశామన్నారు. మిగిలిన 5,408 మంది నివాసితులు చెల్లించాల్సి ఉందన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో కొన్ని రోజులుగా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నామని శ్రీదేవి చెబుతున్నారు. గ్రామంలో ఏళ్ల తరబడి పన్ను చెల్లించని వారిని గుర్తించామని, వారికి ప్రత్యేక నోటీసులు ఇస్తున్నామన్నారు.

అంగన్‌వాడీలకు ఆరోగ్యమస్తు

రాజానగరం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. గత వైకాపా ప్రభుత్వం అయిదేళ్ల పాలనలో చిన్నారులకు ఆరోగ్య సమస్యలు ఉంటే హడావిడిగా సమీపంలోని ఆర్‌ఎంపీ వైద్యుడు లేదా ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లేవారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రాథమిక వైద్యం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో వైద్యానికి అవసరమైన కిట్లు అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో పిల్లలకు ప్రాథమిక చికిత్స సంబంధిత కేంద్రంలోనే అందనుంది. రాజానగరం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని మూడు మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలకు ఇటీవల ప్రభుత్వం నుంచి వచ్చిన మెడికల్ కిట్లు సరఫరా అయ్యాయి.

మండలం	కేంద్రాలు	చిన్నారులు	గర్భిణులు	బాలింతలు
రాజానగరం	100	550	502	2,963
రా.గ్రామీణం	129	619	530	3,173
కడియం	82	688	458	2,289

11 రకాల ఔషధాలు..

అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రభుత్వం అందించిన వైద్య కిట్‌లో 11 రకాల ఔషధాలు ఉంటాయి. చేతుల శుభ్రతకు శానిటైజర్, బ్యాండేజ్, కాటన్‌తో పాటు కంటి మందు, ఆయింట్‌మెంట్, జ్వరం, దగ్గు, జలుబు, విరోచనాలు, తామర, దురదలు, కాలిన గాయాలు, చర్మవ్యాధుల నివారణకు సంబంధించిన మందులను సదరు కిట్‌లో ఉంచారు. ఏ ఔషధం ఎంత వాడాలో ఇప్పటికే శిక్షణ ఇచ్చారు. వివరాలు సైతం కిట్‌లో పొందుపరిచారు.

ప్రభుత్వం సరఫరా చేస్తున్న మందులు

ఎంతో ఉపయోగం..

అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు గాయాలయినా, ఆరోగ్య సమస్యలు వచ్చినా ప్రాథమిక చికిత్స అందించడానికి కూటమి ప్రభుత్వం కిట్‌లు సరఫరా చేసింది. పేద చిన్నారులకు ఎంతో ఉపయోగపడతాయి. పిల్లలతో పాటు గర్భిణులు, బాలింతల ఆరోగ్యం కోసం ప్రభుత్వం వీటిని సరఫరా చేసింది.

- జి.గౌరీ, సీడీపీవో, రాజానగరం ఐసీడీఎస్ ప్రాజెక్ట్

సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం చూపేలా పోలీసు అధికారులు పని చేయాలని ఎస్పీ డి.నరసింహ కిషోర్ ఆదేశించారు. రాజమహేంద్రవరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం పీజీఆర్‌ఎస్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులతో స్వయంగా మాట్లాడి 24 ఫిర్యాదులు స్వీకరించారు. సంబంధిత అధికారులతో ఫోన్లో చర్చించి వెంటనే సత్వర పరిష్కారం చూపాలని సూచించారు.

కుంగ్‌ఫూ పోటీల్లో ప్రతిభ

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: హైదరాబాద్‌లో జరిగిన అంతర్జాతీయ ఓపెన్ ఆల్ స్టైల్ కుంగ్‌ఫూ పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులను ఎస్పీ నరసింహకిషోర్ సోమవారం అభినందించారు. నగరంలోని ఎస్‌ఎం కుంగ్‌ఫూ అకాడమీ విద్యార్థులు గుబ్బల ఆషి, సాకేత్, సనా, నిహాంత్, మానస్, శరణ్య, సోనిత, జెస్సికా, నిహాల్, మౌనేష్, శ్రీకర్ తదితరులు బంగారు, రజత పతకాలు సాధించారు. వీరిని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ అభినందించారు. శిక్షకులు నాగరాజు, కర్షిత తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరాలతో నిరుపేదలకు మేలు

కడియం: గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలతో నిరుపేదలకు మేలు చేకూరుతుందని వైకాపా మండల అధ్యక్షుడు యాదల సతీశ్‌చంద్రస్టాలిన్, రాష్ట్ర కార్యదర్శి రావిపాటి రామచంద్రరావు అన్నారు. మురమండ గ్రామంలో ఆ పార్టీ మాజీ కోఆర్డినేటర్ చందన నాగేశ్వరరావు సతీమణి పవిత్రవర్ధిని ఆధ్వర్యంలో సోమవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పలువురికి ఉచితంగా వైద్యపరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచి రుక్మిణి వెంకటేశ్వర్లు, మెల్లిమి భాస్కరరావు, పితాని శ్రీనివాస్, వట్టికూటి అచ్చారావు పాల్గొన్నారు.

ఐఏజీఈఎస్ సెంట్రల్ జోన్ ఉపాధ్యక్షుడిగా భాస్కరరావు

రాజానగరం: జీఎస్‌ఎల్ వైద్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు, ప్రముఖ శస్త్రచికిత్స నిపుణుడు డా.గన్ని భాస్కరరావు ఐఏజీఈఎస్ సెంట్రల్ జోన్ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముంబయిలో ఈనెల 15 నుంచి 23వ వార్షిక ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ గ్యాస్ట్రో ఇంటెస్టినల్ ఎండో సర్జన్స్(ఐఏజీఈఎస్) సదస్సు జరుగుతోంది. మినిమల్ యాక్సెస్ సర్జరీ రంగంలో ఆయన కృషిని గుర్తిస్తూ ఎన్నుకున్నట్లు విద్యాసంస్థల డైరెక్టర్ [illegible] సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన [illegible] అభినందనలు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

ధవళేశ్వరం: 91212 29057 | కడియం: 91212 29062
బొమ్మూరు: 91549 78039 | మోరంపూడి: 94935 92696
రాజానగరం: 98492 36167 | కోరుకొండ: 80085 74213

దారంతా చీకటి..

సమస్య: బొమ్మూరు కాళీకృష్ణనగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రిపూట రోడ్డంతా చీకటిగా ఉంటుంది. రోడ్డు మార్గం చిన్నగా ఉండటంతో రాకపోకలకు కష్టంగా ఉంటుంది. - జీవన్, స్థానికుడు

సమాధానం: మరమ్మతులు చేసి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - కాశీ, గ్రామకార్యదర్శి, బొమ్మూరు

– న్యూస్‌టుడే, బొమ్మూరు

ఎమ్మెల్యే గోరంట్లను సత్కరిస్తున్న నాయకులు, రైతులు

కాలువలపై ఆక్రమణలు తొలగించాలి

కడియం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అని గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి కొనియాడారు. ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో కడియం మండలంలోని దుళ్ల శివారులో రైతుల సమస్యలను ప్రస్తావించిన ఎమ్మెల్యేను స్థానిక నాయకులు సోమవారం సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుళ్ల, ఏడిద, మడికి గ్రామాల పంటకాలువలపై ఆక్రమణలతో సాగునీరందక శివారు ప్రాంత రైతుల ఆవేదనను అసెంబ్లీలో వివరించామన్నారు. ఆక్రమణలను తొలగించాలని అధికారులకు ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు వచ్చాయన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, తెదేపా రాష్ట్ర తెలుగురైతు కార్యనిర్వాహక సభ్యుడు అన్నందేవుల చంటి, సూరపురెడ్డి భరత్, మాజీ సర్పంచి గుర్రపు సత్యనారాయణ, చిట్టూరి వెంకన్నచౌదరి, ముమ్మిడిదేవి నాగేశ్వరరావు, మార్గాని సత్యనారాయణ, కంటిపూడి రాము పాల్గొన్నారు.

లక్షణమైన కేంద్రం.. నీరుగారిన లక్ష్యం

గ్రామాల్లో రైతులను అన్ని విధాలా ఆదుకోవాలనే లక్ష్యంతో రైతుసేవా కేంద్రాలను నిర్వహిస్తున్నారు. కడియం మండలం వీరవరం గ్రామంలో సుమారు రూ.12 లక్షల వ్యయంతో నిర్మించిన కేంద్రం ప్రారంభానికి నోచుకోక శిథిలంగా మారింది. భవనం చుట్టూ వ్యర్థాలతో నిండిపోయి కళావిహీనంగా కనిపిస్తోంది. ఇక్కడి సిబ్బంది వాటి తలుపులు తీసిందే లేదని స్థానికులు చెబుతున్నారు. దీనిపై మండల వ్యవసాయశాఖ అధికారి శ్రీనివాస్‌ను వివరణ కోరగా గ్రామంలో వ్యవసాయ రైతు మినహా ఉద్యానపంటల కర్షకులు సుమారు 320 మంది ఉన్నారన్నారు. వీరికోసం ఓ ఉద్యానశాఖ సహాయకురాలిని కేటాయించినట్లు తెలిపారు. రైతు సేవా కేంద్రం భవనాన్ని ఇంజినీరింగ్ అధికారులు వ్యవసాయశాఖకు అప్పగించలేదన్నారు. – న్యూస్‌టుడే, కడియం

ఇంటి నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి

రాజానగరం, న్యూస్‌టుడే: గృహనిర్మాణ లబ్ధిదారులకు పీఎం ఆవాస్ యోజన పథకం కింద రూ.2.50 లక్షలు ఇస్తున్నారని, ఈ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని గృహనిర్మాణశాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ నాతి బుజ్జి సూచించారు. పీఎంఏవై 2.0 పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణ పురోగతిని మండలంలోని వెలుగుబందలో సోమవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసుకోవాలన్నారు. అవసరమైన వారికి సూచనలు ఇస్తామన్నారు.

వెలుగుబందలో నిర్మాణాలు పరిశీలిస్తున్న పీడీ బుజ్జి

26 నుంచి ప్లంబింగ్‌లో ఉచిత శిక్షణ

కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టరేట్ వద్ద ఉన్న నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్(న్యాక్)లో ఈ నెల 26 నుంచి పైపుల అమరిక(ప్లంబింగ్) కోర్సులో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించనున్నారు. దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ్ కౌశల్య యోజన(డీడీయూ-జీకేవై), సొసైటీ ఫర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ అండ్ ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్(సీడాప్) సంయుక్తంగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు సోమవారం న్యాక్ సహాయ సంచాలకుడు(ఏడీ) రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీఐ, డిప్లొమా, ఇంటర్ ఉత్తీర్ణులైన యువత శిక్షణకు అర్హులన్నారు. శిక్షణ కాలంలో అభ్యర్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తామని, శిక్షణ పూర్తయి అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు మరిన్ని వివరాలకు 94930 93080, 94900 04387, 96667 70760, 98664 43303 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

కడియం, న్యూస్‌టుడే: కడియం బ్రాహ్మణరేవు సమీపంలో కొలువైన శ్రీగోవిందమాంబ సమేత విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం వైభవంగా జరిగింది. విశ్వబ్రాహ్మణ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో 32వ ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గణపతి పూజతో ప్రారంభించి మంగళవాయిద్యాల నడుమ కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

అసంపూర్తిగా సచివాలయం

హుకుంపేట వాటర్ ట్యాంక్ సమీపంలో సచివాలయం నిర్మాణం ఏళ్ల తరబడి నిలిచిపోయింది. గుత్తేదారులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో స్లాబ్ వరకు మాత్రమే పనులు జరిగాయి. సచివాలయాన్ని తాత్కాలికంగా అద్దె లేని ప్రభుత్వ భవనంలో నిర్వహిస్తున్నారు. అరకొర సౌకర్యాలు లేని భవనంలో కార్యదర్శి, ఇతర సిబ్బంది పని చేస్తున్నారు. రూ.లక్షలు వెచ్చించి కట్టిన భవనం నిరుపయోగంగా ఉండటంపై విమర్శలు వినిపిస్తున్నాయి. దీనిపై పంచాయతీ అధికారులను సంప్రదించగా త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, హుకుంపేట

మట్టి రోడ్లతో ఇక్కట్లు..



కొంతమూరు అఫిషియల్ కాలనీ నుంచి భవానీనగర్ వైపు వెళ్లే రహదారి మొత్తం గుంతలతో నిండిపోయింది. సరైన మురుగు కాలువలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయంలో గుంతలు కనిపించక తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కొంతమూరు

అడుగేయాలంటే అంధకారం

కొతేరు-కొంతమూరు రోడ్డులో రాత్రిపూట ప్రయాణించాలంటే వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. మూడు కిలోమీటర్ల మార్గంలో వీధి దీపాలు సరిగా లేకపోవడంతో సమస్యగా ఉంది. ఈ మార్గంలో సుమారు నాలుగు పాఠశాలలు ఉన్నాయి. జనసంచారం ఎక్కువగా ఉంటుంది. దీపాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

దోమల మందు పిచికారీ

రాజానగరంలోని కంచుపట్ల వారి రామాలయం వద్ద డ్రెయినేజీ అధ్వాన స్థితిలో ఉంది. దోమలు బెడద ఎక్కువగా ఉంది. దీనిపై 'ఈనాడు'లో ఈనెల 9న 'దోమలతో ఇక్కట్లు' శీర్షికన చిత్రవార్త ప్రచురితమైంది. దీనిపై పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ స్పందించారు. రామాలయం, పరిసర ప్రాంతాల్లోని కాలువల్లో దోమల మందు పిచికారీ చేయించారు. - న్యూస్‌టుడే, రాజానగరం

పిడింగొయ్యిలో అన్నసమారాధన

మహాశివరాత్రి సందర్భంగా పిడింగొయ్యి గ్రామంలోని కపిలేశ్వర శివాలయంలో సోమవారం అన్నసమారాధన నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై ప్రసాదం స్వీకరించారు. వివిధ పార్టీల నాయకులు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. స్థానికులకు ఇబ్బంది లేకుండా పోలీసులు పర్యవేక్షించారు. వైద్యశిబిరాలు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు, గ్రామ పెద్దలు తెలిపారు. – న్యూస్‌టుడే, మోరంపూడి

ఎంపీ పురందేశ్వరికి సత్కారం

కోరుకొండ, దేవీచౌక్, న్యూస్‌టుడే: బ్రాండ్ పేరు లేకుండా రిటైల్ విక్రయానికి ప్యాక్ చేయని ముడి పొగాకుపై పన్ను లేకుండా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నిర్ణయంపై కృతజ్ఞతగా సోమవారం జిల్లాలోని పొగాకు రైతులు రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరిని సోమవారం ఎంపీ కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై వారు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఎంపీని సత్కరించారు. ● కోరుకొండలోని ముండ్రు హరికృష్ణ కుటుంబ సభ్యులను ఎంపీ పురందేశ్వరి, రుడా ఛైర్మన్ బీవీఆర్ చౌదరి సోమవారం పరామర్శించారు. ఇటీవల హరికృష్ణ తండ్రి రాఘవరావు(దొర) మృతిచెందారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భాజపా నాయకులు ఏపీఆర్ చౌదరి, నీరుకొండ వీరన్నచౌదరి తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌పై దాడి చేసిన వారికి రిమాండ్

కోరుకొండ, న్యూస్‌టుడే: మండలంలోని జంబూపట్నంలో పోలీసు కానిస్టేబుల్‌పై దాడి చేసిన వారికి సోమవారం జ్యుడిషియల్ రిమాండ్ విధించారని ఎస్సై ఎస్.శ్రీనివాసు తెలిపారు. కానిస్టేబుల్‌పై దాడి చేసిన ఘటనలో నలుగురి వ్యక్తుల్ని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితుల్ని కోర్టుకు హాజరుపరచగా వారికి 14 రోజుల రిమాండ్ విధించారని తెలిపారు. పోలీసు విధుల్లో ఆటంకం కలిగించినా, దాడి చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

'దళితులపై దాడి.. పోలీసులపై చర్యలు తీసుకోవాలి'

కోరుకొండ, న్యూస్‌టుడే: దళిత యువకులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని హైకోర్టు న్యాయవాది బర్రే ఆనంద్‌కుమార్ డిమాండ్ చేశారు. బాధిత కుటుంబ సభ్యులతో కలిసి దాడి చేసిన పోలీసులపై సోమవారం పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడారు. జంబూపట్నం మీదుగా మట్టి లారీలు వేగంగా వెళ్తుండటంతో గ్రామానికి చెందిన దళిత యువకులు ఆపారన్నారు. లారీ డ్రైవర్ ఫోన్ చేస్తే ఓ వ్యక్తి వచ్చి దళితులపై దాడి చేశారన్నారు. లారీ డ్రైవర్, వచ్చిన వ్యక్తి కలిసి వారిపై దాడి చేస్తుండటంతో ఆత్మరక్షణ కోసం తిరగబడ్డారన్నారు. యూనిఫాంలో రాకపోవడంతో పోలీసు అని వారికి తెలియలేదన్నారు. మరుసటి రోజు నలుగురి దళిత యువకులను స్టేషనుకు తీసుకెళ్లి కొట్టారన్నారు. సంబంధిత కానిస్టేబుల్, ఇతర పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

ఫిర్యాదు చేస్తున్న న్యాయవాది ఆనంద్‌కుమార్

సమస్యలు పరిష్కరించాలని నిరసన

రాజానగరం, న్యూస్‌టుడే: సమస్యల పరిష్కారం కోరుతూ రాజానగరంలోని తహసీల్దారు కార్యాలయం వద్ద వీఆర్వోలు సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం పిలుపు మేరకు మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపామని సంఘ జిల్లా శాఖ అధ్యక్షుడు సానా శ్రీను తెలిపారు. వీఆర్వోలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం నిమిత్తం గతంలో వర్క్ టు రూల్‌పై మెమో రాండం ఇచ్చామన్నారు. ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడంతో రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఆందోళన చేస్తున్నామన్నారు. సోమవారం నుంచి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కార్యాలయాల వద్ద మధ్యాహ్నం ఒంటిగంట నుంచి రెండు గంటల వరకు ప్రదర్శనలు చేస్తామన్నారు. ఈనెల ఒకటో తేదీ నుంచి వర్క్ టు రూల్ అమలవుతోందన్నారు. అధికారులు తక్షణమే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా వీఆర్వోల సంఘ అధ్యక్షుడు సానా శ్రీను కోరారు.

నినాదాలు చేస్తున్న వీఆర్వోలు

న్యాయ విద్యార్థుల ఆందోళన

రాజానగరం, న్యూస్‌టుడే: పరీక్షలు రాసేందుకు తమకు అనుమతి ఇవ్వాలని న్యాయ విద్యార్థులు సోమవారం ఆందోళన చేశారు. నన్నయ విశ్వవిద్యాలయంలో న్యాయవిద్యకు సంబంధించి మొదటి సంవత్సరం విద్యార్థులకు సెమ్ పరీక్షలు జరుగుతున్నాయి. వివిధ కళాశాలల వారు ఇక్కడ పరీక్షలు రాస్తున్నారు. రాసేందుకు తమకు అనుమతి ఇవ్వకపోవడంపై రాజమహేంద్రవరంలోని ఓ న్యాయ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ వద్ద ఆందోళన చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వచ్చి, యువతీయువకులకు నచ్చజెప్పి ఎస్పీ నరసింహకిశోర్ వద్దకు తీసుకెళ్లారు. ఎస్పీ నరసింహకిశోర్ ఈ విషయమై నన్నయ వీసీ ప్రసన్నశ్రీతో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ సదరు కళాశాలకు విశ్వవిద్యాలయం నిబంధనల మేరకు ఎటువంటి వసతులు లేకపోవడంతో అనుమతి ఇవ్వలేదన్నారు. వారు కోర్టుకు వెళ్లి ప్రవేశాల వరకు అనుమతి తెచ్చుకున్నారన్నారు. పరీక్షలు నిర్వహించాలంటే యూనివర్సిటీ గుర్తింపు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం కోర్టులో ఉందని, వారికి న్యాయస్థానం అనుమతి ఇస్తే ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

వృద్ధుల యోగక్షేమాలపై ఆరా

కంబాలచెరువు(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్.శ్రీలక్ష్మి సోమవారం నగరంలోని గౌతమి జీవకారుణ్య సంఘం, ప్రభుత్వ బాలుర పర్యవేక్షణ గృహాన్ని సందర్శించారు. వారి యోగక్షేమాలు, వసతులను పరిశీలించి వారితో మాట్లాడారు. ఎలాంటి న్యాయ సహాయం కావాలన్నా డీఎల్‌ఎస్‌ఏ హెల్ప్‌లైన్ నంబరు 15100 నంబరులో సంప్రదించాలని సూచించారు.

విజేతలుగా నిలిచిన క్రీడాకారులతో అతిథులు, నిర్వాహకులు

క్రికెట్ టోర్నీ విజేతగా 'ఎస్‌ఎస్ కింగ్స్'

హుకుంపేట: రాజమహేంద్రవరం శివారులోని హుకుంపేట గ్రామంలో వారం రోజులుగా హుకుంపేట యూత్ క్రికెట్ టోర్నమెంట్ జరుగుతోంది. ఫైనల్స్‌లో ఎస్.ఎస్.కింగ్స్‌పై ఫార్మా వారియర్స్ గెలుపొందింది. విజేతగా నిలిచిన జట్టుకు రూ.10వేల నగదు, ట్రోఫీ అందజేశారు. రన్నర్స్‌గా నిలిచి జట్టుకు రూ.5వేల నగదు, జ్ఞాపిక ఇచ్చారు. ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథులుగా చిక్కాల బాబులు, సోము వినాయక్, ఇంటి తాతాజీ హాజరయ్యారు. కార్యక్రమంలో కాళ్లకూరి గణేష్, చిక్కాల జనార్దన్, చిక్కాల సూర్యచంద్ర పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

రాజమహేంద్రవరం సాంస్కృతికం: ప్రతి వ్యక్తి జీవితంలో పదో తరగతి అత్యంత ప్రధానమని ప్రభుత్వ బాలుర పాఠశాల పూర్వవిద్యార్థి డాక్టర్ పిల్లాడి పరమహంస అన్నారు. సోమవారం సాయంత్రం మంగళవారపుపేట వద్ద ఉన్న ట్రైనింగ్ కళాశాల ఆవరణలోని బాలుర పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ పరమహంస విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఇదే పాఠశాలలో తాను చదువుకుని వైద్యుడిగా ప్రజలకు సేవలందిస్తున్నానని, తనతోపాటు చదువుకున్న అనేక మంది దేశవ్యాప్తంగా ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. పదోతరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులంతా ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థుల సంఘం తరఫున ప్రతి రోజు ఒక్కొక్కరు పిల్లలకు అల్పాహారం అందిస్తున్నట్లు సంఘం ప్రతినిధులు విరోభా మహరాజ్, బొడ్డు బంగార్రాజు, చక్కా త్రినాథ్ తెలిపారు.

బాధితురాలికి ఆర్థికసాయం అందిస్తున్న కూటమి నాయకులు

జేగురుపాడులో అగ్నిప్రమాదం

కడియం, న్యూస్‌టుడే: జేగురుపాడులో ర్యాలీ సత్యవతి నివాసముంటున్న తాటాకిల్లు సోమవారం ఉదయం కాలిపోయింది. స్థానికుల సమాచారం అందించడంతో అనపర్తి నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. ఇంటిలోని సామగ్రితో పాటు దుస్తులు కాలిపోయినట్లు బాధితురాలు వాపోయారు. ఉపసర్పంచి పాతూరి రాజేష్, తెదేపా సీనియర్ నాయకుడు గారపాటి అమర్నాథ్, ఎంపీటీసీ నాగిరెడ్డి సూర్యరామకృష్ణ, మర్రెడ్డి రమేశ్ తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.10వేలు ఆర్థికసాయం అందించారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరికి వివరించి ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తామన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కోరుకొండ: కోరుకొండ ఉపవిద్యుత్తు కేంద్రం పరిధిలో మంగళవారం విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఈఈ జేపీబీ నటరాజన్ తెలిపారు. కోరుకొండ, పశ్చిమగోనగూడెం, జంబూపట్నం, కాపవరం గ్రామాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

ఆటో బోల్తా.. డ్రైవర్‌కు గాయాలు

బొమ్మూరు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణం పరిధిలోని బొమ్మూరులో జాతీయ రహదారిపై ఆటో బోల్తా పడింది. ఈ ఘటన సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వాహనం మితిమీరిన వేగంతో ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా అదుపుతప్పి రహదారి విభాగినిని ఢీకొని బోల్తా పడింది. చోదకుడికి తీవ్రగాయాలు కాగా వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో బండిలో ప్రయాణికులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

(c) eenadu

కొవ్వూరు
•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నిడదవోలు: నిడదవోలు తీరుగూడెం 11కేవీ ఫీడర్ నిర్వహణ పనుల నిమిత్తం ఈనెల 17న విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని నిడదవోలు డివిజన్ ఈఈ ఎన్.నారాయణ అప్పారావు సోమవారం తెలిపారు. సుబ్బరాజుపేట, ఎన్టీఆర్ కాలనీ ప్రాంతాలకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

పద్దులో నిధుల కేటాయింపు తక్కువ

నల్లజర్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అన్ని రంగాలకు నిధులు తక్కువ కేటాయించారని, విద్య, వైద్యం, సంక్షేమానికి గతం కంటే తక్కువ ప్రాధాన్యం ఇచ్చారని సీపీఐ(ఎం) జిల్లా నాయకుడు కొక్కిరపాటి వెంకటేశ్వర్లు ఓ ప్రకటనలో విమర్శించారు. కీలకమైన రంగాలకు కేటాయించిన నిధులు అంకెల్లో మాత్రమే ఘనంగా కనిపిస్తున్నాయని ఆరోపించారు. సామాన్యుల అభివృద్ధి దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌లో మార్పులు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

హుండీల ఆదాయం లెక్కింపు

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు గోష్పద క్షేత్రంలోని బాలా త్రిపురసుందరీ సమేత సుందరేశ్వరస్వామి ఆలయంలో హుండీల ఆదాయాన్ని దేవాదాయ శాఖ అధికారుల ఆధ్వర్యంలో సోమవారం లెక్కించారు. శివరాత్రి ఉత్సవాల ప్రత్యేక అధికారి ఎం.నాగరాజు మాట్లాడుతూ కల్యాణోత్సవం, శివరాత్రి పర్వదినం సందర్భంగా రూ.71,097 ఆదాయం వచ్చిందన్నారు. లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది, అర్చకులు మానేపల్లి శ్రీనివాసమూర్తి, భక్తులు పాల్గొన్నారు.

నగదు లెక్కిస్తున్న దేవాదాయ శాఖ సిబ్బంది, భక్తులు

ప్రజా శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

నల్లజర్ల: ప్రజా శ్రేయస్సే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పేర్కొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని సోమవారం ఆయన పరామర్శించారు. అనారోగ్య కారణంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న దూబచర్లలోని వైకాపా పార్టీకి చెందిన కట్టూరి సురేశ్‌కు మంజూరైన రూ.63 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును సురేశ్ ఇంటికి వెళ్లి అందజేశారు. కార్యక్రమంలో స్వర్ణాంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ కాసిరెడ్డి ఉదయ్ భాస్కర్, జిల్లా తెదేపా పార్టీ ఉపాధ్యక్షుడు జమ్ముల సతీష్, సర్పంచి బాలయ్య, మైనం సింహా తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటరాజు

పెరిగిన ధర.. నిమ్మ రైతులకు ఊరట

గోపాలపురం, న్యూస్‌టుడే: నిమ్మకు సరైన ధర లేక గత పది రోజులుగా రైతులు ఇబ్బంది పడ్డారు. ఈ నెల మొదటి వారం వరకు కిలో రూ.10 నుంచి రూ.17 ఉండేది. క్రమంగా రెండోవారంలో రూ.50కి చేరింది. శివరాత్రి సందర్భంగా ఆది, సోమవారాల్లో అయితే మరో రూ.30 అదనంగా పెరిగి అమాంతం రూ.80కు చేరింది. గత మూడు నెలల్లో ఇదే అత్యధిక ధర అని నిమ్మ రైతులు చెబుతున్నారు. అప్పట్లో కాయలు కోసిన రైతులకు కనీసం కూలీ ఖర్చులు కూడా రాక తీవ్ర నష్టాలు చవి చూశారు.

మార్కెట్‌లో అమ్మకానికి ఉంచిన కాయలు

నెమ్మదిగా పెరుగుతోంది

వారం రోజులుగా నిమ్మ ధర మెల్లగా పుంజుకుంటోంది. గత ఏడాది ఫిబ్రవరి నెలలో రూ.40 నుంచి రూ.50 పలికింది. ఈ ఏడాది మాత్రం మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉండడంతో ధర పెరుగుతోంది.
– వెంకటేశ్వరరావు, వ్యాపారి, రాజమహేంద్రవరం

డివిజన్ పరిధిలో..

డివిజన్ పరిధిలో సుమారు రెండు వేల ఎకరాల్లో నిమ్మ సాగవుతోంది. గోపాలపురం, దేవరపల్లి, ద్వారకాతిరుమల, నల్లజర్ల, తాళ్లపూడి, చాగల్లు మండల పరిధిలో కొన్ని గ్రామాల్లో, పక్కనే ఉన్న ఏలూరు జిల్లా కొయ్యలగూడెం, కన్నాపురం, పోలవరంలోని పలు మండలాల్లో నిమ్మ సాగు ఎక్కువగా ఉంటుంది. ఇక్కడి నుంచి వివిధ ప్రాంతాలకు తరలిస్తారు. ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లా పరిధిలో అతి పెద్ద నిమ్మ మార్కెట్ దేవరపల్లి మండలం యాదవోలులో ఉంది. సీజన్ సమయంలో ఇక్కడకు రోజుకి వెయ్యి బస్తాల వరకు అమ్మకానికి తీసుకువస్తారు. సాధారణ సమయంలో మూడు నుంచి నాలుగు వందల బస్తాలే వస్తాయి. గోపాలపురం వ్యవసాయ మార్కెట్‌కు పదుల సంఖ్యలో వస్తాయి. రైతులు ప్రస్తుతం ధరతో కొంత ఊరట చెంది కాయలు కోయడం మొదలు పెట్టారు. ఈ నెల ఆఖరుకు సుమారు కిలో రూ.150 వరకు ధర పలికే అవకాశం ఉంది.

నష్టాలు భరించాం..

నాలుగు నెలల పాటు సరైన ధర లేక నష్టాలు భరించాం. కిలో ధర రూ.120 వరకు ఉంటే రైతులు ఎంతో లాభపడతారు. ప్రస్తుతం ఉన్న ధర కొంత వరకు ఉపశమనం కలిగిస్తోంది.
– వి.వెంకట్రావు, నిమ్మ రైతు, వెదురుకుంట

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి బడ్జెట్ పునాది

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పటిష్ఠ పునాది వేస్తూ ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ రూపకల్పన చేశారని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. ఈ నెల 14న ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై నాయకులతో కలిసి తెదేపా కార్యాలయంలో సోమవారం ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ కోట్లాది మంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే విజన్ డాక్యుమెంట్ అని పేర్కొన్నారు. బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా వ్యవసాయం, పారిశ్రామిక, సాగునీటి, విద్య, వైద్యం, పర్యాటకం, మహిళలు, రైతులు, యువత ఇలా అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా బడ్జెట్ ఉందన్నారు. అంశాల వారీగా కేటాయించిన నిధులు, తద్వారా ఒనగూరే లబ్ధి, సంక్షేమాలను వివరించారు. విజన్ 2047 లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. వచ్చే ఏడాదికి అన్ని రంగాల్లో గణనీయమైన అభివృద్ధి జరుగుతుందన్నారు. ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని, మద్దిపట్ల శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

సత్వర సేవలే లక్ష్యం..

కొవ్వూరులోని తెదేపా కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రెవెన్యూ సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పన, సంక్షేమ పథకాలకు అర్హత వంటి 9 అంశాలపై అర్జీలు వచ్చాయి. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు సూచించారు. ప్రభుత్వ పరంగా పౌరులకు సత్వర సేవలందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయచౌదరి, కంఠమణి రామకృష్ణ, సూరపనేని చిన్ని, మద్దిపట్ల శివరామకృష్ణ, అర్జెల్లి రామకృష్ణ, సుంకర సత్తిబాబు, కాకర్ల శ్రీను, మేకల శ్రీను, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

తాగునీటి వృథాకు అడ్డుకట్ట

తాళ్లపూడి: మండలం పరిధి అన్నదేవరపేటలోని అరుంధతి కాలనీలో పైపులైను లీకవ్వడంతో తాగు నీరు వృథాగా పోతోంది. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకువెళ్లగా ఆయన స్పందించారు. పైపులైను వెళ్లే మార్గాన్ని తవ్వి లీకును సరిచేయించి వృథాను అరికట్టారు.

స్పందనకు సంతోషం

చెత్త తొలగించారు..

దేవరపల్లి: దేవరపల్లి మండలం యాదవోలులోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ సమీపంలోని పలు వీధుల్లో చెత్త పేరుకుపోవడంతో దోమలు, దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. విషయాన్ని పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ దృష్టికి 'న్యూస్‌టుడే' తీసుకెళ్లగా ఆయన స్పందించారు. పారిశుద్ధ్య సిబ్బందితో చెత్తను తొలగించి సమస్య పరిష్కరించారు.

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కొవ్వూరు: 80085 74497
నిడదవోలు: 80085 74501, గోపాలపురం: 91212 29084

అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

చాగల్లు, న్యూస్‌టుడే: విద్య, వైద్యం, సంక్షేమ పథకాల అమలుతో పాటు అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. చాగల్లులో 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.36 లక్షలతో నిర్మించనున్న విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణ పనులకు సోమవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఉత్తమ వైద్యాన్ని ప్రతి పల్లెకు విస్తరించాలని ఆలోచనతో కూటమి పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు ఆళ్ల హరిబాబు, నాయకులు డి.రామకృష్ణ, బి.శివనాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కొవ్వూరు పట్టణం: పంగిడి గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు రూ.15 లక్షలతో మంజూరైన సిమెంటు రహదారి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో పర్యటించి అభివృద్ధి పనులపై నాయకులతో చర్చించారు. జొన్నా బాలకృష్ణ, పెరుగు పోతురాజు, కొప్పాక విజయకుమార్, చౌటుపల్లి శివ, వీరమళ్ల సూర్యం తదితరులు పాల్గొన్నారు.

తుప్పలతో ఇక్కట్లు

కొవ్వూరు పట్టణంలో పలు ప్రాంతాల్లో మురుగు కాల్వల పొడవునా పిచ్చి, ముళ్ల మొక్కలు పెరుగుతున్నాయి. దీంతో పారిశుద్ధ్య పనులు చేసే అవకాశం లేక దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకటో వార్డు పరిధి రాజీవ్‌కాలనీ, శ్రీరామాకాలనీ, గౌతమినగర్, బాపూజీనగర్ వంటి ప్రాంతాల్లో ఈ సమస్య జఠిలంగా ఉంది. విషయాన్ని కమిషన్ సీహెచ్ వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకువెళ్లగా డ్రెయిన్ల శుభ్రతకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

పొలం కాదు.. చెరువే

ఈ చిత్రంలో పచ్చగా కనిపిస్తుంది పొలం కాదు అనేక ఎకరాలకు సాగునీరు అందించే చెరువు. మండల పరిధిలోని గోపవరం గ్రామ శివారులోని చెరువులో నీరు కనిపించకుండా గుర్రపు డెక్క, తుండుతో అలుముకొంది. దీంతో వరి పంటకు నీరు విడుదల చేసిన తూముల వద్ద అవి అడ్డు వచ్చి నీరు బయటకు వెళ్లడం లేదు. సాగు నీటికి రైతులు ఇబ్బంది పడుతున్నారు. ఇరిగేషన్ అధికారులు వెంటనే స్పందించి వాటిని తొలగించాలని రైతులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గోపాలపురం

కదలని మురుగు

మండలంలోని అన్నదేవరపేట పరిధి సూరయ్యపేటలోని మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగు ముందుకు కదలక దుర్వాసన వస్తోందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. శివారు ప్రాంతం కావడంతో పారిశుద్ధ్య పనులు అంతంత మాత్రమే చేస్తున్నారని ఆరోపించారు. విషయాన్ని పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందితో పనులు చేయించి మురుగు ముందుకు పారేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, తాళ్లపూడి

మోక్షం కలిగేదెన్నడు..?

పెరవలి మండలం ఖండవల్లిలోని లంకలోకి వెళ్లే పుంత రోడ్డు అధ్వానంగా ఉండటంతో రాకపోకలకు చాలా ఇబ్బంది పడుతున్నామని.. లంకలో పండించిన పంటలను తరలించేందుకు పడరానిపాట్లు పడుతున్నామని స్థానిక రైతులు వాపోతున్నారు. రహదారి నిర్మించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. విషయంపై డిప్యూటీ ఎంపీడీవో చంద్రం వెంకటరమణను వివరణ కోరగా రోడ్డును పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదించామన్నారు. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, పెరవలి

స్తంభించిన ట్రాఫిక్

నిడదవోలు మండలం సమిశ్రగూడెం పశ్చిమడెల్టా కాలువపై ఉన్న పురాతన వంతెన వద్ద సోమవారం సాయంత్రం భారీ ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది. వంతెన మీదుగా భారీ వాహనాల రాకపోకలను అధికారులు నిలువరించినప్పటికీ ఓ వాహనం రావడంతో వంతెనకు ఇరువైపులా సుమారు అరగంటకు పైగా రాకపోకలు నిలిచిపోయాయి. ప్రయాణికులతో పాటు పాఠశాలలు, కళాశాలల నుంచి ఇంటికి వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడ్డారు. సమిశ్రగూడెం పోలీసులు చేరుకుని స్థానికుల సహకారంతో ట్రాఫిక్‌ను నియంత్రించారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

ప్రతి చిన్నారికి నులిపురుగుల మాత్రలు అందాలి

దేవరపల్లి, న్యూస్‌టుడే: ప్రతి చిన్నారికి నులి పురుగుల మాత్రలు అందాలని ఎంపీపీ కేవీకె. దుర్గారావు సూచించారు. దేవరపల్లి మండల పరిషత్తు కార్యాలయం వద్ద జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై మండల స్థాయి అధికారులతో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. దుర్గారావు మాట్లాడుతూ మండలంలోని 16,190 మంది చిన్నారులకు ఆల్బెండజోల్ 400 ఎంజీ మాత్రలు మంగళవారం పంపిణీ చేయాలన్నారు. వైద్యులు మాట్లాడుతూ నులిపురుగులు కడుపులో ఉండటం వల్ల రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరోచనాలు, ఇతర అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. కావున ప్రతి చిన్నారి నులి పురుగుల మాత్రలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.శ్రీనివాస్, ఎంపీడీవో సీహెచ్.నాగార్జునరావు, వైద్యాధికారులు డి.మౌనిక, సంజీవ్‌కుమార్, బి.ప్రశాంత్, తదితరులు, పాల్గొన్నారు.

దేవరపల్లి మండల స్థాయి సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ కెవీకె దుర్గారావు

తాళ్లపూడి: తాళ్లపూడి, మలకపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారిణులు హారికా గుప్తా, అన్నపూర్ణా ఆయా పీహెచ్‌సీల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంపై సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. తాళ్లపూడి పరిధిలో 6210 మంది అంగన్‌వాడీ చిన్నారులకు, ఆయా పాఠశాలల విద్యార్థులకు, మలకపల్లి పరిధిలో 3520 మందికి మాత్రలను పంపిణీ చేసేలా చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

నల్లజర్ల: అంగన్‌వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ, ప్రవేటు విద్యా సంస్థల్లోని బాలబాలికలకు నులి పురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేయాలని ఎంపీడీవో సత్యనారాయణ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వైద్య అధికారులు, సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పంపిణీ కార్యక్రమంలో అన్ని శాఖల ఉద్యోగులు పాల్గొనాలని తెలిపారు. మంగళవారం నుంచి పంపిణీ చేస్తున్నట్లు నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి తెల్లం గంగాధరరావు పేర్కొన్నారు.

నల్లజర్లలో వైద్య సిబ్బందితో ఎంపీడీవో సత్యనారాయణ

ఘనంగా సోమేశ్వరస్వామి గ్రామోత్సవం

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: మహాశివరాత్రిని పురస్కరించుకొని తాడిపర్రులో నూతనంగా నిర్మించిన పార్వతీ సోమేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. ఉండ్రాజవరంలో బాలత్రిపురసుందరీదేవి సమేత గోకర్ణేశ్వరస్వామి వారికి శాస్త్రోక్తంగా అభిషేకాలు చేశారు. వెలగదుర్రులో కొలువైన విశ్వేశ్వర, మల్లేశ్వరస్వామి వార్ల శ్రీపుష్పయాగోత్సవం జరిగింది.

తాడిపర్రులో..

లక్ష రుద్రాక్షలతో అలంకరణ

మహాశివరాత్రి పురస్కరించుకొని తాళ్లపూడిలోని పార్వతిసమేత ఉమామహేశ్వరస్వామిని సోమవారం లక్ష రుద్రాక్షలతో అలంకరించారు. అంతకు ముందు వేదపండితుల ఆధ్వర్యంలో ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం భారీ అన్నదానం జరిగింది. – న్యూస్‌టుడే, తాళ్లపూడి

వైభవంగా కల్యాణ మహోత్సవాలు

లింగోద్భవ కాలంలో మంత్రోచ్చరణలో పండితులు

చాగల్లు, న్యూస్‌టుడే: చాగల్లు, కొవ్వూరులో మహాశివరాత్రి సందర్భంగా పలు దేవాలయాల్లో సోమవారం తెల్లవారు వరకూ స్వామివారి కల్యాణ మహోత్సవాలు వైభవంగా నిర్వహించారు. చాగల్లు, మార్కొండపాడు, బ్రాహ్మణగూడెం గ్రామాల్లో, విశ్వేశ్వర స్వామి ఆలయం, పాత శివాలయాల్లో నిర్వహించిన కల్యాణ మహోత్సవంలో దంపతులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా క్రతువులు జరిపించారు. లింగోద్భవ అనంతరం భక్తులు పుణ్య గోదావరి నదీ స్నానాలు ఆచరించి, స్వామి వారిని దర్శించుకున్నారు.

108 పర్యాయాలు హనుమాన్‌చాలీసా పఠనం

నల్లజర్ల, న్యూస్‌టుడే: శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా దూబచర్ల - ఘంటావారిగూడెం గ్రామాల మధ్య ఉన్న లలితా కామేశ్వర, దుర్గా అపరాధీశ్వర స్వామి వార్ల ఆలయాల్లో నిర్వహిస్తున్న హనుమాన్‌చాలీసా పఠనంలో ఆయా గ్రామాలకు చెందిన 350 మంది మహిళలు పాల్గొని గురువారం వరకు రోజుకు 108 పర్యాయాలు పఠనం చేస్తారని ఆయా ఆలయాల ఛైర్మన్ తెదేపా మండల శాఖ అధ్యక్షుడు తాతిన సత్యనారాయణ తెలిపారు. రోజు అన్నదానంతో పాటు స్వామి వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొనాలని కోరారు.

పఠనం చేస్తున్న మహిళలు

న్యాయ విద్యార్థుల ఆందోళన

రాజానగరం, న్యూస్‌టుడే: పరీక్షలు రాసేందుకు తమకు అనుమతి ఇవ్వాలని న్యాయ విద్యార్థులు సోమవారం ఆందోళన చేశారు. నన్నయ విశ్వవిద్యాలయంలో న్యాయవిద్యకు సంబంధించి మొదటి సంవత్సరం విద్యార్థులకు సెమ్ పరీక్షలు జరుగుతున్నాయి. వివిధ కళాశాలల వారు ఇక్కడ పరీక్షలు రాస్తున్నారు. రాసేందుకు తమకు అనుమతి ఇవ్వకపోవడంపై రాజమహేంద్రవరంలోని ఓ న్యాయ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ వద్ద ఆందోళన చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు వచ్చి, యువతీయువకులకు నచ్చజెప్పి ఎస్పీ నరసింహకిశోర్ వద్దకు తీసుకెళ్లారు. ఎస్పీ నరసింహకిషోర్ ఈ విషయమై నన్నయ వీసీ ప్రసన్నశ్రీతో మాట్లాడారు. ఆమె మాట్లాడుతూ సదరు కళాశాలకు విశ్వవిద్యాలయం నిబంధనల మేరకు ఎటువంటి వసతులు లేకపోవడంతో అనుమతి ఇవ్వలేదన్నారు. వారు కోర్టుకు వెళ్లి ప్రవేశాల వరకు అనుమతి తెచ్చుకున్నారన్నారు. పరీక్షలు నిర్వహించాలంటే యూనివర్సిటీ గుర్తింపు తప్పనిసరిగా ఉండాలన్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారం కోర్టులో ఉందని, వారికి న్యాయస్థానం అనుమతి ఇస్తే ప్రత్యేకంగా పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

రోడ్డు ప్రమాదం.. ఒకరికి గాయాలు

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు మండలం పురుషోత్తపల్లికి చెందిన కె.మహేష్‌రావుకు రోడ్డు ప్రమాదంలో గాయాలైనట్లు సమిశ్రగూడెం ఎస్సై బాలాజీ సుందరరావు తెలిపారు. ఈ నెల 15న మహేష్‌రావు ద్విచక్రవాహనంపై డి.ముప్పవరం నుంచి వస్తుండగా పురుషోత్తపల్లి విద్యుత్తు ఉపకేంద్రం వద్ద కారు ఢీకొనడంతో గాయాలైనట్లు తెలిపారు. దీనిపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

ఆటో బోల్తా పడిన ఘటనలో..

బొమ్మూరు, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం గ్రామీణం పరిధిలోని బొమ్మూరులో జాతీయ రహదారిపై ఆటో బోల్తా పడింది. ఈ ఘటన సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వాహనం మితిమీరిన వేగంతో ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా అదుపుతప్పి రహదారి విభాగినిని ఢీకొని బోల్తా పడింది. చోదకుడికి తీవ్రగాయాలు కాగా వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆ సమయంలో బండిలో ప్రయాణికులు లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

కార్యదర్శిగా లక్ష్మణరావు ఎన్నిక

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ మల్టీ పర్పస్ భవన అభివృద్ధి కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి బైపే రాజేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో కార్యదర్శి ఎన్నిక జరిగింది. అధ్యక్షస్థానంలో రాజేశ్వరరావు, ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఎన్.జయరాజు వ్యవహరించారు. బయ్యే లక్ష్మణరావును కార్యదర్శిగా ఏకగ్రీవంగా ప్రకటించారు. లక్ష్మణరావును సభ్యులు అభినందించారు.

ట్రేడ్ లైసెన్స్ ఫీజులు తగ్గించాలని ధర్నా

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు పురపాలక సంఘ పరిధిలో విపరీతంగా పెంచిన ట్రేడ్ లైసెన్స్ ఫీజులను తగ్గించాలని కోరుతూ పట్టణ ప్రజల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం పురపాలక సంఘ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సంఘ అధ్యక్షుడు జువ్వల రాంబాబు మాట్లాడుతూ పట్టణంలో వ్యాపారం అంతంతమాత్రంగానే కొనసాగుతోందని.. ట్రేడ్ లైసెన్స్ ఫీజులను భారీగా పెంచడంతో చిరు వ్యాపారులు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. చిన్న వర్క్ షాపు నిర్వహించుకునే యజమాని ట్రేడ్ లైసెన్స్ తీసుకునేందుకు గత ఏడాది రూ.750లు చెల్లిస్తే ప్రస్తుతం అదే యజమాని రూ.15వేలు కట్టాలని జారీ చేయడం దారుణమన్నారు. అనంతరం పురపాలక సంఘ మేనేజర్ శారదాదేవికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో షేక్ రఫీ, ఎం.సాయిబాబు, డి.రమేష్, ప్రసాద్, రహీమ్, ఎస్‌కే మీరా, షరీఫ్, మొహిద్దీన్, బాషా, టి.నాని తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న సంఘ నాయకులు

పని ఒత్తిడి తగ్గించాలంటూ నిరసన

నిడదవోలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తున్న వీఆర్వోలు

నిడదవోలు, న్యూస్‌టుడే: వీఆర్వోలపై పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం నిడదవోలు తహసీల్దారు కార్యాలయం వద్ద డివిజన్ పరిధిలోని పలువురు వీఆర్వోలు నల్ల బ్యాడ్జిలతో నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దార్ నాగరాజు నాయక్‌ను కలసి వినతి పత్రం అందజేశారు. వీఆర్వో సంఘ కొవ్వూరు డివిజన్ అధ్యక్షుడు ఏజెర్ల ప్రభాకరరావు మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్ జాబ్ చార్టు ప్రకారం ఇతర శాఖల పనులను కూడా అప్పగించడంతో ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు, గ్రామ సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: వేములూరులో 2024-25 ఏడాదిలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి గ్రామంలో వసూలు చేసిన పన్నులు ప్రభుత్వ ఖజానాకు చెల్లించకుండా దుర్వినియోగం చేశారని.. సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన బొంబోతు సురేష్ కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మితకు సోమవారం వినతిపత్రం అందించారు. గతంలో కూడా జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినట్లు వినతిపత్రంలో పేర్కొన్నారు.

నాగేశ్వరరావు మృతికి సంతాపం

గోపాలపురం, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా మానవతా సంస్థ కేంద్ర నియంత్రణ కమిటీ ఛైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావు మృతి సంస్థకు తీరని లోటని మండల ఛైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు తెలిపారు. గోపాలపురంలోని శార్వాణి ప్రైవేటు పాఠశాల నుంచి చెక్‌పోస్టు సెంటర్ వరకు సంస్థ సభ్యులు, విద్యార్థులు సోమవారం శాంతియుతంగా ర్యాలీ నిర్వహించారు. ప్రధాన సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన సంతాప సభలో పలువురు మానవత సభ్యులు మాట్లాడారు. నాగేశ్వరరావు చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు రాపాక ఫణికుమార్, జోడాల వెంకటేశ్వరరావు, గడా జోగేంద్రప్రసాద్, నాగరాజు, చంద్రశేఖర్, కృపావరంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ తుమ్మాలమ్మ తల్లి అమ్మవారి ఆలయ కమిటీ
చీపురుగూడెం గ్రామం, నల్లజర్ల మండలం, తూ॥గో॥జిల్లా
చీపురుగూడెం గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ తుమ్మాలమ్మ తల్లి అమ్మవారి రెండు ఆలయల ఏక కమిటీగా మమ్ములను నియమించడానికి సహకరించిన గ్రామ ప్రజలకు, శ్రేయోభిలాషులకు, గ్రామ పెద్దలకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు.
చెల్లు వీరవెంకటరావు - ఛైర్మన్
తలంశెట్టి చినవెంకటరావు - వైస్‌ఛైర్మన్
తలంశెట్టి మోహన్‌కుమార్ - సెక్రటరి
గుళ్ళపూడి వెంకటరత్నం - కోశాధికారి
కలగర చినవెంకటరావు - సభ్యులు
గోపవరపు వీరయ్య - సభ్యులు
చల్లారి రాంబాబు - సభ్యులు
కొరపాటి రామకృష్ణ - సభ్యులు
గూండాబత్తుల వరుణ్‌కుమార్ - సభ్యులు
గాలింకి సుబ్బారావు - సభ్యులు
కూసంపూడి వెంకటేశ్వరరావు - సభ్యులు
చెల్లు సత్యన్నారాయణ - సభ్యులు
చెల్లు శివబాబు - సభ్యులు
దొప్పసాని పెదవెంకటరావు - సభ్యులు
తలంశెట్టి శివరామకృష్ణ - సభ్యులు
తలంశెట్టి రామారావు - సభ్యులు

మండపేట

•మండపేట •అనపర్తి

18 నుంచి వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండపేట మండలం అర్తమూరు గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 18 నుంచి 24 వరకు వేడుకలు నిర్వహిస్తామని ఆలయ ఛైర్మన్ సత్తి బులిస్వామిరెడ్డి, సభ్యులు తెలిపారు. వేడుకల్లో భాగంగా స్వామివారికి పల్లకీసేవ, శ్రీపుష్ప యాగం, వాహన సేవలు, కల్యాణ మహోత్సవం నిర్వహిస్తారు.

అర్తమూరులో అలంకృతమైన వేంకటేశ్వరస్వామి

అలరించిన నవదుర్గల నృత్యం

రాయవరం, న్యూస్‌టుడే: సోమేశ్వరం శివాలయంలో ఆదివారం రాత్రి విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు అలరించాయి. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని బిక్కవోలుకు చెందిన కూచిపూడి కళాధామం నాట్యాచారిణి పిల్లి జాహ్నవి ఆధ్వర్యంలో చిన్నారులు నృత్యాంశాలు ప్రదర్శించారు. నవదుర్గ, శివలీల ఘట్టాలు వివరిస్తూ చేసిన నృత్యాలు భక్తులను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలో విద్యార్థులను ఉత్సవ కమిటీ సభ్యులు అభినందించారు. జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

సోమేశ్వరాలయంలో నృత్య ప్రదర్శనలో చిన్నారులు

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు
మండపేట: 80085 74183 ద్వారపూడి: 98490 93850
అనపర్తి: 95333 66637 అంగర: 97044 16418
రాయవరం: 80085 74185

రహదారి అధ్వానం

సమస్య: మండపేట మండలం కేశవరం రైల్వే క్రాసింగ్ గేటు నుంచి గ్రామంలోకి ప్రవేశించే పంచాయతీ రహదారి దగ్గర భారీ గుంత ఏర్పడింది. ఆ ప్రాంతంలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. గుంతను పూడ్చాలి.
– వుండమట్ల కిషోర్, కేశవరం

సమాధానం: గుంత సమస్యను పంచాయతీ కార్యదర్శి ఎన్.సుబ్బారావుకు తెలియజేయగా పరిశీలించి మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, ద్వారపూడి

పెళ్లి బాజా మోగనుంది..

ఈనెల 19 నుంచే ముహూర్తాలు

మండపేట, న్యూస్‌టుడే: సుదీర్ఘ విరామానంతరం ఈనెల 19 నుంచి పెళ్లి బాజా మోగనుంది. గత ఏడాది నవంబర్ 30వ తేదీ నుంచి శుక్ర మౌఢ్యమి కారణంగా శుభకార్యాలకు ముహూర్తాలు లేక 80 రోజుల పాటు పెళ్లిళ్లకు బ్రేకులు పడ్డాయి. అప్పటి నుంచి శుభ గడియల కోసం ఎదురు చూస్తున్నవారి నిరీక్షణకు తెరపడింది. సాధారణంగా మాఘ మాసంలో వివాహాలు ఎక్కువగా జరుగుతాయి. అయితే ముహూర్తాలు లేక ఫల్గుణ మాసంలో వివాహాలకు సిద్ధమవుతున్నారు. వచ్చే సంవత్సరంలో గోదావరి పుష్కరాల కారణంగా మరికొన్ని నెలల పాటు వివాహాలకు ఆటంకం ఏర్పడుతుంది. ఈ నేపథ్యంలో ఈ సంవత్సరంలోనే ఎక్కువ మంది ముహూర్తాలు ఖరారు చేసుకుని వివాహాలు, గృహప్రవేశాలకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ప్రస్తుత సంవత్సరంలో మొత్తంగా 53 శుభ గడియలు ఉన్నాయని వేదపండితులు చెబుతున్నారు.

అలంకరించిన కల్యాణ మండపం

పెరిగిన డిమాండ్: ఈనెల 19వ తేదీ నుంచి ముహూర్తాలు ప్రారంభం కానుండడంతో వివాహాలు జరిపించే పండితులు, ఫొటో, వీడియోగ్రాఫర్లు, కల్యాణ మండపాలు, వాటికి అలంకరణలు చేసేవారు, దుస్తులు కుట్టే దర్జీలు, పూలు సరఫరా చేసేవారు, వంటవారు, వధూవరులను ముస్తాబు చేసే బ్యూటీషియన్లకు డిమాండ్ పెరిగింది. వీరికి ముందస్తుగానే బయానా చెల్లించి ఆయా రోజుల్లో కార్యక్రమాలు జరిపించేలా ఒప్పందాలు చేసుకున్నారు.

3 నెలల ముందే బుక్ అయ్యాయి..

మండపేట నియోజకవర్గంలో 25కి పైగా కల్యాణ మండపాలు ఉన్నాయి. ఇవన్నీ గత మూడు నెలల ముందు నుంచే బుక్ అయ్యాయి. ఎక్కువ మంది అడ్వాన్సు చెల్లించి ఆయా తేదీల్లో ఖరారు చేసుకున్నారు. ఇవి కాకుండా దేవాలయాలు, ప్రైవేటు ఖాళీ స్థలాల్లో ప్రత్యేక పందిళ్లు ఏర్పాటు చేసుకుని వివాహాలు చేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. దూరప్రాంతాల నుంచి వివాహాలకు వచ్చే వారి కోసం హోటళ్లలో గదులు, పెళ్లివారిని తీసుకెళ్లేందుకు బస్సులు, కార్లు సైతం రెండు నెలల ముందు నుంచే రిజర్వేషన్ చేయించుకున్నారు.

ముఖ్యమైన ముహూర్తాలు ఇవే..

ఫిబ్రవరి: 19, 20, 21, 24, 25, 26, మార్చి: 1, 3, 4, 7, 8, 9, 11, 12, ఏప్రిల్: 15, 20, 21, 25, 26, 27, 28, 29, మే: 1, 3, 5, 6, 7, 8, 13, 14, జూన్: 21, 22, 23, 24, 25, 26, 27, 29 జులై: 1, 6, 7, 11, నవంబర్: 21, 24, 25, 26, డిసెంబర్: 2, 3, 4, 5, 6, 11, 12

మంచి ముహూర్తాలు ఉన్నాయి..

వివాహాలతో పాటు గృహ ప్రవేశాలకు మార్చి, ఏప్రిల్, నెలల్లో మంచి ముహూర్తాలు ఉన్నాయి. ఇప్పటికే పలువురు జాతకాలు, తిథులను సరిచూసుకుని తేదీలు నిర్ణయం చేసుకుంటున్నారు.
– వంక సాయినాథశర్మ, వేదపండితుడు, మండపేట

పీడీ అజ్జిబాబుకు సత్కారం

రాయవరం, న్యూస్‌టుడే: గోవాలోని నవేలిలో రోజరీ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఆర్ట్స్‌లో ఈనెల 12 నుంచి 14 వరకు జరిగిన అంతర్జాతీయ స్పోర్ట్స్ సమావేశానికి రాయవరం శ్రీరామయ్య జడ్పీ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సీహెచ్ అజ్జిబాబు హాజరైన సందర్భంగా హెచ్‌ఎం వి.శాంతిసునీత సోమవారం ఆయనను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సులో వివిధ రాష్ట్రాల ప్రతినిధి బృందాలతో పాటు 15 దేశాలకు చెందిన విద్యా సంస్థల పీడీలు హాజరయ్యారని పేర్కొన్నారు. గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పరిశోధనాచార్యులు పీపీఎస్ పాల్‌కుమార్ ఆధ్వర్యంలో పరిశోధన వ్యాసాన్ని తాను సమర్పించానన్నారు.

వాహన తనిఖీల్లో గంజాయి స్వాధీనం

కొయ్యూరు, న్యూస్‌టుడే: అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలో సోమవారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా స్కూటీపై వస్తున్న ఇద్దరు వ్యక్తులు వారిని చూసి వెనక్కి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంబడించి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేయగా సంచిలో 2.2 కేజీల గంజాయి లభించింది. తూర్పుగోదావరి జిల్లా అనపర్తికి చెందిన జగరపు సాయికుమార్, పులిగ విజయ్‌రాజ్‌లను అదుపులోకి తీసుకున్నారు. మంప ఎస్సై శ్రీనివాస్‌కు వచ్చిన సమాచారం మేరకు బూదరాళ్ల శివారులో వాహన తనిఖీలు నిర్వహించారు. కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, కొయ్యూరు, మంప ఎస్సైలు కిశోర్‌వర్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

రహదారులకు మోక్షం: ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల నిర్మాణానికి ప్రాముఖ్యత ఇస్తోందని ఎస్ఈసీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. మండపేట-దుళ్ల రహదారిలో రూ.3.50 కోట్లతో చేపట్టే విస్తరణ, ఏడిదరోడ్డులో గ్రంథాలయం నుంచి బైపాస్ జంక్షన్ వరకు సీసీ రహదారి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి, కూటమి నాయకులు, కార్యకర్తలు, ర.భ. శాఖ డీఈ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణానికి శంకుస్థాపన పూజలో ఎమ్మెల్యే వేగుళ్ల

అభివృద్ధే కూటమి లక్ష్యం: ఎమ్మెల్యే నల్లమిల్లి

పెదపూడి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం పెదపూడి మండలం వేంద్ర, చింతపల్లి, సంపర, కాండ్రేగుల, శహపురం, రామేశ్వరం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత అన్ని గ్రామాల్లో సిమెంట్‌రోడ్లు, డ్రైన్లు, తాగునీటి పైపులైన్లు, ఇతరత్రా ప్రజావసరాలకు సంబంధించిన అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ జుత్తుక సూర్యకుమారి, నాయకులు ఆర్.నాగు, పుట్టా గంగాధర చౌదరి, పైణ్ణి వీర వెంకటసత్యనారాయణ, పి.శివ, మెర్ల వీరవెంకటప్రభాకర చౌదరి, టేకుమూడి రాంబాబు, జుత్తుక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్‌రోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

ఆకట్టుకున్న ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: భిన్నమతాలు, భిన్న సంస్కృతులు సంగమించే పవిత్ర భూమి భారతదేశమని ఏడిద తెదేపా గ్రామ అధ్యక్షుడు పర్వతిన వీర్రాజు అన్నారు. మండలంలోని ఏడిద జడ్పీ ఉన్నత పాఠశాలలో సోమవారం హెచ్‌ఎం చింతా జయలక్ష్మి ఆధ్యక్షతన ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. దేశంలోని వివిధ సంస్కృతులను ప్రతిబింబించే చిత్రాలను విద్యార్థులు ప్రదర్శించారు. కార్యక్రమంలో సొసైటీ ఛైర్మన్ గొడవర్తి ఎర్రబ్బు, విశ్రాంత ఉపాధ్యాయుడు గెడా శ్రీనివాస్, విద్యా కమిటీ ఛైర్మన్ నూతిక రాజేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వివిధ వేషధారణల్లో విద్యార్థులు

అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

విశాఖపట్నం: ఇంట్లో ఒంటరిగా ఉంటున్న వ్యక్తి అనుమానాస్పదంగా మృతిచెందిన ఘటనపై దువ్వాడ పోలీసులు కేసు నమోదుచేశారు. తూర్పుగోదావరి జిల్లా రంగంపేటకు చెందిన పసల చక్రధరరావు (44) కూర్మన్నపాలెం గౌరీనగర్ జ్ఞానసాయి అపార్టుమెంట్‌లో ఉంటున్నారు. జీటెక్ ఫార్మా సొల్యూషన్స్ కంపెనీ స్థాపించారు. 14 ఏళ్ల క్రితం వివాహమైనా కలహాల కారణంగా భార్యతో విడిపోయి ఒంటరిగా ఉంటున్నారు. మూడు రోజులుగా ఇంటి తలుపులు తెరవకపోవడం, దుర్వాసన వస్తుండడటంతో స్థానికుల సమాచారంతో సోమవారం పోలీసులు తలుపులు విరగ్గొట్టి పరిశీలించారు. మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో ఉండడంతో పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. మృతుని తండ్రి విష్ణుమూర్తి ఫిర్యాదుమేరకు కేసు నమోదుచేసినట్లు సీఐ మల్లేశ్వరరావు తెలిపారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

రంగంపేట, న్యూస్‌టుడే: రంగంపేట మండలం సుభద్రంపేటకు చెందిన సుంకర సత్తిబాబు (48) అదృశ్యమైనట్లు సోమవారం రంగంపేట పోలీసులు కేసు నమోదుచేశారు. మద్యానికి బానిసైన ఆయన తరచుగా ఇంట్లోంచి వెళ్లిపోయి కొన్ని రోజుల తర్వాత రావడం సాధారణమని, గత ఏడాది అక్టోబరులో ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాలేదని భార్య అన్నపూర్ణ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదుచేసినట్లు ఎస్సై శివప్రసాద్ తెలిపారు.

కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడిగా తమ్మిరెడ్డి

రాయవరం, న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీ కోనసీమ జిల్లా కిసాన్‌మోర్చా అధ్యక్షుడిగా రాయవరం మండలం పసలపూడికి చెందిన చింతా తమ్మిరెడ్డి నియమితులయ్యారు. సోమవారం పసలపూడిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అమలాపురంలో జరిగిన పార్టీ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ నుంచి నియామక పత్రం అందుకున్నానని చెప్పారు. రైతు సంక్షేమానికి ప్రధాని మోదీ ప్రవేశపెట్టిన పథకాలపై అన్నదాతలకు అవగాహన కల్పించడం, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

మార్కెట్‌లో ఆక్రమణల తొలగింపు

మండపేట, న్యూస్‌టుడే: స్థానిక వేగుళ్ల వీర్రాజు మున్సిపల్ కూరగాయల మార్కెట్‌లో వ్యాపారులు గంపలతో రహదారిని ఆక్రమించడంతో మున్సిపల్ అధికారులు సోమవారం వాటిని తొలగించారు. దారిలో అడ్డుగా పెట్టడంతో నడిచే అవకాశం లేక కొనుగోలుదారులు వెళ్లడంలేదు. దీనివల్ల వెనుక ఉన్న దుకాణాల్లో వ్యాపారం తగ్గిపోయిందని వ్యాపారాలు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై వచ్చిన ఫిర్యాదులతో మున్సిపల్ కమిషనర్ టి.వి.రంగారావు ఆదేశాల మేరకు ఆక్రమణలు తొలగించే చర్యలు చేపట్టారు.

బసివిరెడ్డి దాతృత్వం వెలుగులోకి తీసుకురావాలి

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: సమాజహితం కోసం పాటుపడిన మహానుభావుడు బసివిరెడ్డి దాతృత్వాన్ని వెలుగులోకి తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తున్నానని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శాసనసభలో ఆయన గొప్పదనాన్ని వివరిస్తూ ఎమ్మెల్యే ఇటీవల మాట్లాడడంతో గొల్లలమామిడాడ గ్రామపెద్దలు అనపర్తిలో సోమవారం ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. గొల్లలమామిడాడ, పుట్టకొండ ఆలయాలను అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నానని చెప్పారు.

దాడి కేసులో ముగ్గురికి జైలు

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండపేట రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నమోదైన దాడి కేసులో నేరం రుజువు కావడంతో ఏడిద సీతానగరం గ్రామానికి చెందిన ముగ్గురు నిందితులకు సోమవారం ఆలమూరు కోర్టు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. మండపేట రూరల్ సీఐ పి.దొరరాజు వివరాల ప్రకారం.. ఏడిద గ్రామానికి చెందిన ఎల్లె వీర్రాజు, ఎల్లె వెంకట్రావు, ఎల్లె లక్ష్మి.. రవ్వ అఖిల్‌కుమార్ మధ్య స్వల్ప వివాదంపై మాటామాటా పెరగడతో వారు ముగ్గురూ అతనిపై దాడికి పాల్పడ్డారు. దీనిపై 2021 జూన్ 18వ తేదీన అప్పటి ఎస్సై పి.దొరరాజు కేసు నమోదు చేశారు. కేసు కోర్టులో విచారణకు రాగా నిందితులకు ఆరు నెలల సాధారణ జైలు శిక్ష, రూ.5 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి ఇంటూరి ప్రవీణ్ కుమార్ సోమవారం తీర్పు చెప్పారు.

ఓం సాయి.. శ్రీ సాయి.. జయజయసాయి..
21వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ ఆంధ్రా షిర్డిసాయి మందిర్, బలభద్రపురం
ము॥ అతిథి శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గారు MLA, అనపర్తి
స్వర్ణ కిరీటధారియై భక్తులకు దర్శనమిస్తున్న బాబావారు
తూ॥గో॥జిల్లా, బిక్కవోలు మండలం, బలభద్రపురం గ్రామంలో అతి విశాలమైన ప్రాంగణాన అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్మించిన శ్రీ ఆంధ్రా షిర్డిసాయి మందిర్ 21వ వార్షికోత్సవ వేడుకలు నేడు ఘనంగా జరుగుతున్న శుభవేళ భక్త జనావళి యావన్మందీ విచ్చేసి స్వామివారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి కలియుగదైవం భగవాన్ శ్రీ ఆంధ్రా షిర్డిసాయినాథుని దివ్య ఆశీస్సులు, కృపాకటాక్షములు పొందవలసినదిగా కోరుతూ...
కొవ్వూరి వీరవెంకట సత్యనారాయణరెడ్డి సెల్: 94903 51789
కొవ్వూరి భాస్కర రఘురామారెడ్డి (రాము) సెల్: 94903 51717, బలభద్రపురం
సత్తి లక్ష్మణరెడ్డి రామవరం
S.బుల్లయ్యరెడ్డి ఫిల్లింగ్ స్టేషన్ (I.O.C డీలర్స్) IndianOil బలభద్రపురం, సెల్: 95818 71199
శ్రీ విజయలక్ష్మి ఫిష్ ఫారం, బలభద్రపురం సత్తిసుబ్బారెడ్డి బ్రదర్స్, సెల్: 98491 27297 T.S.N.రెడ్డి బ్రదర్స్
శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయ కమిటీ బలభద్రపురం, సెల్: 94921 64509
నల్లమిల్లి సుధాకరరెడ్డి, నల్లమిల్లి రామచంద్రారెడ్డి సెల్: 99639 23129, బలభద్రపురం

ఓం సాయి.. శ్రీ సాయి.. జయజయసాయి..
21వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ ఆంధ్రా షిర్డిసాయి మందిర్, బలభద్రపురం
ము॥ అతిథి శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గారు MLA, అనపర్తి
స్వర్ణ కిరీటధారియై భక్తులకు దర్శనమిస్తున్న బాబావారు
తూ॥గో॥జిల్లా, బిక్కవోలుమండలం, బలభద్రపురం గ్రామంలో అతి విశాలమైన ప్రాంగణాన అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్మించిన శ్రీ ఆంధ్రా షిర్డిసాయి మందిర్ 21వ వార్షికోత్సవ వేడుకలు నేడు ఘనంగా జరుగుతున్న శుభవేళ భక్త జనావళి యావన్మందీ విచ్చేసి స్వామివారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి కలియుగదైవం భగవాన్ శ్రీ ఆంధ్రా షిర్డిసాయినాథుని దివ్య ఆశీస్సులు, కృపాకటాక్షములు పొందవలసినదిగా కోరుతూ...
శ్రీ దుర్గా వెంకట్ స్టోర్స్ S.వెంకటరెడ్డి, కొమరిపాలెం asianpaints సెల్: 99890 30250, 90101 11117
శ్రీ సాయితేజ ఆగ్రో ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ తొస్సిపూడి మే॥డై॥ తేతల సుబ్బరామారెడ్డి
సూరారెడ్డి నర్సింగ్ హోమ్, పందలపాక (ఎమర్జెన్సీ & మల్టీస్పెషాలిటీ హాస్పిటల్) డా॥ మల్లిడి కృష్ణారెడ్డి, MBBS, DGO
కొవ్వూరి సతీష్‌రెడ్డి S/o వెంకటరెడ్డి, బలభద్రపురం, సెల్: 98667 66888
శాంతి TV సెంటర్ (దుర్గారెడ్డి గారి TV షాపు), మెయిన్‌రోడ్, అనపర్తి
శ్రీ వెంకటసాయి ట్రేడర్స్ కాంట్రాక్టర్: శ్రీ శ్రీనివాస రైస్ & ఫ్లోర్‌మిల్ మే॥పా॥ తేతల వెంకటరెడ్డి (శ్రీను), బలభద్రపురం, సెల్: 89852 51297

ఓం సాయి.. శ్రీ సాయి.. జయజయసాయి..
21వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ ఆంధ్రా షిర్డిసాయి మందిర్, బలభద్రపురం
స్వర్ణ కిరీటధారియై భక్తులకు దర్శనమిస్తున్న బాబావారు
తూ॥గో॥జిల్లా, బిక్కవోలు మండలం, బలభద్రపురం గ్రామంలో అతి విశాలమైన ప్రాంగణాన అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్మించిన శ్రీ ఆంధ్రా షిర్డిసాయి మందిర్ 21వ వార్షికోత్సవ వేడుకలు నేడు ఘనంగా జరుగుతున్న శుభవేళ భక్త జనావళి యావన్మందీ విచ్చేసి స్వామివారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి కలియుగదైవం భగవాన్ శ్రీ ఆంధ్రా షిర్డిసాయినాథుని దివ్య ఆశీస్సులు, కృపాకటాక్షములు పొందవలసినదిగా కోరుతూ...
శ్రీ మహాలక్ష్మి అమ్మవారు శ్రీ వారాహి అమ్మవారు ఆలయ కమిటీ, బలభద్రపురం సెల్: 94916 91559, 99639 23129, 98493 53164
అయ్యప్ప భక్త సమాజం చెరువు వీధి, బలభద్రపురం సెల్: 98665 23947
చంటి బ్రదర్స్ బలభద్రపురం సెల్: 95521 56666 82979 45145
దేవి వైష్ణవి ఫిల్లింగ్ స్టేషన్ (B.P.C.L. డీలర్) కెనాల్‌రోడ్, బలభద్రపురం మేడపాటి సూరారెడ్డి మేడపాటి సత్యనారాయణరెడ్డి (సతీష్) సెల్: 99895 55453
కర్రి వెంకటరెడ్డి Advocate K.V.R. ఎలక్ట్రికల్ & హార్డ్‌వేర్ సాయిబాబా గుడి ప్రక్కన, బలభద్రపురం సెల్: 77801 17545
G.రాధాకృష్ణ బ్రాంచి మేనేజర్ మరియు సిబ్బంది యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బలభద్రపురం
శ్రీ రామదుర్గా మత్స్య సహకార సంఘం (నెయిలీ) బలభద్రపురం
బేరా సతీష్ (L.I.C. Agent) వెలంపేట, బలభద్రపురం సెల్: 73308 70471
R.వేణుగోపాల్ పట్నాయక్ అడ్వకేట్ & నోటరీ అనపర్తి, సెల్: 81426 26243

ఓం సాయి.. శ్రీ సాయి.. జయజయసాయి..
21వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
శ్రీ ఆంధ్రా షిర్డిసాయి మందిర్, బలభద్రపురం
నల్లమిల్లి రామకృష్ణారెడ్డి గారు ఎమ్మెల్యే, అనపర్తి
స్వర్ణ కిరీటధారియై భక్తులకు దర్శనమిస్తున్న బాబావారు
తూ॥గో॥జిల్లా, బిక్కవోలు మండలం, బలభద్రపురం గ్రామంలో అతి విశాలమైన ప్రాంగణాన అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్మించిన శ్రీ ఆంధ్రా షిర్డిసాయి మందిర్ 21వ వార్షికోత్సవ వేడుకలు నేడు ఘనంగా జరుగుతున్న శుభవేళ భక్త జనావళి యావన్మందీ విచ్చేసి స్వామివారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి కలియుగదైవం భగవాన్ శ్రీ ఆంధ్రా షిర్డిసాయినాథుని దివ్య ఆశీస్సులు, కృపాకటాక్షములు పొందవలసినదిగా కోరుతూ...
శ్రీ మురళీమోహన బాయిల్డ్ & రా రైస్‌మిల్ ప్రైవేట్ లిమిటెడ్ BELL చింతా వీర్రాఘవరెడ్డి మే॥డై॥ చి॥ చింతా పాండురంగారెడ్డి CEO కొమరిపాలెం. ఫోన్: 08857-235326, 235026
నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి PACS ఛైర్‌పర్సన్, బలభద్రపురం సెల్: 94936 46666
శ్రీ లక్ష్మీచంద్రా ఏజెన్సీస్ రాయవరం ప్రొ॥ కొవ్వూరి భాస్కరరెడ్డి సెల్: 98491 22422
శ్రీ వెంకట్రాయ ఏజెన్సీస్ IndianOil ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ డీలర్, రాయవరం
శ్రీ బుచ్చియ్యమ్మ రైస్‌మిల్లు మే॥పా॥ కొవ్వూరి పాపారెడ్డి తొస్సిపూడి, సెల్: 92466 32397
చిర్ల అమ్మిరెడ్డి A.P. లారీ యూనియన్ సంఘం కార్యదర్శి అరుణోదయా పౌల్ట్రీ ట్రేడ్‌లింక్స్, అనపర్తి సెల్: 94401 03480
ఎల్ల బుచ్చిలింగం YSRCP మండల ప్రధాన కార్యదర్శి బలభద్రపురం సెల్: 98660 40522
కోనాల రామకృష్ణారెడ్డి శ్రీమతి హైమావతి 3వ వార్డు పంచాయతీ మెంబరు YSRCP నాయకులు, బలభద్రపురం సెల్: 99496 92333
డా॥ K.V.R. హాస్పిటల్ డా॥ T.నవీన్, రాయవరం ఫోన్: 08857-233356

రేషన్ సరకులు అందడం లేదా?

డయల్ యువర్ డీఎస్వో రేపు

ఈనాడు మీతో ఉంటుంది

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: రేషన్ సరకులు సక్రమంగా అందడం లేదా? నిత్యావసరాల్లో నాణ్యత లోపిస్తోందా? తూకంలో తేడాలున్నాయా? చౌక దుకాణాలను నిర్ణీత వేళకు తెరవడం లేదా? వంట గ్యాస్ సిలిండర్లకు నగదు బదిలీ సొమ్ము బ్యాంకు ఖాతాల్లో జమవడం లేదా? గ్యాస్ బండలు ఇంటికి తెచ్చేందుకు సొమ్ము వసూలు చేస్తున్నారా? స్మార్ట్ కార్డుల్లో తప్పిదాలున్నాయా? పెట్రోలు బంకుల్లో కనీస సదుపాయాల్లేవా? నాసిరకం పెట్రోలు, డీజిల్ విక్రయిస్తున్నారా? తదితర సమస్యలను జిల్లా పౌర సరఫరాల అధికారి దృష్టికి తీసుకొచ్చేందుకు అవకాశం కల్పిస్తోంది 'ఈనాడు'. ఇందుకు మీరు చేయాల్సింది ఒక్క ఫోన్ చేయడమే. మీ సమస్యలను డీఎస్వో విలియమ్స్ విని.. వాటికి పరిష్కార మార్గం చూపుతారు.

తేదీ: 18.02.2026 (బుధవారం)	సమయం: ఉదయం 11.00 నుంచి 12.00 గంటల మధ్యలో	ఫోన్ నంబరు 80083 01552

కనుల వైభోగం రథోత్సవం

పంచారామ క్షేత్రం గునుపూడి సోమేశ్వర జనార్దనస్వామి, భీమేశ్వరస్వామి రథోత్సవాలు సోమవారం సాయంత్రం కనుల వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, జనసేన జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు అతిథులుగా పాల్గొని కొబ్బరికాయలు కొట్టి ఊరేగింపును ప్రారంభించారు. హరహర శంభో శంకరా అంటూ భక్తులు శివనామస్మరణతో రథాలను లాగారు. బాణసంచా కాల్పులు, డప్పు వాయిద్యాలు, కేరళ డప్పుల మధ్య ముందుకు సాగింది. రథోత్సవం తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. - న్యూస్‌టుడే, భీమవరం ఆధ్యాత్మికం

పట్టిసీమకు భక్తజన సందోహం

ఆలయ ప్రధాన ద్వారం ముందు భక్తులు

పోలవరం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకుని పట్టిసీమ భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయానికి మూడో రోజు సోమవారం పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ప్రధాన ద్వారం ముందు స్వామి దర్శనం కోసం బారులుదీరారు. కాలినడకన ఆలయానికి వచ్చి తిరిగి ఎండలో వెళ్లేటప్పుడు భక్తులు ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు, మహిళలు ఇబ్బందులు పడ్డారు. పాతరేవు నుంచి అప్పుడప్పుడూ పడవలు, లాంచీ నడిపినా.. పోలీసులు అడ్డుకోవడంతో భక్తులకు నడక తప్పలేదు. తాత్కాలిక బస్టాండ్ల కోసం పట్టిసీమ, కన్నాపురం కూడలిలో ఆర్టీసీ అధికారులు ఏర్పాటు చేయించిన షామియానా ఉదయానికి తొలగించారు. పోలవరం ఇన్‌ఛార్జి ఎంపీడీవో శ్రీనివాసబాబు పారిశుద్ధ్య సిబ్బందితో ఇసుక తిన్నెలపై చెత్తను శుభ్రం చేయించే పనిలో ఉన్నారు. ఇప్పటి వరకు దాదాపు మూడు లక్షల మంది వచ్చి స్వామిని దర్శించుకున్నట్లు ఆలయ అధికారులు అంచనా వేశారు.

అమ్మా.. లోలోపల ఎంత ఏడుస్తున్నానో!

- జిల్లాలో పెరిగిన గర్భస్రావాలు
- చలనం లేని వైద్య ఆరోగ్యశాఖ

ఈనాడు-ఏలూరు: అమ్మ కడుపులోనే పిల్లలు కన్నుమూస్తున్నారు. రాష్ట్రంలో అత్యధిక గర్భస్రావాలు జరుగుతున్న జిల్లాల్లో ఏలూరు ఒకటి. గతేడాది 1499 గర్భస్రావాలు జరిగాయని జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చినా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ కేంద్రాలపై కొరడా ఝుళిపించకుండా తాత్సారం చేస్తోంది. ఒకవేళ తనిఖీలకు వెళ్దామనుకునే లోపు అంతా చక్కబెట్టుకుని ఏ ఒక్క ఆధారం దొరకకుండా జాగ్రత్త పడతారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు తేలితే వైద్యుడి రిజిస్ట్రేషన్ రద్దవుతుంది. ఆపై శిక్షలు, జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిసినా వైద్యులు యథేచ్ఛగా చేయటం యంత్రాంగం మెతక వైఖరికి నిదర్శనం. ఇప్పటికైనా పరీక్షలు చేసే వైద్యులు, అబార్షన్ కిట్లు, ఔషధాల విక్రేతలపై కఠినంగా వ్యవహరిస్తే తప్ప గర్భస్రావాలకు అడ్డుకట్ట పడదు. మరోవైపు జిల్లాలో స్త్రీల నిష్పత్తి తక్కువగా ఉంది.

వెలుగులోకి వస్తున్నా.. తల్లిగర్భంలో ఉండగానే లింగ నిర్ధారణ పరీక్షలు చేసి గర్భవిచ్ఛిత్తి చేయిస్తున్న సంఘటనలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. కొందరు వైద్యులు, పారామెడికల్ సిబ్బంది అత్యాశతో పరీక్షలు చేసి ఆడ, మగ అనేది ముందుగానే తల్లిదండ్రులకు చెబుతున్నారు. పుట్టే శిశువు ఆడ అని తెలియగానే గర్భస్రావం చేయిస్తున్నారు. బాల్యవివాహాలు, ప్రేమపేరుతో ఇళ్ల నుంచి బయటకు వెళ్లిపోయి గర్భం దాల్చిన కొందరు విచ్ఛిత్తి కోసం టాబ్లెట్లు వాడుతున్నారు.

నియంత్రించిన బాల్యవివాహాలు	
2024: 146	2026: 8 (జనవరి వరకు)
2025: 128	

ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబరు: 18004256131

స్త్రీ-పురుషుల నిష్పత్తి: 934: 1000

ఔషధ దుకాణాల్లో కిట్లు.. మన్యంతో సహా అన్ని ప్రాంతాల్లోని మందుల దుకాణాల్లో యథేచ్ఛగా గర్భవిచ్ఛిత్తి ఔషధాలు, కిట్లు ఉంచి వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా వాటిని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఆ మధ్య కొయ్యలగూడెం, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం, తణుకు, తాడేపల్లిగూడెం, భీమవరం, ఆచంట ప్రాంతాల్లోని పలు దుకాణాల్లో ఔషధ నియంత్రణ శాఖ తనిఖీల్లో ఇవి బయటపడ్డాయి.

దస్త్రాలు కనిపించవు.. స్కానింగ్ కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరి వివరాలు భద్రపరచాలి. ఇవి ఏ కేంద్రంలో కనిపించవు. ఏదైనా ఘటన జరిగితేనే తనిఖీలకు వెళ్లడం వైద్య, ఆరోగ్య శాఖకు అలవాటుగా మారింది. ఆకస్మిక తనిఖీలు చేసి రికార్డులు, యంత్రాలు సీజ్ చేసింది ఒక్కటీ లేదు. కలెక్టర్ ఆదేశాల మేరకు పోలీసుల సహకారంతో స్కానింగ్ కేంద్రాలపై విచారణకు సన్నాహాలు చేస్తున్నామని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. గర్భస్రావాలపై ఫిర్యాదులు చేయటానికి టోల్‌ఫ్రీ నంబరు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.

స్కానింగ్ కేంద్రాలు	2025లో గర్భస్రావాలు:
ప్రభుత్వం: 13	1,499
ప్రైవేటు : 102	

ఆరోగ్య సమస్యలు వస్తాయి

గర్భస్రావాల వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. చిన్న వయసులో వివాహాల వల్ల వెంటనే గర్భం దాలిస్తే తల్లి, శిశువులో ఎదుగుదల లోపిస్తుంది. చాలామంది 18-19 ఏళ్లకే గర్భం దాల్చటం చూస్తున్నాం. ఎక్కువగా మన్యం, మెట్ట ప్రాంతాల నుంచి ఈ కేసులొస్తున్నాయి. వారికి శిశువును పెంచే శక్తి ఉండదు. ఒత్తిడికి గురై రక్తపోటు తదితర జబ్బుల బారిన పడుతున్నారు. - పద్మజారాణి, ప్రభుత్వ వైద్యాధికారి

కట్టించేందుకు తెచ్చారు.. గడ్డ కట్టించారు!

ఏలూరు నగరం నాలుగో డివిజన్ నాగేంద్ర కాలనీలో వార్డు సచివాలయ భవన నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. అప్పటి వైకాపా ప్రభుత్వం గుత్తేదారుకు సకాలంలో బిల్లులు ఇవ్వలేదు. దాంతో పనులకు తీసుకొచ్చిన సిమెంట్ బస్తాలతో సహా భవన నిర్మాణాన్ని పక్కనెట్టారు. ప్రస్తుతం సిమెంట్ గడ్డకట్టి పనికి రాకుండా పోయింది. అసంపూర్తి భవనం చుట్టూ పిచ్చిమొక్కలు మొలిచి అపరిశుభ్రత నెలకొంది. - న్యూస్‌టుడే, ఏలూరు నగరం

రండి.. మీరే పారిశ్రామికవేత్తలు

- 21 రోజుల్లో అనుమతులు
- యువతకు అవకాశాలెన్నో!

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, న్యూస్‌టుడే: సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను (ఎంఎస్ఎంఈ) ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో అవకాశాలు.. రాయితీలు ఇస్తోంది. అయినా అవగాహన లేకపోవడంతో పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం లేదు. ఉమ్మడి జిల్లా వ్యవసాయ, సేవా రంగాల్లో ముందున్నా పారిశ్రామిక రంగంలో వెనుకబడి ఉండటాన్ని ముఖ్యమంత్రి ఇటీవల వర్చువల్ సమావేశంలో గుర్తుచేయడంతో అధికారుల్లో కదలిక వచ్చింది.

పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో వ్యవసాయ, ఆక్వా, తయారీ, సేవా రంగాల్లో అపారమైన అవకాశాలున్నాయి. నైపుణ్యాల కల్పన, ఆర్థిక సలహాలు ఇచ్చేవారు లేకపోవడంతో ఆసక్తి ఉన్నవారు పరిశ్రమల స్థాపనకు ముందుకు రావడం లేదు. ఒకవేళ ఏర్పాటు చేసినా చిన్నచిన్న ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వీటిని అధిగమించేందుకు జిల్లాస్థాయిలో ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ సెంటర్ (ఈడీసీ) కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేశారు.

మూడు చోట్ల.. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటులో భాగంగా ఏలూరు జిల్లాలో చింతలపూడి మండలం పట్టాయగూడెంలో 69.50 ఎకరాలు కేటాయించారు. ఇందులో 21.79 ఎకరాలను ఏపీఐఐసీ రూ.8 కోట్ల అంచనాతో అభివృద్ధి చేస్తోంది. మిగిలిన భూమిని అండర్ డెవలప్‌మెంట్ ల్యాండ్ (యూడీఎల్)గా ఉంచి పార్కులు ఏర్పాటు చేయనున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఉండి నియోజకవర్గంలోని పాలకోడేరు మండలం విస్సాకోడేరులో 9.78 ఎకరాలు, నరసాపురం నియోజకవర్గం నరసాపురం మండలంలోని లిఖితపూడిలో 9.09 ఎకరాలు సేకరించారు. వాటిలో రెండేసి ఎకరాల్లో బహుళ అంతస్తుల భవనాలు నిర్మించనున్నారు.

సులభతరం.. వైకాపా హయాంలో పరిశ్రమల స్థాపనకు వచ్చే వారికి ఎలాంటి ప్రోత్సాహం ఇవ్వలేదు. భూముల కేటాయింపు, అనుమతుల మంజూరు గురించి ఏ మాత్రం పట్టించుకోలేదు. ఇప్పుడా సమస్య లేదు. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి సింగిల్ డెస్క్ పోర్టల్‌ను ఏర్పాటు చేసి 21 రోజుల్లో అవసరమైన అనుమతులు ఇస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో గతేడాది సుమారు 6,650 దరఖాస్తులు రాగా 6,100 దరఖాస్తులకు అనుమతులివ్వగా మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. కలెక్టర్ల ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసింది.

యువతకు సువర్ణావకాశం.. కూటమి ప్రభుత్వం ఎంఎస్ఎంఈల స్థాపన ఆలోచన యువతకు వరంగా మారనుంది. పరిశ్రమలు స్థాపించాలనే తలంపు ఉండి పెట్టుబడి, ప్రోత్సాహం లేని ఎందరో యువతకు మంచి అవకాశాలు దొరుకుతాయి. ఎస్సీ, ఎస్టీలు, బీసీలకు రాయితీలు వర్తిస్తాయి.

ప్రణాళికలో భాగస్వామం.. తక్కువ పెట్టుబడితో పారిశ్రామిక యూనిట్లను స్థాపించి తమ కాళ్లపై తాము నిలబడటమే కాక పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి మహిళలు, యువత ఎదగాలనే విజన్-2047 దిశగా అడుగులు వేస్తున్నాం. పారిశ్రామిక వికేంద్రీకరణ, సమ్మిళిత, సుస్థిరాభివృద్ధికి ఎంఎస్ఎంఈలు ఎంతో ఉపయోగపడతాయి. - మంగపతి, డీఐఏ

ఆలోచించు.. ఆచరించు

'నాన్నా.. ఆలస్యమైనా ఫర్వాలేదు.. క్షేమంగా రండి'..

ప్రమాదానికి గురైన కారు వద్ద ఈ నినాదంతో ఓ బాలిక ఫ్లకార్డుతో ఉన్న చిత్రం చూసైనా ఆలోచించండి చోదకులారా.. త్వరగా గమ్యస్థానానికి చేరుకోవాలని వేగంగా వెళ్తూ ప్రమాదాల బారిన పడొద్దు. జిల్లాలో 16వ నంబరు జాతీయ రహదారిపై బ్లాక్‌స్పాట్లను గుర్తించిన అధికారులు అక్కడ గతంలో జరిగిన ప్రమాదాల్లో నుజ్జయిన వాహనాలను ఉంచి అప్రమత్తం చేస్తున్నారు. భీమడోలు మండలం అంబర్‌పేట సమీపంలో నుజ్జయిన కారును ఏర్పాటు చేశారు. వీటిని చూసైనా వాహనదారుల్లో మార్పు వస్తుందని ఆశిద్దాం. - ఈనాడు, ఏలూరు

దివ్యమైన సేవ!

ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: పేద, సామాన్యుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. ఎన్నికల హామీ మేరకు 'ఇంద్రధనుస్సు' పేరిట దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించనుంది. ఈ మేరకు రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించింది.

32,722 మందికి ప్రయోజనం.. జిల్లాలో 32,722 మంది దివ్యాంగులకు ప్రయోజనం చేకూరనుంది. వీరంతా దివ్యాంగుల విభాగంలో ప్రతినెలా పింఛను పొందుతున్నారు. ప్రస్తుతం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్ బస్సుల్లో 50 శాతం ఛార్జీ చెల్లిస్తున్నారు. విశాఖపట్నం, విజయవాడలోని సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం పొందుతున్నారు. ఇకపై ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం అంతా ఉచితం కానుంది.

విధి విధానాలిలా.. ప్రస్తుతం 40 శాతం వైకల్యం, 100 శాతం వినికిడి లోపం, 69 శాతం కంటే తక్కువ ఐక్యూతో మానసిక వైకల్యం ఉన్నవారికి మాత్రమే ఆర్టీసీ బస్సుల్లో దివ్యాంగుల కోటాలో పాస్‌లు జారీ చేస్తున్నారు. వీరికి రాయితీ కింద ప్రభుత్వం ఏటా సుమారు రూ.7.30 కోట్లు చెల్లిస్తోంది. ఇంద్రధనుస్సు పథకం అమల్లోకి వస్తే టికెట్ భారం అసలు ఉండదు.

మీరూ అవుతారా విజేతలు

- గత పరీక్షల్లో మేము చేసింది ఇదే
- పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల సూచనలు

కొయ్యలగూడెం గ్రామీణ, ఏలూరు విద్యావిభాగం, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు నెల రోజులే ఉంది. ప్రీ ఫైనల్ పరీక్షలు మరో రెండు రోజుల్లో పూర్తి కానున్నాయి. పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించేలా యంత్రాంగం 100 రోజుల ప్రణాళికతో ముందుకెళ్తోంది. అయితే పరీక్షల సన్నద్ధతలో ఉపాధ్యాయుల మార్గదర్శనంతో పాటు సొంత ప్రణాళిక అమలూ కీలకమేనని గత పరీక్షల్లో విజేతలు సూచిస్తున్నారు.

చివరి ప్రశ్నలు, బిట్లే కీలకం

'పాఠ్య పుస్తకాల్లో ప్రతి పాఠంలో చివరన ఉండే ప్రశ్నలు, ఖాళీలు వంటి వాటిని క్రమం తప్పకుండా మననం చేశా. స్కూల్లో ఇచ్చిన విజయకేతనం పుస్తకం బాగా ఉపయోగపడింది. ఎక్కువ మార్కులు వచ్చే పాఠ్యాంశాలను బాగా సాధన చేశా. 590 మార్కుల లక్ష్యంతో ముందు నుంచీ చదివా. చేతి రాతనూ మెరుగుపరుచుకున్నా. పరీక్షల్లో ప్రభుత్వ పాఠశాలల నుంచి జిల్లాలోనే ప్రథమస్థానం సాధించా. - జి.జనార్దన్‌బాబు(588/600), ఎం.సూరవరం, ఆగిరిపల్లి మండలం

ఫోన్‌కు దూరంగా ఉంటూ..

పరీక్షలు అయ్యేంత వరకు ఫోన్‌కు దూరంగా ఉండాలి. సామాజిక మాధ్యమాలను ఫాలో అవడం పూర్తిగా వదిలేయాలి. పరీక్షల సన్నద్ధత కోసం ఇచ్చిన మూడు రకాల మోడల్ పేపర్లు సాధన చేశా. చదివింది చూడకుండా రాసుకుని తప్పులేం ఉన్నాయోనని నేనే సరిదిద్దుకునేవాడిని. దీంతో తెలుగు, హిందీ సబ్జెక్టుల్లో అక్షర దోషాలను తగ్గించుకోగలిగా. - బి.ధీరజ్ సాయివిశాల్(587/600), లింగాల, మండవల్లి మండలం

ఆందోళన లేకుండా..

పదో తరగతి పరీక్షలనే ఆందోళన లేకుండా.. మంచి మార్కుల కోసం ప్రణాళికతో సాధన చేశా. నమూనా ప్రశ్నపత్రాలను పరిశీలిస్తూ.. ఎక్కువ మార్కులు వచ్చే అంశాలను గుర్తించా. బడి అయిపోయాక ఇంట్లో ప్రశాంతంగా చదువుకుంటూ పాఠాలను మననం చేసేదాన్ని. - ఉప్పు తేజశ్రీ(593/600), ఏలూరు

సందేహాలను నివృత్తి చేసుకొని..

ఏదైనా సబ్జెక్టులో సందేహం వస్తే వెంటనే నివృత్తి చేసుకునేవాళ్లం. ఉపాధ్యాయులు ఇచ్చే గైడెన్స్‌ను పాటించా. రోజూ తెల్లవారుజామున చదువుకోవడంతో బాగా గుర్తుండేది. స్కూల్లో పెట్టే పరీక్షల్లో తక్కువ మార్కులు వస్తే మేం చేసిన తప్పులేమిటో తెలుసుకునే వాళ్లం. వాటిని ప్రత్యేకంగా ఒక పుస్తకంలో రాసుకుని సాధన చేసేదాన్ని. - టి.హాస్యసుమ(593/600), ఏలూరు

ఈ ఏడాది హాజరయ్యే విద్యార్థులు	పరీక్ష కేంద్రాలు	గతేడాది హాజరైన విద్యార్థులు	ఉత్తీర్ణులైన విద్యార్థులు
24,285	133	22,365	17,274

కన్నా.. ఇక కనిపించవా..

విద్యుదాఘాతంతో బాలుడి మృతి

వెంకట సుశాంత్

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: అల్లారు ముద్దుగా పెంచుకుంటున్న కుమారుడు ఇక కళ్ల ముందు కనిపించడని తెలిసి ఆ తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారు. విద్యుదాఘాతంతో బాలుడు మృతి చెందిన ఘటన జంగారెడ్డిగూడెం మండలంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. జంగారెడ్డిగూడెం మండలం వెంకటరామానుజపురం గ్రామానికి చెందిన నూనె చంద్రం, లలిత దంపతులకు జయంత్, వెంకటసుశాంత్ (11) అనే ఇద్దరు కుమారులున్నారు. తల్లిదండ్రులతో పాటు వారి పెద్దకుమారుడు జయంత్ వ్యవసాయ పనులకు వెళ్తుంటారు. కాగా చిన్నకుమారుడు వెంకటసుశాంత్ జంగారెడ్డిగూడెంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. వెంకటరామానుజపురంలోని వారి ఇంటికి సమీపంలో మేనమామ ఇంట్లో సోమవారం శుభకార్యం జరుగుతుండగా.. వంట సామగ్రితో పాటు పప్పు రుబ్బే గ్రైండర్ తీసుకొచ్చి ఇంటి ఆవరణలో కనెక్షన్ ఇచ్చి ఉంచారు. సోమవారం తెల్లవారుజామున వెంకటసుశాంత్ మేనమామ ఇంటికి వెళ్లాడు. ఈ క్రమంలో అక్కడున్న గ్రైండర్‌ను బాలుడు పట్టుకోవడంతో విద్యుదాఘాతానికి గురై పడిపోయాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే జంగారెడ్డిగూడెం ప్రాంతీయాసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు వెల్లడించారు. ఘటనా స్థలికి ఎస్సై వీరప్రసాద్ చేరుకుని కుటుంబసభ్యుల వద్ద నుంచి వివరాలు సేకరించారు. మృతదేహం వద్ద తల్లిదండ్రులు రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది. ఆ కుటుంబసభ్యులతో చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ చరవాణిలో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. స్థానిక తెదేపా నాయకులు బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు.

రైతేరాజు జాఫ్రా పంట.. లాభాలు ఇంట.. కేళీలను మూడు దశల్లో గుర్తించండి...! 6లో

చుట్టేసిన విషాదం

ఫ్యాను సెట్‌లో ఇరుక్కుని తల్లీకూతుళ్ల దుర్మరణం

వీర నాగజ్యోతి హేమ

కలిదిండి, న్యూస్‌టుడే: రొయ్యల చెరువు వద్ద తిరుగుతున్న ఫ్యాన్ సెట్‌లో ఇరుక్కుని తల్లీకూతుళ్లు దుర్మరణం పాలైన విషాద ఘటన ఇది. ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. దొడ్డిపట్ల గ్రామానికి చెందిన గంగుల శ్రీనివాసరావుకు కలిదిండిలోని వీర నాగ జ్యోతితో కొన్నేళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని ఈనెల 14న వీర నాగజ్యోతి ఇద్దరు పిల్లలతో కలిసి కలిదిండిలోని పుట్టింటికి వచ్చారు. ఆదివారం పెద్ద కుమార్తె భోగేశ్వరం తీర్థానికి వెళ్లింది. చిన్న కుమార్తె హేమ(6)తో కలిసి వీర నాగ జ్యోతి (32) తండ్రి సాగు చేసుకుంటున్న రొయ్యల చెరువులో మేత వేయడానికి వెళ్లారు. ఆ సమయంలో గట్టుపై ఇంజిన్‌కు బిగించి ఉన్న ఫ్యాన్‌సెట్ రాడ్డును దాటుతుండగా. . ప్రమాదవశాత్తూ వీర నాగ జ్యోతి వస్త్రాలు ఆ రాడ్డుకు తాకడంతో ఆమెతో పాటు హేమ కూడా ఆ ఫ్యాన్ సెట్ రాడ్డులో ఇరుక్కుపోయింది. క్షణాల్లో ఇద్దరూ నుజ్జునుజ్జు అయిపోయి శరీరాలు చాపలా చుట్టుకుపోయాయి. ఆ ఒత్తిడికి ఫ్యాన్ సెట్ల బెల్ట్ తెగిపోయింది. ఇది చూసి పక్క చెరువులో రైతులు పరుగున వచ్చారు. అప్పటికే తల్లీకూతుళ్ల ప్రాణాలు కోల్పోయారు. రైతులు ఈ విషయాన్ని వీర నాగ జ్యోతి భర్త శ్రీనివాసరావుకు తెలిపారు. ఆ దృశ్యాలు కుటుంబ సభ్యులతో పాటు చూపరులనూ తీవ్ర ఉద్వేగానికి గురిచేశాయి. ఈ దుర్ఘటనతో విషాద ఛాయలు అలుముకున్నాయి.

నేటి నుంచి క్రీడా పోటీలు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక ఇండోర్ మైదానంలో మంగళ, బుధవారాల్లో జిల్లాస్థాయి శాప్ లీగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. 17న చదరంగం, 18న సైక్లింగ్ పోటీలుంటాయని చెప్పారు. జిల్లాస్థాయిలో ఎంపికైన క్రీడాకారులు తిరుపతి, విజయవాడ వేదికగా నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆమె పేర్కొన్నారు. జేసీ అభిషేక్ గౌడ, డీఎస్‌డీవో అజీజ్ పాల్గొన్నారు.

16 కొత్తవి.. 28 పాతవి!

- రేవుల నిర్మాణం, మరమ్మతులకు ప్రతిపాదనలు

కుక్కునూరు, పోలవరం, న్యూస్‌టుడే: రానున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో అధికార యంత్రాంగం కదిలింది. జిల్లాలోని పోలవరం, వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో 44 రేవులను భక్తులకు అందుబాటులోకి తెచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో 16 కొత్తగా నిర్మిస్తారు. వీటితో పాటు 28 పాత రేవుల మరమ్మతులకు కలిపి జల వనరుల శాఖ రూ.48.22 కోట్లతో ప్రతిపాదనలు పంపింది. ఇవన్నీ పోలవరం మండలంలోనే ఉండటం గమనార్హం. పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ అధికారులు రహదారుల నిర్మాణ పనులు పర్యవేక్షిస్తున్నారు. పారిశుద్ధ్యం, తాగునీరు ఇతరత్రా పనులను గ్రామీణ నీటి సరఫరా విభాగం చూడనుంది. ఇప్పటికే అన్ని శాఖలు తాము చేపట్టబోయే పనులు, అంచనా వ్యయాలను వివరిస్తూ.. ప్రభుత్వానికి నివేదికలు పంపారు. ఇటీవల సమర్పించిన రాష్ట్ర బడ్జెట్‌లో పుష్కర పనులకు సంబంధించి ప్రభుత్వం రూ.60 కోట్లు కేటాయించింది.

పోలవరం మండలం పట్టిసీమ వద్ద ఉన్న రేవు. దీన్ని మరింత విస్తరించేందుకు ప్రతిపాదనలు పంపారు

కొత్తగా రహదారులు

స్నానఘట్టాలకు చేరుకొనేందుకు కొత్తగా రహదారులు నిర్మించేలా ప్రతిపాదనలు రూపొందించారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ర.భ.శాఖ వీటిని నిర్మించనుంది. పోలవరం మండలంలో ఎటువంటి కొత్త నిర్మాణాలు లేవు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లోని 8 రేవుల్లో 5 చోట్ల పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం రోడ్లు నిర్మించేందుకు రూ.5.55 కోట్లతో ప్రతిపాదించింది. మరో 4 రేవులు రహదారులు, భవనాల శాఖ రోడ్లను ఆనుకొని ఉండటంతో అక్కడ పనులు ఆ శాఖకు అప్పగించారు. అయితే ఆ శాఖ ప్రతిపాదనలను అధికారులు ఇంకా వెల్లడించలేదు.

పారిశుద్ధ్యం, తాగునీటి పనులు.. తాగునీరు, పారిశుద్ధ్యం, దుస్తులు మార్చుకొనే గదులు తదితర పనులు గ్రామీణ నీటి సరఫరా విభాగానికి (ఆర్‌డబ్ల్యూఎస్) కేటాయించారు. ఆ శాఖ పోలవరం మండలంలో రూ.4.30 కోట్లు, కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో రూ.4 కోట్లతో ప్రతిపాదనలు చేసింది. ఆలయాలకు రంగులు, అలంకరణలు ఇతరత్రా పనులు దేవాదాయ శాఖ పర్యవేక్షించనుంది.

త్వరలో టెండర్లు అంచనాలు సిద్ధం చేసి, ఆర్థిక శాఖ ఆమోదం కోసం పంపారు. ఆ శాఖ నుంచి అనుమతులు రాగానే టెండర్లు పిలుస్తారు. జూన్‌లోగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి, వరదల అనంతరం పనులు ప్రారంభించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

(c) eenadu

కల్యాణం.. రమణీయం

ముసునూరు, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా బలివే రాజరాజేశ్వరీదేవి సమేత రామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని ఆదివారం రాత్రి కనుల పండువగా నిర్వహించారు. తొలుత స్వామివారిని పెండ్లి కుమారుడిగా, అమ్మవారిని పెండ్లి కుమార్తెగా అలంకరించారు. అనంతరం స్వామి, అమ్మవార్లను గ్రామంలోని తాత (ముత్తుముత్తేశ్వరుడు) గుడికి ఆయన ఆశీర్వాదం తీసుకునేందుకు మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. తిరిగి ఆలయానికి తీసుకొచ్చి వైభవంగా కల్యాణాన్ని నిర్వహించారు. రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. సోమవారం స్వామివారికి బిందె తీర్థం, అభిషేకాలు, హోమాలు, మహాకుంభం వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

కొనసాగిన రద్దీ.. ఉత్సవాల్లో రెండో రోజు తెల్లవారుజాము నుంచే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారి దర్శనానికి భారీగా తరలివచ్చారు. సుమారు 60 వేల మంది స్వామివారిని దర్శించుకున్నట్లు ఈవో పామర్తి సీతారామయ్య, ఆలయ ఛైర్మన్ బొమ్మకంటి శ్యామలరావు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులకుండా నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్వీ ప్రసాద్, ఈవో, ఎస్సై ఎం.చిరంజీవి, నూజివీడు రూరల్ సీఐ రామకృష్ణ, తహసీల్దార్ ప్రశాంతి, ఎంపీడీవో ఏసుబాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

కల్యాణ శోభలో బలివే రామలింగేశ్వరస్వామి, అమ్మవారు

దర్శనానికి క్యూలైన్లో భక్తులు

ముగిసిన ధన్వంతరి మహాయజ్ఞం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఐఎస్.జగన్నాథపురంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి కొలువైన సుందర గిరిపై జరుగుతున్న అతిరుద్ర సహిత శ్రీసుదర్శన నృసింహ ధన్వంతరి మహాయజ్ఞం సోమవారంతో ముగిసింది. చివరి రోజు మహాపూర్ణాహుతి, స్వామివారి శాంతి కల్యాణం నేత్రపర్వంగా చేశారు. ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో స్వామి, అమ్మవార్లను కొలువుతీర్చి ప్రత్యేకంగా అలంకరించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ వేద పండితులు కల్యాణ క్రతువు జరిపించారు.

నేడు మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాక

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ మంగళవారం జిల్లాకు రానున్నారు. 17న ఉదయం 8.30 గంటలకు తాడేపల్లి నుంచి కారులో బయల్దేరి 11 గంటలకు కేఆర్ పురంలోని ఐటీడీఏకు చేరుకుంటారు. మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లా మహిళా, శిశు సంక్షేమం, వైద్యారోగ్య శాఖల అధికారులతో సమీక్షిస్తారు. అనంతరం సాయంత్రం 4 గంటలకు విలేకరులతో మాట్లాడతారు. 4.15 గంటలకు బయల్దేరి తాడేపల్లి వెళ్తారు.

23, 25 తేదీల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: ఆగడాలలంక సీబీఎస్‌ఈ, బూసరాజుపల్లి పీఎంశ్రీ ప్రాథమిక పాఠశాలల్లో నోటిఫై చేసిన కొలువులకు దరఖాస్తు చేసిన, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ద్వారా సూచించిన అభ్యర్థులకు ఈ నెల 23, 25 తేదీల్లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష నిర్వహిస్తున్నట్లు డీఈవో వెంకట లక్ష్మమ్మ తెలిపారు. ఆయా తేదీల్లో ఏలూరు సమీప సిద్ధార్థ క్వెస్ట్ పాఠశాలలో పరీక్షలు ఉంటాయన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్‌లోని పేరు, రిజిస్టరు సంఖ్య సరిచూసుకోవాలని సూచించారు. హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోవడంలో సమస్య ఎదురైతే 79890 02168 నంబరును సంప్రదించాలని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పన్నుల వసూలు వేగవంతం చేయండి: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో పన్నుల వసూళ్ల ప్రక్రియ వేగవంతం చేయాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో ఎంపీడీవోలు, పంచాయతీ సంబంధ కమిషనర్లతో సోమవారం దూర దృశ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఆస్తి, ఇతర పన్నులను బకాయిలతో సహా వసూలు చేయాలన్నారు. కొన్ని మండలాల్లో బకాయిలు పేరుకుపోతుండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మండలంలో రోజుకు రూ.10 లక్షల పన్ను వసూళ్లను లక్ష్యంగా నిర్దేశించుకొని.. నెలాఖరులోపు పూర్తి చేయాలన్నారు. ఏకీకృత కుటుంబ సర్వే ప్రక్రియను త్వరితం పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 71,910 బంగారు కుటుంబాలుండగా.. ఇప్పటి వరకు 24,268 కుటుంబాలను మార్గదర్శకులతో అనుసంధానించినట్లు ఆమె పేర్కొన్నారు. జడ్పీ సీఈవో శ్రీహరి, డీపీవో అనురాధ తదితరులు పాల్గొన్నారు.

అభాగ్య బాలల వెలుగు దీపం హీల్

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: వేలాది మంది విద్యార్థులకు 33 ఏళ్లుగా ఉచిత విద్య, వసతి, వైద్యంతో కూడిన సేవలు అందిస్తున్న 'హీల్' సంస్థ అభాగ్య బాలల పాలిట వెలుగు దీపమని అనాథ బాలల స్వర్గసీమ అని పూర్వపు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్ ఛైర్మన్, పూర్వపు సెంట్రల్ విజిలెన్స్ కమిషనర్ కె.వి.చౌదరి తెలిపారు. దీన్ని స్ఫూర్తిగా తీసుకుని అనేక మంది సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం తోటపల్లిలోని హీల్ ప్యారడైజ్‌లో సోమవారం రాత్రి హీల్ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించడం ద్వారా ఉజ్వల భవిత లభిస్తుందని హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ శివకుమార్ గోపాలకృష్ణన్ తెలిపారు. క్రీడా పోటీలను ఆయన ప్రారంభించి ఉత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థుల తరగతి గదులు, భోజనశాల, వసతి సముదాయాలను కె.వి.చౌదరి పరిశీలించారు. విద్యార్థుల ఓపెన్ హౌస్ కార్యక్రమంలో వారు తయారు చేసిన కృత్యాలను పరిశీలించారు. 25 మంది దివ్యాంగులకు కృత్రిమ కాళ్లు, విద్యలో ప్రతిభ చూపిన విద్యార్థులకు పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..76 ఏళ్ల వయసులో హీల్ వ్యవస్థాపకుడు డాక్టర్ కోనేరు సత్యప్రసాద్ సేవలు ప్రశంసనీయమన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షుడు కోనేరు సత్యప్రసాద్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ సెంటర్ హెడ్ శివ ప్రసాద్, చుండూరు మధుసూదనరావు, బుజ్జమ్మ, కాకర్ల శంకర రావు, చాపరాల మధుసూదనరావు, పుష్పావతి, శోభా, కాకర్ల నిరుపమ, సీఈవో కె.అజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న కె.వి.చౌదరి

క్రీడల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న శివకుమార్ గోపాలకృష్ణన్, శివ ప్రసాద్, సత్య ప్రసాద్ తదితరులు

పట్టు పరిశ్రమ జిల్లా అధికారిణిగా గీతారాణి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: పట్టు పరిశ్రమ జిల్లా అధికారిణిగా బి.గీతారాణి నియమితులయ్యారు. కాకినాడ జిల్లా ఉప సంచాలకురాలిగా పని చేస్తున్న ఆమెను.. ఏలూరు జిల్లాకు బదిలీ చేస్తూ సోమవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

రైతేరాజు

జాఫ్రా పంట.. లాభాలు ఇంట..

సాగులో సత్ఫలితాలు పొందుతున్న గిరిజన రైతు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: మన్యంలో జాఫ్రా పంటను పండిస్తూ అధిక లాభాలు ఆర్జిస్తున్నారు బుట్టాయగూడెం మండలం దాసయ్యపాలెంకు చెందిన మడకం జంపాల రావు. ఆతనికి చిన్ననాటి నుంచి వ్యవసాయం అంటే మక్కువ. తొలి రోజుల్లో జొన్న, కంది, కొర్ర, జొన్న తదితర అపరాలు సాగు చేసేవారు. వీటిలో ఆశించిన రాబడి లేకపోవడంతో తన కున్న 50 ఎకరాల్లో ఆయిల్‌పాం, జీడి, అరటి, పొగాకు సాగు ప్రారంభించారు.

ప్రయోగాత్మకంగా.. సంప్రదాయ పంటల సాగులో తరచూ మార్కెట్ ఒడుదొడుకులను గమనించిన జంపాలరావు, దీనిని అధిగమించేందుకు నూతన పంటల సాగు దిశగా అడుగులు వేశారు. చింతపల్లి ప్రాంతంలో జాఫ్రా సాగు జరుగుతుందని.. అక్కడికి వెళ్లి క్షుణ్ణంగా తెలుసుకొని, కిలో విత్తనాలు కొనుగోలు చేసి తెచ్చారు. వాటిని మల్లీతో నింపిన చిన్నపాటి సంచుల్లో రెండు, మూడు విత్తనాలు వంతున వేసి 3 నెలల పాటు అవురు మొక్కలుగా ఎదిగేలా పెంచారు. అనంతరం తనకున్న వ్యవసాయ క్షేత్రంలోని మూడెకరాల్లో ఎకరాకు 250 మొక్కలు చొప్పున నాటారు. మొక్కనాటిన ఏడాదిన్నర తర్వాత నుంచి కాపు ప్రారంభమైంది. జాఫ్రా మొక్క పుష్పం విచ్చిన తర్వాత పచ్చ రంగు కాయలు కాస్తాయి. వాటి లోపల 50-70 వరకు సిందూరం రంగులో గింజలు ఉంటాయి. పక్వానికి వచ్చిన కాయ ముదురు గోధుమ రంగులోకి మారి మధ్యకు పగిలితే కాయలు పూర్తిగా తయారవుతాయి. అనంతరం వాటిని కోసి యంత్రాలు లేక కూలీల సాయంతో కాయలోని గింజలు వేరు చేసి ఎండబెడతారు. ఎకరాకు సుమారు క్వింటాలు నుంచి రెండు క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుంది.

ఇలా వచ్చిన గింజలను ఆహార రంగులు, సౌందర్య ఉత్పత్తుల్లో వాడతారు. వీటిని విశాఖపట్నం, బెంగళూరు, హైదరాబాద్, రాజమహేంద్రవరం నుంచి వ్యాపారులు వచ్చి క్వింటా రూ.50 వేల వరకు కొనుగోలు చేస్తున్నారు.

దాసయ్యపాలెంలో తోట

ఆదాయం బాగుంది..

'జాఫ్రా సాగుకు చాలా తక్కువ పెట్టుబడి అవుతుంది. కూలీ ఖర్చులు కూడా తక్కువే. మొండి జాతి మొక్కలు కావడంతో పంటకు తెగుళ్ల బాధ ఉండదు. పశువులు మేత మొక్క మొదళ్లో పోసి, జీవామృతాన్ని పిచికారీ చేసి దీపిపడలు దరిచేరవు. ఎకరాకు రూ.లక్షల వరకు ఆదాయం వస్తోంది.' అని రైతు జంపాలరావు తెలిపారు.

ప్రశ్న: కోకో తోటల్లో కాయ తొలుచు లద్దె పురుగు, పిండి నల్లి తెగుళ్లను ఎలా నివారించాలి ? - అమ్మిరాజు, లింగపాలెం

సమాధానం: పిందె, లేత కాయల్లోకి లద్దె పురుగు ప్రవేశించి నష్టం కలిగిస్తుంది. లేత ఆకులు, పూత, పిందెల నుంచి పిండినల్లి రసం పీల్చేస్తాయి. వేపనూనె 5 మి.లీ, ఎసిటామిప్రిడ్ 25 శాతం, బైఫెంత్రిన్ 25 డబ్ల్యూజీ 0.5 గ్రా. లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి.

ఉద్యాన విశ్వవిద్యాలయం న్యూస్‌టుడే

డా. పి.విజయలక్ష్మి, ప్రధాన శాస్త్రవేత్త కృషి విజ్ఞాన కేంద్రం, వెంకట్రామన్నగూడెం

మీరూ అడగొచ్చు ©చరవాణి 73826 33692

కేళీలను మూడు దశల్లో గుర్తించండి

మార్టేరు, న్యూస్‌టుడే: వరిలో కేళీల సమస్య కొన్ని సందర్భాల్లో రైతుకు ఇబ్బందిగా మారుతుందని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్ డాక్టర్ టి.శ్రీనివాస్ తెలిపారు. ఒక రకానికి ఉండాల్సిన స్వరూపాత్మక లక్షణాలు లేని మొక్కలను కేళీ అంటారు. రకం స్వరూపాత్మక, స్వాభావిక లక్షణాలు తెలుసుకుని వాటి ఆధారంగా కేళీలు తీసివేయాలి. పైరు పిలకలు పెట్టడం పూర్తయిన తర్వాత మొక్కలు ఎత్తు, ఆకుల రంగును బట్టి వేరుగా ఉండే కేళీలు గుర్తించి తొలగించాలి. పూత దశలో బాగా ముందుగాను, లేదంటే బాగా ఆలస్యంగా పూతకు వచ్చిన మొక్కలను తీసేయాలి. గింజలు గట్టిపడిన దశలో గింజ రంగు, ఆకారం, పరిమాణం ఇతర లక్షణాలను బట్టి కేళీలను గుర్తించే అవకాశం ఉంది. వీటిని తొలగించడం ద్వారా మంచి పంట ఉత్పత్తిని పొందవచ్చని తెలిపారు.

ఇలా చేస్తే పెరటి కోళ్లు సురక్షితం

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: ఇటీవల కాలంలో పెరటి కోళ్లకు వైరస్ సోకి మృత్యువాత పడి పెంపకందారులు తీవ్ర నష్టాల పాలవుతున్నారు. యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా నష్టాలను నివారించవచ్చని పశువైద్యుడు కర్పూరం విజయకుమార్ తెలిపారు.



ప్రభావం ఇలా.. రానికాట్ వైరస్ సోకిన ప్రాథమిక దశలో కోళ్లలో ప్రభావం తెలియదు. వైరస్ ఉద్ధృతితో అవి శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతుంటాయి. తెల్లపారుడు లక్షణాలు కనబడతాయి. అవి సరిగా నిలబడలేవు. ఇది సోకిన 10 నుంచి 15 రోజులకు నెమ్మదిస్తుంది. పెంపకం కేంద్రాల్లో పనిచేసే వ్యక్తులు ద్వారా, మేత, నీరు, పక్షుల ద్వారా ఇది వ్యాప్తి చెందుతుంది.

నివారణ ఇలా.. పెరటికోళ్లకు మేత, నీటికి వినియోగించే గిన్నెలు ఎప్పటి కప్పుడు శుభ్రపరచాలి. ఆ సామగ్రిలో మేత పక్షులు తినకుండా చూడాలి. యజమాని బయట నుంచి వచ్చినప్పుడు కాళ్లు, చేతులు పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రపరుచుకోవాలి. కోళ్లు నివసించే నేలపై అప్పుడప్పుడూ సున్నం చల్లడం ద్వారా ఆమ్లత్వాన్ని తగ్గించవచ్చు. అన్ని కోళ్లకు ఏలికపాముల నివారణ మందు వేయాలి. వారం రోజుల అనంతరం రేనికేట్ నివారణ టీకా వేయించాలి. కొత్తగా ఇతర ప్రాంతం నుంచి తీసుకొచ్చిన కోళ్లను రెండు వారాలు వేరుగా ఉంచిన అనంతరం మిగిలిన వాటితో కలపాలి.

వ్యాధి సోకితే.. కోళ్లలో శ్వాసతీసుకోవడంలో ఇబ్బందులు, పారుడు, కాళ్లలో బలం లేకపోవడం వంటి లక్షణాలు ఉన్నాయేమో పరిశీలించాలి. వ్యాధి సోకిన, ఆరోగ్యంగా ఉన్న వాటిని వేర్వేరుగా ఉంచి దాణా, నీరు అందించాలి. వ్యాధి సోకిన కోళ్లకు ఆక్సీ టెట్రాసైక్లిన్ వంటి వ్యాధి నిరోధక ఔషధం పొడిని మేత, నీటితో కలిపి అందించాలి. వాటికి బలం చేకూర్చేందుకు మేతతో కలిపి బి కాంప్లెక్సు పొడి లేదా సిరప్ అందించాలి. ఈ రెండు రకాల ఔషధాలను ఐదు నుంచి పది రోజులు కోళ్లకు అందించడంతో వైరస్ ఉద్ధృతి తగ్గి వాటి ఆరోగ్యం మెరుగు పడుతుంది.

కొబ్బరిలో.. నల్లముట్టె పురుగు నివారణ ఇలా..

పెనుమంట్ర, న్యూస్‌టుడే: కొబ్బరి చెట్లకు తీవ్ర నష్టం కలిగించే నల్లముట్టె పురుగును తగిన సస్యరక్షణ చర్యలతో వీటిని నివారించవచ్చని ఉద్యాన శాఖాధికారిణి కె.ప్రియదర్శిని తెలిపారు. చేపలు, రొయ్యల చెరువులు ఉన్న చోట, వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు దీని వ్యాప్తి ఎక్కువ. పురుగు ఆశించిన ఆకులపై ముందుగా మచ్చలు ఏర్పడి ఎండిపోతాయి. సస్యరక్షణ చర్యల్లో భాగంగా ఎండిన ఆకులను తొలగించి కాల్చివేయాలి. జీవ నియంత్రణ పద్ధతిలో ఈ పురుగు రెండు, మూడు దశల్లో ఉన్నప్పుడు (బాకాన్ (బ్రెవికార్నిస్) మిత్ర పురుగులను చెట్టుకు 30 చొప్పున వదలాలి. పురుగు 4, 5 దశల్లో ఉంటే గొనియోజస్ సెఫాంటెడిస్ మిత్ర పురుగులను 20 చొప్పున కాండం పైకి పాకించాలి. కనీసం ఎకరానికి 10 శాతం చెట్లకు మిత్ర పురుగులను విడుదల చేయాలి.

ఆయుధ డిపో ప్రతిపాదిత ప్రాంత రైతులతో సమావేశం

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: కొయ్యలగూడెం మండలం బోడిగూడెంలో నేవీ ఆయుధ డిపో ఏర్పాటు ప్రతిపాదిత ప్రాంత రైతులతో ఏఎంసీ మాజీ ఛైర్మన్, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. మొదట బర్కెటునగర్‌లో డిపో ఏర్పాటుకు అనుకూలమైన రైతులతో చర్చించారు. డిపో ఏర్పాటుకు తమ భూములు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఈ ప్రాంత అభివృద్ధే తమకు ముఖ్యమని కొందరు పేర్కొన్నారు. బోడిగూడెం రామాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో కొందరు చిన్న రైతులు మాట్లాడుతూ తమకున్న కొద్దిపాటి భూములు కోల్పోతే తమ జీవనం కష్టమని చెప్పారు. వాణిజ్య పంటలతోపాటు కూరగాయలు సాగవుతున్న పొలాలను తీసుకుని ఆయుధ డిపో ఏర్పాటు చేయడం తగదని పేర్కొన్నారు. ముత్తారెడ్డి మాట్లాడుతూ ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ ఆదేశాలతో ఇక్కడ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. త్వరలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలతో ఇక్కడి రైతులతో సమావేశం జరగనుందని పేర్కొన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు పారేపల్లి రామారావు పాల్గొన్నారు.

బాదంపూడి ఆర్వోబీకి భూసేకరణకు నోటిఫికేషన్ జారీ

ఈనాడు-ఏలూరు: ఏలూరు జిల్లా బాదంపూడి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం దక్షిణ మధ్య రైల్వే సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. సేకరించనున్న భూమి వర్గీకరణ, సర్వే నంబరు, విస్తీర్ణం సహా ప్రకటించింది. సంబంధిత రైతుల నుంచి ఏమైనా అభ్యంతరాలుంటే నెల రోజుల్లోపు ఏలూరు ఆర్డీవోకు రాతపూర్వకంగా తెలియజేయాలని పేర్కొంది. రైల్వే నియమ నిబంధనల ప్రకారం భూసేకరణకు ఇది తుది నోటిఫికేషన్ అని రెవెన్యూవర్గాలు తెలిపాయి. అభ్యంతరాలు ఏమీ రాకుంటే వెంటనే పరిహారం చెల్లించి రైతుల నుంచి భూములు స్వాధీనం చేసుకుంటారు. తర్వాత ఆర్వోబీ నిర్మాణానికి టెండర్లు పిలిచి గుత్తేదారుకు పనులు అప్పగిస్తారు.

వ్యాపార సముదాయ నిర్మాణం ఆపాలి: పీడీఎస్‌యూ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: బుట్టాయగూడెం ఎస్టీ బాలుర కళాశాల వసతి గృహ స్థలంలో వ్యాపార సముదాయ నిర్మాణాన్ని ఆపాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కె.నాని డిమాండ్ చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ వెట్రిసెల్వికి సోమవారం వినతి పత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. 50 ఏళ్ల క్రితం నిర్మించిన వసతి గృహం శిథిలావస్థకు చేరుకుందని, దాన్ని కూల్చేసి నూతన భవనాన్ని నిర్మాణానికి ఐటీడీఏ అధికారులు రూ.2.72 కోట్లు కేటాయించారన్నారు. ఇందుకు విరుద్ధంగా వ్యాపార సముదాయం నిర్మిస్తున్నారని, అక్కడ వసతి గృహం మాత్రమే కట్టాలని ఆయన కోరారు.

మీ కోసంలో వినతుల వెల్లువ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక(మీ కోసం) నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి అర్జీదారులు తరలివచ్చారు. కలెక్టర్ వెట్రిసెల్వి, జేసీ అభిషేక్ గౌడ, డీఆర్వో విశ్వేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొని.. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మీ కోసంలో మొత్తం 257 అర్జీలు అందాయన్నారు. ఆయా వినతులను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.

సిబ్బందితో అర్జీలు రాయించుకుంటున్న ప్రజలు

HCG The Specialist in Cancer Care adding life to years
సిటీ క్యాన్సర్ సెంటర్
చలసాని వెంకట కృష్ణయ్య వీధి, సూర్యారావుపేట, విజయవాడ-2
ఫోన్: 0866-2436661, 2432180, 9885260759
ఈవినింగ్ క్లినిక్స్
ప్రతి రోజు 5 to 7 PM అపాయింట్‌మెంట్స్ కొరకు
డా॥ ఎం. గోపిచంద్ M.S., M.Ch., DNB., Surgical Oncologist
డా. కె. లక్ష్మీప్రియదర్శిని MD., DM., Medical Oncologist
డా.. వి.ఎస్.ఎన్. రావు DCP., DMRT., MD (RT)., Radiation Oncologist
నవ్యాంధ్రప్రదేశ్‌లో అత్యంత అనుభవజ్ఞులైన అతిపెద్ద క్యాన్సర్ వైద్య బృందం గల హాస్పిటల్

గల్ఫ్‌లో మహిళ మృతి

కానిస్టేబుల్ సహా ఇద్దరిపై కేసు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మంచి జీతం వచ్చే పనిని ఇప్పిస్తామంటూ నమ్మబలికి నిబంధనలకు విరుద్ధంగా గల్ఫ్ దేశానికి పంపి ఓ మహిళ మృతికి కారణమైన ఇద్దరిపై నరసాపురం రూరల్ పోలీస్‌స్టేషన్లో సోమవారం కేసు నమోదైంది. నిందితుల్లో ఒకరైన అలుగు యేసేబు భీమవరంలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. నరసాపురం మండలం చిట్టవరం గ్రామానికి చెందిన మురాల రాజమణి(48)ని ఉండి మండలం ఎన్నార్పీ అగ్రహారం వాసి బింకం విమల, ట్రాఫిక్ కానిస్టేబుల్ యోసేబులు తగిన పత్రాలు లేకుండా గతేడాది నవంబరు 28న మస్కట్ దేశానికి పంపారు. అక్కడకు వెళ్లాక ఇబ్బందులు ఎదుర్కొన్న రాజమణి అనారోగ్యానికి గురై డిసెంబరు 4న మృతి చెందారు. అక్కడికి వెళ్లాక ఏజెంట్లు ఆమె పరిస్థితిని పట్టించుకోలేదని, మృతదేహాన్ని స్వదేశానికి రప్పించడంలోనూ నిర్లక్ష్యం వహించారని రాజమణి కుమార్తె ఉషారాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసినట్లు నరసాపురం గ్రామీణ ఎస్సై టి.వెంకట సురేశ్ పేర్కొన్నారు.

రేపట్నుంచి టీసీసీ పరీక్షలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు(టీసీసీ) డ్రాయింగ్, టైలరింగ్ లోయర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలను ఈ నెల 18 నుంచి 28 వరకు నిర్వహిస్తామని డీఈవో ఇ.నారాయణ తెలిపారు. భీమవరంలోని పీఎస్ఎం బాలికోన్నత పాఠశాలలో జరుగుతాయని ప్రకటనలో తెలిపారు.

పెన్సిల్ మొనపై శివయ్య

పెన్సిల్ మొనపై శివయ్య రూపాన్ని తీర్చిదిద్దారు పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు కొప్పినీడి విజయ్ మోహన్. మహా శివ రాత్రి సందర్భంగా రూపొందించిన ఈ సూక్ష్మ ప్రతిమను ఆయన ఆదివారం సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. దీనిని రూపొందించేందుకు గంటన్నర సమయం పట్టినట్లు విజయ్ మోహన్ తెలిపారు.

\- న్యూస్‌టుడే, నరసాపురం పట్టణం

మాత్రతో... నులిమేద్దాం

నేడు నులిపురుగుల నిర్మూలన దినోత్సవం

నూజివీడు, న్యూస్‌టుడే: కడుపులోని నులి పురుగుల కారణంగా పిల్లలు అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నెల 17న జాతీయ నులిపురుగు నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. నులి పురుగులను నులిమేద్దాం నినాదంతో వైద్యారోగ్యశాఖ సిబ్బంది అంగన్‌వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసేందుకు సన్నద్ధమయ్యారు. ఆ రోజు మాత్రలు వేసుకోనివారికి ఈనెల 24న వేసేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

జిల్లాలో మాత్రల పంపిణీ లక్ష్యం: 3,88,240	
అంగన్ వాడీ కేంద్రాల్లో చిన్నారులు: 69,036	
1-10 తరగతుల పాఠశాల విద్యార్థులు: 2,61,518	
కళాశాలల వారు: 55,926	పాఠశాలలు, కళాశాలలకు వెళ్లనివారు: 1,760

ఇవీ సమస్యలు... నులి పురుగులతో కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, కడుపు ఉబ్బరం, చర్మంపై దద్దుర్లు, రక్తహీనత, ఆయాసం, కాళ్ల వాపులు, ముఖం ఉబ్బడం వంటి సమస్యలు తలెత్తుతాయని వైద్యులు తెలిపారు. ఆల్బెండజోల్ మాత్ర ఏడాదిలో రెండు సార్లు వేసుకుంటే నులి పురుగుల్ని పూర్తిగా నిర్మూలించవచ్చని వైద్యాధికారులు సూచిస్తున్నారు. 'నులి పురుగుల పట్ల ఉదాసీన ధోరణితో వ్యవహరిస్తే ప్రాణాంతకమయ్యే అవకాశః ఉంది. అల్బెండజోల్ మాత్రలు వేసే విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలి' అని జిల్లా వైద్యాధికారిణి జె.అమృతం తెలిపారు.

పట్టిసం ఉత్సవాల్లో ఉలికిపాటు

● కుంగిన పంటు.. అధికారుల పరుగులు ● ఏర్పాట్లపై భక్తుల అసంతృప్తి

పోలవరం, కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: మహాశివరాత్రి రోజు ఆదివారం భక్తులు పోటెత్తారు. రాత్రయ్యేసరికి తాకిడి మరింత పెరిగింది. ఫెర్రీ పాయింట్ నుంచి గోదావరి దాటేందుకు ఏర్పాటు చేసిన పంటుల్లో ఒకదానిలోకి నీరు చేరి స్వల్పంగా కుంగింది. సమాచారం అందుకున్న అధికారులు రాత్రి తొమ్మిది గంటల వేళ ఉరుకులు పరుగులు తీశారు. భక్తుల రాకపోకలను కొంతసేపు నిలిపేశారు. పంటును సరి చేసి యథావిధిగా అనుమతించారు. నీటిపారుదలశాఖకు చెందిన ఆ పంటు సామర్థ్యంపై ఆ శాఖ అధికారులు ఉత్సవ ఏర్పాట్ల సమీక్ష సమావేశాల్లోనే చెప్పడం గమనార్హం. అయినా రేవు పాటదారుడు దానిని వినియోగించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

ఒక్కటే మార్గం.. ప్రాజెక్టు నిర్మాణం కారణంగా గడిచిన ఏడేళ్లుగా చోటుచేసుకున్న పలు పరిణామాల నేపథ్యంలో గోదావరిపై తిరిగే లాంచీల సంఖ్య బాగా తగ్గిందని, గోదావరి దాటడానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకుండా అధికారులు పంటులతో నెట్టుకొస్తున్నారన్న విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ ఏడాది 350 మీటర్ల పొడవున పంట్లు ఏర్పాటు చేశారు. పొడవు పెరగడంతో భక్తులకు ఇబ్బందులు తప్పలేదు.

వృద్ధులకేదీ ఆదరణ.. మహాశివరాత్రి పర్వదినాన ఆలయానికి వచ్చే వృద్ధులు, మహిళల సంఖ్య ఎక్కువే. కనీసం వృద్ధులకైనా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయకపోవడం శోచనీయం. అందరినీ అదే పంట్లు పైగా నడిపించి గోదావరి దాటిస్తున్నారు. ఉపవాస దీక్షతో వచ్చిన వారిలో ఎక్కువమంది ఎండలో నడవలేక సొమ్మసిల్లిన ఘటనలు కోకొల్లలు.

రేవు పొడవునా.. పట్టిసీమ గ్రామానికి చెందిన మహిళలు, పిల్లలు రాత్రి వేళల్లో పాతరేవుకు వచ్చి అక్కడి నుంచి తిరునాళ్లను, విద్యుత్తు దీపాల కాంతులను కొంతసేపు తిలకించి తిరిగి ఇళ్లకు వెళ్లడం అనాదిగా వస్తోంది. ఈ ఏడాది రేవు పొడవునా గ్రీన్‌క్లాత్ అడ్డంగా కట్టడంతో ఏమీ కనిపించకుండా పోయిందని మహిళలు నిరుత్సాహానికి గురయ్యారు.

విలువ లేని వీఐపీ పాస్‌లు.. అధికారులు జారీ చేసిన వీఐపీ పాస్‌లకు విలువ లేకపోయిందని పట్టిసీమ గ్రామస్థులతోపాటు అధికార పార్టీ నాయకులు మండిపడ్డారు. దర్శనం కోసం వీఐపీ పాస్‌లు తీసుకెళ్లిన వారికి ఆలయంలోకి అనుమతించే పరిస్థితి లేదని దేవాదాయ అధికారులు ఖరాఖండిగా చెప్పారు. దీంతో ఖంగుతిన్న నాయకులు సోమవారం పట్టిసీమ రేవులో పంచాయతీ అధికారులకు మొరపెట్టుకుంటే.. మా గోడు ఎవరికి చెప్పుకోవాలో అంతుబట్టడం లేదని వారు బదులివ్వడం అక్కడ నెలకొన్న పరిస్థితికి అద్దంపట్టింది.

జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో నరసాపురం పట్టణానికి చెందిన కుమ్మరపురుగు లోకేశ్ శ్రీహర్ష 99.905 పర్సంటైల్ సాధించి ప్రతిభ కనబరిచారు. అతడి తల్లిదండ్రులు కేఆర్‌వీ సుబ్బారావు, రాజేశ్వరి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. శ్రీహర్ష పాలిసెట్- 2024లో రాష్ట్ర స్థాయిలో తొలి ర్యాంకు, ఏపీఆర్‌జేసీలో 32వ ర్యాంకు సాధించారు. భవిష్యత్తులో ఐఐటీ సీటు సాధించడమే లక్ష్యమని శ్రీహర్ష తెలిపారు.

కుటుంబ సభ్యులతో శ్రీహర్ష

జిల్లా వ్యాప్తంగా వీఆర్వోల నిరసన

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: గ్రామ రెవెన్యూ అధికారులపై పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ.. జిల్లా వ్యాప్తంగా తహసీల్దారు కార్యాలయాల ఎదుట వీఆర్వోలు, వీఆర్‌ఏలు సోమవారం నిరసన చేపట్టారు. సంఘ నాయకులు మాట్లాడుతూ.. పని ఒత్తిడి కారణంగా కొందరు వీఆర్వోలు ఇటీవల ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీఆర్వోలపై ప్రభుత్వం పని భారం తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.

ఏప్రిల్ 1లోగా అగ్నివీర్‌కు దరఖాస్తుల ఆహ్వానం

సింధియా (విశాఖపట్నం), న్యూస్‌టుడే : అగ్నివీర్‌ల నియామకం-2027కు గాను ఏప్రిల్ ఒకటో తేదీలోగా అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది. కనీసం పదో తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని తెలిపింది. రాత పరీక్ష తెలుగులో రాసే వెసులుబాటు ఉందని వెల్లడించింది. 21 నుంచి 27 ఏళ్లకు వయోపరిమితి పెంచడం జరిగిందని స్పష్టం చేసింది. మరిన్ని వివరాలకు 0891-2756959 ద్వారా సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది. శ్రీకాకుళం నుంచి ఎన్టీఆర్ జిల్లా వరకు అభ్యర్థులు దరఖాస్తులను నమోదు చేసుకోవాలని కోరింది.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(కిలో 1 కి రూ.ల్లో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

JOBS
Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives. ✆ 9849394835, 7075345527.

ఏలూరులోని ఫైర్ స్టేషన్ దగ్గరలోని క్లినిక్‌లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. శాలరీ 14,000+esi+epfo. సెల్: 98852 95999, 9581251999.

FACULTY/ TEACHERS
Wanted faculty Urgently Required Maths Faculty for IPE & JEE Mains. Contact: 86390 45758.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.15 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ఏలూరు

● ఏలూరు ● దెందులూరు ● ఉంగుటూరు

పుస్తకాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్, జేసీ తదితరులు

చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలు చేకూరుతుందని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా వ్యవసాయ శాఖ రూపొందించిన 'చిరుధాన్యాల్లో రుచికర వంటలు' పుస్తకాలను సోమవారం ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. చిరు ధాన్యాల వినియోగం, సాగుపై రైతులకు ఆసక్తి కలిగించాలని సూచించారు. జేసీ అభిషేక్ గౌడ, డీఏవో వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పెద్దపీట

మహిళ సమస్య ఆలకిస్తున్న చింతమనేని

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాలలోని విడిది కార్యాలయంలో సోమవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ.. ఇటీవల శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో అటు సంక్షేమం, అటు ప్రగతి సమపాళ్లలో ప్రాధాన్యమిచ్చారని చెప్పారు. స్వర్ణాంధ్ర-2047 కల సాకారానికి తాజా బడ్జెట్‌లో అడుగులు వేశారన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	98085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? విజయలక్ష్మి టాకీసు సమీప మస్తానమ్మ కాలనీకి వెళ్లే మార్గంలోని కాలువలో చెత్తాచెదారం పడేస్తున్నారు. వాటిని తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. దోమల బెడద భరించలేకున్నాం. - రామారావు

✔ కాలువలో వ్యర్థాలు తీయిస్తాం. దోమల నివారణకు మందు పిచికారీ చేయిస్తాం. - శ్రీనివాస్, అదనపు కమిషనర్

దెందులూరు, న్యూస్‌టుడే: ? గోపన్నపాలెం నుంచి గాలాయగూడెనికి ప్రధాన రహదారి శివారులో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రివేళ వాహనదారులు చీకట్లో ప్రయాణిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. - కృష్ణమోహన్, స్థానికుడు

✔ వీధి దీపాల సౌకర్యం కల్పిస్తాం. చోదకులకు ఇబ్బందుల్లేకుండా చూస్తాం. - స్టానిష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి

పూడిక తీసి.. మట్టి మేసి!

అక్రమార్కులకు కాసుల పంట

జాతీయ రహదారి పక్కన కాలువ పూడ్చేస్తున్నారిలా..

ఉంగుటూరు, న్యూస్‌టుడే: ఆక్వా చెరువుల్లోని చేపలు, రొయ్యలే కాదు.. మట్టి సైతం కాసులు కురిపిస్తోంది. పూడికతీత పేరిట చెరువుల్లో మట్టి తవ్వి అక్రమార్కులు జోరుగా వ్యాపారం సాగిస్తున్నారు. పట్టపగలే తంతు సాగుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. ఉంగుటూరు మండలం రామచంద్రపురం(పత్తేపురం రోడ్డు)లో చేపల చెరువుల మట్టిని పొక్లెయిన్లతో తవ్వి.. పదుల సంఖ్యలో టిప్పర్లలో బయటకు తరలిస్తున్నారు. ప్రైవేటు భూమిని మెరక చేసేందుకు నిబంధనలు ఉల్లంఘించి మట్టిని చేబ్రోలుకు జోరుగా రవాణా చేస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతున్నా.. అధికారులు మాత్రం కన్నెత్తి చూడటం లేదు.

ప్రమాదకరంగా మారి.. చేబ్రోలులో జాతీయ రహదారి పక్కన ప్రైవేటు భూమి ఉంది. దాన్ని టిప్పర్లు దిగుమతి చేసేటప్పుడు రోడ్డుపై పడి ప్రమాదకరంగా మారుతోంది. మట్టి పెళ్లలు రోడ్డుపై పడటంతో.. వేగంగా వచ్చే వాహనదారులు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. టిప్పర్ల రాకపోకలకు అనువుగా పంట బోదెను సైతం పూడ్చేశారు. ర.భ.శ., ఎన్‌హెచ్ మీదుగా టిప్పర్లు అతివేగంగా తిరుగుతుండటంతో.. వాహనదారులు భయాందోళనకు గురవుతున్నారు. మట్టి అక్రమార్కులు రాజకీయ అండదండలు పుష్కలంగా ఉండటంతో రెవెన్యూ అధికారులు ప్రేక్షక పాత్రకే పరిమితం అయ్యారు.

ఆక్రమణలు తొలగక.. అభివృద్ధి సాగక!

సమన్వయ లోపంతో పనులకు గ్రహణం

ర.భ.శా. రోడ్డును ఆనుకుని నిర్మాణాలు

భీమడోలు, న్యూస్‌టుడే: వివిధ ప్రభుత్వ శాఖల మధ్య కొరవడిన సమన్వయంతో.. రూ.కోట్లు విలువైన అభివృద్ధి పనులు ముందుకుసాగడం లేదు. భీమడోలు నుంచి ద్వారకాతిరుమల వెళ్లే ర.భ.శా. రహదారిని రూ.2 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారు. భీమడోలులోని సంత మార్కెట్ నుంచి కూడలి వరకు రోడ్డు కిరువైపులా ఆక్రమణలు పెరిగిపోయాయి. మురుగు, వర్షపు నీరు వెళ్లేందుకు వీలులేకుండా కొందరు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారు. ఫలితంగా వర్షపునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి రోడ్డు దెబ్బతింటున్నాయి.

400 మీటర్ల మేర.. పట్టణంలోని పలు ప్రాంతాల్లో బాగా దెబ్బతిన్న రహదారిని 400 మీటర్ల మేర సీసీ రోడ్డుగా అభివృద్ధి చేస్తున్నారు. మిగతా చోట్ల తారు వేస్తున్నారు. ఆక్రమణలు తొలగించి, డ్రైనేజీ ఆధునికీకరించడం లేదు. మళ్లీ వర్షాలు కురిసినా.. రోడ్డుపై నీరు నిలిచిపోవాల్సిందే. ఆక్రమణలు గుర్తించి.. తొలగించడంలో ఆర్ అండ్ బీ అధికారులు విఫలమవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రోడ్డు పెండింగ్ ఆక్రమణలు తొలగించేందుకు అధికారులకు లేఖ ఇస్తామని ర.భ.శా. ఏఈ బాష్యర్ తెలిపారు. ఆక్రమణలు గుర్తించి మార్కింగ్ వేస్తే.. యజమానులకు నోటీసులిచ్చి తొలగిస్తామని పంచాయతీ కార్యదర్శి తనూజ పేర్కొన్నారు.

జనసేన బలోపేతానికి కృషి: పత్సమట్ల

మాట్లాడుతున్న ధర్మరాజు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: జనసేన పార్టీ బలోపేతానికి నాయకులు, జనసైనికులు, వీరమహిళలు సమిష్టిగా కృషి చేయాలని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సూచించారు. స్థానిక విడిది కార్యాలయంలో పార్టీ నిడమర్రు మండల విస్తృత స్థాయి సమావేశం సోమవారం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో జనసేన సభ్యత్వాలను గణనీయంగా పెంచాలన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అన్నిచోట్ల గెలిచేలా ఇప్పటినుంచే ప్రణాళికా బద్ధంగా ముందుకెళ్లాలన్నారు. క్షేత్ర స్థాయిలో తెదేపా, భాజపా నాయకులతో సఖ్యతగా మెలగాలన్నారు. స్థానికంగా ఏవైనా ఇబ్బందులుంటే తన దృష్టికి తేవాలని దిశానిర్దేశం చేశారు. గ్రామాల్లోని ప్రజా సమస్యల పరిష్కారానికి తమవంతు సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. నాయకులు నిమ్మల దొరబాబు, చింతలపాటి బాసిరాజు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల స్థాపనకు తోడ్పాటు

ప్రసంగిస్తున్న వీరాంజనేయులు

భీమడోలు, న్యూస్‌టుడే: ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులు ముందుకురావాలని.. వారికి ప్రభుత్వం అన్నివిధాలా తోడ్పాటునందిస్తుందని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. భీమడోలులో ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార శుద్ధి పరిశ్రమల క్రమబద్ధీకరణ పథకంపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. పీఎంఎఫ్‌ఎంఈ జోనల్ మేనేజర్ సాయి శ్రీనివాస్, విషయ నిపుణుడు ఎ.గణేష్ మాట్లాడుతూ.. పరిశ్రమల ఏర్పాటుకు అయ్యే ఖర్చు వారికి బ్యాంకుల ద్వారా 90 శాతం రుణం ఇప్పిస్తామని, అందులో 35 శాతం రాయితీ వర్తిస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు.

● పేదల ఆకాంక్షలు నెరవేరేలా, రాష్ట్ర ప్రగతికి ఊతమిచ్చేలా బడ్జెట్‌లో నిధులు కేటాయించారని ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి బడ్జెట్‌లో పెద్దపీట వేశారని కొనియాడారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: చాటపర్రు విద్యుత్తు ఫీడర్ పరిధిలో తీగల మరమ్మతుల కారణంగా మంగళవారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ అంబేడ్కర్ తెలిపారు. చాటపర్రు రోడ్డు, వినాయక నగర్, బాలాజీ నగర్ పరిసర ప్రాంతాలకు ఉదయం పది నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా ఉండదని.. వినియోగదారులు, రైతులు, వ్యాపారులు గమనించి సహకరించాలని ఆయన సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌ను నం.1గా నిలుపుతాం: బడేటి

18వ డివిజన్‌లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే చంటి

పవరుపేట (ఏలూరు అర్బన్), న్యూస్‌టుడే: దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను నంబరు 1గా నిలపడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వ పాలన సాగిస్తోందని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. స్థానిక పవరుపేటలోని విడిది కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏపీ ప్రగతికి, ప్రజల భవిష్యత్తుకు, సంక్షేమానికి భరోసానిస్తుందన్నారు. సూపర్-6 పథకాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని చెప్పారు. రోడ్ల ప్రగతికి ప్రాధాన్యమిచ్చారని వివరించారు. 2027 జూన్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. నాయకులు శివప్రసాద్, వెంకటరత్నం, మాణిక్యాలరావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

● స్థానిక 18వ డివిజన్‌లో ఎమ్మెల్యే చంటి సోమవారం పర్యటించారు. పోలీసు కాలనీ నుంచి రాజీవ్ గృహకల్ప వరకు నాబార్డు నిధులు రూ.20 లక్షలతో నిర్మిస్తున్న బీటీ రోడ్డును పరిశీలించారు. ఆయన వెంట పెదబాబు, వెంకటరమణ తదితరులున్నారు.

ఉంగుటూరు: చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రతినిధులు

'మానవత'కు తీరని లోటు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి ఆలపాటి నాగేశ్వరరావు అకాల మరణం బాధాకరమని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. నగరంలోని ఆలపాటి నివాసానికి సోమవారం వెళ్లిన ఆయన.. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. నాగేశ్వరరావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

● ఉంగుటూరు: నాగేశ్వరరావు మరణం మానవత స్వచ్ఛంద సంస్థకు తీరని లోటని ఆ సంస్థ రాష్ట్ర విస్తరణ కమిటీ ఛైర్మన్ నాగిరాజు జానకిరామరాజు అన్నారు. నారాయణపురంలోని లయన్స్ ఆడిటోరియంలో సోమవారం ఆలపాటి సంతాప సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రతినిధులు గోపి, వీరవెంకట సత్యనారాయణ, సర్వేశ్వరరావు, బుల్లబ్బాయి, ప్రకాశ్, సత్యనారాయణ, వంశీ, అప్పారావు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

నడకయాతన

పెదవేగి మండలం న్యాయంపల్లి నుంచి దేవరపల్లివారిగూడేనికెళ్లే అంతర్గత రహదారి పూర్తిగా దెబ్బతింది. కంకర తేలిపోవడంతో.. పాదచారులు నడవలేని పరిస్థితి నెలకొంది. రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి పడిపోతున్నారు. - న్యూస్‌టుడే, న్యాయంపల్లి(పెదవేగి)

శ్మశాన వేదన

పెదపాడు మండలం వసంతవాడ నుంచి రాజుపేటకెళ్లే మార్గంలోని ఎస్సీ శ్మశానవాటికలో వసతులు మృగ్యమయ్యాయి. శ్మశానానికి వెళ్లే దారంతా పిచ్చిమొక్కలు మొలిచి అధ్వానంగా ఉన్నాయి. ఆఖరి మజిలీకి అవస్థలు పడాల్సి వస్తోంది. - న్యూస్‌టుడే, పెదపాడు

వ్యర్థాలు దారంచున!

ఏలూరు తంగెళ్లమూడి సమీప మామయ్యగారి తోట నుంచి మార్కెట్ యార్డుకు వెళ్లే మార్గంలో.. తమ్మిలేరు గట్టు వెంబడి చెత్తాచెదారం పడేస్తున్నారు. వాటిని తొలగించకపోవడంతో కుళ్లిపోయి దుర్వాసన వస్తోంది. మరోవైపు దోమల బెడదతో స్థానికులు అల్లాడిపోతున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు

చీకట్లో బిక్కుబిక్కున!

నిడమర్రు మండలం క్రొవ్విడి శివారులో వీధి దీపాలు వెలగడం లేదు. ఆకివీడు నుంచి గణపవరానికెళ్లే ప్రధాన మార్గం కావడంతో.. రాత్రివేళ చీకట్లో వాహనదారులు, పాదచారులు బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నారు. - న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

మురుగు రోడ్డుపైన!

ఏలూరు ఒకటో పట్టణం కల్పన థియేటర్‌కు వెళ్లే మార్గంలో.. మురుగునీరు రోడ్డుపైనే నిలిచిపోతోంది. రోజుల తరబడి తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. ఈ మార్గంలో రాకపోకలు సాగించేవారు ముక్కులు మూసుకోవాల్సిన దుస్థితి. - న్యూస్‌టుడే, ఏలూరు నగరం

ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు

అర్జీని పరిశీలిస్తున్న శ్రావణ్ కుమార్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మీ కోసంలో ప్రజలు అందజేసే ఫిర్యాదుల తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డీఎస్పీ శ్రావణ్ కుమార్ అన్నారు. స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వచ్చారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ అర్జీలు అందజేశారు. డీఎస్పీ మాట్లాడుతూ.. మీ కోసంలో మొత్తం 32 ఫిర్యాదులు అందాయన్నారు. భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, మోసపూరిత లావాదేవీల ఫిర్యాదులు ఎక్కువ అందాయన్నారు. వాటిని ఆయా పోలీసుస్టేషన్లకు పంపి.. త్వరగా పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. ఫిర్యాదుల స్థితిని తెలుసుకునేందుకు టోల్‌ఫ్రీ నంబరు 1100ను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.

నాలుగు రోజులుగా ఇంట్లోనే మృతదేహం

పోలీసుల రంగప్రవేశంతో సమసిన వివాదం

మూసాపేట, న్యూస్‌టుడే: మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించకుండా కుటుంబ సభ్యులు ఇంట్లోనే పెట్టుకున్నారు. స్థానికుల ఫిర్యాదుతో పోలీసులు రంగప్రవేశం చేయడంతో వివాదం సమసింది. కూకట్‌పల్లి పోలీసులు, స్థానికులు తెలిపిన ప్రకారం.. ఏలూరుకు చెందిన ఏసురత్నం కుటుంబం 40 ఏళ్ల క్రితం నగరానికి వలసొచ్చింది. ఏఎస్సైగా పనిచేసిన ఆయన పదేళ్ల క్రితం చనిపోయారు. ప్రస్తుతం ఆయన భార్య శమంతకమణితో పాటు ఇద్దరు కుమార్తెలు సునీత, శైలజ(46), కుమారుడు జయరాజ్‌లు కూకట్‌పల్లి రామకృష్ణానగర్‌లోని శ్రీసాయి భరద్వాజ్ అపార్ట్‌మెంట్‌లో అద్దెకు ఉంటున్నారు. ముగ్గురు పిల్లలకు ఇప్పటి వరకు వివాహం కాలేదు. అనారోగ్య సమస్యతో బాధపడుతున్న చిన్న కుమార్తె శైలజను స్థానికంగా ఓ ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఈ నెల 13న చనిపోయింది. అదే రోజు మృతదేహాన్ని ఇంటికి తీసుకొచ్చారు. శవాలను భద్రపరిచే రిఫ్రిజిరేటర్‌ను కూడా తెప్పించి మృతదేహాన్ని అందులో పెట్టి తలుపులు బిగించుకుని ఇంట్లోనే ఉంటున్నారు. అంత్యక్రియల నిర్వహణ గురించి పట్టించుకోకపోతుండటంతో ఇరుగు పొరుగు కలుగ చేసుకుని ఆ కుటుంబ సభ్యులను నిలదీశారు. 'మేము ప్రార్థనలు చేసుకుంటున్నాం.. అంత్యక్రియలు మా ఇష్టం వచ్చినపుడు చేసుకుంటాం.. అడగటానికి మీరెవరు?' అంటూ స్థానికులతో గొడవకు దిగారు. అపార్ట్‌మెంట్ వాసులు, కాలనీవాసులు కూకట్‌పల్లి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులకు సైతం ఆ కుటుంబం చుక్కలు చూపించింది. ఎంతకీ తలుపులు తీయలేదు. చివరకు పోలీసులతో సైతం 'మా ఇష్టం వచ్చినట్లు చేసుకుంటాం.. అడగటానికి మీరెవరు?' వాగ్వాదానికి దిగారు. ఎస్సై చంద్రశేఖర్ ఆధ్వర్యంలోని సిబ్బంది మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించకుంటే తామే జీహెచ్‌ఎంసీకి అప్పగించి కార్యక్రమం పూర్తిచేస్తామని హెచ్చరించడంతో దిగొచ్చారు. పోలీసుల జోక్యంతో శైలజ మృతదేహాన్ని సొంతూరుకు తరలించారు.

విన్నవిస్తున్నాం.. వినిపించుకోండి!

'మీ కోసం'లో అర్జీదారుల వేడుకోలు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: 'దీర్ఘకాలిక సమస్యలతో సతమతమవుతున్నాం.. మండల కార్యాలయాల్లో అర్జీలిచ్చాం.. వాటి స్థితి తెలుసుకునేందుకు తరచూ ప్రదక్షిణలు చేస్తున్నాం.. మా మొర ఆలకించే నాథుడే లేరు. జిల్లా అధికారులైనా స్పందిస్తారని.. సమస్య పరిష్కరిస్తారని ఆశగా వచ్చాం' అని పలువురు అర్జీదారులు కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన మీ కోసంలో తమ వెతలను ఏకరవు పెట్టారు.

ఇబ్బంది పడుతున్నాం

నా పేరు వి.కోటేశ్వరరావు. మాది భీమడోలు మండలం గుండుగొలను గ్రామం. ఏడో వార్డు పెత్తందారీ వీధిలో రోడ్డు సదుపాయం లేదు. మేజర్ పంచాయతీ అయిన గ్రామంలో ఏళ్లుగా దారి నిర్మించకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. ప్రధాన రహదారి నుంచి ఆలయాలకెళ్లే మార్గం ఆక్రమణలకు గురైంది. సమస్య మండల అధికారులకు విన్నవించినా ఫలితం మాత్రం లేదు.

సాగునీరందక అవస్థలు



నా పేరు కె.త్రిలోకనాథ చౌదరి. దెందులూరులో నివాసం ఉంటున్నా. ఏలూరు గ్రామీణ మండలం మల్కాపురంలో వ్యవసాయ భూములున్నాయి. ఇటీవల ఎస్ఎస్ ట్యాంకు నిర్మించడంతో.. సాగునీటి పైపులు ధ్వంసమయ్యాయి. పొలాలకు సాగు నీరందడం లేదు. సమస్య నగరపాలక కమిషనర్ దృష్టికి తీసుకెళ్లినా.. పరిష్కారం కాలేదు.

ఆలనాపాలనా లేక..

నా పేరు కె.సీతామహాలక్ష్మి. వయసు 80 ఏళ్లు. ఏలూరు రాణీనగర్‌లో ఉంటున్నా. ముగ్గురు ఆడ పిల్లలకు వివాహాలు చేశా. నా ఆలనాపాలనా చూసేవారు లేరు. వృద్ధాప్య పింఛను మంజూరు చేయాలని వార్డు సచివాలయంలో దరఖాస్తు చేసుకున్నా. అద్దె ఇల్లు కావడంతో.. సరైన చిరునామా లేక పింఛను అందడం లేదని చెబుతున్నారు.

మరికొన్ని ఇలా..

● నా కుమారుడు ఓ ప్రైవేటు పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. అనారోగ్య కారణాలతో పనికి వెళ్లలేకపోతున్నా. రుసుము చెల్లించలేదన్న కారణంతో హాల్ టికెట్ ఇవ్వడం లేదని ఏలూరుకు చెందిన కె.శ్రీనివాసరావు ఫిర్యాదు చేశారు.

● నా ఆధార్ కార్డుతో ఇతరుల విద్యుత్తు సర్వీసు అనుసంధానమైంది. దాంతో ప్రభుత్వ పథకాలు అందడం లేదని పెదవేగి మండలం కూచింపూడికి చెందిన జి.నాగేశ్వరరావు అర్జీ సమర్పించారు.

ముగిసిన స్తుతి ఆరాధన

జ్యోతిరాజుకు జ్ఞాపిక ఇస్తున్న పాస్టర్లు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: స్థానిక సెయింట్ జేవియర్ పాఠశాల ఆవరణలో మన్నా చర్చి పాస్టర్ జ్యోతిరాజు ఆధ్వర్యాన రెండ్రోజులపాటు కొనసాగిన స్తుతి నైవేద్యం ఆరాధన కార్యక్రమం సోమవారంతో ముగిసింది.

హాజరైన విశ్వాసులు

సుమారు 80 మందికి పైగా క్రైస్తవ సంగీత దర్శకులు, గాయకులు, వాయిద్య కళాకారులు పాల్గొని స్తుతి గీతాలు ఆలపించారు. దైవజనులు రాజ్ ప్రకాశ్‌పాల్, హోసన్న జాన్ వెస్లీ, శామ్యూల్ కర్మోజీ పాల్గొని క్రీస్తు సందేశాన్నిచ్చారు. అనంతరం పాస్టర్ జ్యోతిరాజు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పెద్ద సంఖ్యలో విశ్వాసులు పాల్గొని క్రీస్తును ఆరాధించారు.

సమగ్ర విచారణకు భాజపా వినతి

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీలో నెలకొన్న అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టాలని భాజపా నాయకులు విక్రమ్ కిశోర్, రాంబాబు కోరారు. 'జనతా వారధి'లో భాగంగా స్థానిక కలెక్టరేట్‌లో సోమవారం అధికారులకు వినతిపత్రం అందజేశారు. నకిలీ ఇళ్ల పట్టాల అంశంపై ప్రత్యేక శ్రద్ధ వహించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న శ్రీనివాస్

వంద శాతం ఉత్తీర్ణత సాధిద్దాం

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఇన్‌ఛార్జి ప్రధానాచార్యుడు బీవీ శ్రీనివాస్ అన్నారు. నారాయణపురం మహాత్మాగాంధీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వార్షిక పరీక్షల సన్నద్ధతపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రశ్నపత్రాలను ఒకటికి రెండుసార్లు క్షుణ్నంగా చదవాలని సూచించారు. తొలుత బాగా తెలిసిన ప్రశ్నలకే సమాధానాలు రాయాలన్నారు. ఉప శీర్షికలు పెట్టడం, బొమ్మలు చక్కగా గీయడం ద్వారా ఎక్కువ మార్కులు సాధించవచ్చన్నారు. అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్లు పంపిణీ చేశారు.

ఉపకేంద్రం ఏర్పాటుపై జేసీ సమీక్ష

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: గణపవరం మండలం కొత్తపల్లిలో ఏర్పాటు చేయనున్న విద్యుత్తు ఉపకేంద్రంపై అభిప్రాయాలు తెలుసుకునేందుకు రైతులు, అధికారులతో జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి సోమవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. భీమవరం నుంచి కొత్తపల్లి వరకు విద్యుత్తు టవర్లు, లైన్ల ఏర్పాటుతో భూమిని కోల్పోయే రైతులతో మాట్లాడారు. పలువురు రైతులు పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఎక్కువ పరిహారం అందేలా చూడాలని కోరారు. నిబంధనల ప్రకారం పరిహారం చెల్లిస్తామని జేసీ వివరించారు.

జనసేన మండలాధ్యక్ష పదవికి రాజీనామా

ఉంగుటూరు, న్యూస్‌టుడే: జనసేన మండలాధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు పి.రాంబాబు ప్రకటించారు. స్థానిక సామాజిక భవనంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీలో తనకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనను పిలవకుండానే పార్టీ మండల సమావేశాలు నిర్వహిస్తున్నారని వాపోయారు. రాజీనామా లేఖను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గోవిందరావుకు పంపినట్లు ఆయన పేర్కొన్నారు.

ఆధార్ సేవలు పునఃప్రారంభం

గణపవరం, న్యూస్‌టుడే: స్థానిక తపాలా కార్యాలయంలో ఆధార్ నమోదు, మార్పులుచేర్పులు తదితర సేవలను ఆ శాఖ తాడేపల్లిగూడెం ఎస్పీ ముత్యాల శ్రీనివాస్ సోమవారం పునఃప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. బ్రాంచి పరిధిలో 12 గ్రామాల ప్రజలు ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడ బయోమెట్రిక్ నవీకరణ సైతం చేయించుకోవచ్చని పేర్కొన్నారు. గణపవరం సబ్ పోస్టుమాస్టర్ సీహెచ్ విజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	కపుల్ ఫ్రెండ్లీ
అంబిక మినీ	శ్రీచిదంబరం గారు
సాయి బాలాజీ	నిలవే
బాలాజీ	అమరావతికి ఆహ్వానం
సత్యనారాయణ 1	సీతా పయనం
సత్యనారాయణ 2	ఫంకీ
సత్యనారాయణ 3	విత్ లవ్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	మన శంకర వరప్రసాద్ గారు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	లవ్ స్టోరీ
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	సీతా పయనం
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	ఫంకీ
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	మన శంకర వరప్రసాద్ గారు
ఎస్వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	అనగనగా ఒక రాజు

పని భారం తగ్గించాలని ఆందోళన

భీమడోలు: కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తున్న వీఆర్వోలు

భీమడోలు, న్యూస్‌టుడే: గ్రామ రెవెన్యూ అధికారులపై పని భారం తగ్గించాలని.. అపరిష్కృత డీఏలు, బిల్లులు చెల్లించాలని ఆ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి ఆందోళన చేపట్టారు. తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నాయకులు డి.సింహాచలం, వినయ్‌కుమార్, ఎల్.సాల్మన్‌రాజు, కె.రాణి, షారోన్, గంగాధర్, లక్ష్మణ్, లలిత, భార్గవి పాల్గొన్నారు.

పెదపాడు: స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట వీఆర్వోలు నల్లబ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. సంఘం జిల్లా అధ్యక్షుడు సాయల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. పని ఒత్తిడి కారణంగా రాష్ట్రవ్యాప్తంగా కొందరు వీఆర్వోలు మృతి చెందారని, మరికొందరు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వర్ల మొరాయింపుతో ఈకేవైసీ సకాలంలో చేయలేక పోతున్నామని వాపోయారు.

భళా.. బాలికల చిత్రకళ..!

పతకాలు సాధిస్తున్న శనివారపుపేట విద్యార్థినులు

ఏలూరు గ్రామీణ, దెందులూరు- న్యూస్‌టుడే: శనివారపుపేట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఇటు చదువు.. అటు చిత్రలేఖనంలో రాణిస్తున్నారు. పలు పోటీల్లో పాల్గొని స్వర్ణ, రజత పతకాలు సొంతం చేసుకున్నారు. బాలికల కలం నుంచి జాలువారిన చిత్రాలు భళా అనిపిస్తున్నాయి. చూపరులను కట్టిపడేస్తున్నాయి. వారిని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నారు.

చిన్నతనం నుంచే..

నా పేరు కె.నందిని. తొమ్మిదో తరగతి చదువుతున్నా. చిన్నతనం నుంచే బొమ్మలు గీయడమంటే ఇష్టం. క్రియేటివ్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో క్రియేటివ్ స్టూడెంట్ అవార్డు పొందా. జనవరిలో విజయవాడ వేదికగా జరిగిన ఆల్ ఇండియా యూత్ డ్రాయింగ్ కాంపిటీషన్‌లో రజత పతకం సొంతం చేసుకున్నా.

స్వర్ణం సాధించా..

నా పేరు వైష్ణవి. ఎనిమిదో తరగతి చదువుతున్నా. గతేడాది నవంబరులో ఏలూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యాన నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీల్లో స్వర్ణ పతకం సొంతం చేసుకున్నా. జనవరిలో అనకాపల్లి జిల్లా చోడవరంలో జరిగిన ఆల్ ఇండియా ఆర్ట్ కాంపిటీషన్‌లో ప్రోత్సాహక నగదు బహుమతి అందుకున్నా.

రజతం అందుకున్నా..

నా పేరు గాయత్రి. ఎనిమిదో తరగతి అభ్యసిస్తున్నా. హైదరాబాద్ వేదికగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీలో బంగారు పతకం కైవసం చేసుకున్నా. జనవరిలో విజయవాడలో జరిగిన ఆల్ ఇండియా యూత్ డ్రాయింగ్ కాంపిటీషన్‌లో రజత పతకం సాధించా. చిత్రలేఖనంలో అంతర్జాతీయ స్థాయిలో రాణించాలన్నదే లక్ష్యం.

ఆనందంగా ఉంది

నా పేరు నాగమణి. ఏడో తరగతి చదువుతున్నా. చిన్నతనం నుంచే చిత్రలేఖనంలో రాణిస్తున్నా. గతేడాది ఆగస్టులో హైదరాబాద్, గత జనవరిలో విజయవాడ వేదికగా నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో పాల్గొని అత్యుత్తమంగా బొమ్మలు గీశా. రెండు చోట్లా ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు అందుకున్నా.

(c) eenadu

చింతలపూడి
•చింతలపూడి •పోలవరం

కల్యాణం.. కమనీయం..

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెంలో కొలువైన గోకుల తిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయంలో మాఘమాస శ్రవణా నక్షత్రం సందర్భంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని కల్యాణం సోమవారం కనులపండువగా నిర్వహించారు. ఆలయ ముఖమండపంలో స్వామి అమ్మవార్లను కొలువుదీర్చి ఆలయ ప్రధానార్చకులు నల్లూరి రవికుమారాచార్యులు బృందం శాస్త్రోక్తంగా నిర్వహించిన క్రతువులో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కామవరపుకోట, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా తడికలపూడి గంగోత్సవాలయంలో సోమవారం తెల్లవారు జామున శివపార్వతుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. అనంతరం నంది వాహనంపై ఊరేగింపు చేశారు.

నేత్రపర్వంగా భ్రమరాంబమల్లేశ్వరస్వామి గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల క్షేత్రపాలకులైన శ్రీభ్రమరాంబమల్లేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం రాత్రి స్వామివారిని శేష వాహనంపై ఊరేగించారు. తొలుత స్వామి, అమ్మవార్లను శేష వాహనంపై కొలువు తీర్చి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారికి హారతి ఇచ్చి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు.

వీరేశ్వరుని..

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం తాడువాయిలో కొలువైన భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు సోమవారం స్వామి అమ్మవార్ల కల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఉప్పునూతల పుల్లారావు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

23 నుంచి జగదాంబ ఆలయ వార్షికోత్సవం

జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: జీలుగుమిల్లిలోని జగదాంబ ఆలయ వార్షికోత్సవాన్ని ఈ నెల 23 నుంచి నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అందుకు సంబంధించిన ప్రచార గోడపత్రాలను జీలుగుమిల్లిలో సోమవారం ఆవిష్కరించారు.

స్వామి సేవలో స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్

పోలవరం, న్యూస్‌టుడే: స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం పట్టిసంలోని వీరేశ్వర స్వామిని దర్శించి, పూజలు చేశారు. అర్చకులు వారికి వేద ఆశీర్వచనం చేసి, స్వామి చిత్రపటంతోపాటు తీర్థ, ప్రసాదాలు అందజేశారు. వారి వెంట ఆలయ కార్యనిర్వహణాధికారి సీహెచ్.వెంకటలక్ష్మి ఉన్నారు.

జగదీశ్వరి కుటుంబసభ్యులను ఆశీర్వదిస్తున్న అర్చకులు

శ్రీవారి సేవలో సినీ నటుడు మాణిక్ రెడ్డి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయాన్ని సినీ నటుడు మాణిక్ రెడ్డి సోమవారం దర్శించారు. ఆయనకు ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలువురు భక్తులు ఆయనతో సెల్ఫీలు, ఫొటోలు దిగారు.

పరిశ్రమల స్థాపనకు తోడ్పాటు

భీమడోలు, న్యూస్‌టుడే: ఆహార శుద్ధి పరిశ్రమల స్థాపనకు ఔత్సాహికులు ముందుకురావాలని.. ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు అన్నారు. భీమడోలులో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు.

10 AM to 1 PM
మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ? జంగారెడ్డిగూడెం పాతబస్టాండ్ సమీపంలో శ్మశానవాటికకు ఎదురుగా రోడ్డుపై చెత్త వేస్తున్నారు. అటుగా వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటోంది. - రాజు

✔ చెత్తను డంపింగ్‌యార్డుకు తరలిస్తాం. - కేవీ రమణ, కమిషనర్

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడి ఆర్వీనగర్‌లో పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉంది. - జప్రుల్లా, స్థానికుడు.

✔ ఆర్వీనగర్‌లో పరిసరాలను శుభ్రం చేయించి, ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం. - రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్

స్పందనకు వందనం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: 'నీటిని పైకి తెచ్చేది.. కిందకు కూరుకుపోయింది' శీర్షికన ఈ నెల 9న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఎంపీడీవో కె.కిరణ్‌కుమార్ ఆదేశాలతో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించారు. మంగపతిదేవిపేట అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో అడ్డుగా ఉన్న చేతిపంపు హెడ్‌ను తొలగించి ప్రమాదాన్ని తప్పించారు.

ఇదో చెత్తమాయ..!

చెరువు ఆక్రమణకు కొత్త ఎత్తుగడ

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కన్నాపురం వడిశెలవాని చెరువు భూమిని కొందరు ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారు. జడ్పీ ఉన్నత పాఠశాల పక్క నుంచి బాలుర వసతి గృహం వరకు బిల్లిమిల్లి వెళ్లే రహదారి పొడవునా నిర్మాణ వ్యర్థాలు తెచ్చి పోస్తున్నారు. చూడటానికి అది చెత్త పారబోసినట్టుగా ఉన్నా.. ఆక్రమణల యత్నంలో అదే తొలి అడుగు. అలా కొన్ని నెలలకు అక్కడ పెద్దగుట్టగా ఏర్పడిన తర్వాత పొక్లెయిన్ల సాయంతో సర్ది రహదారికి సమానంగా భూమిని సిద్ధం చేస్తారు. ఆ తర్వాత అక్కడ చిన్న పాక, లేదా పందిరి, గడ్డి మేట్లు వేయడమో చేసి కొన్నాళ్లకు శాశ్వత నిర్మాణం చేయడం జరుగుతోంది.

ఇదే ప్రాంతంలో రహదారికి రెండోవైపు ఇళ్ల స్థలాలను విక్రయిస్తూ లేఅవుట్ వేయడం గమనార్హం. ఇప్పటికే ఈ చెరువుకు నీరందించే పడమటి కాలువ పంట బోదెను పూడ్చేసి ఆక్రమించారు. యర్రంపేట సంతచెరువు, రాజవరం పెద్ద చెరువు, వేదాంతపురం, తదితర ప్రాంతాల్లో ఇదే తరహా ఆక్రమణలు ఉన్నాయి. కొయ్యలగూడెంలో జాతీయ రహదారిని ఆనుకుని ఇదే ప్రయత్నాలు చేస్తున్నారు. పక్కా ప్రణాళికతో ఇంత జరుగుతున్నా సంబంధిత యంత్రాంగం చోద్యం చూస్తోంది. దీనిపై జలవనరులశాఖ అప్‌లాండ్ సబ్‌డివిజన్ కొయ్యలగూడెం ఏఈ రాహుల్ భాస్కర్ మాట్లాడుతూ చెరువుల్లో వ్యర్థాలు పారబోస్తే చర్యలు తప్పవన్నారు. ఆయా పంచాయతీలకు నోటీసులు జారీ చేస్తామని చెప్పారు.

కన్నాపురం వడిశెలవాని చెరువులో రహదారి పక్కన పోసిన మట్టి వ్యర్థాలు

బడ్జెట్‌తో రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేసేలా ఉందని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు. జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడులోని జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సోమవారం ఆయన మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం మరింత వేగవంతం చేసేలా ప్రత్యేక నిధులు, పునరావాసానికి కేటాయింపులు, మన్యం ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి బడ్జెట్‌లో నిధులు కేటాయించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

దస్త్రాలు పరిశీలిస్తున్న బాలరాజు

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ.. జీలుగుమిల్లి (బుట్టాయగూడెం), న్యూస్‌టుడే: చంద్రమ్మ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులకు అందుతున్న సేవలు, సదుపాయాలను పరిశీలించారు. కొద్దిసేపు చిన్నారులతో ముచ్చటించారు. వారి ఆరోగ్య స్థితిగతులపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. తాగునీరు, శుభ్రత, వంటగది నిర్వహణ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. బుట్టాయగూడెం సీడీపీవో పద్మావతి పాల్గొన్నారు.

శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం సమకూరింది. మండవల్లి మండలం పులపర్రుకు చెందిన మోరు కృష్ణంరాజు ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. అన్నదానం సూపరింటెండెంట్ కిషోర్ దాతను అభినందించి స్వామివారి ప్రసాదాలు, నిత్యాన్నదాన పత్రాన్ని అందజేశారు.

పట్టిసంలో వేదఘోష

పోలవరం, న్యూస్‌టుడే: మహాశివరాత్రిని పురస్కరించుకొని పట్టిసీమ వీరేశ్వరస్వామి ఆలయంలో దక్షిణ ద్వారం వద్ద ఆదివారం రాత్రి తెల్లవార్లు పట్టిసం నిధి మహాశివరాత్రి వేద పారాయణ నిర్వాహక సమితి ఆధ్వర్యంలో వేద పండితులు పారాయణ(స్వస్తి) నిర్వహించారు. ఈ క్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 80 మంది పండితులను సత్కరించి రూ.3.66 లక్షలు అందజేసినట్లు సమితి కార్యదర్శి నోరి సర్వేశ్వర సోమయాజులు చెప్పారు. 1965లో వేదపారాయణ సమితి ఏర్పాటు చేసి ఆనాటి నుంచి దాతలు ఇస్తున్న సొమ్మును బ్యాంకులో డిపాజిట్ చేసి దానిపై వచ్చే వడ్డీని ఏటా పండితులకు అందజేస్తున్నట్లు కార్యదర్శి తెలిపారు.

వేదపారాయణ చేస్తున్న పండితులు

'మీకోసం'లో వినతుల వెల్లువ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదిక (మీకోసం)లో కార్యాలయ డీటీ ఎం.సోమేశ్వరరావు వినతులు స్వీకరించారు. బుట్టాయగూడెం ఎస్సీ బాలుర వసతిగృహం స్థలంలో ఐటీడీఏ అధికారులు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారని.. అలా వద్దని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి బి.వినోద్ ఫిర్యాదు చేశారు. బుట్టాయగూడెం మండలం రెడ్డిగణపవరం గ్రామంలోని సర్వే నం 253/3, 253/6, 253/7లో భూమిని వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయకుండా పట్టదారు పాసుపుస్తకాలు ఇవ్వకుండా నిలుపుదల చేయాలని అదే గ్రామానికి చెందిన ఎం.సుజాత అర్జీ అందజేశారు. జంగారెడ్డిగూడెం మండలం అక్కంపేట గ్రామ తాలూకా సర్వే నం 88/2, 89/1లోని భూమికి పట్టాదారు పాసుపుస్తకం నిమిత్తం వినతి అందించారు. గ్రామంలోని రెండు సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపించిందని, సదరు రోడ్లను పరిశీలించి గుత్తేదారుపై చర్యలు తీసుకోవాలని టి.నరసాపురం మండలానికి చెందిన టి.జయరాజు తదితరులు ఫిర్యాదు చేశారు. వీటితోపాటు పలు ఫిర్యాదులు అందాయని వాటిని సంబంధిత అధికారులకు బదలాయించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని డీటీ తెలిపారు.

బాధితుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న సోమేశ్వరరావు

స్కౌట్స్ శిక్షణతో క్రమశిక్షణ, దేశభక్తి

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులలో క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందించడమే భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ లక్ష్యమని ఎంఈవో జె.సురేష్‌బాబు అన్నారు. స్కౌట్ మాస్టర్లు, గైడ్ కెప్టెన్లుగా ఎంపికైన ఉపాధ్యాయులకు కొయ్యలగూడెంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన ఒకరోజు శిక్షణ తరగతులను సోమవారం ఆయన ప్రారంభించారు. అన్ని ఉన్నత పాఠశాలల్లో యూనిట్లను ప్రారంభించాలని, అందుకు అవసరమైన విధి విధానాలను వివరించారు.



జంగారెడ్డిగూడెంలో మాట్లాడుతున్న రాముడు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు చెందిన ఉన్నత పాఠశాలల్లో స్కౌట్స్ అండ్ గైడ్స్ బృందాలను ఏర్పాటు చేయాలని ఎంఈవో 1, 2 బుద్దుల రాముడు, జి.రాములు సూచించారు. జంగారెడ్డిగూడెంలోని జడ్పీ బాలికల పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా స్కౌట్స్ శిక్షణ కమిషనర్ బిరుదుగడ్డ నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయురాలు ప్రశాంతి, డి.రాము తదితరులు పాల్గొన్నారు.

చెట్టు.. ప్రమాదం కొని తెచ్చేట్టు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం సాయిబాలాజీ టౌన్‌షిప్‌కు వెళ్లే మార్గంలో విద్యుత్తు నియంత్రిక ప్రమాదకరంగా మారింది. దాని పక్కనే చెట్టు ఉండటంతో వాటి కొమ్మలు విద్యుత్తు స్తంభం చుట్టూ దట్టంగా అలుముకున్నాయి. దీంతో తరచూ సరఫరాలో సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.

దారి.. అద్దంలా మారి

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి - జంగారెడ్డిగూడెం ప్రధాన రహదారి టి.నరసాపురం శివారు వరకు పెద్ద గుంతలు పడి అధ్వానంగా మారింది. వైకాపా ప్రభుత్వ హయాంలో రహదారికి కనీసం మరమ్మతులు చేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానికులు సమస్యను సర్కారు దృష్టికి తీసుకెళ్లడంతో నిధులు మంజూరయ్యాయి. దీంతో పది రోజుల నుంచి రోడ్డుపై గుంతలు పూడ్చి తారు వేస్తున్నారు.

అదుపు తప్పితే.. అంతే..!

పొంగుటూరు వద్ద కన్నాయగూడెం మార్గంలో తాడిపూడి కాలువపై ఉన్న కల్వర్టు రక్షణ గోడలు పడిపోయి రాకపోకలకు ప్రమాదకరంగా ఉంది. అధ్వానంగా ఉన్న రహదారిని ఇటీవల అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో వాహనాల రాకపోకల్లో వేగం పెరిగింది. రాత్రి వేళల్లో ఎదురెదురు వచ్చే భారీ వాహనాలను తప్పించుకునే ప్రయత్నంలో ప్రమాదాలకు ఆస్కారం ఉందని చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ర.భ.శాఖ జంగారెడ్డిగూడెం డీఈఈ హరికృష్ణ మాట్లాడుతూ రక్షణ గోడల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. - కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:

కొట్టేస్తున్నారు.. తోలేస్తున్నారు

భోగోలు(చింతలపూడి), న్యూస్‌టుడే: లింగపాలెం మండలం చుట్టుపక్కల గ్రామాల నుంచి నిత్యం మారుజాతి కలప జంగారెడ్డిగూడెం మండలంలోని పొగాకు బ్యారెన్‌లకు తరలిపోతోంది. భోగోలుతో పాటు రంగాపురం, కొత్తపల్లి గ్రామాల్లోని వేప, మామిడి తదితర కలప జాతి చెట్లను అటవీశాఖ అనుమతి లేకుండా నరికి తరలిస్తున్నారు. ఇంకా విద్యుత్తు శాఖ ఆర్డీఎస్ఎస్ పనుల నిమిత్తం రహదారుల పక్కన ఉన్న భారీ వృక్షాలను నరికివేస్తుండటంతో ఆ కలప అమ్మి వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. దీనిపై అటవీశాఖ అధికారి వివరణ కోరగా కలప తరలించాలంటే ప్రభుత్వానికి చలానా చెల్లించాలని తెలిపారు. అనధికారికంగా వెళ్తే చర్యలు తీసుకుంటామన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

చింతలపూడి, న్యూస్‌టుడే: చింతలపూడి, లింగపాలెం తహసీల్దార్ కార్యాలయాల వద్ద సోమవారం వీఆర్వోలు నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ వీఆర్వోలు పగలు, రాత్రీ, సెలవు రోజులు అని లేకుండా విధులు నిర్వర్తిస్తున్నా.. ఇంకా పనిచేయాలని ఉన్నతాధికారులు ఒత్తిడికి గురి చేస్తున్నారని వెల్లడించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.

నేతల పరామర్శ

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ ఛైర్మన్ షేక్ ముస్తఫా తల్లి షేక్ సఫియాబేగం ఇటీవల మృతి చెందారు. ఈక్రమంలో ముస్తఫాను జంగారెడ్డిగూడెంలోని ఆయన స్వగృహంలో పోలవరం మాజీ శాసనసభ్యులు మొడియం శ్రీనివాసరావు, తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గవరపు ముత్తారెడ్డి, సీనియర్ నాయకులు మండవ లక్ష్మణరావు, చిట్టిబోయిన రామలింగేశ్వరరావు, తదితరులు సోమవారం పరామర్శించారు.

జూద స్థావరంపై దాడి

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: సోందే గొల్లగూడెంలో నిర్వహిస్తున్న జూద స్థావరంపై పోలీసులు సోమవారం దాడి చేశారు. దాడిలో రూ.వెయ్యి, రెండు కోళ్లు, కత్తులు స్వాధీనం చేసుకుని ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవీన్‌కుమార్ తెలిపారు.

అనుకున్నాం.. సాధిస్తాం

ఉన్నత లక్ష్యం దిశగా బాలబాలికలు

పోలవరం, న్యూస్‌టుడే: వీరంతా సన్న, చిన్నకారు రైతు కుటుంబాలకు చెందిన గ్రామీణ ప్రాంత విద్యార్థులు గూటాల జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుతూ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో ప్రాజెక్టులు తయారు చేస్తూ వాటి గురించి వివరిస్తూ జిల్లా అధికారులను ఆకట్టుకుంటున్నారు. ఇటీవల ఏలూరులో నిర్వహించిన ఈఎండీపీ కెరియర్ పోటీల్లో పాల్గొని తొమ్మిదో తరగతి బాలికలు జిల్లాలోనే ప్రథమ స్థానం సాధించారు. మరో బాలిక కామవరపుకోటలో జరిగిన అథ్లెటిక్స్ పోటీల్లో 2కె రన్‌లో బంగారు పతకం సాధించగా మరో విద్యార్థి ఎన్ఎంఎంఎస్ పరీక్షలు రాసి ఉపకార వేతనానికి అర్హత సాధించాడు. ఉన్నత లక్ష్యాల సాధన దిశగా ఇక్కడి పిల్లలు అడుగులు వేస్తూ అందరి మన్నన అందుకుంటున్నారు.

పైలట్ కావాలని..

ధైర్యంగా విమానాలను నడుపుతున్న మహిళా పైలట్‌లే నాకు ఆదర్శం. నేను కూడా పైలట్ కావాలన్నదే లక్ష్యం. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే చదువుపై దృష్టి పెట్టా. అవసరమైన మెటీరియల్ అందజేసి ప్రోత్సహిస్తే తప్పక సాధిస్తా. - అడ్డగర్ల గీతిక, 9వ తరగతి, కొత్తపట్టిసీమ

పరుగు పందెంలో..

అథ్లెటిక్స్‌లో ఉన్నత స్థాయికి చేరాలన్నది లక్ష్యం. తెల్లవారుజామునే లేచి వీధుల్లో, పాఠశాల మైదానంలో పరుగు సాధన చేస్తున్నా. 2కె రన్‌లో బంగారు పతకం సాధించడం ఉత్సాహాన్ని ఇచ్చింది. పట్టుదలతో రాష్ట్రస్థాయి పోటీలకు సమాయత్తమవుతున్నా. - వీరపరాజు ప్రత్యూష



ఐఏఎస్ అవుతా.. తొలి మహిళా ఐఏఎస్ అధికారిణి గురించి తెలుసుకున్నా. ఆమెనే స్ఫూర్తిగా తీసుకున్నా. భవిష్యత్తులో కలెక్టర్ కావాలన్న సంకల్పంతో ఇష్టపడి చదువుతున్నా. - భాను సుజీక



సంకల్పంతో.. పోటీ పరీక్షల్లో విజయంతో ఉన్నత లక్ష్యం చేరుకోవచ్చన్న సంకల్పంతో ఉన్నా. వచ్చిన అవకాశం వినియోగించుకుంటూ ఎన్ఎంఎంఎస్ పరీక్షలో మంచి మార్కులు రావడంతో ప్రతిభ పురస్కారానికి అర్హత సాధించా. - సిద్దా మోహన్‌సాయి, గూటాల

పాడి రైతుకు ధీమా

ప్రీమియంలో 85 శాతం రాయితీ

లింగపాలెం, చింతలపూడి, న్యూస్‌టుడే: పాడి రైతులు, పశు పోషకుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పలు పథకాలు అమలు చేస్తోంది. ఇందులో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జిల్లాకి రాయితీ నగదు మంజూరు చేసింది. పాడి రైతులు తమ పశు సంపదకు ఒకసారి బీమా ప్రీమియం చెల్లిస్తే మూడేళ్ల వరకు వర్తించనుంది. ప్రీమియంలో 85 శాతం రాయితీ ఇస్తుండటంతో రైతులు ముందుకు వచ్చి కేవలం 15 శాతం వాటా చెల్లించి ప్రమాదం సంభవిస్తే ప్రభుత్వం నుంచి పరిహారం పొందే అవకాశం ఉందని పశువైద్య శాఖ అధికారులు చెబుతున్నారు.

అర్హులు ఎవరంటే..!.. పశు బీమా పథకానికి జిల్లాలోని బీపీఎల్, ఎస్సీ, ఎస్టీలకు చెందిన పాడి రైతులు అర్హులు. ఒక కుటుంబానికి లేదా రేషన్ కార్డుకు గరిష్ఠంగా 10 పశువులు వరకూ పశు బీమా వర్తిస్తుంది. అదే గొర్రెలు, మేకలైతే ఏడాదికి 100 వరకూ బీమా చెల్లించవచ్చు. 6 నెలలు, ఆపైన వయసు గల వాటికి వర్తించనుంది. ఏలూరు జిల్లాలో మొత్తం 1,21,574 ఆవులు, 4,80,015 గేదెలు, 5,71,231 గొర్రెలు, 2,34,793 మేకలు ఉన్నాయి. రైతులు బీమా సౌకర్యాన్ని వినియోగించుకుంటే మేలు జరుగుతుందని అధికారులు చెబుతున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి.. పశు సంపదకు అకాల మరణాలతో జరిగే ఆర్థిక నష్టాన్ని నివారించేందుకు పాడి రైతులు పశు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గోవిందరాజు తెలిపారు.

ప్రీమియం ఇలా..

పశువు రకం	బీమా మొత్తం	ప్రీమియం	రైతు వాటా (రూ.లలో)
నాటుజాతి పశువు	15 వేలు	960	192
మేలుజాతి పశువు	30 వేలు	1,920	288
గొర్రెలు, మేకలు	6 వేలు	375	56

అగ్నిప్రమాద బాధిత కుటుంబానికి సాయం

పోలవరం, న్యూస్‌టుడే: మండలంలోని చిలకలూరులో ఈ నెల 14న జరిగిన అగ్నిప్రమాదంలో ఇంటితోపాటు అంతా కోల్పోయిన గురుగుంట్ల గంగిరెడ్డి కుటుంబానికి సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ సభ్యులు సేకరించిన విరాళాలతో సామగ్రి కొనుగోలు చేసి సోమవారం అందజేసినట్లు జిల్లా నాయకుడు పోరండ్ల శ్రీనివాస్ చెప్పారు.

పరిష్కారానికి చర్యలు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: మీ కోసంలో ప్రజలు అందజేసే ఫిర్యాదుల తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డీఎస్పీ శ్రావణ్ కుమార్ అన్నారు. స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వచ్చారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ అర్జీలు అందజేశారు. డీఎస్పీ మాట్లాడుతూ.. మీ కోసంలో మొత్తం 32 ఫిర్యాదులు అందాయన్నారు. భూ వివాదాలు, కుటుంబ తగాదాలు, మోసపూరిత లావాదేవీల ఫిర్యాదులు ఎక్కువ అందాయన్నారు. వాటిని ఆయా పోలీసు స్టేషన్లకు పంపి.. త్వరగా పరిష్కారమయ్యేలా చూస్తామని చెప్పారు.

చక్కగా ముస్తాబై.. చకచకా పద

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆరోగ్యమే మహాభాగ్యమని పెద్దలు అంటారు. శుభ్రతతోనే అది సాధ్యం. చిన్నప్పటి నుంచే దానిని అలవాటు చేయాలి. అందుకోసం కూటమి ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల్లో ముస్తాబు కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీనికోసం కేంద్రాలన్నిటికీ ప్రత్యేక కిట్లు సరఫరా చేసింది. మారుమూల గిరి పల్లెల్లో కూలి పనులకు పొద్దున్నే వెళ్లే తల్లిదండ్రులున్న చిన్నారులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది.

ఏం నేర్పుతున్నారంటే.. చిన్నారులకు గోళ్లు కత్తిరించుకోవడం, స్నానం చేయడం, శుభ్రమైన దుస్తులు ధరించడం నేర్పిస్తారు. తల దువ్వుకోవడం, ముఖానికి పౌడర్ రాసుకోవడం వంటి చిన్న పనులతో వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా చర్యలు తీసుకుంటారు. క్రమం తప్పకుండా పిల్లలు కేంద్రానికి వచ్చేలా చేస్తారు.

కార్యకర్తలు, సహాయకులకు బాధ్యతలు.. ముస్తాబు కార్యక్రమాన్ని విజయవంతం చేసే బాధ్యత అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు అప్పగించారు. పిల్లలను సాదరంగా ఆహ్వానించడం, కిట్లలోని దువ్వెన, అద్దం, పౌడర్, నెయిల్ కట్టర్ వినియోగించేలా చేస్తారు. వారిని ముస్తాబు చేసి మిగిలిన కార్యక్రమాలు, తరగతులు నిర్వహిస్తారు.

ఆరోగ్యకర సమాజమే లక్ష్యం.. వివిధ కారణాలతో గ్రామీణ ప్రాంతాల్లో శుభ్రతపై అవగాహన తక్కువగా ఉంటుంది. ఈ క్రమంలో ఆరోగ్యకర సమాజ నిర్మాణమే లక్ష్యంగా ప్రభుత్వం దీనిని అమలు చేస్తుంది. దీంతో భవిష్యత్తులో చిన్నారులకు ఎంతో మేలు జరుగుతుంది. వారి జీవనశైలిలో మార్పు వస్తుంది. - అనంతలక్ష్మి, సీడీపీవో, కుక్కునూరు

సోందే గొల్లగూడెంలో చిన్నారులను ముస్తాబు చేస్తున్న కార్యకర్త

ప్రాజెక్టు	కొయ్యలగూడెం	కుక్కునూరు
అంగన్‌వాడీ కేంద్రాలు	168	160
3-6 సంవత్సరాల వయసు చిన్నారులు	6814	1516

నిరంతర నిఘా.. పర్యవేక్షణ..

పోలవరం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాలు పురస్కరించుకొని విస్తృతంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల దృశ్యాలను పట్టిసీమ రివర్ ఇన్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం నుంచి ఎస్పీ ప్రతాప్‌శివకిశోర్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ.. వాకీటాకీల ద్వారా సిబ్బందికి దిశా నిర్దేశం చేశారు. ఎస్పీతో పాటు డీఐజీ అశోక్‌కుమార్ ఆదివారం రాత్రి 10:30 గంటల వరకు కమాండ్ కంట్రోల్ రూం వద్ద ఉండి ఆలయ పరిసరాలు, స్నానఘాట్టాలు, పంటుల మార్గం, టిక్కెట్ కౌంటర్‌ల పరిస్థితిని పరిశీలించారు. జాతీయ రహదారి వెంబడి కొత్తపట్టిసీమ నుంచి పట్టిసీమ అవుట్‌ఫాల్ స్లూయిజ్ వరకు మూడు కిలోమీటర్ల పొడవునా వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో డ్రోన్ కెమెరా ద్వారా పరిశీలించిన ఎస్పీ సిబ్బందిని పంపి రాకపోకలు పునరుద్ధరించారు. డ్రోన్ కెమెరాలు రాత్రి తెల్లవార్లు ఇసుక తిన్నెలపై జరిగిన తిరునాళ్లపై దృష్టి సారించి సిబ్బందిని అప్రమత్తం చేశాయి.



పట్టిసీమలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూం

చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలు చేకూరుతుందని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా వ్యవసాయ శాఖ రూపొందించిన 'చిరుధాన్యాల్లో రుచికర వంటలు' పుస్తకాలను సోమవారం ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. చిరు ధాన్యాల వినియోగం, సాగుపై రైతులకు ఆసక్తి కలిగించాలని సూచించారు. జేసీ అభిషేక్ గౌడ, డీఆర్వో విశ్వేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పుస్తకాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్, జేసీ తదితరులు

(c) eenadu

నూజివీడు
• నూజివీడు • కైకలూరు

గుంతలు వదిలి.. మొక్కుబడి మరమ్మతులు

గుత్తేదారుల ఇష్టారాజ్యం

చాట్రాయి, న్యూస్‌టుడే: కాకర్ల-కోటపాడు రోడ్డులో చనుబండ, నరసింహారావుపాలెం, బూరుగుగూడెం రహదారిలో మరమ్మతులు తూతూమంత్రంగా సాగుతున్నాయి. మొక్కుబడిగా కొంత మేరకు పనులు చేస్తున్నారు. రోడ్డుపైన గుంతలు పూర్తిగా పూడ్చక ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ఈ రహదారి తీరుపై 'ఈనాడు'లో ఈ నెల 3న 'గుంతల దారిలో.. చింత' శీర్షికః కథనం వెలువడగా వెంటనే పనులు చేపట్టారు. చనుబండలో కొర్లమండ రోడ్డులో పని చేయగా నరసింహారావుపాలెం-బూరుగుగూడెం గ్రామాల నడుమ కొంత మేరకే చేశారు. ఈ రోడ్డులో చాలా చోట్ల గోతులు వదిలారు. చనుబండ - నరసింహారావుపాలెం మధ్యలో వందల సంఖ్యలో గోతున్నా వాటిని వదిలేశారు. ద్విచక్ర వాహనదారులను భయాందోళనలకు గురి చేస్తూ రాత్రి సమయాల్లో ప్రమాదాలు పరిపాటిగా మారాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తొలిరోజుల్లో ఈ రోడ్డులో ఇలానే అసంపూర్తిగా చేసి వదిలారు. చేసిన కొద్ది రోజులకే ప్యాచింగ్ పని పాడైపోయి ఈ రోడ్డు యథాస్థితికి వచ్చింది. తాజాగా చేపట్టిన పనుల్లో గోతులను పూర్తిగా వదిలి మరమ్మతులు చేయడం విశేషం. లక్షలాది నిధులతో పనులు చేస్తున్నా వాటిలో నాణ్యత లేక వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డు మధ్యలో ఉన్న చిన్న గుంతలను పూడ్చకుండా వదిలివేశారు. ర.భ.శాఖలో మరమ్మతుల తీరుపై పర్యవేక్షణ లేక గుత్తేదారుల ఇష్టారాజ్యంగా మారింది. ఆర్థిక సంవత్సరం పూర్తి కావస్తుండగా హడావుడిగా పనులు చేసి చేతులు దులుపుకునే యత్నాల్లో గుత్తేదారులున్నారు. ఈ విషయంపై ర.భ.శాఖ నూజివీడు డీఈ బాబూరావును వివరణ కోరగా పరిశీలించి మిగిలిన చోట్ల పనులు చేసేలా చూస్తామన్నారు. సిబ్బంది కొరతతో కొంత మేరకు ఇబ్బందిగా మారిందన్నారు.

అర్జీలను వెంటనే పరిష్కరించండి

ఫిర్యాదు స్వీకరిస్తున్న వినూత్న

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: గ్రామాల్లో పట్టణ పరిధిలో ప్రజల నుంచి వస్తున్న సమస్యలను సంబంధిత శాఖల అధికారులు వేగంగా పరిష్కరించాలని నూజివీడు సబ్‌కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న ఆదేశించారు.. సోమవారం ప్రజల నుంచి వచ్చిన పలు అర్జీలను స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలో నత్తా నాగేశ్వరరావు బస్టాండ్ నుంచి నెహ్రూపేటకు వెళ్లే దారిలో డ్రైనేజీపై ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని దళిత జేఏసీ నాయకులు కోరారు. మొత్తం 44 అర్జీలు రాగా వాటిని సంబంధిత అధికారులకు పంపించి పరిష్కరించాలని సబ్‌కలెక్టర్ ఆదేశించారు.

మూలకు చేర్చి మూడేళ్లు..!

ఆర్‌ఎస్‌కేల్లో నిరుపయోగంగా యంత్రాలు

నూజివీడు, న్యూస్‌టుడే

అన్నదాతలకు మెరుగైన సేవలందిస్తామంటూ వైకాపా ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల్లో (ప్రస్తుతం రైతు సేవా కేంద్రాలు) ఏర్పాటు చేసిన కియోస్క్‌లు నిరుపయోగంగా మారాయి. ఒక్కో యంత్రానికి రూ.70 వేలు, టీవీకి రూ.45 వేల చొప్పున వెచ్చించారు. అన్నదాతలు రాయితీపై ఎరువులు, పురుగు మందులు, విత్తనాల కొనుగోలుకు వీలుగా వీటిని ఏర్పాటు చేశారు. కానీ అంతర్జాల సదుపాయం కల్పించకపోవడంతో సిబ్బంది చరవాణుల ద్వారా కొన్నాళ్లు వినియోగించారు. తర్వాత మూలకు చేరాయి.

సమాచారం ఇలా...

మండలం	ఆర్‌ఎస్‌కేలు	కియోస్క్‌లు
నూజివీడు	27	27
ఆగిరిపల్లి	19	19
ముసునూరు	16	16
చాట్రాయి	16	16

మూలకు చేరిన కియోస్క్

యాప్‌లు రావడంతో.. చరవాణుల్లో సంబంధిత యాప్‌లు అందుబాటులోకి రావడంతో ప్రస్తుతం యంత్రాల జోలికి ఎవరూ పోవడం లేదు. నూజివీడు నియోజకవర్గంలో 78 రైతు సేవా కేంద్రాల్లో వీటిని ఏర్పాటు చేయగా.. వీటికోసం వెచ్చించిన ప్రజాధనం వృథా అయినట్లే. కొన్ని నెలల పాటు వీటిని వినియోగించినా క్రమేణా మూలకు చేరాయి. సరైన నిర్వహణ లేక బ్యాటరీలు పనిచేయకపోవడం, పలుచోట్ల విద్యుత్తు సరఫరా, ఇంటర్నెట్ సౌకర్యం లేకపోవడం తదితర కారణాలతో నిరుపయోగంగా మారాయి. గత ప్రభుత్వం సరైన ప్రణాళిక లేకుండా కియోస్క్‌లు, టీవీలు కొనుగోలు చేసిందని రైతు సంఘాల ప్రతినిధులు విమర్శిస్తున్నారు.

వినియోగంలోకి తెస్తాం... ప్రస్తుతం గ్రామస్థాయిలో పనిచేసే వీపీఏలు, ఎంపీఈవోలు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, యంత్రపరికరాలు, ఈ-పంట తదితర వివరాలను చరవాణి ద్వారా నమోదు చేస్తున్నారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వినియోగంలోకి తెచ్చేలా కృషి చేస్తాం. **- జె.భవానీ, ఏడీఏ, నూజివీడు**

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	80085 74698	ఆగిరిపల్లి	9121229090
ముసునూరు	93983 81268	చాట్రాయి	8008574700
కైకలూరు	73060 88555	మండవల్లి	8106099008
కలిదిండి	90594 84862	ముదినేపల్లి	8008574693

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని సీతనపల్లి నుంచి వదర్లపాడు వెళ్లే రోడ్డు మార్గంలో వీధి దీపాలు వెలగక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై స్థానికుడు హనుమాన్ 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి ధర్మావతి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆమె కొత్తవి ఏర్పాటు చేయించారు.

ముసునూరు, న్యూస్‌టుడే: ? ముసునూరు మండలం చెక్కపల్లి నుంచి లోపూడి వైపు వెళ్లే రహదారికి ఇరువైపులా మాంసం దుకాణాదారులు వ్యర్థాలను పారబోస్తున్నారు. దీంతో అటుగా వెళ్లే ప్రయాణికులు, రైతులు దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. **- సురేశ్**

✔ దుకాణాదారులకు నోటీసులు జారీ చేస్తాం. **-కరుణాకర్, కార్యదర్శి**

శివోహం.. హరహర మహాదేవ!

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి మెట్లకోనేరు సమీపంలోని బాలా త్రిపుర సుందరీ సమేత ముక్తేశ్వర స్వామి ఆలయం, కనసానపల్లిలోని చంద్రమౌళీశ్వర స్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, కల్యాణం సోమవారం నిర్వహించారు. మహిళా భక్తులు అమ్మవారికి సారె సమర్పించారు. స్వామివారి గ్రామోత్సవం కనుల పండువగా నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

ఆగిరిపల్లి: నృత్యం చేస్తున్న బాలికలు

శివనాగేంద్రునికి విశేష పూజలు

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు కరకట్ట కాలనీ శివారులో కొలువుదీరిన శివనాగేంద్రస్వామికి సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ, దాతల సహకారంతో అన్నసమారాధన నిర్వహించారు. ● మండలంలోని సీతనపల్లి కాశీ అన్నపూర్ణ సమేత రామలింగేశ్వర స్వామి, ఆటపాక పార్వతీ సమేత కనకలింగేశ్వర స్వామి వార్ల సన్నిధిలో అన్నసమారాధన జరిపారు.

ముగిసిన రామలింగేశ్వరుని కల్యాణ మహోత్సవాలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గురజలిని గంగా పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి దివ్య కల్యాణ మహోత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఆలయ అర్చకులు బలుసు తారకరామకృష్ణ అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో స్వామివారికి బలిహరణ, పూర్ణాహుతి, ధ్వజారోహణ, త్రిశూల స్నానం నిర్వహించారు. అనంతరం ధ్వజ ప్రదక్షిణలు, పవళింపు సేవ కనులపండువగా నిర్వహించారు.

పాతాళ భోగేశ్వరుడికి..

కలిదిండి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా కలిదిండిలో పార్వతీ సమేత పాతాళ భోగేశ్వర స్వామికి సోమవారం విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కైకలూరులో చిన్నారులు ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.

మండవల్లి, న్యూస్‌టుడే: సోమవారం అల్లినగరంలోని స్వయంభూ బ్రహ్మసూత్ర సహిత ద్విముఖ గంగాపార్వతీ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో 15 వార్షిక మహోత్సవాల్లో భాగంగా అర్చకుల ఆధ్వర్యంలో పలు అభిషేకాలు, విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్నసమారాధన నిర్వహించారు.

సేవాదాస్ మహారాజ్‌కు పంచామృతాభిషేకాలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: సింగరాయపాలెంలోని బావాజీ మఠంలోని సేవాదాస్ మహారాజ్ 286వ జయంతిని సోమవారం వైభవంగా నిర్వహించారు. బంజారా భక్తబృందం, దేవాదాయశాఖ ఆధ్వర్యంలో సేవాదాస్‌కు పంచామృతాభిషేకాలు, వివిధ పూజలు నిర్వహించారు. బావాజీ మఠం అర్చకుడు ఆసూరి రంగనాథాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్

మాట్లాడుతున్న వీరమల్లు, నాయకులు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దశ, దిశను చూపే విధంగా ప్రభుత్వం బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని తెదేపా నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అన్నారు. వడాలిలో సోమవారం రాష్ట్ర బడ్జెట్‌పై విలేకరులతో మాట్లాడారు. బడుగు బలహీనవర్గాలకు మేలు చేసే విధంగా వ్యవసాయం, పారిశ్రామిక రంగం, సాగునీటి ప్రాజెక్టులు, విద్య, వైద్యం, టూరిజం, పంచాయతీరాజ్, మహిళా సంక్షేమ రంగాలను బలోపేతం చేసేలా బడ్జెట్ రూపొందించారన్నారు. విజన్ 2047 లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. నాయకులు నక్కా అప్పారావు, బొర్రా సత్యనారాయణ, జోగి వెంకట సుబ్బయ్య, గొరిపర్తి అర్జునరావు, వీరమల్లు శేషు, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

కైకలూరు, న్యూస్‌టుడే: పల్లెవాడ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో విద్యుత్తు తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించనున్న నేపథ్యంలో మంగళవారం విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్తు శాఖ ఏఈ జి.శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపకేంద్రం పరిధిలోని అన్ని గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు. గృహ, ఆక్వా, వాణిజ్య పరిశ్రమల వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

గృహాలు పూర్తి చేయకుంటే రద్దు

చాట్రాయి, న్యూస్‌టుడే: అసంపూర్తిగా ఉన్న గృహాలను వెంటనే నిర్మించక పోతే రద్దు చేస్తామని గృహ నిర్మాణ సంస్థ డీఈ రామోజీనాయక్ తెలిపారు. చాట్రాయి మండల పరిషత్తు సమావేశం లంక నిర్మల అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 125 పునాది దశలో, 139 రేకు దశలో ఉన్నాయని, వీటిని పూర్తి చేస్తే బిల్లులు చెల్లించేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. నీటి వసతులకు 24 గంటల కరెంటు సరఫరా చేస్తామని ట్రాన్స్‌కో ఏఈ సంజయ్ తెలిపారు. ఎంపీడీవో రాజు, మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సుబ్బారెడ్డి, ఏవో బందారు శివశంకర్, ఎంఈవో-2 వీవీస్ బ్రహ్మచారి, ఉద్యాన అధికారిణి హేమ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న గృహ నిర్మాణ సంస్థ డీఈ రామోజీ నాయక్, చిత్రంలో ఎంపీపీ లంక నిర్మల

సాగుదారులకు పట్టాలు మంజూరు చేయాలి

ముసునూరు, న్యూస్‌టుడే: అటవీ భూముల సాగుదారులకు హక్కులు కల్పించి పట్టాలు మంజూరు చేయాలని సీపీఐఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు వేముల బక్కయ్య డిమాండ్ చేశారు. సోమవారం ముసునూరు మండలం రమణక్కపేటలో అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బక్కయ్య మాట్లాడుతూ అటవీ భూముల సాగుదారులకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలన్నారు. కౌలు రైతులకు హామీల్లేని రుణాలు ఇవ్వాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నష్టపరిహారం అందించాలన్నారు.

ప్రథమస్థానం సాధించిన బాలలు

ఖోఖోలో విద్యార్థినుల ప్రతిభ

మండవల్లి, న్యూస్‌టుడే: ముదినేపల్లి మండలం గురజ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నియోజకవర్గస్థాయి సబ్‌జూనియర్ ఆటల పోటీల్లో మండవల్లి మండలం లోకుమూడి జడ్పీ పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారు. వీరంతా ఖోఖో విభాగంలో ప్రథమ స్థానం సాధించినట్లు ప్రధానోపాధ్యాయుడు పి.వెంకటేశ్వరరావు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో పాటు వ్యాయామ ఉపాధ్యాయుడు వేణుబాబును గ్రామ సర్పంచి కె.నాగమణి, పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్‌పర్సన్ బి.సునీత, ఉపాధ్యాయులు అభినందించారు.

సమ్మెలోకి సహకార సంఘాల ఉద్యోగులు

తెరుచుకోని వడాలి పీఏసీఎస్

ముదినేపల్లి, చాట్రాయి, న్యూస్‌టుడే: సహకార సంఘం ఉద్యోగులు సమ్మెలోకి వెళ్లడంతో మండలంలోని 15 పీఏసీఎస్‌లు సోమవారం తెరుచుకోలేదు. దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు సమ్మె బాట పట్టారు. ఇందులో భాగంగా ఉద్యోగులంతా విధులను బహిష్కరించారు. ● చాట్రాయి మండలంలో చాట్రాయి, నరసింహారావుపాలెం, బూరుగుగూడెం, తుమ్మగూడెం, చిన్నంపేట, చనుబండ పోలవరం సహకార సంఘాలు మూతపడ్డాయి. సమ్మె పరిష్కారం అయ్యేంత వరకూ పూర్తి స్థాయిలో కార్యకలాపాలు నిలిపి వేస్తున్నామని సంఘ నాయకులు తెలిపారు.

బిల్ గేట్స్‌ను కలవడం ఆనందంగా ఉంది

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ప్రపంచ దిగ్గజ సంస్థ మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్‌గేట్స్‌ను సోమవారం సచివాలయంలో కలవడం ఆనందంగా ఉందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలను కల్పించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ప్రపంచ దిగ్గజ సంస్థల అధినేతలను మన రాష్ట్రానికి తీసుకువస్తోందన్నారు. రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయిలో నిలబెట్టే సంకల్పంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు.

వ్యర్థాల తొలగింపు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి హిందూ శ్మశాన వాటికకు వెళ్లే మార్గంలో చెత్త, వ్యర్థాలు ఉన్నాయి. గ్రామస్థులు ఆఖరు మజిలీకి అవస్థలు పడుతున్నారు. సోమవారం పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, గ్రామ సర్పంచి లక్ష్మీ విక్టర్‌బాబు ఆధ్వర్యంలో సిబ్బంది చెత్త, వ్యర్థాల తొలగింపునకు శ్రీకారం చుట్టారు.

ఆమె దిద్దిన కాపురం

స్వయం ఉపాధితో కుటుంబానికి బాసట

ముదినేపల్లి, మండవల్లి, కైకలూరు, న్యూస్‌టుడే

వారు పెద్దగా చదువుకోలేదు. అయినా కుటుంబ పోషణకు తమవంతు సహకారం అందించాలని నిర్ణయించుకున్నారు. తమకు బాగా తెలిసిన పనులనే ఉపాధి మార్గంగా ఎంచుకున్నారు. చిన్న చిన్న వ్యాపారాలు ప్రారంభించి కష్టపడి పనిచేశారు. తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో కైకలూరు నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళలు తమ మనోగతాన్ని 'న్యూస్‌టుడే'కు ఇలా వివరించారు.

ఆరుపదుల వయసులోనూ.. ముదినేపల్లి మండలం పెదకామనపూడికి చెందిన నీరుకొండ ఆండాలమ్మ ఆరుపదుల వయసులోను ఉత్సాహంగా నాటి తరం పచ్చళ్ల రుచులను నేటి తరానికి అందిస్తున్నారు. సుమారు ఏడేళ్ల క్రితం కనకదుర్గ స్వయంసహాయక సంఘం ద్వారా రుణం పొంది పచ్చళ్ల తయారీ ప్రారంభించారు. ఎటువంటి కల్తీ, రంగులు వాడకుండా పెరట్లో పండించిన కూరగాయలను వినియోగించి పచ్చళ్లు తయారు చేస్తున్నారు. వీటిని దూరప్రాంతాల్లో ఉన్నవారు ఆర్డర్లు పెట్టుకుని మరీ తీసుకెళ్తుండటం విశేషం.

ఇతరులకు ఉపాధి.. కైకలూరు మండలం దొడ్డిపట్లకు చెందిన రాజ్యలక్ష్మి గృహిణి. ఆమె భర్తకు ఆక్వా చెరువుల్లో తీవ్రంగా నష్టం రావడంతో కుటుంబ పోషణ కష్టంగా మారింది. తనకు బాగా వచ్చిన వంటను ఆసరాగా చేసుకుని కేటరింగ్ వ్యాపారాన్ని ప్రారంభించారు. సుమారు ఎనిమిదేళ్లుగా శుభకార్యాలు, ఇతర కార్యక్రమాలకు వంటకాలు చేస్తూ ఇంటి అవసరాలను తీర్చుతున్నారు. ఆమెతో పాటు మరో నలుగురికి ఉపాధి కల్పిస్తున్నారు.

ఇంటి అవసరాలు తీరాయి

మండవల్లికి చెందిన కొసనం చంద్ర, శ్రీనివాసరావు దంపతులకు ముగ్గురు సంతానం. చంద్ర తనకు తెలిసిన వంటనే నమ్ముకుని ఏడేళ్ల క్రితం మండవల్లిలో కర్రీ పాయింట్, భోజన హోటల్‌ను ప్రారంభించారు. ఆమె, భర్త, కుమారుడితో కలిసి హోటల్‌ను నిర్వహిస్తున్నారు. ఆమె వంట మండవల్లి చుట్టుప్రక్కల ప్రాంతాలకు సుపరిచితం. నిత్యం వందలాది భోజనాల పార్సిల్స్ విక్రయిస్తున్నారు. దీనిపై వచ్చిన ఆదాయంతో పెద్ద కుమార్తెను ఎంబీఏ, చిన్నకుమార్తెను పాఠశాలలో చదివిస్తున్నారు. భవిష్యత్తులో తనలాంటి మరి కొందరికి ఉపాధి అందించేలా వ్యాపారాన్ని విస్తరించాలనుకుంటున్నానని తెలిపారు.

కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

బూత్ కమిటీలు సమర్థవంతంగా పనిచేయాలి

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గ్రామస్థాయినుంచి పార్టీ బలోపేతానికి బూత్‌కమిటీలు, శక్తి కేంద్రాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని భాజపా జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోట ప్రోలు కృష్ణ సూచించారు. శ్రీహరిపురంలో సోమవారం పోలింగ్ బూత్, శక్తి కేంద్రాల పునరుద్ధరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గుర్తించిన సమస్యలను త్వరలోనే ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామన్నారు. ఆ పార్టీ మండలాధ్యక్షురాలు సత్యవోలు నాగలక్ష్మి, నాయకులు నాగరాజు, నీలం నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కృషి

ముసునూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణానికి, మౌలిక సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెదేపా మండలాధ్యక్షుడు గద్దె రఘు, గ్రామ అధ్యక్షుడు చలమాల వేంకటేశ్వరరావు అన్నారు. సోమవారం ముసునూరు మండలం లోపూడిలో రూ.30 లక్షలతో సీసీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ లోపూడిలో జలజీవన్ మిషన్ పనులకు రూ.45 లక్షలు, లోపూడి నుంచి కొత్తగూడెం ఆర్అండ్‌బీ రహదారికి రూ.2.50 కోట్లు, చెరువుల అభివృద్ధికి రూ.30 లక్షలు మంజూరు చేసినట్లు వివరించారు.

శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి విరాళం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవారి నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం సమకూరింది. మండవల్లి మండలం పులపర్రుకు చెందిన మోరు కృష్ణంరాజు ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమ చేశారు. అన్నదానం సూపరింటెండెంట్ కిషోర్ దాతను అభినందించి స్వామివారి ప్రసాదాలు, నిత్యాన్నదాన పత్రాన్ని అందజేశారు.

26న ఎమ్మార్పీఎస్ సభ

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఈనెల 26న ఏలూరులో నిర్వహించనున్న ఉమ్మడి పశ్చిమ గోదావరి ఎమ్మార్పీఎస్ సభను విజయవంతం చేయాలని సంఘ నాయకులు కోరారు. ఈ సభకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు. నియోజకవర్గ నాయకుల సమావేశం సోమవారం ఆగిరిపల్లిలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడిగా కలపాల సురేశ్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎన్.సన్నీ, ఎన్.కాంచనరావు, కె.విలియమ్స్, పాల్గొన్నారు.

రికార్డులు అప్పగించడంలో జాప్యంపై ఫిర్యాదు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఆగిరిపల్లి గ్రామ పంచాయతీ రికార్డులు అప్పగించడంలో ఇన్‌ఛార్జి కార్యదర్శిగా పనిచేసిన కె.లక్ష్మి జాప్యం చేస్తున్నారని కొత్తగా బాధ్యతలు చేపట్టిన కార్యదర్శి వరలక్ష్మి సోమవారం జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేశారు. జనవరి 21న జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తాను బాధ్యతలు చేపట్టినప్పటికీ నేటి వరకు పాత కార్యదర్శి రికార్డులు అప్పగించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. దాంతో పారిశుద్ధ్య కార్మికులకు జీతాలు, పంచాయతీ ఇతర లావాదేవీలు ఆగిపోయాయన్నారు. ఇదిలా ఉండగా ఇన్‌ఛార్జ్ కార్యదర్శి రికార్డులు అప్పగించకుండా నిధులు డ్రా చేశారని పలువురు ఆరోపిస్తున్నారు. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ నిర్వహించి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో బి.భార్గవి స్పష్టం చేశారు.

పంచాయతీ భూమి ఆక్రమణపై ఫిర్యాదు

కలిదిండి, న్యూస్‌టుడే: ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నా, నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదంటూ పెదలంక గ్రామానికి చెందిన కొల్లాటి కొత్తరాజు సోమవారం జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. పెదలంకలో రీ సర్వే నంబరు 4.45లో పంచాయతీకి చెందిన 2.52 ఎకరాల భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

అటవీ భూములపై హక్కులు కల్పించాలి

ధర్నా చేస్తున్న పేదలు, నాయకులు

చాట్రాయి, న్యూస్‌టుడే: అటవీ భూముల్లో ఏళ్ల తరబడి సాగు చేస్తున్న పేదలకు వెంటనే హక్కులు కల్పించాలని సీపీఐఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి దుర్గం పుల్లారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆపార్టీ ఆధ్వర్యంలో పేదలు సోమవారం రెవెన్యూ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ ఆరుగోలనపేట అటవీ భూమి 1640 ఎకరాల్లో పేదలు 1200 ఎకరాల్లో, వలస భూస్వాములు 400 ఎకరాల్లో ఉన్నారని తెలిపారు. తమ్మిలేరు జలాశయంలో 400 ఎకరాల్లో భూస్వాములు ఉన్నారని, వారికి కల్పించే హక్కులన్నీ తమకూ కల్పించాలని కోరారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు డి.హరనాథ్, జిల్లా నాయకులు చాట్ల బాబూరావు, వేముల బక్కయ్య, మహిళా నేతలు బంటు పూజిత, పరికల కళావతి, పలు గ్రామాలకు చెందిన పేదలు పాల్గొన్నారు.

సురక్షిత తాగునీరు అందించాలని వినతి

ఎంపీడీవోకు వినతిపత్రం అందిస్తున్న సభ్యులు

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేలా తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ తెంటు అప్పారావు కో కన్వీనర్ వై.శ్రీనివాస్ అన్నారు. ఈమేరకు సోమవారం మండల పరిషత్తు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఎంపీడీవో రమణబాబుకు గ్రామస్థులతో కలిసి వినతిపత్రం అందించారు.

కాండం గజ్జి తెగులుతో నష్టం

పెదపాలపర్రులో ఎండిపోతున్న మినుము పైరు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: మినుము పైరుపై గతంలో ఎన్నడూ లేనివిధంగా కాండం గజ్జి తెగులు ప్రభావం ఎక్కువగా ఉంది. మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ తెగులు బెడద విపరీతంగా ఉంది. దీనితో పూత, కాయదశలో ఉన్న మినుము మొక్కలు నిలువునా చనిపోతున్నాయి. దిగుబడి పూర్తిగా తగ్గిపోయి కనీసం పెట్టిన పెట్టుబడి సైతం రాని పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై మండవల్లి ఏడీఏ జి.వెంకటమణిని సంప్రదించగా కాండం గజ్జి తెగులు సమస్య ఎక్కువగా ఉందన్నారు. దీని నివారణకు రైతులు లీటరు నీటికి ఒక గ్రాము, ఎకరానికి 200 గ్రా కార్బండిజమ్ లేదా లీటరు నీటికి మూడు గ్రా, ఎకరానికి 600 గ్రా కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా ట్రైకోడర్మా విరిడి 8 గ్రా ఎకరానికి ఒక కేజీ కలిపి మొక్కలు మొత్తం తడిచేలా పిచికారీ చేసుకోవాలని సూచించారు.

విద్యాలయాలు.. ఆకతాయిలకు నిలయాలు

ప్రహరీ లేని అడవినెక్కలం జడ్పీ ఉన్నత పాఠశాల

అడవినెక్కలం(ఆగిరిపల్లి), న్యూస్‌టుడే: దేవాలయాలుగా భావించాల్సిన పాఠశాలలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారుతున్నాయి. నియోజకవర్గంలో పలు ప్రభుత్వ పాఠశాలలకు ప్రహరీలు లేక రక్షణ కొరవడింది. సెలవు రోజుల్లో ఆకతాయిలు ప్రభుత్వ పాఠశాలలను అడ్డాగా చేసుకుని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. తరగతి గదుల్లో విలువైన వస్తువులు, రికార్డుల భద్రతపై ఉపాధ్యాయులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి.. నియోజకవర్గంలో 268 ప్రభుత్వ పాఠశాలల్లో 17,891 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం ఉన్నత, నూజివీడు బాలుర ఉన్నత, యనమదల, దిగవల్లి పాఠశాలలకు ప్రహరీలు లేవు. ఈదర ఉన్నత పాఠశాల ప్రహరీ రెండు చోట్ల కూలిపోయింది. దాంతో సెలవు రోజుల్లో ఆకతాయిలు బడుల్లో ప్రవేశించి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. ఆగిరిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో తాగునీటి పైపులైన్లు గతంలో ధ్వంసం చేశారు. గదుల తలుపులు విరగ్గొట్టారు. వరండాలోని ఫ్యాన్లు పాడు చేశారు.

కొరవడిన పర్యవేక్షణ.. పూర్తి స్థాయిలో అన్ని ఉన్నత పాఠశాలల్లో వాచ్‌మెన్ పోస్టులు లేవు. పర్యవేక్షణ లేకపోవడంతో ఆకతాయిల ఆగడాలకు అడ్డూఅదుపూ లేకుండా పోతోంది. పలు పాఠశాలల ప్రాంగణాల్లో ఆకతాయిలు జూదం ఆడుతున్నారు. మద్యం తాగి సీసాలు అక్కడే పడేస్తున్నారు. కొన్ని పాఠశాలల్లో తరగతి గదుల లోపల, బయట తాగిపడేసిన మందు సీసాలు, సిగరెట్లు దర్శనమిస్తున్నాయి. 'ప్రభుత్వ పాఠశాలల్లో సెలవు రోజుల్లో ఆకతాయిల ఆగడాలు కట్టడి చేయడానికి చర్యలు తీసుకుంటాం' అని నూజివీడు డీవైఈవో పి.ఎస్.సుధాకర్ తెలిపారు.

విద్యార్థికి వితరణ

విద్యార్థికి ల్యాప్‌టాప్ అందిస్తున్న రాయల్‌క్లబ్ ప్రతినిధులు

మండవల్లి, న్యూస్‌టుడే: రాయల్‌క్లబ్ కైకలూరు శాఖప్రతినిధులు ఇంజినీరింగ్ విద్యార్థికి ల్యాప్‌టాప్‌ను వితరణగా అందించారు. మండవల్లికి చెందిన నాగఅజిత్ జోగినాయుడు బీటెక్ ఆఖరి ఏడాది చదువుతున్నాడు. పేద కుటుంబం కావడంతో ప్రాజెక్టు వర్కు చేసేందుకు ల్యాప్‌టాప్ లేక ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయాన్ని కొందరు గ్రామస్థులు రాయల్‌క్లబ్ దృష్టికి తీసుకురాగా క్లబ్ అధ్యక్షుడు, ప్రొఫెసర్ సుదాబత్తుల విజయ్‌కుమార్, ఇతర ప్రతినిధులు సోమవారం భైరవపట్నంలోని ఓ కల్యాణ మండపంలో విద్యార్థికి నూతన ల్యాప్‌టాప్ అందించారు. ఉన్నతస్థాయికి చేరుకుని పేద విద్యార్థులకు అండగా ఉండాలని సూచించారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలు చేకూరుతుందని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా వ్యవసాయ శాఖ రూపొందించిన 'చిరుధాన్యాల్లో రుచికర వంటలు' పుస్తకాలను సోమవారం ఆమె ఆవిష్కరించి మాట్లాడారు. చిరు ధాన్యాల వినియోగం, సాగుపై రైతులకు ఆసక్తి కలిగించాలని సూచించారు. జేసీ అభిషేక్ గౌడ, డీఆర్వో విశ్వేశ్వరరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అదనపు కట్నం వేధింపులపై కేసు

కైకలూరు, న్యూస్‌టుడే: భర్త, అత్తమామలు అదనపు కట్నం కోసం వేధిస్తున్నారని వివాహిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కైకలూరు గ్రామీణ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పెంచికలమర్రుకు చెందిన ప్రశాంతికి గుడివాకలంకకు చెందిన బలే రామారావుతో మూడేళ్ల కిందట వివాహమవ్వగా ఇద్దరు సంతానం ఉన్నారు. కొన్ని నెలల నుంచి భర్త అదనపు కట్నం తీసుకురావాలని వేధిస్తున్నాడు. ఇందుకు అత్తమామలు సహకరిస్తున్నారు. ఇరు వర్గాల కుటుంబ సభ్యులు నచ్చజెప్పినా భర్తలో మార్పు రాకపోవడంతో పోలీసులను ఆశ్రయించింది. హెడ్ కానిస్టేబుల్ విజయబాబు కేసు నమోదు చేశారు

సినిమాలు

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	ఫంకీ
సత్యనారాయణ మినీ	....
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	కపుల్ ఫ్రెండ్లీ
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	మన శివశంకరవరప్రసాద్ గారు
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	....
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	మన శివశంకరవరప్రసాద్ గారు
కైకలూరు: శ్రీవిజయలక్ష్మి జీ3	కపుల్ ఫ్రెండ్లీ
మాగంటి సినిమాస్	సీతా పయనం
శ్రీవెంకటరమణ సినిమాస్	ఫంకీ
ముదినేపల్లి: పూర్ణిమ	ఫంకీ

(c) eenadu

ఈనాడు కాకినాడ

భక్తజనభాగ్యం.. రథోత్సవం

సామర్లకోటలో రథంపై స్వామివారి ఊరేగింపు

అలంకరణలో స్వామి, అమ్మవార్ల ఉత్సవవిగ్రహాలు

సామర్లకోట, పిఠాపురం, న్యూస్‌టుడే : మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా సామర్లకోటలోని భీమేశ్వరస్వామి వారి రథోత్సవం సోమవారం కనుల పండువగా సాగింది. ఉత్సవ అధికారి నాగేశ్వరరావు, ఆలయ ఈవో నీలకంఠం, ట్రస్టుబోర్డు ఛైర్మన్ జగదీష్‌మోహన్ ఆధ్వర్యంలో ఉదయం స్వామి, అమ్మవార్లకు దూప సేవ నిర్వహించారు. ఉత్సవవిగ్రహాలను ఆలయం నుంచి ప్రత్యేక పల్లకిపై మేళతాళాలతో గోదావరి కాలువ గట్టు మీదుగా రైల్వే గేటు నుంచి గాంధీబొమ్మ సెంటర్‌కు తీసుకువచ్చారు. తర్వాత స్వామివారి రథోత్సవాన్ని ప్రారంభించారు. పిఠాపురంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రథోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులకు ఆకట్టుకున్నాయి. రథోత్సవం తిలకించేందుకు పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారు.

పిఠాపురంలో రథోత్సవంలో భక్తజనం

పాపికొండలు అడవుల్లోకి పెద్దపులి!

ఎండాడ, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లాలో పట్టుబడిన పెద్దపులిని పాపికొండలు అడవుల్లో విడిచిపెట్టారు. బోనులో ఉంచిన పులిని విశాఖ నుంచి రోడ్డు మార్గం గుండా తరలించారు. రెండు రోజుల కిందటే దాన్ని తరలించగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పులి కదలికలను గమనించేందుకు రేడియో కాలర్ ఏర్పాటు చేశారు. ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల వైద్యుల పర్యవేక్షణలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాక ఆరోగ్యంగా ఉన్నట్లు తేలడంతో అటవీ శాఖ అధికారులు ఇక్కడి నుంచి తరలించే ఏర్పాట్లు చేశారు. తరలింపు విషయాన్ని జూ అధికారులు రహస్యంగా ఉంచడంపై విమర్శలు వస్తున్నాయి. కొన్నిరోజుల పాటు తూర్పుగోదావరి జిల్లా ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేసిన పులిని ఈ నెల 6న రాయవరం మండలం కూర్మాపురంలో పట్టుకున్నారు.

రుధిరం.. ఆ సమయం

మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 9 మధ్య అధికంగా ప్రమాదాలు

● రాజమహేంద్రవరం సమీపంలోని రోడ్డు కం రైలు వంతెనపై ఈనెల 2న జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు చనిపోయారు. ఈ ఘటన రాత్రి 7 నుంచి 7.30 మధ్యలో జరిగింది.

● కాకినాడ సమీప తిమ్మాపురం బైపాస్ రోడ్డులో శనివారం రాత్రి 7.30 గంటల సమయంలో కారును టిప్పర్ ఢీకొట్టడంతో విశాఖకు చెందిన ఇద్దరు మహిళలు అక్కడికక్కడే చనిపోయారు. - ఈనాడు, కాకినాడ

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో నిత్యం రహదారులు రక్తసిక్తమవుతున్నాయి. త్వరగా గమ్యం చేరాలని అతి వేగంతో వాహనాలు నడపడం, మార్గం మధ్యలో మద్యం తాగడం, నిద్రమత్తు ఆవహిస్తున్నా స్టీరింగ్ వదలకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. వీటిలో సాయంత్రం 3 గంటల నుంచి రాత్రి 9 మధ్య జరిగిన దుర్ఘటనలే అధికం.

ఇటీవల కత్తిపూడి అండర్‌పాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆటోను ఢీకొన్న లారీ

అప్పుడే ఎక్కువ ఎందుకంటే..

● కొందరు శ్రామికులు పనులు పూర్తి చేసి రాగానే ఇళ్లకు వెళ్లడానికి ముందు మద్యం తీసుకుంటున్నారు. అనంతరం మత్తుతో ప్రమాదాలకు గురవుతున్నారు.

● ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులతో సాయంత్రం వేళ రహదారులన్నీ రద్దీగా మారుతాయి. వేగంగా వెళ్లాలనే ఆత్రుతతో ప్రమాదాల బారిన పడుతున్నారు.

● సాయంత్రం 5 నుంచి రోడ్లపై, కూడళ్లలోను పోలీసులు పెద్దగా కనిపించరు. దీంతో శిరస్త్రాణం, సీటు బెల్ట్ ధరించకుండా నడిపి మృత్యువాత పడిన చోదకులు ఉన్నారు.

● శని, ఆదివారాల్లో ప్రయాణాలు అధికం. ఆలయాలు, బంధువుల ఇళ్లు, వినోదకేంద్రాలు, షికార్లకు వస్తారు. ఎదుటి వారి నిర్లక్ష్యంతో ప్రమాదాల బారినపడినవారు ఉంటున్నారు. పోలీస్ స్టేషన్లలో నమోదైన ఘటనలు ఆ రెండు రోజుల్లోనే ఎక్కువ.

గతేడాది కాకినాడ జిల్లాలో ఏ సమయంలో ఎక్కువ ప్రమాదాలంటే..

సమయం		ప్రమాదాలు	మరణాలు
ఉదయం	6-9	83	36
	9-12	139	55
మధ్యాహ్నం	12-3	131	55
	3-6	150	52
సాయంత్రం	6-9	172	62
రాత్రి	9-12	76	34
అర్ధరాత్రి	12-3	31	21
తెల్లవారుజాము	3-6	42	20

ఈ జాగ్రత్తలు అవసరం..

- దూర ప్రాంతాలకు వాహనాలు నడిపేటప్పుడు చోదకుడికి తగిన విశ్రాంతి అవసరం. డ్రైవింగ్ తెలిసినవారు మరొకరు ఉండేలా చూసుకోవాలి.
- అర్ధరాత్రి వేళల్లో 'స్టాప్.. వాష్ అండ్ గో' పద్ధతి కచ్చితంగా అమలు చేయాలి.
- మద్యం తాగి వాహనం నడపకూడదు. బ్రీత్ ఎనలైజర్లతో ఎక్కడికక్కడ తనిఖీలు చేసి కేసులు నమోదుచేయాలి.

కూలకముందే పట్టించుకోండి

కాకినాడ జిల్లా మీదుగా వెళ్లే 16 నెంబరు జాతీయ రహదారిలో అన్నవరం నమూనా ఆలయం సమీపంలో నిఘా కెమెరాలు అమర్చిన స్తంభం కూలే స్థితిలో ఉంది. నిత్యం వందలాది వాహనాలు వెళ్లే ఈ మార్గంలో స్తంభం పడితే పెనుప్రమాదం తప్పదు. అన్నవరం ప్రసాదం కొనుగోలు చేసేందుకు వాహనదారులు నిత్యం ఇదే ప్రదేశంలో వాహనాలు నిలుపుతుంటారు. ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలంటూ వాహనదారులు కోరుతున్నారు. - ఈనాడు, కాకినాడ

పంపిణీకి సిద్ధంగా 5,710 టన్నుల యూరియా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో రబీ సీజన్‌కు పంపిణీకి 5,710 టన్నుల యూరియా సిద్ధంగా ఉందని వ్యవసాయశాఖ జేడీ ఎన్.విజయ్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రబీలో 35,576 టన్నుల యూరియా అవసరమని గుర్తించామని, ఇప్పటికి 32,613 టన్నులు రైతులకు పంపిణీ చేశామని తెలిపారు. ఇంకా అవసరాల దృష్ట్యా 5,710 టన్నులు అందుబాటులో ఉందన్నారు. ఇందులో ప్రైవేటు డీలర్ల వద్ద 3,411, పీఏసీఎస్‌ల్లో 592, ఆర్ఎస్‌కేల్లో 1,492, ఏపీ మార్క్‌ఫెడ్ వద్ద 172, టోకు వ్యాపారుల వద్ద 44 టన్నులు ఉందని చెప్పారు. జిల్లాలో ఎక్కడా కొరత లేదని, నిర్దేశించిన ధరలకే రైతులు కొనుగోలు చేయాలన్నారు.

మార్ట్ మూసేసి.. మహిళలకు మొండిచేయి..!

గత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలోనే తొలిసారిగా యు.కొత్తపల్లి మండలంలో ఏర్పాటు చేసిన మహిళా మార్ట్ మూతపడింది. కొంతకాలంగా లావాదేవీలు జరక్క పెట్టుబడి పెట్టిన స్వయం సహాయక సంఘాల వారు ఆందోళన చెందుతున్నారు. సుమారు రూ.44 లక్షల సొమ్ము మహిళాసంఘం పొదుపు ఖాతా నుంచి తీసి ఈ మార్ట్ నెలకొల్పారు. ప్రారంభం, నిర్వహణ సమయాల్లో అవకతవకలు జరిగాయని బలంగా ఆరోపణలు వచ్చినా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. సుమారు రూ.కోటి వరకు మార్ట్‌లో పెట్టుబడి పెట్టారు. ప్రస్తుతం మార్ట్‌లో సరకు నిల్వలు అంతగా లేకపోవడంతో ఆ సొమ్ము ఏమైందో తెలియని పరిస్థితి. ఐటీడీఏ నిధులు దారి పట్టాయనే ఆరోపణలు మరింత ఎక్కువగా రావడంతో మార్ట్ మూసేశారని ప్రచారం జరుగుతోంది. రెండు నెలలుగా అందులో ఉన్న ఆహార సరకులు పాడైపోయి ఉంటాయి. మహిళా సంఘ సభ్యులు పెట్టిన పెట్టుబడి తిరిగి చెల్లించాలని యానిమేటర్లపై ఒత్తిడి తెస్తున్నారు. దీనిపై ఏపీఎం మల్లేశ్వరరావును అడగ్గా ఆరోపణల నేపథ్యంలో ఇటీవల ఆడిట్ జరిగిందన్నారు. సంబంధిత నివేదిక కలెక్టర్‌కు పంపామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో త్వరలోనే మార్ట్‌ను ప్రారంభిస్తామన్నారు. - న్యూస్‌టుడే, కొత్తపల్లి

ఉమారామలింగేశ్వరం.. అలంకారప్రియం

గొల్లప్రోలు మండలం దుర్గాడ శివాలయంలో ఉమారామలింగేశ్వరస్వామివారికి సోమవారం వట్టివేర్లు, వివిధ పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. కల్యాణ మహోత్సవాల్లో భాగంగా రోజూ స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ సేవాసమితి సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, గొల్లప్రోలు

'అగ్నివీర్'కు దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: అగ్నివీర్ నియామకం-2027కుగాను ఏప్రిల్ ఒకటో తేదీలోగా అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది. కనీసం పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపింది. 21 నుంచి 27 ఏళ్లకు వయోపరిమితి పెంచినట్లు పేర్కొంది. వివరాలకు 0891-2756959 నంబరులో సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది.

గోదావరి వరద అధ్యయనానికి ఇస్రో శాస్త్రవేత్తలు

ఉమ్మడి జిల్లాలో 18, 19 తేదీల్లో పర్యటన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని గోదావరి నది వరద ప్రభావిత ప్రాంతాల్లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఆధ్వర్యంలో పనిచేస్తున్న నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌కు చెందిన శాస్త్రవేత్తల బృందం ఈ నెల 18, 19 తేదీల్లో పర్యటించనుంది. గోదావరి వరదకు ప్రజలు, జంతువులు, ఆస్తులకు నష్టం లేకుండా ఉపగ్రహ డేటా ద్వారా వరద నియంత్రణ ప్రత్యేక టెక్నాలజీ వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇస్రో శాస్త్రవేత్తల బృందం ఇక్కడి ప్రాంతాలను పరిశీలించనుంది. ప్రస్తుతం అమలు చేస్తున్న ఫ్లడ్ మేనేజ్‌మెంట్ సిస్టంను పరిశీలించనున్నారు. డాక్టర్ ఎస్.వి.ఎస్.ప్రసాద్‌రావు, అసిస్టెంట్ హెడ్ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తల బృందం ఈ నెల 18న తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతాలైన కడియపులంక, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ఆత్రేయపురం, రావులపాలెం, కొత్తపేట మండలాల్లో పర్యటించి, రాత్రికి రాజమహేంద్రవరం చేరుకుని బస చేస్తారు. 19న బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ఆలమూరు, కె.గంగవరం, కాకినాడ జిల్లాలోని తాళ్లరేవు మండలంలో పర్యటించి, రాత్రికి రాజమహేంద్రవరం చేరుకుని బస చేస్తారు. ఈ నెల 20న ఇక్కడి బయలుదేరి హైదరాబాద్ వెళతారు.

హోప్ ఐలాండ్ సందర్శనపై తర్జనభర్జన

ఇస్రో శాస్త్రవేత్తలు కాకినాడ జిల్లా పర్యటన నేపథ్యంలో హోప్ ఐలాండ్‌లో రాకెట్ ప్రయోగ కేంద్రం ప్రతిపాదన అంశం తెరపైకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఇక్కడ ఈ కేంద్రం ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసినందున, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల సంకేతాలు ఇవ్వాలని వర్గాలు భావిస్తున్నాయి. శ్రీహరికోట నుంచి రాకెట్ ప్రయోగాల ఒత్తిడి పెరిగిన నేపథ్యంలో హోప్ ఐలాండ్‌లో ఈ కేంద్రం ఏర్పాటు చేస్తారనే ప్రచారం జరుగుతోంది. శాస్త్రవేత్తల బృందం ఈనెల 19న హోప్ ఐలాండ్‌ను సందర్శిస్తున్నారని కాకినాడ ఆర్డీవో కార్యాలయానికి వచ్చిన సమాచారం మేరకు అధికారులు చెబుతున్నారు. కలెక్టరేట్ వర్గాలు మాత్రం గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో అధ్యయనానికి మాత్రమే వస్తున్నట్లు సమాచారం అందిందని అంటున్నారు.

నోరూరిస్తోంది.. కల్తీ కాటేస్తోంది

న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

రోడ్డు పక్కన ఎర్ర రంగులో కనిపించే చికెన్ పకోడి చూస్తే ఎవరికైనా నోరూరుతుంది. సలసల కాగుతున్న నూనెలో వేయిస్తున్న బజ్జీలు చూస్తే లాగించేయాలని అనిపిస్తుంది. అద్దం వెనకాల పల్లెంలోని సమోసాలను చూసినా వెంటనే తినాలనిపిస్తుంది. వ్యాపారులు వినియోగిస్తున్న నాసిరకం సరకులు, కల్తీ నూనెలను ఎవరూ పట్టించుకోకపోవడంతో ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దీనికితోడు కొందరు ఫాస్ట్‌ఫుడ్ నిర్వాహకులు, తోపుడు బళ్లపై పకోడీ, బజ్జీల వ్యాపారం చేసేవారు గతంలో వాడిన నూనెనే మళ్లీ మళ్లీ వాడుతూ ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్నారు. దీనివల్ల జీర్ణకోశ వ్యాధులతోపాటు క్యాన్సర్‌కు దారితీసే అవకాశం ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఇటీవల ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో కల్తీ నూనె తయారు స్థావరంపై పోలీసులు దాడి చేసి 56 డబ్బాల్లో నిల్వ ఉంచిన 840 కిలోల కల్తీ నూనెను స్వాధీనం చేసుకున్నారు.

పలు ప్రాంతాల్లో..

గతంలో కూడా పిఠాపురం, చిత్రాడ ప్రాంతాల్లో ఆహార నియంత్రణ విభాగం అధికారులు కల్తీ నూనె తయారీ స్థావరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేశారు. కొందరు వ్యాపారులు జంతువుల కొవ్వుతోపాటు నాసిరకం నూనెను కలిపి యథేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్నారు. ఎలాంటి బ్రాండెడ్ లేబుళ్లు లేని డబ్బాల్లో కల్తీ నూనెను నింపి వాటిని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, ఇతర వీధి వ్యాపారులకు విక్రయిస్తున్నారు. తక్కువ ధరకు వస్తుండటంతో వ్యాపారులు కూడా వీటిని కొనుగోలు చేస్తూ ఆహార పదార్థాలకు వాడుతున్నారు.

నగరంలోని ఓ దుకాణంలో కాగి నల్లగా మారిన నూనె

తనిఖీలు అంతంతే...

ఆహార నియంత్రణ శాఖ అధికారులు తనిఖీలు నామమాత్రంగా చేస్తున్నారు. 2025లో కేవలం 15 శాంపిల్స్‌ను మాత్రమే తీసుకోవడం గమనార్హం. అందులో కల్తీగా ఒకదానిని గుర్తించారు. తరచూ తనిఖీలు చేస్తే అక్రమాలు వెలుగులోకి వస్తాయి. నిబంధనలు అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేస్తున్నామని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ నందాజీ చెప్పారు.

2025లో కేసుల వివరాలు ఇలా..

సేకరించిన వంట నూనె శాంపిల్స్: 15

కల్తీ తేలినవి	:	01
నాణ్యత లేనివి	:	01
నమోదు చేసినవి	:	01

వాటితో పలు జబ్బులు

మసీదుసెంటర్: కల్తీ నూనెలతో ప్రమాదం పొంచి ఉంది. నూనెను పదేపదే వేడి చేసి వాడటంతో విషపూరిత రసాయనాలు ఏర్పడతాయి. వాటి వినియోగంతో రక్తనాళాల్లో కొవ్వు పేరుకుపోయి గుండె సమస్యలు వస్తాయి. పక్షపాతం వచ్చే అవకాశముంది. కడుపు మంట, అజీర్ణం, గ్యాస్, అల్సర్ వంటి జీర్ణాశయ సమస్యలు పెరుగుతాయి. కాలేయంపై అధిక భారం పడడంతో క్యాన్సర్‌వచ్చే అవకాశం ఉంటుంది. ప్రజలు బయట జంక్‌ఫుడ్, ఇతర పదార్థాలను తినడం తగ్గించి, తాజా నూనెతో ఇంట్లో తయారుచేసిన ఆహారాన్ని తీసుకోవాలి.

-డా.వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్, జీజీహెచ్

రైతేరాజు అన్నదాతకు అండగా నిలిచేందుకు విభిన్న కథనాల సమాహారం -6లో

ఉపాధి కార్యాలయంలో రేపు ఉద్యోగ మేళా

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: జిల్లా ఉపాధి కార్యాలయంలో బుధవారం ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ఆ శాఖ జిల్లా అధికారి జి.శ్రీనివాసరావు తెలిపారు. 18 నుంచి 35 ఏళ్ల వయసు, పదో తరగతి, ఇంటర్, డిగ్రీ, ఫార్మసీ, ఐటీఐ, డిప్లొమా అర్హత కలిగిన ఎంపికైన అభ్యర్థులు కాకినాడ, అమలాపురం ప్రాంతాల్లో పనిచేయాల్సి ఉంటుందన్నారు. వివరాలకు కార్యాలయ పనివేళల్లో 86398 46568 నంబరులో సంప్రదించాలని సూచించారు.

ఈ అవకాశం ఫిబ్రవరి 1 నుండి 28 వరకు మాత్రమే
"ప్రారంభ దశలో గుర్తిస్తే ప్రాణాలు కాపాడవచ్చు - ఈ రోజే మీ ఆరోగ్యాన్ని ప్రాధాన్యతగా తీసుకోండి".
ఇప్పుడే కాల్ చేయండి 9 613 613 613

గచ్చకాయలపోరలో మత్స్యకారుల మహాధర్నా

ధర్నాలో పెద్దఎత్తున పాల్గొన్న మత్స్యకారులు

కాట్రేనికోన, న్యూస్‌టుడే: కాట్రేనికోన మండలం గచ్చకాయలపోర సముద్ర తీరంలో కలిసే కూనవరం స్ట్రెయిట్‌కట్ డ్రెయిన్ మొగ పూడిక తీయాలని కోరుతూ మత్స్యకారులు మహాధర్నా నిర్వహించారు. సోమవారం వారంతా గచ్చకాయలపోర మొగ వద్దకు పెద్దఎత్తున చేరుకున్నారు. గత కొన్నేళ్లుగా ఈ డ్రెయిన్ సముద్రంలో కలిసే చోటు మొగ ఇసుక మేటతో పూడిపోవడంతో సరైన ఉపాధి లేకుండా పోయిందన్నారు. మొగ నుంచి సముద్రపు నీరు ఆటుపోటులకు పక్కనే సుమారు 3 వేల ఎకరాల్లో విస్తరించి ఉన్న పర్రలోకి వస్తూ ఉంటే మత్స్య సంపద రావడంతో పరిసర ప్రాంతాలకు చెందిన మత్స్యకార కుటుంబాలు చేపలవేటతో జీవనం సాగించేవారన్నారు. కొన్నేళ్ల నుంచి నీరురాక పర్రంతా ఇంకిపోయి ఎడారిలా మారిందన్నారు. దాంతో మత్స్యసంపద చేరడం లేదన్నారు. చాలామంది ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోయారన్నారు. పర్రను కొంతమంది ఆక్రమించుకుని చెరువులు తవ్వేశారన్నారు. ఇదే విషయాన్ని అమలాపురం, ముమ్మిడివరం ఎమ్మెల్యేలు, ఎంపీ హరీష్‌మాథుర్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అచ్చెన్నాయుడికి తెలియజేశామన్నారు. తమ ఆవేదనను మరోసారి తెలిపేందుకే ఈ కార్యక్రమం తలపెట్టామన్నారు. సముద్రపు పర్రతో రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. చేలల్లో నీరు దిగక వరిసాగు చేపట్టడం లేదన్నారు. ఈ డ్రెయిన్‌పై సుమారు 30 వేల ఎకరాల రైతులు ఆధారపడ్డారన్నారు. వేలాది కొబ్బరి చెట్లు పాడవుతున్నాయన్నారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి నాగిడి నాగేశ్వరరావు మత్స్యకారులతో మాట్లాడి ధర్నాను విరమింపజేశారు.

జేఈఈ మెయిన్‌లో మెరిశారు

వారంతా ఇంజినీరింగ్ లక్ష్యంగా చదివారు. అందుకు ప్రత్యేక సాధన చేశారు. రోజువారీ ప్రణాళిక రచించుకుని పాఠ్యాంశాలను ఔపోసన పట్టారు. జాతీయస్థాయిలో నిర్వహించిన జేఈఈ మెయిన్‌లో ఉమ్మడి జిల్లాకు చెందిన విద్యార్థులు సత్తాచాటారు. మంచి పర్సంటైల్ సాధించారు. ఐఐటీ లక్ష్యంగా ముందడుగు వేశారు.

- న్యూస్‌టుడే, తుని, పిఠాపురం, రాజోలు, రాజమహేంద్రవరం

● చేగొండి సత్యనారాయణమూర్తి
✦ 99.99 ◆ రాజోలు
◗ శ్రీనివాసరావు, ఈశ్వరి
▲ ఐఐటీలో చదివి అత్యున్నత స్థాయి ఉద్యోగం చేయడం

● కృష్ణ శరవణ సాకేత్
◆ రాజమహేంద్రవరం
✦ 99.99
◗ సుబ్రహ్మణ్యం, ఉషారాణి ప్రభుత్వ టీచర్లు
▲ దేశం గర్వించదగ్గ ఇంజినీరుగా స్థిరపడడం

● విద్యార్థి పేరు: గన్నమనీడి వాత్సల్య
◆ రాజమహేంద్రవరం
✦ పర్సంటైల్: 99.98
◗ తల్లిదండ్రులు: వెంకటేశ్వరరావు, అశ్విని
▲ లక్ష్యం: ఐఐటీ ముంబయిలో కంప్యూటర్‌సైన్స్ చదవాలని కోరిక

● ఆర్.చరణ్‌తేజ
◆ రాజమహేంద్రవరం
✦ 99.98
◗ ఆర్.గోపాలరావు
▲ ఐఐటీ మద్రాస్‌లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ చదవాలని కోరిక

● జె.మోనేష్‌కుమార్
◆ తుని
✦ 99.93
◗ హేమలత, సూర్యనారాయణ
▲ ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌గా స్థిరపడడం.

● ఎస్.సత్యం భువన చంద్ర
✦ 99.96
◆ పిఠాపురం
◗ వెంకటేశ్వరరావు, అరుణ కుమారి (ప్రధానోపాధ్యాయిని)
▲ ఐఐటీ ముంబయిలో సీఎస్ఈ పూర్తి చేసి, మంచి కార్పొరేటు సంస్థలో ఉద్యోగం సాధించడం.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

పేదల గూడు.. నిర్మాణానికి తోడు

యూనిట్ వ్యయం రూ.2.39 లక్షలకు పెంపు

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

గ్రామీణ ప్రాంతాల్లో సొంత స్థలాలు ఉన్న పేదలకు కూటమి ప్రభుత్వం సొంతగూడు సాకారం చేయనుంది. గత ప్రభుత్వంలో కేవలం జగనన్న కాలనీల్లో పట్టాలిచ్చిన లబ్ధిదారుల్లో అతి తక్కువ మందికి ఇళ్లు మంజూరు చేసి ఊరుకుంది. కూటమి ప్రభుత్వం వచ్చాక, తొలుత పట్టణాల్లో సొంత స్థలాలున్న వారికి ఇళ్లు మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించేందుకు చేయూతనిచ్చింది. ఇప్పుడు గ్రామీణ ప్రాంతంలోని పేదలకు సొంత గూడు సాకారానికి యూనిట్ విలువ పెంచి భరోసానిచ్చింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-2.0(గ్రామీణ్) పథకం ద్వారా చేపట్టే ఇళ్లకు అందించే ఆర్థిక సాయాన్ని రూ.1.80 లక్షల నుంచి రూ.2.39 లక్షలకు పెంచింది. ఈ నేపథ్యంలో జిల్లాలో అర్హులైన 28వేల మంది గ్రామీణ ప్రాంత పేదలకు లబ్ధి చేకూరనుంది.

కాజులూరులో స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పీఎంఏవై-2.0(గ్రామీణ్) లబ్ధిదారులిలా..

నియోజకవర్గం	అర్హులు
జగ్గంపేట	5,563
పిఠాపురం	3,462
కాకినాడ గ్రామీణం	1,686
పెద్దాపురం	2,221
ప్రత్తిపాడు	6,298
తుని	5,415

పట్టణాల్లో ఇప్పటికే ప్రారంభం

పీఎంఏవై-2.0(బీఎల్‌సీ) కింద జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో 2006 ఇళ్లను మంజూరు చేశారు. 530 మంది మినహా మిగతా లబ్ధిదారులు గృహ నిర్మాణ పనులు చేపట్టారు. వీటికి రూ.2.39 లక్షలు చెల్లించనున్నారు.

గతంలో సొమ్ము చాలక..

గత ప్రభుత్వంలో పీఎంఏవై-1.0 కింద జిల్లాలో 36వేల ఇళ్లు మంజూరు చేశారు. ఒక్కో ఇంటికి యూనిట్ విలువ రూ.1.80లక్షలు మంజూరు చేశారు. దీనిలో జగన్ ప్రభుత్వం వాటా ఒక్క రూపాయి కూడా లేదు. కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు ఇవ్వగా, జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.30వేలు చెల్లించారు. యూనిట్ విలువ సరిపోక, ఆర్థిక స్తోమత లేక కేవలం 13వేల మంది మాత్రమే ఇళ్లు నిర్మించుకున్నారు. తాజాగా యూనిట్ విలువ రూ.2.39లక్షలకు పెంచారు. ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.95,400, రాష్ట్ర ప్రభుత్వం రూ.63,600, ఉపాధి పథకం ద్వారా రూ.27 వేలు, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా రూ.12వేలు, మిగతా మొత్తాన్ని వడ్డీలేని రుణంగా మంజూరు చేస్తారు.

Banas Dairy

Banaskantha District Co-operative Milk Producers Union Ltd,
Palanpur (Gujarat), Banas Dairy, (Andhra Pradesh Operations)

TENDER ADVERTISMENT

Tenders are invited for hiring various types of vehicles such as Ashok Leyland, Mahindra bolero pickup, Tata 207 etc or equivalent vehicles for Lifting Milk from AP State various village level societies and to be delivered at attached below mentioned Milk chilling centre. And Bolero , Creta, Ertiga & equivalent Vehicles for field work.

Tender forms along with tender conditions can be obtained from the office of the concerned Milk chilling centre from **21 February 2026 to 26 February 2026 12:00 noon**. by depositing Rs.590/- in cash and tenders will be submitted to the office by **26 February 2026 01:00 pm**.

On Dated 27.02.2026 at 02:00 pm the tender forms will be opened in front of the bidders. Price Rs.30,000/- for milk vehicle and Rs.10,000/- for supervision work vehicle including security amount, which is to be deposited in **Banaskantha District Cooperative Milk Producer union Ltd** by bank draft is mandatory.

The right to cancel / reject any tender without assigning any reason is vested in the undersigned.

Chilling centers established in the state and places for receiving and submitting tenders:-

1. Banas Dairy C/O Supraja dairy Pvt Ltd
Pudimadaka Road Duppituru (Village) Atchuthapuram Mandal Ankapalli (District) AP 531011, Contact No- 8074782702/ 9703740999

2. Banas dairy C/O Sudha dairy
Rekhavanipalem Village, Tuni Mandal, Kakinada (District) AP 533401 Contact No- 798314195 / 9515953717

3. Banas dairy BMCU Gagnapalli
Opposite -Vedapatasala, Near Grama Sachuvalayam 1, Kakinada Rural Mandal, Kakinada (District) AP 533401, Contact No- 8143270421/ 6301867920

Managing Director

హరిత.. దయనీయత..!

అధ్వాన స్థితిలో రిసార్ట్స్.. తొమ్మిదేళ్లుగా మూసివేత

– న్యూస్‌టుడే, సర్పవరం

కాకినాడ సముద్ర తీరంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సందర్శకుల సేదకు పచ్చని వాతావరణంలో హరిత రిసార్ట్స్ నిర్మించారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది సందర్శకులు కుటుంబ సభ్యులతో కలిసి ఇక్కడికి విడిదికి వచ్చేవారు. దాంతో ఏడాదంతా గదులు ఖాళీ లేకుండా ఉంటూ.. పర్యాటకశాఖకు ఆదాయం చేకూరేది. బార్ అండ్ రెస్టారెంట్ కూడా అదనంగా డబ్బు తెచ్చి పెట్టేది.

సముద్ర తీరంలో హరిత రిసార్ట్స్ గతంలో ఇలా..

ఆధునికీకరణ పనులతో సమస్య

కాకినాడ సముద్ర తీరంలో 2012లో సుమారు రూ.4 కోట్లతో 24 గదులతో 12 భవనాలు నిర్మించి పర్యాటకశాఖ ఆధ్వర్యంలో ప్రారంభించి సొంతంగా నిర్వహించారు. అప్పట్లో ఎప్పుడూ పర్యాటకులతో కళకళలాడేది. రిసార్ట్స్ నిర్వహణ బాధ్యతను తొమ్మిదేళ్ల క్రితం ప్రైవేటు గుత్తేదారుకు అప్పగించారు. ఆధునికీకరణ పేరుతో ఉన్న నిర్మాణాలను కొంతభాగం పడగొట్టి పనులు చేపట్టారు. ఆయా పనులు గడువు సమయంలో పూర్తికాలేదు. పర్యాటకశాఖకు లీజు చెల్లించకపోవడంతో గుత్తేదారుకు నోటీసులు జారీ చేశారు. అతను కోర్టును ఆశ్రయించడంతో నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయాయి. అప్పటి నుంచి నిరుపయోగంగా మారాయి. కాకినాడ హరిత రిసార్ట్స్ ప్రస్తుతం కలుపు మొక్కలు పెరిగి నిర్మాణాల నాణ్యత దెబ్బ తింటోంది. రహదారి పక్కన కలుపు మొక్కలు పెరిగిపోయి విషకీటకాలకు నిలయంగా మారింది.

కాకినాడ గ్రామీణం పరిధి సముద్ర తీరంలో మరమ్మతులకు నోచుకోని భవనాలు

ఉన్నతాధికారులకు నివేదిస్తాం..

కాకినాడ హరిత రిసార్ట్స్ అంశం ప్రస్తుతం న్యాయస్థానంలో ఉంది. అందుకే దానిని పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురాలేకపోతున్నాం. సమస్యను ఉన్నతాధికారులకు నివేదిస్తాం. త్వరలోనే చర్యలు ఉంటాయని భావిస్తున్నాం.

– విజయలక్ష్మి, పర్యాటకశాఖ అధికారిణి

మిత్రపురుగులను కాపాడుకుందాం..

పంట చేలను రక్షిద్దాం

స్ఫూర్తి

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

పంటలకు కొన్ని రకాల కీటకాలు మేలు చేస్తాయి. ఇటువంటి వాటిని మిత్ర పురుగులు అంటాం. ప్రస్తుతం రసాయనాల వినియోగం బాగా పెరిగిపోవడంతో వీటి జాడ కనుమరుగైపోయింది. దీంతో తెగుళ్లు ఎక్కువగా సోకి రైతు ఆర్థికంగా కుదేలవుతున్నాడు. ఈ తరుణంలో రైతులకు మిత్ర పురుగుల ఆవశ్యకత గురించి వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు.

ఆత్రేయపురంలో పురుగు మందు పిచికారీ

రూపాయి ఖర్చు లేకుండా..

కందిరీగ, మిడత, సాలీడు వంటి మిత్ర పురుగులు పంటలను ఆశించే చీడ, పీడ సంతతిని పెరగకుండా అడ్డుకుంటాయి. రైతుకు రూపాయి ఖర్చు లేకుండా రక్షణగా నిలుస్తున్నాయి. కానీ రైతుల నిర్లక్ష్యం కారణంగా అవి క్రమేణా నశించిపోతున్నాయి. ముఖ్యంగా గాఢత కలిగిన క్రిమిసంహారక మందులు అతిగా పిచికారీ చేయడంతో వీటికి హాని కలుగుతోందని అధికారులు చెబుతున్నారు. వీటిని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉంది. పురుగు మందుల స్థానంలో వేప సంబంధ ద్రావణాలు వినియోగించుకుంటే చాలావరకు మేలు.

అవసరం మేరకు వినియోగం..

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' వంటి కార్యక్రమాల ద్వారా అధిక ఎరువులు, పురుగు మందుల వినియోగం వల్ల కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. సాగునీటి పద్ధతులు సైతం తెలియజేస్తున్నాం. క్రిమిసంహారక మందులు అవసరం మేరకు వినియోగిస్తే మిత్రపురుగులు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పంటపై ఒకటి రెండు చీడపురుగులు కనిపించినంత మాత్రాన నివారణ మందులు వాడాల్సిన అవసరం లేదు.

- ఎంవీ రామారావు, ఏడీఏ, కొత్తపేట

రైతేరాజు

టీకాలతోనే నాటుకోళ్లకు రక్షణ

కరప, న్యూస్‌టుడే: ఇళ్లల్లో పెంచుకునే నాటుకోళ్లు, మకాంలలో పెంచే పందెం పుంజులకు కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కరప ప్రాంతీయ వైద్యశాల సహాయ సంచాలకులు డా. ఎన్‌జేఎస్ సురేష్ బాబు సూచించారు. ప్రధానంగా నాటుకోళ్లు ఫిబ్రవరి, మార్చి నెలల్లో సోకే కొక్కెర వ్యాధితో ఎక్కువగా చనిపోతుంటాయి. పిల్లల నుంచి పెద్దవాటి వరకు వైరస్ సోకడంతో ఇది వ్యాపిస్తుంది. ఈ రోగం వస్తే తెల్లగామారి నీరసించి చనిపోతాయి. నివారణకు అయిదో రోజు నుంచి నెలకోసారి ఆర్‌డీ, లసోటా టీకాలు వేయించాలి. దాంతోపాటు ప్రస్తుత సీజన్‌లో మశూచి సైతం సోకుతుంది. కంటి రెప్పలపైన, గొంతు లోపల పొక్కులు కన్పిస్తాయి. నివారణకు ముందస్తుగా పౌల్‌ఫాక్స్ టీకా సకాలంలో వేయించాలి.

భూసేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టాలి

తొండంగి, న్యూస్‌టుడే: రావికంపాడు రైల్వే ట్రాక్ వద్ద నిర్మించతలపెట్టిన ఆర్వోబీ నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలని ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రైల్వే ట్రాక్ వద్ద ఆర్వోబీ అవసరమైన ప్రతిపాదిత ప్రాంతాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. కత్తిపూడి-పెరుమాళ్లపురం మార్గంలో ఉన్న ఈ ట్రాక్ వద్ద పైవంతెన ఏర్పాటు చేయాలని మండల ప్రజలు, ఎమ్మెల్యే యనమల దివ్య విజ్ఞప్తి మేరకు రైల్వేశాఖకు ప్రతిపాదనలు పంపామన్నారు. ఆ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి నిధులు మంజూరు చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. గతేడాది జూన్‌లో పీఎం గతిశక్తి పథకం ద్వారా ఆర్వోబీ నిర్మాణానికి రూ. 88.13 కోట్లు మంజూరు చేయడంతో పాటు భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు సకాలంలో భూ సేకరణ చేపట్టాలని తహసీల్దార్ కాంతారావును ఆదేశించారు. జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, మండల అధ్యక్షుడు బెండపూడి నాయుడు, నాయకులు ఉన్నారు.

రావికంపాడు రైల్వే ట్రాక్ వద్ద ఆర్వోబీ ప్రతిపాదిత ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్

ప్రజా సమస్యలపై సీపీఐ పోరుబాట

- రాజకీయ ప్రత్యామ్నాయ దిశగా నడిపించాలని నేతలు పిలుపు
- కాకినాడలో రాష్ట్ర సమితి సమావేశాలు ప్రారంభం

గాంధీనగర్(కాకినాడ), న్యూస్‌టుడే: నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ పోరుబాట పట్టాలని, సీపీఐని రాజకీయ ప్రత్యామ్నాయంగా నడిపించే దిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టించి పనిచేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె.నారాయణ పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాలు సోమవారం కాకినాడ సూర్యకళామందిరంలో ప్రారంభమయ్యాయి. తొలిరోజు జాతీయ కార్యవర్గ సభ్యులంతా హాజరై వివిధ అంశాలపై అంతర్గతంగా చర్చించారు. రామకృష్ణ, నారాయణ మాట్లాడుతూ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేలా చూడాలని సూచించారు. ఆ దిశగా కార్యాచరణ రూపొందిస్తూ బలం పెంచుకోవాలని చెప్పారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ బీసీ కులాలు ఐక్యంగా సమరశీల పోరాటాలకు సమాయత్తం కావాలన్నారు. [illegible] డిమాండ్ చేశారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక సమానత్వం కోసం క్రియాశీలక పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు రావుల వెంకయ్య, అక్కినేని వనజ, ముప్పాళ్ల నాగేశ్వరరావు, జేవీ సత్యనారాయణమూర్తి, పి.హరినాథ్‌రెడ్డి, తాటిపాక మధు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, వేదికపై పార్టీ నేతలు నారాయణ, రామకృష్ణ, ముప్పాళ్ల నాగేశ్వరరావు, అక్కినేని వనజ తదితరులు

ఫేస్‌బుక్‌లో తప్పుడు పోస్టులపై కేసు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: 'ఫేస్‌బుక్'లో తప్పుడు వ్యాఖ్యలు పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు సీఐ బి.సూర్యఅప్పారావు తెలిపారు. [illegible] మని సీఐ తెలిపారు. నిందితుడు అప్పన్న బాబును అదుపులోకి తీసుకున్నారు. సామాజిక మాధ్యమ వేదికలపై వ్యక్తుల మర్యాదకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాలు ఉన్నాయని సీఐ తెలిపారు.

జీడిమామిడి తోటల్లో సస్యరక్షణ చర్యలు

తెలుసుకుందాం..

నల్లజర్ల, న్యూస్‌టుడే: ప్రస్తుత వాతావరణం మారింది. పగలు, రాత్రి ఉష్ణోగ్రతల్లో వ్యత్యాసం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో జీడిమామిడిలో సరైన యాజమాన్య పద్ధతులు [illegible] పూత దశలో క్లోరోఫైరిపాస్ 2 మి.లీ., గింజ దశలో సోఫెనోఫాస్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి. బ్లోజమ్‌బ్లైట్ తెగులు నివారణకు కార్బండిజమ్ ఒకగ్రాము లీటరు నీటికి కలిపి 15 రోజల వ్యవధిలో పిచికారీ చేయాలి.

స్మార్ట్‌గా సాగుదాం..

అందుబాటులో ఫార్మర్ చాట్ యాప్

ఆలమూరు, న్యూస్‌టుడే: రైతులకు డిజిటల్ సేవలు అందించేందుకు వీలుగా [illegible] ధించి ఎలాంటి సలహాలు కావాలన్నా వాయిస్ రూపంలో సంక్షిప్త సందేశం పంపడం ద్వారా పొందొచ్చు. [illegible]

మీ కోసం

సందేహాలు- సమాధానాలు

- మొబైల్ ఫోన్‌లో లొకేషన్ ఆధారంగా అదే రోజు, వచ్చే నాలుగైదు రోజుల్లో వాతావరణ పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియజేస్తుంది.
- సాగుచేసే పంటలకు సంబం[illegible]
- 24 గంటల్లో ఎప్పుడైనా సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. వ్యవసాయ శాఖ డిజిటల్ సహాయకులు అందుబాటులో ఉంటూ అవసరమైన సలహాలు అందిస్తారు.

రెవెన్యూ ఉద్యోగులకు ఊరట

కాకినాడ కలెక్టరేట్: రెవెన్యూశాఖలో జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఉద్యోగులకు మినిస్టీరియల్ సర్వీస్ రూల్స్ వర్తించక ప్రొబేషన్, ఉద్యోగోన్నతులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరిని ఇకపై జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్‌గా పేర్కొంటూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. దీంతో వందలాది రెవెన్యూ ఉద్యోగులకు ఊరట లభించిందని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పితాని త్రినాధరావు, సాధనాల రామ్మోహన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సమస్యను కాకినాడలో జరిగిన ఏపీఆర్‌ఎస్‌ఏ రాష్ట్ర సదస్సులో ఉద్యోగులు రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు దృష్టికి తెచ్చామని, దీనిపై సీసీఎల్‌ఏకు వినతి పత్రం ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకుందని చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, జలవనరులశాఖ
తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం

నోటిఫికేషన్

(నెం: 62 / (Bathymetric Survey) బాతిమెట్రిక్ సర్వే, 2026, తేది: (14-02-2026)

శ్రీయుత జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ గారు, తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం వారి ఆదేశాల మేరకు, గోదావరి నదిలో సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ ఎగువ భాగంలోని (Foreshore) ప్రాంతంలో, ధవళేశ్వరం వద్ద 2026-27 సంవత్సరానికి సంబంధించి SAC బ్యారేజ్ ఎగువన 0.000 కి.మీ. నుండి 15.000 కి.మీ. వరకు గోదావరి నదిలో అవక్షేపణ (Silt) పరిమాణాన్ని అంచనా వేయుటకు బాతిమెట్రిక్ సర్వే (Bathymetric Survey) నిర్వహించుటకు ఆసక్తి కలిగిన సంస్థలు / వ్యక్తుల నుండి ఆసక్తి వ్యక్తీకరణలు (Expression of Interest - EOI) ఆహ్వానించబడుచున్నవి. ఆసక్తి గలవారు 1 చదరపు కిలోమీటరుకు తమ రేటును మూసివేసిన సీల్డ్ కవర్‌లో పొందుపరచి, 22-02-2026 సాయంత్రం 5.00 గంటలలోపు కార్యనిర్వాహక ఇంజనీరు గారు, గోదావరి ప్రధాన పనుల విభాగము, ధవళేశ్వరం వారికి సమర్పించవలెను. ఈ నోటిఫికేషన్ను వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు పూర్తి అధికారాలు ఈ నోటిఫికేషన్ జారీ చేసిన అధికారికి కలవు.

సం/- కార్యనిర్వాహక ఇంజనీరు, గోదావరి పనుల విభాగము, ధవళేశ్వరం

Government of Andhra Pradesh, Water Resources Department,
East Godavari District, Rajamahendravaram

NOTIFICATION

(No: 62/(Bathymetric Survey) Bathymetric Survey /2026, Date: 14-02-2026)

In accordance with the orders of the Hon'ble Collector and District Magistrate, East Godavari District, Rajamahendravaram, a bathymetric survey is proposed in the foreshore area upstream of Sir Arthur Cotton Barrage, Dowlaiswaram, on the Godavari River to estimate sedimentation volume from 0.000 km to 15.000 km upstream for 2026-27. Interested parties shall submit their rates per square kilometre in sealed cover as an Expression of Interest (EOI) on or before 22-02-2026 by 5:00 PM to the Executive Engineer, Godavari Head Works Division, Dowlaiswaram. The authority reserves the right to cancel or postpone the notification.

Sd/- Executive Engineer,
Godavari Head Works Division, Dowlaiswaram

పురపాలక సంఘం, మండపేట

టెండరు నోటీసు ఆర్.ఓ.సి.నెం.199/2025–ఇ1, తేది: 16-02-2026

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు

మండపేట పురపాలక సంఘ ఇంజినీరింగ్ విభాగమునకు సంబంధించి 15 పనులకుగాను SCSP గ్రాంట్ మరియు మున్సిపల్ సాధారణ నిధులతో రూ.151.00 లక్షలు అంచనా వ్యయంతో ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు మండపేట పురపాలక సంఘ కమిషనరు వారిచే ఆన్-లైన్ ద్వారా కోరబడుచున్నవి.

1. షెడ్యూల్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది : 17-02-2026
సమయం : ఉదయం గం. 10.00ల నుండి
2. ఒక పనికిగాను షెడ్యూల్ డౌన్‌లోడ్ ముగింపు తేది : 20-02-2026
సమయం : సాయంత్రం గం.04.00ల వరకు
3. 6 పనులకుగాను షెడ్యూల్ డౌన్‌లోడ్ ముగింపు తేది : 24-02-2026
సమయం : సాయంత్రం గం.04.00ల వరకు
4. 8 పనులకుగాను షెడ్యూల్ డౌన్‌లోడ్ ముగింపు తేది : 04-03-2026
సమయం : సాయంత్రం గం. 04.00ల వరకు
5. మిగిలిన వివరాల కొరకు www.tender.apeprocurement.gov.in నందు చూడగలరు.

సం/- టి.వి.రంగారావు
కమిషనరు, మండపేట పురపాలక సంఘం

శిథిల లాకులు, పంటకాలువల అభివృద్ధికి చర్యలు

పెదపూడి, న్యూస్‌టుడే: సాగునీరందించే శిథిల లాకులు, పంటకాలువల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోదావరి డెల్టా తూర్పు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్ అన్నారు. సోమవారం పెదపూడి మండలంలో శిథిలమైన చింతపల్లి లాకులను వారు పరిశీలించారు. లాకు గోడ ఒకపక్క కూలిపోవడం, శిథిలమైన జలవనరుల శాఖ భవనాన్ని చూసి మాట్లాడారు. తూర్పు ప్రాజెక్టు పరిధిలో 20 లాకులు శిథిలమయ్యాయని, అధికారులకు సంబంధించిన భవనాలు పాడయ్యాయని గుర్తించినట్లు చెప్పారు. వీటి అభివృద్ధికి రూ.20 కోట్లు ఖర్చవుతుందని ప్రభుత్వానికి నివేదించామన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం డెల్టా అభివృద్ధికి బడ్జెట్‌లో రూ.200 కోట్లు కేటాయించిందన్నారు. దీనిలో తూర్పు ప్రాజెక్టుకు రూ.75 కోట్ల వరకు నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని, ఈ నిధులతో పూర్తిస్థాయిలో పనులు పూర్తిచేస్తామన్నారు. పెద్దాడ డీసీ ఉపాధ్యక్షుడు కోరా రామన్న చౌదరి పంటకాలువల గట్లు దిగబడి మూసుకుపోయాయని ఎమ్మెల్యేకు వివరించారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ డెల్టా ప్రాంతంలోని పంట కాలువల దుస్థితిని జల వనరుల శాఖ మంత్రి రామానాయుడు దృష్టికి తీసుకెళ్లానన్నారు. ఏరియల్ సర్వే పూర్తయిన తరవాత ఉభయ గోదావరి జిల్లాల ఎమ్మెల్యేలు, నాయకులు చర్చించి పూర్తిస్థాయిలో అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అనంతరం ఛైర్మన్ సునీల్ సౌజన్యంతో టార్చిలైట్లను లస్కర్లు, జలవనరుల శాఖాధికారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తూర్పు ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షుడు తమలంపూడి సుధాకరరెడ్డి, డీసీ ఛైర్మన్ సానా శ్రీనివాసరావు, ఏఈ నాగేశ్వరరావు, ప్రాంతీయ అధికారి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి లాకు వద్ద శిథిలభవనాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న గోదావరి డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ సునీల్‌కుమార్

ప్రజలు మెచ్చేలా రాష్ట్ర బడ్జెట్: ఎమ్మెల్యే దాట్ల

తాళ్లరేవు: ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు సౌకర్యాల కల్పనలో కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్యే బుచ్చిబాబు అన్నారు. చొల్లంగి, పటవల పరిధిలలో అభివృద్ధి పనులను సోమవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలంతా మెచ్చేలా రాష్ట్ర బడ్జెట్‌ను రూపొందించడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, వ్యవసాయశాఖ మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపీపీ రాయుడు సునీత, సర్పంచి చినకామేశ్వరరావు, రాఘవ, డీఈ శ్రీనివాస్, జేఈ లక్ష్మీప్రసన్న, ఏఈ అప్పారావు, పంచాయతీ కార్యదర్శి రామరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

జీవో 36 అమలు చేసే వరకూ సమ్మె

గాంధీనగర్: సహకార ఉద్యోగులకు జీతాలు నిర్ణయిస్తూ 2019లో విడుదల చేసిన జీవో 36ను పూర్తి స్థాయిలో అమలు చేసే వరకూ సమ్మె కొనసాగిస్తామని రాష్ట్ర సహకార సంఘ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షుడు తోట వెంకటరామయ్య, నాయకులు పెంకే సత్యనారాయణ, కాకినాడ జిల్లా అధ్యక్షుడు కె.ఆదినారాయణరావు, ఎస్.నరసరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లోనూ ఉద్యోగులు సోమవారం సమ్మెలో పాల్గొన్నారని, ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెను ఉద్ధృతం చేస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా తమకూ పదవీ విరమణ వయసు 62 ఏళ్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సోమవారం 304 సంఘాల ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారని, దీనివల్ల రబీ సీజన్ కావడంతో రైతులకు రుణాలు ఇవ్వడం, వసూళ్లు చేయడం నిలిచిపోయాయని, దీనివల్ల రైతులు నష్టపోతారని వారు పేర్కొన్నారు. ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి		18,500
కురిడీ (వెయ్యింటికి):		
పాతకాయ:	గండేరా	30,500
	గటగట	29,000
కొత్తకాయ:	గండేరా	30,000
	గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):		
పాత (ముక్కుడు) కాయ		20,000-21,000
కొత్త (పచ్చి) కాయ		16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:		
15 కిలోలు		5,000
కిలో		350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లలో

ఫారంరేటు	115-00
రిటైల్ లైవ్	142-00
డ్రెస్డ్	206-00
స్కిన్‌లెస్	234-00

మిన్నంటిన రోదనలు

- కుటుంబసభ్యులకు విద్యార్థిని మృతదేహం అప్పగింత

మసీదు సెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ జేఎన్‌టీయూ వసతి గృహంలో ఆదివారం ఆత్మహత్య చేసుకున్న కెమికల్ ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎ.అరుణ మృతదేహానికి సోమవారం పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా జీజీహెచ్ మార్చురీకి జేఎన్‌టీయూ విద్యార్థులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆ ప్రాంతమంతా విషాదఛాయలు అలముకున్నాయి. విద్యార్థిని స్వగ్రామం శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం పాలసింగి నుంచి ఆమె తల్లి సంధ్యారాణి, బంధువులు, స్నేహితులు వచ్చారు. నిర్జీవంగా ఉన్న కుమార్తెను చూసి తల్లి రోదనలు మిన్నంటాయి. భర్త మూడేళ్ల కిందట చనిపోతే కుమార్తె, కుమారుడిని వ్యవసాయ పనులు చేస్తూ చదివిస్తూ అల్లారు ముద్దుగా చూసుకుంటున్నానని, ప్రయోజకురాలు అవుతుందనుకుంటే, ఇలా తనువు చాలిస్తుందని అనుకోలేదని కన్నీరుమున్నీరయ్యారు.

జీజీహెచ్ మార్చురీ వద్ద రోదిస్తున్న అరుణ తల్లి, స్నేహితులు తదితరులు

92.7 FM Rajamahendravaram
ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

జేఈఈ మెయిన్ ఫలితాల్లో లారెల్ హై గ్లోబల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్-2026 ఫలితాల్లో రాజమహేంద్రవరంలోని లారెల్ హై గ్లోబల్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చారని, వరుసగా మూడో ఏడాది కూడా జాతీయ స్థాయిలో అత్యుత్తమ పర్సంటైల్ సాధించారని పాఠశాల డైరెక్టర్ సుంకర రవికుమార్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ హెడ్ బి.గురునాథ్ తెలిపారు. పరీక్షకు హాజరైన 40 మంది విద్యార్థుల్లో జీవీవీ ఎస్‌ఎం సాత్విక్ 99.78, కె.శ్రీలక్ష్మీప్రణతి 99.64, టి.ఆదిత్య ప్రఖ్యాత్ 99.45 పర్సంటైల్ చొప్పున జాతీయ స్థాయిలో ప్రతిభ చూపారన్నారు. విద్యార్థుల కఠోర శ్రమకు తోడు తల్లిదండ్రుల సహకారం, ఫ్యాకల్టీ సభ్యుల ప్రోత్సాహం వెలకట్టలేనిదన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులు

EENADU Classifieds

AUTO
VEHICLES FOR SALE

శ్రీ లలిత రైస్‌మిల్, పెద్దాపురం వారి ఇన్నోవా కార్లు అమ్మకమునకు కలవు. Contact Cell: 94941 54551.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

శ్రీ సాయి గోల్డ్ తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయినా విడిపించి, ఆ రోజు మార్కెట్ రేట్‌కి కొనబడును. స్పాట్ క్యాష్, ✆ 9493338823.

HEALTH & CARE

మధ్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు. రాజమండ్రి 'శ్రీ సాయిలక్ష్మి లాడ్జి' SVG మార్కెట్ రోడ్, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతీనెల 3, 17 తేదీల్లో మందులు కలవు.

REAL ESTATE
LAND FOR SALE
JAGGAMPETA

రాజమండ్రికి 30 కి.మీ. దూరములో మురారి, గండేపల్లి మధ్య NHకి చేర్చి 100 అ||ల రోడ్డు పేసింగ్‌తో 60 సెంట్లుభూమి అమ్మబడును. (నోబ్రోకర్స్), ✆ 9032988265.

PLOT FOR SALE
KAKINADA CITY

Properties Bazar's @ Kakinada Touch Your Luck, Buy Plot & Win Plot, Free Lucky Draw with Guaranteed Prizes. Cell: 9154184236

TO LET
COMMERCIAL

అమలాపురం, పుల్లయ్యరామాలయం సెంటర్లో G-1 గల 2450 చదరపు గజముల కమర్షియల్ బిల్డింగ్ విశాలమైన పార్కింగ్‌తో అద్దెకు. 9676115339, 9391725999.

JOBS

Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives, ✆ 98493 94835, 70753 45527.

Accountant & Receptionist (F) రియల్ ఎస్టేట్ కంపెనీలో చేయుటకు అనుభవం గలవారు కావలెను. జీతం:10 - 15 వేలు. ✆ 93924 41891.

రాజమండ్రి, దేవిచౌక్‌లో గల శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ నందు పని చేయుటకు డేటాఎంట్రీ ఆపరేటర్స్ M/F కావలెను. Qul: డిగ్రీ. ✆ 99898 76799.

ప్రముఖ R.K.రెసిడెన్సీ లాడ్జినందు పని చేయుటకు హౌస్‌కీపింగ్ బాయ్స్ సర్వీస్ బాయ్స్ కావలెను. పార్ట్ టైమ్/ ఫుల్ టైమ్. Contact Cell: 80085 34444.

దేవరపల్లి, శ్రీకన్య లాడ్జిప్రక్కన సాయినాథ్ ఆటో కన్సల్టెన్సీనందు పనిచేయుటకు లేడీ టెలికాలర్, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ✆ 7508027999, 9696226226

శ్రీ లక్ష్మీవెంకటేశ్వర వెహికల్ ఫైనాన్స్ కొరకు ఆఫీస్ బోయ్, కలెక్షన్ బోయ్స్, 30-35 సం||గల హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 96662 19999.

రాజమండ్రి ప్రముఖ టూవీలర్ ఫైనాన్స్ కంపెనీలో ఆఫీస్ వర్క్ & సేల్స్ చేయుటకు డిగ్రీ చదివిన యువకులు కావలెను. లోకల్ వారు మాత్రమే. 9440177529, 9494117529

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ ఆఫీసు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన అకౌంటెంట్ (Male) కావలెను. Contact Cell: 80991 91919.

కాకినాడలోని భానుగుడి జంక్షన్ నందు బట్టల షాపులో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. శాలరీ - 15,000/-/ 4 W/o. + ESI + EPFO. సెల్: 9885295999.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-15 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కాకినాడ

రైతుబజార్‌లో కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్: టమాట- 10, 13, వంకాయలు- 24, 30, 38, 40, బెండకాయలు- 36, పచ్చిమిర్చి- 56, 70, కాకరకాయ- 50, బీర- 35, 40, క్యాలీఫ్లవర్- 15, 20, క్యాబేజీ- 18, క్యారెట్- 26, దొండకాయలు- 46, 50, బంగాళాదుంపలు- 16, 20, ఉల్లి- 20, 26, దోసకాయలు- 30, చిక్కుళ్లు- 26, చేమదుంపలు- 30, బీట్‌రూట్- 20, కీరదోస- 40, బీన్స్‌కాయలు- 70, అల్లం- 70, క్యాప్సికం- 60, బొబ్బర్లు- 26, చిలకడదుంపలు- 40, ఒకటి చొప్పున ఆనపకాయ- 15, 20, పొట్లకాయ- 25, 28, అరటికాయ- 6, 8, మునగకాడ- 12, 15, మామిడికాయ- 15, 20, నిమ్మకాయలు(డజన్) - 30, 36.

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- లవ్‌స్టోరీ, కపుల్ ఫ్రెండ్లీ, పంకీ, విత్‌లవ్, మన శంకరవరప్రసాద్ గారు, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- కపుల్ ఫ్రెండ్లీ, ఛాధాపచ్చ, పంకీ, విత్ లవ్, లక్ష్మి- పంకీ, సత్యగౌరి - కపుల్ ఫ్రెండ్లీ, తిరుమల- మన శంకరవరప్రసాద్ గారు, సీఅండ్‌సీ 1- పంకీ, సీఅండ్‌సీ 2- నారీనారీ నడుమ మురారి, శ్రీప్రియ - అరెంజ్(ఉమ), అనగనగా ఒకరాజు, పద్మప్రియ- పంకీ, సూర్య1(వాకలపూడి) - పంకీ, సూర్య 2.- సీతాపయనం

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

కాలువలు పూడిపోయాయి..

కాకినాడ సూర్యారావుపేట రాఘవేంద్ర స్వామి గుడి వీధి ప్రాంతంలో కాలువలు పూడిపోయాయి. మురుగు పారకపోవడంతో దుర్వాసనతో పాటు దోమలతోపాటు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు వాపోయారు. అధికారులు స్పందించి శుభ్రత చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

చెత్తను తరలించడం లేదు..

కాకినాడ 100 బిల్డింగ్ సెంటర్ వద్ద కాలువ నుంచి తీసిన వ్యర్థాలు అక్కడే వేసి వదిలేశారు. సకాలంలో వీటిని తరలించకపోవడంతో దోమలు, ఈగల బెడద అధికంగా ఉంటోంది. నగరపాలక అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

వీధి దీపాలు వెలిగించరూ..!

కాకినాడ మూడో డివిజన్ పరిధిలోని గొడారిగుంట సచివాలయం ప్రాంతంలో పలు వీధుల్లో రాత్రి సమయంలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి వీకటిలో రాకపోకలు సాగించే స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. [illegible] అధికంగా ఉందని, అధికారులు స్పందించి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

ఇంధనం ఒకటే.. ఇంకేమీ ఉండనట్టే!

పెట్రోలు బంకుల్లో కనీస వసతులు కరవు

● వాకలపూడికి చెందిన రాజు కాకినాడ గొడారిగుంటలో ఓ పెట్రోల్ బంకుకు వెళ్లి తన ద్విచక్ర వాహనంలో లీటరు పెట్రోలు పోయించుకున్నారు. బండి టైర్లకు గాలి పట్టించడానికి యంత్రం వద్దకు వెళితే, అది పనిచేయడం లేదని సిబ్బంది సమాధానమిచ్చారు.

● వేళంగికి చెందిన సూరిబాబు ద్విచక్రవాహనంపై కాకినాడ వచ్చారు. జగన్నాథపురం అన్నమ్మఘాటీ రహదారిలోని బంకు వద్ద పెట్రోల్ పోయించుకున్నారు. ఆయన మూత్రవిసర్జనకు వెళ్లడానికి అక్కడి సిబ్బందిని అడగ్గా మరుగుదొడ్డు వినియోగంలో లేవని చెప్పారు.

● బాలాజీచెరువు, జడ్పీ సెంటర్, ఎంఎస్ఎన్ ఛారిటీస్, సినిమారోడ్డు తదితర ప్రాంతాల్లో ఉన్న పెట్రోల్ బంకుల వద్ద ఇదే పరిస్థితి నెలకొంది.

– న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్(కాకినాడ)

నగరంలోని ఓ పెట్రోల్ బంకులో నిరుపయోగంగా మరుగుదొడ్డి

కాకినాడ నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో సుమారు 30కు పైగా పెట్రోల్ బంకులున్నాయి. వాటిల్లో సగానికిపైగా బంకుల్లో వాహనదారులకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదు. వాటి నిర్వాహకులు వినియోగదారులకు వసతుల కల్పనలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి నిత్యం వేలాది మంది వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. కుటుంబసభ్యులతో వచ్చినపుడు అత్యవసర పరిస్థితుల్లో బంకుల్లో మరుగుదొడ్లు వినియోగించుకోవచ్చని వెళితే అక్కడ ఆ సౌకర్యం ఉండడం లేదు. దీంతో మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల ఉన్నా సిబ్బంది మాత్రమే వినియోగించుకుంటున్నారు. వాహనాలకు గాలి పట్టే యంత్రాలు లేకపోవడం.., ఒక వేళ ఉన్నా పనిచేయకపోవడం, అక్కడ సిబ్బంది లేకపోవడం, తాగునీరు అందుబాటులో లేకపోవడం ఇలా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సేవల్లో లోపంపై ఫిర్యాదు చేయాల్సిన అధికారుల నెంబర్లు, ఇతర వివరాలు ఎక్కడా ప్రదర్శించడం లేదు. పెట్రోలు, డీజిల్ నాణ్యత, కొలతలను పరిశీలించడమే కాకుండా వినియోగదారులకు మౌలిక వసతుల గురించి అధికారులు తనిఖీ చేయాల్సి ఉంటుంది. ఆ దిశగా చర్యలు కానరావడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు దృష్టిసారించి నిబంధనల ప్రకారం సౌకర్యాలు కల్పించాలని వినియోగదారులు కోరుతున్నారు.

పరిశీలన

నగర పరిసరాల్లో 30 బంకుల్లో పరిస్థితి ఇలా..

	ఉన్నవి	లేనివి
మరుగుదొడ్లు	15	15
గాలి పట్టే యంత్రం	20	10
తాగునీరు	17	13
ఫిర్యాదు వివరాల బోర్డులు	12	18

ఇంటింటికీ తాగునీరు అందించేందుకు కృషి

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణ మండలంలోని 5 గ్రామాలకు రూ.97 కోట్లతో ఇంటింటికీ తాగునీరందించే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని ఎమ్మెల్యే నానాజీ తెలిపారు. కొవ్వాడలో సోమవారం భూమిపూజ చేశాక ఆయన మాట్లాడుతూ ఇళ్లకు తాగునీటి కనెక్షన్లు ఉచితంగా ఇస్తామన్నారు. ప్రజల ఇబ్బందులు తొలగించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.1650 కోట్లతో అఖండ గోదావరి ప్రాజెక్టు ప్రారంభించారన్నారు. తమ్మవరంలో రూ.97 లక్షలతో రావువారితోట, మార్కండేయపురంలో రెండు ఓవర్‌హెడ్ ట్యాంకులు, పైపులైన్లను ఎమ్మెల్యే నానాజీ, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ తదితరులతో కలిసి ప్రారంభించారు. సర్పంచులు కోటిపల్లి ఉమ, గొల్లపల్లి రాంబాబు, ఎంపీడీవో సతీష్, కార్యదర్శులు శ్రీకాంత్, వెంకటరత్నం, నేతలు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన స్థానమే లక్ష్యం

మసీదుసెంటర్, కాకినాడ నగరం, న్యూస్‌టుడే: స్వచ్ఛ సర్వేక్షణ్-2026లో మెరుగైన స్థానమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు పురపాలక శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్ నాగ నరసింహారావు పేర్కొన్నారు. ఆయన సోమవారం కాకినాడలో పర్యటించారు. నగరంలో నిర్వహిస్తున్న ఘన, ద్రవ వ్యర్థాల శుద్ధి, నిర్వహణ వ్యవస్థలను సమగ్రంగా పరిశీలించారు. [illegible] సర్వేక్షణ్‌లో మంచి [illegible] ఎస్ఈ వెంకటరావు, డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, ఎంహెచ్‌వో డా.పృథ్వీచరణ్, ఈఈ కనకారావు, డీఈలు ఆదినారాయణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీజే నాగనరసింహారావు

రాష్ట్ర బడ్జెట్.. అభివృద్ధికి పునాది

కాకినాడ నగరం, మసీదుసెంటర్, న్యూస్‌టుడే: ప్రజలంతా మెచ్చే విధంగా ఆంధ్ర రాష్ట్ర బడ్జెట్-2026 రూపకల్పన చేశారని, అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యం [illegible] ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సోమవారం జిల్లా తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరంతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. [illegible] రూ.3,32,205 కోట్ల బడ్జెట్‌ను అన్ని రంగాలకు పూర్తి ప్రాధాన్యం ఇస్తూ [illegible] తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండబాబు, ఎమ్మెల్సీ రాజశేఖరం తదితరులు

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో నరసింహనాయక్ తదితరులు

4 లక్షల మందికి నులిపురుగుల నివారణ మాత్రలు

నేడు పాఠశాలల్లో పంపిణీ

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 4,38,904 మంది పిల్లలకు మాత్రలు వేయనున్నట్లు డీఎంహెచ్‌వో డా.నరసింహనాయక్, నోడల్ అధికారిణి, జాయింట్ డైరెక్టర్ డా.జె. మల్లేశ్వరి తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో గోడపత్రికలను సోమవారం ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రైమరీ హెల్త్ సెంటర్లు, అంగన్‌వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో ఏడాది నుంచి 19 ఏళ్ల ఉన్న వారికి ఆల్బెండజోల్ మాత్రలు వేస్తామని చెప్పారు. డీఐవో డా.సుబ్బరాజు, డా. అరుణ, డా.ప్రత్యూష, సూర్యచంద్ర, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ప్రదర్శన

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండండి.. పండ్లు, ఆకుకూరలు, కాయగూరలు తిని ఆరోగ్యంగా ఉండాలని సూచిస్తూ చిన్నారులు ప్రదర్శించిన బాలల మినీ రైతుబజార్, 'జి-మార్ట్' ఆకట్టుకున్నాయి. స్థానిక నరసన్ననగర్‌లోని గీతం పాఠశాలలో కరస్పాండెంట్ సుజ్ఞాన్, ప్రిన్సిపల్ సురభి శారద ఆధ్వర్యంలో ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థులతో సోమవారం 'బాలల మినీ రైతుబజార్, జి-మార్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులు హాజరై తిలకించారు.

సేవా కార్యక్రమాలు అభినందనీయం

గాంధీనగర్, న్యూస్‌టుడే: స్వయం ఉపాధి పథకం కింద ఒక కుటుంబానికి అండగా నిలిచిన లయన్స్ క్లబ్ మైత్రి సేవలు అభినందనీయమని లయన్స్ డిస్ట్రిక్ట్ ఫస్ట్ గవర్నర్ బాదం బాలకృష్ణ అన్నారు. సోమవారం దేవాలయం వీధిలో జరిగిన కార్యక్రమంలో గురజనాపల్లికి చెందిన సత్తిబాబుకు ఇస్త్రీ బండి, ఇస్త్రీ పెట్టె, ఇతర సామాగ్రిని బాలకృష్ణ చేతుల మీదుగా అందజేశారు. క్లబ్ ప్రెసిడెంట్ దుర్గా వీరభద్రరావు, క్లబ్ సభ్యురాలు ఆచంట వెంకటలక్ష్మి, రీజనల్ ఛైర్మన్ పుత్రరావు, శివకుమార్, నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

ఇస్త్రీ బండి అందజేస్తున్న బాలకృష్ణ, లయన్స్ క్లబ్ మైత్రీ సభ్యులు

జిల్లా పట్టు పరిశ్రమశాఖాధికారి బదిలీ

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: జిల్లా పట్టు పరిశ్రమశాఖాధికారి బి.గీతారాణిని బదిలీచేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. గీతారాణిని ఏలూరు జిల్లా పట్టు పరిశ్రమశాఖ అధికారిగా [illegible] రాజశేఖర్ పరిపాలనా పరంగా (అడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్‌లో) బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. గత కొంతకాలంగా చేబ్రోలు పట్టు రైతులతో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఈశాఖ అధికారిని బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది. అనకాపల్లి జిల్లా పట్టు పరిశ్రమశాఖ అధికారిని కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జి అధికారిగా నియమిస్తున్నట్లు సమాచారం.

కుంగిన కల్వర్టుతో కలత!

కాకినాడ 5వ డివిజన్ శ్రీనగర్ ప్రధాన రహదారిలో కల్వర్టు కుంగిపోయి ప్రయాణానికి ప్రతిబంధకంగా మారింది. కల్వర్టు మధ్యలో వేసిన ఇనుప గ్రిల్ కిందకు దిగిపోయి గుంత ఏర్పడింది. ఆర్టీసీ సర్వీసులు, ఇతర వాహనాలు రోజూ వందల సంఖ్యలో ఇటుగా వెళుతున్నాయి. రాత్రిపూట వీధి దీపాలు వెలగక ఇక్కడ వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గ్రిల్‌ను బాగు చేసి, కల్వర్టుకు మరమ్మతులు చేయాలని స్థానికులు విజ్ఞప్తిచేస్తున్నారు. – న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

ఉద్యానం చెంతనే మురుగు పారదే..!

స్థానిక జన్మభూమి పార్కుకు ఆనుకుని వెళుతున్న మురుగుకాల్వను కొన్ని రోజులుగా శుభ్రం చేయకపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి. పార్కుకు వచ్చే సందర్శకులు, చిన్నారులు, వయోవృద్ధులు మురుగువాసనతో ఇబ్బందిపడుతున్నారు. కాల్వలో పూడికను తొలగించకుండా పారిశుద్ధ్య సిబ్బంది నిర్లక్ష్యం చేయడంతో మురుగువాసన, దోమలతో ఇక్కట్లు పడుతున్నారు. చుట్టుపక్కల వారికి అవస్థలు తప్పడం లేదు. ఇప్పటికైనా శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

వృథాను అరికట్టరూ..

కాకినాడ గొడారిగుంటలోని ఓ వీధిలో కుళాయి నుంచి వృథాగా మంచినీరు పోతోంది. మంచినీటి కుళాయి మర సరిగా లేకపోవడంతో నీరంతా రోడ్డు పాలవుతుంది. దాంతో ఆ ప్రాంతమంతా బురదమయంగా మారి అధ్వానంగా తయారైంది. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి నెలకొని ఉందని, సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు విజ్ఞప్తిచేస్తున్నారు. – న్యూస్‌టుడే, మసీదుసెంటర్

స్లాబురాయి ధ్వంసం

కాకినాడ లక్ష్మీనారాయణ నగర్ కూడలి వద్ద కాలువపై స్లాబురాయి ధ్వంసమై ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. చుట్టుపక్కల కళాశాలలు, పాఠశాలలు ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం బారిన పడతామోనని విద్యార్థులు, స్థానికులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కాలువపై స్లాబురాయిని ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, మసీదుసెంటర్

సీఎంవోకు అందిన ఫిర్యాదులపై ఆర్డీవో సమీక్ష

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ డివిజన్ పరిధిలో వివిధ సమస్యలపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు అందిన ఫిర్యాదుల పురోగతిపై సోమవారం ఆర్డీవో ఎస్.మల్లిబాబు తన కార్యాలయం నుంచి తహసీల్దార్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సీఎంవో కార్యాలయం నుంచి వచ్చిన అర్జీల వివరాలపై చర్చించారు. అత్యంత ప్రాధాన్యతతో వీటిని పరిష్కరించి, నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

గాంధీనగర్, న్యూస్‌టుడే: అసంఘటిత కార్మికుల సంక్షేమ సంఘ సమావేశాన్ని సోమవారం ఆర్టిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో నిర్వహించారు. నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘాధ్యక్షుడిగా సత్యానాద బాబా, కార్యదర్శిగా కె. నగేష్, సహ కార్యదర్శిగా వై.కృష్ణ, ఉపాధ్యక్షుడిగా బివి.రవివర్మ, కోశాధికారిగా డి.సత్యనారాయణలతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. అసంఘటిత రంగ కార్మికులకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు, పథకాలను అందేలా చూడడం తదితర అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు.

వీఆర్వోకు వేధింపులపై సమగ్ర విచారణ జరపాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: గొల్లప్రోలులో గ్రామ రెవెన్యూ అధికారి కామేశ్వరరావు ఆత్మహత్యాయత్నం ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం ఆర్డీవో ఎస్.మల్లిబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. గొల్లప్రోలు తహసీల్దారు(ఎఫ్ఏసీ) జి.రాంకుమార్ వేధింపులు తాళలేకే వీఆర్వో ఆత్మహత్యాయత్నం చేశారని ఆరోపించారు. తహసీల్దారుపై చర్యలు తీసుకోవాలని కోరారు. వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షుడు కేవీ సత్యనారాయణ, సీహెచ్ చిన్నా, ఏఎస్‌వీ తమ్మారావు, జీవీ సూరిబాబు, కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆర్డీవో మల్లిబాబుకు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్వో సంఘ ప్రతినిధులు

వాహనదారులు నిబంధనలు పాటించాలి

మసీదుసెంటర్, న్యూస్‌టుడే: మైనర్లు వాహనాలు నడపకుండా కట్టడి చేసేందుకు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, వారి తల్లిదండ్రులకు చట్టపరమైన నిబంధనలు, శిక్షలపై అవగాహన కల్పిస్తున్నామని కాకినాడ ట్రాఫిక్-1 సీఐ ఎన్.రమేష్ అన్నారు. సోమవారం స్థానిక కల్పనా కూడలి వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్రవాహనాలు నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. విద్యార్థులను ఆటోల్లో పరిమితికి మించి తరలించరాదని చెప్పారు. ఏఎస్సై సత్యనారాయణ, ట్రాఫిక్‌సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్-I సీఐ ఎన్.రమేష్

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

సామర్లకోట గ్రామీణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మండలంలోని వి.కె.రాయపురానికి చెందిన తుమ్మల కొండలరావు (70) సోమవారం మృతి చెందాడు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం కొండలరావు సైకిల్‌పై కాకినాడ వెళ్లి తిరిగి వస్తుండగా మాధవపట్నం ప్రధాన రహదారి కూడలి వచ్చే సరికి ఎదురుగా వస్తున్న జేసీబీ వాహనం ఢీ కొట్టింది. రెండు కాళ్ల పై నుంచి వాహనం వెళ్లిపోవటంతో తీవ్రంగా గాయాలయ్యాయి. కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. కొండలరావుకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆటో ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

మసీదుసెంటర్: కాకినాడ ముగ్గుపేటకి చెందిన కె.గణేష్ ద్విచక్రవాహనంపై వెళ్తుండగా స్థానిక జగన్నాథపురం కొత్త వంతెన వద్దకు వచ్చేసరికి ఓ ఆటో వేగంగా వచ్చి ఢీకొట్టింది. గణేష్ రోడ్డుపై పడిపోవడంతో తీవ్రగాయాలయ్యాయి. అతడిని చికిత్సనిమిత్తం కాకినాడ జీజీహెచ్‌లో చేర్చారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాకినాడ ఒకటో పట్టణ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు.

11 మందికి జైలు, పలువురికి జరిమానా

మసీదుసెంటర్: మద్యంతాగి వాహనాలు నడపుతున్న 41 మందిపై కేసులు నమోదు చేసి న్యాయమూర్తి ముందు హాజరుపరచగా 11 మందికి జైలు, 30 మందికి రూ.10వేలు చొప్పున జరిమానా విధించారు. రోడ్డుప్రమాదాలను నివారించే లక్ష్యంతో తనిఖీలు ముమ్మరం చేస్తున్నామని ట్రాఫిక్-1, 2 సీఐలు ఎన్.రమేష్, డి.రామారావు తెలిపారు.

పేదలకు ఆర్థిక భరోసా

సర్పవరం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఆర్థిక భరోసాగా నిలుస్తుందని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని, కూటమి ప్రభుత్వం అన్నివర్గాలకు అండగా నిలుస్తుందని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ తెలిపారు. కాకినాడలోని కార్యాలయంలో సోమవారం ఎంపీ పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.3.46 లక్షల చెక్కులను అందించారు.

కాకినాడలో చెక్కులు అందిస్తున్న ఎంపీ ఉదయ్

షాపులు బహిరంగ వేలం ప్రకటన

కాకినాడ దేవాలయం వీధిలో వేంచేసియున్న శ్రీ భీమేశ్వర స్వామి వారి దేవస్థానమునకు ప్రక్కన డోర్ నెం.36-4-26 నందు 9 x 18 కొలతలు గల 3 షాపులు 3 సం॥లు కాలమునకు లీజుకి యిచ్చుటకు ది.26-02-2026వ తేది ఉదయం 10.30 గంటలకు దేవాలయం వద్ద బహిరంగ వేలం జరుగును. పాటలో పాల్గొనువారు షాపు 1 కి రూ.25,000/- చొ॥న ప్రథమ ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును.

స్థలం: కాకినాడ
తేది: 14-02-2026
కార్యనిర్వాహణాధికారి
సెల్: 99898 02349

పనులు పూర్తయ్యేదెప్పుడో!

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరంలోని కీలకమైన ఎస్.అచ్యుతాపురం రైల్వేగేటును ట్రాక్, రహదారి మరమ్మతుల నిమిత్తం ఈనెల 4న మూసివేశారు. ఈనెల 14 సాయంత్రం నుంచి రాకపోకలను అనుమతిస్తామని రైల్వే అధికారులు ప్రకటించారు. గడువు ముగిసి రెండు రోజులైనా పనులు పూర్తి చేయలేదు. నత్తనడకగా ఇవి సాగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజూ వందలాది వాహనాలు ఇటుగా రాకపోకలు సాగించే నేపథ్యంలో గత 12 రోజులుగా కొండయ్యపాలెం పైవంతెన మీదుగా వెళ్లాల్సి వస్తోంది. అక్కడ రద్దీతో ట్రాఫిక్ నిలిచిపోతోంది. ట్రాక్ మరమ్మతులు పూర్తి చేసి వారం రోజులు గడుస్తున్నా.. రహదారి నిర్మాణ పనులు సాగుతూనే ఉన్నాయి. త్వరగా పూర్తిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఎస్.అచ్యుతాపురం రైల్వేగేటు వద్ద జరుగుతున్న పనులు

అధ్వాన దారులు.. వాహనదారుల ఇక్కట్లు

సూర్యనారాయణపురానికి వెళ్లే రహదారిలో గుంతలు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ నగరంలోని పలు చోట్ల రహదారులు అధ్వాన స్థితిలో దర్శనమిస్తున్నాయి. కొన్ని ప్రధాన రహదారుల్లో గుంతలకు మరమ్మతులు చేపట్టినా. . శివారు ప్రాంతాలు, కాలనీ వీధుల్లో మాత్రం గుంతలమయంగా మారాయి. దీంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. సాంబమూర్తినగర్ ఫ్లైఓవర్ దిగువ నుంచి వెంకటేశ్వరనగర్ మీదుగా సూర్యనారాయణపురం వెళ్లే మార్గం అధ్వానంగా ఉంది. ఈ ప్రాంతంలో వీధి దీపాలు కూడా లేకపోవడంతో రాత్రి సమయంలో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇక రెవెన్యూ కాలనీ ప్రాంతాన్ని కలిపే గొడౌన్స్ రహదారిలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడటంతో రాళ్లు వేసి వదిలేశారు. అవి పైకి లేచి ఉండటంతో పాదచారులు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

రాళ్లు పైకి లేచిన గొడౌన్స్ రహదారి

ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ పోయినది

కేశనకుర్తి వెంకటేశ్వరరావు, S/o కేశనకుర్తి చెల్లారావు, R/o D.No.2-41, అయ్యప్పస్వామి ఆలయం దగ్గర, వెలమల తూరంగి, కాకినాడ రూరల్, కాకినాడ జిల్లా. తెలియజేయునది. ది.05-02-2026న ఇంటి దగ్గర నుండి కాకినాడ భానుగుడి జంక్షన్‌కి వెళుతుండగా నాకు గల ఆస్తికి సంబంధించి కాకినాడ గాంధీనగర్‌లో స్వాతి ఎన్‌క్లేవ్ రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం.S6కు సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ నెం.7686/1996 పోయినది. ఎంత వెతికినను దొరకలేదు. కావున 7686/1996 ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు తెలియచేయగలరు.

కేశనకుర్తి వెంకటేశ్వరరావు
సెల్: 96768 73666

(c) eenadu

ఏకాగ్రతతో పరీక్షలకు సిద్ధం కావాలి

మాట్లాడుతున్న ఎంఈవో లక్ష్మీతులసి

సామర్లకోట: పదోతరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసం, ఏకాగ్రతతో పరీక్షలకు సిద్ధం కావాలని మండల విద్యాశాఖాధికారిణి లక్ష్మీతులసి అన్నారు. సోమవారం సామర్లకోట పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో పాఠశాల హెచ్‌ఎం సాయి రామకృష్ణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. నూరుశాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు శివకుమార్, లక్ష్మీదుర్గ, బబిత, పద్మావతి పాల్గొన్నారు.

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

కాకినాడ జిల్లా పట్టు పరిశ్రమశాఖాధికారి బదిలీ

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: జిల్లా పట్టు పరిశ్రమశాఖాధికారి బి.గీతారాణిని బదిలీచేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. గీతారాణిను ఏలూరు జిల్లా పట్టు పరిశ్రమ శాఖ అధికారిగా రాష్ట్ర ప్రభుత్వ ఎక్స్ అఫీషియో స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి.రాజశేఖర్ పరిపాలనా పరంగా (ఎడ్మినిస్ట్రేటివ్ గ్రౌండ్స్‌)లో బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. గత కొంతకాలంగా చేబ్రోలు పట్టు రైతులతో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఈశాఖ అధికారిని బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది. అనకాపల్లి జిల్లా పట్టు పరిశ్రమశాఖ అధికారిని కాకినాడ జిల్లా ఇన్‌ఛార్జి అధికారిగా నియమిస్తున్నట్లు సమాచారం.

ప్రగతి పనులకు శ్రీకారం

చొల్లంగిలో రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే బుచ్చిబాబు

తాళ్లరేవు, న్యూస్‌టుడే: చొల్లంగిలో బీసీ కాలనీలో రూ.25లక్షల ఉపాధి హామీ నిధులతో సీసీ రోడ్డు, డ్రెయిన్ నిర్మాణ పనులు, పటవల జాతీయ రహదారి నుంచి కాజులూరు మండలం పాత, కొత్త మంజేరు వరకు రూ.1.60 కోట్ల ఆర్అండ్‌బీ నిధులతో 3 కి.మీల బీటీ రోడ్డు, 350 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులకు సోమవారం ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు భూమి పూజ చేశారు. పటవలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాళ్లరేవు మండలంలో ఉపాధి హామీ నిధులు రూ.7కోట్లతో అభివృద్ధి పనులకు కేటాయించినట్లు తెలిపారు. నెలాఖరు లోపు పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.

చింతపల్లిలో సిమెంట్‌రోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

అభివృద్ధే కూటమి లక్ష్యం: ఎమ్మెల్యే నల్లమిల్లి

పెదపూడి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. సోమవారం పెదపూడి మండలం వేండ్ర, చింతపల్లి, సంపర, కాండ్రేగుల, శంపురం, రామేశ్వరం గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ పంచాయతీల పరిధిలో తట్ట మట్టి వేయకుండా వైకాపా పాలకులు కాలం గడిపేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరవాత అన్ని గ్రామాల్లో సిమెంటురోడ్లు, డ్రైన్లు, తాగునీటి పైపులైన్లు, ఇతరత్రా ప్రజావసరాలకు సంబంధించిన అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేస్తోందన్నారు. ఏఎంసీ ఛైర్మన్ జుత్తుక సూర్యకుమారి, నాయకులు పాల్గొన్నారు.

అనధికార లే అవుట్లకు అడ్డుకట్ట వేయాలి

కమిషనర్‌కు వినతి అందజేస్తున్న మాలమహానాడు నాయకులు

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట పట్టణంలో అనధికార లే అవుట్లకు అడ్డుకట్ట వేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి ఆర్.శ్యామ్ దయాకర్ అన్నారు. సోమవారం పురపాలిక కమిషనర్ శ్రీవిద్యకు వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ జగ్గమ్మగారిపేట గౌతమ్ మోడల్ స్కూలు సమీపంలో ఉన్న భూమిని డీటీసీపీ లే అవుట్ అనుమతులు లేకుండా అనధికారికంగా ప్లాట్లు విక్రయిస్తున్నారన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి అనధికార లే అవుట్ వేసి విక్రయిస్తున్నా పురపాలిక అధికారులు మౌనం వహిస్తున్నారాన్నరు. కౌన్సిలర్ నేత హరిబాబు, మాలమహానాడు నాయకులు పాల్గొన్నారు.

సంపాదనలో భాగం.. సేవలో భాగస్వామ్యం

పిఠాపురం, న్యూస్‌టుడే: సమాజం అభివృద్ధి చెందాలంటే యువత పాత్ర ఎంతో కీలకం. ఆ దిశగా కొంత మంది యువకులు కేవలం తమ వ్యక్తిగత విజయాలకే పరిమితం కాకుండా.. సామాజిక బాధ్యతను కూడా గంభీరంగా స్వీకరిస్తున్నారు. వారి సంపాదనలో కొంత భాగాన్ని పేదల విద్య, ఆరోగ్యం, ఆహారం వంటి అవసరాల కోసం వెచ్చిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సమాజంలో మేము సేతం అంటున్న పిఠాపురానికి చెందిన పలు స్వచ్ఛంద సంస్థలకోసం ప్రత్యేక కథనం.

కిడ్నీ బాధితురాలకి రూ.38 ఆర్థిక సాయం అందిస్తున్న సోమరాజు

అభయమిచ్చే అక్షయ ఫౌండేషన్

పిఠాపురం మండలం నవఖండ్రవాకు చెందిన ముదర నాగేశ్వరరావు చిరుద్యోగి. కొన్నేళ్లుగా తన పని తాను చేసుకుంటూ పేదలకు అండగా నిలుస్తున్నారు. అక్షయ ఫౌండేషన్ అనే సంస్థను స్థాపించి గ్రామాల్లోని యువతను భాగస్వామ్యం చేశారు. ● ఇటీవల కాలంలో చిత్రాడలో ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన కుటుంబానికి తక్షణ సాయంగా బియ్యం, నిత్యావసర సరకులు, ఆర్థిక సాయం అందించారు. ● నవఖండ్రవాడలో కిడ్నీ బాధితురాలి శస్త్రచికిత్స కోసం రూ.38 వేలు నగదు అందించారు. ● పాత దుస్తులు సేకరించి పేదలకు అందిస్తున్నారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ సేవే లక్ష్యంతో ఈ సంస్థను ఏర్పాటు చేశామన్నారు. యువత, పెద్దలు సహకారం అందించడం వల్లే పలు కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు.

యువ ఆశా కిరణం

ఆర్థిక సాయం అందిస్తున్న సూర్యప్రకాష్, ట్రస్టు సభ్యులు

పిఠాపురం పట్టణంలో మంగాయమ్మరావు పేటకు చెందిన పొలిమేరు సూర్యప్రకాష్ ఉద్యోగం చేసుకుంటూ సమాజ సేవకు సమయం కేటాయిస్తున్నారు. చదువుకునే రోజుల్లో స్నేహితులతో కలిసి యువకిరణం చారిటబుల్ ట్రస్టును స్థాపించారు. ● ప్రతినెలా అయిదుగురికి బియ్యం, నిత్యావసర సరకులు ఇస్తున్నారు. ● ఇటీవలే 450 మందికి రగ్గులు, దుప్పట్లు పిఠాపురం నుంచి కాకినాడ వరకు రోడ్లపై ఉండే అనాథలకు అందించారు. ●చిత్రాడలో కిడ్నీ బాధితుడుకి రూ.13 వేల నగదు, మూడు నెలలకు సరిపడ సరకులు అందజేశారు. ● పేద ప్రజల చదువుకు అవసరమైన ఉపకార వేతనాలు సమకూరుస్తున్నారు. కొన్నేళ్లుగా ఈ సంస్థ అందిస్తున్న సేవలకు ఏషియన్ కల్చరల్ సంస్థ గత నెలలో డాక్టర్ అవార్డుతో సూర్యప్రకాష్‌ను సత్కరించడం విశేషం.

లయన్స్‌క్లబ్ విజన్ వితరణ

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణం సర్పవరం జంక్షన్‌లో సోమవారం లయన్స్ క్లబ్ విజన్ ప్రతినిధి ఎల్.శంకరి సౌజన్యంతో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు నిత్యావసర సరుకులు అందించారు. క్లబ్ కోశాధికారి జయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కాశీరాజు సేవలు మరువలేనివి

తాళ్లరేవు, న్యూస్‌టుడే: తాళ్లరేవు మండల రేషన్ డిపో డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు అంది కాశీరాజు ఇటీవల మృతి చెందారు. ఆయన జ్ఞాపకార్థం మండలంలోని డీలర్లంతా కలిసి కోరింగ దుర్గామల్లేశ్వర బాలల, వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం నిర్వహించారు. తాళ్లరేవు సీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. డీలర్లు పెంకే వీరకొండలు, రత్నా రాజశేఖర్, శాఖా శంకరుడు పాల్గొన్నారు.

ప్లాట్ల క్రమబద్ధీకరణకు ఏప్రిల్ 23 వరకు అవకాశం

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట పురపాలిక పరిధిలో అనధికార లే అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు ఈ ఏడాది ఏప్రిల్ 23వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం పొడిగించిందని పురపాలిక కమిషనర్ శ్రీవిద్య అన్నారు. సోమవారం ఆమె మాట్లాడుతూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ ద్వారా ఈ అవకాశం ప్రభుత్వం ఇచ్చిందన్నారు.

కెనాల్ రోడ్డులో కొండ చిలువ

సామర్లకోట గ్రామీణం, న్యూస్‌టుడే: సామర్లకోట కాకినాడ కెనాల్ రోడ్డులోని ముత్యాలమ్మ ఆలయం సమీపంలో సోమవారం రాత్రి కొండ చిలువ సంచరించింది. గోదావరి కెనాల్ నుంచి ప్రధాన రహదారి పైకి రావటంతో ఒక్కసారిగా వాహనదారులు భయాందోళనకు గురై వాహనాలను నిలిపివేశారు. నెమ్మదిగా రోడ్డు పై నుంచి పక్కనే ఉన్న పంట కాలువలోకి వెళ్లిపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

మధుమేహంలో డా. జగదీష్‌కి ఫెలోషిప్ అవార్డు

పెద్దాపురం, న్యూస్‌టుడే: ఈనెల 13 నుంచి 15 వరకు హైదరాబాద్‌లో వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ డయాబెటిస్ ఇండియా-2026 జాతీయస్థాయిలో నిర్వహించిన మధుమేహం సదస్సులో పెద్దాపురం పట్టణానికి చెందిన ప్రముఖ మధుమేహం వైద్యుడు బచ్చు జగదీష్ ఫెలోషిప్ అవార్డును అందుకున్నారు. డయాబెటిస్ ఇండియా సంయుక్త కార్యదర్శి అమిత్ గుప్తా చేతులు మీదుగా అందుకున్నారు.

ఇంటింటికీ తాగునీరు అందించేందుకు కృషి

తమ్మవరంలో గ్రామస్థులకు తాగునీరు అందిస్తున్న ఎమ్మెల్యే నానాజీ, ఎమ్మెల్సీ పద్మశ్రీ తదితరులు

సర్పవరం, న్యూస్‌టుడే: కాకినాడ గ్రామీణ మండలంలోని 5 గ్రామాలకు రూ.97 కోట్లతో ఇంటింటికీ తాగునీరందించే ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశామని ఎమ్మెల్యే నానాజీ తెలిపారు. కొవ్వాడలో సోమవారం పనులకు భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ ఇక్కడ తాగునీటి కనెక్షన్లు ఉచితంగా ఇస్తామన్నారు. ప్రజల ఇబ్బందుల దృష్ట్యా తాగునీరు అందించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారన్నారు. జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.1650 కోట్లతో అఖండ గోదావరి ప్రాజెక్టు ప్రారంభించినట్లు తెలిపారు. తమ్మవరంలో రూ.97 లక్షలతో రావివారిపేట, మార్కండేయపురంలో రెండు ఓవర్‌హెడ్ ట్యాంకులు, పైపులైన్ పనులను ఎమ్మెల్యే నానాజీ, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ తదితరులతో కలిసి ప్రారంభించారు. సర్పంచులు కోరిపల్లి ఉమ, గొల్లపల్లి రాంబాబు, ఏఎంసీ సతీష్, కార్యదర్శులు శ్రీకాంత్, వెంకటరత్నం, నేతలు పాల్గొన్నారు.

వృద్ధుల సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావిస్తా

రాష్ట్ర జనాభాలో సుమారు 13 శాతం ఉన్న వృద్ధుల సమస్యలను అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి పరిష్కరిస్తామని ఎమ్మెల్యే నానాజీ తెలిపారు. కాకినాడలోని కార్యాలయంలో సోమవారం కాకినాడ జిల్లా సీనియర్ సిటిజన్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బుద్ధరాజు సత్యనారాయణరాజు, కార్యదర్శి అడబాల రత్నప్రసాదరావు ఆధ్వర్యంలో సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు.

ప్రజలకు సురక్షిత జలాలు

కరప: గ్రామాల్లో ప్రజలు తాగేందుకు సురక్షిత జలాలు అందించడమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి గ్రామంలో పలు పథకాలు చేపడుతున్నాయని ఎమ్మెల్యే నానాజీ పేర్కొన్నారు. కరపలో సోమవారం ఆయన పర్యటించి జల్‌జీవన్ మిషన్ నిధులతో చేపట్టిన మంచినీటి ట్యాంకుకు ప్రారంభించారు. గ్రామాల్లో ఇంటింటికీ కుళాయి కనెక్షన్లు అందించేందుకు ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే తనకు చెప్పాలన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, కొండబాబు, పండు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆర్థిక భరోసా

కాకినాడలో చెక్కులు అందిస్తున్న ఎంపీ ఉదయ్

సర్పవరం: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఆర్థిక భరోసాగా నిలుస్తుందని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని, కూటమి ప్రభుత్వం అన్నివర్గాలకు అండగా నిలుస్తుందని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ తెలిపారు. కాకినాడలోని కార్యాలయంలో సోమవారం ఎంపీ పలువురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.3.46 లక్షల చెక్కులను అందించారు.

నిరంతరం అభివృద్ధి.. సంక్షేమం

కాజులూరు, న్యూస్‌టుడే: అభివృద్ధి.. సంక్షేమం నిరంతర ప్రక్రియగా కొనసాగుతాయని కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మండలంలో సోమవారం రూ.2.40 కోట్లతో పలు రహదారుల అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఉండూరు వంతెన నుంచి పటవల వరకు రూ.2 కోట్లతో రహదారి నిర్మాణం, చేదువాడ వంతెన నుంచి అప్రోచ్‌రోడ్డు వరకూ రూ.4 లక్షలతో నిర్మించే రహదారి పనులను ఆయన ప్రారంభించారు.

వృద్ధాశ్రమం పరిశీలన

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం మహారాణి కళాశాల ఎదురుగా నిర్మిస్తున్న వృద్ధాశ్రమ్మాన్ని (ప్రశాంత నిలయం) సోమవారం కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. ఎంపీ నిధుల నుంచి దీని నిర్మాణానికి రూ. 50 లక్షలు మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పట్టపగలే వెలుగుతున్న దీపాలు

కరప మండలం వలసపాకలలో పట్టపగలే వీధి దీపాలు వెలుగుతుండడంతో విలువైన విద్యుత్తు వృథా అవుతోందని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. దీంతో పంచాయతీకి రూ.వేలల్లో బిల్లులు వస్తున్నాయని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఏఈ ఈశ్వర్‌ప్రసాద్‌కు చెప్పగా పంచాయతీ సిబ్బందితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కరప

గుంపులుగా శునకాలు .. భయాందోళనలో ప్రజలు

గొల్లప్రోలు మార్కెట్, ప్రధాన రహదారి, వీధుల్లో గుంపులుగా కుక్కలు సంచరిస్తూ దాడి చేస్తున్నాయి. దీంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందిచి సమస్యకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. వీధి కుక్కల నియంత్రణకు సంతాన నిరోధక శస్త్రచికిత్సలు చేయించే కార్యక్రమం చేపట్టినట్లు ఇన్‌ఛార్జి పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

దోమల దాడితో ఇక్కట్లు

గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో దోమల బెడద రోజురోజుకూ తీవ్రమవుతోంది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా దాడిచేస్తుండడంతో ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారు. పాడి పశువులు, పెంపుడు జంతువులు సైతం ఇబ్బంది పడుతున్నాయని.. వాటికి దోమ తెరలు కట్టాల్సివస్తోందని రైతులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దోమల నిర్మూలనకు మందు పిచికారి చేసే పనులు నిర్వహిస్తున్నట్లు, నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

చెరువు దుర్వాసన వస్తోంది

సామర్లకోట - పెద్దాపురం రోడ్డులో ప్రసన్నాంజనేయ స్వామి విగ్రహం సమీపంలో ఉన్న బడేలమ్మ చెరువు దుర్వాసన వస్తోంది. దీంతో స్థానికులు ఉండలేకపోతున్నామని గగ్గోలు పెడుతున్నారు. కోడిమాంసం దుకాణాలు, ఇతర పరిశ్రమ వ్యర్థాలను చెరువులో వేయడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని చెబుతున్నారు. పెద్దాపురం పురపాలిక కమిషర్ శ్రీధర్‌రెడ్డిని వివరణ కోరగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, సామర్లకోట

అప్పుడే పాత రోడ్డు కనిపిస్తోంది

పెద్దాపురం నుంచి రాజమహేంద్రవరం వెళ్లే ఏడీబీ రహదారిలో సూరంపాలెం జంక్షన్ ప్రాంతంలో తారు కరిగిపోయి పాత రోడ్డు కనిపిస్తోంది. గత తెదేపా ప్రభుత్వంలో సుమారు రూ.300 కోట్లతో రహదారి విస్తరణ పనులు చేపట్టారు. వైకాపా ప్రభుత్వం వచ్చిన తరవాత నిధుల మంజూరుచేయకపోవడంతో పనులు నిలిచిపోయాయి. మళ్లీ కూటమి ప్రభుత్వం రావడంతో పనుల పూర్తి చేసినప్పటికీ నాణ్యతలోపంతో పాత రోడ్డు కన్పిస్తోంది. – న్యూస్‌టుడే, పెద్దాపురం

ఉపాధి హామీలో అవకతవకలపై చర్యలు తీసుకోవాలి


డ్వామా పీడీ వెంకటలక్ష్మికి వివరిస్తున్న తెదేపా నాయకులు

కొత్తపల్లి, న్యూస్‌టుడే: యు.కొత్తపల్లి మండలంలోని 2024- 25లో జరిగిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ డ్వామా పీడీ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం మండల పరిషత్తు కార్యాలయ ఆవరణంలో జరిగింది. గ్రామస్థులు, తెదేపా నాయకులు పీడీకి పలు ఫిర్యాదులు చేశారు. కొండెవరం పంచాయతీలో క్షేత్రసహాయకుడి కుటుంబంలో నలుగురికి జాబ్‌కార్డులు ఉన్నట్లు, ప్రతిఒక్కరికీ వంద రోజుల పని కల్పించినట్లు గ్రామస్థులు తెలిపారు. మూలపేటలో మేట్‌గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి అర్హులు కాని వారికి మస్తర్లు వేసి సొమ్ము కాజేశారని, క్షేత్రసహాయకుడు లేకుండా ఏడాదిలో రూ.24 లక్షల వరకు పనులు చేయించారని తెదేపా నాయకులు ఉన్నతాధికారులను నిలదీశారు. తమ దృష్టికి వచ్చిన ఫిర్యాదులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని పీడీ వెంకటలక్ష్మి తెలిపారు. ఏపీడీ వసంతమాధవి, డిప్యూటీ ఎంపీడీవో గోవిందరాజు, ఏపీవో కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వోలపై పని ఒత్తిడి తగ్గించాలి

గొల్లప్రోలులో నిరసన తెలుపుతున్న వీఆర్వోలు

కరపలో నినదిస్తున్న వీఆర్వోలు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే : పెరిగిన పనితో ఇబ్బందులకు గురవుతున్నామని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ గొల్లప్రోలు తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం వీఆర్వోలు ఆందోళన చేపట్టారు. అధికారుల వైఖరిపై నల్లరిబ్బన్లు ధరించి నిరసన తెలిపారు. తమ సమస్యలపై ఇప్పటికే రాష్ట్ర అధికారుల దృష్టికి తీసుకువెళ్లినట్లు చెప్పారు. గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలోని, మండలంలోని వివిధ గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

కరప: రెవెన్యూ, ఎస్‌డబ్ల్యూఎస్ అధికారుల పని ఒత్తిడితో పలువురు వీఆర్వోలు మానసిక ఆందోళనకు గురవుతున్నారని, వీఆర్వోల సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మండల వీఆర్వోలు కోరారు. కరప తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు.

చేనేత, మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట

సమావేశంలో మాట్లాడుతున్న వర్మ

పిఠాపురం, న్యూస్‌టుడే: అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వీఎస్ఎన్ వర్మ అన్నారు. సోమవారం పిఠాపురం తెదేపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ.3,32,205 కోట్ల అంచనాతో బడ్జెట్‌ను ప్రవేశపెట్టారన్నారు. ఇందులో అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, దీపం పథం, సాగునీటి రంగాలకు ప్రాధాన్యత కల్పించారని పేర్కొన్నారు. చేనేతకు ఉచిత విద్యుత్తు, మత్స్యకారుల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. వైకాపా హయాంలో పెండింగ్ ఉన్న ఫీజు రీఎయింబర్స్‌మెంట్‌కు సైతం మంత్రి లోకేశ్ ఊతమిచ్చారన్నారు. బొజ్జా సతీష్, సోము సత్యనారాయణ, కొరుప్రోలు శ్రీను, అనిశెట్టి సత్యానందరెడ్డి, మడికి ప్రసాద్, సూరవరపు సుబ్బారావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

సామర్లకోట గ్రామీణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మండలంలోని వి.కె.రాయపురానికి చెందిన తుమ్మల కొండలరావు (70) సోమవారం మృతి చెందాడు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం కొండలరావు సైకిల్‌పై కాకినాడ వెళ్లి తిరిగి వస్తుండగా మాధవపట్నం ప్రధాన రహదారి కూడలి వచ్చే సరికి ఎదురుగా వస్తున్న జేసీబీ వాహనం ఢీ కొట్టింది. రెండు కాళ్ల పై నుంచి వాహనం వెళ్లిపోవటంతో తీవ్రంగా గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పారిశుద్ధ్య పనులు చేయిస్తున్న ఇన్‌స్పెక్టర్ ప్రభాకర్

70 టన్నుల చెత్త ఉత్పత్తి

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా చెత్త భారిగా పేరుకుపోయింది. సాధారణ రోజుల్లో 30 వార్డులకు సంబంధించి కార్మికుల కొరత కారణంగా పూర్తిస్థాయిలో పారిశుద్ధ్య పనులు జరగడం లేదని కౌన్సిలర్లు, ప్రజలు గగ్గోలు పెడుతున్నారు. సాధారణ రోజుల్లో 25 టన్నుల చెత్తను తొలగిస్తుంటారు. శివరాత్రి సందర్భంగా వివిధ ప్రాంతాల్లో పెద్దఎత్తున స్వచ్ఛంద సంస్థలు భక్తులకు మజ్జిగ, పులిహోర, భోజనం, ఇతర పలహారం అందించారు. దీంతో చెత్త ఉత్పత్తి 70 టన్నులకు చేరింది. పాదగయ క్షేత్రం లోనే పుష్కరిణీలో దుస్తులు, ఇతర వ్యర్థాలు 6 ట్రాక్టర్లతో తొలగించారు. రెండు షిఫ్టుల్లో 50 మంది కార్మికులు, జేసీబీ, రెండు ట్రాక్టర్లతో పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్ పనులు చేయించారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

సామర్లకోట, న్యూస్‌టుడే: మహాశివ రాత్రి ఉత్సవాలు సందర్భంగా భీమేశ్వర స్వామి వారి రథోత్సవం సోమవారం కన్నుల పండువగా సాగింది. ఉత్సవ అధికారి నాగేశ్వరరావు, ఆలయ ఈవో నీలకంఠం, ట్రస్టుబోర్డు ఛైర్మన్ జగదీష్ మోహన్ ఆధ్వర్యంలో ఉదయం స్వామి, అమ్మవార్లకు దూప సేవ నిర్వహించారు. అతిథులుగా డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, రుడా ఛైర్మన్ ఒడ్డు వెంకటరమణచౌదరి, తెదేపా నాయకులు గుణ్ణం చంద్రమౌళి, నిమ్మకాయల రంగనాగ్, రాజాసూరిబాబురాజు, పారిశ్రామిక వేత్త పసల పద్మరాఘవరావు కొబ్బరికాయలు కొట్టి తాడులాగుతూ రథోత్సవాన్ని ప్రారంభించారు.

సామర్లకోటలో కేరళ వాయిద్యాల నృత్యం

తరలివచ్చిన భక్తజనం..

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రథోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులకు ఆకట్టుకున్నాయి. రథోత్సవం తిలకించేందుకు పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈవో జగన్మోహన్ శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగాయి. ఉత్సవ విగ్రహాలను ఉంచిన పల్లకీని సీఐ శ్రీనివాస్, ఎస్సైలు మణికుమార్, జాన్‌భాషా, రామకృష్ణ, వెంకటేష్ మోశారు. కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు ఎస్‌వీఎస్ఎన్ వర్మ, పెండెం దొరబాబు, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల బాబు, జనసేన ఫైవ్‌మెన్ కమిటీ సభ్యుడు ఓదూరి కిషోర్ రథోత్సవంలో పాల్గొన్నారు.

పిఠాపురంలో కోలాట ప్రదర్శనలో మహిళలు

పూజలో పాల్గొన్న ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, తదితరులు

చేబ్రోలులో పట్టు రైతులను విచారిస్తున్న పాడా పీడీ శ్రీనివాస్

చేబ్రోలు మార్కెట్ సరిగ్గా నిర్వహించక నష్టాలు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే : చేబ్రోలు పట్టు పరిశ్రమ కేంద్రంలోని పట్టుగూళ్ల మార్కెట్ సరిగా నిర్వహించక నష్టపోవడంతో పాటు ఇబ్బందులు పడుతున్నారని రైతులు పాడా పీడీ శ్రీనివాసరావుకు వివరించారు. జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశాలపై చేబ్రోలు పట్టు పరిశ్రమ కేంద్రంలో పాడా పీడీ సోమవారం విచారణ నిర్వహించారు. ఫిర్యాదు చేసిన రైతుల నుంచి, ఆదివారం చేబ్రోలు మార్కెట్‌లో కాకుండా బయట విక్రయాలు జరిపిన రైతుల నుంచి వివరాలు తీసుకున్నారు. పట్టు పరిశ్రమశాఖ అధికారిని బదిలీ చేయాలని, మార్కెట్ సమర్థవంతంగా నిర్వహించాలని పట్టురైతులు డిమాండ్ చేశారు. తహసీల్దార్ రామ్‌కుమార్, పాడా డీటీ శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదం మంచానికే పరిమితం చేసింది....

● 24 ఏళ్ల యువకుడు ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూపు

మంచానికే పరిమితమైన కొత్తగళ్ల గణేష్

తాళ్లరేవు, న్యూస్‌టుడే: తాళ్లరేవు మండలం చొల్లంగి బీసీ కాలనీకి చెందిన కొత్తగళ్ల గణేష్(24) గత అయిదేళ్ల నుంచి మంచానికే పరిమితమయ్యాడు. 2021 ఏప్రిల్ 3న తూర్పుగోదావరి జిల్లా రాజానగరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గణేష్ తీవ్రంగా గాయపడ్డాడు. పదో తరగతి వరకు చదువుకున్నాడు. రోజూ కూలిపనికి వెళ్తే కానీ పూట గడవని పరిస్థితి. వైద్యంతో పాటు ఫిజియో థెరపీకి నెలకు రూ.30వేలు ఖర్చు అవుతోందని తల్లిదండ్రులు కొత్తగళ్ల శ్రీను, నాగమణి చెబుతున్నారు. పింఛను ఇచ్చి ఆదుకోవాలని, ప్రభుత్వాధికారులకు అనేక సార్లు విన్నవించినా ఫలితం లేదని.. అభివృద్ధి పనుల్లో భాగంగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబుకు వివరించారు. ప్రభుత్వ సాయం అందేలా చూస్తానని ఆయన భరోసా ఇచ్చారు.

(c) eenadu

తుని

•తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

8వ వార్డులో కార్యకర్త కుటుంబంతో ఎంపీ

తుని, న్యూస్‌టుడే: తుని నియోజకవర్గ పరిధిలో సమస్యలపై తక్షణం స్పందిస్తున్నామని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. పార్టీకోసం నిరంతరం శ్రమించిన కార్యకర్తల ఇళ్లకు వెళ్లి కలవాలని అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాలతో పట్టణంలోని 8వ వార్డుకు చెందిన ఆధికారి బాలాజీ ఇంటికి వచ్చామన్నారు. ఇంట్లోని కుటుంబసభ్యులతో ఆప్యాయంగా మాట్లాడి, చిన్నారులతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ముందు పనిచేసిన పార్టీ కార్యకర్తల భార్య వెన్నెల ఎంపీని కలిసి తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్లినా ఎలాంటి ఆర్థిక సహాయం అందలేదన్నారు.

మహిళలకు రక్షణ కల్పించాలంటూ ప్రదర్శన

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: తెనాలిలో ఫిబ్రవరి 20న జరిగే అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం(ఐప్వా) రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని మండలంలోని చింతలూరులో ర్యాలీ నిర్వహించారు. ఐప్వా నాయకులు బంటుతల్లి, నేరెళ్ళమ్మ, అపర్ణ, తదితరులు నాయకత్వం వహించారు. మహిళలపై దాడులు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. మహిళలపై దాడులు అరికట్టాలని డిమాండ్ చేశారు. గ్రామంలోని అంబేడ్కరు బొమ్మ కూడలి నుంచి ప్రధాన రహదారి మీదుగా ర్యాలీ సాగింది.

చింతూరులో ర్యాలీ..

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066

ఉ. 10 - మ. 1

కాలువలు నిర్మించాలి

సమస్య: సీతంపేట గ్రామంలో కాలువలు లేక వాడకపు నీరు రహదారులపై చేరి బురదగా మారుతుంది. – అప్పారావు, స్థానికుడు

సమాధానం: గ్రామంలో కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు విడుదల కావాల్సి ఉంది. తాత్కాలికంగా సమస్యను పరిష్కరిస్తాం. – చాందినీ, కార్యదర్శి, సీతంపేట

న్యూస్‌టుడే, శంఖవరం

వ్యర్థాలను తరలించరూ..!

సమస్య: వేమవరం పాఠశాల పరిసరాలలో చెత్తకుప్పలు పేరుకుపోయాయి. దీంతో పందులు, కుక్కలు చేరి చిందర వందర చేస్తున్నాయి. – విజయ్, గ్రామస్థుడు

సమాధానం: పంచాయతీ సిబ్బందికి తెలియజేసి చెత్తకుప్పలు తీయిస్తాం. – అప్పారావు, పంచాయతీ కార్యదర్శి

న్యూస్‌టుడే, తొండంగి

కాకినాడ పంపేద్దాం..!

ప్రత్తిపాడు సీహెచ్‌సీలో అరకొరగా వైద్యసేవలు

న్యూస్‌టుడే-ప్రత్తిపాడు

ప్రత్తిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం ఆసుపత్రి జిల్లాలో కీలకమైనది. జాతీయ రహదారిపై ఎర్రవరం నుంచి కత్తిపూడి లోపు ఎక్కడ ప్రమాదం జరిగినా అత్యవసర వైద్యానికి ఇక్కడికే వస్తారు. ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాల్లోని ఆరు మండలాల పేదలకు ఇదే దిక్కు. అన్ని వసతులతో చూడటానికి పెద్ద ఆసుపత్రిలా ఉన్నా.. స్థాయికి తగ్గ సేవలు అందడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగితే ప్రాణాపాయస్థితిలో ఉన్నవారినే కాదు.. సాధారణ గాయాలు అయిన వారిని కూడా కాకినాడ జనరల్ ఆసుపత్రికి (జీజీహెచ్) రిఫర్ చేస్తున్న పరిస్థితి ఉంది. తప్పనిసరి కేసులు సరే.. మెడికో లీగల్ కేసు (ఎంఎల్‌సీ) అంటే వదిలించుకుంటే [illegible] ఉంటుందని పోలీసు వర్గాల్లోనూ వినిపిస్తోంది.

సౌకర్యాలు ఉన్నా..

50 పడకల ఆసుపత్రిగా స్థాయి పెరిగిన ఈ సీహెచ్‌సీలో బ్లడ్ స్టోరేజి, ఆక్సిజన్ ప్లాంట్‌తో సహా అన్ని సౌకర్యాలు ఉన్నాయి. ఎముకల వైద్యుడు, అనస్థీషియన్, ఈఎన్‌టీ, కంటి వైద్యుడు, మరో ఇద్దరు వైద్యులు ఉన్నారు. అత్యవసర మందులకు కొరత లేదు. గాయాలతో వచ్చినవారిని వీలైనంత త్వరగా రిఫర్ చేయాలనే తపనతోనే ఉంటున్నారని పలువురు పేర్కొంటున్నారు. మెరుగైన వైద్యానికి అంటూ కాకినాడ జీజీహెచ్‌కు రిఫర్ చేయడం పరిపాటిగా మారింది. ఇటీవల కత్తిపూడిలో ఆటో, టిప్పర్ ఢీకొన్న ఘటనలో 13 మంది ఆసుపత్రికి రాగా తీవ్రగాయాలై మెరుగైన వైద్యం అవసరమైన వారితో సహా అందరినీ కాకినాడ తరలించారు. గత మూడు నెలల్లో ఆసుపత్రికి వచ్చిన దాదాపు అన్నీ కాకినాడకు రిఫర్ చేసినవే కావడం గమనార్హం.! ఎక్సరే తదితర సదుపాయాలు ఎంఎల్‌సీ కేసుల విషయంలో అందుబాటులో ఉండని పరిస్థితి ఉంటోంది. కాయకల్ప అవార్డును అందుకొని రాష్ట్రంలోనే ఉత్తమ సీహెచ్‌సీగానూ ఎంపికైన ప్రత్తిపాడు సీహెచ్‌సీలో పట్టణాల్లో దొరికే 'మెరుగైన వైద్యాన్ని' అందుబాటులో ఉంచాలని పలువురు కోరుతున్నారు.

కత్తిపూడి వద్ద ప్రమాదంలో క్షతగాత్రులను తరలిస్తున్న అంబులెన్స్

తూకంలో తేడా.. ఫోన్ చేయండి..!

న్యూస్‌టుడే, తుని

మీ కోసం

మార్కెట్‌లో నిత్యం మనకు ఎదురయ్యే సమస్య తూకంలో తేడాలు, ఎమ్మార్పీ కన్నా ఎక్కువ, గడువు ముగిసిన వస్తువులు అమ్మడం.. ఇలా విక్రయాలు చేస్తున్న వారి ఆట కట్టించాలని ప్రభుత్వం టోల్ ఫ్రీ నంబర్లను అందుబాటులోకి తెచ్చింది. ● మనం కొనే ఏ వస్తువైనా తక్కువ కొలత, తూకం ఉన్నట్లు గమనిస్తే తక్షణం 1100కు లేదా 1967 నంబర్లకు ఫోన్ చేయాలని తూనికలు, కొలతలశాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్యాకింగ్ చేసి అమ్ముతున్న వస్తు, సామగ్రిపై తయారీదారు వివరాలు, తేదీ, గడువు, ఎమ్మార్పీ, నికర బరువు వంటి సమాచారం తప్పనిసరిగా ఉండాలి. ఆయా కంపెనీల ద్వారా ప్యాకింగ్ చేసి వచ్చిన ఆయా తినుబండారాలు, ఇతర వస్తువులపై ఎమ్మార్పీ ధర, గడువు తేదీ వంటివి మళ్లీ స్థానిక వ్యాపారులు స్టిక్కర్లుగా అతికించడం కూడా తప్పే.

పూడిక తీశారు..!

స్పందనకు వందనం

జగ్గంపేట గ్రామీణం: రాజపూడిలో ప్రధాన రహదారి మీదుగా ఉన్న మురుగు కాలువలో పూడికలు పేరుకుపోవడంతో నీరుపారని పరిస్థితి నెలకొంది. కల్వర్టు వద్ద మురుగు నీరు తిష్ఠవేయడంతో దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. సర్పంచి విష్ణుమూర్తి దృష్టిసారించి కాలువలో పేరుకుపోయిన పూడికలు తొలగింపు చర్యలు చేపట్టారు.

మార్చి నెలాఖరుకు లక్ష్యాలు పూర్తిచేయాలి

గండేపల్లి, న్యూస్‌టుడే: మార్చి నెలాఖరుకు నిర్దేశించిన పనుల లక్ష్యాన్ని ప్రతి గ్రామంలో పూర్తిచేయాలని జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు అడపా వెంకటలక్ష్మి అన్నారు. గండేపల్లిలో 2024-25 ఏడాది 18వ విడత సామాజిక తనిఖీకి పీడీ హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ.. మండలంలోని 18 గ్రామ పంచాయతీల్లో 1158 పనులను రూ. 16.53 కోట్లు ఖర్చు చేసినట్లు గుర్తించామన్నారు. ప్రతి గ్రామంలో పుష్కర, చెరువు గట్లుపై వేసిన మొక్కలు కనిపించడంలేదని ఆడిట్ సిబ్బంది తెలియజేశారన్నారు. రూ. 4 వేలు జరిమానా విధించామన్నారు. ఏపీడీ భాను ప్రకాష్, ఎంపీడీవో హరికృష్ణసత్యరెడ్డి, ఏపీవో కృష్ణంరాజు సిబ్బంది పాల్గొన్నారు.

సామాజిక తనిఖీలో పీడీ, సిబ్బంది

ఆసుపత్రుల్లో సేవా కార్యక్రమాలు

తొండంగి, కోటనందూరు, తుని గ్రామీణం, తుని పట్టణం,న్యూస్‌టుడే: ఎమ్మెల్యే యనమల దివ్య పుట్టిన రోజు వేడుకలు సోమవారం తెదేపా నేత యనమల రాజేష్ ఆధ్వర్యంలో తొండంగిలో నిర్వహించారు. తొండంగి, కేపీపురం తదితర పీహెచ్‌సీల్లో గర్భిణులు, బాలింతలు, రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ చేశారు. తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి అన్నక్యాంటీన్ వద్ద అన్నదానాలు చేశారు. వివిధ ఆలయాల్లో పూజలు చేశారు. ● జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు యినుగంటి సత్యనారాయణ, పురపాలక ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి, నాయకులు బోడపాటి శ్రీను,మళ్ల గణేష్, కుసుమంచి సత్యనారాయణ, యల్లయ్యపేటలో కోడ వెంకటరమణ, కోటనందూరులో గాడి రాజుబాబు, అంకంరెడ్డి రమేష్, చింతంనీడి అబ్బాయి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దివ్య పుట్టినరోజు సందర్భంగా తునిలో అన్నదానం

ఆధ్యాత్మిక వైభవం

కిర్లంపూడి, న్యూస్‌టుడే: చిల్లంగి శ్రీనివాసనగర్‌లోని భూదేవి, శ్రీదేవి సమేత వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో శ్రవణా నక్షత్ర పూజలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో మూలవిరాట్‌లను అలంకరించారు. ఆలయకమిటీ ఆధ్వర్యంలో ప్రసాద వితరణ జరిగింది.

శంఖవరం: నెల్లిపూడి గ్రామంలో శివాలయం వద్ద సోమవారం భారీ అన్నదాన కార్యక్రమం జరిగింది. జనసేన మండల ఉపాధ్యక్షుడు తలపంటి అప్పారావు(బుజ్జి) తదితరులు ఉన్నారు. **రౌతులపూడి:** నందనవనంలో సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అన్నప్రసాద వితరణలో భక్తులు పాల్గొన్నారు. రౌతులపూడి శ్రీఉమారామలింగేశ్వరస్వామి ఆలయం, శృంగవరం, ఎం. చామవరంలో శ్రీఉమావర్ధిని నాగలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రాత్రి ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

చిల్లంగిలో అన్నపూర్ణాసమేత కాశీవిశ్వేశ్వరస్వామికి అలంకరణ

కిర్లంపూడి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి జాగరణ తరువాత రోజు పరమశివునికి ఇష్టమైన సోమవారం కావడంతో చిల్లంగిలోని అన్నపూర్ణా సమేత కాశీవిశ్వేశ్వరస్వామివారి ఆలయంలో వేకువ జామునుంచి స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. పంచామృతాభిషేకం, విభూదార్చన, గంధార్చనతో పాటు వివిధ రకాల పూజా ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయకమిటీ సభ్యులు, అర్చక బృందం ఆధ్వర్యంలో జరిగిన పూజాకార్యక్రమాలు అనంతరం స్వామి, అమ్మవార్లను సుందరంగా అలంకరించారు.

తుని గ్రామీణం: ఎస్. అన్నవరం గ్రామంలో కొలువుదీరిన శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం స్వామీవారి జన్మనక్షత్రం కావడంతో ఆలయ వేదపండితులు శాస్త్రోక్తంగా 108 కలశాలతో పంచామృతాభిషేక పూజలు చేశారు.

చిల్లంగిలో వేంకటేశ్వరునికి పూజలు

గోదావరిలో తులసిపత్రి

అన్నవరం, న్యూస్‌టుడే : అన్నవరం దేవస్థానంలో ఇటీవల నిర్వహించిన కోటి తులసి పూజ పత్రిని గోదావరిలో సోమవారం కలిపారు. ఈనెల 6 నుంచి 15 వరకు పదిరోజుల పాటు ఆలయ ప్రాంగణంలో కోటి తులసి పూజ వైభవంగా నిర్వహించారు. పూజకు వినియోగించిన పత్రిని అఖండ గోదావరిలో కలిపారు.

ఎస్.అన్నవరం వెంకన్న ఆలయంలో కలశాలకు పూజలు

నేత్ర వైద్య శిబిరంలో పరీక్షలు

కోటనందూరు: అల్లిపూడిలో ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. పీ4 పథకంలో భాగంగా ఎమ్మెల్యే దివ్య సూచనల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో 174 మందికి నేత్ర పరీక్షలు చేశారు. గాడి రాజుబాబు, అంకంరెడ్డి బుల్లిబాబు తదితరులు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

పీ4 కార్యక్రమ లక్ష్యాలను వివరిస్తున్న వైద్య సిబ్బంది

పేదల ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్లు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పేదప్రజలు, చిరువ్యాపారుల ఆకలితీర్చేందుకు అన్న క్యాంటీన్లు ఉపయోగపడుతున్నాయని తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు జీను మణిబాబు అన్నారు. ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద ఉచిత అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనాలు వడ్డించారు. మల్లేపల్లి గ్రామానికి రామకుర్తి అప్పారావు లక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం ఈరోజు పేదలకు అన్నదానం చేపట్టారు. నాయకులు పాల్గొన్నారు.

భోజనాలు వడ్డిస్తున్న జీను మణిబాబు తదితరులు

డ్రైనేజీలు నిర్మించేదెపుడు..!

గుర్రంపాలెం పలు వీధుల్లో మురుగు కాలువలు లేకపోవడంతో రోడ్లపై నీరు తిష్ఠవేస్తోంది. కూటమి ప్రభుత్వం నాయకులు దృష్టిసారించి డ్రైనేజీల నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

వేలంక రహదారికి మహర్దశ పట్టేనా..!

కిర్లంపూడి నుంచి వేలంక మీదుగా పెద్దనాపల్లి వెళ్లే రహదారి మరమ్మతులు పూర్తికాక ప్రయాణికులు, గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. గత వైకాపా పాలనలో ఐదేళ్లపాటు రోడ్డుకు కనీస మరమ్మతులు చేయలేదు. చిల్లంగి గ్రామశివారు నుంచి వేలంక మీదుగా పెద్దనాపల్లి జంక్షన్ వరకు సుమారు ఆరు కి.మీ. మేర రోడ్డు మొత్తం గోతులమయంగా మారింది. రోడ్డును అభివృద్ధి పరచాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

నన్ను చూడండి.. నాలా కాకండి..!

జాతీయ రహదారిపై అతివేగం, వాహనదారుల నిర్లక్ష్యం ప్రమాదాలకు కారణం. ఈమేరకు వాహనదారులకు అవగాహన కల్పించేందుకు జగ్గంపేట సీఐ వైఆర్‌కే శ్రీనివాస్, గండేపల్లి ఎస్సై శివనాగబాబు ప్రమాదాలకు గురైన వాహనాలను రహదారి మధ్యలో ఏర్పాటు చేశారు. మురారి శివారున, తాళ్లూరు దాబాల వద్ద ధ్వంసమైన కార్లను ప్రదర్శనగా ఉంచారు. వీటిని చూసైనా వాహనదారులు వేగనియంత్రణ పాటిస్తారని ఆశిస్తున్నారు. – న్యూస్‌టుడే, గండేపల్లి

నీటితొట్టె నిర్మించారు...పైపు వేయడం మరిచారు

తుని గ్రామీణ మండలం తిమ్మాపురం గ్రామంలోని జడ్పీ పాఠశాల సమీపంలో పశువుల దాహార్తిని తీర్చేందుకు ఉపాధి నిధులు వెచ్చించి పశువుల నీటితొట్టె నిర్మించారు. దానిపై నిధుల వినియోగం పథకం ప్రయోజనం తదితర వివరాలను రంగు పెయింటింగ్ వేయించారు. అయితే నీటితొట్టెకు నీళ్లను అందించే పైపులైను మరిచారు. దీంతో నిరుపయోగంగా ఉంది. లక్ష్యానికి అనుగుణంగా పనులు చేస్తే చేసిన ఖర్చుకు ప్రయోజనం ఉంటుంది. – న్యూస్‌టుడే, తుని గ్రామీణం

భారీ వాహనాలతో ఇబ్బందులు

తుని పట్టణంలోని పలు ప్రధాన రహదారుల్లో భారీ వాహనాలు ఎప్పుడుపడితే అప్పుడు వస్తుండటంతో ఇబ్బందులు పడుతున్నామని పలువురు వాపోతున్నారు. ఎస్పీ రోడ్డు, బెల్లపువీధి, బాలాజీ రోడ్డు తదితర ప్రాంతాల్లో లోడు లారీలు, వ్యానులు వంటివి తమ దుకాణాల ముందు గంటల తరబడి నిలిపివేయడంతో వ్యాపారాలు జరగడం లేదంటున్నారు. అన్‌లోడింగ్ ప్రక్రియ ఉదయం 9 గంటలలోపు, రాత్రి 8 తర్వాత ఉండేలా చూడాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తుని పట్టణం

సార్లంకలో షెడ్ల నిర్మాణ పనులు

రౌతులపూడి, న్యూస్‌టుడే: ఘోర అగ్నిప్రమాదానికి గురైన సార్లంకలో షెడ్డుల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఎమ్మెల్యే సత్యప్రభ, ఆర్డీవో శ్రీరమణి ఆదేశాల మేరకు గ్రామస్థుల సామాజిక అవసరాల నిమిత్తం వీటిని ఉపయోగించుకోనున్నారు. తహసీల్దార్ ఎస్వీనరేష్, సత్రం ఛైర్మన్ సోమరౌతు చంద్రమౌళి నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్నారు.

ముగిసిన కార్యశాల

గండేపల్లి: సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఈసీఈ విభాగంలో వర్క్‌షాపు సోమవారంతో ముగిసినట్లు డిప్యూటీ ప్రోఛాన్సలర్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆరురోజులుగా ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ అంశంపై విద్యార్థులకు అవగాహన కలిగించినట్లు తెలిపారు.

మాట్లాడుతున్న అధ్యాపకుడు

సాగునీటి కాలువ ఇలా... నీరు సాగేదెలా ?

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని తేటగుంట, తిమ్మాపురం, ఆపై తొండంగి మండలంలోని పలు చెరువులకు అనుసంధానంగా ఉన్న బిళ్లవాక సాగునీటి కాలువ పూడితో నిండిపోయింది. గత దశాబ్ధకాలం నుంచి ఈ కాలువలోని పూడిక తొలగించకపోడంతో తుప్పలు కాస్తా చెట్లుగా మారిపోవడం, చెత్తతో నిండిపోవడంతో వాగులు వంకల నుంచి వచ్చే నీరు ముందుకు సాగే పరిస్థితి లేకుండా పోయింది. దీంతో వర్షాలు వస్తే కొన్ని లోతట్టుప్రాంతాలు ముంపునకు గురికావడం విశేషం. పలు చెరువులకు అనుసంధానంగా ఉన్న ఈ కాలువలో పూడిక తీత పనులు చేపడితే రానున్న సీజన్‌లో పంటలకు మేలు జరుగుతుందని పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

తిమ్మాపురంలో సాగునీటి కాలువ దుస్థితి

అధిక లోడు .. ప్రమాదాలు చూడు

గండేపల్లి, న్యూస్‌టుడే: రోడ్డెక్కాక వాహనదారులు నిబంధనలు, చట్టాలను అనుసరించాలి. వాహనాలపై పరిమితికి మించి ఎక్కువమంది ఎక్కడం, అధిక బరువులు, ఎత్తువేసి వెళ్లడం వంటి వాటి వలన ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారు. ఇలా చేసే కొందరి తప్పిదాల వలన మరికొందరు ప్రమాదాల బారినపడి కుటుంబాలకు దూరమవుతున్నారు.

అధిక లోడుతో ప్రయాణిస్తున్న వాహనాలు

ఉల్లంఘిస్తే జరిమానాలు

వాహనాలు పరిమితికి మించి ఓవర్‌లోడుతో వెళ్తే మోటర్ వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించడం, వాహనాలు సీజ్ చేయడం, డ్రైవింగ్ లైసెన్స్‌లు, పర్మిట్‌లు రద్దు చేయడం వంటి చర్యలు తప్పవని తెలిసినా వాహనదారుల్లో భయం లేదు. రోడ్లపై అధిక బరువులు వేసుకుంటూ, అధిక ఎత్తుతో వాహనాలు ప్రయాణిస్తున్నాయి.

చట్టంలో ఉందిలా..

ద్విచక్ర వాహనాలపై అధిక బరువు ఉన్న సంచులు ఇష్టానుసారం తగిలించడం, ముగ్గురేసి ప్రయాణించడం వంటి చర్యలు వలన ప్రమాదం. ఆటోలపై డ్రైవర్‌తో కలిపి నలుగురు వరకు ప్రయాణించాలి. కాని పది నుంచి 15 మంది వరకు ఎక్కరాదు. వ్యాన్‌లు, లారీలైతే ఎన్‌హెచ్‌పై ఇష్టానుసారం అధిక లోడులతో ప్రయాణిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నాయి..

పరిమితి దాటితే కేసులు

ఏ వాహనాలైన అధిక ఎత్తుతో లోడు వేస్తే కేసులు, పరిమితికి మించి బరువు వేస్తే ఓవర్‌లోడు కేసులు కడతాం. ద్విచక్ర వాహనాలపై ముగ్గురేసి ప్రయాణిస్తే ట్రిబుల్ రైడింగ్ కేసులు కడతాం.

– కె.ప్రసాద్. ఎంవీఐ, పెద్దాపురం.

నల్ల బ్యాడ్జీతో నిరసన తెలుపుతున్న వీఆర్వోలు

పనిభారం తగ్గించాలని వీఆర్వోల నిరసన

కోటనందూరు, ఏలేశ్వరం, న్యూస్‌టుడే: పని భారం తగ్గించాలని కోరుతూ కోటనందూరు మండల వీఆర్వోలు స్థానిక మండల రెవెన్యూ కార్యాలయం దగ్గర నల్ల బ్యాడ్జీలు ధరించి సోమవారం నిరసన చేపట్టారు. ఏ జాబ్ చార్ట్ ప్రకారం విధులు నిర్వహించాలో తమకు స్పష్టత లేదని ఓ ప్రకటనలో తెలిపారు. వర్క్ టు రూల్ అమలు తదితర డిమాండ్లు చేశారు. కె.సూర్యనారాయణ, క్రి సత్యనారాయణ, వి.సూర్యనారాయణ తదితరులు నిరసన తెలిపిన వారిలో ఉన్నారు. ● పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఏలేశ్వరంలో గ్రామ రెవెన్యూ అధికారులు సోమవారం ధర్నా చేశారు. సంఘ నాయకులు అవసరాల కిశోర్, కొట్టేటి సత్యారావు, వాసు, మణికంఠ, శ్రీనివాస్ తదితరుల నాయకత్వం వహించారు. రెవెన్యూ, జీఎస్‌డబ్ల్యుఎస్ అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం వల్ల వీఆర్వోల జాబ్ చార్టు తీవ్ర ఒత్తిడిని పెంచుతోందని, సెలవులు ఉండని పరిస్థితి ఉంటోందన్నారు. అనారోగ్యం పాలవ్వడంతో పాటు గుండెపోటుకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

కిర్లంపూడి: నియోజకవర్గంలో అనేక దీర్ఘకాలిక సమస్యలు వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని బూరుగుపూడి మాజీ సర్పంచి పాటంశెట్టి సూర్యచంద్ర అన్నారు. ఆయన మాట్లాడుతూ.. పుష్కర, ఏలేరు కాలువల ఆధునికీకరణ, కిర్లంపూడి, గండేపల్లిలో డిగ్రీ కళాశాలల ఏర్పాటు తదితర సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే నెహ్రూ కృషిచేయాలని కోరారు.

పరీక్షలకు సిద్ధం కావాలి

సామర్లకోట: పదోతరగతి విద్యార్థులు ఆత్మవిశ్వాసం, ఏకాగ్రతతో పరీక్షలకు సిద్ధం కావాలని ఎంఈఓ లక్ష్మీతులసి అన్నారు. సోమవారం పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో సమావేశం నిర్వహించారు.

నిలిచిన నిర్మాణాల పరిశీలన

రౌతులపూడి, న్యూస్‌టుడే: రౌతులపూడి సీహెచ్‌సీలో నిలిచిన అభివృద్ధి పనుల నిర్మాణాలను ఏపీఎంఎస్ ఐడీసీ డీఈ చక్రవర్తి సోమవారం పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. వాటిని పూర్తిచేయకుండా అసంపూర్తిగా వదిలేశారు. నిలిచిన నిర్మాణాలపై ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి ఉమామహేశ్వరరెడ్డితో చర్చించారు.

లయన్స్‌క్లబ్ విజన్ వితరణ

సర్పవరం: కాకినాడ గ్రామీణం సర్పవరం జంక్షన్‌లో సోమవారం లయన్స్ క్లబ్ విజన్ ప్రతినిధి టి.శంకరి సౌజన్యంతో దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు నిత్యావసర సరకులు అందించారు. క్లబ్ కోశాధికారి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

శిథిల మార్గాలు.. కానరాని రక్షణ చర్యలు

జగ్గంపేట గ్రామీణం, తొండంగి. న్యూస్‌టుడే: జె.కొత్తూరు నుంచి బలభద్రపురం వెళ్లే మార్గంలో వంతెనపై రక్షణ చర్యలు లేకపోవడంతో ప్రమాదాన్ని తలపిస్తుంది. ఇటీవల రోడ్డు పునర్నిర్మాణం చేపట్టగా పంట కాలువలు ఉన్న ప్రాంతాల్లో ఎటువంటి రక్షణ చర్యలు చేపట్టలేదని స్థానికులు వాపోతున్నారు. తారురోడ్డు వేసి నాలుగు నెలలు కావస్తున్నా రోడ్డుకు ఇరువైపులా బెర్మలు వేయకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ●తొండంగి మండలం గొర్సపాలెం నుంచి కోదాడ వెళ్లే దారిలో జమ్మేరు కాలువపై ఉన్న వంతెన రక్షణ గోడలు శిథిలమయ్యాయి. ఈ వంతెన మీదుగా నిత్యం వాహనాలు, ప్రయాణికులు, పాఠశాల బస్సులు రాకపోకలు సాగిస్తాయి. ఏ మాత్రం ఆదమరిచినా కాలువలోకి దూసుకెళ్లే ప్రమాదం ఉంది. అధికారులు స్పందించి రక్షణగోడలు నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

తొండంగి: జమ్మేరు కాలువపై రక్షణ గోడ లేని వంతెన

జె.కొత్తూరు-బలభద్రపురం మార్గంలో ప్రమాదకరంగా కల్వర్టు

గుర్తుతెలియని వ్యక్తి మృతి

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: వాహనం ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన ఏలేశ్వరం మండలం పేరవరం రోడ్డులో సోమవారం తెల్లవారుజామున జరిగింది. గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని ప్రత్తిపాడు సీహెచ్‌సీకి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడని పోలీసులు తెలిపారు. మృతుడి (సుమారు 50 ఏళ్లు) వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు. ఎస్సై రామలింగేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

ఈనాడు కర్ణాటక

మంగళవారం ఫిబ్రవరి 17, 2026 5

జన జాతర



చారిత్రక హుబ్బళ్లి సిద్ధారూఢ మఠం ప్రధాన వీధిలో సోమవారం బ్రహ్మరథోత్సవం నిర్వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షలాది మంది భక్తులు కదలివచ్చి వేడుకల్లో పాల్గొన్నారు. శివరాత్రి నేపథ్యంలో ఈ వేడుకలు భక్తి ప్రపత్తులతో కొనసాగించారు. - న్యూస్‌టుడే, హుబ్బళ్లి

కళా రాజసానికి తెర

హంపీ వేదికగా మూడు రోజులపాటు కొనసాగిన విజయనగర ఉత్సవాలకు ఆదివారం అర్ధరాత్రి తెరపడింది. సోమవారం ఉదయం నుంచి వివిధ వేదికలను తొలగించడం ప్రారంభించారిలా. - న్యూస్‌టుడే, హొసపేటె

కాలువలో పడి తండ్రీకొడుకుల మృతి

బీదర్, న్యూస్‌టుడే : కారంజ ఆనకట్ట కాలువలో పడి విశ్వనాథ (50), ఆయన కుమారుడు అమరేశ (23) కన్నుమూశారు. హుళిఖేడ్ (బి) గ్రామానికి చెందిన వీరిద్దరూ బాల్కి తాలూకా బ్యాలహళ్లి గ్రామ వద్ద సిమెంటు లోడు దించి, కాళ్లు, చేతులు కడుక్కునేందుకు కాలువ వద్దకు వచ్చారు. అమరేశ్ కాలు జారి నీటిలో కొట్టుకుపోతుండగా, అతన్ని రక్షించే ప్రయత్నంలో విశ్వనాథ కూడా నీటి మునిగి మరణించారు. అగ్నిమాపకశాఖ సిబ్బంది సహకారంతో మృతదేహాలను వెలికి తీశారు.

గోతిని తప్పించబోయి మహిళ దుర్మరణం

మారతహళ్లి, న్యూస్‌టుడే : ఆడుగోడి బాష్ కంపెనీ సమీపంలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో అమల (49) అనే మహిళ మరణించారు. తన ద్విచక్ర వాహనంపై వెళుతూ, రహదారిపై ఉన్న గుంతను తప్పించే ప్రయత్నంలో అదుపుతప్పి పడిపోయారు. వెనుక నుంచి వస్తున్న టిప్పర్ ఆమె పైనుంచి వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స కోసం ఆసుపత్రికి తరలించేలోగా ఆమె కన్నుమూశారు.

జాగరణకు వెళ్తూ.. చిన్నారి విషాదాంతం

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : కేఆర్‌పురం సమీపంలోని హొలెహళ్లి రహదారిలో ఆదివారం రాత్రి సంభవించిన రోడ్డు ప్రమాదంలో త్రిశూల్ అనే రెండేళ్ల బాలుడు కన్నుమూశాడు. శివరాత్రి జాగరణలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి తల్లిదండ్రులతో కలిసి బైకుపై వెళ్తున్న సమయంలో వారి వాహనం అదుపుతప్పి కిందపడిపోయింది. ఒక వైపు పడిపోయిన త్రిశూల్‌పై నుంచి వెనుకగా వస్తున్న కారు వెళ్లడంతో అతను అక్కడికక్కడే మరణించారు. రహదారి పక్కన సగం చేసిన పనులకు సంబంధించి మట్టి, ఇసుక రహదారిపై ఉండడంతో వారి వాహనం అదుపు తప్పి పడిపోయిందని స్థానికులు తెలిపారు.

ప్రాణం తీసిన చెట్టుకొమ్మ

శివమొగ్గ, న్యూస్‌టుడే : జీవాలకు ఆకుల కోసం అడవిలో చెట్టెక్కి కొమ్మలు నరుకుతున్న సమయంలో మర్మాంగానికి కొమ్మ తగిలి హేమంత్ (27) అనే యువకుడు మరణించాడు. ఆనందపుర ఉళ్లూరు బ్రాహ్మణ మంచలె గ్రామానికి చెందిన హేమంత్ చెట్టు కొమ్మ నరుకుతుండగా, ఒక కొమ్మ మర్మావయానికి బలంగా తగలడంతో అదుపుతప్పి కింద పడిపోయాడు. కొందరు పశువుల కాపర్లు అతడ్ని చూసి చికిత్స కోసం సాగరలోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. మెరుగైన చికిత్సకు మంగళూరుకు తరలిస్తుండగా మార్గమధ్యంలో కన్నుమూశాడు. ఆనందపుర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఉచ్చులో చిక్కి పులి విలవిల

చామరాజనగర, న్యూస్‌టుడే : గుండాల్ జలాశయం సమీపంలో నీటిలో పడి మరణించిన ఒక మగపులిని అటవీశాఖ అధికారులు సోమవారం గుర్తించారు. సుమారు ఏడేళ్ల ఈ మగపులి ఉచ్చులో పడి తప్పించుకునే ప్రయత్నంలో నీటిలో నడి కొట్టుమిట్టాడి మరణించిందని అనుమానిస్తున్నామని అధికారులు చెప్పారు. అటవీ శాఖ ఉన్నతాధికారులు, పశు వైద్య అధికారితో కలిసి పులిని పరిశీలించారు.

భైరతి విచారణ కొనసాగింపు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : రౌడీషీటరు శివప్రకాశ్ అలియాస్ బిక్లు శివ హత్య కేసులో ఎమ్మెల్యే భైరతి బసవరాజ్‌ను సీఐడీ పోలీసులు సోమవారం విచారించారు. తనకు- హత్యకు ఎటువంటి సంబంధం లేదని, శివ కుటుంబంతో మొదటి నుంచి కొన్ని భూవివాదాలు ఉన్నాయని బసవరాజ్ వివరించినట్లు సమాచారం. హత్య చేయించే అవసరం తనకు లేదని, హంతకులతోనూ లావాదేవీలు లేవని డీవైఎస్పీ గౌతమ్ నేతృత్వంలోని అధికారులకు ఆయన బదులిచ్చినట్లు సమాచారం. మరోవైపు బసవరాజ్ ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బెయిలు ఇవ్వాలని కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తున్నామని ఆయన తరపు న్యాయవాదులు తెలిపారు.

కార్మికుడ్ని కడతేర్చిన ఏనుగు

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : హుణసేహళ్లి సమీపంలోని పుర గ్రామంలో ఓ తోట పక్కగా వెళుతున్న యల్లప్ప (45) అనే కార్మికునిపై అడవి ఏనుగు దాడి చేసింది. దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితుడు అక్కడికక్కడే కన్నుమూశాడు. హావేరి జిల్లా హానగల్ సమీపంలోని తిరువళ్లికి చెందిన యల్లప్ప కొద్ది రోజులుగా పుర గ్రామంలో నిర్మాణ కార్మికునిగా పని చేస్తున్నాడు. కొద్ది రోజుల కిందట ఇదే ప్రాంతంలో శికారిపురకు చెందిన ఒక కార్మికునిపై ఏనుగు దాడి చేసి గాయపరచింది. ఏనుగును బంధించేందుకు చర్యలు చేపట్టామని అటవీ శాఖ స్థానిక అధికారులు తెలిపారు.

విదేశీ పర్యటన మర్మమేమిటో?

నేడు ఆస్ట్రేలియాకు 27 మంది ఎమ్మెల్యేలు

ఈనాడు, బెంగళూరు

ఎవరికి వారే సిద్ధు- డీకే

రాష్ట్రంలో నాయకత్వ మార్పుపై చర్చ కొనసాగుతుండగానే ఎమ్మెల్యేల బృందం విదేశీ పర్యటన ఆసక్తి రేకెత్తిస్తోంది. సాధారణంగా మంత్రులకు విదేశీ పర్యటన కొత్తేమీ కాకున్నా పదుల సంఖ్యలో ఎమ్మెల్యేలు మూకుమ్మడిగా విదేశాలకు వెళ్లటం.. అందులోనూ రాజకీయం వేడెక్కిన వేళ పర్యటనే సర్వత్రా చర్చకు తెరలేపుతోంది. ఓసారి వ్యక్తిగతమని, మరోసారి శాఖల పనుల మీద విదేశాలకు వెళ్తున్నట్లు ఆయా ఎమ్మెల్యేలు చెబుతున్నా వారి వాదనల్లో స్పష్టత లేకపోవటం ఆశ్చర్యకరం.

వెళ్తోంది కొందరేనా?

రాష్ట్ర పశుసంవర్ధక మంత్రి వెంకటేశ్ నేతృత్వంలో దాదాపు 40మంది ఎమ్మెల్యేలు విదేశీ పర్యటనకు వెళ్తున్నట్లు వారం క్రితం వార్తలు వినిపించాయి. వీరు టికెట్లు బుకింగ్ చేసుకున్న ప్రకారం మంగళవారం(నేడు) రాత్రి ఆస్ట్రేలియాకు వెళ్లనున్నారు. కానీ చివరి నిమిషంలో వీరిలో కొందరు ప్రయాణాన్ని రద్దు చేసుకున్నట్లు తెలుస్తోంది. సోమవారం రాత్రి వరకు అందిన సమాచారం ప్రకారం 27మంది ఎమ్మెల్యేలు విదేశాలకు వెళ్తున్నట్లు తెలిసింది. టికెట్లు రద్దు చేసుకున్నవారిలో కొందరు అధిష్ఠానం నుంచి ఏదైనా సమస్య ఎదురవుతుందని భయపడగా, మరికొందరు వ్యక్తిగత కారణాలతో ప్రయాణాన్ని విరమించుకున్నారు. మొత్తంగా విదేశాలకు వెళ్తున్నవారిలో అత్యధికులు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్తుండగా కొందరు వ్యవసాయం, పశు సంవర్ధకశాఖలో అధ్యయనాల కోసం వెళ్తున్నట్లు చెబుతున్నారు. ఎవరెవరు విమానాలెక్కనున్నారో మంగళవారం స్పష్టత రానుంది.

అధిష్ఠానంపై గురి..

సీఎం, డీసీఎం శిబిరాలు మినహాయించి మిగిలిన సీనియర్లు అధిష్ఠానం సూచన, ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నారు. వీరిలో ఒకరు బీకే హరిప్రసాద్ మంగళవారం మాట్లాడుతూ అధిష్ఠానం రాష్ట్రంలోని పరిస్థితులను ఓ కంట కనిపెడుతోంది. అధిష్ఠానమేమీ అసహాయకంగా లేదు. సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీలు సమయం వచ్చినప్పుడు సరైన నిర్ణయం తీసుకోగలరని ప్రకటించారు. ఇక ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రులిద్దరూ సమర్థులే. ముఖ్యమంత్రి సర్కారుకు ఇంజిన్ కాగా, డీకే శివకుమార్ పార్టీకి ఇంజిన్ లాంటివారు. వీరిద్దరూ ఒకే పట్టాలపై ప్రయాణించే వీలులేదన్నారు. వీరిద్దని సమన్వయ పరచాల్సిన బాధ్యత అధిష్ఠానం ఉందన్నారు. ఇదే సమయంలో అధిష్ఠానం సృష్టించని గందరగోళాన్ని వారెందుకు నివారించాలని ఎదురు ప్రశ్నవేశారు. ఈ రాజకీయ పరిణామాలపై ఎమ్మెల్యేలు చేస్తున్న బహిరంగ వ్యాఖ్యలపై మంత్రి హెచ్‌సీ మహదేవప్ప చేసిన వ్యాఖ్య ఒకటి విమర్శలకు తావిచ్చింది. సుప్రీం కోర్టు ..వీధి కుక్కలను కట్టివేయాలని ఆదేశించిందని ఎమ్మెల్యేలు ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో అధిష్ఠానం సరైన నిర్ణయం తీసుకోవాలని ఎమ్మెల్యేలు ఎలా చెబుతారని ఎదురు ప్రశ్న వేశారు.

రాజకీయ దుమారం..

రాష్ట్ర ఖజానాలో చిల్లిగవ్వలేని సమయంలో కోట్లు ఖర్చుపెట్టి విదేశాలకు వెళ్లటం ఎందుకన్న విమర్శ విపక్షాల నుంచి ఎదురవుతోంది. ఇలా వెళ్తున్న వారిలో అత్యధికులు ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మద్దతుదారులే కావటంతో ఆయన పీఠంపై కన్నేసిన ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు ఈ విషయం తెలియకపోవటం ఆసక్తికరమే. వీరంతా ఎందుకు విదేశాలకు వెళ్తున్నారో తనకు తెలియదని డీకే ఇటీవల చెబుతున్నారు. మరోవైపు ఇంకొందరు ఎమ్మెల్యేలు గోవాలో 40కిపైగా హోటల్ గదులు బుకింగ్ చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇలా గోవాకు వెళ్తున్నవారంతా డీకే మద్దతుదారులని సమాచారం. వీరంతా మంత్రి లక్ష్మీ హెబ్బాళ్కర్ సోదరుడు ఎమ్మెల్సీ చెన్నరాజ హట్టిహొళి నేతృత్వంలోనే రిసార్టులకు వెళ్తున్నట్లు తెలుస్తోంది. ఈయన ఇటీవలే డీకే శివకుమార్ ఈసారే ముఖ్యమంత్రి కావాలని డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.

సుబ్బారెడ్డి ఎన్నిక చెల్లదు

ప్రకటించిన హైకోర్టు

సుబ్బారెడ్డి

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : చిక్కబళ్లాపుర జిల్లా బాగేపల్లి ఎమ్మెల్యే ఎస్ఎన్ సుబ్బారెడ్డి ఎన్నిక చెల్లదని ఉన్నత న్యాయస్థానం సోమవారం ప్రకటించింది. ఇదే సమయంలో ఆ ఎన్నికల్లో ఓడి, రెండో స్థానంలో నిలిచిన భాజపా అభ్యర్థి సి.మునిరాజు ఎన్నికైనట్లు ప్రకటించేందుకు న్యాయమూర్తి నిరాకరించారు. సుబ్బారెడ్డి ఎన్నిక చెల్లదన్న ఆదేశాలను ఎన్నికల కమిషన్, శాసనసభ కార్యదర్శికి పంపించాలని జస్టిస్ ఎంజీఎస్ కమల్ ఆదేశించారు. సుబ్బారెడ్డి ఎన్నికను రద్దు చేయాలని కోరుతూ మునిరాజు ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సుబ్బారెడ్డి గతంలో స్వతంత్ర అభ్యర్థిగానూ విజయం సాధించారు. గత ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారన్న ఆరోపణలు రుజువు కావడంతో సుబ్బారెడ్డి ఎన్నికను రద్దు చేస్తూ న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. గత ఏడాది జులైలో సుబ్బారెడ్డి నివాసాలు, కార్యాలయాలపై దాడులు జరిగాయి. అక్రమ ఆస్తులు, విదేశాల్లోని పలు సంస్థల్లో మదుపు చేశారన్న ఆరోపణలపై నిర్వహించిన దాడుల్లో కీలక విషయాలు వెలుగు చూశాయి. ఆయన మలేసియా, హాంగ్‌కాంగ్, సింగపూర్, జర్మనీ తదితర దేశాల్లో పెట్టుబడులు పెట్టారన్న ఆరోపణలపై దాడులు జరిగాయి. తానంటే గిట్టని వారే ఈ ఆరోపణలు చేస్తున్నారని సుబ్బారెడ్డి ఖండించారు. ఈడీ దాడుల కేసు కూడా విచారణ దశలోనే ఉందని గుర్తుచేశారు. ఇప్పుడు ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు సుబ్బారెడ్డి, ఆయన అభిమానులు, పార్టీ స్థానిక కార్యకర్తలను నిరాశలో ముంచివేసింది.

ఆర్థిక న్యాయమేదీ?

అల్పసంఖ్యాకుల సంక్షేమానికి రానున్న రాష్ట్ర బడ్జెట్లో పెద్దపీట వేయాలని డిమాండు చేస్తూ బెంగళూరులోని స్వాతంత్ర్య ఉద్యానవనంలో భారత సామాజిక, ప్రజాతంత్ర పార్టీ (ఎస్‌డీపీఐ) కార్యకర్తలు సోమవారం నిర్వహించిన ధర్నా - న్యూస్‌టుడే, బెంగళూరు

'జేఈఈ మెయిన్స్'లో సాయితేజం!

విష్ణు సాయి తేజ

ఈనాడు, బెంగళూరు : బెంగళూరుకు చెందిన ఎ.విష్ణుసాయి తేజ జేఈఈ మెయిన్స్ సెషన్స్-1 పేపర్-1 పరీక్షలో దేశంలో 14వ ర్యాంకు సాధించాడు! విష్ణు సాయి తేజ 99.99 పర్సంటైల్‌తో రాణించాడు. సబ్జెక్టుల వారీగా ఫిజిక్స్‌లో 100, కెమిస్ట్రీలో 99.99, మ్యాథమేటిక్స్‌లో 99.97 పర్సంటైల్ పొందాడు. మొత్తం 43 మందికి జాతీయ ర్యాంకులు ప్రకటించగా కన్నడనాట విష్ణు సాయి తేజ మాత్రమే ఈ ర్యాంకుల్లో స్థానం పొందాడు. గతేడాది ఇదే పరీక్షలో ఒకరు (కుశాగ్ర గుప్త) మాత్రమే కర్ణాటక నుంచి వంద పర్సంటైల్ సాధించగా ఈసారి ఏ ఒక్క రాష్ట్ర విద్యార్థి కూడా వంద పర్సంటైల్ సాధించకపోవటం గమనార్హం. సోమవారం వెల్లడించిన ఈ ఫలితాల్లో 12 మంది మాత్రమే 100 పర్సంటైల్ సాధించగా 43మంది 99.99 పర్సంటైల్ సాధించారు. జనవరి 28, 29న ఈ పరీక్షలు నిర్వహించగా ఏప్రిల్ 2 నుంచి 9 వరకు సెషన్-2 పరీక్షలు నిర్వహిస్తారు. దేశవ్యాప్తంగా మొత్తం 25 ఐఐటీల్లో 17 వేల మందికి ఈసారి ప్రవేశాలు దక్కనుండగా .. దేశవ్యాప్తంగా 17వ ర్యాంకు పొందిన విద్యార్థికి ఐఐటీ సురత్కల్‌లో నేరుగా ప్రవేశం దక్కనుంది.

ఐఐఎస్‌సీ లక్ష్యం: విష్ణు సాయి తేజ

నాకు ఐఐటీ లేదా ఐఐఎస్‌సీలో చదవాలని ఉండేది. కంప్యూటర్ సైన్స్, ఏఐ ప్రత్యేకతల్లో చదవాలన్నది లక్ష్యం. ఎక్కువగా మాక్ టెస్టులు రాయటం వల్ల మంచి ర్యాంకు వచ్చింది. నాన్న రవికుమార్ గ్లోబల్ ఇంజినీరింగ్ హెడ్ కాగా తల్లి పల్లవి ఎంబీఏ పట్టభద్రురాలు. ఉదయం 8 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు చదివా. మధ్యలో క్రికెట్, యూట్యూబ్ చూస్తుంటా.

వాణిజ్య, పారిశ్రామిక సమస్యలపై దృష్టి

సమావేశంలో పాల్గొన్న సిద్ధరామయ్య, బసవరాజ రాయరెడ్డి, డాక్టర్ శాలిని రజనీష్

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సిద్ధరామయ్య వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, ప్రముఖులు, నిపుణులతో బడ్జెట్ సమావేశాలు కొనసాగిస్తున్నారు. విధానసౌధ సమావేశ మందిరంలో సోమవారం కర్ణాటక వాణిజ్య పరిశ్రమల సమాఖ్య (ఎఫ్‌కేసీసీఐ), చిన్నతరహా పరిశ్రమల సమాఖ్య (కాసియా), చలన చిత్ర వాణిజ్యమండలి, పీణ్యా పారిశ్రామికవేత్తల సమాఖ్య ప్రముఖులతో సమావేశమయ్యారు. తమ వ్యాపారాలకు సంబంధించిన అంశాలపై ఆయా సంఘాల ప్రముఖులు లిఖిత పూర్వకంగా వినతిపత్రాలు అందించారు. చిన్నతరహా పరిశ్రమల నిర్వాహకులు, వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. పారిశ్రామికవాడల్లో నెలకొన్న సమస్యలను ప్రస్తావించి, పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి ఆర్థిక సలహాదారుడు బసవరాజ రాయరెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ శాలిని రజనీశ్, అదనపు ప్రధాన కార్యదర్శి అంజుం పర్వేజ్, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి రితేష్ కుమార్‌సింగ్, ఎఫ్‌కేసీసీఐ అధ్యక్షురాలు ఉమారెడ్డి తదితరులు పాల్గొన్నారు. వాణిజ్య, పారిశ్రామిక సమస్యలపై దృష్టి సారించి, పరిష్కారానికే బడ్జెట్లో కీలక నిర్ణయాలు తీసుకుంటామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

సమస్యలను వివరిస్తున్న ఎఫ్‌కేసీసీఐ అధ్యక్షురాలు ఉమారెడ్డి

ఐదేళ్లలో స్వదేశీ వైమానిక యంత్రాలు!

☛ నిపుణులకు రాజ్‌నాథ్ సింగ్ దిశానిర్దేశం ☛ బెంగళూరులో డీఆర్‌డీఓ ప్రాజెక్టుల పరిశీలన

'కావేరి' యంత్రాలను పరిశీలిస్తున్న కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్

ఈనాడు, బెంగళూరు : విదేశాల్లో కేవలం 20 ఏళ్లకే ఏరో ఇంజిన్లను తయారు చేస్తున్నాయి. భారత్ స్వదేశీ ఇంజిన్ తయారీ కోసం ఇప్పటికే 20 ఏళ్లు పట్టింది. మరో ఐదేళ్లకు ఈ ఇంజిన్లు సిద్ధం చేయాలని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రక్షణ రంగ సంస్థల నిపుణులను ఆదేశించారు. ఆయన సోమవారం బెంగళూరులో డీఆర్‌డీఓ గ్యాస్ టర్బైన్ రీసెర్చ్ ఎస్టాబ్లిష్‌మెంట్ (జీటీఆర్‌ఈ) కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సంస్థ రూపొందిస్తున్న ప్రాజెక్టుల ప్రగతిని పర్యవేక్షించారు. ఇదే సమయంలో కావేరి ఇంజిన్ ఆఫ్టర్ బర్నర్ ఇంజిన్ పరీక్షను స్వయంగా పరిశీలించారు. ఏరో ఇంజిన్‌లో స్వదేశీ సాంకేతికత ద్వారానే రక్షణ రంగంలో స్వావలంబన సాధ్యమన్నారు. ఇప్పటికే స్వదేశీ అడ్వాన్స్‌డ్ హైథ్రస్ట్ క్లాస్ ఏరో ఇంజిన్ తయారీ కోసం జీటీఆర్‌ఈ ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ (ఈఓఐ) కుదుర్చుకుంది. మార్చి 26లోగా జీటీఆర్‌ఈతో కలిసి పని చేసే భారతీయ సంస్థల జాబితాను వెల్లడించాల్సి ఉందన్నారు.

- ప్రస్తుతం భారత్ ఐదో తరం ఏరో ఇంజిన్ల తయారీ చేపడుతోంది. మన ప్రయత్నాలు ఇంతటితో ఆగిపోకుండా ఆరో తరం ఇంజిన్ల తయారీపై దృష్టి సారించాలని రాజ్‌నాథ్ సింగ్ సూచించారు. ఇందు కోసం ఏఐ, అడ్వాన్స్ మెటీరియల్స్ వాడకాన్ని పెంచాలని సూచించారు. ఇదే సమయంలో ఐదో తరం ఇంజిన్ల తయారీలో ఆలస్యంపై మంత్రి అసహనాన్ని వ్యక్తం చేశారు. తేజాస్ ఎంకే1ఏలో ఉపయోగించే జీఈ ఎఫ్404 ఇంజిన్లు ఇంగ్లాండ్ తయారు చేస్తుండగా వీటి సరఫరా ఆలస్యం కావటంతో ఐఏఎఫ్ కార్యకలాపాలపై ప్రభావం చూపుతోందన్నారు. ఇంగ్లండ్, ఫ్రాన్స్‌లు ఏరో ఇంజిన్ల తయారీలో చాలా ముందున్నాయని గుర్తుచేశారు. ఈ దేశాలతో ఒప్పందాలు కొత్తతరం సాంకేతికతను వినియోగించటంతో పాటు ఆ దేశాలు ఎదుర్కొనే సవాళ్లను అర్థం చేసుకునేందుకు దోహదపడుతున్నాయని మంత్రి వివరించారు. వేగంగా మారుతున్న ఆర్థిక, రాజకీయ పరిస్థితుల్లో స్వదేశీ సాంకేతికతే సురక్షిత రక్షణ వ్యవస్థల ఏర్పాటుకు అవకాశం కల్పిస్తుందన్నారు. ఈ దిశగా ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌లో భారత రక్షణ వ్యవస్థల స్వావలంబనను ప్రపంచానికి పరిచయం చేసినట్లు మంత్రి తెలిపారు.

డీఆర్‌డీఓ అధికారులు, శాస్త్రవేత్తలతో సమావేశమైన రాజ్‌నాథ్ సింగ్

ప్రేమించలేదని.. బీరు సీసాతో దాడి

శివమొగ్గ : తన ప్రేమను అంగీకరించడం లేదని ఒక యువతి (23)పై స్వరూప్ (26) అనే యువకుడు బీరు సీసా పగులగొట్టి పొడిచాడు. తీవ్రంగా గాయపడిన బాధితురాలిని చికిత్స కోసం మణిపాల్ ఆసుపత్రిలో చేర్పించారు. యువతి చేతులు, గొంతు భాగంలో నిందితుడు పొడిచాడు. యువతి కుటుంబ సభ్యులు, బంధువులు కలిసి స్వరూప్‌పై దాడి చేసి, గాయపరిచారు. స్వరూప్‌ను తీర్థహళ్లిలోని జేసీ ఆసుపత్రిలో చేర్పించారు. తాలూకాలోని ఆల్మనె గ్రామానికి చెందిన యువతిపై, అదే గ్రామానికి చెందిన స్వరూప్ దాడి చేశాడు. తీర్థహళ్లి ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కొత్వాలు పేరిట నకిలీ ఖాతా

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్ సింగ్ పేరిట ఫేస్‌బుక్‌లో కొందరు వంచకులు నకిలీ ఖాతాను ప్రారంభించారు. కొందరికి సందేశాలను పంపించిన వంచకులు బ్యాంకు ఖాతాకు నగదు జమ చేయాలని కోరారు. దీన్ని గుర్తించిన సీమంత్ కుమార్ సింగ్ తక్షణమే నగర సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. గతంలో సీనియరు ఐపీఎస్ అధికారి అలోక్‌కుమార్ సింగ్‌ను కొందరు సైబర్ నేరగాళ్లు వంచించేందుకు విఫలయత్నం చేసిన విషయం తెలిసిందే.

న్యాయాలయాలకు బాంబు బెదిరింపు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : మడికేరి, దావణగెరె జిల్లా న్యాయస్థానాలు, ధార్వాడ హైకోర్టు కార్యాలయాల్లో బాంబులు పెట్టామని వచ్చిన ఈ-మెయిల్ కలకలాన్ని సృష్టించింది. సోమవారం మధ్యాహ్నం 12.30కి బాంబులు పేలిపోతాయని మూడు న్యాయస్థానాలకు వచ్చిన మెయిల్‌లో ఉన్నట్లు గుర్తించారు. సమాచారం అందుకుని వచ్చిన పోలీసులు, శ్వానదళ సిబ్బంది, బాంబు నిష్క్రియదళ నిపుణులు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులు, ఉద్యోగులు, సిబ్బందిని బయటకు పంపించి సోదాలు చేశారు. ఆ బెదిరింపులు ఉత్తుత్తివి అని చివరికి తేల్చారు. కొన్ని వారాల కిందట మైసూరు, బాగలకోటె తదితతర న్యాయస్థానాల్లోనూ బాంబులు పెట్టామని బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. ఆయా న్యాయస్థానాల అధికారుల ఫిర్యాదులతో పోలీసులు కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ధార్వాడ ఉన్నత న్యాయస్థానం వెలుపలకు వచ్చిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయ అధికారులకు పోలీసు రక్షణ

సాకేత్‌ను గుర్తించేందుకు అమెరికా పయనం

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : అమెరికా బర్కిలీ సమీపంలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో ఎంఎస్ చేస్తూ అనుమానాస్పదంగా కన్నుమూసిన సాకేత్ (22) మృతదేహాన్ని ఇక్కడకు తీసుకువచ్చే అవకాశం తక్కువని ఎమ్మెల్సీ, కర్ణాటకలోని ఎన్ఆర్ఐ ఫోరం ఉపాధ్యక్షురాలు ఆరతి కృష్ణ విచారం వ్యక్తం చేశారు. మృతదేహాన్ని ఇక్కడకు తీసుకువస్తే దర్యాప్తు మందగించే అవకాశం ఉందని వారు భావిస్తున్నారని చెప్పారు. సాకేత్ తండ్రి శ్రీనివాసయ్య, తల్లి అనుపమ అమెరికా వెళ్లి సరైన దర్యాప్తు జరగాలని అక్కడి అధికారులను కోరాలని నిర్ణయించుకున్నారని చెప్పారు. ఈ నెల 9న అదృశ్యం అయ్యేందుకు ఒక రోజు ముందుగా కూడా కుమారుడు తమతో మాట్లాడారని ఆ తల్లిదండ్రులు వివరించారు. సాకేత్ ఆత్మహత్య చేసుకోవలసిన అవసరం కూడా లేదని చెబుతున్నారని ఆరతి పేర్కొన్నారు. వారు అత్యవసర వీసా పొందేందుకు కావలసిన సహకారాన్ని అందిస్తున్నానని చెప్పారు. మరణించింది తమ కుమారుడు కాదని ఇప్పటికీ భావిస్తున్నారని తెలిపారు. అక్కడకు వెళ్లి మృతదేహాన్ని చూసేంతవరకు వారు దేన్నీ అంగీకరించే స్థితిలో లేరని ఆమె పేర్కొన్నారు.

ఓరబ్బీ.. ఇది బ్యాడగి డబ్బీ!

మంచి ధర పలికిన మిరపను చూపిస్తున్న రైతు

హావేరి, న్యూస్‌టుడే : బ్యాడగి రకం మిరపకు చక్కని ధర లభిస్తోంది. 'బ్యాడగి డబ్బీ' రకం మిరప క్వింటాల్ రూ.89 వేల ధర పలికింది. 'బ్యాడగి కడ్డి' రకం మిరప క్వింటాల్ రూ.69 వేల ధర పలికింది. బ్యాడగి ఎండు మిరప డబ్బీ రకం చరిత్రలోనే అధిక ధర దక్కించుకుంది. గదగ జిల్లా రోణ తాలూకా సవడి గ్రామానికి చెందిన రైతు విజయకుమార్ సజ్జనార్ తీసుకువచ్చిన ఆరు మూటల డబ్బీ రకం మిరపకాయలకు బ్యాడగి విపణిలో ఈ ధర పలికింది. ఈ ఏడాది మిరపను తక్కువ విస్తీర్ణంలో సాగు చేశారు. బ్యాడగి విపణికి సోమవారం 1.17 లక్షల టిక్కీల మిరప వచ్చింది. సగటున 46 వేల క్వింటాళ్ల మిరప తక్కువగా వచ్చిందని యార్డులోని వ్యాపారులు తెలిపారు.

చందన్ అంత్యక్రియలు పూర్తి

బెంగళూరు (గ్రామీణం): కెనడాలో దుండగుల తుపాకీ తూటాలకు కన్నుమూసిన టెకీ చందన్‌కుమార్ మృతదేహం త్యామగుండ్లుకు ఆదివారం చేరుకుంది. బంధువులు, స్నేహితులు నివాళి అర్పించేందుకు త్యామగుండ్లులోని నివాసం వద్ద సోమవారం మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు భౌతికకాయాన్ని ఉంచారు. ఆర్యవైశ్య సంఘం నిర్వహణలోని శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 9121167525

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 9945050116

(c) eenadu

జనరంజకం.. విజయనగరోత్సవం

సోమవారం ఉదయం ప్రధాన వేదికను తొలగిస్తున్న కార్మికులు

హొసపేటె, న్యూస్‌టుడే: మూడు రోజులపాటు హంపీలో ఆచరించిన విజయనగర ఉత్సవాలు జనోత్సవాలుగా మారాయి. ఆదివారం చివరి రోజు మహాశివరాత్రి, ఇండియా - పాకిస్థాన్ నడుమ టీ-20 క్రికెట్ మ్యాచ్ ఉంటుందని, జనం అంతగా రారని నిర్వాహకులు వేసిన అంచనాలు తలకిందులయ్యాయి. ఒకేరోజు హంపీకి కనీసం నాలుగు లక్షల మంది ప్రజలు వచ్చినట్లు సమాచారం. ప్రతి వేదిక వద్ద జనం కిటకిటలాడారు. ఉత్సవాలు ముగిసిన తరువాత ఉదయం 5 గంటల వరకూ హంపీ నుంచి బస్సులు జనాన్ని తరలించాయి. అర్ధరాత్రి సమయంలో వేదికపై నటుడు ధ్రువ సర్జా, నటి రచితారామ్ సందడి చేశారు. వారు వేదికపైకి వచ్చిన వెంటనే వేసిన పాటలకు జనం కూడా చిందులేయడం విశేషం.

ఆదివారం అర్ధరాత్రి సమయంలో ప్రధాన వేదిక వద్ద జనసంద్రం

వేదికపై సందడి చేసిన నటుడు ధ్రువసర్జా

ప్రధానవేదికపై నటి రచితారామ్

★ **విజయనగరం వీధుల్లో నిర్మానుష్యం:** మూడు రోజులపాటు జనం, ఉత్సవాల ఆచరణ, వస్తుప్రదర్శన, వేదికలు, సాంస్కృతిక కార్యక్రమాలతో కళకళలాడిన విజయనగర వీధులు సోమవారం దాదాపు బోసిపోయాయి. దూరపు ప్రాంతాల నుంచి ఉత్సవాలను తిలకించటానికి కుటుంబ సమేతంగా వచ్చినవారు తిరుగు పయనమయ్యారు. కార్మికులు వేదికల తొలగింపు పనుల్లో నిమగ్నమయ్యారు. వీధి వ్యాపారులు కూడా ఇళ్లబాట పట్టారు. జనం తాకిడికి సుమారు వెయ్యిదాకా కుర్చీలు తునాతునకలయ్యాయని నిర్వాహకులు తెలిపారు. హంపీ ఉత్సవాల తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ జనం తెల్లవారుజామున ఇళ్లకు చేరుకున్నారు.

ప్రమాదకర ప్రదేశంలో నృత్యం

పోలీసుల అదుపులో యువకుడు

రైల్వే వంతెనపై నృత్యం చేస్తున్న విశ్వనాథ్

పోలీసులు అదుపులో విశ్వనాథ్

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం బ్రూస్‌పేటె పోలీస్ స్టేషన్ వ్యాప్తిలోని దుర్గమ్మ దేవాలయానికి వెళ్లే రైల్వే వంతెనపై ప్రమాదకరమైన ప్రదేశంలో ఒక యువకుడు నృత్యం చేసి.. ఆ వీడియోను చిత్రీకరించి తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పంచుకున్నాడు. ఈ విషయంపై ఎస్పీ డా.డి.సుమన్ పెన్నేకర్ ఆదేశాలతో బ్రూస్‌పేటె పోలీస్ స్టేషన్ సీఐ మహంతేష్ నేతృత్వంలో సాంకేతిక డేటా ధ్రువీకరణ ఆధారంగా జిల్లా పోలీసు కార్యాలయం సోషల్ మీడియా యూనిట్ ఈ వీడియోను గుర్తించింది. బ్రూస్‌పేటె పోలీసులు పీఎ సెక్షన్ 27/2026 కలం 125 బి.ఎన్.ఎస్-2023 కింద కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వీడియోను రూపొందించి షేర్ చేసిన విశ్వనాథ్ (29) తండ్రి రావ్ బహదూర్ వర్మ, నందాపురం, రాజ్‌పూర్ రానియా జిల్లా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు. ప్రస్తుతం బళ్లారి నగరం గాంధీనగర్ నక్షత్ర హోటల్ వెనుక భాగంలో నివాసముంటున్నట్లు గుర్తించారు. ఆ యువకుడు బళ్లారి నగరంలోని వివిధ బహిరంగ ప్రదేశాల్లో ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా వీడియోలు చిత్రీకరిస్తున్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో అతన్ని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

దేశ కళ, సంస్కృతికి ప్రతీకలు.. ఉత్సవాలు

కురుగోడు(బళ్లారి), న్యూస్‌టుడే: రాష్ట్రంలో జరిగే అన్ని ఉత్సవాల ద్వారా దేశ కళ, సంస్కృతిని ప్రోత్సహించడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రజా పనుల శాఖ మంత్రి సతీష్ జార్కిహోళి పేర్కొన్నారు. జిల్లా యంత్రాంగం, జిల్లా పంచాయతీ, కన్నడ సాంస్కృతిక శాఖ సంయుక్తంగా స్థానిక కంప్లి రహదారిలోని దర్గా సమీపంలో ఏర్పాటు చేసిన దొడ్డ బసవేశ్వర వేదికలో నిర్వహించిన కురుగోడు ఉత్సవాన్ని అధికారికంగా ప్రారంభించి తర్వాత మాట్లాడారు. దేశంలోని ప్రధాన పండగలైన హంపీ ఉత్సవం, కిత్తూరు, సంగొల్లి రాయన్న, లక్కుండి, మైసూరు దసరా మహోత్సవం వంటి పురాతన చరిత్రను కలిగి ఉన్న ఈ ప్రాంతంలోని కురుగోడు, కంప్లి ఉత్సవాలు చరిత్ర పుటల్లో చేరుతాయని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. కురుగోడు, కంప్లి తాలూకాల్లో అనేక రకాల సామాజిక అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ప్రజలకు మరిన్ని పనులు చేయడానికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. ఎం.పి.కె.రాజశేఖర్ బసవరాజ హిట్నాల్ మాట్లాడుతూ హంపీ మాదిరిగానే కురుగోడు-కంప్లి ప్రదేశాలకు చారిత్రక ప్రాముఖ్యత ఉందన్నారు. ప్రజా పనుల మంత్రి హామీతో రూ.120 కోట్ల వ్యయంతో కంప్లి- గంగావతి తుంగభద్ర నదిపై వంతెన నిర్మాణం ఆమోదించినట్లు వివరించారు. ఎమ్మెల్యే ఆసక్తి, చురుకైన పని చేస్తున్నారని తెలిపారు. బళ్లారి ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి మాట్లాడారు. కంప్లి నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్ వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బాబా సాహెబ్ పాటిల్, పురసభ అధ్యక్షుడు శేఖణ్ణ, ప్రముఖులు చిదానంద, బసవనగౌడ, మల్లికార్జున, డీసీ నాగేంద్ర ప్రసాద్, ఏడీసీ మహమ్మద్ ఝుబేర, ఏసీ రాజేష్, తహసీల్దార్లు నరసప్ప, అనిల్‌కుమార్, మంజునాయక, తదితర శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రదర్శించిన వివిధ సంస్కృతి కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఉత్సవాలను ప్రారంభిస్తున్న మంత్రి సతీష్ జార్కిహోళి, చిత్రంలో ఎమ్మెల్యేలు, ఎంపీ, డీసీ తదితరులు

రెండో రోజూ .. ఉత్సాహం జోరు

కురుగోడు బైస్కెకు విశేష స్పందన

కళాకారుల చిత్రాల ప్రదర్శన

బళ్లారి, న్యూస్‌టుడే: కురుగోడు ఉత్సవం రెండో రోజు సోమవారం పట్టణం కంప్లి రహదారిలోని కేదరలింగ దర్గా సమీపంలోని దొడ్డ బసవేశ్వర ప్రధాన వేదిక ముందు ఏర్పాటు చేసిన వివిధ శాఖల ప్రదర్శన ప్రజలను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనను ఎమ్మెల్యే జె.ఎన్.గణేష్ ప్రారంభించి స్వయంగా వీక్షించి రైతులు, మహిళా సంఘాలు, అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఉద్యానవనశాఖ నిర్వహించిన ఫల, పుష్ప ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో పుష్పాలతో నంది విగ్రహం సిద్ధం చేశారు. చారిత్రక దొడ్డబసవేశ్వర టవర్, కురుగోడు ఉత్సవ్-2026 ఆహ్వానం, ఇతర పూల కూజాలను ప్రజలను ఆకర్షించాయి. కళాకారులు చేతులతో కూరగాయలు, పుచ్చకాయలతో ప్రముఖ చిత్రాలను చెక్కారు.

పుస్తక ప్రదర్శన: కురుగోడు ఉత్సవంలో పుస్తక ప్రదర్శన సాహిత్యప్రియులను ఆకర్షించింది. వివిధ శాఖల సమాచారం కూడా తెలియజేశారు. మత్స్యశాఖ ప్రదర్శనలో వివిధ రకాల చేపలను ప్రదర్శించడం ద్వారా సందర్శకుల దృష్టిని ఆకర్షించింది. రంగోలి బోర్డులపై ప్రముఖుల చిత్రాలను వేశారు.

వ్యవసాయ పరికరాల ప్రదర్శన: కురుగోడు తాలూకాలో వివిధ గ్రామాల ప్రజలకు వ్యవసాయమే ప్రధాన ఆధారం. కనుక ఉత్సవంలో రైతులకు వ్యవసాయాన్ని మరింత సులభతరం చేసేలా ఏర్పాటు చేసిన ప్రదర్శన విశేషంగా నిలిచింది. సేంద్రియ వ్యవసాయ పద్ధతులతో పాటు ఆధునిక సాగు విధానాలు, పరికరాలు ప్రదర్శించారు.

పుష్పాలతో దొడ్డబసవేశ్వర రాజగోపురం, నంది విగ్రహం సిద్ధం

హెలికాప్టర్ ఎక్కారు: కురుగోడు ఉత్సవంలో భాగంగా బైస్కెను ప్రజలు ఆస్వాదించారు. పట్టణానికి హెలికాప్టర్ రావడంతో తిలకించడానికి గ్రామీణ ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ధనవంతులు మాత్రమే కాదు, మధ్యతరగతి, రైతులు కూడా హెలికాప్టర్‌లో వెళ్లి రావాలని రూ.3,500 టికెట్ ధర పెట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరసప్ప, పురసభ అధ్యక్షుడు శేఖణ్ణ, తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ పరికరాల ప్రదర్శన

కురుగోడు బైస్కె వద్ద ఎమ్మెల్యే గణేష్, తదితరులు

ఏఎస్సైపై దాడి కేసులో నిందితుడికి జైలు శిక్ష

హొసపేటె, న్యూస్‌టుడే: విధుల్లో ఉన్న ఏఎస్సైపై దాడి చేసిన కేసులో నిందితుడికి 2 ఏళ్ల జైలు శిక్ష, రూ.10 వేల జరిమానా విధిస్తూ హొసపేటె సివిల్ న్యాయస్థానం న్యాయమూర్తి ప్రశాంత నాగరాజ తీర్పు చెప్పారు. ప్రభుత్వ న్యాయవాది జి.ప్రియాంక తెలిపిన మేరకు కేసు, తీర్పు వివరాలు ఇలా ఉన్నాయి... 2022 19న తేదీన పట్టణ ఠాణా ఏఎస్సై శుభార్ ఆహూతాని ప్రాంతంలో రహదారికి అడ్డుదిడ్డంగా ఆపిన బైకులను ఓ పక్కన ఆపే విధుల్లో ఉన్నారు. ఆ సమయంలో రోడ్డుకు అడ్డంగా వాహనం నిలిపిన హొసపేటె తాలూకా హిప్పిత్తెర మాగాణి వాసి గుద్దలి రాజేశ్ బైకును వశపరచుకుంటుండగా, చోదకుడు ఏఎస్సైతో వాదనకు దిగి, అంతు చూస్తానని బెదిరించి దాడికి పాల్పడ్డాడు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పట్టణ ఠాణా పోలీసులు న్యాయస్థానానికి అభియోగపత్రం సమర్పించారు. కేసు వాదోపవాదాలు విన్న తరువాత నేరం రుజువుకావడంతో న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పుచెప్పారు.

పోలీసుల ముసుగులో ఉంగరం అపహరణ

హొసపేటె, న్యూస్‌టుడే: పోలీసులమని చెప్పుకొని వచ్చిన ఇద్దరు అపరిచితులు 15 గ్రాముల బంగారు ఉంగరాన్ని అపహరించిన ఘటన హగరిబొమ్మనహళ్లిలో జరిగింది. హగిరిబొమ్మనహళ్లి పట్టణ పరిధి చిత్రంపల్లి వాసి కె.ఎం.గంగాధర్, తన ఇద్దరు పిల్లలను బైకుపై ఎక్కించుకుని ప్రధాన వీధికి వస్తుండగా, ఇద్దరు అపరిచితులు బైకును ఆపారు. తాము పోలీసులమని పరిచయం చేసుకున్నారు. బైకుపై ముగ్గురు వెళ్లడం నేరమని దబాయించారు. చేతిలో ఉంగరాన్ని చూసి, అలా బహిరంగంగా బంగారు నగలు వేసుకోకూడదు, పొట్లంకట్టి జేబులో పెట్టుకోండని సూచనలిచ్చారు. ఈ క్రమంలో ఆయన కళ్లుగప్పి ఉంగరం పొట్లం బదులుగా రాళ్ల పొట్లం ఇచ్చి పరారయ్యారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దీనిపై హగరిబొమ్మనహళ్లి పోలీస్ ఠాణాలో కేసు నమోదైంది.

కమనీయం.. శివపార్వతుల కల్యాణం

శివపార్వతి కల్యాణం చేస్తున్న వేదపండితులు

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: సత్యనారాయణ పేట విరూపాక్షస్వామి ఆలయంలో సోమవారం శివపార్వతుల కల్యాణం కమనీయంగా జరిపారు. స్వామికి నిత్యకైంకర్యాలు చేపట్టారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక ఆసనంలో అలంకరించి కల్యాణ తంతును నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణ, భక్తి గీతాలాపన, మంగళవాద్యాలతో శాస్త్రోక్తంగా జరిపారు. అనంతరం స్వామివార్లను పల్లకీలో ఉంచి వీధుల్లో ఊరేగించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మల్లనగౌడ, సేవాసమితి అధ్యక్షుడు ప్రసాద్, ప్రధాన అర్చకులు గోపినాథ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బళ్లారి గ్రామీణ: ధార్మిక కార్యక్రమాల్లో కళా సంస్కృతిని కాపాడుకుని ముందుతరాలకు అందించేందుకు ప్రయత్నించాలని భువనేశ్వరీ సమేత విరూపాక్షస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు డా.ప్రసాద్ పేర్కొన్నారు. తుంగగంగా సాంస్కృతిక కళాట్రస్ట్ ఆధ్వర్యంలో విరూపాక్షస్వామి మందిరం ఆవరణలో ఏర్పాటు చేసిన శివరాత్రి సాంస్కృతిక సంభ్రమ-2026 కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పండగలు ఘనంగా ఆచరించాలి. మానవ జీవితంలో భక్తితత్వం ఉండాలని తెలిపారు. కళలను ప్రోత్సహించేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం శాస్త్రీయ నృత్య కళాకారిణి శ్రీజా బృందం ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వైద్యరంగంలో సేవలందించిన డా.ప్రసాద్, వేదంలో గోపినాథశర్మ, సంగీతంలో పరిమళ జనార్దన్, తదితరులను ఘనంగా సత్కరించారు. ట్రస్ట్ కార్యదర్శి రామచంద్ర, ఉపాధ్యక్షుడు శ్రీధర్, గుణసింధు, అమృత, షైను, దీక్ష, శోను, బాందవి, రాధాకృష్ణ, కీర్తన, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విరుపాక్షేశ్వరుడికి విశేష అలంకరణ

భక్తికీర్తనకు నృత్యం చేస్తున్న కళాకారిణి గుణసింధు

భరతనాట్యం చేస్తున్న కళాకారిణి షైను

సిరుగుప్ప: భక్తి కార్యక్రమాలు ఆచరిస్తే మోక్షం లభిస్తుందని హాళేకోట మఠాధిపతి సిద్ధబసవ మహాస్వామి పేర్కొన్నారు. అమృతేశ్వర ఆలయ ప్రాంగణంలో ఆదివారం రాత్రి 21వ శివరాత్రి ఉత్సవాన్ని అమృతేశ్వర ఆలయ ట్రస్ట్, నేహరంగ కళా సంస్థ సంయుక్తంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కళాకారులు సంగీత, జానపద నృత్యాలు, డోళ్లు వాయింపు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. విద్య, బోధన, తదితర రంగాల్లో ఉత్తమ సేవలందించిన వారిని సన్మానించారు. ట్రస్ట్ ప్రతినిధులు, సభ్యులు, అతిథులు పాల్గొన్నారు.

సిరుగుప్ప: శివనామ స్మరణ, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొంటే మనస్సుకు ప్రశాంతత లభిస్తుందని ఒళబళ్లారి సువర్ణగిరి విరక్తిమఠం మఠాధిపతి సిద్ధలింగ మహాస్వామి పేర్కొన్నారు. పట్టణంలోని అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో శివరాత్రిని పురస్కరించుకుని ఆదివారం రాత్రి సిరి సాంస్కృతిక సంస్థ, బియ్యం మిల్లుల సంఘం, కన్నడ సంస్కృతి శాఖ, స్వరసామ్రాట్ బసవరాజ రాజగురు జాతీయ స్మారక ట్రస్ట్ సంయుక్తంగా మహాశివరాత్రి 32వ సంగీతోత్సవాన్ని నిర్వహించారు. ఒళబళ్లారి నిరంజన ప్రభు బసవలింగ స్వామి, బసవభూషణ స్వామి, రాజశేఖర స్వామి, మాజీ శాసనసభ్యుడు టి.ఎం.చంద్రశేఖరయ్య స్వామి, సిరి సాంస్కృతిక సంస్థ అధ్యక్షుడు ఎం.గోపాలరెడ్డి, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

గాంధీనగర్ (సింధనూరు): సింధనూరు తాలూకా గాంధీనగర్‌లోని శ్రీవిశ్వేశ్వర పంచాయతన క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి పార్వతీ పరమేశ్వరుల కల్యాణం కమనీయంగా జరిపారు. అధికసంఖ్యలో చేరిన భక్తులకు ఈ ఘట్టం కనులవిందుగా మారింది. శివపార్వతుల కల్యాణం లోకాలన్నింటికీ శుభకరమని ఉత్సవాల ప్రధాన వేద పండితుడు చాగంటిపాటి శ్రీనివాసశర్మ అన్నారు. ఆయన చేతులమీదుగా ఈ కల్యాణం పండగలా జరిగింది. తొలుత అర్చకస్వాములు పెద్దఎత్తున శివలింగాన్ని చిత్రించి జ్యోతిర్లింగ పూజలు చేశారు. అనంతరం జరిగిన పవిత్ర జాగరణ సమయంలో సింధనూరు హెల్త్ క్లబ్ బృందం కోలాటంతో సభికులను అలరించింది.

గాంధీనగర్‌లో పెద్దఎత్తున జ్యోతిర్లింగ పూజ

సింధనూరు గాంధీనగర్‌లో..

శివయ్య పాటకు నృత్యం చేస్తున్న బాలికలు

కూచిపూడి నృత్యం చేస్తున్న అమ్మాయిలు

సిరుగుప్ప: కళాకారుడు పండిత కైవల్య కుమార్ గురవ్‌ను సన్మానిస్తున్న స్వామీజీలు, ప్రతినిధులు

సిరుగుప్ప: ప్రతిభావంతులను సత్కరిస్తున్న స్వామీజీలు, అతిథులు

EENADU Classifieds

JOBS

Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives. © 9849394835, 7075345527.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

గనినాడు రోడ్లపై సిటీ సర్వీస్ బస్సులు

బళ్లారి, న్యూస్‌టుడే: నగర ప్రయాణికులకు సరసమైన, సురక్షితమైన పట్టణ రవాణా సౌకర్యాలను అందించడానికి బళ్లారి విభాగం నుంచి 10 కొత్త బస్సు సర్వీసులను నడుపుతున్నాం. 7 మార్గాల్లో 10 బస్సులను నడుపుతున్నాం. ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని కల్యాణ కర్ణాటక రోడ్డు రవాణా సంస్థ బళ్లారి విభాగం నియంత్రణాధికారి ఇనాయత్ బాగ్‌బాన్ తెలిపారు.

కొత్తగా వచ్చిన సిటీ సర్వీసు బస్సు

ఇనాయత్ బాగ్‌బాన్

బస్సులు నడిపే మార్గాలు

వాల్మీకి కూడలి-అల్లీపురం బస్సు సర్వీసు దుర్గమ్మ దేవస్థానం, సీబీటీ, గడగి చెన్నప్ప కూడలి, బీఎస్ఎన్ఎల్ సంస్థ సమీపంలోని సిటీ బస్సు సర్వీసు ప్రాంగణం నుంచి రైల్వేస్టేషన్ కూడలి, హెచ్.ఆర్.గవియప్ప కూడలి, రంగమందిరం, వాల్మీకి భవనం, టి.బి.శ్యానిటోరియం, వినాయనగర వెళ్తాయని చెప్పారు.

✦ వాల్మీకి కూడలి, ట్రామాకేర్ ఆసుపత్రి బస్సు సర్వీసు దుర్గమ్మ దేవస్థానం, సీబీటీ, గడగి చెన్నప్ప కూడలి, బీఎస్ఎన్ఎల్ సమీపంలోని బస్సు ప్రాంగణం, రైల్వే కూడలి, హెచ్.ఆర్.గవియప్ప కూడలి, రంగమందిరం, వాల్మీకి భవనం కౌల్‌బజార్‌కు వెళ్తుంది.

✦ వాల్మీకి కూడలి- బండహట్టి బస్సు సర్వీసు దుర్గమ్మ దేవస్థానం, సీబీటీ, గడగి చెన్నప్ప కూడలి, బీఎస్ఎన్ఎల్ సమీపంలోని బస్సు ప్రాంగణం, రైల్వే కూడలి, హెచ్.ఆర్.గవియప్ప కూడలి, రంగమందిరం, వాల్మీకి భవనం, కౌల్‌బజార్, ఖానిరాన మసీదు, కేంద్రీయ విద్యాలయం వరకు వెళ్తుంది.

✦ ఓపీడీ-బిసిలహళ్లి బస్సు సర్వీసు ఓపీడీ క్రాస్, వాసవి స్కూల్, అగ్నిమాపక కార్యాలయం, మహిళా పోలీస్ స్టేషన్, వాల్మీకి కూడలి, దుర్గమ్మ దేవస్థానం, సీబీటీ, గడగి చెన్నప్ప కూడలి, బి.డి.ఎ. మైదానం, ఇందిరా కూడలి, నూతన జిల్లా పాలనాధికారి కార్యాలయం, పటేల్‌నగర, తారానాథ ఆసుపత్రి, బిసిలహళ్లి వరకు వెళ్తున్నట్లు తెలిపారు.

✦ ఓపీడీ-హుసేన్ నగర బస్సు సర్వీసు వాసవి స్కూల్, అగ్నిమాపక కార్యాలయం, మహిళ పోలీస్ స్టేషన్, వాల్మీకి కూడలి, దుర్గమ్మ దేవస్థానం సీబీటీ, గడగి చెన్నప్ప కూడలి, ఇందిరా కూడలి, నూతన జిల్లా పాలనాధికారి కార్యాలయం, పటేల్‌నగర్ నుంచి హుసేన్‌నగరకు వెళ్తుందని నియంత్రణాధికారి తెలిపారు.

✦ వాల్మీకి కూడలి-ప్రశాంత్‌నగర్ బస్సు సర్వీసు దుర్గమ్మ దేవస్థానం, సీబీటీ, గడగి చెన్నప్ప కూడలి, బీఎస్ఎన్ఎల్ సమీపంలోని బస్సు ప్రాంగణం, రైల్వే స్టేషన్ కూడలి, హెచ్.ఆర్.గవియప్ప కూడలి, రంగమందిరం, వాల్మీకి భవనం, కౌల్‌బజార్, బెళగల్లు క్రాస్ నుంచి గౌతమ్ నగరకు వెళ్తుందని వివరించారు.

✦ కొత్త బస్సు ప్రాంగణం- సంగనకల్లు బండిమోటు క్రాస్, కేంద్రీయ బస్సు ప్రాంగణం, హెచ్.ఆర్.గవియప్ప కూడలి, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలోని బస్సు ప్రాంగణం, గడగి చెన్నప్ప కూడలి, సీబీటీ, దుర్గమ్మ దేవస్థానం, గాంధీనగర, మార్కెట్, కె.ఇ.బి.కూడలి, సద్గురు కాలనీ, ఎ.బి.వాజ్‌పేయీ నగర నుంచి సంగనకల్లుకు మరో సర్వీసు వెళ్తుందన్నారు. నూతన బస్సు సర్వీసుల్లో డిజిటల్ బోర్డు, సీసీ కెమెరాలు, ఆటోమేటిక్ డోర్ ఉన్నాయని వివరించారు.

వరభ్రష్ట రావణుడు నాటకాన్ని ప్రదర్శిస్తున్న సమస్తరు రంగస్థల కళాకారులు

నాటక ప్రదర్శనతో శివరాత్రి జాగరణ

చెళ్లకెర (చిత్రదుర్గ), న్యూస్‌టుడే: శివరాత్రి పర్వదినం సందర్భంగా శివాలయాల్లో సోమవారం సూర్యోదయం వరకు పలు పూజలను నిర్వహించారు. ప్రతి మూడు గంటలకొకసారి ప్రత్యేక పూజలు చేస్తూ భక్తులు ధార్మిక, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అర్ధరాత్రి వరకు శివాలయాల వద్ద పెద్దఎత్తున భక్తుల సందడి కొనసాగింది. పలు దేవాలయాలు, ఆధ్యాత్మిక కేంద్రాల్లో భజనలు జరిగాయి. కబీరానంద ఆశ్రమంలో ఆదివారం రాత్రి బెంగళూరుకు చెందిన సమస్తరు రంగస్థల కళాకారులు వరభ్రష్ట రావణుడు పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించారు. ఈ నాటకాన్ని ఎన్.ఎస్. రావు రచించగా, పురుషోత్తమ్ దర్శకత్వం వహించారు.

ఉద్యోగ మేళా విజయవంతం

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని బసవనగుడి నేషనల్ కళాశాల సహకారంతో నిర్వహించిన ఉద్యోగ మేళా విజయవంతమైందని సమర్థనం ట్రస్టు ప్రకటించింది. చివరి సంవత్సరం డిగ్రీ చదువుతున్న వారితో పాటు, ఇటీవల పట్టభద్రులైన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్హత, కౌశల్యం ఆధారంగా అభ్యర్థులకు ఆయా సంస్థలు ఉద్యోగ అవకాశాలను అందించాయని ట్రస్టులో ప్లేస్‌మెంట్ విభాగం ప్రతినిధులు కె సతీశ్, ఎన్ సుభాష్ చంద్ర తెలిపారు. చివరి సంవత్సరం డిగ్రీ విద్యార్థులు కూడా ముఖాముఖిని ఎదుర్కొని అనుభవాన్ని గడించారని చెప్పారు. విద్యాభ్యాసం, ఉపాధి అవకాశాల మధ్య ఉన్న అంతరాన్ని భర్తీ చేసేందుకు 30కుపైగా సంస్థలు ముందుకు వచ్చాయి. రానున్న రోజుల్లో మరో ఉద్యోగమేళా నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

ప్రజలకు సత్వర ఆరోగ్యసేవలు అందించండి

కొప్పళ జిల్లా కేడీపీ సమావేశంలో ప్రగతిని సమీక్షిస్తున్న మంత్రి శివరాజ్ తంగడిగి

గంగావతిన్యూస్‌టుడే: ప్రజలకు ఆరోగ్యసేవలు సత్వరం సులభంగా లభించాలని కొప్పళ జిల్లా బాధ్య మంత్రి శివరాజ్ తంగడిగి సూచించారు ఆయన సోమవారం జిల్లా కేడీపీ సమావేశంలో ప్రగతిని సమీక్షించారు. దీనికోసం ప్రతి రెవెన్యూ సర్కిల్‌లో 30 పడకల ఆసుపత్రి స్థాపించాల్సి అవసరం ఉందన్నారు. దీనికి సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించాల్సిందిగా సూచించారు. జిల్లాలో 12 రెవెన్యూ సర్కిళ్లలో మాత్రమే ఆసుపత్రులు ఉన్నాయన్నారు. ఇంకా ఎనిమిది చోట్ల వీటిని స్థాపించాలంటూ ప్రభుత్వం దీనికి నిధులు సమకూరుస్తుందన్నారు. కేకేఆర్‌డీబీ నుంచి నిధులు అందుబాటులో ఉన్నాయన్నారు. జిల్లా, తాలూకా ఆసుపత్రుల్లో చీటీల కోసం రోగులు గంటల తరబడి వేచిచూస్తున్నారని, అదనపు కౌంటర్లు తెరవాలన్నారు. వైద్యాధికారుల్లో సమన్వయ లోపంతో రోగులకు సకాలంలో చికిత్స అందడం లేదన్నారు. గంగావతి శాసనసభ్యుడు గాలి జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ ఆనెగుంది ప్రాంతంలో పర్యాటకుల భద్రత కోసం ప్రత్యేక పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. దీన్ని హోంశాఖ దృష్టికి తీసుకెళ్తామని మంత్రి హామీ ఇచ్చారు. శాసనసభ్యులు రాఘవేంద్ర హిట్నాళ, దొడ్డనగౌడ, ఎమ్మెల్సీ హేమలతా నాయక్, వసతి శాఖ కార్యదర్శి కేసీ మోహనరాజ్, పాలనాధికారి సురేశ్ ఇట్నాళ పాల్గొన్నారు.

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

సామూహిక వివాహాల్లో ఒక్కటైన జంటలు

హొస జూరటగిలో సామూహిక వివాహాలు

కారటగి, న్యూస్‌టుడే: తాలూకాలోని హొస జూరటగి శివ లింగేశ్వర స్వామి 45వ సంవత్సర ఉత్సవం సందర్భంగా సోమవారం జరిగిన సామూహిక వివాహాల్లో 20 జంటలు నూతన దాంపత్య జీవనంలోకి అడుగిడాయి. ఆలయంలో ఉదయం రుద్రాభిషేకం, బిల్వార్చన, కుంభోత్సవం తదితర పూజలు జరిగాయి. అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. శివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రి భజన జరిగింది. భాజపా జిల్లా అధ్యక్షుడు దడేసుగూరు బసవరాజ్, తంగడగి ట్రస్టు ప్రతినిధి వెంకటేశ్ తంగడగి, ఆలయ సమితి సభ్యులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

28న నీర్‌మాన్విలో తాలూకా సాహిత్య సమ్మేళనం

మాన్వి,న్యూస్‌టుడే: తాలూకా 11వ కన్నడ సాహిత్య సమ్మేళనాన్ని తాలూకాలోని నీర్‌మాన్వి గ్రామంలో నిర్వహించాలని తీర్మానించారు. కసాప అధ్యక్షుడు శరణబసవ నీర్‌మాన్వి అధ్యక్షతన తాలూకా పంచాయతీ సభాంగణంలో నిర్వహించిన సమ్మేళన సన్నాహక సమేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈసారి సమ్మేళనాన్ని గ్రామీణ ప్రాంతంలో చేపట్టడం అన్ని విధాలా సముచితంగా ఉంటుందని సభలో పాల్గొన్న కార్యవర్గ సభ్యులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. సమ్మేళనం అధ్యక్ష స్థానానికి ముగ్గురి పేర్లను సూచించారు. అధికంగా డాక్టర్ బసవ ప్రభుపాటిల్ బెట్టదూర్ పేరును ప్రస్తావించారు. ఇప్పటికే మంత్రి ఎన్.ఎస్.బోసురాజు సమ్మేళన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా సూచించారని అన్ని విధాలా సహకరిస్తానని భరోసా ఇచ్చారని శరణబసవ వెల్లడించారు.

అందరి సహకారంతో క్యాంపు సమస్యల పరిష్కారం

ఎన్.రామాంజిని

కంప్లి, న్యూస్‌టుడే: అందరి సహకారంతో క్యాంపులోని వివిధ సమస్యలను పరిష్కరిస్తామని కర్ణాటక మాదిగ రక్షణ వేదిక శంకర్ సింగ్ క్యాంపు నూతన అధ్యక్షుడు ఎన్.రామాంజిని తెలిపారు. కంప్లి తాలూకా శంకర్ సింగ్ క్యాంపులో వేదిక నూతన కార్యవర్గం సోమవారం ఏర్పడింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకతీతంగా అందరం కలిసి క్యాంపును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుదామన్నారు. వేదిక గౌరవ అధ్యక్షులుగా సూరి నారాయణ, హెచ్.తిమ్మప్ప, ఉపాధ్యక్షుడిగా నరసింహ, ప్రధాన కార్యదర్శిగా హెచ్.శివశంకర్, కోశాధికారిగా ఓబులేశ్ తదితర కార్యవర్గసభ్యులు ఎన్నికయ్యారు.

వసతిశాలలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా అల్పసంఖ్యాక సంక్షేమ శాఖ నిర్వహిస్తున్న అల్పసంఖ్యాక మొరార్జీ దేశాయి వసతి (ఆంగ్లమాధ్యమ)శాల, డా.ఎ.పి.జె. అబ్దుల్ కలాం వసతి (సీబీఎస్ఈ) శాల, 2026-27 ఏడాదికి 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు అధికారి రాజు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులను ఈ నెల 28లోపు సమర్పించాలని కోరారు.

నేడూ, రేపు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల క్రీడాపోటీలు

బళ్లారి, న్యూస్‌టుడే: కర్ణాటక ప్రభుత్వ ఉద్యోగుల జిల్లా సంఘం, జిల్లా యంత్రాంగం, పంచాయతీ, బళ్లారి యువ సబలీకరణ క్రీడాశాఖ సంయుక్తంగా ఈ నెల 17 నుంచి రెండు రోజులపాటు జిల్లా క్రీడామైదానంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల క్రీడాపోటీలను నిర్వహిస్తున్నట్లు సంఘం కోశాధికారి హనుమంతరాయ తెలిపారు. 17న ఉదయం 10.30 గంటలకు జిల్లా క్రీడామైదానంలో ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి పోటీలను ప్రారంభిస్తారు. బళ్లారి గ్రామీణ శాసన సభ్యుడు బి.నాగేంద్ర అధ్యక్షత వహిస్తారని తెలిపారు. జిల్లా పాలనాధికారి కె.నాగేంద్రప్రసాద్, జడ్పీ సీఈవో మహమ్మద్ హ్యారిస్ సుమైర్, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సదానంద నెల్లుట్ల తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు.

అందరి సహకారంతో ఆలయ జీర్ణోద్ధరణ

ఎమ్మిగనూరులో సమావేశమైన గ్రామస్థులు

కంప్లి, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు గ్రామ ప్రజల ఆరాధ్య దైవం జడె సిద్ధేశ్వర ఆలయ జీర్ణోద్ధరణ విషయమై గ్రామస్థులు సోమవారం సమావేశమయ్యారు. గ్రామపెద్ద బి.మహేష్ గౌడ మాట్లాడుతూ ఆలయ జీర్ణోద్ధరణతో పాటు నూతన రథ నిర్మాణం, ఆలయానికి వచ్చే భక్తులకు కనీస సదుపాయాలను కల్పించాల్సిన అవసరం ఉంది. గ్రామంలోని సర్వ సముదాయాల ప్రజలు సహకరించాలని కోరారు. పలువురు తమ అభిప్రాయాలు వ్యక్తం చేసి ఆలయ జీర్ణోద్ధరణకు సహకరిస్తామన్నారు. సర్వ సముదాయాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

కాశీ విశ్వనాథునికి ప్రత్యేక పూజలు

కంప్లి కొట్టాలులో కాశీ విశ్వనాథ స్వామి

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లికొట్టాలులోని కాశీ విశ్వనాథ స్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి ఉదయం అభిషేకం అనంతరం స్వామి విగ్రహాన్ని అలంకరించి పూజలు జరిపారు. మధ్యాహ్నం అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. సాయంత్రం రథోత్సవం జరిగింది. ఆలయం నుంచి ప్రారంభమైన రథోత్సవం కంప్లి - కురుగోడు మార్గ ద్వారంలోని బొడ్రాయి వరకు వెళ్లి తిరిగి యథాస్థానానికి చేరుకుంది. ఆదివారం సాయంత్రం పల్లకీ ఉత్సవం జరిగింది. గురుస్వాములు జి.రామారావు, ఎ.శ్రీనివాసులు, బి.రవిచంద్ర, కె.చంద్రశేఖర్ తదితరుల నేతృత్వంలో పూజలు జరిగాయి. శివ మాలధారులు, ఆలయ సమితి సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

18న విద్యుత్తు సరఫరాకు అంతరాయం

హొసపేటె, న్యూస్‌టుడే: కూడ్లిగి తాలూకా చిలకనహట్టిలో ఉన్న 66 కేవీ విద్యుత్తు వితరణ కేంద్రంలో నిర్వహణ పనులు చేపడుతున్న నేపథ్యంలో ఈనెల 18న విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని జెస్కాం అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. బసాపుర తండా, హారువనళ్లి, పోతలకట్టె, తెలగుబాళు, తిమ్మలాపుర గ్రామాల పరిధిలో ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఎదురవుతుందని పేర్కొన్నారు.

డయేరియాపై జాగ్రత్తలు అవసరం

బళ్లారి, న్యూస్‌టుడే: ప్రజలు కాచి వడపోసిన నీటిని తాగాలని, లేదంటే వాంతులు, విరేచనాలు (డయేరియా) సంభవించే అవకాశం ఉందని జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖాధికారి డాక్టర్ యల్లా రమేష్‌బాబు తెలిపారు. తన కార్యాలయంలో సోమవారం ఆయన అధికారుల సమావేశంలో మాట్లాడారు. వేసవి ప్రారంభం కానున్న నేపథ్యంలో కలుషిత నీరు, జాతరలు, పండగలలో తీసుకునే ఆహారం కారణంగా టైఫాయిడ్, కలరా, వాంతులు, విరేచనాలు వంటివి వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని వివరించారు. వాంతులు, విరేచనాలు సంభవించినప్పుడు, మరిగించి వడబోసిన నీటిని తాగాలి. ఓఆర్ఎస్ నీటిని తాగాలన్నారు. ఆరోగ్య శాఖ అందించే ఓఆర్ఎస్ పొడిని లీటర్ నీటితో పూర్తిగా కలిపి ఆ ద్రావణాన్ని డయేరియా రోగులకు ఇవ్వాలన్నారు. మలవిసర్జన, మూత్ర విసర్జన కోసం మరుగుదొడ్లను ఉపయోగించాలన్నారు. వేడివేడి ఆహారం తీసుకోవాలని ఆయన సూచించారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

16-02-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1602.11	1612.25
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	428	9,713
నీటి నిల్వ (టి.ఎం.సి)	24.370	42.203

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

కాంగ్రెస్ కార్పొరేటర్ల మధ్య శీతలసమరం

ఫలితం లేక బడ్జెట్ సమావేశం వాయిదా

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ల మధ్య శీతలసమరంతో తొమ్మిది నెలల తర్వాత జరగాల్సిన సాధారణ సమావేశంతో పాటు 2026-27 బడ్జెట్ సమావేశం కూడా తాత్కాలికంగా వాయిదా పడింది. రాజ్యసభ సభ్యుడు డా.సయ్యద్ నాసీర్ హుసేన్ మధ్య ప్రవేశం చేసి నగర, గ్రామీణ ఎమ్మెల్యేలతో చరవాణితో చర్చించి సమావేశం నిర్వహించాలని ప్రయత్నాలు చేశారు. పరిస్థితి చేయి దాటి పోయింది. మరోసారి సాధారణ సమావేశం, బడ్జెట్ సమావేశం నిర్వహిస్తామని చెప్పడంతో తాత్కాలికంగా వాయిదా చేసి ఈ నెల 23న సాధారణ సమావేశం, బడ్జెట్ సమావేశం నిర్వహించాలని తీర్మానం చేశారు.

నగర పాలికె కార్యాలయం

ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నాలు

బళ్లారి నగర పాలికెలో మొత్తం 39 మంది కార్పొరేటర్లు ఉండగా, వారిలో కాంగ్రెస్-26 (ఐదుగురు స్వతంత్రులతో పాటు), భాజపా-13 మంది కార్పొరేటర్లు గెలుపొందారు. మేయర్, ఉప మేయర్ ఎన్నిక విషయంలో కాంగ్రెస్ కార్పొరేటర్ల మధ్య శీతలసమరం ప్రారంభమైంది. నగర పాలికె సాధారణ సమావేశం 2025 మే 19వ తేదీ జరిగింది. నూతనంగా మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన పూజారి గాదెప్ప బాధ్యతలు స్వీకరించిన నాలుగు నెలలు గడిచినా సాధారణ సమావేశం నిర్వహించలేదు. బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందు అధికార పార్టీ, ప్రతిపక్ష కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించి, వార్డుల వారీగా సమస్యలు, నిధుల కేటాయింపు చేయాల్సిన పనులపై అభిప్రాయాలు తీసుకోవాలి. అనంతరం దాని అనుగుణంగా సాధారణ సమావేశం, బడ్జెట్ సమావేశం నిర్వహించాలని కాంగ్రెస్ కార్పొరేటర్లు ముందుగా [illegible] నేతృత్వంలో 19 మంది కార్పొరేటర్లు సంతకాలు చేసిన వినతిపత్రం కమిషనర్‌కు అందజేశారు. అనంతరం కూడా కార్పొరేటర్లతో చర్చించలేదు. చివరి క్షణంలో సమావేశం వాయిదా చేశారు. సమావేశం నిర్వహించి కోరం లేకపోతే అధికార పార్టీతో పాటు స్థానిక ఎమ్మెల్యేలకు ఇబ్బంది ఎదురవుతుందని భావించి వాయిదా వేసినట్లు తెలిసింది.

ఇప్పటికైనా సమావేశం నిర్వహించాలి

మేయర్, కమిషనర్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం మాని.. కనీసం 39 మంది కార్పొరేటర్లతో సమావేశం నిర్వహించి తమ అభిప్రాయాలు తీసుకోవాలని గళం విప్పిన కార్పొరేటర్లు, మేయర్, ఎమ్మెల్యేలకు అత్యంత ఆప్తుడిచే సోమవారం ఉదయం సందేశం పంపారు. దీనిపై సోమవారం సాయంత్రం వరకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. రెండు రోజుల్లో కార్పొరేటర్లు, స్థాయి సమితి అధ్యక్షులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలు తీసుకున్న తర్వాత బడ్జెట్ సమావేశం, సాధారణ సమావేశం నిర్వహిస్తారని ఓ కార్పొరేటర్ తెలిపారు.

అంబేడ్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని వినతి

డీసీ కార్యాలయం అధికారికి వినతిపత్రం అందజేస్తున్న సంఘం సభ్యులు

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం డా.రాజ్‌కుమార్ రహదారిలో నూతనంగా నిర్మించిన జిల్లా పాలనాధికారి కార్యాలయం ముందు రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని కోరుతూ సోమవారం కర్ణాటక దళిత రక్షణ వేదిక నేతృత్వంలో నిరసన తెలియజేశారు. అనంతరం డీసీ కార్యాలయం అధికారి వినతి పత్రం అందజేశారు. దేశనిర్మాణానికి గట్టి పునాది వేయడం, అన్ని వర్గాల ప్రజలు స్వేచ్ఛ తిరగడానికి, దళిత, గిరిజన వర్గాల ప్రజలు ఆర్థిక, సామాజికంగా, రాజకీయంగా ముందుకు రావడానికి రాజ్యాంగాన్ని రచించారన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని అంబేడ్కర్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని సంఘం సభ్యులు శంకర్ నందిహాళ, హనుమేశ్ కట్టిమని, మల్లయ్య, లక్ష్మీకాంత, ఓంకారప్ప, లక్ష్మి గోనాళ అధికారిని కోరారు.

ప్రధానిని అవమానించిన వ్యక్తిపై కేసు నమోదు

రాయచూరు: ఫేస్‌బుక్ పేజీలో ప్రధాని మోదీ ఫొటోను అవమానించేలా చిత్రీకరించి, అవహేళన వ్యాఖ్యలు.. దృశ్యాలను అంతర్జాలంలో పోస్టు చేశారన్న భాజపా లీగల్ సెల్ ఫిర్యాదు మేరకు మహ్మద్ ఖలందర్ అనే వ్యక్తిపై స్థానిక పశ్చిమఠాణా పోలీసులు కేసు నమోదు చేశారు. వ్యక్తిగతంగా మోదీని, ప్రధానమంత్రి పదవిని అపహాస్యం చేశారని సెల్ సంచాలకుడు భీమనగౌడ ఫిర్యాదులో పేర్కొన్నారు.

విద్యార్థులకు తీరిన మరుగుదొడ్ల సమస్య

మరుగుదొడ్లు ప్రారంభించిన అనంతరం జేఎస్‌డబ్ల్యూ ఫౌండేషన్ అధికారులకు సన్మానం

తోరణగల్లు (బళ్లారి): తోరణగల్లు జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్, జేఎస్‌డబ్ల్యూ ఫౌండేషన్ సంయుక్తంగా సీఎస్ఆర్ నిధులతో 2025-26 ఏడాది విద్యా అభివృద్ధి కార్యక్రమం కింద సండూరు తాలూకా తోరణగల్లు గ్రామంలోని అంకాళమ్మ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యార్థుల కోసం మరుగుదొడ్లను నిర్మించారు. సోమవారం వాటిని జేఎస్‌డబ్ల్యూ ఫౌండేషన్ స్టీల్ లిమిటెడ్ ఉపాధ్యక్షుడు సునిల్ రాల్ఫ్, సీఎస్ఆర్ ఫౌండేషన్ ముఖ్య అధికారి పెద్దణ్ణ బీడలా, శ్రీనివాస్‌రావు, భవానిసింగ్, ఎస్‌డీఎంసీ అధ్యక్షుడు భగవంతప్ప, ముఖ్య ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. తమ ఫౌండేషన్ విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, మౌలిక సౌకర్యాలు కల్పించడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నట్లు వారు వివరించారు. విద్యార్థులు చదువుకునే పాఠశాల, నివసించే ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

ప్రభుత్వ స్థలానికి ఫారం-2 ఇస్తారా?

మాట్లాడుతున్న నగర పాలికె ప్రతిపక్షనేత శ్రీనివాస మోత్కార్, భాజపా నగర అధ్యక్షుడు గుర్రం వెంకటరమణ

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగరం బెంగళూరు రహదారి ఈద్గామైదానం సమీపంలోని 11.50 ఎకరాల స్థలాన్ని నగర పాలికె అధికారులు నకిలీ పత్రాలను సృష్టించి ఫారం-2 ఇచ్చారని భాజపా కార్పొరేటర్, నగర పాలికె ప్రతిపక్షనేత శ్రీనివాస్ మోత్కార్ ఆరోపించారు. సోమవారం ఉదయం బళ్లారిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భాజపా నగర అధ్యక్షుడు, కార్పొరేటర్లతో కలిసి మాట్లాడారు. పాత సర్వే నంబరు 564/ఎ, 564/బి. కొత్త సర్వే నంబరు టి.ఎస్.నం: 650 కింద ఉన్న 46,902.67 చదరపు మీటర్లు (11.50 ఎకరాలు)కు నగర పాలికె అధికారులు ఫారం-2 ఇచ్చారని విమర్శించారు. వాస్తవానికి ఈ స్థలం ఈద్గామైదానం, వక్ఫ్ బోర్డుకు సంబంధించినదని పత్రాలను విడుదల చేశారు. దీనికి సంబంధించిన రుసుములు కూడా చెల్లించలేదన్నారు. స్థానిక పటేల్‌నగరకు చెందిన ఓ మహిళకు ఫారం-2 ఇచ్చారని వివరించారు. దీనిపై జిల్లా బాధ్య మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్, ఎమ్మెల్యేలు మౌనంగా ఉండటంపై అనుమానం వస్తోందని భాజపా నగరఅధ్యక్షుడు గుర్రం వెంకటరమణ ఆరోపించారు. దీనికి సంబంధించిన పత్రాలను ఇవ్వాలని కమిషనర్‌ను కోరినా పట్టించుకోవడం లేదని, నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కమిషనర్‌కు కార్పొరేటర్లు, స్థాయి సమితి అధ్యక్షులు అని కూడా తెలియదన్నారు. నగర పాలికెలో అక్రమాలు, అవినీతి పెరిగిపోయాయని దుయ్యబట్టారు. పెద్దదిక్కు లేకపోవడంతో పనులు కూడా కావడం లేదని ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తికి ఫారం-2 ఇవ్వలేదు. నకిలీ పత్రాలు సృష్టించడటం, దీనిలో నగర పాలికె అధికారుల పాత్ర ఉంటే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని కమిషనర్ మంజునాథ హెచ్చరించారు.

రహదారి మధ్యలో నిర్మాణంపై అభ్యంతరం

దారి మధ్యలో నిర్మిస్తున్న కట్టడం

బళ్లారి, న్యూస్‌టుడే: బళ్లారి నగర పాలికె 12వ వార్డు మిల్లర్‌పేటె ఆంజనేయస్వామి దేవస్థానం రహదారిలో మధ్యలో నిర్మిస్తున్న మసీదు నిర్మాణ పనులు నిలిపివేయాలని స్థానిక ప్రజలు నగర పాలికె కమిషనర్ మంజునాథకు స్థానిక ప్రజలు సోమవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం బ్రూస్‌పేటె పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంజనేయ స్వామి దేవస్థానం - సోమాద్రి వీధి దారులు కలిసే కొల్మిచౌక్ కూడలిలో నాలుగు దారులు ఉన్నాయి. వాటి మధ్య భాగంలో పాలికె అనుమతి లేకుండా కొందరు కట్టడం నిర్మిస్తున్నారు. దారుల మధ్య, కూడళ్లలో కట్టడాలు నిర్మిస్తే ట్రాఫిక్ అంతరాయంతో పాటు, ప్రార్థనలు చేసే సందర్భంలో చుట్టుపక్కల ప్రజలకు ఇబ్బందిగా ఉంటుందని కమిషనర్‌కు వివరించారు. అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని దాన్ని తొలగించి, వాహనదారులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. నగర పాలికె కమిషనర్‌తో పాటు, జిల్లా పాలనాధికారి, మేయర్‌కు వినతిపత్రాలను అందజేసినట్లు సమాజసేవ కార్యకర్త మేకల ఈశ్వర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ గాజుల శ్రీనివాసులు తదితరులు పేర్కొన్నారు.

నగర పాలికె కమిషనర్ పి.మంజునాథకు వినతిపత్రం అందజేస్తున్న స్థానిక ప్రజలు

ఆలయ ఆవరణలో వంతెన నిర్మాణమా?

కంప్లి: కంప్లి - గంగావతి మార్గంలో కోటె సమీపంలోని పురాతన వరసిద్ధి వినాయక ఆలయం ఎదురుగా విజయనగర కాలువపై నిర్మిస్తున్న వంతెన పనులను ఆపాలని ప్రజలు కోరుతున్నారు. ఆలయ సమితి ప్రతినిధులు, రైతులు, ప్రజలు సోమవారం ఆలయ ఆవరణలో సమావేశమయ్యారు. ఆలయ సమితి ప్రతినిధి హెచ్.గవిసిద్ధప్ప మాట్లాడుతూ వంతెన నిర్మాణం మాకు అభ్యంతరం లేదు. ఆలయ ఆవరణలో నిర్మాణ పనులు నిలిపివేయాలన్నారు. కంప్లి నిర్మల తుంగభద్ర అభియాన సంచాలకుడు డాక్టర్ భట్టా రాము, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.వి.గౌడ, ఎ.నాగప్ప, అశోక్, నడవి మల్లికార్జున, పత్రయ్య స్వామి, ఎస్.డి.బసవరాజ్, గొర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

సాహిత్య సమ్మేళన లాంఛనం విడుదల

సమ్మేళన లాంఛనాన్ని విడుదల చేస్తున్న సాహిత్య పరిషత్ నాయకులు తదితరులు

కారటగి, న్యూస్‌టుడే: ఈ నెల 21న మర్లానహళ్లిలో జరగనున్న కారటగి తాలూకా మూడో కన్నడ సాహిత్య సమ్మేళన లాంఛనాన్ని సోమవారం విడుదల చేశారు. కన్నడ సాహిత్య పరిషత్ జిల్లా అధ్యక్షుడు శరణేగౌడ పోలీస్ పాటిల్ మాట్లాడుతూ స్థానిక లక్ష్మీ వేంకటేశ్వర కల్యాణ మంటపంలో జరగనున్న ఈ సమ్మేళనాన్ని తాలూకా ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. ప్రతినిధులు సియ్య పురాణిక, రమేశ్ బన్నికొప్ప మాట్లాడుతూ కన్నడ మాత భువనేశ్వరి దేవితో పాటు కారటగి చారిత్రక మహదేశ్వర పుష్కరిణి, పంట పొలాలు, తుంగభద్ర కాలువ, వీరగల్లు, అభివృద్ధికి సంకేతమైన రైలు, మర్లానహళ్లి ఆలయ గోపురాలు, వరి ఉద్యానం తదితర చిత్రాలు లాంఛనంలో ఉన్నాయన్నారు. పరిషత్ తాలూకా అధ్యక్షుడు శరణప్ప కోట్యాళ, రమేశ్ కులకర్ణి, చెన్నబసప్ప వక్కళద, ఎం.సుబ్బారావు, మహ్మద్ రఫీ, రవి నంద, ఉపాధ్యాయులు, సాహితీవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి నాట్యోత్సవంలో సత్తా చాటిన కాకతీయ

పద్మావతి కల్యాణాన్ని ప్రదర్శిస్తున్న కాకతీయ విద్యార్థులు

మాన్వి,న్యూస్‌టుడే: కల్మఠ గారిగె జాతర సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి నాట్యోత్సవ పోటీలో స్థానిక కాకతీయ శిక్షణ సంస్థ విద్యార్థులు సత్తాచాటారు. నృత్యవైభవం పేరుతో ఏర్పాటు చేసిన వేదికపై కాకతీయ విద్యార్థులు ఉత్తమ కళా ప్రతిభను కనబర్చారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకున్నారు. మయూరి నాట్య కళా బృందం మాన్వి ద్వితీయం, రాయచూరు స్టార్ స్టైల్ డ్యాన్స్ అకాడమీ తృతీయ స్థానం సాధించాయి. ఈ క్రమంలో కాకతీయ విద్యార్థుల బృందానికి 20వేలు, మయూరి నాట్య బృందానికి 15వేలు, రాయచూరు బృందానికి 10వేలు నగదు బహుమతులను నిర్వాహకులు అందించారు. నృత్య పోటీలు ఆద్యంతం సభికులను రంజింపజేశాయి.

సమష్టిగా ప్రయత్నిస్తేనే సింధనూరు జిల్లా సాధ్యం

సమావేశంలో మాట్లాడుతున్న విధాన పరిషత్ సభ్యుడు బసనగౌడ బాదర్లి, చిత్రంలో స్వామీజీలు

సింధనూరు, న్యూస్‌టుడే: అందరూ కలసికట్టుగా అంకితభావంతో ప్రయత్నిస్తేనే సింధనూరు జిల్లా కల సాకారమవుతుందని సింధనూరులోని వివిధ రంగాల ప్రముఖులు తమ అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో సింధనూరును నూతన జిల్లా కేంద్రంగా చేయాలనే ప్రశ్న ఉద్భవించగా.. ప్రభుత్వం వెనువెంటనే దీనిపై సమగ్రమైన వివరాలు పంపమని కలబురగిలోని రీజినల్ కమిషనరుకు, రాయచూరు జిల్లాధికారి, సింధనూరు తహసీల్దారులను కోరుతూ లేఖలు పంపింది. అధికార యంత్రాంగం దీనిపై సమాయత్తం అవుతున్నందున సింధనూరు జనం ఏం చేయాలనే అంశంపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం స్థానిక రాజ్‌మహల్ ప్యాలెస్‌లో ఎమ్మెల్సీ బసనగౌడ బాదర్లి సోమవారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నిరంగాల ప్రముఖులు, వివిధ మఠాల స్వామీజీలు పాల్గొన్నారు. జిల్లా కోసం మనది నిజమైన పోరాటమని సమావేశంలో సభికులు తెలిపారు. చుట్టూ ఏ జిల్లా కేంద్రమైన మనకు 100 కిలోమీటర్ల దూరంలో ఉంది. గడచిన 20 ఏళ్లలో ప్రభుత్వం ఎనిమిది కొత్త జిల్లాలను చేసింది. అప్పట్లోనే సింధనూరు పేరు ప్రస్తావనకు వచ్చినా పక్కకు పెట్టారు, వాస్తవ స్థితిని గుర్తించి..పోరాటం లేకుండానే సింధనూరును ప్రభుత్వం జిల్లాగా ప్రకటించాలని కొందరు తెలిపారు. సింధనూరు జిల్లాలో చేరే తాలూకాల ప్రజలను తొలుత సంప్రదించాలను కొందరు సూచించారు. చాలామంది.. ఈ పోరాటానికి రాజకీయ ప్రతిష్ఠలు పక్కనపెట్టి ప్రజాప్రతినిధులు ఒక్కటిగా కలసి పోరాడితే త్వరగా సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.

తాగునీటి కోసం కార్యాలయం ముట్టడి

గ్రామ పంచాయతీ ముందు నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

మాన్వి, న్యూస్‌టుడే: గ్రామానికి తాగునీరు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ చిక్కకొట్నేకల్ గ్రామస్థులు నిరసనకు దిగారు. పంచాయతీ కార్యాలయానికి తాళాలు వేసి ముట్టడించారు. గ్రామ పంచాయతీ నుంచి నెల రోజులుగా నీటి సరఫరా నిలిపి వేశారని స్థానికులు ఆరోపించారు. తాగునీటి సమస్యను పరిష్కరించాలని అధికారులకు ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవటం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉమళి హొసూరు, 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న నల్గందిన్ని గ్రామాలకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నామని తెలిపారు. అక్కడకు వెళ్లే సమయానికి విద్యుత్తు లేకుంటే గంటల తరబడి విద్యుత్తు కోసం, నీటి కోసం వేచి చూడాల్సి వస్తుందన్నారు. పాఠశాలల విద్యార్థులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. వేసవికి ముందే పరిస్థితి ఈ విధంగా ఉంటే ఎండాకాలంలో ఏ విధంగా ఉంటుందోనన్న భయాన్ని వ్యక్తం చేశారు. జేజేఎం పథకం కింద ఇంటింటికీ కుళాయిలు వేశారు తప్ప వాటి నుంచి ఇప్పటి వరకు చుక్కనీటి బొట్టు వచ్చిన పాపాన పోలేదని గ్రామస్థులు ఆరోపించారు. గ్రామ పంచాయతీకి వచ్చిన పీడీఓ ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కొత్త బోరుబావులు, కొత్త మోటార్ ఏర్పాటు చేయటానికి ప్రతిపాదనలు పంపామని, వాటికి ఆమోదం వచ్చిన వెంటనే పనులు ప్రారంభించి తాగునీటి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

నేడు మంత్రి సతీష్ జార్కిహోళి పర్యటన

మంత్రి సతీష్ జార్కిహోళి

బళ్లారి, న్యూస్‌టుడే: ప్రజా పనులశాఖ మంత్రి, బెళగావి బాధ్య మంత్రి సతీష్ జార్కిహోళి మంగళవారం బళ్లారి జిల్లాలో పర్యటిస్తారని ఆయన వ్యక్తిగత కార్యదర్శి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు బళ్లారి, విజయనగర జిల్లాలకు చెందిన ప్రజాపనులశాఖ అధికారులతో సండూరు తాలూకా తోరణగల్లులోని విద్యానగర టౌన్‌షిప్‌లోని హయత్‌లో ప్రగతి పరిశీలన సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

abhivrudhi

సిల్క్ ఇండియా® 2026

ON THE OCCASION OF WEDDING



Pure Silk Products Across the Country

EXHIBITION cum SALE

VISIT TODAY

HOTEL ROYAL FORT

NEW TRUNK ROAD, BALLARI

13 to 22 FEBRUARY 2026

Time : 10.30 am - 8.30 pm

Abhivrudhi Silk India | Silkindia_mysore_since2011 | Entry Free | Contact : 63641 65152, 98977 09954

(c) eenadu

కాడుమల్లేశ్వరుడికి బ్రహ్మరథం

వేడుకల్లో రథంతో పాటు వస్తున్న భక్తులు

కదలివచ్చిన భక్తగణం

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : మహాశివరాత్రిని పురస్కరించుకుని కాడుమల్లేశ్వర స్వామి ఆలయ వీధిలో సోమవారం నిర్వహించిన బ్రహ్మరథోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు కదలివచ్చారు. కాడుమల్లేశ్వర గెళెయర బళగ అధ్యక్షుడు రథోత్సవాన్ని ప్రారంభించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 15కు పైగా వాద్య, కళా బృందాలు, తమిళనాడు నుంచి వచ్చిన డప్పుల బృందం కళాకారులు రథోత్సవానికి ముందు వెళుతూ ప్రదర్శనలను రక్తికట్టించారు. బాలలు శివ, పార్వతుల వేషధారణతో ప్రదర్శనలో పాల్గొనగా, శివుని వేషధారి మూడో కంటి నుంచి నిప్పులు, తలపై గంగమ్మ నీటిని చిమ్ముతున్నట్లు ఇచ్చిన ప్రదర్శన భక్తులను భక్తిసాగరంలో పరవశించేలా చేసింది. శనివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం ఆలయంలో కాడు మల్లేశ్వరుడిని వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. రుద్రాభిషేకం, అలంకారం, శివనామ సంకీర్తన, భజన, ధార్మిక విధివిధానాలను నిర్వహించారు. భక్తులకు తాగునీటి సదుపాయాలు, ఉచిత ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. మధ్యాహ్నం అనంతరం భక్తులకు అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు. యువతలో ధార్మిక జాగృతి కల్పిస్తూ, సంప్రదాయాలను కాపాడే లక్ష్యంతో తాము కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని బళగ అధ్యక్షుడు బీకే శివరాం తెలిపారు.

యక్షగాన, కథాకళి ప్రదర్శన ఇస్తూ వస్తున్న కళాకారులు

వీధుల్లో కళాకారుల శివతాండవం

శివభక్తుల 'ధర్మ'గంట

జ్యోతిప్రజ్వలనతో వేడుకలు ప్రారంభిస్తున్న డాక్టర్ వీరేంద్ర హెగ్గడే

శ్రీమంజునాథ ఆలయం ముంగిట జాగారం చేసిన భక్తుల దండు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : శ్రీక్షేత్రం ధర్మస్థలలో శివరాత్రి జాగార కార్యక్రమం భక్తిప్రపత్తులతో నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజాము నుంచి సోమవారం ఉదయం వరకు ఈ సంబరాల వేళ భక్తి తాండవించింది. ఇరుగు పొరుగు రాష్ట్రాల నుంచి వచ్చేసిన కనీసం రెండు లక్షల మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనిపునీతులయ్యారు. శ్రీమంజునాథుడి దర్శనం అనంతరం జాగారం, శివధ్యాన కార్యక్రమాల్లో మమేకమయ్యారు. పవిత్ర నేత్రావతి నదిలో స్నానాదులు ఆచరించి వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయం ఎదురుగా ఉన్న ప్రవచన మంటపంలో ఆదివారం రాత్రి వేలాదిమంది భక్తులు శివపంచాక్షరి మంత్ర పఠనం సాగించారు. జాగార ప్రారంభవేళ డాక్టర్ వీరేంద్రహెగ్గడే జ్యోతి ప్రజ్వలన చేసి, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మనసులోని కల్మషాన్ని శివస్మరణతో కడిగేయాలని, స్వచ్ఛమైన సేవాభావనలతో ఇళ్లకు కదలాలని భక్తులకు ఆయన ఉద్బోధించారు.

శివ పూజలు

బెంగళూరు నగరంలోని చామరాజపేటలో మలె మహదేశ్వర ఆలయంలో శివరాత్రి సందర్భంగా ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. మంత్రి వెంకటేశ్ తదితరులు ఆయన వెంట ఉన్నారు

- న్యూస్‌టుడే, బాణసవాడి

గౌడ, సిద్ధుతో బొమ్మై సందడి

యలహంక, సదాశివనగర, న్యూస్‌టుడే : మాజీ ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై ఇంట పెళ్లి సందడి మొదలైంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వానపత్రాల వితరణలో ఆయన ప్రముఖుల నివాసాలకు వెళ్లి వచ్చే పనుల్లో బిజీగా మారిపోయారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మాజీ ప్రధాన మంత్రి హెచ్.డి.దేవెగౌడ నివాసాలకు సోమవారం వెళ్లి, వివాహ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. ఆహ్వానపత్రికలూ అందించారు. తన అధికార నివాసం 'కావేరి'లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హుషారుగా ఆయనతో మాట్లాడి గత అనుబంధాలను గుర్తు చేసుకున్నారు. పద్మనాభనగరలో మాజీ ప్రధాని దేవెగౌడతోనూ బొమ్మై కాసేపు వివిధ అంశాలపై ముచ్చటించారు. గౌడ పాదాలకు ఆయన పాదాభివందనం చేశారు. సిద్ధు, గౌడతో బొమ్మై తండ్రి సోమప్ప రాయప్ప బొమ్మైకి ఉన్న అనుబంధం నేపథ్యంలో ఎక్కువ సేపు వారితో గత అనుబంధాలను నెమరువేసుకుంటూ గడిపారు.

దేవెగౌడకు పుష్పగుచ్ఛం, సిద్ధరామయ్యకు ఆహ్వానపత్రిక అందిస్తున్న బసవరాజ బొమ్మై

చిత్రలేఖన పోటీలకు చక్కని స్పందన

తాము గీచిన చిత్రాలు ప్రదర్శిస్తున్న కొందరు విద్యార్థులు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికి తీసే లక్ష్యంతో చిత్రలేఖన విభాగంలో నిర్వహించిన యువ మాస్టర్‌స్ట్రోక్-2025 పోటీలకు చక్కని స్పందన లభించింది. గత ఏడాది ఆగస్టు నుంచి డిసెంబరు నెలాఖరు వరకు దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన పోటీలో 6600కు పైగా పాఠశాలల్లో నర్సరీ నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారని నవనీత్ ఎడ్యుకేషనల్ లిమిటెడ్ అధికారి అభిజిత్ సన్యాల్ తెలిపారు. అన్ని రాష్ట్రాల నుంచి ఎంపికైన ఉత్తమ చిత్రాలు, విద్యార్థుల వివరాలను తమ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచామన్నారు. విజేతలకు స్థానిక పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రతినిధుల సహకారంతో బహుమతులు పంపించామని తెలిపారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	40
క్యారెట్-	55
బీరకాయలు-	55
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)	-30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు	-85
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	35
టమాటా-	25
గుమ్మడి-	30
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	35
ఉల్లి(సాధారణ)-	25
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	55
ముల్లంగి-	55
నిమ్మకాయ-	120

పండ్లు, ఫలాలు ధరలు

వాషింగ్టన్ ఆపిల్-	395
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	345
అరటి కాయలు-	35
సపోటా-	65
పైనాపిల్-	65
బొప్పాయి-	35
ఆరంజి-	95
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

వైద్యుల సమ్మె హెచ్చరిక

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించకపోతే సమ్మె అనివార్యమని వైద్యులు హెచ్చరించారు. మార్చి 11 నుంచి 15 వరకు ఓపీడీలను బంద్ చేసి సమ్మెకు దిగుతామని, అప్పటికీ స్పందన రాకపోతే ఇతర విభాగాల సేవలు నిలిపి వేస్తామని ప్రభుత్వ వైద్యుల సంఘం ప్రతినిధులు ప్రకటించారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటినా ఇప్పటి వరకు తమకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు.

చిరు విమానాలతో ముప్పేమీలేదు

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : నరసింహరాజపుర, బాళెహొన్నూరుతో పాటు చిక్కమగలూరు జిల్లాలోని పలు ప్రాంతాల్లో తక్కువ ఎత్తులో సంచరిస్తున్న లఘు విమానాలపై ఎవరూ ఆందోళన చెందవలసిన అవసరం లేదని జిల్లాధికారి ఎంఎన్ నాగరాజ్ పేర్కొన్నారు. మల్నాడు ప్రాంతంలో భూభౌతిక పరీక్షలు, సమీక్ష, ఖనిజ నిక్షేపాలను గుర్తించేందుకు సెన్నా కారవాన్ 208 బి. మోడల్ విమానాన్ని వినియోగిస్తున్నారని చెప్పారు. విమానం వెనుక సూది తరహాలో ఉండే సాధనాన్ని మాగ్నెటోమీటర్ స్పింగర్‌గా వ్యవహరిస్తారని చెప్పారు. ఆస్ట్రేలియాకు చెందిన సంస్థ నేతృత్వంలో విదేశీ పైలెట్లు కార్యాచరణ నిర్వహిస్తున్నారని ఆయన వివరించారు.

దాడులకు తెగించిన ఐదుగురి అరెస్టు

ఉడుపి, న్యూస్‌టుడే : ఎన్ఎస్‌యూఐ నాయకుడు శరత్ కుందర్‌పై గత జనవరి 30న మారణాయుధాలతో దాడి చేసి పరారైన ఐదుగురిని అరెస్టు చేశామని ఉడుపి నగర ఠాణా పోలీసులు సోమవారం ధ్రువీకరించారు. కుంజిబెట్టు నివాసులు అక్షత్ పాయ్ (27), సుశాంత్ (25), రమానంద పాయ్ (42), సంతోశ్ (38), శశాంక్ నాయక్ (25)లను నిందితులుగా గుర్తించారు. పాత పగలను దృష్టిలో ఉంచుకుని వీరు దాడి చేసి పరారయ్యారని ప్రాథమిక విచారణలో గుర్తించారు.

సునీల్‌కుమార్‌పై కేసు నమోదు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి లెటర్ హెడ్‌పై ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మోహన్‌ను మండ్య నుంచి మైసూరు గ్రామీణ జిల్లా ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్‌గా బదిలీ చేస్తున్నట్లు ఒక లేఖను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసిన ఆరోపణలపై ఎమ్మెల్యే వి.సునీల్‌కుమార్‌పై కేసు నమోదైంది. నకిలీ సిఫార్సు పత్రాలను ఉపయోగించి బదిలీలు చేస్తున్నారని సునీల్‌కుమార్ ఆరోపించారు. దీనిపై సమగ్ర దర్యాప్తుకు ఆదేశించాలని భాజపా డిమాండ్ చేసింది.

పెట్రోల్‌బంకులో దోపిడీ

మైసూరు, న్యూస్‌టుడే : కారులో ఇంధనాన్ని నింపుకొనేందుకు వచ్చిన నలుగురు ఆగంతకులు పెట్రోలు బంకు సిబ్బందిపై దాడి చేసి రూ.15 వేల నగదుతో పరారయ్యారు. హుణసూరు తాలూకా బిళికెరెలోస్వామి సర్వీస్ పెట్రోలు బంకుకు శుక్రవారం రాత్రి వచ్చిన నిందితులు మొదట నీరు ఇవాళ్వాలని అడిగి, అనంతరం ఇంధనాన్ని నింపించుకున్నారు. కారులోని ఇద్దరు నిందితులు కార్యాలయంలోకి చొరబడి అక్కడి సిబ్బందిపై దాడి చేసి నగదు లాక్కొని పరారయ్యారు. సిబ్బంది ఫిర్యాదుతో బిళికెరె ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

EENADU Classifieds

JOBS

Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives, ✆ 9849394835, 7075345527.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్లారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

జనరంజకం.. విజయనగరోత్సవం

హొసపేటె, న్యూస్‌టుడే: మూడు రోజుల పాటు హంపీలో ఆచరించిన విజయనగర ఉత్సవాలు జనోత్సవాలుగా మారాయి. ఆదివారం చివరి రోజు మహాశివరాత్రి, ఇండియా - పాకిస్తాన్ నడుమ టీ-20 క్రికెట్ మ్యాచ్ ఉంటుంది, జనం అంతగా రారని నిర్వాహకులు వేసిన అంచనాలు తలకిందులయ్యాయి. ఒకేరోజు హంపీకి కనీసం నాలుగు లక్షల మంది ప్రజలు వచ్చినట్లు సమాచారం. ప్రతీ వేదిక వద్ద జనం కిటకిటలాడారు. ఉత్సవాలు ముగిసిన తరువాత ఉదయం 5 గంటల వరకూ హంపీ నుంచి బస్సులు జనాన్ని తరలించాయి. అర్ధరాత్రి సమయంలో వేదికపై నటుడు ధ్రువసర్జా, నటి రచితారామ్ సందడి చేశారు. వారు వేదికపైకి వచ్చిన వెంటనే వేసిన పాటలకు జనం కూడా చిందులేయడం విశేషం.

ఆదివారం అర్ధరాత్రి సమయంలో ప్రధావ వేదిక వద్ద జనసంద్రం

● **విజయనగర వీధుల్లో నిర్మానుష్యం:** మూడు రోజులపాటు జనం, ఉత్సవాల ఆచరణ, వస్తుప్రదర్శన, వేదికలు, సాంస్కృతిక కార్యక్రమాలతో కళకళలాడిన విజయనగర వీధులు సోమవారం దాదాపు బోసిపోయాయి. దూర ప్రాంతాల నుంచి ఉత్సవాలను తిలకించటానికి కుటుంబ సమేతంగా వచ్చినవారు తిరుగు పయనమయ్యారు.

వేదికపై సందడి చేసిన నటుడు ధ్రువసర్జా

ప్రధానవేదికపై నటి రచితారామ్

కార్మికులు వేదికల తొలగింపు పనుల్లో నిమగ్నమయ్యారు. వీధి వ్యాపారులు కూడా ఇళ్ల బాట పట్టారు. జనం తాకిడికి సుమారు వెయ్యిదాకా కుర్చీలు తునాతునకలయ్యాయని నిర్వాహకులు తెలిపారు. హంపీ ఉత్సవాల తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ జనం తెల్లవారుజామున ఇళ్లకు చేరుకున్నారు.

ఉద్యోగ మేళా విజయవంతం

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : రాజధాని నగరంలోని బసవనగుడి నేషనల్ కళాశాల సహకారంతో నిర్వహించిన ఉద్యోగ మేళా విజయవంతమైందని సమర్థనం ట్రస్టు ప్రకటించింది. చివరి సంవత్సరం డిగ్రీ చదువుతున్న వారితో పాటు, ఇటీవల పట్టభద్రులైన విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విద్యార్హత, కౌశల్యం ఆధారంగా అభ్యర్థులకు ఆయా సంస్థలు ఉద్యోగ అవకాశాలను అందించాయని ట్రస్టులో ప్లేస్‌మెంట్ విభాగం ప్రతినిధులు కె సతీశ్, ఎన్ సుబాష్ చంద్ర తెలిపారు. చివరి సంవత్సరం డిగ్రీ విద్యార్థులు కూడా ముఖాముఖిని ఎదుర్కొని అనుభవాన్ని గడించారని చెప్పారు. విద్యాభ్యాసం, ఉపాధి అవకాశాల మధ్య ఉన్న అంతరాన్ని భర్తీ చేసేందుకు 30కుపైగా సంస్థలు ముందుకు వచ్చాయి. రానున్న రోజుల్లో మరో ఉద్యోగ మేళా నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. సమావేశంలో నేషనల్ ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు హెచ్ఎన్ సుబ్రహ్మణ్య, వి వెంకట శివారెడ్డి, సుధాకర్ ఇస్తూరి, డాక్టర్ పీఎల్ రమేశ్, ఆచార్య అలకనంద, బీకే సంగీత తదితరులు పాల్గొన్నారు.

ఆప్ నిరసన

రైతుల నడ్డివిరిచే అమెరికా-భారత్ ఒప్పందాలు సరికాదని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నేతలు, కార్యకర్తలు సోమవారం బెంగళూరులోని స్వాతంత్ర్య ఉద్యానవనంలో ధర్నాకు దిగారు. ఈ ఒప్పందాలతో రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు కష్టమైపోతుందంటూ వినూత్నంగా కూరగాయలు విక్రయిస్తూ నినాదాలు చేస్తున్న కార్యకర్తలను చిత్రంలో చూడొచ్చు.

- న్యూస్‌టుడే, బెంగళూరు

పోలీసుల ముసుగులో ఉంగరం అపహరణ

హొసపేటె, న్యూస్‌టుడే: పోలీసులమని చెప్పుకొని వచ్చిన ఇద్దరు అపరిచితులు 15 గ్రాముల బంగారు ఉంగరాన్ని అపహరించిన ఘటన హగరిబొమ్మనహళ్లిలో జరిగింది. హగరిబొమ్మనహళ్లి పట్టణ పరిధి చిత్రంపల్లి వాసి కె.ఎం.గంగాధర్, తన ఇద్దరు పిల్లలను బైకుపై ఎక్కించుకుని ప్రధాన వీధికి వస్తుండగా, ఇద్దరు అపరిచితులు బైకును ఆపారు. తాము పోలీసులమని పరిచయం చేసుకున్నారు. బైకుపై ముగ్గురు వెళ్లడం నేరమని దబాయించారు. చేతిలో ఉంగరాన్ని చూసి, అలా బహిరంగంగా బంగారు నగలు వేసుకోకూడదు, పొట్లంకట్టి జేబులో పెట్టుకోండని సూచనలిచ్చారు. ఈ క్రమంలో ఆయన కళ్లుగప్పి ఉంగరం పొట్లం బదులుగా రాళ్ల పొట్లం ఇచ్చి పరారయ్యారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దీనిపై హగరిబొమ్మనహళ్లి పోలీస్ ఠాణాలో కేసు నమోదైంది.

ఫయాజ్ పిటిషన్ తిరస్కరణ

ధార్వాడ, న్యూస్‌టుడే : రాష్ట్రాన్ని కుదిపేసిన విద్యార్థిని నేహా హిరేమఠ (23) హత్య కేసులో నిందితుడు ఫయాజ్ ఖోండునాయక్ వేసుకున్న బెయిల్ అర్జీని ధార్వాడ ఉన్నత న్యాయస్థానం పీఠం సోమవారం తోసిపుచ్చింది. నేహాను కేఎల్ఈ కళాశాల ఆవరణలో 2024 ఏప్రిల్ 18న కత్తితో 9 సార్లు పొడిచి హత్య చేశాడు. తన ప్రేమను నిరాకరించి, వివాహం చేసుకోనన్నందుకు హత్య చేశాడని సీఐడీ 483 పుటల అభియోగపత్రాన్ని దాఖలు చేసింది. బెయిలు కోసం గతంలో రెండు సార్లు తిరస్కరించిన న్యాయస్థానం, మూడో సారి కూడా తిరస్కరించింది.

పవిత్రాగౌడకు బెయిలు నిరాకరణ

రామమూర్తినగర, న్యూస్‌టుడే : తన కుమార్తెకు పరీక్షలు ఉన్నందున, ఆమెను చూసుకునేందుకు తనకు 25 రోజులు బెయిలు ఇవ్వాలని కోరుతూ చలనచిత్ర నటి పవిత్రాగౌడ వేసుకున్న అర్జీని 57వ సీసీహెచ్ న్యాయస్థానం నిరాకరించింది. చిత్రదుర్గకు చెందిన రేణుకాస్వామిని హత్య చేసిన కేసులో పవిత్రా గౌడ ఏ1 కాగా, నటుడు దర్శన్ ఏ2గా ఉన్నాడు. గతంలో ఉన్నత న్యాయస్థానం ఇచ్చిన బెయిలును సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. తనకు ఇంటి నుంచి భోజనం తెప్పించుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతూ పవిత్ర వేసుకున్న అర్జీని కూడా న్యాయస్థానం తోసిపుచ్చిన విషయం తెలిసిందే.

యశ్ తల్లికి కోర్టులో ఊరట

హాసన, న్యూస్‌టుడే : ఇంటి స్థలానికి సంబంధించిన వివాదంలో నటుడు యశ్ తల్లి పుష్పకు వ్యతిరేకంగా గతంలో ఇచ్చిన తీర్పుపై హాసన జిల్లా న్యాయస్థానం స్టే ఇచ్చింది. తీర్పు ఇచ్చేంత వరకు ఆ స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదని, మూల స్వరూపంలోనూ మార్పులు చేయకూడదని న్యాయమూర్తి స్పష్టం చేశారు. పుష్ప ఇంటికి అనుబంధంగా ఉన్న స్థలం తమదేనంటూ లక్ష్మమ్మ అనే మహిళ ముందుకు రావడంతో గతంలో ఆమెకు ఆ స్థలాన్ని కేటాయిస్తూ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. తానే నివేశనాన్ని కొనుగోలు చేసుకున్నానని పుష్ప దాఖలాలను న్యాయస్థానానికి అందించడంతో గతంలో ఇచ్చిన తీర్పుపై న్యాయమూర్తి స్టే ఇచ్చారు.

వృక్షరాజానికి చక్కని రక్షణ

ఎండిన కొమ్మల తొలగింపు ప్రక్రియ

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : వేసవి ప్రారంభం కానున్న నేపథ్యంలో బెంగళూరు కేంద్ర నగర పాలికె పరిధిలో అపాయకరమైన చెట్ల కొమ్మల తొలగింపు పనులు ప్రారంభమయ్యాయి. పాలికె పరిధిలోని ఆరు విధానసభ నియోజకవర్గాల్లో రహదారులు, పాదచారి మార్గాలు, ఉద్యానవనాలు, చెరువు కట్టలపై ఎండిపోయి, అపాయకరమైన చెట్లను, కొన్నిచోట్ల వాటి కొమ్మలను తొలగించడం మొదలుపెట్టారు. పాదచారులు, వాహనదారుల సురక్షితను దృష్టిలో పెట్టుకుని ఈ పనులు చేపట్టారు. ఈ పనుల కోసమే క్రేన్ యంత్రాలను ఉపయోగించారు. ఎండిన చెట్లు, వాటి కొమ్మలపై వాహనదారుల నుంచి ఫిర్యాదులు రావడంతో సంచార పోలీసులు అప్రమత్తమయ్యారు. సీవీరామన్‌నగర, గాంధీనగర, పులకేశినగర, శివాజీనగర ప్రాంతాల్లో 114 చెట్లు, 800కు పైగా కొమ్మలు ప్రమాదకరమని గుర్తించినట్లు పాలికె కమిషనర్ రాజేంద్ర చోళన్ తెలిపారు. వీటిని వరుసగా తొలగించడమే లక్ష్యమన్నారు. పచ్చదనానికి ముప్పు లేకుండా ఈ పనులు చేపడతామన్నారు.

రహదారి పొడవునా భారీ వృక్షాల కొమ్మలతో ఇక్కట్లు

ఇందిరానగర రహదారిలో యంత్ర సాయంతో ఎండిన చెట్ల తొలగింపు

రెండో రోజూ .. ఉత్సాహం జోరు

కురుగోడు బైస్కైకు విశేష స్పందన

బళ్లారి, న్యూస్‌టుడే: కురుగోడు ఉత్సవం రెండో రోజు సోమవారం పట్టణం కంప్లి రహదారిలోని కాదర్‌లింగ దర్గా సమీపంలోని దొడ్డ బసవేశ్వర ప్రధాన వేదిక ముందు ఏర్పాటు చేసిన వివిధ శాఖల ప్రదర్శన ప్రజలను ఆకట్టుకున్నాయి. ప్రదర్శనను ఎమ్మెల్యే జె.ఎన్.గణేశ్ ప్రారంభించి స్టాళ్లను వీక్షించి రైతులు, మహిళ సంఘాలు, అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఉద్యానవనశాఖ నిర్వహించిన ఫల, పుష్ప ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనలో పుష్పాలతో నంది విగ్రహం సిద్ధం చేశారు. చారిత్రక దొడ్డబసవేశ్వర టవర్, కురుగోడు ఉత్సవ్-2026కి ఆహ్వానం, ఇతర పూల కళాఖండాలు ప్రజలు ఆకర్షించాయి. కళాకారుల చేతులతో కూరగాయలు, పుచ్చకాయలతో వివిధ ప్రముఖ చిత్రాలను చెక్కారు.

కళాకారుల చిత్రాల ప్రదర్శన

హెలికాప్టర్ ఎక్కారు

కురుగోడు ఉత్సవంలో భాగంగా బైస్కైను ప్రజలు ఆస్వాదించారు. పట్టణానికి హెలికాప్టర్ రావడంతో తిలకించడానికి గ్రామీణ ప్రాంత ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ధనవంతులు మాత్రమే కాదు. మధ్యతరగతి, రైతులు కూడా హెలికాప్టర్‌లో వెళ్లి రావాలని రూ.3,500 టికెట్ ధర పెట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ నరసప్ప, పురసభ అధ్యక్షుడు శేఖణ్ణ, తదితరులు పాల్గొన్నారు.

కురుగోడు బైస్కై వద్ద ఎమ్మెల్యే గణేశ్, తదితరులు

వ్యవసాయ పరికరాల ప్రదర్శన

(c) eenadu

జాగరణ వేడుకల్లో పాల్గొన్న యడియూరప్ప

మహాశివరాత్రి వేడుకల్లో పాల్గొన్న విజయేంద్ర, యడియూరప్ప, మంజునాథ, మునిరత్న తదితరులు

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే: రాజరాజేశ్వరీనగర విధానసభ నియోజకవర్గంలోని జేపీ ఉద్యానవనంలో ఏర్పాటు చేసిన మహాశివరాత్రి జాగరణ వేడుకల్ని వైభవంగా ఆచరించారు. స్థానిక ఎమ్మెల్యే మునిరత్న నేతృత్వంలో ఏర్పాటైన వేడుకల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను మాజీ ముఖ్యమంత్రి బి.ఎస్.యడియూరప్ప, పార్టీ రాష్ట్రాధ్యక్షుడు, శికారిపుర ఎమ్మెల్యే బి.వై.విజయేంద్ర యడియూరప్ప, ప్రతిపక్ష నాయకుడు ఆర్.అశోక్, ఎంపీ డాక్టర్ సి.ఎన్.మంజునాథ, నటుడు గిల్లి తదితర ప్రముఖులు హాజరయ్యారు. సాంస్కృతిక వేడుకల్లో పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

బెంగళూరు

• బెంగళూరు • కోలారు • మైసూరు • హోసూరు • చిక్కబళ్లాపుర • తుమకూరు

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు సత్కారం

మైసూరుకు వచ్చిన మాజీ ఉపరాష్ట్రపతిని కలిసిన కావేరి కమ్మసమాజం పదాధికారులు

బెంగళూరు(యశ్వంతపుర): మైసూరు కావేరి కమ్మ సమాజం పదాధికారులు మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడును సత్కరించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆయన మైసూరుకు విచ్చేశారు. కావేరి కమ్మసమాజం నేతలు కాశాశ్రీనివాస్ టి. రమేశ్ తదితరులు ఆయనను కలిశారు. వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం ఆయనను సత్కరించారు. రాజ్యాంగ సభ్యుడిగా ఉన్న సమయంలో రాష్ట్ర అభివృద్ధి కోసం చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

హోసూరు కబుర్లు

అత్యాధునిక ప్రభుత్వాసుపత్రిని ప్రారంభించిన స్టాలిన్

జ్యోతిని వెలిగిస్తున్న హోసూరు ఎమ్మెల్యే ప్రకాశ్, మేయర్ సత్య, ఎంపీ గోపీనాథ్

హోసూరు,న్యూస్‌టుడే: స్థానిక రాయకోట రోడ్డులోని నాలుక కొండ సమీపంలో 6 ఎకరాల విస్తీర్ణంలో రూ.100 కోట్ల వ్యయంతో ఎన్.హెచ్.ఎం.పథకం కింద నిర్మించిన అత్యాధునిక జిల్లా ఆసుపత్రి ప్రజలకు అందుబాటులోకి వచ్చింది. ఈ భవనాన్ని ముఖ్యమంత్రి స్టాలిన్ చెన్నైలోని తన కార్యాలయం నుంచి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రి భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హోసూరు ఎమ్మెల్యే వై.ప్రకాశ్, మేయరు ఎస్.ఎ.సత్య, ఉప మేయరు సి.ఆనందయ్య, ఎంపీ కె.గోపీనాథ్, హోసూరు సబ్‌కలెక్టరు ఆకృతి సేథి, హోసూరు ఎ.ఎస్.పి. అక్షయ్ అనిల తదితరులు పాల్గొన్నారు. ఈ ఆసుపత్రి కృష్ణగిరి జిల్లాలోని ప్రజలకు, సమీపంలోని జిల్లా వాసులకు ఉపయోగకరంగా ఉండనుంది. రోగులకు విశిష్ట సేవలందించడానికి జిల్లా స్థాయి ఆసుపత్రిలో అన్ని అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయి. రోగులకు వసతిగా 419 పడకలు ఏర్పాటు చేశారు. రోగులకు ఉన్నత చికిత్స అందించడానికి ప్రతిభవంతులైన డాక్టర్లను నియమించినట్లు అధికారులు తెలిపారు. ఆరు అంతస్తుల భవనంలో పలు రోగాలకు చికిత్స విభాగాలను ఏర్పాటు చేశారు. టి.బి.విభాగం, క్యాన్సరు విభాగం, అంబులెన్సు సదుపాయం కల్పించారు. రూ.16.85 లక్షలు ఖర్చుతో దివ్యాంగులకు ప్రత్యేక విభాగం, ఉద్యోగులకు విశ్రాంత భవనం తదితర సదుపాయాలను కల్పించారు. ఆసుపత్రి భవనంలోనే మందుల షాపు, క్యాంటీను సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. ప్రారంభోత్సవంలో ఆసుపత్రి విద్యాధికారి డాక్టర్ లక్ష్మీశ్రీ, డాక్టర్ భువన జయపాల్, డి.ఎం.కె. కార్పొరేటర్లు చెన్నీరప్ప, ఎన్.ఎస్.మాదేశ్వరన్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణుల నిరసన

హోసూరు,న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ పనితీరు, ప్రజా వ్యతిరేక చర్యలను వ్యతిరేకిస్తూ పట్టణంలో వందలు సంఖ్యలో కాంగ్రెస్ కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించారు. సోమవారం సబ్ కలెక్టరు కార్యాలయం ఎదుట ప్రదర్శన చేపట్టారు. కార్యక్రమానికి సాదిక్ ఖాన్ అధ్యక్షత వహించారు. నీలకంఠన్ నేతృత్వంలో పాల్గొన్న కార్పొరేటర్లు ఇంద్రాణి, భాగ్యలక్ష్మి, సూర్యగణేశ్, ప్రవీణ్ కుమార్ తదితరులు కేంద్రానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

అలరించిన సాంస్కృతికోత్సవం

హోసూరు,న్యూస్‌టుడే: పట్టణ శివారులోని పెద్దనల్లూరు ప్రసన్న పార్వతీ సమేత శ్రీదేవరాజేశ్వరస్వామి ఆలయం 21వ వార్షికోత్సవాన్ని శివరాత్రి పండగనాడు ఘనంగా ఆచరించారు. ఆలయంలో ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు ప్రత్యేక పూజలు వైభవంగా జరిగాయి. వేలు సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాల్ని వితరణ చేశారు. పలువురు రాజకీయ నాయకులు పూజల్లో పాల్గొన్నారు. ఆలయం ప్రాంగణంలో వేదికపై సమీప శ్రీగురుకులం పాఠశాల విద్యార్థుల భరతనాట్యం ప్రదర్శన, సంగీత కార్యక్రమాలు భక్తుల్ని అలరించాయి.

'ఆ నటుడి సీఎం కల నెరవేరదు'

సమావేశంలో మాట్లాడుతున్న మునుస్వామి

డెంకణీకోట,న్యూస్‌టుడే: చలనచిత్ర నటుడు ముఖ్యమంత్రి కావాలని పగటి కలలు కంటున్నాడు. అవి నెరవేరవని అన్నాడీఎంకే ప్రధాన సమన్వయకర్త, వేపనపల్లి ఎమ్మెల్యే మునుస్వామి అన్నారు. సోమవారం డెంకణీకోటలో నిర్వహించిన అన్నాడీఎంకే బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో ఆయన ప్రసంగించారు. హీరో విజయ్ విదేశాల్లో కారు కొని దానికి సుంకం చెల్లించక కోర్టులో కేసు పడితే అభ్యర్థనలు చేసుకుంటూ వాయిదాలకు తిరుగుతున్నాడు. ఈయన ముఖ్యమంత్రి అయ్యి రాష్ట్రాన్ని కాపాడతాడా అని ప్రశ్నించారు. ఇలాంటి వారి గూటికి అన్నాడీఎంకే హయాంలో మంత్రిగా పనిచేసిన శెంగొట్టయ్యన్ చేరాడంటూ ఎద్దేవా చేశారు. ఇక ఆ పార్టీ గురించి మీరే నిర్ణయించుకోండన్నారు. కార్యక్రమంలో మాజీ రాష్ట్ర మంత్రి బాలకృష్ణారెడ్డి, యూనియన్ కార్యదర్శి జయపాల్, ప్రధాన కమిటీ సభ్యుడు సంపంగిరామరెడ్డి, మాజీ పట్టణ పంచాయతీ అధ్యక్షుడు నాగేశ్, నగర కార్యదర్శి పళనిస్వామి, డెంకణీకోట, అంచెట్టి, బెణ్ణంగూరు, జవలగిరి, కెలమంగలం ప్రాంతానికి చెందిన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్రాంగణంలో జనసందోహం

వైభవంగా మాదేశ్వరస్వామి రథోత్సవం

డెంకణీకోట న్యూస్‌టుడే: పట్టణ శివారులోని అగలకోట, కల్లుబాళం గ్రామాల మధ్య వెలసిన శ్రీ బసవేశ్వరస్వామి ఆలయ రథోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. స్వామికి అభిషేకాలు, విశేష అలంకరణ, ప్రత్యేక పూజలు, గణపతి, గాయత్రి హోమాలు తదితర పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అలంకృత ఉత్సవమూర్తిని తేరులో ఉంచి ఆలయం చుట్టూ ఊరేగించి రథోత్సవం చేశారు. వేడుకలో స్థానికులే కాక చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ నిర్వాహకులు అన్నదానం, తీర్థప్రసాద వితరణ చేశారు.

సులభంగా సేంద్రియ ఎరువు ఉత్పత్తి

బెళ్లందూరులో సహజ ఎరువు తయారీ డబ్బాల్లో తడి చెత్తను వేస్తున్న సిబ్బంది

బెంగళూరు(యశ్వంతపుర),న్యూస్‌టుడే: వంటింట్లో పోగవుతున్న తడి చెత్తను ఇష్టమొచ్చినట్లుగా ఎక్కడపడితే అక్కడ వేయకుండా ఇంటి సమీపంలో ఉద్యానవనాల వద్ద సేంద్రియ ఎరువు ఉత్పత్తి చేసే ప్రక్రియను గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) ప్రారంభించింది. వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో ఐటీ బీటీ ప్రాంతాలైన బెళ్లందూరు, సర్జాపుర ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా ఆ విధానాన్ని అమల్లోకి తెచ్చారు. సేంద్రియ ఎరువుగా మార్చే డబ్బాలను ఉంచి వాటిల్లో 300 కిలోల తడి చెత్తను వేస్తారు. 10 రోజులు నిల్వ ఉంచితే తడి సేంద్రియ ఎరువుగా మారుతుంది. ఈ ఎరువును పాలికె ఉద్యానవనాల విభాగంతో పాటు రైతులకు విక్రయించుకోవచ్చు. ఓ డబ్బా ద్వారా నెలకు వంద కిలోల సేంద్రియ ఎరువు తయారు చేయవచ్చు. రెండు ప్రాంతాల్లో 10 డబ్బాలను ఉంచారు. ఇళ్ల నుంచి చెత్తను సేకరించే పారిశుద్ధ్య కార్మికులు తడిచెత్తను తెచ్చి డబ్బాల్లో వేస్తారు. ఎలాంటి రసాయన మిశ్రమం చేయకుండా ప్రకృతి సహజ సేంద్రియ ఎరువుగా మారుస్తున్నారు. ఈ ఎరువుకు డిమాండ్ బాగా ఉంది. బయట మార్కెట్‌లో కిలో రూ.70 ధర పలుకుతోంది. అందువల్ల తడి చెత్తను సేంద్రియ ఎరువుగా మార్చి ఉద్యానవనాల శాఖకు విక్రయిస్తారు. ఈ ఎరువును ఉద్యానవనాలు, కూరగాయల మొక్కలు పండ్ల చెట్లకు వినియోగిస్తున్నారు.

రేసింగ్‌లో రన్నరప్‌గా నిలిచిన కిచ్చాస్ కింగ్స్

వివరాలు వెల్లడిస్తున్న సుదీప్

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే: కన్నడ స్టార్ కిచ్చసుదీప్ నాయకత్వంలో ఐవీఎల్ సెలెబ్రిటీ క్రికెట్ లీగ్ (సీసీఎల్) క్రికెట్ పోటీల్లో 2026 ప్రశస్తి పొందిన కిచ్చాస్ కింగ్స్ బెంగళూరు జట్టు గోవాలో జరిగిన ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్‌లో కూడా పాల్గొని రెండోస్థానాన్ని సాధించింది. సుదీప్ సోమవారం విలేకర్లకు ఈ విషయాన్ని తెలిపారు. గోవా హై ఎనర్జీ మోటార్ స్పోర్ట్స్ నేతృత్వంలో ఆదివారం సాయంత్రం ఈ రేసింగ్ పోటీలు ముగిశాయి. ఈ సందర్భంగా సుదీప్ మాట్లాడుతూ సాహసక్రీడల యువతరంలో ఉత్సాహాన్ని నింపిన ఈ రేసింగ్ పోటీల్లో పెద్దసంఖ్యలో అభిమానులు పాల్గొన్నారన్నారు. అభిమానుల ప్రోత్సాహంతో మోటార్ స్పోర్ట్స్ క్రీడకు మరింత ఉత్సాహం వచ్చినట్లయిందని తెలిపారు. గోవా స్ట్రీట్ రేస్ నుంచి కొత్త అనుభవాన్ని పొందామన్నారు. దేశంలో ఈ పోటీలు పెద్దస్థాయిలో అభివృద్ధి చెందనున్నట్లు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ రేసులో గోవా ఏసెస్ జేఏ రేసింగ్ అగ్రస్థానం పొందింది. ఈ జట్టులో రాల్ఫ్‌ఫ్రామన్, ప్యాబియోన్ ఫుల్గెంట్ సభ్యులు. రెండోస్థానంలో నిలిచిన కిచ్చాస్ కింగ్స్ బెంగళూరు తరపున శ్యాచెల్‌రూట్, రోహన్‌ఆళ్వా పాల్గొన్నారు. మూడోస్థానాన్ని స్పీడ్ డెమెన్స్ ఢిల్లీ జట్టు సాధించింది.

నగరంలో భక్తి పారవశ్యం

అర్ధనారీశ్వర అలంకారంలో మంగళాదేవి

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: శివరాత్రి ఉత్సవాలు నగరంలో సోమవారం వరకు కొనసాగాయి. స్థానిక రాగిగుడ్డ దేవస్థానంలో శంకరుడికి పూజలు వైవిధ్యభరిత అభిషేకాలతోపాటు అసంఖ్యాక భక్తుల సమక్షంలో హోమాది కార్యక్రమాలు వేద మంత్ర పఠనాల మధ్య భారీ ఎత్తున నిర్వహించారు. అలాగే హనుమంతనగర్‌లోని బలమురి దేవస్థానంలో వేలాది భక్తులు దర్శనం నిమిత్తం విచ్చేశారు. భక్తి మండళ్ల మహిళాసభ్యులు నిర్వహించిన భక్తి సంగీత కార్యక్రమాలు ప్రేక్షకుల్ని అలరించాయి. మొక్కజొన్న కండెలు, వివిధ ఫలాలు, సుందర పుష్పగుచ్ఛాల సువాసనలతో దేవస్థాన ప్రాంగణమంతా గుబాళించింది. పరశురామ క్షేత్రంగా వాసికెక్కిన మంగలూరు నగర ఆదిదేవత, లింగరూప మంగళాదేవి దేవస్థానంలో నిర్వహించిన శివరాత్రి సంబరాలు మిన్నంటాయి. వేలాది మంది భక్తులు వచ్చి అర్ధనారీశ్వర అలంకారంలో ముచ్చట గొలుపుతున్న అమ్మవారిని దర్శించి ధన్యులయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలు, అమ్మ, అయ్యవార్ల భారీ ఊరేగింపులో భక్తులు పాల్గొని ఆనందడోలికల్లో తేలిపోయారు. అలాగే అనేకమంది ప్రముఖులు దర్శన నిమిత్తం తరలివచ్చారు.

భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

కైలాసగిరి కృత్రిమ గుహలో కొలువైన శివయ్యకు పూజలు

చింతామణి, న్యూస్‌టుడే: తాలూకాలోని అన్ని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. విశేషంగా కైవార భీమలింగేశ్వరస్వామి, కైలాసగిరిలోని కృత్రిమ గుహల్లో వెలసిన శివయ్యకు రుద్రహోమాలు, గిరిజ కల్యాణోత్సవం, రాత్రి నాలుగు యాగాల పూజలు నిర్వహించారు. విశేషంగా అలంకృతమైన ఆలయం భక్తులను ఆకట్టుకుంది. భరద్వాజ క్షేత్రం చలమకోట ముక్తీశ్వర ఆలయంలో, దిగువకోట విశ్వేశ్వరస్వామి గుడిలో, పట్టణ సమీపంలోని కాడుమల్లేశ్వరుని గుళ్లో, స్థానిక నాగనాథేశ్వరస్వామి ఆలయం, సహనేశ్వరస్వామి గుడి, శంకరమఠం తాండవేశ్వరస్వామి కోవెల, ఆజాద్‌చౌక్‌లోని ఉమామహేశ్వరస్వామి గుడుల్లో మహాన్యాసాలు, లఘున్యాసాలు, పంచామృత అభిషేకాలు, నమకచమక రుద్ర పారాయణాలు, బిల్వార్చనలు, రాత్రి నాలుగు హోమాల పూజలు నిర్వహించారు. ఎన్‌ఆర్ బడావణె అమ్మవారి గుళ్లోని నగరేశ్వరస్వామి స్ఫటిక శివలింగానికి మహిళామండలి సభ్యులు సామూహికంగా నమకచమకాలను పారాయణం చేయగా భక్తులు పాలాభిషేకాలు చేసి పునీతులయ్యారు, నెక్కుందిపేటలోని చంద్రమౌళేశ్వరుని గుళ్లో గిరిజా కల్యాణం నిర్వహించి సోమవారం రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

మహిళలు పారిశ్రామికంగా ఎదగాలి

రాజాజీనగర: కృత్రిమ ఆభరణాలను పరిశీలిస్తున్న నిర్వాహకులు

యశ్వంతపుర: సుజినికి రూ.1.70 లక్షల ప్రోత్సాహక నగదు బహుమతి అందిస్తున్న డాక్టర్ సునీల్ శుక్లా

బెంగళూరు (యశ్వంతపుర/ రాజాజీనగర), న్యూస్‌టుడే: దేశ గ్రామీణ మహిళలు కుటీర పరిశ్రమలతోపాటు అంకుర సంస్థలు ఏర్పాటు చేసి పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని భారత ఔత్సాహిక పారిశ్రామికవేత్తల అభివృద్ధి సంస్థ(ఈడీఐఐ) డైరెక్టర్ జనరల్ డాక్టర్ సునీల్ శుక్లా తెలిపారు. గ్రామీణ మహిళలను పారిశ్రామికంగా ప్రోత్సహించేందుకు ఈడీఐఐ సోమవారం స్థానిక కోరమంగల ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన వి.ఉత్సవ్-2026ను ఆయన ప్రారంభించారు. వి.ఉత్సవ్‌లో 15 రాష్ట్రాలకు చెందిన గ్రామీణ మహిళలు పాల్గొన్నారు. పారిశ్రామికంగా అభివృద్ధి సాధించిన సజిని, రేణుకలకు తలా రూ.1.70లక్షల ప్రోత్సాహక నగదు బహుమతిని అందించారు. గ్రామీణ మహిళలు తయారు చేసిన వస్తువులకు దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఈడీఐఐ మార్కెట్ కల్పిస్తుందని ఆయన తెలిపారు. గ్రామీణ మహిళలను పారిశ్రామికంగా ప్రోత్సహిస్తే దేశంలోని గ్రామీణ సీమలో మార్పు వస్తుందన్నారు. మహిళలు ఆర్థికంగా బలోపేతమవుతారని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఐఎఫ్‌టీ డైరెక్టర్ డాక్టర్ యతీంద్ర, డీపీసీ సంయుక్త డైరెక్టర్ సునీల్‌కుమార్ హాజరయ్యారు.

పీఎల్డీ బ్యాంకు నామిని డైరెక్టర్‌గా తిమ్మరాజు

తిమ్మరాజుకు నియామకపత్రాలను అందచేస్తున్న ఎమ్మెల్యే వెంకటేశ్

పావగడ,న్యూస్‌టుడే: తాలూకా ఫోటోగ్రాఫర్ల సంఘం అధ్యక్షుడు హెచ్.తిమ్మరాజు తాలూకా పి.ఎల్.డి బ్యాంకు నామిని డైరెక్టర్‌గా నియమితులయ్యారు. గత కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి తనపై నమ్మకంతో మాజీ మంత్రి వెంకటరమణప్ప, ఎమ్మెల్యే హెచ్.వి.వెంకటేశ్ ఈ పదవి తనకు అప్పగించారని బ్యాంకు అభివృద్ధికి, రైతుల సమస్యలు తీర్చడానికి కృషి చేస్తానని తిమ్మరాజు పేర్కొన్నారు. నియామక పత్రాలను అందించిన వెంకటేశ్‌ను, వెంకటరమణప్పను సోమవారం తిమ్మరాజు కలిసి వారిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురసభ మాజీ అధ్యక్షుడు మానం వెంకటస్వామి, పి.ఎల్.డి బ్యాంకు అధ్యక్షుడు పి.శేషగిరి, తహసీల్దారు వై.రవి, నాయకులు రవి, గుట్టహళ్లి అంజినప్ప, రామలింగప్ప పాల్గొన్నారు. తిమ్మరాజుకు బంధు, మిత్రులు అభినందనలు తెలిపారు.

చర్చాగోష్ఠికి చక్కని స్పందన

సదస్సులో పాల్గొన్న వివిధ సంస్థల ప్రతినిధులు, నిపుణులు

బెంగళూరు (జేపీ నగర), న్యూస్‌టుడే: ఆధునిక ఉత్పాదకతపై కృత్రిమ మేధస్సు ప్రభావం ఎక్కువైన నేపథ్యంలో తదుపరి భవిష్యత్తు అవకాశాలను విశ్లేషించవలసిన అవసరం ఉందని పారిశ్రామికవేత్తలు అభిప్రాయపడ్డారు. 'భారతదేశంలో డిజిటల్ మార్పు ప్రయాణం: బిల్డింగ్ బిలియన్స్' పేరిట పీఈఎస్ కళాశాలలో నిర్వహించిన గోష్ఠిని బెకన్ అండ్ ఫింటెర్‌నెట్ సహ సృష్టికర్త ఎక్‌స్టెప్ ప్రారంభించారు. రానున్న రోజుల్లో లక్ష మంది గ్రామీణ యువతకు కృత్రిమ మేధస్సుకు సంబంధించి శిక్షణ ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. వివిధ సంస్థల ప్రతినిధులు ఎఫ్‌ఆర్ సింఫ్వి, మదన్ పదకి, డాక్టర్ రవికుమార్, నాగరాజ్ గుండప్ప, నారాయణ ప్రసాద్, వర్సిటీ కులపతి డాక్టర్ జె సూర్యప్రసాద్ తదితరులు వివిధ అంశాలను సృజిస్తూ ప్రసంగించారు.

ఎగువ భద్ర ప్రాజెక్టు అభివృద్ధికి విన్నపం

బెంగళూరులో ముఖ్యమంత్రి సిద్దాను కలిసి వినతి పత్రాన్ని అందిస్తున్న జిల్లా బాధ్యమంత్రి సుధాకర్, ఎమ్మెల్యేలు రఘుమూర్తి, గోవిందప్ప

చిత్రదుర్గం,న్యూస్‌టుడే: మధ్య కర్ణాటకలోని చిత్రదుర్గ, తుమకూరు, చిక్కమగళూరు, దావణగెర జిల్లాలోని సుమారు 6 లక్షల ఎకరాల భూములకు సాగు నీరు అందించడానికి చేపట్టిన ఎగువ భద్రా సాగునీటి పథకాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం రానున్న 2026-27 బడ్జెటులో రూ.5 వేల కోట్లు కేటాయించాలని జిల్లా బాధ్యమంత్రి డి.సుధాకర్ నేతృత్వంలో ఎమ్మెల్యేలు రఘుమూర్తి, బీజీ గోవిందప్ప తదితరులు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్.సిద్ధరామయ్యను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. సోమవారం సాయంకాలం వారు బెంగళూరులోని విధానసౌధలో ముఖ్యమంత్రిని కలిసి పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను పూర్తి చేయడానికి వెంటనే రూ.300 కోట్లు విడుదల చేయాలని కోరారు. ఈ పథకం పూర్తయితే నాలుగు జిల్లాలోని 367 చెరువులకు సాగు నీరు అందగలదన్నారు. లక్షల కుటుంబాలు అభివృద్ధి దిశలో సాగగలవని తెలిపారు.

మఠాధిపతి ఆశీస్సులు అందుకుంటున్న భక్తులు

మఠానికి విచ్చేసిన వీరభద్ర చెన్నమల్ల స్వామి

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే: శివరాత్రిని పురస్కరించుకుని నిడుమామిడి శాఖా మఠానికి మఠాధిపతి వీరభద్ర చెన్నమల్ల స్వామి వచ్చారు. ఆదివారం మఠంలో పూజలు చేసిన ఆయన భక్తులతో సోమవారం ముఖాముఖి అయ్యారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులు మఠాధిపతి నుంచి ఆశీస్సులు అందుకున్నారు.

క్రైం కార్నర్

కార్మికుని దుర్మరణం

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే: విధులు ముగించుకుని రోడ్డు దాటుతున్న సమయంలో సంభవించిన రోడ్డు ప్రమాదంలో అసోంకు చెందిన రాజేశ్ భార (25) అనే హోటల్ కార్మికుడు మరణించాడు. మునేకొళాలులోని ఒక రెస్టారెంటులో అతను ఉద్యోగి. వేగంగా వచ్చిన బైకు ఢీకొనడంతో కిందపడి గాయపడ్డాడు. చికిత్స కోసం ఆసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ బాధితుడు మరణించాడు.

టీవీ ఎక్కువగా చూడొద్దన్నందుకు..

చిక్కమగళూరు, న్యూస్‌టుడే: టీవీ ఎక్కువగా చూడొద్దన్నందుకు సుప్రిత (14) అనే బాలిక ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కొప్ప తాలూకా బసరికట్టెకు చెందిన సుప్రీత నిత్యం టీవీ చూస్తూ భోజనం చేసేది. ఆదివారం రాత్రి భోజనం చేస్తున్న సమయంలో ఆమె చేతిలోని కంచం జారి పడింది. టీవీ చూస్తూ తింటే ఇలాగే అవుతుందని తల్లి మందలించడంతో ఆమె సోమవారం మధ్యాహ్నం ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. జయపుర ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఈతకు వెళ్లి విద్యార్థి మునక

కార్వార, న్యూస్‌టుడే: శిరసి తాలూకా మత్తిఘట్ట ఫాల్స్ వద్ద ఈతకు వెళ్లి నీట మునిగి శివం అనంత్ తివారి (18) అనే విద్యార్థి మరణించాడు. మణిపాల్ ఇంజినీరింగ్ కళాశాల నుంచి 30 మంది విద్యార్థులు మత్తిఘట్ట ఫాల్స్ వద్దకు సోమవారం పర్యటనకు వచ్చారు. వీరిలో శివం అనంత్ తివారి నీటిలోకి దిగి మునిగి మరణించాడు. అతన్ని రక్షించేందుకు సహ విద్యార్థులు విఫలయత్నం చేశారు. శిరసి గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

బెంగళూరు (ఆనేకల్), న్యూస్‌టుడే: ఆనేకల్ పరిధిలో సోమవారం సంభవించిన రోడ్డు ప్రమాదంలో యోగేశ్వరి అలియాస్ రేఖ (40) అనే మహిళ మరణించింది. ఆమె వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని లక్ష్మీపుర వద్ద ట్రాక్టర్ ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. ఆనేకల్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రేఖ స్థానిక పాఠశాలలో ఉపాధ్యాయురాలని పోలీసులు తెలిపారు.

ఘనంగా సుమన వార్షికోత్సవం

సమావేశంలో పాల్గొన్న సంస్థ వ్యవస్థాపకురాలు రచయిత్రి డి.యశోద, ముఖ్య అతిథులు

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే: నగరంలో గల సుప్రసిద్ధ కుటుంబ కౌన్సెలింగ్ సంస్థ సుమన ఆప్త ఆవరణ తన ఏడో వార్షికోత్సవాన్ని ఘనంగా ఆదివారం నిర్వహించింది. ప్రముఖ మనశ్శాస్త్రవేత్త పద్మాక్షి లోకేశ్ సభను ప్రారంభించారు. సంస్థ వ్యవస్థాపకురాలు రచయిత్రి, పాత్రికేయురాలు డి.యశోద తన ప్రారంభ ఉపన్యాసంలో సంస్థ నిర్వహించిన కార్యక్రమాలు, కౌన్సెలింగ్ గురించి సభకు వివరించారు. అనంతరం అనురాధా శివప్రసాద్ నేతృత్వంలో జరిగిన కవితాగోష్ఠి ఆకట్టుకుంది. ప్రముఖ రచయిత డాక్టర్ గోపాలకృష్ణ సారథ్యంలో రసప్రశ్నే కార్యక్రమం అలరించింది. సిరిగంధ రామకృష్ణ, దీపా సుందరేశ్, మత్తికెరె శ్రీనివాస్, ధనలక్ష్మి మంజునాథ, తదితరులు కవన వచన కార్యక్రమంలో పాల్గొన్నారు.

తిథి భోజనానికి తాబేళ్లను వేటాడారు

మంగళూరు, న్యూస్‌టుడే: తమ నాయనమ్మ తిథికి మాంసాహారాన్ని వడ్డించేందుకు తాబేళ్లను వేటాడిన నలుగురిని బెళ్తంగడి ఠాణా పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి కాలి ఉన్న నాలుగు తాబేళ్లను స్వాధీనం చేసుకున్నారు. నిందితులను మణికంఠ (42), రాజేంద్ర (54), విఘ్నేశ్ (32), ప్రశాంత్ (35)లుగా గుర్తించారు. కేసు తదుపరి దర్యాప్తును అటవీశాఖ అధికారులకు అప్పగించామని బెళ్తంగడి ఠాణా ఎస్సై ఎం ఆనంద్ తెలిపారు.

శ్రీరామకోటి జప యాగంపై జాగృతి

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే: మార్చి 28 నుంచి వారం పాటు శ్రీరామకోటి జప యాగాన్ని ఆచరిస్తున్నామని జపయాగ బృందం అధ్యక్షుడు పీఎన్ కృష్ణప్ప తెలిపారు. యాగానికి సంబంధించిన అంశాలను చర్చించేందుకు స్థానికులు, బృంద సభ్యులతో ఆయన సాధుమఠంలో సోమవారం సమావేశమయ్యారు. పెద్ద సంఖ్యలో రామభక్తులు, స్థానికులు పాల్గొనేలా ఇప్పటి నుంచే జాగృతి కార్యక్రమాల్ని నిర్వహించాలని నిర్ణయించామని చెప్పారు. బృందం సభ్యులు అంకనగొండి రంగప్ప, బీఎం నాగభూషణ్, కృష్ణమూర్తి, శాంతమూర్తి, గోపాలచారి తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

శివయ్య పూజల్లో తరించిన జనం

చిత్రదుర్గ,న్యూస్‌టుడే: భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఆదివారం రాత్రి జాగరణ చేశారు. శివాలయాలను సందర్శించి మొక్కులను తీర్చుకొన్నారు. అర్ధరాత్రి వరకూ పెద్ద క్యూలు కొనసాగాయి. సోమవారం ఉదయం వరకు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, ధార్మిక కార్యక్రమాలు చేపట్టారు. విచ్చేసిన భక్తులందరికీ ప్రసాదాలను పంచి పెట్టారు.

విద్యార్థుల ప్రతిభకు పట్టం

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే: హొసకోటె తాలూకా అనుగొండనహళ్లి సమీపంలోని మత్సంద్రలోని టీజీఎస్‌బీ పాఠశాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు సంస్థ ప్రిన్సిపల్ ఉషా అయ్యర్, ఇతర ఉపాధ్యాయులు పతకాలు, ప్రశంసాపత్రాలు, ప్రోత్సాహకాలను అందజేశారు. కర్బన ఉద్గారాలను తగ్గించడం, అందుబాటులో ఉన్న వ్యర్థాలను తిరిగి వినియోగించుకునే అంశాల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ చూపించారని ప్రశంసించారు.

వీధి శునకాల దత్తత

అధికారుల వద్ద నిబంధనలు పూర్తి చేస్తున్న సుజయ్ జగదీశ్

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే: నగరంలో వీధి కుక్కల కాట్లు తీవ్రం కావడంతో గ్రేటర్ బెంగళూరు ప్రాధికార(జీబీఏ) రహదారులు, నివాస ప్రాంతాల్లో సంచరిస్తున్న వీధి కుక్కలను బంధించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పగలూరాత్రి అనే తేడా లేకుండా వీధి కుక్కలు యథేచ్ఛగా సంచరిస్తూ వాహనదారులు, పాదచారులపై దాడులకు పాల్పడుతున్నాయి. బంధించిన వీధి కుక్కలను శివారు ప్రాంతాలకు తరలించి సంతానరహిత శస్త్రచికిత్స చేయిస్తున్నారు. వాటిని కాల్చివేస్తారనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. బ్యాటరాయనపుర ప్రాంతంలోని శామలపురలో వీధి కుక్కలను బంధించే కార్యక్రమాన్ని సిబ్బంది చేపట్టారు. ఆ దృశ్యాన్ని స్వయంగా తిలకించిన ఆ ప్రాంత సుజయ జగదీశ్ చలించి పోయారు. వలలో ఉన్న 20 కుక్కలను దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చారు. బెంగళూరు ఉత్తర నగర పాలికె కమిషనర్ సునీల్‌కుమార్‌కు ఆమె ఫోన్ చేసి వీధి కుక్కలను దత్తత తీసుకుంటానని చెప్పారు. అందుకు ఆయన స్పందించి దత్తతకు అంగీకరించారు. వల అనే చెరలో ఉన్న గ్రామసింహాలను సుజయ అక్కున చేర్చుకున్నారు. వాటిని తన ఇంటి వద్దకు తీసుకువెళ్లారు. ప్రత్యేక గదిలో ఉంచి పోషిస్తానని ఆమె తెలిపారు.

(c) eenadu

బళ్ళారి
● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

28న నీర్‌మాన్విలో తాలూకా సాహిత్య సమ్మేళనం

మాన్వి,న్యూస్‌టుడే: తాలూకా 11వ కన్నడ సాహిత్య సమ్మేళనాన్ని తాలూకాలోని నీర్‌మాన్వి గ్రామంలో నిర్వహించాలని తీర్మానించారు. కసాప అధ్యక్షుడు శరణబసవ నీర్‌మాన్వి అధ్యక్షతన తాలూకా పంచాయతీ సభాంగణంలో నిర్వహించిన సమ్మేళన సన్నాహక సమేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ఈసారి సమ్మేళనాన్ని గ్రామీణ ప్రాంతంలో చేపట్టడం అన్ని విధాలా సముచితంగా ఉంటుందని సభలో పాల్గొన్న కార్యవర్గ సభ్యులు అభిప్రాయాలు వ్యక్తం చేశారు. సమ్మేళనం అధ్యక్ష స్థానానికి ముగ్గురి పేర్లను సూచించారు. అధికంగా డాక్టర్ బసవ ప్రభుపాటిల్ బెట్టదూర్ పేరును ప్రస్తావించారు. ఇప్పటికే మంత్రి ఎన్.ఎస్. బోసురాజు సమ్మేళన ఏర్పాట్లు చేసుకోవాల్సిందిగా సూచించారని అన్ని విధాలా సహకరిస్తానని భరోసా ఇచ్చారని శరణబసవ వెల్లడించారు.

న్యాయాలయాలకు బాంబు బెదిరింపు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : మడికేరి, దావణగెరె జిల్లా న్యాయస్థానాలు, ధార్వాడ హైకోర్టు కార్యాలయాల్లో బాంబులు పెట్టామని వచ్చిన ఈ-మెయిల్ కలకలాన్ని సృష్టించింది. సోమవారం మధ్యాహ్నం 12.30కి బాంబులు పేలిపోతాయని మూడు న్యాయస్థానాలకు వచ్చిన మెయిల్‌లో ఉన్నట్లు గుర్తించారు. సమాచారం అందుకుని వచ్చిన పోలీసులు, శ్వానదళ సిబ్బంది, బాంబు నిష్క్రియదళ నిపుణులు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులు, ఉద్యోగులు, సిబ్బందిని బయటకు పంపించి సోదాలు చేశారు. ఆ బెదిరింపులు ఉత్తుత్తివి అని చివరికి తేల్చారు. కొన్ని వారాల కిందట మైసూరు, బాగలకోటె తదితతర న్యాయస్థానాల్లోనూ బాంబులు పెట్టామని బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. ఆయా న్యాయస్థానాల అధికారుల ఫిర్యాదులతో పోలీసులు కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కేంద్ర వైఫల్యాలపై ప్రచారం

సమావేశంలో మాట్లాడుతున్న విప్ సలీం

రాయచూరు: ఎన్‌డీఏ సర్కారు 12 ఏళ్ల వైఫల్యాలు, సిద్ధరామయ్య ప్రభుత్వ ఘనతల్ని రానున్న జడ్పీ, తాలూకా పంచాయతీ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేస్తామని విధాన పరిషత్ చీఫ్ విప్ సలీం అహ్మద్ వెల్లడించారు. ఆయన సోమవారం పత్రికా భవన్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఐదు గ్యారంటీ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొన్నామన్నారు. ఆరో గ్యారంటీలో 2 లక్షల మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలను పంపిణీ చేయాలన్న లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణాలకు సంబంధించిన శక్తి పథకం గిన్నిస్ బుక్‌లో స్థానం లభించినట్లు వెల్లడించారు. 0 టికెట్‌పై 600 కోట్ల ప్రయాణాలతో ఈ రికార్డు నమోదయింది. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధిపై చెబుతున్నది ఒట్టిదేనని ప్రజలు గ్రహిస్తున్నారని తెలిపారు. ప్రధాని మోదీకి అబద్ధాలకోరు అవార్డు ఇవ్వాలని ఎద్దేవా చేశారు. కర్ణాటక నుంచి అయిదుగురు కేంద్ర మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నా రాష్ట్రానికి ఒరగబెట్టింది శూన్యమని చీఫ్ విప్ దుయ్యబట్టారు. మంత్రులు ప్రధానితో భేటీ అయి సమస్యలపై ఒత్తిడి చేసే ధైర్యం ఉందా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిని మారుస్తారన్న వార్తలు కేవలం ఊహాగానాలను కొట్టి పారేశారు. అధికార బదిలీపై కొందరు ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలు వారి వ్యక్తిగతమని వివరణ ఇచ్చారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు బసవరాజ పాటిల్ ఇటగి, నాయకులు కె.శాంతప్ప, రుద్రప్ప అంగడి, రజాక్ ఉస్తాద్, నిర్మలా బెణ్ణి, అమరేగౌడ హంచినాళ, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఎన్నాళ్లకెన్నాళ్లకు కరుణించారు!

లింక్ రైళ్లకు అదనపు స్లీపర్లు

రాయచూరు, న్యూస్‌టుడే: లింక్(నాంథేడ్ ఎక్స్‌ప్రెస్) రైళ్లకు స్లీపర్ బోగీలను పెంచుతూ రైల్వే శాఖ మంచి నిర్ణయం తీసుకుంది. సోమవారం నుంచి టైమ్‌టేబుల్ అమల్లోకి వచ్చింది. ఎస్‌సీ-1, ఎస్‌సీ-2 పేరిట అదనంగా రెండు అమర్చారు. ప్రస్తుతం ఉన్న ఎస్-1 నుంచి ఎస్-8 బోగీలకు ఈ రెండు జత చేశారు. దీంతో మొత్తం 10 స్లీపర్లు అందుబాటులోకి వచ్చాయి. యశ్వంతపురం-నాంథేడ్ (రైలు నంబరు 16593), నాంథేడ్-యశ్వంతపుర(16594) మధ్య సంచరించే ఈ రైళ్లు రాయచూరు జిల్లా ప్రజలకు అనువైన సమయాల్లో ఉన్నాయి. యశ్వంతపురలో రాత్రి 11.55 గంటలకు వదలి రాయచూరు స్టేషన్‌కు ఉదయం 8.28 గంటలకు చేరుతుంది. బెంగళూరు వైపు వెళ్లే లింక్ రైలు రాయచూరులో రాత్రి 7.08 గంటలకు ఆగుతుంది. యశ్వంతపురకు తెల్లవారుజామున 4.14 గంటలకు చేరిపోతుంది. అనుకూల వేళలైనందున యాదగిరి, రాయచూరు జిల్లా వాసులు లింక్‌లో ప్రయాణానికి మొగ్గు చూపుతున్నారు. ఇన్నాళ్లూ ఎనిమిది స్లీపర్లే ఉన్నందున పండగలు, సెలవుల వేళ విపరీతమైన రద్దీ ఉంటుంది. బెర్తు దొరకటానికి రెండు వారాల ముందు రిజర్వేషన్ చేసుకోవాలి. సీజన్ లేకున్నా కనీసం 10 రోజుల ముందు టికెట్ చేయించుకోవాలి. తత్కాల్‌లో దొరకడం కష్టంగా ఉండేది. అత్యవసర పరిస్థితుల్లో అనివార్యంగా నరకాన్ని తలపించే జనరల్ బోగీల్లో ప్రయాణం చేయాల్సి వచ్చింది. పెంపు వల్ల ఎంతో ఊరట కల్గనుంది. రెండేళ్ల క్రితం 10 స్లీపర్లు ఉండేవి. కుదించిన బోగీలను పునరుద్ధరించాలని ప్రజా, కన్నడ సంఘాలు ఎప్పటి నుంచో చేస్తున్న విజ్ఞప్తులకు ఉన్నతాధికారులు ఎట్టకేలకు కరుణించారు. ఎస్ కాకుండా ఎస్‌సీ అని పేరు పెట్టడంతో పెంపు తాత్కాలికమని భావిస్తున్నారు. డిమాండు ఉన్నందున శాశ్వతం చేయాలని ప్రజలు ఒత్తిడి తెస్తున్నారు. ఆలాగే యశ్వంతపురలో రాత్రి 11 గంటలకు బయలుదేరేలా సమయాన్ని మారిస్తే గంట ముందు రాయచూరుకు చేరుకోవచ్చని ఆశపడుతున్నారు.

రాయచూరు రైల్వే స్టేషన్

ఆర్థిక ఆసరా కల్పించడం శ్లాఘనీయం

బాధిత కుటుంబానికి చెక్కు అందిస్తున్న చీఫ్ విప్ అహ్మద్

రాయచూరు, న్యూస్‌టుడే: దివంగత పాత్రికేయుడు సయ్యద్ అశ్రఫ్ కుటుంబానికి రాయచూరు రిపోర్టర్స్ గిల్డ్ రూ. లక్ష ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. సోమవారం గిల్డ్ కార్యాలయంలో విధాన పరిషత్ చీఫ్ విప్ సలీం అహ్మద్ చెక్కును సయ్యద్ కుమారుడికి అందజేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ విలేకర్ల కుటుంబాలకు ఆర్థిక ఆసరా కల్పించేందుకు అత్యవసర నిధిని స్థాపించడం అభినందనీయమన్నారు. ఈ నిధికి ప్రభుత్వం రూ.25 లక్షలు మంజూరు చేయాలన్న విజ్ఞప్తిని సీఎం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. రిపోర్టర్స్ గిల్డ్ సిల్వర్ జూబ్లీ వేడుకలకు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. గిల్డ్ అధ్యక్షుడు విజయకుమార్ జాగటకల్ మాట్లాడుతూ రాయచూరులో పనిచేస్తున్న 200 మంది విలేకర్లకు ప్రమాద బీమా చేయించామని, యశస్విని ఆరోగ్య పథకంలో చేర్పిస్తున్నామని వెల్లడించారు. కోశాధికారి ఈరణ్ణ, జిల్లా కార్యనిర్వాహక విలేకర్ల సంఘం అధ్యక్షుడు ఆర్.గురునాథ్, రాష్ట్ర కార్యకారి సమితి సభ్యుడు బసవరాజ నాగడదిన్ని, కాంగ్రెస్ నాయకులు అస్లాం పాషా, మహ్మద్ శాలం, రజాక్ ఉస్తాద్, రుద్రప్ప అంగడి, జడ్పీ మాజీ సభ్యుడు బషీరుద్దీన్ వేదికను అలంకరించారు.

21న దిశా సమితి సమావేశం

రాయచూరు, న్యూస్‌టుడే: జిల్లా పంచాయతీ సభా భవనంలో ఈ నెల 21న దిశా సమితి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్ కాందూ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10.30 గంటలకు మొదలవుతుంది. రాయచూరు, కొప్పళ ఎంపీలు అధ్యక్షత వహిస్తారు.

తాగు నీటి కోసం పంచాయతీ ముట్టడి

గ్రామ పంచాయతీ ముందు నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

మాన్వి, న్యూస్‌టుడే: గ్రామానికి తాగునీరు సమకూర్చాలని డిమాండ్ చేస్తూ చిక్కకొట్నేకల్ గ్రామస్థులు నిరసనకు దిగారు. పంచాయతీ కార్యాలయానికి తాళాలు బిగించి పంచాయతీని ముట్టడించారు. గ్రామ పంచాయతీ నుంచి నెల రోజులుగా నీటి సరఫరా నిలిపి వేశారని స్థానికులు ఆరోపించారు. తాగు నీటి సమస్యను పరిష్కరించాలని పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవటం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉమళి హొసూరు, 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న నల్లందిన్ని గ్రామాలకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నామని తెలిపారు. అక్కడకు వెళ్లే సమయానికి విద్యుత్తు లేకుంటే గంటల తరబడి విద్యుత్తు కోసం, నీటి కోసం వేచి చూడాల్సి వస్తుందన్నారు. పాఠశాలల విద్యార్థులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. వేసవికి ముందే పరిస్థితి ఈ విధంగా ఉంటే ఎండాకాలంలో ఏ విధంగా ఉంటుందోనన్న భయాన్ని వ్యక్తం చేశారు. జెజెఎం పథకం కింద ఇంటింటికీ కుళాయిలు వేశారు తప్ప వాటి నుంచి ఇప్పటి వరకు చుక్కనీటి బొట్టు వచ్చిన పాపాన పోలేదని గ్రామస్థులు ఆరోపించారు. గ్రామ పంచాయతీకి వచ్చిన పీడీఓ ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కొత్త బోరుబావులకు, కొత్త మోటార్ ఏర్పాటు చేయటానికి ప్రతిపాదనలు పంపామని, వాటికి ఆమోదం వచ్చిన వెంటనే పనులు ప్రారంభించి గ్రామంలోని తాగునీరు సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

గృహ ఆరోగ్య పథకం పట్టణాలకు విస్తరణ

ప్రసంగిస్తున్న డీహెచ్‌ఓ సురేంద్ర

రాయచూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లోని పేదలకు అందిస్తున్న గృహ ఆరోగ్య పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరించాలని ప్రభుత్వం నిర్ధారించినట్లు డీహెచ్‌ఓ డాక్టర్ సురేంద్రబాబు వెల్లడించారు. సోమవారం జిల్లా ఆరోగ్య శిక్షణ సభా భవనంలో వైద్యాధికారులు, ఆరోగ్య నిరీక్షణాధికారుల (హెల్త్ ఇన్‌స్పెక్టర్ల)కు, ఆశా కార్యకర్తలకు గృహ ఆరోగ్య యోజనపై శిక్షణ సదస్సు నిర్వహించారు. సదస్సును ప్రారంభించిన సురేంద్ర ప్రసంగిస్తూ 'ఆరోగ్య సేవలు- ఇళ్ల తలుపు వద్దకు' అనే నినాదంతో ప్రభుత్వం మొత్తం 14 రకాల రోగాలకు సంబంధించి గ్రామీణులకు వైద్య సేవలందిస్తున్నట్లు వివరించారు. ఇందులో రక్తపోటు, మధుమేహం, మూత్రపిండాలు, కాలేయ, క్షయ, క్యాన్సర్ వ్యాధులు, రక్తహీనత, మానసికవ్యాధి, తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణ సేవలు ఉన్నాయని విశదీకరించారు. ఈ రోగాలతో బాధపడే వారిని ప్రారంభంలోనే గుర్తించి వెంటనే చికిత్స మొదలుపెట్టాలన్నదే పథకం ఉద్దేశమని చెప్పారు. కార్యక్రమంలో ఆర్‌సీహెచ్ అధికారి డాక్టర్ ఎస్.ఎం.నందితా, వైద్యాధికారులు చంద్రశేఖరయ్య స్వామి, అమృత్, వైద్య నిపుణులు శ్రీనివాస్, వందనా, మనోహర్ పత్తార్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి నాట్యోత్సవంలో సత్తాచాటిన కాకతీయ

పద్మావతి కల్యాణాన్ని ప్రదర్శిస్తున్న కాకతీయ విద్యార్థులు

మాన్వి,న్యూస్‌టుడే: కల్మఠ గారిగె జాతర సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి నాట్యోత్సవ పోటీలో స్థానిక కాకతీయ శిక్షణ సంస్థ విద్యార్థులు సత్తాచాటారు. నృత్యవైభవం పేరుతో ఏర్పాటు చేసిన వేదికపై కాకతీయ విద్యార్థులు ఉత్తమ కళా ప్రతిభను కనబర్చారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం దక్కించుకున్నారు. మయూరి నాట్య కళా బృందం మాన్వి ద్వితీయం, రాయచూరు స్టార్ స్టైల్ డ్యాన్స్ అకాడమీ తృతీయ స్థానం సాధించాయి. ఈ క్రమంలో కాకతీయ విద్యార్థుల బృందానికి 20వేలు, మయూరి నాట్య బృందానికి 15వేలు, రాయచూరు బృందానికి 10వేలు నగదు బహుమతులను నిర్వాహకులు అందించారు. నృత్య పోటీలు ఆద్యంతం సభికులను రంజింపజేశాయి.

సమష్టిగా ప్రయత్నిస్తేనే సింధనూరు జిల్లా సాధ్యం

సమావేశంలో సభికులతో మాట్లాడుతున్న విధాన పరిషత్ సభ్యుడు బసనగౌడ బాదర్లి

సింధనూరు, న్యూస్‌టుడే: అందరూ కలసికట్టుగా అంకితభావంతో ప్రయత్నిస్తేనే సింధనూరు జిల్లా కల సాకారమవుతుందని సింధనూరులోని వివిధ రంగాల ప్రముఖులు తమ అభిప్రాయాలను వెల్లబుచ్చారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో సింధనూరును నూతన జిల్లా కేంద్రంగా చేయాలనే ప్రశ్న ఉద్భవించగా.. ప్రభుత్వం వెనువెంటనే దీనిపై సమగ్రమైన వివరాలు పంపమని కలబురగిలోని రీజినల్ కమిషనరుకు, రాయచూరు జిల్లాధికారి, సింధనూరు తహసీల్దారులను కోరుతూ లేఖలు పంపింది. అధికార యంత్రాంగం దీనిపై సమాయత్తం అవుతున్నందున సింధనూరు జనం ఏం చేయాలనే అంశంపై ప్రజాభిప్రాయ సేకరణ కోసం స్థానిక రాజ్‌మహల్ ప్యాలెస్‌లో ఎమ్మెల్సీ బసనగౌడ బాదర్లి సోమవారం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నిరంగాల ప్రముఖులు, వివిధ మఠాల స్వామీజీలు పాల్గొన్నారు. జిల్లా కోసం మనది నిజమైన పోరాటమని సమావేశంలో సభికులు తెలిపారు. చుట్టూ ఏ జిల్లా కేంద్రమైన మనకు 100 కిలోమీటర్ల దూరంలో ఉంది. గడచిన 20 ఏళ్లలో ప్రభుత్వం ఎనిమిది కొత్త జిల్లాలను చేసింది. అప్పట్లోనే సింధనూరు పేరు ప్రస్తావనకు వచ్చినా పక్కకు పెట్టారు, వాస్తవ స్థితిని గుర్తించి..పోరాటం లేకుండానే సింధనూరును ప్రభుత్వం జిల్లాగా ప్రకటించాలని కొందరు తెలిపారు. సింధనూరు జిల్లాలో చేరే తాలూకాల ప్రజలను తొలుత సంప్రదించాలను కొందరు సూచించారు. చాలామంది.. ఈ పోరాటానికి రాజకీయ ప్రతిష్ఠలు పక్కనపెట్టి ప్రజాప్రతినిధులు ఒక్కటిగా కలసి పోరాడితే త్వరగా సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు.

కన్నప్ప జయంతిని నిర్వహించాలని వినతి

జయంతి వేడుకలో పాల్గొన్న నాయక్, విద్యార్థులు

రాయచూరు, న్యూస్‌టుడే: తన కళ్లను పరమేశ్వరుడికే దానం చేసిన శివ భక్తుడు బేడర కన్నప్ప జయంతిని శివరాత్రి రోజు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని కల్యాణ కర్ణాటక వాల్మీకి నాయక్ విభాగం కార్యదర్శి ఎన్.రఘువీరనాయక్ రాష్ట్ర ముఖ్యమంత్రికి విన్నవించారు. స్థానిక ఆశాపూరు రహదారికి దగ్గర్లోని ఎస్టీ బాలల వసతి నిలయంలో శివరాత్రి పర్వదినాన్న కన్నప్ప జయంతిని జరుపుకొన్నారు. కార్యదర్శి పార్వతీ పరమేశ్వరుల చిత్రపటానికి పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సర్కారు జయంతిని ఆచరించడం వల్ల మరణానంతరం కళ్లను దానం చేయాలన్న ప్రేరణ ప్రజల్లో కల్గుతుందన్నారు. కన్నప్ప జీవిత చరిత్రపై విస్తృత అధ్యయనాలు చేయాల్సిన అవసరముందని చెప్పారు. ప్రతినిధులు బోళబండి, రమేశ్ నాయక్, వసతి నిలయం సూపర్‌వైజర్ మారెప్ప హాజరయ్యారు.

క్వాంటం కంప్యూటింగ్‌తో విప్లవాత్మక మార్పులు

మాట్లాడుతున్న మంత్రి బోసురాజు

హైదరాబాద్ (రాయదుర్గం), న్యూస్‌టుడే: ఆరోగ్య సంరక్షణ, ఔషధ పరిశోధనలు, సైబర్ భద్రతలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చే సామర్థ్యం క్వాంటం కంప్యూటింగ్‌కు ఉందని కర్ణాటక చిన్న నీటి పారుదల, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి ఎన్ఎస్ బోస్ రాజు అన్నారు. రాయదుర్గం టీ హబ్‌లో టచ్ ఏ లైఫ్ (టీఏఎల్) ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం 'టీఏఎల్ హాస్పిటల్స్ హెల్త్ ఫెస్ట్ 2026' సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. దేశ సాంకేతికతకు తమ వంతు సహకారం అందించడం, సాంకేతికతతో ప్రపంచ మానవాళికి ప్రయోజనం చేకూర్చడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. టీఏఎల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, సీఈవో సాయి గుండవల్లి మాట్లాడుతూ.ఆధునాతన సాంకేతికతను వైద్యరంగంలో వినియోగించుకునేలా చూస్తున్నట్లు తెలిపారు. కిశోర్ గాదిరాజు, గోవింద హరి, సర్వేశ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధానిని అవమానించిన వ్యక్తిపై కేసు నమోదు

రాయచూరు, న్యూస్‌టుడే: ఫేస్‌బుక్ పేజీలో ప్రధాని మోదీ ఫొటోను అవమానించేలా చిత్రీకరించి, అవహేళన వ్యాఖ్యలు.. దృశ్యాలను అంతర్జాలంలో పోస్టు చేశారన్న భాజపా లీగల్ సెల్ ఫిర్యాదు మేరకు మహ్మద్ ఖలందర్ అనే వ్యక్తిపై స్థానిక పశ్చిమఠాణా పోలీసులు కేసు నమోదు చేశారు. వ్యక్తిగతంగా మోదీని, ప్రధానమంత్రి పదవిని అపహాస్యం చేస్తూ. దేశంలో, రాష్ట్రంలో మత ఘర్షణలు సృష్టించేందుకు తప్పుడు సమాచారాన్ని పోస్టు చేసి దేశద్రోహానికి పాల్పడ్డారని సెల్ సంచాలకుడు భీమనగౌడ ఎస్పీ అరుణాంగ్షు గిరికి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోస్టుకు సంబంధించిన సీడీని జత చేశారు. ఫిర్యాదులో లింక్ అడ్రసును పొందుపరిచారు.

ముగిసిన కల్మఠ గారిగె జాతర

రథాన్ని లాగుతున్న మహిళలు

మాన్వి,న్యూస్‌టుడే: స్థానిక కల్మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గారిగె ఉత్సవం అట్టహాసంగా ప్రారంభమై వైభవంగా ముగిసింది. శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఫిబ్రవరి 10న గారిగె జాతరని వివిధ మఠాలకు చెందిన స్వామీజీల సాన్నిధ్యంలో ప్రారంభించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తుల సమక్షంలో మహిళలు రథాన్ని లాగి రథోత్సవంలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే రాజా వెంకటప్పనాయక్ రథానికి గుమ్మిడికాయ కొట్టి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఇక్కడ కల్మఠ రథాన్ని మహిళలే లాగటం పరిపాటిగా వస్తుంది. భక్తులు సమకూర్చిన గారెలను భక్తులు కల్మఠం నుంచి ధ్యానమందిరం వరకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. ధ్యానమందిరం వద్ద వాటిని భక్తులకు ప్రసాదంగా వితరణ చేశారు. ఈ సందర్భంగా కల్మఠ విరూపాక్ష పండితారాధ్యస్వామీజీతో బాటు వివిధ మఠాలకు చెందిన స్వామీజీలు, వివిధ పక్షాల నాయకులు, మహిళా ప్రముఖులు రథోత్సవంలో పాల్గొన్నారు. పోలీసులు గట్టి భద్రతను ఏర్పాటు చేశారు.

కల్మఠం నుంచి గారెలు తీసుకొస్తున్న భక్తులు

గౌడ, సిద్ధుతో బొమ్మై సందడి

సిద్ధరామయ్యకు ఆహ్వానపత్రిక అందిస్తున్న బసవరాజ బొమ్మై

యలహంక, సదాశివనగర, న్యూస్‌టుడే : మాజీ ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై ఇంట పెళ్లి సందడి మొదలైంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వానపత్రాల వితరణలో ఆయన ప్రముఖుల నివాసాలకు వెళ్లి వచ్చే పనుల్లో బిజీగా మారిపోయారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, మాజీ ప్రధాన మంత్రి హెచ్.డి.దేవేగౌడ నివాసాలకు సోమవారం వెళ్లి, వివాహ కార్యక్రమాల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. ఆహ్వానపత్రికలూ అందించారు. తన అధికార నివాసం 'కావేరి'లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హుషారుగా ఆయనతో మాట్లాడి గత అనుబంధాలను గుర్తు చేసుకున్నారు. పద్మనాభనగరలో మాజీ ప్రధాని దేవేగౌడతోనూ బొమ్మై కాసేపు వివిధ అంశాలపై ముచ్చటించారు. గౌడ పాదాలకు ఆయన పాదాభివందనం చేశారు. సిద్ధు, గౌడతో బొమ్మై తండ్రి సోమప్ప రాయప్ప బొమ్మైకి ఉన్న అనుబంధం నేపథ్యంలో ఎక్కువసేపు వారితో గత అనుబంధాలను నెమరువేసుకుంటూ గడిపారు.

యశ్ తల్లికి కోర్టులో ఊరట

హాసన: ఇంటి స్థలానికి సంబంధించిన వివాదంలో నటుడు యశ్ తల్లి పుష్పకు వ్యతిరేకంగా గతంలో ఇచ్చిన తీర్పుపై హాసన జిల్లా న్యాయస్థానం స్టే ఇచ్చింది. అయితే యథాతథ స్థితిని కొనసాగించాలంది. పుష్ప ఇంటికి అనుబంధంగా ఉన్న స్థలం తమదేనంటూ లక్ష్మమ్మ అనే మహిళ ముందుకు రావడంతో గతంలో ఆమెకు ఆ స్థలాన్ని కేటాయిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. తానే నివేశనాన్ని కొనుగోలు చేసుకున్నానని పుష్ప దాఖలాలను న్యాయస్థానానికి అందించడంతో గతంలో ఇచ్చిన తీర్పుపై న్యాయమూర్తి స్టే ఇచ్చారు.

కొత్వాలు పేరిట నకిలీ ఖాతా

బెంగళూరు (హలసూరు): నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్ సింగ్ పేరిట ఫేస్‌బుక్‌లో కొందరు నకిలీ ఖాతాను ప్రారంభించారు. కొందరికి సందేశాలను పంపించిన వంచకులు బ్యాంకు ఖాతాకు నగదు జమా చేయాలని కోరారు. గుర్తించిన సీమంత్‌కుమార్ సింగ్ తక్షణమే నగర సైబర్ క్రైమ్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. గతంలో సీనియరు ఐపీఎస్ అలోక్‌కుమార్ సింగ్‌ను కొందరు సైబర్ నేరగాళ్లు వంచించేందుకు యత్నించారు.

కార్మికుడ్ని కడతేర్చిన ఏనుగు

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : హుణసేహళ్లి సమీపంలోని పుర గ్రామంలో ఓ తోట పక్కగా వెళుతున్న యల్లప్ప (45) అనే కార్మికునిపై అడవి ఏనుగు దాడి చేసింది. దాడిలో తీవ్రంగా గాయపడిన బాధితుడు అక్కడికక్కడే కన్నుమూశాడు. తిరువళ్లికి చెందిన యల్లప్ప కొద్ది రోజులుగా పుర గ్రామంలో నిర్మాణ కార్మికునిగా పని చేస్తున్నాడు. కొద్ది రోజుల కిందట ఇదే ప్రాంతంలో శికారిపురకు చెందిన ఒక కార్మికునిపై ఏనుగు దాడి చేసి గాయపరచింది. ఏనుగును బంధించేందుకు చర్యలు చేపట్టామని అటవీ శాఖ స్థానిక అధికారులు తెలిపారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

16-02-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1602.11	1612.25
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	428	9,713
నీటి నిల్వ (టి.ఎం.సి)	24.370	42.203

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

జాగరణకు వెళ్తూ.. చిన్నారి విషాదాంతం

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : కేఆర్‌పురం సమీపంలోని హాలెహళ్లి రహదారిలో ఆదివారం రాత్రి సంభవించిన రోడ్డు ప్రమాదంలో త్రిశూల్ అనే రెండేళ్ల బాలుడు కన్నుమూశాడు. శివరాత్రి జాగరణలో భాగంగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి తల్లిదండ్రులతో కలిసి బైకుపై వెళుతున్న సమయంలో వారి వాహనం అదుపుతప్పి కిందపడిపోయింది. ఒక వైపు పడిపోయిన త్రిశూల్‌పై నుంచి వెనుకగా వస్తున్న కారు వెళ్లడంతో అతను అక్కడికక్కడే మరణించారు. రహదారి పక్కన సగం చేసిన పనులకు సంబంధించి మట్టి, ఇసుక రహదారిపై ఉండడంతో వారి వాహనం అదుపు తప్పి పడిపోయిందని స్థానికులు తెలిపారు. కేఆర్‌పురం ట్రాఫిక్ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

వేడుకగా శివపార్వతుల కల్యాణం

గాంధీనగర్‌లో రాత్రి వైభవంగా నిర్వహిస్తున్న పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

గాంధీనగర్ (సింధనూరు), న్యూస్‌టుడే: సింధనూరు తాలూకా గాంధీనగర్‌లోని శ్రీవిశ్వేశ్వర పంచాయతన క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి పార్వతీ పరమేశ్వరుల కల్యాణం కమనీయంగా జరిపారు. అధికసంఖ్యలో చేరిన భక్తులకు ఈ ఘట్టం కనులవిందుగా మారింది. శివపార్వతుల కల్యాణం లోకాలన్నింటికీ శుభకరమని ఉత్సవాల ప్రధాన వేద పండితుడు చాగంటి పాటి శ్రీనివాసశర్మ అన్నారు. ఆయన చేతుల మీదుగా ఈ కల్యాణం పండగలా జరిగింది. తొలుత అర్చకస్వాములు పెద్దఎత్తున శివలింగాన్ని చిత్రించి జ్యోతిర్లింగ పూజలు చేశారు. అనంతరం జరిగిన పవిత్ర జాగరణ సమయంలో సింధనూరు హెల్త్ క్లబ్ బృందం కోలాటంతో సభికులను అలరించింది.

గాంధీనగర్‌లో జ్యోతిర్లింగ పూజ

కనీస న్యాయ పరిజ్ఞానం అవసరం

మొక్కకు నీళ్లు పోస్తున్న న్యాయమూర్తి

రాయచూరు, న్యూస్‌టుడే: సమాజంలోని చిట్టచివరి వ్యక్తికీ కనీస న్యాయ పరిజ్ఞానాన్ని అందించాలని జిల్లా న్యాయస్థానం అదనపు న్యాయమూర్తి మహావరకర్ గుల్జర్‌లాల్ అన్నారు. జిల్లా న్యాయ సేవల ప్రాధికార, న్యాయవాదుల సంఘం, ఔట్ లాడ్ ఇండియా సంస్థ సంయుక్తంగా సోమవారం డీహెచ్‌ఓ సభా భవనంలో తాత్కాలిక న్యాయ స్వచ్ఛంద సేవకులకు నాలుగు రోజుల శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేసింది. న్యాయమూర్తి మొక్కకు నీళ్లు పోసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను, ప్రభుత్వాలందించే సౌకర్యాలు, సమాచారాన్ని వివిధ శాఖలు ప్రచారం చేస్తున్నా.. కొంతమందికి అవగాహన లేక సేవలు పొందలేకపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఇటువంటి వారికి జ్ఞానాన్ని కల్గించేందుకు సేవకులు ముందుకు రావటాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. న్యాయ సేవల ప్రాధికార సభ్య కార్యదర్శి హెచ్.ఎ.సాత్విక్ ప్రసంగిస్తూ ఉచితంగా న్యాయ సలహాలు అందించాలన్నదే శిక్షణ ముఖ్యోద్దేశమని చెప్పారు. కుటుంబ న్యాయాలయ న్యాయమూర్తి శ్రీకాంత్, ఔట్ ఇండియా సంస్థ ప్రతినిధులు వెంకటేశ్, జోమిజాయ్ వేదిక మీద ఆసీనులయ్యారు.

(c) eenadu

నేటి నుంచి లా, బీటెక్ పరీక్షలు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాయలసీమ విశ్వవిద్యాలయం పరిధిలో న్యాయవిద్య 3, 5వ ఏడాదికి చెందిన 3, 5, 7, 9వ సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షలను ఈనెల 17 నుంచి 28వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు వీసీ వెంకటబసవరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ కింద 657, సప్లిమెంటరీ కింద 249 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నట్లు వెల్లడించారు.

● ఆర్‌యూ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ 1వ సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ, 2వ సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షలు ఈనెల 17 నుంచి 27వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు వీసీ తెలిపారు.

కష్టార్జితాన్ని కాజేస్తున్నారు

● జీజీహెచ్ సెక్యూరిటీ సిబ్బంది వేతనాల్లో కోత
● ప్రతినెలా సుమారు రూ.6.50 లక్షల స్వాహా

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : కర్నూలు సర్వజన వైద్యశాలలో సెక్యూరిటీ గార్డులుగా విధులు నిర్వర్తిస్తున్న పొరుగుసేవల సిబ్బంది కష్టార్జితాన్ని గుత్తేదారు స్వాహా చేస్తున్నారు. సర్వజన ఆసుపత్రి, వైద్య కళాశాల, ప్రాంతీయ కంటి ఆసుపత్రి, నర్సింగ్ కళాశాల, స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో సెక్యూరిటీ నిర్వహణ పనులను ఢిల్లీకి చెందిన ఈగల్ హంటర్స్ సంస్థ ఏడు నెలల కిందట దక్కించుకొంది. ఈ ఏజెన్సీ ద్వారా సుమారు 350 మంది సెక్యూరిటీ సిబ్బంది, సూపర్‌వైజర్లు పనిచేస్తున్నారు. వీరికి ఏజెన్సీ నిర్వాహకులు ఒప్పంద ప్రకారం వేతనాలు, పీఎఫ్ చెల్లించకుండా.. ప్రతినెలా కోత విధిస్తూ లక్షల్లో మిగుల్చుకుంటున్నారని సిబ్బంది ఆరోపిస్తున్నారు.

అడిగేవారు లేరన్న ధీమా

సర్వజన వైద్యశాలలో సుమారు 310 మంది సెక్యూరిటీ సిబ్బంది, 40 మంది సెక్యూరిటీ సూపర్‌వైజర్లు పనిచేస్తున్నారు. వీరికి నెలలో నాలుగు ఆఫ్‌లు పోను 26 రోజులు విధులు నిర్వర్తిస్తే సిబ్బందికి పీఎఫ్ పోను రూ.13,960, సూపర్‌వైజర్లకు రూ.16,141 చెల్లించాలి. గుత్తేదారు మాత్రం సిబ్బందికి రూ.12,100, సూపర్‌వైజర్లకు రూ.14,100 మాత్రమే చెల్లిస్తున్నట్లు బాధితులు చెబుతున్నారు. ఒక్కొక్కరి వేతనం నుంచి ప్రతినెలా రూ.1800 నుంచి రూ.2 వేల వరకు కోత విధిస్తున్నారు. ఈ విధంగా నెలకు రూ.6.50 లక్షల వరకు మిగుల్చుకుంటున్నారు. ఈ అన్యాయంపై ప్రశ్నిస్తే విధుల నుంచి తప్పిస్తారన్న భయంతో ఇప్పటివరకు ఈసుకుంటున్నామని వారు చెబుతున్నారు. రెండు నెలలుగా వేతనాలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఊరి చెరువుకు ఉరి

ఆక్రమించి పంటల సాగు ● ఆనవాళ్లు మాయం

పల్లె జీవనాడులను అక్రమార్కులు 'చెర' పట్టారు.. ఏళ్లుగా ఊరిలో వెలుగులీనే ఉపాధి నింపుతున్న చెరువులను మాయం చేశారు.. గ్రామాల్లో తటాకాల హద్దులు గుర్తించాలి.. జియో ట్యాగింగ్ చేయాలి.. ఈ ప్రక్రియ మార్చి నాటికి పూర్తి చేయాలని కేంద్రం ఆదేశించింది. ఇందులో భాగంగా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తుండగా పలు అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. రెండు జిల్లాల్లో పలుచోట్ల చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి. ప్రత్యేకించి పట్టణ, మండల కేంద్రాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఎకరాల కొద్దీ ఆక్రమించి సాగు చేస్తున్నారు. – న్యూస్‌టుడే, నంద్యాల పట్టణం

గణనకు సమన్వయలోపం

ఉమ్మడి జిల్లాలో ఊటలు, బుగ్గలు, చెరువుల గణన 60 శాతం కూడా పూర్తి కాలేదు. నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా నిర్వహించాల్సిన సర్వే నెమ్మదిగా సాగుతోంది. చెరువుల్లో నీళ్లు ఉన్నాయని మైనర్ ఇరిగేషన్ అధికారులు, శాఖాపరమైన పనులతో తీరిక లేదంటూ రెవెన్యూ శాఖ అధికారులు చెబుతున్నారు.

మహానంది మండలం బుక్కాపురం పంచాయతీ పరిధిలోని 'పూలకుంట' చెరువు ప్రస్తుతం అదృశ్యమైంది. వంద ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువులో నల్లమల అటవీ ప్రాంతంలో కురిసిన వర్షపు నీరు చేరేది. అక్రమార్కులు విడతలవారీగా ఆక్రమించి దర్జాగా అరటి తోటలు సాగు చేస్తున్నారు.

చెరువు (ఆయకట్టు)	కర్నూలు	నంద్యాల
100 ఎకరాలు పైబడి	60	105
100 ఎకరాల లోపు	250	158

సమగ్ర వివరాలేవీ..

● చెరువుల సమగ్ర వివరాలు అధికారుల వద్ద అప్‌డేట్‌గా లేవు. ఏదో ఓ అంచనాగా చెబుతుంటారు.. అసలు చెరువు విస్తీర్ణం ఎంత.. హద్దులు ఎక్కడి వరకు ఉన్నాయి.. ఎక్కడి నుంచి ఎక్కడి వరకు విస్తరించి ఉందో కచ్చితమైన లెక్కలు లేవు.

● ఉమ్మడి కర్నూలు జిల్లాలో 573 చెరువులు ఉన్నట్లు.. వాటి కింద 81,628 ఎకరాల ఆయకట్టు ఉన్నట్లు మైనర్ ఇరిగేషన్ లెక్కలు చెబుతున్నాయి. క్షేత్రస్థాయిలో మరో విధంగా ఉంది. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర వివరాలు రూపొందించాలని కేంద్రం ఆదేశించింది. సహజ సిద్ధంగా ఏర్పడే బుగ్గలు, ఊటల గురించి కూడా సర్వే చేసి నివేదిక ఇవ్వాలని కేంద్రం కోరింది.

దొంగ పట్టాలు సృష్టించి..

● నంద్యాల పట్టణ శివారులో ఎస్సార్బీసీ కాలనీ వైపు వెళ్లే మార్గంలో గతంలో 'రెడ్డికుంట' ఉండేది. ఈ బుగ్గ ప్రవాహం దాదాపు తీరేది. ఇక్కడ భూమికి రెక్కలు రావడంతో అక్రమార్కులు కన్నేశారు. ఓ నాయకుడు కుంట మొత్తం తన అనుచరులకు పంచేశారు.

● కర్నూలు శివారు ప్రాంతంలోని తాండ్రపాడు వద్దనున్న గంగప్ప చెరువులో పెద్దఎత్తున ఆక్రమణలు జరిగాయి. పలువురు దొంగ పట్టాలు సృష్టించి ఆక్రమించారు.

● నంద్యాల శివారులో.. 100 ఎకరాల్లో చిన్న చెరువు ఉండేది. ఎకసెల్ పట్టాల పేరుతో శిఖం భూములు పంచేశారు. 30 శాతం వరకు ఆక్రమణలకు గురైంది.

● ఓర్వకల్లు మండలం పరిధిలో రెండు బుగ్గలను ఆక్రమించి మామిడి, అరటి తోటలు సాగు చేస్తున్నారు. సహజ సిద్ధంగా ఏర్పాటైన ఈ బుగ్గలు.. ప్రస్తుతం రూపు లేకుండా పోయాయి.

క్వాంటమ్ పాఠం.. కొలువు పీఠం

శిక్షణలో మాట్లాడుతున్న ఆర్‌యూ వీసీ వెంకటబసవ రావు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ఇప్పుడంతా క్వాంటమ్ మయం.. భవిష్యత్తులో క్వాంటం కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ వంటి రంగాల్లో ఉద్యోగ అవకాశాలు పెరగనున్నాయి.. ఈ నేపథ్యంలో రాష్ట్రాన్ని క్వాంటం కంప్యూటింగ్ కేంద్రంగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. దీనికి మానవ వనరులను అందించేందుకు క్వాంటం టెక్నాలజీకి సంబంధించిన అంశాలపై తర్ఫీదు ఇస్తున్నారు.. రాయలసీమ విశ్వవిద్యాలయంలో ఆర్‌యూ, క్లస్టర్ వర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో అధ్యాపకులకు క్వాంటమ్ టెక్నాలజీపై శిక్షణ ప్రారంభమైంది. ఈ నెల 21వ తేదీ వరకు వివిధ అంశాలపై అధ్యాపకులకు శిక్షణ ఇస్తారు. సోమవారం ఆర్‌యూలో నిర్వహించిన కార్యక్రమంలో వీసీ వెంకట బసవ రావు, అమరావతి క్వాంటమ్ వ్యాలీ స్టేట్ మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్, సీఎస్ఐఆర్ ప్రముఖ శాస్త్రవేత్త భగవన్నారాయణలు అవగాహన కల్పించారు.

● "క్వాంటమ్ టెక్నాలజీ శిక్షణ సదస్సులో సాంకేతిక ప్రాథమిక భావన అంశాలు తెలిశాయి. ఈ సదస్సు సీనియర్ అధ్యాపకులకు నేర్చుకోవడంతోపాటు నేటి యువతకు సాంకేతిక అంశాలు నేర్పించేందుకు ఉపకరిస్తుంది. సాంకేతిక బోధనా అంశాలపై అవగాహన కల్పించారని" ఉస్మానియా కళాశాల ఫిజిక్స్ హెచ్‌వోడీ డాక్టర్ సయ్యద్ నిసార్ అహ్మద్ అన్నారు.

● "క్వాంటమ్ వ్యాలీ శిక్షణలో పాల్గొనడంతో క్వాంటమ్ కంప్యూటర్ ఆవశ్యకత, అప్లికేషన్లతోపాటు మరింత సాంకేతిక అంశాలను నేర్చుకోగలిగా. ఇక్కడ నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు నేర్పించడంతోపాటు క్వాంటమ్ వ్యాలీ అభివృద్ధికి కృషి చేస్తా" మని కర్నూలు ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల కంప్యూటర్ సైన్స్ అధ్యాపకుడు ఎం. సునీల్ కుమార్‌రెడ్డి అన్నారు.

● "క్వాంటమ్ టెక్నాలజీతో విజ్ఞానం మరింత పెరిగింది. సాంకేతికతను మేము నేర్చుకోవడంతోపాటు విద్యార్థులకు ఎలా నేర్పించాలనే అంశాన్ని గ్రహించా. ఈ శిక్షణ తరగతులు భవిష్యత్తులో నిర్వహిస్తే మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఏ రంగానికి క్వాంటమ్ టెక్నాలజీ మరింత ఊతం ఇస్తుందని" ఆర్‌యూ జువాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. బి. విజయ్ కుమార్ తెలిపారు.

దూదిలో వాటాలు

● సీసీఐ కేంద్రాల్లో భారీగా అక్రమాలు / ● బయటపడకుండా జాగ్రత్తలు

సీసీఐ పరిశ్రమ ముందు బారులు తీరిన పత్తి వాహనాలు

ఆదోని పట్టణంలో సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) కేంద్రాల్లో జరిగిన అక్రమాలు రోజుకో అంశం వెలుగులోకి వస్తోంది. రైతు ముసుగులో భారీగా దందా నడిపించారని కొందరు ఇటీవల పోలీసు స్టేషన్ మెట్లెక్కారు. అక్రమాలు బయటపడకుండా నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సీసీఐ అధికారులను మచ్చిక చేసుకొన్నారు.. తాజాగా రాజకీయ నేతలను ఆశ్రయించారు. వారికి సదరు పరిశ్రమ యజమాని వాటాల మూటల అప్పగింతకు రంగంసిద్ధం చేసినట్లు తెలుస్తోంది. – న్యూస్‌టుడే, ఆదోని మార్కెట్, ఆలూరు గ్రామీణం

అక్కడంతా అనుమానాలే

● పెద్ద ఎత్తున్న పత్తి కొనుగోలు చేసిన కేంద్రంలో జరిగిన వరుస ఘటనలు పలు అనుమానాలకు దారి తీస్తున్నాయి. ఇటీవల అగ్నిప్రమాదం జరిగింది.. మొదటి సీసీఐ పత్తి కాలిపోయిందన్నారు.. తర్వాత పరిశ్రమకు చెందిన సరకు అన్నారు. తూకాల సమయంలోనూ భారీగా అక్రమాలు జరిగాయి. వేసిన పత్తి వాహనం నుంచి లోడు దించకుండానే మరో రైతు పేరుతో రెండు సార్లు తూకాల్లో చూపారు.

● సీసీఐ కొనుగోళ్లు నిలిపివేసిన తర్వాత దూది బేళ్లు, పత్తి గింజల అక్రమాల మధ్య తేడాలు రావడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. మొత్తంగా 25 వేల కిలోల దూదిని పక్కదారి పట్టించి సొమ్ము చేసుకున్నట్లు సమాచారం. ప్రస్తుతం కిలో దూది రూ.150-160, గింజలు కిలో ధర రూ.37-40 ఉంది. దూది ధర అధికంగా ఉండటంతో అమ్మేసుకొని స్వాహా చేసినట్లు తెలుస్తోంది.

రూ.361 కోట్ల విలువైన పత్తి కొనుగోలు

▶▶ ఆదోని పట్టణంలో పది కేంద్రాల్లో సీసీఐ(కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) పత్తి కొనుగోళ్లు చేపట్టింది. జనవరి 13వ తేదీ వరకు 14,585 మంది నుంచి 4.59 లక్షల క్వింటాళ్ల పత్తి సేకరించారు. దీని విలువ రూ.361.23 కోట్ల వరకు ఉంటుంది.

▶▶ రెండు కేంద్రాల్లోనే రూ.120 కోట్ల మేర వ్యాపారం జరిగినట్లు అంచనా. ఇందులో ఓ పరిశ్రమలోనే సీసీఐ కేంద్ర కార్యాలయాన్ని తెరిచారు. ఇక్కడే అక్రమాలకు వేదికైంది.

▶▶ ఔటన్ దూది చూపడంలో నిర్వాహకులు చేతివాటం ప్రదర్శించారు. క్వింటా పత్తికి 37 కిలోల దూది, 63 కిలోల పత్తి గింజలు రావాలని నిబంధనలు చెబుతున్నాయి. పత్తి గింజలు 68 కిలోలు, దూది 32 కిలోల మేర లెక్కలు వేసినట్లు సమాచారం.

జగమేలు స్వామికి జనహారతులు

■ రథంపై విహరించిన భ్రామరీ సమేత మల్లన్న

ఇల కైలాసమైన శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సంబరం అంబరాన్నంటుతోంది. తొమ్మిదో రోజు సోమవారం శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్లకు నేత్రశోభితంగా రథోత్సవం, ఆలయ పుష్కరిణిలో తెప్పోత్సవం నిర్వహించారు. – న్యూస్‌టుడే, శ్రీశైలం ఆలయం

రథోత్సవంలో జనసంద్రం

సుమధుర శోభిత పుష్పాలంకృతులైన భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల ఉత్సవమూర్తులకు తెప్పోత్సవం కనుల పండువగా నిర్వహించారు.

గంగాధరుడి వైభవం

విజేఈఈభేరీ

➠ పేరు ✦ పర్సంటైల్ ❑ ప్రాంతం ● కుటుంబ నేపథ్యం ▶▶ భవిష్యత్తు లక్ష్యం

ఐఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో ఇంజినీరింగ్‌లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈలో జిల్లా విద్యార్థులు మెరిశారు. జేఈఈ మెయిన్ మొదటి విడత పరీక్ష జనవరి 21 నుంచి 28వ తేదీ వరకు జరిగింది. దీని ఫలితాల సోమవారం రాత్రి విడుదలయ్యాయి. పలువురు విద్యార్థులు ఉత్తమ పర్సంటైల్ సాధించారు. మిగతావారు మరింత మెరుగైన పర్సంటైల్ కోసం ఏప్రిల్ మొదటి వారంలో జరిగే జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షకు సిద్ధమవుతున్నారు. తాజా ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు తమ కుటుంబ నేపథ్యం, భవిష్యత్తు లక్ష్యాలను ఇలా వివరించారు. – న్యూస్‌టుడే, కర్నూలు, ఆదోని విద్య

➠ జి.ఉషశ్రీ ❑ లక్ష్మీనగర్, కర్నూలు ● తండ్రి చంద్రమోహన్ మెడికల్ రెప్, తల్లి కామాక్షి గృహిణి. ▶▶ ఐఐటీ బాంబేలో సీఎస్‌సీ చదివి సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా స్థిరపడతా. ✦ 99.772

➠ వి.మిథున్‌రెడ్డి ❑ సంతోష్‌నగర్, కర్నూలు ● తండ్రి రాజవర్ధన్ వ్యవసాయం చేస్తారు. తల్లి రాధిక గృహిణి. ▶▶ ఎన్ఐటీ తిరుచ్చిలో ఇంజినీరింగ్ విద్య పూర్తి చేస్తా. ✦ 99.438

➠ ఎన్.శివ చక్రధర్ ❑ లక్ష్మీనగర్, కర్నూలు ● తండ్రి నూకల రామకృష్ణ వ్యాపారి, తల్లి విజయలక్ష్మి గృహిణి. ▶▶ జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షకు సిద్ధమవుతున్నా. ✦ 99.127

➠ వి.సాహితి ❑ సి.క్యాంపు, కర్నూలు ● తండ్రి: వి.ప్రకాష్ రావు ఉపాధ్యాయుడు, తల్లి లక్ష్మి గృహిణి. ▶▶ ఐఐటీ మద్రాస్‌లో ఇంజినీరింగ్ చదవాలని ఉంది. జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షకు సిద్ధమవుతున్నా. ✦ 99.055

➠ పాటిల్ మనోజ్‌కుమార్ ❑ ఆదోని ● తల్లిదండ్రులు పాటిల్ రామలింగ గౌడు, పాటిల్ లక్ష్మి, వ్యాపారం ▶▶ ఇంజినీరింగ్ పూర్తి చేసి ఐఏఎస్ సాధించడం ✦ 95

➠ కామళే శివరాజ్ ❑ ఆదోని ● తల్లిదండ్రులు కామళే ఆదెప్ప, కామళే ఈరాబాయి, కిరాణా వ్యాపారం ▶▶ ఇంజినీరింగ్ పూర్తి మంచి కార్పొరేట్ కంపెనీలో పనిచేయడం. ✦ 93.78

➠ కరె దినేష్ ❑ ఎమ్మిగనూరు ● తండ్రి కృష్ణ, తల్లి వెంకటలక్ష్మి ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ▶▶ అడ్వాన్స్‌లో మంచి ర్యాంకు సాధించి సీఎస్ఈలో చేరాలన్నది లక్ష్యం. ✦ 99.8277

➠ మహమ్మద్ అబాద్ ❑ ఎమ్మిగనూరు ● తండ్రి ఖాజాబాషా ఉపాధ్యాయుడు.. తల్లి ఖాదర్‌బీ ▶▶ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్‌లో రాణించడమే లక్ష్యం. ✦ 99.67

21 నుంచి ఆర్చరీ ఎంపికలు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో ఈనెల 21, 22 తేదీల్లో జిల్లా స్థాయి విలువిద్య ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఆర్చరీ సంఘం కార్యదర్శి నాగరత్నమయ్య సోమవారం తెలిపారు. 10, 13, 15 సంవత్సరాల బాల బాలికలకు ఇండియన్, రికర్వ్, కాంపౌండ్ రౌండ్ విభాగాల్లో పోటీలు జరుగుతాయన్నారు.

ఎండా కాలం.. బిల్లు భారం

● కొన్ని చిట్కాలు పాటిస్తే తగ్గించుకోవచ్చు

ఉదయం సూరీడు సుర్రుమంటున్నాడు.. మార్చి నాటికి మరింత పెరిగి.. ఏప్రిల్, మే నెల నాటికి తీవ్రస్థాయికి చేరుతుంది. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో జనం ఉక్కపోతతో అల్లాడుతుంటారు. చల్లని గాలి కోసం ఫ్యాను, ఏసీ, కూలర్లు వాడుతారు. . అదేవిధంగా ఫ్రిజ్ వినియోగం పెరుగుతుంది. ఆయా ఉపకరణాల పనితీరును ముందస్తుగా తెలుసుకుంటే ఎంతో మేలు.. లేదంటే బిల్లు పెరుగుతుందని విద్యుత్తుశాఖ ఇంజినీర్లు పేర్కొంటున్నారు. వినియోగదారులకు పలు సూచనలు అందజేశారు. – న్యూస్‌టుడే, కర్నూలు వెంకటరమణ కాలనీ

రిఫ్రిజిరేటర్ చాలా కాలం కిందట తీసుకొన్న ఫ్రిజ్‌లు ఎక్కువ విద్యుత్తును తీసుకుంటాయి. డీఫ్రిజ్‌లో మంచు గడ్డ కడుతోందంటే కాలం చెల్లినట్లే. వేసవిలో చాలామంది చల్లటి పానీయాలు, నీరు, ఐస్‌క్రీమ్ తదితరాలు తీసుకునేందుకు ఇష్టపడతారు. ఫలితంగా రిఫ్రిజిరేటర్‌పై భారం పెరుగుతుంది. ఫ్రిజ్ పనితీరు పెంచుకునేందుకు నిపుణుడికి చూపించాలి. గాలి బాగా ఆడే ప్రదేశంలో రిఫ్రిజిరేటర్ ఏర్పాటు చేసుకుంటే మంచిది.

చరవాణి ప్రస్తుతం చరవాణి నిత్యావసర వస్తువుగా మారింది. ప్రతి ఇంట్లో రెండు, మూడు సెల్‌ఫోన్లు ఉన్నాయి. చరవాణి వాడేవారు ఛార్జింగ్ కేబుల్‌కు ప్యాచ్‌లు లేకుండా చూసుకోవాలి. ప్లగ్ పాయింట్, సెల్ ఛార్జింగ్ పాయింట్ ప్రాంతాల్లో తీగలు కట్ అయి ఉంటే ఛార్జింగ్‌కు ఎక్కువ సమయం తీసుకుంటుంది. ఫలితంగా ఎక్కువ విద్యుత్తు ఖర్చవుతుంది. కేబుళ్లను మార్చుకుని వాడుకుంటే మంచిది.

ఏసీలు స్వచ్ఛమైన చల్లటి గాలి వీయడానికి ఫిల్టర్లు, మ్యాట్లు ఉంటాయి.. వీటిని ముందస్తుగా శుభ్రం చేయించుకోవాలి. కాపర్ కాయిల్స్ బాగుండేలా చూసుకోవాలి. ఎక్కువ మంది ఏసీని శీతాకాలంలో వాడారు.. మూడు నెలలు అవుతుంది కాబట్టి టెక్నీషియన్‌ను పిలిపించుకొని సర్వీసింగ్ చేయించుకుంటే మంచిది. దీని వల్ల ఏసీల పని సామర్థ్యం పెరుగుతుంది. స్టెబిలైజర్ వాడుకుంటే విద్యుత్తు సరఫరా సమయంలో హెచ్చుతగ్గులున్నా ఉపకరణం కాలిపోకుండా ఉంటుంది. ఆయా జాగ్రత్తలు తీసుకొంటే విద్యుత్తు బిల్లు కాస్త తగ్గే అవకాశం ఉంటుంది.

కూలర్లు ఇళ్లలో వేసవిలోనే కూలర్లను ఉపయోగిస్తుంటాం. అందులో ఫ్యాన్‌కు ఆయిలింగ్ చేసుకుంటే మంచిది. మోటారుకు ఏర్పాటు చేసిన తీగలకు ప్యాచ్‌లు లేకుండా చూసుకోవాలి. ప్యాచ్‌లు ఉంటే వాటిని తొలగించి నాణ్యమైన తీగలు బిగుంచుకోవాలి. మోటారుకు ఏర్పాటు చేసిన కెపాసిటర్ పనితీరు బాగాలేకుంటే ఫ్యాన్ వేగంగా తిరగదు. ఫలితంగా విద్యుత్తు బిల్లు అధికంగా వచ్చే అవకాశముంది. టెక్నీషియన్‌ను పిలిపించి కెపాసిటర్ పనితీరు తెలుసుకుంటే మంచిది.

ఫ్యాన్లు వేసవిలో ఇళ్లలో 24 గంటలపాటు ఫ్యాన్లు నిర్విరామంగా తిరుగుతుంటాయి. వాటి పనితీరు మెరుగుపరుచుకోవాలి. కొత్త కెపాసిటర్ బిగించుకోవాలి. ఫ్యాన్ల నుంచి శబ్దం వస్తుంటే కాయిల్ పనితీరు చెక్ చేసుకోవాలి. బీఎల్‌డీసీ టెక్నాలజీ ఉన్న ఫ్యాన్లను వేసవిలో వాడుకుంటే విద్యుత్తు బిల్లు సైతం తగ్గుతుంది.

● నాణ్యమైన ఎల్ఈడీ బల్బులు, ట్యూబ్‌లైట్లను ఉపయోగించుకోవడం ద్వారా బిల్లు ఆదా అవుతుంది. ధర కూడా తక్కువే. వీటికి ప్రత్యేకంగా కెపాసిటర్ల అవసరం ఉండదు.

ఏడాది యూనిట్లు (ఎంయూ)	ఏప్రిల్	మే	జూన్
2025 (వినియోగం)	218.46	200.98	181.45
2026 (అంచనా)	224.15	234.81	245.63

వేగనియంత్రికే మృత్యుపాశం

ఆటో మల్లి (పాత చిత్రం)

ఆలూరు గ్రామీణం, ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై వేగనియంత్రణ కోసం ఏర్పాటు చేసిన డ్రమ్ములే ఆ చోదకుడి పాలిట మృత్యువుగా మారిన ఘటన సోమవారం రాత్రి ఆలూరు పట్టణ శివారులో జరిగింది. ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ మల్లి(48) మృతిచెందారు. పోలీసులు, గ్రామస్థుల కథనం ప్రకారం.. ఆలూరు మండలం హుళేబీడు గ్రామానికి చెందిన ఆటో మల్లికి భార్య మాదేవి, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. మల్లి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. సోమవారం రాత్రి ఆలూరు నుంచి ఆటో నడుపుకొంటూ స్వగ్రామానికి జాతీయ రహదారిపై వెళ్తుండగా.. ఆలూరు సమీపంలోని ఆంజనేయస్వామి విగ్రహం సమీపంలో రహదారిపై వేగనియంత్రిక కోసం ఏర్పాటు చేసిన డ్రమ్ములను ఆటో ఢీకొనడంతో మల్లి తీవ్రంగా గాయపడ్డారు. గుర్తించిన స్థానికులు చికిత్స కోసం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు మల్లి మృతి చెందినట్లు నిర్ధారించారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, గ్రామస్థులు తరలివచ్చి కన్నీటిపర్యంతమయ్యారు. ఆ గ్రామంలో విషాదం నెలకొంది.

సచివాలయాల్లో పత్రహింసలు

● డిజిటల్ సర్టిఫికెట్ల కొరత

సచివాలయాల్లో డిజిటల్ (సెక్యూరిటీ) పత్రాల కొరత ప్రజల పాలిట శాపంగా మారింది. కుల, నివాస, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఇతర ధ్రువపత్రాల కోసం పలువురు గ్రామ, వార్డు సచివాలయాలను ఆశ్రయిస్తున్నారు. కొందరు సచివాలయ సిబ్బంది డిజిటల్ (సెక్యూరిటీ) సర్టిఫికెట్ల కొరత ఉందని ఆయా సేవలకు సంబంధించిన పత్రాలను తెల్లకాగితాలపై ఇస్తుండటం సమస్యకు కారణమవుతోంది. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లల ఆధార్ నవీకరణ, తప్పులు సరిదిద్దుకునేందుకు ఆధార్‌కేంద్రాలకు వెళ్తున్నారు. అక్కడ తెల్లకాగితంపై ఇచ్చిన జనన ధ్రువీకరణ, ఇతర పత్రాలు ఉపయోగపడటం లేదు. డిజిటల్ సర్టిఫికెట్లు మాత్రమే చెల్లుబాటు అవుతుండటంతో ఇబ్బందులు తప్పడం లేదు. – న్యూస్‌టుడే, కర్నూలు కలెక్టరేట్, పాణ్యం

మార్పు, చేర్పులకు సంకటం

ఆధార్‌లో మార్పులు, చేర్పులు, అప్‌డేషన్ తదితర సేవలకు పిల్లల జనన ధ్రువీకరణ పత్రాలు అడుగుతున్నారు. 10- 20 శాతం మందికి ఇవి లేకపోవడంతో తల్లిదండ్రులు తమ పిల్లలకు జనన ధ్రువీకరణ పత్రాల (లేట్ బర్త్ సర్టిఫికెట్) కోసం గ్రామ, వార్డు సచివాలయాలు, తహసీల్దారు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మున్సిపల్ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. జనన ధ్రువీకరణ పత్రాలు మంజూరైనా కొన్ని సచివాలయాల్లో వాటిని డిజిటల్ సర్టిఫికెట్లపై ప్రింట్ ఇవ్వడం లేదు. తెల్ల కాగితంపైనే ఇస్తున్నారు. ఆధార్ అప్‌డేషన్ చేయించుకునే క్రమంలో ఇవి చెల్లుబాటవక తల్లిదండ్రులు, పిల్లలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.

అరకొరగా సరఫరా

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అన్ని రకాల సచివాలయ సేవలకు గ్రామ, వార్డు సచివాలయ పేరుతో ఉన్న డిజిటల్ సెక్యూరిటీ సర్టిఫికెట్లనే వినియోగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వీటి కొరత తీవ్రంగా వేధిస్తోంది. మండలాల్లో ఎంపీడీవోలు, మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమిషనర్లు సెక్యూరిటీ పత్రాలను సచివాలయ సిబ్బందికి సరఫరా చేస్తున్నారు. ఆయా సచివాలయాల్లో రోజు, నెలవారీ అందిస్తున్న సేవల సంఖ్యకు అనుగుణంగా వీటిని అందజేస్తున్నారు. కొన్నిచోట్ల నెలకు 50-100 కూడా పంపిణీ చేయడం లేదు. మరికొన్నిచోట్ల రెండు నెలలకోసారి 100- 150 సరఫరా చేస్తున్నారు. దీంతో కొరత ఏర్పడుతోంది.

● ఇదే అదనుగా కొందరు డిజిటల్ అసిస్టెంట్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. అడిగినంత డబ్బు ఇచ్చిన వారికి సెక్యూరిటీ సర్టిఫికెట్లపై జనన ధ్రువీకరణ, ఇతర పత్రాలు జారీ చేస్తున్నారు. ముడుపులు ఇవ్వకపోతే తెల్ల కాగితాలపై ఇస్తున్నారు.

హైదరాబాద్ వెళ్లినా చుక్కెదురే..

గడివేములకు శివలింగేశ్ ఇంటర్ చదువుతున్నారు.. పుట్టిన తేదీ మార్కుల జాబితాలో ఒక రకంగా, ఆధార్‌లో మరో రకంగా నమోదైంది. ఆధార్‌లో పేరు సవరణ, పుట్టిన తేదీ, చరవాణి నంబరు తదితర వాటిని మార్పు చేసేందుకు ఆధార్ కేంద్రాలో రెండుసార్లు మాత్రమే అనుమతి ఉంది. రెండుసార్లు దాటితే మార్పుల కోసం హైదరాబాద్‌లోని ఆధార్ ప్రధాన కేంద్రానికి వెళ్లాల్సి ఉంది. శివలింగేశ్ ఇప్పటికే రెండుసార్లు పుట్టిన తేదీని మార్పు చేయించినా సమస్య పరిష్కారం కాలేదు. దీంతో మూడోసారి హైదరాబాద్‌లోని ఆధార్ ప్రధాన కేంద్రానికి వెళ్లారు. అక్కడ టీసీ, మార్కుల జాబితా సమర్పించగా వాటిని అంగీకరించలేదు. జనన ధ్రువీకరణ పత్రం తేవాలని సూచించారు. గడివేముల సచివాలయంలో జనన ధ్రువపత్రం కోసం వెళ్తే తెల్లపేపర్‌పై ఇచ్చారు. దానిని ఆధార్ కేంద్రం వారు అంగీకరించలేదు. డిజిటల్ (సెక్యూరిటీ) సర్టిఫికెట్ తీసుకొస్తేనే చెల్లుబాటవుతుందన్నారు. సచివాలయ సిబ్బందిని సంప్రదించగా తమకు డిజిటల్ పత్రాలు మంజూరు చేసే అధికారం లేదని చెబుతున్నారు. దీంతో ఆ విద్యార్థి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

VYSHNAVI ACADEMY
Kondaveeti Prantham, Yemmiganur.
Hearty Congratulations
Kodi Tarun
A stellar achievement in
JEE MAINS - 2026
Session 1
with an extraordinary score of
97.91

(c) eenadu

సస్య రక్షణతో అధిక లాభాల.. బంతి

సాధారణంగా బంతి ఎక్కువ మార్పులు లేని వాతావరణంలో అధిక దిగుబడులు వస్తాయి. జులై మొదటి వారం నుంచి ఫిబ్రవరి మొదటి వారం వరకు నాటితే అక్టోబరు నుంచి ఏప్రిల్ వరకు పూలు సరఫరా చేయొచ్చని ఉద్యాన అధికారి దస్తగిరి తెలిపారు. నీరు త్వరగా ఇంకిపోయే స్వభావం ఉన్న నేల ల్లో సాగుచేయచ్చు. సస్యరక్షణ పద్ధతులతో మంచి దిగుబడులు సాధించవచ్చు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

విత్తుకోవాలిలా..: ఎకరానికి సరిపడా నారు పెంచడానికి 800, వెయ్యి గ్రాముల విత్తనాలు అవసరమవుతాయి. మళ్లు చేసే సమయంలో చివికిన పశువుల ఎరువు వేయాలి. విత్తడానికి ముందు క్లోరోఫైరిఫాస్ 20ఈసీ 10-20 మి.లీ. నీరు కలిపిన ద్రావణాన్ని గుంతకు 2, 3 లీటర్లు చల్లితే చీమలు, చెదల నుంచి రక్షించవచ్చు.

పించింగ్: నిటారుగా పెరుగుతున్న బంతి మొక్క కాండపు చివరి భాగాన్ని ముందుగానే గిల్లితే పక్క కొమ్మలు ఎక్కువా ఏర్పడతాయి.

సాగులో బంతి పూలు

తెగుళ్లు

● **నారుకుళ్లు:** నేలలో తడి ఎక్కువగా ఉండటం, వేడి వాతావరణంలో ఈ తెగులు వ్యాపిస్తుంది. మొలకెత్తుతున్న లేత మొక్కలు చనిపోతుంటాయి. నివారణకు వేసవిలో లోతు దుక్కులు వేయాలి. లీటరు నీటికి 2గ్రాముల కాప్టాన్ లేదా ఒక గ్రా కార్బండిజం కలిపిన ద్రావణంతో మడిని తడపాలి.

● **ఆకుమచ్చ:** తేమతో కూడిన వేడి వాతావరణంలో ఆకుమచ్చ తెగులు వ్యాపిస్తుంది. లీటరు నీటికి 2.5గ్రాముల మాంకోజెబ్ కలిపి పిచికారీ చేయాలి. ఎక్కువగా ఉంటే క్లోరోథలోనిల్ 2గ్రా లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే సరిపోతుంది.

సస్యరక్షణ

● **పురుగులు : పేను:** పెద్ద, పిల్ల పురుగులు మొగ్గలను ఆశించి నష్టం కలిగిస్తాయి. నివారణకు లీటరు నీటికి 2 మి.లీ ఫిప్రోనిల్ 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి.

● **తామర పురుగులు:** పిల్ల, తల్లి పురుగులు ఆకులు, పూల నుంచి రసాన్ని పీలుస్తాయి. ఆకుల మీద తెల్లని మచ్చలు కనిపిస్తాయి. మొగ్గలు గోధుమ రంగుకు మారి ఎండిపోతాయి. వీటి నివారణకు లీటరు నీటికి ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ కలిపి పిచికారీ చేయాలి.

● **మొగ్గ తొలిచే..:** గుడ్ల నుంచి వెలువడిన చిన్న లార్వాలు పూల మొగ్గల్ని తొలిచి వేస్తాయి. పెరిగే లార్వాలు పూల భాగాల్ని తింటాయి. ఇవి సోకడంతో మొగ్గలు విచ్చుకోవు. 0.3 మి.లీ క్లోరాంట్రానిలిప్రోల్ లేదా స్పైనోసాడ్ 0.25 మి.లీ లేదా నొవాల్యూరాన్ 1 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయడంతో పురుగులను నివారించవచ్చు.

● **పిండినల్లి:** అన్ని దశల పురుగులు మొక్క లేత భాగాల్ని సోకి రసాన్ని పీల్చుతాయి. దీని వల్ల మొక్కలు గిడసబారతాయి. 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే నశిస్తుంది.

మిరప కోతల అనంతరం చేపట్టాల్సిన చర్యలు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: మిరప కాయలు కోత తర్వాత నిర్వహణను సమగ్రంగా చేపట్టడంతో కాయల నాణ్యత పెరిగి మంచి ధర లభిస్తుందని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి తెలిపారు. ఎండు మిరప కాయలను పూర్తిగా ఎరుపు రంగు వచ్చిన తర్వాత కోతలు కోయాలి. కోసిన కాయల నుంచి మట్టి, ఆకులు, దెబ్బతిన్న కాయలను తొలగించాలి. పరిమాణం, రంగు ఆధారంగా గ్రేడింగ్ చేయాలి. సూర్యరశ్మి నేరుగా పడే చోట సిమెంట్ ఫ్లోర్ లేదా ప్లాస్టిక్ తార్పాలపై కాయలను సమంగా పరిచి రోజుకు ఒకసారి పైకి కిందకు తిప్పాలి. 7నుంచి 10రోజుల వరకు ఎండబెట్టాలి. దీంతో తేమ శాతం 10-12 శాతం తగ్గి పాడు మెత్త తగ్గుతుంది. ఎండిన కాయలు తక్కువ తేమ మరియు 20నుంచి 25సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత ఉన్న గాలిచొరబడని గోదాముల్లో లేదా పాలిథిన్ లైనింగ్ ఉన్న సంచుల్లో నిల్వ చేయాలి. నిల్వలో పురుగులు, శిలీంద్రాలు నివారించేందుకు గోదాములను శుభ్రంగా ఉంచుకోవాలి. ప్యాకింగ్, రవాణా సమయంలో తేమ, అధిక వేడి నుంచి రక్షణ కల్పిస్తే మార్కెట్‌లో మంచి ధర లభిస్తుంది.

కల్లంలో ఆరబెట్టిన మిరపకాయలు

సందేహాలు సమాధానాలు

?: ఆముదం పంటలో ఆకులు మసిబారినట్లు కనిపిస్తున్నాయి. అక్కడక్కడ తెల్లదోమ కనినిస్తుంది. నివారణ తెలుపండి. - **కృష్ణారెడ్డి, టంగుటూరు**

జి.ధనలక్ష్మి, శాస్త్రవేత్త, కేవీకే

✔: ఆముదం పంటలో జనవరి నుంచి మార్చి వరకు తెల్లదోమ బెడద ఉంటుంది. పిల్ల మరియు తల్లి దోమలు ఆకుల్లో రసం పీల్చడంతో ఆకులు మసిబారి పోతాయి. తొలిదశలో మిత్ర పురుగులకు హానిచేయని వేపనూనె 5 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే మోనోక్రోటోఫాసు1.6 మీ.లీ లేదా ట్రైజోఫాసు 45 శాతం ఇ.సి.2.మి.లీ లేదా డైఫెన్‌థ్యూరాన్ 1 గ్రాము లేదా బుప్రోఫెజిన్ 1.5 మి.లీ లేదా ఫ్రోనికామిడ్ 0.2 గ్రాములు లేదా ప్రొఫినోపాసు 2.మీ.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. – న్యూస్‌టుడే, బనగానపల్లి

అరచేతిలో సేద్యం.. సాంకేతికతతో సాధ్యం

● రైతుల చెంతకే సమగ్ర సమాచారం

కొత్త పుంతలు తొక్కుతున్న సాంకేతికను క్షేత్రస్థాయిలో రైతులకు చేరువ చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లు ఖర్చు చేసి యాప్‌లు నిర్వహిస్తున్నాయి. ప్లేస్టోర్‌కు వెళ్లి క్లిక్ చేస్తే చాలు సాగుకు సంబంధించిన సమస్త సమాచారం చేతిలో ఉంచే యాప్‌లు ఉన్నాయి. వాటిని వినియోగించుకుంటే సాగుకు లాభదాయకం అవుతుంది. – న్యూస్‌టుడే, దేవనకొండ

● **నా పంట:** వ్యవసాయ, ఉద్యాన పంటల సమస్త సమాచారం 'నాపంట'లో ఉంటుంది. యాప్‌లోకి వెళ్లి ఏ పంటపై క్లిక్ చేస్తే.. సంరక్షణ తదితర పూర్తి వివరాలొస్తాయి. వివిధ రాష్ట్రాల మార్కెట్ల్లోని ధరలు తెలుసుకోవచ్చు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్లపేర్లు ఫోను నంబర్లు ఉంటాయి. పంట నిల్వలకు గోదాములు, పరికరాలు, అద్దెకిచ్చే వారి సమాచారం తెలుసుకోవచ్చు.

● **పాడి పంటలు:** రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పాడి పంటలు యూట్యూబ్ చానల్ నడుస్తోంది. దీనిలో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి వీడియోలు అప్‌లోడ్ చేస్తారు. వ్యవసాయ, ఉద్యాన పంటల్లో లాభాలు ఆర్జించే రైతుల విజయాలు ఉంటాయి. పాడి పశువుల పెంపకం, విస్మృత పంటల గురించి వివరిస్తాయి.

● **అగ్రి సెంట్రల్ :** పంట తెగుళ్ల ఫొటో తీస్తే చీడపీడలను నిర్ధారించి పరిష్కారానికి ఏం చేయాలో చెబుతుంది. మార్కెట్లలో పంట ధరల వివరాలు, ముందు రోజుతో పోలిస్తే తగ్గిందా పెరిగిందా తెలియజేస్తుంది. మీ ప్రాంతంలో వాతావరణం 15 రోజుల వివరాలు అందుబాటులో ఉంటాయి. ప్రభుత్వ పథకాలు, తాజా వ్యవసాయ వార్తలు తెలుసుకోవచ్చు. తెలుగులో సమాచారం ఉంటుంది.

● **ఫార్మర్ చాట్ :** ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. వ్యవసాయం, అనుబంధ రంగాలైన పాడి, కోళ్లు, మేకల పెంపకం, మత్స్య సాగులో మెలకువలు, తెగుళ్ల నివారణ తదితర అంశాల వివరాలు తెలుసుకునే సదుపాయం కల్పించింది. సెల్‌ఫోన్ ఉన్న ప్రాంతం ఆధారంగా ఆ రోజు వాతావరణ పరిస్థితితో పాటు రానున్న నాలుగైదు రోజుల్లో ఎలా ఉండబోతుందో తెలుపుతుంది. ఏయే పంటలకు ఎలాంటి ఎరువులు వినియోగించాలి, నీరు ఎప్పుడు పెట్టాలి, కీటకాల నివారణ, తదితర అంశాలపై సమగ్ర సలహాలు అందిస్తుంది.

వృథా జలం.. పల్లె గొంతులో గరళం

ఆదోని మండలం గణేకల్ గ్రామం నుంచి ఇస్వీ గ్రామానికి తాగునీరు సరఫరా చేసే పైపులైన్‌కు లీకేజీలు ఏర్పడ్డాయి. నీటి సరఫరా జరిగే సమయంలో పైపుల నుంచి తాగునీరు పైకి ఎగజిమ్ముతున్నాయి. చాలా నెలలుగా వృథా అవుతున్నా.. పట్టించుకునే వారే కరవయ్యారు. పైపులైన్ లీకేజీతో నీరు కలుషితం అవుతోంది. అధికారులు, సంబంధిత గుత్తేదారు మాత్రం పట్టించుకోవడం లేదని పల్లెవాసులు వాపోతున్నారు. కుప్పగల్లు నుంచి ఇస్వీ గ్రామం వరకు పైపులైన్ ఉంది. మండల పరిధిలోని కుప్పగల్లు, పాండవగల్లు, గణేకల్లు, ఇస్వీ, బల్లేకల్లు, జాలిమంచి గ్రామాలకు సరఫరా చేస్తుంది. ప్రస్తుతం ప్రధాన పైపులైన్ లీకేజీ అవుతోంది. దీంతో గ్రామాల్లో నీటి కష్టాలు ఎదురవుతున్నాయి. బిందెడు నీటి కోసం జనం అల్లాడిపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపులైన్‌కు మరమ్మతులు చేయించి, వృథాకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆదోని గ్రామీణం

మహావృక్షం.. ప్రకృతి ఛత్రం

వెల్దుర్తి రైల్వేస్టేషన్ రహదారిలో కొన్ని ఏళ్లనాటి వేప చెట్టు ఉంది. మహావృక్షం తొలగించకుండా ఇంటి నిర్మాణం చేపట్టారు. నట్టింట్లో వేపచెట్టు ఉండటం ఎంతో మంచిదని యజమాని చంద్రశేఖర్‌రెడ్డి భావించి నిత్యం పూజలు చేపడుతున్నారు. చెట్టుకిందనే చిన్నపాటి గది నిర్మించుకొని, అందులో మీసేవ నిర్వహిస్తున్నారు. ప్రత్యేక రోజుల్లో వేపచెట్టుకు చీర కట్టించి అమ్మవారిగా బావిస్తుంటారు. చెట్టు ఉండటంతో వేసవిలో పైకప్పు నుంచి ఎలాంటి వేడి ఉండదని తెలిపారు. చెట్టును దేవతగా భావించి ప్రకృతిపై అభిమానం చాటుకుంటున్నారు. – న్యూస్‌టుడే, వెల్దుర్తి

రమణీయం.. రామలింగేశ్వరుడి రథోత్సవం

నందవరం, న్యూస్‌టుడే : గురుజాల గ్రామంలో వెలసిన శ్రీరామలింగేశ్వర స్వామి రథోత్సవం సోమవారం కనుల పండువగా సాగింది. భక్తులు స్వామివారి నామస్మరణ చేస్తూ రథాన్ని లాగారు. ముందుగా తేరుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దేవాలయం నుంచి ప్రధాన వీధిలో ఊరేగింపుగా తీసుకొచ్చి రథంపై ఆసీనులు చేశారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గ్రామీణ సీఐ చిరంజీవి, నందవరం ఎస్‌ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసులు, ఉప తహసీల్దారు మహేశ్, మార్కెట్ యార్డు ఛైర్మన్ కురువ మల్లయ్య, మండల కన్వీనర్ కాశీంవలి, సొసైటీ ఛైర్మన్ గోపాల్, నాయకులు శివారెడ్డి, రామకృష్ణారెడ్డి, మునగి ఈరన్నగౌడ, వెంకటరామిరెడ్డి, రాజీవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఉరుకుందలో భక్తజనం

మంత్రాలయం గ్రామీణం (కౌతాళం), న్యూస్‌టుడే : జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద శ్రీనరసింహ ఈరన్న స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు సోమవారం భారీగా తరలివచ్చారు. చాలాసేపు క్యూలైన్లలో నిల్చుని స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో తెల్లవారుజామున అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



విశేష అలంకరణలో ఈరన్నస్వామి

ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక పోటీలు

విజేత పీఈటీఎస్‌-11 జట్టుకు కప్పు అందజేస్తున్న అతిథులు

ఆదోని క్రీడలు, న్యూస్‌టుడే: ఉద్యోగుల మధ్య క్రికెట్ పోటీలు నిర్వహించడం వల్ల ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొంటుందని ఆదోని తాలూకా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు విట్టా రమేశ్ అన్నారు. ఆదోని పట్టణంలో శివరాత్రి పండగ పురస్కరించుకొని ఆల్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగుల మధ్య నిర్వహించిన ఫ్రెండ్‌షిప్ కప్పు క్రికెట్ టోర్నమెంట్‌లో ఆదోనికి చెందిన పీఈటీఎస్‌-11 జట్టు విజేతగా నిలిచింది. ఫైనల్ పోటీలో పీఈటీఎస్‌-11 జట్టు, మార్కెట్‌యార్డు-11 జట్టు మధ్య పోటీ జరగ్గా పీఈటీఎస్‌-11 జట్టు విజయం సాధించింది. అనంతరం విజేత, రన్నరప్‌గా నిలిచిన జట్లకు కప్పులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకుడు అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కె.ఎం.మునీర్, బెస్త కార్పొరేషన్ డైరెక్టరు రామాంజనేయులు, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

గెలుపోటములు సమానంగా స్వీకరించాలి

హొళగుంద, న్యూస్‌టుడే: క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని తెదేపా యువ నాయకులు రాజేంద్ర, భువనేశ్, వీరన్న గౌడ, సుధాకర్, శేషప్ప సోమవారం అన్నారు. మండల కేంద్రంలో రెండు రోజులుగా మహా శివరాత్రి పురస్కరించుకుని వివేకానంద కబడ్డీ టోర్నమెంట్ జరుగుతోంది. సోమవారం జరిగిన తుదిపోరులో కర్ణాటకకు చెందిన సిరిగేరి శ్రీరామ్‌జట్టు, ఎస్‌ఎస్‌పీ జట్టు తలపడగా, సిరిగేరి కబడ్డీ జట్టు విజయం సాధించింది. విజేతకు రూ.30 వేలు గోవింద గౌడ, రాజేంద్ర అందించారు. ద్వితీయ బహుమతి రూ.20 వేలు శేషప్ప, సుధాకర్ ప్రదానం చేశారు. తృతీయ బహుమతి శివ ప్రకాష్ రూ.10 వేలు అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు పవన్, తిప్పేస్వామి, సిద్ధు, మొయిన్ తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ జట్టుకు ట్రోఫీ, నగదు అందజేస్తున్న నాయకులు

వైభవం.. రూపాల సంగమేశ్వరుని ఉత్సవం

జగన్నాథగట్టుపై ఉమా సమేత సంగమేశ్వరుని రథోత్సవం

కర్నూలు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే : నగర శివారులోని జగన్నాథగట్టుపై కొలువైన ఉమా సమేత రూపాల సంగమేశ్వరస్వామి రథోత్సవం, పల్లకి సేవ సోమవారం రాత్రి కనులపండువగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. ఆదివారం అర్ధరాత్రి కల్యాణం అనంతరం ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు చేసి పల్లకి సేవ నిర్వహించారు. సోమవారం భక్తుల జయ జయధ్వానాలు, మంగళవాయిద్యాల మధ్య ఆలయ పరిసరాల్లో స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను రథంపై ఊరేగించారు. ఆలయ ఈవో గుర్రెడ్డి, దిన్నెదేవరపాడు సర్పంచి మాధవస్వామి, పంచాయతీ కార్యదర్శి జాకీర్, జగన్నాథగట్టు అభివృద్ధి సమితి గౌరవ అధ్యక్షుడు జి. రాఘవరెడ్డి, అధ్యక్షుడు నరసింహారెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి ఈ. మల్లికార్జునరెడ్డి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

పంచాయతీలను అభివృద్ధి బాట పట్టించాలి

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : గ్రామ పంచాయతీలను అభివృద్ధి బాట పట్టించడంతో పాటు ఆర్థిక పురోగతి సాధించడంపై కార్యదర్శుల శ్రద్ధ పెట్టాలని జిల్లా పంచాయతీ అధికారి జి.భాస్కర్ ఆదేశించారు. జిల్లాలో పదోన్నతి పొందిన గ్రేడ్‌- 5, 6 పంచాయతీ కార్యదర్శులకు ఆరు రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమం సోమవారం కర్నూలు నగరంలోని జిల్లా పరిషత్ డీపీఆర్సీలో ప్రారంభమైంది. ఈసందర్భంగా డీపీవో మాట్లాడుతూ.. కార్యదర్శులు మెరుగైన విధులు నిర్వహించి విధానాలకు స్వస్తి చెప్పాలన్నారు.

అవగాహన కల్పిస్తున్న డీపీవో భాస్కర్

పంచాయతీల్లో పారిశుద్ధ్యం, మంచినీరు, వీధిదీపాల నిర్వహణతో పాటు ప్రభుత్వ పథకాల సక్రమ అమలుపై దృష్టి పెట్టాలన్నారు. పంచాయతీల ఆదాయం పెంపునకు కృషిచేయాలని సూచించారు. డీపీఆర్సీ శిక్షణ మేనేజర్ గిడ్డేశ్, డీపీఆర్సీ బాధ్యురాలు మంజువాణి, ఏవో వేణుగోపాల్, టీవోటీలు పాల్గొన్నారు.

బాలిక.. క్రికెట్‌లో తడాఖా

☛ జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారులు క్రికెట్‌లో సత్తా చాటుతున్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని కర్నూలుకు చెందిన రక్షిత, ఆదోని విద్యార్థిని లావణ్య మైదానంలో రాణిస్తున్నారు. శిక్షణ తీసుకుంటూ.. నిత్యం సాధన చేస్తూ ఆటలో మెలకువలు నేర్చుకున్నారు. పోటీల్లో బ్యాట్, బంతితో రాణిస్తూ ఆల్‌రౌండర్లుగా గుర్తింపు పొందారు. 2025- 26 సంవత్సరంలో కేడీసీఏ, ఏసీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు జిల్లా, రాష్ట్రస్థాయి అండర్‌-14, అండర్‌-15 క్రికెట్ పోటీల్లో వీరు ప్రతిభ చూపారు. బీసీసీఐ నిర్వహించిన జాతీయస్థాయి క్రికెట్ మ్యాచ్‌ల్లో సైతం రాణించిన వీరు త్వరలో రాబోవు రోజుల్లో భారత జట్టుకు ఎంపికయ్యే అవకాశాలున్నాయని జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు దీమా వ్యక్తం చేస్తున్నారు.

లావణ్య.. ఆల్‌రౌండర్

ఆదోనిలోని ఇంజినీర్స్ కాలనీకి చెందిన లావణ్య నాయక్ 8వ తరగతి చదువుతోంది. క్రికెట్ పట్ల మక్కువతో నేర్చుకుని పోటీల్లో రాణిస్తోంది. ● 2025 జూన్ 9 నుంచి 15వ తేదీ వరకు నెల్లూరు జిల్లా వెంకటగిరిలో జరిగిన రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో నాలుగు మ్యాచ్‌లలో 6 వికెట్లు తీసింది. ● 2025 డిసెంబరు 13 నుంచి 17వ తేదీ వరకు నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో సౌత్ జోన్ జట్టుకు ఆడి మూడు మ్యాచ్‌లలో 76 పరుగులు చేసింది. ● 2026 జనవరి 8 నుంచి 15వ తేదీ వరకు విశాఖపట్నంలో బీసీసీఐ నిర్వహించిన అండర్‌-15 జాతీయస్థాయి క్రికెట్ పోటీల్లో హైదరాబాద్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఏసీఏ తరఫున ఆడి 37 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. ● ఈనెల 3 నుంచి కర్నూలు నగరంలో జరుగుతున్న ఎం.ఎ.ఇస్మాన్ అండర్‌-14 జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో ఒక్క మ్యాచ్‌లో 79 పరుగులు చేయడంతో పాటు 6 వికెట్లు తీసి సత్తా చాటింది.

రక్షిత.. పరుగుల వరద

కర్నూలు నగరం ఎన్‌ఆర్‌పేటకు చెందిన ఆఫ్రిన్ రక్షిత 8వ తరగతి చదువుతోంది. 2022 నుంచి క్రికెట్ సాధన చేస్తోంది. శిక్షకుల వద్ద మెళకువలు నేర్చుకుంటోంది. బ్యాటింగ్‌తో పాటు వికెట్ కీపర్‌గా రాణిస్తోంది. ● 2025 జూన్ 9 నుంచి 18వ తేదీ వరకు నెల్లూరు క్రికెట్ అకాడమీలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్‌-15 పోటీల్లో ఓపెనర్‌గా బరిలో దిగి మూడు మ్యాచ్‌ల్లో 296 పరుగులు చేసింది. ఓ మ్యాచ్‌లో 73 బంతుల్లో 110 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. ● 2025 డిసెంబర్ 13 నుంచి 19వ తేదీ వరకు నెల్లూరులో నిర్వహించిన అండర్‌-15 రాష్ట్ర జట్టు ఎంపిక పోటీల్లో రెండు మ్యాచ్‌లో 159 పరుగులు చేసింది. ఓ మ్యాచ్‌లో 102 నాటౌట్‌గా నిలిచింది. ● 2026 జనవరి 2 నుంచి 21వ తేదీ వరకు బీసీసీఐ ఆధ్వర్యంలో ముంబయిలో జరిగిన అండర్‌-16, మహారాష్ట్ర, పుణెలో నిర్వహించిన అండర్‌-15 జాతీయస్థాయి క్రికెట్ పోటీల్లో ఒక్కో మ్యాచ్ ఆడే అవకాశం లభించింది. ఇందులో ఒడిశా జట్టుపై నాలుగు పరుగులు చేసి ఏసీఏ విజయంలో కీలకపాత్ర పోషించింది.

మహిళ హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: మహిళ హత్య కేసులో నిందితుడు దేవదాసుకు జీవిత ఖైదు విధిస్తూ ఆదోని జిల్లా కోర్టు తీర్పు వెల్లడించింది. ఆదోని కోర్టు లైజనింగ్ అధికారి నరసింహులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గోనెగండ్ల మండలం బి.అగ్రహారం గ్రామానికి చెందిన దేవదాసు(37) బైలుప్పల గ్రామానికి చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం ఉండేది. కొద్ది రోజుల తర్వాత ఆ మహిళపై నిందితుడు దేవదాసుకు అనుమానం వచ్చింది. దీంతో తరుచూ గొడవపడుతూ వచ్చాడు. 2021 జూన్ 6వ తేదీన ఆ మహిళ బంధువుల పెళ్లికి వెళ్లి ఇంటికి రాలేదు. మృతురాలి తల్లి కిష్టమ్మ ఫిర్యాదు మేరకు 2021 జూన్ 13న మహిళ అదృశ్యం కేసు నమోదైంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా ఎమ్మిగనూరు సీఐ మంజునాథ్ కేసును 302 ఐపీసీగా మార్పు చేసి, పరిశోధన చేసి, ముద్దాయి దేవదాసును అదుపులోకి తీసుకొని విచారించారు. అనంతపురం జిల్లా గుంతకల్ చర్చికి వెళ్దామని చెప్పి, మహిళను మోటారు సైకిల్‌పై దేవదాసు ఎక్కించుకొని కసాపురం సమీపంలో ఆమెతో గొడవపడి హత్య చేశాడు. ఆమెపై ఉన్న బంగారు, వెండి ఆభరణాలు తీసుకొని, పెట్రోలు పోసి నిప్పంటించినట్లు పోలీసుల వాంగ్మూలంలో తెలిపారు. అనంతరం నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరిచారు. ఆదోని జిల్లా కోర్టులో హత్య కేసు విచారణ సాగింది. నిందితుడు దేవదాసుపై సాక్ష్యాధారాలతో నేరం రుజువు కావడంతో ఆదోని జిల్లా రెండో అదనపు జడ్జి సుధ సోమవారం జీవిత ఖైదు విధిస్తూ తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ తరఫున పీపీ మోతిలాల్ వాదనలు వినిపించారు. శిక్ష పడిన నిందితుడిని అదుపులో తీసుకుని ఆదోని ప్రత్యేక కారాగారానికి తరలించారు. ఇదే తరహాలో ముద్దాయి తెలంగాణలోని షాద్‌నగర్ పోలీసు స్టేషన్ పరిధిలో ఓ యువతిని హత్య చేసినట్లు, కర్నూలు మూడో పోలీసు స్టేషన్ పరిధిలో కూడా కేసు ఉన్నట్లు సమాచారం.

దృష్టి మళ్లించి సొత్తు చోరీ

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నగరంలో ఇటీవల చోటుచేసుకున్న ఓ చోరీ ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. గుత్తి పెట్రోల్ బంకు పైవంతెన వద్ద పెద్దయ్య, రామేశ్వరి దంపతులు శ్రీలక్ష్మీ ఫార్మా నర్సరీలో పనిచేస్తున్నారు. ఈనెల 11వ తేదీన ఆరుగురు మహిళలు చిన్నపిల్లలతో కలిసి వారి వద్దకు వెళ్లారు. హిందీలో మాట్లాడుతూ తాగేందుకు నీళ్లు కావాలని, పిల్లలకు తినడానికి ఏమైనా ఇవ్వాలని కోరారు. ఆరుగురు మహిళలు పెద్దయ్య దంపతులను చుట్టుముట్టి హిందీలో మాట్లాడుతూ వారి దృష్టిమరల్చి గుడిసెలో ఉన్న ట్రంకు పెట్టెను ఎత్తుకెళ్లారు. వారు వెళ్లిపోయిన తర్వాత పెద్దయ్య దంపతులు గుడిసెలోని ట్రంక్ పెట్టె మాయమైనట్లు గుర్తించారు. ఘటనా స్థలానికి సమీపంలోని సీసీ కెమెరాలో నమోదైన దృశ్యాలను పరిశీలించి సదరు మహిళలే ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. పెట్టెలో 2 తులాల బంగారు ఆభరణాలు, 50 తులాల వెండి, రూ.5 వేల నగదు ఉన్నట్లు తెలిసింది. మహిళా దొంగలను బిహార్ రాష్ట్రానికి చెందిన ముఠాగా భావిస్తున్నారు. బాధితులు సోమవారం కర్నూలు నాలుగో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నగరంలో గాలింపు చేపట్టడంతో పాటు ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

సిబిల్ స్కోర్ పరిశీలిస్తామని మోసం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : తన స్నేహితులైన ఇద్దరు సిబిల్ స్కోర్ పరిశీలిస్తామని డాక్యుమెంట్లు తీసుకొని సంతకాన్ని ఫోర్జరీ చేసి రుణం తీసుకుని శ్రీరామ్ ఫైనాన్స్ నుంచి తనకు నోటీసులు ఇప్పించారని కర్నూలులోని వీకర్‌సెక్షన్‌కాలనీకి చెందిన మల్లికార్జున ఎస్పీకి ఫిర్యాదు చేశారు. నగరంలోని కొత్తపేటలో ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 65 మంది బాధితులు ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు అర్జీలు అందించి తమ సమస్యలను విన్నవించారు. కల్లూరు పరిధిలో తన భార్య పేరున ఉన్న పొలాన్ని ఆక్రమించేందుకు కొందరు కుట్రలు పన్నుతున్నారని రక్షణ కల్పించాలని కర్నూలు మండలం శిల్పానందనవనం కాలనీకి చెందిన విశ్రాంత ఉద్యోగి భక్తవత్సలం కోరారు. తెలంగాణ హైకోర్టులో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి కర్నూలుకు చెందిన గట్టి సుధాకర్ అలియాస్ డేవిడ్ రూ.2 లక్షలు తీసుకుని మోసగించాడని కర్నూలు మండలం బాలాజీవిల్లాస్‌కు చెందిన భాస్కర్‌నాయక్ విన్నవించారు. ఓ వ్యక్తి తనకు డబ్బు ఇవ్వకున్నా రూ.25 లక్షలు ఇచ్చానని చెబుతూ.. తిరిగివ్వకుంటే చంపుతానని బెదిరిస్తున్నాడంటూ కర్నూలు ఎన్‌ఆర్‌పేటకు చెందిన షారుక్ ఫిర్యాదు చేశారు. కర్నూలులోని ధనీ లోన్స్‌లో తన పాన్‌కార్డు నంబరు ఉపయోగించి రుణం తీసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరుకు చెందిన కిరణ్‌కుమార్‌రెడ్డి విన్నవించుకున్నారు. ప్రైవేటు ఉద్యోగాలు ఇప్పిస్తానని చెప్పి గూడూరుకు చెందిన సుధాకర్ రూ.2 లక్షలు తీసుకొని మోసగించాడని కర్నూలులోని ఎస్.నాగప్ప వీధికి చెందిన రవిశంకర్ ఫిర్యాదు చేశారు.

పేగుబంధం విలవిల

❍ కళ్లెదుటే దూరమవుతున్న బిడ్డలు

సత్యం (పాతచిత్రం)

దేవనకొండ, న్యూస్‌టుడే: మలిసంధ్యవేళ పేగుబంధాలను మెలిపెడుతున్న విషాద ఘటనలు. వృద్ధాప్యంలో అండగా నిలుస్తారనుకున్న కుమారులు, ప్రేమాభిమానాలు పంచే కుమార్తె.. కళ్లెదుటే మృత్యుఒడికి చేరుతుండటంతో కన్నపేలు విలవిల్లాడుతున్నాయి. కుటుంబానికి అండగా ఉన్న కుమారుడు రోడ్డు ప్రమాదంలో విగతజీవిగా మారడంతో తల్లిదండ్రుల కళ్లు కన్నీటి కడలిగా మారాయి. భార్య, పిల్లల రోదనలను అక్కడున్న వారు ఆపలేకపోయారు.

దేవనకొండకు చెందిన శివరామయ్య, ఆదిలక్ష్మి దంపతులు పూరిగుడిసెలో చిన్నపాటి హోటల్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ముగ్గురు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఎనిమిదేళ్ల కిందట కుమార్తెకు వివాహం చేశారు. పెళ్లైన ఆరు నెలలకే అనారోగ్య సమస్యలతో మృతిచెందారు. ఐదేళ్ల కిందట రెండో కుమారుడికీ ఆరోగ్యం సరిగా లేక చనిపోయారు. ప్రస్తుతం కడప సమీపంలో ఆదివారం జరిగిన ద్విచక్రవాహన ప్రమాదంలో పెద్ద కుమారుడు సత్యం(41) దుర్మరణం చెందారు. ఈ వార్త విన్న ఆ వృద్ధ దంపతులు కన్నీరుమున్నీరయ్యారు. వారిని చూసిన స్థానికులు కంటతడి పెట్టారు. మృతుడికి భార్య చిన్ని, కుమారుడు, కుమార్తె సంతానం. మార్బుల్ పనులు చేస్తూ.. కుటుంబాన్ని పోషించేవారు. వైఎస్‌ఆర్ కడప జిల్లా ఎర్రగుంట్ల సమీపంలో ఆదివారం సాయంత్రం రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొన్న ఘటనలో కదిరివారిపల్లెకు చెందిన యువకుడు హేమంత్ అకడికక్కడే మృతిచెందారు. సత్యం తీవ్రగాయాలతో అపస్మారకస్థితికి చేరారు. స్థానికులు ప్రొద్దుటూరు ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం కడప ప్రభుత్వ ఆస్పత్రి చేర్చారు. పరిస్థితి విషమంగా ఉండటంతో కర్నూలుకు తరలించారు. ఇక్కడ చికిత్స పొందుతూ ఆదివారం అర్ధరాత్రి చనిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్‌డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కం. ✆73821 14647.

JOBS

అదితి చిరుధాన్యాలు ప్రై॥లి॥ కర్నూలు నందు టెలికాలింగ్ చేయుటకు 1సం॥ Exp మహిళలు కావలెను. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మాట్లాడగలగాలి & కంప్యూటర్ ఆపరేటింగ్ తెలిసి ఉండాలి. 73868 74239.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి 10మంది మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్‌లీడర్స్, టెలికాలర్ కావలెను. తేజేశ్వర్‌రెడ్డి సెల్: 62811 96419, 94941 91951.

ఇంటర్, డిగ్రీ చదువుకున్న యువతీ, యువకులకు, గృహిణులకు గొప్ప అవకాశం. స్మార్ట్ ఫోన్‌తో మీ ఇంటి వద్ద చేస్తూ నెలకు 30 వేలు పైన సంపాదన. ✆89787 74595.

HKMCFAP కర్నూలు పుల్లూరు స్టేజ్ (అన్నా క్యాంటీన్) ఆఫీసులో పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ (డిగ్రీ) & అనుభవం కల్గిన వంట మనిషి కావలెను. ✆ 81214 57873.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

బ్రహ్మేశ్వరస్వామి రథోత్సవం నేడు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి సమీపంలోని బ్రహ్మగుండక్షేత్రంలో మంగళవారం స్వామి, అమ్మవార్ల రథోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు బొమ్మన రాజశేఖర్‌రెడ్డి, ఈవో అంజనేయులు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై బ్రహ్మేశ్వరస్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. జాగరణ సందర్భంగా నిర్వహించిన స్వామివారి కల్యాణోత్సవానికి వేలాది సంఖ్యలో భక్తులు రావడంతో క్షేత్రం కిక్కిరిసింది.

బాధితురాలికి ఆర్థికసాయం

కరివేముల (దేవనకొండ) న్యూస్‌టుడే: కరివేముల గ్రామంలో అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన వృద్ధురాలు గంగమ్మకు గ్రామంలోని యువకులు, పెద్దలు కలిసి రూ.30 వేలు సోమవారం అందజేశారు. ప్రభుత్వానికి గంగమ్మ మొరపెట్టుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

సామాజిక బహిరంగ సభ 18న

హాలహర్వి, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ బహిరంగ సభ ఈ నెల 18న ఏర్పాటు చేసినట్లు ఏపీవో చక్రవర్తి అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులపై 15 గ్రామ పంచాయతీల్లో తనిఖీ నిర్వహించామన్నారు. సభలో చర్చిస్తామని, ఇందుకు ఆయా శాఖల అధికారులు పాల్గొనాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73822

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెరలోని బోగప్పబావి కూడలిలో దారిపైనే మురుగు నిలుస్తోంది. – చాంద్ బాషా, మద్దికెర ✔: పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటాం. – సుధాకర్, పంచాయతీ కార్యదర్శి, మద్దికెర

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: నకలదొడ్డి గ్రామంలో పొలాల్లోని విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా మారాయి. – రామ్‌నాయక్, రైతు, నలకదొడ్డి

✔: పరిశీలించి, విద్యుత్తు తీగలను పైకి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. – మహేశ్వరరెడ్డి, ఏఈ, విద్యుత్తుశాఖ, పత్తికొండ

అస్పరి, న్యూస్‌టుడే: ?: బిణిగేర గ్రామంలో ప్రధాన రహదారిలో మురుగు పారుతోంది. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం.- ఆంజనేయులు, బిణిగేర

✔: మురుగు కాల్వల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపాం. ప్రస్తుతం పారిశుద్ధ్యపనులు చేయిస్తాం.

– నబీసాహెబ్, పంచాయతీ కార్యదర్శి

దేవనకొండ, న్యూస్‌టుడే: ?: తహసీల్దారు కార్యాలయం దగ్గర నియంత్రిక ప్రమాదకరంగా ఉంది. చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలి. - విజయ్, దేవనకొండ

సమాధానం: నియంత్రిక చుట్టూ కంచె ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపుతాం. సమస్యను పరిష్కరిస్తాం.

– రవీందర్, విద్యుత్తు ఏఈ, దేవనకొండ

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలో ఒకటో తేదీ లోపల విద్యుత్తు బిల్లు రీడింగ్ తీయాలి. ఆలస్యం చేయడం వల్ల యూనిట్ల సంఖ్య పెరిగి, స్లాబ్ ధరలు మారిపోయి, బిల్లు అధికంగా వస్తోంది. చర్యలు తీసుకోవాలి. - గోపాల్, ఆదోని

✔: త్వరగా బిల్లుల రీడింగ్ తీసేలా చొరవ చూపుతున్నాం. సమస్య పరిష్కరిస్తాం.

– పురుషోత్తం, ఏడీఈ, విద్యుత్తు విభాగం, ఆదోని

ఎమ్మెల్యే గారూ.. ప్రహరీ మాట మరిచారా!

ఆదోని పట్టణం ఆర్ ఆర్ లేబర్ కాలనీ ప్రధాన ద్వారం వద్ద ఉన్న రహదారికి ఇరువైపులా పెద్ద వంకలు ప్రమాదకరంగా మారాయి. వాహన చోదకులు ప్రమాదాలకు గురై వంకలో పడే ప్రమాదం ఉంది. ఈ ప్రాంతంలో పురపాలక ఉన్నత పాఠశాల ఉండడంతో విద్యార్థులతో పాటు స్థానికులూ రాకపోకలు సాగిస్తుంటారు. విషయాన్ని గతంలో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆదోని ఎమ్మెల్యే డాక్టరు పార్థసారథి వంక వద్దకు వెళ్లి పురపాలక శాఖ అధికారులతో మాట్లాడారు. ఇరువైపులా రక్షణ గోడలు ఏర్పాటు చేసి ప్రమాదాలను నివారించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే హామీ ఇచ్చి ఏడాదిన్నర పూర్తయినా.. నేటికీ రక్షణ గోడల నిర్మాణ పనులు చేపట్టలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ ప్రహరీ నిర్మాణ పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆదోని నేరవార్తలు

ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలి

ఆస్పరి, న్యూస్‌టుడే: ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని తెదేపా జిల్లా అధ్యక్షురాలు గుడిసె ఆదికృష్ణమ్మ అన్నారు. శ్రీగిరి పంచలింగేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు వెంకటేష్, నారాయణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఆలూరు ఎమ్మెల్యే విరుపాక్షి దంపతులు పంచలింగేశ్వరస్వామి ఆశ్రమ గురువు శ్రీనివాసనాయన ఆధ్వర్యంలో పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి వెంకటేశ్, నాయకులు రామాంజనేయులు, కేశవ రెడ్డి, గోవర్దన్, పాండు, సోమన్న, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

నిధుల వ్యయం రూ.కోట్లు.. నీరందక పాట్లు

☛ నిర్మాణం పూర్తయినా నిరుపయోగమే ☛ జల్‌జీవన్ మిషన్ పథకం తీరు

పరిశీలన

పత్తికొండ, మద్దికెర, న్యూస్‌టుడే: ఎండలు మొదలయ్యాయి. పల్లెల్లో తాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి. నీటి పథకాల నిర్మాణాలు పూర్తయినా.. వాటి నుంచి నీరందడం లేదు. జల్‌జీవన్ మిషన్ పథకం కింద రూ.కోట్లు మంజూరు చేసినా.. పనులు సకాలంలో పూర్తిచేయడంలో గుత్తేదారుల నిర్లక్ష్యం, ఆపై కొన్ని పనులకు బిల్లులు అందక పోవడం ప్రజల పాలిట శాపంగా మారింది. గ్రామీణ ప్రాంత ప్రజలకు తాగునీరు అందించాలన్న లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాతో చేపట్టిన జల్‌జీవన్ మిషన్ పనులు కొన్ని చోట్ల పూర్తయినా నేటికీ అవి ప్రారంభానికి నోచుకోలేదు. గత వైకాపా ప్రభుత్వ హయాం నుంచి నిధుల సమస్య వెంటాడుతోంది. గుత్తేదారులకు బిల్లులు అందక పోవడంతో వాటిని ప్రారంభించేందుకు ముందుకు రావడం లేదు. ఈ పనులు పలు చోట్ల నిలిచిపోయి రద్దు కాగా.. మొదలైన చోట నత్తనడకన సాగుతున్నాయి. మరికొన్ని చోట్ల పూర్తయినా ప్రారంభానికి నోచుకోలేదు. ఇలా పలు రకాల సమస్యలతో ఈ పథకం లక్ష్యం చేరుకోవడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. దీంతో ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పడం లేదు. పత్తికొండ నియోజకవర్గంలోని మద్దికెర, తుగ్గలి, పత్తికొండ, వెల్దుర్తి కృష్ణగిరి మండలాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

పత్తికొండ సబ్‌డివిజన్‌లో..
పథకం: జల్‌జీవన్ మిషన్
మంజూరైన పనులు: 299
మంజూరైన నిధులు: రూ.103.83 కోట్లు
రద్దైన పనులు: 175
చేపట్టిన పనులు: 124
పూర్తయినవి: 105

పూర్తిచేసి, అందుబాటులోకి తెస్తాం

– మహబూబ్‌ఖాన్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ, పత్తికొండ

త్వరలో అన్ని పనులు పూర్తిచేస్తాం. ప్రజలకు తాగునీరు అందించేందుకు చర్యలు చేపడతాం. ఇప్పటికే 105 పనులు పూర్తిచేశాం. మరి 19 పనులు వివిధ దశల్లో ఉన్నాయి. పూర్తయిన వాటిని ప్రారంభించి వినియోగంలోకి తెస్తాం.

ఐదేళ్లు గడిచినా.. అసంపూర్తిగానే

మద్దికెర మద్దమ్మ కుంట, సాయినగర్ కాలనీలో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకులు నిరుపయోగంగా మారాయి. ఒక్కో ట్యాంకును రూ.52 లక్షలతో లక్ష లీటర్ల నీటి సామర్థ్యంతో నిర్మిస్తుంచారు. ఐదేళ్ల కిందట పనులు చేపట్టిన గుత్తేదారులు గత ఏడాది పూర్తిచేశారు. బిల్లులు అందక పోవడంతో ప్రారంభించేందుకు ముందుకు రాలేదు. అధికారుల ఒత్తిడితో పనులు పూర్తిచేశారు. కానీ వినియోగంలోకి రాలేదు. దీంతో ఈ ప్రాంతాల్లో ఇబ్బందులు తప్పడం లేదు.

మండలం: మద్దికెర
మంజూరైన పనులు: 19
మంజూరైన నిధులు: రూ.8 కోట్లు
చేపట్టిన పనులు: 8
పూర్తయినవి: 6

మధ్యాహ్నం 12 దాటినా.. మూతే

వెల్దుర్తి మండలంలోని బుక్కాపురం గ్రామ సచివాలయం మధ్యాహ్నం 12 గంటలు దాటినా.. తెరచుకోలేదు. సచివాలయంలో పనిచేసే సిబ్బంది సమయపాలన పాటించడంలేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కార్యాలయానికి తాళం వేసి ఉండటంతో సచివాలయంలో ప్రభుత్వ సేవల కోసం వచ్చిన ప్రజలు వెనుదిరిగారు. ఉన్నతాధికారులు దృష్టిసారించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.– న్యూస్‌టుడే, వెల్దుర్తి

వాలితే.. యమపాశమే

వెల్దుర్తిలోని శర్మాస్ పాఠశాల లైన్‌లో విద్యుత్తు తీగలు నేలకు వాలేలా ప్రమాదకరంగా ఉన్నాయి. ప్రాథమిక పాఠశాల కావడంతో నిత్యం విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. స్తంభానికి ఉన్న విద్యుత్తు తీగలు వదులు కావడంతో కిందకు వచ్చేలా ఉన్నాయి. ఈ విషయంపై విద్యుత్తు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ప్రయోజనం లేకపోయిందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గాలులు, వర్షాల సమయంలో విద్యుత్తు తీగలు కిందకు పడే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. విద్యుత్తు తీగలు కిందకు వాలకుండా కొత్తగా మరో స్తంభం ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారమవుతుంది. అధికారులు మాత్రం ఆ దిశగా చర్యలు తీసుకోవడంలేదు. – న్యూస్‌టుడే, వెల్దుర్తి

ప్రమాదానికి దారి తీశారు

ఆలూరు పట్టణంలోని జాతీయ రహదారి మధ్యలోని గుంత ప్రమాదకరంగా మారింది. హాలహర్వి మండలం చింతకుంట నుంచి ఆలూరు మీదుగా ఆదోని వరకు జాతీయ రహదారి నిర్మాణం చేపట్టిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా పట్టణంలో కి.మీ. మేర రహదారి మధ్యలో డివైడర్ల ఏర్పాటు కోసం దారి వదిలారు. ఏళ్లు గడుస్తున్నా డివైడర్లను మాత్రం నిర్మించలేదు. ఈ మార్గంలో రాకపోకలు కొనసాగించే వారు ఇబ్బందులు పడుతున్నారు. రహదారి మధ్యలో ఖాళీ స్థలం ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో తెలియని పరిస్థితి. అధికారులు ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, ఆలూరు

వరుస సెలవులతో వెలవెల

ఆదోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు వరుసగా మూడు రోజులు సెలవులు వచ్చాయి. ఈ నెల 15న ఆదివారం సాధరణ సెలవు, సోమవారం శివరాత్రి, అనంతరం ఆనవాయితీగా వ్యాపారులు, కమీషన్ ఏజెంట్లు విన్నపం మేరకు సెలవు ప్రకటన, మంగళవారం అమావాస్య స్థానిక సెలవు కావడంతో మూడు రోజులు సెలవులు వచ్చాయి. తిరిగి బుధవారం యార్డులో పంట దిగుబడుల క్రయ విక్రయాలు యథావిధిగా కొనసాగుతాయని మార్కెట్ వర్గాలు తెలిపాయి.

– న్యూస్‌టుడే, ఆదోని మార్కెట్

పాఠశాల గదులు.. పశువుల పాకలు

ఉప్పరహళ్లి ప్రాథమికోన్నత పాఠశాల అదనపు తరగతి గదులు ఎస్సీ కాలనీ సమీపంలో కొన్నేళ్ల కిందట నిర్మించారు. పాఠశాల భవనాలకు దూరంగా ఉండడంతో వాటిని ఉపయోగించడం లేదు. దీనికి తోడు తరగతి గదుల వరండా ముందు భాగం దెబ్బతినడంతో అక్కడ కూర్చునేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు ఆసక్తి చూపడం లేదు. దీంతో సమీప రైతులు తరగతి గదుల వరండాలో పశువులు కట్టేస్తున్నారు. అదనపు తరగతి గదులకు మరమ్మతులు చేయించి ఉపయోగంలోకి తేవాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తుగ్గలి

పాలిసెట్ పరీక్ష కేంద్రాల పెంపు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష (పాలిసెట్-2026)కు కేంద్రాలను పెంచుతున్నట్లు ఆదోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్, కో-ఆర్డినేటర్ డాక్టరు సి.చిన్నపురెడ్డి తెలిపారు. ఆయన సోమవారం మాట్లాడుతూ.. ఆదోని పట్టణంతో పాటు ఎమ్మిగనూరు, మంత్రాలయం, పత్తికొండ పట్టణాల్లో పాలిసెట్-2026 ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు కేంద్రాలు పెంచుతూ సాంకేతిక విద్యా శాఖ అధికారులు నిర్ణయం తీసుకున్నారని తెలిపారు.

త్వరలో శనగలు కొనుగోలు

మద్దికెర, న్యూస్‌టుడే: గిట్టుబాటు ధర లేక తక్కువకు శనగలు అమ్ముకుంటున్న రైతుల నుంచి త్వరలోనే ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని వ్యవసాయ అధికారి రవి తెలిపారు. మద్దికెర వ్యవసాయ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. శనగ ధరలు పడిపోవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారని, రూ.5,800కి మార్క్‌ఫెడ్ నుంచి కొనుగోళ్లు చేపడతారని ఆయన చెప్పారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీపీఐ నాయకుడి మృతికి సంతాపం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన సీపీఐ శాఖ కార్యదర్శి నాగరాజు అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మృతికి సీపీఐ పట్టణ కార్యదర్శి వీరేశ్, సహాయ కార్యదర్శి లక్ష్మీనారాయణ, ఏఐటీయూసీ జిల్లా సమితి సభ్యుడు నాగరాజు, భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు రాము తదితరులు నాగరాజు మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలిపారు.

విద్యార్థులు ఒత్తిడికి గురికావద్దు

హొళగుంద, న్యూస్‌టుడే: పరీక్షలు సమీపిస్తుండటంతో విద్యార్థులు ప్రణాళికతో చదవాలని, ఒత్తిడికి గురికాకుండా చదువుకోవాలని హొళగుంద ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ప్రవీణ, తెదేపా మండల కన్వీనర్ తిప్పయ్య అన్నారు. స్థానిక జూనియర్ కళాశాలలో తెలుగు యువత మండల అధ్యక్షుడు బకాడీ వీరేష్ అధ్వర్యంలో సోమవారం 350 మంది విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా యువ నాయకులు గిరి, రాజేంద్ర గౌడ, వీరన్న గౌడ, ఆదం బాషా, సుధాకర్, శేషప్ప, ప్రసాద్, మొయిన్, రామాంజిని తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ చేస్తున్న నాయకులు

వ్యాయామంతో మానసిక ఒత్తిడి దూరం

అవగాహన కల్పిస్తున్న ఫిజియో థెరపీ వైద్యులు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: క్రమం తప్పకుండా వ్యాయామం చేయటం వల్ల మానసిక ఒత్తిడికి లోను కాకుండా నివారించవచ్చని హైదారాబాద్‌కు చెందిన నిజాం ఫిజియో థెరపిస్ట్ ఇనిస్టిట్యూట్ వైద్యులు మహేశ్, వెంకట రమణ అన్నారు. పత్తికొండ విద్యుత్తు ఏడీఈ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యుత్తు ఉద్యోగులు, సిబ్బందికి ఫిజియో థెరపీపై సోమవారం అవగాహన కల్పించారు. ఏడీఈ మదన్ మోహన్ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల ఏఈ మహేశ్వరరెడ్డి, అకౌంట్స్ అధికారి హుసేన్, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

కబడ్డీ విజేతగా గోనెగండ్ల జట్టు

చుంచుఎర్రగుడి (కృష్ణగిరి), న్యూస్‌టుడే: చుంచుఎర్రగుడి గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో గోనెగండ్ల జట్టు విజేతగా నిలిచింది. మొత్తం 36 జట్లు పాల్గొన్నాయి. తర్వాతి స్థానాల్లో పంచలింగాల, పి.కోటకొండ, తెగదొడ్డి జట్లు నిలిచాయి. వారికి వరుసగా మొదటి బహుమతి రూ20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.5 వేలు, దాతలు అందజేశారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న దాతలు, గ్రామస్థులు

పైపులైన్‌కు మరమ్మతులు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: గణేకల్ గ్రామంలో పైపులైన్ లీకేజీతో నీరు కలుషితం అయ్యేది. కుళాయిలో బురద నీరు వస్తుండటంతో గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై 'ఈనాడు'లో ఈ నెల 14న 'గణేకల్.. గుండె గుబులు'

అనే శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. ఇందుకు అధికారులు, గుత్తేదారు స్పందించి పైపులైన్ లీకేజీ మరమ్మతులు చేపట్టారు. పొక్లెయిన్‌తో తవ్వి, కొత్త పైపులైన్ ఏర్పాటు చేసినట్లు ఆదోని గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ మధు కృష్ణ ఆచారి తెలిపారు. ఈ పనులకు సుమారు రూ.80వేలకు పైగా ఖర్చు అయిందని, రెండు వేల మందికి ప్రయోజనం చేకూరిందని వివరించారు.

వీఆర్వోలపై పనిభారం తగ్గించాలి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వీఆర్వోలపై పనిభారం, ఒత్తిడి తగ్గించాలని వీఆర్వోల సంఘం మండల నాయకుడు రమణా రెడ్డి అన్నారు. వీఆర్వోలు సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ.. పనిభారంతో మానసికంగా ఇబ్బందులు పడటంతో కొందరు వీఆర్వోలు రోడ్డు ప్రమాదాలకు గురయ్యారన్నారు. పనిభారం తగ్గించాలని తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. కార్యక్రమంలో వీఆర్వోలు మద్దిలేటిస్వామి, పద్మ, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న వీఆర్వోలు

కార్మికుల సంక్షేమానికి నిరంతర కృషి

వెల్దుర్తి, న్యూస్‌టుడే: కార్మికుల సంక్షేమం కోసం సీఐటీయూ నిరంతరం కృషి చేస్తోందని హాజరైన సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాధా కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్ దేశాయ్ అన్నారు. అల్లుగుండు గ్రామంలో సీఐటీయూ నాయకులు రాజు, నగేష్ అధ్యక్షతన హమాలీ సంఘం సోమవారం ఏర్పాటు చేశారు. అనంతరం సీఐటీయూ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మారెన్న, రాముడు, గ్రామ పెద్దలు దశరథుడు, బాల మద్దయ్య, శివ, నాగమద్దయ్య, అల్లుగుండు హమాలీ నాయకులు కృష్ణ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ

దిగువ కాల్వపై రక్షణ గోడ

స్పందనకు వందనం

హొళగుంద, న్యూస్‌టుడే: తుంగభద్ర దిగువకాల్వపై మలుపు ఉన్న చోట రక్షణ గోడ నిర్మించారు. హొళగుంద మండల పరిధిలోని దిగువ

కాల్వ 181 కి.మీ. పరిధిలో మలుపు వద్ద రక్షణ గోడ కూలిపోవడంతో ప్రమాదకరంగా మారింది. దీనిపై 'ఈనాడు'లో డిసెంబరు 8న 'అదుపు తప్పితే.. దిగువకే' అనే శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన దిగువ కాల్వ అధికారులు, కొద్ది రోజుల కిందట రూ.60వేలు వెచ్చించి రక్షణ గోడ నిర్మించారు. సుమారు 250 మంది రైతులు, ప్రజలకు ప్రయోజనం చేకూరింది.

వ్యవసాయ మోటారు తీగల చోరీ

దేవనబండ(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: తమ పొలాల్లో వ్యవసాయ మోటార్లకు సంబంధించిన విద్యుత్తు తీగలను గుర్తుతెలియని వ్యక్తులు కత్తిరించుకొని వెళ్లినట్లు దేవనబండ గ్రామానికి చెందిన రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శివరాత్రి వేడుకల్లో ఉన్నామని తెలుసుకొని ఆదివారం రాత్రి ఆయా పొలాల్లో చొరబడి విద్యుత్తు నియంత్రికల నుంచి వ్యవసాయ బోర్ల వరకు ఉన్న తీగలతో పాటు పొలం చుట్టూ వేసిన ఇనుప కంచె తీగలను సైతం తీసుకెళ్లినట్లు కొందరు రైతులు పేర్కొన్నారు. ఒక్కో రైతుకు కనీసం రూ.ఐదువేల నుంచి రూ.పది వేలకు పైగానే ఖర్చు అవుతుందన్నారు. ఇదిలా ఉండగా తక్షణమే బోరు మోటారుకు తీగలు ఏర్పాటు చేసుకోకపోతే సాగు చేసిన వివిధ పైర్లు వాడు ముఖం పట్టే ప్రమాదం ఉందన్నారు. ఈ మేరకు సీఐని కలిసి ఫిర్యాదు చేశారు. రైతులు విష్ణువర్దన్‌రెడ్డి, కాశన్న, రాఘవేంద్రరెడ్డి, ప్రకాశ్, వీరేశ్, శ్రీధర్‌రెడ్డి, వెంకటరెడ్డి, అబ్దుల్‌రహిమాన్, విశ్వనాథరెడ్డి, జానకిరామిరెడ్డి తదితరులు ఉన్నారు.

కూలి పనులకు వచ్చి.. మృత్యుఒడికి

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: కూలి పనుల కోసం వచ్చిన దేవ(50) అనారోగ్యంతో మృత్యుఒడి చేరిన ఘటన సోమవారం ఆదోనిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. విజయవాడ ప్రాంతం సత్తుపల్లికి చెందిన దేవ అనే వ్యక్తి మరికొందరితో కలిసి చిన్నహరివాణం సమీపంలోని ఎల్లెల్సీ మరమ్మతుల్లో భాగంగా కూలి పనులకు వెళ్తున్నారన్నారు. సోమవారం ఉదయం చిన్నహరివాణం గ్రామ ప్రధాన రహదారి సమీపంలో తీవ్ర అస్వస్థతకు గురై రహదారి పక్కన కూర్చుండిపోయారు. అటువైపు వెళ్తున్న ఓ వ్యక్తి గుర్తించి చికిత్స కోసం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారన్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృత్యుఒడికి చేరారన్నారు.

పది ఉత్తీర్ణతే లక్ష్యం.. కార్యాచరణతో సాధ్యం

☛ వసతి, భోజనంతో తరగతుల నిర్వహణ

ఆదోని విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి చదువుతున్న విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించాలి.. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులంతా వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్న లక్ష్యంతో విద్యాశాఖ ఈ ఏడాది తొలిసారిగా విభిన్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పదో తరగతిలో ఇప్పటి వరకు నిర్వహించిన పరీక్షలు, వాటి ఫలితాల ఆధారంగా ప్రత్యేక దృష్టి పెడితే వెనుకబడిన విద్యార్థుల జాబితాలు రూపొందించారు. తల్లిదండ్రుల నుంచి అనుమతి పొందిన విద్యార్థులను ఎంపిక చేశారు. వారికి నెల రోజులు పాటు వసతి, భోజన సదుపాయాలతో కూడిన రెసిడెన్షియల్ విధానాన్ని అమలు చేస్తున్నారు.

నెల రోజులు వసతిగృహాల్లో..

ఆదోని, పత్తికొండ డివిజన్ల పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులు సీ, డీ గ్రేడ్లు వస్తున్న విద్యార్థులను విద్యాధికారులు గుర్తించారు. వారిని ప్రత్యేకంగా వసతి గృహాల్లో ఉంచి నెల రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఆదోని డివిజన్ పరిధిలో బాలుర విద్యార్థులను మండిగిరి, పత్తికొండలోని బీసీ బాలుర వసతి గృహాల్లో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. బాలికలను ఆయా కస్తూర్బా బాలికల విద్యాలయంలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ రెండు డివిజన్లలో సుమారు 180 మంది విద్యార్థులకు పైగా ఆయా వసతి గృహాలు, కస్తూర్బా బాలికల విద్యాలయాల్లో శిక్షణ తీసుకుంటున్నారు. మార్చి 10వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగుతోంది.

ఆదోని బీసీ బాలుర వసతి గృహంలో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులు

రోజు వారీ ప్రణాళిక ఇలా..

విద్యార్థులను ఉదయం 5.30 గంటలకు నిద్ర లేపడం.. కాలకృత్యాలకు అరగంట సమయం కేటాయించడం.. అనంతరం యోగా సాధన చేయిస్తారు. పాఠ్యాంశాల్లోని సందేహాలకు సమాధానాలు ఇస్తూ చదివిస్తారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం అందిస్తారు. అక్కడే ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతుల తర్వాత రాత్రి 9గంటల వరకు చదివిస్తారు. ఈ ప్రక్రియకు ప్రత్యేకంగా ఉపాధ్యాయులు, రాత్రి సమయంలో సంరక్షకులను నియమించారు. పదో తరగతిలో ప్రతి ఒక్కరు ఉత్తీర్ణత సాధించాలన్న లక్ష్యంతో జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు ఈ ప్రయత్నం చేస్తున్నామని, సత్ఫలితాలు వస్తాయని భావిస్తున్నామని ఆదోని, పత్తికొండ డివిజన్ ఉప విద్యాధికారి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ ప్రత్యేక కేంద్రాలను ఎప్పటికప్పుడు పరిశీలించి విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి తగిన సలహాలు, సూచనలు అందిస్తున్నామన్నారు.

నాటుసారా స్వాధీనం

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని రణమండల కొండపై నాటుసారా తయారీ బట్టీలపై ఒకటో పట్టణ పోలీసులు దాడులు చేపట్టారు. పట్టణంలోని వాల్మీకి నగర్‌కు చెందిన ప్రతాప్‌కు చెందిన సారా తయారీ బట్టీలు, సుమారు 200 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేసినట్లు ఒకటో పట్టణ పోలీసులు తెలిపారు. 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని ప్రతాప్‌పై కేసు నమోదు చేశామన్నారు. ప్రతాప్ పరారీలో ఉన్నాడన్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలో బలిజ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల జయంతి ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు నివాళి అర్పించారు. అనంతరం స్త్రీల, చిన్నపిల్లల ప్రభుత్వ ఆస్పత్రిలోని గర్భిణులు, బాలింతలకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు దశరథరాముడు, మాజీ అధ్యక్షుడు ఆదిశేషు, నాయకులు కడిమెట్ల ఈరన్న, చంద్రశేఖర్, లోకేశ్, వీరజరాయల్, రవి, బసవరాజు, ఆంజనేయులు, రాధాకృష్ణ, రామకృష్ణ, నాగార్జున, మద్దిలేటి, రేణువర్మ, మోహన్, విరుపాక్షి, శ్రీకాంత్, శేఖర్, వీరేశ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేస్తున్న బలిజ సంఘం నాయకులు

ప్రభుత్వం దిగొచ్చే వరకు ఉద్యమం

ఆదోని ఎస్కేడీ కాలనీ, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చి ఆదోని జిల్లాగా ప్రకటించేంత వరకు ఈ ఉద్యమం కొనసాగిస్తామని ఆదోని జిల్లా సాధన సమితి ఐకాస నాయకులు రఘురామయ్య, కృష్ణమూర్తిగౌడు, కోదండ, దస్తగిరినాయుడు తదితరులు పేర్కొన్నారు. ఆదోని జిల్లా సాధన కోసం ఐకాస ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు సోమవారం 93వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో సీపీఐ, ఐకాస నాయకులు రామాంజనేయులు, ఈరన్న, సుభాష్‌చంద్రబోస్, కుమార్, యల్లప్ప, శేషప్ప మద్దతు తెలిపారు.

వైకుంఠ సమారాధన

మంచికి మారుపేరుగా నిలిచి, అందరి మన్ననలు పొంది కుటుంబ శ్రేయస్సుకు ఎంతో శ్రమించిన మా అమ్మ కీ॥శే॥ రెడ్డిబోయిన పద్మావతి గారి మరణం మాకు తీరనిలోటు.. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ రెడ్డిబోయిన పద్మావతి గారు
మరణం:07/02/2026
W/o. Late. R.V.రమణ గారు, ఆలూరు

కుమారులు - కోడళ్లు
R.వీరాస్వామి, M.A., B.Ed. - R.నీలిమ
CEO చింతకుంట Society
R.యుగంధర్, B.A., LL.B, అడ్వకేట్, Ex.AGP. - R.మమత
R.చంద్రశేఖర్, B.A., JINDAL Groups - R.పార్వతి

కూతుర్లు - అల్లుళ్లు
M.ధమయంతి - M.శ్రీనివాసులు, Retd.Teacher
C.ధనలక్ష్మి - C.రమేష్, Pvt.Employee & Business

మనమళ్లు- మనుమరాళ్లు: R.వెంకటరమణ, R.మోక్షజ్ఞ, R.హేమంత్, R.దీపిక, R.మోక్ష, R.సాయి సమన్విత

గమనిక: వైకుంఠ సమారాధన తేదీ: 17/02/2026 మంగళవారం సాయంత్రం 7 గంటలకు మా స్వగృహం ఆలూరు నందు కార్యక్రమం జరుగును. సెల్: 9966087963.

మరియు కుటుంబసభ్యులు

ఎమ్మిగనూరు
• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పరిశీలకుడు రామచంద్ర

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకునేలా ఆరోగ్య కేంద్రం సిబ్బంది అవగాహన కల్పించాలని నులి పురుగుల నివారణ కార్యక్రమ రాష్ట్ర పరిశీలకుడు రామచంద్ర అన్నారు. ఆయన సోమవారం పట్టణ పరిధిలోని కేజీబీవీ పాఠశాల, స్థానిక ఎస్సీ బాలుర వసతి గృహంతోపాటు అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా నివారణ అధికారి విజయ్ కుమార్, కేజీబీవీ పాఠశాల ప్రిన్సిపల్ గౌసియా బేగం, ఆరోగ్య కేంద్రం విస్తరణాధికారి కృష్ణమోహన్, పర్యవేక్షకుడు కమల్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

సహకారం అందించండి

గోనెగండ్ల, న్యూస్‌టుడే : మండలంలోని గంజహళ్లి గ్రామంలో 22వ తేదీన జరిగే బడేసాహెబ్ స్వామి ఉరుసుకు హాజరుకావాలని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజును ఆహ్వానించినట్లు దర్గా పీఠాధిపతులు సోమవారం తెలిపారు. ఉరుసును పురస్కరించుకుని దర్గా తరఫున ఆహ్వానం అందించినట్లు చెప్పారు. దర్గా అభివృద్ధి కోసం తగిన సహకారం అందించాలని ఎంపీని కోరినట్లు వారు పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

?: సంజీవనగర్ కాలనీలో తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. - బాషా, కాలనీవాసి
✓: త్వరలో పరిష్కరిస్తాం. - గంగిరెడ్డి, కమిషనర్
?: 14వ వార్డులోని శివారు ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదు. - లక్ష్మన్న
✓: కొత్త దీపాలు ఏర్పాటు చేయించి ఇబ్బందులు తొలగిస్తాం. - నీరజ, డీఈఈ
?: క్లబ్ ఏరియాలో వంతెన సగంలో నిర్మించి వదిలేశారు. అవస్థలు పడుతున్నాం. - ఆంజనేయులు
✓: పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. - రాజు నాయక్, డీఈఈ
- న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

రంజాన్ మాసంలో వసతులు కల్పించండి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే : రంజాన్ మాసంలో ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆదేశించారు. పురపాలక సంఘ కార్యాలయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపవాస దీక్ష చేసే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. ప్రార్థన సమయాల్లో నిరంతరం విద్యుత్తు సరఫరా ఉండేలా చూడాలని ఆదేశించారు. సూచించారు. ఈ సమావేశంలో ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ మహేశ్వరరెడ్డి, పురపాలక కమిషనర్ గంగిరెడ్డి, డీఈలు నాగరాజు, నీరజ, జామియా మసీదు అధ్యక్షుడు షబీర్, సంఘం పెద్దలు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే : రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని.. అందుకు గుణంగా బడ్జెట్‌ను రూపొందించి ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి అన్నారు. ఆయన సోమవారం పట్టణంలోని రహదారులు, భవనాల శాఖ అతిథిగృహంలో మాట్లాడారు. వ్యవసాయం, పరిశ్రమలు, విద్య, వైద్యం, పర్యాటకం, మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని చెప్పారు. సాగునీటి ప్రాజెక్టులకు గత వైకాపా ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యమిస్తోందని చెప్పారు. ట్రస్ట్ పథకం కింద చేనేత కార్మికుల సంక్షేమానికి పాటుపడుతున్నారు. ఎమ్మిగనూరు పట్టణంలోని మాచాని సోమప్ప బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలో 3,500 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని.. వసతులు కల్పించే లక్ష్యంతో దాదాపు రూ.4.50 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపామని అన్నారు. మార్కెట్‌యార్డు ఛైర్మన్ మల్లయ్య, తెదేపా పట్టణ అధ్యక్షుడు మహేష్, ప్రధాన కార్యదర్శి నరసింహులు, మిన్నప్ప, గిరి, నందవరం కాశీ వలి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

వసూళ్ల సంత.. సౌకర్యాల చింత

☛ యథేచ్ఛగా దోపిడీ పర్వం
☛ దృష్టి సారించని అధికారులు

ఎన్టీఆర్ కూరగాయల మార్కెట్‌లో రద్దీ

ఏటా రూ.74 లక్షల ఆదాయం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే : పట్టణంలోని పశువుల, గొర్రెల సంతల్లో యథేచ్ఛగా దోపిడీ పర్వం సాగుతోంది. రైతులు, వ్యాపారులను నిలువునా దోచుకుంటున్నా అధికారులు దృష్టి సారించడం లేదు. మరోవైపు ఏటా వేలం పాటల ద్వారా పురపాలక సంఘానికి పెద్దఎత్తున ఆదాయం సమకూరుతున్నా వసతులు కల్పించకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ఎమ్మిగనూరులోని ఎన్టీఆర్ కూరగాయల మార్కెట్, వారపు పశువుల సంత, గొర్రెల మార్కెట్, దినసరి మార్కెట్లలో వ్యాపారాలు సాగుతుంటాయి. ముఖ్యంగా పశువుల మార్కెట్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ సంతకు మన రాష్ట్రం నుంచే కాక తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి పలువురు తమ పశువులను అమ్మకానికి తెస్తారు. వీటిని కొనుగోలు చేసేందుకు వివిధ ప్రాంతాల నుంచి వ్యాపారులు సంతకు వస్తుంటారు. సంతలో జకాయత్ కింద పశువుకు రూ.100 వసూలు చేయాలన్న నిబంధన ఉంది. బయటకు వెళ్లే ఎలాంటి రుసుం చెల్లించే అవసరం ఉండదు.. కానీ ఇక్కడ రైతుల వద్ద నుంచి జకాయత్ పేరుతో వసూలు చేసిన తర్వాత బయటకు వెళ్లే రహదారి వద్ద రూ.60 నుంచి రూ.70 వరకు అదనంగా తీసుకుంటున్నారు.

ఎమ్మిగనూరు పట్టణంలో ఆరు మార్కెట్లకు కలిపి గత దాడి రూ.74 లక్షలకు వేలాలు దక్కించుకోగా మున్సిపాలిటీకి పెద్దఎత్తున ఆదాయం లభించింది. ఈ నేపథ్యంలో వేలాలు దక్కించుకున్న గుత్తేదారులు ప్రతిరోజూ జకాయత్ రూపంలో వసూలు చేస్తారు. కూరగాయల మార్కెట్‌లో వ్యాపారుల నుంచి వస్తువులను రూ.30 వసూలు చేయాల్సి ఉండగా.. అదనంగా తీసుకుంటున్నారని ఆరోపణలున్నాయి. ఆదివారం నిర్వహించే పశువుల సంతలోనూ ఇదే పరిస్థితి. గొర్రెల మార్కెట్‌లోనూ అక్రమాలు సాగుతున్నాయని ఆరోపణలున్నాయి. లారీలు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల్లో సరకు ఇతరత్రా తీసుకొచ్చిన ఒక్కొక్కరి వద్ద రూ.50 నుంచి రూ.100 వసూలు చేస్తారు. ఇలా ఏటా గుత్తేదారుల కు రూ.15 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు అదనపు వసూళ్ల పాల్పడుతుండటం గమనార్హం.

వసతులు కరవే

● పశువుల మార్కెట్‌లో ఎక్కడ చూసినా అపరిశుభ్రత తాండవిస్తోంది. దీనికి తోడు వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో నీటి సౌకర్యం కల్పించాల్సి ఉండగా.. ఆ పరిస్థితి కానరావడం లేదు. పశువులను సంరక్షించే వైద్యులు అందుబాటులో ఉండటం లేదు. గొర్రెల మార్కెట్‌లో గేట్ ఆవల యట గొర్రెలను అమ్ముతుంటారు. ఇక్కడ సైతం రహదారి లేక పేరుతో వసూళ్ల పాల్పడుతున్నారన్న ఆరోపణలున్నాయి.

● "సంతల్లో వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. అదనంగా వసూలు చేసే ఫిర్యాదు చేయండి. విచారణ చేసి చర్యలు తీసుకుంటాం" అని పురపాలక కమిషనర్ గంగిరెడ్డి పేర్కొన్నారు.

నిధుల కేటాయింపులో అన్యాయం

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఎం మండల కార్యదర్శి రాజు పేర్కొన్నారు. జిల్లాకు న్యాయం చేయాలని కోరుతూ కోట్ల కూడలిలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతమని చెప్పారు. ప్రభుత్వం కేటాయించిన అరకొర నిధులతో ఏ పనులు చేయలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. సీఐటీయూ మండల కార్యదర్శి గఫూర్‌మియా, వీరన్న, గంగాధర్, వెంకటేశ్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో జిల్లాకు అన్యాయం జరిగిందని సీపీఎం ప్రాంతీయ కార్యదర్శి జి.మోహన్ అన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో గూడూరు పాత బస్టాండ్ ఆవరణలో సోమవారం ఆందోళన చేశారు. నాయకులు రంగన్న, నాగేష్, సురేష్, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరులో నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

శిథిల భవనం.. విధులకు ఆటంకం

కనకవీడులోని పశు వైద్యశాల భవనాన్ని నాలుగు దశాబ్దాల కిందట నిర్మించారు. ప్రస్తుతం భవనం శిథిలావస్థకు చేరుకుంది. పైకప్పు పెచ్చులూడి కడ్డీలు బయటకు చొచ్చుకొచ్చి ప్రమాదకరంగా మారింది. దీంతో వైద్యులు, సిబ్బంది భయంభయంగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో నూతన భవనం నిర్మించేలా పాలకులు, అధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, కనకవీడు (నందవరం)

మురుగు నిలిచి.. అవస్థలు మిగిల్చి

కౌతాళం మండల పరిధిలోని హల్వి గ్రామం.. మద్దిపేట కాలనీలో రహదారిపై పెద్దఎత్తున మురుగు నీరు నిలుస్తుండటంతో జనం ఇబ్బందులు పడుతున్నారు. రహదారి తక్కువ ఎత్తులో ఉండటంతో మురుగంతా రోడ్డుపైకి చేరుతోంది. ఫలితంగా జనం రాకపోకలు సాగించలేని పరిస్థితి ఏర్పడింది. భరించరాని దుర్వాసన వస్తోందని కాలనీ వాసులు పేర్కొంటున్నారు. ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జనం విన్నవిస్తున్నారు. - న్యూస్‌టుడే, మంత్రాలయం గ్రామీణం (కౌతాళం)

వ్యర్థాలు పోగేసి.. శుభ్రతకు పాతరేసి

కోసిగిలోని బీసీ వసతిగృహంలో 6 నుంచి 10వ తరగతి వరకు సుమారు 120 మంది విద్యార్థులు ఉంటున్నారు. వసతి గృహంలోని గదులు అధ్వానంగా ఉన్నాయి. భోజనం చేసే గదిలో సామగ్రిని నిల్వ చేశారు. వీటిని అస్తవ్యస్తంగా వేయడంతో శుభ్రత లోపించింది. ఎలుకలు తదితరాలు తిరుగుతుండటంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే వీటిని తొలగించేలా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, కోసిగి

అదనం సమకూరక.. గది సరిపోక

మండల పరిధి.. సంగాల గ్రామంలోని ఉన్నత పాఠశాల ఆవరణలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో నాడు-నేడు రెండో విడత కింద రెండు అదనపు గదుల నిర్మాణాలు ప్రారంభించారు. బిల్లులు రాకపోవడంతో పనులు మధ్యలో ఆగిపోయాయంటూ విమర్శలున్నాయి. ఫలితంగా రెండేళ్లుగా పనులు ముందుకు సాగడం లేదు. కూటమి ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, సి.బెళగల్

బిల్లులందక.. పనులు పూర్తవక

పట్టణంలోని శివారు ప్రాంతంలో నిర్మిస్తున్న నీటి ట్యాంకు అలంకార ప్రాయంగా మారింది. ఏళ్లు గడుస్తున్నా పనులు ముందుకు కదలడం లేదు. గతంలో పనులు మంజూరవగా.. బిల్లులు ఇవ్వకపోవడంతో అసంపూర్తిగా వదిలేశారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం స్పందించి నిధులు కేటాయించి తాగు నీటి కష్టాలు తీర్చాలని పలువురు విన్నవిస్తున్నారు.
- న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

వైభవంగా కల్యాణోత్సవం

కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న పురోహితుడు

సి.బెళగల్, న్యూస్‌టుడే : సి.బెళగల్‌లోని వ్యవసాయ కార్యాలయ ఆవరణలో గట్టు మల్లికార్జునస్వామి. భ్రమరాంబాదేవి కల్యాణాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. పురోహితుడు నరసింగరావు ఆధ్వర్యంలో మంగళవాయిద్యాల నడుమ ఘనంగా జరిపారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి కానుకలు చదివించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ప్రభోత్సవం జరిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు వెంకటలక్ష్మి, మాజీ సర్పంచి చిన్న, మునెప్ప, తెదేపా నేతలు ధనుంజయ, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

బైకుపై వచ్చి .. గొలుసు లాక్కెళ్లి

గోనెగండ్ల, న్యూస్‌టుడే : బైకుపై ఇద్దరు దుండగులు వచ్చి ఓ మహిళ మెడలో రెండు తులాల బంగారు గొలుసు లాక్కెళ్లిన ఘటన గోనెగండ్లలో సోమవారం జరిగింది. గ్రామానికి చెందిన యంకమ్మ చేనేత కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆమె చిల్లరకొట్టు దుకాణం నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు దుకాణం వద్దకు వచ్చారు. వస్తువులు కొనుగోలు చేస్తున్నట్లు నటిస్తూ ఓ వ్యక్తి ఒక్కసారిగా బంగారు గొలుసు లాక్కున్నాడు. ఈ క్రమంలో యంకమ్మ దుండగుడి చేయి బలంగా పట్టుకోగా అతను తోసేసి గొలుసుతో సహా పరారయ్యాడు. సీఐ చంద్రబాబు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

గూడూరు గ్రామీణం : పాల్గొన్న భక్తులు

కమనీయం.. నీలకంఠేశ్వరుడి రథోత్సవం

గోనెగండ్ల, న్యూస్‌టుడే : మహాశివరాత్రి నేపథ్యంలో మండల పరిధిలోని ఎస్.లింగందిన్నె గ్రామంలో సోమవారం కస్తూరి నాగలింగేశ్వరస్వామి రథోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయం నుంచి గ్రామ శివారు వరకు ఉత్సవం కమనీయంగా సాగింది. కోడుమూరుతోపాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామి, అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గోనెగండ్లలోని ఈశ్వర ఆలయంలో పార్వతీ పరమేశ్వరులకు ఆలయ కమిటీ సభ్యులు కల్యాణోత్సవం జరిపించారు. అనంతరం ఉత్సవమూర్తులకు గ్రామ వీధుల్లో పల్లకీసేవ జరిపారు.

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని గూడూరు, చనుగొండ్ల, గుడిపాడు గ్రామాల్లో సోమవారం రథోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు తదితరాలు జరిపారు. సాయంత్రం సుందరంగా అలంకరించిన రథాలపై ఉత్సవమూర్తులను కొలువుదీర్చి ఊరేగింపు నిర్వహించారు.

గూడూరు గ్రామీణం : చనుగొండ్ల గ్రామంలో ప్రత్యేక అలంకరణలో కేశవ నాగలింగేశ్వర స్వామి

ఎమ్మిగనూరు : గుడేకల్లులో ఊరేగింపు

ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

వేరుసెనగ పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి శివశంకర్

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకొని ప్రత్యేక ఐడీ పొందితేనే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని మండల వ్యవసాయాధికారి శివశంకర్ అన్నారు. మండల పరిధిలోని గుడేకల్‌లో దస్త్రాలు తదితరాలను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాలు, రాయితీపై విత్తనాలు, యంత్ర పరికరాలు పొందాలంటే తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకొని విశిష్ట సంఖ్య ఉన్న ఐడీ కార్డు కలిగి ఉండాలన్నారు. అనంతరం గుడేకల్‌లో వేరుసెనగ పంటను పరిశీలించి పలు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీఏఏ హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు

గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే : నాగలింగేశ్వరస్వామి జాతర, మహాశివరాత్రిని పురస్కరించుకుని మండల పరిధిలోని చనుగొండ్ల ప్రాథమిక పాఠశాల ఆవరణలో జిల్లాస్థాయి పురుషుల కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగాయి. మొత్తం 27 జట్లు పాల్గొన్నాయి. సోమవారం జరిగిన పోటీల్లో చనుగొండ్ల నాగలింగేశ్వర జట్టు ప్రతిభ చాటి మొదటి బహుమతిగా రూ.20 వేలు గెలుచుకుంది. ఆ తర్వాతి స్థానాల్లో నిలిచిన సి.బెళగల్ జట్టుకు రూ.15 వేలు, కోడుమూరు చెంచుల బాయ్స్ జట్టుకు రూ.10 వేలు, పులకుర్తి శివశక్తి జట్టుకు రూ.5 వేలను నిర్వాహకులు అందించారు. ఈ కార్యక్రమంలో రఫీ, అంజి, వేణుగోపాల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విజేతలుగా నిలిచిన చనుగొండ్ల నాగలింగేశ్వర జట్టు క్రీడాకారులు

సంక్షిప్త సమాచారం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: 0-19 ఏళ్ల వయస్సు వారందరూ తప్పనిసరిగా నులిపురుగుల నివారణ మాత్రలు తీసుకోవాలని డా.శ్రీనివాసులు అన్నారు. పట్టణంలో శిల్పా కాలనీలోని ఆరోగ్య కేంద్రంలో సోమవారం మాట్లాడారు.

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రజల సంక్షేమాన్ని పాలకులు గాలికొదిలేశారని.. పేదలను విస్మరించారని రైతుకూలీ సంఘం జిల్లా నేత రాజు ఆరోపించారు. పట్టణంలో సోమవారం సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సంక్షేమ పథకాలకు అరకొరగా నిధులు కేటాయించారని అన్నారు.

కోడుమూరు పట్టణం, న్యూస్‌టుడే: కోడుమూరు కొండలో వెలసిన శ్రీఉమామహేశ్వర స్వామికి భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుంకుమార్చన, పంచామృతాభిషేకాలు జరిపారు.

మంత్రాలయం గ్రామీణం (కౌతాళం), న్యూస్‌టుడే: మంత్రాలయం మండలం చెట్నేహళ్లి గ్రామంలో వెలసిన బీరలింగేశ్వరస్వామి దేవరను పురస్కరించుకుని సొసైటీ డైరెక్టర్ నాగేష్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలను ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని చెప్పారు. నాయకులు మల్లేష్, పెద్ద లక్ష్మయ్య, గోపాల్, పరమేష్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

కోసిగి, న్యూస్‌టుడే: కోసిగిలోని స్టేట్ బ్యాంకు సమీపంలో ప్రధాన రోడ్డుపై సీపీఎం నాయకులు సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు రాముడు, వీరేష్ మాట్లాడుతూ జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలకు అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించలేదని చెప్పారు.

కొండాపురం (సి.బెళగల్), న్యూస్‌టుడే : మహాశివరాత్రి నేపథ్యంలో మండలంలోని కొండాపురం, ఇనగండ్ల గ్రామాల్లో సోమవారం ప్రభోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పార్వతీపరమేశ్వరులను ఆశీనులను చేసి ఊరేగించారు. అంతకుముందు ఉత్సవమూర్తులకు కల్యాణాన్ని ఘనంగా జరిపారు. కొత్తకోట, సంగాల, ఇనగండ్ల గ్రామాల్లోని శివాలయాల్లోనూ కల్యాణం నిర్వహించారు. పలు ప్రాంతాల్లో భక్తులకు అన్నదానం చేశారు.

విగ్రహాల ఏర్పాటుపై అభ్యంతరం

☛ బందోబస్తు నడుమ తొలగింపు

చర్చిస్తున్న సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్, డీఎస్పీ భార్గవి తదితరులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ కూరగాయల మార్కెట్‌కు ఆనుకుని ఉన్న ఉన్న కోతులబావి (భక్త ఆంజనేయస్వామి దేవాలయం) చుట్టూ ఉన్న స్థలంలో వీహెచ్‌పీ ఆధ్వర్యంలో కొన్ని రోజుల కిందట కంచె ఏర్పాటు చేశారు. ఆదివారం రాత్రి వీహెచ్‌పీ ప్రతినిధులు విగ్రహాలు ఏర్పాటు చేయడంతో కమిషనర్ సోమవారం అభ్యంతరం వ్యక్తం చేశారు. దేవాలయం, రోడ్డు స్థలాలను సర్వే చేయించారు. రోడ్డు స్థలంలో విగ్రహాల ఏర్పాటు తగదని అధికారులు పేర్కొన్నారు. వీహెచ్‌పీ సభ్యులు ఉరుకుంద, దయాసాగర్, అధికారులకు మధ్య వాదోపవాదాలు జరిగాయి. ఈ నేపథ్యంలో ఆదోని సబ్ కలెక్టర్ అజయ్‌కుమార్, డీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో సీఐలు శ్రీనివాసులు, చిరంజీవి, నల్లప్పతోపాటు ఎస్సైలు, పోలీసు సిబ్బంది చేరుకుని.. గట్టి బందోబస్తు నడుమ తొలగింపు చర్యలు చేపట్టారు.

రహదారి నిర్మాణానికి చర్యలు

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఎమ్మిగనూరు నుంచి కంబళదిన్నె వరకు రూ.5 కోట్లతో రహదారి నిర్మించనున్నామని.. రెండు, మూడు రోజుల్లో పనులు ప్రారంభించనున్నట్లు ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ మహేశ్వరరెడ్డి తెలిపారు. ఆయన సోమవారం ఎమ్మిగనూరు-కోసిగి రహదారిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్కెట్ కమిటీ కార్యాలయం నుంచి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం వరకు సీసీ రహదారిని 7 మీటర్ల వెడల్పు.. 600 మీటర్ల పొడవుతో నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. డీఈఈ నాగరాజు, ఏఈ విజయ్‌నరేశ్ పాల్గొన్నారు.

విద్యావ్యవస్థపై చిన్నచూపు తగదు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వానిది.. అంకెల గారడీ బడ్జెట్ అని సీపీఎం మండల కార్యదర్శి గోవిందు ఆరోపించారు. పట్టణంలోని సోమప్ప కూడలిలో సీపీఎం నాయకులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి నిధులు కేటాయించలేదన్నారు. విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారని విమర్శించారు. ప్రాజెక్టులకు తూతూమంత్రంగా నిధులు కేటాయించారని ధ్వజమెత్తారు. ఫలితంగా పనులు చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. నాయకులు రామాంజనేయులు, రాముడు, కృష్ణ, రమేష్, రాఘవ రెడ్డి, అబ్దుల్లా పాల్గొన్నారు.

నాణ్యత దారి తప్పింది

☛ అధ్వానంగా ప్రధాన రహదారి

గుంతలమయమైన ఉరుకుంద-కౌతాళం రహదారి

మంత్రాలయం గ్రామీణం (కౌతాళం), న్యూస్‌టుడే : కౌతాళం మండల కేంద్రం నుంచి ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం ఉరుకుంద వరకు 5.24 కి.మీ రహదారి అధ్వానంగా మారింది. అడుగడుగునా గుంతలు పడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలువురు అదుపుతప్పి పడిపోయి ఆస్పత్రుల పాలవుతున్నారు. నాలుగేళ్ల సమయంలోనే దారి అధ్వానంగా మారడం గమనార్హం. పనుల్లో నాణ్యత కరవవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని పలువురు పేర్కొంటున్నారు.

రూ.159.50 లక్షలు వెచ్చించి..

కౌతాళం-ఉరుకుంద ప్రధాన రహదారిని 2022లో రూ.159.50 లక్షల అంచనా వ్యయంతో నిర్మించారు. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద పనులు పూర్తి చేశారు. మరోవైపు ఐదేళ్లపాటు నిర్వహణకుగాను సుమారు రూ.9.57 లక్షలు కేటాయించారు. ఈ లెక్కన వచ్చే ఏడాది మే వరకు గుత్తేదారుడు నిర్వహణ చేపట్టాల్సి ఉంది. నాలుగేళ్లలోనే రహదారి పూర్తిగా దెబ్బతినడంతో జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పర్యవేక్షణ కరవై..

రహదారి నిర్మాణంలో లోపాలున్నా సంబంధిత శాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోలేదు. నిరంతరం పర్యవేక్షించాల్సి ఉండగా తమకేం పట్టనట్లు వ్యవహరించారు. ఫలితంగా దారి మొత్తం దెబ్బతింది. నిధులు పెద్దఎత్తున పక్కదారి పట్టాయన్న ఆరోపణలున్నాయి. ఈ మార్గంలో ప్రతిరోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ నేపథ్యంలో ఇకనైనా అధికారులు స్పందించి నిర్వహణ నిధులతో రహదారికి మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

చేను పచ్చన.. ధర పల్చన

● అమాంతం పడిపోవడంతో అన్నదాతకు కష్టకాలం

వంకాయ తోటలో మేస్తున్న జీవాలు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే : కూరగాయల ధరలు ఒక్కసారిగా పడిపోయాయి. కనీసం కూలీ ఖర్చులు కూడా రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. చివరికి కొందరు పంటలను పశువులకు వదిలేస్తున్నారు. రూ.వేలు వెచ్చించి సాగు చేయగా.. పెట్టుబడి కూడా రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సుమారు 5 వేల ఎకరాల్లో సాగు

ఎమ్మిగనూరు, కోడుమూరు, మంత్రాలయం నియోజకవర్గాల పరిధిలోని పలు మండలాల్లో బోర్లు, చెరువుల కింద సుమారు 5 వేల ఎకరాల్లో కూరగాయల పంటలు సాగవుతున్నట్లు అధికారుల అంచనా. ఒక్కో ఎకరాకు రైతులు రూ.15 వేల నుంచి రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టారు. ప్రస్తుతం పంటలు చేతికొచ్చిన తరుణంలో ధర పూర్తిగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. కోత కోసి మార్కెట్‌కు తరలిస్తే టోకున టమాట కిలో రూ.5, వంకాయలు రూ.4, చిక్కుడు రూ.5, కాకరకాయ కిలో రూ.5కు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. 15 కిలోల టమాట, 15 కిలోల వంకాయ ప్యాకెట్‌ను పొలం నుంచి మార్కెట్‌కు తరలించేందుకు ఆటో అద్దె రూ.20 వరకు తీసుకుంటున్నారు. కూరగాయలు అమ్మగా ప్యాకెట్‌కు రూ.5 నుంచి రూ.10 వరకు వ్యాపారులు కమీషన్ తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో రైతులకు కనీసం కూలీల ఖర్చు కూడా రావడం లేదు.

పెట్టె రూ.100కు అమ్ముతున్నా - కేశన్న, మాసుమాన్‌దొడ్డి

నేను బోరు కింద 70 సెంట్ల స్థలంలో టమాట సాగు చేశా. రూ.15 వేలు వెచ్చించి నారు కొనుగోలు చేసి నాటా. సుమారు రూ.25 వేల వరకు పెట్టుబడి పెట్టా. ప్రస్తుతం కోతకు 50 పెట్టెల (పెట్టె 15 కిలోలు) దిగుబడి వస్తోంది. టమాట ధర పూర్తిగా తగ్గిపోయింది. మార్కెట్‌కు తీసుకెళ్తే కూలీ ఖర్చు కూడా రావడంలేదు. దీంతో గ్రామంలోనే టోకున వ్యాపారం చేసే వారికి పెట్టె రూ.80 నుంచి రూ.100 వరకు అమ్ముతున్నా.

(c) eenadu

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయండి

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : జిల్లాలోని 1 నుంచి 19 ఏళ్లలోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేసి రక్తహీనత బారినపడకుండా చూడాలని కడప ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ రామగిడ్డయ్య వైద్య సిబ్బందిని ఆదేశించారు. జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా మంగళవారం చేపట్టనున్న ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంపై స్థానిక డీఎంహెచ్‌వో కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటీఐ, నర్సింగ్ కళాశాలల్లో విద్యార్థులకు ఈనెల 17న మధ్యాహ్నం ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. స్టేట్ పరిశీలకులుగా డాక్టర్ రామగిడ్డయ్య, జిల్లా పరిశీలకులుగా డాక్టర్ రామచంద్ర రావును నియమించారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ భాస్కర్‌రాజు, ఆర్‌బీఎస్‌కే జిల్లా సమన్వయకర్త డాక్టర్ మహేశ్వరప్రసాద్ పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు చర్యలు

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎస్‌ఈ ఆర్.ప్రదీప్‌కుమార్ తెలిపారు. స్థానిక విద్యుత్తు భవన్‌లో సోమవారం డయల్ యువర్ ఎస్‌ఈ కార్యక్రమం నిర్వహించారు. పలువురు వినియోగదారులు తమ సమస్యలను నేరుగా ఎస్‌ఈ దృష్టికి తీసుకొచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632, కర్నూలు గ్రామీణం : 85010 05406, ఓర్వకల్లు : 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ?: ముజఫర్‌నగర్, శరీన్‌నగర్‌లో కుక్కల బెడద అధికంగా ఉంది. పాదచారులు, పిల్లలపై దాడి చేసి గాయపరుస్తున్నాయి. - **సురేష్** ?: కృష్ణానగర్‌లో ప్రధాన రహదారి గుంతలమయంగా మారింది. మరమ్మతులు చేయాలి. - **వెంకటేశ్** ✓: త్వరలో కుక్కల్ని పట్టిస్తాం. రహదారులకు మరమ్మతులు చేయిస్తాం. - **నగరపాలక అధికారులు**

శ్రీకృష్ణ దేవరాయల జయంతి అధికారికంగా నిర్వహించాలి

శ్రీకృష్ణ దేవరాయల విగ్రహానికి నివాళి అర్పిస్తున్న బలిజ సంఘం నాయకులు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : ఫిబ్రవరి 16న శ్రీకృష్ణ దేవరాయల జయంతి, ఆగస్టు 7న వేడుక పట్టాభిషేక మహోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కర్నూలు బలిజ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మన్న, రవిశేఖర్, కార్పొరేటర్ సాంబశివరావు, జనసేన పార్టీ నాయకుడు చింతా సురేష్ డిమాండ్ చేశారు. స్థానిక ధర్మపేటలో సోమవారం శ్రీకృష్ణ దేవరాయల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, డా. కళ్యాణ్, విశ్రాంత ఎస్పీ వెంకటేశ్, భాస్కర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

కాలువలు కట్టరు.. ధ్వంసమైనా దృష్టిపెట్టరు

★ నగరంలో అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ ★ పలు కాలనీల్లో పూడిపోయి ఆనవాళ్లు కోల్పోయిన వైనం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : నగరంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. పలు కాలనీల్లో పూర్తిస్థాయిలో మురుగు కాలువలు నిర్మించలేదు. కొన్ని ప్రాంతాల్లో దశాబ్దాల కిందట నిర్మించిన కాలువలు ఛిద్రమయ్యాయి. గోడలు కూలిపోయి పూర్తిగా పూడిపోయాయి. మరికొన్ని చోట్ల ఇళ్ల నిర్మాణం, ఇతర పనుల సమయంలో స్థానికులు ఇష్టానుసారం పూడ్చేస్తున్నారు. దీంతో మురుగునీటి ప్రవాహానికి దారులు మూసుకుపోయాయి. జనావాసాల్లో ఎటుచూసినా మురుగు నిల్వ ఉంటోంది. నగరపాలక అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది వీటిని పట్టించుకోకపోవడంతో తీవ్ర పారిశుద్ధ్య లోపంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.

బాలాజీనగర్‌లో ధ్వంసమైన కాలువ

ఎటుచూసినా మురుగే..

నగరంలోని సంతోష్‌నగర్, విజయలక్ష్మీనగర్, ఆటోనగర్, బాలాజీనగర్, రామలింగేశ్వరనగర్, అశోక్‌నగర్, కోట్ల విజయభాస్కర్‌రెడ్డినగర్, మహాత్మాగాంధీనగర్, అమీన్ అబ్బాస్‌నగర్, వీకర్ కాలనీ, మహాలక్ష్మీనగర్, ఎన్టీఆర్ కాలనీ, లక్ష్మీనగర్, విష్ణుటౌన్‌షిప్, స్టాంటన్‌పురం, పాతబస్తీ, కల్లూరు ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది.

● నందికొట్కూరు రోడ్డులోని చంద్రశేఖర్‌నగర్, జ్యుడీషియల్ కాలనీ, సోమిశెట్టినగర్-1, 2 కాలనీల్లో కాలువలు శిథిలమై పూడిపోయాయి. మురుగునీరు వీధుల్లో ప్రవహిస్తోంది.

● ఏ.క్యాంపు, బీ.క్యాంపు, సీ.క్యాంపు కాలనీల్లో ఇళ్ల మధ్య పిల్ల కాలువల్లేవు. కొన్నిచోట్ల ఉన్నా మట్టితో పూడిపోయాయి.

● నంద్యాల చెక్‌పోస్టు ప్రాంతంలోని అరుంధతీనగర్, అంబేడ్కర్, వాసవీనగర్, ధనలక్ష్మీనగర్, బి.క్యాంపు సమీపంలోని హౌసింగ్ బోర్డుకాలనీ, రామచంద్రనగర్, తదితర కాలనీల్లో ఇళ్ల మధ్య మురుగునీరు నిలుస్తోంది.

మొక్కుబడి శుభ్రత

నగరంలో మురుగు కాలువలు సుమారు 690 కి.మీ. మేర ఉన్నాయి. పారిశుద్ధ్య కార్మికులు 1069 మంది, డీసిల్ట్ వర్కర్లు 200 మంది ఉన్నారు. పారిశుద్ధ్య కార్మికులు ఉదయం ఇంటింటి చెత్త సేకరణ చేయాల్సి ఉంటుంది. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు కాలువల్లో పూడిక తీత పనులు చేయాలి. వీరిపై పర్యవేక్షణ కొరవడటంతో పూడిక తొలగింపు పనులు మొక్కుబడిగా సాగుతున్నాయి. శివారు కాలనీల్లో నెలల తరబడి కాలువలను శుభ్రం చేయడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

అమీన్ అబ్బాస్‌నగర్‌లో పూడిపోయిన కాలువ

గోడపత్రాల ఆవిష్కరణ

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించనున్న ఆల్బెండజోల్ మాత్రల పంపిణీపై ముద్రించిన ప్రచార గోడపత్రాలను కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జీవన్‌రెడ్డి, ఎంఈవో శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి మంగళవారం ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలన్నారు.

వేడుకగా గట్టు మల్లికార్జునస్వామి కల్యాణం

సి.బెళగల్, న్యూస్‌టుడే : సి.బెళగల్‌లోని వ్యవసాయ కార్యాలయం ఆవరణలో గట్టు మల్లికార్జునస్వామి, భ్రమరాంబదేవి కల్యాణాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి కానుకలు చదివించి మొక్కులు తీర్చుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నగరంలోని బళ్లారి చౌరస్తా వద్ద ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. శ్రీనివాస్ బిల్డింగ్స్ కాలనీకి చెందిన కృష్ణమోహన్, భరత్ ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మరో బైకు ఢీకొంది. ప్రమాదంలో గాయపడిన వీరిద్దరు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

మరమ్మతులకు సమయం లేదు

కరోనాలో వైద్యులు, పోలీసులు, పారిశుద్ధ్య సిబ్బంది అందించిన సేవలకు గుర్తుగా గాయత్రి ఎస్టేట్‌లోని విశ్వేశ్వరయ్య కూడలిలో సుమారు రూ.22 లక్షల నగరపాలక నిధులు వెచ్చించి క్లాక్‌టవర్ ఏర్పాటు చేశారు. కొన్ని నెలలుగా ఇందులోని గడియారం పనిచేయడం లేదు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలక సంస్థ

దేవమాడ.. ప్రమాదాల జాడ

కర్నూలు మండలం దేవమాడకు వెళ్లే రహదారి పొడవునా భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఈ మార్గంలో రాత్రివేళ రాకపోకలు సాగించే వారు ప్రమాదాల బారినపడుతున్నారు. రోడ్డు అంచులు కోతకు గురై మోకాలి లోతు గోతులు ఏర్పడ్డాయి. వీటివల్ల వాహనాలు ఎదురెదురుగా వచ్చిన సందర్భాల్లో పక్కకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కర్నూలు గ్రామీణ

కంకర పోసి.. కష్టాలు మిగిల్చి

నగరంలోని జల మండలి కార్యాలయం వెనుకవైపు కేసీ కాలువ పక్కనున్న రహదారి పొడవునా కంకర పోశారు. నగరపాలక సంస్థ పనులు చేసే ఓ గుత్తేదారు పనుల నిమిత్తం తెప్పించిన కంకరను కొన్ని నెలలుగా ఈ ప్రాంతంలో నిల్వ ఉంచారు. దీంతో ఈ మార్గంలో విఠల్‌నగర్, బంగారుపేట ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - న్యూస్‌టుడే, కర్నూలు కలెక్టరేట్

వాహనదారుల కళ్లలో మట్టికొడుతున్నారు

నగరంలోని శ్రీరామ థియేటర్ కూడలి నుంచి మౌర్యఇన్ కూడలి వరకు ప్రధాన రహదారిపై ఎర్రమట్టి పేరుకుపోయింది. విభాగిని మధ్యలో నింపేందుకు రోడ్డుపై తోలించిన మట్టిని పూర్తిగా తొలగించలేదు. దీంతో వాహనాలు వేగంగా వెళ్లిన సందర్భాల్లో కళ్లలో మట్టి పడుతోందని, వాహనాలు అదుపుతప్పుతున్నాయని ద్విచక్ర వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, కర్నూలు కలెక్టరేట్

దారంతా వ్యర్థాలు.. పాదచారికి కష్టాలు

నగరంలోని స్థానిక ఉస్మానియా కళాశాల నుంచి వడ్డెగేరికి వెళ్లే మార్గంలో ప్రధాన రహదారిపైనే చెత్త, వ్యర్థాలు కుప్పగా వేస్తున్నారు. ఈ చెత్తకుప్ప పక్క నుంచే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఆదివారం, సెలవు రోజుల్లో పారిశుద్ధ్య సిబ్బంది చెత్త తరలించడం లేదని స్థానికులు చెబుతున్నారు. దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. - న్యూస్‌టుడే, కర్నూలు మార్కెట్

పేదల కొట్టాలకు పట్టాలివ్వాలని డిమాండు

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే : కోడుమూరు రోడ్డులోని సర్వే నంబరు 166లో కొట్టాలు వేసుకొని జీవిస్తున్న పేదలకు పట్టాలివ్వాలని సీపీఐ నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. ఈమేరకు పేదలతో కలిసి కల్లూరు తహసీల్దారు కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలకు న్యాయం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, టిడ్కో గృహాలను అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మహేష్, నాగరాజు, రామాంజనేయులు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతున్న రామకృష్ణారెడ్డి

కమనీయం శివపార్వతుల కల్యాణోత్సవం

స్వామి, అమ్మవార్లకు కల్యాణం నిర్వహిస్తున్న పురోహితులు

జగన్నాథగట్టుపై ఉమా సహిత సంగమేశ్వరస్వామికి పల్లకి సేవ

కర్నూలు ఆధ్యాత్మికం, ఓర్వకల్లు, న్యూస్‌టుడే : మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఆదివారం రాత్రి జాగరణ అనంతరం నగరంలోని పలు శివాలయాల్లో శివపార్వతుల కల్యాణోత్సవాలు కనులపండువగా నిర్వహించారు. సోమవారం తెల్లవారుజామున బుగ్గరామేశ్వరస్వామి, అమ్మవార్ల కల్యాణం కమనీయంగా సాగింది. ఉదయం స్వామి, అమ్మవార్లకు సింహ వాహన సేవ నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో మద్దిలేటి, ఆలయ కమిటీ ఛైర్మన్ నారాయణ, ధర్మకర్తలు పాల్గొన్నారు.

భక్త మార్కండేయ ఆలయంలో ఆదిదంపతుల కల్యాణం

● కర్నూలు పాతబస్తీలోని భక్త మార్కండేయస్వామి ఆలయంలో సోమవారం తెల్లవారుజామున శివపార్వతుల కల్యాణం వైభవంగా జరిగింది. వరుడి తరపున మెటికల శ్రీరాములు దంపతులు, వధువు తరపున శేషఫణి దంపతులు పెళ్లిపెద్దలుగా వ్యవహరించారు.

సింహ వాహనంపై బుగ్గరామేశ్వరస్వామి ఊరేగింపు

శిక్షణలో మేటి.. దేశసేవకు పోటీ

● ఎన్‌సీసీ శిబిరాల్లో పలువురి ప్రతిభ

● మూడేళ్ల కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : నగరంలోని సిల్వర్‌జూబ్లీ, ఉస్మానియా కళాశాలల్లో డిగ్రీ చదువుతున్న పలువురు విద్యార్థులు ఎన్‌సీసీలో రాణించారు. శిక్షణ శిబిరాల్లో ప్రతిభ చూపారు. 2025-26 ఎన్‌సీసీ వార్షిక సంవత్సరంలో నిర్వహించిన కీలక శిబిరాల్లో సత్తాచాటి ప్రశంసలు అందుకున్నారు. మూడేళ్ల కోర్సు పూర్తి చేసుకుని ఆదివారం సి సర్టిఫికేట్ పరీక్షలు రాశారు. డిగ్రీ పూర్తవగానే.. రక్షణ, పోలీస్ ఉద్యోగాలు సాధించి దేశానికి సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పలువురు విద్యార్థులు చెబుతున్నారు.

సైనికోద్యోగానికే తొలి ప్రాధాన్యం

సిల్వర్ జూబ్లీ కళాశాలలో బీఏ తృతీయ సంవత్సరం చదువుతున్న **మనిషా** 2025- 26 ఎన్‌సీసీ వార్షిక సంవత్సరంలో ఎనిమిది శిబిరంలో పాల్గొన్ని సత్తా చాటారు. గతేడాది సెప్టెంబరు 1 నుంచి 12వ తేదీ వరకు దిల్లీలో నిర్వహించిన తల్ సైనిక్ శిబిరంలో టెంట్ వేయడంలో ప్రతిభచూపి బంగారు పతకం సాధించారు. 2026 జనవరి 26వ తేదీన విజయవాడలో జరిగిన ఎల్ఆర్డీసీ శిబిరంలో పాల్గొన్ని కర్నూలు గ్రూప్‌కు రెండో బహుమతి అందించారు. డిగ్రీ పూర్తన తర్వాత పోలీస్, సైనిక ఉద్యోగాలకే తొలి ప్రాధాన్యం ఇస్తానని మనీషా చెబుతున్నారు.

శిబిరాల్లో సాహెల్ సత్తా

నగరంలోని బుధవారంపేటకు చెందిన సాహెబ్ ఉస్మానియా డిగ్రీ కళాశాలలో బీకాం తృతీయ సంవత్సరం చదువుతున్నారు. దేశానికి సేవ చేయాలన్న లక్ష్యంతో చిన్ననాటి నుంచి ఎన్‌సీసీలో చేరాలని కోరుకునేవారు. డిగ్రీలో అవకాశం రావడంతో ఎన్‌సీసీలో చేరి ప్రతిభ చూపారు. కీలకమైన శిబిరాల్లో పాల్గొన్ని సత్తా చాటారు. ● 2025 అక్టోబరు 18 నుంచి 28వ తేదీ వరకు సికింద్రాబాద్‌లో జరిగిన ఆర్మీ అటాచ్‌మెంట్ శిబిరంలో వాలీబాల్‌లో రాణించి స్వర్ణ పతకం సాధించారు. ● 2025లో రాజస్థాన్‌లో జరిగిన ట్రెక్కింగ్ శిబిరంలో ఉస్మానియా కళాశాల నుంచి పాల్గొన్ని ఉత్తమ విద్యార్థిగా ఎంపికయ్యారు. భారత సైన్యంలో చేరడమే తన లక్ష్యమని చెబుతున్నారు సాహెల్.

ఉత్తమ విద్యార్థి ఇర్ఫాన్

నగరంలోని ఉస్మానియా కళాశాలలో బీఎస్సీ ఫిజిక్స్ తృతీయ సంవత్సరం చదువుతున్న ఇర్ఫాన్ ఎన్‌సీసీ మూడేళ్ల కోర్సును పూర్తిచేసుకున్నారు. ● 2025 జులై 15 నుంచి 24వ తేదీ వరకు సికింద్రాబాద్‌లో జరిగిన ఆర్మీ అటాచ్‌మెంట్ శిబిరంలో అన్ని విభాగాల్లో రాణించినందుకు ఉత్తమ విద్యార్థి అవార్డు అందుకున్నారు. ● గతేడాది సెప్టెంబరు 20 నుంచి అక్టోబరు 1వ తేదీ వరకు నంద్యాలలో జరిగిన జాతీయ స్థాయి ఏక్ భారత్ శ్రేష్ఠ్ భారత్ శిబిరంలో ఉస్మానియా కళాశాల నుంచి ప్రాతినిధ్యం వహించారు. ● 2025 నవంబరు 17 నుంచి 26వ తేదీ వరకు సికింద్రాబాద్‌లో జరిగిన పీఆర్డీసీ శిబిరంలో పాల్గొన్నారు. ● 2025 అక్టోబరు 8 నుంచి 17వ తేదీ వరకు సికింద్రాబాద్‌లో జరిగిన ఇంటర్ గ్రూప్ కాంపిటీషన్ శిబిరంలో రాణించి ఉత్తమ విద్యార్థిగా ఎంపికయ్యారు. ● 2025 ఆగస్టు 1 నుంచి 10వ తేదీ వరకు అనంతపురంలో జరిగిన సీఏటీసీ-8 శిబిరంలో అన్ని విభాగాల్లో రాణించి ఉత్తమ విద్యార్థిగా బంగారు పతకం గెలుపొందారు.

క్రీడల్లో రాణిస్తేనే గుర్తింపు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : క్రీడల్లో రాణిస్తే సమాజంలో గుర్తింపు లభిస్తుందని మాజీ ఎంపీ టీజీ వెంకటేశ్ పేర్కొన్నారు. కర్నూలు బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక మౌర్యఇన్‌లో సోమవారం బాక్సింగ్ శిక్షకులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బాక్సింగ్ సంఘం కార్యదర్శి తేజ, శిక్షకులు మధుకుమార్, సతీష్‌కుమార్, మునవర్, అజయ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బాక్సింగ్ శిక్షకులతో టీజీ వెంకటేశ్

నాయీ బ్రాహ్మణుల జీవితాల్లో వెలుగులు

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం నాయీ బ్రాహ్మణుల జీవితాల్లో వెలుగులు నింపిందని నాయీ బ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ పాలకవీటి విజయ్‌కుమార్ పేర్కొన్నారు. బిర్లా కాంపౌండ్‌లోని తన కార్యాలయంలో సోమవారం ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. నాయీ బ్రాహ్మణులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో భాగంగా విద్యుత్తు రాయితీలు అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌లో రూ.50 కోట్లు కేటాయించిందన్నారు. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలో లక్షమందికిపైగా నాయీ బ్రాహ్మణులకు మేలు జరుగుతుందన్నారు. సంఘం నాయకులు రామచంద్ర, బాలు, మోహన్, బాలహుసేని తదితరులు పాల్గొన్నారు.

కొత్త పింఛన్లు వెంటనే మంజూరు చేయాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే కొత్త పింఛన్లు మంజూరు చేయాలని ఈ.తాండ్రపాడు సర్పంచి బాలపీర డిమాండ్ చేశారు. కొత్త పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ సీపీఎం కర్నూలు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద సోమవారం రాఘవేంద్ర అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు అబ్దుల్లా, రంగప్ప, శ్రీనివాసులు, హుసేనయ్య, శేఖర్, లావణ్య, చిట్టెమ్మ పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సీపీఎం మండల కమిటీ నాయకులు

బోధనేతర సిబ్బందికి పదోన్నతులు కల్పించాలి

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : ఏపీ ఎన్జీజీవో సంఘం రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎ.విద్యాసాగర్‌ను ఏపీ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఎంప్లాయీస్ సర్వీసెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.శ్రీనివాసులు, బీసీహెచ్ సుధాకర్, ఉమ్మడి కర్నూలు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించి అభినందించారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జూనియర్ కళాశాలల్లో పనిచేస్తున్న బోధనేతర సిబ్బందికి పదోన్నతులు కల్పించేలా చూడాలని కోరారు.

విద్యాసాగర్‌కు పుష్పగుచ్ఛాలు అందిస్తున్న ఏపీ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఎంప్లాయీస్ సంఘం నాయకులు

సీఎం సమీక్షకు అధికారుల హాజరు

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : రాష్ట్ర సచివాలయంలో గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్‌గేట్స్‌తో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సోమవారం నిర్వహించిన సమావేశంలో జిల్లా అధికారులు వర్చువల్‌గా పాల్గొన్నారు. రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశానికి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డా.ఎ.సిరి, జేసీ నూరుల్‌ఖమర్ ఇతర అధికారులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు.

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : కోర్టు భవనాల నిర్మాణాలకు సంబంధించిన స్థల సేకరణ అంశంపై సోమవారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తులు, రాష్ట్ర ఉన్నతాధికారులు జిల్లా ప్రధాన న్యాయమూర్తులు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సమీక్షకు స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డా.ఎ.సిరి హాజరయ్యారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

నాగేంద్రుడు (పాతచిత్రం)

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : మండల పరిధిలోని సుంకేసుల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో జి.నాగేంద్రుడు (28) మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు మండలం ఆర్.కొంతలపాడు గ్రామానికి చెందిన నాగేంద్రుడు వ్యవసాయం చేస్తూ కుటుంబాన్ని పోషించేవారు. ఆదివారం రాత్రి పని నిమిత్తం సుంకేసులకు వెళ్లి వస్తుండగా మార్గ మధ్యలో వాహనం అదుపుతప్పి కింద పడిపోయారు. తీవ్రంగా గాయపడిన ఆయన్ను స్థానికులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. కర్నూలు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నగరంలోని వినాయక్‌ఘాట్ సమీపంలో ఉన్న నగరపాలక సంస్థ కాంప్లెక్స్ వద్ద ఓ గుర్తు తెలియని వ్యక్తి (50) అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. సోమవారం స్థానికుల నుంచి సమాచారం అందుకున్న కర్నూలు మూడో పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడి వివరాలు తెలియకపోవడంతో మృతదేహాన్ని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

చెత్త పోగేస్తూ.. ప్రజారోగ్యానికి పొగబెడుతూ

తాగునీటి పైపులైన్‌ను చుట్టుముట్టిన మంటలు

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : నగరంలో రహదారుల పక్కన, వంతెనలపై, కాలువల్లో ఎటుచూసినా వ్యర్థాలు కుప్పలుగా పేరుకుపోతున్నాయి. ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా సాగకపోవడంతో ప్రజలు సంచులకొద్దీ వ్యర్థాలను తెచ్చి రోడ్ల పక్కన, కేసీ కాలువలో పడేస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది వారాల తరబడి తరలించడం లేదు. చెత్త నిల్వలకు నిప్పు పెడుతుండటంతో రహదారులు, సమీప కాలనీలను పొగ, విష వాయువులు కమ్మేసి ప్రజలు, వాహనదారులు అష్టకష్టాలు పడుతున్నారు.

ఇటు కేసీ చూస్తే ఒట్టు

ఆర్‌ఎస్ రోడ్డు నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే మార్గంలో కేసీ కాలువపై ఉన్న వంతెనకు ఇరువైపులా పెద్దఎత్తున చెత్త పారబోస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది తొలగించకపోవడంతో ఇక్కడ ట్రాక్టర్లకొద్దీ వ్యర్థాలు పోగయ్యాయి. ఆదివారం సాయంత్రం కొందరు చెత్తకు నిప్పుపెట్టారు. దీంతో పెద్దఎత్తున మంటలు వ్యాపించాయి. ఈ ప్రాంతమంతా దట్టమైన పొగ అలుముకుంది. స్థానిక పంపుహౌస్ నుంచి పాతబస్తీకి తాగునీటిని సరఫరా చేసే పైపులైన్ ఈ వంతెన పక్క నుంచే వెళ్తుంది. దీనిపై కూడా చెత్త పేరుకుపోవడంతో పైపులైన్‌ను మంటలు చుట్టుముట్టాయి. ఇది వేడెక్కి పగిలిపోతే తాగునీరు కలుషితం అయ్యే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వాహనదారుల ఉక్కిరిబిక్కిరి

రైల్వేస్టేషన్, విద్యుత్తు కార్యాలయం మీదుగా ఆర్‌ఎస్ రోడ్డు వైపు వెళ్లే రహదారులను పొగ కమ్మేస్తోంది. పొగతో పాటు దుర్వాసన వ్యాపించడంతో ఆయా మార్గాల్లో రాకపోకలు సాగించిన వాహనదారులు ఉక్కిరిబిక్కిరయ్యారు. ద్విచక్ర వాహనదారులు ముక్కుమూసుకుని ప్రయాణించారు. సాయంత్రం 5 నుంచి రాత్రి 7 గంటల వరకు నరకయాతన అనుభవించాల్సి వచ్చింది. నగరపాలక అధికారుల నిర్లక్ష్యం కారణంగానే తరచూ ఈ సమస్య తలెత్తుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్ ప్రఖ్యాత ఆర్థోపెడిక్ వైద్య నిపుణులచే ఇప్పుడు కర్నూలు & నంద్యాలలో
Apollo HOSPITALS HYDERABAD
ఆర్థోపెడిక్ క్లినిక్

18 ఫిబ్రవరి 2026
అపోలో మెడికల్ సెంటర్, ఎన్. ఆర్. పేట, కర్నూలు.
10 am - 3 pm
ఈ సమస్యలు ఏమైనా ఉన్నట్లైతే డాక్టర్ గారిని సంప్రదించండి.
డా పెరెడ్డి సోమశేఖర్ రెడ్డి
Sr కన్సల్టెంట్ - ఆర్థోపెడిక్ సర్జన్
MBBS, MS (Ortho), M.Ch (Ortho), Fellow Arthroplasty (Joint Replacement Surg.)
• భుజం నొప్పి • మోకాలి నొప్పి • వెన్నుపూస నొప్పి • మోకాళ్లు, తుంటి కీళ్ళ మార్పిడి • స్పైన్ సర్జరీ
• ఫ్రాక్చర్స్ • జాయింట్ రీప్లేస్మెంట్ • ఆర్థోస్కోపిక్ లిగమెంట్ • అన్నిరకాల జాయింట్, ట్రామా సంబంధిత వ్యాధులు
అపాయింట్మెంట్ కొరకు: +91 9030 213 838

(c) eenadu

ఈనాడు
మార్కాపురం

రైతేరాజు

తీగ జాతులు.. ఇవీ సస్య రక్షణ చర్యలు! 6లో..

పకడ్బందీగా పరీక్షల నిర్వహణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం పరిధిలో పీజీ మొదటి సెమిస్టర్, ఫార్మసీ 3, 5 సెమిస్టర్, లా కోర్సు 3, 5 సెమిస్టర్ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఈ నెల 11న పీజీ, ఫార్మసీ పరీక్షలు మొదలుకాగా, సోమవారం లా పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఏకేయూ పరీక్షల విభాగం అధికారి ప్రొఫెసర్ సోమశేఖర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 15 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నాయన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఒంగోలు నగరంలోని వీవీఎం డిగ్రీ కళాశాలలో జరుగుతున్న లా పరీక్షలకు రిజిస్ట్రార్ బి.హరిబాబు పరిశీలించారు. మార్కాపురం జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాలను కోఆర్డినేటర్ ఆర్.శ్రీనివాస్, సోమశేఖర్ పరిశీలించారు.

నేడు ఉద్యోగ మేళా

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక పాత రిమ్స్ ఉపాధి కల్పన కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎస్.పద్మ తెలిపారు. 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయసు కలిగి ఉండి, పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ విద్యార్హత గలవారు అర్హులన్నారు. ఆసక్తి గలవారు తమ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని ఆమె ఓ ప్రకటనలో కోరారు.

ఎవరూ చూడట్లేదని కన్నేశారు!

- రూ.కోట్ల విలువైన ఎకరన్నర భూమి కబ్జాకు యత్నం
- అన్యాక్రాంతమవుతున్న సీఆర్పీ నివాసాల స్థలం

ఒంగోలు నగర నడిబొడ్డున రూ.కోట్లు విలువ చేసే స్థలం.. ఏ ప్రభుత్వశాఖ అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో ఆక్రమణదారులు గద్దల్లా వాలిపోయారు. రాత్రికి రాత్రి అక్కడ ఉన్న కంప చెట్లు తొలగించి చదును చేసే ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇప్పటి వరకు జరిగిన ఆక్రమణల మాదిరి చోద్యం చూస్తారా.. ఖరీదైన స్థలమైనందున అడ్డుకుంటారా.. అనేది ప్రశ్నార్థకంగా మారింది. –ఈనాడు, ఒంగోలు

సీఆర్పీ నివాస సముదాయం వెనుక ఆక్రమణకు గురవుతున్న స్థలం

- సీఆర్పీ ఉద్యోగులకు ఏళ్ల కిందట నివాస సముదాయం నిర్మించారు. అవి శిథిలావస్థకు చేరడంతో ఇక్కడెవరూ నివాసం లేక ఖాళీగా ఉంటున్నాయి. దీంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయి. ఇప్పుడు వీటి వెనుక కొండను కబ్జా చేస్తున్నారు. ఇప్పటికే కొండను ఆక్రమించి భారీ భవంతులు నిర్మించారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కొంతమంది ఉద్యోగుల బంధువులు ఉన్నారు. కొండను చదును చేసి తొలుత రేకుల షెడ్లు వేస్తున్నారు. అనంతరం కాంక్రీటు నిర్మాణాలు చేపడుతున్నారు. వీటికి కుళాయి కనెక్షన్, విద్యుత్తు సర్వీసులు సైతం పొందుతున్నారు. కొంతమంది దొంగ పట్టాలు పుట్టించి బాహాటంగా అమ్మేస్తున్నారు. ఏళ్లుగా అధికార యంత్రాంగం కళ్లు మూసుకుని చోద్యం చూస్తుండడంతో ఆక్రమణలకు అంతే లేకుండా పోయింది.

రాత్రికి రాత్రి చెట్లు కొట్టేసి.. సీఆర్పీ నివాస సముదాయం సమీపంలో పార్కు పక్కన రోడ్డును ఆనుకుని ఉన్న ఏ12, ఏ13, బీ13, బీ14 గృహాల వెనుక రూ.కోట్ల విలువైన స్థలంపై కన్నేశారు. అక్కడంతా చిట్టడవిలా ఉన్న దాంట్లో తొలుత పిచ్చిమొక్కలు తొలగించి అడుగు పెట్టారు. కొద్ది రోజులుగా ఒక్కొక్కటిగా తొలగిస్తూ రెండు రోజుల కిందట చీకటి మాటున భారీ చెట్లను రంపాల సాయంతో కోసేసి తొలగించారు. కంపచెట్లను పూర్తిగా తొలగిపోవడంతో అక్కడ మట్టి తొలగించేందుకు సన్నద్ధమవుతున్నారు. చదును చేయడం పూర్తయితే దాదాపు ఎకరన్నర స్థలం అక్రమార్కుల పరమవుతుంది.

మేల్కొనకుంటే మాయం నివాస సముదాయం వినియోగంలో లేకపోవడంతో తలుపులు, కిటికీలు, విలువైన ఫర్నీచర్ ఇప్పటికే దొంగల పాలైంది. వీటిని ఆనుకుని ఉన్న స్థలాన్ని ఆక్రమించి ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారు. కొద్ది రోజులకు నివాస సముదాయం సైతం కూల్చేసి నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇక్కడున్న ఓ కళాశాల వైపు రహదారిలో దశాబ్దాల కిందటే స్థలాలు అన్యాక్రాంతం కావడంతో వాటికి దొంగ పత్రాలు పుట్టించి అమ్మకాలు చేపట్టారు. అటువైపు కొండ అంచుభాగం మొత్తం భారీ భవంతులు నిర్మించారు. ఇప్పుడు అధికారులు నివాసం ఉండే కీలకమైన ప్రాంతంలో స్థలాన్ని కబ్జా చేసి ప్లాట్లుగా చేసి అమ్మేసేందుకు పథకం వేశారు. అధికారులు గట్టి చర్యలు తీసుకుంటారా.. లేక ఆమ్యామ్యాలతో చూసీచూడనట్లు వదిలేస్తారా.. అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషయమై రహదారులు, భవనాలశాఖ ఈఈ గోపీనాయక్ మాట్లాడుతూ తక్షణం సిబ్బందిని పంపించి స్థలాన్ని ఎవరు కబ్జా చేయకుండా అడ్డుకుంటామన్నారు. ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

కీలక వంతెన... ప్రమాదపుటంచున!

చిత్రంలో కనిపిస్తోంది గుండ్లకమ్మ నదిపై 48 ఏళ్ల కిందట నిర్మించిన వంతెన. ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారింది. తూర్పు, పశ్చిమ ప్రకాశం జిల్లాలను కలిపే ఈ వంతెన పూర్తిగా శిథిలమైతే ప్రత్యామ్నాయమెలాగన్న ప్రశ్న అటు ప్రజలు, ఇటు అధికారులను వేధిస్తోంది. దశాబ్ద కాలం కిందట తిమ్మాయపాలెం వైపు ఖానాల మధ్య స్లాబు కుంగిపోవడంతో రెండు నెలల పాటు వంతెనపై రాకపోకలు నిలిచిపోయాయి. అనంతరం నిపుణులు పరిశీలించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన అనంతరం రాకపోకలు జరుగుతున్నాయి. ప్రధానంగా రాయలసీమ రైతులు తమ పంట ఉత్పత్తులను అమ్ముకునేందుకు విజయ వాడ వెళ్లాలంటే ఈ వంతెన ఎంతో కీలకం. శ్రీశైలం, మంత్రాలయం, బెంగళూరు, బళ్లారి తదితర దూరప్రాంతాలకు ఈ వంతెన మీదుగా రాకపోకలు సాగించాలి. ఈ విషయమై రహదారులు, భవనాలశాఖ ఏఈ శివన్నారాయణ మాట్లాడుతూ కొత్త వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. నిధులు మంజూరైన అనంతరం అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, అద్దంకి

పరవశించిన త్రిపురాంతకం

మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు త్రిపురాంతకేశ్వరుని కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం మేళతాళాలతో ఉత్సవమూర్తులను ఆలయం చుట్టూ ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్య, సాంస్కృతిక, కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆలయ ఈవో డి.అనిల్‌కుమార్, ఉత్సవాల ఛైర్మన్ ఎం.శ్రీనివాసరెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షించారు. –న్యూస్‌టుడే, త్రిపురాంతకం గ్రామీణం

పులకించిన పొదిలి

పొదిలిలో సోమవారం శ్రీపార్వతీ సమేత నిర్మమహేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా సాగింది. తరలివచ్చిన భక్తులతో పొదిలి పట్టణం కిక్కిరిసిపోయింది. ఉత్సవమూర్తులకు వేద పండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి రథోత్సవాన్ని ప్రారంభించారు. రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పడుతూ అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఉదయం జిల్లా నలు మూలల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఏర్పాట్లను దేవస్థానం ఛైర్మన్ వెంకట్రామయ్య, పాలకమండలి సభ్యులు, ఆలయ, పోలీసు అధికారులు పర్యవేక్షించారు. –న్యూస్‌టుడే, పొదిలి

మురిసిన మిట్టపాలెం

మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా మిట్టపాలెం నారాయణస్వామి క్షేత్రంలో ఆదివారం అర్ధరాత్రి శ్రీదేవి, భూదేవి సమేత విష్ణుమూర్తి కల్యాణోత్సవం వైభవంగా సాగింది. అనంతరం హంస వాహన సేవ కనులపండువగా సాగింది. కేరళ వాద్యాలు, సాంస్కృతిక సందడి, బాణసంచా వెలుగులు, భక్తుల జయజయధ్వానాలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ఉపవాస దీక్షలున్న భక్తులు ఆలయానికి ప్రదర్శనగా చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఏర్పాట్లను ఈవో ఎస్.నరసింహ బాబు, వ్యవస్థాపక ధర్మకర్త కె.చిన్నఆదినారాయణ, సిబ్బంది పర్యవేక్షించారు. –న్యూస్‌టుడే, సీఎస్‌పురం

ఓ పట్టాన తేల్చడంలేదు!

- వెలిగొండ నిర్వాసితులకు అందని పరిహారం
- ఇంటి పట్టాలకూ ఏళ్లుగా ఎదురు చూపులు

న్యూస్‌టుడే, పెద్దారవీడు

ఇదిగో ప్రాజెక్టు..అవిగో నీళ్లు.. ఈ ఏడాది నిర్వాసితులకు పరిహారం అందిస్తాం...పునరావాస కాలనీలకు తరలిస్తామని గత 20 ఏళ్లుగా మాటలతోనే సరిపెడుతున్న ప్రభుత్వాలు ఇప్పటికైనా నిర్వాసితులకు పరిహారం అందించి పునరావాస కాలనీలకు తరలిస్తారా అనే సందేహాలు వెంటాడుతున్నాయి. పరిహారం అందక, పునరావాస కాలనీలకు తరలించక, ముంపు గ్రామాల్లో సమస్యలతో సహవాసం చేస్తూ కాలం వెళ్లదీస్తున్న నిర్వాసితులకు నేటికీ పట్టాలు పంపిణీ చేయకపోవడం గమనార్హం. మొత్తం 11 ముంపు గ్రామాల్లో 11,365 కుటుంబాలను 2013 భూసేకరణ చట్టం ప్రకారం సర్వే చేసి 7,321 మందిని నిర్వాసితులుగా గుర్తించిన ప్రభుత్వం 96 మందికి మాత్రమే పరిహారం అందించింది.

- మార్కాపురం మండలం: గొట్టిపడియ, అక్కచెరువుతండా ముంపు గ్రామాల్లోని 1,619 మందికి మార్కాపురం మండలం వేములకోటలోని 81 ఎకరాల్లో పునరావాస కాలనీ ఏర్పాటు చేయగా, ఇంతవరకు పట్టాలివ్వలేదు.
- అర్ధవీడు మండలం: లక్ష్మీపురం, కృష్ణానగర్, సాయిరాంనగర్, రామలింగేశ్వరపురంలోని మొత్తం 368 మందికి ఒందుట్ల వద్ద పునరావాసం కాలనీ కేటాయించి పట్టాలు పంపిణీ చేశారు.
- పెద్దారవీడు మండలం: సుంకేసుల ముంపు గ్రామంలోని 2,996 మందికి మార్కాపురం మండలం గోగులదిన్నె వద్ద, పెద్దారవీడు మండలం తోకపల్లి వద్ద పునరావాస కాలనీలు ఏర్పాటు చేశారు.
- కలనూతల, చింతలముడిపి గ్రామాల్లోని 1,172 మంది నిర్వాసితులకు మార్కాపురం మండలం ఇడుపూర్-1,-2 వద్ద రెండు పునరావాస కాలనీలు ఏర్పాటు చేసి పట్టాలు పంపిణీ చేశారు. వీటిలో అవకతవకలు జరిగినట్లు గుర్తించి వెనక్కి తీసుకున్నారు.
- గుండంచర్ల, కాటంరాజుతండా గ్రామాల్లోని 1,253 మంది నిర్వాసితులకు పెద్దారవీడు మండలం దేవరాజుగట్టు వద్ద పునరావాస కాలనీ ఏర్పాటుకు 51 ఎకరాలు కేటాయించారు. మరో 15 ఎకరాలు అవసరమని, ప్రతిపాదనలు పంపిస్తున్నామని అధికారులు కాలయాపన చేస్తున్నారు. నేటికి పట్టాల పంపిణీ జరగలేదు.

ఇడుపూర్-1లోని నిర్వాసితుల పునరావాస కాలనీ

చిన్నబోతున్న పెద్ద చెరువు

- జిల్లాకేంద్రం మార్కాపురంలో ఆక్రమణల పర్వం

న్యూస్‌టుడే, మార్కాపురం

జిల్లా కేంద్రం మార్కాపురం పట్టణ నడిబొడ్డున ఉన్న పెద్ద చెరువు సర్వే నంబరు 549లో 584 ఎకరాల్లో విస్తరించింది. దీని కింద 1,101 ఎకరాల ఆయకట్టు ఉంది. చెరువు చుట్టూ ఆక్రమణలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. మార్కాపురం జిల్లా ఆవిర్భావం అనంతరం ఇక్కడ భూముల ధరలకు రెక్కలు రావడంతో స్థిరాస్తి వ్యాపారులు వెంచర్లు వేసి అమ్మకాలు సాగిస్తున్నారు. చెరువు చుట్టు ఆక్రమణలు పెరిగిపోతున్నా అధికార యంత్రాంగం మాత్రం నామమాత్రపు తనిఖీలు, సర్వేలతో సరిపెడుతోంది.

- చెరువు సమీపంలోనే డ్రైవర్స్ కాలనీకి చెందినవారు చెరువును ఆక్రమించి నివాసాలు నిర్మించారు. గతంలో అధికారులు సర్వే చేసి నోటీసులు సైతం జారీ చేశారు. లక్ష్మీచెన్నకేశవనగర్‌లోని చెరువుకు వెళ్లే రహదారిలో ప్లాట్లు వేయడంతోపాటు గడ్డి పెంపకం చేపడుతున్నారు. ఇదే దారిలో ఓ వ్యక్తి గతంలో నాలుగెకరాల వరకు చెరువు భూములను ఆక్రమించుకుని తన తన తోటలో కలిపేసుకున్నారు. చెరువును పలుమార్లు సర్వే చేసినా ఆక్రమణలు తొలగించలేదు.
- ఓ సంస్థ వేసిన లేఅవుట్‌కు వెళ్లు రహదారి సమీపంలోనే పలువురు చెరువును ఆనుకుని వెంచర్లు వేశారు. ఇటీవల చెరువు పూర్తిగా నీటితో నిండిపోవడంతో ప్లాట్లన్నీ నీటమునిగాయి. సుమారు 30 ఎకరాల వరకు చెరువు ఆక్రమణకు గురైనట్లు తెలుస్తోంది. గతంలో అధికారులు సర్వే చేసి 80 మందికి నోటీసులు జారీ చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

చెరువును ఆనుకుని డ్రైవర్స్ కాలనీలో నివాసాలు

విజయవాడ-హుబ్లీ ఎక్స్‌ప్రెస్‌కు ఎల్‌హెచ్‌బీ బోగీలు

విజయవాడ రైల్వే స్టేషన్, న్యూస్‌టుడే: విజయవాడ-హుబ్లీ మధ్య నడిచే రైలు 17329/17330 ఎక్స్‌ప్రెస్‌ను అత్యాధునిక లింక్ హాఫ్‌మన్ బుష్ (ఎల్‌హెచ్‌బీ) బోగీలతో సోమవారం నుంచి నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు తెలిపారు. రెండు సెకండ్ ఏసీ బోగీలు, మూడు థర్డ్ ఏసీ, 7 స్లీపర్, మూడు జనరల్, లగేజీ, దివ్యాంగులు, పవర్‌కార్‌తో కలిపి మొత్తం 16 బోగీలతో నడుస్తుందని చెప్పారు. సెకండ్ ఏసీలో 52 బెర్తులు, థర్డ్ ఏసీలో 72 బెర్తులు, స్లీపర్‌లో 78 బెర్తులు ఉంటాయన్నారు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఎల్‌హెచ్‌బీ బోగీల్లో 72 బెర్తులు అదనంగా ఉంటాయన్నారు.

శనగ కొనుగోలుకు ఎదురుచూపులు

కంభం, న్యూస్‌టుడే: ఉమ్మడి ప్రకాశం జిల్లాలో శనగ సాధారణ సాగు విస్తీర్ణం 1.10 లక్షల ఎకరాలు కాగా, ఈ ఏడాది 50 వేల ఎకరాల్లోపే సాగైంది. గతేడాది క్వింటాకు ప్రభుత్వం రూ.5,650 మద్దతు ధర ప్రకటించగా, ఈ ఏడాది రూ.5,875గా ఉండే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం బయట మార్కెట్‌లో రూ.5,200కు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ఇళ్లల్లో నిల్వలు ఉంచుకోలేక ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుండడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. మరోపక్క మార్కాపురం జిల్లాలో ఇప్పటికే పంట చేతికొస్తుండగా, ప్రకాశం జిల్లాలో మార్చి నాటికి చేతికొచ్చే అవకాశముందని, దీంతో అధికారులు కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఈ విషయమై మార్క్‌ఫెడ్ మేనేజర్ హరికృష్ణ మాట్లాడుతూ మరో పది రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు పంట ఉత్పత్తులు ఆరబొట్టుకుని నిల్వ చేసుకుంటే త్వరలోనే కొనుగోళ్లు ప్రారంభిస్తామని వివరించారు.

శనగలను బస్తాల్లో నింపుతున్న రైతులు

చప్టానే మూసేశారు

చిత్రంలో కనిపిస్తోంది కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని టకారిపాలెం సమీపంలో జాతీయ రహదారిపై నిర్మించిన చప్టా. దీనిని కొంతమంది స్థిరాస్తి వ్యాపారులు పూడ్చేయడంతో మురుగు, వర్షపునీరు పారేందుకు వీల్లేకుండాపోయింది. తమ వెంచర్లలోకి వృథా నీరు చొరబడకుండా ఎన్నో ఏళ్లుగా ఉన్న చప్టాను మూసేయడంతో ఎక్కడికక్కడే మురుగునీరు నిలిచిపోతోందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి పూడ్చేసిన చప్టాను వినియోగంలోకి తీసుకురావాలని వారంతా కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కనిగిరి

అంత్యక్రియలు

ప్రముఖ న్యాయవాది,
కార్మిక వర్గపోరాట యోధులు
ధార్మిక సేవాతత్పరులు
శ్రీ ముదివర్తి రాఘవరావు గారు
తేది: 16-2-2026 సోమవారం
స్వర్గస్తులైనారని
తెలియజేయుటకు చింతిస్తున్నాము.
వారి పవిత్ర ఆత్మకు శాంతి
చేకూర్చమని భగవంతుని
ప్రార్థిస్తూ...

కీ॥శే॥ ముదివర్తి రాఘవరావు గారు
అడ్వకేట్
మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఒంగోలు
మాజీ గవర్నమెంట్ ప్లీడర్
మాజీ విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ వైస్‌ఛైర్మన్
జననం: 16-10-1951 మరణం: 16-2-2026

అంత్యక్రియలు:
తేది: 17-2-2026
మంగళవారం
మధ్యాహ్నం
12.00 గం॥లకు
ఒంగోలు
సీతారాంపురంలోని
మా స్వగృహము నుండి
అంతిమ యాత్ర
బయలుదేరును.
కావున
తెలియజేయడమైనది.

ఇట్లు: కుటుంబ సభ్యులు

ఆనంద ఆదివారం!

- 22 నుంచి పట్టణ ప్రాంతాల్లో 'హ్యాపీ సండే'

ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి పడుకునే వరకు ఒత్తిడితో మనిషి జీవితం యాంత్రికంగా మారింది. దీంతో ఆనందానికి దూరమవ్వడమే కాకుండా చిన్న వయసులోనే రక్తపోటు, మధుమేహం తదితర వ్యాధుల బారిన పడుతున్నారు. వీటి నుంచి ఉపశమనం పొందేందుకు ఆదివారం ఆనందమయంగా ఉంచాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం సముద్ర తీర ప్రాంతాల్లో 'బీచ్ ఫెస్టివల్' నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 14, 15వ తేదీల్లో సింగరాయకొండ మండలం పాకలలో ఘనంగా నిర్వహించారు. నగర, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆరోగ్యం..ఆహ్లాదం అందించే ఉద్దేశంతో తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22వ తేదీ నుంచి 'హ్యాపీ సండే' కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టింది. –న్యూస్‌టుడే, కలెక్టరేట్

పాకల బీచ్ ఫెస్టివల్‌లో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని నగర, పట్టణాల్లోని కుటుంబాలు

ఒంగోలు	84,706
అద్దంకి	12,830
కందుకూరు	19,974
దర్శి	11,144
చీమకుర్తి	9,664
గిద్దలూరు	12,914
కనిగిరి	14,789
మార్కాపురం	22,351

ఆరోగ్యానికి పెద్దపీట 'ఆనంద ఆదివారం'తో ఆరోగ్యానికి పెద్దపీట వేయనున్నారు. ప్రధానంగా ఆహ్లాదం, ఆనందం, ఆరోగ్యానికి చోటు కల్పించాలి. యోగా, ధ్యానం, నడక, సైక్లింగ్ తదితర కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తారు. ఆటలు, కథలు, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించి ప్రోత్సహించాలి. ప్రజలందరినీ భాగస్వాములను చేయడంతో పాటు వారిలో సామాజిక స్పృహ నింపేవిధంగా మొక్కలు నాటడం, వీధులను శుభ్రం చేయడం, పర్యావరణ పరిరణ పనులు చేపట్టాలి. సంగీతం, నృత్యం, కళా ప్రదర్శనలకు అవకాశం కల్పిస్తారు.

ప్రతి నెలా 2, 4 ఆదివారాల్లో..

2024-19 మధ్య అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో 'హ్యాపీ సండే' కార్యక్రమం అమలు చేసింది. అప్పట్లో ప్రతి ఆదివారం ఓ ప్రాంతంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేవారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం కార్యక్రమాన్ని అటకెక్కించింది. ప్రస్తుతం కార్యక్రమం పునరుద్ధరణతో చిన్నారులు, యువత, మహిళలు, వయోవృద్ధులకు ఉపయుక్తంగా ఉండే కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 'హ్యాపీ సండే'లో పాల్గొనేవారికి ఎలాంటి ప్రవేశ రుసుము ఉండదు. ప్రతి నెలా 2, 4 ఆదివారాల్లో ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య ఏర్పాటు చేయాలి. ఇందుకు అనువైన కూడళ్లు, కళావేదికలు, పార్కులు తదితర ప్రదేశాలు ఎంపిక చేసుకోవాలి. అవసరమైతే సామాజిక, సంక్షేమ సంఘాలు, వాలంటీర్ల సాయం తీసుకోవాలి. స్థానిక పరిస్థితుల ఆధారంగా నిర్వహణ వేళల్లో మార్పులు చేసుకోవచ్చు.

(c) eenadu

జీవన ధ్రువపత్రం సమర్పణకు వేళాయె..

❖ నెలాఖరులోగా అందించకుంటే ఇబ్బంది

న్యూస్‌టుడే, అద్దంకి, దర్శి :

ఉద్యోగ విరమణ పొంది, పింఛన్ పొందుతున్న రాష్ట్రప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు అప్రమత్తం కావాల్సిన తరుణమిది. వారు ఈ నెలాఖరులోగా జీవన ధ్రువపత్రాలు ఉపఖజానా కార్యాలయంలో అందించకుంటే పింఛన్ నిలిచిపోయే ప్రమాదముందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో ఉంటున్న, మంచానికే పరిమితమై బయటకు రాలేని పింఛనుదారులు 'జీవన్ ప్రమాణ్' యాప్ ఉపయోగించి లబ్ధి పొందే అవకాశముంది. జిల్లాలోని నాలుగు ఉపఖజానా కార్యాలయాల్లో జీవన ధ్రువపత్రాలు రెన్యువల్ కానివారు ఎక్కువగానే ఉన్నారు.

అద్దంకి ఉపఖజానా కార్యాలయం వద్ద వేలిముద్రలు వేస్తున్న పింఛనుదారులు

కేంద్రం	పింఛనుదారులు	పునరుద్ధరించినవి	రెన్యువల్ కానివి	శాతం
అద్దంకి	1035	772	263	75
కందుకూరు	2004	1600	404	80
ఒంగోలు	8156	6635	1521	81.3
దర్శి	1078	845	233	78.3
మొత్తం	12,273	9,852	2,421	80

అధికారుల దృష్టికి తీసుకురావాలి

మంచానికి పరిమితమైన పింఛనుదారులు. ఆ విషయాన్ని తమ దృష్టికి తీసుకొస్తే సిబ్బంది ద్వారా ధ్రువీకరించుకుని వేలిముద్ర సేకరిస్తాం. బయటకు రాలేని వారిని వీడియోకాల్ ద్వారా గుర్తించే వీలు కలుగుతుంది. — అబ్దుల్ ఖాదర్, అద్దంకి ఉపఖజానాధికారి

తాళిబొట్టును ప్రదర్శిస్తున్న అర్చకస్వాములు

కనుల పండువగా శ్రీవారి కల్యాణం

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ శివారులో గుండికానదీ తీరాన జంకె రామిరెడ్డి కాలనీలో వెలసిన శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం మాస కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రమైన శ్రవణానక్షత్రం సందర్భంగా కనులపండువగా నిర్వహించిన కల్యాణ క్రతువులో దంపతులు, శ్రీవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆలయ అధ్యక్ష కార్యదర్శులు చక్కా మాలకొండ నరసింహారావు, ఊటుకూరి రామకృష్ణలు తెలిపారు.

ఏటా బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తాం

మాట్లాడుతున్న మారిటైం బోర్డు ఛైర్మన్ సత్యనారాయణ, పక్కన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఏటా పాకల బీచ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ తెలిపారు. స్థానిక నెల్లూరు బస్టాండ్‌లోని క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాకల బీచ్‌ను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఫెస్టివల్ నిర్వహించినట్లు తెలిపారు. రెండు రోజులపాటు జరిగిన వేడుకకు 2.50 లక్షల మంది హాజరైనట్లు వివరించారు. ఏడాది లోపు జాతీయ రహదారి నుంచి పాకల తీరానికి రోడ్డును విస్తరించడంతోపాటు, మౌలిక వసతుల వృద్ధికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు జిల్లా ప్రజాప్రతినిధులతోపాటు, కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికార యంత్రాంగం, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ, పాకల బీచ్ ఫెస్టివల్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఏ కార్యక్రమం ఏర్పాటు చేసినా సమష్టి కృషితో విజయవంతం చేయనున్నట్లు తెలిపారు.

❖ సమష్టికృషితోనే విజయవంతం: ఎస్పీ

ఒంగోలు నేరవిభాగం: జిల్లా ప్రజలు ఇచ్చిన సహకారం, పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతర కృషి కారణంగానే పాకల బీచ్ ఫెస్టివల్ విజయవంతమైందని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు తెలిపారు. అన్నారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా డ్రోన్, సీసీ కెమెరాలతో పాటు ప్రత్యేక కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేసి తక్షణ స్పందన బృందాలను సిద్ధంగా ఉంచామని పేర్కొన్నారు. అన్ని విభాగాల సమష్టికృషితోనే ఈ వేడుక సజావుగా నిర్వహించామని తెలిపారు.

ఈగ వదిలితేనే.. కాయ దక్కేది!

జామ తోటలకు ప్రధానంగా పండు ఈగ, కాయ తొలుచు పురుగు, తుప్పు తెగుళ్లు ఆశిస్తాయి. వీటి నివారణకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఒంగోలు డివిజన్ ఉద్యాన శాఖ అధికారిణి సంధ్య వివరించారు. —న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు

జామతోటను పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారిణి సంధ్య

మీ కోసం

▶ **పండు ఈగ..:** కాయలు పక్వానికి రాగానే పండు ఈగ ఉధృతి ఎక్కువగా ఉంటుంది. ఇవి ఆశించిన కాయలను తోటల నుంచి ఏరి నాశనం చేయాలి. పిందె దశ దాటిన నాటి నుంచి మిథైల్ యూజినాల్ ఎరలను 6-8 చొప్పున ఎకరానికి అమర్చాలి. ఈ ఎరలను రైతులు స్వయంగా తక్కువ ఖర్చుతో తయారు చేసుకోవచ్చు. మిథైల్ యూజినాల్ 2 మి.లీ, మలాథియాన్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి ఈ ద్రావణంలో దూది ఉండలను ముంచి ప్లాస్టిక్ సీసాల్లో పెట్టి తోటల్లో అమర్చుకోవాలి. ఇంకా ఈగ ఉధృతి ఉంటే.. లీటరు నీటికి 100 గ్రా. బెల్లం లేదా పులిసిన గంజి, 5 మి.లీ మలాథియాన్ కలిపి మట్టి పాత్రలో పోసి తోటల్లో అమర్చాలి.

▶ **కాయ తొలుచు పురుగు..:** జామలో రెండు రకాల కాయ తొలుచు పురుగులు ఆశించి నష్టాన్ని కలుగజేస్తాయి. రెక్కల పురుగులు గుడ్లను పూత, పిందెలపై పెడతాయి. లార్వాలు కాయ లోపలికి తొలుచుకుపోయి గుజ్జును తింటాయి. నివారణకు పూత దశలో ఉన్నప్పుడే 5% వేపగింజల కషాయం లేదా వేపనూనె 5 మి.లీ లీటరు నీటిలో లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పురుగు ఆశించిన కాయలను ఏరి నాశనం చేయాలి.

▶ **తుప్పు తెగులు:** జామ ఆకులపై మచ్చలు, అడుగు భాగంలో చిన్న చిన్న తుప్పు రంగులో పొక్కులు కనిపిస్తాయి. తీవ్రత ఎక్కువగా ఉంటే పండ్లు గట్టిపడటం లేదా పగిలిపోవడం జరుగుతుంది. ఆకులు పసుపు రంగులోకి మారి రాలిపోయి చెట్లు బలహీనపడతాయి. నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. పొడిని ఒక లీటరు నీటిలో కలిపి చెట్టంతా తడిసేలా పిచికారీ చేయాలి. మ్యాంకోజెబ్ 2.5 గ్రా. పొడిని లీటరు నీటిలో లేదా ప్రొపికొనజోల్ 1 మి.లీ లీటర్ నీటికి కలుపుకొని చెట్టు ఆకుల తడిసేలా పిచికారీ చేయాలి.

కొద్దిపాటి సస్యరక్షణ చర్యలు తీసుకుంటే తీగజాతి కూరగాయల్లో మేలైన దిగుబడులు సాధించవచ్చని జిల్లా ఉద్యాన శాఖ అధికారి గోపీచంద్ తెలిపారు.

—న్యూస్‌టుడే, కంభం

బీర పంటను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారులు గోపీచంద్, శ్వేత

తీగ జాతులు.. ఇవీ సస్య రక్షణ చర్యలు!

▶ **బూజు తెగులు..:** దీని వల్ల ఆకులు పండుబారి ఎండిపోతాయి. నివారణకు మాంకోజెబ్, మెటలాక్సిల్ కలిపిన మందును 2 గ్రా. లీటర్ నీటికి లేదా డైమిథోమార్ఫ్, మాంకోజెబ్ మందును 1.5 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

▶ **బూడిద తెగులు..:** ఆకుల పైభాగాన తెలుపు లేదా బూడిదరంగులో చిన్న మచ్చలు ఏర్పడి తర్వాత తెల్లని పొడివంటి (బూడిద) పదార్థం ఏర్పడుతుంది. ఆకులు పండుబారి ఎండిపోతాయి. నివారణకు ట్రైడిమార్ఫ్ 1 మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

▶ **వేరుకుళ్లు..:** దీన్ని ఎండుతెగులు అంటారు. తెగులు సోకిన తీగలు వడలిపోయి ఎండిపోతాయి. నివారణకు బోర్డోమిశ్రమం 1 శాతం లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును లీటర్ నీటికి 3 గ్రా. చొప్పున కలిపిన ద్రావణాన్ని మొక్క మొదలు చుట్టూ నేల తడిసేలా పది రోజుల వ్యవధిలో 2 నుంచి 3 సార్లు పోయాలి.

▶ **పొట్ల ఆకు పురుగు..:** గొంగళి పురుగులు పంట పెరుగుదల దశ, పూత దశలో ఆకులను కొరికి తింటాయి. నివారణకు థయోడికార్బ్ 1 గ్రా. లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రా. లేదా నొవల్యూరాన్ 1 మి.లీ. లీటర్ నీటికి కలిపి పూతకు ముందు దశలో చల్లాలి.

▶ **పండుఈగ ..:** పూత దశలో తల్లి ఈగలు పువ్వులపై గుడ్లు పెడతాయి. ఇవి పూత, పిందెల్లోకి చేరి కాయలను తిని నష్టపరుస్తాయి. నివారణకు పూత, పిందె దశలో మాలాథియాన్ 2 మి.లీ. లీటర్ నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి. 100 మి.లీ. మలాథియాన్, 100 గ్రా. చక్కెర లేదా బెల్లం పాకం లీటర్ నీటిలో కలిపి మట్టి ప్రమిదల్లో పోసి పొలంలో అక్కడక్కడ పెట్టాలి. ఇది విషపు ఎరగా పనిచేస్తుంది. ఎకరాకు రెండు పండు ఈగ లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకొని పురుగు ఉధృతిని తెలుసుకొని సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.

సమస్య • పరిష్కారం

▶ **సమస్య:** మా పశువుకు తరచూ కడుపు ఉబ్బరంగా ఉంటుంది. కారణం ఏమిటీ ? ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలి.

– రమణయ్య, కంభం

▶ **సమాధానం :** పశువుకు రోజూ పులిసిన లేదా వండిన ఆహారం (అన్నం) పెట్టడంతో కడుపు ఉబ్బరం తరచూ వస్తుంది. కడుపు ఉబ్బరం వచ్చిన వెంటనే మంచినూనె లేదా శొంఠి నీళ్లను నిదానంగా తాపాలి.

యోగానంద ప్రసాద్, పశువైద్యశాఖ ఏడీ, కంభం

▶ **సమస్య:** మా పొట్టేలు పిల్లలు బరువు పెరిగేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.?

– శ్రీనివాసులు, కందులాపురం

▶ **సమాధానం :** పొట్టేలు పిల్లలు బరువు పెరిగేందుకు ప్రత్యేక ఆహారం అవసరం. వీటిని 3 నెలల వయసులోనే తల్లి నుంచి వేరు చేసి రోజుకు 100 నుంచి 150 గ్రాముల మిశ్రమ దాణా 9 నెలలు ఇస్తూ పాక్షిక సాంద్రత పద్ధతిలో ధాన్యపు జాతి పశు గ్రాసాలు, జనుము వంటి గ్రాసాలతో మేపాలి.

–న్యూస్‌టుడే, బేస్తవారపేట గ్రామీణం

రైతేరాజు



సంప్రదాయ పంటలతో నష్టాలను చవిచూసి కరివేపాకు సాగు వైపు మళ్లీ లాభాలు ఆర్జిస్తున్నారు బేస్తవారపేట మండలం ఒందుట్లకు చెందిన తోట లక్ష్మీనరసింహారావు. బేస్తవారపేట ఎమ్మార్వో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా చిరుద్యోగం చేస్తూనే వ్యవసాయంపై మక్కువతో తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలంపాటు దిగుబడిని ఇచ్చే కరివేపాకు పంటపై దృష్టి పెట్టారు. ఆయన అనుసరించిన విధానాలు, ఇతర వివరాలను తెలుసుకుందామిప్పుడు

కరివేపాకు సాగు.. లాభాలు బాగు

'సుమారు ఎకరం పొలాన్ని దున్నించి సాగుకు వీలుగా సిద్ధం చేశాం. గుంటూరు జిల్లా పెద్ద వడ్లపూడి నుంచి కిలో రూ.120 చొప్పున 100 కిలోలు విత్తనాలను కొనుగోలు చేసి తెప్పించి నాటించాం. దానికంటే ముందు 20 బస్తాల వర్మీ కంపోస్టు, పశువుల ఎరువు, కాంప్లెక్స్ ఎరువులను పొలంలో వేశాం. మొక్కలకు నీటి తడులు అందించేందుకు రూ.10 వేలు వెచ్చించి డ్రిప్ పైపులు ఏర్పాటు చేశాం. నాటిన ఆరు నెలలకు మొదటి కోత ప్రారంభమైంది. ఏడాదికి నాలుగు కోతలు తీస్తున్నాం. ఒక్కో కోతకు మూడు టన్నుల మేర పంట చేతికొస్తోంది. ప్రస్తుతం కరివేపాకు టన్ను రూ.20 వేలకు పైనే ధర పలుకుతోంది. సేద్యం, ఎరువులు, కూలీలకు రూ. 1.లక్ష మేర పెట్టుబడి అయింది. ఖర్చులన్నీపోను, ఏటా రూ.80 వేలకు పైగా ఆదాయం సమకూరుతోంది.' అని లక్ష్మీనరసింహారావు తెలిపారు. –న్యూస్‌టుడే, బేస్తవారపేట

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, పక్కన తెదేపా నాయకులు

రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా బడ్జెట్

కనిగిరి, న్యూస్‌టుడే: సుస్థిర అభివృద్ధి.. పేద, బడుగు, బలహీన, మైనార్టీ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని ఎమ్మెల్యే, తెదేపా ఒంగోలు పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. కనిగిరిలోని అమరావతి మైదానంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా బడ్జెట్‌ను రూపొందించారని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. హార్టీకల్చర్ హబ్ ఏర్పాటుతో జిల్లాకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. కనిగిరి - గుంటూరు మధ్య త్వరలోనే రైళ్లు నడవనున్నాయని తెలిపారు. బల్లిపల్లి వద్ద ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి భూమి పూజ చేయనున్నట్లు చెప్పారు. తెదేపా నాయకులు షేక్ షరీఫ్, తమ్మినేని వెంకటరెడ్డి, షేక్ ఫిరోజ్, సానికొమ్ము తిరుపతిరెడ్డి, రోషన్ సంధాని, గాయం తిరుపతిరెడ్డి, అద్దంకి రంగబాబు, అచ్చాల రవి, బాలబాబు, తిరుపాలు, జక్రయ్య, చెంచిరెడ్డి, గౌడ్, ఖాదర్, బారా ఇమామ్ పాల్గొన్నారు.

కనిగిరి అన్న క్యాంటీన్‌కు 12వ ర్యాంకు

కనిగిరి: పట్టణంలోని తీగలగొందిలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్... ప్రజల సంతృప్త స్థాయి పరంగా రాష్ట్ర స్థాయిలో 12వ స్థానంలో నిలిచింది. ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఐవీఆర్ఎస్ సర్వే నిర్వహించి ఆయా క్యాంటీన్లలో భోజనం చేస్తున్న వారి అభిప్రాయాలను సేకరించింది. సమయానికి ఆహారం అందిస్తున్నారా.. లేదా; నాణ్యత, పారిశుద్ధ్య నిర్వహణపై సమాచారం తెలుసుకుంది. సోమవారం ఆ వివరాలు వెల్లడించగా... కనిగిరికి 12వ ర్యాంకు లభించినట్లు కమిషనర్ పి.శ్రీధర్ తెలిపారు.

ప్రధానితో మాట్లాడతారా..!

న్యూస్‌టుడే, పెద్దదోర్నాల: దేశ భవిష్యత్తు గురించి ప్రభుత్వానికి సూచనలు చేయడానికి కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ యువతకు అవకాశం కల్పిస్తోంది. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఉండే అంశాల గురించి ప్రజలకు ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించేందుకు మై భారత్ బడ్జెట్ క్వెస్ట్-2026ను నిర్వహిస్తోంది. ఇందులో రైతులు, యువత, మహిళలు, ఉద్యోగులు, వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు పాల్గొనవచ్చు. విజేతలకు మార్చి నెలలో దేశ ప్రధాని మోదీతో వర్చువల్‌గా మాట్లాడే అవకాశం లభిస్తుంది. వీరు వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, ఉద్యోగ సదుపాయాలపై సలహాలు, సూచనలు ఇవ్వవచ్చు.

❖ నమోదు ఇలా...

ఆసక్తి ఉన్న 15 నుంచి 29 ఏళ్లలోపు వయస్సు గల వారు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.మైభారత్.జీవోవీ.ఇన్ అనే వెబ్‌సైట్‌లో చరవాణి నంబర్ లేదా ఈ మెయిల్ ద్వారా రిజిస్టర్ చేసుకోవచ్చు. ఈ నెల 17లోగా నమోదు చేసుకోవాలి.

❖ రాష్ట్రస్థాయి విజేతలకు అవకాశం

నమోదు చేసుకున్న అభ్యర్థులకు బడ్జెట్‌పై అవగాహన అంచనా వేసేందుకు ఆన్‌లైన్‌లో జాతీయ స్థాయి క్విజ్ పోటీ నిర్వహిస్తారు. ఇందులో 30 ప్రశ్నలు ఉంటాయి. క్విజ్‌లో ఉత్తమ ప్రదర్శన కనబరచిన వారికి వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు. పోటీలో పాల్గొన్న వారికి ధ్రువీకరణ పత్రం ఇస్తారు. రాష్ట్రస్థాయి విజేతలతో దేశ ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్‌గా మాట్లాడతారు. ఆయనతో వారు తమ ఆలోచనలను పంచుకోవచ్చు.

ఉత్సాహంగా ఎడ్ల బల ప్రదర్శన పోటీలు

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: మిట్టపాలెం నారాయణస్వామి ఆలయ మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా కోవిలంపాడులో సోమవారం నిర్వహించిన ఎడ్ల బలప్రదర్శన పోటీలు ఉత్సాహంగా సాగాయి. వీటిని తిలకించేందుకు పరిసర ప్రాంతాల రైతులు, పశు పోషకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. లక్కు నాగశివశంకర్ (మార్కాపురం మండలం జేసీ అగ్రహారం), కాటసాని దివాకర్ (గుంటూరు రెడ్డిపాలెం), చాగంటి నాగేశ్వరరెడ్డి (నంద్యాల జిల్లా ఎ. కోడూరు), లక్కు సాయి సాత్విక్ (జేసీ అగ్రహారం)కు చెందిన ఎడ్ల జతలు సత్తా చాటి... వరుసగా తొలి నాలుగు స్థానాల్లో నిలిచాయి. వీరికి రూ. 1,00,116, రూ. 75 వేలు, రూ.50 వేలు, రూ. 30 వేలు చొప్పున నగదు బహుమతులను... బోయళ్ల తిరుపతిరెడ్డి, శ్రీనివాసులురెడ్డి, భాస్కర్‌రెడ్డి, షేక్ నాయబ్‌రసూల్ (బడే), అమడసాని సోదరులు, దుగ్గిరెడ్డి వెంకటాద్రిరెడ్డి కుమారుల సహకారంతో అందజేశారు. స్థానిక ముస్లిం సోదరులు భోజన వసతి కల్పించారు. నిర్వాహకులు, గ్రామ పెద్దలు పర్యవేక్షించారు.

బండ లాగుతున్న ఎడ్ల జత

వాణిజ్య ఒప్పందంతో వ్యవసాయ రంగానికి నష్టం

మాట్లాడుతున్న డి.రమాదేవి

ఒంగోలు గ్రామీణం: ఇండో-అమెరికా ఒప్పందాలు రైతాంగానికి చేటు అని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి విమర్శించారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సోమవారం సీపీఎం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశ ప్రయోజనాలను ప్రధాని నరేంద్ర మోదీ కార్పొరేట్ శక్తులు, పరాయి దేశాల చేతుల్లోకి అప్పగించే విధంగా పాలన కొనసాగుతోందని ఆరోపించారు. పత్తి రైతులు, ఎగుమతిదారుల ప్రయోజనాలను పరిరక్షించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇండో-అమెరికా వాణిజ్య ఒప్పందాలు దేశీయ వ్యవసాయాన్ని బలహీనపరుస్తాయని, భవిష్యత్తులో పంటల మార్కెట్ కోసం విదేశాలపై ఆధారపడే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ మాబు, నాయకులు సయ్యద్ హనీఫ్, జీవీ.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కోచింగ్ సెంటర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యార్థి మృతికి కారణమైన సింగరాయకొండ మండలంలోని ఓ కోచింగ్ సెంటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దళిత, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఎదుట ప్రధాన రహదారిపై సోమవారం బాలుడి కుటుంబ సభ్యులు రాస్తారోకో నిర్వహించారు. కనిగిరి పట్టణానికి చెందిన 6వ తరగతి విద్యార్థి పాఠశాల యాజమాన్యం, వార్డెన్ దురుసు ప్రవర్తన కారణంగానే ఈ నెల 14న ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ మేరకు రెండు గంటలకుపైగా మృతుని కుటుంబ సభ్యులు రహదారిపై పడుకుని ఆందోళన చేపట్టారు. సమాచారం తెలుసుకున్న మహిళా పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులను లాగేందుకు ప్రయత్నించారు. సింగరాయకొండ ఎస్సై మహేంద్రను విచారణ బాధ్యతలు నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. డీఆర్వో ఓబులేసు, డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు కలెక్టరేట్ వద్దకు చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. విచారణ బాధ్యతలను మరో ఎస్సైకు అప్పగించడంతోపాటు, మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోనున్నట్లు హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు. అనంతరం తమ డిమాండ్లపై జేసీ కల్పనాకుమారి, డీఈవో రేణుకకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు వినోద్, పలు సంఘాల నాయకులు దారా అంజయ్య, సృజన్ రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై ఆందోళన చేస్తున్న బాలుడి కుటుంబ సభ్యులు

ఆర్టీసీ బస్సుకు తప్పిన ముప్పు

❖ మరో బస్సుకు దారి ఇవ్వబోయి కొండ వైపు ఒరిగిన వైనం

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పెద్దదోర్నాల-శ్రీశైలం ఘాట్ రహదారిలోని చింతల సమీపంలో ఆర్టీసీ బస్సు ఎదురుగా వస్తున్న మరో బస్సుకు దారి ఇచ్చే క్రమంలో కొండ వైపు ఒరిగి ఆగిపోవడంతో దానిలోని ప్రయాణికులు తీవ్ర ఆందోళన చెందిన సంఘటన సోమవారం జరిగింది. ప్రయాణికులు తెలిపిన ప్రకారం.. నంద్యాల జిల్లా డోన్ ఆర్టీసీ డిపోనకు చెందిన బస్సు శ్రీశైలం నుంచి డోన్ బయలుదేరింది. మార్గమధ్యలో మధ్యాహ్నం 3 గంటల సమయంలో చింతల సమీపంలోకి వచ్చేసరికి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సుకు దారి ఇచ్చేందుకు డ్రైవర్ ప్రయత్నించారు. ఈ క్రమంలో బస్సు రోడ్డు చివర్లో 3 అడుగుల గుంత ఉండటంతో పూర్తిగా ఒరిగి కొండను ఒరుసుకుని ఆగిపోయింది. ఆ సమయంలో బస్సులో 47 మంది ప్రయాణికులున్నారు. వారికి వెంటనే ఏం జరిగిందో అర్థంకాక ఆందోళనకు గురై అరుపులు, కేకలు వేశారు. రోడ్డుపై వెళ్తున్న ఇతర వాహనదారులు, బస్సులోని వారిని కిటికీల ద్వారా నెమ్మదిగా కిందకు దించారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఆర్టీసీ డ్రైవర్, ఇతరులు శ్రీశైలం నుంచి వస్తున్న వేర్వేరు బస్సుల్లో ప్రయాణికులను వారి గమ్య స్థానాలకు తరలించారు.

కొండను తాకిన ఆర్టీసీ బస్సు ముందు భాగం

అదుపు తప్పిన కూలీల ట్రాక్టర్

❖ తొమ్మిది మందికి గాయాలు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి-దర్శి మార్గంలో మల్లవరం వద్ద సోమవారం 10 మంది కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి దర్శి మండలం త్రిపురసుందరీపురం గ్రామానికి చెందిన 9 మంది కూలీలు గాయపడ్డారు. స్థానికులు, బాధితుల సమాచారం మేరకు పొదిలి మండలం రామాపురం గ్రామానికి చెందిన రమణయ్య కంది కట్టె కల్లం చేసేందుకు ట్రాక్టర్‌లో కూలీలను తీసుకెళ్తున్నాడు. ఎల్లమ్మ అమ్మవారి పాటలు పెట్టడంతో ఆ పాటలు విన్న ఓ మహిళ అమ్మవారు ఒంటి మీదకు వచ్చినట్లు అరిచారు. మిగిలిన కూలీలు అమ్మవారు ఒంటి మీదకు వచ్చారని అరవగా డ్రైవర్ వెనక్కి తిరిగి చూశాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ అదుపు తప్పి పక్క కెళ్లి చిన్నచెట్టుకు ఢీకొట్టడంతో ట్రక్కులో ఉన్న వారికి గాయాలయ్యాయి. 108కు సమాచారం ఇవ్వడంతో పొదిలి, మర్రిపూడి 108 సిబ్బంది క్షతగాత్రులను పొదిలి సీహెచ్‌సీకి తరలించారు. వెన్నపూస రమణయ్య, కోటేశ్వరమ్మ ఇరువురికి బలమైన గాయాలు కావడంతో ఒంగోలు సిఫారసు చేశారు. కోటేశ్వరమ్మ, వెంకట్రావు, ఎస్.సరసమ్మ, చెన్నమ్మ, పి.సుబ్బులు, తిరుపతమ్మ, ఎస్.సుబ్బరత్నంలకు స్వల్ప గాయాలయ్యాయి. వైద్యులు చికిత్స చేశారు.

పొదిలి సీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

పోక్సో కేసు నిందితుడి బలవన్మరణం

కనిగిరి, న్యూస్‌టుడే: పోక్సో కేసు నిందితుడు ఆత్మహత్య చేసుకున్నాడు. కనిగిరి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. చాకిరాల ఎస్సీ కాలనీకి చెందిన ఏసియా (33)... ఈ నెల 9న కనిగిరి పట్టణంలో ఓ బాలిక వెంటపడి అనుచితంగా ప్రవర్తించాడు. ఈ విషయమై బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం... ఇంట్లో ఎవరూలేని సమయంలో ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో కె.శ్రీనివాసరెడ్డి తెలిపారు.

రొయ్యల చెరువులో పడి ఒకరి మృతి

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తూ రొయ్యల చెరువులోపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఒంగోలు మండలం చింతాయిగారిపాలెంలో సోమవారం జరిగింది. ఈ ఘటనలో సింగోతు ఏడుకొండలు(49) మృతి చెందాడు. ఒంగోలు తాలూకా పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. స్థానికంగా నివశించే ఏడుకొండలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. అతని కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెల్లని చెక్కు కేసులో నిందితుడికి జైలు

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: బాకీ చెల్లించే నిమిత్తం ఇచ్చిన చెక్కు చెల్లని కేసులో నిందితుడు బాపట్ల జిల్లా కారంచేడు మండలం దగ్గుబాడుకు చెందిన షిర్డీసాయి ఏజెన్సీస్ యజమాని పఠాన్ మహబూబ్ సుభానీకి సోమవారం ఒంగోలు మొబైల్ కోర్టు న్యాయమూర్తి వి.వెంకటేశ్వరరావు జైలు శిక్ష విధించారు. కేసు వివరాల ప్రకారం.. ఫిర్యాది మండవ వాసుబాబు ఇంకొల్లు మండలం రాచపూడిలో ఎరువులు, పురుగుమందుల వ్యాపారం నిర్వహిస్తుంటారు. నిందితుడు కూడా ఎరువులు, పురుగుమందుల వ్యాపారం చేస్తుంటారు. ఈ క్రమంలో నిందితుడు రూ.3,02,200ల విలువైన పురుగు మందులు ఫిర్యాది వద్ద కొనుగోలు చేశారు. బాకీ చెల్లించే నిమిత్తం ఇచ్చిన రూ. 3 లక్షల చెక్కు చెల్లకపోవటంతో నిందితునిపై ఆయన కోర్టులో ఫిర్యాదు చేశారు. విచారించిన జడ్జి నేరం రుజువైనందున నిందితుడికి రెండేళ్ల జైలుశిక్ష విధించారు. రూ.ఆరు లక్షలు జరిమానా వేశారు. జరిమానాలోని రూ. 5,90,000 లు ఫిర్యాదికి పరిహారంగా అందించాలని తీర్పు వెలువరించారు.

పోలీసులపై దాడి.. కేసు నమోదు

కంభం, న్యూస్‌టుడే: పోలీసులపై దాడి చేసిన ఘటనపై కేసు నమోదైంది. ఎస్సై శివ కృష్ణారెడ్డి తెలిపిన వివరాల మేరకు... మహా శివరాత్రి సందర్భంగా చిన్న కంభం సమీపంలోని వీరభద్రస్వామి ఆలయం ఆవరణలో ఆదివారం రాత్రి పాట కచేరీ ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన కొందరు వేదిక పైకి ఎక్కి గొడవ చేశారు. వారిని నియంత్రించేందుకు పోలీసులు పాట కచేరీని ఆపించగా... గ్రామానికి చెందిన కె.రమేష్, మరికొందరు గొడవకు దిగి దాడికి యత్నించారు. అడ్డుకోబోయిన ఓ పోలీసు సిబ్బంది చేతి వేళ్లను కొరికి గాయపరిచారు. ఆయన ఆసుపత్రిలో చేరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మోట్ల మల్లికార్జునుడికి ప్రత్యేక పూజలు

పెద్దదోర్నాల: దిగువ శ్రీశైలంగా పేరొందిన పెద్దదోర్నాలలోని పలు శివాలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. చెన్నమల్లేశ్వరస్వామి, మోట్ల మల్లికార్జునపురంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయాల్లో శివలింగాలను ప్రత్యేకంగా అలంకరించారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 115, రిటైల్ లైవ్ - 142, చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్- 234

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

PEOPLE CARE

OLD AGE HOME

డా॥లక్ష్మీప్రియాంక వానప్రస్థ వృద్ధాశ్రమం, సూరారెడ్డిపాలెం, టంగుటూరు (మం), ఒంగోలు. ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన మంచి వాతావరణంలో అందరికి అందుబాటులో నిర్మించబడిన వృద్ధాశ్రమం. బెడ్ పేషెంట్స్‌కు ప్రత్యేక వసతులు కలవు. Cont: 7095870566, 9912147879.

REAL ESTATE

PLOT FOR SALE

ఒంగోలు, మంగమూరురోడ్డు SKY బాక్స్ క్రికెట్ గ్రౌండ్ దగ్గర 20 గదుల ప్లాట్స్ అమ్మకమునకు కలవు. Cell: 99891 89598.

JOBS

Wanted Hostel Wardens (Male/ Female) & Floor In-charge in SIMS Group of Institutions Hostels, Qualification - Degree. Contact No. 9701666645 & 6304777593.

Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives, ✆ 9849394835, 7075345527.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్ ఎస్టేట్ సర్వీసెస్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50), టెలీకాలర్స్(10), DDOలు (10) కావలెను. ✆ 78010 32689.

రాఘవ ఆటోఫైనాన్స్, చీరాల, మార్కాపురం, కంభం, నందు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ ఇన్సెంటివ్స్+TA సంప్ర: గుంటూరు రోడ్డు, PAG కన్వెన్షన్‌హాలు ప్రక్కన ఒంగోలు. ✆ 91009 04979.

బ్యాంక్ వెరిఫికేషన్ ప్రాసెస్ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అవసరం 8125110304 అవసరమైన స్థానాలు: 522403 - సత్తెనపల్లి, 522616 - చిలకలూరిపేట, 522601 - నరసరావుపేట, నెల్లూరు నాన్ లోకల్, ఒంగోలు నాన్ లోకల్.

టెలికాలింగ్ & Data Entry వర్క్ ఫ్రమ్ హోమ్ M/F కావలెను.10th పైన, Age: 18 to 35, జీతం: 18to25K, Ph: 84640 16870, 63051 86209

డా॥లక్ష్మీప్రియాంక వానప్రస్థ వృద్ధాశ్రమం, సూరారెడ్డిపాలెం, టంగుటూరు (మం), ఒంగోలు. కంప్యూటర్ ఆపరేటర్స్ మరియు భార్యాభర్త కేర్ టేకర్స్ కావలెను. Cont: 7095870566, 9912147879

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కనిగిరి

• కనిగిరి • గిద్దలూరు

త్వరితగతిన టిడ్కో ఇళ్ల నిర్మాణం

గృహ సముదాయం వద్ద ఇంజినీర్లతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, న్యూస్‌టుడే: ఉగాది నాటికి టిడ్కో ఇళ్ల లబ్ధిదారులతో గృహప్రవేశాలు చేయించనున్నట్లు ఎమ్మెల్యే, తెదేపా ఒంగోలు పార్లమెంటు కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు. కనిగిరి మున్సిపాలిటీ దాకలూ సమీపంలోని టిడ్కో గృహ సముదాయాన్ని సోమవారం పరిశీలించారు. అక్కడ పనులు నిర్వహిస్తున్న ఇంజినీర్లతో మాట్లాడారు. నిర్మాణంలో నాణ్యత పాటించాలని సూచించారు. అనంతరం మాట్లాడుతూ అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర వ్యాప్తంగా టిడ్కో గృహాలు మంజూరు చేయించారన్నారు. తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా సర్కారు వాటిని పట్టించుకోకుండా లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేసిందన్నారు. ప్రస్తుతం... కూటమి ప్రభుత్వం పనులను పునరుద్ధరించిందన్నారు. ఇప్పటికే కొన్ని బ్లాకులు పూర్తయ్యాయని... మిగతా పనులు వేగవంతంగా సాగుతున్నాయని తెలిపారు. శివనగర్ కాలనీ, కాశిరెడ్డినగర్, దేవాంగ్ నగర్, టకారిపాలెం, మాస్యం తదితర ప్రాంతాల్లో రూ.6 కోట్లతో చేపడుతున్న కాలువ పనులను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ పి.శ్రీధర్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పల్లె స్వచ్ఛతకు ప్రాధాన్యం

చెత్త సేకరణ రిక్షాల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, అధికారులు, నాయకులు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గ్రామాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పలు చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తెలిపారు. పంచాయతీలకు నూతనంగా మంజూరు చేసిన చెత్త సేకరణ రిక్షాలు, బుట్టలను... గిద్దలూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో సోమవారం పంపిణీ చేశారు. ఐవీఆర్ఎస్ విధానంలో ఆయా గ్రామాల ప్రజలకు ఫోన్ చేసి ఇంటింటి చెత్త సేకరణపై ప్రభుత్వం వివరాలు సేకరిస్తోందన్నారు. వారు తెలిపిన అభిప్రాయాల మేరకు పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకుంటోందన్నారు. అందులో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కింద పంచాయతీలకు అవసరమైన వాహనాలు, పరికరాలు అందజేస్తున్నట్లు తెలిపారు. సిబ్బంది సైతం పక్కాగా వ్యర్థాల సేకరణ, నిర్వహణ చేపట్టాలని పేర్కొన్నారు. జడ్పీటీసీ సభ్యుడు బుడతా మధుసూదన్ యాదవ్, ఎంపీపీ కడప లక్ష్మి, సహకార బ్యాంకు ఛైర్మన్లు దుత్తా బాలఈశ్వరయ్య, ఎం.రామసుబ్బయ్య పాల్గొన్నారు.

గరళం నుంచి విముక్తి!

• కొత్తగా పది ఆర్వోప్లాంట్లు ఏర్పాటు
• మూలకు చేరిన వాటికి మరమ్మతులు

ఫ్లోరైడ్ సమస్య ఎక్కువగా ఉన్న కనిగిరి నియోజకవర్గంలో ఆర్వోప్లాంట్ల నిర్వహణను గత వైకాపా సర్కారు గాలికొదిలేసింది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం వాటిని గాడిలో పెట్టింది. అవసరమైన చోట కొత్తగా మరో పది కేంద్రాలు నిర్మించింది. మరో వారం రోజుల్లో ఇవి అందుబాటులోకి రానున్నాయి. - న్యూస్‌టుడే, కనిగిరి

తెదేపా హయాంలో నిర్మాణం..

2014-19 మధ్య అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో వెలిగండ్ల, పి.సి.పల్లి, సి.ఎస్.పురం, పామూరు మండలాల్లో 38 ఆర్వో ప్లాంట్లు నిర్మించారు. నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించడంతో బాగానే పని చేశాయి. ఆయా ప్రాంతాల ప్రజలకు ఫ్లోరైడ్ నీటి చిక్కులు తప్పాయి. తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటి నిర్వహణను విస్మరించడంతో... వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి, ముసిలిపల్లి, పి.ఎన్.వరం; సి.ఎస్.పురం మండలం కొత్తపల్లి, రామిరెడ్డిపాలెం, పందిళ్లపల్లి, బాలంపల్లి; పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు; పి.సి.పల్లి మండలంలోని దివాకరపురం, మెట్లవారిపల్లె, వేపగుంపల్లి... మొత్తం 11 శుద్ధ జలకేంద్రాలు మూలకు చేరాయి. మిగతా చోట్ల స్థానికులు చొరవ చూపడంతో కొంతమేర వినియోగంలో ఉన్నాయి.

ఎంపీ నిధులతో ఇనిమెర్లలో నిర్మించిన శుద్ధ జల కేంద్రం

త్వరలో అందుబాటులోకి...: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ నిధులతో మూలకు చేరిన 11 శుద్ధ జలకేంద్రాలకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెచ్చారు. ఇవి కాకుండా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి విజ్ఞప్తి మేరకు... కొత్తగా మరో పది ఆర్వోప్లాంట్ల ఏర్పాటుకు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి రూ.90 లక్షల ఎంపీ నిధులు మంజూరు చేశారు. ఫ్లోరైడ్, నీటి ఎద్దడి ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వీటి నిర్మాణం పూర్తి చేశారు. మరో వారం రోజుల్లో వీటిని ప్రారంభిస్తారని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ వి.విశ్వనాథరెడ్డి తెలిపారు.

అభివృద్ధి పనులపై చర్చ

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ... కలెక్టర్ పి.రాజాబాబును సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కనిగిరి, కొండపి నియోజకవర్గాలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. పాకల బీచ్ ఫెస్టివల్ విజయవంతానికి జిల్లా అధికార యంత్రాంగం విశేష కృషి చేసిందని కలెక్టర్‌ను అభినందించారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పామూరు, న్యూస్‌టుడే: కొత్త లైన్ పనుల కారణంగా పామూరులోని సి.ఎస్.పురం రోడ్డు, విద్యుత్ నగర్ రోడ్డు, రామయ్యదేవ స్కూల్ పరిసర ప్రాంతాలకు... మంగళవారం ఉదయం 8.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ జిలానీబాషా తెలిపారు.

శ్రీకృష్ణదేవరాయల జయంతి

కంభం, న్యూస్‌టుడే: కంభం, బేస్తవారపేట, అర్ధవీడు బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కందులాపురం కూడలిలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తోట కోటేశ్వరరావు, పాలబత్తుని రాజశేఖర్, కె.మల్లికార్జున, నరసింహులు, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

సాగు హక్కులు కల్పించాలని వినతి

పామూరు, న్యూస్‌టుడే: పాలిశెట్టిపాలెం... ప్రభుత్వ సీలింగ్ భూముల సాగు చేసుకుంటున్న తమకు పట్టాపుస్తకాలు జారీ చేయాలని బోడవాడ రైతులు కోరారు. ఈ మేరకు తహసీల్దార్ వాసుదేవరావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. 23 కుటుంబాలకు చెందిన రైతులు సాగులో ఉండగా... గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఆ భూములను ఆన్‌లైన్ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆరోపించారు. ఆర్డీవో గతంలో చేసిన విచారణలోనూ తమనే సాగు చేసుకోవాలని చెప్పారన్నారు. న్యాయం చేయాలని కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి విషయం తీసుకెళ్లి వారి సూచన మేరకు చర్యలు తీసుకుంటామని తహసీల్దారు తెలిపారు.

కమనీయం... శివపార్వతుల కల్యాణం

కంభం : మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పలు ఆలయాల్లో శివపార్వతుల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. కంభంలోని గంగా భవానీ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి; రాచర్లలో అక్కపల్లి సమీపంలోని కనక సురభేశ్వరస్వామి; పామూరులోని పడమర కట్టకిందపల్లెలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. వేదపండితులు శాస్త్రోక్తంగా క్రతువు చేపట్టారు. అన్ని చోట్లా అన్నప్రసాద వితరణ చేశారు. ● **అర్ధవీడు:** యాచవరం రామలింగేశ్వరస్వామి తిరునాళ్లలో గిద్దలూరు, మార్కాపురం ఎమ్మెల్యేలు ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకున్నారు. ● **కంభం:** శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకొని కాప వీధిలో శ్రీవారి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

కంభంలో కాశీవిశ్వేశ్వరస్వామి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

పామూరు: పడమర కట్టకిందపల్లెలో శివపార్వతుల కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

పోటీల్లో బండ లాగుతున్న ఎడ్లజత

సత్తా చాటిన పొట్లపాడు గిత్తలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గిద్దలూరు పట్టణం పాతాళ నాగేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం నిర్వహించిన ఎడ్ల బండ లాగుడు పోటీలు ఉత్సాహంగా సాగాయి. పొట్లపాడుకు చెందిన మేడగం హర్షవర్ధన్ రెడ్డి ఎడ్ల జత 4,487 అడుగులు మేర బండ లాగి ప్రథమ స్థానంలో నిలిచింది. బాపట్ల జిల్లా వేటపాలేనికి చెందిన హన్వికారెడ్డి, కంభం మండలం ఎర్రబాలేనికి చెందిన వెంకటగిరి హేమలతానాయుడు; కడప జిల్లా చాపాడుకు చెందిన రోహిత్ యాదవ్; రాచర్ల మండలం ఆకవీడుకు చెందిన బచ్చిగారి విజయలక్ష్మి నాయుడు ఎడ్ల జతలు తరువాతి స్థానాల్లో నిలిచాయి. ముందుగా పోటీలను ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రారంభించారు. విజేతలకు దాతలు సమకూర్చిన నగదు బహుమతులను ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. పోటీలు తిలకించేందుకు పెద్ద సంఖ్యలో పశుపోషకులు హాజరయ్యారు.

మిట్టపాలెం ఉత్సవాల ఆదాయం రూ.29 లక్షలు

ఆలయంలో హుండీ కానుకలు లెక్కిస్తున్న సిబ్బంది

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానానికి మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా వివిధ రూపాల్లో రూ. 29,18,797 ఆదాయం లభించింది. సీఎఫ్‌వో బి.రమేష్ పర్యవేక్షణలో ఈవో ఎస్.నరసింహబాబు... సోమవారం హుండీల లెక్కింపు నిర్వహించారు. ఈ కానుకల ద్వారా రూ.16,89,755 వచ్చింది. దర్శన టికెట్లు, ప్రసాదాల విక్రయం, అన్నదాన పథకం, మహా ప్రాకారం నిర్మాణం, ఉభయదాతలు, ఇతర విరాళాల ద్వారా మిగతా మొత్తం వచ్చినట్లు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే రూ.1,23,785 ఆదాయం పెరిగినట్లు చెప్పారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కె.చిన్నఆదినారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

● భైరవకోనకు శివరాత్రి ఉత్సవాల ద్వారా రూ.3,10,695 ఆదాయం వచ్చింది. ఈవో డి.వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హుండీ లెక్కింపు చేపట్టారు. ట్రస్టుబోర్డు ఛైర్మన్ ముపాళ్ల శ్యామ్‌సుందర్‌రాజు, సభ్యుడు ఎం.వెంకటరాజు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నీరిలా.. పశువులు తాగేదెలా?

చిన్న కంభం ప్రధాన రహదారిలో ఆంజనేయస్వామి ఆలయ సమీపంలోని పశువుల నీటి తొట్టె ఇది. పేరుకు నీరున్నా పాచి పట్టి మూగజీవాలు తాగేందుకు వీల్లేని విధంగా ఉన్నాయి. తొట్టె నిర్మించినప్పటి నుంచి శుభ్రం చేయకపోవంతో ఈ దుస్థితి నెలకొందని గ్రామస్థులు చెబుతున్నారు. పంచాయతీ కార్యదర్శి మహేశ్వర రెడ్డి స్పందిస్తూ సిబ్బందిని పంపి సమస్య పరిష్కరిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, కంభం

దారి... డంపింగ్ యార్డుగా మారి

గిద్దలూరు - అంబవరం రహదారిలో పరిస్థితి ఇది. పట్టణంలోని కొందరు వ్యాపారులు ఖాళీ కొబ్బరి బొండాలు, ఇతర వ్యర్థాలను రోడ్డు పక్కన పారబోస్తున్నారు. అవి కుప్పలుగా పేరుకుపోయి దారిపైకి విస్తరిస్తుండడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. రాత్రి వేళ ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. పురపాలక అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం**

ఊరికి దూరం... సేవలు భారం

అర్ధవీడు మండలం రంగాపురంలోని రైతు సేవా కేంద్రం ఇది. అప్పట్లో గ్రామానికి దూరంగా నిర్మించారు. ప్రస్తుతం ఇక్కడ సేవలు పొందేందుకు రైతులు నానా అవస్థలు పడుతున్నారు. కేంద్రంలో తాగు నీరు వంటి కనీస వసతులు లేకపోవడం సమస్యగా మారింది. దీంతో ఇక్కడకు వచ్చేవారితో పాటు సిబ్బంది సైతం ఇబ్బంది పడుతున్నారు.

- న్యూస్‌టుడే, అర్ధవీడు

ఇళ్లపైనే యమపాశాలు

కనిగిరి పట్టణం శంకవరంలో ఇళ్ల మీదుగా చేతికి అందేంత ఎత్తులో విద్యుత్తు తీగలు ఉండడంతో నివాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మేడపై దుస్తులు ఆరేయాలన్నా, పిల్లలు ఆడుకోవాలన్నా భయపడుతున్నారు. గతంలో ఈ ప్రాంతంలోనే తీగలు తగిలి ఓ విద్యార్థి దుర్మరణం చెందాడు. విద్యుత్తు అధికారులు స్పందించి లైను మార్పిడికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కనిగిరి

శిథిల మార్గం... అవస్థలే నిత్యం!

బేస్తవారపేట మండలం చింతలపాలెం సీసీ రోడ్డు దుస్థితి ఇది. ఏళ్ల క్రితం నిర్మించినది కావడంతో దారంతా పగుళ్లిచ్చి పూర్తిగా శిథిలావస్థకు చేరింది. అరకిలోమీటరుకు పైగా ఇదే పరిస్థితి ఉండడంతో ఇటుగా రాకపోకలు సాగించే చింతలపాలెం, హజరత్‌గూడెం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి కొత్త రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, బేస్తవారపేట**

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114
గిద్దలూరు పట్టణం : 8008574135

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **అర్ధవీడు:** నాగులవరం ఎస్సీ కాలనీ సమీపంలో ప్రధాన రహదారిపై వేగనిరోధకాన్ని తొలగించడంతో... వాహనాలు వేగంగా వస్తూ ప్రమాదాలకు ఆస్కారమేర్పడుతోంది. - **ప్రసాద్**

✓: పరిశీలించి... సమస్య లేకుండా చూస్తాం. - **నరసింహులు, ర.భ.శాఖ డీఈ**

?: **అర్ధవీడు:** మాగుటూరు సమీపంలోని పశువుల తొట్టెలో నీరు నింపడం లేదు. - **నాగయ్య**

✓: సిబ్బందితో మాట్లాడి నీరు నింపేలా చూస్తాం. - **శ్రీనివాసరెడ్డి, ఏపీవో**

?: **కనిగిరి:** పట్టణంలోని ఎన్ఏపీ రక్షిత పథకం కుళాయిల వద్ద అపరిశుభ్రత నెలకొంది. ప్లాట్‌ఫాం సైతం దెబ్బతిని మురుగు నిలిచిపోతోంది. - **పట్టణవాసులు**

✓: ఆ పరిసరాలను శుభ్రం చేయించి... ప్లాట్‌ఫాం నిర్మిస్తాం. - **వి.విశ్వనాథరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ**

?: **హనుమంతునిపాడు:** కొండవాగు కాలువ పూడిపోయి మురుగు ముందుకు సాగడం లేదు. దుర్గంధంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. - **మురహరి నరసయ్య**

✓: సర్పంచితో మాట్లాడి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటాం.

- **ఎం.రంగసుబ్బారాయుడు, ఎంపీడీవో**

?: కంభం: అర్బన్ కాలనీ రహదారి గుంతలమయంగా మారడంతో రాకపోకలకు అవస్థలు పడుతున్నాం. - **రమేష్**

✓: నిధుల లభ్యతను బట్టి మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం.

- **విజయలక్ష్మి, డిప్యూటీ ఎంపీడీవో**

పుర కార్మికుల నిరసన

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌లో పీఆర్‌సీ ప్రకటించకపోవడం ఉద్యోగులను నిరాశపరిచిందని సీఐటీయూ డివిజన్ నాయకుడు టి.ఆవులయ్య పేర్కొన్నారు. గిద్దలూరు పురపాలక కార్మికులు కార్యాలయం ఎదుట సోమవారం చేపట్టిన నిరసనలో ఆయన మాట్లాడారు. గత రెండేళ్లుగా పురపాలక కార్మికుల వేతనాలు పెంచలేదన్నారు. మరోవైపు పెరిగిన నిత్యావసరాల ధరలతో జీవనం భారంగా మారిందన్నారు. కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. పురపాలక కార్మిక సంఘం నాయకులు మురళి, రంగయ్య, చంటయ్య, పి.రవి, చెన్నమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

పురపాలక కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న కార్మికులు

డ్రోన్ సాంకేతికతతో విస్తృత అవకాశాలు

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ డాక్టర్ ఉషారాణి

కనిగిరి, న్యూస్‌టుడే: పీఎం - ఉష పథకంలో భాగంగా కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రోన్ వినియోగంపై సోమవారం నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ప్రిన్సిపల్ డాక్టర్ జడ ఉషారాణి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో డ్రోన్ల వినియోగం మరింత విస్తృతం కానుందన్నారు. ఈ క్రమంలో కొత్తగా వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ నెల 20 వరకు శిక్షణ కొనసాగుతుందన్నారు. సమన్వయకర్త కె.శ్రీనివాసులు మాట్లాడుతూ... వ్యవసాయం, విపత్తుల నిర్వహణ, సినిమాటోగ్రఫీ, రక్షణ, ఇతర రంగాల్లో డ్రోన్ టెక్నాలజీతో పెద్ద సంఖ్యలో ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు. జేవో ఎల్.సందీప, అధ్యాపకులు పాల్గొన్నారు.

రోగులకు భోజన సదుపాయం

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి సామాజిక వైద్యశాలలోని రోగులు, వారి సహాయకులకు స్నేహ హస్తం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం భోజన సదుపాయం కల్పించారు. ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ గత మూడేళ్లుగా ప్రతి సోమవారం సీహెచ్‌సీలో ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. సభ్యులు సుధీర్, గౌస్, లక్ష్మణాచారి, కిశోర్ బాబు, మెర్లిన్, కాసిం పీరా పాల్గొన్నారు.

పది విద్యార్థులకు అల్పాహారం

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు... మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం నుంచి అల్పాహారం పంపిణీ ప్రారంభించారు. సంస్థ అధ్యక్షుడు పాలుగుళ్ల శివారెడ్డి మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలు ప్రారంభమయ్యే వరకు అల్పాహారం అందజేస్తామని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. గంజి వీరయ్య, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అల్పాహారం అందజేస్తున్న మానవత సంస్థ సభ్యులు

ఈ-నారీ సర్వేపై అవగాహన

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: స్వయం సహాయక మహిళల జీవనోపాధుల సర్వే ఈ-నారీపై సీఆర్పీలు, గ్రామైక్య సంఘాల సభ్యులకు స్థానిక వెలుగు కార్యాలయంలో సోమవారం శిక్షణ నిర్వహించారు. ఏయే జీవనోపాధులు చేస్తున్నారు, పెట్టుబడి, ఖర్చు, ఆదాయం తదితర వివరాల నమోదు... ఆదాయం పెంపు మార్గాలపై అవగాహన కల్పించారు. మూడు రోజుల్లో సర్వే పూర్తి చేయాలని సూచించారు. వెలుగు సీసీలు టి.కాశయ్య, ఎంవీ నారాయణమ్మ, ఐ.మస్తాన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

నిధులొచ్చినా పనులు పడకే!

న్యూస్‌టుడే - కొమరోలు గ్రామీణం

• కొమరోలులో ప్రధాన మార్గాల దుస్థితి

వైకాపా అయిదేళ్ల పాలనలో గ్రామీణ రహదారుల నిర్వహణను పూర్తిగా గాలికొదిలేయడంతో నిండా గోతులతో చాలావరకు రూపు కోల్పోయాయి. దీంతో ఆయా ప్రాంతాల వారు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. కూటమి ప్రభుత్వం కొలువుదీరాక కొన్ని దారుల బాగుకు చర్యలు తీసుకుంది. మరికొన్నిటికి నిధులు మంజూరు చేసినా పనులు ప్రారంభం కాకపోవడంతో సమస్య కొనసాగుతోంది.

గత ప్రభుత్వ నిర్లక్ష్యం

కొమరోలు మండలంలోని గోపానిపల్లె - సూరావారిపల్లె, అల్లినగరం - యర్రగుంట్ల, కృష్ణంపల్లె దారులు; తాటిచెర్ల, ముత్రాసుపల్లెల నుంచి అమరావతి - అనంతపురం జాతీయ రహదారిని అనుసంధానించే మార్గాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పేరుకు ప్రధాన రహదారులైనా గత ఏడేళ్లుగా కనీస మరమ్మతులూ లేక గుంతలతో అధ్వానంగా తయారయ్యాయి. రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాల సమయంలో పరిస్థితి మరింత దిగజారి 108 వాహనాలు సైతం రాలేని దుస్థితి నెలకొంటోంది. అల్లినగరం - యర్రగుంట్ల రోడ్డు నిర్మాణానికి గత వైకాపా ప్రభుత్వం రూ.2 కోట్లు కేటాయించినా... నిధులు ఇవ్వకపోవడంతో సదరు గుత్తేదారు కంకర పరిచి వదిలేశారు. దీంతో ఇటుగా వెళ్లేవారు చుక్కలు చూస్తున్నారు.

ప్రారంభిస్తే మేలు...

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి చొరవతో గోపానిపల్లె - సూరావారిపల్లె రోడ్డు, ముత్రాసుపల్లె రహదారుల అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరయ్యాయి. సాంకేతిక చిక్కులతో ఇంతవరకు పనులు ప్రారంభం కాకపోవడం సమస్యగా మారింది. ఈ విషయమై పీఆర్ ఏఈ ఈరయ్య మాట్లాడుతూ... ఈ రెండు పనులు కంభం పీఆర్ పరిధిలో ఉన్నాయని, త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు. అనుసంధాన మార్గాల అభివృద్ధికి ప్రతిపాదనలు పంపామని చెప్పారు.

యర్రగుంట్ల రహదారి పరిస్థితి ఇది

చికిత్స పొందుతూ మహిళ మృతి

పామూరు, న్యూస్‌టుడే: ఈ నెల పదో తేదీన గ్యాస్ లీకేజీ కారణంగా చోటుచేసుకున్న ప్రమాదంలో ఇనిమెర్లకు చెందిన బాల గురవమ్మ (42) తీవ్రంగా గాయపడ్డారు. అప్పటి నుంచి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు సోమవారం పరిస్థితి విషమించడంతో మృతి చెందారు.

జూద శిబిరంపై దాడి

పామూరు, న్యూస్‌టుడే: పామూరులోని ఓ లాడ్జిలో నిర్వహిస్తున్న జూద శిబిరంపై పోలీసులు సోమవారం దాడి చేశారు. పది మందిని అదుపులోకి తీసుకుని... వారి నుంచి రూ.28,570 నగదు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై కట్టా అనూక్ తెలిపారు.

దొడ్డిదారిలో రవాణా... వాహనదారులకు హైరానా

కనిగిరి - వేములపాడు రహదారిలో భారీ గ్రానైట్ బండలతో వెళ్తున్న లారీలు వాహనదారులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. చినారికట్ల మీదుగా మాత్రమే వీటికి అనుమతి ఉన్నా... తనిఖీలు లేకపోవడం, దగ్గర దారి కావడంతో రాత్రివేళ ఈ మార్గంలో అక్రమంగా రవాణా సాగిస్తున్నారు. ఈ రహదారి సైతం ఎత్తురోడ్డు వరకే నిర్మించి వదిలేశారు. అక్కడి నుంచి మిగతా దారంతా అధ్వానంగా ఉంది. గ్రానైట్ లారీలు ఎదురైతే వాహనాలను పక్కన ఆపాల్సి వస్తోందని... లేదంటే గుంతల్లో పడి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఈ మార్గంలో గ్రానైట్ రవాణాకు అడ్డుకట్ట వేయాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, హనుమంతునిపాడు**

(c) eenadu

మార్కాపురం

•మార్కాపురం •యర్రగొండపాలెం

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

చెరువుకట్ట రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, అధికారులు

మార్కాపురం, న్యూస్‌టుడే: రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలతో పాటు అన్ని రంగాలకు న్యాయం చేకూర్చేలా ఉందని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక జవహర్‌నగర్ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెంకటరెడ్డి, నీటి సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రూ.4 కోట్లతో చెరువు కట్ట రోడ్డు నిర్మాణానికి చర్యలు

మార్కాపురం చెరువు కట్ట రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే కందుల అన్నారు. మార్కాపురం- ఒంగోలు రోడ్డులోని చెరువు అలుగు నుంచి మండలంలోని కోమటికుంట వరకు తారు రోడ్డు నిర్మాణం చేయడానికి ఎస్‌హెచ్‌ప్లాన్ (సాకీ)రూ.4 కోట్లు మంజూరు చేశారన్నారు. దీనికి సంబంధించి రోడ్డు పనులకు శంకుస్థాపన కార్యక్రమాన్ని స్థానిక చెరువు కట్టసమీపంలో సోమవారం ఆయన నిర్వహించి మాట్లాడారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇమ్మడి కాశీనాథ్, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ వెంకటరెడ్డి, మార్కాపురం నీటి సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ఆర్అండ్‌బీ ఈఈ శ్రీనివాసరావు, డీఈ గణేష్, మున్సిపల్ కమిషనర్ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్లో అల్పాహారం ఏర్పాటు

మార్కాపురం గ్రామీణం: శివరాత్రి ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని సోమవారం మార్కాపురం రైల్వేస్టేషన్లో టాక్సీ యూనియన్ ఆధ్వర్యంలో అల్పాహార సదుపాయాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నారాయణరెడ్డి, జనసేన ఇన్‌ఛార్జి కాశీనాథ్‌లు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి యాత్రికులను పలకరించారు. ఎమ్మెల్యే ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినందుకు యూనియన్ నాయకులను, దాతలను అభినందించారు.

ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నూతన వసతి గృహాలు

యర్రగొండపాలెం: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పరిశీలిస్తే సర్వతోముఖాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్న విషయం స్పష్టమవుతోందని నియోజక వర్గ తెదేపా బాధ్యులు గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. రాష్ట్ర పద్దుపై సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా విద్య, వ్యవసాయం, సాగునీటి రంగాలకు ఎక్కువ నిధులు కేటాయించడం ప్రభుత్వ ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు. జిల్లాకు కీలకమైన వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి ప్రభుత్వ కట్టుబడి ఉందన్నారు. నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల విద్యకోసం మును పెన్నడూ లేనివిధంగా నూతన వసతి గృహాల నిర్మాణాలు చేస్తున్నట్లు వివరించారు. ఏఎంసీ ఛైర్మన్ చేకూరి సుబ్బారావు, మండలపార్టీ కన్వీనర్లు చిట్యాల వెంగళరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

రహదారులకు మోక్షం...

రవాణాకు ఉపశమనం

❑ కొలిక్కి వస్తున్న మరమ్మతులు

న్యూస్‌టుడే, మార్కాపురం అర్బన్:

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించింది. మార్కాపురం నియోజకవర్గంలో ఐదేళ్లు వైకాపా కనీసం చిన్నచిన్న గుంతలు కూడా పూడ్చకుండా కాలం వెళ్లదీసింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడడమే కాకుండా ప్రమాదాలు సైతం చోటుచేసుకున్నాయి. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కాపురం నియోజకవర్గంలోని అత్యధిక గ్రామాల్లో రోడ్ల మరమ్మతులకు రూ.11 కోట్లు కేటాయించింది. మరమ్మతులు చేపట్టింది.

రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం..

మార్కాపురం పట్టణం వాసులను కొన్నేళ్లుగా తీవ్రంగా వేధించే సమస్య మార్కాపురం చెరువుకట్ట రోడ్డు. ఈ రోడ్డు మీదుగా ఒంగోలు నుంచి మార్కాపురం, శ్రీశైలం వెళ్లాలంటే చెరువు కట్టపై 2.5 కి.మీ మేర వెళ్లాల్సి ఉంది. గోతులతో పాటు రహదారి వెడల్పు తక్కువగా ఉండడంతో వాహనదారులు, ప్రయాణికులు ఎన్నో ఏళ్లుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గత ఏడాది ఆగస్టులో రూ.18 లక్షలతో తాత్కాలిక మరమ్మతులు చేపట్టి గుంతలు పూడ్చారు. దీంతో వాహనదారులకు కొంత వరకు ఇబ్బందులు తొలిగాయి. ఇప్పుడు మళ్లీ ఎస్‌హెచ్ ప్లాన్ నిధులు మంజూరు కావడంతో మార్కాపురం రేడియో స్టేషన్ వద్ద నుంచి అలుగు వరకు 2.4 కిమీ మేర ఉన్న రహదారితో కలిపి మరో ఐదు అడుగులు పెంచి 24 అడుగుల వెడల్పుతో నూతన తారు రోడ్డు నిర్మించనున్నారు.

అభివృద్ధి చేయనున్న చెరువుకట్ట రోడ్డు

పోలేరమ్మ ఆలయం నుంచి తర్లుపాడు వరకు..

అల్లూరి పోలేరమ్మ ఆలయం వద్ద నుంచి తర్లుపాడు వరకు వ్యయంతో రోడ్డు ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. మార్కాపురం నుంచి తర్లుపాడు మండల కేంద్రానికి వెళ్లాలంటే రహదారి అధ్వానంగా ఉండడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో రోడ్డు ఏర్పాటుతో ఇక ఇబ్బందులు తొలగనున్నాయి. అదే విధంగా గుండ్లకమ్మ నది వద్ద ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నుంచి కోమటికుంట వరకు 3.2 కిమీ మేర రహదారి నిర్మించనున్నట్లు అధికారులు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313

యర్రగొండపాలెం : 8008552658

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని పోతురాజుగడ్డ ప్రాంతంలో వీధిదీపాలు కొన్ని వెలగడంలేదు. దీంతో రాత్రిపూట ఇబ్బంది పడుతున్నాం. వెంటనే బాగు చేయించాలి. – వెంకటేశ్వర్లు, స్థానికుడు

✓: సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తాం. రాత్రిపూట ఇబ్బంది లేకుండా చూస్తాం. – రామసుబ్బయ్య, పీఎస్

పొదిలి, న్యూస్‌టుడే:

?: పొదిలి పిచ్చిరెడ్డికాలనీలో మురుగునీటి కాలువలు, అంతర్గత రోడ్లు లేక ఇబ్బంది పడుతున్నాం. మురుగు రోడ్లపై నిర్మాణాలు చేయించాలి. – స్థానిక ప్రజలు.

✓: నిధుల కొరతతో అభివృద్ధి పనులు ఆలస్యమవుతున్నాయి. పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – షేక్షావలి, ఇన్‌ఛార్జి కమిషనరు, పొదిలి నగర పంచాయతీ.

మార్కాపురం, న్యూస్‌టుడే:

?: మార్కాపురం పట్టణంతో పాటు మండల పరిధిలో ఆర్అండ్‌బీ రహదారులపై అధికారులు స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేశారు. వాటిపై తెల్లని రంగు వేయకపోవడంతో దగ్గరకు వచ్చిన తర్వాత వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. స్పీడు బ్రేకర్లు ఉన్న విషయం తెలిసేలా కనీసం సూచిక బోర్డులు కూడా పెట్టలేదు. – సురేష్‌కుమార్, మార్కాపురం

✓: మార్కాపురం పట్టణంలో స్పీడు బ్రేకర్లు అందరూ గుర్తించేలా తక్షణమే తెల్లని రంగు వేయించడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుంది. – షేక్ షబ్బీర్, ఏఈ, ఆర్అండ్‌బీ, మార్కాపురం

?: మార్కాపురం- కంభం రహదారిలోని గుండ్లకమ్మనది వంతెనపై నిత్యం కోతులు వాహనదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. కోతులు తరచూ రహదారిని దాటుతుండటంతో వాటిని తప్పించబోయి వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు. సమస్యను పరిష్కరించగలరు. – వెలిగొండయ్య, వాహనదారుడు, మార్కాపురం

✓: మార్కాపురం- కంభం రహదారిలో ఉన్న గుండ్లకమ్మనది వంతెనపై తిరుగుతున్న కోతులను వేరే ప్రాంతానికి తరలించేలా చూస్తాం.

– డి.వి.ఎస్.నారాయణరావు, కమిషనర్, మున్సిపల్, మార్కాపురం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే:

?: వై.పాలెం ఇందిరానగర్‌లో పంచాయతీ పైపుల ద్వారా నీరు సక్రమంగా వదలడం లేదు. దీంతో తాగు నీటికి ఇబ్బందులు పడుతున్నాం. వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చూడగలరు. – రషీద్, స్థానికుడు

✓: పరిశీలించి చర్యలు తీసుకుని సమస్య పరిష్కరిస్తాం. తాగు నీటి కొరత రాకుండా చూస్తాం.

– రామసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి

పగిలిన పైపులు.. కానరాని మరమ్మతులు

☛ బాధ్యత పట్టని పంచాయతీ, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు

న్యూస్‌టుడే, యర్రగొండపాలెం పట్టణం:

యర్రగొండపాలెం డివిజన్లో ఈ మధ్య కాలంలో నీటి పైపులు తరచూ పగిలి నీరంతా వృథాగా పోవడం వంటి సంఘటనలు జరుగుతున్నాయి. వీటిని పర్యవేక్షించాల్సిన అధికారులు బాధ్యత తమది కాదంటూ పట్టించుకోక పోవడంతో ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

12 గ్రామాలకు సాగర్‌నీరు సరఫరా

ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ఆధ్వర్యంలో సాగర్ నీటి సరఫరా మండలంలోని 12 గ్రామాల్లో జరుగుతోంది. వీటితో పాటు మండలంలోని ప్రతి పంచాయతీలో నీటి సరఫరా నిర్వహిస్తున్నారు. సాగర్ పైపులు, పంచాయతీ పైపులు వేర్వేరుగా ఉన్నాయి. నిర్వహణ, పర్యవేక్షణ కొరవడి తరచూ వీటిలో పైపులు పగిలిపోవడం లీకులు ఏర్పడడం జరుగుతోంది. ఈ మధ్యకాలంలో వై.పాలెం పట్టణంలోని బ్రాహ్మణ బజారు, ఇందిరానగర్, మండలంలోని బోయలపల్లె బీసీకాలనీ, మాచర్ల రోడ్డులోని లిమ్రా రెస్టారెంట్ పక్కన పైపులు పగలిపోయిన సంగతి తెలిసిందే.

● సోమవారం వై.పాలెం పట్టణంలోని పుల్లలచెరువు రోడ్డు రాళ్లవాగు పక్కన ఒక నీటి పైపు పగిలి నీరంతా వృథాగా పోసాగింది. ఉదయం నుంచి పైపు నుంచి నీరు పోతున్నా అధికారులు, సిబ్బంది అటువైపు చూడలేదని స్థానికులు విమర్శించారు.

ఎవరికి వారే మాది కాదంటున్నారు

ముఖ్యంగా సాగర్ పైపులకు పంచాయతీ పైపులకు తేడాలు తెలియక ప్రజలు అయోమయంలో పడిపోతున్నారు. తమ వీధిలో పైపు పగిలిపోతే ఎవరికి చెప్పాలో తెలియడం లేదంటున్నారు. పంచాయతీ వారిని అడిగితే ఈ పైపు మాది కాదు సాగర్ పైపు అని దాటవేస్తున్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే నీటి సరఫరా సిబ్బందిని అడిగితే ఈ పైపు తమది కాదు పంచాయతీకి సంబంధించినది అంటుంటారు. ఈ విధంగా నీటి పైపుల గుర్తింపులో ప్రజలకు అవగాహన లేక చూస్తూ ఉండిపోతున్నారు. పైపు ఏదైనా సమస్య మాత్రం ప్రజలను వేధిస్తోంది. ఈ విధమైన సంఘటనలు వై.పాలెంలో తరచూ జరుగుతున్నా పట్టించుకునే వారు కరవయ్యారు. వచ్చేది వేసవని, తాగునీరు వృథా కాకుండా పైపులకు అధికారులు బాధ్యతగా మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రాళ్లవాగు దగ్గర పైపు పగిలి వృథాగా పోతున్న నీరు

నిబంధనలకు నీళ్లు.. వాహనాలకు ఎల్‌ఈడీ బల్బులు

● అధిక కాంతితో ఎదురు కనిపించక ప్రమాదాలు

న్యూస్‌టుడే, తర్లుపాడు:

మార్కాపురం డివిజన్లో.. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలకు ఎల్‌ఈడీ హెడ్‌లైట్లు అమర్చడంతో ఎదురుగా వచ్చే వాహనదారులకు రహదారి కనిపించక నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.

కంపెనీల లైట్లను తొలగించి..

మార్కాపురం, తర్లుపాడు, కొనకనమిట్ల తదితర ప్రాంతాల్లో ఆయా వాహనాలకు కంపెనీలతో వచ్చిన లైట్లను తొలగించి విచ్చలవిడిగా తెల్ల బల్బులు అమర్చుతున్నారు. అదేదో ఫ్యాషన్ అన్నట్లుగా ద్విచక్ర వాహనానికి కూడా రెండు, మూడు ఎల్‌ఈడీ బల్బులు అమర్చి రోడ్డుపైకి రావడంతో ఆ కాంతిలో ఎదురుగా వచ్చే వాహనదారుడికి అది బైకో, కారో అర్థం కావడంలేదు. దీంతో ఎదురెదురు ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఎల్‌ఈడీ బల్బులతో వెళ్తున్న నాలుగు చక్రాల వాహనం

పట్టించుకోని అధికారులు..

వాహన చట్టానికి వ్యతిరేకంగా కంపెనీ హెడ్‌లైట్లు తొలగించి ఎల్‌ఈడీ బల్బులు ఏర్పాటు చేస్తున్నా ఆర్టీవో కార్యాలయ సిబ్బందిగానీ, స్థానిక పోలీసులు గానీ ఏ మాత్రం చర్యలు తీసుకోవడంలేదనే విమర్శలు వస్తున్నాయి. తర్లుపాడు, మార్కాపురం రోడ్డు అసలే ఇరుకు కావడంతో సాయంత్రం 6.00 గంటల తర్వాత సాధారణ వాహనదారులు ప్రయాణించాలంటే భయపడుతున్నారు. ఎల్‌ఈడీ వాహనాలు అధికంగా ఈ రోడ్డుపై తిరుగుతున్నాయనీ, వాటివల్లనే ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోవడంలేదని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా రెండు శాఖల సిబ్బంది చొరవ తీసుకుని ఎల్‌ఈడీ లైట్లు తొలగించి ప్రమాదాలను నివారించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

సత్యహరిశ్చంద్ర నాటకంలోని ఓ సన్నివేశం

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

త్రిపురాంతకం గ్రామీణం, న్యూస్‌టుడే: త్రిపురాంతకం ఆలయాల వద్ద మహాశివరాత్రి తిరుణాళ్లు ఆదివారం రాత్రి ఘనంగా జరిగాయి. జాగారాన్ని పురస్కరించుకుని పలు సామాజిక అన్నదాన సత్రాల్లో ఏర్పాటు చేసిన మహిళల కోలాటాలు, సత్యహరిశ్చంద్ర నాటకం, మండల తెదేపా మాజీ కన్వీనర్ మోటకట్ల శ్రీనివాసరెడ్డి యూత్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన పాట కచేరి నృత్యాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

అమ్మవారి సేవలో 'కిట్స్' విద్యార్థులు

పెద్దారవీడు, న్యూస్‌టుడే: త్రిపురాంతకంలోని బాలత్రిపురసుందరిదేవి ఆలయంలో దేవరాజుగట్టు సమీపంలోని కిట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులు రెండు రోజుల పాటు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అమ్మవారి దర్శనానికి పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులకు క్యూలైన్లలో, వృద్ధులు, వికలాంగులకు, మహిళలకు సహాయం చేయడం వంటి వాటిలో పాల్గొని సేవలందించినట్లు కళాశాల కరస్పాండెంట్ కృష్ణచైతన్య తెలిపారు. విద్యార్థుల సేవలు అభినందించి దేవస్థానం ఈవో ప్రశంసా పత్రాలు అందించినట్లు వివరించారు. కళాశాల సిబ్బంది ప్రసాదు, అరవింద్, అంజన్‌కుమార్, పి.వి.అనిల్‌కుమార్ పాల్గొన్నారు.


ఆలయం చెంత విద్యార్థులు

మహేశ్వరుడిగా మార్కండేయుడు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పట్టణంలోని జగదాంబ సమేత మార్కండేశ్వర దేవస్థానంలో సోమవారం రాత్రి నంది వాహనంపై మహేశ్వర అలంకరణలో మార్కండేయస్వామి దర్శనమిచ్చారు. భక్తులు స్వామిని దర్శించుకుని ప్రసాదాలు స్వీకరించారు.

జగదాంబకు ఘనంగా నింబార్చన

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: సోమావతి అమావాస్య సందర్భంగా పట్టణంలోని మార్కండేశ్వర దేవస్థానంలో జగదాంబ అమ్మవారికి సోమవారం ప్రదోష కాలంలో సహస్ర నింబార్చన అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. మహిళలు అమ్మ ర్శించుకుని మొక్కులు చెల్లించారు.

భక్తులకు వైద్య సేవలు, మందుల పంపిణీ

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాలకు శ్రీశైలం వెళ్లి వచ్చే భక్తులకు పెద్దదోర్నాలలో పలు సంస్థల నిర్వాహకులు ఉచిత వైద్యసేవలు అందించారు. ఏలూరి లక్ష్మీదేవి ఛారిటబుల్ ట్రస్టు అధినేత రాష్ట్ర భాజపా మీడియా ప్రతినిధి డాక్టర్ రామచంద్రారెడ్డి ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో విద్యుత్తు ఈఈ నాగేశ్వరరావు పాల్గొని భక్తులకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి తంగిరాల అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మాజీ జడ్పీ ఉపాధ్యక్షుడు డాక్టర్ మన్నె రవీంద్ర ఏర్పాటు చేసిన వైద్యశిబిరంలో భక్తులకు మందులు అందజేశారు. ● కాకతీయ కమ్మ వారి సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన శిబిరంలో తెదేపా నియోజకవర్గ బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబు భక్తులకు అన్నప్రసాదం వడ్డించారు. అఖిల భారత రెడ్ల సంక్షేమం సంఘం, కాపు బలిజ సేవా సంఘం, ఇస్కాన్ సంస్థ, అన్న ప్రసాదం అందించాయి.

భక్తుడి కాలినొప్పికి పూత మందు అందజేస్తున్న భాజపా నేత డాక్టర్ రామచంద్రారెడ్డి

ఆహ్లాదకరం.. సర్వేశ్వరుని నగరోత్సవం

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా గుండికానదీ తీరాన జంకెరామిరెడ్డి కాలనీలో వెలసిన శ్రీ మృత్యుంజయ సర్వేశ్వర శివాలయంలో సోమవారం శివపార్వతుల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. పట్టణ, పరిసర గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో ఆలయానికి చేరుకొని ప్రత్యేక అలంకరణలోని బ్రహ్మసూత్ర శివలింగానికి అభిషేకాలు, పూజల్లో పాల్గొన్నారు. రాత్రి 7 గంటలనుంచి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఉత్సవ మూర్తుల నగరోత్సవం కోలాట నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల నడుమ ఆహ్లాదంగా నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త అల్లూరయ్య తెలిపారు.

ప్రత్యేక పుష్పాలంకరణలో శివపార్వతులు

నిర్మమహేశ్వరుడి హుండీ ఆదాయం లెక్కింపు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలిలోని శ్రీపార్వతీ సమేత నిర్మమహేశ్వరస్వామి దేవస్థానం హుండీ లెక్కింపును సోమవారం ప్రారంభించినట్లు ఈవో ఎన్.నారాయణరెడ్డి చెప్పారు. గత ఏడాది కాలంగా దేవస్థానంలోని హుండీలు, ప్రస్తుతం బ్రహ్మోత్సవాల సందర్భంగా వివిధ రకాలుగా వచ్చిన ఆదాయాలను దేవస్థానం ధర్మకర్తలు, పెద్దల సమక్షంలో లెక్కిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య, ధర్మకర్తలు చంద్రశేఖర్ హైమావతి, ఫెస్టివల్ ప్రత్యేక అధికారి లీలాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ● పొదిలిలో సోమవారం జరిగిన శ్రీపార్వతీ సమేత నిర్మమహేశ్వర స్వామి రథోత్సవంలో మహిళలే కొంత దూరం రథాన్ని లాగారు. ఇదొక సంప్రదాయంగా వస్తుండటంతో ఆ సమయంలో పురుషులుగాని, ఆలయ కమిటీ సభ్యులు గానీ రథం గొలుసు పట్టుకోలేదు.

పెద్దదోర్నాలలో వాహనాల రద్దీ

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైలం వెళ్లి వచ్చే భక్తుల వాహనాలతో పెద్దదోర్నాలలో రద్దీ నెలకొంది. ఆదివారం అర్ధరాత్రి శ్రీశైలంలో పాగా దర్శనం పూర్తవగానే భక్తులు ఇంటి దారి పట్టారు. ఆ వాహనాలకు ఆటంకం కలగకుండా శ్రీశైలం వెళ్లే వాహనాలను పోలీసులు పెద్దదోర్నాలలో నిలిపివేశారు. అక్కడి నుంచి వచ్చే వాహనాల సంఖ్య తగ్గుముఖం పట్టగానే నిలిపివేసిన వాహనాలను పంపించారు. దీంతో సోమవారం పెద్దదోర్నాల-శ్రీశైలం రహదారి రద్దీగా మారింది.

శ్రీశైలం రహదారిలో నిలిచిన భక్తుల వాహనాలు

దర్శిలో ఇటీవల విచారిస్తున్న డీపీవో వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు

గుక్కెడు నీటికీ కాసుల కక్కుర్తి

☛ అధికారం నీడలో అక్రమాల బాగోతం

నిఘా

న్యూస్‌టుడే, మార్కాపురం, తాళ్లూరు:

ప్రజలకు గుక్కెడు మంచినీరందించడంలోనూ అధికారులు కాసులకు కక్కుర్తి పడ్డారు. చేతిలో ఉన్న అధికారాన్ని అడ్డం పెట్టుకొని సకాలంలో టెండర్లు నిర్వహించకుండా.. నిధులను స్వాహా చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని పథకాల నుంచి మంచినీటి సరఫరాలో అక్రమాలకు పాల్పడ్డారు. గ్రామీణ మంచినీటి సరఫరా విభాగానికి చెందిన ఓ అధికారి, జడ్పీకి చెందిన మరో అధికారి సహకారంతో ఈ దందా సాగించారు. జిల్లాలోని సంతనూతలపాడులో మూడు, కనిగిరిలో నాలుగు, వైపాలెంలో నాలుగు, దర్శిలో అయిదు, మార్కాపురంలో రెండు పథకాల నిర్వహణకు గతేడాది మార్చి నెల 25 తేదీ లోపు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. అయితే టెండర్లను ఆ తేదీ లోపు తెరవకుండా కావాలనే జాప్యం చేశారు. తదుపరి మూడు నుంచి నాలుగు నెలల వరకూ పాత గుత్తేదారులే (వైకాపా ప్రభుత్వంలో నిర్వహించిన వారు) పథకాలు నిర్వహించినట్లు చూపి నిధులను పక్కదారి పట్టించారన్న ఆరోపణలున్నాయి. ఈ తరుణంలో కొందరు రాష్ట్ర ఉన్నతాధికారులను కలసి ఫిర్యాదు చేశారు.

వేతనాలు పెంచాలన్న ఫిర్యాదుతో..

దర్శిలోని మంచినీటి పథకాల్లో పనిచేసిన ఒప్పంద కార్మికులు ఇటీవల జిల్లా కలెక్టరును కలసి తమకు వేతనాలు ఇప్పించాలని ఫిర్యాదు చేశారు. దీనిపై డీపీవో వెంకటేశ్వరరావు, మరో ఇద్దరు ఉన్నతాధికారులను కమిటీగా ఏర్పాటుచేసి క్షేత్రస్థాయి విచారణకు కలెక్టరు ఆదేశించారు. దీంతో బృందం ఇటీవల దర్శికి వచ్చి విచారణ చేయగా, అక్రమాల బాగోతం వెలుగుచూసినట్లు సమాచారం. జిల్లాలోని మిగతా ప్రాంతాల్లోనూ ఇదే రీతిలో నిధుల స్వాహా జరిగినట్లు తెలుస్తోంది. జిల్లా ఉన్నతాధికారులు సమగ్రంగా విచారిస్తే ఇవి వెలుగులోకి వచ్చే అవకాశముంది. ఇటీవల జిల్లా కలెక్టరు, ఓ అధికారిని రాష్ట్ర ప్రభుత్వానికి సరెండర్ చేయడం వెనుక ఈ అక్రమాల బాగోతం కూడా ప్రధాన కారణమని భావిస్తున్నారు.

సరకులు పక్కదారి..

తనిఖీలతో సరి

☛ రేషన్ కోసం తప్పని పరేషాన్

పరిశీలన

న్యూస్‌టుడే, మార్కాపురం:

ప్రభుత్వం ప్రతి నెల చౌకదుకాణాల్లో కార్డుదారులకు నిత్యావసర సరకులు పంపిణీ చేస్తోంది. లక్ష్యం బాగున్నా అక్రమార్కులు పక్కదారి పట్టిస్తున్నారు. అధికారులు తనిఖీలతో సరిపెడుతుండటంతో బియ్యం, పంచదార బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ము చేసుకుని ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తున్నారు.

కిలో రూ.15 నుంచి 18 వరకు విక్రయం

నియోజకవర్గంలో కార్డుదారుల దగ్గరే చౌక దుకాణ దారులు బియ్యాన్ని నేరుగా కిలో రూ.10 నుంచి రూ.13 వరకు కొనుగోలు చేసి పెద్ద వ్యాపారులకు కిలో రూ.15 నుంచి రూ.18 వరకు విక్రయం చేసుకుని సొమ్ము చేసుకుంటున్నారు.

● మార్కాపురం రెవెన్యూ డివిజన్‌లోని మార్కాపురంలో 62 చౌక దుకాణాల్లో 30,176 కార్డులు ఉన్నాయి.

● యర్రగొండపాలెంలో 43 దుకాణాలకు 17,670 రేషన్‌కార్డులున్నాయి. అర్హులకు బియ్యాన్ని ఫిబ్రవరి నెలలో పంపిణీ చేశారు. అయితే డీలర్లు నేరుగా కార్డుదారుల వద్దనే కొనుగోలు చేసి వ్యాపారులకు విక్రయం చేసి రాత్రికి రాత్రే జిల్లాలను దాటించి తర్వాత వాటిని పాలిష్ పట్టిస్తారు. ఆ తర్వాత వాటిని అందమైన సంచుల్లో నింపి లారీల్లో కృష్ణపట్నం పోర్టు, బందరు పోర్టుల ద్వారా ఇతర దేశాలకు అక్రమ రవాణ చేస్తున్నారు.

● మార్కాపురం పట్టణంలోని చౌకదుకాణం ఏడులో తహసీల్దారు చిరంజీవితో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఉప తహసీల్దారు సాలమ్మ ఇతర అధికారులు కలిసి కొంత కాలం క్రితం అకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ దుకాణంలో 380 కిలోల బియ్యం వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించి డీలరుపై కేసు నమోదు చేశారు.

● కొనకనమిట్ల మండలంలోని చినారికట్ల గ్రామంలోని చౌకదుకాణంలో జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు ఇటీవల అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో 60 బస్తాల బియ్యం వ్యత్యాసం ఉన్నట్లు గుర్తించారు. దీంతో డీలరును ఎందుకు బియ్యం వ్యత్యాసం ఉందని ప్రశ్నించారు.

మార్కాపురంలోని దుకాణంలో తనిఖీ చేస్తున్న తహసీల్దారు చిరంజీవి, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు

ట్రాలీ ఢీకొని వ్యక్తి మృతి

పుల్లలచెరువు (యర్రగొండపాలెం), న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని ట్రాలీ ఆటో ఢీకొట్టడంతో ఒకరి మృతిచెందగా మరొకరికి గాయాలయ్యాయి. మండలంలోని మర్రివేముల గ్రామనికి చెందిన యల్లారెడ్డి వెంకటరెడ్డి(49), పల్నాడు జిల్లా సోలాయపాలేనికి చెందిన వెంకటస్వామి సోమవారం సాయంత్రం గాజులపాలెం నుంచి మర్రివేములకు బైక్‌పై వస్తున్నారు. మార్గ మధ్యలో ఎదురుగా వస్తున్న ట్రాలీ ఆటో బైక్‌ను ఢీకొట్టింది. వెంకటరెడ్డి అక్కడికక్కడే మృతిచెందగా వెంకటస్వామికి గాయాలయ్యాయి. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

డ్రోన్ టెక్నాలజీతో విస్తృత అవకాశాలు

కనిగిరి, న్యూస్‌టుడే: పీఎం - ఉష పథకంలో భాగంగా కనిగిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రోన్ వినియోగంపై సోమవారం నుంచి శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ప్రిన్సిపల్ డాక్టర్ జడ ఉషారాణి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

(c) eenadu

మహానంది మండలం బుక్కాపురం పంచాయతీ పరిధిలోని 'పూలకుంట' చెరువు ప్రస్తుతం అదృశ్యమైంది. వంద ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ చెరువులో నల్లమల అటవీ ప్రాంతంలో కురిసిన వర్షపు నీరు చేరేది. అక్రమార్కులు విడతలవారీగా ఆక్రమించి దర్జాగా అరటి తోటలు సాగు చేస్తున్నారు.

ఊరి చెరువుకు ఉరి

■ ఆక్రమించి పంటల సాగు ■ పట్టించుకోని అధికారులు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పల్లె జీవనాడులను అక్రమార్కులు 'చెర'పట్టారు.. ఏళ్లుగా ఊరిలో పలువురికి ఉపాధి చూపుతున్న చెరువులను మాయం చేశారు.. గ్రామాల్లో తటాకాల హద్దులు గుర్తించాలి.. జియో ట్యాగింగ్ చేయాలి.. ఈ ప్రక్రియ మార్చి నాటికి పూర్తి చేయాలని కేంద్రం ఆదేశించింది.. ఇందులో భాగంగా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తుండగా పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి. రెండు జిల్లాల్లో పలుచోట్ల చెరువులు ఆక్రమణలకు గురయ్యాయి.. ప్రత్యేకించి పట్టణ, మండల కేంద్రాల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఏకంగా అందులో నివాసాలు వెలిశాయి.

చెరువు (ఆయకట్టు)	కర్నూలు	నంద్యాల
100 ఎకరాలు పైబడి	60	105
100 ఎకరాల లోపు	250	158

గణనకు సమన్వయలోపం

ఉమ్మడి జిల్లాలో ఊటలు, బుగ్గలు, చెరువుల గణన 60 శాతం కూడా పూర్తి కాలేదు. నీటిపారుదల, రెవెన్యూ శాఖల అధికారులు సంయుక్తంగా నిర్వహించాల్సిన సర్వే నెమ్మదిగా సాగుతోంది. చెరువుల్లో నీళ్లు ఉన్నాయని మైనర్ ఇరిగేషన్ అధికారులు, శాఖాపరమైన పనులతో తీరిక లేదంటూ రెవెన్యూ శాఖ అధికారులు చెబుతున్నారు.

సమగ్ర వివరాల్లేక..

⏩ చెరువుల సమగ్ర వివరాలు అధికారుల వద్ద ఇప్పటివరకు లేవు. ఏదో ఓ అంచనాగా చెబుతుంటారు.. అసలు చెరువు విస్తీర్ణం ఎంత.. హద్దులు ఎక్కడి వరకు ఉన్నాయి.. ఎక్కడి నుంచి ఎక్కడి వరకు విస్తరించి ఉందో కచ్చితమైన లెక్కలు లేవు.

⏩ ఉమ్మడి కర్నూలు జిల్లాలో 573 చెరువులు ఉన్నట్లు.. వాటి కింద 81,628 ఎకరాల ఆయకట్టు ఉన్నట్లు మైనర్ ఇరిగేషన్ లెక్కలు చెబుతున్నాయి. క్షేత్రస్థాయిలో మరో విధంగా ఉంది. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర వివరాలు రూపొందించాలని కేంద్రం ఆదేశించింది. సహజ సిద్ధంగా ఏర్పడే బుగ్గలు, ఊటల గురించి కూడా సర్వే చేసి నివేదిక ఇవ్వాలని కేంద్రం కోరింది.

ఆయకట్టు మాయం

⏩ నంద్యాల పట్టణ శివారులో ఎస్సార్బీసీ కాలనీ వైపు వెళ్లే మార్గంలో గతంలో 'రెడ్డికుంట' ఉండేది. ఈ బుగ్గ పశువుల దాహార్తి తీర్చేది. ఇక్కడ భూమికి రెక్కలు రావడంతో అక్రమార్కులు కన్నేశారు. ఓ నాయకుడు కుంట మొత్తం తన అనుచరులకు పంచేశారు.

⏩ కర్నూలు శివారు ప్రాంతంలోని తాండ్రపాడు వద్దనున్న గంగమ్మ చెరువులో పెద్దఎత్తున ఆక్రమణలు జరిగాయి. పదుల సంఖ్యలో దొంగ పట్టాలు సృష్టించి ఆక్రమించారు'

⏩ నంద్యాల శివారులో.. 100 ఎకరాల్లో చిన్న చెరువు ఉండేది. ఏక్‌సాల్ పట్టాల పేరుతో శిఖం భూములు పంచేశారు. 30 శాతం వరకు ఆక్రమణలకు గురైంది.

⏩ ఓర్వకల్లు మండల పరిధిలో కాల్వ బుగ్గ పరిధిలో రెండు బుగ్గలను ఆక్రమించి మామిడి, అరటి తోటలు సాగు చేస్తున్నారు. సహజ సిద్ధంగా ఏర్పాటైన ఈ బుగ్గలు.. ప్రస్తుతం రూపు లేకుండా పోయాయి.

శ్రీశైల మల్లన్న రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎస్పీ సునీల్ షొరాణ్, దేవస్థానం ఛైర్మన్ రమేష్‌నాయుడు, సభ్యులు, ఈవో ఎం.శ్రీనివాసరావు దంపతులు తదితరులు

జగమేలు స్వామికి

జనహారతులు

■ రథంపై విహరించిన భ్రామరీ సమేత మల్లన్న

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: ఇల కైలాసమైన శ్రీశైల మహాక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సంబరం అంబరాన్నంటుతోంది. తొమ్మిదో రోజు సోమవారం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్లకు నేత్రశోభితంగా రథోత్సవం, ఆలయ పుష్కరిణిలో తెప్పోత్సవం నిర్వహించారు.

★ సాయంత్రం 5 గంటలకు ఆలయ ముందు భాగం రథశాల వద్ద పండితులు రథాంగ హోమం, పూజలు నిర్వహించారు. రథాన్ని పుష్పలతో ముగ్ధమనోహరంగా ముస్తాబు చేశారు. ఆదిదంపతులైన శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను రథంపై అధిష్ఠింపజేశారు. ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు రథంపై కొలువైన స్వామిఅమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు.

★ రథోత్సవం ఎదుట మహిళల కోలాటాలు, శంకునాదాలు, అరకు గిరిజనుల నృత్యాలు, శివుని వేషధారణలతో కళాకారులు ప్రదర్శనలతో అలరించారు.



స్వామి, అమ్మవార్లు

గంగాధరమండపం నుంచి నంది మండపం వరకు కొనసాగిన రథోత్సవంలో జనసంద్రం

రథోత్సవం ఎదుట కళావైభవం

గంగాధరుడి వైభవం

భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల ఉత్సవమూర్తులకు తెప్పోత్సవం కనుల పండువగా జరిగింది. సుమధుర శోభిత పుష్పాలంకృతులైన ఆదిదంపతులను మంగళవాయిద్యాల మధ్య పుష్కరిణి వద్దకు తీసుకొచ్చారు. అర్చకులు, వేదపండితులు ఆదిదంపతులైన స్వామిఅమ్మవార్లను పుష్పార్చనలు చేసి మంగళహారతులు సమర్పించారు. భక్తజనం తిలకిస్తుండగా తెప్పోత్సవం జరిగింది. కలెక్టర్ రాజకుమారి, ఛైర్మన్ రమేష్‌నాయుడు, సభ్యులు, ఈవో ఎం.శ్రీనివాసరావు దంపతులు ఉన్నారు.

రంజాన్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయండి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పవిత్ర రంజాన్ మాసం ప్రారంభంకానున్న నేపథ్యంలో జిల్లాలోని ముస్లింలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంత్రి ఎన్ఎండీ ఫరూక్‌ను జిల్లా ఇమామ్‌ల సంఘం నాయకులు కోరారు. సోమవారం స్థానిక మంత్రి కార్యాలయంలో ఇమామ్‌ల సంఘం అధ్యక్షులు అంజద్ బాషా సిద్ధిఖి ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. అంజద్ బాషా మాట్లాడుతూ ప్రార్థనల సమయంలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. మసీదుల వద్ద తాగునీటి సౌకర్యం కల్పించాలని, పారిశుద్ధ్య పనులను ముమ్మరం చేయాలన్నారు. అర్హులైన ఇమామ్‌లకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. మంత్రి మాట్లాడుతూ.. అధికారులతో సమీక్షించి, ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తానని వివరించారు. కార్యక్రమంలో ఇమాముల సంఘం నాయకులు మౌలానా మహబూబ్ బాషా, మౌలానా ముర్తుజ, మౌల్వి రఫిక్, మౌల్వి అబ్దుల్లా, అబ్దుల్ రహమాన్, రజాక్, అబ్దుల్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.

క్వాంటమ్ పాఠం.. ఉపాధికి పీఠం

శిక్షణలో మాట్లాడుతున్న ఆర్‌యూ వీసీ వెంకటబసవ రావు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: ఇప్పుడంతా క్వాంటమ్ మయం.. భవిష్యత్తులో క్వాంటమ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్ వంటి రంగాల్లో ఉద్యోగ అవకాశాలు పెరగనున్నాయి.. ఈ నేపథ్యంలో రాష్ట్రాన్ని క్వాంటమ్ కంప్యూటింగ్ కేంద్రంగా నిలిపేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు. దీనికి మానవ వనరులను అందించేందుకు క్వాంటమ్ టెక్నాలజీకి సంబంధించిన అంశాలపై తర్ఫీదు ఇస్తున్నారు.. రాయలసీమ విశ్వవిద్యాలయంలో ఆర్‌యూ, క్లస్టర్ వర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో అధ్యాపకులకు క్వాంటమ్ టెక్నాలజీపై శిక్షణ ప్రారంభమైంది. ఈ నెల 21వ తేదీ వరకు వివిధ అంశాలపై అధ్యాపకులకు శిక్షణ ఇస్తారు. సోమవారం ఆర్‌యూలో నిర్వహించిన కార్యక్రమంలో వీసీ వెంకట బసవ రావు, అమరావతి క్వాంటమ్ వ్యాలీ స్టేట్ మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్, సీఎస్ఐఆర్ ప్రముఖ శాస్త్రవేత్త భగవన్నారాయణలు అవగాహన కల్పించారు.

● "క్వాంటమ్ టెక్నాలజీ శిక్షణ సదస్సులో సాంకేతిక ప్రాథమిక భావన అంశాలు తెలిశాయి. సీనియర్ అధ్యాపకులు పలు విషయాలు నేర్చుకోవడం ద్వారా నేటి యువతకు సాంకేతిక అంశాలు నేర్పించేందుకు ఉపకరిస్తుంది. సాంకేతిక బోధనా అంశాలపై అవగాహన కల్పించారని" ఉస్మానియా కళాశాల ఫిజిక్స్ హెచ్‌వోడీ డాక్టర్ సయ్యద్ నిసార్ అహ్మద్ అన్నారు.

● " క్వాంటమ్ వ్యాలీ శిక్షణలో పాల్గొనడం ద్వారా క్వాంటమ్ కంప్యూటర్ ఆవశ్యకత, అప్లికేషన్లతోపాటు సాంకేతిక అంశాలను నేర్చుకోగలిగా. ఇక్కడ తెలుసుకున్న అంశాలను విద్యార్థులకు నేర్పించడంతోపాటు క్వాంటమ్ వ్యాలీ అభివృద్ధికి కృషి చేస్తా" మని కర్నూలు ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల కంప్యూటర్ సైన్స్ అధ్యాపకుడు ఎం.సునీల్ కుమార్‌రెడ్డి అన్నారు.

● " క్వాంటమ్ టెక్నాలజీతో విజ్ఞానం మరింత పెరిగింది. సాంకేతికతను మేము నేర్చుకోవడంతోపాటు విద్యార్థులకు ఎలా నేర్పించాలనే అంశాన్ని గ్రహించా. ఈ శిక్షణ తరగతులు భవిష్యత్తులో నిర్వహిస్తే మరింత ప్రయోజనకరంగా ఉంటుంది. ఏఐ రంగానికి క్వాంటమ్ టెక్నాలజీ మరింత ఊతం ఇస్తుందని" ఆర్‌యూ జువాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.బి.విజయ్ కుమార్ తెలిపారు.

బస్సు ఎక్కడ ఆగిందో

■ శ్రీశైలంలో గందరగోళం ■ ప్రాంగణంలో స్థలం లేక అవస్థలు

ఈనాడు, నంద్యాల: కళ్ల ముందు పదుల సంఖ్యలో బస్సులు కనిపిస్తున్నా.. ఊరెళ్లే బస్సు ఎక్కడుందో తెలియక భక్తులు ఇబ్బంది పడుతున్నారు.

ప్రయాణికులతో కిటకిటలాడుతున్న ఆర్టీసీ బస్టాండు

ప్రముఖ శైవక్షేత్రమైన శ్రీశైలంలోని ప్రయాణ ప్రాంగణంలో కేవలం ఆరు ప్లాట్ ఫామ్‌లు మాత్రమే ఉన్నాయి. అందులో రెండు తెలంగాణకు కేటాయించగా.. ఏపీఎస్ఆర్టీసీ నాలుగు వినియోగిస్తోంది. క్షేత్రానికి నిత్యం 30 వేల మందికిపైగా భక్తులు వస్తుంటారు. సెలవుల్లో అయితే 50 వేల మంది వరకు ఉంటుంది. ఉగాది, శివరాత్రి సమయాల్లో 2.5 లక్షల మంది వరకు ఉంటారు. రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి వందలాదిగా బస్సు సర్వీసులు వస్తాయి. వాటిని నిలిపే స్థలం లేక అటు డ్రైవర్లు ఇబ్బంది పడుతున్నారు.. బస్సు ఎక్కడుందో తెలియక భక్తులు తలలు పట్టుకుంటున్నారు.

తప్పని ఇబ్బందులు

బస్టాండు కేవలం నాలుగు ఎకరాల స్థలం మాత్రమే ఉంది.. అందులో రెండెకరాలు ప్రయాణికుల అవసరాలకు వినియోగిస్తున్నారు. దానికి ఆనుకొనే మరో రెండెకరాల స్థలం ఉన్నప్పటికీ అది ప్రాంగణానికి పది అడుగుల లోతులో ఉంది. దాన్ని బస్సుల పార్కింగ్ స్థలంగా ఉపయోగించుకుంటున్నారు. దాన్ని ఎత్తు పెంచితే బస్సుల రాకపోకలకు అనువుగా ఉంటుంది.. కానీ ఎవరూ పట్టించుకోవడం లేదు.

కొత్తది ఏమైనట్లు

బస్సుల్లో వచ్చే సామాన్య భక్తులను దృష్టిలో ఉంచుకుని అధునాతన బస్టాండు నిర్మించాలని గతంలో ప్రతిపాదించారు. ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. శ్రీశైలానికి 12 కి.మీ.ల దూరంలో సున్నిపెంటలో జలవనరులశాఖ భూమి ఇవ్వాలన్న ప్రతిపాదన వచ్చింది. అంతదూరం నుంచి రావడానికి భక్తులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలో శ్రీశైలంలోనే పది నుంచి 15 ఎకరాల స్థలం ఇవ్వాలని ఆర్టీసీ అధికారులు దేవస్థానం వారిని మౌఖికంగా కోరారు. 'భూ' కేటాయింపులు లేకపోవడంతో అధునాతన బస్టాండు నిర్మాణం కలగానే మారింది.

వెతుకులాట తప్పదు..

● బస్టాండుకు వచ్చిన వారు కూర్చోవడానికి కాదుకదా.. కనీసం నిలబడేందుకు తగిన స్థలం లేదు.

● తెలంగాణకు చెందిన బస్సులు బస్టాండుకు మూడు కి.మీ.ల దూరంలోని యజ్ఞవాటిక దగ్గరి నుంచి నడపటంతో ఆటోల్లో అక్కడికి వెళ్లాల్సి వచ్చింది.

● రిజర్వేషన్ లేనివారు సీటు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వివిధ సత్రాల్లో బసచేసిన వారు బస్టాండు వచ్చి బస్సుల కోసం వెతుక్కోవాల్సి వచ్చింది.

● రిజర్వేషన్ చేయించుకున్న వారు బస్సు ఎక్కడుందో తెలుసుకోవడానికి డ్రైవర్లకు ఫోన్ చేసి కనుక్కోవాల్సి వచ్చింది.

● కొన్ని ప్రాంతాల బస్సులు రాకపోవడంతో బస్టాండు విచారణ కేంద్రం దగ్గర ప్రయాణికులు బారులు తీరారు.

డిపో ఏర్పాటైతే మరింత మేలు

● శ్రీశైలం బస్టాండు ఆత్మకూరు డిపో పరిధిలో ఉంది. అక్కడికి 110 కి.మీ. దూరం ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని శ్రీశైలంలో ఒక మెకానిక్, ఇద్దరు సహాయకులను అందుబాటులో ఉంచారు. శ్రీశైలంలో ప్రత్యేకంగా ఒక డిపో ఉంటే భక్తుల రద్దీకి అనుగుణంగా అవసరమైతే అదనపు సర్వీసులు నడిపించడానికి వీలుంటుంది.

● శ్రీశైలానికి సాధారణ రోజుల్లో వంద బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. ఉత్సవాల సమయాల్లో వీటి సంఖ్య 300 నుంచి 500 వరకు ఉంటోంది. మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం సుమారు 600 బస్సులు రాగా... సోమవారం 280 బస్సులు వచ్చాయి. సుమారు 50వేల మంది బస్సుల్లోనే వచ్చినట్లు అంచనా. భక్తులకు సంతృప్తికరమైన సేవలు అందించాలంటే కనీసం 15 ప్లాట్‌ఫారాలైనా ఉండాలని ఆర్టీసీ అధికారులు అభిప్రాయపడుతున్నారు.

విజేఈఈభేరీ

డోన్ పట్టణం, న్యూస్‌టుడే : ఐఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో ఇంజినీరింగ్‌లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈలో జిల్లా విద్యార్థులు మెరిశారు. జేఈఈ మెయిన్ మొదటి విడత పరీక్ష జనవరి 21 నుంచి 28వ తేదీ వరకు జరిగింది. ఫలితాలు సోమవారం రాత్రి విడుదలయ్యాయి.

● జి.ఉషశ్రీ ❒ లక్ష్మీనగర్, కర్నూలు ● తండ్రి చంద్ర మోహన్ మెడికల్ రెప్, తల్లి కామాక్షి గృహిణి. ❍ ఐఐటీ బాంబేలో సీఎస్‌సీ చదివి సాఫ్ట్‌వేర్ ఇంజినీరుగా స్థిరపడతా.

99.772

● ఎస్.జయరామిరెడ్డి
■ 97.4
❒ కొచ్చెరువు, డోన్
❍ ఈఈఈలో బీటెక్ పూర్తి చేసి సివిల్స్ సాధన.

● డి.మస్తాన్‌వలి
■ 97.15
❒ బనగానపల్లి
❍ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగంలో పరిశోధనలు.

● వి.సాహేష్‌రెడ్డి
■ 95.90
❒ చిన్నపూదెళ్ల, ప్యాపిలి
❍ మెకానికల్ ఇంజినీరింగ్‌లో పరిశోధనలు.

● విద్యార్థి ■ పర్సంటైల్
❒ ప్రాంతం: ❍ భవిష్యత్ లక్ష్యం:

ఇది కొండ కాదు.. అక్రమాల పుట్ట



బనగానపల్లి మండలం పాతపాడు గ్రామ సమీపంలో పెద్ద రాళ్ల కుప్ప కనిపిస్తుంది. చూసేందుకు కొండలాగా ఉన్నా అది కొండ కాదు. పదేళ్ల కింద అక్కడ తెల్లటి కొండ ఉండేది. అక్రమార్కులు కొండను ఆక్రమించుకొని తెల్ల నాపరాళ్లను తవ్వి అమ్మకాలు చేసుకొని సొమ్ము చేసుకున్నారు. రాళ్లు తొలిచే క్రమంలో మిగిలిన వ్యర్థాలను కొండగా పోశారు. నేడు రాళ్ల కుప్పలు దారిన పోయే వారికి కొండగా కనిపిస్తోంది. గతంలో ఇక్కడ తవ్వకాలు ఎంత అక్రమంగా జరిగాయో తెలుస్తుంది. ప్రస్తుతం నాపరాతికి సరైన ధరలు లేకపోవడంతో తవ్వకాలు నిలిచిపోయాయి. నాపరాతికి డిమాండ్ ఏర్పడితే మళ్లీ అక్రమ తవ్వకాలు జరిగే అవకాశం లేకపోలేదు. భవిష్యత్తులో అక్రమ తవ్వకాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బనగానపల్లి

ఎండాకాలం.. బిల్లు భారం

● కొన్ని చిట్కాలు పాటిస్తే తగ్గించుకోవచ్చు

ఉదయం సూరీడు సుర్రుమంటున్నాడు.. మార్చి నాటికి మరింత పెరిగి.. ఏప్రిల్, మే నెల నాటికి తీవ్రస్థాయికి చేరుతుంది. అధిక ఉష్ణోగ్రతల నేపథ్యంలో జనం ఉక్కపోతతో అల్లాడుతుంటారు. చల్లని గాలి కోసం ఫ్యాను, ఏసీ, కూలర్లు వాడుతారు. . అదేవిధంగా ఫ్రిజ్ వినియోగం పెరుగుతుంది. ఆయా ఉపకరణాల పనితీరును ముందస్తుగా తెలుసుకుంటే ఎంతో మేలు.. లేదంటే బిల్లు పెరుగుతుందని విద్యుత్తుశాఖ ఇంజినీర్లు పేర్కొంటున్నారు. వినియోగదారులకు పలు సూచనలు అందజేశారు.

– న్యూస్‌టుడే, కర్నూలు వెంకటరమణ కాలనీ

రిఫ్రిజిరేటర్ చాలా కాలం కిందట తీసుకొన్న ఫ్రిజ్‌లు ఎక్కువ విద్యుత్తును తీసుకుంటాయి. డీఫ్రిజ్‌లో మంచు గడ్డ కడుతోందంటే కాలం చెల్లినట్లే. వేసవిలో చాలామంది చల్లటి పానీయాలు, నీరు, ఐస్‌క్రీమ్ తదితరాలు తీసుకునేందుకు ఇష్టపడతారు. ఫలితంగా రిఫ్రిజిరేటర్‌పై భారం పెరుగుతుంది. ఫ్రిజ్ పనితీరు పెంచుకునేందుకు నిపుణుడికి చూపించాలి. గాలి బాగా ఆడే ప్రదేశంలో రిఫ్రిజిరేటర్ ఏర్పాటు చేసుకుంటే మంచిది.

చరవాణి ప్రస్తుతం చరవాణి నిత్యావసర వస్తువుగా మారింది. ప్రతి ఇంట్లో రెండు, మూడు సెల్‌ఫోన్లు ఉన్నాయి. చరవాణి వాడేవారు ఛార్జింగ్ కేబుల్‌కు ప్యాచ్‌లు లేకుండా చూసుకోవాలి. ప్లగ్ పాయింట్, సెల్ ఛార్జింగ్ పాయింట్ ప్రాంతాల్లో తీగలు కట్ అయి ఉంటే ఛార్జింగ్‌కు ఎక్కువ సమయం తీసుకుంటుంది. ఫలితంగా ఎక్కువ విద్యుత్తు ఖర్చవుతుంది. కేబుళ్లను మార్చుకుని వాడుకుంటే మంచిది.

ఏసీలు స్వచ్ఛమైన చల్లటి గాలి వీయడానికి ఫిల్టర్లు, మ్యాట్లు ఉంటాయి.. వీటిని ముందస్తుగా శుభ్రం చేయించుకోవాలి. కాపర్ కాయిల్స్ బాగుండేలా చూసుకోవాలి. ఎక్కువ మంది ఏసీని శీతాకాలంలో వాడరు. ఈ నేపథ్యంలో టెక్నీషియన్‌ను పిలిపించుకొని సర్వీసింగ్ చేయించుకుంటే మంచిది. దీని వల్ల ఏసీల పని సామర్థ్యం పెరుగుతుంది. స్టెబిలైజర్ వినియోగిస్తే విద్యుత్తు సరఫరా సమయంలో హెచ్చుతగ్గులున్నా ఉపకరణం కాలిపోకుండా ఉంటుంది. ఆయా జాగ్రత్తలు తీసుకొంటే విద్యుత్తు బిల్లు కాస్త తగ్గే అవకాశం ఉంటుంది.

ఏడాది యూనిట్లు (ఎంయూ)	ఏప్రిల్	మే	జూన్
2025 (వినియోగం)	146.50	149.11	142.95
2026 (అంచనా)	149.73	160.14	183.32

కూలర్లు ఇళ్లలో వేసవిలోనే కూలర్లను ఉపయోగిస్తుంటాం. అందులో ఫ్యాన్‌కు ఆయిలింగ్ చేసుకుంటే మంచిది. మోటారుకు ఏర్పాటు చేసిన తీగలకు ప్యాచ్‌లు లేకుండా చూసుకోవాలి. ప్యాచ్‌లు ఉంటే వాటిని తొలగించి నాణ్యమైన తీగలు బిగుంచుకోవాలి. మోటారుకు ఏర్పాటు చేసిన కెపాసిటర్ పనితీరు బాగాలేకుంటే ఫ్యాన్ వేగంగా తిరగదు. ఫలితంగా విద్యుత్తు బిల్లు అధికంగా వచ్చే అవకాశముంది. టెక్నీషియన్‌ను పిలిపించి కెపాసిటర్ పనితీరు తెలుసుకుంటే మంచిది.

ఫ్యాన్లు వేసవిలో ఇళ్లలో 24 గంటలపాటు ఫ్యాన్లు నిర్విరామంగా తిరుగుతుంటాయి. వాటి పనితీరు మెరుగుపరుచుకోవాలి. కొత్త కెపాసిటర్ బిగించుకోవాలి. ఫ్యాన్ల నుంచి శబ్దం వస్తుంటే కాయిల్ పనితీరు చెక్ చేసుకోవాలి. బీఎల్‌డీసీ టెక్నాలజీ ఉన్న ఫ్యాన్లను వేసవిలో వాడుకుంటే విద్యుత్తు బిల్లు సైతం తగ్గుతుంది.

● నాణ్యమైన ఎల్ఈడీ బల్బులు, ట్యూబ్‌లైట్లను ఉపయోగించుకోవడం ద్వారా బిల్లు ఆదా అవుతుంది. ధర కూడా తక్కువే. వీటికి ప్రత్యేకంగా కెపాసిటర్ల అవసరం ఉండదు.

సచివాలయాల్లో పత్రహింసలు

■ డిజిటల్ సర్టిఫికెట్ల కొరత

కర్నూలు కలెక్టరేట్, పాణ్యం న్యూస్‌టుడే : సచివాలయాల్లో డిజిటల్ (సెక్యూరిటీ) పత్రాల కొరత ప్రజల పాలిట శాపంగా మారింది. కుల, నివాస, జనన, మరణ, ఇతర ధ్రువపత్రాల కోసం పలువురు గ్రామ, వార్డు సచివాలయాలను ఆశ్రయిస్తున్నారు. కొందరు సచివాలయ సిబ్బంది డిజిటల్ సర్టిఫికెట్ల కొరత ఉందని ఆయా సేవలకు సంబంధించిన పత్రాలను తెల్లకాగితాలపై ఇస్తుండటం సమస్యకు కారణమవుతోంది. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లల ఆధార్ నవీకరణ, తప్పులు సరిదిద్దుకునేందుకు ఆధార్ కేంద్రాలకు వెళ్తున్నారు. అక్కడ తెల్లకాగితంపై ఇచ్చిన జనన ధ్రువీకరణ, ఇతర పత్రాలు ఉపయోగపడటం లేదు. డిజిటల్ సర్టిఫికెట్లు మాత్రమే చెల్లుబాటు అవుతుండటంతో ఇబ్బందులు తప్పడం లేదు. సచివాలయాలపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ప్రజలకు సేవలు సక్రమంగా అందని పరిస్థితి నెలకొంది.

మార్పులు.. చేర్పులకు సంకటం

ఆధార్‌లో మార్పులు, చేర్పులు, అప్‌డేషన్ తదితర సేవలకు పిల్లల జనన ధ్రువీకరణ పత్రాలు అడుగుతున్నారు. 10- 20 శాతం మందికి ఇవి లేకపోవడంతో తల్లిదండ్రులు తమ పిల్లలకు జనన ధ్రువీకరణ పత్రాల (లేట్ బర్త్ సర్టిఫికెట్) కోసం గ్రామ, వార్డు సచివాలయాలు, తహసీల్దారు, రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, మున్సిపల్ ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. జనన ధ్రువీకరణ పత్రాలు మంజూరైనా కొన్ని సచివాలయాల్లో వాటిని డిజిటల్ సర్టిఫికెట్లపై ప్రింట్ ఇవ్వడం లేదు. తెల్ల కాగితంపైనే ఇస్తున్నారు. ఆధార్ అప్‌డేషన్ చేయించుకునే క్రమంలో ఇవి చెల్లుబాటవక తల్లిదండ్రులు, పిల్లలు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.

అరకొరగా సరఫరా

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అన్ని రకాల సచివాలయ సేవలకు గ్రామ, వార్డు సచివాలయ పేరుతో ఉన్న డిజిటల్ సెక్యూరిటీ సర్టిఫికెట్లనే వినియోగిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వీటి కొరత తీవ్రంగా వేధిస్తోంది. మండలాల్లో ఎంపీడీవోలు, మున్సిపాలిటీల్లో మున్సిపల్ కమిషనర్లు సెక్యూరిటీ పత్రాలను సచివాలయ సిబ్బందికి సరఫరా చేస్తున్నారు. ఆయా సచివాలయాల్లో రోజు, నెలవారీ అందిస్తున్న సేవల సంఖ్యకు అనుగుణంగా వీటిని అందజేస్తున్నారు. కొన్నిచోట్ల నెలకు 50-100 కూడా పంపిణీ చేయడం లేదు. మరికొన్నిచోట్ల రెండు నెలలకోసారి 100- 150 సరఫరా చేస్తున్నారు. దీంతో కొరత ఏర్పడుతోంది.

☛ ఇదే అదనుగా కొందరు డిజిటల్ అసిస్టెంట్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. అడిగినంత డబ్బు ఇచ్చిన వారికి సెక్యూరిటీ సర్టిఫికెట్లపై జనన ధ్రువీకరణ, ఇతర పత్రాలు జారీ చేస్తున్నారు. ముడుపులు ఇవ్వకపోతే తెల్ల కాగితాలపై ఇస్తున్నారు.

హైదరాబాద్ వెళ్లినా చుక్కెదురే..

గడివేములకు చెందిన శివలింగేశ్ ఇంటర్ చదువుతున్నాడు. ఇతని పుట్టిన తేదీ మార్కుల జాబితాలో ఒక రకంగా, ఆధార్‌లో మరో రకంగా నమోదైంది. పుట్టిన తేదీని ఆధార్‌లో రెండుసార్లు మార్పు చేయించారు. ఆధార్‌లో పేరు సవరణ, పుట్టిన తేదీ, చరవాణి నంబరు తదితర వాటిని మార్పు చేసేందుకు స్థానిక ఆధార్ కేంద్రాలో రెండుసార్లు మాత్రమే అనుమతి ఉంది. రెండుసార్లు దాటితే మార్పుల కోసం హైదరాబాద్‌లోని ఆధార్ ప్రధాన కేంద్రానికి వెళ్లాల్సి ఉంది. శివలింగేశ్ ఇప్పటికే రెండుసార్లు పుట్టిన తేదీని మార్పు చేయించినా సమస్య పరిష్కారం కాలేదు. దీంతో మూడోసారి హైదరాబాద్‌లోని ఆధార్ ప్రధాన కేంద్రానికి వెళ్లారు. అక్కడ టీసీ, మార్కుల జాబితా సమర్పించగా వాటిని అంగీకరించలేదు. జనన ధ్రువీకరణ పత్రం తేవాలని సూచించారు. గడివేముల సచివాలయంలో జనన ధ్రువపత్రం కోసం వెళ్తే తెల్లపేపర్‌పై ఇచ్చారు. దానిని ఆధార్ కేంద్రం వారు అంగీకరించలేదు. డిజిటల్ (సెక్యూరిటీ) సర్టిఫికెట్ తీసుకొస్తేనే చెల్లుబాటవుతుందన్నారు. సచివాలయ సిబ్బందిని సంప్రదించగా తమకు డిజిటల్ పత్రాలు మంజూరు చేసే అధికారం లేదని చెబుతున్నారు. దీంతో ఆ విద్యార్థి పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

సస్య రక్షణతో అధిక లాభాలు.. బంతి

సాధారణంగా బంతి ఎక్కువ మార్పులు లేని వాతావరణంలో అధిక దిగుబడులు వస్తాయి. జులై మొదటి వారం నుంచి ఫిబ్రవరి మొదటి వారం వరకు నాటితే అక్టోబరు నుంచి ఏప్రిల్ వరకు పూలు సరఫరా చేయొచ్చని ఉద్యాన అధికారి దస్తగిరి తెలిపారు. నీరు త్వరగా ఇంకిపోయే స్వభావం ఉన్న నేల ల్లో సాగుచేయచ్చు. సస్యరక్షణ పద్ధతులతో మంచి దిగుబడులు సాధించవచ్చు.
– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

సాగులో బంతి పూలు

విత్తుకోవాలిలా..: ఎకరానికి సరిపడా నారు పెంచడానికి 800, వెయ్యి గ్రాముల విత్తనాలు అవసరమవుతాయి. మళ్లు చేసే సమయంలో చివికిన పశువుల ఎరువు వేయాలి. విత్తడానికి ముందు క్లోరోపైరిఫాస్ 20ఈసీ 10-20 మి.లీ. నీరు కలిపిన ద్రావణాన్ని గుంతకు 2, 3 లీటర్లు చల్లితే చీమలు, చెదల నుంచి రక్షించవచ్చు.

పించింగ్: నిటారుగా పెరుగుతున్న బంతి మొక్క కాండపు చివరి భాగాన్ని ముందుగానే గిల్లితే పక్క కొమ్మలు ఎక్కువా ఏర్పడతాయి.

తెగుళ్లు

● **నారుకుళ్లు:** నేలలో తడి ఎక్కువగా ఉండటం, వేడి వాతావరణంలో ఈ తెగులు వ్యాపిస్తుంది. మొలకెత్తుతున్న లేత మొక్కలు చనిపోతుంటాయి. నివారణకు వేసవిలో లోతు దుక్కులు వేయాలి. లీటరు నీటికి 2గ్రాముల కాప్టాన్ లేదా ఒక గ్రా కార్బండిజం కలిపిన ద్రావణంతో మడిని తడపాలి.

● **ఆకుమచ్చ:** తేమతో కూడిన వేడి వాతావరణంలో ఆకుమచ్చ తెగులు వ్యాపిస్తుంది. లీటరు నీటికి 2.5గ్రాముల మాంకోజెబ్ కలిపి పిచికారీ చేయాలి. ఎక్కువగా ఉంటే క్లోరోథలోనిల్ 2గ్రా లీటరు నీటిలో కలిపి పిచికారీ చేస్తే సరిపోతుంది.

సస్యరక్షణ

● **పురుగులు : పేను:** పెద్ద, పిల్ల పురుగులు మొగ్గలను ఆశించి నష్టం కల్గిస్తాయి. నివారణకు లీటరు నీటికి 2 మి.లీ ఫిప్రోనిల్ 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి.

● **తామర పురుగులు:** పిల్ల, తల్లి పురుగులు ఆకులు, పూల నుంచి రసాన్ని పీలుస్తాయి. ఆకుల మీద తెల్లని మచ్చలు కనిపిస్తాయి. మొగ్గలు గోధుమ రంగుకు మారి ఎండిపోతాయి. వీటి నివారణకు లీటరు నీటికి ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ కలిపి పిచికారీ చేయాలి.

● **మొగ్గ తొలిచే..:** గుడ్ల నుంచి వెలువడిన చిన్న లార్వాలు పూల మొగ్గల్ని తొలిచి వేస్తాయి. పెరిగే లార్వాలు పూల భాగాల్ని తింటాయి. ఇవి సోకడంతో మొగ్గలు విచ్చుకోవు. 0.3 మి.లీ క్లోరాంట్రానిలిప్రోల్ లేదా స్పైనోసాడ్ 0.25 మి.లీ లేదా నొవాల్యూరాన్ 1 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయడంతో పురుగులను నివారించవచ్చు.

● **పిండినల్లి:** అన్ని దశల పురుగులు మొక్క లేత భాగాల్ని సోకి రసాన్ని పీల్చుతాయి. దీని వల్ల మొక్కలు గిడసబారతాయి. 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే నశిస్తుంది.

మిరప కోతల అనంతరం చేపట్టాల్సిన చర్యలు

ఎమ్మిగనూరు వ్యవసాయం, న్యూస్‌టుడే: మిరప కాయలు కోత తర్వాత నిర్వహణను సమగ్రంగా చేపట్టడంతో కాయల నాణ్యత పెరిగి మంచి ధర లభిస్తుందని బనవాసి కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డాక్టర్ రాఘవేంద్రచౌదరి తెలిపారు. ఎండు మిరప కాయలను పూర్తిగా ఎరుపు రంగు వచ్చిన తర్వాత కోతలు కోయాలి. కోసిన కాయల నుంచి మట్టి, ఆకులు, దెబ్బతిన్న కాయలను తొలగించాలి. పరిమాణం, రంగు ఆధారంగా గ్రేడింగ్ చేయాలి. సూర్యరశ్మి నేరుగా పడే చోట సిమెంట్ ఫ్లోర్ లేదా ప్లాస్టిక్ తార్పాలపై కాయలను సమంగా పరిచి రోజుకు ఒకసారి పైకి కిందకు తిప్పాలి. 7నుంచి 10రోజుల వరకు ఎండబెట్టాలి. దీంతో తేమ శాతం 10-12 శాతం తగ్గి పాడు మెత్త తగ్గుతుంది. ఎండిన కాయలు తక్కుత తేమ మరియు 20నుంచి 25సెంటిగ్రేడ్ ఉష్ణోగ్రత ఉన్న గాలిచొరబడని గోదాముల్లో లేదా పాలిథిన్ లైనింగ్ ఉన్న సంచుల్లో నిల్వ చేయాలి. నిల్వలో పురుగులు, శిలీంధ్రాలు నివారించేందుకు గోదాములను శుభ్రంగా ఉంచుకోవాలి. ప్యాకింగ్, రవాణా సమయంలో తేమ, అధిక వేడి నుంచి రక్షణ కల్పిస్తే మార్కెట్‌లో మంచి ధర లభిస్తుంది.

కల్లంలో ఆరబెట్టిన మిరపకాయలు

సందేహాలు సమాధానాలు

?: ఆముదం పంటలో ఆకులు మసిబారినట్లు కనిపిస్తున్నాయి. అక్కడక్కడ తెల్లదోమ కనినిస్తుంది. నివారణ తెలుపండి. - **కృష్ణారెడ్డి, టంగుటూరు**

✔: ఆముదం పంటలో జనవరి నుంచి మార్చి వరకు తెల్లదోమ బెడద ఉంటుంది. పిల్ల మరియు తల్లి దోమలు ఆకుల్లో రసం పీల్చడంతో ఆకులు మసిబారి పోతాయి. తొలిదశలో మిత్ర పురుగులకు హానిచేయని వేపనూనె 5 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉంటే మోనోక్రోటోఫాసు1.6 మీ.లీ లేదా ట్రైజోఫాసు 45 శాతం ఇ.సి.2.మి.లీ లేదా డైఫెన్‌థ్యూరాన్ 1 గ్రాము లేదా బుప్రోఫెజిన్ 1.5 మి.లీ లేదా ఫ్రోనికామిడ్ 0.2 గ్రాములు లేదా ప్రొఫినోపాసు 2.మీ.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. – **న్యూస్‌టుడే, బనగానపల్లి**

జి.ధనలక్ష్మి, శాస్త్రవేత్త, కేవీకే

అరచేతిలో సేద్యం.. సాంకేతికతతో సాధ్యం

● రైతుల చెంతకే సమగ్ర సమాచారం

కొత్త పుంతలు తొక్కుతున్న సాంకేతికను క్షేత్రస్థాయిలో రైతులకు చేరువ చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.కోట్లు ఖర్చు చేసి యాప్‌లు నిర్వహిస్తున్నాయి. ప్లేస్టోర్‌కు వెళ్లి క్లిక్ చేస్తే చాలు సాగుకు సంబంధించిన సమస్త సమాచారం చేతిలో ఉంచే యాప్‌లు ఉన్నాయి. వాటిని వినియోగించుకుంటే సాగుకు లాభదాయకం అవుతుంది. – న్యూస్‌టుడే, దేవనకొండ

● **నా పంట:** వ్యవసాయ, ఉద్యాన పంటల సమస్త సమాచారం 'నాపంట'లో ఉంటుంది. యాప్‌లోకి వెళ్లి ఏ పంటపై క్లిక్ చేస్తే.. సంరక్షణ తదితర పూర్తి వివరాలొస్తాయి. వివిధ రాష్ట్రాల మార్కెట్‌ల్లోని ధరలు తెలుసుకోవచ్చు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల డీలర్లపేర్లు ఫోను నంబర్లు ఉంటాయి. పంట నిల్వలకు గోదాములు, పరికరాలు, అద్దెకిచ్చే వారి సమాచారం తెలుసుకోవచ్చు.

● **పాడి పంటలు:** రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పాడి పంటలు యూట్యూబ్ చానల్ నడుస్తోంది. దీనిలో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి వీడియోలు అప్‌లోడ్ చేస్తారు. వ్యవసాయ, ఉద్యాన పంటల్లో లాభాలు ఆర్జించే రైతుల విజయాలు ఉంటాయి. పాడి పశువుల పెంపకం, వినూత్న పంటల గురించి వివరిస్తాయి.

● **అగ్రి సెంట్రల్ :** పంట తెగుళ్ల ఫొటో తీస్తే చీడపీడలను నిర్ధారించి పరిష్కారానికి ఏం చేయాలో చెబుతుంది. మార్కెట్లలో పంట ధరల వివరాలు, ముందు రోజుతో పోలిస్తే తగ్గిందా పెరిగిందా తెలియజేస్తుంది. మీ ప్రాంతంలో వాతావరణం 15 రోజుల వివరాలు అందుబాటులో ఉంటాయి. ప్రభుత్వ పథకాలు, తాజా వ్యవసాయ వార్తలు తెలుసుకోవచ్చు. తెలుగులో సమాచారం ఉంటుంది.

● **ఫార్మర్ చాట్ :** ప్రభుత్వం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. వ్యవసాయం, అనుబంధ రంగాలైన పాడి, కోళ్లు, మేకల పెంపకం, మత్స్య సాగులో మెలకువలు, తెగుళ్ల నివారణ తదితర అంశాల వివరాలు తెలుసుకునే సదుపాయం కల్పించింది. సెల్‌ఫోన్ ఉన్న ప్రాంతం ఆధారంగా ఆ రోజు వాతావరణ పరిస్థితితో పాటు రానున్న నాలుగైదు రోజుల్లో ఎలా ఉండబోతుందో తెలుపుతుంది. ఏయే పంటలకు ఎలాంటి ఎరువులు వినియోగించాలి, నీరు ఎప్పుడు పెట్టాలి, కీటకాల నివారణ, తదితర అంశాలపై సమగ్ర సలహాలు అందిస్తుంది.

ఆసుపత్రిలో పడేలా..

నంద్యాల పట్టణంలోని సర్వజన ఆసుపత్రి ఆవరణలో నీళ్ల ట్యాంక్ కూలిపోయేలా ఉంది. ఆసుపత్రి అవసరాల కోసం కొన్నేళ్ల క్రితం నిర్మించిన ట్యాంక్ పెచ్చులూడి ఇనుప కడ్డీలు బయటపడ్డాయి. ఆసుపత్రికి వచ్చినవారు అటుఇటు తిరిగే సమయంలో ఎప్పుడు కూలుతుందోనని భయపడుతున్నారు. ట్యాంక్ పైకి ఎక్కి శుభ్రం చేయాలంటే భయపడి గత మూడు నెలల నుంచి శుభ్రం చేయడం లేదు. ఇప్పటికే ఆ నీటిని రోగులు వాడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని రోగులు కోరుకుంటున్నారు. -న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

శ్రీగిరిలో నృత్యా కళారాధన

నృత్య ప్రదర్శనలో కళాకారులు

శ్రీశైలం, నంది సర్కిల్, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో దేవస్థానం నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు సోమవారం భక్తులను అలరించాయి. మైదుకూరుకు చెందిన జయకృష్ణ హరికథాగానం, కర్నూలుకు చెందిన రామకృష్ణవరప్రసాద్ రావు, తిరుపతికి చెందిన జ్ఞాన ప్రసూన బృందం భక్త సంగీత విభావరి, ఏలూరుకు చెందిన శ్రీవిశ్వేశ్వర నృత్య నికేతన్, నందికొట్కూరుకు చెందిన సాయి లిక్షితశ్రీ కూచిపూడి నృత్యం, నంద్యాలకు చెందిన శ్రీభ్రమరాంబ మల్లికార్జున నాట్యమండలి సత్య హరిశ్చంద్ర నాటకం, చీరాలకు చెందిన సాంబశివ నాట్యమండలి మోహినీ భస్మాసుర నాటకం భక్తులను ఆకట్టుకున్నాయి.

రైతన్న సంబరమే దేశానికి బలం

☛ మహానందిలో రాష్ట్రస్థాయి పోటీలను ప్రారంభించిన మంత్రి ఫరూక్

మహానంది, న్యూస్‌టుడే: రైతన్న ముఖంలో సంబరం ఉంటే దేశం ఎంతో బలాన్ని పుంజుకుంటుందని మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్ అన్నారు. మహానందిలో సోమవారం తెదేపా మండల రైతు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుసంబరాల కార్యక్రమంలో అఖిల భారత ఒంగోలు జాతి పశు బలప్రదర్శనల రాష్ట్రస్థాయి పోటీలను ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ.. తనకు మహానంది క్షేత్రానికి, మండలానికి ఎంతో విడదీయలేని అనుబంధం ఉందని అన్నారు. ఒకప్పుడు మహానంది దేవస్థానంలో సిబ్బంది జీతాలు సైతం ఇచ్చుకునే పరిస్థితి లేనప్పుడు.. తాను చేపట్టిన వ్యవస్థీకృత, నిర్మాణాత్మక చర్యలతో క్షేత్రానికి భక్తుల రాకపోకలు, ఆర్థిక ప్రగతి ఎంతో మెరుగుపడిందని వివరించారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని తెలిపారు. పలువురు రైతులను సత్కరించి జ్ఞాపికలు బహూకరించారు. కార్యక్రమంలో నగదు బహుమతుల దాత మాలపాటి పుల్లయ్య చౌదరి, కేసీ కెనాల్ ప్రాజెక్టు ఛైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, మండలాధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్వినీ, పోటీల కోర్టు ఆర్గనైజర్ కొప్పుల శివనాగిరెడ్డి, న్యాయ నిర్ణేత ఎర్రం నారాయణరెడ్డి, పగిడేల ప్రేమనాథరెడ్డి, నాలి రాజేష్‌యాదవ్, పీ నరసింహారెడ్డి, తెదేపా మండల అధ్యక్షులు కంచర్ల శివశంకరచౌదరి, నేతలు ఉల్లి మధు, కంచర్ల సురేష్‌రెడ్డి, పాణ్యం ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

పోటీలు ప్రారంభిస్తున్న మంత్రి ఎన్‌ఎండీ ఫరూక్

కమనీయం.. ఉమామహేశ్వరుడి కల్యాణం

యాగంటి(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ కొనసాగింది. కల్యాణోత్సవం సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు. పెద్దపుష్కరిణిలో భక్తులు స్నానమాచరించి పూజలు చేశారు. ఆలయంలోని నంది, గుహలు భక్తులతో సందడిగా కనిపించాయి. సాయంత్రం నందికోల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మౌళీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

నందీశ్వరుడిని పూజిస్తున్న భక్తులు

ఉత్సవం.. చూసిన కనులదే భాగ్యం

మహానందీశునికి కామేశ్వరీదేవి అమ్మవార్ల కల్యాణఘట్టంలో

మహానందిలో అశ్వవాహనంపై స్వామి

మహానంది, న్యూస్‌టుడే: మహానందిలోని కామేశ్వరీదేవి సహిత మహానందీశుని కల్యాణంతో భక్తజనం పులకించిపోయారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శివరాత్రి జాగరణ లింగోద్భవం అనంతరం తెల్లవారు జామున 4 గంటల తర్వాత స్వామి అమ్మవార్ల కల్యాణం అత్యంత రమణీయంగా సాగింది. సోమవారం ఉదయం కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వరస్వామి వార్లకు దేవస్థానం ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి, వేదపండితులు ఘనంగా అశ్వవాహనోత్సవం నిర్వహించారు.

కల్యాణోత్సవం తిలకిస్తున్న భక్తజనం

అహోబిలం విచ్చేసిన పీఠాధిపతి

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అహోబిలం మఠం పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్ సోమవారం అహోబిలం చేరుకున్నారు. చెన్నైలోని అహోబిలం మఠం నుంచి శిష్య బృందంతో కలిసి ప్రత్యేక వాహనాల్లో అహోబిలం వచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్, మణియార్ సౌమ్య నారాయణ, సీఏవో రామానుజన్, అర్చక బృందం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి శఠారీ మాలతో సత్కరించి ముత్తైదువులు హారతినిచ్చారు. అనంతరం పీఠాధిపతి మఠంలో బస చేశారు. ఈ నెల 20వ తేదీ నుంచి బ్రహ్మోత్సవాలు జరగనుండటంతో పీఠాధిపతి వచ్చినట్లు మఠం ప్రతినిధులు తెలిపారు. ఉత్సవాలు ముగిసే వరకు పీఠాధిపతి అహోబిలంలో ఉండనున్నారు.

పీఠాధిపతికి పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు

అధునాతన విద్యా విధానం అమలు

నంద్యాల విద్య, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాలు గల పిల్లల విద్యలో అధునాతన విద్యా విధానాన్ని అమలు చేయడానికి సమగ్ర శిక్ష రూపొందించిన దృష్టి పోర్టల్‌పై అవగాహన పెంచుకోవాలని డీఈవో జనార్దన్‌రెడ్డి సూచించారు. సోమవారం డిప్యూటీ డీఈవో కార్యాలయంలో ఐడీఎస్ఎస్, స్కూల్ అసిస్టెంట్‌లకు, ఐఈఆర్‌టీహెచ్ఐ, ఎమ్మార్‌లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ భవిత కేంద్రాల్లో ఈఐఆర్‌టీలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐడీఎస్ఎస్ స్కూల్ అసిస్టెంట్‌లు, సమగ్రశిక్ష అందించిన ట్యాబ్‌లతో ప్రత్యేక అవసరాల గల పిల్లల హాజరు, విద్యాబోధన చేయాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో శంకరప్రసాద్, జిల్లా సమన్వయకర్త జగన్‌మోహన్‌రెడ్డి, రిసోర్స్ పర్సన్ జాస్నా, బ్రీజిత్, ఏఎమ్‌వో మాధవిలత, అలోస్కో ప్రసన్నకుమార్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈవో జనార్దన్‌రెడ్డి

ఖైదీలకు ఉచిత న్యాయ సేవలు

నందికొట్కూరు, న్యూస్‌టుడే: కారాగారాల్లో ఉన్న లీగల్ ఎయిడ్ క్లీనిక్‌లను వినియోగించుకుని ఉచితంగా న్యాయ సేవలను పొందవచ్చని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి బి.లీలా వెంకట శేషాద్రి ఖైదీలకు సూచించారు. సోమవారం పట్టణంలోని ఉప కారాగారాన్ని తనిఖీ చేశారు. ఖైదీలకు వండిన భోజనాన్ని పరిశీలించారు. సదుపాయాలు, ఆరోగ్య స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఖైదీలతో ముఖాముఖీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఆర్థిక స్తోమత లేని వారికి ఉచితంగా న్యాయవాదిని ఏర్పాటు చేస్తామన్నారు. న్యాయ సేవల కోసం కారాగారంలో ఉన్న న్యాయవాది ద్వారా సలహాలను పొందవచ్చన్నారు. కార్యక్రమంలో ఉప కారాగారం బాధ్యుడు చంద్రశేఖర్, ప్యానల్ న్యాయవాది మద్దయ్య, వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించండి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను నాణ్యతతో వేగంగా పరిష్కరించాలని డీఆర్వో రామునాయక్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కార్యక్రమానికి 100 వినతులు అందాయి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన ప్రతి వినతిని పరిశీలించి పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమామహేశ్వరి, మున్సిపల్ కమిషనర్ శేషన్న తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న డీఆర్వో

నులిపురుగుల నివారణపై అవగాహన

మహానంది, న్యూస్‌టుడే: మహానందిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు నులిపురుగుల నివారణపై అవగాహన కలిగించారు. సోమవారం రాష్ట్ర ఆయుష్మాన్ భారత్ కోఆర్డినేటర్ అండ్ ఎన్‌డీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ కోటిరెడ్డి విద్యార్థులతో మాట్లాడారు. ఈనెల 17వ తేదీన ఏడాది నుంచి 19 ఏళ్ల వయసు వరకు ఆల్బెండజోల్ మాత్రలను మధ్యాహ్నం భోజనానంతరం అరగంట తర్వాత నమిలి మింగాలన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది అనుసరించాల్సిన విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్ఈవో బీసీ హుస్సేన్‌రెడ్డి, పీహెచ్ఎన్ అమినాబీ, పర్యవేక్షకురాలు గిడ్డమ్మ, ఎంఎల్‌హెచ్‌పీ సునిత, కుమారి పాల్గొన్నారు.

మహానంది గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వీడియో ద్వారా వివరిస్తున్న కోటిరెడ్డి

త్రుటిలో తప్పిన ప్రమాదం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: శ్రీశైలం నుంచి కర్నూలుకు బయల్దేరిన డోన్ డిపో బస్సు శ్రీశైలం-దోర్నాల ఘాట్‌లో అదుపుతప్పి ఒక వైపునకు ఒరిగి చెట్ల కొమ్మలను తట్టుకుని కిందపడకుండా నిలిచిపోయింది. వాహనాల్లో వస్తున్న వారు బస్సులోని ప్రయాణికులను రెండువైపులా కిటికీల్లోంచి కిందికి దించారు. మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు భయంతో రోదించారు. బస్సు కింద పడకపోవటంతో ప్రమాదం తప్పింది.

బస్సు కిటికీల్లోంచి దిగుతున్న ప్రయాణికులు

పాగాలంకరణకు అనుమతించక పోవడంపై ఆగ్రహం

ఈనాడు, కర్నూలు: శ్రీశైలంలో పాగాలంకరణకు ఎక్కువ మంది భక్తులను అనుమతించకపోవడంతో ఆలయ ప్రధాన ద్వారానికి సమీపంలో కొందరు ఆదివారం రాత్రి వివాదానికి దిగిన విషయం వెలుగులోకి వచ్చింది. సుదూర ప్రాంతాల నుంచి పాగాలంకరణ కార్యక్రమం చూడడానికి వస్తే తమను అనుమతించకపోవడంతో ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న ఉన్నతాధికారులు కొందరు భక్తులను అనుమతించడంతో వివాదం సద్దుమణిగింది. కొన్ని చోట్ల లడ్డూ కౌంటర్లలో విక్రయాలు సుదీర్ఘ సమయం పాటు నిలిపివేయడంతో భక్తులు ఇబ్బందిపడ్డారు.

బాలిక.. క్రికెట్‌లో తడాఖా

☛ జాతీయస్థాయి పోటీల్లో విద్యార్థినుల ప్రతిభ

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : జిల్లాకు చెందిన పలువురు క్రీడాకారుణులు క్రికెట్‌లో సత్తా చాటుతున్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకుని కర్నూలుకు చెందిన రక్షిత, ఆదోని విద్యార్థిని లావణ్య మైదానంలో అడుగుపెట్టారు. శిక్షణ తీసుకుంటూ.. నిత్యం సాధన చేస్తూ ఆటలో మెలకువలు నేర్చుకున్నారు. పోటీల్లో బ్యాట్, బంతితో రాణిస్తూ ఆల్‌రౌండర్లుగా గుర్తింపు పొందారు. 2025- 26 సంవత్సరంలో కేడీసీఏ, ఏసీఏ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు జిల్లా, రాష్ట్రస్థాయి అండర్-14, అండర్-15 క్రికెట్ పోటీల్లో వీరు ప్రతిభ చూపారు. బీసీసీఐ నిర్వహించిన జాతీయస్థాయి క్రికెట్ మ్యాచ్‌లలో సైతం రాణించిన వీరు రాబోవు రోజుల్లో భారత జట్టుకు ఎంపికయ్యే అవకాశాలున్నాయని జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

లావణ్య.. ఆల్‌రౌండర్

ఆదోనిలోని ఇంజినీర్స్ కాలనీకి చెందిన లావణ్య నాయక్ 8వ తరగతి చదువుతోంది. క్రికెట్ పట్ల మక్కువతో నేర్చుకుని పోటీల్లో రాణిస్తోంది. ● 2025 జూన్ 9 నుంచి 15వ తేదీ వరకు నెల్లూరు జిల్లా వెంకటగిరిలో జరిగిన రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో నాలుగు మ్యాచ్‌లలో 6 వికెట్లు తీసింది. ● 2025 డిసెంబరు 13 నుంచి 17వ తేదీ వరకు నెల్లూరులో జరిగిన రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో సౌత్ జోన్ జట్టుకు ఆడి మూడు మ్యాచ్‌లలో 76 పరుగులు చేసింది. ● 2026 జనవరి 8 నుంచి 15వ తేదీ వరకు విశాఖపట్నంలో బీసీసీఐ నిర్వహించిన అండర్-15 జాతీయస్థాయి క్రికెట్ పోటీల్లో హైదరాబాద్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఏసీఏ తరఫున ఆడి 37 పరుగులు చేసి నాటవుట్‌గా నిలిచింది. ● ఈనెల 3 నుంచి కర్నూలు నగరంలో జరుగుతున్న ఎం.ఎ.ఇస్మాన్ అండర్-14 జిల్లా స్థాయి క్రికెట్ పోటీల్లో ఒక్క మ్యాచ్‌లో 79 పరుగులు చేయడంతో పాటు 6 వికెట్లు తీసి సత్తా చాటింది.

రక్షిత.. పరుగుల వరద

కర్నూలు నగరం ఎన్‌ఆర్‌పేటకు చెందిన ఆవుల రక్షిత 8వ తరగతి చదువుతోంది. 2022 నుంచి క్రికెట్ సాధన చేస్తోంది. శిక్షకుడు వాల్మీకి శ్రీనివాసులు పర్యవేక్షణలో మెలకువలు నేర్చుకుంటోంది. బ్యాటింగ్‌తో పాటు వికెట్ కీపర్‌గా రాణిస్తోంది. ● 2025 జూన్ 9 నుంచి 18వ తేదీ వరకు నెల్లూరు క్రికెట్ అకాడమీలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-15 పోటీల్లో ఓపెనర్‌గా బరిలో దిగి మూడు మ్యాచుల్లో 296 పరుగులు చేసింది. ఓ మ్యాచ్‌లో 73 బంతుల్లో 110 పరుగులు చేసి నాటవుట్‌గా నిలిచింది. ● 2025 డిసెంబర్ 13 నుంచి 19వ తేదీ వరకు నెల్లూరులోని వెంకటగిరిలో జరిగిన రాష్ట్ర జట్టు ఎంపిక పోటీల్లో రెండు మ్యాచ్‌లో 159 పరుగులు చేసింది. ఓ మ్యాచ్‌లో 102 నాటవుట్‌గా నిలిచింది. ● 2026 జనవరి 2 నుంచి 21వ తేదీ వరకు బీసీసీఐ ఆధ్వర్యంలో ముంబయిలో జరిగిన అండర్-16, మహారాష్ట్ర, పుణెలో నిర్వహించిన అండర్-15 జాతీయస్థాయి క్రికెట్ పోటీల్లో ఒక్కో మ్యాచ్ ఆడే అవకాశం లభించింది. ఇందులో ఒడిశా జట్టుపై నాలుగు పరుగులు చేసి ఏసీఏ విజయంలో కీలకపాత్ర పోషించింది.

ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బడ్జెట్

గడివేముల, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం బడ్జెట్ రూపొందించిందని తెదేపా జిల్లా అధ్యక్షురాలు, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి అన్నారు. శ్రీదుర్గాభోగేశ్వరంలో గౌరు చరితారెడ్డి, వెంకటరెడ్డి దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, అమ్మవారికి కుంకుమార్చనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధి కుదేలైందన్నారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజల జీవన ప్రమాణం పెంచేందుకు బడ్జెట్ రూపొందించారని అన్నారు. యువనాయకుడు లోకేశ్ విద్యామంత్రి అయిన తర్వాత విద్యకు ప్రాముఖ్యత ఇచ్చి పెనుమార్పులు తీసుకొచ్చారని అన్నారు. అనంతరం శ్రీదుర్గాభోగేశ్వరంలో బండలాగుడు పోటీలను ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, గౌరు వెంకటరెడ్డి ప్రారంభించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మంచాలకట్ట శ్రీనివాసరెడ్డి, మాజీ జడ్పీటీసీ అనసూయమ్మ, సొసైటీ అధ్యక్షుడు దేశం సత్యనారాయణరెడ్డి, ఆలయ ఛైర్మన్ కంది శ్రీనివాసులు, తెదేపా కన్వీనర్ పంటా దిలీప్‌కుమార్‌రెడ్డి, నీటిసంఘం అధ్యక్షుడు ఈశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భోగేశ్వరంలో బండలాగుడు పోటీలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, వెంకటరెడ్డి

అహోబిలంలో కేరళవాసి మృతి

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అహోబిలంలో కేరళవాసి మృత్యువాతపడ్డారు. కేరళ రాష్ట్రం ఎర్నాకులం పట్టణానికి చెందిన మధు తంపన్(59) స్నేహితులతో కలిసి అహోబిలం దర్శనం వచ్చారు. దిగువ అహోబిలంలో ఆదివారం స్వామిని దర్శించుకుని వెళ్తుండగా గుండెపోటుతో కుప్పకూలిపోయారు. ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడి భార్య సరస్వతి ఫిర్యాదు మేరకు ఆళ్లగడ్డ గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేశారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్‌డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కం. ✆73821 14647.

HKMCFAP కర్నూలు పుల్లూరు స్టేజ్ (అన్నా క్యాంటీన్) ఆఫీసులో పనిచేయుటకు ఎగ్జిక్యూటివ్స్ (డిగ్రీ) & అనుభవం కల్గిన వంట మనిషి కావలెను. ✆ 81214 57873.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

JOBS

అదితి చిరుధాన్యాలు ప్రైlి॥ కర్నూలు నందు టెలికాలింగ్ చేయుటకు 1సం॥ Exp మహిళలు కావలెను. తెలుగు, హిందీ, ఇంగ్లీష్ మాట్లాడగలగాలి & కంప్యూటర్ ఆపరేటింగ్ తెలిసి ఉండాలి. 73868 74239.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీకి 10మంది మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్‌లీడర్స్, టెలికాలర్ కావలెను. తేజేశ్వర్‌రెడ్డి సెల్: 62811 96419, 94941 91951.

ఇంటర్, డిగ్రీ చదువుకున్న యువతీ, యువకులకు, గృహిణులకు గొప్ప అవకాశం. స్మార్ట్ ఫోన్‌తో మీ ఇంటి వద్ద చేస్తూ నెలకు 30 వేలు పైన సంపాదన. ✆89787 74595.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నంద్యాల

•నంద్యాల •నందికొట్కూరు •శ్రీశైలం •పాణ్యం

సమస్యలను పుర కమిషనర్ దృష్టికి తీసుకురండి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆత్మకూరు పురపాలక సంఘంలోని నెలకొన్న సమస్యలపై ప్రజలు నేరుగా స్పందించవచ్చు. మంగళవారం పురపాలక కమిషనరు అవుకు ఓబులేసుతో 'ఈనాడు' ఆధ్వర్యంలో 'ఫోన్ ఇన్' కార్యక్రమం నిర్వహిస్తోంది. మీ ప్రాంతం, కాలనీలో నెలకొన్న సమస్యలను కమిషనర్‌కు ఫోన్ ద్వారా తెలియజేయవచ్చు. మీరు తెలిపిన సమస్యలను పురపాలక కమిషనరు ఉద్యోగులు, కార్మికులకు సూచించి పరిష్కరిస్తారు.

◆ ఫోన్ నంబరు: 93988 02830
◆ తేదీ: 17.02.2026(మంగళవారం)
సమయం: ఉదయం 11 నుంచి 12 గంటలు

ప్రజలకు శుద్ధజలం అందించాలి

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలోని శుద్ధజల ప్లాంట్ల యజమానులు సురక్షితమైన నీటిని సరఫరా చేయాలని కమిషనరు అవుకు ఓబులేసు సూచించారు. సోమవారం పట్టణంలోని శుద్ధజల ప్లాంట్ల వద్దకు వెళ్లి నీటి శుద్ధీకరణ, పరిసరాల పరిశుభ్రత, ధరలను పరిశీలించారు. నీళ్ల పరీక్షల్లో లోపాలు బయటపడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏఈ షాహిద్‌బాషా పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) నందికొట్కూరు: 94403 61729, ఆత్మకూరు: 90149 09024, నంద్యాల: 98853 28120

ఆత్మకూరు పట్టణం, న్యూస్‌టుడే: ?: రంగమహల్ థియేటరు ప్రహరీ గోడను ఆనుకుని చెత్తాచెదారం, వ్యర్థాలు పేరుకుపోయాయి. దుర్వాసనతో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. -మురళి, స్థానికుడు.
✔: వ్యర్థాలు తొలగిస్తాం. -జీవన్, శానిటరీ ఇన్‌స్పెక్టరు.
?: ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న మురుగు కాల్వలో నీళ్లు నిల్వ ఉన్నాయి. దోమలతో రోగులు ఇబ్బంది పడుతున్నారు. - కిషోర్, రోగి బంధువు.
✔: మురుగు నీటిలో బ్లీచింగ్ పౌడరు చల్లుతాం. - ఓబులేసు, కమిషనరు.
నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని రైతునగర్‌లో, నౌమాన్‌నగర్‌లో కోతులతో ఇబ్బందులు పడుతున్నాం. చిన్న పిల్లలను గాయపరుస్తున్నాయి. - భూపాల్, స్థానికుడు..సలాంఖాన్, స్థానికుడు.
?: పట్టణంలోని ఎస్బీఐ కాలనీలో, గుడ్లపేటలో వీధి కుక్కల బెడద అధికమైంది. - శివకుమార్,వెంకట్ స్థానికులు.
?: నంద్యాల పట్టణంలోని గ్రాండ్‌నగర్‌లో కాల్వలు లేక మురుగుతో ఇబ్బందులు పడుతున్నాం. - మద్దిలేటి, స్థానికుడు
?: పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో, దోమల బెడద అధికమైంది. -సురేంద్ర, జనార్దన్ స్థానికులు
✔: త్వరలోనే కుక్కలను, కోతులను పట్టించి సమస్య పరిష్కరిస్తాం. దోమల మందు పిచికారి చేయిస్తాం - లక్ష్మీనారాయణ శర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

పుష్పపల్లకిపై మహానందీశుడు

మహానంది, న్యూస్‌టుడే: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వరస్వామివార్లకు సోమవారం రాత్రి పుష్ప పల్లకోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కామేశ్వరీదేవి అమ్మవారితో కలిసి సుందర రూపంలో ఉన్న మహానందీశ్వరస్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు.

భక్తులతో పోటెత్తిన హేమారెడ్డి మల్లమ్మ ఆలయం

శ్రీశైలం, న్యూస్‌టుడే: శ్రీశైలం మహాక్షేత్రంలో గోశాల వద్ద ఉన్న హేమారెడ్డి మల్లమ్మ ఆలయం సోమవారం భక్తులతో కిక్కిరిసింది. శ్రీస్వామి అమ్మవార్లను దర్శించుకున్న భక్తులు అధిక సంఖ్యలో మల్లమ్మ ఆలయాన్ని దర్శించుకుంటారు. మల్లమ్మ ఆలయం వద్ద ఐదురోజుల పాటు భక్తులకు పలువురు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

అంతరాయం లేకుండా సరఫరా

వేసవికి విద్యుత్తు శాఖ సన్నద్ధం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: వేసవిలో విద్యుత్తు వినియోగం గణనీయంగా పెరుగుతుంది. దీంతో తరచూ లోవోల్టేజీ, ఓవర్ లోడ్ సమస్యలతో విద్యుత్తు అంతరాయాలు ఏర్పడతాయి. ఈ వేసవిలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వేసవిలో వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్తు అధికారులు ముందుగానే చర్యలు చేపట్టారు. కొత్త లైన్లు, నియంత్రికలు ఏర్పాటు చేస్తున్నారు. విద్యుత్తు సమస్యలు తలెత్తిన పట్టణాల్లో 24 గంటల్లో, గ్రామాల్లో 48 గంటల్లో సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకున్నట్లు విద్యుత్తు అధికారులు తెలిపారు.

నంద్యాలలో నియంత్రికకు మరమ్మతులు చేస్తున్న విద్యుత్తు సిబ్బంది

కొత్త సబ్ స్టేషన్లు

నంద్యాల విద్యుత్తు డివిజన్ పరిధిలో నంద్యాలలో 220 కేవీ సబ్‌స్టేషన్ ఉంది. ఆళ్లగడ్డ, రుద్రవరంలలో 132 కేవీ సబ్ స్టేషన్లు ఉన్నాయి. 33/11 కేవీ సబ్ స్టేషన్లు 74 ఉన్నాయి. వీటి ద్వారా డివిజన్‌లోని వ్యవసాయ, గృహ, పరిశ్రమలు, ఇతర అవసరాలకు విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. వీటికి కూడా అదనపు లోడ్ సమస్య ఏర్పడుతోంది. అలాంటి కేంద్రాల్లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఉంటే సామర్థ్యాన్ని బట్టి మరొకటి ఏర్పాటు చేయడమా? లేదా సామర్థ్యం పెంచేలా చర్యలు చేపడుతున్నారు. నంద్యాల విద్యుత్తు డివిజన్ పరిధిలో నంద్యాల నూనెపల్లె మార్కెట్ యార్డు, పీవీ నగర్, పెద్దకంబులూరు, కోవెలకుంట్ల, పాంపల్లెల్లో ఉప విద్యుత్తు కేంద్రాలకు ప్రతిపాదనలు పంపారు. త్వరలోనే వీటిని ఏర్పాటు చేయనున్నారు.

రోజుకు 4.5 మిలియన్ యూనిట్ల వినియోగం

నంద్యాల డివిజన్‌లో వ్యవసాయ, గృహ, వాణిజ్య, పరిశ్రమలు, నీటి పథకాలు తదితరాలు కలిపి 4,65,422 సర్వీసులు ఉన్నాయి. 40,272 నియంత్రికలు ఉన్నాయి. 33 కేవీ లైన్లు 605 కి.మీ., 11 కేవీ 6 వేల కి.మీ., ఎల్‌టీ 9 వేల కి.మీ. మేర ఉన్నాయి. వీటి నుంచి సరఫరా చేసేందుకు రోజుకు 4.5 మిలియన్ యూనిట్ల విద్యుత్తు అవసరం అవుతోంది. ఈ విద్యుత్తును సబ్‌స్టేషన్ల వారీగా పంపిణీ చేస్తున్నారు.

కొత్త లైన్లు, నియంత్రికల ఏర్పాటు

గతేడాది చోటు చేసుకున్న విద్యుత్తు సమస్యలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టి సిబ్బందిని అప్రమత్తం చేశారు. డివిజన్‌లో ఇటీవల 1,467 విద్యుత్తు నియంత్రికలు ఏర్పాటు చేశారు. 33 కేవీ లైన్లు 30.5 కి.మీ., 11 కేవీ. వైర్లు 959 కి.మీ., ఎల్‌టీ 338 కి.మీ. మేర కొత్త లైన్లను ఏర్పాటు చేశారు. వీటి వల్ల విద్యుత్తు అంతరాయాలు, లోవోల్టేజీ, ఓవర్ లోడ్ సమస్యలు తగ్గనున్నాయి.

సమస్యలు తలెత్తకుండా.. - శ్రీనివాసుల రెడ్డి, విద్యుత్తు శాఖ ఈఈ, నంద్యాల

నంద్యాల విద్యుత్తు డివిజన్ పరిధిలో వేసవి కాలంలో వినియోగదారులకు సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నాం. ఓవర్‌లోడ్ ఉన్న ప్రాంతాలు గుర్తించి అక్కడ కొత్త నియంత్రికలు ఏర్పాటు చేస్తున్నాం. త్వరలో 5 కొత్త సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయనున్నాం. గ్రామాల్లో నీటి బోర్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి వెంటనే కనెక్షన్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు తెలియజేశాం.

గుండ్ల బ్రహ్మేశ్వర ఆలయ మార్గంలో భోజనం చేస్తున్న భక్తులు

నల్లమల అడవిలో అన్నదానం

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: నల్లమల దట్టమైన అడవి ప్రాంతంలో వెలసిన గుండ్ల బ్రహ్మేశ్వర ఆలయానికి వెళ్లి తిరిగి వచ్చే భక్తులకు నారాయణాపురం గ్రామానికి చెందిన నీటి సంఘం ఛైర్మన్ పాలశంకర్, నడిపినేని కిట్టు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి తండ్రి వెంగళరెడ్డి జ్ఞాపకార్థం ఏటా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దట్టమైన అడవిలో కాలినడకన వెళ్లే భక్తులకు అన్నదానం చేయడం ఎంతో ఉపయోగకరంగా ఉందని పలువురు అభినందించారు.

సంక్షిప్త సమాచారం

మహానంది, న్యూస్‌టుడే: మహానందిలో పుణ్యస్నానాలు చేస్తున్న క్రమంలో ఒక యువతి పట్ల మద్యం మత్తులో అసభ్యకరంగా ప్రవర్తించిన యువకుడిని యువతి బంధువులు, భక్తులు దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లో అప్పగించారు.

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: రంజాన్ సందర్భంగా ఈనెల 18వ తేదీ నుంచి నెల రోజుల పాటు ఉచిత వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎముకల, కీళ్ల వైద్య నిపుణులు డా. మహ్మద్ రఫీ తెలిపారు.

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఏపీ ఇరిగేషన్ ఇంజినీర్ల జెడ్4 అసోసియేషన్ అధ్యక్షులుగా బి. వెంకటేశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎంసీ. రఘు చరణ్, ఉపాధ్యక్షునిగా ఎంకే. సుష్మ, కోశాధికారిగా బి. ప్రవీణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శిగా జి. వేణుగోపాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని రైల్వేస్టేషన్ నుంచి నూనెపల్లె వెళ్లే రహదారిలో ఉన్న సమాధుల తోటలో భూస్థాపనకు అనుమతులు ఇవ్వాలని నంద్యాల ఆర్సీఎం చర్చి ప్యారిస్ ప్రీస్ట్ రెవరెండ్ ఫాదర్ జోసెఫ్ మంత్రి ఫరూఖ్‌ను కోరారు.

గడివేముల, న్యూస్‌టుడే: గడివేముల నంద్యాల రహదారిలో నందికొట్కూరు వైపు వెళుతున్న బస్సు మొరాయించింది. గ్రంధివేముల గ్రామంలో బస్సు నిలిచిపోయింది.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: రహదారిని ఆక్రమించుకోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని చర్యలు తీసుకోవాలని ఆర్డీవో కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు మాలమహానాడు నాయకులు దేవదత్తు, వెంకటాద్రి తెలిపారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో మద్యం తాగి ఒక వ్యక్తి హల్‌చల్ చేయడంతో పాణ్యం పోలీసు స్టేషన్‌కు తరలించారు. ప్రయాణికుడి పరీక్షించి మద్యం తాగినట్లు గుర్తించారు.

వైభవం.. ఆది దంపతుల కల్యాణం

నంద్యాలలో ప్రత్యేక అలంకారంలో నాగలింగేశ్వరస్వామి

కల్యాణ వేదికపై పార్వతీపరమేశ్వర్లు

శ్రీదుర్గాభోగేశ్వరునికి కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

రథోత్సవాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, తెదేపా మండల కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని శివాలయాల్లో శివరాత్రి సందర్భంగా లింగోద్భవం అనంతరం స్వామిఅమ్మవార్ల కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఓంకారం, శివనంది, క్రిష్ణనంది శైవ క్షేత్రాల్లో భక్తులు పోటెత్తారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడంతో ఆలయాలు కళకళలాడాయి.

ఓంకారంలో నందివాహనంపై స్వామి

భక్తులతో కళకళలాడుతున్న ఓంకార క్షేత్రం

దిమ్మెకు పగుళ్లు.. పడితే గుబులే

నంద్యాల పట్టణం నూనెపల్లె మారుతీ కాలనీలో విద్యుత్తు నియంత్రికల దిమ్మెకు పగుళ్లు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ఈ దిమ్మెపై రెండు నియంత్రికలు ఏర్పాటు చేశారు. వీటి సమీపంలో అంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల ఉన్నాయి. దిమ్మె కూలితే పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు భయపడుతున్నారు. విద్యుత్తు అధికారులు చర్యలు చేపట్టి దిమ్మెకు మరమ్మతులు చేయించి, చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

పూడిక తొలగదు... మురుగు కదలదు

నంద్యాల పట్టణంలోని గాంధీచౌక్‌లో కాల్వల నిర్వహణ అధ్వానంగా మారింది. చాలా చోట్ల కాల్వలపై సిమెంటు దిమ్మెలు, బండలు వేసుకొని ఆక్రమించారు. దీంతో పురపాలక సిబ్బంది మురుగును శుభ్రం చేసేందుకు ఇబ్బంది పడుతున్నారు. వాటిని తొలగించాల్సిన పట్టణ ప్రణాళికాధికారులు అటువైపే చూడడం లేదు. కాల్వల్లో వ్యర్థాలు, ప్లాస్టిక్ కవర్లు నిండిపోయాయి. నెలల తరబడి కాల్వలు శుభ్రం చేయకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు -న్యూస్‌టుడే, నంద్యాల గాంధీచౌక్

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: కరాటే పోటీల్లో విద్యార్థులు ప్రతిభ చూపారు. సోమవారం స్థానిక శ్రీశైలం హైస్కూల్ ఆవరణలో షిటో కై కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి షిహాన్ షేక్ నూర్ బాషా ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు. 120 మంది విద్యార్థులు పాల్గొన్న ఈ పోటీల్లో 55 మంది పసుపు బెల్ట్, 45 మంది ఆరెంజ్ బెల్ట్, ఐదుగురు గ్రీన్ బెల్ట్, ఇద్దరు బ్లూ బెల్ట్, ముగ్గురు బ్రౌన్ బెల్ట్‌లు సాధించారు. బ్లాక్ బెల్ట్‌లను మహ్మద్ జునైద్, దినేష్‌లు సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్ట్‌లను, ప్రశంసా పత్రాలను ఏపీ కరాటే అసోసియేషన్ ఉపాధ్యక్షులు సోమశేఖరరెడ్డి, ఏపీ కై కరాటే అసోసియేషన్ అధ్యక్షులు షిహాన్ ఆరిఫ్ హుస్సేన్, ఏపీ చీఫ్ టెక్నికల్ కమిషన్ మాస్టర్ ఫయాజ్‌లు అందజేశారు.

బెల్టులు అందుకున్న విద్యార్థులు

కాలనీల్లోని సమస్యలను పరిష్కరిస్తాం

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణంలోని పలు వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని పురపాలక కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు. పట్టణంలోని జగజ్జననినగర్, పార్కురోడ్డు, కోటవీధి, శ్రీనివాసనగర్, కలెక్టర్ కార్యాలయం తదితర ప్రాంతాల్లో సోమవారం ఆయన పర్యటించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మురళీధర్, శివప్రసాద్‌రెడ్డి, ఆర్ఐ విక్రమ్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

కృష్ణనందిలో బండలాగుడు పోటీలు

క్రిష్ణనంది(బండిఆత్మకూరు), న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా కృష్ణనందిలో సోమవారం రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలను శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యుడు, తెదేపా నేత భరద్వాజశర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలను తెదేపా మండల అధ్యక్షుడు లాయర్ కృష్ణారెడ్డి ప్రారంభించారు. పోటీల్లో కడపజిల్లా దాసరిపల్లెకు చెందిన వీరతేజరెడ్డి వృషభాలు ప్రథమ స్థానంలో నిలిచినట్లు నిర్వాహకులు వెంగళరెడ్డిపేట శ్రీను, చలమయ్య, టి. శ్రీనివాసులు తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులను ఆదుకోండి

నందికొట్కూరు, న్యూస్‌టుడే: పురపాలకలో పనిచేస్తున్న పారిశుద్ధ్యం కార్మికులను ఆదుకోవాలని సీపీఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గిత్తా జయసూర్యకు వినతి పత్రం అందజేశారు. నాయకులు నరసింహులు, మజీద్‌మియ్యా, అశోక్‌కుమార్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

నంద్యాల కవికి సన్మానం

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: కవి, రచయిత కొప్పుల ప్రసాద్‌ను రాయల భువన విజయం సాహిత్యవేదిక, శ్రీకృష్ణ దేవరాయల ఫౌండేషన్ వారు సత్కరించారు. శ్రీకృష్ణ దేవరాయల జయంతిని పురస్కరించుకుని మైదుకూరు నియోజకవర్గ పరిధిలోని బ్రహ్మంగారి మఠం అచలనంద ఆశ్రమంలో రాయల జాతీయ మహాకవి సమ్మేళనాన్ని సోమవారం నిర్వహించారు. ప్రసాద్ కవితగానం చేశారు. ఈ సందర్భంగా ఆయనను రంగనాయకులు, బోల్లు రాంమోహన్, తదితరులు సన్మానించినట్లు తెలిపారు.

అటవీ అధికారిని బదిలీ చేయడం అన్యాయం

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: శ్రీశైలం దేవస్థానం అధికారుల తప్పిదానికి అటవీశాఖ ఉన్నతాధికారి విజయ్‌కుమార్‌ను బదిలీ చేయడం అన్యాయమని ప్రజా సంఘాల నాయకులు సాంబశివుడు, మున్నా అన్నారు. నంద్యాల కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం ఆందోళన చేపట్టారు. డీఆర్వో రామునాయక్‌ను కలిసి వారు వినతి పత్రం అందజేశారు. శ్రీశైలంకు పాదయాత్రగా వెళ్లే భక్తులను అడవిలో ఇబ్బందులకు గురి చేస్తున్నారనే సాకుతో బదిలీ వేటు వేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. ప్రసాద్, కరీం, సాహెబ్, చంద్రశేఖర్, జీవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కరెంటోళ్ల జనబాట

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: నంద్యాల విద్యుత్తు డివిజన్ పరిధిలో మంగళవారం విద్యుత్తు అధికారులు కరెంటోళ్ల జనబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యుత్తు శాఖ ఈఈ శ్రీనివాసుల రెడ్డి పేర్కొన్నారు. అధికారులు వినియోగదారుల ఇళ్ల వద్దకు వచ్చి సమస్యలు క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తారని తెలిపారు.

స్నేక్ క్యాచర్‌ను కాటేసిన పాము

నాగుపామును పట్టుకున్న చంద్రమోహన్

మహానంది, న్యూస్‌టుడే: మహానందిలో సోమవారం ఉదయం వినాయక విగ్రహాల పరిసరాల్లో నాగుపాము ఉన్నట్లు భక్తులు గుర్తించారు. స్నేక్ క్యాచర్ చంద్రమోహన్ వచ్చి పామును పట్టి సంచిలో వేసే క్రమంలో అతన్ని కాటేసింది. తక్షణం మహానందిలోని వైద్యశిబిరంలో ప్రథమ చికిత్స చేశారు. అనంతరం 108 వాహనంలో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

శ్రీశైల నీటిమట్టం 869.10 అడుగులు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే : శ్రీశైలం జలాశయం నీటిమట్టం సోమవారం ఉదయం 6 గంటల సమయానికి 869.10 అడుగులు, నీటినిల్వ 137.9335 టీఎంసీలుగా నమోదైంది. శ్రీశైలం కుడి, ఎడమ గట్టు జలవిద్యుత్తు కేంద్రాల్లో విద్యుదుత్పత్తి చేస్తూ 44,112 క్యూసెక్కులను నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు.

అల్లూరులో రచయిత శ్రీనివాస్ అంత్యక్రియలు

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: యూట్యూబర్, రచయిత, సాహిత్య పరిశోధకుడు బొగ్గుల శ్రీనివాస్(48) అంత్యక్రియలు సోమవారం స్వగ్రామం నందికొట్కూరు మండలంలోని అల్లూరు గ్రామంలో జరిగాయి. ఖమ్మం జిల్లా కుసుమంచి మండలంలోని పాలేరు జలాశయంలోకి దూసుకెళ్లిన కారులో శ్రీనివాసు మృతదేహాన్ని గుర్తించారు. అక్కడే శవపరీక్ష నిర్వహించి అల్లూరుకు తీసుకొచ్చి అంత్యక్రియలు నిర్వహించారు. ఎమ్మెల్యే గిత్తా జయసూర్య, పలువురు రచయితలు శ్రీనివాస్ మృతదేహానికి నివాళులర్పించారు.

అపోలో హాస్పిటల్స్ హైదరాబాద్ ప్రఖ్యాత ఆర్థోపెడిక్ వైద్య నిపుణులచే ఇప్పుడు కర్నూలు & నంద్యాలలో
Apollo HOSPITALS HYDERABAD
ఆర్థోపెడిక్ క్లినిక్
18 ఫిబ్రవరి 2026
అపోలో మెడికల్ సెంటర్, ఎన్. ఆర్. పేట, కర్నూలు.
10 am - 3 pm
ఈ సమస్యలు ఏమైనా ఉన్నట్లైతే డాక్టర్ గారిని సంప్రదించండి.
డా. పెరెడ్డి సోమశేఖర్ రెడ్డి
Sr కన్సల్టెంట్ - ఆర్థోపెడిక్ సర్జన్
MBBS, MS (Ortho), M.Ch (Ortho), Fellow Arthroplasty (Joint Replacement Surg.)
• భుజం నొప్పి • మోకాలి నొప్పి • వెన్నుపూస నొప్పి • మోకాళ్లు, తుంటి కీళ్ళ మార్పిడి • స్పైన్ సర్జరీ
• ఫ్రాక్చర్స్ • జాయింట్ రీప్లేస్మెంట్ • ఆర్థోస్కోపిక్ లిగమెంట్ • అన్నిరకాల జాయింట్, ట్రామా సంబంధిత వ్యాధులు
అపాయింట్మెంట్ కొరకు: +91 9030 213 838

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మెయిన్ బ్రాంచి-0883, శ్రీనివాస సెంటర్, నంద్యాల టౌన్ & జిల్లా.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

అనుబంధం-IVA (రూల్ 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన అధీకృత అధికారిచే లాంఛనప్రాయ స్వాధీనంలోకి తీసుకోబడినదని, రుణగ్రహీత: దూదేకుల క్రాంతి కుమార్, తండ్రి: డి.బాల హుస్సేన్, 1) హెచ్.నెం.29-215-19, వివేకానంద నగర్, నంద్యాల టౌన్ & జిల్లా-518501. 2) సర్వే నెం.240/2, రైతు నగర్ (జి.పి.), నూనేపల్లి, నంద్యాల టౌన్ & జిల్లా వారి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.76,97,605/- + రూ.1,41,522/- రూ.78,39,127/- (డెబ్బై ఎనిమిది లక్షల ముప్పై తొమ్మిది వేల నూట ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) + 07.03.2025 నుండి వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలగునవి రాబట్టుకొనుటకు సదరు ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 23.03.2026న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు/ గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

లోన్ అకౌంట్ నెం.		
37588588599 HL 37592014935 Top-up	డిమాండ్ నోటీసు తేది	: 07-03-2025
	డిమాండ్ నోటీసు పత్రికా ప్రచురణ	: 13-03-2025
	స్వాధీనతా ప్రకటన తేది	: 14-05-2025
	స్వాధీనతా ప్రకటన పత్రికా ప్రచురణ	: 20-05-2025

స్థిరాస్తుల వివరణ, రిజర్వుధర, డిపాజిట్ చేయవలసిన బయానా, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం మరియు వేలం తేది మరియు సమయాలు దిగువ తెలియచేయబడినవి.

రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.1169/2015, తేది.19.02.2015, శ్రీ దూదేకుల క్రాంతి కుమార్, తండ్రి: డి.బాల హుస్సేన్‌కి చెందిన ఆస్తి. నంద్యాల జిల్లా యొక్క ఆర్‌డి మరియు యస్ఆర్‌డి, నంద్యాల టౌన్ మరియు మండలం, నూనేపల్లి ఏరియా, రైతునగర్ గ్రామపంచాయతీ లిమిట్స్, సర్వే నెం.240/2పైకి నందు విస్తీర్ణం: య॥ 0.5 సెంట్లు 880 లింకులు లేదా 285 చ॥గ॥ విస్తీర్ణము మరియు అందులో నిర్మించిన ఇంటికి సంబంధించిన యావదాస్తి. కొలతలు: తూర్పు-పడమర ఉత్తర దిశలో: 57 అ॥; తూర్పు-పడమర దక్షిణ దిశలో: 52 అ॥; ఉత్తరం-దక్షిణం తూర్పు దిశలో: 50 అ॥; ఉత్తరం-దక్షిణం పడమర దిశలో: 44 అ॥. దీనికి హద్దులు: తూర్పు: 30 అ॥ రోడ్డు; పడమర: వాసవి వైశ్య హాస్టల్ యొక్క స్థలము; ఉత్తరం: వెండార్ యొక్క స్థలము; దక్షిణం: బచ్చు రాజేశ్వర రెడ్డి యొక్క స్థలము.

రిజర్వు ధర : రూ.1,02,47,000/-, బయానా: రూ.10,24,700/-, బిడ్ ఇంక్రిమెంట్: రూ.10,000/-
వేలం తేదీ: 23-03-2026, వేలం సమయం: ఉ. 11.00 గం. నుండి ఉ. గం. 11.30 ని.లకు ప్రతి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో

బిడ్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ : 21-03-2026న సా. 5.00 గం. వరకు
ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం : 12-02-2026 నుండి 21-03-2026 వరకు ఉ. 10.00 గం. మరియు సా. 5.00 గం. మధ్య ముందస్తు అపాయింట్‌మెంట్‌తో

1) అధీకృత అధికారి పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు ఏ ఆస్తిపైనా తాకట్టు రుణభారాలు లేవు. అయితే కాగోరు బిడ్డర్లు వేలమునకు ఉంచబడిన ఆస్తి యొక్క తాకట్టు రుణభారాలు, టైటిల్ మరియు ఆస్తిని ప్రభావితం చేయు క్లెయిమ్‌లు/ హక్కులు/ బకాయిలకు సంబంధించి తమ బిడ్ దాఖలు చేయుటకు ముందు తమ స్వంత స్వతంత్ర విచారణలు జరుపుకోవలెను. ఇ-వేలం ప్రకటన బ్యాంకు తరపున ఎటువంటి నిబద్ధతను లేదా ప్రాతినిధ్యాన్ని కల్పించదు మరియు కల్పించినట్లు భావించరాదు. ఆస్తి బ్యాంకునకు తెలిసిన లేదా తెలియని ప్రస్తుత మరియు భవిష్యత్ తాకట్టు రుణభారాలతో విక్రయించబడుతుంది. ఏ మూడవ పార్టీ క్లెయిమ్‌లు/ హక్కులు/ బకాయిలకు ఏ రూపంలోను అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్ బాధ్యత వహించరు.
2) ఆసక్తిగల కొనుగోలుదారులు/బిడ్డర్లు బయానా మొత్తాన్ని ఏదేని జాతీయ లేదా షెడ్యూల్డ్ బ్యాంక్‌లో తీసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్-0883, శ్రీనివాస సెంటర్, నంద్యాల టౌన్ మరియు జిల్లా పేరున డిమాండ్ డ్రాఫ్ట్/ పే ఆర్డర్ ద్వారా డిపాజిట్ చేయవలెను.
3) ఏవేని స్పష్టీకరణలు లేదా అమ్మకం యొక్క ఇతర నిబంధనలకు సంబంధించి తదుపరి వివరాల కోసం కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్-0883, శ్రీనివాస సెంటర్, నంద్యాల టౌన్ మరియు జిల్లా వారిని సంప్రదించగలరు. బిడ్డర్లు బ్యాంక్ అప్రూవ్డ్ రిజల్యూషన్ ఏజెంట్ వాసు అసోసియేట్స్ వారిని సెల్ నెం.+ 91- 9705525322, 9666770744, CM 7019178211పై కూడా సంప్రదించవచ్చును మరియు బ్యాంక్ అప్రూవ్డ్ సర్వీస్ ప్రొవైడర్ M/s.C1 India Pvt.Ltd., C-104, సెక్టార్-II, నోయిడా, యు.పి. వారిని వెబ్ పోర్టల్: https://www.bankeauctions.com, ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com వద్ద కూడా ఇ-వేలం తేదీకి ముందు సంప్రదించవచ్చును.
4) అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్: https://www.bankeauctions.com లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.
5) గమనిక: ఇ-వేలం తేదీ లోగా బకాయిలను పూర్తిగా తిరిగి చెల్లించనట్లయితే పైన తెలిపిన తేదీన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు లోన్ యొక్క రుణగ్రహీత / గ్యారంటార్లకు కూడా ఇది నోటీస్‌గా ఉంటుంది.
6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నిర్దేశించిన నియమాలు/ నిబంధనలకు లోబడి అమ్మకం జరుగుతుంది.

ప్రదేశం: నంద్యాల
తేది: 11-02-2026
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
మెయిన్ బ్రాంచి-0883, శ్రీనివాస సెంటర్, నంద్యాల టౌన్ & జిల్లా.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

అనుబంధం-IVA (రూల్ 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) కు నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించిన స్థిరాస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన అధీకృత అధికారిచే లాంఛనప్రాయ స్వాధీనంలోకి తీసుకోబడినదని, రుణగ్రహీత: గిరిబోయిన శివ, తండ్రి: పెద్ద లింగమయ్య, డి.నెం.5-164-1A, సుంకులమ్మ స్ట్రీట్, నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా. & డి.నెం.5-76, సుంకులమ్మ స్ట్రీట్, నంద్యాల టౌన్, నంద్యాల జిల్లా వారి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.76,97,605/- + రూ.1,41,522/- రూ.78,39,127/- (డెబ్బై ఎనిమిది లక్షల ముప్పై తొమ్మిది వేల నూట ఇరవై ఏడు రూపాయలు మాత్రమే) + 07.03.2025 నుండి వడ్డీతో పాటు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు మొదలగునవి రాబట్టుకొనుటకు సదరు ఆస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే", "ఉన్నది ఉన్నట్లుగా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 02.03.2026 న విక్రయించబడునని సాధారణ ప్రజలకు మరియు ముఖ్యంగా రుణగ్రహీత(ల)కు/ గ్యారంటార్(ల)కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

లోన్ అకౌంట్ నెం.		
38877417118 HL , 40097381585 TOP-UP, 41326227994 TOP-UP	డిమాండ్ నోటీసు తేది	: 04-12-2024
	డిమాండ్ నోటీసు పత్రికా ప్రచురణ	: 10-12-2024
	స్వాధీనతా ప్రకటన తేది	: 11-02-2025
	స్వాధీనతా ప్రకటన పత్రికా ప్రచురణ	: 16-02-2025

స్థిరాస్తుల వివరణ, రిజర్వుధర, డిపాజిట్ చేయవలసిన బయానా, బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం మరియు వేలం తేది మరియు సమయాలు దిగువ తెలియచేయబడినవి.

రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.178/2019, తేది.07-01-2019, గిరిబోయిన శివ, తండ్రి: పెద్ద లింగమయ్య చెంది ఉంది, నంద్యాల యొక్క ఆర్.డి. మరియు నంద్యాల యస్ఆర్‌డి, నంద్యాల టౌన్ మరియు మండలం, సుంకులమ్మ స్ట్రీట్ ఏరియా, సర్వే నెం.888/పి1, డి.నెం.5-164-1 A నందు 47.5 చ॥గ॥ విస్తీర్ణము మరియు అందులో నిర్మించిన ఇంటికి సంబంధించిన యావదాస్తి. కొలతలు: తూర్పు-పడమర: 14.25 అ॥; ఉత్తరం-దక్షిణం: 30 అ॥. దీనికి హద్దులు: తూర్పు: ఇదే సర్వే నెంబరులో యస్.భరత్ కుమార్ యొక్క ఖాళీస్థలము మరియు ఓజ నాగన్న మరియు ఇతరుల యొక్క ఇల్లు; పడమర: మలిపెద్ది సుబ్బరామయ్య యొక్క ఇల్లు మరియు ఇతరులు; ఉత్తరం: రోడ్డు; దక్షిణం: టీక శ్రీనివాసులు యొక్క ఇల్లు మరియు ఇతరులు.

రిజర్వు ధర : రూ.40,00,000/-, బయానా: రూ.4,00,000/-, బిడ్ ఇంక్రిమెంట్: రూ.10,000/-
వేలం తేదీ: 02.03.2026, వేలం సమయం: ఉ. 11.00 గం. నుండి ఉ. గం. 11.30 ని.లకు ప్రతి 5 నిమిషాల అపరిమిత పొడిగింపులతో

బిడ్ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ : 27.02.2026న సా. 5.00 గం. వరకు
ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం : 13-02-2026 నుండి 27-02-2026 వరకు ఉ. 10.00 గం. మరియు సా. 5.00 గం. మధ్య ముందస్తు అపాయింట్‌మెంట్‌తో

1) అధీకృత అధికారి పరిజ్ఞానం మరియు సమాచారం మేరకు ఏ ఆస్తిపైనా తాకట్టు రుణభారాలు లేవు. అయితే కాగోరు బిడ్డర్లు వేలమునకు ఉంచబడిన ఆస్తి యొక్క తాకట్టు రుణభారాలు, టైటిల్ మరియు ఆస్తిని ప్రభావితం చేయు క్లెయిమ్‌లు/ హక్కులు/ బకాయిలకు సంబంధించి తమ బిడ్ దాఖలు చేయుటకు ముందు తమ స్వంత స్వతంత్ర విచారణలు జరుపుకోవలెను. ఇ-వేలం ప్రకటన బ్యాంకు తరపున ఎటువంటి నిబద్ధతను లేదా ప్రాతినిధ్యాన్ని కల్పించదు మరియు కల్పించినట్లు భావించరాదు. ఆస్తి బ్యాంకునకు తెలిసిన లేదా తెలియని ప్రస్తుత మరియు భవిష్యత్ తాకట్టు రుణభారాలతో విక్రయించబడుతుంది. ఏ మూడవ పార్టీ క్లెయిమ్‌లు/ హక్కులు/ బకాయిలకు ఏ రూపంలోను అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్ బాధ్యత వహించరు.
2) ఆసక్తిగల కొనుగోలుదారులు/బిడ్డర్లు బయానా మొత్తాన్ని ఏదేని జాతీయ లేదా షెడ్యూల్డ్ బ్యాంక్‌లో తీసిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్-0883, శ్రీనివాస సెంటర్, నంద్యాల టౌన్ మరియు జిల్లా పేరున డిమాండ్ డ్రాఫ్ట్/ పే ఆర్డర్ ద్వారా డిపాజిట్ చేయవలెను.
3) ఏవేని స్పష్టీకరణలు లేదా అమ్మకం యొక్క ఇతర నిబంధనలకు సంబంధించి తదుపరి వివరాల కోసం కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెయిన్ బ్రాంచ్-0883, శ్రీనివాస సెంటర్, నంద్యాల టౌన్ మరియు జిల్లా వారిని సంప్రదించగలరు. బిడ్డర్లు బ్యాంక్ అప్రూవ్డ్ రిజల్యూషన్ ఏజెంట్ వాసు అసోసియేట్స్ వారిని సెల్ నెం.+ 91- 9705525322, 9666770744, CM 7019178211పై కూడా సంప్రదించవచ్చును మరియు బ్యాంక్ అప్రూవ్డ్ సర్వీస్ ప్రొవైడర్ M/s.C1 India Pvt.Ltd., C-104, సెక్టార్-II, నోయిడా, యు.పి. వారిని వెబ్ పోర్టల్: https://www.bankeauctions.com, ఇ-మెయిల్ ఐడి: support@bankeauctions.com వద్ద కూడా ఇ-వేలం తేదీకి ముందు సంప్రదించవచ్చును.
4) అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కోసం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వెబ్‌సైట్: https://www.bankeauctions.com లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.
5) గమనిక: ఇ-వేలం తేదీ లోగా బకాయిలను పూర్తిగా తిరిగి చెల్లించనట్లయితే పైన తెలిపిన తేదీన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహణ గురించి సదరు లోన్ యొక్క రుణగ్రహీత / గ్యారంటార్లకు కూడా ఇది నోటీస్‌గా ఉంటుంది.
6) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నిర్దేశించిన నియమాలు/ నిబంధనలకు లోబడి అమ్మకం జరుగుతుంది.

ప్రదేశం: నంద్యాల
తేది: 13.02.2026
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోట్ల

రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా బడ్జెట్

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: విజన్ 2047ను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారని, ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం బడ్జెట్‌ను రూపొందించినట్లు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలను బలోపేతం చేసే విధంగా బడ్జెట్ ఉందన్నారు. పేద వారి సొంతింటి కల నెరవేర్చాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు విజన్ ఉన్న మంత్రి అని, 2047 లక్ష్యంగా ఆయన ముందడుగు వేస్తున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో ముందడుగు వేస్తోందన్నారు. కార్యక్రమంలో టీఈ పెద్దకేశవయ్యగౌడ్, సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీరాములు, తెదేపా మండల, పట్టణశాఖ అధ్యక్షులు దశరథరామిరెడ్డి, టీఈ రాఘవేంద్రగౌడ్ పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం

శిరివెళ్ల: చిన్నారులకు సూచనలిస్తున్న డా.దేవసాగర్

శిరివెళ్ల, న్యూస్‌టుడే: చిన్నారులు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో అనారోగ్య సమస్యలు దరి చేరవని నులిపురుగుల నివారణ కార్యక్రమం ప్రోగ్రామింగ్ జిల్లా అధికారి డా. దేవసాగర్ పేర్కొన్నారు. శిరివెళ్ల, గోవిందపల్లె గ్రామాల్లో పలు అంగన్‌వాడీ కేంద్రాలను సోమవారం ఆయన పరిశీలించారు. అనంతరం అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, వైద్యఆరోగ్య సిబ్బంది, అధికారులతో సమావేశమై ఈనెల 17న నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందిస్తారన్నారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంపీడీవో ఫజుల్‌రహిమాన్, కమిషనర్ హరిప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో డాక్టర్ తస్లీమాతో కలిసి ఈనెల 17న జరిగే జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని జయప్రదం చేయాలని కోరుతూ గోడపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు తప్పనిసరిగా నులిపురుగు నివారణ మాత్రలు వేయించాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతపై పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు నులిపురుగుల మాత్రలను వేస్తారని, తప్పనిసరిగా వేయించాలని తెలిపారు. కార్యక్రమంలో ఉప తహసీల్దార్ మారుతి, డిప్యూటీ ఎంపీడీవో మహేశ్వరరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజశేఖర్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణాల గొంతెండుతోంది

★ తాగునీటి కష్టాలు షురూ

డోన్ పట్టణం, బేతంచెర్ల, న్యూస్‌టుడే: పట్టణాల్లో తాగునీటి కష్టాలు ప్రారంభమయ్యాయి. వేసవి ఆరంభానికి ముందే తాగునీటి సమస్య తీవ్రమవుతోంది. ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో గుక్కెడు నీటి కోసం జనం నానాపాట్లు పడుతున్నారు. వీధుల్లోని ప్రజలు దాహార్తి తీర్చుకునేందుకు పరితపిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో నీటి గొట్టాల ఏర్పాటుకు నోచుకోకపోవడంతో కుళాయి కనెక్షన్లు తీసుకోలేని పరిస్థితి ఏర్పడింది. తాగునీటి సమస్య పరిష్కరించాలని పుర ప్రజలు కోరుతున్నారు.

వైఎస్సార్ నగర్‌లో ట్యాంకరు వద్ద నీటిని పట్టుకుంటున్న కాలనీ వాసులు

సమస్య ఎక్కడెక్కడంటే..

● వైఎస్సార్ నగర్, కోట్ల విజయభాస్కరరెడ్డినగర్, ఆర్టీసీ కాలనీ, కోట్ల సుజాతమ్మనగర్, నల్లగుట్ట, శ్రీరామానగర్, కృష్ణానగర్‌లో కొంత భాగం, కొత్త ఇందిరానగర్, కల్యాణి లేఅవుట్, చిగురుమానుపేట తదితర కాలనీల్లోని పలు ప్రాంతాల్లో నీటి సమస్య నెలకొనడంతో ప్రజలు పడుతున్నారు. ట్యాంకరు వస్తే కాని దాహార్తి తీర్చుకోలేని పరిస్థితి దాపురించిందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● జీడీపీ నీటి గొట్టాలకు లీకేజీలు ఏర్పడితే పట్టణంతో పాటు శివారు ప్రాంతాలకు నీటి సమస్య మరింత జటిలమవుతోంది. మున్సిపాలిటీకి రెండు ట్యాంకర్లు ఉన్నా.. ఒకటే పని చేస్తోంది. మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

బేతంచెర్ల నగర పంచాయతీలో..

● బేతంచెర్ల పట్టణంలో వేసవి రాకముందే పలు కాలనీల్లో తాగునీటి సమస్య వేధిస్తోంది. పట్టణంలోని అల్లాబకాష్ దర్గా వెనుక కాలనీ, అగ్రికల్చర్ కార్యాలయం వీధి, సుబ్బారెడ్డినగర్, ఎన్‌జీవో కాలనీ, తహసీల్దార్ కార్యాలయం పరిసర కాలనీల్లో తాగునీటి సమస్య వేధిస్తోందని ప్రజలు వాపోతున్నారు. గతంలో రెండు లేదా మూడు రోజులకోసారి కుళాయిలకు నీళ్లు వచ్చేవని, ప్రస్తుతం నాలుగైదు రోజులకోసారి కుళాయిలకు నీళ్లు వస్తున్నాయని ఆయా కాలనీవాసులు పేర్కొంటున్నారు.

● కొన్ని వీధుల్లో నీరు వృథా చేస్తున్నా పట్టించుకున్న నాథుడే కరవయ్యారని, వృథా నీటిని అరికట్టాలని కోరుతున్నారు. పట్టణంలోని కొత్తబస్టాండు నుంచి పాతబస్టాండు వరకు ప్రధాన రహదారి పక్కన నిత్యం గొరుకల్లు గొట్టాలు లీకేజీకి గురవుతున్నాయని, వాటర్ గ్రిడ్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అధికారులు చర్యలు తీసుకోవాలి

- మహాదేవి, వైఎస్సార్ నగర్, డోన్

మా కాలనీలో కుళాయి పైపులైన్ ఏర్పాటు చేయలేదు. ఇక్కడ 20 ఏళ్ల నుంచి నివాసం ఉంటున్నాం. కనీసం చేతి పంపులు కూడా లేవు. మున్సిపాలిటీ ట్యాంకరు వస్తేనే దప్పిక తీరుతుంది. కుళాయి పైపులైన్ ఏర్పాటు చేయాలని పలుమార్లు విన్నవించినా అధికారులు పట్టించుకోవడం లేదు.

రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థి ప్రతిభ

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: స్థానిక సెయింట్ జోసఫ్ పాఠశాలకు చెందిన విద్యార్థి రాష్ట్రస్థాయి గణిత పోటీల్లో ప్రతిభ చాటాడు. ఈనెల 14న విజయవాడలో విశ్వం ఎడ్యుటెక్ సంస్థ రాష్ట్రస్థాయిలో అబాకస్, వేదిక్ మాథ్స్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో సెయింట్ జోసఫ్ విద్యార్థి జస్వంత్ ప్రతిభ చూపి రైజింగ్ స్టార్ బహుమతిని సాధించాడు. ప్రిన్సిపల్ సిస్టర్ గీత విద్యార్థిని అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

బేతంచెర్ల: ?: సెయింట్‌యాన్స్ ఉన్నత పాఠశాలకు వెళ్లే దారిలో పెద్ద కాల్వలో ప్లాస్టిక్ వ్యర్థాలు నిండిపోయాయి. - **వెంకటేశ్వర్లు, బేతంచెర్ల.** ✔: కార్మికులతో వ్యర్థాలను తొలగిస్తాం. - **మధుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.** ?:పార్కు వెళ్లే దారిలో తాగునీటి పైపు లీకేజీ కావడంతో నీరు వృథాగా పోతోంది. - **ఎన్‌జీవో కాలనీ వాసులు.** ✔: క్షేత్ర స్థాయిలో పరిశీలించి సిబ్బందితో ఊమరమ్మతులు చేయిస్తాం. - **మధుతేజరెడ్డి, ఏఈ**

శిరివెళ్ల:?:గోవిందపల్లె, శిరివెళ్ల గ్రామాల్లో శునకాల బెడద ఎక్కువైంది. - **లావణ్య** ✔:సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.- **శివమల్లేశ్వరప్ప, ఎంపీడీవో, శిరివెళ్ల.**

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే:?:అర్జునాపురం- నందింపల్లె వద్ద వేస్తున్న సీసీ రోడ్డు పనులు నాణ్యత లేకుండా జరుగుతున్నాయి. క్యూరింగ్ సరిగా చేయడం లేదు. - **నరసింహుడు, నందింపల్లె.** ✔: క్షేత్ర స్థాయిలో పనులు పరిశీలిస్తాం. నాణ్యత లేకుండా పనులు జరిగితే చర్యలు తీసుకుంటాం. - **వెంకటరెడ్డి, పీఆర్ డీఈ, ఆళ్లగడ్డ.**

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే:?: మిట్టపల్లి గ్రామ సమీపంలోని కాపులపల్లికి వెళ్లే దారిలో రోడ్డు సూచిక నేల వాలింది. - **మహ్మద్, ప్రయాణికుడు.**
✔:సమస్యను గుర్తించి మరమ్మతులు చేయిస్తాం.
- **హుసేనీ, ఆర్‌అండ్‌బీ అధికారి, బనగానపల్లి.**

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే:?: ప్రభుత్వ బాలికల పాఠశాల సమీపంలో శుద్ధ జల కేంద్రం వద్ద నీరు రహదారిపైకి చేరి అపరిశుభ్రంగా మారింది. - **కుమార్, స్థానికుడు.** ✔:పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి, ఈవో.**

విద్యుత్తు సరఫరాలో అంతరాయం

డోన్, న్యూస్‌టుడే: డోన్ పట్టణ సమీపంలోని పేరంటాలమ్మ గుడి వద్ద ఉన్న సబ్‌స్టేషన్ పరిధిలో మల్లెంపల్లె ఫీడర్ మరమ్మతులు చేపడుతున్నట్లు డీఈఈ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. మల్లెంపల్లె, లక్ష్మంపల్లె గ్రామాల్లో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు కోత ఉంటుందన్నారు.

పునాదికే పరిమితం.. పనులు శూన్యం

బేతంచెర్ల మండలంలోని గూటుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం నిర్మిస్తున్న శౌచాలయం నిర్మాణం నిధులు లేకపోవడంతో అసంపూర్తిగా నిలిచిపోయింది. ఈ పాఠశాలలో మొత్తం 105 మంది విద్యార్థులు చదువుతున్నారు. శౌచాలయ నిర్మాణం పూర్తి కాకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి నిర్మాణం పూర్తి చేయాలని విద్యార్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గూటుపల్లె(బేతంచెర్ల)

చెత్తకు నిప్పు.. ఆరోగ్యానికి ముప్పు

ఆళ్లగడ్డ మున్సిపాలిటీలో చెత్తను సంపదగా మార్చకుండా రోగ కారకంగా మారుస్తున్నారు. చెత్త కుప్పలను తరలించకుండా వాటిని నిప్పు పెడుతున్నారు. గోకుల కృష్ణ దేవాలయం- కోర్టు దారిలో చెత్తకు నిప్పు పెట్టడంతో ఆ ప్రాంతమంతా పొగతో నిండిపోయింది. మరోవైపు భారతీ విద్యామందిరం వెనుకవైపునున్న వక్కిలేరు గట్లపై పట్టణంలోని వ్యర్థాలను తరలిస్తున్నారు. వాటికి సైతం నిప్పు పెడుతూ ఉండడంతో చుట్టుపక్కలున్న వారు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై పుర అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ

వృక్ష విలాపం.. ఆహ్లాదం దూరం

డోన్ పట్టణంలోని కొత్తపేటలో శ్రీసుధ పాఠశాల వెనుక ఉన్న ప్రాంతంలో ఎంతో ఆహ్లాదాన్ని, నీడను ఇచ్చే చెట్లను నరికేయడం శోచనీయం. వాల్టా చట్టాన్ని తుంగలో తొక్కి చెట్లను నరికేశారు. గతంలో ఎయిడెడ్ పాఠశాలగా కొనసాగుతున్న సమయంలో ఎంతోమంది విద్యార్థులకు నీడను ఇచ్చే భారీ వృక్షాలు ప్రస్తుతం నేలకొరగడంపై ప్రకృతి ప్రేమికులు ఆందోళన చెందుతున్నారు. భవిష్యత్తు తరాలకు ఉపయోగపడాల్సిన చెట్లను నరికేయడం విడ్డూరం. – న్యూస్‌టుడే, డోన్ పట్టణం

కాల్వ ఇలా... నీరు పారేదెలా

ఆళ్లగడ్డ మండలంలోని ఎస్.లింగందిన్నె రహదారిలోని కేసీ ఉప కాల్వ ఇది. కాల్వ లైనింగ్ దెబ్బతింది. ఎక్కడికక్కడ లైనింగ్ పగుళ్లు ఇవ్వడంతో బీటలు వారి సిమెంట్ పలకలు విడిపోయి దర్శనమిస్తున్నాయి. కేసీ ప్రధాన కాల్వ నుంచి పాత కందుకూరు, చింతకొమ్మదిన్నె గ్రామాల వరకు ఈ కాల్వ వెళ్తోంది. సుమారు 600 ఎకరాలకు పైగా ఈ కాల్వ మీద ఆధారపడి పంటలు పండిస్తుంటారు. చివరి ఆయకట్టు వరకు సాగు నీరందడం లేదు. అధికారులు మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

నిర్లక్ష్య ప్రయాణం.. ఆదమరిస్తే ప్రమాదం

పంట వ్యర్థాలను ట్రాక్టర్లలో తీసుకెళ్లే క్రమంలో కొందరు కూలీలు ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. డోన్ మండలం వెంకటాపురం నుంచి కోయిలకొండ మార్గంలో సోమవారం తప్పదన్నట్లు కొందరు కూలీలు ప్రమాదకరమని తెలిసినా ఇంజిన్ టాప్‌పై కూర్చొని ప్రయాణించారు. జాగ్రత్తలు పాటించక పోతే ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. దీనిపై సంబంధిత అధికారులు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, డోన్ నేరవిభాగం

స్వామి దర్శనం.. పులకించిన జనం

తువ్వపల్లె (రుద్రవరం), న్యూస్‌టుడే: అహోబిలం నృసింహ స్వామి పార్వేటోత్సవం వైభవంగా కొనసాగుతోంది. రుద్రవరం మండలంలోని తువ్వపల్లె గ్రామంలో సోమవారం ప్రహ్లాదవరద, జ్వాలా నృసింహస్వామి ఉత్సవ మూర్తులను భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్వామి తమ చెంతకే రావడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. మధ్యాహ్నం పల్లకి రుద్రవరం గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామస్థులు మేళతాళాలతో పల్లకికి ఎదురేగి స్వాగతం పలికారు.

పూజలందుకున్న ఉత్సవమూర్తులు

ఈనెల 22 నుంచి ఆలయ వార్షికోత్సవం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని జమ్మలమడుగు రోడ్డులో అష్టలక్ష్మి, కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో వార్షికోత్సవం ఈనెల 22 నుంచి 26 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు సోమవారం తెలిపారు. ప్రతిరోజూ అభిషేకాలు, హోమాలు, ప్రత్యేక పూజలు, ప్రముఖులతో ప్రవచనాలు, రథోత్సవం, భజనలు, కోలాటం వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

డోన్: రామలింగేశ్వరస్వామి ఆలయంలో..

డోన్: ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి

ఆళ్లగడ్డ గ్రామీణం: రామతీర్థంలో..

బేతంచెర్ల: ముచ్చట్ల ఆలయంలో కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

శివపార్వతుల కల్యాణం.. కనులారా వీక్షణం

★ వేలాదిగా తరలివచ్చిన భక్తజనం

పండగలు, ఉత్సవాలను ప్రజలంతా ఐకమత్యంగా నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. సోమవారం డోన్ పట్టణంలోని కొత్తబుగ్గ, పాతబుగ్గ, చాణిక్యపురి వద్ద ఉన్న శివాలయాల్లో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముచ్చట్ల మల్లికార్జున స్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని పూదోట లింగావధూత ఆశ్రమంలో, ఎంబాయి గ్రామంలో భోగేశ్వరస్వామి, గొర్లగుట్ట గ్రామంలో భ్రమరాంబా దేవి సమేత బుగ్గరామేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కల్యాణం నిర్వహించారు. కోవెలకుంట్లలోని సంస్కృత పాఠశాల ఆవరణలో లింగేశ్వరస్వామి దేవాలయంలో శివపార్వతుల కల్యాణం కనులపండువగా నిర్వహించారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ, ఆళ్లగడ్డ గ్రామీణం, కోవెలకుంట్ల, కోవెలకుంట్ల గ్రామీణం, బనగానపల్లి, బనగానపల్లి గ్రామీణం, సంజామల, అవుకు, చాగలమర్రి, డోన్, కొలిమిగుండ్ల, శిరివెళ్ల

ఆళ్లగడ్డ: పూజలు చేస్తున్న భూమా విఖ్యాత్‌రెడ్డి

చాగలమర్రి: రామలింగేశ్వరస్వామి ఆలయంలో..

ఉయ్యాలవాడ: భోగేశ్వరస్వామికి పూజలు

బనగానపల్లి గ్రామీణం: బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న బీసీ రామనాథ్‌రెడ్డి

గొప్ప పాలనాదక్షుడు.. శ్రీకృష్ణదేవరాయలు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: విజయనగర సామ్రాజ్య పాలకుల్లో ఒకరైన శ్రీకృష్ణదేవరాయల పరిపాలనను స్ఫూర్తిగా తీసుకోవాలని భాజపా జిల్లా కార్యదర్శి నాగమోహన్‌రెడ్డి, పేర్కొన్నారు. సోమవారం పాతబస్టాండులో శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాటి పాలకుల పేదలు, కళలు, కవులపై ఆదరణ చూపుతూ ఆదర్శంగా నిలిచారని తెలిపారు. రాయల పాలన నేటి పాలకులు ఆదర్శంగా తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బలిజ సంఘం నాయకులు నారాయణ, హరికృష్ణ, కృష్ణుడు, పోకల శేషు, నాగేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న బలిజ సంఘం నాయకులు

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఐ రాము పేర్కొన్నారు. యర్రగుంట్ల, శిరివెళ్ల గ్రామాల ప్రధాన కూడళ్ల వద్ద పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో సీఐ తన సిబ్బందితో కలిసి సోమవారం సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాల ఎక్కడైనా జరిగితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

ఆన్‌లైన్‌లో పన్ను చెల్లించవచ్చు

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ఇంటి, కుళాయి ఇతర పన్నులను ఆన్‌లైన్ ద్వారా చెల్లించవచ్చని ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప పేర్కొన్నారు. గ్రామంలోని పంచాయతీ కార్యాలయాన్ని ఎంపీడీవో సోమవారం తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. యర్రగుంట్ల, శిరివెళ్ల గ్రామాలను స్వర్ణ పంచాయతీలుగా ఎంపికయ్యాయన్నారు. ఈ నేపథ్యంలో డిజిటల్ సేవలను అందుబాటులోకి వచ్చాయన్నారు.

వైభవంగా చర్చి ప్రతిష్ఠ మహోత్సవం

పెద్దబోధనం(చాగలమర్రి), న్యూస్‌టుడే: మండలంలోని పెద్దబోధనం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీఎస్ఐ స్టీఫెన్స్ చర్చి ప్రతిష్ఠ మహోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. ఫాదర్ చెంచుల రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి నంద్యాల బిషప్ సంతోష్‌ప్రసన్నరావు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు జరిపారు.

ప్రార్థనలు చేస్తున్న బిషప్ సంతోష్ ప్రసన్నరావు

ఉచితం అంటూనే డబ్బులు వసూలు చేస్తారా

డోన్, న్యూస్‌టుడే: ఉచిత శుద్ధ జలం అంటూ బోర్డు ఏర్పాటు చేసి ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తారా అని సీపీఐ జిల్లా నాయకులు సుంకయ్య ప్రశ్నించారు. సోమవారం స్థానిక కూరగాయల మార్కెట్ వద్ద ఉచిత మినరల్ ప్లాంటు వద్దకు సీపీఐ ఆధ్వర్యంలో పలువురు నాయకులు చేరుకుని సిబ్బందిని డబ్బులు ఎందుకు వసూలు చేస్తున్నారని నిలదీశారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండలంలోని ఆర్.బుక్కాపురం గ్రామానికి చెందిన మహిళ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. వారి వివరాల మేరకు మండలం.. ఆర్.కొత్తపల్లె గ్రామంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈరమ్మ(63) తీవ్రంగా గాయపడటంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సోమవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు ఏఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. మృతురాలి కుమార్తె మధుసుధ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై వెల్లడించారు.

పోలీసుల అదుపులో నిందితులు

శిరివెళ్ల, న్యూస్‌టుడే: మండలంలోని వనికెన్‌దిన్నె గ్రామంలో ఈనెల 13వ తేదీన సి.వెంకటేశ్వర్లు అనే వ్యక్తి హత్యకు గురైన విషయం తెలిసిందే. కేసుకు సంబంధించి పలు కోణాల్లో శిరివెళ్ల పోలీసులు విచారణ చేపట్టారు. మొదట ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించారు. ఈ మేరకు పోలీసులు మరో ఆరుగురిని రెండు రోజుల క్రితం అదుపులోకి తీసుకుని వివరాలను రాబడుతున్నారని సమాచారం. ఒకటి, రెండు రోజుల్లో పూర్తి వివరాలను పోలీసులు వెల్లడించే అవకాశం ఉంది.

షర్మిల పర్యటనను విజయవంతం చేయండి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల శిరివెళ్ల పర్యటనను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ఆళ్లగడ్డ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి బి.హుస్సేన్‌బాషా అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం నిర్వీర్యం చేయడం, కేంద్రం వాటా తగ్గించడం, గ్రామీణ ప్రజల సంక్షేమానికి వ్యతిరేకంగా కేంద్రం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ షర్మిల శిరివెళ్లలో పర్యటిస్తున్నారన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు కార్యక్రమంలో పాల్గొని మద్దతు తెలపాలన్నారు.

బడ్జెట్‌లో దివ్యాంగులకు అన్యాయం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో దివ్యాంగులకు అన్యాయం జరిగిందని దివ్యాంగుల ఐకాస జిల్లా అధ్యక్షుడు అందనం దేవరాజ్ అన్నారు. కోవెలకుంట్లలో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం గత బడ్జెట్‌లో రూ.4కోట్లు కేటాయిస్తే తాజా బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం బాధాకరమన్నారు. దివ్యాంగులకు సంబంధించి స్థలాలు, ఇళ్ల నిర్మాణాల ఊసే లేదన్నారు. బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ పట్టించుకోలేదన్నారు.

నేడు సామాజిక తనిఖీ సమావేశం

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని స్త్రీశక్తి భవనంలో మంగళవారం జాతీయ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన 19వ విడత సామాజిక తనిఖీపై బహిరంగ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వరప్రసాదరావు సోమవారం తెలిపారు. 2024 ఏప్రిల్ 1 నుంచి 2025 మార్చి 31 వరకు ఉపాధి పనులు, పంచాయతీరాజ్, సమగ్ర శిక్షా, పశుసంవర్ధకశాఖల కింద జరిగిన పనులపై ఈనెల 16వ తేదీ వరకు గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందాలు తనిఖీలు చేశారన్నారు.

సంక్షిప్త సమాచారం

బేతంచెర్ల, న్యూస్‌టుడే: యువకులు సేవా భావం అలవర్చుకోవాలని అన్నపూర్ణ అనాథ ఆశ్రమం నిర్వాహకులు ఉస్సేన్‌రెడ్డి పేర్కొన్నారు. బుగ్గానిపల్లె గ్రామానికి చెందిన యువకులు ఆశ్రమానికి అవసరమైన నిత్యావసర సరకులను అందజేశారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: పెట్నికోట గుండు మల్లేశ్వరస్వామి క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి వృషభాల బండ లాగుడు పోటీలను మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సోమవారం ప్రారంభించారు. అక్కంపల్లె గ్రామానికి చెందిన జి.ఎ.హెచ్.రెడ్డి వృషభాలు ప్రథమ స్థానంలో నిలిచాయి.

ప్యాపిలి, న్యూస్‌టుడే: ప్యాపిలి పట్టణంలో రహదారి మధ్యలో కార్పొరేట్ సోషియల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్ఆర్) నిధులతో విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేసినట్లు పంచాయతీ ఉప సర్పంచి గడ్డం భువనేశ్వరరెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 18వ తేదీన సర్పంచి లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ప్రారంభిస్తారన్నారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి పట్టణంలోని వడ్డేపేట కాలనీకి చెందిన దూదేకుల మౌలాలి రహదారి ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలిసిన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి సతీమణి ఇందిరమ్మ సోమవారం రూ.10వేల ఆర్థిక సాయాన్ని బాధితుడికి అందజేశారు. బీసీజేఆర్ వెల్ఫేర్ ట్రస్టు నుంచి ఈ సాయం అందించారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: మండలంలోని బైనపల్లె గ్రామంలో నాగమల్లేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్రస్థాయి బండలాగుడు పోటీలు నిర్వహించారు.

వృథాగా గోదాములు.. వినియోగిస్తే మేలు

★ కొరవడిన అధికారుల చర్యలు

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో గోదాములు లేక రైతులకు ఎంతో ఇబ్బంది మారడంతో గత వైకాపా ప్రభుత్వంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పరిధిలోని గ్రామాల్లో బహుళ ప్రయోజన సౌకర్య గోదాములను మంజూరు చేశారు. వీటి నిర్మాణాలకు రూ.లక్షల ప్రజాధనాన్ని వెచ్చిస్తే గ్రామ శివారుల్లో నిరుపయోగంగా దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు వీటిపై దృష్టి సారించి రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



పేరుసోములలో నిలిచిపోయిన గోదాము నిర్మాణం

రూ.లక్షల్లో ఖర్చు

● ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల పరిధిలో 500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గోదాము నిర్మాణానికి రూ.40లక్షలు, వెయ్యి మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గోదాముకు రూ.80 లక్షలు నిధులు కేటాయించారు.

● స్థలాభావం, అనాలోచిత నిర్ణయాలతో ఈ గోదాములను గ్రామాలకు దూరంగా, రవాణా సౌకర్యం లేని ప్రాంతాల్లో నిర్మించారు. కొన్ని చోట్ల అరకొర నిర్మాణ పనులు మిగిలి ఉన్నాయి. మరికొన్ని చోట్ల నిర్మాణాలు పూర్తయిన బిల్లులు చెల్లించలేదని గుత్తేదారులు వాటిని సొసైటీలకు అప్పగించకపోవడంతో నిరుపయోగంగా మారాయి.

మండలం	మంజూరైనవి	గ్రామాలు
కోవెలకుంట్ల	4	ఎం.గోవిందిన్నె మెట్ట, గుల్లదుర్తి, బిజినవేముల
బనగానపల్లి	4	బనగానపల్లిలోని రవ్వలకొండ, కైప, కొత్తపేట, పసుపల
సంజామల	2	పేరుసోముల, ఆకుమల్ల
అవుకు	1	అవుకు
కొలిమిగుండ్ల	1	ఎర్రగుడి
దొర్నిపాడు	3	దొర్నిపాడు, కొండాపురం, గుండుపాపల
ఉయ్యాలవాడ	2	సర్వాయిపల్లె, జంబులదిన్నె

కూటమి ప్రభుత్వంపైనే ఆశలు

● కోవెలకుంట్ల మండలంలోని ఎం.గోవిందిన్నె మెట్ట సమీపంలో రూ.84 లక్షలతో వెయ్యి మెట్రిక్ టన్నుల గోదాము నిర్మించగా అప్రోచ్ రోడ్డు నిర్మించకపోవడంతో నిరుపయోగంగా మారింది. గుల్లదుర్తిలో పొలాల్లో దూరంగా ఉండటంతో నిరుపయోగంగా ఉంది. ● బిజినవేములలో నిర్మాణం పూర్తయినా బిల్లులు చెల్లించకపోవడంతో గుత్తేదారుడు సొసైటీకి అప్పగించలేదు. అవుకులోనూ ఇదే పరిస్థితి. ఉయ్యాలవాడ మండలంలోని జంబులదిన్నె, బనగానపల్లి మండలంలో ఊరికి దూరంగా ఉండటంతో నిరుపయోగంగా మారాయి. ● సంజామల మండలం పేరుసోములలో అసంపూర్తి నిర్మాణ పనులతో నిలిచిపోగా, ఆకుమల్లలో పనులు పూర్తయినా ఉపయోగంలో లేదు. కొలిమిగుండ్లలోని ఎర్రగుడిలో నిర్మాణంలో నిలిచిపోయింది. దొర్నిపాడులోనూ గోదాము వృథాగా ఉంది.

(c) eenadu

ఈనాడు ఒడిశా
మంగళవారం ఫిబ్రవరి 17, 2026

పెళ్లిపీటలు ఎక్కాల్సిన యువకుడు శవంగా మారాడు

రాయగడలో ఒకరి అనుమానాస్పద మృతి

సిద్ధాంత్ గంటా

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: పెళ్లిపీటలు ఎక్కాల్సిన ఓ యువకుడు అనుమానాస్పద రీతిలో మృతి చెందడం ఆ ఇంట తీవ్ర విషాదం నింపింది. మరుసటి రోజు పెళ్లి చేసుకోవాల్సిన యువకుడు ముందు రోజు విగతజీవిగా మారడం బాధిత కుటుంబీకుల్లో తీరని శోకాన్ని మిగిల్చింది. శేసికల పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రాయగడ జిల్లా బైసింగి గ్రామానికి చెందిన సిద్ధాంత్ గంటాకు (23) మంగళవారం వివాహం జరగనుంది. ఆదివారం ఓ పని మీద రాయగడ బయలుదేరిన సిద్ధాంత్ రాత్రి అయినా ఇంటికి తిరిగిరాలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబీకులు సిద్ధాంత్ కోసం గాలించినా ఆచూకీ లభించలేదు. సోమవారం ఉదయం గ్రామానికి సమీపాన పొలంలో ఆయన మృతదేహాన్ని గుర్తించిన గ్రామస్థులు బాధిత కుటుంబానికి సమాచారం అందించారు. మృతదేహానికి సమీపంలో ద్విచక్ర వాహనం పడి ఉందని, యువకుని మృతికి కారణాలు తెలియలేదని పోలీసులు వెల్లడించారు. సిద్ధాంత్‌ను ఎవరైనా హత్య చేసి ఉంటారని బాధిత కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ ఆచార్యిణి రాసేశ్వరి కన్నుమూత

భువనేశ్వర్, న్యూస్‌టుడే: సంబల్‌పూర్ మాజీ ఎమ్మెల్యే, ప్రముఖ వైద్యురాలు ఆచార్యిణి రాసేశ్వరి పాణిగ్రాహి(79) కన్నుమూశారు. సంబల్‌పూర్ శాంతినగర్‌లోని ఆమె నివాసంలో వీరసురేంద్రసాయి వైద్య కళాశాలకు చెందిన ప్రముఖ వైద్యులు ఆమెకు చికిత్స అందించారు. ఎంతోమంది విద్యార్థులను వైద్యులుగా తీర్చిదిద్దిన ఆమె సామాజిక కార్యకర్తగా సేవలందించారు. పలు సేవా సంస్థలకు విరాళాలు అందించారు. 2019 నుంచి 2024 వరకు బిజద ఎమ్మెల్యేగా ఉన్నారు. థైరాయిడ్, ఇతర రుగ్మతలతో బాధపడుతున్న ఆమె ఆరోగ్య పరిస్థితి పూర్తిగా క్షీణించడంతో మృతి చెందినట్లు చికిత్స అందించిన వైద్యులు ఆదివారం విలేకరులకు చెప్పారు.

నేటి నుంచి బడ్జెట్ సమావేశాలు

వ్యూహాలతో పాలక, విపక్షాలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: శాసనసభ బడ్జెట్ సమావేశాలు మంగళవారం నుంచి ప్రారంభం కానున్నాయి. రెండు విడతల్లో 28 రోజులు శాసనసభ కొలువుదీరనుంది. 20 నెలల మోహన్‌చరణ్ మాఝి సర్కారు 2026-27 ఆర్థిక సంవత్సరానికి రెండోసారి పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టనుంది. మరోవైపు ప్రభుత్వ వైఫల్యాలు కడిగేస్తామని విపక్షాలు (బిజద, కాంగ్రెస్) సన్నద్ధం కాగా, ఎదుర్కోవడానికి పాలకవర్గం వ్యూహరచన చేసింది. దీంతో సభాపర్వం వాడివేడిగా సాగుతుందన్న అంచనాలు ఉన్నాయి.

గవర్నరు ప్రసంగంతో ప్రారంభం

గవర్నరు కంభంపాటి హరిబాబు మంగళవారం బడ్జెట్ సమావేశాలు ప్రారంభించి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు, సాధించిన విజయాలు ప్రస్తావించనున్నారు. తర్వాత ధన్యవాదాలు తెలిపే కార్యక్రమం చేపడతారు. అనంతరం ఆర్థికశాఖ బాధ్యతలు పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి మోహన్‌చరణ్‌మాఝి 20వ తేదీ సాయంత్రం 6 గంటలకు బడ్జెట్ పద్దులు సభలో ప్రవేశపెట్టనున్నారు. తొలిదశ సమావేశాలు ఈ నెల 24తో ముగుస్తాయి. తర్వాత సభా సంఘాలు ఆయాశాఖలకు జరిగిన కేటాయింపులు పరిశీలిస్తాయి. మార్చి 9న రెండో విడతగా కొలువుదీరనున్న సభలో బడ్జెట్ పద్దులపై సంఘాలు సూచనలు చేస్తాయి. అవసరమైతే స్వల్ప మార్పులు, చేర్పులకు అవకాశం ఉంటుంది. మార్చి 31న వ్యయ మంజూరీ బిల్లులు సభామోదం పొందుతాయి. ఏప్రిల్ 8 వరకు సమావేశాలు జరుగుతాయి.

అసెంబ్లీ భవనం


మోహన్‌చరణ్ మాఝి నవీన్‌పట్నాయక్ రామచంద్రకదం

వైఫల్యాలపై నిలదీస్తాం

మోహన్ సర్కారు పాలన వైఫల్యాల మయం అంటున్న విపక్షాల నేతలు సభలో కడిగేస్తామంటున్నారు. మండీల్లో అన్నదాతల ఇబ్బందులు, ఖనిజ సంపద అక్రమ తవ్వకాలు, టాటాపవర్ వినియోగదారులపై బాదుడు, విద్య, వైద్య శాఖల్లో భర్తీ కాని పోస్టులు, ప్రభుత్వాసుపత్రుల దుస్థితి, మహిళలపై హత్యాచారాలు, అధ్వానంగా శాంతిభద్రతలు తదితరాలపై అసెంబ్లీ వెలుపల ఆందోళనలు చేస్తున్న బిజద, కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు సభలో అమీతుమీ తేల్చుకుంటామంటున్నారు. బిజద చీఫ్‌విప్ ప్రమీలా మల్లిక్ ఆదివారం భువనేశ్వర్‌లో విలేకర్లతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలు అంశాలవారీగా ప్రస్తావిస్తామన్నారు. కాంగ్రెస్ సభాపక్షం నేత రామచంద్ర కదం మాట్లాడుతూ పదునైన అస్త్రాలతో సభకు వస్తున్నామన్నారు. శాసనసభ వ్యవహారాల మంత్రి ముఖేష్ మహాలింగ మాట్లాడుతూ బడ్జెట్ సమావేశాలు నాలుగున్నర కోట్ల రాష్ట్ర ప్రజల హితంతో కూడినవని, విపక్షాలు నిర్మాణాత్మక పాత్ర పోషించాలని, కార్యక్రమాలకు సహకరించాలని కోరుతున్నామన్నారు. స్వీయ లబ్ధి ధ్యేయంగా సభలో అధ్వాన రాజకీయాలు ప్రదర్శిస్తే ఎదుర్కోవడానికి సన్నద్ధంగా ఉన్నామని చెప్పారు.

ఆశావహంగా ఉంటుంది

2026-27 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ఆశావహంగా ఉండొచ్చన్న అంచనా ఉంది. త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు (పంచాయతీ, మున్సిపల్) జరగనుండగా మోహన్ సర్కారు తాయిలాలు దండిగా ప్రకటించే అవకాశం ఉంది. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు కీలకమంటున్న సర్కారు ఈ రెండింటికీ ప్రాధాన్యమివ్వనుందన్న అంచనా ఉంది. ఓటు బ్యాంకులో మహిళలు ముందువరుసలో ఉన్నందున స్వయం సహాయక సంఘాలకు (ఎస్‌హెచ్‌జీ) వరాలు ప్రకటించే సూచనలున్నాయి. ఈ నేపథ్యంలో ప్రణాళికేతర వ్యయం భారీగా ఉంటుంది. దీనివల్ల ప్రభుత్వం మార్కెట్ రుణాలు చేయక తప్పని పరిస్థితి ఉంటుందని, ఫలితంగా ప్రజలపై తలసరి రుణభారం పెరుగుతుందని ప్రముఖ ఆర్థికవేత్త, రాష్ట్ర ఆర్థిక సంఘం సలహాదారు ఆచార్య భాగవత్‌పాత్ర్ 'న్యూస్‌టుడే'కు చెప్పారు.

సభా కార్యక్రమాలకు సహకరించండి

అఖిల పక్ష సమావేశంలో ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, సభాపతి, విపక్ష నేతలు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధి, ప్రజల ఆశలు, ఆకాంక్షలతో ముడిపడిన 2026-27 సంవత్సరం ఆర్థిక బడ్జెట్ సమావేశాలు రాష్ట్రాభివృద్ధికి కీలకం అవుతాయి. ఈ నేపథ్యంలో సభ్యులంతా సహకరించాలని శాసన సభాపతి సురమా పాఢి కోరారు. సోమవారం అసెంబ్లీలో సమావేశ మందిరంలో సభాపతి అధ్యక్షతన అఖిలపక్ష నేతల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి కనకవర్ధన్ సింగ్‌దేవ్, సభా వ్యవహారాల శాఖ మంత్రి ముఖేష్ మహాలింగ, సీనియర్ నేత జయనారాయణ మిశ్ర, విపక్ష ఉపనేత ప్రసన్న ఆచార్య, బిజద చీఫ్‌విప్ ప్రమీలా మల్లిక్, కాంగ్రెస్ సభాపక్ష నేత రామచంద్ర కదం, భాజపా చీఫ్‌విప్ సరోజ్ ప్రధాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సురమా మాట్లాడుతూ సభలో అందరూ నిర్మాణాత్మకంగా వ్యవహరించాలని, గౌరవం పెంచాలని కోరారు. రెండు విడతల సమావేశాలకు సంబంధించి కాలనిర్ణయంపై చర్చ జరిగింది. అనంతరం విపక్ష నాయకులు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ వైఫల్యాలన్నీ ప్రస్తావిస్తామన్నారు.

సంపద లెక్కింపునకు ఎస్‌వోపీ సిద్ధం

సమావేశంలో సీఎం మోహన్, హరిచందన్, జస్టిస్ రథ్, సీఎస్ అనుగార్గ్, ఇతర అధికారులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పూరీ జగన్నాథుని సంపద లెక్కింపునకు సంబంధించి శ్రీక్షేత్ర యంత్రాంగం సిద్ధం చేసిన సమగ్ర నియమావళి (ఎస్‌వోపీ) ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి పరిశీలించారని న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ చెప్పారు. సోమవారం భువనేశ్వర్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో స్వామి సంపద లెక్కింపు ఎస్‌వోపీపై అధ్యయనం జరిగింది. కార్యక్రమంలో హైకోర్టు సంఘం అధ్యక్షుడు జస్టిస్ బిశ్వనాథ్ రథ్, శ్రీక్షేత్ర పాలనాధికారి అరవింద్ పాఢి, పూరీ పాలనాధికారి దివ్యజ్యోతి పరిడ తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతరం సీఎం కార్యాలయంలో ముఖ్యమంత్రి మోహన్ అధ్యక్షతన దీనిపై మరో సమావేశం జరిగింది. ఎస్‌వోపీ ప్రకారం లెక్కింపు చేపట్టాలని నిర్ణయించారు. తదుపరి మంత్రి హరిచందన్ విలేకరులతో మాట్లాడుతూ స్వామి సంపద లెక్కింపు తేదీలు ఆలయ యంత్రాంగం త్వరలో ప్రకటిస్తుందన్నారు. ఈ సమయంలో ఎవరెవరు ఉండాలన్నది నిర్ణయమవుతుందని చెప్పారు. మూడు నెలల్లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని హైకోర్టు ఆదేశించిన నేపథ్యంలో ప్రక్రియ వేగవంతం చేస్తున్నారు.

ముగిసిన ఆరోగ్య మహోత్సవాలు

ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న అతిథులు, నిర్వాహకులు

పాటలతో ఉర్రూతలూగించిన అంతరా చక్రవర్తి. సందడి చేస్తున్న ఓలీవుడ్ నటులు లిపి, పుపిందర్

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: దక్షిణ ఒడిశా పార్శ్వ సంగీత సంఘం ఆధ్వర్యంలో ఆరు రోజులుగా స్థానిక క్రికెట్ పత్తర్ మైదానంలో జరుగుతున్న 'గంజాం జిల్లా ఆరోగ్య మహోత్సవాలు-2026' ఆదివారం రాత్రి ఘనంగా ముగిశాయి. నిర్వాహక సంఘం అధ్యక్షుడు బిజయ కుమార్ స్వైన్ అధ్యక్షతన జరిగిన ముగింపు వేడుకల్లో కవిసూర్యనగర్ ఎమ్మెల్యే ప్రతాప్ చంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బిష్ణుప్రసాద్ పండా, నారాయణ మహంకుడ, జ్ఞానరంజన దాస్, శితాంశు పండా, డాక్టర్ కిరణ్ కుమార్ పాణిగ్రాహి తదితరులు అతిథులుగా పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన అతిథులు పలువురిని సత్కరించారు. చివరిగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రముఖ ఒడియా గాయని అంతరా చక్రవర్తి పాటలు పాడి హుషారెత్తించగా ఓలీవుడ్ నటులు లిపి, పుపిందర్‌లు వేడుకల్లో సందడి చేశారు.

నత్తనడక పనులు.. చోదకులకు తిప్పలు

పనులు చేస్తున్న సిబ్బంది

రాయగడ గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం రాయగడ పట్టణంలోని జాతీయ రహదారి 326 నెంబరు పైవంతెన మరమ్మతు పనులు నత్తనడకగా సాగుతున్నాయి. దీనివల్ల ప్రత్యమ్నాయ మార్గంలో వాహన రాకపోకలు చేస్తున్న చోదకులకు తిప్పలు తప్పడంలేదు. దాదాపు రెండు దశాబ్దాల కిందట నిర్మించిన ఈ వంతెన మరమ్మతులకు గురైన విషయం తెలిసిందే. దీంతో రూ.2 కోట్ల నిధులతో గత నెల పనులు మొదలుపెట్టారు. 40 రోజుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. 50 రోజులైనా పనులు నెమ్మదిగా జరుగుతున్నాయి. ఈ పనులను పరిశీలించిన రాయగడ ఎమ్మెల్యే అప్పలస్వామి కడ్రక తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పట్టణవాసులు ప్రస్తుతం రోజూ మార్కెట్ సమీపంలో గల దిగువ రోడ్డు మీదుగా రాకపోకలు చేస్తున్నారు. ఈ మార్గం చిన్నది కావడంతో నిత్యం రద్దీతో చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా పనులు వేగవంతం చేయాలని నగరవాసులు కోరుతున్నారు.

దిగువ రోడ్డులో వాహనాల రద్దీ

నిర్ణీత వ్యవధికి ముందే 'లింగరాజ్' సేవలు

మహాదీప ప్రజ్వలన వేడుకలో సీఎం దంపతులు

లింగరాజ్‌ని ఆలయ శికరాగ్ర మహా దీపారాధన

భువనేశ్వర్, న్యూస్‌టుడే: భువనేశ్వర్‌లోని లింగరాజ్ క్షేత్రం మహాశివరాత్రి పురస్కరించుకొని ఆదివారం రాత్రంతా శివయ్య నామ స్మరణతో మార్మోగింది. లక్షలాదిమంది భక్తులు మహాదీప ప్రజ్వలన, జాగరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్ణీత వ్యవధికి ముందుగా ముక్కంటి సేవలన్నీ జరగడం విశేషం. న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి, భార్య ప్రియాంక మరాండితో కలిసి వచ్చి మహాదీప ప్రజ్వలనలో పాల్గొన్నారు. జాగరణ చేసేవారి కోసం ఆలయ యంత్రాంగం ఆధ్యాత్మిక, వినోద కార్యక్రమాలు చేపట్టింది.

శివయ్య సన్నిధిలో ధర్మేంద్ర విశ్వశాంతి హారతి

ఉదయం 5 గంటలకు..

పూరీలోని ప్రముఖ శైవక్షేత్రం లోకనాథుని సన్నిధిలో ఆనవాయితీ ప్రకారం తెల్లవారుజాము 5 గంటలకు మహా దీపారాధన జరగ్గా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీనికి ముందుగా రాత్రి ఒంటి గంటలకు ముక్కంటికి సేవాయత్‌లు బొడొసింహార అవతారంలో అలంకరించి అర్చన చేశారు.

ముక్కంటి సన్నిధిలో సతీసమేతంగా సీఎం మోహన్

విశ్వశాంతి ప్రార్థనలు..

సంబల్‌పూర్ రెమెడి పరిధిలోని కమలేశకాలయంలో శివరాత్రిని పురస్కరించుకొని విశ్వశాంతి యాగం జరిగింది. కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, పంచాయతీరాజ్, గ్రామీణ శాఖాభివృద్ధి శాఖల మంత్రి రబినారాయణ నాయక్ తదితరులు ప్రముఖులు పాల్గొన్నారు.

ఎట్టకేలకు తెరుచుకున్న అంగన్‌వాడీ కేంద్రం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: కేంద్రపడ జిల్లాలో దాదాపు మూడు నెలలుగా మూతపడ్డ అంగన్‌వాడీ కేంద్రం ఎట్టకేలకు సోమవారం తెరుచుకుంది. కేంద్రంలో దళిత మహిళను సహాయకురాలిగా నియమించడంపై గ్రామస్థులు వ్యతిరేకించడంతో 2025 నవంబరు 20 నుంచి ఇది మూతపడిన విషయం తెలిసిందే. రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యులు, జిల్లా యంత్రాంగం శనివారం గ్రామస్థులతో సమావేశం నిర్వహించి వారిని ఒప్పించారు. దీంతో మూడు నెలలుగా కేంద్రానికి దూరమైన చిన్నారులు మళ్లీ దర్శనమిచ్చారు. రాజ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధి ఘదియామాల్ పంచాయతీ నువాగావ్ గ్రామంలో ఉన్న ఈ కేంద్రంలో శర్మిష్ఠ సెఠి అనే దళిత మహిళను నియమించడంతో చిన్నారులను పంపించేందుకు గ్రామస్థులు నిరాకరించిన విషయం తెలిసిందే.

కేంద్రంలో చిన్నారులు

ఆధునిక సదుపాయాలతో ఆసుపత్రి ప్రారంభం

నవరంగపూర్, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రజలకు ఆధునిక సదుపాయాలు అందించేలా సాయి సంజీవని ప్రైవేటు ఆసుపత్రి సోమవారం ప్రారంభమైంది. దీన్ని ఎమ్మెల్యే గౌరీశంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ ఆసుపత్రిలో అన్ని వసతులు, ఆరోగ్య చికిత్స పరికరాలు రోగులకు అందుబాటులో ఉంటాయని, త్వరలో ఆరోగ్య బీమా ప్రవేశపెడుతున్నామని, ఇకపై అత్యవసర సమయాల్లో విశాఖపట్నానికి పరుగులు తీయాల్సిన అవసరం లేదని డైరెక్టర్ డాక్టర్ చిన్మయి తెలిపారు.

ఆసుపత్రిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గౌరీశంకర్ మాఝి

ఆర్థిక లబ్ధి కోసమే మావోయిస్టు బ్యానర్లు

కీలక సూత్రధారి రంజు బర

మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న స్వాతి, పక్కన అమూల్య

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఆర్థిక లబ్ధి కోసం కొందరు మావోయిస్టు బ్యానర్లను ఏర్పాటు చేశారని, నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్పీ స్వాతి ఎస్.కుమార్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె ఈ వివరాలను వెల్లడించారు. కొద్ది రోజుల క్రితం జిల్లాలో మూడుచోట్ల మావోయిస్టు బ్యానర్లను ఏర్పాటు చేసిన ఘటనలో రాయగడకు చెందిన రంజు బర అలియాస్ అనుబ్రత్, కాశీపూర్‌కు చెందిన బాలి మాఝితోపాటు వీరికి సహకరించిన సింహాచల్ కుట్రుక, అల్పాన మండంగిలను అరెస్టు చేశారు. మునిగుడ స్టేషన్ పరిధిలో జనవరి 20న ఏర్పాటు చేసిన మావోయిస్టు బ్యానరు కేసులోనూ రంజుకు హస్తమున్నట్లు విచారణలో తేలిందని స్వాతి పేర్కొన్నారు. లొంగిపోయిన మావోయిస్టులకు ప్రభుత్వం అందిస్తున్న రివార్డు నగదు తదితరాలు సొంతం చేసుకునేందుకు అమాయక గిరిజనులను ఛత్తీస్‌గఢ్‌కు చెందిన కీలక మావోయిస్టులుగా చూపేందుకు ప్రణాళికలు రచించారన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ అమూల్యకుమార్‌ధర్ పాల్గొన్నారు.

జలపాతంలో మునిగి ఎస్సై గల్లంతు

ఆకాష్ (పాత చిత్రం)

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కొట్పాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గులుమి జలపాతంలో మునిగి ఓ ఎస్సై గల్లంతయ్యారు. ఐఐసీ ఫకీర్ మోహన్ ఖరా తెలిపిన వివరాల ప్రకారం.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నగర్‌నార్ ప్రాంతానికి చెందిన ఐదుగురు స్నేహితులు ఆదివారం సాయంత్రం సరదాగా గులుమి జలపాతం వద్దకు వెళ్లారు. ప్రమాదవశాత్తు అందులో నాగర్‌నార్ ఠాణాలో ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆకాష్ చౌదరి పడి గల్లంతయ్యారు. అగ్నిమాపక శాఖ రంగంలోకి దిగి సహాయక చర్యలు ప్రారంభించింది.

రైతుల నుంచి పాలు సేకరించనున్న ల్యాంప్స్

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లాలోని బొరిగుమ్మ కుములిపుట్ ల్యాంప్స్‌ల సమీపంలో పాలు సేకరణ కేంద్రాలను సోమవారం ప్రారంభించారు. ఇకపై రైతుల నుంచి పాలను ల్యాంప్స్ తరఫున సేకరించి వాటిని ఓమ్‌ఫెడ్‌కు విక్రయించనున్నట్లు డీఆర్‌సీఎస్ మోనికారాయ్ తెలిపారు. కార్యక్రమంలో ల్యాంప్స్ ఎండీ ప్రసన్నకుమార్ మిశ్ర, కేసీసీ బ్యాంక్ ఎడిటర్ ఐశ్వర్య మొహంతి, కుములిపుట్ ల్యాంప్స్ అధికారులు త్రినాథ్ ముదులి, నీలగద్బ తదితరులు పాల్గొన్నారు.

పాల కేంద్రం వద్ద అధికారులు, స్థానికులు

లక్ష్యం దిశగా అడుగులు.. తగ్గుతున్న కుష్ఠు రోగులు

రాష్ట్రంలో 89 శాతం కేసులు తగ్గుముఖం

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కుష్ఠు రోగ కేసుల నివారణ లక్ష్యం వైపు సర్కారు అడుగులేస్తోంది. 2027 నాటికి ఒడిశాలో శూన్య కేసుల లక్ష్యాన్ని అందిపుచ్చుకునేందుకు అన్ని విధాలా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే 89 శాతం కేసులు తగ్గుముఖం పట్టినట్లు సర్కారు స్పష్టం చేసింది. ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వర్గాల సమాచారం మేరకు 15 జిల్లాల్లో పది వేల మందిలో కుష్ఠు రోగ కేసులు ఒక శాతం మాత్రమే నమోదయ్యాయి. గ్రేడ్-2 అంగవైకల్య రేటు 2 శాతం లోపు మరో 18 జిల్లాల్లో నమోదైంది. 15 జిల్లాల్లో అత్యధిక కేసులు నమోదవుతుండగా వ్యాప్తి రేటు 1.34 శాతం మాత్రమే ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ప్రమాణాల ప్రకారం వ్యాప్తి రేటు ఒక శాతం కంటే తక్కువ ఉంటే కుష్ఠు రోగ నివారణ జరిగినట్లు పరిగణించవచ్చన్న అంశాన్ని సర్కారు గుర్తు చేసింది. 1982-83లో రాష్ట్రంలో ప్రతి పదివేల మందికి రోగ వ్యాప్తి రేటు 12.4 శాతంగా ఉండగా, ప్రస్తుతం ఇది ఒక శాతానికి పైబడి మాత్రమే ఉంది. ఈ విషయమై కుష్ఠు రోగ నివారణ అదనపు సంచాలకుడు డా॥ లక్ష్మణ్ కుమార్ కర్మ మాట్లాడుతూ మల్టీ డ్రగ్ థెరపీ ప్రోగ్రాం ద్వారా వ్యాప్తి రేటును బాగా తగ్గుముఖం పట్టించినట్లు పేర్కొన్నారు. వార్షిక కొత్త కేసుల నమోదు తగ్గిందని, 2027 నాటికి పూర్తిగా నివారిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

కుష్ఠు రోగ నివారణకు ఉత్తమ సేవలందించిన ఆశా కార్యకర్తకు సన్మానం

గతేడాది 7,349 కొత్త కేసులు..

ఆరోగ్యశాఖ గణాంకాల ప్రకారం 2024-25లో రాష్ట్రంలో 7,349 కొత్త కేసులు నమోదయ్యాయి. గ్రేడ్-2 అంగవైకల్య కేసులు 1999-2000లో 1,258 నుంచి గతేడాది నాటికి 106కు తగ్గాయి. సుమారు 92 శాతం తగ్గుముఖం పట్టగా, ఇదే సమయానికి చిన్నారుల్లో కొత్త కేసులు 97 శాతం తగ్గాయి. 1999-2000లో 11,353గా నమోదైన చిన్నారుల కేసులు 2024-25 నాటికి 395కు తగ్గుముఖం పట్టాయి. దీనిపై ఆరోగ్యశాఖ కార్యదర్శి అశ్వథ్.ఎస్ స్పందిస్తూ 2023 నుంచి కేసులు మరింత తగ్గుతున్నాయన్నారు. కొత్త కేసుల గుర్తింపు, వాటి వ్యాప్తి నివారణపై ప్రభుత్వం దృష్టి సారిస్తున్నట్లు వెల్లడించారు. వీలైనంత త్వరలో వ్యాప్తిని పూర్తిగా నిర్మూలించనున్నట్లు పేర్కొన్నారు.

భారత్‌పై అర్జెంటీనా గెలుపు

ముగిసిన ఎఫ్ఐహెచ్ ప్రోలీగ్ హాకీ మ్యాచులు

మ్యాచులో భారత్, అర్జెంటీనా క్రీడాకారులు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రవుర్కెలాలోని బిర్సా ముండా హాకీ మైదానంలో జరిగిన ఎఫ్ఐహెచ్ ప్రోలీగ్ హాకీ మ్యాచుల టోర్నీలో భారత్ అన్ని మ్యాచులు ఓడిపోయింది. ఆదివారం రాత్రి నిర్వహించిన ఆఖరి మ్యాచులో అర్జెంటీనా జట్టు 4-2 గోల్ల తేడాతో భారత్‌పై గెలుపొందింది. మ్యాచు ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుందరగఢ్ పాలనాధికారి శుభంకర్ మహాపాత్ర, ఇతర అతిథులుగా రవుర్కెలా స్టీల్‌ప్లాంట్ ఇన్‌ఛార్జి అలోక్ వర్మ, ఆసియా హాకీ ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు భోలానాథ్ సింగ్, హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ తిర్కి తదితరులు పాల్గొన్నారు. ఇందులో అర్జెంటీనా జట్టు క్రీడాకారుడు టడియో మార్కుస్సీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచు బహుమతిని అందుకున్నారు.

'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచు' టడియో మార్కుస్సీ

(c) eenadu

బాలీవుడ్ సంగీత దర్శకుడ్ని సత్కరించిన సీఎం

నితీష్ ముఖేష్‌ను సన్మానిస్తున్న సీఎం మోహన్, ఇతర ప్రముఖులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బాలీవుడ్‌కి చెందిన ప్రముఖ హిందీ సంగీత దర్శకుడు నితీష్ ముఖేష్‌ను ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి ఆదివారం రాత్రి భువనేశ్వర్‌లో సత్కరించారు. ఏకామ్ర సాంస్కృతిక పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో శాసన సభాపతి సురమా పాఢి, న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్, హైటెక్ వైద్య, విద్యా సంస్థల అధినేత డాక్టర్ తిరుపతి పాణిగ్రాహి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నితీష్ గానంతో అతిథుల్ని అలరించారు.

కూచిపూడి నృత్యంతో అలరింత

గోపాల్‌పూర్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం పట్టణానికి చెందిన శ్రీవేంకటేశ్వర మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీకి చెందిన బాలలు మహాశివరాత్రిని పురస్కరించుకుని గోపాల్‌పూర్ చెరువులోని దీపస్తంభ చిదంబరేశ్వరాలయం ప్రాంగణంలో కూచిపూడి నాట్యాలు ప్రదర్శించి సమ్మోహనం చేశారు. నాట్య బృందానికి గ్రామ పెద్దలు సత్కరించారు.

నాట్య బృందం బాల కళాకారులు

మోహన్‌ను కలిసిన సంబిత్

సీఎంకు వినతిపత్రం అందజేస్తున్న సంబిత్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పూరీ ఎంపీ సంబిత్ పాత్ర సోమవారం భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝిని కలిశారు. శ్రీక్షేత్రంలో కొంతమంది 'సేవాయత్‌'లో మల్ల యోధులు ఉన్నారని, వారి కోసం 'జగ అఖడా'లు ప్రారంభించి వారి ప్రతిభను అందరికీ తెలియజేయాలని కోరారు. గుండిచా మందిరం సౌకర్యాలు ప్రాధాన్యమివ్వాలని కోరారు. పూరీకి కార్నర్ పున్ హెడ్ కల్పించేందుకు కృతజ్ఞతలు తెలుపుతూ అభివృద్ధి పనుల విషయంలో చొరవతీసుకుని వేయిద్దని కోరుతూ ముఖ్యమంత్రికి వినతిపత్రం అందించారు.

రేడియో అందరి బంధువు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: టీవీ ఛానెళ్లు, ప్రసార మాధ్యమాలు సమాజాన్ని ఎంతగా ప్రభావితం చేసినా రేడియో ప్రాధాన్యం కోల్పోలేదని, నాటి నుంచి నేటి వరకు మన్ననలు అందుకుంటున్నట్లు వక్తలు పేర్కొన్నారు. భువనేశ్వర్‌లోని ఏకామ్ర సంత మైదానంలో రేడియో మేళా-2026 మూడు రోజుల వేడుకలు ఆదివారం రాత్రి ముగిశాయి. పలువురు ప్రముఖులు పాల్గొని మాట్లాడారు. విపత్కర సమయంలో సమాచార వ్యవస్థ స్తంభించిన రేడియో ప్రజలకు కచ్చితమైన సమాచారం అందించినట్లు తెలిపారు. ప్రముఖ గాయకులు, నాట్యకారులు సమాజాన్ని ప్రభావితం చేస్తున్న ప్రముఖులతో కార్యక్రమాలు చేపడుతూ రేడియో స్వీయ ప్రతిష్ఠ చాటుకుంటోందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన శాస్త్రీయ నృత్యాలు సందర్శకులను అలరించాయి. ఒడిస్సీ నృత్య గురువు ఆచార్య చిత్తరంజన్ సహని పర్యవేక్షణలో ప్రదర్శించిన కార్యక్రమాలు మన్ననలందుకున్నాయి.

ఆకట్టుకున్న రాధామాధవుల ప్రేమ కావ్యం ఒడిస్సీ నృత్య రూపకం

ఉత్కళ క్రికెట్ టోర్నీ విజేత ఎస్పీ జట్టు

క్రీడాకారులతో కరచాలనం చేస్తున్న స్వయి, జైన

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఉత్కళ అల్యూమినా పరిశ్రమ నిర్వహించిన ప్రెసిడెంట్స్ క్రికెట్ టోర్నీ-2026 విజేతగా రాయగడ ఎస్పీ-ఎలెవన్ జట్టు నిలిచింది. ఆదివారం రాత్రి ముగిసిన తుది పోరులో టికిరి రైడర్స్ జట్టుతో తలపడి ఎస్పీ జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమానికి డిప్యూటీ కలెక్టర్ కైలాస్‌చంద్ర స్వయి, సబ్‌కలెక్టర్ రమేష్ జైన అతిథులుగా హాజరై విజేత జట్టుకు ట్రోఫీని అందజేశారు. టోర్నీలో మొత్తం ఆరు జట్లు పాల్గొన్నాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పరిశ్రమ యూనిట్ హెడ్ రమేష్‌నారాయణ మిశ్ర, ఆదిత్య రిమరిర్ ప్రాజెక్ట్ హెడ్ మజహర్ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించాలి

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సునాబెడ పురపాలక సంస్థ పరిధిలో ఒకటో వార్డు కుమార్ భగీలి వీధిలో మరుగుదొడ్లు నిర్మించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ మేరకు వీధికి చెందిన కుమారి బాగ్ నేతృత్వంలో అనేక మంది ప్రజలు సోమవారం పురపాలక సంస్థ కార్యాలయానికి చేరుకుని కార్యనిర్వాహక అధికారి సుజిత్‌కుమార్ చౌదరికి వినతిపత్రం అందజేశారు. స్వచ్ఛ భారత్ మిషన్ అమలు జరుగుతున్న తమకు మరుగుదొడ్డి లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వెంటనే నిర్మించాలని అందులో పేర్కొన్నారు. స్పందించిన ఈవో చౌదరి త్వరలోనే నిర్మించే ప్రయత్నం చేస్తామన్నారు.

పురపాలక సంస్థ కార్యాలయం వద్ద స్థానికులు

మూడు రకాల ఆరాధనల నిలయం కళింగ: గవర్నర్

వేదికపై గవర్నర్ హరిబాబు దంపతులు, ఇతర అతిథులు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: శైవ, వైష్ణవ, శాక్తేయ ఆరాధనలకు నిలయం కళింగ నేల అని సంస్కృతిలో మేలి కలయిక ఈ పుణ్యభూమి మహత్తరమైనదని గవర్నర్ కంభంపాటి హరిబాబు చెప్పారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం రాత్రి భువనేశ్వర్‌లోని ఏకామ్ర క్షేత్రానికి భార్య జయశ్రీతో కలిసి వచ్చి ముక్తిల సన్నిధిలో పూజలు చేశారు. అనంతరం ఆయన రాజాలో జరిగిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభించి ఉత్కళీయ సంస్కృతి, ప్రజల ఆధ్యాత్మిక భావాల గురించి వివరించారు. కార్యక్రమంలో శాసన సభాపతి సురమా పాఢి, ప్రజాపనులు, న్యాయశాఖ మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్, ఏకామ్ర ఎమ్మెల్యే బాబూసింగ్, భువనేశ్వర్ మేయరు సులోచనా దాస్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. గవర్నర్ దంపతులు భక్తుల ప్రజల్ని వేడుక తిలకించారు.

రాయగడ అభివృద్ధికి చర్యలు తీసుకోండి

కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న సభ్యులు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రాయగడ అన్ని విధాలా అభివృద్ధి చెందేందుకు చర్యలు తీసుకోవాలని ఒడిశా లోకాదర్ సభ్యులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం గవర్నర్ పేరిట రాసిన వినతిపత్రాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. అంతకు ముందు ర్యాలీ నిర్వహించి పలు డిమాండ్లను వినిపించారు. రాయగడలో 100 సీట్లతో వైద్య కళాశాల ఏర్పాటు, స్వయం ప్రతిపత్తి కళాశాలను విశ్వవిద్యాలయంగా గుర్తింపు కల్పించాలని కోరారు. జిల్లాలోని అన్ని పంచాయతీలకు తాగునీరు సరఫరా చేయాలన్నారు. వివిధ అభివృద్ధి పనులు ప్రాజెక్టు నిర్మాణానికి గ్రామ సభల నిర్మాణం చేపట్టాలని కోరారు. దళ్ అధ్యక్షుడు సంతోష్ నారాయణ్ తదితరులు పాల్గొన్నారు.

శుభప్రదం.. మహాదీప దర్శనం

మహా శివరాత్రి రోజు రాత్రి శివాలయాల్లోని శిఖరాలపై అమర్చిన మహా దీపం దర్శనంతో సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం. ఆదివారం రాత్రి బ్రహ్మపురంలోని వివిధ దేవాలయాల శిఖరాలపై అమర్చిన మహాదీపాన్ని దర్శించుకునేందుకు భారీగా భక్తులు తరలివచ్చారు. ఆయా మందిరాల్లో జాగరణ చేసే భక్తుల కోసం నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. -న్యూస్‌టుడే, బ్రహ్మపుర నగరం

దీపాలు వెలిగించి మహాదీప దర్శనం చేసుకుంటున్న భక్తులు

నాగాభరణం ఊరేగింపు

ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని కోట వీధిలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో పాత శివాలయంలో ఉన్న నాగాభరణాన్ని కంద స్నానం సందర్భంగా తిరువీధి కార్యక్రమం చేపట్టారు. భక్తులు నాగాభరణం వద్దకు చేరుకొని పూజలు చేశారు. పాడుగు దేవాలయం ప్రాంతంలో భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తిరుమలవాసునికి ప్రత్యేక పూజలు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని కేవిటి వీధిలో ప్రసన్న వేంకటేశ్వరస్వామి మందిరంలో దివ్య తిరు నక్షత్రం శ్రవణం సందర్భంగా సోమవారం దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం సాయంత్రం విశేష హోమం సహస్ర నామార్చన, సహస్ర దీపాలంకరణ కార్యక్రమం చేపట్టారు.

ప్రత్యేక అలంకరణలో దేవతామూర్తులు

వృక్షాలు తొలగించొద్దు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: తూర్పుమేదినీపూర్ జిల్లా హల్దియా-మేచెద రహదారి విస్తరణ పనుల్లో భాగంగా భారీ వృక్షాలను తొలగిస్తున్నారు. వాటికి ఎటువంటి నష్టం జరగకుండా పనులు చేయాలని, లేకుంటే పర్యావరణం దెబ్బతింటుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తొలగించిన భారీ వృక్షం

ఆకర్షణీయంగా డాగ్ షో

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ కెనెల్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక ట్రాఫిక్ మైదానంలో డాగ్ షో పోటీలు జరిగాయి. రాష్ట్రం నలుమూలల నుంచి పలు కేటగిరీల్లో 115 కుక్కలు పాల్గొన్నాయి.

ఒక కేటగిరిలో విజేత డాగ్

ఉత్తమ ప్రదర్శన కనబర్చిన కుక్కలకు నిర్వాహకులు జ్ఞాపికలు అందజేశారు.

దీపాలంకరణ మహోత్సవం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: స్థానిక నీలకంఠనగర్ హౌసింగ్ బోర్డులోని శ్రీ గాయత్రీ మాత మందిరం ఆధ్వర్యంలో మహా శివరాత్రి పురస్కరించుకుని ఆదివారం రాత్రి 'దీపాలంకరణ మహోత్సవం' కనుల పండువగా జరిగింది. గాయత్రీమాతకు విశేష పూజలు, హారతుల అనంతరం ఆవరణలో తొమ్మిది వేల దీపాలను వెలిగించారు. స్థానిక వార్డు కార్పొరేటర్ సూర్య సుబుద్ధి, వైద్యులు టి.ప్రకాష్ రావు, జె.భరతదు, కె.సాయిరత్నం అతిథులుగా పాల్గొన్నారు. సంఘం అధ్యక్షుడు పూడిపెద్ది సత్యనారాయణ (బాబు), ఇతర కార్యవర్గ సభ్యులు మహోత్సవ ఏర్పాట్లు చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. మందిరం పూజా కమిటీ చైర్మన్ సుబ్బారావు, శ్రీపాద రామకుమార్, తెలుగు బ్రాహ్మణ సేవ దీపాలు వెలిగించారు.

దీపాలు వెలిగిస్తున్న అతిథులు, నిర్వాహకులు. చిత్రంలో భక్తులు

ప్రముఖుల సంతాపం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రముఖ గాయని గీతారాణి పట్నాయక్ భౌతిక కాయానికి సోమవారం కటక్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. సినీరంగ కళాకారులు పాల్గొన్నారు. ఆదివారం రాత్రి గీతా మృతి చెందిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి, విపక్షనేత నవీన్ పట్నాయక్ తదితర ప్రముఖులు సంతాపం తెలిపారు.

గీతారాణి పట్నాయక్ (పాత చిత్రం)

విద్యుత్తు చాలిత పరికరాలు అందజేత

జయపురం, న్యూస్‌టుడే: పట్టణంలో ఏఎల్ఐఎంకో (ఆర్టిఫిషియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కో- ఆపరేషన్) ఆఫ్ ఇండియా తరపున సోమవారం ఓహెచ్‌పీసీ అధ్యక్షతన ఎమ్మెల్యే తారాప్రసాద్ బాహినిపతి చేతుల మీదుగా విద్యుత్తు చేయూత పరికరాలను అందజేశారు. దివ్యాంగులకు విద్యుత్తు, బ్యాటరీ అనుసంధానం చేసి ఉన్న ట్రైసైకిళ్లు, చేతికర్రలు, వినికిడి మెషిన్లు అందజేశారు.

దివ్యాంగుడికి ఎలక్ట్రికల్ చేతి కర్రను అందజేస్తున్న ఎమ్మెల్యే

రక్తదాత.. నీవే ప్రాణదాత

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గుమ్మ సమితి ఒనుకుడ గ్రామానికి చెందిన ఏడాది బాలుడు శరీరంలో రక్త కణాలు తగ్గిపోవడంతో సోమవారం ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యులు బాలుడికి రక్తం అవసరం అనగా ఆ రక్తపు గ్రూపు రక్తనిధిలో లేకపోవడంతో గజపతి రక్తదాతల సంఘం ఆధ్వర్యంలో సమాచారం అందుకున్న ఎన్.బాబుజీ ఆసుపత్రికి చేరుకొని రక్తదానం చేశారు. దీంతో కుటుంబ సభ్యులు, వైద్యులు ఆనందం వ్యక్తం చేసి, ఆయనకు అభినందనలు తెలియజేశారు.

రక్తదానం చేస్తున్న ఎన్.బాబుజీ

డోలోత్సవానికి నిధులు సమకూర్చాలి

కోడూరు నారాయణరావుతో డోలోత్సవ కమిటీ సభ్యులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలో ఈ నెల 27 నుంచి మార్చి 2 వరకు జరగనున్న డోలోత్సవ సాంస్కృతిక కార్యక్రమాలకు నిధులు సమకూర్చాలంటూ కమిటీ సభ్యులు భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోడూరు నారాయణరావును కోరారు. ఆదివారం రాత్రి పట్టణంలోని భాజపా కార్యాలయంలో నారాయణరావును కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. నిధుల విషయమై ప్రస్తావించగా స్పందించిన నారాయణరావు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

జిల్లా స్థాయి క్రీడా సెమినార్

నవరంగపూర్, న్యూస్‌టుడే: క్రీడాకారుల ప్రతిభను ప్రోత్సహించడానికి నవరంగపూర్‌లోని ఉమ్మర్‌కోట్‌లో జిల్లా స్థాయి క్రీడా సెమినార్ నిర్వహించారు. ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ నేతృత్వంలో జిల్లా యువ క్రీడా శాఖాధికారి బి.రమేష్ అధ్యక్షతన రెండు రోజుల సదస్సు సోమవారం జరిగింది. ముఖ్య అతిథిగా విద్యాశాఖ మంత్రి నిత్యానంద తదితరులు పాల్గొన్నారు. వివిధ క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు బహుమతులు ప్రదానం చేశారు.

ప్రశంసా పత్రాలతో క్రీడాకారులు. చిత్రంలో అతిథులు

దివ్యాంగులకు చేయూత

ట్రైసైకిళ్లతో దివ్యాంగులు. చిత్రంలో అధికారులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: దివ్యాంగులను ఆదుకోవడమే నాల్కో లక్ష్యమని సంస్థ జనరల్ మేనేజర్ ఆనంద్ బాసు అన్నారు. నాల్కో సీఎస్ఆర్ పథకం కింద నిర్వాసిత గ్రామమైన గౌడగుడ (లక్ష్మీపూర్ సమితి)లో సోమవారం దివ్యాంగుల చేయూత కార్యక్రమం నిర్వహించింది. ఇందులో ఆనంద్ బాసు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 120 మంది దివ్యాంగులకు చేతి కర్రలు, వినికిడి యంత్రాలు, బ్యాటరీలతో నడిచే వీల్‌చైర్లు, ట్రైసైకిళ్లు అందజేశారు.

గ్రీన్ అకాడమీ క్రికెట్ పోటీలు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ బీఎన్నార్ మైదానంలో గ్రీన్ అకాడమీ సంస్థ అధ్యక్షుడు ప్రదీప్ సర్కార్ నేతృత్వంలో నిర్వహించే క్రికెట్ పోటీలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను పట్టణ పోలీస్ స్టేషన్ మహిళా అధికారిణి ప్రతిభా హల్దార్, పురాధ్యక్షురాలు కల్యాణి ఘోష్ ప్రారంభించారు. ఈ టోర్నమెంట్‌లో 35 వార్డులకు చెందిన క్రికెట్ జట్లు పాల్గొంటాయి.

పోటీలను ప్రారంభిస్తున్న పోలీస్ స్టేషన్ అధికారి ప్రతిభా హల్దార్

శతాయుష్మాన్ కార్యక్రమం

బరగఢ్, న్యూటుడే: మహానదీ శిబిరాహిత్య సేవాసంస్థ ఆధ్వర్యంలో 'శతాయుష్మాన్' కార్యక్రమం సోమవారం బిజు పట్నాయక్ టౌన్ హాల్లో నిర్వహించారు. కార్యక్రమంలో 100 సంవత్సరాలు పూర్తయిన వృద్ధులను ప్రత్యేకంగా సత్కరించారు. ముఖ్య ముఖ్యఅతిథిగా బరగఢ్ ఎంపీ ప్రదీప్ పురోహిత్ పాల్గొన్నారు. సామాజిక సేవకులు, వైద్యులు హాజరై వృద్ధులను ఘనంగా సన్మానించారు.

వృద్ధురాలిని సన్మానిస్తున్న ఎంపీ ప్రదీప్ పురోహిత్

ఆనందోత్సాహంలో క్రికెట్ అభిమానులు

త్రివర్ణ పతాకాన్ని ఊరేగిస్తున్న క్రికెట్ అభిమానులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: టీ-20 ప్రపంచ కప్‌లో ఆదివారం జరిగిన భారత్ - పాకిస్థాన్ మధ్య క్రికెట్ మ్యాచ్‌లో భారత్ ఘనవిజయం సాధించింది. పట్టణంలోని పలు కూడళ్లలో తెరలు ఏర్పాటు చేసి మ్యాచును అభిమానులు, ప్రేక్షకులు తిలకించారు. అనంతరం మార్కెట్ వీధికి చెందిన పలువురు యువకులు 150 అడుగుల త్రివర్ణ పతాకంతో పట్టణ పురవీధుల్లో ర్యాలీ చేపట్టారు.

అమర జవాన్లకు నివాళులు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఝార్‌గ్రామ్ జిల్లా శీల్దా ఈఎఫ్ఆర్ క్యాంపుపై 2010లో జరిగిన దాడిలో అమరులైన జవాన్లకు ఆదివారం శ్రద్ధాంజలి ఘటించారు. వీర సైనికులను గుర్తు చేసుకుంటూ ఏటా శీల్దాదివస్ జరిపి జిల్లా పోలీసులు సైనిక వందనం చేస్తారు. ఈ కార్యక్రమానికి వీర జవాన్ల కుటుంబ సభ్యులను పిలిచి సత్కరిస్తారు. పీయూస్ పాండే తదితరులు పాల్గొన్నారు.

అమర జవాన్లకు సైనిక వందనం చేస్తున్న పీయుష్ పాండే

'బంగ్లార్ యువ సాథి' దరఖాస్తుల స్వీకరణ

తృణమూల్ కాంగ్రెస్ నాయకుల ప్రచారం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమబెంగాల్లో సాధారణ ఎన్నికలు జరగనున్న సందర్భంగా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ "బంగ్లార్ యువ సాథి" అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టారు. మాధ్యమిక ఉత్తీర్ణులైన 21 నుంచి 40 ఏళ్ల వయసులోపల వారు ఈ పథకానికి అర్హులు. తృణమూల్ కాంగ్రెస్ స్థానిక నాయకుడు ఎస్.సూర్యప్రకాశరావు మాట్లాడుతూ ఈ పథకం కింద ప్రతినెల రూ.1,500 ప్రభుత్వం అందజేస్తుందని తెలిపారు. అర్హులందరూ దరఖాస్తులో పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.

కాంట్రాక్టర్ల అసంతృప్తి

● ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన

బరగఢ్, న్యూస్‌టుడే: జిల్లాలో కాంట్రాక్టర్ల సంఘం సోమవారం సమావేశమైంది. ఇకపై బరగఢ్ జిల్లాకు చెందిన అభివృద్ధి పనులను ఇతర జిల్లాల కాంట్రాక్టర్లకు ఇవ్వకూడదని వారు డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వం హయాంలో అభివృద్ధి పనులు 14.99 శాతం తక్కువ ధరకు (లెస్ టెండర్ విధానం) ఇచ్చేవారని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పరిమితిని తొలగించి, ఎలాంటి శాతం పరిమితి లేకుండా టెండర్లను అనుమతించిందని కాంట్రాక్టర్లు ఆరోపించారు. ఈ నిర్ణయాన్ని బరగఢ్ జిల్లా కాంట్రాక్టర్ల సంఘం తీవ్రంగా వ్యతిరేకిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

వేదికపై ప్రసంగిస్తున్న అతిథులు

పనులు సకాలంలో పూర్తి చేయాలి

సిమిలిగుడ, న్యూస్‌టుడే: నాల్కో కర్మాగారం విస్తరణ పనులు సకాలంలో పూర్తి చేయాలని నాల్కో సీఎండీ బి.సి.సింగ్ ఆదేశించారు. దమన్‌జోడిలో సీఎండీ సింగ్ సోమవారం సందర్శించారు. కర్మాగారంలో జరుగుతున్న 5వ విస్తరణ పనులను పరిశీలించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గనుల ప్రాంతాన్ని సందర్శించారు. నాల్కో కార్యనిర్వాహక సంచాలకుడు అమరేంద్ర మిశ్ర, జనరల్ మేనేజర్లు ఆనంద్ బాసు, చంద్రమోహన్ మహంతో తదితరులు పాల్గొన్నారు.

సింగ్‌కు పనులు వివరాలు చెప్తున్న మిశ్ర

చాటువా - సునాబెడకు బస్సు సేవలు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: నందపూర్ సమితి ఆంధ్రాకు సరిహద్దులో ఉన్న చాటువా నుంచి సునాబెడకు బస్సు సేవలు సోమవారం ప్రారంభమయ్యాయి. మాలిబెల్‌గాం పంచాయతీ కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచి ప్రహ్లాద్ ముదిలి, సమితి సభ్యులు మంగు కోరాలు పాల్గొని ముఖ్యమంత్రి బస్సు సేవలను ప్రారంభించారు. బస్సు ప్రతిరోజు ఉదయం 7.30 గంటలకు చాటువా నుంచి బయలుదేరి 10.55కు సునాబెడకు చేరుతుందని, మళ్ళీ సునాబెడలో 1 గంటకు బయలుదేరి చాటువాకు సాయంత్రం 4.15 గంటలకు చేరుతుందని ఓఎస్ ఆర్టీసీ డిపో అధికారులు వెల్లడించారు.

కార్యక్రమంలో ప్రహ్లాద్, మంగు తదితరులు

పోలీసు ఇన్‌స్పెక్టర్ల బదిలీలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర పోలీసు జిల్లా పరిధిలోని వివిధ పోలీసు స్టేషన్ల ఇన్‌స్పెక్టర్లు బదిలీ అయ్యారు. సోమవారం జరిగిన జిల్లా పోలీసు ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డు సమావేశంలో ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. ఒక ఉత్తర్వులో పేర్కొన్నారు. హెడ్‌క్వార్టర్‌లో ఉన్న ఇన్‌స్పెక్టర్ సంతోష్‌కుమార్ బెహరను సదర్ పోలీసు స్టేషన్ ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టరు (ఐఐసీ)గా బదిలీ చేసినట్లు అందులో పేర్కొన్నారు. హెడ్‌క్వార్టర్‌లో ఉన్న నారాయణ ప్రధాన్‌ను మెరైన్ థాణా ఐఐసీగా, సత్యరంజన్ లెంకాను గోపాలపూర్ థాణా ఐఐసీగా బదిలీ చేశారు. కె.నువాగాం థాణా ఐఐసీ కిశోర్ కుమార్ సామల్‌ను దిగపొహండి పోలీసు స్టేషన్ ఐఐసీగా, జరడా థాణా ఇన్‌స్పెక్టరు టునా సాస్మల్ గొళంత్రా థాణాకు బదిలీ అయ్యారు. హెడ్‌క్వార్టర్‌లో ఉన్న బిశ్వజిత్ నాయక్‌ను కె.నువాగాం థాణాకు, సదర్ ఐఐసీ రామ్ సుబ్రమణ్యం ప్రధాన్‌ను బ్రహ్మపుర టౌన్ థాణాకు, టౌన్ ఐఐసీ సౌభాగ్య కుమార్ స్వయిన్‌ను ఐఏహెచ్‌టీయూకు, గోపాలపూర్ ఐఐసీ ప్రశాంత కుమార్ మల్లిక్‌ను ఐయూసీఏడబ్ల్యూకు బదిలీ చేసినట్లు ఎస్పీ ఆ ఉత్తర్వులో వివరించారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న అధికారులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: నందపూర్ సమితి లోని ఓ ప్రాంతంలో బాల్య వివాహం చేసేందుకు ప్రయత్నం జరుగుతుండగా అధికారులు అడ్డుకున్నారు. బాలికను వారి తల్లిదండ్రులకు అప్పగించారు. నందపూర్ సమితి అభివృద్ధి అధికారి దుర్గాప్రసాద్ దొర అందించిన వివరాల ప్రకారం.. హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న బాలిక అదే ప్రాంతంలో యువకుడితో పది రోజుల క్రితం పెళ్లికి సిద్ధమైంది. దీనిపై బాలిక తండ్రి అధికారులకు సమాచారం అందించడంతో సమితి అభివృద్ధి అధికారి దొర ఆదేశాల మేరకు సీడీపీవో మినోతీ బాల పట్నాయక్ నేతృత్వంలో సోమవారం అధికారుల బృందం ఒక ప్రాంతంలో బాలిక ఉన్నట్లు, వివాహం కోసం ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలుసుకొని దాడులు జరిపారు. వెంటనే బాలికను తీసుకొని వారి తల్లిదండ్రులకు అప్పగించారు.

అధికారులతో బాలిక, బాలుడు. చిత్రంలో కుటుంబ సభ్యులు

ముగిసిన రాష్ట్ర ఓపెన్ చదరంగం పోటీలు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: భువనేశ్వర్ చదరంగ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఏడో మృత్యుంజయ పాత్ర్ స్మారక రాష్ట్ర ఓపెన్ చదరంగం పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. ఓం గురుకుల్ పబ్లిక్ స్కూల్‌లో రోజంతా అయిదు రౌండ్ల వారీగా నిర్వహించిన పోటీలో పూరీకి చెందిన మహేష్ ప్రసాద్ సెఠి విజేతగా నిలవగా, జాజ్‌పూర్‌కు చెందిన సంజీవన్ నాయక్ రన్నర్‌గా నిలిచారు. అండర్-7, 9, 11, 13 విభాగాలలో సంజీత్ శ్రీచందన్, విరాజ్ వర్మ, అసుతోష్ అరుణ్ దాస్, అరిస్నంద గోస్వామి, సాన్వి ప్రియాంసీ మొదటి స్థానాల్లో నిలిచారు. ముగింపు కార్యక్రమంలో అతిథులుగా హాజరైన పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విశ్రాంత సీనియర్ జనరల్ మేనేజరు రబిశంకర్ పాత్ర్, ఓం గురుకుల్ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ మనోరంజన్ బిశ్వాళ్, రాష్ట్ర చదరంగం సంఘం సంచాలకుడు దేబాశిష్ పాణిగ్రహి, పోటీల నిర్వాహక సంఘం సంచాలకుడు దీపక్ కుమార్ పొలాయిలు విన్నర్, రన్నర్ బాలబాలికలకు బహుమతులు ప్రదానం చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

రైలు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఖరగ్‌పూర్ డివిజన్‌లోని పాన్సుకురా రైల్వేస్టేషన్‌లో వందేభారత్ రైలు ఢీకొని ఓ యువకుడు మృతిచెందాడు. సిముల్హాంధా గ్రామానికి చెందిన 17 ఏళ్ల యువకుడు ఆదివారం పర్యాటక కేంద్రమైన దిఘాకు మిత్రులతో కలిసి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో టికెట్ తీసేందుకు రైలు పట్టాలు దాటుతుండగా అతివేగంగా వస్తున్న వందేభారత్ రైలు ఢీకొని మృతిచెందినట్లు జీఆర్‌పీలు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

శ్రీధర్ ఆచార్య మృతి

భువనేశ్వర్, న్యూస్‌టుడే: ప్రముఖ జ్యోతిష్య శాస్త్ర నిపుణుడు ఆచార్య శ్రీధర్ ఆచార్య (62) సోమవారం భువనేశ్వర్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. జ్యోతిష్యశాస్త్రంలో శ్రీధర్ మేధావిగా మన్ననలందుకున్నారు.

శ్రీధర్ ఆచార్య (పాత చిత్రం)

వాహన పార్కింగులో వివాదం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర టౌన్ థాణా పరిధిలోని రామలింగేశ్వర పార్కు ఆవరణలోని పార్కింగు ప్రాంతంలో ఆదివారం రాత్రి ద్విచక్ర వాహనం పార్కింగు రుసుం కోసం జరిగిన వివాదం యువకుడిపై పదునైన ఆయుధంతో దాడికి దారి తీసింది. ముఖంపై తీవ్ర గాయాలైన ఆదిత్య శర్మ (21) అనే యువకుడు స్థానిక సిటీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దాడికి పాల్పడిన 17 ఏళ్ల బాలుడ్ని పట్టుకుని తదుపరి చర్యలకు సోమవారం జువెనైల్ జస్టిస్ బోర్డులో హాజరుపరిచామని బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం. మధ్యాహ్నం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఘటనపై రెండు వేర్వేరు కేసులు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని ఆయన పేర్కొన్నారు.

దాడికి దారి తీసిందిలా..!

స్థానిక పెద్దబజారు పోలీసు స్టేషన్ పరిధిలోని రఘుపతినగర్ ఒకటో లైనుకు చెందిన ఆదిత్య రాత్రి ద్విచక్ర వాహనంపై రామలింగేశ్వర పార్కుకు వచ్చాడు. ఆవరణలో వాహనాన్ని పార్కింగు చేయగా, అక్కడ పార్కింగు రుసుం వసూలు చేస్తున్న ఓ బాలుడు (నిందితుడు) డబ్బులు అడిగాడు. పార్కు నుంచి తిరిగి వచ్చిన తర్వాత ఇస్తానని ఆదిత్య చెప్పాడు. కొంతసేపటి తర్వాత బయటకు వచ్చిన ఆయన ద్విచక్ర వాహనాన్ని బయటకు తీస్తుండగా, రుసుం అడగడంతో బాలుడు వాగ్వాదానికి దిగాడు. అనంతరం బాలుడిపై దాడి చేసి కాలితో తన్నాడు. దీంతో బాలుడు ప్రతి దాడిగా పదునైన ఆయుధంతో ఆదిత్య ముఖంపై దాడి చేశాడు. దీంతో తీవ్రంగా గాయపడ్డాడు.

అల్లం లోడుతో లారీ బోల్తా

భువనేశ్వర్, న్యూస్‌టుడే: బాలేశ్వర్ నుంచి అసోంవైపు అల్లం లోడుతో వెళ్తున్న లారీ సోమవారం ఉదయం 16వ నెంబరు రహదారి బస్తా థాణా పరిధిలోని మథాని వంతెన మార్గంపై అదుపుతప్పి దిగువకు పల్టీ కొట్టింది. డ్రైవరు సురక్షితంగా బయటపడ్డాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

కబడ్డీ షెడ్‌లో అగ్ని ప్రమాదం

చెలరేగుతున్న మంటలు

జయపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని విక్రమ్ దేవ్ విశ్వవిద్యాలయం సమీపంలో ఉన్న కబడ్డీ షెడ్‌లో ఆదివారం అర్ధరాత్రి అగ్ని ప్రమాదం జరిగింది. అందులో ఉన్న సామగ్రి పూర్తిగా బూడిదైంది. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు. స్థానికుల సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేశారు.

పోలీసుల అదుపులో నిందితులు

బరగఢ్, న్యూస్‌టుడే: జిల్లాలో మత్తుపదార్థాలు, అక్రమ కార్యకలాపాలపై బరగఢ్ పోలీసులు ఒకే రోజులో రెండు వేర్వేరు కేసుల్లో భారీ చర్యలు చేపట్టారు. ఈ దాడుల్లో బ్రౌన్ షుగర్, నిషేధిత దగ్గు మందు, ఆయుధాలు, వాహనాలు తదితరాలు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు.

కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్

గోపాలపూర్, న్యూస్‌టుడే: పూరీ శ్రీక్షేత్రం ఎదుట సోమవారం తెల్లవారుజామున ఒక విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయింది. బొడొదండొ పరిధిలో జరిగిన ఈ ప్రమాదాన్ని చూసి ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఘటనా స్థలానికి అగ్నిమాపక జవానులు చేరుకొని మంటలను నియంత్రణలోకి తెచ్చారు. ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు.

185 కిలోల గంజాయి స్వాధీనం

నిందితులతో కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై కిశోర్‌వర్మ

కొయ్యూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్‌లోని అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలో రెండు వేర్వేరు చోట్ల 185 కిలోల గంజాయిని పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, కొయ్యూరు, మంప ఎస్సైలు కిశోర్‌వర్మ, శ్రీనివాస్‌లతో కలిసి సోమవారం విలేకర్లకు వివరాలు వెల్లడించారు. కొయ్యూరు పోలీసులకు వచ్చిన ముందస్తు సమాచారంతో చీడిపాలెం కూడలిలో ఎస్సై కిశోర్‌వర్మ ఆధ్వర్యంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో బూదరాళ్ల వైపు నుంచి వ్యాన్‌లో వస్తున్న స్మగ్లర్లు పోలీసులను చూసి వెనక్కి పోయేందుకు ప్రయత్నించారు. వెంటనే పోలీసులు వాహనాన్ని వెంబడించి పట్టుకున్నారు. ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వంతల ప్రసాద్, శంకర్‌లను అదుపులోకి తీసుకొన్నారు. వాహనాన్ని పరిశీలించగా.. బాడీ కింద ప్రత్యేకంగా తయారుచేసిన అరలో దాచిన 83 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 182.9 కేజీల గంజాయి లభ్యమైందని సీఐ పేర్కొన్నారు.

★ మంప ఎస్సై శ్రీనివాస్‌కు వచ్చిన సమాచారం మేరకు బూదరాళ్ల శివారులో వాహన తనిఖీలు నిర్వహించారు. స్కూటీపై వస్తున్న ఇద్దరు వ్యక్తులు పోలీసులను చూసి వెనక్కి పారిపోవడానికి ప్రయత్నించగా వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్దనున్న సంచిలో 2.2 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా అనపర్తికి చెందిన జగరపు సాయికుమార్, పులిగ విజయ్‌రాజ్‌లను అదుపులోకి తీసుకున్నారు. రెండు ఘటనల్లో స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ రూ.కోటి ఉంటుందని సీఐ చెప్పారు.

సగంలో వదిలేశారు..

వజ్రపుకొత్తూరు మండలం హుంకుంపేట నుంచి పల్లివూరు బీటీ రోడ్డు మరమ్మతుల పనులు చేపట్టారు. 40 ఎంఎం మెటల్ వేసి అసంపూర్తిగా వదిలేశారు. కొద్ది నెలలు గడుస్తున్నా పనులు పూర్తి చేయకపోవడంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డు పక్కన నివాసితులు దుమ్ము రేగి అవస్థలు పడుతున్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని రోడ్లు, భవనాల శాఖ జేఈ జగదీశ్ తెలిపారు.

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

కుటుంబం అదృశ్యం.. గాలింపు ప్రారంభం

అదృశ్యమైన కుటుంబ సభ్యులు

జయపురం, న్యూస్‌టుడే: చేపలు పట్టేందుకు నది దగ్గరకు వెళ్లిన ఓ కుటుంబం అదృశ్యమైన ఘటన కొరాపుట్ జిల్లా బొయిపరిగుడ సమితిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దండబాడి గ్రామానికి చెందిన లలిత్ పూజారి, ఆయన భార్య, ఇద్దరు కుమార్తెలతో కలిసి ఫిబ్రవరి 1న గుప్తేశ్వరం వద్ద బదిలిపాడి గ్రామం వద్ద ఉన్న శబరి నదిలో చేపలు పట్టేందుకు వెళ్లి తిరిగి రాలేదు. 16 రోజులు గడిచినా కుటుంబ ఆచూకీ తెలియక పోవడంతో బంధువులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో డాగ్ స్క్వాడ్‌తో బృందం రంగంలోకి దిగి గాలింపు చర్యలు ప్రారంభించింది.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

కంచిలి, న్యూస్‌టుడే : మండల కేంద్రం కంచిలిలో కొలువైన శ్రీ రాధాకృష్ణ ఆలయ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు, చామంతి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్దఎత్తున ఆలయానికి వచ్చి స్వామికి మొక్కులు చెల్లించుకున్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ఇచ్ఛాపురం గ్రామీణం, న్యూస్‌టుడే : క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడుతోందని వైద్యుడు నర్తు శేషగిరి పేర్కొన్నారు. ఇచ్ఛాపురం మండలం తేలుకుంచి గ్రామంలో క్రికెట్ పోటీలను ఆదివారం ఆయన ప్రారంభించి ప్రసంగించారు.

కనికరించరు.. ఆధునికీకరించరు!

న్యూస్‌టుడే, సోంపేట

ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో నీటి వనరుల ఆధునికీకరణ ప్రతిపాదనలకే పరిమితమవడంతో సాగు విస్తీర్ణం క్రమేపీ తగ్గిపోతోంది. మహేంద్రతనయ, బాహుదా నదుల ఆధారంగా నిర్మించిన ప్రాజెక్టులు పునరుద్ధరణకు నోచుకోకపోవడంతో ఖరీఫ్, రబీల్లో అన్నదాతలకు అవస్థలు తప్పడం లేదు. వంశధార జలాలు పలాస నియోజకవర్గానికి కొంతమేర వస్తుండగా ఇచ్ఛాపురానికి అందుబాటులో లేవు. కొద్దిపాటి నిధులు ఖర్చు చేస్తే వేల ఎకరాలకు ప్రయోజనం కలిగే అవకాశం ఉన్నప్పటికీ ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు.

కంచిలి మండలం జలంత్రకోట వద్ద ఎనిమిదేళ్ల నుంచి అసంపూర్తిగా నిలిచిన గంగాసాగరం జలాశయ నిర్మాణం

ఛానల్ వ్యవస్థ అస్తవ్యస్తం

- ఇచ్ఛాపురం, కవిటి మండలాల్లో బాహుదా ఛానల్ వ్యవస్థ ఆధునికీకరణకు చేపట్టిన చర్యలు ముందుకు సాగడం లేదు. ఇసుక అక్రమ తవ్వకాల కారణంగా 9 గ్రోయిన్లు, 11 ఛానళ్లు ఉపయోగంలో లేక 6 వేల ఎకరాల సాగుకు ఇబ్బందులు నెలకొన్నాయి.
- రూ.21 కోట్లతో ప్రతిపాదనలు పంపగా ముందుకు కదలక రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- ముఖ్యమంత్రి సూచన మేరకు గతేడాది ఫిబ్రవరి 17న బాహుదా నది పరిశీలనకు అప్పటి చీఫ్ ఇంజినీర్ రాజగోపాల్ ఇక్కడికి వచ్చి అన్నదాతతో మాట్లాడారు. గ్రోయిన్లు పునరుద్ధరించినా ప్రయోజనం ఉండదని.. ఎత్తిపోతల పథకాలు నిర్మిస్తే ఇచ్ఛాపురం, కవిటి మండలాల పరిధిలో 10 వేల ఎకరాలకు ప్రయోజనం కలుగుతుందని రైతులు వివరించారు. కదలిక లేకపోవడంతో ఖరీఫ్ సాగుకు పరిమితమవుతున్నారు.

పునరుద్ధరణకు నోచుకోని సాగు నీటి ప్రాజెక్టులు

ఇదీ పరిస్థితి

- మహేంద్రతనయపై సోంపేట మండలం బాతుపురం వద్ద నిర్మించిన హైడ్రాం ప్రాజెక్టు ద్వారా 10 వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంది. నది కంటే ప్రధాన కాలువ ఎగువ భాగాన ఉండటంతో పంట పొలాలకు సాగునీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయి.
- ఆనకట్ట వేరే చోటుకు మార్చడం..కాలువల మరమ్మతులు, ఆధునికీకరణ పనులకు కొన్నేళ్లుగా ప్రతిపాదనలు రూపొందించడం తప్ప నిధులు మంజూరుచేయడం లేదు. వర్షాకాలంలో నడిచే 15 వేల క్యూసెక్కుల వరకు నీరు వృథాగా సముద్రంలోకి వినియోగించడం లేదు.
- కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా ప్రతిపాదనలు పంపాలని సూచించారు. రూ.38 కోట్ల అంచనాతో ద్రస్తం పంపినా కదలిక లేక కంచిలి, సోంపేట, మందస మండలాల రైతులు సాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నారు.
- మహేంద్రతనయపై ఏర్పాటు చేసిన సాగునీటి ప్రాజెక్టుల ఆధునికీకరణకు రూ.40 కోట్లు వెచ్చిస్తే 30 వేల ఎకరాలకు ఇబ్బందులు తీరే అవకాశం ఉంది. నిధులు విడుదల చేయకపోవడంతో అన్నదాతలు సాగుకు దూరమవుతున్నారు.

త్వరలో పనులు జరిగేలా చూస్తాం..

సాగునీటి వనరుల ఆధునికీకరణకు రూ.120 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశాం. సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించారు. నిపుణుల పరిశీలన పూర్తయింది. త్వరలో పనులు జరిగేలా చర్యలు తీసుకుంటాం. – బెందాళం అశోక్, ప్రభుత్వ విప్

ఈ వేసవికైనా పూర్తి చేయరూ..

పెదబొండపల్లి ఎస్సీ కాలనీ సమీపంలో మూడేళ్ల క్రితం రక్షిత ట్యాంకు పనులు పూర్తికాక తాగునీటికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇక్కడ ఎస్సీ, బీసీ కాలనీలో 500 వరకు గృహాలున్నాయి. 2 వేల వరకు జనాభా ఉన్నారు. వీరికి నిత్యం తాగునీరు అందించేలా ఈ ట్యాంకు పనులు మొదలెట్టారు. దాదాపు పూర్తి కావస్తున్న తరుణంలో గత ప్రభుత్వం బిల్లులు విడుదల చేయక పనులు ఆగాయి. ఈ వేసవికైనా పూర్తిచేసి నీరందించాలని ప్రజలు కోరుతున్నారు. పరిస్థితి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పూర్తి చేయిస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బసవరాజు అన్నారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

శ్రీగురుదేవ ఆసుపత్రిలో డా॥ఎన్టీఆర్ వైద్య సేవలు

కొత్తవలస, న్యూస్‌టుడే: మంగళపాలెం శ్రీగురుదేవ ఆసుపత్రిలో డా.ఎన్టీఆర్ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ట్రస్ట్ ఛైర్మన్ రాపర్తి జగదీష్ కుమార్ ఆదివారం తెలిపారు. ఎముకలు, రోడ్డు ప్రమాదాలు తదితరాల్లో తీవ్ర గాయాలైతే ఇక్కడ ఉచితంగా వైద్య సేవలు పొందొచ్చని తెలియజేశారు.

వెదురు సాగుకు సర్కారు ప్రోత్సాహం..!

న్యూస్‌టుడే, హిరమండలం

ఆమదాలవలసలో నాటిన వెదురు మొక్క

'ఎలాంటి నేలైనా.. బీడు భూములైనా వెదురు ఏపుగా పెరుగుతుంది. ఎరువులు వేయడం, సస్యరక్షణ చర్యలు వంటివి చేపట్టనక్కర్లేదు. ఒకసారి పంట వేస్తే 40 ఏళ్ల వరకు ఆదాయం వస్తుంది. పెద్దగా పెట్టుబడి కూడా అక్కర్లేదు' అని ఉద్యానశాఖ అధికారులు వెదురు సాగుపై జిల్లాలో రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రభుత్వం కూడా జాతీయ వెదురు మిషన్ ద్వారా రాయితీలు అందిస్తోంది.

కొత్తూరు మండలం అడ్డంగి, హిరమండలంలోని భగీరథపురం, ఆమదాలవలస మండలంలోని కొన్ని గ్రామాల్లో వెదురు సాగు జరుగుతోంది. ఆయిల్‌పామ్ రైతులు పొలం గట్టు చుట్టూ ఈ మొక్కలు నాటుతున్నారు. గిరిజన గ్రామాల్లోనూ ఈ సాగును ఎక్కువగా ప్రోత్సహిస్తున్నారు.

ఎకరాకు 300 మొక్కలు..

ఎకరా విస్తీర్ణంలో ఇవి 300 మొక్కలు నాటుకోవచ్చు. 10 నుంచి 15 అడుగుల మధ్య దూరం ఉండేలా చూసుకోవాలి. ఒక్కో మొక్క రూ.40 చొప్పున 300 నాటేందుకు రూ.12 వేలు ఖర్చవుతుంది. దీనికి సేంద్రియ ఎరువు వేయాలి. రసాయనాల అవసరం లేదు. తెగుళ్లు వ్యాప్తి చెందవు. పురుగు మందులు అవసరం లేదు. మొక్క నాటేముందు ఆఖరి దుక్కిలో పశువుల గత్తం వేసుకంటే మంచి దిగుబడి వస్తుంది. ప్రభుత్వం హెక్టారుకు 400 మొక్కలు అందజేస్తోంది. మొక్కకు రూ.150 చొప్పున మొదట ఏడాది రూ.90, రెండో సంవత్సరం రూ.60 ఇస్తుంది.

నాలుగో ఏట నుంచే ఆదాయం..

నాటిన నాలుగో సంవత్సరం నుంచి మొక్క కోతకు వస్తుంది. ఒక మొక్క నుంచి 10 నుంచి 15 కాండాలు ఏపుగా పెరుగుతాయి. ఒక్కో కాండం రూ.100 నుంచి రూ.150 ధర పలుకుతుంది. 300 మొక్కలు నాటితే నాలుగేళ్లు దాటాక మొదటి ఏడాది సగటున పది కాండాలు కోతకు వచ్చినా రూ.100 చొప్పున రూ.3 లక్షల ఆదాయం వస్తుంది. ఈ విధంగా నాలుగో ఏట నుంచి రైతులు కొన్నేళ్ల వరకు ఆదాయం పొందొచ్చు. 'వెదురు సాగు రైతులకు ఆర్థికంగా రాయితీలు ఇస్తూ, రెండేళ్ల పాటు ఆదుకుంటుంది. ఇటీవల ఎంపిక చేసిన గ్రామాల్లో రైతులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాం' అని ఉద్యానశాఖ అధికారులు చెబుతున్నారు.

పిల్లల పార్కే కదా.. పట్టించుకోం..

– న్యూస్‌టుడే, సోంపేట

నాలుగు దశాబ్దాల కిందట రెండు పార్కులున్న సోంపేటలో ప్రస్తుతం సేదతీరేందుకు ఒక్క ఉద్యానం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పిల్లల పార్కు ఏర్పాటు పేరిట అయ్యప్ప ఆలయ సమీపంలో ఎనిమిదేళ్ల కిందట చేపట్టిన పనులు అసంపూర్తిగా నిలిచాయి. నిధుల సమస్య ఏర్పడటంతో ప్రహరీకే పరిమితమయ్యాయి. దీంతో స్థానికులు ఆహ్లాదానికి దూరమవుతున్నారు.

కూరగాయల మార్కెట్, రాజుగారిపేటకు వెళ్లే రోడ్డు పక్కన ఉన్న రెండు పార్కులు నిర్వహణ లేకపోవడంతో మరుగునపడ్డాయి. ఆర్టీసీ బస్టాండు వద్ద గతంలో పార్కు ఉండేది. అక్కడ గ్రంథాలయంతోపాటు పచ్చని చెట్లు, పూల మొక్కలతో ఆహ్లాదకర వాతావరణం కనిపించేది. సాయంత్రం విద్యార్థులు ఇక్కడికి వచ్చి చదువుకునేవారు. పెద్దలు, యువత వచ్చి సేదతీరేవారు. ఆర్టీసీ బస్టాండు కోసం ఈ స్థలాన్ని ఎంపిక చేయడంతో 1992లో పార్కు తొలగించారు. దీని స్థానంలో మరో పార్కు ఏర్పాటు చేసుకోవడానికి పంచాయతీకి ఆర్టీసీ నిధులు సమకూర్చింది. దీంతో రాజుగారిపేట దరిలో ఉన్న డంపింగ్‌యార్డును తొలగించి రూ.50 లక్షలకు పైగా వ్యయంతో పార్కుగా అభివృద్ధి చేశారు. ఉత్తరభాగంలో మురుగు కాల్వ నిర్మించకపోవడంతో పట్టణంలో ఉన్న చెత్త అంతా ఇక్కడికే చేరుతుంది. దీని వల్ల ఈ ఉద్యానం వినియోగానికి దూరమైంది.

సోంపేటలో ఉద్యానం లేకపోవడంతో స్థానిక అయ్యప్ప ఆలయ సమీపంలో ఎకరాకు పైగా స్థలంలో పిల్లల పార్కు ఏర్పాటు చేసేందుకు ఎనిమిదేళ్ల కిందట చర్యలు చేపట్టారు. అక్కడ బోరుబావి నిర్మించి, ప్రహరీ ఏర్పాటు చేసేందుకు రూ.20 లక్షల వరకు నిధులు వెచ్చించారు. రోటరీ, ఇతర స్వచ్ఛంద సంస్థల సహకారంతో పార్కు అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకున్నప్పటికీ పనులు ముందుకు సాగలేదు. దీంతో ఈ సమస్యను బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు కలెక్టర్‌కు దృష్టికి తీసుకెళ్లారు. అయినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. బీసీ సంక్షేమ సంఘం ఈ ఉద్యానానికి జ్యోతిరావుపులే అని పేరు పెట్టి బోర్డు ఏర్పాటు చేసిది. ఇప్పటికైనా పెద్దలు చొరవ చూపి సోంపేట పట్టణంలో సేదతీరే కేంద్రం ఏర్పాటు చేయాలని ఉద్యానం గ్రామాల ప్రజలతోపాటు స్థానికులు కోరుతున్నారు.

మార్కెట్ సమీపంలో ఇండిపెండెన్స్‌డే పార్కు ఉండేది. అక్కడ ఉండే గ్రంథాలయాన్ని పంచాయతీ నిర్వహించేది. అనంతరం అధికారులు విస్మరించడంతో నిరుపయోగంగా మారింది. గత ప్రభుత్వం దాన్ని మూసేసి సచివాలయం, రైతుసేవాకేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. ఇక్కడ ఉన్న గాంధీ విగ్రహం కూడా మరమ్మతులకు చేరింది. ఈ రెండు పార్కులను పట్టించుకోకపోవడంతో స్థానికులు సేదతీరేందుకు అవకాశం లేకుండా పోయింది.

ప్రహరీకే పరిమితమైన పనులు

విప్ దృష్టికి తీసుకెళ్లాం...

పిల్లల పార్కు ఏర్పాటుకు నిధుల సమస్య నెలకొంది. పంచాయతీ ఆదాయం పారిశుద్ధ్యం, మంచినీరు, విద్యుత్తు సదుపాయం, ఇతర ప్రాథమిక అవసరాలకే సరిపోవడం లేదు. దీని నిర్మాణానికి నిధులు సమకూర్చాలని ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించారు. నిధులు మంజూరైన వెంటనే పనులు పూర్తి చేసి, అందుబాటులోకి తీసుకొస్తాం.

– ఎం.శాంతికుమారి, పంచాయతీ ఈవో, సోంపేట

క్రాష్.. అయ్యేనా భేష్!

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో తాగు నీటి సమస్యలు తలెత్తకుండా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులు ఈ నెల 1 నుంచి మార్చి 15వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో క్రాష్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. చేతి పంపులతోపాటు రక్షిత తాగునీటి పథకాలను వినియోగంలోకి తీసుకురావాలన్నది ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

✧ గ్రామాల్లో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చేతి పంపులే కీలకం. వేసవిలో అధిక శాతం గ్రామాల్లో తాగునీటి పైపులైన్లు మరమ్మతులకు గురవుతుండటంతో రోజుల తరబడి సరఫరా నిలిచిపోతోంది. ఈ నేపథ్యంలో వాడుక నీటి కోసం స్థానికంగా ఉండే చేతి పంపులపైనే ఆధారపడతారు. వినియోగ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఏటా వేసవికి సన్నద్ధత క్రమంలో ముందస్తుగా చేతి పంపులకు (బోర్లు) మరమ్మతులు చేస్తున్నారు.

తాగునీటి బోరుకు మరమ్మతులు చేస్తున్న సిబ్బంది

సామగ్రికి మండల పరిషత్తు నిధులు

'క్రాష్' కార్యక్రమం కింద బోర్ల మరమ్మతులకు అవసరమైన సామగ్రిని కొనుగోలు చేసేందుకు మండల ప్రజా పరిషత్తు నిధులు కేటాయించనున్నారు. ఇటీవలే మండల పరిషత్తులకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కావడంతో అందులోని 15 శాతం తాగు నీటి అవసరాలకు కేటాయించారు. గ్రామాల్లో అంచనాలు మేరకు ప్రతి మండలంలోనూ సుమారుగా రూ.5 లక్షల నిధులతో పైపులు, ఇతర పరికరాలు కొనుగోలు చేస్తారు. అవసరమైతే గ్రామ పంచాయతీల నుంచి మరో 15 శాతం నిధులు ఖర్చు చేయనున్నారు.

✧ ఇచ్ఛాపురం నియోజకవర్గంలో నీటి వనరుల లభ్యత లేక సగం బోర్లు ఎండిపోయాయి. వీటికి మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురానున్నారు. రక్షిత, మినీ రక్షిత తాగునీటి, డైరెక్టు పంపింగ్ పథకాలకు మరమ్మతులు చేయనున్నారు.

ఇచ్ఛాపురం నియోజకవర్గ వివరాలు

మండలం	బోర్లు
కవిటి	716
ఇచ్ఛాపురం	323
కంచిలి	618
సోంపేట	503

✧ ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ మురళీ మోహనరావును వివరణ కోరగా వేసవిలో గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నాం. ప్రస్తుతం గతంలో ఉన్న పరికరాలతో పనులు చేయిస్తున్నాం. కొత్తవి త్వరలోనే రానున్నాయని తెలిపారు.

ముళ్ల పొదలు తాకుతున్నాయ్..

ఇచ్ఛాపురం మండలం ఇన్నేసుపేట సమీప రహదారిలో ముళ్లపొదలు పెరిగి వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ మార్గం మీదుగా తులసిగాం, ధర్మపురం, కొఠారి తదితర ప్రాంతాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రాత్రి సమయంలో పొదలు అడ్డుగా వచ్చి ప్రమాదాల బారినపడుతున్నారని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఏవో కె.రామారావును వివరణ కోరగా త్వరలోనే సమస్య పరిష్కరిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

వినియోగిస్తే వృథా కాదు..

కవిటి మండలం బొరివంక గ్రామ సచివాలయం గతంలో పంచాయతీ భవనంలో ఉండేది. ఏడాది కిందట కొత్త భవనం నిర్మించి ప్రారంభించడంతో పాత పంచాయతీ కార్యాలయం వృథాగా మారింది. దానిని తమకు అప్పగిస్తే గ్రంథాలయంగా నిర్వహించుకుంటామని స్థానికులు పేర్కొంటున్నారు. దీనిపై డిప్యూటీ ఎంపీడీవో వరప్రసాద్‌ను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

కర్రలే మాకు రక్ష..

కంచిలి మండలం బొనమాలి ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో గ్రామస్థుల సహకారంతో ఉపాధ్యాయులు వెదురు కర్రలతో కంచెను ఏర్పాటు చేశారు. పశువుల నుంచి రక్షణ కోసం ఇలా తాత్కాలికంగా కంచెను ఏర్పాటు చేశామని, అధికారులు స్పందించి ప్రహరీ నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయం మండల విద్యాధికారి చిట్టిబాబు వద్ద ప్రస్తావించగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, అనుమతులు రాగానే నిర్మాణం చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

దుర్వాసనతో స్వాగతం..

పలాస మండలం సవర గోవిందపురం గ్రామ శివారులో స్థానికులు చెత్త, వ్యర్థాలు పారబోస్తుండటంతో దుర్వాసన భరించలేకపోతున్నామని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెత్తను గ్రామానికి దూరంగా పారబోసేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పంచాయతీ అభివృద్ధి అధికారి జీవన్ మాట్లాడుతూ రెండు రోజుల్లో సమస్య పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

కుళాయిలు ఇలా.. రోగాలు రావా

ఇచ్ఛాపురం మండలం ఈదుపురం గ్రామంలో జల్ జీవన్ మిషన్ పనుల్లో భాగంగా కుళాయిలను మురుగు నీటి కాలువలో ఏర్పాటు చేశారు. దీంతో మురుగుతో తాగునీరు కలుషితమవుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. కలరా, డయేరియా తదితర వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి సురక్షిత ప్రదేశాలకు వాటిని మార్చాలని కోరుతున్నారు. దీనిపై ఏవో కె.రామారావును వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

శిలాఫలకాలతో సరి.. రహదారో మరి

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి పంచాయతీ పరిధి శివరాంపురం ప్రజలు ఏళ్ల తరబడి బీటీ రోడ్డుకు నోచుకోలేక రాకపోకలకు నరకం చూస్తున్నారు. ఇది ఉప్పుటేరు ఆనుకొని ఉండటంతో వరదల సమయంలో అవస్థలు తప్పడం లేదు. తెదేపా ప్రభుత్వంలో రోడ్డు, కల్వర్టు పనులు ప్రారంభించినప్పటికీ అనంతరం వచ్చిన వైకాపా సర్కారు నిర్లక్ష్యంతో ఐదేళ్లుగా పనులు పూర్తికాలేదు.

ఏళ్లుగా రోడ్డు పనులు పూర్తికాక ప్రజలకు నరకయాతన

అసంపూర్తిగా ఉన్న శివరాంపురం రహదారి

వైకాపా ప్రభుత్వంలో తారురోడ్డు నిర్మాణ పనులకు గ్రామీణ రహదారుల పథకం (ఏఐబీ-ఈఏపీ) కింద సుమారు రూ.1.20 కోట్ల అంచనాతో అప్పటి మంత్రి సీదిరి అప్పలరాజు భూమిపూజ చేసి పక్కనే మరో శిలాఫలకం ఆవిష్కరించారు. తదుపరి 40ఎంఎం మెటల్ పరిచి అసంపూర్తిగా వదిలేశారు.

ఉప్పుటేరుకు వరద పోటెత్తిన సమయంలో రహదారి నీటి ముంపునకు గురవుతోంది. తాడు సాయం, ట్రాక్టర్ల మీద ప్రమాదకరంగా ప్రయాణాల చేయాల్సిన పరిస్థితి ఉంది. అత్యవసర వేళ సేవలు అందక ఇబ్బందులు పడాల్సి వస్తోంది. విద్యార్థుల చదువులకు ఆటంకం ఏర్పడుతున్న దుస్థితి నెలకొంది.

మండల కేంద్రమైన వజ్రపుకొత్తూరు అధికార కార్యాలయాలకు కూతవేటు దూరంలో ఉన్న శివరాంపురంలో 90 కుటుంబాలు నివసిస్తున్నాయి. పంచాయతీ ప్రతినిధులు, అంతగా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. బెండి-నువ్వలరేవు రోడ్డు నుంచి 1.2 కి.మీ రహదారి మాత్రమే ఉంది. వీటి మధ్యలో ఉప్పుటేరు వరద పరుపు ఉండటంతో బీటీ రోడ్డుతోపాటు వంతెన నిర్మాణం చేపట్టాల్సి ఉంది. అప్పటి ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న గౌతు శివాజీ పక్కా రోడ్డు ఏర్పాటుకు నిధులు మంజూరు చేసి శిలాఫలకం ఆవిష్కరించారు.

చర్యలు తీసుకుంటున్నాం..

పలాస నియోజకవర్గంలో కొన్ని రోడ్ల నిర్మాణాలకు ఏఐబీ నిధులు మంజూరు చేశారు. ఆ నిధులు ప్రస్తుతం హోల్డ్‌లో పెట్టడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను ఇటీవల అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించాను. త్వరలో పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటా.

– గౌతు శిరీష, ఎమ్మెల్యే, పలాస

గంజాయి కేసులో పరారీలో ఉన్న నిందితుడి అరెస్టు

నిందితుడితో పోలీసులు

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గంజాయి అక్రమ రవాణా కేసుల్లో నిందితులను పట్టుకోవడంలో అనకాపల్లి జిల్లా ఎలమంచిలి పోలీసులు మరో ముందడుగు వేశారు. ఎలమంచిలి గ్రామీణ పోలీసుస్టేషన్‌లో 2023 డిసెంబర్ 26న స్టేషన్‌లో ఉన్న గంజాయిని దొంగిలించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న చేపల కార్తిక్ ఒడిశాకు చెందినవాడు. అప్పట్లో ఎలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని మంత్రిపాలెంలో నివాసం ఉంటూ గంజాయి రవాణా చేసేవాడు. ఈ కేసులో పట్టుబడి బెయిల్‌పై బయటకు వచ్చాడు. అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు. ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు ఎలమంచిలి సీఐ ధనుంజరావు, గ్రామీణ ఎస్సై ఉపేంద్ర పర్యవేక్షణలో గాలింపు చర్యలు చేపట్టారు. పక్కా సమాచారంతో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ రెడ్డి, హోంగార్డ్ రాజేష్ ఒడిశా వెళ్లి నిందితుడిని అరెస్టు చేసి విశాఖ కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై ఉపేంద్ర తెలిపారు.

సాగునీరు విడుదల

పాలకొండ, న్యూస్‌టుడే: తోటపల్లి ఎడమ కాలువ ద్వారా అధికారులు సాగునీటిని విడుదల చేశారు. కోటిపల్లి కొండపై వెలసిన శివాలయంతోపాటు తెట్టంగి అమ్మవార్ల పండగల నేపథ్యంలో అధికారులు చర్యలు తీసుకున్నారు. దీంతోపాటు ఆరుతడి పంటలకు సాగునీరు కావాలంటూ సాగునీటి సంఘాల విజ్ఞప్తి మేరకు నీటిని విడుదల చేసినట్లు ఏఈ బీవీ రమణ తెలిపారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80085 97609

(c) eenadu

తిరుగు ప్రయాణం కిటకిట

మహాశివరాత్రికి జిల్లాలోని కోటప్పకొండ, మన్నేపల్లి లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రాలు, సమీప శ్రీశైలం, త్రిపురాంతకం ఆలయాలను సందర్శించి స్వస్థలాలకు బయల్దేరిన జనంతో నరసరావుపేట, వినుకొండ పట్టణాల్లో రైల్వేస్టేషన్లు, బస్టాండ్లు కిటకిటలాడాయి. సోమవారం కావడంతో సొంత పనులపై పట్టణాలకు వచ్చిన సాధారణ ప్రయాణికులతో రద్దీ పెరిగింది. బస్సులు, రైళ్లు ఎక్కేందుకు వృద్ధులు, పిల్లలు అవస్థలు పడ్డారు. – న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), వినుకొండ

21న వినుకొండకు సీఎం రాక

వినుకొండ, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 21న వినుకొండ వస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు తెలిపారు. తన కార్యాలయంలో సోమవారం ఆయన అధికారులతో సమావేశం నిర్వహించారు. నరసరావుపేట రోడ్డులోని ఎన్నెస్పీ కాలనీ స్థలంలో ఏర్పాటుచేసే ప్రజా వేదికలో పాల్గొన్న అనంతరం ముఖ్యమంత్రి ప్రభుత్వ వైద్యశాలను సందర్శిస్తారని తెలిపారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆయన సూచించారు. నరసరావుపేట ఆర్డీవో మధులత, వైద్య విధాన పరిషత్తు జిల్లా సమన్వయకర్త ప్రసూన, అధికారులు పాల్గొన్నారు.

ప్రభల ఊరేగింపు

ఉత్సాహంగా పేట పండగ

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేటలో కోటప్పకొండ తిరునాళ్ల మరుసటి రోజు నిర్వహించే పేట పండగలో భక్తులు, పట్టణ వాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఏటా శివుని బొమ్మ వద్ద నుంచి మల్లమ్మ సెంటర్ వరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. కొండ నుంచి తిరిగి వచ్చే ప్రభలతో పట్టణమంతా సందడి వాతావరణం నెలకొంది. యువకులు ప్రభల ఎదుట ఉత్సాహంగా నృత్యం చేశారు.

నేత్రపర్వం.. ఏకాదశ రుద్రాభిషేకం

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: హరోంహర.. హరహర శంభో శంకర నామ స్మరణతో ఆదివారం అర్ధరాత్రి త్రికూట గిరులు మార్మోగాయి. మహాశివరాత్రి పర్వదినాన లింగోద్భవ కాలంలో ఏకాదశ రుద్రాభిషేకం కనుల పండువగా నిర్వహించారు. అర్ధరాత్రి దాటిన తర్వాత స్వామికి విశేష అభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. జలం, పాలు, పెరుగు, నెయ్యి, చక్కెర, విభూది, పసుపు, కుంకుమ, గంధం, పండ్ల రసాలు, శుష్కఫలాలు, సుగంధ ద్రవ్యాలతో 11 మార్లు అభిషేకించారు. వంశపారంపర్య ధర్మకర్త రాజా మల్రాజు రామకృష్ణ కొండలరావు, ఈవో చంద్రశేఖరరావు, దేవాదాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

కోటయ్యకు విశేష పూజలు

అలంకరణలో స్వామి

నెయ్యితో అభిషేకం

చూసిన కనులదే భాగ్యం

అమరావతి, న్యూస్‌టుడే: అమరేశ్వరాలయంలో సోమవారం తెల్లవారుజామున ఆది దంపతుల కల్యాణం కనులపండువగా సాగింది. ప్రత్యేక వేదికపై బాలచాముండికా, అమరేశ్వరుని ఉత్సవమూర్తుల్ని కొలువుదీర్చి వేద పండితుల మంత్రాల నడుమ కల్యాణ క్రతువు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై వేడుక తిలకించారు. శివ నామస్మరణతో భక్తిపారవశ్యం పొందారు. కల్యాణ మూర్తుల గ్రామోత్సవం సోమవారం ఉదయం వైభవంగా జరిగింది. ఆలయం నుంచి క్రోసూరు రహదారి వరకు చిన్న రథంపై ఊరేగించారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త వాసిరెడ్డి మురళీకృష్ణ ప్రసాద్ దంపతులు స్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. స్థానాచార్యులు చంద్రశేఖరశర్మ, ధర్మకర్తల మండలి సభ్యుడు నాగేశ్వరశర్మ పాల్గొన్నారు. ఈవో రేఖ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

నేడు అమరేశ్వరుని రథోత్సవం.. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం దివ్య రథోత్సవం నిర్వహించనున్నారు. సాయంత్రం 4 గంటలకు కల్యాణమూర్తులైన ఆది దంపతులను రథంపై కొలువుదీర్చి ఊరేగిస్తారు. ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా 170 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు నిర్వహించనున్నారు.

ఎదుర్కోలు ఉత్సవం.. మహాశివరాత్రి సందర్భంగా లింగోద్భవ కాలంలో అభిషేకాలు పూర్తయిన తరువాత అమరేశ్వరుడు, బాలచాముండికాదేవికి ఎదుర్కోలు ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఏనుగు అంబారిపై స్వామి, చిలుక వాహనంపై అమ్మవారిని ఊరేగించారు.


అమరేశ్వరస్వామి కల్యాణం జరిపిస్తున్న పండితులు

త్రికోటేశ్వరుని ఆదాయం రూ.1,95,81,848

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా కోటప్పకొండపై త్రికోటేశ్వరస్వామికి రూ.1,95,81,848 ఆదాయం లభించినట్లు ఈవో చంద్రశేఖరరావు తెలిపారు. సోమవారం ఉదయం హుండీల ఆదాయం లెక్కించారు. టికెట్ల విక్రయం ద్వారా రూ.77,78,318, హుండీల నుంచి రూ.75,52,700, అన్నదానం హుండీ నుంచి రూ.1,20,105, లడ్డూల విక్రయం ద్వారా రూ.24,56,640, అరిసె ప్రసాదం అమ్మకం నుంచి రూ.16,74,085 ఆదాయం లభించింది. బంగారం 3.055 గ్రాములు, వెండి 278.300 గ్రాములు, 13 అమెరికన్ డాలర్లను భక్తులు స్వామికి సమర్పించారు. గత ఏడాదితో పోల్చితే రూ.18,13,676 అదనపు ఆదాయం లభించినట్లు ఈవో తెలిపారు. లెక్కింపు ప్రక్రియను ముఖ్య ఉత్సవ అధికారి కేబీ శ్రీనివాసరావు, పరిశీలకులు మంజూష, మీనా వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు పర్యవేక్షించారు.

ముందస్తు వ్యూహం.. దర్శనం సులభం

ఫలించిన జిల్లా యంత్రాంగం ప్రణాళిక

ఈనాడు, నరసరావుపేట: గత అనుభవాల దృష్ట్యా ఈసారి ఇబ్బందులు తలెత్తకుండా.. అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా కోటప్పకొండ తిరునాళ్లను విజయవంతంగా పూర్తి చేయడంలో అటు అధికారులు, ఇటు పోలీసుల కష్టం కనిపించింది. ముందస్తుగా తీసుకున్న పలు చర్యలతో భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామిని దర్శించుకున్నారు.

ట్రాఫిక్ క్రమబద్ధీకరణను పర్యవేక్షిస్తున్న ఎస్పీ కృష్ణారావు

టైమ్‌స్లాట్ మేలు చేసింది

నకిలీలకు అడ్డుకట్ట వేసేలా.. ఎవరు పడితే వారు వీవీఐపీ పేరిట ఉచిత పాస్‌లతో వచ్చి స్వామివారి దర్శనం చేసుకునే సంస్కృతికి తొలిసారి బ్రేక్ పడింది. అలాగే నకిలీ వీఐపీ పాస్‌లు రాకుండా స్కానర్ ప్రవేశపెట్టారు. ఇదివరకటితో పోలిస్తే రూ.300 టికెట్ వీఐపీ దర్శనం ఇప్పుడు ప్రశాంతంగా జరిగిందని దర్శనం చేసుకున్న పలువురు భక్తులు తెలిపారు. అంతేకాకుండా అందరూ పాస్‌లు పట్టుకుని ఒకేసారి రాకుండా.. టైమ్ ప్రకారం వచ్చేలా చేసిన ప్రయత్నం కలిసొచ్చింది. ఇందులో కలెక్టర్ కృషి ఫలితమిచ్చింది.

స్వామి దర్శనం చేసుకున్న భక్తులు	
2025	2026
1.25లక్షలు	1.40లక్షలు

ముందుగానే దర్శనం బాగు..

రద్దీని నియంత్రించేందుకు తీసుకొచ్చిన ఈ ప్రయత్నం బాగా పని చేసింది. తొలిపూజ అనంతరం స్వామిని దర్శనం చేసుకోవాలని వేకువజామునే కొండపై చాలామంది నిద్ర చేసి మరీ ఎదురుచూస్తుంటారు. గతంలో ఒక్కసారిగా భక్తులకు అవకాశం ఇవ్వడంతో ఇబ్బందులు తలెత్తాయి. ఈసారి అలాకాకుండా తొలిపూజ శనివారం రాత్రి ఒంటి గంటకు పూర్తి చేయడం.. వెంటనే దర్శనాలకు అనుమతించడంతో క్యూలైన్లలో ఫ్లో సులభమైంది. తద్వారా ఎక్కువ మంది భక్తులు దర్శించుకునే అవకాశం దక్కింది.

వాహనాల క్రమబద్ధీకరణ

గతేడాది నాలుగున్నర గంటలు ట్రాఫిక్ జామై మంత్రి ఇరుక్కుపోయిన ఘటన దృష్ట్యా పోలీసులు ఈసారి కట్టుదిట్టంగా చర్యలు చేపట్టారు. ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ కృష్ణారావు రూటు మ్యాపుల పరిశీలనతో పాటు స్వయంగా రెండుసార్లు కొండపై, కింద అన్ని రూట్లను పరిశీలించి చూశారు. పోలీసు సిబ్బందికి షిఫ్టుల వారీగా విధులు వేశారు. చిలకలూరిపేట యూటీ రోడ్డు మినహా మిగతా రహదారుల్లో వాహనాలతో పెద్దగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తలేదు. అలాగే తిరునాళ్ల ముగిశాక ఇళ్లకు చేరుకోవడానికి కష్టాలు ఎదురుకాలేదని భక్తులు వ్యాఖ్యానించారు.

అతివల ఆర్థిక స్వావలంబనకు పీఎం అజయ్

మండలానికి ఏడు చొప్పున యూనిట్లు మంజూరు

నరసరావుపేట, న్యూస్‌టుడే : స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న అతివల ఆర్థిక స్వావలంబనకు కూటమి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటోంది. కుటుంబానికి ఒక వ్యాపార వేత్తను తీర్చిదిద్దేందుకు అనేక అవకాశాలు కల్పిస్తోంది. వ్యాపారాలు, పరిశ్రమల ఏర్పాటుకు ఆసక్తి ఉంటే ఆర్థిక తోడ్పాటు అందిస్తోంది. చిన్న వ్యాపారాల నిర్వహణ, కుటీర పరిశ్రమల స్థాపన, వ్యవసాయ అనుబంధ యూనిట్ల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పీఎం అజయ్(ప్రధానమంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ్ యోజన) పథకం ద్వారా సాయమందిస్తున్నాయి. అతివల ఆర్థిక స్వావలంబనకు పీఎం అజయ్ దోహదం చేయనుంది. మండలానికి ఏడు చొప్పున నూతన యూనిట్లు మంజూరు చేశారు.

❖ ఏపీ షెడ్యూల్డ్ కులాల కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ఎస్సీ కార్పొరేషన్), గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) సమన్వయంతో జిల్లాలో యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు.

❖ ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి జిల్లాకు 194 యూనిట్లు మంజూరయ్యాయి. ఒక్కో యూనిట్ లబ్ధిదారుల వాటా 10 శాతంగా ఉంటుంది. రూ.50 వేలు రాయితీ. మిగిలిన మొత్తాన్ని ఉన్నతి పథకం ద్వారా వడ్డీ లేని రుణం ఇస్తారు.

❖ అర్హులైన ఎస్సీ మహిళలను గుర్తించి రూ.1 లక్ష నుంచి రూ.3 లక్షల వరకు వ్యక్తిగత రుణం అందించనున్నారు. అందులో రూ.50 వేలు రాయితీగా ఉంటుంది. ఎలక్ట్రిక్ ఆటో మంజూరుకు గరిష్ఠంగా రూ.4.50 లక్షల వరకు రుణం ఇస్తారు.

❖ కూరగాయల సాగు, పుట్టగొడుగుల పెంపకం, వేప పిండి, నూనె విక్రయాలు, వర్మీకంపోస్టు, కిరాణా దుకాణాలు, హోటళ్లు, పూలు, పండ్ల వ్యాపారం, చీరల దుకాణాలు ఏర్పాటు చేసుకోవచ్చు. పరిశ్రమల విభాగంలో పేపర్ ప్లేట్ల తయారీ, పిండి మరలు, అగరబత్తీలు, పచ్చళ్ల వంటి యూనిట్లు ఏర్పాటు చేసుకోవచ్చు.

❖ అర్హులైన పొదుపు మహిళలు పీఎం అజయ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఏ పీడీ ఝాన్సీరాణి సూచించారు. పథకంపై అవగాహన కల్పించి వ్యాపారాలకు ఆసక్తి ఉన్న అతివలను గుర్తిస్తున్నట్లు తెలిపారు. మార్చిలోగా జిల్లాకు మంజూరైన 194 యూనిట్లను గ్రౌండింగ్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

రైతేరాజు

ప్రకృతి పంట.. ఆరోగ్యమే ఇంట

అంతర సాగుతో ఆదాయం 6లో

వడివడిగా.. వసతులు మెరుగ్గా!

సత్తెనపల్లి, రాయవరం (మాచర్ల), జానపాడు రోడ్డు (పిడుగురాళ్ల), న్యూస్‌టుడే: టిడ్కో గృహ సముదాయాలను వచ్చే జూన్ నాటికి ప్రారంభించేలా కూటమి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన పనులు చేపడుతోంది. రూ.కోట్లు వెచ్చించి మౌలిక వసతులు కల్పిస్తోంది. సీసీ రోడ్లు, డ్రైనేజీ, భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సరఫరా ట్యాంకుల నిర్మాణం, పైపులైన్లు, విద్యుదీకరణ, మురుగుశుద్ధి ప్లాంట్ల (ఎస్‌టీపీ) నిర్మాణాలు వేగం అందుకున్నాయి. సత్తెనపల్లి మినహా మిగిలిన నాలుగు టిడ్కో గృహ సముదాయాల వద్ద ప్రత్యేకంగా ఎస్‌టీపీలు నిర్మాణాలు చేపడుతున్నారు. మౌలిక వసతులన్నీ సమకూర్చిన తర్వాత గృహ సముదాయాల్లోకి లబ్ధిదారులను ప్రవేశించేలా చర్యలు తీసుకుంటామని ఇంజినీరింగ్ అధికారులు చెప్పారు.

చిలకలూరిపేటలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు

మౌలిక వసతులకు ఖర్చు ఇలా..

మున్సిపాలిటీ	మొత్తం ఇళ్లు	నిధులు (రూ.కోట్లలో)
చిలకలూరిపేట	1,008	12.8
సత్తెనపల్లి	160	1.34
వినుకొండ	1,440	12.0
మాచర్ల	1,056	12.3
పిడుగురాళ్ల	2,832	19.2

అబ్బురం... అభినందనీయం

ఉండవల్లి రైతులను మెచ్చుకున్న బిల్‌గేట్స్

ఈనాడు – అమరావతి : సాంకేతిక పరిజ్ఞాన వినియోగంలో రైతుల చొరవకు గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్‌గేట్స్ అబ్బురపడ్డారు. సాగు విధానాల్లో ఇక్కడి రైతులు ముందంజలో ఉన్నారని ప్రశంసల వర్షం కురిపించారు. అత్యాధునిక వసతులు లేకపోయినా.. భద్రత ఆంక్షలు దాటుకుని ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడితో కలిసి రాజధాని గ్రామం ఉండవల్లిలోని పొలంలో కలియతిరుగుతూ రైతులతో ముచ్చటించి వారు చెప్పిన విషయాలు విన్నారు. రైతులు ఇచ్చిన వంటకాలు రుచి చూసి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందిస్తున్న సాంకేతిక సేవలు ఎలా దరి చేరాయో రైతులే స్వయంగా ఆయనకు వివరించారు. డ్రోన్ సేవలను ఎలా వినియోగించుకుంటున్నదీ చూపించారు. వ్యవసాయ శాఖ ఉన్నతాధికారుల ప్రజెంటేషన్ చూసిన ఆయన.. స్వయంగా పొలంలో వెళ్లి యాప్ పనితీరు పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి అరగంటసేపు రైతులతో మమేకం కావడం.. వారిద్దరూ కొంతదూరం కాలినడకన తిరగడం... పలు అంశాలపై రైతులను అడిగి తెలుసుకోవడంతో స్థానికులు ఉబ్బితబ్బిబయ్యారు. బిల్‌గేట్స్ వంటి అంతర్జాతీయ స్థాయి వ్యక్తిని చూడడమే గగనమని, అలాంటిది ఆయనే స్వయంగా గ్రామానికి వచ్చి మాతో మాట్లాడడం ఎంతో ఆనందంగా ఉందని రైతులు ఉప్పొంగిపోయారు.

రైతులతో బిల్‌గేట్స్, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

రైతులతో లోకేశ్ కరచాలనం

ఉండవల్లిలో కార్యక్రమం ముగియగానే బిల్‌గేట్స్, సీఎం చంద్రబాబు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అనంతరం మంత్రులు లోకేశ్, అచ్చెన్నాయుడు రైతులున్న శిబిరం వద్దకు వచ్చి వారితో కరచాలనం చేసి.. ప్రతి ఒక్కరినీ పలకరించారు. దీంతో రైతులు ఉత్సాహంగా లోకేశ్‌తో మాటలు కలిపారు. ఆదివారం రాత్రి కొలంబోలో జరిగిన భారత్-పాకిస్థాన్ క్రికెట్ మ్యాచ్ గురించి అడగ్గా బాగా ఎంజాయ్ చేశామని లోకేశ్ సరదాగా చెప్పారు. రాత్రి కొలంబోలో ఉన్న ఆయన ఉదయాన్నే అమరావతిలో బిల్‌గేట్స్‌కు స్వాగతం పలకడాన్ని రైతులు ప్రస్తావించగా.. లోకేశ్ నవ్వుతూ ప్రతిస్పందించారు. అనంతరం పొలంలోకి వెళ్లి అక్కడి రైతులు, గేట్స్ ఫౌండేషన్ యంత్రాంగం, సాంకేతిక సిబ్బందితో ఫొటోలు దిగారు. అక్కడే పనుల్లో ఉన్న మహిళా రైతులతో మాట్లాడారు. కొంతమంది రైతులు వినతులు ఇవ్వగా... తన సిబ్బందికి చెప్పి నమోదు చేయించారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ జిల్లా అధికారి పద్మావతి, ఏడీఏ శ్రీనివాసరావు, ఉద్యానశాఖ డీడీ రవీంద్రబాబు పాల్గొన్నారు.

యాప్ పనితీరు పరిశీలించారు

ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్ పొలంలో ఎలా పని చేస్తోందో బిల్‌గేట్స్‌కు ప్రత్యక్షంగా చూపించాం. రైతులు యాప్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాక వారికి అందుతున్న సేవలు, డ్రోన్‌లను బుక్ చేసుకోవడం, అవి మందులు, రసాయనాలు చల్లే విధానాలను ఆయన స్వయంగా పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏఐ సాంకేతిక పరిజ్ఞానంతో రైతుల కోసం అమల్లోకి తీసుకొచ్చిన ఈ యాప్ గురించి ఆయన తెలుసుకున్నారు. రైతులు పొలంలో తెగుళ్లు సోకిన పంటను ఫొటో తీసి యాప్‌లో పంపడం.. ఏ తెగులు సోకిందో గుర్తించి.. పరిష్కారం చూపించడం, డ్రోన్ బుకింగ్.. దాని సహాయంతో తెగులు సోకిన ప్రాంతంలో మాత్రమే రసాయనాలు చల్లడం.. ఈ ప్రక్రియలన్నీ ఒక్క రోజులోనే పూర్తవుతాయి. ఇవన్నీ రైతులు చేసి చూపించడంతో ప్రభుత్వ సేవలను బిల్‌గేట్స్ అభినందించారు. రైతులు - బిల్‌గేట్స్ మధ్య ముఖాముఖిని అనువాదం చేసి వినిపించా. – ఆలమూరు సౌమ్య, ఎథినా ఇన్ఫోనామిక్స్ సంస్థ ప్రతినిధి, గేట్స్ ఫౌండేషన్ ప్రాజెక్టు

21న జడ్పీ ఒకటో స్థాయీ సంఘ సమావేశం

గుంటూరు న్యూస్‌టుడే: ఉమ్మడి జిల్లాపరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 21న ఏర్పాటు చేయగా.. అదేరోజు ఉదయం 9.30 గంటలకు జడ్పీ స్థాయీ సంఘ సమావేశం నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఈనెల 7న జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు నిర్వహించారు. ఒకటో స్థాయీ సంఘ సభ్యులు జడ్పీ అజెండాను ఆమోదించి.. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టనున్న పనులకు సంబంధించి ప్రతిపాదనలు తిరస్కరించి డిసెంట్ నోటీసు అందజేశారు. దీంతో ఆ పనులు చేసేందుకు వీలు కాని పరిస్థితి. దీనిని దృష్టిలో ఉంచుకుని 21న జరగనున్న జడ్పీ సర్వసభ్య సమావేశం అజెండాలో అభివృద్ధి పనులను చేర్చడానికి వీలుగా ఒకటో స్థాయీ సంఘ సమావేశం నిర్వహించి సభ్యులతో ఆమోదింపజేసేలా పాలకవర్గం సమావేశం ఏర్పాటు చేసిందని భావిస్తున్నారు. గతంలో కోరం లేకపోవడంతో 2, 5, 6 స్థాయీ సంఘ సమావేశాలు సైతం జరగలేదు. అయితే 21న ఈ మూడు కమిటీలను నిర్వహించే ఆలోచన చేయలేదు.

వైరా మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా పల్నాడు ఆడపడుచు

వినుకొండ, న్యూస్‌టుడే: నూజెండ్ల మండలం గురప్పనాయుడుపాలేనికి చెందిన డాక్టర్ చంద్రకళ తెలంగాణ పుర ఎన్నికల్లో ఛైర్‌పర్సన్ పదవి దక్కించుకున్నారు. ఖమ్మం జిల్లా వైరా మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా అధికార కాంగ్రెస్ తరఫున సోమవారం ఎన్నికయ్యారు. మొత్తం 20 మంది కౌన్సిల్ సభ్యుల్లో 14 మంది మద్దతు ఇవ్వడంతో సునాయాసంగా కౌన్సిల్ పీఠం ఎక్కారు. గుంటూరులో వైద్య విద్య చదివిన ఆమె వైరాకు చెందిన డాక్టర్ మురళీకృష్ణతో వివాహం అనంతరం అక్కడే స్థిరపడ్డారు. 20 ఏళ్లుగా సొంతంగా వైద్యశాల నిర్వహిస్తూ గైనకాలజిస్టుగా మంచిపేరు తెచ్చుకున్నారు. మున్సిపల్ ఛైర్మన్ పదవి జనరల్ మహిళకు కేటాయించడంతో శ్రేయోభిలాషుల సూచన మేరకు ఎన్నికల బరిలో దిగి ఆరో వార్డు నుంచి పోటీచేసి గెలుపొందారు. స్థానిక ఎమ్మెల్యేతో పాటు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అండదండలతో ఛైర్‌పర్సన్ అభ్యర్థిగా పార్టీ ఆమె పేరును ఖరారు చేయడంతో ఎన్నిక సులువైంది. ఆమె ఛైర్‌పర్సన్‌గా ఎన్నిక కావడంపై గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

ఎన్నిక అనంతరం కుటుంబ సభ్యులతో డాక్టర్ చంద్రకళ

జేఈఈ మెయిన్స్‌లో వేల్పూరు విద్యార్థి ప్రతిభ

వేల్పూరు (శావల్యాపురం), న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శావల్యాపురం మండలం వేల్పూరు విద్యార్థి ప్రతిభ కనబరిచాడు. గ్రామానికి చెందిన మానం ఏడుకొండలు కుమారుడు హేమంత్ సాయి కృష్ణ 99.48 శాతం పర్సంటైల్ సాధించాడు. ప్రస్తుతం విజయవాడలోని ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఇతను పదో తరగతి వరకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివాడు. ఇంజినీరింగ్ సీఎస్ఈ గ్రూపులో చేరతానని హేమంత్ తెలిపాడు.

సమ్మెలోకి సహకార సంఘాల ఉద్యోగులు

గుంటూరు, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని సహకార సంఘాల్లోని ఉద్యోగులు సోమవారం నుంచి సమ్మె బాట పట్టారు. ఈ మేరకు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, బ్యాంకు సీఈవో ఫణికుమార్‌లకు సమ్మె నోటీసులను సోమవారం అందించారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మొవ్వా వెంకటేశ్వరరావు తెలిపారు.

తాగునీటికి ఎక్కిళ్లు..!

వసతులు, సేవలు మెరుగుపడితేనే సంతృప్తి

నరసరావుపేట, న్యూస్‌టుడే

స్త్రీశక్తి పథకం అమల్లోకి వచ్చాక ఆర్టీసీ బస్సు కిటకిటలాడుతోంది. పండగలు, శుభ కార్యాల సీజన్‌తో పాటు సాధారణ రోజుల్లోనూ ప్రధాన మార్గాల్లోని బస్సుల్లో సీటు దొరకడం కష్టమవుతోంది. బస్సులు పెరగకపోగా అందుబాటులోని వాటి సేవలతోనే సంతృప్తి చెందాల్సి వస్తోంది. మరోవైపు ఆర్టీసీ బస్టాండ్లలో మౌలిక వసతులు గతంలో కంటే మెరుగైనా నిర్వహణ లోపంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. తాగునీటి సౌకర్యం చాలా చోట్ల సరిగా లేదు. ఒకటి, రెండింటికి వెతలు ఎదుర్కోవాల్సి వస్తోంది. బస్సుల సేవలు ఎలా ఉన్నాయని ప్రయాణికుల్ని ఐవీఆర్ఎస్ ద్వారా ప్రభుత్వం పలకరిస్తే సిబ్బంది ప్రవర్తన.. బస్టాండ్ల నిర్వహణ.. వసతులు మరింత మెరుగవ్వాల్సిన అవసరముందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

జిల్లాలో ఆర్టీసీ బస్టాండ్లు : 6
మొత్తం బస్సులు : 487
రోజూ ప్రయాణించే వారిసంఖ్య (సగటున) : 1.90–2.10 లక్షలు
స్త్రీశక్తి ప్రయాణాలు రోజుకు (సగటున) : 1.25–1.35 లక్షలు

✦ సిబ్బంది ప్రవర్తన, సురక్షిత ప్రయాణం.. ఈ రెండు అంశాలపై ప్రయాణికుల సంతృప్తిలో రాష్ట్రస్థాయిలో జిల్లా 9వ స్థానంలో ఉంది.

✦ బస్టాండ్ల నిర్వహణ, సౌకర్యాలు, వసతుల్లో 8వ స్థానంలో ఉంది. తాగునీటికి ఇబ్బందులున్నాయని సగానికి పైబడి ప్రయాణికులు చెప్పారు. దీన్నిబట్టి సిబ్బంది ప్రవర్తన, బస్టాండ్ల నిర్వహణలో మార్పు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఐవీఆర్ఎస్‌లో ప్రయాణికులు ఏం చెప్పారంటే.. (శాతాల్లో)

అంశం	ఉంది	లేదు
డ్రైవర్, కండక్టర్ ప్రవర్తన బాగుందా?	85.7	14.3
బస్సు ప్రయాణం బాగానే ఉందా?	88.9	11.1
బస్టాండులో పరిశుభ్రత, వెయిటింగ్ ప్రాంతాల నిర్వహణ బాగా ఉందా?	73.3	26.7
తాగునీటి సౌకర్యం ఉందా?	45.5	54.5
మరుగుదొడ్ల వసతి ఉందా?	63.6	36.4

హాల్‌టికెట్ ఇవ్వకుండా ఇబ్బందిపెడితే చర్యలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈ నెల 23 నుంచి ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో మనమిత్ర వాట్సాప్, ఆన్‌లైన్ ద్వారా విద్యార్థులు హాల్ టికెట్లు తీసుకునే అవకాశం కల్పించామని ఇంటర్ బోర్డు జిల్లా పర్యవేక్షకాధికారిణి ఎం.నీలావతి దేవి తెలిపారు. ఫీజులు చెల్లిస్తేనే పరీక్షలకు అనుమతిస్తామని ఎవరైనా హాల్ టికెట్ ఇవ్వకుండా ఇబ్బందిపెడితే అలాంటి కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని కేంద్రాల్ని తనిఖీ చేశామని మెరుగైన సౌకర్యాలు, వసతులు, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. వివరాలు ఆమె మాటల్లో..

నిఘా నీడలో.. మాల్‌ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా పరీక్ష కేంద్రాలన్నింటిలోనూ నిఘా కెమెరాలు ఏర్పాటు చేశాం. వాటిని కమిషనర్ కార్యాలయానికి అనుసంధానం చేశాం. నేరుగా అక్కడి నుంచి పర్యవేక్షణ ఉంటుంది. కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. పటిష్ఠ బందోబస్తు మధ్య పరీక్షలు నిర్వహిస్తాం.

ముందుగానే చేరుకోవాలి.. ఈ నెల 23 నుంచి మార్చి 24వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష ఉంటుంది. 9 గంటల తర్వాత నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి.

కంట్రోలు రూం ఏర్పాటు.. హాల్ టికెట్లు, పరీక్ష కేంద్రాల సమాచారంతోపాటు సమస్యలు, సందేహాలుంటే ఇంటర్ బోర్డు జిల్లా కార్యాలయంలో ప్రత్యేక కంట్రోలు రూం నంబరు 08647-223355ను సంప్రదించవచ్చు.

శత శాతం ఉత్తీర్ణతకు సంకల్ప్.. జిల్లాలోని తొమ్మిది ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో శత శాతం ఉత్తీర్ణతకు సంకల్ప్ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నాం. చదువులో వెనుకబడిన విద్యార్థుల్ని గుర్తించి వారికి ప్రత్యేక బోధన చేస్తున్నాం.

జిల్లాలో పరీక్ష కేంద్రాలు : 49

మొత్తం విద్యార్థులు : 34,376 మంది (ప్రథమ సంవత్సరం 17,740, ద్వితీయ సంవత్సరం 16,636)

- ❖ ఇన్విజిలేటర్లు : 814
- ❖ ఫ్లయింగ్ స్క్వాడ్‌లు : 3
- ❖ సిట్టింగ్ స్క్వాడ్‌లు : 3
- ❖ చీఫ్ సూపరింటెండెంట్లు : 49
- ❖ డిపార్ట్‌మెంటల్ అధికారులు : 49

పరీక్షలకు సిద్ధమవుతున్న ఇంటర్ విద్యార్థులు

(c) eenadu

గోశాలకు ఆధ్యాత్మిక శోభ

గోవర్ధన గిరిని ఎత్తుకున్న శ్రీకృష్ణుడు

మండలంలోని ఉప్పలపాడు సమీపంలో మూడెకరాల్లో ఏర్పాటు చేస్తున్న గోశాల ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తులు ఇక్కడికొచ్చి కొద్దిసేపు గోవులతో గడిపి పూజించవచ్చు. ఆ సమయంలో వారిలో ఆధ్యాత్మిక చింతన పెరిగేలా, శ్రీకృష్ణుడి లీలలు ప్రతిబింబించేలా థీమ్ పార్కు ఏర్పాటుచేస్తున్నారు. పార్కులో నందీశ్వరునిపై శివుడు, గోవర్ధన పర్వతాన్ని ఎత్తిన శ్రీకృష్ణుడు, ఊయలపై సేదదీరుతున్న రాధాకృష్ణులు వంటి విగ్రహాలు ఏర్పాటు చేశారు. సప్త గోమాత పూజా మందిరాన్ని కూడా నిర్మించారు. గోశాల సందర్శనకు వచ్చిన భక్తులు సప్తగోమాత పూజా మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇక్కడి గోశాలలో మొత్తం 400 గోవులను సంరక్షిస్తున్నారు. రానున్న రోజుల్లో

ఊయలపై రాధాకృష్ణులు

మరిన్ని విగ్రహాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు. - న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్

తిరునాళ్లలో మద్యం అమ్మిన హోంగార్డు

బెల్టు షాపులో హోంగార్డు

ఈనాడు, నరసరావుపేట: నరసరావుపేట గ్రామీణ పోలీసుస్టేషన్ హోంగార్డు కోటేశ్వరరావు కోటప్పకొండ తిరునాళ్లలో మద్యం అమ్ముతున్న వీడియోలు సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేశాయి. నరసరావుపేటకు చెందిన కోటేశ్వరరావు నాలుగు నెలల కిందట ఒకటో పట్టణ స్టేషన్ నుంచి గ్రామీణ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. కోటప్పకొండకు వచ్చే దారుల్లో సూచికల బోర్డులు పెట్టడం.. ట్రాఫిక్ డైవర్షన్స్ బోర్డులు పెట్టే విధులు అప్పగించారు. అయితే విధులు నిర్వర్తించకుండా తిరునాళ్లలో బెల్టు షాప్‌లో మద్యం అమ్ముతూ సామాజిక మాధ్యమాలకు దొరికారు.

వికృత విన్యాసం.. ప్రాణాలతో చెలగాటం

కోటప్పకొండ తిరునాళ్లలో కొందరు యువకులు వికృత విన్యాసాలతో ఇష్టారాజ్యంగా వ్యవహరించారు. ప్రాణాలతో చెలగాటం ఆడుతూ జేసీబీతో ఫీట్లు చేయడం, జేసీబీలపైకెక్కి నిలబడి ప్రమాదకర రీతిలో ప్రయాణించి చూపరులను భయభ్రాంతులకు గురిచేశారు. నిన్న కాకాని.. నేడు పెట్లూరివారిపాలెం ప్రాంతాలకు చెందిన యువకులు ఈ వికృత పోకడలు పోయారు. ప్రభలు ఇంటికి తరలిస్తున్న సమయంలో సోమవారం పెట్లూరివారిపాలెం ప్రభల వద్ద కొందరు యువకులు జేసీబీలపై నిలబడి ప్రయాణించారు. అకస్మాత్తుగా పైన ఏ విద్యుత్తు తీగలో, చెట్టు కొమ్మలో తగిలి ప్రాణాపాయం సంభవిస్తే ఆ కుటుంబాల పరిస్థితి ఏంటని పలువురు అభిప్రాయపడ్డారు. పోలీసు అధికారులు ఇలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

జేసీబీలపై ప్రమాదపుటంచున ప్రయాణిస్తున్న యువత

- న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్

కోటప్పకొండ జాతరలో స్వల్ప అపశ్రుతి

బండిచక్రం గుంతలో పడి ఒరిగిన మద్దిరాల విద్యుత్తు ప్రభ

పైపులు తొలగించే పనుల్లో నిర్వాహకులు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా కోటప్పకొండ వద్ద ప్రభల జాతర పూర్తయిన తర్వాత గ్రామాలకు తిరిగి వెళ్లే క్రమంలో నిధి వద్ద చిన్న అపశ్రుతి చోటు చేసుకుంది. చిలకలూరిపేట మండలం మద్దిరాల గ్రామానికి చెందిన విద్యుత్తు ప్రభను జాతర అనంతరం తిరిగి తీసుకెళ్లే క్రమంలో ప్రభ బండిచక్రం గుంతలో పడి ప్రభ ఒరిగి చక్రాలతో సహా పక్కకు పడిపోయింది. ఈ సంఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. రాత్రి జాతర పూర్తయిన తర్వాత సోమవారం ఉదయం 9 నుంచి 11గంటల లోపు ప్రభను యూటీ వద్ద విద్యుత్తు గ్రిడ్‌ను దాటించాల్సి ఉంటుంది. నిర్వాహకులు రాత్రి నిద్రలేకుండా అలసిపోవడం, తిరిగి హడావుడిగా గ్రిడ్‌ను దాటించేందుకు తీసుకెళ్లే క్రమంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. ఇనుప కడ్డీలతో చేసిన ప్రభ కావడంతో తిరిగి ప్రభను క్రేన్‌లతో లేపి తీసుకెళ్లడానికి సాధ్యం కాలేదు. ఈ పరిస్థితిలో ప్రభను బండి నుంచి విడదీసి అక్కడే పైపులు ఊడదీసి లారీలో గ్రామానికి తరలించారు. ప్రభ ముందు భాగంగా ఏర్పాటు చేసిన వెలుగుల మందిరం దెబ్బతినడంతో రూ.లక్షల్లో నష్టం వాటిల్లిందని ఆవేదన వెలిబుచ్చారు. కోటయ్యస్వామి అండతోనే ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదని నిర్వాహకులు తెలిపారు.

లారీలు ఢీకొని, అదుపుతప్పి బోల్తా

ఇద్దరు డ్రైవర్లకు గాయాలు

ప్రమాద దృశ్యం

దాచేపల్లి, న్యూస్‌టుడే: దాచేపల్లి మండలం రామాపురం క్రాస్ రోడ్డు వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. ఆంధ్ర నుంచి తెలంగాణ వైపు వెళ్తున్న లారీని వెనుక నుంచి మరో లారీ ఢీకొంది. దీంతో ఓ లారీ అద్దంకి-నార్కెట్‌పల్లి జాతీయ రహదారిపై బోల్తా పడగా, మరో లారీ అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తా పడింది. ఈ ఘటనలో ఇద్దరు డ్రైవర్లు గాయపడగా.. వారిని స్థానికులు, పోలీసులు గురజాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పాపారావు తెలిపారు.

ప్రకృతి పంట.. ఆరోగ్యమే ఇంట

ప్రకృతి వ్యవసాయంతో మిరప సాగు

నూజండ్ల, న్యూస్‌టుడే: సేంద్రియ సాగుతో మండలంలోని మారెళ్లవారిపాలేనికి చెందిన రైతు తంగిరాల వెంకాయమ్మ ప్రత్యేకత చాటుతున్నారు. మేలైన దిగుబడి సాధిస్తూ.. లాభాలు ఆర్జిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. గతంలో ఆమె కుటుంబ సభ్యులు అనారోగ్యం పాలయ్యారు. రసాయనాలు కలిసిన ఆహారం తినడం వల్ల ఆరోగ్యం దెబ్బతిందని వైద్యులు చెప్పడంతో ఆమె ఆలోచనలో పడ్డారు. ఆరోగ్యకర పంటలు పండించాలని నిర్ణయించుకున్నారు. తమ పొలంలో తొలుత ప్రకృతి వ్యవసాయం ద్వారా కూరగాయలు, ఆకుకూరలు పండించారు. వాటి విని యోగంతో ఆరోగ్యంలో మార్పులు వచ్చాయని గుర్తించారు. ఇదే క్రమంలో రెండేళ్లుగా మిరప సాగు కూడా చేపట్టారు. రెండెకరాల్లో మిరప సాగుకు పచ్చిరొట్ట ఎరువు వాడుతున్నారు. తెగుళ్ల నివారణకు ఘన, ద్రవ జీవామృతం, కషాయాలు, వేప గింజల కషాయం, చేపబెల్లం, దసపర్ని కషాయం, పేడ, మూత్రం, ఇంగువ ద్రావణం కోసం రూ.26 వేలు ఖర్చు చేశారు. కూలీలతో కలిపి ఎకరా సాగుకు రూ.50 వేలు పెట్టుబడి పెట్టారు. నాణ్యమైన దిగుబడులు సాధించడంతో మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉందని, లాభాలు వస్తున్నాయని రైతు తెలిపారు.

తక్కువ పెట్టుబడి.. ఎక్కువ రాబడి

తక్కువ పెట్టుబడితో ప్రకృతి వ్యవసాయం రైతులకు శ్రేయస్కరం, లాభదాయకంగా ఉంది. ఆకుకూరలు, కూరగాయల సాగుతో రోజుకు రూ.600 వరకు ఆదాయం వస్తోంది. రెండెకరాల్లో మిరప సాగుకు రూ.50 వేలు పెట్టుబడి పెట్టగా.. పది క్వింటాళ్లకు పైగా దిగుబడి వచ్చింది. క్వింటా రూ.25 వేలకు పైగా పలుకుతోంది. ఖర్చులు పోను రూ.2 లక్షల వరకు ఆదాయం వస్తుంది. - **తంగిరాల వెంకాయమ్మ, రైతు**

పదును ఉన్నప్పుడే పంట తీయాలి

వెరుకుపల్లి, న్యూస్‌టుడే: వేరుసెనగ పైరు పదును అనుసరించి మాత్రమే తీయాలని, లేకుంటే కాయల నాణ్యత దెబ్బతింటుందని మండల వ్యవసాయాధికారి ఎండీ ఫారుక్ సూచించారు. లేత, ముదరని కాయల్లోనూ శిలీంధ్రాలు ఎక్కువగా ఆశించి గింజ చెడిపోయే అవకాశాలు ఉంటాయన్నారు. 80 శాతం పైరు ఆకులు పసుపు వర్ణానికి మారినప్పుడు, కాయలు ఒలిచి చూస్తే లోపలి తొక్కభాగం నల్లగా ఉన్నప్పుడు కోతకు అనువుగా ఉన్నట్లు గుర్తించాలన్నారు. పైరు తీసే సమయంలో సాధారణంగా గట్టి నేలల్లో కాయలు భూమిలో మిగిలిపోయే అవకాశం ఉంటుందని.. తొలగింపునకు ముందు తేలికపాటి తడి అందించాలన్నారు. పీకిన వేరుసెనగ మొక్కలను కాయలతోసహా తలకిందులుగా ఆరబెట్టాలి. బాగా ఎండిన కాయలను తేమ 9 శాతం కంటే తక్కువ ఉన్నప్పుడే నిల్వ చేయాలన్నారు. కాయలను పిడికిలితో పట్టుకుని కుదిపితే గలగలమని శబ్దం వస్తే బాగా ఎండినట్లు గుర్తించాలన్నారు. పై సూచనలు పాటించటం ద్వారా నాణ్యత దెబ్బతినకుండా ఉంటుందని, ధర వచ్చిన సమయంలో అమ్మి లాభపడవచ్చన్నారు.

మినుము, పెసరలో యాజమాన్య పద్ధతులు

పర్చూరు, కారంచేడు, న్యూస్‌టుడే: విస్తారంగా మినుము, పెసర పంటలను రైతులు సాగుచేస్తున్నారు. పంట ఎదుగుదల ఉండటంతో లద్దె పురుగు, మారుకా మచ్చల పురుగు, బూడిద తెగులు ఆశించే అవకాశాలు ఉన్నాయి. రైతులు యాజమాన్య పద్ధతులు పాటించటం ద్వారా పంటలను కాపాడుకోవచ్చని గుంటూరు లాం కీటక విభాగం శాస్త్రవేత్త ఎల్. రాజేష్‌చౌదరి తెలిపారు.

లద్దె పురుగుతో నష్టాలు.. ఈ పురుగు మొదటి రెండు దశల్లో ఆకుల్లోని పచ్చని పదార్థాన్ని గీరి తినడం, ఆకులకు రంధ్రాలు చేయడం, పువ్వులను, పిందెలను తింటూ, పగలు సమయంలో మొక్కల మొదళ్లలో, భూమి నెర్రల్లో చేరుతాయి.

నివారణ.. గుడ్ల సముదాయాన్ని గుర్తించి పొలంలో విషపు ఎర ముద్దల్ని వెదజల్లాలి. విషపు ఎరువు తయారీకి ఎకరాకు క్లోరిపైరిపాస్ 500 ఎం.ఎల్., 5 కిలోల తవుడు, అర కిలో బెల్లం సరిపడే నీటితో కలిపి ఉండలుగా చేసి పొలంలో చల్లాలి. చివరిగా క్లోరిపైరిపాస్ 2.5 ఎం.ఎల్. లేదా నోవాల్యూరాన్ ఒక ఎం.ఎల్. లేదా థయోడికార్బ్ ఒక గ్రాము లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

బూడిద తెగులు.. విత్తిన 30-35 రోజుల తర్వాత గాలిలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు ముదురు ఆకులు, బూడిద రూపంలో చిన్న, చిన్న మచ్చలుగా కనబడి అది క్రమేణా పెద్దవై ఆకులపైన, కింది భాగాన కొమ్మలు, కాయలకు వ్యాపిస్తుంది.

నివారణ చర్యలు.. హైక్సాకోనజోల్ లేదా ప్రొపికొనజోల్ ఒక ఎం.ఎల్. లేదా మైకోబూటానిల్ ఒక గ్రాము లేదా డైఫెన్ కొనజోల్ ఒక ఎం.ఎల్. కలిపి 10-15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.

మరుకామచ్చల పురుగు.. ఈ పురుగు మొగ్గ, పూత, పిందె దశల్లో ఆశించి ఎక్కువ నష్టం కలుగజేస్తుంది. పూలను గూడుగా చేసి లోపల పదార్థాలను తింటుంది. కాయల వద్ద గూడు కట్టి రంధ్రం చేసి లోపలి గింజలను తినడటం వల్ల నష్టం కలుగజేస్తుంది.

నివారణ పద్ధతులు.. పైరు పూత దశకు రాకముందు నుంచే జాగ్రత్తలు పాటించాలి. పూత దశలో 35 రోజుల వయసులో తప్పనిసరిగా పైరుపై 5 శాతం వేపగింజల కషాయం లేదా వేపనూనె 5 ఎం.ఎల్.ను ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి. పురుగు ఉద్ధృతి అధికంగా ఉన్నట్లు గమనిస్తే స్పైనోస్పాడ్ 0.3 ఎం.ఎల్. లేక ఎమామెక్టిన్‌బెంజోయేట్ 0.4 గ్రాములు లేదా రైనాక్సిపిర్ 0.3 ఎం.ఎల్. లేదా ఫ్లూబెండమైడ్ 0.2 ఎం.ఎల్. లీటరు నీటిలో కలిపి పైరుపై పిచికారీ చేయాలి.

అంతర సాగుతో ఆదాయం

కడవకుదురు (చినగంజాం), న్యూస్‌టుడే: కడవకుదురు ఇసుక భూముల్లో మామిడి మొక్కల మధ్య అంతర పంటగా గెనిసిగడ్డ (చిలకడదుంప) సాగును కొందరు రైతులు చేస్తున్నారు. దీనివల్ల గెనిసిగడ్డ దిగుబడితోపాటు మామిడి మొక్కలకు సమృద్ధిగా నీరు అందుతుంది. ప్రస్తుతం కిలో గెనిసిగడ్డ ధర రూ.20 ఉంది. ఎకరానికి సుమారు 80 నుంచి 100 బస్తాలు దిగుబడి వస్తుంది. బస్తా 50 కిలోలకు రూ.వెయ్యి అందుతుంది. వాతావరణం అనుకూలంగా ఉంటే అన్ని ఖర్చులు పోగా రెట్టింపు ఆదాయం వస్తుందని రైతులు తెలిపారు. భూమి కౌలు, దుక్కి, గెనిసి గడ్డ కాడలు (తీగ మొక్కలు), ఎరువులు, పురుగు మందులు, కూలీల ఖర్చులు కలిపి ఎకరానికి సుమారు రూ.40 వేల వరకు ఖర్చు అవుతుంది.

మామిడి మొక్కల మధ్యలో గెనిసిగడ్డ సాగు

70 సెంట్లలో సాగు

నేను 70 సెంట్లలో కొత్తగా గెనిసిగడ్డ సాగు చేపట్టా. పైరు బాగా ఉంది. కూరగాయల సాగుతోపాటు లాభాలు వస్తున్నాయని గెనిసిగడ్డ సాగు చేశా. ప్రస్తుత ధర బాగుంది. ఆదాయం వస్తుంది. - **ఆదిలక్ష్మి**

రైతు ప్రశ్న? శాస్త్రవేత్త సలహా

? వరిలో కాయ తొలుచు పురుగు నివారణ గురించి తెలుపగలరు.
- కృష్ణారావు, గురజాల

✔ లీటరు నీటికి 2 గ్రాముల కార్టాప్‌ఆర్డ్రోక్లోరైడ్, 0.2 మి.లీ. క్లోరాంటనిలిప్రోల్‌ని 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరాకు పిచికారీ చేయాలి.

? మిరపలో ఆకు, కొమ్మలపై మచ్చలు ఏర్పడి క్రమంగా చెట్లు ఎండిపోతున్నాయి. తెగులు నివారణ తెలపండి. - **రామకృష్ణ, దైద**

✔ నివారణకు కాపర్‌ఆక్సీక్లోరైడ్ 30 గ్రాములు, స్ట్రెప్టోసైక్లిన్ ఒక గ్రాము చొప్పున 10 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేస్తే తెగులు ఉద్ధృతి తగ్గుతుంది. - శ్రీకృష్ణదేవరాయలు, ఏడీఏ, పిడుగురాళ్ల

- **న్యూస్‌టుడే, గురజాల గ్రామీణ**

భక్తుల ఆకలి తీర్చిన దాతలు

చిలకలూరిపేట గ్రామీణ, పండరీపురం (చిలకలూరిపేట పట్టణం), నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే : అన్ని దానాల్లోకి అన్నదానాన్ని మించింది లేదు. దశాబ్దాలుగా కోటప్పకొండ జాతరకు రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు వస్తున్నారు. దూర ప్రాంతాల నుంచి స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఆహారం అందించి వారి ఆకలి తీర్చడంలో నరసరావుపేట, చిలకలూరిపేట ప్రాంతంలో పలువురు దాతలు ముందుంటున్నారు. స్వచ్ఛందంగా ముందుకొచ్చి అన్నదానం చేసి తమ దాతృత్వాన్ని చాటుకుంటున్నారు. కొండ వద్ద ఉన్న సామాజిక వర్గాల వారీ సుమారు 25 వరకు అన్నదాన సత్రాల్లో తిరునాళ్ల ముందు రోజు నుంచే భక్తులకు అన్నదానం ప్రారంభించారు. త్రికోటేశ్వర ఫామ్ ల్యాండ్ ఆధ్వర్యంలోనూ అన్నదానం నిర్వహించారు. ఫామ్‌ల్యాండ్ అధినేత పంచుమర్తి బూపతిరావు, డాక్టర్ పోతినేని సురేష్ భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో పి.రమేష్, మద్దాల సుబాష్, చంద్ర, శేషు, పోలురాజు, నాగరాజు, హుస్సేన్, సాయి తదితరులు పాల్గొన్నారు. చిలకలూరిపేట వైపు నుంచి కోటప్పకొండ మార్గంలో ఎన్నార్ సెంటర్, అడ్డరోడ్డు సెంటర్, కామందిని సెంటర్, పురుషోత్తమపట్నం బైపాస్ అండర్ పాస్ జంక్షన్ వద్ద, పోతవరం, కుప్పగంజి విద్యాలయం, జవహర్ నవోదయ విద్యాలయం, మద్దిరాల, కట్టుబడివారిపాలెం యూటీ ప్రాంతంలో పెద్ద ఎత్తున భక్తుల అన్నప్రసాద వితరణ చేశారు. పోతవరం సమీపంలో గంగనేని వాసు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం వరకు అన్నప్రసాద వితరణ సాగింది. మద్దిరాల గ్రామానికి చెందిన ఆరా ఫౌండేషన్ సంస్థ చైర్మన్ ఆరా మస్తాన్ ఆధ్వర్యంలో జాతరకు వచ్చిన ఆర్టీసీ, ప్రభల నిర్వాహకులు, పోలీసులు, భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. మద్దిరాల జవహర్ నవోదయ ఆధ్వర్యంలో విద్యాలయం వద్ద రెండు దశాబ్దాలుగా మజ్జిగ, పులిహోర, మంచినీరు భక్తులకు తిరునాళ్ల రోజు ఏటా పంపిణీ చేస్తున్నారు.

చిలకలూరిపేట: పోతవరం సమీపంలో..



నరసరావుపేట: త్రికోటేశ్వర ఫామ్ ల్యాండ్ ఆధ్వర్యంలో..

పట్టణంలో ఎన్నార్ కూడలి వద్ద కాకతీయ సేవా సమితి, చిలకలూరిపేట పోట్రకార్మికుల అసోసియేషన్, రోటరీ క్లబ్, కామందిని కూడలి వద్ద ముదిరాజుల సేవా సంక్షేమ సంఘం, అడ్డరోడ్డు వద్ద బాబా ఫ్యాషన్ ఆధ్వర్యంలో, సూర్యబలిజ సంక్షేమ సంఘం, కుమ్మర శాలివాహన సంక్షేమ సంఘం, చిలకలూరిపేట సోల్జర్స్, కాపు, తెలగ, బలిజ, తూర్పుమాలపల్లి, ఒంటరి, పట్టణ రజక జనసేన సంఘం, విశ్వహిందూ పరిషత్, దావిశెట్టి, రాధారంగా మిత్రమండలి, శివగణేష్ ట్రస్ట్, అయ్యప్పస్వామి దేవస్థానం, జనసేన పార్టీ ఆధ్వర్యంలో దశాబ్దానికి పైగా ఏటా పెద్ద ఎత్తున భక్తులకు అల్పాహారం, అన్నదానం చేస్తున్నారు.

ఫణిదం సొసైటీ.. ఏమిటీ దుర్గతి

★ శిథిలావస్థలో కూలడానికి సిద్ధంగా భవనాలు

★ అందులోనే పనులు చేస్తున్న చేనేత కార్మికులు

సత్తెనపల్లి, రామకృష్ణాపురం, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా సత్తెనపల్లి నియోజకవర్గంలోని ఫణిదం చేనేత సహకార సొసైటీ భవనాలు శిథిలావస్థకు చేరాయి. ప్రమాదకర స్థితిలో కార్మికులు పనులు చేస్తున్నారు. ఒకప్పుడు ఇక్కడ తయారైన చీరలు, లుంగీలు, టవళ్లకు విశేష ఆదరణతో జాతీయస్థాయిలో ప్రత్యేక గుర్తింపు ఉండేది. ప్రైవేటు కంపెనీలతో పోటీ పడలేక చాలా చేనేత సహకార సంఘాలు మూతపడినా ఫణిదం సొసైటీ ఇంతకాలం తన ఉనికిని కాపాడుకుంది. కొన్నేళ్లుగా డిమాండ్ తగ్గడం, నిర్వహణ లోపాలతో క్రమంగా ప్రాభవం కోల్పోయింది. దీంతో గతంలో 300 మంది కుటుంబాలు ఉపాధి పొందారు. ఇప్పుడు ఆ సంఖ్య 60కి తగ్గింది. 1973లో నిర్మించిన సొసైటీ భవనాలు శిథిలావస్థకు చేరాయి. పెచ్చులు ఊడి, ఇనుప చువ్వలు బయటపడి ప్రమాదకరంగా మారాయి. చిన్నపాటి వర్షం కురిసినా, బలమైన ఈదురు గాలులు వీచినా పైకప్పు పెచ్చులు ఊడిపడుతున్నాయి. గోడలు ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితిలో నేత కార్మికులు బిక్కుబిక్కుమంటూ పనులు చేస్తున్నారు. ఐదు దశాబ్దాల క్రితం కట్టిన భవనం కావడంతో లోతట్టులో ఉంది. వర్షం వచ్చినప్పుడు నీళ్లు భవనాల్లోకి చేరి చెరువులా మారుతోంది. ప్రమాదాలు జరగకముందే భద్రత చర్యలు చేపట్టాల్సి ఉన్నా పట్టించుకున్నవారు లేరు. భవనాలు కూల్చేందుకు అనుమతులు ఇచ్చి నూతన భవనాల నిర్మాణం చేపట్టాలని సంఘం చాలా ఏళ్లుగా కోరుతున్నా ప్రభుత్వాలు, చేనేత,జౌళిశాఖ అధికారులు పట్టించుకోవట్లేదని సొసైటీ బాధ్యుడు కట్టా శివదుర్గారావు తెలిపారు.

ఫణిదం చేనేత సహకార సొసైటీ భవనం పెచ్చులూడి ఇలా..

శిథిల గదుల్లోనే మగ్గం నేస్తున్న కార్మికుడు

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి అధిక దరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

FOR SALE

బాపట్ల జిల్లా కర్లపాలెంలో రన్నింగ్‌లో వున్న ఐస్‌ప్లాంట్ సామాన్లు / KC3 కంప్రెషర్ / 60HP మోటార్ మొత్తంగా గాని, విడిగా గాని అమ్మబడును. సంప్ర|| 94408 37832.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

Commercial plot 1373 sq.yds Inner Ring road, Guntur, with 1.25 lakhs Rent and bank loan for immediate sale. Call: 9573454266.

JOBS

Wanted Hostel Wardens (Male/ Female) & Floor Incharge in SIMS Group of Institutions Hostels, Qualification - Degree. Contact No. 9701666645 & 6304777593.

Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives, ✆ 98493 94835, 70753 45527.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్ ఎస్టేట్ సర్వీసెస్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50), టెలీకాలర్స్ (10), DDOలు (10) కావలెను. ✆ 78010 32689.

ప్రముఖ కలెక్షన్ ఏజెన్సీలో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ మరియు టెలికాలర్స్ అనుభవంగల వారు కావలెను. జీతము: 15k to 20k. కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. DRA సర్టిఫికెట్ ఉన్నవారికి ప్రాధాన్యత కలదు. జీతము:20k. సంప్రదించగలరు. ఫోన్ నెంబర్స్: 8919080894, 8309132382.

బ్యాంక్ వెరిఫికేషన్ ప్రాసెస్ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అవసరం 8125110304 అవసరమైన స్థానాలు: 522403 - సత్తెనపల్లి, 522616 - చిలకలూరిపేట, 522601 - నరసరావుపేట, నెల్లూరు నాన్ లోకల్, ఒంగోలు నాన్ లోకల్.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజీలో ఉద్యోగ ఖాళీలు: Senior బ్యాచ్ ఇన్‌ఛార్జీలు Gender: పురుషులు మాత్రమే. విద్యార్హత: ఇంటర్ నుండి డిగ్రీ వరకు. వయస్సు: 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య ఉండవలెను. నెలకు జీతము: 16,000/- వరకు ఇవ్వబడును. సంప్ర: ఫోన్: 9248722246.

గుంటూరులోని ప్రముఖ సంస్థ వారికి అకౌంటెంట్స్-2, మార్కెటింగ్ (M/F) లీడర్స్-50 కావలెను. హౌస్ వైఫ్స్, ఫ్రెషర్స్‌కి ప్రాధాన్యత. సంప్ర: 89776 24599.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్‌ఛార్జీస్ మరియు క్యాంపస్ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14,000/- నుండి 21,000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి. వరకు.వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యిఉండాలి. సంప్ర: ఫోన్ నెం. 8978480435.

గుంటూరుసిటీలోని ప్రముఖబ్యాంక్ అనుబంధసంస్థతో కలిసిపనిచేయుటకు విశ్రాంతఉద్యోగులు, హౌస్‌వైఫ్ 10th పాస్, 50సం|| పై వయస్సువారు కావలెను. 7036761665.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి దబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5 % జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అర్జీలు స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు వచ్చి అర్జీలు సమర్పించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. మొత్తం 22 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. క్షేత్రస్థాయిలో అర్జీదారునితో ముఖాముఖి మాట్లాడాలని సూచించారు. పెండింగ్ లేకుండా సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. ఇన్‌ఛార్జి డీఆర్వో నారదముని, అధికారులు ఉన్నారు. ★ వికలాంగులు, దివ్యాంగుల అర్జీలు స్వయంగా కలెక్టర్ కృతికాశుక్లా స్వీకరించారు. ఈ సందర్భంగా ఒకరికి ట్రైసైకిల్ అందజేశారు. ★ రెవెన్యూ క్లినిక్‌కు 14 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. గురజాల డివిజన్‌కు సంబంధించి 5 అర్జీలు వచ్చాయి. సత్తెనపల్లి చెందినవి 8, నరసరావుపేటకు సంబంధించినది 1 ఉన్నాయి.

దివ్యాంగుడికి ట్రైసైకిల్ అందించిన కలెక్టర్

91.9FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: మండలంలో పెట్లూరివారి పాలెం వద్ద ఏఎంరెడ్డి కళాశాల సమీపంలోని చిలకలూరిపేట మేజరు కాలువలో స్నానానికి దిగి రోహిత్ (20) అనే యువకుడు ఆదివారం గల్లంతైన విషయం తెలిసిందే. అతని మృతదేహాన్ని మేజరు కాలువ పరిధిలోని గురవాయిపాలెం సమీపంలో సోమవారం గుర్తించి బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులు మృతదేహాన్ని స్వగ్రామమైన ప్రకాశం జిల్లా వలేటివారిపాలెం మండలం సింగమనేనిపల్లికి తీసుకెళ్లినట్లు గ్రామీణ పోలీసులు తెలిపారు.

3.3 కిలోలు బరువున్న శిశువు జననం

తల్లీ, బిడ్డ క్షేమం

బిడ్డను పరీక్షిస్తున్న వైద్యురాలు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వినుకొండ ప్రభుత్వ వైద్యశాలలో ఓ మహిళ సాధారణ కాన్పులో 3.3 కిలోల బరువున్న శిశువుకు జన్మనిచ్చింది. వివరాలిలా.. మార్కాపురం జిల్లా బెస్తవారిపేట మండలం కొత్త మల్లాపురానికి చెందిన నాగేశ్వర రావు గర్భిణి అయిన తన భార్య నేత్రావతిని కాన్పు నిమిత్తం వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొచ్చారు. కొంచెం కష్టమైనా వైద్యులు సాధారణ కాన్పు చేసేందుకు ప్రయత్నించారు. 3.3 కిలోల బరువున్న పాప జన్మించిందని.. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని డీసీహెచ్ఎస్ ప్రసూన తెలిపారు. 3 కిలోల బరువు దాటిన శిశువులు జన్మించే సమయంలో ప్రస్తుత పరిస్థితుల్లో ఆపరేషన్‌కు వెళ్తున్న ఇలాంటి రోజుల్లో తమ వైద్యులు సాధారణ కాన్పు చేశారన్నారు. సూపరింటెండెంట్ దయానిధి, వైద్యులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 115, రిటైల్ ధర - 142, చికెన్ విత్‌స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 116, 123, 135 చికెన్ విత్ స్కిన్ - 220 చికెన్ స్కిన్‌లెస్ - 230.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

(c) eenadu

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

సాతులూరు(చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని భావన విద్యా సంస్థల డైరెక్టర్ మైనీడు శ్రీనివాసరావు, ఈవీఎం ఇంజినీరింగ్ కళాశాల పూర్వపు ఛైర్మన్ ఈదర హరిబాబు అన్నారు. నాదెండ్ల మండలం సాతులూరులోని ఈతరం జడ్పీ ఉన్నత పాఠశాలలో 30వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం నిర్వహించిన ఆటల పోటీలను వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాలలో మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు, సిబ్బందిని అభినందించి వారికి ప్రోత్సాహకాలు అందజేశారు. పాఠశాల డైరెక్టర్, మండల తెదేపా అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, పాటిబండ్ల శివరామకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయా.. అభయమీయవా

వినుకొండ, న్యూస్‌టుడే: పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇంటర్ విద్యార్థులు ప్రత్యేక పూజలు చేశారు. గుంటి ఆంజనేయ స్వామి ఆలయంలో సోమవారం పూజలు చేసి మనోధైర్యం ప్రసాదించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆలయ పూజారి ఆనందాచార్యులు వారికి ఆశీర్వచనం పలికారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసరావుపేట అర్బన్ : 80085 73156

యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? మండలంలో కొప్పుకొండ నుండి తండాకు వెళ్లే దారి గుంతలతో నిండి అధ్వానంగా మారింది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - **గ్రామస్థులు, కొప్పుకొండ తండా** ✔ ఈ రోడ్డు కొంత వరకు అటవీశాఖ పరిధిలో ఉన్నందున మరమ్మతులకు అనుమతులు కోరుతూ ప్రతిపాదనలు పంపాం. అనుమతులు రావాల్సి ఉంది. - **శ్రీనివాసరావు, ఏఈ పీఆర్, వినుకొండ**

– న్యూస్‌టుడే, వినుకొండ రూరల్

? పట్టణంలో ఎన్నార్టీ కూడలిలోని అన్న క్యాంటీన్ వద్ద రహదారిపై తోపుడుబండ్లు పెట్టడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - **వెంకటేశ్వరరావు** ✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి వాహనాలు రోడ్డుపై నిలపకుండా చర్యలు తీసుకుంటాం - **చెన్నకేశవులు, పట్టణ ఎస్సై** – న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

భక్తిప్రపత్తులతో లింగోద్భవ పూజలు

జాగరణ చేసిన భక్తులు

వినుకొండ, వినుకొండ రూరల్, రొంపిచర్ల, నూజండ్ల, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ నియోజకవర్గాల్లోని పట్టణాలు, పల్లెల్లోని శైవక్షేత్రాల్లో ఆదివారం అర్ధరాత్రి దాటిన తర్వాత లింగోద్భవ కాలంలో శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. పలు ఆలయాల్లో శివపార్వతుల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. మండలంలోని శివాలయాల్లో లింగోద్భవ కాలంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం తెల్లవారుజాము వం^కు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. వివిధ ద్రవ్యాలతో స్వామికి అభిషేకాలు చేశారు. పంచ హారతులు, రుద్రహోమం, శాంతి కల్యాణం, పూర్ణాహుతితో పూజ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. శివనామస్మరణతో భక్తులు జాగారం చేశారు. సోమవారం ఉదయం పొంగళ్లు చేసి శివునికి నైవేద్యం సమర్పించారు.

వినుకొండ: విఠంరాజుపల్లిలో శివుడికి అభిషేకం చేస్తూ..

రొంపిచర్ల: వల్లభేశ్వరస్వామికి విశేష అలంకరణ

నూజండ్ల: ములకలూరులో స్వామి కల్యాణోత్సవం

వినుకొండ: బాణలింగేశ్వరుడికి అన్నాభిషేకం

రొంపిచర్ల: లింగోద్భవ పూజలో..

వినుకొండ: శివపార్వతుల కల్యాణం తిలకిస్తూ..

నరసరావుపేట: డప్పులతో స్వాగతం

నరసరావుపేట: స్వగ్రామానికి వస్తున్న ప్రభ

చిలకలూరిపేట: గ్రామానికి చేరుకున్న కావూరు విద్యుత్తు ప్రభ

పల్లెలకు ప్రభలు.. సంబరాల్లో ప్రజలు

చిలకలూరిపేట గ్రామీణ, నరసరావుపేట సెంట్రల్ : కోటప్పకొండ జాతరలో ప్రభలదే వైభవం. విజయవంతంగా తిరునాళ్లలో వెలుగు జిలుగులతో నృత్య ప్రదర్శనలతో కాంతులీనిన ప్రభలు తిరిగి సోమవారం గ్రామాలకు చేరుకున్నాయి. చిలకలూరిపేట వైపు వచ్చే ప్రభలన్నీ ఉదయం 9 నుంచి 11 గంటల మధ్య యూటీ సమీపంలో గ్రిడ్ దాటి ప్రశాంతంగా గ్రామాలకు చేరాయి. కోటయ్యస్వామి అండదండలతో ప్రశాంతంగా ప్రభలను కొండకు తరలించి తిరిగి స్వగ్రామాలకు చేర్చామని నిర్వాహకులు సంతోషం వెలిబుచ్చారు. మూడ్రోజుల్లో గ్రామాల్లో ముగింపు ప్రభ ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. నరసరావుపేట మండలంలో కాకాని, పెట్లూరివారిపాలెం, ఉప్పలపాడు, గురవాయపాలెం, గోనెపూడి, యల్లమంద గ్రామాల ప్రభలు తిరిగి గ్రామాలకు చేరాయి. ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నరసరావుపేట: బొమ్మల కొనుగోలులో మహిళలు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట): కోటప్పకొండ నుండి తిరుగు పయనమైన ప్రభలతో పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది. ఆయా కాలనీల్లో ప్రభల నిర్వాహకులు కనకతప్పెట్లు, మేళతాళాల శబ్దాలతా వీధివీధినా ప్రభలను ఊరేగించారు. యువత నృత్య ప్రదర్శనలు చేశారు. మహిళలు వారు పోసి మొక్కు చెల్లించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన దుకాణాల వద్ద మహిళలతో రద్దీ నెలకొంది. పెద్ద ఎత్తున జనం రావడంతో ప్రధాన వీధులు కిక్కిరిశాయి. ఒకటి, రెండో పట్టణ సీఐలు ఫిరోజ్, ప్రభాకర్ తమ బృందంతో దగ్గరుండి పర్యవేక్షించారు.

పీఆర్‌సీ కమిషన్ నియామకానికి వినతి

గోడపత్రికలు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, యూటీఎఫ్ నాయకులు

వినుకొండ, న్యూస్‌టుడే: పీఆర్‌సీ కమిషన్ నియమించి వెంటనే మధ్యంతర భృతి ప్రకటించాలని యూటీఎఫ్ నాయకులు కోరారు. 2004కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు పాత పింఛను విధానం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులును ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే పోస్టుకార్డుల ఉద్యమం ద్వారా ప్రభుత్వానికి తెలియజేశామని, తదుపరి ఆందోళనలో భాగంగా ఈనెల 17న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ డిమాండ్లను శాసనసభ వేదికగా ప్రభుత్వం దృష్టికి తేవాలని కోరారు. బాధ్యత కలిగిన సంఘంగా యూటీఎఫ్ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయనతో కలిసి గోడపత్రికలు విడుదల చేశారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కోశాధికారి ఎం.రవిబాబు, రాష్ట్ర కౌన్సిలర్ లింగయ్య, జిల్లా ఆడిట్ కన్వీనర్ ఆర్.అజయ్‌కుమార్, అయిదు మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

రిలే ఈత పోటీలు విజయవంతం

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక ఎస్ఎస్ఎన్ కళాశాలలో ఈత కొలను వద్ద నిర్వహించిన 24 గంటల రిలే ఈత పోటీలు విజయవంతం అయ్యాయని జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఏవీ రామలింగారెడ్డి సోమవారం తెలిపారు. ఆదివారం ఉదయం ఈ కార్యక్రమం సోమవారం ఉదయం ముగిసింది. 58 మంది ఈతగాళ్లు పాల్గొని 24 గంటల్లో కలిపి 558 కిలోమీటర్ల ఈత పూర్తి చేశారు. కార్యక్రమాన్ని కోచ్ జి.సురేష్ పర్యవేక్షించారు. ఈతగాళ్లను జిల్లా ఉపాధ్యక్షుడు బి.ఫణిరాజకుమార్, కార్యదర్శి వై.వి.సుబ్బారెడ్డి తదితరులు అభినందించారు.

ముగిసిన వందేమాతరం చిత్ర ప్రదర్శన

ప్రదర్శన తిలకిస్తున్న విద్యార్థులు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ పల్నాడు పురోగతి, వందేమాతరం 150 సంవత్సరాలు ఇతివృత్తంతో కోటప్పకొండపై నిర్వహించిన చిత్రప్రదర్శన సోమవారం ముగిసింది. ఈ ప్రదర్శనను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రారంభించారు. ప్రధానమంత్రి మోదీ వికసిత్ భారత్ నిర్మాణానికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, వందేమాతరం 150 సంవత్సరాలతో పాటు 20 నెలల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు. వీబీ జీరామ్‌జీ పథకం విశేషాలను సీబీసీ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్‌చంద్ర వివరించారు. తిరునాళ్ల విధుల్లో ఉన్న పలు శాఖల అధికారులు, విద్యార్థులు చిత్రప్రదర్శనను సందర్శించారు.

మన్నేపల్లి స్వామి ఆదాయం రూ.7.99 లక్షలు

హుండీ లెక్కింపు చేస్తున్న భక్తులు

బొల్లాపల్లి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని మన్నేపల్లి లక్ష్మీ నరసింహస్వామికి రూ.7.99లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శివనాగిరెడ్డి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో అధికారులు, కమిటీ సభ్యులు, భక్తుల ఆధ్వర్యంలో సోమవారం హుండీ లెక్కింపు కార్యక్రమం పూర్తి చేశారు. విరాళాలు రూ.2.89లక్షలు, హుండీల ద్వారా రూ.2.38లక్షలు, పూజ టిక్కెట్లు, కొబ్బరి కాయల అమ్మకం, వేలంపాట ద్వారా కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు వంటి వాటి ద్వారా మిగిలిన మొత్తం సమకూరినట్లు వివరించారు. స్వామికి చెందిన వెండి, బంగారు ఆభరణాలను బ్యాంక్ లాకర్‌కు తరలించారు. కార్యక్రమంలో పండగ పర్యవేక్షణాధికారి కె.హనుమంతరావు, మాజీ కమిటీ అధ్యక్షుడు కొల్లిపర సాంబశివరావు, దేవస్థాన సిబ్బంది, భక్తులు ఉన్నారు.

వెంకన్నకు పంచామృత అభిషేకాలు

అలంకరణలో వేంకటేశ్వరస్వామి

చిలకలూరిపేట పట్టణం: చిలకలూరిపేట ఆర్యవైశ్య కల్యాణ మండపం ప్రాంగణంలోని పద్మావతి గోదా సమేత కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి జన్మ నక్షత్రమైన శ్రవణ నక్షత్రం పురస్కరించుకుని సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పుసులూరి రామకృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో పంచామృత అభిషేకాలు చేసి, పంచ హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా స్వామికి చేసిన ప్రత్యేక అలంకరణను తిలకించేందుకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వేంకటేశ్వరస్వామి నామ స్మరణతో ఆలయంలో మహిళలు భజనలు చేశారు. మండప, దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ సురేష్‌బాబు, చేవూరి కృష్ణమూర్తి, ఆలపాటి కాలేషా, చిలకల రామలింగేశ్వరరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

సొసైటీ ఉద్యోగుల సమ్మె బాట

శావల్యాపురం, న్యూస్‌టుడే : తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సొసైటీ ఉద్యోగులు సమ్మె బాట పట్టినట్లు శావల్యాపురం సొసైటీ సీఈవో జాలాది నాగ ప్రసాద్ తెలిపారు. దీంతో సొసైటీ వ్యవహారాలు పూర్తిగా స్తంభించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో నెంబరు 36ను వెంటనే అమలు చేసి, 2019 -24 వరకు వేతన సవరణలు చేపట్టి, అప్పటి వరకు మధ్యంతర భృతి చెల్లించాలని, చట్టప్రకారం గ్రాట్యుటీ చెల్లింపు చేపట్టాలని, సహకార సంఘాల్లో విధులు నిర్వహించే ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే ఉద్యోగ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, ఉద్యోగులకు రూ. 5లక్షలకు బీమా, విధుల్లో మరణిస్తే ఆ కుటుంబానికి రూ.20లక్షలు టర్మ్ బీమా చేయించి కుటుంబానికి భరోసా ఇవ్వాలని, ప్రస్తుతం పని చేస్తున్న క్లర్క్, కంప్యూటర్ ఆపరేటర్లకు సీనియార్టీ ప్రాతిపదికన జిల్లాల్లో ఖాళీగా ఉన్న సీఈవో పదవులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. సమ్మెకు సంబంధించిన నోటీసులను జిల్లా ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, స్థానిక సొసైటీ అధ్యక్షుడు గడుపూడి విశ్వనాథంకు అందజేశామని తెలిపారు. ఆయనతో పాటు అసిస్టెంట్ సీఈవో ఉషా, సిబ్బంది దేవి, హరిబాబు, సాయి, ఆంజనేయులు, సతీష్ తదితరులు ఉన్నారు.

చిలకలూరిపేట డిపోనకు పెరిగిన ఆదాయం

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : కోటప్పకొండ తిరునాళ్ల పురస్కరించుకుని చిలకలూరిపేట నుంచి నడిపిన ప్రత్యేక బస్సుల ద్వారా గత ఏడాది కంటే డిపోనకు ఎక్కువ ఆదాయం సమకూరిందని డిపో మేనేజర్ వేణుబాబు సోమవారం తెలిపారు. తిరునాళ్ల సందర్భంగా ఈనెల 13, 14, 15 తేదీల్లో 133 బస్సులు నడిపామన్నారు. వీటి ద్వారా 65,329 మంది భక్తులను కొండకు చేర్చామని రూ.21,59,959 ఆదాయం వచ్చిందన్నారు. మొత్తం బస్సులు 27,906 కి.మీ. తిరిగాయన్నారు. తిరునాళ్ల పురస్కరించుకుని 650 మంది సిబ్బంది పనిచేశారు. గతేడాది కోటప్పకొండ తిరునాళ్లకు 49,680 మంది భక్తులను కొండకు తరలించడం ద్వారా రూ.17,24,614 ఆదాయం సమకూరిందన్నారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది రూ.4,35,345 అదనంగా డిపోనకు ఆదాయం వచ్చిందని వివరించారు.

ప్రభ తగిలి కూలిన స్తంభం

తప్పిన పెను ప్రమాదం ★ నలుగురికి గాయాలు

నేలవాలిన స్తంభం

ఘటనాస్థలిలో గుమికూడిన జనం

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: కోటప్పకొండ తిరునాళ్ల ముగియడంతో కొండకు వెళ్లిన ప్రభలు తిరిగి వచ్చాయి. దీంతో నరసరావుపేటలో పేట పండగ నిర్వహించారు. ఈ క్రమంలో పట్టణంలో మల్లమ్మ సెంటర్ నుండి కాకుమాను బజార్ వైపు వెళ్తున్న ప్రభ పైభాగం ఓ విద్యుత్తు స్తంభానికి తగిలి స్తంభం కూలిపోయింది. దాని పక్కనున్న ముగ్గురు చిన్నారులు, ఓ వృద్ధుడికి గాయాలయ్యాయి. ఆ సమయంలో విద్యుత్తు సరఫరా ఉండటంతో అప్రమత్తమైన రెండో పట్టణ సీఐ ప్రభాకర్, స్థానికులు విద్యుత్తు తీగలను జాగ్రత్తగా దూరంగా లాగి ఎవరికీ ప్రమాదం లేకుండా తప్పించారు. క్షతగ్రాతులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. పెను ప్రమాదం తప్పడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. స్తంభం కూలడంతో ఆ ప్రాంతంలో విద్యుత్తు సరఫరా నిలిపేశారు. పట్టణంలో ప్రధాన ప్రాంతం కావడంతో సుమారు 300 ఇళ్లకు విద్యుత్తు సరఫరా నిలిచిపోయి ఇబ్బంది పడ్డారు.

అతిథి గృహం ఆధునికీకరణ

పట్టణంలో రహదారులు, భవనాల శాఖ కార్యాలయంతో పాటు అతిథి గృహాన్ని రూ.39లక్షలతో ఆధునికీకరిస్తున్నారు. నరసరావుపేట రోడ్డులో సుమారు 100 సంవత్సరాల క్రితం నిర్మించిన బంగ్లా పైకప్పు వర్షాలకు లీకవుతోంది. దీంతో పాత పెంకు తొలగించి తమిళనాడు నుంచి తెచ్చిన కొత్త పెంకును అమర్చారు. మరుగుదొడ్లు, విద్యుత్తు వంటి పనులు చేస్తున్నారు. దీంతో పాటు ఆ శాఖ సబ్‌డివిజన్, సెక్షన్ కార్యాలయాలను ఆధునికీకరించారు. రంగులు వేసి శుభ్రం చేశారు. వీటితో పాటు రికార్డులను ఖాళీ చేసి వీఐపీలను అనుసరించే సహాయకులు వేచి ఉండేందుకు ప్రత్యేక గదిని సిద్ధం చేస్తున్నారు. వచ్చే నెలాఖరుకు పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఆర్ అండ్‌బీ డీఈఈ బి.వెంకటేశ్వరరావు తెలిపారు. - **న్యూస్‌టుడే, వినుకొండ**

పండ్ల తోటల విస్తీర్ణం పెరగాలి

వినుకొండ, న్యూస్‌టుడే: వినుకొండ నియోజకవర్గం ఉద్యాన పంటల సాగు కేంద్రంగా మారాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆకాంక్షించారు. ఇప్పుడున్న నాలుగు వేల ఎకరాల్లో సాగు రానున్న రెండేళ్లలో 50వేలకు పెరగాలని సూచించారు. తన కార్యాలయంలో సోమవారం వ్యవసాయ, ఉద్యాన శాఖల అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఇక్కడి నేలలు కూరగాయలతో పాటు బత్తాయి, నిమ్మ, జామ, మామిడి, బొప్పాయి, అరటి, దానిమ్మ, డ్రాగన్ పండ్ల తోటలకు అనుకూలమని సాగు చేసిన చిన్న, సన్నకారు రైతులకు ప్రభుత్వం అందించే ఆర్థికసాయం గురించి వివరించాలని సూచించారు. సిబ్బంది బాధ్యతగా పనిచేయాలని బాగా పనిచేసిన వారిని ప్రోత్సహిస్తామన్నారు. సమావేశంలో సహాయ వ్యవసాయ సంచాలకుడు రవికుమార్, ఉద్యానాధికారి నబిరసూల్, అయిదు మండలాల వ్యవసాయాధికారులు, ఉద్యాన, వ్యవసాయ గ్రామ సహాయకులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో మౌలిక వసతులు

నూజండ్ల, న్యూస్‌టుడే: దాతల సహకారంతోనే ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు సమకూరుతున్నాయని ప్రధానోపాధ్యాయుడు కామేశ్వరరావు అన్నారు. సీతారాంపురం ఉన్నత పాఠశాలకు కావాల్సిన క్రీడా సామగ్రిని బిరుదు ధ్యాన్‌చంద్, శిరీష సోమవారం అందజేశారు. పాఠశాలలో పీఈటీగా పనిచేసిన తన తండ్రి వీరయ్య జ్ఞాపకార్థం ఈ సామగ్రి అందజేసినట్లు పేర్కొన్నారు. పీఈటీ గార్లపాటి విజయ్, సిబ్బంది ఉన్నారు.

యువకుడి అనుమానాస్పద సంచారంపై ఫిర్యాదు

నాదెండ్ల (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల నందికుంట విఘ్నేశ్వరస్వామి ఆలయం వద్ద ఆదివారం రాత్రి ఓ యువకుడు అనుమానాస్పదంగా సంచరించాడని ఆలయ నిర్వాహక కమిటీ సభ్యుడు నల్లమోతు కోటేశ్వరరావు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాత్రి సమయంలో ఓ యువతితో కలిసి ద్విచక్రవాహనంపై వచ్చిన యువకుడు చీకటిలో కూర్చుని ఉండగా వెలుతురులోకి వచ్చి కూర్చోవాలని నిర్వాహకుడు సూచించాడు. వెంటనే అతను ద్విచక్రవాహనం దగ్గరకు వచ్చి అందులో నుంచి ఓ కత్తి, కొడవలి తీసి తనకు చూపి బెదిరించినట్లు కోటేశ్వరరావు తెలిపారు. మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: చిలకలూరిపేట - కోటప్పకొండ మార్గంలో పోతవరం సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో హోంగార్డు, వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. చిలకలూరిపేట అర్బన్ పోలీసుస్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు దిలీప్ ద్విచక్రవాహనంపై కోటప్పకొండ వైపు నుంచి చిలకలూరిపేట వస్తున్నారు. పోతవరం సమీపంలో ఓ వృద్ధుడు రోడ్డు దాటుతుండగా దిలీప్ నడుపుతున్న ద్విచక్రవాహనం ఢీకొట్టింది. ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చిలకలూరిపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం గుంటూరు తరలించారు.

పుష్కరిణికి రక్షణ కరవు

చిలకలూరిపేట మండలం బొప్పూడి ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం నుంచి గ్రామంలోకి వెళ్లే ప్రధాన రహదారి పక్కనే ఉన్న పుష్కరిణికి రక్షణ లేక తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయి. జాతీయ రహదారి నుంచి గ్రామంలోకి వెళ్లే ప్రధాన మార్గం కావడంతో వేగంగా వచ్చే వాహనాలు అదుపు తప్పితే నేరుగా పుష్కరిణిలోకి దూసుకుపోతున్నాయి. చుట్టూ ఉన్న రక్షణ గ్రిల్స్ కొన్ని దెబ్బతిన్నాయి. వాటన్నింటినీ సరి చేసి పుష్కరిణి వద్ద ప్రమాదాలను అరికట్టాలని వాహనదారులు కోరుతున్నారు. - **ఈనాడు అమరావతి, న్యూస్‌టుడే, చిలకలూరిపేట గ్రామీణ**

బస్సెక్కాలంటే కుస్తీ పట్టాల్సిందే!

నరసరావుపేట: ఆర్టీసీ బస్టాండ్‌లో వేచి చూస్తున్న జనం

కోటప్పకొండ తిరునాళ్ల ముగియడంతో నరసరావుపేట, వినుకొండ, చిలకలూకరిపేటలో ఆర్టీసీ బస్టాండ్లు ప్రయాణికులతో రద్దీగా మారాయి. అధికారులు ఎంత సమన్వయంతో పనిచేసినా చాలినన్ని బస్సులు లేక ప్రయాణికులు అవస్థలు పడ్డారు. నంద్యాల, గుంటూరు వైపు రాకపోకలు సాగించే రైళ్లు లేక జనం స్టేషన్‌లోనే గంటల తరబడి పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది. మాచర్ల, పిడుగురాళ్ల, ఒంగోలు, సత్తెనపల్లి వైపు బస్సుల్లేక ప్రయాణికులు అవస్థలు పడ్డారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన మహిళలు, చిన్నారులు మరుగుదొడ్లు లేక ఇబ్బందులు పడ్డారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. - **న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), వినుకొండ**

పంటకు నీరందకుంటే నష్టపోతాం

ఎన్నెస్పీ కార్యాలయం వద్ద రైతుల ఆందోళన



రైతులతో మాట్లాడుతున్న డీఏవో జగ్గారావు, డీఈఈ ఉమాశంకర్

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: సాగునీరు తక్షణమే సరఫరా చేసి పంటలను కాపాడాలని మండలంలో పమిడిపాడు, కేఎం అగ్రహారం, ఇస్సపాలెం గ్రామాల రైతులు సోమవారం ఎన్నెస్పీ కార్యాలయం వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఈ ఏడాది తాము మొక్కజొన్న మాత్రమే సాగు చేశామని, సకాలంలో నీరు అందకపోతే ఎకరానికి రూ.40 వేలు నష్టపోవాల్సి వస్తుందని వాపోయారు. కోటప్పకొండ తిరునాళ్ల నేపథ్యంలో మూడ్రోజులుగా చిలకలూరిపేట మేజర్ కాలువకు నీరు విడుదల చేస్తున్నారని, దీంతో తమ పొలాలకు నీరందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మొక్కజొన్న పొట్ట దశలో ఉందని, ఈ సమయంలో నీరందకుంటే పంట తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని, 10ఈ మేజరు పరిధిలో వెయ్యి ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశామని, అధికారులు స్పందించి సాగునీరు విడుదల చేయాలని కోరారు. ఈ విషయమై ఎన్నెస్పీ డీఈఈ ఉమాశంకర్ మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు.

స్పందించిన అధికారులు : సాగునీటి కోసం రైతులు ఆందోళన చేయడంతో అధికారులు స్పందించారు. కలెక్టర్ కృతికాశుక్లా ఆదేశాలతో ఎన్నెస్పీ అధికారులు సాగునీరు విడుదల చేశారు. జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు, ఎన్నెస్పీ డీఈఈ ఉమాశంకర్ 10ఈ మేజరు కాలువలో సరఫరా అవుతున్న నీటి లభ్యతను పరిశీలించి రైతులతో మాట్లాడారు. నీటి పరిమాణం పెంచి సరఫరా చేస్తామని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వారి వెంట ఏవో శాంతి, సిబ్బంది ఉన్నారు.

కాలువల మరమ్మతులకు ప్రతిపాదనలు

➾ వేసవిలో పనులు చేసేందుకు కార్యాచరణ

➾ రూ.8.5 కోట్లు అవసరమని అంచనా

వినుకొండ, న్యూస్‌టుడే: సాగు నీటి కాలువల మరమ్మతులకు ఎన్నెస్పీ అధికారులు ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించారు. ఈ ఏడాది ఖరీఫ్ సమయానికి నీటి విడుదలకు ముందే వేసవిలో కాలువలు బాగు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. నిధులు విడుదల కాగానే ఏప్రిల్, మే నెలల్లో పనులు చేపట్టనున్నారు. వినుకొండ ఎన్నెస్పీ డివిజన్ పరిధిలోని 137 పనులకు రూ.8.5కోట్లు అవసరమని ప్రాథమిక అంచనాలు వేశారు. పనుల వారీగా తుది అంచనాలను అధికారులు రూపకల్పన చేస్తున్నారు.

వైకాపా హయాంలో నిర్లక్ష్యం

వైకాపా పాలనలో సాగునీటి రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. కాలువ కట్టలు పొదలతో పూడుకుపోయి సాగునీరు సక్రమంగా పారలేదు. కాలువల్లో పేరుకు పోయిన పూడిక, కట్టలపై పెరిగిన కంపచెట్లు తొలగించలేదు. దీంతో పొలాలకు సక్రమంగా నీరందక రైతులు ఇబ్బంది పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో ఎస్‌డీఎంఎఫ్, ఓఅండ్ఎం నిధులు సుమారు రూ.5కోట్లతో మరమ్మతులు చేయడంతో కొంత మేర కాలువలు బాగుపడి నీటి సరఫరా సక్రమంగా సాగింది.



పెరుమాళ్లపల్లె మేజర్ కాలువపై కూలిన వంతెన

ఇంకా చాల చోట్ల కూలిన వంతెనలు, విరిగిన షట్టర్లు ఉన్నాయి. కంప చెట్లతో పాటు కాలువల్లో పూడిక తొలగించాల్సి ఉంది. ఉదాహరణకు ఇనిమెళ్ల మేజర్‌కు అనుబంధ చెరువు వద్ద వాగుపై ఏర్పాటు చేసిన పైపులైన్ దెబ్బతిని నీరు లీకై చిట్టచివరి తదితర దిగువ గ్రామాలకు నీరు సక్రమంగా చేరడం లేదు. పెరుమాళ్లపల్లె మేజర్ కాలువపై 3.5 కి.మీ వద్ద వంతెన కూలి రైతులు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. పిడికలపాలెం మైనర్ కాలువ షట్టర్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఇలాంటి సమస్యలు ఇంకా అనేకం ఉన్నాయి. తాజా ప్రతిపాదనలో ఆయా పనులను చేర్చామని షిఫ్ ఈఈ శ్రీనివాసులు తెలిపారు. అవి పూర్తయితే సాగునీటి సమస్యలు పరిష్కారం అవుతాయని సాగునీటి సంఘాల డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ గడిపూడి వెంకటేశ్వర్లు తెలిపారు.

ఆయకట్టు	:1.06 లక్షల ఎకరాలు
మేజర్ కాలువలు	:14
డిస్ట్రిబ్యూటరీ కమిటీలు	: 5
సాగునీటి సంఘాలు	:45

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

న్యాయవాదులకు రక్షణ కల్పించండి

నిరసన తెలియజేస్తున్న న్యాయవాదులు

సత్తెనపల్లి: న్యాయవాదుల భద్రత, రక్షణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చట్టం అమలు చేయాలని న్యాయవాదులు నినదించారు. హైదరాబాద్‌లో న్యాయవాది మహమ్మద్ ఇదీర్ హత్యను నిరసిస్తూ పట్టణంలోని నాలుగు కోర్టుల విధులను సోమవారం బహిష్కరించారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు మణిబాబు ఆధ్వర్యంలో న్యాయవాదులు తాలుకా కోర్టులోని న్యాయదేవత విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఇదీర్‌ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని వారు నినాదాలు చేశారు.

నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

విద్యార్థులతో తహసీల్దార్ మేరి కనకం తదితరులు

రెంటచింతల, న్యూస్‌టుడే: పదో తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యార్థులు పనిచేయాలని తహసీల్దార్ మేరి కనకం తెలిపారు. సోమవారం స్థానిక వైఆర్‌యస్, లూథరన్ ఉన్నత పాఠశాలల పదోతరగతి విద్యార్థులకు మల్లవరం మదర్ థెరిసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్షల మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలన్నారు. కరస్పాండెంట్ సైదయ్య, ఫౌండేషన్ అధ్యక్షుడు బాబురావు, చంద్రశేఖరరావు, సుగుణమ్మ, కత్తి రవి, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

? దర్శనం ఎస్సీకాలనీలో మురుగు నీరు కదలక దుర్వాసన వస్తోంది. మురుగు తొలగించాలి. **- కాలనీ వాసులు** ✔ మురుగు తొలగింపు పనులు చేపట్టాం. రెండ్రోజుల్లో ఎస్సీ కాలనీలోనూ పనులు చేపడతాం. **- గజేంద్రనాథ్, పంచాయతీ కార్యదర్శి**

? దుర్గి జడ్పీ పాఠశాల వద్ద చెత్త వేస్తున్నారు. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నాం. **- విద్యార్థులు** ✔ నిత్యం చెత్త తొలగిస్తున్నాం. ఆ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించి చెత్త వేయకుండా చూస్తాం. **- జానీపీరా, పంచాయతీ కార్యదర్శి**

? ఓబులేశునిపల్లి ఎస్సీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. **- వెంకటేశ్వర్లు** ✔ పరిశీలించి కొత్తవి ఏర్పాటు చేయిస్తాం. **- శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి** - న్యూస్‌టుడే, దుర్గి

? అమరావతి ప్రధాన వీధిలోని దుకాణదారులు చెత్తను రోడ్డుపై వేస్తున్నారు. **- స్థానికులు** ✔ చెత్త వేయకుండా దుకాణదారులకు నోటీసులు అందజేసి చర్యలు తీసుకుంటాం. **- నాగరాజు, పంచాయతీ కార్యదర్శి** - న్యూస్‌టుడే, అమరావతి

? తంగెడ గ్రామంలోని రెండు వీధుల్లో మూడు రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. **- శివ, స్థానికుడు** ✔ పరిశీలించి వెంటనే మరమ్మతులు చేసేలా చర్యలు తీసుకుంటాం. **- కోటేశ్వరరావు, కార్యదర్శి** - న్యూస్‌టుడే, దాచేపల్లి

ఆన్‌లైన్ సేవలు అందేదెట్టా!

తహసీల్దారు కార్యాలయాల్లో సమస్యలెన్నో

గురజాల, న్యూస్‌టుడే: రెవెన్యూ వ్యవస్థలో జవాబుదారీతనం పెంచి, కాగిత రహిత పాలన, ఈ-గవర్నెన్స్ వంటి విస్తృత మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రతి సోమవారం జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో రెవెన్యూ క్లినిక్ పేరిట డివిజన్ స్థాయిలో ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కలెక్టరేట్‌తోపాటు గురజాల, సత్తెనపల్లి, నరసరావుపేట డివిజన్లలో క్లినిక్‌లు ఉన్నాయి. రెవెన్యూ సంబంధించి ప్రతి అంశాన్ని కంప్యూటర్‌లో నమోదు చేయడం, ఈ-ఫైళ్లు వీఆర్వో లాగిన్ నుంచి తహసీల్దార్, ఆర్డీవో, డిప్యూటీ కలెక్టరు, కలెక్టరు వరకు పంపే ఏర్పాట్లు చేశారు. అయితే తహసీల్దారు కార్యాలయాల్లో సరైన కంప్యూటర్లు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాతకాలం నాటి భవనాల్లో, అరకొర సౌకర్యాల నడుమ అధికారులు, ఉద్యోగులు కాలం వెళ్లదీస్తున్నారు. కార్యాలయాలను ఆధునికీకరించి సాంకేతికతను జోడిస్తేనే సేవలు మెరుగు, వేగవంతం అవుతాయన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

గురజాల తహసీల్దారు కార్యాలయం

గురజాల కార్యాలయ భవనం శిథిలావస్థకు చేరింది. పైకప్పు దెబ్బతిని వర్షం కురిసిన ప్రతిసారి కార్యాలయంలోకి నీరు చేరి దస్త్రాలు తడుస్తున్నాయి. విద్యుత్తు తీగలు గోడలకు వేలాడుతూ ప్రమాదకరంగా మారాయి. ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఉద్యోగులు, అధికారులు భయాందోళన చెందుతున్నారు. ఇదే పరిస్థితి చాలా మండలాల్లో ఉంది. గతంలో ఇచ్చిన కంప్యూటర్లు సక్రమంగా పనిచేయడం లేదు. ఈ సమస్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

సౌకర్యాలు పెంచితేనే..

పల్నాడు జిల్లాలో 28 మండలాలు ఉన్నాయి. ఇందులో సగం మండలాల్లోని తహసీల్దారు కార్యాలయాలు పాత భవనాల్లో కొనసాగుతున్నాయి.

కనులారా చూసి.. మనసారా పూజించి

వైభవంగా ఆది దంపతుల కల్యాణం

నర్సింగపాడులో చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో తెప్పోత్సవం

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం అర్ధరాత్రి పలు ఆలయాల్లో శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. పండితులు మంత్రోచ్ఛరణ నడుమ కల్యాణ క్రతువు జరిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి వేడుకను తిలకించారు. గుత్తికొండ బిలంలో ఓంకారేశ్వరుడికి అభిషేకాలు చేశారు. అనంతరం ఓంకారేశ్వరునికి, రాజరాజేశ్వరిదేవి కల్యాణం నిర్వహించారు.

మాచర్ల పట్టణం: స్థానిక బస్టాండు సమీపంలోని శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయంలో కల్యాణం ఆలయ పండితులు జరిపించారు. ఆలయ కమిటీ సభ్యులు బండ్ల వెంకటేశ్వర్లు, బోయ రామిరెడ్డి, నరసయ్య, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోళాలింగేశ్వరస్వామి ఆలయంలో..

నర్సింగపాడు(నకరికల్లు): నర్సింగపాడులోని అయ్యప్పస్వామి సహిత శ్రీగంగా అన్నపూర్ణ సమేత మరకతలింగ చంద్రమౌళీశ్వరస్వామి ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి పూజ, కలశస్థాపన, మహన్యాసపూర్వక రుద్రాభిషేకాలు, లలితాసహస్రనామ కుంకుమార్చన, రుద్ర, చండీ హోమాలు అర్చకులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగాయి. స్వామి తెప్పోత్సవం నిర్వహించారు.

కీలుగుర్రంపై విహారం

అమరావతి: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా బాలచాముండికా సమేత అమరేశ్వరునికి కీలుగుర్రం సేవ నిర్వహించారు. ఉత్సవమూర్తులను కీలుగుర్రంపై ఊరేగించారు.

పిడుగురాళ్ల: ఓంకారేశ్వరునికి అభిషేకం

మాచర్ల వేంకటేశ్వర ఆలయంలో పూజలు

సత్తెనపల్లికి వన్నె తెచ్చేలా మసీదు నిర్మాణం

మసీదులో దువా చేస్తున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, మత పెద్దలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: సత్తెనపల్లి పట్టణానికి వన్నె తెచ్చేలా నూతన బిలాల్ మసీదు (చిన మసీదు) నిర్మాణాన్ని చేపట్టడం అభినందనీయమని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని ఎన్జీవోస్ హోం వద్ద కొత్తగా ప్రారంభించిన బిలాల్ మసీదును సోమవారం ఆయన సందర్శించి మత గురువులు, పెద్దలతో కలిసి లోక కల్యాణార్థం దువా చేశారు. ఇస్లాం శాంతి, సన్మార్గం, ప్రేమ, దాతృత్వం, కరుణ బోధిస్తుందన్నారు. ముస్లిం మైనార్టీల సంక్షేమానికి తాను ఎల్లప్పుడూ ముందుంటానని కన్నా చెప్పారు.

గడువులోపు సమస్యలకు పరిష్కారం

ప్రజాదర్బార్‌లో స్వీకరించిన వినతులకు నిర్ణీత గడువులోపు పరిష్కారం చూపిస్తామని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. తన కార్యాలయంలో సోమవారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంతో అనేక సమస్యలు పరిష్కారం అవుతున్నట్లు తెలిపారు.

వీఆర్వోలపై పనిభారం తగ్గించాలి

తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: పని భారంతో ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్వోలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు శాఖల మధ్య సమన్వయ లోపంతో వీఆర్వోలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. జాబ్‌చార్ట్‌పై స్పష్టత ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో అనిల్, షేక్ ఖాజావలి, చిరంజీవి నాయక్, నాగలక్ష్మి, రత్న ప్రకాష్, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో రైతుల జీవితాల్లో మార్పు

వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన ఫ్రాన్స్ బృందం, అధికారులు

బెల్లంకొండ, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అవలంబించడంతో రైతుల జీవితాల్లో మార్పులు వస్తున్నాయని ఫ్రాన్స్‌కు చెందిన సీఐఆర్ఏడీ పరిశోధక బృందం సభ్యులు తెలిపారు. సోమవారం మండలంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను పరిశోధకులు బ్రునో డోరిన్, క్లేర్ లెపాల్డ్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారి సందర్శించారు. పంటల సాగు విధానం, ఆదాయం, కుటుంబ ఆరోగ్యం, జీవన ప్రమాణాలపై రైతులతో ముఖాముఖిగా వారు మాట్లాడారు. ఆర్ఎస్కే సిబ్బంది, పీఎండీఎస్ శ్రీనివాస్, స్థానిక ప్రకృతి వ్యవసాయ రైతులు, మహిళా సంఘ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి వారి అనుభవాలు తెలుసుకున్నారు. నాగిరెడ్డిపాలెంలో మహిళ రైతు లక్ష్మి తిరుపతమ్మ సాగు చేస్తున్న సూర్యమండలం మోడల్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంటీలు అనంతలక్ష్మి, అంజలి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ధ్యేయం


రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దారునాయక్

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని తెదేపా రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షుడు ఎం.దారునాయక్ అన్నారు. సోమవారం మాచర్ల మండలం చింతలతండాలో రూ.35 లక్షల నిధులతో చేపట్టిన రోడ్డు నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని రహదారులను కూటమి ప్రభుత్వం శరవేగంగా నిర్మిస్తోందన్నారు. మండల తెదేపా అధ్యక్షుడు వీరాస్వామి యాదవ్, ఆలిండియా బంజారా సేవా సంఘ్ ఏపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీమా నాయక్, వజ్రనాయక్, స్వామినాయక్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వందేమాతరం చిత్ర ప్రదర్శన

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ పల్నాడు పురోగతి, వందేమాతరం 150 సంవత్సరాలు ఇతివృత్తంతో కోటప్పకొండపై నిర్వహించిన చిత్రప్రదర్శన సోమవారం ముగిసింది. ఈ ప్రదర్శనను ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రారంభించారు. ప్రధాన మంత్రి మోదీ వికసిత్ భారత్ నిర్మాణానికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, వందేమాతరం 150 సంవత్సరాలతో పాటు 20 నెలల్లో కూటమి ప్రభుత్వం చేపట్టిన పథకాలు, సంక్షేమ కార్యక్రమాలను ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేశారు.

శివుడి ఊరేగింపు

గ్రామోత్సవంలో కళాకారుల సందడి

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా సత్తెనపల్లిలోని అచ్చంపేట రోడ్డు శివాలయంలో సోమవారం రాత్రి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి గ్రామోత్సవం కనుల పండువగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. ఊరేగింపులో కళాకారులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు.

అమరేశ్వరునికి అభిషేక పూజలు

పూజల్లో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

అమరావతి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా అమరేశ్వరాలయంలో ఆదివారం అర్ధరాత్రి లింగోద్భవ సమయంలో స్వామికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. అభిషేక పూజల్లో ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, పంచాయతీరాజ్ కమిషనర్ భార్గవతేజ పాల్గొన్నారు.

అమ్మవారికి సారె సమర్పణ

సత్తెనపల్లి శివాలయంలో ముక్కంటి

అమ్మవారికి సారె సమర్పిస్తున్న భక్తులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా పట్టణంలోని శివాలయాల్లో లింగోద్భవ పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అచ్చంపేట రోడ్డులోని శివాలయం వద్ద ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. శివపార్వతుల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. శ్రీసనారీ వీరబ్రహ్మేంద్ర ఆశ్రమంలో ఏర్పాటు చేసిన విద్యుత్తు ప్రభ ఆకట్టుకుంది. సోమవారం ఉదయం శివాలయంలో అమ్మవారికి మహిళా భక్తులు సారె సమర్పించారు.

సత్యనారాయణస్వామి వ్రతం

మాచవరం, న్యూస్‌టుడే: స్థానిక వీరబ్రహ్మేంద్ర స్వామి కల్యాణం పురస్కరించుకుని సోమవారం ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. పూజారి నందా ఆంజనేయులు స్వామికి పూజలు నిర్వహించి, వ్రతం వృత్తాంతాన్ని వినిపించారు.

వేంకటేశ్వరస్వామి తిరునాళ్లకు సిద్ధం

స్వామి మూలవిరాట్టు

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: పలనాటి తిరుమలగా పేరొందిన జంగమహేశ్వరపురంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం నుంచి తిరునాళ్ల నిర్వహించనున్నారు. ఈ ఆలయాన్ని 50 ఏళ్ల కిందట నిర్మించారు. 18వ తేదీన నుంచి 22 వరకు అయిదు రోజులపాటు ప్రత్యేక పూజలు, యాగాలు, ఊరేగింపు, కల్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. 20న ఎదురుకోలు, స్వామి కల్యాణం, 21న చక్రస్నానం, గరుడసేవ, 22న రథోత్సవం ఉంటుందన్నారు.

సత్రశాల ఆదాయం రూ.5.10 లక్షలు

రెంటచింతల, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా సత్రశాలకు రూ.5,10,081 ఆదాయం సమకూరినట్లు ఆలయ కమిటీ ఛైర్మన్ గుండా శివయ్య, ఈవో రామిరెడ్డి తెలిపారు. దర్శన టికెట్ల అమ్మకం ద్వారా రూ.2,01,010, హుండీ రూ.2,31,712, చదివింపులు రూ.56,485, విరాళాలు రూ.1.85 లక్షలు, కల్యాణం, తలనీలాల ద్వారా రూ.2,374 జమైనట్లు వివరించారు.

గోగులపాడులో.. గురజాల గ్రామీణ: గోగులపాడులోని గంగా పార్వతి సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయంలోని హుండీల ఆదాయాన్ని సోమవారం లెక్కించారు. దర్శన టికెట్లు, అభిషేకం, చదివింపులు, హుండీల ద్వారా రూ.2,47,615 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో పూర్ణచంద్రరావు తెలిపారు.

సత్రశాలలో స్వల్ప ఉద్రిక్తత

రెంటచింతల, న్యూస్‌టుడే: శివరాత్రి సందర్భంగా సత్రశాలలో జాగారానికి వచ్చిన భక్తులు ఆదివారం అర్ధరాత్రి చేసిన హడావుడితో స్వల్ప ఉద్రిక్తత ఏర్పడింది. పాట కచేరీ చూసే పలువురు యువకులు మహిళలపై రాళ్లు విసరడం, కుర్చీలు విరగ్గొట్టడంతో కాసేపు కార్యక్రమం నిలిపివేశారు. పోలీసుల జోక్యంతో పరిస్థితి సద్దుమణిగింది.

ఓటరు జాబితా సవరణపై సమీక్ష

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: ఓటరు జాబితా సవరణ, గుర్తింపు కార్డుల మ్యాపింగ్ త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ వేణుబాబు తెలిపారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వర్క్‌షాపులో ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా ప్రకారం పట్టణంలోని ప్రతి ఓటుకు ఎపిక్ కార్డును మ్యాపింగ్ చేయాలన్నారు. దీంతో డబుల్ ఎంట్రీలు, దొంగ ఓటర్లను గుర్తించవచ్చన్నారు.

చకచకా వంతెన నిర్మాణం

సత్తెనపల్లి: పేరేచర్ల-కొండమోడు 167 ఏజీ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బైపాస్ పనులు వేగం అందుకున్నాయి. సత్తెనపల్లి పట్టణం, మండలం, ముప్పాళ్ల మండలాల మీదుగా నిర్మించే బైపాస్‌లలో భాగంగా సత్తెనపల్లి- నరసరావుపేట రహదారి మార్గంలోని ఇరుకుపాలెం తాగునీటి చెరువు సమీపంలో నూతన వంతెన నిర్మాణాన్ని చేపడుతున్నారు. చకచకా పనులు జరుగుతున్నాయి.

కంటి శస్త్రచికిత్సలు చేయాలి

మాచర్ల పట్టణం: మాచర్లలోని ప్రభుత్వాసుపత్రిలో కంటి శస్త్రచికిత్సలు చేయాలని సామాజిక కార్యకర్త పాండురంగారావు అనే వ్యక్తి కోరారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో ప్రజా సమస్యల ఫిర్యాదుల వేదికలో పలువురు సమస్యలపై అర్జీలు అందజేశారు. ఆసుపత్రిలో సరైన వసతులు లేవని, కంటి ఆపరేషన్లతోపాటు థైరాయిడ్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి

సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ప్రవీణ్

కంభంపాడు(పెదకూరపాడు), న్యూస్‌టుడే: వైకాపా పాలనలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని, ప్రస్తుత బడ్జెట్‌లో పెద్దఎత్తున నిధులు కేటాయించిందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ప్రజల కోసం ప్రవీణ్ కార్యక్రమంలో భాగంగా 44వ రోజు కంభంపాడులో ఆయన పర్యటించారు. గ్రామీణ రహదారుల పనులు చేపట్టామన్నారు. పలు సంక్షేమ పథకాల అమలుతోపాటు అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అనంతరం ప్రజల నుంచి అర్జీల రూపంలో సమస్యలు తెలుసుకున్నారు. కొన్నింటికి పరిష్కారం చూపారు. మండల తెదేపా అధ్యక్షుడు ఏటుకూరి బ్రహ్మయ్య, నాయకులు గంగాధర్, ముంతాజ్, లీలావతి, పద్మలత, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఊరంతా ఉద్యోగులే!

పెరికపాడు తండా వాసుల ఆదర్శం

క్రోసూరు, అచ్చంపేట, న్యూస్‌టుడే

క్రోసూరు మండలం పెరికపాడు తండా అటవీ ప్రాంతానికి దగ్గరగా ఉన్న చిన్న గ్రామం. సుమారు 200 కుటుంబాలు ఉన్నాయి. ప్రతి ఇంటా ఉద్యోగులు ఉన్నారు. పూర్వం తండాలో పాఠశాల లేదు. ఇక్కడి విద్యార్థులు ఇతర ప్రాంతాలకు వెళ్లి చదువులు కొనసాగించారు. ప్రస్తుతం వివిధ ప్రభుత్వ శాఖల్లో 50 మంది ఉద్యోగాలు చేస్తున్నారు. వీరితోపాటు మరికొందరు ప్రైవేటు కొలువులు సాధించారు. తండాకు చెందిన బాణావతు కోట్యానాయక్ ప్రస్తుతం వైద్యఆరోగ్యశాఖ విజిలెన్స్ విభాగం అధికారిగా పనిచేస్తున్నారు. ఆయన భార్య విజయలక్ష్మి గుంటూరు జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారిగా సేవలు అందిస్తున్నారు. 30 మంది వైద్యరంగంలోనే ఉన్నారు. అటెండర్ మొదలుకుని గ్రూప్-1 అధికారి వరకు, ఇంజినీర్లు, సాఫ్ట్‌వేర్లు ఉన్నారు. బాణావతు శ్రీకాంత్‌నాయక్ విజయవాడలో సీఐగా విధులు నిర్వర్తిస్తున్నారు. ధర్మానాయక్ దిల్లీలో రక్షణ శాఖలో వైద్యులుగా పనిచేస్తున్నారు. శ్రీనివాసనాయక్, తుఫాన్‌నాయక్, లావణ్య వైద్య వృత్తిలో కొనసాగుతున్నారు. కొర్రా రమేష్‌నాయక్ నెల్లూరు జిల్లా పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. రామమూర్తి రైల్వే ఎస్ఈగా విధుల్లో ఉన్నారు.

సంక్రాంతి రోజు సందడి.. వివిధ ప్రాంతాల్లో ఉన్నవారంతా సంక్రాంతికి తండాకు చేరుకుంటారు. పండగను ఘనంగా జరుపుకొంటారు. తౌర్యానాయక్ కుమారుడు కోట్యానాయక్ కుటుంబం తండాలో ఆలయాన్ని నిర్మించారు.

కష్టపడి ఉద్యోగాలు సాధించాం

కోట్యానాయక్, రాష్ట్ర వైద్యారోగ్యశాఖ విజిలెన్స్ అధికారి

గ్రామంలో ఉన్నత విద్య సౌకర్యం లేకపోవడంతో తండా వాసులు వివిధ పట్టణాల్లోని వసతి గృహాల్లో ఉంటూ చదివాం. కష్టపడి కొలువులు సాధించారు. ఇదంతా తల్లిదండ్రుల చలువే. వారు కష్టపడుతూ పిల్లలను బాగా చదివించారు. రాజ్యాంగం ప్రసాదించిన ఎస్టీ రిజర్వేషన్ల ఫలాలు అందిపుచ్చుకున్నాం.

- కోట్యానాయక్, వైద్యఆరోగ్యశాఖ విజిలెన్స్ అధికారి, ఏపీ

విద్యార్థిని దుర్మరణం

రెంటచింతల, న్యూస్‌టుడే: గురజాల మండలం సమాదానంపేట గ్రామానికి చెందిన విద్యార్థిని ఝాన్సీబాయి(13) రహదారి ప్రమాదంలో మృతి చెందింది. ఝాన్సీబాయి గంగవరం కస్తూరిబా పాఠశాలలో 8వ తరగతి చదువుతోంది. సోమవారం ఉదయం ఆమె పాఠశాలకు వెళ్లేందుకు తండ్రి శ్రీనునాయక్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై బయలుదేరింది. మిట్టగుడిపాడు సమీపంలోకి రాగానే వాహనం అదుపుతప్పి ఇద్దరూ కిందపడ్డారు. దీంతో బాలిక తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందింది. శ్రీనునాయక్‌కు స్వల్ప గాయాలు కావడంతో గురజాల వైద్యశాలకు తరలించారు. రెంటచింతల పోలీసులు కేసు పరిశీలిస్తున్నారు.

గుర్తుతెలియని వృద్ధురాలు..

దాచేపల్లి, న్యూస్‌టుడే: గామాలపాడు గ్రామంలో గుర్తుతెలియని వృద్ధురాలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. సోమవారం ఉదయం జేకే పెట్రోల్ బంక్ ఎదుట కొండా డెవలపర్స్ ప్లాట్స్ సమీపంలోని రోడ్డుపక్కన గాయాలతో పడివున్న మహిళను స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే మృతి చెందింది. రాత్రి సమయంలో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు. సుమారు 65 ఏళ్ల పైబడి వయసు ఉంటుందని, భిక్షాటన చేసుకునే మహిళగా అనుమానిస్తున్నారు.

అండర్ పాస్ నిర్మాణంపై అభ్యంతరాలు

కంకణాలపల్లి రైల్వే గేటు

కంకణాలపల్లి(సత్తెనపల్లి గ్రామీణ): గుంటూరు-హైదరాబాద్ రైలు మార్గంలో సత్తెనపల్లి మండలం వావిలాలనగర్ వద్ద అండర్ పాస్ నిర్మాణ స్థలం వివాదాస్పదంగా మారింది. ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు చొరవతో రైలు గేటు వద్ద అండర్ పాస్ నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. రైల్వే ఇంజినీరింగ్ అధికారుల ప్రణాళిక ప్రకారం గేటు పక్కగా సుమారు 200 మీటర్ల మార్గం ఏర్పరచి, మలుపుతిప్పి పట్టాల కింద నుంచి అవతల వైపునకు మళ్లించి కంకణాలపల్లి రోడ్డుకు అండర్ పాస్ అనుసంధానం చేయాలని నిర్ణయించారు. 'యూ' ఆకారంలో నిర్మించనున్న అండర్ పాస్‌లో రాత్రి వేళ రాకపోకలకు వీలుగా విద్యుత్తు స్తంభాలు, దీపాలు ఏర్పాటు చేయాలని భావించారు. పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. యూ ఆకారం నిర్మాణం వద్దని కంకణాలపల్లి వాసులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత గేటు స్థానంలో అండర్ పాస్ నిర్మిస్తే నేరుగా రాకపోకలు సాగుతాయని వాదిస్తున్నారు. యూ ఆకారంలో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు సమస్యను ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, ఆర్డీవో, తహసీల్దారు దృష్టికి తీసుకెళ్లారు.

కళకు జీవం పోస్తూ.. నటనతో మెప్పిస్తూ

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే

గురజాలకు చెందిన కొందరు మరుగున పడుతున్న కళలకు ప్రాణం పోస్తున్నారు. టీవీలు, చరవాణుల ప్రభావంతో ప్రాభవం కోల్పోతున్న పౌరాణిక నాటకాలు ప్రదర్శిస్తూ మెప్పిస్తున్నారు. నాటకాలపై మక్కువతో డిప్యూటీ తహసీల్దారు కూడా ఇందులో భాగస్వాములు అవుతున్నారు. కళాకారులు బృందంగా ఏర్పడి తిరునాళ్ల, పండగల వేళల్లో ఎక్కడికి పిలిచినా వెళ్లి నాటకాలు ప్రదర్శించి జేజేలు అందుకుంటున్నారు.

రాముడు పాత్రలో పొంగయ్య

డిప్యూటీ తహసీల్దారు సైతం

నకరికల్లుకు చెందిన డి.సుబ్బారావు గురజాల డిప్యూటీ తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్నారు. సెలవు రోజుల్లో స్నేహితులతో కలిసి పౌరాణిక నాటికలు ప్రదర్శిస్తున్నారు. ఇప్పటివరకు సత్యహరిశ్చంద్ర, రామాంజనేయ యుద్ధం, శ్రీకృష్ణరాయబారం, గయోపాఖ్యానం, బాలనాగమ్మ వంటి నాటకాలను సుమారు 45 ప్రదర్శించారు. ఎవరొచ్చి అడిగినా నాటకాలను ప్రదర్శించేందుకు ముందుంటానని ఆయన తెలిపారు.

రామునిగా మెప్పించి..

చర్లగుడిపాడుకు చెందిన పొంగయ్యకు చిన్నప్పట్నుంచి పౌరాణికంపై మమకారం ఉండేది. చిన్నవయసులోనే తన తండ్రి వేసిన కొన్ని పాత్రలను తిలకిస్తూ ఉండేవారు. పౌరాణికం మరుగున పడుతున్న సమయంలో కళాకారులను ప్రోత్సహిస్తూ సొంత సొమ్ముతో నాటకాలు ప్రదర్శిస్తున్నారు. భీముడు, రాముడు వంటి పాత్రలు పోషించి మెప్పిస్తున్నారు. ఏటా గురజాల పాతపాటేశ్వరి అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా ప్రత్యేకంగా నాటకాలు ప్రదర్శిస్తున్నారు.

సత్యహరిశ్చంద్ర నాటకంలో సుబ్బారావు

పీఆర్‌సీ కమిషన్ నియామకానికి వినతి

వినుకొండ, న్యూస్‌టుడే: పీఆర్‌సీ కమిషన్ నియమించి వెంటనే మధ్యంతర భృతి ప్రకటించాలని యూటీఎఫ్ నాయకులు కోరారు. 2004కు ముందు నియమితులైన ఉపాధ్యాయులకు పాత పింఛను విధానం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులును ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఇప్పటికే పోస్టుకార్డుల ఉద్యమం ద్వారా ప్రభుత్వానికి తెలియజేశామని, తదుపరి ఆందోళనలో భాగంగా ఈనెల 17న చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తమ డిమాండ్లను శాసనసభ వేదికగా ప్రభుత్వం దృష్టికి తేవాలని కోరారు.

ఆరోగ్య కార్యకర్త మృతి

పెదకూరపాడు, న్యూస్‌టుడే: గుండె సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతూ ఆరోగ్య కార్యకర్త సుజాత(37) మృతి చెందారు. రామాపురం గ్రామానికి చెందిన సుజాత గారపాడు సచివాలయ ఏఎన్ఎంగా గతంలో సేవలందించారు. సాధారణ బదిలీల్లో గుంటూరుకు వెళ్లారు. ఆమె మృతి పట్ల వైద్యులు వెలుగొండారెడ్డి, ఆదిత్య, ఏఎన్ఎంలు సంతాపం వ్యక్తం చేశారు.

CHANGE OF NAME
I, **BEERAVALLI KRISHNA REDDY** (Old Name), S/O. BEERAVALLI VENKATESWARA REDDY, Resident of Door No: 7-16/3, Bandula Doddi Bazar, Julakallu Village, Piduguralla Mandal, Palnadu District - 522413, Andhra Pradesh. I have changed my name as **BEERAVALLI VENUGOPALA KRISHNA REDDY** (New Name) S/O. BEERAVALLI VENKATESWARA REDDY. Hereafter my name is known as **BEERAVALLI VENUGOPALA KRISHNA REDDY** (New Name) S/O. BEERAVALLI VENKATESWARA REDDY.

(c) eenadu

అయిదేళ్లుగా మూతపడిన సంగీత పాఠశాల

రాగాల పల్లకి మూగబోయింది..

న్యూస్‌టుడే, సాలూరు

గాన గంధర్వుడు ఘంటసాల గళం విప్పిన చోటు.. పలు చిత్రాలకు సంగీతం అందించిన పట్రాయని సీతారామశాస్త్రి, సాలూరు రాజేశ్వరరావు, వాసూరావు, కోటి వంటివారు సాధన చేసిన ప్రాంతం. ఆంధ్రాతోపాటు ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన వందలాదిమంది విద్యార్థులకు శిక్షణ అందించిన విద్యాలయం.. సాలూరు పట్టణంలోని పట్రాయని సీతారామ శాస్త్రి సంగీత పాఠశాల గత వైభవం ఇది. ప్రస్తుతం శిథిలావస్థకు చేరింది. ఇనుపరాడ్లు, సిమెంట్ రేకులు, ఇతర సామగ్రి పెట్టుకునే గోదాముగా మారిపోయింది. వందేళ్లు ఓ వెలుగు వెలిగిన ఈ పాఠశాల 2020లో మూత పడింది. పైకప్పు పాడై భవనం ఎప్పుడు కూలుతుందో తెలియదు.

మంత్రిగారు మాటిచ్చినా..

2024, 2025లో పట్టణంలో జరిగిన ఘంటసాల ఆరాధనోత్సవాలకు మంత్రి సంధ్యారాణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంగీత పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు తెప్పించడమే కాకుండా తనవంతుగా సాయం అందిస్తామన్నారు. ఆమె హామీ నెరవేరితే పూర్వవైభవం వస్తుందని సంగీతాభిమానులు, కళాకారులు ఆశించినా ఇంకా కార్యరూపం దాల్చలేదు. నిధులు సేకరించి పునర్వైభవం తీసుకొస్తామని సంగీత పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు జె.ఈశ్వరరావు తెలిపారు.

గోదాముగా మారిన పాఠశాల ఆవరణం

పరమేశ్వరుడికి అన్నాభిషేకం

మహాశివరాత్రిని పురస్కరించుకుని శివాలయాల్లో అర్ధరాత్రి లింగోద్భవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. అన్నవరం గ్రామంలోని పురాతన ఉమారామలింగేశ్వర ఆలయంలో స్వామికి అన్నాభిషేకం చేశారు. - న్యూస్‌టుడే, పాలకొండ

పత్రమా.. ఫోర్జరీ చేసేద్దాం!

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, బెలగాం

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున నకిలీ రిజిస్ట్రేషన్లతో భూములు ఆక్రమించేస్తున్నారు. సాధారణంగా గ్రామకంఠాల్లో ఉన్న భూమి స్థలమైతే రెవెన్యూ, ఇళ్లైతే పంచాయతీ కార్యదర్శి, సంబంధిత ఏఈ ఎవరిదో ధ్రువీకరించి పత్రం ఇస్తారు. కొందరు ప్రైవేటు ఫైనాన్స్ కంపెనీ సిబ్బంది, డాక్యుమెంటు రైటర్లు కుమ్మక్కై, అధికారుల సంతకాలు ఫోర్జరీ, రబ్బరు స్టాంపులు సృష్టించి నకిలీ ధ్రువపత్రాలు తయారు చేసేస్తున్నారు. వీటి ఆధారంగా ఇష్టారాజ్యంగా దోచేస్తున్నారు.

ఇదీ పరిస్థితి

- పార్వతీపురం మండలం వెంకంపేటకు చెందిన గ్రామకంఠంలో ఆస్తి.. ప్రభుత్వ పత్రంతో రిజిస్ట్రేషన్ అయ్యింది. రెవెన్యూ కార్యదర్శికి విషయం తెలిసి పరిశీలిస్తే.. ఆయన సంతకం, స్టాంపు ఫోర్జరీ చేసినట్లు తేలింది. దీంతో సబ్ రిజిస్ట్రార్‌కు ఆయన ఫిర్యాదు చేశారు.
- ఇటీవల మరో డాక్యుమెంట్ రైటర్.. కొమరాడ మండలం, శివిని రెవెన్యూ కార్యదర్శి సంతకం ఫోర్జరీ, స్టాంపులు వేసి ధ్రువపత్రంతో రిజిస్ట్రేషన్ చేశారు. తర్వాత తనిఖీ చేస్తే అది ఆ కార్యదర్శి ఇచ్చింది కాదని తేలింది.

ఇవీ అక్రమాలు..

- ఇళ్ల స్థలం లేకపోతే ఖాళీ స్థలం చూపించడం
- విస్తీర్ణం తక్కువ చూపిస్తుండడంతో చలానా తగ్గి ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. ఆ నగదును పైనా స్వల్ప, డాక్యుమెంటు రైటర్లు పంచుకుంటున్నారు.
- ప్రభుత్వ స్థలం, ఎస్ డబ్ల్యూపీవీ డీపట్టా వంటి స్థలాలకు అధికారులు పత్రం ఇవ్వరు. వీరే సృష్టించేస్తున్నారు.

అధికారుల సంతకాలు, స్టాంపులతో అక్రమ రిజిస్ట్రేషన్లు

నిర్ధారించుకుంటాం.. ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో తప్పుడు ధ్రువపత్రాలతో రిజిస్ట్రేషన్లు జరగకుండా చూస్తాం. సంబంధిత వీఆర్వో, పంచాయతీ కార్యదర్శి ఫోన్ నంబర్లు తీసుకుని అసలైనవో కాదో నిర్ధారణ చేసి, రిజిస్ట్రేషన్ చేస్తాం. అక్రమానికి పాల్పడినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. - **రవిచంద్రకుమార్, సబ్‌రిజిస్ట్రార్, పార్వతీపురం**

అవస్థల దారి.. అద్దంలా మారి!

పార్వతీపురం నుంచి కొరాపుట్ వెళ్లే అంతర్రాష్ట్ర రహదారిలో పలు చోట్ల రోడ్డును బాగుచేశారు. ఈ మార్గం బాగోలేక ప్రయాణికులు ఇబ్బంది పడేవారు. సమస్యపై ఈనెల 7న 'ఆదమరిస్తే జీవితాలు తారుమారే' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనంపై అధికారులు స్పందించారు. లోవవలస, బట్టివలస, ఎమ్మార్‌నగరం ప్రాంతాల్లో రహదారిని డీఈఈ అప్పాజీ బాగుచేయించారు. - న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

స్పందనకు వందనం

జేఈఈభవ.. విజయీభవ

- మొదటి సెషన్‌లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం, బొబ్బిలి, పాలకొండ గ్రామీణం, పాలకొండ

జేఈఈ మెయిన్ మొదటి విడత ఫలితాల్లో ఉమ్మడి జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. పలువురు 99కి పైగా పర్సంటైల్ సాధించారు. ఏటా రెండు విడతల్లో నిర్వహిస్తారు. తొలి విడత జనవరిలో జరగ్గా.. రెండు జిల్లాల నుంచి 6,735 మంది పోటీపడ్డారు. స్థానికంగా చదివినవారు, ఇతర జిల్లాల్లో ఐఐటీ శిక్షణ పొందినవారు ప్రతిభ కనబర్చారు.



సూచిక: ☛ ఊరు | ◆ సాధించిన పర్సంటైల్ | ● తల్లిదండ్రులు | ■ లక్ష్యం

కొత్తకోట లలితాదిత్య

☛ నవోదయనగర్, పాలకొండ ◆ 99.94 ● లావణ్య(గృహిణి), రమేష్(ఉపాధ్యాయుడు) ■ మంచి ఇంజినీరింగ్ కళాశాలలో సీటు పొందాలి.

సంగంరెడ్డి తేజస్విని

☛ రామానంద్‌నగర్ (పార్వతీపురం) ◆ 99.82 ● పద్మ, మురళీకృష్ణ ■ ఉన్నత చదువులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగం

పల్లికల లక్ష్మి అభిజాత్య

☛ బొబ్బిలి, టీచర్స్ కాలనీ ◆ 99.76 ● వరప్రసాద్, ప్రసన్నలక్ష్మి (ప్రభుత్వ ఉపాధ్యాయులు) ■ ముంబయి ఐఐటీలో కంప్యూటర్ ఇంజినీరింగ్

గుమ్మడి మణికంఠ

☛ గారమ్మకాలనీ, పాలకొండ ◆ 99.07 ● సింధూకుమారి, (గృహిణి), జనార్దన్(వ్యాపారి) ■ జీవితంలో ఉన్నత స్థానంలో స్థిరపడాలి.

కోట రణధీర్‌నాయుడు

☛ మల్లివీడు గ్రామం, పాలకొండ మండలం ◆ 99.03 ● ప్రశాంతికుమారి(గృహిణి), రాజు(వ్యవసాయం) ■ ఐఐటీలో ఇంజినీరింగ్

రైతేరాజు 6లో

సమష్టిగా సాగితే మన్యం అభివృద్ధి

- జిల్లా ప్రజా ప్రతినిధులతో సీఎం చంద్రబాబు

పార్వతీపురం, న్యూస్‌టుడే

నియోజకవర్గాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమష్టిగా పనిచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించారు. అరకు పార్లమెంటరీ పరిధిలోని శాసనసభ నియోజకవర్గాల కూటమి పార్టీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ్యులు, పార్వతీపురం, ఏఎస్‌ఆర్ జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు, జిల్లా అధికారులతో ముఖ్యమంత్రి సోమవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని సాలూరు, పార్వతీపురం, కురుపాం, పాలకొండ నియోజకవర్గాల్లో తక్షణమే పరిష్కరించాల్సిన సమస్యలను ఎమ్మెల్యేలు వారి దృష్టికి తీసుకువెళ్లారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడితో అరకు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు అచ్చెన్నాయుడు, సంధ్యారాణి, విప్ జగదీశ్వరి, ఎమ్మెల్యేలు విజయచంద్ర, జయకృష్ణ, శిరీష, నియోజకవర్గ ఇన్‌ఛార్జులు గిడ్డి ఈశ్వరి, దొన్నుదొర

- ఏఎస్‌ఆర్, పార్వతీపురం మన్యం జిల్లాల్లో సమస్యలను పరిష్కరించాల్సిందిగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లినట్లు మంత్రి సంధ్యారాణి చెప్పారు. కురుపాం నియోజకవర్గంలో పూర్ణపాడు-లాబేసు వంతెన పనులు పూర్తి చేయాలని కోరగా సీఎం సానుకూలంగా స్పందించారన్నారు. సాలూరు నియోజకవర్గానికి సంబంధించి ఆటోనగర్‌లో మౌలిక సదుపాయాలను కల్పించి, వినియోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు ప్రారంభించాలని అధికారులకు ఆయన సూచించారన్నారు.
- గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో ఆరోగ్య కార్యకర్తల నియామకానికి వీలుగా అనుమతులు కోరినట్లు మంత్రి చెప్పారు. వసతి గృహాల్లో వంటపనివారు, నాలుగో తరగతి ఉద్యోగుల నియామకానికి సంబంధించి ప్రస్తావించగా సానుకూలంగా స్పందించారన్నారు.
- సాలూరులో వంద పడకల ఆసుపత్రి పూర్తయ్యిందని, ఏజెన్సీల్లో నిపుణులైన వైద్యుల కొరత ఉందని, నియామకం చేపట్టాలని చంద్రబాబును కోరినట్లు చెప్పారు.
- సురాపాడు మినీ జలాశయ పథకాన్ని పూర్తి చేయడానికి నిధులు, టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించేలా చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించినట్లు పేర్కొన్నారు.

పార్వతీపురానికి సంబంధించి..

- పార్వతీపురం పట్టణ సుందరీకరణకు రూ.3 కోట్లు మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి అంగీకరించినట్లు ఎమ్మెల్యే విజయచంద్ర చెప్పారు.
- పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు భారీ వాహనాలను దారిమళ్లించేందుకు వీలుగా ప్రత్యామ్నాయ రహదారిని నర్సిపురం నుంచి కృష్ణపల్లి మీదుగా రాయగడ మార్గానికి కలిపే ప్రతిపాదనను ప్రస్తావించగా చర్యలు తీసుకోవాలని ర.భ.శాఖ అధికారులను ఆయన ఆదేశించారన్నారు.
- స్నాతకోత్తర విద్యను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు వీలుగా పార్వతీపురంలో పీజీ కళాశాల ఏర్పాటు చేయాలని కోరామన్నారు.
- జంఝావతి జలాశయాన్ని పూర్తిచేయడానికి రూ.52 కోట్లు ప్రతిపాదనలతో పాటు మిగిలిన పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని జలవనరుల శాఖను సీఎం ఆదేశించినట్లు చెప్పారు.
- పాలకొండ నియోజకవర్గంలో అవసరమైన రహదారులను ఎమ్మెల్యే కోరగా ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు.

ప్రతి చిరునామా చేరువే

- ఎక్కడికైనా తపాలా పార్సిల్ సేవలు

పార్సిల్ ప్యాకింగ్ చేస్తున్న సిబ్బంది

న్యూస్‌టుడే, విజయనగరం కోట

ప్రస్తుతం చాలా వ్యాపారాలు ఆన్‌లైన్ ద్వారానే సాగుతున్నాయి. ఎక్కడో ఉన్నవారు సైతం ఉత్పత్తులను చరవాణుల్లో చూడగలుగుతున్నారు. నచ్చిన వాటిని బుక్ చేసుకుని కొన్ని రోజుల్లోనే పొందుతున్నారు. ఇలాంటి పార్సిళ్లను అందించేందుకు వివిధ ప్రైవేటు సంస్థలున్నాయి. తపాలా శాఖ కూడా ఆ జాబితాలో ఉంది. తక్కువ ధరకే.. ప్రపంచంలో ఎక్కడికైనా తరలిస్తోంది. ఇటీవల కాలంలో చేతివృత్తులవారు, చిరు వ్యాపారులు.. తమ ఉత్పత్తులను సామాజిక మాధ్యమాలు, సొంత యాప్‌లు, అంతర్జాలం ద్వారా ప్రచారం చేసుకుంటున్నారు. ఇలాంటి వారికి తపాల శాఖ అండగా నిలుస్తోంది. దుస్తులు, నిత్యవసరాలు, గృహోపకరణాలు, వివిధ రకాల వస్తువులు, పిండి పదార్థాలను తరలిస్తోంది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 46 మంది దీనిని సద్వినియోగం చేసుకున్నారు.

సాగుతోందిలా..

- సిబ్బంది వచ్చి పార్సిల్ తీసుకెళ్తారు
- వ్యక్తిగత, వినియోగదారుని చిరునామాలు అందించాలి
- ఐడీ ప్రూఫ్ తప్పనిసరి
- సరకు వివరాలను పక్కాగా పొందుపర్చాలి
- చరవాణి నంబరును అందుబాటులో ఉంచాలి.

సంప్రదించాల్సిన నంబర్లు
సూపరింటెండెంట్- 98497 96513
సహాయక సూపరింటెండెంట్- 96768 32385
కార్యాలయం: 81870 02595

అన్నిచోట్లా..

- విజయనగరంలోని ప్రధాన కార్యాలయంతో పాటు 33 సబ్ కార్యాలయాలు, 309 బ్రాంచుల పరిధిలో ఈ సేవలున్నాయి
- బుక్ నౌ.. పే లేటర్ విధానం అందుబాటులో ఉంది. ముందుగానే బుకింగ్ చేసుకుని తరువాత డబ్బులు చెల్లించవచ్చు.
- కిలోకు రూ.60 తీసుకుంటున్నారు. దూరం, సేవ(స్పీడ్, రిజిస్టర్) ఆధారంగా రేటు మారుతుంది.
- ప్యాకేజీ నమోదు(బరువు, ఎత్తు, వెడల్పు)లో జాగ్రత్తలు పాటించాలి.
- నిత్యం సద్వినియోగం చేసుకునేవాళ్లకి గుర్తింపు నంబరు ఇస్తారు. ఇలాంటి వారు నెల రోజుల తరువాత నగదు చెల్లించుకోవచ్చు.

ఒక్క నిమిషం.. నిబంధన మరవకండి

- డీఐఈవో నాగేశ్వరరావు

ముఖాముఖి

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

విద్యార్థుల భవితను మలుపు తిప్పే ఇంటర్ పరీక్షలు ఈనెల 23వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. విద్యార్థులు గంట ముందే కేంద్రాలకు చేరుకోవాలని, ఒక్క నిమిషం ఆలస్యం అయినా లోపలకు అనుమతించేది లేదని జిల్లా ఇంటర్ విద్య అధికారి(డీఐఈవో) **వై.నాగేశ్వరరావు** స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణకు తీసుకున్న చర్యలను 'న్యూస్‌టుడే' ముఖాముఖిలో ఇలా వివరించారు.

ఎంతమంది రాస్తున్నారంటే..

ఈ ఏడాది జిల్లాలో ప్రథమ ఏడాది జనరల్ 5,938 మంది, వృత్తి విద్య 2,849, ద్వితీయ ఏడాది జనరల్ 6,127, వృత్తి విద్య 2,616 మంది పరీక్షలు రాయనున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇవి జరగనున్నాయి. విద్యార్థులు హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లోనే డౌన్‌లోడ్ చేసుకోవాలి.

33 కేంద్రాల్లో..

జిల్లాలోని 33 పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ఇప్పటికే పోలీసు శాఖతో మాట్లాడాం. కేంద్రాల్లో విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం ఎదురవకుండా అన్ని శాఖల సమన్వయంతో ప్రణాళికలు సిద్ధం చేశాం.

రాష్ట్ర అధికారుల పర్యవేక్షణలో..

ఎటువంటి చూచిరాతలకు ఆస్కారం లేకుండా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాం. వాటిని జిల్లా కేంద్రంతోపాటు కమిషనర్ కార్యాలయానికి అనుసంధానం చేశాం. రాష్ట్ర అధికారుల పర్యవేక్షణలో పరీక్షలు జరగనున్నాయి.

- జిల్లాలో అన్ని యాజమాన్యాల్లోని కళాశాలలు: 116
- మొత్తం పరీక్షా కేంద్రాలు: 33
- విద్యార్థులు: 17,530 మంది
- సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు: రెండు(ఇద్దరు సభ్యుల చొప్పున)
- ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు: రెండు(ముగ్గురు సభ్యుల చొప్పున)
- చీఫ్ సూపరింటెండెంట్లు: 33 మంది
- డిపార్టుమెంటల్ అధికారులు: 33 మంది
- ఇన్విజిలేటర్లు: 495 మంది

సమస్య వస్తే.. ఫోన్ చేయండి

కేంద్రాల సమాచారం, హాల్‌టికెట్లు తదితర ఏ విధమైన సందేహాలున్నా కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి.. నివృత్తి చేసుకోవచ్చు. 99898 10910 నంబరుకు సంప్రదించాలి.

ప్రత్యేక పరిశీలకుల నియామకం..

సిట్టింగ్, ఫ్లైయింగ్ స్క్వాడ్‌లతోపాటు కలెక్టరు ప్రభాకరరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పరిశీలకులను నియమిస్తాం. వారు జిల్లాలో ఎక్కడికైనా వెళ్లి పరీక్షలను పరిశీలన చేయొచ్చు.

మహారాజా కళాశాలలో బీఎస్సీ-బీఈడీ కోర్సు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విజయనగరంలోని మహారాజా స్వయం ప్రతిపత్తి కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఎస్సీ-బీఈడీ కోర్సును ప్రారంభిస్తున్నట్లు ప్రధానాచార్యుడు ఎం.సాంబశివరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్‌టీఏ నిర్వహించే ఎన్సీఈటీ ప్రవేశ పరీక్ష ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తామని చెప్పారు. మార్చి 10 లోపు రిజిస్ట్రేషన్ చేసుకుని, ఏప్రిల్ 17న ప్రవేశపరీక్ష రాయాలని తెలిపారు. వివరాలకు ncet@nta.ac.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

కూడళ్లు.. ప్రమాద ఆనవాళ్లు..

సాలూరు పట్టణ ప్రత్యామ్నాయ దారి నిర్మాణంలో సాంకేతిక లోపాలు చోటుచేసుకున్నాయి. ఇరువైపులా కూడళ్లు ప్రమాదాలకు నిలయమయ్యాయి. దీంతో ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. - న్యూస్‌టుడే, సాలూరు

కంకణాపల్లి వద్ద ఘాట్ రోడ్డులో ప్రమాదకర మలుపు

- జీగిరాం, దుగ్దసాగరం కూడళ్ల వద్ద విద్యుత్తు దీపాలు లేక చీకటి పడితే అంధకారంగా మారుతున్నాయి.
- గతేడాది మార్చిలో.. దుగ్దసాగరం కూడలి వద్ద ద్విచక్ర వాహనంపై వెళ్తున్న దంపతులను టిప్పరు ఢీకొంది. ప్రమాద స్థలంలోనే ఇద్దరూ మృత్యువాత పడ్డారు.
- గత జులైలో.. జీగిరాం కూడలి వద్ద గుర్తుతెలియని వాహనం పొలానికి వెళ్తున్న రైతు ధర్మారావును ఢీకొనడంతో ఘటనా స్థలిలోనే ఆయన మృతి చెందారు.

లోపం.. శాపం..

- సాలూరు పట్టణ శివారులో ప్రత్యామ్నాయదారి నిర్మాణంలో సాంకేతిక లోపాల కారణంగా నెలిపర్తి కూడలి నుంచి వేగావతి వంతెన, డంపింగ్ యార్డు వరకు ప్రయాణం అత్యంత ప్రమాదకరంగా మారిందని వాహన చోదకులే చెబుతున్నారు.
- ఈ మార్గంలో ప్రయాణం జీరో కట్‌లా మారిందని, వాహనం అదుపు తప్పిందని ఈ నెల 15 (ఆదివారం) వేకువజామున డంపింగ్‌యార్డు సమీపంలో బోల్తాపడిన ఒడిశా ఆర్టీసీ బస్సు చోదకుడు పోలీసులకు వివరించాడు.
- ఇటీవల కాలంలో పలువురు ద్విచక్ర వాహన చోదకులు అదుపుతప్పి ప్రమాదాలకు గురయ్యారు. మత్స్యకారుడు ఒకరు మృతి చెందారు. రహదారి నిర్మాణంలో లోపాన్ని గుర్తించి సరిదిద్దకుంటే ఘోర ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. ఈ మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై సమన్వయంతో ముందుకెళ్తామని ఎస్పీ మాధవరెడ్డి చెప్పారు.

డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న ఆర్డీ, కమిషనర్ తదితరులు

స్వచ్ఛ సాధనలో ముందుండాలి

పార్వతీపురం పురపాలక: పట్టణం స్వచ్ఛ సాధనలో ముందుండాలని పుర ప్రాంతీయ సంచాలకుడు వి.రవీంద్ర అన్నారు. సోమవారం పట్టణంలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. డంపింగ్‌యార్డు వద్ద వ్యర్థాలు వేరుచేసే విధానాన్ని పరిశీలించారు. రైల్వే పైవంతెన దిగువన ఏర్పాటు చేసిన పొడి వ్యర్థాల కేంద్రాన్ని తనిఖీ చేశారు. వీధుల్లో వేసే బిల్డింగ్ మెటీరియల్‌ను వేరుచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పుర విభాగాల అధికారులతో పాలనపై సమీక్షించారు. శతశాతం ఆస్తిపన్ను వసూలు లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు. తాగునీటి సరఫరా, పారిశుద్ధ్య పనుల అమలు తీరును తెలుసుకున్నారు. కమిషనరు డి.పావని, అధికారులు పాల్గొన్నారు.

సరేనంటే.. పురపాలికలో కలిపేస్తాం

న్యూస్‌టుడే, పార్వతీపురం

పార్వతీపురంలో సమీప పంచాయతీల విలీనానికి కసరత్తు

పార్వతీపురం పురపాలిక పరిధిని విస్తరించి హైగ్రేడ్ సంఘంగా, కార్పొరేషన్ స్థాయికి చేర్చేందుకు అధికారులు కసరత్తు మొదలుపెట్టారు. పట్టణానికి ఆనుకుని ఉన్న కురుపాం, పార్వతీపురం నియోజకవర్గాలకు చెందిన పలు పంచాయతీలను విలీనం చేసేందుకు పెట్టిన ప్రతిపాదనలను పురపాలక సంఘం ఆమోదించింది. గ్రామ పంచాయతీలు కూడా సరేనంటే ప్రక్రియ పూర్తి చేయనున్నారు. ఈ మేరకు ఆయా పంచాయతీల కార్యదర్శులకు పురపాలక కమిషనర్ లేఖలు రాశారు. అవసరమైన నమూనాలు తయారు చేసి సమర్పించాలని కోరారు.

ప్రతిపాదిత ప్రాంతాలు ఇవి..

- పార్వతీపురం మండలంలోని అడ్డాపుశీల, నర్సిపురం, వెంకంపేట, బాలగుడబ, గోపాలపురం, కృష్ణపల్లి, లక్ష్మీనారాయణపురం పంచాయతీలను చేర్చేందుకు ప్రతిపాదించారు.
- కురుపాం నియోజకవర్గం పరిధిలో ఉల్లిభద్ర, శివిని, మార్కొండపుట్టి, సీతారాంపురం పంచాయతీలు ఉన్నాయి.

సానుకూల స్పందన..

వసతుల మెరుగు, వనరులు లభిస్తాయని కొన్ని పంచాయతీలు విలీనం ప్రతిపాదనకు సానుకూలంగా ఉన్నాయి. ఉపాధి దొరుకుతుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగా ప్రభుత్వం జీరామ్‌జీ పథకాన్ని తీసుకువస్తున్న నేపథ్యంలో పనుల స్థితిగతులు ఎలా ఉంటాయోనన్న అనుమానాలు అందరిలో నెలకొన్నాయి. అందువల్ల విలీనానికి అడ్డంకి ఉండదని భావిస్తున్నారు. కురుపాం నియోజకవర్గంలోని గ్రామాలు విలీనానికే ఆసక్తి చూపిస్తున్నాయని వినిపిస్తోంది. పట్టణానికి దగ్గరగా ఉన్నప్పటికీ రాజకీయ అవసరాలకు గిరిజన ప్రాంత నాయకులపై ఆధారపడాల్సి రావడంతో తమ ప్రాబల్యం తగ్గుతుందనే అభిప్రాయం పలువురిలో ఉంది. దీంతో పురపాలికలో కలిస్తే పట్టణ పరిధిలో గుర్తింపు పొందవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

పంచాయతీల నుంచి రావాల్సి ఉంది..

విలీన ప్రతిపాదనను పార్వతీపురం ఎమ్మెల్యే విజయచంద్ర పురపాలకశాఖ సంచాలకులకు పంపించారు. దీనిపై పురపాలక సంఘం ఆమోదం తీసుకొని పంపించాలని సంచాలకుల కార్యాలయం సూచించింది. ఇప్పటికే పార్వతీపురం పురపాలక సంఘం నుంచి కౌన్సిల్ ఆమోదంతో పంపించారు. పంచాయతీల నుంచి ఈనెల 20 లోగా పంపిస్తే, అవసరమైన చర్యలు నిబంధనలకు అనుగుణంగా చేపట్టే వీలుంది.

వీఆర్వోలకు సూచనలిస్తున్న జేసీ

రికార్డులకు అనుగుణంగా మ్యుటేషన్లు

పార్వతీపురం, న్యూస్‌టుడే: మ్యుటేషన్లు చేసిన తర్వాత ఎటువంటి ఫిర్యాదులూ రాకూడదని, ఎక్కడైనా అటువంటి పరిస్థితులు తలెత్తితే సంబంధిత ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డి హెచ్చరించారు. సోమవారం సాయంత్రం రీసర్వే జరిగిన గ్రామాల్లో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు, రీసర్వే ఉపతహసీల్దార్లతో సమీక్షించారు. మ్యుటేషన్ల సవరణలు రికార్డుల పరంగా కచ్చితంగా ఉండాలన్నారు. ఏవైనా సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని చెప్పారు. తప్పులు దొర్లితే వాటిని ఎలా సరిదిద్దాలనే విషయంలో సూచనలిచ్చారు.

(c) eenadu

మార్మోగిన శివనామ స్మరణ

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం దేవస్థానంలో మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆది, సోమవారాల్లో భక్తులు పోటెత్తారు. రామాలయం, శివాలయాల్లో స్వామివార్ల దర్శనాల కోసం బారులుతీరారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చారు. రాత్రి జాగరణలు చేసుకుని సోమవారం ఉదయం రామకోనేరులో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం స్వామిని దర్శించుకున్నారు.★ పుణ్యగిరి క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగింది. అర్ధ రాత్రి లింగోద్భవ కాలంలో బారులు తీరారు. - న్యూస్‌టుడే, నెల్లిమర్ల, ఎస్.కోట

నది నిండిన ఆనందం

మహాశివరాత్రి రెండో రోజు సోమవారం కొమరాడ మండలంలోని గుంప సోమేశ్వరాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. నదిలో జనం సందడి చేశారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వనభోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. నది ఒడ్డున చేపలు వండుకుని ఆరగించి ఇంటికి వెళ్లడం ఏళ్లుగా వస్తున్న ఆచారం.
- న్యూస్‌టుడే, కొమరాడ

నులిమేద్దాం.. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

నేడు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

న్యూస్‌టుడే, అయ్యన్నపేట, కొమరాడ, పార్వతీపురం పట్టణం

నెలల వయసున్న చిన్నారుల నుంచి వృద్ధుల వరకూ నులిపురుగుల బారిన పడుతుంటారు. ఇవి పొట్టలో చేరితే అనారోగ్యానికి గురిచేస్తాయి. రోగనిరోధక శక్తిని హరిస్తాయి. వీటి నిర్మూలనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏటా రెండుసార్లు (ఫిబ్రవరి, ఆగస్టు నెలల్లో) ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా 17న మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని సుమారు 4 లక్షల మందికి ఆల్బెండజోల్ మాత్రలు వేసేందుకు ఏర్పాటు చేశారు. ఏడాది నుంచి 19 ఏళ్ల లోపు వారికి ఇస్తారు. ఇందుకోసం మాత్రలను సిద్ధం చేశారు. ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో వీటి నిపంపిణీ చేయనున్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అనిల్ ప్రేమ్‌కుమార్ (పాత చిత్రం)

అనారోగ్య సమస్యలు.. వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోతే చిన్నారుల జీర్ణకోశ వ్యవస్థలో ఏలిక పాములు, నులి, కొంకి పురుగులు చేరి రక్తహీనత, పోషకాహార లోపానికి కారణమవుతాయి. దీనివల్ల చురుకుదనం తగ్గడం, అంతర్గత రక్త స్రావం, నిద్రలేమి, ఆకలి మందగించడం కనిపిస్తాయని హెచ్చరిస్తున్నారు.

మధ్యాహ్నం భోజనం తర్వాత

అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ/ప్రైవేటు పాఠశాలలు, గురుకులాలు, కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అనంతరం వైద్య సిబ్బంది పర్యవేక్షణలో విద్యార్థులతో ఈ మాత్రలు వేయిస్తారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, భోజన నిర్వాహకులు వేసుకుంటారు.

జాగ్రత్తలివీ.. నులిపురుగుల బారిన పడకుండా ఉండాలంటే జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి అనిల్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. ప్రధానంగా ఆహారం తీసుకునే ముందు, మలవిసర్జన తర్వాత ప్రతిసారీ చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలి. ★ ఆహారంపై ఈగలు వాలకుండా చూసుకోవాలి. ★ పండ్లు, కూరగాయలను కడిగి వినియోగించాలి. ★ గోళ్లు పెరగకుండా ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలి. ★ బహిర్భూమికి వెళ్లినప్పుడు పాదరక్షలు తప్పక ధరించాలి.

జిల్లాలో ఇదీ పరిస్థితి..

మొత్తం విద్యార్థులు	3,60,869
అంగన్‌వాడీ కేంద్రాలు	2,499
ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు	2180
కళాశాలలు	176
బాలల సంరక్షణ కేంద్రాలు	2

ఏర్పాట్లు పూర్తి



కార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. మొత్తం 4.05 లక్షల మాత్రలు సిద్ధం చేశాం. మధ్యాహ్న భోజనం తర్వాత మాత్ర మింగించాలి. ఏడాది లోపు వారికి వేయకూడదు. 1-2 ఏళ్ల లోపు వారికి అర మాత్ర, 2-5 ఏళ్లలోపు వారికి ఒక మాత్ర పొడిచేసి వేయాలి. మిగతావారు చప్పరించొచ్చు లేదా నమలొచ్చు. మంగళవారం వేసుకోని వారికి 24వ తేదీన ఇస్తారు.
- వి.వి.బి.సుబ్రహ్మణ్యం, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం అధికారి, విజయనగరం

మెలకువలు పాటిస్తే పుచ్చసాగు బాగు!

తెగులు సోకిన కాయ

న్యూస్‌టుడే, కురుపాం

వేసవిలో పుచ్చ పంటకు ఉండే డిమాండును దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని రైతులు అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. పంట దశలో ఆశించే చీడపీడల వల్ల దిగుబడితో పాటు నాణ్యత క్షీణించే ప్రమాదం ఉంది. వీటి నివారణకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు సకాలంలో పాటిస్తే పుచ్చ సాగులో మెరైన అధిక దిగుబడులు సాధించవచ్చని రస్తాకుంటుబాయి కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త డా.ఎస్.శ్రీనివాసరాజు తెలిపారు.

● **ఆంత్రాక్నోస్ తెగులు..:** ఇది ఆశించిన ఆకులపై చిన్న మచ్చలు ఏర్పడి, పత్రాలు రాలిపోతాయి. దీని నివారణకు లీటరు నీటిలో 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా కార్బండిజమ్ కలిపి పంటపై పిచికారీ చేయాలి.

● **గుమ్మడి పెంకు పురుగు..:** ఇది ఆకులు, పూలను తింటూ పంటకు నష్టం కలిగిస్తుంది. దీన్ని నియంత్రించేందుకు లీటరు నీటికి 3 గ్రా. కార్బరిల్ లేదా 2 మి.లీ. మలాథియాన్ కలిపి పిచికారీచేయాలి.

● **పండు ఈగ..:** తల్లి పురుగులు పిందె అడుగు భాగంలో గుడ్లు పెడతాయి. వీటి నుంచి వెలువడిన పిల్ల పురుగులు కాయను తొలిచి తింటాయి. దీని నివారణకు లీటరు నీటిలో 2 మి.లీ. మలాథియాన్ కలిపి పంటకు వేయాలి.

● **బూజు తెగులు..:** దీంతో ఆకులపై లేత మచ్చలు ఏర్పడతాయి. వీటి ఉద్ధృతి ఎక్కువైతే ఆకుల పైభాగంలో పసుపు రంగు మచ్చలు, అడుగులో ఊదా రంగు మచ్చలు ఏర్పడి బూజులా మారుతుంది. దీని నుంచి కాపాడేందుకు లీటరు నీటికి 3 గ్రా. మాంకోజెబ్ లేదా 2 గ్రా. మెటలాక్సిల్ కలిపి పిచికారీ చేయాలి.

● **వెర్రి తెగులు..:** ఈ తెగులు పేనుబంక పురుగుల వల్ల వ్యాప్తి చెందుతుంది. ముందుగా ఆకులపై చారలు ఏర్పడతాయి. పూత, పిందెల పెరుగుదల ఆగిపోతుంది. దీని నివారణకు తెగులు సోకిన భాగాలను కత్తిరించి కాల్చివేయాలి. పేనుబంక నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ లేదా మిథైల్ డెమటాన్ కలిపి పైరుపై వేయాలి.

● **బూడిద తెగులు..:** దీంతో ఆకులపై తెలుపు, బూడిద రంగులో మచ్చలు ఏర్పడతాయి. దీని నివారణకు లీటరు నీటిలో ఒక మి.లీ. ట్రైడామార్ఫ్ లేదా ఒక మి.లీ. డైనోకాప్ కలిపి పిచికారీ చేయాలి

హెర్మెటిక్ బ్యాగులతో ధాన్యానికి లాభం

పునర్వినియోగమైన హెర్మెటిక్ బ్యాగుల్లో రైతులు ధాన్యం నిల్వ చేయడం వల్ల నాణ్యతను కాపాడి, వ్యయం తక్కువగా ఉంటూ, గిడ్డంగులు అవసరం లేకుండా సులభంగా భద్రపర్చుకోవచ్చని విజయనగరం పరిశోధనా స్థానం శాస్త్రవేత్త తేజేశ్వరరావు సూచించారు. ★ వీటిలోకి గాలి వెళ్లే అవకాశం ఉండకపోవడంతో ధాన్యం నిల్వ చేస్తే ఎలాంటి పురుగుల బారినా పడదు. పంటను నాణ్యంగా ఉంచుతుంది. ★ ముందుగా ధాన్యాన్ని పూర్తిగా పొడిగా చేసి బ్యాగులో నింపాలి. నింపిన బ్యాగులను గట్టిగా కట్టి చల్లని ప్రదేశంలో ఉంచాలి. ★ పంట నష్టాన్ని 30-50 శాతం తగ్గిస్తుంది. పర్యావరణ హితంగా ఈ బ్యాగులు పనిచేస్తాయి.
- న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

రైతేరాజు

సంరక్షణతో అధిక దిగుబడులు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: జీడి, మామిడి, కూరగాయల సాగులో పురుగులు, తెగుళ్ల నివారణకు సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టడం వల్ల ఆశించిన దిగుబడులు సొంతం చేసుకోవచ్చని రస్తాకుంటుబాయి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త **డా.అనంతవిహారి** తెలిపారు. రైతుల ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.

? : ప్రశ్న: వేసవి మినుముగా వేసుకోవడానికి అనువైన రకాలు చెప్పండి? **- శంకరరావు, బలిజిపేట**

☛ : సమాధానం: వేసవి మినుముగా జి.బి.జి-1, ఎల్.బి.జి.-752, పి.యు-31, టి.బి.జి.104 వంటి రకాలు అనువైనవి.

? : జీడి మామిడిలో లేత కొమ్మలు, రెమ్మలు పైన ఎర్రని జిగురు మచ్చలు, నల్లని మచ్చలు ఏర్పడి పూత, పిందె మాడిపోయి రాలిపోతున్నాయి. నివారణ ఎలా? **- గోపాలరావు, నీలకంఠాపురం**

☛ : టీ దోమ జీడి మామిడి లేత కొమ్మలను, పూత రెమ్మలను ఆశించి రసాన్ని పీల్చడం వల్ల పూత, పిందెలు మాడిపోయి రాలిపోతాయి. తీవ్రత ఎక్కువైతే చెట్టంతా మాడినట్లు కనిపిస్తుంది. దీని నివారణకు చిగురు వచ్చే సమయంలో మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ., పూత వచ్చిన తర్వాత లాంబ్డాసహాలోత్రిన్ 0.6 మి.లీ. గింజ బటానీ పరిమాణంలో ఉన్నప్పుడు లీటరు నీటికి మి.లీ. ప్రొఫెనోఫాస్ కలిపి 10 నుంచి 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి.

? : టమాటాలో ఆకులు, కాండం, కాయలపై మచ్చలు ఏర్పడి క్రమంగా ఎండిపోతున్నాయి. నివారణ తెలపండి? **- ఆర్.కార్తీక్, గుణానపురం**

☛ : ఇవి ఆకుమాడు తెగులు లక్షణాలు. మొక్క దశలో ఎప్పుడైన ఆశించవచ్చు. తేమ, చల్లని వాతావరణంలో ఎక్కువగా సోకుతుంది. నివారణకు మాంకోజెబ్ 3 గ్రా. లేదా క్లోరోథలోనిల్ 2 గ్రా. లేదా ప్రొపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో 3 నుంచి 4 సార్లు పిచికారీ చేయాలి.

తేలికపాటి తడులతో నువ్వుకు మేలు

అధిక ఉష్ణోగ్రతను తట్టుకుని తేలికపాటి తడులతో అన్నదాతకు సిరులు కురిపించే నువ్వుల సాగుకు వేసవి కాలం అనుకూలం. విత్తనాల నుంచి నూనె తయారీ, వంటకాలు, పశువుల దాణాలో చక్కగా నువ్వులను వినియోగిస్తున్నారు. మార్కెట్లో దీనికి గిరాకీ ఉంది. శ్రమ, కూలీల వ్యయం నామమాత్రం. తక్కువ పెట్టుబడితో సరైన సస్యరక్షణ చేపడితే ఇది లాభదాయకమైన నూనె గింజ పంట అని రస్తాకుంటుబాయి కేవీకే శాస్త్రవేత్త డా.స్రవంతి వివరించారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో దుక్కులు దున్ని సిద్ధం చేసుకోవాలి. నీరు పెట్టి నేల ఆరనిచ్చి తడిపొడి పదునులో విత్తనం వేసుకోవాలి. దేశవాళి వంగడాలైన శారద, గౌరీ రకం విత్తనాలు ఎకరాకు ఒకటిన్నర కిలోల నుంచి రెండు కిలోల వరకు వినియోగించాలి. పంట పూత కొచ్చే సమయానికి మే నెలాఖరులో తుంపర్లతో నీటి తడులు అందిస్తే సరిపోతుంది. తెగుళ్లు, కీటకాలు ఆశించే లక్షణం తక్కువ. ఎరువులు, క్రిమిసంహారక మందుల అవసరం కూడా తక్కువే. 70 నుంచి 80 రోజుల్లో పంట కోతకొస్తుంది. ఎకరాకు గరిష్ఠంగా అయిదారు క్వింటాల దిగుబడి లభిస్తుంది. బహిరంగ మార్కెట్లో క్వింటా ధర రూ.6వేల నుంచి రూ.8వేల వరకు ఉంటుంది. ప్రధానంగా మాగాణి, మెట్ట భూములు అనుకూలం.
- న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

నువ్వు పంట

ఫోన్ కొట్టు.. సలహా పొందు

వేసవిలో జీవాల పెంపకంలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి. పశువులు, మేకలకు వ్యాధులు సోకకుండా ముందస్తుగా ఎలాంటి టీకాలు వేయాలి. దాణా, కోళ్ల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలకు 70325 50262 నంబరును సంప్రదించాలని కురుపాం పశుసంవర్ధకశాఖ ఏడీ టి.శ్రీసంధ్య తెలిపారు.

20న విజయనగరంలో 'సాంస్కృతిక వైభవం'

ఆహ్వాన ప్రతులను ఆవిష్కరిస్తున్న గురుప్రసాద్, శశిభూషణరావు తదితరులు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 20న ఘంటసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య, తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో విజయనగరంలోని సీతం కళాశాలలో 'సాంస్కృతిక వైభవం' పేరిట ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సమాఖ్య వ్యవస్థాపకుడు గురుప్రసాద్ తెలిపారు. సోమవారం తోటపాలెంలోని సత్య కళాశాలలో సంబంధిత ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించారు. ప్రముఖ నృత్య కళాకారిణి అన్నా నేహా థామస్‌కు నటరాజ పురస్కారం ప్రదానం, వరలక్ష్మి, త్యాగరాజు సంగీత కళాశాలలు, గీతాంజలి విద్యాసంస్థల విద్యార్థుల నాట్య ప్రదర్శన, మహాత్మా జ్యోతిబా పులే ఆశ్రమ పాఠశాల విద్యార్థుల దేశభక్తి గీతాలు, మాతృభాషపై ప్రత్యేక గీతాలు, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ విజేత, ప్రముఖ చిత్రకారుడు పి.రాజేశ్వరరావు చిత్రకళా ప్రదర్శన, నంది అవార్డు పురస్కార గ్రహీత తిరుపతినాయుడు, ప్రముఖ కవి, రచయిత నారాయణమూర్తి, సుధాకర్ పట్నాయక్ పద్య పారిజాతం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు.

భలే ఆడారు

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉజ్వల భవిత సాధ్యమని జేసీ సేదు మాధవన్ అన్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి పారా వాలీబాల్ పోటీల్లో జిల్లా జట్టు విజయం సాధించింది. పారా వాలీబాల్ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీను ఆధ్వర్యంలో సోమవారం క్రీడాకారులు సుశీల(నెల్లిమర్ల), హేమ(జన్నివలస), వరలక్ష్మి(పూసపాటిరేగ), హిమవర్షిని(మంగళపాలెం), శ్రీవల్లీ(గులివిందాడ), శ్రీను(గనివాడ), పవన్‌కుమార్, రవితేజ(రాచకిండాం) జేసీని కలిశారు. ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈనెల 25 నుంచి 28 వరకు మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి మీట్‌లోనూ ప్రతిభ చూపాలన్నారు. - న్యూస్‌టుడే, విజయనగరం బాబామెట్ట

పాత ఇనుప సామగ్రి దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం

అగ్నికి ఆహుతవుతున్న సామగ్రి

పాలకొండ, న్యూస్‌టుడే: వేకువజామున ఒక్కసారిగా మంటలు.. కనుచూపు మేర అగ్నికీలలు.. ఒక్కసారిగా దట్టమైన పొగలు అలముకోవడంతో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. పాలకొండ మండలం అన్నవరం గ్రామ పరిధిలోని రాజాం రహదారిలో కోటదుర్గ ఓల్డ్ ప్లాస్టిక్ కంపెనీలో సోమవారం భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. వేకువజామున ఈ మంటలు చెలరేగడంతో దుకాణంలో నిద్రిస్తున్న జరజాపు కృష్ణ వెంటనే తేరుకుని యజమాని బెహరా మణికంఠకు విషయాన్ని తెలియజేశారు. ఆయన అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో సిబ్బంది చేరుకుని మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. జిల్లా అగ్నిమాపకశాఖాధికారి పంగ సింహాచలం ఆధ్వర్యంలో పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లా కొత్తూరు, రాజాం నుంచి అదనంగా అగ్నిమాపక వాహనాలను రప్పించారు. పాత ప్లాస్టిక్, ఇనుము, టైర్లు, రెండు వాహనాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియరాలేదు. ఎస్సై డోల వెంకన్న ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

పూసపాటిరేగ, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన పూసపాటిరేగలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై దుర్గాప్రసాద్ వివరాల ప్రకారం... చింతపల్లికి చెందిన ఆకిరి ప్రసాదరావు(40) ఆటో చోదకుడు. పది రోజుల కిందట భార్య చరవాణి పట్టుకుని, ఇంటి నుంచి వెళ్లిపోయాడు. బంధువుల ఇళ్ల వద్ద, చుట్టు పక్క వెతికినా భార్యకు అతని ఆచూకీ లభించలేదు. సోమవారం వేకువజామున సాయికృష్ణ సినిమా హాల్ సమీపంలో జాతీయ రహదారిపై వెళ్తున్న అతన్ని, గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయలపాలయ్యాడు. స్థానికులు 108 వాహనంలో జిల్లా కేంద్రాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న భార్య, 11 ఏళ్ల కుమారుడు కన్నీరుమున్నీరుగా విలపించారు. వీరి స్వగ్రామం విశాఖ జిల్లా పెద్దిపాలెం గ్రామం. ఆర్థిక సమస్యల కారణంగా పదేళ్ల కిందటే ఇక్కడికి వచ్చి స్థిరపడ్డారు. భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై దుర్గాప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భూ సేకరణ నిలిపివేయాలి

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న గుణుపూరు రైతులు, నాయకులు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ఐటీ పార్కు ఏర్పాటు కోసం డెంకాడ మండలం గుణుపూరు గ్రామ రెవెన్యూ పరిధిలో చేపడుతున్న భూసేకరణను నిలిపివేయాలని పోరాట కమిటీ నాయకులు మండల సత్యం, రాజు, కోరాడ నర్సింగరావు, మహంతి వెంకటరమణ, పిన్నింటి రామకృష్ణ, మజ్జి గణేష్ తదితరులు కోరారు. సోమవారం విజయనగరంలోని కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. రెండు పంటలు పండే భూములే తమకు ఆధారమని, ప్రత్యామ్నాయం చూడాలని కోరారు. ★ తాగు నీటి ప్రాజెక్టులకు సంబంధించిన కాలువలు పూర్తి చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఐక్యవేదిక నాయకులు కోరారు. కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు. తోటపల్లి, తారకరామా, వట్టిగెడ్డ, తాటిపూడి, పెదంకలాం, గజపతినగరం బ్రాంచి కెనాల్, లోచర్ల తదితర పథకాల పూర్తికి డిమాండు చేశారు. ★ డప్పు కళాకారులు, చర్మకారులకు పింఛన్లు మంజూరు చేయాలని, ఉచితంగా డప్పులు, గజ్జెలు, దుస్తులు ఇవ్వాలని డప్పు, చర్మకారుల సంఘ నాయకులు కోరారు.

డిజిటల్ పేరుతో వసూళ్లు తగవు

మాట్లాడుతున్న వై.వి.ఈశ్వరరావు

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: దేశాభివృద్ధిలో రవాణా రంగం కీలకమైందని, కేంద్ర ప్రభుత్వం దానిపై దృష్టిసారించి, సమస్యలు పరిష్కరించాలని ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్టు ఉపాధ్యక్షుడు, లారీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వై.వి.ఈశ్వరరావు అన్నారు. అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో లారీ యూనియన్ల అధ్యక్షులు, కార్యదర్శులతో మాట్లాడారు. సాంకేతిక విధానాలు అవసరమైనా.. వాటి పేరుతో అదనపు వసూళ్లు తగవన్నారు. పరివాహన్ వెబ్‌సైట్‌లో లోపాలున్నాయన్నారు. ఫిట్‌నెస్ పత్రాల మంజూరు బాధ్యతను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం దారుణమన్నారు. ఇటీవల సీఎం చంద్రబాబును కలిసి తమ ఇబ్బందులను చెప్పామన్నారు. ఆంజనేయులు, శ్రీనివాసరావు, మురళీకృష్ణ, లక్ష్మణ, శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి అభ్యంతరాలుంటే చెప్పండి

భోగాపురం, న్యూస్‌టుడే: అన్నవరం రెవెన్యూ ప్రాంతంలో నిర్మిస్తున్న ఒబెరాయ్ హోటల్‌కు వెళ్లేందుకు కంచేరు నుంచి రోడ్డు నిర్మాణానికి భూసేకరణ అవసరమని తహసీల్దార్ రమణమ్మ తెలిపారు. సోమవారం దిబ్బలపాలెంలో పర్యటించిన ఆమె స్థానిక రైతులతో సమావేశమై ప్రాజెక్టు వివరాలను తెలిపారు. రోడ్డు నిర్మాణానికి మూడు ఎకరాల భూమి అవసరమని, అందులో ఎకరానికి పైగా రైతుల నుంచి సేకరించాల్సి ఉందన్నారు. ప్రభావిత రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందని స్పష్టం చేశారు. అభ్యంతరాలుంటే జేసీ సేధు మాధవన్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఆమె వెంట డీటీ పి.హరి, సర్వేయర్లు, వీఆర్వోలు ఉన్నారు.

రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ రమణమ్మ

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	130	230	240

మురుగుశుద్ధి.. ఏదీ చిత్తశుద్ధి!

న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

విజయనగరం నగర పాలక సంస్థ పరధిలో మురుగు నీటి శుద్ధి కర్మాగారం నిర్మాణం మూడడుగుల ముందుకు.. ఆరడుగుల వెనక్కి అన్న చందంగా మారింది. దీంతో దశాబ్దం నాటి కల నెరవేరని పరిస్థితి. చెత్త, మురుగు నిర్వహణలోనూ జిల్లా కేంద్రం వెనుకంజలో ఉండడంతో, స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో వెనుకబడేందుకు కారణమవుతోంది.

నగరంలో కర్మాగార పనులకు మోక్షమెప్పుడో

నగరం రోజురోజుకూ విస్తరిస్తోంది.. జనాభా పెరుగుతోంది.. దీంతో మురుగు నిర్వహణ సమస్యగా మారుతోంది. దీంతో గత తెదేపా ప్రభుత్వ హయాంలో 2017-18లో రూ.19.92 కోట్లతో పెద్దచెరువు ఇండోర్ సబ్‌స్టేషన్ వద్ద 5 ఎంఎల్‌డీ మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్మాణానికి చర్యలు చేపట్టారు. పనులు ప్రారంభించారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో ఈ పథకం మధ్యలోనే నిలిచిపోయింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక దీనిపై మళ్లీ కదలిక వచ్చింది. నిలిచిన కర్మాగారం నిర్మాణానికి టెండర్లు పిలిచి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు అధికారుల నుంచి వినిపిస్తోంది.

మధ్యలో నిలిచిపోయిన ప్లాంటు నిర్మాణం

పెరిగిన నిర్మాణ వ్యయం..

ఎనిమిదేళ్ల కిందట రూ.19.92 కోట్లతో పనులు ప్రారంభించగా, రూ.6.20 కోట్ల మేర పనులు మాత్రమే పూర్తయ్యాయి. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం, వ్యయం పెరగడంతో గుత్తేదారులు పనుల నుంచి విరమించుకున్నారు. మిగిలిన నిధుల వినియోగానికి కూటమి ప్రభుత్వం నుంచి అనుమతి లభించింది.

సాంకేతిక ఆమోదం లభించింది..

ఈ పనులకు సంబంధించి సాంకేతిక ఆమోదం లభించింది. టెండర్ల ప్రక్రియ పూర్తయితే పనులు ప్రారంభిస్తాం.
- ఎస్.జ్యోతి, డీఈఈ, ప్రజారోగ్య సాంకేతిక శాఖ, విజయనగరం

ఇదీ పెద్ద చెరువు వద్ద పరిస్థితి

● పెద్ద చెరువు విస్తీర్ణం	- 166 ఎకరాలు
● రోజూ ఉత్పత్తయ్యే మురుగు	- 18 ఎంఎల్‌డీ
● పెద్దచెరువులో కలిసేది	- 14 ఎంఎల్‌డీ
● మొత్తం కాలువల విస్తీర్ణం	- 560 కి.మీ

ఇవీ ఉపయోగాలు..

ఈ ప్రాజెక్టు పూర్తయితే నగరంలోని మురుగునీటిని శుద్ధి చేసి పెద్దచెరువులోనికి పంపించవచ్చు. వ్యర్థాలతోపాటు నీటి, వాయు కాలుష్య కారకాలను తగ్గించవచ్చు. జల సంపదను పెంచుకోవచ్చు. ముఖ్యంగా పెద్ద చెరువులో బోటు షికారు, పర్యాటక, రీక్రియేషన్ కేంద్రంగా తీర్చిదిద్దవచ్చని చెబుతున్నారు. ప్రస్తుతం చెరువులోనికి ఎనిమిది ఎంఎల్‌డీ ఇన్‌ఫ్లో మురుగు చేరుతున్నట్లు గుర్తించారు. గతంలో ఇక్కడ ఏర్పాటు చేసిన 5 ఎంఎల్‌డీ శుద్ధి ప్లాంటు మూలకు చేరింది. దీంతో మురుగునీరు పెద్దచెరువులోనికి వచ్చి చేరుతోంది.

EENADU Classifieds

BUSINESS SERVICES

మార్టగేజ్ లోన్స్, బిజినెస్, హౌసింగ్‌లోన్స్ మరియు రైస్‌మిల్ వారికి లోన్స్ చేయబడును. Cont: 7207307421.

WANTED

Do you Need a Staff for Business Hire with ease www.mrvijay.in HR solutions ✆ 8309661801.

HEALTH & CARE

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు
Dr.Nirmala Vangapandu M.D.(Gen.Med) DM (Neuro) JIPMER Specialist in Brain & Nerve Problems & General Physician
R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు,VZM
FOR APPOINTMENT : 63054 71147

REAL ESTATE

FLAT FOR SALE

Duplex Flat Ground 2BHK & 1st Floor 2 BHK N/F Each 960 Sft. Zidduvari Street, Suvarna Towers, Vizianagaram ✆ 9440250938

3 BHK Flat 1540 Sft. E/F 1st floor at Thotapalem, Naidu Colony, (opp.) Subham Function Hall, Global Towers ✆ 9440250938

HOUSE FOR SALE

House For Sale: 167 Sq.Yds East-facing Independent House, LIG-150, Babametta VUDA Layout. Ready for immediate possession in Vizianagaram. Contact Owner: 8125120285, 9948353901.

167 Sq. Yds East Facing Independent House LIG-150, Babametta, VUDA Layout Ready for immediate Possession in Vizianagaram ✆ 8125120285, 9948353901.

PLOT FOR SALE

CMR Layout 267 Sq.y (40x60) S/F Site for sale Near to Vizag Road. Vizianagaram C: 8074031348, 9705563456

ప్లాట్/ సూర్య లేఅవుట్/ జమ్ము నారాయణపురం జంక్షన్/ విజయనగరం. సంప్రదించండి: 7036669975

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి దబ్బును వసూలు చేయరాదు. దబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

TO LET

VZM టౌన్, K.L.పురంలో కలెక్టర్ ఆఫీస్‌కు దగ్గరలో ఫైవేకు వాక్‌బుల్ డిస్టెన్స్‌లో ఇండివిడ్యువల్ ఇల్లు 2BHK ఫస్ట్‌ఫ్లోర్ అద్దెకు కలదు ✆ 8985914456.

COMMERCIAL

2200 Sft. 1st floor for Rent Opp. అశోక్‌బంగ్లా, Vespa Showroomపైన, VZM C:8497961518.

JOBS

MARKETING/ SALES

విజయనగరంలో పని చేసేందుకు లేడీ స్టాఫ్ కావలెను. జీతం: 15000/ రియల్ ఎస్టేట్ వారికి ప్రాధాన్యత. స్పర్శ: 9908224693

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

(c) eenadu

అమ్మో.. జిల్లేడువలస రోడ్డు

జిల్లేడువలస పంచాయతీ కేంద్రానికి వెళ్లే ప్రధాన మార్గం ఇది.. తారు ఊడిపోయింది. ఎక్కడికక్కడ రాళ్లు తేలిపోయాయి. దీంతో నిత్యం ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. మామిడివలస నుంచి మునక్కాయవలస మీదుగా జిల్లేడువలస వరకు మట్టి రోడ్డే మిగిలింది. పీఆర్ ఏఈ శంకరరావు వివరణ కోరగా.. ప్రతిపాదించామని, నిధులు మంజూరు కావాల్సి ఉందన్నారు. - న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

తాగునీటి ఇబ్బందులు తీర్చరూ

గరుగుబిల్లి మండలం రావుపల్లి గ్రామంలో 20 వీధులు ఉన్నాయి. 4 వేలకు పైగా ప్రజలు ఉన్నారు. వీరికి ఒక ట్యాంకును మాత్రమే ఏర్పాటు చేశారు. దీనికితోడు 20 ఏళ్ల క్రితం నాటి రక్షిత మంచినీటి పథకం కాలం చెల్లిపోయింది. బోరుబావుల నుంచి పూర్తిస్థాయిలో తాగునీరు అందడం లేదని, ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. రూ.85 లక్షలు మంజూరయ్యాయని, ఇంటింటికీ నీరు అందించేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని గ్రామీణ తాగునీటి విభాగం ఏఈ గౌరీశంకరరావు అన్నారు. - న్యూస్‌టుడే, గరుగుబిల్లి

పెచ్చులూడుతూ.. భయపెడుతూ..

బలిజిపేట, బొబ్బిలి మండలాల్లోని 12 గ్రామాలకు తాగునీరు సరఫరా చేస్తున్న అంపావల్లి పైలెట్ ప్రాజెక్టు పంపుహౌస్ ఇది. పైకప్పు పూర్తిగా శిథిలమై కూలేందుకు సిద్ధంగా ఉంది. ఇప్పటికే పైన పెచ్చులు ఊడుతున్నాయి. ఒకవేళ కప్పు కూలితే కింద మోటార్లు పాడైపోయి కొన్నాళ్లపాటు తాగునీటి సరఫరా నిలిచిపోయే ప్రమాదం ఉంది. ఈ విషయంపై నీటి సరఫరా విభాగం జేఈ పవన్‌కుమార్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. సత్వరమే అధికారుల దృష్టికి తీసుకెళ్లి తదుపరి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, బలిజిపేట

నమ్మండి.. ఇది సాగునీటి కాలువే

పాలకొండ ప్రధాన రహదారిలోని ఏలాం కూడలిలో ఉన్న స్లూయిజ్‌లో వ్యర్థాలు పేరుకుపోయి అధ్వానంగా తయారైంది. ఇక్కడి నుంచి పట్టణ పరిధిలోని ఇందిరానగర్, వడమ ప్రాంతాలకు సాగునీరు అందాల్సి ఉంది. వ్యర్థాలతో నిండిపోవడంతో పొలాలకు నీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ చూపాలని కోరుతున్నారు. విషయంపై జలవనరుల శాఖ డీఈఈ గిరిరాజు వద్ద ప్రస్తావించగా.. పూడిక, చెత్త తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

తుది దశలో వదిలేస్తే ఎలా..?

సాలూరు మండలంలోని కొత్తవలస పంచాయతీ కేంద్రంలో వైఎస్సార్ హయాంలో ఆరోగ్య కేంద్రం నిర్మాణం ప్రారంభించారు. పైకప్పు వరకు పనులు చేశారు. సకాలంలో బిల్లులు విడుదల కాకపోవడంతో గుత్తేదారు పనులను మధ్యలోనే నిలిపివేశారు. సిబ్బంది ప్రస్తుతం సచివాలయ భవనంలోని విధులు నిర్వహిస్తున్నారు. భవనాన్ని వేగంగా పూర్తిచేయాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఇటీవలే రూ.9 లక్షలు మంజూరు చేసిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామని పీఆర్ ఏఈ వరలక్ష్మి తెలిపారు. - న్యూస్‌టుడే, సాలూరు గ్రామీణం

మీకోసం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? పెదగుడబ సర్కారు బడి పూర్వభవనం శిథిలమైంది. ఎలాంటి ప్రమాదం జరగకముందే తొలగిస్తే మేలు. - కందిశ నాగరాజు
● ఉన్నతాధికారుల ఆదేశాలు వచ్చిన వెంటనే తొలగిస్తాం. - కొండలరావు, ఎంఈవో-2
- న్యూస్‌టుడే, గరుగుబిల్లి గ్రామీణం

? సప్పగొత్తిలిలో ఎత్తిపోతల పథకం యంత్రాలు పాడయ్యాయి. అయిదేళ్లుగా నీరు అందడం లేదు. - రామకృష్ణ
● విషయం నీటి పారుదల అభివృద్ధి సంస్థ అధికారులకు తెలియజేశాం. - టీలోకనాథం, సర్పంచి
- న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

? రావికోన పంచాయతీ కేంద్రం నుంచి పిట్టలవలసకు వెళ్లే దారి పాడైంది. పలుచోట్ల నీరువెళ్లేందుకు రోడ్డు తవ్వేశారు. - రామయ్య
● పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. - గౌరునాయుడు, ఏఈ, ఐటీడీఏ
- న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

? అప్పయ్యపేట రామమందిరం వెనుక వీధిలో కాలువల నిర్మాణం చేపట్టకపోవడంతో మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. - చంద్రరావు
● కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - సురేష్, ఈవో
- న్యూస్‌టుడే, సీతానగరం

? గజపల్లి నుంచి వంతరాం గ్రామం వరకు ఉన్న ప్రధాన రహదారిలో రెండు మినీ కల్వర్టులు శిథిలమయ్యాయి. - గజపల్లి, గంగాడ ఆటోడ్రైవర్లు
● విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, తదుపరి చర్యలు చేపడతాం. - నాగభూషణరావు, ర.భ జేఈ
- న్యూస్‌టుడే, బలిజిపేట

? పాలకొండ ఆర్టీసీ బస్సు వెనుకభాగం అపరిశుభ్రంగా ఉంది. - ప్రయాణికుడు
● శుభ్రం చేయిస్తాం. - మూర్తి, ఆర్టీసీ డీఎం
- న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

గోతులు పూడ్చారు.. స్పందనకు వందనం

జియ్యమ్మవలస: తుంబలి-అల్లువాడ ప్రధాన రహదారి పక్కన ఏళ్ల క్రితం తవ్విన గోతులను ఎట్టకేలకు అధికారులు పూడ్చారు. ఇక్కడ సమస్యపై ఈనెల 12న 'ఈనాడు'లో 'ఆపదన్నా.. చర్యల్లేవంతే' శీర్షికన వచ్చిన వార్తకు ర.భ శాఖ అధికారులు స్పందించారు.

దయ చూపండి వెలుగు నింపండి

పీజీఆర్ఎస్‌లో వినతుల స్వీకరణ

కలెక్టరు కార్యాలయం పీజీఆర్ఎస్ మందిరంలో సోమవారం జిల్లా అధికారులు వినతులు స్వీకరించారు. రెవెన్యూ క్లినిక్‌లో సబ్‌కలెక్టర్ వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్ వినతులు పరిశీలించగా, సాధారణ పీజీఆర్ఎస్‌లో డీఆర్‌డీఏ పీడీ సుధారాణి, గిరిజన సంక్షేమ ఎస్‌డీసీ దిలీప్‌చక్రవర్తి వినతులు స్వీకరించారు. మొత్తం 73 అర్జీలు వచ్చాయి. - న్యూస్‌టుడే, పార్వతీపురం

ఏమైందో తెలియదు..

ఈమె పేరు ఇందిర. స్వగ్రామం వీరఘట్టం. పల్లెనే ఉన్న చెల్లెలి కుమారుడు రమణ పదో తరగతి ఉత్తీర్ణుడై, హైదరాబాద్‌లో ఐటీఐ శిక్షణ కూడా పొందాడు. ఏమైందో తెలీదు అనారోగ్యంతో మతిస్థిమితం కోల్పోయాడు. ఏ పని చేయలేని స్థితికి చేరుకున్నాడు. తనకు ఆధారంగా నిలుస్తాడనుకున్న కుమారుడిని జీవితాంతం వెంట పోషించాల్సిన బాధ్యత తల్లిపై పడింది. రమణకు పింఛను మంజూరు చేస్తే కొంతవరకు కష్టాలు తీరుతాయని ఇందిర కోరింది.

90 శాతం వైకల్యం ఉన్నా..

ఇతని పేరు పి.అంజి. వీరఘట్టం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. కాళ్లు సరిగ్గా పనిచేయవు. 90 శాతం వైకల్యం ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. పింఛను పొందేందుకు అర్హత ఉంది. తండ్రి మరణించడం, తల్లి అనారోగ్యం కారణంగా కుటుంబానికి అంజి దిక్కుగా మారాడు. వైకల్యం కారణంగా పనిచేయలేని దుస్థితి. తనకు పింఛను మంజూరు చేసి, కుటుంబాన్ని ఆదుకోవాలని బాలుడు కోరాడు.

బాలిక సంరక్షణ పథకానికి విన్నపం

ఆడపిల్లలు పెళ్లి వయసుకు వచ్చే సరికి ఆర్థికంగా ఆదుకుంటుందనే ఆశతో 2007లో బాలిక సంరక్షణ పథకంలో చేరిన సీతానగరం మండలం పెదబోగిలి, పార్వతీపురం మండలం తాళ్లబురిడికి చెందిన తల్లిదండ్రులు వేర్వేరుగా వినతులు ఇచ్చారు. తమ పిల్లలకు రావాల్సిన పథక లబ్ధిని అందజేయాలని కోరారు. ఇద్దరు ఆడపిల్లలకు పెళ్లీడు వచ్చిందని, చదువుకొని ఉపాధి కోసం ఎదురుచూస్తున్న వారి బతుకులు బాగుచేసేందుకు సహకరించాలని సోములు పేర్కొన్నారు. బాండును చూపిస్తే.. లబ్ధి పొందేలా చూడాలని కోరారు. ఈ పథకం కింద పుస్తకాలు ఉన్న వారికి చెల్లింపులు జరుగుతున్నాయని, అధికారులు చొరవ తీసుకోవాలన్నారు.

ఐటీడీఏకు 15 వినతులు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేట ఐటీడీఏ కార్యాలయంలో పరిపాలనాధికారి సునీల్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజనులు తమ వ్యక్తిగత, గ్రామ సమస్యలపై 15 అర్జీలను అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో కె.విజయపార్వతి, జీసీసీ ఏ.రామయ్య, సీఎంవో చిరంజీవులు, ఏవో వాహిణి, డీపీఎం రమణ, ఏడీ శ్రీనివాసరావు, ఏఈలు సత్యం, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్జీని పరిశీలిస్తున్న పరిపాలనాధికారి

కాలనీలో ఆక్రమణలపై ఫిర్యాదు

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పట్టణంలోని జగనన్న లేఅవుట్లలో ఆక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కొత్తవలస రైతులు సోమవారం పుర కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో పుర ప్రబంధకుడు శ్రీనివాసరావును కోరారు. గోపాలపురం రోడ్డులోని జగనన్న 'డి' లేఅవుట్‌లో ఓ లబ్ధిదారుడు కొంత స్థలాన్ని ఆక్రమించి ఇల్లు నిర్మిస్తున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. పట్టణంలోని 12వ వార్డు పరిధి బండివీధి శివారులో మురుగునీరు నిలిచిపోవడంతో దోమల బెడద తీవ్రంగా ఉందని, సమస్యను పరిష్కరించాలని కోరుతూ పి.అప్పలరాజు వినతి అందించారు.

● జియ్యమ్మవలస: పీజీఆర్ఎస్‌కు రెండు వినతులు వచ్చినట్లు ఎంపీడీవో కె.ధర్మారావు తెలిపారు. ప్రభుత్వం తరఫున తమకు రావాల్సిన లబ్ధి అందించాలని ఇటీవల మృతిచెందిన కార్యదర్శి ఎం.సుగ్రీవులు.. కుటుంబ సభ్యులు, ఎన్టీఆర్ భరోసా పింఛను అందించాలని ఎం.అచ్యుత వినతులు ఇచ్చినట్లు చెప్పారు.

హరహర మహాదేవ

ద్వాదశ జ్యోతిర్లింగాలకు భక్తుల పూజలు

జియ్యమ్మవలస, పార్వతీపురం గ్రామీణం: మహాశివరాత్రిని పురస్కరించుకుని ఆదివారం రాత్రి జాగారం చేసిన భక్తులు సోమవారం ఉదయం ఆలయాల్లో పూజలు నిర్వహించారు. రావాడలోని ద్వాదశ జ్యోతిర్లింగాలకు వివిధ మండలాల నుంచి వచ్చిన భక్తులు అర్చనలు చేశారు. అడ్డాపుశీల కాశీవిశ్వేశ్వర ఆలయంలో పార్వతీ కల్యాణం, లింగోద్భవ పూజలు నిర్వహించారు.

అడ్డాపుశీలలో శివపార్వతుల కల్యాణంలో భక్తులు

సమస్యల పరిష్కారానికి శ్రద్ధ..

అధికారితో ఫోన్‌లో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఇబ్బందుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలని అదనపు ఎస్పీ వెంకటేశ్వరరావు ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం వద్ద వినతులు స్వీకరించారు. భార్యాభర్తల తగాదాలు, ఆస్తి గొడవలు, అత్తామామల వేధింపులు, అధిక వడ్డీలు తదితర ఫిర్యాదులు వచ్చాయి. సంబంధిత పోలీసు స్టేషన్ అధికారితో ఫోనులో మాట్లాడి ఫిర్యాదు అంశాలను పరిశీలించి, చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్బీ ఎస్సై రమేష్ నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

నష్టపరిహారం అందేలా చూడండి

భామిని, న్యూస్‌టుడే: ఏనుగులతో గత కొన్ని నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, పాడైన పంటలకు నష్ట పరిహారం అందేలా చూడాలని బిల్లుమడ గ్రామానికి చెందిన రైతులు తెదేపా పాలకొండ ఇన్‌ఛార్జి పడాల భూదేవికి వినతిపత్రం అందజేశారు. మండలంలోని వంశధార నదీ పరివాహక ప్రాంతాలైన కీసర, కొసలి, ఘనసర, తాలాడ, లివిరి, భామిని, పసుకిడి, నేరడి(బి) బిల్లుమడ గ్రామాలను ఆమె సోమవారం సందర్శించారు. ఏనుగుల వల్ల పంట పాడైపోయిన రైతులతో మాట్లాడారు. ఆపై జిల్లా అటవీ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి.. నష్టపోయిన రైతుల వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక పంపేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తెదేపా నాయకులు దశరథనాయుడు, గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

రైతుతో మాట్లాడుతున్న పడాల భూదేవి తదితరులు

సంపద సృష్టిపై దృష్టి

సాలూరు, న్యూస్‌టుడే: చెత్త నుంచి సంపద సృష్టించడంపై అధికారులు దృష్టి సారించాలని పుర ప్రాంతీయ సంచాలకుడు రవీంద్ర అన్నారు. సోమవారం పట్టణంలోని డంపింగ్‌యార్డును సందర్శించారు. అనంతరం పన్నుల వసూళ్లపై అధికారులతో కమిషనర్ ఛాంబర్‌లో సమీక్షించారు. బకాయిలు వసూలుచేసి, శతశాతం లక్ష్యాలు సాధించాలన్నారు. కమిషనర్ రత్నకుమార్, ఆర్‌వో ఆశిస్ కుమార్, ఆర్‌ఐ నారాయణరావు, పారిశుద్ధ్య అధికారి బాలకృష్ణ, డీఈ ప్రసాద్ ఉన్నారు.

అధికారులకు సూచనలిస్తున్న రవీంద్ర

మా నిధులు చెల్లించండి..

పాలకొండ, న్యూస్‌టుడే: స్థానిక గ్రంథాలయాలకు గ్రామ పంచాయతీల నుంచి రావాల్సిన నిధులు చెల్లించాలని కోరుతూ ఇన్‌ఛార్జి గ్రంథాలయాధికారి బి.గణేష్‌బాబు ఎంపీడీవో ఎంవీ రంగారావుకు సోమవారం వినతిపత్రం అందజేశారు. మండల పరిషత్తు కార్యాలయంలో ఆయన్ను కలిశారు. గ్రంథాలయానికి అవసరమైన పుస్తకాలు, సామగ్రి సమకూర్చడానికి కొన్నేళ్లుగా నిధులు చెల్లించడం లేదని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

బాధితులకు అండగా ఉంటాం

పార్వతీపురం, గ్రామీణం, పట్టణం, బలిజిపేట, న్యూస్‌టుడే: బలిజిపేట మండలం అంపావల్లిలో జరిగిన క్లోరినేషన్ సిలిండర్ లీక్ ప్రమాద బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే బి.విజయచంద్ర అన్నారు. సోమవారం అమరావతి నుంచి చరవాణిలో ఘటనపై ఆరా తీశారు. బాధితులకు తక్షణ సహాయం అందించాలని పార్టీ నాయకులను ఆదేశించారు. ● పార్వతీపురం జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను తెదేపా అరకు పార్లమెంటరీ అధ్యక్షురాలు తేజోవతి పరామర్శించారు. అందరూ సాధారణ స్థితిలో ఉన్నారని, మెరుగైన వైద్యం అందుతోందన్నారు. నాయకులు ఉన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

పార్వతీపురం గ్రామీణం: కృష్ణపల్లి పంచాయతీ బండిదొరవలస పాఠశాల విద్యార్థులకు పట్టణానికి చెందిన కొత్తా నాగేశ్వరరావు సోమవారం పుస్తకాలు, పెన్నులు అందించారు. రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయుడు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

1న కౌలు రైతుల మహాసభలు

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం కౌలు రైతులకు ఆర్థిక భరోసా కల్పించాలని ఆ సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి రమణమూర్తి అన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. వ్యవసాయ రంగం సంక్షోభంలో పడిందని, రైతుల పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. భూ యజమానితో సంబంధం లేకుండా గుర్తింపు కార్డులు ఇస్తామన్న ప్రభుత్వ హామీ ఇంతవరకు నెరవేరలేదన్నారు. మార్చి 1న జిల్లాస్థాయి మహాసభలు ఉంటాయని, జయప్రదం చేయాలని కోరారు.

వాటర్‌షెడ్ పనుల పరిశీలన

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: మండలంలోని మొరంగూడ, పెదఖర్జ, లక్కగూడలో వాటర్‌షెడ్ పథకంలో చేపట్టిన అభివృద్ధి పనులను ఎన్‌ఐఆర్‌డీపీఆర్ సాంబశివరావు సోమవారం పరిశీలించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి చెరువులు, రాతికట్టలు, నీటి కుంటలు, వ్యవసాయ పరికరాలు పరిశీలించి, ఏ విధంగా ఉపయోగపడుతున్నాయో రైతులను అడిగి తెలుసుకున్నారు. భూగర్భజలాలు పెంపొందించేందుకు పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పీవో పోలినాయుడు, సిబ్బంది ఉన్నారు.

రోడ్డుకు అటవీ అనుమతులివ్వాలి

కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: కొమరాడ మండలం మసిమండ నుంచి తేగలపాడు, జొప్పంగి గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని గిరిజనులు కోరారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సమస్యను వివరించారు. రెండు కిలోమీటర్ల రోడ్డు నిర్మాణం కోసం తుప్పలు కొడితే అటవీశాఖ అధికారులు వచ్చి అడ్డుకున్నారని వివరించారు. అత్యవసర సమయంలో డోలీలను ఆశ్రయించాల్సి వస్తోందని, సరకులు తీసుకురావడానికి ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు.

కూటమితోనే ప్రగతి

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో పాలకొండ నియోజకవర్గం ప్రగతి వైపు అడుగులేస్తోందని తెదేపా నాయకుడు, తోటపల్లి జలాశయం మాజీ అధ్యక్షుడు నిమ్మక పాండురంగ అన్నారు. అట్టలిలో రూ.10 లక్షలతో నిర్మించనున్న రహదారి, కాలువ పనులకు సోమవారం శంకుస్థాపన చేశారు. ఎంపీపీ బి.భాను, మార్కెట్ కమిటీ అధ్యక్షురాలు సంధ్యారాణి, నాయకులు శ్రీధర్, జి.సత్తిబాబు, మాలయ్య, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల మాత్రలు తప్పకుండా వేయాలి

సీతంపేట, న్యూస్‌టుడే: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నేడు 1-19 ఏళ్ల వయసు గల వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు తప్పనిసరిగా వేయాలని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ తెలిపారు. ఐటీడీఏ పరిధిలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పక్కాగా కార్యక్రమం అమలు చేయాలని సూచించారు.

పెంచుతారా.. అలానే ఉంచుతారా?

న్యూస్‌టుడే, పాలకొండ, గ్రామీణం

నగర పంచాయతీ ఆదాయాన్ని పెంచాల్సిన అధికారులు నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి నియమ నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్నారు. దుకాణాల లీజుల గడువు పూర్తయినా దశాబ్దాలుగా వ్యాపారుల చేతుల్లోనే పెత్తనం నడుస్తోంది. వ్యాపారులు తక్కువ మొత్తాలకే స్వేచ్ఛగా లీజులు పొందుతున్నారు. పాలకొండ నగర పంచాయతీ ప్రధాన మార్కెట్‌లో 142 దుకాణాలున్నాయి. వీటిలో పది ఖాళీగా ఉండగా మిగిలిన వాటినుంచి నెలకు సుమారు రూ.4.60 లక్షల ఆదాయం మాత్రమే సమకూరుతోంది.

లీజు గడువు పూర్తయిన దుకాణ సముదాయం

దశాబ్దాలుగా వ్యాపారుల చేతుల్లోనే దుకాణాలు

ముగియనున్న గడువు

నగర పంచాయతీలోని 39 దుకాణాల లీజు గడువు మార్చి 31తో ముగియనుంది. వీటి ద్వారా సుమారు రూ.1.50 లక్షల వరకు ఆదాయం సమకూరుతుంది. ఇప్పటికే వ్యాపారులకు అధికారులు నోటీసులు జారీ చేశారు.

మూడు పద్ధతుల్లో అమలు

మున్సిపల్ నిబంధనల ప్రకారం నగర పంచాయతీ దుకాణాలు మూడు పద్ధతుల్లో అధిక మొత్తం వచ్చిన విధానం అనుసరించాల్సి ఉంది. వీటిలో ప్రస్తుతం ఉన్న అద్దెలకు మరో 33.33 శాతం పెంచడం, మార్కెట్ విలువ ఆధారంగా అద్దె నిర్ణయించడం, బహిరంగ మార్కెట్‌లో ప్రైవేటు దుకాణాల అద్దెలను అనుసరించి పెంపు... ఈ మూడింటిలో ఏది ఎక్కువగా ఉంటే దాన్ని అమలు చేయాల్సి ఉంది. కానీ దీన్ని పాటించడం లేదు.

21 ఏళ్లుగా వారే..

నిబంధనల ప్రకారం లీజు గడువు అత్యల్పంగా మూడేళ్లు కాగా, అవకాశం బట్టి 25 ఏళ్లు అత్యధికంగా ఇస్తారు. ప్రస్తుతం నగర పంచాయతీలోని దుకాణాలు 21 ఏళ్ల లీజుతో అనుభవిస్తున్నారు.

అంతా ఒక్కటై..

అధికారులు, వ్యాపారులు ఒక్కటై నగర పంచాయతీ ఆదాయానికి గండి కొడుతున్నారన్న విమర్శలు బహిరంగంగానే వినపడుతున్నాయి. బహిరంగ మార్కెట్‌లో ప్రైవేటు అద్దెలు తక్కువగా చూపుతూ ఆదాయాన్ని కొల్లగొడుతున్నారు. వీరికి కొందరి పెద్దల అండ ఉందన్న విమర్శలు లేకపోలేదు. పట్టణాలతోపాటు సమీప ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున నిత్యావసరాల కొనుగోలుకు ఇక్కడికి వస్తుండటంతో ఏటా రూ.కోట్లలోనే వ్యాపారాలు సాగుతుంటాయి. అంతటి ప్రాధాన్యమున్న సముదాయాలపై అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

నిబంధనల మేరకే..

నగర పంచాయతీలోని దుకాణాలకు సంబంధించి నిబంధనల మేరకే లీజులు ఖరారు చేస్తున్నాం. ఏది ఎక్కువ మొత్తం వస్తే దాన్నే పరిగణనలోకి తీసుకుంటున్నాం.

- రత్నరాజు, కమిషనర్

వృద్ధుడి ఆత్మహత్య

పార్వతీపురం పట్టణం, వీరఘట్టం, న్యూస్‌టుడే: అనారోగ్య సమస్యలతో గడ్డి మందు తాగి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన వీరఘట్టం మండలంలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. కడకెల్లకు చెందిన బి.కృష్ణ(70) కొన్నాళ్లుగా ఆస్తమాతో బాధపడుతున్నాడు. మందులు వాడినా తగ్గకపోవడంతో మనస్తాపం చెంది గడ్డి మందు తాగాడు. కుటుంబీకులు గమనించి బాధితుడిని జిల్లా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఎస్సై షణ్ముఖరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారు బీభత్సం: నలుగురికి గాయాలు

కురుపాం గ్రామీణం, కొమరాడ, న్యూస్‌టుడే: మద్యం మత్తులో ఉన్న యువకులు కొమరాడ మండలంలో సోమవారం సాయంత్రం బీభత్సం సృష్టించారు. కారుతో మూడు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టడంతో నలుగురు గాయపడ్డారు. గుంప ఆలయానికి వెళ్లి బైక్‌లపై వస్తున్న వారిని దళాయిపేట సమీపంలో కారుతో ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. స్థానికులు క్షతగాత్రులను కురుపాం సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించి, చికిత్స అందించారు. ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగదీష్‌నాయుడు చెప్పారు.

11 మంది అరెస్టు

కొమరాడ, న్యూస్‌టుడే: కొమరాడ మండలంలోని కోదులగుంప సమీపంలో సోమవారం జూదం ఆడుతున్న 11 మందిని అరెస్టు చేసినట్లు ఎస్సై జగదీష్‌నాయుడు తెలిపారు. రూ.21 వేల నగదు, 10 చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. వీరందరినీ న్యాయస్థానంలో హాజరుపరుస్తామని చెప్పారు.

మూతపడిన గోదాంలో అగ్నిప్రమాదం

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎన్టీఆర్ కూడలి వద్ద మూతపడిన ఓ గోదాంలో సోమవారం అగ్ని ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది చేరుకుని.. మంటలను అదుపు చేశారు. ఎవరో కావాలనే నిప్పంటించి ఉంటారని గోదాం నిర్వాహకులు ఆరోపించారు. ఈ సందర్భంగా కొంత మంది మధ్య వాగ్వాదం చోటుచేసుకోగా, ఎస్సై అనిల్‌కుమార్, పోలీసులు అక్కడికి చేరుకుని ఘర్షణ జరగకుండా నిలువరించారు.

పని ఒత్తిడి తగ్గించాలని నిరసన

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రవ్యాప్తంగా వీఆర్వోలపై పెంచిన పని ఒత్తిడిని తగ్గించాలని మన్యం జిల్లా వీఆర్వో సంఘ అధ్యక్షుడు ఎం.సింహాచలం డిమాండు చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దారు కార్యాలయం వద్ద సంఘ ప్రతినిధులతో నల్లరిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. పని ఒత్తిడితో పలుచోట్ల ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. డిపార్టుమెంటు జాబ్‌చార్టులో వీఆర్వోల విధులు తెలపాలని, అందులో లేని పనులను పురమాయించొద్దన్నారు. రాష్ట్రశాఖ పిలుపు మేరకు జిల్లాలోని అన్నిచోట్ల నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ సంఘ అధ్యక్షుడు పురుషోత్తం, జిల్లా, డివిజన్, మండల సంఘ బాధ్యులు పాల్గొన్నారు.

సాగర సంగ్రామ దీక్షకు తరలిరండి

గోడపత్రికల ఆవిష్కరణ

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ఉద్యోగులందరికీ పాత పింఛను విధానం అమలు చేయాలని కోరుతూ ఈనెల 22న విశాఖలో చేపట్టనున్న సాగర సంగ్రామ దీక్షకు అంతా తరలిరావాలని ఏపీ సీపీఎస్ ఈఏ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ గణపతి, ఎం పైడిపునాయుడు కోరారు. సోమవారం ఏపీ ఎన్జీజీవో హోంలో దీక్షకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు. ఎన్జీజీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జీవీఆర్ఎస్ కిషోర్, రంగాచారి, పింఛను సాధన కమిటీ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి.శ్రీను, కార్యదర్శి సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన అవసరం

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ప్రాజెక్టు సమన్వయకర్త, ఏబీడీఎం సుస్మిత అన్నారు. సోమవారం పెదబొండపల్లి పీహెచ్‌సీ, రావికోన గిరిజన ఆశ్రమ పాఠశాల, ఎమ్మార్‌నగరం పాలిటెక్నిక్ కళాశాలలను తనిఖీ చేశారు. నులిపురుగుల నివారణ మాత్రలు విద్యార్థులందరికీ వేయాలని వైద్యవర్గాలను ఆదేశించారు. ఆశ్రమ విద్యార్థులకు చేతులు ఎలా శుభ్రం చేసుకోవాలో వివరించారు. ప్రధానోపాధ్యాయుడు సిమ్మన్నదొర, వైద్యాధికారి శంకరరావు, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పిల్లలతో మాట్లాడుతున్న సుస్మిత

గుంప ఆదాయం రూ.3.13 లక్షలు

నగదు లెక్కింపు గది వద్ద ఈవో, పోలీసులు

కొమరాడ, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా కొమరాడ మండలంలోని గుంప సోమేశ్వరస్వామి ఆలయం ఆది, సోమవారాల్లో భక్తజన సందోహంతో నిండిపోయింది. కాగా ఈ రెండు రోజుల్లో హుండీ కానుకలు, టికెట్ల రూపంలో వచ్చిన ఆదాయాన్ని దేవాదాయ శాఖ అధికారి శ్రీనివాసరావు, ఎస్సై జగదీష్‌నాయుడు సమక్షంలో లెక్కించారు. మొత్తం రూ.3,13,141 వచ్చినట్లు వెల్లడించారు. సిబ్బంది ఉన్నారు.

పాచిపెంట వ్యవసాయ అధికారి మృతి

పాచిపెంట, న్యూస్‌టుడే: పాచిపెంట మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు సోమవారం మృతిచెందారు. ఆదివారం ఛాతినొప్పి రావడంతో కుటుంబీకులు ఆసుపత్రిలో చేర్చారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ మరణించారు. ఏఎంసీ ఛైర్మన్ సూర్యనారాయణ తదితరులు సంతాపం తెలిపారు.

తిరుపతిరావు (పాతచిత్రం)

(c) eenadu

ఈనాడు పోలవరం

మంగళవారం ఫిబ్రవరి 17, 2026 | 5

మారేడుమిల్లి ఏకలవ్య మోడల్ పాఠశాలలో ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులు

నేటి నుంచి సీబీఎస్ఈ పరీక్షలు

రాజవొమ్మంగి న్యూస్‌టుడే: విద్యార్థి జీవితంలో పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు ఎంతో కీలకం. ఇందులో భాగంగా ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాసంస్థల్లో (ఈఎంఆర్ఎస్) నేటి నుంచి పదోతరగతి, 20 నుంచి ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. జిల్లాలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు.

హాజరుకానున్న విద్యార్థులు	
మొత్తం విద్యాలయాలు	: 6
పరీక్ష కేంద్రాలు	: 4
పదో తరగతి విద్యార్థులు	: 355
ఇంటర్	: 336
డిపార్ట్‌మెంటల్ అధికారులు	: 4
చీఫ్ సూపరింటెండెంట్‌లు	: 4
ఇన్విజిలేటర్లు	: 40

పరీక్షల వివరాలు ఇలా

పది, ఇంటర్ పరీక్షలు ఉదయం 10.30 గంటల నుంచి 1.30 వరకు జరుగుతాయి. పదో తరగతిలో ఏడు సబ్జెక్టుల పరీక్షలు ఈనెల 17 నుంచి మార్చి 9 వరకు ఉంటాయి. ఇంటర్‌లో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈజీ గ్రూపులకు ఈనెల 20 నుంచి మార్చి 30 వరకు ఉంటాయి.

కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు..

జిల్లాలో రాజవొమ్మంగి, మారేడుమిల్లి, వై.రామవరం, చింతూరు, రంపచోడవరం, అడ్డతీగలలో ఆరు విద్యాలయాలు ఉండగా వీటిలో పదో తరగతి 355 మంది, ఇంటర్మీడియట్ 336 మంది వార్షిక పరీక్షలకు హాజరుకానున్నారు. రంపచోడవరం, అడ్డతీగల మినహా మిగిలిన వాటిలో నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు.

అన్ని ఏర్పాట్లు పూర్తి

జిల్లాలో పబ్లిక్ పరీక్షలు నాలుగు కేంద్రాల్లో జరగనున్నాయి. మాస్ కాపీయింగ్ జరగకుండా పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేశాం. ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటుచేశాం.
– శంకర్ ప్రసాద్, కన్వీనర్ ప్రిన్సిపల్, మారేడుమిల్లి



తలపడుతున్న ఎస్‌బీఐ(కేరళ)-ఇండియన్ బ్యాంకు(చెన్నై) జట్లు

నువ్వా.. నేనా

కోనసీమ జిల్లాలోని ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో అరిగెల రంగయ్య జాతీయస్థాయి వాలీబాల్ పోటీలు రెండోరోజు ఆసక్తికరంగా సాగాయి. సోమవారం పలు జట్ల మధ్య మ్యాచ్‌లు ఉత్కంఠ రేకెత్తించాయి. పీడీలు గొలకోటి ఫణి, సరస్వతి, విజయభాస్కర్, సీతాపతి పర్యవేక్షించారు.
- న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

లక్ష్యాన్ని మించేలా.. ఉత్పత్తి పెంచేలా
సీలేరు కాంప్లెక్స్‌లోని జలవిద్యుత్తు కేంద్రాల అడుగులు

న్యూస్‌టుడే, మోతుగూడెం

దిగువ సీలేరు ప్రాజెక్టులోని పొల్లూరు జలవిద్యుత్కేంద్రంలో రూ.510 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న 5, 6 యూనిట్ల అనుసంధాన పనుల్లో భాగంగా 48 రోజులపాటు విద్యుదుత్పత్తి నిలిపి, తిరిగి ప్రారంభించిన పొల్లూరు జలవిద్యుత్కేంద్రం లక్ష్య సాధన దిశగా విద్యుదుత్పత్తి చేస్తుంది. సీలేరు నది పరివాహక ప్రాంతంలో ఈ ఏడాది అత్యధిక వర్షాలు కురవడంతో జలవిద్యుదుత్పత్తి లక్ష్యాన్ని అధిగమించే దిశలో ఉత్పత్తి జరుగుతోంది. సీలేరు బేసిన్‌లోని జలాశయాల్లో నీటి నిల్వలు సంతృప్తికరంగా ఉండటంతో సీలేరు విద్యుత్తు కాంప్లెక్స్‌లోని మూడు జలవిద్యుత్కేంద్రాల్లో (పొల్లూరు, ఎగువ సీలేరు, మాచ్‌ఖండ్) పూర్తి స్థాయిలో విద్యుదుత్పత్తి చేస్తున్నారు.

నిత్యం 8 నుంచి 9 మిలియన్ల ఉత్పత్తి..

2025-26 మార్చికి సీలేరు కాంప్లెక్స్ ఉత్పత్తి లక్ష్యం 2,314 మిలియన్ యూనిట్లు కాగా, ఫిబ్రవరి 15 నాటికి 2,091 మిలియన్ యూనిట్ల ఉత్పాదన జరిగిందని సీలేరు కాంప్లెక్స్ ముఖ్య ఇంజినీర్ కేవీ రాజారావు తెలిపారు. నిత్యం 8 నుంచి 9 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి జరుగుతుందన్నారు. ఈ లెక్కన చూస్తే మార్చి నెలాఖరుకు లక్ష్యాన్ని అధిగమించటమే కాకుండా 100 మిలియన్ యూనిట్ల వరకు అదనపు ఉత్పత్తి సాధించవచ్చన్నారు.

పొల్లూరు, డొంకరాయి, మాచ్‌ఖండ్ కేంద్రాల్లో..

2025-26 పొల్లూరు జలవిద్యుత్కేంద్రం ఉత్పత్తి లక్ష్యం 1084 మిలియన్ యూనిట్లు కాగా, ఫిబ్రవరి 15 నాటికి 910, డొంకరాయి లక్ష్యం 96 మిలియన్ యూనిట్లకు 85, ఎగువ సీలేరు లక్ష్యం 477 మిలియన్ యూనిట్లకు 370, మాచ్‌ఖండ్ 657కు 727 మిలియన్ యూనిట్ల విద్యుదుత్పత్తి జరిగిందన్నారు. మాచ్‌ఖండ్ జనవరి 22 నాటికే లక్ష్యాన్ని అధిగమించి ఇప్పటివరకు 70 మిలియన్ యూనిట్లు అదనపు ఉత్పత్తి చేసిందన్నారు. మార్చి నెలాఖరుకు సీలేరు కాంప్లెక్స్ లక్ష్యాన్ని అధిగమించి అదనపు విద్యుదుత్పత్తి చేయవచ్చునని అభిప్రాయం వ్యక్తం చేశారు.



పొల్లూరు జలవిద్యుత్తు కేంద్రం

జలవిద్యుత్తు కేంద్రం	2025-26 లక్ష్యం మి.యూనిట్లలో	ఫిబ్రవరి 15కి ఉత్పత్తి మి.యూనిట్లలో
పొల్లూరు	1084	910
డొంకరాయి	96	85
ఎగువ సీలేరు	477	370
మాచ్‌ఖండ్	657	727
సీలేరు కాంప్లెక్స్	2314	2091

పాపికొండలు అడవుల్లోకి పెద్దపులి!

ఎండాడ, న్యూస్‌టుడే: తూర్పుగోదావరి జిల్లాలో పట్టుబడిన పెద్దపులిని పాపికొండలు అడవుల్లో విడిచిపెట్టారు. బోనులో ఉంచిన పులిని విశాఖ నుంచి రోడ్డు మార్గం గుండా తరలించారు. రెండు రోజుల కిందటే దాన్ని తరలించగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పులి కదలికలను గమనించేందుకు రేడియో కాలర్ ఏర్పాటు చేశారు. ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల వైద్యుల పర్యవేక్షణలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాక ఆరోగ్యంగా ఉన్నట్లు తేలడంతో అటవీశాఖ అధికారులు ఇక్కడి నుంచి తరలించే ఏర్పాట్లు చేశారు. తరలింపు విషయాన్ని జూ అధికారులు రహస్యంగా ఉంచడంపై విమర్శలు వస్తున్నాయి. కొన్నిరోజుల పాటు తూర్పుగోదావరి జిల్లా ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేసిన పులిని ఈ నెల 6న రాయవరం మండలం కూర్మాపురంలో పట్టుకున్నారు.

రాష్ట్ర ప్రగతికి చోదకంగా గేట్స్ ఫౌండేషన్ : జేసీ

కలెక్టరేట్: బిల్‌గేట్స్‌తో అమరావతిలో సోమవారం జరిగిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రులు, ఉన్నతాధికారుల సమావేశానికి సంబంధించి ప్రత్యక్ష ప్రసారాన్ని కలెక్టరేట్ నుంచి జేసీ మేఘస్వరూప్, ఇన్‌ఛార్జి డీఆర్వో భాస్కర్‌రెడ్డి, ఇతర జిల్లా అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ దేశ డిజిటల్ విప్లవం, ఆరోగ్య, విద్య, వ్యవసాయ రంగాల్లో బిల్‌గేట్స్ కీలక సూచనలు చేశారన్నారు. ఏఐ, డ్రోన్, విపత్తుల నిర్వహణ, మైక్రోసాఫ్ట్ వంటి అంశాలను చర్చించారని తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ ప్రాజెక్టులు, సంజీవని తదితర కార్యక్రమాలు రాష్ట్ర ప్రగతికి చోదకంగా పని చేస్తాయని వివరించారు.

'అగ్నివీర్'కు దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: అగ్నివీరల నియామకం-2027కుగాను ఏప్రిల్ ఒకటో తేదీలోగా అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది. కనీసం పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలని తెలిపింది. రాత పరీక్ష తెలుగులో రాసే వెసులుబాటు ఉందని వెల్లడించింది. 21 నుంచి 27 ఏళ్లకు వయోపరిమితి పెంచినట్లు పేర్కొంది. వివరాలకు 0891-2756959 నంబరులో సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది. శ్రీకాకుళం నుంచి ఎన్టీఆర్ జిల్లా వరకు అభ్యర్థులు దరఖాస్తులను నమోదు చేసుకోవాలని కోరింది.

గోదావరి వరద అధ్యయనానికి ఇస్రో శాస్త్రవేత్తలు
18, 19 తేదీల్లో ఉమ్మడి జిల్లాలో పర్యటన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని గోదావరి నది వరద ప్రభావిత ప్రాంతాల్లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) ఆధ్వర్యంలో పనిచేస్తున్న నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్‌కు చెందిన శాస్త్రవేత్తల బృందం ఈ నెల 18, 19 తేదీల్లో పర్యటించనుంది. గోదావరి వరదకు ప్రజలు, జంతువులు, ఆస్తులకు నష్టం లేకుండా అంతరిక్ష కేంద్రం ద్వారా వరద నియంత్రణకు ప్రత్యేక టెక్నాలజీ వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇస్రో శాస్త్రవేత్తలు ఇక్కడ అధ్యయనం చేయనున్నారు. ప్రస్తుతం అమలు చేస్తున్న ఫ్లడ్ మేనేజ్‌మెంట్ సిస్టంను పరిశీలించనున్నారు. డాక్టర్ ఎస్వీ శివప్రసాద్‌శర్మ, అమన్‌ప్రీత్‌సింగ్ శాస్త్రవేత్తల బృందం ఈ నెల 18న తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతమైన కడియపులంక, బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ఆత్రేయపురం, రావుపాలెం, కొత్తపేట మండలాల్లో పర్యటించి, రాత్రికి రాజమహేంద్రవరం చేరుకుని బస చేస్తారు. 19న బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలోని ఆలమూరు, కె.గంగవరం, కాకినాడ జిల్లాలోని తాళ్లరేవు మండలంలో పర్యటించి, రాత్రికి రాజమహేంద్రవరం చేరుకుని బస చేస్తారు. ఈ నెల 20న ఇక్కడి బయలుదేరి హైదరాబాద్ వెళతారు.

హోప్ ఐలాండ్ సందర్శనపై తర్జనభర్జన

ఇస్రో శాస్త్రవేత్తలు కాకినాడ జిల్లా పర్యటన నేపథ్యంలో హోప్ ఐలాండ్‌లో రాకెట్ ప్రయోగ కేంద్రం ప్రతిపాదన అంశం తెరపైకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ఇక్కడ ఈ కేంద్రం ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేసిందని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి సానుకూల సంకేతాలు ఇచ్చారని చర్చించుకుంటున్నారు. శ్రీహరికోట నుంచి రాకెట్ ప్రయోగాలకు ఒత్తిడి పెరిగిన నేపథ్యంలో హోప్ ఐలాండ్‌లో ఈ కేంద్రం ఏర్పాటు చేస్తారనే ప్రచారం జరుగుతోంది. శాస్త్రవేత్తల బృందం ఈనెల 19న హోప్ ఐలాండ్‌ను సందర్శిస్తుందని కాకినాడ ఆర్డీవో కార్యాలయానికి వచ్చిన సమాచారం మేరకు అధికారులు చెబుతున్నారు. కలెక్టరేట్ వర్గాలు మాత్రం గోదావరి వరద ప్రభావిత ప్రాంతాల్లో అధ్యయనానికి మాత్రమే వస్తున్నట్లు సమాచారం అందిందని అంటున్నారు.

సీఎం దృష్టికి పోలవరం జిల్లా సమస్యలు

ఈనాడు, పోలవరం: కొత్తగా ఏర్పడిన పోలవరం జిల్లాకు క్షేత్రస్థాయిలో దీర్ఘకాలికంగా వెంటాడుతున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకెళ్లి.. స్పష్టమైన హామీలు పొందినట్లు రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి తెలిపారు. అరకు పార్లమెంటరీ పరిధిలోని శాసనసభ్యులు, ఇన్‌ఛార్జి మంత్రులు, కలెక్టర్లు, ఎస్పీ తదితరులతో సోమవారం రాత్రి ముఖ్యమంత్రి తన నివాసంలో సమావేశం నిర్వహించారు. కొత్త జిల్లాకు నూతన కార్యాలయాలు, అధికారులు, సిబ్బంది నియామకాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సీఎంను కోరారు. అసంపూర్తిగా ఉన్న జలవనరుల ప్రాజెక్టులు, రహదారులకు నిధులు కేటాయించాలన్నారు. మరింత ప్రోత్సహిస్తే అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రంగా పోలవరం మారుతుందన్నారు. ముంపు మండలం దేవీపట్నంతో పాటు ఇతర ప్రభావిత గ్రామాల ప్రజలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇప్పించాలని విన్నవించారు. గండి పోశమ్మ ఆలయం వద్ద లిఫ్ట్ ఏర్పాటుచేసి మూడు మండలాలకు తాగునీటి సమస్య పరిష్కరించాలన్నారు.

104 సిబ్బంది ద్వారా విద్యార్థులకు సేవలు

ఆశ్రమ పాఠశాలల్లో ఏఎన్ఎంలు లేక వైద్య సేవల విషయంలో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీఎంకు వివరించగా.. నియామకాలు చేపట్టేంత వరకు 104 సిబ్బందిని రెండురోజులకోసారి పాఠశాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని అధికారులను సీఎం ఆదేశించారు. వాల్మీకీ ధ్రువీకరణ పత్రం లేక పైచదువుల విషయంలో విద్యార్థుల సమస్యను తెలపగా.. అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సీఎం సూచించారు. గిరిజన ప్రాంతంలో కోతుల సమస్య కారణంగా రైతులు ఒకే పంటకు పరిమితమవుతున్నారని, పరిష్కారం ఆలోచించి ప్రత్యామ్నాయ మార్గాలు చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇన్‌ఛార్జి మంత్రులు గుమ్మడి సంధ్యారాణి, కింజరాపు అచ్చెన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంత్రులు అచ్చెన్నాయుడు, సంధ్యారాణి, ఎమ్మెల్యేలు శిరీషాదేవి, జగదీశ్వరి, జయకృష్ణ, విజయ్‌కుమార్, దన్నుదొర, ఈశ్వరి

రంగులు వేసిన పెదతమామిడి ఎంపీపీ పాఠశాల ముందు విద్యార్థులు

దాత సాయం.. పాఠశాల కళకళ

విద్యాంజలి 2.0 కార్యక్రమంలో భాగంగా పెదతమామిడి పాఠశాలకు దాత అభివృద్ధి పనులు చేపట్టారు. ఎస్ఎంసీ ఛైర్మన్ బి.జయబాబు తన సొంత ఖర్చులతో పాఠశాల గోడలకు రంగులు వేయించి భవనాన్ని అభివృద్ధి చేశారు. విద్యార్థులకు రాతపుస్తకాలను, టీఎల్ఎం సామగ్రిని, తాగునీటి సీసాలను జయబాబు అందించారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రత్యేక తరగతులు నిర్వహించేందుకు ఒక విద్యావాలంటీర్‌ను సైతం ఏర్పాటుచేశారని ఎంఈవో టి.మల్లేశ్వరరావు తెలిపారు. హెచ్ఎం గురవయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, గంగవరం

మాజీ ఎంపీ రత్నాబాయికి నివాళి

రంపచోడవరం, న్యూస్‌టుడే: కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకురాలు, మాజీ ఎంపీ తడపట్ల రత్నాబాయి ఆదివారం మృతిచెందిన నేపథ్యంలో సోమవారం రంపచోడవరంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఆమె పార్థివ దేహానికి పలువురు రాజకీయ ప్రముఖులు నివాళులర్పించారు. రత్నాబాయి ఎమ్మెల్యేగా, గిరిజన సహకార సంస్థ ఛైర్మన్‌గా, ఎంపీగా, గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగానూ పనిచేశారు. అయితే గత కొంతకాలంగా ఇంటివద్దనే ఉంటున్నారు. ఆదివారం రాత్రి గుండెపోటుకు గురవడంతో భర్త పెద్దిరెడ్డి సత్యనారాయణ రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందినట్టు డాక్టర్ సంతోష్‌కుమార్ తెలిపారు.

ప్రముఖుల సంతాపం

రాష్ట్ర ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి, సభ్యురాలు గొర్లె సునీత, మాజీ ఎమ్మెల్యేలు వంతల రాజేశ్వరి, శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నం బాబూరమేష్, కోసూరి సత్యనారాయణరెడ్డి, నాగులపల్లి ధనలక్ష్మి, తెలుగు యువత అధ్యక్షుడు మఠం విజయభాస్కర్, మాజీ ఎంపీ హర్షకుమార్, స్థానిక సర్పంచి మంగా బొజ్జయ్య, జడ్పీటీసీ సభ్యురాలు పండా వెంకటలక్ష్మి, ఎంపీపీ బందం శ్రీదేవి, లెనోరా, బీఎస్ఆర్ విద్యాసంస్థల అధినేత బి.జాన్‌రత్నం, జల్లేపల్లి రామన్నదొర, పాపోలు శ్రీనివాసరావు తదితరులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

కుటుంబసభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యేలు, మఠం విజయభాస్కర్

ఈ-నారీ.. లేదిక అక్రమాలకు దారి..!

ఎటపాక, న్యూస్‌టుడే: డ్వాక్రా సంఘాల కార్యకలాపాలు పక్కాగా ఉండేలా, ఎలాంటి అవకతవకలకు తావివ్వకుండా ఉండేలా కూటమి ప్రభుత్వం కార్యాచరణ చేపట్టింది. గత ప్రభుత్వ హయాంలో పొదుపు సొమ్ము పక్కదారి పట్టడం రుణ వాయిదాలను కొందరు సంఘ నిర్వాహకులు స్వాహా చేయడం వంటివి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక ఘటనలు చోటు చేసుకున్నాయి. బాధ్యులపై పోలీసు కేసులు పెట్టడం మినహా బాధితులకు చేయగలిగిందేమీ లేకుండా పోయింది. సెర్ప్, డీఆర్‌డీఏ నుంచి కూడా ఘటనలపై విచారణ చేయడం మినహా పెద్దగా రికవరీ చేసిన దాఖలాల్లేవు. వీటన్నింటికీ పరిష్కారంగా 'ఈ-నారీ' విధానం, 'మన డబ్బులు-మన లెక్కలు' పేరుతో యాప్‌ను ప్రవేశపెట్టారు. పోలవరం జిల్లాలో 8,311 డ్వాక్రా సంఘాల్లో 80,683 మంది సభ్యులు ఉన్నారు. ఈ యాప్ ద్వారా వారందరికీ ప్రయోజనం కలగనుంది.

కూనవరంలో శిక్షణ పొందుతున్న మహిళలు

సమస్త సమాచారం అందుబాటులోకి..

పొదుపు సంఘాల కార్యకలాపాలు, రుణాలు, వాయిదాలు, పొదుపు మొత్తాలకు సంబంధించిన సమస్త సమాచారాన్ని పుస్తకాలతో పాటు, ఆన్‌లైన్‌లో కూడా పొందుపరిచేలా వెలుగు ఆధ్వర్యంలో సంస్కరణలు చేపట్టారు. దీని కోసం ఈ-నారీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈవ్యవస్థలో తమ సంఘానికి సంబంధించిన లెక్కలన్నీ తెలుసుకునేందుకు వీలుగా 'మన డబ్బులు-మన లెక్కలు' పేరుతో ఓ యాప్‌ని రూపొందించారు. దీని ద్వారా సంఘానికి సంబంధించిన ఆర్థిక వ్యవహారాలన్నీ ఇంట్లో ఉండే తెలుసుకునే వెసులుబాటు లభిస్తుంది. 10 సంఘాలకు ఒక ఈ-నారీ చొప్పున నియమిస్తున్నారు. ప్రతినెల 8 రోజుల పాటు వీరు తమకు కేటాయించిన సంఘాల పుస్తకాలు రాయడం, గ్రామైక్య సంఘాలు (వీవోఏ) పర్యవేక్షణలో వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడం వంటివి నిర్వహిస్తారు. ఇందుకు గాను ఒక్కో ఈ-నారీకి రోజుకు రూ. 300 చొప్పున పారితోషికం చెల్లిస్తారు.

జిల్లాలో డ్వాక్రా సంఘాలు, సభ్యుల వివరాలు			
డివిజన్	మండలాలు	సంఘాలు	సభ్యులు
రంపచోడవరం	07	5,378	52,326
చింతూరు	04	2,933	28,357

నులి పురుగులను నులిమేద్దాం
నేటి నుంచి పిల్లలకు మాత్రల పంపిణీ

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: కడుపులోని నులి పురుగుల కారణంగా పిల్లలు అనారోగ్య సమస్యలతో సతమతమవుతారు. వీటి బారిన పడితే రక్తహీనతకు గురయ్యే పరిస్థితి ఉండటంతో చిన్నారులు, యువత ఆరోగ్యాన్ని కాపాడటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నెల 17న జిల్లా వ్యాప్తంగా జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. 'నులిపురుగులను నులిమేద్దాం' అనే నినాదంతో వైద్యారోగ్యశాఖ సిబ్బంది, అంగన్‌వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసేందుకు తగిన ఏర్పాట్లు చేశారు.

- జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు: 952
- 0-6 సంవత్సరాల పిల్లలు: 23,505
- ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థులు: 63,712

ఇవీ సమస్యలు

నులి పురుగుల వల్ల కడుపు నొప్పి, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, కడుపు ఉబ్బరం, చర్మంపై దద్దుర్లు, న్యుమోనియా, రక్తహీనత, ఆయాసం, కాళ్లవాపులు, ముఖం ఉబ్బడం వంటి సమస్యలు తలెత్తుతాయి.

నివారణకు చర్యలు..

ఆల్బెండజోల్ 400 మిల్లీగ్రాముల మాత్ర ఏడాదిలో రెండు సార్లు వేసుకుంటే నులి పురుగుల్ని నిర్మూలించవచ్చు. 2 నుంచి 5 ఏళ్ల వరకు పిల్లలకు అర మాత్ర, 6 నుంచి 19 ఏళ్ల వారికి పూర్తి మాత్ర వేసుకోవాలి. జిల్లాలో 87,217 మందికి పంపిణీ చేసేందుకు 94 వేలు మాత్రలను సరఫరా చేశారు.

అందరికీ పంపిణీ..

జిల్లాలోని ఆరోగ్య కేంద్రాల పరిధిలో 19 ఏళ్ల లోపు వారందరికీ ఆల్బెండజోల్ మాత్రల పంపిణీకి ఏర్పాట్లు చేశాం. ప్రతి పాఠశాలలో పర్యవేక్షణకు ఆరోగ్య సిబ్బందిని నియమించాం. ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది మాత్రలు వేయిస్తారు. - డాక్టర్ సరిత, డీఎంహెచ్‌వో, రంపచోడవరం

కనుల పండువగా రథోత్సవం

రథంలో ఊరేగుతున్న స్వామి, అమ్మవార్ల ఉత్సవవిగ్రహాలు

సామర్లకోట, న్యూస్‌టుడే : మహాశివరాత్రి ఉత్సవాలు సందర్భంగా సామర్లకోట భీమేశ్వరస్వామి వారి రథోత్సవం సోమవారం కనుల పండువగా సాగింది. ఉత్సవ అధికారి నాగేశ్వరరావు, ఆలయ ఈవో నీలకంఠం, ట్రస్టు బోర్డు ఛైర్మన్ జగదీష్‌మోహన్ ఆధ్వర్యంలో ఉదయం స్వామి, అమ్మవార్లకు దూప సేవ నిర్వహించారు. ఉత్స విగ్రహాలను ఆలయం నుంచి ప్రత్యేక పల్లకిపై మేళతాళాలతో గోదావరి కాలువ గట్టు మీదుగా రైల్వే గేటు నుంచి గాంధీబొమ్మ సెంటర్‌కు తీసుకువచ్చారు. అక్కడ ఉంచిన స్వామివారి రథాన్ని రథోత్సవం కమిటీ నాయకులు ఆధ్వర్యంలో పూలదండలు, విద్యుత్తు దీపాలతో అలంకరణ చేశారు. అతిథులుగా డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి, రుడా ఛైర్మన్ ఒడ్డు వెంకటరమణచౌదరి, తెతేపా నాయకులు గుణ్ణం చంద్రమౌళి, నిమ్మకాయల రంగనాగ్, రాజాసూరిబాబురాజు, పారిశ్రామిక వేత్త పసల పద్మరాఘవరావు కొబ్బరికాయలు కొట్టి తాడులాగుతూ రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పిఠాపురంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా రథోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులకు ఆకట్టుకున్నాయి. రథోత్సవం తిలకించేందుకు పెద్దఎత్తున భక్తులు హాజరయ్యారు.

సామర్లకోట రథోత్సవంలో జన సందోహం

జేఈఈ మెయిన్‌లో మెరిసిన తాటిపాక కుర్రోడు

రాజోలు: రాజోలు మండలం తాటిపాకకు చెందిన **చేగొండి సత్యనారాయణమూర్తి** జేఈఈ మెయిన్స్‌లో 99.99 పర్సంటైల్ సాధించి ప్రతిభ కనబరిచాడు. తండ్రి శ్రీనివాసరావు బియ్యం వ్యాపారి, తల్లి ఈశ్వరి గృహిణి. విజయవాడ గోశాలలోని శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. చిన్నప్పటి నుంచి అన్ని తరగతుల్లోనూ ప్రథమస్థానం సాధించేవాడని తండ్రి శ్రీనివాసరావు తెలిపారు. చదువు తప్ప వేరే ధ్యాస ఉండదన్నారు. ఐఐటీ పూర్తిచేసి అత్యున్నతస్థాయి ఉద్యోగం చేయడమే లక్ష్యమని సత్యనారాయణమూర్తి తెలిపారు.

నాలుగేళ్లయినా.. వంతెన ఇంతేనా
అన్నవరం వాగుపై నిర్మిస్తున్న వారధి దుస్థితి

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: వీఆర్‌పురం-చింతూరు ప్రధాన రహదారిపై అన్నవరం వాగుకు నాలుగేళ్ల నుంచి తాత్కాలిక గొట్టాల దారి ఏర్పాటు చేయడం, వర్షాకాలం సమయంలో వాగులోని వరద ఉద్ధృతికి అది కొట్టుకుపోవడం, ప్రజలు ఇబ్బందులు పడటం పరిపాటిగా మారింది. శాశ్వత వంతెనకు నిధులు విడుదల అయ్యాయని, పనులు ప్రారంభిస్తామంటూ అధికారులు చెప్పడం, తరువాత పనులు సాగకపోవడంతో ప్రజలకు ఏటా ఇబ్బందులు తప్పడంలేదు.

2022లో మొదలై..

అన్నవరం వాగుపైన నాలుగు దశాబ్దాల క్రితం తక్కువ ఎత్తులో నిర్మించిన వంతెన ఉండేది. వరదలు, భారీ వర్షాలకు వాగులో వరద కారణంగా 2022 జూన్‌లో పునాదుల దగ్గర మట్టి కొట్టుకుపోయి దెబ్బతింది. రాను రాను పునాదుల గోడలు, శ్లాబ్ పగుళ్లు రావడం మొదలైంది. భారీ వాహనాలను దీనిపైనుంచి రాకపోకలు నిలిపివేశారు. అప్పటి ప్రభుత్వం తాత్కాలిక గొట్టాల దారి ఏర్పాటు చేయగా, వర్షాలకు రెండుసార్లు అవి కొట్టుకుపోయాయి. అప్పటినుంచి మండల ప్రజలకు ఈ వాగు కష్టాలు ఆరంభమయ్యాయి. రెండేళ్ల క్రితం భారీవర్షాలకు గొట్టాల దారి మొత్తం ప్రవాహానికి మూడు ముక్కలుగా విడిపోయింది. దాదాపుగా 30 గ్రామాల ప్రజలు ఆర్టీసీ సౌకర్యం కోల్పోయారు. 108 వాహనం అటువైపు తిరగలేని పరిస్థితి ఏర్పడింది.

పనులు జరగకుండా ఉన్న అన్నవరం వాగు

నెల క్రితం మళ్లీ తాత్కాలిక దారి

కూటమి ప్రభుత్వం రావడంతో స్థానిక తెదేపా నాయకులు సమస్యను ఎమ్మెల్యే శిరీషాదేవికి వివరించడంతో తాత్కాలిక రహదారిని నెల క్రితం వేయించారు. బస్సు సౌకర్యం తిరిగి ఆగ్రామాలకు అందుబాటులోకి వచ్చింది. ఈనెల మొదటి వారంలో శాశ్వత వంతెన పనులు చేపట్టినట్టు అధికారులు తెలిపారు. మళ్లీ ఇంతవరకు అక్కడ ఎటువంటి వంతెన నిర్మాణ పనులు జరగలేదు. త్వరలో వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పటికైనా అధికారులు స్పందించి, బ్రిడ్జి పనులు వెంటనే చేపడితేనే ప్రజలకు ప్రయోజనకరంగా ఉంటుంది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

గొల్లవిల్లి స్టేడియంలో పోటీపడుతున్న వాలీబాల్ క్రీడాకారులు

వారెవ్వా కోనసీమ.. వాలీబాల్ హంగామా..

న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

జాతీయ స్థాయి పురుషులు, మహిళల వాలీబాల్ పోటీలకు ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేదికైంది. స్థానిక అరిగెల రంగయ్య మెమోరియల్ వాలీబాల్ అసోసియేషన్ పేరుతో గత ఏడాది వాలీబాల్ టోర్నీని మొదలుపెట్టి విజయవంతం చేశారు. దేశంశెట్టి లక్ష్మీనారాయణ అధ్యక్షుడిగా అదే ఉత్సాహంతో తిరిగి ఈ ఏడాది పోటీలను ఆదివారం ప్రారంభించారు. వివిధ రాష్ట్రాల క్రీడాకారులు ఆడే మ్యాచ్‌లను ప్రేక్షకులు రాత్రి ఒంటి గంట వరకు గ్యాలరీల్లో కూర్చుని తిలకిస్తున్నారు.

✦ సోమవారం మ్యాచ్‌లు: పురుషుల విభాగంలో ఎస్ఏఐ(కేరళ) జట్టుపై 3-0 స్కోరుతో ఇండియన్ బ్యాంకు(చెన్నై) జట్టు విజయం సాధించింది. అనంతరం ఏపీ-జీఎస్టీ(ముంబయి), ఎస్ఏఐ(కేరళ)-కర్ణాటక, ఐవోబీ(చెన్నై)-ఏపీ జట్ల మధ్య, మహిళల విభాగంలో ఎస్ఆర్ఎం-అల్వాన్స్(కేరళ) జట్ల మధ్య పోరు కొనసాగింది.

భారత్ తరఫున ఆడి గెలిచా..

నా పేరు ఎల్.ఎం.మనోజ్. మాది తమిళనాడు. చెన్నైలో ఇండియన్ బ్యాంక్‌లో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్నా. 2026లో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఫ్రీడమ్ కప్‌లో మా జట్టు బంగారు పతకం సాధించింది. నాకు బెస్ట్ బ్లాకర్‌గా పేరొచ్చింది. నేపాల్‌లో జరిగిన అంతర్జాతీయ పోటీల్లో భారత్ తరఫున ఆడి గోల్డ్ మెడల్ అందుకున్నాం. పోటీలకు గొల్లవిల్లి రావడం ఇది రెండోసారి. కమిటీ ఆతిథ్యం బాగుంది.

- ఎల్.ఎం.మనోజ్, క్రీడాకారుడు, ఇండియన్ బ్యాంకు చెన్నై జట్టు

ఏర్పాట్లు బాగున్నాయ్..

నేను విశాఖ స్టీల్ ప్లాంట్ క్వార్టర్స్ నుంచి వచ్చా. ఖేలో ఇండియా జాతీయస్థాయి పోటీల్లో జట్టులో ఆంధ్ర తరఫున ఆడి కాంస్య పతకం సాధించాం. ఇప్పటి వరకు 20 సార్లు వివిధ జాతీయ స్థాయి పోటీల్లో ఆడా. గొల్లవిల్లిలో ఏర్పాటు చేసిన వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాట్లు బాగున్నాయి.

- దుర్గాప్రవీణ్ ఎస్ఏఐ, త్రివేండ్రం జట్టు

ప్రేక్షకుల ఆదరణ అదుర్స్..

మాది విశాఖ పట్నం. ఖేలో ఇండియా జాతీయ స్థాయి పోటీల్లో ఆంధ్ర తరఫున జట్టుగా ఆడి కాంస్య పతకం, జ్ఞాపిక అందుకున్నాం. గొల్లవిల్లి స్టేడియంలో ఆడటం ఆనందంగా ఉంది. ఇప్పటి వరకు 15 సార్లు జాతీయ స్థాయి టోర్నీల్లో పాల్గొన్నా. ప్రస్తుతం ఏపీ తరఫున ఆడుతున్నా. ఇక్కడి ప్రేక్షకులు కేరింతలతో మమ్మల్ని ప్రోత్సహించడం బాగుంది.

- కుర్రా ప్రవీణ్, ఎస్ఏఐ జట్టు

మిత్రపురుగులను కాపాడుకుందాం.. పంట చేలను రక్షిద్దాం

స్ఫూర్తి

న్యూస్‌టుడే, ఆత్రేయపురం

పంటలకు కొన్ని రకాల కీటకాలు మేలు చేస్తాయి. ఇటువంటి వాటిని మిత్ర పురుగులు అంటాం. ప్రస్తుతం రసాయనాల వినియోగం బాగా పెరిగిపోవడంతో వీటి జాడ కనుమరుగైపోయింది. దీంతో తెగుళ్లు ఎక్కువగా సోకి రైతు ఆర్థికంగా కుదేలవుతున్నాడు. ఈ తరుణంలో రైతులకు మిత్ర పురుగుల ఆవశ్యకత గురించి వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు.

ఆత్రేయపురంలో పురుగు మందు పిచికారీ

రూపాయి ఖర్చు లేకుండా..

కందిరీగ, మిడత, సాలీడు వంటి మిత్ర పురుగులు పంటలను ఆశించే చీడ, పీడ సంతతిని పెరగకుండా అడ్డుకుంటాయి. రైతుకు రూపాయి ఖర్చు లేకుండా రక్షణగా నిలుస్తున్నాయి. కానీ రైతుల నిర్లక్ష్యం కారణంగా అవి క్రమేణా నశించిపోతున్నాయి. ముఖ్యంగా గాఢత కలిగిన క్రిమిసంహారక మందులు అతిగా పిచికారీ చేయడంతో వీటికి హాని కలుగుతోందని అధికారులు చెబుతున్నారు. వీటిని రక్షించుకోవాల్సిన బాధ్యత ఉంది. పురుగు మందుల స్థానంలో వేప సంబంధ ద్రావణాలు వినియోగించుకుంటే చాలావరకు మేలు.

అవసరం మేరకు వినియోగం..

గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది' వంటి కార్యక్రమాల ద్వారా అధిక ఎరువులు, పురుగు మందుల వినియోగం వల్ల కలిగే నష్టాలను రైతులకు అవగాహన కల్పిస్తున్నాం. సాగునీటి పద్ధతులు సైతం తెలియజేస్తున్నాం. క్రిమిసంహారక మందులు అవసరం మేరకు వినియోగిస్తే మిత్రపురుగులు దెబ్బతినకుండా చూసుకోవచ్చు. పంటపై ఒకటి రెండు చీడపురుగులు కనిపించినంత మాత్రాన నివారణ మందులు వాడాల్సిన అవసరం లేదు.

- ఎంవీ రామారావు, ఏడీఏ, కొత్తపేట

రైతేరాజు

టీకాలతోనే నాటుకోళ్లకు రక్షణ

కరప, న్యూస్‌టుడే: ఇళ్లల్లో పెంచుకునే నాటుకోళ్లు, మకాంలలో పెంచే పందెం పుంజులకు కాలానుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కరప ప్రాంతీయ వైద్యశాల సహాయ సంచాలకులు డా. ఎన్‌జేఎస్ సురేష్ బాబు సూచించారు. ప్రధానంగా నాటుకోళ్లు ఫిబ్రవరి, మార్చి నెలల్లో సోకే కొక్కెర వ్యాధితో ఎక్కువగా చనిపోతుంటాయి. పిల్లల నుంచి పెద్దవాటి వరకు వైరస్ సోకడంతో ఇది వ్యాపిస్తుంది. ఈ రోగం వస్తే తెల్లగామారి నీరసించి చనిపోతాయి. నివారణకు అయిదో రోజు నుంచి నెలకోసారి ఆర్‌డీ, లసోటా టీకాలు వేయించాలి. దాంతోపాటు ప్రస్తుత సీజన్‌లో మశూచి సైతం సోకుతుంది. కంటి రెప్పలపైన, గొంతు లోపల పొక్కులు కన్పిస్తాయి. నివారణకు ముందస్తుగా పౌల్‌ఫాక్స్ టీకా సకాలంలో వేయించాలి.

రేసింగ్ పావురం!

పి.గన్నవరం డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డు వంతెనపై సోమవారం ఓ పావురం కనువిందు చేస్తూ సంచరించింది. దాని కాళ్లకు ఎరుపు, తెలుపు రంగులో ట్యాగ్‌లు ఉన్నాయి. తెలుపు బ్యాండ్‌పై '0784' నంబరు ఉంది. దీన్నిబట్టి ఇది రేసింగ్ పావురంగా భావిస్తున్నారు. ఒక ప్రాంతం నుంచి పావురాన్ని వదిలి నిర్దేశిత ప్రాంతం వద్దకు చేరేలా పోటీలు నిర్వహిస్తుంటారని పలువురు చెబుతున్నారు. వంతెనపై పావురం తిరుగుతుండగా 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది.

- న్యూస్‌టుడే, పి.గన్నవరం

ప్రజా సమస్యలపై సీపీఐ పోరుబాట

కాకినాడలో రాష్ట్ర సమితి సమావేశాలు ప్రారంభం

మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, వేదికపై పార్టీ నేతలు నారాయణ, రామకృష్ణ, ముప్పాళ్ల నాగేశ్వరరావు, అక్కినేని వనజ తదితరులు

గాంధీనగర్(కాకినాడ), న్యూస్‌టుడే: నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ పోరుబాట పట్టాలని, సీపీఐను రాజకీయ ప్రత్యామ్నాయంగా నడిపించే దిశగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టించి పనిచేయాలని సీపీఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, జాతీయ కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ కె.నారాయణ పిలుపునిచ్చారు. సీపీఐ రాష్ట్ర సమితి సమావేశాలు సోమవారం కాకినాడ సూర్యకళామందిరంలో ప్రారంభమయ్యాయి. తొలిరోజు రాష్ట్ర, జాతీయ కార్యవర్గ సభ్యులంతా హాజరై వివిధ అంశాలపై అంతర్గతంగా చర్చించారు. రామకృష్ణ, నారాయణ మాట్లాడుతూ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేలా చూడాలని సూచించారు. ఆ దిశగా కార్యాచరణ రూపొందిస్తూ బలం పెంచుకోవాలని చెప్పారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య మాట్లాడుతూ బీసీ కులాల ఐక్యంగా సమరశీల పోరాటాలకు సమాయత్తం కావాలన్నారు. జనగణనలో సమగ్రంగా కులగణన చేపట్టి జనాభా ప్రాతిపదికన బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాజకీయ, సామాజిక, ఆర్థిక సమానత్వం కోసం క్రియాశీలక పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు రావుల వెంకయ్య, అక్కినేని వనజ, ముప్పాళ్ల నాగేశ్వరరావు, జేవీ సత్యనారాయణమూర్తి, పి.హరినాథ్‌రెడ్డి, తాటిపాక మధు తదితరులు పాల్గొన్నారు.

జీడిమామిడి తోటల్లో సస్యరక్షణ చర్యలు

తెలుసుకుందాం..

నల్లజర్ల, న్యూస్‌టుడే: ప్రస్తుతం వాతావరణం మారింది. పగలు, రాత్రి ఉష్ణోగ్రతల్లో వ్యత్యాసం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో జీడిమామిడిలో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించొచ్చని కృషి విజ్ఞాన కేంద్రం (వైఎస్సార్ ఉద్యాన కళాశాల, వెంకట్రామన్నగూడెం) ప్రధాన శాస్త్రవేత్త విజయలక్ష్మి తెలిపారు. టీదోమ లేతచిగురు ముఖ్యంగా పూకొమ్మల నుంచి రసం పీల్చడం వల్ల ముదురు గోధుమ రంగు మచ్చలు ఏర్పడి ఎర్రటి జిగురు బిందువులు, పూత రెమ్మలపై ఏర్పడతాయి. తద్వారా పూత, పిందె రాలిపోవడం, తీవ్రమైతే చెట్టంతా మాడిపోయినట్లు కనిపిస్తుంది. నివారణకు కొత్త చిగురు దశలో థయామిథాక్సామ్ 0.3 గ్రాముల మందు, పూత దశలో క్లోరోపైరిపాస్ 2 మి.లీ., గింజ దశలో సోఫెనోఫాస్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి. బ్లోజమ్‌బ్లైట్ తెగులు నివారణకు కార్బండిజమ్ ఒకగ్రాము లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి.

స్మార్ట్‌గా సాగుదాం..

అందుబాటులో ఫార్మర్ చాట్ యాప్

మీ కోసం

ఆలమూరు, న్యూస్‌టుడే: రైతులకు డిజిటల్ సేవలు అందించేందుకు వీలుగా 'ఫార్మర్ చాట్' పేరుతో ప్రభుత్వం ప్రత్యేక యాప్ అందుబాటులోకి తీసుకువచ్చింది. డిజిటల్ గ్రీన్ ట్రస్టు సహకారంతో రూపొందించిన ఈ యాప్ ద్వారా వ్యవసాయ అనుబంధ రంగాలైన పాడి, కోళ్ల, మేకల పెంపకం, మత్స్య సాగుకు సంబంధించిన మెలకువలు, తెగుళ్ల నివారణ తదితర వివరాలు తెలుసుకోవచ్చు. స్థానిక భాషలో సమాచారం అందించడం దీని ప్రత్యేకం. గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

సందేహాలు- సమాధానాలు

- మొబైల్ ఫోన్‌లో లొకేషన్ ఆధారంగా అదే రోజు, వచ్చే నాలుగైదు రోజుల్లో వాతావరణ పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియజేస్తుంది.
- సాగుచేసే పంటలకు సంబంధించి ఎలాంటి సలహాలు కావాలన్నా వాయిస్ రూపంలో సంక్షిప్త సందేశం పంపడం ద్వారా పొందొచ్చు.
- పంటలకు సోకే చీడపీడల గుర్తింపు, నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏ పంటకు ఏ ఎరువు వేయాలి, నీరు ఎప్పుడు పెట్టాలి. కీటకాల నివారణ చర్యలపై సలహాలు ఇస్తుంది.
- ఎంచుకున్న భాషలో పంట సాగవుతున్న ప్రాంతానికి అనుగుణంగా సూచనలు పొందొచ్చు. వివిధ పంటలకు సంబంధించిన తెగుళ్ల నివారణ వీడియోలను వీక్షించొచ్చు. మార్కెట్ సమాచారమూ తెలుసుకోవచ్చు.
- 24 గంటల్లో ఎప్పుడైనా సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. వ్యవసాయ శాఖ డిజిటల్ సహాయకులు అందుబాటులో ఉంటూ అవసరమైన సలహాలు అందిస్తారు.

తీరంలో దెబ్బతిన్న కొబ్బరిచెట్ల గణన ప్రారంభం

మలికిపురం, న్యూస్‌టుడే: శంకరగుప్తం మేజరు డ్రెయిన్‌లోని ఉప్పునీటి ప్రభావంతో చనిపోయిన కొబ్బరి చెట్ల గణన సోమవారం ప్రారంభమైంది. గత ఐదారేళ్లుగా ఉప్పునీరు కొబ్బరి తోటల్లోకి వందలాది చెట్లు చనిపోయి రైతులు నష్టపోయారు. నష్టపరిహారం ఇవ్వాలని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ప్రభుత్వాన్ని కోరిన క్రమంలో గణనకు బృందాలను నియమించారు. కేశనపల్లి, తూర్పుపాలెం, గొల్లపాలెం, కరవాక, పడమటిపాలెం, గూడపల్లి, గుబ్బలపాలెం, గూడపల్లిపల్లిపాలెం, శంకరగుప్తం, చింతలమోరి, కేశవదాసుపాలెం తదితర 13 గ్రామాల్లో 13 బృందాలు కొబ్బరి చెట్ల గణన చేపట్టాయి. వారం రోజుల్లోగా ఎన్యూమరేషన్ పూర్తి చేసి నివేదిక అందజేస్తామని కేశనపల్లి బృందంలోని ఉద్యాన శాఖ అధికారి నూకాలరావు చెప్పారు. కేశనపల్లిలో రైతులు ముత్యాల రాజబాబు, అడబాల వెంకటేశ్వరరావు, మంచెం రమేశ్, ఎంపీటీసీ సభ్యుడు రాపాక సత్యనారాయణ తదితరులు నష్టం గురించి బృంద సభ్యులకు వివరించారు.

కేశనపల్లిలో వివరాలు సేకరిస్తున్న బృందం

భూసేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టాలి

ఆర్వోబీ ప్రతిపాదిత ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్

తొండంగి, న్యూస్‌టుడే: రావికంపాడు రైల్వే ట్రాక్ వద్ద నిర్మించ తలపెట్టిన ఆర్వోబీ నిర్మాణానికి సంబంధించిన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలని ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. రైల్వే ట్రాక్ వద్ద ఆర్వోబీకి అవసరమైన ప్రతిపాదిత ప్రాంతాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. కత్తిపూడి-పెరుమాళ్లపురం మార్గంలో ఉన్న ఈ ట్రాక్ వద్ద పైవంతెన ఏర్పాటు చేయాలని మండల ప్రజలు, ఎమ్మెల్యే యనమల దివ్య విజ్ఞప్తి మేరకు రైల్వేశాఖకు ప్రతిపాదనలు పంపామన్నారు. ఆ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసి నిధులు మంజూరు చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. గతేడాది జూన్‌లో పీఎం గతిశక్తి పథకం ద్వారా ఈ ఆర్వోబీ నిర్మాణానికి రూ.88.13 కోట్లు మంజూరు చేయడంతో పాటు భూసేకరణకు నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలిపారు. రెవెన్యూ అధికారులు సకాలంలో భూ సేకరణ చేపట్టాలని తహసీల్దార్ కాంతారావును ఆదేశించారు. జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు, మండల అధ్యక్షుడు బెండపూడి నాయుడు, నాయకులు ఉన్నారు.

రెవెన్యూ ఉద్యోగులకు ఊరట

కాకినాడ కలెక్టరేట్: రెవెన్యూశాఖలో జూనియర్ అసిస్టెంట్ కం కంప్యూటర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఉద్యోగులకు మినిస్టీరియల్ సర్వీస్ రూల్స్ వర్తించక ప్రొబేషన్, ఉద్యోగోన్నతులు రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరిని ఇకపై జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్‌గా పేర్కొంటూ సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. దీంతో వందలాది రెవెన్యూ ఉద్యోగులకు ఊరట లభించిందని ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పితాని త్రినాథరావు, సాధనాల రామ్మోహన్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సమస్యను కాకినాడలో జరిగిన ఏపీఆర్ఎస్ఏ రాష్ట్ర సదస్సులో ఉద్యోగులు రాష్ట్ర అధ్యక్షుడు బొప్పరాజు వెంకటేశ్వర్లు దృష్టికి తెచ్చామని, దీనిపై సీసీఎల్ఏకు వినతి పత్రం ఇవ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకుందని చెప్పారు.

జీవో 36 అమలు చేసే వరకూ సమ్మె

గాంధీనగర్: సహకార ఉద్యోగులకు జీతాలు నిర్ణయిస్తూ 2019లో విడుదల చేసిన జీవో 36ను పూర్తి స్థాయిలో అమలు చేసే వరకూ సమ్మె కొనసాగిస్తామని రాష్ట్ర సహకార సంఘ ఉద్యోగుల జేఏసీ అధ్యక్షుడు తోట వెంకటరామయ్య, నాయకులు పెంకే సత్యనారాయణ, కాకినాడ జిల్లా అధ్యక్షుడు కె.ఆదినారాయణ రావు, ఎస్.నరసరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అన్ని జిల్లాల్లోనూ ఉద్యోగులు సోమవారం సమ్మెలో పాల్గొన్నారని, ప్రభుత్వం స్పందించకపోతే సమ్మెను ఉద్ధృతం చేస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా తమకూ పదవీ విరమణ వయసు 62 ఏళ్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా సోమవారం 304 సంఘాల ఉద్యోగులు సమ్మెలో పాల్గొన్నారన్నారు. ఉన్నతాధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే సమస్యలు పరిష్కరించాలని సూచించారు.

ఫేస్‌బుక్‌లో తప్పుడు పోస్టులపై కేసు

ప్రత్తిపాడు: ఫేస్‌బుక్‌లో తప్పుడు వ్యాఖ్యలు పెట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్టు సీఐ బి.సూర్యఅప్పారావు తెలిపారు. వివరాలివీ.. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు మర్రివీడు-జె.అన్నవరం రోడ్డు పనులు పరిశీలిస్తున్న ఫొటోలను గొల్లపల్లి బుజ్జి యువసేన పేరున ఉన్న ఫేస్‌బుక్ ఖాతాలో ఉంచారు. దీనిపై అడ్డతీగల మండలం గొంటువానిపాలెం గ్రామానికి చెందిన కొట్టేటి అప్పన్నబాబు 'రంజిత్ కొట్టేటి' పేరున అసభ్యకరంగా వ్యాఖ్యలు నమోదు చేశాడు. దీనిపై పెద్దనాపల్లికి చెందిన మట్ల చిన్ని ఏలేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్పీ బిందుమాధవ్, పెద్దాపురం డీఎస్పీ శ్రీహరిరాజు సూచనల మేరకు కాకినాడ ఐటీ బృందంతో కలిసి దర్యాప్తు చేశామని సీఐ తెలిపారు. నిందితుడు అప్పన్నబాబును అదుపులోకి తీసుకున్నారు. సామాజిక మాధ్యమ వేదికలపై వ్యక్తుల మర్యాదకు భంగం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకునేలా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాలు ఉన్నాయని సీఐ తెలిపారు.

అక్విడక్టు వంతెన మరమ్మతు పనుల పరిశీలన

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పి.గన్నవరం వద్ద వైనతేయ గోదావరి నదిపై ఉన్న డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డు వంతెన మరమ్మతు పనులను జలవనరుల శాఖ క్వాలిటీ కంట్రోల్ ఇంజినీరింగ్ అధికారులు సోమవారం పరిశీలించారు. రూ.49.03 లక్షల నిధులతో చేస్తున్న మరమ్మతు పనుల్లో కీలకమైన ఎక్స్‌పేన్షన్ జాయింట్ల వద్ద తీసుకోవలసిన జాగ్రత్తలపై ఈఈ సిహెచ్.నరసింహరాజు సూచనలు చేశారు. దెబ్బతిన్న వేరింగ్‌కోట్ ప్రదేశాల వద్ద పనులు చేయడంపై వివరించారు. 32, 33, 34 నంబర్ల ఎక్స్‌పేన్షన్ జాయింట్లలో అమర్చిన ఇనుప కడ్డీలను పరిశీలించారు. కాంక్రీటు వేసే సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, ఇనుపకడ్డీల మధ్య స్ట్రిప్‌సీళ్లు అమర్చటం వంటి అంశాలపై క్వాలిటీ కంట్రోల్ ఇంజినీరింగ్ అధికారులు తెలియజేశారు. క్వాలిటీ కంట్రోల్ డీఈఈ వి.లక్ష్మణరావు, ఏఈఈలు టి.కిరణ్, ఎ.జి.వరప్రసాద్, స్థానిక ఏఈఈ బెహరా రమేష్‌బాబు పాల్గొన్నారు.

మరమ్మతు పనులు పరిశీలిస్తున్న క్వాలిటీ కంట్రోల్ ఇంజినీరింగ్ అధికారులు, ఈఈ నరసింహరాజు

జేఈఈ మెయిన్ ఫలితాల్లో లారెల్ హై గ్లోబల్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

అత్యధిక పర్సంటైల్ సాధించిన విద్యార్థులు

కంబాలచెరువు (రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్-2026 ఫలితాల్లో రాజమహేంద్రవరంలోని లారెల్ హై గ్లోబల్ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చారని, వరుసగా మూడో ఏడాది కూడా జాతీయ స్థాయిలో అత్యుత్తమ పర్సంటైల్ సాధించారని పాఠశాల డైరెక్టర్ సుంకర రవికుమార్, సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ హెడ్ బి.గురునాథ్ తెలిపారు. పరీక్షకు హాజరైన 40 మంది విద్యార్థుల్లో జీవీవీఎస్ఎం సాత్విక్ 99.78, కె.శ్రీలక్ష్మీప్రణతి 99.64, టి.ఆదిత్య ప్రఖ్యాత్ 99.45 పర్సంటైల్ చొప్పున జాతీయ స్థాయిలో ప్రతిభ చూపారన్నారు. విద్యార్థుల కఠోర శ్రమకు తోడు తల్లిదండ్రుల సహకారం, ఫ్యాకల్టీ సభ్యుల ప్రోత్సాహం వెలకట్టలేనిదన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఆలయాల నిర్మాణాలకు విరాళాలు

ఆత్రేయపురం: ఆత్రేయపురంలోని శ్రీవేణుగోపాలస్వామివారి ఆలయ పునర్నిర్మాణ పనులకు స్థానిక అగ్రహారానికి చెందిన కాశీచైనుల సుబ్రహ్మణ్యం(చినకాసులు) కుమారుడు వీరభద్రరావు కుటుంబ సభ్యులు రూ.12లక్షలు విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ ఛైర్మన్‌లు వేగేశ్న ప్రసాద్‌రాజు, పులవర్తి కాశీవిశ్వనాథం, వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజులు అభినందించారు.

విరాళం ఇచ్చిన వీరభద్రరావు కుటుంబ సభ్యులు

పి.గన్నవరం: లంకలగన్నవరం గ్రామదేవత శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి పలువురు దాతలు రూ.6,76,331 విరాళాన్ని సోమవారం అందజేశారు. పశ్చిమ గోదావరి జిల్లా కోడేరులంకకు చెందిన వాతాడి తాతయ్య, శేషారత్నం జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు రూ.2,16,000, పి.గన్నవరం మండలం లంకలగన్నవరం గ్రామానికి చెందిన చిట్టాల నారాయణమూర్తి, అల్లాడ ప్రభాకర్‌రావు, యర్రంశెట్టి కృష్ణవినయ్ రూ.1,00,116 చొప్పున విరాళాలు ఇచ్చారు. దొమ్మేటి సత్యనారాయణ, నాగేశ్వరరావు సోదరులు రూ.50,232, వేమన ముసలయ్య కుటుంబ సభ్యులు రూ.47,200, పెమ్మాడి చిన్నయ్య కుమార్తెలు రూ.30,348, గణపతి రాంబాబు రూ.17,100, ఉలవల కృష్ణ రూ.10,116, భైరిశెట్టి భగవంతుడు కుమార్తె రూ.5,000 అందజేశారు. వీరికి ఆలయ కమిటీ ప్రతినిధులు అమ్మవారి చిత్రపటాలను బహూకరించి సత్కరించారు.

విరాళాలు ఇచ్చిన దాతలకు అమ్మవారి చిత్రపటాలు అందజేత

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి)		18,500
పాతకాయ:	గండేరా	30,500
	గటగట	29,000
కొత్తకాయ:	గండేరా	30,000
	గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):		
పాత (ముక్కుడు) కాయ		20,000-21,000
కొత్త (పచ్చి) కాయ		16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:		
15 కిలోలు		5,000
కిలో		350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లలో

ఫారంరేటు	115-00
రిటైల్ లైవ్	142-00
డ్రెస్డ్	206-00
స్కిన్‌లెస్	234-00

పశువులకు నాణ్యమైన ఔషధాలు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: పశువులకు నాణ్యమైన మందులు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో పశువులకు సంబంధించి జనరిక్ ఔషధ దుకాణాల ఏర్పాటుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. వీటి ద్వారా పశుపోషకులకు తక్కువ ధరకే ఔషధాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ జిల్లా అధికారి భవానీప్రసాద్, ఔషధ నియంత్రణ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బాల యోగీశ్వరుల తీర్థం

ముమ్మిడివరం: ముమ్మిడివరంలోని బాల యోగీశ్వరుల తపో ఆశ్రమం వద్ద తీర్థ మహోత్సవం సోమవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆశ్రమంలో పూజలు ప్రారంభం కాగా.. మహాశివరాత్రి మరుసటి రోజు తీర్థ మహోత్సవం నిర్వహించడం.. ఈ ఒక్కరోజు మాత్రమే బాల యోగీశ్వరుల విగ్రహ దర్శనానికి అనుమతి ఉండటంతో వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అనేక ప్రాంతాలకు చెందిన వర్తకులు దుకాణాలను ఏర్పాటు చేయడంతో సందడి వాతావరణ నెలకొంది. అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ, కాశి బాలముని కుమారి తదితరులు స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ముమ్మిడివరం సీఐ మోహన్‌కుమార్, ఎస్సై డి.జ్వాలాసాగర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

దర్శించుకుంటున్న మాజీ ఎంపీ అనురాధ తదితరులు

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU eClassifieds

AUTO
VEHICLES FOR SALE
శ్రీ లలిత రైస్‌మిల్, పెద్దాపురం వారి ఇన్నోవా కారు అమ్మకమునకు కలదు. Contact Cell: 94941 54551.

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.
శ్రీ సాయి గోల్డ్ తాకట్టులో ఉన్న బంగారం ఏ బ్యాంక్/ ప్రైవేట్ సంస్థల నుండి అయినా విడిపించి, ఆ రోజు మార్కెట్ రేట్‌కి కొనబడును. స్పాట్ క్యాష్, ✆ 9493338823.

HEALTH & CARE
మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు. రాజమండ్రి 'శ్రీ సాయిలక్ష్మి లాడ్జ్' SVG మార్కెట్ రోడ్, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా, ప్రతినెల 3, 17 తేదీల్లో మందులు కలవు.

REAL ESTATE
LAND FOR SALE
JAGGAMPETA
రాజమండ్రికి 30 కి.మీ. దూరములో మురారి, గండేపల్లి మధ్య NH కి చేర్చి 100 అ॥ల రోడ్డు పేసింగ్‌తో 60 సెంట్లుభూమి అమ్మబడును. (నోబ్రోకర్స్), ✆ 9032988265.

PLOT FOR SALE
KAKINADA CITY
Properties Bazar's @ Kakinada Touch Your Luck, Buy Plot & Win Plot, Free Lucky Draw with Guaranteed Prizes. Cell: 9154184236

TO LET
COMMERCIAL
అమలాపురం, పుల్లయ్యరామాలయం సెంటర్లో G-1 గల 2450 చదరపు గజముల కమర్షియల్ బిల్డింగ్ విశాలమైన పార్కింగ్‌తో అద్దెకు. 9676115339, 9391725999.

JOBS
Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives, ✆ 98493 94835, 70753 45527.
Accountant & Receptionist (F) రియల్ ఎస్టేట్ కంపెనీలో చేయుటకు అనుభవం గలవారు కావలెను. జీతం:10 - 15 వేలు. ✆ 93924 41891.
రాజమండ్రి దేవిచౌక్‌లో గల శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్ నందు పని చేయుటకు డేటాఎంట్రీ ఆపరేటర్స్ M/F కావలెను. Qul: డిగ్రీ. ✆ 99898 76799.
ప్రముఖ R.K.రెసిడెన్సీ లాడ్జినందు పని చేయుటకు హౌస్‌కీపింగ్ బాయ్స్ సర్వీస్ బాయ్స్ కావలెను. పార్ట్ టైమ్/ ఫుల్ టైమ్. Contact Cell: 80085 34444.
దేవరపల్లి, శ్రీకన్య లాడ్జిప్రక్కన సాయినాథ్ ఆటో కన్సల్టెన్సీనందు పనిచేయుటకు లేడీ టెలికాలర్, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ✆7508027999, 9696226226
శ్రీ లక్ష్మీవెంకటేశ్వర వెహికల్ ఫైనాన్స్ కొరకు ఆఫీస్ బోయ్, కలెక్షన్ బోయ్స్, 30-35 సం॥గల హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 96662 19999.
రాజమండ్రి ప్రముఖ టూవీలర్ ఫైనాన్స్ కంపెనీలో ఆఫీస్ వర్క్ & సేల్స్ చేయుటకు డిగ్రీ చదివిన యువకులు కావలెను. లోకల్ వారు మాత్రమే. 9440177529, 9494117529
రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ ఆఫీసు నందు పనిచేయుటకు అనుభవం కలిగిన అకౌంటెంట్ (Male) కావలెను. Contact Cell: 80991 91919.
కాకినాడలోని భానుగుడి జంక్షన్ నందు బట్టల షాపులో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. శాలరీ - 15,000/- / 4 W/o. + ESI + EPFO. సెల్: 9885295999.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 5-15 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పైపులైనుకు మరమ్మతులు చేపట్టారు

ఈనాడు కథనానికి స్పందన

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమోన్నత పాఠశాలకు అదనపు భవనాల నిర్మాణంలో భాగంగా పునాదులు తవ్వుతుండగా పైపులైను ధ్వంసమై నీరు వృథాగా పోతున్న విషయం తెలిసిందే. దీనిపై సోమవారం 'ఈనాడు'లో 'తాగునీరు ఇలా.. వదిలేస్తే ఎలా?' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై గ్రామ కార్యదర్శి శ్రీనివాసరావు స్పందించి పైపులైనుకు మరమ్మతులు చేయించారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ

చెక్కు అందజేస్తున్న తెదేపా నాయకులు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: జడ్డంగికి చెందిన నక్కా వెంకటరమణకు సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వట్టిగెడ్డలో తెదేపా నాయకులు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే మిరియాల శిరీషా దేవి కృషితో నగదు మంజూరయ్యిందని పార్టీ సీనియర్ నాయకుడు జి.తాతారావు అన్నారు. పేద కుటుంబాలకు వరంగా సీఎం సహాయనిధి నిలుస్తుందన్నారు. అనంతరం వెంకటరమణ కుమార్తె అనారోగ్యం కారణంగా వైద్య సాయం నిమిత్తం రూ.54,571 చెక్కును అందజేశారు. తెదేపా మండల ప్రధాన కార్యదర్శి గంగాధర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కె.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

వందశాతం లక్ష్యం సాధించాలి

రేఖపల్లి సమావేశంలో మాట్లాడుతున్న వైద్యులు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: నులిపురుగుల నివారణ కోసం మనం పెట్టుకున్న లక్ష్యాన్ని వందశాతం సాధించాలని రేఖపల్లి వైద్యులు నీలుఫర్ సిబ్బందికి సూచించారు. సోమవారం స్థానిక వైద్యశాలలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలకు నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. వయసు వారీగా ఏ మోతాదులో వైద్య మందులను తీసుకోవాలో సూచనలు చేశారు. విద్యార్థులకు అనారోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్తలు చెప్పారు. కార్యక్రమంలో భద్రకాళి, రత్తయ్య, శ్రీనివాస్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యసేవలను సద్వినియోగం చేసుకోండి

బొడ్డగండిలో ప్రచారం నిర్వహిస్తున్న కార్యకర్తలు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: లోతట్టు గిరిజన గ్రామాల ప్రజలకు మెరుగైన కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలనే లక్ష్యంతో సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించనున్న వైద్య శిబిరంలో పాల్గొని, సేవలను సద్వినియోగం చేసుకోవాలని సంస్థ ప్రతినిధి కేవీఎన్ మూర్తి పిలుపునిచ్చారు. ఈనెల 22న గుర్తేడు మండల పరిధిలోని బొడ్డగండి, కళ్లెపుగొంది తదితర గ్రామాల ప్రజలకు ప్రత్యేక మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. రాజమహేంద్రవరానికి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు శిబిరంలో పాల్గొని, సేవలు అందిస్తారని, అవసరమైన పరీక్షలతో పాటు, ఉచితంగా మందులు, శస్త్రచికిత్సలు చేయడం జరుగుతుందని అన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1	రంపచోడవరం 9490877172 అడ్డతీగల 9491575045
	దేవీపట్నం 7673936638 గంగవరం 9493541083

సమస్య: మారేడుమిల్లి నుంచి రంపచోడవరం వెళ్లే ప్రధాన రహదారిలోని గురుకుల జూనియర్ కళాశాల ఎదురుగా వెదురు పొదలు రహదారి పైకి వంగిపోయి ప్రమాదకరంగా మారాయి. వీటి వల్ల వాహనదారులకు ప్రమాదాలు పొంచి ఉన్నాయి. వీటిని తొలగించాలి. **- శంకర్, మారేడుమిల్లి**

పరిష్కారం: గురుకుల జూనియర్ కళాశాల ఎదురుగా ప్రమాదకరంగా ఉన్న వెదురు పొదలు తొలగించడానికి చర్యలు చేపడతాం. **- ప్రదీప్, ఏఈ, ర.భ.శాఖ, మారేడుమిల్లి** – న్యూస్‌టుడే, మారేడుమిల్లి

సమస్య: మోతుగూడెం పరిధిలోని తులసిపాక నుంచి మంగంపాడు గ్రామం వరకు ఆర్అండ్‌బీ రహదారిపై ఎక్కడ చూసిన పడుకున్న పశువులే కనిపిస్తున్నాయి. ఆయా పంచాయతీల కార్యదర్శులు చర్యలు చేపట్టాలి.

పరిష్కారం: ముందుగా గ్రామాల్లో టముకు ద్వారా చాటింపు వేయించి అనంతరం బందెలదొడ్డిలో పెడతాం. **- గుంపెనపల్లి మోహన్‌రావు, పంచాయతీ అభివృద్ధి అధికారి, మోతుగూడెం**

ఇరువైపులా బెర్మలు వేయకపోవడంతో ప్రమాదకరంగా ఉన్న రోడ్డు

సమస్య: పి.ఎర్రగొండ గ్రామంలో నాడు-నేడు పనుల్లో భాగంగా సీసీ రోడ్డు వేశారు. రోడ్డును నిర్మించిన నాటి నుంచి నేటి వరకు ఇరువైపులా బెర్మలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. **- తాతబ్బాయి, పి.ఎర్రగొండ.**

పరిష్కారం: పి.ఎర్రగొండ గ్రామంలోని సీసీ రోడ్లకు ఇరువైపులా బెర్మలు వేసే విధంగా సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటాను. **- బాపన్నదొర, ఎంపీడీవో**

– వై.రామవరం, న్యూస్‌టుడే

మూడు పంచాయతీల దారి.. మధ్యలోనే ఆపేశారేమి?

● నిర్మాణం పూర్తికాక.. రంపచోడవరం మీదుగా రాకపోకలు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: దశాబ్దాలు గడుస్తున్నా మన్యంలోని లోతట్టు గ్రామాలకు సరైన రహదారుల సౌకర్యం మాత్రం కలగడం లేదు. మండల, జిల్లా కేంద్రాలకు ఆయా గ్రామాల గిరిజనులు రాకపోకలు సాగించాలంటే కిలోమీటర్ల కొద్దీ ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో దూరాభారంతో పాటు, అధిక సమయం, ఆర్థికంగానూ తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితులకు మండలంలోని తాడేపల్లి, డి.వెలమలకోట, దొరచింతలపాలెం పంచాయతీల పరిధిలోని గ్రామాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. ఆయా పంచాయతీల పరిధిలోని గ్రామాలు మండల కేంద్రానికి దూరంగా ఉన్నాయి. దీంతో గిరిజనులంతా ప్రభుత్వ పథకాలు, బ్యాంకు పనులు, ఇతర కార్యాలయాల్లో పనుల కోసం తరచూ మారేడుమిల్లి రావాలంటే రంపచోడవరం మీదుగా 50-60 కి.మీ ప్రయాణించాల్సి ఉంటుంది. ఇటువంటి పరిస్థితులను గమనించిన అప్పటి తెదేపా ప్రభుత్వం మారేడుమిల్లి-రంపచోడవరం వెళ్లే గాలిగోపురం వద్ద నుంచి మల్లవరం వరకు అటవీ ప్రాంతం గుండా రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా మెటల్ రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభించారు. అయితే అటవీ ప్రాంతం మీదుగా రహదారి నిర్మాణం చేపట్టడానికి వీలు లేదంటూ అటవీశాఖ అధికారులు అడ్డుకోవడంతో పనులు మధ్యలో నిలిచిపోయాయి.

మల్లవరం నుంచి గాలిగోపురం రహదారిలో కల్వర్టు లేని వాగు

● ప్రజలకు అవస్థలు

మల్లవరం నుంచి గాలిగోపురం మీదుగా మారేడుమిల్లి రావాలంటే కేవలం పది కి.మీ లోపు దూరం ఉండడంతో అవస్థలు పడుతూ, అటవీ ప్రాంతం మీదుగానే గిరిజనులు రాకపోకలు సాగిస్తున్నారు. అయితే గతంలో కురిసిన వర్షాలకు కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని విధంగా ఈ మార్గం అస్తవ్యస్తంగా మారింది. మధ్యలోని వాగులపై కల్వర్టు లేకపోవడంతో, కొంతవరకు నిర్మించిన రహదారి పూర్తిగా కోతకు గురై ప్రమాదకరంగా మారింది. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రహదారి నిర్మాణాన్ని అటవీశాఖ అడ్డుకోవడం తగదని, ఐటీడీఏ అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా, ప్రయోజనం లేకుండా పోయిందని మారేడుమిల్లి వైస్ ఎంపీపీ తుంబుడు లత, పెసా కార్యదర్శి కె.రవి శంకర్‌రెడ్డి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం రహదారి నిర్మాణంపై దృష్టిసారించి, అటవీశాఖ అభ్యంతరాలు లేకుండా చేసి, రహదారిని పూర్తి చేయాలని వారు కోరుతున్నారు.


అధ్వానంగా రహదారి

మద్దిమడుగు గ్రామ సమస్యలపై సమావేశం

ఎటపాక, న్యూస్‌టుడే: మండల పరిధిలోని లక్ష్మీపురం పంచాయతీలో మద్దిమడుగు వలస ఆదివాసీ గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం గ్రామ సమస్యలపై సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా నాయకుడు మర్లపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన గ్రామంలోని సమస్యల పరిష్కారానికి ప్రణాళికలపై చర్చించుకున్నారు. సీపీఎం మండల కమిటీ సభ్యులు పూనె వెంకట్రావు, సవలం రాము, గ్రామస్థులు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

కూనవరం : ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్యసేవలు అందించాలని ఎంపీపీ పాయం రంగమ్మ సూచించారు. కూటూరు, కూనవరం పీహెచ్‌సీలలో సోమవారం నిర్వహించిన సలహా కమిటీ సభ్యుల సమావేశాల్లో ఆమె మాట్లాడారు. ఇప్పటి వరకు వైద్యశాలలో అందించిన సేవల వివరాలు, స్వచ్ఛంద సంస్థ అందించిన కొత్త పరికరాలు, మంచాలను పరిశీలించారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకుని అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. సర్పంచులు హేమంత్, నాగమణి, వైద్యులు రాజీవ్, శ్రీనివాసమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

మిరియాలు కేజీ రూ. 650

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: కాఫీ అంతర పంట మిరియాలు కిలో ధర రూ. 650 పలుకుతుండడంతో గిరి రైతుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. ఔషధ, సుగంధ ద్రవ్యాల తయారీలో మిరియాలను వినియోగిస్తారు. పాడేరు ఏజెన్సీ 11 మండలాల్లో సుమారు 70 వేల ఎకరాల్లో దీన్ని సాగు చేస్తున్నారు. ఇక్కడ పండే పంటను దేశీయంగా, విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఈఏడాది సీజన్ మొదలైనా జాతీయ మార్కెట్‌లో మిరియాల ధర అధికారికంగా నిర్ణయించలేదు. హుకుంపేటలో శనివారం జరిగిన సంతలో వీటి క్రయవిక్రయాలు ప్రారంభమయ్యాయి. గత సీజన్‌తో పోల్చితే ఈ సీజన్‌లో పంట దిగుబడి ఆశించిన స్థాయిలో ఉండకపోవడంతో అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లో కేజీ రూ. 700 నుంచి రూ. 750 వరకు పెరిగే అవకాశాలున్నాయని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

మొక్కజొన్న రైతుల ఆందోళన

దేవీపట్నం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు వెనుక జలాలు కారణంగా గండిపోశమ్మ అమ్మవారి ఆలయం వద్ద గోదావరి వరద ఉద్ధృతి పెరుగుతూనే ఉంది. సోమవారం సాయంత్రానికి ఆలయం సమీపంలోని దుకాణాల్లోకి నీరు చేరింది. దండంగి వద్ద ఆర్‌అండ్‌బీ రహదారిపై వరద ప్రవాహం కొనసాగడంతో నేటికీ వాహనాలు రాకపోకలు సాగడం లేదు. ముంపు గ్రామాల్లో పలు చోట్ల మొక్కజొన్న చేలు నీట మునగడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. పంటలు చేతికి వచ్చే సమయంలో వరద పెరగడంతో నష్టాలు తప్పవని ఆవేదన చెందుతున్నారు. అమ్మవారి ఆలయం పూర్తిగా వరద ముంపులో ఉండటంతో వచ్చిన భక్తులు కొండపై నుంచే అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం

ఎటపాక, న్యూస్‌టుడే: మండలంలోని గన్నవరంలోని కాశీకార్తికేయ ఆలయంలో ఆదివారం రాత్రి శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య శివపార్వతుల కల్యాణం జరిగింది. అనంతరం అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వరరామచంద్రాపురం: వడ్డిగూడెం శివాలయంలో ఆదివారం కనులపండువగా శివపార్వతుల కల్యాణం, ప్రధాన ఆలయంలో శివలింగానికి నమక, చమకాలతో రుద్రాభిషేకం అర్చకులు సత్యనారాయణ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారికి కల్యాణానికి పట్టువస్త్రాలు ఆలయ కమిటీ ఛైర్మన్ బొర్రా ఆదినారాయణ, మరికొందరు భక్తులు పట్టు వస్త్రాలను, అక్షింతలను సమర్పించారు.

వడ్డిగూడెం శివాలయంలో కొలువుదీరిన శివపార్వతులు

గన్నవరంలో కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

రిక్షాలు, చెత్తబుట్టల అందజేత

రాజవొమ్మంగి : మండలంలోని ఒక్కో పంచాయతీకి ఆరు చెత్త బుట్టలు, ఒక రిక్షా చొప్పున మండలంలోని 17 పంచాయతీలకు సోమవారం అందజేసినట్లు డిప్యూటీ ఎంపీడీవో విజయ్ కుమార్ తెలిపారు. మరో రెండు పంచాయతీలకు రావాల్సి ఉందన్నారు. తడి, పొడి చెత్త, హానికర వ్యర్థాలు వేరు చేసేందుకు అందజేసిన ఈ వస్తువులను సక్రమంగా వినియోగించాలని కార్యదర్శులకు సూచించారు.

రహదారికి మోక్షమెప్పుడు?

వై.రామవరం, న్యూస్‌టుడే : దేవరమదుగుల పంచాయతీలోని గొడుగురాయి గ్రామానికి వెళ్లే రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. గతంలో రోడ్డు నిర్మించాలంటూ గ్రామస్థులు ఉన్నతాధికారులకు వినతులు ఇవ్వడం జరిగింది. ఉన్నతాధికారులు స్పందించి గత ప్రభుత్వ హయాంలో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. సంవత్సరాలు గడుస్తున్నా నిర్మాణం మధ్యలో నిలిచిపోవడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మెటల్ వేసి వదిలేశారని అదే పరిస్థితి మరలా నెలకొందని ఆందోళన చెందుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి బీటీ రోడ్డును త్వరితగతిన నిర్మించాలని స్థానికులు కోరారు. దీనిపై ఏఈ సత్య నారాయణను వివరణ కోరగా బిల్లులు రాకపోవడంతో గుత్తేదారు పనులు నిలిపివేశారని అన్నారు. బిల్లులు వచ్చిన వెంటనే పనులు చేపడతామని తెలిపారు.

మెటల్ పరిచి వదిలేసిన గొడుగురాయికి వెళ్లే రోడ్డు

నులిపురుగు మందు వినియోగించుకోవాలి

చింతూరు, గంగవరం : నులిపురుగు నివారణకు ప్రభుత్వం చేపట్టిన మందుల పంపిణీని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని చింతూరు పీవో శుభం నొక్వాల్ సోమవారం తెలిపారు. మంగళవారం అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఒకటి నుంచి 19 ఏళ్ల వయసు ఉన్న ప్రతి ఒక్కరూ ఆల్బెండజోల్ మాత్రలను వేసుకోవాలన్నారు. ● గంగవరం మండలంలోని అన్నిపాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు గంగవరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి భావన సోమవారం ప్రకటనలో తెలిపారు. తల్లిదండ్రులంతా తమ పిల్లలను నేడు అంగన్‌వాడీలకు, పాఠశాలలకు తప్పకుండా పంపించాలని కోరారు.

సారాతో మహిళ అరెస్టు

రాజవొమ్మంగి : రాజవొమ్మంగికి చెందిన ఒక మహిళ సారా విక్రయిస్తుండటంతో సోమవారం అరెస్ట్ చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. సమాచారం రావడంతో దాడి చేశామని అయిదు లీటర్ల సారాతో మహిళ పట్టుబడగా, సారాను స్వాధీనం చేసుకుని ఆమెను రిమాండ్‌కి తరలించినట్లు ఎస్సై చెప్పారు.

కోడిపందేలు ఆడుతున్న నలుగురు...

రాజవొమ్మంగి: తాళ్లపాలెంలో సోమవారం కోడిపందేల శిబిరంపై దాడి చేసి నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. పందేలు నిర్వహిస్తున్నారనే సమాచారం రావడంతో శిబిరంపై దాడి చేశామన్నారు. వారి నుంచి కొంత నగదు, కోడిపుంజులు, కోడికత్తులు స్వాధీనం చేసుకున్నామన్నారు.

ప్రేమించి మోసం చేశాడంటూ యువతి ఆందోళన

కూనవరం, న్యూస్‌టుడే: ప్రేమించానని చెప్పి నాలుగేళ్లుగా ఓ యువకుడు నమ్మించి మోసం చేశాడంటూ కూనవరం మండలం వెంకటాయపాలేనికి చెందిన యువతి సోమవారం గ్రామ సచివాలయం ఎదుట ఆందోళనకు దిగింది. బాధితురాలు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన ఓ యువతి గత ప్రభుత్వ హయాంలో వాలంటీరుగా విధులు నిర్వహించేది. విధి నిర్వహణలో భాగంగా అదే గ్రామంలోని సచివాలయానికి రోజూ వెళ్తుండేది. ఈ క్రమంలో అక్కడి డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఏ. నరేశ్ తనను ప్రేమిస్తున్నానని.. పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. ఈ విషయం కులపెద్దలకు తెలియడంతో పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకుంటానని ఒప్పుకున్నాడు. ఈ నెల 11న మరోసారి పెద్దలు పిలిచి అడగ్గా పెళ్లికి సిద్ధమేనని కొంత సమయం కావాలని చెప్పాడన్నారు. సోమవారం పెద్దలను పిలిచి అడగ్గా 'పెళ్లి చేసుకోను ఏం చేసుకుంటారో చేసుకోండని' తిరస్కరిస్తున్నాడని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆ యువతి, మహిళలు కలసి వెంకటాయపాలెం సచివాలయం ఎదుట కొద్దిసేపు ఆందోళన చేశారు. అనంతరం తనకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతూ కూనవరం పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులను ఆశ్రయించగా మంగళవారం అతనిని పిలిపించి మాట్లాడతామన్నారు.

దాహం తీరే రోజులొచ్చాయి!

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి ఇంటి అవసరాలకు సరిపడా నీటిని కుళాయిల ద్వారా అందించాలన్న ప్రభుత్వ సంకల్పానికి కొత్తగా ప్రకటించిన బడ్జెట్‌లో ఊతం లభించింది. అల్లూరి జిల్లాలో నిధుల కొరతతో కొన్ని నెలలుగా జలజీవన్ పనులు స్తంభించాయి. ఈ లోటును భర్తీ చేసేందుకు రాష్ట్ర బడ్జెట్‌లో ఈ పథకానికి రాష్ట్ర వ్యాప్తంగా రూ. 4 వేల కోట్లు కేటాయించింది. దీంతో అరకొరగా పూర్తయి అలంకారప్రాయంగా మిగిలిన తాగునీటి పథకాలకు నిధుల దాహం తీరనుంది. పనులు సత్వరం ప్రారంభిస్తే ఈ వేసవిలో ప్రజల దాహార్తి తీరే అవకాశాలు కల్పిస్తున్నాయి.

ఆగిన పనులకు... జీవం

జిల్లాలో జల్‌జీవన్ మిషన్ ద్వారా భారీస్థాయి పనులు ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో కేంద్రం ఇచ్చిన నిధులు నేరుగా ప్రాజెక్టుకు ఖర్చు చేయకుండా వేరే పథకాలకు మళ్లించడంతో ఈ పథకం నీరుగారింది. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తొలి రెండేళ్లలో అందుబాటులో ఉన్న నిధులతో కొంతవరకూ పనులు చేపట్టారు. కానీ అసలు ప్రారంభమే కాని పనులు చాలానే ఉన్నాయి. వివిధ దశల్లో ఉన్న 1038 పనులు నత్తనడకన సాగుతున్నాయి. గడిచిన ఏడాది నుంచి జలజీవన్ మిషన్ పనులకు నిధులు విడుదల కావడం లేదు. గుత్తేదారులకు రూ. 20 కోట్ల నుంచి రూ. 25 కోట్ల వరకు బిల్లులు విడుదల కాలేదు. ఆర్థిక ఇబ్బందులతో గుత్తేదారులు పనులను సగంలోనే ఆపేశారు. బడ్జెట్‌లో కొత్తగా నిధులు కేటాయించడంతో స్తంభించిన పనులు తిరిగి పట్టాలెక్కనున్నాయి. ★ జిల్లా కేంద్రం పాడేరు పట్టణంలో గత వైకాపా ప్రభుత్వంలో ఇంటింటికి కుళాయిలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. పట్టణ పరిధిలో సుండ్రుపుట్టు, లోచలిపుట్టు, కొత్త పాడేరు, పాత పాడేరు, మసీదు రోడ్డు, పాత బస్టాండ్ ప్రాంతాలలో ఇంటింటికి కుళాయి ఇచ్చేలా సుమారు రూ. 15 కోట్ల నిధులు కేటాయించారు. ఈ ప్రక్రియ ఇంతవరకు టెండర్ దశ దాటకపోవడం గమనార్హం. ఈ తరహా పనులన్నింటికీ ఇక మోక్షం లభిస్తుందని అధికారవర్గాలు చెబుతున్నాయి.

జల్‌జీవన్ పనుల తీరిలా..	
లబ్ధి లక్ష్యం	: 1.06 లక్షల కుటుంబాలు
నిధులు కేటాయింపు	: సుమారు రూ. 650 కోట్లు
పనులు	: 1652
ఇప్పటికీ ప్రారంభం కానివి	: 619 పనులు
బకాయిలు	: రూ. 25 కోట్ల వరకు

గ్రామాల్లో అలంకార ప్రాయంగా ఇంటింటి కుళాయిలు

ఇరువైపులా తుప్పలు.. వాహనదారులకు తిప్పలు

వేటుకూరు - చింతలపూడి రహదారిలో ఇరువైపులా పెరిగిన తుప్పలు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి నుంచి వేటుకూరు మీదుగా చింతలపూడి వెళ్లే రహదారిలో తుప్పలు భారీగా పెరిగిపోవడంతో వాహనదారులకు తిప్పలు తప్పడం లేదు. మండలంలోని పూజారిపాకలు, చెలకపాకలు, వేటుకూరు, పందిరి మామిడికోట, ఇవ్వంపల్లి, భీమవరం మీదుగా వై.రామవరం మండలంలోని చింతలపూడికి రహదారి ఉంది. రహదారికి మలుపులు ఎక్కువగా ఉండి, ఇరువైపులా తుప్పల కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఢీకొంటున్నాయి. గతంలో జరిగిన ప్రమాదాల్లో పలువురు మృత్యువాత పడ్డారు. ప్రస్తుతం అదే పరిస్థితి ఉండడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ మార్గంలో ఉన్న ప్రసిద్ధి చెందిన 'వలస' జలపాతానికి అనేక మంది పర్యాటకులు రాకపోకలు సాగిస్తుండడంతో ఇబ్బందికరంగా మారింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నిధులను సక్రమంగా వినియోగించుకోవాలి

మాట్లాడుతున్న ఎటపాక ఎంపీపీ

ఎటపాక, న్యూస్‌టుడే: ఆసుపత్రికి అభివృద్ధికి కేటాయించిన నిధులను సక్రమంగా వినియోగించుకొని ఆసుపత్రిలో పెండింగ్ పనులు లేకుండా చూసుకోవాలని ఎటపాక ఎంపీపీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కాకా కామేశ్వరి అన్నారు. మండల పరిధి లక్ష్మీపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అభివృద్ధి కమిటీ సమావేశం స్థానిక సర్పంచ్ సరోజిని అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ గత 2023 నుంచి 2025 వరకు కమిటీ ఛైర్మన్‌గా తన ప్రమేయం లేకుండానే అభివృద్ధి నిధుల పేరిట లక్షల్లో ఖర్చులకు తన సంతకాన్ని ఫోర్జరీ చేశారని ఆరోపించారు. ఆ నిధుల దుర్వినియోగంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తానన్నారు. పీహెచ్‌సీ డాక్టర్ మురళీకృష్ణ, క్రిష్ణవరం సర్పంచ్ కుర్సం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

మీ పంటను నమోదు చేసుకోండిలా..

అనంతగిరి, న్యూస్‌టుడే: ఈ-పంట నమోదు ఇప్పటివరకు రైతు సేవా కేంద్రాల సహాయకులే చేసేవారు. రబీ సీజను నుంచి సాగు చేస్తున్న పంటల వివరాలను ఏపీఏఐఎంఎస్ ఫార్మర్ యాప్‌లో రైతులే స్వయంగా నమోదు చేసుకునేలా వ్యవసాయశాఖ ప్రయోగాత్మకంగా చర్యలు చేపట్టింది. యాప్‌లో పంటల వివరాలు నమోదు చేసుకునే ప్రక్రియను అందుబాటులోకి తీసుకొచ్చింది. రానున్న ఖరీఫ్‌లో అన్నదాతలే స్వయంగా నమోదు చేసుకోవాలని అధికారులు చెబుతున్నారు.

ఇదీ విధానం.. రైతులు తమ స్మార్ట్ ఫోన్‌లో గూగుల్ ప్లేస్టోర్ నుంచి ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆధార్ నంబరు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ఎంపిన్‌ను సెట్ చేసుకోవాలి. ఆధార్ నంబరు ఆధారంగా వెబ్‌ల్యాండ్‌తో అనుసంధానమైన రైతుకు చెందిన అన్ని భూకమతాలు ఆ యాప్‌లో కనిపిస్తాయి. ఇప్పటివరకు నమోదు చేయని పంట వివరాలు రైతులే స్వయంగా నమోదు చేసుకోవచ్చు. పంట నమోదు సమయంలో 20 మీటర్ల జియో రిఫరెన్సు హద్దులతో కూడిన పొలంలో ఫొటో తీసుకోవాలి. అందుకు రైతు తప్పనిసరిగా పొలంలోనే ఉండాలి. అలా నమోదైన సమాచారం సంబంధిత రైతు సేవా కేంద్రం సహాయకుడి ధ్రువీకరణకు వెళ్తుంది. రైతు ఏ పంట వేశారో నిర్ధారించుకున్న తర్వాతే రైతు సేవా కేంద్రం సహాయకుడు ధ్రువీకరించాల్సి ఉంటుంది.

18న ఉద్యోగమేళా

ధవళేశ్వరం: ఎలక్ట్రికల్ స్మార్ట్ మీటర్లు బిగించడానికి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నట్లు ఐటీఐ ప్రిన్సిపల్ సునీల్‌కుమార్ సోమవారం తెలిపారు. వివిధ విభాగాల్లో 20, ఒక సూపర్‌వైజర్ పోస్టు ఖాళీగా ఉన్నాయన్నారు. ఎలక్ట్రీషియన్ ట్రేడ్ పూర్తి చేసిన వారు, డిప్లొమా ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ చదివిన వారికి సూపర్‌వైజర్‌గా అవకాశం ఉంటుందన్నారు. రేపు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఉదయం ముఖాముఖి జరుగుతుందన్నారు.

'పరిరక్షణ స్థలం'పై నిర్లక్ష్యం

మోతుగూడెం, న్యూస్‌టుడే: చింతూరు అటవీ డివిజన్ లక్కవరం రేంజ్‌లోని సుకుమామిడిలో ఔషధ మొక్కల పరిరక్షణ స్థలానికి ఉన్న ఇనుప ముఖ ద్వారం, గేట్లు, ప్రహరీ గోడలు శిథిలావస్థకు చేరాయి. 17 ఏళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఔషధ మొక్కల ప్రాధాన్యం గుర్తించిన అటవీశాఖ సుకుమామిడిలో యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం (యూఎన్‌డీపీ) కింద దీన్ని ఏర్పాటు చేసింది. సాధారణంగా పెరిగే వృక్షాలతో పాటు ఎక్కువగా ఔషధ మొక్కజాతుల ఉన్న ప్రాంతంగా ఇది గుర్తింపు పొందింది.

270 రకాల ఔషధ మొక్కలు..

200 హెక్టార్ల ప్రాంతంలో మొత్తం 270 రకాల ఔషధ మొక్కలను పరిరక్షిస్తున్నారు. దీంతోపాటు వివిధ రాష్ట్రాల్లో శిక్షణ పొందుతున్న అటవీ ఉద్యోగులు వీటిపై అవగాహన పొందడానికి ఇక్కడికి వస్తారు. వారికి ఔషధ మొక్కల వివరాలు, వైద్య పద్ధతులను నాటు వైద్యులు, అధ్యాపకులు వివరిస్తారు.

బీటలువారి, తుప్పు పట్టిన ముఖ ద్వారం

శిథిలస్థితిలో ఇలా..

వివిధ రకాల ఔషధ మొక్కల వివరాలు, వాటిని ఎలా పెంచాలని పలు సూచనలు ఈ స్థలం ప్రహరీపై రాశారు. ప్రస్తుతం అవన్నీ కనుమరుగయ్యాయి. ఇనుప ముఖ్య ద్వారం బోర్డు, గేట్లు తుప్పు పట్టి ఊడి కిందపడ్డాయి. ప్రహరీ పగుళ్లతో బీటలు వారింది. సందర్శకులు, శిక్షణ అభ్యర్థులు, స్థానికులు ఇంతటి ప్రాముఖ్యత గల స్థలం దుస్థితిని చూసి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆధునికీకరణ చేపడతాం

ఇటీవల సర్వే చేసిన సుకుమామిడి-గుడిసె ట్రెక్కింగ్ కాలిబాల ఔషధ మొక్కల పరిరక్షణ స్థలం ముఖ ద్వారం వద్ద నుంచే ప్రారంభమవుతోంది. కాలిబాట వెడల్పుకు అటవీశాఖ నుంచి అనుమతులు వస్తే దీనిని కూడా ఆధునీకరణ చేయాలనే ఆలోచనలు చేస్తున్నాం. అనుమతులు రాగానే వాటికి మరమ్మతులు చేయించి పూర్వ వైభవం తీసుకువస్తాం. **– గవిరెడ్డి వెంకట నానాజీ, లక్కవరం అటవీ క్షేత్రాధికారి**

ఆర్వో ప్లాంట్ ప్రారంభం

చింతూరు, న్యూస్‌టుడే: చింతూరు ఎస్సీ బాలుర వసతి గృహంలో తెదేపా మండల అధ్యక్షుడు, జేకేటీసీ ఛైర్మన్ జమాల్‌ఖాన్ సోమవారం ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. ఇక్కడ కొంత కాలంగా తాగునీటి వసతి లేక ఆర్వో ప్లాంటు పనిచేయట్లేదు. దీంతో జమాల్‌ఖాన్ ట్రస్టు నిధులతో ప్రత్యేక బోరును ఏర్పాటు చేసి, దానిని మంచినీటిని శుద్ధి చేసే ఆర్వో ప్లాంట్‌కు కనెక్షన్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. నాయకులు సాల్మన్‌రాజు, కట్టా శంకర్, జేకేటీసీ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న జమాల్‌ఖాన్

(c) eenadu

రైతేరాజు

తీగ జాతులు.. ఇవీ సస్య రక్షణ చర్యలు! 6లో..

పకడ్బందీగా పరీక్షల నిర్వహణ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం పరిధిలో పీజీ మొదటి సెమిస్టర్, ఫార్మసీ 3, 5 సెమిస్టర్, లా కోర్సు 3, 5 సెమిస్టర్ పరీక్షలు కొనసాగుతున్నాయి. ఈ నెల 11న పీజీ, ఫార్మసీ పరీక్షలు మొదలుకాగా, సోమవారం లా పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఏకేయూ పరీక్షల విభాగం అధికారి ప్రొఫెసర్ సోమశేఖర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొత్తం 15 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నాయన్నారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా పటిష్ఠమైన ఏర్పాట్లు చేశామన్నారు. ఒంగోలు నగరంలోని వీవీఎం డిగ్రీ కళాశాలలో జరుగుతున్న లా పరీక్షలకు రిజిస్ట్రార్ బి.హరిబాబు పరిశీలించారు. మార్కాపురం జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాలను కోఆర్డినేటర్ ఆర్.శ్రీనివాస్, సోమశేఖర్ పరిశీలించారు.

నేడు ఉద్యోగ మేళా

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక పాత రిమ్స్ ఉపాధి కల్పన కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు ఇన్‌ఛార్జి జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎస్.పద్మ తెలిపారు. 18 నుంచి 40 ఏళ్ల మధ్య వయసు కలిగి ఉండి, పదో తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, పీజీ విద్యార్హత గలవారు అర్హులన్నారు. ఆసక్తి గలవారు తమ ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని ఆమె ఓ ప్రకటనలో కోరారు.

ఎవరూ చూడట్లేదని కన్నేశారు!

- రూ.కోట్ల విలువైన ఎకరన్నర భూమి కబ్జాకు యత్నం
- అన్యాక్రాంతమవుతున్న సీఆర్పీ నివాసాల స్థలం

ఒంగోలు నగర నడిబొడ్డున రూ.కోట్లు విలువ చేసే స్థలం.. ఏ ప్రభుత్వశాఖ అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో ఆక్రమణదారులు గద్దల్లా వాలిపోయారు. రాత్రికి రాత్రి అక్కడ ఉన్న కంప చెట్లు తొలగించి చదును చేసే ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఇప్పటి వరకు జరిగిన ఆక్రమణల మాదిరి చోద్యం చూస్తారా.. ఖరీదైన స్థలమైనందున అడ్డుకుంటారా.. అనేది ప్రశ్నార్థకంగా మారింది. –ఈనాడు, ఒంగోలు

సీఆర్పీ నివాస సముదాయం వెనుక ఆక్రమణకు గురవుతున్న స్థలం

సీఆర్పీ ఉద్యోగులకు ఏళ్ల కిందట నివాస సముదాయం నిర్మించారు. అవి శిథిలావస్థకు చేరడంతో ఇక్కడెవరూ నివాసం లేక ఖాళీగా ఉంటున్నాయి. దీంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయి. ఇప్పుడు వీటి వెనుక కొండను కబ్జా చేస్తున్నారు. ఇప్పటికే కొండను ఆక్రమించి భారీ భవంతులు నిర్మించారు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కొంతమంది ఉద్యోగుల బంధువులు ఉన్నారు. కొండను చదును చేసి తొలుత రేకుల షెడ్లు వేస్తున్నారు. అనంతరం కాంక్రీటు నిర్మాణాలు చేపడుతున్నారు. వీటికి కుళాయి కనెక్షన్, విద్యుత్తు సర్వీసులు సైతం పొందుతున్నారు. కొంతమంది దొంగ పట్టాలు పుట్టించి బాహాటంగా అమ్మేస్తున్నారు. ఏళ్లుగా అధికార యంత్రాంగం కళ్లు మూసుకుని చోద్యం చూస్తుండడంతో ఆక్రమణలకు అంతే లేకుండా పోయింది.

రాత్రికి రాత్రి చెట్లు కొట్టేసి..

సీఆర్పీ నివాస సముదాయం సమీపంలో పార్కు పక్కన రోడ్డును ఆనుకుని ఉన్న ఏ12, ఏ13, బీ13, బీ14 గృహాల వెనుక రూ.కోట్ల విలువైన స్థలంపై కన్నేశారు. అక్కడంతా చిట్టడవిలా ఉన్న దాంట్లో తొలుత పిచ్చిమొక్కలు తొలగించి అడుగు పెట్టారు. కొద్ది రోజులుగా ఒక్కొక్కటిగా తొలగిస్తూ రెండు రోజుల కిందట చీకటి మాటున భారీ చెట్లను రంపాల సాయంతో కోసేసి తొలగించారు. కంపచెట్లను పూర్తిగా తొలగిపోవడంతో అక్కడ మట్టి తొలగించేందుకు సన్నద్ధమవుతున్నారు. చదును చేయడం పూర్తయితే దాదాపు ఎకరన్నర స్థలం అక్రమార్కుల పరమవుతుంది.

మేల్కొనకుంటే మాయం

నివాస సముదాయం వినియోగంలో లేకపోవడంతో తలుపులు, కిటికీలు, విలువైన ఫర్నీచర్ ఇప్పటికే దొంగల పాలైంది. వీటిని ఆనుకుని ఉన్న స్థలాన్ని ఆక్రమించి ఇళ్ల నిర్మాణం చేపడుతున్నారు. కొద్ది రోజులకు నివాస సముదాయం సైతం కూల్చేసి నిర్మాణాలు చేపట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇక్కడున్న ఓ కళాశాల వైపు రహదారిలో దశాబ్దాల కిందటే స్థలాలు అన్యాక్రాంతం కావడంతో వాటికి దొంగ పత్రాలు పుట్టించి అమ్మకాలు చేపట్టారు. అటువైపు కొండ అంచుభాగం మొత్తం భారీ భవంతులు నిర్మించారు. ఇప్పుడు అధికారులు నివాసం ఉండే కీలకమైన ప్రాంతంలో స్థలాన్ని కబ్జా చేసి ప్లాట్లుగా చేసి అమ్మేసేందుకు పథకం వేశారు. అధికారులు గట్టి చర్యలు తీసుకుంటారా.. లేక ఆమ్యామ్యాలతో చూసీచూడనట్లు వదిలేస్తారా.. అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషయమై రహదారులు, భవనాలశాఖ ఈఈ గోపీనాయక్ మాట్లాడుతూ తక్షణం సిబ్బందిని పంపించి స్థలాన్ని ఎవరు కబ్జా చేయకుండా అడ్డుకుంటామన్నారు. ప్రభుత్వ స్థలంలో ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

కీలక వంతెన... ప్రమాదపుటంచున!

చిత్రంలో కనిపిస్తోంది గుండ్లకమ్మ నదిపై 48 ఏళ్ల కిందట నిర్మించిన వంతెన. ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారింది. తూర్పు, పశ్చిమ ప్రకాశం జిల్లాలను కలిపే ఈ వంతెన పూర్తిగా శిథిలమైతే ప్రత్యామ్నాయమెలాగన్న ప్రశ్న అటు ప్రజలు, ఇటు అధికారులను వేధిస్తోంది. దశాబ్ద కాలం కిందట తిమ్మాయపాలెం వైపు ఖానాల మధ్య స్లాబు కుంగిపోవడంతో రెండు నెలల పాటు వంతెనపై రాకపోకలు నిలిచిపోయాయి. అనంతరం నిపుణులు పరిశీలించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన అనంతరం రాకపోకలు జరుగుతున్నాయి. ప్రధానంగా రాయలసీమ రైతులు తమ పంట ఉత్పత్తులను అమ్ముకునేందుకు విజయవాడ వెళ్లాలంటే ఈ వంతెన ఎంతో కీలకం. శ్రీశైలం, మంత్రాలయం, బెంగళూరు, బళ్లారి తదితర దూరప్రాంతాలకు ఈ వంతెన మీదుగా రాకపోకలు సాగించాలి. ఈ విషయమై రహదారులు, భవనాలశాఖ ఏఈ శివన్నారాయణ మాట్లాడుతూ కొత్త వంతెన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. నిధులు మంజూరైన అనంతరం అంచనాలు రూపొందించి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, అద్దంకి

మురిసిన మడనూరు

మహాశివరాత్రి సందర్భంగా కొత్తపట్నం మండలం మడనూరులోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం స్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకలకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఉత్సవమూర్తులను ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. –న్యూస్‌టుడే, కొత్తపట్నం

పరవశించిన త్రిపురాంతకం

మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం వేకువజామున వరకు త్రిపురాంతకేశ్వరుని కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం మేళతాళాలతో ఉత్సవమూర్తులను ఆలయం చుట్టూ ఘనంగా ఊరేగించారు. ఈ సందర్భంగా నిర్వహించిన నృత్య, సాంస్కృతిక, కోలాట ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆలయ ఈవో డి.అనిల్ కుమార్, ఉత్సవాల ఛైర్మన్ ఎం.శ్రీనివాసరెడ్డి ఏర్పాట్లు పర్యవేక్షించారు. –న్యూస్‌టుడే, త్రిపురాంతకం గ్రామీణం

సముద్రంలోకి వదిలేస్తున్న రొయ్యలు, చేపల చెరువుల వ్యర్థాలు

తాబేళ్ల మరణమృదంగం

జిల్లాలోని సముద్ర తీరం వెంబడి వందలాది తాబేళ్లు మృత్యువాత పడుతున్నాయి. తమ సంతానోత్పత్తికి తీరం వెంబడి గుడ్లు పెట్టడానికి వచ్చిన తాబేళ్లు కాలుష్యం, ప్రమాదాల బారిన పడుతున్నాయి. కొత్తపట్నం, ఒంగోలు, ఉలవపాడు సముద్ర తీరాల్లో వందలాది చేపలు, రొయ్యల చెరువుల నుంచి వచ్చే కాలుష్య వ్యర్థాలను నేరుగా సముద్రంలోకి వదిలేస్తున్నారు. వీటి ధాటికి తాబేళ్ల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. –ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, కొత్తపట్నం

మృత్యువాత పడిన తాబేళ్లు

పండగ.. మార్చేనా పాకల తలరాత?

- అట్టహాసంగా ముగిసిన బీచ్ ఫెస్టివల్
- వసతులతోనే జిల్లా పర్యాటకం ప్రకాశం

జిల్లాలో సముద్ర తీర ప్రాంతం 70 కిలోమీటర్ల వరకు ఉన్నా ఉల్లాసంగా గడపటానికి పర్యాటకులు పొరుగు సముద్రతీరాలకు పోవాల్సిందే. జిల్లాలోని పాకల సముద్ర తీరానికి చేరుకునేందుకు సరైన మార్గం లేకపోవడంతో అవస్థలు తప్పడం లేదు. కనీసం మరుగుదొడ్లు వంటివి లేకపోవడంతో అటువైపు వెళ్లేందుకు సందర్శకులు జంకుతున్నారు. పాకల ఖ్యాతి చాటేలా ఇటీవల బీచ్ ఫెస్టివల్ నిర్వహించిన నేపథ్యంలో ఇకనైనా వసతులు సమకూర్చుతారని స్థానికులు ఆశిస్తున్నారు. –ఈనాడు, ఒంగోలు

పాకలలో నిర్మించిన విశ్రాంతి భవనం

జిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పాకల కేంద్రంగా నిర్వహించిన బీచ్ ఫెస్టివల్‌కు అనూహ్య స్పందన వచ్చింది. అంచనాకు మించి జనం రావడం, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో పని చేసి పండగను విజయవంతం చేశారు. పండగ ముగిసింది. పాకల పరిస్థితి ఏంటనే దానిపై చర్చ నడుస్తోంది. తీర పర్యాటకంపై గొప్పగా ప్రచారం నిర్వహించారు. సౌకర్యాల కల్పన మాటేంటి అన్న ప్రశ్న ఉదయిస్తోంది. పండగ విజయవంతమైన నేపథ్యంలో పాకల రూపురేఖలు మార్చేస్తామని మంత్రి ప్రకటించారు. ఆచరణాత్మకంగా అవి ఎంత వరకు సఫలీకృతమవుతాయోనని చర్చించుకుంటున్నారు.

నిలువు నీడ కరవాయె

బీచ్‌లో తలదాచుకునేందుకు కనీసం షెల్టర్లు వంటివి లేవు. 2014-19 మధ్య తెదేపా హయాంలో రూ.4 కోట్లతో విశ్రాంతి భవనం, సిమెంట్ రోడ్డు, దీపాలు అమర్చారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో సౌకర్యాల కల్పన ఊసేలేదు. మరుగుదొడ్లు అందుబాటులో లేవు. మహిళలు సముద్ర స్నానాలు చేసినప్పుడు దుస్తులు మార్చుకునేందుకు గదులు లేవు. కొత్తపట్నం బీచ్‌లోనూ వసతులు లేవు. జనం సౌకర్యాలు కల్పిస్తే, పర్యాటకుల తాకిడి మన జిల్లాకూ పెరిగే అవకాశం ఉంది.

దృష్టి సారిస్తే అవకాశాలు ఎన్నో..

జాతీయ రహదారులు చెంతనే ఉండడం, సింగరాయకొండ, మాలకొండ దేవాలయాలకు వచ్చేవారు పెద్దసంఖ్యలో ఉండడం.. జిల్లాలోని బీచ్‌లకు వచ్చే అవకాశం ఉన్నందున ఇక్కడ ప్రభుత్వపరంగా గానీ, ప్రైవేటు రంగంలో గానీ రిసార్ట్స్ సౌకర్యం కల్పించాల్సి ఉంది. పక్కనున్న చీరాలలో శని, ఆదివారాల్లో రిసార్ట్స్ కిక్కిరిసిపోవడంతో చీరాల పట్టణంలోని హోటళ్లలో బస చేస్తున్నారు. ఇక్కడ వసతులు సమకూరిస్తే దూర ప్రాంతాల నుంచి వచ్చేవారు ఇక్కడకు వచ్చే అవకాశం ఉంటుంది.

చేరడమే సాహసం

సింగరాయకొండ నుంచి పాకల బీచ్‌కు చేరుకోవాలంటే 8 కిలోమీటర్ల గుంతల మార్గంలో వెళ్లాల్సి వస్తోంది. ఇటీవల బీచ్ పండగకు వచ్చే వారు శని, ఆదివారాల్లో సాయంత్రం ఆరు గంటలకు సింగరాయకొండ చేరుకుంటే అక్కడి నుంచి పాకల రావడానికి రెండున్నర గంటల సమయం పట్టింది. ఇరుకు మార్గం, ఆపై రహదారి సరిగా లేకపోవడంతో ఇబ్బందులు తప్పలేదు. రెండు వరుసల రహదారి నిర్మిస్తామని పాలకులు ప్రకటించారు. కనీసం రహదారి అంచులు బాగు చేసి మరమ్మతులు చేస్తే అవస్థలు తప్పుతాయి.

అనధికార లేఅవుట్లపై కొరడా

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నోటీసులిచ్చినా స్పందించని అనధికారిక లేఅవుట్లపై ఒంగోలు నగరపాలక సంస్థ అధికారులు కొరడా ఝుళిపించారు. మూడో పర్యాయం హద్దురాళ్లు తొలగించే చర్యలు చేపట్టారు. ఒంగోలు నగరంలో అనధికారిక లేఅవుట్లు 194 ఉండగా, వాటిలో 4 వేల ప్లాట్లు ఉన్నట్లు అంచనా. వీరందరికీ టౌన్‌ప్లానింగ్ అధికారులు నోటీసులు జారీ చేశారు. నిర్ణీత గడువులోగా రుసుం చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలని సూచించారు. ఇప్పటివరకు 250 మంది మాత్రమే ప్లాట్లు క్రమబద్ధీకరించుకున్నారు. దరఖాస్తు చేయని వారి లేఅవుట్లలో హద్దురాళ్లు తొలగించాలని, క్రయవిక్రయాలు జరపకుండా రిజిస్ట్రేషన్ కార్యాలయానికి సమాచారం పంపాలని కమిషనర్ కె.వెంకటేశ్వరరావు సిబ్బందిని ఆదేశించారు. దీంతో సోమవారం పోతురాజు పాలెం, కొప్పోలు రోడ్డులో అనధికారిక లేఅవుట్లలో వేసిన హద్దురాళ్లను జేసీబీ సాయంతో తొలగించారు.

విజయవాడ-హుబ్లీ ఎక్స్‌ప్రెస్‌కు ఎల్‌హెచ్‌బీ బోగీలు

విజయవాడ రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: విజయవాడ-హుబ్లీ మధ్య నడిచే రైలు 17329/17330 ఎక్స్‌ప్రెస్‌కు అత్యాధునిక లింక్ హాఫ్‌మన్ బుష్ (ఎల్‌హెచ్‌బీ) బోగీలతో సోమవారం నుంచి నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు తెలిపారు. రెండు సెకండ్ ఏసీ బోగీలు, మూడు థర్డ్ ఏసీ, 7 స్లీపర్, మూడు జనరల్, లగేజీ, దివ్యాంగులు, పవర్‌కార్‌తో కలిపి మొత్తం 16 బోగీలతో నడుస్తుందని చెప్పారు. సెకెండ్ ఏసీలో 52 బెర్తులు, థర్డ్ ఏసీలో 72 బెర్తులు, స్లీపర్‌లో 78 బెర్తులు ఉంటాయన్నారు. కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఎల్‌హెచ్‌బీ బోగీల్లో 72 బెర్తులు అదనంగా ఉంటాయన్నారు.

చప్టానే మూసేశారు

చిత్రంలో కనిపిస్తోంది కనిగిరి పురపాలక సంఘం పరిధిలోని టకారిపాలెం సమీపంలో జాతీయ రహదారిపై నిర్మించిన చప్టా. దీనిని కొంతమంది స్థిరాస్తి వ్యాపారులు పూడ్చేయడంతో మురుగు, వర్షపునీరు పారేందుకు వీల్లేకుండాపోయింది. తమ వెంచర్లలోకి వృథా నీరు చొరబడకుండా ఎన్నో ఏళ్లుగా ఉన్న చప్టాను మూసేయడంతో ఎక్కడికక్కడే మురుగునీరు నిలిచిపోతోందని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి పూడ్చేసిన చప్టాను వినియోగంలోకి తీసుకురావాలని వారంతా కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కనిగిరి

శనగ కొనుగోలుకు ఎదురుచూపులు

కంభం, న్యూస్‌టుడే: ఉమ్మడి ప్రకాశం జిల్లాలో శనగ సాధారణ సాగు విస్తీర్ణం 1.10 లక్షల ఎకరాలు కాగా, ఈ ఏడాది 50 వేల ఎకరాల్లోపే సాగైంది. గతేడాది క్వింటాకు ప్రభుత్వం రూ.5,650 మద్దతు ధర ప్రకటించగా, ఈ ఏడాది రూ.5,875గా ఉండే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం బయట మార్కెట్‌లో రూ.5,200కు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. ఇళ్లల్లో నిల్వలు ఉంచుకోలేక ప్రైవేటు వ్యాపారులకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సి వస్తుండడంతో తీవ్రంగా నష్టపోతున్నారు. మరోపక్క మార్కాపురం జిల్లాలో ఇప్పటికే పంట చేతికొస్తుండగా, ప్రకాశం జిల్లాలో మార్చి నాటికి చేతికొచ్చే అవకాశముందని, దీంతో అధికారులు కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో జాప్యం చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఈ విషయమై మార్క్‌ఫెడ్ మేనేజర్ హరికృష్ణ మాట్లాడుతూ మరో పది రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు పంట ఉత్పత్తులు ఆరబొట్టుకుని నిల్వ చేసుకుంటే త్వరలోనే కొనుగోళ్లు ప్రారంభిస్తామని వివరించారు.

శనగలను బస్తాల్లో నింపుతున్న రైతులు

ఆనంద ఆదివారం!

- 22 నుంచి పట్టణ ప్రాంతాల్లో 'హ్యాపీ సండే'

ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి పడుకునే వరకు ఒత్తిడితో మనిషి జీవితం యాంత్రికంగా మారింది. దీంతో ఆనందానికి దూరమవ్వడమే కాకుండా చిన్న వయసులోనే రక్తపోటు, మధుమేహం తదితర వ్యాధుల బారిన పడుతున్నారు. వీటి నుంచి ఉపశమనం పొందేందుకు ఆదివారం ఆనందమయంగా ఉంచాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం సముద్ర తీర ప్రాంతాల్లో 'బీచ్ ఫెస్టివల్' నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా ఈ నెల 14, 15వ తేదీల్లో సింగరాయకొండ మండలం పాకలలో ఘనంగా నిర్వహించారు. నగర, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు ఆరోగ్యం..ఆహ్లాదం అందించే ఉద్దేశంతో తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 22వ తేదీ నుంచి 'హ్యాపీ సండే' కార్యక్రమం అమలుకు శ్రీకారం చుట్టింది. –న్యూస్‌టుడే, కలెక్టరేట్

పాకల బీచ్ ఫెస్టివల్‌లో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని నగర, పట్టణాల్లోని కుటుంబాలు

ఒంగోలు	84,706
అద్దంకి	12,830
కందుకూరు	19,974
దర్శి	11,144
చీమకుర్తి	9,664
గిద్దలూరు	12,914
కనిగిరి	14,789
మార్కాపురం	22,351

ఆరోగ్యానికి పెద్దపీట

'ఆనంద ఆదివారం'తో ఆరోగ్యానికి పెద్దపీట వేయనున్నారు. ప్రధానంగా ఆహ్లాదం, ఆనందం, ఆరోగ్యానికి చోటు కల్పించాలి. యోగా, ధ్యానం, నడక, సైక్లింగ్ తదితర కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తారు. ఆటలు, కథలు, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించి ప్రోత్సహించాలి. ప్రజలందరినీ భాగస్వాములను చేయడంతో పాటు వారిలో సామాజిక స్పృహ నింపేవిధంగా మొక్కలు నాటడం, వీధులను శుభ్రం చేయడం, పర్యావరణ పరిరణ పనులు చేపట్టాలి. సంగీతం, నృత్యం, కళా ప్రదర్శనలకు అవకాశం కల్పిస్తారు.

ప్రతి నెలా 2, 4 ఆదివారాల్లో..

2024-19 మధ్య అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో 'హ్యాపీ సండే' కార్యక్రమం అమలు చేసింది. అప్పట్లో ప్రతి ఆదివారం ఓ ప్రాంతంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేవారు. 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం కార్యక్రమాన్ని అటకెక్కించింది. ప్రస్తుతం కార్యక్రమం పునరుద్ధరణతో చిన్నారులు, యువత, మహిళలు, వయోవృద్ధులకు ఉపయుక్తంగా ఉండే కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 'హ్యాపీ సండే'లో పాల్గొనేవారికి ఎలాంటి ప్రవేశ రుసుము ఉండదు. ప్రతి నెలా 2, 4 ఆదివారాల్లో ఉదయం 6 గంటల నుంచి 10 గంటల మధ్య ఏర్పాటు చేయాలి. ఇందుకు అనువైన కూడళ్లు, కళావేదికలు, పార్కులు తదితర ప్రదేశాలు ఎంపిక చేసుకోవాలి. అవసరమైతే సామాజిక, సంక్షేమ సంఘాలు, వాలంటీర్ల సాయం తీసుకోవాలి. స్థానిక పరిస్థితుల ఆధారంగా నిర్వహణ వేళల్లో మార్పులు చేసుకోవచ్చు.

అంత్యక్రియలు

ప్రముఖ న్యాయవాది,
కార్మిక వర్గపోరాట యోధులు
ధార్మిక సేవాతత్పరులు
శ్రీ ముదివర్తి రాఘవరావు గారు
తేది: 16-2-2026 సోమవారం
స్వర్గస్తులైనారని
తెలియజేయుటకు చింతిస్తున్నాము.
వారి పవిత్ర ఆత్మకు శాంతి
చేకూర్చమని భగవంతుని
ప్రార్థిస్తూ...

అంత్యక్రియలు:
తేది: 17-2-2026
మంగళవారం
మధ్యాహ్నం
12.00 గం॥లకు
ఒంగోలు
సీతారాంపురంలోని
మా స్వగృహము నుండి
అంతిమ యాత్ర
బయలుదేరును.
కావున
తెలియజేయడమైనది.

కీ॥శే॥ ముదివర్తి రాఘవరావు గారు
అడ్వకేట్
మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఒంగోలు
మాజీ గవర్నమెంట్ ప్లీడర్
మాజీ విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ వైస్‌ఛైర్మన్
జననం: 16-10-1951 మరణం: 16-2-2026

ఇట్లు: కుటుంబ సభ్యులు

(c) eenadu

జీవన ధ్రువపత్రం సమర్పణకు వేళాయె..

❖ నెలాఖరులోగా అందించకుంటే ఇబ్బంది

న్యూస్‌టుడే, అద్దంకి, దర్శి :

ఉద్యోగ విరమణ పొంది, పింఛన్ పొందుతున్న రాష్ట్రప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులు అప్రమత్తం కావాల్సిన తరుణమిది. వారు ఈ నెలాఖరులోగా జీవన ధ్రువపత్రాలు ఉపఖజానా కార్యాలయంలో అందించకుంటే పింఛన్ నిలిచిపోయే ప్రమాదముందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే వివిధ ప్రాంతాల్లో ఉంటున్న, మంచానికే పరిమితమై బయటకు రాలేని పింఛనుదారులు 'జీవన్ ప్రమాణ్' యాప్ ఉపయోగించి లబ్ధి పొందే అవకాశముంది. జిల్లాలోని నాలుగు ఉప

అద్దంకి ఉపఖజానా కార్యాలయం వద్ద వేలిముద్రలు వేస్తున్న పింఛనుదారులు

ఖజానా కార్యాలయాల్లో జీవన ధ్రువపత్రాలు రెన్యువల్ కానివారు ఎక్కువగానే ఉన్నారు.

కేంద్రం	పింఛనుదారులు	పునరుద్ధరించినవి	రెన్యువల్ కానివి	శాతం
అద్దంకి	1035	772	263	75
కందుకూరు	2004	1600	404	80
ఒంగోలు	8156	6635	1521	81.3
దర్శి	1078	845	233	78.3
మొత్తం	12,273	9,852	2,421	80

అధికారుల దృష్టికి తీసుకురావాలి

మంచానికి పరిమితమైన పింఛనుదారులు. ఆ విషయాన్ని తమ దృష్టికి తీసుకొస్తే సిబ్బంది ద్వారా ధ్రువీకరించుకుని వేలిముద్ర సేకరిస్తాం. బయటకు రాలేని వారిని వీడియోకాల్ ద్వారా గుర్తించే వీలు కలుగుతుంది.

– అబ్దుల్ ఖాదర్, అద్దంకి ఉపఖజానాధికారి

తాళిబొట్టును ప్రదర్శిస్తున్న అర్చకస్వాములు

కనుల పండువగా శ్రీవారి కల్యాణం

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ శివారులో గుండికానదీ తీరాన జంకె రామిరెడ్డి కాలనీలో వెలసిన శ్రీలక్ష్మీ పద్మావతీ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం మాస కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రమైన శ్రవణానక్షత్రం సందర్భంగా కనులపండువగా నిర్వహించిన కల్యాణ క్రతువులో దంపతులు, శ్రీవారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆలయ అధ్యక్ష కార్యదర్శులు చక్కా మాలకొండ నరసింహారావు, ఊటుకూరి రామకృష్ణలు తెలిపారు.

ఏటా బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తాం

మాట్లాడుతున్న మారిటైం బోర్డు ఛైర్మన్ సత్యనారాయణ, పక్కన ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఏటా పాకల బీచ్ ఫెస్టివల్ నిర్వహించనున్నట్లు రాష్ట్ర మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ తెలిపారు. స్థానిక నెల్లూరు బస్టాండ్‌లోని క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాకల బీచ్‌ను అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఫెస్టివల్ నిర్వహించినట్లు తెలిపారు. రెండు రోజులపాటు జరిగిన వేడుకకు రూ.2.50 లక్షల మంది హాజరైనట్లు వివరించారు. ఏడాది లోపు జాతీయ రహదారి నుంచి పాకల బీచ్‌కి రోడ్డును విస్తరించడంతోపాటు, ఎకో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు జిల్లా ప్రజాప్రతినిధులతోపాటు, కలెక్టర్, ఎస్పీ, జిల్లా అధికార యంత్రాంగం, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ, పాకల బీచ్ ఫెస్టివల్‌కు మంచి స్పందన వచ్చిందన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఏ కార్యక్రమం ఏర్పాటు చేసినా సమష్టి కృషితో విజయవంతం చేయనున్నట్లు తెలిపారు.

❖ సమష్టికృషితోనే విజయవంతం: ఎస్పీ

ఒంగోలు నేరవిభాగం: జిల్లా ప్రజలు ఇచ్చిన సహకారం, పోలీసు అధికారులు, సిబ్బంది నిరంతర కృషి కారణంగానే పాకల బీచ్ ఫెస్టివల్ విజయవంతమైందని జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు తెలిపారు. అన్నారు. భద్రతా ఏర్పాట్లలో భాగంగా డ్రోన్, సీసీ కెమెరాలతో పాటు ప్రత్యేక కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేసి తక్షణ స్పందన బృందాలను సిద్ధంగా ఉంచామని పేర్కొన్నారు. అన్ని విభాగాల సమష్టికృషితోనే ఈ వేడుక సజావుగా నిర్వహించామని తెలిపారు.

ఈగ వదిలితేనే.. కాయ దక్కేది!

జామ తోటలకు ప్రధానంగా పండు ఈగ, కాయ తొలుచు పురుగు, తుప్పు తెగులు ఆశిస్తాయి. వీటి నివారణకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఒంగోలు డివిజన్ ఉద్యాన శాఖ అధికారిణి సంధ్య వివరించారు. –న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు

జామతోటను పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారిణి సంధ్య

మీ కోసం

▸ **పండు ఈగ..:** కాయలు పక్వానికి రాగానే పండు ఈగ ఉద్ధృతి ఎక్కువగా ఉంటుంది. ఇవి ఆశించిన కాయలను తోటల నుంచి ఏరి నాశనం చేయాలి. పిందె దశ దాటిన నాటి నుంచి మిథైల్ యూజినాల్ ఎరలను 6-8 చొప్పున ఎకరానికి అమర్చాలి. ఈ ఎరలను రైతులు స్వయంగా తక్కువ ఖర్చుతో తయారు చేసుకోవచ్చు. మిథైల్ యూజినాల్ 2 మి.లీ, మలాథియాన్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి ఈ ద్రావణంలో నానబెట్టి చిన్న చిన్న ప్లైవుడ్ ముక్కలను ప్లాస్టిక్ సీసాల్లో పెట్టి తోటల్లో అమర్చుకోవాలి. ఇంకా ఈగ ఉద్ధృతి ఉంటే.. లీటరు నీటికి 100 గ్రా, బెల్లం లేదా పులిసిన గంజి, 5 మి.లీ మలాథియాన్ కలిపి మట్టి పాత్రలో పోసి తోటల్లో అమర్చాలి.

▸ **కాయ తొలుచు పురుగు..:** జామలో రెండు రకాల కాయ తొలుచు పురుగులు ఆశించి నష్టాన్ని కలుగజేస్తాయి. రెక్కల పురుగులు గుడ్లను పూత, పిందెలపై పెడతాయి. లార్వాలు కాయ లోపలికి తొలుచుకొనిపోయి గుజ్జును తింటాయి. నివారణకు పూత దశలో ఉన్నప్పుడే 5% వేపగింజల కషాయం లేదా వేపనూనె 5 మి.లీ లీటరు నీటిలో లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ లేదా ఎసిఫేట్ 1.5 గ్రా, లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. పురుగు ఆశించిన కాయలను ఏరి నాశనం చేయాలి.

▸ **తుప్పు తెగులు:** జామ ఆకులపై మచ్చలు, అడుగు భాగంలో చిన్న చిన్న తుప్పు రంగులో పొక్కులు కనిపిస్తాయి. తీవ్రత ఎక్కువగా ఉంటే పండ్లు గట్టిపడటం లేదా పగిలిపోవడం జరుగుతుంది. ఆకులు పసుపు రంగులోకి మారి రాలిపోయి చెట్లు బలహీనపడతాయి. నివారణకు కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. పొడిని ఒక లీటరు నీటిలో కలిపి చెట్టంతా తడిసేలా పిచికారీ చేయాలి. మ్యాంకోజెబ్ 2.5 గ్రా. పొడిని లీటరు నీటిలో లేదా ప్రొపికోనజోల్ 1 మి.లీ లీటర్ నీటికి కలుపుకొని చెట్టు ఆకుల తడిసేలా పిచికారీ చేయాలి.

కొద్దిపాటి సస్యరక్షణ చర్యలు తీసుకుంటే తీగ జాతి కూరగాయల్లో మేలైన దిగుబడులు సాధించవచ్చని జిల్లా ఉద్యాన శాఖ అధికారి గోపీచంద్ తెలిపారు. –న్యూస్‌టుడే, కంభం

బీర పంటను పరిశీలిస్తున్న ఉద్యాన శాఖ అధికారులు గోపీచంద్, శ్వేత

తీగ జాతులు.. ఇవీ సస్య రక్షణ చర్యలు!

▸ **బూజు తెగులు..:** దీని వల్ల ఆకులు పండుబారి ఎండిపోతాయి. నివారణకు మాంకోజెబ్, మెటలాక్సిల్ కలిపిన మందును 2 గ్రా. లీటర్ నీటికి లేదా డైమిథో మార్ఫ్, మాంకోజెబ్ మందును 1.5 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

▸ **బూడిద తెగులు..:** ఆకుల పైభాగాన తెలుపు లేదా బూడిదరంగులో చిన్న మచ్చలు ఏర్పడి తర్వాత తెల్లని పొడివంటి (బూడిద) పదార్థం ఏర్పడుతుంది. ఆకులు పండుబారి ఎండిపోతాయి. నివారణకు ట్రైడిమార్ఫ్ 1 మి.లీ. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

▸ **వేరుకుళ్లు..:** దీన్ని ఎండుతెగులు అంటారు. తెగులు సోకిన తీగలు వడలిపోయి ఎండిపోతాయి. నివారణకు బోర్డోమిశ్రమం 1 శాతం లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును లీటర్ నీటికి 3 గ్రా. చొప్పున కలిపిన ద్రావణాన్ని మొక్క మొదలు చుట్టూ నేల తడిసేలా పది రోజుల వ్యవధిలో 2 నుంచి 3 సార్లు పోయాలి.

▸ **పొట్ట ఆకు పురుగు..:** గొంగళి పురుగులు పంట పెరుగుదల దశ, పూత దశలో ఆకులను కొరికి తింటాయి. నివారణకు థయోడికార్బ్ 1 గ్రా. లేదా ఇమామెక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రా. లేదా నొవల్యూరాన్ 1 మి.లీ. లీటర్ నీటికి కలిపి పూతకు ముందు దశలో చల్లాలి.

▸ **పండుఈగ ..:** పూత దశలో తల్లి ఈగలు పువ్వులపై గుడ్లు పెడతాయి. ఇవి పూత, పిందెల్లోకి చేరి కాయలను తిని నష్టపరుస్తాయి. నివారణకు పూత, పిందె దశలో మాలాథియాన్ 2 మి.లీ. లీటర్ నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి. 100 మి.లీ. మలాథియాన్, 100 గ్రా. చక్కెర లేదా బెల్లం పాకం లీటర్ నీటిలో కలిపి మట్టి ప్రమిదల్లో పోసి పొలంలో అక్కడక్కడ పెట్టాలి. ఇది విషపు ఎరగా పనిచేస్తుంది. ఎకరాకు రెండు పండు ఈగ లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేసుకొని పురుగు ఉద్ధృతిని తెలుసుకొని సస్యరక్షణ చర్యలు చేపట్టాలి.

రైతేరాజు

కరివేపాకు సాగు.. లాభాలు బాగు

సంప్రదాయ పంటలతో నష్టాలను చవిచూసి కరివేపాకు సాగు వైపు మళ్లి లాభాలు ఆర్జిస్తున్నారు బేస్తవారపేట మండలం ఒందుట్లకు చెందిన తోట లక్ష్మీనరసింహారావు. బేస్తవారపేట ఎమ్మార్వో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా చిరుద్యోగం చేస్తూనే వ్యవసాయంపై మక్కువతో తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలంపాటు దిగుబడిని ఇచ్చే కరివేపాకు పంటపై దృష్టి పెట్టారు. ఆయన అనుసరించిన విధానాలు, ఇతర వివరాలను తెలుసుకుందామిప్పుడు

'సుమారు ఎకరం పొలాన్ని దున్నించి సాగుకు వీలుగా సిద్ధం చేశాం. గుంటూరు జిల్లా పెద్ద వడ్లపూడి నుంచి కిలో రూ.120 చొప్పున 100 కిలోలు విత్తనాలను కొనుగోలు చేసి తెప్పించి నాటించాం. దానికంటే ముందు 20 బస్తాల వర్మీ కంపోస్టు, పశువుల ఎరువు, కాంప్లెక్స్ ఎరువులను పొలంలో వేశాం. మొక్కలకు నీటి తడులు అందించేందుకు రూ.10 వేలు వెచ్చించి డ్రిప్ పైపులు ఏర్పాటు చేశాం. నాటిన ఆరు నెలలకు మొదటి కోత ప్రారంభమైంది. ఏడాదికి నాలుగు కోతలు తీస్తున్నాం. ఒక్కో కోతకు మూడు టన్నుల మేర పంట చేతికొస్తోంది. ప్రస్తుతం కరివేపాకు టన్ను రూ.20 వేలకు పైనే ధర పలుకుతోంది. సేద్యం, ఎరువులు, కూలీలకు రూ. 1.లక్ష మేర పెట్టుబడి అయింది. ఖర్చులన్నీపోను, ఏటా రూ.80 వేలకు పైగా ఆదాయం సమకూరుతోంది.' అని లక్ష్మీనరసింహారావు తెలిపారు. –న్యూస్‌టుడే, బేస్తవారపేట

సమస్య • పరిష్కారం

▸ **సమస్య:** మా పశువుకు తరచూ కడుపు ఉబ్బరంగా ఉంటుంది. కారణం ఏమిటి ? ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలి.

– రమణయ్య, కంభం

▸ **సమాధానం :** పశువుకు రోజూ పులిసిన లేదా వండిన ఆహారం (అన్నం) పెట్టడంతో కడుపు ఉబ్బరం తరచూ వస్తుంది. కడుపు ఉబ్బరం వచ్చిన వెంటనే మంచినూనె లేదా శొంఠి నీళ్లను నిదానంగా తాపాలి.

యోగానంద ప్రసాద్, పశువైద్యశాఖ ఏడీ, కంభం

▸ **సమస్య:** మా పొట్టేలు పిల్లలు బరువు పెరిగేందుకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి.?

– శ్రీనివాసులు, కందులాపురం

▸ **సమాధానం :** పొట్టేలు పిల్లలు బరువు పెరిగేందుకు ప్రత్యేక ఆహారం అవసరం. వీటిని 3 నెలల వయసులోనే తల్లి నుంచి వేరు చేసి రోజుకు 100 నుంచి 150 గ్రాముల మిశ్రమ దాణా 9 నెలలు ఇస్తూ పాక్షిక సాంద్రత పద్ధతిలో ధాన్యపు జాతి పశు గ్రాసాలు, జనుము వంటి గ్రాసాలతో మేపాలి.

–న్యూస్‌టుడే, బేస్తవారపేట గ్రామీణం

Paper Publication (Substituted Service)
FORM NO.14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.
DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)
RC/302/2023 09.02.2026
UCO Bank, Near Addanki Bus Stand, Ongole, Prakasam District.
Versus
M/s Pearls Line
To,
(CD-1) M/s Pearls Line, Rep. by its Prop. Ms. Alluri Jagruthi, D/o Sri. Sudhakar Rao, Flat No.303, 3rd Floor, Quality Residency, Rajiv Nagar, Near VIP Marg, Ongole, Prakasam District-523001.
1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Visakhapatnam in OA/36/2021 an amount of Rs.29,78,274.58 Ps. (Rupees Twenty Nine Lakhs Seventy Eight Thousand Two Hundred seventy Four and Fifty Eight Paise Only) along with pendentellite and future interest @ 10.55% p.a compounded with monthly rests from the date of application i.e. 19.01.2021 till realization / date of payment and the costs become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. In addition to the sum aforesaid you will be liable to pay :
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
5. Attention is invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:
16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16(2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.
(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 09th February, 2026)
(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

Paper Publication (Substituted Service)
FORM NO.14 [See Regulation 33(2)]
OFFICE OF THE RECOVERY OFFICER-I
DEBTS RECOVERY TRIBUNAL
(Department of Financial Services, Ministry of Finance, Government of India)
31-31-21, Narayana Bhavanam, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020.
DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)
RC/626/2024 04.02.2026
UCO Bank, Ongole Branch, Prakasam District.
Versus
M/s Apple Ice Industry & others
To,
(CD-1) M/s Apple Ice Industry, Rep. by its Prop. Ms. Dasari Kalyani, R/o S.No.591/2, Alluru Village, Kothapatnam Mandal, Prakasam District.
1. This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, Debts Recovery Tribunal Visakhapatnam in OA/1111/2019 an amount of Rs.29,93,742/- (Rupees Twenty Nine Lakhs Ninety Three Thousand seven Hundred and Forty Two Only) minus Rs.11,57,000/- (as per Part Satisfaction recorded on 27.05.2024) along with pendentellite and future interest @ 12.20% p.a compounded with monthly rests from the date of application i.e. 29.11.2019 till realization / date of payment and the costs become due against you (Jointly and severally/ Fully/Limited).
2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.
3. You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing.
4. In addition to the sum aforesaid you will be liable to pay :
(a) such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings.
(b) all costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount.
5. Attention is invited to Rule 16 of the Second Schedule to the Income Tax Act, 1961 which is reproduced below:
16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any Civil Court issue any process against such property in execution of a decree for the payment of money.
16(2) Where an attachment has been made under this Schedule, any private transfer or delivery of the property attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment.
(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 04th February, 2026)
(Avasarala Anil) Recovery Officer
Debts Recovery Tribunal, Visakhapatnam

వాణిజ్య ఒప్పందంతో వ్యవసాయ రంగానికి నష్టం

మాట్లాడుతున్న రమాదేవి

ఒంగోలు గ్రామీణం: ఇండో-అమెరికా ఒప్పందాలు రైతాంగానికి చేటు అని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యురాలు డి.రమాదేవి విమర్శించారు. స్థానిక సుందరయ్య భవన్‌లో సోమవారం సీపీఎం జిల్లా కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. దేశ ప్రయోజనాలను ప్రధాని నరేంద్ర మోదీ కార్పొరేట్ శక్తులు, పరాయి దేశాల చేతుల్లోకి అప్పగించే విధంగా పాలన కొనసాగుతోందని ఆరోపించారు. పత్తి రైతులు, ఎగుమతిదారుల ప్రయోజనాలను పరిరక్షించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇండో-అమెరికా వాణిజ్య ఒప్పందాలు దేశీయ వ్యవసాయాన్ని బలహీనపరుస్తాయని, భవిష్యత్తులో పంటల మార్కెట్ కోసం విదేశాలపై ఆధారపడే పరిస్థితి ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ మాబు, నాయకులు సయ్యద్ హనీఫ్, జీవీ.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

ఒంగోలు నగరం: జిల్లా వ్యాప్తంగా మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినం సందర్భంగా మాత్రల పంపిణీ చేయనున్నట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ డి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఏర్పాట్లపై సోమవారం సంబంధిత అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఏడాది నుంచి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ అల్బెండజోల్ మాత్రలు అందించనున్నట్లు తెలిపారు. ఏఎన్ఎంల సమక్షంలో పిల్లలచేత మింగిస్తారన్నారు. రెండేళ్ల లోపు పిల్లలకు అరమాత్ర నీళ్లలో కరిగించి మింగించాలన్నారు. ఇప్పటికే పాఠశాలలకు మాత్రలు పంపిణీ చేశామన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమం కొనసాగుతుందని, మాత్రలు మింగించాక ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు. బాల స్వాస్థ్య కార్యక్రమ అధికారి డాక్టర్ భగీరథి పాల్గొన్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి బీమా చెక్కు అందజేత

నిరీక్షణబాబు భార్య రత్నకుమారికి చెక్కు అందిస్తున్న ఎస్పీ హర్షవర్ధన్‌రాజు

ఒంగోలు: పోలీసు శాఖలో పనిచేస్తూ ప్రమాదవశాత్తూ మృతి చెందిన ఆర్మ్‌డ్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ ఎం.నిరీక్షణబాబు కుటుంబానికి గ్రూప్ పర్సనల్ యాక్సిడెంటల్ ఇన్స్యూరెన్స్ చెక్కును జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు సోమవారం అందజేశారు. 2025 నవంబర్ ఒకటో తేదీన జరిగిన ప్రమాదంలో నిరీక్షణబాబు మృతి చెందారు. ఆయన సతీమణి రత్నకుమారికి రూ.20.37 లక్షల చెక్కును ఎస్పీ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుశాఖలో అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ ప్రమాదవశాత్తూ మృతిచెందటం బాధాకరమన్నారు. శాఖాపరంగా అందాల్సిన ఇతర ప్రయోజనాలు త్వరలో అందేలా చూస్తామని, ఆయన కుటుంబసభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

కోచింగ్ సెంటర్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి



రోడ్డుపై ఆందోళన చేస్తున్న బాలుడి కుటుంబ సభ్యులు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: విద్యార్థి మృతికి కారణమైన సింగరాయకొండ మండలంలోని ఓ కోచింగ్ సెంటర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ దళిత, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ ఎదుట ప్రధాన రహదారిపై సోమవారం బాలుడి కుటుంబ సభ్యులు రాస్తారోకో నిర్వహించారు. కనిగిరి పట్టణానికి చెందిన 6వ తరగతి విద్యార్థి పాఠశాల యాజమాన్యం, వార్డెన్ దురుసు ప్రవర్తన కారణంగానే ఈ నెల 14న ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ మేరకు రెండు గంటలకుపైగా మృతుని కుటుంబ సభ్యులు రహదారిపై పడుకుని ఆందోళన చేపట్టారు. సమాచారం తెలుసుకున్న మహిళా పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని ఆందోళనకారులను లాగేందుకు ప్రయత్నించారు. సింగరాయకొండ ఎస్సై మహేంద్రను విచారణ బాధ్యతలు నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. డీఆర్వో ఓబులేసు, డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు కలెక్టరేట్ వద్దకు చేరుకుని ఆందోళనకారులతో మాట్లాడారు. విచారణ బాధ్యతలను మరో ఎస్సైకు అప్పగించడంతోపాటు, మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోనున్నట్లు హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు. అనంతరం తమ డిమాండ్లపై జేసీ కల్పనాకుమారి, డీఈవో రేణుకకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు, ఎస్ఎఫ్ఐ నాయకులు వినోద్, పలు సంఘాల నాయకులు దారా ఆంజయ్య, సృజన్ రాజు, మురళి తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పిన కూలీల ట్రాక్టర్

❖ తొమ్మిది మందికి గాయాలు

పొదిలి సీహెచ్‌సీలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి-దర్శి మార్గంలో మల్లవరం వద్ద సోమవారం 10 మంది కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి దర్శి మండలం త్రిపురసుందరీపురం గ్రామానికి చెందిన 9 మంది కూలీలు గాయపడ్డారు. స్థానికులు, బాధితుల సమాచారం మేరకు పొదిలి మండలం రామాపురం గ్రామానికి చెందిన రమణయ్య కంది కట్టె కల్లం చేసేందుకు ట్రాక్టర్‌లో కూలీలను తీసుకెళ్తున్నాడు. ఎల్లమ్మ అమ్మవారి పాటలు పెట్టడంతో ఆ పాటలు విన్న ఓ మహిళ అమ్మవారు ఒంటి మీదకు వచ్చినట్లు అరిచారు. మిగిలిన కూలీలు అమ్మవారు ఒంటి మీదకు వచ్చారని అరవగా డ్రైవర్ వెనక్కి తిరిగి చూశాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ అదుపు తప్పి పక్క కెళ్లి చిన్నచెట్టుకు ఢీకొట్టడంతో ట్రక్కులో ఉన్న వారికి గాయాలయ్యాయి. 108కు సమాచారం ఇవ్వడంతో పొదిలి, మర్రిపూడి 108 సిబ్బందికి క్షతగాత్రులను పొదిలి సీహెచ్‌సీకి తరలించారు. వెన్నపూస రమణయ్య, కోటేశ్వరమ్మ ఇరువురికి బలమైన గాయాలు కావడంతో ఒంగోలు సిఫారసు చేశారు. కోటేశ్వరమ్మ, వెంకట్రావు, ఎస్.సరసమ్మ, చెన్నమ్మ, పి.సుబ్బులు, తిరుపతమ్మ, ఎస్.సుబ్బరత్నంలకు స్వల్ప గాయాలయ్యాయి. వైద్యులు చికిత్స చేశారు.

జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని వెల్లంపల్లికి చెందిన విద్యార్థిని సోమవారం విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచింది. గ్రామానికి చెందిన నలమలపు నారాయణరెడ్డి, అంజలి కుమార్తె **మహిత** 93.38 పర్సంటైల్ సాధించింది. ఆమె ప్రస్తుతం ఒంగోలు సరస్వతీ జూనియర్ కళాశాలలో చదువుతుంది. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 470కు 466 మార్కులు సాధించినట్లు ఆమె తండ్రి తెలిపారు. ఈ సందర్భంగా ఆమెను కళాశాల యాజమాన్యం, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

రొయ్యల చెరువులో పడి ఒకరి మృతి

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తూ రొయ్యల చెరువులోపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ఒంగోలు మండలం చింతాయిగారిపాలెంలో సోమవారం జరిగింది. ఈ ఘటనలో సింగోతు ఏడుకొండలు(49) మృతి చెందాడు. ఒంగోలు తాలూకా పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. స్థానికంగా నివశించే ఏడుకొండలు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. అతని కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వ్యక్తిపై గ్రామస్థుల దాడి

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: మానసిక వికలాంగురాలిని తీసుకెళ్తున్న వ్యక్తిని స్థానికులు అటకాయించి చితకబాదిన సంఘటన ఒంగోలులో సోమవారం జరిగింది. నగర శివారు ప్రాంతానికి చెందిన సుమారు 15 ఏళ్ల బాలికను ఒక వ్యక్తి ద్విచక్ర వాహనంపై తీసుకెళ్లాడు. ఈ విషయాన్ని ఆలస్యంగా గుర్తించిన బాలిక తల్లి అతడిని వెంబడించింది. ఈ క్రమంలో పేర్నమిట్ట సమీపంలో అతడిని అటకాయించి నిలదీసింది. ఈ విషయం తెలుసుకున్న స్థానికులు సదరు వ్యక్తిని ప్రశ్నించారు. ఆమె టిఫిన్ ఇప్పించాలని అడగటంతో తాను తీసుకెళ్తున్నట్లు అతనిచ్చిన సమాధానంతో స్థానికులు ఆగ్రహించి దాడి చేశారు. చివరకు బాలిక తల్లి ఫిర్యాదు చేసేందుకు విముఖత వ్యక్తం చేయటంతో స్థానికులు వెనుదిరిగారు.

చెల్లని చెక్కు కేసులో నిందితుడికి జైలు

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: బాకీ చెల్లించే నిమిత్తం ఇచ్చిన చెక్కు చెల్లని కేసులో నిందితుడు బాపట్ల జిల్లా కారంచేడు మండలం దగ్గుబాడుకు చెందిన షిర్డీసాయి ఎజెన్సీస్ యజమాని పఠాన్ మహబూబ్ సుభానీకి సోమవారం ఒంగోలు మొబైల్ కోర్టు న్యాయమూర్తి వి.వెంకటేశ్వరరావు జైలు శిక్ష విధించారు. కేసు వివరాల ప్రకారం.. ఫిర్యాది మండవ వాసుబాబు ఇంకొల్లు మండలం రాచపూడిలో ఎరువులు, పురుగుమందుల వ్యాపారం నిర్వహిస్తుంటారు. నిందితుడు కూడా ఎరువులు, పురుగుమందుల వ్యాపారం చేస్తుంటారు. ఈ క్రమంలో నిందితుడు రూ.3,02,200ల విలువైన పురుగు మందులు ఫిర్యాది వద్ద కొనుగోలు చేశారు. బాకీ చెల్లించే నిమిత్తం ఇచ్చిన రూ. 3 లక్షల చెక్కు చెల్లకపోవటంతో నిందితునిపై ఆయన కోర్టులో ఫిర్యాదు చేశారు. విచారించిన జడ్జి నేరం రుజువైనందున నిందితుడికి రెండేళ్ల జైలుశిక్ష విధించారు. రూ.ఆరు లక్షలు జరిమానా వేశారు. జరిమానాలోని రూ.5,90,000 లు ఫిర్యాదికి పరిహారంగా అందించాలని తీర్పు వెలువరించారు.

మోట్ల మల్లికార్జునుడికి ప్రత్యేక పూజలు

పెద్దదోర్నాల: దిగువ శ్రీశైలంగా పేరొందిన పెద్దదోర్నాలలోని పలు శివాలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. చెన్నమల్లేశ్వరస్వామి, మోట్ల మల్లికార్జునపురంలోని భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవాలయాల్లో శివలింగాలను ప్రత్యేకంగా అలంకరించారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 115, రిటైల్ లైవ్ - 142, చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్- 234

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

PEOPLE CARE
OLD AGE HOME
డా॥లక్ష్మీప్రియాంక వానప్రస్థ వృద్ధాశ్రమం, సూరారెడ్డిపాలెం, టంగుటూరు (మం), ఒంగోలు. ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన మంచి వాతావరణంలో అందరికి అందుబాటులో నిర్మించబడిన వృద్ధాశ్రమం. బెడ్ పేషెంట్స్‌కు ప్రత్యేక వసతులు కలవు. Cont: 7095870566, 9912147879.

REAL ESTATE
PLOT FOR SALE
ఒంగోలు, మంగమూరురోడ్డు SKY బాక్స్ క్రికెట్ గ్రౌండ్ దగ్గర 20 గదుల ప్లాట్స్ అమ్మకమునకు కలవు. Cell: 99891 89598.

JOBS
Wanted Hostel Wardens (Male/ Female) & Floor In-charge in SIMS Group of Institutions Hostels, Qualification - Degree. Contact No. 9701666645 & 6304777593.
Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives, ✆ 9849394835, 7075345527.

గుంటూరులోని రియల్‌బూమ్ రియల్ ఎస్టేట్ సర్వీసెస్ నందు పని చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ (50), టెలికాలర్స్(10), DDOలు (10) కావలెను. ✆ 78010 32689.
రాఘవ ఆటోఫైనాన్స్, చీరాల, మార్కాపురం, కంభం, నందు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం+ ఇన్సెంటివ్స్+TA.సంప్ర: గుంటూరు రోడ్డు, PAG కన్వెన్షన్‌హాలు ప్రక్కన ఒంగోలు. ✆ 91009 04979.
బ్యాంక్ వెరిఫికేషన్ ప్రాసెస్ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ అవసరం 8125110304 అవసరమైన స్థానాలు: 522403 - సత్తెనపల్లి, 522616 - చిలకలూరిపేట, 522601 - నరసరావుపేట, నెల్లూరు నాన్ లోకల్, ఒంగోలు నాన్ లోకల్.
టెలికాలింగ్ & Data Entry వర్క్ ఫ్రమ్ హోమ్ M/F కావలెను.10th పైన, Age: 18 to 35, జీతం: 18to25K, Ph: 84640 16870, 63051 86209
డా॥లక్ష్మీప్రియాంక వానప్రస్థ వృద్ధాశ్రమం, సూరారెడ్డిపాలెం, టంగుటూరు (మం), ఒంగోలు. కంప్యూటర్ ఆపరేటర్స్ మరియు భార్యాభర్త కేర్ టేకర్స్ కావలెను. Cont: 7095870566, 9912147879

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

కందుకూరు
•కందుకూరు • కొండపి

కందుకూరు సమస్యలపై చర్చ

కలెక్టర్ రాజాబాబుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగేశ్వరరావు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక ప్రకాశం భవన్‌లోని క్యాంపు కార్యాలయంలో సోమవారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కలెక్టర్ పి.రాజాబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు అభివృద్ధి పనులపై చర్చించారు. జిల్లాల విభజన నేపథ్యంలో కందుకూరు, లింగసముద్రం మండల తహసీల్దార్లను నెల్లూరు జిల్లా..వెనక్కి తీసుకోవడంతో ఆ రెండు మండలాల పోస్టుల విషయంపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం 2026-27 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా, రాష్ట్ర భవిష్యత్తును మార్చేలా ఉందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం తెదేపా కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం బడ్జెట్‌ను రూపొందించిందన్నారు. సాగునీటి ప్రాజెక్టులు వేగంగా పూర్తిచేయాలన్న లక్ష్యంతో రూ.18,224 కోట్లు కేటాయించిందని, నారాలోకేష్ నేతృత్వంలో విద్యాకు అధిక ప్రాధాన్యతనిస్తూ రూ.32వేల కోట్లు ప్రకటించడం హర్షణీయమన్నారు. గత ప్రభుత్వం ఆర్థిక పరిస్థితిని ఛిన్నాభిన్నం చేసిందని ఎమ్మెల్యే విమర్శించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మల్లేశ్వరరావు, మధు, ప్రసాద్, కొండయ్య పాల్గొన్నారు.

ఎల్ఈడీ దీపాలు ప్రమాదకరం

కొండపిలో ఆటోకు ఏర్పాటుచేసిన ఎల్ఈడీ దీపాలను తొలగిస్తున్న ఎస్సై ప్రేమ్‌కుమార్

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: వాహనాలకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసుకున్న ఎల్ఈడీ దీపాలతో ప్రమాదకరమని కొండపి ఎస్సై ప్రేమ్‌కుమార్ తెలిపారు. సోమవారం ఉన్నత అధికారుల సూచనలు మేరకు కొండపి గాంధీ బొమ్మ కూడలి వద్ద వాహనాలు తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్ఈడీ దీపాల వలన, ఎదురు వచ్చే వాహనాలు ఇబ్బందులు గురకావడమే కాకుండా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. వాహనాలు కొనుగోలు చేసే సమయంలో వచ్చే దీపాలు తప్ప, అదనంగా ఏర్పాటు చేసుకోవడం నిబంధనలకు విరుద్ధమన్నారు.

వేగనిరోధకాలేవీ?

గుడ్లూరులోని పాఠశాలల వద్ద రహదారిపై వేగనిరోధకాలు లేకపోవటంతో విద్యార్థులు ప్రమాదాలు జరుగుతాయి అని భయాందోళనలకు గురవుతున్నారు. వీటిలో సుమారు 1,000 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. కందుకూరు-తెట్టు మార్గంలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. సంబంధిత అధికారులు స్పందించి వేగనిరోధకాలు ఏర్పాటు చేయాలని తల్లిదండ్రుల విద్యార్థులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, గుడ్లూరు**

18న నవయువ కవి సమ్మేళనం

కందుకూరు పట్టణం: టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 18వ తేదీన ఉదయం 10గంటలకు నవయువ కవి సమ్మేళనం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశ్వసాహితీ కళావేదిక, టీఆర్ఆర్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రముఖ కవి, గాయకులు గజల్‌శ్రీనివాస్ హాజరవుతారని, కళాశాల విద్యార్థులు రచించిన కవితలు పఠించడంతో పాటు ప్రముఖుల కవితల గానం జరుగుతుందన్నారు. సాహిత్య అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

పల్లెల్లో నిరంతర కాంతులు

న్యూస్‌టుడే, కందుకూరు, గుడ్లూరు:

గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్తు స్తంభాలు, తీగలు ఏర్పాటు చేసి అర్ధశతాబ్దం అవుతోంది. చిన్నపాటి గాలులు, వర్షాలు వస్తే తీగలు తెగడం, స్తంభాలు పడిపోవడం జరుగుతున్నాయి. దీనిని నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించిన పంపిణీ రంగ పథకం (ఆర్డీఎస్ఎస్) ప్రవేశపెట్టింది.

● పథకంలో భాగంగా సుమారు రూ.7 కోట్ల వ్యయంతో గ్రామీణ ప్రాంతాల్లో విరిగిపోవడానికి సిద్ధంగా ఉన్న స్తంభాలు, తెగిపోయేందుకు, అనేకసార్లు అతుకులు వేసి ఉన్న విద్యుత్తు తీగలను గుర్తించి వాటిని తొలగిస్తారు. వెంటనే కొత్తవాటిని ఏర్పాటు చేస్తారు. పాత తీగలు ఉండటం వల్ల గాలులకు తెగిపోవడంతో పాటు, సరఫరా కూడా సక్రమంగా ఉండటం లేదు. కొత్తవాటిని ఏర్పాటు చేయడం వల్ల నిరంతర విద్యుత్తు సరఫరాకు ఆటంకం ఉండదు. నియోజకవర్గంలో సుమారు 1500 వరకు విద్యుత్తు స్తంభాలను మార్చిస్తారని అధికారులు వెల్లడించారు.

● మండల కేంద్రం గుడ్లూరు మిట్టపాలెంలో పాత విద్యుత్తు స్తంభాలుండగా, తీగలు కూడా పాతవే ఉన్నాయి అనేక చోట్ల తీగలకు అతుకులున్నాయి. ఉలవపాడు మండలంలో తీగలు తెగిపోతే మరలా అటువంటి వాటినే తెచ్చి అనుసంధానిస్తారు. ఇటువంటి సమస్యలన్నింటికీ ఈ పథకంలో పరిష్కారం దొరకుతుంది.

మిట్టపాలెంలో 40 సంవత్సరాల క్రితం వేసిన స్తంభం

లింగసముద్రం ముందంజ

నియోజకవర్గంలో ఇప్పటికే లింగసముద్రం మండలంలో ఈ పనులు దాదాపు పూర్తయ్యాయి. మిగిలిన మండలాల్లో ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా ఇప్పటి వరకు వలేటివారిపాలెం మండలంలో పోలినేని చెరువు, గరుకుపాలెం, వీరన్నపాలెం, కాకర్లపాలెం, చుండి, బడేవారిపాలెంలో పనులు పూర్తయ్యాయి. శాఖవరం, జడ్.ఉప్పలపాడు, పోలినేనిపాలెం అమ్మపాలెం, బంగారక్కపాలెంలో పనులు జరుగుతున్నాయి. గుడ్లూరు మండలంలో ఆర్సీ అగ్రహారం, అడవిరాజుపాలెం, అమ్మవారిపాలెంలో స్తంభాల పనులు పూర్తిచేశారు. దప్పళంపాడు, పరకొండపాడు గ్రామాల్లో పనులు చేపట్టారు.

త్రీఫేజ్ విద్యుత్తు సరఫరానే లక్ష్యం

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయడంకోసం ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకుని వచ్చింది. దీనివలన రైతులకు, గృహ అవసరాలకు త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా చేస్తాం. ఇప్పటికే స్థానిక సర్పంచులు, ప్రజాప్రతినిధులను సంప్రదించాం. గ్రామాల్లో ఎక్కడ సమస్యాత్మకంగా ఉన్న స్తంభాలు, తీగలును గుర్తించాం. గ్రామానికి దూరంగా ఉన్నవాటిని కూడా అనుసంధానం చేస్తూ ప్రాధాన్యక్రమంలో మారుస్తాం. - మధుబాబు, ఏఈ. విద్యుత్తుశాఖ

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114
గిద్దలూరు పట్టణం : 8008574135

ఉలవపాడు, న్యూస్‌టుడే:

?: ఉలవపాడులోని గణపతి ఆలయం వెనక ఉన్న చెత్తకుప్ప తొట్టి వద్ద వ్యర్థాలు ఎక్కువగా ఉండటం వల్ల పందులు కదిలించి దుర్వాసన వస్తోంది. – శ్రీనివాసరావు, ఉలవపాడు.

✓: ఈ రోజు చెత్తకుప్పను తొలగించే ఏర్పాటు చేయిస్తాను. – వీరయ్య, పంచాయతీ కార్యదర్శి.

జరుగుమల్లి, న్యూస్‌టుడే:

?: తుమాడు గ్రామం కాలువల్లో మురుగు నీరు నిల్వ ఉండటంతో రాత్రి వేళల్లో దోమల బెడద అధికంగా ఉంది. – రమేష్, స్థానికుడు.

✓: కాలువల్లో మురుగు తొలగించి దోమల నివారణకు చర్యలు చేపడతాం. – పంచాయతీ కార్యదర్శి, మౌనిక.

గుడ్లూరు, న్యూస్‌టుడే:

?: గుడ్లూరు గ్రంథాలయం ఎదురు వీధిలో రాత్రి వేళల్లో వీధి దీపాలు వెలగడం లేదు. – ప్రవీణ్‌యాదవ్.

✓: పరిశీలించి వెలిగించేందుకు చర్యలు తీసుకుంటాం. -నరేశ్, పంచాయతీ కార్యదర్శి.

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే:

?: మాచవరం మజరారెడ్డిపాలెంలో రహదారి పక్కనే ఉన్న మ్యాన్‌హోల్‌పై మూతలు లేకపోవటంతో ప్రమాదకరంగా తయారైంది. సమస్యను పరిష్కరించగలరు. –కొండారెడ్డి, మాచవరం.

✓: త్వరలో ఏర్పాటు చేస్తాం. – సుధాకర్, పంచాయతీ కార్యదర్శి.

మర్రిపూడి న్యూస్‌టుడే:

?: మర్రిపూడి పంచాయతీలోని గంగపాలెం బీసీ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. సమస్యను పరిష్కరించగలరు. – శ్రీను, స్థానికుడు.

✓: త్వరలో వీధి దీపాలు బాగు చేయిస్తాం. –బీ.వీ. నాయుడు, పంచాయతీ కార్యదర్శి.

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే:

?: సింగరాయకొండ హనుమాన్‌నగర్‌లో కోతుల బెడదతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాం. ప్రజలపై దాడులు చేస్తున్నాయి. – బ్రహ్మయ్య, స్థానికుడు.

✓: పంచాయతీలో తీర్మానం ప్రవేశపెట్టి కోతులను గ్రామ శివార్లలోకి తరలిస్తాం. – రమేష్‌బాబు, ఈవోపీఆర్డీ.

ద్విచక్రవాహనాల ఢీ

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని జాతీయ రహదారిలో ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్రవాహనాలు అదుపు తప్పి ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో మల్లికార్జునరావుకు స్వల్ప గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. క్షతగాత్రుడిని 108 వాహనంలో స్థానిక పీహెచ్‌సీ కేంద్రానికి తరలించారు.

అంతర పంటలతో అదనపు ఆదాయం

పంటను పరిశీలిస్తున్న ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణి, సిబ్బంది

టంగుటూరు, న్యూస్‌టుడే: వాణిజ్య పంటల్లో అంతర పంటలను సాగు చేయడం ద్వారా రైతులు అధిక ఆదాయం గడించవచ్చని ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుభాషిణి సూచించారు. టంగుటూరు మండలం కందులూరు గ్రామంలో రామరాజు, సుబ్బరాజు ప్రకృతి పద్ధతిలో సాగు చేస్తున్న శనగ పంటను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసిన శనగ పంటను, అంతర పంటగా సాగు చేసిన పొద్దుతిరుగుడు పంటలను ఆమె పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయం సాగు విధానం, లాభాలు, అంతర పంటల సాగు విధానంపై అవగాహన కల్పించారు. ఆవాలు, ధనియాలు, జొన్న, పంటలు వేసుకోవడంతో అదనపు ఆదాయం, ఇంటికి సరిపడా దినుసులను ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ నరసింహులు, యూనిట్ ఇన్‌ఛార్జి విజయలక్ష్మి, వెంకటరావు, ఐసీఆర్‌పీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. అమరలింగేశ్వరుడి కల్యాణం

మన్నేటికోట శివాలయంలో కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

ఉలవపాడు, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని మన్నేటికోటలో కొలువై ఉన్న గంగా పార్వతీ సమేత అమర లింగేశ్వరస్వామి కల్యాణం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. పండితుల వేదమంత్రాల మధ్య స్వామి వారి కల్యాణక్రతువును నిర్వహించారు. కల్యాణానికి చుట్టుపక్కల గ్రామాలతోపాటు కందుకూరు, సింగరాయకొండ మండలాల నుంచి మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసులు, ఆలయాధికారి గంగరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

మహాలింగోద్భవ పూజలు

టంగుటూరు, న్యూస్‌టుడే: జమ్ములపాలెంలోని 108 శక్తిపీఠ సమేత 1116 మహా లింగ సహిత శ్రీపంచముఖేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని సోమవారం తెల్లవారుజామున 1 గంట నుంచి 4 గంటల వరకు మహాలింగోద్భవ పూజా కార్యక్రమాన్ని రుత్వికులు నిర్వహించారు. స్వామి వారికి భక్తుల చేత గంగా నామామృత అభిషేకాలు చేయించారు. గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. తీర్థప్రసాదాలు అందించారు.

● లింగసముద్రం: మహాశివరాత్రి పురస్కరించుకొని లింగసముద్రంలోని కోటయ్య మందిరం వద్ద విద్యుత్తు ప్రభలు ఏర్పాటు చేశారు. బొల్లావులు, కోలాటం ప్రదర్శనలతో భక్తులను ఆకట్టుకున్నాయి. భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు.

ఆదమరిస్తే నీటిలోకే

పెదపవని సమీపంలోని ఉప్పుటేరుపై ఉన్న వంతెనకు ఒక భాగంలో రక్షణ కవచం లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వంతెనపై వాహనాల రద్దీ అధికంగా ఉంటుంది. ఏ మాత్రం ఆదమరిస్తే నీటిలో పడటం ఖాయం. అధికారులు స్పందించి వంతెన ఒక భాగంలో రక్షణ కవచం ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, లింగసముద్రం**

అదుపు తప్పితే అంతే సంగతులు

గుడ్లూరు మిట్టపాలెం అంకమ్మగుడికి పోయే రహదారి పక్కన ఉన్న నీటి గుంత ప్రమాదకరంగా తయారైంది. నెల రోజుల క్రితం మరమ్మతుల కోసం తవ్వకం చేసి అలానే వదిలేశారు. సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదాలు జరగక ముందే గుంతను పూడ్చివేయాలని ప్రజలు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, గుడ్లూరు**

మందుబాబులకు అడ్డాగా కార్యాలయం

మందుబాబులకు అడ్డాగా కొండపి మండల కార్యాలయం మారుతుంది. గత రెండు రోజులుగా కార్యాలయానికి సెలవులు రావడంతో మందు బాబులు తాగి వేసిన మద్యం సీసాలు, గ్లాసులకు మంట పెట్టారు. మరికొన్నింటిని పగలకొట్టారు. దీంతో సోమవారం వివిధ సమస్యలతో కార్యాలయానికి వచ్చిన ప్రజలకు కనిపించడంతో అసహనం వ్యక్తం చేశారు. ఈ విషయంపై తహసీల్దారు శ్రీనివాసరావును వివరణ కోరగా రాత్రి సమయంలో సిబ్బందిని ఏర్పాటు చేసి, పునరావృతం కాకుండా చూస్తామన్నారు. - **న్యూస్‌టుడే, కొండపి గ్రామీణం**

కుంగిన రోడ్డు.. రాకపోకలకు అడ్డు

పట్టణంలోని కెనరాబ్యాంకు ఎదురు పామూరురోడ్డు నుంచి యర్రవడ్డెపాలెం వెళ్లే వీధి ప్రారంభంలో రోడ్డు కుంగి నెలలు గడుస్తుంది. ప్రధాన వీధి కావడంతో నిత్యం వందల మంది రాకపోకలు సాగిస్తుంటారు. అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.
- **న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం**

మోటారు బిగించారు.. అనుసంధానం మరిచారు!

పల్లెల్లో ప్రజల నీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు నిర్మించిన బోరు అధికారులు అనుసంధానం మరిచారు. శింగమనేనిపల్లె ఎస్సీకాలనీలో బోరు వేసి మోటారు బిగించారు. పక్కనే ఉన్న ట్యాంకుకు అనుసంధానం చేయలేదు. కరెంటు ఉన్న సమయంలో మోటారు ఆన్ చేసి నీటిని పట్టుకోవడంతో నీరంతా వృథాగా పోతున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మోటారు నుంచి ట్యాంకుకు పైపులు అనుసంధానం చేయడంతో పాటు కుళాయిలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, వలేటివారిపాలెం**

ప్రతిభకు గుర్తింపుగా ప్రోత్సాహకాలు

నగదు అందిస్తున్న శ్రీనివాసులు

పొన్నలూరు, న్యూస్‌టుడే: పొన్నలూరులో గత సంవత్సరం పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో దాత వెలగపూడి శ్రీనివాసులు ప్రోత్సాహంతో నగదు బహుమతి అందించారు. పదో తరగతిలో ప్రథమ స్థానం సాధించిన పరిమి రమ్యకు రూ.10,000 నగదు బహుమతి, ద్వితీయ స్థానం దిన దావులూరి మానసకు రూ.5,000 నగదు బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తులో ఇలాంటి ప్రోత్సాహకాలు కొనసాగుతాయని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యసాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వై.వెంకటేశ్వరరావు, స్కూల్ ఛైర్మన్ యానాది, ఉపాధ్యాయులు పాల్గొని దాతకు అభినందనలు తెలిపారు.

బాలిక చికిత్సకు నగదు సాయం

ఆసుపత్రిలో బాలిక కుటుంబసభ్యులకు నగదు అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

గుడ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని కొత్తపేట వద్ద మూడు రోజుల క్రితం జరిగిన రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అభ్యుదయ పాఠశాల బాలిక అవంతిక వైద్యం కోసం దాతలు స్పందిస్తున్నారు. గుడ్లూరుకు చెందిన యశ్వంత్‌సాయితేజ ట్రస్టు బాధ్యులు అద్దంకి అజయ్‌బాబు ఆధ్వర్యంలో ట్రస్టు నుంచి రూ.లక్ష నగదు అందజేశారు. అభ్యుదయ పాఠశాల నిర్వాహకులు రూ.40వేలు, పాఠశాల ఉపాధ్యాయులు, స్వర్ణగ్రామ సిబ్బంది, విద్యార్థులు రూ.50వేలు అందజేశారు. గుడ్లూరు మండల జనసేన నాయకుడు భైరవరపు రాజశేఖర్ రూ.11వేలు, తెలుగు యువత అధ్యక్షుడు సి.మహేశ్ రూ.5వేలు నగదును పాఠశాల హెచ్ఎం కలగారెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఏసుబాబు, సోమానాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాలలందరికీ నులి పురుగుల నివారణ మాత్రలు

గోడ పత్రికను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో, వైద్యులు

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో వై.శంకరరావు సూచించారు. సోమవారం స్థానిక పీహెచ్‌సీలో వైద్యాధికారి శివసిద్ధప్ప ఆధ్వర్యంలో మండల స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో నులి పురుగుల నివారణ దినోత్సవం గోడ పత్రాలను ఆవిష్కరించారు. వైద్యుడు మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రవేటు, అంగన్‌వాడీ కేంద్రాలలో 1 నుంచి 19ఏళ్లలోపు వయసు పిల్లలందరికీ ప్రభుత్వం ఉచితంగా నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు ఇస్తారన్నారు. నులి పురుగుల వల్ల రక్తహీనత, శారీరక ఎదుగుదల లోపం, కడుపు నొప్పి, బలహీనత, ఆకలి లేకపోవడం, విరేచనాలు వంటి సమస్యలు తలెత్తుతాయని తెలిపారు. మాత్రలు వాడకం ద్వారా రక్త హీనత నియంత్రణతో పాటు పిల్లల ఆరోగ్యస్థితి మెరుగుపడుతుందని వారు వివరించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ నారాయణ, ఐసీడీఎస్ మండల పర్యవేక్షకులు సునీత, సీహెచ్‌వో శివరామయ్య, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాదకరం.. నిర్లక్ష్యపు ప్రయాణం!

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే:

విక్కిరాలపేట రహదారిపై ప్రమాదకరంగా కూలీలు

వ్యవసాయ పనులకు వెళ్లే కూలీలు నిత్యం ప్రమాదకర ప్రయాణాలు సాగిస్తున్నారు. పొట్టకూటికోసం దూరప్రాంతాల నుంచి వచ్చి కుటుంబాలకు ఆసరాగా నిలుస్తారను కుంటే విగతజీవులుగా ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఇటీవల జరుగుతున్నాయి. ఈ కాలంలో పొగాకు కొట్టడం, బ్యారన్, గ్రేడింగ్ పనులకు వస్తున్న కూలీలు ట్రాక్టర్ ట్రక్కు తలుపులపైన కూర్చుని ప్రయాణిస్తున్నారు. రవాణాశాఖ అధికారులు, పోలీసులు అవగాహన కల్పిస్తున్నా వారికి ఏ మాత్రం కనువిప్పు కలగటం లేదు. నియోజకవర్గంలో ప్రధాన రహదారులపైన కిక్కిరిసిన ఆటోల్లో జారిపడటం, ట్రాక్టర్‌ట్రక్కులు తిరగపడటం, పొగాకుపైన కూర్చుని ప్రయాణిస్తూ విద్యుత్తు ప్రమాదాలకు గురి అయిన సంఘటనలు అనేకం జరుగుతున్నాయి.

ఛిద్రమైన కుటుంబాలు

◗ గత ఏడాది కందుకూరు మండలం సమీపంలో కమ్మవారిపాలెం దగ్గర పొగాకు కొట్టుడుకు వచ్చిన కూలీ పొలంలో విద్యుత్తుతీగలు తగిలి మరణించాడు. అతనికి భార్య, ఇద్దరు చిన్నారులు, తల్లిదండ్రులు మృతుడిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ఖమ్మం జిల్లా నుంచి ఇక్కడకు వచ్చి విగతజీవిగా వెళ్లాడు.

◗ పట్టణానికి చెందిన మహిళ పొన్నలూరు గ్రామంలో వ్యవసాయపనులకు వెళ్లి తిరిగి వస్తూ దూబగుంట సమీపంలో ఆటోలో జారిపడి తలకు తీవ్ర గాయమైంది. వైద్యశాలకు తీసుకువెళ్లే లోగానే ఆమె మరణించింది.

◗ పట్టణంకు చెందిన మహిళలు గుడ్లూరు సమీపంలో వ్యవసాయపనులకు వెళ్లి వస్తూ కేజీటీ రహదారిలో ఆటో ప్రమాదానికి గురై ఒక మహిళ మృతి చెందగా ముగ్గురికి తీవ్రగాయాలైనాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఆటోలో 21మంది కూలీలు ఉన్నారు.

◗ ఈనెల 14వ తేదీన లింగసముద్రం మండలం లింగపాలెం సమీపంలో పొగాకు కొట్టుకుని లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ ట్రక్కు బోల్తాపడి ఇద్దరు మహిళలు మరణించటం తీవ్ర విషాదాన్ని నింపుతుంది.

◗ పోలీసు, రవాణాశాఖ అధికారులు అదనపు లోడు, కూలీలతో తీసుకెళ్లే ట్రాక్టర్లు, ఆటోలపై కఠినంగా వ్యవహరించాలని ప్రజలు కోరుతున్నారు.

నిరుపయోగంగా సచివాలయ భవనం

పొన్నలూరు: పెదవెంకన్నపాలెం గ్రామంలో సచివాలయ భవనం నిరుపయోగంగా మారింది. ఈ కార్యాలయ భవన నిర్మాణానికి 2018-19 సంవత్సరంలో నిధులు మంజూరు చేశారు. అప్పటి టీడీపీ ప్రభుత్వ హయాంలో 80 శాతం వరకు పనులు పూర్తయ్యాయి. అనంతరం వచ్చిన వైసీపీ ప్రభుత్వం భవన నిర్మాణానికి నిధులు కేటాయించలేదు. దీంతో భవనం ప్రస్తుతం నిరుపయోగంగా ఉండటంతో కొందరు రైతులు పొగాకు చెక్కులు నిల్వ చేసుకునేందుకు వినియోగిస్తున్నారు. గ్రామ సచివాలయానికి సంబంధించి సొంత కార్యాలయం లేకపోవడంతో ప్రజలకు అవసరమైన సేవలు సక్రమంగా అందడంలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి సచివాలయం భవన నిర్మాణాన్ని పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

భవనం పూర్తికాక విద్యార్థుల అవస్థలు

అసంపూర్తిగా ఉన్న రావూరు ప్రాథమిక పాఠశాల భవనం

గుడ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని రావూరు ప్రాథమిక పాఠశాల 2021లో నాడు-నేడులో సుమారు రూ.20లక్షల వ్యయంతో నూతన భవనం నిర్మించడానికి గుత్తేదారు పనులు చేపట్టారు. స్లాబు పూర్తిచేసి నిధులు రాకపోవటంతో నిర్మాణపనులు మధ్యలో ఆపివేశారు. దీంతో ఇక్కడ చదువుతున్న 30 మంది విద్యార్థులు పక్కనే ఉన్న పంచాయతీ కార్యాలయంలో చదువుకుంటున్నారు. నిర్మాణం ఆలస్యం కావడంతో వరండాలో పిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి. సంబంధిత అధికారులు నిధులు మంజూరు చేసి భవన నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పతక విజేతకు సన్మానం

విద్యార్థిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, అధికారులు

ఒంగోలు నగరం: స్పెషల్ భారత్ ఒలింపిక్స్ పేరుతో జాతీయ స్థాయిలో జరిగిన అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో కొండపి మండలం వెన్నూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి వెలిది మారుతీ ప్రసన్న కుమార్ బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా సోమవారం నగరంలోని రామనగర్ స్కూలులో జరిగిన కార్యక్రమంలో కోచ్ కోనూరి హనుమంతరావు, జిల్లా సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ నాగేంద్రనాయక్, ఉపాధ్యాయులు అతడిని సత్కరించారు. నాగేంద్రనాయక్ మాట్లాడుతూ ఈ నెల 8న దిల్లీలో జరిగిన పోటీలో ఎంఆర్ విభాగంలో ఈ విద్యార్థి ప్రతిభ చూపినట్లు తెలిపారు.

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

నరసరావుపేట సెంట్రల్: పల్నాడు జిల్లా నరసరావుపేట మండలంలో పెట్లూరివారిపాలెం వద్ద ఏఎంరెడ్డి కళాశాల సమీపంలోని చిలకలూరిపేట మేజరు కాలువలో స్నానానికి దిగి రోహిత్ (20) అనే యువకుడు ఆదివారం గల్లంతైన విషయం తెలిసిందే. అతని మృతదేహాన్ని మేజరు కాలువ పరిధిలోని గురవాయిపాలెం సమీపంలో సోమవారం గుర్తించి బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ఏరియా వైద్యశాలకు తరలించారు. పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులు మృతదేహాన్ని స్వగ్రామమైన వలేటివారిపాలెం మండలం సింగమనేనిపల్లికి తీసుకెళ్లినట్లు గ్రామీణ పోలీసులు తెలిపారు.

(c) eenadu

అద్దంకి
•అద్దంకి •దర్శి

అద్దంకిలో రథాన్ని లాగుతున్న మహిళా భక్తులు

గ్రామోత్సవంలో కోలాట ప్రదర్శన

హోమం నిర్వహిస్తున్న రుత్వికులు

దత్తపాదుకా క్షేత్రంలో రుద్రహోమం

అద్దంకి, న్యూస్‌టుడే: అద్దంకి దన్నంతర దత్తపాదుకాక్షేత్రంలో సోమవారం ఉదయం రుద్రహోమం నిర్వహించారు. ఆశ్రమ బాధ్యుల పణిభూషణశర్మ నేతృత్వంలో భక్తులు పెద్దఎత్తున హాజరై పూర్ణాహుతి గావించారు. మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రంతా జాగారం చేసిన భక్తులు తెల్లవారిన తరువాత హోమంలో పాల్గొన్నారు. దేవస్థానం కమిటీ సభ్యులు నాగసూరి హనుమత్ప్రసాద్ నేతృత్వం వహించారు. సాయంత్రం రథోత్సవాన్ని అద్దంకి పురవీధుల్లో నిర్వహించారు. భక్తులు స్వయంగా రథాన్ని లాగి తమ భక్తిని చాటారు.

ఆర్టీసీకి పెరిగిన ఆదాయం

అద్దంకి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా అద్దంకి ఆర్టీసీ ఆదాయం పెరిగింది. గతేడాది రూ.8,61,498 రాగా, ఈ ఏడాది రూ.10,20,769 సమకూరింది. గతేడాది కంటే అదనంగా ఆదాయం వచ్చిందని అధికారులు చెప్పారు. రెండేళ్లుగా అద్దంకి ఆర్టీసీ డిపో నుంచి 27 బస్సుల్లో తిప్పారు. గతేడాది 10527 మంది, ఈసారి 13,055 మంది ప్రయాణించినట్లు డిపో మేనేజరు బెల్లం రామ్మోహనరావు తెలిపారు.

ఈ నెల 20న దర్శిలో జాబ్‌మేళా

దర్శి(తాళ్లూరు), న్యూస్‌టుడే: దర్శి పట్టణంలోని పొట్టి శ్రీరాములు డిగ్రీ కళాశాలలో ఈ నెల 20న జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, పొట్టి శ్రీరాములు డిగ్రీ కళాశాల సంయుక్తంగా నిర్వహించే ఈ జాబ్‌మేళాలో బహుళ జాతీయ కంపెనీలు పాల్గొంటాయని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా 500 మందికిపైగా నిరుద్యోగులను ఎంపిక చేసి ఉద్యోగావకాశాలు కల్పిస్తారన్నారు. నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి జె.రవితేజ కోరారు.

కనుల పండువగా రథోత్సవం

అద్దంకి, న్యూస్‌టుడే : అద్దంకి గంగా పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి రథోత్సవం కనుల పండువగా సాగింది. అయిదేళ్ల తరువాత ఈ వేడుకను పునః ప్రారంభించడంతో అన్ని సామాజిక వర్గాల వారు ఉత్సాహంగా తరలివచ్చారు. పాత శివాలయం నుంచి వీరభద్రస్వామి ఆలయం వరకు ఈ వేడుక సాగింది. స్వామి రథాన్ని మహిళలే ఎక్కువ దూరం లాగి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ఆలయ సింగిల్ ట్రస్టీ చిన్ని రామలింగేశ్వరరావు, రథం ప్రధాన దాత చేవూరి కామేశ్వరరావు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. పూజారి కంఠం రాజు శంకరరావు కుటుంబసభ్యులు ఆద్యంతం పర్యవేక్షించారు. ఔత్సాహికులు బేల్దారి మేస్త్రీ మల్లికార్జున రావు తదితరులు భక్తుల్లో ఉత్సాహం కలిగించారు. మహిళల కోలాటం ఆకట్టుకుంది. 2016లో ఈ వేడుక ప్రారంభం కాగా, 2021లో రథం మరమ్మతులకు గురి కావడంతో నిలిచిపోయింది. అద్దంకి సీఐ సుబ్బరాజు నేతృత్వంలో అద్దంకి, సంతమాగులూరు సర్కిల్ పరిధిలోని ఎస్‌ఐలు, కానిస్టేబుళ్లు, మహిళా కానిస్టేబుళ్లు బందోబస్తు నిర్వహించారు. దేవాదాయ శాఖ ఈవో పుల్లగూర శైలేంద్రకుమార్ హాజరయ్యారు.

మియామిలోని లక్ష్మీనారాయణ మందిరం వద్ద ప్రవాస భారతీయుల పూజలు

అమెరికాలో వేడుకలు

అద్దంకి: అమెరికాలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రవాస భారతీయులు అధికంగా ఉండే ఫ్లోరిడా రాష్ట్రం మియామి నగరంలోని లక్ష్మీ నారాయణ మందిరం వద్ద భారత కాలమానం ప్రకారం సోమవారం వేడుకలు నిర్వహించారు. సాయంత్రం రుద్రాభిషేకం జరిగింది. సుమారు 300 మంది భక్తులు హాజరయ్యారు. అనంతరం అన్నదానం నిర్వహించారు.

శివ, పార్వతుల కల్యాణోత్సవాలు

తాళ్లూరు: మహా శివరాత్రి పండుగను పురస్కరించుకుని మండలంలోని పలు గ్రామాల్లో వేడుకలు జరిగాయి. తాళ్లూరు, మాధవరం, శివరాంపురం, బొద్దికూరపాడులో ప్రఖ్యాతిగాంచిన శివాలయాల్లో శివ, పార్వతుల కల్యాణ క్రతువు నిర్వహించారు. ఈ సందర్భంగా రాత్రి అంతా జాగారం చేసి బొద్దికూరపాడులో అధికమంది చిన్నారులు, తదితరులు ప్రదర్శింపజేసిన కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహభరితంగా కొనసాగాయి.

బీకేపాడులో విద్యుత్తు కాంతుల్లో..

గుక్కెడు నీటికీ కాసుల కక్కుర్తి

• అధికారుల అవినీతి బాగోతం

న్యూస్‌టుడే, తాళ్లూరు, అద్దంకి

నిఘా

ప్రజలకు గుక్కెడు మంచినీరందించడంలోనూ అధికారులు కాసులకు కక్కుర్తి పడ్డారు. చేతిలో ఉన్న అధికారాన్ని అడ్డం పెట్టుకొని సకాలంలో టెండర్లు నిర్వహించకుండా.. నిధులను స్వాహా చేసిన విషయం వెలుగులోకి వచ్చింది. జిల్లాలోని వివిధ ప్రాంతాల్లోని పథకాల నుంచి మంచి నీటి సరఫరాలో అక్రమాలకు పాల్పడ్డారు. గ్రామీణ మంచినీటి సరఫరా విభాగానికి చెందిన ఓ అధికారి, జడ్పీకి చెందిన మరో అధికారి సహకారంతో ఈ దందా సాగించారు. జిల్లాలోని సంతనూతలపాడులో మూడు, కనిగిరిలో నాలుగు, వైపాలెంలో నాలుగు, దర్శిలో అయిదు, మార్కాపురంలో రెండు పథకాల నిర్వహణకు గతేడాది మార్చి నెల 25 తేదీ లోపు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. అయితే టెండర్లను ఆ తేదీ లోపు తెరవకుండా కావాలనే జాప్యం చేశారు. తదుపరి మూడు నుంచి నాలుగు నెలల వరకూ పాత గుత్తేదారులే (వైకాపా ప్రభుత్వంలో నిర్వహించిన వారు) పథకాలు నిర్వహించినట్లు చూపి నిధులను పక్కదారి పట్టించారన్న ఆరోపణలున్నాయి. ఈ తరుణంలో కొందరు రాష్ట్ర ఉన్నతాధికారులను కలసి ఫిర్యాదు చేశారు.

దర్శిలో ఇటీవల విచారిస్తున్న డీపీవో వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు

వేతనాలు పెంచాలన్న ఫిర్యాదుతో..

దర్శిలోని మంచినీటి పథకాల్లో పనిచేసిన ఒప్పంద కార్మికులు ఇటీవల జిల్లా కలెక్టరును కలసి తమకు వేతనాలు ఇప్పించాలని ఫిర్యాదు చేశారు. దీనిపై డీపీవో వెంకటేశ్వరరావు, మరో ఇద్దరు ఉన్నతాధికారులను కమిటీగా ఏర్పాటుచేసి క్షేత్రస్థాయి విచారణకు కలెక్టరు ఆదేశించారు. దీంతో బృందం ఇటీవల దర్శికి వచ్చి విచారణ చేయగా, అక్రమాల బాగోతం వెలుగుచూసినట్లు సమాచారం. జిల్లాలోని మిగతా ప్రాంతాల్లోనూ ఇదే రీతిలో నిధుల స్వాహా జరిగినట్లు తెలుస్తోంది. జిల్లా ఉన్నతాధికారులు సమగ్రంగా విచారిస్తే ఇవి వెలుగులోకి వచ్చే అవకాశముంది. ఇటీవల జిల్లా కలెక్టరు, ఓ అధికారిని రాష్ట్ర ప్రభుత్వానికి సరెండర్ చేయడం వెనుక ఈ అక్రమాల బాగోతం కూడా ప్రధాన కారణమని భావిస్తున్నారు.

బడ్జెట్ కేటాయింపులు పెంచాలని నిరసన

అద్దంకి, న్యూస్‌టుడే: కార్మికులకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు పెంచాలని సీఐటీయూ నాయకులు డిమాండ్ చేశారు. పురపాలక కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కార్మిక సంక్షేమానికి నిధుల కేటాయింపు లేదని ఆవేదన వ్యక్తంచేశారు. సీఐటీయూ మండల నాయకులు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పురపాలక కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, 12వ పీఆర్‌సీ ప్రకారం వేతనాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పురపాలక కార్మిక సంఘం నాయకులు పెనుబాక ఆదాం, ఉసురుపాటి శామ్యూల్, సభ్యులు అంజమ్మ, కె.నాగేశ్వరరావు, ఇంజినీరింగ్ విభాగం తరపున జాన్, మున్నంగి కోటేశ్వరరావు, మార్కు పాల్గొన్నారు.

అద్దంకిలో ఆందోళన చేస్తున్న కార్మికులు

ఈ-నారీ వ్యవస్థతో పారదర్శకత

అద్దంకి, న్యూస్‌టుడే : స్వయంశక్తి సంఘాల్లో పారదర్శకత పెంచేందుకు ప్రభుత్వం ఈ-నారీ వ్యవస్థను ప్రవేశపెట్టినట్లు డీఆర్‌డీఏ పీడీ నారాయణ అన్నారు. అద్దంకి వెలుగు కార్యాలయం వద్ద జరుగుతున్న ఈ-నారీల శిక్షణ శిబిరాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఏపీఎం జ్యోతి ప్రసాద్‌బాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే అంశాలపై అవగాహన పెంచుకోవటం, జీవనోపాధులను పెంపొందించుకోవటం ఈ వ్యవస్థ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. పొదుపుతో పాటు సంఘ సభ్యులకు చైతన్యం నింపాల్సిన బాధ్యత ఈ-నారీలపై ఉందన్నారు. డ్వాక్రా నిర్వహణ, రుణాల కంతుల చెల్లింపు తదితర విషయాల్లో పారదర్శకత పెంచాల్సిన బాధ్యత ఉందన్నారు. అనంతరం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని వెలుగు కార్యాలయాలను పరిశీలిస్తానని పీడీ వివరించారు.

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ నారాయణ

● బల్లికురవ: గ్రామీణ ప్రాంత మహిళలకు సుస్థిర ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని డీఆర్‌డీఏ పీడీ నారాయణ అన్నారు. సోమవారం మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఈ-నారీ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దీనికి హాజరైన నారాయణ మాట్లాడుతూ అతివల ఉపాధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తోందన్నారు. సీఆర్‌పీలు, వీవోఏలు ప్రతి ఇంటికి వెళ్లి మహిళల ఉపాధి, ఆదాయ మార్గాలు, వారికున్న ఆసక్తి తదితర అంశాలను యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఈ నెల 18 నుంచి మొదలయ్యే సర్వేను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాజారావు, సమాఖ్య అధ్యక్షురాలు రమాదేవి, మేనేజర్ శ్రీనివాసరావు, సీసీలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఏవీ... ఇవీ... అన్నీ..

దర్శిలో రథోత్సవానికి ఏర్పాట్లు

దర్శి (తాళ్లూరు), న్యూస్‌టుడే: దర్శి పట్టణంలో మంగళవారం భారీఎత్తున రథోత్సవం నిర్వహించేందుకు ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏటా ఇక్కడి శివాలయంలో మహ శివరాత్రి ముగిసిన రెండో జుల తరువాత ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. అవిధంగా ప్రస్తుతం నిర్వహించేందుకు నిర్వాహకులు రంగం సిద్ధం చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు.

నులి పురుగుల మాత్రల పంపిణీ

తాళ్లూరు: జాతీయ నులి పురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు తాళ్లూరు, తూర్పుగంగవరం పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ ప్రదీప్, డాక్టర్ కె.మానస తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల్లో సున్నా నుంచి 19 సంవత్సరాల్లోపు ఉన్న సుమారు పదివేల మంది పిల్లలకు పంపిణీ చేయనున్నారు. ఆయా పీహెచ్‌సీల్లో సోమవారం ఆశావర్కర్లు సహాయకుల సమావేశం నిర్వహించి తెలిపారు. పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాగేశ్వరరావును సత్కరిస్తున్న రోటరీక్లబ్ బాధ్యులు

కోలాటం కళాకారునికి సన్మానం

అద్దంకి, న్యూస్‌టుడే: కోలాట కళాకారుడు చెన్నుపల్లి నాగేశ్వరరావును రోటరీక్లబ్ ఆఫ్ శింగరకొండ, జానపద కళాకారుల ఆధ్వర్యంలో సోమవారం సత్కరించారు. ఇటీవల ఒంగోలులో ముగిసిన ఎన్టీఆర్ కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కోలాటం పోటీల్లో నాగేశ్వరరావు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఆమేరకు సోమవారం పలువురు కళాకారులు ఆయన్ను సత్కరించారు.

జీవనోపాధి మెరుగుకు కృషి

జె.పంగులూరు, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవనోపాధి మెరుగుపర్చేందుకు కృషి చేస్తున్నామని ఏపీఎం కోటేశ్వరరావు అన్నారు. పంగులూరు, చందలూరు, ముప్పవరం క్లస్టర్ల పరిధిలోని వీవోఏలు, ఈ- నారీలకు సోమవారం ఆయా క్లస్టర్ల పరిధిలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సీసీలు సల్మాన్, సురేష్, చంద్ర శేఖర్, తదితరులకు పాల్గొన్నారు.

క్రమశిక్షణ చర్యలు ఉపసంహరణ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు నగర పరిధిలోని చెరువు కొమ్ముపాలెం సర్వే నం.1, 2లో వాగు పోరంబోకు భూమికి సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా ఆన్‌లైన్‌లో మ్యుటేషన్ చేశారు. దీనిపై అప్పట్లో ఫిర్యాదులు రావడంతో పూర్వ తహసీల్దార్లు ఏకా మురళి, కేధారనాథ్ శ్రీకాంత్, జూనియర్ సహాయకులు వై.హనుమంతరావుపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. ఇటీవల డీఆర్వో, ఆర్డీవో విచారణ చేపట్టి ప్రభుత్వానికి నివేదించారు. ఈ మేరకు వారిపై తదుపరి క్రమశిక్షణా చర్యలు రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి.సాయి ప్రసాద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఆ మార్గంలో ప్రయాణం.. నిత్యం నరకం

గోతులమయంగా రహదారి

తాళ్లూరు-వెల్లంపల్లి ప్రధాన రహదారి ఛిద్రమవ్వడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా శివరాంపురం నుంచి గాడిపర్తివారిపాలెం అడ్డరోడ్డు వరకూ రహదారిలో గుంతలు పడ్డాయి. తాళ్లూరు, ముండ్లమూరు, చీమకుర్తి, అద్దంకి, మద్దిపాడు, ఒంగోలు మండలాల్లోని పలు ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తుంటారు. ఈ విషయమై ర.భ.శాఖ డీఈ గోపీకృష్ణను సంప్రదించగా, రహదారికి మరమ్మతులు చేయించేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. - న్యూస్‌టుడే, తాళ్లూరు

కెమెరాకు చిక్కితే...

మోటారు మూలకుచేరి..

పేరుంబొట్లపాలెంలో అలంకారప్రాయంగా నీటి ట్యాంకు

కురిచేడు పంచాయతీలోని పేరుంబొట్లపాలెంలో విద్యుత్తు మోటారు ఏర్పాటుచేసి గ్రామానికి నీటి సరఫరా చేస్తున్నారు. గత నెల రోజులుగా విద్యుత్తు మోటారు మరమ్మతులకు గురై తాగునీటి ట్యాంకుకు నీరు సరఫరా కావడం లేదు. దీంతో గ్రామస్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' కురిచేడు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి తిరుపతినాయుడిని వివరణ కోరగా.. పరిశీలించి నాలుగు రోజుల్లో మోటారుకు మరమ్మతులు చేయిస్తామన్నారు. - న్యూస్‌టుడే, కురిచేడు

పరివర్తకం చెంతే అధ్వానం..

ఎస్టీ కాలనీ దారిలో పరివర్తకం చుట్టూ పేడ కుప్పలు

ముప్పవరం - బొమ్మనంపాడు రహదారి నుంచి ఎస్టీ కాలనీకి వెళ్లే దారిలోని పరివర్తకం వద్ద పరిస్థితి అధ్వానంగా ఉంది. అక్కడే పేడ దిబ్బలు, చిల్ల చెట్లు ఉన్నాయి. దీంతో తీవ్ర దుర్వాసన వ్యాపిస్తోంది. పరివర్తకం వద్దకు వెళ్లే పరిస్థితి లేకపోవడంతో నిర్వహణ కూడా పట్టించుకోవడంలేదని స్థానికులంటున్నారు. పరివర్తకం వద్ద పరిశుభ్రత ఉండే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, జె.పంగులూరు

మున్సిపల్ కార్మికుల ఆందోళన

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మున్సిపల్ కార్మికులకు అన్యాయం జరిగిందంటూ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో మస్టర్ కేంద్రం వద్ద సోమవారం ధర్నా చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెరుగ్గైన వేతనాలు ఇస్తామని ప్రకటించి మొండిచేయి చూపిందని మండిపడ్డారు. పాత బకాయిల ఊసేలేదని, 12వ పీఆర్‌సీ కమిటీని నియమించలేదన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కార్మికులను ముఖ్యమంత్రి పక్కన కూర్చోపెట్టుకొని మీరే మా దేవుళ్లని పొగడటం తప్ప ఆచరణలో వారికి జరిగిన మేలు లేదన్నారు. రెగ్యులర్ కార్మికులకు నాలుగు డీఏలు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర కార్యదర్శి విజయమ్మ, అరుణ, ధనలక్ష్మి, రమేష్, అంకరాజు తదితరులు పాల్గొన్నారు.

మంటలు ఆర్పుతున్న దర్శి అగ్నిమాపక సిబ్బంది

నిప్పంటుకుని మహాగని వనం దగ్ధం

ముండ్లమూరు, న్యూస్‌టుడే: నిప్పంటుకుని ఉమామహేశ్వరపురంలోని మహాగని వనంలో చెట్లు కాలిబూడిదయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు..చీరాలకు చెందిన సురేష్ గ్రామ సమీపంలోని 20 ఎకరాల్లో మహాగని వనాన్ని సాగు చేస్తున్నారు. సోమవారం నిప్పురవ్వలు ఎగసిపడి తోటలోని చెట్లు కాలిపోయాయి. అక్కడ కాపలాదారుగా ఉన్న నాసరయ్య మంటలు ఆర్పే ప్రయత్నం చేసినా అదుపులోకి రాలేదు. ఆయన అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించగా, దర్శి నుంచి ఆంజనేయులు, సిబ్బంది వచ్చి మంటలు ఆర్పివేశారు. రెండు ఎకరాల్లో చెట్లు, డ్రిప్ పైపులు కాలిపోయాయి. వనం పక్కన ఓ వ్యక్తి చిల్లకంప తగులబెడుతుండగా, నిప్పురవ్వలు ఎగసి ప్రమాదం జరిగిందని చెబుతున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
అద్దంకి: 94409 15704,
దర్శి: 9848 671678
మేదరమెట్ల: 79933 00506

బల్లికురవ న్యూస్‌టుడే:

?:సూరేపల్లి గ్రామంలో మురుగు కాలువలు పూడిక తీయలేదు. దీంతో నీరు ముందుకు ప్రవహించక ఇబ్బంది పడుతున్నాం. -స్థానికులు

✓: సమస్య మా దృష్టికి వచ్చింది. త్వరలోనే పూడిక తీయిస్తాం. - పంచాయతీ కార్యదర్శి

జె.పంగులూరు, న్యూస్‌టుడే:

?: ముప్పవరంలోని కొటక్ మహీంద్ర బ్యాంకు సమీపంలోని అంగన్‌వాడీ కేంద్రం వద్ద మురుగు కదలక దుర్గంధం వ్యాపిస్తోంది. తక్షణం సమస్యను పరిష్కరించగలరు. స్థానికులు

✓: రెండు రోజుల్లో మురుగు తొలగిస్తాం.
- అనిల్‌కుమార్, ముప్పవరం పంచాయతీ కార్యదర్శి

కళ తప్పిన మార్కెట్‌యార్డు

• పూర్తిచేస్తే 4 రాష్ట్రాలకు ఉత్పతుల తరలింపు

పరిశీలన

ఇరు జిల్లాలకు అందుబాటులో ఉన్న ప్రాంతం..నాలుగు రాష్ట్రాలకు ఉత్పత్తుల తరలించే వీలు. అలాంటిచోట ఉన్న మార్కెట్ యార్డు ప్రాంగణం కళ కోల్పోయి పాలకుల వైపు దీనంగా చూస్తోంది. వెంటనే అభివృద్ధి చేస్తే వేలాదిమంది రైతులకు ఉపకరించనుంది. - న్యూస్‌టుడే, సంతమాగులూరు, అద్దంకి

పుట్టావారిపాలెం కూడలికి సమీపంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణం

సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తే రైతులకు ఎంతో మేలు చేకూరుతుంది. నామ్ ఎక్స్‌ప్రెస్ రహదారిని ఆనుకుని పుట్టావారిపాలెం కూడలి సమీపంలోని అయిదెకరాల విస్తీర్ణంలో 2011లో ఏర్పాటు చేశారు. అనంతరం నాలుగు వేల మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యమున్న గిడ్డంగిని నిర్మించారు. ఆ పక్కనే రైతుల కోసం ప్రాంగణాన్ని కొంతమేర నిర్మించారు. ప్రస్తుతం రూ.1.60 కోట్ల ఆదాయం మార్కెట్ సెస్ రూపంలో సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి సమకూరుతోంది. ఇప్పటికీ మార్కెట్ కమిటీ కార్యాలయానికి సొంత భవనం లేకపోవడంతో అద్దె ఇంట్లో నిర్వహిస్తున్నారు. చిరు జల్లుకే కమిటీ ప్రాంగణం బురదమయమవుతోంది. ఉత్తరం వైపు ప్రహరీ నిర్మించకపోవడంతో పశువులు, గొర్రెలు, మేకలు ప్రాంగణంలోకి ప్రవేశిస్తున్నాయి. ఇక సౌర విద్యుత్తు దీపాలు పనిచేయడం లేదు.

వేలాది మందికి...

ప్రాంగణం చుట్టూ ప్రహరీతో పాటు అంతర్గత సిమెంట్ రహదారులు, ఏఎంసీ కార్యాలయ భవనం, ఓపెన్ ప్లాట్‌ఫాం వంటివి పూర్తి చేయాలని రైతులు కోరుతున్నారు. సంతమాగులూరు, బల్లికురవ మండలాల పరిధిలో అరటి, బొప్పాయి, జామ, డ్రాగన్‌ఫ్రూట్, కూరగాయలు, పచ్చిమిరప తదితర వ్యవసాయ ఉత్పత్తులు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణానికి తరలించే సౌకర్యం కల్పించాలని అన్నదాతలు కోరుతున్నారు. ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు సులభంగా ఎగుమతి చేసేందుకు వీలుగా అమరావతి-అనంతపురం జాతీయ రహదారి, నామ్ ఎక్స్‌ప్రెస్ రహదారి, గుంటూరు-గుంతకల్లు రైల్వే లైన్ అందుబాటులో ఉన్నాయి. ఈ మార్కెట్ కమిటీ ప్రాంగణాన్ని పూర్తి స్థాయిలో వినియోగంలోకి తేస్తే ప్రకాశం, పల్నాడు జిల్లాల సరిహద్దులోని వేలాది మంది అన్నదాతలకు వరంగా మారుతుంది.

ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం

వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. కార్యాలయ నిర్మాణంతో పాటు, అసంపూర్తిగా ఉన్న ఓపెన్ ప్లాట్‌ఫాం పూర్తి, ఇతర మౌలిక వసతులు కల్పించాలని నివేదించాం. నిధులు విడుదలైన వెంటనే పనులు చేపడతాం.

-తేలప్రోలు రమేష్, వ్యవసాయ మార్కెటింగ్ ఛైర్మన్, సంతమాగులూరు

నకిలీ విత్తనాలతో రోడ్డునపడి..

జె.పంగులూరు, న్యూస్‌టుడే: నకిలీ మొక్కజొన్న విత్తనాలతో నిండా మునిగామని రైతులు వాపోతున్నారు. మండల పరిధిలో ఏడు వేల ఎకరాల్లో పంటను వేశారు. పంగులూరు, మల్లవరం, కొండమూరు, కొండమంజులూరు, కోటపాడు గ్రామాల్లో ఎక్కువగా పంట వేశారు. ఇందులో ఎక్కువభాగం అడ్వంటా రకం విత్తనం సాగు చేశారు. నాటే సమయంలో 30% మొలక తక్కువగా ఉండటంతో తిరిగి రెండో విడత నాటుకున్నారు. పంట కండెకు వచ్చే సమయానికి ఒక మోములోనే మూడు కండెలు రావడంతో తమకు దిక్కుతోచడం లేదని వారన్నారు. ఇలా రెండు దఫాలుగా మోసపోయామన్నారు. పంగులూరుకి చెందిన రైతు తల్లపనేని శ్రీను ముప్పవరంలో ఓ విత్తనాల దుకాణంలో అడ్వాంటా 741 రకం సంచి రూ.2,200 చొప్పున అయిదు సంచులు కొనుగోలు చేసి రెండు ఎకరాలు మొక్కజొన్న పంట వేశారు. దీనిపై మండల వ్యవసాయాధికారి డి.సుబ్బారెడ్డికి ఫిర్యాదు చేయగా, సోమవారం ఆయన పంట పొలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ పంట పరిస్థితిని శాస్త్రవేత్తలకు వివరించామని, వారు ఇచ్చే నివేదిక మేరకు చర్యలు తీసుకుంటామని వివరించారు.

మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న ఏవో సుబ్బారెడ్డి

సర్పంచికి పరామర్శ

దర్శి(తాళ్లూరు), న్యూస్‌టుడే : దర్శి మండలం రామచంద్రాపురం సర్పంచి కర్ణా సుబ్బులు గత నాలుగైదు రోజులుగా అనారోగ్యానికి గురయ్యారు. దీంతో మెరుగైన వైద్య చికిత్స కోసం ఆమెను ఒంగోలులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో కుటుంబీకులు చేర్పించారు. విషయం తెలుసుకున్న దర్శి మండల తెదేపా అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు సోమవారం ఉదయం ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. తదుపరి మరికొందరు నాయకులు కూడా పరామర్శించారు.

ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది
BANDARU MANISHA
D/o SURESH, Rajiv Colony,
Addanki Town, Addanki
Mandal, Praksam Dt, AP.
నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు
నెం. T3248651 గలది
గ్రౌండ్ ఫ్లోర్ నుండి ఫస్ట్‌ఫ్లోర్‌కి ఇల్లు
మారుచుండగా పోయినది.
దొరికిన వారు సంప్రదించగలరు.
సెల్: 7702989043

(c) eenadu

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

తాగునీటి ఇబ్బందులు రానీయొద్దు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: వేసవి సీజన్ దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలని ఎంపీపీ పల్లపోలు మల్లికార్జునరెడ్డి సూచించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముందస్తుగా చేతి పంపులు మరమ్మతులతోపాటు, తాగునీటి పైపులైన్ల నిర్వహణకు సంబంధించి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపీడీవో రాజశేఖర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో పారిశుద్ధ్యం నిర్వహణతో పాటు.. తడి, పొడి చెత్త సేకరణపై దృష్టి సారించాలన్నారు. నెలాఖరుకల్లా వంద శాతం ఇంటి పన్ను వసూలు చేయాలని గ్రామ కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం మండల అధికారులు ఆయా శాఖల ప్రగతిపై వర్ణించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మరమ్మతుల దృష్ట్యా ఒంగోలు నగర పరిధిలోని ఫుడ్ కాంప్లెక్స్, వెంకటేశ్వర కాలనీ తదితర ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు, మంగమూరురోడ్డు, విస్సకోడేరు వీధి, గాంధీ పార్కు, కొండయ్య బొంకు తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ పాండురంగారావు తెలిపారు.

• చీమకుర్తి: మండలంలోని ఆర్‌విల్‌పురం ఉప కేంద్రం పరిధిలోని పరిశ్రమలకు మంగళవారం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ మోహనరావు, ఏఈఈ శ్రీనివాసరావులు తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంటు సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కంకర పరిచి... తారు మరిచి!

ఈ చిత్రం మద్దిపాడు మండలంలోని గుండ్లకమ్మ జలాశయం నుంచి అన్నంగి గ్రామానికి వెళ్లే రహదారి. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు వైకాపా ప్రభుత్వంలో జలాశయం రోడ్డుతోపాటు, అన్నంగి గ్రామానికి రూ.120 లక్షల అంచనా వ్యయంతో రహదారి నిర్మాణానికి అప్పటి నాయకులు భూమిపూజ చేశారు. అనంతరం వచ్చిన కూటమి ప్రభుత్వం పర్యాటక అభివృద్ధిలో భాగంగా 16వ జాతీయ రహదారి నుంచి జలాశయం వరకు తారు రోడ్డు నిర్మించింది. అన్నంగి గ్రామానికి మాత్రం తారు రోడ్డు కల నెరవేరలేదు. అప్పట్లో కంకర వేసి వదిలేయడంతో రెండేళ్లుగా అవస్థలు పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. -న్యూస్‌టుడే, మద్దిపాడు

ఒరిగిన స్తంభం.. ప్రమాదానికి ప్రతిబింబం

ఒంగోలు నుంచి యరజర్ల వెళ్లే మార్గంలో స్వాతి స్పైస్ కంపెనీ వరకు విద్యుత్తు స్తంభాలు ఒరిగిపోయాయి. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్తు తీగలు సైతం కిందికి వేలాడుతున్నాయి. పొలాలకు వెళ్లే వారు, బండ్లపై వ్యవసాయ ఉత్పత్తులు తరలించేవారు విద్యుత్తు స్తంభాలను చూసి జంకుతున్నారు. మొత్తం ఆరు స్తంభాల కండక్టర్ తీగలు కింది ఎత్తులోనే ఉన్నాయి. పెద్దగాలి, వర్షం పడితే స్తంభాలు నేలకూలే అవకాశం ఉందని చెబుతున్నారు. తక్షణం ట్రాన్స్‌కో అధికారులు స్పందించి సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

పీఎంశ్రీ.. వసతులు సమకూరి!

ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ) పథకం కింద ఎంపికైన పాఠశాలల్లో వసతులు సమకూరుతున్నాయి. చీమకుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, దేవరపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలు ఈ పథకం కింద ఎంపికయ్యాయి. వాటిల్లో ఆటస్థలాల ఏర్పాటుకు ముందుగా నిధులు మంజూరు చేశారు. చీమకుర్తి పాఠశాలకు రూ.7 లక్షలు మంజూరు కాగా కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బాస్కెట్‌బాల్, లాంగ్‌జంప్ కోర్టులు ఏర్పాటు చేశారు. గురుకుల పాఠశాలలో రూ.5 లక్షలతో క్రీడా ప్రాంగణాలను అభివృద్ధి చేశారు. దేవరపాలెం పాఠశాలలో స్థల సమస్య కారణంగా పనులు ప్రారంభం కాలేదు. చీమకుర్తి పాఠశాల మైదానంలో విద్యార్థులు ఆటలాడుతున్న చిత్రమిది. -న్యూస్‌టుడే, చీమకుర్తి

అన్నీ తెలుసుకుంటాం.. అండగా ఉంటాం!

గ్రామాల్లో కుటుంబాల ఆదాయాలు, జీవనోపాధుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంపై వెలుగు ఏపీఎం బాబూరావు ఆధ్వర్యంలో సోమవారం సంతనూతలపాడు మండల సమాఖ్య కార్యాలయంలో పొదుపు సంఘాల ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వీవోఏలు, డ్వాక్రా మహిళలు తమ గ్రూపులకు సంబంధించిన ప్రతి అంశాన్నీ చరవాణిలో ఇచ్చిన యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. వేగవంతంగా, తప్పులు లేకుండా సర్వేను పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా మహిళలంతా తమ చరవాణులను ప్రదర్శిస్తున్న చిత్రమిది. -న్యూస్‌టుడే, సంతనూతలపాడు

గోవిందా.. హరి గోవిందా..!

శ్రవణ నక్షత్రాన్ని పురస్కరించుకొని సోమవారం ఒంగోలు నగరంలోని శ్రీగిరి క్షేత్రంలో గిరి ప్రదక్షిణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో సాగింది. ముందుగా బాపూజీ గోశాలలో పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీలక్ష్మీ పద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తులను పుష్పాలతో అలంకరించిన పల్లకిలో ఉంచి గోవింద నామ స్మరణను మార్మోగించారు. జిల్లా కోర్టు, కేశవస్వామిపేట, సీతారామపురం, గద్దలగుంట, రాజాపానగల్‌రోడ్డు మీదుగా శ్రీగిరి చేరి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తుల చిత్రమిది. -న్యూస్‌టుడే, ఒంగోలు సాంస్కృతికం

శివపార్వతుల కల్యాణం.. చూసిన కనులదే భాగ్యం!

మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా సోమవారం ఒంగోలు నగరంలోని వివిధ శివాలయాల్లో కల్యాణోత్సవాలు ఘనంగా జరిగాయి. సంతపేట సాయిబాబా మందిరంలోని పార్వతీ పరమేశ్వరుల కల్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ మతంపల్లి దక్షిణామూర్తి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. కేశవస్వామి పేటలోని శ్రీకాశీవిశ్వేశ్వర స్వామి, కొత్తపట్నం బస్టాండ్ కూడలిలోని శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానాల్లోనూ వేడుకలు కనుల పండువగా సాగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తిలకించారు. సాయంత్రం నగరోత్సవం శోభాయామానంగా నిర్వహించారు.

◗ ఒంగోలు నగర పరిధిలోని కొప్పోలులో భీమేశ్వర స్వామి గ్రామోత్సవం వైభవంగా జరిగింది. నంది వాహనంపై గంగా పర్వత వర్ధనీ సమేత భీమేశ్వరస్వామి ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

సంతపేట సాయిబాబా మందిరంలో శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న వేద పండితులు

◗ రామతీర్థంతోపాటు, చీమకుర్తి మండలంలోని పలు శివాలయాల్లో సోమవారం శివపార్వతుల కల్యాణం కమనీయంగా సాగింది. మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రి లింగోద్భవ కాలం అనంతరం ఆయా ఆలయాల్లో స్వామి వారి కల్యాణం జరిపించారు. చీమకుర్తి హరిహర క్షేత్రంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి దంపతులు, శిద్దా ట్రస్టు సభ్యులు ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

◗ సంతనూతలపాడు, పేర్నమిట్టలో మహాశివరాత్రిని పురస్కరించుకొని లింగోద్భవ పూజలు నిర్వహించారు. ◗ కొత్తపట్నంలోని గంగా పార్వతీ సమేత నాగేశ్వరస్వామి కల్యాణం కనుల పండువగా సాగింది. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అనంతరం గరుడ వాహనంపై దేవతామూర్తులను ఊరేగించారు. –న్యూస్‌టుడే, బృందం

కొత్తపట్నంలో గంగా పార్వతీ సమేత నాగేశ్వరస్వామి వారి కల్యాణ వేడుక తిలకిస్తున్న భక్తులు

రద్దీ మార్గం.. ఇన్నాళ్లకు మోక్షం!

న్యూస్‌టుడే, కొత్తపట్నం

వైకాపా ప్రభుత్వంలో అయిదేళ్లు గ్రామీణ, పట్టణ, నగర ప్రాంతాలనే తేడా లేకుండా అంతటా రహదారుల నిర్వహణను పూర్తిగా గాలికొదిలేశారు. కొత్తవి నిర్మించడం దేవుడెరుగు, కనీసం గుంతల్లో తట్ట మట్టివేసిన దాఖలాలు లేవు. దీంతో ప్రయాణికులు, వాహన చోదకులు నానా అవస్థలు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని ప్రాంతాల్లోని రహదారుల అభివృద్ధికి చర్యలు ప్రారంభించింది. ప్రాధాన్యతా క్రమంలో వాటి పునర్నిర్మాణం, నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.

ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు

కూటమి ప్రభుత్వ చొరవతో ఒంగోలు నియోజకవర్గంలోని మండల కేంద్రం కొత్తపట్నం-గుండమాల రహదారికి ఎట్టకేలకు మోక్షం కలిగింది. కొత్తపట్నం నుంచి ఆ గ్రామానికి వెళ్లేందుకు ఇది ప్రధాన మార్గం. దీంతో నిత్యం ఈ దారిలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుంది. వైకాపా పాలనలో ఈ రోడ్డును కనీసం పట్టించుకోలేదు. ప్రయాణికుల ఇక్కట్లు గుర్తించిన కూటమి ప్రభుత్వం రెండు కిలోమీటర్ల మేర పటిష్ఠ పరచడానికి నిధులు విడుదల చేయడంతో పనులు ప్రారంభమయ్యాయి.

మోటుమాలలో ప్రారంభమైన పనులు

రూ.2.36 కోట్లతో రహదారి విస్తరణ పనులు..

గుండమాల నుంచి మోటుమాల బస్టాండు వరకు కిలోమీటరు మేర రహదారి విస్తరించి తారు రోడ్డు వేయడానికి రూ.67 లక్షలు మంజూరయ్యాయి. మోటుమాల బస్టాండ్ నుంచి ఆ గ్రామ చివరి వరకు మరో కిలోమీటరు మేర రెండు వరుసల సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.1.69 కోట్ల నిధులు విడుదలయ్యాయి. దీంతో ఇటీవల పనులు ప్రారంభమయ్యాయి. పాత రోడ్డును పూర్తిగా తొలగించి నూతనంగా నిర్మించనున్నారు. దీంతో మోటుమాల గ్రామంలో రోడ్డుపైకి ఉన్న ఇళ్లను తొలగిస్తున్నారు. మార్చి చివరి నాటికి నూతన రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్దేశించింది. దీంతో పాటు గ్రామంలో అంతర్గత సీసీ రోడ్లు 145 మీటర్లు నిర్మించేందుకు మరో రూ.పది లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పనులు కూడా జరుగుతున్నాయి.

ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

మద్దిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని నందిపాడు గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని సీపీఎం ఆధ్వర్యంలో ఒంగోలు డిపో మేనేజర్‌కు సోమవారం నాయకులు వినతిపత్రం అందజేశారు. పార్టీ నాయకుడు ఉబ్బా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. గ్రామానికి గతంలో ఒంగోలు డిపో నుంచి బస్సు ఉండేదని, దానిని తొలగించడం వల్ల నందిపాడు, బసవన్నపాలెం, కోవివారి పాలెం, సీతారామపురం గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. ఇనమనమెళ్లూరు వరకు వచ్చే బస్సును బసవన్నపాలెం, కోవివారిపాలెం మీదుగా నందిపాడు వరకు పొడిగించినట్లయితే సమస్య కొంత వరకు పరిష్కారం అవుతుందని మేనేజర్‌కు విన్నవించారు.

పతక విజేతకు సన్మానం

విద్యార్థిని సత్కరిస్తున్న ఉపాధ్యాయులు, అధికారులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: స్పెషల్ భారత్ ఒలింపిక్స్ పేరుతో జాతీయ స్థాయిలో జరిగిన అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీల్లో కొండపి మండలం వెన్నూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి వెలిది మారుతీ ప్రసన్న కుమార్ బంగారు పతకం సాధించాడు. ఈ సందర్భంగా సోమవారం నగరంలోని రామనగర్ స్కూలులో జరిగిన కార్యక్రమంలో కోచ్ కోనూరి హనుమంతరావు, జిల్లా సమ్మిళిత విద్య కోఆర్డినేటర్ నాగేంద్రనాయక్, ఉపాధ్యాయులు అతడిని సత్కరించారు. నాగేంద్రనాయక్ మాట్లాడుతూ ఈ నెల 8న దిల్లీలో జరిగిన పోటీలో ఎంఆర్ విభాగంలో ఈ విద్యార్థి ప్రతిభ చూపినట్లు తెలిపారు.

అభివృద్ధి పనులపై కలెక్టర్‌తో చర్చ

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: కలెక్టర్ పి.రాజాబాబును స్థానిక కలెక్టరేట్‌లోని క్యాంపు కార్యాలయంలో సోమవారం రాష్ట్ర మారిటైంబోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కొండపి, కనిగిరి నియోజకవర్గాలకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. పాకల బీచ్ ఫెస్టివల్ విజయవంతం కావడంతో జిల్లా అధికార యంత్రాంగం చేసిన కృషి పట్ల కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

క్రమశిక్షణ చర్యలు ఉపసంహరణ

ఒంగోలు గ్రామీణం: ఒంగోలు నగర పరిధిలోని చెరువుకొమ్ముపాలెం సర్వే నం.1, 2లో వాగు పోరంబోకు భూమికి సంబంధించి నిబంధనలకు విరుద్ధంగా ఆన్‌లైన్‌లో మ్యుటేషన్ చేశారు. దీనిపై అప్పట్లో ఫిర్యాదులు రావడంతో పూర్వ తహసీల్దార్లు ఏకా మురళి, కెధారనాథ్ శ్రీకాంత్, జూనియర్ సహాయకులు వై.హనుమంతరావుపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు. ఇటీవల డీఆర్వో, ఆర్డీవో విచారణ చేపట్టి ప్రభుత్వానికి నివేదించారు. ఈ మేరకు వారిపై తదుపరి క్రమశిక్షణా చర్యలు రద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి.సాయి ప్రసాద్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

కంటి శస్త్ర చికిత్సకు తరలింపు

మద్దిపాడు: కంటి శస్త్ర చికిత్సకు మద్దిపాడు పీహెచ్‌సీ నుంచి శంకర్ నేత్రాలయానికి 24 మందిని తరలించినట్లు నేత్ర వైద్యుడు జయరాజ్ సోమవారం తెలిపారు. మండల పరిధిలో పలు గ్రామాల్లో వైద్య పరీక్షలు నిర్వహించామని, వారిలో శస్త్ర చికిత్సలు అవసరమైన వారిని గుర్తించినట్లు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

?: మద్దిపాడు మండలం ఘడియాపూడి పునరావాస కాలనీలో నెల రోజులకు పైగా వీధి దీపాలు పగటిపూట సైతం వెలుగుతున్నాయి. –ఎ.సుబ్బారావు, గ్రామస్థుడు

✓: సిబ్బందిని పంపించి పగటిపూట వీధి దీపాలు వెలగకుండా స్విచ్‌లు ఏర్పాటు చేయిస్తాం. –సురేష్, పంచాయతీ కార్యదర్శి

?: కొత్తపట్నం మండలం మోటమాల గ్రామంలో వారం రోజుల నుంచి మంచి నీళ్లు రావడం లేదు. –రాఘవమ్మ, గ్రామస్థురాలు

✓: పరిశీలించి వెంటనే సమస్యను పరిష్కరిస్తాం. –సుధాకర్‌రావు, పంచాయతీ కార్యదర్శి

?: ఒంగోలు నగరంలోని గాంధీరోడ్డులో బంగారు దుకాణాల వద్ద నుంచి ప్రకాశం విగ్రహం వరకు మరుగుదొడ్లు లేవు. దుకాణాల్లో పనిచేస్తున్న వర్కర్లకు ఇబ్బందిగా ఉంది. – స్థానిక వ్యాపారులు

✓: ఆ ప్రాంతాన్ని పరిశీలించి అనువైన స్థలం చూసి మరుగుదొడ్లు నిర్మిస్తాం. – ఏసయ్య, మున్సిపల్ ఇంజినీర్

?: ఒంగోలు వీఐపీ రోడ్డులో పద్మాలయ బ్యాకరీ ఎదుట మూలమలుపు వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంవల్ల ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. – ఏవీ సుబ్బయ్య, నగరవాసి

✓: టౌన్‌ప్లానింగ్ సిబ్బందిని పంపించి తగు చర్యలు తీసుకుంటాం. – కె.వెంకటేశ్వరరావు, కమిషనర్

-న్యూస్‌టుడే, మద్దిపాడు , కొత్తపట్నం, ఒంగోలు నగరం

వీధి దీపం ఏర్పాటు

స్పందనకు వందనం

ఒంగోలు నగరం: నగరంలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్ బిగించివున్న స్తంభానికి ఉన్న వీధి దీపం తొలగించి మళ్లీ అమర్చలేదని స్థానికులు 'ఈనాడు మేమున్నాం మీకు తోడుగా' దృష్టికి తీసుకొచ్చారు. దీనిని మున్సిపల్ ఇంజినీర్ ఏసయ్య దృష్టికి తీసుకెళ్లగా సోమవారం సిబ్బందిని పంపించి వీధి దీపం ఏర్పాటు చేశారు.

సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్

అర్జీదారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా దర్బార్ కార్యక్రమం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఎస్‌ఎన్‌పాడు నియోజకవర్గ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, గృహనిర్మాణ అనుమతులు, కొత్త పింఛన్ల మంజూరు.. తదితర సమస్యలకు సంబంధించి వినతులు తీసుకున్నారు. వాటిని పరిశీలించి ఆయా శాఖల అధికారులకు అందజేసి వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అన్ని వర్గాలకు అనుకూలంగా రాష్ట్ర బడ్జెట్ ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.18,224 కోట్లు కేటాయించారన్నారు. అన్ని రంగాల్లో మరింతగా రాణించేలా ముందుకు వెళ్తున్నట్లు ఆయన తెలిపారు.

రూ.40 లక్షలతో మురుగు కాలువ నిర్మాణం

శిలాఫలకం ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల, ఇతర నాయకులు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని 35వ డివిజన్‌లో రూ.40 లక్షల వ్యయంతో నిర్మించనున్న మురుగుకాలువ నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ శంకుస్థాపన చేశారు. మేయర్ గంగాడ సుజాత అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఒడా ఛైర్మన్ షేక్ రియాజ్, స్థానిక కార్పొరేటర్ శాండిల్య, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ, నగర తెదేపా అధ్యక్షుడు బండారు మదన్, అధికారులు, ఇతర కార్పొరేటర్లు పాల్గొన్నారు. వీఐపీ రోడ్డులో అల్లూరయ్య స్వీట్ దుకాణం పక్క నుంచి పద్మాలయ బేకరీ వరకు సీసీ డ్రెయిన్ నిర్మించనున్నట్లు మేయర్ తెలిపారు.

పుర కార్మికుల ఆందోళన

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మున్సిపల్ కార్మికులకు అన్యాయం జరిగిందంటూ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మస్టర్ కేంద్రం వద్ద సోమవారం ధర్నా చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మెరుగైన వేతనాలు ఇస్తామని ప్రకటించి మొండి చేయి చూపిందని మండిపడ్డారు. పాత బకాయిల ఊసేలేదని, 12వ పీఆర్‌సీ కమిటీని నియమించలేదన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో కార్మికులను ముఖ్యమంత్రి పక్కన కూర్చోపెట్టుకొని మీరే మా దేవుళ్లని పొగడటం తప్ప ఆచరణలో వారికి జరిగిన మేలు లేదన్నారు. రెగ్యులర్ కార్మికులకు నాలుగు డీఏలు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నగర కార్యదర్శి విజయమ్మ, అరుణ, ధనలక్ష్మి, రమేష్, అంకరాజు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సింహ గర్జనను జయప్రదం చేయాలి

నాగులుప్పలపాడు: బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఈ నెల 22న గుంటూరులో జరిగే బీసీ సింహ గర్జనను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్ కోరారు. మండలంలోని ఉప్పుగుండూరులో జరిగిన పార్టీ సమావేశంలో అందుకు సంబంధించిన గోడప్రతులను ఆయన ఆవిష్కరించారు.

సీనియర్ న్యాయవాది ముదివర్తి మృతి

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలు బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది, విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు మాజీ ఉపాధ్యక్షుడు **ముదివర్తి రాఘవరావు** (75) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఈయన కమ్యూనిస్టు ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొనేవారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఉన్నారు. ప్యానల్ న్యాయవాదిగా వివిధ బ్యాంకులకు సేవలు అందిస్తున్నారు. గతంలో ఒంగోలు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. ఈయన మృతి పట్ల న్యాయవాదులు, వివిధ రంగాల ప్రతినిధులు సంతాపం తెలిపారు.

మత్స్యకారులకు బోటు మోటార్ల పంపిణీ

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన ద్వారా కనపర్తి పంచాయతీ పరిధిలోని మత్స్యకారులకు బోటు మోటార్లు మంజూరయ్యాయి. సోమవారం మేకల సోమయ్య పట్టపుపాలెంలో నిర్వహించిన మోటార్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ హాజరయ్యారు. 18 మంది మత్స్యకారులకు 40 శాతం రాయితీపై సుమారు రూ.85 వేలు విలువ చేసే మోటార్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.

సాగునీరు పారేదెలా?

☛ మరమ్మతులకు నోచుకోని సాగర్ కాలువలు

న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

ఒంగోలు బ్రాంచ్ కెనాల్(ఓబీసీ) పరిధిలోని సాగర్ కాలువలు వైకాపా ప్రభుత్వ హయాంలో మరమ్మతులకు నోచుకోలేదు. దీంతో నీరు ప్రవహించే లోతట్టు ప్రాంతం అంతా చిల్ల చెట్లు, ఇతరత్రా పిచ్చిమొక్కలతో నిండిపోయాయి.

నిర్వహణ లేక తప్పని వృథా..

సాగర్ నీరు విడుదల చేసిన సమయంలో సదరు కాలువ ద్వారా తొలుత చీమకుర్తిలోని రామతీర్థం జలాశయాన్ని నింపుతారు. ఆ తర్వాత ఒంగోలు నగరపాలక సంస్థకు చెందిన రెండు వేసవి జలాశయాలతోపాటు, ఒంగోలు, కొత్తపట్నం, సంతనూతలపాడు, మద్దిపాడు మండలాలకు చెందిన సాగు, తాగునీటి చెరువులను నింపుతారు. ఓబీసీ కాలువ నుంచి దిగువ ప్రాంతమైన ఆయా మండలాల్లోని గ్రామాలకు నీరు ప్రవహించేందుకు వీలుగా త్రోవగుంట, అల్లూరు మైనర్, కొప్పోలు మేజర్ కాలువలు ఉన్నాయి. ఆయకట్టు ప్రాంతాలకు తడి అందించేందుకు నీటి సరఫరాతోపాటు, వేసవిలో తాగునీటి అవసరాల నిమిత్తం గ్రామాల్లోని చెరువులకు విడుదల చేస్తారు. అల్లూరు మైనర్ నుంచి అల్లూరు, పెళ్లూరు చెరువు, కొప్పోలు మేజర్ నుంచి ఒంగోలు వేసవి జలాశయంతోపాటు, కొప్పోలు చెరువుకు.. త్రోవగుంట మేజర్ కాలువ ద్వారా సంతనూతలపాడు మండలం మైనంపాడు, ఎర్రగుడిపాడు, మద్దిపాడు మండలం లింగంగుంట, ఒంగోలు మండలం మండువవారిపాలెం, ముక్తినూతలపాడు, దశరాజుపాలెంలోని తాగునీటి చెరువులను నింపుతారు. అంత ప్రాధాన్యత గల కాలువలకు మరమ్మతులు గురించి పట్టించుకోలేదు. కనీస నిర్వహణ పనులు కూడా చేయకపోవడంతో నీటి వృథా ఎక్కువగా ఉంటుంది. క్షేత్రస్థాయి ఇంజినీరింగ్ అధికారులు ప్రతిపాదనలు తయారుచేసినా కాగితాలకే పరిమితమయ్యాయి.

పనులకు ఇదే కీలక సమయం..

సాగర్ కాలువ మరమ్మతు పనులు నీటి ప్రవాహం లేనప్పుడు చేయాలి. వేసవి దృష్ట్యా మరోసారి తాగునీటి చెరువులను నింపే అవకాశం ఉంటుంది. కాలువల మరమ్మతులకు ప్రస్తుత సీజన్ అనువైన సమయం. తక్షణమే నిధులు మంజూరు చేస్తే సకాలంలో పనులు చేయడానికి వెసులుబాటు కలుగుతుంది. ఆ దిశగా జలవనరుల శాఖ అధికారులు స్పష్టమైన ప్రణాళికతో ముందుకెళ్లాలి. దీన్ని దృష్టిలో ఉంచుకుని వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



చిల్లచెట్లు, పిచ్చిమొక్కలతో అధ్వానంగా మారిన త్రోవగుంట మేజర్ కాలువ

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
కర్నూల్ రోడ్ బ్రాంచి (12919), ఒంగోలు, ప్రకాశం జిల్లా.

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నుండి వాహనములు కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనములను స్వాధీనం చేసుకొని **"ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే ఏది ఉన్నది ఉన్నట్లుగానే మరియు ఏది ఉంటే అది ఉన్నది ఉన్నట్లుగానే"** వేలం ద్వారా దిగువ తెలిపిన తేదీన అమ్ముటకు నిర్ణయించినారు. వాహనముల లోన్ తాలూకు అసలు బకాయిసొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఇ-వేలమునకు ఆహ్వానించడమైనది.

ఋణగ్రహీత(ల) పేరు: శ్రీ శ్యామ్ కుమార్, డి.నెం: 8-437(6), సౌత్ బైపాస్ రోడ్, పద్మ టవర్స్ ఎదురు, ఒంగోలు, ప్రకాశం జిల్లా. అకౌంట్ నెం: 37446467513

రిజిస్ట్రేషన్ నెం.	కంపెనీ / ఫ్యూయల్	మోడల్ / కలర్	రిజర్వు ధర	ధరావత్తు
AP27BS 8338	RENAULT DUSTER RXZ DCI-85 PS, Diesel	2017 / Silver	2,70,000/-	27,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: 23-02-2026, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ వరకు
బిడ్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం: 23-02-2026 మ॥ 3.00 గం॥లకు
బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.3,000/- లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు: 1) వాహనములను "ఎక్కడ ఎలా వున్నది అక్కడ" మరియు "అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం వేయబడును మరియు రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనములు అమ్మబడదు. 2) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 3) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 4) ఆక్షన్‌కి మూడు రోజుల ముందుగా 19-02-2026, 20-02-2026, 21-02-2026 ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 5 గం॥ల వరకు కారు తనిఖీకి అందుబాటులో ఉంటుంది. 5) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్ పోర్టల్ https://baanknet.com/eauction-psb/bidder-registration మరియు టోల్ ఫ్రీ నెం: +91 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com మరియు మిగిలిన వివరముల కొరకు మా యొక్క రికవరీ ఏజెంట్, మొబైల్ నెం: 9398380205 ను సంప్రదించగలరు.

తేది: 16-02-2026, ప్రదేశం: ఒంగోలు   సం/- అధీకృత అధికారి, SBI, కర్నూలు రోడ్ బ్రాంచ్

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
పిబిబి ఒంగోలు బ్రాంచి (17157), ఒంగోలు, ప్రకాశం జిల్లా.

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నుండి వాహనములు కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనములను స్వాధీనం చేసుకొని **"ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే ఏది ఉన్నది ఉన్నట్లుగానే మరియు ఏది ఉంటే అది ఉన్నది ఉన్నట్లుగానే"** వేలం ద్వారా దిగువ తెలిపిన తేదీన అమ్ముటకు నిర్ణయించినారు. వాహనముల లోన్ తాలూకు అసలు బకాయిసొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఇ-వేలమునకు ఆహ్వానించడమైనది.

ఋణగ్రహీత(ల) పేరు: శ్రీ బి.ఆనంద వెంకటేశ్వర్లు, తండ్రి: బి. రాఘవ్, డి.నెం: 6-1-87, గొడుగుపాలెం, ఒంగోలు, ప్రకాశం జిల్లా-523002. అకౌంట్ నెం: 38517728545

రిజిస్ట్రేషన్ నెం.	కంపెనీ / ఫ్యూయల్	మోడల్ / కలర్	రిజర్వు ధర	ధరావత్తు
AP39BE 6587	FIGO 1.5 DIESEL	2019 / OXFORD WHITE	1,75,000/-	17,500/-

ఇ-వేలం తేది మరియు సమయం: 23-02-2026, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 4.00 గం॥ వరకు
బిడ్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయం: 23-02-2026 మ॥ 3.00 గం॥లకు
బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.3,000/- లతో గుణింపులో హెచ్చించవలెను.

తేది: 16-02-2026, ప్రదేశం: ఒంగోలు   సం/- అధీకృత అధికారి, SBI, పిబిబి ఒంగోలు బ్రాంచ్

(c) eenadu

ఈనాడు
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
మంగళవారం ఫిబ్రవరి 17, 2026

చూసిన కనులదే భాగ్యం

కల్యాణమూర్తులుగా మూలస్థానేశ్వరుడు, అమ్మవారు

శివరాత్రి మహోత్సవాల్లో భాగంగా సోమవారం శివపార్వతుల కల్యాణోత్సవాలు కనుల పండువగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. నెల్లూరు మూలాపేట శివాలయంలో కల్యాణ మూర్తులుగా శివపార్వతులు, భక్తజన సందర్శం పొదలకూరులోని శివాలయం. - నెల్లూరు(సాంస్కృతికం), పొదలకూరు

భక్తులతో కిక్కిరిసిన పొదలకూరులోని శివాలయం

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నెల్లూరు(విద్యుత్తు): నెల్లూరు మూలాపేటలోని మూలస్థానేశ్వర స్వామి రథోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3.30 గంటల వరకు విద్యుత్తుకు అంతరాయం ఉంటుందని ఈఈ ఎం.శ్రీధర్ ప్రకటనలో తెలిపారు. రామయ్యపేట, రాజావారి వీధి, పరిసర ప్రాంతాలైన మూలాపేట, రాజా వారి వీధి, పల్లిపట్టు, చెముడిపాటి తోట, శివాలయం పరిసర ప్రాంతాలు, కొండ దిబ్బ, బ్రాహ్మణ వీధి, శాంతినగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తుకు అంతరాయం ఉంటుందని వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.

కలల దారిలో.. కమనీయ ఫలితం

'జేఈఈ మెయిన్స్'లో రాణింపు

న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య), వేదాయ: లక్ష్యం ఎంత ఉన్నతంగా ఉంటే.. ఫలితం అంత సమున్నతంగా ఉంటుందని నిరూపించారు సింహపురి విద్యార్థులు. అకుంఠిత దీక్ష.. తల్లిదండ్రుల సహకారం.. అధ్యాపకుల ప్రోత్సాహంతో.. జేఈఈ మెయిన్స్‌లో సత్తాచాటారు. గత నెల 21 నుంచి 29 వరకు ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్స్‌లో జేఈఈ మెయిన్స్ పరీక్షలు జరిగాయి.. సదరు ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) విడుదల చేసింది. చక్కటి పర్సంటైల్ సాధించిన విద్యార్థుల మనోగతం...

విద్యార్థి పేరు / పర్సంటైల్ / ఊరు / తల్లిదండ్రులు / కుటుంబ నేపథ్యం / లక్ష్యం

ఐఐటీలో సీటు సాధిస్తా

వేనాటి కుషాల్ రెడ్డి, 99.94, నెల్లూరు నగరం, సుధీర్ - శిల్ప, తండ్రి వ్యాపారవేత్త, మంచి ఐఐటీలో సీటు సాధించడం

తల్లిదండ్రుల ప్రోత్సాహంతో..

పి.అక్షయ్ వర్షిత్, 99.92, నెల్లూరు నగరం, సుబ్రహ్మణ్యం - గాయత్రిదేవి, తండ్రి వ్యాపారం, ప్రముఖ ఐఐటీలో సీటు

ఐఐటీ మద్రాసులో చదువుతా

ఎం.యశ్వంత్‌రెడ్డి, 99.88, నెల్లూరు నగరం, ఎం.వీరారెడ్డి - సంధ్య, తండ్రి వ్యాపారవేత్త, మద్రాస్ ఐఐటీలో సీటు తెచ్చుకుంటా.

ఐఐటీలో మంచి ర్యాంకు

తాతా దత్తసాత్విక్, 99.74, అన్నారెడ్డిపాలెం, విడవలూరు, శ్రీధర్ - విజయలక్ష్మి, తండ్రి లెక్చరర్, మంచి ఐఐటీలో సీటు సాధించడం

ఐఐటీలో సీటు సాధించటం

ఎస్‌కె తాహిర్‌బాషా, 98.37, ఎనమదల చేజర్ల, మండలం, యస్దానీబాషా, మాబీన, తండ్రి మెకానిక్, ఐఐటీలో సీటు సాధించటం

సాఫ్ట్‌వేర్‌గా రాణిస్తా

జి.సాయిలిఖిత్, 99.88, నెల్లూరు, గురుమూర్తి - నాగమణి, తండ్రి వ్యాపారం, ఐఐటీ అనంతరం.. సాఫ్ట్‌వేర్ రంగంలో స్థిరపడటం

లక్ష్య సాధన దిశగా..

ఇ.శివ కుశ్వంత్, 99.86, నెల్లూరు, వేదాయపాళెం, జనార్దన్ - ప్రవీణ, తండ్రి ప్రభుత్వ ఉద్యోగి, మంచి ఐఐటీలో సీటు.

ఐపీఎస్ సాధనే ధ్యేయం

సి.శరణ్య, 97.42, నెల్లూరు బీవీనగర్, వెంకటయ్య - కవిత, తండ్రి డ్రైవర్, అధ్యాపకులు, ఐపీఎస్ సాధించడం

రసకందాయంలో... కార్పొరేషన్ రాజకీయం!

మేయర్ ఎన్నికకు షెడ్యూల్ విడుదల

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు కార్పొరేషన్ రాజకీయం రసకందాయంలో పడింది. మేయర్ సీటు భర్తీకి రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం షెడ్యూల్‌ను ప్రకటించింది. ఈ మేరకు ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యేక సమావేశం నిర్వహించి మేయర్‌ను ఎన్నుకోనున్నారు. సమావేశానికి సంబంధించిన సమాచారం కార్పొరేటర్లు, ఎక్స్ అఫిషియో సభ్యులకు కలెక్టర్ ఫారం-2 ద్వారా ఈ నెల 20వతేదీలోపు చేరాల్సి ఉంది.

26న ప్రత్యేక సమావేశం

ఈ నెల 26వ తేదీ ఉదయం 11 గంటలకు మేయర్ ఎన్నికకు ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. అందులో కార్పొరేటర్లు ఓటింగ్ ద్వారా ఎన్నుకుంటారు. అనివార్య కారణాలతో ఆ రోజు ఎన్నిక జరగకపోతే.. మరుసటి రోజు 27వ తేదీ నిర్వహించాలని నోటిఫికేషన్‌లో స్పష్టం చేశారు. ప్రధాన రాజకీయ పార్టీలు తెదేపా, వైకాపా తమ వ్యూహాలకు పదును పెడుతున్నాయి. కార్పొరేటర్ల కోసం కసరత్తు ప్రారంభించాయి

అవినీతి ఆరోపణలపై విచారణకు ఆదేశం

మాజీ మేయర్ పొట్లూరి స్రవంతిపై వచ్చిన అవినీతి ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి వెంటనే నివేదిక ఇవ్వాలని ఇన్‌ఛార్జి మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఆదేశాలు జారీ చేశారు. ఓ అధికారి నుంచి రూ. 65వేలు ఫోన్ పే చేయించుకున్నారని.. మున్సిపల్ పాఠశాలల విద్యార్థులకు అందించే స్నాక్స్‌లో పెద్దఎత్తున అవినీతి చోటు చేసుకుందని.. కమీషన్ల కోసం అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలపై విచారణ జరపాలన్నారు. పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, రెవెన్యూ విభాగాల్లో కూడా విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కోరినట్లు సమాచారం. గతంలో జరిగిన సంఘటనలు, గృహాలకు సంబంధించి మార్ట్‌గేజ్ విడుదల, అధికారుల సంతకాల ఫోర్జరీ తదితరాలపై ఆరా తీశారు.

శాశ్వత లీజు భూముల్లో అక్రమాలు

తొలుత లబ్ధిదారుల జాబితా ఇవ్వాలని వినతి

దగదర్తి, న్యూస్‌టుడే: విమానాశ్రయ ఏర్పాటు భూసేకరణలో సర్వే చేసిన లబ్ధిదారుల జాబితా ఇవ్వాలని దామవరం రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దారు కార్యాలయం వద్ద ఆందోళన చేసి.. తహసీల్దారు లాజరస్‌కు వినతిపత్రం సమర్పించారు. సర్వే నంబరు 1-1లోని 481 ఎకరాల శాశ్వత లీజు భూముల్లో అక్రమాలు జరిగాయని, ఏసీబీకి చిక్కిన గత ఇన్‌ఛార్జి తహసీల్దారు అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. మాకు తెలియకుండానే సర్వే చేసి జాబితా తయారు చేశారని మండిపడ్డారు. గ్రామసభ పెట్టలేదని, జాబితా ఇవ్వలేదని ఆరోపించారు. ఇవేవీ లేకుండా గ్రామసభ నిర్వహించి.. భూసేకరణ చేస్తామని ఆర్డీవో ప్రకటించడం తగదన్నారు. లబ్ధిదారుల జాబితా ఇచ్చిన తర్వాతే నిర్వహించాలని డిమాండ్ చేశారు. వెలుపోడులోని సర్వే నంబరు 120, 124, 380 భూముల్లోనూ అక్రమాలు జరిగాయని, పూర్తిస్థాయిలో విచారణ జరపాలని కోరారు. రైతుల వెంట ఇరిగేషన్ బోర్డు రాష్ట్ర మాజీ డైరెక్టర్ రవీంద్రనాయుడు, తెదేపా నాయకులు లోకేశ్, సునీల్ ఉన్నారు. శాశ్వత కౌలు రైతులకు న్యాయం చేయాలని రాష్ట్ర ఇరిగేషన్ బోర్డు మాజీ డైరెక్టర్ రవీంద్రనాయుడు ఆధ్వర్యంలో కౌరుగుంటలో కావలి ఆర్డీవో వంశీకృష్ణను కలిసి వినతిపత్రం అందజేశారు.

తహసీల్దారుతో మాట్లాడుతున్న రైతులు, నాయకులు

అక్రమాల పగుళ్లకు.. అవినీతి పూత!



నెల్లూరు నగరం వెంకటేశ్వరపురం జగనన్న కాలనీలో పేదల కోసం నిర్మించిన ఇళ్లు ఇది. గత ప్రభుత్వంలో వైకాపా సానుభూతిపరులు వీటి నిర్మాణ బాధ్యత దక్కించుకున్నారు. అత్యంత నాసిరకంగా కట్టారు. దాంతో ఇలాగే పగుళ్లు వచ్చాయి. ఈ పరిస్థితిని చక్కదిద్దాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయగా.. పైపై పూతలు వేసి చేతులు దులుపుకున్నారు. ఈ ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించి మమ అనిపిస్తుండటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

ఈనాడు, నెల్లూరు: కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఒకటీ, రెండు కాదు.. 20వేల ఇళ్లలో అవకతవకలు, రూపాయి, రెండు రూపాయలు కాదు.. రూ. 110 కోట్లు, ఒకరు ఇద్దరు కాదు.. ఏకంగా 71 మంది గృహ నిర్మాణ సిబ్బంది పాత్ర. ఇవీ గత ప్రభుత్వంలో జిల్లాలో పేదలకు ఇళ్ల నిర్మాణం పేరిట జరిగిన దోపిడీకి నిలువెత్తు సాక్ష్యాలు. నాలుగు నెలల పాటు సాగిన విచారణలో విజిలెన్స్ అధికారులు తేల్చిన వాస్తవాలు. వీంతో పాటు 180 మంది గుత్తేదారులు నిబంధనలు ఉల్లంఘించినట్లు గుర్తించారు. 288 మంది ఇంజినీరింగ్ అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. ఇది నాణేనికి ఓ వైపు కాగా.. రెండో వైపు ప్రభుత్వాన్ని దోచుకున్న అక్రమార్కులు రాష్ట్ర స్థాయిలో ఓ ఉన్నతాధికారితో పాటు జిల్లాలోని పలువురు ప్రజాప్రతినిధులు కుమ్మక్కయ్యారు. చివరకు నాణ్యత సక్రమంగా లేని ఇళ్లకు మరమ్మతులు చేయించాలని ప్రభుత్వం ఆదేశిస్తే.. రూ. కోట్లు కాజేసిన గుత్తేదారులు పైపై పూతలు వేసి చేతులు దులుపుకొంటున్నా.. ప్రజాప్రతినిధులు, అధికారులు కన్నెత్తి చూడకపోవడం విస్తుగొలుపుతోంది.

బకెట్టులో కలిపి.. బ్రష్‌తో రాస్తూ

జిల్లాలో 26,200 ఇళ్లు ఆప్షన్-3 కింద గుత్తేదారులకు అప్పగించగా.. 4,485 పూర్తి చేసినట్లు చూపించారు. 7,628 రూఫ్ పూర్తయినట్లు చెబుతుండగా.. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. ఇందుకోసం రూ. 304.78 కోట్లు ఖర్చు చేశారు. ఇటీవల క్వాలిటీ కంట్రోల్ సిబ్బంది సుమారు 6,800 ఇళ్ల నాణ్యత బాగోలేదని నిర్ధారించారు. 140 మంది కాంట్రాక్టర్లను బాధ్యులు చేస్తూ నోటీసులు ఇచ్చారు. వీటిలో ప్లాస్టింగ్ వరకు 3,970కి మరమ్మతులు చేసినట్లు అధికారులు చెబుతుండగా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి భిన్నంగా ఉంది. బీటలు వారిన గోడలకు.. ఓ బకెట్టులో సిమెంట్, నీరు కలిపి.. ఆ మిశ్రమాన్ని బ్రష్‌తో పూసుకుంటూ వెళుతున్నారు. నెల్లూరుతో పాటు కావలి నియోజకవర్గంలో లేఅవుట్లలో ఇది జరుగుతోందని అధికారులు గుర్తించినా.. కోసం అడిగే నాథుడే లేకపోవడం గమనార్హం.

దీనిపై గృహ నిర్మాణ సంస్థ ఇన్‌ఛార్జి పీడీ మోహన్‌రావు మాట్లాడుతూ.. నాణ్యత లేని ఇళ్లను గుత్తేదారులు కచ్చితంగా బాగు చేయాల్సిందే. ఇప్పటికే ఆ మేరకు ఆదేశాలిచ్చాం. 50 శాతం ఇళ్లను బాగు చేశారు. మళ్లీ పరిశీలించి సంతృప్తి చెందిన తర్వాతే బిల్లులు మంజూరు చేస్తామన్నారు.

సౌర వెలుగులెప్పుడో?

నెల్లూరు కలెక్టరేట్ భవనంపై మరమ్మతుల సందర్భంగా సోలార్ విద్యుత్తు కోసం ఏర్పాటు చేసిన వ్యవస్థను తొలగించారు. మరమ్మతులు చేసి నెలలు గడిచినా.. సౌర విద్యుత్తును తిరిగి ఏర్పాటు చేయలేదు. వాటి పలకలను కలెక్టరేట్ భవనం వెనుక వృథాగా వదిలేశారు. అధికారులు స్పందించి సౌర విద్యుత్తును వినియోగంలోకి తీసుకురావాలని ఉద్యోగులు కోరుతున్నారు. - **ఈనాడు, నెల్లూరు**

వేదన మీది.. వాదన మాది!

జీజీహెచ్‌లో కానరాని వీల్ ఛైర్లు, స్ట్రెచర్లు

వీల్ ఛైర్ లేక అవస్థ

నెల్లూరు రూరల్‌కు చెందిన ఈయన పక్షవాతంతో బాధపడుతున్నారు. కుటుంబ సభ్యులు ఇటీవల సర్వజన ఆసుపత్రికి తీసుకువచ్చారు. ఆటో దిగిన తర్వాత నడిచేందుకు శరీరం సహకరించలేదు. కూర్చొని వెళ్లేందుకు వీల్‌ఛైర్ అందుబాటులో లేదు. దాంతో ఇలా అవస్థలు పడుతూనే ముందుకు వెళ్లారు.

ఫైళ్లకు కులాసా

ఇదీ నెల్లూరు జీజీహెచ్‌లోని చిత్రమే.. రోగులను తీసుకువెళ్లేందుకు వీల్‌ఛైర్ కావాలంటే..ఎక్కడున్నాయో చెప్పే దిక్కులేదు గానీ.. సిబ్బంది మాత్రం పత్రాలు, ఫైళ్లు, ఇతర సామగ్రిని తీసుకువెళ్లేందుకు వాటిని వినియోగిస్తూ కనిపిస్తుండటం.. తీవ్ర విమర్శలకు తావిస్తోంది.

ఈనాడు, నెల్లూరు: మెరుగైన వైద్య సేవల కోసం తరలివచ్చే రోగులు, క్షతగాత్రులు, వారి కుటుంబ సభ్యులకు బోధనాసుపత్రుల ప్రవేశ మార్గంలోనే చుక్కలు కనిపిస్తున్నాయి. తీవ్ర అనారోగ్యం, ప్రమాదాల్లో గాయపడి అత్యవసర చికిత్స కోసం వచ్చే వారిని వెంటనే క్యాజువాలిటీ, ఐపీ వార్డుల్లో చేర్చడానికి వారి సహాయకులు నానా యాతన పడాల్సి వస్తోంది. స్ట్రెచర్లు, వీల్ ఛైర్లు ఉన్నచోట.. ఎలాగోలా కష్టపడి దక్కించుకున్నా.. వాటిని సజావుగా నడిపించే నాలుగో తరగతి సిబ్బంది ఉండటం లేదు. కుటుంబ సభ్యులే రోగులను భుజాలకెత్తుకునో.. చేతులపై మోసుకునో వెళ్లే దృశ్యాలు ఇక్కడ సర్వసాధారణమయ్యాయి.

ఇదీ పరిస్థితి.!	పని చేస్తున్నవి	చేయనివి	కావాల్సినవి
స్ట్రెచర్లు : 71	38	25	50
వీల్‌ఛైర్లు:75	41	34	50

పరీక్షలకు వెళ్లాలన్నా...

జీజీహెచ్‌లో ఓపీ 850 నుంచి 1100 వరకు ఉంటుండగా- ఇన్‌పేషంట్లు 500-600 మంది చేరుతుంటారు. నెలకు 300 వరకు శస్త్రచికిత్సలు జరుగుతుంటాయి. ఇంతటి ప్రాధాన్యం ఉన్న ఆసుపత్రుల్లో ఇన్ పేషంట్ల ఇబ్బందులు వర్ణనాతీతం. వైద్యుల సూచనల మేరకు వివిధ పరీక్షలకు ఇన్‌పేషంట్లను తీసుకువెళ్లేవారు.. పరీక్షల వివరాలను ల్యాబ్ నుంచి తెచ్చేవారూ ఉండటం లేదు. వీల్‌ఛైర్లు, స్ట్రెచర్ల నిర్వహణ సరేసరి. మరమ్మతులకు గురైన వాటినీ బాగు చేయించడం లేదు. ఒక్కొక్కరు రోగ నిర్ధారణకు వెళ్లి వచ్చేందుకు రెండు నుంచి నాలుగు గంటల సమయం పడుతోంది. వీటన్నిటినీ తక్షణం చక్కదిద్దాల్సిన అవసరం ఉంది.

నెల్లూరు జట్టు ఘన విజయం

నాలుగు వికెట్లు తీసిన అశ్విన్ రానా

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఏసీఏ సౌత్‌జోన్ అండర్-12 అంతర్ జిల్లాల క్రికెట్ టోర్నీలో నెల్లూరు జట్టు శుభారంభం చేసింది. సోమవారం వైఎస్సార్-ఏసీఏ స్టేడియంలో ఈ పోటీలు ప్రారంభం కాగా.. అనంతపురం జట్టుతో జరిగిన పోరులో నెల్లూరు జట్టు 126 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన నెల్లూరు జట్టు నిర్ణీత 35 ఓవర్లలో 224 పరుగులు చేసింది. మౌనిష్ 59, భరద్వాజ్ అజేయంగా 52, జాన్సన్ 47 పరుగులు చేశారు. అనంతపురం బౌలర్ అఖిల్ గౌడ్‌కు రెండు వికెట్లు పడ్డాయి. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అనంతపురం జట్టు 20.4 ఓవర్లలో 98 పరుగులకే ఆలౌట్ అయింది. నెల్లూరు బౌలర్లు అశ్విన్ రానా 4, గురు 3 వికెట్లు తీశారు.

వ్యవస్థే కొత్తది.. పనితీరు పాతదే!

'మ్యుటేషన్లు, పట్టాదారు పాసు పుస్తకాల అందజేతకు లంచాలు అడుగుతున్నారని ఓ గ్రామానికి చెందిన రైతులు కలెక్టరేట్‌లో అర్జీ అందజేశారు. దానిపై విచారణ చేపట్టినట్లు అధికారులు చెబుతున్నా.. తమను పిలవకుండా.. తమకు తెలియకుండానే ముగించారంటూ సదరు అన్నదాతలు మరోసారి వినతిపత్రాలిచ్చారు. ఇంత వరకు వీటిపై స్పందన లేదు.' - **రెవెన్యూ క్లినిక్‌లో అందజేసిన ఓ అర్జీ తీరిది.**

రెవెన్యూ క్లినిక్‌లో ఖాళీగా కూర్చున్న అధికారులు

- న్యూస్‌టుడే, నెల్లూరు(కలెక్టరేట్)

కలెక్టరేట్‌లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అనుసంధానంగా గత ఏడాది డిసెంబరు 29న రెవెన్యూ క్లినిక్‌లను ప్రారంభించారు. పేరుకుపోతున్న రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే ఈ వ్యవస్థ లక్ష్యం. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో సదుద్దేశంతో ఈ క్లినిక్‌ను ప్రారంభించినా.. ఎప్పటిలాగే కొందరు రెవెన్యూ అధికారుల్లో అశ్రద్ధ వేళ్లూనుకుపోయింది. దాంతో ప్రజలకు సంతృప్తికర పరిష్కారాలు లభించడం లేదు. కలెక్టరేట్‌లో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వారానికి సగటున 200 వరకు అర్జీలు వస్తుండగా- వీటిల్లో అత్యధికం రీసర్వే లోపాలు, అసైన్‌మెంట్స్, భూసేకరణ సమస్యలు, ఆక్రమణలు, 22ఏ జాబితా నుంచి తొలగించాలని, మ్యుటేషన్లు తదితర అంశాలవే. వీటన్నిటినీ రెవెన్యూ క్లినిక్‌కే పంపుతుండగా.. సరైన రీతిలో స్పందన ఉండటం లేదన్న అసంతృప్తి వ్యక్తమవుతోంది.

ఇదీ సంగతి	
మొత్తం అర్జీలు:	1402
పరిష్కారం:	131
131లో రీ ఓపెన్:	89
పెండింగ్:	1271

రెవెన్యూ క్లినిక్‌పై కొరవడిన చైతన్యం

అవగాహన తక్కువే...

నాలుగు డివిజన్ల నుంచి ఒక్కో అధికారిని తీసుకొచ్చి.. కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కుర్చీలు వేసి కూర్చోబెట్టారు. అర్జీదారులు నేరుగా లోపలికి వెళుతున్నారే తప్ప.. వీరి వద్దకు వెళ్లడం లేదు. రెవెన్యూ క్లినిక్‌కు ప్రత్యేకంగా అర్జీ ఫారం ఉన్నా.. ఇంత వరకు ఒక్కరూ దానిలో రాసిచ్చిన దాఖలాలు లేవు. ఈ విభాగాన్ని కేఆర్ఆర్‌సీ విభాగం పర్యవేక్షిస్తోంది. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌ను నియమించారు. ఈయన కింద నగరపాలక సంస్థ నుంచి ఒకరు, నలుగురు డిజిటల్ అసిస్టెంట్లు, ఒక పొరుగు సేవల ఉద్యోగి ఉన్నారు.

దీనిపై డీఆర్వో విజయకుమార్ మాట్లాడుతూ.. 'అర్జీదారులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా చేయడమే రెవెన్యూ క్లినిక్ లక్ష్యం. ప్రత్యేక కౌంటర్లు పెట్టి పర్యవేక్షిస్తున్నాం. సమస్య వెంటనే సంబంధిత ఆర్డీవో, తహసీల్దార్ల దృష్టికి వెళుతుంది. త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడతా'మని అన్నారు.

కనుపూరు కాలువ.. కడగండ్లు తీరేలా..

బడ్జెట్‌లో రూ. 7 కోట్ల కేటాయింపు

సంగం బ్యారేజీ వద్ద కనుపూరుకాలువ దుస్థితి

సంగం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో కనుపూరు కాలువ అభివృద్ధికి రూ. ఏడు కోట్లు కేటాయించింది. దాంతో పొదలకూరు, నెల్లూరు గ్రామీణం, మనుబోలు, వెంకటాచలం మండలాలకు మేలు చేకూర్చే ఈ కాలువ బాగుపడటంతో పాటు డేగపూడి- బండేపల్లి అనుసంధాన కాలువ నిర్మాణం సాకారమవుతుందన్న ఆనందం వ్యక్తమవుతోంది. లక్ష ఎకరాలకు మేలు జరగనుంది.

1961లో శ్రీకారం

సంగం ఆనకట్ట నుంచి వృథాగా వెళుతున్న వరదను.. దక్షిణం వైపున్న మెట్ట ప్రాంతాలకు తరలించేందుకు 1961లో కనుపూరు కాలువ పథకానికి శ్రీకారం చుట్టారు. 1970 నాటికి పూర్తి చేసి.. సరఫరా ప్రారంభించారు. 83 చెరువులను నింపుతూ.. పొలాలను సస్యశ్యామలం చేయాలనే సంకల్పం ఉన్నా.. నిర్మాణసమయంలోజరిగిన అవకతవకలు శాపంగా మారాయి.

నామమాత్రంగానే...

సుమారు 1040 క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న ఈ కాలువలో ప్రస్తుతం సంగం బ్యారేజీ వద్ద 11.4 అడుగుల నీటిమట్టం చేస్తే.. 470 క్యూసెక్కులే వెళుతున్నాయి. 56 కి.మీ. పొడవైన దీనిలో 54 కి.మీ. వద్ద బండేపల్లి కాలువ ప్రారంభమవుతుంది. మొత్తంగా 20వేల ఎకరాలకు నీటిని తరలించాలి. సంగం నుంచి విడుదలైన నీరు.. కనీసం 120 క్యూసెక్కులు చేరాల్సి ఉండగా.. ప్రక్రియ నామమాత్రంగానే సాగుతోంది.

నిధుల లభ్యతతో...

సమస్యను అధిగమించేందుకు కండలేరు కాలువలో డేగపూడి వద్ద ఆనకట్ట నిర్మించి.. అక్కడి నుంచి తొమ్మిది కి.మీ. పొడవునా ప్రత్యేక కాలువ ద్వారా నీటిని బండేపల్లి కాలువకు తరలించాలనే యోచన గత తెదేపా ప్రభుత్వంలో జరిగినా సాకారం కాలేదు. బడ్జెట్‌లో రూ. 7 కోట్లు కేటాయించడంతో.. ఆ నిర్మాణానికి నిధుల లభ్యత చేకూరింది. బడ్జెట్ కేటాయింపులతో కాలువకు మేలు జరుగుతుందని జలవనరులశాఖ అధికారులు అంటున్నారు.

పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

నెల్లూరు(కలెక్టరేట్) : జిల్లాలో ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టాలని డీఆర్వో విజయకుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన ఆర్ఐవో వరప్రసాదరావు డీఈవో బాలాజీరావు, విద్యుత్తు, వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు, ఆర్టీసీ అధికారులతో పరీక్షల నిర్వహణపై సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఇంటర్ విద్యార్థుల సందేహాల నివృత్తికి 0861-2320312 నంబరును అందుబాటుతో ఉంచినట్లు వెల్లడించారు.

రాకాసి అలకు బలి

ఒకరి గల్లంతు.. మరొకరు సురక్షితం

దీపక్ మృతదేహాన్ని పరిశీలిస్తున్న అధికారులు

బిట్రగుంట, న్యూస్‌టుడే: సుదూర ప్రాంతం నుంచి వచ్చిన వారు వివాహ వేడుల్లో పాల్గొన్నారు. స్నేహితులు, బంధువులతో ఆనందంగా గడిపారు. అదే హుషారులో మిత్రులతో కలిసి సరదాగా సముద్ర స్నానానికి వెళ్లారు. కేరింతలతో ఈతకొడుతూ.. రాకాసి అలల్లో చిక్కుకుని విలవిలలాడారు. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా.. మరొకరు గల్లంతయ్యారు. ఇంకొకరు సురక్షితంగా బయటపడ్డారు. బోగోలు మండలం తాటిచెట్లపాలెంలో సోమవారం ఈ దుర్ఘటన జరిగింది. వివరాల్లోకి వెళితే... చెన్నైకి చెందిన కొంగి దీపక్(18) దగదర్తి మండలం ఉలవపాళ్లలో జరిగిన వివాహానికి హాజరయ్యారు. అనంతరం గ్రామానికి చెందిన మిత్రులు లోకేష్, ఇమ్మానుయేల్‌తో కలిసి సముద్రంలో ఈతకొట్టేందుకు తాటిచెట్లపాలేనికి వెళ్లారు. ఈత కొడుతూ.. రాకాసి అలల్లో చిక్కుకున్నారు. ఇమ్మానుయేల్ క్షేమంగా బయటపడగా... స్థానిక మత్స్యకారులు గాలించి కొంగి దీపక్ మృతదేహాన్ని తీసుకొచ్చారు. నూనె లోకేష్ అనే యువకుడు గల్లంతయ్యాడు. విషయం తెలిసిన వెంటనే బోగోలు తహసీల్దారు శ్రీనివాసులురెడ్డి, కావలి గ్రామీణ సీఐ పాపారావు, అల్లూరు మెరైన్ ఎస్సై జానకిరామిరెడ్డి సంఘటనా స్థలానికి చేరుకున్నారు. దీపక్ చెన్నైలోని కొత్తపేటకు చెందిన వాడని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని కావలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించనున్నట్లు సీఐ పాపారావు తెలిపారు.

508 ఇళ్లు ఇతరులకు కేటాయిస్తాం

నెల్లూరు(నగరపాలకసంస్థ) : అర్హులైన లబ్ధిదారులంతా 300 చ.అ. ఉచిత టిడ్కో గృహాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ వైవో నందన్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ నోటీసులు ఇచ్చినా రిజిస్ట్రేషన్ చేసుకోని 508 ఇళ్లను అర్హులైన ఇతరులకు ప్రధానమంత్రి ఆవాస యోజన 2.0 ద్వారా అందించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు తెలిపారు. 365, 430 చ.అ. టిడ్కో గృహాల కోసం దరఖాస్తు చేసుకుని సంబంధిత సచివాలయంలోగానీ, నగరపాలకసంస్థలోని హౌసింగ్ విభాగాన్ని సంప్రదించాలని సూచించారు.

వైద్య ఆరోగ్యశాఖలో.. డిజిటల్ పాలన

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: ఉద్యోగుల్లో జవాబుదారీతనం పెంపు.. ఫైళ్ల పరిష్కారంలో వేగం.. ఉద్యోగుల పనితీరులో పారదర్శకతే లక్ష్యంగా ప్రభుత్వం డిజిటల్ పాలనకు శ్రీకారం చుట్టగా- జిల్లా వైద్య ఆరోగ్యశాఖలోనూ ఇందుకు సంబంధించిన అడుగులు వేగంగా పడుతున్నాయి.

52 పీహెచ్‌సీలు..

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలో 52 పీహెచ్‌సీలు, 28 పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా- కేంద్ర కార్యాలయంలో జిల్లా కుష్ఠు, ఎయిడ్స్, క్షయ నివారణ, మలేరియా, ఫైలేరియా, అసాంక్రమిక వ్యాధులు, జిల్లా ఇమ్యూనైజేషన్, ఎన్‌హెచ్ఎం, డెమో తదితర విభాగాలు నడుస్తున్నాయి. డీఎంహెచ్‌వో, ఏవో కార్యాలయంలోని వివిధ సెక్షన్లలో సూపరింటెండెంట్లతో పాటు ఇతర ఉద్యోగులు 50 మంది, పీహెచ్‌సీల్లో వైద్యాధికారులు, స్టాఫ్‌నర్సులు, ఏఎన్ఎంలు తదితర 14 మంది చొప్పున విధులు నిర్వహిస్తున్నారు.

ఈ-ఆఫీస్ ఐడీల కేటాయింపు

పీహెచ్‌సీల మొదలు జిల్లా స్థాయి వరకు అన్ని కార్యకలాపాలు డిజిటల్ రూపంలోనే జరగాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇందులో సర్వీస్ రిజిస్టర్, కోర్టు కేసులకు మినహాయింపు ఇచ్చినట్లు సమాచారం. కార్యాలయ పత్రాలు, నివేదికలు, ఉత్తర్వులు అన్ని డిజిటల్ రూపంలోనే నిక్షిప్తం చేస్తారు. గత నెల 31న డీఎంహెచ్‌వో కార్యాలయంలో 50 మంది ఉద్యోగులకు 45 మందికి ఈ-ఆఫీస్ ఐడీలు ఇచ్చారు. పీహెచ్‌సీల్లో 132 మందికి ఐడీలు ఇవ్వగా.. 48 మంది లాగిన్ చేసేందుకు ఎన్ఐసీ బృందానికి పంపారు. ఆన్‌లైన్‌లో సమస్య కారణంగా కొందరికి లాగిన్ ఆలస్యమవుతోంది.

కార్యకలాపాలు మొదలు

- వి.సుజాత, డీఎంహెచ్‌వో

ఐడీల లాగిన్ ప్రక్రియ వేగంగా జరుగుతోంది. ఇప్పటికే ఉద్యోగులందరికీ ఐడీ లాగిన్‌లు ఇచ్చాము. ఈ-ఆఫీస్‌లో కార్యకలాపాలు మొదలయ్యాయి. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు.

రైతేరాజు
నిమ్మ.. సస్యరక్షణతో సిరులేనమ్మా 6లో

(c) eenadu

కూర్చునేందుకు ఇంటి నుంచి స్టూలు తెచ్చుకున్న దివ్యాంగుడు

నోటితో అర్జీ పట్టుకుని దొంగాడుతూ వస్తున్న ఇస్మాయిల్ అహ్మద్

సమస్యల నివేదన.. ఆవేదన

కష్టాలను కలెక్టర్‌కు విన్నవించుకునేందుకు జిల్లాలోని నలుమూలల నుంచి కలెక్టరేట్‌కు వచ్చే దివ్యాంగులకు కష్టాలు తప్పడం లేదు. ప్రతి సోమవారం దాదాపు 50 మందికిపైగా దివ్యాంగులు పింఛను, సదరం సర్టిఫికెట్లు, ఆధార్ అప్‌డేట్ తదితర సమస్యలపై వస్తుంటారు. కలెక్టర్ వద్దకు వెళ్లి సమస్య చెప్పుకోవాలంటే మెట్లు ఎక్కలేక ఇబ్బంది పడుతున్నారు. తిక్కన ప్రాంగణంలో వీరు కూర్చోవడానికి కుర్చీలు, మూడు చక్రాల బండి ఉండటంతో ఆధారంతో వేచి చూడాల్సి వస్తోంది. ప్రతి వారం వస్తున్న దివ్యాంగుల కోసం ఒక బండి, ఒక సహాయకుడిని ఏర్పాటు చేశారు. మూడు చక్రాల సైకిల్‌లో ఒకరిని తీసుకెళ్లి.. తిరిగి వచ్చే లోగా మిగిలిన వారికి నిరీక్షణ తప్పడం లేదు. కొందరు దివ్యాంగులు తమకు అవసరమైన స్టూల్‌ను ఇంటి నుంచే తెచ్చుకుంటున్నారు. అర్జీలు రాయించుకునేందుకు, ఆన్‌లైన్‌లో నమోదుకు ఇబ్బందులు తప్పడం లేదు. ప్రత్యేకంగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. -ఈనాడు-నెల్లూరు, న్యూస్‌టుడే, నెల్లూరు (టౌన్)

నిఘా నీడలో ఇంటర్ పరీక్షలు

ఏర్పాట్లలో జిల్లా అధికారులు

న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

మరో ఆరో రోజుల్లో (ఫిబ్రవరి 23 నుంచి) ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు ఇంటర్మీడియట్ అధికారులు పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందుకోసం అన్ని పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల నుంచి ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు చెందిన 53,404 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నారు. ఇందు కోసం 81 కేంద్రాలను సిద్ధం చేశారు. వాటి వద్ద ముందుగానే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలందుకోవడంతో భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

స్థానిక అధికారుల పరిశీలన

జిల్లాలోని కళాశాలల్లోనింటికి దాదాపు శాశ్వత నిఘా కెమెరాల వ్యవస్థ ఉంది. అవన్నీ సక్రమంగా పనిచేస్తున్నాయా లేదో తుది తనిఖీలు నిర్వహిస్తున్నారు. లేనిచోట తాత్కాలికంగా అమర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక అధికారుల పర్యవేక్షణతోపాటు వీటిని జిల్లా, రాష్ట్రస్థాయిలో ఇంటర్మీడియట్ బోర్డు అనుసంధానం చేస్తున్నారు. పరీక్షల నిర్వహణలో భాగంగా సీసీ కెమెరాల పర్యవేక్షణకు జిల్లాకు ఒక అధికారిని నియమించారు. పరీక్షల అనంతరం నిఘా కెమెరాల ఫుటేజీల హార్డ్‌డిస్కులను ఇంటర్మీడియట్ జిల్లా అధికారికి అప్పగిస్తారు. దీనిద్వారా సమస్యాత్మక కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల కేంద్రాలతో పాటు ఎక్కడ ఎటువంటి తప్పిదాలు, మాస్ కాపీయింగ్ జరగకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరగనున్నాయి.

ప్రయోగ పరీక్షలను సీసీ కెమెరా ద్వారా ఆర్ఐవో కార్యాలయం నుంచి పరిశీలిస్తున్న కన్వీనర్ వరప్రసాదరావు

పక్కాగా పర్యవేక్షణ

టి.వరప్రసాదరావు ఆర్ఐవో, పరీక్షల నిర్వహణ కమిటీ కన్వీనర్

జిల్లాలో మొత్తం 81 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతుండగా ప్రతి కేంద్రంలో ఇప్పటికే గదుల ఏర్పాట్లను పూర్తి చేశాం. జిల్లా వ్యాప్తంగా స్ట్రాంగ్ రూములు అందుబాటులోకి తీసుకొచ్చాం. పరీక్ష కేంద్రాల వద్ద ప్రశ్నపత్రాలు తెరిచి, భద్రపరిచే చోట, ప్రాంగణంలో సీసీ కెమెరాలు పనిచేస్తాయి. వీటి పనితీరును పర్యవేక్షించుకోవాలని ఇప్పటికే ఆదేశించాం. జిల్లాలో పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని శాఖల సమన్వయంతో ప్రత్యేక చర్యలు తీసుకున్నాం.

సమాచార ప్రవంతి

బంగారం ధరలు

(గ్రాము)ధర:	రూ.14,861
(3 శాతం జీఎస్టీ కలిపిన ధర)	
సవర ధర:	రూ.1,18,888
వెండి (గ్రాము):	రూ.260.40

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	117
లేయర్	90
బ్రాయిలర్స్	212
బ్రాయిలర్ స్కిన్‌లెస్	234
లేయర్ మాంసం	153

కేంద్రీయ విద్యాలయాల్లో ఉద్యోగావకాశాలు

చేజర్ల, న్యూస్‌టుడే: 2026-27 విద్యాసంవత్సరంలో కేంద్రీయ విద్యాలయాల్లో ఒప్పంద, తాత్కాలిక, రోజువారీ ప్రాతిపదికన ఉపాధ్యాయులు, కార్యాలయ సిబ్బంది పనిచేసేందుకు అర్హత కలిగినవారు దరఖాస్తు చేసుకోవాలని కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ దొరస్వామి కోరారు. ఈ నెల 23, 24 తేదీల్లో నెల్లూరు కేంద్రీయ విద్యాలయంలో మౌఖిక పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. వివరాలను కార్యాలయంలో సంప్రదించి లేదా వెబ్‌సైట్‌లో తెలుసుకోవచ్చని సూచించారు.

బిల్‌గేట్స్ సమావేశానికి వర్చువల్‌గా కలెక్టర్

నెల్లూరు(టౌన్): అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌తో గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్‌గేట్స్ సమావేశమయ్యారు. సోమవారం నెల్లూరు కలెక్టరేట్ నుంచి వర్చువల్‌గా కలెక్టర్ హిమాన్షు శుక్లా పాల్గొన్నారు. స్వర్ణాంధ్ర విజన్-2047 లక్ష్యాలు, ఆర్‌టీజీఎస్, డేటా సెంటర్, ఏఐ, క్వాంటమ్‌వ్యాలీ వంటి రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై బిల్‌గేట్స్‌కు ప్రజంటేషన్ ఇచ్చారు.

జలాశయానికి 2,972 క్యూసెక్కుల వరద

అనంతసాగరం: సోమశిల జలాశయంలో సోమవారానికి ఎగువ నుంచి 2,972 క్యూసెక్కుల వరద వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 68.608 టీఎంసీల నీటిమట్టం నమోదైంది. -17, -18 రివర్స్ స్లూయిస్‌ల ద్వారా 50, పవర్ టన్నెల్ ద్వారా 1,800, 12వ క్రస్ట్‌గేట్ ద్వారా 1,600 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టా లైన కండలేరు వరద కాలువకు 150, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 100 క్యూసెక్కులు చొప్పున వదులుతున్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

ఉద్యోగోన్నతులు కల్పించేలా చర్యలు

నెల్లూరు(కలెక్టరేట్): జిల్లాలోని అన్ని శాఖల్లో అర్హత కలిగిన వారందరికీ నెల రోజుల్లోగా ఉద్యోగోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జేసీ మొగిలి వెంకటేశ్వర్లు, డిప్యూటీ కలెక్టర్ మురళి, డీఆర్వో విజయకుమార్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడీ కృష్ణకుమార్‌తో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో కొన్ని శాఖల్లో కొందరు ఉద్యోగులు 15 ఏళ్లుగా ఉద్యోగోన్నతులు లేకుండా ఒకేచోట పని చేయడం ఏమిటని ప్రశ్నించారు. అవసరమైన శాఖల్లో జాబితాలను తయారుచేసి ఉద్యోగోన్నతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

గూడూరు పురపాలక సంఘము
బహిరంగ వేలము ప్రకటన

గూడూరు పురపాలక సంఘమునకు సంబంధించిన కూరగాయల మార్కెట్, మటన్, చికెన్ దుకాణములు మరియు రోడ్డు మార్జిన్ షాపులు, చేపలు / రొయ్యల మార్కెట్టు నందు [illegible] 2026-27 గాను తేది 01-04-2026 నుండి 31-03-2027 వరకు వసూలు చేసుకొను హక్కుకు తేది 23-02-2026 గాను ఉదయం గం 11.00లకు గూడూరు పురపాలక సంఘ కార్యాలయములో [illegible] వేలము నిర్వహించబడునని తెలియజేయడమైనది.

క్రమ సంఖ్య	మార్కెట్ పేరు	ధరావత్తు రూ.	సాల్వెన్సీ సర్టిఫికేట్ (రూ.)
1.	[illegible]	3,00,000/-	10,00,000/-
2.	[illegible]	50,000/-	3,00,000/-

[illegible] చేసిన సర్టిఫికేట్ అయి ఉండవలెను. తేది: 22-02-2026 సాయంత్రం: 5.00 గం॥ల లోపుగా సాల్వెన్సీ సర్టిఫికేట్లు ఎ1 గుమస్తాకు అందజేయవలెను. సమయము దాటిన తరువాత స్వీకరించబడవు.

ఎటువంటి కారణములు తెలుపకనే వేలము పాట తేదీలను మార్చు/రద్దు చేయుటకు ఎగ్జిక్యూటివ్ అథారిటీ వారికి అధికారము కలదు. మిగిలిన నియమ నిబంధనల కొరకు ఎ1 గుమస్తా గారిని కార్యాలయ పనివేళల యందు సంప్రదించవచ్చును.

సం/- కమీషనరు, గూడూరు పురపాలక సంఘం.

పశుగ్రాసం.. ఆదాయ మార్గం

అల్లూరు, న్యూస్‌టుడే: పశువుల పోషణలో కీలకంగా ఉండే పశుగ్రాసం పెంపకంతో అధిక పాల దిగుబడి సాధించారు పురిణి ప్రాంతానికి చెందిన రామ్మోహన్ రావు. పోషకాలు ఉండే పశుగ్రాసంతో ఒక్కో గేదెపై అదనంగా 1.5 లీటర్ల పాల దిగుబడి వచ్చింది. రోజుకి ఒక్కో దానిపై రూ.75ల చొప్పున ఆరింటిపై రూ.450 అదనంగా సొమ్ము వచ్చింది. నెలకు రూ.13500 రాబడి వచ్చింది. సాధారణ మేతతో పాల ఉత్పత్తి తక్కువగా వచ్చేది. దీంతో అనుభవ రైతులు, పశుసంవర్ధక శాఖ అధికారుల సలహాలు తీసుకున్నారు. వారు సూచించిన మేరకు ఆయనకున్న పొలంలో అరెకరాలో పశుగ్రాసం వేశారు. ముందుగా పొలాన్ని బాగా దుక్కి చేసి అఖరి దుక్కిలో పశువుల ఎరువు వేసి కలియదున్నారు. నేపియర్ గడ్డి విత్తనాలు నాటారు. రెండు నెలలకే గ్రాసం అందుబాటులోకి వచ్చింది. ఒక వైపు నుంచి కోత పూర్తి కాగానే 20 రోజులకు మళ్లీ వస్తోంది. దీంతో పాడి పశువులకు గ్రాసం కొరత తీరడంతో ఆదాయం పెరిగింది. గ్రాసం పెంపకానికి రూ.పది వేలు ఖర్చు కాగా, పాలపై ఏడాదికి రూ.1.62 లక్షల రాబడి వచ్చింది. ఇందులో రూ.పది వేలు పోగా, ఆదాయంగా రూ.1.52 లక్షల వరకు మిగిలాయి.

సమస్య- సమాధానం

సమస్య : దోమల నివారణ మందులో ఇతర మందులు కలిపి పిచికారీ చేసుకోవచ్చా?

–మస్తాన్, అల్లూరు

పరిష్కారం : స్థానికంగా ఉండే వ్యవసాయ శాఖ సిబ్బంది సలహాల ప్రకారం పిచికారీ చేసుకోవాలి.

సమస్య : నల్లి నివారణకు ఏ సమయంలో మందు వాడాలి?

– కొండయ్య, అల్లూరు

పరిష్కారం : కంకి బయటకు వచ్చే సమయంలో పిచికారీ చేసుకోవాలి.

సమస్య : వాలిడామైసిన్ మందు కుళ్లు తెగులుకు వేయవచ్చా? – రమేష్, అల్లూరు

పరిష్కారం : అవసరం మేరకు వాడుకోవాలి.

సమస్య : కంకి దశలో పైరిత్రాయిడ్స్ చల్లవచ్చా?

– బాబు, అల్లూరు

పరిష్కారం : ఈ దశలో వినియోంచవద్దు. ఇందువల్ల పురుగులఉద్ధృతి ఎక్కువ అవుతుంది.

(రైతుల సందేహాలకు కావలి వ్యవసాయాధికారి లలిత సమాధానాలు ఇచ్చారు.)

– న్యూస్‌టుడే, అల్లూరు

నిమ్మ.. సస్యరక్షణతో సిరులేనమ్మా

న్యూస్‌టుడే, చేజర్ల

నిమ్మతోటల్లో అధిక దిగుబడికి సస్యరక్షణ ప్రధానమని ఆత్మకూరు ఉద్యానాధికారి రాజశేఖర్‌రెడ్డి వివరించారు. ప్రస్తుతం తోటల్లో పిందె, కాయ దశల్లో ఉన్నందున తేలికపాటి రసాయనాలు వినియోగించి కీటకాలు, తెగుళ్లతో కాయలు నాణ్యత కోల్పోకుండా కాపాడుకోవాలని సూచించారు.

ఎగిరే పేను: ఇమిడాక్లోప్రిడ్ 0.5 మిలీ, లేదా నోవాల్యూరాన్ 0.8 మి.లీ చొప్పున లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. వారం తరువాత థయోమిథాక్సికమ్ 0.3 గ్రాములు లీటరు నీటిలో కలిపి స్ప్రే చేయాలి. వేపనూనెతో నివారించవచ్చు.

మంగనల్లి, ఆకుపచ్చ నల్లి: ప్రాపర్‌గైట్, ఇథియాన్, ఫెన్లాక్విన్‌లలో ఏదో ఒకటి లీటరు నీటిలో ఒక మి.లీ వంతున కలిపి గోళీకాయ దశలో ఒకసారి 20 రోజుల అనంతరం మరోసారి పిచికారీ చేయాలి. కాయల ఎదుగుదల సమయంలో పోషకాల ఒత్తిడిని అధిగమించడానికి పొటాషియం నైట్రేటును లీటరు నీటిలో 5 గ్రాముల వంతున చిన్న మొక్కలకు, పది గ్రాముల వంతున పెద్ద మొక్కలకు కలిపి పిచికారీ చేయాలి. సూక్ష్మ పోషక లోపాలు కనిపిస్తే జింక్, ఫెర్రస్ సల్ఫేటు, మెగ్నీషియం, బోరాన్ కలిగిన ఫార్ములా-4 సూక్ష్మ పోషక మిశ్రమాన్ని లీటరు నీటిలో 5 గ్రాముల వంతున కలిపి చల్లాలి. ఆకుముడత నివారణకు లీటరు నీటిలో 2 మి.లీ డైకోఫాల్, 1.5 మి.లీ ప్రొఫెనోఫాస్ పిచికారీ చేయాలి. కాయల ఎదుగుదలకు చెట్ల స్థాయిని బట్టి ఎరువులు వేయాలి. నీటి ఎద్దడి, వాతావరణ మార్పుల కారణంగా పిందె అధికంగా రాలుతుంది. పూత, పిందెల సమయంలో చెట్లను తప్పకూడదు. ఎండలు పెరిగితే తక్కువ విరామంతో నీటి తడులివ్వాలి. 4.5 లీటర్ల నీటిలో మి.లీ ప్లానోఫిక్స్ మందును కలిపి పూత సమయంలో ఒకసారి, గోళీకాయల పరిమాణంలో మరోసారి పిచికారీ చేయాలి. చెట్ల కొమ్మలు, కాండం, కాయలపై సన్నని పొలుసు పురుగు ఆశిస్తే కాండాన్ని గోనెపట్టతో రుద్ది నాశనం చేయాలి. డైమిథోయేట్ 2 మి.లీ లేదా ఇమిడా క్లోప్రిడ్ 0.5 మి.లీ లీటరు నీటికి కలిపి చెట్లు తడిసేలా చేయాలి. నల్లదోమ పిల్ల పురుగులు రసాన్ని పీల్చడంతో ఆకులు ముడుచుకుపోయి వాటిపై నల్లని పదార్థం ఏర్పడుతుంది. కిరణ జన్య సంయోగ క్రియ జరగక చెట్లు ఎండిపోతాయి. ఆగస్టు నుంచి మార్చి వరకు ఈ సమస్య అధికంగా ఉంటుంది. దీని నివారణకు కొమ్మ కత్తిరింపు చేసి గాలి, వెలుతురు అందేలా చేయాలి. ప్రొఫెనోఫాస్ లేదా డైమిథోయేట్ 2 మి.లీ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

మెట్ట.. కాసుల పంట

న్యూస్‌టుడే, వరికుంటపాడు

మెట్ట ప్రాంతంలో తక్కువ పెట్టుబడితో కూరగాయలు సాగు చేసి లాభాలు గడిస్తున్నారు వరికుంటపాడుకు చెందిన రైతు మానం హజరత్. 70 సెంట్లలో వంగ, టమాట, మిరప, కాకర, సొర, రాగి, ఆవాలు సాగు చేశారు. కోతకు వచ్చిన కాయలను సేకరించి నిత్యం గ్రామంలోనే అమ్మకం చేస్తున్నారు. ఏడాదికి రూ.4 వేలు ఖర్చు చేసి కూరగాయలు సాగు చేసి పెట్టుబడి పోను ఏటా రూ.30 నుంచి రూ. 40 వేల వరకు సంపాదిస్తున్నారు. సేంద్రియ ఎరువులను వినియోగిస్తున్నారు.

వ్యవసాయం అంటే మక్కువ : మానం హజరత్తు

వ్యవసాయం అంటే ఎంతో ఇష్టం. నాకున్న 70 సెంట్ల పొలంలో 30 సెంట్లలో వరి, మిగిలిన పొలంలో రాగి, ఆవాలుతోపాటు కూరగాయల సాగు చేస్తున్నాం. ఆశించిన మేర లాభాలు వస్తున్నాయి. సీజన్ ఆధారంగానే విత్తనాలు పొలంలో చల్లుతున్నాం. వింజమూరులోని నర్సరీ నుంచి మొక్కలు తీసుకొచ్చి నాటుతున్నాం. ఆశించిన తరహాలో దిగుబడి ఉండటంతో ఆనందంగా ఉంది. జాతీయ రహదారి కావడంతో అమ్మకానికి ఇబ్బంది కలగడం లేదు.

రైతేరాజు

సంపెంగ లాభాలు పూయంగ

వింజమూరు, న్యూస్‌టుడే

మండలంలోని సాతానివారిపాలేనికి చెందిన పరుచూరి హజరత్ గడ్డ సంపెంగ వేసి లాభాలు సాధిస్తున్నారు. గతేడాది జులైలో 50 సెంట్లలో వేశారు. పశువుల ఎరువు వేసి సేద్యం చేశారు. కడియం నుంచి గడ్డ సంపెంగ తెచ్చి నాటారు. నాటిన 60 రోజులకే తొలి కోత వచ్చింది. రోజూ 8 నుంచి 10 కిలోల వరకు దిగుబడి వస్తోంది. రెండున్నరేళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. స్థానిక మార్కెట్‌లో కేజీ రూ.60కు విక్రయిస్తున్నారు. సంపెంగ మొక్కలు పెరిగే కొద్దీ దిగుబడి పెరుగుతుందన్నారు. బాగా డిమాండ్ ఉన్న సమయంలో కేజీ రూ.100కు పైగా ధర పలుకుతోందని ప్రస్తుత పరిస్థితి ఆశాజనకంగానే ఉందన్నారు. 50 సెంట్లలో సుమారు రెండు టన్నులు వచ్చే అవకాశం ఉంది. అన్ని ఖర్చులు పోను ఏటా రూ.60 వేల ఆదాయం వస్తుంది. 20 సెంట్ల వంతున చామంతి, ఆకుకూరలతో పాటు వంగ తోట సాగు చేశామని చెపుతున్నారు. వింజమూరు ఉద్యాన అధికారి షహీల్ మాట్లాడుతూ పూల సాగు వింజమూరు ప్రాంతంలో తక్కువగా ఉందన్నారు. సంపెంగ పూలకు తామర పురుగులు, పేనుబంక, మొక్క తొలుచుపురుగులు ఆశిస్తాయని వాటి నివారణకు ఇమిడాక్లోప్రిడ్‌ను 2 మి.లీ లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు.

సమాజ సేవకు మేము సైతం

పీఎంశ్రీ పాఠశాలల్లో స్కౌట్స్, గైడ్స్‌తో సత్ఫలితాలు

న్యూస్‌టుడే, దుత్తలూరు

విద్యార్థులకు చదువుతో పాటు సేవాభావం, దేశభక్తి, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాల పెంపుపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందుకు జిల్లాలోని పీఎంశ్రీ పాఠశాలల్లో స్కౌట్స్, గైడ్స్ విభాగాన్ని ఏర్పాటు చేసింది.

ఒక్కో పాఠశాలకు రూ. 50 వేలు

జిల్లాలోని 42 పీఎంశ్రీ పాఠశాలల్లో స్కౌట్స్, గైడ్స్ విభాగాన్ని సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. దీని కోసం ఒక్కో పాఠశాలకు రూ. 50 వేలు మంజూరు చేసింది. పాఠశాలలో పనిచేస్తున్న ఇద్దరు ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇచ్చారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులతో చేయిస్తున్నారు. రూ. 30 వేలతో స్కౌట్స్, గైడ్స్‌లో చేరిన విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించి ఇచ్చారు. 1786 మంది విద్యార్థులను ఎంపిక చేశారు. వీరికి సమాజ సేవపై అవగాహన కల్పిస్తున్నారు.

శ్రమదానం చేస్తున్న దుత్తలూరు ఆదర్శ పాఠశాల విద్యార్థులు

ఆత్మస్థైర్యం రెట్టింపు

కుందన, లాస్య

ఈ కోర్సు ద్వారా సామాజిక బాధ్యతలపై శిక్షణ ఇస్తున్నారు. శిబిరాల్లో పాల్గొని పలు అంశాలపై పట్టు సాధిస్తున్నాం.. చదువు, క్రీడలతో పాటు ఇలాంటి శిక్షణ ఇవ్వడం ద్వారా ఆత్మస్థైర్యం పెరుగుతుంది.

వ్యక్తిత్వ వికాసం

వెంకటసుబ్బయ్య, ఏపీసీ, సర్వ శిక్షా అభియాన్

విద్యార్థి దశలోనే వ్యక్తిత్వ వికాసం కలుగుతుంది. పాఠశాలలు, గ్రామాలు, ఇతర ప్రాంతాల్లో నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో పాల్గొనడంతో క్రమశిక్షణ, దేశభక్తి, సేవాభావం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయి.

పర్యావరణ పరిరక్షణ

విద్యార్థులు పాఠశాలల ప్రాంగణంలో మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవడంతోపాటు ప్రతి వారం శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రం చేస్తారు. దేవాలయాల వార్షికోత్సవాలు, వేడుకలకు వచ్చే భక్తులు క్యూలైన్లలో వెళ్లేలా పర్యవేక్షిస్తారు. తాగునీరు, మజ్జిగ, ప్రసాదాల పంపిణీ చేస్తారు. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలు తదితర కార్యక్రమాల్లో భాగస్వాములవుతారు.

సమస్యలు వింటున్న ఎస్పీ అజిత వేజెండ్ల

ఫిర్యాదులపై అలసత్వం తగదు: ఎస్పీ

నెల్లూరు(వేదాయపాలెం): ప్రతి వారం పోలీసు కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించవద్దని ఎస్పీ అజిత వేజెండ్ల అన్నారు. సోమవారం పోలీసు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా వ్యాప్తంగా 132 మంది అర్జీలు అందించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ సీహెచ్ సౌజన్య, న్యాయ సలహాదారు శ్రీనివాసులు రెడ్డి, డీసీఆర్‌బీ సీఐ రామారావు, మహిళా పోలీసుస్టేషన్ సీఐ సుబ్బారావు, ఎస్‌బీ సీఐ-1, 2 వెంకటేశ్వర రావు, శ్రీనివాస రెడ్డి, ఫిర్యాదులసెల్ సిబ్బంది పాల్గొన్నారు.

అన్నీ మోసాలే

వాట్సప్ ద్వారా పరిచయమై సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి అనంతపురానికి చెందిన రాజు ఒక్కొక్కరి నుంచి రూ.1.50 లక్షల వంతున తీసుకొని, ఉద్యోగం ఇప్పించకుండా ఇబ్బంది పెడుతున్నాడని ఇందుకూరుపేటకు చెందిన ఇద్దరు వ్యక్తులు ఫిర్యాదు చేశారు. సంతపేటకు చెందిన వెంకట్రావు చిట్టీలు వేసుకుని నగదు తిరిగి ఇవ్వడం లేదని.. న్యాయం చేయాలని నెల్లూరుగ్రామీణ ప్రాంతానికి చెందిన వ్యక్తి వినతి పత్రం ఇచ్చారు. పెద్ద కుమారుడు, కోడలు, మనవడు తన అనుమతి లేకుండా పొలంలో నారు సాగుచేశారని, అడిగితే దాడి చేశారని కోటకు చెందిన ఓ వృద్ధురాలు ఫిర్యాదు చేశారు.

EENADU Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

కావలి టౌన్ రామమూర్తిపేట ట్రెండ్స్ షోరూం ప్రక్క వీధిలో MRO ఆఫీస్‌కి ఎదురుగా 220 అంకణముల స్థలం అమ్మకంనకు కలదు. ✆ 92987 52705.

నెల్లూరు కొండాయపాలెం, వాటర్ ట్యాంక్ ఏరియా, మెయిన్ రోడ్డుకు దగ్గర, తూర్పుఫేసింగ్ ఇరువైపుల రోడ్ కల్గిన, 56 అంకణములు స్థలం అమ్మబడును.9440281977

TO LET

COMMERCIAL

కమర్షియల్ బ్యాంక్ స్థలం నెల్లూరు వెంకట్ రెడ్డి నగర్ మెయిన్ రోడ్ గతంలో బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ స్ట్రాంగ్ రూమ్‌తో అద్దెకు కలదు. ✆7032175886

JOBS

Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives, ✆ 9849394835, 7075345527.

ప్రముఖ విద్యాసంస్థకు లేడీ కంప్యూటర్ ఆపరేటర్, టెలీకాలర్స్, కౌన్సిలర్స్ & ఫీల్డ్ అనుభవం కల్గిన PROలు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 73827 44791

ప్రముఖ కంపెనీలో ప్యాకింగ్ మిషన్ వద్ద ప్యాకింగ్ చేయుటకు మహిళలు కావలెను. నారాయణరెడ్డిపేట (డేవిస్ పేట) నెల్లూరు. ✆ 9100574129, 7675974297

బ్యాంక్ వెరిఫికేషన్ ప్రాసెస్ కోసం ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ ఆవసరం 8125110304 ఆవసరమైన స్థానాలు: 522403 - సత్తెనపల్లి, 522616 - చిలకలూరిపేట, 522601 - నరసరావుపేట, నెల్లూరు నాన్ లోకల్, ఒంగోలు నాన్ లోకల్.

నెల్లూరులోని ప్రముఖ రియల్ ఎస్టేట్‌లో పనిచేసేందుకు Male/ Female అసోసియేట్స్ కావలెను. నెలకు1 లక్షా 50 వేలు సంపాదించే అవకాశం. ✆7036658427

FACULTY/ TEACHERS

Ratnam High School, Lakshmipuram, Nellore. Wanted Teachers in all subjects for 6th, 7th, 8th, 9th Classes. for Details Plesae Contact Number: 77020 00050, 91825 81092

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే

వివరాలకు.. నెల్లూరు 80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 600 Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయ రాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

జగనన్న కాలనీల్లో ఉపాధి పనుల్లో అవకతవకలు

రూ.65.35 లక్షలు పక్కదారి

కలువాయి, న్యూస్‌టుడే: కలువాయి మండల పరిధిలో గత వైకాపా హయాంలో జగనన్న కాలనీల అభివృద్ధి పేరిట ఉపాధి పనులు జరగగా నిధులు పక్కదారి పట్టినట్లు క్వాలిటీ కంట్రోల్ అధికారులు నివేదిక ఇచ్చినట్లు డ్వామా పీడీ గంగాభవాని పేర్కొన్నారు. ఆమె వివరాల మేరకు.. మండలంలో గత ప్రభుత్వ కాలంలో కాలనీల అభివృద్ధికి సంబంధించి జరిగిన 38 పనులను క్వాలిటీ కంట్రోల్ అధికారులు తనిఖీ చేశారు. మూడు పనులకు సంబంధించి వివరాలు క్షేత్రస్థాయి సిబ్బంది వద్ద అందుబాటులో లేవు. మిగిలిన 35 పనులకుగాను రూ.258.90 లక్షలు వెచ్చించినట్లు ఎంబుక్‌లో నమోదు చేశారు. అందులో భాగంగా పనులు దక్కించుకున్న వ్యక్తులకు రూ.103.56 లక్షలు చెల్లించారు. కాగా రూ.38.21 లక్షలకు మాత్రమే సంబంధిత వ్యక్తులు పనులు చేసినట్లు అధికారులు గుర్తించారు. అదనంగా చెల్లించిన రూ.65.35 లక్షలను వారి నుంచి వసూలు చేయాలని క్వాలిటీ కంట్రోల్ అధికారులు తెలియజేసినట్లు పీడీ వివరించారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం..

చికిత్స పొందుతూ మృతి

కోవూరు, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన వివాహిత సోమవారం చికిత్స పొందుతూ మృతిచెందిన ఉదంతమిది. ఈ సంఘటన కోవూరు మండల పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని పోతిరెడ్డిపాలెం గంగవరం కాలువకు చెందిన గండవరపు సుజాత (20) కుటుంబ కలహాల నేపథ్యంలో ఈ నెల అయిదో తేదీన పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అప్పటి నుంచి కుటుంబ సభ్యులు నెల్లూరులోని ఓ ఆసుపత్రిలో చేర్చి చికిత్స చేయిస్తుండగా.. ప్రాణాలు కోల్పోయారు. మృతురాలికి రెండేళ్ల వయసున్న పాప ఉంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బస్సు చక్రం కింద నలిగిన ప్రాణం

వింజమూరు, న్యూస్‌టుడే : రోడ్డు పక్కన పడిపోయిన యువకుడిపైకి ఆర్టీసీ బస్సు ఎక్కడంతో ప్రాణాలు కోల్పోయారు. ఈఘటన పట్టణంలోని బంగ్లా కూడలిలో వై.ఆర్.జూనియర్ కళాశాల సమీపంలో జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. ప్రధాన రహదారిలోని అపోలో ఫార్మసీలో పనిచేస్తున్న **కూరపాటి సురేంద్ర** (27) అల్పాహారం తెచ్చుకునేందుకు సోమవారం సాయంత్రం బంగ్లా సెంటర్‌కు వెళుతున్నారు. మట్టి రోడ్డు మార్జిన్ కుంగి పోవడంతో పైకి ఎక్కే క్రమంలో అదుపుతప్పి పడిపోయారు. అదేసమయంలో బస్టాండు నుంచి ఉదయగిరికి వెళుతున్న ఉదయగిరి డిపో ఆర్టీసీ బస్సు అతనిపైకి ఎక్కింది. దీంతో అక్కడున్న వారు మాశిలామణి ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. అతని స్వగ్రామం ఏఎస్ పేట మండలంలోని రాజవోలు కాగా ఆత్మకూరులో పనిచేస్తూ నెలన్నర క్రితమే పట్టణంలోని అపోలో ఫార్మసీకి వచ్చారు. భార్య, ఒకటిన్నర సంవత్సరం కుమార్తె ఉన్నారు. తల్లిదండ్రులు సురేష్, లక్ష్మి ఆసుపత్రికి చేరుకుని కుమారుడి మృతదేహంపై పడి విలపించారు. వీరికి ఒక కుమార్తె ఒక కుమారుడు. వృద్ధాప్యంలో ఉన్న తమకు అండగా ఉండాల్సిన వాడు దూరమయ్యాడని రోదిస్తుంటే వారిని ఓదార్చడం ఎవరితరం కావడం లేదు.

నీటి ఎద్దడి.. రైతన్నల కలత

చేజర్ల, న్యూస్‌టుడే: ఎండలు పెరగటంతో సోమశిల దక్షిణ కాలువ దిగువ ఆయకట్టు భూముల్లో సాగునీటి ఎద్దడి మొదలైంది. 11 వేల ఎకరాలకు 26 ఎల్ పరిధిలో నీరు పారించాలంటే రైతులు వంతుల వారీగా రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. కాలువ ప్రవాహ సామర్థ్యం తక్కువగా ఉండడంతో సోమశిల జలాశయంలో నీరున్నా దిగువకు చేరని పరిస్థితి ఏర్పడింది. 26 ఎల్ ఆరుతడి పంటలకు డిజైన్ చేయడంతో 75 క్యూసెక్కులు మాత్రమే సరఫరా చేయటానికి అవకాశం ఉంది. ప్రస్తుతం వరి సాగు చేసినందున భూములన్నింటికీ నీరు అందాలంటే 125 నుంచి 150 క్యూసెక్కులు అవసరం. ప్రధాన కాలువ కొన్ని ప్రదేశాల్లో గట్ల ఆధారంగా ఉంది. ఎక్కువ నీటిని విడుదల చేస్తే కాలువలో నీరు పొర్లి గట్లు తెగిపోయే ప్రమాదం ఉంది. నీరు వేగంగా ప్రవహించడానికి వీలుగా జలవనరుల శాఖ ప్రధాన ఉప కాలువల్లో తూడు, నాచును యంత్రాలతో తీసే ప్రయత్నం చేస్తోంది. ఖరీఫ్ అనంతరం భారీ వర్షాలతో కాలువకు ముందస్తు మరమ్మతులకు వీలేకుండా పోయింది. ప్రస్తుతం వరి పొట్ట దశలో ఉంది. ఈ సమయంలో నీటి అవసరం అధికంగా ఉంది. పగటి సమయంలో కాలువలోని నీటి మోటార్లతో తోడేస్తున్న కారణంగా రాత్రి వేళ దిగువకు నీరు చేరుతుంది. పైరు ఎండిపోతుందన్న భయంలో గ్రామాల్లోని రైతులు నీటి కోసం పోటీ పడుతున్నారు. వీలైనంత ఎక్కువ నీరొచ్చేలా చర్యలు తీసుకుంటామని డీఈఈ చాంద్‌బాషా తెలిపారు. ఎగువన వృథా తగ్గితే దిగువన సమస్య తీరుతుందని వివరించారు.

వినియోగదారుల సమస్యలు తెలుసుకుంటున్న ఎస్ఈ రాఘవేంద్రం

డయల్ యువర్ ఎస్ఈకి ఏడు ఫిర్యాదులు

నెల్లూరు(విద్యుత్తు) : జిల్లాలోని విద్యుత్తు వినియోగదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమానికి సోమవారం ఏడు ఫిర్యాదులు అందాయని ఎస్ఈ కె.రాఘవేంద్రం తెలిపారు. రోడ్డు నిర్మాణం కారణంగా స్తంభాల ఎత్తు తగ్గడంపై, బార్బర్ షాపలకు ప్రభుత్వ రాయితీ మంజూరు, లో ఓల్టేజీ సమస్యలు, వ్యవసాయ నూతన సర్వీసుల మంజూరు, గృహ విద్యుత్తు సర్వీసుల మార్పు తదితర అంశాలపై ఫిర్యాదులు అందాయని తెలిపారు. వీటిని వెంటనే పరిష్కరించేలా ఆయా ప్రాంతాల అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఈఈ శ్రీధర్, డీఈ మునీంద్ర, ఏఈలు తిరపతయ్య, నరసింహారావు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

(c) eenadu

కావలి

• కావలి • ఉదయగిరి • ఆత్మకూరు

చంద్రమౌళీశ్వరాలయంలో ఆనం పూజలు

పూజలు చేస్తున్న మంత్రి

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: మండలంలోని చిరమన కామాక్షిదేవి సమేత చంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రి దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కుటుంబంతో కలిసి పూజలు చేశారు. కల్యాణోత్సంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు బొల్లినేని ఆసుపత్రుల ఎండీ గిరినాయుడు, ఆలయ నిర్వాహకులు రవీంద్రరెడ్డి, నారసింహారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు. సంగం, ఆత్మకూరు, మర్రిపాడు, చేజర్ల ఏఎస్‌పేట మండలాల్లోని 20 మందికి రూ. 22,35,289ల సీఎం సహాయనిధి చెక్కులు అందజేశారు.

ఉదయగిరి డిపోనకు రూ. 6.21 లక్షల రాబడి

ఉదయగిరి, న్యూస్‌టుడే : శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉదయగిరి ఆర్టీసీ డిపో నుంచి పుణ్యక్షేత్రాలకు నడిపిన ప్రత్యేక బస్సు సర్వీసుల ద్వారా రూ. 6,21,304 రాబడి వచ్చినట్లు డిపో మేనేజరు రమేష్‌కుమార్ సోమవారం విలేకరులకు తెలిపారు. ఘటిక సిద్ధేశ్వరం, భైరవకోన, కోయిలంపాడు, పోరుమామిళ్ల మార్గాల్లో 20 బస్సులు నడిపామని వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
ఉదయగిరి : 80085 73944 ఆత్మకూరు: 8008573949

సమస్య : సంగంలోని శాఖా గ్రంథాలయంలో దక్షిణం వైపున్న కాంక్రీటు స్తంభాల వద్ద ఖాళీ స్థలంలో చెత్త పెద్దఎత్తున చేరడంతో దుర్గంధం వస్తోంది. – రమేష్
సమాధానం : వెంటనే తొలగించి చెత్త చేరకుండా చర్యలు తీసుకుంటాం. – ఆర్.నరసయ్య, పంచాయతీ కార్యదర్శి

? మర్రిపాడు మండలం, బ్రహ్మణపల్లి నూతన లేఅవుట్‌లో సీసీ రోడ్లు, వీధి దీపాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. –వెంకటేశ్వర్లు, స్థానికుడు
✓ త్వరలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటాం. – రవి, గృహ నిర్మాణశాఖ ఏఈ

? మా గ్రామంలో కాలువలు లేక మురుగునీరు రోడ్డులోకి వస్తోంది. – పోలయ్య, బట్రకాగొల్లు
✓ పరిశీలించి కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతాం. –పురుషోత్తం, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్ –న్యూస్‌టుడే, అల్లూరు

? అనంతసాగరం మండలం రేవూరు గ్రామంలోని పలు వీధుల్లో విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. రాత్రి వేళల్లో గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నాం. –ప్రసాద్, గ్రామస్థుడు
✓ పరిశీలించి విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయిస్తాం. –రమణరావు, పంచాయతీ కార్యదర్శి

? మాప్రాంతంలోని అయ్యప్పస్వామి ఆలయానికి ఆనుకుని దక్షిణం వైపున ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తున్నారు. – కనుమూరి భాస్కరరెడ్డి, విశ్రాంత అధ్యాపకులు, ముసునూరు
✓ ఈ విషయం మా దృష్టికి రాలేదు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బందిని పంపి వాటిని అడ్డుకుంటాం. –ఎం.సన్నీవంశీకృష్ణ, ఆర్డీవో, కావలి – న్యూస్‌టుడే, కావలి

కమనీయం ఉమామహేశ్వరుడి కల్యాణం

సిద్ధేశ్వరంలో జ్యోతిమహోత్సవం .. ఉమామహేశ్వరుల కల్యాణం తిలకిస్తున్న భక్తులు

సీతారామపురం, న్యూస్‌టుడే : మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రి ఉమామహేశ్వరుల కల్యాణాన్ని రుత్వికులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సిద్ధేశ్వరంలో ఉమామహేశ్వరశర్మ, సీతారామపురంలో మహేశ్, మురళీశర్మ ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో హాజరైన భక్తులు కల్యాణాన్ని తిలకించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల నగదు తీసుకునేందుకు పోటీపడ్డారు. జ్యోతి మహోత్సవంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సీతారామపురంలో చిన్నారుల పండరి భజన ఆకట్టుకుంది.

శోభాయమానం.. సంగమయ్య ఉత్సవం

సంగం : మహాశివరాత్రి సందర్భంగా సంగంలోని కామాక్షిదేవి సమేత సంగమేశ్వరాలయంలో ఆదివారం రాత్రి శాంతి కల్యాణం శోభాయమానంగా జరిగింది. కంటాబత్తిన పెంచలరెడ్డి కుటుంబసభ్యులు కైంకర్యం చేశారు. లింగోద్భవ అభిషేక మహోత్సవం ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం వేకువజాము వరకు భక్తిశ్రద్ధలతో జరిగింది. సంగంలోని సంగమేశ్వరస్వామి, చెర్లోవంగల్లు, దువ్వూరు, గాంధీజనసంఘం, సంగంలోని రాజరాజేశ్వరి దేవి ఆలయాల్లో లింగాకారాలకు అర్చకులు అభిషేకాలు చేశారు. మండలంలోని గ్రామాల్లో గ్రామోత్సవాలు ఘనంగా జరిగాయి.

సంగంలో విశ్వేశ్వరలింగానికి అభిషేకం

ఆహ్లాద తీరం.. అంతులేని నిర్లక్ష్యం

న్యూస్‌టుడే, కావలి

జిల్లా పరిధిలో 110 కిలోమీటర్ల మేరకు సముద్ర తీరం ఉంది. ఈపరిధిలో ఉన్న కావలి మండలంలోని తుమ్మలపెంట తీరానికి నిత్యం సాయంత్రం వేళల్లో పర్యాటకులు వస్తుంటారు. ఆదివారాలు, సెలవుల్లో మరింతగా సందర్శిస్తారు. అక్కడ సదుపాయాలు లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. గతంలో రిసార్టులు ఏర్పాటుచేసినా నిర్వహణను అధికారులు మరిచిపోయారు. దీంతో వాటిలో విడిది చేయలేని పరిస్థితి. ఇవి అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారాయి. నాలుగేళ్ల క్రితం ఓ మహిళపై సామూహిక అత్యాచారం చేసి హతమార్చేందుకు మద్యం మత్తులో యువకులు ప్రయత్నించారు. అప్పటి నుంచి సాధారణ కుటుంబాల వారు వాటిలోకి వెళ్లాలంటేనే భయపడుతున్నారు. పోలీసు అవుట్‌పోస్టు ఏర్పాటు చేయాలని సందర్శకులు కోరుతున్నారు.

తుమ్మలపెంట తీరం

కానరాని శుభ్రత చర్యలు

ఇసుకతిన్నెల నుంచి అలల తాకిడి వరకు ఉండే ప్రదేశాన్ని ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సి ఉంది. ఏటా రెండుసార్లు (వినాయక నిమజ్జనం, ఆ తరువాత మరోసారి) స్వచ్ఛంద సేవా సంస్థల తరఫున శుభ్రం చేస్తున్నారు. స్థానికంగా సిబ్బందిని నియమించి బీచ్ వద్ద పరిస్థితుల్ని మెరుగుపరిస్తే పర్యాటకులకు అనువుగా ఉంటోంది. తెలంగాణ రాష్ట్ర వాసులు తిరుమల దర్శనానికి వచ్చి తిరుగు ప్రయాణంలో ఈ తీరానికి వచ్చి వెళుతుంటారు. అలా వచ్చే వారికి సదుపాయాలే లేవు.

ప్రమాదాలకు గురైతే..

సముద్ర స్నానానికి దిగేవారికి సూచనలిచ్చే వారు కూడా లేరు. దీంతో ప్రమాదాలకు గురవుతున్నారు. వీరిని కాపాడేందుకు గజ ఈతగాళ్లను కూడా అందుబాటులో ఉంచాలి. మహిళలు దుస్తులు మార్చుకునే సౌలభ్యం కల్పించలేదు. పర్యాటక శాఖకు ఇక్కడ 2.9 ఎకరాల స్థలం ఉంది. దీన్ని రొయ్యల సాగుదారులు ఆక్రమించే ప్రయత్నాల్లో ఉన్నారు. అక్కడ వాటర్ స్పోర్ట్స్, రిసార్టుల నిర్మాణానికి అధికారులు ప్రయత్నిస్తున్నా, ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కావడం లేదు.

దాతల సాయంతో అభివృద్ధి

– ఉషశ్రీ, పర్యాటక శాఖ అధికారి, నెల్లూరు

తీరంలోని బీచ్‌లలో అభివృద్ధికి ప్రభుత్వం నుంచి నిధులు కేటాయించ లేదు. తుమ్మలపెంటలో మా భూమిని దాతల ద్వారా అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కావలి ఆర్డీవోకి విన్నవించాం. తరచూ పర్యటించి మా భూమిని కాపాడుకుంటాం.

బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

బిట్రగుంట, న్యూస్‌టుడే: బిలకూట క్షేత్రం కొండ బిట్రగుంట ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు పక్కాగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పర్యవేక్షించారు. ఆయన వెంట ఈవో అబ్బిరెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, ట్రస్టు బోర్డు సభ్యులు ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన

ఉదయగిరి, న్యూస్‌టుడే : మండలంలోని గండిపాలెం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు శాఖ ఆధ్వర్యంలో గ్రామంలోని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు బ్యాంకు మేనేజర్ షేక్ నజీర్ ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గపూర్‌ఖాన్, బ్యాంకు సిబ్బంది అజయ్, రమేష్, చిన్నఖాసిం తదితరులు పాల్గొన్నారు.

ఐలాపురం సేవలు ఎనలేనివి

కావలి, న్యూస్‌టుడే: మాజీ ఎమ్మెల్యే బీసీ నాయకులు ఐలాపురం వెంకయ్య సేవలు ఎంతో అమోఘమని పురపాలక మాజీ కౌన్సిలర్లు కుమ్మరి సంఘం ప్రతినిధులు అన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా సోమవారం వైకుంఠపురంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి నివాళి అర్పించారు. మాజీ కౌన్సిలర్ గుడ్లూరి మాల్యాద్రి, యోగాని పుల్లయ్య, పలువురు తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కుమారుడి జ్ఞాపకార్థం సేవలు

బిట్రగుంట, న్యూస్‌టుడే: బోగోలు పంచాయతీలో ప్రవాస భారతీయుడు తొండెపు మల్లికార్జునరాయుడు జ్ఞాపకార్థం ఆయన తండ్రి రవీంద్రనాయుడు సేవా కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తన కుమారుడి పేరుతో పేదలకు సేవలు చేస్తున్నామన్నారు. అందులో భాగంగా బోగోలు గ్రామ పంచాయతీకి, నాగులవరం శివాలయం నిర్వాహకులకు ఫ్రీజర్‌బాక్స్ అందజేశారు.

ఫ్రీజర్ బాక్స్ అందజేస్తున్న తెదేపా నాయకుడు తొండెపు రవీంద్రనాయుడు

వసతిలో లోటు లేకుండా చూస్తాం

కావలి, న్యూస్‌టుడే: వసతిగృహాల్లో లోపాలకు తావులేకుండా చూస్తున్నామని బీసీ సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు అరుణమ్మ అన్నారు. సోమవారం వెంగళరావునగర్ వసతిగృహంలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. వసతిగృహ అధికారులు పాల్గొన్నారు.

నంద్యాల సెనగపై క్షేత్ర దినోత్సవం

సెనగను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు అధికారులు, రైతులు

వింజమూరు, న్యూస్‌టుడే : మండలంలోని గుండెమడకలలో నంద్యాల గ్రామ్-776 నూతన వంగడంపై కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీకే సమన్వయకర్త జి. లలితాశివజ్యోతి మాట్లాడుతూ ఈ కొత్త రకం అధిక దిగుబడితో పాటు వ్యాధి నిరోధకత ఉంటుందన్నారు. సాగుపై అవగాహన కలిగించారు. ప్రదర్శనా క్షేత్రాలను సందర్శించి సూచనలిచ్చారు. కార్యక్రమంలో సేద్య విభాగం శాస్త్రవేత్త కిరణ్‌కుమార్‌రెడ్డి, ఏవో ఎ.వాసు, ఏఈవో మనోహర్, వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

రద్దీ మార్గం.. పొంచి ఉన్న ప్రమాదం

అల్లూరు నుంచి గోగులపల్లికి వెళ్లే మార్గంలో రోడ్డు అంచున ప్రమాదకరంగా ఉంది. రోడ్డు అంచు కోసుకుపోయి వాహనాలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. ఈ రోడ్డు వాహనాలతో నిత్యం రద్దీగా ఉంటుంది. పరిస్థితి చక్కదిద్దాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అల్లూరు

అత్యవసరానికి తాళం.. ఎంతో కష్టం

గ్రామంలోని పంచాయతీ బస్టాండ్ వద్ద మరుగుదొడ్లకు తాళాలు వేయడంతో వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు, ప్రయాణికులు పడరాని పాట్లు పడుతున్నారు. మహిళల బాధలు మరీ వర్ణనాతీతం. పేరుకు మేజర్ పంచాయతీ అయినా కనీసం మరుగుదొడ్ల నిర్వహణ సరిగా లేకపోవడం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వీటిని అందుబాటులోకి తేవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఉదయగిరి

సారూ.. మరమ్మతులు చేయరూ..

అనంతసాగరంలోని గుంత బజారు వీధిలో చేతి పంపు బోరు కూలేందుకు సిద్ధంగా ఉంది. విద్యుత్ కోతలు, తాగునీటికి ఇబ్బంది పడుతున్న సమయంలో కాలనీ వాసులు, చుట్టు పక్కల ప్రజలకు ఈ చేతి పంపు ఉపయోగకరంగా ఉంటుంది. ఆ ప్రాంతంలో వృథా నీరు నిల్వ ఉండటం, చుట్టు పక్కల వ్యర్థాలు కారణంగా దుర్వాసన వస్తోంది. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అనంతసాగరం

అడ్డగోలుగా కేబుల్ వైర్లు

పట్టణంలోని జనతాపేట జవహర్‌భారతి కళాశాల ద్వారా వద్ద కేబుల్ వైర్లు వేలాడుతున్న దృశ్యమిది. ఆ మార్గంలో రాకపోకలు సాగించే వారు ఇబ్బంది పడుతున్నారు. ఇటీవల బాపట్ల వద్ద ఇలాంటి వైర్లు మెడకు చుట్టుకుని ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడు దుర్మరణం పాలయ్యారు. స్థానికంగా అలాంటి సమస్యలకు తావులేకుండా చూడాలని మున్సిపల్ అధికారులను ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, కావలి

కల్వర్టు శిథిలం.. ప్రయాణికులకు భయం

మండలంలోని శకునాలపల్లి- కృష్ణాపురం మార్గంలో బోడబండ సమీపంలో దున్నపోతుల వాగుపై పైపుల కల్వర్టు కొన్నేళ్ల క్రితం వర్షాలకు దెబ్బతింది. దీంతో ఆర్‌అండ్‌బీ అధికారులు తాత్కాలికంగా పైపులను ఏర్పాటుచేసి బాగుచేశారు. వర్షాలు కురిస్తే రాకపోకలు స్తంభిస్తున్నాయి. –న్యూస్‌టుడే, ఉదయగిరి

పని ఒత్తిడి తగ్గించాలని ఆందోళన

కొండాపురం, న్యూస్‌టుడే: పని ఒత్తిడి తగ్గించాలని కొండాపురం వీర్వోలు నల్లబ్యాడ్జీలు ధరించి సోమవారం రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వీఆర్వోల సంఘం మండల యూనియన్ నాయకుడు డమ్ము మాల కొండయ్య మాట్లాడుతూ విధులు నిర్వహించడంలో స్పష్టత లేకుండా పోయిందన్నారు. జీతం ఓ దగ్గర పనిచేసేది మరో దగ్గర అవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో వీఆర్వోలు కొండయ్య, శివ, మురళీకృష్ణ, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

దారి చూపండి సారూ

కావలి, న్యూస్‌టుడే: కాలనీకి దారి చూపాలని కలిగిరి మండలంలోని కందువారిపాలెం గ్రామ దళితులు కోరారు. సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా కావలి ఆర్డీవో ఎం.సన్నీవంశీకృష్ణకు విన్నవించారు. వ్యక్తిగత విభేదాలతో ఇలాంటి సమస్యలు ఎదురవుతున్నట్లు ఆర్డీవో అభిప్రాయపడ్డారు. అయినా పరిష్కరిస్తామని తెలిపారు.

అసంపూర్తి పనులు.. అవస్థల్లో విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చేశామని గొప్పలు చెప్పిన గత వైకాపా ప్రభుత్వం బిల్లులను సకాలంలో చెల్లించకపోవడంతో పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. నాడు-నేడులో చేపట్టిన పనులు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. సమస్యల మధ్యనే విద్యార్థులు చదువుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

న్యూస్‌టుడే, దుత్తలూరు

నియోజకవర్గంలో 372 ప్రాథమిక, 49 ప్రాథమికోన్నత, 51 ఉన్నత పాఠశాలలతోపాటు నాలుగు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు, మరో నాలుగు ఆదర్శ పాఠశాలలున్నాయి. వీటిలో సుమారు 37 వేల మందికిపైగా విద్యార్థులు ఉన్నారు. గతంలో ఉన్నత పాఠశాలలకు ఆర్వో ప్లాంట్లు అమర్చారు. అవి తరచూ మరమ్మతులకు గురవుతుండడంతో బాలలు నీటి కోసం అవస్థలు పడుతున్నారు. ఉదయగిరి ఉన్నత పాఠశాలకు ఆర్వో ప్లాంట్లు మంజూరైనా ఇప్పటివరకు బిగించకపోవడంతో నిరుపయోగంగా ఉంది. ఉన్నత పాఠశాలల్లో నీటి సమస్య లేకపోయినా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులు దాహం తీర్చుకోవడానికి నానాఇబ్బందులు పడుతున్నారు. ఆర్వో ప్లాంట్లు మరమ్మతులకు గురైన వాటిలో నీటి క్యాన్లు ఏర్పాటుచేస్తున్నా అవి సరిపోవడం లేదు. చాలా మంది ఇళ్ల నుంచి తెచ్చుకుంటున్నారు. పలు పాఠశాలల్లో అదనపు తరగతి గదుల భవనాలు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. దీంతో వరండాలు, చెట్ల కింద విద్యార్థులు చదువుకోవాల్సిన పరిస్థితి.

ఏరుకొల్లు ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా గదుల నిర్మాణం

ఎక్కడివక్కడే..

దుత్తలూరు మండలంలోని నర్రవాడ, ఏరుకొల్లు, రాచవారిపల్లి, ఉదయగిరి, కొండాపురం తదితర మండలాల్లో అదనపు గదుల నిర్మాణాలు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. దీంతో గదుల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పాఠశాలల్లో గదుల కొరతతోపాటు అరకొర వసతులతో ఉన్న క్రీడా మైదానాలు, నీటి సమస్యతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వం ఈసమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించగలిగితే విద్యార్థులు సాఫీగా చదువుకుంటారని తల్లిదండ్రులు అభిప్రాయపడుతున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి సమస్య

– బాలాజీరావు, డీఈవో

సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతాం. ప్రస్తుతం విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నాం.

వేంకటేశ్వరస్వామి వార్షికోత్సవాలు ప్రారంభం

వరికుంటపాడు, న్యూస్‌టుడే: మండలంలోని వైకుంఠపురంలో ఉన్న పద్మావతి గోదాదేవి సమేత శ్రీవేంకటేశ్వరస్వామి ద్వితీయ వార్షికోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. మంగళవారం హనుమంత వాహన సేవ, బుధవారం గరుడ వాహనసేవ, గురువారం శ్రీస్వామి అమ్మవార్ల కల్యాణం, శేషణ వాహనసేవ జరుగుతాయని ఆలయ ధర్మకర్త పెండ్యాల సూర్యనారాయణ అమ్మజీ, కమిటీ సభ్యులు తెలిపారు.

అలంకరణలో శ్రీవారు

పట్టాలు ఇవ్వలేదని రైతుల ఆవేదన

కొండాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఇచ్చిన స్థలాలకు పట్టాలు ఇవ్వలేదని మండలంలోని చల్లగిరిగెల గ్రామస్థులు అధికారుల ముందు సోమవారం ఆవేదన వ్యక్తం చేశారు. గున్నా చిన్నయ్య, దొడ్డా చిన్న నాగయ్య తదితరులు మాట్లాడుతూ 2018లో సుమారు 80 ఎకరాలు ఇవ్వగా.. అప్పుడు వీఆర్వో వాటిని ఆరుగురికి ఇచ్చారన్నారు. మిగిలిన వారికి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని వాపోయారు. అధికారులేమో ఆన్‌లైన్‌లో పేర్లు ఉన్నాయని పట్టాలు చూపించాలని అడుగుతున్నారు. న్యాయం చేయాలని వీఆర్వో డమ్ము మాలకొండయ్య, సర్వేయర్లు జయబాబు, రాజశేఖర్‌ను వేడుకున్నారు. ఈ విషయమై తహసీల్దారు ఎం. సురేష్‌బాబును వివరణ కోరగా ప్రస్తుతం వారి వద్ద ఉన్న డాక్యుమెంట్లు ఇస్తే సరిపోతుందన్నారు. లేకుంటే కార్యాలయంలోని రికార్డులు పరిశీలిస్తామన్నారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు.

బైకును ఢీకొన్న కారు.. ఒకరికి గాయాలు

వరికుంటపాడు, న్యూస్‌టుడే: ముందు వెళుతున్న ద్విచక్రవాహనాన్ని కారు ఢీకొనడంతో ఒకరికి గాయాలైన సంఘటన మండలంలోని రామాపురం సమీపంలో 565 జాతీయ రహదారిపై సోమవారం జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. పామూరు నుంచి కారు ఆత్మకూరుకు వెళుతోంది. ఇదేమార్గంలో ముందుగా వెళుతున్న కొండాపురం మండలం యర్రబల్లికి చెందిన పెద్దిరెడ్డి సూర్యనారాయణ ద్విచక్ర వాహనాన్ని కారు రామాపురం వద్ద ఢీకొంది. దీంతో గాయాలైన ద్విచక్ర వాహనదారుడ్ని 108 వాహనంలో పామూరుకు తీసుకెళ్లారు. పామూరులో కూలీలను మాట్లాడి తిరిగి వింజమూరుకు వెళుతుండగా ప్రమాదం చోటుచేసుకుంది. ఎస్సై ఎం.రఘునాథ్ వివరాలు సేకరించారు.

యువకుడికి.. మర్రిపాడు: మండలంలోని సింగనపల్లి సమీపంలో 565 జాతీయ రహదారిపై ద్విచక్రవాహనంపై వెళుతున్న వ్యక్తిని గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. గాయాలైన యువకుడ్ని 108 వాహనంలో ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సమ్మెలో సహకార సంఘ ఉద్యోగులు

ఉదయగిరి, న్యూస్‌టుడే : దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉదయగిరి వ్యవసాయ సహకార సంఘ ఉద్యోగులు సోమవారం నుంచి సమ్మె చేయగా. . కార్యాలయం మూతపడింది. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామన్నారు.

సీతారామపురం : ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక పిలుపుమేరకు సోమవారం నుంచి సమ్మె చేస్తున్నట్లు మారంరెడ్డిపల్లి సొసైటీ సిబ్బంది తెలిపారు. ఈమేరకు ఛైర్మన్ రాజశేఖర్‌కు వినతిపత్రం అందజేశారు.

సమ్మె నోటీసు ఛైర్మన్‌కు అందజేస్తున్న సిబ్బంది

భవన నిర్మాణ కార్మికులకు ఉచిత శిక్షణ

ఉదయగిరి, న్యూస్‌టుడే : ఉదయగిరిలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ సంస్థలో భవన నిర్మాణ కార్మికులుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న పెయింటర్, ఎలక్ట్రీషియన్, తాపీ మేస్త్రీలకు 15 రోజులపాటు శిక్షణ ఇస్తామని కేంద్రం నిర్వాహకులు లక్కినేని ప్రకాష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిక్షణ సమయంలో ఆయా పనుల్లో మెలకువలపై అవగాహన కల్పిస్తామన్నారు. శిక్షణ సమయంలో ఉచిత స్టేషనరీ ఇస్తామన్నారు. అనంతరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ధ్రువపత్రం అందజేస్తామని, దేశ విదేశాల్లో దీనికి గుర్తింపు ఉందన్నారు. భవన నిర్మాణ కార్మికులుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న 45 ఏళ్లలోపు ఆడ, మగవారు శిక్షణకు అర్హులన్నారు. అలాగే శిక్షణ పొందిన వారికి పారితోషికం అందిస్తామన్నారు. ఉదయగిరి పరిసర ప్రాంత భవన నిర్మాణ కార్మికులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. వివరాలకు 9177327797 నంబర్లో సంప్రదించాలన్నారు.

19న ఉపాధి పనులపై ప్రజావేదిక

మర్రిపాడు, న్యూస్‌టుడే : మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి ఉపాధిహామీ పథకం కింద జరిగిన పనులను తనిఖీ చేయడం పూర్తయిందని ఎంపీడీవో నాగేశ్వర ప్రసాద్ తెలిపారు. ఈ నెల 19వ తేదీన ఉదయం 10 గంటలకు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించే బహిరంగ ప్రజా వేదికలో సామాజిక తనిఖీలోని అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు.

రేషన్ దోపిడీ ఆపండి

కావలి, న్యూస్‌టుడే: పేదలకు అందాల్సిన బియ్యం పక్కదారి పడుతున్నట్లు భాజపా అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంచర్ల మురళీకృష్ణ ఆరోపించారు. సోమవారం ఈ విషయమై కావలి ఆర్డీవో ఎం. సన్నీవంశీకృష్ణకు వినతిపత్రం అందజేశారు. కావలిలో ఒక్కో డీలర్ నెలకు రూ. 50 వేల వరకు దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రధానంగా రెండో పట్టణ పరిధిలోని రేషన్ దుకాణాల నిర్వహణ సరిగా లేదన్నారు. ఈ విషయమై ఆర్డీవో పౌరసరఫరాల అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు.

నులిపురుగుల నివారణకు చర్యలు

జలదంకి, న్యూస్‌టుడే : చిన్నారులకు నులి పురుగుల నివారణ మాత్రలు వేస్తే రక్తహీనత, మానసిక ఎదుగుదల లోపించకుండా ఉంటారని జలదంకి పీహెచ్‌సీ వైద్యుడు ఎ. శ్రీనివాసులు అన్నారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమం అమలుపై మండల అధికారులతో సమావేశం నిర్వహించి గోడ పత్రికలను ఆవిష్కరించారు. పరిపాలనాధికారి ఎస్. శ్రీధర్‌బాబు, ఏంఈవోలు పద్మనాభరావు, నాగేశ్వరరావు, హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎన్. హరిప్రసాద్ పాల్గొన్నారు.

అత్తెసరు కూరలు.. నీళ్ల మజ్జిగ

ఎస్సీ బాలికల వసతిగృహంలో తక్కువగా ఉన్న ఆహారపదార్థాలు

న్యూస్‌టుడే, కావలి

పట్టణంలోని ఆర్డీవో కార్యాలయ ప్రాంగణంలో ఉన్న ఎస్సీ బాలికల వసతిగృహంలో మెనూకు అధికారులు తిలోదకాలిచ్చారు. సోమవారం 'న్యూస్‌టుడే' పరిశీలించగా.. పలు లోపాలు కనిపించాయి. విద్యార్థుల కోసం తయారుచేసిన ఆహార పదార్థాలు తక్కువగా ఉన్నాయి. 80 మంది విద్యార్థుల్లో చాలామంది శివరాత్రి సందర్భంగా ఇళ్లకు వెళ్లినట్లు సిబ్బంది చెప్పారు. మిగిలిన సుమారు 50 మందికి అన్నం, ఆకుకూర వేపుడు, పచ్చడి, మజ్జిగ సిద్ధం చేశారు. మజ్జిగ పలుచగా, పచ్చడి తక్కువ ఉండడంతో విద్యార్థులకు సరిపోలేదు. వెంగళరావునగర్ బీసీ బాలుర వసతి గృహంలో 100 మందికి పైగానే విద్యార్థులుంటున్నారు. అక్కడ పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. ఈ ప్రాంతంలో నాలుగు వసతిగృహాలతోపాటు గిరిజన బాలుర గురుకులం ఉంది. పరిసరాల్లో చూస్తే అంతా అధ్వానమే. పురపాలక సంఘం తరఫున చెత్తా చెదారాలు తొలగించేలా చూడాల్సిన అవసరం ఉంది.

కావలి బీసీ బాలుర వసతిగృహంలో అధ్వానంగా పారిశుద్ధ్యం

నీటి సమస్యతో బాలికలకు కష్టాలు

ముసునూరు కస్తూర్బా విద్యాలయంలో నీటి సమస్యతో బాలికలు ఇబ్బంది పడుతున్నారు. గతంలో విద్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే బోరు తవ్వించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. నెలలు గడుస్తున్నా, ఆ దిశగా చర్యలు లేవు. ఈప్రాంతంలోని గిరిజన బాలికల గురుకులం మందాటి చెరువు ఒడ్డునే ఉండడంతో వరదలు వచ్చినప్పుడు ఇక్కట్లకు గురవుతున్నారు. పునరావాసంగా మరోచోటకు వెళ్లి తలదాచుకుంటున్నారు. వసతిగృహాలతోపాటు గురుకులాలు, కస్తూర్బా విద్యాలయాల్లో దోమల బెడద తీవ్రంగా ఉంది. ఈ విషయాలపై ఆర్డీవో ఎం. సన్నీవంశీకృష్ణ స్పందిస్తూ, వసతిగృహ సంరక్షకులతో చర్చిస్తామని తెలిపారు. సమస్యలు తలెత్తకుండా చూస్తామని వివరించారు.

న్యాయం చేయాలని వేడుకోలు

అనంతసాగరం, న్యూస్‌టుడే: వారసత్వంగా వస్తున్న భూములను కొందరు ఆక్రమించి కొన్నేళ్లుగా ఇబ్బంది పెడుతున్నారని, న్యాయం చేయాలని మండలంలోని సంజీవ నగరం గ్రామానికి చెందిన పలువురు రైతులు వాపోయారు. ఈ మేరకు సోమవారం గ్రామంలో వారు సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామంలోని 538 సర్వే నంబరులో ఐదుగురికి ఏడెకరాలు భూమి ఉందని తెలిపారు. 30 ఏళ్ల నుంచి వారసత్వంగా వస్తున్న ఈ భూమిని అదే గ్రామానికి చెందిన కొంతమంది పెద్దలు ఆక్రమించి వాదనకు దిగుతున్నారన్నారు. దీనిపై గతంలో కోర్టును ఆశ్రయించగా తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందన్నారు. ఈమేరకు పొలంలోకి దిగాలని చూస్తే వారు నకిలీ ధ్రువీకరణ పత్రాలు చూపి ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు.

In the Court of the Principal
Junior Civil Judge: Kavali
O.S. No. 236 / 2025
Tokala Koteswara Rao - Plaintiff
Vs.
1. Modali Hemalatha
2. Yedanaparthi Lakshmi Narayanamma - Defendants
Notice
To,
D1. Modali Hemalatha,
W/o. Late Ramakrishna Shastri
1st Ward, Pathavuru, Darbala vari Veedi, Kavali Town, SPSR Nellore Dist.
D2. Yedanaparthi Lakshmi Narayanamma
W/o. Prabhakar Reddy, 3rd Lane, Christian Pet, 10th ward, Kavali Town, SPSR Nellore Dist.
పై నెంబరు కేసులో వాది మీమీద పై వారి కోర్టులో దావా దాఖలుచేసి యున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం తేది. 17-3-2026న వాయిదా వేసియున్నారు. ఆరోజు ఉదయం 10.30 గంటలకు మీరు స్వయంగా గానీ వకీలు ద్వారాగానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసింది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.
T. శ్రీనివాసరావు B.A., B.L.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

(c) eenadu

గూడూరు

• గూడూరు • కోవూరు • సర్వేపల్లి

అక్రమంగా తరలిస్తున్నా అడిగేదెవరు?

కనిగిరి రిజర్వాయర్ కరకట్టలపై జంగిల్ క్లియరెన్స్ పేరుతో విలువైన కలపను సోమవారం కొందరు అక్రమంగా తరలిస్తున్నారు. కర్రతుమ్మ చెట్లతోపాటు, మిగిలిన ఎండిన చెట్లను నరికి కొయ్య మిల్లులకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నిబంధనల ప్రకారం ఇరిగేషన్ అధికారులు కలపకు వేలంపాట నిర్వహించాల్సి ఉంది. వారు పట్టించుకోకపోవడంపై విమర్శలు వస్తున్నాయి.– న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాలెం

క్రమశిక్షణతో విధులు నిర్వహించండి

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తూ మృతిచెందిన వారి కుటుంబాలకు ఉద్యోగాలు కల్పిస్తూ నియామక పత్రాలను సోమవారం ఎస్పీ అజిత వేజెండ్ల తన కార్యాలయంలో అందజేశారు. సింధు, సూర్యతేజ రెడ్డి, స్వరూపలకు నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించాలని ఆమె సూచించారు.

వేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) గూడూరు: 85002 02046
కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980

సమస్య : పొదలకూరు రూరల్ పరిధిలోని మర్రిపల్లి గోపసముద్రంలోని చెత్త సంపద కేంద్రం రెండేళ్లుగా నిరుపయోగంగా ఉంది. చర్యలు తీసుకోవాలి. – రాజా, స్థానికుడు
సమాధానం : వినియోగంలోకి తీసుకువస్తాం. – నరసింహారావు, ఎంపీడీవో

? కోట మండలం అల్లంపాడు మార్గంలోని ర.భ రోడ్డు అధ్వానంగా ఉంది. వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. – ఆర్.ఆర్ రెడ్డి, స్థానికుడు
✓ త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం. – మల్లికార్జునరావు, ఇన్‌ఛార్జి ఏఈ

? విడవలూరు కామాక్షినగర్ రెండో వీధిలో విద్యుత్తు దీపం వెలగడం లేదు. – స్థానికులు
✓ పరిశీలించి వీధిదీపం ఏర్పాటు చేస్తాం. – జగదీష్, పంచాయతీ కార్యదర్శి

? కోవూరు మండలం పడుగుపాడులోని ఇందిరమ్మ బొమ్మ కూడలిలో నెలరోజులుగా వీధిదీపాలు వెలగకపోవడంతో రాత్రిళ్లు ప్రమాదాలు జరుగుతున్నాయి. – ప్రభాకర్, స్థానికుడు
✓ పంచాయతీ కార్యదర్శికి చెప్పి వీధి దీపాలు వేయిస్తాం.– శ్రీనివాసులు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో

? తోటపల్లిగూడూరు మండలం నరుకూరు పంచాయతీ పరిధిలో రోడ్డు పక్కనే వ్యర్థాలు పడేస్తున్నారు. – శ్రీనివాసులు, స్థానికుడు
✓ పరిశీలించిన వెంటనే వ్యర్థాలను తొలగిస్తాం. – ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి

? తోటపల్లిగూడూరు మండలం సాలిపేట సమీపంలో దుకాణాల వద్ద వ్యర్థాలు వేస్తుండటంతో దుర్గంధం వ్యాపిస్తోంది. – వెంకటేష్
✓ వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. – నరసయ్య, డిప్యూటీ ఎంపీడీవో

? గూడూరు పురపాలక పరిధిలోని దివిపాలెంలో డ్రైనేజీ కాలువ సక్రమంగా లేకపోవడంతో మురుగునీరు ఇళ్ల మధ్యలోనే పారుతుంది. – వెంకటాద్రి, స్థానికుడు
✓ కాలువలను శుభ్రం చేయిస్తాం. – వెంకటేశ్వర్లు, కమిషనర్, గూడూరు పురపాలకం

? రాపూరు మండలంలోని తూమాయి- వెలుగోను మధ్యలో రోడ్డు గుంతలమయంగా మారింది. – స్థానికులు
✓ పరిశీలించి రహదారి బాగుకి చర్యలు తీసుకుంటాం. – వాసు, పీఆర్ ఏఈ, రాపూరు

తిరుమలమ్మపాలెం బ్రిడ్జి నిర్మాణానికి కృషి

వెంకటాచలం, న్యూస్‌టుడే: తిరుమలమ్మపాళెం వాసుల చిరకాల స్వప్నమైన.. హైలెవల్ బ్రిడ్జితో పాటు.. డేగపూడి-బండేపల్లి కాలువ, సోమశిల దక్షిణ కాలువ, 18ఆర్ కాలువల నిర్మాణాల పూర్తికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. సోమవారం తిరుమలమ్మపాళెం గ్రామస్థులు ఎమ్మెల్యేను కలిసి భూసమస్యలు పరిష్కరించాలని కోరారు. 1999లో 150 కుటుంబాల వారికి 70 సెంట్లు వంతున భూ పంపిణీ చేశారని, ప్రస్తుతం భూస్వాములు ప్రవేశించడంతో 25 ఎకరాలో వివాదం నెలకొందని గ్రామస్థులు ఆయనకు విన్నవించారు. దీనిపై స్పందించిన సోమిరెడ్డి రెవెన్యూ అధికారులను పిలిపించి సమస్యపై ఆరాతీశారు. త్వరలో సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.


వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

ఎరువుల భారం.. రైతన్నకు శాపం

న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

చేనుకు రైతుకు తల్లీబిడ్డ సంబంధం.. ఎన్నికష్టాలు వచ్చినా సాధ్యమైనంత వరకు సాగును వదలడు. అసలే మద్దతు ధర రాక ఇబ్బందులు పడుతున్న వారికి గోరుచుట్టుపై రోకలిపోటులా మిశ్రమ ఎరువుల ధరలు నానాటికి పెరిగిపోతున్నాయి. దీంతో సాగు ఖర్చులు అధికమయ్యాయి. కోవూరు, సర్వేపల్లి, గూడూరు నియోజకవర్గాల్లో ప్రస్తుతం రెండో పంట సుమారుగా 80వేల ఎకరాల్లో వరిసాగుచేస్తున్నారు. వీరందరిపై అదనపు భారం పడుతుంది.

సాగు ఖర్చు అధికం

ఎకరానికి ఎరువులు, దుక్కిపిండికి రైతుకు రూ.7వేలు, యూరియా రూ.1200 ఖర్చవుతుంది. మోమపిప్పి, పురుగుమందులు కలుపుకొంటే మొత్తం ఎకరానికి రూ. 23వేలు ఖర్చవుతుంది. దీనికి తోడు కేంద్రప్రభుత్వ మద్దతుధర.. వ్యవసాయఖర్చులకు, పెరిగిన ధరలకు అనుగుణంగా పెరగకపోవడంతో రైతులకు ఆశించినమేర లాభాలు రావడం లేదు. ఇక కౌలురైతులకైతే అప్పులు మిగులుతున్నాయి. యూరియాపై కేంద్రప్రభుత్వ నియంత్రణ ఉంది. కాంప్లెక్స్ ఎరువుల విషయంలో ప్రభుత్వ రాయితీ లేకపోవడంతో ఆయా కంపెనీలు తయారీ ఖర్చుల ఆధారంగా ధరలు నిర్ణయిస్తున్నారు. కాంప్లెక్స్ ఎరువుల విషయంలో పొటాష్, పాస్పరస్ వంటివి దేశీయంగా లభించక విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. దీంతో బస్తాకు రూ.100 నుంచి రూ.250 వరకూ పెరిగాయి.

జిల్లాలో కాంప్లెక్స్ ఎరువుల (50 కిలోల బస్తా) ధరలు ఇలా..

రకం	2025 (రూ.)	2026
10-26-26	1730	1900
20-20-0-13	1300	1475
14-35-14	1900	2180
16-16-16	1600	1675
ఎంటీపీ	1800	1850

● ఈ విషయమై కోవూరు, ఏడీఏ అనిత మాట్లాడుతూ ఎమ్మార్పీకి మించి వసూళ్లు చేస్తే కఠినచర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎరువుల దుకాణాలను పరిశీలిస్తామన్నారు.

అసంపూర్తి ఇళ్లు.. అసౌకర్యాలు

న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

మండల పరిధిలోని జగనన్న లేఅవుట్లలో కనీస సౌకర్యాలు కరవయ్యాయి. ఇళ్లు నిర్మించుకున్న వారు ఉండలేకున్నారు. చిట్టడవిని తలపిస్తుండడంతో నూతనంగా నిర్మించుకోవాలని అనుకున్న వారు ముందుకు రాలేని పరిస్థితి దాపరించింది.

దామరమడుగు వద్ద జగనన్న లేఅవుట్ దుస్థితి

వసతులు లేమి ఇలా..

దామరమడుగులో 1,2 లేఅవుట్లతోపాటు కట్టుబడిపాళెంలోని 2,3,4 లేఅవుట్లు, మంగలికట్ట తదితర లేఅవుట్లలో రోడ్లు దారుణంగా ఉన్నాయి. వర్షం వచ్చిందంటే వీధుల్లో నడవలేని పరిస్థితి ఉంది. మురుగు కాలువలు సక్రమంగా లేవు. దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. వీధిదీపాలు సక్రమంగా వెలగడం లేదు. ప్రభుత్వం నిధులు మంజూరుచేసి కనీస వసతులు కల్పించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

● నిధులు మంజూరుకాగానే సిమెంటురోడ్లు వేయిస్తామని, లబ్ధిదారులు ఇళ్లు త్వరగా నిర్మించుకోవాలని ఎంపీడీవో రంతులయ్య తెలిపారు.

బుచ్చిరెడ్డిపాళెం మండలంలో.. మొత్తం లేఅవుట్లు 10 మంజూరైన ఇళ్లు 2754 పూర్తయినవి 965

పార్కింగ్ వసూళ్లపై ఆగ్రహం

వెంకటాచలం : వెంకటాచలం సమీపంలోని అడవిలో ఉన్న శివాలయానికి వచ్చిన భక్తులు.. సమీపంలో అటవీ, ప్రభుత్వ భూముల్లో నిలిపిన వాహనాల వద్ద ప్రైవేటు వ్యక్తులు పార్కింగ్ వసూళ్లు చేయడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడకు వందలాది వాహనాలు రాగా.. గొలగమూడి వెంకయ్యస్వామి ఆశ్రమం పేరుతో ముద్రించిన రసీదులు ఇచ్చి కారుకు రూ.30, ఆటోకు రూ.20, ద్విచక్రవాహనానికి రూ.10 చొప్పున నగదు తీసుకోవడంపై భక్తులు విస్మయం చెందారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని వాపోయారు.

మసీదుల వద్ద మౌలిక వసతులు కల్పించండి

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: రంజాన్ మాసం ప్రారంభం అవుతున్న సందర్భంగా మసీదుల వద్ద మౌలిక వసతులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ వెంకటేశ్వర్లకు తెదేపా నాయకులు విన్నవించారు. పట్టణంలోని పురపాలక కార్యాలయంలో సోమవారం ఆయన్ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మసీదుల వద్ద పరిసరాలు శుభ్రంగా ఉంచి ఉదయం 4గంటలకు నీటి సరఫరా, వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు పులిమి శ్రీనివాసులు, రహీమ్, అలీబాషా, సద్దాం పాల్గొన్నారు.

గొలగమూడిలో బర్డ్ వైద్య శిబిరం

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: బర్డ్ ట్రస్టు హాస్పిటల్ ఆధ్వర్యంలో వెంకటాచలం మండల పరిధిలోని గొలగమూడి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. భిన్న సామర్థ్యాలు ఉన్న 48 మంది చిన్నారులను పరీక్షించారు. అనంతరం వారికి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంచాలకులు డా. గుడారు జగదీష్ మాట్లాడుతూ అవసరమైన వారికి బర్డ్ ఆసుపత్రిలో ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా శస్త్రచికిత్సలు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గొలగమూడిలోని బీఎస్‌వీఎస్ ఆశ్రమం ఏఈ బాలసుబ్రహ్మణ్యం, డా. మునిశంకర్‌రెడ్డి, డా. అరవింద్ శర్మ, డా. యోగానంద్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని నడిపిస్తున్న డాక్టర్ గుడారు జగదీష్

నిర్మించారు.. నిరుపయోగంగా వదిలేశారు

గత వైకాపా పాలనలో నిర్మించిన గ్రామ సచివాలయాలు నేటికీ ప్రారంభానికి నోచుకోలేదు. ఇందుకూరుపేట మండలం కొత్తూరు, ముదివర్తిపాలెంలో భవన నిర్మాణాలు పూర్తయినా మూడేళ్ల నుంచి నిరుపయోగంగా ఉన్నాయి. గుత్తేదారులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో వాటిని అప్పగించలేదని తెలుస్తుంది. డిప్యూటీ ఎంపీడీవో పవన్‌కుమార్‌ను వివరణ కోరగా త్వరలో వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇందుకూరుపేట

గుర్రపు డెక్క తొలగించరూ!

తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాలెం గ్రామం వద్ద దొరువు పూర్తిగా గుర్రపుడెక్కతో నిండిపోయింది. చుట్టూ వ్యర్థాలు పెరగడంతో దుర్గంధంగా మారింది. వ్యర్థ జలాలు దొరువులో చేరుతున్నాయని అధికారులు స్పందించి తొలగించి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

బస్సుల్లేక తప్పని నిరీక్షణ

కోట అడ్డరోడ్డు కూడలి ప్రాంతంలో బస్సుషెల్టరు లేక ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అయిదేళ్ల కిందట రోడ్డు విస్తరణలో బస్ షెల్టరును కూల్చివేశారు. ఇటీవల తిరుపతి ఎంపీ గురుమూర్తి రూ.కోట్లు నిధులు మంజూరు చేశారని ప్రకటించినా పనులు చేపట్టలేదు. – న్యూస్‌టుడే, కోట

రోడ్డుపైనే మురుగు.. ముందుకు పడని అడుగు

వెంకటాచలం మండలం సర్వేపల్లి సమీపంలోని మల్లుగుంట సంఘంలో ఏర్పాటు చేసిన తాగునీటి బోరు చుట్టూ మురుగునీరు చేరడంతో దుర్వాసన వెదజల్లుతోంది. నీరు వెళ్లే మార్గం లేకపోవడంతో దోమలు చేరి వ్యాధులు ప్రబలుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి నీరు వెళ్లేందుకు కాలువను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వెంకటాచలం

కేంద్రం... పునాదులకే పరిమితం

పొదలకూరులోని ఒకటో సచివాయలం వద్ద నిర్మించిన ఉప ఖజానా కార్యాలయం పునాదులకే పరిమితమైంది. గత వైకాపా హయాంలో నిర్మాణం చేపట్టగా గుత్తేదారుకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు నిలిపేశారు. ప్రస్తుతం ఆ ప్రాంగణంలో ముళ్లచెట్లు పెరిగి చిట్టడవిని తలపిస్తోంది. దీంతో కొన్నాళ్లుగా అద్దె భవనంలో సచివాలయాన్ని నిర్వహిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు

ఘనంగా శ్రీకృష్ణదేవరాయుల జయంతి

పొదలకూరు, బుచ్చిరెడ్డి పాలెం, న్యూస్‌టుడే: పొదలకూరులోని అంబేడ్కర్ భవన్‌లో సోమవారం శ్రీకృష్ణదేవరాయుల జయంతి వేడుకలను మండల శ్రీకృష్ణరాయుల బలిజ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు కోటేశ్వరరావు, సందీప్‌ల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ● బుచ్చిరెడ్డి పాలెం పరిధిలోని రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు, సాహితీవేత్త జి.సుధీర్ కుమార్ బ్రహ్మంగారి మఠంలోని శ్రీఅచలానంద స్వామి ఆశ్రమంలో అచలానంద స్వామి చేతుల మీదుగా శ్రీకృష్ణదేవరాయులు పురస్కారాన్ని అందుకున్నారు.

కేక్ కోస్తున్న బలిజ సేవాసంఘం నాయకులు

అల్పాహారం అందజేత

కలువాయి, : కుల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు మాజీ ఎమ్మెల్సీ మాదాసు గంగాధరం సతీమణి నళినమ్మ సోమవారం అల్పాహారాన్ని అందజేశారు. వార్షిక పరీక్షలు ముగిసేంత వరకు రోజూ అల్పాహారాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు.

సహకార సంఘ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న సహకార సంఘం ఉద్యోగులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: సహకార సంఘ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఆ సంఘం ఉద్యోగులు సోమవారం గూడూరులో ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. జీతాలు, పదోన్నతులు, వేతన సవరణ తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

కదలని మురుగు.. వదలని దోమలు

పడుగుపాడులో ఇళ్ల పరిసరాల్లో చెత్త, మురుగు

న్యూస్‌టుడే, విడవలూరు

గ్రామాల్లో చెత్త పేరుకుపోతోంది. కాలువలు వ్యర్థాలతో నిండిపోతున్నాయి. దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఫాగింగ్ యంత్రాలు మూలకు చేరాయి. వెరసి కోవూరు నియోజకవర్గంలో కోవూరు, బుచ్చిరెడ్డిపాలెం, కొడవలూరు, విడవలూరు, ఇందుకూరుపేట మండలాల్లోని ఆయా గ్రామాల్లో సాయంత్రం ఆరుబయట ఉండలేక ఇళ్లకు తలుపులు వేయాల్సిన పరిస్థితి నెలకొంది.

మూడు నెలలకోసారి మాత్రమే

కోవూరు పట్టణంలోని పీటర్ కాలువ, బండారుమాన్యం, సీహెచ్‌సీ సమీపంలో, మండల కేంద్రమైన విడవలూరులో ప్రధాన కూడలి నుంచి సచివాలయం వరకు ఉన్న మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయి. కామాక్షినగర్ నుంచి జడ్పీ హైస్కూల్ సమీపం వరకు మురుగు సక్రమంగా పారక ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. ఊటుకూరు, రామతీర్థం, పార్లపల్లి, రాజుపాలెం గ్రామాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. మూడు నెలలకోసారి కూడా కాలువల్లో పూడిక తీయడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

●ఈ విషయమై ఈవోపీఆర్డీ మస్తాన్ ఖాన్ వద్ద ప్రస్తావించగా ఇప్పటికే గ్రామాల్లో ఫాగింగ్ ప్రక్రియ చేపట్టాలని, కాలువల్లో ఆయిల్ బాల్స్ వేయాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించామన్నారు. కొన్నిచోట్ల చేశామని, మిగిలిన గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపరుస్తామన్నారు.

కార్మికుల సంక్షేమానికి నిధులు కేటాయించలేదు

నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయూ నాయకులు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు వారి సంక్షేమానికి నిధులు కేటాయించకపోవడం అన్యాయమని సీఐటీయూ నాయకులు తెలిపారు. గూడూరు పట్టణంలోని పురపాలక కార్యాలయం వద్ద సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధంగా ఉందే తప్ప, సామాన్యులకు మేలు జరిగేలా లేదన్నారు. నాయకులు జోగి శివకుమార్, బివి రమణయ్య, మణి, కోటేశ్వరరావు, గిరి తదితరులు పాల్గొన్నారు.

కమనీయం.. విశ్వనాథుడి కల్యాణం


కొడవలూరులో..

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని శివాలయాల్లో ఆదివారం అర్ధరాత్రి లింగోద్భవ కాలంలో భస్మాభిషేకం, అభిషేకాలు చేశారు. శివపార్వతుల కల్యాణ క్రతువును ఘనంగా నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. జాగరణ చేశారు. ఉత్సవ మూర్తులను గ్రామాల్లో ఊరేగించారు. శివనామస్మరణతో ఆలయాలు, వీధులు మార్మోగాయి. సోమవారం మహిళలు ఆలయాల్లో దీపాలు వెలిగించి పూజలు చేసి సముద్రతీరంలో పుణ్య స్నానాలు చేశారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పొదలకూరు పట్టణంలోని కామాక్షితాయి రామలింగేశ్వరుని ఆలయంతోపాటు జొన్నవాడలోని శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి అమ్మవారిని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దర్శించుకున్నారు. మైలవరం ఎమ్మెల్యే వసంతకృష్ణ ప్రసాద్ కుటుంబ సభ్యులు జొన్నవాడ కామాక్షితాయిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. – గూడూరు, కోవూరు, సర్వేపల్లి నియోజకవర్గాల న్యూస్‌టుడే బృందం.

కనుపూరులో గ్రామోత్సవం

కాటేపల్లి తీరంలో భక్తుల సందడి

గూడూరు: శివలింగానికి భస్మాభిషేకం

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

సైదాపురం, న్యూస్‌టుడే : మండలంలోని అనంతమడుగు, తోచాం గ్రామాల్లో సోమవారం ఉపాధి హామీ పనుల విషయమై అధికారులు సామాజిక తనిఖీ నిర్వహించారు. 2024-25 సంవత్సరంలో జరిగిన పనులకు సంబంధించి కూలీల నమోదు, పనుల్లో గుర్తించిన లోపాలపై చర్చించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సామాజిక తనిఖీ బృందం సభ్యులు పాల్గొన్నారు.

వివరాలు సేకరిస్తున్న సామాజిక తనిఖీ సిబ్బంది

చేపలు పట్టుకునేందుకు వేలం ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరుజిల్లా, మనుబోలు మండలం, **గురివిందపూడి గ్రామ పంచాయతీ** పరిధిలో గల గురివిందపూడి చెరువు, పొట్టేళ్ల కాలువ, అనుపల్లిపాడు చెరువులలో ప్రకృతి సహజ సిద్ధంగా వచ్చిన మత్స్య సంపద పట్టుకొను హక్కుపై బహిరంగ వేలము గురివిందపూడి గ్రామ పంచాయతీ కార్యాలయం నందు **తేదీ. 24-2-2026న ఉదయం 11.00 గంటలకు** నిర్వహించబడును. వేలం పాటలో పాల్గొనదలచిన వారు **2,000/-** డిపాజిట్ చెల్లించి పాల్గొనవచ్చును. షరతులకు లోబడి వేలం పాట నిర్వహించబడును. ఇతర వివరములకు కార్యాలయ పనివేళల యందు సంప్రదించగలరు.

సం/- పంచాయతీ కార్యదర్శి, గురివిందపూడి గ్రామ పంచాయతి.

క్రీడల్లో రాణించి.. లక్ష్యం దిశగా అడుగేసి

న్యూస్‌టుడే, కొడవలూరు

వారంతా ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులు. చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తూ తమ లక్ష్యాలను సాధించే దిశగా అడుగులు వేస్తున్నారు. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నారు. పీడీ హరయ్య శిక్షణ, హెచ్ఎం మోహనరామలింగయ్య ప్రోత్సాహంతో ముందుకు సాగుతున్నారు.. కొడవలూరు మండలంలోని యల్లాయపాళెం జడ్పీఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థినులు.

శరణ్య.. ఆటల్లో మేటి

నా పేరు శరణ్య. చిన్నప్పటి నుంచి ఆటలంటే ఇష్టం. గత ఏడాది డిసెంబరులో పశ్చిమగోదావరి జిల్లా వీరవాసంలో జరిగిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ అండర్ 17 పోటీల్లో జిల్లా జట్టు తరపున పాల్గొన్నా. గోల్డ్ మెడల్ అందుకున్నా. కావలిలోని డీబీఎస్ ఇన్‌స్టిట్యూట్‌లో జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలో పాల్గొని విజయం సాధించా. సాఫ్ట్‌బాల్, షూటింగ్‌బాల్ ఆటల్లో రాణించి అంతర్జాతీయ క్రీడాకారిణిగా పేరు తెచ్చుకోవడమే నా లక్ష్యం.

నిఖిత.. బేస్‌బాల్ ఛాంపియన్

చదువుతోపాటు బేస్‌బాల్ క్రీడల్లో రాణిస్తున్నా. పలు మార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా జట్టు తరపున ఆడి పతకాలు సాధించా. గత ఏడాది చిత్తూరుజిల్లా పలమనేరులో జరిగిన రాష్ట్రస్థాయి బేస్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్నా. మంచి క్రీడాకారిణిగా అభినందనలు అందుకున్నా. జట్టులోని సభ్యులతో సమన్వయం చేసుకుంటూ జట్టు విజయానికి నా వంతు తోడ్పడుతున్నా.

సాయిస్వరూప.. సాఫ్ట్‌బాల్‌లో చిరుత

సాఫ్ట్‌బాల్ క్రీడపై ఆసక్తి పెంచుకున్నా. క్రమం తప్పకుండా సాధన చేస్తున్నా. పలుమార్లు జిల్లా జట్టు తరపున రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నా. గత ఏడాది నవంబరులో కడప జిల్లా పులివెందులలో జరిగిన అండర్ 17 రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రదర్శన కనబరచడంతోపాటు ప్రశంసలు అందుకున్నా. జాతీయజట్టుకు ఆడాలనేది నా లక్ష్యం. అందుకోసం మరింతగా శ్రమిస్తున్నా.

జెస్సిక.. ఉత్తమ ప్రదర్శన

నా పేరు జెస్సిక.. బేస్‌బాల్ ఆటల్లో మెళకువలు నేర్చుకున్నా. జిల్లా జట్టుకు ఎంపికై ప్రతిభ చూపడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యా. గత ఏడాది డిసెంబరులో నంద్యాలలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 17విభాగంలో జిల్లా జట్టు తరపున పాల్గొన్నా. ఉత్తమ ప్రదర్శన కనబరిచా. భవిష్యత్తులో ఐపీఎస్ కావడమే నా ధ్యేయం.

పదివేల మందికి డీవార్మింగ్ మాత్రలు

రాపూరు,న్యూస్‌టుడే: మండలంలోని అన్ని గ్రామాల్లో 1నుంచి 19ఏళ్ల వయసు ఉన్న పిల్లలందరికీ ఈ నెల 17న నులిపురుగుల నివారణ మాత్రలు వేయనున్నట్లు వేపినాపి వైద్యాధికారిణి ప్రమీలా రాజకుమారి పేర్కొన్నారు. ఈమేరకు సోమవారం వేపినాపి ఆసుపత్రిలో అంగన్‌వాడీ,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. వైద్యాధికారి మాట్లాడుతూ ఇప్పటికే మాత్రలను స్కూళ్లకు చేర్చామన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో భవాని,అంగన్‌వాడీ రాపూరు ప్రాజెక్టు అధికారిణి సునంద తదితరులు ఉన్నారు.

ఉప్పుటేరు.. నాచు పెంపకానికి అనుకూలం


ఉప్పుటేరులో పరిశీలిస్తున్న చాంద్‌బాషా

ఇందుకూరుపేట, న్యూస్‌టుడే: ఉప్పుటేరులో ఒకవైపు నాచు పెంచేందుకు అనుకూల పరిస్థితులు ఉన్నాయని జిల్లా మత్స్యశాఖాధికారి చాంద్‌బాషా అన్నారు. మండలంలోని గంగపట్నం, పల్లిపాలెం గ్రామాల్లోని తీర ప్రాంతాలను సోమవారం మత్స్యకారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఆర్డీఏ ఆధ్వర్యంలో నాచు పెంపకానికి అనువైన ప్రదేశాలను గుర్తించినట్లు వివరించారు. ఆయన వెంట ఎఫ్‌టీవో సురేష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఉత్తరక్రియలు

ప్రేమ, ఆప్యాయత, అనురాగాలకు మంచికి, మానవత్వానికి మారుపేరుగా నిలిచిన మా తల్లి గారైన
శ్రీ గోళ్ళ నాగమ్మ గారు
తేది 08-02-2026 ఆదివారం స్వర్గస్తులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుని ప్రార్థిస్తూ...

శ్రీ గోళ్ళ నాగమ్మ గారు
దామరమడుగు, బుచ్చిరెడ్డిపాళెం (మం)

కుమారులు : గోళ్ళ శేషాద్రి
గోళ్ళ సుదర్శనబాబు (సుధాకర్)
మనుమడు : మల్లిశెట్టి మనుకుమార్
మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ : తేది 18-02-2026 బుధవారం ఉదయం 10 గం॥లకు బుచ్చిరెడ్డిపాళెం (మం), దామరమడుగు గ్రామంలో మా స్వగృహము నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

(c) eenadu

నెల్లూరు

• నెల్లూరు • నెల్లూరు గ్రామీణం

నగరపాలకసంస్థకు రూ.300 కోట్లకుపైగా బకాయిలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నగరంలోని అన్ని భవనాలను పన్ను పరిధిలోకి తీసుకురావాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు. సోమవారం 26వ డివిజన్ రెవెన్యూ కాలనీలో అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిర్దేశించిన పన్ను వసూళ్ల లక్ష్యాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నూరుశాతం అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. నగరపాలకసంస్థకు సుమారు రూ.300 కోట్లకుపైగా బకాయిలున్న ఆస్తి, కుళాయి, ఖాళీ స్థలాల పన్నులను ప్రజలు సకాలంలో చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. మొండి బకాయిదారులపై రెవెన్యూ రికవరీ యాక్ట్‌ను ప్రయోగించి వారి నుంచి పూర్తిస్థాయిలో వసూలు చేసేందుకు కఠిన చర్యలు తీసుకోనున్నట్లు వెల్లడించారు.

రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో శివపార్వతుల పరిణయం.. మూలస్థానేశ్వర ఆలయంలో కల్యాణానికి హాజరైన భక్తులు

ఆనందమానందమాయెనె..

వేడుకగా శివపార్వతుల కల్యాణం

నెల్లూరు, న్యూస్‌టుడే(సాంస్కృతికం): మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా నెల్లూరు మూలాపేట శ్రీభువనేశ్వరి సమేత మూలస్థానేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం ఆదిదంపతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. మంగళవారం స్వామి అమ్మవార్లకు రథోత్సవం జరగనుంది. దర్గామిట్టలోని శ్రీరాజరాజేశ్వరి దేవస్థానం ప్రాంగణంలో మీనాక్షి సమేత సుందరేశ్వరస్వామికి కల్యాణం జరిగింది. అలాగే మూలాపేట శ్రీ అన్నపూర్ణా సమేత నీలకంఠేశ్వరస్వామి దేవస్థానం, కంసాలి వీధిలో శ్రీ భ్రమరాంబ సమేత హరిహరనాథస్వామి దేవస్థానం, వేదాయపాలెంలోని త్యాగరాజ మందిరంలో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. పొదలకూరు రోడ్డు కొత్తూరు వద్ద గల భగవాన్ వెంకయ్యస్వామి ఆశ్రమంలో శివరాత్రి వేడుకల్లో భాగంగా సోమవారం ఉదయం వరకు వందలాది మంది భక్తులు జాగారం చేశారు.

బాలాజీనగర్‌లో శ్రీవారికి.. నెల్లూరు (సాంస్కృతికం): నగరంలోని బాలాజీనగర్‌లో కొలువుదీరిన శ్రీ సీతారామస్వామి మందిరంలో సోమవారం శ్రీవారి కల్యాణోత్సవం వైభవోపేతంగా జరిగింది. శ్రవణా నక్షత్రం సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామికి కల్యాణం నిర్వహించారు.

తెదేపాలో చేరిక

నెల్లూరు(టౌన్): వైకాపా యువ నాయకుడు బోడుమల్ల విష్ణువర్ధన్‌రెడ్డి తెదేపాలో చేరారు. సోమవారం నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో పార్టీలో చేరగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, నాయకులు గిరిధర్‌రెడ్డి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, నాయకులు దాట్ల చక్రవర్ధన్‌రెడ్డి, మదన్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

క్రమశిక్షణతో విధులు నిర్వహించండి

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: పోలీసు శాఖలో విధులు నిర్వర్తిస్తూ మృతిచెందిన వారి కుటుంబాలకు పోలీసు శాఖలో ఉద్యోగాలు కల్పిస్తూ నియామక పత్రాలను సోమవారం ఎస్పీ అజిత వేజెండ్ల తన కార్యాలయంలో అందజేశారు. ఏఆర్ కానిస్టేబుల్ సూరి అంకయ్య మృతి చెందగా ఆయన కుమార్తె సింధుకు, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఎంవీ శ్రీనివాసులు రెడ్డి చనిపోగా ఆయన కుమారుడు సూర్యతేజ రెడ్డికి, నవాబుపేట కానిస్టేబుల్ శివకుమార్ మృతి చెందగా ఆయన సతీమణి స్వరూపలకు నియామక పత్రాలను అందించారు. క్రమశిక్షణ, అంకిత భావంతో విధులు నిర్వహించాలని ఎస్పీ సూచించారు.

అమ్మ.. కన్నీటి చెమ్మ

న్యాయం కోసం పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతున్న మహిళలు

● అత్తమామలు వేధిస్తున్నారని, భర్త చెడు వ్యసనాలకు బానిసై మానసికంగా, శారీరకంగా బాధ పెడుతున్నాడని.. బిట్రగుంటకు చెందిన ఓ మహిళ సోమవారం పోలీసు అధికారులకు ఫిర్యాదు చేశారు.

● అదనపు కట్నం తీసుకురావాలని శారీరకంగా, మానసికంగా వేధిస్తున్నారని నగరంలోని బాలాజీనగర్‌కు చెందిన ఓ మహిళ గత వారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు.

● వీళ్లిద్దరే కాదు.. ఇలాంటి వారు ఎంతో మంది సమస్యలు ఎదుర్కొంటూ పోలీసులను ఆశ్రయిస్తున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(నేర విభాగం)

వివాహమై సంవత్సరం కాలేదు.. అంతలోనే అదనపు కట్నం కోసం ఒత్తిడి.. పెళ్లి వయసుకు వచ్చిన పిల్లలున్నా.. అత్తమామల వేధింపులు.. కారు కావాలని కొందరు, సొంతిల్లు కొనివ్వాలని మరికొందరు.. బంగారం తీసుకురావాలని ఇంకొందరు భర్తలు.. ఇలా నిత్యం ఏదోఒక సమస్యతో మహిళలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మహిళలకు సంబంధించిన సమస్యలే అధికంగా వస్తున్నాయి. జిల్లాలోని పోలీసు స్టేషన్లలో నమోదవుతున్న వేధింపులపై ఫిర్యాదులు, గృహ హింసకు సంబంధించిన కేసులు అధికం కావడం ఆందోళనకు గురిచేస్తోంది. ప్రతి స్టేషన్లలో 80 శాతం కేసులు మహిళలకు సంబంధించి ఉంటున్నాయంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

గ్రీవెన్స్‌లో బాధితులు

రోజుకు 15 నుంచి 20 సమస్యలు: జిల్లా వ్యాప్తంగా 11 సర్కిళ్ల పరిధిలో 51 పోలీసు స్టేషన్లు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్లలో సుమారు 15 నుంచి 20 మంది మహిళలు పోలీసు స్టేషన్ల గడపలు తొక్కుతున్నారనేది పోలీసుల గణంకాలు చెబుతున్నాయి. జిల్లా కేంద్రంలో నెలకు సుమారు వంద మంది బాధితులు గృహహింస చట్టం ద్వారా ఫిర్యాదు చేస్తున్నారు. ప్రతి సోమవారం పోలీసు కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 60 నుంచి 90 వరకు ఫిర్యాదులు వస్తుండగా, అందులో 50 శాతం మహిళలకు సంబంధించినవే కావడం గమనార్హం.

డిమాండ్ల సాధనకు చేనేత గర్జన

నెల్లూరుగ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరిలో ఈనెల 22వ తేదీన రాష్ట్ర వ్యాప్త చేనేత కార్మిక సంఘాలు, సహకార సంఘాల ఆధ్వర్యంలో జరగబోయే చేనేత గర్జన మహాసభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు కోరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధి నారాయణరెడ్డి పేట గ్రామంలో ఆ కమిటీ సభ్యులు సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. చేనేతల న్యాయమైన డిమాండ్ల సాధనకు మహాసభ జరుగుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గర్జన గోడ ప్రతులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో సభ్యులు కటికాల వెంకటేశ్వర్లు, పముజుల శంకరయ్య, హరి, సుబ్రహ్మమణ్యం, రామసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యులు

ఎంఎస్ఎంఈ పార్కుతో ఉపాధి అవకాశాలు

ఎంఎస్ఎంఈ పార్కును పరిశీలిస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: చిరకాల కల సాకారమైందని, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రావాలన్నదే తన ఆకాంక్ష అని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం నెల్లూరురూరల్ నియోజకవర్గం పరిధిలోని ఆమంచర్లలో భారత్ సిందూర్ ఎంఎస్ఎంఈ పార్కును ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్, తెదేపా నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డితో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో 30 ఎకరాల్లో రూ.7కోట్ల వ్యయంతో సింధూర్ ఎంఎస్ఎంఈ పార్కు పూర్తయిందన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో జీవోనే వచ్చిందని, ఆనాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని పదేపదే అడిగినా పట్టించుకోలేదని తెలిపారు. నగర ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబునాయుడు, లోకేశ్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో సింధూర్ ఎంఎస్ఎంఈ పార్క్ పూర్తయిందని తెలిపారు.

పూడిక తీయక దోమల బాధ

న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతి సెంటర్)

నెల్లూరు నగరంలో కాలువల్లో సక్రమంగా పూడిక తీయకపోవడంతో దోమలు ప్రబలి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఏసీ సుబ్బారెడ్డి కూరగాయల మార్కెట్టు సమీపంలోని సరోజినీ నగర్‌లో కాలువల్లో చెత్త తీసే సిబ్బంది రావడంలేదని, దీనికి తోడు కాలువల్లో సక్రమంగా పూడిక తీయకపోవడంతో దుర్వాసనతో అల్లాడుతున్నామని స్థానికులు తెలిపారు. సాయంత్రం ఆరు గంటల నుంచే దోమలతో రాత్రిళ్లు గడుపుతున్నామన్నారు. అవి కుట్టడంతో ప్రజలు డెంగీ బారిన పడి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఎన్నడూ ఇలా చూడలేదని, ప్రస్తుతం చీకటి పడితే దోమల దాడికి తట్టుకోలేక రోడ్లపై పొగ వేసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని తెలిపారు. నివారణకు మందు పిచికారీ చేయడంలేదని స్థానిక ప్రజలు మండిపడుతున్నారు. అలాగే కుక్కల బెడదతో రోడ్డుపైకి రావాలంటే భయపడుతున్నారు. నగరపాలక సంస్థ అధికారులు సమస్యలపై దృష్టి పెట్టాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

సరోజినీ నగర్‌లో కాలువల్లో పేరుకుపోయిన పూడిక

అడుగుకో గుంత.. చింత

నగరంలోని మినీ బైపాస్ తెదేపా కార్యాలయం వద్ద నుంచి సర్వేపల్లి కాలువ మీదుగా హరనాథపురంలోకి వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారైంది. వందలాది మంది ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. వంద మీటర్ల లోపు రోడ్డుపై ప్రతి అడుగుకు ఒక గుంత పడడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రాత్రి సమయంలో వెళ్లాలంటే హడలిపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్డును బాగుచేయాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతి సెంటర్)

కలెక్టరేట్‌లో చెత్త నిల్వలా?

కలెక్టరేట్ ఆవరణలో చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డబ్బాల్లో చెత్త వేయకుండా ఖాళీ ప్రదేశాల్లో నిల్వ చేస్తున్నారు. దీనికి తోడు కలెక్టరేట్ కార్మికులు శుభ్రం చేసిన చెత్త, చెట్ల నుంచి రాలిన ఆకులతోపాటు ప్లాస్టిక్ వ్యర్థాలను మూలలకు చేరుస్తున్నారు. కలెక్టర్ ఛాంబర్‌కు వెళ్లే మార్గంలో చెట్లు పక్కన చేర్చిన వ్యర్థాలతో కంపు కొడుతోంది. – ఈనాడు, నెల్లూరు

ప్రమాదం జరక్కముందే స్పందించండి!

నగరంలోని స్టోన్‌హౌస్‌పేట ప్రధాన మార్గం మెయిన్ సర్వేపల్లి కాలువపై బ్రిడ్జి సమీపంలో ఆటో, బస్సులు నిలిచే రద్దీ ప్రాంతంలో బీఎస్ఎన్ఎల్‌కు చెందిన బాక్స్ ప్రమాదకరంగా ఉంది. దిమ్మెతో పాటు ఓ వైపునకు వాలిపోయింది. ప్రమాదం జరగకముందే తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

రహదారిపైనే ఎర్త్ వైర్లు

నెల్లూరు నగరం సౌత్ రైల్వే స్టేషన్‌కు వెళ్లే దారిలో రోడ్డుపైనే ఎర్త్ వైర్లు ఉన్నాయి. గతంలో ఈ రహదారిపై ట్రాన్స్‌ఫార్మర్ ఉండేది. సిమెంట్ రోడ్డు నిర్మాణం కారణంగా దాన్ని తొలగించి వేరే ప్రాంతంలో అమర్చారు. ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన ఎర్త్ వైర్లు అక్కడే వదిలేయడంతో రాకపోకలు సాగించేవారు ఇబ్బంది పడుతున్నారు. –న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)



గిరిజన హక్కులకు పోరాటం

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: గిరిజన ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్ ఎదుట ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. గిరిజన హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని, సాధించే వరకు విరమించేది లేదని తేల్చి చెప్పారు. గిరిజన నేతలు బాపట్ల వెంకటపతి, తలపల జయవర్ధన్ మాట్లాడారు. తమ హక్కుల సాధనకు శాంతియుతంగా దీక్షలు చేస్తుంటే నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులురెడ్డి, మురళీ, సుధీర్ తదితరులు పాల్గొన్నారు. మరో వైపు మాజీ మేయర్ పొట్లూరి స్రవంతి దిల్లీకి చేరుకున్నారు. గిరిజనులకు జరుగుతున్న అన్యాయాన్ని కేంద్ర పెద్దలతో పాటు గిరిజన నేతలను కలిసి వివరించే ప్రయత్నం చేయనున్నారు.

డాక్యుమెంటు పోయినది

బొల్లినేని వెంకటసుబ్బయ్య S/o. కొండపనాయుడు నా యొక్క డాక్యుమెంటు నెం. 664/1999 తేదీ: 9.6.99న గూడూరు సబ్ రిజిస్ట్రారు ఆఫీసునందు రిజిస్టర్ అయినది. సదరు డాక్యుమెంటు తేదీ: 1.9.25న వేదాయపాలెం మా ఇంటి నెం. 26-2-1696 నుండి జెరాక్స్ కొరకు వెళుతుండగా మార్గమధ్యంలో పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది నంబరును సంప్రదించగలరు.

97012 17357

SHARE CERTIFICATES LOST

I, **PALLIKARNA TIRUMALA JAYA SRI** W/o **PALLIKARNA TIRUMALA NARASIMHAN** Flat No-202, Green Wood Apartment, Saraswathi Nagar, Dargamitta, SPSR Nellore-3 (AP)

That Iam holding 500 Equity Shares in State Bank of India Covered under Folio No.02569559 Share Certificates No(S) 201222 bearing No's 7447941171 to 7447941670 Face Value Rs.1 each above Share Certificates were Lost when I was taking them from my Petrol Station in Vedayapalem on my Scooter on 18-11-2025 take to Photo Copies Shop.

If anyone found please inform at the above Address.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా నా క్లయింట్స్ 1. మొహమ్మద్ మహమూద్, 2. మొహమ్మద్ అబిద్ తండ్రి మొహమ్మద్ ఫజల్ అహ్మద్, డోర్ నెం. 20-4-87, మెక్లిన్స్ రోడ్డు, కోటమిట్ట, నెల్లూరు. ఒరిజినల్ రిజిస్టర్డు డాక్యుమెంటు నెం. 1753/1992కు సంబంధించిన ఒరిజినల్ రిజిష్టరు లింకు డాక్యుమెంట్సు నెంబర్లు 17786/2022, 17787/2022ను తేదీ: 5-2-2026న నా క్లయింట్స్ కనకమహల్ సెంటర్ దగ్గర జెరాక్స్ తీసుకొని మోటార్ బైకులో సంతపేటకు పోవుచుండగా మార్గమధ్యలో పోయినవి. ఈ ఒరిజినల్ రిజిష్టరు లింక్ డాక్యుమెంట్లు ఎవ్వరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలుపవలసినది.

Sk. Fuhaid Ahmad B.Com., LL.B., Advocate, Meclines Road, Nellore. 99080 54415.

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా **నా క్లయింటు మహమ్మద్ సుమయ్య వురఫ్ ఇమ్రానా** భర్త మహమ్మద్ మొహిద్దీన్, డోర్ నెం. 20-7-64, మెక్లిన్స్ రోడ్డు, కోటమిట్ట, నెల్లూరు. ఒరిజినల్ రిజిస్టర్డు డాక్యుమెంటు నెం. 3995/2013కు సంబంధించిన ఒరిజినల్ రిజిష్టరు లింకు డాక్యుమెంట్ నెం. 1212/1989ను తేదీ: 5-2-2026న నా క్లయింటు కనక మహల్ సెంటర్ దగ్గర జెరాక్స్ తీసుకొని మోటార్ బైకులో సంతపేటకు పోవుచుండగా మార్గమధ్యలో పోయినది. ఈ ఒరిజినల్ రిజిష్టరు లింక్ డాక్యుమెంటు ఎవ్వరికైన దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలుపవలసినది.

Sk. Fuhaid Ahmad B.Com., LL.B., Advocate, Meclines Road, Kotamitta, Nellore. 99080 54415.

బీమా సాయం అందజేత

నెల్లూరుగ్రామీణం: నగరంలోని సిరిగార్డెన్‌కు చెందిన ఎస్‌కె.ముజాహిద్ అలీ(36) గుడిపల్లి పాడు యూనియన్ బ్యాంక్‌లో రూ.15లక్షల గృహ రుణం పొందారు. గతేడాది నవంబర్ 11న ఎన్టీఆర్ నగర్ జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో ఆయన మృతిచెందారు. గృహ నిర్మాణానికి సంబంధించి సుమారు రూ.15లక్షల బీమా క్లెయిమ్‌ను ఇన్సూరెన్స్ సంస్థ ఆమోదించింది. ఈ క్లెయిమ్ చెక్కు, రుణ రద్దు పత్రాన్ని యూనియన్ బ్యాంక్ రీజనల్‌హెడ్ బండారు శ్యాంప్రసాద్, డిప్యూటీ రీజనల్ హెడ్ బి.వేణుగోపాల్, ఆర్ఎల్‌పీ హెడ్ జి.సురేష్ అలీ కుటుంబానికి సోమవారం అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: నెల్లూరులోని కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీలో పందులు అధికంగా ఉన్నాయి. ఖాళీ స్థలాలు, మురుగు కాలువలను కలియబెడుతున్నాయి. – సురేంద్రబాబు, స్థానికుడు

సమాధానం: పందులను నగరానికి దూరంగా తరలించేందుకు చర్యలు చేపడతాం.

– డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

? నెల్లూరులోని ఎన్టీఆర్‌నగర్‌లో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. చెత్తను ప్రతి రోజూ తీసుకెళ్లడం లేదు. – శారద, స్థానికురాలు

? బాలాజీనగర్ ఎక్స్‌టెన్షన్ పద్మావతి నగర్ పోస్టాఫీసు వీధిలోని కాలువల్లో పూడికలు తీయడం లేదు. ఇబ్బందులు పడుతున్నాం. – శోభారాణి

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం. చెత్తను ప్రతి రోజూ తొలగించేలా చర్యలు చేపడతాం.

– డాక్టర్ దినేష్, ఆరోగ్యాధికారి

? జెమ్స్‌గార్డెన్ ప్రాంతంలో కొండముచ్చుల బెడద అధికంగా ఉంది. తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. –గణపతి, స్థానికుడు

✓ పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటాం.

– డాక్టర్ మదన్‌మోహన్, వెటర్నరీ అధికారి

– న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, నవాబుపేట)

సమస్యల నివేదన.. పరిష్కారానికి నిరీక్షణ

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా.. సమస్యలు పరిష్కారం కావడం లేదు. క్షేత్రస్థాయిలో స్పందించే వారు లేక జిల్లా కేంద్రానికి తరలివచ్చి. పింఛన్లు భూ సమస్యలు, ఇళ్ల స్థలాలు, రీ సర్వేలో లోపాలపై అధికారులకు విన్నవిస్తున్నారు. ఉన్నతాధికారులైనా స్పందించి న్యాయం చేయాలని వేడుకుంటున్నారు.

16 ఏళ్లుగా తిరుగుతున్నా

నిరుపేదలమైన తమకు ప్రభుత్వం కేటాయించిన భూమిని అప్పగించి న్యాయం చేయాలని బాధితులు **గుంత రమాదేవి,** కుమార్తె **పావని** కోరారు. ఉదయగిరిలో 2.96 ఎకరాల భూమిని 1997లో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించి.. డి-నమూనా పట్టా, పాసుపుస్తకాలు ఇచ్చారు. ఆ భూమిని 2010లో గ్రామంలో మోడల్ కాలనీకి తీసుకున్నట్లుగా ప్రచారం చేశారని, ఇప్పటి వరకు కాలనీ నిర్మించలేదన్నారు. 16 ఏళ్లుగా తిరుగుతున్నామని, పొలం అప్పగించి న్యాయం చేయాలని కోరారు.

ఆధార్ లేదు.. పింఛన్ రాదు

తాను దివ్యాంగుడినని ఇప్పటి వరకు కనీసం ఆధార్ కార్డు కూడా లేదని సంతపేటకు చెందిన **అంజి** తెలిపారు. తల్లిదండ్రులు లేరని, ఆధార్‌కార్డు కోసం అధికారుల చుట్టూ తిరుగుతున్నా.. పట్టించుకోవడం లేదన్నారు. పూట గడవడం కష్టంగా ఉందని, ఆధార్ కార్డుతో పాటు పింఛను అందించి ఆదుకోవాలని వేడుకున్నారు.

రీ సర్వేలో తగ్గిన భూమి

ఇందుకూరుపేట మండలం లేబూరు బిట్-2లో తనకు వారసత్వంగా వచ్చిన ఎకరా భూమిని రీ సర్వేలో సిబ్బంది 14 సెంట్లు జాయింట్ ల్యాండ్‌గా పక్క రైతు పేరుతో రికార్డుల్లో నమోదు చేశారని జగదేవిపేటకు చెందిన **నెల్లూరు చలపతి** తెలిపారు. 14 సెంట్లను తన పేరున రికార్డుల్లో నమోదు చేసి పట్టాదారు పాసు పుస్తకం మంజూరు చేయాలని కోరారు.

పంచాయతీ స్థలాల ఆక్రమణ



కందమూరులో పంచాయతీకి సంబంధించిన బండెల దొడ్డి, బావి, రచ్చ బండ స్థలాలతో పాటు చెరువు కట్టకు వెళ్లే స్థలాన్ని కొందరు ఆక్రమించారని స్థానికులు **చేవూరు రాధాకృష్ణయ్య** తెలిపారు. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని.. అధికారులు విచారించి పంచాయతీ స్థలాల్ని కాపాడాలని కోరారు.



6వ వర్ధంతి

ఆప్యాయత, ప్రేమానురాగాలను పంచిన అమృతమూర్తి, మా ఇంటిదైవం మా తల్లి గారైన శ్రీమతి కారంశెట్టి సుబ్బరత్నమ్మ గారు స్వర్గస్తులై నేటికి 6 సంవత్సరముల కాలం గడిచినా అనుక్షణం మీ జ్ఞాపకాలను స్మరించుకుంటూ...

కీ॥శే॥ శ్రీమతి కారంశెట్టి సుబ్బరత్నమ్మ గారు
W/o. కీ॥శే॥ కారంశెట్టి చిన వెంకటేశ్వర్లు
మరణం : 23-02-2020

కుమారులు - కోడళ్ళు
కారంశెట్టి మనోహర్ B.Tech, B.L., M.Sc.(REV), M.Sc (P&M) - శైలజ M.Sc
కారంశెట్టి ప్రభాకర్ B.Tech., Business Unit Head, TCS, London - సువర్ణ B.Com
కారంశెట్టి కిషోర్‌కుమార్ B.Com., B.L., - గాయత్రి B.Sc
మనుమరాండ్రు : నమ్రత, ఆశ్రిత, వర్షిత, రిషిత, సరయు, సంహిత

Mahalakshmi Engineering Agencies
16/573, Subedarpet Road, Nellore. Ph.97010 39444, 94407 33422

మైపాడు రోడ్డు.. ఆక్రమణలు చూడరు!

మూణ్నాళ్లముచ్చటగా విస్తరణ పనులు

నెల్లూరు నగరంలో ప్రధాన మార్గాల్లోనే కాదు.. శివారులోనూ ఆక్రమణల పర్వం కొనసాగుతోంది. ఇప్పటికే జీఎన్‌టీ, మినీ బైపాస్ రోడ్లు ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నారు. కొందరు గదులు నిర్మించి అద్దెకు ఇచ్చారు. తాజాగా మైపాడు మార్గం ఆక్రమణల చెరలో ఉంది. ఈ రోడ్డును ఇటీవల కోట్ల రూపాయలు వెచ్చించి వెడల్పు చేయగా మూణ్నాళ్ల ముచ్చటగా మిగిలిపోయింది.

–న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

ర.భ శాఖ ఆధ్వర్యంలో చెక్‌పోస్ట్ కూడలి ప్రాంతం నుంచి కిసాన్ నగర్ సమీపంలోని జాతీయ రహదారి బ్రిడ్జి వరకు మైపాడు రోడ్డు విస్తరణ, ఆధునికీకరణ పనులు కోర్‌నెట్ ప్లాన్ నిధులు రూ.9కోట్లతో చేపట్టారు. డివైడర్ తదితర పనుల నిమిత్తం మరికొంత నిధులు వెచ్చించారు. మైపాడు, జగదేవిపేట, ఇందుకూరుపేట, పల్లిపాడు తదితర ప్రాంతాల నుంచి నెల్లూరు నగరానికి రాకపోకలు సాగించాలంటే మైపాడు రోడ్డే ప్రధానం.. ఒకప్పుడు రెండు వరసలతో గతుకులమయంగా మారి రాకపోకలు సాగించాలంటే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. రోడ్డు విస్తరణ, ఆధునికీకరణ పనుల తరువాత నాలుగు వరసల మార్గంగా, డివైడర్ అందులో పచ్చని మొక్కలతో రోడ్డు రూపురేఖలు మారిపోయాయి. ఈ ఆనందం వాహనదారులకు ఎంతో కాలం నిలవలేదు.

రహదారిపైనే ప్రచార బోర్డులు, దుకాణాలు

అధికారుల పర్యవేక్షణ లోపం

అధికారుల పర్యవేక్షణ లోపంతో మైపాడు రోడ్డు ఆక్రమణలకు గురవుతోంది. కొందరు దుకాణదారులు ముందుకు వచ్చి రోడ్డుపై వ్యాపారం నిర్వహిస్తున్నారు. మార్జిన్ కానరావడం లేదు. రోడ్డుపైకి ఆక్రమణలు వస్తే వాటి ముందే వాహనాలు నిలుపుతుండటంతో ఇబ్బందులు తప్పడం లేదు. ఉదయం, సాయంత్రం సమయాల్లో ట్రాఫిక్ ఇక్కట్లు తలెత్తుతున్నాయి. అధికారులు స్పందించి రోడ్డు ఆక్రమణలు జరగకుండా చేయాలని వాహనదారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు.



పార్వ్ సినిమాస్ (ఎం.ఐ) షెడ్యూల్ : స్క్రీన్..1. మనసంతా నువ్వే (తెలుగు), ఆరంజ్ (తెలుగు) స్క్రీన్ 2.. పంకీ (తెలుగు) స్క్రీన్.3.. కపుల్ ఫ్రెండ్లీ (తెలుగు) **పార్వ్ సినిమాస్ (స్పైస్) :** స్క్రీన్.1..కపుల్ ఫ్రెండ్లీ (తెలుగు) స్క్రీన్ 2. సీతా పయనం (తెలుగు), క్రైమ్ 101 (ఇంగ్లిష్) స్క్రీన్ 3. ఓ రోమియో (హిందీ) స్క్రీన్ 4. లవ్ స్టోరీ (తెలుగు), విత్‌లవ్ (తెలుగు) స్క్రీన్.5.. పంకీ (తెలుగు) **రైన్ సినిమా షెడ్యూల్ :** స్క్రీన్..1. పంకీ (తెలుగు) స్క్రీన్ 2. కపుల్ ఫ్రెండ్లీ (తెలుగు) స్క్రీన్ 3. సీతా పయనం (తెలుగు), ఎర్రచీర (తెలుగు), నిలవే (తెలుగు)

మృత్యోర్మా అమృతంగమయ

ఉత్తరక్రియలు

కీ॥ శే॥ శ్రీ చల్లగుండ్ల సుబ్బారావు గారు B.Sc.,
Rtd. BSNL Employee
జననం: 14.08.1952

ఆప్యాయత, ప్రేమానురాగాలను పంచిన అమృతమూర్తి, మా ఇంటి దైవం శ్రీ చల్లగుండ్ల సుబ్బారావు గారు తేది: 03.02.2026న స్వర్గస్తులైనారు.

వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ.. అశ్రునయనాలతో..

భార్య: చల్లగుండ్ల విజయలక్ష్మి

అల్లుడు - కుమార్తె: కారంశెట్టి మనోహర్ B.Tech.,B.L., M.Sc. (REV), M.Sc. (P&M) - శైలజ M.Sc.,
మనుమరాండ్రు: నమ్రత, ఆశ్రిత

సోదరులు - మరదళ్ళు
చల్లగుండ్ల నాగేశ్వరరావు B.Com., ACA - మాధవిరాణి B.Com.,
చల్లగుండ్ల వెంకటేశ్వర్లు M.A., - వాణి B.Com.,
చల్లగుండ్ల శ్రీనివాసరావు B.Tech., - క్రిష్ణకుమారి M.Sc.,
మరియు కుటుంబ సభ్యులు

తేది: 17.02.2026 మంగళవారం 15వ రోజు శిలాప్రతిష్ట, శిలోద్వాసన తేది: 18.02.2026 బుధవారం 16వ రోజు పొత్తర్లు, సపిండీకరణం, పిండప్రదానం, శుభస్వీకరణఆదరింపులు, వైకుంఠ సమారాధన.. ఫ్లాట్ నెం. 105, శ్రీ సత్యనారాయణ టవర్స్, పుట్టవీధి, బాలాజీనగర్‌లోని మా స్వగృహమునందు జరుగును. కావున తెలియజేయడమైనది.

(c) eenadu

ఈనాడు
శ్రీ సత్యసాయి
మంగళవారం ఫిబ్రవరి 17, 2026 5

వీరనారాయణ పాహిమాం..

అంగరంగ వైభవంగా పరస

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బలోని సంకేపల్లి దగ్గర మహాశివరాత్రిని పురస్కరించుకుని వీరనారాయణస్వామి పరస ఉత్సవాలు సోమవారం ఘనంగా జరిగాయి. ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు కడప, మదనపల్లి, వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలి రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. కమ్మవారిపల్లి నుంచి వీరనారాయణస్వామిని, పాముదుర్తి నుంచి తాళ్ళజంగమన్న వంశస్థులు తయారు చేసిన వెలగ గంపను ఆదివారం రాత్రి తీసుకొచ్చి పరస మాన్యంలో గద్దెపై ప్రతిష్ఠించారు. రాత్రి నుంచి వీరనారాయణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పూజలందుకుంటున్న వీరనారాయణస్వామి

ఎద్దులబండిపై పుష్పాలతో శివలింగాన్ని అలంకరించి ఊరేగిస్తున్న భక్తులు

సోమవారం ఉదయం నుంచి గద్దె ప్రాంతంలో పన్నేరు బండ్లు, ఇతర వాహనాలతో పెద్దఎత్తున భక్తులు ప్రదక్షిణలు నిర్వహించారు. వీరనారాయణ పాహిమాం.. అంటూ భక్తులు పొర్లుదండాలు వేయగా.. పూజారులు స్వామి మూలవిరాట్టును ఎత్తుకుని వారిపై నుంచి నడుచుకుంటూ వెళ్లారు. పరస అనంతరం అర్చకులు గంగమోహన్, బాలవీరప్ప ఆధ్వర్యంలో వెలగ గంపను కమ్మవారిపల్లిలోని ఆలయానికి తీసుకెళ్లారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముదిగుబ్బ టౌన్ సీఐ శివరాముడు బందోబస్తు నిర్వహించారు.

రోడ్డు పక్కనే నిలిపిన వాహనాలు

ఖాద్రీశా.. బండి ఎక్కడ నిలపాలయ్యా

కదిరి, న్యూస్‌టుడే: కదిరి శ్రీఖాద్రీలక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు వాహనాల పార్కింగ్ పెద్ద సమస్యగా మారింది. దైవ దర్శనం సంగతేలా ఉన్నా.. వాహనాలు ఆపేందుకు స్థలం లేక సతమతం అవుతున్నారు. దుకాణాల ముందు ఆపితే యజమానులతో ఆక్షేపణ. ఫుట్‌పాత్‌పై నిలిపితే ట్రాఫిక్ పోలీసులతో చీవాట్లు. ఎక్కడ ఒకవేళ రోడ్డు పక్కన ఆపి స్వామి దర్శనానికి వెళ్తే బండిపై ధ్యాస మరలకుండా లేదని భక్తులు వాపోతున్నారు. స్థలం చూపకుండా పార్కింగ్‌కు మాత్రం రుసుం వసూలు చేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. కదిరి బ్రహ్మోత్సవాలు ఈనెల 27న మొదలవనున్నాయి. అధికారులు సమస్య పరిష్కారానికి చొరవ చూపాలని భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రూ.లక్షల ఆదాయం ఉన్నా..

భక్తుల వాహనాల పార్కింగ్ వేలం రూ.13 లక్షలు పలికింది. అధికారులకు ఆదాయంపై ఉన్న శ్రద్ధ.. పార్కింగ్‌కు స్థలం చూపడంపై లేదని భక్తులు మదనపడుతున్నారు. శుక్ర, శని, ఆదివారాల్లో స్వామిదర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య 10వేలకు పైమాటే. వారాల్లో ద్విచక్ర, ఆటో, కార్లు, బస్సులు రోజుకు వెయ్యి వరకు ఉంటాయి. బ్రహ్మోత్సవాల సమయంలో రోజూ 20 వేలకు తగ్గదు. శ్రీవారి కల్యాణం, రథోత్సవానికి లక్షల్లో భక్తులు తరలివస్తారు. ఆలయానికి ఆదాయం వస్తున్నా పార్కింగ్ ఎందుకు కల్పించడంలేదని ఆవేదన చెందుతున్నారు.

★ సాధారణ రోజుల్లో ఫుట్‌పాత్‌పైనే కాకుండా తిరువీధుల్లోనూ భక్తులు వాహనాలు నిలుపుతున్నారు. పీటీకేపోడు స్థానికులు, ప్రయాణికుల వాహనాల రాకపోకలతో ఆలయ తిరువీధులు కిక్కిరిసిపోతాయి. దీంతో పాదచారులు, దైవదర్శనానికి వెళ్లే భక్తులకు అవస్థలు తప్పటం లేదు. ఆలయ, తిరువీధుల్లో వాహనాల పార్కింగ్ చేయకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలి. మద్దిలేరుకు ఆనుకుని ఉన్న స్థలంలో పార్కింగ్ ఏర్పాటు చేసి వాహనాలను పరిమితం చేయాలి. అప్పుడే రద్దీ తగ్గి, ప్రశాంత దర్శనం కలుగుతుంది.

తగిన చర్యలు తీసుకుంటాం

- శ్రీనివాసరెడ్డి, ఆలయ ఈవో

పార్కింగ్ సమస్య ఉన్నమాట వాస్తవమే. కోనేరు వద్ద తి.తి.దే, ఉద్యానవన స్థలంలో పార్కింగ్ చేయిస్తున్నాం. ఆ స్థలం చాలటం లేదు. స్థల సేకరణతో పార్కింగ్ సదుపాయానికి తగిన చర్యలు తీసుకుంటాం. విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తాం. పురప్రముఖులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం.

ఓ పట్టాన తేల్చరే!

■ గత ప్రభుత్వ హయాంలో అనర్హులకు ఇళ్ల స్థలాలు
■ విక్రయించి సొమ్ము చేసుకున్న వైకాపా నాయకులు

“ఈనాడు, పుట్టపర్తి, న్యూస్‌టుడే, ధర్మవరం: పేదల పేరుతో వైకాపా ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఇళ్ల స్థలాల ఆక్రమణ.. అనర్హులకు కాసులు కురిపించాయి. ఆ పార్టీ నాయకులు అనుయాయుల పేరుతో పెద్దఎత్తున పట్టాలు ఇప్పించారు. ఆ తర్వాత విక్రయించి సొమ్ము చేసుకున్నారు. అవన్నీ అక్రమమేనని అధికారులు తేల్చినా.. చర్యలు తీసుకోవడం లేదు. నేటికీ క్రయవిక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయి.”

కదిరిలోని ఎర్రగుంటపల్లి వద్ద ఉన్న జగనన్న లేఅవుట్‌లో 1,156 మందికి పట్టాలిచ్చారు. అప్పటి వైకాపా నాయకులు వందల్లో అనర్హులకు పట్టాలు ఇప్పించినట్లు ఆరోపణలొచ్చాయి. దీనిపై రెవెన్యూ, మున్సిపల్‌శాఖ అధికారులు రెండు నెలలపాటు విచారణ చేపట్టారు. ఇందులో ఒక్కో వ్యక్తికి రెండు చొప్పున, అనర్హులకు ఇచ్చినట్లు తేల్చారు. నివేదిక సిద్ధం చేసి నాలుగు నెలలు గడిచినా.. ఉన్నతాధికారులకు పంపలేదు.

పెనుకొండ జగనన్న లేఅవుట్‌లో 2020 డిసెంబరు 25న 1,006 ప్లాట్లు కేటాయించారు. 948 మందికి ఇళ్లు మంజూరయ్యాయి. 200 వరకు ఖాళీగా ఉన్నాయి. మరో వంద స్థలాల్లో వివిధ దశల్లో ఇళ్ల నిర్మాణం జరుగుతోంది. కూటమి ప్రభుత్వం ఇళ్ల నిర్మాణం ప్రారంభించని వాటిలో 60 మందికి రద్దు చేసి ఇతరులకు కేటాయించారు. కాలనీకి అవతల ఉన్న గుట్టను 20 రోజుల కిందట చదును చేసేందుకు కొందరు అధికారపార్టీ నాయకులు ప్రయత్నించగా.. రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. పట్టాలు రద్దయిన బాధితులు తమకు మరోచోట ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతున్నారు.

చేతులు తడిపితే పొజిషన్ సర్టిఫికెట్..

ధర్మవరం నుంచి పుట్టపర్తికి వెళ్లే ప్రధాన రహదారి పక్కన గత ప్రభుత్వ హయాంలో సెంటున్నర చొప్పున 5 వేలకు పైగా పట్టాలు ఇచ్చారు. ఇందులో 3వేలకు పైగా పునాదుల్లోనే ఉన్నాయి. ఒక్కో ప్లాటు రూ.6 లక్షలు చొప్పున విక్రయాలు జరిగాయి. కొన్నవారు ఆ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణం కోసం రెవెన్యూ సిబ్బందికి రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు ముట్టజెప్పితే పొజిషన్ సర్టిఫికెట్ చేతికందుతోంది.

క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు

- సూర్యనారాయణరెడ్డి, డీఆర్‌ఓ

మా శాఖకు సంబంధించి ఎక్కడ నిర్లక్ష్యం, అవినీతి జరిగినా విచారణకు ఆదేశిస్తున్నాం. ఇళ్ల స్థలాల అక్రమ విక్రయాలు, అవినీతిపై సంబంధితశాఖ అధికారులు మరోసారి క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు చర్యలు తీసుకునేలా ఆదేశాలిస్తాం.

అర్హత లేకున్నా..

ధర్మవరం నియోజకవర్గంలో 2020లో పోతులనాగేపల్లి, రేగాటిపల్లి, కుణుతూరు ప్రాంతాల్లో ఆరు లేఅవుట్లలో మొత్తం 11,894 ప్లాట్లు ఇచ్చారు. 8,085 ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పటివరకు పూర్తయినవి కేవలం 2,030 వరకు మాత్రమే. ఇందుకు ప్రధాన కారణం ఎక్కువ శాతం అనర్హులకు చేరడమేనని తెలుస్తోంది. పట్టాలు పొందిన అనర్హులు అందినకాడికి అమ్ముకున్నారు. కొనుగోలు చేసినవారు రద్దు కాకుండా కాపాడుకునేందుకు పునాది వరకు నిర్మించారు. హౌసింగ్ నుంచి పునాదికి వచ్చే రూ.90 వేలు తమకే వచ్చేలా పాత లబ్ధిదారులతో ముందుగానే ఒప్పందం చేసుకున్నారు. దాదాపు 5,200 ప్లాట్లలో బేస్‌మెంట్ లెవెల్ వరకు పనులు ఉండటం ఇందుకు నిదర్శనం.

భజనలో పాల్గొన్న భక్తులు

ముగిసిన అఖండ భజన

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పుట్టపర్తిలోని సాయికుల్వంత్ మందిరంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమైన అఖండ భజన సోమవారం ఉదయం 6 గంటలకు మహామంగళ హారతితో ముగిసింది. 12 గంటలపాటు సాయిసన్నిధి భక్తిగీతాలతో మారుమోగింది. వేదపండితులు సాయి ఈశ్వర లింగానికి అభిషేక పూజలు నిర్వహించారు. దేశ, విదేశాలకు చెందిన భక్తులు పాల్గొని బాబా మహాసమాధిని దర్శించుకున్నారు.

18 నుంచి టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: జిల్లాలో టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు పరీక్షలు 18వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని జిల్లా విద్యాశాఖ ఏడీ లాజర్ తెలిపారు. లోయర్, హయ్యర్ గ్రేడ్‌లలో డ్రాయింగ్, హ్యాండ్‌లూమ్ వీవింగ్, కుట్టు శిక్షణ, ఎంబ్రాయిడరీ పరీక్షలు 18 నుంచి 21వ తేదీ వరకూ జరుగుతాయన్నారు. హ్యాండ్‌లూమ్ వీవింగ్ ప్రయోగ పరీక్షలు 19వ తేదీ నుంచి 28 వరకూ నిర్వహిస్తామని పేర్కొన్నారు.

బాధితులకు భరోసా కల్పించాలి

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్పీ సతీష్‌కుమార్

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చే ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా సకాలంలో పరిష్కరించి బాధితులకు భరోసా కల్పించాలని ఎస్పీ సతీష్‌కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, భూ, ఆస్తి వివాదాలు వంటి 35 ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. బాధితుల సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్పీ అంకితా సురానా, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అనంత కుర్రాళ్లు

మెరిశారు!

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్స్‌లో ఉమ్మడి అనంత జిల్లాకు చెందిన ఇద్దరు విద్యార్థులు సత్తా చాటారు. రామగిరి మండలానికి చెందిన కోనంకి అశోక్‌కుమార్, అరుణదేవి దంపతుల తనయుడు **సమిత్‌చౌదరి** 99.98 పర్సంటైల్ సాధించాడు. తల్లిదండ్రులిద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు.

గోరంట్ల: మండలంలోని వానవోలు పంచాయతీ గుంటిపల్లికి చెందిన దివిజ్‌రెడ్డి 99.4 పర్సంటైల్ సాధించాడు. విద్యార్థి తల్లిదండ్రులు వెంకట్రామిరెడ్డి, సుకన్య ఇద్దరూ ప్రభుత్వ ఉపాధ్యాయులే.

చల్లగా చూడవమ్మా.. పెద్దమ్మతల్లి

ముదిగుబ్బ: ముదిగుబ్బ పెద్దమ్మతల్లి పరస రెండోరోజు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రంతా పెద్దమ్మతల్లిని పల్లకీలో గ్రామ వీధుల్లో ఊరేగింపుగా తీసుకొచ్చి నల్లలమ్మ గద్దెపై ప్రతిష్ఠించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పెద్దమ్మ, నల్లలమ్మకు పూజలు చేపట్టారు. మహిళలు బోనాలు సమర్పించారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారికి పొట్టేళ్లను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పెద్దమ్మతల్లి మూలవిరాట్టును పల్లకీలో డప్పువాయిద్యాల నడుమ ఊరేగిస్తూ గ్రామంలోని ఆలయానికి తీసుకొచ్చి పూజలు చేశారు. మంగళవారం గ్రామంలో పరస ఘనంగా నిర్వహించనున్నట్లు పూజారులు తెలిపారు.

చీనీ టన్ను రూ.24,600

అనంతపురం (వ్యవసాయం), న్యూస్‌టుడే: అనంతపురం నగరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో చీనీ సంత ముందుగానే మొదలైంది. వందలాది టన్నుల కాయలు వస్తున్నాయి. ప్రారంభంలో కాస్త ధరలు పర్వాలేదు. సోమవారం సంతకు రైతులు 226 టన్నుల కాయలు తీసుకొచ్చారు. ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో ధరలు నిర్ణయించారు. టన్ను గరిష్ఠం రూ.24,600 పలకగా.. మధ్యస్థం రూ.17 వేలు, కనిష్ఠం రూ.8వేల చొప్పున పలికిందని యార్డు ఎంపికశ్రేణి కార్యదర్శి, ఏడీఎం రాఘవేంద్రకుమార్ తెలియజేశారు.

పాఠం అర్థమవుతుందా?

కొత్తచెరువు, జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుడు బోధించిన పాఠాలు విద్యార్థులకు అర్థమయ్యాయా..? లేదా..? అని తెలుసుకోవడానికి మధ్యమధ్యలో ప్రశ్నలు అడిగేవారు. విద్యార్థుల సమాధానాల ఆధారంగా మరింత సమర్థంగా బోధించేవారు. ఇకపై విద్యార్థులు పాఠం ఎంతవరకు అర్థం చేసుకున్నారో తెలుసుకోవడానికి ప్రభుత్వం వినూత్న విధానానికి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగానే 9వ తరగతి విద్యార్థులకు ‘క్లికర్’ అనే పరికరాలు అందజేస్తున్నారు. తరగతిలో విద్యార్థులు ఎంత మంది పాఠాలు అర్థం చేసుకుంటున్నారు.. ఎవరెవరికి పునశ్చరణ తరగతులు అవసరం. చదువులో ఎంతమంది ఏ స్థాయిలో ఉన్నారో ఈ పరికరం ద్వారా తెలుసుకోవచ్చు. విదేశాల్లోని హార్వర్డ్, ఎంఐటీ విశ్వవిద్యాలయాలు, సింగపూర్, ఫిన్లాండ్ తదితర దేశాల్లో ఈ క్లికర్ పరికరాలు ఉపయోగిస్తున్నారు. అదే తరహాలో జిల్లాలో ప్రస్తుతం రెండు పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టుగా క్లికర్ పరికరాలతో విద్యార్థుల అభ్యసన స్థాయిని మదింపు చేస్తున్నారు.

ఏయే పాఠశాలలంటే..

పుట్టపర్తి జడ్పీ ఉన్నత పాఠశాల, పెనుకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 9వ తరగతి విద్యార్థులకు క్లికర్ పరికరాలు అందజేశారు. పుట్టపర్తి పాఠశాలలో 72 మందికి, పెనుకొండలో 71 మందికి క్లికర్ పరికరాలతో అభ్యసన మదింపు నిర్వహిస్తున్నారు.



క్లికర్ పరికరం

వినియోగం ఇలా..

- పాఠం పూర్తయ్యాక తరగతి గదిలోని ఇంటరాక్టివ్ ఫ్లాట్‌ప్యానల్ (ఐఎఫ్‌పీ) స్మార్ట్ టీవీల్లో పాఠం కాన్సెప్ట్ వీడియోలను ప్రదర్శిస్తారు. అందులోనే ప్రశ్నలు ఉంటాయి.
- ఉపాధ్యాయులు ప్రశ్నలు అడుగుతారు. సమాధానాలు కూడా అందులోనే ఉంటాయి.
- విద్యార్థులు క్లికర్ ద్వారా సమాధానం గుర్తించాల్సి ఉంటుంది.
- ఎంతమంది సరైన సమాధానం ఇచ్చారు.. ఎంత మంది తప్పు ఇచ్చారో వారి పేర్లు తెరపైన కనిపిస్తాయి.

ప్రతి వారం విశ్లేషణ

సోమవారం నుంచి శనివారం వరకు క్లికర్ ద్వారా సేకరించిన సమాచారం ప్రకారం విశ్లేషిస్తారు. విద్యార్థులకు అర్థం కాని అంశాలను మరోసారి బోధించాలి. అభ్యసనపరంగా వెనుకబడిన విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నారు. ఇంటివద్ద అదనంగా సాధన చేయాల్సి ఉంటుంది.

ఎంతో ఉపయుక్తం

జిల్లాలో రెండు నెలలుగా క్లికర్ పథకం అమలవుతోంది. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించేందుకు ఈ విధానం ఉపకరిస్తుంది. వచ్చే విద్యాసంవత్సరం అన్ని పాఠశాలల్లో ప్రభుత్వం అమలు పరచనుంది. **- క్రిష్ణప్ప, డీఈఓ**

బాధితుడి మొర ఆలకిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ఫిర్యాదుదారుల అర్జీలను సంబంధిత అధికారులు.. క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించారు. పారదర్శకంగా విచారణ చేసి, నాణ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్, జేసీ మౌర్యభరద్వాజ్‌తో కలిసి 79 అర్జీలు స్వీకరించారు. డీఆర్‌ఓ సూర్యనారాయణరెడ్డి, ఆర్డీవో సువర్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆల్బెండజోల్ మాత్రలను పిల్లలందరికి తప్పనిసరిగా వేయించాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రాలను కలెక్టర్, వైద్యఆరోగ్య, విద్యాశాఖ అధికారులు ఆవిష్కరించారు. 1 నుంచి 19 ఏళ్ల వయసున్న పిల్లలకు ఈ మాత్రలు వేయించాలని సూచించారు. ఏవైన కారణాల వల్ల వేయించని పిల్లలకు 24వ తేదీ అందజేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర నోడల్ అధికారులు విజయ్, జనార్దన్, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రామ్ అధికారి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

ఎగ్‌మార్ట్‌లు రానున్నాయ్..

■ జిల్లాలో పది చోట్ల ఏర్పాటు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: అతివల ఆర్థిక ఎదుగుదలకు కూటమి ప్రభుత్వం సరికొత్త ఆలోచనలతో తోడ్పాటునందిస్తోంది. ఎగ్‌మార్ట్‌లతో వారికి చేయూత అందించాలని నిర్ణయించింది. జిల్లాలోని పట్టణాల్లో ఎగ్‌మార్ట్‌ల ఏర్పాటుకు మెప్మా సిద్ధమవుతోంది. రూపాయి ఖర్చు లేకుండా అన్నీ సమకూర్చుతారు. ప్రజలకు ఆరోగ్యకరమైన ఆహారం అందించడంతో పాటు అతివల ఆర్థిక ప్రగతి, గుడ్ల వినియోగం పెంచడం, ఇలా బహుళ ప్రయోజనాలకు ఇవి దోహదపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

ఎక్కడెక్కడంటే.. ధర్మవరంలో 3, హిందూపురం 2, కదిరి 2, పుట్టపర్తి 1, పెనుకొండ 1, మడకశిర 1 చొప్పున మార్ట్‌లు ఏర్పాటు చేయనున్నారు. నేషనల్ ఎగ్ కోఆర్డినేటర్ కమిటీ (నెక్)తో మెప్మా ఒప్పందం కుదుర్చుకుంది. ఆ మేరకు లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారు.

ఎంపిక ఇలా ఔత్సాహికులు 15 అంశాలను సమ్మతిస్తూ స్వీయ ధ్రువీకరణ పత్రాన్ని ఇవ్వాలి. చిరునామా, ఆధార్, బ్యాంకు వివరాలు, విద్యార్హత, వ్యాపార అనుభవం శిక్షణ తీసుకోవడానికి సమ్మతిపై ధ్రువీకరణ తీసుకుంటారు.

వీరికి ప్రాధాన్యం ఉత్పత్తి తయారీలో అనుభవం ఉన్న స్వయం సహాయక సంఘాల్లోని ఒంటరి మహిళలకు ప్రాధాన్యమివ్వాలని నిర్ణయించారు. రోజువారీ గుడ్లను విక్రయించొచ్చు, నిర్వహణ, పరిశుభ్రత వినియోగంపై బాధ్యతగా మెలిగే వారిని ఎంపిక చేస్తారు. వీరికి ఆహార ఉత్పత్తులు, వ్యాపార మెలకువలపై శిక్షణ ఇస్తారు.

ఆసక్తి ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు

- వాసుదేవారెడ్డి, మెప్మా పీడీ

ఆసక్తి ఉన్నవారు ఎగ్‌మార్ట్‌ల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలి. రూపాయి పెట్టుబడి అవసరం లేదు. రూ.50 వేల విలువైన కార్ట్, సామగ్రి ఇతర వాటిని నెక్ సమకూర్చుతుంది. మహిళల ఆర్థిక స్వావలంబనకు ఇది దోహదపడుతుంది.

ప్లాంటులో సౌర పలకలు

సెంట్రల్ వర్సిటీకి సౌర కిరీటం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: బుక్కరాయసముద్రం మండలం జంతులూరు గ్రామం వద్ద ఏర్పాటైన కేంద్రీయ విశ్వవిద్యాలయంలో సౌర ప్లాంటు ద్వారా విద్యుదుత్పత్తి చేస్తున్నారు. ఇక్కడి నుంచి విద్యుత్తును పరిపాలనా భవనం, తరగతి గదులు, గ్రంథాలయం, కంప్యూటర్ ల్యాబ్‌లు, వసతి గృహాలకు సరఫరా చేస్తున్నారు. వర్సిటీలో విద్యుత్తు వినియోగంలో 25 శాతం అవసరాలను సోలార్ శక్తి తీరుస్తోంది. భవిష్యత్తులో అదనపు ప్లాంట్లు ఏర్పాటు చేసి, బ్యాటరీల ద్వారా రాత్రిపూట కూడా సౌర విద్యుత్తు వినియోగంలోకి తీసుకువచ్చేలా వర్సిటీ యాజమాన్యం ప్రణాళికలు రూపొందిస్తోంది. సోలార్ ఎనర్జీ ఉపయోగం, ఉత్పత్తి తీరు గురించి విద్యార్థులకు సైతం అవగాహన కల్పిస్తున్నారు.

కేంద్రీయ విశ్వవిద్యాలయం తీరుతెన్ను	
నిర్మించింది ఎప్పుడు :	2019
ఎన్ని ఎకరాల్లో:	492
విద్యార్థుల సంఖ్య:	1,400
సౌర ప్లాంటు ఏర్పాటు:	2024లో..
వ్యయం:	రూ.3.10 కోట్లు
విద్యుత్తు సామర్థ్యం:	500 కిలోవాట్‌లు
ప్రతినెలా యూనిట్ల ఉత్పత్తి:	25,000
నెలకు బిల్లు ఆదా:	రూ.2.10 లక్షలు

మేమింతే.. మారమంతే

జాతరలో జగన్ అభిమానుల రచ్చ

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: వైకాపా నాయకుల అత్యుత్సాహానికి అడ్డూ అదుపు లేకుండాపోతోంది. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో రాజకీయాలకు చోటులేదని అధికారులు మొత్తుకుంటున్నా.. వారికి పట్టడం లేదు. ముదిగుబ్బ మండలంలోని సంకేపల్లిలో సోమవారం వీరనారాయణ స్వామి పరస జరిగింది. వాహనాల్లో భక్తులు స్వామి గద్దెను ప్రతిష్ఠించి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయడం ఇక్కడ సంప్రదాయం. కానీ, కొందరు వైకాపా నాయకులు బొలెరో వాహనానికి డీజే బాక్సులు పెట్టుకుని పరసకు వచ్చారు. ముందు వైపు కాకుండా వెనుకవైపున గద్దె చుట్టూ ప్రదక్షిణ చేసే సమయంలో వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కొందరు యువకులు ప్లకార్డులు పట్టుకుని రచ్చ చేశారు. దీనిపై ముదిగుబ్బ సీఐ శివరాముడును వివరణ కోరగా తమ దృష్టికి రాలేదని, పరిశీలిస్తామని తెలిపారు.

జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న పార్టీ శ్రేణులు

పరిహారం సరే.. పట్టాలెప్పుడు?

■ ఏడేళ్లుగా ఇదే పరిస్థితి

“మడకశిర, న్యూస్‌టుడే : మడకశిర పట్టణంలో రైల్వే లైన్ నిర్మాణం కోసం ఇళ్ల స్థలాలు కోల్పోయిన బాధితులు పట్టాలు ఎప్పుడిస్తారా అని ఎదురుచూస్తున్నారు. కర్ణాటక రాష్ట్రం తుమకూరు నుంచి అనంతపురం జిల్లా రాయదుర్గం వరకు 113 కిలోమీటర్లు రైల్వే లైన్ నిర్మాణం 2008లో చేపట్టారు. నగర పంచాయతీ పరిధిలోని హిందూపురం రోడ్డు సమీపంలో ప్రభుత్వం లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను ఇచ్చింది. 2018లో రైల్వే లైన్ నిర్మించేందుకు ఇళ్ల స్థలాలను సేకరించి మరోచోట పట్టాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు వారికి స్థలాలు కేటాయించలేదు. ఇళ్ల పట్టాలు వెంటనే పంపిణీ చేయాలని బాధితులు కోరుతున్నారు.”

రైల్వేలైన్ నిర్మాణానికి స్థలాలు ఇచ్చి.. ఎదురుచూపులు

మడకశిర మండలంలో రైల్వే లైన్ 20కిలోమీటర్లు నిర్మాణం జరుగుతోంది. ఇందుకోసం చందకచర్ల, ఆమిదాలగొంది, వైబీహళ్లి, జాడ్రహళ్లి తదితర 8 రెవెన్యూ గ్రామాల్లో 320 మంది రైతుల నుంచి 146 ఎకరాలు సేకరించారు. ఎలాంటి వ్యత్యాసాలు లేకుండా ఆయా గ్రామాల పరిధిలో విలువలకు అనుగుణంగా భూములు కోల్పోయిన రైతులకు రూ.11.68 కోట్లు పరిహారం అందజేశారు. అయితే మార్కెట్‌యార్డు వద్ద మైనార్టీ కాలనీ పేరుతో ఉన్న 76 ఇళ్ల స్థలాలు కూడా సేకరించారు. ఇందులో కొన్ని పునాదులు, గోడలు, పైకప్పు స్థాయిలో గల నిర్మాణాలు ఉన్నాయి. పట్టాలు ఎప్పుడు ఇస్తారోనని వారంతా ఆందోళన చెందుతున్నారు.

రైల్వే నిర్మాణానికి సేకరించిన స్థలం

అర్హులు అందరికీ ఇళ్ల స్థలాలు

- కల్యాణచక్రవర్తి, తహసీల్దార్, మడకశిర

రైల్వే లైన్ నిర్మాణం కోసం స్థలాలు పోయిన బాధితులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించడానికి లేఅవుట్ సిద్ధం అవుతోంది. మండలంలోని చత్రం గ్రామ పొలంలో బాధితులకు 2.84 ఎకరాల భూమిలో 2 నుంచి రెండున్నర సెంట్ల స్థలం అందించేందుకు చర్యలు తీసుకున్నాం. ఎలాంటి అపోహలు వద్దు. ఇప్పటికే సంబంధిత ఫైల్‌ను కలెక్టర్ అనుమతి కోసం పంపించాం.

అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి
మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల/ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు
పూర్తి వివరములకు:
8008709784

(c) eenadu

కమనీయం.. బ్రహ్మరథోత్సవం

శివనామస్మరణతో మార్మోగిన లేపాక్షి

లేపాక్షిలో అశేష జనవాహిని నడుమ సాగుతున్న రథోత్సవం

లేపాక్షి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా లేపాక్షిలో సోమవారం శివపార్వతుల బ్రహ్మరథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. ఆలయంలో ఉదయం స్వామి వారికి సుప్రభాతసేవ, అభిషేకార్చనలు, శివనామ సంకీర్తనలు, రథసంప్రోక్షణ, హోమాలు చేశారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని మేళతాళాలతో భక్తులు శివనామస్మరణతో ఆలయం నుంచి రథం వద్దకు తీసుకొచ్చారు. అనంతరం ఉత్సవ విగ్రహాలను పూలరథంలో కొలువుదీర్చి వేలాది మంది భక్తులు శ్రీరామ భజన మందిరం వరకు లాగారు. శివ నామస్మరణతో లేపాక్షి మార్మోగాయి. తిరుపతి నుంచి వచ్చిన కళాకారులు నిర్వహించిన కోలాట ప్రదర్శనలు ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత సహాయకులు సురేంద్ర, బాలాజీ, రాష్ట్ర పర్యాటక కార్పొరేషన్ డైరెక్టర్ జయప్ప, ఎన్నికల కమిషన్ సభ్యురాలు రామాంజినమ్మ, ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్, కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డీఎస్పీ మహేష్, హిందూపురం గ్రామీణ మండల సీఐ జనార్దన్ ఆధ్వర్యంలో ఎస్సై నరేంద్ర, సిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఉత్సవ మూర్తులను తీసుకెళ్తున్న అర్చకులు, భక్తులు

నేడు విశేష కార్యక్రమాలు

లేపాక్షి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో మంగళవారం స్వామి వారికి అభిషేకార్చనలు, సింహవాహనోత్సవం, చండీహోమం, పార్వేటోత్సవం, పూలపల్లకి, కీలుగుర్రాలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ముగిసిన కాటికోటేశ్వరస్వామి ఉత్సవాలు

అగ్నిగుండ ప్రవేశం చేస్తున్న స్వామి గుర్రాల ప్రతిమలు

తాడిమర్రి, న్యూస్‌టుడే: తాడిమర్రి మండలం చిల్లవారిపల్లి గ్రామ సమీపంలోని కాటికోటేశ్వర క్షేత్రంలో శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా ముగిశాయి. రెండోరోజు సోమవారం కాటికోటేశ్వరుడు వివిధ అలంకారాల్లో భక్తులకు దర్శనమిచ్చారు. చిల్లవారిపల్లి గ్రామం నుంచి ఊరేగింపుగా వచ్చిన స్వామి వారి గుర్రాల ప్రతిమలను గదేగుండం వద్ద ప్రతిష్ఠించి గుడికాపులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం డప్పు వాయిద్యాలు, భక్తుల కేరింతల నడుమ ప్రతిమలు ఊరేగింపుగా ఆలయం వద్దకు చేరాయి. పూజల అనంతరం గుర్రాల ప్రతిమలను కాపులు నెత్తిన పెట్టుకొని అగ్నిగుండ ప్రవేశం చేయించారు. ఆతర్వాత ఆలయంలో మూలవిరాట్టుకు విశేష పూజలు చేశారు. ఎన్నడూలేని విధంగా బ్రహ్మోత్సవాలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరై స్వామిని దర్శించుకోవడం విశేషం.

సమన్వయంతో ప్రశాంతంగా..

ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గదేగుండం వద్ద గుర్రాల ప్రతిమలు వచ్చేందుకు కొంతసేపు గందరగోళం నెలకొంది. విషయం తెలుసుకున్న శ్రీరామ్ అక్కడకు చేరుకుని అందరిని శాంతపరిచారు. గుర్రాల ప్రతిమలు ముందుకు సాగేలా చేశారు. గతంలో బ్రహ్మోత్సవాల్లో జరిగే వివాదా, పొరపాట్లను సరిదిద్ది గుడికాపుల మధ్య సయోధ్య కుదర్చడంలో ఆయన సఫలం అయ్యారు. ఈసారి భక్తులు స్వామిని ప్రశాంతంగా దర్శించుకునేలా ఏర్పాట్లు చేశారు. ఈసందర్భంగా పలువురు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆలయంలో పూజలు చేస్తున్న పరిటాల శ్రీరామ్, తదితరులు

కరవును తరిమికొట్టేలా యాపిల్‌బేర్

ఒక్కసారి వేస్తే 20 ఏళ్ల పాటు దిగుబడి



విరగ్గాసిన కాయలు

కళ్యాణదుర్గం (గ్రామీణం), న్యూస్‌టుడే: కొత్త రకం పంట సాగు చేస్తూ దిగుబడులతో పాటు ఆదాయాన్ని గడిస్తున్నారు కళ్యాణదుర్గం మండలంలో మల్లిపల్లి గ్రామానికి చెందిన రైతు చిన్నబసప్ప. పంటల సాగు వైపు మక్కువ ఉండటంతో యాపిల్‌బేర్ రకం పంట సాగు చేశారు. ఏడాది నుంచి పంట చేతికి వస్తుండటంతో లాభాలు గడిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. సుమారు 20 ఏళ్ల పాటు దిగుబడులు వస్తాయని రైతు చెబుతున్నారు.

భద్రాచలం నుంచి మొక్కలు

రెండెకరాల్లో యాపిల్ బేర్ రకం పంట వేశారు. భద్రాచలంలోని నర్సరీ నుంచి ఒక్కో మొక్క రూ.50 తో 600 మొక్కలు కొనుగోలు చేశారు. పేడదిబ్బ ఒక్కో ట్రాక్టర్ రూ.6,500తో మూడు ట్రాక్టర్ల ఎరువును బళ్లారి నుంచి కొనుగోలు చేశారు. కలుపులు, కూలీలకు, రూ.20 వేలు, డ్రిప్‌కు రూ.25వేల వరకు పెట్టుబడి పెట్టారు. ఆరు నెలలకే పంట చేతికొచ్చింది. వారానికి రెండుసార్లు కోత కోస్తున్నారు.

ఒక్కో కోతకు రెండు క్వింటాళ్ల దిగుబడి

ఒక్కో కోతకు 2 క్వింటాళ్ల వరకు దిగుబడి రాగా, మార్కెట్లో కిలో రూ.50 పలుకుతోంది. ఇప్పటి వరకు వంద క్వింటాళ్లకు పైగానే దిగుబడి రావడంతో సుమారు రూ.1.70 లక్షల వరకు ఆదాయాన్ని గడించారు. పలువురు వ్యాపారులు తోట వద్దకు వచ్చి యాపిల్‌బేర్ కాయలను కొనుగోలు చేస్తున్నారు. దీంతో రవాణా ఖర్చులు తగ్గాయి.

పంట సంరక్షణ చర్యలివిగో..

పంట సాగు నుంచి సస్యరక్షణ పద్ధతులు పాటిస్తున్నారు. ఆర్గానిక్ ఎకాజ్ వారు తయారు చేసే ప్రకృతి సిద్ధమైన ఎరువులు పంటకు ఉపయోగిస్తున్నారు. లీటరు రూ.280 వేపనూనెను 15 రోజుల కోసారి పంటకు పిచికారీ చేస్తున్నారు. దీంతోపాటు ఊజీ (డ్రిప్) పంటకు వేశారు. తెగుళ్లు రాకుండా పసుపురంగు కాగితాలను పంట మధ్యలో ఏర్పాటు చేశారు. ఎప్పటికప్పుడు పంటలో కలుపు తీసి సమయానికి ప్రకృతిసిద్ధమైన ఎరువులు, వేపనూనెను పంటకు పిచికారీ చేస్తుండడంతో ఎలాంటి చీడపీడలు ఆశించడం లేదు.

నష్టాల నుంచి ఊరట - చిన్నబసప్ప, రైతు

నేను గతంలో క్యారెట్, టమాటా, బీర, కూరగాయ పంటలు సాగు చేసినా స్వల్పంగా లాభాలు వచ్చాయి. తెలిసిన రైతులు పలు ప్రాంతాల్లో యాపిల్ బేర్ పంట సాగు చేశారు. సాగు పద్ధతులు తెలుసుకొని ఆ రకం పంట వేశా. పంట వేసిన ఆరు నెలల్లోనే కాయలు వచ్చాయి. ప్రకృతిసిద్ధమైన ఎరువులను వాడుతున్నా.

రైతేరాజు

సమస్య-సమాధానం

నార్పల, న్యూస్‌టుడే: జిల్లాలో వివిధ రకాల పంటలు సాగు చేసిన రైతులు పంటల సాగులో ఎలాంటి సందేహాలున్నా రేకులకుంట వ్యవసాయ శాస్త్రవేత్త నారాయణస్వామి చరవాణి నంబరు: 62812 84235కు ఫోన్‌చేసి సలహాలు, సూచనలు పొందవచ్చు.

సమస్య: ప్రస్తుతం వంకాయ పిందె దశలో ఉంది. పంటకు కాయతొలుచు పురుగులు ఆశించి, నష్టాన్ని కలుగజేస్తున్నాయి. -రమేష్, వెంకటాపురం

సమాధానం: వంకాయ పంటలో కాయతొలుచు పురుగుల నివారణకు ప్రొఫెనోఫాస్ 2 మి.లీ.ల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే తెగులు అదుపులోకి వస్తుంది.

సమస్య: ఆకుకూరల పంటల్లో కలుపు సమస్యలు అధికంగా ఉన్నాయి. దీన్ని అధిగమించడం ఎలా? - లక్ష్మీనారాయణ, రేకులకుంట

సమాధానం: ఆకుకూరల పంటల విత్తనాలను భూమిలో విత్తుకున్న తర్వాత వెంటనే పొలానికి నీరు పెట్టి 24 గంటల వ్యవధిలోనే పెండిమిథాలిన్ అనే మందు లీటరు, 200 లీటర్ల నీటికి కలిపి ఎకరా పొలానికి పిచికారీ చేసుకోవాలి. దీంతో కలుపు సమస్యలు ఉండవు.

మామిడి పూతకు తేనెమంచు పురుగులా?

చిట్కా

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: జిల్లాలో మామిడి పంటను సాగుచేస్తున్న రైతులు పూత దశలో పంటకు ఆశించే తేనెమంచు పురుగులను నిర్మూలిస్తే అధిక దిగుబడి పొందవచ్చని రెడ్డిపల్లి కేవీకే ప్రధాన శాస్త్రవేత్త మల్లీశ్వరి తెలిపారు. తేనెమంచు పురుగులు మామిడి చెట్లు పూత, పిందె దశలో ఉన్నప్పుడు పూత రసాన్ని పీల్చడం వల్ల రాలిపోయేలా చేసి తీవ్ర నష్టాన్ని కల్గిస్తాయి. వీటి నివారణకు రైతులు పొలంలో పసుపురంగులో ఉన్న జిగురు అట్టలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. తేనెమంచు పురుగు ఉద్ధృతి మరీ అధికంగా ఉంటే ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ, రోగార్ డైమిథోయేట్ 2 మి.లీ.ల చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. పొలంలో పంట వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి తెగుళ్లు రాకుండా చేయవచ్చని శాస్త్రవేత్త తెలిపారు.

పూతకు ఆశించిన పురుగులు

అలసంద పంట.. ఆదాయమే ఇంట!

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: ముదిగుబ్బ మండలంలోని నాగలగుబ్బల గ్రామానికి చెందిన రైతు సురేంద్ర అలసంద పంటతో అధిక ఆదాయం పొందుతున్నారు. తక్కువ పెట్టుబడి, తక్కువ కాలంలో ఎక్కువ లాభాలు ఆర్జిస్తున్నారు. గతేడాది డిసెంబరులో రెండెకరాల్లో సాగుచేశారు. శ్రావ్య హైబ్రిడ్ రకానికి(తెల్లకందులు) చెందిన అలసంద పంట సాగుచేశారు. ముందుగా ఐదు మడకలతో దున్నించి తర్వాత రోటావేటర్‌తో భూమిని చదును చేశారు. పులివెందులలో ఓ ఫర్టిలైజర్ దుకాణంలో అలసంద విత్తనాలు కొనుగోలు చేసి ఎకరానికి 6 కిలోల చొప్పున 2 ఎకరాల్లో 12 కిలోల విత్తనాలు చల్లించారు. తర్వాత రోటావేటర్‌తో చదునుచేసి డ్రిప్పు పద్ధతిలో సాగు చేశారు.

చీడపీడలను కట్టడి చేస్తూ..

మొక్క ఎదుగుదల నుంచి చీడ, దోమ, కాయ పురుగు తెగుళ్లు వ్యాపించాయి. ఏడు దఫాలుగా పురుగు మందులు పిచికారీ చేయడంతో తెగుళ్లను పూర్తిగా నివారించారు. విత్తనం విత్తింది మొదలు సేద్యం, కూలీ, మందుల పిచికారీ ఖర్చులన్నీ కలిపి రూ.30 వేలు పెట్టుబడిపెట్టారు.

రెండు నెలల్లో కోతకు...

హైబ్రిడ్ రకానికి చెందిన విత్తనాలు కావడంతో దిగుబడి బాగొచ్చింది. మొక్క నాటినప్పటి నుంచి 70 రోజులకు పంట కోతకొచ్చింది. పచ్చికాయలకు ధర తక్కువగా ఉండటంతో ఎండుకాయలను విక్రయించారు. మొదటి కోతలో 2 క్వింటాళ్లు, రెండోకోతలో 3 క్వింటాళ్లు, మూడో కోతలో 3 క్వింటాళ్లు దిగుబడి వచ్చింది. క్వింటా రూ.7,500తో ముదిగుబ్బలోని కాయగూరల వ్యాపారులకు విక్రయించారు. ఇప్పటికి రూ.60వేలు వచ్చింది. ఇంకా నాలుగు కోతలు వస్తాయని, సుమారు ఐదు క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తుందన్నారు. ధరలు ఇలానే ఉంటే మరో రూ.40వేల వరకు ఆదాయం వస్తుంది. పంటపూర్తయ్యేసరికి పెట్టుబడిపోయి రూ.80వేలు లాభం వస్తుందని రైతు ఆశాభావం వ్యక్తం చేశారు.

దిగుబడి చూపుతున్న రైతు సురేంద్ర

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్‌డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కం. © 7382114647.

REAL ESTATE

LEASE/ RENT

స్కూలు లీజుకు కావలెను. అనంతపురం నగర పరిసరాలలో మంచి బిల్డింగ్ విశాలమైన గ్రౌండ్ అన్ని వసతులతో కూడిన స్కూల్ లీజుకు ఇవ్వదలుచుకొన్నవారు సంప్ర: 9133399861.

LAND REQUIRED

ల్యాండ్ పార్ట్నర్స్ Land Partners కావలెను. మీ భూమిలో అపార్ట్‌మెంట్లు, విల్లాలు, వాణిజ్య ప్రాజెక్టులు నిర్మించు కోవాలనుకునే భూమి యజమానులు సంప్రదించగలరు. అభివృద్ధి చేయించుకొని లాభం పొందండి. ఆసక్తికలవారు వెంటనే ఫోన్‌చేయండి. © 9133399861.

TO LET

బ్యాచిలర్ రూమ్స్ తాడిపత్రి ఆర్టీసీ బస్టాండ్ వద్ద 24 గంటలు నీటి వసతితో రూములు బాడుగకు ఇవ్వబడును. ఎల్.రామయ్య © 9848763343.

JOBS

Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives, © 9849394835, 7075345527.

ఎలక్ట్రికల్స్ & ఎలక్ట్రానిక్స్‌లో మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల వ్యక్తులు & Office Boys కావలెను. సంప్ర: 9440294666.

గమనిక

[illegible]

8008709784

అగ్నిగుండం.. మోక్ష మార్గం!

మానవ రూపంలో పరమ శివుడు..

ఆలయం ముందు ఏర్పాటు చేసిన అగ్నిగుండం

మడకశిర, అమరాపురం, న్యూస్‌టుడే : దేశంలో ఉన్న హిందూ ఆలయాల్లో ఎక్కడ చూసినా శివుడు లింగాకారంలో కనిపిస్తాడు. అమరాపురం మండలం హేమావతిలో హెంజేరు సిద్ధేశ్వరుడిగా పిలువబడే పరమ శివుడు మానవ రూపంలో(విగ్రహ రూపం)లో రుండ మాలధారుడిగా సిద్ధహాసనంలో దర్శనమివ్వడం ఇక్కడి ప్రత్యేకం. సిద్ధహాసనంలో ఉండటం వల్లే సిద్ధేశ్వరుడిగా పిలుస్తున్నారు. క్రీ.శ.730లో నొళంబుల రాజధానిగా ఉన్న హేమావతిలో అప్పటి రాజులు వారి కులదైవమైన శివుడిని ఇలా మానవ రూపంలో ప్రతిష్ఠించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు సిద్ధేశ్వరుడిగా పూజలు అందుకుంటున్నాడు. ప్రతి ఏటా మహాశివరాత్రి పండుగ సందర్భంగా అంగరంగ వైభవంగా బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తారు.

నేడు ఎంతో పవిత్రం..

బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన మూడవ రోజు(మంగళవారం) అగ్నిగుండ మహోత్సవానికి అత్యంత ప్రత్యేకం. ఈ అగ్నిగుండంలో దూపం వేసి మొక్కులు తీర్చుకుంటారు. దీంతో పాటు రైతులు పండించిన దాంట్లో కొబ్బరి, చింత, వేరుసెనగ, ఆముదం వంటి వాటిని అగ్నిగుండంలో వేస్తారు. దీని వల్ల రోగాల నుంచి విముక్తి, పంటలు బాగా పండుతాయని భక్తులు, రైతుల ప్రగాఢ నమ్మకం. కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు. బ్రహ్మోత్సవాలు వారం రోజుల పాటు జరిగినా అగ్నిగుండం రోజున దాదాపు 50వేల మంది భక్తులు పాల్గొంటారని అధికారులు అంచనా వేశారు.

త్వరలో ఎన్టీఆర్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంకు ఏర్పాటు : ఎమ్మెల్యే

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్, నాయకులు

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే : నగరంలో ఎన్టీఆర్ ట్రస్ట్ పేరుతో త్వరలో బ్లడ్‌బ్యాంకును ప్రారంభిస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ వెల్లడించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ 30వ వార్షికోత్సవం సందర్భంగా అర్బన్ తెదేపా కార్యాలయంలో నాయకులతో కలిసి కేకు కోశారు. అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ పత్రాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నందమూరి తారక రామారావు పేరు మీద స్థాపించిన ఎన్టీఆర్ ట్రస్ట్ 29 ఏళ్లపాటు నిర్విఘ్నంగా కొనసాగి, 30వ వసంతంలోకి అడుగు పెట్టిందన్నారు. అనేక రకాలుగా సేవలందిస్తూ లక్షలాది మంది జీవితాల్లో వెలుగులు నింపిందన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో బ్లడ్ బ్యాంకులను నిర్వహిస్తున్న ఘనత ఎన్టీఆర్ ట్రస్ట్‌కే దక్కిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదినారాయణ, సుధాకర్ యాదవ్, లక్ష్మీనరసింహా, నెట్టెంబాల కృష్ణ, బాలాంజినేయులు, సంగాతేజశ్విణి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

అశ్వర్థ ఆలయంలో హుండీ లెక్కింపు

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే: అశ్వర్థ ఆలయంలో మాఘమాసం నాలుగో ఆదివారం సందర్భంగా భక్తులు సమర్పించిన కానుకలను సోమవారం సిబ్బంది లెక్కించారు. ఆలయంలో ఏర్పాటు చేసిన శాశ్వత హుండీలు, తాత్కాలిక హుండీల ద్వారా రూ.10,02,326 ఆదాయం వచ్చినట్లు ఈవో సుబ్రహ్మణ్యం తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ కమిటీ సభ్యులతో పాటు ఛైర్మన్ శివశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆధునిక సాంకేతికతకు అనుగుణంగా పాఠ్యాంశాలు

కరికులం రూపకల్పనపై చర్చిస్తున్న వీసీ సుదర్శనరావు తదితరులు

జేఎన్‌టీయూ: కృత్రిమ మేధ, క్వాంటం సాంకేతికతకు అనుగుణంగా జేఎన్‌టీయూలో పాఠ్యాంశాలు రూపొందిస్తున్నట్లు ఉపకులపతి ఆచార్య సుదర్శనరావు తెలిపారు. ఇంజినీరింగ్, ఉన్నతవిద్యకు సంబంధించి 'కరికులం ఆఫ్ ఎమర్జింగ్ నీడ్స్ అండ్ నేషనల్ ప్రియారిటీస్' అనే అంశంపై జేఎన్‌టీయూలో మూడు రోజుల పాటు నిర్వహించనున్నారు. సోమవారం కార్యశాల ప్రారంభమైన సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలతో పాటు ప్రస్తుతం ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యలు, పారిశ్రామిక రంగానికి అనుగుణంగా సాంకేతికతను అనుసంధానం చేయడం, పోటీ ప్రపంచంలో వారు రాణించేలా పాఠ్య ప్రణాళిక (కరికులం) రూపొందించనున్నట్లు చెప్పారు. ఇందుకు అనుభవజ్ఞులైన విశ్రాంత మద్రాసు ఐఐటీ ఆచార్యుడు శివకుమార్, ప్రభుత్వ సాంకేతిక పరిపాలన విభాగ సలహాదారు ఆచార్య గంటా సుబ్బారావు సహకారం తీసుకుంటున్నట్లు తెలిపారు. రిజిస్ట్రార్ కృష్ణయ్య మాట్లాడుతూ అనుభవజ్ఞుల సూచనలతో విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా సిలబస్ తయారు చేస్తామన్నారు. సలహాదారులు సాంకేతిక విద్య విధానంలో వస్తున్న మార్పులపై అవగాహన కల్పించారు. కార్యశాలలో డీఏపీ డైరెక్టర్ ఎస్వీ సత్యనారాయణ, ఓఎస్డీ దేవన్న, వివిధ విభాగాధిపతులు, డైరెక్టర్లు, కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక సమాచారం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం వేకువజామున 4.15 నుంచి 5.15 గంటల వరకు స్వామివారికి పంచామృతాభిషేకం. 5.30 నుంచి 6 గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనం. ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8.30 గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు ఉంటాయి. రాత్రి 7 గంటలకు ప్రాకారోత్సవం. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి అన్నదానం, రాత్రి 7.30 గంటలకు అల్పాహారం.

జిల్లా సైనిక సంక్షేమ అధికారి బాధ్యతల స్వీకరణ

నూతన అధికారి రజాక్‌కు స్వాగతం పలుకుతున్న తిమ్మప్ప

తపోవనం (అనంత గ్రామీణం): జిల్లా సైనిక సంక్షేమ అధికారిగా ఎం.రజాక్‌ఖాన్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. చిత్తూరు నుంచి బదిలీపై వచ్చిన ఆయనకు ఆ శాఖ సీనియర్ సహాయకుడు గిరీశ్, సిబ్బంది బాబాఫక్రుద్దీన్, అనిల్‌కుమార్, అమర్‌నాథ్, రమాదేవిలు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఇప్పటి వరకు ఆ స్థానంలో కొనసాగిన పి.తిమ్మప్ప కాల పరిమితి ముగియడంతో కలెక్టర్ రిలీవ్ చేశారు. సమాచార శాఖ నుంచి వచ్చిన ఆయన్ను మాతృశాఖకు పంపారు. తిమ్మప్పకు సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు.

అంగన్‌వాడీ పోస్టులకు 19 నుంచి ముఖాముఖి

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థినులకు 19 నుంచి మూడు రోజులపాటు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు. సంబంధిత షెడ్యూల్‌ను ఐసీడీఎస్ పీడీ అరుణ కుమారి వెల్లడించారు. గతేడాది డిసెంబరు 24 నుంచి 31 వరకు ఖాళీలకు దరఖాస్తులు స్వీకరించిన సంగతి తెలిసిందే. 11 ప్రాజెక్టుల పరిధిలో 92 అంగన్‌వాడీ పోస్టులుండగా, ఇందులో 14 కార్యకర్త, 78 సహాయకుల పోస్టులు ఉన్నాయి. మొత్తంగా 255 దరఖాస్తులు దాఖలయ్యాయి. జనవరి నెల మొత్తం కలెక్టర్ శిక్షణలో ఉండటంతో ఇంటర్వ్యూలు వాయిదాపడ్డాయి. తాజా షెడ్యూల్‌ను పీడీ ప్రకటించారు. 19న అనంత ఆర్డీఓ కార్యాలయంలో అనంత అర్బన్, గ్రామీణం, నార్పల, శింగనమల, తాడిపత్రి, 20న కళ్యాణదుర్గం ఆర్డీఓ కార్యాలయంలో కణేకల్లు, కళ్యాణదుర్గం, కంబదూరు, రాయదుర్గం, 21న గుంతకల్లు ఆర్డీఓ కార్యాలయంలో గుత్తి, ఉరవకొండ, తాడిపత్రి ప్రాజెక్టుల పరిధిలోని అభ్యర్థులకు ముఖాముఖి జరుగుతుంది. అన్ని ప్రాంతాల్లోనూ ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూ మొదలవుతుంది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సంబంధిత సీడీపీఓ కార్యాలయాలకు వెళ్లి కాల్‌లెటర్లు తీసుకోవాల్సి ఉంటుంది. కాల్ లెటర్, పది మార్కుల జాబితా, టీసీ, కులం, నేటివిటీ, రేషన్‌కార్డు అసలు ధ్రువపత్రాలు వెంట తీసుకుని రావాల్సి ఉంటుందని ఆమె వివరించారు.

18న శిశుగృహ పోస్టులకు..: మిషన్ వాత్సల్య పథకం కింద శిశుగృహలో ఖాళీ పోస్టుల భర్తీకి 18న ఉదయం 10 గంటలకు బీసీ స్టడీ సర్కిల్‌లో ఇంటర్వ్యూలు ఉంటాయని పీడీ అరుణకుమారి తెలిపారు. ఆయా రెండు, చౌకీదార్ ఒకటి, బాలసదన్‌లో ఖాళీగా ఉన్న ఎడ్యుకేటర్, ఆర్ట్స్-క్రాఫ్ట్ టీచర్ పోస్టులకు ముఖాముఖి నిర్వహిస్తారన్నారు. వన్‌స్టాప్ కేంద్రం(సఖీ)లో ఖాళీగా ఉన్న ఒప్పంద ఉద్యోగాలకూ అదే తేదీలో ఇంటర్వ్యూ ఉంటుందన్నారు. సోషల్ కౌన్సిలర్, మల్టీపర్పస్ స్టాఫ్/కుక్, సెక్యూరిటీ గార్డ్ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న వారు బీసీ స్టడీ సర్కిల్‌లో మధ్యాహ్నం 2 గంటలకు ముఖాముఖికి హాజరు కావాలన్నారు.

శ్రీకృష్ణదేవరాయల కీర్తి ఎనలేనిది

ప్రసంగిస్తున్న విశ్రాంత ఆచార్యులు మల్లికార్జునరెడ్డి

ఎస్కేయూ, న్యూస్‌టుడే : శ్రీకృష్ణదేవరాయల గొప్పతనం ఎనలేనిదని పలువురు వక్తలు పేర్కొన్నారు. దేవరాయల 555వ జయంతి సందర్భంగా ఎస్కేయూలో సదస్సు నిర్వహించారు. ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మునినారాయణప్ప అధ్యక్షతన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రెక్టార్ వెంకటనాయుడు, రిజిస్ట్రార్ రమేష్‌బాబు హాజరయ్యారు. చరిత్ర విభాగం విశ్రాంత ఆచార్యులు మల్లికార్జునరెడ్డి ఉపన్యాసించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రెక్టార్ మాట్లాడుతూ యుద్ధ రంగంలోనే కాకుండా సంగీత, సాహిత్య రంగాల్లో విశేషమైన ప్రావీణ్యం సాధించి, విజయనగర సామ్రాజ్యాన్ని విస్తరించిన గొప్ప పరిపాలనాధ్యక్షుడని కొనియాడారు. రాయలవారు అనేక చెరువులు తవ్వించి నీటిపారుదల, వ్యవసాయ రంగానికి విశేష కృషి చేశారని రిజిస్ట్రార్ అన్నారు. మల్లికార్జునరెడ్డి ప్రసంగిస్తూ శ్రీకృష్ణదేవరాయలు తెలుగుభాష కోసం చేసిన కృషిని వివరించారు. కన్వీనర్ రామిరెడ్డి, ఆచార్యులు జీవీ రమణ, మురళి, ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ రామచంద్ర, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఫోన్ రీఛార్జికి డబ్బులివ్వలేదని మనస్తాపం..

పురుగుమందు తాగి బాలుడి ఆత్మహత్య

నవీన్

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: డి.హీరేహాళ్ మండలంలోని [illegible] లని తల్లిదండ్రులను కోరగా.. వారు లేవని చెప్పారు. [illegible]

బాలికపై అత్యాచారం.. ఆటోడ్రైవర్‌పై కేసు

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలోని ఒక కాలనీకి చెందిన పదో తరగతి బాలికను ఇంట్లో నిర్బంధించి [illegible]

బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యం

దివ్యాంగురాలితో ఫిర్యాదు స్వీకరిస్తున్న ఎస్పీ జగదీశ్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఎన్నో సమస్యలు, ఫిర్యాదులతో పోలీస్ స్టేషన్లకు వచ్చే బాధితులకు చట్టపరిధిలో న్యాయం జరి[illegible] వచ్చిన వారికి ఇస్కాన్ సంస్థ సహకారంతో ఉచిత భోజనం ఏర్పాటు చేశారు.

మోసంపై మహిళ ఫిర్యాదు: నమ్మకంగా ఉంటూ ఓ వ్యక్తి [illegible]

19న కోర్టు పోస్టులకు రాత పరీక్షలు

అనంతపురం (మూడో రోడ్డు): జిల్లా న్యాయ సేవాధికార సంస్థలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు 19న రాత పరీక్ష ఉంటుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి భీమారావు తెలిపారు. అనంత నగర శివారు [illegible]

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

ఘనంగా భానుపల్లకీ ఉత్సవం

భానుపల్లకీలో సిద్ధేశ్వరస్వామిని ఊరేగిస్తున్న ఆలయకమిటీ

అమరాపురం: మండలంలోని హేమావతి సిద్ధేశ్వరస్వామి ఆలయంలో సోమవారం భానుపల్లకీ ఉత్సవం ఘనంగా జరిగింది. స్వామివారి ఉత్సవవిగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన పల్లకిలో ఉంచి ఆలయం నుంచి పాదఘట్ట వరకు తీసుకెళ్లి పూజాకార్యక్రమం అనంతరం ఆలయానికి స్వామివారిని తీసుకు వచ్చారు. సాయంత్రం దూళోత్సవం నిర్వహించారు. తెల్లవారుజామున ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు.

పెన్షనర్ల భవన నిర్మాణానికి వితరణ

గురువుకు నగదు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

గోరంట్ల, న్యూస్‌టుడే: ఆనాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయుడు రఘురామిరెడ్డి విశ్రాంత ఉద్యోగుల మండల అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. ఆయన పర్యవేక్షణలో నిర్మిస్తున్న పెన్షనర్ల భవనం రెండో అంతస్తుకు గురుదక్షిణగా పూర్వ విద్యార్థులు రూ.లక్ష నగదును సోమవారం అందజేశారు. 1986-87లో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థులు కష్టాల్లో ఉన్న మిత్రులకు సాయం చేయడానికి ఒక సంఘం ఏర్పాటు చేసుకున్నారు. అప్పటి నుంచి ఇప్పటివరకు రూ.10లక్షల వరకు మిత్రులకు సాయం అందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: నియంత్రికను అందించారు.. కనెక్షన్ ఇవ్వాలి. **-గోపాలకృష్ణ ఎన్.ముద్దిరెడ్డిపల్లి**
సమాధానం: రెండు రోజుల్లో కనెక్షన్ ఇస్తాం. **- సంజీవప్ప, ఏఈ, పరిగి**
సమస్య: శ్రీరంగరాజుపల్లిలో రహదారిపైనే ఎరువు దిబ్బలు వేస్తున్నారు. **- రమేశ్**
సమాధానం: దిబ్బలను తొలగించి మళ్లీ వేయకుండా చర్యలు తీసుకుంటాం. **- మల్లక్క, సర్పంచి**
సమస్య: శంకరగల్లులో తాగునీటి సమస్య పరిష్కరించండి. **- హనుమంతరాయుడు**
సమాధానం: రెండు రోజుల్లో పరిష్కరిస్తాం. **- హరి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, గుడిబండ**
సమస్య: వీరజ్జనపల్లి ఇందిరమ్మ కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. **- భోజప్ప**
సమాధానం: రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తాం. **- తిప్పేస్వామి, సర్పంచి, మోరుబాగుల్**
-న్యూస్‌టుడే, పరిగి, గుడిబండ

గ్రామాలను వీడని చిరుత భయం

న్యూస్‌టుడే: మడకశిర గ్రామీణం

మడకశిర మండలం ఎల్లోటి గ్రామ పొలిమేరలో ఆదివారం రాత్రి చిరుత దాడిలో జింక మృతి చెందింది. వారం రోజుల క్రితం ఇదే గ్రామానికి సమీపంలోని చెరువు ప్రాంతంలో జింకను చంపి తిని కళేబరాన్ని వదిలేసి వెళ్లిన విషయం తెలిసిందే.. నాలుగు రోజుల క్రితం మణూరు గ్రామ పొలాల్లో మరో జింక చిరుత బారిన పడింది. అదే రోజు రాత్రి గ్రామానికి సమీపంలోని మోరీపై కూర్చున్న మందుబాబుపై మోరీ కింద నుంచి వచ్చిన చిరుత దాడిచేయడంతో అక్కడి నుంచి తప్పించుకుని పరుగులు తీసినట్లు సమాచారం. తాజాగా ఎల్లోటి గ్రామం వద్ద ఒక జింకను చంపి వదిలేసి వెళ్లిపోయింది.

వారం రోజుల్లోనే మూడు జింకల మృత్యువాత

పంచనామా చేస్తున్న అధికారి

రాత్రింబవళ్లు కంటిపై కునుకులేకుండా కాపుకాస్తున్నారు. రైతులు రాత్రి వేళల్లో పొలాల వద్దకు నీరు కట్టేందుకు వెళ్లాలంటే జంకుతున్నారు. అటవీశాఖ అధికారులు స్పందించి చిరుతను బంధించి గ్రామాల్లో ప్రశాంతంగా ఉండేలా చూడాలని కోరుతున్నారు.

పిల్లల ఆకలి తీర్చేందుకు దాడి

చిరుత పిల్లలను కలిగి ఉందని వాటి ఆకలి తీర్చేందుకు జింకలనే లక్ష్యంగా పెట్టుకుందని ఆయా గ్రామ ప్రజలు అంటున్నారు. వరుస దాడులతో రాత్రి వేళల్లో బయట తిరగాలంటే భయాందోళన చెందుతున్నారు. పాడిపశువులు, మేకలు, గొర్రెలపై ఎప్పుడు ఎక్కడ దాడి చేస్తాయోనని కాపర్లు

ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం

ఒక చిరుత రోజుకు 40 కిలోమీటర్ల వరకు ఆహారం కోసం సంచరిస్తుంది. ఏదైనా ఇబ్బంది పెడితేనే చిరుత మనుషులపై దాడి చేస్తుంది. రాత్రి వేళల్లో పొలాల వద్దకు వెళ్లే సమయంలో కర్ర, బ్యాటరీతో వెళ్లాలని సూచిస్తున్నాం. ప్రజలను అప్రమత్తం చేస్తూ గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నాం.

-చాంప్లానాయక్, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, మడకశిర

దాడిలో రెండు మేకల మృతి

గుడిబండ, న్యూస్‌టుడే: మండలంలోని చిగతుర్పి గ్రామంలో రైతు లింగప్పకు చెందిన రెండు మేకలపై ఆదివారం రాత్రి చిరుత దాడి చేయడంతో మృతి చెందాయి. లింగప్ప మేకలను ఇంటి ముందున్న పాకలో కట్టేసి మదిగుబ్బకు వెళ్లాడు. ఆదివారం రాత్రి ఒంటిగంట సమయంలో మేకలపై చిరుతదాడి చేసి చంపేసింది. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సంజీవరాయుడు, వైల్డ్‌లైఫ్ వాచర్‌లు షౌకత్‌అలీ, హనుమంతులు బాధితుడి ఇంటి వద్దకు వెళ్లి మృతి చెందిన మేకలను పరిశీలించారు. పంచనామా నిర్వహించి కాల్చివేశారు. అడవులకు నిప్పు పెడితే చిరుతలు గ్రామాల్లోకి వచ్చి పశువులపై దాడి చేస్తాయని అవగాహన కల్పించారు.

సిద్ధేశ్వర బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఎస్పీ పరిశీలన

అమరాపురం, న్యూస్‌టుడే: అమరాపురం మండలం హేమావతి సిద్ధేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరిగేందుకు చేపట్టిన ఏర్పాట్లను సోమవారం ఎస్పీ సతీష్‌కుమార్ పరిశీలించారు. మంగళవారం జరిగే అగ్నిగుండం మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతున్న దృష్ట్యా నియోజకవర్గంలోని అన్ని పోలీస్ స్టేషన్‌ల నుంచి సిబ్బందిని కేటాయించడంతో పాటు ఇతర పోలీస్ స్టేషన్‌ల నుంచి పూర్తిస్థాయిలో విధులకు వినియోగించుకోవాలని సీఐ రాజకుమార్‌ను ఆదేశించారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా గ్రామం బయటే వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు జరక్కుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఆలయంలో స్వామివారిని దర్శించుకుని పూజలు చేయించారు. ఈవో నరసింహరాజు, ఉత్సవ కమిటీ ఛైర్మన్ కరేగౌడ్, ఎస్సై వలీబాషా, ఏఎస్సై రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

తలపై చెంబు, చేతిలో కొవ్వొత్తితో విన్యాసం

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

లేపాక్షి: మహా శివరాత్రి జాగరణ సందర్భంగా ఆలయ కమిటీ ఛైర్మన్ రమానందన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు చేసిన కూచిపూడి నృత్యాలు, ఆర్‌ఆర్ ఈవెంట్ వారిచే సినిమా పాటలతో నిర్వహించిన గానకచేరి, డ్యాన్సులు అందరినీ కట్టిపడేశాయి.

అఖండ వేషధారణలో అలరించిన చరణ్‌రాజ్

బొలెరో బోల్తా.. ఇద్దరికి గాయాలు

పెనుకొండ, న్యూస్‌టుడే: గుట్టూరు శివారులో 44వ జాతీయ రహదారిపై బొలెరో వాహనం టైరు పంక్చరవ్వడంతో బోల్తా పడింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. ప్రమాదంలో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన విజయ్, చెన్నేకొత్తపల్లి మండలంలోని చిన్నపేటకు చెందిన బోడకుడు రామాంజనేయులు గాయాలపాలయ్యారు. క్షతగాత్రులను జాతీయ రహదారి అంబులెన్స్‌లో పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు.

నులిపురుగుల నివారణపై అవగాహన

లేపాక్షి, న్యూస్‌టుడే: శరీరంలో నులిపురుగులు వలన శరీర ఎదుగుదల తగ్గడమేగాక పలు ఇబ్బందులు ఎదురవుతాయని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ సంయుక్త సంచాలకుడు డాక్టర్ జనార్దన పేర్కొన్నారు. సోమవారం ఆయన లేపాక్షిలోని కేజీబీవీని సందర్శించి నులిపురుగుల నివారణ కార్యక్రమంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత, శానిటరీ నాప్కిన్స్ ఉపయోగించే అవశ్యకతను వివరించారు. మండల వైద్యాధికారి వెంకట చిరంజీవి, ఎంపీహెచ్ఈవో సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

హిందూపురంలో మున్సిపల్ ఛైర్మన్, బలిజ సంఘం నాయకులు

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి

పెనుకొండ, న్యూస్‌టుడే: విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణదేవరాయల జయంతిని అన్ని మండలాల్లో సోమవారం బలిజ సంఘం నాయకులు, కూటమి శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కొన్నిచోట్ల కేకులు కోసి పంచి పెట్టారు. వక్తలు మాట్లాడుతూ 5 శతాబ్దాల క్రితమే రాయలసీమలో ఏడ్డిని ఆధునీకరించి తవ్వించిన చెరువులు నేటికీ రైతులకు సాగునీరు, తాగునీరు అందుతున్నాయని గుర్తుచేశారు. పెనుకొండలో బలిజ సంఘం మండలాధ్యక్షుడు సూర్యనారాయణ, 3వవార్డు కౌన్సిలర్ శోభన్‌సప్తగిరి, తెదేపా పట్టణ కన్వీనర్ శ్రీరాములు, తెలుగు మహిళ రమణమ్మ, ప్రగతి శ్రీనివాసులు, బలిజసంఘం నాయకులు పాల్గొన్నారు.

హిందూపురం సాంస్కృతికం: మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్‌కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శులు డా. సురేంద్ర, బాలాజీ, బలిజ సంఘం నాయకులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

మడకశిర : పట్టణంలోని బలిజ కల్యాణ మండపంలో బలిజ సంఘం నాయకులు జయంతిని జరుపుకొన్నారు. **సోమందేపల్లి :** తిప్పన్న, గంగాధర్, వెంకటరమణ, రమేశ్, నవీన్ కుమార్, ముద్దప్ప, నరసింహులు, ఆదినారాయణ పాల్గొన్నారు. **అగళి :** రావుడి బలిజ సంఘం అధ్యక్షుడు మాస్టర్ నరసింహరాజు, ఈశ్వర్, కృష్ణప్ప, నవీన్, జనసేన పార్టీ కన్వీనర్ భానుప్రకాశ్ పాల్గొన్నారు. **చిలమత్తూరు:** ఎస్‌ఎల్‌వీ రమణ, అగ్ని శ్రీనివాసులు, ఎల్‌జీస్ వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

గోరంట్లలో..

రొళ్ల: కృష్ణదేవరాయుల విగ్రహం వద్ద..

సోమందేపల్లిలో..

పెనుకొండలో ..

ట్యాంకును శుభ్రం చేయించరూ!

పరిగి పంచాయతీ పరిధిలోని బోరెడ్డిపల్లిలో ప్రజల నీటి అవసరాలు తీరుస్తున్న ట్యాంకు లోపల పాచి పట్టి అపరిశుభ్రం నెలకొంది. పట్టుకునేందుకు వెళితే బిందెల్లోకి పాచి పట్టిన నీరు వస్తోందని మహిళలు తెలిపారు. ట్యాంకు చుట్టూ అపరిశుభ్రతం తాండవిస్తోంది. పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి అరుణ దృష్టికి తీసుకెళ్లగా పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయిస్తానని తెలిపారు. **-న్యూస్‌టుడే, పరిగి**

అంగన్‌వాడీ భవనం పునాదికే పరిమితం

సి.కొడిగేపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణంలో అంగన్‌వాడీ భవన నిర్మాణం పదేళ్లుగా పునాదికే పరిమితమైంది. చిన్నారులకు ఇరుకైన గదిలో కేంద్రం నిర్వహిస్తున్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లీలావతి మాట్లాడుతూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి భవనం పూర్తయ్యేలా చూస్తామన్నారు. **-న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం**

నిర్లక్ష్యపు వృథా.. వేసవిలో వ్యధ

రేణుకానగర్‌లో తాగునీటి పథకం బోరుబావి పైపు నుంచి నీరు వృథా అవుతోంది. రోజుకు సుమారు 8 గంటల పాటు ఇదే పరిస్థితి ఉంటోంది. వేసవిలో భూగర్భ జలాలు తగ్గిపోయే ప్రమాదం ఉందని, వెంటనే మరమ్మతు చేసి వృథాను అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయంపై ఉప ఎంపీడీవో ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ వెంటనే మరమ్మతు చేయిస్తామన్నారు.

-న్యూస్‌టుడే, సోమందేపల్లి

ఆరుబయట కాదు.. పట్టణంలోనే!

ఈ చిత్రంలోని చెత్తను చూసి ఎక్కడో ఆరుబయట అనుకుంటే పొరపాటే.. హిందూపురం పట్టణంలోని హీరోహోండా షోరూం నుంచి ఆర్టీసీ కాలనీకు వెళ్లే రహదారి ఇలా ఉండటంతో దుర్వాసన వెదజల్లుతోంది. పందులు స్వైరవిహారం చేస్తున్నా పుర అధికారులకు కనిపించడం లేదు. ఈ విషయమై శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్‌ను వివరణ కోరగా కార్మికులను పంపి తొలగిస్తామన్నారు. **-న్యూస్‌టుడే, హిందూపురం గ్రామీణం**

కంపచెట్లు తొలగించండి

సి.రంగాపురం గ్రామం నుంచి ఆర్.అనంతపురం వెళ్లే రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు ఏపుగా పెరిగాయి. వాహనాల రాకపోలకు ఇబ్బందిగా ఉంది. సత్వరమే కంపచెట్లు తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి మాట్లాడుతూ సర్పంచితో మాట్లాడి తొలగించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

-న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం

హేమావతికి ప్రత్యేక బస్సులు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: హేమావతి హెంజేరు సిద్ధేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు భక్తుల సౌకర్యం కోసం 18 బస్సులు నడుపనున్నట్లు మడకశిర ఆర్టీసీ డిపో మేనేజరు రంగభాస్యం సోమవారం తెలిపారు. అమరాపురం, గుడిబండ, మడకశిర నుంచి హేమావతికి ఉదయం 5 గంటల నుంచే బస్సులు ఉంటాయని తెలిపారు.

ఉద్యోగం పేరిట మోసంపై ఫిర్యాదు

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఐసీడీఎస్‌లో ఉద్యోగం ఇప్పిస్తామంటూ డబ్బులు తీసుకుని మోసం చేశారని బాధితురాలు అనంతపురం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. వివరాలు.. జాన్‌బీవ్లా బ్లెసింగ్ అనే మహిళ నగరంలోని అశోక్‌నగర్‌లో ఉంటోంది. ఆమె కుమార్తె లిల్లీ డయానా డిగ్రీ పూర్తిచేసి, వివాహం చేసుకొని గృహిణిగా ఉంటోంది. వీరికి పెనుకొండ పట్టణానికి చెందిన గోపాలప్ప పరిచయమయ్యాడు. ఐసీడీఎస్‌లో ఖాళీగా ఉన్న సూపర్‌వైజర్ ఉద్యోగం లిల్లీకి ఇప్పిస్తామని గోపాలప్పతో పాటు మడకశిర వాసి అంజి నమ్మబలికారు. రూ.2లక్షలు ఖర్చవుతుందనడంతో ఆరు నెలల క్రితం ఆ మొత్తాన్ని జాన్‌బీవ్లా వారికిచ్చారు. నిలదీయడంతో రూ.1.10లక్షలు వెనక్కి ఇచ్చారు. మిగిలిన మొత్తం అడిగినా స్పందించకపోవడంతో ఫిర్యాదు చేశారు.

భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కల్యాణం

గోరంట్ల, న్యూస్‌టుడే: మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా మండలంలోకి కొండాపురం, బూదిలి కోటిలింగేశ్వర ఆలయాల్లో సోమవారం శివపార్వతుల కల్యాణోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

గోరంట్ల: కొండాపురంలో శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు కల్యాణం

వైభవం.. చంద్రమౌళీశ్వర రథోత్సవం

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి వేడుకుల్లో భాగంగా చౌళూరులో వెలసిన శ్రీచంద్రమౌళీశ్వరస్వామి రథోత్సవాన్ని భక్తుల సమక్షంలో సోమవారం వైభవంగా నిర్వహించారు.

చౌళూరులో రథోత్సవం

భక్తులకు అన్నదానం

లేపాక్షి.: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు దాతలు చేయూత అందించారు. వీరభద్ర అన్నదాన ప్రసాద ట్రస్టు సభ్యులు, లేపాక్షి బసవన్నవీధికి చెందిన నంది వినాయక సేవా సమితి, ముదిరెడ్డిపల్లికి చెందిన జగదీష్ మిత్ర మండలి, తెదేపా పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆనంద్‌కుమార్ కుటుంబ సభ్యులు, జనసేన నాయకులు, వైకాపా నాయకులు చలపతి, వినయ్, ఎం.వెంకటేశ్, బ్రాహ్మణ సంఘం ఆర్‌జేహెచ్ ఫంక్షన్ హాల్ ప్రతినిధులు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. హోటల్ యజమాని శ్రీనివాసగౌడ్, సత్యసాయి భజన మండలి సభ్యులు, మైనార్టీ నాయకులు, హిందూపురానికి చెందిన శ్రీవారి సేవా సమితి సభ్యులు భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు, పెసరపప్పు అందించారు. భక్తుల దాహార్తి తీర్చేలా దాతలు విరివిగా నీటి పొట్లాలు పంపిణీ చేశారు.

నంది వినాయక సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న కమిటీ సభ్యులు

బసవేశ్వరాలయంలో పూజలు

హిందూపురం సాంస్కృతికం : పట్టణంలోని మెయిన్‌బజార్‌లో ఉన్న బసవేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన పూల పల్లకిలో శివపార్వతుల ఉత్సవమూర్తులను ఉంచి 'పుర' వీధుల గుండా ఊరేగించారు.

పూలరథాన్ని ఊరేగిస్తున్న భక్తులు

హోమంలో పాల్గొన్న భక్తులు

శివలింగానికి అన్నాభిషేకం

సోమందేపల్లి : పాత శివాలయంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో హోమం చేపట్టాక.. పార్వతి పరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అంబాభవాని ఆలయంలో సోమవారం శివలింగానికి అన్నాభిషేకం చేశారు.

అంజన్న ఆలయం.. విరాళాలతో పునర్నిర్మాణం

20 నుంచి ప్రతిష్ఠాపన మహోత్సవాలు

నూతన శ్రీఆంజనేయస్వామి ఆలయం

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని సూగూరు సడ్లపల్లి గ్రామంలో ఉన్న 400 సంవత్సరాల నాటి ఆంజనేయస్వామి ఆలయానికి చరిత్ర ఉంది. సాక్షాత్తు శ్రీపాదరాజులు, వ్యాసరాజులు, తదితర మహనీయులచేత పూజింపబడిన మహాస్వామి అంజనేయుడు. శంకు, చక్రం, పుష్పం, ఇతర శుభలక్షణాలతో ఈ విగ్రహం అలంకృతమై భక్తులను సదా అనుగ్రహం ప్రసాదిస్తున్నది. ఆనాటి నుంచి నేటి వరకు నిత్యం పూజలందుకుని భక్తుల కోర్కెలు తీర్చే సడ్లపల్లి ఆంజనేయుడిగా పిలువబడుతున్నారు. కాలానుగుణంగా ఆలయం జీర్ణోద్ధారణ కావడంతో పునర్నిర్మించాలని గ్రామ ప్రజలందరూ కలిసి నిర్ణయం తీసుకున్నారు. దాతలు ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వడంతో రూ.2కోట్లు సమకూరింది. ఆలయం అంతా గ్రానైట్ తో నిర్మించారు. లోపలి భాగంలో రాతి స్తంభాలు, ఆంజనేయస్వామి సన్నివేశాలతో కూడిన వాటిని భక్తులకు అర్థమయ్యేలా ఏర్పాటు చేయించారు. ప్రాంగణంలో నవగ్రహాలు, ధ్వజస్తంభం, వినాయకుడి విగ్రహాలను నిర్మించారు.

ప్రజలే దాతలయ్యారు

పురాతన ఆలయాన్ని పునర్నిర్మాణానికి గ్రామంలోని ప్రజలే దాతలు అయ్యారు. గ్రామానికి చెందిన పలువురు వేరే ప్రాంతాల్లో ఉంటున్నా స్వగ్రామంలోని ఆలయం అభివృద్ధి చెందాలని శక్తికొద్దీ విరాళాలు ఇచ్చారు. అంజన్న భక్తులు, ప్రముఖులు సైతం ఆర్థిక సాయం చేశారు. శాస్త్రోక్త పద్ధతిలో దివ్య, భవ్యంగా నూతన ఆలయం నిర్మితమైంది. ఈ నెల 20 నుంచి 22 వరకు పునఃప్రతిష్ఠాపన మహోత్సవాలు నిర్వహిస్తున్నాం. **శివారెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధి, హనుమంతరావు, ప్రధాన అర్చకుడు, ఎస్.సడ్లపల్లి**

రాగి పంటకు తెగులు.. రైతుల్లో గుబులు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: రాగి పంటకు నల్లచీడ, బంకచీడ సోకడంతో దిగుబడి తగ్గుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి సమీపిస్తున్న కొద్దీ బోరుబావుల్లో నీటి మట్టం తగ్గుతుండటంతో రైతులు ఆరుతడిగా రాగి పంటను సాగు చేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 800 ఎకరాలకు పైగా సాగు చేశారు. ప్రస్తుతం పంట ఎన్ను వచ్చే దశకు చేరుకుంది. ఇలాంటి తరుణంలో చీడలు సోకి తీవ్రంగా నష్టాన్ని కలిగిస్తున్నాయని వాపోతున్నారు.

మార్కెట్‌లో మంచి ధర: ఇటీవల రాగితో తయారుచేసిన ఆహార పదార్థాలను అధికంగా ఉపయోగిస్తుండడంతో రాగికి మంచి గిరాకీ ఉంది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాల్ రాగులు రూ.4వేలకు పైబడి ధర ఉంది. ఎకరా, అరెకరా ఉన్న సన్న, చిన్నకారు రైతులు రాగి వేసుకుంటున్నారు. తక్కువ నీరు, తక్కువ ఖర్చుతో అధిక దిగుబడితో పాటు ఆదాయం చేకూరుతోందని రైతులు అంటున్నారు.



మందు పిచికారీ చేస్తున్న రైతు గంగాధరప్ప

సూచనలు పాటించాలి

వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించి పంట సాగుచేస్తే మంచి దిగుబడులు సాధించవచ్చు. సాగుకు ముందు సంప్రదిస్తే మెలకువలు, సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎరువులు, మందులు తదితర విషయాలను వివరిస్తాం. **-తిమ్మప్ప, వ్యవసాయాధికారి, మడకశిర**

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి గ్రామోత్సవం

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం పట్టణంలోని సంజయ్‌నగర్‌లో సోమవారం వీరబ్రహ్మేంద్ర స్వామి గ్రామోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. గోవిందాంబ, వీరబ్రహ్మేంద్రస్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి పల్లకీలో ఊరేగించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు చారుగుండ్ల ఓబులేశు, డైరెక్టర్ గంగాధర్, భక్తులు పాల్గొన్నారు.

రథంపై ఊరేగుతున్న గోవిందాంబ, వీరబ్రహ్మేంద్రస్వామి

'ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్'

కదిరి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బడుగుల మంది ఆకాంక్షలకు అనుగుణంగా ఉందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ వ్యాఖ్యానించారు. కదిరి ఆర్‌అండ్‌బీ అతిథి భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రూ.3.[illegible] లక్షల కోట్లతో పెట్టిన బడ్జెట్‌లో వ్యవసాయం, సంక్షేమం, బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల అభివృద్ధి, రహదారులకు ప్రాధాన్యం కల్పించినట్లు వివరించారు. ఆర్థిక ఇబ్బందులున్నా, అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. రైతులకు అన్యాయం చేశారంటున్న జగన్, కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌ను గమనించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఇర్ఫాన్, మోపూరిశెట్టి చంద్రశేఖర్, రాజశేఖర్‌బాబు, రమునాథ్‌లు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: న్యామద్దల చెరువు కట్టపై ముళ్ల పొదలు పెరిగి చిట్టడవిని తలపిస్తోంది. ముళ్ల పొదలు తొలగించగలరు. - **మంజునాథ్**

సమాధానం: ప్రస్తుతం చెరువు హంద్రీనీవా నీటితో పూర్తిస్థాయిలో నిండి మరువపారుతోంది. నీరు తగ్గిన తర్వాత ముళ్ల పొదలు తొలగిస్తాం.

సమస్య: నాగసముద్రం చెరువులో నీటి మునక ప్రాంతాన్ని పూడ్చేస్తూ పలువురు ఆక్రమార్కులు ఆక్రమిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకోగలరు. - **రామకృష్ణ**

సమాధానం: కబ్జాలకు పాల్పడుతున్న విషయం మా దృష్టికి వచ్చింది. పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

(పై రెండు ప్రశ్నలకు ఇరిగేషన్ ఏఈఈ మురళి సమాధానమిచ్చారు)

–న్యూస్‌టుడే, చెన్నేకొత్తపల్లి

భూరిసర్వేతో తంటాలు!

లబ్ధిదారుల ఆందోళన

గాండ్లపెంట, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గాజులవారిపల్లి సమీపంలో మూడు రోజుల క్రితం 76 సర్వేనంబరు భూరిసర్వేలో స్థానికులకు వింత అనుభవం ఎదురైంది. ఈ సర్వేనంబరులో దాదాపు 19 ఎకరాలకు పైగా ఉందని డివిజన్ చేశారు. అందులో గతంలో ఎన్టీఆర్ గృహాలు, విద్యుత్ సబ్‌స్టేషన్‌కు స్థలం కేటాయించారు. 30 ఏళ్ల క్రితమే లబ్ధిదారులకు ఎన్టీఆర్ గృహాలు దాదాపు 24, అనంతరం 7 మంజూరు చేసి 31 గృహాలు నిర్మించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న భూరిసర్వే కోసం అధికారులు వెళ్లి రీసర్వే చేస్తూ 76-1ఏలో ఎన్టీఆర్ గృహాలు ఉన్న స్థలం అంగన్‌వాడీ కార్యకర్త పేరుపై వెబ్‌లో ఉన్నట్లు గుర్తించారు. అధికారులు విభజన చేసేటప్పుడు అలా జరిగి ఉంటుందని, ఉన్నతాధికారులకు తెలియజేసి మళ్లీ వచ్చి సర్వే చేసి ఆన్‌లైన్‌లో తొలగిస్తామని చెప్పి వెళ్లిపోయారు. అనంతరం గ్రామంలో ఎన్టీఆర్ గృహాల లబ్ధిదారులు, ఆన్‌లైన్‌లో ఉన్న లబ్ధిదారుల కుటుంబాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో గృహాల లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

76 సర్వే నంబరులోని ఇళ్ల లబ్ధిదారులు

పరిశీలించి చర్యలు తీసుకుంటాం

సర్వేనంబరు 76లో వివాదాలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. లబ్ధిదారుల వద్ద ఉన్న పత్రాలను, ఆన్‌లైన్‌లో వివరాలను సరిచూసి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం. - **బాబురావు, తహసీల్దార్, గాండ్లపెంట**

ఏళ్లుగా ఉంటున్నాం..

దాదాపు 30 ఏళ్ల క్రితం రూ.400 కిస్తు కట్టి ఇళ్లు నిర్మించుకున్నాం. ఏళ్లుగా ఉన్న తమను ఖాళీ చేయమనడం సబబుకాదు. అధికారులు స్పందించి ఆన్‌లైన్‌లో వారి పేరు తొలగించాలి. - **పెద్ద సుబ్బరాయుడు, గాజులవారి పల్లి క్వార్టర్స్**

అధికారులు చొరవ చూపాలి

మా కుటుంబానికి చెందిన నలుగురు నాలుగిళ్లు నిర్మించుకున్నాం. మాకు ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసింది. ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్నాం. ఇప్పుడు ఖాళీ చేయమంటే ఎలా. అధికారులు చొరవ చూపి పట్టాలను పరిశీలించి న్యాయం చేయాలి. - **నరసింహులు, గాజులవారిపల్లి క్వార్టర్స్**

పౌష్టికాహారంతో ఆరోగ్య సంరక్షణ

కదిరి, కదిరి పట్టణం, న్యూస్‌టుడే: పౌష్టికాహారం తీసుకోవడంతో వ్యాధులు నివారించవచ్చని దీని కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. కేంద్రం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా టీబీ ముక్త్‌భారత్ అభియాన్ పథకం అమలు చేస్తున్నారన్నారు. సోమవారం ఆర్‌అండ్‌బీ అతిథి భవనంలో క్షయ వ్యాధిగ్రస్తులైన 109 బాధితులకు సంఘ్యా, ఏజీఐం డీపీ ప్రధాన కంపెనీ సహకారంతో వారికి శనగలు, కంది, పెసర, వేరుసెనగ విత్తనాలు వంటి పౌష్టికాహార కిట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా 276మంది టీబీ రోగులు ఉన్నట్లు పేర్కొన్నారు. టీబీ యూనిట్ సూపర్‌వైజర్లు శ్రీనివాసులు, విజయకుమార్, టీబీహెచ్‌వీ పద్మావతి, తెదేపా నాయకులు ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

కిట్లను అందజేస్తున్న యూనిట్ సూపర్‌వైజర్ శ్రీనివాసులు, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

సింగిల్ విండో అధ్యక్షుడి నియామకం

తాడిమర్రి, న్యూస్‌టుడే: మండల వ్యవసాయ సహకార పరపతి సంఘం(పీఏసీఎస్) అధ్యక్షుడిగా పెద్ది శ్రీనివాస్‌రెడ్డి(ఉన్నకుంట్ల) నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని సోమవారం పీఏసీఎస్ సీఈఓ దామోదర్ వెల్లడించారు. డైరెక్టర్లుగా ఆకులేటి లక్ష్మీనారాయణ(మడపపల్లి), అను గుత్తి రమణ(పిన్నదరి)ను నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్‌కు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను వారికి అందేలా కృషిచేస్తానన్నారు.

సమస్యను పరిష్కరించారు

నల్లమాడ, న్యూస్‌టుడే: బాసం వారిపల్లి క్వార్టర్స్ నిర్మించి దశాబ్దం అయినా సీసీరోడ్డు మంజూరు కాలేదు అంతేకాకుండా క్వార్టర్ మొత్తం మట్టి రోడ్డు గుండా మురుగు, పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి. దీనిపై ఫిబ్రవరి 12న 'ఈనాడు' దినపత్రికలో ప్రచురించిన 'రహదారులకు మోక్షమెప్పుడో..?' అనే కథనానికి అధికారులు స్పందించి పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించి ,పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించారు. పంచాయితీ సెక్రటరీ దాదాసాహెబ్, ఈఆర్‌డీ మనాఫ్ మాట్లాడుతూ రోడ్లను పరిశీలించి ప్రతిపాదనలు పంపించాం. నిధులు విడుదల కాగానే సమస్య పరిష్కరిస్తామని తెలిపారు.

అమ్మవారికి బంగారు తాళిబొట్టు, పట్టువస్త్రాల సమర్పణ

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిమ్మమ్మ మర్రిమాను సన్నిధిలో వెలసిన తిమ్మమాంబ అమ్మవారికి కొక్కంటి జమీందారీ వంశానికి చెందిన ప్రదీప్ సాగర్ నాయుడు, శ్రావణ్‌సాగర్ నాయుడు, నీలిమ కలిసి సోమవారం బంగారు తాళిబొట్టు, వెండి మెట్టెలు, పట్టువస్త్రాలను సమర్పించారు. ఉత్సవాలకు ప్రతి ఏడాది వస్తున్నామని వారు తెలిపారు. ఎమ్మెల్యే చొరవ తీసుకోవడంతో ఈ ఏడాది భక్తుల సంఖ్య పెరిగిందన్నారు. అమ్మవారికి ముడుపులు సమర్పించడం తమకు లభించిన మహాభాగ్యమన్నారు.

అమ్మవారికి తాళిబొట్టు, పట్టు వస్త్రాలు సమర్పించిన కొక్కంటి కుటుంబీకులు

తాగునీటి సమస్య రానివ్వొద్దు: ఎమ్మెల్యే సునీత

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: ఇప్పుడే ఎండలు మండుతున్నాయి. మార్చి నుంచి ఉష్ణోగ్రతలు మరింత పెరుగుతాయి. వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్యను తలెత్తకుండా చూడాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురం క్యాంపు కార్యాలయంలో ఆమె సోమవారం నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్లతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఈ ఏడాది ఎండలు అధికంగా ఉంటాయని, వర్షాల రాక ఆలస్యమవుతుందని వాతావరణశాఖ తెలిపిందని, దీన్ని దృష్టిలో ఉంచుకొని అన్ని గ్రామాలకు తాగునీరు సక్రమంగా అందేలా చూడాలన్నారు. ఎక్కడైనా తాగునీటి పథకాలకు నిధులు అవసరమైతే తక్షణమే తన దృష్టికి తెస్తే ప్రభుత్వంతో మాట్లాడి మంజూరు చేయిస్తానన్నారు. రాప్తాడు నియోజకవర్గంలోని అనంతపురం గ్రామీణం, ఆత్మకూరు మండలాల్లో నీటి ఎద్దడిపై ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో సీఎం దృష్టికి తీసుకెళ్లామని ఎమ్మెల్యే గుర్తుచేశారు. తాగునీటి అంశాన్ని ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని స్పష్టం చేశారు. అనంతరం గ్రామాలవారీగా జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు.

తపాలా ఖాతాదారులకు తప్పని తిప్పలు

గాండ్లపెంట, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని తపాలా కార్యాలయంలో అధికారులు సమయపాలన పాటించకుండా నిర్లక్ష్యం వహించడంతో ఖాతాదారులకు నిరీక్షణ తప్పడం లేదు. పది గంటలకు రావాల్సిన సిబ్బంది, అధికారులు 12 గంటల వరకు రాకపోవడంతో వివిధ పనుల మీద కార్యాలయానికి వచ్చిన లబ్ధిదారులు వేచి చూసి వెళ్లిపోయారు. సోమవారం తపాలా శాఖ అధికారి 12 గంటలకు హాజరయ్యారు. అప్పటికే చాలా మంది లబ్ధిదారులు వెళ్లిపోయారు. దూర ప్రాంతాల నుంచి వస్తే అధికారులు ఉండటంలేదని ఖాతాదారులు విమర్శిస్తున్నారు. అధికారులు సమయపాలనపై పర్యవేక్షణ అధికారులు పరిశీలించి సమయానికి సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ఖాతాదారులు కోరుతున్నారు.

కార్యాలయం వద్ద ఎదురుచూస్తున్న ఖాతాదారులు

పైపు లీకేజీ.. వృథాగా నీరు



చిత్రావతి జలాశయం నుంచి పట్టణానికి, గ్రామాలకు తాగునీటిని సరఫరా చేసే సత్యసాయి తాగునీటి పథకం పైపు లీకేజీ కారణంగా నీరంతా వృథాగా పోతోంది. సోమవారం పెద్దకోట్ల గ్రామ సమీపంలో తాగునీటి పైపు మరమ్మతులకు గురవడంతో లీకేజీ ఏర్పడింది. దీనిని గమనించిన సత్యసాయి తాగునీటి సంస్థ కార్మికులు మరమ్మతులు చేపట్టారు. వేసవి వస్తోంది ముందుగానే ఇటువంటి సమస్యలను గుర్తించి వాటికి రిపేర్లు చేయించాలని స్థానిక ప్రజలు అభిప్రాయపడుతున్నారు. –న్యూస్‌టుడే, తాడిమర్రి

చెత్తకుప్పలను.. తరలించండి

ధర్మవరం పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్‌లోని డీఎస్పీ కార్యాలయం, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వద్ద చెత్తకుప్పలు పేరుకుంటున్నాయి. ఈ దారిలో రెండు, మూడు చోట్ల చెత్త వేసే కేంద్రాలు ఉండటంతో పలు కాలనీల ప్రజలు చెత్తను వేస్తుంటారు. గత రెండు రోజులుగా వీటిని పారిశుద్ధ్య కార్మికులు తీసుకెళ్లకపోవడంతో వ్యర్థాలు పేరుకొని సమీపంలోని పాఠశాల వరకు దుర్వాసన వస్తోందని స్థానికులు తెలిపారు. పట్టణ శానిటేషన్ అధికారి శ్యామ్ సన్ దృష్టికి తీసుకెళ్లగా సమస్యను పరిష్కరిస్తామన్నారు.

–న్యూస్‌టుడే, ధర్మవరం పట్టణం

ఆదమరిస్తే.. అధోగతే

నల్లమాడ మండల పరిధిలోని కురమాల గ్రామప్రవేశ మార్గాన్ని ఆనుకొని ఉన్న పాడుబడ్డ బావి ప్రయాణికులకు, వాహనచోదకులకు ప్రమాదకరంగా మారింది. గ్రామస్థులు నిత్యం రాకపోకలు సాగిస్తుండటంతో వలయాలు లేదా సూచికలైన అమర్చాలని వారు వాపోతున్నారు. రాత్రివేళ ఆదమరిచి వెళితే సరాసరి బావిలోకి పడే అవకాశం ఉందని చోదకులు ఆందోళన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు సమస్య తీవ్రతను గుర్తించి పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, నల్లమాడ

ఊటనీరు.. రాకపోకలకు ఇక్కట్లు

ధర్మవరం పట్టణంలోని పోతుకుంట రైల్వే వంతెన మార్గంలో ఊటనీరు ఇబ్బందికరంగా మారింది. రోజుల తరబడి నీరు వస్తుండటంతో ఈ రహదారి పాచిపట్టి వాహనదారులు, పాదచారులు జారి పడుతున్నారు. దుర్గానగర్, రాజేంద్రనగర్ నుంచి ప్రజలు, విద్యార్థులు పట్టణంలోకి ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటారు. కావున ఊటనీరు నిల్వ లేకుండా పురపాలక, రైల్వే అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, ధర్మవరం

ప్రమాదకరంగా ప్రయాణం

ఎద్దులను వాహనంలోకి ఎక్కించి బండిని వెనుక కట్టుకొని వెళుతున్నారు ఇలా..

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం నుంచి ముదిగుబ్బ మండలం వీరనారాయణస్వామి దర్శనానికి ఎడ్లబండిని బొలెరో వాహనానికి కట్టుకొని ఇలా ప్రమాదకరంగా వెళుతున్నారు. సోమవారం వీరనారాయణ స్వామి పరసలో స్వామికి ఎడ్లబండిని తిప్పేందుకు ప్రత్యేకంగా అలంకరించి ఆబండిని లాగే ఎడ్లను బొలెరో వాహనంలో ఎక్కించారు. అదే వాహనానికి తాళ్లతో బండిని కట్టి ఆ బండిపై ఇలా ప్రమాదకరంగా కూర్చొని వెళుతున్నారు. తాడు తెగితే పరిస్థితి ఏంటని స్థానికులు చర్చించుకుంటున్నారు.

ముగిసిన తిమ్మమ్మ మర్రిమాను ఉత్సవాలు

నృత్యం చేస్తున్న కళాకారులు

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: శివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఎన్పీకుంట మండలం గూటిబైలు గ్రామం తిమ్మమ్మ మర్రిమాను వద్ద నిర్వహించిన ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ.. మర్రిమాను ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామన్నారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కదిరి నరసింహస్వామి, కటారుపల్లి యోగివేమన, గూటిబైలు గ్రామంలోని తిమ్మమ్మ మర్రిమాను, నల్లచెరువు పాలపాటిదిన్నె ఆంజనేయస్వామిని టూరిజం హబ్‌గా మారుస్తామని వెల్లడించారు.

భక్తులకు అన్నదానం

తాడిమర్రి, న్యూస్‌టుడే: మహాశివరాత్రిని పురస్కరించుకొని కాటికోటేశ్వర క్షేత్రానికి వచ్చే భక్తులకు తెదేపా నాయకులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం చిల్లకొండాయపల్లి గ్రామ సమీపంలోని ఆలయానికి వెళ్లేదారిలో గోపురం మలుపులో ప్రతి ఏటా ఈ కార్యక్రమం చేపడుతుంటామన్నారు. తెదేపా మండల అధ్యక్షుడు రాము, నాయకులు రాజశేఖర్, రమణ, సాయి, శ్రీనివాస్‌రెడ్డి, సాంబ, ప్రసాద్ పాల్గొన్నారు.

ధ్యానంతో ఒత్తిడి దూరం

ధర్మవరం న్యూస్‌టుడే: ధ్యానం చేయడం అలవర్చుకుంటే ఒత్తిడిని దూరం చేస్తూ మానసిక ప్రశాంతత కలుగుతుందని అప్పుడే చదువుపై దృష్టి సారించగలరని పిరమిడ్ ధ్యాన కేంద్ర శిక్షకుడు అలీఖాన్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ధ్యాన శిక్షణ తరగతి నిర్వహించారు. విజయవాడకు చెందిన ఈ శిక్షకుడు విద్యార్థులకు ధ్యానంతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ధ్యాన శిక్షకురాలు అమన్‌హనీ, ప్రిన్సిపల్ వనితా వాణి, బండి రాము పాల్గొన్నారు.

'ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా.. పరిష్కారమేదీ?'

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: తమ భూమిని ఆక్రమించిన ప్రైవేట్ వ్యక్తులపై చర్యలు తీసుకోవాలంటూ కలెక్టర్‌కు పదుల సంఖ్యలో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని ముదిగుబ్బ మండలం మంగళమడకకు చెందిన బాధితుడు రంగనాయకులు ఆరోపించారు. తమ భూమి సమస్యపై తమ తల్లి రంగమ్మకు తెలియకుండా, విచారణ చెయ్యకుండా సమస్య పరిష్కారమైనట్లు రెవెన్యూ అధికారులు నోటీసులు పంపారని వాపోయారు. తన తల్లి రంగమ్మ ఆసుపత్రిలో ఐసీయూలో ఉంటూ ఉన్నతాధికారులు అత్యవసర పరిస్థితి కింద సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం కోరినా అధికారులు సకాలంలో స్పందించలేదన్నారు. ఈ విషయంపై చర్యలు తీసుకోవాలని సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు పోస్టు ద్వారా ఫిర్యాదు చేసినట్లు ఆమె కుమారుడు రంగనాయకులు తెలిపారు.

అ | వీ.. | ఇ | వీ.. | అ | న్నీ..

'నకిలీ ఇళ్ల పట్టాలపై సమగ్ర విచారణ జరపాలి'

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన నకిలీ ఇళ్ల పట్టాలపై సమగ్ర విచారణ జరిపించాలని జిల్లా భాజపా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ కోరారు. సోమవారం కలెక్టరేట్లో జేసీ మౌర్యభరద్వాజ్‌కు ఆయన భాజాపా నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు.

క్రీడాకారులను ప్రోత్సహించడమే లక్ష్యం

పుట్టపర్తి, న్యూస్‌టుడే: క్రీడలను గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు తీసుకెళ్లడం, ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడమే శాప్‌లీగ్ పోటీల ముఖ్య ఉద్దేశమని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ వివరించారు. సోమవారం కలెక్టరేట్లో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల గోడప్రతులను కలెక్టర్, జిల్లా క్రీడాధికారి కిశోర్‌తో కలిసి ఆవిష్కరించారు. ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 31 విభాగాలలో జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, తదితర పోటీలు నిర్వహిస్తారన్నారు. యువ క్రీడాకారులు పెద్దఎత్తున పాల్గొని, తమ ప్రతిభను చాటాలని సూచించారు.

ఆర్టీసీ డీఎంకు సన్మానం

కదిరి, న్యూస్‌టుడే: తిమ్మమ్మమర్రిమానులో శివరాత్రి ఉత్సవాలకు జనం తరలి వచ్చేలా ప్రయాణ సదుపాయం కల్పించిన ఆర్టీసీ ఇన్‌ఛార్జి డీఎం రామకృష్ణకు తిమ్మమ్మ ఆలయ కమిటీ సోమవారం సన్మానించింది. మూడురోజుల ఉత్సవాలకు 30 అదనపు బస్సుల ఏర్పాటుతో, స్త్రీశక్తి పథకం అమలుతో సహకరించినందుకు ఆలయ కమిటీ వెంకటనారాయణ, జోగేంద్రలు అభినందనలు తెలిపారు. ఆర్టీసీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఉత్తన్న, ప్రభాకర్‌రెడ్డి, కొండారెడ్డిలు పాల్గొన్నారు.

'ఆందోళన వద్దు నీరు అందిస్తాం'

బత్తలపల్లి, తాడిమర్రి: రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు అనుమతి ఉన్న ప్రతి చెరువు, కుంటలకు నీరందిస్తామని ఎస్ఈ సుధాకర్‌రావు రైతులకు సూచించారు. సోమవారం పీఏబీఆర్ కాలువను పరిశీలించారు. అందులో భాగంగా మాల్యవంతం, ఎం.చెర్లోపల్లి, అనంతసాగరం, ఏకపాదంపల్లి గ్రామంలోని వీరమల్లయ్యకుంటను పరిశీలించారు. ఎగువ ప్రాంతంలోని రైతులు రాత్రివేళ అక్రమంగా తూములు తెరవడంతో దిగువ ప్రాంతాల్లోని ఇబ్బందులు పడుతున్నారని రైతులు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అక్రమంగా తూములు తెరిస్తే చర్యలు ఆయన తప్పవన్నారు. ఆయన వెంట డీఈఈ రాధాక్రిష్ణ, ఏఈఈ శివశంకరప్ప, ఈఈ వెంకటేశ్వరరావు, నారాయణరెడ్డి, ధనుంజయ్య, తిప్పన్న, రాము, రాజా, వెంకటనారాయణ, రమణయ్య, శేఖర్, నాని, సుబ్బారెడ్డి ఉన్నారు.

మహిళ బలవన్మరణం

ధర్మవరం: పట్టణంలోని గాండ్లవీధిలో నివాసముంటున్న రామాంజినమ్మ(65) సోమవారం రాత్రి తన ఇంటిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు గమనించి ఆమెను ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అప్పటికే ఆమె మృతి చెందిందని వైద్యులు నిర్ధారించారు. రామాంజినమ్మకు భర్త గంగాధర్, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. వివరాలు నమోదు చేసుకున్న ఒకటో పట్టణ పోలీసులు దర్యాప్తు చేపట్టామని తెలిపారు.

వైభవంగా వీరనారాయణస్వామి జాతర

బత్తలపల్లి: రామాపురం గ్రామంలో వీరనారాయణస్వామి జాతరను గ్రామస్థులు, గుడి కట్లు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయాన్నే స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ వీధులలో ఊరేగించారు. అనంతరం చిత్రావతి నది వద్దకు తీసుకెళ్లి ప్రధాన అర్చకులు నరేంద్ర స్వామి, రామప్ప, నారప్ప, నంద నారాయణ స్వామి, నాగన్నలు కలిసి స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఎడ్లబండ్లు, ట్రాక్టర్లపై ఊరేగింపుగా వచ్చి విగ్రహాల చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

చిత్రావతి నది ఒడ్డున అలంకరణలో వీరనారాయణస్వామి

ఆకతాయిల చర్యలతో పశుగ్రాసం దగ్ధం

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువులో పాడిపోషకులు రోషన్, సనావుల్లా కుటుంబానికి చెందిన గడ్డి వాముకు ఆకతాయిలు నిప్పు పెట్టడంతో కాలి బూడిదైంది. వారు బుక్కపట్నం రోడ్డులోని కౌలు పొలంలో గడ్డివాము, పశువులపాక ఏర్పాటు చేసుకొని పాడి పోషణతో జీవనం సాగిస్తున్నారు. రూ.50వేలు వెచ్చించి వేరుసెనగ, వరి గడ్డి కొనుగోలు చేసి నిల్వ చేసుకున్నారు. అయితే అర్ధరాత్రి ఆకతాయిలు గడ్డివాముకు నిప్పంటించడంతో కాలిబూడిదైంది. పాలిచ్చే ఆవులు మూడున్నాయని వాటికి మేత కూడా లేకుండా బూడిద చేశారని బాధితులు వాపోయారు. ఈ మార్గంలో బుక్కపట్నం వెళ్తున్న మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పరిశీలించి బాధిత రైతులకు రూ. ఐదు వేలు ఆర్థిక సాయం చేశారు.

కదిరిలో సత్య షోరూం ప్రారంభం

కదిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని వేమారెడ్డి కూడలిలో ఏర్పాటు చేసిన సత్య ఏజెన్సీస్ షోరూంను సోమవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కదిరిలో సత్య షోరూంను ప్రారంభించటం ఎలక్ట్రానిక్స్ వస్తువులకు సదుపాయం, యువత ఉపాధికి దోహద పడుతుందన్నారు. షోరూం యాజమాన్యం మాట్లాడుతూ ప్రముఖ కంపెనీ బ్రాండ్ల టీవీలు, ఏసీలు, ఫ్రిజ్, వాషింగ్ మెషీన్లు, వంటగది సామగ్రి, గృహోపకరణాలు ప్రారంభోత్సవ ఆఫర్లు, ఆకర్షణీయ డిస్కౌంట్లతో లభిస్తాయన్నారు.

షోరూంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

ఎమ్మెల్యేకు కాంట్రాక్టు ఉపాధ్యాయుల వినతి

ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేస్తున్న గురుకుల పాఠశాలల కాంట్రాక్టు ఉపాధ్యాయులు

రామగిరి, న్యూస్‌టుడే : మహాత్మా జ్యోతిరావు ఫులే బీసీ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఉద్యోగ, ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని ఎమ్మెల్యే పరిటాల సునీతకు సోమవారం వినతిపత్రం అందజేశారు. వెంకటాపురంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమెను కలిశారు. సీఎం చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్, బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే తెలిపారు. అంతకు ముందు ఎమ్మెల్యే తన నివాసంలో ఐస్ ముక్కలతో చేసిన శివలింగానికి పూజలు చేశారు. గురుకుల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సంఘం ప్రతినిధులు అనితా కుమారి, హేమలత, నాగజ్యోతి, అరుణ, మహేశ్వరి, ప్రమీలమ్మ, వెంకటేష్ పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయల జయంతి

కొత్తచెరువు, బుక్కపట్నం, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయలు పరిపాలన భావి తరాలకు ఆదర్శమని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, జనసేన నాయకుడు చిలకం మధుసూదన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా స్థానిక కూటమి నాయకులతో కలిసి సోమవారం బుక్కపట్నం, కొత్తచెరువులో రాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

బుక్కపట్నం: మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి

పుట్టపర్తి: బలిజల జనాభాకు అనుగుణంగా రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని బలిజ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సాయిఆరామంలో శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ధర్మవరం: ధర్మవరంలో బలిజ సంఘం నాయకులు శ్రీకృష్ణదేవరాయల విగ్రహం వరకు ర్యాలీ చేశారు. రాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొక్కంటిక్రాస్(తనకల్లు): బలిజలు ఐక్యతతో అన్నిరంగాల్లో రాణించాలని కాపునాడు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగుల వీరాంజనేయులు అన్నారు. శ్రీకృష్ణదేవరాయల జయంతి ఉత్సవాల సందర్భంగా సోమవారం కొక్కంటిక్రాస్‌లోని శివసాయి ఫంక్షన్‌హాల్‌లో సమావేశమైన నాయకులు కాపునాడు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

ధర్మవరం: విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేస్తున్న బలిజ సంఘం నాయకులు

నల్లమాడ: నల్లమాడ బలిజ మహాసంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణదేవరాయల జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బలిజ సంఘం అధ్యక్షుడు మైలే రామచంద్ర, సంఘం నాయకులు రాయల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

కనగానపల్లి, న్యూస్‌టుడే : మండలంలోని కోనాపురంలో సోమవారం తెదేపా నాయకులు సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి, పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చిన ఎమ్మెల్యే పరిటాల సునీతకు రహదారి వేయాలని గ్రామస్థులు విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని రూ.49.50 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు కేటాయించడంతో పనులు చేపట్టినట్లు తెదేపా నాయకులు గోపాల్, రాము, ఉజ్జినప్ప చెప్పారు.

(c) eenadu

సారథి.. ఇటుచూడు వారధి..

బూర్జ మండలం నారాయణపురం ఆనకట్ట ఎడమ ప్రధాన కాలువపై వంతెన దుస్థితి ఇది.. ఏడు దశాబ్దాల కిందట నిర్మించారు. ఒక వైపు రక్షణ గోడలు శిథిలం కావడంతో వాహనదారులు ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. రాత్రివేళ ఏమాత్రం అదుపు తప్పినా భారీ మూల్యం తప్పదు. ఈ మార్గంలో బూర్జ, ఆమదాలవలస, సంతకవిటి మండలాల నుంచి వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. 'ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం' అని ఆర్ అండ్‌బీ జేఈ ఆంజనేయ నాయక్ తెలిపారు. – న్యూస్‌టుడే, బూర్జ

12 గంటల పాటు ప్రజాదర్బారు

● ఓపిగ్గా సమస్యలు విన్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు



ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. శ్రీకాకుళం నగర పరిధి 80 అడుగుల రహదారిలోని ఆయన క్యాంపు కార్యాలయంలో సోమవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు వినతులు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలు తెలుసుకున్నారు. సంబంధిత శాఖల అధికారులకు ఫోన్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. సుమారు 1,500 మంది నుంచి అర్జీలు అందాయని కేంద్ర మంత్రి కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. వృద్ధురాలి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్న కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడిని చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

ఉదయం మంచు.. మధ్యాహ్నం ఎండ..

జిల్లాలో సూరీడు అప్పుడే సుర్రుమంటున్నాడు.. ఉష్ణోగ్రతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. మరోపక్క తెల్లవారుజామున కురుస్తున్న పొగమంచు వాహనదారులను కలవరపెడుతోంది. కొన్నిరోజులుగా ఉదయం ఎనిమిది నుంచి తొమ్మిది గంటల వరకు మంచుతెరలు వీడక దీపాల వెలుగుల్లో రాకపోకలు సాగిస్తున్నారు. మామిడి పూతకు పొగమంచు నష్టం చేస్తుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కోటబొమ్మాళి ప్రధాన రహదారిలో కమ్మేసిన పొగమంచును చిత్రంలో చూడొచ్చు. – న్యూస్‌టుడే, కోటబొమ్మాళి, లావేరు

దారంతా మాదే..

ఒడిశా సరిహద్దుల్లో వాణిజ్య కేంద్రంగా ఉన్న కొత్తూరు మండల కేంద్రంలో నిత్యం ట్రాఫిక్ సమస్యలు రాజ్యమేలుతున్నాయి. బత్తిలి దారిలో ఒడిశా నుంచి రాకపోకలు సాగించే భారీ వాహనాలతో ఈ ప్రాంత వాసులు అవస్థలు పడుతున్నారు. కొన్నిసార్లు రోడ్లపై గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. సమస్యను పోలీసులు వదిలేస్తున్నారు. 'ట్రాఫిక్ నియంత్రించి, ఇబ్బంది లేకుండా చూస్తాం' అని ఏఎస్‌ఐ రాజేశ్వరరావు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

ఒక్క మాత్ర.. ఆరోగ్యానికి రక్ష..!

నులిపురుగులు, చిన్నారుల్లో రక్తహీనత, నీరసం, ఎదుగుదల లోపం వంటి అనేక అనారోగ్యాలకు కారణమవుతున్నాయి. ఈ నేపథ్యంలో వాటి నివారణే లక్ష్యంగా మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని అన్ని అంగన్‌వాడీలు, పాఠశాలలు, కళాశాలల్లో చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నారు. ఇందుకు సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. – న్యూస్‌టుడే, బలగ(శ్రీకాకుళం)

జిల్లాలో 1 నుంచి 19 సంవత్సరాల లోపు వయసు గలవారు	అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉన్న వారు	ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో	బడికి దూరంగా ఉన్న వారు	జిల్లాకు చేరిన మాత్రలు
4,47,253 మంది	1,01,232 మంది	3,45799 మంది	222 మంది	5,07,080

రెండు మండలాలు.. 16 వేల ఎకరాలు

పారిశ్రామిక క్లస్టర్ కోసం అధికారుల చర్యలు

– న్యూస్‌టుడే, టెక్కలి, టెక్కలి పట్టణం

మూలపేట పోర్టు అనుసంధానంగా పారిశ్రామిక క్లస్టర్ అభివృద్ధికి రెవెన్యూ యంత్రాంగం వడివడిగా అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగా టెక్కలి, సంతబొమ్మాళి మండలాల్లో భూసేకరణకు అధికారులు ప్రణాళికలు ప్రారంభించారు. ఇప్పటికే రహదారి నిర్మాణానికి రెండు మండలాల్లో దాదాపు 300 ఎకరాలు సేకరించారు. తాజా చర్యలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎలాంటి స్పష్టమైన ప్రకటన లేకున్నా భూసేకరణపై కసరత్తు చేస్తున్నారు.

సంతబొమ్మాళి మండలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన దాదాపు 12 వేల ఎకరాల భూమి అందుబాటులో ఉన్నట్లు రెవెన్యూ యంత్రాంగం చెబుతోంది. కానీ ఆ భూములు తీసుకునేందుకు పారిశ్రామిక వేత్తలు ఆసక్తి చూపకపోవడంతో ప్రత్యామ్నాయంగా టెక్కలి మండలంలో భూసేకరణకు సమాచారం. జాతీయ రహదారి నుంచి మూలపేట పోర్టుకు అనుసంధానంగా రహదారి నిర్మాణానికి సేకరించిన 100 మీటర్ల స్థలాన్ని ఆనుకుని ఒక్కోవైపు ఒకటిన్నర కి.మీ. చొప్పున భూమిని సేకరించేలా ఛాయాగ్రాహ చిత్రాలను సిద్ధం చేశారు.



టెక్కలి నుంచి 8 వేల ఎకరాలు

మధ్యలో ఉండే గ్రామాలను తీసుకోకుండా చుట్టూ ఉన్న భూములను మాత్రమే సేకరించాలన్నది ప్రణాళిక. ఇందుకు తగ్గట్టుగా వెబ్‌ల్యాండ్ ద్వారా సర్వే నంబర్లు, రైతుల పేర్లు, విస్తీర్ణం సమాచారాన్ని సిద్ధం చేస్తున్నారు. రెండు మండలాల్లోనూ సర్వే లయ సర్వేయర్లు, వీఆర్వోలను ప్రత్యేకంగా పనిచేయిస్తున్నారు. టెక్కలి మండలంలోనే 7 నుంచి 8వేల ఎకరాలు సేకరించేందుకు ప్రక్రియ ప్రారంభించారు. మరోవైపు సంతబొమ్మాళి మండలంలోనూ 8 వేల ఎకరాలు సేకరించనున్నారు.

టెక్కలి మండలంలో భూసేకరణ పరిధిలోకి వచ్చే గ్రామాలు : అయోధ్యపురం, కాంట్రగడ, మోదుగవలస, బన్నువాడ, పిఠాపురం, నంబాళ్లపేట, గోపినాథపురం, జయకృష్ణాపురం, వేములవాడ, విశ్వనాథపురం, ఎస్ఆర్‌కేపురం, చిన్నరోకళ్లపల్లి, చౌంపాపురం, తలగాం, రియ్యిపేట, బిర్లంగిపేట, పాతనౌపడ

అక్కడ కాదంటే కార్గో ఎయిర్‌పోర్టు ఇక్కడే..?

పలాస నియోజకవర్గంలో ప్రతిపాదించిన కార్గో ఎయిర్‌పోర్టుకు అక్కడి రైతులు వ్యతిరేకిస్తుండటంతో పాటు నిత్యం ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో విమానాశ్రయం సైతం అవసరమైతే సంతబొమ్మాళి మండలంలోనే నిర్మించాలని, అందుకు అనువైన ప్రాంతాన్ని గుర్తించాలని ఉన్నతాధికారుల నుంచి మౌఖిక ఆదేశాలు అందాయి. అందుకు అనువైన భూములను పరిశీలిస్తున్నారు. ఇక్కడైతే రాజకీయ, సామాజికంగానూ వ్యతిరేకత రాదని అంచనా.

గ్రామాలు మినహాయింపు..

టెక్కలి, సంతబొమ్మాళి మండలాల్లో పరిశ్రమలు వాటి టౌన్‌షిప్‌ల కోసం భూముల గుర్తిస్తున్న మాట వాస్తవమే. ప్రస్తుతానికి గ్రామాలను మినహాయిస్తున్నాం. ఇక్కడికి వచ్చే టౌన్‌షిప్‌లు, పరిశ్రమల వల్ల స్థానికులకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి.

– ఎం.కృష్ణమూర్తి, ఆర్డీవో, టెక్కలి

భావనపాడు క్రీక్ వద్ద వెసెల్స్ పరిశ్రమ..!

భావనపాడు క్రీక్

టెక్కలి, న్యూస్‌టుడే : భావనపాడు తీరం వద్ద ప్రతిష్ఠాత్మక పరిశ్రమ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. యూఎస్ఏకు చెందిన ఘోస్ట్ వర్క్స్ మెరైన్ సంస్థ పరిశ్రమ నెలకొల్పేందుకు సమాయత్తమవుతోంది. ఈమేరకు సంస్థ ప్రతినిధులు రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడిని సంప్రదించారు. పరిశ్రమ నెలకొల్పాలంటే క్రీక్ అవసరమని కోరడంతో భావనపాడు క్రీక్‌ను పరిశీలించాల్సిందిగా సూచించారు. ఈమేరకు ఆర్డీవో ఎం.కృష్ణమూర్తిని సమన్వయం చేయాల్సిందిగా చెప్పారు. పరిసరాల్లో 25 ఎకరాలు కేటాయిస్తే చాలని చెప్పగా, అక్కడ ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని, సంస్థ ముందుకొస్తే ప్రభుత్వం అన్నివిధాలా సహకరిస్తుందని చెప్పారు. హైస్పీడ్ వెసెల్స్ తయారుచేసే ఈ సంస్థకు నేవీ, కోస్ట్‌గార్డు సంస్థలు ప్రధాన వినియోగదారులుగా ఉన్నాయి. మొదటి దశలో రూ.400 కోట్ల పెట్టుబడి పెడతామని సంస్థ ప్రతినిధులు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. తాము పరిశీలించిన ప్రాంతం పూర్తి వివరాలు యాజమాన్యానికి తెలిపి తదుపరి కార్యాచరణ చేపడతామన్నారు.

టెక్కలిలో 50 పడకలతో ఆయుష్ ఆస్పత్రి

● నిర్మాణానికి రూ.15 కోట్లు మంజూరు

టెక్కలి, న్యూస్‌టుడే : టెక్కలికి 50 పడకల ఆయుష్ ఆస్పత్రి మంజూరైంది. ఈమేరకు రాష్ట్ర ఆయుష్ శాఖ సోమవారం ఉత్తర్వులు జారీచేసింది. నిర్మాణానికి రూ.15 కోట్లు మంజూరు చేసింది. ఇందుకు సంబంధించిన పరిపాలనా అనుమతులు జారీఅయ్యాయి. ఏపీఎంఎస్ఐడీసీ ఆధ్వర్యంలో పనులు నిర్వహించనున్నారు. ఈ ఏడాది రూ.2కోట్లు కేటాయించారు.

అందుబాటులోకి మెరుగైన వైద్యసేవలు

టెక్కలి నియోజకవర్గాన్ని తెలుగుదేశం పార్టీ అభివృద్ధి చేసింది. ఎన్టీఆర్ టెక్కలి నుంచి పోటీచేసిన వెంటనే ప్రాంతీయ ఆసుపత్రి మంజూరు చేశారు. 2014-19 మధ్యలో దాన్ని జిల్లా ఆస్పత్రిగా అభివృద్ధి చేయడమేకాక నూతన భవనాలు సైతం నిర్మించాం. తాజాగా 50 పడకల ఆయుష్ ఆసుపత్రి ఏర్పాటుతో మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయి. మంజూరు చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు.

– కింజరాపు అచ్చెన్నాయుడు, రాష్ట్ర మంత్రి

ఏప్రిల్ 1లోగా 'అగ్నివీర్'కు దరఖాస్తుల ఆహ్వానం

విశాఖపట్నం, న్యూస్‌టుడే: అగ్నివీర్ల నియామకం-2027కు గాను ఏప్రిల్ ఒకటో తేదీలోగా అర్హులైనవారంతా దరఖాస్తులు చేసుకోవాలని విశాఖ ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం ప్రకటనలో కోరింది. కనీసం పదో తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని తెలిపింది. రాత పరీక్ష తెలుగులో రాసే వెసులుబాటు ఉందని వెల్లడించింది. 21 నుంచి 27 ఏళ్లకు వయోపరిమితి పెంచినట్లు స్పష్టం చేసింది. మరిన్ని వివరాలకు 0891-2756959 ద్వారా సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది.

జైఈఈ..

● సత్తా చాటిన జిల్లా విద్యార్థులు

జేఈఈ మెయిన్స్ పరీక్షలో సిక్కోలు విద్యార్థులు సత్తా చాటారు. 99పైగా పర్సంటైల్ స్కోర్‌తో ఆదర్శంగా నిలిచారు. తమ ఉజ్వల భవితకు బాటలు వేసుకున్నారు. మారుమూల ప్రాంతంలో పుట్టి పెరిగినా ప్రతిభకు ఏదీ ఆటంకం కాదని నిరూపించారు.

– న్యూస్‌టుడే, కంచిలి, నరసన్నపేట, సారవకోట, పలాస గ్రామీణం

✦ పేరు | ▲ ఊరు | ✌ పర్సంటైల్ | ✪ తల్లిదండ్రులు | ● లక్ష్యం

✦ అల్లు రోహిత్
▲ మారుతీనగర్ (నరసన్నపేట)
✌ 99.97
✪ షణ్ముఖరావు ప్రైవేటు కళాశాల ప్రిన్సిపల్, లలితాంబ గృహిణి
● మంచి ఐఐటీ కాలేజీలో సీటు సాధించడం

✦ తండ్యాల పవన్‌సాయి
▲ తండ్యాలవానిపేట (నరసన్నపేట)
✌ 99.95
✪ జనార్దనరావు, పద్మావతి (ప్రభుత్వ ఉపాధ్యాయులు)
● ముంబయి ఐఐటీలో సీఎస్ చేయడం

✦ గుడ్ల సాహితి
▲ కంచిలి
✌ 99.68
✪ పైడి రాజు (వ్యాపారి), శైలజ (గృహిణి)
● ఐఐటీ

✦ పోలాకి అభిలాష్
▲ కాపుతెంబూరు (నందిగాం)
✌ 99.66
✪ రామారావు ప్రభుత్వ ఉపాధ్యాయుడు, వాగ్దేవి గృహిణి
● మంచి ఐఐటీ కాలేజీలో సీటు సాధించడం

✦ బత్తుల వంశీకృష్ణ
▲ కంచిలి
✌ 99.41
✪ రమేష్ (ఉపాధ్యాయుడు), గాయత్రి (గృహిణి)
● ఐఐటీలో సీటు

✦ పాగోటి సాత్విక్
▲ అలుదు (సారవకోట)
✌ 99.41
✪ వాసుదేవరావు, ఝాన్సీ (ప్రభుత్వ ఉపాధ్యాయులు)
● మంచి ఇంజినీర్ కావాలని..

రొయ్యా.. మీసం మెలేయ్..

తగ్గిన సుంకాలతో రైతులకు మేలు

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ఇచ్ఛాపురం మండలం డొంకూరు నుంచి ఇతర ప్రాంతాలకు తరలించడానికి సిద్ధం చేస్తున్న రొయ్యలు

గతంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకున్న నిర్ణయంతో ఇక్కడి ఆక్వా రంగం కుదేలైంది. గతేడాది ఆగస్టులో 50 శాతానికి పైగా సుంకం విధించడంతో రైతులు లబోదిబోమన్నారు. అక్కడికి ఎగుమతులు నిలిచిపోవడంతో ధరలు తగ్గుముఖం పట్టాయి. ఇటీవల అగ్రరాజ్యంతో కుదిరిన వాణిజ్య ఒప్పందంలో భాగంగా సుంకాల భారం 18 శాతానికి తగ్గిస్తున్నట్లు వెలువడిన ప్రకటనతో ఊరట లభించింది. మార్కెట్ ఆశాజనకంగా ఉండనున్న నేపథ్యంలో సాగు విస్తీర్ణం కొంతమేర పెరగనుంది.

8 వేల మందికి ఉపాధి..

ఏటా రెండు సీజన్లలో 3 వేల ఎకరాల్లో రొయ్యలు ఉత్పత్తి చేస్తున్నారు. ఈ రంగంపై ప్రత్యక్షంగా పరోక్షంగా ఆధారపడి 8 వేల మంది ఉపాధి పొందుతున్నారు. సంతబొమ్మాళి, గార, శ్రీకాకుళం, ఇచ్ఛాపురం తదితర ప్రాంతాల్లోని హేచరీల్లో నాణ్యమైన రొయ్య పిల్లలు ఉత్పత్తి చేస్తున్నారు. స్థానికంగా కూలీల కొరత ఉండటంతో ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి వచ్చిన వారు ఇక్కడ ఉపాధి పొందుతున్నారు.

ఎక్కువగా అమెరికాకే..

జిల్లాలోని సముద్ర తీర ప్రాంత మండలాల్లో ఆక్వా సాగు చేస్తున్నారు. ఏటా రెండు సీజన్లలో ఎక్కువ మంది వనామి, టైగర్ రకాలు సాగు చేస్తున్నారు. వ్యాపారులు కొనుగోలు చేసి విశాఖపట్నం, కాకినాడ ప్రాంతాల్లోని శుద్ధి కేంద్రాలకు తరలిస్తున్నారు. అక్కడి నుంచి పోర్టులకు పంపి 90 శాతం విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. అందులో అధిక భాగం అమెరికాకే. ఇక్కడ నాణ్యమైన రొయ్యలు దిగుబడి అవుతుండటంతో అమెరికా, జపాన్, చైనా ఇతర దేశాలకు ఎగుమతి అవుతున్నాయి.

తొలగిన ఆటంకాలు : అమెరికా సుంకాలు తగ్గించడంతో రొయ్యల ఎగుమతికి ఆటంకాలు తప్పాయి. జిల్లాలో నాణ్యమైన రొయ్యలు ఉత్పత్తి అవుతుండటంతో ఎక్కువగా అక్కడికి ఎగుమతి అయ్యే అవకాశాలున్నాయి. ప్రస్తుత పరిస్థితి ప్రకారం ఆక్వా పరిశ్రమకు మంచి రోజులు రానున్నాయి. సాగు విస్తీర్ణం పెరగొచ్చు.

– సత్యనారాయణ, ఇన్‌ఛార్జి జేడీ, మత్స్య శాఖ, శ్రీకాకుళం

ఆక్వా సాగు చేసే మండలాలు	విస్తీర్ణం	సాగుదారులు	రొయ్య పిల్లల ఉత్పత్తి కేంద్రాలు
ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట, వజ్రపుకొత్తూరు, సంతబొమ్మాళి, గార, పోలాకి, ఎచ్చెర్ల	దాదాపు 3 వేల హెక్టార్లు	సుమారు 2 వేల మంది	7

బడికి ఒక్కరే గురూ..

● గిరిజన పాఠశాలల్లో ఏకోపాధ్యాయులతో సరి

– న్యూస్‌టుడే, కొత్తూరు

కొత్తూరు మండలం గొట్టిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బోధిస్తున్న ఏకోపాధ్యాయుడు

గిరిజన సంక్షేమ శాఖకు చెందిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యకు తగినట్లు ఉపాధ్యాయులు లేకపోవడంతో బోధనకు ఇక్కట్లు తప్పడం లేదు. ఇతర యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న బడుల్లో 1:20, 1:30 నిష్పత్తిలో ఉపాధ్యాయులను నియమిస్తున్నా గిరిజన పాఠశాలలకు వచ్చేసరికి ఒక్కరితోనే సరిపెడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. పలుచోట్ల రెగ్యులర్ సిబ్బంది లేకపోతే డిప్యుటేషన్‌పై పంపాల్సిన పరిస్థితి నెలకొంది.

● కొత్తూరు మండలం లబ్బ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 28 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఏకోపాధ్యాయుడు పాఠాలు బోధిస్తున్నారు. ఇక్కడికి పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలం ఈతమానుగూడ పాఠశాల నుంచి బదిలీపై రావాల్సిన ఉపాధ్యాయుడిని అక్కడ రిలీవ్ చేయలేదు.

● మెళియాపుట్టి మండలంలోని 31 గిరిజన బడుల్లో సుమారు 500 మంది చదువుతున్నారు. 29 చోట్ల ఏకోపాధ్యాయులే విధులు నిర్వహిస్తున్నారు. బందపల్లి కాలనీ, సవర నేలబొంతు పాఠశాలల్లో సీఆర్టీలు అందుబాటులో ఉన్నారు. అత్యవసరమై సెలవు పెడితే నిర్వహణ కష్టమవుతోంది.

● మందస మండలం బాన్సుగాం, బుడంబో, గంద్రుగాం గ్రామాల్లో ఇద్దరు చొప్పున ఉపాధ్యాయులున్నారు. తొమ్మిది చోట్ల ఒకరే విధుల్లో ఉండటంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు.

కూటమి ప్రభుత్వంపై ఆశలు

గిరిజన బడులపై కూటమి ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించాలని ప్రజలు ఆశిస్తున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా పోస్టులు మంజూరు చేయాలని.. ప్రత్యేక డీఎస్సీ ప్రకటించి భర్తీకి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఉన్నతాధికారులకు నివేదిస్తాం..

ఏకోపాధ్యాయులతో పని చేస్తున్న పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను ఉన్నతాధికారులకు నివేదిస్తాం. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే నాటికి కొత్తగా నియామకాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటాం.

– అన్నదొర, డిప్యూటీ డైరెక్టర్, గిరిజన సంక్షేమ శాఖ

జిల్లాలో గిరిజన మండలాలు	ప్రాథమిక పాఠశాలలు	విద్యార్థులు	ఉపాధ్యాయ పోస్టులు	పని చేస్తున్న వారు	సవర భాషా వాలంటీర్లు	సీఆర్టీలు
16	95	2,500	106	65	19	30

చక్రతీర్థ స్నాన ఘట్టానికి పకడ్బందీ ఏర్పాట్లు

వంశధార నదిలో ఏర్పాట్లు పరిశీలిస్తున్న సీఐ శ్రీనివాసరావు, ఎస్సై అశోక్‌బాబు

మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం నిర్వహించనున్న శ్రీముఖలింగేశ్వరస్వామి చక్రతీర్థ స్నాన ఘట్టానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆర్డీవో కె.సాయిప్రత్యూష సిబ్బందికి సూచించారు. వంశధార నదికి వెళ్లే మార్గాలను సోమవారం ఆమె పరిశీలించారు. నరసన్నపేట, పాతపట్నం సీఐలు శ్రీనివాసరావు, సన్యాసినాయుడు, ఎస్సైలు అశోక్‌బాబు, బి.హైమావతి, ఎంపీడీవో శ్రీనివాసరావు బారికేడ్ల పనులు పర్యవేక్షించారు. – న్యూస్‌టుడే, జలుమూరు, ఎల్ఎన్‌పేట

పని ఒత్తిడి తగ్గించండి

వీఆర్వోలపై అధిక పని ఒత్తిడి తగ్గించాలని గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ జిల్లా కోశాధికారి కేకే ప్రసాద్ డిమాండ్ చేశారు. శ్రీకాకుళం నగరంలోని తహసీల్దారు కార్యాలయం వద్ద సోమవారం వీఆర్వోలు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రెవెన్యూ-జీఎస్‌డబ్ల్యూఎస్ అధికారుల మధ్య సమన్వయ లోపం, జాబ్‌చార్టుపై స్పష్టత లేకపోవడంతో వీఆర్వోలకు ఇబ్బందులు తప్పడం లేదని పేర్కొన్నారు. వర్క్ టూ రూల్ అమలు చేస్తున్నప్పటికీ షోకాజ్ నోటీసులివ్వడం, సెలవు రోజుల్లోనూ పని చేయాలని ఒత్తిడి చేయడం అన్యాయమన్నారు.

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం గ్రామీణం

2 కి.మీ. రోడ్డు 20 ఏళ్లుగా నిరీక్షణ...!

● 22 కి.మీ. దూరం తగ్గుతుంది

● 150 గ్రామాలకు ఉపయోగపడే రహదారి నిర్మాణానికి అటవీశాఖ మోకాలడ్డు

– న్యూస్‌టుడే, సోంపేట

ఉద్దానంలో ఏడు మండలాలను కలిపే రహదారి అది.. దీని నిర్మాణానికి అటవీ శాఖ అనుమతులకు రెండు దశాబ్దాలుగా నిరీక్షణ తప్పడం లేదు. తీర ప్రాంత గ్రామాల ప్రజలు రాకపోకలకు అవస్థలు పడుతున్నారని తెలిసినా ఉన్నతాధికారులు మౌనం పాటిస్తున్నారు. రామయ్యపట్నం-గొల్లగండి గ్రామాల మధ్య రెండు కి.మీ. మేర రోడ్డు నిర్మిస్తే 150 గ్రామాలకు మెరుగైన రవాణా సదుపాయం అందుబాటులోకి వస్తుంది. 20 ఏళ్ల కిందట పనులు ప్రారంభించగా సామాజిక అటవీ ప్రాంతమని అభ్యంతరం తెలపడంతో నిలిపివేశారు.

★ రామయ్యపట్నం-గొల్లగండి రహదారి నిర్మిస్తే ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట మండలాల ప్రజలు నేరుగా వజ్రపుకొత్తూరు వరకు వెళ్లడానికి ఉపయోగపడుతుంది.

★మహేంద్రతనయ నదిపై బారువ వద్ద వంతెన నిర్మాణం మరో ఆరేడు నెలల్లో పూర్తవుతుంది. ఈ మార్గంలో ఇచ్ఛాపురం నుంచి వజ్రపుకొత్తూరు వెళ్లేందుకు 22 కి.మీ. మేర దూరం తగ్గుతుంది.

ప్రత్యామ్నాయ స్థలం ఇస్తామన్నా..

★ తీర ప్రాంతానికి చెందిన ఈ భూమి అటవీశాఖకు సంబంధించింది కావడంతో ఉన్నత స్థాయి అనుమతులొస్తే తప్ప పనులు చేయడానికి వీలు లేదని అటవీ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు.

★ సమస్య పరిష్కారానికి రెవెన్యూ, అటవీ శాఖల అధికారులు పలుమార్లు సర్వేలు నిర్వహించారు. అటవీ శాఖకు ప్రత్యామ్నాయంగా 1.67 ఎకరాలు మరో చోట కేటాయించడానికి ప్రయత్నించినా పనులకు సహకరించకపోవడం సరికాదని తీర ప్రాంత గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధికి నోచుకోని రామయ్యపట్నం రోడ్డు

పలుమార్లు నిధుల మంజూరు

★ 2006లో పనికి ఆహార పథకం కింద రామయ్యపట్నం-గొల్లగండి రహదారి నిర్మించాలని నిర్ణయించారు. కంకర రోడ్డు నిర్మించగానే అటవీ శాఖ అభ్యంతరాలతో పనులు నిలిచిపోయాయి.

★ 2011లో బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.60 లక్షల మేర మంజూరు చేశారు. సమాయత్తం కాగా అటవీ సిబ్బంది అడ్డుకున్నారు.

★ 2017లో రూర్బన్ కింద రూ.కోటి మంజూరైనా అదే సమస్య పునరావృతమైంది. అటవీ శాఖతో సంప్రదింపుల అనంతరం 2022లో మళ్లీ అంతే మొత్తం సమకూరింది. ఉన్నతాధికారుల నుంచి అనుమతులు తెచ్చుకుని పనులు చేయాలని సూచించడంతో ముందుకు సాగలేదు.

★ ఇటీవల రూ.1.20 కోట్లు మంజూరయ్యాయి. గుత్తేదారు ఇందుకు సన్నద్ధంకాగా అనుమతులు లేవంటూ అడ్డుకున్నారు.

త్వరలో అనుమతులొచ్చే అవకాశం..

అటవీ శాఖ అభ్యంతరాలతో తీర ప్రాంతంలో రహదారుల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. రామయ్యపట్నం రోడ్డు విషయమై ఉన్నతాధికారులను సంప్రదిస్తున్నాం. త్వరలో అనుమతులొచ్చే అవకాశముంది. – బెందాళం అశోక్, ప్రభుత్వ విప్

కర్బూజ పంటలో సస్యరక్షణ చర్యలు..

పక్షులకు నాణ్యమైన తిండి గింజలు వేయాలి

6లో

బడ్జెట్‌లో అన్ని రంగాలకు సమ ప్రాధాన్యం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: అన్ని వర్గాల ప్రజలు, ప్రాంతాలకు రాష్ట్ర బడ్జెట్ ద్వారా సమ ప్రాధాన్యత దక్కిందని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. నగరంలోని 80 అడుగుల రహదారిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయ రంగం, ప్రాంతీయ అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు బడ్జెట్ చోటిచ్చారని పేర్కొన్నారు. బీచ్ సాండ్, రేర్ ఎర్త్ మినరల్స్ వెలికితీత, బారువ బీచ్, ఇచ్ఛాపురం నుంచి తడ వరకు నాలుగులైన్ల రహదారి, మూలపేట పోర్టు, వంశధార, నాగావళి నదులకు నిధులు కేటాయింపు తదితర వాటికి బడ్జెట్‌లో కేటాయింపులు జరిగాయన్నారు. అనంతరం మై టీడీపీ ఫ్లెక్సీలను విడుదల చేశారు. తెదేపా పార్లమెంటరీ పార్టీ అధ్యక్షుడు మొదలవలస రమేష్, వంశధార ప్రాజెక్టు ఛైర్మన్ అరవల రవీంద్ర, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ పీరుకట్ల విఠల్ తదితరులు పాల్గొన్నారు.

మై టీడీపీ ఫ్లెక్సీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్ తదితరులు

చంద్రబాబు విశ్వసనీయతే బిల్‌గేట్స్‌ను రప్పించింది: ఎంపీ కలిశెట్టి

రణస్థలం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు విశ్వసనీయత, ఆయన దార్శనికతే బిల్‌గేట్స్‌ను మన రాష్ట్రానికి రప్పించేలా చేశాయని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో ఎంపీ మాట్లాడుతూ గేట్స్ ఫౌండేషన్ ద్వారా మహిళల ఆరోగ్యం, పోషకాహార లోపాన్ని నివారించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టడానికి ఏపీని ఎంపిక చేసుకోవడం ముఖ్యమంత్రి పనితీరుకు నిదర్శనమన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్‌ను తెచ్చి ప్రపంచనగరంగా తీర్చిదిద్దిన ఘనత చంద్రబాబుదేనన్నారు. వీరిద్దరి స్నేహం రాష్ట్ర పురోగతికి దోహదపడుతుందని కొనియాడారు.

21 నుంచి జాతీయ సాయి ఆహ్వాన నాటిక పోటీలు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా నగరంలో బాపూజీ కళామందిరంలో సుమిత్ర కళాసమితి ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న నాటిక పోటీల ఏర్పాట్లు పూర్తయ్యాయి. 21 నుంచి 23 వరకు పలు నాటికలు ప్రదర్శించనున్నట్లు సుమిత్ర కళాసమితి అధ్యక్షుడు ఇప్పిలి శంకరశర్మ తెలిపారు.

❖ 21న సాయంత్రం 7 గంటలకు బొరివంక వారి మాయాజాలం, 8.30గంటలకు గుంటూరు వారి 'తరమెల్లి పోతున్నదో' నాటికలు ఉంటాయి.

❖ 22న సాయంత్రం 7 గంటలకు గుంటూరు అభినయ ఆర్ట్స్ వారి 'సమయం', పొన్నూరు విశ్వ కళా చైతన్య వారి 'సూక్తం' నాటిక ప్రదర్శనలు జరుగుతాయి. ❖ 23న విజయవాడ వారి 'మమ్మల్ని బతకనివ్వండి', విశాఖ వారి 'నిన్ను నీవు గెలుచుకో' నాటిక ప్రదర్శనలు అనంతరం బహుమతి ప్రదానోత్సవం ఉంటుందని ఆయన తెలిపారు. నాటిక ప్రదర్శనలకు అందరూ రావచ్చునని ఆయన తెలిపారు.

అడుగంటిన ఆశలు..!

– నరసన్నపేట, న్యూస్‌టుడే

వంశధార ఆయకట్టుకు నీటి సమస్య వెంటాడటంతో రబీ సాగు ఎలా ముగుస్తుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. మరో వారం పది రోజులకు సరిపడా నీటి నిల్వలు ఉన్నాయని అధికారులు చెబుతుండగా, పంట కాలం వచ్చే నెలాఖరు వరకు ఉంది.

❖ జిల్లాలో రబీ సీజన్‌లో వివిధ పంటలు సాగు చేస్తున్నారు. 21,810ఎకరాల్లో వరి, 50,735ఎకరాల్లో మొక్కజొన్న, 59,435ఎకరాల్లో మినప, పెసర పంటలు పండిస్తున్నారు. ఇప్పటికే పలు ప్రాంతాల్లో మినప కోతదశకు చేరుకుంది. మొక్కజొన్న, వరి పంట చేతికి వచ్చేందుకు సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో వంశధార నదిలో నీటి మట్టం క్షీణిస్తుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

❖ ఇప్పటి వరకు ఎడమ కాలువ ద్వారా 600 క్యూసెక్కులు, కుడి కాలువకు 165 క్యూసెక్కులు సరఫరా అయ్యేవి. ప్రస్తుతం వంశధార నదికి నాలుగు వందల క్యూసెక్కులు మాత్రమే ఎగువ నుంచి నీరు వస్తుండగా, గొట్టా బ్యారేజీలోని నిల్వలను కలుపుతూ కాలువలకు నీటిని సరఫరా చేస్తున్నారు. ఆరు తడి పంటలు పండిస్తే నీటి ఇబ్బంది ఎదురయ్యేది కాదని అధికారులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

'వంశధార నదిలో నీటి మట్టం క్షీణించింది. అందుబాటులో ఉన్న మేరకు నీటిని సరఫరా చేస్తాం. గొట్టా బ్యారేజీ పనులు కూడా ప్రారంభిస్తుండటంతో నీరు వదలడం సాధ్యం కాదు.' అని వంశధార డివిజన్ ఈఈ మురళీమోహనరావు తెలిపారు.

❖ గొట్టా బ్యారేజీ వద్ద రూ.16.5 కోట్లతో కాంక్రీటు పనులు మంజూరయ్యాయి. టెండర్లు పూర్తి చేసుకుని 25 నాటికి పనులు ప్రారంభిస్తామని వంశధార అధికారులు చెబుతున్నారు. దీంతోపాటు వంశధార నదిపై కర కట్టల పనులు చేపడుతున్న నేపథ్యంలో నీటి సరఫరా నిలిపి వేయక తప్పదు.

వంశధార కాలువలో తగ్గిన నీటిమట్టం

వైపీఎల్ విజేత ఫ్రెండ్స్-11

నరసన్నపేట, న్యూస్‌టుడే: వైఎంసీఏ (యంగ్‌మెన్ క్రికెట్ అసోసియేషన్) ఆధ్వర్యంలో నిర్వహించిన వైపీఎల్ (ఎర్రన్నాయుడు ప్రీమియం లీగ్)- 9 విజేతగా ఫ్రెండ్స్-11 జట్టు నిలిచింది. కంచిలి మండలం శ్రీరాంపురం జట్టుపై గెలుపొందింది. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆదివారం ప్రారంభమైన డేఅండ్‌నైట్ మ్యాచ్ సోమవారం ఉదయంతో ముగిసింది. తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీరాంపురం జట్టు నిర్ణీత 8 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 55 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేపట్టిన ఫ్రెండ్స్-11 జట్టు 6.1 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. బెస్ట్ బ్యాట్స్‌మెన్‌గా ప్రదీప్‌రెడ్డి, ఉత్తమ బౌలర్‌గా సురేష్, ఉత్తమ క్రీడాకారుడిగా భార్గవ్ నిలిచారు. విజేతలకు తెదేపా నియోజకవర్గ కన్వీనర్ బగ్గు అర్చన బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైఎంసీఏ అధ్యక్షుడు గొద్దు చిట్టిబాబు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందిస్తున్న తెదేపా నియోజకవర్గ కన్వీనర్ బగ్గు అర్చన, నిర్వాహకులు

ఆలస్యం వద్దు.. త్వరితగతిన పరిష్కరించండి

వినతులు స్వీకరిస్తున్న డీఆర్వో లక్ష్మణమూర్తి, ఎస్డీసీ జయదేవి

కలెక్టరేట్(శ్రీకాకుళం), శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా మీకోసంలో వస్తున్న అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.వి.లక్ష్మణమూర్తి తెలిపారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన 'మీకోసం'లో ఎస్డీసీ జయదేవి, పద్మావతి తదితరులు 94 వినతులను స్వీకరించారు.

శ్రీకాకుళం సమీపంలోని పాతునివలస సర్వే నెంబరు 97లో 1లో ఆలయ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని వెంకటేశ్వర సేవాసమితి అధ్యక్షుడు నాగేశ్వరరావు తదితరులు తెలిపారు. స్థలాన్ని కేటాయిస్తే తిరుమల తిరుపతి దేవస్థానం ఆలయ నిర్మాణం చేపడుతుందన్నారు.

రిమ్స్ సెక్యూరిటీ, శానిటేషన్ గుత్తేదారు నుంచి జీవోల మేరకు వేతనం చెల్లించడం లేదని సెక్యూరిటీ గార్డులు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఏడాదికి 15 క్యాజువల్ లీవులు మంజూరు చేయాలని, 144 మంది గార్డులకు మూడు నెలల వేతనాలు చెల్లించాలని కోరారు.

పోలీస్ గ్రీవెన్స్‌లో..: పోలీస్ గ్రీవెన్సులో ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి 39 వినతులు స్వీకరించారు. పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని ఆయా పోలీసు స్టేషన్ల సిబ్బందికి ఆదేశించారు.

పైపులైన్ పనుల పరిశీలన

పనులపై చర్చిస్తున్న అధికారులు

హిరమండలం, న్యూస్‌టుడే: హిరమండలం ఎత్తిపోతల పథకం, ఉద్దానం మెగా రక్షిత నీటి పథకం పైప్‌లైన్ క్రాసింగ్ ప్రదేశాన్ని సోమవారం వంశధార ఎస్ఈ ఎస్.రామచంద్రరావు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఈ శంకర్‌బాబు పరిశీలించారు. గొట్టా బ్యారేజీ సెంటరు సమీపంలో ఎత్తిపోతల పథకం పంప్‌వెల్ నుంచి వంశధార రిజర్వాయర్‌లోకి నీరు నింపేందుకు పైప్‌లైన్ పనుల్ని వంశధార ఇంజనీర్లు చేపట్టారు. అడ్డంగా ఉద్దానం మెగా రక్షిత నీటి పథకం సరఫరా పైపులైన్ ఉండటంతో ఇబ్బందులు తలెత్తకుండా పనులు చేయడంపై చర్చించారు. పైపులైన్ మరమ్మతులకు గురైతే ఉద్దానం ప్రాంతంలో 800 గ్రామాలకు సమస్య తలెత్తుతుందని గ్రామీణ నీటి సరఫరా విభాగం ఎస్ఈ, డీఈఈ ఆశాలత పేర్కొన్నారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. వంశధార ఎస్ఈ మాట్లాడుతూ ఎత్తిపోతల పథకం నిర్మాణం 55 శాతం పూర్తయిందని.. విద్యుత్తు ఉపకేంద్రం ఏర్పాటైతే మిగతా పనులు ఊపందుకుంటాయని చెప్పారు.

వ్యర్థాలు పారిశుద్ధ్య సిబ్బందికి అందించండి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: కాలనీల్లో ప్రజలకు ఎదురవుతున్న సమస్యలు ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని నగరపాలక సంస్థ అధికారులను కమిషనర్ హెచ్.కూర్మారావు ఆదేశించారు. సోమవారం నగరంలోని జీటీ రోడ్డు, సూర్యమహల్ కూడలి, న్యూ కాలనీ ఇతర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. నగరంలోని మందుల దుకాణాల యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలని కోరారు. నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. రిజర్వు స్థలాలు, కాలువలు, రహదారులు ఆక్రమణలకు గురి కాకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలన్నారు.

వర్షాకాలంలో మొక్కజొన్న.. వేసవిలో కూరగాయలు

ఏపుగా పెరిగిన మొక్కజొన్న పంట

న్యూస్‌టుడే, సారవకోట

పంటల మార్పిడి విధానం అనుసరించి అధిక దిగుబడులు, ఆదాయం సాధిస్తున్నారు సారవకోట మండలం బొంతు గ్రామానికి చెందిన రైతు సురవరపు భాస్కరరావు. 90 సెంట్ల మెట్ట భూమిలో వర్షాకాలంలో మొక్కజొన్న, రబీ సీజన్‌లో టమాటా, బంతి, కాకర, వంగ, బీన్స్, గోరుచిక్కుడు, ముల్లంగి, క్యాబేజీ దుంపలు వంటి కూరగాయలు, కొత్తిమీర, తోటకూర వంటి ఆకుకూరలు వేస్తున్నారు.

● పొలం మధ్యలో ఉన్న వ్యవసాయ బావి నీరే వేసవి పంటకు ఆధారం. పొలానికి ఇరువైపులా రంగసాగరం కాలువలు ఉండటంతో బావిలో మార్చి నెలాఖరు వరకు నీరు సమృద్ధిగా ఉంటుంది. పొలాలను మెట్టగా దుక్కి చేసిన అనంతరం 5 నుంచి 10 సెంట్ల విస్తీర్ణం చుట్టూ గట్లు మాదిరిగా ఎత్తుచేసి పంటలు సాగు చేస్తారు. ఒక పంట వల్ల నష్టం జరిగినా మరో పంట వల్ల ఆదాయం వస్తుందన్న ఆలోచనతో పంట మార్పిడి విధానం పాటిస్తున్నారు.

'బావి వద్ద ఆయిల్ ఇంజిన్ ఏర్పాటు చేశాను. స్ప్రింక్లర్ గొట్టాలు వినియోగించి తడి అందిస్తాను. విత్తనాలు నరసన్నపేట, శ్రీకాకుళం, పాతపట్నంలో కొనుగోలు చేస్తాను. 90 సెంట్ల విస్తీర్ణంలో పంటల సాగు కోసం గొప్పు, ఎరువులు, పురుగు మందు, కలుపు ఏర్పాటుకు రూ.70 వేల వరకు ఖర్చవుతోంది. కుటుంబసభ్యుల సహకారంతో పంటలు పండిస్తున్నాను. ఖర్చులు మినహా ఏడాదికి రూ.1.25లక్షల నుంచి రూ.1.50లక్షల వరకు ఆదాయం వస్తుంది.' అని రైతు సురవరపు భాస్కరరావు తెలిపారు.

రైతేరాజు

రబీ పంటగా బీన్స్, కొత్తిమీర సాగు

● పొలాన్ని మెత్తగా దుక్కిచేసి, భూసారం పెంచి సాగు చేస్తే మంచి దిగుబడులు వస్తాయని పాతపట్నం ఉద్యానవన శాఖాధికారిణి మంగమ్మ తెలిపారు. పంట మార్పిడి విధానం తప్పనిసరిగా అనుసరించాలన్నారు. లేదంటే తెగుళ్లు, పురుగు ఉధృతి అధికంగా ఉంటుందన్నారు. కూరగాయలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం రాయితీ అందిస్తోందని, సూచనల కోసం 8106416360కు సంప్రదించాలన్నారు.

ఫోన్ కొట్టు.. సలహా పొందు
సాగులో చీడపీడల నివారణ, కొత్త వంగడాలు, ఇతర సమస్యలపై ఆమదాలవలస వ్యవసాయ పరిశోధనా స్థానం సేద్య విభాగం శాస్త్రవేత్త డాక్టర్ బి.జ్యోతిబసు 7382110225 చరవాణి నంబరును సంప్రదించగలరు

కర్బూజ పంటలో సస్యరక్షణ చర్యలు ఇలా..

జలుమూరు, న్యూస్‌టుడే: కర్బూజా సాగుకు మధుబాల, సుగర్‌బేబీ వంటి విత్తనాలు ఎంచుకోవాలి. పొలం మెత్తగా దుక్కిచేసి 15 సెంటీమీటర్లు ఎత్తుగా గట్టు వేయాలి. వాటికి అనుగుణంగా నీరు వెళ్లేలా పిల్లకాలువలు తీయాలి. మొక్కకు మొక్కకు 60 సెంటీమీటర్లు దూరం ఉండాలి. మొక్క నాటే ప్రాంతంలో 10 సెంటీమీటర్ల లోతు గొయ్యితీసి ఎకరాకు 2 టన్నుల పశువుల ఎరువు, 100 కిలోల యూరియా, 100 కిలోల సూపర్ పాస్ఫేట్, 80 కిలోల పొటాష్, పిప్పరోల్ గులికలు మిశ్రమం వేయాలి. మొక్క నాటిన తరువాత తగు మోతాదులో నీటి తడులు అందించాలి. కాయ నాణ్యత పెరిగేందుకు బోరాన్ ఒక లీటరు నీటికి 4 గ్రాముల చొప్పున నీటిలో కలిపి పిచికారీ చేయాలి. అలాగే రసం పీల్చేపురుగు నివారణకు ఎసిఫేట్ పౌడర్ ఒక గ్రాము, కార్బండైజమ్ పౌడర్ ఒక గ్రాము లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారీ చేయాలి. కాయ పాడవకుండా ప్లాస్టిక్ సీటు వేసే పద్ధతి చాలా మంచిదని ఉద్యాన శాఖ అధికారిణి కత్తిరి సునీత తెలిపారు.

మాకివలసలో పండిస్తున్న కర్బూజ

పక్షులకు నాణ్యమైన తిండి గింజలు వేయాలి

న్యూస్‌టుడే, జలుమూరు: రానున్నది వేసవి కాలం ఎండలు మండుతున్న వేళ పశు పక్ష్యాదులు వడదెబ్బ బారి నుంచి రక్షించుకోవాలని అచ్యుతాపురం పశువైద్యాధికారి ముద్దాడ దీప్తి తెలిపారు. పక్షులను సంరక్షిస్తున్న యజమానులు ఇంటి పరిసరాల్లో నీడనిచ్చే చెట్లు పెంచాలన్నారు. చెట్టు కొమ్మలకు, పక్షులు నివాసయోగ్యమైన ప్రదేశాల్లో తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలి. నాణ్యమైన తిండి గింజలు వేయాలి. పాడైపోయిన గింజలు వేస్తే ఎప్లోటాక్సోకోసిస్ వ్యాధి వచ్చి పక్షులు మరణించే ప్రమాదం ఉంది. బ్రోటాన్, లివోటస్, లివ్- 52 వంటి లివర్‌కి సంబంధించిన మందులు 100 పక్షులకు 10 మి.లీ మందు ఒక లీటరు నీటిలో కలిపి తాగిస్తే ఆరోగ్యంగా ఉంటాయని దీప్తి తెలిపారు.

జలుమూరులో చెట్టు నీడన సేదతీరుతున్న పావురాలు

పెసర సాగుకు అనుకూలమైన విత్తనాలు ఇవే

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే

యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు, విత్తనాల ఎంపిక, కలుపు, తెగుళ్ల నివారణ వంటి చర్యలు తీసుకుంటే అధిక దిగుబడులు సాధించొచ్చని కేవీకే సస్యపోషణ శాస్త్రవేత్త ఎస్.కిరణ్‌కుమార్ అన్నారు. రైతులు చరవాణిలో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

ప్రశ్న: వేసవిలో పెసర సాగు చేయాలని అనుకుంటున్నాం. అనుకూలమైన విత్తన రకాలను తెలపండి.
-జి.రామరాజు, అక్కురాడ

☛: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాల విశ్వవిద్యాలయం నుంచి విడుదలైన నూతన రకాలైన ఎల్‌జీజీ 630, 607, ఐపీఎం 2-14 అనుకూలంగా ఉంటాయి.

ప్రశ్న: నువ్వు విత్తనాలు చల్లి 25 రోజులు అవుతోంది. ఆకులకు రంధ్రాలు పడుతున్నాయి నివారణ చర్యలు చెప్పండి
- పి.చంద్రశేఖర్, చల్లబంద

☛: ఎసిఫేట్ అనే మందును ఎకరాకు 200 గ్రాములు చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి మొక్కలపై పిచికారీ చేసుకుంటే ఆకులపై రంధ్రాలు పడకుండా నివారించొచ్చు.

ప్రశ్న: చెరకు ముచ్చెలు నాటి 30 రోజులు అవుతోంది. పొలంలో తుంగ ఎక్కువగా ఉంది నివారణ ఎలా
– కె.వెంకటరమణ, ముబగాం

☛: చెరకు ముచ్చెలు నాటిన 30 రోజుల తరువాత తుంగ వంటి మొండి జాతి కలుపు నివారణకు హాలో సల్ఫ్యూరాన్ మిథైల్ అనే కలుపు మందును 40 గ్రాములు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేసుకుంటే తుంగ నివారించొచ్చు.

రైలు ఢీకొని వ్యక్తి దుర్మరణం

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం రోడ్డు రైల్వే స్టేషన్ సమీపంలో కుద్దిరాం రైలు గేటు వద్ద సోమవారం రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి(45) మృతి చెందినట్లు జీఆర్పీ ఎస్ఐ మధుసూదనరావు తెలిపారు. నీలం, తెలుపు రంగు గడుల చొక్కా, నలుపు రంగు ప్యాంటు ధరించి ఉన్నట్లు గుర్తించారు. మృతదేహాన్ని శ్రీకాకుళం సర్వజన ఆసుపత్రికి తరలించి, భద్రపరిచామని, దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	150	255	275

చికిత్స పొందుతూ యువకుడి మృతి

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: జోడూరు గ్రామానికి చెందిన టి.భార్గవ్ (20) రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. బంధువులు, స్థానికులు తెలిపిన వివరాలు మేరకు.. ఆదివారం మహా శివరాత్రి సందర్భంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమానికి పేపర్ ప్లేట్లు తెచ్చేందుకు ద్విచక్ర వాహనంపై వెళ్లి తిరిగి వస్తుండగా జోడూరు సమీపంలో వాహనం అదుపు తప్పింది. చెట్టుకు బలంగా ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుడిని టెక్కలి ఆసుపత్రికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కన్నుమూశారు.

భార్గవ్ (పాత చిత్రం)

పోక్సో కేసులో నిందితుడికి జైలు

శ్రీకాకుళం నేరవార్తా విభాగం, న్యూస్‌టుడే: మందస పోలీసు స్టేషన్ పరిధిలోని జిల్లుండ గ్రామానికి చెందిన కొర్రాయి తిరుపతికి పోక్సో కేసులో ఏడాది జైలుతోపాటు రూ.500 జరిమానా విధిస్తూ శ్రీకాకుళం పోక్సో న్యాయస్థానం న్యాయమూర్తి ఎన్. సునీత తీర్పు వెలువరించారు. తన కుమార్తెను మానసికంగా వేధిస్తున్నాడని 2019 డిసెంబరు 30న ఓ వ్యక్తి మందస పోలీసులకు ఫిర్యాదు చేశారు. నేరం రుజువు కావడంతో తీర్పు ఇచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా నెలరోజుల జైలు శిక్ష అనుభవించాలని పేర్కొన్నారు.

స్పందిస్తున్న దాతలు

వజ్రపుకొత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: వజ్రపుకొత్తూరు మండలంలోని కొండవూరుకు చెందిన మూడేళ్ల చిన్నారి భువన్, నాన్నమ్మ తులసమ్మ విద్యుత్తు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన విషయం తెలిసిందే. తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వీరిపై 'ఈనాడు'లో వచ్చిన 'కన్నపేగుకు కష్టం.. కోరుతోంది సాయం..!' కథనానికి దాతలు స్పందిస్తున్నారు. స్థానిక యువత, ఉపాధ్యాయుడు మహేశ్వరరావు చొరవతో తోటి ఉపాధ్యాయ మిత్రులు, స్నేహితుల సహకారంతో రూ.1.33 లక్షలు సేకరించారు. సోమవారం ఆసుపత్రికి వెళ్లి బాధితులను కలిసి బాధితుల బ్యాంకు ఖాతాలో నగదును జమ చేశారు.

బాలుడి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న ఉపాధ్యాయుడు మహేశ్వరరావు

ఆంధ్ర విశ్వవిద్యాలయం అధ్యయన కేంద్రాన్ని కొనసాగించండి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఉన్న ఆంధ్ర విశ్వవిద్యాలయ అధ్యయన కేంద్రాన్ని యథావిధిగా కొనసాగించాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ప్రతినిధులు కోరారు. ఎమ్మెల్యే గొండు శంకర్‌కు సోమవారం శ్రీకాకుళం నియోజకవర్గ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఎస్ఎఫ్ఐ మాజీ కార్యదర్శి రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆంధ్రవిశ్వవిద్యాలయానికి 8 అధ్యయన కేంద్రాలు ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని ఎక్కడ నుంచైనా విద్యార్థులు వచ్చి దూరవిద్య ద్వారా చదువుకునేందుకు ఇబ్బందులు లేకుండా కేంద్రాలు కొనసాగించాలన్నారు.

ఎమ్మెల్యే గొండు శంకర్‌కు వినతినిస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

సందడిగా జిల్లా స్థాయి బలప్రదర్శన పోటీలు

సంతబొమ్మాళి మండలం శ్రీకృష్ణాపురంలో జిల్లా స్థాయి బలప్రదర్శన పోటీలు ఉత్సాహంగా జరిగాయి. పురుషుల విభాగంలో ఆవల గోవిందరావు, ముద్దార తరుణ్, మహిళా విభాగంలో దోబ హేమశ్రీ, తలాడ కావ్య గెలుపొందారు. తీత సంగిడి, ఇదుపు సంగిడి, ఉలవల బస్తా ఎత్తే పోటీల్లో ఆవల గోవిందరావు, గేదెల సత్యనారాయణ ప్రతిభ చూపారు. విజేతలకు జ్ఞాపికలతో పాటు నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో బి.రమణమ్మ, రెడ్డి అప్పన్న, వి.లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, సంతబొమ్మాళి

ది జిల్లా కేంద్ర సహకార బ్యాంకు లిమిటెడ్.,
నెం: ఎమ్ 210, శ్రీకాకుళం, దండివీధి, శ్రీకాకుళం-532001
DCCB SRIKAKULAM 90th Anniversary DCCB
ఆర్‌సినెం:5/ఎస్టాబ్లిష్‌మెంట్/జిబి/2025-26/ఎ తే: 16.02.2026ది

బ్యాంకు 89వ ద్వితీయ వార్షిక మహాజన సభ నోటీసు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘముల చట్టం సెక్షన్ 32(1) అనుసరించి గౌరవ మహాజన సభ సభ్యులందరికీ తెలియజేయునది ఏమనగా బ్యాంకు యొక్క 89వ ద్వితీయ వార్షిక మహాజన సభ తే.17.03.2026 ది మంగళవారం ఉదయం 11.00 గంటలకు బ్యాంకు కేంద్ర కార్యాలయం, దండివీధి నందు జరుపుటకు నిర్ణయించబడినది.
కావున గౌరవ మహాజన సభ్యులందరు మహాజన సభకు తప్పక హాజరు కావలసినదిగా కోరడమైనది.

శ్రీకాకుళం తే.16.02.2026ది	డి సత్యనారాయణ ముఖ్యకార్యనిర్వాహణాధికారి సెల్: 9160018939	సం/- శివాల సూర్యనారాయణ పర్సన్-ఇన్-చార్జ్

గమనిక: మహాజన సభకు సంఘ అధ్యక్షులు లేదా ఛైర్‌పర్సన్‌లు మాత్రమే హాజరుగుటకు అర్హులు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం.

రిజిస్టర్డ్ పోస్ట్ ఎకనాలెడ్జ్‌మెంట్‌తో సహా తేది : 12.02.2026

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

వ.నెం.	ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు
1.	కొయ్యాన సాయికృష్ణ S/O అసిరి నాయుడు కొయ్యాన, డో.నెం.27-9-9/3, గురునాధరావు కాలనీ, శ్రీనగర్ పెట్రోల్ బంక్ దగ్గర, గాజువాక, విశాఖపట్నం, పిన్ : 530026.
2.	అసిరి నాయుడు కొయ్యాన, S/O కొయ్యాన అప్పలనాయుడు, డో.నెం.27-9-9/3, గురునాధరావు కాలనీ, గాజువాక, విశాఖపట్నం, పిన్ : 530026, ఫోన్ : 8367748986
3.	లక్ష్మణరావు రెల్ల, S/O నీలయ్య, డో.నెం. నెం 1-90ఎ, మెయిన్‌వీధి, కొండవలస గ్రామం, శ్రీకాకుళం, పిన్ 532190, ఫోన్ : 8367684050

సర్/మేడమ్,
విషయం : 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయి పడిన మొత్తాలను వసూలు చేయుటకు కొయ్యాన సాయికృష్ణ (ఋణగ్రహీత) గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.
సూచిక : ఋణ ఒప్పందం నెం. SRKLMTF2205310001
*****

1. మేము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది), ఎన్.సి.ఎల్.టి, చెన్నై, తేది: 09-11-2022, సి.పి. నెం. 69-76 ఆఫ్ 2002 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తరువాత (30.11.2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం క్రింద తదనంతరం, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన "పేరు మార్పుకు అనుగుణంగా ఇన్ కార్పొరేషన్ సర్టిఫికేట్" ప్రకారం అమలులోకి వచ్చేలా మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది. మా రిజిస్టర్డ్ కార్యాలయం శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్ 2), భవనం నెం.క్యూ2, అరం క్యూ పార్క్ జనరల్ 4/1, టి.టి.సి, థానే బేలాపూర్ రోడ్, ఘనోసిలి, నవీ ముంబై-400710, మరియు బ్రాంచి ఆఫీస్: ఉమెన్స్ కాలేజి రోడ్, శ్రీకాకుళం-II క్రింది నోటీసును జారీ చేస్తున్నారు.
2. సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద తేది.19-02-2025 న జారీ చేసిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న తేది. 18-11-2024 నాటికి బకాయి రూ.41,20,622/- (రూ. నలభై ఒక లక్ష ఇరవై వేల అరు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) తో పాటు ఇటీవల వడ్డీ /ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను తేది. 19-02-2025 న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకొనిరి. మరియు చట్టంలోని సెక్షన్ 14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో తేది. 08-01-2026 న భౌతిక స్వాధీనం కూడా చేసుకొనిరి.
3. సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఈ-వేలం ద్వారా. ఈ నోటీసు ప్రచురించిన తేది, ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఈ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఈ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఈ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.
4. అందువల్ల అమ్మకం ప్రకటన ప్రచురణ తేది లోగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ భరించిన తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి ఉన్న బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో, చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన విధంగా ఆస్తి అమ్మకానికి తదుపరి చర్య చేపట్టబడదు మరియు మీ ఆస్తిని మీరు విడిపించుకోనవచ్చును.
నోటీసు తేదీ నుండి 30 (ముప్పై) రోజులలో పైన పేర్కొన్న చట్టబద్ధమైన వ్యవధిలోపు మీరు మొత్తం బకాయిలనుచెల్లించడంలో విఫలమైతే లేదా నిర్లక్ష్యం చేస్తే, పైన పేర్కొన్న ఋణసౌకర్యానికి సంబంధించి మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ చెల్లించాల్సిన బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని కింద సంతకం చేసిన వ్యక్తికీ విక్రయించడం తప్ప వేరే మార్గం ఉండదని దయచేసి గమనించండి.
ఈ ఉద్దేశిత అమ్మకపు నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్),2002లోని రూల్ 8(6)కి అనుగుణంగా జారీ చేస్తున్నారు. మా ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు మరియు పరిష్కారాలకు భంగం కలగకుండా ఈ నోటీసు మీకు జారీ చేయబడింది.

అనుబంధం-II
డాక్యుమెంట్ ప్రకారం గల స్థిరాస్తుల వివరణ
ఐటమ్ నెం.01: (డాక్యుమెంట్ నెం.704/2022 ప్రకారంగల ఉన్న ఆస్తి) : శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస ఉపజిల్లా, ఆమదాలవలస మండలం, కె.మునగవలస గ్రామం పంచాయతీ మరియు మునగవలస రెవెన్యూ గ్రామ లెక్క దాఖలాలోగల సర్వే నెం.60/9, 10, 11 మరియు 15 పరిధిలోని మొత్తం విస్తీర్ణం : 3968.8 చ॥గ॥ల స్థలంలో తూర్పు నుండి పడమర వరకు 100 అడుగులు లేదా 30.5 చ.మీ.లు ఉత్తరం నుండి దక్షిణంనకు 26 అడుగులు లేదా 7.93 చ॥మీటర్లు మొత్తం విస్తీర్ణం 288.88 చ.గ. గజాలు లేదా 242.66 చ॥మీ॥ గల ఖాళీ స్థలం యొక్క మీటర్లు సరిహద్దులు : తూర్పు: కొయ్యాన సాయికృష్ణ గారు కొనుగోలు చేసిన ఆస్తి, దక్షిణం: లావేటి బాలకృష్ణ గారికి చెందిన ఖాళీ స్థలం, పడమర: అలికాం-బత్తిలి రోడ్డు, ఉత్తరం: కూసుమంచి తిరుపతిరావుకు చెందిన మెట్టు భూమి.
ఐటమ్ నెం.02: (డాక్యుమెంట్ నెం.703/2022 ప్రకారంగల ఉన్న ఆస్తి) శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస ఉపజిల్లా, ఆమదాలవలస మండలం, కె.మునగవలస గ్రామం పంచాయతీ మరియు మునగవలస రెవెన్యూ గ్రామ లెక్క దాఖలాలోగల సర్వే నెం.60/9, 10, 11 మరియు 15 పరిధిలోని మొత్తం విస్తీర్ణం : 3968.8 చ॥గ॥ల స్థలంలో 579.11చ॥ గ॥ స్థలంకు ఉత్తరం నుండి తూర్పుమీదుగా 100 అడుగులు లేదా 30.5 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం మధ్యలో 53 అడుగులు లేదా 16.16 మీ॥, ఉత్తరం నుండి దక్షిణం నకు మధ్యలో 51.3 అడుగులు లేదా 15.64 మీ॥, ఉత్తరం నుండి దక్షిణంనకు పడమరమీదుగా 51 అడుగులు లేదా 15.60 మీ॥ కొలతలు గల ఆస్థికి సరిహద్దులు : తూర్పు: అమ్మినవారి మిగిలిన స్థలం, దక్షిణం: కొయ్యాన సాయిక్రిష్ణగారికి చెందిన స్థలం, పడమర: కొయ్యాన సాయిక్రిష్ణ గారికి చెందిన కొంత ఆస్థి మరియు లావేటి బాలకృష్ణగారికి చెందిన కొంత ఆస్థి, ఉత్తరం: కూసుమంచి తిరుపతిరావుకు చెందిన మెట్టు భూమి.
స్థలం : శ్రీకాకుళం. తేది : 12.02.2026 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

EENADU Classifieds

JOBS
ఉద్యోగావకాశాలు. అందరు రిటైర్డ్ ఉద్యోగులకు, గృహిణులకు, నిరుద్యోగులకు, ఉద్యోగావకాశాలు కల్పించబడును. గృహిణులకు ఇంటి వద్ద ఉండి పనిచేయు సౌకర్యము కలదు. ఆదాయము నెలకు లక్ష నుండి 2 లక్షల వరకు. ఇంటర్వ్యూ: 16, 17, 18 తేదీలలో- ఫిబ్రవరి. Con:9959083267

DRIVERS
హైదరాబాద్ టూర్స్ & ట్రావెల్స్‌లో టూరిస్టు బస్సులకు పనిచేయుటకు హెవీ డ్రైవర్స్, క్లీనర్స్ & ఆఫీస్ బాయ్స్ కావలెను డ్రైవర్‌కి జీతం 14000, బేటా వేరుగా మీరు తిరిగిన బస్సు ప్రకారం ఇస్తారు. ఫ్రీగా రూమ్ సదుపాయం ✆ 7780228329, 9985313972.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారులు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

(c) eenadu

మొక్కలు కావు.. తీర ప్రాంత కవచాలు!

ఇక్కడ విస్తారంగా కనిపిస్తున్నవి తీరప్రాంత కవచాలు. కనుచూపు మేర వంద ఎకరాల్లో దట్టంగా పెరిగిన ఈ మడ అడవులు వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవు సముద్ర తీరంలో ఉప్పుటేరు ప్రవాహానికి పల్లిపూరు రూరాది కూడలి పరిసర ప్రాంతంలో ఉన్నాయి. మంచిలి క్పేట, హుకుంపేట, పూడిలంక, పల్లిపూరు గ్రామాలను ఆనుకొని మడ అడవి జాతి (అవి సెన్నియా జెర్మినన్స్) మొక్కలు ఏపుగా విస్తరించి ఉన్నాయి. ఇవి ఎక్కువగా మంచి, ఉప్పు నీరు కలిసే బురద నేలల్లో వ్యాప్తి చెందుతాయి. వీటి దృఢమైన వేర్లు సముద్రంలో సంభవించే ఆటుపోట్లతో ఉప్పుటేరులో నేలకోత ధృత్తిని తగ్గిస్తూ ఆయా ప్రాంతాలు, పంట పొలాలు, దారులు కోతకు గురి కాకుండా రక్షణ కవచంగా నిలుస్తాయి. సముద్ర జాతులు, పక్షులు, ఇతర వన్యప్రాణులకు నర్సరీలు, ఆవాసాలుగా ఏర్పడి జీవ వైవిధ్యాన్ని కాపాడుతుండటం విశేషం. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

తెరపై చిత్రాలు

పలాసలో.. ఎస్వీ మ్యాక్స్: మన శంకర వరప్రసాద్‌గారు, హరికంకర్: పంకి ఇచ్ఛాపురంలో.. మణికంఠ ఎల్ మ్యాక్స్: పంకి, పూర్ణ: మన శంకర వరప్రసాద్‌గారు సోంపేటలో.. ఎస్ఎన్ మ్యాక్స్: మన శంకర వరప్రసాద్‌గారు, శివ: పంకి మందసలో.. మహేంద్ర: పాంచాలి – న్యూస్‌టుడే, పలాస, ఇచ్ఛాపురం, సోంపేట, మందస

దయచేసి వినండి.. ఇలా దాటకండి

సులభంగా ప్లాట్‌ఫాంలను దాటేందుకు కొందరు ప్రమాదకరమైన దారిలో రాకపోకలు సాగిస్తున్నారు. ఇచ్ఛాపురం రైలునిలయంలో ప్లాట్‌ఫాంలు దాటేందుకు పాదచార వంతెన ఉంది. కాస్త ఓపిక వహించి, అడుగులేస్తే సురక్షితంగా గమ్యం చేరొచ్చు. కానీ కొందరు ప్రమాదకరంగా పట్టాలపై నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. ఇచ్ఛాపురం రైలునిలయానికి ఇరువైపులా మలుపులు ఉన్నాయి. అవి దాటితే తప్ప రైలు కనిపించదు. అయినా ఇలా చేయడంపై పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై పలాస రైల్వే పోలీసు సిబ్బంది జీవన్ స్పందిస్తూ, తాము గమనించినప్పుడు కౌన్సెలింగ్ చేస్తున్నాం, తమ ప్రాణాలతోపాటు కుటుంబ పరిస్థితి ఆలోచిస్తే, ఇలా తప్పులు చేయరని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

డోలోత్సవానికి కేంద్రమంత్రికి ఆహ్వానం

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: కవిటి మండలం బెజ్జిపుట్టుగలో వెలసిన చక్రపెరుమాళ్ స్వామి ఆలయంలో ఈ నెల 18 నుంచి మార్చి 2 వరకు డోలోత్సవం నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడిని ఆలయ ధర్మకర్తలు, గ్రామపెద్దలు సోమవారం శ్రీకాకుళంలోని ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. మంత్రి మాట్లాడుతూ ఉద్దాన ప్రాంత ఆరాధ్యదైవం పురాతన వైష్ణవ క్షేత్రం చక్ర పెరుమాళ్ స్వామి ఆలయం తనకు ఎప్పుడూ ప్రత్యేకమైనదని, తప్పకుండా వచ్చి స్వామివారి ఆశీస్సులు తీసుకుంటానన్నారు. ధర్మకర్తలు పొందర కృష్ణారావు, బార్ల జగన్నాధం, బార్ల చిన్నబాబు, గార రాజు, అజయ్ పాల్గొన్నారు.

కేంద్రమంత్రికి ఆహ్వాన పత్రం అందజేస్తున్న బెజ్జిపుట్టుగ గ్రామస్థులు

అద్దె భవనాల్లో.. ఇంకెన్నాళ్లో..!

– న్యూస్‌టుడే, కాశీబుగ్గ

పలాస-కాశీబుగ్గ పట్టణాల్లోని పలు ప్రభుత్వ కార్యాలయాలు ఏళ్ల తరబడి అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. మొత్తంగా నెలకు రూ.లక్షల్లో అద్దె చెల్లిస్తున్న పరిస్థితి. డివిజన్ కేంద్రం మంజూరై నాలుగేళ్లు కావస్తోంది. మరో వైపు ప్రభుత్వానికి ఆదాయం చేకూర్చే పలు శాఖలకు చెందిన కార్యాలయాలు సైతం అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి. దశాబ్దాలు గడిచినా సొంత గూడుకు నోచుకోని దుస్థితి.

నెలకు రూ.లక్షల్లో చెల్లింపు

కాశీబుగ్గ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నిర్వహిస్తున్న భవనం

✦ ప్రభుత్వానికి అధిక ఆదాయం వచ్చే రాష్ట్ర పన్నుల శాఖ సహాయ కమిషనర్ కార్యాలయం సుమారు 38 ఏళ్లుగా, ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం 25 ఏళ్లుగా, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం 40 ఏళ్లుగా అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి.

✦ ఈ కార్యాలయాలకు సొంత భవనాలు కోసం గతంలో స్థలాలు కేటాయించినప్పటికీ నిర్మాణాలు చేపట్టని దుస్థితి నెలకొంది. ఎక్సైజ్ కార్యాలయానికి నెలకు రూ.11వేలు అద్దె చెల్లిస్తున్నామని సీఐ మల్లికార్జునరావు పేర్కొన్నారు. భవన నిర్మాణానికి సంబంధించి స్థలం కోసం ఇటీవల రెవెన్యూ అధికారులను సంప్రదించామని స్పష్టత రావాల్సి ఉందని సబ్ రిజిస్ట్రార్ శ్యామల తెలిపారు.

ఇదీ సంగతి..

కాశీబుగ్గలో రాష్ట్ర పన్నుల సహాయ కమిషనర్, ఎక్సైజ్ సర్కిల్, సబ్ రిజిస్ట్రార్, మత్స్య, ఇంధన శకట తనిఖీ (ఎంవీఐ), ఎక్సైజ్ సహాయ పర్యవేక్షకుడు, తూనికలు-కొలతలు, సహాయ కార్మిక శాఖాధికారి, గృహ నిర్మాణ డివిజన్ ఇంజినీర్ తదితర శాఖలకు చెందిన కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. బాలసదన్, పలాసలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు సైతం ఈ పద్ధతిలోనే కొనసాగుతున్నాయి.

భక్తిశ్రద్ధలతో లింగోద్భవ ఘట్టం

మహాశివరాత్రి పర్వదిన వేడుకల్లో ప్రధానమైన లింగోద్భవ ఘట్టాన్ని అన్ని శివాలయాల్లో ఆదివారం అర్ధరాత్రి నిర్వహించారు. ఆయా ప్రాంత భక్తుల ఆలయాల్లో అఖండ జ్యోతులు వెలిగించి, శివనామస్మరణ చేశారు. రాత్రి 12 గంటలు తరువాత సుమారు గంటన్నరపాటు వేదమంత్రాల నడుమ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రత్యేకంగా అభిషేకాలు చేశారు. స్వేచ్ఛావతి ఆలయ ప్రాంగణంలోని నవ ఉప ఆలయాల్లో ఒకటైన భ్రమరాంబికా సమేత మల్లికార్జునస్వామికి శాస్త్రోక్తంగా ఘట్టం నిర్వహించారు. శివలింగ ప్రతిరూపాలకు చతుర్వేద, సోమవారం సందర్భంగా ఉదయం కూడా అభిషేకాలు చేపట్టారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఆకట్టుకున్న నాట్య ప్రదర్శన

ఎంఎస్‌పల్లి రామలింగేశ్వర ఆలయ ప్రాంగణంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఇచ్ఛాపురం కళాకారుల నాట్య ప్రదర్శన చూపరులను ఆకట్టుకుంది. ఆదివారం రాత్రి 10 గంటలకు ప్రారంభించి సోమవారం ఉదయం 2 గంటల వరకు నిర్విరామంగా ప్రదర్శనలు కొనసాగించారు. ఈ సందర్భంగా శివతాండవం, కదిలింది కైలాస శిఖరం, ఆనందతాండవం, శివశివ శంకర దశావ తారములు, నవదుర్గ ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. – న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

పరిసరాలిలా.. నీరు పట్టేదెలా?

హంసరాలి పంచాయతీ టుబ్బూరులోని తాగునీటి బోరు ఇది. చప్టా (ప్లాట్‌ఫాం) లేక నీరు నిలిచిపోయి నాచుపట్టి పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. దీంతో అక్కడ నీరు పట్టేందుకు అసౌకర్యంగా ఉందని స్థానిక మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సర్పంచి జగదీష్‌ను వివరణ కోరగా సిమెంటు ప్లాట్‌ఫాం నిర్మించి, నీరు పట్టేందుకు ఇబ్బందులు లేకుడా చర్యలు చేపడతామని సర్పంచి జగదీష్ తెలిపారు. – న్యూస్‌టుడే, మందస

కాలువ ధ్వంసం.. అయినా నిర్మించం

ఇచ్ఛాపురం ఏఎస్‌పేట కాలనీలో ఏనాడో నిర్మించిన కాలువలు ధ్వంసమయ్యాయి. నాడు ఏర్పాటు చేసిన పలకలూ శిథిలమయ్యాయి. వీటిని పుర పాలకులు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు వాపోతున్నారు. పూర్తిస్థాయిలో కాలువలు, కల్వర్టుల నిర్మాణం చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై పుర కమిషనర్ రమేష్ స్పందిస్తూ ఇప్పటికే కాలనీలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, ఇదీ పరిశీలించి, పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ముళ్ల కంపలు.. వాహనదారులకు తిప్పలు

కొళిగాం నుంచి అరకభద్ర వెళ్లేందుకు ప్రధాన రహదారిపై ముళ్ల పొదలు వేశారు. దీంతో అటుగా వెళ్లే వాహనదారులతోపాటు విద్యార్థులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ముళ్ల పొదలు రోడ్డుకు అడ్డంగా వేయడంతో ఆ ప్రాంతం ప్రమాదకరంగా మారింది. అధికారులు స్పందించి పొదలు తొలగించాలని వాహనదారులు కోరుతున్నారు. దీనిపై ఏవో కె.రామారావును వివరణ కోరగా పరిశీలించి, సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

శిథిలం.. భయం భయం

సీ హెచ్.కపాసుకుద్ది లోని మంచి నీటి ట్యాంకు శిథిలమైంది. ఇప్పటికే స్లాబు పెచ్చులూడి కింద పడుతున్నాయి. ట్యాంకు స్తంభాలు కూడా అధ్వానంగా ఉన్నాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని స్థానికులు భయపడుతున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బి.వంశీని వివరణ కోరగా మరమ్మతులకు ప్రతిపాదనలు పంపించామని, నిధులు రాగానే పనులు చేపడతామని తెలిపారు.

– న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 8008574279 9063144707

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

సమస్య: ఇచ్ఛాపురం పుర పరిధి కార్జీవీధి కూడలిలో కుళాయినీటి వాల్వ్ గుంత ప్రమాదకరంగా ఉంది. **- వి.ఎస్.ప్రకాశరావు, ఇచ్ఛాపురం** **సమాధానం:** మంచినీటి పథకం నిర్వహణకు గతంలో ఏర్పాటు చేశారు. కొత్త పథకం అమలుతో ఈ సమస్య ఉండదు. **- ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం** – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

సమస్య: లాలాపేట పెద్దవీధి రోడ్డు మధ్యలో ఉన్న కాలువపై పలకలు సరిగా లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. **- సి.నాగేశ్వర్, ఇచ్ఛాపురం** **సమాధానం:** పరిశీలించి, అవసరమైన చర్యలు తీసుకుంటాం. **- ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం** – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఏళ్ల కష్టాలకు చెల్లు బీటీ

– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం, పలాస

వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామీణ రహదారులు కనీస అభివృద్ధికి నోచుకోలేదు. కంకర తేలి, గుంతలు పడిన రోడ్లను పట్టించుకున్న వారే కరవయ్యారు. గోతుల్లో తట్టెడు మట్టి పోసిన దాఖలాలు లేవు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వాటి గతి మారుతోంది. పలాస నియోజకవర్గంలో ఎమ్మెల్యే గౌతు శిరీష చొరవతో గ్రామీణ రోడ్లు గాడిన పడుతున్నాయి. దశాబ్దాలుగా కనీస అభివృద్ధికి నోచుకోని దారులు ఇప్పుడు ఎన్ఆర్ఈజీఎస్‌లో పక్కా బీటీ రోడ్లుగా మారుతున్నాయి. దీంతో ఇన్నాళ్లూ పడుతూ లేస్తూ రాకపోకలు సాగించిన వాహనదారులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వేగంగా రహదారుల నిర్మాణం

కేఆర్‌పేట రోడ్డు-రెయ్యిపాడు మధ్య పూర్తయిన బీటీ రోడ్డు నిర్మాణం

ఇదీ పరిస్థితి

★ వజ్రపుకొత్తూరు మండలం కేఆర్‌పేట బీటీ రోడ్డు నుంచి రెయ్యిపాడు మధ్య ఉన్న మట్టి రోడ్డు అధ్వానంగా తయారైంది. ప్రస్తుతం ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.50 లక్షలు మంజూరు కావడంతో ఇటీవలే బీటీ నిర్మాణం పూర్తయింది. ★ యూఆర్‌కేపురం రోడ్డు నుంచి సైనూరు మధ్య రూ.25 లక్షలతో బీటీ రోడ్డు నిర్మించారు. ★ ఎన్‌పీ రోడ్డు నుంచి ఉ.రాయపాడు వరకు రూ.కోటితో బీటీ రోడ్డు నిర్మాణం ఇటీవలే పూర్తయింది. ★ పలాస మండలం కొబ్బరి చెట్లూరు రైల్వేగేటు నుంచి సున్నాదేవి వరకు రూ.75 లక్షలతో బీటీ రోడ్డును అభివృద్ధి చేశారు. ★ మందస మండలం ఉమాగిరి నుంచి భైరిసారంగిపురం వరకు రూ.90 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం పూర్తవడంతో నియోజకవర్గ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధి బాట పయనం

పలాస నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంత రహదారులు కూటమి ప్రభుత్వంలో వృద్ధి చెందుతున్నాయి. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా అత్యంత ఇబ్బందికరంగా ఉన్న రహదారులను గుర్తించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి మెరుగుపరుస్తున్నాం. రానున్న రోజుల్లో మిగిలి ఉన్న దారులను అభివృద్ధి పరిచి రాకపోకలకు అంతరాయం తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకుంటాం.

– రవిబాబు, డీఈఈ, పంచాయతీరాజ్ శాఖ ప్రాజెక్టు, పలాస

మంజూరైన రహదారుల వివరాలు

మండలం	మంజూరు	నిధులు (రూ.కోట్లలో)	పనులు పూర్తయినవి	జరుగుతున్నవి
పలాస	10	60.589	3	7
వజ్రపుకొత్తూరు	8	56.6145	4	2

స్వశక్తితో ఎదిగి.. ఆదర్శంగా నిలిచి

మహిళా సంఘాల రుణాలతో ఆర్థికంగా నిలదొక్కుకుంటున్న నారీమణులు

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ఇంటికే పరిమితం కాకుండా కొందరు మహిళలు స్వశక్తితో ముందుకు సాగుతూ, కుటుంబానికి తమ వంతు భరోసా కల్పించి ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. గ్రామ మహిళా సమాఖ్య నుంచి రుణాలు తీసుకొని చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ తద్వారా ఉపాధి పొంది ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు.

✦ ఇచ్ఛాపురం మండలంలో ఈదుపురం, అరకభద్ర, లొద్దపుట్టి, మండపల్లి, బూర్జపాడు, బిర్లంగి తదితర ప్రాంతాలకు చెందిన మహిళా సంఘ సభ్యులు గ్రూపులుగా ఏర్పడి వ్యాపార కార్యకలాపాలు సాగిస్తూ కుటుంబ సభ్యుల అవసరాలు తీర్చుతూ, వారికి చేదోడు వాదోడుగా ఉంటున్నారు.

కుటుంబానికి ఆసరా

అగరబత్తీలు తయారీ చేస్తున్న ఊర్వశి

అరకభద్ర గ్రామానికి చెందిన తెలగ ఊర్వశి శ్రీ వినాయక సహాయక సంఘంలో సభ్యురాలు. ఇంటి వద్దనే చిన్న వ్యాపారం చేసేవారు. ఆ సంపాదన సరిపోకపోవడంతో సంఘంలో పొదుపు రుణం రూ.లక్ష తీసుకొని చిరు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ఒక పక్క అగరబత్తీలు తయారీ చేస్తూ మరో పక్క పాన్‌షాపు నడుపుతున్నారు. అగరబత్తీలు గ్రామంలోనే కాకుండా కవిటి, సోంపేట, పలాస, శ్రీకాకుళం మండలాలతోపాటు ఒడిశాలోని జయంత్‌పూర్, పాత్రపుర్, సమాంతపల్లి తదితర ప్రాంతాలకు విక్రయిస్తూ నెలకు రూ.20 వేలు వరకు సంపాదిస్తున్నారు. కుటుంబ అవసరాలు తీర్చుతూ.. బ్యాంకు రుణం, వాయిదాలు చెల్లిస్తున్నామని ఆమె తెలిపారు.

తోడుగా నిలుస్తూ..

అల్లిక పని చేస్తున్న తేజ

లొద్దపుట్టికి చెందిన పైల తేజ భూమాత స్వయం సహాయక సంఘంలో సభ్యురాలు. రూ.50వేలు రుణం తీసుకుని ఇంటి వద్దనే మగ్గంతోపాటు బ్యూటీపార్లర్ నడుపుతున్నారు. కమలాయిపుట్టుగ, గుడ్డిభద్ర, బెలగాం, ఇచ్ఛాపురం తదితర ప్రాంతాల నుంచి మగ్గం పనులు చేయించుకునేందుకు ఇక్కడ వస్తారు. నెలకు సుమారు రూ.20వేలు పైనే ఆదాయం వస్తోంది. దీంతో బ్యాంకుకు వాయిదాలు చెల్లిస్తూ, కుటుంబానికి తోడుగా నిలుస్తున్నారు.

ఆర్థికంగా స్థిరపడుతూ

చిప్స్ తయారు చేస్తున్న రహిణి

ఈదుపురానికి చెందిన దుక్క రహిణి మహిళా గ్రూపులో సభ్యురాలు. వ్యవసాయ కూలీగా ఉంటూ కుటుంబాన్ని పోషించేవారు. కూలీ గిట్టుబాటు కాకపోవడంతో రూ.లక్ష రుణం తీసుకుని ఇంటి వద్దనే చిప్స్ తయారీ ప్రారంభించారు. దీనిపై నెలకు రూ.15 వేలు ఆర్జిస్తున్నారు. సంఘాలు అందిస్తున్న రుణాలు సద్వినియోగం చేసుకుంటే ఆర్థికంగా స్థిరపడొచ్చని ఆమె అంటున్నారు.

అందరినీ ప్రోత్సహిస్తున్నాం

గ్రామాల్లో ఆర్థికంగా ఎదగాలనుకుంటున్న మహిళలకు సంఘాలు, బ్యాంకుల ద్వారా రుణాలు అందించి వారిని ప్రోత్సహిస్తున్నాం. ఇచ్ఛాపురం మండలంలో సుమారు 2 వేల మందికి వ్యక్తిగత రుణాలు అందించి ఆర్థికంగా ఎదిగేందుకు సహకరిస్తున్నాం.

– ఎస్.ప్రసాదరావు, ఏపీఎం, ఇచ్ఛాపురం

కవిటిలో ఉచిత కంప్యూటర్ శిక్షణ

కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో దాసరి బుజ్జి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇచ్ఛాపురంలో రెండు విడతలుగా ఉచిత శిక్షణ నిర్వహించారు. మూడో విడత మార్చి 1 నుంచి కవిటిలో ప్రారంభిస్తున్నట్లు జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి రాజు తెలిపారు. ఈ మేరకు సోమవారం శిక్షణ కార్యక్రమ కరపత్రాలు కవిటిలో ఆవిష్కరించారు. నమోదు ప్రక్రియ ప్రారంభమైందని, గ్రామీణ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజు

విశాఖ రైల్వే జోన్‌లో కలపండి

సోంపేట, కంచిలి, కవిటి గ్రామీణం, ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం నుంచి పలాస వరకు ఉన్న రైల్వేస్టేషన్లను విశాఖ రైల్వే జోన్‌లో కలిపి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని జెడ్ఆర్‌యూసీసీ సభ్యుడు శ్రీనివాస రాలో కోరారు. ఆయన సోమవారం కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుకు వినతిపత్రం పంపిస్తూ ఖుర్దా డివిజన్‌లోని ఇచ్ఛాపురం, జాడుపూడి, సోంపేట, బారువ, మందస, సుమ్మాదేవి, పలాస స్టేషన్ల అభివృద్ధితోపాటు ఇతర సమస్యల పరిష్కారానికి విశాఖ కేంద్రంగా ఏర్పాటవుతున్న సౌత్ కోస్టు రైల్వేజోన్‌లో కలిపేలా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఖుర్దా రోడ్ డివిజన్‌లో ఈ స్టేషన్లు ఉండటంతో భాషాపరమైన ఇబ్బందులతోపాటు ఈ ప్రాంత ప్రజలకు ఇతర సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని రామ్మోహన్‌నాయుడితోపాటు రైల్వేశాఖా మంత్రికి మెయిల్ ద్వారా వినతిపత్రం పంపించామన్నారు.

నులిపురుగుల నివారణే లక్ష్యం

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: నులిపురుగుల నివారణకు పలాస మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో మంగళవారం ఆల్బెండజోల్ మాత్రలు ప్రతి పిల్లవాడికి వేయాలని ఎంపీడీవో వసంతకుమార్ ఆదేశించారు. పలాస మండల పరిషత్తు కార్యాలయంలో సోమవారం వైద్య, అంగన్‌వాడీ సిబ్బంది, ఎంఈవోతో సమావేశం నిర్వహించారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందుబాటులో లేనివారికి ఈనెల 24వ తేదీన మాత్రలు వేయాలని సూచించారు.

తుది పోరుకు మకరాంపురం, బ్రహ్మపుర లీడ్స్ జట్లు

వెచ్చా జయంతి స్మారక టీ20 అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ తుది పోరుకు చేరువైంది. సోమవారం సెమీ ఫైనల్స్ నిర్వహించగా.. ఉదయం మకరాంపురం, భీమవరం జట్లు తలపడ్డాయి. మకరాంపురం జట్టు తొలుత బ్యాటింగ్ చేసి 20 ఓవర్లలో 162 పరుగులు చేయగా.. భీమవరం జట్టు లక్ష్యఛేదనలో 113 పరుగులకే ఆలౌటైంది. విజేత జట్టులోని సాత్విక్ ఉత్తమ ఆటగాడిగా ఎంపికయ్యాడు. ★ మధ్యాహ్నం జరిగిన రెండో సెమీస్‌లో బ్రహ్మపుర లీడ్స్ క్లబ్, వైజాగ్ ఆర్‌కే అకాడమీ జట్ల మధ్య జరగగా.. లీడ్స్ జట్టు 20 ఓవర్లలో 143 పరుగులు చేసింది. అనంతరం వైజాగ్ జట్టు 97 పరుగులకే అన్ని వికెట్లు కోల్పోయింది. లీడ్స్ జట్టు క్రీడాకారుడు అన్షుమన్ ఉత్తమ ఆటగాడిగా నిలిచాడు. సాత్విక్, అన్షుమన్‌లకు నిర్వాహకులు వెచ్చా కేశవరావు, బత్తిన కృష్ణయ్య, కాళ్ల దిలీప్‌కుమార్, షేక్‌మున్నా జ్ఞాపిక, నగదు బహుమతి అందజేశారు. మంగళవారం తుది పోరు జరగనుంది. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

పని భారం తగ్గించాలి

కాశీబుగ్గలో నిరసన తెలుపుతున్న రెవెన్యూ ఉద్యోగులు

మందస, కాశీబుగ్గ: తమపై పని భారం తగ్గించాలని వీఆర్వోల సంఘం సభ్యులు డిమాండు చేశారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం పలాస, మందస తహసీల్దారు కార్యాలయాల వద్ద నిరసన వక్తం చేశారు. తహసీల్దారులకు వినతిపత్రాలు అందజేశారు. అధ్యక్షుడు గజపతి, ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, ఉప తహసీల్దార్ గిరిబాబు, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.

మాస్టర్‌ప్లాన్‌పై పునరాలోచించాలి

పలాసలో రోడ్డు విస్తరణపై వినతిపత్రం అందిస్తున్న సూదికొండ వాసులు

పలాస, న్యూస్‌టుడే: పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో మాస్టర్ ప్లాన్‌పై అధికార యంత్రాంగం పునరాలోచించాలని సూదికొండ వాసులు విన్నవించారు. పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక సోమవారం నిర్వహించారు. పురుషోత్తపురం ఎర్రచెరువు నుంచి హుద్‌హుద్ భవనాల వరకు మాస్టర్‌ప్లాన్‌లో 60 అడుగులు రోడ్డుగా గుర్తించారని, దీని వల్ల తమకు ఇబ్బందులు ఏర్పడతాయన్నారు. రోడ్డును తగ్గించాలని విన్నవిస్తూ కమిషనర్ ఇ.శ్రీనివాసులుకు వినతిపత్రం అందించారు. మాజీ కోఆప్షన్ సభ్యుడు బి.సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

చోరీ కేసులో జైలు, జరిమానా

కాశీబుగ్గ: కాశీబుగ్గలో గతేడాది జరిగిన చోరీ కేసుకు సంబంధించి నూర్ హాసన్‌కు ఏడాది జైలు, రూ.1000 జరిమానా విధిస్తూ పలాస జూనియర్ సివిల్ జడ్జి మాధురి సోమవారం తీర్పు ఇచ్చారని సీఐ రామకృష్ణ పేర్కొన్నారు. ఉత్తరాఖండ్ రాష్ట్రానికి చెందిన హాసన్ మరో ఇద్దరితో కలిసి చోరీకి పాల్పడ్డాడు. నేరం రుజువు కావడంతో జైలు శిక్ష, జరిమానా విధించారని సీఐ తెలిపారు.

విద్యుత్తు సరఫరా నిలిపివేత..

కవిటి గ్రామీణం: రాజపురం ఉప కేంద్రం పరిధిలో మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ యజ్ఞేశ్వరరావు తెలిపారు. నెలవంక, సీమూరు, వడ్డిపుట్టుగ, భైరెడ్లపుట్టుగ, మధ్యపుట్టుగ, కొమ్ముపుట్టుగ గ్రామాల్లో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం..

జగన్నాథపురం సమీపంలో ప్రధాన రహదారికి ఆనుకుని ఓ చెట్టు మొదలు ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. ఇక్కడున్న ఓ భారీ వృక్షాన్ని రాకపోకలకు అడ్డుగా ఉందని తొలగించారు. కొమ్మలు తొలగించి చెట్టు కింద భాగం వదిలేయడంతో ఇప్పుడది ప్రమాదకరంగా మారింది. ఈ మార్గంలో నిత్యం వందల సంఖ్యలో ద్విచక్రవాహనాలతోపాటు బస్సులు, ఆటోలు రాకపోకలు సాగిస్తుంటాయి. రాత్రి వేళల్లో వేరే వాహనాన్ని దాటే సమయంలో ప్రమాదం సంభవించే అవకాశముందని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వై.ప్రభాకరరావును వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

మండల సమావేశంలో వైకాపా తీరు బాధాకరం

ఇచ్ఛాపురం/గ్రామీణం: ప్రజా సమస్యలపై చర్చించి, పరిష్కారాలు చేపట్టేందుకు ఏర్పాటు చేసిన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో వైకాపా నాయకుల తీరు బాధాకరమని తెదేపా స్థానిక నాయకులు అన్నారు. పీఏసీఏస్ అధ్యక్షుడు బాబ్జీ ఛాంబర్‌లో సోమవారం మండలాధ్యక్షుడు పద్మనాభం, నాయకులు సూర్యనారాయణ, శ్రీనివాసరావు సమావేశమై మాట్లాడారు. 'ఈ నెల 14న మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన సమావేశానికి అధికారుల ఆహ్వానంపైనే బాబ్జీ పాల్గొన్నారు. గృహనిర్మాణశాఖపై సమీక్ష సందర్భంగా వైకాపా సర్పంచి ప్రశ్నకు వేదికపై ఉన్న బాబ్జీ సమాధానం ఇచ్చారు. ఆయన సరైన సమాధానం చెప్పడంతో ఓర్వలేక, కొందరు ఆవేశంగా ఆయనను కొట్టేందుకు రావడం సరికాద'న్నారు. కామేష్, బాలరాజు, సహదేవ్‌రెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెదేపా నాయకులు

రహదారిపై వాహనాలు.. రాకపోకలకు ఇక్కట్లు

కాశీబుగ్గలో టెలికాం ఎక్స్ఛేంజ్ కార్యాలయం రహదారిపైనే వాహనాలు, ఆటోలు గంటల తరబడి నిలుపుదల చేస్తున్నారు. పలాస నుంచి వచ్చే ఆర్టీసీ బస్సులు ఈ మార్గంలోనే కాశీబుగ్గ పాత బస్టాండ్‌కు వస్తుంటాయి. ఇరుకైన రోడ్డుపై నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నిలుపుదల చేస్తుండటంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. దీనిపై సీఐ రామకృష్ణను వివరణ కోరగా చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, కాశీబుగ్గ

(c) eenadu

టెక్కలి

•టెక్కలి •నరసన్నపేట •పాతపట్నం

మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో ప్రతిభ

జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో నరసన్నపేటకు చెందిన పాగోటి జోగారావు సత్తా చాటారు. ఈ నెల 13 నుంచి 15 వరకు మధ్యప్రదేశ్‌లో ఈ పోటీలు నిర్వహించారు. పోల్‌వాల్ట్, 4×100, 4×400 మీటర్ల రిలే విభాగాల్లో స్వర్ణాలు, ట్రిపుల్‌జంప్‌లో రజతం, లాంగ్‌జంప్‌లో కాంస్య పతకాలను జోగారావు దక్కించుకున్నారు. స్థానిక శివనగర్ కాలనీకి చెందిన ఈయన ఓ దుకాణంలో గుమస్తాగా పనిచేస్తున్నారు. - న్యూస్‌టుడే, నరసన్నపేట

అభివృద్ధి పనుల పరిశీలన

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: కొసమాల శ్మశాన వాటిక వద్ద నిర్మాణంలో ఉన్న విశ్రాంతి భవనం పనులను ఎంపీడీవో నర్సింహ ప్రసాద్ పండా సోమవారం పరిశీలించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా రూ.9 లక్షలు దీనికి మంజూరయ్యాయి. పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఏపీవో రవి, ఈసీ ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యులదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: కొత్తపేటలో శివకేశవ ఆలయం ముందు కాలువ అసంపూర్తిగా వదిలేశారు. మురుగు నిలిచి దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించాలి. - భక్తులు, కోటబొమ్మాళి

★ ఇటీవల క్షేత్రస్థాయిలో పరిశీలించాం. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - అంజిత్‌కుమార్, మండల ఇంజినీరింగ్ అధికారి, కోటబొమ్మాళి - న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

సీఎం సహాయ నిధితో ప్రయోజనం

చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే గోవిందరావు, చిత్రంలో కూటమి నాయకులు

పాతపట్నం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధితో బాధిత కుటుంబాలకు ప్రయోజనం కలుగుతోందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తెలిపారు. పాతపట్నం వాసి జి.కూర్మారావుకు రూ.40,863, దశరథపురం గ్రామానికి చెందిన ఎం.గరికమ్మకు రూ.67,038, మెట్టుపేట గ్రామస్థుడు కె.సురేష్‌కు రూ.54,057, గంగువాడకు చెందిన ఎం.పగడాలమ్మకు రూ.31,365, కొత్తూరు మండలం మెట్టూరు ఆర్ఆర్‌కు చెందిన టి.రవికుమార్‌కు రూ.75 వేలు మంజూరయ్యాయి. ఆ చెక్కులను లబ్ధిదారులకు సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అవలింగిలో పూజలందుకుంటున్న మల్లేశ్వరస్వామి, శ్రీముఖలింగేస్వామి ఆలయంలో వైకాపా నాయకుడు ధర్మాన కృష్ణదాస్‌ను ఆశీర్వదిస్తున్న అర్చకుడు

హర హర మహాదేవ

జలుమూరు, సారవకోట, న్యూస్‌టుడే: దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం పడి పూజలు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే భక్తులు పోటెత్తడంతో ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మార్మోగింది. మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ స్వామిని దర్శించుకున్నారు. దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ ప్రసాద్ పట్నాయక్, ఈవో శ్రీనివాసరావు ఉన్నారు. ★ అవలింగి గ్రామంలో కొలువైన మల్లేశ్వర స్వామి లింగోద్భవ కార్యక్రమం నేత్రపర్వంగా సాగింది. అర్చకుడు ప్రతాప్‌స్వామి, గ్రామ పురోహితుడు ప్రసాద్‌జానీ శర్మ పాల్గొన్నారు.

వసూళ్లలో జోరు.. అభివృద్ధిలో బేజారు

- న్యూస్‌టుడే, సారవకోట, నరసన్నపేట గ్రామీణం, జలుమూరు, పోలాకి

నరసన్నపేట నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో మౌలిక సదుపాయాల్లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఇంటి పన్నుల రూపంలో ఏడాదికి రూ.లక్షల్లో వసూలవుతున్నా సౌకర్యాలు కల్పించక పోవడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సమస్యలపై ఇప్పటికైనా పాలకులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

కుమ్మరిపేటలో కాలువల్లేక వీధిలో ప్రవహిస్తున్న మురుగు

★ **నరసన్నపేట:** కుమ్మరిపేట, జల్లువానిపేట, తెలగవలస గ్రామాల ప్రధాన వీధుల్లో కాలువల్లేక మురుగునీరు రోడ్డుపైనే నిల్వ ఉంటోంది. దోమల బెడదతో రోగాల బారిన పడుతున్నామని ఆయా ప్రాంతాల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉర్లాం కాపువీధిలో వైకాపా హయాంలో కాలువలు నిర్మించి, రోడ్డు పనులు చేపట్టలేదు. వర్షం పడితే ఆ మార్గం చెరువును తలపిస్తోంది.

★ **జలుమూరు:** కొమనాపల్లి, నగిరికటకం, తలతరియా, లింగాలవలస, పెద్దదూగాం, దరివాడ, గొల్లపేట, బసివాడ గ్రామాల్లో కాలువల్లేక మురుగు రోడ్డుపైన ప్రవహిస్తోంది. శ్రీముఖలింగంలో వీధి కాలువలపై పలకలు వేయలేదు. పలుచోట్ల ప్రభుత్వ భవనాలు సైతం అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి.

★ **పోలాకి:** దువ్వవలసలో రోడ్డు నిర్మాణాన్ని మధ్యలో వదిలేశారు. కరణాలపేటకు 4 దశాబ్దాలుగా రహదారి సౌకర్యం లేకపోవడంతో చాలా కుటుంబాలు వలస వెళ్లిపోయాయి. జొన్నాం, చినకొవిరిపేట, కంబాలవానిపేట, పల్లిపేట గ్రామాల్లో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా లేదు.

ఇంటి పన్ను వివరాలు (2025- 26)

మండలం	పంచాయతీలు	లక్ష్యం	వసూలు
సారవకోట	35	54.9 (రూ. లక్షల్లో)	34 (రూ. లక్షల్లో)
జలుమూరు	40	70.40 (")	40.10 (")
పోలాకి	31	46.37 (")	29.68 (")
నరసన్నపేట	34	2.82 (రూ. కోట్లలో)	1.02(రూ. కోట్లలో)

గొర్రిబందలో అసంపూర్తిగా పాఠశాల భవనం

ఇదీ పరిస్థితి..

★ **సారవకోట మండలం:** అలుదు పంచాయతీ మాకివలస గ్రామంలో ర.భ.శాఖ పరిధిలోని రోడ్డుపై నిత్యం మురుగు ప్రవహిస్తోంది. దీంతో వాహన చోదకులకు ఇబ్బందులు తప్పడం లేదు. కాలువలు లేకపోవడమే ఈ పరిస్థితికి కారణమని స్థానికులు వాపోతున్నారు. గొర్రిబంద గ్రామ కాలనీలో ప్రధాన మార్గం అభివృద్ధికి నోచుకోలేదు. దీంతో వర్షం పడితే బురదమయంగా మారుతోంది. సారవకోట, అవలింగి ప్రధాన వీధుల్లో కాలువలు అధ్వానంగా మారాయి.

చర్యలు తీసుకుంటున్నాం

చాలా గ్రామాల్లో కాలువలు, రోడ్ల నిర్మించాల్సి ఉంది. దశల వారీగా పనులు చేపట్టి సమస్యలు పరిష్కరిస్తాం. దోమల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. - అప్పన్న, రమేష్, ఉమామహేశ్వరరావు, పద్మావతి, ఈవోపీఆర్డీలు

వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు

టెక్కలి, న్యూస్‌టుడే: పట్టుమహాదేవి కోనేరు గట్టుపై ఉన్న వైభవ వేంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అభిషేకాలు, తోమాల, వస్త్ర, పుష్పాలంకరణ సేవలను అర్చకులు జరిపారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో ఉపయోగం

పాతపట్నం, న్యూస్‌టుడే: పేద, మధ్య తరగతి విద్యార్థుల విద్యా ప్రగతికి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో ఉపయోగపడుతోందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పేర్కొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రూ.1,200 కోట్లు బకాయిలు విడుదల చేయడంతో విద్యార్థులకు ఊరట లభించిందని ఆయన తెలిపారు. స్థానిక తెదేపా కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేస్తోందని స్పష్టం చేశారు.

శరవేగంగా వసతిగృహ నిర్మాణం

సారవకోట, న్యూస్‌టుడే: సారవకోట కేజీబీవీ వసతి గృహం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సోమవారం సమగ్ర శిక్షా ఈఈ బీ.వీ.ఎస్.మూర్తి నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.1.20 కోట్ల నిధులతో గుత్తేదారు పనులు చేపడుతున్నట్లు చెప్పారు. త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. బాలికల వసతి సమస్యపై పలుమార్లు ఈనాడులో కథనాలు ప్రచురితమవడంతో అధికారులు స్పందించారు.

స్పందనకు వందనం

ప్రమాదం జరిగితే స్పందిస్తారా..?

కోటబొమ్మాళి మేజర్ పంచాయతీ ప్రకాశ్‌నగర్ కాలనీ భవానీ సన్నిధానం వీధిలో విద్యుత్తు స్తంభం చెట్లను ఆనుకుని ప్రమాదకరంగా ఉంది. గాలులు వీచే సమయంలో తీగలు కొమ్మలను తాకుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదాన్ని అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై ఏఈ కోటేశ్వరరావు మాట్లాడుతూ. . తక్షణమే క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియజేస్తామని స్పష్టం చేశారు. - న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

గొట్టాలు, ఎదురుచూపులే మిగిలాయి

హిరమండలంలోని అక్కరాపల్లి పంచాయతీ ఇప్పగూడ గిరిజన గ్రామంలో గ్రామస్థులు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారు. వైకాపా హయాంలో జల్‌జీవన్ మిషన్ పథకంలో భాగంగా పైపులైన్లు వేసి వదిలేశారు. కుళాయిలు అమర్చినా నీటి సరఫరా చేయలేదు. సమస్యను గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ సాగర్ దృష్టికి తీసుకెళ్లగా.. మండల ప్యాకేజీగా పనులు ప్రారంభించారని, మార్చి వరకు గడువు ఉందన్నారు. ఉన్నతాధికారులకు నివేదిస్తామని చెప్పారు. - న్యూస్‌టుడే, హిరమండలం

సిబ్బంది లేరు.. తలుపులు తీయరు

మెళియాపుట్టిలో ర.భ.శాఖ సెక్షన్ కార్యాలయాన్ని రూ.లక్షల వ్యయంతో నిర్మించారు. ఇక్కడ పనిచేసిన ఏఈ బదిలీ కావడంతో ఏడాదిగా వినియోగానికి దూరంగానే ఉంది. శాశ్వత ప్రాతిపదికన మండలానికి ర.భ.శాఖ అధికారులు, సిబ్బంది లేక భవనం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా తయారైందని పలువురు వాపోతున్నారు. ఈ సమస్యపై ఏఈ హరనాథరావు మాట్లాడుతూ.. మెళియాపుట్టిలో అదనపు బాధ్యతలు చేపడుతున్నానని, అటెండర్ లేకపోవడంతో ఇబ్బంది ఉందని తెలిపారు. - న్యూస్‌టుడే, మెళియాపుట్టి

దారి దారుణం.. రాకపోకలకు భయం

టెక్కలి మండలం సీతాపురం- భీంపురం ఆర్అండ్‌బీ రహదారి అధ్వానంగా మారింది. గిరిజన గ్రామాలు ఎక్కువగా ఉన్న ఈ ప్రాంతంలో గ్రానైట్ క్వారీలకు భారీ వాహనాలు రాకపోకలు చేస్తుంటాయి. టెక్కలి, మెళియాపుట్టి మండలాల పరిధిలో ఆర్టీసీ సర్వీసులు సైతం నిలిపివేశాయి. సమస్యపై ఆర్అండ్‌బీ ఏఈ జగదీశ్ వివరణ కోరగా ఇటీవల అధికారులు పరిశీలన చేశారు, త్వరలో రూ.35 లక్షల నిధులు మంజూరయ్యే అవకాశముందని పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

చెత్త సేకరణకు సై

హిరమండలంలో చెత్త సేకరణ రిక్షాలు అందజేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

ఎల్ఎన్‌పేట, హిరమండలం, న్యూస్‌టుడే: ఇళ్ల నుంచి తడి, పొడి చెత్తను సేకరించేందుకు ప్రభుత్వం రిక్షాలు పంపిణీ చేసింది. ఎల్ఎన్‌పేట మండలానికి 22 రిక్షాలు వచ్చినట్లు ఎంపీడీవో పైడి శ్రీనివాసరావు తెలిపారు. వీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ● గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు రిక్షాలు ఉపయోగించాలని ఎంపీడీవో ఆర్.కాళీప్రసాదరావు తెలిపారు. సోమవారం హిరమండలం మండల పరిషత్తు కార్యాలయం ప్రాంగణంలో 23 గ్రామ పంచాయతీల హరిత రాయబారులకు వీటిని అందజేశారు. ఒక్కో యూనిట్ విలువ రూ.35 వేలు ఉంటుందన్నారు. అధికారులు శిరీష, గోవిందరావు, జడ్పీటీసీ సభ్యుడు పి.బుచ్చిబాబు, తిరుపతిరావు, తెదేపా, నీటి సంఘ అధ్యక్షులు డిల్లేశ్వరరావు, వై.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

చతుర గోడప్రతుల ఆవిష్కరణ

టెక్కలి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహించనున్న చతుర జాతీయస్థాయి పోటీల గోడప్రతులను సోమవారం ఆవిష్కరించారు. ఎంబీఏ, బీబీఏ విభాగాలు వీటిని నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు తెలిపారు. కేవీఎల్ శ్రీకాంత్, ప్రణయ, ఏఎస్ శ్రీనివాసరావు, డి.విష్ణుమూర్తి, శివకుమార్, వేణుగోపాల్ పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, టెక్కలి

19న అమెరికా భక్తుల ప్రవచనం

హిరమండలం, న్యూస్‌టుడే: ఈనెల 19న నరసన్నపేటలో అమెరికాకు చెందిన భక్తులు హరినామ సంకీర్తన ప్రవచనం, భగవద్గీత ప్రసంగం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆధ్యాత్మిక కూర్మ గ్రామం నిర్వాహకులు పేర్కొన్నారు. సాయంత్రం 4 గంటలకు టీవీకే పెట్రోల్ బంక్ నుంచి సత్యసాయి ప్లాజా వరకు సంకీర్తన, 6 గంటలకు సత్యసాయి ప్లాజా వద్ద భగవద్గీత ప్రసంగం ఉంటుందన్నారు. ఈనెల 22న కూర్మ గ్రామంలో ఉదయం 10 గంటల నుంచి భజనలు, ప్రసంగాలు ఉంటాయని చెప్పారు.

వాషింగ్ మెషీన్లు మంజూరు

సారవకోట: కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న రజక కుటుంబాల కోసం 6 వాషింగ్ మెషీన్లు ప్రభుత్వం మంజూరు చేసింది. సదరు లబ్ధిదారులు అంతర్జాలంలో దరఖాస్తు చేసుకోగా వీటి వినియోగంపై ప్రభుత్వం శిక్షణ ఇచ్చింది. ఈ మేరకు యంత్రాలు సారవకోటలోని తపాలా కార్యాలయానికి చేరుకున్నాయి. కుమ్మరిగుంట, సవరడ్డపనస, కొత్తూరు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు వీటిని అందిస్తామని సబ్ పోస్టుమాస్టర్ కృష్ణారావు తెలిపారు.

విద్యార్థి దశ నుంచే కష్టపడాలి

జలుమూరు: విద్యార్థి దశ నుంచే కష్టపడి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఇటీవల గ్రూప్-2 లో డిప్యూటీ తహసీల్దారుగా కొలువు సాధించిన తండ్యాల ఇందుమతిని ఆయన కార్యాలయంలో సోమవారం సన్మానించారు. తెదేపా మండలాధ్యక్షుడు వెలమల రాజేంద్రనాయుడు, నీటి సంఘం అధ్యక్షుడు జుత్తు అప్పలనాయుడు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు గుండ మన్మథరావు, అల్లాడ పీఏసీఎస్ అధ్యక్షుడు వెలమల చంద్రభూషణరావు పాల్గొన్నారు.

భూసమస్యపై వినతి

టెక్కలి, న్యూస్‌టుడే: ఎత్తురాళ్లపాడు రెవెన్యూ గ్రామంలో 40 సెంట్ల భూమికి సంబంధించి దళిత మహిళ చిట్టి నీలమ్మ స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. 2003లో కొనుగోలు చేసిన భూమికి సంబంధించి పట్టాదారు పాసుపుస్తకం, 1బీ మంజూరైందని, తర్వాత వెబ్‌ల్యాండ్‌లో సర్వే నంబర్లు మార్చి వేరే వ్యక్తికి తర్జుమా చేశారని ఆమె ఆరోపించారు.

కుక్కల దాడిలో గాయాలు

పాతపట్నం: కొరసవాడ గ్రామంలో ఆదివారం రాత్రి బి.లక్ష్మీనారాయణకు చెందిన శాలలో ఉన్న దూడపై వీధి కుక్కలు దాడి చేసి, గాయపరిచాయి. సోమవారం ఉదయం గమనించిన రైతులు చికిత్స చేయించారు.

త్రైత సిద్ధాంత భగవద్గీతపై ప్రచారం

జలుమూరు: త్రైత సిద్ధాంత భగవద్గీతను ప్రతి ఒక్కరూ పఠించాలని తలసముద్రం ప్రబోధ సేవా సమితి జ్ఞాన వేదిక కమిటీ సభ్యులు సూచించారు. వెంకటాపురం, జలుమూరు గ్రామాల్లో సోమవారం ప్రచారం నిర్వహించి భగవద్గీత ప్రతులను అందజేశారు. సభ్యులు శ్రీనివాస్, జనార్దనరావు, కృష్ణ, రాము, గోవింద, రమేష్, జ్యోతి, భాగ్యం, సాయి పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై వినతి

కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడికి సమస్య విన్నవిస్తున్న కలమట సాగర్

కొత్తూరు, న్యూస్‌టుడే: వేసవిలో పాతపట్నం నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని తెదేపా యువ నాయకుడు కలమట సాగర్ పేర్కొన్నారు. శ్రీకాకుళంలో సోమవారం కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడిని కలిసి వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. దీనిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించినట్లు సాగర్ వివరించారు.

రణభేరికి పయనం

హిరమండలం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యూటీఎఫ్ నాయకులు దండు ప్రకాశరావు తెలిపారు. మంగవారం విజయవాడలో నిర్వహించే రణభేరి కార్యక్రమంలో పాల్గొనేందుకు సోమవారం హిరమండలంలోని పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పయనమయ్యారు. కోటి, శంకరరావు, నాగరాజు, రాజారావు, రమేష్, శ్రీను, చిన్నారావు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో పలువురికి గాయాలు

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి), కొత్తూరు, న్యూస్‌టుడే: కన్నేవలస- కోటబొమ్మాళి సర్వీసు రహదారిలో పాకివలస వద్ద సోమవారం ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలయ్యాయి. కిష్టుపురం పంచాయతీ బలరాంపురం గ్రామస్థులు లక్ష్మి, మక్క జగదీశ్ కోటబొమ్మాళి వస్తుండగా ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు. ★ కొత్తూరు మండలం ఆకులతంపర సమీపంలో ద్విచక్ర వాహనం, ఆటో ఢీకొన్నాయి. ఘటనలో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వెంకటేశ్‌తో పాటు, వెనుక కూర్చున్న మరో వ్యక్తికి గాయాలయ్యాయి. దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ కోటేశ్వరరావు పేర్కొన్నారు.

పని ఒత్తిడి తగ్గించండి

కొత్తూరు, న్యూస్‌టుడే: పని ఒత్తిడి తగ్గించాలని మండలంలోని రెవెన్యూ శాఖ ఉద్యోగులు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం పిలుపు మేరకు భోజన విరామ సమయంలో సోమవారం నిరసన తెలిపారు. ప్రభుత్వం స్పందించి, చర్యలు చేపట్టాలని కోరారు.

ఆకతాయిల హల్‌చల్

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగాం మండలం కాపు తెంబూరులోని అభయాంజనేయ స్వామి ఆలయంలోని టీవీని ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. ఓ పార్టీకి చెందిన ఫ్లెక్సీని చించేశారు. ఈ విషయాన్ని ఎస్సై షేక్ మహ్మద్ ఆలీ వద్ద ప్రస్తావించగా.. దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కనుల పండువగా కల్యాణం

కొత్తూరు, న్యూస్‌టుడే: కృష్ణాపురం గ్రామంలో శ్రీఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవ ముగింపు కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. గోవిందశర్మ ఆధ్వర్యంలో శివపార్వతుల కల్యాణాన్ని కనుల పండువగా జరిపారు. ఆలయ ధర్మకర్తలు బూర్లె శ్రీనివాసరావు, కృష్ణారావు, వివిధ ప్రాంతాల భక్తులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ సిబ్బంది సమ్మె బాట

సారవకోట, న్యూస్‌టుడే: సారవకోట, బుడితి పీఏసీఎస్ సిబ్బంది సమ్మె బాట పట్టారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ సోమవారం సారవకోట పీఏసీఎస్ సీఈవో సుందరరావుతో కలిసి పీఏసీఎస్ అధ్యక్షుడు సురవరపు తిరుపతిరావుకు నోటీసు అందజేశారు. బుడితి పీఏసీఎస్ సీఈవో చినబాబు, సిబ్బంది డీసీసీబీ మేనేజర్ అనురాధకు సమ్మె నోటీసు ఇచ్చారు.

పీఏసీఎస్ అధ్యక్షుడు తిరుపతిరావుకు నోటీసు అందజేస్తున్న సీఈవో సుందరరావు, ఇతరులు

కూత పెడితే పతకమే..!

- న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

వారంతా పేద కుటుంబాల నుంచి వచ్చారు. సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్నా నిత్య సాధనతో పతకాల పంట పండిస్తున్నారు. కోటబొమ్మాళి ఉన్నత పాఠశాల బాలికలు కబడ్డీలో సత్తా చాటుతున్నారు. ఈ ఏడాది జరిగిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో 11 మంది పదో తరగతి బాలికలు పాల్గొన్నారు. తొమ్మిది స్వర్ణాలు, రెండు రజతాలు సొంతం చేసుకోవడం గమనార్హం. వీరంతా జాతీయస్థాయి కబడ్డీ పోటీల్లో పలు విభాగాల్లో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. హెచ్‌ఎం డబీరు గోవిందరావు, వ్యాయామోపాధ్యాయులు వాసుదేవరావు, వెంకటరావు, గణేష్ ప్రోత్సాహంతో ముందడుగు వేస్తున్నారు.

ఉపాధ్యాయులతో ప్రతిభ చూపిన విద్యార్థినులు

కబడ్డీలో రాష్ట్రస్థాయిలో రాణిస్తున్న బాలికలు

బెస్ట్ డిఫెండర్‌గా గుర్తింపు

కోటబొమ్మాళికి చెందిన డ్రైవర్ సింహాచలం, సుజాత కుమార్తె **నివగాన గీతిక.** అయిదుసార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని రెండు స్వర్ణాలు, మూడు రజత పతకాలను సాధించింది. కర్నూలులో జరిగిన పోటీల్లో అండర్- 17 విభాగంలో జిల్లా జట్టుకు నాయకత్వం వహించి, రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచింది. బెస్ట్ డిఫెండర్‌గా నగదు పురస్కారం అందుకుంది. ఈ ఏడాది మహారాష్ట్రలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంది.

సైన్యంలో చేరడమే ధ్యేయం

కొత్తపేటకు చెందిన లారీ డ్రైవర్ అసిరినాయుడు, లక్ష్మి కుమార్తె **జీరు చంద్రలేఖ.** రాష్ట్రస్థాయిలో పలుమార్లు స్వర్ణ పతకాలు సాధించింది. ఈ ఏడాది హరియాణాలో జరిగిన జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంది. దేశం తరపున ప్రాతినిధ్యం వహించి క్రీడా కోటాలో సైన్యంలో చేరడమే తన ధ్యేయమని చెబుతోంది.

దేశానికి పేరు తీసుకొస్తా

కోటబొమ్మాళికి చెందిన తాపీ మేస్త్రి జీరు రమేష్, దేవి కుమార్తె **కవిత.** అయిదుసార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని స్వర్ణాలు, రజతాలు సాధించింది. బిహార్‌లో జరిగిన జాతీయస్థాయి సబ్ జూనియర్ పోటీల్లో సత్తా చాటింది. కబడ్డీలో మరిన్ని మెలకువలు నేర్చుకుని దేశానికి పేరు తీసుకొస్తానని చెబుతోంది.

పోలీసు కొలువే లక్ష్యం

కోటబొమ్మాళికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు పాత్రుని గోపి, కౌసల్య కుమార్తె **గీతిక.** అయిదుసార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని రెండు స్వర్ణాలు, రెండు రజతాలు సాధించింది. ఈ ఏడాది హరియాణాలో జరిగిన జాతీయస్థాయి సబ్ జూనియర్ కబడ్డీ పోటీల్లో ప్రతిభ చూపింది. క్రీడా కోటాలో పోలీసు కొలువే లక్ష్యమని పేర్కొంది.

యువతి మృతదేహం అప్పగింత

మసీదు సెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ జేఎన్‌టీయూ వసతిగృహంలో ఆదివారం ఆత్మహత్య చేసుకున్న కెమికల్ ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని ఎ.అరుణ మృతదేహానికి సోమవారం పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సందర్భంగా జీజీహెచ్ మార్చురీకి జేఎన్‌టీయూ విద్యార్థులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆ ప్రాంతమంతా విషాదఛాయలు అలముకున్నాయి. విద్యార్థిని స్వగ్రామం టెక్కలి మండలం పాలసింగి నుంచి ఆమె తల్లి సంధ్యారాణి, బంధువులు, స్నేహితులు వచ్చారు. నిర్జీవంగా ఉన్న కుమార్తెను చూసి తల్లి రోదనలు మిన్నంటాయి. భర్త మూడేళ్ల కిందట చనిపోతే కుమార్తె, కుమారుడిని వ్యవసాయ కూలిపనులు చేస్తూ చదివిస్తున్నానని, ప్రయోజకురాలు అవుతుందనుకుంటే, ఇలా తనువు చాలించిందని కన్నీరుమున్నీరయ్యారు.

గ్రామాల్లోకి స్వచ్ఛ రథాలు

పోలాకి, సారవకోట, న్యూస్‌టుడే: పల్లెలు శుభ్రంగా ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం కేటాయించిన స్వచ్ఛరథాన్ని తెదేపా నియోజకవర్గ కన్వీనర్ బగ్గు అర్చన సోమవారం చల్లబందలో ప్రారంభించారు. కిలో చెత్త అందిస్తే బదులుగా రూ.10 విలువైన వస్తువులు ఇస్తారని అధికారులు చెప్పారు. ★ సారవకోట మండలంలోని పలు గ్రామాల్లో ఈనెల 19 నుంచి స్వచ్ఛ రథం తిరుగుతుందని ఎంపీడీవో మోహన్‌కుమార్ తెలిపారు. పొడి చెత్త సేకరించి నిత్యావసర వస్తువులు అందిస్తారని ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

చల్లబందలో స్వచ్ఛ రథాన్ని ప్రారంభిస్తున్న తెదేపా నియోజకవర్గ కన్వీనర్ బగ్గు అర్చన

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

రాకపోకలకు అవస్థలు..

పొందూరు మండలంలో పెనుబర్తి- గోరింట గ్రామాల మధ్యలో నిర్మించిన అండర్‌పాస్ మార్గంలో నీరు నిలుస్తోంది. దీంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఈ దారి నుంచే కావలి, గోకర్లపల్లి, గోరింట, పసనపేట, తుంగపేట గ్రామాలకు ప్రయాణిస్తుంటారు. నీరు లేకుండా రైల్వేశాఖ అధికారులు చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. ఈ విషయమై పొందూరు రైల్వేస్టేషన్ మాస్టర్ ఉమామహేశ్వరావు వద్ద ప్రస్తావించగా సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.
–న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

ఏపీఎన్జీవో సంఘ నేతకు సత్కారం

ఏపీఎన్జీవోకు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వేణుగోపాల్ బాధ్యతలు చేపట్టడం జిల్లాకు గర్వకారణమని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు అన్నారు. సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో వేణుగోపాల్‌ను సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ అధ్యక్షుడు చౌదరి పురుషోత్తమనాయుడు, జిల్లా అధ్యక్షుడు హనుమంతు సాయిరాం తదితరులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

డబుల్ ఇంజిన్ సర్కారుతో అభివృద్ధి ఫలాలు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

రణస్థలం, న్యూస్‌టుడే: డబుల్ ఇంజిన్ సర్కారుతోనే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెడుతోందని ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు అన్నారు. సోమవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాలకూ ఆమోదయోగ్యంగా ఉందన్నారు. గ్రామీణాభివృద్ధికి, మౌలిక వసతులకు, సంక్షేమానికి, విద్య, వైద్యం, ఉద్యాన, సాగునీటి ప్రాజెక్టులకు పెద్దపీట వేసిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పోలవరం, తూర్పుకోస్తా కారిడార్‌తోపాటు రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడానికి బడ్జెట్ రూపకల్పన చేశారన్నారు. నియోజకవర్గంలో బుడగట్లపాలెం ఫిషింగ్‌హార్బర్, తోటపల్లి, మడ్డువలస ప్రాజెక్టుల పూర్తికి నిధులు కేటాయించారన్నారు. డీసీఎంఎస్ ఛైర్మన్ అవినాష్, పార్టీల మండలాధ్యక్షులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

స్కౌట్స్ అండ్ గైడ్స్ భవన నిర్మాణం చేపట్టాలి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: శ్రీకాకుళంలోని భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ భవన నిర్మాణాన్ని సత్వరమే చేపట్టాలని జిల్లాలోని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు కోరారు. సోమవారం కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడిని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతినిచ్చారు. స్పందించిన మంత్రి, రాష్ట్ర సమగ్రశిక్షా పథక సంచాలకుడితో ఫోన్‌లో మాట్లాడారు. తక్షణమే భవన నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి జి.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

బీసీ గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు మహాత్మా జ్యోతీరావు బాపులే గురుకుల పాఠశాలలో అయిదో తరగతిలో ప్రవేశాలకు, 6 నుంచి 8వ తరగతుల్లో మిగుల సీట్ల భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంజేపీఏపీ బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ప్రిన్సిపల్ దాసరి హేమంత్ తెలిపారు. అభ్యర్థులు వచ్చేనెల 4వ తేదీలోగా అవసరమైన ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. 5వ తరగతిలో 40 సీట్లు, ఆరో తరగతిలో 25 సీట్లు, 7వ తరగతిలో 9 సీట్లు ఉన్నాయన్నారు. దరఖాస్తులకు పాఠశాల ఆన్‌లైన్ వెబ్‌సైటును సందర్శించాలని సూచించారు.

ఇంటింటా సౌరభం

న్యూస్‌టుడే, లావేరు, ఎచ్చెర్ల

రణస్థలంలో ఓ ఇంటిపై ఏర్పాటు చేసిన సోలార్ యూనిట్

• సౌర పలకల ఏర్పాటుకు ప్రభుత్వ ప్రోత్సాహం
• ఎస్సీ, ఎస్టీలకు ఉచితంగా యూనిట్లు

విద్యుత్తు ఛార్జీల భారం నుంచి పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక ఉపశమనం కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా రాయితీపై సోలార్ యూనిట్లు మంజూరుకు చర్యలు తీసుకుంది. పట్టణాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ ఇళ్లపై సౌర పలకలు ఏర్పాటు చేసుకునేలా అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. నెలకు రూ.3 వేల వరకు విద్యుత్తు బిల్లు చెల్లిస్తున్న వారు 3 కేవీ సామర్థ్యం గల సోలార్ యూనిట్ ఏర్పాటు చేసుకుంటే బిల్లు కట్టనవసరం లేదని అధికారులు చెబుతున్నారు.

కేవీ యూనిట్	వ్యయం (రూ.ల్లో..)	రాయితీ
1	70,000	30,000
2	1,40,000	60,000
3	2,10,000	78,000

• ఎస్సీ, ఎస్టీలకు చెందిన ఒక్కో ఇంటిపై రెండు కిలోవాట్ల సౌర విద్యుత్తు పలకలు ఏర్పాటు చేస్తారు. ఇందుకయ్యే ఖర్చు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తాయి. నియోజకవర్గ పరిధిలో ఎస్సీలు 7,177, ఎస్టీలు 292 మందికి సంబంధించి సర్వీసులు ఉండగా ఇప్పటి వరకు 2,900 మంది దరఖాస్తు చేస్తున్నారు. సౌర విద్యుత్తు ప్యానళ్ల ద్వారా నెలకు 240 యూనిట్లు ఉత్పత్తి కాగా వంద యూనిట్లు సొంతానికి వాడుకుంటే మిగిలిన యూనిట్లను ప్రభుత్వం ఒక్కోదానికి రూ.2.09 చొప్పున కొనుగోలు చేస్తుంది.

ఎచ్చెర్ల నియోజకవర్గ వివరాలు (బీసీలు)

మండలం	దరఖాస్తులు	అమర్చినవి
రణస్థలం	795	187
లావేరు	837	81
ఎచ్చెర్ల	664	163
జి.సిగడాం	145	60

• ఎచ్చెర్ల నియోజకవర్గంలో గృహ, దుకాణాలు, పరిశ్రమలు, వ్యవసాయం, సాధారణ తదితర సర్వీసులు కలిపి 1,08,529 విద్యుత్తు కనెక్షన్లు ఉన్నాయి. ఇప్పటి వరకు 2,441 మంది దరఖాస్తు చేసుకోగా 491 మంది రూఫ్‌టాప్ అమర్చుకున్నారు.

అపోహలు వద్దు... సోలార్ యూనిట్ ఏర్పాటు చేసుకుంటే విద్యుత్తు బిల్లులు అధికంగా వస్తాయని ఎవరు అపోహలు చెందనవసరం లేదు. ప్రభుత్వ రాయితీతో పాటు బ్యాంకు రుణ సౌకర్యం లభిస్తుంది. వినియోగదారుపై భారం పడదు. సొంతిల్లు ఉన్న ఎస్సీ, ఎస్టీలకు ఇది పూర్తిగా ఉచితం.
– పి.యోగేశ్వరరావు, ఈఈ, విద్యుత్తు శాఖ, శ్రీకాకుళం డివిజన్

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యులదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: పట్టణంలోని రైల్వేస్టేషన్ జంక్షన్ వద్ద విద్యుత్తు నియంత్రిక తీగలు చెట్టు కొమ్మలకు తాకుతున్నాయి. **- రమేష్, స్థానికుడు** ✦ పరిశీలించి కొమ్మలు తొలగిస్తాం. **- శ్రీనివాసరావు, ఏఈ, విద్యుత్తుశాఖ, ఆమదాలవలస**

?: శ్రీహరిపురంలో శిథిలావస్థకు చేరిన గోదాం నుంచి సమీప ఇళ్లలోకి విష సర్పాలు వస్తున్నాయి. **-రామకృష్ణ, స్థానికుడు** ✦ పరిశీలించి చర్యలు చేపడతాం. **- జాన్సన్, పుర ఏఈ, ఆమదాలవలస**
– న్యూస్‌టుడే,ఆమదాలవలస పట్టణం

కూరగాయల ధరలు

శ్రీకాకుళం రైతుబజారులో కూరగాయల నిన్నటి ధరలు (కిలో రూపాయల్లో): • టమాటాలు 12 • వంకాయలు 26/36 • బెండ 44 • పచ్చిమిర్చి 64 • కాకర 40 • బీర 44 • కాలీఫ్లవర్ 15/20 • క్యాబేజీ బుట్ట 20 • క్యారెట్ 34 • దొండ 38 • బంగాళదుంపలు 18 • గోరుచిక్కుడు 44 • ఆనప 16 • అరటికాయ(జత) 16 • గోల్కొండ చిక్కుడు 24
– న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

21న ఉచిత వైద్య శిబిరం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: అవతార్ మెహెర్‌బాబా జయంతి సందర్భంగా నగరంలో కత్తెర వీధిలో అవతార్ మెహెర్‌బాబా కేంద్రంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 21న మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు.

చలో విజయవాడ విజయవంతం చేయండి

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య (యూటీఎఫ్)ఆధ్వర్యంలో ఈ నెల 17న చేపట్టనున్న చలో విజయవాడ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని యూటీఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.

మరమ్మతులు చేయరు... నీరందించరు..

ఆమదాలవలస మండలం కొత్తవలసలో తాగునీటి పథకానికి మరమ్మతులు చేపట్టకపోవడంతో ఇక్కట్లు పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. కొన్ని నెలలు ఇంటింటికీ తాగునీరందట్లేదని పేర్కొంటున్నారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు. అధికారులతో చర్చించి సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు చేపడతామని ఎంపీడీవో రామ్మోహన్ తెలిపారు.
– న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

ఇక్కడో కాలువ ఉండాలే!

ఆమదాలవలస పురపాలక పరిధి 20వ వార్డు వెంగళరావుకాలనీ శివారు వీధిలోని ప్రధాన కాలువపై ముళ్లపొదలు పెరగడంతో మురుగునీరు ప్రవహించట్లేదని స్థానికులు పేర్కొంటున్నారు. పూడిక తొలగించడానికి కూడా వీలులేకుండా ఉందని, దీంతో ఇళ్లలోకి చేరుతోందని చెబుతున్నారు. ఈ సమస్యను పుర కమిషనర్ టి.రవి వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

బోరు... మారని తీరు..!

జి.సిగడాం మండలం పెంట గ్రామం దిగువ వీధిలోని తాగునీటి బోరు వారం రోజుల క్రితం మరమ్మతులకు గురైంది. దీంతో తాగునీటి కోసం నానా అవస్థలు పడాల్సి వస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేసవి సమీపిస్తుండటంతో అధికారులు స్పందించి బోరును వెంటనే సరి చేయాలని విన్నవించుకుంటున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో రామకృష్ణతో ప్రస్తావించగా సమస్యను పరిష్కరిస్తామన్నారు. – న్యూస్‌టుడే, జి.సిగడాం

ప్రారంభానికి పాట్లు..

పొందూరు మండలం బానాం గ్రామంలో సచివాలయ భవనం అసంపూర్తిగా నిలిచిపోయింది. ప్రస్తుతం సేవలందిస్తున్న భవనం ఇరుకుగా ఉండటంతో సిబ్బంది, ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుని పూర్తిచేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా ప్రస్తుతం కోర్టులో కేసు ఉండటంతో పనులు నిలిపేశామని, ఎమ్మెల్యేకు తెలియజేస్తామని పేర్కొన్నారు.
–న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

పాడైందని చెప్పినా పట్టించుకోరు

సరుబుజ్జిలి మండలం చిగురువలస ప్రాథమిక పాఠశాలలో తాగునీటి అవసరాల కోసం మంజూరు చేసిన శుద్ధజల యంత్రం కొన్ని నెలలుగా మూలకు చేరింది. దీంతో విద్యార్థులు పాఠశాలలో బోరు నుంచి వచ్చే నీటినే వినియోగించుకుంటున్నారు. యంత్రం పాడైనట్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని చిన్నారుల తల్లిదండ్రులు చెబుతున్నారు. ఈ విషయాన్ని ఎంఈవో డి.బాలరాజు వద్ద ప్రస్తావించగా చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

పల్లె ప్రగతికి బాటలు

న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

కనుగులవలస గ్రామంలో నిర్మించిన సీసీ రహదారి

దశాబ్దాల నుంచి సరైన రహదారులు, కాలువలు, ఇతర మౌలిక వసతులు లేక నాడు పట్టణ, పల్లె ప్రాంతాల ప్రజలు నానా పాట్లు పడేవారు. గత వైకాపా ప్రభుత్వం కూడా వీటిపై నిర్లక్ష్యం వహించడంతో ఉన్న సౌకర్యాలు కూడా అధ్వానంగా మారాయి. దీంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజల అవస్థలకు స్వస్తి పలుకుతూ వివిధ అభివృద్ధి పనులు చేపడుతోంది. కొన్ని నెలలు ఆగినా మళ్లీ ఇప్పుడు ఊపందుకోవడంతో స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

• నియోజకవర్గంలో 406.95 కోట్ల నిధులు కేటాయించి క్షేత్రస్థాయిలో పనులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తున్నారు. వీటిలో ఆర్‌డబ్ల్యూఎస్ కాలువలు, ఆర్ఎండ్‌బీ రహదారులు, నీటిపారుదల, ఎన్ఆర్ఈజీఎస్ రహదారుల నిర్మాణం పనులు ఉన్నాయి. వీటితోపాటు ఆమదాలవలస పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అదనపు భవనాల ఏర్పాటు, పట్టణంలోని 23 వార్డులకు తాగునీటి సరఫరా తదితర పనులకు నిధులు కేటాయించారు.

అభివృద్ధికి కృషి.. నియోజకవర్గంలోని 110 గ్రామాలతో పాటు పురపాలకలోని 23 వార్డుల్లో విద్య, ఆరోగ్యం, తాగునీరు, ఉపాధి తదితర అంశాలకు ప్రాధాన్యమిస్తున్నాం. ఆమదాలవలస పట్టణ నడి బొడ్డున సుమారు 90 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పెద్ద చెరువును పర్యాటక కేంద్రంగా మార్చి అందాలనగరంగా తీర్చిదిద్దుతాం.
– కూన రవికుమార్, ఎమ్మెల్యే, ఆమదాలవలస

ఆమదాలవలస నియోజకవర్గం వివరాలు

మండలం	పనులు	నిధులు (రూ.కోట్లలో)
ఆమదాలవలస	205	83.12
పొందూరు	483	70.21
సరుబుజ్జిలి	273	74.19
బూర్జ	523	66.38
ఆమదాలవలస మున్సిపాలిటీ	126	113

వేగంగా పనులు చేపడుతున్నాం.. అన్ని గ్రామాల్లో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. కొన్ని చోట్ల చివరి దశకు చేరాయి. పూర్తయ్యాయి. మరి కొన్ని పనులకు టెండర్లు సిద్ధం చేస్తున్నాం. ఎలాంటి అవకతవకలకు తావులేకుండా చర్యలు తీసుకుంటున్నాం. – జె.చంద్రశేఖర్, పంచాయతీరాజ్‌శాఖ డీఈఈ, ఆమదాలవలస

ముందస్తు సమాచారం ఇవ్వకపోవడం పొరపాటే

గార (వమరవల్లి), న్యూస్‌టుడే: రైతులందరికీ ముందస్తు సమాచారం ఇవ్వకుండా యూరియాను ఆదివారం విక్రయించడం పొరపాటేనని తూలుగు పీఏసీఎస్ సీఈవో ఎంవీ రమణ అధికారుల విచారణలో అంగీకరించారు. ఆదివారం యూరియా పంపిణీలోని అవకతవకలపై సోమవారం ఉదయం వమరవల్లి సచివాలయం వద్దకు సర్పంచి రఘునాథరెడ్డితోపాటు రైతులు చేరుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుసుకున్న వ్యవసాయాధికారి పద్మావతి విచారణ చేపట్టారు. సమాచారం అందించకుండా 344 బస్తాలు విక్రయించినట్లు ధ్రువీకరించారు. నివేదిక ఉన్నతాధికారులకు అందిస్తామన్నారు.

రామకౌండిన్యకు నృత్యశ్రీ పురస్కారం

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మహారాష్ట్రలో నిర్వహించిన నూపుర్ మహోత్సవంలో నగరానికి చెందిన డా.శ్రీకాంత్ రఘుపాత్రుని శిష్యుడు రామకౌండిన్యకు నృత్యశ్రీ పురస్కారంతో సత్కరించారు. స్త్రీవేషంలో ప్రదర్శించిన కూచిపూడి నృత్యానికి ప్రేక్షకులు అభినందించినట్లు రామకౌండిన్య తెలిపారు.
–న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు మండలం రెడ్డిపేట గ్రామంలో సోమవారం పొందూరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. తాడివలస పీహెచ్‌సీకి వైద్యులు, సిబ్బంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి చికిత్స చేశారు. కళాశాల పీవో దామోదరరావు, ప్రిన్సిపల్ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రహదారి నాణ్యత పరిశీలన

రణస్థలం, న్యూస్‌టుడే : మండలంలోని కమ్మసిగడాం కూడలి నుంచి దేవరాపల్లికి 3.3 కిలో మీటర్ల మేర ఇటీవల నిర్మించిన బీటీ రహదారి నాణ్యతను అధికారులు పరిశీలించారు. రోడ్డు నుంచి నమూనాలను సేకరించారు. ఈఈ ప్రదీప్‌కుమార్, డీఈ పి.శంకరరావు, ఏఈ విశ్వనాథ్, పీఆర్ ఏఈ అప్పన్న పాల్గొన్నారు.

అవీ..ఇవీ..అన్నీ

సంపద సృష్టి అంటే అప్పు చేయడమా?

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో సంపద సృష్టిస్తున్నామని పదే పదే ప్రజలకు చెప్పి అప్పులు చేస్తున్నారని మాజీ సభాపతి తమ్మినేని సీతారాం తనయుడు, వైకాపా నాయకుడు తమ్మినేని చిరంజీవినాగ్ విమర్శించారు. స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగిందేంలేదన్నారు.

పూరిల్లు దగ్ధం

శ్రీకాకుళం గ్రామీణం, న్యూస్‌టుడే : శ్రీకాకుళం గ్రామీణ మండలం ఇప్పిలిలో సోమవారం షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక పూరిల్లు అగ్నికి ఆహుతైంది. సెగిడి వీధిలో నివాసముంటున్న పెంట రాజారావు కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. సుమారు రూ.80 వేల మేర నష్టం జరిగినట్లు గ్రామ వీఆర్వో అప్పారావు తెలిపారు.

కళ్లద్దాల పంపిణీ

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: పాఠశాలల్లో చదువుకుంటున్న విద్యార్థుల్లో దృష్టిలోపం ఉన్న వారికి ప్రభుత్వం ఉచితంగా కళ్లద్దాలు అందజేస్తున్నట్లు గుత్తావల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేత్ర వైద్యాధికారి ఎం.బాబూరావు అన్నారు. జిల్లా అంధత్వ, దృష్టిలోపం నివారణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కాకితాపల్లి, కొత్తకోట జిల్లా పరిషత్తు ఉన్నత, నందికొండకాలనీ ప్రాథమిక ప్రాథమిక పాఠశాల్లో సోమవారం కళ్లద్దాలు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు టీవీఎస్ శ్రీనివాస్, ఎం.వి.రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణంలో నిబంధనలు తప్పనిసరి

రోడ్డుపై ప్రయాణించే సమయంలో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని..మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అదనపు ఎస్పీ కేవీ రమణ సూచించారు. శ్రీకాకుళం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం రహదారి భద్రత, మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విస్తృత ప్రచారంలో భాగంగా రూపొందించిన గోడప్రతులను ఆయన ఆవిష్కరించారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తా విభాగం

సగంలో చేతులెత్తేశారు..

సరుబుజ్జిలి మండలం మతలబుపేటలో గత ప్రభుత్వం హయాంలో చేపట్టిన విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణ పనులు సగంలో నిలిచాయి. దీంతో ఈ భవనాన్ని కొందరు వ్యవసాయ పనిముట్లు, పశువుల మేతకు అవసరమైన గడ్డి, వంట కలప తదితర వాటిని భద్రపరుచుకోవడానికి వినియోగించుకుంటున్నారు. ఈ విషయాన్ని పంచాయతీరాజ్ ఏఈ కూర్మనాథరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.
– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

కల్యాణం.. కమనీయం

నక్కవీధిలో ఉమాజఠలేశ్వరాలయంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణం

శ్రీకాకుళం సాంస్కృతికం, సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం నక్కవీధిలో ఉమాజఠలేశ్వరాలయంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణం జరిగింది. ఆలయ అర్చకులు మహేశ్, అశ్వినీకుమార్‌ల నిర్వహణలో ఉత్సవమూర్తులను కొలువు తీర్చి శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు. ✦ సరుబుజ్జిలి మండలంలోని షళంత్రిలో శ్రీఉమానీలకంఠేశ్వరస్వామి, దంతపురిలో శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయాల్లో లింగోద్భవ పూజలు చేశారు.

వైభవంగా వార్షికోత్సవం



పొందూరు గ్రామీణం, లావేరు, న్యూస్‌టుడే: పొందూరు పట్టణంలో తొల్లోడి పైడితల్లిమ్మ వార్షికోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే భక్తులు అమ్మవారిని దర్శించుకొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఇందులో సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నసమారాధన చేపట్టారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ✦ లావేరు మండలం బెజ్జిపురం గ్రామంలో ఉన్న శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాలు సోమవారంతో ముగిశాయి. స్వామికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పట్టువస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తుల దర్శనార్థం ఉంచారు.

మందులుండవు.. సేవలందవు

– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి, ఆమదాలవలస గ్రామీణం, పొందూరు

గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాల్లో (ఆర్ఎస్‌కే) మందుల కొరత ఏర్పడింది. పశువైద్యానికి అందుబాటులో సరైన ఔషధాలు లేక పాడి రైతులు ప్రైవేటు దుకాణాలకు వెళ్లి కొనుగోలు చేయాల్సిన దుస్థితి నెలకొంది. భవన నిర్మాణాలు పూర్తికాక, నిర్మించిన వాటికి మందులు సరఫరా జరగక రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

ఆర్ఎస్‌కేలకు నిలిచిన సరఫరా

మతలబుపేట గ్రామ సచివాలయంలో ఉన్న అరకొర మందులు

ఆమదాలవలస నియోజకవర్గ వివరాలు

మండలం	ఆవులు	గేదెలు	గొర్రెలు	మేకలు
ఆమదాలవలస	11,504	664	11,842	2,910
సరుబుజ్జిలి	9,480	88	9,456	4,059
పొందూరు	14,834	598	24,412	8,241
బూర్జ	10,560	11	11,658	2,541

ఉన్నవి పంపిణీ చేస్తున్నాం..

పశువైద్య కేంద్రాలకు వచ్చే మందులు ఉన్నంత వరకు ఆర్ఎస్‌కేలకు పంపిణీ చేస్తున్నాం. పాడి రైతులకు ఇబ్బందులు లేకుండా సిబ్బంది వైద్య సేవలందిస్తున్నారు. – ఆనందరావు, నారాయణరావు, శ్రీనివాసరావు, నాలుగు మండలాల పశువైద్యశాఖ ఏడీలు

✤ గతంలో గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామీణ పశువైద్య కేంద్రాల వైద్య సిబ్బందితోపాటు గోపాలమిత్రలు గ్రామాల్లో పర్యటించి పాడి పశువులకు సేవలందించే వారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్బీకేలు ఏర్పాటు చేసి అవసరమైన ఔషధాలను సరఫరా చేసింది. 2022 తర్వాత నుంచి మందుల పంపిణీ నిలిచిపోయింది.

✤ సరుబుజ్జిలి మండలంలోని 14 సచివాలయాల పరిధిలో ఇప్పటి వరకు 9, ఆమదాలవలస మండలంలో 19 భవనాలకు 5 చోట్ల మాత్రమే ఆర్ఎస్‌కే భవనాల పనులు పూర్తి చేశారు. వీటికి మందులు సరఫరా చేయకపోవడంతో రైతులు ప్రైవేటు దుకాణాలను ఆశ్రయిస్తున్నారు.

✤ పొందూరు మండలంలోని 27 రైతు సేవా కేంద్రాలు మంజూరు కాగా ఇప్పటి వరకు 6 భవనాల పనులు పూర్తి చేశారు. బూర్జ మండలంలోని 16 భవనాలకు 9 మాత్రమే అందుబాటులో ఉన్నాయి. పూర్తయినా చోట మందులు అరకొరగా సరఫరా అవుతున్నాయి.

స్పందనకు వందనం

మురుగు తొలగింపు

ఆనందపురం పంచాయతీ ఆబోతులపేట గ్రామ ప్రధాన వీధిలో గతంలో మురుగు కాలువ లేకపోవడంతో ఇళ్ల వచ్చే నుంచి వాడుక నీరు రహదారిపై నిలిచి గ్రామస్థులు ఇబ్బందులు పడేవారు. 'మురుగు నిల్వలతో అవస్థలు' అనే శీర్షికతో ఈనాడులో వచ్చిన కథనానికి పంచాయతీ అధికారులు స్పందించి చర్యలు తీసుకున్నారు.
– న్యూస్‌టుడే, జి.సిగడాం

భయం వీడింది

సరుబుజ్జిలి మండలంలోని చిగురువలస ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఓ భవనం శిథిలావస్థకు చేరిన భవనాన్ని తొలగించారు. ఈ నెల 16న 'భయపెడుతోంది' శీర్షికన 'ఈనాడు'లో వచ్చిన కథనానికి మండల విద్యాశాఖాధికారులు స్పందించి చర్యలు చేపట్టారు.
– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

దుర్వాసన..దోమలు

పొందూరు మండలం లక్ష్మీపేట గ్రామంలో ప్రధాన రహదారి సమీపంలోని మురుగు కాలువ పనికిరాని మొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో కనుమరుగయ్యింది. దీంతో దుర్వాసన, దోమలు బెడద ఎక్కువైందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి పారిశుద్ధ్య పనులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా పంచాయతీ సిబ్బందితో మాట్లాడి, చర్యలు చేపడతామని తెలిపారు.
– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

(c) eenadu

మాసి ఉత్సవం సందర్భంగా చెన్నై ఐస్‌హౌస్ డాక్టర్ నటేశన్ సాలైలోని పొలాడై అంకాళ పరమేశ్వరి ఆలయానికి సోమవారం 1008 పాల బిందెలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు ● శరీరానికి శూలాలు గుచ్చుకుని వస్తున్న భక్తులు

చెన్నైలో నెలాఖరులోపు 245 ఎలక్ట్రిక్ బస్సుల పరుగులు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: చెన్నైలో నెలాఖరులోపు మరో 245 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి రానున్నాయి. ఎంటీసీ అధికారులు మాట్లాడుతూ.. పల్లవన్‌హౌస్ డిపోలో ఎలక్ట్రిక్ బస్సుల వర్క్‌షాప్ నిర్మాణం పూర్తయిందన్నారు. త్వరలో 245 ఎలక్ట్రిక్ బస్సులను పరీక్షించి వినియోగంలోకి తెస్తామన్నారు. ఇందులో 145 పల్లవన్‌హౌస్ డిపోకు, 100 బస్సులు తండయార్‌పేట్ డిపోకు కేటాయిస్తామన్నారు. రెండోదశగా మరో 600 ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు.

మార్చి 2 నుంచి ప్లస్ టూ పబ్లిక్ పరీక్షలు

☛ 10వ తరగతికి మార్చి 11 నుంచి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్లస్ టూ పబ్లిక్ పరీక్షలు మార్చి 2 నుంచి 26 వరకు జరుగనున్నాయని పాఠశాల విద్యాశాఖ మంత్రి అన్బిల్ మహేష్ తెలిపారు. చెన్నై అన్నాసాలైలో సోమవారం జిల్లా ప్రాథమిక విద్యాధికారులు, జిల్లా విద్యా నిపుణులతో సమీక్ష సమావేశం జరిగింది. పబ్లిక్ పరీక్షల షెడ్యూల్ విడుదల చేశారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. గతేడాది జరిగిన పొరపాట్లు సరిచేసుకుని ఈసారి సక్రమంగా ఎలా నిర్వహించాలో సమావేశంలో చర్చించామని చెప్పారు. 7,99,692 మంది రెగ్యులర్ విద్యార్థులు, 27,783 మంది ప్రైవేటు అభ్యర్థులతో కలిపి మొత్తంగా 8,27,475 మంది ప్లస్‌టూ పరీక్షలు రాయనున్నారని చెప్పారు.

పరీక్షల షెడ్యూల్ విడుదల చేస్తున్న మంత్రి అన్బిల్ మహేష్

● 10వ తరగతి మార్చి 11 నుంచి ఏప్రిల్ 6 వరకు పబ్లిక్ పరీక్షలు జరుగనున్నాయని చెప్పారు. 8,82,806 మంది విద్యార్థులు, 26,196 మంది ప్రైవేటు అభ్యర్థులు రాయనున్నారని పేర్కొన్నారు. 49 వేల మంది ఉపాధ్యాయులు, అంతే సంఖ్యలో ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది నియమించామన్నారు. ఎన్నికల కమిషన్‌తో చర్చించిన తర్వాతే రాష్ట్రంలో పబ్లిక్ పరీక్ష తేదీలు ప్రకటిస్తున్నామని వెల్లడించారు.

ఈ ఏడాది నుంచి ప్లస్ వన్ పబ్లిక్ పరీక్ష రద్దు..

ప్లస్ వన్ విద్యార్థులకు ఈ ఏడాది నుంచి పబ్లిక్ పరీక్ష రద్దు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. గతేడాది ఉత్తీర్ణత పొందని విద్యార్థులకు మార్చి 3 నుంచి 27 వరకు పరీక్షలు నిర్వహించనున్నామన్నారు. ఈ పరీక్షలు 19,107 మంది రెగ్యులర్, 5,944 మంది ప్రైవేటు అభ్యర్థులతో కలిపి మొత్తంగా 25,051 మంది రాయనున్నారని తెలిపారు. రాష్ట్రంలో 2016-17 విద్యా సంవత్సరం వరకు ప్లస్ వన్‌కు పబ్లిక్ పరీక్ష ఉండేదికాదు. ఆ తర్వాతి నుంచి నిర్వహిస్తున్నారు.

వందేళ్లు దాటి ఎలా ఉంటున్నాయి?

● వృక్షాలపై శాస్త్రీయ పరిశోధన ● చెన్నైలో మొదలుపెట్టిన గ్రీన్ తమిళనాడు మిషన్

ఎన్నో విపత్తులు, తుపాన్లు, అత్యంత భారీ వర్షాలు, కాలుష్యం, వాతావరణ మార్పులు.. వాటిని తట్టుకుని వందల ఏళ్ల వరకు కొన్ని వృక్షాలు ఎలా ఉండగలుగుతున్నాయి? ఉనికి ఎలా కాపాడుకుంటున్నాయి? ఈ రహస్యాన్ని బయటికి తీయడంతో పాటు ఆయా వృక్షాలకు హెరిటేజ్ ట్యాగ్ వేసి గుర్తింపు ఇవ్వాలని ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ చేసింది. **- ఈనాడు-చెన్నై**

చెన్నై పరిధిలోని పార్కులు, ఇతరత్రా ప్రాంతాల్లో వందేళ్లు, 200ఏళ్లకు పైబడి పెరుగుతున్న భారీ వృక్షాలకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా నిర్ణయించింది. అలాంటి వారసత్వ సంపద వృక్షాలపై శాస్త్రీయపరమైన పరిశోధన ప్రారంభించింది గ్రీన్ తమిళనాడు మిషన్ విభాగం. ఇందుకోసం కోయంబత్తూరులోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ జెనెటిక్స్ అండ్ ట్రీ బ్రీడింగ్ (ఐఎఫ్‌జీటీబీ), చెన్నై అటవీ డివిజన్, నిళల్ ట్రస్ట్ సహకారం తీసుకుంటోంది. వారి సాయంతో వృక్షాల్లో అన్నేళ్ల ఎదుగుదలకు కారణాలపై నమూనాల్ని పరీక్షించి విశ్లేషించేలా ప్రణాళికలు చేశారు. వాతావరణ పరంగా మార్పులొస్తున్నా వాటిని తట్టుకుని ఎలా ఉండగలుగుతున్నాయి, కాలుష్య ప్రభావం ఎలా ఉంది, ఆ కాలుష్యాన్ని ఈ చెట్లు ఎంతమేర నిరోధించగలుగుతున్నాయి, ప్రజలకు ఎలాంటి మేలు జరుగుతోంది.. ఇలా చాలారకాల సమాచారాన్ని బయటికి తీయనున్నారు.

ఐఐటీ మద్రాస్ క్యాంపస్‌లో ఓ శతాధిక వృక్షం

ఆయా చెట్ల జన్యుక్రమాన్ని కూడా విశ్లేషించనున్నారు. అవి పెరుగుతున్న ప్రాంతాల్లో భూసార పరీక్షలు, అందే పోషకాలపైనా నమూనాలు సేకరించనున్నారు. ప్రస్తుతం వాటిపై చర్చలు జరుపుతున్నారు.

తెలుగు లోగిలిలో..

గ్రేటర్ చెన్నై కార్పొరేషన్‌లో వందేళ్లు దాటిన వృక్షాలు ఎన్ని ఉన్నాయో పరిశోధక బృందాలు సర్వే నిర్వహించాయి. 110 దాకా ఉన్నట్లు లెక్కతేలింది. వాటిలో కొన్ని 200-300ఏళ్ల వృక్షాలూ కనిపించాయి. రాజా అన్నామలైపురం గ్రీన్‌వేస్ రోడ్డులోని ఆంధ్ర మహిళా సభ ప్రాంగణంలో నగరంలోనే అత్యధిక వయసున్న వృక్షం ఉన్నట్లు గుర్తించారు. వయసు 239-292ఏళ్ల మధ్య ఉంటుందని చెబుతున్నారు. ఇలాంటివే మరి కొన్ని బయటపడ్డాయి. మరికొన్నిచోట్ల వందేళ్లు దాటకపోయినా చాలా అరుదైనవిగా కనిపించాయి. ఇలాంటి వాటిని సంరక్షించే విధానాలపైనా విధివిధానాలు రూపొందిస్తున్నారు. వాటిని 200 ఏళ్లు దాటించేంత ప్రణాళిక ఉండాలనే దిశగా భద్రత ఏర్పాట్లు చేయాలని అనుకుంటున్నారు. ఈ క్రతువులో ప్రజల్ని ఎలా భాగస్వామ్యుల్ని చేయాలనే కోణంలోనూ ఆలోచిస్తున్నారు.

పుస్తక రూపంలో..

వచ్చిన ఫలితాల ఆధారంగా నగరంలోని శతాధిక వృక్షాలపై ప్రత్యేక పుస్తకం తెచ్చేందుకు రంగం సిద్ధం చేశారు. ఒక్కో వృక్ష ప్రత్యేకత, చరిత్రను చెబుతూ విశ్లేషించనున్నారు. తొలి విడతగా అత్యధిక వయసున్న తొలి 50 వృక్షాలకు ఈ పని చేయనున్నారు. వాటికి హెరిటేజ్ ట్యాగ్ వేసి పర్యాటక ప్రాంతంగా మార్చనున్నారు.

శతాధిక వృక్షాల్లో ప్రధానమైనవి..

ప్రాంతం	వయసు(ఏళ్లలో)
ఆంధ్ర మహిళా సభ, రాజా అన్నామలైపురం	239-292
విల్లివాక్కం రైల్వేస్టేషన్	203-248
రాజా ముత్తయ్య రీసెర్చి లైబ్రరీ, తరమణి	189-232
గాంధీ మండపం	186-227
గిండి నేషనల్ పార్క్	200
కొట్టూరుపురం	200
తమిళనాడు మెడికల్ సర్వీస్ కార్పొరేషన్ ప్రాంగణం, ఎగ్మోర్	200
సెమ్మొళి పూంగ	200
థియోసాఫికల్ సొసైటీ, అడయార్	200

అనుకూలమైన తీర్పు ఇప్పిస్తానని

నగదు తీసుకొన్నట్లు లాయర్‌పై ఆరోపణలు

◗ కేసు విచారణ నుంచి తప్పుకొన్న న్యాయమూర్తి

ప్యారిస్, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ వర్తకానికి సంబంధించిన మోసం కేసులో అనుకూలమైన తీర్పు ఇప్పించేందుకు ఓ సీనియర్ న్యాయవాది నగదు తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో న్యాయమూర్తి విచారణ నుంచి తప్పుకొంటున్నట్లు ప్రకటించారు. 2008-09లో ఇండియన్ మెటల్స్ అండ్ మినరల్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వద్ద ఆన్‌లైన్ వర్తకంలో సుమారు రూ.113.38 కోట్లు మోసానికి పాల్పడినట్లు చెన్నై ఎన్ఎస్‌సీ బోస్ సాలైకి చెందిన తండ్రీ కుమారులు నరేష్‌ప్రసాద్ అగర్వాల్, గణేశ్ అగర్వాల్‌పై సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ కేసు నుంచి తనను విడుదల చేయాలని గణేశ్ అగర్వాల్, కేసు రద్దు చేయాలని నరేష్ ప్రసాద్ అగర్వాల్ మద్రాసు హైకోర్టులో అప్పీల్ చేశారు. ఈ పిటిషన్లు న్యాయమూర్తి జస్టిస్ నిర్మల్‌కుమార్ విచారణలో ఉన్నాయి. పిటిషనర్లకు అనుకూలంగా తీర్పు ఇప్పించేందుకు న్యాయమూర్తికి ఇవ్వాలని ఈ కేసులో వాదనలు వినిపించే సీనియర్ లాయర్ మురళీకుమరన్ రూ.50 లక్షలు తీసుకున్నట్లు ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ తరఫున కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖకు ఫిర్యాదు వెళ్లింది. ఆ ఫిర్యాదు నకలు మద్రాసు హైకోర్టు రిజిస్ట్రార్‌కు అందినట్లు సదరు న్యాయమూర్తి దృష్టికి వచ్చింది. అనంతరం న్యాయమూర్తి సంబంధిత లాయర్‌ను పిలిపించి విచారించారు. ఆరోపణలను న్యాయవాది ఖండించి తాను విచారణకు సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు. లాయర్ నగదు తీసుకున్నారా లేదా అనే విషయాన్ని విజిలెన్స్ విభాగం విచారించాలని న్యాయమూర్తి ఉత్తర్వులు ఇచ్చారు. తాను ఈ కేసు విచారణ నుంచి తప్పుకొంటున్నట్లు, మరో న్యాయమూర్తి విచారించేలా ప్రధాన న్యాయమూర్తికి సిఫారసు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

అసోసియేషన్ పేరు దుర్వినియోగం చేశారు

ప్యారిస్: అనుకూలంగా తీర్పు ఇప్పించేందుకు సీనియర్ లాయరు నగదు వసూలు చేసినట్లు తాము ఫిర్యాదు చేయలేదని ఆలిండియా లాయర్స్ అసోసియేషన్ ఫర్ జస్టిస్ తరఫున రాష్ట్ర సమన్వయకర్త అదియమాన్ సోమవారం మద్రాసు హైకోర్టుకు లేఖ రాశారు. న్యాయమూర్తి జస్టిస్ నిర్మల్‌కుమార్ లేదా మరెవరికీ తమ అసోసియేషన్ ఎలాంటి ఫిర్యాదు లేఖ పంపలేదన్నారు. తమ అసోసియేషన్ పేరు దుర్వినియోగం చేశారన్నారు. సంబంధితులను గుర్తించి చర్యలు చేపట్టాలని పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

రానున్న ఎన్నికల్లో డీఎంకే కూటమిదే విజయం

ప్యారిస్, న్యూస్‌టుడే: రాబోయే ఎన్నికల్లో డీఎంకే కూటమి భారీ మెజారిటీతో అధికారంలోకి వస్తుందని ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైగో తెలిపారు. ఎల్‌టీటీఈకి విధించిన నిషేధాన్ని రద్దు చేయాలని వైగో 2013లో మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అప్పటి నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ పిటిషన్ సోమవారం విచారణకు వచ్చింది. విచారణ 26కి వాయిదా వేశారు. అనంతరం వైగో విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సనాతన ధర్మాన్ని మైనారిటీ ప్రజలపై రుద్దేందుకు యత్నిస్తోందని చెప్పారు. తమిళనాడులో పెరియార్, అన్నా అభివృద్ధి చేసిన ద్రావిడ వాదాన్ని పూర్తిగా నాశనం చేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మాట్లాడారని, ప్రధాని మోదీ తమిళం మాట్లాడుతున్నట్లు నటిస్తున్నారని విమర్శించారు. నటి త్రిషపై భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ అలా మాట్లాడి ఉండకూడదని చెప్పారు.

హైకోర్టు ప్రాంగణంలో ఎండీఎంకే ప్రధాన కార్యదర్శి వైగో తదితరులు

రెండు సంస్థలతో రూ.5,980 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రూ.5,980 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో రెండు సంస్థలు అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. జపాన్‌కు చెందిన మినిబియామిట్సుమి ప్రైవేట్ లిమిటెడ్ అనుబంధ సంస్థ ఎన్ఎంబీ మినిబియా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రూ.1,980 కోట్ల పెట్టుబడితో 1,400 మందికి ఉద్యోగావకాశాలు కల్పించేలా తిరువళ్లూర్ జిల్లాలో సెమీ కండక్టర్ ఎలక్ట్రికల్ ఉపకరణాలు, మోటార్ల తయారీ ప్రాజెక్టును నెలకొల్పనుంది. ఎక్వస్ గ్రూపు రూ.4వేల కోట్ల పెట్టుబడితో 7వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించేలా కృష్ణగిరి జిల్లా సిప్కాట్-శూలగిరి ఇండస్ట్రియల్ పార్కులో విమాన యంత్రాలు, గేరు బాక్సు విడిభాగాల తయారీ చేపట్టనుంది. ఇందుకు సంబంధించి సచివాలయంలో సోమవారం ముఖ్యమంత్రి సమక్షంలో ఆ సంస్థల ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నారు.

ముఖ్యమంత్రి సమక్షంలో అవగాహన ఒప్పందాలతో సంస్థల ప్రతినిధులు

తమిళనాడులోని శ్రీలంక తమిళులకు పౌరసత్వం కల్పించండి

☛ ప్రధానికి స్టాలిన్ లేఖ

చెన్నై, న్యూస్‌టుడే: తమిళనాడులో 40ఏళ్లకుపైగా నివసిస్తున్న శ్రీలంక తమిళులకు పౌరసత్వం, దీర్ఘకాలిక వీసా అందజేత వంటి స్థిరమైన, శాశ్వత పరిష్కారాన్ని చూపించాలని ప్రధాని మోదీని ముఖ్యమంత్రి స్టాలిన్ కోరారు. ఈ మేరకు ప్రధానికి రాసిన లేఖలో... ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 89వేల మంది శ్రీలంక తమిళులు నివసిస్తున్నారని పేర్కొన్నారు. వారిలో అత్యధికులు 30ఏళ్లకుపైగా ఇక్కడ నివసిస్తున్నారని, వారిలో 40శాతం మంది ఇక్కడే జన్మించారని తెలిపారు. ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ (మినహాయింపు) ఉత్తర్వులు-2025 ప్రకారం 2015 జనవరి 9 వరకు భారతదేశంలో తలదాచుకున్న శ్రీలంక తమిళులను 'చట్టవిరుద్ధమైన వలసదారులు'గా భావించకూడదనే వివరణను కేంద్రం జారీ చేయాలని కోరారు. ఇది శ్రీలంక తమిళుల సుదీర్ఘకాల చట్ట పరిష్కారానికి భరోసా ఇస్తుందని తెలిపారు. శ్రీలంక తమిళుల పౌరసత్వ దరఖాస్తులను పరిశీలించడానికి అడ్డంకిగా ఉన్న గత పరిపాలన ఉత్తర్వులను రద్దు చేయాలన్నారు. పౌరసత్వం, దీర్ఘకాలిక వీసా దరఖాస్తులను త్వరగా పరిశీలించి చర్యలు చేపట్టేందుకు తగిన అధికారాలను కలెక్టరు, ఎస్పీకి అందించాలని కోరారు.

కళాకారులకు పురస్కారాల ప్రదానం

చెన్నై, న్యూస్‌టుడే: సినీరంగ కళాకారులకు ముఖ్యమంత్రి పురస్కారాలు ప్రదానం చేశారు. కళారంగంలో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులను సన్మానించేలా రాష్ట్ర ప్రభుత్వం తరఫున కరుణానిధి పేరిట అందిస్తున్న 'కలైజ్ఞర్ నినైవు కలైతురై విత్తగర్' పురస్కారాన్ని 2024వ ఏడాదికి సీనియర్ సినీ నటి ఎం.ఎన్.రాజం, 2025వ ఏడాదికి సీనియర్ సినీ దర్శకుడు ఎస్.పి.ముత్తురామన్‌లకు ఇటీవల ప్రకటించారు. ఆ మేరకు సచివాలయంలో తమిళ అభివృద్ధి, సమాచారశాఖ తరఫున పురస్కారాలను ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రదానం చేసి రూ.10లక్షల నగదు, జ్ఞాపిక అందించారు. మంత్రి సామినాథ్ పాల్గొన్నారు.

ఎస్.పి.ముత్తురామన్, ఎం.ఎన్.రాజంకు పురస్కారాలు అందిస్తున్న స్టాలిన్, మంత్రి సామినాథన్ తదితరులు

కూటమిలో డీఎండీకే చేరే విషయం మార్చి 1న తెలుస్తుంది

ప్యారిస్, న్యూస్‌టుడే: తమ కూటమిలో డీఎండీకే చేరే విషయం 1వ తేదీ తెలుస్తుందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ తెలిపారు. మదురైలో ఎన్డీయే కూటమి సమావేశానికి సోమవారం పందల్‌కాల్ నాటిన తర్వాత ఆయన విలేకరులతో మాట్లాడారు. మదురైలో మార్చి 1వ తేదీ ఎన్డీయే బహిరంగ సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొంటారని చెప్పారు. డీజీపీని నియమించని ప్రభుత్వం శాంతిభద్రతలను ఎలా కాపాడుతుందని ప్రశ్నించారు. 33 లాకప్ మరణాలు జరిగాయని, పోలీసే మరో పోలీసుని లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. డీఎంకే చెప్పిన 500 ఎన్నికల హామీల్లో 70 మాత్రమే నెరవేరుస్తోందన్నారు. నటి త్రిష గురించి చేసిన వ్యాఖ్యలపై విలేకరులు అడిగిన ప్రశ్నకు ఎవరి మనసుని వ్యక్తిగతంగా బాధపెట్టాలని తాను అనుకోనని సమాధానమిచ్చారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఈపీఎస్ ప్రకటించిందే డీఎంకే కాపీ కొట్టిందని తెలిపారు.

విలేకరులతో మాట్లాడుతున్న నయినార్ నాగేంద్రన్

త్రిషపై వ్యాఖ్యలకు నయినార్ క్షమాపణలు

సైదాపేట: నటి త్రిషపై పొరపాటున వ్యాఖ్యలు చేశానని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ తెలిపారు. ఎవరైనా ఈ విషయంలో బాధపడుతుంటే తాను హృదయపూర్వక క్షమాపణలు తెలుపుకొంటున్నానన్నారు. తిరునెల్వేలిలో ఆయన సోమవారం విలేకర్లతో మాట్లాడారు.

అవినీతి ఆరోపణలు నిరూపించకపోతే అమిత్‌షా పదవి నుంచి వైదొలగాలి

☛ నారాయణసామి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: తనపై అవినీతి ఆరోపణలు నిరూపించకపోతే కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పదవి నుంచి వైదొలగాలని పుదుచ్చేరి మాజీ ముఖ్యమంత్రి నారాయణసామి తెలిపారు. ఆయన సోమవారం పుదుచ్చేరి కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రూ.15 వేల కోట్ల అవినీతి జరిగిందని అమిత్‌షా ఆరోపణలు చేశారన్నారు. అందుకు ఆధారాలు చూపాలని డిమాండ్ చేశారు. తాను విచారణకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఎవరు అవినీతి చేశారో, చేస్తున్నారో ప్రజలకు బాగా తెలుసన్నారు. ఇప్పుడున్న ప్రభుత్వం ఐదేళ్ల పాలన విజయాలను, తదుపరి అధికారంలోకి వస్తే ఏం చేస్తారో తెలియజేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో ఎన్డీయే కూటమి నాలుగు స్థానాల్లో కూడా గెలవదని తెలిపారు.

మహిళా హక్కుల పథకాన్ని అడ్డుకునే యత్నం: ఉదయనిధి

క్రీడా సామగ్రి అందిస్తున్న ఉదయనిధి స్టాలిన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: మగళిర్ ఉరిమైతొగై పథకాన్ని ఎలాగైనా అడ్డుకోవాలని కొందరు ప్రయత్నిస్తున్నారని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ ఆరోపించారు. తిరుచ్చి జిల్లా లాల్‌కుడి మున్సిపాలిటీలో రూ.31.89కోట్లతో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ బస్ టెర్మినల్, రూ.4.69 కోట్లతో పూర్తి చేసిన మున్సిపల్ కార్యాలయ భవనాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డీఎంకే మళ్లీ పాలనలోకి వస్తే మహిళా హక్కుల పథకం మొత్తాన్ని రూ.2వేలు పెంచి ఇస్తామని సీఎం హామీ ఇచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేరుస్తారనే నమ్మకం ప్రజలకు ఉందని చెప్పారు.

రెండురోజుల్లో క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు

ఆర్కేనగర్: మరో రెండురోజుల్లో 150మంది క్రీడాకారులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ తెలిపారు. పుదుకోట్టైలో తమిళనాడు క్రీడా అభివృద్ధి అథారిటీ తరఫున సోమవారం జరిగిన కార్యక్రమంలో 300 పట్టణ స్థానిక సంస్థలకు క్రీడా పరికరాల కిట్లను, మహిళా సంఘాలకు రూ.32కోట్ల రుణాలను ఉపముఖ్యమంత్రి ఉదయనిధిస్టాలిన్ అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 10లక్షల మంది కళాశాల విద్యార్థులకు ఉచితంగా ల్యాప్‌టాప్‌లు అందజేశామని చెప్పారు.

నేడు ఓటాన్ అకౌంట్ బడ్జెట్

శాసనసభలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి వేలు

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్ర శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను మంగళవారం సమర్పించనున్నారు. ఈ ఏడాది తొలి సమావేశం జనవరి 20న ప్రారంభమై 24న ముగిసిన విషయం తెలిసిందే. డీఎంకే ప్రభుత్వ హయాం మేనెలతో ముగియనున్న నేపథ్యంలో 2026-27వ ఏడాదికిగాను ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఉదయం 9.30కు ఆర్థికమంత్రి తంగం తెన్నరసు బడ్జెట్‌ను కాగితరహితంగా సమర్పించనున్నారు. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో ఈ బడ్జెట్‌లోని ప్రకటనలపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. మైనారిటీలు, యువతను ఆకర్షించేలా కీలకమైన ప్రకటనలు చోటుచేసుకోవచ్చనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. శాసనసభలో కుర్చీలు, మైక్‌ల వంటి ఏర్పాట్లను సోమవారం మంత్రి వేలు పరిశీలించారు.

జీసీసీ క్లైమేట్ బడ్జెట్..

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై మహానగర పాలకసంస్థ(జీసీసీ) 2025-26వ ఏడాదికి తొలి క్లైమేట్ బడ్జెట్‌ను మేయర్ ప్రియ ఆవిష్కరించారు. ఆ ఆర్థిక ఏడాదిలో క్యాపిటల్ ఫండ్ ఖర్చుల కోసం జీసీసీ రూ.3,190.61 కోట్లను కేటాయించగా అందులో రూ.1,341.2 కోట్లను క్లైమేట్‌కు సంబంధించిన ఖర్చులకు నిర్దేశించింది. ఇందులో శాఖలవారీగా పట్టణ వరదలు, నీటి కొరత, డ్రైనేజీ నిర్వహణ వంటివి ఉన్నాయి. ఈ నేపథ్యంలో క్లైమేట్ బడ్జెట్‌ను రిప్పన్ బిల్డింగ్‌లో సోమవారం మేయర్ ప్రియ ఆవిష్కరించగా డిప్యూటీ కమిషనర్(రెవెన్యూ, ఫైనాన్స్) పృథ్వీరాజ్ స్వీకరించారు. వెంట డిప్యూటీ మేయర్ మహేశ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

బడ్జెట్‌ను ఆవిష్కరిస్తున్న మేయర్ ప్రియ తదితరులు

ప్రసంగిస్తున్న ఎడప్పాడి పళనిసామి

రాష్ట్రంలో పోలీసులకు రక్షణ కరవు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ప్రజలకు భద్రత కల్పిస్తున్న పోలీసులకే రక్షణ కరవైందని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిసామి ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో ఖాళీలు భర్తీ చేయడంలేదని, డీఎంకే పాలనలో ధరలు పెరిగాయని విమర్శించారు. ఈరోడ్ జిల్లా అరియప్పంపాళయంలో ఆదివారం రాత్రి ఆయన మాట్లాడారు. జయలలిత మృతి తర్వాత అన్నాడీఎంకే పలు సమస్యలు ఎదుర్కోగా కార్యకర్తల సహకారంతో అధిగమించామని చెప్పారు.

సాగులో 25 శాతం మందే

సైదాపేట: రాష్ట్రంలో వ్యవసాయరంగంలో 25 శాతం మందే ఉన్నారని రాష్ట్ర ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు జయరంజన్ తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక నివేదికను సోమవారం విడుదల చేశారు. జయరంజన్ విలేకర్లతో మాట్లాడుతూ ఉన్నత విద్యలో విద్యార్థుల చేరికలో రాష్ట్రం మొదటి స్థానంలో ఉందన్నారు. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తిలో రాష్ట్రంలో అపరిమిత వృద్ధి ఉందన్నారు. తమిళనాడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు పయనిస్తోందని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షుడు జయరంజన్

వలసల వివరాల నమోదుకు కొత్త వెబ్‌సైట్

సైదాపేట, న్యూస్‌టుడే: తమిళుల వలసలకు సంబంధించిన వివరాలను నమోదు చేసేందుకు 'తమిళర్ దడం' అనే కొత్త వెబ్‌సైట్‌ను ప్రభుత్వం ప్రారంభించింది. మైనారిటీ, ప్రవాస తమిళుల సంక్షేమశాఖ మంత్రి నాజర్ సచివాలయంలో సోమవారం వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. 'తమిళర్‌మణం' పథకం కింద విదేశాల్లో రెండేళ్లు పని చేసేందుకు 10 మంది కళాశిక్షకులకు నియామకపత్రాలను మంత్రి అందజేశారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

వెబ్‌సైట్ ప్రారంభిస్తున్న మంత్రి నాజర్, పక్కన అధికారులు

(c) eenadu

అలరించిన ఈల గాన కచేరి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: చెన్నై అంబత్తూర్ గంగైనగర్ అన్నా మెయిన్ రోడ్డు కళ్లిక్కుప్పంలోని గురువాయూర్ దొరై మ్యూజిక్ సెంటర్‌లో ఆదివారం రాత్రి ఏర్పాటైన ఈల గాన ఆధ్యాత్మిక కచేరి అలరించింది. ఆనందం సీనియర్ సిటిజన్ హోమ్‌లోని వృద్ధులు విజిల్ విజార్డ్ డాక్టర్ కొమరవోలు శివప్రసాద్ ఈల గానం విని తన్మయత్వం చెందారు. త్యాగరాజస్వామి తదితర కీర్తనలను శివప్రసాద్ ఆలపించి అందరి మన్ననలను పొందారు. కల్యాణులు కోరిక మేరకు త్యాగరాజ రచన నగుమోము గనలేని, పురందరదాసు రచించిన ప్రాచుర్యం పొందిన కీర్తనలు ఆలపించారు. చెన్నైలో గుర్తింపు పొందిన మదిపాక్కం సురేష్, మదిపాక్కం మురళి, రామానుజం వాద్య సహకారం అందించారు.

ఈలతో కృతులు ఆలపిస్తున్న శివప్రసాద్

అంతర్జాతీయ చెస్ పోటీల్లో చెన్నై క్రీడాకారుడి సత్తా

రామ్ ఎస్ కృష్ణన్‌కు ట్రోఫీ అందజేస్తున్న సెంథిల్ బాలాజీ

విల్లివాక్కం, న్యూస్‌టుడే: అఖిల భారత దివ్యాంగుల చెస్ సమాఖ్య, కరూర్ జిల్లా దివ్యాంగుల చెస్ సమాఖ్య తరఫున ఈ నెల 11 నుంచి 15వ తేదీ వరకు అంతర్జాతీయ ఓపెన్ రేటింగ్ చెస్ పోటీలు నిర్వహించారు. పలు విభాగాలలో నిర్వహించిన పోటీలో భారత్ సహా పలు దేశాలకు చెందిన 1,000 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారు. 9 రౌండ్లుగా జరిగిన పోటీలలో చెన్నైకి చెందిన రామ్ ఎస్ కృష్ణన్ ప్రథమ స్థానంలో నిలిచారు. సేలంకి చెందిన కనిష్కా, చెన్నైకి చెందిన హరిదేవ్, మిథున్, కేశవన్ ద్వితీయ స్థానం దక్కించుకున్నారు. రష్యా క్రీడాకారుడు గోసెవ్‌నిలి డేవిడ్, మహారాష్ట్ర క్రీడాకారుడు భువన్ సుహాస్ సిడిల్, తమిళనాడుకు చెందిన కవిన్, అమర్‌నాథ్, ప్రదీప్ బాలసుబ్రమణియన్ తృతీయ స్థానం దక్కించుకున్నారు. విజేతలకు ఆదివారం సాయంత్రం కరూర్ ఎమ్మెల్యే సెంథిల్ బాలాజీ ట్రోఫీలు, బహుమతులు అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ భక్తుల తరఫున శివాలయాలకు పూజా సామగ్రి అందజేత

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురంలో నివాసం ఉంటున్న ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 'టీం రుద్ర' అనే యువ శివభక్తుల బృందం నేతృత్వంలో శివాలయాలకు పూజా సామగ్రి అందించారు. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు కాంచీపురంలోని సుమారు 150 శివాలయాలను దర్శించుకుని ఒక్కో గుడికి నేపాల్ నుంచి తీసుకొచ్చిన రుద్రాక్ష మాలలు, పుష్పమాలలు నుంచి సేకరించిన జలంతో నింపిన కలశాలు, అభిషేక ఆరాధనకు పూజా సామగ్రిని అందించారు. ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు బృందం ప్రతినిధి ఆదిత్యస్వామి తెలిపారు.

ఏకాంబరనాథర్ ఆలయం వద్ద ఆంధ్రా భక్తులు

మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించండి

● జీసీసీ బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి
● ఓఎమ్మార్, ఈసీఆర్ నివాసితుల డిమాండ్

- న్యూస్‌టుడే, వడపళని :

రెండు రోజుల్లో రాష్ట్ర బడ్జెట్, ఆ తర్వాత చెన్నై మహానగర పాలక సంస్థ బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఈ క్రమంలో ఓల్డ్ మహాబలిపురం రోడ్డు(ఎమ్మార్), ఈస్ట్ కోస్ట్ రోడ్డు(ఈసీఆర్) ప్రాంతాల నివాసితుల సంఘాలు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఏళ్ల తరబడి పెండింగులో ఉన్న సమస్యలపై దృష్టి సారించాలని డిమాండు చేస్తున్నాయి.

ఓల్డ్ మహాబలిపురం రోడ్డు ప్రాంతం

15 ఏళ్లుగా ఎదురుచూపు

ఓఎమ్మార్ నివాసితులు పైపుల ద్వారా తాగునీరు, భూగర్భ మురుగు నీటి కనెక్షన్ల కోసం 15ఏళ్లుగా ఎదురు చూస్తున్నారని ఫెడరేషన్ ఆఫ్ ఓఎమ్మార్ రెసిడెంట్ అసోసియేషన్స్ ప్రతినిధి హర్ష కోడా పేర్కొన్నారు. మోడల్ స్కూల్ రోడ్డులో బహుళ అంతస్తుల భవనాల్లో మురుగు నీటి వ్యవస్థ అధ్వానంగా ఉందని, వర్షాకాలంలో తరచూ వరదలు సంభవిస్తున్నాయని తెలిపారు. 2016 నుంచి రాష్ట్ర ప్రభుత్వం, చెన్నై మహానగర పాలక సంస్థ (జీసీసీ) నీటి పారుదల ప్రాజెక్టులకు ప్రతిసారి బడ్జెట్‌లో కేటాయింపులు చేసినా పనులు పూర్తి స్థాయిలో ముగించేందుకు సరిపోవడం లేదని పేర్కొన్నారు.

ఐటీ కారిడార్‌లోనూ ఇదే పరిస్థితి

చెన్నై ఐటీ కారిడార్‌లో షోలింగనల్లూరు కీలకంగా ఉంది. ఆస్తి, అమ్మకపు పన్నుల ద్వారా ప్రభుత్వానికి ఆదాయాన్ని అందిస్తున్న ఈ ప్రాంతంలో దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న సమస్యలను పరిష్కరించడానికి తగిన చర్యలు చేపట్టాలని కోరారు. ఒప్పందాలు, ఖర్చులలో పారదర్శకత, నీటి నిర్వహణలో నాణ్యతా ప్రమాణాలకు కట్టుబడి ఉండటం, వరద ప్రమాదాలను తగ్గించేందుకు కావాల్సిన పరిష్కార యంత్రాంగాన్ని కూడా ఏర్పాటు చేయాలని విన్నవించారు. కొడుంగైయూర్ చెత్త డంపింగ్ యార్డులో విద్యుత్తు తయారీని పెంచే ప్రతిపాదనను పునర్‌పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.

నెమ్మెలి నుంచి రాని నీరు

నెమ్మెలి నిర్లవణీకరణ ప్లాంట్ ప్రాజెక్టు కింద ఓవర్ హెడ్ ట్యాంక్‌ను ముఖ్యమంత్రి పది రోజుల క్రితం ప్రారంభించారు. అయితే ఇప్పటివరకు గృహాలకు నీటి సరఫరా జరగలేదని నీలాంగరై నివాసితుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు గోమతి నాయగం పేర్కొన్నారు. కనెక్షన్ ఛార్జీలపై స్పష్టత లేదని, దీనికయ్యే ఖర్చు రూ.80వేల వరకు ఉండొచ్చని, నీటి మీటర్ల ఏర్పాటు కూడా ఇంకా అమల్లోకి రాలేదని ఆయన చెప్పారు.

రహదారి విస్తరణ పనుల్లో జాప్యం

తిరువాన్మియూర్ నుంచి అక్కరై వరకు ఆరు వరుసల రహదారి విస్తరణ పనుల్లో జాప్యం జరుగుతోందని, 50శాతం వరకు మాత్రమే పనులు జరిగాయని, భూసేకరణ కారణంగా పనులు ఆగిపోయాయని నాయగం తెలిపారు. అదేవిధంగా ఈసీఆర్, ఓఎమ్మార్‌లను కలిపేందుకు ప్రతిపాదించిన మూడు ఇనుప గిర్డర్ వంతెన పనులు ఏడాదిగా జరగలేదన్నారు. వేళచ్చేరిలోని టాన్సీ నగర్, భువనేశ్వరి నగర్, వీజీపీ నగర్, సెల్వ నగర్‌ల నుంచి వరద నీరు ప్రవహిస్తుందని, కల్వర్టుకు పల్లికరణై మార్ష్‌ల్యాండ్‌కు సరైన మార్గం లేకపోవడంతో నీరు నిలిచి పోతోందన్నారు. ఏటా నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటిస్తున్నా ఇప్పటివరకు పనులు పూర్తి కాలేదని సారథి నగర్ నివాసితుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి టీఆర్ సుభాష్ పేర్కొన్నారు.

నిర్మాత తమిళ్ అళగన్ మృతికి సీఎం సంతాపం

చెన్నై, న్యూస్‌టుడే: సినీ నిర్మాత తమిళ్ అళగన్ మృతికి ముఖ్యమంత్రి స్టాలిన్ సంతాపం ప్రకటించారు. తన సంతాప సందేశంలో... రాజకీయం, కళారంగాల్లో సమర్థవంతంగా వ్యవహరించి అందరి మన్ననలు అందుకున్న మాజీ మంత్రి ఆర్.ఎం. వీరప్పన్ పెద్ద కుమారుడు తమిళ్ అళగన్ మృతివార్త ఆవేదన కలిగించిందని తెలిపారు. ఆయన మృతికి ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ఆయన మృతితో బాధపడుతున్న కుటుంబీకులు, బంధువులు, మిత్రులు తదితరులకు సానుభూతి ప్రకటించారు.

'జాలర్ల సమస్యలపై అమిత్‌షా ఎందుకు మాట్లాడలేదు'

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: జాలర్ల సమస్యలపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఎందుకు నోరు మెదపలేదని పుదుచ్చేరి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎంపీ వైద్యలింగం ప్రశ్నించారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడుతూ... ఎన్డీయే ప్రభుత్వానికి వ్యతిరేకంగా పుదుచ్చేరిలో గత 21వ తేదీ నుంచి అన్ని నియోజకవర్గాల్లో పాదయాత్ర జరిగిందని తెలిపారు. మాహెలో 24న, తర్వాత కారైక్కాల్, యానాంలో జరుగుతుందని తెలిపారు. రెండు రోజుల క్రితం కారైక్కాల్‌లో జరిగిన సభలో పాల్గొన్న అమిత్‌షా మత్స్యకారుల గురించి ఏం మాట్లాడలేదన్నారు. నకిలీ మందుల కేసులో రూ.10వేల కోట్ల మేర అవినీతి జరిగిందన్నారు. గత కాంగ్రెస్ పాలనలో రూ.15వేల కోట్ల అవినీతి జరిగిందని చెప్పిన్న అమిత్‌షా గత ఐదేళ్లలో ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. రాష్ట్ర హోదా ఇవ్వకుంటే ఎన్నికలను బహిష్కరిస్తామని చెప్పిన రంగసామి ఆ విషయాన్ని అమిత్‌షాకు చెప్పకుండా పొత్తు కొనసాగిస్తున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌లో కమిటీ ఏర్పాటు చేసిన తర్వాత కూటమి పార్టీలతో సీట్ల పంపకాలపై చర్చలు జరుపుతామని చెప్పారు.

మృతుల కుటుంబాలకు ప్రభుత్వ సాయం వెల్లడి

చెన్నై, న్యూస్‌టుడే: తూత్తుకుడి జిల్లా వైప్పార్-1 గ్రామంలోని ఈస్ట్ కోస్ట్ రోడ్డులో ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు పిల్లలు సహా ఐదుగురు మరణించిన దుర్ఘటనపై ముఖ్యమంత్రి స్టాలిన్ ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబీకులు, బంధువులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. బాధిత కుటుంబాలకు రూ.3లక్షల చొప్పున సీఎం పబ్లిక్ రిలీఫ్ ఫండ్ నుంచి అందించాలని అధికారులను ఆదేశించారు.

ఊటీలో విద్యుత్ బస్సుల సేవలు ప్రారంభం

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా ఊటీ సెంట్రల్ బస్టాండ్‌లో సోమవారం 16 ఆధునిక ఎలక్ట్రిక్ బస్సులను ప్రభుత్వ చీఫ్ విప్ రామచంద్రన్ సోమవారం ప్రారంభించారు. బస్సులలో మహిళలకు ఇబ్బందులు తలెత్తితే వాటిలోని 'ప్యానిక్ బటన్' నొక్కితే సమీపంలోని కంట్రోల్ రూం సమాచారం తెలుసుకొని చర్యలు తీసుకునే విధంగా సౌకర్యం కల్పించారు.

తలైవర్.. ఒక్క సెల్ఫీ ప్లీజ్..

చెన్నై, న్యూస్‌టుడే: కేరళలో జరిగిన 'జైలర్-2' చిత్రీకరణలో 2 రోజుల కిందట పాల్గొన్న రజనీకాంత్ ముగించుకుని ఆదివారం రాత్రికి విమానం ద్వారా చెన్నై చేరుకున్నారు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో అభిమానులు, భద్రతా సిబ్బంది ఆయనకు శాలువా కప్పి ఘనస్వాగతం పలికారు. సెల్ఫీలు తీసుకుని సంబరపడ్డారు. ఓ అభిమాని తన కుమార్తె పెళ్లికి రావాలంటూ ఆహ్వానపత్రికను అందించారు.

రజనీతో సెల్ఫీ తీసుకుంటున్న అభిమానులు, భద్రతా సిబ్బంది

సంస్కృతం ఎవరికీ మాతృభాష కాదు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: సంస్కృతం ఎవరికీ మాతృ భాష కాదని కేంద్ర పురావస్తు పరిశోధనశాఖ డైరెక్టర్ అమర్‌నాథ్ రామకృష్ణన్ పేర్కొన్నారు. తిరువళ్లూర్ కలెక్టరేట్ ప్రాంగణంలో జరుగుతున్న పుస్తక ప్రదర్శనను సోమవారం తిలకించిన ఆయన మాట్లాడుతూ.. పూర్వం తమిళనాడుకు చెందిన వారు ఈజిప్టు దేశంలో వర్తకం నిర్వహించినట్లు అక్కడ ఇటీవల లభించిన శిలాశాసనాలతో రుజువైందని తెలిపారు. దీంతో తమిళ భాష అతి ప్రాచీనమైనదిగా తేలిందన్నారు. సంస్కృత భాష కల్పితమని, ఆ భాష ఎవరికీ మాతృ భాషగా లేదని తాము నిర్వహించిన పరిశోధనల్లో వెల్లడైందన్నారు. సంస్కృతం పూజల కోసం ఏర్పాటైన భాషగా స్పష్టం చేశారు.

అమర్‌నాథ్ రామకృష్ణన్

ఫిన్నిష్ వాతావరణ సంస్థతో ఐఐటీఎం ఒప్పందం

వడపళని, న్యూస్‌టుడే: ఐఐటీ మద్రాస్, ఫిన్లాండ్‌కు చెందిన 'ఫిన్నిష్ వాతావరణ సంస్థ'(ఎఫ్ఈఎంఐ)తో కలిసి 'వయ్యు' (వీఏవైవైయూ) వర్చువల్ పరిశోధన కేంద్రం ఏర్పాటు చేయనుంది. ఐఐటీ ఐసీఎస్ఆర్ డీన్, ఆచార్యులు శాంతి పవన్, 'వయ్యు' పరిశోధన కేంద్రం సమన్వయకర్త, ఆచార్యులు చందన్ సారంగి, ఐఐటీ మద్రాస్ సివిల్ ఇంజినీరింగ్ విభాగ ఆచార్యులు పెట్టేరి తాలస్, ఆచార్యులు హన్నెలే కొర్హోనెన్, డాక్టర్ రాకేష్ కె.హుడా ఇటీవల ఒప్పందాలు కుదుర్చుకున్నారని ఐఐటీ సోమవారం ప్రకటన విడుదల చేసింది. హిమాలయన్ ఏరోసోల్స్‌పై మూడేళ్లుగా కలిసి పనిచేస్తూ ఐఐటీ మద్రాస్‌తో జరిగిన అవగాహన ఒప్పందం తమ సహకారాన్ని బలోపేతం చేయనుందని ఫిన్నిష్ వాతావరణ సంస్థ డైరెక్టర్ జనరల్, ఆచార్యులు పెట్టేరి తాలస్ తెలిపారు.

కనువిందు చేస్తున్న నల్ల కొంగలు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: అరుదుగా కనిపించే నల్ల కొంగలు ప్రస్తుతం ఈరోడ్ జిల్లాలోని పంట పొలాల్లో ఎక్కువగా కనిపిస్తున్నాయి. గత నెలలో జిల్లాలోని నీటి వనరుల ప్రాంతాల్లో నిర్వహించిన సర్వేలో పలు రకాల పక్షి జాతులను గుర్తించారు. ఈ నేపథ్యంలో నల్ల కొంగలను కూడా పెద్ద సంఖ్యలో గుర్తించారు. వరి నాట్లకు దున్నిన పొలాల్లో వాలుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. అంతరించిపోతున్న జాబితాలో ఉన్న నల్ల కొంగల జాతులను రక్షించాలని, వీటిని వేటాడకుండా నిషేధం విధించాలని పక్షుల ప్రేమికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

కళింగరాయన్ ప్రాంతంలోని పొలంలో వాలుతున్న నల్ల కొంగలు

అద్భుతం.. చిన్నారుల భరతనాట్యం

వడపళని, న్యూస్‌టుడే: శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానం ధర్మసంస్థ ఆధ్వర్యంలో చెన్నైలోని పరమేశ్వరి ఆలయంలో మహాశివ రాత్రి సందర్భంగా ఆది, సోమవారాలలో ఆలయంలోని శివలింగంతో పాటు సాలగ్రామాలకు నాలుగు జాముల పాటు రుద్రాభిషేకం నిర్వహించారు. ఆదివారం రాత్రి నాట్యార్పణ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు మహాశివుని కీర్తిస్తూ ప్రదర్శించిన భరతనాట్యం అద్భుతంగా ఉందని పలువురు భక్తులు కొనియాడారు. ఈ సందర్భంగా నిర్వాహకులు కళాకారులను సత్కరించారు.

భరతనాట్య ప్రదర్శనలో చిన్నారులు

రాజకీయ అండతో ఆస్తులు కూడబెట్టాను

● మంత్రి మాజీ సహాయకుడి వాంగ్మూలం

ప్యారిస్, న్యూస్‌టుడే: రాజకీయ అండ ఉపయోగించి పెద్ద మొత్తంలో ఆస్తులు కూడబెట్టినట్లు మంత్రి పళనివేల్ త్యాగరాజన్ మాజీ సహాయకుడు జై బాలాజీ పోలీసులకు వాంగ్మూలం ఇచ్చాడు. మదురైలో మోసం కేసులో జైబాలాజీ, ఆయన భార్య కళావతిని అరెస్టు చేశారు. ఇద్దరిని రెండు రోజులు కస్టడీకి తీసుకుని పోలీసులు దర్యాప్తు చేశారు. 2013లో స్థిరాస్తి వ్యాపారం మొదలుపెట్టానని, ఆ తర్వాత మరికొందరితో కలిసి పలు ప్రాంతాల్లో బ్రాంచ్‌లు ప్రారంభించి వివాదాస్పదమైన పద్ధతిలో ప్రజల నుంచి పెట్టుబడులు వసూలు చేశామని, వారికి స్థలాన్ని రిజిస్టర్ చేసివ్వడం ఇష్టంలేక తామే ఉంచుకున్నట్లు జై బాలాజీ పోలీసులకిచ్చిన వాంగ్మూలంలో చెప్పినట్లు తెలిసింది. నగదు చెల్లించిన వారు గొడవకు దిగడంతో తన రాజకీయ పలుకుబడి ఉపయోగించి మిగిలిన భూసేకరణలు ఇరికించి వారు తప్పించుకున్నట్లు పేర్కొన్నారు. పలువురు రాజకీయ నాయకులతో స్నేహాన్ని ఉపయోగించుకున్నట్లు, కొందరు స్థల యజమానులను బెదిరించి మోసం చేసినట్లు చెప్పారు. ఇతర రాష్ట్రాలలో పెట్టుబడులు పెట్టినట్లు తెలిపారు.

పరువునష్టం దావా కేసులో ఎంపీ టీఆర్ బాలు, అన్నామలై కోర్టుకు హాజరు

ప్యారిస్, న్యూస్‌టుడే: పరువునష్టం దావా కేసులో ఎంపీ టీఆర్ బాలు, భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై కోర్టులో హాజరయ్యారు. డీఎంకే ఫైల్స్ పేరుతో డీఎంకే మంత్రులు, సీనియర్ నేతల ఆస్తుల వివరాలను 2023లో అప్పటి భాజపా రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై విడుదల చేశారు. అన్నామలైకు వ్యతిరేకంగా డీఎంకే ఎంపీ టీఆర్ బాలు సైదాపేట కోర్టులో పరువు నష్టం దావా దాఖలు చేశారు. ఈ కేసు సోమవారం మళ్లీ విచారణకు వచ్చింది. అన్నామలై, ఎంపీ టీఆర్ బాలు వద్ద క్రాస్ ఎగ్జామినేషన్ జరిగింది. టీఆర్ బాలు తరఫున 'కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు మూడు దర్యాప్తు నియోగం ద్వారా 10 బోట్లను కొనుగోలు చేసినట్లు ఎంకే ఆరోగించి వివరణ తెలిపిందని మాట్లాడారని, అదే ఆధారంగా చేసుకుని అన్నామలై తన వ్యాఖ్యను ఆరోపణలు చేశారని తెలిపారు. తాను కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు 10 బోట్లను కొనుగోలు చేయలేదని, రెండు మాత్రమే కొనుగోలు చేసినట్లు చెప్పారు. ఇద్దరి వద్ద విచారించిన అనంతరం తదుపరి విచారణ ఏప్రిల్ 18 వాయిదా వేసింది.

వీధి శునకాల నియంత్రణకు విజ్ఞప్తి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ధర్మపురి జిల్లా పెన్నాగరం బస్టాండ్ నుంచి నిత్యం వందలాది మంది రాకపోకలు సాగిస్తున్నారు. ఈ క్రమంలో 50కిపైగా శునకాలు బస్టాండ్ ప్రాంతంలో సంచరిస్తూ ప్రయాణికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఒంటరిగా వచ్చేవారిని తరుముకుని కరుస్తున్నాయి. శునకాలను నియంత్రించాలని ప్రయాణికులు, పట్టణవాసులు అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు.

హోలీ ప్రత్యేక రైలు

వడపళని, న్యూస్‌టుడే: హోలీ పండగ పురస్కరించుకుని ఎర్నాకులం జంక్షన్-ముజఫర్‌పూర్-ఎర్నాకులం జంక్షన్ వీక్లీ ప్రత్యేక రైలును నడుపుతున్నట్లు దక్షిణ రైల్వే సోమవారం ఓ ప్రకటన విడుదల చేసింది.

● 06085 ఎర్నాకులం జంక్షన్‌లో 20, 27, మార్చి 6, 13, 20, 27 తేదీలు (శుక్ర) 21.30కి బయలుదేరి నాలుగో రోజు 07.30కి ముజఫర్‌పూర్ చేరుకుంటుంది. * 06086 ముజఫర్‌పూర్‌లో 23, మార్చి 2, 9, 16, 23, 30 తేదీలు (సోమ) 21.15కి బయలుదేరి నాలుగో రోజు 10.30 గంటలకు ఎర్నాకులం జంక్షన్ వస్తుంది. ఈ రైలు పెరంబూర్, అరక్కోణం, కాట్పాడి, జోలార్‌పేట మీదుగా నడుస్తుంది. మంగళవారం నుంచి రిజర్వేషన్లు ప్రారంభమవుతున్నాయి.

● ఆలస్యం... చెన్నై డివిజన్‌లో జరుగుతున్న పలు సాంకేతిక పనుల కారణంగా 17654 పుదుచ్చేరి-కాచిగూడ 17న 12.35కు బయలుదేరే రైలు మార్గంలో రెండు గంటలపాటు ఆలస్యంగా నడవనుంది. ఈ రైలు తాంబరం, ఎగ్మూరు మీదుగా నడుస్తుంది.

● 'డాల్ఫీలా' స్టేషన్‌లో అదనపు హాల్ట్

వడపళని: తాంబరం-సిల్హట్ టౌన్-తాంబరం నాగోన్ ఎక్స్‌ప్రెస్‌కు 'డాల్ఫీలా' స్టేషన్‌లో అదనపు హాల్ట్ కల్పించినట్లు దక్షిణ రైల్వే సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. ● 15629 తాంబరం-సిల్హట్ టౌన్ ఎక్స్‌ప్రెస్ 16న బయలుదేరే రైలు, 15630 సిల్హట్ టౌన్-తాంబరం 20న బయలుదేరే రైలు డాల్ఫీలా స్టేషన్‌లో రెండు నిమిషాలు ఆగుతుంది.

సామూహిక సీమంతాలు

సీమంతం నిర్వహిస్తున్న కలెక్టరు కలైసెల్వి. చిత్రంలో మంత్రి గాంధీ తదితరులు

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురం సమీపంలోని ఓ కల్యాణ మండపంలో సాంఘిక సంక్షేమం, ఐసీడీఎస్ శాఖల తరఫున సోమవారం సామూహిక సీమంతాలు జరిగాయి. అధ్యక్షత వహించిన కలెక్టర్ కలైసెల్వి 200 మంది గర్భిణులకు సీమంతం నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మంత్రి ఆర్.గాంధీ సారె అందజేసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీ జి.సెల్వం, ఎమ్మెల్యేలు కె.సుందర్, సీవీఎంపీ ఎళిలరసన్, మేయర్ మహాలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

డీఎంకేకు పాలించే అర్హత లేదు: అన్బుమణి

మామల్లపురం, న్యూస్‌టుడే: డీఎంకేకు రాష్ట్రాన్ని పాలించే అర్హత లేదని పీఎంకే అధ్యక్షుడు అన్బుమణి పేర్కొన్నారు. చెంగల్పట్టు జిల్లా పల్లావరంలో పీఎంకే విద్యార్థి విభాగ సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది. పాల్గొన్న అన్బుమణి మాట్లాడుతూ.. రాష్ట్రంలో డీఎంకే ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. అన్నాడీఎంకే అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు ఉపాధి కల్పన చట్టాన్ని అమలుచేసి ఉపాధి కల్పనకు 75శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని పేర్కొన్నారు.

1,657మంది ఇంజినీరింగ్ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ

విద్యార్థినికి ల్యాప్‌టాప్ అందజేస్తున్న మంత్రి మా.సుబ్రమణియన్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: చెన్నై గిండిలోని అన్నా విశ్వవిద్యాలయంలో సోమవారం విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఆరోగ్యశాఖ మంత్రి మా.సుబ్రమణియన్ ముఖ్య అతిథిగా పాల్గొని 'ఉలగం ఉంగల్ కైయిల్' పథకం కింద అన్నా వర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలకు చెందిన 1,657మంది విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఉచిత వైద్యం అందించాలి: జమాత్ ఇస్లామి హింద్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: మతతత్వానికి వ్యతిరేకంగా ఉండే శక్తికే ఈ ఎన్నికల్లో తమ మద్దతు ఉంటుందని జమాత్ ఇస్లామి హింద్ తంజావూర్ అధ్యక్షుడు ముహ్మద్ యూనస్ తెలిపారు. తంజావూర్ జిల్లా కుంభకోణంలో సోమవారం ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో గెలిచిన ప్రభుత్వం నైతిక విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ప్రతి ఒక్కరికీ ఉచిత, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలన్నారు.

నటుడు విజయ్ మాజీ సహాయకుడికి సాయం

చెన్నై, న్యూస్‌టుడే: నటుడు, టీవీకే అధ్యక్షుడు విజయ్ వద్ద సహాయకుడిగా పనిచేసిన సెల్వంకు డీఎంకే వర్తక విభాగం ఉప కార్యదర్శి పి.టి.సెల్వకుమార్ ఆర్థికసాయం అందించారు. తమిళ సినీ నిర్మాతల తరఫున నగరంలో పి.టి.సెల్వకుమార్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... విజయ్ వద్ద 15ఏళ్లు మేనేజర్‌గా పనిచేశానని, ఆ సమయంలో తనను చెత్తకుండీగా చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. పనివాడు ఉన్నత స్థానానికి రాకూడదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి గురించి విజయ్ అహంకారంతో మాట్లాడుతున్నారని, యువకులు వీధుల్లోకి వచ్చి పోరాడాలని ఆదవ్ అర్జున పిలుపునిస్తున్నారని విమర్శించారు. సరైన నాయకత్వం లేకుండా టీవీకే పనిచేస్తోందని ఆరోపించారు. విజయ్ వద్ద సహాయకుడిగా పనిచేసిన సెల్వానికి రూ.50వేలు సాయాన్ని అందించారు. సెల్వం మాట్లాడుతూ... కష్టకాలంలో విజయ్‌ను కలిసి సాయం కోరడానికి ప్రయత్నించానని, ఆయన వెంట ఉన్నవారు కలిసేందుకు అవకాశమివ్వలేదని తెలిపారు. ఇదే విషయాన్ని ఓ యూట్యూబ్ చానెల్‌కు వెల్లడించడంతో విజయ్ మద్దతుదారులు తనను బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నిర్మాతలు తేనాండాళ్ మురళి, లైకా ప్రొడక్షన్స్ తమిళ్‌కుమరన్, నటుడు ఉదయ తదితరులు పాల్గొన్నారు.


బ్యాంకు చెక్కు అందిస్తున్న సెల్వకుమార్

'మహిళలకు రూ.5వేలు ఇవ్వడం లంచంతో సమానం'

వేలూర్, న్యూస్‌టుడే: ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు రూ.5వేలు బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం లంచంతో సమానమని భాజపా జాతీయ మీడియా ప్రతినిధి గురుప్రసాద్ చౌహాన్ ఆరోపించారు. వేలూర్ జిల్లా వేలూర్ నగరంలోని భాజపా కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి కృషి చేస్తోందని తెలిపారు. తమిళనాడులో ఎన్నికల సమయంలో మహిళలకు రూ.5 వేలు ఇవ్వడం లంచం లాంటిదన్నారు. కేంద్ర ప్రభుత్వం గత బడ్జెట్ నుంచి ప్రజా సంక్షేమ పథకాల అమలుపై ఎక్కువ దృష్టి పెట్టిందని, ప్రస్తుతం బడ్జెట్‌లో వివిధ రంగాలకు ఎక్కువ నిధులు కేటాయించినందున భారతదేశం త్వరలోనే అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని పేర్కొన్నారు.

రాణిపేట జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా కోర్టులో బాంబు పెట్టినట్లు సోమవారం ఉదయం ఈ-మెయిల్ ద్వారా బెదిరింపులు వచ్చాయి. అప్రమత్తమైన అధికారులు, న్యాయమూర్తులు, న్యాయవాదులు, ప్రజలను కోర్టు ప్రాంగణం నుంచి బయటకు పంపించారు. తరువాత బాంబు నిర్వీర్య నిపుణులు, పోలీసులు క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఎలాంటి పేలుడు పదార్థాలు లభించలేదు. ఈనెల 6వ తేదీ కూడా ఇదే తరహాలో బాంబు బెదిరింపు రావడం గమనార్హం.

కూటమి ప్రభుత్వం తమిళనాట సరిపడదు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం తమిళనాట సరిపడదని మనిదనేయ మక్కల్ కట్చి రాష్ట్ర అధ్యక్షుడు జవాహిరుల్లా పేర్కొన్నారు. ఆయన చెన్నై రాయపేటలో సోమవారం జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. జాతీయ ఉపాధి హామీ పథకానికి మళ్లీ మహాత్మాగాంధీ పేరు పెట్టాలని డిమాండు చేశారు. రానున్న ఎన్నికల్లో డీఎంకు ముస్లింలకు అధిక నియోజకవర్గాలను కేటాయించాలని కోరారు. తాము గత ఎన్నికల్లో 2 స్థానాల్లో పోటీ చేశామని, ఈసారి 5చోట్ల పోటీకి నిర్ణయించామని, ఇందుకు సంబంధించి డీఎంకే అధిష్ఠానంతో త్వరలో చర్చలు జరపనున్నామని తెలిపారు.


మాట్లాడుతున్న జవాహిరుల్లా

టీవీకేలో చేరిన అన్నాడీఎంకే మాజీ ఎమ్మెల్యే

చెన్నై, న్యూస్‌టుడే: అన్నాడీఎంకే మాజీ ఎమ్మెల్యే మనోహరన్ టీవీకేలో చేరారు. 2016 శాసనసభ ఎన్నికల్లో అన్నాడీఎంకే తరపున తెన్‌కాశి జిల్లా వాసుదేవనల్లూర్ నుంచి మనోహరన్ ఎన్నికయ్యారు. 2021 శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసినా గెలవలేదు. ఈ నేపథ్యంలో టీవీకే అధ్యక్షుడు విజయ్‌ను ఆయన చెన్నైలో కలిసి ఆ పార్టీలో చేరారు. ఆయనకు శాలువా కప్పి పార్టీలోకి విజయ్ ఆహ్వానించారు.

మనోహరన్‌ను సత్కరిస్తున్న విజయ్

వంటల తయారీపై కార్యశాల

వడపళని, న్యూస్‌టుడే: తమిళనాడు అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఇన్ఫర్మేషన్ అండ్ ట్రెయినింగ్ సెంటర్ 19వ తేదీ 'రెడీ టు కుక్ ఫుడ్స్' మీద కార్యశాల నిర్వహిస్తోంది. రవ్వ ఇడ్లీ మిక్స్, అడ, వడ, పాయసం వంటి వంటకాల తయారీపై శిక్షణ ఇస్తారు. దేశీయ మాంసాహారాల కోసం ఉద్దేశించిన ఫ్లేవర్ పౌడర్ల తయారీపై కూడా కార్యశాల దృష్టి పెడుతుందని వర్సిటీ ఓ ప్రకటనలో తెలిపింది. 20వ తేదీ సబ్బుల తయారీపై కార్యశాల ఉంటుంది. మూలికలు, పువ్వులు, గంధం నూనె నుంచి సబ్బులను తయారు చేయడంపై ప్రదర్శనలు ఉంటాయి. గిండి ఇండస్ట్రియల్ ఎస్టేట్ తిరువీకానగర్‌లోని ఆగ్రో టెక్ గ్రీన్ పార్క్ మొదటి అంతస్తు ఇందుకు వేదిక. ఇతర వివరాలకు 044-2953 0048 నెంబరుపై సంప్రదించాలి.

జిప్మర్‌లో డాక్టర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరి జిప్మర్‌లో 26 జూనియర్ వైద్యుల పోస్టులను 12 నెలల ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానించారు. రాత పరీక్ష, ముఖాముఖి ద్వారా ఎంపిక ఉంటుంది. ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, ఏడాది ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు రాతపరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఫిబ్రవరి 28వ తేదీ ఉదయం 9 నుంచి 10 గంటల వరకు రాతపరీక్ష, మధ్యాహ్నం 2 గంటల నుంచి ముఖాముఖి జరుగుతాయి. ఫిబ్రవరి 27న మధ్యాహ్నం 3 గంటల్లోపు జిప్మర్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని డైరెక్టర్ వీర్‌సింగ్ నేగి పేర్కొన్నారు.

25మంది తమిళ జాలర్ల అరెస్టు

అరెస్టయిన జాలర్లు

చెన్నై, న్యూస్‌టుడే: తమ సముద్ర జలాల పరిధిలోకి చొరబడి చేపలు పడుతున్నారన్న అభియోగంపై 25 మంది తమిళ జాలర్లను శ్రీలంక నావికాదళం అరెస్టు చేసింది. కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి, కారైకాల్‌కు చెందిన వంద మందికిపైగా జాలర్లు ఆదివారం చేపలు పట్టేందుకు సముద్రంలోకి వెళ్లారు. వారిలో కారైకాల్‌కు చెందిన 25మంది పాక్ జలసంధి సమీపాన నెడుతీవు వద్ద చేపలు పడుతుండగా సోమవారం తెల్లవారుజామున గస్తీ నౌకలో వచ్చిన శ్రీలంక నావికాదళం వారిని అరెస్టు చేసింది. రెండు బోట్లు సహా జాలర్లను శ్రీలంకకు తీసుకెళ్లింది.

(c) eenadu

ఎల్ఎస్ఎస్ ఆడియో, ట్రైలర్ ఆవిష్కరణ

ఆడియో ఆవిష్కరిస్తున్న దృశ్యం

చెన్నై, న్యూస్‌టుడే: మహాలక్ష్మీ మురుగన్ దర్శకత్వంలో నేటి యువలోకాన్ని కేంద్రంగా చేసుకుని కమర్షియల్ బాణీలో రూపొందిన చిత్రం 'లవ్ సబ్‌స్క్రైబ్ షేర్'. రఘు నిర్మించిన ఈ చిత్రంలో ఆదవ్ కృష్ణ, సిమ్రన్, బడవా గోపి, వినోదిని, జావా సుందరేశన్, రోహిత్, ధనంజెయన్, ముత్తు భువన్ తదితరులు ముఖ్యతారాగణం. ఈ నెల 20న చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో ఆడియో, ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది.

ముఖం తెలియని వ్యక్తులకు కథ చెప్పే పరిస్థితి మారాలి

ఆర్కే సెల్వమణి

ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆర్కే సెల్వమణి

చెన్నై: తమిళనాడు సినీ దర్శకుల సంఘం 2025-29 ఏడాది ఎన్నికల్లో గెలిచి ఎన్నికైన నిర్వాహకుల పదవీ బాధ్యతల స్వీకరణ కార్యక్రమం వడపళనిలోని కమల థియేటరులో జరిగింది. సంఘం అధ్యక్షుడిగా ఆర్కే సెల్వమణి, ప్రధానకార్యదర్శిగా ఆర్వీ ఉదయకుమార్, కోశాధికారిగా పేరరసు ప్రమాణ స్వీకారం చేశారు. తర్వాత ఉపాధ్యక్షుడు, సంయుక్త కార్యదర్శి పదవులకు ఎన్నికైన నిర్వాహకులతో ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఆర్కే సెల్వమణి మాట్లాడుతూ... త్వరలో సంఘం ఆర్థిక స్థిరత్వాన్ని నిర్మించనున్నట్లు తెలిపారు. నేడు చిన్న బడ్జెట్ సినిమాలపై ప్రజల్లో అంచనాలు ఉన్నాయని పేర్కొన్నారు. నేడు చిత్ర పరిశ్రమ విధానాలు మారాయని, తమిళ సినీ నిర్మాతలకు కథను చెప్పడానికి బదులుగా ముంబయిలో ఉన్న ముఖం తెలియని వ్యక్తులకు కథను చెప్పే పరిస్థితి ఉందని తెలిపారు. ఈ పరిస్థితి మారాలన్నారు. దర్శకుల సంఘం ధర్మస్థాపనగా కాకుండా విద్యాకేంద్రంగా మారాలని ఆకాంక్షించారు. చిన్న బడ్జెట్ చిత్రాలను రూపొందించడానికి అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో దక్షిణ భారత నటుల సంఘం అధ్యక్షుడు నాజర్, నిర్మాతలు కలైపులి ఎస్.థాణు, శివ తదితరులు పాల్గొన్నారు.

సినీ పరిశ్రమలోకి ఖుష్బూ తనయ

అవంతిక

చెన్నై: నటీనటులు సుందర్.సి, ఖుష్బూ దంపతుల కుమార్తె అవంతిక సినీ పరిశ్రమలోకి అడుగు పెట్టారు. 'ఆరంభం' అనే మలయాళ చిత్రంలో నాయికగా పరిచయమవుతున్నారు. చిత్రం పూజా కార్యక్రమం కేరళలోని త్రిసూర్‌లో జరిగింది. ఈ చిత్రం తమిళంలోనూ విడుదల కానుంది. కుమార్తె వెండితెరపై కనిపించనుండటంతో ఖుష్బూ తన భావోద్వేగాలను సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు.

ఎస్‌కేపీసీలో యూఫో క్రీడ పరిచయ కార్యక్రమం

క్రీడాకారులతో ప్రిన్సిపల్ డాక్టర్ వనజ, సిరిల్ వెరోనిస్ తదితరులు

వడపళని, న్యూస్‌టుడే: చెన్నైలోని శ్రీ కన్యకాపరమేశ్వరి ఆర్ట్స్, సైన్స్ మహిళా కళాశాలలో అంతర్జాతీయంగా అభివృద్ధి చెందుతున్న 'యూఫో' క్రీడ పరిచయ కార్యక్రమం సోమవారం జరిగింది. కళాశాల మైదానంలో జరిగిన పరిచయ సెషన్‌లో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.వనజ, డీన్ డాక్టర్ పీబీ వనిత హాజరయ్యారు. యూఫో క్రీడను పరిచయం చేసిన తొలి విద్యాసంస్థగా దేశంలో ఎస్‌కేపీసీ నిలిచిందని వనజ పేర్కొన్నారు. కార్యక్రమానికి యూఫో అంబాసిడర్ అండ్ ఇండియన్ లీడ్ సిరిల్ వెరోనిస్ నాయకత్వం వహించారు. క్రీడకు సంబంధించిన నియమాలు, పద్ధతుల గురించి విద్యార్థులకు వివరించారు. త్వరలో జరగనున్న యూఫో వరల్డ్ కప్ కోసం భారత జట్టు ఏర్పాటుపై వివరాలు తెలుపుతూ, విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని హితవు పలికారు.

రైతు బజార్లు ప్రారంభించిన ముఖ్యమంత్రి

సంచార రైతు బజార్లను ప్రారంభిస్తున్న స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: రైతుల వ్యవసాయ ఉత్పత్తులను పట్టణ వినియోగదారుల చెంతకు చేర్చేందుకు అనువుగా 100 రైతు బజార్లను ఏర్పాటు చేయనున్నట్లు 2024-25 ఏడాది వ్యవసాయ బడ్జెట్‌లో ప్రకటించారు. ఆ మేరకు తొలి విడతగా చెన్నై, దాని శివారు ప్రాంతాల్లో రూ.2.06 కోట్ల వ్యయంతో 11 రైతు బజార్లు, 5 సంచార రైతు బజార్లను ఏర్పాటు చేశారు. వాటిని సచివాలయం నుంచి సోమవారం ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. సంచార రైతు బజార్లకు జెండా ఊపి ప్రారంభించారు. 54 మంది ప్రాథమిక వ్యవసాయ కలకు విలువ ఆధారిత కేంద్రాల ఏర్పాటుకు అనుమతి ఉత్తర్వులు అందజేశారు. యంత్రాల బాడుగ సేవలను బలోపేతం చేసేందుకు 672 వ్యవసాయ యంత్రాలు, పనిముట్ల సేవలను ప్రారంభించారు.

ఉన్నత విద్యాశాఖ భవనాలు...

చెన్నై: విద్యాశాఖ తరపున తిరువారూర్, రాణిపేట్టై, కళ్లకురిచ్చి, చెన్నై జిల్లాల్లో రూ.42.91 కోట్ల వ్యయంతో విద్యాసంబంధిత భవనాలను, ధర్మపురి, తిరుచ్చిరాపల్లి, శివగంగై, తేని, మదురై, కోయంబత్తూర్, తిరువణ్ణామలై, చెంగల్పట్టు, సేలం, వేలూర్ తదితర జిల్లాల్లో రూ.45.27 కోట్ల వ్యయంతో 19 ప్రయోగశాలలు, వర్క్‌షాపులు, మహిళా వసతి గృహాలు, కోయంబత్తూర్, మదురై, చెన్నై జిల్లాల్లోని 5 ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల్లో రూ.255 కోట్ల వ్యయంతో ఇండస్ట్రీ 4.0 నైపుణ్య కేంద్రాలను నిర్మించారు. వాటిని సచివాలయం నుంచి సోమవారం ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించారు. పలు జిల్లాల్లో రూ.555.92 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఉన్నతవిద్యాశాఖ భవనాలకు శంకుస్థాపన చేశారు.

తిరువణ్ణామలై: వెండి వృషభ వాహనంపై ఉన్నాములై సమేత చంద్రశేఖరస్వామి * తిరువణ్ణామలై: లింగోద్భవర్‌కు చందనాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం * ఊత్తుకోట: అగ్నిగుండం తొక్కుతున్న భక్తులు

వైభవోపేతంగా మహాశివరాత్రి వేడుకలు

తిరువణ్ణామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై అరుణాచలేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా మూలమూర్తికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు నిర్వహించారు. తర్వాత ఉత్సవమూర్తులైన ఉన్నామలై సమేత చంద్రశేఖరస్వామిని ప్రత్యేకంగా అలంకరించి వెండి వృషభ వాహనంపై ఆలయ మాడ వీధుల్లో ఊరేగించారు. తర్వాత ఆలయంలో ఉన్న లింగోద్భవర్‌కు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ, దీపారాధనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు.

ఘనంగా అగ్నితిరునాల

ఊత్తుకోట, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా ఊత్తుకోట సమీపం సెన్నాంకరణైలోని ఉన్నాములై సమేత అన్నామలైయార్ ఆలయంలో ఈనెల 6వ తేదీ అగ్నితిరునాల ప్రారంభమైంది. ఆ రోజు పెద్ద సంఖ్యలో భక్తులు కంకణం కట్టుకుని వ్రతం ఆచరించారు. వారు ఆదివారం రాత్రి ఆలయం నదిలో పుణ్య స్నానాలు ఆచరించి అగ్నిగుండం తొక్కి మొక్కులు తీర్చుకున్నారు.

21 నుంచి కామాక్షమ్మ ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు

కాంచీపురం, న్యూస్‌టుడే: కాంచీపురం కామాక్షి అమ్మవారి ఆలయంలో ఈ నెల 21వ తేదీ నుంచి మాసి మాస వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్నాయి. శంకర మఠం సీనియర్ మేనేజర్ సుందరేశ అయ్యర్ సోమవారం మాట్లాడుతూ.. ఉత్సవాలు 21వ తేదీ తెల్లవారుజాము జామున 5.30 గంటలకు ధ్వజారోహణంతో ప్రారంభమవుతాయని, కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి, శ్రీ సత్య చంద్రశేఖరేంద్ర సరస్వతి పాల్గొంటారని తెలిపారు.

పుదుచ్చేరిలోనూ టీవీకేకు విజిల్ గుర్తు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: పుదుచ్చేరిలోనూ తమిళగ వెట్రి కళగం(టీవీకే)కు విజిల్ గుర్తు కేటాయిస్తూ ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఆ మేరకు టీవీకే అధ్యక్షుడు విజయ్ విడుదల చేసిన ప్రకటనలో... పుదుచ్చేరి రాష్ట్రంలో పార్టీ రోజువారీ కార్యకలాపాలను సమన్వయం చేయడానికి 30మందితో కూడిన కార్యనిర్వాహక కమిటీని నియమిస్తున్నట్లు తెలిపారు. తన ఆదేశాలు, మార్గదర్శకాల ప్రకారం ప్రధాన కార్యదర్శి ఆనంద్ నేతృత్వంలో పనిచేసే కొత్త కమిటీకి నిర్వాహకులు, కార్యకర్తలు తమ పూర్తి సహకారం అందించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో పోటీకి తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల్లో విజిల్ గుర్తు దక్కడం ఆనందంగా ఉందని తెలిపారు.

రేషన్ దుకాణాన్ని ప్రారంభించిన మంత్రి

అరక్కోణం, న్యూస్‌టుడే: రాణిపేట జిల్లా నెమిలి తాలూకా పల్లూరు పంచాయతీలోని ఆది ద్రావిడుల కాలనీలో పార్ట్‌టైం రేషన్ దుకాణం ఏర్పాటైంది. దీనిని సోమవారం మంత్రి ఆర్.గాంధీ ప్రారంభించి కార్డుదారులకు సరకులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూశాఖ అధికారి ధనలింగం, సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రార్ ప్రభాకరన్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

బర్డ్ ఫ్లూ కట్టడికి చర్యలు

సైదాపేట: బర్డ్ ఫ్లూ వైరస్ కట్టడికి రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో చర్యలు కట్టుదిట్టం చేశారు. వాహనాలకు క్రిమిసంహారక మందు పిచికారీ చేసే పనులు అధికారులు తీవ్రతరం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చిత్తూరులో రెండు కోళ్లఫారాల్లో కోళ్లకు బర్డ్‌ఫ్లూ సోకినట్లు నిర్ధారణైంది. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో వాహనాలకు క్రిమిసంహారక మందు పిచికారీ చేసి రాష్ట్రంలోకి అనుమతిస్తున్నారు.

పెరంబలూర్ జిల్లాలోని ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగాలకు ఎంపికైన 29 మందికి సోమవారం ఉద్యోగ నియామకపత్రాలను అందజేస్తున్న జిల్లా కలెక్టర్ మృణాళిని

- న్యూస్‌టుడే, వేళచ్చేరి

ప్రముఖులకు భవ్యభారత్ భూషణ్ అవార్డులు ప్రదానం

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: కోయంబత్తూరులోని ఈశా యోగా కేంద్రంలో శివరాత్రి వేడుకల సందర్భంగా ఆదివారం రాత్రి దేశంలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులకు కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ భవ్యభారత్ భూషణ్ అవార్డులు ప్రదానం చేశారు. అవార్డులు అందుకున్న వారిలో వయోలిన్ విద్వాంసుడు ఎన్.రాజం, భరతనాట్య నృత్యకారిణి అలార్మెల్ వల్లి, ఇస్రో మాజీ శాస్త్రవేత్తలు నంబి నారాయణన్, కిరణ్‌కుమార్, చరిత్రకారుడు విక్రమ్ సంపత్, బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్, ఆపరేషన్ సిందూర్‌లో పాల్గొన్న ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా, వైస్ అడ్మిరల్ రాహుల్ వికాస్ గోఖలే, లెఫ్టినెంట్ జనరల్ ఏపీఎస్ రట్టి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. మహా శివరాత్రి సందర్భంగా ధ్యానలింగం ఆలయంలో సద్గురు జగ్గీవాసుదేవ్ నేతృత్వంలో ప్రత్యేక పూజలు జరిగాయి.

2035 నాటికి అంతరిక్ష కేంద్రంలోకి భారతీయులు

ఇస్రో మాజీ శాస్త్రవేత్త కిరణ్‌కుమార్ వెల్లడి

అంతరిక్ష కేంద్రంలోకి 2035నాటికి భారతీయులు అడుగు పెడుతారని ఇస్రో మాజీ శాస్త్రవేత్త కిరణ్‌కుమార్ తెలిపారు. 2040నాటికి భారతీయులు చంద్రునిపై అడుగు పెట్టి తిరిగొస్తారని ఆయన వెల్లడించారు. కోయంబత్తూరులోని ఈశా కేంద్రంలో జరిగిన శివరాత్రి వేడకలకు వచ్చిన ఆయన ఈనాడు, ఈటీవీ భారత్‌తో ప్రత్యేకంగా మాట్లాడారు. దేశ ప్రయోజనాల కోసమే అంతరిక్ష సాంకేతికతను ఇస్రో తీసుకొస్తుందని చెప్పారు. ఈశా వేడుకల్లో తాను భవ్య భారత్ భూషణ్ అవార్డును సద్గురు చేతులమీదుగా అందుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.

యువత దారి తప్పకుండా చూడండి: సైనా నెహ్వాల్

ఈ కాలం యువత ఎక్కువగా సామాజిక మాధ్యమాల్లో విహరిస్తున్నారని, బంగారు భవిష్యత్ నుంచి దారితప్పే ప్రమాదంలో ఉన్నారని భారత మాజీ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి సైనా నెహ్వాల్ అన్నారు. ఈశా కేంద్రంలో భవ్య భారత భూషణ్ అవార్డు అందుకున్న ఆమె ఈనాడు, ఈటీవీ భారత్‌తో మాట్లాడారు. యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, తల్లిదండ్రులు ఈ విషయంలో శ్రద్ధ తీసుకోవాలని పిలుపునిచ్చారు. తన కెరియర్‌లో తక్కువ విజయాలు సాధించానని, యువత కచ్చితంగా శ్రద్ధ పెడితే పదేళ్లలో అపూర్వ విజయాలు అందుకుంటారని అభిప్రాయపడ్డారు. 2036 ఒలింపిక్స్‌లో భారత్ ఎక్కువ పతకాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.



అవార్డు గ్రహీతలతో రాజ్‌నాథ్‌సింగ్, సద్గురు జగ్గీవాసుదేవ్ తదితరులు

కారును ఢీకొన్న టిప్పర్.. ముగ్గురి మృతి

ప్రమాదానికి గురైన కారు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: తిరుచ్చి నుంచి చెన్నైకు సోమవారం ఉదయం ఓ కారు బయలుదేరింది. అందులో చెన్నైకు చెందిన నలుగురు వ్యక్తులు ఉన్నారు. కడలూర్ జిల్లా తిట్టక్కుడి వద్ద తిరుచ్చి-చెన్నై జాతీయ రహదారిలో వెళ్తుండగా ఎదురుగా వచ్చిన టిప్పర్ బలంగా ఢీకొంది. ప్రమాదంలో ప్రశాంత్(30), ఐజక్(32) అనే వ్యక్తులు అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన కర్ణన్(33), గిరి(25)ని స్థానికులు పెరంబలూర్ ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో కర్ణన్ మృతి చెందాడు. గిరి ప్రమాదకర స్థితిలో చికిత్స పొందుతున్నారు. ఘటనపై రాఘవనత్తం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

వ్యాను చెట్టుని ఢీకొనడంతో దంపతులు...

ఆర్కేనగర్: వ్యాను చెట్టును ఢీకొనడంతో దంపతులు ప్రాణాలు కోల్పోయిన ఘటన తంజావూర్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. తంజావూర్ జిల్లా పేరావూరణి సమీపం తూరాంగుడి గ్రామానికి చెందిన సుమారు 20మంది వ్యానులో పుదుకోట్టై జిల్లా నెడుంగుడిలోని కైలాసనాథర్ ఆలయానికి ఆదివారం వెళ్లారు. రాత్రి అక్కడే జాగరణ చేసి సోమవారం తెల్లవారుజామున వ్యానులో ఇంటికి బయలుదేరారు. పురంగాడు ప్రాంతంలో వాహనం అదుపు తప్పి రోడ్డు పక్కనున్న చెట్టును బలంగా ఢీకొంది. ప్రమాదంలో అందులోని వారంతా తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వారిని అరంతాంగి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ దంపతులు ప్రాణాలు కోల్పోయారు. మృతులు, క్షతగాత్రుల వివరాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భవనం పైనుంచి పడి కార్మికుడు...

ఆర్కేనగర్: పుదుచ్చేరి అరియాంగుప్పం ప్రాంతానికి చెందిన కదిర్‌వేలు(65) భవన నిర్మాణ కార్మికుడు. ఈయన ఆదివారం ఆరోవిల్‌లోని ప్రైవేట్ అతిథి గృహం నిర్మాణ పనుల్లో ఉండగా భవనం పైనుంచి అదుపు తప్పి కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. అక్కడివారు పుదుచ్చేరి జిప్మర్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముళ్లకంచెలో చిక్కుకుని చిరుత...

చిరుత కళేబరం

ట్రిప్లికేన్: కోయంబత్తూర్ జిల్లా మదుక్కరై అభయారణ్యంలోని మోడమాత్తి ప్రాంతంలో ఆదివారం ఓ ఆడ చిరుత సంచరించింది. అప్పుడు అక్కడున్న ముళ్ల కంచెలో చిక్కుకుని మృతి చెందింది. స్థానికుల సమాచారం మేరకు అక్కడకు చేరుకున్న అటవీశాఖ అధికారులు రెండేళ్ల వయసున్న చిరుత కళేబరాన్ని స్వాధీనం చేసుకున్నారు. వెటర్నరీ వైద్యులు అక్కడే పోస్టుమార్టం నిర్వహించారు.

పెయింటర్ దారుణహత్య

ముగేంద్రన్ (పాతచిత్రం)

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ జిల్లా తిరునిండ్రవూరు సమీపం పెరియార్‌నగర్‌కు చెందిన ముగేంద్రన్(26) పెయింటర్. ఈయన తన పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం రాత్రి స్నేహితులతో కలిసి మద్యం తాగాడు. మత్తులో విగ్నేష్ అనే వ్యక్తితో గొడవపడ్డాడు. ఆక్రోశంతో అతను కత్తితో దాడి చేయడంతో ముగేంద్రన్ అక్కడికక్కడే మృతి చెందాడు. తిరునిండ్రవూరు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి నిందితుడి కోసం గాలిస్తున్నారు.

70 సవర్ల బంగారు నగలు, 20 కిలోల వెండి వస్తువుల చోరీ

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూర్ జిల్లా సింగానల్లూరులోని వసంతమిల్ ప్రాంతంలో రమేశ్‌కుమార్ అనే వ్యక్తి బంగారు నగల కుదువ దుకాణం నిర్వహిస్తున్నారు. దుకాణం వెనుకనే ఆయన ఇల్లు ఉంది. ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా దుకాణం మూసి కుటుంబంతో ఆలయానికి వెళ్లారు. ఈ నేపథ్యంలో గుర్తుతెలియని వ్యక్తులు దుకాణ తలుపులు పగులగొట్టి 70 సవర్ల బంగారు నగలు, 20 కిలోల వెండి వస్తువులు చోరీ చేశారు. సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించి నిందితుల కోసం గాలిస్తున్నారు.

182.8 కిలోల గంజాయి పట్టివేత

కొయ్యూరు, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలంలో రెండు వేర్వేరు చోట్ల 182.8 కిలోల గంజాయిని పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. సోమవారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ముందస్తు సమాచారంతో చీడిపాలెం కూడలిలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. బూదరాళ్ల వైపు నుంచి వ్యాన్‌లో వస్తున్న స్మగ్లర్లు పోలీసులను చూసి వెనక్కి పోయేందుకు ప్రయత్నించారు. వెంటనే పోలీసులు వాహనాన్ని వెంబడించి పట్టుకున్నారు. ఒడిశా, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన వంతల ప్రసాద్, శంకర్‌లను అదుపులోకి తీసుకున్నారు. వాహనాన్ని పరిశీలించగా.. బాడీ కింద ప్రత్యేకంగా తయారుచేసిన అరలో దాచిన 182.8 కిలోల 83 గంజాయి ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు.

టీవీకే సభలో గందరగోళం సృష్టించిన మహిళ

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: తిరువళ్లూర్ సమీపం తిరునిండ్రవూరులో టీవీకే మహిళా విభాగం ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఆదివారం రాత్రి జరిగింది. జిల్లా కార్యదర్శి మణికంఠన్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర కార్యదర్శి రాజ్‌మోహన్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతుండగా ఓ మహిళ వేదిక పైకి వచ్చి "నేను ఐటీ ఉద్యోగినిని.. గోల్డ్ మెడలిస్టుని.. నాపై కొందరు దాడి చేశారు. నాకు న్యాయం జరగాలి" అని నినాదాలు చేసింది. ఇంతలో ఆమె కుటుంబీకులు అక్కడకు చేరుకుని ఆమెకు మతిస్థిమితం సరిగాలేదని పేర్కొంటూ ఆటోలో తీసుకెళ్లారు.

కొత్త బడ్జెట్‌లో పాత ప్రకటనలు

అన్నాడీఎంకే కౌన్సిలర్లు వాకౌట్

ట్రిప్లికేన్: గతేడాది బడ్జెట్‌లోని ప్రకటనలే పునరావృతమయ్యాయని కోయంబత్తూరు కార్పొరేషన్ సమావేశంలో అన్నాడీఎంకే కౌన్సిలర్లు ఆరోపణలు చేశారు. 2026-27 ఏడాదికి కోవై కార్పొరేషన్ బడ్జెట్‌ను సోమవారం పన్నులు, ఆర్థిక కమిటీ ఛైర్మన్ ముబసిరా ప్రవేశపెట్టారు. మేయర్ రంగనాయకి సహా మహిళా కౌన్సిలర్లందరూ ఒకేరకమైన చీరలు ధరించి హాజరయ్యారు. ఆదాయం, మూలధన వసూళ్లు రూ.4,915.50 కోట్లుగా, వ్యయం రూ.5,041.71 కోట్లుగా నివేదించారు. నికర లోటు 126.21 కోట్లు అని కూడా పేర్కొన్నారు. బడ్జెట్‌లో కొత్త ప్రకటనలు లేవని, గతేడాది కూడా ఇవే ఉన్నాయని అన్నాడీఎంకే కౌన్సిలర్లు వాకౌట్ చేశారు.

మౌంటెన్ బైక్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో తమిళనాడు సత్తా

స్వర్ణ పతకాలతో సౌబర్ణిక

సైదాపేట, న్యూస్‌టుడే: అరుణాచల్‌ప్రదేశ్‌లో ఇటీవల జరిగిన 22వ జాతీయ మౌంటెన్ బైక్ సైక్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో తమిళనాడు జట్టు సత్తా చాటింది. మొత్తం 17 పతకాలతో అగ్రస్థానంలో నిలిచి టైటిల్ కైవసం చేసుకుంది. సైక్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన అధికారిక సమాచారం మేరకు తమిళనాడు తొమ్మిది స్వర్ణాలు, ఐదు రజతాలు, మూడు కాంస్య పతకాలు గెలుచుకుని అగ్రస్థానంలో నిలిచింది.

క్రైం కార్నర్

కోర్టులో న్యాయమూర్తి వైపు కత్తి విసిరిన వ్యక్తి అరెస్టు

బాలమురుగన్

ప్యారిస్, న్యూస్‌టుడే: కోర్టులో న్యాయమూర్తి వైపు కత్తి విసిరిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు. విరుదునగర్ జిల్లా శ్రీవిల్లిపుత్తూర్ సమీపం సెంగుళంకి చెందిన బాలమురుగన్, అతని భార్య మధ్య ఏర్పడిన అభిప్రాయబేధాల కారణంగా 2025లో ఫ్యామిలీ కోర్టులో కేసు దాఖలైంది. ఈ కేసు విచారణ జరుగుతున్న నేపథ్యంలో సోమవారం విచారించిన న్యాయమూర్తి సుధాకర్.. బాలమురుగన్‌కి వ్యతిరేకంగా తీర్పునిచ్చారు. దీంతో ఆక్రోశానికి గురైన బాలమురుగన్ రహస్యంగా తీసుకొచ్చిన కత్తిని న్యాయమూర్తి వైపు విసరడంతో న్యాయవాదులు కూర్చునే ప్రాంతంలో పడింది. అనంతరం బాలమురుగన్ పారిపోవడానికి యత్నించగా పోలీసులు అరెస్టు చేశారు.

మహిళలు దుస్తులు మార్చుకుంటుండగా వీడియో తీసిన వ్యక్తి...

ప్యారిస్: చెన్నై సెమ్మంజేరికి చెందిన ఓ మహిళ శనివారం చేట్‌పేట్‌లోని ఓ ప్రైవేటు కల్యాణ మండపంలో జరిగిన బంధువు వివాహానికి వెళ్లింది. ఆదివారం తెల్లవారుజామున మండపంలో ఉన్న మరుగుదొడ్డి వద్ద దుస్తులు మార్చుకుంటుండగా కిటికీలోంచి ఓ వ్యక్తి సెల్‌ఫోన్‌తో వీడియో తీస్తున్నట్లు గుర్తించి పెద్దగా కేకలు వేసింది. అక్కడున్న వారు ఆ వ్యక్తిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. నిందితుడు ప్రభు సెల్‌ఫోన్‌లో గత రెండు రోజులుగా కల్యాణ మండపంలోని మరుగుదొడ్డిలో మహిళలు దుస్తులు మార్చుకుంటున్న వీడియోలు ఉన్నాయి.

గంజాయి తరలిస్తున్న మహిళ సహా ఇద్దరు...

ట్రిప్లికేన్: తేని జిల్లా కుములి పోలీసు స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్నట్లు కుములి పోలీసులకు సమాచారం అందింది. ఆ మేరకు పోలీసులు సోమవారం లోయర్ క్యాంప్ చెక్‌పాయింట్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. అటుగా వచ్చిన లగ్జరీ కారును ఆపి సోదా చేశారు. అందులో 35 కిలోల గంజాయిని గుర్తించారు. అందులో ఉనన మదురైకి చెందిన మునియసామి, బాలసుబ్రమణ్యన్, సెల్వి అనే మహిళను అరెస్టు చేశారు. ఒడిశా నుంచి గంజాయి తీసుకొచ్చి తేనిలో విక్రయిస్తున్నట్లు తేలింది. అనంతరం 35 కిలోల గంజాయి, కారు, రూ.లక్ష నగదు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

నగల చోరీకి పాల్పడిన ఇద్దరు యువకులు...

సూర్య, రమేష్

విల్లివాక్కం: నామక్కల్ జిల్లా రాశిపురం సమీపం పూజారిపాలయం ప్రాంతానికి చెందిన అరుణ్‌కుమార్, రాజేశ్వరి దంపతులు ఈ నెల 6వ తేదీ కాక్కావేరి ప్రాంతంలోని బ్యాంకులో కుదువ పెట్టిన 9 సవర్ల బంగారు ఆభరణాలు తీసుకొని ద్విచక్ర వాహనం బాక్స్‌లో పెట్టుకుని ఇంటికి బయలుదేరారు. గమనించిన ఇద్దరు యువకులు వారిని వెంబడించారు. ఇంటికి వెళ్లాక అరుణ్‌కుమార్ తండ్రి పచ్చముత్తు అదే ద్విచక్ర వాహనాన్ని తీసుకొని మందుల దుకాణానికి వెళ్లారు. వెంబడిస్తూ వచ్చిన దుండగులు నగలు సహా వాహనాన్ని చోరీ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు దర్యాప్తు చేపట్టి పెరంబలూర్ నార్త్ మాధవి ఏరిక్కరై ప్రాంతానికి చెందిన సూర్య, విళాకుత్తూర్ ప్రాంతానికి చెందిన రమేష్‌ని ఆదివారం అరెస్ట్ చేశారు.

విదేశీ సిగరెట్లతో ఉన్న ఇద్దరు...

ప్రభాకరన్, ప్రకాష్

ప్యారిస్: చెన్నై నార్త్ బీచ్ పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టరు నేతృత్వంలో సిబ్బంది ఆదివారం రాజాజీ సాలై బర్మా బజార్ ప్రాంతంలో గస్తీ చేపట్టారు. అప్పుడు అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని వారి వద్ద ఉన్న సంచిని తనిఖీ చేశారు. అందులో విదేశీ సిగరెట్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాటిని విక్రయించేందుకు యత్నించిన ప్రభాకరన్, ప్రకాష్‌లను అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరచి రిమాండ్‌కి తరలించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

కన్నీటి తడి.. కష్టాల సుడి

వారంతా నిస్సహాయులు.. కళ్లలో తడి గుండె లోతుల్లో ఆవేదనల సుడి.. కష్టం చెప్పుకోవాలన్నా అష్టకష్టాలు పడాల్సిందే. అయినా వాటన్నంటినీ పంటి బిగువున ఓర్చుకుని కలెక్టరేట్ బాటపట్టారు. జిల్లా అధికారికైనా చెప్పుకొంటే బాధ తీరకపోదా.. న్యాయం జరగకపోదా అన్న ఒకేఒక ఆశతో అడుగులో అడుగు వేశారు. ఇక భారం మీదే అంటూ విన్నవించి పరిష్కారంపై కోటి ఆశలతో తిరుగుపయనం అయ్యారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి పలువురు దివ్యాంగులు, అభాగ్యులు తమ గోడును వెల్లబోసుకున్నారు. – ఈనాడు, తిరుపతి

ప్రత్యేక ప్రతిభావంతుడి పేరు కె.చిరంజీవి.. శ్రీకాళహస్తి పానగల్‌లో నివాసం ఉంటున్నారు. సదరం సర్టిఫికెట్‌లో 90 శాతం వైకల్యం ఉందని, కనీసం కదల్లేనని, రూ.15,000 ఇప్పించాల్సిందిగా పీజీఆర్ఎస్‌లో అధికారులకు విన్నవించారు.

చక్రాల కుర్చీలో ఉన్న వ్యక్తి పేరు బల్లి వెంకటేశ్వర్లు. చిట్టమూరు మండలం ఎం.జంగాలపల్లి గ్రామం. ఇతడికి ఆరు వేల రూపాయల దివ్యాంగుల పింఛను ఇస్తున్నారు. సదరం సర్టిఫికెట్‌లో 90 శాతం వైకల్యం ఉన్నట్లు వైద్యాధికారులు ధ్రువీకరించారు. కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నామని, తమ కుమారుడికి రూ.15 వేల పింఛను ఇప్పించాలని సోమవారం తల్లి భవానీ కుమారుడిని వెంట పెట్టుకొని గ్రీవెన్స్‌కు వచ్చారు.

మాతృమూర్తి సుకన్యతో కలిసి వస్తున్న చిన్నారి పేరు ఎన్.విఖిత. రామచంద్రాపురం మండలం నడవలూరు. సదరం ధ్రువపత్రంలో 90 శాతం ఉంది. మందులు కొనడానికి ఇబ్బందులుపడుతున్నామని.. దివ్యాంగుల పింఛను ఇప్పించాల్సిందిగా కోరుతూ అధికారులకు విన్నవించారు.

4.97 లక్షల మందికి ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

బ్యానర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్, డీఎంహెచ్‌వో బాలకృష్ణ నాయక్, డీఈవో కుమార్, డీపీవో సుశీలదేవి

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాలు మంగళవారం జిల్లాలో నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రచార ప్రతులను కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాలకృష్ణనాయక్‌తో కలిసి సోమవారం ఆవిష్కరించారు. 1-19 సంవత్సరాల వయసుగల పిల్లలకు 400 మి.గ్రా. ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. జిల్లాలో మొత్తం 4,97,311 మంది లక్ష్యంగా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి కేవీఎన్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారిణి సుశీలదేవి పాల్గొన్నారు.

నాడు ఆర్భాటం.. నేడు ఆవేదన!

నిధులు రాక.. పనులు సాగక విద్యార్థుల అగచాట్లు

ఈనాడు డిజిటల్, తిరుపతి ; న్యూస్‌టుడే, బృందం: 'నాడు-నేడు' అంటూ ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తామని వైకాపా పాలకులు చేసిన ప్రకటనలు క్షేత్రస్థాయిలో నీరుగారిపోతున్నాయి. తిరుపతి జిల్లా వ్యాప్తంగా రెండో విడతలో చేపట్టిన పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. కార్పొరేట్‌కు దీటుగా తీర్చిదిద్దుతామని చెప్పిన బదులు.. నేడు నిధులు లేక, కాంట్రాక్టర్లు పనులు ఆపేయడంతో అస్థిపంజరాల్లా దర్శనమిస్తున్నాయి.

పరిశీలన

ఈ రెండు చిత్రాలు చూడండి.. నారాయణవనం బాలుర ఉన్నత పాఠశాల ఇది. మొదటి చిత్రం.. గతంలో తరగతి గదులు పాడైపోవడంతో మన ఊరు, మన బడి కార్యక్రమంలో భాగంగా ఓ పూర్వ విద్యార్థి మరమ్మతులు చేయించారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక.. ఆ గదులను కూల్చేసి నాడు-నేడు కింద కొత్తవి మంజూరు చేశారు. తీరా చూస్తే ఆ పనులు అసంపూర్తిగా మిగిలాయి. రెండో చిత్రమే ఇది.

తిరుపతిలో సగమే

తిరుపతి అర్బన్, రూరల్ ప్రాంతాల్లో కలిపి 113 పాఠశాలలు ఉన్నాయి. రెండు చోట్లా కేవలం 50 నుంచి 55 శాతంలోపే నిధులు ఖర్చయ్యాయి. తిరుపతి అర్బన్ పరిధిలోనే దాదాపు రూ.7.05 కోట్లు, రూరల్ పరిధిలో రూ.6.00 కోట్లు విడుదల కావాల్సి ఉంది. తిరుపతి నగరంలోనే 66 పాఠశాలల్లో పనులు అసంపూర్తిగా ఉండటం పాలకుల నిర్లక్ష్యాన్ని సూచిస్తోంది.

కొన్నిచోట్ల ఇలా..

- సత్యవేడులో మొత్తం 143 పనులు మంజూరైతే.. పూర్తయింది 5 మాత్రమే. 29 పనులు ఇంకా ప్రారంభం కాలేదు. 57 పునాది దశలో, 23 స్లాబ్ దశలో మగ్గుతున్నాయి.
- సూళ్లూరుపేట నియోజకవర్గంలో 129 పాఠశాలల్లో అభివృద్ధి పనులకు రూ.30.57 కోట్లు వెచ్చించాల్సి ఉండగా.. పనులన్నీ అర్ధాంతరంగా ఆగిపోయాయి.
- శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నిధుల లేమి కొట్టిచ్చినట్లు కనిపిస్తోంది. తొట్టంబేడులో 36 పాఠశాలలకు రూ.13.23 కోట్లు అంచనా వేయగా, రూ.7.46 కోట్లు ఇంకా రావాల్సి ఉంది. నిధుల్లేక 12 జడ్పీ పాఠశాలల్లో పనులు ఆపేశారు.
- ఏర్పేడులో 36 బడులకు రూ.6.70 కోట్లు మంజూరైతే, విడుదలైంది రూ.2.36 కోట్లే.
- శ్రీకాళహస్తి పట్టణంలో దాదాపు రూ.10 కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో కాంట్రాక్టర్లు చేతులెత్తేశారు.

రెండో విడతలో ఇలా..

- మొత్తం పాఠశాలలు: **1,723**
- మొత్తం అంచనా వ్యయం: రూ. **355.76** కోట్లు
- ఇప్పటివరకు ఖర్చు చేసింది: రూ. **167.06** కోట్లు (కేవలం 46.96% మాత్రమే)
- ఇంకా రావాల్సిన నిధులు: రూ. **188.70** కోట్లు

త్వరలో చేపడతా..

మూడ్రోజుల కిందట నాడు, నేడు పనులపై ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ జరిగింది. త్వరలోనే నిధులు వస్తాయి. రాగానే పనులు చేపడతాం. – గౌరీశంకర్, ఏపీసీ, సమగ్ర శిక్షా

సెమిస్టర్ ఫలితాలు విడుదల

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో జనవరిలో నిర్వహించిన పలు కోర్సుల సెమిస్టర్ ఫలితాలను సోమవారం విడుదల చేశారు. ఎంఏ ఇంగ్లిష్, సోషల్ వర్క్, భరతనాట్యం, ఎంపీఈడీ, బి.ఒకేషనల్ ఫ్యాషన్ టెక్నాలజీ అండ్ అప్పరల్ డిజైనింగ్ కోర్సుల మొదటి సెమిస్టర్ ఫలితాలను వర్సిటీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు.

రైతేరాజు 6లో

తేరు.. భక్తజన మిన్నేరు

ఘనంగా భవుని రథోత్సవం

సోమస్కందుడు

గంగాదేవి

జ్ఞానాంబిక

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బ్రహ్మరాత్రిని పురస్కరించుకుని సోమవారం ఉదయం జోడు రథాలపై సోమస్కందుడు, జ్ఞానాంబికలు భక్తకోటికి దర్శనమిచ్చారు. నెప్పల మండపంలో ఆలయ అనువంశిక ప్రధాన దీక్షా గురుకుల్ స్వామినాథన్ నేతృత్వంలో సంకల్ప పూజలు పూర్తయ్యాక జోడు రథాలపై ఊరేగారు. రథంపై ఉప్పు, మిరియాలు చల్లి భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి పచ్చజెండా ఊపి ప్రారంభించారు. జ్ఞానప్రసూనాంబిక, సోమస్కందమూర్తి ఉత్సవర్లు రాత్రి నారద పుష్కరిణి అలలపై తేలియాడుతూ నయనానందాన్ని కలిగించారు. నెప్పల మండపం నుంచి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకొచ్చి తెప్పోత్సవం నిర్వహించారు.

నేడు తితిదే పట్టువస్త్రాల సమర్పణ

జ్ఞానప్రసూనాంబిక, శ్రీకాళహస్తీశ్వరస్వామి కల్యాణాన్ని పురస్కరించుకుని మంగళవారం మధ్యాహ్నం తితిదే ఛైర్మన్ బి.ఆర్.నాయుడు పట్టువస్త్రాలు సమర్పించనున్నట్లు సమాచారం అందింది. ఈ కార్యక్రమ నిర్వహణ దృష్ట్యా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలంటూ ఈవో బాపిరెడ్డి అధికారులను ఆదేశించారు.

- నాగలాపురం కోటవీధికి చెందిన హర్షవర్ధన్.. ద్విచక్ర వాహనంపై మేనమామతో కలిసి పిచ్చాటూరు వెళ్తుండగా.. మార్గం మధ్యలోని కృష్ణాపురం స్పీడ్ బ్రేకర్ వద్ద అదుపు తప్పి కింద పడ్డాడు. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన టిప్పర్ బాలుడి తలపై ఎక్కింది. దాంతో తొమ్మిదో తరగతి చదివే విద్యార్థి అక్కడికక్కడే మరణించారు. తల ఛిద్రం కావడంతో అలానే అంత్యక్రియలు చేయాల్సి వచ్చింది.
- సత్యవేడు మండలం ఎన్ఎం కండ్రిగ నుంచి గ్రావెల్ టిప్పర్లు అధిక వేగంతో తమిళనాడుకు వెళుతుంటాయి. వాటి రాకపోకలతో దుమ్ము రేగి వాహనదారులకు రోడ్డు కనిపించని పరిస్థితి నెలకొంది. ఇటీవల ఓ దేవాలయాన్ని టిప్పర్ ఢీ కొట్టడంతో గ్రామస్థులు ఆందోళనకు దిగారు.

అదుపు తప్పి.. ప్రాణాలు పిప్పి

- వేగంగా దూసుకెళ్తున్న టిప్పర్లు
- చక్రాల కింద నలిగి మృత్యువాత

సత్యవేడు మండల కేంద్రంలోని ఇరుకు వీధిలో టిప్పర్లు

ఈనాడు– తిరుపతి, న్యూస్‌టుడే, నాగలాపురం: సత్యవేడు నియోజకవర్గం.. తమిళనాడుకు పొరుగునే ఉన్న ప్రాంతం. ఇసుక, గ్రావెల్ వంటి ప్రకృతి సంపద ఇక్కడ అధికంగా ఉంది. ఇటీవల కంకర, రాతి పొడి క్వారీలు సైతం వెలిశాయి. దాంతో టిప్పర్లు, లారీల రాకపోకలు గణనీయంగా పెరిగాయి. ప్రస్తుతం వీటితోనే సమస్య తలెత్తుతోంది. అధిక వేగంతో వెళ్తూ.. వాహనదారులు, దుకాణాలు, ఇళ్లపైకి దూసుకెళ్తూ బెంబేలెత్తిస్తున్నాయి. చిన్నారులతో ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు మరింత అప్రమత్తంగా లేకుంటే అనంత వాయువులు గాల్లోకి కలిసిపోవాల్సిందే. ప్రజల ప్రాణాలను బలి తీసుకుంటోన్న క్వారీల నిర్వాహకులు, టిప్పర్ డ్రైవర్లపై అధికార యంత్రాంగం మాత్రం చర్యలు తీసుకోవడంలేదు.

గుంతలు తేలుతోన్న రోడ్లు

సత్యవేడు నియోజకవర్గం నుంచి తమిళనాడుకు వెళ్లే రహదారులు గుంతలు తేలుతున్నాయి. ప్రతిసారీ వీటిని పూడ్చుతున్నా నెల- రెండు నెలలకే తిరిగి యథాస్థితికి చేరుతున్నాయి. దీనంతటికీ గ్రావెల్, మట్టి, ఇసుక, కంకర లోడ్‌తో వెళ్తున్న టిప్పర్లే కారణం. వీటి వెనుక వెళ్లాలంటేనే వాహనదారులు బెంబేలెత్తుతున్నారు. డ్రైవర్లు అధిక వేగంతోపాటు చరవాణిలో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్నారు. పిచ్చాటూరు, నాగలాపురం, నారాయణవనం మండలాల్లో జాతీయ రహదారి పక్కనే పార్కింగ్ చేస్తున్నారు. ఆ సమయంలో చుట్టుపక్కల చూడకుండా వాహనాలను వేగంగా పక్కకు తిప్పుతున్నారు.

కూతవేటు దూరంలో తమిళనాడు ఉండటంతో

తమిళనాడులో గ్రావెల్‌కు డిమాండ్ ఉంది. దీంతో స్థానికులతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఇక్కడి క్వారీలపై పడ్డారు. కొందరు అనుమతులు తీసుకుని తవ్వకాలు చేస్తుండగా మరి కొందరు రాజకీయ పలుకుబడితో తవ్వుకుంటున్నారు. అనుమతులు తీసుకున్న వ్యక్తులు స్థానికంగానే విక్రయించుకోవాలనే నిబంధన ఉన్నా లెక్క పెట్టడంలేదు. తమిళనాడులో టిప్పర్‌కు రూ.30 వేలు- రూ.40వేలు లభిస్తుండటంతో అక్కడికే పంపేందుకు ఆసక్తి చూపుతున్నారు. స్థానిక పోలీసులు ఇటువైపు తొంగి చూడటం లేదు. గనుల శాఖ అధికారులు సైతం.. తమ పరిధిలో ఏం లేదని, అంతా ప్రైవేటు సంస్థలకే సంబంధం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. రవాణా శాఖ యంత్రాంగం కూడా దీనిపై ఏమాత్రం పర్యవేక్షణ చేయడంలేదు.

కారుచౌక మోసం..!

- దిల్లీ నుంచి తీసుకొచ్చి విక్రయాలు
- అప్రమత్తంగా లేకుంటే.. అంతే

కార్లపై ఉన్న మోజును అవకాశంగా చేసుకుని విక్రయదారులు మోసాలకు తెగబడుతున్నారు. సామాజిక మాధ్యమాల్లో కొన్ని చిత్రాలు పెట్టి డబ్బులు అడ్వాన్సుగా ఇచ్చి కారు బుక్ చేసుకోవాలని కోరుతుంటారు. డబ్బు పంపి మోసపోతున్న ఉదంతాలు లేకపోలేదు. దిల్లీ ప్రాంతంలో కార్లు చూపుతామని, ప్రమాదం జరిగిన వాటికి మెరుగులు దిద్ది ప్రజలకు అంటగట్టి కొందరు సొమ్ము చేసుకుంటున్నారు.

దేశ రాజధాని దిల్లీని కాలుష్య భూతం కబళిస్తోంది. దీంతో అక్కడ 15 ఏళ్లు దాటిన కార్లు, ట్యాక్సీలను రహదారులపై తిరగనీయడం లేదు. డీజిల్ కార్లను పూర్తిగా నిషేధించారు. ఆ వాహనాలను విక్రయించడానికి అక్కడ ప్రత్యేక మార్కెట్లు, బ్రోకర్లను ఏర్పాటు చేసుకున్నారు. వాటిని ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన పలువురు వ్యాపారులు తక్కువ ధరకు కొనుగోలు చేసి సెకండ్ హ్యాండ్ కార్లు అంటూ వ్యాపారం చేస్తున్నారు. తిరుపతి, చిత్తూరు, మదనపల్లె తదితర పట్టణాల్లో ఇందుకోసం ప్రత్యేక దుకాణాలు వెలుస్తున్నాయి. వాటిని కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్టీఏ, పోలీస్‌శాఖ అధికారులు సూచిస్తున్నారు. – న్యూస్‌టుడే, పుత్తూరు

టైర్ల విషయంలో జాగ్రత్తలు..

టైర్లు సరిగా లేకపోతే ఇంధన మైలేజీ తగ్గుతుంది. వీల్ అలైన్‌మెంట్ సమస్యలొస్తాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని వాహనానికి ఉన్నవి కంపెనీ టైర్లా.. రీబటన్ టైర్లా పరిశీలించాలి. టైర్లు కొత్తగా అనిపించేలా పాలిషింగ్ చేస్తుంటారు. జాగ్రత్తలు వహించాలని రవాణా శాఖాధికారులు చెబుతున్నారు.

ఇంజిన్.. ఇంధనం

ముందే ఇంజిన్ పరిశీలించాలి. ఆయిల్ గేజ్ చూడాలి. ఇంజిన్ ఆన్ చేసిన సమయంలో ఆయిల్ పైకి ఎగజిమ్మినా.. లీకైనా.. నల్లటి పొగ వచ్చినా ప్రమాదమే. ఇంజిన్ చుట్టూ బాటమ్‌కు కంపెనీ సీలు ఉంటుంది. వీటికి ఏదైనా బీడింగ్, ప్యాచ్‌లు, టింకరింగ్ వంటివి చేశారా చూసుకోవాలి. ఇంజిన్, చాసిస్, సంఖ్యతో ఆర్‌సీలో పొందుపరిచిన వాటిలో సరిగ్గా ఉన్నాయో లేదో చూసుకోవాలి.

వీటిని పరిశీలించడం తప్పనిసరి

- విధిగా ధ్రువీకరణ పత్రం పొందాలి..
- ఆర్‌సీ, బీమా, కాలుష్య నివారణ ధ్రువీకరణ పత్రం, అఫిడవిట్ తీసుకోవాలి.
- వాహనంపై ఎలాంటి కేసులు లేవని పోలీసు శాఖ నుంచి ధ్రువీకరణ పత్రం పొందాలి.
- ఎన్‌వోసీ పొందిన 15 రోజులలోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. లేదంటే నెలవారీగా జరిమానా విధిస్తారు.
- వాహనం కాలపరిమితి 15 ఏళ్లు వాహన మోడల్, కంపెనీ(ఇన్‌వాయిస్) ధరను బట్టి రోడ్ ట్యాక్స్ విధిస్తారు.
- వాహన అద్దాల చివరన కంపెనీ పేరు, ఏడాది సంఖ్య ముద్రించి ఉంటారు. అవి లేకపోతే మార్చారని గ్రహించాలి.

సర్వదర్శనానికి 8 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: నేరుగా వచ్చే భక్తులకు 8 గంటల్లో, రూ.300 టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. ఆదివారం శ్రీవారిని 80,502 మంది భక్తులు దర్శించుకున్నారు.

11 వేల టోకెన్ల జారీ..

శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద సోమవారం 11 వేల సర్వ దర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి మంగళవారం వేకువజామున మూడు నుంచి రాత్రి పది గంటల వరకు దర్శనం కానుంది. శ్రీవారి మెట్టు నడకదారి భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీ చేశారు.

శాస్త్రోక్తంగా శ్రీవారి చక్రస్నానం

చక్రస్నానం నిర్వహిస్తున్న వేదపండితులు, చిత్రంలో ఎమ్మెల్యే దంపతులు, అధికారులు

చంద్రగిరి, న్యూస్‌టుడే: శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీహరి ఉత్సవర్లు, శ్రీసుదర్శన చక్రతళ్వారుకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. అనంతరం వేదపండితులు శ్రీవారి చక్రతళ్వార్‌ను పుష్కరిణిలో చక్రస్నానం చేపట్టారు. ఎమ్మెల్యే పులివర్తి నాని, సుధారెడ్డి దంపతులు పూజల్లో పాల్గొన్నారు. సాయంత్రం శ్రీవారు ఉభయ దేవేరులతో తిరుచ్చిపై ఊరేగారు. అనంతరం కంకణభట్టర్ బాలాజీ రంగాచార్యులు ధ్వజావరోహణం నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించిన వేదపండితులు, అర్చకులకు అధికారులు సత్కరించి బహుమతులను అందించారు.

శెభాష్ మహిత్

జేఈఈ మెయిన్స్‌లో రాణించిన విద్యార్థి

మహిత్‌కి స్వీట్ తినిపిస్తున్న తండ్రి నరేంద్రబాబు

ఈనాడు డిజిటల్, తిరుపతి : దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకమైన ఐఐటీల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో తిరుపతికి చెందిన విద్యార్థి నరేంద్రబాబు గారి మహిత్ ప్రభంజనం సృష్టించారు. వంద పర్సంటైల్ సాధించి అబ్బురపరిచారు. తిరుపతిలోని నారాయణ విద్యాసంస్థల్లో చదువుతున్న మహిత్ ప్రాథమిక విద్యాభ్యాసం అనంతపురంలో సాగింది. ఐఐటీ లక్ష్యాన్ని చేరుకోవాలంటే సరైన శిక్షణ అవసరమని గుర్తించిన ఆయన తండ్రి, స్వయంగా గణిత అధ్యాపకుడైన నరేంద్రబాబు కుటుంబాన్ని అక్కడి నుంచి తిరుపతికి మార్చారు. ఒత్తిడి లేకుండా చదువుకునే వాతావరణాన్ని కల్పించడమే తన కుమారుడి విజయానికి దోహదపడిందని తండ్రి సంతోషం వ్యక్తం చేశారు.

గణితానికి సగం సమయం

గణితంపై పట్టు ఉండటం కలిసొచ్చింది. పరీక్షలో ఫిజిక్స్, కెమిస్ట్రీలను త్వరగా పూర్తిచేసి గణితానికి ఎక్కువ సమయం కేటాయించగలిగా. మూడుగంటల పరీక్షలో ఫిజిక్స్, కెమిస్ట్రీలకు కలిపి గంటన్నర సమయం కేటాయించగా, గణితం ప్రశ్నల కోసం మిగిలిన గంటన్నర సమయాన్ని వినియోగించుకున్నా. రోజుకు 14 నుంచి 15 గంటలపాటు శ్రమించా. కళాశాలలో 10-12 గంటల శిక్షణతోపాటు, ఇంటికి వెళ్లాక మరో 2-3 గంటలు పునశ్చరణ చేశా. పరీక్ష సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా వ్యవహరించా. ఒక సబ్జెక్ట్ సాధన చేస్తున్నప్పుడు మరోటి ఆలోచించకూడదు. ఆ ఏకాగ్రతే నన్ను 100 పర్సంటైల్ వైపు నడిపించింది. ఐఐటీ బాంబేలో సీటు సాధించాలన్నదే లక్ష్యం.

విహారయాత్రలో విషాదం

సముద్రంలో మునిగి ఇద్దరు యువకుల మృతి



మృతులు జశ్వంత్, సాదిక్

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: చిత్తూరు నగరం రామ్‌నగర్ కాలనీకి చెందిన ఇద్దరు స్నేహితులు సోమవారం పుదుచ్చేరి బీచ్‌లో స్నానాలకు దిగి మృతి చెందారు. అక్కడి జాలర్లు మృతదేహాలను వెలికితీయగా.. పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను పోలీసులు చిత్తూరుకు తరలించారు. వివరాలిలా.. చిత్తూరు నగరం రామ్‌నగర్ కాలనీకి చెందిన జశ్వంత్ అలియాస్ నాని, జయంత్, నవాజ్, సాదిక్ చిన్ననాటి స్నేహితులు. నాని దుస్తుల దుకాణంలో పని చేస్తుండగా, సాదిక్ చికెన్ సెంటర్ నడుపుతున్నాడు. నవాజ్, జయంత్ చదువుకుని వివిధ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. నలుగురు కలిసి సరదాగా విహారయాత్రకు వెళ్లాలని నిర్ణయించి ఆదివారం రాత్రి 9 గంటలకు పైగా రెండు ద్విచక్రవాహనాలపై చిత్తూరు నుంచి పుదుచ్చేరికి బయలుదేరారు. అక్కడి సెరినిటీ బీచ్‌కు సమీపంలోని లాడ్జిలో గది అద్దెకు తీసుకుని.. ఉదయం బీచ్‌కు వెళ్లారు. నాని, సాదిక్ సముద్రంలోకి దిగగా.. కొంతసేపటికే వారు నీళ్లలో చిక్కుకుని కనిపించకుండాపోయారు. గట్టుపై ఉన్న ఇద్దరు స్నేహితులు కేకలు వేయడంతో అదే సమయంలో పడవలో ఉన్న జాలర్లు వారిని వెలికితీశారు. ఇద్దరూ మృతి చెందడంతో అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. వారి మరణ వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు చేతికి అందివచ్చిన పిల్లలు ఇక లేరంటూ గుండెలవిసేలా రోదించారు.

సెలవులొస్తే.. అక్రమార్కులకు పండగే

ఇందిరమ్మ కాలనీ సమీపంలో గ్రావెల్ తరలింపు

చంద్రగిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు వచ్చిందంటే చాలు వాల్టా చట్టానికి అక్రమార్కులు యథేచ్ఛగా తూట్లు పొడుస్తున్నారు. వాగులు, వంకల్లో ఇసుక, కొండ గుట్టలను కొల్లగొట్టి గ్రావెల్‌ను, పచ్చని చెట్లను నేలకూల్చి అక్రమంగా తరలిస్తున్నారు. అగరాల అటవీ ప్రాంతం, ఇందిరమ్మ కాలనీలోని గుట్టను యంత్రాలతో తవ్వేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సర్వే నం. 1115లో జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టడానికి చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. గ్రావెల్ మట్టి తరలిస్తున్నారన్న సమాచారంతో వీఆర్వో విజయకుమార్‌ను పంపించగా.. అక్రమార్కులు పారిపోయారని తహసీల్దార్ శివరామసుబ్బయ్య తెలిపారు.

వార్షిక ఇంక్రిమెంట్ల నిలుపుదల

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి చిత్తూరు జిల్లాలో నలుగురు రెవెన్యూ అధికారులపై క్రమశిక్షణా చర్యల్లో భాగంగా ఒక వార్షిక ఇంక్రిమెంట్‌ను నిలిపివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. పులిచెర్ల మండలం దేవళంపేటలో సర్వే 126లో భూసేకరణ ప్రక్రియలో అవకతవకలు జరిగాయని విజిలెన్స్ నివేదికలో తేలింది. క్షేత్రస్థాయి స్థితిగతుల్ని పరిశీలించడంలో అధికారులు విఫలమైనట్లు విచారణలో తేల్చారు. సదరు అధికారుల వార్షిక ఇంక్రిమెంట్‌ను నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. అప్పట్లో పులిచెర్లలో పనిచేసిన తహసీల్దార్ శ్రీనివాసులు (ప్రస్తుతం అన్నమయ్య జిల్లాలోవీ), ఆర్ఐ రేవతి (ప్రస్తుతం తిరుపతి జిల్లా), ఆర్ఐ రాజశేఖర్ (ప్రస్తుతం అన్నమయ్య జిల్లా), వీఆర్వో సురేంద్ర (ప్రస్తుతం రొంపిచెర్ల మండలంలో ఉన్నారు)పై చర్యలు తీసుకుంటూ సోమవారం ఉత్తర్వులు జారీచేశారు.

104FM Tirupati
104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి
లీగల్ ప్రకటనలు
ఈనాడు క్లాసిఫైడ్స్
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
ప్రకటనల కొరకు సంప్రదించండి : 80085 13290

(c) eenadu

మొక్కజొన్న సాగులో లాభాలు

రామసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని గుట్టపాళ్యం గ్రామానికి చెందిన రైతు సోమశేఖర్ మొక్కజొన్న సాగు చేస్తూ లాభాలు గడిస్తున్నారు. తనకున్న 2.5ఎకరాల్లో మొక్కజొన్న(స్వీట్‌కార్న్) సాగు చేసి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

సాగు పద్ధతి: పొలాన్ని బాగా దుక్కి చేశారు. పశువుల ఎరువును అందులో వేశారు. దుక్కి 20రోజుల పాటు ముగ్గిన తరువాత నాలుగు అడుగుల వెడల్పుతో బెడ్లు ఏర్పాటు చేశారు. హైబ్రిడ్‌రకం మొక్కజొన్న నార్లను నర్సరీలో పెంచారు. బెడ్లకు ఇరువైపులా టిష్యూకల్చర్ పద్ధతిలో నారును నాటారు. ఎకరానికి 10వేల మొక్కలు ఉండేలా చూసుకున్నారు.

ఎరువులు: దుక్కిలో 12ట్రాక్టర్ల పశువుల ఎరువును కలిపారు. నారు ఎదుగుదలకు పై పోతగా రెండు విడతల్లో వంద కిలోల పోషక ఎరువులు బిందు సేద్యం ద్వారా అందించారు.

పంట కాలం: పైరు నాటిన 50రోజుల వ్యవధిలో కంకి వస్తుంది. 75రోజులకు కంకి బాగా ఎదిగి మొక్కజొన్నలు తినడానికి అనువుగా ఏర్పడింది. 80రోజులకు దిగుబడికి వచ్చింది.

మార్కెటింగ్: మొక్కజొన్న కంకిని తినడానికి వినియోగించారు. చైన్నై, బెంగళూరు వంటి మార్కెట్లకు ఎగుమతి చేస్తున్నారు. తోట వద్దే విక్రయించారు.

రైతేరాజు

కిలో మొక్కజొన్న కంకి రూ.30 మేరకు పలికింది.

పెట్టుబడి, ఆదాయం: సాగుకు రూ.లక్ష వరకు ఖర్చు చేశారు. 2.5ఎకరాల విస్తీర్ణంలో 20టన్నుల వరకు దిగుబడి వచ్చింది. తోటవద్దే వ్యాపారులకు ఒప్పందం మేరకు కిలో జొన్నకంకి రూ.30కి విక్రయించాడు. 20టన్నులకు రూ.ఆరు లక్షల వరకు రాబడి సమకూరింది. పెట్టుబడి వ్యయం పోనూ రూ.ఐదు లక్షల ఆదాయం వచ్చింది.

మంచి ఆదాయం

పెట్టుబడి వ్యయం తక్కువే. దీనికి తోడు కంపెనీతో ముందస్తు ఒప్పందం చేసుకోవచ్చు. ఎరువులు, క్రిమి సంహారక మందుల సరఫరా అంతా కంపెనీ భరిస్తుంది. మంచి దిగుబడి వస్తే ఒప్పందం మేరకు ఎకరానికి రూ.2 నుంచి రూ.2.5లక్షల లాభం పొందే అవకాశం ఉంది. నాకు రూ.ఐదు లక్షల ఆదాయం లభించింది.

- సోమశేఖర్, రైతు, గుట్టపాళ్యం, రామసముద్రం మండలం

ప్రశ్న జవాబు

రేణిగుంట, న్యూస్‌టుడే: ప్రశ్న: రైతు విశిష్ట సంఖ్య ఎవరు నమోదు చేసుకోవాలి. కౌలు రైతులకు రైతు విశిష్ట సంఖ్య నమోదు చేయడం ఎలా?

- రమణయ్య, గాజులమండ్యం

జవాబు: కేంద్ర ప్రభుత్వం భూమి ఉన్న ప్రతి రైతుకు విశిష్ట సంఖ్యను పొందడానికి రైతు ఆధార్ నెంబర్ లింక్ ఉన్న ఫోన్ నెంబర్ పట్టాదారు పుస్తకం తప్పనిసరి చేసింది. ప్రభుత్వం నుంచి వివిధ పథకాలైన అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్, ఫజల్ బీమా పొందాలంటే విశిష్ట సంఖ్య తప్పనిసరి చేసింది. రేణిగుంట మండలంలో మూడు వేల మంది రైతులకు గాను 2550 మందికి విశిష్ట సంఖ్య నమోదైంది. ప్రస్తుతం కౌలు రైతులకు విశిష్ట సంఖ్య నమోదు చేసే అవకాశం లేదు.

- సునీల్‌కుమార్, మండల వ్యవసాధికారి, రేణిగుంట

పిడుదులు గుర్తించు .. ప్రమాదాన్ని తప్పించు



పుత్తూరు, న్యూస్‌టుడే: ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా పశువైద్య శిబిరాలు నిర్వహించారు. వీటిల్లో ప్రధానంగా పశువుల్లో పిడుదులున్నట్లు గుర్తించారు. ఇవి ఒక రకమైన కీటకాలు. పశువులు వీటి భారిన పడితే పాడి తగ్గడం, బ్లడ్ ఇన్‌ఫెక్షన్, శరీర ఉష్ణోగ్రత పెరగడం వంటి లక్షణాలతో పాటు పక్క వాటిపైనా తీవ్ర ప్రభావం చూపుతాయి. ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా ప్రాణాలకే ముప్పు వాటిల్లుతుంది. వాటి లక్షణాలు ఉన్నప్పుడు విధిగా నివారణ చర్యలు చేపట్టాలని పశువైద్యాధికారిణి ప్రసూన తెలిపారు.

ఇవీ నష్టాలు.. పిడుదులు పశువు నుంచి రోజుకు 0.5 నుంచి 2 మి.లీ రక్తాన్ని పీల్చేస్తాయి. ఎక్కువగా చెవుల్లో జీవిస్తూ ఉండడం వల్ల తలను విదిలిస్తుంటాయి. వీటితో చర్మం దురదగా మారడంతో శరీరాన్ని పాకల్లోని కొయ్యలకు, గోడలకు రద్దుతుంటాయి. చర్మంపై వెంట్రుకలు రాలిపోతాయి. బలహీనపడి చురుకుదనం తగ్గిపోతుంది.

నివారణ చర్యలు.. పిడుదులు ఎక్కువగా పెంటకుప్పలు, చీకటి ప్రదేశాల్లో గుడ్లు పెడతాయి. పశువుల పాకల సమీపంలో అవి లేకుండా చూసుకోవాలి. పాకల్లో వెలుతురు ఉండాలి. వాటి నివారణకు లీటరు నీటిలో బ్యూటాక్స్ సైపర్‌మెత్రిన్ ఒక మి.లీ ద్రావణాన్ని కలిపి పశువు శరీరంపై పూయాలి. తీవ్రత ఎక్కువగా ఉంటే ఐవర్‌మెక్టిన్ సూది మందును 50 కిలోల బరువుకు ఒక మి.లీ చొప్పున చర్మానికి ఇవ్వాలి. మందు వేసే ముందు పశుశాలను శుభ్రం చేసుకోవాలి.

రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. పిచికారీ చేసే సమయంలో రైతులు పశువులను తాకకుండా చేతులకు గ్లౌజులు, ముఖానికి మాస్కు ధరించాలి. మందులు నిర్దేశిత మోతాదులో మాత్రమే వినియోగించాలి. మందు డబ్బాలను పిల్లలకు, పశువులకు దూరంగా ఉంచాలి.

అవగాహనతోనే.. మరణాల నియంత్రణ

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: గొర్రెల్లో తరచూ సంభవించే మరణాల నియంత్రణకు పెంపకందారుల అవగాహన పెంపకం వాళ్లిన అవసరం ఉందని శ్రీకాళహస్తి ఏరియా పశు సంవర్ధక వైద్యాలయ సహాయ సంచాలకులు డాక్టర్ భాస్కర్ తెలిపారు. ■ మంచి లక్షణాలు గల విత్తన పొట్టేలు మందలో ఉంచాలి. ■ పిల్లలు జన్మించగానే వాటి ముక్కు, రంధ్రాన్ని పొడి గుడ్డతో తుడిచి శ్వాస సరిగా ఉండునట్లు చూడాలి. ■ బొడ్డును 2-3 ఇంచిల వదిలి బ్లేడుతో కత్తిరించి అయోడిన్‌ను అద్దాలి. తద్వారా బొడ్డువాపు, ధనుర్వాతం రాకుండా నివారించవచ్చు. ■ సమృద్ధిగా జున్నుపాలు తాపాలి. ■ ఏదేని కారణం చేత తల్లి మరణిస్తే ఆవు పాలు తాగించాలి ■ పుట్టగానే ధనుర్వాతం రాకుండా టెటనస్ ఇంజెక్షన్ వేయించాలి ■ 3, 4, 5, రోజుల్లో యాంటీ బయోటిక్ పౌడర్‌ను నీళ్లలో కలిపి తాగించాలి ■ ఏడు రోజుల్లో విటమిన్ టానిక్ తాగించాలి ■ పిల్లలకు మూడు నెలల వయస్సులో పారుడు, మశూచి రాకుండా టీకాలు వేయించాలి ■ పుట్టిన పదిరోజుల తరువాత, నెలకు, ఆపై మూడు నెలలకు నులి పురుగుల మందును తాగించాలి ■ పాకల్లో ఖనిజ లవణ ఇటుకలు వేలాడదీయాలి. ■ ఖనిజ లవణ ద్రావకం ఆస్కాల్ మైక్రోపవర్ లేదా ప్రోవిట్‌ఫ్లస్ మాత్రలను ఇవ్వడం ద్వారా పాల జ్వరం, పిల్లలకు పెరాలిసస్ రాకుండా కాపాడవచ్చు. ■ చలిగాలుల రక్షణ కోసం వసతిని ఏర్పాటు చేయాలి.

ఆలకించండి.. ఆనతినివ్వండి

పీజీఆర్ఎస్‌కు తరలివచ్చిన బాధితులు

జిల్లా నలుమూలల నుంచి వచ్చే ప్రజలు ఇచ్చే అర్జీలకు పరిష్కారం చూపడంలో అలసత్వం ప్రదర్శించొద్దని కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ జిల్లా అధికారులను హెచ్చరించారు. సోమవారం డీఆర్వో నరసింహులు, డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్‌రెడ్డి, శివశంకర్‌నాయక్, రోజ్ మాండ్‌తో కలిసి అర్జీలు స్వీకరించారు. రెవెన్యూ శాఖకు సంబంధించి అత్యధికంగా 280 అర్జీలు వచ్చినట్లు అధికారులు ప్రకటించారు. పంచాయతీరాజ్ 41, సర్వేశాఖ 12, హోంశాఖ 21, ఇతర శాఖలకు సంబంధించి మొత్తంగా 443 అందినట్లు అధికారులు తెలిపారు.

న్యూస్‌టుడే, తిరుపతి (భవానీనగర్)

పీజీఆర్ఎస్‌లో అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

పుట్టుకతోనే చూపులేదు

పుట్టుకతోనే మా పాప స్వర్ణ దీక్షితకు కంటిచూపు పోయింది. సదరంలో వంద శాతం వైకల్యాన్ని వైద్యాధికారులు ధ్రువీకరించారు. ఇప్పటికే మూడు సార్లు కలెక్టరేట్‌లో అంతకుముందు మూడుసార్లు మండల అధికారులకు అర్జీలు ఇచ్చాం. ఏ అధికారీ పట్టించుకోలేదు. కలెక్టర్ స్పందించి పింఛను మంజూరు చేయిస్తే మాపాపకు ఉపయోగకరంగా ఉంటుంది. **- స్వర్ణ కోటారెడ్డి, శ్రీదేవి, మాటువ, వెంకటగిరి**

ఆర్థిక సాయంతో ఆదుకోండి

నేను స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ పసుపులేటి సుబ్బరామదాసు కుమారుడిని. శ్రీకాళహస్తిలో ఎవరి ఆదరణకు నోచుకోక వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నా. రూ.4 వేల పింఛనుతో అద్దె కట్టుకోలేక, భార్య వైద్య అవసరాలకు డబ్బులు లేక విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్నా. ఆర్థిక సాయం చేయడంతోపాటుగా సొంత గృహాన్ని ఇప్పించాలని కలెక్టర్‌కు విన్నవించా. **- పసుపులేటి విశ్వనాథం, శ్రీకాళహస్తి**

స్వర్ణముఖిని పరిరక్షించాలి

చంద్రగిరి నుంచి శ్రీకాళహస్తి వరకు స్వర్ణముఖి నది పరివాహక ప్రాంతాల్లో కోళ్లు, గృహనిర్మాణ వ్యర్థాలు పెద్ద మొత్తంలో డంప్ చేస్తున్నారు. నదిలో చెత్త వేసి నిప్పు పెడుతున్నారు. నది పరివాహక ప్రజలకు జీవనాధారమైన భూగర్భ జలాలు కలుషితమయ్యే అవకాశం ఉంది. అధికారులు వెంటనే స్పందించి ప్రక్షాళన చేస్తూ నదికి ఇరువైపులా చెట్లు నాటితే గట్లు కోతకు గురికాకుండా ఉంటాయి.

- శివాజీ, ఎకో సేవియర్స్ ఆఫ్ తిరుపతి అధ్యక్షుడు

సీసీరోడ్డు ఆక్రమణ

తల్లి మునిలక్ష్మితో కలిసి వస్తున్న ప్రత్యేక ప్రతిభావంతుడి పేరు వెంకటేష్. వీరిది అప్పలాయగుంట. ఇంటి ముందున్న సీసీరోడ్డు ఆక్రమణకు సంబంధించి అధికారులకు విన్నవించడానికి చిన్నపిల్లల తోపుడుబండితో వస్తూ ఇలా కనిపించారు.

వారసత్వ భూమిని కాపాడండి

తల్లిదండ్రుల నుంచి తిరుచానూరు గ్రామ పంచాయతీ పరిధిలో 76 సెంట్ల భూమి వారసత్వంగా పొందా. తిరుపతి పట్టణానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా స్థలంపై నకిలీ పత్రాలు సృష్టించి ఇబ్బందులకు గురిచేశారు. కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. జేసీబీతో మట్టితోలి భూమిని చదును చేస్తున్నారు. ప్రశ్నిస్తే దౌర్జన్యం చేస్తున్నారు. చర్యలు తీసుకోవాలి.

- ముకుందరెడ్డి, యోగిమల్లవరం, తిరుచానూరు

కార్యక్రమంలో పాల్గొన్న హరేకృష్ణ శథపతి, జీఎస్సార్ కృష్ణమూర్తి, సదానంద మహారాజ్ తదితరులు

యోగా సాధనతోనే ఆరోగ్యం, ఆయుష్షు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: యోగా సాధనతోనే ఆరోగ్యం, ఆయుష్షు సాధ్యమని వక్తలు పేర్కొన్నారు. తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో అఖిలభారత సంస్కృత విశ్వవిద్యాలయాల యోగ సంగమం-2026 సోమవారం ఆ వర్సిటీ ప్రాంగణంలో ప్రారంభమైంది. ముఖ్యఅతిథిగా శ్రీకృష్ణాశ్రమం దక్షిణామూర్తి పీఠాధిపతి బండారుపల్లి స్వామి సదానంద మహారాజ్, మాజీ ఉపకులపతి ప్రొఫెసర్ హరేకృష్ణ శథపతి, వర్సిటీ వీసీ ఆచార్య జీఎస్సార్ కృష్ణమూర్తితో కలిసి జ్యోతి వెలిగించి మాట్లాడారు. 14 వర్సిటీల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ వెంకటనారాయణరావు, యోగా విభాగాధిపతి డా.డి.జ్యోతి, తపన్ కుమార్, రజనీకాంత్ శుక్లా, విష్ణుభట్టాచార్యులు, దక్షిణామూర్తిశర్మ తదితరులు పాల్గొన్నారు.

నియంత్రికలు ఇవ్వండి.. తీగలు మార్చండి

డయల్ యువర్ సీఎండీకి ఫిర్యాదుల వెల్లువ

మాట్లాడుతున్న సీఎండీ శివశంకర్ లోతేటి

తిరుపతి (జీవకోన), న్యూస్‌టుడే: నియంత్రికలు, మీటర్లు, తీగల సమస్యలకు పరిష్కారం చూపాలంటూ వినియోగదారులు నివేదించారు. ఏపీ ఎస్పీడీసీఎల్ తిరుపతి సర్కిల్ పరిధిలోని వినియోగదారుల ఫిర్యాదుల స్వీకరణ కోసం సోమవారం డయల్ యువర్ సీఎండీ, ఎస్ఈ కార్యక్రమాలు నిర్వహించారు. తిరుపతి, చిత్తూరు, కడప, నెల్లూరు, అన్నమయ్య, కర్నూలు, అనంతపురం, నంద్యాల, శ్రీసత్యసాయి జిల్లాలకు చెందిన రైతులు, వినియోగదారులు పలు సమస్యలను సీఎండీ శివశంకర్ లోతేటి దృష్టికి తీసుకువచ్చారు. డైరెక్టర్లు పి.అయూబ్‌ఖాన్, కె.గురవయ్య, కె.రామమోహన్‌రావు, సీజీఎంలు పి.హెచ్.జానకి, జె.రమణాదేవి, ఆర్.పద్మ, ఎమ్.మురళీకుమార్, ఎమ్.కృష్ణారెడ్డి, రామచంద్రరావు, సంపత్‌కుమార్, జీఎంలు విజయన్, చక్రపాణి, సురేంద్రరావు, భాస్కర్‌రెడ్డి, జగదీష్, లత, తిరుపతి చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు.

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

ముత్యాలరెడ్డిపల్లి, న్యూస్‌టుడే: ముత్యాలరెడ్డిపల్లిలోని బాలల గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గురవారెడ్డి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి పుస్తకాలు, పోటీ పరీక్షలకు సంబంధించిన రెఫరెన్స్ గదిని పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. పాఠకులతో మాట్లాడారు. గ్రంథాలయాధికారి ధనంజయులు వర్షం వస్తే ఇబ్బందిగా ఉందని తెలిపారు.

లక్ష్మీనరసింహస్వామి సేవలో నారా భువనేశ్వరి

ఆలయ సన్నిధిలో నారా భువనేశ్వరి

నారాయణవనం, న్యూస్‌టుడే: నారాయణవనం మండలంలోని సింగిరికోనలో వెలసిన శ్రీలక్ష్మీ నరసింహస్వామివారి ఆలయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి సందర్శించారు. సోమవారం ఆలయంలో నిర్వహించిన సుదర్శ హోమంలో పాల్గొని స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. గోశాల, నిత్యాన్నదాన సత్రం, నక్షత్ర వనం ప్రారంభించారు.

తెప్పోత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలి

తిరుమల, న్యూస్‌టుడే: ఈనెల 26 నుంచి మార్చి 2వ తేదీ వరకు నిర్వహిస్తున్న శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాల సందర్భంగా ఈనెల 20 నుంచి మార్చి 5వ తేదీ వరకు భక్తులను పుష్కరిణిలోకి స్నానానికి అనుమతించరు. తిరుమలలో ఈనెలతోపాటు మార్చిలో జరిగే పలు ఉత్సవాలపై అదనపు ఈవో వెంకయ్య చౌదరి సోమవారం సమీక్షించారు. తెప్పోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈనెల 26, 27వ తేదీల్లో సహస్రదీపాలంకార సేవ, 28న, మార్చి 01, 02వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలు రద్దు చేసినట్లు తెలిపారు. మార్చి 3వ తేదీన కుమారధార ముక్కోటిని పురస్కరించుకుని ఉదయం 5 నుంచి 10 గంటల వరకు మాత్రమే భక్తులను తీర్థానికి అనుమతిస్తామన్నారు. మార్చి 3న చంద్రగ్రహణం నేపథ్యంలో వైకుంఠం క్యూకాంప్లెక్స్, రాంభగీచా, సీఆర్వోల వద్ద భక్తులకు దాదాపు 40వేల పులిహోర ప్యాకెట్ల పంపిణీకి ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఆర్జితసేవలు, ఆరోజు అష్టదళ పాదపద్మారాధన, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను రద్దుచేసినట్లు తెలిపారు. వీటితోపాటు శ్రీవాణి దర్శనాలు, రూ.300 దర్శనం, చంటిపిల్లల తల్లిదండ్రులు, వృద్ధులు, దివ్యాంగులు, దాతలు, ఎన్ఆర్ఐల దర్శనాలు రద్దుచేసినట్లు తెలిపారు. డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్, సోమన్నారాయణ, సువర్ణమ్మ, ఈఈలు శ్రీనివాసరావు, సుధాకర్, వీజీవో సురేంద్ర ఇతర అధికారులు పాల్గొన్నారు.

నేడు చదరంగం, 24న సైక్లింగ్ పోటీలు

తిరుపతి(క్రీడలు): ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) లీగ్స్‌లో భాగంగా అండర్- 18 జిల్లాస్థాయి సైక్లింగ్ ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి శశిధర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 24న ఉదయం 8 గంటలకు శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వద్ద గల మాస్టర్ ప్లాన్ రోడ్డులో పోటీలు జరుగుతాయని, ఆసక్తిగల విద్యార్థులు శాప్ క్రీడా యాప్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. శ్రీశ్రీనివాస క్రీడా సముదాయం వేదికగా మంగళవారం ఉదయం 9 గంటల నుంచి అండర్- 13, 15, 17 జిల్లాస్థాయి చదరంగం ఎంపిక పోటీలు జరుగుతాయన్నారు.

లింగోద్భవం.. మళ్లీ గందరగోళం

ఒకటో గేటు వద్ద చండికేశ్వరుని ఉత్సవమూర్తితో పాటు భారీగా లోపలికి వెళ్లేందుకు యత్నిస్తున్న భక్తులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి రోజున రాత్రి నిర్వహించే లింగోద్భవం మళ్లీ గందరగోళంగా మారింది. గతంలో తలెత్తిన పరిస్థితులు, తోపులాటల దృష్ట్యా ఒకటో గేటు వద్ద ఫెన్సింగ్ వేసి పకడ్బందీ చర్యలు చేపట్టినప్పటికీ ఇబ్బందులు తప్పలేదు. మహాశివరాత్రి పురవీధుల ప్రదర్శన అయ్యాక ఉత్సవమూర్తులను లోపలికి తీసుకెళ్లే సమయంలో ఏటా ఇబ్బందులు తప్పడం లేదు. ఉత్సవమూర్తులను మోసే శ్రీపాద కూలీలతో పాటు భారీ ఎత్తున భక్తులు లోనికి వెళ్లేందుకు ప్రయత్నించడంతో ఆదివారం అర్ధరాత్రి గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. శ్రీపాద కూలీలు కేవలం ఎనిమిది మంది మాత్రమే. అయితే వారితో పాటు దాదాపు 200 మంది ఆలయంలోనికి ప్రవేశించేందుకు ప్రయత్నించడంతో పోలీసులు వాళ్లను నిలువరించే క్రమంలో అక్కడున్న గుంపులను చెదరగొట్టారు. అయితే ఈ విషయాన్ని కొన్ని మాధ్యమాల్లో పోలీసులు లాఠీఛార్జీ చేశారంటూ ప్రచారం చేయడం చర్చనీయాంశంగా మారింది. జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఈ విషయాన్ని సోమవారం ప్రకటన ద్వారా ఖండించారు. ఇలా భక్తులను భయభ్రాంతులకు గురిచేసేలా తప్పుడు ప్రచారం చేసే వాళ్లపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఐఐటీ మెయిన్స్‌లో నారాయణ విద్యార్థుల రాణింపు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: నారాయణ ఐఐటీ అకాడమీ విద్యార్థి నరేంద్రబాబు గారి మహిత్ జాతీయస్థాయిలో 100% శాతం పర్సంటైల్‌తో జాతీయ స్థాయిలో సత్తా చాటినట్లు ఆ విద్యాసంస్థల డీజీఎం కొండలరావు సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు. దేశం మొత్తం మీద 12 మంది వంద పర్సంటైల్ సాధించగా అందులో తిరుపతి నారాయణ విద్యార్థి ఉండటం హర్షణీయమన్నారు. అధ్యాపకులతోపాటు పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న డీజీఎం కొండలరావు

అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు ప్రారంభం

సెంచరీ చేసిన చిత్తూరు బ్యాట్స్‌మెన్ ధనుష్

కడప క్రీడలు: ఏసీఏ సౌత్‌జోన్ అండర్-12 అంతర్ జిల్లాల వన్డే క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ప్రారంభమైంది. వైఎస్సార్‌ఆర్-ఏసీఏ స్టేడియం, కేఎస్‌ఆర్‌ఎం మైదానంలో పోటీలు జరిగాయి. కేఎస్‌ఆర్‌ఎం క్రికెట్ మైదానంలో కర్నూలు-చిత్తూరు జట్లు పోటీ పడ్డాయి. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన కర్నూలు జట్టు నిర్ణీత 35 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 220 పరుగులు చేసింది. జట్టులో గౌతమ్‌రెడ్డి 68, రిత్విక్‌రెడ్డి 51 పరుగులు చేశారు. చిత్తూరు బౌలర్లలో పునీత్‌సాయిరెడ్డి, చరిత్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం చిత్తూరు జట్టు నిర్ణీత 35 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 218 పరుగులు చేసింది. జట్టులో ధనుష్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి 100 పరుగులు (83-బంతులు, 19-ఫోర్లు) చేసినప్పటికీ జట్టును విజయాన్ని అందించలేకపోయాడు. మరో బ్యాట్స్‌మెన్ గురుసాయి 45 పరుగులు చేసి రాణించాడు. కర్నూలు బౌలర్ యశ్వంత్ సూర్యతేజకు 3 వికెట్లు దక్కాయి. హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్‌లో కర్నూలు జట్టు 2 పరుగుల తేడాతో గెలుపొందింది.

తిరుమల ఘాట్‌లో ప్రమాదం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే రెండో ఘాట్‌రోడ్డులో ప్రైవేటు జీపు పంక్చర్ కావడంతో కొండను ఢీకొన్న ఘటన సోమవారం చోటుచేసుకుంది. భక్తులు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. తిరుమల ట్రాఫిక్ పోలీసులు పరిశీలిస్తున్నారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
ప్రాంతీయ కార్యాలయం : డి.నెం.8-115/1, 4వ అంతస్తు, కెనరా బ్యాంక్ పైన, ఎమ్ఎమ్ కాంప్లెక్స్,రాయల్‌నగర్, ఆర్‌సి రోడ్డు, తిరుపతి, తిరుపతి జిల్లా -517501
బ్రాంచ్ కార్యాలయం : 2వ అంతస్తు, టి.కె స్ట్రీట్, తిరుపతి-2, పిన్-517501 వెబ్‌సైట్ : http://www.shriramfinance.in./auction

శ్రీ సి.దేవరాజుల రెడ్డి గారికి చెందిన స్థిరాస్తుల విక్రయానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

రూల్ 9(1) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్‌తోచదవబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన **30-12-2024 తేదీ గల ఉద్దేశపూర్వక అమ్మకం నోటీసు 30 రోజుల గడువు** తీరిన తర్వాత ఇప్పుడు జారీచేయబడినది. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)లో చదువబడు చట్టం 54/2002లోని సెక్షన్13(8) క్రింద పేర్కొన్న విడిపించుకునే హక్కును మీరు వినియోగించుకోవడంలో విఫలమైనందున ఇ-వేలం అమ్మకం కోసం ప్రకటన జారీ చేయబడింది. ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు/సహ-దరఖాస్తుదారులు/సహ-ఋణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి ముఖ్యంగా ఋణగ్రహీతలు/హామీదారులు/తనఖాదారులు/సహ-దరఖాస్తుదారులు/సహ-ఋణగ్రహీతలకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సర్ఫేసి యాక్ట్, సెక్షన్ 13(2) ప్రకారం, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి జారీచేసిన **డిమాండ్ నోటీసు తేది.24.08.2022** ప్రకారం, **తేది.24.08.2022** నాటికి **రూ.1,26,95,883/-** మరియు **25.08.2022** నుండి వర్తించు వడ్డీ మరియు కాస్ట్స్ మరియు చార్జీలు మరియు ఖర్చులు రాబట్టుకొనుటకు సెక్యూర్డు క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / ఛార్జీ చేసిన దిగువ తెలిపిన స్థిరాస్తులను **"ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అది"** ప్రాతిపదికన ఇ-వేలం ద్వారా **తేది.26-03-2026 న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల వరకు** ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించటమైనది.

అగ్రిమెంట్ నెం : **TRPT2TF1905280001**

ఋణగ్రహీత/హామీదారు(లు): 1) సి.సుదర్శన్ రెడ్డి, తండ్రి: దేవరాజుల రెడ్డి, డి.నెం.5-5-321/సి, రిజర్వాయర్ రోడ్డు ఎస్‌డి లే అవుట్, తిరుపతి, చిత్తూరు జిల్లా -517501. 2) సి.దేవరాజుల రెడ్డి, తండ్రి : సి.మునిరత్నం రెడ్డి, డి.నెం.4-11-ఎమ్22-185, రాజేష్ అపార్ట్‌మెంట్స్ బ్లాక్ నెం.2, ఫ్లాట్ నెం.36, గిరిపురం, తిరుపతి, చిత్తూరు జిల్లా -517501. 3) సి.నరేష్ రెడ్డి, తండ్రి: దేవరాజుల రెడ్డి,డి.నెం.4-11-ఎమ్22-185, రాజేష్ అపార్ట్‌మెంట్స్ బ్లాక్ నెం.2, ఫ్లాట్ నెం.36, గిరిపురం, తిరుపతి, చిత్తూరు జిల్లా -517501.

స్థిరాస్తి వివరములు: (డాక్యుమెంట్ నెం.2191/2019 ప్రకారం శ్రీ సి.దేవరాజుల రెడ్డి గారికి చెందిన ఆస్తి)
చిత్తూరు జిల్లా, శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి సబ్ జిల్లా, ప్రస్తుతం తిరుపతి రూరల్ , సబ్ జిల్లా, తిరుపతి రూరల్ మండలం, నెం.21, తుమ్మలగుంట గ్రూపు నెం.46, చిగురువాడ ఉత్తరపు కండ్రిగ గ్రామ ఖాతాలో, డ్రై సర్వే నెం.280(పి), ఆర్ఓఆర్ ప్రకారం సర్వే నెం.280/2. విస్తీర్ణం మొత్తం ఎ.1.92 సెంట్లు మరియు ఆ విస్తీర్ణంలో ఎ.0.17 1/2 సెంట్లు లేదా 0.070 హెక్టార్ల భూమి.
హద్దులు : తూర్పు : రోడ్డు, పడమర: పోరంబోకు వంక, ఉత్తరం : అమ్మకందారు ఎ.లక్ష్మయ్య మరియు ఇతరులు నిలుపుకున్న భూమి, దక్షిణం: చిగురువాడ రోడ్డు. వీటి మధ్యలో విస్తీర్ణం ఎ.0.17 1/2 సెంట్లు లేదా 0.070 హెక్టార్ల భూమి మాత్రమే.

ఎన్‌కంబరెన్స్‌లు ఏమైనా : లేవు

ఆస్థి రిజర్వు ధర	ధరావత్తు మొత్తం	ధరావత్తు సమర్పించు విధానం	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది	ధరావత్తు సమర్పించుటకు చివరి తేది	ఆస్థి తనిఖీ తేది
రూ.1,06,72,200/-	రూ.10,67,220/-	శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున డి.డి సమర్పించాలి	రూ.50,000/-	26.03.2026	25.03.2026	24.03.2026

ఆసక్తిగల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్ సృష్టించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్ సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణలో మొదలగున వాటి సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి : గౌరవ్ నంబూదిరి, మొబైల్ నెం. **9833922941**, గౌరవ్ నంబూదిరి **<gaurav.n@samil.in>** నందు సంప్రదించగలరు.
ఆస్తికి సంబంధించిన ఏదైనా సందేహాల కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి, వి.గోపి గారిని కార్యాలయ పని దినాలలో **83091 24131** నందు సంప్రదించవచ్చు.
అధీకృత అధికారికి ఏవైనా లేదా అన్ని బిడ్లను తిరస్కరించే హక్కు కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్ వెబ్‌సైట్‌లో (https://eauctions.Samil.in/home) నిర్వహించబడుతుంది. టెండర్ సపర్పణ స్థలం/ బిడ్ ఫారమ్ / టెండర్ ఓపెన్ & వేలం పొందడానికి, దయచేసి https://eauctions.Samil.in/home వెబ్‌సైట్‌ను సందర్శించండి మరియు అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో అందించిన https://www.shriramfinance.in/auction లింక్‌ను చూడండి.
గమనిక: 'చెన్నైలోని NCLT ఆదేశం ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"లో విలీనం చేసినట్లు తెలియజేయడమైనది. తదనంతరం 30-11-2022 నాటి పేరు మార్పుకు సంబంధించిన వినీన ధృవీకరణ పత్రం ప్రకారం, 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరును "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్"గా మార్పడు జరిగింది

తేది.13.02.2026, ప్రదేశం : తిరుపతి సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పాలనలో మూడంచెల వ్యవస్థ

స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాలతో సమస్యల పరిష్కారం

స్వర్ణ గ్రామ కార్యాలయంగా మారనున్న సచివాలయం

సూళ్లూరుపేట, నాయుడుపేట, న్యూస్‌టుడే: స్వర్ణ గ్రామ, వార్డు శాఖల్లో మూడంచెల అధికారుల వ్యవస్థ అమల్లోకి రానుంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం గ్రామ, వార్డుల పరిధిలో జనాభా ఆధారంగా గ్రామ, వార్డు సచివాలయాలను మూడు కేటగిరీలుగా విభజించింది. ఒక్కో కార్యాలయంలో కేటగిరీల ప్రకారం 6, 7, 8 మంది ఉద్యోగులు ఉండేలా చర్యలు తీసుకున్నారు. వీరిపై పర్యవేక్షణ, పరిపాలనాపరమైన వ్యవహారాలకు జిల్లా, మండల, మున్సిపల్ స్థాయిలో ప్రత్యేకంగా అధికారులను నియమించారు. పురపాలిక సంఘంలో స్వర్ణ వార్డు కార్యాలయాల పర్యవేక్షణకు అదనపు కమిషనర్లను నియమిస్తున్నారు. పంచాయతీరాజ్ కార్యదర్శులను డిప్యూటీ ఎంపీడీవోలుగా, పురపాలిక శాఖలోని అధికారులను అదనపు కమిషనర్లుగాను పదోన్నతి కల్పించారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన కార్యాలయాల్లో జీఎస్‌డబ్ల్యూఎస్‌వోలు, సిబ్బందిని నియమించారు. వీరు స్వర్ణ, గ్రామ వార్డు కార్యాలయాల నిర్వహణ, పర్యవేక్షణను చేస్తారు. వ్యక్తి పుట్టినప్పటి నుంచి మరణించే వరకు అవసరమైన ధ్రువపత్రాలు, సంక్షేమ పథకాలు, గ్రామ పరిపాలనా వ్యవహారాలు అన్ని స్వర్ణ గ్రామ వార్డు కార్యాలయాల ద్వారా అమలు చేయనున్నారు.

జిల్లాలోని కార్యాలయాలు ఇలా..
- స్వర్ణ వార్డు : 210
- స్వర్ణ గ్రామ : 481
- మొత్తం ఉద్యోగులు: 5400

కొత్త కంప్యూటర్లు

సచివాలయాల్లో కంప్యూటర్లు లేకపోవడంతో ధ్రువపత్రాలు ఇవ్వాలన్న, వివరాలు నమోదు చేయాలన్నా ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారు. స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల ద్వారా ప్రజలకు అవసరమైన సేవలు అందించే విషయంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ఏపీటీఎస్ ద్వారా త్వరలో కొత్త కంప్యూటర్లు, ప్రింటర్లను సమకూర్చనుంది. స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాలు అన్నింటికీ ఇంటర్‌నెట్ సౌకర్యం కల్పించనున్నారు. ఇందుకు నెలకు వెయ్యి రూపాయలు ఇవ్వనున్నారు.

EENADU Classifieds

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

తిరుపతి, గెస్ట్‌లైన్ హోటల్‌కి ఆనుకొని మాస్టర్ ప్లాన్ 80 feet రోడ్డు ప్రక్కన AB AAVAS Phoenix Tower Smart Homesలో 2, 3 BHK Flats సేల్స్‌కు కలవు. RERA Project. 9505502346

PLOT FOR SALE

GENERAL

నేషనల్ హైవేలకు ఆనుకొని తిరుపతిలో ఫైనల్ అప్రూవ్డ్ ప్లాట్స్ అన్ని సదుపాయాలతో తక్కువ ధరకే, డైరెక్ట్ ఓనర్, స్పాట్ రిజిస్ట్రేషన్ ఫోన్ : 99662 62221/ 95027 74175

1.తిరుపతి - సి.రామాపురం జైన్ మందిరం వద్ద 2.రేణిగుంట యోగానంద కాలేజీకి ప్రక్కన 3.చంద్రగిరి టౌన్‌లో ఉగ్రప్రత్యంగిరా అమ్మవారి గుడి దగ్గర 100 feet రోడ్డు ఆనుకొనిఉన్న వెంచర్స్‌లో తుడా అప్రూవల్స్‌తో హౌస్/ విల్లా కట్టుకునే ప్లాట్లు అమ్మబడును. 9505502346

JOBS

Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives, ✆ 98493 94835, 70753 45527.

తిరుపతిలోని ప్రముఖ కంపెనీకి బిజినెస్ పర్సన్స్, రిటైర్డ్ పర్సన్స్, వివాహితులు కావలెను. Age: 30 to 65, Qua: Inter - PG పాన్‌కార్డు తప్పనిసరి ✆ 76750 95860.

అయోధ్య సొసైటీ, తిరుపతికి రికవరీ ఆఫీసర్స్ - 4 కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. Cont: 78427 30185, 70136 98363.

ప్రముఖ విద్యాసంస్థకు లేడీ టెలీకాలర్స్, కౌన్సిలర్స్ & ఫీల్డ్ అనుభవం కల్గిన PROలు కావలెను. ఆకర్షణీయమైన జీతం కల్పించబడును. ✆ 90320 30124

మార్కెటింగ్ Reps/Officers (తిరుపతి టౌన్‌లో పనిచేయుటకు) కావలెను. Qly: MBA/B.Com/ B.Sc, గూడ్స్ ఆటో డ్రైవర్-1 అనుభవం, లైసెన్స్, బ్యాడ్జి కలిగి ఉండవలెను. ✆ 9703402722

తిరుపతి, NGO's కాలనీ, D.No: 6-8-1113లోని కల్పవృక్ష లగ్జరీ హోమ్‌స్టే నందు పనిచేయుటకు రిసెప్షన్ కమ్ సూపర్‌వైజర్, స్వీపర్లు కావలెను. Cont: గాయత్రి హాస్పిటల్స్, వి.వి.మహల్ రోడ్డు, లలిత జ్యూవెలరీ ప్రక్కన, తిరుపతి. ✆ 98497 55595.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మదనపల్లిలో పనిచేయుటకు. 10 Hr డ్యూటీ జీతం: 11,000/-. ✆ 72880 04466

THE EENADU CLASSIFIEDS WAY
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరుపతి

•తిరుపతి • చంద్రగిరి

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని పలువురు ప్రముఖులు సోమవారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్‌లో శ్రీవారి మూలమూర్తిని సినీనటుడు దేవ్‌గిల్, జబర్దస్త్ నటులు ఆటో రాంప్రసాద్, తన్మయి దర్శించుకున్నారు.

ఫిజియోథెరపీతో శారీరక పనితీరు మెరుగు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ఎముకలు, నరాలు, కండరాల పనితీరును ఫిజియోథెరపీ ద్వారా మెరుగుపరచవచ్చని బెంగళూరు శ్రీశారద అకాడమీ డైరెక్టర్ డాక్టర్ పీర్లసన్ పేర్కొన్నారు. స్విమ్స్ ఫిజియోథెరపీ కళాశాల ఆధ్వర్యంలో ఆర్థోపెడిక్ మాన్యువల్ థెరపీ కార్యశాల సోమవారం నిర్వహించారు. స్విమ్స్ సంచాలకులు డా.ఆర్వీ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ మాధవి, వైద్యులు కుమారి, విశ్వనాథ్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: విద్యార్థినులు కాలానికి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకుని ముందుకు సాగాలని శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ డీన్ ఆచార్య వాణి పేర్కొన్నారు. వర్సిటీ పీఎం-ఉష మేరు కార్యక్రమంలో భాగంగా సోమవారం స్థానిక పద్మావతి బాలికల పాఠశాలలో విద్యార్థినులకు స్టెమ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆచార్య విద్యావతి, శోభారాణి ప్రసంగించారు.

పరిశోధక విద్యార్థినికి డాక్టరేట్

తిరుపతి(మహిళా వర్సిటీ): ఫార్మసీ విభాగం పరిశోధక విద్యార్థిని ఎస్.వినీలకు వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆచార్య సంక్రాణి మార్గదర్శకత్వంలో 'ఫార్మకోలాజికల్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ సెలెక్టెడ్ ఫైటో కెమికల్స్ ఆన్ న్యూరోపతి ఇన్డ్యూస్డ్ బై వేరియస్ అనిమల్ మోడల్స్' అంశంపై పరిశోధన గ్రంథం సమర్పించిందని డీన్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ అనురాధ తెలిపారు.

మెడికల్ మొబైల్ యూనిట్ జెండా ఊపి ప్రారంభిస్తున్న జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్

కలెక్టరేట్‌లో మొబైల్ మెడికల్ యూనిట్ ప్రారంభం

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: కలెక్టరేట్ ఆవరణలో సోమవారం అత్యాధునిక మొబైల్ మెడికల్ యూనిట్‌ను ఆస్టర్ డీఎం హెల్త్‌కేర్ ఫౌండర్ ఛైర్మన్ డా.ఆజాద్ మూపెన్, డీఆర్వో నరసింహులుతో కలిసి కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ప్రారంభించారు. సీఎస్సార్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మొదటిసారిగా మొబైల్ మెడికల్ యూనిట్ ప్రారంభం కావడం హర్షణీయమన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బాలకృష్ణ నాయక్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ శ్రీధర్ ముని, ఆస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ ప్రమోటర్ డా.సునందకుమార్ రెడ్డి, చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డా.పి.ప్రతిమ, రోహన్ ఫ్రాంకో తదితరులు పాల్గొన్నారు.

పైసా వసూల్..!

మొండి బకాయిలపై ప్రభుత్వం దృష్టి

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: నగరాభివృద్ధి పూర్తిగా పన్ను వసూళ్లపైనే ఆధారపడి ఉంటుంది. స్మార్ట్‌సిటీ పథకం రద్దుకావడం, వైకాపా హయాంలో చేసిన అప్పులు తీర్చడం, అభివృద్ధి పనుల కొనసాగింపు, ఉద్యోగుల జీతభత్యాలు, మౌలిక సదుపాయాల కల్పనకు అవే ఆధారం. అయితే తిరుపతిలో పలు కారణాలతో మొండిబకాయిలు పేరుకుపోతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భవనాలు, ఆస్తులకు సంబంధించిన బకాయిలు తోడు ప్రైవేటు ఆస్తులకు సంబంధించి రూ.కోట్లలో పేరుకుపోతుండటంతో వాటి వసూలుకు నగరపాలిక అధికారులు చట్టపరమైన చర్యలకు దిగుతున్నారు.

నీటి కుళాయి, యూడీఎస్ తొలగింపుకు సిద్ధమవుతున్న నగరపాలిక సిబ్బంది

- ఆస్తిపన్ను డిమాండ్: రూ.92 కోట్లు, వసూలైంది : రూ.72 కోట్లు
- ఖాళీజాగా పన్ను డిమాండ్: రూ.8 కోట్లు, వసూలైంది : రూ.5 కోట్లు
- నీటిపన్ను డిమాండ్: రూ.11 కోట్లు, వసూలైంది: రూ.5 కోట్లు

తాఖీదులు, మౌలిక సదుపాయాల తొలగింపు

మార్చి 31లోపు ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన, పాత బకాయిలను చెల్లించాలని హెచ్చరిస్తూ నగరంలోని వేలమంది ప్రైవేటు భవన యజమానులకు తాఖీదులు జారీ చేశారు. రెవెన్యూ, ఇంజినీరింగ్, విద్యుత్ శాఖలతో కలిసి బకాయిలున్న ఇళ్లకు వెళ్లి తాగునీటి కుళాయి, విద్యుత్ సరఫరా తొలగించే చర్యలు చేపట్టారు. ఇప్పటికే కుళాయిల తొలగింపు చర్యలు కొనసాగుతున్నాయి. మరోవైపు వార్డు సచివాలయ సిబ్బంది పన్ను వసూలులో నిమగ్నం అయ్యారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.44 కోట్ల వరకు ఆస్తి పన్నులు వసూలు కావాల్సి ఉంది. మార్చి 31లోపు ఈ మొత్తం రాబట్టేందుకు యంత్రాంగం పట్టుదలతో ఉంది. పాతబకాయిల్లో కనీసం రూ.25 కోట్లు వసూలు చేయాలని

రూ.25 కోట్ల పాత బకాయిలు..

ప్రభుత్వం ఆదేశించడంతో ఆ దిశగా చర్యలు చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఆస్తులకు సంబంధించి వడ్డీ లేని పన్ను బకాయిలు రూ.22 కోట్లు ఉండగా.. తితిదే ఆస్తులకు సంబంధించి రూ.44 కోట్లకు పైగా బకాయిలు ఉన్నాయి. వడ్డీతో కలిపి ప్రస్తుతం రూ.వంద కోట్లకు పైమాటే. న్యాయవివాదాల కారణంగా తితిదే ఆస్తి పన్ను బకాయిలు ఎక్కువగా కనిపిస్తుంటాయి.

జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు నాని, కలికిరి మురళీమోహన్, నాయకులు

కార్యకర్తల ఐక్యతతోనే పార్టీ బలోపేతం

పాకాల, న్యూస్‌టుడే: కార్యకర్తల ఐక్యతతోనే పార్టీ బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే పులివర్తి నాని పేర్కొన్నారు. సోమవారం పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్‌తో కలిసి మండలంలోని చెన్నుగారిపల్లి పంచాయతీలో పర్యటించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, స్థానికంగా ప్రజల సమస్యలు, వేసవి దృష్ట్యా అధికార యంత్రాంగం చేపట్టాల్సిన చర్యలపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. అనంతరం ఆనందగిరి ఆలయ పాలకమండలి మాజీ ఛైర్మన్ ఎ.శ్రీహరినాయుడు జన్మదిన వేడుకలకు హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. తెదేపా మండల కన్వీనర్ నాగరాజనాయుడు, సింగిల్‌విండో ఛైర్మన్ కె.సావిత్రి, నాయకులు సంగాబాబురెడ్డి, కె.బాలాజీ, చెన్నకేశవరెడ్డి, సురేష్‌కుమార్, కనకరాజన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలకించారు.. ఆదరించారు

కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఎదురవుతున్న ప్రజల సమస్యలను అధికారులు పరిష్కరించారు. ఈనెల 2వ తేదీన రికార్డు స్థాయిలో 644 వినతులు వచ్చాయి. రద్దీ కారణంగా వృద్ధులు, చిన్నారులతో వచ్చిన మహిళలు, దివ్యాంగులు ఇబ్బందులు పడటంపై 'ఆలకించండి ఆవేదన' శీర్షికన చిత్ర కథనం ప్రచురితమైంది. అధికారులు స్పందించి అర్జీదారులను వరుసలో కూర్చోబెట్టి నంబరు ప్రకారం అధికారులే వారి వద్దకు వెళ్లేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. **- ఈనాడు, తిరుపతి**

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, పనబాక లక్ష్మి, పసుపులేటి హరిప్రసాద్, సామంచి శ్రీనివాస్, నరసింహ యాదవ్, రుద్రకోటి సదాశివం

స్వర్ణాంధ్ర సాధన.. ప్రజావసరాలు తీర్చేలా బడ్జెట్

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ స్వర్ణాంధ్ర సాధనకు చుక్కాని అని, అన్నివర్గాల ప్రజల అవసరాలు తీర్చేలా ఆయా విభాగాలకు భారీస్థాయిలో నిధులు కేటాయించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందని కూటమి నేతలు కితాబునిచ్చారు. సోమవారం స్థానిక ప్రైవేటు హోటల్లో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ తిరుపతి నియోజకవర్గ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డా.పసుపులేటి హరిప్రసాద్, భాజపా జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం తదితరులు ఉమ్మడిగా మాట్లాడారు. మూలధన వ్యయం పెంపుతో అభివృద్ధికి బాటలు వేశారని, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, విద్యాశాఖ, సాగునీటి ప్రాజెక్టులతోపాటు రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టుకు అధిక ప్రాధాన్యం దక్కిందనఆనరు.

శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతిలోని న్యాక్ (నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్) ఆధ్వర్యంలో అసిస్టెంట్ సర్వేయర్, ఎలక్ట్రికల్ సేఫ్టీ సూపర్‌వైజర్ కోర్సుల్లో ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేంద్రం సహాయ సంచాలకులు ఓ ప్రకటనలో తెలిపారు. 15-45 సంవత్సరాలవారు అర్హులని, శిక్షణకు అవసరమైన స్టేషనరీ, శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వ గుర్తింపు ఉన్న ధ్రువపత్రం జారీ చేయనున్నట్లు వారు వివరించారు. వివరాలకు 97014 40274, 98662 41270లో, అలిపిరి రోడ్డులోని మెడికల్ కళాశాల ఎదురుగా ఉన్న న్యాక్ కార్యాలయాన్నిగాని సంప్రదించాలని ఆయన సూచించారు.

వ్యర్థాలు తొలగించారు

ఈనాడు కథనానికి స్పందన

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: మహిళా వర్సిటీ నుంచి తుమ్మలగుంటకు వెళ్లే వీవీపీ రోడ్డులో పేరుకుపోయిన వ్యర్థాలను అధికారులు తొలగించారు. స్థానికంగా ఉన్న దుకాణదారులు, గాంధీపురంవాసులు వ్యర్థాలు తీసుకొచ్చి రోడ్డుపక్కన వేయడంపై ఈనాడులో ఈనెల 5వతేదీ 'వీవీపీ రోడ్డులో పేరుకుపోయిన వ్యర్థాలు' శీర్షికన వార్త వెలువడింది.

శిక్షణ పొందిన అధ్యాపకులతో అతిథులు

కమిషనర్‌కు 25 ఫిర్యాదులు

వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ మౌర్య

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: నగరపాలక కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 25 వినతులు అందాయి. కమిషనర్ ఎన్.మౌర్య అధికారుల సమక్షంలో వినతులు స్వీకరించారు. కొరమేనుగుంటలో మురుగునీటి కాలువలు శుభ్రం చేయాలని, రైల్వేకాలనీలో గాంధీ, భగత్ సింగ్ విగ్రహాలను నిచ్చెన ఏర్పాటు చేయాలని, నగరంలో అనధికార ఫ్లెక్సీలపై చర్యలు తీసుకోవాలని, శివజ్యోతినగర్‌లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్.టి.వి.నగర్ భజన గుడి వద్ద స్పీడు బ్రేకర్ ఏర్పాటు చేయాలని, గాంధీరోడ్డు, పూలమఠం వీధుల్లోని హథీరాంజీ మఠానికి చెందిన దుకాణదారులు రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారని వినతులు అందాయి.

ఎస్వీయూలో కార్పొరేషన్ రోడ్డు వద్దు

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ పరిధిలో నగరపాలిక ఆధ్వర్యంలో జూపార్క్ వరకు నూతన రోడ్డు వేసే నిమిత్తం పరిశీలన జరిగిందని, దీనిని విద్యార్థి సంఘాలు ముక్తకంఠంతో వ్యతిరేకిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ నేతలు పవిత్ర, అక్బర్, అశోక్, అనిత, నరసన్న తెలిపారు. సోమవారం వర్సిటీ వీసీ ఆచార్య నరసింగరావుకు వినతిపత్రాన్ని సమర్పించారు.

శ్రీకృష్ణదేవరాయలు కారణజన్ములు

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయలు కారణజన్ములని, ఆయన పాలన కళలు, సాహిత్యానికి స్వర్ణయుగమని, ధర్మం నాలుగు పాదాలపై నడిచిందని, తన జీవితాంతం శ్రీవారి భక్తుడిగా ఉంటూ సేవ చేశారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కొనియాడారు. రాయల జయంతి సందర్భంగా స్థానిక బైపాస్‌రోడ్డులోని ప్రకాశం మున్సిపల్ పార్కులో సోమవారం ఆయన విగ్రహానికి కాపునాడు ఆధ్వర్యంలో అభిషేకం, పూజలు నిర్వహించారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వరప్రసాద్, కాపునాడు అధ్యక్షుడు సరితా నాగరాజు రాయల్, బలిజసేన రాష్ట్ర అధ్యక్షుడు ఆర్కాట్ కృష్ణప్రసాద్, డా.కరుణానిధి, జీఎస్ ప్రసాద్, శ్రీధర్, సి.కృష్ణయ్య, సింగంశెట్టి సుబ్బరామయ్య, పసుపులేటి విజయ్‌కుమార్, సోమల సురేష్, డా.రమణయ్య, బెల్లంకొండ సురేష్, నరేంద్ర, మధులత, సావిత్రమ్మ, నిర్మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాయల విగ్రహం వద్ద ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, బలిజ, కాపు సంఘాల నేతలు

తెగుళ్ల వ్యాప్తితో దిగుబడులపై ప్రభావం

తిరుపతి (పశువైద్య విశ్వవిద్యాలయం), న్యూస్‌టుడే: పురుగులు, వైరస్ తెగుళ్ల వ్యాప్తితో పంట దిగుబడులు తగ్గుతాయని, వాటిని సరైన సమయంలో గుర్తించడం ప్రధానమని శ్రీవేంకటేశ్వర వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డా.ఎం.రెడ్డిశేఖర్ అన్నారు. వ్యవసాయ కళాశాలలో పదిరోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఐసీఏఆర్ ఆర్థిక సహకారంతో ఆంధ్రప్రదేశ్, తమిళనాడులోని వివిధ వ్యవసాయ కళాశాలలకు చెందిన అధ్యాపకులకు ఈ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమ బాధ్యులు డా.ఎం.రాజశ్రీ, అధ్యాపకులు డా.టి.మురళీకృష్ణ, డా.ఎం.ఎస్.వి.చలం, డా.వేమన, డా.ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై అవగాహన

తిరుపతి(మహిళా వర్సిటీ) : మహిళా వర్సిటీ పీఎం ఉష సాఫ్ట్ కంపోనెంట్-6 కింద సోమవారం వర్సిటీలో విద్యార్థినులకు సీపీఆర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వర్సిటీ పీఎం ఉష కో-ఆర్డినేటర్, డీన్ ఆచార్య వాణి మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ ద్వారా ప్రాణాపాయం నుంచి రక్షణ కల్పించవచ్చన్నారు. స్విమ్స్ ఫిజియోథెరపీ కళాశాల అసోసియేట్ ఆచార్యులు సురేష్ సీపీఆర్‌పై అవగాహన కల్పించారు.

విద్యుత్తు కార్మికులు అభినందనీయం

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే : కరెంటోళ్ల జనబాట, డయల్ యువర్ సీఎండీ, ఎస్ఈ, [illegible] సీఎండీ, ఎస్ఈ వంటి వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల ఆదరణ పొందుతున్న సీఎండీ శివశంకర్ లోతేటి అభినందనీయుడని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి అన్నారు. కార్పొరేట్ భవన్‌లో సోమవారం ఆయన సీఎండీని కలిసిన అభినందనలు తెలిపారు. విద్యుత్తు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఇలాంటి కార్యక్రమం నిర్వహించాలని కోరారు.

తిరుచ్చిపై కామాక్షి సమేత శ్రీసోమస్కందమూర్తి * చంద్రగిరిలో ఉత్సవమూర్తులు * ముత్యాలరెడ్డిపల్లిలో శివపార్వతులు * జీవకోనలోని జీవలింగేశ్వరస్వామి ఆలయంలో వేడుక

కందులవారిపల్లి : కల్యాణ వేదికపై పార్వతీపరమేశ్వరులు

కమనీయం.. శివపార్వతుల కల్యాణం

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీకపిలేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం శ్రీకామాక్షి సమేత కపిలేశ్వర స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా జరిగింది. ఉదయం పురుషామృగ వాహనంపై శ్రీసోమస్కందమూర్తి గ్రామోత్సవం, రాత్రి తిరుచ్చిపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. **చంద్రగిరి గ్రామీణ:** కందులవారిపల్లి పంచాయతీ శ్రీశేషాచల లింగేశ్వర స్వామివారి ఆలయంలో కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఉత్సవమూర్తులను నంది వాహనంపై ఊరేగించారు. ఆలయ పర్యవేక్షకుడు ప్రకాష్ పాల్గొన్నారు. **తిరుపతి(జీవకోన) :** జీవలింగేశ్వరస్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవం వేడుకగా జరిగింది. ఆలయ ఛైర్మన్ అన్నారామకృష్ణ, మాజీ సర్పంచి అన్నా మల్లీశ్వరి, కమిటీ సభ్యులు ధనుంజయరెడ్డి, సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. తిరుమలనగర్‌లోని ఈశాన్యేశ్వరిస్వామిని తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి, నగర మేయర్ శిరీష, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం దర్శించుకున్నారు.

ముండ్లపూడిలో ముగింపు

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుపతి గ్రామీణ మండలం ముండ్లపూడిలోని శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు ముగిశాయి. ఆలయ ఛైర్మన్ దొడ్డారెడ్డి మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానం చేశారు. రాయలసీమ రంగస్థలం ఛైర్మన్ గుండాల గోపినాథ్, గ్రామ పెద్దలు హేమాద్రిరెడ్డి, కేఎన్‌రాజా, సుబ్రహ్మణ్యంరెడ్డి, రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

సంగీతంలోని మాధుర్యాన్ని ఆస్వాదించాలి

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: సంగీతంలోని మాధుర్యాన్ని ఆస్వాదించాలని శ్రీపద్మావతి మహిళా వర్సిటీ డీన్ వాణి పేర్కొన్నారు. వర్సిటీ సంగీత విభాగం ఆధ్వర్యంలో సోమవారం దేశభక్తి, భజనపాటలపై కార్యశాల నిర్వహించారు. తితిదే అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారిణి రమణి విద్యార్థినులకు దేశభక్తి గేయాలు, భజన పాటలు నేర్పించారు. విభాగాధిపతి శైలేశ్వరి, అధ్యాపకులు పాల్గొన్నారు.

టాటా నూతన వాహనాల ఆవిష్కరణ

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: స్థానిక మార్కెట్ యార్డు సమీపంలోని విజయ భారతి ఆటో మొబైల్స్‌లో సోమవారం టాటా సియర్రా, ఎక్స్‌ప్రెస్, పంచ్ ఫేస్‌లిఫ్ట్ నూతన కార్లను ఎమ్మెల్యే పులివర్తి నాని ఆవిష్కరించారు. అనంతరం సియార్రా కారును కొనుగోలు చేశారు. ఆటో మొబైల్స్ ఎండీ వెంకట్రామన్ మాట్లాడుతూ టాటా సంస్థ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా కొత్త మోడళ్లను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. ఆర్టీవో మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న పులివర్తి నాని

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

నగరపాలిక: 80080 20003, తిరుపతి (విద్య, తితిదే): 93936 28003
తిరుచానూరు: 80082 30008, మంగళం-జీవకోన: 80080 40005
తిరుపతి గ్రామీణ: 80085 74564, చంద్రగిరి: 80085 74561

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: **సమస్య:** కొర్లగుంట మారుతీనగర్‌లోని మీసేవ వద్ద మురుగునీటి కాలువలు పూడిపోయాయి. వెంటనే శుభ్రం చేయించాలి. **- ఇంతియాజ్, కొర్లగుంట.** ● పరిశీలించి కాలువలు శుభ్రం చేయిస్తాం. **- డా.యువఅన్వేష్, నగరపాలిక వైద్యాధికారి**

సమస్య: గొల్లవానిగుంట గంగమ్మ గుడి సమీపంలో వీధి దీపం పని చేయడం లేదు. ఈ ప్రాంతంలో చీకటి ఎక్కువగా ఉంటోంది. **- భారతి, గొల్లవానిగుంట.** ● సమస్యను పరిశీలించి సిబ్బంది సాయంతో వెంటనే పరిష్కరిస్తాం. **- శ్యామ్‌సుందర్, నగరపాలిక ఎస్ఈ**

గోలగమూడిలో బర్డ్ వైద్య శిబిరం

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: బర్డ్ ట్రస్టు హాస్పిటల్ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లాలోని గోలగమూడి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. భిన్న సామర్థ్యాలు ఉన్న 48 మంది చిన్నారులను పరీక్షించి మందులు ఇచ్చారు. అవసరమైన వారికి బర్డ్ ఆసుపత్రిలో ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా శస్త్రచికిత్సలు చేయనున్నట్లు సంచాలకులు డా.గుడారు జగదీష్ తెలిపారు. గోలగమూడిలోని బీఎస్‌వీఎస్ ఆశ్రమం ఏఈ బాలసుబ్రహ్మణ్యం, డా.మునిశంకర్‌రెడ్డి, డా.అరవింద్ శర్మ, డా.యోగానంద్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని నడిపిస్తున్న డాక్టర్ గుడారు జగదీష్

కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: తిరుపతిలోని దేవదాయశాఖ ఆలయాల్లో పాలకమండలి సభ్యులుగా నాయీ బ్రాహ్మణులకు అవకాశం కల్పించిన కూటమి ప్రభుత్వానికి జిల్లా నాయీ బ్రాహ్మణ సేవాసంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం సంఘం నాయకులు బుజ్జిబాబు, రామ్‌నారాయణ, సుధాకర్ తదితరులు మాట్లాడారు. సంగీత, వాయిద్య కళాకారులకు కార్పొరేషన్ ద్వారా రూ.10లక్షల రాయితీ రుణాలను అందించాలని కోరారు. స్థానికసంస్థల ఎన్నికల్లోనూ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి

చంద్రగిరి, న్యూస్‌టుడే: చంద్రగిరి కొత్తపేట నూకలగుంట సచివాలయానికి తూర్పున ముళ్లపొదల్లో గుర్తుతెలియని వ్యక్తి(35-45) మృతదేహం సోమవారం లభ్యం కావడంతో స్థానికంగా కలకలం రేపింది. ఐదురోజుల కిందట మృతిచెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. హత్యా లేక అతిగా మద్యం తాగి మృతి చెందాడా అన్న కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవిప్రకాష్‌రెడ్డి తెలిపారు.

డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో జరిమానా

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: నగరంలో డ్రంకన్ డ్రైవ్ కేసుల్లో ఐదుగురు వాహన చోదకులకు రూ.10 వేల చొప్పున జరిమానా విధిస్తూ తిరుపతి ప్రత్యేక కోర్టు రెండో తరగతి న్యాయమూర్తి వి.ధనలక్ష్మి సోమవారం తీర్పు వెలువరించినట్లు కోర్టు పోలీసు శివుడు, కోర్టు సిబ్బంది తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం కేసుల్లో మరో ఎనిమిది మందికి కోర్టు రూ.500 చొప్పున జరిమానా విధించింది.

అన్యమత చిహ్నంతో తిరుమలకు ద్విచక్రవాహనం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలకు తితిదే నిబంధనలకు విరుద్ధంగా అన్యమత గుర్తులతో కూడిన ద్విచక్ర వాహనం చేరుకుంది. స్థానిక బస్టాండ్ సమీపంలో పార్క్ చేసిన వాహనంపై అన్యమత గుర్తుతోపాటు, అన్యమత నినాదం రాసి ఉంది. అలిపిరిలోని తితిదే తనిఖీ కేంద్రంలో రాజకీయ పార్టీల జెండాలు, చిహ్నాలు, అన్యమత చిహ్నాలు, బొమ్మలు ఉంటే వాటిని తొలగించాకే పంపాల్సి ఉంటుంది.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE: JUNIOR DIVISION, TIRUPATI
O.S.NO. 601 / 2024

UCO Bank, represented by its Senior Branch Manager, T.P.Area, Tirupati ...Plaintiff

Vs.

1) M/S. Gopal Electricals, Represented by its Proprietor A. Kishore
2) A. Kishore ...Defendants

SUIT SUMMONS TO DEFENDANTS NO.1 and 2

D1) M/S. Gopal Electricals, represented by its Proprietor A.Kishore business at D.No.16-1-5, Nethaji road, Tirupati Tirupati Dist.
D2) A.Kishore S/o A.Andaram, Door No.9-3-114, Porla street, Tirupati town and urban mandal, Tirupati Dist.

Please take suit summons that the above suit filed by the plaintiff for recovery of money and matter is posted to 24.02.2026 for your appearance either in person or through your Counsel at about 10.30AM before the above mentioned court without fail. Failing which the matter will be decided exparte

Hearing Date; 24.02.2026

KATTAMANCHI RAMANAIAH
Adovcate for Plaintiff, Tirupati

డీడీవో స్థాయి అధికారుల సర్వీస్ క్రమబద్ధీకరణ

చిత్తూరు జడ్పీ: డివిజనల్ స్థాయి హోదా అధికారుల సర్వీస్‌ను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీరాజ్‌కు చెందినవారిలో 43 మంది జిల్లాల్లో వివిధ హోదాలో పనిచేస్తున్నారు. తిరుపతి జిల్లాలో ఏపీ టూరిజం శాఖ ఈడీ రమణప్రసాద్, తితిదేలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శివప్రసాద్ పనిచేస్తున్నారు.

న్యాయ విద్యార్థుల క్యాలెండర్ ఆవిష్కరణ

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: నేషనల్ లాస్టూడెంట్స్ అసోసియేషన్ (ఎన్ఎల్ఎస్ఏ) నూతన సంవత్సర క్యాలెండర్ (2026)ను హైకోర్టు న్యాయమూర్తి వి.గోపాలకృష్ణరావు సోమవారం రాష్ట్ర హైకోర్టులోని ఆయన ఛాంబర్లో ఆవిష్కరించారు. ఎన్ఎల్ఎస్ఏ జాతీయ అధ్యక్షుడు పి.సుందరరాజు, జాతీయ కార్యదర్శి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

హక్కుల పోరాటానికే 'బీసీ సింహగర్జన'

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: బీసీలకు రావాల్సిన హక్కుల పోరాటం కోసం భారత చైతన్య యువజన పార్టీ (బీసీవై) జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ తలపెట్టిన 'బీసీ సింహగర్జన' కార్యక్రమానికి యువత తరలిరావాలని ఆ పార్టీ యువజన విభాగం నేత శీను యాదవ్ పిలుపునిచ్చారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం వాటి పోస్టర్లను విడుదల చేశారు. రమణ యాదవ్, హిమబిందు, వెంకటాద్రి యాదవ్, చిరంజీవి, సాయి, భాస్కర్ ముదిరాజ్, ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రామానుజా.. కనుమా

తిరుపతి పూర్ణకుంభం కూడలి నుంచి రేణిగుంట మార్గంలోని రామానుజ కూడలి.. సందర్శకులు, శ్రీవారి భక్తులు, స్థానికులకు సమస్యల స్వాగతం పలుకుతుంది. ఏడాదిన్నర కిందట రూ. లక్షలతో సుందరీకరణ చేపట్టిన కూడలి ప్రస్తుతం అధ్వానంగా తయారైంది. పగిలిన టైల్స్, పాచి పట్టిన నీళ్లు, పిచ్చిమొక్కలు పెరిగి కళా విహీనంగా దర్శనమిస్తున్నది. సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన గరుడవారధి రింగ్ అబౌట్ కూడలిని ఇలా వదిలేశారేంటి.. అంటూ ఇటువైపుగా వెళ్లే ప్రయాణికులు చర్చించుకుంటున్నారు. తగు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు. **- ఈనాడు, తిరుపతి**

గ్రానైట్ పలకలు ఊడిపోయి..

టైల్స్ దుస్థితి..

పాకుడుపట్టిన నీరు..

కాలేపల్లి అడవికి నిప్పు

రామచంద్రాపురం : సి.కాలేపల్లి అటవీ ప్రాంతానికి గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం నిప్పు పెట్టారు. పది హెక్టార్ల మేర అటవీ సంపదతో పాటు మూగజీవులు ఆహుతయ్యాయి. అటవీశాఖ అధికారులు అవగాహన కల్పించి నిప్పు పెట్టకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
వాణిజ్య పన్నుల శాఖ

బహిరంగ వేలం ప్రకటన

గజిట్ నెంబర్ 216/2025 తేదీ : 17.02.2026

వాణిజ్య పన్నుల శాఖ వారికి M/s క్రిష్ణా సా ఫ్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్.దొరస్వామి, తండ్రి శ్రీ ఎస్.కృష్ణయ్య మరియు డైరెక్టర్ శ్రీమతి ఎస్.అనిత, భర్త ఎస్.దొరస్వామి, గాజుల మండ్యం గ్రామం, రేణిగుంట మండలం, తిరుపతి జిల్లా వారు చెల్లించవలసిన బకాయిల మొత్తం Rs. 12,12,38,779-00 వసూలు చేయుటకు సదరు వ్యక్తులు క్రింది ఆస్తి వేలం ద్వారా అమ్మకానికి ఉంచుతున్నాము.

ఆస్తి వివరాలు : షెడ్ నం. 17 & 18, సర్వే నం. 790, 791, 792 (దానితో పాటు పాత ఆఫీసు మరియు పాత ఫ్యాక్టరీ బిల్డింగ్) ఐ.డి.ఎ., గాజుల మండ్యం గ్రామం, రేణిగుంట మండలం, తిరుపతి జిల్లా.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రకారం మార్కెట్ విలువ Rs. 10,28,40,000-00.

వేలం తేదీ : 26.02.2026 (గురువారం), **సమయం :** ఉదయం 11.00 గంటలకు

స్థలం : M/s క్రిష్ణా సా ఫ్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ నందు నిర్వహించబడునని ప్రజలకు తెలియజేయడం అయినది. ఇతర వివరముల కోసం క్రింది పేర్కొన్న అధికారిని సంప్రదించగలరు.

ఉపసహాయ కమిషనరు (FAC)
ఆఫీస్ ఆఫ్ సహాయ కమిషనర్ మూడవ కార్యాలయం, తిరుపతి. Phone No. 9000155582

(c) eenadu

శ్రీకాళహస్తి
• శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు

దుష్ప్రచారం సరికాదు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా ఎన్నడూ లేని విధంగా శ్రీకాళహస్తీశ్వరుని భక్తులు తరలివచ్చారని ఆలయ ఈవో బాపిరెడ్డి తెలిపారు. ఊహించిన దానికంటే అధనంగా వచ్చినా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దర్శన వసతులు కల్పించినట్లు వివరించారు. శ్రీకాళహస్తీశ్వరాలయ దర్శనార్థం 1.20 లక్షల మంది భక్తులు తరలివచ్చారన్నారు. రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉండటంపై ఉన్నతాధికారులు ఆనందాన్ని వ్యక్తం చేసినట్లు వివరించారు. అయితే శివరాత్రి రోజున ఓ మహిళ స్పృహతప్పి పడిపోయి మృతి చెందింది. దీనిపై కొందరు ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారాలు చేయడం సరికాదన్నారు. ఆలయానికి సంబంధించి అసత్య ప్రచారాన్ని సహించబోమని స్పష్టం చేశారు.

నేడు గజ, సింహవాహన సేవలు

మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్కందరాత్రిని పురస్కరించుకుని అత్యంత కీలకమైన శ్రీజ్ఞానప్రసూనాంబిక, సోమస్కందమూర్తిల కల్యాణోత్సవానికి ఏర్పాట్లు సిద్ధమయ్యాయి. మంగళవారం కల్యాణోత్సవం జరగనుంది. ముక్కోటి దేవతలు ఒక్కటయ్యారన్నట్లు దేవతా సమూహమంతా ఈ వివాహ వేడుకలకు హాజర్యై స్కందుని జననం కోసం పార్వతీ, పరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని జరిపించడం ఇక్కడి విశేషం. పెళ్లికుమారుడైన స్వామి వారు గజ వాహనంపై, పెళ్లికుమార్తె అయిన జ్ఞానాంబిక సింహ వాహనాన్ని అధిరోహించి భక్తకోటికి దర్శన భాగ్యం కల్పించనున్నారు. **- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి**

రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఎస్.ఉప్పరపల్లెలో రూ.60 లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మిస్తున్నట్లు కుడా ఛైర్మన్ ముక్కా రూపానందరెడ్డి తెలిపారు. గ్రామస్థులతో కలిసి సోమవారం భూమి పూజ చేశారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడం, ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. రోడ్డు పనులను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ ఛైర్మన్ జయప్రకాష్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న కుడా ఛైర్మన్ రూపానందరెడ్డి, నాయకులు

లాహిరి.. లాహిరి.. లాహిరిలో..

✦ నారద పుష్కరిణిలో దివ్యోత్సవం
✦ అశేషంగా తరలివచ్చిన జనం

స్వామి వారి సేవలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

తెప్పపై ఊరేగుతున్న జ్ఞానప్రసూనాంబిక

శ్రీకాళహస్తిలోని నారద పుష్కరిణి అలలపై లాహిరి.. లాహిరి.. లాహిరి అంటూ ఆది దంపతులైన పార్వతీపరమేశ్వరులు భక్తకోటికి దర్శనమిచ్చారు. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బ్రహ్మరాత్రిని పురస్కరించుకుని శ్రీజ్ఞానప్రసూనాంబిక, సోమస్కంద మూర్తి ఉత్సవమూర్తులను తెప్పల మండపం నుంచి ఊరేగింపుగా బాబు అగ్రహారంలోని పుష్కరిణికి తీసుకెళ్లారు. పట్టువస్త్రాలు, విశేష స్వర్ణాభరణాలతో సర్వాంగ సుందరంగా ముస్తాబైన ఉత్సవమూర్తులను శివనామస్మరణ మధ్య తెప్పపై ఉంచారు. ఆయుధ ప్రదక్షిణలు చేశాక ధూపదీప నివేదనలతో కైంకర్యాలు చేపట్టారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టె సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్, డిప్యూటీ ఈవో ఎన్.ఆర్.కృష్ణారెడ్డి, జలవనరుల శాఖ ఈఈ శివారెడ్డితో పాటు పలువురు అధికారులు, ట్రస్టుబోర్డు సభ్యులు పాల్గొన్నారు. పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

అలరించిన నృత్యాలు

మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతికోత్సవాలు ఆద్యంతం ఉత్సాహంగా జరుగుతున్నాయి. సోమవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కళాకారులకు ఆలయం తరపున తీర్థ ప్రసాదాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

నృత్య ప్రదర్శనతో ఆకట్టుకుంటున్న కళాకారులు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి : 80085 74555
నాగలాపురం : 98854 43308
ఓబులవారిపల్లె : 99664 67525
రైల్వేకోడూరు : 97035 72572

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: సమస్య: వినాయకనగర్ వీధుల్లో చెత్త పేరుకుపోయింది. దుర్వాసనతో ఇబ్బందిగా ఉంది. చర్యలు తీసుకోవాలి. **- సురేంద్ర, స్థానికుడు**

సమాధానం: వెంటనే పరిశీలించి పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. **- బి. శివయ్య, సర్పంచి, రైల్వేకోడూరు**

మురుగు తొలగింపు

సత్యవేడు: ఆర్టీసీ బస్టాండ్ పరిసర ప్రాంతాల్లోని కాలువల్లో మురుగును పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. ఈ నెల 14న 'ఈనాడు'లో 'మురుగు..తొలగించేదెవరు' శీర్షికతో వార్త ప్రచురితం కావడంతో కార్యదర్శి మునిరవికుమార్ స్పందించారు.

బాల్‌బ్యాడ్మింటన్ అభివృద్ధికి సహకరించండి

శాప్ ఛైర్మన్ రవినాయుడును సత్కరిస్తున్న సంఘ ప్రతినిధులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: బాల్ బ్యాడ్మింటన్ అభివృద్ధికి సహకారం అందించాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా అసోసియేషన్ సభ్యులు శాప్ ఛైర్మన్ రవినాయుడుకు విన్నవించారు. సోమవారం తిరుపతిలోని ఆయన కార్యాలయంలో కలిసి క్రీడల అభివృద్ధి విషయమై ఆయన సహకారాన్ని కోరారు. పుష్పగుచ్ఛం ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి.బాలాజీ, అధ్యక్షుడు వెంకటస్వామి, శిక్షకులు పాల్గొన్నారు.

ప్రహరీ లేదాయె.. భద్రత కరవాయె

రాయపేడులో ప్రధాన రహదారికి ఆనుకుని ప్రమాదకరంగా అంగన్‌వాడీ కేంద్రం

కేవీబీపురం, న్యూస్‌టుడే: పలు అంగన్‌వాడీ భవనాలు ప్రధాన రహదారులకు ఆనుకునే ఉండటం, వాటికి ప్రహరీలు లేకపోవడంతో చిన్నారులు రోడ్ల మీదకు వస్తున్నారు. పిల్లలకు ఎక్కడ ప్రమాదాలు సంభవిస్తాయోనని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు.

ఆకతాయిల ఆగడాలు..

రోడ్డుకు పక్కన భవనాలు ఉండటంతో పొద్దుపోయిందంటే ప్రధానమార్గంలో వెళ్లే ఆకతాయిల బెడద అధికంగా ఉంటోంది. కొంత మంది అంగన్‌వాడీ కేంద్రాల్లో అసాంఘిక కార్యక్రమాలు చేస్తున్నారు. మద్యం సీసాలతో పాఠశాల ఆవరణాన్ని అపరిశుభ్రం చేస్తున్నారు. దాన్ని శుభ్రం చేయడానికి సిబ్బంది అవస్థలు పడుతున్నారు. కుక్కలు, పశువులు పాఠశాల ఆవరణలో సంచరిస్తున్నాయి.

నియోజకవర్గంలో పరిశీలిస్తే..

● కేవీబీపురం మండలంలోని రాయపేడు, ఆదరం, మిద్దికండ్రిగ, పాతపాళ్లెం, ఓళ్లూరు, కండ్లూరు, సదాశివపురం, శ్రీనివాసపురం గ్రామాల్లో ప్రధాన రహదారులకు పక్కనే అంగన్‌వాడీలు ఉన్నాయి. ఇక్కడ ప్రహరీలు లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు అంటున్నారు. ● వరదయ్యపాళెం మండలంలోని చిన్నపాండూరు, బత్తులవల్లం, పాండూరు గ్రామాల్లో సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. సెజ్ ప్రాంతం కావడంతో వాహనాలు అధికంగా తిరుగుతున్నాయి. ● నారాయణవనంలో గోవిందప్పనాయుడుకండ్రిగ, వెత్తలతడుకు, కొండలచెరువు, భీమునిచెరువు, ఎరికంబట్టు, పాలమంగళం గ్రామాల్లో అంగన్‌వాడీలు రహదారి పక్కనే ఉన్నాయి. ● సత్యవేడు మండల కేంద్రంలోని ఆర్టీసీ డిపో పక్కనే అంగన్‌వాడీ కేంద్రం ఉంది. దీంతో నిరంతరం బస్సులు తిరుగుతున్నాయి. చెన్నేరి అంగన్‌వాడీ కేంద్రంలో పలుమార్లు విద్యార్థులు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. ఇక్కడ టిప్పర్లు ఎక్కువగా తిరుగుతాయి. నీరుతొట్టికండ్రిగలోనూ ఇదే పరిస్థితి.

నిర్మాణానికి నివేదికలు పంపాం..

ప్రమాదకరంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రహరీ నిర్మాణాలకు ఇప్పటికే నివేదికలు పంపాం. అనుమతులు రాగానే నిర్మిస్తాం. **- సౌభాగ్యమ్మ, సీడీపీవో, పిచ్చాటూరు**

ఆకట్టుకునే పురాతన శాసనాలు

శ్రీ పరశురామేశ్వరస్వామి ఆలయంలో అఖండదీపం, గంధపు సానబండ

ఏక శిల్పంపై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు కొలువుదీరి దేశంలోనే మొట్టమొదటి శివాలయంగా గుర్తింపు పొందింది. మండలంలోని గుడిమల్లం శ్రీ పరశురామేశ్వరస్వామి ఆలయంలో పురాతన శాసనాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి. ఒకటో శతాబ్దానికి చెందిన ఆలయం కావడంతో అప్పట్లో దేవతామూర్తులకు వినియోగించిన రాతి పూజాసామగ్రి నేటికీ పదిలంగా దర్శనమిస్తున్నాయి. స్వామివారి అభిషేకానికి వినియోగించే చిన్నపాటి రాతితొట్టె, గంధపుసానబండ, రాతి అఖండ దీపం వంటివి ఆలయం లోపల భాగంలో భక్తులు సందర్శించే విధంగా అందుబాటులో ఉన్నాయి. పూర్వీకులు పూజా విధానాన్ని ప్రస్తుతం ఆలయంలో నిర్వహించేందుకు అధికారులు దృష్టి సారించారు. ఈ క్రమంలోనే కార్తిక మాసంలో నిర్వహించే లక్ష దీపోత్సవం రోజున రాతి అఖండ దీపం వెలిగిస్తుండటం గమనార్హం. **- న్యూస్‌టుడే, ఏర్పేడు**

గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన ఎంపీడీవో!

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో విజయమ్మ గుండెపోటుతో ఒంగోలు ఆసుపత్రిలో చేరారు. శస్త్రచికిత్స చేసిన అనంతరం మెరుగైన వైద్యసేవల నిమిత్తం హైదరాబాద్ తరలించేందుకు యత్నాలు జరుగుతున్నాయి. మండలంలోని ఓ పంచాయతీలో సీసీ రోడ్ల పనులు తమకే కేటాయించాలని కొందరు నాయకులు ఒత్తిడికి గురిచేయడంతో ఆమె గుండెపోటుకు గురైందని ప్రచారం జరుగుతోంది. ఇరు వర్గాల ఆధిపత్యపోరు అధికారులకు తలనొప్పిగా మారిందని ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

వేదనారాయణస్వామి ఆలయానికి సొబగులు

నాగలాపురం, న్యూస్‌టుడే: పల్లవ రాజుల కాలంలో నిర్మితమై శ్రీకృష్ణదేవరాయల హయాంలో పునరుద్ధరణకు నోచుకున్న నాగలాపురం వేదనారాయణస్వామి ఆలయాన్ని తితిదే కొత్త హంగులతో ముస్తాబు చేసింది. హయగ్రీవస్వామికి ప్రత్యేక ఆలయం నిర్మించారు. పనులు పూర్తి కావడంతో ఈనెల 17న అంకురార్పణ, 18 నుంచి యాగశాలలో వైదిక కార్యక్రమాలు, హోమాలు, 22న విమాన రాజగోపుర సంప్రోక్షణం నిర్వహించనున్నారు. నివేదనల సమర్పణ అనంతరం భక్తులకు స్వామి దర్శనాలు కల్పించనున్నట్లు ఆలయాధికారి చెంగల్రాయుడు తెలియజేశారు.

రూ.8.8 లక్షలతో నియంత్రిక ఏర్పాటు

రేణిగుంట, న్యూస్‌టుడే: గాజులమండ్యంలో ఏళ్లుగా నెలకొన్న విద్యుత్తు సమస్యకు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి ఆదేశాలతో పరిష్కారం లభించినట్లు తెదేపా మండలాధ్యక్షుడు మునిచంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. సోమవారం తూర్పు వీధుల ప్రాంతానికి సంబంధించి 160 కేవీఏ త్రీఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించారు. ఎస్పీడీసీఎల్ డీఈఈ రమేష్‌బాబు మాట్లాడుతూ.. వేసవిలో లో-వోల్టేజ్ సమస్య తరచుగా ఎదురవడంతో వినియోగదారులు ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం రూ.8.80 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌తో అనేక సమస్యలు తీరుతాయన్నారు. కార్యక్రమంలో గ్రామీణ ఏఈ మల్లికార్జున్, సిబ్బంది గంగాధరం, మహేంద్రన్ తదితరులు పాల్గొన్నారు.

ఆనంద పరవశం.. ఆది దంపతుల కల్యాణం

ఓబులవారిపల్లెలో ఉత్సవమూర్తులు

వరదయ్యపాలెంలో ఆది దంపతులు..

ఓబులవారిపల్లె (చిట్వేలి), న్యూస్‌టుడే: మండలంలో వెలసిన శ్రీభద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు రెండో రోజు వైభవంగా నిర్వహించారు. కల్యాణ వేదికపై వీరభద్రస్వామి, భద్రకాళీ దేవి కల్యాణాన్ని వేద పండితులు నిర్వహించారు. కుడా ఛైర్మన్ రూపానందరెడ్డి, నాయకులు పాల్గొన్నారు. ★ **పెనగలూరు (పుల్లంపేట):** పెనగలూరు మండలం సింగనమలలో పురాతన గురునాథ్ ఆలయంలో గురునాథుడు, కామాక్షమ్మ కల్యాణం జరిగింది. ★ లేబాకువారిపల్లెలో వీరభద్ర స్వామి ఆలయ పునరుద్ధరణ చేపట్టారు. విగ్రహం, ధ్వజస్తంభం, కలశ ప్రతిష్ఠలు జరిగాయి. ★ **నాగలాపురం:** సురుటుపల్లి పల్లి కొండేశ్వరాలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆది దంపతుల కల్యాణం వైభవంగా జరిగింది. ఉత్సవమూర్తులను కల్పవృక్ష వాహనంపై ఊరేగించారు. ఛైర్మన్ పద్మనాభరాజు, ఈవో లత పర్యవేక్షించారు. ★ **వరదయ్యపాళెం:** పాండూరులోని జ్యోతీశ్వరాలయంలో భక్తజన సందోహం మధ్య కల్యాణం జరిగింది. ★ **రేణిగుంట:** మండల కేంద్రంలోని ఓంకార జ్యోతిర్లింగేశ్వర ఆలయంలో శివపార్వతుల కల్యాణం వేడుకగా నిర్వహించారు. ★ **ఏర్పేడు:** గుడిమల్లంలోని పరశురామేశ్వర ఆలయంలో లింగోద్భవ దర్శనానికి భక్తులు తరలివచ్చారు. ఆనందవల్లీదేవి సమేత పరశురామేశ్వరుడిని అధికారనంది వాహనంపై ఊరేగించారు. ఛైర్మన్ గిరినాయుడు, ఈవో రామచంద్రారెడ్డి ఏర్పాట్లు పరిశీలించారు. ★ తొండమాన్‌పురంలో శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వర ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించారు.

లేబాకువారిపల్లెలో ధ్వజస్తంభం ప్రతిష్ఠలో పాల్గొన్న ప్రజలు

సురుటుపల్లిలో..

■ సింగనమలలో కొలువుదీరిన కామాక్షమ్మ
■ అధికార నంది వాహనంపై పరశురామేశ్వరుడు

బోధనేతర సిబ్బంది సమస్యలపై వినతి

పుల్లంపేట, న్యూస్‌టుడే: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది సమస్యలపై స్పందించాలని ఏపీఐఈఈఎస్ అధ్యక్షుడు శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి సుధాకర్ తెలిపారు. సోమవారం ఏపీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎంపికైన విద్యాసాగర్‌కు శుభాకాంక్షలు తెలిపి, బోధనేతర సమస్యలపై వినతిపత్రం మంగళగిరిలో అందజేశారు. రాష్ట్ర నాయకులు శ్యామ్, శ్రీనివాసరాజు, హరిబాబు, మురళీమోహన్, మనోజ్ఞ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక ప్రగతికి సహకరించాలి

సత్యవేడు, న్యూస్‌టుడే: మండలంలోని పరిసర ప్రాంతాల్లో పారిశ్రామిక ప్రగతికి ప్రతి ఒక్కరూ ప్రభుత్వంతో కలిసి ముందుకు రావాలని రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి, తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి శివకుమార్ నాయుడు సోమవారం తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు అమరావతిలో ప్రతి ఒక్క రైతుకు న్యాయమైన పరిహారం ఇచ్చి వారిని అన్ని విధాలా ఆదుకున్నారన్నారు. పరిశ్రమ ఏర్పాటుకు భూములిచ్చే ప్రతి రైతుకు తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు.

హుండీ ఆదాయం రూ.72 వేలు

నాగలాపురం: సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన తాత్కాలిక హుండీల లెక్కింపును సోమవారం నిర్వహించారు. రూ.72,216 ఆదాయం వచ్చింది. లెక్కింపును ఛైర్మన్ పద్మనాభరాజు, ఈవో లతలు పర్యవేక్షించారు.

వరి తెగుళ్లపై అప్రమత్తంగా ఉండాలి

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: వరిలో సుడిదోమ తెగులు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ఏవో షణ్ముగం సూచించారు. సోమవారం ఆయన మండలంలోని కనమనంబేడు, నీర్పాకోట, కుక్కంబాకం, కాంపాళెం గ్రామాల్లోని వరి పంటలను పరిశీలించి రైతులకు సూచనలు చేశారు.

కంకర వేశారు.. తారు మరిచారు

మండలంలోని విక్రుతమాల సమీపంలో ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల తయారీ కేంద్రంలో రహదారులు పనులు అర్ధాంతరంగా నిలిచాయి. భూసేకరణలో ఇబ్బందులు తలెత్తగా కొంతమేర ఓ వైపు మాత్రమే రహదారి ఉండగా కొన్నిచోట్ల తారురోడ్డు ఏర్పాటు చేయకుండానే కంకరవేసి వదిలేశారు. దీంతో పరిశ్రమలకు చేరుకునే భారీవాహనాల చోదకులు ఇబ్బందులు పడుతున్నారు. అదేవిధంగా రహదారి డివైడర్ మధ్యలో మొక్కలు లేకపోవడం, లైట్లు వెలగకపోవడంతో భారీ పరిశ్రమలు కొలువుదీరిన ప్రాంతం కళాహీనంగా దర్శనమిస్తోంది.
- న్యూస్‌టుడే, ఏర్పేడు

అసంపూర్తి పనులతో అవస్థలు

మండలంలోని రాజగోపాలపురం గ్రామంలోని సచివాలయం అసాంఘిక కార్యాకలపాలకు, ఆకతాయిలకు అడ్డాగా తయారైంది. వైకాపా హయాంలో లక్షలు వెచ్చించి సచివాలయాలు నిర్మించడం పట్ల ప్రజాధనాన్ని వృథా చేశారు. సాయంత్రం 5 దాటితే మందుబాబులు వీరంగం సృష్టిస్తున్నా పట్టించుకునే నాధుడు కరవయ్యారని స్థానికులు వాపోతున్నారు. ఆకతాయిలను కట్టడి చేయాలని పలువురు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, సత్యవేడు

అన్నదానం, మజ్జిగ వితరణ

అన్నదానం చేస్తున్న పూర్వ విద్యార్థులు

తొట్టంబేడు, ఏర్పాడు, న్యూస్‌టుడే: మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో సోమవారం రథోత్సవాన్ని పురస్కరించుకొని భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాలు నిర్వహించాయి. తాగునీరు, మజ్జిగ, అన్నదానం చేపట్టారు. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన యంగ్ ఎంప్లాయీస్ సోషల్ సర్వీసెస్, యూటీఎఫ్, పానకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల 1982-83 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, రెడ్డీస్ వెల్ఫేర్ అసోసియేషన్, భారతీయ జీవన పరివర్తనం ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు జరిగాయి.

సమీపిస్తున్న గడువు.. సాయం అందుకో..!

కేవీబీపురం, నారాయణవనం, న్యూస్‌టుడే: రైతులకు భూహక్కు పత్రాలు ఎంత ముఖ్యమో.. తమ భూముల్లో సాగు చేసిన పంటలను ప్రభుత్వం గుర్తించేందుకు ఈ-పంట నమోదు కూడా అంతే అవసరం. శ్రమించి పండించిన పంటలకు మద్దతు ధర, ప్రభుత్వ కేంద్రాల్లో విక్రయించేందుకు, ప్రకృతి వైపరీత్యాలతో పంట పాడైపోతే ప్రభుత్వం నుంచి నష్టపరిహారం పొందవచ్చు. పంటల బీమా పథకం, సాగుచేసే పంటలకు రాయితీలు, అవసరమైన ఎరువులు పొందాలన్నా ఈ- పంట నమోదు తప్పనిసరి. ప్రస్తుతం సాగైన రబీ పంటలకు సంబంధించి నమోదు గడువు ఈ నెల 20న ముగుస్తోంది. సత్యవేడు నియోజకవర్గంలో ముఖ్యంగా వరి, వేరుసెనగ, చెరకు పంటలకు వ్యవసాయ అధికారులు ఈ- పంట నమోదు రెండు నెలలుగా చేస్తున్నారు. అన్నదాతలు గడువులోగా ఈ- పంట నమోదు చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

✦ ఈ-పంటకు 20 వరకు అవకాశం

కేవీబీపురంలో ఈ-పంట నమోదు చేస్తున్న సిబ్బంది

సత్యవేడు నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఈ-పంట చేపట్టిన వివరాలు ఇలా ఉన్నాయి..

మండలం	ఈ-పంట చేసిన భూములు	చేయని భూములు (ఎకరాల్లో)
కేవీబీపురం	9,499	4,844
నారాయణవనం	1,702	516
బీఎన్‌కండ్రిగ	12,123	5,552
వరదయ్యపాళెం	9,612	8,681
పిచ్చాటూరు	3,197	850
నాగలాపురం	4,295	2,418

మొబైల్ యాప్‌లో..

ఈ- పంటలో.. సాగు వివరాలను ఇప్పటి వరకు రైతు సేవా కేంద్రాల ద్వారా గ్రామ వ్యవసాయ సహాయకులే నమోదు చేశారు. ఇకపై రైతులే స్వయంగా మొబైల్ యాప్‌లో నమోదు చేసుకునేలా వ్యవసాయశాఖ చర్యలు చేపట్టింది. అన్నదాతలు తమ స్మార్ట్ ఫోన్‌లో ఏపీఏఐఎంఎస్ 2.0 యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆధార్ నంబరు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని ఎంపిన్‌ను సెట్ చేసుకోవాలి. ఆధార్ నంబరు ఆధారంగా వెబ్‌ల్యాండ్‌లో అనుసంధానమైన రైతుకు చెందిన అన్ని భూకమతాలు యాప్‌లో కనిపిస్తాయి. దీని ద్వారా ఇప్పటి వరకు వీఏఏలు నమోదు చేయని పంటల వివరాలను సకాలంలో నమోదు చేసుకోవచ్చు. ఇందుకు రైతులు తప్పనిసరిగా పొలంలో ఉండాలి. 20 మీటర్ల జియో రిఫరెన్స్ హద్దులతో పొలంలో పంటతో సహా చిత్రం తీసుకోవచ్చు.

ప్రత్యేక విద్యుత్తు అదాలత్ రేపు

సత్యవేడు, న్యూస్‌టుడే: స్థానిక బేరిశెట్టి కల్యాణ మండపంలో బుధవారం ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు అదాలత్ నిర్వహించనున్నట్లు ఆ శాఖ ఏఈ వాసుదేవయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగలాపురం సబ్ డివిజన్‌లోని పిచ్చాటూరు, సత్యవేడు, నాగలాపురం, వరదయ్యపాళెం మండలాలకు చెందిన విద్యుతు వినియోగాదారులు తమ సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు.

ఒంటరితనంతో బలవన్మరణం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: తమిళనాడు రాష్ట్రం తంజావూరుకు చెందిన బాలమురగన్ ఒంటరి తనం భరించలేక బలవన్మరణంతో మృతి చెందాడు. బతుకు తెరువు కోసం ఆయన శ్రీకాళహస్తి వచ్చాడు. ఇక్కడి ప్రైవేటు పరిశ్రమలో పనిచేస్తున్న సైట్ ఇంజినీరు వద్ద సహాయకుడిగా పనిచేస్తున్నాడు. ఆదివారం ఆత్మహత్యకు ప్రయత్నించడంతో తిరుపతి ఏరియా ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందడంపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ● శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలో స్పృహతప్పి చిట్టమూరుకు చెందిన మణెమ్మ మృతి చెందిన ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆదివారం జరిగిన ఘటనపై సోమవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు.

అధ్వానంగా ఎన్‌హెచ్ ఐల్యాండ్లు

నాయుడుపేట, న్యూస్‌టుడే: మండలంలో 16వ నంబరు జాతీయ రహదారిపై పలు కూడళ్ల వద్ద ఐల్యాండ్‌ల నిర్వహణ అధ్వానంగా మారింది. వాహన కాలుష్య నియంత్రణకు పండ్లూరు, అన్నమేడు, పుదూరు కూడలి ప్రాంతాల్లో ఎన్‌హెచ్ఏల్లో గతంలో ఐల్యాండ్‌లు ఏర్పాటు చేశారు. వీటిపై పచ్చదనాన్ని అభివృద్ధి చేశారు. ఇటీవల కాలంలో వీటి నిర్వహణ గాలికి వదిలేశారు. మొక్క లు ఎండిపోయి అపరిశుభ్రంగా మారాయి. వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటు చేసిన సిగ్నల్స్ సరిగా పని చేయడం లేదు.

చెరువులో పడి వ్యక్తి మృతి

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: బహిర్భూమికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ వ్యక్తి మృతి చెందగా, మరోవ్యక్తి ప్రాణాలతో బయటపడిన సంఘటన సోమవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని అంబూరులో వరికోత మిషన్ ఆపరేటర్లుగా పనిచేస్తున్న వాకాడుకు చెందిన శ్రీహరి(40), అజయ్‌లు సోమవారం ఉదయం బహిర్భూమి నిమిత్తం చెరువు తూము వద్ద నిలబడి నీటిని సీసాలోకి నింపుకొంటున్నారు. ప్రమాదవశాత్తు శ్రీహరి చెరువులో పడిపోగా, అక్కడే ఉన్న అజయ్ అతడ్ని కాపాడేందుకు యత్నించాడు. మునిగిపోతున్న శ్రీహరి.. అజయ్ చేతిని లాగడంతో అజయ్ సైతం నీట మునిగాడు. అతని కేకలు గమనించిన అక్కడే ఉన్న రైతులు అజయ్‌ను ఒడ్డుకు చేర్చారు. శ్రీహరి కోసం గాలించారు. దాదాపు మూడుగంటల పాటు శ్రమించి చివరకు మృతదేహాన్ని వెలికితీశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మల్లికార్జున్ తెలిపారు.

CHANGE OF SURNAME

I, THUPAKULA MANEMMA (OLD NAME), C/o GURUKALA RAMBABU, R/o MELACHUR (Vi), GOLLAPALLE (Po), SRIKALAHASTI (Ml), TIRUPATI DIST, A.P - 517620, INDIA. I CHANGED MY SURNAME TO GURUKALA MANEMMA. HENCEFORTH, I WILL BE KNOWN AS **GURUKALA MANEMMA** (NEW NAME).

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
వాణిజ్య పన్నుల శాఖ
బహిరంగ వేలం ప్రకటన
గజిట్ నెంబర్ 216/2025 తేదీ : 17.02.2026
వాణిజ్య పన్నుల శాఖ వారికి M/s క్రిష్ణా సా ఫ్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్.దొరస్వామి, తండ్రి శ్రీ ఎస్.కృష్ణయ్య మరియు డైరెక్టర్ శ్రీమతి ఎస్.అనిత, భర్త ఎస్.దొరస్వామి, గాజుల మండ్యం గ్రామం, రేణిగుంట మండలం, తిరుపతి జిల్లా వారు చెల్లించవలసిన బకాయిల మొత్తం Rs. 12,12,38,779-00 వసూలు చేయుటకు సదరు వ్యక్తుల క్రింది ఆస్తి వేలం ద్వారా అమ్మకానికి ఉంచుతున్నాము.
ఆస్తి వివరాలు : ప్లాట్ సం. 17 & 18, సర్వే సం. 790, 791, 792 (దానితో పాటు పాత ఆఫీసు మరియు పాత ఫ్యాక్టరీ బిల్డింగ్) ఐ.డి.ఎ., గాజుల మండ్యం గ్రామం, రేణిగుంట మండలం, తిరుపతి జిల్లా.
సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ప్రకారం మార్కెట్ విలువ Rs. 10,28,40,000-00.
వేలం తేదీ : 26.02.2026 (గురువారం), **సమయం :** ఉదయం 11.00 గంటలకు
స్థలం : M/s క్రిష్ణా సా ఫ్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ నందు నిర్వహించబడునని ప్రజలకు తెలియజేయడం అయినది. ఇతర వివరముల కోసం క్రింది పేర్కొన్న అధికారిని సంప్రదించగలరు.
ఉపసహాయ కమిషనరు (FAC)
ఆఫీస్ ఆఫ్ సహాయ కమిషనర్ మూడవ కార్యాలయం, తిరుపతి. Phone No. 9000155582

(c) eenadu

ఘనంగా శివపార్వతుల నగరోత్సవం

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం రాత్రి స్వామివారి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పర్వతవర్థిని సమేత రామలింగేశ్వర స్వామి ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊరేగించారు. ఆత్మామాలిక్ ధ్యాన మందిరంలో పార్థివ శివలింగానికి లింగోద్భవ పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.

సూళ్లూరుపేట

• సూళ్లూరుపేట • వెంకటగిరి

నీలకంఠేశ్వరుడికి వాహన సేవలు

నాయుడుపేట, న్యూస్‌టుడే: పట్టణంలో తుమ్మూరు శ్రీగంగా కామాక్షి సమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్వామి అమ్మవార్లకు సోమవారం రాత్రి గజ, సింహ వాహనాలపై ఊరేగారు. ఉదయం అభిషేకాలు, నిత్య బలిహరణ చప్పర ఉత్సవ పూజల అనంతరం సాయంత్రం స్వామివారు మోహినీ అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం గజ, సింహ వాహనాలపై వేర్వేరుగా కొలువుదీరి దర్శనమిచ్చారు. గ్రామోత్సవం అనంతరం రాత్రి శివపార్వతుల కల్యాణోత్సవాన్ని నిర్వహించారు.

గుట్టలుగా చెత్త నిల్వలు

నాయుడుపేట ఆర్టీసీ బస్టాండు సమీప రాఘవేంద్ర కాంప్లెక్సు నుంచి రాజగోపాలపురానికి వెళ్లే మలుపులో చెత్త నిల్వలు పేరుకు పోయాయి. ఇక్కడి వ్యాపారులు, దుకాణాల్లోని చెత్త చెదారాన్ని తీసుకొచ్చి రోడ్డు మలుపులో వేస్తున్నారు. ఇది కాస్త డ్రైనేజీ కాల్వల్లోకి చేరి మురుగుకు అడ్డం పడుతోంది. అసలే కాల్వలు సరిగ్గా లేక దుర్వాసన వెదజల్లుతుంది. ఇక్కడే చోట చెత్త పేరుకోవడంతో అపరిశుభ్రతగా మారుతోంది. **- న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం**

నిరుపయోగంగా తాగునీటి పథకం

అత్తివరం గ్రామం లో నిర్మించిన తాగునీటి పథకం ట్యాంక్ నిర్వహణ లేక అపరిశుభ్రంగా మారింది. 2002లో రూ.14లక్షలతో నిర్మించారు. అప్పటి నుండి కొన్నేళ్లుగా నీటి పథకం శుభ్రం చేసి క్లోరినేషన్ చేయక పోవడం, అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా నిరుపయోగంగా మారింది. అధికారులు స్పందించి తాగునీటి పథకం ట్యాంక్‌కు ఉపయోగంలోకి తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, ఓజిలి**

మలుపు ప్రమాదానికి పిలుపు

నాయుడుపేట ఆర్టీసీ బస్టాండు ఎదురుగా ఉండే శ్రీరామ్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారి మలుపులో గుంతలు ప్రమాదకరంగా మారాయి. ఇక్కడి సైడుకాల్వ రోడ్డు దాటేచోట గుంతలు పడి అంచు కోతకు గురైంది. ద్విచక్ర వాహన చోదకులు, ప్రజలు జాగ్రత్తగా వెళ్లాల్సిందే. రాత్రి వేళల్లో అవస్థలు పడుతున్నారు. కొన్ని నెలలుగా ఇలాగే ఉన్నా మరమ్మతులు చేపట్టలేదు.

- న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం

గ్యాస్ బండలతో తిప్పలు

పట్టణంలోని ఒక గ్యాస్ కంపెనీ ఏజెన్సీ నిర్వాహకులు గృహవసరాలకు చెందిన గ్యాస్ బండలను ఇళ్లకు సరఫరా చేయడం లేదు. ఏజెన్సీ నుంచి తీసుకొచ్చి ఓఎల్ఎంసీ పాఠశాల రోడ్డుపై నిబంధనలకు విరుద్ధంగా ఉంచి అక్కడ నుంచి వినియోగదారులకు సరఫరా చేస్తున్నారు. ప్రమాదకరమైన గ్యాస్ బండలు జనసంచార ప్రాంతాల్లో నిల్వ ఉంచరాదు. వాహనాల్లో ప్రమాదకరంగా తీసుకెళ్లడం ఆందోళన కలిగిస్తోంది. **-న్యూస్‌టుడే, నాయుడుపేట**

మురుగుతో ప్రజలకు ఇబ్బందులు

తడ కండ్రిగ పంచాయతీ లోని జగనన్న కాలనీలో మురుగుతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సమీపంలోని అపార్టుమెంట్ నుంచి వచ్చే మురుగు నేరుగా కాలనీలోకి చేరుతోంది. దీంతో దుర్వాసనతో పాటు, రాకపోకలకు ఇబ్బందిగా మారిందని కాలనీ వాసులు వాపోతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి గాబ్రియేల్ వద్ద ప్రస్తావించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. **-న్యూస్‌టుడే, తడ**

కమనీయం.. పాండురంగడి కల్యాణం

పంట్రంగం శ్రీకామాక్షిదేవి సమేత శ్రీపాండురంగేశ్వరస్వామి కల్యాణం

వాకాడు, న్యూస్‌టుడే: వాకాడు మండలం తీరగ్రామమైన పంట్రంగంలో పురాతన పుణ్యక్షేత్రంలో నిర్వహిస్తున్న మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం వేకువ జామున శ్రీకామాక్షి దేవి సమేత శ్రీపాండురంగేశ్వరస్వామి వార్ల కల్యాణోత్సవాన్ని అంగ రంగ వైభవంగా నిర్వహించారు. బాణా సంచా వేడుకలు మంగళవాయిద్యాలు, పురోహితుల వేదమంత్రాల నడుమ సాగింది. అనంతరం స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ దువ్వూరు మధురెడ్డి, జ్యోతి దంపతులు కల్యాణానికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ ఈవో పెంచల వరప్రసాద్, కమిటీ సభ్యులు కాళవల్లీప్రసాద్, కుందుర్తి సుధాకర్‌శర్మ, నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఎస్ఐ నిఖిల్‌బాబు, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

కనులవిందుగా..

అన్నదానం చేస్తున్న తెదేపా నాయకులు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు శ్రీదయాళీశ్వరస్వామి, జ్ఞానప్రసూనాంబ శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి దేవతామూర్తుల కల్యాణం కనులవిందుగా సాగింది. వేద పండితులు సంప్రదాయ బద్ధంగా ఉత్సవ మూర్తులను అలంకరించి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం శివాలయం వద్ద అన్నదానం చేశారు. నాయుడుపేట ఏఎంసీ వైస్‌ఛైర్మన్ కిలారి గోపి, మాజీ వైస్‌ఛైర్మన్ అత్తికాయల సుబ్రహ్మణ్యం, పెన్నేపల్లి మాజీ సర్పంచి రమేష్‌నాయుడు, మాజీ సర్పంచి అనూరాధ, తెదేపా నాయకులు బాలయ్య, భాస్కర్, చంద్రయ్య, పరమశివయ్య, మహేశ్వరయ్య, రుద్రయ్య, ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఆదివారం రాత్రి భక్తులు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తూ జాగారం చేశారు.

శివపార్వతుల గ్రామోత్సవం

చప్పరంపై కొలువుదీరిన శివపార్వతులు

వాకాడు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీకామాక్షితాయి సమేత శ్రీనాగేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం వేకువ జామున శివ పార్వతుల గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవ ఏర్పాట్లను తెదేపా నేతలు విజయశేఖర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, రామలింగారెడ్డి, సుధాకర్‌రెడ్డి, శివారెడ్డి, శివాలయం యూత్ కమిటీ సభ్యులు నిర్వహించారు. గ్రామోత్సవంలో స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు చేసిన అలంకరణ భక్తులను ఆకట్టుకుంది. సుధాకర్, విమల దంపతుల సంగీతం ఆకట్టుకుంది.

రంధ్రానికి మరమ్మత్తులు

ఈనాడు కథనానికి స్పందన

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట పట్టణంలోని షార్ బస్టాండ్ వద్ద కల్వర్టుకు పడిన రంధ్రాన్ని షార్ అధికారులు మరమ్మతులు చేయించారు. వాహనచోదకులు, స్థానికులు రాకపోకలు సాగించడానికి ఇబ్బంది పడ్డారు. ఈ సమస్యపై ఈనాడులో 'కల్వర్టుకు రంధ్రం' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించి మరమ్మతులు చేపట్టారు.

దోమలకు ఆవాసాలు.. ఖాళీ స్థలాలు

సూళ్లూరుపేట పట్టణం, నాయుడుపేట పట్టణం, వెంకటగిరి: న్యూస్‌టుడే: ఖాళీ స్థలాలు దోమలకు ఆవాసాలుగా మారాయి. చెత్తా చెదారం, పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా మారుతున్నాయి. ఖాళీ స్థలాల్లోకి మురుగు చేరి దోమలు వృద్ధిచెంది ప్రజలు రోగాలతో ఇబ్బంది పడుతున్నారు.

నాయుడుపేట పురపాలక సంఘంలో ఖాళీ స్థలాలు : 2 నుంచి 3వేల వరకు జనాభా 65వేలు

శివారు ప్రాంతాలు

విన్నమాల, బిరదవాడ, శ్రీవవాసపురం, మునిరత్నంనగర్, శ్రీరామ్‌నగర్, బీడీకాలనీ, తుమ్మూరు, విన్నమాల రోడ్డు, రాజగోపాంపురం, పిచ్చిరెడ్డితోపు, బాలాజీనగర్, పోగొట్టంకాలనీ, జైహిందకాలనీ, రజకకాలనీలు.

వెంకటగిరి పురపాలక సంఘం జనాభా : 60వేలు, ఖాళీ స్థలాలు :845

పట్టణ బయటి కాలనీలు

నెహ్రూనగర్, ఎన్టీఆర్‌కాలనీ, ఎన్‌జీవో, ఏకలవ్యనగర్, కుమ్మరగుంట, అవరపాళెం, బొగ్గులమిట్ట, బంగారుపేట పరిసర ప్రాంతాలు.

నాయుడుపేట బజారువీధుల్లోని ఖాళీ స్థలంలో చెట్లు

సూళ్లూరుపేట పురపాలక సంఘం జనాభా: 54 వేలు, ఖాళీ స్థలాలు :1000 నుంచి 2వేల వరకు

అభివృద్ధి చేయని ప్రాంతాలు

డేగలపాళెం, మన్నారుపోలూరు ప్రాంతం, బాపూజీకాలనీ, డ్రైవరు కాలనీ, సోనియాగాంధీనగర్, సూళ్లూరు జప్తుకట్టుబడి పరిసర ప్రాంతాలు.

బోర్డుల ఏర్పాటు: బజారువీధుల్లోని నివాసాల నడుమ ఖాళీ స్థలాల్లో చెత్త చెదారం వేయడంతో దుర్వాసన వెదజల్లుతోంది. పందులు, పశువులు గందరగోళం చేస్తున్నాయి. పందులు, పశువులు, కుక్కలు ఇళ్లలోకి దూరి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. దీంతో నాయుడుపేట ఖాళీ స్థలాల్లో స్థానిక అధికారులు బోర్డులు ఏర్పాటుచేసి చెత్తచెదారాన్ని తొలగించాలని హెచ్చరికలు జారీ చేయడంతో యజమానులు శుభ్రం చేస్తున్నారు. సూళ్లూరుపేట, వెంకటగిరి పురపాలక సంఘాల్లో ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు జారీచేస్తున్నారు.

మురుగునీటి చెరువులు: ఖాళీ స్థలాల్లోకి మురుగు చేరడంతో చెరువులుగా మారుతున్నాయి. స్థలాలు కొనేసి విదేశాలు, పక్క రాష్ట్రాలకు వెళ్లడంతో చెత్త చెదారం, పిచ్చి మొక్కలు పేరుకుపోతున్నాయి.

ఈ విషయమై కమిషనర్ ఎస్‌కే.ఫజులుల్లాను వివరణ కోరగా ఖాళీ స్థలాలను శుభ్రంగా ఉంచేందుకు బోర్డులు ఏర్పాటుచేసి ప్రజల్లో అవగాహన పెంచుతున్నామన్నారు.

బడ్జెటుతో పేదరికంలేని సమాజం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ సుబ్రహ్మణ్యం

నాయుడుపేట, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ ద్వారా పేదరికంలేని సమాజాభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. సోమవారం నాయుడుపేట అగ్రహారపేటలోని తన నివాసంలో తెదేపా నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రజల ఆశయాలు ఆకాంక్షలకు అనుగుణంగా 2026-27 బడ్జెటులో నిధులు కేటాయించారన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించిందన్నారు. పారిశ్రామిక పెట్టుబడులు ఆహ్వానించే విధంగాను, సంపదను సృష్టించి ఉద్యోగ ఉపాధి కల్పనకు నూతన బడ్జెట్ దోహదపడుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేసే అవకాశం ఉందన్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి వెసులుబాటు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మండల తెదేపా అధ్యక్షుడు కామిరెడ్డి అశోక్‌కుమార్‌రెడ్డి, మండల తెదేపా నాయకులు కట్టా వెంకటరమణారెడ్డి, పసల గంగాప్రసాద్, దార్ల రాజేంద్ర, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా కల్యాణోత్సవం

శివపార్వతులు

డక్కిలి, న్యూస్‌టుడే: మండలంలోని దేవుని వెలంపల్లిలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన స్తంభాలగిరి ఈశ్వరయ్యస్వామి ఆలయంలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం రాత్రి శివపార్వతులకు కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. పార్వతీపరమేశ్వరులను అలంకరించి చప్పరంపై గ్రామోత్సవం నిర్వహించారు. ఇంటింటా కొబ్బరికాయలు కొట్టి ఖర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. జిల్లా సహకార మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ గంగోడు నాగేశ్వరరావు తదితరులు పూజలు నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966
సమయం 10 AM TO 1 PM

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్య: సూళ్లూరుపేట పట్టణంలోని ఆత్రేయ విధిలో చెత్త పేరుకు పోయి దుర్వాసన వస్తోంది. **- ఏడుకొండలు**

సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

- కె.చిన్నయ్య, పురపాలక సంఘ కమిషనర్

నాయుడుపేట, న్యూస్‌టుడే: సమస్య: నాయుడుపేట శ్రీరామ్‌నగర్‌లో నివాసాల మధ్య ఖాళీ స్థలాల్లో మురుగు నిలిచి దోమలతో ప్రజలు రోగాల భారిన పడుతున్నారు. **- సుగుణమ్మ**

సమాధానం: డ్రైనేజీ కాల్వలు సరిగ్గా లేక కొన్నిచోట్ల నిలుస్తోంది. పూడిక తీయిస్తాం. **- ఎస్‌కే.ఫజులుల్లా, కమిషనర్**

అధ్వానంగా ఎన్‌హెచ్ ఐల్యాండ్లు

పుదూరు కూడలి మధ్యలో అధ్వానంగా ఐల్యాండ్

నాయుడుపేట, న్యూస్‌టుడే: మండలంలో 16వ నంబరు జాతీయ రహదారిపై పలు కూడళ్ల వద్ద ఐల్యాండ్‌ల నిర్వహణ అధ్వానంగా మారింది. వాహన కాలుష్య నియంత్రణకు పండ్లూరు, అన్నమేడు, పుదూరు కూడలి ప్రాంతాల్లో ఎన్‌హెచ్ఏల్లో గతంలో ఐల్యాండ్‌లు ఏర్పాటు చేశారు. వీటిపై పచ్చదనాన్ని అభివృద్ధి చేశారు. ఇటీవల కాలంలో వీటి నిర్వహణ గాలికి వదిలేశారు. మొక్క లు ఎండిపోయి అపరిశుభ్రంగా మారాయి. వాహనాల రాకపోకలు, ట్రాఫిక్ నియంత్రణకు ఏర్పాటు చేసిన సిగ్నల్స్ సరిగా పని చేయడం లేదు.

స్వర్ణముఖి నదికి రక్షణ చర్యలు

స్వర్ణముఖి బ్యారేజీ వద్ద నిర్మించిన ఇనుప కంచె

వాకాడు, న్యూస్‌టుడే: స్థానిక స్వర్ణముఖి బ్యారేజీ వద్ద రక్షణ చర్యలను చేపట్టారు. ఇక్కడ బ్యారేజీ గేట్లు హెడ్ రెగ్యులేటర్, కాలువ ఉన్న ప్రాంతంలో ఇష్టానుసారంగా ప్రజలు, జాలర్లు వచ్చి ప్రమాదాలకు గురవుతున్నారు. కొందరు ఆత్మహత్య చేసుకున్న సంఘటనలు ఉన్నాయి. మందుబాబులకు నిలయంగా మారింది. స్థానిక తెదేపా నేత సన్నారెడ్డి విజయశేఖర్‌రెడ్డి చొరవతో ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ రూ.4 లక్షల నిధులను మంజూరు చేయించారు. ఈ నిధులతో రక్షణ చర్యలు చేపట్టారు.

పనిభారం తగ్గించాలని ఆందోళన

నిరసన వ్యక్తం చేస్తున్న వీఆర్వోలు

నాయుడుపేట, న్యూస్‌టుడే: పని ఒత్తిడి తగ్గించాలని ఏపీ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం పిలుపు మేరకు సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద వీఆర్వోలు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. విధి నిర్వహణకు జాబ్ చార్టు అమలు చేయాలని, రెవెన్యూ రికార్డుల్లో తప్పులు సరిచేయడానికి సమయం కేటాయించాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. మండలంలోని వీఆర్వోలు అందరూ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో సంఘం అధ్యక్షుడు మనోజ్, పలు గ్రామాల వీఆర్వోలు పాల్గొన్నారు.

నల్లరిబ్బన్లతో..

బాలాయపల్లి, న్యూస్‌టుడే: స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట సోమవారం భోజన విరామ సమయంలో వీఆర్వోలు నరిసన వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దారుకు వినతి పత్రాన్ని అందించారు. వీఆర్వోల సంఘ నేతలు శ్రీనివాసులురెడ్డి, ఆదిశేషయ్య, కృష్ణయ్య, శ్రీను పాల్గొన్నారు.

వీఆర్వోల నిరసన: చిట్టమూరు: మండలంలో వీఆర్వోలు సోమవారం నిరసన వ్యక్తం చేశారు

సూళ్లూరుపేటలో..

వర్క్ టు రూల్ పాటిస్తాం: సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర గ్రామ రెవెన్యూ సంఘం పిలుపు మేరకు వీఆర్వోలు సోమవారం నల్ల బ్యాడ్జీలు ధరించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. తీవ్ర ఒత్తిడితో అనారోగ్య సమస్యలకు గురవుతున్నామన్నారు. ఆర్ఐ, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు..

బడ్జెట్‌లో కార్మికులకు అన్యాయం

ఆందోళన వ్యక్తం చేస్తున్న కార్మికులు

వెంకటగిరి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెంగయ్య అన్నారు. సోమవారం ఏపీ మున్సిపల్ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పుర కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండేళ్లుగా 12వ పీఆర్సీకి కార్మికులు ఎదురుచూస్తున్నా ఆ ఊసే లేకుండా పోయిందన్నారు. జీతాలపెంపు, కనీస వేతనం, ఉద్యోగ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. రూ.22 వేల కోట్లు రెవెన్యూ లోటు ఉందని ప్రభుత్వం చెబుతున్న తరుణంలో మరోవైపు ప్రైవేటీకీకరణ, ఔట్‌సోర్సింగ్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నారని విమర్శించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. కార్యక్రమంలో సుబ్బయ్య, ప్రసాద్, పెంచలయ్య, సుబ్బరత్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు శ్రీకృష్ణదేవరాయలు

కేకు కోస్తున్న కాపు సంఘం నేతలు

వెంకటగిరి, న్యూస్‌టుడే: సుపరిపాలన అందించి ప్రజల హృదయాల్లో శ్రీకృష్ణదేవరాయలు చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని కాపు సంఘం అధ్యక్షుడు తోట కృష్ణయ్య అన్నారు. సోమవారం తూర్పు వీధిలోని కాపు సంఘం కార్యాలయం వద్ద శ్రీకృష్ణదేవరాయలు జయంతి సందర్భంగా కేకు కోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషకు ఎనలేని ప్రాధాన్యత ఇచ్చి ఎందరో కవులను పోషించారన్నారు. ఈ క్రమంలో ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బీరం రాజేశ్వరరావు, మహేష్, తులసీదాస్, ధనుంజయ, ప్రసాద్, అపర్ణ, శిరీష, తితిదే జిల్లా మాజీ సమన్వయకర్త డాక్టర్ మల్లెల శ్రీహరి పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేత: చిట్టమూరు, న్యూస్‌టుడే: ఎల్లసిరి పంచాయతీ పరిధిలోని ఎల్లసిరి ప్రధాన, ఎస్సీకాలనీ, గిరిజనకాలనీ, ఎగువ గిరిజనకాలనీ, మన్నెమాల గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 75 మంది బాలబాలికలకు ఎల్లసిరి పంచాయతీ మాజీ సర్పంచి శ్రీనివాసులు కేజీపీ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం విద్యా సామగ్రిని అందించారు. ఎంఈవోలు కృష్ణయ్య, భూపయ్య, చిట్టమూరు, అరవపాలెం, మల్లాం ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నాగయ్య, మంజుల, శ్రీనివాసులు, ఎల్లసిరి సర్పంచి కవిత, ఎస్ఎంసీ ఛైర్మన్, సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో కార్మికులకు అన్యాయం: నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌లో కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.చెంగయ్య పేర్కొన్నారు. నాయుడుపేట పుర కార్యాలయం ఎదుట సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు. నాయకులు పాల్గొన్నారు.

తుమ్మచెట్లు నరకడాన్ని అడ్డుకున్న గ్రామస్థులు

చిట్టమూరు: బురదగాలి కొత్తపాలెం వద్ద ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు తమ భూములను కర్రతుమ్మ చెట్లు నరకడాన్ని సోమవారం గ్రామస్థులు అడ్డుకొని తహసీల్దార్ రామయ్య, ఎస్ఐ నాగరాజుకు ఫిర్యాదు చేశారు. మంగళవారం అధికారులు భూములను పరిశీలిస్తారన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి.. డక్కిలి : రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలకు గురై చికిత్స పొందుతూ చిన్నయ్య(67) మృతి చెందినట్లు ఎస్సై శివశంకరరావు తెలిపారు. మాధవాయపాళేనికి చెందిన పాలకీర్తి చిన్నయ్య ఈ నెల 14న ద్విచక్ర వాహనంపై అదుపుతప్పి పడ్డాడు. సోమవారం కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘర్షణ కేసులో మూడు నెలల జైలుశిక్ష.. ఓజిలి, న్యూస్‌టుడే: మండలంలోని భట్లకనుపూరు గ్రామంలోని ఓ దేవాలయంలో పూజారిగా పని చేస్తున్న పట్నం సత్యప్రసాద్‌పై అదే గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు 2021వ సంవత్సరంలో దాడిచేసి తీవ్రంగా గాయ పరిచాడు. ఈ ఘటనలో నిందితుడికి నాయుడుపేట జూనియర్ సివిల్ జడ్జి మీనాక్షి సుందరి మూడు నెలలు జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధించినట్లు ఎస్సై శ్రీకాంత్ సోమవారం తెలిపారు.

పోలీసులపై దౌర్జన్యం.. ఓజిలి: మండలంలోని భట్లకనుపూరు గ్రామంలో శివరాత్రి వేడుకల్లో విధులు నిర్వహిస్తున్న ఏఎస్సై రాజుపై మద్యం మత్తులోని సిద్ధిలింగం వినోద్ దౌర్జన్యం చేశాడు. పోలీసుల కథనం మేరకు.. భట్లకనుపూరు శివరాత్రి వేడుకల్లో వినోద్ అల్లరి చేస్తుండగా విధి నిర్వహణలోని ఏఎస్సై మందలించడంతో దాడికి పాల్పడాడు. ఈ మేరకు ఎస్సై శ్రీకాంత్ వినోద్‌ను అదుపులోనికి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పంట ధ్వంసంపై ఫిర్యాదు.. దొరవారిసత్రం, న్యూస్‌టుడే: మండలంలోని నెలబల్లిలో వరినాట్లను ట్రాక్టర్లతో తొక్కించి ధ్వంసం చేసినట్లు నాయుడుపేటకు చెందిన సుజాతమ్మ ఆదివారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేసి వరి నాట్లు వేసుకుంటే గ్రామానికి చెందిన కొందరు ఆ భూమి తమదంటూ ట్రాక్టర్లతో దౌర్జన్యంగా తొక్కించేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై విచారించి తగిన చర్యలు తీసుకుంటామని స్థానిక ఎస్సై అజయ్‌కుమార్ తెలిపారు.

చిమ్మచీకట్లో పురపాలికలు

*** తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

నాయుడుపేట పట్టణం, వెంకటగిరి, సూళ్లూరుపేట పట్టణం న్యూస్‌టుడే: వీధి దీపాల్లేక పట్టణ ప్రజలు చీకట్లో ఇక్కట్లు పడుతున్నారు. రాత్రి వేళల్లో రాక పోకలు సాగించేందుకు సమస్యగా మారింది. పట్టణాల్లోని పది, ఇంటర్ విద్యార్థులు పాఠశాలలు, కళాశాలల్లో రాత్రిళ్లు తరగతులకు తల్లిదండ్రులు రాకపోకలు సాగిస్తున్నారు. వీధి దీపాల్లేక శునకాలతో అవస్థలు పడుతున్నారు.

నాయుడుపేట పురపాలక సంఘం వీధి దీపాలు :3800, వెలగని దీపాలు:500

చీకట్లో ఉండే ప్రాంతాలు:

గోమతి సెంటర్ నుంచి పిచ్చిరెడ్డితోపు, చిన్నదర్గావీధి, ఆర్టీసీ బస్టాండు, రైల్వేస్టేషన్ ఎదురుగా, బజారువీధులు, శ్రీరామ్‌నగర్ పరిసర కాలనీలు, **విద్యుత్తు బకాయిలు:రూ.21కోట్లు**

వెంకటగిరి పురపాలక సంఘం వీధి దీపాలు : 4500, వెలగని దీపాలు: 700

ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పాత ఆర్టీసీ బస్టాండు, తోలిమిట్ట, రజకకాలనీ, ఎన్టీఆర్ కాలనీ, హనుమాన్‌నగర్, పరిసర కాలనీలు. **విద్యుత్తు బకాయిలు:రూ.13కోట్లు**

సూళ్లూరుపేట పురపాలక సంఘంలో వీధి దీపాలు : 2577, వెలగని దీపాలు: 400

ఇక్కడ వెలుగులు లేవు

వీఎంఆర్‌నగర్, మన్నారుపోలూరు ప్రాంతం, బాపూజీకాలనీ, సూళ్లూరు, డేగలపాళెం పరిసర ప్రాంతాలు. **విద్యుత్తు బకాయిలు :: రూ.13కోట్లు**

నాయుడుపేట చిన్నదర్గావీధిలో వెలగని దీపాలు

● వైకాపా ఐదేళ్ల కాలంలో పురపాలక సంఘాలు గాడి తప్పడంతో బకాయిలు కొండల్లా పేరుకున్నాయి. మూడు పురపాలికల్లో బకాయిలు రూ.48కోట్లు ఉన్నాయి. వీటిని చెల్లించే పరిస్థితి లేదు. గత తెదేపా హయాంలో వేసిన ఎల్ఈడీ దీపాల నుంచి ప్రస్తుతం వెలుతురు సరిగ్గా లేదు. కూడళ్లలో తక్కువ వెలుతురు వస్తోంది. టిడ్కో గృహాలు, పక్కా ఇళ్ల కాలనీలు, శివారు ప్రాంతాల్లో దీపాల్లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

● వెంకటగిరి పాత బస్టాండు వద్ద బెంగళూరువెళ్లే బస్సులు నిలుస్తున్నాయి. ఇక్కడ చీకట్లు అలుముకున్నాయి. పట్టణాల్లోని ప్రధాన కూడళ్లలో ఇదే పరిస్థితి నెలకొంది. అధికారులు నిధుల కొరతతో ఏమీ చేయలేకున్నామని బాహాటంగా చెబుతున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

● ఈ విషయమై కమిషనర్ ఎస్‌కే.ఫజులుల్లాను వివరణ కోరగా 15వ ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం సర్దుబాటు చేస్తే బకాయిలు తగ్గుతాయని, 2023సంవత్సరం నుంచి పురపాలక సంఘం నుంచి నెలనెలా చెల్లింపులు జరగలేదన్నారు.

శ్రీ స్థంభాల గిరి ఈశ్వరయ్య స్వామి వారి దేవస్థానము

దేవుని వెల్లంపల్లి గ్రామము, డక్కిలి మండలం, తిరుపతి జిల్లా.

టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

పై దేవస్థానమునకు హక్కు భుక్తమైన ఈ క్రింద వివరించిన హక్కులను 2026-2027 ఆర్థిక సం॥నకు లీజుకు ఇచ్చుటకుగాను తేది.26.02.2026 గురువారం మధ్యాహ్నం గం.2.00 లకు దేవదాయ శాఖ అధికారులు, గ్రామ పెద్దల సమక్షములో దేవస్థాన కార్యనిర్వహణాధికారిచే సీల్డు టెండర్లు, బహిరంగ వేలంపాటలు జరుపబడును.

వ.నెం	వేలం పాట వివరములు	ధరావత్తు రూ.	కాలపరిమితి
1	తలనీలాలు సేకరించుకొను హక్కు	2,00,000/-	తేది.05.04.2026 నుండి 2027 సం॥ తిరునాళ్ళ ముందు రోజు వరకు
2	కొబ్బరికాయలు పూజా ద్రవ్యములు అమ్ముకొను హక్కు	1,00,000/-	"
3	కొబ్బరి చిప్పలు సేకరించుకొను హక్కు	25,000/-	తేది.05.04.2026 నుండి తేది.04.05.2026 వరకు
4	ఖర్జూరము అమ్ముకొను హక్కు	25,000/-	
5	స్వీట్ అంగడి పెట్టుకొను హక్కు	25,000/-	
6	చెప్పుల స్టాండు నిర్వహించుకొను హక్కు	5,000/-	

వరుస నెం.1 నుండి 6 వరకు గల ఐటములకు సీల్డు టెండరు/ బహిరంగ వేలములో లభించిన హెచ్చుమొత్తములను ఖరారు చేయబడును. టెండరు షెడ్యూలు రూ.200/-లు చెల్లించి తేది.26.02.2026 మధ్యాహ్నం గం॥ 12.00 ల వరకు పొందవచ్చును. పూర్తి చేసిన టెండరు షెడ్యూలు తేది.26.02.2026 మధ్యాహ్నం గం॥ 2.00ల లోపు దాఖలు చేయవలెను. ఇతర వివరములు కార్యాలయ పనివేళలలో/ వేలంపాట సమయములో అడిగి తెలుసుకొనవచ్చును.

తేది: 16-02-2026 సం/- కార్యనిర్వహణాధికారి

(c) eenadu

ఆలోచనలు విరియాలి.. ఆవిష్కరణలు మెరవాలి..!

ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రతిభ దాగి ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే సృజనాత్మకత వెలికితీసేందుకు 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన' నిర్వహిస్తోంది. వినూత్న ఆలోచనలతో ప్రయోగాలు చేసేలా ప్రోత్సహిస్తోంది. **ఇందులో భాగంగా 'డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ మెమోరియల్ సొసైటీ హాల్, బుల్లయ్య కాలేజ్ పక్కన, రామా టాకీస్ దరి, విశాఖపట్నం'లో ఫిబ్రవరి 24వ తేదీన మెగా సైన్స్ ఫెయిర్ నిర్వహిస్తోంది.**

GGU GODAVARI GLOBAL UNIVERSITY RAJAMAHENDRAVARAM, A.P. Call: 994 999 3483 | www.ggu.edu.in

ఈనాడు

నిబంధనలు.. ● 6 నుంచి 10 తరగతుల విద్యార్థులకు మాత్రమే. ● ప్రాజెక్టును ముందుగా నమోదు చేసుకోవాలి. ● ఒక ప్రాజెక్టుకి ఇద్దరు విద్యార్థులకు అనుమతి. ● పాఠశాల/ బ్రాంచ్‌కి ఒక ప్రాజెక్టుకు మాత్రమే అనుమతి. ● మొదటి ముగ్గురు విజేతలకు బహుమతులు ఉంటాయి. ● పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రదానం. **రిజిస్ట్రేషన్ చివరి తేదీ : ఫిబ్రవరి 20**

నమోదు కొరకు: 8639814432 సమయం: ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గం॥ల వరకు..

21న జడ్పీ స్థాయీ కమిటీ సమావేశం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ స్థాయీ కమిటీ సమావేశం ఈనెల 21న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు సీఈఓ నారాయణ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ఛైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అధ్యక్షతన సమావేశాలు జరుగుతాయన్నారు.

మెరుపుల తీరం!!

విశాఖ ఆర్‌కే బీచ్ రోడ్డులో సోమవారం సాయంత్రం 'మిలన్', సిటీ పరేడ్ సన్నాహక విన్యాసాలు కనుల పండువగా సాగాయి. తీరంలో నిలిపి ఉంచిన నౌకలకు చేసిన విద్యుద్దీపాలంకరణ, నిర్వహించిన లేజర్ షో అలరించాయి (చిత్రాల్లో).
–ఈనాడు, విశాఖపట్నం

విశాఖ చేరుకున్న గవర్నర్, హైకోర్టు చీఫ్ జస్టిస్

గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు స్వాగతం పలుకుతున్న కలెక్టర్ ఎం.ఎన్ హరేంధిర ప్రసాద్

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్‌కు స్వాగతం పలుకుతున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

విశాఖపట్నంలో జరగనున్న ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ(ఐఎఫ్ఆర్)లో పాల్గొనేందుకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్ సోమవారం రాత్రి విశాఖ విమానాశ్రయానికి చేరుకున్నారు. వీరికి కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, నౌకాదళ అధికారులు స్వాగతం పలికారు. –న్యూస్‌టుడే, కరాస

నేడు ఉప ముఖ్యమంత్రి రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈనెల 17న నగరానికి రానున్నారు. విశాఖ కేంద్రంగా నౌకాదళం ఆధ్వర్యంలో జరగనున్న ఐఎఫ్ఆర్ కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. 17న ఉదయం 11 గంటలకు ప్రత్యేక విమానంలో నగరానికి చేరుకుంటారు. సాయంత్రం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలకనున్నారు. 18న రాష్ట్రపతి, సీఎం చంద్రబాబుతో కలిసి ఐఎఫ్ఆర్ కార్యక్రమాల్లో పాల్గొంటారు. అదేరోజు మధ్యాహ్నం రాష్ట్రపతికి వీడ్కోలు పలికిన తర్వాత సాయంత్రం 5 గంటలకు బయలుదేరి ప్రత్యేక విమానంలో విజయవాడకు వెళ్లనున్నారు.

పరాక్రమ గర్జన.. గగనతల రక్షణ

శక్తిని చాటేలా 'మిలన్' విన్యాసాలకు సన్నద్ధం

ఈనాడు-విశాఖపట్నం

ఆకాశంలో గర్జిస్తూ దూసుకెళ్లే హెలికాప్టర్లు, యుద్ధ విమానాలు సైనిక శక్తికి ప్రతీకలు. అంతే కాదు... సముద్ర భద్రత, సహాయక చర్యలు, విపత్తు నిర్వహణలోనూ సత్తా చాటుతున్నాయి. సముద్ర తీరంలో గస్తీ, సబ్‌మెరైన్ గుర్తింపు, గల్లంతైన నౌకల అన్వేషణ, ప్రమాదాల్లో చిక్కుకున్న వారికి ప్రాణదాతలుగా మారే రెస్క్యూ ఆపరేషన్లు.. ఇలా బహుముఖ సేవలతో నేవీ హెలికాప్టర్లు దేశ భద్రతకు వెన్నెముకగా నిలుస్తున్నాయి. అత్యాధునిక రాడార్లు, నైట్ విజన్ వ్యవస్థలు, శక్తిమంతమైన ఇంజన్లతో సన్నద్ధమైన గగన లోహ విహంగాలు 19న జరిగే 'మిలన్' విన్యాసాల్లో ప్రత్యేక ఆకర్షణ.

● ఆయుధ శ్రేణితో సిద్ధంగా...

▶▶ పాంటమ్స్ అని పిలిచే 'హాక్ ఏజేటీ' (అడ్వాన్స్‌డ్ జెట్ ట్రైనర్) ఇది. మిగ్-29 ఫైటర్ జెట్‌ను పోలి ఉంటుంది. నావికాదళానికి రెండు రకాలుగా ఉపయోగపడుతుంది. కొత్త పైలట్ల శిక్షణకు ఉపయోగిస్తారు. గద్ద ముక్కు ఆకారంలో ఉండే ఈ హాక్ విమానాలు గ్రౌండ్ అటాక్ ఎయిర్‌క్రాఫ్ట్‌గా కూడా ఉపయోగపడతాయి. ఎయిర్ టూ ఎయిర్ క్షిపణులు, ఎయిర్ టూ గ్రౌండ్ రాకెట్లు, బాంబులు, తుపాకులతో సహా అద్భుతమైన ఆయుధాల శ్రేణి కలిగి ఉంటుంది. ఇది రెక్కలు కింద రెండు అదనపు ఇంధన ట్యాంకులను కూడా మోయగలదు. వీటిని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ ఉత్పత్తి చేస్తుంది.

● ఏ వాతావరణంలోనైనా..

▶▶ భారత నావికాదళం ప్రత్యేకంగా ఉపయోగించే జంట ఇంజన్ సీ-కింగ్ హెలికాప్టర్ ఇది. వీటిని యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ (జలాంతర్గాముల వ్యతిరేకంగా), సెర్చ్ అండ్ రెస్క్యూ (ఎస్ఏఆర్) సేవలకు, ట్రూప్ ట్రాన్స్‌పోర్ట్ కోసం ఉపయోగిస్తారు. మార్కోస్ అని పిలిచే మెరైన్ కమాండోస్ దాడి చేయాల్సిన పడవలపైకి దీని ద్వారా దిగుతారు. అన్ని రకాల వాతావరణంలో పనిచేసే సామర్థ్యం దీని ప్రత్యేకత. విమాన వాహక నౌకలు, యుద్ధనౌకలపై వినియోగానికి అనుకూలంగా ప్రధాన రోటర్ (తోక) మడతపెట్టేలా రూపకల్పన చేయడం దీని మరో ప్రత్యేకత.

● హిమాలయాల్లో కీలకంగా..

▶▶ ధ్రువ్ పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ (ఏఎల్‌హెచ్). సముద్ర గస్తీతోపాటు నేవీలో మల్టీ రోల్ (బహుళ పాత్రలు) పోషిస్తోంది. రవాణా, గూఢచర్యం, గాయపడినవారి తరలింపునకు ఉపయోగిస్తారు. సియాచిన్, హిమాలయ ప్రాంతాల్లో కీలకంగా పని చేశాయి. ధ్రువ్ హెలికాప్టర్లకు 20ఎం.ఎం. టరెట్ గన్, రాకెట్లు, గ్రెనేడ్లు, భూమిపైకి వదిలే క్షిపణులుంటాయి. బలమైన ల్యాండింగ్ గేర్ ఉంటుంది. ఒక్కసారి ఇంధనం నింపితే 4 గంటలపాటు గాలిలో ఉంటుంది.

● ఎగిరే విధ్వంస నౌక

▶▶ నేవీలో బహుళ మిషన్ సముద్ర గస్తీ బోయింగ్ విమానం ఇది. అధునాతన సెన్సార్లతో యాంటీ సబ్‌మెరైన్ వార్‌ఫేర్ (ఏఎస్‌డబ్ల్యూ), యాంటీ సర్ఫేస్ వార్‌ఫేర్ (ఏఎస్‌యూడబ్ల్యూ), ఇంటెలిజెన్స్, సర్వెలెన్స్, నిఘా (ఐఎస్ఆర్) కోసం రూపొందించారు. 41 వేల అడుగుల ఎత్తులో పది గంటలకుపైగా పనిచేస్తుంది. దీన్ని 'ఎగిరే విధ్వంసక నౌక 'ఆకాశంలో కన్ను'గా కూడా పిలుస్తారు. హార్పూన్ క్షిపణులు మోహరించగల సామర్థ్యం ఉంది. 'మిలన్'లో విన్యాసాల్లో ఇది ప్రధాన ఆకర్షణ.

● బహుముఖ సేవలతో...

▶▶ 'చేతక్'.. చాలా తేలికైన హెలికాప్టర్. గంటకు 210 కి.మీ. వేగంతో ప్రయాణించగలదు. 1960 నుంచి భారత సాయుధ దళాల్లో సేవలందిస్తున్న హెలికాప్టర్ ఇది. భూమిపై, నీటి మీద సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్లకు ఉపయోగిస్తారు. వరద సహాయక చర్యలు, గాయపడిన వారి తరలింపు (ఎయిర్ అంబులెన్స్), ఆయుధాల రవాణా, ఏరియల్ సర్వే, తీర ప్రాంత నిఘాకు ఉపయోగపడుతుంది. ఏడుగురు ఇందులో ప్రయాణించవచ్చు. హుద్‌హుద్ సమయంలో ఎన్నో ప్రాణాలను చేతక్‌లు కాపాడాయి. అధిక ఉష్ణోగ్రత ప్రాంతాల్లో అద్భుత పనితీరు ప్రదర్శిస్తుంది.

తీరమంతా.. శివ నామస్మరణ..

ఆర్‌కే బీచ్‌లో...

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు రాత్రంతా జాగారం చేసి సోమవారం తెల్లవారు జామున సముద్ర స్నానాలకు పోటెత్తారు. విశాఖ తీరమంతా శివనామస్మరణతో మారుమోగిపోయింది. ఆర్కే బీచ్, జోడుగుళ్లపాలెం, రుషికొండ బీచ్‌లు ఇసుకేస్తే రాలనంత జనంతో కిటకిటలాడాయి.
– ఈనాడు, విశాఖపట్నం

జోడుగుళ్లపాలెంలో..

'జేఈఈ'లో జయకేతనం!

అంతా ఆసక్తిగా ఎదురుచూసిన 'జేఈఈ మెయిన్' తొలి సెషన్ ఫలితాలు సోమవారం విడుదలయ్యాయి. ఇందులో విశాఖకు చెందిన పలువురు విద్యార్థులు చక్కటి ప్రతిభ చూపారు. లక్ష్యానికి అనుగుణంగా నిత్యం ప్రణాళిక ప్రకారం చదివి ఉత్తమ పర్సంటైల్‌తో మెరిశారు. వారిలో కొందరి వివరాలు ఇక్కడ. – **న్యూస్‌టుడే, తగరపువలస, కొమ్మాది**

పేరు: టి.ప్రణవి శ్రీలక్ష్మి
స్వస్థలం: కొమ్మాది కూడలి బీటీఎస్ అపార్టుమెంట్
తండ్రి: టి.ఎన్.ఎస్. కృష్ణకుమార్ ప్రైవేటు ఉద్యోగి, తల్లి జ్యోతి ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలలో ప్రొఫెసర్
పర్సంటైల్: 99.54
ఏమన్నారంటే: ఐఐటీలో సీఎస్ఈ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ కావడమే లక్ష్యం

పేరు: వైటీ సాయి లక్ష్మణ్
స్వస్థలం: తగరపువలస పరిధి సంగివలస
పర్సంటైల్: 99.71. **కుటుంబ నేపథ్యం:** తండ్రి ప్రైవేటు ఉద్యోగి, తల్లి గృహిణి
ఏమన్నారంటే: అధ్యాపకుల సూచనలతో రోజుకి పది గంటలకు పైగా చదివా. ఐఐటీ చెన్నై లేదా ముంబయిలో చేరి కంప్యూటర్ సైన్సు ఇంజినీరింగ్ పూర్తిచేయడం



పేరు: బి.సాయివంశీ. స్వస్థలం: మధురవాడ. **పర్సంటైల్:** 99.52
కుటుంబ నేపథ్యం: తండ్రి ఉద్యోగి, తల్లి గృహిణి
ఏమన్నారంటే: రోజుకి 12 గంటల పాటు చదివి పరీక్షలకు సిద్ధమయ్యా. ఐఐటీ దిల్లీ లేదా మద్రాస్‌లో చేరి మంచి ఇంజినీర్ కావడమే.

అరుదైన నరాల వ్యాధికి ఉచితంగా వైద్యసేవలు

★ రూ.1.25లక్షల జీబీఎస్ ఇంజక్షన్లు అందజేత
★ పేద రోగులకు విమ్స్‌లో చికిత్స

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: వ్యాధుల బారిన పడకుండా శరీరంలోని వ్యాధి నిరోధక శక్తి మనల్ని కాపాడుతుంది. కొన్ని అనూహ్య పరిస్థితుల్లో అదే వ్యాధి నిరోధకశక్తి నరాల వ్యవస్థపై దాడి చేసి అచేతులను చేస్తుంది. ఆ వ్యాధిని గిల్లెయిన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్)గా పిలుస్తారు. బాధితుల కాళ్లు, చేతుల్లో తిమ్మిర్లు, మంటలు వస్తాయి. కీళ్ల నొప్పులతో అడుగుతీసి అడుగు వేయలేక తీవ్ర అనారోగ్య సమస్యలకు గురవుతారు. అటువంటి వారికి జీబీఎస్ ఇంజక్షన్ ఉచితంగా అందించి కోలుకునేలా చికిత్స అందిస్తున్నారు విమ్స్ ఆసుపత్రి వైద్యులు.

➤ **ఏమిటీ జీబీఎస్:** గిల్లెయిన్ బారే సిండ్రోమ్ (జీబీఎస్) అనేది నరాల బలహీనత వ్యాధి. ఇది అరుదైన నాడీ సంబంధిత పక్షవాతంగా పరిగణిస్తారు. ఇది పాదాల నుంచి మెదడుకు వ్యాపిస్తుందని చెబుతారు. ఈ వ్యాధి ప్రారంభదశలో జీబీఎస్ ఇంజక్షన్ ఇవ్వడం ద్వారా నయం చేసే అవకాశం ఉంటుందని విమ్స్ వైద్యులు చెబుతున్నారు.

➤ **చికిత్స ఇలా..:** కొన్ని సందర్భాల్లో వైరల్ జ్వరం బారిన పడ్డ రోగి నరాల వ్యవస్థ దెబ్బతింటుంది. కీళ్ల, కండరాల నొప్పులు తీవ్రంగా ఉండి వాపులు, నొప్పులతో అకస్మాత్తుగా కుప్పకూలిపోతారు. వీరితోపాటు జీబీఎస్ బాధితులకు సెలైన్ బాటిల్‌లో జీబీఎస్ ఇంజక్షన్ అందించి చికిత్స అందిస్తారు. ఈ వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే చికిత్సతో నయం చేయవచ్చని, లేదంటే ప్రాణాంతకంగా మారుతుందని విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు తెలిపారు.

➤ **ఉచితంగా సేవలు అందిస్తున్నాం:** పేద, మధ్య తరగతి రోగులకు సుమారు రూ.1.25లక్షల విలువ చేసే ఇంజక్షన్లు ఇస్తున్నాం. అవసరమైన వారికి మరో ఐదు రోజులు అదనంగా అంటే రూ.2.50లక్షల వరకు వైద్య సేవలు ఉచితంగా అందిస్తున్నాం. తీవ్రమైన కండరాల నొప్పులు, నరాల బలహీనత ఉన్న వారు విమ్స్ ఆసుపత్రికి వస్తే వైద్య పరీక్షలు నిర్వహించి తగిన చికిత్స అందిస్తాం.
- డాక్టర్ రాంబాబు, విమ్స్ డైరెక్టర్

ఐదు రోజుల కోర్సు ఇలా..
» ఇంజక్షన్ ధర: రూ.5 వేలు
» ఎన్ని రోజులు: రోజుకు ఐదుచొప్పున ఐదు రోజులు
» ఖర్చు: రూ. 1,25,000
» ఓపీ : ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు
» ఇన్‌పేషంట్: ఆదివారం నుంచి శనివారం వరకు.
» వైద్యుల సంఖ్య : 2
» సహాయ సిబ్బంది : 5

బొమ్మ ఉందిగా... రంగులో అందంగా

టీ-20 ప్రపంచకప్ పోటీల నేపథ్యంలో ఇప్పుడు ఎక్కడ చూసినా క్రికెట్ క్రేజ్ కనిపిస్తోంది. ఇదే తరుణంలో... తెన్నేటిపార్కులో రాళ్లపై బాలుడు బ్యాట్ పట్టుకున్నట్లు ఆకర్షణీయంగా ఏర్పాటు చేసిన బొమ్మకు మరింత అందంగా రంగులద్దటంతో సందర్శకులు ఆసక్తిగా తిలకిస్తున్నారు.
–ఈనాడు, విశాఖపట్నం

రోడ్డుపై ఆట ప్రమాదాలకు బాట!

వాహనాలు తిరిగే రద్దీ రహదారిపై చిన్నారులు క్రికెట్ ఆడటంపై వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఎవరు ఏ మాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా ప్రమాదాలు జరిగే పరిస్థితి నెలకొంది. రోడ్డుపై ఆడొద్దని వీరికి స్థానికులు, పెద్దలు సూచిస్తే బాగుంటుందని చోదకులు పేర్కొంటున్నారు. డాబాగార్డెన్స్ వద్ద సోమవారం కనిపించిందీ దృశ్యం.
– ఈనాడు, విశాఖపట్నం

హోలీకి ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: హోలీకి ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. ★ **విశాఖ-చర్లపల్లి(08579/80):** మార్చి 6 నుంచి 27వ తేదీ వరకు ప్రతి శుక్రవారం సాయంత్రం 5.30 గంటలకు విశాఖలో బయలు దేరి మర్నాడు ఉదయం 8 గంటలకు చర్లపల్లి చేరుకోనుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు మార్చి 7 నుంచి 28 వరకు ప్రతి శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు చర్లపల్లిలో బయలు దేరుతుంది. ★ **విశాఖ-ఎస్ఎంవి బెంగళూరు (08581/82):** మార్చి 1 నుంచి 29 వరకు ప్రతి ఆదివారం మధ్యాహ్నం 3.20 గంటలకు విశాఖలో బయలు దేరి మర్నాడు మధ్యాహ్నం 12.45 గంటలకు ఎస్ఎంవి బెంగళూరు చేరుకోనుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు మార్చి 2 నుంచి 30 వరకు ప్రతి సోమవారం మధ్యాహ్నం 1.30 గంటలకు విశాఖ చేరుకోనుంది.

'అగ్నివీర్'కు దరఖాస్తుల ఆహ్వానం

సింధియా, న్యూస్‌టుడే : అగ్నివీర్‌ల నియామకం-2027కు గాను ఏప్రిల్ ఒకటో తేదీలోగా అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది. కనీసం పదో తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని తెలిపింది. రాత పరీక్ష తెలుగులో రాసే వెసులుబాటు ఉందని వెల్లడించింది. 21 నుంచి 27 ఏళ్లకు వయోపరిమితి పెంచడం జరిగిందని స్పష్టం చేసింది. మరిన్ని వివరాలకు 0891-2756959 ద్వారా సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది. శ్రీకాకుళం నుంచి ఎన్టీఆర్ జిల్లా వరకు అభ్యర్థులు దరఖాస్తులను నమోదు చేసుకోవాలని కోరింది.

బ్యాంక్ ఆఫ్ ఇండియా Bank of India BOI **బ్యాంక్ ఆఫ్ ఇండియా**

విశాఖపట్నం జోనల్ ఆఫీస్, #28-2-48, 1వ అంతస్తు, దసపల్లా కాంప్లెక్స్, సూర్యాబాగ్, విశాఖపట్నం. ఫోన్ : 0891-2535696, ఇ-మెయిల్ : CSD.visakhapatnam@bankofindia.co.in

మురళీనగర్ బ్రాంచ్ కొరకు లాంగ్ లీజు ప్రాతిపదికన ఆవరణ కావలెను

మా మురళీనగర్ బ్రాంచ్ కొరకు మురళీనగర్ ఏరియాలో గ్రౌండ్ ఫ్లోర్ ప్రాధాన్యతతో 1800-2000 చ॥అ॥ల ప్రాంగణం లాంగ్ లీజు ప్రాతిపదికన కావలెను. ఆఫర్లను స్వీకరించడానికి చివరి తేదీ.09.03.2026. మరిన్ని వివరాల కోసం బ్యాంక్ ఆఫ్ ఇండియా, విశాఖపట్నం జోన్, 28-2-48, సూర్యాబాగ్, దసపల్లా సెంటర్, విశాఖపట్నం-530020 నందు సంప్రదించండి. ఫోన్ నంబర్: 0891-2535696. మా వెబ్‌సైట్ www.bankofindia.co.in ని సందర్శించండి మరియు టెండర్ డాక్యుమెంట్స్‌ను చూడటకు "టెండర్" పై క్లిక్ చేయండి.

తేది : 17.02.2026 ప్రదేశం : విశాఖపట్నం — సం/- జోనల్ మేనేజర్ విశాఖపట్నం జోనల్ కార్యాలయం

ఎవరు మీరు.. మీకెందుకు చెప్పాలి

నివాసితుల నుంచి సిబ్బందికి ప్రశ్నలు
కుటుంబ సర్వేకు ఆటంకాలు

మధురవాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు జీవీఎంసీ పరిధిలో జరుగుతున్న ఏకీకృత కుటుంబ సర్వే క్షేత్రస్థాయిలో సవాళ్ల మధ్య కొనసాగుతోంది. జీవీఎంసీ జోన్‌ల వారీగా జడ్సీల పర్యవేక్షణలో సచివాలయాల కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నారు. ఈ క్రమంలో నివాసితుల నుంచి ఆశించిన సహకారం లభించడం లేదు. ముఖ్యంగా వ్యక్తిగత వివరాలు, ఆధార్ అడుగుతుండటంతో పలువురు విముఖత వ్యక్తం చేస్తున్నారు. దీంతో అటు అధికారుల ఒత్తిడి, ఇటు ప్రజల నుంచి ఎదురవుతున్న ప్రశ్నల మధ్య కార్యదర్శులు సతమతమవుతున్నారు.

★ **సైబర్ నేరాల భయంతో..:** సర్వేలో భాగంగా కార్యదర్శులు వివరాల సేకరణకు వెళ్లగా కొంత మంది నివాసితుల నుంచి ప్రశ్నల వర్షం కురుస్తోంది. మీరెవరు, వ్యక్తిగత వివరాలు ఎందుకు చెప్పాలి, ముందెన్నడూ మిమ్మల్ని చూడలేదు, ఆధార్ ఎందుకు చూపించాలంటూ నిలదీస్తున్నారు. ఇటీవల సైబర్ నేరాలు అధికమవుతుండటంతో అపరిచితులకు వివరాలు ఇస్తే బ్యాంకు ఖాతాలు ఖాళీ అవుతాయన్న భయం వారిలో నెలకొంది. నిజంగా ప్రభుత్వ ఉద్యోగులా కాదా అనే అనుమానంతో చాలా మంది ఇలా చేస్తున్నారు. మరోవైపు నిర్దేశించిన గడువు లోగా సర్వే పూర్తి చేయాలని ఉన్నతాధికారుల నుంచి క్షేత్రస్థాయి సిబ్బందికి ఒత్తిడి ఉంది. జనం నమ్మకపోవడంతో కార్యదర్శులు గుర్తింపు కార్డులు చూపించి సర్వేకు ఒప్పించుకునే పరిస్థితి నెలకొంది. మరికొందరు స్థానిక రాజకీయ నాయకులతో తామెవరో నిరూపించుకోవాల్సి వస్తోందని చెబుతున్నారు.

★ **అపార్టుమెంట్ల వద్ద చుక్కెదురు..:** సర్వేకు వెళ్లిన సిబ్బందిని గేటెడ్ కమ్యూనిటీలు, పెద్ద అపార్టుమెంట్లలో కాపలాదారులు ముందుగా అడ్డుకుంటున్నారు. కొన్నిచోట్ల లోనికి వెళ్లినా యజమానులు సహకరించడం లేదు. ముఖ్యంగా సర్వే ఉద్దేశంపై క్షేత్రస్థాయిలో సరైన ప్రచారం లేకపోవడంతోనే ఇలాంటి పరిస్థితి నెలకొంటోంది. ప్రజల భయం వాస్తవమే కానీ ప్రభుత్వ పథకాల అమలుకు ఈ సర్వే కీలకమని అధికారులు చెబుతున్నారు.

★ గతేడాది డిసెంబర్‌లో ప్రారంభించిన ఏకీకృత సర్వే ప్రక్రియ సంక్రాంతి తర్వాత వేగం పుంజుకుంది. ఈ నెలాఖరు లోగా సర్వే పూర్తి చేసి నివేదికలు ఇవ్వాలని ప్రభుత్వం గడువు విధించింది. ప్రస్తుతం జీవీఎంసీలోని ఆయా జోన్లలో 40 నుంచి 55 శాతం వరకు మాత్రమే సర్వే పూర్తయినట్లు తెలుస్తోంది.

ఆన్‌లైన్‌లో కనకమహాలక్ష్మి అమ్మవారి ఆర్జిత సేవల టికెట్లు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కనకమహాలక్ష్మి అమ్మవారి ఆర్జిత సేవలు, దర్శనాలు, ప్రసాదాల టికెట్లు ముందస్తుగా ఆన్‌లైన్‌లో పొందవచ్చునని ఆలయ ఈఓ కె.శోభారాణి ఒక ప్రకటనలో తెలిపారు. మొబైల్ యాప్ ఏపీ టెంపుల్స్, మనమిత్ర ప్రభుత్వ వాట్సాప్ 9552300009 ద్వారా బుక్ చేసుకోవచ్చునని ఆమె తెలిపారు. బుకింగ్ ప్రింట్ కాపీతో వస్తే క్యూలైన్‌లో వేచి ఉండాల్సిన అవసరం లేకుండా దర్శనం చేసుకోవడంతో పాటు అమ్మవారి సేవల్లోను పాల్గొనవచ్చు. ప్రసాదం ప్రత్యేక క్యూలైన్ ద్వారా పొందవచ్చునన్నారు.

'ట్రాఫిక్ ఇక్కట్లు ఉండవిక'

ఎన్ఏడీ పైవంతెన ఆర్‌వోబీ ప్రారంభం

ఆర్‌వోబీ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే గణబాబు, ఎమ్మెల్సీ చిరంజీవిరావు, ప్రజాప్రతినిధులు, అధికారులు

కరాస, న్యూస్‌టుడే : ఎన్ఏడీ పైవంతెన ప్రాజెక్టులో అంతర్భాగమైన రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ఓబీ) నిర్మాణ పనులు పూర్తికావడంతో సోమవారం ప్రారంభించారు. ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు, వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవిరావులు చేతుల మీదుగా ఈ కార్యక్రమాలు జరిగాయి. ఎమ్మెల్యే గణబాబు మాట్లాడుతూ.. విశాఖకు ముఖద్వారంలాంటి ఎన్ఏడీ కూడలిలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువ కావడంతో రూ.150 కోట్ల వీఎంఆర్‌డీఏ నిధులతో పైవంతెన నిర్మాణం మొదలు పెట్టామన్నారు. రైల్వే అనుమతులు ఆలస్యం కావడంతో పనులు ఆలస్యమయ్యాయన్నారు. శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ.. ఆర్వోబీ అందుబాటులోకి రావడంతో ఎయిర్‌పోర్టు, గాజువాక వైపునకు రాకపోకలు సాగించే వారికి అవరోధాలు ఉండవన్నారు. వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పరిపాలనలో విశాఖపట్నం రూపురేఖలు అనూహ్యంగా మారబోతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వీఎంఆర్‌డీఏ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్, జాయింట్ కమిషనర్ రమేష్, తెదేపా నాయకులు పి.మాణిక్యం, మళ్ల చిన్నప్పారావు తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈస్టర్న్ నేవల్ కమాండ్ ప్రవేశ ద్వారం

చోళా... భద్రతలో భళా!

సింధియా, న్యూస్‌టుడే : యుద్ధనౌకల మరమ్మతు కేంద్రమైన నేవల్ డాక్‌యార్డు.. డార్లింగ్‌హిల్స్‌లో ఉండే నేవీ ఉద్యోగుల నివాస సముదాయంలో చోళా సూట్ ఉంది. ఈ చోళా సూట్‌కు మూడంచెల భద్రత ఉంటుంది. రాష్ట్రపతి, ప్రధాని, రక్షణ సంబంధిత ప్రధాన వ్యక్తులు బస చేసేందుకు అనువుగా ఆధునిక వసతులతో దీనిని నిర్మించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17న సాయంత్రం నుంచి మరుసటి రోజు ఐఎఫ్ఆర్‌లో పాల్గొని తిరిగి దిల్లీ బయల్దేరి వెళ్లేవరకు కూడా ఈ చోళాలోనే బస చేయనున్నారు. రెండు రోజుల కిందటే కేంద్ర ఇంటెలిజెన్స్, భద్రతా సిబ్బంది చోళాను నిశితంగా పరిశీలించారు.

ఐఎఫ్ఆర్ ఏర్పాట్లపై సీపీ సమీక్ష

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నగరంలో ప్రతిష్ఠాత్మకంగా జరగనున్న ఐఎఫ్ఆర్ ఏర్పాట్లపై సోమవారం నగర పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ శంఖబ్రతబాగ్చీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర డీసీపీలు, ఏడీసీపీలు, ఏసీపీలు, స్పెషల్ బ్రాంచ్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ సంబంధిత కార్యక్రమాలకు హాజరయ్యే అతిథులు, ఉన్నతాధికారుల వివరాలతో పాటు భద్రత చర్యలపై చర్చించారు. వీరంతా బస చేసే హోటళ్ల వివరాలపై ఆరా తీశారు.

వీక్షకుల చరవాణులకు మాత్రమే అనుమతి: నౌకాదళ విన్యాసాల తిలకించేందుకు వచ్చే వీక్షకుల చరవాణులు మినహా ఇతర వస్తువులు తెచ్చేందుకు అనుమతి లేదని సీపీ శంఖబ్రతబాగ్చీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 19వ తేదీ వరకు జరిగే కార్యక్రమాలకు ప్రముఖులు రానున్నారు. ఈ సందర్భంగా ఆర్.కే.బీచ్ పార్కు హోటల్ నుంచి నేవల్ కోస్ట్‌బ్యాటరీ వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు.

సన్నాహక కవాతులో...

సోమవారం సాయంత్రం ఆర్‌కే బీచ్ రోడ్డులో నిర్వహించిన 'మిలన్' సన్నాహక ప్రదర్శనలు అలరించాయి. తూర్పు నావికాదళ ప్రధాన అధికారి వైస్ అడ్మిరల్ సంజయ్ భల్లా, తదితరులు వీక్షించారు. వివిధ దేశాల నేవీ ప్రతినిధులు, పలు పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన కవాతు ఆకట్టుకుంది(చిత్రాలు). - ఈనాడు, విశాఖపట్నం

పలు దేశాల నుంచి విశాఖ తీరానికి..

సింధియా, న్యూస్‌టుడే : భారత నౌకాదళం ప్రతిష్ఠాత్మకంగా జరుపుతున్న మూడు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు పలు విదేశీ నౌకలు దాదాపుగా సోమవారం చేరుకున్నాయి. పలు దేశాల నుంచి ఒక్కో యుద్ధనౌక రాగా.. మరి కొన్ని దేశాల నుంచి కనీసంగా రెండేసి నౌకలు వచ్చాయి. ఇప్పటికే ఐఎఫ్ఆర్ ప్రాంత దేశం నుంచి తొలిగా యుద్ధనౌకలు చేరుకున్న సంగతి తెలిసిందే. రాయల్ ఆస్ట్రేలియా నేవీకి చెందిన 'హెచ్ఎంఏఎస్ వర్రముంగా' ఇప్పటికే చేరుకుంది. ఈ నౌక నుంచి ఏకకాలంలో 30 క్షిపణులను శత్రు నౌకలపైకి వదిలే సత్తా ఉండటం విశేషం. అలాగే శ్రీలంక నౌకాదళానికి చెందిన ఎస్ఎల్ఎన్ఎస్ సాగర, సందని మిత్ర అనే నౌకలు కూడా విశాఖ తీరానికి చేరుకున్నాయి.

శ్రీలంక నేవీ నౌక ఎస్ఎల్ఎన్ఎస్ సాగర

రాయల్ ఆస్ట్రేలియన్ నౌక

ప్రతిభ చూపిన విద్యార్థులతో శ్రీచైతన్య ప్రతినిధులు

'జేఈఈ మెయిన్'లో శ్రీచైతన్య సత్తా

సీతంపేట, న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్-2026(సెషన్-1) ఫలితాల్లో శ్రీచైతన్య ఐఐటీ అకాడమీ ఉత్తరాంధ్ర విద్యార్థులు జాతీయ స్థాయిలో ఓపెన్ కేటగిరీలో అత్యుత్తమ ప్రతిభ సాధించినట్లు శ్రీచైతన్య ఐఐటీ అకాడమీ ఉత్తరాంధ్ర ఎగ్జిక్యూటివ్ ఏజీఎం కె.వి.రమణ, డీన్స్ ఎన్.రమణకుమార్, కె.బంగారుబాబు పేర్కొన్నారు. జాతీయ స్థాయిలో ఓపెన్ కేటగిరీలో పి.భార్గవనాయుడు 99.998, కె.హేమకార్ 99.998, ఎం.నాగసాయి 99.998 పర్సంటైల్ సాధించారు. ఈ సందర్భంగా అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

'తిరుమల' ప్రభంజనం

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్‌కు సంబంధించి సోమవారం వెలువడిన ఫలితాల్లో తగరపువలస జాతీయ రహదారిలోని తిరుమల విద్యా సంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ఆ సంస్థల ఛైర్మన్ తిరుమలరావు తెలిపారు. ఆర్.చరణ్‌తేజ 99.981 పర్సంటైల్, కె.లలితాదిత్య 99.94, వి.సందీప్ 99.85, ఎస్.గ్రీష్మ 99.82, కె.శ్రీవల్లి 99.82, పర్సంటైల్‌లో ఉత్తమ ర్యాంకులు సాధించారన్నారు. విజేతలను ఛైర్మన్, డైరెక్టర్లు అభినందించారు.

ఆర్.చరణ్‌తేజ కె.లలితాదిత్య

శశి విద్యార్థుల ప్రతిభ

నంగినపలస (తగరపువలస), న్యూస్‌టుడే: నంగినపలస శశి విద్యా సంస్థల విద్యార్థులు జేఈఈ మెయిన్ పరీక్షల్లో ప్రతిభ చూపారు. వి.భరత్ గోపాల స్వామి 99.95, శీలం శ్రీరామ్ భవదీప్ 99.83, వైట్ సాయిలక్ష్మి 99.71, బి.సాయివంశీ 99.52, జి.భరత్‌కుమార్ 99.39, కె.దయాశ్ నాయుడు 99.27, జి.చరణ్ 99.06 పర్సంటైల్ సాధించారు. వీరిని కళాశాల ఛైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, తదితరులు అభినందించారు.

వి.భరత్ గోపాల స్వామి ఎస్.శ్రీరామ్ భవదీప్

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం.

రిజిష్టర్డ్ పోస్ట్ ఎకనాలెడ్జిమెంట్‌తో సహా తేది : 12.02.2026

2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 (6) క్రింద 30 రోజులు అయిన తర్వాత అమ్మకాన్ని తెలుపుతూ ఋణగ్రహీతకు ఇవ్వబడిన ఉద్దేశిత అమ్మకం ప్రకటన.

వ.నెం.	ఋణగ్రహీతలు / హామీదారుల వివరాలు
1.	కొయ్యాన సాయికృష్ణ S/O అసిరి నాయుడు కొయ్యాన, డో.నెం.27-9-9/3, గురునాథరావు కాలనీ, శ్రీనగర్ పెట్రోల్ బంక్ దగ్గర, గాజువాక, విశాఖపట్నం, పిన్ : 530026.
2.	అసిరి నాయుడు కొయ్యాన, S/O కొయ్యాన అప్పలనాయుడు, డో.నెం.27-9-9/3, గురునాథరావు కాలనీ, గాజువాక, విశాఖపట్నం, పిన్ : 530026, ఫోన్ : 8367748986
3.	లక్ష్మణరావు రెల్ల, S/O నీలయ్య, డో.నెం. నెం 1-90ఎ, మెయిన్‌వీధి, కొండవలస గ్రామం, శ్రీకాకుళం, పిన్ 532190, ఫోన్ : 8367684050

సర్/మేడమ్,

విషయం : 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో చదువుకొనేలా 2002 సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం ద్వారా ఋణదాతకు బకాయి పడిన మొత్తాలను వసూలు చేయుటకు **కొయ్యాన సాయికృష్ణ** (ఋణగ్రహీత) గారికి చెందిన ఆస్తుల అమ్మకం గురించి నిర్దేశించిన అమ్మకం ప్రకటన.

సూచిక : ఋణ ఒప్పందం నెం. **SRKLMTF2205310001**

*****

1. మేము మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో **"శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"** గా పిలువబడేది), ఎన్.సి.ఎల్.టి, చెన్నై, తేది: 09-11-2022, సి.పి. నెం. 69-76 ఆఫ్ 2002 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తరువాత (30.11.2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం క్రింద తదనంతరం, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కింద కంపెనీల రిజిస్ట్రార్ ధృవీకరించిన **"పేరు మార్పుకు అనుగుణంగా ఇన్ కార్పొరేషన్ సర్టిఫికేట్"** ప్రకారం అమలులోకి వచ్చేలా మెస్సర్స్ శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ పేరు మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది. మా రిజిస్టర్డ్ కార్యాలయం శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఏ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్ 2), భవనం నెం.క్యూ2, ఆరం క్యూ పార్క్ జనరల్ 4/1, టి.టి.సి, థానే బేలాపూర్ రోడ్, ఘన్సోలి, నవీ ముంబై-400710, మరియు **బ్రాంచి ఆఫీస్: ఉమెన్స్ కాలేజి రోడ్, శ్రీకాకుళం- II** క్రింది నోటీసును జారీ చేస్తున్నారు.
2. సెక్యూర్డ్ ఋణదాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13(2) క్రింద తేది.**19-02-2025** న జారీ చేసిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న తేది. **18-11-2024** నాటికి బకాయి రూ.**41,20,622/-** (రూ. **నలుభై ఒక లక్ష ఇరవై వేల ఆరు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే**) తో పాటు ఇటీవల వడ్డీ /ఖర్చుల మొత్తాన్ని నిర్దేశించిన కాలపరిమితిలోగా మీరు చెల్లించవలెను. మీరు సదరు నోటీసులో నిర్దేశించిన కాలపరిమితిలోగా బకాయి మొత్తాన్ని చెల్లించనందున అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు 2002 సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలలోని రూల్ 8 చదువుకొనేలా చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ స్థిరాస్తులను తేది. **19-02-2025** న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకొనిరి. మరియు చట్టంలోని సెక్షన్ 14 క్రింద ఎగ్జిక్యూటివ్ సహకారంతో తేది. **08-01-2026** న భౌతిక స్వాధీనం కూడా చేసుకొనిరి.
3. సెక్యూర్డ్ ఆస్తి స్వాధీనం చేసుకున్నప్పటికీ, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారికి మీరు బకాయి మొత్తాన్ని చెల్లించలేదు. అందువల్ల దిగువ వివరించిన ఆస్తిని బహిరంగ ఈ-వేలం ద్వారా. ఈ నోటీసు ప్రచురించిన తేది, ఈ నోటీసు చేరిన తేదీ నుంచి గల 30 రోజుల తర్వాత, విడిగా ఈ-వేలం అమ్మకం నోటీసు ఇచ్చి అమ్మవల్సిన అవసరం ఏర్పడింది. ఈ-వేలం జరిగే తేదీ మరియు సమయంతో పాటు ఆస్తి రిజర్వు ధర మరియు ఈ-వేలం నిర్వహించనున్న సర్వీసు ఏర్పాటుదారుని వివరాలను విడిగా మీకు తెలుపబడును.
4. అందువల్ల అమ్మకం ప్రకటన ప్రచురణ తేది లోగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ భరించిన తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో పాటు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి ఉన్న బకాయి మొత్తాన్ని మీరు చెల్లించినచో, చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దేశించిన విధంగా ఆస్తి అమ్మకానికి తదుపరి చర్య చేపట్టబడదు మరియు మీ ఆస్తిని మీరు విడిపించుకోనవచ్చును.

నోటీసు తేదీ నుండి 30 (ముప్పై) రోజులలో పైన పేర్కొన్న చట్టబద్ధమైన వ్యవధిలోపు మీరు మొత్తం బకాయిలనుచెల్లించడంలో విఫలమైతే లేదా నిర్లక్ష్యం చేస్తే, పైన పేర్కొన్న ఋణసౌకర్యానికి సంబంధించి మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ చెల్లించాల్సిన బకాయిలను వసూలు చేయడానికి పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తిని కింద సంతకం చేసిన వ్యక్తికీ విక్రయించడం తప్ప వేరే మార్గం ఉండదని దయచేసి గమనించండి.

ఈ ఉద్దేశిత అమ్మకపు నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్),2002లోని రూల్ 8(6)కి అనుగుణంగా జారీ చేస్తున్నారు. మా ఆర్థిక సంస్థకు అందుబాటులో ఉన్న ఇతర హక్కులు మరియు పరిష్కారాలకు భంగం కలగకుండా ఈ నోటీసు మీకు జారీ చేయబడింది.

అనుబంధం-II
డాక్యుమెంట్ ప్రకారం గల స్థిరాస్తుల వివరణ

ఐటమ్ నెం.01: (డాక్యుమెంట్ నెం.704/2022 ప్రకారంగల ఉన్న ఆస్తి) :
శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస ఉపజిల్లా, ఆమదాలవలస మండలం, కె.మునగవలస గ్రామం పంచాయితీ మరియు మునగవలస రెవెన్యూ గ్రామ లెక్క దాఖలాలోగల సర్వే నెం.60/9, 10, 11 మరియు 15 పరిధిలోని మొత్తం విస్తీర్ణం : 3968.8 చ॥గ॥ల స్థలంలో తూర్పు నుండి పడమర వరకు 100 అడుగులు లేదా 30.5 చ.మీ.లు ఉత్తరం నుండి దక్షిణంనకు 26 అడుగులు లేదా 7.93 చ॥మీటర్లు మొత్తం విస్తీర్ణం 288.88 చ.గ. గజాలు లేదా 242.66 చ॥మీ॥ గల ఖాళీ స్థలం యొక్క మీటర్లు సరిహద్దులు : **తూర్పు:** కొయ్యాన సాయికృష్ణ గారు కొనుగోలు చేసిన ఆస్తి, **దక్షిణం:** లావేటి బాలకృష్ణ గారికి చెందిన ఖాళీ స్థలం, **పడమర:** అలికాం-బత్తిలి రోడ్డు, **ఉత్తరం:** కూసుమంచి తిరుపతిరావుకు చెందిన మెట్టు భూమి.

ఐటమ్ నెం.02: (డాక్యుమెంట్ నెం.703/2022 ప్రకారంగల ఉన్న ఆస్తి)
శ్రీకాకుళం జిల్లా, ఆమదాలవలస ఉపజిల్లా, ఆమదాలవలస మండలం, కె.మునగవలస గ్రామం పంచాయతీ మరియు మునగవలస రెవెన్యూ గ్రామ లెక్క దాఖలాలోగల సర్వే నెం.60/9, 10, 11 మరియు 15 పరిధిలోని మొత్తం విస్తీర్ణం : 3968.8 చ॥గ॥ల స్థలంలో 579.11చ॥ గ॥ స్థలంకు ఉత్తరం నుండి తూర్పుమీదుగా 100 అడుగులు లేదా 30.5 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం మధ్యలో 53 అడుగులు లేదా 16.16 మీ॥, ఉత్తరం నుండి దక్షిణం నకు మధ్యలో 51.3 అడుగులు లేదా 15.64 మీ॥, ఉత్తరం నుండి దక్షిణంనకు పడమరమీదుగా 51 అడుగులు లేదా 15.60 మీ॥ కొలతలు గల ఆస్థికి సరిహద్దులు : **తూర్పు:** అమ్మినవారి మిగిలిన స్థలం, **దక్షిణం:** కొయ్యాన సాయిక్రిష్ణగారికి చెందిన స్థలం, **పడమర:** కొయ్యాన సాయిక్రిష్ణ గారికి చెందిన కొంత ఆస్థి మరియు లావేటి బాలకృష్ణగారికి చెందిన కొంత ఆస్థి, **ఉత్తరం:** కూసుమంచి తిరుపతిరావుకు చెందిన మెట్టు భూమి.

స్థలం : శ్రీకాకుళం. తేది : 12.02.2026 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

శాప్ క్రీడా పోటీల గోడపత్రిక ఆవిష్కరణ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(శాప్) ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో చదరంగం, స్కేటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఆయా పోటీలకు సంబంధించిన 'శాప్ లీగ్' గోడపత్రికను సోమవారం కలెక్టర్ శాప్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈనెల 17న ఉదయం 9 గంటల నుంచి గోపాలపట్నంలోని డీఎస్ఏ ఇండోర్ స్టేడియంలో అండర్-13, 15, 17, 19 చెస్ పోటీలు నిర్వహించనున్నారు. ఇందులో ఎంపికైన వారికి ఈనెల 21, 22 తేదీల్లో తిరుపతిలో రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతారు. ఈనెల 24న ఉదయం 7 గంటల నుంచి మారికవలసలో స్కేటింగ్ పోటీలు నిర్వహిస్తారు. 18 ఏళ్ల లోపు బాలురు, బాలికలు అర్హులు. జిల్లాస్థాయి ప్రతిభ చూపిన వారిని ఈనెల 28 నుంచి మార్చి 1 వరకు విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి స్కేటింగ్ పోటీలకు పంపుతారు. కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి జూన్ గాల్లియోట్, ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు, జిల్లా ఒలింపిక్ సంఘ కార్యదర్శి కె.సూర్యనారాయణ, జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి మణికంఠ, ఇతర ప్రతినిధులు నాగేశ్వరరావు, ఎన్.ఉష తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికను విడుదల చేస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, శాప్ అధికారులు

సీఎండీ దృష్టికి విద్యుత్తు సమస్యలు

సీతంపేట, న్యూస్‌టుడే: విద్యుత్ వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారం కోసం ఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'డయల్ యువర్ సీఎండీ' కార్యక్రమానికి 45 ఫిర్యాదులు వచ్చినట్లు సంస్థ సీఎండీ ఇమ్మడి పృథ్వీతేజ్ తెలిపారు. వినియోగదారులు నేరుగా తమ సమస్యలను సీఎండీ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ విద్యుత్ శాఖ టోల్‌ఫ్రీ నెంబరు 1912కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నెంబరు 9493681912లో ఫిర్యాదులు చేసి తమ సమస్యలు పరిష్కరించుకోవచ్చునని పేర్కొన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ మంజూరు, సరఫరాలో హెచ్చుతగ్గులను పలువురు వివరించారు.

వినతులు స్వీకరిస్తున్న సీఎండీ పృథ్వీతేజ్

విశాఖలో రెండు రోజులపాటు టీసీసీఎల్

కార్పొరేషన్, న్యూస్‌టుడే: విశాఖ నగరంలో సినీ, టీవీ నటులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి తెలుగు సెలబ్రిటీ క్రికెట్ లీగ్(టీసీసీఎల్) నిర్వహించనున్నట్లు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం నగరంలోని ఓ హోటల్‌లో దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌తో కలిసి టీసీసీఎల్ ప్రచారపత్రాన్ని ఆవిష్కరించారు. గంటా మాట్లాడుతూ సినీ నటులు శ్రీకాంత్, తరుణ్ కెప్టెన్లుగా రెండు సినీ, టీవీ కళాకారుల జట్లు పాల్గొంటాయన్నారు. ఈనెల 28, మార్చి 1న పీఎంపాలెం అంతర్జాతీయ మైదానంలో మ్యాచ్‌లు జరుగుతాయన్నారు. టీసీసీఎల్ ద్వారా సమకూరే ఆదాయాన్ని సేవా కార్యక్రమాలకు ఉపయోగిస్తామన్నారు. మ్యాచ్‌లను ఉచితంగా వీక్షించేలా పాసులు జారీ చేస్తామన్నారు. నిర్వాహకులు రాంబాబు, కాశీ, వ్యాపారవేత్తలు కంకటాల మల్లిక్, పైడా సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

వీర్ ప్రచారపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు గంటా శ్రీనివాసరావు, వంశీకృష్ణ శ్రీనివాస్ తదితరులు

మార్చి 8న 'పింక్ సఖీ చీర' నడక

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: క్యాన్సర్‌పై అవగాహన కల్పించేందుకు రోహిత్ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో మార్చి 8న బీచ్‌రోడ్డులో 'పింక్ సఖీ చీర' పేరిట నడక కార్యక్రమం చేపడుతున్నట్లు సంస్థ నిర్వాహకులు గుర్మీత్ కోచ్ తెలిపారు. సోమవారం బీచ్‌రోడ్డులోని ఓ హోటల్‌లో కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. విశాఖపోర్టు ట్రస్టు వైస్ ఛైర్మన్ రోషిణి అపరంజి కొరాటి, ఆక్సిజన్ విద్యాసంస్థల డైరెక్టర్ ఎ.పి. రవీంద్ర పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రముఖ నటి, సామాజిక కార్యకర్త గౌతమి వాక్‌లో పాల్గొంటారన్నారు. రాష్ట్ర ప్రభుత్వ క్యాన్సర్ సలహా కమిటీ సభ్యురాలు డాక్టర్ కె.శిల్ప, ప్రముఖ వైద్యులు డాక్టర్ వి.మురళీకృష్ణ, డాక్టర్ సుమన్‌దాస్ పాల్గొన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న రోషిణి అపరంజి, తదితరులు

పాపికొండలు అడవుల్లోకి పెద్దపులి!

ఎండాడ, న్యూస్‌టుడే : తూర్పుగోదావరి జిల్లాలో పట్టుబడిన పెద్ద పులికి విశాఖ జంతు సంరక్షణ కేంద్రంలో చికిత్స అందించిన తర్వాత పాపికొండలు అడవుల్లో విడిచిపెట్టారు. బోనులో ఉంచిన పులిని విశాఖ నుంచి రోడ్డు మార్గం గుండా తరలించారు. రెండు రోజుల కిందటే దాన్ని తరలించగా ఆలస్యంగా తెలిసింది. పులి కదలికలను గమనించేందుకు రేడియో కాలర్ ఏర్పాటు చేశారు. ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల వైద్యుల పర్యవేక్షణలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాక ఆరోగ్యంగా ఉన్నట్లు తేలడంతో అటవీశాఖ అధికారులు ఇక్కడి నుంచి తరలించే ఏర్పాట్లు చేశారు. తరలింపు విషయాన్ని జూ అధికారులు రహస్యంగా ఉంచడంపై విమర్శలు వస్తున్నాయి. కొద్ది రోజుల పాటు తూర్పుగోదావరి జిల్లా ప్రజలను కంటిమీద కునుకు లేకుండా చేసిన పులిని ఈ నెల 6న రాయవరం మండలం కూర్మాపురంలో పట్టుకున్నారు.

'యుద్ధనౌకల సమీక్ష'పై సమాలోచనలు

సింధియా, న్యూస్‌టుడే: తూర్పు నావికాదళం పరిధిలో భారత నేవీ చేపడుతున్న మిలన్, ఐఎఫ్ఆర్, నేవీ సింపోజియం లను విజయవంతంగా జరిపేలా ఇండియన్ నేవీ అధికారులు విదేశీ నౌకాదళ అధికారులతో సమాలోచనలు జరుపుతున్నారు. విశాఖ చేరుకున్న 20 నౌకల వరకు నేవల్ బేస్ జెట్టీలకు చేరుకోగా.. మరికొన్ని విదేశీ నౌకలను సముద్ర మధ్య భాగంలోనే లంగరువేయించి ఉంచారు. 19, 20 తేదీల్లో హార్బర్ ఫేజ్, 21 నుంచి 25వ తేదీ వరకు సీ ఫేజ్‌లో నౌకా విన్యాసాలను సజావుగా జరిగేలా కార్యాచరణ రూపొందించే పనిలో నావికా సిబ్బంది నిమగ్నమయ్యారు.

చర్చిస్తున్న ఇండియన్ నేవీ, విదేశీ నేవీ అధికారులు

షీలానగర్ పెట్రోల్ బంకులో ఇంజిన్ ఆయిల్ డబ్బాలతో తీర్చిదిద్దిన శివలింగ ఆకారం. - న్యూస్‌టుడే, అక్కిరెడ్డిపాలెం

'మిలన్'వేళ.. సరికొత్త కళ

ఆకట్టుకునేలా వీఎంఆర్‌డీఏ సందర్శనీయ ప్రాంతాలు

ఈనాడు, విశాఖపట్నం: విశాఖ తీరంలో 'మిలన్' జరగనున్న నేపథ్యంలో విశాఖ మహానగరాభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) ఆధ్వర్యంలోని సందర్శనీయ ప్రదేశాలు కొత్త రూపు సంతరించుకున్నాయి. పలు దేశాల నౌకాదళ సిబ్బంది వీఎంఆర్‌డీఏ మ్యూజియంలు, ఇతర ప్రాంతాలను సందర్శించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. వాటిని ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. కైలాసగిరితో పాటు బీచ్ రోడ్డులోని కురుసురా జలాంతర్గామి, టీయూ-142 యుద్ధ విమానం, సీహారియర్ మ్యూజియం, యుద్ధ హెలికాఫ్టర్ వద్ద పనులు మెరుగుపరిచారు. ఉద్యానవనాలు మరింత సుందరీకరించారు. సోమవారం ఆయా ప్రదేశాల్లో జరుగుతున్న పనులను ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, కమిషనర్ తేజ్‌భరత్ పరిశీలించారు. కైలాసగిరిపైకి ఐరన్‌కు చెందిన నౌకాదళ సభ్యులు రాగా...వారికి ఆత్మీయ సత్కారం. అక్కడి గాజు వంతెన, శివపార్వతుల విగ్రహాలను చూపించారు.

కైలాసగిరి గాజు వంతెనపై ఇటలీ నౌకాదళం సభ్యులతో వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, కమిషనర్ తేజ్‌భరత్

కైలాసగిరి సందర్శనకు వచ్చిన విదేశీయులు

ఐఎఫ్ఆర్‌కు 150 ఆర్టీసీ సర్వీసులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: ప్రయాణికులతో ఆర్టీసీ సిబ్బంది మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆర్ఎం అప్పలనాయుడు సూచించారు. సోమవారం ఆయన ద్వారకా బస్‌స్టాండులో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుకాణాల్లో ధరలు పెంచి ఆహార పదార్థాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మంగళవారం నుంచి ఐఎఫ్ఆర్, మిలన్ జరగనున్న నేపథ్యంలో నగర ప్రజల సౌకర్యార్థం ఆర్కే బీచ్, పార్కు హోటల్ వరకు 150 ఆర్టీసీ సర్వీసులు నడుపుతామన్నారు. ఆర్కే బీచ్‌లో సాయంత్రం వేళ వాహనాల నిలుపుదలపై నిషేధం ఉండటంతో కలెక్టరేట్ వరకు మాత్రమే బస్సులు వెళాయని పేర్కొన్నారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Tata Harrier EV Empowered 75(Topend) 16.5 K Driven, 2025 Model Car for Sale. Call: 8008630999, 7989879528.

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

శ్రీవల్లి గోల్డ్ లోన్స్ బ్యాంకు/ ప్రైవేట్ తనఖాలో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ ధరకు కొనబడును, అధిక రుణం ఇప్పించబడును. ✆ 9908545224.

FINANCIAL SERVICES

Govt. ఉద్యోగస్తులకు, రిటైర్డ్ పెన్షనర్లకు EMI వాయిదా పద్ధతిలో పర్సనల్ ఫైనాన్స్, అన్నితరగతుల వారికి స్థిరాస్తులపై ఫైనాన్స్ ఇవ్వబడును. Cell: 73862 01191.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుట, జాయింట్‌పెయిన్స్‌కు విశాఖపట్నం: హోటల్ దాక్షాయణి, రైల్వేస్టేషన్ రోడ్, చావులమదుం జంక్షన్, ప్రతీనెల 5,19 తేదీల్లో మందులు

PILES

పైల్స్, భగందరం, ఫిషర్ స్పెషలిస్ట్ : Dr. Prem Kumar, Mrs. Deepti వైజాగ్ : సింగ్ హోటల్ జంక్షన్, జడ్జికోర్ట్ దగ్గర & గాజువాక శ్రీహరిపురం చర్చ్ డౌన్. ✆ 8309200608, 9866070593.

REAL ESTATE

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

TAGARAPUVALASA

Ready To Constrction 267 sq.yds VUDA plot, Rainbow estate layout @ tirumla schol, Talavalsa. Buyers only. ✆ 9704910838.

LEASE/ RENT

GENERAL

NAD Kotha Road Rent/ Lease 3&4th Floor for Corporate Offices/ Clinics Above SBI 1750Sft Each ✆ 9985374007, 7989886046.

JOBS

JOB OPPORTUNITY. A well reputed company is looking for Sr. MANAGERS/ MANAGERS (M/F), Preferably Rtd./VRS/ Homemakers above 30Y, can earn 80K & above. ✆ 8008922769/ 9347777899.

Wanted Faculty Computers Geography Maths Reasoning Arithmetic English Vinex Degree College, VSP. Ph: 9848053431

Programmes Coordinator required at FAPCCI. Graduation and 1-2 yrs. exp. send Resume: info@fapcci.in or Whatsapp: 9391422821.

Wanted హెల్పర్స్ : వర్కుషాప్‌లో పనిచేయుటకు కార్పెంటర్స్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ హెల్పర్స్ కావలెను. చదువుతో ప్రమేయం లేదు @మద్దిలపాలెం. ✆ 8886655592/ 8886655538.

షీలానగర్ ఫంక్షన్ హాల్లో పనిచేయుటకు Watchman (భార్య, భర్తలు) Receptionist (M)& రూమ్‌బాయ్స్ వెంటనే కావలెను. వీరికి వసతి సౌకర్యం కల్పించబడును. ✆ 9848191882.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

వ్యక్తి అనుమానాస్పద మృతి

చక్రధరరావు (పాతచిత్రం)

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : ఇంట్లో ఒంటరిగా ఉంటున్న వ్యక్తి అనుమానాస్పదంగా మృతిచెందిన సంఘటన దువ్వాడ పోలీసుస్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలివి. తూర్పుగోదావరి జిల్లా రంగంపేటకు చెందిన పసల చక్రధరరావు (44) కూర్మన్నపాలెం రేడియోస్టేషన్ ఎదురుగా ఉన్న గౌరీనగర్‌లోని జ్ఞానసాయి అపార్టుమెంటులో నివాసముంటున్నారు. ఫార్మాలో అనుభవం ఉండడంతో జీటెక్ ఫార్మా సొల్యూషన్స్ కంపెనీ స్థాపించారు. 14 ఏళ్ల క్రితం వివాహమైనా కలహాల కారణంగా భార్యతో విడిపోయి ఒంటరిగా ఉంటున్నారు. గత మూడు రోజులుగా ఇంటి తలుపులు తెరవకపోవడంతో పాటు ఇంటిలోంచి దుర్వాసన వస్తుండటంతో స్థానికులు ఇచ్చిన సమాచారంతో సోమవారం దువ్వాడ పోలీసులు అపార్టుమెంటుకు వెళ్లి తలుపులు విరగ్గొట్టి చూశారు. చక్రధరరావు మంచంపై నుంచి కిందపడి ఉన్నారు. మృతదేహం కుళ్లిపోయిన స్థితిలో ఉంది. అనారోగ్యం వేధిస్తుండడంతో చికిత్స తీసుకుంటున్నట్లు తెలిసింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. మృతుని తండ్రి విష్ణుమూర్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మల్లేశ్వరరావు తెలిపారు.

దేశ ఆర్థిక పరిపుష్టిలో కస్టమ్స్ పాత్ర కీలకం

సింధియా, న్యూస్‌టుడే : దేశ ఆర్థిక పరిపుష్టికి కస్టమ్స్ వ్యవస్థ పాత్ర ఎంతో కీలకమని నగర సీపీ శంఖబ్రత బాగ్చీ అన్నారు. సోమవారం రాత్రి సాగరమాల కన్వెన్షన్ హాలులో జరిగిన అంతర్జాతీయ కస్టమ్స్ దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జాతి నిర్మాణాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడంలో కస్టమ్స్ విధులు ఎంతో అవసరమైనవిగా పేర్కొన్నారు. ప్రిన్సిపల్ కస్టమ్స్ కమిషనర్ ఎన్.శ్రీధర్ మాట్లాడుతూ.. కస్టమ్స్ రెవెన్యూ రాబడి 2024-25కు రూ.13,207.85 కోట్లు, 2025-26కు (జనవరి నాటికి) రూ.12,891.42 వచ్చిందన్నారు. ఇది లక్ష్యం కంటే 7.8% పెరుగుదల అన్నారు. అనంతరం కస్టమ్స్ పురస్కారాలను సీపీ అందజేశారు. పోర్టు డిప్యూటీ ఛైర్‌పర్సన్ రోషిణి అపరంజి కొరాటి, కస్టమ్స్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సీపీ శంఖబ్రత బాగ్చీ నుంచి పురస్కారం అందుకున్న కస్టమ్స్ ప్రిన్సిపల్ కమిషనర్ ఎన్.శ్రీధర్

హెచ్చరిక లేఖలు జారీపై అభ్యంతరం

ఉక్కునగరం(స్టీల్ సెక్టారు-3) న్యూస్‌టుడే : ఇటీవల జరిగిన సార్వత్రిక సమ్మెలో పాల్గొన్న విశాఖ ఉక్కు ఉద్యోగులకు యాజమాన్యం హెచ్చరిక లేఖలు జారీచేయడం చట్టప్రకారం చెల్లదని కార్మిక సంఘాల నాయకులు డి.ఆదినారాయణ(ఏఐటీయూసీ), పి.వి.రమణమూర్తి (ఇంటక్), జె.అయోధ్యరామ్(సిటూ) తెలిపారు. స్థానిక లేబర్ కమిషనర్ వద్ద యాజమాన్యం, కార్మిక సంఘాల మధ్య జరిగిన చర్చల్లో సైతం పరిష్కారాలు లభించని కారణంగానే సమ్మె చేయాల్సి వచ్చిందన్నారు. వ్యక్తిగతంగా ఉద్యోగులకు హెచ్చరిక లేఖలు ఇచ్చే అధికారం ఏమాత్రం లేదన్నారు. ఇదే విషయమై లేబర్ విభాగంలో కూడా ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	115	110
లైవ్	142	130
డ్రెస్డ్	206	230
స్కిన్‌లెస్	234	240

ప్రకటన

మా క్లయింటు ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, పటమటలంక, కృష్ణవేణి స్కూలు వెనుక, రామప్ప నగర్, శ్రీ సూర్య పార్క్ వ్యూ, ప్లాటు నెం. 304రు, డోరు నెం. 64-8-10/2రు కాపురస్తులు బొయినేని సుబ్బారావు గారి కుమారుడు. బొయినేని సత్యనారాయణ గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియచేయునది ఏమనగా..

విశాఖ జిల్లా, విశాఖపట్నం, సీతమ్మధార, డాక్టర్స్ కాలనీ, ప్లాటు నెం. 51రు, ప్రస్తుత నివాసం: ప్లాటు నెం.ఎ1004, అపర్ణ లక్సోర్ పార్క్, మాసీద్ బండ, కొండాపూర్, హైదరాబాద్-500 084 కాపురస్తులు కంజుల వెంకట సుబ్బారెడ్డి గారి కుమారుడు కంజుల ఉదయ్ కిరణ్ గారు ది. 23-05-2007వ తేదీన విజయవాడ, గవర్నర్‌పేట వాస్తవ్యులు వీరమాచనేని సరోజిని వగైరాల నుండి క్రయం పొంది శ్రీ గన్నవరం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో దస్తావేజు నెం.3605/2007రు రిజిస్టరు కాబడిన స్థిరాస్తి విక్రయ దస్తావేజు ద్వారా సంక్రమించిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని విక్రయించుటకు నిశ్చయించుకుని సదరు ఆస్తిపై తనకు మాత్రమే సర్వ సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములన్నియూ, వేరెవ్వరికీ ఏవిధమైన హక్కులు లేవని మా క్లయింటుకు తెలియచేసినందున మా క్లయింటు షెడ్యూలు దాఖలు ఆస్తిని కొనుగోలు చేయుటకు నిశ్చయించుకుని కంజుల ఉదయ్ కిరణ్ గారికి ది. 13.02.2026వ తేదీన కొంత సొమ్మును బయానాగా చెల్లించి ఒక స్థిరాస్తి విక్రయ ఇకరారు చేసుకునియున్నారు. కావున షెడ్యూలు దాఖలా ఆస్తి విక్రయమును గురించి ఎవ్వరికైననూ ఎటువంటి అభ్యంతరములుగాని, ఆక్షేపణలు, క్లయిములు, జప్తులు, కోర్టు బకాయిలు ఏమైననూ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 15 రోజులలోగా దిగువ అడ్రస్సుకు వ్రాతపూర్వకముగా తెలియచేయవలసినదిగా కోరడమైనది. గడువు లోపల ఏవిధమైన అభ్యంతరములు గాని, ఆక్షేపణలుగాని రాని యెడల మా క్లయింటు సదరు ఆస్తి నిర్వివాదమైన ఆస్తి అని భావించి సక్రమమైన క్రయ దస్తావేజు వ్రాయించుకుని రిజిష్టరు చేయించుకుందురు. తదుపరి వచ్చు క్లయిములు మా క్లయింట్లను ఏవిధముగానూ బైండు చేయజాలవని యావన్మందికీ ఇందుమూలముగా తెలియచేయడమైనది.

షెడ్యూలు: కృష్ణా జిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రారు వారి ఋలాకా, గన్నవరం మండలం, అల్లాపురం గ్రామ సంచాయితీ ఏరియాలోని, అల్లవరం గ్రామ రీ సర్వే నెం 69, సబ్ డివిజన్ దాఖలా రీ. సర్వే నెం. 69/2రు దాఖలా, విజయవాడ, గుంటూరు, తెనాలి-మంగళగిరి పట్టణాభివృద్ధి సంస్థ వారి వలన ఆర్.సి.పి. 2-871/2006 రుగా దాఖలు చేయగా వారి వలన యల్.పి.నెం. 20/2006రు, విభాజ్య యల్.పి.నెం. 51/2006రుగా అప్రూవల్ కాబడిన ప్లాను దాఖలా భార్గవి నగర్ ప్లాటు నెం.109రు దాఖలా చ.గ. 244.44ల నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** లే-అవుట్ దాఖలా అ. 40.0లు వెడల్పుగల రోడ్డు అ.40.0లు, **దక్షిణం:** ప్లాటు నెం.108రు దాఖలా బాలినేని పూర్ణచంద్రారెడ్డి గారి ఆస్తి అ.55.0లు, **పడమర:** ప్లాటు నెం.88రు దాఖలా రాజులపాటి శ్రీనివాసరావు గారి ఆస్తి అ.40.0లు, **ఉత్తరం:** ప్లాటు నెం.110రు దాఖలా నల్లి ఇందుశ్రీ గారి ఆస్తి అ.55.0లు. ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ. 244.44లు లేక చ.మీ. 204.38-30లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము, సదరు స్థలముపై యావత్తు ఈజ్‌మెంట్ హక్కులతో సహా.

ఇట్లు: **ముప్పి శ్రీకాంత్,** అడ్వకేట్
డోరు నెం. 24-15-47, డి మార్ట్ స్టోర్ దగ్గర, అర్జునవారి వీధి, బావాజీపేట, 2వ లైను, విజయవాడ- 3
తేది: 16-02-2026 ఫోన్ నెం. 9533830605

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ స్క్రీన్-1: **ఫంకీ**
స్క్రీన్-2: **మన శంకర వరప్రసాద్ గారు**

నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ

సింధియా, న్యూస్‌టుడే : సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ ఇన్ మారిటైం అండ్ షిప్‌బిల్డింగ్(సెమ్స్)లో ఎల్అండ్‌టీ సహకారంతో నిరుద్యోగ యువతకు స్టైఫండ్ చెల్లిస్తూ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సీవోవో కమాండర్ (ఆర్) గోపీకృష్ణ శివ్వం తెలిపారు. జీవీఎంసీ పరిధిలో 26 ఏళ్లలోపు వయసున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. గ్రామీణులకు వసతి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9948183865, 9948666052 ద్వారా సంప్రదించాలన్నారు.

పెందుర్తి

నైపుణ్య, వ్యవస్థాపక అభివృద్ధిపై శిక్షణ

నరవ (వేపగుంట), న్యూస్‌టుడే: నరవ విశాఖ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగు కళాశాల ప్రాంగణంలో యువకులకు నైపుణ్య, వ్యవస్థాపక అభివృద్ధిపై 20రోజుల శిక్షణ కార్యక్రమం సోమవారం ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో చేపట్టే 'ర్యాంప్' పథకం కింద విజయనగరంలోని జేఎన్‌టీయూ గురజాడ యాజమాన్యంతో కలిసి దీన్ని చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం మార్చి 11వ తేదీ వరకు జరగనుందని కళాశాల యాజమాన్యం తెలిపింది. శిక్షణ అనంతరం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం ఈ కార్యక్రమం ఉద్దేశమని వివరించారు. ప్రిన్సిపల్ ప్రదీప్‌వర్మ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ మండలం ఊటగెడ్డ సమీప కల్వర్టును ఇటీవల ఓ లారీ ఢీకొనడంతో రక్షణ గోడలు దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. -నాగేశ్వరరావు, పరవాడ. ✓: వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. -లలిత, ఏఈ, ఆర్అండ్‌బి

?: సబ్బవరం కేజీబీవీ వద్ద వ్యర్థాలు పేరుకుపోయాయి. -పి.వెంకటేశ్, సబ్బవరం. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి

?: సబ్బవరం సాయినగర్ కాలనీ నుంచి వచ్చే వాడుక నీరు సబ్బవరం వ్యాపార దుకాణాల ముందు తిష్ఠ వేస్తోంది. -కె.నర్సింహులు, సబ్బవరం. ✓: ఈ సమస్యపై పంచాయతీ సమావేశంలో చర్చించి కాలువ నిర్మాణానికి తగిన చర్యలు చేపడతాం. -డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: 94వవార్డు పరిధి బాలాజీగార్డెన్స్ సమీప కాలువలు శుభ్రతకు నోచుకోక దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నాం. -పద్మావతి, రమణమ్మ, స్థానికులు ✓: కాలువలను శుభ్రం చేయించి సమస్య పరిష్కరిస్తాం. -ప్రసాదరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఎంతటి వాహనమైనా.. అక్కడ ఆగి వెళ్లాల్సిందే..!

పాత పెందుర్తి వద్ద ప్రమాదకరంగా వేగ నియంత్రికలు

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 95వ వార్డు పాత పెందుర్తి వద్ద అశాస్త్రీయంగా ఏర్పాటు చేసిన వేగ నియంత్రికలు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని స్థానికులు, వాహన చోదకులు వాపోతున్నారు. ఈ ప్రాంతంలో శివాలయం, జెడ్పీ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. గతంలో ఓ బాలిక రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందింది. ఆ సమయంలో స్థానికుల డిమాండ్ మేరకు అధికారులు.. ఇతర ప్రాంతాల్లో ఎక్కడా లేని విధంగా ఇక్కడ దగ్గర, దగ్గరగా

ప్రమాదకరంగా మారిన వేగ నియంత్రికలు

మూడు చోట్ల వేగ నియంత్రికలు ఏర్పాటు చేశారు. వాటిలో రెండు చోట్ల వరుసగా మూడేసి చొప్పున వేశారు. పాఠశాల గేటుకు ముందు నుంచి శివాలయం దాటేలోగా సుమారు పది మీటర్ల దూరంలోనే ఇవన్నీ ఉన్నాయి. వీటి నిర్మాణంలో ఎలాంటి శాస్త్రీయత పాటించకపోవడంతో ప్రాణాంతకంగా మారాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ★ ఈ నియంత్రికలను దాటాలంటే వాహనాలు పూర్తిగా ఆగి వెళ్లాల్సి వస్తోంది. ★ ప్రమాదకరమైన వేగ నియంత్రికలను తప్పించుకునేందుకు వాహన చోదకులు రోడ్డు అంచు దాటి ముందుకు సాగుతున్నారు. భారీ వాహనాలు సైతం ఇలాగే చేయాల్సి వస్తోంది. అనుకోని ప్రమాదం జరిగితే భారీ వాహనాల కింద పడి ద్విచక్ర వాహన చోదకులు, పాదచారులు

★ వెన్ను నొప్పి, ఇతర అనారోగ్య సమస్యలున్న వారు వీటి మీదుగా వెళ్లాలంటే భయపడుతున్నారు. తరచూ రాకపోకలు సాగించే వారు వెన్ను, మెడ నొప్పికి గురవుతున్నారు.

వరుస వేగ నియంత్రికలను తప్పించుకునేందుకు రోడ్డు అంచు దాటి వెళ్తున్న భారీ వాహనం

ప్రాణాలు కోల్పోయే ప్రమాదం లేకపోలేదు. ★ అసలే గోతులమయంగా ఉండే ఈ ప్రాంతంలో వేగ నియంత్రికలను సరి చేయకుంటే భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని పలువురు వాహన చోదకులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ★ ఈ క్రమంలో సంబంధిత అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇతర ప్రాంతాల్లో మాదిరిగా వాహన చోదకులకు ఇబ్బంది లేని రీతిలో ఇక్కడ వేగ నియంత్రికలు, సూచికలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు.

★ ఈ వేగ నియంత్రికల వద్ద సూచిక బోర్డులు, స్పష్టంగా కనిపించేలా రంగులు వేయలేదు. రాత్రివేళ అలవాటు లేని వారు ఇక్కడ తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు.

వేపగుంట-పినగాడి రోడ్డు పనుల వేగవంతానికి చర్యలు

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట-పినగాడి రహదారి పనులు మరో నాలుగు నెలల్లో పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. సంబంధిత రహదారి పనులను సోమవారం ఆయన పరిశీలించారు. లక్ష్మీపురంలో ఓ చర్చికి సంబంధించి తొలగించాల్సిన స్థలం విషయంలో చర్చి నిర్వాహకులు కోరిన మేరకు ప్రత్యామ్నాయ స్థలాన్ని వెంటనే చూపించాలని తహసీల్దారును ఆదేశించారు. మరోచోట ఆలయ స్థలాలు అడ్డంగా ఉండడంతో వాటికి సంబంధించిన సమస్యను కూడా పరిష్కరించాలని సూచించారు. కమిషనర్ కేతన్ గార్గ్, జోనల్ కమిషనర్ శంకరరావు, కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, కూటమి నాయకులు గొర్లె రామునాయుడు, కూటమి కార్యకర్తలు, వీఎంఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు.

లక్ష్మీపురం వద్ద పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు, అధికారులు

అసకపల్లి-లంకెలపాలెం రహదారి పరిశీలన

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అసకపల్లి-పైడివాడ అగ్రహారం రోడ్డు పనులను కూడా ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు సోమవారం పరిశీలించారు. ప్రస్తుతం అసకపల్లి నుంచి పైడివాడ అగ్రహారం వరకు రూ.2.5 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు. అక్కడి నుంచి పెదముషిడివాడ వరకు నిర్మించడానికి మరో రూ.2.5 కోట్లతో ప్రతిపాదనలు పంపించామన్నారు. పెదముషిడివాడ నుంచి లంకెలపాలెం వరకు ఎన్టీపీసీ సీఎస్ఆర్ నిధులతో వీలైనంత త్వరగా రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పైడివాడ అగ్రహారంలోని కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. అక్కిరెడ్డి రామలక్ష్మి, దుర్గినాయుడు తదితరులు పాల్గొన్నారు.

మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం

సబ్బవరం మండల ప్రధాన కేంద్రంలో ఎన్నో ఏళ్లుగా వెంటాడుతున్న మురుగు సమస్యను పరిష్కరించనున్నట్లు ఎమ్మెల్యే పంచకర్ల అన్నారు. ఈ మేరకు క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పరిశీలించారు. ఆక్రమణల వల్ల ఈ సమస్య వెంటాడుతున్నందున సంబంధిత అధికారులు వాటిని తొలగించేందుకు తగిన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం అసకపల్లి-లంకెలపాలెం రహదారి పనులను పరిశీలించారు. సబ్బవరం తహసీల్దార్ బి.చిన్నికృష్ణ, ఆర్అండ్‌బీ ఈఈ ప్రభు, ఏఈ బాలరాజు, జాతీయ హైవే అధికారి రిచర్డ్, కూటమి నాయకులు ఇందల వెంకటరమణ, బలిరెడ్డి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నాయుడుతోటలో చలివేంద్రం ప్రారంభం

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: వేసవి సమీపించక ముందే ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో నాయుడుతోటలోని భవన నిర్మాణ సామగ్రి సరఫరా చేసే సంఘం సభ్యులు సోమవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నాయుడుతోట-మేహాద్రి రిజర్వాయరుకు వెళ్లే మార్గంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో తవిటినాయుడు, సూరిబాబు, లారీల యజమానులు పాల్గొన్నారు.

ఆత్మజ్ఞానంతో ఆనందజీవనం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఆత్మజ్ఞానం కలిగినప్పుడే ఉన్నతంగా జీవించవచ్చని ప్రముఖ హిమాలయ గురు జగదీశ్ గిరి మహరాజ్ అన్నారు. స్వతంత్రనగర్‌లోని వినాయక పిరమిడ్ ధ్యాన కేంద్రంలో సోమవారం ఆత్మ జ్ఞాన సందేశ వేడుక ఘనంగా నిర్వహించారు. నిత్యం ధ్యానం, యోగ పద్ధతులను పాటిస్తే మానసిక వికాసం సాధ్యమవుతుందన్నారు. పిరమిడ్ ధ్యానకేంద్రం ఇన్‌ఛార్జి జయలక్ష్మి, హిమాలయ అవధూత సరస్వతి, రోజా, సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలానికి చెందిన భర్ణికాన సాయినాథరావు అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా రెండోసారి ఎన్నికయ్యారు. ఈమేరకు సోమవారం దేవీపురంలో ఆయనను పెందుర్తి నియోజకవర్గంలోని యాదవ సంఘ సభ్యులు ఘనంగా సత్కరించారు. రాంబాబు, కనకరాజు, తాతారావు, శ్రీనివాసరావు, వెంకటరమణ, కృష్ణ, అప్పలరాజు, నర్సింగరావు తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

కాలుష్యం నివారణకు చర్యలు చేపట్టరూ..

పరవాడ, న్యూస్‌టుడే: లంకెలపాలెం ప్రాంతంలోని కాలుష్య సమస్యను పరిష్కరించాలని 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు పీసీబీ ఈఈ ముకుందరావును సోమవారం గ్రామపెద్దలతో కలిసి సమస్య వివరించారు. బొగ్గు, బూడిదలారీలు, ఫార్మా, లంకెలపాలెం ఇండస్ట్రియల్ పార్కులోని కంపెనీల నుంచి విడుదలయ్యే కాలుష్యంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈఈ మాట్లాడుతూ లంకెలపాలెంలో త్వరలో ఎయిర్ క్వాలిటీ మానిటరీ స్టేషన్, ఫార్మాసిటీలో కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం ఏర్పాటు చేస్తామని అన్నారు. కంపెనీల్లో తనిఖీలు కూడా చేపట్టి కాలుష్య నియంత్రణకు చర్యలు చేపడతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎర్రా కోటేశ్వరరావు, దాసరి రామారావు, తురసాల శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, మూర్తి పాల్గొన్నారు.

పైడిమాంబ గరగ ప్రారంభం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ పైడిమాంబ పండగలో భాగంగా సోమవారం రాత్రి గరగ ఉత్సవం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా గరగకు ప్రత్యేకంగా అలంకరించి మేళతాళాల నడుమ పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు దారి పొడవునా గరగను దర్శించుకున్నారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సిరిపురపు అప్పలనాయుడు, ఎంపీటీసీ సభ్యుడు పైలా శ్రీనివాసరావు, మాజీ సర్పంచులు చుక్క రామునాయుడు, పైలా అప్పారావు(పెదబాబు), నాయకులు పోతల అప్పలనాయుడు, రెడ్డి శ్రీను, పైలా చిన అక్కునాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక అధికారుల నియామకం

సీతంపేట, న్యూస్‌టుడే: జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పర్యవేక్షక బాధ్యతలు చూసేందుకు ఇద్దరు అధికారులను నియమించినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు తెలిపారు. ప్రాంతీయ ఆరోగ్య సంచాలకుల డాక్టర్ పి.రాధారాణి, సంయుక్త సంచాలకుల డాక్టర్ నరేంద్రను నియమించామన్నారు. జిల్లాలోని అంగన్‌వాడీ, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో చదివే 19 ఏళ్లలోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వ విజన్ డాక్యుమెంట్.. బడ్జెట్

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: ఇటీవల రాష్ట్ర శాసనసభలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ గణాంకాల పుస్తకం కాదని, కూటమి సర్కారు విజన్ డాక్యుమెంట్ అని ఏపీ ఆయిల్‌ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్, పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అభిప్రాయపడ్డారు. 2026-27 బడ్జెట్‌పై ఆయన రాంపురంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్తు దశ, దిశను చూపే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. ఇది ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యమిస్తూ రూపకల్పన చేసిన ఈ బడ్జెట్ అన్నివర్గాల మన్ననలు పొందిందన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ

ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో మండల తెదేపా అధ్యక్షుడు కునిగంటి కనకరాజు, నాయకులు పాల్గొన్నారు.

'కపుల్ ఫ్రెండ్లీ' చిత్ర బృందం సందడి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్ర బృందం సోమవారం నగరంలో సందడి చేసింది. చిత్ర విజయోత్సవ యాత్రలో భాగంగా మెలోడీ థియేటర్‌లో ప్రేక్షకులతో కలిసి చిత్రాన్ని వీక్షించింది. అనంతరం కథానాయకుడు సంతోష్ శోభన్ ప్రేక్షకులను పలకరించి ఈ చిత్రంపై వారి స్పందన తెలుసుకున్నారు. తాను చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టి పదేళ్లవుతోందని, తన సినిమా ప్రదర్శించే థియేటర్ బయట హౌస్‌ఫుల్ బోర్డు చూడాలనే తన కల ఈ చిత్రంతో తీరిందని అన్నారు. ఇంతటి విజయాన్ని అందించిన అభిమానుల ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. కథానాయిక మానస వారణాసి మాట్లాడుతూ ఈ చిత్రం తనకు మంచి గుర్తింపును ఇస్తుందని అన్నారు.

మాట్లాడుతున్న సంతోష్ శోభన్, మానస వారణాసి

ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యం

గుర్రమ్మపాలెంలో పదో తరగతి విద్యార్థుల అభ్యసనను పరిశీలిస్తున్న డీఈవో ప్రేమకుమార్

గుర్రమ్మపాలెం (పెందుర్తి), న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనే లక్ష్యంగా ఉపాధ్యాయులు పని చేయాలని విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమకుమార్ ఆదేశించారు. సోమవారం ఆయన పెందుర్తి మండలం గుర్రమ్మపాలెం జెడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల అభ్యసన తీరును పరిశీలించారు. వంద రోజుల ప్రణాళిక అమలుపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు ఎలాంటి సందేహాలున్నా ఉపాధ్యాయుల ద్వారా ఎప్పటికప్పుడు నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిధులు మంజూరైనా గుంతల దారే దిక్కు

వి.జుత్తాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం గ్రామీణ రహదారుల అభివృద్ధికి నడుం బిగించి నిధులు మంజూరు చేసినా పనులు ప్రారంభం కాకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. పెందుర్తి మండలం వాలిమెరక-జుత్తాడ మార్గంలో మండల పరిషత్ పాఠశాల నుంచి అక్కిరెడ్డిపాలెం కూడలి వరకు పూర్తిగా ధ్వంసమైపోయింది. ఎక్కడికక్కడ గోతులు పడి ప్రమాదకరంగా మారింది. ఈ నేపథ్యంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు కృషి మేరకు మండల పరిషత్ పాఠశాల నుంచి బొడ్డునాయుడుపాలెం వరకు రహదారి నిర్మాణానికి రూ.1.61 కోట్లు మంజూరయ్యాయి. ఈ మేరకు టెండర్లు కూడా పూర్తయ్యాయి.

నెల రోజులైనా ప్రారంభం కాని పనులు

ఈ రహదారి నిర్మాణానికి టెండర్లు పూర్తయి నెల రోజులైనా ఇంకా పనులు ప్రారంభం కాలేదు. రహదారులు, భవనాల శాఖ అధికారులు ఈ పనులు ప్రారంభించడంపై అలసత్వం ప్రదర్శిస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే ధ్వంసమైన మార్గంలో ఇంకెన్నాళ్లు అవస్థలు పడాలని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ రోడ్డు పనులు వెంటనే చేపట్టాలని కోరుతున్నారు.

దర్పణం
జుత్తాడ ప్రధాన రహదారి దుస్థితి

అబాకస్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

పెందుర్తి, న్యూస్‌టుడే: ఇటీవల విజయవాడలో విశ్వం ఎడ్యుటెక్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి అబాకస్, వేద గణితం పోటీల్లో పలువురు విద్యార్థులు ప్రతిభ చాటి బహుమతులు, జ్ఞాపికలు అందుకున్నారు. ఈ సందర్భంగా సుజాతనగర్ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాల విద్యార్థులు ఎ.కృష్ణజగత్ దేవ్, సీహెచ్.చార్విక్, లలిత్ హాసన్, సీహెచ్.అక్షయ్, ఎంవీ అక్షయ్ కృష్ణను ప్రధానోపాధ్యాయిని సీహెచ్.కవిత; చినముషిడివాడలోని ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ విద్యార్థి ఎం.చరణ్‌ను సంబంధిత ప్రధానోపాధ్యాయిని చైతన్య సోమవారం అభినందించారు.

జ్ఞాపికలు అందుకున్న విద్యార్థులతో పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు

దుర్గామల్లేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు

వేపగుంట, న్యూస్‌టుడే: కృష్ణానగర్ దుర్గామల్లేశ్వర సహిత అయ్యప్పస్వామి ఆలయంలో మల్లేశ్వరస్వామి స్ఫటిక లింగానికి 17వేల పంచముఖ రుద్రాక్షలతో ఆలయ కమిటీ ప్రత్యేక పూజలు చేపట్టింది. అనంతరం రుద్రాక్షలను భక్తులకు శివప్రసాదంగా అందజేశారు. కమిటీ అధ్యక్షులు యర్రా నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అప్పికొండ జాతర ఆదాయం రూ.17.81 లక్షలు

అప్పికొండ (పరవాడ), న్యూస్‌టుడే: పెదగంట్యాడ మండలం అప్పికొండ సోమేశ్వరస్వామి మహాశివరాత్రి రెండు రోజుల జాతర సందర్భంగా వచ్చిన ఆదాయాన్ని సోమవారం సాయంత్రం దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ అన్నపూర్ణ, ఆలయ ఈవో పద్మావతి ఆధ్వర్యంలో సిబ్బంది లెక్కించారు. హుండీ ద్వారా రూ.4,61,493, స్వామి వారి దర్శన టికెట్లు రూ.9,69,360; ప్రసాదాలు రూ.3,11,125; కొబ్బరి చెక్కలు రూ.29,000; తలనీలాల విక్రయం ద్వారా రూ.11,000 మొత్తం రూ.17,81,978 ఆదాయం వచ్చినట్లు ఈవో కె.పద్మావతి తెలిపారు. కాగా. .గత ఏడాది ఉత్సవాల ద్వారా రూ.14,32,504 ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు. గతేడాదితో పోల్చుకుంటే ఈఏడాది అదనంగా రూ.3,49,474 ఆదాయం పెరిగినట్లు ఆమె వెల్లడించారు.

హుండీ ఆదాయం లెక్కిస్తున్న దేవాదాయశాఖ సిబ్బంది

పోలమాంబ పండగకు ఏర్పాట్లు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఈ.భోనంగి ఫార్మాసిటీ పునరావాస కాలనీ ప్రజల ఆరాధ్య దేవత శ్రీపోలమాంబ అమ్మవారి పండగ మంగళవారం నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి ప్రత్యేక పుష్పాలంకరణతో పాటు కాలనీలో విద్యుత్తు దీపాలంకరణ చేపట్టారు. ఉదయం నుంచి అమ్మవారి దర్శనాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. తర్వాత భక్తులకు ప్రసాదాలు, మజ్జిగ వితరణ ఉంటుందన్నారు. సాయంత్రం అనుపోత్సవం, రాత్రి సాంస్కృతిక ప్రదర్శనలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రజలు ఈ వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ ఛైర్మన్ బుగిడి రామగోవిందరావు కోరారు.

శ్రీనివాసుడికి పంచామృతాభిషేకాలు

నాయుడుతోట(వేపగుంట), న్యూస్‌టుడే: నాయుడుతోట సమీప రవినగర్ శేషాద్రి శిఖరంపై గల కల్యాణవెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం శ్రవణా నక్షత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ఉదయం పంచామృతాభిషేకాలు చేపట్టారు. మధ్యాహ్నం స్థానిక సీపీఎం కాలనీకి చెందిన నర్సింగరావు, పార్వతి దంపతులు, జగదీశ్ కిశోర్, రమాప్రియ, లాస్విక్ సభ్యుల ఆర్థిక సహాయంతో భక్తులకు అన్నసమారాధన చేపట్టారు. దాతలకు అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం శాలువాతో సత్కరించి వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని అందజేశారు.

ఘనంగా మహాశివరాత్రి జాతర

పూజలందుకున్న సోమేశ్వరస్వామి

అప్పికొండ తీరం వద్ద జనసంద్రం

అప్పికొండ(పరవాడ), న్యూస్‌టుడే: పెదగంట్యాడ మండలం అప్పికొండ సోమేశ్వరస్వామి మహాశివరాత్రి ఉత్సవాలు సోమవారం సాయంత్రంతో ముగిశాయి. విశాఖ ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు తరలిరావడంతో ఆలయ పరిసరాలతో పాటు బీచ్ పరిసరాలు భక్తులతో రద్దీగా మారాయి. ఆదివారం అర్ధరాత్రి భక్తులు అప్పికొండ తీరం వద్ద కుటుంబ సమేతంగా జాగారం చేయడంతో సందడి వాతావరణం నెలకొంది. తీరం వద్ద రెండు వేదికలపై ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను భక్తులు తిలకించారు. ఇదిలా ఉంటే ప్రధాన గర్భగుడికి సమీపంలో ఆలయానికి చెందిన మరో ద్వారం తలుపులు తెరవాలని భక్తులు కోరారు. లింగోద్భవ సమయంలో పూజలు, అభిషేకాలు చేసుకుంటామని అర్ధరాత్రి సమయంలో ఆందోళన చేపట్టారు. దేవాదాయ, పోలీసు విభాగాల అధికారులు వెంటనే తలుపులు తెరవడంతో వివాదం సద్దుమణిగి శివభక్తులు యథావిధిగా పూజలు చేపట్టారు. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పెద్దఎత్తున భక్తులు తీరానికి చేరుకుని పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం సోమేశ్వరస్వామి దర్శనానికి బారులు తీరారు. దేవాదాయ, జీవీఎంసీ అధికారులు యువజన సంఘాలు, దాతల సహకారంతో ప్రసాదాలు, తాగునీరు పంపిణీ చేశారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ అర్ధరాత్రి తీరానికి చేరుకుని ఏర్పాట్లు పరిశీలించారు.

ముత్యాలమ్మపాలెంలో.. : పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ముత్యాలమ్మపాలెం తీరంలో సందడి నెలకొంది. చిన్న, పెద్ద తేడా లేకుండా తీరంలో పుణ్యస్నానాలు ఆచరించారు. మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్, ఇతర నాయకులు పైలా శ్రీనివాసరావు, పైలా సన్యాసిరాజు, బొంది అచ్చిబాబు తదితరులు తీరం సమీప ఉమారామలింగేశ్వరస్వామిని దర్శించుకుని భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు. పరవాడ సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. స్వయంభూవరం స్వయంభూలింగేశ్వరస్వామి, పరవాడ మల్లికార్జునస్వామి, తాడి నీలకంఠేశ్వరస్వామి, దేశపాత్రునిపాలెం ఉమారామలింగేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. భక్తుల సౌకర్యార్థం ఆర్టీసీ 100కి పైగా ప్రత్యేక బస్సులు నడిపింది. ఈవో పద్మావతి, డీసీపీ మేరీప్రశాంతి, సౌత్ ఏసీపీ వై.శ్రీనివాసరావు, సీఐ మల్లేశ్వరరావు పర్యవేక్షించారు. దువ్వాడ, గాజువాక పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలంలో హర హర మహాదేవ, శంభో శంకర అంటూ భక్తులు చేసిన శివ నామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. లింగాలతిరుగుడు స్వయంభూ సోమలింగేశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సబ్బవరం రామలింగేశ్వరుని ఆలయానికి భక్తులు పోటెత్తారు. దేవీపురంలో స్ఫటిక లింగాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్న సమారాధన చేపట్టారు. గొర్లెవానిపాలెం, ఇరువాడ, టి.జంగాలపాలెం గ్రామాల్లోని శివాలయాల్లోనూ ప్రత్యేక పూజలు జరిగాయి.

లింగాల తిరుగుడు సోమలింగేశ్వరాలయంలో..

దేవీపురంలో..

శ్రమశక్తినగర్‌లో పూజలందుకున్న పార్వతీ రామలింగేశ్వర స్వామి, పూజల్లో పాల్గొన్న భక్తజనం

పరమేశ్వరుడికి నీరాజనం

పెందుర్తి, న్యూస్‌టుడే: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రెండు రోజుల పాటు శివాలయాల్లో జరిగిన విశేష పూజలు, అభిషేకాలు సోమవారం ఘనంగా పరిసమాప్తమయ్యాయి. జీవీఎంసీ 97వ వార్డు చినముషిడివాడ శ్రమశక్తినగర్‌లోని పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం అర్ధరాత్రి లింగోద్భవ కాలంలో విశేష తండులాభిషేకం (బియ్యంతో) నిర్వహించారు. ఈ సందర్భంగా పార్వతీ పరమేశ్వరులను రజత కవచంతో అలంకరించి అర్చనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గంగాధరుడిని సేవించారు. * 95వ వార్డు పురుషోత్తపురం కంఫర్ట్ హోమ్స్‌లోని విజయ గణపతి ఆలయంలో రుద్రాభిషేకం జరిగింది. గౌరీ విశ్వేశ్వరుల ఆలయంలో పంచామృతాభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఇంటర్మీడియట్ పరీక్షలకు చురుగ్గా సన్నాహాలు


పెందుర్తి జూనియర్ కళాశాలలో సీసీ కెమెరాల పర్యవేక్షణ గదిని పరిశీలిస్తున్న ప్రిన్సిపల్ లలితకుమారి తదితరులు

పెందుర్తి, న్యూస్‌టుడే: ఈనెల 23వ తేదీ నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు చురుగ్గా ఏర్పాట్లు చేస్తున్నట్లు పెందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ లలితకుమారి తెలిపారు. పెందుర్తి కళాశాల కేంద్రంలో 22 గదులు సిద్ధం చేసినట్లు వివరించారు. అన్ని గదుల్లో బెంచీలు, విద్యుత్తు దీపాలు, పంకాలు ఏర్పాటు చేశామన్నారు. కళాశాల మైదానంతో పాటు పరీక్షలు జరిగే అన్ని గదుల్లోనూ మొత్తం 24 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని; ప్రిన్సిపల్ గదిలో సీసీ కెమెరాల నియంత్రణ కేంద్రం ఉంటుందని అన్నారు. ఇక్కడ దివ్యాంగులకు ఒక గదిని కేటాయించామని, సుమారు 30 మంది పరీక్ష రాసే అవకాశం ఉందన్నారు. తమ కళాశాలకు చెందిన విద్యార్థులకు జంబ్లింగ్ విధానంలో వివిధ కేంద్రాలు కేటాయించినట్లు వివరించారు. ఇప్పటికే హాల్‌టికెట్లు వచ్చిన నేపథ్యంలో విద్యార్థులు ఆయా కేంద్రాలను సందర్శించి ముందుగానే ప్రణాళిక వేసుకోవాలని సూచించారు. పెందుర్తి జూనియర్ కళాశాల నుంచి ప్రథమ సంవత్సరం ఒకేషనల్ 238 మంది, సాధారణ విద్యార్థులు 197మంది, ద్వితీయ సంవత్సరం ఒకేషనల్ 203 మంది, సాధారణం 131 మంది ఈ పరీక్షలకు హాజరవుతారని ఆమె వివరించారు.

(c) eenadu

భీమిలి

సి ని మా లు

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే

గణేశ్ - మన శంకర వరప్రసాద్ గారు
రాములమ్మ - భర్త మహాశయులకు విజ్ఞప్తి
తాతా - సీతా పయనం
సప్తగిరి - ఫంకీ

5 శాతం ఉచిత స్కానింగ్ పక్కాగా అమలు చేయాలి

వన్‌టౌన్: అన్ని ప్రైవేట్ స్కానింగ్ కేంద్రాల్లో (క్లీనిక్స్/ ల్యాబ్స్/ ఆసుపత్రులు) 5 శాతం ఉచిత స్కానింగ్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో లింగ నిర్ధారణ చట్టంపై జిల్లా స్థాయి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్ని స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని, వైద్యుల విద్యార్హతలు, కేంద్రాల ధ్రువపత్రాలు పరిశీలన చేయాలని, ఆన్‌లైన్‌లో వచ్చే దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే అనుమతులు మంజూరు చేయాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: పీఎంపాలెం క్రికెట్ మైదానం ఎదురుగా తారకరామా లేఅవుట్‌లో పందుల బెడద తీవ్రంగా ఉంది. – లేఅవుట్ వాసులు ✓: పందుల నివారణకు చర్యలు తీసుకుంటాం. – రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

?: మధురవాడ ప్రధాన దారిలో ఫుట్‌పాత్‌పై వేసిన పలకలు విరిగి ప్రమాదకరంగా ఉన్నాయి. – మధురవాడ వాసులు ✓: క్షేత్ర స్థాయిలో దృష్టి సారించి తగు చర్యలు తీసుకుంటాం. – అయ్యప్పనాయుడు, జెడ్సీ

?: పీఎంపాలెం దరి వేపచెట్ల పార్కు పరిసరాల్లో ఆకతాయిల బెడద తీవ్రంగా ఉంది. – కాలనీ వాసులు ✓: సంబంధిత ప్రాంతాల్లో గస్తీ ఏర్పాటు చేస్తాం. – పీఎంపాలెం గస్తీ పోలీసులు

?: న్యాయ కళాశాల (ఎండాడ) నుంచి రుషికొండ ఐటీ సెజ్‌కు వెళ్లే దారిలో చెత్తను ఎక్కడికక్కడ గుట్టలుగా పోసేస్తున్నారు. – శివ ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – అయ్యప్పనాయుడు, జెడ్సీ

?: లక్ష్మీవానిపాలెం (మధురవాడ)లో సరైన కాలువలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నాం. – లక్ష్మీవానిపాలెం వాసులు ✓: క్షేత్రస్థాయిలో దృష్టి సారించి తగు చర్యలు తీసుకుంటాం. – అయ్యప్పనాయుడు, జెడ్సీ

కొండ కోనల్లో.. సాహస యాత్రల్లో..

పీఎంపాలెం, న్యూస్‌టుడే

ఎత్తయిన కొండలు, పచ్చని చెట్లు, పక్షుల కిలకిలరావాలు నడుమ స్వచ్ఛమైన గాలి పీలుస్తూ నడక సాగిస్తే ఆ అనుభూతి వేరు. యాంత్రిక జీవనంలో ఉక్కిరిబిక్కిరి అవుతున్న నగరవాసులకు ప్రకృతి ఒడిలో ప్రయాణం ఒక వరం లాంటిది. ఈ మేరకు వారాంతపు రోజుల్లో ప్రకృతితో మమేకమయ్యేందుకు 'ట్రెక్కింగ్'ను వేదికగా మార్చుకుంటున్నారు.

★ జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో కంబాలకొండ అభయారణ్యంలో 'ట్రెక్కింగ్' ఉత్సాహంగా సాగుతోంది. కేవలం పర్యాటకం కోసమే కాకుండా క్రమశిక్షణతో కూడిన వ్యాయామం, ఒత్తిడి నుంచి ఉపశమనం, పర్యావరణ స్పృహ ప్రజలకు అందించాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్నారు. ఈ సాహస యాత్రలో పిల్లల నుంచి పెద్దల వరకు అన్ని వర్గాల వారు ఉత్సాహంగా పాల్గొని ప్రకృతిని ఆస్వాదిస్తున్నారు. వారంలో ఏ రోజైనా 'ట్రెక్కింగ్'కు అనుమతి కల్పిస్తున్నారు. ఎంత మంది వచ్చినా అటవీ శాఖ అధికారులు ఇద్దరు, ముగ్గురు సిబ్బంది (గైడ్‌లు)ని వారికి తోడుగా పంపిస్తున్నారు. ఇక్కడ ఉదయం 6 గంటల నుంచి 'ట్రెక్కింగ్' ప్రారంభించాల్సి ఉంటుంది.

దూరాన్ని బట్టి మూడు విభాగాల్లో..

కంబాలకొండ అభయారణ్యం నుంచి పీఎంపాలెంలోని తూర్పు కనుమల జీవ వైవిధ్య కేంద్రం వరకు సుమారు 5 కిలోమీటర్లు 'ట్రెక్కింగ్' అందుబాటులో ఉంది. రెండు ప్రదేశాల్లో ఎక్కడి నుంచైనా యాత్ర ప్రారంభించవచ్చును. కంబాలకొండ నుంచి పిట్టకొండ సత్రు వరకు 2 కి.మీ.లు.. కంబాలకొండ కాటేజ్ నుంచి రాత్రి సఫారీ మార్గం మీదుగా ఏఆర్‌సీ వరకు 3 కి.మీ.ల 'ట్రెక్కింగ్' కొనసాగుతోంది. వచ్చిన పర్యాటకులు ఆయా మార్గాలను ఎంపిక చేసుకునే అవకాశముంది. 'ట్రెక్కింగ్' వెళ్లాలనుకునే వారు రూ.200 (ఒక్కొక్కరికి) టికెట్ తీసుకోవాల్సి ఉంటుంది.

కంబాలకొండ అభయారణ్యంలో 'ట్రెక్కింగ్' చేస్తున్న పర్యాటకులు

ఆదరణ పెరుగుతోంది..: కంబాలకొండ అభయారణ్యంలో మూడు విభాగాల్లో కొనసాగుతున్న 'ట్రెక్కింగ్'కు పలువురు ఉత్సాహం ప్రదర్శిస్తున్నారు. వైద్యులు, విశ్రాంత అధ్యాపకులు, సాఫ్ట్‌వేర్, ప్రభుత్వ ఉద్యోగులు, యోగా శిక్షకులు, యువతీ, యువకులు, గృహిణులు ఇలా అన్ని వర్గాల వారు పాల్గొంటున్నారు. వారాంతంలో ఓ రోజు ఇలా యాత్రకు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ 2.30 గంటల సమయం ప్రకృతిలో గడుపుతూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ యాత్రకు వస్తున్న పర్యాటకులకు జిల్లా అటవీ శాఖాధికారి, రేంజ్ అధికారి సూచనల మేరకు తగిన భద్రత కల్పిస్తున్నాం. – శివప్రసాద్ (అటవీ శాఖ, సెక్షన్ అధికారి)

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

సీఎం సహాయ నిధి చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్న వారికి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి ఎంవీపీ కాలనీలోని ఆయన నివాసంలో సీఎం సహాయ నిధి చెక్కులను సోమవారం పలువురికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతం కంటే వేగంగా సీఎం సహాయ నిధి ఆర్థిక సాయం అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు చర్యలు తీసుకున్నారన్నారు. నియోజకవర్గంలో ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఆదుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలతో పాటు 1 నుంచి 8 వార్డులు, 98వ వార్డులకు చెందిన 29 మందికి రూ.30.74 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు గాడు చిన్నికుమారిలక్ష్మి, పీవీ నరసింహం, లొడగల అప్పారావు, కూటమి నాయకులు చిక్కాల విజయ్‌బాబు, గంటా నూకరాజు, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు, గరే గురునాథ్, పిళ్లా వెంకటరావు, కె.అచ్యుత్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

దాతలకు విరాళం ధ్రువపత్రం అందిస్తున్న పర్యవేక్షకుడు త్రిమూర్తులు

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి కూర్మన్నపాలెం ప్రాంతానికి చెందిన భక్తులు కందుకూరి శ్రీనివాస్, సాయి భాను దంపతులు సోమవారం రూ.1,01,116 విరాళంగా సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో ప్రొటోకాల్ పర్యవేక్షకుడు త్రిమూర్తులు, సీనియర్ సహాయకుడు సూర్యనారాయణకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

గో సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

గోశాలలో గోవులను పరిశీలిస్తున్న ఈవో వెంకటరావు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానంలో గోశాలలో గోవుల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈవో జె.వెంకటరావు అధికారులకు సూచించారు. సోమవారం ఆయన కృష్ణాపురంలోని గోశాల, నృసింహవనం, సౌర విద్యుత్తు ప్లాంటు, తదితర ప్రాంతాలను పరిశీలించారు. గోవుల ఆరోగ్య రక్షణపై తీసుకుంటున్న జాగ్రత్తలను పశువైద్యాధికారి డాక్టర్ గణేశ్‌ను అడిగి తెలుసుకున్నారు. పశువుల దానా, నీరు, ఆరోగ్య సంరక్షణ, తదితర అంశాలపై లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. సౌర విద్యుత్తు ప్లాంటు, ప్రకృతి వైద్యాలయం, వ్యవసాయ క్షేత్రం నిర్వహణను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవో రమణమూర్తి, డీఈ రామరాజు, పర్యవేక్షకుడు జీవీఎస్‌కే ప్రసాద్, సీనియర్ సహాయకుడు వాసు, తదితరులు పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: శివరాత్రి సందర్భంగా రుషికొండ, సాగర్‌నగర్ బీచ్‌లలో కూటమి నేతలు ఆధ్వర్యంలో సోమవారం సేవా కార్యక్రమాలు చేపట్టారు. దాదాపు 4 వేల నీళ్ల సీసాలు, 15 వేల పులిహోర పొట్లాలను వితరణగా అందజేశారు. కార్పొరేటర్ ఎల్.అప్పారావు, సీహెచ్.సన్యాసిరావు, శఖరి శ్రీనివాస్, సీహెచ్ గోపి, ఎ.రాంబాబు, సారిపల్లి శ్రీనివాస్, బి.దొరబాబు, పీఆర్‌పీ శ్రీనివాస్, వి.ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

రుషికొండ బీచ్‌లో నీళ్ల సీసాలను అందజేస్తున్న కూటమి నాయకులు

ఆటోలు ఇలా.. బస్సులు ఆగేదెలా..!

తగరపువలస కూడలిలోని బస్టాప్ వద్ద ఆటోలు ఇలా..

చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస కూడలి విశాఖపట్నం వైపు వెళ్లే బస్సులు ఆగే చోట ఆటోలు నిలపడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. బస్సుల కోసం నిరీక్షిస్తున్న ప్రయాణికులకు అడ్డంగా ఆటోలు పెట్టి ఉంచుతున్నారు. బస్సులు వచ్చినా తీయకుండా అలానే ఉంచడంతో వాటిని తప్పించుకుంటూ బస్సులు ఎక్కే క్రమంలో కొందరు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ట్రాఫిక్ పోలీసులు స్పందించి కూడలిలోని బస్ షెల్టరు వద్ద ఆటోలు నిలుపుదల చేయకుండా తగు చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

ధ్వంసమైన రెయిలింగ్

తగరపువలస, న్యూస్‌టుడే: తగరపువలస జాతీయ రహదారి గోస్తనీ వంతెన సమీప సర్వీసురోడ్డులో ఓ వాటర్ సర్వీసింగ్ సెంటర్ నిర్వాహకులు తమ వ్యాపారం కోసం ఏకంగా హైవే అథారిటీ వేసిన రెయిలింగ్‌ను లేపేయడం చర్చనీయాంశంగా మారింది. ఇక్కడ భారీ వాహనాలను కడుగుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వాహనదారుల రక్షణ కోసం ఏర్పాటు చేసిన రెయిలింగ్‌ను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

తగరపువలస హైవే ప్రాంతంలో ఇలా..

బురదమయంగా పద్మనాభం కూడలి

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభంలో సమీప క్వారీల నుంచి గ్రావెల్ తరలిస్తున్న లారీలతో ప్రయాణికులు నిత్యం అవస్థలు పడుతున్నారు. స్థానిక మూగాంబికా క్వారీ నుంచి గత కొన్ని నెలలుగా తగరపువలస వైపు నిత్యం వందలాది లారీలు వెళ్తుంటాయి. పరిమితికి మించి గ్రావెల్‌ను లోడ్ చేయడంతో రోడ్డుపై పడుతోంది. ముఖ్యంగా పద్మనాభం కూడలిలో ఏర్పాటు చేసిన స్పీడు బ్రేకర్ల వల్ల కుదుపులకు కింద పడటంతో తరచూ ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్ద పెద్ద రాళ్లు సైతం పడిపోతున్నాయి. ఇటు మండల కాంప్లెక్స్, అటు పోలీసు స్టేషన్ పక్కనే ఈ వ్యవహారం జరుగుతున్నా యంత్రాంగం పట్టించుకోవడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. క్వారీ నిర్వాహకులు నిబంధనలకు లోబడి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

కమాండ్ ముంగిట పతాకాల రెపరెపలు

సింధియా, న్యూస్‌టుడే : తూర్పు నావికాదళం ముఖ్య కార్యాలయం 'ఐఎన్ఎస్ సర్కార్స్' ప్రవేశ ద్వారం చెంత పలు దేశాల జాతీయ పతాకాలు రెపరెపలాడుతున్నాయి. భారత నౌకాదళం మిలాన్, ఐఎఫ్ఆర్, నేవీ సింపోజియం వంటి అత్యంత ప్రాధాన్య కార్యక్రమాలకు ఈస్టర్న్ నేవల్ కమాండ్‌ను వేదికగా చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే సముద్రతీరం వద్ద 'మిలాన్ విలేజ్'కు శ్రీకారం చుట్టారు. ఈనెల 17న సాయంత్రమే భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మూ ఐఎన్ఎస్ సర్కార్స్‌కు నేరుగా ఐఎన్ఎస్ డేగా నుంచి చేరుకుంటున్న దృష్ట్యా ఐఎఫ్ఆర్‌లో భాగస్వామ్యం అయ్యే దేశాల జాతీయ పతాకాలను కమాండ్ ప్రవేశ ద్వారం ముంగిట ఏర్పాటు చేశారు.

ఈఎన్‌సీ ముఖద్వారం వద్ద పలు దేశాల జాతీయ పతాకాలు

బీచ్‌లో 200 మంది గజ ఈతగాళ్లు విధులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అప్పుఘర్, కోస్టల్‌బ్యాటరీ, గోకుల్ పార్కు, వుడాపార్కు, జోడుగుళ్లపాలెం, ఆర్కేబీచ్, రుషికొండ, అప్పికొండ బీచ్ ప్రాంతాల్లో 200 మంది గజ ఈతగాళ్లు విధులు నిర్వహించేలా మత్స్యశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. శివరాత్రి జాగరణ చేసిన తర్వాత సోమవారం అధికసంఖ్యలో భక్తులు సముద్ర స్నానాలు చేస్తారు. ఆ సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ఎవరైనా సముద్రంలో మునిగిపోతే వెంటనే రక్షించేందుకు వీలుగా కలెక్టర్ ఆదేశాల మేరకు వీరిని నియమించినట్లు మత్స్యశాఖ జేడీ పి.లక్ష్మణరావు తెలిపారు.

ప్రపంచ స్థాయి పరిశోధనలకు కృషి

సత్కార గ్రహీత సోమనాథ్ ఘోష్‌తో రిజిస్ట్రార్ గుణశేఖరన్, తదితరులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వ విద్యా శాఖ ద్వారా అమలు చేస్తున్న స్కీమ్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ అకడమిక్ రీసెర్చి కొలాబరేషన్ (స్పార్క్) కార్యక్రమం మన దేశంలోని ఉన్నత విద్యాసంస్థల్లో ప్రపంచ స్థాయి పరిశోధనలకు దోహదపడుతుందని స్పార్క్ కోర్ గ్రూప్ కమిటీ సభ్యుడు ప్రొఫెసర్ సోమనాథ్ ఘోష్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ వర్సిటీ స్కూల్ ఆఫ్ సైన్స్‌లోని జీవశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన 'అంతర్జాతీయ స్పార్క్ క్యాన్సర్ రీసెర్చి క్లాన్‌క్లేవ్' కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్పార్క్‌ను వినియోగించడం ద్వారా అధ్యాపకులు, పరిశోధకులు చిన్నస్థాయి, వ్యక్తిగత పరిశోధనలకు పరిమితం కాకుండా ప్రపంచస్థాయి పరివర్తన వైపు ముందుకు సాగవచ్చు నన్నారు. గీతం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అనిమా ఎస్.దదిచీ, ప్రొఫెసర్ ఎం.రామారావు మాట్లాడారు. గీతంలో కొనసాగుతున్న క్యాన్సర్ సంబంధిత పరిశోధన ప్రాజెక్టులు, చేపడుతున్న దాదాపు 15 రకాల క్యాన్సర్లపై జరుగుతున్న పరిశోధనలను వివరించారు. విభాగాధిపతి డాక్టర్ నీరజ్‌కుమార్ మిశ్ర, సంజయ్ మల్హోత్ర, వాసుదేవరాజ్ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు

కె.నగరపాలెం (గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: భీమిలి బీచ్ రోడ్డులోని కె.నగరపాలెం కూడలికి సమీపంలోని గోకార్టింగ్ పరిసరాల్లో జూదమాడుతున్న 8 మందిని సోమవారం అరెస్టు చేశామని సీఐ తిరుమలరావు చెప్పారు. వీరి నుంచి రూ.8630 నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. పీఎస్ఐ లలితాదిత్య కేసు దర్యాప్తు చేస్తున్నారన్నారు.

బలహీన వర్గాల పిల్లలకు ఉచిత విద్య

పద్మనాభం, న్యూస్‌టుడే: విద్యాహక్కు చట్టం 2009ను అనుసరించి మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లోని 25 శాతం ఉచిత సీట్లకు అర్హులైనవారు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖాధికారి పి.రమణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 20 నుంచి మార్చి 10 వరకు విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. లాటరీ విధానంలో ఎంపిక చేసి ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్య అందించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు గ్రామ సచివాలయం లేదా ఎంఈవో కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. పూర్తి వివరాలకు ప్రభుత్వ టోల్ 18004258599 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

PUBLIC NOTICE

This is to inform the General Public that as per instructions of my clients 1.Thatikonda Raju, S/o. Rama Rao (Late), 2.Thatikonda Krishnarao, S/o. Rama Rao (Late) (who are the site Owners), represented by their GPA Holder: Nandigam Gopala Krishna, S/o. Someswara Rao (vide registered Development Agreement with GPA, dt.15-04-2025 bearing Doc. No.3138/2025) and 3.Nandigam Gopala Krishna, S/o. Someswara Rao (who is the Developer) of the below schedule property acquired under a Registered Sale Deed, dt.26-07-2010 bearing Doc. No. 2397/2010 along with registered Relinquishment deed, dt.28-02-2022 bearing Doc. No.1549/2022. One of the Original Link document i.e., registered sale deed, dt.01-03-1982 bearing Doc.No.1854/1982 of P.S.Rama Jogarao is lost while he was traveling on his Motor cycle along with a cover containing his site documents towards SBI, Main Branch, Anakapalli on 28-11-2007 and to that effect Station House Officer, Anakapalle Town P.S have issued a Non Traceable Certificate dt.10-12-2007. My clients further informed that they have not parted with or deposited the said document anywhere. If any person has any claim or whatsoever and the same to be informed in writing within **seven days** along with necessary proof or else it will be deemed that the same is free from all encumbrances.

SCHEDULE OF THE PROPERTY

Site of 311Sq.yds or 260.041Sq.mts, bearing Plot No.207 regularized by VUDA vide Proceedings No.LRS2020/VSP/VSP/Z1/4/25638, dt.30-09-2021, covered by Survey No.2/1, Situated at Madhurawada Village, within the limits of GVMC, Visakhapatnam and bounded by: **East:** Plot No.206, **South:** 40 Feet Wide Road, **West:** Plot No.208, **North:** Plot No.202.

K.PRUTHVI RAJU, Advocate
Flat No.GF-5, Sree Raghavendra Towers
Pattabhireddy Gardens, VSP. **Cell: 9246671564**

సిరుల స్వామికి వైభవంగా సహస్రనామార్చన

స్వామి, అమ్మవార్లు

సింహాచలం, న్యూస్‌టుడే: సిరులొలికే సింహాద్రినాథుడికి సోమవారం సహస్రనామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆసీనులను చేశారు. తులసీ దళాలతో సహస్రనామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కమనీయంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి కల్యాణ తలంబ్రాలు, శేషవస్త్రాలు అందజేశారు.

నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తజనం

టీటీఏల విధానం సరికాదు: రిజిస్ట్రార్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలోని వివిధ విభాగాలలో టెంపరరీ టీచింగ్ అరేంజ్‌మెంట్(టీటీఏ)గా 2025-26 సంవత్సరానికి సేవలు అందిస్తున్న సిబ్బంది ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం సరికాదని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాలిక విధానంలో టీటీఏలుగా తీసుకోవడానికి ఇచ్చిన ప్రకటనలో గంటకు థియరీ సబ్జెక్టుకు రూ.750, ల్యాబ్‌కు రూ.500 చొప్పున సెమిస్టర్ వారీగా చెల్లించేలా పేర్కొన్నామన్నారు. దానికి విరుద్ధంగా వేతనం పెంచాలని టీటీఏలు ధర్నాలు చేయడం, విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నినాదాలు చేయడం సరికాదన్నారు. వ్యక్తిగత దూషణలకు దిగడాన్ని ఖండిస్తున్నామన్నారు.

గాయకులను సత్కరిస్తున్న కార్పొరేటర్ చిన్నికుమారి లక్ష్మి, ఉత్సవ కమిటీ ప్రతినిధులు

అలరించిన సంగీత కచేరి

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి బీచ్ రోడ్డులో నూకాలమ్మ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన శాస్త్రీయ సంగీత కచేరి ఆకట్టుకుంది. విజయనగరానికి చెందిన సప్తాశ్వరాలయం సంగీత పాఠశాలకు చెందిన గాయకులు తమ్మిన షణ్ముఖప్రియ, తమ్మిన సాహితిప్రియా సోదరీమణుల ఆధ్వర్యంలో చేసిన కచేరి అలరించింది. అన్నమాచార్య, త్యాగరాజు, పురంధర దాసు కీర్తనలు ఆలపించారు. తమ్మిన రవికుమార్ వయోలిన్ అందించారు. వీరిని కార్పొరేటర్ గాడు చిన్నికుమారి లక్ష్మి సత్కరించి జ్ఞాపిక అందించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ ప్రతినిధులు గంటా నూకరాజు, కరుణాకర రెడ్డి, సత్యవరప్రసాద్, యశ్వంత్‌కుమార్, బంగారు రాజు పాల్గొన్నారు.

అనంతుని కల్యాణోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

మధురవాడ, పద్మనాభం, న్యూస్‌టుడే: అనంత పద్మనాభస్వామి వారి వార్షిక తిరు కల్యాణోత్సవాల గోడపత్రికను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సోమవారం ఆవిష్కరించారు. ఎంవీపీ కాలనీలోని తన క్యాంప్ కార్యాలయంలో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ నెల 27వ తేదీ రాత్రి 8 గంటలకు కల్యాణోత్సవం, మార్చి 1 సాయంత్రం 6 గంటలకు తెప్పోత్సవం జరుగుతుందని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పీఎల్ఎన్ రాజు తెలిపారు. మార్చి 2వ తేదీ రాత్రి 9 గంటలకు రథోత్సవం, మార్చి 4న రాత్రి 8 గంటలకు జరిగే పుష్పయాగంతో ఉత్సవాలు పూర్తవుతాయన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని గంటా ఆదేశించారు. పద్మనాభం తెదేపా అధ్యక్షులు కోరాడ రమణ, నాయకులు కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్‌కుమార్, కె.ఎర్నాయుడు, ఆర్.సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంటా, తదితరులు

తీరానికి పోటెత్తిన జన సందోహం

భీమిలి తీరంలో స్నానమాచరిస్తున్న భక్తులు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: మహాశివరాత్రి నేపథ్యంలో రుషికొండ, సాగర్‌నగర్ తీరాలకు సముద్ర స్నానాలు ఆచరించడానికి సోమవారం భారీస్థాయిలో తరలివచ్చిన జన సందోహంతో పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ముఖ్యంగా స్థానిక మెరైన్ పోలీసుస్టేషన్ బీచ్ రోడ్డు నుంచి రుషికొండ తీరానికి వెళ్లే మార్గంలో తీవ్ర రద్దీ నెలకొంది. దీంతో బీచ్ రోడ్డులోనే వాహనాలు నిలిపేసి తీరానికి నడక ద్వారా చేరుకున్నారు. సముద్ర స్నానాలు చేసే వారిని లోపలికి వెళ్లరాదంటూ జీవీఎంసీ, టూరిజం లైఫ్ గార్డులు, పోలీసులు పలు ప్రచార మాధ్యమాల ద్వారా అప్రమత్తం చేశారు.

భీమునిపట్నం: మహా శివరాత్రి పురస్కరించుకుని ఆదివారం రాత్రి పరమ శివుణ్ని ధ్యానిస్తూ జాగారం చేసిన భక్తులు సోమవారం తెల్లవారుజాము నుంచి భీమిలి గోస్తనీ సాగర సంగమ తీరానికి ప్రవాహంలా తరలివచ్చారు. సీఐ బి.తిరుమలరావు ఆధ్వర్యంలో 40 మంది సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. విశాఖ, విజయనగరం జిల్లాల నుంచి వేలాది మంది వచ్చారు. సాగర్ అసోసియేషన్ ఆఫ్ వాకర్స్ (సా), అయ్యప్ప స్వామి ట్రస్టు తరపున భక్తులకు అల్లం తేనేరు, బిస్కెట్లు, పులిహోర, వాటర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు.

ఎండాడ, న్యూస్‌టుడే: ఎండాడ సమీప సముద్రతీరంలో భక్తులు పుణ్య స్నానమాచరించారు. స్థానిక ఎండాడ పశుపతి నాథేశ్వరాలయం, గొల్లల ఎండాడలో భూ సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు చేశారు.

రుషికొండ బీచ్‌లో..

భక్తులకు పులిహోర పంపిణీ చేస్తున్న అయ్యప్ప స్వామి ట్రస్టు ప్రతినిధులు

శివాలయాల్లో ప్రత్యేక పూజలు

పద్మనాభం, న్యూస్‌టుడే: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని వివిధ గ్రామాల్లోని శివాలయాలు సోమవారం భక్తులతో కిక్కిరిసిపోయాయి. మద్ది, పద్మనాభం తదితర గ్రామాల్లో శాస్త్రోక్తంగా కల్యాణం నిర్వహించారు. పద్మనాభంలోని పార్వతీ నారాయణేశ్వర ఆలయ ప్రాంగణంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ బీచ్‌లోని సప్తరుషీశ్వరాలయంలో ప్రధాన అర్చకులు దంతుకూరి శ్రవణ్‌శర్మ సమక్షంలో శివకల్యాణం సోమవారం వైభవంగా నిర్వహించారు. సాగరేశ్వరాలయం (సాగర్‌నగర్)లో అర్చకులు రంపా లక్ష్మీనారాయణ శర్మ ఆధ్వర్యంలో శివరాత్రి వేడుకలు ఘనంగా చేపట్టారు.

సాగర్‌నగర్ సాగరేశ్వరాలయంలో..



రుషికొండలోని సప్తరుషీశ్వరాలయంలో..

పద్మనాభంలో వడ్డిస్తున్న నిర్వాహకులు

ఆకట్టుకున్న మంచు శివలింగం

తిమ్మాపురం (గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: మహా శివరాత్రి సందర్భంగా బీచ్ రోడ్డులోని చేపల తిమ్మాపురంలో ఏర్పాటు చేసిన మంచు శివలింగం భక్తులను ఆకట్టుకుంది. సముద్ర స్నానాలకు వచ్చే వారి కోసం బీచ్‌లోని ప్రవేశమార్గం వద్ద దీనిని స్థానికులు ఏర్పాటు చేశారు.

తిమ్మాపురంలో..

'కపుల్ ఫ్రెండ్లీ' చిత్ర బృందం సందడి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్ర బృందం సోమవారం నగరంలో సందడి చేసింది. చిత్ర విజయోత్సవ యాత్రలో భాగంగా మెలోడీ థియేటర్‌లో ప్రేక్షకులతో కలిసి చిత్రాన్ని వీక్షించింది. అనంతరం కథానాయకుడు సంతోష్ శోభన్ ప్రేక్షకులను పలకరించి ఈ చిత్రంపై వారి స్పందన తెలుసుకున్నారు. తాను చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టి పదేళ్లవుతోందని, తన సినిమా ప్రదర్శించే థియేటర్ బయట హౌస్‌ఫుల్ బోర్డు చూడాలనే తన కల ఈ చిత్రంతో తీరిందని అన్నారు. ఇంతటి విజయాన్ని అందించిన అభిమానుల ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. ఈ సినిమాకి ఇంతటి ఆదరణ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కథానాయిక మానస వారణాసి మాట్లాడుతూ ఈ చిత్రం తనకు మంచి గుర్తింపును ఇస్తుందని అన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్లు అయిన విశాఖపట్నం జిల్లా, ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, వైభవ వెంకటేశ్వర స్వామి గుడి దరి, N.G.G.O's. కోలని, శ్రీ శ్రీనివాస నిలయం, డోర్.నెం. 37-12-28/4దు కాపురస్తురాలు పుప్పాల శ్రీనివాసరావు గారి భార్య పుప్పాల అనురాధ గారు నాకిచ్చిన భోగట్టాపై ఈక్రింది బహిరంగ ప్రకటన జారీ చేయడమైనది.

ఈదిగువ షెడ్యూల్ ఆస్తి భీమునిపట్నం S.R.Oలో రిజిస్ట్రీ కాబడిన సెటిల్‌మెంట్ దస్తావేజు No. 5441/ 2015కూ పూళ్ళ అప్పన్న గారి కుమారుడు పూళ్ళ వెంకట విజయ వరహాలునర్సింహాలుగారికి దఖలు పడినటువంటి ఆస్తి యొక్క రెవెన్యూ రికార్డులపై వారి పేరుపై ఉన్న ఈ క్రింది షెడ్యూలు గల ఆస్తిని పూళ్ళ అప్పన్న గారి కుమారుడు వెంకట విజయ వరహా నర్సింహులు గారి తరుపున పైలా లోటు సత్యారావు గారి కుమారుడు పైలా రాము గారి వద్ద నుండి నా క్లయింటు కొనుగోలు చేసుకొనుటకు నిశ్చయించుకొని ఎగ్రిమెంటు చేసుకొనియున్నారు.

సదరు ఆస్తిపై ఎవరికైనను ఎట్టి క్రయములు, అభ్యంతరములు వగైరాలు ఉన్నచో ఈదినము నుండి 7 రోజులలోగా ఈ క్రింది ఎడ్రస్సుకు లిఖిత పూర్వకముగా, సంబంధించిన రికార్డులతో వచ్చి తెలియపరిచినచో తగు చర్య తీసుకొనబడును. అట్లు కానియెడల సదరు ఆస్తి నిర్వివాదమైనదిగా భావించి పైవ్యక్తి నుండి సదరుఆస్తిని నా క్లయింటు కొనుగోలుచేసి క్రయ దస్తావేజు చేయించుకోగలరు. తరువాత వచ్చే ఎట్టి అభ్యంతరములైనా పరిగణించ బడవనియు అవి యేవియు నా క్లయింటును బంధింపజాలవనియు ఈప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

షెడ్యూల్

విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మండలం మరియు మున్సిపాలిటీ, అనిట్స్ కాలేజ్ ఏరియా, సంగివలస గ్రామం, సర్వే నెం. 69/4, వార్డు నెం. 09, బ్లాక్ నెం. 42, డోర్‌నెం. 7-42-167/3, 263.9 చ.గ., గల సిరస్తి ఖాళీ స్థలమునకు హద్దులు : ఉత్తరం : పూళ్ళ నర్సింగరావు మెట్టు భూమి, దక్షిణం: N.R.కు పోవు రోడ్డు, తూర్పు : నా తాలూకా (పూళ్ళ వెంకట విజయ వరహా నర్సింహులు) శేషించిన ఖాళీ స్థలము, పడమర : మున్సిపల్ సి.సి.రోడ్డు

ముమ్మిడిశెట్టి సునీల్, న్యాయవాది

భీమునిపట్నం, తేది.16.02.2026 ఫ్లాటు నెం. 304, బ్లు జె మెజిస్టిక్ అపార్ట్‌మెంటు, ఫుట్‌బాల్ గ్రౌండ్ వెనుక, భీమునిపట్నం, విశాఖపట్నం జిల్లా – 531163, సెల్. 9849668442.

విశాఖ తూర్పు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

శివాజీపాలెం(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: ?: 20వ వార్డు శివాజీపాలెం రామరాజునగర్ పార్కు, రహదారిపై చెత్త పోగులు దర్శనమిస్తున్నాయి. – రామకృష్ణ, శివాజీపాలెం
✓: వెంటనే సిబ్బందిని పంపించి సమస్యను పరిష్కరిస్తాం. – ప్రకాష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఎంఎంటీసీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: ?: ఎంఎంటీసీకాలనీ ప్రాంతంలో కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగడంలేదు. రాత్రుళ్లు మందుబాబులకు అడ్డాగా మారింది. – వీరరాఘవులు, ఎంఎంటీసీ కాలనీ
✓: పరిశీలించి వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. – ఆశ, వర్కు ఇన్‌స్పెక్టర్

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 13వ వార్డు రామకృష్ణాపురం శివారు వీధి కాలువల్లో మురుగు నిలిచిపోతోంది. దుర్వాసన, దోమలతో ఇబ్బంది పడుతున్నాం. – బాబూరావు, రామకృష్ణాపురం. ✓: సిబ్బందిని పంపి కాలువల్లో పూడిక తొలగిస్తాం. – పి.వెంకటేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

హనుమంతువాక (విశాలాక్షినగర్), న్యూస్‌టుడే: ?: హనుమంతువాక, పాతడెయిరీఫారం కూడళ్లలో బస్సులు బస్‌స్టాపునకు దూరంగా ఆపుతున్నారు. వెనుక నుంచి వస్తున్న వాహనాలు ప్రయాణికులను ఢీకొడుతున్నాయి. – దేవదాస్, హనుమంతువాక. ✓: పరిశీలించి తగిన చర్యలు తీసుకుని సమస్య లేకుండా చూస్తాం. – ధర్మేంద్ర, ట్రాఫిక్ ఎస్సై

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: ?: విశాలాక్షినగర్ రామాలయం వీధిలో వీధి దీపాలు వెలగటం లేదు. వీధి కుక్కలు, చిల్లర దొంగల బెడద అధికంగా ఉంది. – స్థానికులు, విశాలాక్షినగర్
✓: త్వరలో వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. – రామ్‌శంకర్, పర్యవేక్షకుడు

స్పందనకు వందనం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 15వ వార్డు పాతవెంకోజీపాలెం రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోందని సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషోర్ స్పందించారు. సిబ్బంది చేత వ్యర్థాలను తీయించి పరిసరాలను శుభ్రం చేయించారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: విశాలాక్షినగర్ కోఆపరేటివ్ లేఅవుట్‌లో దోమల బెడద అధికంగా ఉందని సోమవారం 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి మలేరియా అధికారి శ్రీనివాస్ స్పందించారు. వెంటనే సిబ్బందిని పంపించి ఫాగింగ్ చేయిస్తాం.

ప్రత్యేక అధికారుల నియామకం

సీతంపేట, న్యూస్‌టుడే: జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పర్యవేక్షణకు ఇద్దరు అధికారులను నియమించినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు తెలిపారు. ప్రాంతీయ ఆరోగ్య సంచాలకులు డాక్టర్ పి.రాధారాణి, సంయుక్త సంచాలకులు డాక్టర్ నరేంద్రను నియమించామన్నారు.

ఐక్యంగా నడిచారు.. ఆదర్శంగా నిలిచారు..!

అభివృద్ధి పథంలో జేఆర్‌నగర్ కాలనీ

హెచ్‌బీకాలనీ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే

వేసవి వస్తుందంటే నగరంలో చాలా చోట్ల నీటి ఎద్దడి ప్రారంభమవుతుంది. పలుచోట్ల భూగర్భ జలాలు అడుగంటిపోతుంటాయి. ఇటువంటి పరిస్థితుల్లో వర్షం నీటిని ఒడిసిపట్టి భూమిలోకి ఇంకిస్తూ జేఆర్‌నగర్ కాలనీవాసులు ఆదర్శంగా నిలుస్తున్నారు. వినియోగంలో లేని బావులను సైతం ఇంకుడు గుంతలుగా మారుస్తున్నారు. వీటి ద్వారా భూగర్భ జలాలను సంరక్షిస్తున్నారు.

నిర్మించిన ఇంకుడు గుంతల వద్ద జేఆర్‌నగర్ కాలనీవాసులు

ఇంటింటా ఇంకుడు గుంతలు: నగరంలో 2011 ఏడాదిలో భూగర్భ జలాలు తగ్గిపోయి నీటి ఎద్దడి నెలకొంది. దీంతో కాలనీవాసులు జలసంరక్షణ ఆవశ్యకతను గుర్తించారు. అప్పట్లో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబును కలిసి ఇంకుడుగుంతలు నిర్మించాలని కోరారు. ఆయన స్పందించి కాలనీలో మూడు చోట్ల ఇంకుడుగుంతలు తవ్వించారు. రహదారుల పక్కన వర్షంనీరు పారే ప్రాంతాల్లో వాటిని ఏర్పాటు చేశారు. తర్వాత కాలనీవాసులు అపార్టుమెంట్లు, నివాసాల వద్ద సుమారు 28 వరకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకున్నారు. అపార్టుమెంట్ల టెర్రస్‌పై నుంచి పడిన వర్షం నీటిని భూమిలోకి ఇంకిస్తున్నారు.

ఏడు ఎకరాల విస్తీర్ణంలో..: జేఆర్‌నగర్(జగన్నాథరాజునగర్) కాలనీ 1993లో ప్రారంభమైంది. అప్పట్లో కేవలం 2 అపార్టుమెంట్లు, 15 ఇళ్లు, 350 మంది జనాభా ఉండేవారు. ప్రస్తుతం 30 అపార్టుమెంట్లు, 40 వరకు ఇళ్లు, 2వేలకుపైగా జనాభా ఉన్నారు. ప్రారంభం నుంచి జేఆర్‌నగర్ నివాసితుల సంక్షేమ సంఘంగా ఏర్పడి ఐక్యంగా సమస్యలను పరిష్కరించుకుంటున్నారు. వర్షంనీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, పచ్చదనం, తడి-పొడి చెత్తపై అవగాహన చేపట్టడం వంటివి కార్యక్రమాలు చేపడుతుంటారు. తూర్పు నియోజకవర్గ పరిధి జాతీయ రహదారి ఆనుకుని వెంకోజీపాలేనికి వెళ్లే మార్గంలో సుమారు ఏడు ఎకరాల స్థలంలో ఈ కాలనీ ఉంది.

లభించిన అవార్డులు: కాలనీలో 2011 నుంచి ఇప్పటి వరకు నీటి ఎద్దడి తలెత్తలేదు. సుమారు 80 అడుగుల్లోనే భూగర్భ జలం ఉంది. జల సంరక్షణలో కాలనీవాసులు కనబర్చిన శ్రద్ధకు 2018లో కేంద్ర జల శక్తిశాఖ అవార్డు దక్కింది. 2020లో వాటర్ హీరో, 2022లో దిల్లీలోని వాటర్ డైజెస్ట్ సంస్థ నుంచి ఉత్తమ నివాసుల సంక్షేమ సంఘం అవార్డులు అందుకుంది. 2024 నవంబరులో జరిగిన జాతీయ కాలనీ సంఘాల సమైక్య వార్షిక సమావేశంలో మరోసారి అవార్డు లభించింది. కాలనీ అభివృద్ధిలో సంఘం అధ్యక్షుడు డాక్టర్ కె.ఎస్.ఆర్.మూర్తి, కార్యదర్శి పెరుమాళ్ల రాజు, ఉపాధ్యక్షుడు కె.దేవేంద్రవర్మ, సభ్యులు సుబ్రహ్మణ్య శివప్రకాష్ కృషి ఉందని కాలనీవాసులు తెలిపారు.

'కపుల్ ఫ్రెండ్లీ' చిత్ర బృందం సందడి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: 'కపుల్ ఫ్రెండ్లీ' చిత్ర బృందం సోమవారం నగరంలో సందడి చేసింది. చిత్ర విజయోత్సవ యాత్రలో భాగంగా మెలోడీ థియేటర్‌లో ప్రేక్షకులతో కలిసి చిత్రాన్ని వీక్షించింది. అనంతరం కథానాయకుడు సంతోష్ శోభన్ ప్రేక్షకులను పలకరించి ఈ చిత్రంపై వారి స్పందన తెలుసుకున్నారు. తాను చిత్ర పరిశ్రమలో అడుగు పెట్టి పదేళ్లవుతోందని, తన సినిమా ప్రదర్శించే థియేటర్ బయట హౌస్‌ఫుల్ బోర్డు చూడాలనే తన కల ఈ చిత్రంతో తీరిందని అన్నారు. ఇంతటి విజయాన్ని అందించిన అభిమానుల ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. ఈ సినిమాకి ఇంతటి ఆదరణ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కథానాయిక మానస వారణాసి మాట్లాడుతూ ఈ చిత్రం తనకు మంచి గుర్తింపును ఇస్తుందని అన్నారు.

మాట్లాడుతున్న కథానాయకుడు సంతోష్ శోభన్, చిత్రంలో కథానాయిక మానస వారణాసి

తీరానికి పోటెత్తిన భక్తజనం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినం జాగారం అనంతరం భక్తులు సముద్ర పుణ్య స్నానాలకు పోటెత్తారు. జోడుగుళ్లపాలెం, అప్పుఘర్ తీరాలు కిటకిటలాడాయి. ఆరిలోవ పోలీసులు, మెరైన్, అటవీశాఖల అధికారులు భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. గజ ఈతగాళ్లతో 100 మీటర్ల మేర బోట్లతో బందోబస్తు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. అప్పుఘర్ నుంచి తెన్నేటిపార్కు తీరం వరకు బీచ్‌రోడ్డులో వాహనాలు బారులుతీరాయి. జోడుగుళ్లపాలెం తీరంలోని అష్టదేవతల అమ్మవారు, ఆంజనేయస్వామి, గంగమ్మతల్లి ఆలయ కమిటీ, తెదేపా కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కమిటీ ప్రతినిధులు గరికిన నూకరాజు, సుబ్బరాజు, ఎం.చిన్నారావు, యు.అప్పారావు, బి.గోవింద్, ఉమ్మిడి సుజాతారాజ్, కారి రామారావు, మసేను తదితరులు పాల్గొన్నారు.

జోడుగుళ్లపాలెం తీరంలో పుణ్యస్నానాలకు వచ్చిన భక్తులు

భక్తులకు ప్రసాదాల వితరణ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి జాగారం చేసి సోమవారం సముద్రస్నానాలకు వచ్చిన భక్తులకు లాసన్సుబేకాలనీ బీచ్ వద్ద తెదేపా నాయకులు ప్రసాద వితరణ చేపట్టారు. తెదేపా విశాఖ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు చోడే పట్టాభిరామ్, నాయకులు పోతన్నరెడ్డి, జి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రసాదాలను పంపిణీ చేస్తున్న పట్టాభిరామ్ తదితరులు

అక్కడ నిత్యం కస్సు 'బస్సే'

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: పదో వార్డు పరిధి రవీంద్రనగర్ ప్రాంతానికి సమయానికి బస్సులు రాకపోవడంతో స్థానికులు ఇక్కట్లు పడుతున్నారు. ముఖ్యంగా ఉదయం 10గంటలలోపు ముప్పావు గంటకు గాని ఒక బస్సు రాకపోవడంతో ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరుకోలేకపోతున్నారు. ఈ ప్రాంతంలో అధికంగా పేద, మధ్యతరగతి ప్రజలు ఉంటున్నారు. వీరంతా నిత్యం వివిధ పనుల కోసం నగరంలోకి వెళ్తుంటారు. ఇందు కోసం ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తుంటారు. ఉదయం 7.30 గంటలకు బస్‌స్టాప్‌నకు వచ్చినా బస్సులు తక్కువగా ఉండడం, నడిచేవి సమయపాలన పాటించకపోవడంతో గమ్యస్థానాలకు చేరలేకపోతున్నారు. అధికారులు స్పందించి బస్సుల సంఖ్య పెంచి, సమయపాలన పాటించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

రవీంద్రనగర్ చివరి బస్‌స్టాపు వద్ద ప్రయాణికుల నిరీక్షణ

అంకోసా అధ్యక్షుడు డాక్టర్ అప్పారావుకు సత్కారం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: నగరానికి చెందిన ప్రముఖ ఈఎన్టీ సర్జన్, ఆంధ్రా మెడికల్ కాలేజ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్(అంకోసా) అధ్యక్షుడు డాక్టర్ ఎస్.కె.అప్పారావును ఈనెల 15న కాలికట్‌లో జరిగిన ఇండియన్ ఒటాలజీ లీగ్ కార్యక్రమంలో నిర్వాహకులు మనంగా సత్కరించారు. కొలెస్టియాటోమా యాజమాన్య పద్ధతుల్లో తాజాగా వచ్చిన ఆధునిక వైద్య విధానాలపై జరిగిన చర్చలో డాక్టర్ అప్పారావు కీలక ఉపన్యాసం చేశారు. ఆయనతో పాటు దేశ, విదేశాల నుంచి 15 మంది ఈఎన్టీ సర్జన్లు హాజరై ప్రసంగించారు. నిర్వాహక కమిటీ ఛైర్మన్ డాక్టర్ షప్రుద్దీన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారని డాక్టర్ అప్పారావు తెలిపారు.

సామరస్య వాతావరణానికి భంగం కలిగించొద్దు..

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో సామరస్య వాతావరణానికి భంగం కలిగించేలా పలువురు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు సోమవారం ఏయూ అవుట్‌గేట్ వద్ద నిరసన తెలియజేశారు. రెండు సంఘాల నాయకులు వెంకటరమణ, నాగరాజు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిన విశ్వవిద్యాలయంలో ఇటీవల పలువురు ఉద్దేశపూర్వకంగా వివాదాలు సృష్టించడం వంటి ఘటనలు జరిగినాయని ఆరోపించారు. ఈ విషయమై వీసీని కలిసి వినతిపత్రం అందించామని, ఆయన కారక వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు. దీనిపై వర్సిటీ యాజమాన్యం బహిరంగ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

నిరసన తెలియజేస్తున్న ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థులు

ఏయూ సమాచారం

నాలుగో రోజుకు అతిథి అధ్యాపకుల నిరసన

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో అతిథి అధ్యాపకుల నిరసన నాలుగో రోజుకు చేరింది. సంఘం అధ్యక్షుడు సురేష్ మీసాల ఆధ్వర్యంలో నిరసనల్లో సోమవారం పలువురు అతిథి అధ్యాపకులు పాల్గొన్నారు. మిలన్ కార్యక్రమంలో పాల్గొనడానికి నగరానికి వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తమ సమస్యను పట్టించుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ తమ సమస్యలపై స్పందించాలని విన్నవించారు.

టీటీపీల విధానం సరికాదు: రిజిస్ట్రార్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలోని వివిధ విభాగాలలో టెంపరరీ టీచింగ్ అరేంజ్‌మెంట్(టీటీపీ)గా 2025-26 సంవత్సరానికి సేవలు అందిస్తున్న సిబ్బంది ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం సరికాదని ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు ఒక ప్రకటనలో తెలిపారు. తాత్కాలిక విధానంలో టీటీపీ ఏలాగా తీసుకోవడానికి ఇచ్చిన ప్రకటనలో గంటకు థియరీ సబ్జెక్టుకు రూ.750, ల్యాబ్‌కు రూ.500 చొప్పున సెమిస్టర్ వారీగా చెల్లించేలా పేర్కొన్నామన్నారు. దానికి విరుద్ధంగా వేతనం పెంచాలని టీటీపీలు ధర్నాలు చేయడం, విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిరాహార దీక్షలు చేయడం సరికాదన్నారు. వ్యక్తిగత దూషణలకు దిగడాన్ని ఖండిస్తున్నామన్నారు. వారికి కేటాయించిన తరగతులను సకాలంలో పూర్తి చేసి, ఇతర వృత్తి పరమైన బాధ్యతలు, విధులను నిర్వహించుకోవాలని వెసులుబాటు కల్పించినట్లు గుర్తు చేశారు.

గుంతలు తవ్వితే పూడ్చరంతే..!

చినగదిలి (ఆరిలోవ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 11వ వార్డు గాంధీనగర్ వీధుల్లో ఇళ్లకు కొళాయి కనెక్షన్లు ఇచ్చేందుకు ఇటీవల సిమెంటు రోడ్డుపై గుంతలు తవ్వారు. కొళాయిలు ఏర్పాటు చేసి రెండు నెలలైనా వాటిని పూడ్చకుండా వదిలేశారు. దీంతో ద్విచక్ర వాహన చోదకులు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నారు, రాత్రి సమయంలో పడిపోతున్నారని స్థానికులు తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి గుంతలు పూడ్చాలని కోరుతున్నారు.

దర్పణం

చెత్త తొలగదు...దుర్వాసన వీడదు..

సుందర్‌నగర్ పార్కు వద్ద..

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ఆదివారం సెలవు, సోమవారం సముద్ర స్నానాల ప్రాంతంలో విధులు నిర్వహించడానికి పారిశుద్ధ్య కార్మికులు వెళ్లడంతో విశాలాక్షినగర్, సుందర్‌నగర్ ప్రాంతాల్లోని వీధులన్నీ చెత్తతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతున్నాయి. ఇంటింటి నుంచి చెత్తను సేకరించే వాహనాలు కూడా రాకపోవడంతో చెత్తకుండీలు నిండి పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. మంగళవారం నుంచైనా పరిస్థితిని చక్కదిద్దాలని స్థానికులు కోరుతున్నారు.

పొంగిన మురుగు.. నడవ తరమా?

కేఆర్ఎంకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 23వ వార్డు మద్దిలపాలెం గాయత్రీస్కూల్ నుంచి చైతన్యనగర్‌కి వెళ్లేమార్గంలో కాలువల్లో మురుగు పొంగిపోయి రహదారిపై ప్రవహిస్తోంది. వాహనచోదకులు, పాదచారులు ముక్కుమూసుకొని రాకపోకలు సాగిస్తున్నారు. పూడిక తొలగించకపోవడమే దీనికి కారణమని కాలనీవాసులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

చురుగ్గా శ్రీకాంత్‌నగర్ గెడ్డ నిర్మాణం

టీబీసీ పాయింట్ (ఆరిలోవ), న్యూస్‌టుడే: 13వ వార్డు శ్రీకాంత్‌నగర్ మీదుగా ప్రవహిస్తున్న గెడ్డకు రక్షణ గోడల నిర్మాణం చురుగ్గా సాగుతోంది. ఫిబ్రవరి 2న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు దీనికి శంకుస్థాపన చేశారు. టెండరు ప్రక్రియ పూర్తి చేశారు. గుత్తేదారు కాలువకు ఇరువైపులా రక్షణగోడ నిర్మాణం, అడుగున కాంక్రీట్ వేస్తున్నారు. ఇది పూర్తయితే గెడ్డకు ఇరువైపులా ఉన్న నివాసాలకు రక్షణ ఉంటుంది. రూ.3.34 కోట్ల అంచనా వ్యయంతో ఆయా పనులు జరుగుతున్నాయని జీవీఎంసీ డీఈ చంద్రమౌళి తెలిపారు.

మట్టి రోడ్డుకు మోక్షమెప్పుడో..!

ధారపాలెం(ఆరిలోవ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 13వ వార్డు పరిధి ధారపాలెం బంగారుతల్లినగర్ లేఅవుట్‌కు వెళ్లేందుకు ఇప్పటికీ మట్టి రోడ్డు ఉండటంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. కాలనీలో భూగర్భ మురుగు కాలువ వ్యవస్థ పూర్తయిన తరువాత సిమెంటు రోడ్డు వేస్తామని అధికారులు తెలిపారు. యూజీడీ పనులు పూర్తయి ఏడాదైనా ఇంత వరకు సిమెంటు రోడ్డు వేయటానికి చర్యలు తీసుకోలేదని కాలనీ సంఘం సభ్యులు వాపోతున్నారు. గత వైకాపా ప్రభుత్వం రోడ్డు సమస్యను పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత నిధులు మంజూరు అయ్యాయని చెబుతున్నా ఇంత వరకు పనులు చేపట్టలేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా స్పందించాలని కోరుతున్నారు.

తెలుగు సాహిత్యానికి శ్రీకృష్ణదేవరాయలు ఎనలేని సేవ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయల జయంతిని సోమవారం బీచ్‌రోడ్డులో కాపు యువసేన ఆధ్వర్యంలో నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ మాట్లాడుతూ దేశ భాషలందు తెలుగు లెస్స అని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు కృష్ణదేవరాయలన్నారు. తెలుగుభాష ఉన్నంత కాలం, తెలుగు మాట్లాడినంత కాలం ఆయన చిరస్మరణీయులన్నారు. తెలుగు సాహిత్యానికి చేసిన సేవలు మరువలేనిదన్నారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో ప్రజా గాయకుడు మజ్జి దేవిశ్రీ, కాపు యువసేన నాయకులు ఎం.రవి, ఫణీంద్రనాయుడు, భాస్కర్, చిరంజీవి పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయలు విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

5 శాతం ఉచిత స్కానింగ్ పక్కాగా అమలు చేయాలి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: అన్ని ప్రైవేట్ స్కానింగ్ కేంద్రాల్లో (క్లినిక్స్/ ల్యాబ్స్/ ఆసుపత్రులు) 5 శాతం ఉచిత స్కానింగ్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో లింగ నిర్ధారణ చట్టంపై జిల్లా స్థాయి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని, వైద్యుల విద్యార్హతలు, కేంద్రాల ధ్రువపత్రాలు పరిశీలన చేయాలని, ఆన్‌లైన్‌లో వచ్చే దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే అనుమతులు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు, కేజీహెచ్ వైద్యాధికారులు డాక్టర్ సౌమిని, బీఎస్ చక్రవర్తి, శ్రీకాంత్, లూసీ, ఏపీపీ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, చిత్రంలో డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు, వైద్యాధికారులు

'రాష్ట్ర భవిష్యత్తును మార్చేలా బడ్జెట్'

ఎంవీపీకాలనీ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే: రాష్ట్ర భవిష్యత్తు మార్చే విధంగా బడ్జెట్ ఉందని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి కె.సుహాసిని ఆనంద్ అన్నారు. సోమవారం లాసన్సుబేకాలనీలోని భాజపా కార్యాలయంలో సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. బడ్జెట్ ప్రధానంగా సంపద సృష్టి, అభివృద్ధి, సంక్షేమం అనే మూడు సూత్రాల ఆధారంగా రూపొందించాన్నారు. వికసిత భారత్ నిర్మాణానికి ఈ బడ్జెట్ పునాది వేస్తోందన్నారు. రాయలసీమ అభివృద్ధి, ఎన్టీఆర్ భరోసా, అన్న క్యాంటీన్లు, రైతులకు ఉచిత విద్యుత్తు వంటి సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించడమే కాకుండా మౌలిక వసతులు, విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి కనబర్చారని ప్రశంసించారు. కార్యక్రమంలో భాజపా జిల్లా ఉపాధ్యక్షులు ఎం.సురేష్‌బాబు, నాయకులు ఎం.నాగేంద్ర, రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఇ. కార్పొరేషన్ డైరెక్టర్ ఎన్.విజయానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సుహాసిని ఆనంద్

శ్మశానవాటిక అభివృద్ధిని అడ్డుకోవద్దని నిరసన

హెచ్‌బీకాలనీ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే: పూర్వీకుల నుంచి ఉపయోగిస్తున్న శ్మశానవాటిక అభివృద్ధిని అడ్డుకోవద్దని కొత్తవెంకోజీపాలెం గ్రామ సేవా సంఘం, పాతవెంకోజీపాలెం గ్రామస్థులు, శ్రీసీతారామ సేవాసంఘం, గ్రామ సేవా సంఘం సభ్యులు కోరారు. 15వ వార్డు కొత్తవెంకోజీపాలెంలోని శ్రీజ్ఞానానంద, రామానంద ఆశ్రమం పక్కనే శ్మశానవాటిక ఉంది. శ్మశాన వాటికకు వెళ్లడానికి రోడ్డు లేకపోవడంతో ఇటీవల గ్రామస్థులు సొంత నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టారు. రోడ్డు వేసిన తరువాత స్థల వివాదం న్యాయస్థానంలో ఉందని దేవస్థానం అధికారులు అభ్యంతరం తెలిపారు. దీంతో అధికారులు, గ్రామస్థుల మధ్య వాగ్వాదం చేసుకుంది. అనంతరం స్థానికులు శ్మశాన వాటికకు వెళ్లేమార్గంలో నిరసన చేపట్టారు. వంటా వార్పు ఏర్పాటు చేసి భోజనాలు చేశారు. దిష్టిబొమ్మతో శవ యాత్ర చేసి రహదారిపై దహనం చేశారు.

దిష్టిబొమ్మతో నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

గాడిన పడని 'ట్రాక్'

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: కైలాసగిరిపై రెండు నెలల క్రితం ఆగిపోయిన అద్దాల రైలు ఇప్పటికీ కదల్లేదు.. పాతికేళ్ల క్రితం వేసిన ట్రాక్ నిర్వహణ లేక పలుచోట్ల విరిగిపోయి ఉంది. తాత్కాలికంగా మరమ్మతులు చేసి పలుమార్లు రైలును తిప్పేశారు. రెండునెలల క్రితం బ్రేకులు పడక రైలు వెనక్కి రావడంతో ప్రయాణికులు హాహాకారాలు పెట్టారు. ఎవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. అప్పటి నుంచి ట్రాక్ మరమ్మతులకు నోచుకోకపోవడంతో అద్దాల రైలు మూలకు చేరింది. రాష్ట్రం నలుమూలల నుంచే కాక దేశవిదేశాల నుంచి పర్యాటకులు కైలాసగిరికి వస్తుంటారు. ప్రస్తుతం ఐఎఫ్ఆర్ విన్యాసాలు కూడా జరగనున్నాయి. ఇప్పటికైనా ట్రాక్‌కు మరమ్మతులు చేసి అద్దాల రైలును అందుబాటులోకి తీసుకురావాలని పర్యాటకులు కోరుతున్నారు.

కైలాసగిరిపై రైలు ట్రాక్ ఇలా..

బీచ్‌లో 200 మంది గజ ఈతగాళ్లు విధులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అప్పుఘర్, కోస్టల్‌బ్యాటరీ, గోకుల్‌పార్కు, వుడాపార్కు, జోడుగుళ్లపాలెం, ఆర్కే‌బీచ్, రుషికొండ, అప్పికొండ బీచ్ ప్రాంతాల్లో 200 మంది గజ ఈతగాళ్ల విధులు నిర్వహించేలా మత్స్యశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. శివరాత్రి జాగరణ చేసిన తర్వాత సోమవారం అధికసంఖ్యలో భక్తులు సముద్ర స్నానాలు చేస్తారు. ఆ సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ఎవరైనా సముద్రంలో మునిగిపోతే వెంటనే రక్షించేందుకు వీలుగా కలెక్టర్ ఆదేశాల మేరకు వీరిని నియమించినట్లు మత్స్యశాఖ జేడీ పి.లక్ష్మణరావు తెలిపారు.

కమాండ్ ముంగిట పతాకాల రెపరెపలు

సింధియా, న్యూస్‌టుడే : తూర్పు నావికాదళం ముఖ్య కార్యాలయం 'ఐఎన్ఎస్ సర్కార్స్' ప్రవేశ ద్వారం చెంత పలు దేశాల జాతీయ పతాకాలు రెపరెపలాడుతున్నాయి. భారత నౌకాదళం మిలన్, ఐఎఫ్ఆర్, నేవీ సింపోజియం వంటి అత్యంత ప్రాధాన్య కార్యక్రమాలకు ఈస్టర్న్ నేవల్ కమాండ్‌ను వేదికగా చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే సముద్రం వద్ద 'మిలన్ విలేజ్'ను శ్రీకారం చుట్టారు. ఈనెల 17న సాయంత్రం భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐఎన్ఎస్ సుమిత్రపై నుంచి ఫ్లీట్ రివ్యూ చేయనున్నారు. పలు దేశాల నుంచి నౌకలు చేరుకుంటున్న దృష్ట్యా ఐఎఫ్ఆర్‌లో భాగస్వామ్యం అయ్యే దేశాల జాతీయ పతాకాలను కమాండ్ ప్రవేశ ద్వారం ముంగిట ఏర్పాటు చేశారు.

ఈఎన్‌సీ ముఖద్వారం వద్ద పలు దేశాల జాతీయ పతాకాలు

PUBLIC NOTICE

Under instructions of our client this notice is hereby given to the general public that the original title deeds relating to the immovable property standing in the name of Sri Pillala Bhaskara Rao, S/o Pillala Appala Raju, D.No. 8-11-3, Netaji Street, Chinna Waltair, Visakhapatnam, have been lost.

The details of the documents are as follows:

1. Registered Sale Deed bearing Document No. 1421/1993, registered in the office of the Joint Sub-Registrar, Visakhapatnam.
2. Registered Document bearing Document No. 3066/2006, registered in the office of the Joint Sub-Registrar, Madhurawada, Visakhapatnam.

The above original documents were lost while our clinet was travelling from his residence to a Xerox shop for taking photocopies on 19-11-2025. Despite diligent search, the documents could not be traced.

If any person has found or is in possession of the above said original documents, he / she is hereby requested to return the same to the undersigned address.

Any person having any claim, right, title, interest, or objection in respect of the above said documents or property is hereby required to intimate the same in writing to the undersigned within 15 days from the date of publication, failing which it shall be presumed that no one has any claim whatsoever and further necessary steps will be taken for obtaining certified copies and other appropriate reliefs at the risk of such claimant.

SCHEDULE OF PROPERTY: (01) Doc. No.1421/1993, Extend 167 sq.yards, Sy.No. 100/1, 2, 3, 4 and 5. **Boundaries: East:** Plot No.130, 131, **West:** 60 feet road, **North:** Plot No.135, **South:** Plot No.137.

(02). Doc. No.3066/2006, **Extend:** 133.33 sq.yards, Sy.No. 100/1, 2, 3, 4 and 5. **Boundaries: East:** Plot no.98, **West:** 33 feet road, **North:** Plot No.112, **South:** Plot No.114.

Sri Pillala Bhaskara Rao S/o. Pillala Appala Raju
8-11-3, Netaji Street, Chinna Waltair, Visakhapatnam.
Contact: 7013185917. AADHAR No. 3041 9930 0777

PPS ASSOCIATES
Y.SUJATHA, P.MURALI GOPAL, Advocates
D.No. 49-19-20, Lalithanagar
Visakhapatnam -530016
Date: 16-02-2026
Place: Visakhapatnam
Cell: 9701862649, 9848320248

10th DEATH ANNIVERSARY



Prof. ATHIA SHAMEEM
M.Sc., Ph.D
01-07-1950 -- 17-02-2016

In the loving memory of
Prof. **ATHIA SHAMEEM**

We Miss you each and every moment of our lives.
Your presence continues to surround us.
You live in the hearts & minds of loving family you left behind.

Fondly Remembered by

Husband:
Prof. K.V.RAMANA MURTY
Sons: NISHATH KORADA
SUSHATH KORADA

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

సామరస్య వాతావరణానికి భంగం కలిగించొద్దు..

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో సామరస్య వాతావరణానికి భంగం కలిగించేలా పలువురు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, ఎస్‌ఎఫ్‌ఐ, ఏఐఎస్‌ఎఫ్ విద్యార్థులు సోమవారం ఏయూ అవుట్‌గేట్ వద్ద నిరసన తెలియజేశారు. రెండు సంఘాల నాయకులు వెంకటరమణ, నాగరాజు మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిన విశ్వవిద్యాలయంలో జరిపిన పలువురు కర్రలతో విహరించడం వంటి ఘటనలు జరిగాయని ఆరోపించారు. ఈ విషయమై వీసీని కలిసి వినతిపత్రం అందించామని, ఆందోళనకు వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారన్నారు. దీనిపై వర్సిటీ యాజమాన్యం బహిరంగ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 50వ వార్డు మురళీనగర్ సెక్టార్-8లో కాలువల వ్యర్థాలతో నిండి, మురుగు నిలిచి తీవ్ర దుర్వాసన వెదజల్లుతూ ఇబ్బందులు పడుతున్నాం. - బి.రాంబాబు ✓: సమస్యను పరిష్కరించి కాలువల శుభ్రతకు చర్యలు తీసుకుంటాం. - వి.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

నులి పురుగులను.. నులిమేద్దాం

మాధవధార, న్యూస్‌టుడే

కడుపులోని నులి పురుగుల కారణంగా పిల్లలు అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. వీటివల్ల విద్యార్థులు రక్తహీనత, ఆకలి మందగించడం, నీరసం, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి వాటితో పిల్లలు ఇబ్బందులు పడుతుంటారు. ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. నులి పురుగులను నులిమేద్దాం నినాదంతో ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసేందుకు యంత్రాంగం సిద్ధమైంది. ఆల్బెండజోల్ 400 ఎంజీ మాత్ర ఏడాదికి రెండుసార్లు వేసుకుంటే నులి పురుగుల్ని పూర్తిగా నిర్మూలించవచ్చు. 2 నుంచి 5 ఏళ్లలోపు పిల్లలకు అరమాత్ర, 6 నుంచి 19 ఏళ్ల వారికి పూర్తి మాత్ర వేసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.

మాధవధార ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు మాత్రలు అందజేస్తున్న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది

17 ఆరోగ్య కేంద్రాల్లో..

ఉత్తర నియోజకవర్గంలో 17 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని అంగన్‌వాడీ, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నారు. ఇప్పటికే ఆయా కేంద్రాల వైద్య సిబ్బందితో పాఠశాలలకు వెళ్లి మాత్రలు పంపిణీ చేశారు. ఒకవేళ జ్వరం వచ్చిన, అనారోగ్యం ఉన్న వారికి పంపిణీ చేయరు. ఆటువంటి వారికి రెండో సారి 24న పంపిణీ చేస్తామని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తెలియజేశారు. నియోజకవర్గంలో సుమారు 94 వేల మంది విద్యార్థులు ఉన్నట్లు అంచనా. ఆయా పాఠశాలలకు దాదాపు 1 లక్ష మాత్రలు అందజేశారు.

ఉత్తరం నియోజకవర్గంలో..

అంగన్‌వాడీ కేంద్రాలు	13
ప్రాథమిక పాఠశాలలు	14
ఉన్నత పాఠశాలలు	8
ప్రైవేటు పాఠశాలలు	28
కళాశాలలు	5

సాధించిన పతకాలతో జి.విజయలక్ష్మి

వెటరన్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్‌పూర్ నగరంలో నిర్వహించిన 45వ జాతీయ మాస్టర్స్(వెటరన్) అథ్లెటిక్స్ పోటీల్లో విశాఖ ఉద్యోగిని బి.విజయలక్ష్మి సత్తా చాటారు. ఈనెల 13 నుంచి 15 వరకు జరిగిన పోటీల్లో వంద మీటర్ల పరుగుపందెం, డిస్కస్‌త్రో, లాంగ్‌జంప్ విభాగాల్లో వెండి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

ఆధునిక క్రీడా సదుపాయాలతో పార్కుల నిర్మాణం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: అక్కయ్యపాలెం నుంచి పోర్టు ఆసుపత్రి ఎదురుగా ఉన్న గ్రీన్‌బెల్ట్ స్థలంలో నిర్మించిన పార్కులు, మున్సిపల్ తాటిచెట్లపాలెం, పల్లవి అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో నిర్మించిన సామాజిక భవనాలను ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.3.60 కోట్లతో 14 చోట్ల పార్కులు కట్టామన్నారు. మూడు సామాజిక భవనాల కోసం రూ.82.33 లక్షలు జీవీఎంసీ మంజూరు చేసిందన్నారు. గ్రీన్‌బెల్ట్ స్థలంలో బాస్కెట్‌బాల్, క్రికెట్, ఫుట్‌బాల్ వంటి ఆధునిక క్రీడా సదుపాయాలు కల్పించామన్నారు. యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడంతో పాటు ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.డి.నజీర్, జనసేన సమన్వయకర్త పసుపులేటి ఉషాకిరణ్, రాష్ట్ర బి.సి.సెల్ ఉపాధ్యక్షుడు కొయిలాడ వెంకటేష్, కార్పొరేటర్ బి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీరాముడి విగ్రహం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, కార్పొరేటర్ బి.శ్రీనివాసరావు తదితరులు

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: జీవీఎంసీ 46వ వార్డు శాంతినగర్‌లో రూ.1.95 కోట్లతో నిర్మిస్తున్న నాలుగు స్టార్మ్ వాటర్ డ్రైనేజీ పనులకు ఉత్తరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వార్డులో కొండవాలు ప్రాంతాలు అధికంగా ఉన్నాయని ఇక్కడి మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, జనసేన సమన్వయకర్త ఉషాకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

■ ప్రత్యేక అధికారుల నియామకం

సీతంపేట, న్యూస్‌టుడే: జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమ పర్యవేక్షణ బాధ్యతలు చూసేందుకు ఇద్దరు అధికారులను నియమించినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు తెలిపారు. ప్రాంతీయ ఆరోగ్య సంచాలకులు డాక్టర్ పి.రాధారాణి, సంయుక్త సంచాలకులు డాక్టర్ నరేంద్రను నియమించామన్నారు. అంగన్‌వాడీ, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో చదివే 19 ఏళ్లలోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

■ బీచ్‌లో 200 మంది గజ ఈతగాళ్ల విధులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అప్పుఘర్, కోస్టల్‌బ్యాటరీ, గోకుల్‌పార్కు, పెదజాలరిపేట, భీమునిపట్నం, ఆర్‌కేబీచ్, రుషికొండ, అప్పికొండ బీచ్ ప్రాంతాల్లో 200 మంది గజ ఈతగాళ్లు విధులు నిర్వహించారు. మత్స్యశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. శివరాత్రి జాగారం చేసిన తర్వాత సోమవారం అధిక సంఖ్యలో భక్తులు సముద్ర స్నానాలు చేస్తారు. ఆ సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ఎవరైనా సముద్రంలో మునిగిపోతే వెంటనే రక్షించేందుకు వీలుగా కలెక్టర్ ఆదేశాల మేరకు వీరిని నియమించినట్లు మత్స్యశాఖ జేడీ పి.లక్ష్మణరావు తెలిపారు.

■ ఘనంగా దుర్గాలమ్మ జాతర

పూర్ణామార్కెట్ (అల్లిపురం), న్యూస్‌టుడే: వెలంపేటలో సోమవారం దుర్గాలమ్మ అమ్మవారి జాతర ఘనంగా నిర్వహించారు. అర్చకులు అమరేశ్వర్ల అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు దంపతులు తొలిపూజ కార్యక్రమం జరిపించారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకున్నారు.

■ రైల్వే ఉద్యోగుల సేవలకు గుర్తింపు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: అంకితభావంతో విధులు నిర్వర్తించిన పలువురు రైల్వే ఉద్యోగులకు వాల్తేర్ డీఆర్‌ఎం లలిత్ బోహ్రా సోమవారం భద్రతా అవార్డులను ప్రదానం చేశారు. మహంతి అప్పలనాయుడు, బోరా స్వామయ్య రెడ్డి, కె.మధుసూదనరావు, శశికాంత్ రాయ్, టి.సుబ్రహ్మణ్యం, రాస్‌బహారీ కుమార్, సుబ్రతానాథ్, జి.శ్రీనివాస్, జి.పరసరామయ్య అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా డీఆర్‌ఎం మాట్లాడుతూ ప్రమాదాలకు తావులేకుండా సకాలంలో స్పందించిన సంబంధిత ఉద్యోగుల సేవలను కొనియాడారు. ఇలాంటి చర్యలు భారతీయ రైల్వేలో బలమైన భద్రతా వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తాయన్నారు.

భద్రతా అవార్డులు అందుకున్న సిబ్బందితో డీఆర్‌ఎం లలిత్ బోహ్రా

■ భద్రతా చర్యలపై సీపీ ఆరా..

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రి నుంచి తెల్లవారుజాము వరకు నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఆర్.కె.బీచ్, అప్పికొండ బీచ్‌ల వద్ద చేపట్టిన పెట్రోలింగ్‌లో పాల్గొన్నారు. అన్ని ముఖ్య ప్రాంతాల్లో డ్రోన్ల పనితీరుపై ఆరా తీశారు. రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక పోలీస్ టెంట్లను పర్యవేక్షించారు.

ఆర్‌కే బీచ్ పరిసరాలను పరిశీలిస్తున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ తదితరులు

పెట్రో ఉత్పత్తుల వినియోగం తగ్గించాలి

కంచరపాలెం, న్యూస్‌టుడే: పెట్రో ఉత్పత్తుల వినియోగం తగ్గించాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణ తెలిపారు. కళాశాలలో సోమవారం సమగ్ర ఇంధన సంరక్షణ క్షమత మహోత్సవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ పెట్రోల్, డీజిల్, గ్యాస్‌ను మితంగా వినియోగించాలన్నారు. వీలైనంత వరకు నడక, సైక్లింగ్ వంటివి చేయాలన్నారు. తద్వారా పర్యావరణ పరిరక్షణ దోహదపడుతుందన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. విభాగాధిపతులు ఎం.నారాయణ, కె.ఫణికృష్ణ, వర్క్‌షాప్ సూపరింటెండెంట్ ఎం.మల్లేశ్వరరావు, డాక్టర్ కె.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వ్యర్థాలు తొలగించకుండా దిమ్మెల ఏర్పాటు

కంచరపాలెం, న్యూస్‌టుడే: పచ్చని చెట్లతో కళకళలాడుతున్న గ్రీన్‌బెల్ట్‌లో టన్నుల కొద్దీ భవన నిర్మాణ వ్యర్థాలు పడేస్తున్నారు. కొండవాలు ప్రాంతం శ్రీనివాస నగర్ నుంచి ఎన్‌ఏడీజంక్షన్ కాలనీకి వెళ్లే రోడ్డులో రాత్రి పూట ఎవరూ చూడని సమయంలో లారీలతో తీసుకొచ్చి డంపింగ్ చేస్తున్నారు. పర్యవేక్షించాల్సిన జీవీఎంసీ అధికారులు మిన్నకుండటంతో రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ... పక్కన వ్యర్థాలు కొండలా పేరుకుపోతున్నాయి. వాటిని తొలగించకుండా, వ్యర్థాలు రోడ్డు మీదకు రాకుండా సిమెంట్ దిమ్మెలు అడ్డుగా పెడుతున్నారు. దీనివల్ల రహదారి ఇరుకుగా మారుతోందని స్థానికులు వాపోతున్నారు. భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించి పూలమొక్కలు, చెట్లు నాటాలని స్థానికులు కోరుతున్నారు.

నిత్యావసర సరుకులతో దాతలు, మానవసేవే మాధవసేవ అసోసియేషన్ సభ్యులు

నిరుపేదలకు నిత్యావసరాల పంపిణీ

మురళీనగర్, న్యూస్‌టుడే: సేవా కార్యక్రమాల్లో భాగంగా మానవసేవే మాధవసేవ అసోసియేషన్ సభ్యులు సోమవారం నిరుపేదలకు నెలకు సరిపడ నిత్యావసరాలను పంపిణీ చేశారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఇద్దరికి నిత్యావసరాలతో పాటు ఒక్కొక్కరికి రూ.6 వేలు చొప్పున నగదు వైభవపుడి దివ్యక్షేత్రం ప్రధాన అర్చకులు శేషస్వామి చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు డి.వరప్రసాద్, వ్యవస్థాపకులు ఎస్.భానుప్రకాష్, కార్యదర్శి పి.శ్రీనివాసరావు, కోశాధికారి టి.సూరిబాబు, కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

భక్తులకు ప్రసాదాలు అందజేత

వన్‌టౌన్, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సముద్ర స్నానాలు చేసిన భక్తులకు బీచ్‌రోడ్డులోని నోవాటెల్ హోటల్ నుంచి కోస్టు బ్యాటరీ వరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రసాదాల శిబిరాలను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రారంభించి పంపిణీ చేశారు. పులిహోర, స్వీట్లు, పొంగలి భక్తులకు అందజేశారు. కూటమి పార్టీల నాయకులు మన్యాల శ్రీనివాసరావు, చిన్న, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

భక్తులకు ప్రసాదాలు అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పెద్ద వీధిలోని నూకాలమ్మ గుడి వద్ద మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. స్వామి వివేకానంద సేవా సంస్థ గౌరవాధ్యక్షులు డాక్టర్ సీఎంఏ జహీర్ అహ్మద్, రౌండ్ టేబుల్ సంస్థ సభ్యులు మసూద్‌అహ్మద్ పాల్గొన్నారు.

భక్తులకు అన్నప్రసాదాలు వడ్డిస్తున్న డాక్టర్ జహీర్ అహ్మద్

అంకోసా అధ్యక్షుడు డాక్టర్ అప్పారావుకు సత్కారం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: నగరానికి చెందిన ప్రముఖ ఈఎన్‌టీ సర్జన్, ఆంధ్రా మెడికల్ కాలేజ్ ఓల్డ్ స్టూడెంట్స్ అసోసియేషన్(అంకోసా) అధ్యక్షుడు డాక్టర్ ఎస్‌కేఈ అప్పారావును ఈనెల 15న కాలికట్‌లో జరిగిన ఇండియన్ ఒటాలజీ లీగ్ కార్యక్రమంలో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కొలెస్టియాటోమా యాజమాన్య పద్ధతుల్లో తాజాగా వచ్చిన ఆధునిక వైద్య విధానాలపై జరిగిన చర్చలో డాక్టర్ అప్పారావు కీలక ఉపన్యాసం చేశారు. ఇతనితో పాటు దేశ, విదేశాల నుంచి 15 మంది ఈఎన్‌టీ సర్జన్లు హాజరై ప్రసంగించారు. నిర్వాహక కమిటీ ఛైర్మన్ డాక్టర్ షఫ్రుద్దీన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారని డాక్టర్ అప్పారావు తెలిపారు.

డాక్టర్ ఎస్‌కేఈ అప్పారావును సత్కరిస్తున్న నిర్వాహకులు

పునరుద్ధరించిన సామాజిక భవనం ప్రారంభం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పాతనగరంలోని కోటవీధి సమీపంలోని పెర్రిరోడ్డులో పునరుద్ధరించిన వాడబలిజ సామాజిక భవనాన్ని దక్షిణం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. సీఎస్‌ఆర్ కార్యక్రమాల్లో భాగంగా వేదాంత గ్రూపు ఈ భవనాన్ని నవీకరించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాలు, శిక్షణ శిబిరాల నిర్వహణకు ఇది ఉపయోగపడుతుందన్నారు. నియోజకవర్గంలో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తున్నామని, రహదారులను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. శిథిలమైన ప్రభుత్వ భవనాల స్థానంలో కొత్తవి నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మహమ్మద్ సాధిక్, వేదాంత గ్రూపు ప్రతినిధులు సునంద్, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుతో చెక్కులు పొందిన లబ్ధిదారులు

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

సీతంపేట, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు సోమవారం అందజేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన 9 మందికి రూ.5.04 లక్షల విలువైన చెక్కులు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి అందేలా కృషి చేస్తున్నామన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమన్నారు. కార్యక్రమంలో ఆయా వార్డు కూటమి నేతలు పాల్గొన్నారు.

సమాజహితానికి బ్రహ్మకుమారీలు కృషి

మురళీనగర్, న్యూస్‌టుడే: మురళీనగర్ సెక్టార్-7 బ్రహ్మకుమారీస్ శాంతిధామంలో శివరాత్రి ముగింపు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఓఎస్‌డీ కింజరాపు ప్రభాకర్ పాల్గొన్నారు. గత నాలుగు రోజులుగా జరుపుతున్న వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్న వారందరినీ ఆయన అభినందించారు. బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజహితంగా ఉంటున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ ఇన్‌ఛార్జ్ బి.కె.అపరంజి, సభ్యులు పాల్గొన్నారు.

చిన్నారులతో కింజరాపు ప్రభాకర్

అలంకరణలో శివలింగం

జలధార వద్ద స్నానమాచరించేందుకు వచ్చిన భక్తులు

శివాలయంలో ప్రత్యేక పూజలు

మాధవధార, న్యూస్‌టుడే: మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మాధవధారలోని మల్లికార్జునస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు ప్రత్యేక పూజలు చేశారు. లింగోద్భవ పూజలు జరిపారు. రాత్రంతా ఉపవాస, జాగారం చేసిన భక్తులు తెల్లవారుజామున 3 గంటల నుంచే జలధార వద్ద స్నానమాచరించేందుకు బారులుతీరారు. జలధారలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామిని దర్శించుకొని దీక్షలు విరమించారు. మల్లికార్జునస్వామి ఆలయంలో వెలసిన చారిత్రక శివలింగాన్ని ప్రత్యేకంగా అలంకరించారు.

19న సప్త శక్తి సంగమ్ ముగింపు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా సప్తశక్తి సంగమ్ ముగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దక్షిణ్ క్షేత్ర సంయోజికి డాక్టర్ బండారు ధరణి ప్రియ తెలిపారు. 19న కళాభారతి ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. సోమవారం ద్వారకానగర్ శ్రీకృష్ణ విద్యామందిర్‌లో ఆమె విలేకరులతో మాట్లాడారు. ముగింపు కార్యక్రమానికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈపీఎస్ భాగ్యలక్ష్మి, ప్రధాన వక్తగా టి.రాధాబాయి హాజరై మహిళల శక్తి, సామర్థ్యాలు తదితర అంశాలపై ప్రసంగిస్తారన్నారు. సమావేశంలో అంజలి ప్రసాద్, జనపరెడ్డి ఉమాదేవి పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ ధరణిప్రియ, తదితరులు

5 శాతం ఉచిత స్కానింగ్ పక్కాగా అమలు చేయాలి

వన్‌టౌన్, న్యూస్‌టుడే: అన్ని ప్రైవేట్ స్కానింగ్ కేంద్రాల్లో(క్లినిక్స్/ల్యాబ్స్/ఆసుపత్రులు) 5 శాతం ఉచిత స్కానింగ్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన ఛాంబరులో లింగ నిర్ధారణ చట్టంపై జిల్లా స్థాయి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేయాలని, వైద్యుల విద్యార్హతలు, కేంద్రాల ధ్రువపత్రాలు పరిశీలన చేయాలని, ఆన్‌లైన్‌లో వచ్చే దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే అనుమతులు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో డాక్టర్ జగదీశ్వరరావు, కేజీహెచ్ వైద్యాధికారులు డాక్టర్ సౌమిని, బీఎస్ చక్రవర్తి, శ్రీకాంత్, లూసీ, ఏపీపీ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, చిత్రంలో డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు, వైద్యాధికారుల

‘కపుల్ ఫ్రెండ్లీ’ చిత్ర బృందం సందడి

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ‘కపుల్ ఫ్రెండ్లీ’ చిత్ర బృందం సోమవారం నగరంలో సందడి చేసింది. చిత్ర విజయోత్సవ యాత్రలో భాగంగా మెలోడీ థియేటర్‌లో ప్రేక్షకులతో కలిసి చిత్రాన్ని వీక్షించింది. అనంతరం కథానాయకుడు సంతోష్ శోభన్ ప్రేక్షకులను పలకరించి ఈ చిత్రంపై వారి స్పందన తెలుసుకున్నారు. తాను చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టి పదేళ్లవుతోందని, తన సినిమా ప్రదర్శించే థియేటర్ బయట హౌస్‌ఫుల్ బోర్డు చూడాలనే తన కల ఈ చిత్రంతో తీరిందని అన్నారు. ఇంతటి విజయాన్ని అందించిన అభిమానుల ప్రేమను ఎప్పటికీ మర్చిపోలేనని అన్నారు. ఈ సినిమాకి ఇంతటి ఆదరణ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కథానాయిక మానస వారణాసి మాట్లాడుతూ ఈ చిత్రం తనకు మంచి గుర్తింపును ఇస్తుందని అన్నారు.

ప్రేక్షకులనుద్దేశించి మాట్లాడుతున్న కథానాయకుడు సంతోష్ శోభన్, కథానాయిక మానస వారణాసి

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE AT: VISAKHAPATNAM
E.P. 570/2019 in O.S.87/2009

Between:
Smt. Vastsavayee Kamala ...D.Hr
And
Smt. Sanapala Krupavathi ...J.Dr

వేలం ప్రకటన

పైనెంబరు అమలు పిటీషన్‌లో డిక్రీ బాకీ + వడ్డీ మరియు ఖర్చులు రాబట్టు నిమిత్తం జడ్జిమెంట్ డెటారు యొక్క ఈ క్రింది షెడ్యూలు ఆస్తిని **తేదీ: 03-03-2026**న వేలం వేయుటకు మహారాజశ్రీ పై కోర్టు వారు ఉత్తర్వులు జారీచేసియున్నారు. కావున వేలం తేదీ: **03-03-2026 ఉదయం 10.30 ని॥ల నుండి సా॥ 5.00 గం॥ల** మధ్య సమయంలో వేలం వేయుదురు. సదరు వేలంపాటలో పాల్గొనదలచిన ఆసక్తి గలవారు పైతేదీన, పైతెలిపిన శ్రీ కోర్టువారి ఎదుట హాజరై వేలం షరతులకు లోబడి పాడుకొనవచ్చునని యిందుమూలంగా యావన్మందికీ తెలియజేయడమైనది.

(B)-SCHEDULE PROPERTY: i.e Residential two storied house bearing D.No.39-6-76/1, Municipal Assessment No.69224 & 124393 in an extent of 83.83 Sq.Yds or 67.584 Sq.Mts in S.No.3, Plot No.15 Part and 14 Part situate in the Village Kapparada, Visakhapatnam District within the limits of Dwarakanagar Sub Registrar, Visakhapatnam: **East:** Common stair case, **South:** 20 feet Road, **West:** Common Wall, **North:** House of N. Srinivasarao.

DHR Value:	Rs. 50,00,000/-
Amin/Test Value:	Rs. 79,97,440/-
Market Value:	Rs. 49,06,381/-

(By Order of the Hon'ble Court)
V. CHANDRA SEKHAR, Advocate
Visakhapatnam, Cell : 9848313236.

బాల్‌బ్యాడ్మింటన్ విజేత ఈస్ట్‌కోస్ట్ రైల్వే విశాఖ జట్టు

కొత్తవరం(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలంలోని కొత్తవరం జడ్పీ హైస్కూల్ ఆవరణలో మూడు రోజులపాటు నిర్వహించిన జాతీయ స్థాయి ఇన్విటేషన్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలలో ఈస్ట్‌కోస్టు రైల్వే విశాఖ జట్టు విజేతగా నిలిచింది. తెలంగాణా, ఆంధ్ర, మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఒడిసా రాష్ట్రాలకు చెందిన 17 పురుష జట్లు ఈ పోటీల్లో పాల్గొనగా లీగ్, సూపర్‌లీగ్ దశలుగా నిర్వహించారు. విజేతగా రైల్వే విశాఖ జట్టు, రన్నర్‌గా చెన్నై ఐసీఎఫ్ జట్టు, మూడవ స్థానాన్ని చెన్నై ఎస్‌ఆర్‌ఎం యూనివర్శిటీ జట్టు, నాల్గవ స్థానాన్ని సికింద్రాబాద్ ఎస్‌సీఆర్ స్పోర్ట్స్ క్లబ్, ఐదవ స్థానాన్ని చెన్నై టీబీఆర్ తిరువత్తూర్ జట్లు సాధించాయి. విజేత విశాఖ జట్టుకు రూ.40 వేల నగదు, ట్రోఫీని ముఖ్యఅతిథి నాట్స్ మాజీ అధ్యక్షులు గుత్తికొండ శ్రీనివాస్ అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎం.శివశంకర్, జీఈసీ ప్రిన్సిపల్ బి.కరుణకుమార్, వడ్లమూడి యుగంధర్, మల్లిపెద్ది సుబ్రహ్మణ్యం, వడ్లమూడి దేశ్‌పతి, సమ్మెట నాగయ్య, మణికుమార్, రాంప్రసాద్, కృష్ణప్రసాద్, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు. జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికైన పింగళి లక్ష్మీనారాయణను సత్కరించారు.

విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న శ్రీనివాస్ తదితరులు

కమాండ్ ముంగిట పతాకాల రెపరెపలు

సింధియా, న్యూస్‌టుడే: తూర్పు నావికాదళం ముఖ్య కార్యాలయం ‘ఐఎన్ఎస్ సర్కార్స్’ ప్రవేశ ద్వారం చెంత పలు దేశాల జాతీయ పతాకాలు రెపరెపలాడుతున్నాయి. భారత నౌకాదళం మిలన్, ఐఎఫ్ఆర్, నేవీ సింపోజియం వంటి అత్యంత ప్రాధాన్య కార్యక్రమాలకు ఈస్టర్న్ నేవల్ కమాండ్‌ను వేదికగా చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే సముద్రికా వద్ద ‘మిలన్ విలేజ్’కు శ్రీకారం చుట్టారు. ఈనెల 17న సాయంత్రమే భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఐఎన్ఎస్ సర్కార్స్‌కు నేరుగా ఐఎన్ఎస్ డేగాకు చేరుకుంటున్న దృష్ట్యా ఐఎఫ్ఆర్‌లో భాగస్వామ్యం అయ్యే దేశాల జాతీయ పతాకాలను కమాండ్ ప్రవేశ ద్వారం ముంగిట ఏర్పాటు చేశారు.

ఈఎన్‌సీ ముఖద్వారం వద్ద పలు దేశాల జాతీయ పతాకాలు

గాడిన పడని ‘ట్రాక్’

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: కైలాసగిరిపై రెండు నెలల క్రితం ఆగిపోయిన అద్దాల రైలు ఇప్పటికీ కదల్లేదు.. పాతికేళ్ల క్రితం వేసిన ట్రాక్ నిర్వహణ లేక పలుచోట్ల విరిగిపోయి ఉంది. తాత్కాలికంగా మరమ్మతులు చేసి పలుమార్లు రైలును తిప్పేశారు. రెండునెలల క్రితం బ్రేకులు పడక రైలు వెనక్కి రావడంతో ప్రయాణికులు హాహాకారాలు పెట్టారు. ఎవరికీ ఏమీ కాకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. అప్పటి నుంచి ట్రాక్ మరమ్మతులకు నోచుకోకపోవడంతో అద్దాల రైలు మూలకు చేరింది. రాష్ట్రం నలుమూలల నుంచే కాక దేశవిదేశాల నుంచి పర్యాటకులు కైలాసగిరికి వస్తుంటారు. ప్రస్తుతం ఐఎఫ్ఆర్ విన్యాసాలు కూడా జరుగనున్నాయి. ఇప్పటికైనా ట్రాక్‌కు మరమ్మతులు చేసి అద్దాల రైలును అందుబాటులోకి తీసుకురావాలని పర్యాటకులు కోరుతున్నారు.

కైలాసగిరిపై రైలు ట్రాక్ ఇలా..

నాలుగో రోజుకు అతిథి అధ్యాపకుల నిరసన

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో అతిథి అధ్యాపకుల నిరసన నాలుగో రోజుకు చేరింది. సంఘం అధ్యక్షుడు సురేష్ మీనన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ నిరసనల్లో సోమవారం పలువురు అతిథి అధ్యాపకులు పాల్గొన్నారు. మిలన్ కార్యక్రమంలో పాల్గొనడానికి నగరానికి వస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు తమ సమస్యను పట్టించుకొని న్యాయం చేయాలన్నారు. విద్యాశాఖ మంత్రి లోకేశ్ తమ సమస్యలపై స్పందించాలని విన్నవించారు.

రెవెన్యూ అధికారి బాధ్యతల స్వీకరణ

అగనంపూడి, న్యూస్‌టుడే : జీవీఎంసీ అగనంపూడి జోన్ రెవెన్యూ అధికారిగా ఎస్.నర్సింగరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నగరంలోని ప్రధాన కార్యాలయం నుంచి బదిలీపై వచ్చిన ఆయన ఇక్కడ విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసెస్‌మెంట్ల నుంచి రెవెన్యూ వసూలువరకూ పూర్తిగా సాధించేందుకు కృషిచేస్తానన్నారు.

21న విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిషన్

శ్రామికనగర్ (గాజువాక), న్యూస్‌టుడే: చట్టివానిపాలెంలోని భాస్కర్ విద్యానికేతన్‌లో ఈనెల 21న నిర్వహించనున్న విద్యార్థుల ఇన్స్‌పైర్ సైన్స్ ఎగ్జిబిషన్ గోడపత్రికను డీఈఓ ప్రేమకుమార్ సోమవారం ఆవిష్కరించారు. కరస్పాండెంట్ పి.భాస్కరరావు, జిప్సా అధ్యక్ష కార్యదర్శులు బి.శ్రీనివాసరావు, పి.మురళీ సుందర్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

గాజువాక

•గాజువాక •విశాఖ పశ్చిమం

యువతకు ఉచిత శిక్షణ

సింధియా, న్యూస్‌టుడే : సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైం అండ్ షిప్‌బిల్డింగ్(సెమ్స్)లో ఎలిజబుల్ సహకారంతో నిరుద్యోగ యువతకు స్టైపండ్ చెల్లిస్తూ ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సీవోవో కమాండర్ (ఆర్) గోపీకృష్ణ శిష్ట్లా తెలిపారు. జీవీఎంసీ పరిధిలో 26 ఏళ్లలోపు వయస్సున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ అనంతరం ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. గ్రామీణులకు వసతి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 9948183865, 9948666052 ద్వారా సంప్రదించాలన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

కరాస, న్యూస్‌టుడే : జువ్వాలమ్మ ఆలయ వార్షికోత్సవం 92వ వార్డు వెంకటాపురం మూడు గుళ్ల దగ్గర సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించి వేకువజాము నుంచి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తులు తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు బెహరా భాస్కరరావు, ఆలయ కమిటీ సభ్యులు రమణ, మహాలక్ష్మి, సన్యాసిరావు, దవళ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
గాజువాక: 98494 65088
పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

?: కూర్మన్నపాలెం శివారు సైమన్‌నగర్‌లో పైపులైను లీకేజీతో తాగునీరు వృథాగా పోతోంది. –అంజనేయ చౌదరి, కూర్మన్నపాలెం ✓: సిబ్బందిని పంపి చర్యలు తీసుకుంటాం. –కేదార్‌నాథ్, ఏఈ.

?: పీలానగర్ ఎస్‌బీఐ ఎస్‌ఆర్ గార్డెన్స్ రోడ్డులో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. –పట్నాయక్, గాజువాక ✓: సిబ్బందిని పంపి చర్యలు తీసుకుంటాం. –కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్.

నేడు నులిపురుగుల మాత్రల పంపిణీ

గాజువాక, న్యూస్‌టుడే : అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మంగళవారం డీవార్మింగ్ డే సందర్భంగా నులిపురుగుల మాత్రలు వేయాలని గాజువాక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సోమవారం పీహెచ్‌సీలో సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. 11 సచివాలయాల పరిధిలో 2 నుంచి 19 ఏళ్ల విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేయనున్నామన్నారు. సూపర్‌వైజర్లు అమృతరావు, జి.రాము తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి సాయం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో నివాసముంటున్న ఓ పేద కుటుంబానికి పవన్ ఫౌండేషన్ ప్రతినిధులు సాయం అందించారు. గ్రామంలో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న రామలక్ష్మి కుటుంబానికి నెలకు సరిపడే నిత్యావసర సరుకులను ఫౌండేషన్ ప్రతినిధులు దీనకొండ కృష్ణార్జున, పావని, పుష్పీరాజ్‌ల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఫౌండేషన్ ఛైర్మన్ మంతెన వెంకట రామరాజు దృష్టికి తీసుకెళ్లి ప్రతి నెల ఆ కుటుంబానికి సరకులు ఉచితంగా ఇచ్చేలా ప్రయత్నిస్తామని ప్రతినిధులు పేర్కొన్నారు.

నేటి నుంచి ఉచిత రాజయోగ

సింధియా, న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతం కోరమాండల్ పిల్లల పార్కు వద్ద ఈనెల 17 నుంచి మూడు రోజులపాటు ఉచిత రాజయోగ, ధ్యాన శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాన్ని శ్రీహరిపురం ప్రజాపిత బ్రహ్మకుమారీలు నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి 11.30 గంటల వరకు రెండు బ్యాచ్‌లుగాను, తిరిగి సాయంత్రం 5.30 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు రెండు బ్యాచ్‌లుగాను శిబిరం కొనసాగుతుందని వెల్లడించారు. మరిన్ని వివరాలకు 9392771473 ద్వారా సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

■ అన్నప్రసాద పథకానికి రూ.లక్ష విరాళం

సింహాచలం, న్యూస్‌టుడే: శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి నిత్య అన్నప్రసాద పథకానికి కూర్మన్నపాలెం ప్రాంతానికి చెందిన భక్తులు కందుకూరి శ్రీనివాస్, సాయిభాను దంపతులు సోమవారం రూ.1,01,116 విరాళంగా సమర్పించారు. విరాళాన్ని నగదు రూపంలో ప్రొటోకాల్ పర్యవేక్షకుడు త్రిమూర్తులు, సీనియర్ సహాయకుడు సూర్యనారాయణకు అందజేశారు. అధికారులు దాతలకు స్వామివారి దర్శనం కల్పించారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించి స్వామివారి ప్రసాదం, శేషవస్త్రాలు అందజేశారు.

■ ప్రత్యేక అధికారుల నియామకం

సీతంపేట, న్యూస్‌టుడే: జిల్లాలో జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం పర్యవేక్షక బాధ్యతలు చూసేందుకు ఇద్దరు అధికారులను నియమించినట్లు డీఎంహెచ్‌వో డాక్టర్ పి.జగదీశ్వరరావు తెలిపారు. ప్రాంతీయ ఆరోగ్య సంచాలకులు డాక్టర్ పి.రాధారాణి, సంయుక్త సంచాలకులు డాక్టర్ నరేంద్రను నియమించామన్నారు. జిల్లాలోని అంగన్‌వాడీ, ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలో చదివే 19 ఏళ్లలోపు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

■ బీచ్‌లో 200 మంది గజ ఈతగాళ్లకు విధులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని అప్పుఘర్, కోస్టల్‌బ్యాటరీ, గోకుల్‌పార్కు, వుడాపార్కు, జోడుగుళ్లపాలెం, ఆర్కేబీచ్, రుషికొండ, అప్పికొండ బీచ్ ప్రాంతాల్లో 200 మంది గజ ఈతగాళ్ల విధులు నిర్వహించేలా మత్స్యశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. శివరాత్రి జాగరణ చేసిన తర్వాత సోమవారం అధిక సంఖ్యలో భక్తులు సముద్ర స్నానాలు చేస్తారు. ఆ సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, ఎవరైనా సముద్రంలో మునిగిపోతే వెంటనే రక్షించేందుకు వీలుగా కలెక్టర్ ఆదేశాల మేరకు వీరిని నియమించినట్లు మత్స్యశాఖ జేడీ పి.లక్ష్మణరావు తెలిపారు.

వెటరన్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ

వన్‌టౌన్, న్యూస్‌టుడే: మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్‌పూర్ నగరంలో నిర్వహించిన 45వ జాతీయ మాస్టర్స్(వెటరన్) అథ్లెటిక్స్ పోటీల్లో విశ్రాంత ఉద్యోగిని బి.విజయలక్ష్మి సత్తా చాటారు. ఈనెల 13 నుంచి 15 వరకు జరిగిన పోటీల్లో వంద మీటర్ల పరుగుపందెం, డిస్కస్‌త్రో, లాంగ్‌జంప్ విభాగాల్లో వెండి పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు అభినందించారు.

సాధించిన పతకాలతో బి.విజయలక్ష్మి

తరలిస్తారా... మరి తరిగిస్తారా..?

చెత్త బదిలీ కేంద్రంపై మల్ల గుల్లాలు

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాకలో జనావాసాల మధ్య సమస్యాత్మకంగా తయారైన చెత్త బదిలీ కేంద్రం తరలింపు వ్యవహారం అధికార యంత్రాంగానికి తలనొప్పిగా మారింది. దీన్ని తక్షణం తరలించాలంటూ గత వారం రోజులుగా చెత్త డంపింగ్ యార్డు పోరాట కమిటీ ఆధ్వర్యంలో పలు కాలనీ వాసులు ఆందోళనలు సాగించిన విషయం తెలిసిందే. ఎట్టకేలకు ఎమ్మెల్యే హామీతో సోమవారం నుంచి మళ్లీ వాహనాలు వస్తున్నాయి.

ఏమిటీ పరిస్థితి..: ఇరవై ఏళ్ల క్రితం అప్పటి మున్సిపాలిటీ హయాంలో స్వతంత్రనగర్(ప్రస్తుతం పోర్టు రోడ్డు పక్కన)లో 7.5 ఎకరాల విస్తీర్ణంలో చెత్త డంపింగ్ యార్డును ఏర్పాటు చేశారు. ఆ తర్వాత జీవీఎంసీలోకి గాజువాక మున్సిపాలిటీ విలీనం అయ్యాక చెత్తబదిలీ కేంద్రంగా మార్చి ఇక్కడి వ్యర్థాలను టిప్పర్ల ద్వారా ఏరోఖాజీరాజు నగర శివారులోని కాపులుప్పాడ డంపింగ్ యార్డుకు తరలిస్తున్నారు. ఇంతవరకూ బాగానేఉన్నా ఒక్కోసారి చెత్తను తరలించకుండా వదిలేయడంతో అది నిల్వ ఉండి కుళ్లి కంపుకొడుతూ పరిసర నివాసితులకు ఇబ్బందికరంగా మారింది. గత నెలలో గుత్తేదారు చేతులెత్తేయడంతో యార్డులో 800 టన్నుల వరకూ చెత్త నిల్వ పేరుకుపోయింది. తీవ్ర దుర్వాసన, దోమల బెడదతో ఆయా కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేసి ఆందోళనకు నడుంబిగించారు. గేటుకు తాళం వేసి, వార్డుల నుంచి వచ్చే చెత్త వాహనాలను రాకుండా అడ్డుకున్నారు. గేటు వద్దే రిలే నిరాహార దీక్షలు, వంటా వార్పు నిరసనలు చేపట్టడంతో పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది. ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తాను ప్రత్యామ్నాయాలను పరిశీలిస్తున్నానంటూ హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు శాంతించినా ఎక్కడికి తరలిస్తారు, ఎలా సమస్య పరిష్కరిస్తారన్న చిక్కుముడి వీడడం లేదు.

యార్డు గేటు వద్ద జరిగిన ఆందోళన

వీడని చిక్కుముడి...: రోజు రోజుకు జనావాసాలతో విస్తరిస్తున్న గాజువాకలో ఎక్కడా సరైన ఖాళీ స్థలాలులేవు. 5 లక్షల జనాభా ఉన్నందున కనీసం 20 నుంచి 30 ఎకరాల భూముల అవసరం. గాజువాక, పెదగంట్యాడ మండల రెవెన్యూ అధికారులతో ఎమ్మెల్యే చర్చించి ఖాళీ స్థలాల జాబితాలు ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం ఉన్న చెత్త బదిలీ కేంద్రాన్ని శాస్త్రీయ పద్ధతుల్లో ఆధునికీకరించి దుర్వాసన రాకుండా, చెత్తనిల్వ లేకుండా చేస్తేనే ప్రయోజనం ఉంటుంది. యార్డును తరలిస్తారా లేక యార్డులో నిల్వలు లేకుండా చేస్తారా అన్న దానిపై ఇంతవరకూ ఎవరూ స్పష్టత రాలేక పోతున్నారు.

శాశ్వత చర్యలు తీసుకుంటా..: దశాబ్దాలుగా నలుగుతున్న గాజువాక చెత్త బదిలీ కేంద్రం తరలింపు సమస్య త్వరలోనే మెరుగైన పరిష్కారం కనుగొంటాం. ఇప్పటికే దీనిపై అధికారులతో ప్రత్యామ్నాయాలపై చర్చిస్తున్నాం. పట్టణ శివారుల్లో అయిదారుచోట్ల ఖాళీ స్థలాలను పరిశీలించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తాం.

–పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే గాజువాక

ఇదీ సంగతి.. గాజువాక నియోజకవర్గంలో వార్డులు: 20 ప్రస్తుత జనాభా: 5.3 లక్షలు రోజు పోగయ్యే చెత్త : 300 టన్నులు

హామీలు అమలు చేయటమే లక్ష్యం : ఎమ్మెల్యే

గాజువాక, న్యూస్‌టుడే : ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం గాజువాక పార్టీ కార్యాలయం వద్ద విద్యార్థులకు ఫీజు బకాయిలు విడుదల చేసిన సందర్భంగా తెలుగు యువత ఆధ్వర్యంలో 'థాంక్యూ సీఎం, లోకేశ్ సార్' బ్రోచర్లను ఆవిష్కరించారు. సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, తెలుగు యువత అధ్యక్ష కార్యదర్శులు మానాపురం గణపతి, విద్యుత్ సురేశ్, తెదేపా నాయకులు నల్లాడ సూర్యనారాయణ, దశేంద్ర, అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా, తెలుగుయువత నాయకులు

కొనసాగుతున్న రామాలయ నిర్మాణ పనులు

18న రామాలయ విగ్రహాల ప్రతిష్ఠ

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : ఆటోనగర్ దరి తోకాడలో ఈనెల 18 నుంచి మూడు రోజుల పాటు శ్రీ సీతారామస్వామి ఆలయ ప్రారంభ ఉత్సవాలు జరుగుతాయని ఆలయ కమిటీ ఛైర్మన్ మహంతి రమణ గోవింద్, కార్యదర్శి మళ్ల వాణీశ్రీలు తెలిపారు. ఆలయ నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయని ఆలయంతో పాటు, ముఖద్వారం నిర్మిస్తున్నామన్నారు. 20న భారీ అన్నసమారాధన జరుగుతుందన్నారు. పరిసర ప్రాంత భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ, ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

ప్రసంగిస్తున్న హిమాలయ గురు గిరిమహరాజ్

ఆత్మజ్ఞానంతో ఆనందజీవనం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ఆత్మజ్ఞానం కలిగినప్పుడే ఉన్నతంగా జీవించవచ్చని ప్రముఖ హిమాలయ గురు జగదీశ్ గిరి మహారాజ్ అన్నారు. స్వతంత్రనగర్‌లోని వినాయక పిరమిడ్ ధ్యాన కేంద్రంలో సోమవారం ఆత్మ జ్ఞాన సందేశ వేడుక ఘనంగా నిర్వహించారు. నిత్యం ధ్యానం, యోగ పద్ధతులను పాటిస్తే మానసిక వికాసం సాధ్యమవుతుందన్నారు. పిరమిడ్ ధ్యానకేంద్రం ఇన్‌ఛార్జి జయలక్ష్మి, హిమాలయ అవధూత సరస్వతి, రోజా, సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు జయంత్యుత్సవం

గాజువాక, న్యూస్‌టుడే : చినగంట్యాడ జగ్గుసెంటర్ వద్ద శ్రీకృష్ణదేవరాయల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయల జయంత్యుత్సవం ఘనంగా నిర్వహించారు. రాయల విగ్రహానికి సంఘం అడ్‌హక్ కమిటీ ఛైర్మన్ గుడివాడ అమ్మన్న, కాపు సంఘం ఉపాధ్యక్షుడు కరణంరెడ్డి నర్సింగరావు పూలమాల వేసి నివాళులర్పించారు. కాపు నాడు నాయకులు కర్రి నాగేశ్వరరావు, గుడివాడ అప్పలరామమూర్తి, గంధం వెంకటరావు, గడసాల అప్పారావు, ఈశ్వరరావు, అప్పారావు తదితరులు మాట్లాడారు.

శ్రీకృష్ణదేవరాయలుకు నివాళులరిస్తున్న కాపునాడు ప్రతినిధులు

ముకుందరావుకు సమస్యలు వివరిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్

ఫార్మా కాలుష్యాన్ని నియంత్రించాలి

అగనంపూడి, న్యూస్‌టుడే : ఫార్మాసిటీలో పరిశ్రమల వల్ల తలెత్తుతున్న కాలుష్య నియంత్రణకు తక్షణ చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ పీసీబీ ఈఈ ముకుందరావును కోరారు. సోమవారం నగరంలోని పీసీబీ కార్యాలయంలో ఆయనను కలిసి సమస్యలు వివరించారు. అగనంపూడి, లంకెల పాలెం ప్రాంతాల ప్రజలు కాలుష్యం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థానిక నాయకులు యర్రా కోటీశ్వరరావు, దాసరి రామారావు, పీవీఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

హోమియో ఆసుపత్రి నిర్మాణానికి భూమిపూజ

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 68వ వార్డు మింది గ్రామంలో ప్రభుత్వ హోమియో ఆసుపత్రి భవన నిర్మాణానికి సోమవారం భూమిపూజ జరిగింది. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, వార్డు కార్పొరేటర్ గుడివాడ అనూష కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మింది, పరిసర కాలనీల హోమియో వైద్యానికి మంచి స్పందన ఉందన్నారు. మెరుగైన సేవలు అందించేందుకు నూతన భవనం అనువుగా ఉంటుందన్నారు. ఆయూష్ విభాగం నూతన భవనానికి రూ.30 లక్షల నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. ఆయూష్, హోమియో విభాగం ప్రతినిధులు, వైద్యురాలు శ్రీదేవి భవన నిర్మాణ ప్లాన్‌ను ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గుడివాడ అనూష, కూటమి నాయకులు ప్రసాదుల శ్రీనివాస్, ఎస్.అనంతలక్ష్మి, ఈటీ శ్రీను, షాలిని, గ్రామ పెద్దలు, విశ్రాంత ఉద్యోగుల సంఘ ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

హోమియో ఆసుపత్రి బిల్డింగ్ ప్లాన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

● రాకపోకలకు ఇబ్బంది

నేతాజీ సుభాష్‌చంద్రబోస్ పైవంతెనకు తగిలేట్లు వాహనం పెట్టి చేస్తున్న పనులు

కరాస, న్యూస్‌టుడే : కంచరపాలెం నుంచి జ్ఞానాపురం వైపునకు వెళ్లే నేతాజీ సుభాష్‌చంద్రబోస్ పైవంతెన కింద కొందమంది వాహనాలను పైవంతెనకు తాకేట్లుగా పనులు చేస్తున్నారు. దీంతో వంతెన దెబ్బతినే ప్రమాదం ఉంది. అలాగే మరికొన్ని వాహనాలను రోడ్లపై నిలపడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనచోదకులకు నిత్యం ఇబ్బందులు తప్పడం లేదు.

పైపు లీకు.. దారంతా చికాకు..!

గాజువాక, న్యూస్‌టుడే : తాగునీటి పైపులైన్ల లీకులకు అడ్డుకట్ట పడడం లేదు. పాతగాజువాక దరి చట్టివానిపాలెం ఆలయాల మార్గంలో భూగర్భ పైపులైను పగిలిపోయి నీరంతా రోడ్డుపై ఏరులా పారింది. కాలం చెల్లిన లైను తరచూ పగిలిపోతున్నా జీవీఎంసీ అధికారులు పట్టించుకోవడం లేదు. దిగువ ప్రాంతాలకు నీరందించే క్రమంలో కుళాయిలు విప్పేసరికి దారంతా చిత్తడిగా మారింది. లీకేజీ నివారణకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

దారంతా లీకేజీ నీరు

స్తంభాలు.. ఒకటే బెంబేలు...!

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: వుడా సేవా మార్గంలో విద్యుత్తు స్తంభాలు ప్రమాదకరంగా తయారయ్యాయి. రోడ్డు పక్కన కుప్పలుగా స్తంభాలను పడేశారు. అటుగా రాకపోకలు సాగించే వారంతా బిక్కుబిక్కు మంటున్నారు. దారి చెంతన గుట్టలుగా పడేసిన స్తంభాల కారణంగా పాదచారులు, వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. అసలే ఈ దారిలో విద్యుత్తు కేబుల్ పనులతో రోడ్డును ఎక్కడికక్కడ తవ్వేశారు. ఒకవైపు గుంతలు, మరోవైపు స్తంభాలు ప్రాణసంకటంగా మారాయి.

వెంకన్నపాలెంలో స్వచ్ఛత ఇదేనా?

సింధియా, న్యూస్‌టుడే: జీవీఎంసీ 61వ వార్డు వెంకన్నపాలెం పరిసరాల్లో మెయిన్‌రోడ్డు, ఫుట్‌పాత్‌ల వద్ద వ్యర్థాలతో అపరిశుభ్రత తాండవం చేస్తోంది. ఇళ్లకు వచ్చే శానిటరీ వర్కర్లకు తడిపొడి ఇవ్వాలని చెబుతున్నా కొంత మంది రాత్రిపూట నేరుగా తీసుకొచ్చి రోడ్డుపైనే పడేస్తున్నారని సిబ్బంది చెబుతుండటం విశేషం. ఏదేమైనా స్వచ్ఛత పాటించడం అంటే ఇదేనా అని పలువురు విస్తుపోతున్నారు.

అధ్వానంగా ఫుట్‌పాత్ వద్ద పరిసరాలు

ముందు చూపు.. మారిన రూపు..!

పారిశ్రామిక దారిలో రక్షణ ఏర్పాట్లు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: అనధికార దుకాణాలు, చెత్త కుప్పలు, ముళ్ల తుప్పలతో అధ్వానంగా ఉన్న పెదగంట్యాడ పారిశ్రామిక మార్గం కొత్తరూపు దిద్దుకుంటోంది. పెదగంట్యాడ ఫైర్ స్టేషన్ నుంచి యాతపాలెం మీదుగా ఆటోనగర్ వెళ్లే 100 అడుగుల రహదారి ఇన్నాళ్లు అధ్వానంగా ఉండేది. ఈ పరిస్థితిని గుర్తించిన ఏపీఐఐసీ, ఐలా, పారిశ్రామిక సంఘాలు కొద్ది రోజులుగా అధ్యయనం చేసి ఎట్టకేలకు ఇరువైపులా ఫెన్సింగ్, ఇతర రక్షణ ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ఇటీవల రహదారిని ఆధునికీకరించగా ప్రత్యేక నిధులతో రక్షణ ఏర్పాట్లు చేశారు.

కమాండ్ ముంగిట పతాకాల రెపరెపలు

ఈఎన్‌సీ ముఖద్వారం వద్ద పలు దేశాల జాతీయ పతాకాలు

సింధియా, న్యూస్‌టుడే : తూర్పు నావికాదళం ముఖ్య కార్యాలయం 'ఐఎన్ఎస్ సర్కార్స్' ప్రవేశ ద్వారం చెంత పలు దేశాల జాతీయ పతాకాలు రెపరెపలాడుతున్నాయి. భారత నౌకాదళం మిలన్, ఐఎఫ్ఆర్, నేవీ సింపోజియం వంటి అత్యంత ప్రాధాన్య కార్యక్రమాలకు ఈస్టర్న్ నేవల్ కమాండ్‌ను వేదికగా చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఇప్పటికే సముద్రికా వద్ద 'మిలాన్ విలేజ్'కు శ్రీకారం చుట్టారు. ఈనెల 17న సాయంత్రమే భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఐఎన్ఎస్ సర్కార్స్‌కు నేరుగా ఐఎన్ఎస్ డేగా నుంచి చేరుకుంటున్న దృష్ట్యా ఐఎఫ్ఆర్‌లో భాగస్వామ్యం అయ్యే దేశాల జాతీయ పతాకాలను కమాండ్ ప్రవేశ ద్వారం ముంగిట ఏర్పాటు చేశారు.

రైల్వే ఉద్యోగుల సేవలకు గుర్తింపు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: అంకిత భావంతో విధులు నిర్వర్తించిన పలువురు రైల్వే ఉద్యోగులకు వాల్తేర్ డీఆర్ఎం లలిత్ బోహ్రా సోమవారం భద్రతా అవార్డులను ప్రదానం చేశారు. మహంతి అప్పలనాయుడు, బోరా స్వామయ్య రెడ్డి, కె.మధుసూదనరావు, శశికాంత్ రాయ్, టి.సుబ్రహ్మణ్యం, రాస్ బహారీ కుమార్, సుబ్రతానాథ్, జి.శ్రీనివాస్, జి.పరసరామయ్య అవార్డులు అందుకున్న వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ ప్రమాదాలకు తావులేకుండా సకాలంలో స్పందించిన సంబంధిత ఉద్యోగుల సేవలను కొనియాడారు. ఇలాంటి చర్యలు భారతీయ రైల్వేలో బలమైన భద్రతా వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తాయన్నారు.

భద్రతా అవార్డులు అందుకున్న సిబ్బందితో డీఆర్ఎం లలిత్ బోహ్రా

పేదలకు నిత్యావసరాల అందజేత

శ్రీనగర్(గాజువాక), న్యూస్‌టుడే : సామాజిక సేవలో భాగంగా శ్రీనగర్‌లోని డిజైర్ సొసైటీ అనాథ బాలల ఆశ్రమానికి సోమవారం తుంగ్లాంకు చెందిన ఎన్ఆర్ఐ గొందేశి సుధీర్‌రెడ్డి రూ.70వేల విలువచేసే నిత్యావసరాలు, పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, సేవా ప్రతినిధి గొందేశి సుకుమార్‌రెడ్డి, సొసైటీ ఇన్‌ఛార్జి లక్ష్మణ, తదితరులు పాల్గొన్నారు.

అనాథ బాలలకు అందించిన నిత్యావసరాలు

కమనీయం శివపార్వతుల కల్యాణం

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం గాజువాకలోని పలు శివాలయాల్లో శివపార్వతుల కల్యాణం, సామూహిక రుద్రాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. సూర్యచంద్ర ఎన్‌క్లేవ్‌లో కార్పొరేటర్ బీఎన్‌పాత్రుడు పర్యవేక్షణలో వేడుకలు ఘనంగా జరిగాయి. దిబ్బపాలెంలో డిప్యూటీ మేయర్ గోవిందరెడ్డి వేడుకల్లో పాలుపంచుకున్నారు.

సనత్‌నగర్‌లో ఉమారామలింగేశ్వరస్వామి

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: నాతయ్యపాలెం కాశీ విశ్వేశ్వర ఆలయంలో లింగోద్భవ కార్యక్రమం నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. బెల్‌లో బీహెచ్‌పీవీ హార్ట్‌ఫుల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రత్యేకంగా శివలింగం ఏర్పాటు చేసి భక్తులచే పూజలు నిర్వహించారు. బెల్ ఈడీ సుబ్రహ్మణ్యం దంపతులు పూజల్లో పాల్గొన్నారు.

మహా శివునికి రుద్రాభిషేకం

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి పరిధి జాబిలీహిల్స్ కాలనీలోని శ్రీ ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో సోమవారం రుద్రాభిషేకం నిర్వహించారు. ప్రధాన అర్చకుడు ఆంజనేయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పూజల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. పెదమడక కాలనీలో శ్రీ ఉమామహేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భారీ అన్నసమారాధన నిర్వహించారు. శివరాత్రి ముగింపు ఉత్సవాల్లో నిర్వహించిన కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

← అలంకరణలో ఉమా రామలింగేశ్వరస్వామి

యారాడ తీరానికి పోటెత్తిన భక్తజనం

యారాడ (మల్కాపురం) న్యూస్‌టుడే : మహాశివరాత్రిని సందర్భంగా సముద్ర స్నానాలు చేయటానికి వచ్చిన భక్తులతో యారాడ తీరం సోమవారం జనసంద్రమైంది. మెరైన్ పోలీసులు, న్యూపోర్టు లా అండ్ ఆర్డర్ పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు.

నిరీక్షించి... నీరసించి | భక్తులకు తప్పని తిప్పలు

సింధియా, న్యూస్‌టుడే: మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా జాగారం చేసిన భక్తులు సముద్ర స్నానాలు చేసేందుకు పారిశ్రామిక ప్రాంతంలో సోమవారం పలు అగచాట్లకు గురయ్యారు. ఆర్కే బీచ్‌కు వెళ్లే బస్సులన్నీ గాజువాకలోనే నిండిపోవడం వల్ల డిపో, శ్రీహరిపురం, మల్కాపురం ప్రాంత బస్టాపుల్లో ఆగకుండా వెళ్లిపోయాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రతి బస్టాపులోనూ భక్తులు నిరీక్షించి నీరసించి కొంతమంది ఆటల్లో, మరికొంతమంది యారాడకు వెళ్లిపోయారు.

శ్రీహరిపురం బస్‌స్టాప్‌లో సముద్ర స్నానానికి వెళ్లేందుకు నిరీక్షిస్తున్న భక్తులు

సిరుల స్వామికి వైభవంగా సహస్ర నామార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: సిరులొలికే సింహాద్రినాథుడికి సోమవారం సహస్రనామార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులను చేశారు. తులసీ దళాలతో సహస్రనామార్చన జరిపారు. అనంతరం నిత్య కల్యాణోత్సవాన్ని కమనీయంగా జరిపించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామిని సేవించారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి కల్యాణ తలంబ్రాలు, శేషవస్త్రాలు అందజేశారు.

స్వామి, అమ్మవార్లు

(c) eenadu

ఇంటర్ పరీక్షలపై సందేహాలా..?

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఈనెల 23 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ప్రయోగ పరీక్షలు పూర్తయ్యాయి. ఈ ఏడాది ప్రథమ సంవత్సరం ప్రశ్నపత్రంలో కొన్ని మార్పులు చేశారు. ఒక మార్కు ప్రశ్నలు ఇవ్వనున్నారు. ఈ నేపథ్యంలో వీటిపై ఏ విధంగా అవగాహన పెంపొందించుకోవాలి..? మారిన విధానానికి అనుగుణంగా ఎలా ముందుకెళ్లాలి? సాధన? ఇతర సందేహాల నివృత్తి కోసం నేరుగా డీఐఈవో తవిటినాయుడుతో మాట్లాడే అవకాశాన్ని 'ఈనాడు' మీకు కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా ఒక్క ఫోన్ కాల్ మాత్రమే.

– న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

తేదీ: 18/02/26 (బుధవారం)	సమయం: మధ్యాహ్నం 2-4 గంటల వరకు	సంప్రదించాల్సిన నంబరు: 93929 11825

పనుల పూర్తికి ప్రత్యేక అధికారి

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: జిల్లాలో పెండింగ్‌లో ఉన్న వివిధ రైల్వే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రభుత్వ ఆదేశాల మేరకు లైజన్ అధికారిగా కేఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ మురళీని నియమించినట్లు కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి తెలిపారు. ఎదురవుతున్న అడ్డంకులను తొలగించడం, వివిధ ప్రభుత్వ శాఖలతో మాట్లాడుతూ పనులు జరిగేలా చూస్తారన్నారు.

తప్పులు సరిదిద్దుతాం.. ఆందోళన వద్దు

ఈనాడు, విజయనగరం: రీ సర్వేలో తలెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఆదేశాలిచ్చిందని సర్వే శాఖ జిల్లా ఏడీ ఆర్.విజయకుమార్ పేర్కొన్నారు. 'చూసిందొకటి.. రాసిందొకటి' శీర్షికన ఈనెల 16న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆయన స్పందించారు. భూ సర్వే, పట్టాదారు పాస్ పుస్తకాల్లో దొర్లిన తప్పులపై క్షేత్ర స్థాయిలో రైతుల వద్దకు వెళ్లి విచారిస్తామన్నారు. ఎవరూ ఆందోళన చెందొద్దని కోరారు.

జేఈఈలో జయహో

మొదటి సెషన్‌లో జిల్లా విద్యార్థుల ప్రతిభ

జేఈఈ మెయిన్ మొదటి విడత ఫలితాల్లో ఉమ్మడి జిల్లా విద్యార్థులు సత్తా చాటారు. పలువురు 99పైగా పర్సంటైల్ సాధించారు. ఏటా రెండు విడతల్లో నిర్వహిస్తారు. తొలి విడత జనవరిలో జరగ్గా.. రెండు జిల్లాల నుంచి 6,735 మంది పోటీపడ్డారు. స్థానికంగా చదివినవారు, ఇతర జిల్లాల్లో ఐఐటీ శిక్షణ పొందినవారు ప్రతిభ కనబర్చారు.

–న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం, రేగిడి, బొబ్బిలి, రాజాం, చీపురుపల్లి, ఎస్.కోట, గజపతినగరం

సూచిక: ☛ ఊరు | ◆ సాధించిన పర్సంటైల్ | ● తల్లిదండ్రులు | ■ లక్ష్యం

జమ్ము శశాంక్

☛ చీపురుపల్లి
◆ 99.94
● జమ్ము రాము నాయుడు (ఉపాధ్యాయుడు), రాధ(గృహిణి)
■ ఏఐ నిపుణుడు అవ్వాలి

యర్రమల్లి శ్రీకృష్ణ ఆదిత్య

☛ విజయనగరం
◆ 99.82
● నాగ స్వరూప లలిత, వెంకటశివశంకర మూర్తి (చిన్నపిల్లల వైద్యనిపుణులు)
■ ఐఐటీ

దోల గౌతమ్ సాయి

☛ విజయనగరం
◆ 99.82
● శాంతి, రాజేశ్వరరావు (బొండపల్లి తహసీల్దారు)
■ ముంబయి ఐఐటీ, ఈసీఈ

పల్లికల లక్ష్మి అభిజాత్య

☛ బొబ్బిలి, టీచర్స్ కాలనీ
◆ 99.76
● వరప్రసాద్, ప్రసన్నలక్ష్మి (ప్రభుత్వ ఉపాధ్యాయులు)
■ ముంబయి ఐఐటీలో కంప్యూటర్ ఇంజినీరింగ్

గులివిందల సూర్యవివేక్‌నాయుడు

☛ రేగిడి మండలం బూరాడ
◆ 99.89
● కేశవరావు (పంచాయతీ కార్యదర్శి), పుణ్యవతి (ఉపాధ్యాయురాలు)
■ ఐఐటీ ముంబయి సీఎస్‌సీ బ్రాంచ్‌లో చేరడం

తొత్తడి శైలేష్

☛ విజయనగరం
◆ 99.10
● కళావతి, సత్యారావు (ఉపాధ్యాయుడు)
■ ఐఐటీ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్
ఈ విద్యార్థి 596 మార్కులతో పదోతరగతి జిల్లా టాపర్

వడ్రి యోగేంద్రకుమార్

☛ శృంగవరపుకోట
◆ 99.76 ● రమణ (ఉపాధ్యాయుడు), పార్వతి(గృహిణి) ■ ఐఐటీ ముంబయిలో చేరడం

రామినేని హర్ష



☛ గంగచోళ్లపెంట, గజపతినగరం మండలం
◆ 99.34
● రామినేని భాస్కరరావు, (ఆటోడ్రైవర్), దుర్గమ్మ(అంగన్‌వాడీ కార్యకర్త)
■ ఉత్తమ ఇంజినీరుగా స్థిరపడాలి

పాశల సూర్యమనోహర్

☛ తాండ్రంగి (జామి మండలం), ఎస్.కోట
◆ 99.92
● గంగునాయుడు(ఉపాధ్యాయుడు), సత్యవేణి(గృహిణి)
■ ముంబయి ఐఐటీలో చేరడం

అల్లి లాస్యప్రియ

☛ మొగిలివలస రాజాం మండలం
◆ 99.77
● మోహనరావు, వెంకటలక్ష్మి (ప్రభుత్వ ఉపాధ్యాయులు)
■ ఐఐటీలో చదవడం

ఏనేతల శరత్‌నాయుడు

☛ రేగిడి మండలం బాలకవివలస
◆ 99.50
● కిశోర్ (ఉపాధ్యాయుడు), వనజాక్షి (గృహిణి)
■ ఐఐటీలో సీటు సంపాదించడం

సంగంరెడ్డి తేజస్విని

☛ రామానందనగర్ (పార్వతీపురం)
◆ 99.82
● పద్మ, మురళీకృష్ణ
■ ఉన్నత చదువులు, సాఫ్ట్‌వేర్ ఉద్యోగం

టికెట్ రూ. 40.. తీసుకుంటున్నది రూ.90

సన్యాసేశ్వరస్వామి ఆలయంలో కేశఖండనశాల వద్ద చేతివాటం

కేశఖండన శాల వద్ద డబ్బులు ఇస్తున్న భక్తులు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధ శైవ క్షేత్రం ధర్మవరం పంచాయతీలోని సన్యాసయ్యపాలెంలో వెలసిన సన్యాసేశ్వరస్వామి ఆలయంలో భక్తులను నిలువునా దోపిడీ చేస్తున్నారు. ఇక్కడి కేశ ఖండన కేంద్రంలో దేవస్థానం నిర్ణయించిన ధరకంటే అధికంగా వసూలు చేస్తున్నారు. మహాశివరాత్రి పర్వదినాన శివుడిని దర్శించుకుని తలనీలాలు సమర్పిస్తే సంతానం లేనివారికి పిల్లలు కలుగుతారన్నది భక్తుల నమ్మకం. ఏటా వేలల్లో వచ్చి తలనీలాలు సమర్పించి మొక్కులు తీర్చుకుంటారు. దీన్ని ఆసరాగా చేసుకుని నిర్వాహకులు సొమ్ములు దండుకుంటున్నారు.

అదనంగా లాగేస్తున్నారు..: ఆలయం వద్ద తలనీలాలు తీయించుకోవడానికి టికెట్ ధర రూ.40గా నిర్ణయించారు. దేవస్థానం ఆధ్వర్యంలో నియమించిన నాయీ బ్రాహ్మణులు భక్తులకు తలనీలాలు తీస్తారు. కేశ ఖండన శాల ముందు దేవాదాయశాఖ సిబ్బంది కూర్చొని టిక్కెట్లు విక్రయిస్తున్నారు. క్యూలైన్ల ద్వారా వెళ్లే భక్తుడి వద్ద టికెట్‌తోపాటు అదనంగా మరో రూ.50 వసూలుచేస్తున్నారు. లేకపోతే వెనక్కి వెళ్లిపోవాలని చెబుతున్నారు. దేవాదాయశాఖ అధికారులకు పలువురు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని భక్తులు ఆరోపిస్తున్నారు. ఆలయ ఈవో సాంబ శివరావు వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా అదనంగా కొందరు తీసుకుంటున్నది తన దృష్టికి వచ్చిందన్నారు. సమస్య పరిష్కరిస్తామన్నారు.

ఉత్తరాంధ్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలు

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: విజయనగరంలోని రాజీవ్ క్రీడా మైదానంలో మంగళవారం ఉత్తరాంధ్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు ఫుట్‌బాల్ సంఘం జిల్లా ప్రతినిధి రవి తెలిపారు. నెల్లిమర్ల, విజయనగరం, శ్రీకాకుళం జట్లతో పాటు విశాఖ జిల్లాకు చెందిన అయిదు బృందాలు పాల్గొంటాయని చెప్పారు.

చదరంగం ఎంపికలు

నేడు

రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 21, 22వ తేదీల్లో తిరుపతిలో రాష్ట్రస్థాయి అండర్-13, 15, 17, 19 చదరంగం బాల, బాలికల పోటీలు జరగనున్నాయి. ఇందులో పాల్గొనే క్రీడాకారులను రాజీవ్ క్రీడా మైదానంలో మంగళవారం ఎంపిక చేయనున్నట్లు డీఎస్‌డీవో వెంకటేశ్వరరావు తెలిపారు. ఆధార్‌కార్డు తీసుకురావాలన్నారు.

ఏప్రిల్ 1లోగా 'అగ్నివీర్'కు దరఖాస్తుల ఆహ్వానం

సింధియా (విశాఖపట్నం), న్యూస్‌టుడే : అగ్నివీరల నియామకం-2027కు గాను ఏప్రిల్ ఒకటో తేదీలోగా అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం సోమవారం ఒక ప్రకటనలో కోరింది. అభ్యర్థులు కనీసం పదో తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని తెలిపింది. రాత పరీక్ష తెలుగులో రాసే వెసులుబాటు ఉందని వెల్లడించింది. 21 నుంచి 27 ఏళ్లకు వయోపరిమితి పెంచినట్లు స్పష్టం చేసింది. మరిన్ని వివరాలకు 0891-2756959 ద్వారా సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది. శ్రీకాకుళం నుంచి ఎన్టీఆర్ జిల్లా వరకు అభ్యర్థులు దరఖాస్తులు నమోదు చేసుకోవాలని కోరింది.

పంచాయతీ ఓటర్ల జాబితాలపై కసరత్తు

మార్చి 9న ప్రచురణ

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లాలో గ్రామ పంచాయతీ ఓటర్ల జాబితాల రూపకల్పనకు కసరత్తు ప్రారంభమైంది. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిద్ధమైంది. ఈనెల 5 వరకు జరిగిన చేర్పులు, మార్పులు, తొలగింపులు, సవరణలను పరిగణనలోకి తీసుకోనున్నారు. గతేడాది జనవరి నాటి లెక్కల ప్రకారం 15.66 లక్షల మంది ఓటర్లు ఉండగా.. తాజాగా 8,362 మంది పెరిగారు. వీరిని చేర్చి జాబితాను రూపొందిస్తామని డీపీవో మల్లికార్జునరావు తెలిపారు. సోమవారం విజయనగరంలోని తన కార్యాలయంలో సంబంధిత అధికారులు, సిబ్బందితో మాట్లాడారు.

ఇంకా అస్పష్టతే..

జిల్లాలో 777 పంచాయతీలున్నాయి. ఆర్.అగ్రహారం, నీలాద్రిపురం, పెదతాడివాడ, గుండలపేట పంచాయతీలకు గతంలో ఎన్నికలు జరగలేదు. కొత్తగా నిర్వహించేందుకు ఇప్పటివరకు ఆదేశాలు రాలేదు. దీంతో రాష్ట్ర ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్లినట్లు డీపీవో తెలిపారు. 733 పంచాయతీల జాబితాలను సిద్ధం చేస్తున్నామన్నారు. మార్చి 9న విడుదల చేస్తామని ప్రకటించారు. ఈమేరకు మండలాల జాబితాలను డిప్యూటీ ఎంపీడీవోలకు అందించామని వెల్లడించారు.

జిల్లాలో ఓటర్ల వివరాలు ఇలా..

సంవత్సరం	పురుషులు	మహిళలు	ఇతరులు
2025	7,72,393	7,93,974	71
2026	7,76,101	7,98,632	67

రైతేరాజు 6లో

పెద్దన్న చెప్పారు.. వద్దన్నా ఇచ్చారు

● అనర్హులందరికీ ఇళ్లు ● ప్రగతి కానరాని ప్రాయోజిత పథకం

'విజయనగరం మండలంలోని ఓ గ్రామానికి చెందిన కుటుంబానికి ఇప్పటికే ఇల్లు ఉంది. గత ప్రభుత్వ హయాంలో మాత్రం ఓ సీనియర్ నాయకుడు చెప్పారని అధికారులు మంజూరు చేశారు. వారికి స్థలం కూడా కేటాయించారు. పునాది వేసి వదిలేయడంతో పెండింగ్ చూపిస్తోంది. కూటమి వచ్చాక వారు అదనపు సాయం సైతం పొందారు. బొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లోనూ ఇలాంటి లబ్ధిదారులనే గుర్తించారు'

– న్యూస్‌టుడే, విజయనగరం అర్బన్

కేంద్ర ప్రాయోజిత పథకాల్లో గృహ నిర్మాణం ఒకటి. 76 రంగాల్లో ఎన్ఆర్‌జీఎస్ కింద చేపట్టే పనుల తరువాత ఈ అంశానికే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 60:40 నిష్పత్తిలో నిధులు వెచ్చిస్తుండడంతో లబ్ధిదారులకు సైతం సకాలంలో బిల్లులు అందుతాయి. అయితే గత ప్రభుత్వ హయాంలో ప్రగతి కొరవడింది. అనర్హులకు ఇళ్లు మంజూరు చేయడం, చెల్లింపుల్లోనూ వివక్ష చూపడంతో ఈ పరిస్థితి నెలకొంది. కూటమి రాకతో అవకతవకలు బయటపడినా చర్యల్లేకపోవడం గమనార్హం.

జిల్లాలో నిర్మాణాల పరిస్థితి ఇదీ..

పథకం	మంజూరు	పూర్తి
పీఎంఏవై 1.0		
అర్బన్	68,477	47,049
గ్రామీణ్	3,194	2,567
జన్‌మన్	183	57
పీఎంఏవై 2.0		
అర్బన్	1,009	-

మంజూరు ఇలా..

గత ప్రభుత్వం అవలంబించిన విధానాలే ప్రగతికి అవరోధంగా నిలుస్తున్నాయి. తెదేపా హయాంలో నిర్మించిన ఇళ్లకు సైతం బిల్లులు ఇవ్వలేదు. పీఎంఏవై గ్రామీణ్ పథకం కింద 2016-17, 2017-18 గృహాలు మంజూరయ్యాయి. అప్పట్లో కొందరు పునాదులు తీశారు. వైకాపా వచ్చాక 2021-22 మరికొందరికి మంజూరు చేసింది. అయితే ఒక్కపైసా కూడా ఇవ్వలేదు. దీంతో 43 నిర్మాణాలు ఇంకా ప్రారంభానికి నోచుకోకపోగా, 331 వరకు పునాది దశ దాటలేదు.

అయినోళ్లకు అందలం..

గత ప్రభుత్వ హయాంలో పట్టణాల్లో సెంటు, గ్రామీణంలో సెంటుంపావు, కొందరికి సెంటున్నర చొప్పున స్థలాలు ఇచ్చారు. వైకాపా నాయకుల కుటుంబ సభ్యులు, వారి బంధువులు, పరిచయస్థుల పేర్లను మాత్రమే జాబితాల్లో చూపారు. కొత్తగా 95 శాతం మందికి అప్పటికే ఇళ్లు ఉన్నాయి. వీరిలో ఒక్కరూ కట్టలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణంలో మూడు సెంట్లు ఇస్తామని ప్రకటించింది ప్రారంభించనవి రద్దు చేస్తామని చెప్పింది.

అదనపు సాయం అందించినా..

పీఎంఏవై 1.0లో మంజూరై వివిధ స్థాయిలో నిలిచిపోయిన నిర్మాణాలకు కూటమి అండగా నిలిచింది. ఎప్పటి నుంచో ముందుకురాని 15,249 మందిని ఎంపిక చేశారు. ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు, పీవీటీజీఎస్‌లకు రూ.లక్ష ఇస్తామని చెప్పారు. 4,240 మందే వినియోగించుకున్నారు. ఈ మేరకు రూ.8.86 కోట్లు కేటాయించారు. రూ.8.11 కోట్లు చెల్లించారు. మిగిలినవారు ఎక్కడున్నారో కూడా తెలియని పరిస్థితి. సాయం తీసుకునేందుకు కూడా ముందుకు రాలేదు. ఇప్పటికే తమ సిబ్బంది క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించారని, కొన్నింటిని రద్దు చేశామని గృహనిర్మాణశాఖ పీడీ జి.మురళీమోహన్ తెలిపారు. ప్రాయోజిత పథకం కింద ఇళ్లు పూర్తయ్యేలా చూస్తామన్నారు.

ఉన్నది 2.36 ఎకరాలు.. నమోదు 84 సెంట్లు!

సమస్య పరిష్కరించకుండానే మ్యుటేషన్



భూ వివరాలు చూపుతున్న అప్పలనాయుడు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: రెవెన్యూ, సర్వే రికార్డుల్లో తన భూమిని తక్కువగా చూపారని పూసపాటిరేగ గ్రామానికి చెందిన టి.అప్పలనాయుడు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేశారు. సర్వే నంబరు 236/21లో తన తండ్రి ద్వారా వారసత్వంగా 2.36 ఎకరాలు వచ్చిందని, రికార్డుల్లో మాత్రం 84 సెంట్లు నమోదు చేశారని గగ్గోలు పెట్టారు. ఈ సమస్యను పరిష్కరించకుండానే గత ప్రభుత్వ హయాంలో మ్యుటేషన్ చేయడంతో వివరాలు మారడం లేదని, న్యాయం చేయాలని కోరారు.

ఆదుకోవాలి..: చెట్ల పైనుంచి పడి మృతి చెందిన కల్లుగీత కార్మికులను ఆదుకోవాలని ఎస్.కోట, ఎల్.కోట, డెంకాడ మండలాలకు చెందిన పలువురు బాధితులు కోరారు. చంద్రన్న బీమా లేదా నష్టపరిహారం, సీఎం సహాయనిధి నుంచి ఆర్థిక లబ్ధి కలిగేలా చూడాలన్నారు.

◆ కేంద్రం మంజూరు చేసిన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని నిలిపివేయాలని గుర్ల మండలం గరిడ గ్రామస్థులు కోరారు. గరిడ, బడారిపేట మధ్యలో రైల్వేగేటు ఇరువైపులా వ్యవసాయ భూములు ఉన్నాయని, వంతెన నిర్మాణంతో తమ భూములు పోతాయని వాపోయారు.

259 వినతులు..: కలెక్టరేట్‌లో నిర్వహించిన పరిష్కార వేదికకు 259 వినతులు అందాయి. 166 అర్జీలు పీజీఆర్ఎస్‌కు, 93 ఫిర్యాదులు రెవెన్యూ క్లినిక్‌కు వచ్చాయి. డీఆర్వో ఇ.మురళీ, ప్రత్యేక ఉప కలెక్టర్లు వెంకటేశ్వరరావు, రాజేశ్వరి, కళావతి నూకరాజు, బి.శాంతి, డీఆర్‌డీఏ ఏపీడీ సావిత్రి పాల్గొన్నారు.

మహారాజా కళాశాలలో బీఎస్సీ-బీఈడీ కోర్సు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విజయనగరంలోని మహారాజా స్వయం ప్రతిపత్తి కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి నాలుగేళ్ల ఇంటిగ్రేటెడ్ బీఎస్సీ-బీఈడీ కోర్సును ప్రారంభిస్తున్నట్లు ప్రధానాచార్యుడు ఎం.సాంబశివరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్‌టీఏ నిర్వహించే ఎన్‌సీఈటీ ప్రవేశ పరీక్ష ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తామని చెప్పారు. మార్చి 10 లోపు రిజిస్ట్రేషన్ చేసుకుని, ఏప్రిల్ 17న ప్రవేశపరీక్ష రాయాలని తెలిపారు. వివరాలకు ncet@nta.ac.inవెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

పురపాలికల్లో చెత్త సమస్యకు పరిష్కారం: ఆర్డీ

బొబ్బిలి చెత్తశుద్ధి పార్కును సందర్శించి, సిబ్బందికి సూచనలు చేస్తున్న ఆర్డీ రవీంద్ర

బొబ్బిలి, న్యూస్‌టుడే: పురపాలక సంఘాల్లోని తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించడానికి వాహనాలు ఇచ్చేందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ప్రతిపాదనలు తీసుకుందని, సమస్య తీరుతుందని పురపాలక ఆర్డీ వి.రవీంద్ర తెలిపారు. ఇరుకు సందుల్లోకి వెళ్లే విధంగా మినీ ఆటోలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. వేసవిలో తాగునీటి కొరత లేకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామన్నారు. బొబ్బిలి పట్టణంలోని చెత్తశుద్ధి పార్కును సోమవారం ఆయన సందర్శించారు. తడి, పొడి చెత్త నిర్వహణ పరిశీలించి, సిబ్బందికి సూచనలిచ్చారు. పొడి చెత్తను విశాఖ జిందాల్ పరిశ్రమకు తరలించే ప్రయత్నం చేయాలన్నారు. పాత డంపింగ్ యార్డులోని చెత్త శుద్ధి పనులు పరిశీలించారు. పురపాలక సంఘంలో పలు విభాగాధిపతులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. పార్వతీపురంలో తాగునీటి కొరత ఉందని, మిగిలిన పురపాలక సంఘాల్లో అంతగా లేదన్నారు. నదుల్లో ఇసుక బండలు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించామన్నారు. పురపాలిక కమిషనర్ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వెటరన్.. అథ్లెటిక్స్‌లో అదిరెన్

శ్రీనివాసరావు

మధ్యప్రదేశ్ రాష్ట్రం జంబల్పూర్‌లో ఈనెల 13 నుంచి 15 వరకు జరిగిన అఖిల భారత మాస్టర్స్ అథ్లెటిక్స్‌లో విజయనగరంలోని ఉడాకాలనీకి చెందిన పి.శ్రీనివాసరావు సత్తా చాటారు. వెటరన్ విభాగంలో 35 ఏళ్లకు పైబడి కేటగిరీలో 200, 400, 800 మీటర్ల పరుగు పోటీల్లో పాల్గొని మూడు బంగారు పతకాలు, 4×100 మీటర్ల రిలేలో రజతం సాధించారు. నేవీలో పనిచేసిన ఆయన రెండేళ్ల క్రితం ఉద్యోగ విరమణ పొందారు. రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో సత్తా చాటుతున్నారు. శిక్షకుడు శేఖర్, అథ్లెటిక్స్ సంఘం నాయకులు అభినందించారు. – న్యూస్‌టుడే, విజయనగరం బాబామెట్ట

సైనిక కవాతు.. సంద్రం మురిసేట్టు

విశాఖలో నిర్వహించిన మిలాన్ సన్నాహక విన్యాసాల్లో భాగంగా సోమవారం బీచ్‌రోడ్డులో కవాతు చేశారు. ఈ సందర్భంగా కోరుకొండ సైనిక్ స్కూల్ విద్యార్థులు చేసిన కవాతు చూపరులను ఆకట్టుకుంది.

– ఈనాడు, విశాఖపట్నం

ప్రతి చిరునామా చేరువే

ఎక్కడికైనా తపాలా పార్సిల్ సేవలు

ఆన్‌లైన్ వ్యాపారులకు అండ

– న్యూస్‌టుడే, విజయనగరం కోట

ప్రస్తుతం చాలా వ్యాపారాలు ఆన్‌లైన్ ద్వారానే సాగుతున్నాయి. ఎక్కడో ఉన్న వారు సైతం ఉత్పత్తులను చరవాణుల్లో చూడగలుగుతున్నారు. నచ్చిన వాటిని బుక్ చేసుకుని కొన్ని రోజుల్లోనే పొందుతున్నారు. ఇలాంటి పార్సిళ్లను అందించేందుకు వివిధ ప్రైవేటు సంస్థలున్నాయి. తపాలా శాఖ కూడా ఆ జాబితాలో ఉంది. తక్కువ ధరకే.. ప్రపంచంలో ఎక్కడికైనా తరలిస్తోంది.

విజయనగరంలోని కార్యాలయంలో ప్యాకింగ్ చేస్తున్న సిబ్బంది

ఇటీవల కాలంలో చేతివృత్తులవారు, చిరు వ్యాపారులు.. తమ ఉత్పత్తులను సామాజిక మాధ్యమాలు, సొంత యాప్‌లు, అంతర్జాలం ద్వారా ప్రచారం చేసుకుంటున్నారు. ఇలాంటి వారికి తపాల శాఖ అండగా నిలుస్తోంది. దుస్తులు, నిత్యావసరాలు, గృహోపకరణాలు, వివిధ రకాల వస్తువులు, పిండి పదార్థాలను తరలిస్తోంది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 46 మంది సద్వినియోగం చేసుకున్నారు. ఒక్కొక్కరూ రూ.80 వేల నుంచి రూ.లక్ష విలువైన సరకులను పార్సిళ్ల ద్వారా పంపించారు.

అన్నిచోట్లా..

● విజయనగరంలోని ప్రధాన కార్యాలయంతో పాటు 33 సబ్ కార్యాలయాలు, 309 బ్రాంచుల పరిధిలో ఈ సేవలున్నాయి
● బుక్ నౌ.. పే లేటర్ విధానం అందుబాటులో ఉంది. ముందుగానే బుకింగ్ చేసుకుని తరువాత డబ్బులు చెల్లించవచ్చు. ● కిలోకు రూ.60 తీసుకుంటున్నారు. దూరం, సేవ(స్పీడ్, రిజిస్టర్) ఆధారంగా రేటు మారుతుంది.
● ప్యాకేజీ నమోదు(బరువు, ఎత్తు, వెడల్పు)లో జాగ్రత్తలు పాటించాలి. ● నిత్యం సద్వినియోగం చేసుకునేవాళ్లకి గుర్తింపు నంబరు ఇస్తారు. ఇలాంటి వారు నెల రోజుల తరువాత నగదు చెల్లించుకోవచ్చు.

ఇవి అవసరం..

★ ఇంటి నుంచి సంప్రదించవచ్చు
★ సిబ్బంది వచ్చి పార్సిల్ తీసుకెళ్తారు
★ వ్యక్తిగత, వినియోగదారుని చిరునామాలు అందించాలి
★ ఐడీ ప్రూఫ్ తప్పనిసరి
★ సరకు వివరాలను పక్కాగా పొందుపర్చాలి
★ చరవాణి నంబరును అందుబాటులో ఉంచాలి

దేశ వ్యాప్తంగా..

నేను విజయనగరంలో చిన్నపాటి వస్త్ర వ్యాపారం చేస్తుంటా. నా యూట్యూబ్ ఛానల్ ద్వారా వివిధ రకాల దుస్తుల వివరాలను తెలియజేస్తా. బుక్ చేసుకోవాలనుకునే వారు సంప్రదించగానే.. తపాలాశాఖకు సమాచారం ఇస్తా. వినియోగదారుడి అడ్రస్ కూడా తీసుకుంటారు. బుకింగ్ సమయంలో ఇద్దరికీ సమాచారం వస్తుంది. ట్రాకింగ్ సదుపాయం ఉంది. సరకు తీసుకున్న తరువాత కూడా తెలియజేస్తారు. దీంతో దేశంలో ఎక్కడికైనా పంపించేందుకు వీలు కలుగుతోంది.

– దివ్యభారతి, విజయనగరం

అవరోధాలు లేకుండా..

విదేశాల్లో పిల్లలు ఉన్నవారు ఎక్కువగా ఆశ్రయిస్తున్నారు. బుకింగ్ అయిన వెంటనే ట్రాకింగ్ ఐడీ వస్తుంది. ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకోవచ్చు. గమ్యస్థానం చేరే వరకు మేం బాధ్యత వహిస్తాం. ఎలాంటి అవరోధాలు లేకుండా చేరవేస్తున్నాం. విజయనగరంలోని ప్రధాన కార్యాలయంలో ప్రత్యేకంగా యూనిట్‌ను ప్రారంభించాం.

– శ్రీనివాసు, సూపరింటెండెంట్

సంప్రదించాల్సిన నంబర్లు.. సూపరింటెండెంట్- 98497 96513 సహాయక సూపరింటెండెంట్- 96768 32385 కార్యాలయం: 81870 02595

సందర్భమేదైనా ఈనాడును చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి
ఈనాడు క్లాసిఫైడ్స్
లీగల్ ప్రకటనలు
జన్మదిన శుభాకాంక్షలు
జయంతి, వర్ధంతి
అంత్యక్రియలు,
వేడుక ఏదైనా.. ఈనాడును చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
9000866020, 8008597609

(c) eenadu

మార్మోగిన శివనామ స్మరణ

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం దేవస్థానంలో మహా శివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆది, సోమవారాల్లో భక్తులు పోటెత్తారు. రామాలయం, శివాలయాల్లో స్వామివార్ల దర్శనాల కోసం బారులుతీరారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వేలాదిగా తరలివచ్చారు. రాత్రి జాగరణలు చేసుకుని సోమవారం ఉదయం రామకోనేరులో పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం స్వామిని దర్శించుకున్నారు.★ పుణ్యగిరి క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగింది. అర్ధరాత్రి లింగోద్భవ కాలంలో బారులు తీరారు. - న్యూస్‌టుడే, నెల్లిమర్ల, ఎస్.కోట

నది నిండిన ఆనందం

మహాశివరాత్రి రెండో రోజు సోమవారం కొమరాడ మండలంలోని గుంప సోమేశ్వరాలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. నదిలో జనం సందడి చేశారు. కుటుంబ సభ్యులు, స్నేహితులతో కలిసి వనభోజనాలు ఏర్పాటు చేసుకున్నారు. నది ఒడ్డున చేపలు వండుకుని ఆరగించి ఇంటికి వెళ్లడం ఏళ్లుగా వస్తున్న ఆచారం.
- న్యూస్‌టుడే, కొమరాడ

నులిమేద్దాం.. ఆరోగ్యాన్ని కాపాడుకుందాం

నేడు జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

న్యూస్‌టుడే, అయ్యన్నపేట, కొత్తవలస

నెలల వయసున్న చిన్నారుల నుంచి వృద్ధుల వరకూ నులిపురుగుల బారిన పడుతుంటారు. ఇవి పొట్టలో చేరితే అనారోగ్యానికి గురిచేస్తాయి. రోగనిరోధక శక్తిని హరిస్తాయి. వీటి నిర్మూలనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏటా రెండుసార్లు (ఫిబ్రవరి, ఆగస్టు నెలల్లో) ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా 17న మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని సుమారు 4 లక్షల మందికి ఆల్బెండజోల్ మాత్రలు వేసేందుకు ఏర్పాటు చేశారు. ఏడాది నుంచి 19 ఏళ్ల లోపు వారికి ఇస్తారు. ఇందుకోసం మాత్రలను సిద్ధం చేశారు. ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాల ఆధ్వర్యంలో వీటి నిపంపిణీ చేయనున్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న అనిల్ ప్రేమ్‌కుమార్ (పాత చిత్రం)

అనారోగ్య సమస్యలు.. వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోతే చిన్నారుల జీర్ణకోశ వ్యవస్థలో ఏలిక పాములు, నులి, కొంకి పురుగులు చేరి రక్తహీనత, పోషకాహార లోపానికి కారణమవుతాయి. దీనివల్ల చురుకుదనం తగ్గడం, అంతర్గత రక్తస్రావం, నిద్రలేమి, ఆకలి మందగించడం కనిపిస్తాయని హెచ్చరిస్తున్నారు.

మధ్యాహ్నం భోజనం తర్వాత

అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ/ప్రైవేటు పాఠశాలలు, గురుకులాలు, కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అనంతరం వైద్య సిబ్బంది పర్యవేక్షణలో విద్యార్థులతో ఈ మాత్రలు వేయిస్తారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు, భోజన నిర్వాహకులు వేసుకుంటారు.

జాగ్రత్తలివీ.. నులిపురుగుల బారిన పడకుండా ఉండాలంటే జాగ్రత్తలు పాటించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి అనిల్ ప్రేమ్‌కుమార్ తెలిపారు. ప్రధానంగా ఆహారం తీసుకునే ముందు, మలవిసర్జన తర్వాత ప్రతిసారీ చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలి. ★ ఆహారంపై ఈగలు వాలకుండా చూసుకోవాలి. ★ పండ్లు, కూరగాయలను కడిగి వినియోగించాలి. ★ గోళ్లు పెరగకుండా ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలి. ★ బహిర్భూమికి వెళ్లినప్పుడు పాదరక్షలు తప్పక ధరించాలి.

జిల్లాలో ఇదీ పరిస్థితి..

మొత్తం విద్యార్థులు	: 3,60,869
అంగన్‌వాడీ కేంద్రాలు	: 2,499
ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు	: 2180
కళాశాలలు	: 176
బాలల సంరక్షణ కేంద్రాలు	: 2

ఏర్పాట్లు పూర్తి

కార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. మొత్తం 4.05 లక్షల మాత్రలు సిద్ధం చేశాం. మధ్యాహ్న భోజనం తర్వాత మాత్ర మింగించాలి. ఏడాది లోపు వారికి వేయకూడదు. 1-2 ఏళ్ల లోపు వారికి అర మాత్ర, 2-5 ఏళ్లలోపు వారికి ఒక మాత్ర పొడిచేసి వేయాలి. మిగతావారు చప్పరించొచ్చు లేదా నమలొచ్చు. మంగళవారం వేసుకోని వారికి 24న తిరిగి ఇస్తారు.
- వి.వి.జి.సుబ్రహ్మణ్యం, ఆర్‌బీఎస్‌కే ప్రోగ్రాం అధికారి, విజయనగరం

20న విజయనగరంలో 'సాంస్కృతిక వైభవం'

ఆహ్వాన ప్రతులను ఆవిష్కరిస్తున్న గురుప్రసాద్, శశిభూషణరావు తదితరులు

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈనెల 20న మంచిసాల సంగీత సాంస్కృతిక సమాఖ్య, తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో విజయనగరంలోని సీతం కళాశాలలో 'సాంస్కృతిక వైభవం' పేరిట ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సమాఖ్య వ్యవస్థాపకుడు గురుప్రసాద్ తెలిపారు. సోమవారం తోటపాలెంలోని సత్య కళాశాలలో సంబంధిత ఆహ్వాన ప్రతులను ఆవిష్కరించారు. ప్రముఖ నృత్య కళాకారిణి అన్నా నేహ ధామినికి నటరాజ పురస్కారం ప్రదానం, వరలక్ష్మి త్యాగరాజు సంగీత కళాశాలలు, గీతాంజలి విద్యాసంస్థల విద్యార్థుల నాట్య ప్రదర్శన, మహాత్మా జ్యోతిబా పులే ఆశ్రమ పాఠశాల విద్యార్థుల దేశభక్తి గీతాలు, మాతృభాషపై ప్రత్యేక గీతాలు, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్ విజేత, ప్రముఖ చిత్రకారుడు పి. రాజేశ్వరరావు చిత్రకళా ప్రదర్శన, నంది అవార్డు పురస్కార గ్రహీత తిరుపతినాయుడు, ప్రముఖ కవి, రచయిత నారాయణమూర్తి, సుధాకర్ పట్నాయక్ పద్య పారిజాతం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు.

భలే ఆడారు

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉజ్వల భవిత సాధ్యమని జేసీ సేదు మాధవన్ అన్నారు. ఇటీవల విశాఖపట్నంలో జరిగిన రాష్ట్ర స్థాయి పారా వాలీబాల్ పోటీల్లో జిల్లా జట్టు విజయం సాధించింది. పారా వాలీబాల్ సంఘం జిల్లా కార్యదర్శి శ్రీను ఆధ్వర్యంలో సోమవారం క్రీడాకారులు సుశీల(నెల్లిమర్ల), హేమ(జన్నివలస), వరలక్ష్మీ(పూసపాటిరేగ), హిమవర్షిని(మంగళపాలెం), శ్రీవల్లీ(గులివిందాడ), శ్రీను(గనివాడ), పవన్‌కుమార్, రవితేజ(రాచకిండాం) జేసీని కలిశారు. ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఈనెల 25 నుంచి 28 వరకు మధ్యప్రదేశ్‌లో జరిగే జాతీయస్థాయి మీట్‌లోనూ ప్రతిభ చూపాలన్నారు.- న్యూస్‌టుడే, విజయనగరం బాబామెట్ట

EENADU Classifieds

BUSINESS SERVICES

మార్టిగేజ్ లోన్స్, బిజినెస్, హౌసింగ్‌లోన్స్ మరియు రైస్‌మిల్ వారికి లోన్స్ చేయబడును. Cont: 7207307421.

WANTED

Do you Need a Staff for Business Hire with ease www.mrvijay.in HR solutions ✆ 8309661801.

HEALTH & CARE

NEURO

నిర్మల న్యూరో & జనరల్ మెడికల్ సెంటర్
మెదడు, నరములు & వెన్నెముక వ్యాధి నిపుణులు
Dr.Nirmala Vangapandu
R.T.C.కాంప్లెక్స్ ఎదురుగా, INOX మల్టీప్లెక్స్ వెనుక వైపు VZM
FOR APPOINTMENT : 63054 71147

REAL ESTATE

FLAT FOR SALE

Duplex Flat Ground 2BHK & 1st Floor 2 BHK N/F Each 960 Sft. Zidduvari Street, Suvarna Towers, Vizianagaram ✆ 9440250938

3 BHK Flat 1540 Sft. E/F 1st floor at Thotapalem, Naidu Colony, (opp.) Subham Function Hall, Global Towers ✆ 9440250938

HOUSE FOR SALE

House For Sale: 167 Sq.Yds East-facing Independent House, LIG-150, Babametta VUDA Layout. Ready for immediate possession in Vizianagaram. Contact Owner: 8125120285, 9948353901.

167 Sq. Yds East Facing Independent House LIG-150, Babametta, VUDA Layout Ready for immediate Possession in Vizianagaram ✆ 8125120285, 9948353901.

PLOT FOR SALE

CMR Layout 267 Sq.y (40x60) S/F Site for sale Near to Vizag Road. Vizianagaram C: 8074031348, 9705563456

ప్లాట్/ సూర్య లేఅవుట్/ జమ్ము నారాయణపురం జంక్షన్/ విజయనగరం. సంప్రదించండి: 7036669975

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

TO LET

VZM టౌన్, K.Lపురంలో కలెక్టర్ ఆఫీస్‌కు దగ్గరలో హైవేకు వాక్‌బుల్ డిస్టెన్స్‌లో ఇండివిడ్యువల్ ఇల్లు 2BHK ఫస్ట్‌ఫ్లోర్ అద్దెకు కలదు ✆ 8985914456.

COMMERCIAL

2200 Sft. 1st floor for Rent Opp. అశోక్‌బంగ్లా, Vespa Showroomపైన, VZM C:8497961518.

JOBS

MARKETING/ SALES

విజయనగరంలో పని చేసేందుకు లేడీ స్టాఫ్ కావలెను. జీతం: 15000/ రియల్ ఎస్టేట్ వారికి ప్రాధాన్యత. స్వర్ణ: 9908224693

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

డిజిటల్ పేరుతో వసూళ్లు తగవు

మాట్లాడుతున్న వై.వి.ఈశ్వరరావు

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: దేశాభివృద్ధిలో రవాణా రంగం కీలకమైందని, కేంద్ర ప్రభుత్వం దానిపై దృష్టిసారించి, సమస్యలు పరిష్కరించాలని ఆల్ ఇండియా మోటార్ ట్రాన్స్‌పోర్టు ఉపాధ్యక్షుడు, లారీ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి వై.వి. ఈశ్వరరావు అన్నారు. అసోసియేషన్ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో లారీ యూనియన్ల అధ్యక్షులు, కార్యదర్శులతో మాట్లాడారు. సాంకేతిక విధానాలు అవసరమైనా.. వాటి పేరుతో అదనపు వసూళ్లు తగవన్నారు. పరివాహన్ వెబ్‌సైట్‌లో లోపాలున్నాయన్నారు. ఫిట్‌నెస్ పత్రాల మంజూరు బాధ్యతను ప్రైవేటు సంస్థలకు అప్పగించడం దారుణమన్నారు. ఇటీవల సీఎం చంద్రబాబును కలిసి తమ ఇబ్బందులను చెప్పామన్నారు. ఆంజనేయులు, శ్రీనివాసరావు, మురళీకృష్ణ, లక్ష్మణ, శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణానికి అభ్యంతరాలుంటే చెప్పండి

భోగాపురం, న్యూస్‌టుడే: అన్నవరం రెవెన్యూ ప్రాంతంలో నిర్మిస్తున్న ఒబెరాయ్ హోటల్‌కు వెళ్లేందుకు కంచేరు నుంచి రోడ్డు నిర్మాణానికి భూసేకరణ అవసరమని తహసీల్దార్ రమణమ్మ తెలిపారు. సోమవారం దిబ్బలపాలెంలో పర్యటించిన ఆమె స్థానిక రైతులతో సమావేశమై ప్రాజెక్టు వివరాలను తెలిపారు. రోడ్డు నిర్మాణానికి మూడు ఎకరాల భూమి అవసరమని, అందులో ఎకరానికి పైగా రైతుల నుంచి సేకరించాల్సి ఉందన్నారు. ప్రభావిత రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిస్తుందని స్పష్టం చేశారు. అభ్యంతరాలుంటే జేసీ సేదు మాధవన్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఆమె వెంట డీటీ పి.హరి, సర్వేయర్లు, వీఆర్వోలు ఉన్నారు.

రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ రమణమ్మ

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	130	230	240

మెలకువలు పాటిస్తే పుచ్చసాగు బాగు!

తెగులు సోకిన కాయ

న్యూస్‌టుడే, కురుపాం

వేసవిలో పుచ్చ పంటకు ఉండే డిమాండును దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని రైతులు అధిక విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. పంట దశలో ఆశించే చీడపీడల వల్ల దిగుబడితో పాటు నాణ్యత క్షీణించే ప్రమాదం ఉంది. వీటి నివారణకు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలు సకాలంలో పాటిస్తే పుచ్చ సాగులో మేలైన అధిక దిగుబడులు సాధించవచ్చని రస్తాకుంటుబాయి కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాస్త్రవేత్త డా.ఎస్.శ్రీనివాసరాజు తెలిపారు.

● **ఆంత్రాక్నోస్ తెగులు..:** ఇది ఆశించిన ఆకులపై చిన్న మచ్చలు ఏర్పడి, పత్రాలు రాలిపోతాయి. దీని నివారణకు లీటరు నీటిలో 3 గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా కార్బండిజమ్ కలిపి పంటపై పిచికారీ చేయాలి.

● **గుమ్మడి పెంకు పురుగు..:** ఇది ఆకులు, పూలను తింటూ పంటకు నష్టం కలిగిస్తుంది. దీన్ని నియంత్రించేందుకు లీటరు నీటికి 3 గ్రా. కార్బరిల్ లేదా 2 మి.లీ. మలాథియాన్ కలిపి పిచికారీచేయాలి.

● **పండు ఈగ..:** తల్లి పురుగులు పిందె అడుగు భాగంలో గుడ్లు పెడతాయి. వీటి నుంచి వెలువడిన పిల్ల పురుగులు కాయను తొలిచి తింటాయి. దీని నివారణకు లీటరు నీటిలో 2 మి.లీ. మలాథియాన్ కలిపి పంటకు వేయాలి.

● **బూజు తెగులు...:** దీంతో ఆకులపై లేత మచ్చలు ఏర్పడతాయి. వీటి ఉధృతి ఎక్కువైతే ఆకుల పైభాగంలో పసుపు రంగు మచ్చలు, అడుగులో ఊదా రంగు మచ్చలు ఏర్పడి బూజులా మారుతుంది. దీని నుంచి కాపాడేందుకు లీటరు నీటికి 3 గ్రా. మాంకోజెబ్ లేదా 2 గ్రా. మెటలాక్సిల్ కలిపి పిచికారీ చేయాలి.

● **వెర్రి తెగులు...:** ఈ తెగులు పేనుబంక పురుగుల వల్ల వ్యాప్తి చెందుతుంది. ముందుగా ఆకులపై చారలు ఏర్పడతాయి. పూత, పిందెల పెరుగుదల ఆగిపోతుంది. దీని నివారణకు తెగులు సోకిన భాగాలను కత్తిరించి కాల్చివేయాలి. పేనుబంక నివారణకు లీటరు నీటికి 2 మి.లీ. డైమిథోయేట్ లేదా మిథైల్ డెమటాన్ కలిపి పైరుపై వేయాలి.

● **బూడిద తెగులు..:** దీంతో ఆకులపై తెలుపు, బూడిద రంగులో మచ్చలు ఏర్పడతాయి. దీని నివారణకు లీటరు నీటిలో ఒక మి.లీ. ట్రైడామార్ఫ్ లేదా ఒక మి.లీ. డైనోకాప్ కలిపి పిచికారీ చేయాలి

హెర్మెటిక్ బ్యాగులతో ధాన్యానికి లాభం

పునర్వినియోగమైన హెర్మెటిక్ బ్యాగుల్లో రైతులు ధాన్యం నిల్వ చేయడం వల్ల నాణ్యతను కాపాడి, వ్యయం తక్కువగా ఉంటూ, గిడ్డంగులు అవసరం లేకుండా సులభంగా భద్రపర్చుకోవచ్చని విజయనగరం పరిశోధనా స్థానం శాస్త్రవేత్త తేజేశ్వరరావు సూచించారు. ★ వీటిలోకి గాలి వెళ్లే అవకాశం ఉండకపోవడంతో ధాన్యం నిల్వ చేస్తే ఎలాంటి పురుగుల బారినా పడదు. పంటను నాణ్యంగా ఉంచుతుంది. ★ ముందుగా ధాన్యాన్ని పూర్తిగా పొడిగా చేసి బ్యాగులో నింపాలి. నింపిన బ్యాగులను గట్టిగా కట్టి చల్లని ప్రదేశంలో ఉంచాలి. ★ పంట నష్టాన్ని 30-50 శాతం తగ్గిస్తుంది. పర్యావరణ హితంగా ఈ బ్యాగులు పనిచేస్తాయి.
- న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

రైతేరాజు

తెలికపాటి తడులతో నువ్వుకు మేలు

అధిక ఉష్ణోగ్రతను తట్టుకుని తేలికపాటి తడులతో అన్నదాతకు సిరులు కురిపించే నువ్వుల సాగుకు వేసవి కాలం అనుకూలం. విత్తనాల నుంచి నూనె తయారీ, వంటకాలు, పశువుల దాణాలో చక్కగా నువ్వులను వినియోగిస్తున్నారు. మార్కెట్లో దీనికి గిరాకీ ఉంది. శ్రమ, కూలీల వ్యయం నామమాత్రం. తక్కువ పెట్టుబడితో సరైన సస్యరక్షణ చేపడితే ఇది లాభదాయకమైన నూనె గింజ పంట అని రస్తాకుంటుబాయి కేవీకే శాస్త్రవేత్త డా.స్రవంతి వివరించారు. ఫిబ్రవరి, మార్చి నెలల్లో దుక్కులు దున్ని సిద్ధం చేసుకోవాలి. నీరు పెట్టి నేల ఆరనిచ్చి తడిపొడి పదునులో విత్తనం వేసుకోవాలి. దేశవాళి వంగడాలైన శారద, గౌరీ రకం విత్తనాలు ఎకరాకు ఒకటిన్నర కిలోల నుంచి రెండు కిలోల వరకు వినియోగించాలి. పంట పూత కొచ్చే సమయానికి మే నెలాఖరులో తుంపర్లతో నీటి తడులు అందిస్తే సరిపోతుంది. తెగుళ్లు, కీటకాలు ఆశించే లక్షణం తక్కువ. ఎరువులు, క్రిమిసంహారక మందుల అవసరం కూడా తక్కువే. 70 నుంచి 80 రోజుల్లో పంట కోతకొస్తుంది. ఎకరాకు గరిష్ఠంగా అయిదారు క్వింటాల దిగుబడి లభిస్తుంది. బహిరంగ మార్కెట్లో క్వింటా ధర రూ.6వేల నుంచి రూ.8వేల వరకు ఉంటుంది. ప్రధానంగా మాగాణి, మెట్ట భూములు అనుకూలం.
- న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

నువ్వు పంట

సంరక్షణతో అధిక దిగుబడులు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: జీడి, మామిడి, కూరగాయల సాగులో పురుగులు, తెగుళ్ల నివారణకు సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టడం వల్ల ఆశించిన దిగుబడులు సొంతం చేసుకోవచ్చని రస్తాకుంటుబాయి కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త **డా.అనంతవిహారి** తెలిపారు. రైతుల ప్రశ్నలకు ఆయన సమాధానమిచ్చారు.

? : **ప్రశ్న:** వేసవి మినుముగా వేసుకోవడానికి అనువైన రకాలు చెప్పండి? **- శంకరరావు, బలిజిపేట**

☛ : **సమాధానం:** వేసవి మినుముగా జి.బి.జి-1, ఎల్.బి.జి.-752, పి.యు-31, టి.బి.జి.104 వంటి రకాలు అనువైనవి.

? : జీడి మామిడిలో లేత కొమ్మలు, రెమ్మలు పైన ఎర్రని జిగురు మచ్చలు, నల్లని మచ్చలు ఏర్పడి పూత, పిందే మాడిపోయి రాలిపోతున్నాయి. నివారణ ఎలా? **- గోపాలరావు, నీలకంఠాపురం**

☛ : టీ దోమ జీడి మామిడి లేత కొమ్మలను, పూత రెమ్మలను ఆశించి రసాన్ని పీల్చడం వల్ల పూత, పిందెలు మాడిపోయి రాలిపోతాయి. తీవ్రత ఎక్కువైతే చెట్టంతా మాడినట్లు కనిపిస్తుంది. దీని నివారణకు చిగురు వచ్చే సమయంలో మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ., పూత వచ్చిన తర్వాత లాంబ్డాసహాలోత్రిన్ 0.6 మి.లీ. గింజ బటానీ పరిమాణంలో ఉన్నప్పుడు లీటరు నీటికి మి.లీ. ప్రొఫెనోఫాస్ కలిపి 10 నుంచి 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి.

? : టమాటాలో ఆకులు, కాండం, కాయలపై మచ్చలు ఏర్పడి క్రమంగా ఎండిపోతున్నాయి. నివారణ తెలపండి? **- ఆర్.కార్తీక్, గుణానపురం**

☛ : ఇవి ఆకుమాడు తెగులు లక్షణాలు. మొక్క దశలో ఎప్పుడైన ఆశించవచ్చు. తేమ, చల్లని వాతావరణంలో ఎక్కువగా సోకుతుంది. నివారణకు మాంకోజెబ్ 3 గ్రా. లేదా క్లోరోథలోనిల్ 2 గ్రా. లేదా ప్రొపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో 3 నుంచి 4 సార్లు పిచికారీ చేయాలి.

ఫోన్ కొట్టు.. సలహా పొందు

వేసవిలో జీవాల పెంపకంలో ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి. పశువులు, మేకలకు వ్యాధులు సోకకుండా ముందస్తుగా ఎలాంటి టీకాలు వేయాలి. దాణా, కోళ్ల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సలహాలకు 70325 50262 నంబరును సంప్రదించాలని కురుపాం పశుసంవర్ధకశాఖ ఏడీ టి.శ్రీసంధ్య తెలిపారు.

చెదిరిన కలల గూడు

★ అగ్నిప్రమాదంలో రెండు పూరిళ్లు దగ్ధం
★ రూ.30 లక్షల నగదు.. 12 తులాల బంగారం బూడిద

మంటల్లో కాలిబూడిదైన నగదు

డెంకాడ, న్యూస్‌టుడే: వారిద్దరూ రైతు కూలీలు.. రూపాయి రూపాయి కూడబెట్టారు.. మంచి ఇళ్లు కట్టుకోవాలని.. పిల్లలు, కుటుంబానికి ఏ లోటూ లేకుండా చూసుకోవాలని భావించారు.. అంతలోనే ఓ అగ్ని ప్రమాదం వారి కలలను కూల్చేసింది.. దాచుకున్న నగదు, బంగారం.. పత్రాలన్నీ కాలిబూడిదయ్యాయి. బిడ్డలకు ఏమీ మిగుల్చుకోలేకపోయాం.. అయ్యో రోడ్డున పడ్డాం అంటూ వారి రోదనలు మిన్నంటాయి. అగ్ని ప్రమాదంలో రెండు పూరిళ్లు దగ్ధమైన ఘటన మండలంలో సోమవారం చోటుచేసుకుంది.

ఆర్ఐ కిరణ్, వీఆర్వో గణేష్, స్థానికుల వివరాల ప్రకారం.. గంట్లాం గ్రామానికి చెందిన గుడిమెట్ల చిట్టిరాజు, మల్లపురాజు బంగారయ్యకు చెందిన పూరిళ్లు పక్కపక్కనే ఉంటాయి. సోమవారం ఉదయం వారు పొలం పనులకు వెళ్లిన సమయంలో ఇంట్లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. చుట్టు పక్కల వారు అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చి మంటలు అదుపుచేసేందుకు ప్రయత్నించినా అప్పటికే పూర్తిగా కాలిపోయాయి. ఈ ప్రమాదంలో చిట్టిరాజు దాచుకున్న రూ.10 లక్షలు, బంగారయ్యకు చెందిన రూ.20 లక్షల నగదు, 12 తులాల బంగారం, ఇంట్లోని దస్త్రాలు, గుర్తింపు కార్డులు, దుస్తులు మంటల్లో కాలిబూడిదయ్యాయి. పలువురు నాయకులు పరామర్శించారు. ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

పూసపాటిరేగ: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన పూసపాటిరేగలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్సై దుర్గాప్రసాద్ వివరాల ప్రకారం... చింతపల్లికి చెందిన ఆకిరి ప్రసాదరావు(40) ఆటో చోదకుడు. పది రోజుల కిందట ఇంటి నుంచి వెళ్లిపోయాడు. వెతికినా భార్యకు అతని ఆచూకీ లభించలేదు. సోమవారం వేకువజామున సాయికృష్ణ సినిమాహాల్ సమీపంలో జాతీయ రహదారిపై వెళ్తున్న అతడిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో తీవ్ర గాయలపాలయ్యాడు. స్థానికులు జిల్లా కేంద్రాసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న భార్య, 11 ఏళ్ల కుమారుడు కన్నీరుమున్నీరుగా విలపించారు. వీరి స్వగ్రామం విశాఖ జిల్లా పెద్దిపాలెం. ఆర్థిక సమస్యల కారణంగా పదేళ్ల కిందటే ఇక్కడికి వచ్చి స్థిరపడ్డారు. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భూ సేకరణ నిలిపివేయాలి

ఉడాకాలనీ, న్యూస్‌టుడే: ఐటీ పార్కు ఏర్పాటు కోసం డెంకాడ మండలం గుణుపూరు రెవెన్యూ పరిధిలో చేపడుతున్న భూసేకరణను నిలిపివేయాలని పోరాట కమిటీ నాయకులు సత్యం, రాజు, నర్సింగరావు, వెంకటరమణ, రామకృష్ణ, గణేష్ తదితరులు కోరారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ★ తాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన కాలువలు పూర్తి చేయాలని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఐక్యవేదిక నాయకులు కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపారు.★ పింఛన్లు మంజూరు చేయాలని, డప్పులు, గజ్జెలు, దుస్తులు ఇవ్వాలని డప్పు, చర్మకారుల సంఘ నాయకులు కోరారు.

బైకు బోల్తా: యువకుడి దుర్మరణం

కె.కోటపాడు: అనకాపల్లి జిలాలోని సూర్రెడ్డిపాలెం వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వేపాడ మండలం నీలకంఠరాజపురానికి చెందిన బి.దేముడు నాయుడు(30) మృతిచెందాడు. రోజూలానే సొంతూరి నుంచి తను పనిచేస్తున్న స్వీట్ దుకాణానికి బైకుపై సబ్బవరం వెళ్తుండగా అదుపుతప్పి పడిపోయాడు. తలకు తీవ్రగాయమడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. తల్లి భవాని ఫిర్యాదు మేరకు ఎ.కోడూరు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

'సభకు ప్రత్యేకంగా పిలవరా?'

రేగిడి: ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామసభకు తనను ఆహ్వానించలేదని గ్రామస్థాయి నాయకుడు పంచాయతీ కార్యదర్శిపై విరుచుకుపడిన ఘటన రేగిడి మండలంలో చోటుచేసుకుంది. చిన శిర్లాం సచివాలయంలో సోమవారం గ్రామసభ నిర్వహించారు. తనను ప్రత్యేకంగా ఆహ్వానించలేదని తెలుగు యువత మండల అధ్యక్షుడు ఎం.శ్రీనివాసరావు పంచాయతీ కార్యదర్శి బిందుశేఖర్‌కు ఫోన్ చేసి దుర్భాషలాడారు. ఫోన్‌లో సమాచారం ఇచ్చానని చెబుతున్నా వినిపించుకోకుండా విరుచుకుపడ్డారని కార్యదర్శి తెలిపారు. విషయాన్ని కార్యదర్శుల సంఘం, ఎంపీడీవో దృష్టికి తీసుకెళ్తానన్నారు.

మురుగుశుద్ధి.. ఏదీ చిత్తశుద్ధి!

న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

విజయనగరం నగర పాలక సంస్థ పరిధిలో మురుగు నీటి శుద్ధి కర్మాగారం నిర్మాణం మూడడుగుల ముందుకు.. ఆరడుగుల వెనక్కి అన్న చందంగా మారింది. దీంతో దశాబ్దం నాటి కల నెరవేరని పరిస్థితి. చెత్త, మురుగు నిర్వహణలోనూ జిల్లా కేంద్రం వెనుకంజలో ఉండడంతో, స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్‌లో వెనుకబడేందుకు కారణమవుతోంది.

నగరం రోజురోజుకూ విస్తరిస్తోంది.. జనాభా పెరుగుతోంది.. దీంతో మురుగు నిర్వహణ సమస్యగా మారుతోంది. దీంతో గత తెదేపా ప్రభుత్వ హయాంలో 2017-18లో రూ.19.92 కోట్లతో పెద్దచెరువు ఇండోర్ సబ్‌స్టేషన్ వద్ద 5 ఎంఎల్‌డీ మురుగునీటి శుద్ధి కేంద్రం నిర్మాణానికి చర్యలు చేపట్టారు. పనులు ప్రారంభించారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో ఈ పథకం మధ్యలోనే నిలిచిపోయింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక దీనిపై మళ్లీ కదలిక వచ్చింది. నిలిచిన కర్మాగారం నిర్మాణానికి టెండర్లు పిలిచి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్లు అధికారుల నుంచి వినిపిస్తోంది.

నగరంలో కర్మాగార పనులకు మోక్షమెప్పుడో

మధ్యలో నిలిచిపోయిన ప్లాంటు నిర్మాణం

పెరిగిన నిర్మాణ వ్యయం..

ఎనిమిదేళ్ల కిందట రూ.19.92 కోట్లతో పనులు ప్రారంభించగా, రూ.6.20 కోట్ల మేర పనులు మాత్రమే పూర్తయ్యాయి. బిల్లులు సకాలంలో చెల్లించకపోవడం, వ్యయం పెరగడంతో గుత్తేదారులు పనుల నుంచి విరమించుకున్నారు. మిగిలిన నిధుల వినియోగానికి కూటమి ప్రభుత్వం నుంచి అనుమతి లభించింది.

ఇదీ పెద్ద చెరువు వద్ద పరిస్థితి

● పెద్ద చెరువు విస్తీర్ణం - 166 ఎకరాలు
● రోజూ ఉత్పత్తయ్యే మురుగు - 18 ఎంఎల్‌డీ
● పెద్దచెరువులో కలిసేది - 14 ఎంఎల్‌డీ
● మొత్తం కాలువల విస్తీర్ణం - 560 కి.మీ

ఇవీ ఉపయోగాలు..

ఈ ప్రాజెక్టు పూర్తయితే నగరంలోని మురుగునీటిని శుద్ధి చేసి పెద్దచెరువులోనికి పంపించవచ్చు. వ్యర్థాలతోపాటు నీటి, వాయు కాలుష్య కారకాలను తగ్గించవచ్చు. జల సంపదను పెంచుకోవచ్చు. ముఖ్యంగా పెద్ద చెరువులో బోటు షికారు, పర్యాటక, రీక్రియేషన్ కేంద్రంగా తీర్చిదిద్దవచ్చని చెబుతున్నారు. ప్రస్తుతం చెరువులోనికి ఎనిమిది ఎంఎల్‌డీ ఇన్‌ఫ్లో మురుగు చేరుతున్నట్లు గుర్తించారు. గతంలో ఇక్కడ ఏర్పాటు చేసిన 5 ఎంఎల్‌డీ శుద్ధి ప్లాంటు మూలకు చేరింది. దీంతో మురుగునీరు పెద్దచెరువులోనికి వచ్చి చేరుతోంది.

సాంకేతిక ఆమోదం లభించింది..

ఈ పనులకు సంబంధించి సాంకేతిక ఆమోదం లభించింది. టెండర్ల ప్రక్రియ పూర్తయితే పనులు ప్రారంభిస్తాం.
- ఎస్.జ్యోతి, డీఈఈ, ప్రజారోగ్య సాంకేతిక శాఖ, విజయనగరం

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి - 80085 74348

? మదనాపురం స్కూల్‌కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు లేవు. ఇబ్బంది పడుతున్నాం. - స్థానికులు ✦ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - రాజగోపాల్, గృహనిర్మాణశాఖ ఏఈ - న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం

? శ్యామపురం గ్రామం వద్ద రహదారి పక్కన చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. - స్థానికులు ✦ చర్యలు చేపడతాం. వ్యర్థాలు తొలగింపజేస్తాం. - శ్రీనివాసరావు, ఇన్‌ఛార్జి ఎంపీడీవో - న్యూస్‌టుడే, రాజాం గ్రామీణం

? మామిడివలస గ్రామంలో విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయి. సరిచేసి, ఇబ్బందులు తీర్చాలి. - స్థానికులు ✦ పరిశీలించి, సరిచేయిస్తాం. - సత్యనారాయణ, ఏఈ - న్యూస్‌టుడే, రామభద్రపురం

? పాత తహసీల్దారు కార్యాలయం వద్ద కాలువలో చెత్త పేరుకుపోయింది. - స్థానికులు ✦ వెంటనే తొలగింపజేస్తాం. - ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ - రాజాం పట్టణం

ప్రమాదం తప్పింది

రాజాం పట్టణం న్యూస్‌టుడే: పట్టణంలోని మూడోలైన్‌లో కాలువపై పలకలు లేక ప్రమాదకరంగా ఉండేది. దీనిపై ఇటీవల 'ఆదమరిస్తే ప్రమాదమే' శీర్షికన వార్త ప్రచురితమైంది. పురపాలక సంఘం సిబ్బంది స్పందించి కాలువపై పలకలు వేయించారు.

తెరపై ఈనాడు

✦ ఎస్‌వీసీ సీతారామ: వంకీ ✦ ఎస్‌వీసీ సీతారామ: కపుల్‌ఫ్రెండ్లీ ✦ ఎస్‌వీసీ అప్సర: మన శంకరవరప్రసాద్‌గారు - న్యూస్‌టుడే, రాజాం ✦ లక్ష్మీ థియేటర్: కపుల్‌ఫ్రెండ్లీ ✦ వాసవి: వంకీ ✦ టీబీఆర్ స్క్రీన్-1: మన శంకరవరప్రసాద్‌గారు ✦ టీబీఆర్ స్క్రీన్-2: మనసంతా నువ్వే - న్యూస్‌టుడే, బొబ్బిలి

బొబ్బిలి

•బొబ్బిలి •రాజాం •గజపతినగరం •చీపురుపల్లి

బొబ్బిలి ప్రజలారా వార్డుల్లో సమస్యలా

ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

బొబ్బిలి పురపాలక సంఘ పరిధిలో మీ వార్డు పరిధిలో ఇబ్బందులా? తాగునీరు సక్రమంగా రావడం లేదా? వీధి దీపాలు వెలగడం లేదా కాలువలు, రహదారులు తదితర సమస్యలతో బాధపడుతున్నారా? మీ సమస్యలను నేరుగా పుర కమిషనర్ ఎల్.రామలక్ష్మి దృష్టికి తీసుకెళ్లే అవకాశం 'ఈనాడు' మీకు కల్పిస్తోంది. పట్టణంలోని 31 వార్డుల్లో ఉన్న ఇబ్బందులను నేరుగా ఆమెకు తెలిపి పరిష్కారం పొందొచ్చు. మీరు చేయాల్సిందల్లా నిర్దేశించిన సమయంలో ఫోన్ చేయడమే. - న్యూస్‌టుడే, బొబ్బిలి

● తేదీ: 17-02-26 (మంగళవారం) ● సమయం: ఉదయం 10 గంటల నుంచి 11 గంటల మధ్య ● సంప్రదించాల్సిన నంబరు: 98499 05792

ఆలోచనలు అబ్బురం.. ఆవిష్కరణలు వినూత్నం

న్యూస్‌టుడే- గరివిడి

నిత్య జీవితంలో ఎదురయ్యే అనేక సమస్యలకు పరిష్కారం చూపడంలో సాంకేతికత ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇంజినీరింగ్ విద్యార్థులు నైపుణ్యాలు మెరుగుపర్చుకుంటే కొత్త ఆవిష్కరణలు చేయగలరు. ప్రతిభను వెలికి తీసి, కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు గరివిడి అవంతీస్ సెయింట్ థెరెసా ఇంజినీరింగ్ కళాశాల 'ప్రగ్యాన్-2కే26' పేరుతో ఇటీవల రెండు రోజులపాటు సాంకేతిక ఉత్సవం నిర్వహించింది. ఇందులో గరివిడి విద్యార్థులు ప్రాజెక్టులతో ఆకట్టుకున్నారు.

✧ సోలార్ గ్రాస్ కట్టర్

➾ డి.మణికంఠ, టి.హేమసాగర్ ✦ మెకానికల్ ✔ డీసీ కరెంట్‌తో పనిచేసే మోటారును దీనికి అమర్చారు. ఛార్జింగ్‌కు సోలార్ ప్లేటు బిగించి బ్యాటరీతో అనుసంధానం చేశారు. బెల్టును మెడకు తగిలించుకుని, యంత్రానికి ఉన్న హ్యాండిల్‌ను రెండు చేతులతో పట్టుకుని గడ్డిని కోయవచ్చు. ఎండ ఉంటే ఎప్పటికప్పుడు ఛార్జింగ్ అవుతుంది. నాలుగు గంటల్లో ఎకరా పొలంలో కోయవచ్చని విద్యార్థులు తెలిపారు.

✧ బహుళ ప్రయోజన వ్యవసాయ పరికరం

➾ పి.దామోదర్, ఎ.మనిదీప్ ✦ మెకానికల్ ✔ ఇది వ్యవసాయ పనుల్లో బహుళ ప్రయోజనకారిగా ఉంటుంది. మూడు ముఖ్యమైన వ్యవసాయ పనులకు ఉపయోగపడేలా యంత్రాన్ని రూపొందించారు. పొలం దున్నడం, విత్తనాలు నాటడం, నీటిని స్ప్రే చేయడానికి వినియోగించొచ్చని విద్యార్థులు తెలిపారు.

✧ స్మార్ట్ కాలేజ్ క్యాంపస్

➾ ఎం.గ్రాంధి, జి.లహరి, కె.శ్రీకన్య, కె.వసవి, పి.రూప్సి, కె.పవిత్ర ✦ ఈసీఈ ✔ ఆధునిక సాంకేతికతలు (ఎల్‌ఈడీ, ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, ఆటోమేషన్) ఉపయోగించి విద్యాసంస్థను సమర్థవంతంగా, భద్రతతో, పర్యావరణ హితంగా నిర్వహించే విధానం ఇందులో రూపొందించారు. విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బందికి సులభమైన, స్మార్ట్ వాతావరణాన్ని కల్పిస్తుంది. విద్యాసంస్థను డిజిటల్ యుగానికి అనుగుణంగా మార్చి, ఉత్తమ విద్య అందించడం ఎలాగో చూపించారు.

✧ పాస్‌వర్డ్ ఆధారిత సర్క్యూట్ బ్రేకర్

➾ ఆర్.సాయిరామ్, ఎం.రామకృష్ణ ✦ ఈఈఈ ✔ ఇది మైక్రో కంట్రోలర్ ఆధారంగా పనిచేసే భద్రతా వ్యవస్థ. నిర్దేశించిన పాస్‌వర్డ్‌ను నమోదు చేసినప్పుడే విద్యుత్తు సరఫరా వస్తుంది. తప్పు పాస్‌వర్డ్ నమోదు చేస్తే అలారం మోగుతుంది.

✧ ఫైర్ ఫైటింగ్ రోబోట్

➾ కె.అరవింద్, పి.వంశి, కె.అభిరామ్ ✦ మెకానికల్ ✔ అగ్ని ప్రమాదాలను గుర్తించి, మంటలు ఆర్పడానికి రూపొందించిన రిమోట్ కంట్రోల్‌తో పని చేసే రోబోట్ ఇది. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు భవనం లోపలకు వెళ్లి మంటలు ఆర్పేందుకు, సహాయం అందించేందుకు ఉపయోగపడుతుంది.

సూచికలు: ✧ ప్రాజెక్టు ➾ విద్యార్థులు ✦ విభాగం ✔ ప్రత్యేకత

లోక్ అదాలత్‌తో కేసుల పరిష్కారం

మాట్లాడుతున్న న్యాయమూర్తి విజయ్‌రాజ్‌కుమార్

గజపతినగరం, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్ మార్చి 14న నిర్వహించనున్నట్లు గజపతినగరం కోర్టు న్యాయమూర్తి విజయ్‌రాజ్‌కుమార్ తెలిపారు. సోమవారం గజపతినగరం, దత్తిరాజేరు, బొండపల్లి, మెంటాడ మండలాల పోలీసు అధికారులు, న్యాయవాదులతో సమావేశమయ్యారు. ప్రస్తుతం కోర్టుల్లో ఉన్న కేసుల రాజీ గురించి అవగాహన కల్పించాలని న్యాయవాదులు, పోలీసు అధికారులకు సూచించారు. రాజీకి అనుకూలమైన సివిల్, క్రిమినల్, ఇతర కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

డ్రగ్స్ వద్దు బ్రో

స్టిక్కర్లతో సీఐ, ఎస్సై, చోదకులు

గజపతినగరం, న్యూస్‌టుడే: యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని గజపతినగరం సీఐ జీఏవీ రమణ అన్నారు. సోమవారం గజపతినగరం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో చోదకులకు అవగాహన కల్పించారు. ఆటోలకు 'డ్రగ్స్ వద్దు బ్రో, హెల్మెట్ ధరించండి- ప్రాణాలు కాపాడుకోండి' అనే స్టిక్కర్లు అతికించారు. ఎస్సై కిరణ్‌కుమార్‌నాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

పునాదుల్లో ఇంకెన్నాళ్లు?

రేగిడి మండలం ఖండ్యాం ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం అసంపూర్తిగా ఉంది. ఇక్కడ భవన సముదాయం శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులకు తరగతి గదులు, కార్యాలయం తదితర సౌకర్యాల కోసం దీని నిర్మాణం ప్రారంభించారు. బిల్లులు రాకపోవడంతో గుత్తేదారు పనులు నిలిపేశారు. స్తంభాలకు వేసిన ఇనుప చువ్వలు తుప్పు పడుతున్నాయి. విషయం ఎంఈవో ప్రసాదరావు వద్ద ప్రస్తావించగా.. నాడు- నేడు నిధులపై ఆంక్షలు ఉన్నాయని, అందుకే పనులు నిలిచిపోయాయన్నారు. - న్యూస్‌టుడే, రేగిడి

అధ్వాన మార్గం.. సమస్యల ప్రయాణం

బొబ్బిలి మండలం పారాదిలో కాలనీకి వెళ్లే రహదారికి ఇరువైపులా తుప్పలు ఏపుగా పెరిగాయి. విషసర్పాలు సంచరిస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల బెడద అధికంగా ఉందని వాపోతున్నారు. ఇక్కడ కాలువలు ఉన్నప్పటికీ తుప్పలు కప్పేయడంతో ఆనవాళ్లు కనిపించడంలేదు. తొలగించాలని పలుమార్లు అధికారులకు చెబుతున్నా పట్టించుకోవడంలేదని చెబుతున్నారు. పరిశీలించి, దారి శుభ్రం చేయిస్తామని ఎంపీడీవో రవికుమార్ తెలిపారు. - న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

సచివాలయం.. భవనం శిథిలం

రాజాం మండలం శ్యాంపురం గ్రామ సచివాలయం శిథిలావస్థకు చేరింది. వైకాపా హయాంలో నిర్మాణం చేపట్టిన కొత్త భవనం సగంలో నిలిచిపోవడంతో పాత పంచాయతీ కార్యాలయంలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఇరుకు గదుల్లో ఇబ్బంది పడుతున్నారు. ప్రజలకు అవస్థలు తప్పడంలేదు. దీనికితోడు భవనం శిథిలమవడంతో కిటికీలు పూర్తిగా పాడైపోయాయి. ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయపడుతున్నారు. విషయం ఇన్‌ఛార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా.. ఉన్నతాధికారులకు తెలియజేశామన్నారు. - న్యూస్‌టుడే, రాజాం గ్రామీణం

అధిక లోడుతో అనర్థాలు

చెరకు లారీలు, ట్రాక్టర్లు అధిక లోడుతో రాజాం పట్టణంలోకి వస్తుండడంతో ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. రహదారి మొత్తం అవే ఆక్రమించేస్తుండడంతో ప్రమాదాలకు ఆస్కారం ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంకిలి సుగర్ కర్మాగారానికి పొందూరు, జి.సిగడాం, తెర్లాం, చీపురుపల్లి, లావేరు, సంతకవిటి, తదితర ప్రాంతాల నుంచి వాహనాలు లోడుతో వస్తుంటాయి. చర్యలు చేపడతామని పట్టణ సీఐ అశోక్‌కుమార్ తెలిపారు. - న్యూస్‌టుడే, రాజాం పట్టణం

రహదారి కష్టాలు తీరేదెన్నడో?

సంతకవిటి మండలం మామిడిపల్లి- లింగాపురం గ్రామాల మధ్య రహదారి నిర్మాణానికి రూ.1.95 కోట్లు మంజూరయ్యాయి. రహదారి విస్తరణ, మెటల్ పనులు చేపట్టారు. సకాలంలో బిల్లులు విడుదల కాకపోవడంతో పనులను మధ్యలోనే నిలిపివేశారు. ఈ రోడ్డు పూర్తయితే సచివాలయం, మండల కేంద్రానికి వెళ్లేందుకు ఇబ్బందులు తొలుగుతాయి. చర్యలు తీసుకుంటామని పీఐయూ ఏఈ ఆనంద్ తెలిపారు. - న్యూస్‌టుడే, సంతకవిటి

స్వచ్ఛ రథాల ఏర్పాటుకు ముందుకురండి

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లోని వ్యర్థాలు సేకరించి, ప్రజలకు నిత్యావసరాలు అందజేసేందుకు ప్రభుత్వం స్వచ్ఛ రథాలు ఏర్పాటు చేయనుందని డీడీవో కిరణ్‌కుమార్ తెలిపారు. సోమవారం బొబ్బిలి మండల పరిషత్తు కార్యాలయంలో బొబ్బిలి, బాడంగి, తెర్లాం, రామభద్రపురం మండలాల ఎంపీడీవోలతో సమావేశం నిర్వహించారు. అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న డీడీవో

వీరికి నెలకు రూ.26 వేలు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. నెలలో 25 రోజులు గ్రామాల్లోకి వెళ్లాలన్నారు. ఇంటి పన్నులు విషయమై చర్చించారు. వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పెరుమాళి సొసైటీపై చర్యలేవీ?

తెర్లాం, న్యూస్‌టుడే: తెర్లాం మండలం పెరుమాళి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘంలో పరిపాలనాపరమైన లోపాలతో పాటు ఆర్థిక అవకతవకలు జరిగాయని గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశామని, ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామానికి చెందిన ఎస్.వి.శివరామరాజు తదితరులు అన్నారు. సోమవారం తహసీల్దారు కార్యాలయంలో డీటీ సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు. నాయకులు అప్పలరాజు, వెంకటరావు, బస్వా హరి, కొరగంజి అశోక్, కృష్ణమూర్తిరాజు, సీహెచ్.అప్పారావు ఉన్నారు.

విజయపురికి రహదారొచ్చింది

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బొబ్బిలి మండలం గొర్లెసీతారాంపురం పంచాయతీ పరిధిలోని విజయపురి గిరిజన గ్రామానికి ఎట్టకేలకు సిమెంటు రహదారి నిర్మాణం చేపడుతున్నారు. బొబ్బిలి- డొంగురువలస తారు రోడ్డు నుంచి గ్రామంలోకి కిలోమీటరు పొడవున రూ.54 లక్షలతో ఈ రోడ్డు నిర్మిస్తున్నారు. చాలా ఏళ్లుగా ప్రజాప్రతినిధులను కోరుతున్నా పట్టించుకోలేదని, కూటమి ప్రభుత్వంతో కల సాకారమైందని ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

రాజాంలో కుట్టు శిక్షణ ప్రారంభం

రాజాం, న్యూస్‌టుడే: గ్రామోద్యోగ వికాస పథకం కింద అర్హులైన 40 మంది మహిళలకు సోమవారం రాజాంలో కుట్టు శిక్షణ ప్రారంభించారు. కేవీఐసీ సంస్థ సహకారంతో జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ద్వారా శిక్షణ ఏర్పాటు చేశారు. కేవీఐసీ నోడల్ అధికారి డి.సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. శిక్షణ పూర్తిచేసుకున్న వారికి స్వయం ఉపాధి పొందేలా రూ.30 వేల విలువైన కుట్టుమిషన్ అందజేస్తారన్నారు. 15 రోజుల పాటు నిర్వహించనున్న ప్లంబింగ్ శిక్షణ ముగిసింది. వీరికి కిట్లు అందజేశారు. జీఎంఆర్ ఫౌండేషన్ మేనేజర్ జయకుమార్, నైరెడ్ డైరెక్టర్ రాజేష్ పాల్గొన్నారు.

'హామీలకు తగ్గ కేటాయింపులు లేవు'

బొబ్బిలి, న్యూస్‌టుడే: సూపర్ సిక్స్‌కు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకట చినఅప్పలనాయుడు విమర్శించారు. సోమవారం బొబ్బిలిలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఇచ్చిన హామీలకు తగ్గట్లు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని విమర్శించారు. నాయకులు సావు మురళీకృష్ణారావు, పాలవలస ఉమ, బొద్దల సత్యనారాయణ పాల్గొన్నారు.

పీఏసీఎస్‌ల సిబ్బంది సమ్మె

గుర్ల: ఉద్యోగుల నిరవధిక సమ్మె కారణంగా సోమవారం ఉమ్మడి జిల్లాలోని 94 పీఏసీఎస్‌లు మూతపడ్డాయి. 2019-24 పీఆర్సీ అమలు చేయాలని, జీవో 36 అమలు, ఉద్యోగ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంపు, రూ.2 లక్షల గ్రాట్యుటీని రూ.10 లక్షలకు పెంచాలనే డిమాండ్లతో సమ్మె చేపడుతున్నారు. జిల్లాలోని అన్ని సొసైటీలు మూతపడినట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామునాయుడు తెలిపారు.

విజయవాడకు పయనం

బొబ్బిలి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలపై ఈనెల 17న యూటీఎఫ్ ఆధ్వర్యంలో చలో విజయవాడ కార్యక్రమం నిర్వహించనున్న నేపథ్యంలో బొబ్బిలి నుంచి నేతలు, ఉపాధ్యాయులు సోమవారం పయనమయ్యారు. యూటీఎఫ్ రాష్ట్ర నాయకురాలు విజయగౌరి ఆధ్వర్యంలో వారంతా బొబ్బిలి రైల్వేస్టేషన్‌కు చేరుకుని నినాదాలు చేశారు.

పని ఒత్తిడి తగ్గించాలని వినతి

సంతకవిటి: పని ఒత్తిడి ఎక్కువగా ఉందని, భారం తగ్గించాలని మండల వీఆర్వోల సంఘం ప్రతినిధులు కోరారు. సోమవారం తహసీల్దారు సుదర్శనరావుకు వినతిపత్రం అందించారు. భూముల రీసర్వే, ఇంటి పన్ను, ధాన్యం కొనుగోళ్లతో పాటు ఇతర విధులు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నా.. ఇంకా ఒత్తిడి ఉంటోందన్నారు. వీఆర్వోల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు అచ్యుతరావు, పట్టాభి తదితరులు ఉన్నారు.

ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

బొండపల్లి: సచివాలయ ఉద్యోగులు పారదర్శకంగా పనిచేసి ప్రజలకు జవాబుదారీగా ఉండాలని తెదేపా మండలాధ్యక్షుడు రాపాక అచ్చిమినాయుడు అన్నారు. దేవుపల్లి, గొల్లుపాలెం సచివాలయాలను సోమవారం సందర్శించారు. సిబ్బంది సమయపాలన పాటించాలని సూచించారు.

సందడిగా సంగాం జాతర

వంగర, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్య క్షేత్రం సంగాం సంగమేశ్వర స్వామి దేవాలయం సమీపంలో మహాశివరాత్రి జాతర సందడిగా కొనసాగుతోంది. రెండో రోజు సోమవారం పలు ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున వచ్చి స్వామిని దర్శించుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి జాతరలో సందడి చేశారు. చిన్నారులు రంగులరాట్నంపై కేరింతలు కొట్టారు.

పూడిక తీయక.. దుర్గంధం వీడక

తెర్లాం మండలం మోదుగువలసలోని వీధి కాలువల్లో చెత్త పేరుకుపోయింది. ఎక్కడి మురుగు అక్కడే నిలిచిపోతోంది. దుర్వాసన వస్తోందని, దోమల బెడద ఎక్కువగా ఉందని గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోగాలు ప్రబలే ప్రమాదముందని వాపోతున్నారు. మురుగు తీసి చాలా రోజులైందని, ఇప్పటికైనా తొలగింపజేయాలని కోరుతున్నారు. సమస్యను ఎంపీడీవో ఆర్.నీలిమ వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి, సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశిస్తామన్నారు. - న్యూస్‌టుడే, తెర్లాం

ప్రతిపాదనల్లోనే రహదారి విస్తరణ

న్యూస్‌టుడే- చీపురుపల్లి

చీపురుపల్లి- శ్రీకాకుళం ప్రధాన రహదారిలో అతికీలకమైన గనిబంటా నుంచి పుర్రేయవలస కూడలి వరకు రోడ్డు విస్తరణ ఎనిమిదేళ్లుగా ప్రతిపాదనలకే పరిమితమైంది. నిత్యం ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమవుతూనే ఉంది. మూడు రోడ్ల కూడలి నుంచి గనిబంటా వరకు విస్తరణ జరిగింది. సెంటర్ లైటింగ్ సదుపాయం ఉంది. అక్కడ నుంచి పుర్రేయవలస కూడలి వరకు సమస్య ఉంది. ఏటా శివరాత్రి తరువాత వచ్చే ఆదివారం నుంచి మూడురోజుల పాటు కనకమహాలక్ష్మి జాతర నిర్వహిస్తుంటారు. సుమారు అయిదు లక్షల మంది వస్తుంటారు. ఆ సమయంలో ఇబ్బందులు తప్పడంలేదు.

జాతర సమయంలో తప్పని అవస్థలు

విస్తరించాల్సిన చీపురుపల్లి- శ్రీకాకుళం ప్రధాన రహదారి

✦ రోజూ సాయంత్రం 5 గంటల నుంచి అర్ధరాత్రి వరకు లక్షకుపైగా జనం జాతరను తిలకించడానికి వస్తుంటారు. ప్రధాన రహదారిలో రావివలస కూడలి నుంచి అమ్మవారి ఆలయం ఆర్చి వరకు తాకిడి అధికంగా ఉంటుంది. రహదారి ఇరుగ్గా ఉండడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతుంటారు. ఆ రోడ్డులో బందోబస్తు పోలీసులకు పెద్ద సవాలుగా మారుతోంది. దీనిపై గత ప్రభుత్వం హయాంలో ప్రతిపాదనలు పంపినా నిధులు మంజూరు కాలేదు.

ఇదీ పరిస్థితి..

రావివలస కూడలి నుంచి రహదారి పక్కన స్థలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. తరువాత ఎప్పుడైనా రహదారిని విస్తరించాల్సి వస్తే ఆక్రమణల తొలగింపు పెద్ద తలనొప్పిగా మారే అవకాశం ఉంది. పట్టణం శ్రీకాకుళం రహదారి వైపు విస్తరిస్తోంది. ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టిసారించి పరిష్కారం చూపాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే ప్రతిపాదనలు వెళ్లాయని, నిధులు మంజూరైతే పనులు చేపడతామని **ర.భ శాఖ చీపురుపల్లి ఏఈ కె.మురళీ బాబు** చెప్పారు.

సాహితీవేత్తకు సత్కారం

మెంటాడ, న్యూస్‌టుడే: మెంటాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్టుగా పనిచేస్తున్న పెంటకోట ఆదినారాయణకు 'సాహితీ శిరోమణి ప్రతిభా పురస్కారం' లభించింది. ఈనెల 15న శ్రీకాకుళంలో కళావేదిక ఆధ్వర్యంలో సిక్కోలు సాహితీ సంబరాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఆయన 'సెల్‌ఫోన్ లేని ఓ రోజు' అనే కవితను వినిపించారు. కళావేదిక నిర్వాహకులు ఈశ్వర భూషణం, పార్వతీ సారథి తదితరులు జ్ఞాపిక, ప్రశంసాపత్రం, దుశ్శాలువాతో సత్కరించారు.

ఉత్సవాలు సంస్కృతిలో భాగం

బొండపల్లి, న్యూస్‌టుడే: ఉత్సవాలు భారతీయ సంస్కృతిలో భాగమని మాజీ ఎమ్మెల్యే కె.ఎ.నాయుడు అన్నారు. బొండపల్లి మండలం కొత్తపాలెంలో జరిగిన శ్రీకృష్ణస్వామి పేరంటాల ఉత్సవంలో పాల్గొన్నారు. గుర్రాల పరుగు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. లోక్ సత్తా పార్టీ రాష్ట్రాధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ, మాజీ జడ్పీటీసీ సభ్యుడు బండారు బాలాజీ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

అన్ని రంగాలకు ప్రాధాన్యం

బొబ్బిలి, న్యూస్‌టుడే: ప్రభుత్వం బడ్జెట్‌లో అన్ని రంగాలకు ప్రాధాన్యం కల్పించిందని ఎమ్మెల్యే బేబీనాయన అన్నారు. సోమవారం అమరావతి నుంచి వీడియో సందేశం విడుదల చేశారు. రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించే విధంగా బడ్జెట్ ఉందన్నారు. 2019- 24 వరకు జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూ కూటమి ప్రభుత్వం వార్షిక బడ్జెట్‌ను తీసుకొచ్చిందన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంతో ఉత్తరాంధ్ర, కోస్తా జిల్లాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు.

ప్రయాణ కష్టాలు తీరనున్నాయ్

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: దత్తిరాజేరు మండలం పి.లింగాలవలస పరిసర గ్రామాల ప్రజల ప్రయాణ కష్టాలు తీరనున్నాయి. గ్రామ సమీపంలోని కిట్ల గెడ్డపై వంతెన లేకపోవడంతో వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బందులు పడేవారు. ఒక్కోసారి వరద కారణంగా రెండు మూడు రోజులపాటు రాకపోకలు ఆగిపోయేవి. మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చొరవతో రోడ్డు నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరయ్యాయి. వంతెన నిర్మాణ పనులు సాగుతున్నాయి. త్వరలోనే పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొస్తామని పీఆర్ జేఈ రమా తెలిపారు.

సాయం చేయడంలోనే సంతృప్తి

మృతుడి భార్యకు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండు అందిస్తున్న సంఘ సభ్యులు

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: నిస్సహాయ స్థితిలో ఉన్నవారికి సహాయం చేసినప్పుడే నిజమైన సంతృప్తి కలుగుతుందని బుడతనాపల్లి ముత్యాలమ్మ సంఘం సభ్యులు అన్నారు. బుడతనాపల్లి గ్రామంలో ఇటీవల విద్యుత్తు షాక్‌తో మృతిచెందిన కొర్నాన అప్పలనాయుడు భార్య పైడిరాజుకు సోమవారం వారు రూ.50 వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండు, చేతి ఖర్చులకు రూ.10 వేలు అందించారు. సంఘం అండగా ఉంటుందని బాధిత కుటుంబానికి భరోసా ఇచ్చారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి డివిజన్ పరిధిలోని 33 కేవీ పెంట సబ్‌స్టేషన్ నుంచి వచ్చే 11 కేవీ లైను నిర్వహణ పనుల నిమిత్తం మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ బి.రఘు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రంగరాయపురం, ఎం.బూర్జివలస, చెల్లారపువలస గ్రామాలకు సరఫరా ఉండదన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు. ✦ రామభద్రపురం: రామభద్రపురం సబ్‌స్టేషన్ పరిధిలో నిర్వహణ పనుల కారణంగా నాయుడువలస, రామభద్రపురం గ్రామాల్లో మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా ఉండదని ఏఈ సత్యనారాయణ తెలిపారు.

15వ వర్ధంతి

నీతిమంతుని జ్ఞాపకం చేసుకొనుట ఆశీర్వాదమగును సామె 10:7
మీరు మా నుండి దూరమై 15 సం॥లు గడిచినను మీ జ్ఞాపకాలు మరువలేకున్నాము. మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రభువును ప్రార్థిస్తూ...
భార్య: మేరీరాణి, Rtd హిందీ పండిట్

కీ.శే. గర్రాపు దేవరాజ్ గారు
మరణం: 17-02-2011

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

రూ.9.64 కోట్లు.. చెరువుల్లో కలిపేశారు!!

సుందరీకరణ పేరుతో పక్కదారి
నేటికీ వెంటాడుతున్న సమస్యలు

'విజయనగరంలోని చెరువులన్నింటినీ అభివృద్ధి చేస్తాం.. సుందరీకరణ పనులు చేపట్టి.. చుట్టూ ఉద్యానాల్లా తీర్చిదిద్దుతాం' అని గత ప్రభుత్వ హయాంలో అప్పటి ప్రజాప్రతినిధులు బీరాలు పలికారు.. అంతలోనే రూ.కోట్ల నిధులతో నిర్మాణాలు చేపట్టారు. బాగానే ఉంది అనేసరికి అసలు లొసుగులు బయటపడ్డాయి. నాణ్యత లేకపోవడం, మధ్యలోనే వదిలేయడంతో నేటికీ ఇబ్బందులు వెంటాడుతున్నాయి. నిధులు మాత్రం అయిపోయినట్లు చూపడం గమనార్హం.

నగరంలోని కోమటి చెరువు వద్ద నడక దారి దుస్థితి

ఖర్చు ఇలా..

చెరువు	రూ.కోట్లలో
పెద్దచెరువు	2.45
అయ్యకోనేరు	2.06
బుచ్చెన్నకోనేరు	1.15
కోమటి చెరువు	2.18
నీలాటి చెరువు	1.80

లెక్కలు చూపారిలా..

14వ ఆర్థిక సంఘం, అమృత్ 2.0 నుంచి ఆంధ్రప్రదేశ్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్(ఏపీజీబీసీ) ద్వారా రూ.9.64 కోట్ల నిధులు సమకూరాయి. ఈ మొత్తం వినియోగించినట్లు పేర్కొన్నారు. అప్పట్లో స్థానికంగా ఉండే ఓ ప్రజాప్రతినిధితో కుమ్మక్కై దోచేశారనే ఆరోపణలు వచ్చాయి. ఈమేరకు ఖర్చుల వివరాలతో రావాలని అధికారులు ఆదేశించినా.. ఇంతవరకు కదలిక లేదు. నగరపాలిక పరిధిలోని మిగిలిన చెరువుల వద్దా ఇదే దుస్థితి కనిపిస్తోంది. గతంలో జరిగిన పనుల వివరాలు పరిశీలించి, తగిన చర్యలు తీసుకుంటామని **కమిషనర్ బాలస్వామి** తెలిపారు.

జరగాల్సిన పనులివీ..

★ పెద్దచెరువు, బుచ్చెన్నకోనేరు, కోమటిచెరువు, అయ్యకోనేరు, నీలాటి చెరువును ఎంపిక చేశారు ★ చుట్టూ వాకింగ్ ట్రాక్‌ల నిర్మాణం ★ ఫెన్సింగ్, వీధిదీపాల ఏర్పాటు ★ మొక్కల పెంపకం ★ ప్లాస్టిక్, మురుగు చేరకుండా చర్యలు ★ సిమెంటు బల్లలు, ఇతరత్రా ఏర్పాట్లు

ప్రస్తుత పరిస్థితి ఇదీ..

★ బుచ్చెన్నకోనేరు అభివృద్ధికి రూ.లక్షలు ఖర్చు చేసినట్లు చూపారు. ఇక్కడ కనీసం వీధిదీపాలు కూడా కానరావడం లేదు. పరిసరాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. అర్ధరాత్రి అయితే అక్కడికి వెళ్లేందుకు స్థానికులు భయపడుతున్నారు. ఫెన్సింగ్ ఊడిపోయింది. ట్రాక్ ధ్వంసమైంది.

★ పెద్దచెరువు ఆక్రమణలతో కుచించుకుపోయింది. పెద్దఎత్తున మురుగు, వ్యర్థాలు చేరుతున్నాయి. గుర్రపుడెక్క పెరిగింది ★ జమ్ముదారిలోని కోమటి చెరువు రూపు కోల్పోయింది

★ నడక దారిలో వ్యర్థాలు కనిపిస్తున్నాయి ★ నీలాటి చెరువు అంతర్భాగం అధ్వానంగా ఉంది. ఒకప్పుడు మంచినీటి బావి కాగా.. రానురానూ దుర్వాసన వస్తోంది ★ అయ్యకోనేరు పరిస్థితి మరింత ఘోరం. చుట్టుపక్కల నీరంతా దీంట్లోనే కలుస్తోంది. దీపాలు వెలగడం లేదు.

పరుగుతీశాయ్.. విజేతగా నిలిచాయ్

లక్కవరపుకోట మండలం లచ్చంపేటలో వీరమాంబ సహిత గిరినాగేశ్వరస్వామి ఉత్సవాలను పురస్కరించుకుని సోమవారం సాయంత్రం నిర్వహించిన ఎడ్లబళ్ల పరుగు పోటీలు అలరించాయి. దేవరాపల్లికి చెందిన వారాది భరద్వాజ్ ఎడ్లబండి విజేతగా నిలిచింది. జై వీరాంజనేయ(దేవరాపల్లి), పంచముఖ ఆంజనేయస్వామి(తుమ్మికాపల్లి), గుమ్మాలమ్మ తల్లి(కృష్ణంరాజుపేట), సిద్ధి వినాయక ఎడ్ల బళ్లు తర్వాత స్థానాల్లో నిలిచాయి. – న్యూస్‌టుడే, లక్కవరపుకోట

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

క్యాడెట్లు.. సరిహద్దుకు రక్షకులు

కొందరు పాఠశాల, మరికొందరు కళాశాల స్థాయిలో ఎన్‌సీసీలో చేరారు. క్యాడెట్లుగా మారి దేశ సేవకు అంకితమయ్యేందుకు సిద్ధమయ్యారు. ఇటీవల స్టాఫ్ సెలక్షన్ కమిషన్ జీడీలో పోటీపడి కేంద్ర సాయుధ దళాలకు ఎంపికయ్యారు. దేశం కోసం పాటుపడతామని పేర్కొంటున్నారు జిల్లాకు చెందిన పలువురు ఎన్‌సీసీ విద్యార్థులు. సీఆర్‌పీఎఫ్, సీఐఎస్ఎఫ్‌లలో కొలువుదీరిన వారిపై కథనం.

రెండో ప్రయత్నంలో..

నెల్లిమర్ల మండలం కొత్తపేట గ్రామానికి చెందిన **బందపు స్వాతి** బీఎస్సీ పూర్తి చేసింది. ఎస్ఎస్‌సీ ద్వారా సాయుధ దళాల్లో సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపికైంది. 160కి 112 మార్కులు వచ్చాయి. ఎన్‌సీసీలో ప్రతిభ కనబర్చడంతో ఎ, బి, సి మూడు సర్టిఫికెట్లు సాధించింది. తొమ్మిదో తరగతిలోనే ఎన్‌సీసీలో చేరింది స్వాతి. ఇంటర్ తరువాత డిగ్రీలో మళ్లీ ఎన్‌సీసీ వైపు అడుగులు వేసింది. గతంలో ఒక్క మార్కుతో అవకాశం కోల్పోయింది. రెండో ప్రయత్నంలో విజయం సాధించారు. ఎస్ఐ అవ్వాలన్నదే తన లక్ష్యమని చెబుతోంది. ఏపీ కానిస్టేబుల్ పోస్టులకు పోటీపడినా త్రుటిలో పరీక్ష తప్పింది. తల్లిదండ్రులు సింహాచలం, సూరిబాబు, వ్యవసాయం కుటుంబం.

పట్టుదలతో చదివా..

'పోలీసు, డిఫెన్స్ యూనిఫాం కొలువంటే చిన్ననాటి నుంచి ఆసక్తి. అందుకే బీఎస్సీ ఎంపీసీఎస్ చదువుతున్నప్పుడే(2020-23) ఎన్‌సీసీలో చేరాన'ని విజయనగరానికి చెందిన **బి.పూర్ణిమ** తెలిపారు. ఎస్ఎస్‌సీ జీడీ నోటిఫికేషన్‌తో సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించింది. తొలిప్రయత్నంలో అవకాశం కోల్పోయినా పట్టువదలకుండా చదివి రెండో ప్రయత్నంలో ఎంపికైంది. రైల్వే పోలీసు కావాలన్నదే తన లక్ష్యమని పేర్కొంటోంది. ఇప్పటికే ఈవెంట్స్, రాతపరీక్ష పూర్తి చేసింది. మెడికల్ పెండింగ్‌లో ఉన్నట్లు వెల్లడించింది. తల్లిదండ్రులు రమాదేవి, గుంపస్వామి. తండ్రి ఓ మిఠాయి దుకాణంలో పనిచేస్తున్నారు.

ఎస్ఐ కావాలని..

పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ కావాలన్నదే తన లక్ష్యమని జామి మండలం భీమసింగి గ్రామానికి చెందిన **మజ్జి శ్రావణ్‌కుమార్** పేర్కొన్నాడు. డిగ్రీ బీకాం కంప్యూటర్స్ చేశాడు. సాయుధ దళాల్లో బీఎస్ఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. ఎన్‌సీసీ కోటాలో అవకాశం లభించింది. 2019-22 బ్యాచ్‌లో డిగ్రీ చదువుతున్నప్పుడే ఎన్‌సీసీలో చేరి, 'బి' సర్టిఫికెట్ పొందాడు. ఈ ధ్రువపత్రంతో కలిసిన ప్రత్యేక మార్కులతో ఉద్యోగం సాధించానని పేర్కొన్నాడు. తల్లిదండ్రులు ఆదిలక్ష్మి, హరికృష్ణ. వీరిది వ్యవసాయ కుటుంబం.

శంభో శివ శంభో

ఎస్.కోట మండలం పుణ్యగిరిలో భక్తుల రద్దీ

మహాశివరాత్రి సందర్భంగా రాత్రంతా భక్తులు జాగారాలు చేసి సోమవారం శివున్ని దర్శించుకున్నారు. జామి పురాతన శివాలయం, బలరాంపురం, కుమరాం, అలమండ, చింతాడ, తానవరం శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామతీర్థం మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజుకు అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. ఎస్పీ దామోదర్, ఏఎస్పీ సి.సౌమ్యలత, డీఎస్పీ జి.భవ్య ఏర్పాట్లను పరిశీలించారు. జాతర ప్రత్యేకాధికారిణి శోభారాణి, ఈవో వై.శ్రీనివాసరావు, తహసీల్దార్ కె.శ్రీకాంత్ పాల్గొన్నారు. ★ పుణ్యగిరి, సన్యాసయ్యపాలెంలో రద్దీ కనిపించింది. ఈవో సాంబశివరావు, ఉత్సవ కమిటీ కొండబాబు పర్యవేక్షించారు. ★ కొట్టాం పీహెచ్‌సీ వైద్యులు హారిక, మానస, లావణ్యలు పుణ్యగిరిలో మూడు, సన్యాసయ్యపాలెంలో ఒకటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. ★ విజయనగరం డీఎస్పీ గోవిందరావు, సీఐ నారాయణమూర్తి ఆధ్వర్యంలో 340 మంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ★ విజయనగరంలో సుమారు 50 వేల మంది భక్తులు వివిధ శివాలయాల్లో అన్న ప్రసాదాలు స్వీకరించారు.

★ పుణ్యగిరి కొండపైనున్న బాబా ఆశ్రమంలో వేల మందికి అన్నదానం, అల్పాహారం, మజ్జిగ పంపిణీ చేశారు. ★ డీసీఎంఎస్ ఛైర్మన్ గొంప కృష్ణ హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ సభ్యులు పండ్లు పంపిణీ చేశారు. మోక్ష విద్య యోగామందిర్, వాకర్స్ క్లబ్ ప్రతినిధులు సేవలు అందించారు.
– న్యూస్‌టుడే, ఎస్.కోట, జామి, విజయనగరం కంటోన్మెంట్, నెల్లిమర్ల

రామతీర్థంలో జాతర ఏర్పాట్లపై భక్తులను అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ దామోదర్

ప్రకృతి ఆహారం అందిస్తున్న మోక్ష విద్య యోగా మందిర్ సభ్యులు

తెరపై ఈనాడు

★ ఎన్సీఎస్: ఫంకీ ★ శ్రీకృష్ణ: కపుల్ ఫ్రెండ్లీ ★ ఆదిత్య: నిలవే ★ లీలామహల్: మనసంతా నువ్వే ★ రంజనీ స్క్రీన్-1: కపుల్ ఫ్రెండ్లీ, ఫంకీ ★ శివరంజనీ స్క్రీన్-2: మనసంతా నువ్వే, మన శంకరవరప్రసాద్‌గారు ★ హిమగిరి: మన శంకరవరప్రసాద్‌గారు ★ సప్తగిరి: సీతా పయనం, విత్ లవ్ – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	70959 54646

?: పాతగుడ్డి గ్రామంలో తాగునీటి బోరు పాడై పోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. – సీతారాం, సర్పంచి ❖ తాత్కాలికంగా డ్రైనేజీ బోరు నుంచి నీరు అందిస్తాం. త్వరలోనే మరమ్మతులు చేయిస్తాం. – వైకుంఠం నాయుడు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ – న్యూస్‌టుడే, పూసపాటిరేగ

?: కిత్తన్నపేటలో మురుగుతో కాలువలు నిండిపోయాయి. దుర్వాసన, దోమలు పెరిగాయి. రోగాల బారిన పడుతున్నాం. – స్థానికులు ❖ కాలువల్లో పూడికలు తొలగించాలని కార్యదర్శికి సూచిస్తాం. – కుమార్, డిప్యూటీ ఎంపీడీవో – న్యూస్‌టుడే, లక్కవరపుకోట

?: నగరంలోని కోడిరావారిగల్లీలో వీధి దీపాలు వెలగడం లేదు. – స్థానికులు ❖ సిబ్బందిని పంపించి, బాగు చేయిస్తాం. – ప్రశాంతి, ఏఈ, నగర పాలక సంస్థ – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

ఎట్టకేలకు రోడ్డు నిర్మాణం


స్పందనకు వందనం

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: మండలంలోని గోల్డ్‌స్టార్ కూడలిలో రైల్వే గేటు వద్ద గుంతలతో ఉన్న మార్గంలో ఎట్టకేలకు తారు రోడ్డు నిర్మించారు. ఇక్కడి రహదారి సమస్యపై గత ఏడాది డిసెంబరులో గుంతల రహదారిలో వెళ్లేదెలా అంటూ ఇచ్చిన కథనానికి రైల్వే అధికారులు స్పందించారు. తారురోడ్డు నిర్మించారు. రైల్వే గేటు ఎత్తివేయడానికి అవకాశాలు లేకపోవడంతో రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు చేసినట్లు రైల్వేశాఖ జూనియర్ ఇంజినీరు కేవీ అయ్యప్పస్వామి తెలిపారు.

'ఐటీ పార్కుల పేరుతో భూములు తీసుకోవద్దు'

భోగాపురం: అభివృద్ధి పేరుతో వ్యవసాయ భూములను తీసుకుంటే రైతులు రోడ్డున పడతారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి బి.సూర్యనారాయణ అన్నారు. భోగాపురం మండలంలో ఐటీ పార్కుల పేరుతో వేల ఎకరాలను తీసుకోవడం తగదన్నారు. సోమవారం స్థానికంగా నిరసన తెలిపారు. 18న విజయనగరంలో జరిగే సదస్సును విజయవంతం చేయాలన్నారు. ముంజేరు, నందిగాం, సుందరపేట గ్రామాల్లో కరప్రతులు పంపిణీ చేశారు. సుభాషణరావు, శ్రీనివాసరావు, రాంబాబు, మురళీమోహన్ పాల్గొన్నారు.

మట్టి.. మురుగు దారుల్లో

కాలనీ కష్టాలు

జిల్లా కేంద్రంలోని శివారు కాలనీలు, విలీన పంచాయతీల్లో సమస్యలు రాజ్యమేలుతున్నాయి. మురుగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. చాలాచోట్ల ఇంకా మట్టిదారులే దర్శనమిస్తున్నాయి. స్థానిక 50వ డివిజన్ పరిధిలోని వైఎస్సార్ నగర్ ఏర్పడి ఏళ్లు గడుస్తున్నా.. సీసీ కాలువలు కానరావడం లేదు. దీంతో వాడుక నీరు మట్టిదారులపై చేరుతోంది. దోమలు విజృంభిస్తున్నాయని, పందుల బెడద ఎక్కువవుతోందని స్థానికులు చెబుతున్నారు. ఇక్కడ 3,020 వరకు ఇళ్లు, రాజీవ్ స్వగృహ సముదాయంలో 200 పైబడి గృహాలున్నాయి. 10 వేల మంది నివసిస్తున్నారు. డ్రైనేజీలను బాగు చేయాలని కోరుతున్నారు. కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లి, పనులు చేస్తామని కమిషనరు కె.బాలస్వామి తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

నిర్మించారు.. వినియోగం మరిచారు

జాతీయ రహదారి మీదుగా వెళ్లే ప్రయాణికులు సేద తీరేందుకు భోగాపురం మండలంలోని నారుపేట వద్ద కొన్నేళ్ల క్రితం విశ్రాంతి భవనాలు నిర్మించారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించారు. నేటికీ వినియోగంలోకి రాకపోవడంతో నిరుపయోగంగా మారాయి. రాత్రి వేళల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, ఎన్‌హెచ్ అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. వేసవి నేపథ్యంలో అందుబాటులోకి తీసుకు రావాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, భోగాపురం

లీకులతో తాగునీరు వృథా

విజయనగరం నగర పాలక సంస్థ పరిధిలో పలు చోట్ల లీకులతో తాగునీరు వృథాగా పోతోంది. ప్రస్తుతం ఇక్కడ రోజూ 46 ఎంఎల్‌డీ (మిలియన్ లీటర్ పర్ డే) నీరు అవసరం కాగా.. రోజు విడిచి రోజు 25 ఎంఎల్‌డీలు మాత్రమే సరఫరా చేస్తున్నారు. ఈ సమస్యకు తోడు లీకులు ఏర్పడుతుండడంతో శివారు ప్రాంతాలకు చేరడం లేదు. కంటోన్మెంట్ ప్రాంతంలోని పాత స్వస్తిక్ హోటల్ దారిలో కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి ఉన్నా చర్యలు లేవు. సిబ్బందిని పంపించి, పైపులైన్‌ను బాగు చేయిస్తామని ఏఈ రవి తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

కాలువలే కాదు.. అధికారుల కళ్లూ మూసుకుపోయాయ్

ఈ చిత్రం చూశారా.. ఎంత దారుణంగా ఉందో కదూ.. ఇదేదో మురుగు కాలువ కాదు.. నగరం నడిబొడ్డునున్న పెద్దచెరువుకు అనుసంధానమైన ప్రధాన కాలువ. వందల ఎకరాల్లో విస్తరించిన నీటి వనరును నింపే ఆధారం ఇలా ప్లాస్టిక్, వ్యర్థాలమయమైంది. నగరపాలిక పరిధిలోని రోజూ ఉత్పత్తి అయ్యే మురుగులో సగానికిపైగా దీని ద్వారా చెరువులోకి వెళ్తోంది. దీంతో తీవ్ర దుర్వాసన వస్తోంది. అటుగా వెళ్లేవారికి అవస్థలు తప్పడం లేదు. తరచూ పశువులు పడిపోతున్నాయి. ఇటీవల మత్స్యకారుల కోసం చెరువులో 20 వేలకు పైగా చేప పిల్లలు వేశారు. ఈ వ్యర్థాలన్నీ కలిస్తే అవి చనిపోవడం ఖాయం. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు. చర్యలు తీసుకుంటామని కమిషనర్ బాలస్వామి తెలిపారు.
– న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

ఆర్థికసాయం అందజేత

కంటోన్మెంట్, నెల్లిమర్ల, న్యూస్‌టుడే: డెంకాడ మండలం పెదతాడివాడ గ్రామానికి చెందిన ఎస్.వైభవ్‌కుమార్‌కు ఇటీవల కర్ర తగలడంతో కన్ను పోయే పరిస్థితి ఏర్పడింది. విజయనగరంలోని ఓ ఆసుపత్రిలో శస్త్రచికిత్స జరగనుంది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి మదర్ థెరెస్సా సేవా సంఘం అండగా నిలిచింది. సోమవారం రూ.24 వేలు ఇచ్చినట్లు సంఘం అధ్యక్షుడు త్యాడ ప్రసాద్ పట్నాయిక్ తెలిపారు. ❖ మొయిద గ్రామంలో అగ్నిప్రమాద బాధితుడు ఎస్.సూరిబాబుకు జనసేన నాయకులు, డీసీసీబీ మాజీ వైస్ ఛైర్మన్ వెంకటరమణ, నాయకులు గోవిందరావు రూ.10 వేలు అందించారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలని డిమాండు

భోగాపురంలో రిలే నిరాహార దీక్ష చేస్తున్న మారుతి దివ్యాంగుల సేవా సంస్థ సభ్యులు

భోగాపురం, న్యూస్‌టుడే: ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని మారుతి దివ్యాంగుల సేవా సంస్థ సభ్యులు డిమాండు చేశారు. సోమవారం భోగాపురంలోని పంచాయతీ కార్యాలయం సమీపంలో రిలే నిరాహార దీక్ష చేపట్టారు. సినీ, రాజకీయ రంగాల్లో ఆయన చేసిన కృషిని గుర్తించాలని కోరారు. తెలుగు ప్రజలు ఆయన్ను ఎంతగానో ఆరాధిస్తారని గుర్తు చేశారు. కార్యక్రమంలో చిన్నారావు, బి.వెంకటరమణ, బి.పాపారావు, రమణ, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్, ప్రింటర్ వితరణ

జామి: విజినిగిరి జడ్పీ ఉన్నత పాఠశాలకు హెల్పింగ్ హ్యాండ్స్ అసోసియేషన్ సభ్యులు రూ.35 వేల విలువచేసే కంప్యూటర్, ప్రింటర్ అందజేశారు. వీటిని విశాఖపట్నానికి చెందిన తేజా టెక్నాలజీ నిర్వాహకుడు టి.సింహాచలం ఆర్థిక సహకారంతో సమకూర్చినట్లు చెప్పారు.

ఆలయ వార్షికోత్సవం

కొత్తవలస: రామలింగాపురంలోని ఉమారామలింగేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే లలితకుమారి, రాంప్రసాద్ దంపతులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. ధర్మకర్త వెంకట మురళీకృష్ణ, ఎంపీపీ ఎన్.గోపమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు ఎన్.శ్రీదేవి, ఏఎంసీ ఛైర్మన్ మల్లునాయుడు పాల్గొన్నారు.

యువత విద్య, క్రీడల్లో రాణించాలి

నెల్లిమర్ల: యువత విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే లోకం నాగమాధవి అన్నారు. జరజాపుపేటలో ఇటీవల నిర్వహించిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. లోకం ప్రసాద్, నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ సరోజని పాల్గొన్నారు.

అవీ..ఇవీ..అన్నీ

అమరావతికి నిర్వాసితులు

శృంగవరపుకోట: జిందాల్ నిర్వాసితులు తమ సమస్యను రాజధాని అమరావతిలో పెద్దలకు తెలియజేయాలని నిర్ణయించారు. సోమవారం బొడ్డవరలో జరిగిన సమావేశంలో కార్యాచరణ ప్రకటించారు. దీక్షలు చేసినా పట్టించుకోకపోవడంతో అక్కడికి వెళ్లి ప్రభుత్వ పెద్దలను కలిసి అన్యాయాన్ని విన్నవిస్తామన్నారు. భూనిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో 200 మంది త్వరలో బయలుదేరి వెళ్తామన్నారు.

భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కల్యాణం

కొత్తవలస: తుమ్మికాపల్లి ఓంకార ఆశ్రమంలోని శ్రీఉమామహేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం శాస్త్రోక్తంగా జరిగింది. ధర్మకర్తలు సాయిబాబా, లక్ష్మి దంపతులు కల్యాణాన్ని చేయించారు. అధిక సంఖ్యలో భక్తులు తిలకించారు. మధ్యాహ్నం అన్నసమారాధన ఏర్పాటు చేశారు.



రైల్వే ఉద్యోగికి పురస్కారం

జరజాపుపేట(నెల్లిమర్ల): జరజాపుపేటకు చెందిన రైల్వే ఉద్యోగి మహంతి అప్పలనాయుడుకు గుర్తింపు లభించింది. ఈయన వాల్తేరు డివిజన్ గజపతినగరం ఇంజినీరింగ్ సెక్షన్ పరిధిలోని బొండపల్లి గేట్‌మెన్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. 18 ఏళ్లుగా ఆయన చేసిన సేవలకు గానూ డివిజనల్ మేనేజర్ లలిత్ బోహ్రా, జీఎం పరమేశ్వర్ పంక్వాల్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రం అందుకున్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

విద్యావిభాగం: నగరంలోని జిల్లా పరిషత్తు సమావేశ మందిరంలో ఆంధ్రప్రదేశ్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది. జిల్లా అధ్యక్షుడిగా తవిటందొర, ప్రధాన కార్యదర్శిగా గంగునాయుడు, కోశాధికారిగా అప్పలనాయుడు, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులనాయుడు, సత్యనారాయణ, సావిత్రి నియమితులయ్యారు.

కబడ్డీలో జామి జట్టు సత్తా

జామి: జామిలో ఈశ్వరమ్మ పేరంటాలు, నందీశ్వర తీర్థం సందర్భంగా నిర్వహించిన కబడ్డీ పోటీల్లో జామి జట్టు విజేతగా నిలిచింది. కిత్తన్నపేట ద్వితీయ, చీపురుపల్లి తృతీయ, లక్ష్మీపురం తరువాత స్థానాల్లో నిలిచాయి. వీరికి నగదు బహుమతులు దక్కాయి.

కోతుల నుంచి కాపాడండి.. జామి: కొన్ని నెలలుగా జామిలో కోతులు దాడులు చేస్తూ.. వచ్చిపోయేవారిని, చిన్నారులు, వృద్ధులను గాయపరుస్తున్నాయని ఫోకస్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షుడు గౌరినాయుడు సోమవారం కలెక్టరేట్‌లో వినతిపత్రం ఇచ్చారు.

జాతీయ లోక్ అదాలత్‌తో కక్షిదారులకు మేలు

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి విజయచందర్

కొత్తవలస, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా మార్చి 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కొత్తవలస జూనియర్ సివిల్ జడ్జి కె.విజయచందర్ సూచించారు. మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో రామలింగపురంలో సోమవారం నిర్వహించిన న్యాయ అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. రాజీకి అవకాశం ఉన్న కేసులను సులువుగా పరిష్కరించుకోవచ్చన్నారు. నాటుసారా తయారీ, అమ్మకం చట్ట పరంగా నేరమని చెప్పారు. అనంతరం ఉమారామలింగేశ్వర ఆలయంలో పూజలు చేశారు. ఏజీపీ గిరిబాబు, న్యాయవాదులు సూరిదేముడు, ప్రసాద్, శ్రీరామమూర్తి, రాజారావు, శ్రీనివాస్, కృష్ణమూర్తి, మురళీకృష్ణ, అచ్చిబాబు, లత, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం

వినతులు స్వీకరిస్తున్న కమిషనరు బాలస్వామి

విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: నగరవాసులకు ఏ ఇబ్బందులున్నా నేరుగా తెలియజేయొచ్చని కమిషనరు కె.బాలస్వామి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు. సోమవారం నగర పాలక సంస్థ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. పలువురి నుంచి వినతులు స్వీకరించారు. ప్రజారోగ్య అధికారి కె.సాంబమూర్తి, సహాయక సిటీ ప్లానర్లు హరిబాబు, రమణమూర్తి పాల్గొన్నారు. ❖ నగరంలో పారిశుద్ధ్యం మెరుగుపై దృష్టిసారించాలని కమిషనర్ ఆదేశించారు. పలు ప్రాంతాల్లో పర్యటించి, సిబ్బందికి సూచనలు చేశారు. ప్రకాశం పార్కు వద్దగల అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేశారు. ❖ నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడాన్ని ఉద్యమంగా చేపట్టాలని బాలస్వామి సూచించారు. మెప్మా సీఎంఎం సన్యాసిరావు, సీవోలతో సమావేశమయ్యారు.

వీఎంఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్‌పై అభ్యంతరం

భోగాపురం, న్యూస్‌టుడే: వీఎంఆర్‌డీఏ మాస్టర్ ప్లాన్- 2021 ప్రతిపాదనలో భాగంగా నాతవలస నుంచి డెంకాడ మీదుగా విజయనగరం రహదారి విస్తరణ ప్రతిపాదనపై డెంకాడ ప్రజలు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశారు. సోమవారం మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజును పోలిపల్లిలోని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ రోడ్డు విస్తరణ వల్ల భూములు, నివాసాలు కోల్పోయే ప్రమాదం ఉందని, నష్టపోతామని వాపోయారు. ఆయన స్పందిస్తూ సమస్య పరిశీలించి, న్యాయబద్ధమైన పరిష్కారానికి అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. తెదేపా నాయకులు సూర్యనారాయణరాజు, జిన్నా పాల్గొన్నారు.

డెంకాడ: రహదారి విస్తరణ పనులు, ఐటీ పార్కు భూముల గుర్తింపు సమస్యలను పరిష్కరించాలని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, ఎమ్మెల్యే లోకం నాగమాధవికి డెంకాడ గ్రామస్థులు, రైతులు వినతిపత్రాలు అందజేశారు.


మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బంగార్రాజుకు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: జిల్లాలో మినుము, పెసర, మొక్కజొన్న పంట ఉత్పత్తులకు సంబంధించి ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆదినారాయణమూర్తి, కార్యదర్శి బి.రాంబాబు కోరారు. సోమవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. ప్రభుత్వ మద్దతు ధర కన్నా దళారులు తక్కువకే దోచుకెళ్తున్నారన్నారు. గంగునాయుడు, శ్రీరామమూర్తి, రాకోటి రాములు, శ్రీను పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న రైతు సంఘం నాయకులు

ఉపాధి అవకాశాలు కల్పించండి.. ఉడాకాలనీ, న్యూస్‌టుడే: మెంటాడ మండలం కుంటినవలస గ్రామంలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం నిర్మాణంలో భాగంగా తాము భూములు కోల్పోయామని, ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం విద్యావంతులకు ఉపాధి కల్పించాలని రైతులు లింగాల భాస్కరరావు, వెంకట్రావు కోరారు. కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు.

(c) eenadu

నీరు నిలిపి.. చేను తడిపి!

ఇలపర్రు శివారులో పంట బోదెపై వేసిన తాత్కాలిక కట్ట

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: డెల్టాలో రబీ పంటకు సాగునీటిని సర్దుబాటు చేసేలా వంతుల వారీ విధానాన్ని అమలు చేస్తున్నారు. కానీ మైనర్ కాలువలు, పంట బోదెల్లో తగినంత నీటి మట్టం లేకపోవడంతో శివారు భూములకు చేరడం లేదు. దీంతో కొందరు రైతులు కర్రలు, బరకాలు, మట్టి, గడ్డితో తాత్కాలిక కట్టలు ఏర్పాటు చేసుకుని చేలకు నీటిని మళ్లించుకుంటున్నారు. వీటి వల్ల కాలువల్లో కొంత మేర నీటి మట్టం పెరిగి ఉపశమనం లభిస్తున్నా.. ఎక్కువ కాలం ఈ పద్ధతి కొనసాగిస్తే దిగువ ప్రాంతాలకు సరఫరా నిలిచిపోయే ప్రమాదముందని రైతులు చెబుతున్నారు. అధికారులు ఈ సమస్యపై దృష్టి సారించి అన్ని కాలువల్లో తగినంత నీటి మట్టం ఉండేలా సరఫరాను నియంత్రించాలని రైతులు కోరుతున్నారు.

శివా నీ రూపం.. నయన మనోహరం

పుష్పాలతో శివలింగాకారం

శివరాత్రి సందర్భంగా బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 11 అడుగుల పుష్ప శివలింగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సోమవారం బంతి, చామంతులతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. **- న్యూస్‌టుడే, తాడేపల్లిగూడెం అర్బన్**

రండి.. మీరే పారిశ్రామికవేత్తలు

- 21 రోజుల్లో అనుమతులు
- యువతకు అవకాశాలెన్నో!

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, న్యూస్‌టుడే: సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను (ఎంఎస్ఎంఈ) ప్రోత్సహించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో అవకాశాలు.. రాయితీలు ఇస్తోంది. అయినా అవగాహన లేకపోవడంతో పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం లేదు. ఉమ్మడి జిల్లా వ్యవసాయ, సేవా రంగాల్లో ముందున్నా పారిశ్రామిక రంగంలో వెనుకబడి ఉండటాన్ని ముఖ్యమంత్రి ఇటీవల వర్చువల్ సమావేశంలో గుర్తుచేయడంతో అధికారుల్లో కదలిక వచ్చింది.

పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో వ్యవసాయ, ఆక్వా, తయారీ, సేవా రంగాల్లో అపారమైన అవకాశాలున్నాయి. నైపుణ్యాల కల్పన, ఆర్థిక సలహాలు ఇచ్చేవారు లేకపోవడంతో ఆసక్తి ఉన్నవారు పరిశ్రమల స్థాపనకు ముందుకు రావడం లేదు. ఒకవేళ ఏర్పాటు చేసినా చిన్నచిన్న ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. వీటిని అధిగమించేందుకు జిల్లాస్థాయిలో ఎంటర్‌ప్రెన్యూర్ డెవలప్‌మెంట్ సెంటర్ (ఈడీసీ) కేంద్రాల ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేశారు.

మూడు చోట్ల.. ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటులో భాగంగా ఏలూరు జిల్లాలో చింతలపూడి మండలం పట్టాయగూడెంలో 69.50 ఎకరాలు కేటాయించారు. ఇందులో 21.79 ఎకరాలను ఏపీఐఐసీ రూ.8 కోట్ల అంచనాతో అభివృద్ధి చేస్తోంది. మిగిలిన భూమిని అండర్ డెవలప్‌మెంట్ ల్యాండ్ (యూడీఎల్)గా ఉంచి పార్కులు ఏర్పాటు చేయనున్నారు. పశ్చిమ గోదావరి జిల్లాలో ఉండి నియోజకవర్గంలోని పాలకోడేరు మండలం విస్సాకోడేరులో 9.78 ఎకరాలు, నరసాపురం నియోజకవర్గం నరసాపురం మండలంలోని లిఖితపూడిలో 9.09 ఎకరాలు సేకరించారు. వాటిలో రెండేసి ఎకరాల్లో బహుళ అంతస్తుల భవనాలు నిర్మించనున్నారు.

సులభతరం.. వైకాపా హయాంలో పరిశ్రమల స్థాపనకు వచ్చే వారికి ఎలాంటి ప్రోత్సాహం ఇవ్వలేదు. భూముల కేటాయింపు, అనుమతుల మంజూరు గురించి ఏ మాత్రం పట్టించుకోలేదు. ఇప్పుడా సమస్య లేదు. కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి సింగిల్ డెస్క్ పోర్టల్‌ను ఏర్పాటు చేసి 21 రోజుల్లో అవసరమైన అనుమతులు ఇస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో గతేడాది సుమారు 6,650 దరఖాస్తులు రాగా 6,100 దరఖాస్తులకు అనుమతులివ్వగా మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. కలెక్టర్ల ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగం అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసింది.

సువర్ణావకాశం.. కూటమి ప్రభుత్వం ఎంఎస్ఎంఈల స్థాపన ఆలోచన యువతకు వరంగా మారనుంది. పరిశ్రమలు స్థాపించాలనే తలంపు ఉండి పెట్టుబడి, ప్రోత్సాహం లేని ఎందరో యువతకు మంచి అవకాశాలు దొరుకుతాయి. ఎస్సీ, ఎస్టీలు, బీసీలకు రాయితీలు వర్తిస్తాయి.

ప్రణాళికలో భాగస్వామం.. తక్కువ పెట్టుబడితో పారిశ్రామిక యూనిట్లను స్థాపించి తమ కాళ్లపై తాము నిలబడటమే కాక పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి మహిళలు, యువత ఎదగాలనే విజన్-2047 దిశగా అడుగులు వేస్తున్నాం. పారిశ్రామిక వికేంద్రీకరణ, సమ్మిళిత, సుస్థిరాభివృద్ధికి ఎంఎస్ఎంఈలు ఎంతో ఉపయోగపడతాయి. **- మంగపతి, డీఐఏ**

కనుల వైభోగం.. రథోత్సవం

సోమేశ్వరుని సన్నిధిలో..

కొలువైన స్వామివార్లు

పంచారామ క్షేత్రం గునుపూడి సోమేశ్వర జనార్దనస్వామి, భీమేశ్వరస్వామి రథోత్సవాలు సోమవారం సాయంత్రం కనుల వైభవంగా జరిగాయి. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు, జనసేన జిల్లా అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు అతిథులుగా పాల్గొని కొబ్బరికాయలు కొట్టి ఊరేగింపును ప్రారంభించారు. హరహర శంభో శంకరా అంటూ భక్తులు శివనామస్మరణతో రథాలను లాగారు. బాణసంచా కాల్పులు, డప్పు వాయిద్యాలు, కేరళ డప్పుల మధ్య ముందుకు సాగింది. రథోత్సవం తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. **- న్యూస్‌టుడే, భీమవరం ఆధ్యాత్మికం**

భీమేశ్వరస్వామి ఊరేగింపు

కలెక్టర్ నాగరాణికి వినతిపత్రం అందిస్తున్న ఆక్వా రైతు సంఘం ప్రతినిధులు

గిట్టుబాటు కాని రొయ్యల సాగు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: నాణ్యమైన సీడ్ లేక.. గిట్టుబాటు ధర అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రొయ్యల రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో కలెక్టరేట్‌కు చేరుకున్నారు. జిల్లా రొయ్య రైతుల సంఘం ప్రతినిధులు గజపతిరాజు, గాదిరాజు సుబ్బరాజు, గొట్టుముక్కల గాంధీభగవాన్‌రాజు, మళ్ల రాంబాబు తదితరులు మాట్లాడారు. విద్యుత్తు రాయితీ అందడం లేదని, మేతల ధరలు అకస్మాత్తుగా పెంచేశారని వాపోయారు. ఈ సమస్యల్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నాగరాణిని కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కలిగొట్ల యువరాజు, బోణం చినబాబు, వీరవల్లి చంద్రశేఖర్, కాకర్ల వినాయక్, నాని పాల్గొన్నారు.

అమ్మా.. లోలోపల ఎంత ఏడుస్తున్నానో!

- ఏలూరు జిల్లాలో పెరిగిన గర్భస్రావాలు
- చలనం లేని వైద్య ఆరోగ్యశాఖ

ఈనాడు-ఏలూరు: అమ్మ కడుపులోనే పిల్లలు కన్ను మూస్తున్నారు. రాష్ట్రంలో అత్యధిక గర్భస్రావాలు జరుగుతున్న జిల్లాల్లో ఏలూరు ఒకటి. గతేడాది 1499 గర్భస్రావాలు జరిగాయని జిల్లా యంత్రాంగం దృష్టికి వచ్చినా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించే స్కానింగ్ కేంద్రాలపై కొరడా ఝుళిపించకుండా తాత్సారం చేస్తోంది. ఒకవేళ తనిఖీలకు వెళ్దామనుకునే లోపు అంతా చక్కబెట్టుకుని ఏ ఒక్క ఆధారం దొరకకుండా జాగ్రత్త పడతారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు తేలితే వైద్యుడి రిజిస్ట్రేషన్ రద్దవుతుంది. ఆపై శిక్షలు, జరిమానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిసినా వైద్యులు యథేచ్ఛగా చేయటం యంత్రాంగం మెతక వైఖరికి నిదర్శనం. ఇప్పటికైనా పరీక్షలు చేసే వైద్యులు, అబార్షన్ కిట్లు, ఔషధాల విక్రేతలపై కఠినంగా వ్యవహరిస్తే తప్ప గర్భస్రావాలకు అడ్డుకట్ట పడదు. మరోవైపు జిల్లాలో స్త్రీల నిష్పత్తి తక్కువగా ఉంది.

వెలుగులోకి వస్తున్నా.. తల్లిగర్భంలో ఉండగానే లింగ నిర్ధారణ పరీక్షలు చేసి గర్భవిచ్ఛిత్తి చేయిస్తున్న సంఘటనలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. కొందరు వైద్యులు, పారామెడికల్ సిబ్బంది అత్యాశతో పరీక్షలు చేసి ఆడ, మగ అనేది ముందుగానే తల్లిదండ్రులకు చెబుతున్నారు. పుట్టే శిశువు ఆడ అని తెలియగానే గర్భస్రావం చేయిస్తున్నారు. బాల్యవివాహాలు, ప్రేమపేరుతో ఇళ్ల నుంచి బయటకు వెళ్లిపోయి గర్భం దాల్చిన కొందరు విచ్ఛిత్తి కోసం టాబ్లెట్లు వాడుతున్నారు.

నియంత్రించిన బాల్యవివాహాలు	
2024: 146	2026: 8 (జనవరి వరకు)
2025: 128	

© ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబరు: 18004256131

స్త్రీ-పురుషుల నిష్పత్తి: 934: 1000

ఔషధ దుకాణాల్లో కిట్లు.. మన్యంతో సహా అన్ని ప్రాంతాల్లోని మందుల దుకాణాల్లో యథేచ్ఛగా గర్భవిచ్ఛిత్తి ఔషధాలు, కిట్లు ఉంచి వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా వాటిని అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఆ మధ్య కొయ్యలగూడెం, జీలుగుమిల్లి, బుట్టాయగూడెం, జంగారెడ్డిగూడెం, తణుకు, తాడేపల్లిగూడెం, భీమవరం, ఆచంట ప్రాంతాల్లోని పలు దుకాణాల్లో ఔషధ నియంత్రణ శాఖ తనిఖీల్లో ఇవి బయటపడ్డాయి.

దస్త్రాలు కనిపించవు.. స్కానింగ్ కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరి వివరాలు భద్రపరచాలి. ఇవి ఏ కేంద్రంలో కనిపించవు. ఏదైనా ఘటన జరిగితేనే తనిఖీలకు వెళ్లడం వైద్య, ఆరోగ్య శాఖకు అలవాటుగా మారింది. ఆకస్మిక తనిఖీలు చేసి రికార్డులు, యంత్రాలు సీజ్ చేసింది ఒక్కటీ లేదు. కలెక్టర్ ఆదేశాల మేరకు పోలీసుల సహకారంతో స్కానింగ్ కేంద్రాలపై విచారణకు సన్నాహాలు చేస్తున్నామని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి. గర్భస్రావాలపై ఫిర్యాదులు చేయటానికి టోల్‌ఫ్రీ నంబరు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు.

స్కానింగ్ కేంద్రాలు	2025లో గర్భస్రావాలు:
ప్రభుత్వం: 13	1,499
ప్రైవేటు : 102	

ఆరోగ్య సమస్యలు వస్తాయి

గర్భస్రావాల వల్ల ఆరోగ్య సమస్యలు వస్తాయి. చిన్న వయసులో వివాహాల వల్ల వెంటనే గర్భం దాలిస్తే తల్లి, శిశువులో ఎదుగుదల లోపిస్తుంది. చాలామంది 18-19 ఏళ్లకే గర్భం దాల్చటం చూస్తున్నాం. ఎక్కువగా మన్యం, మెట్ట ప్రాంతాల నుంచి ఈ కేసులొస్తున్నాయి. వారికి శిశువును పెంచే శక్తి ఉండదు. ఒత్తిడికి గురై రక్తపోటు తదితర జబ్బుల బారిన పడుతున్నారు. **- పద్మజారాణి, ప్రభుత్వ వైద్యాధికారి**

చూడాలా.. ఇంకెన్నేళ్లు

రావాల్సిన బిల్లులు రూ.43.59 కోట్లు

అండలూరు లేఅవుట్‌లో 2014-19 మధ్య సుమారు 43 మంది ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకంలో ఇళ్ల నిర్మాణం ప్రారంభించారు. 15 మంది లబ్ధిదారులకు అప్పట్లో కొంతమొత్తం బిల్లు మంజూరైంది. మిగిలినది ఇప్పటి వరకు రాలేదు.

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: గత తెదేపా ప్రభుత్వ హయాంలో 'ఎన్టీఆర్ గృహ నిర్మాణ' పథకంలో ఉమ్మడి జిల్లాలో సుమారు 30 వేల మందికి ఇళ్లు మంజూరు చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా సర్కారు బిల్లుల చెల్లింపులు నిలిపివేసింది. దీంతో కొందరు అప్పులు చేసి పూర్తి చేయగా మరికొందరు మధ్యలోనే ఆపేశారు.

జిల్లాలో ఇలా..
ఇళ్లు పూర్తి చేసిన వారు: 5,713
వివిధ దశల్లో ఉన్నవి: 7,334
రావాల్సిన మొత్తం రూ. 43.59 కోట్లు

సర్వే పూర్తై ఏడాది.. కూటమి ప్రభుత్వం బిల్లులు ఇవ్వాలని నిర్ణయించింది. ఆ మేరకు జిల్లాలో 2024 సెప్టెంబరులో ప్రత్యేక యాప్‌లో సర్వే చేపట్టి 13,049 మందిని గుర్తించారు. వీరిలో కొందరు పూర్తి చేయగా.. మరికొందరు వివిధ దశల్లో పనులు నిలిపివేశారు. నేటికీ బిల్లులు విడుదల కాకపోవడంతో వారంతా నిరాశగా ఉన్నారు. అప్పట్లో ఎస్సీ, ఎస్టీలకు రూ.2 లక్షలు, మిగిలిన లబ్ధిదారులకు రూ.1.50 లక్షల చొప్పున ఇస్తామన్నారు. ప్రభుత్వానికి వివరాలు అందజేశామని, త్వరలోనే బిల్లులు మంజూరవుతాయని గృహ నిర్మాణ శాఖ పీడీ పిచ్చయ్య తెలిపారు.

ఇట్టే చూస్తారు.. అట్టే దోచేస్తారు

- ఉపాధి నిమిత్తం ఒడిశా నుంచి వచ్చిన ఓ వ్యక్తి భీమవరం ఒకటో పట్టణంలోని ఓ చిరు దుకాణానికి వెళ్లాడు. వృద్ధుడైన యజమాని ఒక్కరే ఉండటంతో అతనిపై దాడి చేసి డబ్బులు లాక్కెళ్లే యత్నం చేశాడు. బాధితుడు కేకలు వేయడంతో స్థానికులు వచ్చి వెంబడించి అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు.
- వెండి వస్తువులకు మెరుగు పెడతామంటూ భీమవరం గ్రామీణ మండలం రాయలంలో తిరుగుతున్న ముఠా ఓ ఇంట్లోకి వెళ్లింది. మహిళ ఒక్కరే ఉండటంతో ఆభరణాలకు మెరుగు పెట్టకుండా వాటిని తీసుకుని పారిపోతుండగా స్థానికులు పట్టుకుని భీమవరం రెండోపట్టణ పోలీసులకు అప్పగించారు.
- అసోం నుంచి వచ్చి కాళ్ల మండలంలోని ఓ ఆక్వా చెరువుపై పనిచేస్తున్న వ్యక్తి వ్యసనాలకు బానిసయ్యాడు. చెరువులపై ఉన్న మోటారు ఇంజిన్లు, సామగ్రి అపహరిస్తుండగా పట్టుకున్నారు.

బయట ముఠాల పనే

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలో అంతర్రాష్ట్ర దొంగల ముఠాలు వచ్చే సమయం ఇది. వేసవి సమీపించే కొద్దీ చోరీలు అధికమవుతాయి. తాళం వేసిన ఇళ్లు, బంగారు దుకాణాలు, బ్యాంకులు లక్ష్యంగా చోరీలు చేస్తున్నారు. వాళ్లలో కొందరు పగటిపూట రెక్కీ నిర్వహించి చీకటి పడిన తర్వాత నేరాలకు పాల్పడుతున్నారు. ఆకివీడులో ఓ మహిళ నడిచి వెళ్తుండగా బెదిరించి ఆమె మెడలోని బంగారు ఆభరణాన్ని లాక్కెళ్లిన సంఘటన తాజాగా జరిగింది. నరసాపురంలో రైల్వే స్టేషన్‌కు దారి ఎటు అంటూ అడుగుతూ వృద్ధురాలి దగ్గరకు వెళ్లి మెడలోని గొలుసు లాక్కెళ్లిపోయాడు. ఇలాంటి సంఘటనలు వెలుగు చూస్తుండటంతో జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తమైంది. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారితో పాటు, ఆక్వా చెరువులు, పరిశ్రమల్లో పనిచేస్తున్న వారి సమగ్ర సమాచారం సేకరిస్తున్నారు.

సంవత్సరాల వారీగా చోరీలు	
2024	698
2025	516

ఇతర ప్రాంతాల వారే..

జిల్లాలో గత రెండేళ్లలో జరిగిన చోరీల్లో 40 శాతం ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన దొంగలే ఉన్నారు. సొత్తు స్వాధీనం చేసుకునేందుకు ఇతర రాష్ట్రాలకు ఇక్కడి పోలీసులు వెళ్లినా అక్కడ ఆచూకీ దొరకడం కష్టమవుతుంది. అలాంటి కేసులను గత ఏడాది 10కి పైగా ఛేదించాం. అనుమానితులు కనిపిస్తే సంబంధిత పోలీస్‌స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. జిల్లాలో ఇతర ప్రాంతాలకు చెందిన వారి వివరాలు సేకరిస్తున్నాం. **- అద్నాన్ నయీం అస్మి, ఎస్పీ**

చుట్టేసిన విషాదం

ఫ్యాను సెట్‌లో ఇరుక్కుని తల్లీకూతుళ్ల దుర్మరణం

వీర నాగజ్యోతి, హేమ

కలిదిండి, న్యూస్‌టుడే: రొయ్యల చెరువు వద్ద తిరుగుతున్న ఫ్యాన్ సెట్‌లో ఇరుక్కుని తల్లీకూతుళ్లు దుర్మరణం పాలైన విషాద ఘటన ఇది. ఎస్సై వెంకటేశ్వరరావు కథనం ప్రకారం.. దొడ్డిపట్ల గ్రామానికి చెందిన గంగుల శ్రీనివాసరావుకు కలిదిండిలోని వీర నాగ జ్యోతితో కొన్నేళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమార్తెలు. మహాశివరాత్రి ఉత్సవాలకు 14న వీరనాగజ్యోతి ఇద్దరు పిల్లలతో కలిసి కలిదిండిలోని పుట్టింటికి వచ్చారు. ఆదివారం పెద్ద కుమార్తె భోగేశ్వరం తీర్థానికి వెళ్లింది. చిన్న కుమార్తె హేమ(6)తో కలిసి వీర నాగజ్యోతి (32) తండ్రి సాగు చేసుకుంటున్న రొయ్యల చెరువులో మేత వేయడానికి వెళ్లారు. ఆ సమయంలో గట్టుపై ఇంజిన్‌కు బిగించి ఉన్న ఫ్యాన్‌సెట్ రాడ్డును దాటుతుండగా.. ప్రమాదవశాత్తూ వీర నాగజ్యోతి వస్త్రాలు దానికి తాకాయి. దీంతో ఆమెతో పాటు హేమ ఆ ఫ్యాన్ సెట్ రాడ్డులో ఇరుక్కుపోయింది. క్షణాల్లో ఇద్దరూ నుజ్జునుజ్జు అయిపోయి శరీరాలు చాపలా చుట్టుకుపోయాయి. ఇది చూసి పక్క రైతులు పరుగున వచ్చారు. అప్పటికే తల్లీకూతుళ్ల ప్రాణాలు కోల్పోయారు. రైతులు ఈ విషయాన్ని వీర నాగజ్యోతి భర్త శ్రీనివాసరావుకు తెలిపారు. ఈ దుర్ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోన్న పీజీఆర్ఎస్‌లో వచ్చిన ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులు పూర్తి స్థాయిలో శ్రద్ధ వహించాలని కలెక్టర్ నాగరాణి స్పష్టం చేశారు. కలెక్టరేట్‌లో సోమవారం ఆమె అర్జీలు స్వీకరించి పలువురితో మాట్లాడి వారి సమస్యల్ని తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. అర్జీలను నిర్ణీత గడువులోగా కచ్చితంగా పరిష్కరించాలన్నారు. పీజీఆర్ఎస్‌లో 240, రెవెన్యూ క్లినిక్‌లో 67 దరఖాస్తులు వచ్చినట్లు వెల్లడించారు. జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి, డీఆర్వో శివన్నారాయణరెడ్డి, జీఎస్‌డబ్ల్యూఎస్ జిల్లా అధికారి దోసిరెడ్డి, డీపీవో రామ్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

కుళ్లిపోతున్నాయ్.. కుమిలిపోతున్నాయ్

- ప్రాంతీయ ఆసుపత్రుల్లో శవాలు కన్నీళ్లు కార్చుతున్నాయి. శవాగారాలు సరిగ్గా ఉండవు. భద్రపరిచేందుకు ఫ్రీజర్లు ఉండవు. ఇవి ఉంటే పర్యవేక్షక సిబ్బంది ఉండరు. అరకొర వసతులున్న శవాగారాల్లో వదిలితే కుళ్లిపోతుంది. కొన్నేళ్లుగా ఇదే సమస్య.
- నరసాపురం మండలం తూర్పుతాళ్లలో ఇటీవల జరిగిన ప్రమాదంలో నలుగురు మృత్యువాత పడ్డారు. మృతదేహాలను భద్రపరచడానికి సరిపడా ఫ్రీజర్లు నరసాపురం ప్రాంతీయ ఆసుపత్రిలో లేకపోవడంతో ప్రైవేటుగా తెచ్చుకున్నారు.
- భీమవరం ప్రాంతీయ ఆసుపత్రిలో ఒకటి ఉంది. అది ఎప్పుడు పనిచేస్తుందో తెలియదు.

భీమవరం పట్టణం, నరసాపురం, న్యూస్‌టుడే

జిల్లాలోని భీమవరం, తాడేపల్లిగూడెం, పాలకొల్లు, నరసాపురం ప్రాంతీయ ఆసుపత్రుల్లో దస్త్రాల్లో మాత్రమే ఫ్రీజర్లు ఉన్నాయి. చాలాచోట్ల బయట నుంచే తెచ్చుకోవాలి. భీమవరంలోని శవాగారానికి దాదాపు 5 మండలాలతో పాటు ఏలూరు, కృష్ణా జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో ప్రమాదాలు, ఘర్షణల్లో గాయపడి, భీమవరంలోని ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ మృతి చెందిన వారి మృతదేహాలు తీసుకొస్తారు. నెలకు 35కు పైగా నమోదవుతుండగా ఒకేసారి 4 శవాలు వస్తే ముందు తెచ్చిన ఒక్క దానికే ఆసుపత్రిలోని ఫ్రీజరు దొరకుతుంది. మిగిలిన వారు ప్రైవేటుగా ఏర్పాటు చేసుకోవాలి.

అత్తిలి మండలం వరిఘేడుకు చెందిన కె.రాంబాబు గుండెపోటుతో చనిపోవడంతో పోస్టుమార్టం కోసం ఆదివారం మధ్యాహ్నం భీమవరం ప్రాంతీయ ఆసుపత్రిలోని శవాగారానికి తీసుకొచ్చారు. రాత్రి 11 గంటల వరకు ఫ్రీజరులో పెట్టకుండా చీకట్లోనే వదిలేశారు. ఎలుకలు, పిల్లులు తిరగడాన్ని చూసిన మృతుని బంధువులు ఫ్రీజరు కోసం ఆసుపత్రి ఎదుట నిరసన తెలిపారు. విద్యుత్తు సరఫరా లేదని ఆసుపత్రి సిబ్బంది చెప్పడంతో బయట ఫ్రీజరు ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి ఆసుపత్రిలోని ఫ్రీజరును ఉపయోగించారు.

ఆర్థిక భారంగా.. ప్రమాదాలు, అనుమానాస్పద కేసుల్లో మృతదేహాలకు సకాలంలో శవపంచనామా పూర్తికాకపోతే వాటిని భద్రపరుచుకోవడం మృతుల కుటుంబ సభ్యులకు ఆర్థిక భారమవుతుంది. రోజుకు రూ.3500 అద్దె చెల్లించాలి. పాలకొల్లు, తాడేపల్లిగూడెం, నరసాపురాల్లో 3, 4 శవాలను భద్రపరిచేందుకు మాత్రమే ఫ్రీజర్లున్నాయి. కొత్తగా మరికొన్ని సమకూర్చామని అధికారులు చెబుతున్నారు. ప్రైవేట్ అంబులెన్సులు, ఫ్రీజర్లను సరఫరా చేసే వారితో ఆసుపత్రుల్లోని కొందరికి ఒప్పందాలు ఉంటాయి. దాంతో ఆసుపత్రిలో ఉన్నా వారికే చెబుతారు. శవాగారంలోకి ప్రైవేటు వ్యక్తులకు అనుమతి లేకపోయినా వాళ్లదే హవా. డీసీహెచ్ఎస్ పి.సూర్యనారాయణ మాట్లాడుతూ భీమవరం ఘటనపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

మహోన్నత వ్యక్తికి జయంతి నివాళులు

17-02-1943 02-06-2021

శ్రీ ముళ్ళగిరి అద్భుతరావు గారు

B.E., (Hons.) F.I.E., LLB

FORMER ENGINEER-IN-CHIEF IRRIGATION, ANDHRA PRADESH

పేరుకు తగ్గట్టుగా అద్భుతమైన విలువలతో, మహోన్నతమైన వ్యక్తిత్వంతో, ఆప్యాయతానురాగాలకు మారు పేరుగా నిలిచిన మీతో గడిపిన ప్రతి క్షణం మాకు మరువలేని మధుర జ్ఞాపకం. మీ జయంతి సందర్భమున మిమ్మల్ని స్మరించుకుంటూ... ప్రేమానురాగాలతో...

Er. M.A.శ్రీధర్ - నిర్మల శ్రీదేవి

Dr. M.D.ప్రవీణ్ - Dr. ప్రియ

V.శ్రీదేవి - V.మధుకుమార్ IPS

మనుమలు, మనుమరాండ్రు మరియు ముళ్ళగిరి కుటుంబసభ్యులు, చింతలపూడి

(c) eenadu

ఏప్రిల్ 1లోగా అగ్నివీర్‌కు దరఖాస్తుల ఆహ్వానం

సింధియా (విశాఖపట్నం), న్యూస్‌టుడే: అగ్నివీర్ల నియామకం-2027కు గాను ఏప్రిల్ 1లోగా అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ కార్యాలయం ఒక ప్రకటనలో కోరింది. కనీసం పదో తరగతి ఉత్తీర్ణత కలిగి ఉండాలని తెలిపింది. రాత పరీక్ష తెలుగులో రాసే వెసులుబాటు ఉందని వెల్లడించింది. 21 నుంచి 27 ఏళ్ల వయోపరిమితి పెంచడం జరిగిందని స్పష్టం చేసింది. మరిన్ని వివరాలకు 0891-2756959 ద్వారా సంప్రదించాలని విజ్ఞప్తి చేసింది. శ్రీకాకుళం నుంచి పశ్చిమ గోదావరి జిల్లా వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరింది.

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ చిరునామా: డి.నెం.22బి-13-8, 2వ ఫ్లోర్, వెంకటరామ పవర్‌ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు-534002. బ్రాంచ్: తాడేపల్లిగూడెం.

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్.సి.ఎల్.టి బెంచ్-II, చెన్నై, తేది: 09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ఫ్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 వద్ద రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగియున్నది. మరియు బ్రాంచి ఆఫీస్ చిరునామా: తాడేపల్లిగూడెం లో మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్.బి.ఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు). ఇందుమూలముగా ఈ క్రింది నోటీసు జారీ చేస్తున్నాము.
ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదిల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులో తెలిపిన మొత్తం పై కాంట్రాక్టువల్ రేటున తదుపరి వడ్డీతో పాటు నోటీసులో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసి చట్టం 2002లోని 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదిలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.
చివరగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినందుకు సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత (లు) / సహ ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) పేరు	ఎన్.పి.ఏ తేది ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది బకాయి మొత్తం
1. తన్నేడి నాగ వెంకట మణి కుమార్, తండ్రి: రాంబాబు, డోర్ నెం: 1-38, పడాల, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534101. 2. తన్నేడి భ్రమరాంబ, భర్త: తన్నేడి రాంబాబు, డోర్ నెం: 1-38, పడాల, తాడేపల్లిగూడెం, పశ్చిమ గోదావరి జిల్లా-534101. 3. పాలకొల్లు హరిబాబు, తండ్రి: శ్రీరామ చంద్రమూర్తి, డోర్ నెం: 1-5-1/2-3, నిడదవోలు, పశ్చిమ గోదావరి జిల్లా-534301.	30-11-2018 / రూ. 5,00,000/- (అక్షరాలా ఐదు లక్షల రూపాయలు మాత్రమే)	20-11-2025 / ది. 20-11-2025 తేది నాటికి రూ. 21,43,529/- (అక్షరాలా ఇరవై ఒక్క లక్షల నలభై మూడు వేల ఐదు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)

ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. TDPLMTF1707280004

TDPLMTF1707280004 కి చెందిన ఆస్తి వివరములు: పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం సబ్-జిల్లా, తాడేపల్లిగూడెం మండలం, పడాల గ్రామ ఖాతాల ప్రకారం: ఆర్.ఎస్.నెం. 23/2 లో గల మొత్తం 0.35 ఎకరాల విస్తీర్ణంలో దక్షిణ భాగం వైపున ఉన్న 0.17 1/2 ఎకరాల భూమిలో మధ్య నైరుతి మూలన గల 182 చదరపు గజములు లేదా 151 చదరపు మీటర్లు స్థలం. దీనితో పాటు అసెస్మెంట్ నెం. 23 కలిగి ఉన్న ఆర్‌సిసి భవనం. హద్దులు: తూర్పు: పి. సత్యనారాయణ గారి స్థలం-36.9 అడుగులు, దక్షిణం: మద్దుకూరి రత్నారావు గారి ఇల్లు-39.3 అడుగులు, పడమర: రోడ్డు-42 అడుగులు, ఉత్తరం: పి. అప్పారావు గారి స్థలం-44 అడుగులు.
పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న విధంగా చెల్లించవలసిన మిగులు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు / లేదా వారి హామీదార్లు (వర్తించునపుడు) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఆ విధంగా చేయుటలో విఫలమైతే ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించే రూల్స్ క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా పెట్టిన వ్యక్తుల సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం చేసుకొనుటతో సహా సెక్యూర్డ్ ఆస్తుల పైన తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఏ ఋణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా పొందకుండా నోటీసులో రిఫర్ చేసిన అతని సెక్యూర్డ్ ఆస్తులు వేటిని అమ్మకం, లీజు ఇతరత్రా బదిలీ చేయరాదని గమనించవలెను.
ప్రదేశం: ఏలూరు — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ చిరునామా: డి.నెం.22బి-13-8, 2వ ఫ్లోర్, వెంకటరామ పవర్‌ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు-534002.

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్.సి.ఎల్.టి బెంచ్-II, చెన్నై, తేది: 09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ఫ్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 వద్ద రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగియున్నది. మరియు బ్రాంచి ఆఫీస్ చిరునామా: తణుకు లో మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్.బి.ఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు). ఇందుమూలముగా ఈ క్రింది నోటీసు జారీ చేస్తున్నాము.
ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదిల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసులు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులో తెలిపిన మొత్తం పై కాంట్రాక్టువల్ రేటున తదుపరి వడ్డీతో పాటు నోటీసులో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసి చట్టం 2002లోని 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదిలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.
చివరగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందజేయబడకుండా తిరిగి వచ్చినందుకు సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత (లు) / సహ ఋణగ్రహీత(లు) / హామీదారు(లు) పేరు	ఎన్.పి.ఏ తేది ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది బకాయి మొత్తం
1. మర్ని వేంకట రుద్ర శ్రీనివాస్, తండ్రి: మర్ని రాజు, డోర్ నెం: 9-4, గుర్రపునూతి వీధి, తణుకు మండలం, వేల్పూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534222. 2. మర్ని శిరీష, భర్త: మర్ని వేంకట రుద్ర శ్రీనివాస్, డోర్ నెం: 9-4, గుర్రపునూతి వీధి, తణుకు మండలం, వేల్పూరు, పశ్చిమ గోదావరి జిల్లా-534222. 3. కుప్పాల రత్న కుమార్, తండ్రి: ధర్మారావు, డోర్ నెం: 6-8ఇ, టి.పి. గూడెం రోడ్డు, పెనుమంట్ర మండలం, మార్టేరు, పశ్చిమ గోదావరి జిల్లా-534122.	07-01-2023 / రూ. 15,00,000/- (అక్షరాలా పదిహేను లక్షల రూపాయలు మాత్రమే)	08-12-2025 / ది. 25-11-2025 తేది నాటికి రూ. 31,21,729/- (అక్షరాలా ముప్పై ఒక్క లక్షల ఇరవై ఒక్క వేల ఏడు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)

ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. TANUKTF2106300001

TANUKTF2106300001 కి చెందిన ఆస్తి వివరములు: పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం జిల్లా రిజిస్ట్రార్ పరిధిలోని తణుకు మండలం, తణుకు సబ్-జిల్లా, వేల్పూరు గ్రామ ఖాతాల ప్రకారం: ఆర్.ఎస్.నెం. 65/4బి లో గల మొత్తం 0.64 ఎకరాల జిరాయితీ మెట్ట భూమి ఓ.ఆర్.సి. నెం. 74/2010(బి) ద్వారా వ్యవసాయేతర అవసరాల నిమిత్తం మార్చబడినది మరియు గ్రామ పంచాయతీ వారి ఆమోదిత ప్లాన్ పి.ఆర్. నెం. 93/2010 (తేదీ: 19.02.2010) ప్రకారం నివాస స్థలములుగా అభివృద్ధి చేయబడినది. అందులో డోర్ నెం. 7-216 కు సమీపంలో ఉన్న ప్లాట్ నెం. 1, విస్తీర్ణం 314.5 చదరపు గజములు లేదా 262.95 చదరపు మీటర్లు గల ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు: ఇతర భూమి-47.6 అడుగులు, దక్షిణం: 33 అడుగుల వెడల్పు గల రోడ్డు-61.6 అడుగులు, పడమర: జిన్నా గారి స్థలం-49.3 అడుగులు, ఉత్తరం: 33 అడుగుల వెడల్పు గల రోడ్డు-55.7 అడుగులు.
పైన పేర్కొన్న పరిస్థితులలో ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతో పాటు పైన పేర్కొన్న విధంగా చెల్లించవలసిన మిగులు బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు / సహ-ఋణగ్రహీతలు మరియు / లేదా వారి హామీదార్లు (వర్తించునపుడు) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. ఆ విధంగా చేయుటలో విఫలమైతే ఈ నోటీసు తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(4) మరియు దాని క్రింద వర్తించే రూల్స్ క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా పెట్టిన వ్యక్తుల సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం చేసుకొనుటతో సహా సెక్యూర్డ్ ఆస్తుల పైన తదుపరి చర్యలు చేపట్టబడును. సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద ఏ ఋణగ్రహీత సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక సమ్మతి లేకుండా పొందకుండా నోటీసులో రిఫర్ చేసిన అతని సెక్యూర్డ్ ఆస్తులు వేటిని అమ్మకం, లీజు ఇతరత్రా బదిలీ చేయరాదని గమనించవలెను.
ప్రదేశం: ఏలూరు — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(పూర్వపు) శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిస్టర్డ్ కార్యాలయం : డి.నెం. 14-ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
జోనల్ ఆఫీస్ : డి.నెం. 22బి-13-8, 2వ అంతస్తు, వెంకటరామ పవర్‌ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002

డిమాండ్ ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, గౌరవ ఎన్‌సిఎల్‌టి-బెంచ్ 2, చెన్నై, తేది : 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ఫ్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 వద్ద రిజిస్టర్డ్ ఆఫీస్ కలిగియున్నది మరియు బ్రాంచి ఆఫీస్ ఆకివీడు లో నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ / ఋణదాతగా సూచిస్తారు) ఇందుమూలంగా ఈ క్రింది నోటీసు జారీచేస్తున్నాము.
ఋణగ్రహీతలు / సహ ఋణగ్రహీతలు / హామీదార్లు / దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు / హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువబడు సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్టువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు / హామీదార్లు / తనఖాదారులను కోరుతూ సర్ఫేసి చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.
చివరగా తెలిసిన వారి చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్కసబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

క్ర. సం.	ఋణగ్రహీత (లు) / సహ-ఋణగ్రహీత (లు) / హామీదారు (లు) పేరు	NPA తేది ఋణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది బకాయి మొత్తం
1	1) కాపు యేసు, తండ్రి : కాపు ఆంజనేయులు, డి.నెం. :15-3-3, బి. మల్లేశ్వరరావు స్ట్రీట్, శ్రీనివాస సెంటర్, ఓవర్ బ్రిడ్జ్ దగ్గర, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201. 2) కాపు దేవి, భర్త : కాపు యేసు, డి.నెం: 15-3-3, బి. మల్లేశ్వరరావు స్ట్రీట్, శ్రీనివాస సెంటర్, ఓవర్ బ్రిడ్జ్ దగ్గర, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201. 3) భూపతిరాజు రామకృష్ణంరాజు, తండ్రి : భూపతిరాజు రామభద్రరాజు, డి.నెం:7-4-7/1, నర్సయ్య అగ్రహారం, కుమదవల్లి రోడ్డు, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201.	07-06-2023 / Rs. 10,00,000/-	20-01-2026 / ది. 19-01-2026 నాటికి మొత్తం రూ. 21,07,269/- (అక్షరాలా ఇరవై ఒక్క లక్ష ఏడు వేల రెండు వందల అరవై తొమ్మిది రూపాయలు మాత్రమే)

ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. AKIVDTF2210120003

షెడ్యూల్ ఆస్తుల వివరాలు : పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరం సబ్ రిజిస్ట్రార్ మండలం, శృంగవృక్షం గ్రామ పంచాయితీ, శృంగవృక్షం గ్రామం, ఆర్.ఎస్.నెం. 410/4బి మరియు 410/11, వద్ద గల ఏసిసి షెడ్ మరియు కొత్త డి.నెం. 3-121 (పాత డి.నెం. 2-20, 3-120, 3-116) కలిగిన స్థలం 179.4 చ॥గ॥లు (131+48.4 చ॥గ॥లు) ఈ క్రింద సరిహద్దులలో రెండు ఐటమ్స్ కలిగి ఉంది, ఐటమ్ నెం:1: 131 చ॥గ॥లు : తూర్పు: ఐటమ్ నెం:2 కొంతవరకు మరియు మిగిలిన 18 అ॥ల వెడల్పు ఉమ్మడి మార్గం; పడమర : కలిదిండి రామకృష్ణంరాజు గారి భూమి; దక్షిణం: డి.రమణ గారి స్థలం; ఉత్తరం: బొట్టు పెద్దిరాజు గారి ఇల్లు మరియు స్థలం. ఐటమ్ నెం. 2 : పడమర వైపున గల 80 చ॥గ॥ల ఆస్తి నందు 48.4 చ॥గ॥లు ఆస్తి : తూర్పు: కార్యనిర్వాహకుడి మిగిలిన స్థలం; పడమర : కొంతవరకు ఐటెమ్ నెం:1 మరియు మిగిలిన బొట్టు పెద్దిరాజు ఇల్లు మరియు స్థలం; దక్షిణం: 18 అ॥ల వెడల్పు ఉమ్మడి మార్గం;

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు /లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.
సదరు చట్టంలోని సెక్షన్ 13 (13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అసెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.
ప్రదేశం : ఆకివీడు — అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్.

నిత్య సాధన.. విజయం తీరాన

జేఈఈ మెయిన్స్ విద్యార్థుల ప్రతిభ

తణుకు, న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్స్‌లో పలువురు విద్యార్థులు సత్తా చాటారు. సోమవారం విడుదలైన ఈ ఫలితాల్లో 99 పర్సంటైల్‌కు పైగా సాధించి ప్రతిభ కనబరిచారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం, కళాశాలల్లో ఇచ్చిన శిక్షణ, ప్రత్యేక తరగతులతో పాటు ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ నిత్య సాధనతో ఈ విజయాన్ని అందుకున్నట్లు విద్యార్థులు చెబుతున్నారు.

☛ పేరు ❖ పర్సంటైల్ ★ ఊరు ◗ తల్లిదండ్రులు ✻ లక్ష్యం

☛ గుత్తి సాయికార్తీక్ ❖ 99.27 ★ తాడేపల్లిగూడెం ◗ వెంకటేశ్వరరావు, నాగమల్లేశ్వరి (ప్రైవేటు ఉద్యోగులు) ✻ క్వాంటమ్ మెకానిక్స్ శాస్త్రవేత్త

☛ కల్లి గీతా వెంకట తేజారెడ్డి ❖ 99.77 ★ పాలి ◗ సాయి రెడ్డి (ప్రభుత్వ ఉపాధ్యాయుడు), నాగవెంకట లక్ష్మి (గృహిణి) ✻ ఐఏఎస్ అవ్వాలని

☛ ఉటా హర్షవర్ధన్ ❖ 99.65 ★ తాడేపల్లిగూడెం ◗ ఆనంద్‌కుమార్, అనితారాణి (ప్రభుత్వ ఉపాధ్యాయులు) ✻ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్

☛ సలాది అరవిందవీ ఎస్ఎస్ శ్రీరామ్ ❖ 99.45 ★ తణుకు ◗ సలాది వి.కె.రంగారావు (ఉద్యోగి), సూర్యకాంతం (గృహిణి) ✻ ఏరోస్పేస్ సైంటిస్ట్

తాడేపల్లిగూడెం వన్‌టౌన్:

☛ కేశవ్ కృష్ణ ❖ 99.12 ★ తాడేపల్లిగూడెం

గల్ఫ్‌లో మహిళ మృతి: కానిస్టేబుల్ సహా ఇద్దరిపై కేసు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మంచి జీతం వస్తే పనిని ఇప్పిస్తామంటూ నమ్మబలికి నిబంధనలకు విరుద్ధంగా గల్ఫ్ దేశానికి పంపి ఓ మహిళ మృతికి కారణమైన ఇద్దరిపై నరసాపురం రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం కేసు నమోదైంది. నిందితుల్లో ఒకరైన అయోధ్య యేసేబు భీమవరంలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. నరసాపురం మండలం చిట్టవరం గ్రామానికి చెందిన ముదాల రాజమణి(48)ని ఉండి మండలానికి చెందిన విమల, ట్రాఫిక్ కానిస్టేబుల్ యేసేబులు తగిన పత్రాలు లేకుండా గతేడాది నవంబరు 28న మస్కట్ దేశానికి పంపారు. అక్కడకు వెళ్లాక ఇబ్బందులు ఎదుర్కొన్న రాజమణి అనారోగ్యానికి గురై డిసెంబరు 4న మృతి చెందారు. అక్కడికి వెళ్లాక ఏజెంట్లు ఆమె పరిస్థితిని పట్టించుకోలేదని, మృతదేహాన్ని స్వదేశానికి రప్పించడంలోనూ నిర్లక్ష్యం వహించారని రాజమణి కుమార్తె ఉషారాణి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసినట్లు నరసాపురం గ్రామీణ ఎస్సై టి.వెంకట సురేశ్ పేర్కొన్నారు.

రేపట్నుంచి టీసీసీ పరీక్షలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు(టీసీసీ) డ్రాయింగ్, టైలరింగ్ లోయర్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలను ఈ నెల 18 నుంచి 28 వరకు నిర్వహిస్తామని డీఈవో ఇ.నారాయణ తెలిపారు. భీమవరంలోని పీఎస్ఎం బాలికోన్నత పాఠశాలలో జరుగుతాయని ప్రకటనలో తెలిపారు.

అర్జీ వివరాలు తెలుసుకుంటున్న అద్నాన్ నయీం అస్మి

అర్జీలు పునరావృతం కాకుండా పరిష్కరించండి : ఎస్పీ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను చట్టపరిధిలో సత్వరం పరిష్కరించాలని ఎస్పీ అద్నాన్ నయీం అస్మి సంబంధిత పోలీస్‌స్టేషన్ అధికారులను ఆదేశించారు. అర్జీలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. భీమవరంలోని ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన మీకోసం కార్యక్రమానికి 15 అర్జీలు వచ్చాయన్నారు. కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త, అత్తింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, అధిక వడ్డీలు, ప్రేమ పేరుతో మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయన్నారు. అదనపు ఎస్పీ వి.భీమారావు, డీఎస్పీ రఘువీర్ విష్ణు, ఎస్బీ సీఐ కె.వి.వి.ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు.

స్కౌట్స్ శిక్షణ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లాలోని 26 పీఎంశ్రీ పాఠశాలలకు చెందిన స్కౌట్స్ శిక్షకుల సమావేశం సోమవారం భీమవరంలోని చింతలపాటి బాపిరాజు పాఠశాలలో జరిగింది. విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి పెంపొందింపజేసేలా అవగాహన కల్పించాలని డీఈవో ఇ.నారాయణ అన్నారు. బాలభటులు భవిష్యత్తులో దేశ రక్షణకు ఉపయోగపడేలా ఎదగాలని సమగ్ర శిక్ష ఏపీసీ పి.శ్యాంసుందర్ సూచించారు. స్కౌట్స్ జిల్లా కన్వీనర్ ఉంగరాల నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెన్సిల్ మొనపై శివయ్య

పెన్సిల్ మొనపై శివయ్య రూపాన్ని తీర్చిదిద్దారు పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు కొప్పినీడి విజయ్ మోహన్. మహాశివరాత్రి సందర్భంగా రూపొందించిన ఈ సూక్ష్మ ప్రతిమను ఆయన ఆదివారం సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. దీనిని రూపొందించేందుకు గంటన్నర సమయం పట్టినట్లు విజయ్ మోహన్ తెలిపారు.



- న్యూస్‌టుడే, నరసాపురం పట్టణం

రైతేరాజు

జాఫ్రా పంట.. లాభాలు ఇంట..

సాగులో సత్ఫలితాలు పొందుతున్న గిరిజన రైతు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: మన్యంలో అరుదైన పంటలు పండిస్తూ అధిక లాభాలు ఆర్జిస్తున్నారు బుట్టాయగూడెం మండలం దాసయ్యపాలెంకు చెందిన ముడకం జంపాలరావు. ఆతనికి చిన్ననాటి నుంచి వ్యవసాయమంటే మక్కువ. తొలి రోజుల్లో జొన్న, కంది, కొర్ర, జొన్న తదితర ఆహార పంటలు సాగు చేసేవారు. వీటిలో ఆశించిన రాబడి లేకపోవడంతో తనకున్న 50 ఎకరాల్లో ఆయిల్‌పాం, జీడి, అరటి, పొగాకు సాగు ప్రారంభించారు.

ప్రయోగాత్మకంగా.. సంప్రదాయ పంటల సాగులో తరచూ మార్కెట్ ఒడుదొడుకులను గమనించిన జంపాలరావు, దీనిని అధిగమించేందుకు నూతన పంటల సాగు దిశగా అడుగులు వేశారు. చింతపల్లి ప్రాంతంలో జాఫ్రా సాగు జరుగుతుందని తెలుసుకొని, అక్కడకు వెళ్లి క్షుణ్ణంగా తెలుసుకొని, కిలో విత్తనాలు కొనుగోలు చేసి తెచ్చారు. వాటిని మట్టితో నింపిన చిన్నపాటి సంచుల్లో రెండు, మూడు విత్తనాల వంతున వేసి 3 నెలల పాటు అడుగు మొక్కలుగా ఎదిగేలా పెంచారు. అనంతరం తనకున్న వ్యవసాయ క్షేత్రంలోని మూడెకరాల్లో ఎకరాకు 250 మొక్కల చొప్పున నాటారు. మొక్కనాటిన ఏడాది తర్వాత నుంచి కాపు ప్రారంభమైంది. జాఫ్రా మొక్క ఏపుగా ఎదిగిన తర్వాత పచ్చ రంగు కాయలు కాస్తాయి. వాటి లోపల 50-70 వరకు సిందూరం రంగులో గింజలు ఉంటాయి. పూర్తిగా పండిన కాయ ముదురు గోధుమ రంగులోకి మారి మధ్యన పగిలితే కాయలు పూర్తిగా తయారవుతాయి. అనంతరం వాటిని కోసి యంత్రాలు లేక కూలీల సాయంతో కాయలోని గింజలను వేరు చేసి ఎండబెడతారు. ఎకరాకు సుమారు క్వింటాన్నర నుంచి రెండు క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోంది. ఇలా వచ్చిన గింజలను ఆహారపు రంగులు, సౌందర్య ఉత్పత్తుల్లో వాడుతారు. వీటిని విశాఖపట్నం, బెంగళూరు, హైదరాబాద్, రాజమహేంద్రవరం నుంచి వ్యాపారులు వచ్చి క్వింటా రూ.50 వేలు వరకు కొనుగోలు చేస్తున్నారు.

దాసయ్యపాలెంలో తోట

ఆదాయం బాగుంది..



'జాఫ్రా సాగుకు చాలా తక్కువ పెట్టుబడి అవుతుంది. కూలీ ఖర్చులు కూడా తక్కువే. మొండి జాతి మొక్కలు కావడంతో పంటకు తెగుళ్ల బెడద ఉండదు. పశువుల పెంట మొక్క మొదల్లో పోసి, జీవామృతాన్ని పిచికారీ చేస్తే దిగుబడి పెరుగుతుంది. ఎకరాకు రూ.2లక్షల వరకు ఆదాయం వస్తోంది.' అని రైతు జంపాలరావు తెలిపారు.

డా. పి.విజయలక్ష్మి, ప్రధాన శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, వెంకట్రామన్నగూడెం

ప్రశ్న: కోకో తోటల్లో కాయ తొలుచు లద్దె పురుగు, పిండి నల్లి తెగుళ్లను ఎలా నివారించాలి? - అమ్మిరాజు, లింగపాలెం

సమాధానం: పిందె, లేత కాయల్లోకి లద్దె పురుగు ప్రవేశించి నష్టం కలిగిస్తుంది. లేత ఆకులు, పూత, పిందెల నుంచి పిండినల్లి రసం పీల్చేస్తాయి. వేపనూనె 5 మి.లీ, ఎసిటామిప్రిడ్ 25 శాతం, బైఫెంత్రిన్ 25 డబ్ల్యూజీ 0.5 గ్రా. లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో పిచికారీ చేయాలి.

మీరూ అడగొచ్చు ©చరవాణి 73826 33692

కేళీలను మూడు దశల్లో గుర్తించండి

మార్టేరు, న్యూస్‌టుడే: వరిలో కేళీ సమస్య కొన్ని సందర్భాల్లో రైతులకు ఇబ్బందిగా మారుతుందని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్ డాక్టర్ టి.శ్రీనివాస్ తెలిపారు. ఒక రకానికి ఉండాల్సిన స్వరూపాత్మక లక్షణాలు లేని మొక్కలను కేళీ అంటారు. రకం స్వరూపాత్మక, స్వాభావిక లక్షణాలు తెలుసుకుని వాటి ఆధారంగా కేళీలు తీసివేయాలి. పైరు పిలకలు పెట్టడం పూర్తయిన తర్వాత మొక్కల ఎత్తు, ఆకుల రంగును బట్టి వేరుగా ఉండే కేళీలను గుర్తించి తొలగించాలి. పూత దశలో బాగా ముందుగానూ, లేదంటే బాగా ఆలస్యంగానూ పూతకు వచ్చిన మొక్కలను తీసేయాలి. గింజలు గట్టిపడిన దశలో గింజ రంగు, ఆకారం, పరిమాణం ఇతర లక్షణాలను బట్టి కేళీలను గుర్తించే అవకాశం ఉంది. వీటిని తొలగించడం ద్వారా మంచి పంట ఉత్పత్తిని పొందవచ్చని తెలిపారు.

ఇలా చేస్తే పెరటి కోళ్లు సురక్షితం

నరసాపురం, మొగల్తూరు, న్యూస్‌టుడే: ఇటీవల కాలంలో పెరటి కోళ్లకు వైరస్ సోకి మృత్యువాత పడి పెంపకందారులు తీవ్ర నష్టాల పాలవుతున్నారు. యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా నష్టాలను నివారించవచ్చని పశువైద్యుడు కర్పూరం విజయకుమార్ తెలిపారు.

ప్రభావం ఇలా.. రానికాట్ వైరస్ సోకిన ప్రాథమిక దశలో కోళ్లలో ప్రభావం తెలియదు. వైరస్ ఉద్ధృతితో అవి శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడుతుంటాయి. తెల్లపారుడు లక్షణాలు కనబడతాయి. అవి సరిగా నిలబడలేవు. ఇది సోకిన 10 నుంచి 15 రోజులకు నెమ్మదిస్తుంది. పెంపకం కేంద్రాల్లో పనిచేసే వ్యక్తులు ద్వారా, మేత, నీరు, పక్షుల ద్వారా ఇది వ్యాప్తి చెందుతుంది.

నివారణ ఇలా.. పెరటికోళ్లకు మేత, నీటికి వినియోగించే గిన్నెలు ఎప్పటి కప్పుడు శుభ్రపరచాలి. ఆ సామగ్రిలో మేత పక్షులు తినకుండా చూడాలి. యజమాని బయట నుంచి వచ్చినప్పుడు కాళ్లు, చేతులు పొటాషియం పర్మాంగనేట్ ద్రావణంతో శుభ్రపరుచుకోవాలి. కోళ్లు నివసించే నేలపై అప్పుడప్పుడూ సున్నం చల్లడం ద్వారా ఆమ్లత్వాన్ని తగ్గించవచ్చు. అన్ని కోళ్లకు ఏలికపాముల నివారణ మందు వేయాలి. వారం రోజుల అనంతరం రేనికేట్ నివారణ టీకా వేయించాలి. కొత్తగా ఇతర ప్రాంతం నుంచి తీసుకొచ్చిన కోళ్లను రెండు వారాలు వేరుగా ఉంచిన అనంతరం మిగిలిన వాటితో కలపాలి.

వ్యాధి సోకితే.. కోళ్లలో శ్వాసతీసుకోవడంలో ఇబ్బందులు, పారుడు, కాళ్లలో బలం లేకపోవడం వంటి లక్షణాలు ఉన్నాయేమో పరిశీలించాలి. వ్యాధి సోకిన, ఆరోగ్యంగా ఉన్న వాటిని వేర్వేరుగా ఉంచి దాణా, నీరు అందించాలి. వ్యాధి సోకిన కోళ్లకు ఆక్సీ టెట్రాసైక్లిన్ వంటి వ్యాధి నిరోధక ఔషధం పొడిని మేత, నీటితో కలిపి అందించాలి. వాటికి బలం చేకూర్చేందుకు మేతతో కలిపి బి కాంప్లెక్సు పొడి లేదా సిరప్ అందించాలి. ఈ రెండు రకాల ఔషధాలను ఐదు నుంచి పది రోజులు కోళ్లకు అందించడంతో వైరస్ ఉద్ధృతి తగ్గి వాటి ఆరోగ్యం మెరుగు పడుతుంది.

కొబ్బరిలో.. నల్లముట్టె పురుగు నివారణ ఇలా..

పెనుమంట్ర, న్యూస్‌టుడే: కొబ్బరి చెట్లకు తీవ్ర నష్టం కలిగించే నల్లముట్టె పురుగును తగిన సస్యరక్షణ చర్యలతో వీటిని నివారించవచ్చని ఉద్యాన శాఖాధికారిణి కె.ప్రియదర్శిని తెలిపారు. చేపలు, రొయ్యల చెరువులు ఉన్న చోట, వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు దీని వ్యాప్తి ఎక్కువ. పురుగు ఆశించిన ఆకులపై ముందుగా మచ్చలు ఏర్పడి ఎండిపోతాయి. సస్యరక్షణ చర్యల్లో భాగంగా ఎండిన ఆకులను తొలగించి కాల్చివేయాలి. జీవ నియంత్రణ పద్ధతిలో ఈ పురుగు రెండు, మూడు దశల్లో ఉన్నప్పుడు (బాకాన్ బ్రెవికార్నిస్) మిత్ర పురుగులను చెట్టుకు 30 చొప్పున వదలాలి. పురుగు 4, 5 దశల్లో ఉంటే గొనియోజస్ సెఫాంటెడిస్ మిత్ర పురుగులను 20 చొప్పున కాండం పైకి పాకించాలి. కనీసం ఎకరానికి 10 శాతం చెట్లకు మిత్ర పురుగులను విడుదల చేయాలి.

విధ్వంసం నుంచి.. వికాసం వైపు కూటమి పాలన

సౌర పలకాలు ప్రారంభిస్తున్న కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే శ్రీనివాస్ తదితరులు

నీలాద్రిపురం (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమన్వయంతో గత వైకాపా ప్రభుత్వం చేసిన విధ్వంసం నుంచి గట్టెక్కించి రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపిస్తున్నారని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. సోమవారం నీలాద్రిపురంలోని కొడవటి ఈశ్వరరావు నివాసం వద్ద గ్రామ జనసేన అధ్యక్షుడు మేడిన రామారావు అధ్యక్షతన బడ్జెట్‌పై నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సామాన్యుల అభివృద్ధికి, వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా బడ్జెట్ ఉందని తెలిపారు. అనంతరం పీఎం సూర్యఘర్ యోజన కింద విద్యుత్తు శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు మంజూరు చేసిన సౌర పలకాలను కలెక్టర్ నాగరాణితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల గృహాలకు పీఎం సూర్యఘర్ పథకం కింద వంద శాతం రాయితీపై అమలు చేస్తున్న సౌర పలకాల అమరిక జిల్లాలో తొలిసారిగా ఇక్కడ ప్రారంభిస్తున్నామని తెలిపారు. జిల్లాలో తొలి విడతగా 22,855 కుటుంబాలకు రూ.260.18 కోట్ల విలువ చేసే 2కిలో వాట్ సామర్థ్యం కలిగిన యూనిట్లను అమర్చుతామన్నారు. రూ.60 వేలు కేంద్ర ప్రభుత్వం అందించగా మిగిలిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు. విద్యుత్తు శాఖ జిల్లా అధికారిణి పులి ఉషారాణి, ఆర్డీవో ఖతీఫ్ కౌసర్ బానో, తహసీల్దార్ రాజరాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -115 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206 చికెన్ స్కిన్‌లెస్ - 234. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ punjab national bank (భారత ప్రభుత్వరంగ సంస్థ)
స్ట్రెస్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ (CO-SAM), ఎమ్‌వీఆర్ వినాయగర్ ట్రేడ్ సెంటర్, 8వ అంతస్తు, డి నెం.9-1-45/2/9/1, వీఐపీ రోడ్డు,
CBM కాంపౌండ్, విశాఖపట్నం-530003, (ఆం.ప్ర). ఇ-మెయిల్ : covizagsam@pnb.bank.in

సెక్షన్ 13(4) స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారం పంజాబ్ నేషనల్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్షన్ 13 కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని 3వ నిబంధన ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని ఋణగ్రహీత : శ్రీ. కడలి వీర వెంకట శ్రీనివాస్, హామీదారు: శ్రీమతి కడలి కృష్ణ వేణి, హౌసింగ్ లోన్ అకౌంట్ నెం: 994400NC00000371 క్రింద మొత్తం తేది. 05.12.2025 నాటికి రూ.18,71,837.86 (అక్షరాల పద్దెనిమిది లక్షల డెబ్బై ఒక వేల ఎనిమిది వందల ముప్పై ఏడు రూపాయలు మరియు ఎనభై ఆరు పైసలు మాత్రమే) + తేది. 06.12.2025 నుండి తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో కలిపి మొత్తం బకాయి ఈ నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా కోరుతూ తేది.01.12.2025న డిమాండ్ నోటీసును జారీచేయడమైనది (తేది.29.11.2025న NPA గా వర్గీకరించబడినది).

ఋణగ్రహీత సదరు బకాయిసొమ్మును చెల్లించుటలో విఫలమైనందున, దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(4) కు అనుబంధమైన సదరు రూల్ 8 ప్రకారము సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ ఆస్తిని 11.02.2026వ తేదీన స్వాధీనపరచుకున్నారని ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారు మరియు యావన్మంది ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

సబ్ సెక్షన్ (8), సెక్షన్ 13 చట్ట ప్రకారము ఋణగ్రహీత'లు/హామీదారులు/తనఖాదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించుకోగలరని సూచించడమైనది.

ప్రత్యేకముగా ఋణగ్రహీత మరియు యావన్మంది ప్రజానీకమును హెచ్చరించునది ఏమనగా ఈ ఆస్తి/ఆస్తుల విషయమై ఎవ్వరూ ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఒకవేళ లావాదేవీలు జరిపిన అవి పంజాబ్ నేషనల్ బ్యాంక్ వారికి చెల్లించవలసిన బకాయి తేది.05.12.2025 నాటికి రూ. 18,71,837.86 (అక్షరాల పద్దెనిమిది లక్షల డెబ్బై ఒక వేల ఎనిమిది వందల ముప్పై ఏడు రూపాయలు మరియు ఎనభై ఆరు పైసలు మాత్రమే) + తేది. 06.12.2025 నుండి తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో కలుపుకొని మొత్తమునకు లోబడివుంటాయి.

తనఖాపెట్టిన ఆస్తి వివరములు:
పశ్చిమగోదావరి జిల్లా, పాలకొల్లు ఎస్.ఆర్.ఓ., పాలకొల్లు మున్సిపల్ ఏరియా, పాలకొల్లు రెవెన్యూ మండలం, పాలకొల్లు, క్రొత్త సర్వే నెం. 366/1, 366/2, పాత 11వ వార్డు, క్రొత్త 4వ వార్డు, ఫ్లాట్ నెం: 30, 31, 32, 33, స్టిల్ట్+జి+4 అంతస్తుల గల బివిఆర్ టవర్స్, నాల్గవ అంతస్తులోని 1600 చ॥అ॥ గల ఫ్లాట్ నెం: 504. ఆస్తికి హద్దులు: తూర్పు: వరండా, పడమర: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, ఉత్తరం: లిఫ్ట్ & శూన్యాకాశం.

తేది : 11.02.2026 — సం/- ఛీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
ప్రదేశం : పాలకొల్లు — పంజాబ్ నేషనల్ బ్యాంక్

92.7 FM Rajamahendravaram ఈ FM 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 81422 92071.

JOBS
Wanted DRA Tele Callers, Field Executives & Team Leaders Banking Sector Attractive Salaries and Incentives, ✆ 9849394835, 7075345527.
ఏలూరులోని ఫైర్ స్టేషన్ దగ్గరలోని క్లినిక్‌లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. శాలరీ 14,000+esi+epfo. సెల్: 98852 95999, 9581251999.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం CLASSIFIEDS

FACULTY/ TEACHERS
Wanted faculty Urgently Required Maths Faculty for IPE & JEE Mains. Contact: 86390 45758.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 5.15 పైగా
తణుకు ఆఫీసు: 08819-224254

(c) eenadu

భీమవరం

• భీమవరం • ఉండి

లక్ష్మీగణపతి గ్రామోత్సవం

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: నాచువారి కూడలి సమీపాన ఉన్న లక్ష్మీ గణపతి ఆలయ ఆధ్వర్యంలో మహా శివరాత్రి రథోత్సవం సందర్భంగా సోమేశ్వర జనార్దనస్వామివార్లకు సోమవారం పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం రథోత్సవం వెనుక స్వామివారి పల్లకితో మహిళలు గణపతి నామస్మరణతో గ్రామోత్సవం నిర్వహించారు.

ఉపకేంద్రం ఏర్పాటుపై జేసీ సమీక్ష

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: గణపవరం మండలం కొత్తపల్లిలో ఏర్పాటు చేయనున్న విద్యుత్తు ఉపకేంద్రంపై అభిప్రాయాలు తెలుసుకునేందుకు రైతులు, అధికారులతో జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి సోమవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. భీమవరం నుంచి కొత్తపల్లి వరకు విద్యుత్తు టవర్లు, లైన్ల ఏర్పాటుతో భూమిని కోల్పోయే రైతులతో మాట్లాడారు. ఈసందర్భంగా పలువురు రైతులు పలు అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ఎక్కువ పరిహారం అందేలా చూడాలని కోరారు. వినియోగించే స్థలాన్ని బట్టి నిబంధనల ప్రకారం పరిహారం చెల్లిస్తామని జేసీ వారికి వివరించారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. సమావేశంలో డీఆర్వో శివన్నారాయణరెడ్డి, విద్యుత్తు అధికారులు, తహసీల్దార్లు, సబ్‌రిజిస్ట్రార్లు తదితరులు పాల్గొన్నారు.

కమనీయంగా శివ పార్వతుల కల్యాణం

కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న అర్చకులు

పట్టు వస్త్రాలు తీసుకుని వస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పంచారామక్షేత్రం గునుపూడి సోమేశ్వరజనార్దనస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం క్షేత్రపాలకుడు జనార్దనస్వామి, శ్రీదేవి, భూదేవి సమక్షంలో ఆదివారం తెల్లవారు జామున 3.50 గంటలకు(తెల్లవారితే సోమవారం) కమనీయంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో కల్యాణ వేదికను వివిధరకాల పుష్పాలతో నేత్రపర్వంగా అలంకరించారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు స్వామివార్లకు పట్టు వస్త్రాలు, తలంబ్రాలను సమర్పించారు. ప్రధానార్చకులు సోంబాబు, రామకృష్ణ, పండితుల బృందం కల్యాణ క్రతువు నిర్వహించారు.

సీసలి(కాళ్ల), న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం రాత్రి సీసలిలో అన్నపూర్ణాదేవి సమేత రామలింగేశ్వరస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం ఘనంగా జరిగింది. గ్రామానికి చెందిన గణేశ్న వెంకటరామకృష్ణ, జ్ఞానామృత దంపతులచే వేదపండితులు కల్యాణం జరిపించారు. అనంతరం మూడు వేల మందికి అన్న సమారాధన ఏర్పాటు చేశారు. భక్తులు పెద్దఎత్తున స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. ఆలయ ఈవో దివ్యశ్రీ, దేవస్థానం ఛైర్మన్ గణేశ్న పద్మారావు పాల్గొన్నారు.

ఆగితే ఇక సాగనట్టేనా?

నిధులు లేక నిలిచిన నిర్మాణాలు

✦ మత్స్యపురిపాలెంలో నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన సచివాలయ భవనం ఇది. స్థానికంగా చాలీ చాలని పంచాయతీ భవనంలోనే సచివాలయ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. నాలుగేళ్లుగా ఈ భవనం పరిస్థితి ఇలానే ఉంది.

✦ గత ప్రభుత్వ హయాంలో అండలూరు గ్రామంలో రైతు సేవా కేంద్రం, హెల్త్ వెల్‌నెస్ సెంటర్, సచివాలయ భవన నిర్మాణాలు పూర్తి చేయాలని భావించారు. ఐదేళ్లలో గ్రామంలో కేవలం సచివాలయ భవనాన్ని మాత్రమే పూర్తి చేశారు. రైతు సేవా కేంద్రం, విలేజ్ క్లినిక్ భవన నిర్మాణాలు మధ్యలో నిలిచిపోయాయి.

వీరవాసరం, న్యూస్‌టుడే: భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన భవన నిర్మాణ పనులు పలు చోట్ల అసంపూర్తిగా నిలిచిపోయాయి. సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల సిబ్బంది ఆయా గ్రామాల్లో ఇప్పటికే పూర్తయిన ఏదో ఒక భవనంలో, అద్దె భవనాల్లో అసౌకర్యాల నడుమ విధులు నిర్వహిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అసంపూర్తి భవనాలపై దృష్టిసారించి నిర్మాణాలు పూర్తి చేయాలని పలువురు కోరుతున్నారు.

ఇదీ పరిస్థితి భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో మొత్తం 314 సచివాలయ, రైతు సేవా, విలేజ్ క్లినిక్ భవనాల నిర్మాణానికి 218 భవనాల నిర్మాణ పనులు పూర్తి చేశారు. మిగిలిన 96 భవనాల నిర్మాణ పనులు వివిధ దశల్లో ఉన్నాయి. పలుచోట్ల భవన పునాదుల్లో పిచ్చిమొక్కలు పెరిగిపోయి నిర్మాణాల నాణ్యతను దెబ్బతీస్తున్నారు.

భీమవరం, ఉండి నియోజకవర్గాల్లో వివరాలు ఇలా..

	భవనాలు	మంజూరు	
		పూర్తయినవి	నిర్మాణంలో ఉన్నవి
సచివాలయాలు	113	97	16
ఆర్బీకేలు	113	79	34
హెల్త్ క్లినిక్‌లు	88	42	46

పూర్తి చేసేందుకు చర్యలు: నిర్మాణం మధ్యలో నిలిచిపోయిన భవనాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నాం. హెల్త్ క్లినిక్‌ల పనులు పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు మంజూరు చేసింది. ఇక 80 శాతం పనులు పూర్తయిన ఆర్బీకే, సచివాలయాల జాబితాను ప్రభుత్వానికి పంపాం. నిధులు రాగానే ఆయా పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకువస్తాం. **-జి.స్వామినాయుడు, పంచాయతీరాజ్ డీఈ, భీమవరం**

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం:	80085 74471	గునుపూడి:	80085 74474
భీమవరం మండలం:	80085 74533	వీరవాసరం:	80085 74475
పాలకోడేరు:	80085 74467	ఉండి:	80085 74526
ఆకివీడు:	80085 74525	కాళ్ల:	94401 04042

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ? భీమవరం రెండోపట్టణంలోని అంబేడ్కర్ కూడలి నుంచి బైపాస్‌రోడ్డులోని డాక్టర్ బీవీరాజు విగ్రహం వైపు వెళ్లేదారిలో భారీ వాహనాలు, కార్లు అడ్డంగా ఉంచడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. **- శేఖర్‌బాబు, విద్యార్థి**

✔ వాహనాలు రహదారి అంచుల్లో నిలపకుండా చర్యలు తీసుకుంటాం. ట్రాఫిక్ నిబంధలను ఉల్లంఘిస్తే జరిమానా విధిస్తాం. **-శ్రీనివాసరావు, ట్రాఫిక్ సీఐ**

ఆకివీడు, న్యూస్‌టుడే: ? ఆకివీడులో ట్రాఫిక్ సమస్యతో నిత్యం ఇబ్బందులు పడుతున్నాం. **-సుబ్బారెడ్డి, స్థానికుడు**

✔ ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. నగర పంచాయతీ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో ప్రధాన రహదారి ఇరుపక్కలా ఆక్రమణలు తొలగించేందుకు చర్యలు చేపడతాం. **-నాగరాజు, ఎస్సై, ఆకివీడు.**

తూడు తొలగింపు పనులు

ఉండి, న్యూస్‌టుడే: 'తూడు.. అన్నదాతల గోడు' శీర్షికన 'ఈనాడు'లో సోమవారం ప్రచురితమైన వార్తకు జలవనరుల శాఖ అధికారులు స్పందించారు. వెంకయ్య వయ్యేరులో ఎగువ నుంచి తూడు, గుర్రపుడెక్క, ఇతర వ్యర్థాల తొలగింపు పనులు చేపట్టారు.

చెన్నమల్లేశ్వరస్వామికి త్రిశూల స్నానం

ఉండిలో గ్రామోత్సవం

ఉండి, న్యూస్‌టుడే: ఉండి రాజులపేటలోని పార్వతీ సమేత చెన్నమల్లేశ్వరస్వామి గ్రామోత్సవాన్ని సోమవారం కనులపండువగా జరిపించారు. ఆలయ ప్రాంగణం నుంచి పంట కాలువ వరకూ ఊరేగింపు నిర్వహించారు. కదిలొస్తున్న స్వామి వారిని దర్శించుకునేందుకు భక్తులు అడుగడుగునా తరలొచ్చారు. పంట కాలువ రేవులో పాలు, తేనె, జలాలతో ప్రత్యేక అభిషేకాలు చేయించారు. కాలువలో త్రిశూలంతో వేద పండితులు, భక్తులు స్నానం చేశారు. అనంతరం స్వామి ప్రతిమతో ఆలయం వరకూ ఊరేగింపుగా తరలివెళ్లారు. విద్యార్థులతో నృత్య రూపకాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలొచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.



ముగిసిన మహాశివరాత్రి ఉత్సవాలు.. పాలకోడేరు శివారు పంతొట్టిలోని ముక్తేశ్వరస్వామి ఆలయంలో రెండు రోజుల పాటు జరిగిన మహాశివరాత్రి మహోత్సవాలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో అన్నసమారాధన నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

యనమదుర్రులో రథోత్సవం.. భీమవరం మండలం యనమదుర్రులోని శక్తీశ్వరాలయం వద్ద సోమవారం రథోత్సవం నిర్వహించారు. ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని రథోత్సవాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాగేశ్వరరావు, బాబ్జీ, ఎస్సై వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలి: తోట

తుందుర్రు(భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పీ-4లో గ్రంధి సురేష్ భాగస్వామి కావడం సంతోషంగా ఉందని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి అన్నారు. సురేష్ ఆధ్వర్యంలోని ఎలైట్ ఎడ్యుకేషన్ ట్రస్టు ద్వారా 25 మంది విద్యార్థులకు రూ.5 లక్షల ప్రతిభా ఉపకార వేతనాల పంపిణీ కార్యక్రమం భీమవరం మండలం తుందుర్రులో సోమవారం జరిగింది. దీనికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ఉపకార వేతనాలను అందజేసి మాట్లాడారు. ఇప్పటికే ట్రస్టు సహకారంతో ఇంటర్‌పూర్తి చేసి బీటెక్‌లో ప్రతిభ కనబరుస్తున్న పలువుర్ని ఆమె అభినందించారు. దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదివి జీవితంలో ప్రయోజకులు కావాలని సూచించారు. కార్యక్రమంలో ట్రస్టు ఛైర్మన్ గ్రంధి వెంకట్రావు, గ్రామ సర్పంచి ఆరేటి అబ్బులు, ఎంపీటీసీ సభ్యుడు ఆరేటి వాసు, పలువురు పెద్దలు, స్థానికులు పాల్గొన్నారు.

ఉపకారవేతనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న సీతారామలక్ష్మి తదితరులు

వీరవాసరం ఏపీఎంపై ఫిర్యాదు

కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు వచ్చిన వీవోఏలు

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: వీరవాసరం మండల మహిళా సమాఖ్య ఏపీఎం కె.జ్యోతిరాణిపై అక్కడ వీవోఏలు కలెక్టర్ నాగరాణికి సోమవారం ఫిర్యాదు చేశారు. ఆమె వేధింపులు తట్టుకోలేకపోతున్నామని వాపోయారు. ఆమె అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. విజయవాడ వరద బాధితుల కోసం రూ.3 లక్షలు వసూలు చేసి మండల సమాఖ్య ఖాతాకు పంపితే ఆ మొత్తాన్ని ప్రభుత్వానికి పంపలేదని ఏం చేశారో కూడా తెలియదని పేర్కొన్నారు. పలువురు సీఆర్‌పీలను అక్రమంగా తొలగించారని, చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను వేడుకున్నారు.

నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీపై విచారణ చేయాలి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో జరిగిన నకిలీ ఇళ్ల పట్టాల పంపిణీపై విచారణ చేయాలని భాజపా జనతా వారధి జిల్లా కన్వీనర్ తోట గంగరాజు, కోకన్వీనర్ గాదిరాజు వెంకటేశ్వరరాజు కోరారు. ఈ మేరకు వారు సోమవారం కలెక్టరేట్‌లో డీఆర్వో శివన్నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. పలు ప్రజా సమస్యలను వినతిపత్రంలో పేర్కొన్నారు. వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజా సమస్యలపై ఆరు అర్జీలు

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ 6 అర్జీలు అందాయని ఎంపీడీవో బాబూరావు తెలిపారు.

విచారణ జరిపించండి : కాళింగగూడెం గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగమయ్యాయని, విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని సోమవారం భీమవరం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అర్జీ అందజేసినట్లు పూజారి సింహాచలం తెలిపారు.

మాదకద్రవ్యాలు, సైబర్ మోసాలపై అవగాహన

దూసనపూడి(వీరవాసరం), న్యూస్‌టుడే: యువత మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పలువురు వక్తలు అన్నారు. దూసనపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ మోసాలపై ఈగల్ టీం ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈగల్ టీం సిబ్బంది కేతా మురళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరాటే క్రీడాకారుడికి చేయూత

పాలకోడేరు, న్యూస్‌టుడే: పాలకోడేరు మండలం విస్సాకోడేరుకు చెందిన కరాటే క్రీడాకారుడు కపురు అభిలాష్‌కు గ్రామస్థులు దన్నుగా నిలిశారు. మార్చి 1న శ్రీలంకలో జరిగే షిన్ రాయ్ ఇండో శ్రీలంక ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలకు అభిలాష్ ఎంపికయ్యారు. శ్రీలంక వెళ్లేందుకు గ్రామస్థులంతా ఏకమై రూ.42,000 ఆర్థిక సహాయం ప్రకటించారు. ఈ మొత్తాన్ని సోమవారం ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు చేతుల మీదుగా అభిలాష్ తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు నంబూరి బాలాజీవర్మ, తెదేపా సీనియర్ నాయకులు నడిపూడి అప్పారావు, పెన్మత్స శ్రీనివాసరాజు, రామరాజు, బొర్రా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త తొలగిస్తారా.. అలా వదిలేస్తారా..

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం పీర్లకోడు తాగునీటి చెరువులో వ్యర్థాల తొలగింపు పనులు ఇటీవల చేపట్టారు. తొలగించినవి చెరువు గట్టు వెంబడి వేయడంతో అవి మళ్లీ జారిపోతాయని దీంతో తొలగించినా ఉపయోగం ఉండదని స్థానికులు పేర్కొంటున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ తొలగించిన వ్యర్థాలు చెరువు గట్టు నుంచి తరలిస్తామన్నారు.

ఇక్కడ స్వచ్ఛభారత్ ఉండదా?

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులో మండల ప్రజా పరిషత్తు కార్యాలయ ప్రాంగణంలోనే ఉన్న విద్యాశాఖ, వ్యవసాయశాఖ, మండల మహిళా సమాఖ్య, పంచాయతీరాజ్ తదితర శాఖల కార్యాలయ భవనాల నిర్వహణ సక్రమంగా లేక పరిసరాలు అపరిశుభ్రంగా ఉన్నాయి. భవనాల గోడలపై, పరిసర ప్రాంతాల్లో చిట్టిడవిలా మొక్కలు పెరిగాయి. రాలిపోయిన ఎండుటాకుల చెత్తతో ఆవరణ నిండి ఉంది. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ప్రతి నెలా 3వ శనివారం ప్రభుత్వ కార్యాలయాల్లో, పరిసర ప్రాంతాల్లో అధికారులు, సిబ్బంది పరిశుభ్రత మెరుగు పరచే కార్యక్రమాన్ని చేపట్టాలి. కానీ అమలు చేస్తున్న దాఖలాలు ఇక్కడ కనిపించడం లేదు.

నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

పూజ చేసి పనులు ప్రారంభిస్తున్న ఉప సభాపతి రఘురామకృష్ణరాజు

పెదఅమిరం(కాళ్ల), న్యూస్‌టుడే: ఉండి- భీమవరం కలిపే నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు సోమవారం శంకుస్థాపన చేశారు. భీమవరం రతన్‌టాటా మార్గ్ నుంచి ఉండి రోడ్డు వరకూ చేపట్టనున్న ఈ పనులకు రూ.1.50 కోట్లు ఆర్‌అండ్‌బీ నిధులు మంజూరైనట్లు తెలిపారు. వీటితోపాటు ఆ ప్రాంత రైతులు రూ.3.5 కోట్లు సమకూర్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో కలెక్టర్ నాగరాణి, ఆర్‌అండ్‌బీ డీఈ ఏ శ్రీనివాస్, ఏఈ శ్రీహరిరాజు, సర్పంచి సోమేశ్వరరావు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీరుస్తున్న దాతలు అభినందనీయులు.. ఉండి, న్యూస్‌టుడే: పేదల ఆకలి తీరుస్తున్న దాతలు అభినందనీయులని ఉపసభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు తనయుడు భరత్ అన్నారు. ఉండి అన్నక్యాంటీన్ ప్రాంగణంలో కలిగొట్ల సర్పంచి మాదిరెడ్డి సూర్య సత్యనారాయణ ఆర్థిక సహకారంతో 450 మంది పేదలకు సోమవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు.

అధికారుల చొరవతో స్వదేశానికి చేరుకున్నా

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: అధికారుల చొరవతో స్వదేశానికి చేరుకోగలిగానంటూ సోమవారం కలెక్టరేట్‌కు వచ్చి అందరికీ కృతజ్ఞతలు చెప్పారు కాళ్ల మండలం సీసలికి చెందిన ధనుకొండ నాగమణి. 'ఉపాధి కోసం రెండేళ్ల కిందట మస్కట్ వెళ్లా. ఏజెంటు మొదట చెప్పినచోట కాకుండా వేరే ఇంట్లో పనికి పెట్టారు. వారు పెట్టిన బాధలు భరించలేక వేరే ఇంట్లో పనికి కుదర్చమని అడిగినా అక్కడ ఏజెంటు పట్టించుకోలేదు. ఒక ఇంట్లో బంధించారు. చివరికి పక్కింట్లో ఉన్న కొందరి సాయంతో మా కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి సమాచారం అందించాను. వారు ఇక్కడ కలెక్టర్‌ను కలిసి నా సమస్యని వివరించారు. వారి చొరవతో స్వదేశానికి రాగలిగా. నా వాళ్లని కలుసుకోగలిగా.' అని ఆమె వివరించారు.

అభివృద్ధి యోధుడు ఉండి ప్రజాప్రతినిధి

తెదేపాకు వ్యతిరేకంగా పనిచేస్తున్న పొత్తూరిని సస్పెండ్ చేయాలని తీర్మానం

ఉండి, న్యూస్‌టుడే: అన్నిరంగాల్లోనూ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్న నియోజకవర్గ ప్రజాప్రతినిధిపై పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేశ్వరరాజు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెదేపా మండల కమిటీ ప్రకటించింది. మండల పార్టీ కార్యాలయంలో సోమవారం రాత్రి విలేకరుల సమావేశంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు కరిమెరక నాగరాజు, కళ్లేపల్లి సతీష్‌రాజు, ఏఎంసీ ఛైర్మన్ కలిదిండి శ్రీనివాసరాజు, తెలుగు మహిళ నియోజకవర్గ అధ్యక్షురాలు కన్నెగంటి రూత్‌కళలు మాట్లాడుతూ కాలువలు, డ్రెయిన్ల ప్రక్షాళన, పాఠశాలలు, వసతి గృహాల అభివృద్ధి, మారుమూల గ్రామాలకు పక్కా రహదారులు, ఉండి కూడలిలో తన మార్కు ప్రగతికి కృషిచేస్తున్న ప్రజాప్రతినిధిపై నిందారోపణలు చేయడం దారుణమని కొట్టిపారేశారు. పదవీ కాంక్షతో వైషమ్యాలు పెంచుతున్న వెంకటేశ్వరరాజును సస్పెండ్ చేయాలని గ్రామ, మండల కమిటీల తీర్మానాలను రాష్ట్ర కమిటీకి పంపుతామని వివరించారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు తోట ఫణిబాబు, మంతెన సాయిలచ్చిరాజు, నాయకులు కాగిత బుజ్జి, ముదునూరి ప్రసాదరాజు, తోట శ్రీరాములు, ముదునూరి కృష్ణంరాజు, కర్రి జయలక్ష్మి, కట్టా రాంబాబు, కరిమెరక శ్రీనివాస్, దాసరి వెంకటకృష్ణ, సత్యనారాయణరాజు, పేరిచర్ల బాలరాజు, వనిమా శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.

సీనియర్‌గా అన్యాయానికి గురయ్యా!.. నలభై ఏళ్ల నుంచి వెలివర్రు అభివృద్ధికి, తెదేపాకు అండగా నిలిచిన తాను అన్యాయానికి గురయ్యానని, ఆ గ్రామ మాజీ సర్పంచి, రాష్ట్ర నాయకుడు పొత్తూరి వెంకటేశ్వరరాజు ఆరోపించారు. వెలివర్రులో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధిపైనా, రెవెన్యూ, పోలీసు అధికారులపై సంచలన ఆరోపణలు చేశారు. పార్టీ, నామినేటెడ్ పదవుల నియామకాలపై విమర్శలు చేశారు. నియోజకవర్గాన్ని అధిష్ఠానమే కాపాడాలని డిమాండ్ చేశారు.

అధికారుల వైఖరిపై నిరసన

కాళ్ల తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన చేస్తున్న రెవెన్యూ సిబ్బంది

కాళ్ల, న్యూస్‌టుడే: అధికారుల వైఖరిపై.. వీఆర్వోల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సోమవారం కాళ్ల తహసీల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ సిబ్బంది నిరసన కార్యక్రమం చేపట్టారు. వీఆర్వోలపై పనిఒత్తిడి, ప్రమాదాలు, ఆత్మహత్యలకు పాలవడం వంటి వాటికి నిరసనగా నల్ల రిబ్బన్లు ధరించి కార్యక్రమం నిర్వహించినట్టు కాళ్ల మండల సంఘ అధ్యక్షులు జాన్ కెనడీ తెలిపారు. వర్క్ టు రూల్ అమలు చేస్తామని అప్పటికీ అధికారులు స్పందించకపోతే రాష్ట్ర సంఘం నిర్ణయం మేరకు దేనికైనా సిద్ధమని అన్నారు. కార్యక్రమంలో మండల వీఆర్వోలు, నాయకులు పాల్గొన్నారు.

పాలకోడేరు, న్యూస్‌టుడే: పని ఒత్తిడి తగ్గించి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పాలకోడేరు మండల వీఆర్వోల సంఘం అధ్యక్షుడు సురేష్ కోరారు. రాష్ట్ర సంఘం పిలుపులో భాగంగా సోమవారం పాలకోడేరు తహసీల్దారు కార్యాలయం వద్ద వీఆర్వోలు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ముందుగానే తెలియజేసి జనవరి 12 నుంచి వర్క్ టూ రూల్ అమలు చేస్తూ ఉంటే పలువురు అధికారులు కావాలనే షోకాజ్ నోటీసులు జారీ చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు సుబ్రహ్మణ్యం, పాండురాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

పాలకోడేరు, న్యూస్‌టుడే: పెన్నాడ అగ్రహారం కునుకు వీధిలో పునర్నిర్మిస్తున్న రామాలయ నిర్మాణానికి స్థానికులు సందక గురుమూర్తి, సీతమ్మ(అక్కమ్మ) కుటుంబ సభ్యులు రూ.లక్ష విరాళాన్ని ప్రకటించారు. సోమవారం వీరి కుమారుడు శ్రీనివాస్, మనవళ్లు ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు నగదును అందజేశారు.

నేడు చలో విజయవాడ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పన్నెండో పీఆర్సీ కమిషన్ ఛైర్మన్‌ను వెంటనే నియమించాలని, మధ్యంతర భృతి 29 శాతాన్ని ప్రకటించి వెంటనే అమలు చేయాలని కోరుతూ చలో విజయవాడను మంగళవారం నిర్వహిస్తున్నామని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.ఎస్.విజయరామరాజు తెలిపారు. యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రణభేరి 2.0లో విజయవాడ ధర్నాచౌక్‌లో జరిగే ధర్నాను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు.

నేడు మాత్రల పంపిణీ

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడు తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం కార్యక్రమం నిర్వహణపై సోమవారం మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రచార గోడపత్రికను ఆవిష్కరించారు. పెదకాపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం.రమేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలన్నిటిలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ కోసం ఆల్బెండజోల్ మాత్రలను అందజేస్తామని వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఫరూక్, ఎంపీడీవో బాబూరావు తదితర అధికారులు పాల్గొన్నారు.

పుర కార్మికుల సమస్యలు పట్టవా?

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌లో పురపాలక కార్మికులకు అన్యాయం జరిగిందని భీమవరంలో సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ నాయకులు ఎం.ఆంజనేయులు, వైకుంఠరావులు మాట్లాడుతూ పుర కార్మికులకు గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరిస్తామని, కనీసన వేతనం అమలు చేస్తామని సమ్మె కాల వేతనాలు, మట్టి ఖర్చులు పెంచుతామని చేసిన వాగ్దానాలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదన్నారు. పుర కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు వరలక్ష్మి, పెద్దిరాజు, నాగూర్, మోశే తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

మొగల్తూరు, న్యూస్‌టుడే: రహదారి ప్రమాదంలో గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనపై సోమవారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. హెచ్‌సీ సుభానీ తెలిపిన వివరాల ప్రకారం.. ఉండికి చెందిన చల్లా పవన్‌కుమార్ (27) ఈ నెల 15న తన స్నేహితుడు చంద్రగిరి దుర్గారావుతో కలిసి ద్విచక్రవాహనంపై పేరుపాలెంబీచ్‌కు వచ్చారు. తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా మోడి సమీపాన ద్విచక్రవాహనం అదుపుతప్పి తోటలోకి దూసుకువెళ్లింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన వారిద్దరినీ చికిత్స నిమిత్తం భీమవరంలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పవన్‌కుమార్ మృతి చెందారు.

టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అప్పగించాలి : సీపీఎం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: భీమవరంలో టిడ్కో ఇళ్లను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని సీపీఎం పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో పార్టీ నాయకుడు చల్లబోయిన వెంకటేశ్వరరావు అధ్యక్షతన పార్టీ నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వాలు మారుతున్నా.. పేదవాడి సొంతింటి కల సాకారం కావడంలేదని వాపోయారు. అధిక వడ్డీలకు అప్పులు చేసి ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వానికి నగదు చెల్లించి ఏళ్లు గడుస్తుందన్నారు. ఓ వైపు ఇంటి అద్దెలు మరో వైపు చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. సమావేశంలో నాయకులు ఎం.వైకుంఠరావు, వరలక్ష్మి, డి.నాగు తదితరులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని భార్యాభర్తలకు గాయాలు

ఆకివీడు, న్యూస్‌టుడే: చినకాపవరం గ్రామానికి చెందిన చొప్పర్ల కృష్ణసాయి, అతని భార్యతో కలిసి కాళ్లకూరులోని వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్తుండగా ఆదివారం ఉదయం ఆకివీడులోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయం వద్ద ఎదురుగా వస్తున్న ఆటో చోదకుడు ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో కృష్ణసాయి, అతని భార్యకు బలమైన గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఆకివీడు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు సోమవారం రాత్రి కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

ఖాళీ బిస్కెట్ ప్యాకెట్లలో డ్రగ్స్

ముగ్గురు విక్రేతల అరెస్టు

ఈనాడు, హైదరాబాద్: తిని పారేసిన ఖాళీ బిస్కెట్ ప్యాకెట్లలో డ్రగ్స్ నింపి డెడ్ డ్రాప్ విధానంలో విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును తెలంగాణ ఈగల్ ఛేదించింది. కొన్ని నెలలుగా ఈ గ్యాంగ్ మీద నిఘా పెట్టిన ఈగల్ పోలీసులు సోమవారం గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో అదుపులోకి తీసుకున్నారు. ముగ్గుర్ని అరెస్టు చేసి 15 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. వీరి నుంచి 15 మంది డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నట్లు గుర్తించారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన వేగేశ్న మురళీకృష్ణంరాజు ప్రస్తుతం నగరంలోని కొండాపూర్‌లో నివాసం ఉంటూ క్రమంగా డ్రగ్స్ వాడకం, విక్రయాలు మొదలుపెట్టాడు. కొన్నేళ్ల క్రితం మణికొండలో ఓ పాత నేరస్థుడి దగ్గర గ్రాము కొకైన్ రూ.10 వేల చొప్పున కొనుగోలు చేసి రూ.11 వేలకు విక్రయించే వాడు. పాత నేరస్థుడిని పోలీసులు అరెస్టు చేయడంతో గోవాలో ఉండే నైజీరియన్ క్లిఫర్డ్, బెంగళూరులోని మరొకరితో పరిచయం పెంచుకుని కొకైన్ రూ.7 వేలకు కొని రూ.12 వేలకు అమ్మేవాడు. డ్రగ్స్ అమ్మే సమయంలో మురళీకృష్ణంరాజు తన పేరు, ఇతర వివరాలు బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకునేవాడు. వాట్సాప్ ద్వారా మాత్రమే వినియోగదారులకు అందుబాటులో ఉంటాడు. ఖాళీ బిస్కెట్ ప్యాకెట్లలో కొకైన్ పొట్లాలను నింపి నిర్మానుష్య ప్రాంతంలో విసిరేస్తాడు. ఆ ప్రాంతం ఫొటో, లొకేషన్ వినియోగదారుకు వాట్సాప్ ద్వారా షేర్ చేస్తాడు. మురళీకృష్ణకు బెంగళూరులో ఉండే తేజస్ అనే వ్యక్తి డ్రగ్స్ కొనేందుకు సహకరించేవాడు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో హైదరాబాద్ పంపించేవాడు. మురళీకృష్ణ సమీప బంధువు పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన కేపీహెచ్‌బీలో ఉండే వ్యాపారి రుద్రరాజు హేమంత్‌రాజు, అదే జిల్లా వాసి కొండాపూర్‌లో ఉండే ప్రైవేటు ఉద్యోగి భూపతిరాజు చిరంజీవి వర్మ ఇద్దరూ డ్రగ్స్ విక్రయించడంలో సహాయపడేవారు. ఈ ముగ్గురి గురించి సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులు.. కొండాపూర్‌లోని వెంకటరమణ రెసిడెన్సీలో సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ కిట్లతో పరీక్షించగా ముగ్గురికీ పాజిటివ్ వచ్చింది.

పేరు మార్పు ప్రకటన

పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, అయిభీమవరం గ్రామ కాపురస్తులు చింతా కృష్ణా రావు అను నేను యావన్మందికి తెలియచేయునది ఏమనగా, చింతా కృష్ణ అను నా పేరును చింతా కృష్ణా రావు అని మార్పు చేసుకోవడమైనది. కావున యావన్మంది గమనించగలరు.

చింతా కృష్ణా రావు, S/o సత్యనారాయణ
అయిభీమవరం- 534 235,
ఆకివీడు మండలం, ప.గో.జిల్లా,
ఫోన్: 78427 00313

(c) eenadu

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

అలరించిన నృత్య ప్రదర్శన

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా సిద్ధాంతం శాలిపేటలో భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆలయం వద్ద ఆదివారం రాత్రి కూచిపూడి- జానపద నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. ఖండవల్లికి చెందిన నృత్య ప్రియ డాన్స్ అకాడమీ బృందం ఆధ్వర్యంలో అష్టలక్ష్మీ వైభవం, గోపికా బృందావన నృత్యం, శివతాండవం నృత్య ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతరం కళాకారులను ఉత్సవ కమిటీ సభ్యులు సత్కరించారు.

జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ

కుటుంబ సభ్యులతో శ్రీహర్ష

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో నరసాపురం పట్టణానికి చెందిన కుమ్మరపురుగు లోకేశ్ శ్రీహర్ష 99.905 పర్సంటైల్ సాధించి ప్రతిభ కనబరిచారు. అతడి తల్లిదండ్రులు కేఆర్‌వీ సుబ్బారావు, రాజేశ్వరి ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. శ్రీహర్ష పాలిసెట్- 2024లో రాష్ట్ర స్థాయిలో తొలి ర్యాంకు, ఏపీఆర్‌జేసీలో 32వ ర్యాంకు సాధించారు. భవిష్యత్తులో ఐఐటీ సీటు సాధించడమే లక్ష్యమని శ్రీహర్ష తెలిపారు.

శివయ్యకు లింగోద్భవ అభిషేకాలు

అలంకరణలో అమరేశ్వరుడు

నరసాపురం పట్టణం, గ్రామీణ, న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాల్లో లింగోద్భవ కాల మహా రుద్రాభిషేకాలు ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి. నరసాపురం పట్టణంలోని అమరేశ్వర, బసవేశ్వర, ఏకాంబరేశ్వర, కపిల మల్లేశ్వర, విశ్వేశ్వర, చంద్రమౌళీశ్వర స్వామి, మండలంలోని సీతారాంపురం నార్త్‌లోని పరమేశ్వరుడి ఆలయాల్లో భక్తులు జాగార దీక్ష చేసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంట క్షేత్రంలో రామేశ్వరస్వామికి లింగోద్భవ వేళ మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం చేశారు. సోమవారం సాయంత్రం స్వామివారి ఉత్సవమూర్తులను నంది, సింహ వాహనాలపై కొలువుదీర్చి గ్రామోత్సవం నిర్వహించారు.

వాసవీ పెనుగొండ, గ్రామీణ న్యూస్‌టుడే: స్థానిక నగరేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం అభిషేకాలు, అమ్మవార్లకు కుంకుమార్చనలు, హోమాలు నిర్వహించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా ఇలపర్రులో నీలకంఠేశ్వర స్వామి ఆలయం వద్ద సర్పంచి దండు పద్మావతి, వేగిరాజు వరహాల రాజు ఆర్థిక సాయంతో భక్తులకు అన్నసమారాధన చేశారు.

కుంభం పోసి నైవేద్యం సమర్పిస్తున్న భక్తులు

క్షీరారామంలో.. పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం అభిషేకాలు నిర్వహించారు. సాయంత్రం రావణ బ్రహ్మ వాహనంపై స్వామి, అమ్మవార్లను కొలువుదీర్చి ఆలయ ప్రాంగణంలో కుంభం పోసి నైవేద్యం సమర్పించారు. ఆలయ ఛైర్మన్ మీసాల రామచంద్రరావు, ఈవో ముచ్చర్ల శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా రథోత్సవం.. పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం శివదేవుని చిక్కాలలోని పార్వతీ సమేత శివదేవ స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. సోమవారం స్వామి రథోత్సవాన్ని నేత్రపర్వంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని రథాన్ని లాగారు.

జుత్తిగలో వీరభద్రుడి సంబరం

పెనుమంట్ర, న్యూస్‌టుడే: జుత్తిగ క్షేత్రంలో సోమవారం రాత్రి వీరభద్రుడి సంబరం వైభవంగా జరిగింది. ఉదయం తితిదే వేద పండితుడు వేమూరి ఫణీంద్రశర్మ ఆధ్వర్యంలో భద్రకాళీ సమేత వీరభద్రస్వామికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం జరిగింది.

నేత్రపర్వంగా తెప్పోత్సవం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా లక్ష్మణేశ్వరంలోని శ్రీదుర్గా లక్ష్మణేశ్వరస్వామి తెప్పోత్సవాన్ని సోమవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ వెన్నా బాబూరావు, ఈవో రామచంద్రకుమార్, ట్రస్ట్‌బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రజాధనమంటే.. లెక్కే లేదు!

పరిశీలన

ఆచంటలో మార్కెట్ యార్డు గోదాములో దాదాపు 200 వరకు గుమ్మాలు, కిటికీలు ఇలా వృథాగా పడి ఉన్నాయి. ఇతర నిర్మాణ సామగ్రి కూడా ఇక్కడ ఉంది. వాసవీ పెనుగొండలోనూ కొంత సామగ్రి వృథాగా వదిలేశారు.

ఆచంట, నరసాపురం గ్రామీణ, పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పేదలకు గృహ నిర్మాణాల పేరిట ఊదరగొట్టిన నాటి వైకాపా సర్కారు కార్యాచరణలో విఫలమైంది. అప్పట్లో కొనుగోలు చేసిన రూ.కోట్ల విలువైన ఇనుము, గుమ్మాలు, కిటికీలు వంటి సామగ్రి మూడేళ్లగా పలు నియోజకవర్గాల్లోని గోదాముల్లో పడి ఉన్నాయి. ఇనుప చువ్వలు తుప్పుపట్టిపోతుండగా.. కిటికీలు, గుమ్మాలు పాడవుతున్నాయి. సామగ్రి కొంత మేర పక్కదారి పట్టిందనే ఆరోపణలు ఉన్నాయి.

విలువ రూ. కోట్లలో.. ఆచంట, పాలకొల్లు, నరసాపురం నియోజకవర్గాల పరిధిలోని మండల కేంద్రాలు, మార్కెట్ యార్డు గోదాముల్లో నిర్మాణ సామగ్రి గుట్టలుగా పడి ఉంది. జిల్లా వ్యాప్తంగా ఏళ్ల తరబడి ఆరుబయట వదిలేసిన ఉంచిన ఇనుప చువ్వల విలువ రూ.6.29 కోట్లు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. కిటికీలు, గుమ్మాలు, మరుగుదొడ్ల సామగ్రి, ఇతర నిర్మాణ సామగ్రి విలువ రూ.1.90 కోట్ల పైమాటే. ఎక్కడికక్కడ వాటి లెక్కలు అధికారుల వద్ద ఉన్నాయని చెబుతున్నా.. ఎన్నికలకు ముందు కొందరు రాజకీయ పలుకుబడి ఉపయోగించి కొంత సామగ్రిని తరలించారనే ఆరోపణలు ఉన్నాయి.

ఆరుబయట వదిలేసిన ఇనుము

నిరుపయోగంగా గృహ నిర్మాణ సామగ్రి

అన్ని చోట్లా ఇదే తీరు.. నరసాపురం నియోజకవర్గ పరిధిలో మార్కెట్ యార్డు వద్ద 130 టన్నులు, లక్ష్మణేశ్వరంలో 54 టన్నుల మేర ఇనుము వృథాగా పడి ఉంది. వీటి విలువ రూ.1.09 కోట్లు ఉంటుందని అంచనా. పాలకొల్లులో 10 టన్నుల ఇనుము, 166 గుమ్మాలు, 490 కిటికీలు, 300 సిమెంటు బస్తాలు, ఇతర సామగ్రి నిల్వ చేసినట్లు దస్త్రాల్లో చూపుతున్నారు. దాదాపు అన్ని చోట్లా సిమెంటు గడ్డగట్టి ఎందుకూ పనికిరాకుండా పోయాయి. సామగ్రి కూడా కొంత పాడయింది.

పరీక్షించాక పంపిణీ

ఈ అంశంపై గృహనిర్మాణ సంస్థ డీఈ డి.శ్రీనివాసరావు స్పందిస్తూ ఇనుము, సామగ్రి నాణ్యత పరీక్షించాల్సి ఉందన్నారు. తరువాత వాటిని లబ్ధిదారులకు అందిస్తామని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	: 80085 74504	ఆచంట	: 90631 44737
పాలకొల్లు	: 80085 74510	వాసవీ పెనుగొండ	: 80085 74469
పోడూరు	: 90631 44741	పెనుమంట్ర	: 91212 29087

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: ? దేవ మార్గంలో విద్యుత్తు ఉప కేంద్రం సమీపాన చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. - **కె.సత్యనారాయణ, వాసవీ పెనుగొండ**
✔ పనులు చేయిస్తాం. - **టి.కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి**

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? థామస్ బ్రిడ్జి ఎదురుగా పురపాలక కార్యాలయానికి వెళ్లే మార్గంలో పైపులైను లీకేజీతో తాగునీరు వృథాగా పోతోంది. - **బి. సత్యనారాయణ**
✔ మరమ్మతులు చేయిస్తాం. - **గంగా వరప్రసాద్, పురపాలక డీఈ**

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? లంకలకోడేరు పరిధి పెదపేటలో డ్రెయినేజీలో వ్యర్థాలు పేరుకుపోయాయి. మురుగు నిలిచిపోవడంతో దుర్వాసన భరించలేకపోతున్నాం. - **రమేశ్**
✔ పరిశీలించి పూడిక తీయిస్తాం. - **కె.రాజేశ్, పంచాయతీ కార్యదర్శి**

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? ముత్యాలపల్లి - వారతిప్ప గ్రామాల మధ్య తాగునీటి పైపులైను ఎయిర్‌వాల్వు మరమ్మతులకు గురై శుద్ధజలాలు వృథాగా పోతున్నాయి. - **నాగరాజు**
✔ మరమ్మతులు చేయిస్తాం. - **టి.లోకేశ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌ఛార్జి ఏఈ**

విధ్వంసం నుంచి వికాసం దిశగా

సమావేశంలో ఎమ్మెల్యే నాయకర్, రామరాజు

నరసాపురం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం విధ్వంసకాండకు పాల్పడగా.. కూటమి ప్రభుత్వం అప్పటి లోపాలను సరిచేసి రాష్ట్రాన్ని వికాసం దిశగా ముందుకు తీసుకెళ్తోందని నరసాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. ఇటీవల అసెంబ్లీలో ఆమోదించిన రాష్ట్ర బడ్జెట్‌పై పట్టణంలోని జనసేన కార్యాలయంలో తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజుతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయం, మత్స్య, ఉద్యాన రంగాల అభివృద్ధికి ఈ బడ్జెట్‌లో రూ.వేలకోట్లు కేటాయించామన్నారు. అమరావతి, పోలవరం ప్రాజెక్టులు పూర్తిచేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. 2027లో జరిగే గోదావరి పుష్కరాలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. నూతన బడ్జెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి నిధులు కేటాయించి అన్ని వర్గాలకు ప్రాధాన్యం కల్పించారని రామరాజు అన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం

పోడూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇచ్చినట్లు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ స్పష్టం చేశారు. కొమ్ముచిక్కాలలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నాయకత్వంలో, కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ సహకారంతో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందేలా బడ్జెట్‌లో కేటాయింపులు చేశారన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిని త్వరతగతిన అభివృద్ధి చేయడం, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రజలకు అంకితమివ్వడమే లక్ష్యంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించారన్నారు. గత వైకాపా పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, నాటి సీఎం జగన్ ఆర్థిక విధ్వంసం సృష్టించారని దుయ్యబట్టారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పితాని

నరసాపురం: నినాదాలు చేస్తున్న వీఆర్వోలు

సమస్యలు పరిష్కరించాలంటూ నిరసన

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వీఆర్వోలు నరసాపురంలోని తహసీల్దారు కార్యాలయం వద్ద సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో నిరసన వ్యక్తం చేశారు. పని భారం తగ్గించాలని, అర్హులకు ఉద్యోగోన్నతులు కల్పించాలని నినాదాలు చేశారు. వీఆర్వోల సంఘం రాష్ట్ర నాయకుడు మిరియాల లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ఈ 19వ తేదీ వరకు కొనసాగించే నిరసన కార్యక్రమాల్లో వీఆర్‌ఏలు, సర్వేయర్లు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

అన్ని అర్జీలకు పరిష్కారం చూపాల్సిందే: ఆర్డీవో

సమస్య తెలుసుకుంటున్న దాసి రాజు

నరసాపురం, న్యూస్‌టుడే: ప్రజల నుంచి అందే అర్జీలన్నింటికీ జాప్యం లేకుండా పరిష్కారం చూపాల్సిందేనని నరసాపురం ఆర్డీవో దాసి రాజు సూచించారు. రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజా వినతుల పరిష్కార వేదిక'లో ఆయన పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 59 వినతులు అందాయని కార్యాలయ సిబ్బంది తెలిపారు. శ్మశాన వాటికలో ఆక్రమణలు తొలగించాలని కోరుతూ యలమంచిలి మంగలం అడవిపాలెం గ్రామస్థులు అర్జీ అందించారు. పలువురు సంక్షేమ పించన్ల మంజూరు, భూ సర్వే తదితర సమస్యలపై వినతులు అందించారు.

నేటి నుంచి బాల గణపతి ఆలయ వార్షికోత్సవాలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం వస్తాదు వారి వీధిలో ఉన్న బాల గణపతి ఆలయ వార్షికోత్సవాలు మంగళవారం ప్రారంభం కానున్నాయి. ఉదయం స్వామికి పంచామృతాభిషేకాలు, సాయంత్రం శిర్డీ సాయి భక్తరంజని బృందం ఆధ్వర్యంలో భజనలు జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు.

ప్రకృతి సేద్యంతో ఆరోగ్యకర ఉత్పత్తులు

చైతన్య ప్రదర్శనలో అధికారులు, సిబ్బంది

యలమంచిలి, న్యూస్‌టుడే: ఎంపికైన గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తరించాల్సిన అవసరం ఉందని ఆ విభాగం పాలకొల్లు ఇన్‌ఛార్జి పి.అప్పారావు అన్నారు. యలమంచిలి మండలం ఇలపకుర్రు పంచాయతీ, మట్లపాలెం సమాఖ్య భవనం వద్ద సోమవారం నిర్వహించిన గ్రామ సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రకృతి సేద్యంతో ఆరోగ్యకర ఉత్పత్తులు పొందవచ్చని, సాగు వ్యయం తగ్గడంతో రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో చైతన్య ప్రదర్శనలు నిర్వహించారు. సర్పంచి కె.జీవరత్నం, ఏఎంసీ డైరెక్టర్ శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

జలం.. వ్యర్థాలతో కలవరం!

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: పాలకొల్లు పట్టణ పరిధిలో నరసాపురం ప్రధాన కాలువ వెంబడి వ్యర్థాలు వేస్తున్నారు. బ్రాడీపేట నుంచి అయ్యప్ప స్వామి ఆలయం వరకు కాలువ పొడవునా చెత్త పేరుకు పోవడంతో జలాలు కలుషితమవుతున్నాయి. ఈ కాలువలో నీటినే శుద్ధి చేసి కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్నారు.

స్తంభానికి తుప్పు.. జనానికి ముప్పు!

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు 25వ వార్డులో తుప్పు పట్టి విరిగిపోయిన టెలిఫోన్ స్తంభం ఇది. ప్రస్తుతం తీగలే ఆధారంగా వేలాడుతూ ఎప్పుడు కూలుతుందో తెలియని దుస్థితి. దీనిపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు.

ఉత్సవ వేళ.. లేదు స్వచ్ఛ కళ!

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంటలో శివరాత్రి మహోత్సవాలు మంగళవారం ముగియనున్నాయి. ఇక్కడి తీర్థం నిర్వహించే ప్రాంగణంలో షాపులు, తినుబండారాల దుకాణాల వద్ద, ఆచంట కచేరీ కూడలి నుంచి రామేశ్వర సత్రం వరకు నిత్యం టన్నుల కొద్దీ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. వీటిని తొలగించేందుకు నిత్యం 50 మంది వరకు పనిచేస్తున్నా గంటల వ్యవధిలో మళ్లీ చెత్త పేరుకుపోతోంది. ఉత్సవాల నేపథ్యంలో ఆచంటలో పని చేసే కార్మికులతో పాటు అదనంగా మరో 15 మందిని పారిశుద్ధ్య పనులకు వినియోగిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి నరసింహారావు తెలిపారు.

కీలక ప్రాంతం.. అభివృద్ధికి దూరం

11వ వార్డు నివేదన

అధ్వానంగా వీధి రహదారి

ప్రాంతాలు : టేలర్ పేట, వెలమ పేట, కుండల బజార్, అంబటి వారి వీధి, ద్వారా వారి వీధి, ఆకుల నరసింహమూర్తి వీధి, పార్కు రోడ్డు, కుమ్మరి వీధి.
ఓటర్లు : 1,128
జనాభా : 1,384

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో కీలక ప్రాంతమైన 11వ వార్డులో తగిన వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తకుప్పలు పేరుకుపోవడంతో పాటు మురుగు, వీధిదీపాలు, ట్రాఫిక్ సమస్యలతో స్థానికులు అవస్థలు ఎదుర్కొంటున్నారు.

● టేలర్ పేట, పార్కు మార్గాల్లో గుంతలు ఏర్పడ్డాయి. పలు వీధుల్లో ఖాళీ స్థలాల్లో, రహదారుల వెంబడి చెత్త వేస్తున్నారు. ● వెలమ పేట, కుండల బజార్, కుమ్మరివీధి ప్రాంతాల్లో డ్రెయిన్లు పూడిపోయి మురుగు నిలిచిపోతోంది. ● వార్డులో చాల చోట్ల వీధి దీపాలు లేక చీకట్లు అలముకుంటున్నాయి. రాత్రి వేళ చోరీల బెడద పెరిగిందని స్థానికులు చెబుతున్నారు. ● టేలర్ పేటలోని ఆభరణాల దుకాణాల వద్ద రహదారిపై ద్విచక్ర వాహనాలు నిలుపుతున్నారు. ● పలు వీధుల్లో దోమల బెడద విపరీతంగా ఉంది.

సమస్యలు పరిష్కరిస్తాం.. 11వ వార్డులో క్షేత్ర పరిశీలన చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. రహదారులకు త్వరలో మరమ్మతులు చేయిస్తాం. పారిశుద్ధ్యం మెరుగుకు, ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. దోమల నివారణ మందులు పిచికారీ చేయిస్తాం. - **ఆర్. వెంకట రామిరెడ్డి, పురపాలక కమిషనర్**

దళితులపై దాడులు అరికట్టండి: మాల మహానాడు

యలమంచిలి, న్యూస్‌టుడే: దళితులపై దాడులకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, దాడులు పునరావృతం కాకుండా చూడాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నల్లి రాజేశ్ పేర్కొన్నారు. యలమంచిలి మండలం పెనుమర్రులో సోమవారం జరిగిన సంఘ సమావేశం ఆయన మాట్లాడారు. అనంతరం సంఘం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శిగా గుమ్మాపు పెద్దిరాజు, పాలకొల్లు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా అన్నవరపు వెంకటరమణను నియమించారు.

నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: వాహనదారులు నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని నరసాపురం పట్టణ ఎస్సై సీహెచ్ జయలక్ష్మి హెచ్చరించారు. పట్టణంలోని బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం కూడలిలో ఆమె ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది సోమవారం వాహన తనిఖీలు నిర్వహించారు. వాహనాలకు సంబంధించిన పత్రాలు, నంబరు ప్లేటు, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి జరిమానా విధించారు.

స్వగృహం.. సాకారమయ్యేలా..!

ఆర్థిక సాయం పెంపుతో లబ్ధిదారులకు భరోసా

రాజుల్లంకలో సర్వే చేస్తున్న సిబ్బంది

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణ లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఆర్థిక సాయం మొత్తాన్ని పెంచుతూ ఇటీవల జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. దీంతో వేల మంది పేదలకు లబ్ధి చేకూరనుంది.

ఇప్పటి వరకు ఇలా.. గ్రామీణ ప్రాంతాల్లో గృహ నిర్మాణం చేసుకుంటున్న వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రూ.1.80 లక్షల ఆర్థిక సాయం అందుతోంది. దీనిలో రూ. 1.50 లక్షలు కేంద్రం ద్వారా, మరో రూ.30 వేలు రాష్ట్ర ప్రభుత్వం, ఉపాధి హామీ పథకం నుంచి అందిస్తున్నారు. మిగిలిన సొమ్ము లబ్ధిదారుడు జత చేసుకుని గృహ నిర్మాణం పూర్తి చేసుకుంటున్నారు. పట్టణ ప్రాంతాల్లో అయితే ఈ మొత్తం రూ.2.50 లక్షలుగా ఉంది. తాజాగా గ్రామీణ ప్రాంతాల్లో యూనిట్‌కు ఇచ్చే మొత్తాన్ని రూ.2.39 లక్షలకు పెంచారు. దీనిలో కేంద్రం వాటా రూ. 95,400, రాష్ట్ర ప్రభుత్వం రూ. 63,600, ఉపాధిహామీ పథకం (జీరామ్‌జీ) కింద రూ.27 వేలు, స్వచ్ఛ భారత్ మిషన్ నుంచి రూ. 12 వేలు అందించనున్నారు. దీనికి అదనంగా డ్వాక్రా మహిళలకు రూ.25 వేల నుంచి రూ.50 వేల వరకు బ్యాంకు రుణాన్ని అందిస్తారు.

వేగంగా నిర్మాణాలు.. ఆర్థిక సాయం పెంపుతో గృహ నిర్మాణాలు వేగం పుంజుకోనున్నాయి. పెంచిన మొత్తానికి సంబంధించి పూర్తి స్థాయి విధివిధానాలు రావాల్సి ఉంది. సొంత స్థలాలు ఉండి గృహ నిర్మాణం చేపట్టే వారి కోసం ఇటీవల ప్రధాన మంత్రి అవాస యోజన 2.0 సర్వే నిర్వహించారు. దీనికి నరసాపురం డివిజన్ పరిధిలో 4,499 మంది లబ్ధిదారులను ఎంపిక చేశారు. - **రామాయణం త్రిమూర్తులు, హౌసింగ్ ఈఈ**

ఇష్టంతో చదివితే సత్ఫలితాలు

సామగ్రి అందుకున్న విద్యార్థులతో ఉపాధ్యాయులు

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులు ఒత్తిడి లేకుండా ఇష్టంగా చదివితే పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని క్షత్రియ యూత్ ఫెడరేషన్ (హైదరాబాద్) సభ్యుడు వేగిరాజు వరహాల రాజు పేర్కొన్నారు. ఇలపర్రు జడ్పీ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థులకు ఆయన సోమవారం పరీక్షల సామగ్రి కిట్లను పంపిణీ చేశారు. సర్పంచి దండు పద్మావతి, సొసైటీ ఛైర్మన్ కేతా సత్తిబాబు పాల్గొన్నారు.

మీరైనా.. ఓ దారి చూపుతారని!

రుస్తుంబాద, (నరసాపురం), న్యూస్‌టుడే: గ్రామాలు, మండల స్థాయిలో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో వ్యయ ప్రయాసలకోర్చి జిల్లా, డివిజనల్ కార్యాలయాల్లో నిర్వహించే 'ప్రజావినతుల పరిష్కార వేదిక'కు వస్తున్నామని చెబుతున్నారు. నరసాపురం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో అర్జీలు ఇచ్చేందుకు సోమవారం వచ్చిన పులువురు తమ సమస్యలను వివరించారు.

శ్మశానవాటిక లేదు..

మా గ్రామంలో శ్మశాన వాటికకు స్థలం లేదు. దీంతో నక్కల కాలువ పక్కనే అంత్యక్రియలు నిర్వహిస్తున్నాం. వర్షాకాలంలో ఆ ప్రాంతం మునిగిపోతుంది. శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని కొన్నేళ్లుగా అధికారులను కోరుతున్నా మా గోడు వినడం లేదు.
- **కొండేటి రవికుమార్, బూరుగుపల్లి కాలనీ, దొడ్డిపట్ల**

గల్ఫ్ పంపిస్తామని మోసం..

ఓ యువకుడిని గల్ఫ్ పంపిస్తామని ఏజెంట్ నమ్మించాడు. పలు దఫాల్లో రూ.1.50 లక్షలు తీసుకుని మోసగించాడు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదు.
- **సిర్రా హరిబాబు, నరసాపురం**

రాయితీ వర్తించడం లేదు

ఆక్వాసాగుకు విద్యుత్తు రాయితీ వర్తించడంలేదు. గత జూన్ నెల నుంచి ప్రతి నెల రూ.30 వేల నుంచి రూ.1.50 లక్షల వరకు బిల్లుల రూపంలో చెల్లించాల్సి వచ్చింది. విద్యుత్తు శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినా సమస్య పరిష్కరించ లేదు.
- **పులపర్తి కుమార్‌నాయుడు, తూర్పుతాళ్లు**

మురుగు సమస్యతో సతమతం

మా ప్రాంతంలో నాలుగేళ్లుగా మురుగు సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పరిష్కరించ లేదు. పైగా ప్రతిసారీ అధికారులు వచ్చి ఫోటో తీసుకుని సంతకం చేయించుకుని సమస్య పరిష్కారమైనట్లు నమోదు చేస్తున్నారు.
- **పాలపర్తి శారదాబాయి, సరిపల్లి**

ఖాళీ బిస్కెట్ ప్యాకెట్లలో డ్రగ్స్

ముగ్గురు విక్రేతల అరెస్టు

ఈనాడు, హైదరాబాద్: తిని పారేసిన ఖాళీ బిస్కెట్ ప్యాకెట్లలో డ్రగ్స్ నింపి డెడ్ డ్రాప్ విధానంలో విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును తెలంగాణ ఈగల్ ఛేదించింది. కొన్ని నెలలుగా ఈ గ్యాంగ్ మీద నిఘా పెట్టిన ఈగల్ పోలీసులు సోమవారం గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో అదుపులోకి తీసుకున్నారు. ముగ్గుర్ని అరెస్టు చేసి 15 గ్రాముల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. వీరి నుంచి 15 మంది డ్రగ్స్ కొనుగోలు చేస్తున్నట్లు గుర్తించింది. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన వేగేశ్న మురళీకృష్ణంరాజు ప్రస్తుతం నగరంలోని కొండాపూర్‌లో నివాసం ఉంటూ క్రమంగా డ్రగ్స్ వాడకం, విక్రయాలు మొదలుపెట్టాడు. కొన్నేళ్ల క్రితం మణికొండలో ఓ పాత నేరస్థుడి దగ్గర గ్రాము కొకైన్ రూ.10 వేల చొప్పున కొనుగోలు చేసి రూ.11 వేలకు విక్రయించే వాడు. పాత నేరస్థుడిని పోలీసులు అరెస్టు చేయడంతో గోవాలో ఉండే నైజీరియన్ క్లిఫర్డ్, బెంగళూరులోని మరొకరితో పరిచయం పెంచుకుని కొకైన్ రూ.7 వేలకు కొని రూ.12 వేలకు అమ్మేవాడు. డ్రగ్స్ అమ్మే సమయంలో మురళీకృష్ణంరాజు తన పేరు, ఇతర వివరాలు బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకునేవాడు. వాట్సాప్ ద్వారా మాత్రమే వినియోగదారులకు అందుబాటులో ఉంటాడు. ఖాళీ బిస్కెట్ ప్యాకెట్లలో కొకైన్ పొట్లాలను నింపి నిర్మానుష్య ప్రాంతంలో విసిరేస్తాడు. ఆ ప్రాంతం ఫొటో, లొకేషన్ వినియోగదారుకు వాట్సాప్ ద్వారా షేర్ చేస్తాడు. మురళీకృష్ణకు బెంగళూరులో ఉండే తేజస్ అనే వ్యక్తి డ్రగ్స్ కొనేందుకు సహకరించేవాడు. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల్లో హైదరాబాద్ పంపించేవాడు. మురళీకృష్ణ సమీప బంధువు పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన కేపీహెచ్‌బీలో ఉండే వ్యాపారి రుద్రరాజు హేమంత్‌రాజు, అదే జిల్లా వాసి కొండాపూర్‌లో ఉండే ప్రైవేటు ఉద్యోగి భూపతిరాజు చిరంజీవి వర్మ ఇద్దరూ డ్రగ్స్ విక్రయించడంలో సహాయపడేవారు. ఈ ముగ్గురి గురించి సమాచారం అందుకున్న ఈగల్ పోలీసులు.. కొండాపూర్‌లోని వెంకటరమణ రెసిడెన్సీలో సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అదుపులోకి తీసుకున్నారు. డ్రగ్స్ కిట్లతో పరీక్షించగా ముగ్గురికీ పాజిటివ్ వచ్చింది.

ఎన్‌ఎఫ్‌డీ కార్డులతో ప్రయోజనం

నరసాపురం, న్యూస్‌టుడే: మత్స్యసమృద్ధి యోజన ద్వారా నమోదు చేస్తున్న నేషనల్ ఫిషరీస్ డిజిటల్ ప్లాట్‌ఫాం (ఎన్‌ఎఫ్‌డీ) కార్డులతో ఆక్వా రైతులు, మత్స్యకారులకు ప్రయోజనం చేకూరనుందని మత్స్యకార కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు పేర్కొన్నారు. పట్టణంలోని సీపీసీలలో దీనికి సంబంధించిన నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించిన మాట్లాడారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

మొగల్తూరు, న్యూస్‌టుడే: గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటనపై సోమవారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఉండికి చెందిన చల్లా పవన్‌కుమార్ (27) ఈ నెల 15న తన స్నేహితుడు చంద్రగిరి దుర్గారావుతో కలిసి ద్విచక్రవాహనంపై పేరుపాలెంబీచ్‌కు వచ్చారు. తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా మోడి సమీపాన ద్విచక్రవాహనం అదుపుతప్పి తోటలోకి దూసుకువెళ్లింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన వారిద్దరినీ చికిత్స నిమిత్తం భీమవరంలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పవన్‌కుమార్ మృతిచెందారు.

నేడు చలో విజయవాడ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పన్నెండో పీఆర్సీ కమిషన్ ఛైర్మన్‌ను వెంటనే నియమించాలని, మధ్యంతర భృతి 29 శాతాన్ని ప్రకటించి వెంటనే అమలు చేయాలని కోరుతూ చలో విజయవాడను మంగళవారం నిర్వహిస్తున్నామని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.ఎస్.విజయరామరాజు తెలిపారు. యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రణభేరి 2.0లో విజయవాడ ధర్నాచౌక్‌లో జరిగే ధర్నాను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు.

CHANGE OF NAME

I, NETALA RAJ KUMAR S/o. Netala Nageswara Rao, Resident of **D.No. 3-64,** Langaru Veedhi, Chittavaram Village, Narsapur Mandal, West Godavari District. Andhara Pradesh. Have changed my Name from **NETHALA RAJ KUMAR** to **NETALA RAJ KUMAR** (NEW NAME) Hence forth I am being called as **NETALA RAJ KUMAR** (NEW NAME) for all purposes.

(c) eenadu

తాడేపల్లిగూడెం
• తాడేపల్లిగూడెం • తణుకు

బాధిత కుటుంబాలకు అండగా ప్రభుత్వం

తణుకు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో వైద్య ఖర్చుల కోసం ఏ కుటుంబం కూడా ఆర్థికంగా నష్టపోకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ అన్నారు. నియోజకవర్గంలో 37 మందికి రూ.19.43 లక్షల సహాయ నిధి పత్రాలను సోమవారం స్థానిక కార్యాలయంలో ఆయన అందజేసి మాట్లాడారు. 20 నెలల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి 821 మంది కుటుంబాలకు రూ. 6.36కోట్లకు పైగా అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన సదుపాయాలు కల్పించి బడ్జెట్‌లో సుమారు రూ.19 వేల కోట్లు కేటాయించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి కుటుంబానికి కార్పొరేట్ వైద్యం చేరువ చేయాలనే లక్ష్యంతో రూ.25 లక్షల బీమా సదుపాయం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

బీసీ సింహగర్జన సభ విజయవంతానికి పిలుపు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: భారతీయ చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 22న గుంటూరు నాగార్జున యూనివర్సిటీ ఏరియాలో నిర్వహించనున్న బీసీ సింహగర్జన సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక నాయీబ్రాహ్మణ సామాజిక భవనంలో సోమవారం వారు మాట్లాడుతూ బీసీ రక్షణ చట్టం అమలు, రాజధాని ప్రాంతంలో బీసీలకు వెయ్యి ఎకరాలు భూమి కేటాయింపు, బీసీ కులాల కార్పొరేషన్లకు నిధుల కేటాయింపు, చట్టసభల్లో 44 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలనే డిమాండ్లతో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్టీ రాష్ట్ర యూత్ కన్వీనర్ మారిశెట్టి సూరి, జిల్లా కో-కన్వీనర్ మల్లవరపు శివరామ్, నల్లజర్ల రాంబాబు తదితరులు మాట్లాడారు.

రాజయోగం గొప్పది : ఎమ్మెల్యే

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: రాజకీయం కంటే సమాజాన్ని సన్మార్గంలో నడిపే రాజయోగం గొప్పదని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా స్థానిక బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో కొనసాగిన ఆధ్యాత్మిక మహాసభ శివ రాజ సోమవారం నాటి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. 11 అడుగుల శివలింగ దర్శనం చేసుకున్నారు. శ్రీశ్రీ చార్యు నంద భారతీస్వామి, ఈశ్వరీయ తాతాజీ, బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

ప్రజావేదికలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్, అధికారులు

లక్ష్యం ఘనం.. ఆచరణ శూన్యం

వినియోగంలోకి రాని సంపద తయారీ కేంద్రాలు

తణుకు, న్యూస్‌టుడే: "జనవరి నుంచి ఎక్కడా వ్యర్థాలు కనిపించరాదు. వీధుల్లో చెత్త కుప్పలు కనిపిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. ప్రజలకు అవగాహన కల్పించాలి. చెత్తపై పన్ను రద్దు చేశాం" అని గత ఏడాది సెప్టెంబరులో ముఖ్యమంత్రి చంద్రబాబు కలెక్టర్ల సమావేశంలో చెప్పిన మాటలివి. ఫిబ్రవరి నెల పూర్తికావస్తున్నాగానీ ఏ గ్రామంలో చూసినా చెత్త గుట్టలు స్వాగతం పలుకుతున్నాయి. చెత్త నుంచి సంపద సృష్టించాలని ఉన్నతాధికారులు చెబుతున్నా పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదు. పేరుకుపోతున్న వ్యర్థాల గుట్టలకు పంచాయతీలు నిప్పుపెట్టి పర్యావరణానికి విఘాతం కలిగిస్తున్నారు.

లేనిది ఉన్నట్లు.. షెడ్ నిర్మాణం ద్వారా ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి మన వ్యర్థాల నిర్వహణ షెడ్లకు తరలించాలి. అక్కడ ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలు వేరు చేయాలి. తడి చెత్త నుంచి ఎరువు తయారు చేసి విక్రయించడం ద్వారా పంచాయతీలకు ఆదాయం సమకూర్చాలి. కానీ ఇది ఎక్కడా ఆచరణకు నోచుకోవడం లేదు. షెడ్లను వినియోగంలోకి తేవాలని ఉన్నతాధికారులు హెచ్చరించడంతో నామమాత్రంగా రెండు తొట్టెల్లో మట్టి పోసి దానిపై తరచూ నీటితో తడుపుతూ ఎరువు తయారు చేస్తున్నట్లు చూపించి ఉన్నతాధికారులను బురిడీ కొట్టిస్తున్నారు.

కొమరవరంలో నిరుపయోగంగా తొట్టెలు

కాలుష్యంతో నిండి.. స్వచ్ఛ పల్లెలుగా తీర్చిదిద్దాలని కూటమి ప్రభుత్వం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర పేరిట అనేక కార్యక్రమాలు చేపడుతుంటే క్షేత్రస్థాయిలో అధికారులు నీరుగారుస్తున్నారు. చాలా చోట్ల సంపద కేంద్రాలు జూద శిబిరాలు, తాగుబోతులకు, తదితర అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల పరిధిలో 48 పంచాయతీలుండగా వాటిలో అధిక శాతం కాలువ గట్టు, రహదారుల పక్కన చెత్త పారబోస్తూ నిప్పు పెడుతున్నారు. దీంతో గాలి, నీరు కలుషితం చేస్తూ పర్యావరణానికి హాని కలిగిస్తున్నారు. దీంతోపాటు అనారోగ్యాల బారిన పడుతూ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నామని ప్రజలు వాపోతున్నారు.

మహాలక్ష్మి చెరువులో సంపద తయారీ కేంద్రం వద్ద వ్యర్థాలకు నిప్పు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99488 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? మామిడాల చెరువు కట్టపై వీధి దీపాలు వెలగక రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - వెంకట్, స్థానికుడు

✓ వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. - రవీంద్ర కుమార్, మున్సిపల్ ఏఈ

? పాతూరు పశువుల ఆసుపత్రి ఎదురుగా కల్వర్టు వద్ద వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. - సునీల్, స్థానికుడు

✓ వ్యర్థాలు తొలగించి నీరు సాఫీగా ముందుకు సాగేలా చేస్తాం. - సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

ఎల్ఆర్ఎస్, బీపీఎస్ సద్వినియోగం చేసుకోండి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: అర్బన్ రీసర్వే కార్యక్రమానికి తాడేపల్లిగూడెం పట్టణాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసినట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు తెలిపారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి స్థిరాస్తిదారుడు వారి ఆస్తి పత్రాల నకళ్లు సర్వేవార్డు కార్యదర్శులకు సమర్పించాలన్నారు. అనంతరం ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించారు. పట్టణంలోని స్థిరాస్తులు క్రమబద్ధీకరించుకోవాలని ప్రభుత్వం ప్రకటించిన ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎల్ఆర్ఎస్ గడువును ఏప్రిల్ 24 వరకు ప్రభుత్వం పొడిగించిందని చెప్పారు. పట్టణంలో కొనసాగుతున్న ఏకీకృత కుటుంబ సర్వే 96 శాతం పూర్తి అయ్యిందని.. మిగిలిన ఇళ్లను 20లోగా పూర్తి చేస్తామని తెలిపారు. ఈ సర్వేలో తాడేపల్లిగూడెం పట్టణం రాష్ట్రంలో 2వ స్థానంలో ఉందని చెప్పారు. మున్సిపల్ మేనేజర్ రవిసుధాకర్, ఇంజినీరు వెంకటరామ, విద్యుత్ శాఖ ఏఈ లీలావతి తదితరులు పాల్గొన్నారు.

నేడు చలో విజయవాడ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పన్నెండో పీఆర్సీ కమిషన్ ఛైర్మన్‌ను నియమించాలని, మధ్యంతర భృతి 29 శాతాన్ని ప్రకటించి వెంటనే అమలు చేయాలని కోరుతూ చలో విజయవాడను మంగళవారం నిర్వహిస్తున్నామని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.ఎస్.విజయరామరాజు తెలిపారు. రణభేరి 2.0లో విజయవాడ ధర్నాచౌక్‌లో జరిగే ధర్నాను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని ప్రకటనలో కోరారు.

సంస్కరణలతో విద్యావ్యవస్థ బలోపేతం

తణుకు, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడిందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆరోపించారు. రాష్ట్రంలో మధ్య, పేద, దిగువ తరగతి వర్గాలకు చెందిన విద్యార్థులు గత ప్రభుత్వ నిర్వాకం వల్ల ఎన్నో ఆటంకాలు ఎదుర్కొన్నారన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల హర్షిస్తూ విద్యార్థులు, విద్యాసంస్థల యాజమాన్యాలతో కలిసి ఎమ్మెల్యే రాధాకృష్ణ సోమవారం తణుకులో మంత్రి నారా లోకేశ్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాశాఖ మంత్రి లోకేశ్ విద్యార్థుల చదువులకు ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో ఫీజురీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయించారన్నారు.

మాట్లాడుతున్న రాధాకృష్ణ

దశ, దిశ మార్చేలా బడ్జెట్లు

మాట్లాడుతున్న రేణుక

తణుకు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడ్జెట్లు దశ, దిశ మార్చే విధంగా భవిష్యత్తుకు భరోసానిస్తున్నాయని భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధి ముళ్లపూడి రేణుక పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం తమ నివాసంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. మారుతున్న అంతర్జాతీయ, భౌగోళిక, రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో దేశ భవిష్యత్తును మార్చే విధంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారన్నారు. దేశంలో చదువుకున్న ప్రతి యువతకు ఉద్యోగాలు రావడం, పరిశ్రమలు స్థాపించేందుకు కావడం వంటివి యువత కూడా మన దేశానికి వచ్చేలా ఈ బడ్జెట్ ప్రవేశపెట్టారన్నారు. కేంద్ర సహకారంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సైతం జనరంజక బడ్జెట్ ప్రవేశపెట్టిందన్నారు. గత వైకాపా పాలనలో జరిగిన విధ్వంసంతో రాష్ట్రంలో ఆర్థిక వ్యవస్థ పూర్తిగా పతనావస్థలోకి వెళ్లిపోయిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక అప్పులు తీర్చుకుంటూ, ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు. రూ.3.32 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ వికసిత్ భారత్ లక్ష్యంగా ఉందన్నారు. లోటు బడ్జెట్ తగ్గించుకుంటూ సంక్షేమానికి రూ.97 వేలకోట్లు, అభివృద్ధికి రూ.53 వేల కోట్లు కేటాయించడం ప్రశంసనీయమన్నారు. వాటితోపాటు రాష్ట్ర రాజధాని, పోలవరానికి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధికి సహకరిస్తోందని స్పష్టం చేశారు.

బాబ్జీని సత్కరిస్తున్న సంఘ నాయకులు

కార్మిక కుటుంబాల అభ్యున్నతికి కృషి

భాగ్యలక్ష్మిపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల ఆరోగ్యం, పిల్లల చదువులకు ప్రాధాన్యమిస్తూ వారి కుటుంబాల అభివృద్ధికి కృషి చేస్తానని ఏపీ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ అన్నారు. ఏరియా తాపీ, వడ్రంగి, సెంట్రింగ్, రాడ్ బెండింగ్ కార్మికుల సంఘానికి (ఏఐటీయూసీ అనుబంధం) జిల్లా ఎన్నికలు జరిగాయి. ఎన్నికైన నూతన కార్యవర్గం సోమవారం బాబ్జీని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం గజమాలతో సత్కరించారు. ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్, యూనియన్ గౌరవాధ్యక్షుడు అంకం భాస్కరరావు, అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, కార్యదర్శి పంతం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫుడ్‌కోర్టు సరే.. మురుగుపారే దారేది

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఎస్వీఆర్ కూడలిలో ఫుడ్‌కోర్టు నిర్మాణం వేగంగా సాగుతోంది. పురపాలక సంఘం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఫుడ్‌కోర్టు ఏర్పాటుతో ఈ కూడలి రూపురేఖలు మారిపోనున్నాయి. మున్సిపల్ అధికారులు బైపాస్‌రోడ్డుకు ఇరువైపులా సుమారు 50 దుకాణాలు నిర్మిస్తున్నారు. కొద్ది రోజుల్లో వీటి నిర్మాణం పూర్తి కాబోతోంది. దీంతోపాటు ఈ కూడలిలో కనుల మిరుమిట్లు గొలిపేలా భారీ విద్యుద్దీపాలు ఏర్పాటు చేశారు. అర్ధరాత్రి 2 గంటల వరకు ఇక్కడ అల్పాహారాలు, బిర్యానీలు లభించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇక్కడి వరకు బాగానే ఉన్నప్పటికీ దుకాణాల వాడకం నీరు వెళ్లేందుకు పక్కా ఏర్పాట్లు చేయకపోవడంతో మురుగు సమస్య ఉత్పన్నం కానుంది. ఒక వరుసలో ఉన్న 30 దుకాణాల వాడుక నీరు ముందుకు ఎలా వెళ్తుందో అర్థంకాని పరిస్థితి. ఇక్కడి మురుగునీరు సుమారు కిలోమీటరు ప్రయాణించి రైల్వే ట్రాక్ పక్కనే ఉన్న పెద్ద డ్రెయినేజీలో కలవాలి. కానీ ఈ కిలోమీటరు పొడవునా డ్రెయినేజీ అస్తవ్యస్తంగా ఉంది. కొన్నిచోట్ల పూడుకుపోగా మరి కొన్ని చోట్ల పిచ్చిమొక్కలు మొలిచాయి. కొన్నిచోట్ల కాలువని సన్నగా నిర్మించారు. భవిష్యత్తులో ఇబ్బందులు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు ఆలోచించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

మూసుకుపోయిన మురుగు కాలువ

దుకాణాల కింద ఏర్పాటు చేసిన డ్రెయినేజీ

బాదంపూడి ఆర్వోబీకి భూసేకరణకు నోటిఫికేషన్ జారీ

ఈనాడు-ఏలూరు: ఏలూరు జిల్లా బాదంపూడి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ కోసం దక్షిణ మధ్య రైల్వే సోమవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. సేకరించనున్న భూమి వర్గీకరణ, సర్వే నంబరు, విస్తీర్ణం సహా ప్రకటించింది. సంబంధిత రైతుల నుంచి ఏమైనా అభ్యంతరాలుంటే నెల రోజుల్లోపు ఏలూరు ఆర్డీవోకు రాతపూర్వకంగా తెలియజేయాలని పేర్కొంది. రైల్వే నియమ నిబంధనల ప్రకారం భూసేకరణకు ఇది తుది నోటిఫికేషన్ అని రెవెన్యూవర్గాలు తెలిపాయి. అభ్యంతరాలు ఏమీ రాకుంటే వెంటనే పరిహారం చెల్లించి రైతుల నుంచి భూములు స్వాధీనం చేసుకుంటారు. తర్వాత ఆర్వోబీ నిర్మాణానికి టెండర్లు పిలిచి గుత్తేదారుకు పనులు అప్పగిస్తారు.

ఉపకేంద్రం ఏర్పాటుపై జేసీ సమీక్ష

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: గణపవరం మండలం కొత్తపల్లిలో ఏర్పాటు చేయనున్న విద్యుత్తు ఉపకేంద్రంపై అభిప్రాయాలు తెలుసుకునేందుకు రైతులు, అధికారులతో జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి సోమవారం కలెక్టరేట్‌లో సమావేశం నిర్వహించారు. భీమవరం నుంచి కొత్తపల్లి వరకు విద్యుత్తు టవర్లు, లైన్ల ఏర్పాటుతో భూమిని కోల్పోయే రైతులతో మాట్లాడారు. పలువురు రైతులు పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఎక్కువ పరిహారం అందేలా చూడాలని కోరారు. నిబంధనల ప్రకారం పరిహారం చెల్లిస్తామని జేసీ వివరించారు.

శివుడికి ప్రత్యేక పూజలు

కొంద్రుప్రోలు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: మహా శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా కొంద్రుప్రోలులోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామికి సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా స్వామిని విశేషంగా అలంకరించారు. భక్తులు పాల్గొని స్వామిని దర్శించుకున్నారు.

అలంకరణలో వీరేశ్వరస్వామి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు రోడ్డులో శంకరమఠంలోని ఉమాచంద్రమౌళీశ్వరస్వామి సర్వమంగళ అమ్మవారి దేవస్థానంలో ఏర్పాటు చేసిన స్ఫటిక లింగానికి ఆదివారం అర్ధరాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో ఆలయ ప్రధాన అర్చకులు రామం ఆధ్వర్యంలో మహన్యాస పూజలు, పంచామృతాలు, రుద్రాభిషేకాలు నిర్వహించారు.

వైభవంగా రామలింగేశ్వర స్వామి కల్యాణం

పరిమెళ్ల(పెంటపాడు), న్యూస్‌టుడు: మహాశివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పరిమెళ్లలోని బాలాత్రిపుర సుందరీ సమేత రామలింగేశ్వరస్వామి కల్యాణం సోమవారం నిర్వహించారు. ఆలయ అర్చకుడు బాదంపూడి ఫణిశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు చేశారు. అనేకమంది భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. సాయంత్రం స్వామివారి రథోత్సవం కనులపండువగా సాగింది. రథం లాగేందుకు భక్తులు పోటీపడ్డారు. కొలచన అగ్నిహోత్రుడు, రవిశంకర్ ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

నేడు తాటకేశ్వరస్వామికి త్రిశూల స్నానం

ఇరగవరం, న్యూస్‌టుడే: రేలంగిలో ఉమా సమేత తాటకేశ్వర, పార్వతీ సమేత మల్లేశ్వరస్వామి వార్ల కల్యాణోత్సవాల సందర్భంగా సోమవారం ఆలయాల్లో రుద్రాభిషేకాలు చేశారు. అమ్మవార్లకు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ నెల 17న ఉదయం 7 గంటలకు మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, 9 గంటలకు త్రిశూల స్నానం, కుంకుమ పూజలు చేస్తామని ఆలయ ఈవో సూర్యనారాయణ చెప్పారు. రాత్రి 7 గంటలకు పుష్పోత్సవం నిర్వహిస్తారని ఆయన వివరించారు.

రాములోరి పాదుకలు, బంగారు ధనుస్సును దర్శించిన భక్తులు

పాదుకలు మోస్తున్న గొర్రెల శ్రీధర్, కుటుంబ సభ్యులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: అయోధ్య నుంచి వచ్చిన రాములవారి స్వర్ణ ధనుస్సు, పాదుకలను స్థానిక 17వ వార్డులోని విశ్వదుర్గేశ్వరి సమేత ఆనందేశ్వరస్వామి ఆలయం వద్దకు సోమవారం ఉదయం తెదేపా నాయకుడు గొర్రెల శ్రీధర్ కుటుంబ సభ్యులు ఊరేగింపుగా తీసుకువచ్చి భక్తుల దర్శనార్థం ఉంచారు. అనంతరం సీతారామాలయంలో, 19వ వార్డు భాగ్యలక్ష్మీపేటలో ఉన్న మారుతీస్వామి ఆలయంలో ఉంచారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ధనుస్సు, పాదుకలను దర్శించారు.

ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు జయంతి

తణుకు, న్యూస్‌టుడే: సుగుణ సార్వ భౌముడు, సామ్రాజ్య సాహితీ సమరాంగణ చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలు అని సాహితీ సామ్రాజ్యం వ్యవస్థాపకుడు తాడినాడ భాస్కరరావు కొనియాడారు. ఆంధ్రభోజుడు శ్రీకృష్ణదేవరాయల జయంతి సందర్భంగా స్థానిక మారుతీ డిగ్రీ కళాశాలలో భాస్కరరావు అధ్యక్షతన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కామర్స్ విభాగాధిపతి వేదుల రామశ్రీధర్‌ను నిర్వాహకులు సత్కరించారు. సంస్థ ఛైర్మన్ ఎస్.వీరవెంకట సత్యనారాయణ, ప్రిన్సిపల్ కనకయ్య, హరిరామ వెంకటనాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలి

తణుకు, అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని తణుకు పట్టణంలోని ఆయా కేంద్రాలను స్టేట్ ప్రోగ్రాం అధికారి శిరీష, జిల్లా రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం నోడల్ అధికారి కేవీఎంఆర్ కిశోర్ సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ దినోత్సవంపై అవగాహన కల్పించారు. అత్తిలిలోని జడ్పీ బాలికోన్నత పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలు, సాంఘిక సాంక్షేమ వసతిగృహం, రైతు సేవా కేంద్రాలను పరిశీలించారు. విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం బ్యాంక్ కాలనీలో అర్బన్ హెల్త్ సెంటర్‌ను సందర్శించి ఈహెచ్ఆర్ నమోదు వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే క్షేత్రస్థాయిలో పనిచేసే వార్డు, ఆరోగ్య కార్యదర్శులకు సంబంధించి డిజిటల్ రికార్డ్సును పరిశీలించి పలు సూచనలు చేశారు. వైద్యాధికారి డేనియల్ రాజు, సునీత, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

అత్తిలి: అవగాహన కల్పిస్తున్న ఉద్యోగులు

ఇరగవరం, న్యూస్‌టుడే: జాతీయ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో ఎ.శ్రీనివాసు అన్నారు. ఈ నెల 17న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పురస్కరించుకొని ఇరగవరం పీహెచ్‌సీలో సోమవారం సమావేశం నిర్వహించారు. మండలంలో 5,093 మంది అంగన్‌వాడీ, పాఠశాల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలన్నారు. వ్యక్తిగత, చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. తహసీల్దార్ సుందర రాజు, ఎంఈవో శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పెదతాడేపల్లి, తాడేపల్లిగూడెం, పెంటపాడులోని అంగన్‌వాడి కేంద్రాలను రాష్ట్ర ప్రత్యేక అధికారిణి పి.భార్గవి, జిల్లా మలేరియా అధికారి వి.క్రాంతికుమార్ సందర్శించారు. పాఠశాలల పరిసరాలను పరిశీలించారు. పెంటపాడు వైద్యులు టి.రాజేష్ కుమార్, మౌనిక, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై కారు బోల్తా

తణుకు, న్యూస్‌టుడే: తణుకు మండలం దువ్వ వద్ద జాతీయ రహదారిపై సోమవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు వ్యక్తులు స్వల్పంగా గాయపడ్డారు. సజ్జాపురం ప్రాంతానికి చెందిన నలుగురు వ్యక్తులు పల్నాడు జిల్లా కోటప్పకొండకు వెళ్లి తిరిగి తణుకు వస్తున్నారు. దువ్వ సమీపంలోని వ్యవసాయ చెక్‌పోస్టు వద్దకు వచ్చేసరికి కారు అదుపు తప్పి పల్టీలు కొట్టుకుంటూ అవతలివైపు తాడేపల్లిగూడెం వెళ్లే మార్గంలోకి వచ్చి బోల్తా కొట్టింది. అదే సమయంలో మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఛలో గుంటూరు వెళ్లేందుకు వైకాపా నాయకులు అక్కడ వేచి ఉన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి క్షతగాత్రులను బయటకు లాగారు. వారికి ఎలాంటి ప్రాణాపాయం లేకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ సమయంలో వాహనాలు రాకపోవడంతో పెనుప్రమాదం తప్పిందని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. దీనిపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని తణుకు గ్రామీణ పోలీసులు తెలిపారు.

రెవెన్యూ సిబ్బందిపై పనిభారం తగ్గించండి

ఇరగవరంలో ఉద్యోగుల నిరసన

ఇరగవరం, న్యూస్‌టుడే: గ్రామస్థాయిలో పనిచేస్తున్న రెవెన్యూ సిబ్బందిపై పనిభారం తగ్గించాలని కోరుతూ వీఆర్వో, వీఆర్ఏ, సర్వేయర్లు కలిసి సోమవారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. పంచాయతీ, రెవెన్యూ రెండు వ్యవస్థల్లోనూ రెవెన్యూ సిబ్బందిని వినియోగిస్తుండడంతో పని ఒత్తిడి పెరిగి ఇబ్బందికి గురవుతున్నామన్నారు. ఏదో ఒక విభాగంలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయా సంఘాల నాయకులు యార్లగడ్డ రాజు, ఎం.గణపతి, కె.కోటేశ్వరరావు, మల్లయ్య, కిరణ్, సురేష్ తదితరులు పాల్గొని తహసీల్దార్ ఎం.సుందరరాజుకు వినతిపత్రం అందించారు.

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : గ్రామ రెవెన్యూ అధికారులు ఏ జాబ్ చార్టు ప్రకారం విధులు నిర్వహించాలో తెలియని అయోమయ స్థితిలో పడిపోయారని అత్తిలి మండల గ్రామ రెవెన్యూ అధికారులు వాపోయారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయం వద్ద రాష్ట్ర వీఆర్వోల సంఘం అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు ఆధ్వర్యంలో తహసీల్దార్ దశిక వంశీకి వినతిపత్రం అందజేశారు. రీసర్వే నిర్వహించిన గ్రామాల్లో పాస్ పుస్తకాలను తప్పులు లేకుండా అందజేయాలంటే వీఆర్వోలకు, సర్వేయర్లకు కావాల్సిన సమయం ఇచ్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.

సత్యనారాయణ కుటుంబ సభ్యులకు పరామర్శ

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్ తదితరులు

కొమ్ము గూడెం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన తెదేపా గ్రామ అధ్యక్షుడు కుసులూరి రఘు ప్రసాద్, తాడేపల్లిగూడెం ఏపీపీ కుసులూరి శివరామకృష్ణ తండ్రి సత్యనారాయణ(సత్తిరాజు) ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్, ఏపీ భవన నిర్మాణ ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ సోమవారం సత్తిరాజు కుటుంబాన్ని పరామర్శించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సర్పంచి సూర్పని వెంకట్రావు, ఉప సర్పంచి అబ్బిన గోపాలకృష్ణ, నాయకులు కూచిపూడి సుబ్రహ్మణ్యం, తాడేపల్లి శ్రీను, వాడపల్లి సుబ్బరాజు, పసుమర్తి రామలక్ష్మణులు తదితరులు పాల్గొన్నారు.

కొట్లాట కేసులో ఇద్దరికి జైలు

పెంటపాడు (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: కొట్లాట కేసులో పెంటపాడు గ్రామానికి చెందిన కర్రి వీరారెడ్డి, కర్రి వీరవెంకట సత్యనారాయణ రెడ్డిలకు ఒక్కొక్కరికి రూ.20 వేలు జరిమానా, మూడేళ్ల పాటు జైలు శిక్ష పడిందని ఎస్సై కె.చినస్వామి సోమవారం తెలిపారు. వెల్డింగ్ దుకాణ విషయంలో గ్రామానికి చెందిన పల్లా సత్తిబాబుతో 2021లో గేటు సెంటర్‌లో కొట్లాట జరిగిందన్నారు. దీనిపై ఏపీపీ ఎ.రవిప్రసాద్ వాదనల మేరకు తాడేపల్లిగూడెం ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ ఇ.అన్నామణి తీర్పు చెప్పారని వివరించారు.

ఘర్షణపై కేసు నమోదు

రావికుంట (తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలం రావికుంటలో వాలీబాల్ విషయమై ఇరు వర్గాల మధ్య జరిగిన ఘర్షణపై కేసు నమోదు చేశామని ఎస్సై కె.చినస్వామి తెలిపారు. వాలీబాల్ ఆడుతున్న ఆరుగొలను అభిషేక్, దేపల్లి నాగేంద్రబాబు మధ్య గొడవ చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఇద్దరి కుటుంబాలు జోక్యం చేసుకోవడంతో ఘర్షణ జరిగింది. పరస్పరం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్సై వివరించారు.

డంపింగ్‌యార్డు సమస్య పరిష్కరించండి

రాచర్ల(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలం రాచర్లలోని డంపింగ్‌యార్డు సమస్యను అధికారులు పరిష్కరించాలని సర్పంచి వాకా దుర్గాభవానీ కోరారు. సోమవారం తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. గ్రామానికి ఆనుకుని ఉన్న సుమారు అర ఎకరం ప్రభుత్వ భూమిలో కొంతకాలం నుంచి పంచాయతీ డంపింగ్ యార్డు నిర్వహిస్తున్నామన్నారు. ఆ ప్రాంతంలో షెడ్లు నిర్మించామని, ఇటీవల కొంత మంది డంపింగ్ యార్డు చుట్టూ కంచె వేసి చెత్త వేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. మండల అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని తెలిపారు.

ఆటస్థలం ఉంది.. ఆడించే వారే లేరు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: యాగర్లపల్లి(25వ వార్డు)లోని మహాత్మాగాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో ఆటస్థలం ఉన్నా ఆడించే వారు లేరని విద్యార్థులు వాపోతున్నారు. ఈ పాఠశాలలో 6 నుంచి 10 వరకు తరగతుల వరకు మొత్తం 190 మంది బాలలున్నారు. ఖోఖో పోల్స్, బాస్కెట్‌బాల్ స్తంభాలు గానీ లేవు. మైదానంలో పచ్చదనం కరవై ఎర్రమట్టితో ఉండటంతో విద్యార్థులు ఆటల సమయంలో కిందపడితే గాయాల పాలు కావాల్సిందే. ఆటస్థలంలో కొంతమేరకైనా గడ్డి పెంచాలని.. వ్యాయామ ఉపాధ్యాయుడిని నియమించాలని విద్యార్థులు కోరుతున్నారు.

అధికారులకు తెలియజేశాం.. ఇక్కడ పనిచేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు గత ఆగస్టులో ఉద్యోగ విరమణ చేశారు. అప్పటి నుంచి ప్రభుత్వం నియమించ లేదు. అందువల్లే విద్యార్థులకు ఆటల్లో తర్ఫీదు ఇవ్వలేకపోతున్నాం. దీనిపై అధికారులకు చాలాసార్లు తెలియజేశాం. - కె.వనజ, ప్రధానోపాధ్యాయిని

అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం తేవాలి

సమావేశంలో నాగేశ్వరరావు, నాయకులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం కూరగాయల మార్కెట్ జట్టు కార్మికుల సంఘం వార్షికోత్సవం పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో సోమవారం నిర్వహించారు. యాసరపు ఎర్రినాయుడు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కర్రి నాగేశ్వరరావు మాట్లాడుతూ అసంఘటిత రంగం కార్మికులకు సమగ్ర చట్టం తేవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పైలు చిన్నా, కార్యదర్శిగా బత్తిన నాగ సత్యనారాయణ, కోశాధికారిగా నక్కా ఆనందరావు, సభ్యులుగా పైలు నారాయణ, సుర్ల సింహాద్రి, బొబ్బిలి కొండలరావు తదితరులు ఎన్నికయ్యారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు చిర్ల పుల్లారెడ్డి, సీఐటీయూ పట్టణ కన్వీనర్ జవ్వాది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ సేవలు పునఃప్రారంభం

గణపవరం, న్యూస్‌టుడే: స్థానిక తపాలా కార్యాలయంలో ఆధార్ నమోదు, మార్పులుచేర్పులు తదితర సేవలను ఆ శాఖ తాడేపల్లిగూడెం ఎస్పీ ముత్యాల శ్రీనివాస్ సోమవారం పునఃప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. బ్రాంచి పరిధిలో 12 గ్రామాల ప్రజలు ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇక్కడ బయోమెట్రిక్ నవీకరణ సైతం చేయించుకోవచ్చని పేర్కొన్నారు. గణపవరం సబ్ పోస్టుమాస్టర్ సీహెచ్ విజయ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

కదిలిన రథం.. మురిసిన భక్త జనం

పొలతల: రథోత్సవంలో పాల్గొన్న భక్తజనం... ప్రత్యేక అలంకరణలో మల్లేశ్వరస్వామి

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పెండ్లిమర్రి మండలం పొలతల శైవ క్షేత్రంలో ఈ నెల 14న ప్రారంభమైన ఉత్సవాలు సోమవారంతో ముగిశాయి. మల్లేశ్వర స్వామిని ప్రత్యేకంగా అలంకరించి ఆదివారం రాత్రి నిర్వహించిన రథోత్సవం వేడుకగా సాగింది. మల్లేశ్వరస్వామి ఆలయం నుంచి అక్కదేవతల గుడి వరకు భక్తజన సందోహం మధ్య జయ జయ ధ్వానాలతో స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. ● ప్రసిద్ధిగాంచిన రాజంపేట మండలం హత్యరాల త్రేతేశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో సాగాయి. సోమవారం ఉదయం భక్తులు పెద్ద సంఖ్యలో క్యూలైన్‌లో నిల్చుని స్వామివారిని దర్శించుకున్నారు. - న్యూస్‌టుడే, పెండ్లిమర్రి, రాజంపేట గ్రామీణ

హత్యరాల: త్రేతేశ్వర స్వామి దర్శనానికి బారులుతీరి వేచి ఉన్న భక్తులు

నేర్పుదాం.. వయోజనులను అక్షరాస్యులను చేద్దాం

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంతో పాటు అక్షరాంధ్రగా మార్పు చేసేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని కలెక్టర్ శ్రీధర్ సూచించారు. వయోజన విద్యాశాఖ అమలు చేస్తున్న ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి రూపొందించిన ప్రచార గోడపత్రాలను కడప కలెక్టరేట్‌లో ఆయన సోమవారం ఆవిష్కరించి మాట్లాడారు. ● మంగళవారం నిర్వహించే నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం విజయవంతంపై జేసీ నిధిమీనా, రాజంపేట సబ్ కలెక్టర్ భావనతో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ శ్రీధర్ సోమవారం సమీక్షించారు.

ఆర్టీసీకి మహా రద్దీ

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తులు పొలతల, నిత్యపూజకోన, కన్యతీర్థం, మల్లెం కొండ, భైరవకోన, తలకోన, అల్లాడుపల్లె దేవళాలు, లంకమల, హత్యరాల తదితర శైవక్షేత్రాల్లో జాగారం చేసేందుకు ఆదివారం వెళ్లారు. సోమవారం తిరుగు ప్రయాణమయ్యారు. దీంతో కడప ఆర్టీసీ బస్టాండ్ కిటకిటలాడింది. ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా బస్సు సర్వీసులు లేకపోవడంతో బస్టాండ్‌లో గంటల తరబడి పడిగాపులు పడ్డారు. - న్యూస్‌టుడే, కడప చిన్నచౌకు

భూచోళ్లను దాస్తున్నారు!

ఈనాడు, కడప: బ్రహ్మంగారిమఠం మండలంలో కొందరు భూబకాసురుల అవతారమెత్తారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే అందులో చేరి తమ అక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఈ తీరుపై కూటమి ప్రభుత్వం కన్నెర్ర చేసింది. సమగ్ర విచారణకు ఆదేశించింది. ఆ మేరకు కదిలిన జిల్లా అధికారులు విచారణ చేపట్టారు. ఇంత కొందరి పేర్లను ఉద్దేశపూర్వకంగా తప్పించారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

అక్రమార్కుల వద్దే ఆ రెండు వేల ఎకరాలు: బి.మఠం మండలంలో దాదాపు పది వేల ఎకరాల వరకు అన్యాక్రాంతమైనట్లు తొలుత గుర్తించారు. 'గోల్డెన్ ల్యాండ్ రికార్డ్స్' పేరిట దస్త్రాల శుద్ధి ప్రక్రియ చేపట్టారు. ప్రత్యేక రెవెన్యూ బృందాలను ఏర్పాటు చేసి గ్రామాల వారీగా సమగ్ర రెవెన్యూ ఆడిట్ నిర్వహించారు. క్షేత్రస్థాయి పరిశీలనలు సాగించారు. ఇరవై రెవెన్యూ గ్రామాల పరిధిలో ఒక్కొక్కరు ఐదెకరాల నుంచి 50 ఎకరాల వరకు మొత్తంగా 7,855 ఎకరాల వరకు ఆక్రమించినట్లు గుర్తించారు. వీటిని తిరిగి ప్రభుత్వాధీనంలోకి తెచ్చేలా చర్యలు ప్రారంభించారు. ఇంకా దాదాపు రెండు వేల ఎకరాల వరకు అక్రమార్కుల వద్దే ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

అదరం.. బెదరం.. తెచ్చి అమ్మేస్తాం

● జిల్లాకు యథేచ్ఛగా అక్రమ మద్యం
● శాఖలకు సవాల్ విసురుతున్న వైనం

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: డబ్బు సంపాదనే ధ్యేయంగా కొందరు అడ్డదారులు తొక్కుతున్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. అందులో మద్యం అక్రమ రవాణా ఒకటి. పొరుగు రాష్ట్రాల నుంచి ప్రత్యేక వాహనాల్లో తెస్తున్నారు. అక్కడ తక్కువకు కొని స్థానికంగా ఎక్కువకు అమ్ముతూ ఇనప్పెట్టెలు నింపుకొంటున్నారు. ఎక్సైజ్, పోలీస్ శాఖ అధికారులు కేసులు నమోదు చేస్తున్నా తగ్గడం లేదు. మరింత జోరుగా సాగిస్తూ వారికి సవాల్ విసురుతున్నారు.

ప్రొద్దుటూరులో ఇటీవల ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్న గోవా మద్యం

ఎక్సైజ్ శాఖ పరిధిలో నమోదైన మద్యం కేసులు

సంవత్సరం	కేసులు	నిందితుల సంఖ్య	మద్యం (లీటర్లలో)
2019	04	04	72.29
2020	128	205	3,537.87
2021	71	83	1205.35
2022	38	46	873.285
2023	55	71	1,245.42
2024	119	153	1,838.67
2025	16	26	489.3

కేసులకూ భయపడటం లేదు

జిల్లాలోని చాలా ప్రాంతాల్లో పొరుగు మద్యం ఏరులై పారుతోంది. ప్రొద్దుటూరు, కడప, పులివెందుల ప్రాంతాలతో పాటు మిగిలిన పట్టణాలకు చెందిన అక్రమార్కులు ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నారు. రూ.లక్షల విలువైన మద్యాన్ని వక్రమార్గాల్లో భారీగా దిగుమతి చేసుకుంటున్నారు. ముఖ్యంగా గోవా, కర్ణాటకల నుంచి ఎక్కువగా తెస్తున్నారు. పలు రకాల వాహనాల్లో జిల్లాకు చేరుస్తున్నారు. మరికొందరు రైలు మార్గాలనూ ఎంచుకుంటున్నారు. రహస్య ప్రాంతాల్లో నిల్వ ఉంచి ఎంచుకున్న ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారు. జిల్లాలో 2019 నుంచి 2025 వరకు ఎక్సైజ్ శాఖ పరిధిలో మొత్తం 431 అక్రమ మద్యం కేసులు నమోదయ్యాయి. 588 మందిని అరెస్టు చేసి 9,262.18 లీటర్ల మద్యం, 54.8 లీటర్ల బీరు స్వాధీనం చేసుకున్నారు. 90 వాహనాలను సీజ్ చేశారు. అయినా అక్రమార్కులు దందా ఆపడం లేదు.

ప్రొద్దుటూరులో మద్యం డాన్ లీలలు

ప్రొద్దుటూరు కేంద్రంగా ఓ అక్రమార్కుడు మద్యం అక్రమ రవాణా వ్యాపారంలో ఆరితేరాడు. అనుచరులను నియమించుకుని యథేచ్ఛగా తెస్తున్నాడు. ప్రొద్దుటూరు నుంచి జమ్మలమడుగు, మైదుకూరు, దువ్వూరు, ఆర్టీపీపీ, ఎర్రగుంట్ల తదితర ప్రాంతాలకు సరఫరా చేస్తూ రెండు చేతులా సంపాదిస్తున్నాడు. అతడిపై ప్రొద్దుటూరు, చాపాడు, పెద్దముడియం, రాజుపాళెం, కమలాపురం, పులివెందుల, అనంతపురం తదితర ప్రాంతాల్లో ఇప్పటికే పలు కేసులున్నాయి. రౌడీషీట్, సస్పెక్ట్ షీట్, పీడీయాక్ట్ కూడా నమోదు చేశారు. అయినా అతనిలో ఎలాంటి మార్పు లేదు.

నిప్పు.. నివురుగప్పిన ముప్పు!

ఎండల వేళ అప్రమత్తత అవసరం

అగ్నిప్రమాదం చోటుచేసుకోవడంతో మంటలు అదుపు చేస్తున్న సిబ్బంది

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: వేసవి వచ్చేస్తోంది. అప్పుడే పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయి. ఈ కాలంలో అగ్నిప్రమాదాలు అధికంగా చోటుచేసుకుంటుంటాయి. ఎండ వేడికి చిన్న ప్రమాదమైనా మంటలు శరవేగంగా వ్యాపిస్తాయి. గతంలో పలుచోట్ల చోటుచేసుకున్న ప్రమాదాలు తీవ్ర ఆస్తి నష్టాన్ని మిగిల్చాయి. గతానుభవాలను దృష్టిలో ఉంచుకుని అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది.

● **అంతటా తీసుకోవాలి జాగ్రత్తలు:** వేసవిలో విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తోనే ఎక్కువ ప్రమాదాలకు ఆస్కారం ఉంటుంది. పగటి ఉష్ణోగ్రతల నుంచి ఉపశమనం కోసం ఇళ్లలో ఫ్యాన్లు, కూలర్లు, ఏసీలు, ఫ్రిజ్‌లు వినియోగించే వేళ జాగ్రత్తలు తప్పనిసరి. తీవ్రమైన ఎండల్లో ఎక్కువ సేపు వాహనాలు నిలిపిన పెట్రోల్ ట్యాంక్, ఇంజిన్ వేడెక్కి మంటలు చెలరేగే ఆస్కారం ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో గడ్డివాములు తరచూ దగ్ధం అవుతుంటాయి. సమీపంలో నీరు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు అవసరం.

ప్రొద్దుటూరులో చోటుచేసుకున్న అగ్నిప్రమాదాలు

సంవత్సరం	ప్రమాదాలు	ఆస్తి నష్టం	రక్షించింది (రూ.)
2020-21	91	79,23,300	1,42,95,000
2021-22	90	87,77,000	2,99,30,000
2022-23	94	82,13,000	2,72,97,000
2023-24	102	3,38,18,500	6,14,66,500
2024-25	93	1,05,40,000	2,61,26,000
2025-26	54	55,59,000	1,88,71,000

● **పరిశీలించుకుంటే మేలు:** ఇళ్లు, కార్యాలయాల్లో వినియోగించే పరికరాలకు తగ్గట్టుగానే వైరింగ్ ఉండాలి. స్విచ్‌బోర్డు, తీగలు సరిగ్గా ఉన్నాయా లేదా పరిశీలించుకోవాలి. బోర్డుల వద్ద మంటలకు అంటుకునే వస్తువులు ఉంచకూడదు. అతుకుల తీగలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇన్వర్టర్ల చుట్టూ ఇతర వస్తువులను ఉంచకపోవడం మంచిది. ప్రతి పదేళ్లకు ఒకసారైనా వైరింగ్ మార్చుకోవడం మంచిదని అగ్నిమాపక అధికారులు సూచిస్తున్నారు. ఎండుగడ్డి ఉంటే తొలగించుకోవాలని చెబుతున్నారు.

గ్లోబల్ హబ్.. కడపే కింగ్

ఈనాడు, కడప: జిల్లాలో 61,878 హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతున్నాయి. వీటిలో పండ్లు 49,591 హెక్టార్లు, కూరగాయలు 8,781, సుగంధ ద్రవ్యాలు 2,708, పూలు 799 హెక్టార్లలో రైతులు పండిస్తున్నారు. ఇవే కాకుండా ఈ-పంట యాప్‌లో నమోదు కాని విస్తీర్ణం మరో ఆరు వేల హెక్టార్ల వరకు ఉంటుందని అధికారుల అంచనా. నేల తల్లిని నమ్ముకుని స్వేదం చిందించి పండించే రైతులు జిల్లాలో కోకొల్లలు. దిగుబడుల నాణ్యత, ఉత్పత్తి పెంపు, ఉత్పాదకత పెంపునకు నిరంతరం శ్రమిస్తుంటారు. ఈ నేపథ్యంలో రాయలసీమను 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్' (ప్రపంచ స్థాయి ఉద్యాన కేంద్రం)గా తీర్చిదిద్దుతున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేర్కొనడం జిల్లా సాగు ముఖచిత్రాన్ని మార్చనుంది.

మొత్తం ఏర్పాటు చేయనున్న క్లస్టర్లు 30
(2026-27 ఆర్థిక సంవత్సరంలో తొలి దశలో 11 క్లస్టర్లు ఏర్పాటు చేస్తారు.)

గ్రామాలు	819
రైతు సేవా కేంద్రాలు	293
మొత్తం సాగు విస్తీర్ణ లక్ష్యం	1.28 లక్షల హెక్టార్లు
తొలి దశలో మొదటి ఏడాది లక్ష్యం	8,114 హెక్టార్లు

ఇదీ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం

● వాతావరణ మార్పులకు అనుగుణంగా పంటల విస్తరణ, వైవిధ్యీకరణ. ● సూక్ష్మ సాగు నీరు, ఫెర్టిగేషన్, ఆటోమేషన్ ద్వారా ఉత్పాదకత పెంపు. ● పంట నాణ్యత, భద్రత ప్రమాణాలు, ఎగుమతులకు ప్రోత్సాహం. ● హైటెక్ నర్సరీల ఏర్పాటు. ● ఇంటిగ్రేటెడ్ మార్కెటింగ్, ప్రాసెసింగ్ టెర్మినల్ మార్కెట్లు నెలకొల్పడం. ● బయో-కంట్రోల్ యూనిట్లు. ● ఇంటిగ్రేటెడ్ ప్యాక్ హౌస్‌ల ఏర్పాటు. ● నూతన సాంకేతికతను రైతులకు చేరవేసేలా కడపలో 'సెంటర్ ఫర్ ఎక్సలెన్స్' స్థాపన. ● అధునాతన సాగు విధానాలు, నాణ్యమైన పంటలు, ఎగుమతి ప్రమాణాలపై శిక్షణ.

రైతుల ఆదాయం పెరుగుతుంది: జిల్లాలో ఉద్యానపంటల సాగు, ఉత్పాదకతలో గణనీయమైన వృద్ధి రేటు సాధించింది. రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌తో రైతుల ఆదాయం గణనీయంగా పెరగనుంది. జిల్లా స్థాయిలో ప్రణాళిక రూపొందించి ఏటా సాధించాల్సిన ప్రగతిని నిర్దేశించుకున్నాం. జిల్లాకు మంచి భవిష్యత్ రానుంది. - శ్రీధర్, కలెక్టర్

ఆ నివాసం.. అరుదైన స్టాంప్‌ల మ్యూజియం

25 నయా పైసల స్టాంప్ పత్రం

సిద్దవటం, న్యూస్‌టుడే: ఆంగ్లేయుల కాలంలోని నాన్ జుడీషియల్ స్టాంప్ పత్రాలు ఎలా ఉంటాయో చాలామందికి తెలియవు. అప్పట్లో 25 పైసల నుంచి రూ.200 విలువైన స్టాంప్ పత్రాలూ వినియోగంలో ఉండేవి. ప్రస్తుతం మనుగడలో లేకపోవడంతో కనుమరుగై అరుదుగా లభ్యమవుతున్నాయి. అటువంటి వాటిని పెద్దలకు గుర్తుగా కొందరు భద్రపరిచారు. ● సిద్దవటం మండలం భాకరాపేట శివారు పేరయ్యగారిపల్లెకి చెందిన చెన్నూరు పెద్దమల్లారెడ్డి భూమి హక్కులు పొందేందుకు అప్పటి ఆంగ్లేయుల కాలం నాటి స్టాంప్ పత్రాలతో ప్రస్తుతం వినియోగంలో ఉన్న వాటినీ ఉపయోగించారు. 1992లో ఆయన మృతి చెందారు. అప్పటి నుంచి నాటి స్టాంప్ దస్త్రాలను ఆయన పెద్ద మనవడు చెన్నూరు కోటీశ్వరరెడ్డి పదిలపరిచారు. వీటితో పాటు ఇతరుల వద్ద ఉన్న వాటినీ సేకరించారు. ఇందులో స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్న 25, 50 పైసలు, రూ. 1, రూ. 2, రూ. 3.50 కూడా ఉన్నాయి. అలాగే 1955 సంవత్సరం నాటి రూ.5, రూ. 8, 1956 నాటి రూ. 4, 1957లో ప్రభుత్వం విడుదల చేసిన రూ. 20, 1958 నాటి రూ. 50, 1959కు చెందిన రూ. 40 స్టాంప్‌లూ ఉన్నాయి. 1960 సంవత్సరానికి చెందిన రూ. 6 విలువ పత్రాలు, 1963లో రూ. 35, రూ. 45, ఇలా రూ. 200 వరకు సేకరించి భద్రపరిచారు.

రూపాయి విలువైన నాటి స్టాంప్

పెద్దాసుపత్రి.. కంపు కొడుతోంది

కడపలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి(రిమ్స్) కంపు కొడుతోంది. తొలగించే వారు లేక పలు విభాగాల్లో చెత్త, బయో వ్యర్థాలు పేరుకుపోయాయి. మూడు రోజులుగా నిల్వ ఉండటంతో తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. వార్డులు శుభ్రం చేయక, పడకలపై దుప్పట్లు మార్చక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. యాభై ఏళ్లు నిండిన వారు కార్మికులు విధులకు హాజరు కావద్దని, కనీసం పదో తరగతి చదివి ఉండాలనే నిబంధనలకు నిరసనగా పారిశుద్ధ్య కార్మికులు విధులు బహిష్కరించారు. దీంతో ఈ దుస్థితి తలెత్తింది. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాల్సి ఉంది. - న్యూస్‌టుడే, సర్వజన ఆసుపత్రి(కడప)

బార్‌లా తెరిచి కౌంటర్‌లో అమ్మకాలు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: కొందరు మద్యం వ్యాపారులు నిబంధనలు తుంగలో తొక్కుతున్నారనేందుకు ఇదో నిదర్శనం. కడప నగర నడిబొడ్డున రైల్వే స్టేషన్ రోడ్డులో ఓ మద్యం బార్‌కు అధికారులు అనుమతి ఇచ్చారు. బార్‌ను ప్రధాన రహదారికి కాస్త దూరంలో ఏర్పాటు చేసిన నిర్వాహకులు.. కౌంటర్‌ను మాత్రం పక్కనే నెలకొల్పి యథేచ్ఛగా అమ్మకాలు సాగిస్తున్నారు. ఈ అనధికారిక ఏర్పాటు తెలిసీ ఎక్సైజ్ అధికారులు చోద్యం చూస్తుండటం గమనార్హం.

11 మద్యం దుకాణాలకు దరఖాస్తులు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: జిల్లాలో మిగిలిపోయిన పదకొండు మద్యం దుకాణాలకు మళ్లీ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎక్సైజ్ పర్యవేక్షణాధికారి రవి కుమార్ తెలిపారు. వీటిలో వీఎన్.పల్లె, పెద్దముడియం, చక్రాయపేట మండలాల్లోని మూడింటిని గీత కులాలకు కేటాయించినట్లు పేర్కొన్నారు. మిగిలిన వాటికి ఎవరైనా అర్హులని సూచించారు. ఈ నెల 21వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, 22న పరిశీలన, 23న కలెక్టరేట్‌లో లాటరీ ఉంటుందని వివరించారు.

జేఈఈలో మోగించారు జేగంట

వరుణ్ సందేశ్‌రెడ్డి 99.83 | మహమ్మద్ ఫైజాన్ 99.61 | కె.ఇమ్మానియేల్ 99.54 | వెంకట కార్తిక్‌రెడ్డి 99.52 | డి.శ్రీహర్షిత 99.40

కె.హేమంత్ కుమార్ 99.35 | కృష్ణచైతన్యరెడ్డి 99.28 | వై.తారకరామ 99.20

కడప విద్య, మారుతీనగర్(కడప), న్యూస్‌టుడే: జేఈఈ మెయిన్స్ తొలి విడత ఫలితాల్లో జిల్లాకు చెందిన విద్యార్థులు మెరిశారు. ఎన్‌టీఏ సోమవారం విడుదల చేసిన ఫలితాల్లో అఖిత భారత స్థాయిలో ఉత్తమ పర్సెంటైల్ సాధించి సత్తా చాటారు. కడప నగరంలోని నారాయణ కళాశాల విద్యార్థులు కె.ఇమ్మానియేల్, డి.శ్రీహర్షిత, కె.హేమంత్ కుమార్, వై.తారకరామ వీరిలో ఉన్నారు. బీరం శ్రీధర్‌రెడ్డి కళాశాల విద్యార్థులు వరుణ్ సందేశ్‌రెడ్డి, మహమ్మద్ ఫైజాన్, వెంకట కార్తిక్ రెడ్డి, కృష్ణచైతన్యరెడ్డి ప్రతిభ చూపిన వారిలో ఉన్నారు.

పేదరాలి ఇంటిపై వైకాపా నేతల దాష్టీకం

ఈనాడు, కడప, న్యూస్‌టుడే- నందలూరు: అధికారం కోల్పోయినప్పటికీ వైకాపా నేతల ఆగడాలు ఆగడం లేదు. పేదరాలు చేపట్టిన ఇంటిని జేసీబీ యంత్రంతో సోమవారం కూల్చివేశారు. నందలూరు మండలం నల్లతిమ్మయ్యగారిపల్లె పంచాయతీ కొత్త తిమ్మరాజుపల్లి సర్వే నంబరు 163(ఎ)లో 1.59 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో అదే గ్రామానికి చెందిన నీలమ్మ అనే వృద్ధురాలు ఇటీవల ఇంటి నిర్మాణం చేపట్టారు. ఈ జాగా కాజేసేందుకు కన్నేసిన వైకాపా నేతలు ఇటీవల ఆమెను బెదిరించారు. తమ అనుచరులతో వచ్చి భయభ్రాంతులకు గురి చేశారు. అయినా ఆపకపోవడంతో నేతలు జేవీ సుబ్బారెడ్డి, రామచంద్రారెడ్డి, బాలచంద్రారెడ్డి జేసీబీ యంత్రంతో ఇంటిని కూల్చివేయించారు. బాధితురాలితో పాటు ఆమె కుటుంబ సభ్యులను తీవ్రంగా హెచ్చరించారు.

కూల్చి వేసిన ఇంటి వద్ద విలపిస్తున్న బాధితురాలు నీలమ్మ

పౌష్టికాహారం వడ్డించే చేతుల్లేవు

అంగన్‌వాడీల్లో భర్తీకి నోచని ఖాళీలు

అరవిందనగర్(కడప), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే స్త్రీ శిశు సంక్షేమ శాఖ అంగన్‌వాడీ కేంద్రాల్లో వినూత్న పథకాలకు శ్రీకారం చుట్టింది. చిన్నారులు, తల్లులు, గర్భిణులకు పౌష్టికాహారం అందిస్తోంది. అయితే కొన్ని కేంద్రాల్లో కార్యకర్తలు, ఆయాలు అందుబాటులో లేకపోవడంతో పౌష్టికాహారం అందడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి. ఇందుకు కారణం ఒకవైపు భవనాలు, మరోవైపు సిబ్బంది కొరతగా ఉంది. జిల్లాలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకోలేదు. రాష్ట్ర స్థాయిలోని ఉన్నతాధికారులు పోస్టులు భర్తీ చేయాలని ఆదేశిస్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం ఆచరణలోకి రావడం లేదు.

పంపిణీపై చూపుతున్న ప్రభావం

జిల్లాలో 305 అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో ఎక్కువగా సుమారు 200 వరకు ఆయాలవే. చాలాకాలంగా వీటిని భర్తీ చేసేందుకు సంబంధిత అధికారులు నోటిఫికేషన్ విడుదల చేయడం లేదు. ఈ పరిస్థితి పౌష్టికాహారం పంపిణీపై ప్రభావం చూపుతోంది. అధికారులు స్పందించి అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో నియామకాలు చేపడితే లబ్ధిదారులకు ఎంతో మేలు.

జిల్లాలో అంగన్‌వాడీ కేంద్రాలు:	2,389
గర్భిణులు, బాలింతలు:	19,979 మంది
చిన్నారుల సంఖ్య:	1.23,748 మంది
ఖాళీగా ఉన్న ఆయాలు, కార్యకర్తల పోస్టులు:	128, 29

● వీటితో పాటు ఇటీవలే 148 మినీ కేంద్రాలను ప్రధానమైనవిగా మార్చారు. వాటిల్లో 148 ఆయాల పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. మొత్తంగా ఈ సంఖ్య 305.

మళ్లీ బడికి.. ఆ 274 మంది

కడప విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి చదువుతున్న ఏ ఒక్క విద్యార్థీ విద్యాసంవత్సరం నష్టపోకూడదన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. విద్యాసంవత్సరం ప్రారంభం నుంచి ఇప్పటివరకు ఆయా పాఠశాలల్లో గైర్హాజరు ఎక్కువగా నమోదైన విద్యార్థులు, ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులకు రెసిడెన్షియల్ విద్యాలయాల్లో వసతి కల్పించేలా చర్యలు తీసుకుంది. వచ్చే నెల 16వ తేదీ నుంచి పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మొదలుకానున్న నేపథ్యంలో.. 30 రోజుల ప్రత్యేక కార్యాచరణ అమలు చేసి వీరందరూ ఉత్తీర్ణులయ్యేలా కసరత్తు చేస్తోంది.

● **మాట్లాడి.. ఒప్పించి:** జిల్లావ్యాప్తంగా గైర్హాజరు విద్యార్థులు 274 మంది ఉన్నట్లు జిల్లా విద్యాశాఖ ఇప్పటికే గుర్తించింది. వీరిని తిరిగి బడి బాట పట్టించింది. బాలికలకు 25, బాలురకు 6 మొత్తంగా 31 చోట్ల వసతి కల్పించి చదువుకునేలా చర్యలు చేపట్టారు. ఇందుకుగాను స్థానిక విద్యాశాఖ అధికారులు గుర్తించిన విద్యార్థులు, తల్లిదండ్రులతో మాట్లాడి చేర్పించారు. ఈ విషయమై జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్ మాట్లాడుతూ.. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గైర్హాజరు శాతం ఎక్కువగా నమోదైన పదో తరగతి విద్యార్థుల జాబితా రూపొందించామన్నారు. వారిని గుర్తించి పరీక్షలు రాసేలా సన్నద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకుగాను ప్రత్యేక శిక్షణ, వసతి, భోజన సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.

పెద్దముడియం మండలం పెద్దపసుపుల కేజీబీవీలో చేరిన పదో తరగతి విద్యార్థినులతో సిబ్బంది

అవసరం కొండంత.. వచ్చింది గోరంత

పంటల సాగుకు అందని ఎరువులు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలో ఎరువుల కొరత రైతన్నను కలవర పెడుతోంది. అవసరం మేరకు అందుబాటులో ఉన్నట్లు అధికారులు ప్రకటనలు చేస్తున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తోంది. బస్తా కోసం అన్నదాత కుస్తీలు పడాల్సి వస్తోంది. సాగయ్యే విస్తీర్ణానికి అనుగుణంగా సరఫరా కాకపోవడం.. కొందరు డీలర్లు వచ్చిన వాటిని పక్కదారి పట్టించడంతో ఈ సమస్య తలెత్తుతోంది.

యూరియాను లారీల్లోకి చేరుస్తున్న కూలీలు

ఇంకా కావాలి 47,276 టన్నులు

రబీలో వరి, గోధుమ, జొన్న, సజ్జ, మొక్కజొన్న, రాగి, కొర్ర, వరిగ, బుడ్డసెనగ, కంది, పెసర, మినుము, ఉలవ, అలసంద, వేరుసెనగ, నువ్వులు, పొద్దుతిరుగుడు, ఆముదం తదితర పంటలు సాగయ్యాయి. సదరు విస్తీర్ణం ప్రకారం అన్ని రకాల ఎరువులు కలిపి 90,437 టన్నులు అవసరమని జిల్లా నుంచి ఉన్నతాధికారులకు నివేదించారు. అందులో ఈ నెల 12వ తేదీ నాటికి అన్నీ కలిపి 43,161 టన్నులే వచ్చింది. ఇంకా 47,276 టన్నులు కావాల్సి ఉంది.

పంటల సాధారణ విస్తీర్ణం (హెక్టార్లు) రబీలో	1,39,796
ఇప్పటి వరకు సాగైంది:	1,32,807
జిల్లాకు ఎరువుల అవసరం:	90,437 టన్నులు
12వ తేదీ నాటికి వచ్చింది:	43,161 టన్నులు
కొరత(రావాల్సింది):	47,276 టన్నులు

సొమ్ము చేసుకుంటున్నారు

జిల్లాకు వచ్చిన ఎరువులను వ్యవసాయ శాఖ ప్రైవేట్ డీలర్లు, మార్క్‌ఫెడ్, రైతు సేవా కేంద్రాలకు కేటాయిస్తున్నారు. మార్క్‌ఫెడ్‌కు వచ్చిన ఎరువులను సదరు సంస్థ డీసీఎంఎస్ పరిధిలోని ఏజెన్సీలు, పీఏసీఎస్‌లు, రైతు సేవా కేంద్రాలకు పంపుతోంది. ఇదిలా ఉంటే వచ్చిన ఎరువులను కొందరు ప్రైవేట్ డీలర్లు సొమ్ము చేసుకుంటున్నారు. కొరత సాకు చూపి అధిక ధరలకు విక్రయిస్తూ జేబులు నింపుకొంటున్నారు. మరికొందరు జిల్లా సరిహద్దులు దాటించి ఇతర చోట్ల తమకు అనుకూలమైన రైతులకు చేరవేస్తున్నారు. దీంతో ఎరువుల కోసం రైతులు బారులు తీరాల్సిన దుస్థితి తలెత్తుతోంది.

జిల్లాలో ఎలాంటి కొరత లేదు

జిల్లాలో ఎరువుల కొరత లేదు. కావాల్సినంత అందుబాటులో ఉంచాం. మార్క్‌ఫెడ్ ద్వారా రైతు సేవా కేంద్రాలు, డీసీఎంఎస్ కేంద్రాలు, సహకార సంఘాలు, ప్రైవేట్ డీలర్లకు పంపించాం. రోజూ ఎంతో కొంత యూరియా జిల్లాకు వస్తూనే ఉంది. అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం.
- చంద్రానాయక్, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి

రైతేరాజు 6లో

వివాహ ఆహ్వాన శుభాకాంక్షలు
బంధుమిత్రులకు, శ్రేయోభిలాషులకు వివాహ శుభసమయంలో వినూత్న కానుక నవీన రీతిలో అందించండి.
ఆహ్వానాలు, శుభాకాంక్షలు, ధన్యవాదాలు ఈనాడులో వివాహ ప్రకటన ద్వారా ప్రతిష్ఠ పెంచుకోండి.

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
మరిన్ని వివరాలకు సంప్రదించండి
కడప : 99899 97626

(c) eenadu

సస్యరక్షణ.. లాభాల నిచ్చెన

రైతేరాజు

కడప, న్యూస్‌టుడే: పొద్దుతిరుగుడు పంటను రబీ సీజన్‌లో రైతులు విస్తారంగా సాగు చేస్తారు. వాతావరణంలో వచ్చిన మార్పులతో పైరును తెగుళ్లు ఆశిస్తున్నాయి. సకాలంలో సమగ్ర సస్యరక్షణ చర్యలు, యాజమాన్యం పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి సాధించవచ్చునని ఊటుకూరు ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టరు ఎన్.కృష్ణప్రియ సూచించారు.

పొద్దుతిరుగుడు పువ్వును ఆశించిన పురుగు

పువ్వు మధ్యలో ఏర్పడిన తాలు గింజలు

రసం పీల్చే పురుగులు: పచ్చ దీపపు, తామర పురుగులు, తెల్లదోమలు ఆశించిన ఆకుల చివర్లు పసుపు వర్ణంలోకి మారి ముడుచుకుని పోతాయి. నివారణకు ఎసిటామిప్రిడ్ 2 గ్రాములు లేదా మిథైల్‌మెటాన్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి ఆకుల అడుగున బాగా తడిచేలా పిచికారీ చేయాలి.

తామర పురుగులు: పైరు బెట్టకు గురైనప్పుడు ఈ పురుగులు ఆశిస్తాయి. పసుపు, గోధుమ రంగులో చీలిన రెక్కలతో కన్పిస్తాయి. ఇవి ఆకులను, పువ్వులను గోకి రసాన్ని పీలుస్తాయి. నివారణకు పైరుపై ఇమిడాక్లోప్రిడ్ 4 మి.లీ 10 లీటర్ల నీటిలో లేదా థయోమిథాక్సామ్ 0.20 గ్రాములు లీటరు నీటికి కలిపి రెండు, మూడుసార్లు పిచికారీ చేసుకోవాలి.

పొగాకు లద్దె పురుగు: ఇవి తొలి దశలో ఆకులపై ఉన్న పత్రహరితాన్ని గీకి తింటాయి. నివారణకు స్పైనోశాడ్ 0.3 మి.లీ లేదా నొవాల్యురాన్ 1 మి.లీ లేదా ఫ్లూబెండియమైడ్ 0.2 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

శనగ పచ్చ పురుగు: ఈ రకం పురుగులు అన్ని ప్రాంతాల్లో ఆశిస్తాయి. లార్వాలు పువ్వులు, గింజల మధ్య చేరి వాటిని తినేయడంతో అధిక నష్టం కలుగుతుంది. నివారణకు స్పైనోశాడ్ 0.3 మి.లీ లేదా నొవాల్యురాన్ 1 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

ఆకుమచ్చ తెగులు: వాతావరణంలో అధిక తేమ ఉంటే త్వరగా వ్యాప్తి చెందుతుంది. భూమిలో విత్తనం వేసిన 20 రోజుల నుంచే పైరులో కన్పిస్తుంది. పంట వయసు 45-60 రోజులు ఉన్నప్పుడు బాగా విస్తరిస్తుంది. ఈ మచ్చలన్నీ కలిసి ఆకులు మాడిపోయి పువ్వు కుళ్లిపోతుంది. నివారణకు ఫ్లుయోపైరామ్ 17.7 శాతం+టెబ్యుకొనజోల్ 17.7 శాతం (400 ఎస్.పి) 1 మి.లీ లీటరు నీటికి కలిపి 45 రోజులకు ఒకసారి పిచికారీ చేయాలి. పొలంలో పంట అవశేషాలను పూర్తిగా నిర్మూలించాలి.

రైతు ప్రశ్న శాస్త్రవేత్త సమాధానం

ప్రశ్న: వంగ పంటను పురుగులు ఎక్కువగా ఆశించి నష్టపరుస్తున్నాయి. నివారణకు ఏ రకం మందులు పిచికారీ చేయాలో తెలియజేయండి?. - ఎస్.వెంకటసుబ్బయ్య, రైతు, పెండ్లిమర్రి

సమాధానం: పురుగులు ఆశించిన కాయలు, కొమ్మ చివర్లు కనీసం వారానికోసారి తుంచి నాశనం చేయాలి. ఎకరాకు 10 చోట్ల పక్షి స్థావరాలను ఏర్పాటు చేసుకోవాలి. వేపనూనె 3-4 మి.లీ/ కానుగ నూనె 1 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవలి. లింగాకర్షక బుట్టలను ఎకరాకు 5 ప్రదేశాల్లో పెట్టాలి. ఎరలను 15-20 రోజులకు మార్చు చేసుకోవాలి. ఎర్రబుట్టలను నాటిన 3-4 వారాలకు, పూత సమయంలో కలిసేలాగా 10-15 మీటర్ల దూరంలో అమర్చుకోవాలి. హెక్టారుకు 250 కిలోల వేపపిండిని రెండు దఫాలుగా నాటిన 25, 60 రోజుల్లో వేసుకోవాలి. థయోడికార్బ్ 1 గ్రాము/ స్పైనోశాడ్ 0.3 మి.లీ 2 మి.లీ లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో రెండుసార్లు కాయల కోత తర్వాత పిచికారీ చేసుకోవాలి. **- ఎస్.మానస, శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం - న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ**

జాగ్రత్తలు పాటించి అరటిని కాపాడుకుందాం

చిట్కా

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : అరటి పంటను సాగు చేసిన రైతులు వేసవిలో సిఫార్సు చేసిన ఎరువులకంటే 50 శాతం అదనంగా వేయాలని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త కె.అంకయ్యకుమార్ తెలిపారు. మార్చి నెలలో 15 రోజులకోసారి 0.5 శాతం పొటాషియం సల్ఫేట్ 5 గ్రాములు లీటరు నీటికి జిగురుతో కలిసి పంట పూర్తిగా తడిచేలా పిచికారీ చేసుకోవాలి. ఇలా చేస్తే అధిక ఉష్ణోగ్రతలు తట్టుకునే శక్తి పైరుకు పెరుగుతుంది. గెలలు వేసే సమయంలో కాయల ఎదుగుదల ఆధారంగా లీటరు నీటికి 5 గ్రా. పొటాషియం నైట్రేట్ లేదా సల్ఫేట్ ఆఫ్ పొటాష్‌తోపాటు జిగురును కలిపి వారం రోజుల వ్యవధిలో నాలుగుసార్లు ఆకులు, గెలలు పూర్తిగా తడిసేలా పిచికారీ చేయాలి. నీటిఎద్దడి ఏర్పడే పరిస్థితుల్లో ముందుగానే అరటి మొక్కలపై 100 లీటర్ల నీటికి ఎసిటైల్ సాలిసిలిక్ ఆమ్లాన్ని పిచికారీ చేసుకోవాలి. దీంతో మొక్కల్లో నీటిఎద్దడిని తట్టుకునే శక్తిని పెంపొందించవచ్చు. వేసవిలో గెలలు సగం లేక ఆపై తయారైన దశలో ఉన్న తోటల్లో ఆకులు, తొండం ఒంపు భాగంలో నల్లని మచ్చలు ఏర్పడి చెట్లు విరిగిపోతాయి. ఇలా నల్లటి మచ్చలు వ్యాప్తి చెందకుండా కార్బెండిజమ్ అనే మందును 1 గ్రాము చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు.

పెసర.. రైతన్నకు ఆసరా

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: రబీలో పెసర సాగుపై రైతన్నలు ఆసక్తి చూపుతున్నారు. పూర్వం ఈ పంటను అధికంగా సాగు చేసేవారు. కాలానుసారం ఈ పంటపై అన్నదాతల ఆసక్తి తగ్గింది. ప్రస్తుతం మారుతున్న ఆహారపు అలవాట్లలో భాగంగా పెసర వినియోగం పెరుగుతోంది. కొంత కాలంగా పెసర పంటను అన్ని ప్రాంతాల రైతులు సాగు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పెసరకు అనువైన నేలలు, విత్తన రకాలు, దుక్కులు, ఎరువులు తదితర అంశాలపై కడప ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త కృష్ణప్రియ సూచనలు, సలహాలు ఇస్తున్నారు.

● **అదును..:** పెసర పంట సాగుకు ఫిబ్రవరి మొదట వారం అదునుగా ఉంటుంది. తక్కువ వర్షపాతంలోనూ ఈ పంట వస్తుంది. వరి కోత అనంతరం అదే భూముల్లోనూ, ఇతర భూముల్లోనూ సాగు చేసుకోవచ్చు.

● **దుక్కులు..:** పంట సాగుకు ముందు నాగలితో దున్నుకుని దుక్కులు చేసుకోవాలి. ఆ తరువాత గొర్రు లేదా చెక్కల గుంటకతో మళ్లీ ఇరుసాలు దున్నుకుని, పెదగుంటకతో చదును చేసుకుంటే విత్తనం విత్తుకునేందుకు బాగుంటుంది.

● **దుక్కులు** అనంతరం తేమను బట్టి ఎకరాకు రబీ కాలంలో 10 నుంచి 12 కిలోలు వరకు మాగాణి భూముల్లో, మెట్ట ప్రాంతాల్లో 6 నుంచి 7 కిలోలు మేరకు విత్తుకోవాలి.

● **నీరు..:** రెండు తడుల్లోనే పంట చేతికి వస్తుంది. మొదటి తడి 25-30 రోజుల మధ్య, రెండో తడి 45-50 రోజుల మధ్యన తేలికపాటిగా ఇవ్వాలి. పూత దశలో నీరు అవసరం ఉండదు.

● **ఎరువులు:** ఎకరాకు 2 టన్నుల పశువుల ఎరువును దుక్కిలో చల్లుకుని బాగా కలియ దున్నుకోవాలి. నత్రజని 8 కిలోలు, భాస్వరం 20 కిలోలు విత్తనానికి ముందే భూమిలో వేసుకోవాలి. ● **రకాలు..:** ఎల్‌జీజీ-607, 630 రకాలు పల్లాకు తెగులును తట్టుకుని ఒకే సారి కోతకు వస్తాయి. ● **విత్తన శుద్ధి..** విత్తనాలు విత్తే ముందు శుద్ధి చేసుకోవాలి. ఒక కిలో విత్తనానికి 2.5 గ్రాములు థైరమ్ లేదా మాంకోజెబ్ లాంటి మందులతో విత్తన శుద్ధి చేసుకోవాలి. ఇలా చేయడంతో 15 రోజుల నుంచి 20 రోజులు వరకు తెగుళ్లు, రసం పీల్చే పురుగుల నుంచి పంటను రక్షించుకునే వీలుంటుంది.

బిడ్డను తినేసే పురుగును నులిమేద్దాం

● పిల్లలు, కిశోర బాల, బాలికలకు పంపిణీ నేడు

కడప, న్యూస్‌టుడే: మూడు పూటలా చక్కగా తింటున్నా పిల్లలు, కిశోర బాల, బాలికల్లో ఎదుగుదల లోపం కనిపిస్తుంటుంది. వయసుకు తగ్గ బరువు పెరగరు. శారీరకంగా బలహీనంగా ఉంటారు. చిక్కిపోవడంతో చదువుపై పెద్దగా శ్రద్ధ చూపలేరు. పొట్టలోని నులి పురుగులతో అనారోగ్యానికి గురవుతుంటారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు జాతీయ నులి పురుగు నిర్మూలన కార్యక్రమాన్ని ఏటా ఫిబ్రవరి, ఆగస్టులో రెండు దఫాలుగా వైద్య, ఆరోగ్య శాఖ చేపడుతుంది. ఇందులో భాగంగా మొదటి విడత మంగళవారం నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. ఆ మేరకు జిల్లా యంత్రాంగం ప్రణాళిక రూపొందించి ఇప్పటికే ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, గ్రామీణ హెల్త్ క్లీనిక్‌లు, అంగన్‌వాడీ కేంద్రాలకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేసింది. వీటిని జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని బాలురు, బాలికలతో మింగించనున్నారు.

జిల్లాలో జాతీయ నులిపురుగుల కార్యక్రమం అమలు సమాచారం

విభాగం	కేంద్రాలు	బాలురు	బాలికలు
అంగన్‌వాడీ కేంద్రాలు	2,758	66,148	63,307
మొత్తం పాఠశాలలు	4,582	1,71,630	87,341
ప్రభుత్వ జూ॥ కళాశాలలు	115	17,139	21,123
పాలిటెక్నిక్ కళాశాలలు	09	2,994	1,462
ఐటీఐలు	09	1,108	40
డిగ్రీ కళాశాలలు	32	4,154	5,960
బడి బయట ఉన్నవారు	--	1,700	1,769

గమనిక: ప్రభుత్వ, ప్రైవేట్ విభాగంలో

అందరికీ పంపిణీ చేస్తాం

ఏడాది వయసు దాటిన వారి నుంచి 19 ఏళ్లలోపున్న అందరికీ నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్ర ఇస్తాం. ఎవరైనా మంగళవారం అందుబాటులో లేకపోతే ఈ నెల 24న మళ్లీ పంపిణీకి ప్రణాళిక రూపొందించాం. పిల్లల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు సహకారం అందించాలి.

- ఆరీపుల్లా, పీవో, ఆర్‌బీఎస్‌కే

ఆలకించారు.. ఆదుకోండయ్యా!

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ పలువురు అర్జీదారులు అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకునే వారే కరవయ్యారని అర్జీదారులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జేసీ నిధిమీనా జిల్లా అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, ఎస్ఎస్ఏ పీవో ప్రేమం వెంకటసుబ్బయ్య, ఎస్ఎస్ఏ ఏపీవో కో ఆపరేటివ్ అధికారి శాంతికుమార్, సర్వే శాఖ ఏడీ శంకర్, జడ్పీ సీఈవో ఓబులమ్మ, పర్యాటకశాఖాధికారి సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న జేసీ నిధిమీనా, చిత్రంలో ఇతర అధికారులు

బతికే ఉన్నా.. పేరు తొలగించారు

మా ఆయన కాలం చేశారు. నేను బతికే ఉన్నా రేషన్ కార్డులో నా పేరు తొలగించారు. దీంతో చౌక బియ్యం అందడం లేదు. అధికారుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నా. జిల్లా అధికారులు స్పందించి వెంటనే రేషన్ కార్డు మంజూరు చేయాలి. **- తిరుపాలమ్మ, కొత్తనల్లూరు**

చేతి పంపునే ఆక్రమించేశారు..

మా గ్రామంలో ఏళ్లుగా ఉన్న చేతి పంపు బోరును కొందరు స్థానికులు ఆక్రమించుకున్నారు. మండల అధికారులు వారికి వత్తాసు పలుకుతున్నారు. రెండు దఫాలుగా అర్జీలు ఇచ్చినా పరిష్కరించడంలో పంచాయతీ సిబ్బంది విఫలమయ్యారు. ఉన్నతాధికారులు స్పందించాలి. **- పెంచలయ్య, నడింపల్లె, ఒంటిమిట్ట మండలం**

బాధితుల సమస్యలు వింటున్న ఎస్పీ నచికేత్ విశ్వనాథ్

ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: బాధిత ఫిర్యాదుల పరిష్కారంపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ విశ్వనాథ్ అన్నారు. కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఎస్పీ ఆధ్వర్యంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి బాధితులు వచ్చి వారి ఫిర్యాదులను ఎస్పీ దృష్టికి తెచ్చారు. ఎస్పీ పోలీసులతో మాట్లాడి కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. పోలీసు శాఖ పరిధిలో ఉండే కేసులను మాత్రమే పరిష్కరించాలని తెలిపారు. బాధితులు వారి సమస్యలను స్వేచ్ఛగా తమ దృష్టికి తీసుకుని రావాలని కోరారు. కార్యక్రమంలో ఏఎస్పీ ప్రకాష్‌బాబు, ఎస్‌బీ డీఎస్పీ సుధాకర్ తదితరులు ఉన్నారు.

బడ్జెట్‌లో రాయలసీమకు ప్రాధాన్యం

చక్రాయపేట(వేంపల్లె), న్యూస్‌టుడే: రాయలసీమ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం రూ.30 వేల కోట్లు కేటాయించడం హర్షణీయమని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు ప్రసాదరావు అన్నారు. వేంపల్లెలో సోమవారం ఆయన మాట్లాడుతూ పోలవరం, అమరావతి నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం ప్రశంసనీయమన్నారు. బ్రాహ్మణ కార్పొరేషన్ రాయితీ రుణాలకు రూ.23 కోట్లు కేటాయించారని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ మెరుగుకు ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని కొనియాడారు.

జేఈఈ మెయిన్స్‌లో బీరం విద్యార్థుల సత్తా

ఖాజీపేట, న్యూస్‌టుడే: ఖాజీపేట మండల పరిధిలోని బీరం శ్రీధర్ రెడ్డి జూనియర్ కళాశాల విద్యార్థులు జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో సత్తా చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న 17 మంది విద్యార్థులు 99.83 శాతం నుంచి 96 శాతం వరకు ఫలితాలు సాధించారు. వరుణ్ 99.83 శాతం, ఫైజాన్ 99.61, కార్తిక్ 99.52, కృష్ణ చైతన్య 99.28, భరత్ సాయి 98.79 తదితరులు అత్యుత్తమ శాతాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల అధినేత బీరం సుబ్బారెడ్డి, డైరెక్టర్లు సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతి, శ్రీకాంత్ విద్యార్థులను అభినందించారు.

విజేతలతో బీరం విద్యా సంస్థల అధినేత బి.సుబ్బారెడ్డి

నిత్యపూజ కోన, పొలతల హుండీల ఆదాయం లెక్కింపు

సిద్దవటం, పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రమైన సిద్దవటం మండలంలోని నిత్యపూజస్వామి కోవెలలో సోమవారం హుండీ ఆదాయాన్ని పోలీసు బందోబస్తు మధ్య లెక్కించారు. ఈ కోవెలలో ఈనెల 14, 15వ తేదీల్లో శివరాత్రి ఉత్సవాలు జరగగా గత ఏడాది కంటే ఎక్కువగా భక్తులు తరలివచ్చారు. హుండీలో భక్తులు కానుకలను సోమవారం లెక్కించగా సుమారు రూ.14.96 లక్షలు వచ్చినట్లు ఆలయ ఇన్‌ఛార్జి ఈవో శ్రీధర్ తెలిపారు. పొలతల క్షేత్రంలోని తాత్కాలిక హుండీల్లోని ఆదాయం లెక్కించగా రూ.12,17,934లు నగదు, ఒక గ్రాము బంగారం, 724 గ్రాముల వెండి వచ్చినట్లు ఆలయ ఈవో ఎం.కృష్ణానాయక్, ఆలయ కమిటీ ఛైర్మన్ రాజారెడ్డిలు తెలిపారు. సీఎఫ్‌వో విశ్వనాథరెడ్డి, కడప ఏసీ కార్యాలయం సూపరింటెండెంట్ రమణమ్మ, పోలీసు, ఆలయ సిబ్బంది, భక్తుల సమక్షంలో లెక్కింపు నిర్వహించినట్లు వారు తెలిపారు.

ఏఐటీయూసీ మహాసభల జయప్రదానికి వినతి

చక్రాయపేట (వేంపల్లె), న్యూస్‌టుడే: కడపలో ఈ నెల 22, 23వ తేదీల్లో నిర్వహించే ఏఐటీయూసీ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రటరీ బాదుల్లా పిలుపునిచ్చారు. కార్యక్రమానికి సంబంధించిన గోడప్రతులను వేంపల్లెలో సోమవారం ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఆరోపించారు. ఏఐటీయూసీ పులివెందుల ఏరియా కార్యదర్శులు రామాంజనేయులు, బ్రహ్మం పాల్గొన్నారు.

గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకుడు బాదుల్లా, కార్మికులు

EENADU Classifieds
BUSINESS SERVICES
BUSINESS OFFER
బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కం. ©7382114647.
JOBS
అగ్రికల్చర్ షోరూం నందు పనిచేయుటకు సేల్స్ కో-ఆర్డినేటర్, సర్వీస్ కో-ఆర్డినేటర్, డ్రైవర్ కావలెను. info@cmfeai.com
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన
రూ॥ 330/- మాత్రమే
Contact:
KDP: 9989997626
8008514248
PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఏట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్‌లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పండుగ వేళ.. దుమ్ముతో పాట్లు

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పొలతల క్షేత్రంలో మల్లేశ్వరస్వామి దర్శనానికి వెళ్లిన భక్తులు రోడ్డుపై దుమ్ము రేగడంతో రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. ఆలయానికి వెళ్లేందుకు తిరిగి వచ్చేందుకు ఒకటే మార్గం కావటంతో ఎదురెదురుగా వచ్చిన వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి. ప్రధానంగా ద్విచక్ర వాహనాల్లో వచ్చిన భక్తులకు దుమ్మంతా కమ్ముకుని అవస్థలు పడ్డారు. ఏటా వేడుకలు జరుగుతాయని తెలిసిన అదికారులు తీరు మాత్రం మారక భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. **- ఈనాడు, కడప**

అప్పుల బాధతో మహిళ ఆత్మహత్య

లక్ష్మీశాంతి (పాత చిత్రం)

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: అప్పుల బాధతో ప్రొద్దుటూరుకు చెందిన చేనేత కార్మికురాలు లక్ష్మీశాంతి (35) ఆత్మహత్య చేసుకున్నారు. పట్టణంలోని హనుమాన్ నగర్‌కు చెందిన లక్ష్మీశాంతి, శ్రీనివాసులు దంపతులు మగ్గం నేస్తూ జీవనం సాగించేవారు. ఇటీవల కరెంట్ మగ్గం ఏర్పాటు చేసుకున్నారు. ఈ క్రమంలో పలువురి వద్ద అప్పులు చేశారు. అవి తీర్చకపోవడంతో రుణదాతల నుంచి ఒత్తిడి పెరిగింది. దీంతో మనస్తాపం చెంది లక్ష్మీశాంతి ఆదివారం యాసిడ్ తాగారు. కుటుంబ సభ్యులు ప్రొద్దుటూరులోని ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచనల మేరకు కడప, అక్కడి నుంచి తిరుపతి రుయాకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

యువకుల మృతిపై వీడని మిస్టరీ..!

మైదుకూరు, బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే : బ్రహ్మంగారిమఠం మండలంలో దళిత యువకులు కోడూరు సతీష్, పి.ఓబులేశుల మృతి చర్చనీయాంశంగా మారింది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆదివారం బ్రహ్మంగారిమఠం చేరుకుని మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి అనుమానాలను వ్యక్తం చేశారు. ఎస్పీని కలిసి సిట్ విచారణను కోరుతామని స్పష్టం చేశారు. పోలీసులు తమ దర్యాప్తును అన్నికోణాల్లో ఆరా తీయాల్సిన అవసరం ఉంది. ముడుమాలలో బంధువుల శుభకార్యానికి వచ్చిన గుండాపురం యువకుడు పి.ఓబులేశు, అదే గ్రామానికి చెందిన సతీష్ స్నేహితులు. వీరు తెలుగుగంగ కాలువలో విగతజీవులుగా కనిపించారు. ఈ నెల 5న ఓబులేశు మృతదేహం ముడుమాల సమీపంలో, మరుసటిరోజు సతీష్ మృతదేహం చిన్నాయపల్లె సమీపంలో గుర్తించారు. కాలువలో మోకాటిలోతు నీరు ఉండటంతో నీటిలో మునిగి మృతి చెందే అవకాశం లేదని, హత్య చేసి నీటిలో పడేశారని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆరోపిస్తున్నారు. అయితే మృతుల శరీరంపై ఎటువంటి గాయాలు లేనట్లు శవపరీక్ష ప్రాథమిక నివేదికలో వెల్లడైనట్లు పోలీసులు చెబుతున్నారు. శవపరీక్షలో భాగంగా మృతుల అవయవాలను పరీక్ష కోసం పంపారు. నివేదిక అందితే అందుకనుగుణంగా తదుపరి కేసు దర్యాప్తు చేయాలనే ఆలోచనలో పోలీసులు ఉన్నారు. బ్రహ్మంగారిమఠం మండలంలోని యువతితో ఉన్న ప్రేమ వ్యవహారాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు లేవనెత్తడంతో ఆ దిశగా పోలీసులు విచారించినట్లు తెలుస్తోంది. ఈ విషయమై బి.మఠం ఎస్సై శివప్రసాద్ మాట్లాడుతూ శవపరీక్ష తుది నివేదిక ఆధారంగా కేసు దర్యాప్తు చేస్తామని వెల్లడించారు.

శివరాత్రి వేళ చెలరేగిన చోరులు

● నాలుగిళ్లలో దొంగతనం

చెన్నూరు, న్యూస్‌టుడే: నాలుగు ఇళ్లల్లో తాళాలు పగలగొట్టి చోరీకి పాల్పడి.. సుమారు 27 తులాల బంగారం, రూ.2.6లక్షల నగదు ఎత్తుకెళ్లిన ఘటన చెన్నూరు మండల పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల వివరాల మేరకు.. చెన్నూరులోని కడప-కర్నూలు జాతీయ రహదారి పక్కన కొత్తరోడ్డులో బెస్త కాలనీకు చెందిన గుగ్గిర సునీత, గుగ్గిర లక్ష్మీదేవి, కావ్య కుటుంబీకులు మహాశివరాత్రి సందర్భంగా ఆదివారం భైరవకోన క్షేత్రానికి వెళ్లారు. రాత్రి అక్కడే బస చేశారు. ఈ క్రమంలో కొందరు గుర్తు తెలియని దుండగులు ముగ్గురి నివాసాల్లో చోరీకి పాల్పడ్డారు. బీరువా, అల్మారాలను పగలకొట్టి అందులోని బంగారం, నగదును ఎత్తుకెళ్లారు. సోమవారం ఇంటికి వచ్చిన బాధితులు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుడ్డాయపల్లె గ్రామంలోని రాములమ్మ ఇంటిలోనూ దొంగతనం జరిగింది. సీఐ కృష్ణారెడ్డి ఘటనా స్థలాలను పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ బృందంతో ఆధారాలను సేకరించారు. అయిదుగురు వ్యక్తులు మాస్కులు ధరించి చోరీ చేసినట్లు గుర్తించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

YOGI VEMANA UNIVERSITY
KADAPA - 516 005, Andhra Pradesh, India.
NIT. No. 18/YVU/REG./KDP/ED/2025-26 Dated: 10.02.2026
టెండర్ ప్రకటన
యోగి వేమన విశ్వవిద్యాలయం, కడప వారు క్యాంటీన్ నిర్వహణ కొరకు తొలుత ఒక సంవత్సర కాలానికి ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫాం ద్వారా ఆన్‌లైన్ టెండర్స్ కోరబడుచున్నది. టెండర్ల స్వీకరణకు చివరి తేదీ : 04.03.2026 టెండరుదారులు ఇతర వివరములకు ఇ-మార్కెట్ ప్లేస్ అనగా www.apeprocurement.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
Sd/- REGISTRAR

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
క్రీడలు మరియు యువజనుల శాఖ
డాక్టర్ వై.యస్.ఆర్. రాష్ట్ర క్రీడా పాఠశాల, కడప.
టెండర్ నోటీసు
ఆర్.సి.నెం: వై.యస్.ఆర్.యస్.యస్./కడప/కొనుగోలు/2025-26 తేది : 02.2026
2025-26 & 2026-27 సంవత్సరమునకు డాక్టర్ వై.యస్.ఆర్. రాష్ట్ర క్రీడా పాఠశాల, కడప యందు క్రీడాకారులకు రూ.9.50 లక్షల విలువ గల వినియోగ క్రీడా సామగ్రి సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు కోరడమైనది. ఆసక్తి గల బిడ్డర్లు టెండర్ ఫారం రుసుము రూ.1,000/- (అక్షరాల వెయ్యి రూపాయలు) ఏదేని నేషనలైజ్డ్ బ్యాంకు నుండి డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో స్పెషల్ ఆఫీసర్ పేరిట చెల్లించి టెండర్ డాక్యుమెంట్లు తేది 17.02.2026 నుండి 24.02.2026 మధ్యాహ్నం 01.00 వరకు కార్యాలయ పని వేళలో పొందవలెను. టెండర్ రద్దు చేయుటకు, తేదీ పొడిగించుటకు సర్వ అధికారము జాయింట్ కలెక్టరు /ఛైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, కడప వారికి గలదు.

1.	టెండరు ఫారం విక్రయించుటకు ఆఖరి తేదీ & సమయం	Date: 24.02.2026	Time: 01:00 PM
2.	టెండరు ఫారం బాక్సులో సమర్పించుటకు ఆఖరి తేదీ & సమయం (టెండరు ఫారం సమర్పించు చిరునామా: డా.వై.యస్.ఆర్. రాష్ట్ర క్రీడా పాఠశాల, పుట్లంపల్లె, కడప)	Date: 24.02.2026	Time: 03:00 PM
3.	టెండర్లు తెరుచు తేదీ, సమయం & వేదిక	Date: 24.02.2026	Time: 05:00 PM జాయింట్ కలెక్టర్, కడప వారి కార్యాలయం

సం/- జాయింట్ కలెక్టర్ & అధ్యక్షులు, జిల్లా కొనుగోలు కమిటీ, కడప

ఇంటికెళ్దాం లే.. నాన్నా!

● కుమార్తె వద్దకు వెళ్తూ.. తండ్రి దుర్మరణం

లక్షుమయ్య మృతదేహం వద్ద రోదిస్తున్న కుమార్తె

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆ దంపతులిద్దరూ కుమార్తెను చూసేందుకు సంతోషంగా ద్విచక్ర వాహనంలో బయల్దేరి వెళ్లారు. కొద్దిసేపట్లో కుమార్తె ఇంటికి చేరుకుంటారనేలోపు ఒకరిని మృత్యువు రోడ్డు ప్రమాద రూపంలో వచ్చి కబలించింది. కడప అశోక్‌నగర్‌కు చెందిన నక్కల లక్షుమయ్య (50) బేల్దారి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుడ్డాయపల్లెలోని తన కుమార్తెను చూసేందుకు భార్యతో కలిసి ద్విచక్రవాహనంలో సోమవారం బయలుదేరారు. బుడ్డాయపల్లె క్రాస్ రోడ్డు వద్దకు రాగానే ఎదురుగా రాజంపేట వైపు నుంచి కడపకు వస్తున్న మరో ద్విచక్ర వాహనం వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో లక్షుమయ్య ఎగిరి కింద పడడంతో తలకు బలమైన గాయమై అక్కడికక్కడే మృతి చెందారు. ఆయన భార్య స్వల్పగాయాలతో బయట పడ్డారు. కళ్లెదుటే భర్త మృతి చెందడంతో భార్య కన్నీరు మున్నీరుగా విలపించారు. విషయం తెలుసుకున్న కుమార్తె పరుగు పరుగున నిర్జీవంగా పడి ఉన్న తండ్రి మృతదేహాన్ని చూసి లే నాన్నా ఇంటికెళ్దాం అంటూ గుండెలవిసేలా రోదించడం కంటతడి పెట్టించింది.

పొలతలలో గుర్తు తెలియని భక్తుడి మృతి

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: పొలతల క్షేత్రంలో ఉత్సవాలకు వచ్చిన గుర్తు తెలియని భక్తుడు సోమవారం మృతి చెందినట్లు ఎస్సై తులసీ నాగప్రసాద్ తెలిపారు. మృతునికి 60 సంవత్సరాల వయస్సు ఉంటుందని.. తెల్లని చొక్కా, గళ్ల లుంగీ ధరించారని వివరించారు. ఘటనా స్థలంలో ఎటువంటి ఆధారాలు లభించలేదని పేర్కొన్నారు. గుర్తు పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

చికిత్స పొందుతూ ఒకరు..

ఎర్రగుంట్ల: కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సీకేదిన్నె మండలం అజాద్ నగర్‌కు చెందిన సత్యనారాయణ(43) మృతి చెందినట్లు సోమవారం పోలీసులు తెలిపారు. ఎర్రగుంట్ల పట్టణ శివారులోని ఐసీఎల్ పరిశ్రమ క్వారీ వద్ద ఆదివారం రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో హేమంత్‌కుమార్ (25) అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సత్యనారాయణను ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం మృతి చెందినట్లు పోలీసులు వివరించారు.

అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు ప్రారంభం

కడప క్రీడలు, న్యూస్‌టుడే: ఏసీఏ సౌత్‌జోన్ అండర్-12 అంతర్ జిల్లాల వన్డే క్రికెట్ టోర్నమెంట్ సోమవారం ప్రారంభమైంది. వైఎస్సార్‌ఆర్-ఏసీఏ స్టేడియం, కేఎస్‌ఆర్‌ఎం మైదానంలో పోటీలు జరిగాయి. తొలి రోజు క్రికెట్ పోటీల వివరాలు ఇవి.

నెల్లూరు జట్టు ఘన విజయం

నాలుగు వికెట్లు తీసుకున్న నెల్లూరు బౌలర్ అశ్విన్ రానా

వైఎస్సార్‌ఆర్-ఏసీఏ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో నెల్లూరు జట్టు 126 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన నెల్లూరు జట్టు నిర్ణీత 35 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 224 పరుగులు చేసింది. జట్టులో మౌనిష్ 59, భరద్వాజ్ అజేయంగా 52, జాన్సన్ 47 పరుగులు చేశారు. అనంతపురం బౌలర్ అఖిల్ గౌడ్‌కు రెండు వికెట్లు పడ్డాయి. 225 పరుగుల భారీ లక్ష్యంతో బ్యాటింగ్ ఆరంభించిన అనంతపురం జట్టు 20.4 ఓవర్లలో కేవలం 98 పరుగులు మాత్రమే చేసి ఆలౌట్ అయ్యింది. జట్టులో గోవర్ధన్ 30 పరుగులు చేశారు. నెల్లూరు బౌలర్లు అశ్విన్ రానా 4, గురు 3 వికెట్లు తీసుకున్నారు.

హోరాహోరీ పోరులో కర్నూలు జట్టుదే గెలుపు

సెంచరీ చేసిన చిత్తూరు బ్యాట్స్‌మెన్ ధనుష్

మూడు వికెట్లు తీసుకున్న కర్నూలు బౌలర్ యశ్వంత్ సూర్యతేజ

కేఎస్‌ఆర్‌ఎం క్రికెట్ మైదానంలో కర్నూలు-చిత్తూరు జట్లు పోటీ పడ్డాయి. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన కర్నూలు జట్టు నిర్ణీత 35 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 220 పరుగులు చేసింది. జట్టులో గౌతమ్ రెడ్డి 68, రిత్విక్‌రెడ్డి 51 పరుగులు చేశారు. చిత్తూరు బౌలర్లలో పునీత్‌సాయిరెడ్డి, చరిత్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. అనంతరం చిత్తూరు జట్టు నిర్ణీత 35 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 218 పరుగులు చేసింది. జట్టులో ధనుష్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి 100 పరుగులు (83-బంతులు, 19-ఫోర్లు) చేసినప్పటికీ జట్టును విజయాన్ని అందించలేకపోయాడు. మరో బ్యాట్స్‌మెన్ గురుసాయి 45 పరుగులు చేసి రాణించాడు. కర్నూలు బౌలర్ యశ్వంత్ సూర్యతేజకు 3 వికెట్లు దక్కాయి. హోరాహోరీగా జరిగిన ఈ మ్యాచ్‌లో కర్నూలు జట్టు 2 పరుగుల తేడాతో గెలుపొందింది.

(c) eenadu

రాజంపేట

•రాజంపేట • బద్వేలు

మూడోసారి ఓవరాల్ ఛాంపియన్‌షిప్

ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌తో కడప జట్టు క్రీడాకారులు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: తైక్వాండోలో మూడోసారి ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌కు జిల్లా ఎంపికైందని అసోసియేషన్ కార్యదర్శి నాయబ్ రసూల్ తెలిపారు. నంద్యాల జిల్లాలో ఈ నెల 14, 15న రాయలసీమ స్థాయిలో తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కడప క్రీడాకారుల జట్టు అత్యధిక పాయింట్లు సాధించిందన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరెన్నో విజయాలు సాధించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు.

పీహెచ్‌సీకి పరికరాల వితరణ

కలసపాడు, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా అమరావతి విజయవాడ, అవేర్ గ్రూప్ సహకారంతో రూ.2 లక్షల విలువైన పరికరాలను సోమవారం అందించారని వైద్యాధికారులు సాయితేజ, శైలజ తెలిపారు. ఆటోక్లేవ్, ఈసీజీ మిషన్, ఇన్వర్టర్, రోగుల కోసం మంచం, బెడ్, పేషెంట్లను పరీక్షించే టేబుల్ అందించారన్నారు. సామాజిక ఆరోగ్య అధికారి వెంకటసుబ్బమ్మ, సీనియర్ అసిస్టెంట్ బాలాజీ, హెల్త్ అసిస్టెంట్ రామతీర్థం, స్టాఫ్‌నర్సు మల్లీశ్వరీ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పీహెచ్‌సీకి అందించిన పరికరాలు

భూ సమస్యల పరిష్కారానికి కృషి

వీరబల్లి, న్యూస్‌టుడే: ప్రజాసమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం రెవెన్యూ క్లినిక్ విధానం తీసుకొచ్చిందని రాజంపేట సబ్ కలెక్టరు హెచ్.ఎస్. భావన పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ సమావేశంలో మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండేందుకు వ్యయ ప్రయాసలు తగ్గించేందుకు మండల కేంద్రంలో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సదస్సులో వచ్చిన వినతుల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో 37 వినతులు అందాయని వినతుల్లో తదితర శాఖలకు సంబంధించినవని ఉండటంతో ఆయా శాఖలకు పంపుతామని తెలిపారు. పోలీసులైన్లో, ప్రాథమిక పాఠశాల ఆవరణ ఎదురుగా ఉన్న కాలువలను పూర్తిచేసి మురుగునీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు తెలియజేశారు. తెదేపా మండల అధ్యక్షుడు భానుగోపాల్‌రాజు, ఎస్సై సుస్మిత, అధికారులు పాల్గొన్నారు.

50 శాతం రాయితీపై ఫ్రూట్ కవర్లు

బద్వేలు, న్యూస్‌టుడే: మామిడిలో అధిక దిగుబడితో పాటు నాణ్యత వచ్చేందుకు ఫ్రూట్ కవర్లు ఉద్యాన శాఖ యాభైశాతం రాయితీపై ఇస్తోందని బద్వేలు ఉద్యాన శాఖ అధికారి భరత్‌రెడ్డి తెలిపారు. బద్వేలు మండలంలోని రాజుపాళెం, అట్లూరులోని మామిడి తోటల్లోని పూతను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మామిడిలో మూడు దశల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాక పిందె ఏర్పడే సమయంలో నీటితడులు, ఎరువులు వేయాలన్నారు. రాజుపాళెం అబ్బూసహెబ్‌పేట, ఎర్రబల్లె, తంబళ్లగొంది గ్రామాల్లో పర్యటించి ఫ్రూట్ కవర్లపై రైతులకు అవగాహన కల్పించినట్లు వివరించారు.

సమస్యల వలయం.. సిద్దవటం

- బస్ షెల్టర్‌లేక ప్రయాణికుల ఇక్కట్లు
- శిథిలావస్థలో ఆసుపత్రి, ఖజానా, పంచాయతీ భవనాలు

-న్యూస్‌టుడే, సిద్దవటం

దీర్ఘకాలిక సమస్యలు పట్టి పీడిస్తుండడంతో సిద్దవటం మండలం అభివృద్ధికి దూరమైంది. ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఆనాడు జిల్లా కేంద్రంగా విరాజిల్లిన ఈ ప్రాంతం క్రమంగా డివిజన్‌గా ఏర్పాటు, తాలుకా నిలయం నుంచి చివరకు మండల కేంద్రంగా దిగజారింది. ఇక్కడ ప్రధానంగా రహదారి విస్తరణ సమస్య వేధిస్తోంది. తొంభై శాతం పరిహారం చెల్లింపులు జరిగినా ఇంకా విస్తరణకు అడుగులు పడలేదు. దీంతో రహదారి ఇరుకుమయంగా ఉండడంతో వాహనచోదకులు, ప్రజలు ఏళ్లతరబడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

● ఎగువపేటలో బస్టాప్ వద్ద దుకాణాలు అక్రమంగా వెలిశాయి. ఆటోలు ఎక్కడికక్కడ ఆగుతున్నాయి. ప్రయాణికులు వేచి ఉండేందుకు కూడా సరైన స్థలం లేక తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ఇక్కడ బస్ షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు ఎండకు ఎండుతూ, వర్షానికి తడుస్తూ అవస్థలు పడుతున్నారు. ● పాత ఆసుపత్రి భవనం, జడ్పీ ఉన్నత పాఠశాల పక్కన ఉన్న మరో ప్రభుత్వ భవనం, గ్రామ పంచాయతీ కార్యాలయం, ఉప ఖజానా కార్యాలయ భవనం శిథిలావస్థలో ఉన్నాయి. వీటికి మరమ్మతులు చేసి వినియోగంలోకి తేకపోవడంతో కొన్ని ఏళ్ల తరబడిగా నిరుపయోగంగా ఉన్నాయి.

● సొంత భవనాలు లేక ఎక్సైజ్, ప్రొహిబిషన్ శాఖ, వ్యవసాయ మార్కెట్ కమిటీ, వ్యవసాయ ప్రాథమిక సహకార పరపతి సంఘం, గృహ నిర్మాణ శాఖ ఏఈ, ఉప ఖజానా కార్యాలయాలు అద్దె భవనాల్లో ఉన్నాయి. ఏటా రూ.లక్షల్లో అధికారులు అద్దెలు చెల్లిస్తున్నారు. ● రూ.58 లక్షలతో నిర్మించిన పర్యాటక అతిథి గృహం ఏళ్ల తరబడి ప్రారంభానికి నోచుకోలేదు. ● జడ్పీ ఉన్నత పాఠశాల ఎదురుగా ఉండే కోట ఆవరణలో కొందరు వ్యాపారులు కోళ్ల అవశేషాలను తెచ్చి పడేస్తుండడంతో దుర్వాసనతో పాదచారులు, వాహన చోదకులు తల్లడిల్లిపోతున్నారు.

విస్తరణకు నోచుకోక ఇరుకుగా సిద్దవటంలోని ఎగువపేట ప్రధాన రహదారి

విస్తరణకు అడ్డంకిగా విద్యుత్తు స్తంభాలు

సిద్దవటంలో ప్రధాన రహదారి విస్తరణ పనుల నిమిత్తం కొందరికి పరిహారం నిధులు మంజూరు కాలేదు. రోడ్డు పక్కనే విద్యుత్తు స్తంభాలు, రోడ్డు కింద పంచాయతీ తాగునీటి పైపులైన్లు ఉన్నందున సమస్యలు నెలకొన్నాయి. ఆర్‌అండ్ బీ రహదారి స్థలాలపై అక్రమంగా దుకాణాలు ఏర్పడ్డాయి. నిధులు మంజూరైతే బస్ షెల్టర్ నిర్మిస్తాం.

-రామాంజనేయులు, సిద్దవటం ఆర్‌అండ్‌బీ ఏఈఈ

రాములోరి బ్రహ్మోత్సవాల పనులకు శ్రీకారం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండరామాలయంలో ఈసారి శ్రీరామనవమి వార్షిక బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించడానికి సోమవారం పనులను మొదలు పెట్టారు. ఈ ఏడాది మార్చి 26 నుంచి ఏప్రిల్ 5 వరకు ఉత్సవాల నిర్వహణ తితిదే ఉన్నతాధికారులు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు. ఏప్రిల్ 1న సాయంత్రం 6.30-8.30 గంటల వరకు సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా చేపట్టాలని నిర్ణయించారు. రాములోరి పెళ్లిని కనులారా వీక్షించడానికి భక్తులు వేలాది మంది తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో రామయ్య వివాహ వేడుకలు హాజరయ్యే సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించేలా ఉన్నత స్థాయి నుంచి ఆదేశాలందాయి. ఈ నేపథ్యంలో ఎగుడు దిగుడుగా ఉన్న స్థలాన్ని యంత్రాలతో చదును చేస్తున్నారు. గడ్డి, కలుపు మొక్కలను తొలగిస్తున్నారు. ఈ పనులు చేపట్టడానికి రూ.16 లక్షలు కేటాయించినట్లు సివిల్ విభాగం ఏఈ కె.అమరనాథ్‌రెడ్డి తెలిపారు.

కల్యాణ వేదికలో నేలను చదును చేస్తున్న యంత్రాలు

నవ ధాన్య సాగు విధానంలో అప్రమత్తత అవసరం

తిమ్మసముద్రంలోని బయోరిసోర్సు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీపీఎం వెంకటమోహన్

సుండుపల్లి, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంలో బయోరిసోర్సు కేంద్రాల పాత్ర కీలకమని అన్నమయ్య జిల్లా ప్రకృతి సేద్య డీపీఎం వెంకటమోహన్ పేర్కొన్నారు. తిమ్మసముద్రంలోని బయోరిసోర్సు కేంద్రాన్ని సోమవారం తనిఖీ చేశారు. కేంద్రంలో కొనసాగుతున్న కార్యకలాపాలు, సీడ్ కిట్ల సన్నద్ధత, పీఎండీఎస్ కిట్ల అమలు విధానం, సహజ వ్యవసాయానికి అవసరమైన కషాయాలు, ద్రావణాల తయారీపై సమీక్షించారు. రైతులకు నాణ్యమైన సీడ్ కిట్లు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రతి కిట్‌లో విత్తనాల సంపూర్ణంగా ఉండేలా చూడాలన్నారు. పీఎండీఎస్ కిట్లను నవధాన్య సాగు విధానంలో ప్రతి రైతు తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. పంటల ఆరోగ్యం, నేల సారవంతం పెంపు అధిక దిగుబడుల సాధనకు ఈ విధానం ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. వనరుల కేంద్రంలో ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చూడాలని, రైతులు తమ పొలాల్లో వినియోగించి ప్రకృతి వ్యవసాయ విస్తరణకు తోడ్పడాలన్నారు. సంబంధిత రికార్డులు పరిశీలించి స్టాక్ రిజిష్టర్లను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.

కమనీయం.. త్రేతేశ్వరస్వామి కల్యాణం

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: శ్రీ కామాక్షి సమేత శ్రీ త్రేతేశ్వరస్వామి కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. హత్యరాల త్రేతేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా సోమవారం ఉదయం స్వామివార్లకు కల్యాణం అత్యంత రమణీయంగా నిర్వహించారు. స్వామి వారికి పట్టు వస్త్రాలను తెదేపా రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు అర్చకులకు అందించారు. ఈవో సురేష్‌రెడ్డి, వైస్రాయ్ ఫూల నాగమణి పాల్గొన్నారు. దాదాపు 60 వేల మంది వరకు వచ్చారని ఈవో తెలిపారు.

● సుండుపల్లి: రాయవరం సంగమేశ్వర స్వామి, సుండుపల్లి విరూపాక్ష స్వామి, చింతయ్యగారిపల్లిలోని ప్రసన్న సిద్దేశ్వర స్వామి, రాగిమానుదిన్నెలోని పార్వతీసమేత శంకరానందస్వామి, ఆలయాల వద్ద గ్రామోత్సవాలు నిర్వహించారు.

● పోతురాజు స్వామికి ఈతాకు మొక్కులు: బద్వేలు గ్రామీణ: బద్వేలు మల్లెంకొండ క్షేత్రానికి వెళ్లేదారిలో కొండపై వెలసిన పోతురాజు స్వామి ఆలయంపై భక్తులు అడవిలో ఉన్న ఈతాకు తీసుకుని వెళ్లి గుడిపై వేసి మొక్కులు తీర్చుకున్నారు.

● శ్మశానాలంకారంలో శివయ్య దర్శనం: బద్వేలు: బద్వేలు ఓంకారేశ్వర ఆలయంలో ఆది, సోమవారం విన్నూతన శ్మశానంలో శివుడు, కాలభైరవుడు, అస్థి పంజరాలు, చెట్ల ఊడలు చిన్న నల్లు విన్నూతన అర్చకులు అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు.

బద్వేలు ఓంకారేశ్వర ఆలయంలో ప్రత్యేకాలంకారం

● కూటాలమ్మకు గంప బోనాలు: సుండుపల్లి: మండలంలోని పెద్ద బలిజపల్లి, మల్లక్కగారిపల్లి సమీపంలో వెలసిన సిద్దేశ్వరస్వామి, కూటాలమ్మ ఆలయాల్లో స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు పూజలు చేసి పట్టువస్త్రాలతో అలంకరించారు.

● తిమ్మసముద్రం(సుండుపల్లి): చింతయ్యగారిపల్లిలో ప్రసన్న సిద్దేశ్వరాలయ పుష్కరిణిలో సోమవారం సాయంత్రం స్వామివారి తెప్పోత్సవం వేడుకగా నిర్వహించారు. త్రిశూల స్నానం శాస్త్రోక్తంగా నిర్వహించారు.

● సిద్దవటం: మూలపల్లెలో సోమవారం అయ్యవారిస్వామి తిరునాల వైభవంగా నిర్వహించారు. నిత్యపూజ స్వామి కోవెలకు అనుసంధానంగా ఉన్న అయ్యవారిస్వామి గుడి వద్ద శివరాత్రి మరుసటి రోజు తిరునాల నిర్వహించడం ఆనవాయితీ.

● కలసపాడు: సగిలేరు ఒడ్డున ఉన్న ప్రాచీన ఉమామహేశ్వరస్వామి ఆలయంలో సోమవారం లింగోద్భవ కాలంలో పూజలు నిర్వహించారు.

ఉప్పరపల్లెలోని వీడిదింటి నుంచి ఆలయం వద్దకు తెచ్చిన ఆయుధ సామగ్రి

హత్యరాల త్రేతేశ్వరస్వామి వారికి పట్టు వస్త్రాలను తీసుకువస్తున్న తెదేపా రాజంపేట ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు, కుటుంబ సభ్యులు

ప్రజలచెంతకు వన్యప్రాణులు.. సంరక్షణకు రండి ముందుకు

- ప్రమాదాల బారిన పడుతున్న జింకలు, దుప్పులు
- దాహార్తి తీర్చేందుకు ముందస్తుగా తొట్ల ఏర్పాటు

-న్యూస్‌టుడే, పోరుమామిళ్ల

శివరాత్రితో శివశివ అంటూ చలి వెళ్తుంది.. వెన్నంటే వేసవి తరుముకు వస్తోంది. తాగునీటికి ప్రజల పరిస్థితే ఎలా ఉంటుందోనని ఒకవైపు ఆందోళన వ్యక్తమవుతోంది. అటవీ ప్రాంతంలో ఉండే నీటి చెలమలు, ముడుగుల్లో భూగర్భజలాలు అడుగంటి పోతున్నాయి. వన్యప్రాణులకు తాగేందుకు నీటి వసతి లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. రహదారులు దాటే సమయంలో ప్రమాదాలకు గురవుతున్నాయి. వేసవి తీవ్రత ప్రారంభంతో వన్యప్రాణులు గ్రామాల వైపు వస్తున్నాయి. పోరుమామిళ్ల, బద్వేలు, సిద్దవటం అటవీ పరిధి సుమారు 1,45,000 హెక్టార్ల మేర విస్తరించి ఉంది. బద్వేలు, సిద్దవటం అడవుల్లో పులులున్నాయి. పోరుమామిళ్ల ప్రాంతంలోని శ్రీశైలం అడవుల నుంచి పులుల వస్తున్నాయని అటవీ అధికారులు గుర్తించారు. ఏటా వేసవిలో తాగునీటి సమస్య వస్తోంది. దుప్పులు, జింకలు, దుప్పులు, ఎలుగుబంట్లు నీటి కోసం అటవీ ప్రాంతం సమీపంలోని గ్రామాల వైపు వస్తున్నాయి. గత సంవత్సరంలో కొన్ని జింకలు, దుప్పులు కుక్కల బారినపడి మృతి చెందాయి. అటవీ ప్రాంతంలో నీటి తొట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలి. రాతి తొట్లకు నీటిని నింపేందుకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలి.

నీటిని తాగేందుకు వచ్చిన దుప్పులు

గ్రామసభలు నిర్వహిస్తున్నాం

ఏనుగు, సింహం తప్ప అన్ని జంతువులు పోరుమామిళ్ల అడవుల్లో ఉన్నాయి. వన్యప్రాణుల సంరక్షణ పట్ల స్థానికంగా కలిసి గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. వన్యప్రాణులు వచ్చే ప్రాంతాల్లో నీటి తొట్లు ఏర్పాటు చేశాం. జ్యోతి, రామన్నపల్లి, దూదేమ్మకొనలో 20 సాసర్ నీటి కొలనులు ఉన్నాయి. రాతి తొట్లకు నీటిని నింపేందుకు ట్యాంకర్లను ఏర్పాటు చేశాం. అటవీ సిబ్బంది గ్రామాల్లో పర్యటించి రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. గ్రామాల్లో వన్యప్రాణులను ప్రజలు గుర్తిస్తే అటవీ అధికారులకు సమాచారం ఇవ్వాలి. వన్యప్రాణులపై ఎటువంటి దాడులు చేయవద్దు. -రఘునాథ్‌రెడ్డి, పోరుమామిళ్ల అటవీ అధికారి

సమగ్ర రక్షణతో మామిడిలో అధిక ఫలసాయం

మంటపంపల్లె (ఒంటిమిట్ట), న్యూస్‌టుడే: మామిడిలో తెగుళ్లు, పురుగుల నివారణకు సకాలంలో సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపడితే నాణ్యమైన అధిక ఫలసాయాన్ని పొందవచ్చునని కడప ఉద్యానశాఖ అధికారి ఎం.రెడ్డెయ్య పేర్కొన్నారు. మండలంలోని మంటపంపల్లెలో పూత, పిందె దశలో ఉన్న పంటలను సోమవారం పరిశీలించారు. ఈ సీజన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు వివరించారు. అనంతరం హెచ్‌వో మాట్లాడుతూ కాయలకు సంచులు తొడిగితే రక్షణ కవచంలా పనిచేస్తాయని తెలిపారు. ఫలాల పరిమాణం పెరుగుతుందని, రంగు మెరుగు పడుతుందని వివరించారు. మార్కెట్లో మంచి గిరాకీ లభిస్తుందని చెప్పారు. ఉద్యాన శాఖ ద్వారా హెక్టారుకు రూ.15 వేలు రాయితీ ఇస్తామని తెలిపారు. కావాల్సిన వారు రైతు సేవా కేంద్రాలకు వెళ్లి దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ మార్గదర్శకాలను పరిశీలించి మంజూరు చేస్తామని వివరించారు. ఈ అవకాశాన్ని కర్షకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వీఏఏ దిలీప్‌కుమార్, తెదేపా నాయకుడు గెడ్డం నాగేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు సూచనలిస్తున్న హెచ్‌వో రెడ్డెయ్య

డీఎల్‌పీవో పరిశీలన

సుండుపల్లి: మండల కేంద్రంలో గత వారం రోజులుగా ప్రధాన రహదారికి ఇరుపక్కల ఆక్రమణలు తొలగిస్తున్న తీరుపై రాజంపేట డీఎల్‌పీవో మస్తాన్ సోమవారం పరిశీలించారు. ముందస్తు సమాచారం లేకుండా ఇష్టానుసారం తొలగిస్తున్నారని జిల్లా కలెక్టరుకు అందిన ఫిర్యాదు నేపథ్యంలో ఆయన ఆక్రమణల వలన కలుగుతున్న ఇబ్బందులు గుర్తించారు. తెదేపా నాయకులు మహేష్‌నాయుడు, రమేష్‌నాయుడు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం తొలగింపు చర్యలు చేపట్టామని అధికారులకు వివరించారు.

నేడు జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం

సుండుపల్లి: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మంగళవారం ఒకటి నుంచి 19 ఏళ్లలోపు బాల బాలికలకు నివారణ మాత్రలు తినిపిస్తామని సుండుపల్లి వైద్యాధికారి దిలీప్ తెలిపారు. మధ్యాహ్న భోజన అనంతరం పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, కళాశాలల్లో ఉంటుందని తెలిపారు. కేజీబీవీ పాఠశాలలో జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి, రాష్ట్ర పరిశీలకులు హాజరు కానున్నారని తెలిపారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు భక్తుల మృతి

సిద్దవటం, గోపవరం, న్యూస్‌టుడే: సిద్దవటం మండలంలోని వెంకటాయపల్లె గ్రామానికి చెందిన ఈరిశెట్టి వెంకటసుబ్బయ్య (53) అనే భక్తుడు సోమవారం ఆర్టీసీ బస్సులో మృతి చెందారు. వ్యవసాయ కూలీ పనులు చేసుకునే ఈయన, తన భార్య ఆదిలక్షుమ్మ, స్థానికులతో కలిసి ఆదివారం శివరాత్రి ఉత్సవాల్లో భాగంగా బద్వేలు సమీపంలోని లంకమల్లేశ్వరస్వామి గుడికి వెళ్లి స్వామివారిని దర్శనం చేసుకున్నారు. తిరిగి సోమవారం తెల్లవారుజామున నివాస గృహానికి వచ్చేందుకు గుడి సమీపంలో ఉన్న ఆర్టీసీ బస్సు ఎక్కారు. కొంత సమయానికి ఆయనకు గుండెపోటు వచ్చి మృతి చెందినట్లు స్థానికులు చెప్పారు. బద్వేలు నుంచి ప్రైవేటు అంబులెన్స్ ద్వారా మృతదేహాన్ని వెంకటాయపల్లె గ్రామానికి తీసుకొచ్చారు. ఈయనకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె సంతానం ఉన్నారు.

● మల్లెంకొండలో దర్శనానికి వచ్చిన కలువాయి మండలం మెరమకొండ గ్రామానికి చెందిన అశోక్ (30) ఆదివారం తెల్లవారుజామున కొండపై స్నానం చేసి కొత్త దుస్తులు ధరిస్తుండగా గుండెపోటుతో చనిపోయారు. ఈయనకు ఏడేళ్ల కిందట పెళ్లైంది. భర్త ఆకస్మిక మరణంతో భార్య, కుమారుడు కన్నీటి పర్యంతమయ్యారు. శవాన్ని పంచనామా నిమిత్తం బద్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కొండ రోడ్డు సరిగాలేక మృతదేహాన్ని ఆరు కి.మీ వరకు డోలీలో తీసుకుని వచ్చారు.

వెంకటసుబ్బయ్య అశోక్ (పాతచిత్రాలు)

బడ్జెట్‌లో 12వ పీఆర్సీ ప్రస్తావన లేకపోవడం దారుణం

రాజంపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌లో 12వ పీఆర్సీ ప్రస్తావన లేకపోవడం దారుణమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్వేలి రవికుమార్ తెలిపారు. ఈ మేరకు స్థానిక పురపాలక కార్యాలయం ఎదుట సీఐటీయూ, ఏపీ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. నాయకులు కె.ప్రసాద్, పి.వి.రమణ, ఎం.వి.రమణ, లక్ష్మీదేవి, పెంచలయ్య, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న పుర కార్మిక సంఘ నాయకులు

వర్క్ టు రూల్ అమలు చేయాలని వినతి

అట్లూరు, న్యూస్‌టుడే : రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న వీఆర్వోలకు పనులు ఇష్టానుసారంగా కాకుండా వర్క్ టూ రూల్ అమలు చేయాలి జిల్లా గ్రామ రెవెన్యూ గౌరవాధ్యక్షుడు పీసీ.నాని పేర్కొన్నారు. సోమవారం మండల గ్రామ రెవెన్యూ అధ్యక్షుడు దొరబాబు ఆధ్వక్షతన తహసీల్దారుకు వీఆర్వోల సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం వీఆర్వోలకు కల్పిస్తున్న అవకాశాలను అమలు చేయకుండా మండలాల్లో పనిభారం పెంచుతున్నారని వాపోయారు. వీఆర్వోల సమస్యలను వెంటనే పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.

ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్టలో వేర్వేరు ప్రదేశాల్లో జరిగిన రహదారి ప్రమాదాల్లో ముగ్గురు గాయపడ్డారు. మండలంలోని నర్వకాటిపల్లెకు చెందిన టక్కోలు శివారెడ్డి సోమవారం ఒంటిమిట్ట శివారులో పెట్రోలు దుకాణం వద్దకు ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా రాజంపేట నుంచి కడపకు వస్తున్న స్కార్పియో ఢీకొట్టడంతో గాయపడ్డారు. ప్రమాద స్థలిలో ఉన్న స్థానికులు గుర్తించి ఒంటిమిట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొచ్చారు. ఇక్కడ వైద్యాధికారిణి అరుణజ్యోతి పర్యవేక్షణలో ప్రథమ చికిత్స చేయించి అనంతరం 108 వాహనంలో కడప సర్వజన ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ● రాజంపేట ఆర్టీసీ బస్టాండు సమీపంలో నివాసం ఉంటున్న గణేష్, మణి ఒంటిమిట్ట కోదండ రామాలయం దర్శనం కోసం మోటారు బైకు నుంచి వస్తుండగా స్థానిక ఆంజనేయస్వామి ఆలయం వద్దకు రాగానే కడప-రేణిగుంట జాతీయ రహదారిలోకి కోతి రావడంతో ఉన్నఫళంగా బ్రేక్ వేయడంతో ఎగిరి కిందపడ్డారు. క్షతగ్రాతులను పీహెచ్‌సీకి తరలించారు. ఇక్కడ వైద్యం పొందిన తర్వాత వెళ్లిపోయారు. ఈ రెండు ప్రమాదాలు ఎలా జరిగాయని విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

గాయపడిన శివారెడ్డి

మద్యం మత్తులో యువకుడి హల్‌చల్

పోలీస్ సేషన్‌లో నిందితుడు మహేష్

నందలూరు: కడప-చెన్నై రహదారిలోని వైఎస్‌ఆర్ విగ్రహం సమీపంలోని టీ దుకాణం వద్ద ఇష్టానుసారంగా ఇన్నోవా వాహనాన్ని మహేష్ కుమార్ అనే యువకుడు మద్యం మత్తులో నడిపి గ్రామస్థులను భయాందోళనకు గురిచేశాడు. ఈ సంఘటన సోమవారం రాత్రి జరిగింది. రాజంపేట వైపు నుంచి చెన్నూరుకు వెళుతూ మహేష్ కుమార్ మద్యం మత్తులో టీ దుకాణం వద్ద నిలిపి ఉన్న ఆటోను, రెండు ద్విచక్ర వాహనాలను ఢీ కొట్టాడు. వాహనాన్ని నిలపకుండ వెళ్లి ఆల్విన్ కర్మాగార సమీపంలో కుడివైపు ఉన్న హెచ్చరిక బోర్డును ఢీకొని చెట్లలోకి దూసుకెళ్లాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలికి చేరుకొని మహేష్‌ను పోలీస్టేషన్‌కు తరలించారు.

మహారాజశ్రీ రాయచోటి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

HMOP No. 81/2025

కాలే గురు వెంకటలోకేష్, తండ్రి గురుమూర్తి, బసిగి సాహెబ్ వీధి, గూడూరు, ప్రస్తుతం డి.నెం. 51/142-23-ఎ, కొత్తపేట, రాయచోటి. ..పిటీషనర్

మరియు

బాలిశెట్టి వెన్నెల, భర్త గురు వెంకటలోకేష్, తండ్రి రామ్‌మోహన్, గుట్టకాడ బలిజపల్లి, H/o పెద్దబలిజపల్లి, టి.సుండుపల్లి మండలం, అన్నమయ్య జిల్లా. ..రెస్పాండెంట్

నోటీసు

పిటీషనరు, రెస్పాండెంట్ అయిన మీపైన పై కోర్టులో డైవర్స్ కోసం దావా దాఖలు చేసియున్నారు. సదరు కేసు వాయిదా 06.03.2026వ తేదీన ఉన్నది. కావున మీరు 06.03.2026వ తేదీన ఉదయం 10.30 గం॥లకు పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనంతట మీ పరోక్షముగా తీర్మానించబడును.

ఇట్లు : కొట్టె రాజమనోహర్
పిటీషనర్ తరఫున న్యాయవాది, రాయచోటి.

కలుషితం.. జీవజలం

తాగు నీటి పైపులైను లీకేజీతో బురద వాసన వస్తున్న ఆ నీటిని తాగేది ఎలా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ మసీదు వీధిలో గత మూడు నెలలుగా తాగు నీటి పైపు లైను లీకేజీ వల్ల బురద వాసనతో తాగు నీరు వస్తోంది. ఈ వీధి మీదుగా నమాజు నిత్యం రాకపోకలు చేసే ముస్లిం సోదరులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రోడ్డంతా జలమయమై నడిచేందుకే తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మండల అధికారులు తాగునీటి పైపులైను లీకేజీలు లేకుండా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, నందలూరు

వీధుల్లో వేగనిరోధకాలు.. పట్టని నిబంధనలు

పాఠశాలల ప్రాంతాలు.. జనావాస నిలయాల్లో ప్రమాదాల నివారణకు వేగ నిరోధకాలు వేస్తుంటారు. రాజంపేట పట్టణంలోభిన్నంగా కనిపిస్తోంది. పట్టణంలో ఏ వీధి చూసినా వేగ నిరోధకాలు లెక్కకు మించి కనిపిస్తున్నాయి. ఎవరికి వారు సొంతంగా వేగ నిరోధకాలు వేసుకుంటున్నారు. ఒక వైపు నుంచి మరో వైపు ఉన్న మురుగు కాలువలోకి పైపు వేయడం, మంచినీటి పైపు నుంచి కనెక్షన్ తీసుకోవడం.. వాటి కోసం తీసిన గుంతలను పూడ్చే క్రమంలో వేగ నిరోధకం వేస్తున్నారు. 29 వార్డుల్లో దాదాపుగా వందకు పైగా ఉన్నాయి. ఈ సమస్యలపై పురపాలక ఏఈ మల్లేష్‌తో 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా పట్టణంలో చాలా ప్రాంతాల్లో వేగనిరోధకాలున్న విషయాన్ని పట్టణ ప్రణాళిక అధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. -న్యూస్‌టుడే, రాజంపేట

కల్వర్టు.. ఈ రహదారిపై నడిచేదెట్లు

బద్వేలు పురపాలికలో మైదుకూరురోడ్డు నుంచి పాత పురపాలిక కార్యాలయానికి వెళ్లేదారిలో మురుగు కాలువపై ఉన్న కల్వర్టు దెబ్బతినడంతో వాహనదారులతో పాటు, పాదచారులు కూడా ఇబ్బందులు పడుతున్నారు. ఈ మార్గంలో పది రోజులుగా కల్వర్టు దెబ్బతినింది. శాస్త్రినగర్‌లో ఉన్న హోల్‌సెల్ దుకాణాలకు ప్రజలు ఈ మార్గంలోనే ఎక్కువగా వెళుతుంటారు. ఈ విషయంపై పురపాలిక కమిషనర్ నరసింహారెడ్డిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా కల్వర్టును త్వరలోనే మరమ్మతులు చేయించి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. -న్యూస్‌టుడే, బద్వేలు గ్రామీణ



ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • మైదుకూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు : 9494294241
మైదుకూరు : 8008573447

?: స్థానిక కాకిరేనిపల్లెలోని పలు వీధుల్లో ఎల్ఈడీ దీపాలు పని చేయడం లేదు. అంధకారం నెలకొంది. - **సుధాకర్‌రెడ్డి, కాకిరేనిపల్లె**
✓: ఎల్ఈడీ దీపాలకు మరమ్మతులు చేయించి వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - **రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శి**
?: కొత్తపేటలోని జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో ఆర్డీఎస్ఎస్ పనుల సందర్భంగా తాగునీటి గొట్టం దెబ్బతింది. - **గోపాల్, కొత్తపేట**
✓: తాగునీటి గొట్టానికి మరమ్మతులు చేయించి నీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటాం. - **మధు, ఎనర్జీ అసిస్టెంట్**
?: ప్రొద్దుటూరు రైల్వేస్టేషన్ మార్గంలోని దొరసానిపల్లె రోడ్డు పక్కన మట్టి దిబ్బలతో చోదకులు, పాదచారులకు అసౌకర్యంగా ఉంది. - **ప్రకాశ్, దొరసానిపల్లె**
✓: రహదారి పక్కన ఉన్న మట్టి కుప్పలను తొలగించేలా చూస్తాం. - **సాంబశివారెడ్డి, కార్యదర్శి, దొరసానిపల్లె పంచాయతీ** - **న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు గ్రామీణ**

స్పందించారు.. పరిష్కరించారు

● మైదుకూరు పట్టణం గాంధీనగర్‌లో తాగునీటి పైపులైన్‌కు నడిదారిలో తవ్విన గొయ్యిని అధికారులు పూడ్చి వేయించారు. 'నడిదారిలో గొయ్యి.. ఏమారితే ప్రమాదమోయి' శీర్షికతో ఈ నెల 15న ఈనాడులో చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించి ఇంజినీరింగ్ అధికారి నిరంజన్‌రెడ్డి గుత్తేదారుతో గొయ్యిని పూడ్చేలా చర్యలు తీసుకున్నారు.
● దువ్వూరు మండలం మనేరాంపల్లె వద్ద రహదారి పక్కన పొలంలో విద్యుత్తు నియంత్రికను చుట్టిన తీగజాతి మొక్కను విద్యుత్తు సిబ్బంది తొలగించారు. 'చుట్టేస్తున్న నిర్లక్ష్యం' శీర్షికతో ఆదివారం ఈనాడులో ప్రచురితమైన కథనానికి స్పందించి ప్రమాదానికి తావివ్వకుండా అధికారులు చర్యలు తీసుకున్నారు. - **న్యూస్‌టుడే, మైదుకూరు**

డిగ్రీ కళాశాలలో ఉద్యోగ మేళా 18న

ప్రొద్దుటూరు విద్య : ప్రొద్దుటూరు ఎస్సీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 18న బుధవారం ఉదయం 10 గంటలకు ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ చంద్రశేఖర్ తెలిపారు. పదోతరగతి, ఇంటర్, డిగ్రీ పూర్తి చేసిన వారు బయోడేటా, మార్కులిస్ట్, ఆధార్ జిరాక్స్, పాస్‌పోర్ట్ ఫొటోలు వెంట తెచ్చుకోవాలన్నారు.

సాగని అభివృద్ధి పనులు.. రోగులకు వెతలు

ప్రొద్దుటూరు ఆసుపత్రిలో మూసివేసిన కంటి చికిత్స విభాగం

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఆసుపత్రి అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసింది. గతేడాది నవంబర్ 17న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి శిలాఫలకం ఆవిష్కరించి పనులు ప్రారంభించారు. మరుగుదొడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. అయినా ఇప్పటి వరకు ఆ పనులు పూర్తి కాలేదు. చిన్నపిల్లల వార్డు, జనరల్ వార్డు, కంటి చికిత్స భవనం ఖాళీ చేసి మరమ్మతులు చేసేందుకు అప్పగించారు. వాటిని తాత్కాలికంగా ఆసుపత్రిలోని మరో వార్డుల్లో నిర్వహిస్తున్నారు. ప్రతి వార్డు వద్ద మహిళలకు, పురుషులకు ప్రత్యేకంగా మరుగుదొడ్లు ఉన్నాయి. అయితే ప్రతి వార్డులో వాటిల్లో ఒక్కటి మాత్రమే వినియోగంలో ఉంది. దీంతో తప్పక మహిళలు, పురుషులు ఒక్క దానినే వినియోగిస్తున్నారు. దీనికి తోడు రెండు వార్డుల్లో మరుగుదొడ్లల్లో మరమ్మతు పనులు చేస్తుండటంతో రోగులు, సహాయకులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కంటి విభాగ భవనం మరమ్మతులకు గురికావడంతో కంటి శస్త్రచికిత్సలు నిలిచిపోయాయి.

చర్యలు తీసుకుంటాం.. ఆసుపత్రిలో అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం. కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తెస్తున్నాం. వీలైనంత త్వరగా మరమ్మతులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తాం. - **ఆనంద్‌బాబు, సూపరింటెండెంట్, ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి**

ప్రొద్దుటూరులో శివపార్వతుల ఊరేగింపు..

అశ్వవాహనంపై అల్లాడుపల్లె వీరభద్రస్వామి

కన్యతీర్థంలో సుందరేశ్వరస్వామి

మోహినీ అవతారంలో వీరబ్రహ్మేంద్రస్వామి

అశ్వ వాహనంపై వీరభద్రుడి ఊరేగింపు

చాపాడు, న్యూస్‌టుడే: శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా అల్లాడుపల్లె వీరభద్రస్వామి అశ్వ వాహనంపై దర్శనమిచ్చారు. సోమవారం ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి ఊరేగింపు నిర్వహించారు. అల్లాడుపల్లె వీరభద్రస్వామి ఆలయానికి రూ.7.60 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ ఛైర్మన్ వీరనారాయణయాదవ్ తెలిపారు.

ప్రొద్దుటూరు పట్టణం : ముక్తి రామలింగేశ్వరస్వామి దేవాలయంలో శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు.

జమ్మలమడుగు గ్రామీణ : కన్యతీర్థంలో శివరాత్రి ఉత్సవాలు ముగిశాయి. శివపార్వతుల కల్యాణ క్రతువును తిలకించేందుకు భక్తులు హాజరయ్యారు.

బ్రహ్మంగారిమఠం: వీరబ్రహ్మేంద్రస్వామి మోహినీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మఠాధిపతులు వీరధర్మజ వెంకటాద్రిస్వామి, వీరశివకుమారస్వామి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేపట్టారు.

గంగమ్మకు బోనాల సమర్పణ.. **ప్రొద్దుటూరు పట్టణం :** పట్టణంలోని గంగమ్మకు భక్తులు బోనాలను సమర్పించారు. ఉభయదాతల గృహాల నుంచి బోనాలను అమ్మవారికి సమర్పించడం సంప్రదాయంగా వస్తోంది.

ఆసక్తికరంగా బండలాగుడు ప్రదర్శన

బండలాగుడు పోటీలను తిలకిస్తున్న జనం

చాపాడు, న్యూస్‌టుడే: మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా సోమవారం ఎడ్ల బండలాగుడు ప్రదర్శన నిర్వహించారు. ఇందులో ప్రొద్దుటూరు మండలం కల్లూరుకు చెందిన కృష్ణయ్యయాదవ్, నూకవారిపల్లెకు చెందిన విద్యాఓబులరెడ్డి, ప్రొద్దుటూరు తిమ్మయ్యకాలనీకి చెందిన తేజేశ్వర్‌రెడ్డి, రంగసాయిపల్లెకు చెందిన వెంకటసుబ్బారెడ్డి, చాపాడు మండలం చియ్యపాడుకు చెందిన వెంకటేశ్వరశర్మ ఎడ్లు వరుస బహుమతులు అందుకున్నారు.

దేవగుడి కాలువ.. నీరు పారేదెలా!

మైలవరం ఉత్తర కాలువకు అనుసంధానంగా సాగునీరు దించే దేవగుడి బ్రాంచ్ కాలువ (డీబీసీ) రూపురేఖలు కోల్పోతోంది. మున్సిపాలిటీ పరిధిలోని నాగులకట్ట నుంచి విడిపోయి ప్రొద్దుటూరు వెళ్లే రోడ్డులో దేవగుడి వరకు ప్రవహిస్తుంది. బీసీ కాలనీ వద్ద మురుగు కాలువగా వినియోగిస్తున్నారు. ప్రొద్దుటూరు రోడ్డులో జంబు పెరిగిపోయి నీటి ప్రవాహానికి ఆటంకంగా మారింది. - **న్యూస్‌టుడే, జమ్మలమడుగు**

కోనేరు.. ఎవ్వరూ పట్టించుకోరు

రాజుపాళెం మండలం కొర్రపాడు గ్రామంలోని కోనేరు శిథిలావస్థకు చేరింది. అలాగే వ్యర్థాలతో నిండింది. దీంతో భవిష్యత్తులో కోనేరు రూపురేఖలు మారే అవకాశం ఉంది. ఇది వరకు వేసవి కాలంలో గ్రామ నీటి అవసరాలకు వినియోగించేవారు. కొన్నేళ్లుగా ప్రొద్దుటూరు పెన్నా నది తీరం సమీపం నుంచి పైపులైన్ ద్వారా గ్రామానికి నీటిని సరఫరా చేస్తున్నారు. దీంతో అప్పటి నుంచి కోనేరు నిర్వహణ పట్టించుకోలేదు. - **న్యూస్‌టుడే, రాజుపాళెం**

నమ్మండి.. ఇది జాతీయ రహదారేనండి

హుబ్లీ-కృష్ణపట్నం జాతీయ రహదారి మైదుకూరు-బద్వేలు సెక్షన్ మధ్య విస్తరణ పనులు చేపట్టి ఏళ్లు గడవలేదు. అప్పుడే రహదారి పలుచోట్ల ఛిద్రమవుతోంది. పురపాలక పరిధి గగ్గితిప్ప వద్ద తారురోడ్డు చీలికలు ఏర్పడి జారిపోతోంది. దగ్గరకు వచ్చేదాకా కనిపించని దెబ్బతిన్న ప్రాంతంలో ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. రహదారికి మరమ్మతులు చేసేలా జాతీయ రహదారి అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. - **న్యూస్‌టుడే, మైదుకూరు**

మరుగుదొడ్లకు తాళాలు.. ప్రజలకు అవస్థలు

కడప-కర్నూలు జాతీయ రహదారి దుంపలగట్టు సమీపంలో ఉన్న టోల్ గేట్ వద్ద నిర్మించిన ఎన్‌హెచ్ఏఐ ప్రజా మరుగుదొడ్లు నిర్వహణ పేరుతో తాళాలు వేసి మూసేశారు. పురుషులు, మహిళలకు ప్రత్యేకంగా నిర్మించిన వాటికి తాళాలు వేయడంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. మహిళలు, వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - **న్యూస్‌టుడే, ఖాజీపేట**

తాగునీటి వృథా.. తప్పని వ్యథ

ప్రొద్దుటూరు సంజీవనగర్ వసతి గృహంలో ఉన్న పురపాలక ఉపరితల జలాశయం ఆవరణలో తాగునీరు వృథాగా పోతోంది. వేసవి దృష్ట్యా నీటివృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. పురపాలక సంఘం ఇంజినీరు సురేంద్ర మాట్లాడుతూ సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. - **న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు**

విరజానంద స్వామిని సన్మానిస్తున్న మాజీ ఎంపీ తులసిరెడ్డి చిత్రంలో కవులు, ప్రముఖులు

ఘనంగా జాతీయ మహాకవి సమ్మేళనం

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: రాయల జాతీయ మహాకవి సమ్మేళనం స్థానిక తోట్లపల్లె అచలానంద ఆశ్రమంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. సమాజ సేవ, సాహిత్యరంగంలో కృషి చేసిన కవులకు శ్రీకృష్ణదేవరాయల జాతీయ పురస్కారాలను ప్రదానం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అచలానంద ఆశ్రమ పీఠాధిపతి విరజానంద స్వామి, మాజీ ఎంపీ తులసిరెడ్డి, తదితరులు హాజరయ్యారు. అనంతరం శ్రీకృష్ణదేవరాయల చిత్రపటానికి పూలమాల వేశారు. సాహిత్యమే సమాజానికి దిశానిర్దేశం చేస్తుందని కవులను గౌరవించడం మన బాధ్యతని వారు స్పష్టం చేశారు. సమ్మేళనంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కవులు తమ కవితా గానంతో అలరించారు. కార్యక్రమంలో రాయల భువన విజయం సాహిత్య వేదిక అధ్యక్షుడు బొల్లు రామ్మోహన్, ఛైర్మన్ రంగనాయకులు, బొమ్మిశెట్టి రమేష్, ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, తోట రామ్మోహన్, కవులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన క్రీడాకారులతో అకాడమీ నిర్వాహకులు

తైక్వాండోలో విద్యార్థుల సత్తా

ప్రొద్దుటూరు పట్టణం : రాయలసీమ స్థాయి తైక్వాండో పోటీలలో ప్రొద్దుటూరు విద్యార్థులు ప్రతిభ చూపారు. ఫిబ్రవరి 14, 15 తేదీల్లో నంద్యాలలో జరిగిన రాయలసీమ స్థాయి తైక్వాండో పోటీల్లో మైస్పేస్ తైక్వాండో అకాడమీ క్రీడాకారులు 20 మంది పాల్గొని సత్తాచాటారు. విద్యార్థులు బంగారం, రజత పతకాలు విద్యార్థులు సాధించినట్లు అకాడమీ డైరెక్టర్ మహమ్మద్ సలీమ్ సోమవారం తెలిపారు.

బాల్య వివాహం చట్టరీత్యా నేరం

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు అరికట్టడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని వైఎంఆర్ కాలనీ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి హిమబిందు పేర్కొన్నారు. స్థానిక లేపాక్షి డిగ్రీ కళాశాలలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. బాల్య వివాహాలు ఎక్కడైనా జరుగుతుంటే పోలీసులు, వైద్య, అంగన్‌వాడీ అధికారులకు తెలపాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి వెంకటేశ్వర్లు, ప్రిన్సిపల్ రామచంద్రారెడ్డి, సీవో సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి నిధులు కేటాయించరూ

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలోని పారిశుద్ధ్య కార్మికులు సోమవారం డివిజన్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. సీఐటీయూ అనుబంధ సంస్థ పిలుపు మేరకు జరిగిన నిరసన కార్యక్రమంలో ఆ సంఘం పట్టణ కార్యదర్శి సాల్మన్ మాట్లాడారు. బడ్జెట్‌లో ఉద్యోగులు, కార్మికులకు అన్యాయం జరిగిందన్నారు. సంఘ అధ్యక్ష, ఉపాధ్యక్షులు చంటి, గుర్రమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

ఆపన్నులకు సీఎంఆర్ఎఫ్ వరం

మహిళకు సీఎంఆర్ఎఫ్ పత్రం అందిస్తున్న ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి కింద పేదలకు పెద్ద ఎత్తున ఆర్థిక సాయం అందిస్తూ ఏపీ దేశంలో మొదటి స్థానంలో ఉందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి పేర్కొన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో సోమవారం రూ.59.46 లక్షల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ చెక్కులు పంపిణీ చేయడంలో రాష్ట్రంలో ప్రొద్దుటూరు ముందుందన్నారు. కార్యక్రమంలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షురాలు గాజుల శివజ్యోతి, అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, పట్టణాధ్యక్షుడు రాజగోపాల్‌యాదవ్, కౌన్సిలర్ కమాల్‌బాషా, శివ పాల్గొన్నారు.

● అన్ని రంగాలు, వర్గాల ప్రజలు అభివృద్ధి చెందేలా రాష్ట్ర బడ్జెట్ కేటాయింపు జరిగిందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి అన్నారు. స్థానిక తెదేపా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయం, విద్యా, వైద్యం రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని వివరించారు.

● ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా నియమితులైన డాక్టర్ ఆనంద్‌బాబు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డిని కలిశారు. స్థానిక తెదేపా కార్యాలయంలో సోమవారం ఆయనతో భేటీ అయ్యారు. ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై చర్చించారు. కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి తెదేపా నాయకుడు రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

సామాజిక స్థలం అన్యాక్రాంతంపై ఎమ్మెల్యే ఆగ్రహం

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: కొత్తపల్లె పంచాయతీలోని ఎన్జీవో కాలనీలో ప్రజాప్రయోజనాలకు కేటాయించిన సామాజిక స్థలంలో చేపట్టిన చదును పనులపై ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం పంచాయతీ కార్యదర్శి నరసింహులుతో చరవాణిలో మాట్లాడారు. సామాజిక స్థలాలు అన్యాక్రాంతం కాకుండా సంరక్షణకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజాప్రయోజనాలకు అవసరమైన కట్టడాల ఏర్పాటుకు వినియోగించుకోవాలని స్పష్టం చేశారు. ఆధ్యాత్మిక ముసుగులో ఎంతో విలువైన సామాజిక స్థలాలను ఏ విధంగా కేటాయిస్తారని కార్యదర్శిని ఎమ్మెల్యే ప్రశ్నించారు. ఈ విషయమై కొత్తపల్లె పంచాయతీ కార్యదర్శి నరసింహులు మాట్లాడుతూ సామాజిక స్థలంలో ఏ విధమైన పనులు చేపట్టవద్దని ఎమ్మెల్యే చెప్పడంతో ఈ మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

దాడి ఘటనలో నిందితుడిపై కేసు నమోదు

పెద్దముడియం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని ఉలవపల్లెకు చెందిన జంబు రమణయ్యపై తన అన్న కుమారుడు రామకృష్ణయ్య దాడి చేసిన ఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. రమణయ్యకు 1.08 ఎకరాల పొలం ఉంది. ఇతనికి సంతానం లేదు. ఆరోగ్యం బాగులేక పోవడం, వీటికి తోడు అప్పులు ఉండడంతో తన పొలాన్ని చిన్నవీరయ్యకు విక్రయించారు. ఇది జీర్ణించుకోలేక చిన్నాన్నపై రామకృష్ణయ్య దాడిచేశాడు. బాధితుడు రమణయ్య ఫిర్యాదు మేరకు సోమవారం నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుబ్బారావు తెలిపారు.

ప్రొద్దుటూరు తహసీల్దార్ గంగయ్యకు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్వోలు

ఉద్యోగులపై పని భారం తగ్గించాలని వినతి

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రెవెన్యూశాఖతో పాటు ఇతర పనులను అప్పగించడంతో తమపై పని ఒత్తిడి పెరిగిందని, పనిభారం ప్రొద్దుటూరు వీఆర్వోల సంఘం ప్రతినిధులు డిమాండు చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దారు గంగయ్యకు వినతి పత్రం అందజేశారు. పనిభారం తట్టుకోలేక విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలకు పాల్పడుతున్న వీఆర్వో కుటుంబాల పరిస్థితులు దయనీయంగా ఉన్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు.

జమ్మలమడుగు గ్రామీణ : స్వర్ణ వార్డు, గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న వీఆర్వోలు, సర్వేయర్లపై పనిభారం తగ్గించాలని సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్వోలు, సర్వేయర్లు నిరసన తెలియజేశారు. సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏఎస్ విజయ్ చైతన్య, వీఆర్వోలు శ్రీను, సిద్ధయ్య, చంద్ర, హుస్సేన్ పాల్గొన్నారు.

'నోటీసులివ్వకుండా తొలగించడం అన్యాయం'

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: శ్రీరాములపేట వీధిలో కాలువపై ఆక్రమణల తొలగింపు సమయంలో నోటీసులు ఇవ్వకుండా తొలగించడంపై ఆ ప్రాంతవాసులు కమిషనర్ రవిచంద్రారెడ్డి ఎదుట ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం కమిషనర్ ఛాంబర్‌లో ఆయన్ను కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ బాధ్యుడు ఇర్ఫాన్‌బాషా ఆధ్వర్యంలో బాధితులు వెళ్లి ఆవేదన వ్యక్తం చేశారు.

కమిషనర్ రవిచంద్రారెడ్డితో మాట్లాడుతున్న కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ఇర్ఫాన్‌బాషా, శ్రీరాములపేట వాసులు

గడ్డివాముల దగ్ధం

దువ్వూరు, న్యూస్‌టుడే : దువ్వూరు మండలం గోపులాపురం గ్రామానికి చెందిన ఎం.ఈశ్వర్‌రెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డిలకు చెందిన రెండు గడ్డివాములు ప్రమాదవశాత్తు నిప్పంటుకొని దగ్ధమైనట్లు బాధితులు తెలిపారు. గడ్డివాముల నుంచి మంటలు వ్యాపించడంతో ప్రొద్దుటూరు అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. వారు మంటలను అదుపు చేశారు. రూ.లక్షకు పైగా నష్టం వచ్చిందని బాధితులు తెలిపారు.

నులిపురుగుల నిర్మూలనకు మాత్రలు

కామనూరులో గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న వైద్యులు, సిబ్బంది

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఈ నెల 17న ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లోని బాలబాలికలు, విద్యార్థులకు ఉచితంగా మాత్రలను పంపిణీ చేస్తామని కామనూరు పీహెచ్‌సీ వైద్యుడు శ్రీనివాసు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన, ప్రచారం చేపట్టేందుకు గోడ పత్రాలను ఆవిష్కరించారు. ఏడాది వయసు నుంచి 19 ఏళ్లలోపు ఉన్న వారు వీటిని తీసుకోవాలని కోరారు.

ఖాజీపేట : ఎంపీడీవో దివిజా సంపతి అధ్యక్షతన నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ నెల 17న మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఉచితంగా మాత్రలు వేయనున్నట్లు వైద్యాధికారిణి ఇళయ రాణి తెలిపారు.

అతివలు.. ప్రాణదాతలు

కొండాపురం, న్యూస్‌టుడే: సకాలంలో రక్తమందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు వారి మనసులను కదిలించాయి. తమ రక్తంతో ప్రాణాలు కాపాడవచ్చని ముందడుగు వేశారు. అత్యవసర సమయంలో అవసరమైన వారికి ఉచితంగా రక్తం ఇచ్చేందుకు కొండాపురం మహిళలు మేముసైతం అంటూ రక్తదాన శిబిరాల్లో పాల్గొంటూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు.

శిబిరంలో రక్తమిస్తున్న మహిళ

రక్తదానంతో ఆరోగ్యం - సువర్ణ

రక్తం అవసరమైన వారికి సాయం అందించాలనే బ్లడ్ డోనార్స్ ఎమర్జెన్సీ గ్రూపులో సభ్యురాలిగా చేరాను. నా రక్త గ్రూపు ఏ-పాజిటివ్. ఇప్పటి వరకు మూడు సార్లు రక్తదానం చేశాను. గతంలో పోల్చితే ప్రస్తుతం చాలా మంది మహిళలు, యువతులు రక్తదాతలుగా మారుతున్నారు. రక్తదానం చేయడంతో ఎలాంటి అనర్థాలు రావు. ప్రాణాపాయ పరిస్థితుల్లో ఉన్నవారిని రక్షించవచ్చు.

ప్రాణాలు కాపాడాలన్నదే లక్ష్యం - షేక్ షమివున్నిసాబేగం

నా రక్త గ్రూపు బి-పాజిటివ్. ఇప్పటి వరకు నాలుగు సార్లు రక్తదానం చేశాను. రక్తదానంతో ఆరోగ్యంగా ఉంటామనే విషయాన్ని గ్రహించాలి. అత్యవసర సమయాల్లో రక్తం లభించక చాలా మంది ప్రాణాలు కోల్పోవడం బాధేస్తోంది. ఆపదలో ఎవరికి రక్తం అవసరం ఉన్నా వెంటనే అందించేందుకు సిద్ధంగా ఉంటాను.

అపోహలు వీడండి - హారిక

అత్యవసర సమయంలో సాటి మనిషిని కాపాడేందుకు మనకున్న అవకాశమిది. బ్లడ్ డోనార్స్ ఎమర్జెన్సీ గ్రూపు ఆధ్వర్యంలో రెండు సార్లు రక్తదానం చేశాను. నా రక్త గ్రూపు 'బి' పాజిటివ్. రక్తదానం చేస్తూ ప్రాణదాతగా నిలుస్తున్నందుకు సంతోషంగా ఉంది. అపోహలు లేకుండా అత్యవసర సమయంలో అవసరమైన వారికి రక్తదానం చేయడానికి సిద్ధంగా ఉన్నాను.

బాధిత కుటుంబాలకు న్యాయం చేయండి

మైదుకూరు, న్యూస్‌టుడే: బ్రహ్మంగారిమఠంలోని ముడుమాల, గుండాపురానికి చెందిన దళిత యువకులను పథకం ప్రకారమే హత్య చేశారని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మున్నంగి నాగరాజు ఆరోపించారు. సోమవారం ఆయన మైదుకూరులో మాట్లాడుతూ హత్యకు సంబంధించిన ఆధారాలతో మంద కృష్ణమాదిగ ఈ నెల 18న జిల్లా ఎస్పీతో భేటీ అవుతారని వివరించారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని విన్నవించారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జాతీయ నాయకుడు గుండాల ఈశ్వరయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు రామకృష్ణ, వెంకటేష్, జోనస్, మాతయ్య, ఓబన్న పాల్గొన్నారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032, వెబ్‌సైట్: www.shriramfinance.me.
బ్రాంచ్ కార్యాలయము : డి.నెం.42/107-1, ఓబుల్ రెడ్డి కాంప్లెక్స్, అప్సర సర్కిల్, జయనగర్ కాలనీ, కడప

డిమాండ్ నోటీసు

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా ఉండి శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌తో విలీనమైన తరువాత ఎన్‌సీఎల్‌టీ బెంచ్-2 చెన్నై తేది: 09.11.2022వారి ఆదేశాలతో శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా రూపాంతరం చెందిన తర్వాత కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ తేది: 30.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా పేరు మార్పునకు ఆమోదము లభించినది) ఈ కంపెనీ కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టరు కాబడినది మరియు ఆర్‌బిఐ నందు కూడా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ వ్యాపార కార్యకలాపాలు నిర్వహించుటకు రిజిస్టరు కాబడి వారి **రిజిస్టరు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032** నందు నమోదు కాబడినదని తెలియజేయడమైనది. బ్రాంచ్ కార్యాలయము: **కడప-2 (ఇకపై కంపెనీ / లెండర్‌గా వ్యవహరించబడతారు)**

ఈక్రింద పేర్కొన్న ఋణగ్రహీత /సహఋణగ్రహీతలు / గ్యారంటీదారులు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) వారి వద్ద ఋణ సౌకర్యము పొంది ఉన్నారు. ఋణ సౌకర్యము పొందిన తర్వాత సదరు ఋణగ్రహీతలు/ గ్యారంటీదారులు ఋణము మరియు దానిపై వడ్డీని తిరిగి చెల్లించుటలో పలుమార్లు విఫలమైనారు. కావున సదరు అకౌంట్ రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు అనుసరించి నిరర్ధక ఆస్తులుగా వర్గీకరించబడినది. తదుపరి శ్రీరామ్‌ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్ఎఫ్ఎల్) యొక్క అధీకృత అధికారి గారు సెక్యూరిటీ మరియు ఆర్థిక ఆస్తుల పునర్నిర్మాణం మరియు భద్రతా చట్టం, 2002 నిబంధన క్రింద సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (సదరు యాక్ట్) మరియు దాని ద్వారా ఆపాదించబడిన అధికారాలను బట్టి రూలు 3తో చదువబడిన సెక్షన్ 13(2) ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల (పేర్కొన్న నియమాలు) ను అనుసరించి ఋణగ్రహీత / గ్యారంటీదారులు /తనఖాదారులకు డిమాండ్ నోటీసును మరియు దానిపై అంగీకరింపబడిన వడ్డీ రేటుతో పాటు ఉత్పన్నమగు ఖర్చులు, ఇతర ఛార్జీలను నోటీసు అందుకున్న 60 రోజులలోపు చెల్లించవలసినదిగా కోరి ఉన్నారు.

వారు చివరగా తెలిపిన అడ్రసుకు జారీ చేసిన సదరు నోటీసు వారికి చేరక రిటర్న్ అయినది. కావున ఇందుమూలముగా పబ్లిక్ నోటీసు ద్వారా వారికి సదరు విషయము తెలియజేయడమైనది. సదరు చట్టములో సెక్షన్ 13 యొక్క సబ్‌సెక్షన్(8) ద్వారా ఋణగ్రహీతకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల అవకాశమును వారి దృష్టికి తీసుకురావడమైనది.

ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు, గ్యారంటీదారుల పేర్లు మరియు చిరునామా
1) **పేరం తేజేశ్వర్‌రెడ్డి,** తండ్రి జగన్‌మోహన్‌రెడ్డి పేరం, డి.నెం.1/27, అలవలపాడు, కడప జిల్లా- 516350 సెల్: 8885827388
2) **కవిత పేరం** భర్త జగన్‌మోహన్‌రెడ్డి, డి.నెం.1/27, అలవల పాడు, కడప జిల్లా- 516350, సెల్ 96764 68855
3) **జగన్‌మోహన్‌రెడ్డి,** తండ్రి నాగిరెడ్డి డి.నెం.1/27, అలవల పాడు, కడప జిల్లా- 516350, సెల్: 9440407437
4) **పి.సమరసింహారెడ్డి,** తండ్రి పి.రామసుబ్బారెడ్డి, డి.నెం.2/42, చియ్యపాడు, చాపాడు మండలం, కడప జిల్లా - 516355

ఎన్‌పిఏ తేది: 07.09.2025 డిమాండ్ నోటీసు తేది: 12.01.2026
ఋణ మొత్తం రూ.35,00,000 (ముప్పై ఐదు లక్షల రూపాయలు మాత్రమే)
ఋణఅగ్రిమెంట్ నెం. CUDP4TF2502130006;
బకాయి అమౌంట్: రూ.43,16,041/- (నలభై మూడు లక్షల పదహారు వేల నలభై ఒక్క రూపాయలు మాత్రమే)

స్థిరాస్తి వివరములు
వైయస్.ఆర్. కడపజిల్లా, మైదుకూరు సబ్ జిల్లా, చాపాడు మండలం, చియ్యపాడు గ్రామ పంచాయతీ మరియు గ్రామలెక్కదాఖలా సర్కారు మెట్ట సర్వేనెం.605 లో ఎ.4.96 ఇందున ఎ.4.21 సెంట్లలో ఎ.2.11 1/2 సెంట్లు లేదా 0.856 హెక్టార్ల భూమి, హద్దులు: తూర్పు: సియపురెడ్డి రామక్రిష్ణారెడ్డి భూమి, పడమర: సర్వేనెం.606 లోని మెయిన్‌రోడ్డు, ఉత్తరం: సర్వేనెం.604 లోని హరిజనవాడ భూమి, దక్షిణం: ఆర్.సరస్వతి, ఈ హద్దుల మధ్య ఎ.2.11 1/2 సెంట్లు లేదా 0.856 హెక్టార్లు లేదా 10237.10 చ.గ. భూమి మాత్రమే

ఈ పరిస్థితులలో ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు గ్యారంటీదారులకు తెలియజేయడమేమనగా ఈ పత్రికా ప్రకటన వెలువడిన రోజు నుండి 60 రోజులలోపు పైన పేర్కొన్న ఋణ మొత్తము భవిష్యత్ వడ్డీతోపాటు మరియు ఇతర ఖర్చులను చెల్లించవలెను. 60 రోజుల వ్యవధి దాటిన తర్వాత సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(4)ను అనుసరించి ఋణగ్రహీత, తనఖాదారుకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీన పరచుకొనుటకు చర్యలు చేపట్టబడునని తెలియజేయడమైనది.

సదరు చట్టంలోని సెక్షన్13(13)ను అనుసరించి ఋణగ్రహీతకు చెందిన సెక్యూర్డ్ ఆస్తులపై మా సంస్థ ముందస్తు అనుమతి లేకుండా ఇతరులకు బదలాయించుట, అమ్మకము మరియు లీజుకు ఇవ్వడం ఇంకా ఏ ఇతర లావాదేవీలు చేయరాదని తెలియజేయడమైనది.

ప్రదేశం: కడప
తేది: 16.02.2026
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

తిరునాలకు వచ్చిన భక్తులు

భక్తిశ్రద్ధలతో తిరునాల

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందుల మండలంలోని ఆర్.తుమ్మలపల్లెలో సోమవారం చింతల గంగమ్మ తిరునాలను గ్రామస్థులు కనుల పండువగా నిర్వహించారు. ఇందులో భాగంగా సిరిమాను బండి ఉత్సవం వైభవంగా జరిగింది. అయితే జనం ఎద్దులతో బండిని లాగారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు. ముందుగా మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

పని భారం తగ్గించాలని నిరసన

లింగాల, న్యూస్‌టుడే: తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని రెవెన్యూ అధికారులు డిమాండ్ చేశారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అదనపు పని భారం, ఒత్తిడితో ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వివరించారు. ప్రభుత్వం స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆర్ఐ గంగాధరయాదవ్ పాల్గొన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న రెవెన్యూ అధికారులు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
కడప: 8008573428, 8074174832
పులివెందుల: 8008573466
కమలాపురం: 8008573475

? : రాయచోటి నుంచి కడప నగరానికి వచ్చే సమయంలో బ్రిడ్జి దిగిన వెంటనే కడపలోని గంగావరాని పాఠశాల వద్ద ఉన్న చెత్త వద్ద రాత్రి వేళల్లో పశువులు ఉంటున్నాయి. ద్విచక్ర వాహనాలు, కార్లు వచ్చే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. పశువులు లేకుండా చర్యలు తీసుకోవాలి.
- శ్రీనివాసమూర్తి, చెమ్ముమియాపేట

✓ : పరిశీలించి చర్యలు తీసుకుంటాం. చెత్త, పశువుల్లో ఆరా తీసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటాం..
- రాకేష్, అదనపు కమిషనర్, నగరపాలక సంస్థ, కడప

? : మండలంలోని వెంకటగారిపల్లె నుంచి బుగ్గలగుహాగానికి వెళ్లే మార్గం గుంతలతో అధ్వానంగా ఉంది. రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం.
- శ్రీను, వెంకటగారిపల్లె

✓ : రహదారి బాగుకు ప్రతిపాదనలు పంపుతాం. నిధులు రాగానే పనులు చేపడతాం.
- కుళాయిబాబు, ఎంపీడీవో
- న్యూస్‌టుడే, సీకేదిన్నె

స్పందించారు.. పరిష్కరించారు

● స్థానిక పడమర వీధి శివాలయ సమీపంలోని కాలువల్లో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. సమస్యపై ఈ నెల 15న 'ఈనాడు' 'మేమున్నాం..మీకు తోడుగా'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్ కాలువలో పూడిక తీయించారు.
● స్థానిక బీడీ కాలనీలో విద్యుత్తు నియంత్రిక చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి ప్రమాదకరంగా ఉండటంతో ఆదివారం 'మేమున్నాం. . మీకు తోడుగా' వార్త ప్రచురితమైంది. స్పందించిన విద్యుత్తు శాఖ ఏఈ చాంద్‌బాషా సిబ్బందితో పిచ్చిమొక్కలు తొలగింపజేశారు.
- న్యూస్‌టుడే, కమలాపురం

పేదల సొంతింటి గూడుకు సహకారం

• గృహ నిర్మాణ సాయం రూ.2.39 లక్షలకు పెంపు

కమలాపురం, న్యూస్‌టుడే: పేదల సొంతింటి కల సాకారానికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. ఇందులో భాగంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన(పీఎంఏవై-2.0) ద్వారా అందించే సాయాన్ని పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో ప్రతిపాదించడంతో గృహ నిర్మాణ లబ్ధిదారుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

3,434 మంది అర్హులు: గ్రామాల్లో సొంత స్థలం ఉండి గృహాలు నిర్మించుకోలేని పేదలకు పీఎంఏవై-2.0 కింద గృహాల మంజూరుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. దీనిపై ఇంటింటి సర్వేను నిర్వహించింది. ఇప్పటివరకు నియోజకవర్గంలో 3,434 మందిని అర్హులుగా గుర్తించారు. ఇప్పటి వరకు ఒక్కో యూనిట్ విలువ రూ.1.80లక్షలుగా ఉండేది. ఇందులో కేంద్రం రూ.1.50లక్షలు, రాష్ట్రం రూ.30వేలు వంతున అందించింది. గత వైకాపా ప్రభుత్వం ఈ పథకాన్ని నీరుగార్చింది. పేదల కాలనీల పేరుతో తప్ప ఇళ్ల నిర్మాణం మంజూరు చేయలేదు. ప్రస్తుతం 2.0 పథకంలో రూ.2.39 లక్షల సాయం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటాతోపాటు పీఎం జె రామజీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా అందించనున్నారు. దీనికి అదనంగా స్వయం సహాయ సంఘాలకు ఇచ్చే రుణంపై వడ్డీని ప్రభుత్వమే రాయితీగా చెల్లించాలని నిర్ణయించింది.

నియోజకవర్గంలోని మండలాలు	గుర్తించిన అర్హుల సంఖ్య
కమలాపురం	776
చెన్నూరు	237
సీకేదిన్నె	737
పెండ్లిమర్రి	678
వల్లూరు	457
వీఎన్‌పల్లె	549

సర్వే చేస్తున్న అధికారులు

పట్టణాల్లో సర్వే చేయాల్సి ఉంది

పీఎంఏవై-2.0 ద్వారా ఇళ్లు ఇచ్చే నిధులు పెంచి ఇవ్వడంతో ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామీణ ప్రాంతాల్లో రూ.2.39లక్షలు, పట్టణాల్లో రూ.2.50 లక్షలు అందిసారు. అయితే గ్రామీణ ప్రాంతాల్లో మాత్రమే సర్వే చేశాం. పట్టణాల్లో చేయాల్సి ఉంది. ఇంకా విధి విధానాలు విడుదల కావాలి.
- శ్రీనివాసులు, గృహనిర్మాణసంస్థ డీఈ

సోమసుందరేశ్వరస్వామికి పుష్పాభిషేకం

మోచంపేట శివాలయంలో

వల్లూరు: ఊరేగుతున్న శివపార్వతులు

వైభవం.. సోమసుందరేశ్వరుడి పుష్పాభిషేకం

మారుతీనగర్, చక్రాయపేట,(వేంపల్లె), న్యూస్‌టుడే: స్థానిక గడ్డిబజార్‌లోని బాలాజీ గుడిలో శివరాత్రి ఉత్సవాలు ముగింపులో భాగంగా సోమవారం కామకోటి కళాంబదేవి సమేత సోమసుందరేశ్వరస్వామికి 21 రకాల పుష్పాలతో పుష్పాభిషేకం, మోక్షంపేట ప్రసన్న విశ్వేశ్వరస్వామి ఆలయంలో 350 కిలోల భస్మంతో స్వామి వారికి భస్మాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు చంద్రమూళీశర్మ భక్తులకు తీర్థప్రసాదం అందజేశారు. ● వేంపల్లెలోని భవాని రామలింగేశ్వరస్వామి ఆలయంలో లింగోద్భవ పూజా కార్యక్రమాలు జరిగాయి. అర్చకులు ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి గ్రామోత్సవం నిర్వహించారు.

వల్లూరు: మహాశివరాత్రి సందర్భంగా వల్లూరులో ఆదివారం అర్ధరాత్రి నుంచి సోమవారం వేకువజాము వరకూ ఆదిదంపతుల గ్రామోత్సవం జరిగింది. మహిళా భక్తులు స్వామివారికి దీపాలతో స్వాగతం పలికారు.

గండిక్షేత్రానికి పోటెత్తిన భక్తజనం

చక్రాయపేట, న్యూస్‌టుడే: గండి క్షేత్రం వీరాంజనేయస్వామి ఆలయంలో శివరాత్రి పండగ అనంతరం పాలతల, నిత్యపూజస్వామి ఆలయాలకు వెళ్లిన భక్తులు సోమవారం ఉదయం తిరుగు ప్రయాణంలో అంజన్న మూలవిరాట్‌ను దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు కేసరి, రాజారమేష్‌లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

దర్శనానికి బారులు తీరిన భక్తులు

వెల్లటూరులో అన్నదానం.. వెల్లటూరు(పెండ్లిమర్రి): పాలతల క్షేత్రానికి వెళ్లి తిరుగు ప్రయాణమై భక్తులకు వెల్లటూరు వినాయక, రెడ్డిపల్లె ఆంజనేయస్వామి ఆలయం, పెండ్లిమర్రిలోని మర్రి చెట్టు వద్ద అన్నదానం నిర్వహించారు.

ప్రజలకు మంచి చేయాలన్నదే సీఎం లక్ష్యం

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. కడపలోని తన కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమంతో పాటు భవిష్యత్తు తరాలకు ఉపయుక్తంగా ఉండేలా ప్రణాళికలు రచించారన్నారు. గత పాలకులు రాష్ట్రంలో ఆర్థిక విధ్వంసం చేశారని విమర్శించారు. వైకాపా చేసిన పాపాల నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు సీఎం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారన్నారు. అందులో భాగంగానే రాయలసీమను ఉద్యాన హబ్‌గా మార్చేందుకు రూ. 30 వేల కోట్లు కేటాయించారన్నారు. ఒక్క జీఎన్ఎస్ఎస్ కోసమే రూ.600 కోట్లు కేటాయించడం ఆనందంగా ఉందన్నారు. అంతే కాకుండా కడప జిల్లా అభివృద్ధిలో భాగంగా మరిన్ని నిధులు కేటాయిస్తామని ఎమ్మెల్యేలు, జిల్లా ఇన్‌ఛార్జిలకు సీఎం భరోసా ఇచ్చారన్నారు. కార్యక్రమంలో మల్లికార్జునరెడ్డి, భాస్కర్‌రెడ్డి, గంగిరెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమలాపురం ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి

1న గంగమ్మ తల్లి తిరునాల

లింగాల, న్యూస్‌టుడే: పెద్దకుడాల గంగమ్మ తల్లి తిరునాలను మార్చి 1న నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త జయచంద్రారెడ్డి తెలిపారు. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఆదివారం రాత్రి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి తిరునాల అంకురార్పణ కార్యక్రమం నిర్వహించారు. తిరునాల సందర్భంగా ఉదయం ప్రత్యేక పూజలు, మధ్యాహ్నం రథోత్సవం ఉంటుందని కమిటీ సభ్యులు వివరించారు.

వివాహానికి ఆర్థిక సాయం

కమలాపురం, న్యూస్‌టుడే: కమలాపురం గ్రామీణ వైద్యుడు(ఆర్‌ఎంపీ) సయ్యద్ అక్బర్ కుమార్తె వివాహం సందర్భంగా సోమవారం జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం తరపున రూ.22 వేలు ఆర్థిక సాయం అందజేశారు. జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, కార్యదర్శి శివకుమార్‌లు వారిని కలిసి నగదు అందించారు. ఇబ్బందుల్లో ఉన్న వైద్యులను, వారి కుటుంబ సభ్యులను సంఘం ఎప్పుడూ ఆదుకుంటుందని తెలిపారు. క్రమ శిక్షణ కమిటీ ఛైర్మన్ రంగయ్య, వైద్యులు మహదేవ్‌రెడ్డి, ఖలీల్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగోన్నతులు కల్పించాలని వినతి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: గ్రామ, వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్లకు ఉద్యోగోన్నతులు కల్పించాలని ఏపీ గ్రామసచివాలయం ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మస్తాన్ కోరారు. ఈ మేరకు సోమవారం జేసీ నిధిమీనాను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అన్ని జిల్లాల డిజిటల్ అసిస్టెంట్లకు ఉద్యోగోన్నతులు కల్పించారని, కానీ వైఎస్సార్ జిల్లాలో మాత్రం కల్పించడంలేదన్నారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో రాష్ట్ర ప్రజలకు మొండిచేయి

పులివెందుల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్ర ప్రజలకు మొండి చేయి చూపించారని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి అన్నారు. పులివెందులలో సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రజలను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, సంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో ఒక్క రూపాయి కేటాయించలేదని ఆరోపించారు. ఆడబిడ్డలకు ఏడాదికి 18వేలు, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి పథకాలను మరిచిపోయారని విమర్శించారు. ముందుగా కృష్ణదేవరాయలు జయంతి సందర్భంగా పట్టణంలోని రాయల విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పులివెందుల పురపాలక ఛైర్మన్ వరప్రసాద్, బలిజసంఘం అధ్యక్షుడు ప్రసాద్, చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్

మారుతీనగర్, న్యూస్‌టుడే: యోగివేమన విశ్వవిద్యాలయంలోని ఫిజిక్స్ విభాగంలో కొన్నేళ్లుగా విద్యార్థులకు పాఠాలు బోధించని ఆచార్యులపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బత్తల అరుణ్ డిమాండ్ చేశారు. వైవీయూలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పాఠాలు చెప్పకుండా ఆచార్యులు వేతనం తీసుకోవడం దారుణమన్నారు. విద్యార్థులు ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి ఫలితం లేదన్నారు. ఆయన చర్యలు తీసుకోవాలని లేకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

తగ్గిన ఎత్తు.. పొంచిన ముప్పు

నగరంలో ప్రమాదకరంగా డివైడర్లు

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: నగరంలో ట్రాఫిక్, ప్రమాదాల నివారణకు గతంలో రహదారుల మధ్యలో డివైడర్లు నిర్మించారు. ప్రస్తుతం ఆ డివైడర్లు రోడ్డుకు సమానంగా మారిపోయాయి. కొన్నేళ్లుగా ఆ రోడ్ల మీదే మళ్లీ నూతన రహదారులు నిర్మించడంతో ఇలా సమానంగా మారిపోయాయి. దీంతో ప్రయాణికులు, వాహనదారులు ఇష్టానుసారంగా రోడ్లను దాటే క్రమంలో ప్రమాదాల బారిన పడుతున్నారు.

రోడ్డుకు సమానంగా ఉన్న డివైడర్

ఇదీ పరిస్థితి: నగరంలో మురళీ థియేటర్ వద్ద రహదారి మధ్యలో డివైడర్ ఉంది. ఒకప్పుడు ఈ డివైడర్ రోడ్డుకు ఎత్తులో ఉండేది. క్రమేపి అక్కడ రహదారులను నిర్మించడంతో డివైడర్లు రహదారికి సమానంగా మారింది. మురళీథియేటర్ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. వాహనదారులు డివైడర్ దాటి అవతల రోడ్డు పైకి వెళ్లే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. అలానే మహావీర్ కూడలి నుంచి విశ్వేశ్వరయ్య కూడలి వరకు రహదారి మధ్యలో ఉన్న డివైడర్లు కూడా రోడ్డుకు సమానంగా ఉన్నాయి. ఇటీవల ఓ కళాశాల బస్సు డివైడర్ దాటుతుండగా మధ్యలో ఇరుక్కుపోవడంతో అక్కడికక్కడే నిలిచిపోయింది. అధికారులు ఇలాంటి డివైడర్లపై ప్రత్యేక దృష్టి సారించి డివైడర్లను కాస్త ఎత్తులో నిర్మించాలని వాహనదారులు కోరుతున్నారు.

నివారణ చర్యలు చేపట్టాలి

నగరంలోని పలు ప్రాంతాల్లో డివైడర్లు రహదారులకు సమానంగా ఉన్నాయి. దీంతో కొంత మంది వాహనదారులు అవతలి రోడ్డుపైకి వెళ్లేక్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి వాటిపై ప్రత్యేక దృష్టిసారించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి. **- రవి, ఆటోడ్రైవర్, కడప**

రైల్వే అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభించాలని డిమాండ్

మారుతీనగర్, న్యూస్‌టుడే: నగరంలోని యర్రముక్కపల్లె కూడలిలోని రైల్వే అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభించాలని సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యుడు రామ్మోహన్ డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా కార్యాలయంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. అండర్ బ్రిడ్జి పనులకు సంబంధించి నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో నిధులు కేటాయించామని ప్రకటనలు చేస్తున్నారు. అయితే పనులు చేపట్టడం లేదన్నారు. రానున్న వేసవి కాలంలో పనులు పూర్తి చేసి వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. పనులు ప్రారంభించకపోతే సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు.

మాట్లాడుతున్న కేవీకే సమన్వయకర్త అంకయ్యకుమార్

పెరటి కోళ్ల పెంపకంతో ఆదాయం

చింతకొమ్మదిన్నె, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజలు పెరటి కోళ్ల పెంపకం చేపట్టి ఆదాయం పొందాలని కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త అంకయ్యకుమార్ అన్నారు. మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం పెరటి కోళ్ల పెంపకంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పశు విజ్ఞాన శాస్త్రవేత్త సురేష్‌కుమార్‌రెడ్డి కోళ్లకు వచ్చే వ్యాధులు, వాటి నివారణ చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. తక్కువ రోజుల్లో ఎక్కువ ఆదాయం పొందవచ్చని తెలిపారు. డీఆర్‌డీఏ అధికారి నాగరాజు, శివరామిరెడ్డి, శాస్త్రవేత్తలు ప్రశాంతి, శిల్పకళ, మహేశ్వరి, మహేష్, మానస పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. కడపలోని తన కార్యాలయం వద్ద సోమవారం మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు ఆయన అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సుమారు రూ.34.17 లక్షల విలువ చేసే చెక్కులను అందించామన్నారు. ప్రజల ఆరోగ్యాలను కాపాడటానికి తెదేపా ఎప్పుడూ ముందుంటుందన్నారు.

మామిడిలో సస్యరక్షణ చేపట్టాలి

చక్రాయపేట,(వేంపల్లె), న్యూస్‌టుడే: మామిడిలో యాజమాన్య పద్ధతులు పాటించాలని ఉద్యానశాఖాధికారి రాఘవేంద్రరెడ్డి అన్నారు. వేంపల్లె మండలంలోని అలిరెడ్డిపల్లె గ్రామ సచివాలయంలో సోమవారం రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. మామిడి, నిమ్మ పంటలకు రాయితీపై కవర్లు అందజేస్తోందని తెలిపారు.

కమ్మేసిన కంపచెట్లు.. రాకపోకలకు ఇక్కట్లు

మండల పరిధిలోని భద్రంపల్లె- బోడివారిపల్లెకు వెళ్లే గ్రామీణ రహదారి ఇరువైపులా కంపచెట్లతో అధ్వానంగా ఉంది. అత్యవసర పనులకు వెళ్లే రైతులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి వేళల్లో కొమ్మలు తగిలి రక్తగాయాలు అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాటిని తొలగించి శుభ్రం చేయించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తొండూరు**

కేంద్రీయ విద్యాలయానికి బస్సులు నడపాలి

జిల్లా సచివాలయం, చిన్నచౌక్, న్యూస్‌టుడే: కడప నగర శివారులోని కేంద్రీయ విద్యాలయానికి తక్షణమే ఆర్టీసీ బస్సులను పునరుద్ధించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో జేసీ నిధిమీనాను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు పరీక్షలు సమీపిస్తున్న సమయంలో ఆర్టీసీ బస్సులను అధికారులు నిలిపివేయడం దారుణమన్నారు. దీంతో విద్యార్థులు అష్టకష్టాలు పడుతూ పాఠశాలకు వెళ్తున్నారన్నారు. దీనిపై దృష్టిసారించి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో తల్లిదండ్రుల ప్రతినిధులు జితేంద్ర, మల్లికార్జునరెడ్డి, శాంసన్, అనిల్, నారాయణ, పద్మకళా, జయలక్ష్మీ, మహిమ, లేఖ, మధుసూదన్ పాల్గొన్నారు.

జేసీకి సమస్యను వివరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

రాయలసీమకు పెద్దపీట

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో రాయలసీమకు పెద్దపీట వేయడం శుభపరిణామమని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ అన్నారు. స్థానిక హరితవర్స్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2026-27 బడ్జెట్ రాష్ట్ర ప్రజలకు ఎంతో మేలు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో జిల్లా అభివృద్ధికి రూ.9వేల కోట్లు కేటాయించిందన్నారు. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి.. భూతాపాన్ని అరికట్టండి

కడప విద్య, న్యూస్‌టుడే: పెరుగుతున్న భూతాపాన్ని అరికట్టడానికి ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటాలని కోటిరెడ్డి ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సలీంబాషా, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక కళాశాల ఆవరణలో సోమవారం విద్యార్థినులు, అధ్యాపకబృందం కలిసి ప్రాంగణాన్ని శుభ్రం చేసి పచ్చదనాన్ని పెంపొందించేలా మొక్కలను నాటారు.

తిరిగి విధుల్లోకి తీసుకోవాలి

జిల్లా సచివాలయం : రిమ్స్‌లో తొలగించిన పారిశుద్ధ్య కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ దళిత హక్కుల పోరాట సమితి కార్మికులతో కలిసి కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేసింది. అనంతరం పారిశుద్ధ్య కార్మికులు జిల్లా ఉన్నతాధికారులకు వినతి పత్రం అందించి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మునెయ్య మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా ప్రభుత్వాసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య కార్మికులను చదువు పేరిట తొలగించడం అన్యాయం అన్నారు. వెంటనే వారిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

ఆధునిక వ్యవసాయానికి సాంకేతిక బాట

మారుతీనగర్, న్యూస్‌టుడే: కేఎస్ఆర్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (అటానమస్)లో సోమవారం ఆధునిక వ్యవసాయానికి సాంకేతిక బాట జాతీయ కార్యశాల ప్రారంభించారు. ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో అనుసంధాన నేషనల్ రీసెర్చ్ ఫౌండేషన్ వారు వారం రోజుల పాటు కార్యశాల నిర్వహిస్తున్నట్లు కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ చంద్ర ఓబుల్‌రెడ్డి తెలిపారు. వ్యవసాయం సాంకేతికతల సమన్వయంతో నూతన ఆవిష్కరణలకు ఈ కార్యశాల వేదికవుతుందన్నారు. ముఖ్య అతిథిగా సీసీసీఐఆర్ కేంబ్రిడ్జ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బెంగళూరు డైరెక్టర్ రిసోర్స్ పర్సన్ డాక్టర్ సిరిల్ ప్రసన్నరాజ్ పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ప్రసాద్, డాక్టర్ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీసీసీఐఆర్ కేంబ్రిడ్జ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బెంగళూరు డైరెక్టర్ రిసోర్స్ పర్సన్ డాక్టర్ ప్రసన్నరాజ్

ఘనంగా శ్రీ కృష్ణ దేవరాయల జయంతి

సంబరాల్లో పాల్గొన్న పలు పార్టీలు, సంఘాల నాయకులు

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: శ్రీ కృష్ణ దేవరాయల 556వ జయంతి వేడుకలను నగరంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కృష్ణా కూడలిలోని దేవరాయల విగ్రహానికి సోమవారం వివిధ పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెదేపా నగర అధ్యక్షుడు మన్సూర్ అలీఖాన్ నేతృత్వంలోని పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వైకాపా జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథరెడ్డి, మేయర్ పాకా సురేష్‌లు పూలమాలలు వేసి, కేక్ కోసి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాయలసీమలో ఆయన చేసిన సేవలను వారు కొనియాడారు.

నివాళి అర్పిస్తున్న బలిజ సంఘం నాయకులు

విగ్రహం వద్ద కేక్ కోస్తున్న వైకాపా జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథరెడ్డి, మేయర్ పాకా సురేష్

అంజలి ఘటిస్తున్న తెదేపా నేతలు

గ్రామీణులకు ప్రత్యేక తపాలా జీవిత బీమా

సూచనలు ఇస్తున్న సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్

వల్లూరు, న్యూస్‌టుడే: గ్రామీణుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన గ్రామీణ తపాలా జీవిత బీమాపై గ్రామాల్లో అవగాహన కల్పించాలని ఆ శాఖ సూపరింటెండెంట్ కిరణ్‌కుమార్ సూచించారు. వల్లూరులోని తపాలాశాఖ కార్యాలయంలో సోమవారం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ప్రణాళికాబద్ధంగా పనిచేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని వివరించారు. సబ్ డివిజినల్ ఇన్‌స్పెక్టర్ సునీల్‌కుమార్, ఎమ్మెల్వోలు బాబుద్దీన్, జయన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో వసతులు కల్పించాలని విన్నపం

డీఆర్వోకు వినతిపత్రం అందజేస్తున్న బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ

చక్రాయపేట,(వేంపల్లె), న్యూస్‌టుడే: వేంపల్లె ప్రభుత్వాసుపత్రిలో మౌలిక వసతులు కల్పించాలని జిల్లా డీఆర్వో విశ్వేశ్వర నాయుడుని బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుష్మ కోరారు. ఈ మేరకు సోమవారం కడపలోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆయనకు వినతిపత్రం అందజేశారు. వైద్యశాలలో పంచనామా గదికి సరైన పరికరాలు లేక వైద్యులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రధాన రహదారిలో ప్రహరీతో పాటు డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని విన్నవించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వరైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu